ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు

ఫోన్: 3347
గ్రాము: TEXMOTOR
ఒకసంవత్సరము గ్యారంటీ
నకిలీలను చూచి మోసపోకండి
ISI
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ప్రై.) కోయంబత్తూరు. విజయవాడ-1.

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 62 విజయవాడ 5-3-1969 బుధవారం 6 పేజీలు: 12 పైసలు

వేకోగ్రైప్‌మ్యూర్
చిన్నపిల్లల ఆరోగ్యంకాపాడి ఉత్సాహంగా వుంచును. అన్నిషాపుల్లో దొరకును.
డిస్ట్రిబ్యూటర్సు: సీతారామా జనరల్ స్టోర్సు, (ఏజన్సీస్)
విజయవాడ—1. — సికింద్రాబాద్—3.
డీలర్లకు ఉచిత బహుమతులు కలవు.

రు. 400 కోట్లతో రాయలసీమప్రాంతం అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

హైదరాబాద్‌లో మంత్రి తిమ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సు తీర్మానం

మంత్రివర్గంలో మూడవవంతు ప్రాతినిధ్యం కల్పించాలని సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4: రాయలసీమ, నెల్లూరు జిల్లాల సర్వతోముఖాభివృద్ధి సాధనకుగాను రు. 400 కోట్ల వ్యయంతో ప్రభుత్వం ఒక బృహత్ పథకాన్ని రూపొందించాలని, ప్రణాళికా కార్యక్రమాలతో నిమిత్తం లేకుండా 15 సంవత్సరాల వ్యవధిలో ఈ పథకాన్ని అమలు జరపాలని రాయలసీమ సదస్సు నేడిక్కడ ఏకగ్రీవంగా ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఈ లక్ష్యసాధనకు అవసరమయే కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం శాసనసభ్యులు, అధికారేతర ప్రముఖులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని కూడా సదస్సు ప్రతిపాదించింది. నెల్లూరు, రాయలసీమ జిల్లాల వారందరికీ ఈకమిటీలో ప్రాతినిధ్యం ఉంటుంది.

రాయలసీమ ప్రాంతానికి చెందిన ఇద్దరు మంత్రులతో సహా శాసనసభ్యులు, జిల్లాపరిషత్తుల, సమితుల అధ్యక్షులు, నెల్లూరు జిల్లా ప్రతినిధులు సదస్సుకు హాజరైనారు.

వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించారు. రాయలసీమకు చెందిన మరొకమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సదస్సులో పాల్గొన్నారు. శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ శ్రీధర్ బలపరిచారు.

రాష్ట్ర మంత్రివర్గంలో రాయలసీమ వారికి మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం కల్పించాలని కూడా సదస్సులో ఒక సూచన వచ్చింది. శ్రీ బి. పాపిరెడ్డి ఈ సూచన చేయగా శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి సమర్థించారు.

సదస్సు కన్వీనర్ శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి ప్రసంగిస్తూ రాయలసీమ అభివృద్ధికి పరిశ్రమల స్థాపనతోపాటు, భూగర్భ జలసంపద వినియోగం అవసరమని, అక్కడ కరువు పరిస్థితి పరిశీలనకు కమిటీలను నియమించడంవల్ల ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు.

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ పరిశ్రమలకు అనుబంధంగా చిన్న పరిశ్రమలను రాయలసీమ జిల్లాలలో స్థాపించవచ్చునని సూచించారు.

తమ ప్రాంతం పరిస్థితి పరిశీలనకు తిరిగి కమిటీలు నియమించాలని ప్రజలు కోరడం లేదని స్పష్టం చేస్తూ రాయలసీమ ప్రాంతం ప్రజలకు కావలసినది 'ఇరిగేషన్ సౌకర్యాలు, నీటి వసతి' అని విశదం చేశారు.

శ్రీశైలం వంటి జాతీయ ప్రాధాన్యంగల ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చనందుకు ప్రభుత్వ వైఖరిని శ్రీ ఎద్దూరు సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శించారు.

శాసనసభ్యుడు శ్రీ జి. సి. వెంకన్న తన ప్రసంగంలో అనావృష్టి పరిస్థితుల నిర్మూలనకు అడవుల పెంపకం అవసరమన్న శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి సూచనను సమర్థించారు. గత మూడు సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో వర్షాలు లేవని, ఇదే పరిస్థితి కొనసాగితే రాయలసీమ ఎడారి కాగలదని శ్రీ వెంకన్న హెచ్చరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఖర్చుచేసే మొత్తంలో నాల్గవ వంతు మొత్తాన్ని వినియోగించి నప్పటికీ రాయలసీమ ప్రాంతంలో అనావృష్టి పరిస్థితి ఉండదని శ్రీ జి. సి. వెంకన్న పేర్కొన్నారు.

అధ్యక్షపదవిపై వివాదం

సదస్సు ప్రారంభంలో సమావేశానికి అధ్యక్షత వహించ వలసిందని శ్రీ తిమ్మారెడ్డి పేరును ప్రతిపాదించినప్పుడు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి, కార్పొరేషన్ అధ్యక్షుడయిన శ్రీ బసిరెడ్డి (కడప), శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మధ్య కొంతసేపు వాగ్వాదం సాగింది. సదస్సుకు అధ్యక్షత వహించడానికి మంత్రి నెవరిని ఆహ్వానించరాదని మొదట అంగీకరించారని శ్రీ బసిరెడ్డి అన్నారు. దీనిపై శ్రీ బాలిరెడ్డి జోక్యం కలిగించుకుని రాయలసీమ ప్రాంతం శాసనసభ్యులహోదాలో మంత్రి సదస్సులో పాల్గొనడానికి ముందుకు వచ్చారని వివరించారు.

రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి శాశ్వత ప్రాతిపదికపై పథకాలను అమలు జరపాలని శ్రీ రాంగోపాలరెడ్డి (కడప) సూచించారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం కాబట్టి అక్కడ వెంటనే ప్రతిఫలాపేక్ష లేకుండా నిధులు ఖర్చుపెట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశమంతటా ప్రధాన నగరాల పరిసరాలలో పరిశ్రమల అభివృద్ధికి ఎంతో ఖర్చుపెడుతున్నదని, కాని రాయలసీమ అభివృద్ధికి మాత్రం కానీ ఖర్చుపెట్టలేదని ఆరోపించారు.

నాల్గవ ప్రణాళిక కాలంలో రాయలసీమ నిమిత్తం ప్లానింగ్ కమిషన్ 50 కోట్లు కేటాయించిందని, ప్రభుత్వం మొదట మంచి నీటి సౌకర్యం కలిగించే పథకాలను అమలు జరపాలని శ్రీ చంద్రశేఖరమ్ సూచించారు.

కోడళ్ల సమావేశం

స్వతంత్రపార్టీ శాసన సభ్యుడు శ్రీ టి. సి. రాజన్ ప్రసంగిస్తూ 'అత్తగారి అధ్యక్షతలో కోడళ్ల సమావేశం ఉన్నట్లు' ఉన్నది అని చమత్కరించారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ఎక్కువ నిధులు సంపాదించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి ఎలా తీసికొనిరావడం అన్నది ప్రధాన సమస్య అని ఆయన అన్నారు.

దరిసి తాలూకా శాసనసభ్యుడు శ్రీ రావిపాటి మహానంద చౌదరి తన ప్రసంగంలో మంచినీటి నిమిత్తం బావుల త్రవ్వకం ప్రాధాన్యత గురించి వివరించారు.

వ్యవసాయ యూనివర్శిటీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత ప్రభుత్వంపూర్తిగా దివాళాకోరుతనం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ఫైనాన్సు కమిషన్ ప్రతిపాదనల కొరకు ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల ఫలితంగానే నేటి క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని

మిగతా 3 వ పేజీలో

సారథ్య సంఘం ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: రాయలసీమ అభివృద్ధి లక్ష్యాలను సాధించే నిమిత్తం ఈ దిగువ సభ్యులతో సారథ్యసంఘం ఏర్పాటు చేయబడినది:

నెల్లూరు జిల్లా: శ్రీయుతులు సాని(?) రెడ్డి, మహేశ్వరానంద, చంద్రశేఖర రెడ్డి, ఏ. సంజీవరెడ్డి, టి. రమణయ్య.

చిత్తూరు జిల్లా: శ్రీయుతులు టి. ఎన్. విశ్వనాథ రెడ్డి, జి. వి. చంద్రశేఖరరెడ్డి, జి. శివయ్య, శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి.

అనంతపురం జిల్లా: శ్రీయుతులు టి. రామచంద్రారెడ్డి, కె. వెంకట రామయ్య, శ్రీరంగయ్య ఎమ్. ఎల్. ఎ. జి. వెంకన్న, ...బర్ రెడ్డి, పి. సుబ్బారాయుడు, ... ఓ. సి. మారెప్ప, ఆర్. ...ద్రగౌడ్.

కడప జిల్లా: శ్రీయుతులు సి. బాలిరెడ్డి, పి. బసిరెడ్డి, బి. నరసింహ రెడ్డి, బి. కృష్ణంరాజు, రాజగోపాలరెడ్డి, జి. కృష్ణారెడ్డి, జి. చంద్రశేఖరమ్, గుండాల రెడ్డి, ఎమ్. దిబ్బారెడ్డి.

కర్నూలు జిల్లా: శ్రీయుతులు మద్దూరు సుబ్బారెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, ఎమ్. కె వి. రెడ్డి, పూల సుబ్బయ్య, ఎల్. రామచంద్రారెడ్డి, ఎ. చక్రపాణి, నివర్తి వెంకట సుబ్బయ్య, దోర్నాల వెంకటరత్నం, ఆర్. పి. రామయ్య, ఎస్. స్వామిరెడ్డి, మేడా రామయ్య, సి.వెంకయ్య, ఓ. వి. సుబ్బారెడ్డి, ఎ. వేణుగోపాలరెడ్డి,

శ్రీ సి. బాలిరెడ్డి, రాయలసీమ అభివృద్ధి సంఘం కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.



1969—70 రాష్ట్ర బడ్జెట్‌ను 3వ తేదీ శాసనసభ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించినప్పటి చిత్రం. బడ్జెట్ ప్రసంగపాఠాన్ని ముఖ్యమంత్రి చదువుతున్నదృశ్యం చూడవచ్చు.

చంద్ర శకటంతో అనుసంధానం

అపోలో 9- అద్భుత విన్యాసాలు

హౌస్టన్, టెక్సాస్, మార్చి 4: ఈ సంవత్సరం మధ్యలో మానవుడిని చంద్రమండలంపై దిగడానికి ఒక మార్గాన్ని నిర్దేశించే నిమిత్తం అమెరికా నిన్న ముగ్గురు వ్యోమయాత్రికులతో ప్రయోగించిన అపోలో—9 రోదసీ నౌక, గత అర్థరాత్రి 12—13 గంటలకు భారత కాలమానం అంతకు ముందు విడిపోయిన చంద్ర శకటంతో అనుసంధానం కావడంతో, పదిరోజుల ఈ యాత్రలో తొలి విన్యాసం విజయవంతమైంది.

లెఫ్టినెంట్ కర్నల్ జేమ్స్ ఈ విచిత్ర విన్యాసాన్ని సాధించగలిగారు.

అపోలో—9 తొలి విన్యాసం తమకెంతో సంతోషం కలిగించిందని రోదసీ అధికారులు అన్నారు.

పదిరోజుల యాత్రలో తొలిరోజు యాత్ర విజయవంతంగా వుందని వారు అన్నారు.

అపోలో 9 నౌకలో ప్రయాణం చేస్తున్న వ్యోమగాములు ఎయిర్ ఫోర్సు కర్నల్ జేమ్సు మెక్‌డివిట్, డేవిడ్ స్కాట్, రస్సెల్ ష్వైకార్ట్ 10 రోజులపాటు కక్ష్యలో తిరుగుతూ అత్యంత సంక్లిష్టమైన పరీక్షలు జరుపుతారు. చంద్రునిపై ఇద్దరు వ్యోమగాములను సురక్షితంగా దింపడానికి వినియోగించే చంద్రశకటాన్ని అపోలో—9 ప్రయోగంలో పరీక్షిస్తారు. అపోలో నౌక రోదసిలో విహరిస్తుండగా 4 వ రోజున ష్వైకార్ట్ శూన్యంలో నడుస్తారు. 5 వ రోజున చంద్రమండల శకటాన్ని కమాండ్ మాడ్యూల్ నుండి 110 మైళ్ళు దూరంవరకు వేరుచేస్తారు.

చంద్రమండలంపై మానవుడు కాలూనడానికి జరిపే ప్రయత్నాన్ని సుగమం చేయడానికై ఈ అపోలో 9 ప్రయోగం ఉద్దేశింపబడింది. అత్యంత శక్తివంతమైన సాటరన్ రాకెట్ ప్రయోగం జరిగినప్పుడు చుట్టుప్రక్కల భూమి అంతా అనేక మైళ్ళ వరకు దద్దరిల్లి పోయింది. అపోలో భూమి వాతావరణంలో ప్రవేశించిన అనంతరం వ్యోమగామి మెక్‌డివిట్ "అంతా సవ్యంగా ఉంది" అని భూమిమీది కేప్ కెన్నెడీ కంట్రోల్ అధికారులకు రేడియో సంకేతాల ద్వారా తెలిపారు. నౌక కక్ష్యలో ప్రయాణం చేస్తున్నప్పుడు ఎడమ ప్రక్కకు తిప్పడంలో ఇబ్బంది కలిగిందని వ్యోమగాములు తెలిపారు. నౌకలోని రాకెట్లు సరిగా పనిచేయకపోవడమే దానికి కారణం కావచ్చునని భూతలకేంద్ర అధికారులు భావిస్తున్నారు. నౌకలోని కంప్యూటర్ పరికరం సరిగా పనిచేయక పోవడంతో నౌక భూమినుండినట్టు కోడిగ్రుడ్డు ఆకారంగల కక్ష్యలో పరిభ్రమించడం ప్రారంభించింది. వ్యోమగాములు ఈ లోపాన్ని సవరించి సరిగా వృత్తాకారంలో నౌక పరిభ్రమించేటట్లు చేయగలిగారు.

నిన్నరాత్రి [illegible] శక్తివంతమైన సాటరన్ రాకెట్ మూడవదశ [illegible] చుట్టూ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్ట గలిగారు.

రాకెట్‌లోని ఆఖరిదశ విభాగంతో తమ కేబిన్‌లు గ్రుద్దుకోకుండా వ్యోమగాములు మొదటి కార్యక్రమంతో తుది విన్యాసం జరిపారు.

చంద్రశకటం భూమి వాతావరణంలోకి ప్రవేశించడానికి వీలుగా ఏట్టి యంత్ర పరికరాలు అందులో ఏర్పాటు చేయలేదు. అపోలో—9 తో ఈ చంద్రశకటాన్ని తిరిగి అనుసంధానం చేయకపోతే చంద్ర నౌకలోని ఇద్దరు వ్యోమగాములు ముగ్గురు రోదసిలోనే చిక్కుపడిపోయే ప్రమాదమున్నది. ఈ ప్రయోగంలో ఇతరకార్యక్రమాలు వ్యోమగామి ష్వైకార్ట్ రోదసిలో నడుస్తూ చంద్రశకటంపైకి ఎక్కి అపోలో కమాండ్ మాడ్యూలుపైకి వస్తారు.

భూమిపైకి రెండు టెలివిజన్ ప్రసారాలు చేస్తారు. ష్వైకార్ట్ రోదసి నడకను టెలివిజన్ ప్రసారం ఉంటుంది. మార్చి 13న అట్లాంటిక్‌లో దిగేముందు నాలుగు కెమేరాలలో వ్యోమగాములు భూమిని ఫోటోలు తీస్తారు.

భవిష్యత్ కార్యక్రమాలు

ప్రస్తుత పథకాల ప్రకారం అపోలో 9 ప్రయోగం తర్వాత 2 నెలల కొకసారి చంద్రయాత్రకు సంబంధించిన ప్రయోగాలు మాత్రం అమెరికా జరుపుతూంటుంది. బహుశా మేనెలలో అపోలో 10 చంద్రమండలం సమీపానికి వెళుతుంది.

దానిలో ఇద్దరు వ్యోమగాములుండి, చంద్రునికి 15 కిలోమీటర్ల సమీపం వరకు వెళ్లివస్తారు. జూలైలోనో, ఆగస్టులోనో అపోల 11 ప్రయోగం జరుపుతారు. అప్పుడు తొలిసారిగా వ్యోమగాములు చంద్రునిపై దిగుతారు.

1969 చివరి నెలల్లో అపోలో 12, 13 నౌకలు కూడా ప్రయోగింప బడుతాయి. వాటిలో కూడా వ్యోమగాములు చంద్రునిపై దిగుతారు. 1970 లో కూడా అమెరికన్ వ్యోమగాములు చంద్రునిపై దిగడం జరుగుతూంటుంది. ఈ కార్యక్రమం వరంగా ప్రయోగించబడే అపోల వాహనాలు 28 నుంచి 56 రోజుల వరకు భూ ప్రదక్షిణాలు చేస్తూంటాయి. ఆసమయంలో వ్యోమగాములు ఖగోళ పరిశోధనలు జరుపుతూ, పరిశ్రమలకు ఉపయోగపడే శాస్త్ర పరిశోధనలు చేస్తారు. నీటస్వెంటిని జరపడానికే ముఖ్యమైనది అపోలో 9 ప్రయోగం.

బీహార్ మంత్రివర్గ నిర్మాణానికి చివరి క్షణంలో చిక్కులు

న్యూఢిల్లీ, మార్చి 4: బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి తలవనితలంపుగా చివరి క్షణాల్లో ఆటంకం ఏర్పడినట్లు తెలుస్తున్నది.

ఈ కారణం వల్ల రేపు పాట్నాలో జరగవలసి ఉన్న శ్రీ హరిహరసింగ్ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయడం ఆగిపోయే సూచనలు ఉన్నాయి.

నేటి రాత్రి టెలిఫోనులో సంప్రతించిన పిమ్మట కూడా విషయం పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ రేపు ఇక్కడికి వస్తారు.

రామఘర్ రాజాని మంత్రివర్గంలో చేర్చుకునే విషయంపైనే ఈ పేచీ తలయెత్తినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు శ్రీ హరిహరసింగ్‌తోను ఇతర బీహార్ నాయకులతోను టెలిఫోన్‌లో సంభాషణలు సాగిస్తూనే వచ్చారు.

శ్రీ హరిహరసింగ్ మంత్రివర్గం జాబితాకు కాంగ్రెసు అధ్యక్షుడు నేడే ఆమోదం ప్రకటించవలసి ఉన్నది.

పశ్చిమగోదావరిలో నీటి ఎద్దడి

హైదరాబాద్, మార్చి 4: పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట తాలూకాలలో బొత్తిగా వర్షాలు లేక పంటలు పండలేదని త్రాగే నీటికి కూడా చాలా యిబ్బంది వచ్చిందని, పంచాయితీ రాజ్ మంత్రికి శాసనసభ్యులు శ్రీయుతులు గద్దె విష్ణుమూర్తి, మాళే వెంకటనారాయణ, కె. రామమోహనరావు, కె. రామిరెడ్డి, కె. బుచ్చిరెడ్డి నిన్న నివేదించారు.

వీరు పంచాయతీ రాజ్ మంత్రికి సమర్పించిన పత్రంలో రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ బి. జె. నాయుడు స్వయంగా చింతలపూడి, పోలవరం, కొవ్వూరుతాలూకాలలో పర్యటించి మంచినీటిసరఫరాను ఎక్కువ గ్రాంటు యిస్తామని లోగడ వాగ్దానం చేశారని పోలవరం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం గోపాలపురం, సమిస్రగూడెం, భీమడోలు, చింతలపూడి, వేడపాడు, నల్లజర్ల సమితులలో ఇప్పటి నుంచి వేసవి 4 మాసాలు మంచినీటి ఇబ్బంది ఎక్కువగా ఉంటుందనీ తెలియజేశారు. అందువల్ల ఈ 9 సమితులలో కొత్తగా నూతులు తవ్వించడం, విద్యుచ్ఛక్తి సహాయంతో నీటిని సరఫరా చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టడానికి కనీసం రు. 4 లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయాలని వీరు కోరారు.

విశాఖలో అగ్నిప్రమాదం

వృద్ధ స్త్రీ మృతి; 5 ఇళ్లు దగ్ధం

విశాఖపట్నం, మార్చి 4: తాత గాజువాకలో నేడు అగ్నిప్రమాదం సంభవించి 70 ఏండ్ల వృద్ధ స్త్రీ మరణించింది. మొత్తం 55 ఇళ్ళు దగ్ధమై పోయాయి. ఆస్తి నష్టం రు. 30 వేలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

చతుర్థ ప్రణాళికలో కాకినాడరేవు అభివృద్ధికి కేంద్రం నిర్ణయం

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, మైనింగు పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో ఈ ఉత్పత్తిని యితరప్రాంతాలకు పంపడానికి మన రాష్ట్రానికి 600 మైళ్ళ పొడవు గల కోస్తాలో కొత్త రేవులను ప్రారంభించడం అవసరమనీ, రానున్న సంవత్సరంలో మనం చిన్న రేవులను అభివృద్ధిచేసే పథకాలను చేపట్టగలమని, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అన్నారు. నేటి ఉదయం యిక్కడ ఆంధ్రప్రదేశ్ చిన్నరేవుల అభివృద్ధి బోర్డుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

రేవుల అభివృద్ధి చాలా వ్యయంతో కూడుకున్న పని అని, పేర్కొంటూ, మన రాష్ట్రం ఖనిజ సంపద, వ్యవసాయ సంపద కలిగి యున్నదనీ, అయితే, పరిశ్రమలలో మనం అనుకున్నంత అభివృద్ధిని సాధించలేదని, ఈ విషయమై మనం యింకా కృషిచేయవలసి ఉన్నదని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి అయితే, కోస్తా వాణిజ్యం అభివృద్ధి చెంది, వ్యవసాయసరుకుల ఎగుమతికి అవకాశం ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో ఖనిజ సంపదను అభివృద్ధి పరచినట్లయితే, విదేశాలకు పెద్ద మొత్తంలో ఈ ఖనిజాన్ని పంపగలుగుతామని అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో గల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర రంగంలో ఈ చిన్న రేవుల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చడం ఇబ్బందిగానే ఉంటుందని, కనుక చిన్న రేవుల అభివృద్ధిని కేంద్రప్రభుత్వం నిర్వహించే పథకాలలో చేర్చవలసిందిగా కేంద్ర రవాణా మంత్రిత్వశాఖకు నివేదించామని మంత్రి శ్రీ నరసింగరావు వెల్లడించారు. ఇందుకు ప్లానింగ్ కమిషన్ అంగీకరించినట్లు కూడా ఆయన చెప్పారు.

రేవుల అభివృద్ధికి సంబంధించి చతుర్థ ప్రణాళిక ముసాయిదా ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రోడ్లు, రవాణా విభాగం వర్కింగ్ గ్రూపు సమగ్రంగా చర్చించినదని, చతుర్థ ప్రణాళికలో రు. 4.32 కోట్ల వ్యయంతో కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం రేవులను అభివృద్ధి చేయాలని, వర్కింగ్ గ్రూపు సిఫార్సు చేసినదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ గ్రూపు ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వం వర్కింగ్ గ్రూపు పరిశీలించి, చతుర్థ ప్రణాళికా కాలంలో కేంద్రరంగంక్రింద ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క చిన్నరేవు అభివృద్ధిని చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి అన్నారు. చతుర్థ ప్రణాళికలో కేంద్రప్రభుత్వ పథకంక్రింద కాకినాడ రేవును అభివృద్ధి చేయడానికి నిర్ణయించారని

మిగతా 3వ పేజీలో

రాజధానిలో హోలీ వేడుకలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: హోలీపండుగ వేడుకలు రెండవరోజైన నేడుకూడా నగరంలో ఎంతో ప్రశాంతంగా జరిగినవి. భారతీయ కాలెండర్లలో హోలీపండుగ తేదీకి సంబంధించి తేడాలు వచ్చినందువల్ల ఈసారి మూడు రోజుల పాటు హోలీపండగ జరుగుతున్నది. బుధవారంనాడు సాయంత్రంతో ఈ హోలీ ఉత్సవాలు, సమావేశాలు, ఊరేగింపులు సమాప్తమవుతాయి. సోమవారం ఉదయంనుండి నగరంలోని అనేక ప్రాంతాలు హోలీ వేడుకలతో కొత్త శోభను తెచ్చిపెట్టుకున్నవి.

శాంతిభద్రతలు కాపాడటానికి గాను రోడ్లపై రంగునీళ్ళు, రంగులు జల్లుకోవడాన్ని పోలీసులు నిషేధించారు.

పరీక్షలు వాయిదా వేయాలి

హైదరాబాద్, మార్చి 4: తెలంగాణా హైస్కూలు విద్యార్థుల యూనియన్ కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ రామచందర్ నాయకత్వాన నగర విద్యార్థి యూనియన్ల ప్రతినిధి వర్గం నేడు విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకుని, అరెస్టు అయిన విద్యార్థులను విడుదల చేయవలసిందిగా కోరింది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లలో జరుగవలసిన వార్షిక పరీక్షలు వాయిదా వేయవలసినదిగా కూడా వారు కోరారు.

శ్రీ కామరాజ్

మద్రాసు, మార్చి 4: కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ కామరాజ్ మార్చి 7వ తేదీన ఢిల్లీకి వెళుతున్నారు. సమావేశం 7, 8 తేదీలలో జరుగనున్నది. తమిళనాడ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా సమావేశానికి హాజరవుతున్నారు.

గూడ్స్‌బండికి బస్సు ఢీకొని నలుగురి మృతి

గౌహతి, మార్చి 4: ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో నల్‌బరి స్టేషన్ సమీపంలోని లెవెల్ క్రాసింగ్‌వద్ద నేటి మధ్యాహ్నం ఒక బస్సు, ఒక గూడ్స్ రెయిలుకు ఢీకొని నలుగురు ప్రయాణికులు చనిపోయారు. 30 మందికి గాయాలు తగిలాయి.

ప్రభుత్వ ఆసుపత్రులలో హౌస్‌సర్జన్‌ల సమ్మె

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు చెందిన హౌస్ సర్జనులు సమ్మెలో చేరారని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి హౌస్ సర్జనుల సంఘం నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఆసుపత్రుల హౌస్ సర్జనుల సంఘ కార్యవర్గ సభ్యులలో కొందరు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీని, జనసంబంధ శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకుని తమ కోర్కెలను వారికి వివరించారు. రేపు మధ్యాహ్నం 1 గంటకు ఉస్మానియా ఆసుపత్రిలో హౌస్ సర్జనులు సమావేశమై సమ్మె పరిస్థితిని గూర్చి చర్చిస్తారు.

ఉస్మానియా ఆసుపత్రి అధికారులు సమ్మె కారణంగా దీర్ఘకాల వ్యాధుల రోగులను, అత్యవసరం లేని కేసులను 'డిశ్చార్జి' చేయడానికి, అత్యవసర కేసులను మాత్రమే చేర్చుకోవడానికి నిర్ణయించారు. ఇతర అత్యవసర ఏర్పాట్లు గావించారు. ప్రస్తుతానికి నర్సింగ్ హోమ్‌లను మూసివేయడానికి కూడా నిర్ణయించారు.

హౌస్ సర్జనుల సమ్మెవల్ల ఆసుపత్రులలో పనికి అంతరాయం కలుగలేదని వైద్య సర్వీసుల డైరెక్టరు డాక్టర్ భూషణరావు తెలిపారు. మామూలుపనికి అవరోధం ఏర్పడలేదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా విధుల నిర్వహణ జరుగుతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంటు చెప్పినట్లు శ్రీ రావు వెల్లడించారు. పొరుగు రాష్ట్రాలలో ఉన్నవారికంటే మన రాష్ట్రంలోని హౌస్ సర్జనుల వేతనాలు మెరుగుగా నున్నవని, ఈ సమయంలో హౌస్ సర్జనులు సమ్మెకు తలపెట్టడం విచారకరమైన విషయమని డాక్టర్ రావు అన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో పరిస్థితి

స్థానిక ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి చెందిన 100 మంది హౌస్ సర్జనులు తమకు ప్రభుత్వం యిస్తున్న స్టయిపెండ్‌ను రు.150 నుండి రు. 250లకు పెంచాలని కోరుతూ నిన్నటి నుండి సమ్మె చేస్తున్నారు. కోర్కెలు తీరునంతవరకు నిరవధికంగా సమ్మె జరుగుతుందని హౌస్ సర్జనుల సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి. సుబ్బారావు చెప్పారు. నిలోఫర్ ఆసుపత్రిలోని 20 మంది హౌస్ సర్జనులలో ఏడుగురు నేడు ఆస్పత్రికి హాజరు కాలేదని చెప్పబడింది.

కర్నూలులో

కర్నూలులో జనరల్ ఆసుపత్రికి చెందిన 150 మంది హౌస్ సర్జనులు గత అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. వరంగల్ హౌస్‌సర్జనులు కూడా సమ్మె చేస్తున్నారు.

బొంబాయి కాల్పులలో ఒకని మృతి: శివసేన సంఘర్షణలు

బొంబాయి, మార్చి 4: బొంబాయి లోని ఘుడాపదేవ్ రోడ్డు ప్రాంతంలో నేటి మధ్యాహ్నం, సంఘర్షణలకు తలపడిన రెండు ప్రత్యర్థి వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఒకరు చనిపోయారు. ఇద్దరికి గాయాలు తగిలినవి.

బోర్కర్‌దాదా వర్గానికి చెందిన ఒక గుంపు శివసేన కార్యకర్తలతో సంఘర్షణకు తలపడి ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకోవడంతో, పోలీసులు వారిని చెదరగొట్టడానికి మొత్తం 7 సార్లు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

బోర్కర్‌దాదా కుమారుడు శ్రీ శివాజీ నాయకత్వం క్రింద ఒక గుంపు నేటి మధ్యాహ్నం 1—30 గంటల ప్రాంతంలో శివసేన కీలక స్థానాలలో ఒకటైన సుభాష్‌లేన్ లోకి చొచ్చుకురావడంతో ఇరుపక్షాల మధ్య సంఘర్షణ ప్రారంభమయింది.

పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి, గుంపును చెదరగొట్టడానికి లాఠీచార్జి జరిపారు. కాని పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాల్పులు జరుపవలసి వచ్చింది. తుపాకిగుండ్లు తగిలి ముగ్గురు గాయపడ్డారు.

పోలీసులు అనేకమందిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

దీనికి ముందు గతరాత్రి ఉత్తరబొంబాయిలోని కంజూర్, విక్రోలీ ప్రాంతాలలో, హోలీ పండుగ ఏర్పాట్ల విషయంపై శివసేనకు చెందిన రెండు వర్గాల వారిమధ్య సంఘర్షణలు జరుగగా పోలీసులు కాల్పులు జరిపారు. ఒకరికి గాయాలు తగిలాయి.

హోలీపండుగ ఏర్పాట్ల విషయంపై ఉభయపక్షాల వారు సమాలోచనలు సాగిస్తుండగా, ఒక పక్షంలోని కొందరు వ్యక్తులు ప్రత్యర్థి పక్షీయుల సూచనలను వ్యతిరేకించడంతో, మాటా మాటా పెరిగి ఒకరితో కొట్లాటకు దిగారు. ఒక వ్యక్తి నాయకుడికి కత్తిపోట్లు తగిలాయి.

ఏ.వి.యమ్. ప్రొడక్షన్స్... నేడే చూడండి!
మూగనోము



డైరెక్షన్ డి.యోగానంద్
డి.వి.నరసరాజు
నవయుగ
AVM PRODUCTIONS

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స ఎంతమాత్రము కాలయాపనచేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనిసరి అవుతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక నివారణము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందుల సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింప జేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూల శంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్ర చికిత్స అవసర ముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

ప్రసిద్ధ జర్మన్ సూత్రాలకు అనుగుణంగా ఇండియాలో వీరిచే తయారు చేయబడుచున్నది.

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు
మద్రాసు-1.
(ప్రసిద్ధి పొందిన కెమిస్టు లందరివద్ద లభిస్తుంది)

41-DOL-27G

ఆంధ్ర స్టేట్, వేలూరు, మద్రాసు పిలుపు

వీరా జబ్బుల కన్సల్టింటికి కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ



వైద్య వాచస్పతిని దిగువ చోట్ల సంప్రదించండి.

వేలూరు: 5 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 గం.) వసంత్ మహల్ లాడ్జి ఫోన్ 90 ఎ
కాకినాడ: 6 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 గం.) ఉడిపి లాడ్జి, తిలక్ వీధి. ఫోన్ నెం. 368.
విశాఖపట్నం: 7 మార్చి (ఉ. 7—30 నుంచి మ. 1గం. సా. 4 గం. నుంచి రా. 7గం) హోటల్ పూట్, డాబా గార్డెన్స్ ఫోన్ 2493
రాజమండ్రి: 8 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. శాంతినివాస్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫోన్. 267
భీమవరం: 9 మార్చి ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం. శంకర్ క్లేఫ్, తాలూకా ఆఫీసు రోడ్డు, ఫోన్: 118.
విజయవాడ: 10 మార్చి ఉ. 7—30 గం. నుండి మ. 1 గం., సాయంత్రం 4 గం నుండి రాత్రి 7 గం. వెల్‌కం హోటల్ సుపుతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ 286.
గుంటూరు: 11 మార్చి (ఉ. 7—30 నుంచి మ. 1 గం. సా. 4 గం. నుంచి రా. 7గం) ఉడిప్పి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్ ఫోన్:181
ఒంగోలు: మార్చి 12: ఉ. 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) హోటల్ అభిలాష్, జి. టి. రోడ్, ఫోన్: 171.
నెల్లూరు: 13 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) (శ్రీకోమలా లాడ్జి కనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా, ఫోన్ 376.
తిరుపతి: 14 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) బాలాజీ లాడ్జి ఫోన్ 4.
కదిరి: 15 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) జైరాంనివాస్ పోస్టాఫీసు రోడ్.
కర్నూలు: 16 మార్చి (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) ఉడ్‌లాండ్స్ హోటల్ ఫోన్ 220.
అనంతపురం. 17 మార్చి (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) హోటల్ ఆరం బోర్డింగ్ అండ్ లాడ్జింగు, న్యూ టౌన్ ఫోన్: 218.
మదనపల్లె: 18 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) అశోక్ హోటల్.
వేలూరు: 19 మార్చి ఉ. 7—30 నుంచి సా. 4 గం. పాణిక్ మాన్షన్సు, గాంధీ రోడ్., ఫోన్: 1103
మద్రాసు: 20, 21 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 గం. వరకు మరియు సా. 4—00 నుండి రా. 7 గం. ల వరకు) ఉడ్‌లాండ్సు హోటల్ ఎడ్వర్డ్ ఎల్లియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్: 83111.

క్షణం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమమును గుర్తుంచుకొని దిగువ జబ్బులకు వారి గొప్ప వైద్యసలహా పొందండి. గుండెజబ్బులు జీర్ణాశయవ్యాధులు, మతిభ్రమ అతి మూత్రము, భగందరము, మూలశంక, నరముల బలహీనత, విషరక్తములు, మూర్ఛ శ్వేతకుష్ఠు, ఉబ్బసము, నడుము నొప్పులు ఇంకా అనేక దీర్ఘమైన మొండి రోగములు.

KALPA PHARMACY
Navaratna Chowk, Jullundur City.
KP—NP 12 A

శ్రీ కీలక నామసంవత్సర
ఫాల్గుణ కృ. పాడ్యమి
1969 మార్చి 5, బుధవారం
పాడ్యమి ప. 10—41
ఉత్తర. రా. 11—26
శేష వర్జ్యం: ఉ. 7—51 లు
వర్జ్యం లేదు

దివ్యచేతన అవతరణక్రమం

మొదట నీలో శాంతి నెలకొన్నపిమ్మట, ఊర్ధ్వమునుండి దివ్యచేతన ఇక నీలోనికి క్రమముగా అవతరించి పనిచేయనారంభిస్తుంది. సాధారణముగా అదీ తొలుత శిరస్సులోనికి అవతరించి అంతర్బుద్ధి కేంద్రములకు, అటుపిమ్మట హృదయకేంద్రములోని కవతరించి అంతర్వాసుక చైత్యసత్తకు విమోచనం కల్పిస్తుంది. అల్లే అటుతర్వాత నాభి కేంద్రాదులలోని కవతరించి అంతః ప్రాణమయసత్తకూ, మూలాధారములోని కవతరించి అంతర్జ్యోతి సత్తకూ విమోచనం కలుగజేస్తుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1969 మార్చి 5, బుధవారం

రష్యాచైనాసరిహద్దులో తీవ్ర సంఘర్షణ

రష్యాచైనాలమధ్య సఖ్యసంబంధాలు బెడిసిన తరువాత దాదాపు ఈ తొమ్మిది సంవత్సరాలలోనూ సరిహద్దు సంఘర్షణ లనేవి ఎడనెడ ఉభయ దేశాల మధ్యా జరుగుతూనే వచ్చినా, మొన్న ఆదివారంనాడు జరిగినది వాటన్నింటిలోకీ కడు తీవ్రమైనదిగా చెప్పబడుతున్నది. వివరాలు తెలియకపోయినా ఇరువైపులా సైనిక నష్టం హెచ్చుగా జరిగినదనేది సుస్పష్టం. అయితే, ఈ సంఘర్షణలో మొదటగా కవ్వించిన దోషం ఎదుటివారిపై ఆరోపిస్తూ ఉభయులూ ఒకరి నొకరు దూసిపోసుకోవడం మాత్రం గమనించదగినది.

ప్రపంచంలో మరే రెండుదేశాల మధ్యా లేనంత పొడవైన సరిహద్దు (4,500 మైళ్ళు) రష్యా చైనాల మధ్య ఉన్నది. ఔటర్ మంగోలియా కూడా చైనా అంతర్భాగమై వుంటే దీనినిడివి 7,000 మైళ్ళ మేరకు పెరిగి వుండేది. ఔటర్ మంగోలియాను కనీసం తన పలుకుబడికి లోనై మెలగేటట్లయినా చేసుకోవాలని కమ్యూనిస్టు చైనా చాల ప్రయత్నించింది గాని, అదేమీ సాధ్యం కాలేదు. రష్యా అండదండలతో, ఔటర్ మంగోలియా ఇప్పుడు చైనాతో తనకు గల సరిహద్దును అప్రమత్తతతో కాపాడుకొనగల స్థితిలో ఉన్నది.

రష్యా చైనాల మధ్య సరిహద్దు సంఘర్షణలు లోగడ [illegible]గా పడమటి దిక్కున [illegible]యాంగ్ ప్రాంతంలో జరుగుతూ వుండేవి. ఇప్పుడు క్రొత్తగా జరిగిన సంఘర్షణ ఉత్తరపు దిక్కున ఉస్సూరీనదీ ఆమూరు నదిలో కలిసేచోట గల చెన్‌పావ్ లంక ప్రాంతంలో జరిగింది. వంద సంవత్సరాల క్రింద రష్యా చైనాల మధ్య సంధి జరిగినప్పుడీ ప్రాంతం రష్యాకు దఖలు చేయబడింది. చైనా బలహీనంగా వుండినస్థితిలో బలవంతులైన రష్యన్ చక్రవర్తులు సంపాదించిన భూభాగము గనుక దీనిని తిరిగి చైనాకు దఖలు పరచాలని కమ్యూనిస్టు చైనా వాదం. ఆ మాటకువస్తే, పూర్వం చైనా చక్రవర్తులు బలవంతులుగా వున్నప్పుడు సంపాదించిన భూభాగాల సమస్య కూడా లేవదీయవలసివస్తుంది గనుక, చారిత్రిక పరిణామాల జోలికి పోయి ప్రయోజనం లేదని రష్యా ఆ వాదాన్ని త్రోసిపుచ్చింది. కాని, చైనా అధినేత మావ్ ఆ సమాధానంతో తృప్తి పడే ఘటం కాదుగదా.

తాను కావాలనుకున్న దానిని బలాత్కారంగా ఆక్రమించడం కమ్యూనిస్టు చైనా అలవాటు చేసుకున్న పద్ధతి అని మన ఉత్తరసరిహద్దులో జరిగిన సంఘటనలవలన మనకు బాగా తెలిసినదే. పంచశీల ఒడంబడికతో మోసపోయి సరిహద్దు లరక్షణ విషయంలో ప్రాలుమాలిక వహించిన దాని దుష్ఫలితాన్ని వేలకొలది చదరపు మైళ్ళ భారత భూభాగం చైనా దురాక్రమణ క్రింద ఉండడమనే రూపంలో ఈనాటికీ మనం అనుభవిస్తూనే వున్నాము — కాని, ఈవిధమైన దురాక్రమణపు టాటోపనలు రష్యన్ భూభాగాలవిషయంలో చైనా కొనసాగించుకొనడం అంత తేలికైన విషయం కాదు.

ఎదుటివానిని తానే ముందుగా కొట్టి ఎదుటివాడే తనను ముందుగా కొట్టినట్టు యాగీ చెయ్యడం చైనాకు బాగా పరిపాటి అని మనకు తెలిసినదేకనుక, ఆదివారంనాడు జరిగిన చెన్‌పావ్ ప్రాంతంలోని సంఘర్షణ బుద్ధిపూర్వకంగా చైనా రెచ్చగొట్టినదే అని చెప్పితే, అది ఎంతమాత్రం సత్యదూరం కాదనియే గట్టిగా విశ్వసించవచ్చు. అయితే, తీరి కూర్చుండి చైనా ఇప్పుడు రష్యాను ఎందుకు కవ్వించాలి, కవ్విస్తే దానికి కలిగే ప్రయోజన మేమిటి, అనే ప్రశ్నలు బయలుదేరడం సహజం.

తోటి కమ్యూనిస్టు రాజ్యమైన చైనాపై రష్యా దురాక్రమణ చర్యలు జరుపుతున్నదని యాగీ చేసి కమ్యూనిస్టు ప్రపంచంలోరష్యాను అప్రతిష్టపాలు చెయ్యడం చైనా అపేక్షించిన ఒక ముఖ్య ప్రయోజనం కావచ్చు. కాని, దీనికంటె ముఖ్యమైనది పశ్చిమ బెర్లిన్ సమస్య సందర్భంలో రష్యా పశ్చిమ రాజ్యకూటమితో ఘర్షణ పడుతున్న సమయంలోవెనుకనుంచి దెబ్బకొట్టుతూ రష్యాకు మరింత చీకాకు కల్పించాలన్న కోర్కెయేనని నిశ్చయంగా చెప్పవచ్చు. పశ్చిమ బెర్లిన్ సమస్య సౌమ్యంగా పరిష్కారం కావడానికి బదులు నిజంగా మరింత తీవ్ర పరిణామమే పొందితే తూర్పున రష్యా చైనా సరిహద్దు సంఘర్షణలు ఇంకనూ ముదురు పాకాన పడినా ఆశ్చర్య పడవలసిన పనిలేదు.

సోవియెట్ రక్షణ మంత్రి మార్షల్ గ్రేచ్‌కో భారతదేశానికి విచ్చేసి భారత ప్రభుత్వంతో రక్షణ సమస్యలను గురించిన మంతనాలు జరుపుతూ వుండడం కూడా చైనాకు ఎక్కడలేని ఆగ్రహమూ కలిగించడం సహజం. భారతదేశ రక్షణ సన్నాహం ప్రధానంగా చైనా సవాలు నెదుర్కొనుటకే అనేది జగద్విదితం. తనకు వ్యతిరేకంగా భారతదేశాన్ని బలపరచే ప్రయత్నంలో రష్యాకూడా భాగస్వామి కావడమనేదీ చైనాకు గంగవెర్రు లెత్తిస్తూండడంలో విడ్డూర మేమీలేదు.

వేర్పాటు ధోరణుల ప్రతిఘటన

ఆలస్యంగానే అయినా, తెలంగాణా ప్రముఖులు ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని అసందిగ్ధంగా ఖండించ కలిగినందుకు వారిని అభినందిస్తున్నాము. ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఆర్థికంగా స్వయం పోషకంగా వుంటుందో, వుండదో ఆందోళనను ప్రారంభించిన వారికి తెలియక పోవచ్చు. ఇదివరకు మంత్రులుగా వున్న నాయకులకు, ఇపుడు మంత్రులుగా వున్నవారికి అన్ని విషయాలు తెలుసును. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితే ఇప్పటికీ చాలా క్లిష్టంగా వుంది. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ, వ్యవసాయోత్పత్తిలోనూ దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో ఒకటిగా వున్నా, కేంద్రంలో మన విజ్ఞప్తులను వినేవారు లేరు. మన మాటకు విలువలేదు. ఇక చిన్న రాష్ట్రాలుగా విడిపోవడమే జరిగితే ఆంధ్రులను పలుకరించేవారైనా వుండక పోవచ్చును.

ప్రాంతీయ అసమానతలను తొలగించుకొనడానికి, అభివృద్ధి చెందిన ప్రాంతాల స్థాయికి వెనుకబడిన ప్రాంతాలను వృద్ధి చేయడానికి ఆ ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటు చేయడమే మార్గమైతే ఆంధ్రప్రదేశ్ ఈ పన్నెండుసంవత్సరాల్లోనూఎంతోఅభివృద్ధిచెందివుండాలి. ఒక్క హైదరాబాద్ పట్టణాన్ని మినహాయించితే ప్రజల జీవన ప్రమాణం పెరుగుదలకు తోడ్పడే అభివృద్ధి రాష్ట్రములో ఎక్కడా జరుగలేదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై కోట్లకు కోట్లు ఖర్చుచేసినా ప్రాజెక్టు ప్రయోజనాలు ఇంతవరకూ కూడా ప్రజల అనుభవానికి రాలేదు.

అటు విశాఖపట్నం, ఇటు హైదరాబాద్‌లను మినహాయించితే ఎక్కడా చెప్పుకోతగ్గ పరిశ్రమలు ఇంతవరకు ఏర్పడలేదు. కొత్తగూడెం ఎరువుల ఫాక్టరీ, విశాఖపట్నం ఉక్కు, జింకు ఫాక్టరీల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ తిరుగులేని నిర్ణయం చేయలేదు. మనరాష్ట్రానికి సంబంధించిన అన్ని పథకాలు ప్రణాళికా సంఘం పరిశీలనలోనో, కేంద్ర ప్రభుత్వ విచారణలోనో వుండి పోతున్నవి. తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి ప్రొద్దుపొడిచేసరికి మారిపోతుందని అనుకోవడం కేవలం ఆత్మవంచనే అవుతుంది.

తెలంగాణా మంత్రులు, కార్మిక నాయకులు, విద్యార్థి ప్రముఖులు ప్రత్యేక తెలంగాణా వాదాన్ని ఖండించడంతో తమ బాధ్యత తీరినదని భావించరాదు. కొందరు ఈవేర్పాటు ధోరణులను అన్నివిధాలా ప్రోత్సహిస్తున్నారు. 1948 వ సంవత్సరంలో పోలీసు చర్యకు పూర్వం, తిరిగి 1956 వ సంవత్సరంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో స్వతంత్ర హైదరాబాద్ స్థాపనకు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు ప్రయత్నించి ఆశాభంగం చెందినశక్తులు ఈనాడు ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ప్రోత్సహించుతూ వున్నట్లు స్పష్టమవుతుంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వస్తే, తిరిగి రాజకీయాధికారాన్ని కైవసం చేసుకోగలమని, బహుకాలంగా అధికారం అనుభవించి నేడు తమ నిజ స్థావరాలను తెలుసుకున్న ఆంధ్రేతరులు ఈ విచ్ఛిన్న శక్తులకు సర్వవిధాలా సహాయం చేస్తున్నట్లు కన్పిస్తుంది.

ఈ ఉద్యమానికి ప్రజల తోడ్పాటు గాని, సహకారంగాని, ఆమోదంగాని లేనట్లు విదితమైనది. అయినా ఈ ఉద్యమ నిర్వాహకులు వారి విధానాలను, పద్ధతులను మార్చుకునే సూచనలు కన్పించడంలేదు. తెలంగాణా ప్రజలకు ఈ నినాదంలోని ప్రమాదాలను వివరించి చెప్పవలసిన అవసరం వుంది. ఆ కార్యభారాన్ని తెలంగాణా ప్రముఖులే వహించవలసి వుంటుంది.అయితే వీరిప్రయత్నాలు ఫలప్రదం కావడానికి ఆంధ్రప్రాంత పెద్దలు తోడ్పడవలసి వుంటుంది. ఆంధ్రప్రాంతంలోని ప్రజలు తెలంగాణా కూడాతమ ప్రాంతం లాగానే అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు. ఆంధ్ర ప్రాంతం వారెవ్వరూ కూడా తెలంగాణా సోదరుల అభ్యుదయానికి అవసరమైన ప్రత్యేక రక్షణలు కల్పించడానికి విముఖులు కాదు.

ప్రజల అభివృద్ధి గాని, ఒక ప్రాంతం అభివృద్ధిగాని కేవలం ఉద్యోగాల మీదనే ఆధారపడిలేదు. కాని ఏ ఉద్యమం అయినా ఈ ఉద్యోగాలతోనే ప్రారంభం అవుతుంది. ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం కావాలనే కోరికనుంచే ఉద్యమాలు ప్రారంభం అవుతున్నవి. కేంద్రంనుంచి మనం సహాయం కోరుతూ వున్న సందర్భంలో రాష్ట్ర విస్తీర్ణాన్ని,జనాభా నిష్పత్తిని కూడా గమనించాలని సూచిస్తున్నాం. అలాగే కేంద్ర ఉద్యోగాల్లో కూడా మన రాష్ట్రానికి తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరుతూ వున్నాం. అదే తెలంగాణ వారు ఆంధ్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఈవిధంగా అడగవలసిన పరిస్థితిని ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడనివ్వవలసింది కాదు. ఆ పరిస్థితి ఏర్పడినప్పుడు తెలంగాణా ప్రాంతం వారి సమంజసమైన, న్యాయమైన కోరికను మన్నించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయవలసిన బాధ్యత ఆంధ్రు లందరి మీదా వుంది.

విశాఖలో పరిశ్రమల స్థాపన, కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం, నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం ఆంధ్రు లందరికీ సంబంధించిన విషయాలు కావా ? అలాగే తెలంగాణా రక్షణలు కూడా అందరికీ సంబంధించిన సమస్య. ఈ యథార్థాన్ని ఆంధ్రులు గ్రహించిననాడు వేర్పాటు ధోరణులు చూచి కలవర పడ నవసరంలేదు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం గురించి భయపడవలసిన పనిలేదు. ఈ ఆందోళనకు, నినాదాలకు ఆధారంగా, పోషకంగా వుంటున్న హేతువును తొలగించినప్పు డిక ఆందోళన ఎలా సాగుతుంది? నినాదాలు ఎలా ప్రతిధ్వనిస్తవి ?

రాజ్యసభకు శ్రీ ఆనందం పోటీ

ఒక్కటే నామినేషన్ దాఖలు

హైదరాబాద్, మార్చి 4 : రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికలో శాసనమండలి ఉపాధ్యక్షులయిన శ్రీ ఎమ్. ఆనందమ్ ఒక్కరే ఇంతవరకు నామినేషన్ పత్రం దాఖలు చేశారు. నామినేషన్‌కు గడువు మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది.

శ్రీ చెన్నారెడ్డి ఎన్నిక హైకోర్టు తీర్పువల్ల రద్దయినందున రాజ్యసభకు రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీ స్థానానికి ఈ ఉప ఎన్నిక అవసరం అయింది. శాసనసభనుండి ఈ ఖాళీ స్థానానికి ఎన్నిక జరపవలసి ఉన్నది.

కాకినాడ మాజీ శాసనసభ్యుడయిన మహమ్మద్ ఇస్మాయిల్‌ను అభ్యర్థిగా నియమించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు నిన్న వార్త అందినది. కాని రాష్ట్ర ఎన్నికల సంఘం తన వైఖరి మార్చుకోలేదు. శ్రీ ఆనందమ్‌ను మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించింది.

తెలంగాణా రక్షణలు: వాని పుట్టుపూర్వోత్తరాలు

బ్రిటిష్ ఇండియాలో పాశ్చాత్యమైనను ఆధునికవిద్యాబోధనవల్లను, పార్లమెంటరీ పరిపాలనతో అప్పటికే మనకు కలిగిన పరిచయము వల్లను, "ఆంధ్ర" భాగములో ప్రజా హక్కులు, ప్రజాపాలనలో మనవారికి కొంత వరకు "ముందడుగు" లభించెను. కాని, యందుకు మారుగ తెలంగాణీయులు శతాబ్దములుగ "నవాబుల పాలన" లో మ్రగ్గిపోవుటచేత, వారు కొంతవరకు వెనుకబడి యుండుటయు నిజమే. ఈ కారణముచేతనే విద్యా విషయము నందును, ఉద్యోగములు, భాషా విషయమునను ఆర్థిక వ్యవసాయాది రంగము లందును వెంటనే విలీన మొనర్చినచో యీ తెలంగాణీయులు మిగిలిన సోదరాంధ్రులతో "పోటీకి"-నిలబడగలరా ? యను సమస్య సహజముగ తెలంగాణీయులకును, ఫజల్‌ఆలీ కమిషను వారికిని కలిగెను. ఇందుకై ముందు ప్రత్యేక తెలంగాణము నేర్పరచి, అయిదారేండ్లయిన పిమ్మట ఎన్నికలు జరిపించి, అప్పటి శాసనసభ్యులలో 2/3 వంతు సభ్యుల సమ్మతితో "విశాలాంధ్ర" యేర్పడవచ్చునని ఫజల్ ఆలీ కమిషన్ శిఫారసు చేసెను.

కాని, తెలంగాణీయులలో యిందుగూర్చి బేధాభిప్రాయము లుదయించెను. ఒక వర్గము "మాకు ప్రత్యేక తెలంగాణమే" కావలెనని వాదించిరి. అందుకై తీవ్రముగ యత్నించిరి. రెండవ వర్గము వెంటనే విశాలాంధ్రము కావలెనని- యత్నించిరి. వీరితో మహారాష్ట్రులు, కర్ణాటకులు, ఆంధ్రులతో గూడిన అప్పటి హైదరాబాదు శాసనసభ్యులలో అధిక సంఖ్యాకులు తక్షణ విశాలాంధ్రమును కోరిరి. తెలంగాణ కాంగ్రెసువారిలో హెచ్చుమంది ప్రత్యేక తెలంగాణమును వాంఛించిరి. అప్పటి ముఖ్యమంత్రి కీ. శే. బూర్గుల రామకృష్ణరావు గారు మొదట తక్షణ విశాలాంధ్ర వాదమును ఎదిరించినను, కారణాంతరములచే (అకారణముగ అని వారి ప్రత్యర్థు లందురు) వెంటనే విశాలాంధ్ర మేర్పడుటకు అంగీకరించిరి. ఈ ఆంతరంగిక కలహములో కాంగ్రెసు హైకమాండువారు చాలవరకు తక్షణ విశాలాంధ్ర వాదమునకు సుముఖులై యుండి, కొంత వరకు అందు కొప్పుకొనమని ప్రత్యేక తెలంగాణీయులపై యొత్తిడిగూడ చేసినట్లు అగపడును. తుదకు కొన్ని "రక్షణల" నొసంగు షరతుపై వెంటనే విశాలాంధ్ర మేర్పడుటకును, యీనూతన రాష్ట్రమునకు "ఆంధ్ర ప్రదేశ్" అను నామకరణ మొనర్చుటకును యెల్లరు నంగీకరించిరి. ఇం దీ రక్షణల గూర్చి అనాటి పెద్దల యభిప్రాయములను గమనించినచో, ఇప్పటి సమస్యా స్వరూపము మనకు కొంతవరకు బోధపడగలదు.

ఎస్. ఆర్. సి. శిఫారసుల ప్రకటనానంతరము, ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ది. 11—11—1955 తేదీన యిట్లు ప్రకటించిరి: "నేను విశాలాంధ్ర నిర్మాణాన్ని విశ్వసించేవారిలో ఒకణ్ణి. ఎస్. ఆర్. సి. నివేదిక ప్రజాభిప్రాయాన్ని బాగ గమనించిన పిదప, శాంతియుత పద్ధతులలో విశాలాంధ్ర నిర్మాణానికి సరియైన విధానం ఎస్. ఆర్. సి. నివేదికలో రాష్ట్ర భవిష్యత్తును గూర్చి చేయబడిన ప్రతిపాదనలను అంగీకరించడమేనని నేను ఒక నిర్ణయానికి వచ్చినాను ... విశాలాంధ్ర. 'తెలంగాణావాదుల ప్రచారమువల్ల బయలుదేరిన సందేహాలు, సంచలనం అనవసరమైనవి. అవసర[illegible] పరి హద్దుల మార్పులతో ఎస్. ఆర్. సి. శిఫారసులను అంగీకరించడమే అత్యుత్తమం కాగలదు."

ది. 22—10—1955 తేదీన అప్పటి హైదరాబాదు ప్రభుత్వంలో రివిన్యూమంత్రి, ప్రముఖ నాయకుడు నైన శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారిట్లు ప్రకటించిరి: "ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడాలని రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ చేసిన శిఫారసును తెలంగాణా ప్రజలలో నూటికి 90 మంది సమ్మతిస్తున్నారు...అధికసంఖ్యాకులు విశాలాంధ్రకు అనుకూలంగా లేరు. విశాలాంధ్ర యేర్పడితే తెలంగాణా ప్రజలు నష్టపడగలరు. హైదరాబాదు రాష్ట్రంలో వ్యక్తిగత ఆదాయం రు. 17 కాగా, ఆంధ్రలో అది రు. 9 మాత్రమే నని, అందువలన హైదరాబాదు ఆదాయం ఆంధ్రలోని ప్రజలకై వెచ్చించవలసి రావడం ఫలితంగా మన ఆర్థిక పరిస్థితి దిగజారడం జరుగుతుంది."

ది. 28—10—1955 తేదీన హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు తక్షణ విశాలాంధ్ర నిర్మాణమే తెలంగాణా ప్రజలకు లాభదాయకమని ప్రకటించిరి. ఇందుపై స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామానందతీర్థ తమ హర్షమును వెలిబుచ్చుచూ, యిట్లు ప్రకటించిరి: "నిన్న ముఖ్య మంత్రి చేసిన ప్రకటన విశాలాంధ్ర వాదుల్ని బలపరచగలదని ఆశిస్తున్నాను. అనిశ్చిత స్థితి యిప్పుడు అంతం కావాలి. తెలంగాణా ప్రజలలోగల భయాలను ఏదో ఒడంబడికతో సరిపుచ్చుకొనవచ్చును. తెలంగాణా ప్రజలు అట్టి ఒడంబడికకు రావడానికి ప్రస్తుత పరిస్థితి చాల అనుకూలమైనది." రామానంద తీర్థులు మొదటినుండియు విశాలాంధ్ర, సంయుక్త మహారాష్ట్ర వాదులు.

ముఖ్యమంత్రి ప్రకటనపై శ్రీ కె. వి. రంగారెడ్డిగారు వ్యాఖ్యానిస్తూ, "ప్రత్యేక తెలంగాణా, లేక పరిశిష్ట హైదరాబాద్ రాష్ట్రాన్ని ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తున్నారు. అట్టి రాష్ట్రం వర్ధిల్ల గలదు. ఒడంబడికలు, హామీలు, ప్రభుత్వోద్యోగాలు, మంత్రిపదవుల పంపకానికి వర్తించవచ్చును గాని, ప్రజల సమస్యలు, వారి ప్రయోజనాలకు అవి సరిపోవు" అని ప్రకటించిరి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారు ది. 27—10—1955తేదీన "ఎస్.ఆర్. సి. నివేదిక ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలోని మరాట్వాడా, కర్ణాటక ప్రాంతాలను వేరుచేసి, అవశిష్ట రాష్ట్రాన్ని యథాతథంగా ఉంచడంవల్లనే తెలంగాణా సాధారణ ప్రజానీకానికి భౌతికంగా లాభం చేకూరగలదని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోనే ఇక్కడి ప్రజల ప్రయోజనాలకు భద్రత చేకూరగల"దని చెప్పెరు. ఇంతేకాకుండా, "తెలంగాణా లేక విశాలాంధ్ర సమస్యపై ప్రజాభిప్రాయాన్ని తీసుకొన దలచినచో, అత్యధిక ప్రజ తెలంగాణా రాష్ట్రాన్నే కోరగలదని" కూడా ప్రకటించారు శ్రీ చెన్నారెడ్డి గారు.

"విశాలాంధ్ర వెంటనే ఏర్పడకపోతే తెలంగాణా ఆర్థికవ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందనీ, నిరుద్యోగ సమస్య ఉగ్రత మవుతుందనీ, ధనిక వర్గాల దోపిడీకి గురికావలసి వస్తుందనీ, అందుచేత కాంగ్రెసు అధిష్టానవర్గం వారిచ్చిన సలహాను పాటించి ప్రత్యేక తెలంగాణా వాదులు తమ 'విడికాపురం' వైఖరిని త్యజించి తక్షణ విశాలాంధ్ర నిర్మాణానికై సమైక్య కృషిసల్పుతా"రని శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ది. 13—11—55 న ఆశించారు.

ఇదేవిధంగా అదే రోజున శ్రీయుతులు మీర్ అహమ్మద్ ఆలీఖాన్, బొమ్మకంటి సత్యనారాయణ రావు,పాగా పుల్లారెడ్డి, కొత్తరు సీతయ్యగుప్త, జె. బి. ముత్యాలరావు గారలు కాంగ్రెసు అధిష్టానవర్గమువారి సలహాకు తెలంగాణా, ఆంధ్ర ప్రజలు ఆసందిస్తున్నారని చెప్పుచూ, ఇంకా యిటుల ప్రకటించారు: "ఆంధ్ర శాసనసభలో ఐక్య కాంగ్రెసుపార్టీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసమితి సంయుక్తంగా హామీలు యిస్తామన్న తర్వాత తెలంగాణా ప్రజలు భయపడవలసిన అవసరం లేదు. కాంగ్రెసు అధిష్టానవర్గంవారు అల్పసంఖ్యాకులకు రక్షణలు యిచ్చే విషయంలో శ్రద్ధవహిస్తున్నప్పుడు సందేహాలకు ఆస్కారమే లేదు" అని వా రన్నారు.

"అవశిష్ట హైదరాబాదు రాష్ట్రాన్ని ఎస్. ఆర్. సి. సిఫారసుల ప్రకారం ఉండాలని కోరుతున్న మా అందరికీ తెలంగాణా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఎట్టి నిర్ణయము వారిపై రుద్దబడదని హామీయివ్వబడినదనీ, తెలంగాణా ప్రజలు వ్యతిరేకిస్తుండగా, విశాలాంధ్ర ఎన్నటికీ ఏర్పడ"దని తెలంగాణా రాష్ట్ర ప్రతినిధివర్గ నాయకుడు, హైదరాబాదు మేయరు నైన జనాబ్ మహబూబుద్దీన్ అహమ్మద్‌ఖాన్ 15—11—55 తేదీన ఒక ప్రకటన చేశారు.

"విశాలాంధ్ర అవతరణ కనుక సంభవమైతే, తెలంగాణాలోని హరిజనులకు, తదితర వెనుకబడిన జాతుల ప్రజలకు ఆర్థికంగా అది అనేకవిధాల దెబ్బతీస్తు"ందని శ్రీ అరిగే రామస్వామిగారు ది. 6—11—55 తేదీన ప్రకటించారు.

ఈవిధముగా తెలంగాణా నాయకులలో విశాలాంధ్ర స్థాపన విషయమై అప్పట్లో భిన్నభావము లేర్పడి, అనుచరులలోకూడ కొందరు విశాలాంధ్ర మేర్పడవలెనని, మరి కొందరు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రమే, తమకు శ్రీరామరక్ష యనియు భావించ సాగిరి. ఇందు మరొక వైచిత్ర్య మేమనగా, తెలుగు శాసనసభ్యులలో హెచ్చుమంది విశాలాంధ్రమును వాంఛించుచూ, తెలంగాణా కాంగ్రెసు సభ్యులలో మెజారిటీ ప్రత్యేక తెలంగాణమునే కోరిరి. [illegible] ప్రత్యేక రక్షణలతో విశాలాంధ్ర మేర్పడదగునను భావము బలపడగా, హైకమాండును ఆ మార్గమునే ఆమోదించిరి. అట్టి రక్షణలే యీ తెలంగాణా రక్షణలు. ఇందు కొన్ని పార్లమెంటు చట్టములో చేర్చబడినవి. మరికొన్ని "పెద్ద మనుష్యుల ఒప్పందము" క్రింద మంజూరైనవి. వీనిలో చాల భాగము కేంద్రప్రభుత్వ పర్యవేక్షణ క్రిందను, యూనియన్ న్యాయ సలహాదార్ల సంప్రదింపులతోను జరిగినవి. ఇంకొక్క విషయము. అట్టి రక్షణలు, హామీలు లేనిచో అప్పట్లో విశాలాంధ్ర రాష్ట్ర మేర్పడియుండే దనుట నిక్కము.

ఇంకొక్క విషయముగూడ మనము గ్రహింప నగును. అదేమన, మొట్టమొదట యీ రక్షణలు ఒడంబడికల విషయం ప్రస్తావించినవారు అప్పటి మన ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు. ఉదా : ఫజల్ ఆలీ కమిషను నివేదిక యిందును రాకపూర్వమే, ది. 2—5—1955 తేదీన హైదరాబాదులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడితే, ప్రభుత్వ కార్యాలయాలన్నీ హైదరాబాదుకు మార్చబడగలవన్నీ, లేకపోతే, "ఒకే గవర్నరు, ఒకే హైకోర్టుతో రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటును ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుం"దని ప్రకటిస్తూ, ఆరోజుననే జరిగిన బహిరంగ సభలో యిట్లా ఉపన్యసించారు:

"రాజకీయంగా మిమ్మల్ని యిబ్బంది పెట్టి విశాలాంధ్రను మీ నెత్తిన మేము రుద్దదలచ లేదు. అన్ని రాజకీయ పక్షాలకు చెందిన ఆంధ్రప్రజలూ ఒకేతెలుగురాష్ట్రాన్ని కోరుతూ ఫజల్‌ఆలీ కమిషనుకు మెమోరాండా లిచ్చారు. 98 వంతుల మంది విశాలాంధ్రమే కోరారు. కాని, మీ ఆంతరంగిక విషయాలలో మేము జోక్యం కల్పించుకోము. ఒకే ఒక రాష్ట్రం ఏర్పడే వీలుంటే తెలంగాణా ప్రజల హక్కులను, శ్రేయస్సును తప్పక మేము కాపాడగలము. దోపిడీకి గురికాని తెలంగాణా భాగాన్ని మేము దోచుకోదలచడము లేదు. మిమ్మల్ని వినియోగించుకొని మేము లాభపడ దలచడం లేదు. శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా, రాయలసీమ, సర్కార్ జిల్లాల మధ్యవలె, ఆంధ్ర, తెలంగాణాల మధ్య కూడా ఒప్పందానికి రావచ్చు. ఉన్నత పదవులలోను, సాధారణ పదవులలో కూడా తెలంగాణా ప్రజలకు మూడు వంతులు రిజర్వేషన్ ఉండాలి. ప్లానింగు, అభివృద్ధి విషయాలలో కూడా తమ మూడేళ్ల సరాసరిలెక్కల్ను గమనిస్తూ, హైదరాబాదుకు తగు ప్రాముఖ్యము ఇవ్వబడగలదు. మీ సమస్యలను ఆంధ్ర ప్రజలు అర్థంచేసుకోగలరని మీకు సలహా యిస్తున్నాను. ఈ రెండు విషయాలలో జాగ్రత్తపడినట్లయితే, ఉభయ ప్రజల మధ్య పరస్పర సాన్నిహిత్యం పెరుగగలదు."

తుదకు ది. 20—2—1956 తేదీన ఢిల్లీలో జరిగిన యొప్పందముపై ఆంధ్ర మంత్రులు శ్రీయుతులు 1. బి. గోపాలరెడ్డి, 2. నీలం సంజీవరెడ్డి, 3. గౌతు లచ్చన్న, 4. అల్లూరి సత్య నారాయణ రాజుగారలును, హైదరాబాదు మంత్రులలో 1. బి. రామకృష్ణరావు, 2. కె. వి. రంగారెడ్డి, 3. [illegible]రెడ్డి, 4. జె. వి. నరసింగరావు గారల సమ్మతులున్నట్లు లగపడును. వీరిలో శ్రీ గోపాలరెడ్డి, బి. రామకృష్ణారావుగారలు ఉభయ రాష్ట్రముల ముఖ్యమంత్రులు. శ్రీ అల్లూరి, శ్రీ జె. వి. నరసింగరావు గారలు ఉభయ కాంగ్రెసు సంఘములకు అధ్యక్షులు.

ఈ రీతిగా ఏర్పడిన "ఆంధ్రప్రదేశ్" లో అప్పటి నాయకులు ఢిల్లీ అధికారుల పర్యవేక్షణ క్రింద కేంద్ర ప్రభుత్వ సమ్మతితో కొంత వరకు పార్లమెంటు ఆమోదముద్రతో, నిర్ణీతమైన ఒప్పందపు షరతులు అమలు పరచబడవలెనా ? లేదా ? అనునదే యిప్పటి ప్రశ్న. ఇందు ప్రభుత్వ నిర్వహణములో కొన్ని "లోపములు" జరిగినవని మన ముఖ్యమంత్రియు, అఖిలపక్ష సభయు నంగీకరించిరి. కోర్టు తీర్పునకు బద్ధులమై ఆ లోపములను సవరించుటకై రాష్ట్ర ప్రభుత్వ మిప్పుడు బద్ధకంకణమై యున్నది. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రాంతీయ ప్రజలు ఎట్టి వైఖరి నవలంబించవలెనో పూహించుకొనుటకు పాఠకులకే వదిలివేయుట మంచిది. కాని, ఆడితప్పినారను అపఖ్యాతి మాత్రము ఆంధ్రు లెవ్వరికినీ వలదు. వలదు. ముమ్మాటికినీ వలదని నా అభిప్రాయము.

శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు

చిత్రజగత్తు

'రంపపుపొట్టుతో పంచదార చెయ్యవచ్చుట !'

'అది తర్వాత చేద్దురుగాని.... నిన్న తెచ్చిన కోటా పంచదార మైదారవ్వతో చేసినట్టుగా వుంది....చూశారా?......'

పాకిస్థాన్‌లో శాంతి భద్రతల స్థాపనకు ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 4: పాకిస్థాన్‌లో శాంతి స్థాపనలో ప్రజలు సహకరించాలని ప్రధాన ప్రతిపక్షం నాయకులు విజ్ఞప్తి చేసినట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటించింది. పాక్ పార్లమెంటులో ప్రతిపక్షం నాయకుడు నూరల్ అమీన్ ఒక ప్రకటనలో శాంతి పరిస్థితులు నెలకొల్పవలసిన బాధ్యత ప్రజలపై కూడా కలదని అన్నారు.

దేశ సమస్యల పరిష్కారానికై తగిన అనుకూల వాతావరణం నెలకొల్పవలసిందని ప్రతిపక్ష నాయకులయిన నవాబ్‌జాదా నసరుల్లాఖాన్, చౌదరి మహమ్మద్‌ఆలీముంతాజ్‌దౌలత్ ఆనా, ఆనంద్‌మేలామవుదూది, మొదలై నాయకులు సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఇటీవల ఆందోళనలో నష్టపోయిన ప్రజలకు సహాయం చేసే నిమిత్తం ఢాకాలో ఒక సహాయ కార్యక్రమం కమిటీ ఏర్పాటు చేశారు. దీనికి కన్వీనర్ షేక్ ముజిబ్—అల్—రహమాన్.

పశ్చిమ పాకిస్థాన్‌లోని కొన్ని నగరాలలో తపాలా పనివారు ఉదయం నుండి సమ్మె ప్రారంభించారు. వీరందరు అధిక వేతనాల కొరకు ఆందోళన సాగిస్తున్నారు.

వియత్‌కాంగ్‌కు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 4: దక్షిణ వియత్నాంతో కమ్యూనిస్టులు పట్టణాలపై దాడులు విరమించని పక్షంలోరాజకీయ సైనిక రంగంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసివస్తుందని అమెరికా విదేశాంగశాఖమంత్రి రోజర్స్ నేడు తీవ్ర హెచ్చరిక చేశారు. వియత్నాం నగరాలపై దాడులు కొనసాగింపు తీవ్ర పరిణామాలకు దారితీయగలదని స్పష్టం చేశారు.

వియత్‌కాంగ్ గెరిల్లా నిన్న ప్రయోగించిన రాకెట్లు పసిపిల్లల ఆస్పత్రి సమీపంలో పడినవని, విప్లవ ఎట్టి సైనిక ప్రయోజనాలను కాంక్షించకుండా దాడులు సాగించడం వల్లవియత్‌కాంగ్ గెరిల్లాలకు ఎట్టి ఉపయోగం ఉండదనిరోజర్స్ వివరించారు.

వాషింగ్టన్, మార్చి 4: ఏప్రిల్‌నెలలో 50 వేల టన్నుల తెల్లగోధుమలను ఇండియా ఖరీదు చేయడానికి అమెరికా అనుమతించిందని వాషింగ్టన్ అధికారులు ప్రకటించారు.

లేఖలు :

ములుగుతాలూకా ప్రాంతంలో నీటి ఎద్దడి : రిగ్గులకై విజ్ఞప్తి

ఆర్యా, వరంగల్లుజిల్లా ములుగు తాలూకా ప్రాంతంలో నీటికరువు ఏర్పడింది. ములుగుగ్రామంలో త్రాగుటకునీరులేక బావులు ఎండిపోయి, ప్రజలు చాలాబాధలు పడుతూ వున్నారు. ములుగు గ్రామమేగాక, బండారుపల్లి నర్సాపూర్, కేసవాపూర్, బుద్ధారం, మదనపల్లి, దేవరగిరిపట్నం కాసిందేవిపేట మొదలగు గ్రామాలలో నీటికోసం ప్రజలు, పశువులు నానా అవస్థలపాలు కావలసివచ్చుచున్నది.

ఈ ప్రాంతములో పర్యటించుటకు గౌరవనీయులైన రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజుగారువచ్చి యీ ప్రాంతపునీటి ఎద్దడి చూచి కేవలం ఆకాశముమీదనే ఆధారపడుటకంటే, భూ గర్భజలములను (పాతాళగంగ) వినియోగించుకొంటే బాగుగావుండునని అన్నారు. అట్టిభూగర్భజలముపైకి తెప్పించుటకు అనేక రిగ్గుయంత్రము ఆంధ్ర ప్రభుత్వమువారు తెప్పించుచున్నారని పత్రికలద్వారా విన్నాము. కానీయింతవరకు యీ ప్రాంతమునకు నీటి వసరులు సమకూర్చుటకు ప్రయత్నముచేయలేదు. కనీసం ఒక రిగ్‌యంత్రమునైనను ములుగుప్రాంతమునకు మంజూరుచేయలేదు. ఈ ములుగు తాలూకా ప్రాంతములో అనేకసారవంతమైన సభూములు నీటివసరులులేక పంటలు పండించుటకు అవకాశంలేక, శ్రీవారి ఆదేశమునను సరించి అనేకమంది రిగ్గుబావులు త్రవ్వించుకొనుటకు బి. డి. వో. పి. ఎస్. ములుగువారికి దరఖాస్తులు కూడ యిచ్చియున్నారు. కాని దానిపై ప్రభుత్వమువారు ఏమిచర్య తీసుకొన్నారో తెలియదు. కావున ప్రభుత్వమువారుదయతలంచి వెంటనే ములుగు ప్రాంతమునకు కనీసం రెండురిగ్గుయంత్రములు పంపించి, యీ నీటికరువునుండి ప్రజలను రక్షించవలసిందిగా మనవిచేయుచున్నాను.

డాక్టర్ వి. గుండమూర్తి, ములుగు.

తిరువూరు తాలూకాలో నీటి కొరత

ఆర్యా, తిరువూరు తాలూకాలో నాలుగు సంవత్సరములుగా వర్షాలు లేక దుర్భిక్షానికి గురిఅవుతున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ సంవత్సరం దుర్భరపరిస్థితులు తప్పుకోవడం దుర్లభంగా వుంది. ముఖ్యముగా గ్రామాల్లో త్రాగే నీరులేక కటకటలాడి పోవుచున్నారు. బావులన్నీ దాదాపు వట్టిపోయినవి. పూడుక తీయించినా ఫలితం శూన్యంగా వుంది. కొన్నిగ్రామాల్లో ప్రజలు ఒకటి ఒకటిన్నరమైలు వెళ్ళి నీరుతెచ్చుకుంటున్నారు. అదీ అంతంత మాత్రంగానే వుంది. ఈ పరిస్థితులు యిలాగే పక్షంరోజులుసాగితే వలసలు ప్రారంభ మవుతాయనేభయం కలుగుతున్నది. ఇది యిలావుండగానే గోరుచుట్టుపై రోకటిపోటుగా అప్పుడే అగ్నిప్రమాదాలు ఎక్కువయ్యాయి. తిరువూరు, రాజుగూడెం గ్రామాల్లో యాభై యిండ్ల వరకు పరుశురామ ప్రీతి జరిగింది. ఇంకా వివిధ గ్రామాల్లో చెదురు ముదురుగా ప్రమాదాలు జరిగాయి. ఫిబ్రవరి నెలలోనే పరిస్థితులిలావుంటే ఏప్రియల్, మేనెలల నెలా తట్టుకోవాలో అనూహ్యంగా వుంది. కాన ప్రభుత్వం వారు వెంటనే సత్వర చర్యలు తీసికొని రిగ్గులు, పవర్ డ్రిల్లు—మొదలైనయంత్రాలద్వారాను బోర్లు వేయించడం రాతిప్రదేశం కావడంవల్ల రాతిని తొలిచే యంత్రాలద్వారా బావులు లోతుచేయించి నీటిసరఫరా జరిగేటట్లు చేయాలి. అగ్నిప్రమాదాల నివారణకు తాత్కాలిక ప్రాతిపదికపై ఫైర్ యింజను తిరువూరులో వెంటనే నెలకొల్పాలని మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాను.

కె. పి. వి. రాఘవరావు
(అధ్యక్షులు, పంచాయితీ సమితి, తిరువూరు)

'ప్రత్యేక తెలంగాణం దక్షిణ పాకిస్తానమా?' కరుణశ్రీ కవితపై వ్యాఖ్య

ఆర్యా, 1969 ఫిబ్రవరి 18వ తేదీ ఆంధ్రప్రభలోకరుణశ్రీగారి గేయంచూశాను. "ప్రత్యేక తెలంగాణం" "దక్షిణపాకిస్తానం" అన్నారువారు. కాని 'కరుణశ్రీ'గారు అనుకుంటున్నంత క్రూరులు కాదు తెలంగాణావారు. వారిలోనూజాతీయాభిమానాలువున్నాయి.వారేమీ పాకిస్తానుకు తొత్తులుకారు. హిందూ—ముస్లిం మతాల మేలుకలయిక తెలంగాణం. మహాకవి అయినవారే ఇలావ్రాయుడం ఆంధ్రదేశమే విచారించవలసిన విషయం. కవిత్వంకోసం కానివాటిని సృష్టించడం కవిలక్షణం కాదు. ఒకవేళ ప్రత్యేక తెలంగాణమే వున్నయెడల (పాపం శమించుగాక) ఆనాడు ఇరు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణాలో శాంతియుత సంఘజీవనం వెలయగలదు.తెలంగాణాలో భారత దేశాభిమానం వున్న హిందువులు, ముస్లిములు వున్నారు. అంతేగాకుండా నేడు తెలంగాణాలోవున్న హిందూ ముస్లిం లను చూస్తే వారి సోదరత్వానికి ఆశ్చర్యపడకపోరు. కరుణశ్రీగారు తెలంగాణానే పాకిస్తాన్‌గా వర్ణించారు. ఇంకేం రాయగలను. ఇది ప్రతి తెలంగాణా వాడి గుండెల్లో అగ్నిమంటలు రేకెత్తిస్తుంది. దేశ ఐక్యతకు పాటుపడవలసిన కవులు ఇల్లాంటి భావనలు వెలిబుచ్చడం మంచిదికాదు.

డి.వి. కృష్ణమాచార్యులు,
సూర్యాపేట, నల్గొండజిల్లా

ప్రధానివద్దకు ఆంధ్ర ఉద్యోగుల ప్రతినిధివర్గం

సర్వీసులలో హామీల సమస్యపై చర్చలు జరపాలని సమన్వయ సంఘ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 4 : రాష్ట్ర ప్రభుత్వం అవతలి వారిని సంతృప్తిపరచే లొంగుబాటు విధానం అనుసరించడమే రాష్ట్రంలో ప్రస్తుత విషమ పరిస్థితికి పూర్తిగా కాకున్నా, చాలావరకు కారణమని, ఆ విధానమే తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రభుత్వానికి గల కీర్తిని భగ్నం చేసిందని రెండున్నర లక్షలమందికి ప్రాతినిధ్యం వహించే ఆంధ్ర ఉద్యోగుల సమన్వయ సంఘ సమావేశం నేడు విమర్శించింది.

సమావేశానంతరం వెలువరించిన ఒక ప్రకటనలో భాషా ప్రయుక్త రాష్ట్రావ్యవస్థనే శంకించవలసివస్తున్నదని, ఆంధ్రవ్యతిరేకోద్యమంలో ప్రత్యేక తెలంగాణానినాదం తలెత్తిందని, ప్రజానాయకులు ఆలస్యంగానైనా ఇట్టివేర్పాటు దోరణులను ఖండించినప్పటికీవిశ్వాసాన్ని పునరుద్ధరించడానికిది చాలదని అన్నారు.

రాష్ట్ర సమైక్యతా రక్షణ, సర్వీసులలో ముఖ్యంగా రాష్ట్ర సర్వీసులలో సమైక్యత అవసరాన్ని గురించి తెలియ జెప్పడానికి ప్రధాని వద్దకు, కేంద్ర హోంమంత్రివద్దకు ప్రత్యేక ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఈ సమావేశం నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగాల రక్షణలు అనేవి కేవలం పాలనకు సంబంధించిన విషయాలేగాని, రాజకీయ సాధనాల ద్వారా అవి పరిష్కారం కావు. అయినా ఉద్యోగుల హక్కుల ఆందోళన అన్ని అవధులను అధిగమించి రాజకీయ చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ఉదాశీనవైఖరిని చూచుకొని లక్షమంది పైగా ఆంధ్రులు తెలంగాణావారి ఉద్యోగాలలో తిష్ట వేశారని గౌరవానికి హానికరంగా కొందరు ప్రసంగాలు చేస్తున్నారు. ఆంధ్రులను త్రిప్పి పంపడానికి జరిగిన హింసాకాండను విచారించి చూస్తే అది అనుకోనకుండా జరిగింది కాదని, ఒక పథకం ప్రకారం జరిగిందని తెలుస్తున్నది. ఇటి నేరాలు జరిగినా ఈ సంఘటనలపై విచారణ జరపాలన్న ప్రజల కోర్కెను ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తున్నదని ఆ ప్రకటనలో అన్నారు.

1956 పెద్ద మనుషుల ఒప్పందం రాష్ట్రంలో అప్పటి పరిస్థితులను బట్టి ఏర్పడింది. ఒప్పందం కుదిరి 12 సంవత్సరాలైంది. రాష్ట్రంలో ఎంతో ఆర్థిక, సాంఘికపరిణామాలువచ్చినా, భావసమైక్యతావశ్యకతను కాదని ఇంకా ఆ ఒప్పందం గురించి ప్రస్తావించడం వింతగా ఉంది. జనసంబంధశాఖ ప్రకటించిన వివరాలు చూస్తే గత 12 సంవత్సరాలలో తెలంగాణాప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని తెలుస్తున్నది.

వెనుక బడిన తనమే రక్షణలకు, రిజర్వేషన్లకు అవసరమైతే అది కేవలం తెలంగాణాకే పరిమితం కాదు. ఆంధ్రలోని రాయలసీమ, విశాఖ, శ్రీకాకుళం ప్రాంతాలుకూడా వెనుకబడినవి. వెనుకబడినతనం ఎక్కడున్నా దాన్ని రూపుమాపవలసిందే. ఇందుకు వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి నిర్మాణాత్మక పథకాలు తోడ్పడుతవిగాని, ఒక పక్షం వారికిచ్చే హామీలవల్ల లాభంలేదు అని ఆ ప్రకటనలో అన్నారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా, ఉపాధితో జీవించే హక్కు ప్రజాస్వామ్య నాగరికత సమాజంలో అత్యవసరమని ఆ ప్రకటనలో అన్నారు.

ప్రభుత్వోద్యోగాలతో ఎట్టి సంబంధంలేని ప్రాంతీయ సంఘం ఉద్యోగులలో ఒక వర్గాన్ని బలపరుస్తున్నది. ఎవరి అండలేక, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురియై నిరాశకు గురి అయిన ఆంధ్ర ఉద్యోగులు, తమ న్యాయ బద్ధమైన హక్కుల రక్షణను సమైక్య కృషి ద్వారా మాత్రమే సాధ్యమని ఇపుడే గుర్తిస్తున్నారని ఆ ప్రకటనలో అన్నారు.

పరిస్థితిని అంతా దృష్టిలో వుంచుకొని ఉద్యోగాల హామీల కొనసాగింపు రాష్ట్రఐక్యతకు, పాలనలో ప్రతిభకు హానికరమని, ఒక వేళ ఆ హామీలను పొడిగించవలసి వస్తేనాటిని హర్యానాలో వలె రాష్ట్రం అంతటికీ వర్తింపచేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

గ్రహబలం

6-3-69 గురువారం

ఫాల్గుణ—బహుళవిదియ పగలు సుమారు 10—20 వరకు ఆపైన తదియమంచిది. గండనామయోగం మంచిదికాదు. హస్త నూతన కార్యాచరణ — వస్త్రధారణ—పశ్చిమ దిశ ప్రయాణములకుశుభం. దక్షిణదిశ ప్రయాణములకు సూర్యోదయకాలమునుండి గం 8 ని 48 కలవినకాలం వారశూల. ఆపైన మంచిది. వర్జ్యం, దుర్ముహూర్తం గమనించాలి.

మేషం: సాధారణ కార్యక్రమాలు అనుకూలంగానేవుంటాయి. మానసికశాంతి లోపించినా వృత్తి వ్యాపారాలు ఫలిస్తాయి. బంధువులసమాగమం. శత్రుజయం.

వృషభం: తీవ్రమయిన ఆలోచనలు. కవులకు రచయితలకు నూతనభావాభివృద్ధి. విజ్ఞాన దర్శనం. గృహమందు శుభసంతోష కార్యక్రమాలు. పుణ్యకార్యాచరణం.

మిథునం: స్థిరచరాస్తుల ఆర్జనకుసూచన. వృత్తి వ్యాపారమూలకలాభం. కళత్రంతో గృహవాతావరణమున అభిప్రాయభేదాలు, చికాకు. భోజనసౌఖ్యం. బంధుదర్శనం.

కర్కాటకం: విజయవంతమయినకాలం. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. వ్యాపారవృత్తులలో అధికలాభార్జన. వ్యవహారజయం. పరాక్రమంచూపి కీర్తిపొందేయోగం.

సింహం: శుభ సంతోష కార్యక్రమాలు. విందు వినోదాలు. బంధుమిత్ర సమాగమం. సత్కాలక్షేపటనం. మహాపురుష దర్శనం. ధర్మకార్యాచరణ. సంఘగౌరవం.

కన్య: వృత్తిఉద్యోగలాభం. దైవపుణ్యకార్యాలు. శుభకార్యాలలో పాల్గొనుట. యాత్రాసిద్ధి. సభాగౌరవం. సంగీత సాహిత్య వినోదకాలక్షేపం. స్త్రీవర్గానుకూలత. ఆరోగ్యం మాత్రంబాగుండదు.

తుల: వృత్తి ఉద్యోగ వ్యవహారాలలో ఎగుడుదిగుడులు. ప్రయాణములు—యాత్రలు సిద్ధిస్తాయి. పుణ్య ధర్మ కార్యాచరణ—వ్యయం. జ్ఞానజిజ్ఞాస.

వృశ్చికం: వృత్తి వ్యాపారములలో లాభార్జన. అదృష్టంకలసివచ్చేరోజు. నూతనవస్తు వస్త్రసంపాదన. విలాసజీవనం. శుభ సంబంధ వ్యయాధిక్యత. దైవ దర్శనం. విందులు.

ధనస్సు: వృత్తిఉద్యోగ వ్యవహారాలలో శ్రమాధిక్యత—ఆటంకాలు — అభిప్రాయభేదాలు. కాని సంఘంలో గౌరవం. కుటుంబసౌఖ్యం. బంధుమిత్ర సమాగమం. కీర్తి.

మకరం: కళత్రవర్గానుకూలత, మృష్టాన్న భోజనం. దైవ దర్శనం. సత్కథా శ్రవణం. శుభకార్యాలోచన. విద్యావిజ్ఞానశాస్త్ర ప్రసంగం. ఉదారభావ పరంపరాలోచనలు.

కుంభం: ప్రయాణములుచేయవచ్చు. అకాలమయినా మృష్టాన్నభోజనం. మధుర పదార్థ భక్షణం. వృత్తి వ్యవహారాలలో అనుకూలతతక్కువ. ధనలోపంరాదు. పూర్వాభాద్రవారికి జాగ్రత సూచన.

మీనం: కళత్ర ఆరోగ్య లోపం. పుత్రవర్గ అనుకూలత. పేరుప్రఖ్యాతులవాప్తి. కార్యములలో ఆటంకములున్నా శ్రమానంతరఫలితసూచన. భోజనసౌఖ్యం. దైవ దర్శనం. విలాసజీవనం.

తెలంగాణా రక్షణల అమలు

హైదరాబాద్ ఉపాధ్యాయ యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 4: రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ హైదరాబాద్ నగరం శాఖ కార్యవర్గం నేడు యిక్కడ యూనియన్ అధ్యకుడు శ్రీ సి. రామచంద్రారెడ్డి అధ్యక్షతను సమావేశమై తెలంగాణాప్రాంతం ఉద్యోగుల సర్వీసెస్‌కుసంబంధించిన రక్షణలను సక్రమంగా అమలు జరిపి, ఉద్యోగుల భయసందేహాలను తొలగించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

జనవరి 21వ తేదీనాటి జి. ఒను అక్రమాల జరపవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూతెలంగాణా ప్రాంతంలో అదనపు ఉద్యోగాల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఒక తీర్మానం చేసింది.

అదనపు ఉద్యోగాల ఏర్పాటు, పరిపాలన నిర్వహణకు యిబ్బంది కలిగించగలదని అన్నది.

తెలంగాణాలో ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయులు చాలినంతమంది లేరన్న వాదం సరియైనది కాదనీ, అది ప్రజలలో అపోహలు కలిగించడానికే ఉద్దేశించబడిందనీ కూడా కార్యవర్గం అన్నది.

సీతాఫలమండి హైస్కూలు ఆవరణలో పోలీసులు ఉపాధ్యాయులపై అత్యాచారం జరపడాన్ని కూడా కార్యవర్గం ఖండించింది.

బంద్‌కు హైకోర్టు న్యాయవాదుల ఖండన

హైదరాబాద్, మార్చి 4: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘం నిన్న అసాధారణ సర్వసభ్య సమావేశంజరిపి తెలంగాణా బంద్‌ను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. వేర్పాటుదోరణులపట్ల సమావేశం నిరసన తెలియజేసింది. బంద్‌ను, వేర్పాటు దోరణులను ఖండిస్తూ తీర్మానాలు ఆమోదించాలని నగరంలోనూ, వివిధ జిల్లాలలోనూ గల అడ్వొకేట్లకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

కరీంనగర్‌లో మహిళా కళాశాల ఏర్పాటుకు యత్నాలు

కరీంనగర్, మార్చి 4: పాఠశాలలు సక్రమంగా నిర్వహింపబడేట్లు చేయడానికి కనీసం మూడునెలలకొక పర్యాయమైనా పాఠశాలల కమిటీ కరీంనగర్‌లో సమావేశం కావడానికి నిర్ణయించినట్లు జిల్లాకలెక్టర్ శ్రీ ఎల్. మాల కొండయ్య అన్నారు.

జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ జియావుద్దీన్ పోలీసుసూపరింటెండెంట్ శ్రీ ఆర్. కె. మునిస్వామి, శ్రీ ముకుందలాల్ మిశ్రా, శ్రీ బి. వెంకన్న, శ్రీ కె. సుధాకరరావు, శ్రీ పి. వి. కృష్ణారెడ్డి, శ్రీ బి. భూపతి, శాసనసభ్యుడు శ్రీ బి. రాజారాం, కరీంనగర్ జిల్లావిద్యాశాఖాధికారి, ఆర్. డి. ఒ. లు సభ్యులుగా కరీంనగర్‌లో వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఒక మహిళా కళాశాలను నెలకొల్పడానికి కృషి చేసేందుకు ఒక అడ్హాక్‌కమిటీ నెలకొల్పబడినట్లు కలెక్టరు తెలియజేశారు. (మ. వి)

మధ్యప్రదేశ్ గవర్నరు విశాఖపట్నం పర్యటన

హైదరాబాద్, మార్చి 4: మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి మార్చి 6 వ తేదీన మధ్యాహ్నం 1—50 గంటలకు రైలులో మద్రాసునుంచి వాల్తేరుకు వచ్చి, మార్చి 8 వ తేదీ ఉదయం 9 గంటలకు కారులో జగదల్పూర్ వెళ్తారు.

వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతంలో ఉగ్రవాదుల కార్యకలాపాలు

ప్రభుత్వానికి శ్రీ హీరాలాల్‌మోరియా హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతంలో ఉగ్రవాద కమ్యూనిస్టులు పాతికమందికి పైగా వరంగల్ నుండి వచ్చి, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారనీ, తుపాకులు ధరించి, తిరుగుతూ, ప్రజలను భయపెడుతున్నారని శ్రీ హీరాలాల్ మోరియా (ఎం.ఎల్.సి) నిన్న తెలిపారు. కొండల మీద గ్రామాలైన పెనుమూరు, పెనుగోలు మొదలగు ప్రదేశాలలో ఉగ్రవాద కమ్యూనిస్టులు తిరిగి, కోయలను భయపెట్టి, తమ వైపు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారనీ, వీరికి బస్తరు జిల్లాలోని ఉగ్రవాదులతో కూడా సంబంధాలున్నట్లు తెలుస్తున్నదని ఆయన తమ ప్రకటనలో సూచించారు.

అటు కరీంనగర్ జిల్లా మంథెన, మహాదేవపురం తాలూకాలలో వంద గ్రామాలను పైగా హస్తగతం చేసుకొని కూర్చొన్నటు, వాటిలో వీరు స్వంత పరిపాలనను సాగిస్తున్నట్లు కూడా చెప్పుకుంటున్నారని అక్కడ నుండి శ్రీకాకుళం, పార్వతీపురం, తాలూకాలలోని తిరుగుబాటు ప్రాంతాలకు నూగూరు తాలూకా, బస్తరు మీదుగా వెళ్ళు మార్గం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నదని శ్రీ మోరియా చెప్పారు.

ప్రభుత్వం రిజర్వు క్యాంపు పోలీసు, పీరార్లలో ఉన్నంత కాలం వీరి అలజడి లేదు. ప్రభుత్వం క్యాంపును తీసివేసినప్పటి నుండి మళ్ళీ పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నది. గనుక ప్రభుత్వం వెంటనే తగిన చర్యను తీసుకొని పోలీసు క్యాంపులను ఈ ప్రాంతంలో ఏర్పాటు కావించని పక్షాన ఈ ప్రాంతం కూడా పార్వతీపురం ఏజెన్సీలా మారే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

గుత్తివాడ గ్రామంపై గిరిజన గుంపుల దాడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కురుపాం పోలీసు స్టేషన్ క్రింద చేరివున్న గుత్తివాడలోని ఇద్దరు గ్రామస్థుల ఇళ్ళపై నేటి తెల్లవారు జామున 100 మంది గిరిజనులు దాడి జరిపి వంటసామగ్రితో సహా రు 1100 విలువచేసే ఆహారధాన్యాలను లూటీచేసి ఎత్తుకు పోయినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

రెండు సవరణబిల్లులకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 4: రాజ్యసభ నిన్నటి సమావేశంలో వాక్ఫు ఆస్తి సవరణబిల్లును, లిమిటేషన్ సవరణ బిల్లును కొంతసేపు చర్చించిన పిమ్మట ఆమోదించింది. ఈరెండు బిల్లులకు సంబంధించిన ఆర్డినెన్సులు గత సంవత్సరమే జారీ అయినవి.

అక్రమ స్వాధీనంలో వున్న వాక్ఫు ఆస్తులను అధీనం చేసుకోడానికి గడువును 1970 డిసెంబరు 30 వరకు పొడిగించడానికి మొదటి సవరణబిల్లు ఉద్దేశించబడింది.

ముఖ్యమంత్రి ప్రతిపాదనకు: శ్రీ చొక్కారావు సమర్థన

హైదరాబాద్, మార్చి 4: [illegible] సభ ఉపఎన్నికకు అభ్యర్థిగా శ్రీ ఎం. [illegible] పేరును ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించగా, ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు బలపరిచారు.

(తొలివార్త రెండవ పేజీలో)

కరీంనగర్‌లో 144 సెక్షన్

కరీంనగర్, మార్చి 4: కరీంనగర్ పట్టణంలో తెలంగాణా బంద్ సందర్భంగా 144 సెక్షన్ విధించారు. పట్టణంలోని కాలేజీలు, హోటళ్ళు, దుకాణాలు, థియేటర్లు అన్నీ మూసివేశారు.

రాష్ట్రబడ్జెట్‌పై కొన్ని విమర్శలు

శ్రీ అన్నదాత మాధవరావు

హైదరాబాదు, మార్చి 4: అసెంబ్లీలో జనసంఘ్ పక్షం నాయకుడు శ్రీ అన్నదాత మాధవరావు మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్ సవాలత లేకుండా కృత్రిమంగాను అమలుజరపడానికి వీలుకానిదిగా ఉన్నదని వ్యాఖ్యానించారు. ఇందులో చెప్పుకోదగ్గ విషయాలు ఏవీలేవని. అసలు ఈ బడ్జెట్ సమర్పణే రాజ్యాంగవిరుద్ధమైనదని పేర్కొన్నారు.

శ్రీ వావిలాల

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పోచంపాడు ప్రాజెక్టుకు నామమాత్రం గ్రాంటునైనా కేటాయించకపోవడంపట్ల విచారం ప్రకటించారు. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పరిస్థితిని ప్రస్తావించక పోవడాన్ని శ్రీ వావిలాల విమర్శించారు.

శ్రీ బి. నిరంజనరావు

బడ్జెట్ నిరాశాజనకంగాను, నిస్పృహ కలిగించేదిగా ఉన్నదని శ్రీ బి. నిరంజనరావు [illegible] అన్నారు. ప్రస్తుతంగల ఆయకట్టు అభివృద్ధిని గూర్చి ఎట్టి ప్రస్తావనా ఇందులో లేదని ఆంధ్రలో మద్యనిషేధం రద్దునుగూర్చి బడ్జెట్ ప్రసంగంలో లేదని తెలంగాణా మిగులు నిధులు ఆంధ్రలో ఖర్చు చేయడంపై ఇంత ఆందోళన జరిగినా వివేకోదయంకాలేదని అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) బడ్జెట్‌లో అంకెలు అసహజంగా నున్నవని ప్రణాళికకు ఆయేఖర్చు, ఇతర ఖర్చులు చూపించలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికలను అవకాశంగా తీసుకుని సైకిల్‌పన్ను రద్దు చేశారని ఆమె అభిప్రాయపడ్డారు.

తూర్పు పాకిస్తాన్‌లో పూర్తి హర్తాళ్

న్యూఢిల్లీ, మార్చి 4: తూర్పు పాకిస్తాన్ అంతట నేడు హర్తాళ్ జరిగింది. ఢాకాలో అన్ని వ్యాపారసంస్థలు మూసివేయబడ్డాయి. బళ్ళరాకపోకలు నిలిచిపోయాయి.

మధ్యాహ్నం రెండుగంటలపిమ్మట బస్సులు, ఇతర శకటాలు తిరగవచ్చునని విద్యార్థి కార్యాచరణసమితి నిన్ననే సూచించింది.

చిట్టగాంగ్‌లోను, ఇతర పట్టణాలలోను విద్యార్థులు తెలిపిన 11 కోర్కెలకు అనుకూలంగా ఊరేగింపులు జరిగాయి.

చిట్టగాంగ్‌లో నేటిసాయంత్రం బహిరంగ సభ కూడా జరగబోతున్నది.

రాయలసీమ సదస్సు తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వంలో మార్పు అవసరమని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల విజ్ఞప్తులను కేంద్రం పెడచెవిని పెడుతున్నదని ఆరోపించారు. బ్యాంకులు పరిశ్రమలకు తప్ప, వ్యవసాయాభివృద్ధికి ఋణాలు ఇవ్వడంలేదు అన్నారు.

రాష్ట్ర పారిశ్రామి కాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి ప్రసంగిస్తూ నాగరకతగల ఏ ప్రభుత్వ మయినప్పటికీ వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి ప్రయత్నించ గలదని, స్వాతంత్ర్యం వచ్చిన 21 సంవత్సరాల తర్వాత కూడా ప్రస్తుత ప్రభుత్వం చేతులు ముడుచుకుని ఉన్నదని ఆరోపించారు. 'రాష్ట్ర ప్రభుత్వం ఇంతకాలం అనవసరమైన వృథా ఖర్చు తప్ప మరేమీ కాదు'' అని అన్నారు శ్రీ బసిరెడ్డి.

తెలంగాణామార్గంలోరాయలసీమ

'ప్రజలు వీధులలోకి వచ్చి ఆందోళన చేసినప్పుడే ప్రభుత్వం ఏదో కొంత చేయగలమని ముందుకు రావడం మామూలయింది. తెలంగాణా రక్షణల విషయంలో ఇదే జరిగింది. రాయలసీమ ప్రజల ఇబ్బందుల నివారణకై ప్రభుత్వం సకాలంలో తగిన చర్యలు తీసికోని పక్షంలో రాయలసీమలోకూడా ఇట్టి పరిస్థితినే ప్రభుత్వం ఎదుర్కోవలసి వస్తుంది అని బసిరెడ్డి హెచ్చరించారు.

తెలంగాణాలో ఆంధ్ర ఉద్యోగుల సంఖ్య 4000 నుండి 10000 వరకు ఉండగలదని పేర్కొంటూ రానున్న పరిణామాలను లెక్కచేయకుండా అదనపు ఉద్యోగాలను సృష్టించ గలమని రాష్ట్ర ప్రభుత్వం హామీయిచ్చిందని శ్రీ బసిరెడ్డి విమర్శించారు.

భూగర్భ జలసంపద, భూమి పైనగల నీటిని ఉపయోగించడానికి తగిన మార్గాలను సూచించే నిమిత్తం నిపుణుల కమిటీని నియమించాలని శ్రీ బసిరెడ్డి సూచన చేసారు.

ప్రభుత్వ బాధ్యత

నిధులు లేవన్న సాకుచూపి రాయలసీమపట్ల బాధ్యత తీరిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడానికి వీలులేదని శాసనసభ్యుడు శ్రీ వల్లసుబ్బారాయుడు హెచ్చరిక చేశారు. అనావృష్టి, క్షామపరిస్థితులను తొలగించవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై కలదని అన్నారు.

రాయలసీమలో తరచు అనావృష్టితో ప్రజలు సతమతమవుతున్నారని, అక్కడ అభివృద్ధి సాధనకు శాశ్వత ప్రాతిపదికపై పథకాలు అమలు జరపడం ఒక్కటే మార్గమని సమావేశంలో చర్చలో పాల్గొన్న పలువురు స్పష్టం చేశారు.

సమావేశం చివర మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ రాయలసీమ అభివృద్ధికి ముఖ్యమంత్రి, మంత్రులు మాత్రమే బాధ్యులు కాదని, శాసనసభ్యులు, ప్రజలు అందరు బాధ్యులని స్పష్టం చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసికొంటున్నదని, అన్నారు.

రాష్ట్రంలో వరిపంట విస్తీర్ణం తగ్గుదల

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: 1968 నవంబరు నెలాఖరు నాటికి రాష్ట్రంలో మొత్తం 48,89,500 ఎకరాలలో వరిపంట వేసినట్లు అంచనా వేశారు. క్రిందటి సంవత్సరం ఇదేకాలంలో 64,11,400 ఎకరాలలో వరివేయడం జరిగింది. అంటే 24 శాతం తగ్గిందన్నమాట.

గుంటూరు, అనంతపురం జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలలోను ఈ తగ్గుదల కనిపించింది. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద అదనంగా కొన్ని ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యాలను విస్తరింపజేయడం వల్ల గుంటూరు జిల్లాలో 1968 నవంబరు నెలాఖరు నాటికి అంతకు ముందు సంవత్సరం కంటె పదిశాతం ఎక్కువ ప్రాంతంలో వరిపంట వేశారు. ఇదేవిధంగా అనంతపురం జిల్లాలో కూడా క్రిందటి సంవత్సరం కంటె 4 శాతం పెరిగింది. క్రిందటి సంవత్సరం అనావృష్టివల్ల దెబ్బతిన్నప్రాంతాలలో అనంతపురం జిల్లా ఒకటి.

మిగిలిన ప్రాంతాలలో వరిపంట పండే ప్రాంతం తగ్గిపోవడానికి జూన్ నెల నుండి ఆగస్టు నెలవరకు నైఋతి ఋతుపవనాలు సక్రమంగా లేకపోవడమే కారణమని తెలుస్తున్నది.

1968 సెప్టెంబరు నెలాఖరు వరకు 40.38 లక్షల ఎకరాలలో మాత్రమే వరి విత్తనాలు జల్లారు. అయితే సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో అన్ని జిల్లాలలోను వర్షాలు పడడం వల్ల మరికొంత ప్రాంతంలో నూడ్పులు జరిగాయి. తత్ఫలితంగా, ఖరీఫ్ వంట కాలం నాటికి మొత్తం 48.90 లక్షల ఎకరాలలో వరిపంట వేశారు.

1968 నవంబర్ నెలాఖరు నాటికి మిగిలిన ప్రాంతాలలో కంటె తెలంగాణా ప్రాంతంలో వరిపంట ముందు సంవత్సరం కంటె 45 శాతం తగ్గింది.

ఇదేవిధంగా వరి ఉత్పత్తి కూడా ఆంధ్ర ప్రాంతంలో 22 శాతం మేరకు, తెలంగాణా ప్రాంతంలో 59 శాతం మేరకు తగ్గింది.

కాకినాడ రేవు అభివృద్ధికి నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

మంత్రి తెలిపారు.

వెనుక ఎంతో ముందంజ వేసిన మచిలీపట్నం రేవు యిప్పుడు వెనుకబడి ఉండటం విచారకరమైన విషయమని, దీనిని రు. 125 లక్షలతో అభివృద్ధి చేయాలని నిపుణులసంఘం రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు దీనిని చతుర్థ ప్రణాళికలో చేర్చినట్లు శ్రీ నరసింగరావు చెప్పారు.

బందరురేవు అభివృద్ధి

కాకినాడ రేవుతోపాటు మచిలీపట్నం రేవును కూడా అభివృద్ధి చేయాలని కేంద్ర వర్కింగ్ గ్రూపునకు ప్రభుత్వం తెలియజేసినదని, రు. 77 లక్షల వ్యయంతో కొన్ని స్కీములను రాష్ట్ర ప్రణాళికలో చేర్చేనిమిత్తం వర్కింగ్ గ్రూపు ఎన్నిక చేసినదని చెప్పారు.

వీటిని మన ప్రణాళికలో చేర్చడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కూడా ఆయన అన్నారు.

కనీసం 10 లక్షల టన్నుల సరుకులను ఎగుమతి చేయడానికి వీలుగ కాకినాడ రేవును అభివృద్ధిపరచే నిమిత్తం ఒక పథకాన్ని రూపొందించామని, రు. 2.5 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఇందులో తలపెట్టామని చెప్పారు.

కృష్ణపట్నం రేవు విషయంలో కూడా కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నామని చెప్పారు. మచిలీపట్నం, కృష్ణపట్నం రేవులలో వాణిజ్యం పునరుద్ధరణ రెండు నెలల్లో జరిగే అవకాశం కనిపిస్తున్న దన్నారు. రేవులను వాణిజ్యానికీ, మత్స్య పరిశ్రమకూ అనువుగా అభివృద్ధి చేయడం అవసరమని పేర్కొంటూ, ఈ రెండు కార్యక్రమాలను సమన్వయ పరచ దలిచామన్నారు. మత్స్య పరిశ్రమ రేవుల అభివృద్ధికి కేంద్రం 100 శాతం గ్రాంటును ఇస్తున్నదని దీనిని అవకాశంగా తీసుకుని రు. 4 కోట్లతో చతుర్థ ప్రణాళికలో రేవులను అభివృద్ధి చేయడానికి రాష్ట్రం కేంద్ర సహాయాన్ని కోరినదని మంత్రి చెప్పారు. ఈ మొత్తం విడుదలై మత్స్య పరిశ్రమకు రేవుల అభివృద్ధిని చేపట్టడానికి ఎదురు చూస్తున్నామని చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో కాకినాడ, బందరు రేవులను మాత్రమే అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినా, పిలయినంతవరకు మిగిలిన అయిదు రేవులను కూడా అభివృద్ధి చేయడానికి ఆతృత చెందుతున్నామని, ఈ రేవుల సర్వేకు, పరిశీలనకు, బృహత్పథకం తయారుచేనకు ఏర్పాట్లు గావించామని చెప్పారు.

శ్రీ కొండపాటి పట్టాభిరామయ్య నిరాహారదీక్ష

హైదరాబాద్, మార్చి 4 : మాజీ శాసనసభ్యుడు, కమ్యూనిస్టుపార్టీ మాజీనాయకుడు శ్రీ కొండపాటి పట్టాభిరామయ్య ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కోరుతూ నేటి మధ్యాహ్నం పబ్లిక్ గార్డెన్సు ప్రవేశద్వారం సమీపంలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యే వరకు తాను మంచినీరు తప్ప ఇంకేమీ ముట్టనని శ్రీ పట్టాభిరామయ్య (58) నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు. ఆయన రేపటి నుండి మౌనవ్రతం ప్రారంభిస్తారని, తెలంగాణా ఫోరం సభ్యుడు శ్రీ ఇ. పద్మనాభన్ చెప్పారు. శ్రీ పట్టాభిరామయ్య కూడా ఈ ఫోరంలో సభ్యులుగా వుంటున్నారు.

[illegible]క తెలంగాణా రాష్ట్రం కోసం సాగించే పోరాటం "ధర్మయుద్ధ" మని తాము ప్రారంభించిన నిరాహారదీక్ష "[illegible]" శ్రీ పట్టాభిరామయ్య చెప్పారు.

రాజధానిలో నేడు...

శ్రీ చైతన్య గౌడీయమఠం : ఉర్దూ వీధి, పత్తర్‌ఘట్టి శ్రీ జగన్నాథమిశ్రా ఆవిర్భావోత్సవం, మ. 12 గం. ల నుండి సా. 4 గం. ల వరకు.

వేద అమృతసంధానమండలి: బ్రహ్మచారి కృష్ణ దత్తాజీ ప్రవచనం. గుజరాతీ ప్రగతి సమాజ్ విద్యామందిర్, బ్యాంకువీధి, రా. 8 గం. లకు.

ఇండో—జర్మన్ సాంస్కృతిక కేంద్రం: మాక్స్‌ముల్లర్ భవన్‌లో సా. 4 గం. లకు హసిఫ్, షహన్‌ల చిత్రకళా ప్రదర్శన.

బడ్జెట్‌లో కొన్ని ముఖ్య కేటాయింపులు

హైదరాబాద్, మార్చి 4: వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రు. 196.24 లక్షలు కేటాయించారు. ఇందులో రు. 100 లక్షలు వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్‌కు రాష్ట్ర వాటాగా ఇస్తారు. కేంద్రప్రభుత్వంకూడా ఇదే మొత్తాన్ని విరాళంగా యిస్తుంది. మిగిలిన రు. 50 లక్షలు వ్యవసాయ డైరెక్టరు, పథకాలకు, రు. 42.24 లక్షలు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సహకార సంఘాల రిజిస్ట్రారుకు కేటాయించారు.

చిన్న నీటివనరులు

చిన్న నీటివనరుల అభివృద్ధికిగాను చీఫ్ ఇంజనీరుకు రు. 260 లక్షలు కేటాయించారు. 1.20 లక్షలఎకరాలకు నీటిసదుపాయం కలుగచేయడానికి ఈపథకాలు ఉద్దేశింపబడినవి. 1969—70 లో రు. 15 కోట్లమేరకు రైతులకు ఋణాలనిచ్చి 11,53,400 ఎకరాల భూమిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తలపెట్టింది.

భూసార పరిరక్షణ పథకాలు 1969—70 లో 58.51 లక్షలు కేటాయించారు. 90,000 ఎకరాలలో ఈ పథకాలు చేపట్టి 12 ఎకరాలలో కాఫీ తోటలు వేయడానికి తలపెట్టారు.

పశుపోషణ

పశుపోషణ కార్యక్రమాలకు రు. 15 లక్షలు వేరుగా ఉంచారు. మెదక్ జిల్లా జహీరాబాద్‌లో 25 సబ్—యూనిట్లతో ఒక ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రాన్ని రు. 1.77 లక్షలతో ప్రారంభించడానికి ప్రతిపాదించారు. మేలిజాతి పశువుల ఉత్పత్తికి పెంటపాడు (పశ్చిమ గోదావరి)లో, శ్రీకాకుళం జిల్లాలో రెండు సేకరణ కేంద్రాలు నెలకొల్పడానికి పథకం రూపొందించారు. 60 కీలక గ్రామ బ్లాకులను నెలకొల్పుతారు. డైరీ, పౌల్ట్రీయ స్కీములకు రు. 55 లక్షలు కేటాయించారు.

అటవీసంపద

అడవులను అభివృద్ధి చేయడానికి రు. 42 లక్షలు కేటాయించి 3000 ఎకరాలలో ఆదాయాన్నిచ్చే మొక్కలు, 2500ఎకరాలలో వంటచెరకునిచ్చే మొక్కలు, 6878 ఎకరాలలో టేకు కలపనిచ్చే మొక్కలు, 100 ఎకరాలలో చందనపు మొక్కలు వేయడానికి తలపెట్టారు.

మత్స్యసంపదను అభివృద్ధి చేయడానికి 1969—70 సంవత్సరానికి రు. 30 లక్షలు కేటాయించారు. క్రమబద్ధమైన మార్కెట్లు అభివృద్ధి చేయడానికి, గ్రేడింగ్ శిక్షణాలు పెంచడానికి ఉత్పత్తిదారులకు మార్కెటింగ్‌ను గూర్చి తెలియచేయడానికి రు 3లక్షలు వేరుగా ఉంచారు.

సహకారం

సహకార రంగంలో రైతులకు యిచ్చే ఋణాలకు రు. 55 లక్షలు కేటాయించారు. ఇందులో స్వల్పకాల, దీర్ఘకాల ఋణాలకు వేర్వేరు కేటాయింపులు ఉన్నవి.

సమాజాభివృద్ధి పథకాల అమలునకు రు. 141.08 లక్షల నిచ్చారు. వీటిలో బలవర్ధక ఆహార పథకానికి రు. 9.17 లక్షలు, గ్రామీణ మానవశక్తి వినియోగానికి రు 20 లక్షలు, పంచాయతీరాజ్ సంస్థల ప్రోత్సాహానికి రు. 15 లక్షలు, లాభదాయకమైన పథకాల నిర్వహణకు పంచాయతీ రాజ్ సంస్థలకిచ్చే ఋణాలకు రు. 30 లక్షలు కేటాయించారు.

విద్యుచ్ఛక్తి

ఎగువ సీలేరుక్రింద 0.10, బలిమెల క్రింద 1.00, శ్రీశైలం పర్యవేక్రింద 3.50 పెట్టుబడిక్రింద రు. 0.10 కోట్లు, ఇతర పథకాలు అన్ని కలిపి మొత్తం రు. 37.57 కోట్లతో విద్యుచ్ఛక్తి పథకాలు చేపట్టడానికి తలపెట్టారు.

పరిశ్రమలు

భారీ మధ్యతరగతి పరిశ్రమల అభివృద్ధి చేయడానికిగాను రు. 102 లు కేటాయించారు. రాష్ట్రంలోని ఖనిజాలు, లోహసంపదను అభివృద్ధి చేయడానికి రు 3 లక్షలు కేటాయించారు. లఘుపరిశ్రమలకు రు.18.25 పారిశ్రామిక వాటికలకు రు. 7.50,సిమె పరిశ్రమకు రు. 1.00, చేతిపనులకు రు. 6.50, తోలు పరిశ్రమలకు రు. 6.25, సహకార పారిశ్రామిక సంఘాలకు రు. 0.25, ఖాదీ పరిశ్రమకు 0.25 లక్షలు కేటాయించారు. చేనేత పరిశ్రమకు రు. 54.50 లక్షలు వేరుగా ఉంచారు.

రోడ్‌రవాణా

రోడ్డు రవాణా అభివృద్ధి కార్యక్రమాలకు రు.300 లక్షలు కేటాయించారు. గోదావరి వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రు. 80 లక్షలు కేటాయించారు.

విద్యారంగం

రు. 200 లక్షలు విద్యారంగానికి కేటాయించారు. అందులో రు. 50 లక్షలు ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి పథకాలక్రింద స్కూలు భవనాలకు వేరుచేశారు.

వైద్యరంగం

వైద్యరంగంలో మోడరన్ మెడిసిన్‌క్రింద ఆరోగ్యాభివృద్ధి పథకాలకు రు. 50 లక్షలు ఆయుర్వేదం మొదలగు భారతీయ వైద్య విధానాలకు రు. 1 లక్ష కేటాయించారు. మలేరియా, ఫైలేరియా, టి. బి. మశూచి, సుఖవ్యాధులు, కుష్టువ్యాధి, కలరా మొదలగు వ్యాధులను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రజారోగ్య కార్యక్రమానికి 1969—70 లో రు. 30 లక్షలు వేరుగానుంచారు.

పట్టణ ప్రాంతాలలో పరిరక్షిత నీటిసరఫరా పథకాలకు రు. 85 లక్షలు కేటాయించారు. గ్రామీణ ప్రాంతాలలో రు. 50 లక్షలు కేటాయించారు. మంచినీటి గృహనిర్మాణ పథకాలకు రు. 40 లక్షలు, పకీరుకోసేటల నిర్మాణ పథకాలకు రు. 40 లక్షలు కేటాయించారు.

సంక్షేమకార్యక్రమాలు

ప్రభుత్వ హాస్టళ్ళ నిర్వహణకు నిర్మాణానికి రు 9 లక్షలు, షెడ్యూల్డు తరగతులవారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడడానికి రు. 19 లక్షలు కేటాయించారు. శిశు సంక్షేమానికి రు. 1లక్ష, మైదీల శాఖకు రు. 0.28లక్షలు. వృద్ధుల సేవా పథకాలకు రు. 0.50 లక్షలు వేరుగా నుంచారు. కార్మిక సంక్షేమానికి రు. 0.25 లక్షలు కేటాయించారు.

మార్కెట్లు, షాపులు, కసాయిశాలల నిర్మాణానికి రు. 2.88 లక్షలు, బృహత్పథకానికి రు. 5.50 లక్షలు కేటాయించారు. నగరంలో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి రు. 40 లక్షలు కేటాయించారు.

సామాన్యప్రజలపై రహస్య పన్ను

మద్రాసు, మార్చి 4: లోటు ఆర్థిక విధానంఅంటే ఏమిటి? కేంద్ర బడ్జెట్ ప్రతిపాదించిన ప్రతి ఏటా మార్చి నెలలో మనకు వినవచ్చేమాట ఇది.

అయితే భారతీయవృద్ధరాజకీయనాయకుడు శ్రీ రాజగోపాలాచారి దృష్టిలో ఇది 'దేశంలో సాధారణ ప్రజలందరిపైన విధించే రహస్యపన్ను' మాత్రమే. నిత్యజీవితంలో సరకులు కొనడం, అమ్మడం సాగించే పౌరులందరు తమకుతెలియకుండా చెల్లిస్తున్న పన్ను ఇది అని ఆయనభావం.

'స్వరాజ్య' పత్రికలో లోటు ఆర్థిక విధానంపై రాజాజీ వ్రాసిన చక్కని వ్యాఖ్యానంలోని వివరాలు ఇవి:

'ప్రతిఏటా వరసతప్పకుండా నోట్ల ముద్రణద్వారా రూపాయివిలువను క్రమంగా తగ్గించివేయడమే లోటు ఆర్థికవిధానం అంటారు. ఈ విధానంవల్ల క్రమంగా ధరలు పెరగడంతప్పదు. పేదప్రజల జీవనవ్యయసూచిక పెరగడం ఖాయం.''

'మనం వినియోగిస్తున్న రూపాయి మామూలు రూపాయికాదు. పూర్తి విలువగల రూపాయను మనకు ఇస్తున్నామని చెపుతున్న ప్రభుత్వం వంచనాశీల్పానికి ఇదినిదర్శనం. ఒకప్పుడు రూపాయికి ఎన్నో సరుకులు లభించేవి. ఇప్పటిపరిస్థితివేరు. ఈ వ్యత్యాసానికి మన అందరిపైన ప్రభుత్వం విధిస్తున్న ఈ రహస్య పన్ను కారణం. పన్నులవ్యవస్థను బాగా విస్తృతపరచడంద్వారా ప్రజలందరిపైన ప్రభుత్వం ఈ రహస్యపన్ను విధిస్తున్నది. కరెన్సీ చెలామణిలో ప్రభుత్వం తన 'కల్తీ విధానం' (నోట్లముద్రణ) ద్వారా పాలలోను, నూనెలోనుకల్తీచేసి విక్రయించవలసిందని మామూలుపౌరులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నది.

'సాంఘికపుపనివారికి, వీధులూడ్చేవారికి, గుమాస్తాలకు, ఇతరులకు ప్రభుత్వం జీతాలరూపంలోఇచ్చే కరెన్సీకి ప్రభుత్వం చెపుతున్నవిలువలేదు. ప్రతిఏటా బడ్జెట్‌లో మటుకు లోటుసభర్తీచేయడానికి నోట్ల ముద్రణ వద్ధతిని అనుసరించడంవల్ల ధరలుపెరిగినవి. ఇదినిజంగా రహస్యపన్ను. మార్కెట్లో ధరలు పెరిగినట్లు మనం భావిస్తాము. కాని వాస్తవానికి జరిగింది రూపాయి విలువ పడిపోవడమే.'

శాసనమండలి కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 4: [illegible] ఇటీవల ఆందోళనల దృష్ట్యా రాష్ట్రంలో [illegible] పరిస్థితి మరికొందరు కోరుతున్న తెలంగాణా రాష్ట్రం ఈవిషయాలపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మార్చి 6, 7 తేదీలలో చర్చి[illegible]ది. మండలి అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి ప్రకటించిన కార్యక్రమాన్ని అనుసరించి [illegible] 11 వ అనుబంధపు పద్దులు సమ[illegible]బడతాయి. 11, 12, 13, 14 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది.

డిస్కౌంట్ అమ్మకం

cali—cloth Retail Shop

(కాలి మిల్స్ గుడ్డలు, అహమ్మదాబాద్)

సంతోషపూర్వకముగా ప్రకటించునదేమన

విశిష్టమైన రకాల సాలుసరి క్లియరెన్సు అమ్మకములు

15-3-69 వరకు

వారి దిగువ కాలిక్లాత్ రిటైల్ షాపులలో జరుగును.

క్యాలి—క్లాత్® రిటైల్ షాప్

సిల్వర్ జ్యూబిలి పార్కు రోడ్, బెంగళూరు-2

2. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
527, సంపిగె రోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు-3.

3. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
9వ మెయిన్ రోడ్డు, 3వ బ్లాకు (కెనరా బ్యాంకు ప్రక్కన)
జయనగర్, బెంగుళూరు-11.

4. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
మిల్లగెన్ సెంటర్, బెంగుళూరు-1.

ఇపుడే ప్యాకింగు విప్పడమైనది.

కాలి-కుట్. కాలి-సెంట్ చీరలు. కాలి-ఎన్లర్ ధోవతులు. కాలినిట్ షర్టింగులు. అనేక రకాల 'కాలిస్ట్రెచ్' సాక్సు, కార్డిగన్సు, పొప్లిన్-పెక్. షార్ట్ పాంట్సు వగైరా వగైరా.

సంగ్రహ ప్రకటనలు

కనపడుట లేదు

పేరు యాదగిరి. వయసు 12 సం.లు. ఎత్తు నాలుగు అడుగులు, క్రాపుతల, నలుపు రంగు, గుండ్రముఖం. ఎడమచెంపకు దెబ్బ తగిలినమార్కు ఉన్నది. ఫిబ్రవరి 16వ తేదీన 15/19, జమాల్‌సాకారుపేట, లాలగుండ, సీతాఫల్‌మండిలోని మా ఇంటివద్దనుంచి తప్పి పోయినాడు. తెలుగు, తమిళం మాట్లాడును. తండ్రిపేరు నంగునూరువెంకయ్య. పట్టి ఇచ్చిన వారికి బహుమతి ఇవ్వబడును.

ఎ. ఎస్. వెంకయ్య,
కేశావ్ ఇండియా సిమెంట్సు లిమిటెడ్,
175/1,మౌంట్‌రోడ్డు, మద్రాసు—2.

EDUCATIONAL

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అగ్రికల్చర్ పరీక్షలకు హాజరగువారికి హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి,కాకినాడ కేంద్రములందు శిక్షణ ఇవ్వబడుచున్నది. ఫైనల్ విద్యార్థులు 3 ఫారము పాసు ఆపైన చదివిన విద్యార్థులు, విద్యార్థినులు చేరవచ్చును. శిక్షణ 3 మాసములు. వసతులుండు ఉండును. అన్ని కేంద్రము లందు క్లాసులు ప్రారంభముగుచున్నవి. పూర్తి వివరములకు రు. 1—50 లు ఎం.ఒ. చేసి గాని స్వయముగాగాని చెల్లించి దరఖాస్తు ఫారము పొందవచ్చును. అడ్మిషన్ తేదీ 17—3—69 వరకు పొడిగించబడినది.

నోటు: హెడ్డాఫీసు ఖమ్మం నుండి విజయవాడకు మార్చబడినది.

సూపరింటెండెంటు,
శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చరల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, సత్యనారాయణపురము,— విజయవాడ—3.

ప్రకటన

తుని మునిసిపాలిటి

తుని మునిసిపల్ కమిషనరుగారిచేగాని, వారి అధికారము పొందిన వారిచేగాని1969—70 సం.నకు జనరల్ మరియు కేటిల్ మార్కెట్లు, రోడ్డు మార్జినులు, జంతువధశాలలు వగైరాలపై ఫీజు వసూలు చేసుకొను హక్కులను పురపాలక సంఘకార్యాలయములో ది20.3.69 తేదీ గురువారం ఉదయం 11గం.ల నుండి బహిరంగముగా వేలము చేయ బడును. ఇతర నిబంధనలు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

...ఎస్. వి. ...రావు
...కటరీ

వేలం నోటీసు

ఇండ్ల స్థలముల వేలం నోటీసు

పులివెందుల — కడప రస్తాలో, కరెంటు ఆఫీసుకు అనుకొనియున్న శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి వారి స్థలమును 21—3—69 నుండి 22—3—69తేదీలలోపదరు స్థలము వద్ద బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు ఇతరవివరములు దేవస్థానము చైర్మన్‌గారినుండితెలుసుకొనవచ్చును.షెడ్యూలు సర్వే నెం. 146/1 ఏ. 0—14 సెంట్లు, సర్వే నెం. 147/2 ఏ. 4—51 సెంట్లు.

పులివెందుల, ఒ. రామక్రిష్ణా రెడ్డి,
16—2—69. చైర్మన్,
మిట్టమల్లేశ్వరస్వామి దేవాలయం.

చుండూరు గ్రామ పంచాయతి

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా చుండూరు గ్రామ పంచాయతి ఏరియాలో యున్న రోజువారీ కూరగాయల మార్కెట్‌లో రుసుము 1969—70 సంవత్సరమునకు వసూలు చేసుకొను హక్కును ది. 12.3.69 తేదీ ఉదయము 12—00 గంటలనుండి గ్రామ పంచాయతీ కార్యాలయమువద్ద,కార్యనిర్వహణాధికారిచేగాని, లేక వారిచే అధికారము పొందినవారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా రు. 100 — (వంద రూపాయలు) మాత్రము డిపాజిట్ చెల్లించవలెను. వేలం పాట షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) సి. హెచ్. సూర్యనారాయణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసర్

టెండరు నోటీసు

చుండూరు గ్రామ పంచాయతి

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా చుండూరు గ్రామ పంచాయతి ఏరియాలో రు. 8170 — లు విలువగల ఎస్టిమేట్లు దాఖలా మెటల్, గ్రావెల్ రోడ్లు పనులుపూర్తి చేయుటకుగాను సదరు పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని ది 12—3—69 తేదీ సాయంత్రము 3—00 గంటలవరకు సీలు వేసిన టెండర్లు దాఖలు చేసుకొనబడును. దాఖలు కాబడిన టెండర్లను అదేరోజున 3—30 గంటలకు హాజరైనవారి సమక్షములో తెరువబడును. ఎస్టిమేటు విలువపై 5%— టెండరు డిపాజిట్ ఆఫీసునందు చెల్లించి, టెండరు దరఖాస్తుతో సదరు రశీదును జతపరచి దాఖల్‌చేయవలెను. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) సిహెచ్. సూర్యనారాయణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసర్.

వేలము

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు
No. A. IV-(1)/216/66, Dt. 21-2-69.

ఆంధ్రయూనివర్సిటీ తాలూకు శిథిలమైన బిల్డింగులను పడగొట్టి, షెడ్యూలులో తెలిపిన ఎలెక్ట్రికల్ మరియు శానిటరీ ఫిట్టింగులు మినహా, పడగొట్టిన మెటీరియల్స్ తీసుకు పోవుటకు యూనివర్సిటీ యింజనీరువద్ద ఆయన ఆఫీసువద్ద 24—3—69 సా. 4 గం. కు బహిరంగ వేలం జరపడమగును.

షెడ్యూల్సు స్పెసిఫికేషనులు షరతులతో సహా వాటి ఖరీదు క్రింద రు. 5 — చెల్లించి 20—3—69 వరకు యూనివర్సిటీ ఇంజనీరునుంచి పొంది వేలములో పాల్గొన వలెను.

జి. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్సు.

టెండరు నోటీసు

నంద్యాల మునిసిపాలిటి

నంద్యాలలో స్వీపర్లు మరియు స్కావెంజర్లకు 8 గృహములు నిర్మించుటకు సీలువేసిన టెండర్లు 19—3—'69 వ తేది సాయంత్రము 4 గం. లకు మునిసిపలు సెక్రటరిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని తీసుకొనబడి, అదేదినము సాయంత్రము 4—30 గం. లకు టెండర్లు తెరువబడును. ఒక్కొక్క టెండరు ఫారము 1 కి ఒకరూపాయ 2 పైసల చొ. న మునిసిపలు ట్రెజరీయందు చెల్లించి టెండరుషెడ్యూలు ఫారములు మరియు యితరవివరములు ఆఫీసు పనిచేయు కాలములో 18.3.'69 వరకు పొందవచ్చును. టెండర్లు కారణము తెలుపకయే నిరాకరించుటకు కౌన్సిలు వారికి అధికారముగలదు.

ఎస్టిమేటు మొత్తము రు. 17,000—
టెండరు డిపాజిట్టు రు. 850—
కాలపరిమితి 3 నెలలు

నంద్యాల, (సం) వై. వి. రమణారెడ్డి,
26—2—1969 సెక్రటరి

టెండరు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటి

1969—70 సం. రమునకు యీ దిగువ సామగ్రి సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు యీ మునిసిపల్ సెక్రటరీవారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని మునిసిపల్ ఆఫీసులో ది 15—3—69వ తేదీ శనివారం సాయంకాలం గం. 4—00లు వరకు తీసుకోబడి అదేరోజు సాయంకాలం గం. 4—30 లకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు, షరతులు ప్రతి అయిటముకు షెడ్యూలు 1 కి రు. 1 — చొ. న. చెల్లించి మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. యితర వివరములన్నియు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

డిపాజిట్ల వివరం:

1. స్టేషనరీ రు. 100 —, 2. గన్నీబ్యాగ్ ఆర్టికిల్సు రు. 50 —, 3. ప్రింటింగ్, బైండింగు రు. 50 —, 4. కన్సర్వెన్సీ ఆర్టికిల్సు (గ్రూపు (ఎ) రు. 100 —, (గ్రూపు (బి) రు. 50 —, (గ్రూపు(సి) రు. 50 —, 5. కొబ్బరిమాను, బార్ సబ్బులు, తువాళ్ళు వగైరా రు. 200 —, 6. పశువుల దాణా పత్రికలు రు. 500, 7. నైటు సాయిలు (డబ్బులు, బకెట్లు వగైరా రు. 100 —, 8. ట్యూబువెల్ ఆర్టికిల్సు రు. 250—, 9 లైటింగు ఆర్టికిల్సు రు. 300 —.

(సం.) యస్.పి. సాంబశివనాయుడు,
మున్సిపల్ శక్రటరి.

తిరువూరు గ్రామ పంచాయతి

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామ పంచాయతికి ఈక్రింద తెలిపిన 1,2,3 అయిటములు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 4 వ అయిటమునకు కొటేషను ది. — 17—3—69 తేదీ సాయంత్రం 4—00 గం. వరకు క్రింద సంతకము చేసినవారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతి అయిటమునకు ఎదురుగా చూపబడిన డిపాజిట్టు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరుకు జతపర్చవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు సకాలములో రాని టెండర్లు పరిశీలించబడవు. మిగిలిన వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములోతెల్సుకొనవచ్చును.

1. 1969—70 సం. నకు తిరువూరు పంచాయతీకి లిస్టు దాఖలా కావలసిన స్టేషనరీ మరియు కన్‌సర్వెన్సీ సామానులు సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50 —
2. 1969—70 సం. నకు తిరువూరు పంచాయతీకి లిస్టు దాఖలా కావలసిన ఎలక్ట్రికల్ బల్బులు సప్లయి చేయుట (స్క్రూ టైపు)
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 60 —
3. ఒక ఎద్దుచే లాగబడునది 100 గ్యాలన్ల కెపాసిటీగల నైట్ సాయిల్ టైరు బండిని సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 60 —
4. 3 హెచ్. పి. మోటారుతో కల ఎలక్ట్రికల్ సైరన్ షుమారు మూడు మైళ్ళు వినబడునది సప్లయిచేయుటకు కొటేషను.

పి. వి. నరసింహారావు, బి. ఎ.,
కార్యనిర్వాహణాధికారి

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests. Prospectus free.

Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

వేలం నోటీసు

నర్సీపట్నం గ్రామ పంచాయతి

1969—70 సం. రం. నకు నర్సీపట్నం గ్రామ పంచాయతి యాజమాన్యముతోనుండు బస్సుస్టాండు, కార్టుస్టాండు జంతువధశాల (కబేళా) మరియు రోడ్డు మార్జినులలోను, వీధులలోను త్రిప్పి అమ్ము వస్తువులపై రుసుములు వసూలు చేసుకొనే హక్కున్ను మరియు యీ పంచాయితీచే తయారుచేయబడిన కంపోస్టు, గోలుగొండ రోడ్డు ప్రక్కనయున్న ఖాళీస్థలములో పచ్చగడ్డి తీసుకునే హక్కును బహిరంగముగా శ్రీ నర్సీపట్నం కార్యనిర్వాహకాధికారి వారిచే పంచాయితీ ఆఫీసువద్ద తే. 10—3—69 ది మధ్యాహ్నం 2 గం. ల నుండి వేలం వేయబడును. అవసరమైన యెడల తరువాత దినములలోను కార్య నిర్వాహణాధికారి వారిచే నిర్ణయించిన కాలములో బహిరంగ వేలం జరుపబడును. అవసరమైన వాటికి పాటదారులు ముందు నిర్ణయింపబడిన ధరావత్తు సొమ్ముతో సహా సాల్వెన్సీ సర్టిఫికెట్టు దాఖలు చేయవలెను. పాట షరతులు మరియు మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

టెండరు నోటీసు

1969—70 సం. రం. నకు నర్సీపట్నం పంచాయతీకి కావలసిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు నర్సీపట్నం పంచాయతీ కార్యనిర్వాహకాధికారి వారిచే నర్సీపట్నం పంచాయతీ ఆఫీసువద్ద తేది. 11—3—69ది మధ్యాహ్నం 4 గం. ల వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు 4—30 గం. లకు తెరువబడును.

1. ఇండియన్ ఆయిలు కంపెనీ వారియొక్క యాంటీ లార్వ సైడిల్ ఆయిలు సప్లయి చేయుట.
డిపాజిటు రు. 50—00
2. పంచాయితీ కాన్సెర్వెన్సీ పశువులకు దాణా సామానులు సప్లయి చేయుటకు
డిపాజిటు రు. 50—00
3. వరిగడ్డి సప్లయి చేయుటకు
డిపాజిటు రు. 50—00
4. ఆఫీసు వాడుక నిమిత్తంస్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు.
డిపాజిటు రు. 25—00

షరతులు ఇతర విషయములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

కార్యనిర్వాహకాధికారి.

ప్రకటన

అత్తిలి గ్రామ పంచాయతి

అత్తిలి గ్రామ పంచాయతి ఏరియాలో వారపుసంత, రోజువారి సంత మరియు బళ్ళ గేటు 1969—70 సం. రం. నకు అనగా ది. 1—4—1969 నుండి ది. 31—3—1970 వరకు రుసుములు వసూలుచేసుకొను హక్కు ది 10—3—69 తేదీన సోమవారం ఉదయం 11—00 గంటలకు అత్తిలి గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని బహిరంగవేలము వేయబడును. గాన కావలసిన వారు ఈక్రింద చూపబడిన డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. మరియు యీ పంచాయితీ 1969—70 సం. రం. నకు కావలసిన ఎద్దుల మేత, లార్వే సైడల్ ఆయిల్ (యిండియన్ కంపెనీది) తెల్లకిరసనాయిలు మరియు అగ్గిపెట్టెలు సప్లయి చేయుటకు రేట్లు తెలుపుచూ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈక్రింద చూపబడిన డిపాజిట్టు చెల్లించి టెండరుతో జతపర్చి పంపవలెను. సదరు టెండర్లు ది 10—3—69 సాయంత్రం 4—00 గంటలవరకు పంచాయతి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. పాట షరతులు రుసుములు పట్టీ మరియు టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలమందు వచ్చి తెలుసుకొనవచ్చును.

1. వారపు సంత
చెల్లించవలసిన డిపాజిటు రు. 200.00
2. రోజువారి సంత
చెల్లించవలసిన డిపాజిటు రు. 100.00
3. బళ్ళగేటు
చెల్లించవలసిన డిపాజిటు రు. 100.00
4. పాత న్యూస్ పేపరు
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 10.00
1. ఎద్దుల మేత
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25.00
2. లార్వేసైడల్ ఆయిల్
(Indian Company Oil)
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25.00
3. కిరోసిన్ ఆయిలు మరియు అగ్గిపెట్టెలు
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25.00

(సం.) బి. రామచంద్ర రాజు బి. ఏ.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, అత్తిలి.

నాలుగుప్రధాననగరాలలో భూగర్భ రైల్వేల పథకం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి4:—

దేశంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు లలో రద్దీని తగ్గించడానికి భూగర్భరైళ్ళను ప్రవేశపెట్టడానికి సాంకేతిక, ఆర్థిక సర్వేజరపడానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది.

నిన్న లోకసభలో రైల్వే బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రైల్వేల స్టేట్‌మంత్రి శ్రీ పరిమళ ఘోష్ ఈ విషయం తెలిపారు.

కలకత్తా నగరం చుట్టూ కొత్త రైలు మార్గం వేయడానికి రైల్వే బడ్జెట్‌తో ప్రమేయం లేకుండా నిధులను ప్రణాళికా సంఘం కేటాయించిందని, తుది సర్వే పూర్తికాగానే నిర్మాణం ప్రారంభం అవుతుందని మంత్రి చెప్పారు.

కలకత్తాలో ఈ "సర్క్యులర్ రైల్వే" పథకానికి భూమి సేకరణకు రు. 4 కోట్లతో సహా మొత్తం రు. 29 కోట్లు వ్యయం అవుతుందని, స్వాధీనం చేసుకునే భూముల స్వంతదారులకు ఏమాత్రం ఇబ్బంది కలుగకుండా చర్యలు గైకొనడం జరుగుతుందని శ్రీ ఘోష్ తెలిపారు.

గత సెప్టెంబరు 19 న రైల్వే ఉద్యోగుల సమ్మె గురించి మంత్రి ప్రస్తావించి ఇంకా పున్న కేసులను సాధ్యమైనంత ఉదార దృష్టితో పరిశీలించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

మొత్తం 19 వేలమంది ఉద్యోగుల కేసులలో ఇంకా 3700 కేసులు మాత్రమే పున్నవని, కొన్ని కేసులు కోర్టులలో గలవని ఆయన వివరించారు.

కొత్త రైలు మార్గాల నిర్మాణానికిసభ్యులు చేసిన అభ్యర్థనలను శ్రీ ఘోష్ ప్రస్తావించి, రైల్వేల చతుర్థ ప్రణాళిక ఆశయం నాణ్యత గాని, పరిమాణంకాదని, కొత్త రైలు మార్గాలు వేయుబోయే ముందు రద్దీని, ఆదుపల్ల, లాభనష్టాలను పరిశీలించవలసి వుందని తెలిపారు.

చతుర్థ ప్రణాళికలో 1400కిలో మీటర్ల మీటర్‌గేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడం జరుగుతుందని, 1700 కిలోమీటర్ల మార్గాన్ని జంట మార్గంగా మార్చడం జరుగుతుందని శ్రీ ఘోష్ చెప్పారు.

రైల్వే ఆర్థిక పరిస్థితిపై సభ్యుల విమర్శలను మంత్రి ప్రస్తావించి, మూడేళ్ళుగా లోటు వున్న, రైల్వే మూల ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగానే వుందని అన్నారు.

అంతకుముందు డిప్యూటీ మంత్రి శ్రీ రోహన్‌లాల్ చతుర్వేది మాట్లాడుతూ ఢిల్లీ—హపురా డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1 నుంచివారానికిమూడుసార్లుగానడుపుతారని,తెలిపారు.

నిప్పటి చర్చలో రైల్వేల పాలనపై శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, శ్రీ హేమ్‌బారువాలు తీవ్రంగా విమర్శించారు.

బాలుర సాహసం!

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుంటూరు, మార్చి4:నిన్నిక్కడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఒక ఖాతాదారు వద్దనుండి ఇద్దరు బాలురు రు 26 వేలు కాజేసి పలాయనంచిత్తగించారు.

ఖాతాదారు అక్కడ ఉన్న మరికొంత మంది ఆ బాలురను తరిమి పట్టుకున్నారు.

అదే దారిలో వెళ్తున్న పోలీసు సూపరింటెండెంట్ ఇద్దరు బాలురను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు.

వ్యవసాయంపై సంపద పన్నుకు ప్రాతికూల్యం

న్యూ ఢిల్లీ, మార్చి 4: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో నిన్న బడ్జెట్ గురించి అసమగ్రంగా చర్చించారు. చర్చలో పాల్గొన్నవారందరు వ్యవసాయంపై సంపద పన్ను విధించడాన్ని వ్యతిరేకించారు.

ఎరువులపై ఎక్సయిజ్ సుంకం పెంచడాన్ని కూడా వీరు వ్యతిరేకించారు.

బిర్లా సంస్థల అవినీతి ఆరోపణల దర్యాప్తుకు ప్రత్యేక సంఘం

కాంగ్రెసు కార్యవర్గ సంఘం విముఖత

న్యూఢిల్లీ, మార్చి 4 : బిర్లా సంస్థలపై ఆరోపణల దర్యాప్తునకు ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించాలన్న సూచనను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిన్న తిరస్కరించింది. కాని అవినీతి ఆరోపణలను పరిశీలించాలని మాత్రం సమావేశంలో అభిప్రాయపడ్డారు.

అయితే ఇందుకు నియమించేయంత్రాంగం గురించి ఎట్టి నిర్ణయం గైకొనలేదు. ఈవిషయాన్ని కార్యవర్గం మళ్ళీ చర్చిస్తుంది.

కార్యవర్గం నిన్న మూడున్నర గంటలసేపైగా బిర్లా సంస్థలపై శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులు చేసిన ఆరోపణల దర్యాప్తుకు ఒక సంఘాన్ని నియమించాలన్న అభ్యర్థనను చర్చించింది.

రాజ్యసభలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినపుడు దీనికి సంబంధించిన తీర్మానానికి కాంగ్రెస్ సభ్యులెవరూ సవరణలు ప్రవేశపెట్టరాదని, ప్రతిపక్షాలు సవరణలు ప్రవేశపెడితే వాటికి వ్యతిరేకంగా ఓటు చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చర్చను ముగిస్తూ ఈ విషయాలు చెప్పారు.

ఈ సమస్యపై చర్చలో పలువురు సభ్యులు, ఆహ్వానితులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. కొందరు సభ్యులు దర్యాప్తు సంఘాన్ని నియమించడం అవసరమని వాదించగా, మరికొందరు అవసరం లేదని అన్నారు.

శ్రీ మోహన్ ధారియా పార్టీ సంఘమే ఈ విషయాన్ని పరిశీలించాలని అన్నారు. కాని అందుకు కార్యవర్గం సుముఖంగాలేదు. ఒక సందర్భంలో సభ్యులు తమ అభిప్రాయాలను గట్టిగా తెలపడంతో సమావేశంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చర్చలో పలుసార్లు జోక్యం కల్పించుకొని ప్రభుత్వ వైఖరిని వివరించవలసి వచ్చింది.

సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన శ్రీ చంద్రశేఖర్ తాను చేసిన ఆరోపణలను బుజువు చేయడానికి తనవద్ద సరికొత్త సాక్ష్యాధారాలు గలవన్నారు.

తాను ప్రధానికి లోగడ వ్రాసిన లేఖలో కొన్ని భాగాలను ఆయన చదివారు. ఒక ప్రైవేట్ సభ్యునిగా తాను అన్ని ఆధారాలను సేకరించలేకపోయానని, ఈ బాధ్యత ప్రభుత్వానిదని ఆయన ఆ లేఖలో అన్నారు.

ఒక సందర్భంలో శ్రీ మోహన్ ధారియాకు, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు కొంత వాగ్యుద్ధం కూడా జరిగింది.

ఎటూ తోచని అయోమయ స్థితిలో బెంగాల్ ప్రభుత్వం

గవర్నర్ బదిలీకి కేంద్రం తిరస్కరించిన ఫలితం

కలకత్తా, మార్చి 4: గవర్నర్ శ్రీ ధర్మవీరను మార్చి 6 లోగా బదిలీ చేయాలన్న విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిన దృష్ట్యా పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం ఇరకాటంలో పడింది.

నిన్న లోకసభలో శ్రీ చవన్ ఈవిషయంపై ఒక ప్రకటన చేసిన పిమ్మట ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీజ్యోతిబాసు నిన్న సాయంత్రం ప్రధానితో టెలిఫోన్‌లో మాట్లాడారు.

గవర్నర్‌కు, మంత్రివర్గానికి ఒకరిపట్ల ఒకరికి విశ్వాసం లేనందున ఇక ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా సాగడం సాధ్యం కాదని, అందువల్ల తమ అభ్యర్థనను పునఃపరిశీలించ వలసిందని వారు శ్రీమతి గాంధిని కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ చవన్ చేసిన ప్రకటనకు మించి ప్రధాని ఎక్కువ చెప్పడానికి నిరాకరించారు.

మార్చి 6 గడువుకు మంత్రివర్గం ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నది.

ఇదిలా వుండగా గవర్నరు ఉభయ శాసనసభల ప్రసంగంలో కొన్ని భాగాలను వదలివేస్తే ఆయనను ఘెరావ్ చేయవలసిందని తాను మార్క్సిస్టు శాసనసభ్యులను ఆదేశించినట్లు ఆపార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తా ప్రకటనతో ముఖ్యమంత్రి ఏకీభవించలేదు. మంత్రివర్గం గాని, ఫ్రంట్‌గాని అట్టి నిర్ణయం ఏదీ గైకొనలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ చవన్ ప్రకటనపై ఉపముఖ్యమంత్రి శ్రీ బాసు వ్యాఖ్యానిస్తూ, "గతంలో భారత ప్రభుత్వం ఎత్తుగడలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చినా ప్రభుత్వం రాజ్యాంగ ప్రతిష్టంభనను సృష్టించ యత్నిస్తున్నది" అన్నారు.

ఇప్పటి గవర్నర్ పదవిలో కొనసాగితే ప్రతిఘటనల పరంపర తప్పదని శ్రీ బాసు అన్నారు.

మంత్రివర్గ సంఘం చర్చలు

న్యూ ఢిల్లీ, మార్చి 4: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీతో గవర్నర్ బదిలీ విషయమై టెలిఫోన్‌లో మాట్లాడారు.

శ్రీమతి గాంధి జరిపిన సంభాషణల వివరాలు తెలియకున్నా, ఈ సమస్యపై కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఘర్షణ రాకుండా చూడాలని వారి ఉద్దేశమైనట్లు తెలుస్తున్నది.

ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం అయిన సూచనలేవీ కానరావడంలేదు. శ్రీ ధర్మవీర బదిలీ సమస్య పరిశీలనలో వున్నందున దాన్ని గురించి పట్టుబట్ట వలదని ఫ్రంట్ ప్రభుత్వానికి సద్బుద్ధిచెప్పే అవకాశాలు కూడా లేకపోలేదు.

ఇదిలా వుండగా అంతకుముందు కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల నిన్న సమావేశమై మార్చి 6 లోగా శ్రీ ధర్మవీరను బదిలీచేయాలన్న ఫ్రంట్ ప్రభుత్వం విజ్ఞప్తివల్ల ఉత్పన్నం కాగల పరిస్థితి గురించి చర్చించింది.

ఈ సమస్యపై నిన్న లోకసభలో ఒక కాల్ అటెన్షన్ తీర్మానంపై హోంమంత్రి శ్రీ చవన్ సమాధానం ఇవ్వడానికి ముందు జరిగిన ఈ సమావేశానికి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం ఏకగ్రీవంగా అంగీకరించిన ప్రకటన పాఠాన్నే శ్రీ చవన్ ఆ పిమ్మట లోకసభలో చదివారు. శ్రీ ధర్మవీరను మార్చి 6 లోగా బదిలీ చేయవలసిన అవసరం లేదని ఈ కమిటీ అంగీకరించినట్లు తెలుస్తున్నది. అందువల్ల ఆయను బదిలీ చేయవలసివస్తే శ్రీ ధర్మవీరకు సాధ్యమైనంత త్వరలో అవకాశం రాగానే పరిశీలిస్తారు.

శ్రీ ధర్మవీర కొంతకాలంగా బదిలీని కోరుతున్నారు. గత అక్టోబరులో శ్రీ ధర్మవీర అలాగే కోరగా, మధ్యంతర ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వేచివుండవలసిందిగా సూచించారు.

శ్రీ ధర్మవీర స్థానంలో నియమించదగిన వారి పేర్లు కేంద్రం పరిశీలనలో వున్నవి. త్వరలోనే ఒక నిర్ణయం కూడా గైకొనవచ్చు.

విశాఖ క్షామ నివారణ పథకాలకు రు. 10 లక్షలు అవసరం

జిల్లా అభివృద్ధిబోర్డు సమావేశంలో వివిధ కార్యక్రమాల సమీక్ష

విశాఖపట్టణం, మార్చి 4: వచ్చే ఏడాది వేసవిలో అమలు జరుపవలసిన క్షామనివారణ పథకాలను గూర్చి ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశంలో అనుసరించవలసిన విధానాలను గూర్చి కలెక్టరు, బి. డి. ఒ. లకు తెలియజేశారు.

పరపతి సౌకర్యాలపట్ల కలెక్టరు సంతృప్తి వెల్లడించారు. గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమాలను సమీక్షిస్తూ, ఈనెలాఖరు లోపున అన్నివిధాలా ఏజన్సీ ప్రాంతం గ్రామాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించే కార్యక్రమాలు పూర్తిచేయాలన్నారు.

జిల్లాలో కరువు నివారణ కార్యక్రమాలు అమలు జరపడానికి మొత్తం రు. 18,80,680 లు అవసరమని, అందులో రు. 10 లక్షలు మార్చి నెలాఖరులోపున వ్యయం చేయడానికి అవసరముందని, ఈ పథకం క్రింద గ్రాంటులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపబడినవని అన్నారు.

ఎనిమిది ఆశ్రమ పాఠశాలలకు పక్కా వసతి సౌకర్యం కల్పించేందుకు జిల్లాపరిషత్తు విద్యానిధుల నుంచి రు. 2 లక్షలు నిధులు మళ్ళించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరామన్నారు.

ఏజన్సీ ప్రాంతంలో అధ్యాపకుల వసతికి, స్కూళ్ళ భవనాల మరమ్మతులకు రు. 5.20 లక్షలు వ్యయం కాగల అంచనాలు ఈ సమావేశంలో సమర్పించబడినవి.

స్వల్పకాలిక పరపతి క్రింద మొత్తం రు. 252.72 లక్షలు కేటాయించబడగా రు. 209.59 లక్షలు పంపిణీ చేయబడినవి.

అధికోత్పత్తి సాధన కార్యక్రమాల ఋణాల క్రింద రు. 3.70 లక్షలు, పంపిణీ చేయబడినవి.

మధ్యకాలిక ఋణాల క్రింద పంపిణీ చేయవలసిన లక్ష్యం రు. 27 లక్షలు కాగా రు. 23,950 లు మాత్రమే పంపిణీ చేయబడింది. (మ. వి.)

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

కృష్ణా డి నందిగామ సబు డి. యిలాకా గోళ్ళమూడి గ్రామంలో డి. నెం. 180/2 రు యుం. 0—69కి సెంట్లు భూమి మేడా హనుమయ్య భార్య వీరమ్మ నాకుఅమ్మినది తనఖా, అప్పులు వున్నయెడల, నందిగామ సబ్‌రిజిష్ట్రారు ఆఫీసుకు ది21.3.69 లోపల తెలుపగలరు. నాకు రిజిష్ట్రరు యీ నెలలో జరుగును. సకాలములో తెలిపి బాకీలు వున్న పొందండి. యితరు హక్కును కోల్పోవుదురు. తరువాత నాకు బాధ్యత లేదు.

ఇట్లు,
యుం. ఎస్. నారాయణ.
గోళ్ళమూడి, 3—3—1969.

అనకాపల్లి మునిసిపాలిటి

ఈ దిగువ నుదహరించిన, కబేలాలఫీజు వసూలుచేసికొనేహక్కు, మార్కెట్టు గోడౌన్లు, బస్సుస్టాండులోని స్టాల్స్ వగైరా 1—4—69 ది నుండి 31—3—70 వరకు స్వాధీనములో వుంచుకొనుటకు బహిరంగముగా మున్సిపల్ ఆఫీసువద్ద తేదీ 11—3—69 మంగళవారం మధ్యాహ్నం 3 గం. లకు అవసరమైనచో దరిమిలా దినము లందు శ్రీ చైర్మనుగారిచే వేలము వేయబడును దరిమిలాదినము ఆదివారముగాని మరి ఏ సెలవు దినమువనగాని అయినయెడల తరువాతి దినములలో వేలమువేయబడును.

వేలము నోటీసుకాపీఆఫీసులోదరఖాస్తుపై యివ్వబడును.

1. కబేలా వుపయోగమునకు ధరావత్తు రు. 200 —
2. బస్సుస్టాండులో స్టాల్స్—స్టాలు 1 కి ధరావత్తు రు. 50 —
3. మార్కెటు గోడౌన్లు—గోడౌను 1 కి ధరావత్తు రు. 50 —
4. బస్సుస్టాండులోని భాగమున కాఫీ హోటలు నడుపుటకు ధరావత్తు రు. 50 —
5. బస్సుస్టాండులోబస్సుస్వాధీనములోవుంచుకొనుటకు ధరావత్తు రు. 50 —

మహమ్మద్ కుతుబ్జమా,
సెక్రటరీ.

వనస్పతి ధరలపై కంట్రోలు కొనసాగింపు

న్యూ ఢిల్లీ, మార్చి 4: వనస్పతి ధరలపై కంట్రోలును రద్దుచేసేవిషయమై ప్రభుత్వం ఆలోచించడంలేదని అధికార పూర్వకంగా తెలిసింది. ముడి నూనెల ధరల పెరుగుదల దృష్ట్యా వనస్పతికి కంట్రోలు కొనసాగింపు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

తరచు మూత్ర విసర్జిస్తున్నారా!

తరచుగా మూత్రవిసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. అది రోజురోజుకు వ్యాధిగ్రస్తునిపై కక్ష ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి తేస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడు వారు అధికదాహము, ఆకలి, శరీరమంతా నొప్పి, శారీరక మానసిక శక్తులుండుట అశక్త, దినదినమునకు బలహీనులగుట, దురద, చర్మ వ్యాధులు, కాళ్ళలో మాంద్యము. బలహీనమైన మూత్ర పిండములు, పరిగా వేడి మూత్రకోశము కలిగి యుండును. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ళవాతము, దూపుమాంద్యము, రక్త పోటు, పాదములు, శారీరక మానసిక బలహీనత, నిద్రాభంగం, నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయుటకోరుచున్నది. మేము "ఉచిత వైద్య సలహా" ఇస్తాం. ఈ సమాచారమైన వ్యాధినుండి ఇక భయము లేదు. ఆహార నియమములు తెలుసుకొని శక్తి పొందుటకు సహాయపడెదము.

BARRYS REMEDIES LABORATORIES (G)
19, Wellesley Square, Calcutta-16.

చేనేత పరిశ్రమకు చేయూతనివ్వండి

కో ఆప్టెక్స్

చేనేత వస్త్రములను కొనండి

ప్రత్యేక రిబేటు 10%

5-3-69 నుండి 11-3-69 వరకు

మా అమ్మకపు యూనిట్లన్నిటియందును ఇవ్వబడును.

తమిళనాడు (మద్రాస్ స్టేట్)

హాండ్‌లూం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్.

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

వేలం అమ్మకము

దిగువ తెల్పిన సరుకుల అమ్మకమునకు నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలిలో 10—3—1969 తేది ఉ. 10—00 గం.లకు మైన్స్ సబ్‌స్టోర్సు, నైవేలీ—2 వద్ద (నైవేలి రైల్వేస్టేషను సమీపమున) బహిరంగ వేలము జరుపబడును.

1.	టి. యుం. బి. బస్సు	2 నం. లు
2.	విల్లిస్ జీపులు	5 న
3.	సూపర్ బి. డబ్ల్యు. డి. 6 ట్రాక్టర్	1
4.	ఇనుము తుక్కు	65 టన్నులు షుమారు
5.	205 లీటర్ల కెపాసిటీ పీపాలలో వేస్ట్ఆయిల్	షుమారు 31,000లీటరు 155 పీపాలు
6.	వివిధ సైజుల ఉపయోగింపబడిన మరియు ఉపయోగింపబడని టైర్లు	
7.	ఉపయోగింపబడని వెల్డింగ్ రాడ్‌లు.	
8.	ఉపయోగింపబడని కట్టడపు సామానులు.	
9.	ఉపయోగింపబడని స్టేషనరీ అయిటములు మరియు ఇతర సరుకులు.	

అమ్మకపు నిబంధనలు, ఇతర వివరములు వావేలం దార్లుగు మెస్సర్స్ మ్రే అండ్ కంపెనీ 5, తంబుచెట్టివీధి, మద్రాసు—1. వద్దనుంచి పొందవచ్చును.

నైవేలి—1,
దక్షిణఆర్కాటుజిల్లా. } కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ అండ్ పర్చేజ్.

మునిసిపల్ ఆఫీసు రాజమండ్రి

టెండరు నోటీసు

ROC No. F1-4132|69 Dated 1-3-69

దిగువ అయిటములు 1969—70 సంకు సప్లయిచేయుడానికి సీల్డు టెండర్లు కోరడమైనది.

టెండర్లు సెక్రటరీకి 22—3—69 సా 4—00 గం. వరకు చేరవలెను. టెండర్లు దిగువ సంతకందారుచేగానిఆయన అధికారం పొందిన మరియొకరిచేగాని అదేరోజు సా. 4—30 గం.కు తెరవబడుగును. ఆయా అయిటముకు తెలిపిన ధరావతు సొమ్ము డిపాజిట్టు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి సదరు చలాను టెండరుకు జతపరచవలెను.

టెండరు షరతులు, మిగతా వివరములు షెడ్యూలు ఫారం 1కి రు 5—(వాపసురాదు) మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి మునిసిపల్ హెల్త్ఆఫీసరు ఆఫీసు నుంచి పొందవచ్చును. టెండరు ఫారములు టెండరు తేదీకి ఒకరోజు ముందు అనగా 21—3—69 తేదిలోగా తీసుకొనవలెను.

వ.నం	సామగ్రి పేరు	కావలసిన పరిమాణం	డిపాజిట్
1.	నగం బారుసబ్బు (వనివారి ఉపయోగమునకు)	6684	రు 450—
2.	వైట్‌సోప్పు (సుపీరియర్ క్వాలిటీ)	1100	
3.	టవళ్ళు	70	10—
4.	కొబ్బరిమాను	2193 కేజీలు.	రు1,000—
5.	మలేరియల్ లార్వసైడల్ ఆయిల్ (ఐ.ఒ.సి.)	50000 లీటర్లు	రు 650—
6.	డయాజినన్	24 కేజీలు	రు 75—
7.	గమాక్సిన్	200 కేజీలు	రు 20—
8.	ఏ డి పి బండ్లకు ట్యూబులు	40	రు 150—
9.	ఏ డి పి బండ్లకు టైర్లు	30	
10.	ఎద్దులకు దాణా సప్లయి చేయుట.	34 యెద్దులు (ఒక్కొక్కదానికి ఒకనెల)	రు 50—

(సం) హరి శేఖర్,
సెక్రటరీ.

పారిశ్రామికులకు మహదవకాశం

హెచ్. ఎం. సి. సుగ బాండ్సా యంత్రములు,(అన్ని రకములు) మొట్ట మొదట నా వద్ద 50% ఇచ్చి మిగిలింది చెల్లించి మిగిలిన డబ్బు 3 యేండ్లలో చెల్లించవచ్చును.

వివరములకు:
హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్
286, లింగిచెట్టివీధి, మద్రాసు—1.

రోజా



సువాసన
వక్కపొడి — పొగాకు
తయారుచేసినవారు: ఎన్. వి. కె. ఎం. అండ్ సన్స్, దిండిగల్. (తమిళనాడు)

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చదవండి

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు లిమిటెడ్) No. K. K. 137 హొసూరు ప్రత్యేక మహాసభ మీటింగు నోటీసు

(Special General Body meeting Notice)

ఇదే 1969 వ సంవత్సరం మార్చినెల 24 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1 గంటకు హొసూరు భూమి తనఖా బ్యాంకు ప్రత్యేక మహాసభ మీటింగు 1961 వ సం. 53 వ మద్రాసు సహకార సంఘముల చట్టం ప్రకారం అందులో ఏర్పడిన 1963 వ సం.పు సహకార సంఘముల నిబంధనలు (Rules) నిబంధన 29 వ ప్రకారము హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు విధి (Bylaws) ప్రకారం 1—4—69 మొదలు 31—3—72 వరకు ఈ మూడు సంవత్సరములకు బ్యాంకు యొక్క నిర్వాహసభకు నిర్వాహకులను ఈ క్రింద కనపరచిన ప్రకారం ఎన్నుకొనబడుటకుగాను హొసూరు మెయిన్ రోడ్డునందు యుండు ఆర్యవైశ్య సత్రమునందు జరుగును. ఆ సమయమున అన్ని బ్యాంకు 'ఏ' (A) తరగతి మెంబర్లు (మే 11 నెం. 1972 తో సహా) అందరు తప్పక సమావేశమునకు రావలయునని కోరుచున్నాము.

1. ఉమ్మడివర్గమునుండి (అప్పులు తీయని మెంబర్లనుండి) ఒకరు
2. కేలమంగలం వర్గము ఒకరు
3. అంబెట్టి వర్గము ఒకరు

మొత్తం ఎన్నుకోబడవలసినవారు 3 మంది [illegible] కుల ఆజ్ఞ ననుసరించి

[illegible] రామచంద్రారెడ్డి, అధ్యక్షుడు.
[illegible]—69.

1963 వ సం.పు సహకార సంఘముల నిబంధనలు (Rules) నిబంధన 29 (3) (II) వ లోకన్న వివరములు :

ఉమ్మడివర్గము (అప్పులు తీయని మెంబర్లనుండి) కేలమంగలంవర్గము (1—7—66 తేదీకి ముందుయున్న ప్రకారం కేలమంగలం ఫిర్కాలోయురడు అన్ని (గామములున్ను), అంబెట్టివర్గము (1—7—1966 వ తేదీకి ముందుయున్న ప్రకారం అంబెట్టి ఫిర్కాలో యుండు అన్ని (గామములున్ను) అయిన వీటికి వర్గము ఒక్కొక్కటికి ఒక్కొక్కరు ప్రకారం ముగ్గురిని నిర్వాహక సభకు సభ్యులుగా ఎన్నుకో వలయును. ఎన్నికలలో నిలుచు అభ్యర్థులు 1961 వ సం. 53 వ మద్రాసు సహకార సంఘముల చట్ట ప్రకారం 28 వ భాగము 1963 వ సం.పు సహకార సంఘముల నిబంధనలలో నిబంధన 29 హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు విధి (బైలా) 20. ఇందులో చెప్పిన ప్రకారము యోగ్యతయుండ వలయును. ఎన్నికలలో నిలుచు అభ్యర్థులు గ్రామ అధికార్లుగా యుండినయెడల జిల్లా కలెక్టర్‌వద్ద ముందు అనుమతి పొందవలయును. 13—3—1969 వ తేదీ గురువారం మధ్యాహ్నం 2—00 గంటలనుండి 5—00 గంటలవరకు హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసునందు నిర్వాహక సభ సభ్యుడు శ్రీ ఎన్. మునిరెడ్డి ఎంఎస్‌సి (ఎన్నికల అధికారి) వారివద్ద అభ్యర్థి పత్రములు నేరుగా దాఖలు చేయవలయును. దాఖలు చేయబడిన అభ్యర్థి పత్రము లను 14—3—1969 వ తేది శుక్రవారం మధ్యాహ్నం 2—00 గంటలనుండి 5—00 గంటలవరకు హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసునందు ప్రత్యేక నిర్వాహక సభనందు పరిశీలించి ఆ దినమే సాయంకాలం 5—30 గంటలకు హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసు నోటీసు బోర్డులో చెల్లుతగిన అభ్యర్థి పత్రములను గురించి ప్రకటించబడును. అభ్యర్థి పత్రము లను వాపసు తీసుకొనదలచినవారు 15—3—1969 వ తేదీ శనివారం మధ్యాహ్నము 2—00 గంటలనుండి 5—00 గంటలవరకు హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసునందు నిర్వాహకసభ సభ్యుడు శ్రీ ఎన్. మునిరెడ్డి ఎన్నికల అధికారి) గారి సమక్షంలో వాపసు తీసుకొనవచ్చును. పోటీయున్న 24—3—1969వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1—00 గంటలనుండి 6—00 గంటలవరకు హొసూరు మెయిన్‌రోడ్డునందు యుండు ఆర్యవైశ్య సత్రమునందు ఎన్నికలు ఏటువేయుట, జరుగును. నియమనపత్రములు (Nomination Forms) కావలసిన మెంబర్లు బ్యాంకు కార్యదర్శివద్ద విన్నపము ఇచ్చి ఉచితంగా తీసుకొనవచ్చును. ఎన్నికలను గురించి మిగిలిన విషయములు తెలుసుకోదలచినవారు బ్యాంకు ఆఫీసులో ఆఫీసు కాలమునందు బ్యాంకు కార్యదర్శివద్ద అడిగి తెలుసుకొనవచ్చును.

నిర్వాహకుల ఆజ్ఞననుసరించి
హొసూరు, ఎస్. రామచంద్రారెడ్డి,
28—2—69. అధ్యక్షుడు.

హొసూరు సహకార భూమి తనఖా బ్యాంకు (లిమిటెడ్) No. K. K. 137 హొసూరు — మహాసభ మీటింగు నోటీసు

(General Body Meeting Notice)

ఇదే 1969 వ సంవత్సరము మార్చినెల 24 వ తేదీసోమవారంతెల్లవారి 10 గంటలకు హొసూరు భూమి తనఖా బ్యాంకు మహాసభ మీటింగ్‌నందు క్రింద కనపరచిన విషయము లను చర్చించుటకు హొసూరు మెయిన్‌రోడ్డు నందుగల ఆర్యవైశ్య సత్రమునందు సమావేశము జరుగును. ఆ సమయమున బ్యాంకు 'ఏ' (A) తరగతి మెంబర్లు అందరు చేరి జయప్రదముగా జరిపించవలయునని కోరుచున్నాము.

విషయములు

1) 1966—67 మరియు 1967 వ సంవత్సరములకు అయిన నిర్వాహక రిపోర్టును అంగీకరించుట.
2) 31—12—67 వ తేదితో ముగిసిన అర్థ సంవత్సరమునకు అయిన సేలం, భూమి తనఖా బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రారు వారియొక్కన్ను 30.6.68వ తేదీతో ముగిసిన అర్థ సంవత్సరమునకు అయిన ధర్మపురి భూమి తనఖా బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రారు యొక్కన్ను తనిఖీ రిపోర్ట్సులు దాఖలుచేయుట.
3) 1965—66మరియు1966—67 సంవత్సరముల ఆడిట్ రిపోర్టులు అంగీకరించుట.

షరా:— 4, 5, 6, 7 అయిటములు బ్యాంక్ నోటీసుబోర్డులో ప్రకటింపబడివున్నవి.

4) 1967—68వ సంవత్సరపు బడ్జెట్‌నకు (ఉదేశ వరవు సెలవు దిట్టం) లందు అధికముగా సెలవైనవాటిని అంగీకరించుట.
5) 1968—69 వ సం. నకు ఉదేశవరవు సెలవులందు కొన్ని అంశములను మార్పులు చేయుటకు అంగీకరించుట.
6) 1969—70 వ సం. నకు ఉదేశ వరవు సెలవు పట్టీని అంగీకరించుటకు సమ్మతించుట.
7) నిబంధనలు దిద్దుట (Bylaws) దిద్దుటలు.
8) మద్రాసు సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకునకు 1—4—69 మొదలు 31—3—72 వరకు మూడు సంవత్సరములకు ప్రతినిధి ఎన్నుకొనుట.
9) సహకార భూమితనఖా బ్యాంకులయొక్క మహాసభకు 1—4—69 మొదలు 31—3—1972వరకు మూడుసంవత్సరములకు ప్రతినిధిని ఎన్నుకొనుట.

మరియు

10) అధ్యక్షునివల్ల తీసుకొని రాబడిన ఇతర సంగతులు.

నిర్వాహకుల ఆజ్ఞననుసరించి
హొసూరు, ఎస్. రామచంద్రారెడ్డి,
28—2—69. అధ్యక్షుడు.

జార్జిస్థురష్యావలె మాస్కో వ్యవహరిస్తున్నదట

సరిహద్దు సంఘటనపై పెకింగ్ ఆరోపణ: దాడి జరిగితే ప్రతిఘటించగలమని హెచ్చరిక

హాంగ్‌కాంగ్, మార్చి 4: సోవియెట్ యూనియన్ కొత్త జారిస్ట్ ప్రభుత్వంవలె వ్యవహరిస్తున్నదని, చకస్లవేకియాపై జరిపినట్టి దండయాత్ర వంటిదే చైనాపై జరిపితే దానిని త్రిప్పి కొట్టడానికి చైనా సిద్ధంగా వున్నదని పెకింగ్ నేడు హెచ్చరించింది.

'పీపుల్స్‌డెయిలీ' పత్రికలోను, సాధికార 'లిబరేషన్ ఆర్మీ' పత్రికలోను ప్రచురించబడిన సంపాదకీయ వ్యాసంలోనే ఈ హెచ్చరిక జరిగింది.

చకస్లవేకియాలో తెచ్చిపెట్టినట్టి పరిస్థితిని రష్యా చైనాలో కల్పించ జాలదనికూడా ఈ సంపాదకీయం హెచ్చరించింది.

"జార్జిసంకలించుగాక" అనే మకుటంతో వ్రాయబడిన ఈ సంపాదకీయం ఆదివారం నాడు హీయుంకియాంగ్ రాష్ట్రంలోని చైనా సోవియెట్ సరిహద్దును నిర్ణయించే అమూర్ నదీతీరంలోని చెన్‌పావో దీవిపై జరిగిన సంఘర్షణకు బాధ్యత సోవియెట్ యూనియన్‌దేనని అన్నది.

పెకింగ్ రేడియో ఈ సంపాదకీయాన్ని ఉదహరిస్తూ, ఈ దీవిపై యాజమాన్యం తమదన్న సోవియెట్ వాదాన్ని తిరస్కరించింది. ఇది అకరాల చైనీస్‌భూభాగమని, దీని అతిక్రమణ జరగరాదనీ పేర్కొన్నది. ఈ దీవిని రష్యన్‌లు 'దమన్‌స్కీ' అనిపిలుస్తారు.

ఎవరినుంచయినా చైనా ఎట్టి అవమానాన్ని ప్రాదేశిక అతిక్రమణను సహించబోదనీ, తమపై జరిగే దురాక్రమణ చర్యలన్నిటిని చైనా తీవ్రంగా ప్రతిఘటించగలదనీ ఈ సంపాదకీయం 'సోవియెట్ రివిజనిస్టులను' ప్రపంచంలోని సామ్రాజ్యవాదులను' హెచ్చరించింది.

పశ్చిమాసియాలో రష్యావిధానం

పశ్చిమ ఆసియాలో తన సామ్రాజ్య విస్తరణకు సోవియెట్ యూనియన్ అనుసరిస్తున్న వలసరాజ్యవిధానాన్ని పెకింగ్ రేడియో విమర్శించింది. తన విధానాన్ని అమలుజరపడానికి సోవియెట్ యూనియన్ ఆర్థిక సైనిక రంగాలలో ప్రతివిప్లవపు ఎత్తులు వేసిందనీ, పశ్చిమ ఆసియాలో విషమస్థితికిపడవ మెడిటరేనియన్ సముద్రంలోనికి పెక్కుయుద్ధ నౌకలనుపంపి 'స్వైనికంగా బెదిరింపులు' సాగించిందని పెకింగ్ రేడియో అన్నది.

అరేబియా దేశాలలోని రేవులను తన నౌకాస్థావరాలుగా వాడుకోనడానికికూడా యత్నించిందని పెకింగ్ రేడియో ఆరోపించింది.

హైదాబాద్-పూరీ ప్యాసింజర్‌రద్దుఅనాలోచితం

ఖమ్మం, మార్చి 4: చాలా కాలంనుండి హైదరాబాద్—విజయవాడల మధ్యన నడపబడుతున్న హైద్రాబాద్— పూరీ ప్యాసింజరు రైలును రద్దు పరచి నందుకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి తమ విచారాన్ని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రికీ, దక్షిణ మధ్య రైల్వే జనరల్‌మేనేజర్‌కు తంతి నిచ్చారు. రైల్వే అధికారులు జరిపిన ఈ చర్య అనాలోచితమని, ప్రజాసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న చర్య కాదని, ముఖ్యంగా తెలంగాణాజిల్లాలైనఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా వాసులకు ఈ చర్య గొడ్డలిపెట్టని ఆయన ఆ తంతిలో పేర్కొన్నారు. ఈ బండి రద్దు కావడంవల్లసామాన్య ప్రయాణికులు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఆయన తెలిపారు. (మ. వి.)

తెనాలి, రేపల్లె తాలూకాలలో దాళ్వాపంటకు తెగుళ్లు

శాసనసభ్యుడు శ్రీ వై. వెంకటరావు ప్రకటన

తెనాలి, మార్చి 4: తెనాలి, రేపల్లె తాలూకాలలో అధికోత్పత్తిసాధక విత్తనాలు సాగుచేయబడిన దాదాపు 20 వేల ఎకరాలలో దాళ్వా పంటకు నాట్లుజరుగగానే ఇప్పుడు పంటతెగుళ్ళు విస్తృతంగా సంభవించినట్లు శాసనసభ్యుడు శ్రీ ఎడ్లపాటి వెంకటరావు ఇటీవల ఒక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

రైతులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు. విమానాలద్వారా ఈ పంటతెగుళ్ళకు మందుచల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

దీనికయేఖర్చును భరించడానికి రైతులు సిద్ధంగావున్నారు. ఇంకా నాట్లుజరగని ప్రాంతాలలో నారుమళ్ళు తగినంత నీటిసరఫరా లేక ఎండిపోతున్నవి. ఎట్టిజాప్యం లేకుండా వెంటనే నీటిసరఫరా జరపాలి. ఏప్రిల్ 1 నుంచి 15 వరకు, తిరిగి జూన్ 1 నుంచి 15 వరకు నాగార్జునసాగర్ కనీస నీటిమట్టం తగ్గకుండా వుండేందుకుగాను, కృష్ణా పశ్చిమ డివిజన్‌ను సేద్యానికై నీటిసరఫరా జరగదని హైదరాబాద్‌లోని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుద్వారా తెలుస్తున్నది. దాళ్వా పంటకు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు క్లిష్టమైనదశకాగా ఎక్కువనీరు అవసరముంటుంది. అప్పుడు నీటిసరఫరా జరగకపోతే పంటకు తీవ్రమైన దెబ్బతగులుతుంది. అదేవిధంగా జూన్ ప్రారంభంలోకూడాను. అందుచేత ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు ఈ విషయాన్ని పునః పరిశీలించి నిరంతరాయంగా పంటకు నీటి సరఫరా జరిగేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

విదేశీ సహకారానికి నిర్వచనం?

న్యూఢిల్లీ, మార్చి 4: విదేశీ సంస్థల తోడ్పాటుతో అమలు జరిగే ప్రాజెక్టుల విషయంలో ఎవరు ఎవరితో సహకరిస్తున్నట్లు? ఈ ప్రశ్న నిన్న లోక్ సభలో ఉత్పన్నం అయింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక అనుబంధ ప్రశ్న వేస్తూ "విదేశీ సంస్థల ప్రాబల్యం ఎక్కువగా వున్నప్పుడు అవి మనతో సహకరిస్తాయా? లేక మనం వాటితో సహకరిస్తామా?" అన్నారు.

అందుకు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ సమాధానం ఇస్తూ "విదేశీసంస్థల ప్రాబల్యంఎక్కువగా ఉన్న సందర్భంలో వారు మనతో సహకరిస్తున్నారనవచ్చు. లేదా మనమే వారితో సహకరిస్తున్నాం అనవచ్చు. వారు మైనారిటీలో మనం వారితో సహకరిస్తాం లేదా వారే మనతో సహకరిస్తారనవచ్చు" అన్నారు.

నాగవిద్రోహులతో భద్రతాదళాలసంఘర్షణ

ఏడుగురు విద్రోహుల మృతి

కోహిమా, మార్చి 4: భారత భద్రతా దళాలకు నాగవిద్రోహులకుమధ్య ట్యూన్‌సాంగ్ జిల్లాలోని మోక్లాక్‌వద్ద ఫిబ్రవరి 26 న జరిగిన సంఘర్షణలో చైనాలో తరిఫీజుపొంది వచ్చిన ఏడుగురు నాగవిద్రోహులు నిహతులైనారని నేడుయిక్కడకువిశ్వసనీయంగాఅందిన వార్త తెలుపుతున్నది.

ఈ సంఘర్షణ బర్మా సరిహద్దుకు సుమారు ఏడుమైళ్ల దూరంలో జరిగింది. ఎగువ బర్మా నుంచి నాగరాష్ట్రంలో ప్రవేశించిన ఒక విద్రోహులముఠాను అటకాయించినపుడే ఇది జరిగింది.

హైదరాబాద్, మార్చి 4: నల్గొండ జిల్లాలోని అల్లగునితండ వద్ద 7 గురు లంబాడీలు శనివారంనాడు కర్రలతోను, గొడ్డళ్లతోనూ ముగ్గురు వ్యక్తులపై దాడి జరపగా వారుతీవ్రంగా గాయపడినట్లు వారితో ఇద్దరు పోలీసులు గాయపడ్డారని ఇక్కడకు నిన్న అందిన అధికార వర్తమానంవల్ల తెలియవచ్చింది. ఒకవ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆ వర్తమానం తెలిపింది.

'తెలంగాణా రక్షణల హామీ ప్రత్యేకరాష్ట్రంద్వారా నెరవేరదు'

కరీంనగర్ జిల్లా పెద్దల ప్రకటన

కరీంనగర్, మార్చి 4: తెలంగాణా ప్రజలకు రక్షణలు ఇవ్వడానికి చేయ బడిన హామీ నెరవేరేట్లు చేసుకొనడానికి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు పరిష్కారమార్గం కాదని కరీంనగర్ జిల్లాకు చెందిన పెద్దలు ఇటీవల ఒక సమావేశంలో తీర్మానించారు.

ఈ సందర్భంలో జరిగే చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రాంతీయ భావాలను తొలగించేందుకు దృఢ నిశ్చయాన్ని వెల్లడిస్తూ, రక్షణలు అమలు జరిగేట్లు చేయడానికి పోరాటం కొనసాగించడానికి నిర్ణయించారు.

ఈ తీర్మానంపై ఈ క్రింది వారు సంతకాలు చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు, సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఇ. గోపాలరావు, ఎస్. రాజేశ్వరరావు, వి. వెంకటేశ్వరరావు, ఏ. వి. రాజారెడ్డి, వి. తిరుపతిరావు, వై. హనుమంతరావు, న్యాయవాదులు సి. ఆనందరావు, ఎం. హనుమంతరావు, బి. వెంకన్న, జె. ఆర్. గోపాలరావు, ముకుందలాల్‌మిశ్రా, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ సి. హెచ్. వెంకటరామారావు, ఏ. మలారెడ్డి, జి. విశ్వనాథం.

కావలెను

రెండు నెలల వరకు తాత్కాలికముగాదిగువ ఉద్యోగములకు తగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు విజయవాడ, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, రీజనల్ మేనేజర్‌చే కోరడమైనది.

1 ఉద్యోగముపేరు: టెక్నికల్ అసిస్టెంట్
2 ఖాళీలసంఖ్య: పదమూడు
3 జీతము:రు 250—(అన్నికలుపుకొని నెలకు)
4 అర్హతలు : 1. అవసరము. బి. ఎస్‌సి (అగ్రికల్చర్).
2 అభిలషణీయము: నేషనల్‌సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లోవరిప్రాసెసింగులో గత అనుభవము.
5 డ్యూటీ స్థలము: ఆంధ్రప్రదేశ్‌లో ఎచటనైనా
6 వయస్సు:25 సం.ల లోపు
7 ఇంటర్వ్యూ తేది:10—3—69 ఉ. 11 గం.కు.
8 ఇంటర్వ్యూ స్థలము:రీజనల్ ఆఫీసు, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్. (భారత ప్రభుత్వ సంస్థ)30.1.4/1 కూర్మయ్యవీధి, అరండల్‌పేట, విజయవాడ—2.

పై అర్హతలు కలిగియుండి ఉద్యోగమునకు దరఖాస్తు చేయ దలచినవారు, ఇంటర్వ్యూకు ఉ10.గం.కు ఒరిజనల్ రికార్డులతోను వయస్సు, అర్హతలు, అనుభవము వగైరా తెలుపు పూర్తి వివరములు గల లిఖిత పూర్వకమైన దరఖాస్తుతోను హాజరు కావలెను.

అగ్నిప్రమాదంలో వృద్ధ స్త్రీ మృతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: విశాఖపట్నంలో కొంగసింగి గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి మూడుగుడిసెలు దగ్ధం ఆయ్యాయి ఒక వృద్ధస్త్రీ మృతిచెందినట్లు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా తెలిసింది.

హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవ ఖైదుశిక్ష

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: హైదరాబాద్‌లో బెరూన్ దబేర్‌పురావద్ద జూలై 9న 60 ఏళ్లస్త్రీని హత్యచేసిన నేరానికి మోహన్ రావు, సాకూరు అనే వ్యక్తులకు చీఫ్ సిటీ మేజిస్ట్రేట్ యావజ్జీవ ఖైదుశిక్ష విధించారు.

ఆమెవంటిపై నుండి రు. 5 వేలు విలువగల నగలు అపహరించినట్లు ఆరోపించబడింది. విజయవాడ వద్ద వారిని అరెస్టుచేశారు.

తెలంగాణా, ఆంధ్ర సిబ్బంది వేతనాల స్కేళ్ళలో వ్యత్యాసాలు

రిట్ కు న్యాయమూర్తి అనుమతి

హైదరాబాద్, మార్చి 4:తమ వేతనాల స్కేళ్ళలో వ్యత్యాసాలు తొలగించవలెనని మనవి చేసుకుంటూ 17 మంది ఉద్యోగులు దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ చిన్నపురెడ్డి నిన్న అనుమతించారు.

బెంచి క్లార్కులు, అపీలు ఎగ్జామినర్లు, సూపరింటెండెంటులు, హెడ్ అకౌంటెంట్, షార్ట్‌హాండ్‌రైటర్లు ఉద్యోగ హోదాకు చెందిన వారు ఈ పిటిషనర్లు.

తెలంగాణా, ఆంధ్ర ఉద్యోగుల జీతాల స్కేళ్ళలో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించడానికై శ్రీ ఆబ్బాసి, శ్రీ నరసింహంలతో ఏర్పాటు చేసినద్వి సభ్యసంఘం సూచించిన సూత్రాన్ని అమలుచేయని కారణంగా తమపట్ల వివక్షణ చూపడం జరిగిందని పిటిషనర్లు తమ రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు.

ఇంతేకాకుండా, ద్విసభ్యసంఘం నివేదికలో ఒక తప్పిదం ఉన్నదని కూడా పిటిషనర్లు పేర్కొన్నారు. హైకోర్టులో సూపరింటెండెంట్ల వేతనాల స్కేళ్ళు, పై 39 రేట్లలో సూపరింటెండెంట్ల వేతనాలస్కేళ్ళు1958కి పూర్వం ఒకే విధంగా ఉండే వని ఈనివేదికలో చెప్పబడిఉన్నదని వారు అన్నారు. న్యాయమూర్తి ఈపిటిషన్‌పై తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ, ద్విసభ్యసంఘం సాధారణంగా వర్తింపచేయడానికి సిల్లైన ఒక సూత్రాన్ని రూపొందించిందని, ప్రభుత్వం ఈసూత్రాన్ని ఆమోదించడం జరిగిందని అన్నారు. ప్రాథమిక వేతనంలోని వ్యత్యాసాన్ని ప్రస్తుత వేతనంలో కలపాలని ఈ సూత్రంలో సూచించారని, అందుచేత ఈ పిటిషనర్ల హైదాగల ఉద్యోగాలకు ఈసూత్రం వర్తింపచేయకుండా మినహాయించడంన్యాయరీత్యాసమర్థనీయాంకాదని ఆయన అన్నారు.

దక్షిణ రైల్వే - గుంతకల్ డివిజన్ టెండరు నోటీసు

దిగువ లోకోషెడ్డుల వద్ద ఆయా వాటికి తెలిపిన ప్రకారం దిగువ పనులకు సీల్డు టెండర్లు కోరడమైనది.

ప్యూయల్ హాండ్లింగు

షెడ్డులు	ధరావతు సొమ్ము రు.	సం.లు	కంట్రాక్టు కాలము. నుండి	వరకు
గుత్తి	2000 —	రెండు	1.6.69	31.5.71
నందలూరు	3500 —	"	15.9.69	14.9.71
రేణిగుంట	2600 —	"	1.6.69	31.5.71
హిళాల	2000 —	"	1.8.69	31.7.71

బొగ్గు కణికల ఏరుట

షెడ్డులు	ధరావతు సొమ్ము రు	కంట్రాక్టు సుమారు విలువ రు	కంట్రాక్టు కాలము
గుంతకల్	1,500 —	30,000 —	1.6.69నుంచి31.3.70 వరకు
నందలూరు	1,000 —	20,000 —	15.6.69నుంచి31.3.70 వరకు

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేది: 20—3—69.

గుంతకల్, దక్షిణ రైల్వే డివిజనల్ పేమాస్టరుకు ధరావతు సొమ్ము డిపాజిట్టు చెల్లించవలసిన కడపటి తేదీ: 24—3—69 మ. 12గం.
టెండర్లు తీసుకొను కడపటి తేదీ. 24—3—69 మ. 3గం.

టెండరు ఫారములు అయిదు రూపాయలు (వాపసురాదు) 20—3—69 మ.12గం.లకు గుంతకల్ దకిణరైల్వేడివిజనల్ పేమాస్టరుకు చెల్లించి సదరు రసీదు చూపించి గుంతకల్, దక్షిణ రైల్వే, డివిజనల్‌సూపరింటెండెంట్ మెకానికల్) ఆఫీసు నుంచి పొందవచ్చును.

మిగతా వివరములు టెండరు ఫారముతో లభించును.

గుంతకల్,
20.2.69 డివిజనల్ సూపరింటెండెంట్.

గడియారాల దొంగకు 18 నెలలు శిక్ష

విజయవాడ, మార్చి 4: నాలుగు చేతి గడియారాలు, దుస్తులు మున్నగునవి గల రెక్సీయిన్ సూట్ కేసు మొత్తం దాదాపు రు650 విలువగల వాటిని దొంగిలించిన నేరంపై విజయవాడకు చెందిన జొరాసరసింహారావు అనే ఒక పాత నేరస్థునికి విజయవాడ రైల్వే స్పెషల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ షెరీఫ్‌మ.హుస్సేన్ అహ్మద్ 18 నెలలు కఠిన శిక్ష విధించారు.

విజయవాడ క్రైం బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సత్యనారాయణ, ఐదవటౌన్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ సబ్‌ఇన్స్‌పెక్టరు శ్రీ పి.అప్పలరాజు నేరస్థుని అరెస్టుచేసి, సరుకు స్వాధీనం చేసుకొని కేసు పెట్టారు.

వచ్చే ఏడు మహబూబాబాద్‌లో ఆర్ట్సు కళాశాలనుప్రారంభించాలి

మహబూబాబాద్, మార్చి 4: వరంగల్ జిల్లా మహబూబాబాద్‌లో విద్యాసంస్థకు సంబంధించిన బేసిక్ ట్రెయినింగ్ పాఠశాల భవనాలు వున్నవని,తక్కువ ఖర్చుతో ఆ భవనంలో నిర్మాణమయ్యే ఆర్ట్సు కళాశాలకు తెలంగాణానిధుల నుండి ధనాన్ని ఉపయోగించాలని, లేనిచో ప్రభుత్వం విద్యార్థుల విశ్వాసాన్ని కోల్పోగలదని ఇటీవల మహబూబాబాద్‌లో ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా జరిగిన తెలంగాణా విద్యార్థి సమావేశంలో తెలంగాణా విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. నరసింహారెడ్డి హెచ్చరిక చేశారు.

(ప్రభుత్వం ఈ కోరికను అంగీకరించని పక్షంలో 'అమరణ నిరాహార దీక్ష' తక్షణమే స్వయంగా ప్రారంభించగలమని ఆయనఅన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు గ్రహించి, ముందుకు వచ్చి రానున్న సంవత్సరంలో ఆర్ట్సు కళాశాల యిక్కడ ప్రారంభించడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి భాషలోను స్టాండర్డ్ అంటే



భారతదేశములోని అత్యుత్తమమైన బ్యాటరీ

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్. బొంబాయి-55

nimas STB-158

విక్రయితలు:
మెద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకాశం రోడ్, విజయవాడ-2
సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు & బెంగుళూరు

టెండరు నోటీసు

రీజనల్ హౌసింగ్ యింజనీర్ 2, ఏ.పి. హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహి రోడ్, హైదరాబాద్-1.

దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు రీజనల్ హౌసింగ్ యింజనీర్ 2, ఏ.పి. హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహి రోడ్, హైదరాబాద్—1 వారిచే, ఏ.పి. హౌసింగ్ బోర్డు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి, 17—3—69 మ. 3—00 గం. వరకు తీసుకొని ఆదేరోజు మ. 3—30 గం.కు తెరవడమగును. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు 10—3—69 వరకు తీసుకొనడమగును. దరఖాస్తుతో టెండరు షెడ్యూలు ఖరీదు పంపవలెను. ఈసొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయరు. టెండరు షెడ్యూలు డాక్యుమెంట్లు ఈ ఆఫీసు నుంచి ఆఫీసు వేళలలో 12—3—69 అగాయతు 13—3—69 వరకు పొందవచ్చును. టెండరు అంగీకరించే అధారిటీకి ఎట్టి కారణములు తెలుపకుండగనే టెండర్లను నిరాకరించు హక్కు కలదు.

వ.నం	పనిపేరు	పనిసుమారువిలువ	ధరావతుసొమ్ము డిపాజిట్టు	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తిచేయవల సినకాలం.	కంట్రాక్టు ఫారం
1.	2	3	4	5	6	7
		రు	రు	రు		
1.	సంజీవరెడ్డి నగరులో 37 షాపుల నిర్మాణము.	95,254—	2,382—	12—40	6 నెలలు	కే 1
2.	సంజీవరెడ్డి నగరులో కమ్యూనిటీహాలు నిర్మాణము.	93,400—	2,335—	12—40	6 నెలలు	కే 1
3.	సంజీవరెడ్డి నగరులో 5 స్పెషల్ 'బి' పైపు 2 ఆర్ టీలు నిర్మాణము.	81,230—	2,031—	26—06	4 నెలలు	కే 1
4.	కూకటిపల్లిలో (బమ్మపూర్) మట్టి రోడ్డు నం. 2 ఫస్టు సెక్టర్ ఫార్మేషను	40,000—	1,000—	8—26	3 నెలలు	కే 2
5.	సంజీవరెడ్డి నగరులో 12" డయా. ఎస్. డబ్ల్యు.జి. పైపు ఎఫ్లుయెంట్ డ్రెయిను నిర్మాణము.	20,628—	516—	10—33	3 నెలలు	కే 2
6.	సంజీవరెడ్డి నగరులో ఏ.బి.సి.ఫ్లాట్స్‌కు ఇంటర్నల్ వాటర్ సప్లయి.	10,190—	255—	8—26	2 నెలలు	కే 2
7.	సంజీవరెడ్డి నగరులో ఏ. బి. సి.పైపు ఫ్లాట్సుకు, ఇంటర్నల్ డ్రెయినేజి,శానిటరి ఫిట్టింగులు.	14,150—	354—	10—36	2 నెలలు	కే 2

షరతులు:

ఏ. టెండరుతో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపరచవలెను.
బి. వివిధ డిపార్టుమెంటులలో పనుల అనుభవం సర్టిఫికెట్లు సర్టిఫైడ్ కాపీలు దాఖలు చేయవలెను.
సి. దిగువ తెలిపిన అకౌంట్ హెడ్‌కు హైదరాబాద్, గన్‌ఫౌండ్రి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ధరావతు సొమ్ము డిపాజిట్టు జమకట్టిన చలాను టెండరుతో జతపరచవలెను.

"T. Deposits & Advances Part II Deposit not bearing interest other deposit A/cs. Deposits of L. Funds. Other Misc: Funds with pass book Deposit A/c. Chairman, Andhra Pradesh Housing Board, Hyderabad.

(సం.) డి. అప్పారావు.
రీజనల్ హౌసింగ్ యింజనీర్ నం. 2,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు హైదరాబాద్.

మార్చి 7 విడుదల

గుంటూరు - శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్‌లో

రోజూ 3 ఆటలు. ఆదివారం 4 ఆటలు



అతి త్వరలో : విజయవాడలో

త్వరలో

మా

సదాశివపేట బ్రాంచి

(మెదక్‌జిల్లా, ఆంధ్రప్రదేశ్) ప్రారంభించబడును.

వైశ్య బ్యాంక్ లి.,

R.O. అవెన్యూ రోడు, బెంగళూరు-2

శ్రీ జెనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ట్రయాన్స్ ట్రెయోఫేన్ దిట్టమైనది
మీ సరుకులను సంరక్షిస్తుంది.
కంటికి నదరుగా ఇంపుగా ఉంటుంది
చెరిగిపోకుండా బాగా అచ్చువేయవచ్చు



విశిష్టమైన

TRAYONS ట్రెయాన్స్ ట్రెయోఫేన్

మీకు కావలసినది

మీ సరకులకు

మీ ప్యాకేజింగ్ అవసరాలకు అనుగుణ్యంగా ప్రత్యేకమైన ట్రెయోఫేన్ ఉంది...బట్టలకు, వాసన ద్రవ్యాలకు పప్పులకు సాదా ట్రెయోఫేన్, మిఠాయిలకు, ఎండించిన పళ్ళకు మందులకు చెమ్మ ఎక్కని ట్రెయోఫేను, సువాసన సెంట్లకు, జపుతిబట్టలకు రంగు ట్రెయోఫేను, టాఫీలు మిఠాయిలకు ట్విస్ట్‌రాప్ ట్రెయోఫేను.

వ్యాపార వివరాలకు.

రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్.,

61, శంభుదాస్ స్ట్రీటు, మద్రాసు-1.

ఫోను: 21641—తంతి (సెల్‌యారన్) CELYARN

బ్రాంచీలు: పో. బా. నం. 263, శేలమ్, పో. బా. నం. 154 మధురై, పో. బా. నం. 1372 కోయంబత్తూరు.

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

జాతీయ హాకీ :

మైసూర్‌పై బెంగాల్ గెలుపు

కొచ్చిన్, మార్చి 4: ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ చాంపియన్ షిప్స్‌లో, బెంగాల్, మైసూరును 1—0 తో వోడించి, సెమీఫైనలులో హైదరాబాద్‌తో ఆడే అర్హత పొందింది.

మొదటిసారి మైసూరు, బెంగాల్‌తో సరి తూగగా ఆపోటీ సమమయింది. నిన్నటి ఆటలో, బెంగాల్ మైసూరుకన్న శతవిధాల మెరుగుగా ఆడింది. ఎక్కువ గోల్సుతో గెల్వవలసింది. ఇనామూర్ రహమాన్, జోగేందర్ సింగ్ బెంగాల్ జట్టులో ఆడలేకపోయారు. ఇందువల్ల చేయవలసి వచ్చిన మార్పులు బెంగాల్ జట్టుకు లాభించాయి. ఫార్వర్డులు ఎక్కువ పొందికతో, చొరవతో ఆడారు. మైసూరు జట్టులో పీటరుకు బంతి అందించుటకు ఇతర ఫార్వర్డులు ప్రయత్నించలేదు. కాగా అతని ప్రతిభ చూపే అవకాశం కలుగలేదు. 14 వ నిముషములో ఇన్‌సైడ్ లెఫ్ట్ సుల్తాన్ అందచేసిన బంతిని సెంటర్ ఫార్వర్డు సుక్‌దర్శన్‌సింగ్ వేగంగా గోలు వైపుకు తీసుకెళ్ళి, ఇద్దరు డిఫెండర్లను తప్పించి, గోలుచేశాడు.

బెంగాల్ జట్టులో ఆడినవారి పేర్లు : ముఖర్జీ, గురుబక్స్ సింగ్, చతుర్వేది, పరంపల్ సింగ్, రాజకుమార్, కుఫాకుమార్, డి. ఫెమాస్, బి. ప్రధాన్, సుక్‌దర్శన్‌సింగ్, సుల్తాన్, అక్తర్ ఆలి.

పశ్చిమ మండలంచే దులీప్ ట్రోఫీ కైవసం

హైదరాబాద్, మార్చి 4: ఆఖరి నాల్గవ రోజున చోద్యంగా తయారాయి, లాంఛనంగా ఆఖరి 4 గంటలసేపు ప్రేక్షకులతో నిమిత్తం లేకుండా కొనసాగిన దులీప్ ట్రోఫీ ఫైనలులో, మొదటి ఇన్నింగ్సుమేర పొందిన 82 పరుగుల ఆధిక్యంతో పశ్చిమ మండలం విజేతలుగా, దులీప్ ట్రోఫీ గెల్చుకుంది.

తుది స్కోరు : పశ్చిమ మండలం : 333 388/7 వికెట్లకు ముగింపు. సర్దేశాయి 6, చౌహాన్ 39, వాడేకర్ 144, భోస్లే 126, ఫెర్నాండెజ్ 58).

ఆఖరి రోజున వాడేకర్, భోస్లే సెంచరీలు చేశారు. బౌండరీలు, సిక్సర్లు చేశారు. పటౌడి, 14 ఓవర్లు బౌల్ చేశాడు. ఆటలో బిగువు లేనప్పుడు, ఫలితంపై ప్రభావం లేనప్పుడు నిస్సారమైన ఆట గమనం ఎవ్వరూ హర్షించ తగ్గది కాదని మా ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. రంజీట్రోఫీ, దులీప్‌ట్రోఫీ ఫైనలు ముగిసిన విధంబట్టి, ఆఖరికి ఈ పోటీలు తుది నిర్ణయం వచ్చేవరకు ఆడాలి అనే మార్పు చేస్తే భారత క్రికెట్‌కు శుభదాయకమేమో? ఇట్టి విషయముపై ప్రస్తావించక, విదేశ పర్యటనలవల్ల భారత క్రికెట్ పురోభివృద్ధి చెందగలదని, ప్రభుత్వ సహకారం దీనికై కావాలని బోర్డు కార్యదర్శి శ్రీ శ్రీరామన్ బహుమతి ప్రదాన సభలో కోరారు.

రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయి ముఖ్య అతిథిగా విచ్చేసి దులీప్ ట్రోఫీ పశ్చిమ మండలం కెప్టెన్ బోర్డేకు బహూకరించారు.

జాతీయ ఫుట్‌బాల్

బెంగుళూరు, మార్చి 4: స్థానిక కంఠీరవ స్టేడియంలో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్స్‌లో, రాజస్థాన్, గోవాను 1—0 గోలుతో వోడించి క్వార్టరు ఫైనలు చేరింది. ఉభయజట్టులు సామాన్యస్థాయిన ఆడగా, ఇప్పటి వరకు జరిగిన పోటీ లన్నిటిలోకి చప్పగా సాగిన పోటీ ఇదే.

న్యూజీలాండ్‌పై వెస్టిండీస్ గెలుపు

ఆక్లండ్, మార్చి 4: గెల్వాలని న్యూజీలాండ్ కెప్టెన్ సాహసంగా చేసిన ముగింపుతో కల్గిన అవకాశంవల్ల, నర్స్ (168), బుచర్ (78 నాట్ అవుట్) జబర్దస్తీగా బాట్‌చేసి, వెస్టిండీసుకు న్యూజీలాండ్‌పై మొదటి టెస్టులో 5 వికెట్లతో ఘన విజయం సాధించారు. (ఇట్టి గమనమే ప్రేక్షకుడు కోరేది, దులీప్‌ట్రోఫీ ఫైనలుతో లోపించింది.)

ఆఖరి ఇన్నింగ్సులో 345 పరుగులకు వెస్టిండీసు 297 నిముషములలో చేసిన గెల్వగలదు. నర్స్ 168 పరుగులు 2 సిక్సరు 22 బౌండరీలుతో 213 నిముషములలో చేయగా వెస్టిండీస్ గెల్వగల్గింది.

తుది స్కోరు : న్యూజీలాండ్ 323, 297 (8 వికెట్లకు ముగింపు)

వెస్టిండీసు : 276, 348 (5 వికెట్లకు)

శ్రీ విజయ త్యాగరాజ సంగీత సభ

విశాఖపట్నం.

7—3—69 వివేకానందహాల్ 6—30 గం.

శ్రీ యమ్. బాలమురళికృష్ణ—గాత్రము

శ్రీ కోటిపల్లి సూర్యప్రకాశరావు—వైలిన్

శ్రీ దండమూడి రామమోహనరావు—మృదంగము. రు 5— రు 3— రు 2—

సత్తువ సన్నగిల్లుతుందా?

అదనపు శక్తి వెంటనే యిచ్చు యుక్తి గ్లాకోస్-డి®

(ఒక గరిటెడు తీసుకోండి : లేదా తిరిగి బలమిచ్చు గ్లూకోస్ పేయంగా తయారుచేసుకోండి)

గ్లాకోస్-డి శుద్ధమైన గ్లూకోస్—వర్ధక శక్తి కారణము. విటమిను డి, కాల్షియము, భాస్వరముతో బలపరచ బడినది.

Glaxo

గ్లాక్సో లేబరేటరీస్ (ఇం.) లి. యొక్క విభాగము. డా॥ ఆనీ బెసంట్ రోడ్ వర్లీ, బొంబాయి-18. డబ్యూలి, ట్రేడ్‌మార్కు యొక్క రెజిస్టర్డ్ ఉపయోగదారులు.

GTA-GLG. 2027

విజయవాడలో సైకిల్ దొంగతనాలు

పోలీసులచే గ్యాంగు పట్టివేత

విజయవాడ, మార్చి 3: ఈ నెల ఒకటవ తేదీ రాత్రి పోలీసులు సైకిలు దొంగనాలు చేసే ఒక గ్యాంగును పట్టుకున్నారు. పోలీసులు ఈ సందర్భంలో ఒక ఇంటిపై దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. 60 సైకిళ్ళు ఇంతవరకూ స్వాధీనం అయినాయి. ఇంకా నలభై సైకిళ్ళు దొరకవలసి వున్నాయి వీటి విలువ రు. 10 వేలు వుంటుంది. ఈ గ్యాంగులో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన వ్యక్తులు వున్నారు.

క్రైంబ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పిళ్ళా సత్యనారాయణ, సబిన్స్‌పెక్టర్లు వి.వి. రంగారావు, పి. అప్పలరాజు, పి.వి. రమణ రావు, ఎ. ప్రతాపరావు, పి. ఆదినారాయణ గార్లు డి.ఎస్.పి. శ్రీ డి.వి. నరసింహమూర్తి అజమాయిషీ క్రింద ఈ దాడిని నిర్వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిలో విశ్వాసం

30 మంది గోదావరిజిల్లాల శాసనసభ్యుల ప్రకటన

హైదరాబాద్, మార్చి 3: శ్రీ తోట రామస్వామి, శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శ్రీ టి. వి. రాఘవులుతో సహా 30 మంది ఉభయ గోదావరి జిల్లాల శాసనసభ్యులు నేడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. నేర్పాటు దోరణులను వారు నిరసించి, అనేకమంది అమాయక ప్రజలకు నష్టం కలిగించిన ఇటీవలి పరిణామాలకు వారు విచారాన్ని వ్యక్తంచేశారు. అఖిలపక్ష ఒప్పందంవల్ల రాష్ట్రంలో శాంతియుత సుహృద్భావపూర్వక వాతావరణం ఏర్పడిందని వారు ప్రకటించారు. ఆందోళనను రెచ్చకొట్టడానికి కొందరు 'స్వప్రయోజనపరులు' చేస్తున్న యత్నాలనువారు నిరసించారు.

తెలంగాణా రక్షణలు

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ చే కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 3: తెలంగాణా రక్షణలు సక్రమంగా అమలుజరిగేలా చేసి రాష్ట్ర సమైక్యతకు పోరాటం సాగించేలా ప్రజలకు నచ్చజెప్పడానికి తగు చర్యలు తీసుకునే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ మండలి వేడిక్కడ సమావేశమై నిర్ణయించింది.

ఈకమిటీలో శ్రీయుతులు రావి నారాయణరెడ్డి (చైర్‌మన్) ఎస్. రాజశేఖరరెడ్డి, బి. యల్లారెడ్డి (ఎం.పి), మఖ్దూమ్ మొహియుద్దీన్ (ఎం.ఎల్.సి), వై.వి. కృష్ణారావు (ఎమ్.ఎల్.సి), ఎస్. గిరిప్రసాద్, జి. ఎల్లారెడ్డి, టి. సత్యనారాయణ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బి. ధర్మభిక్షం, సి.హెచ్. రాజేశ్వరరావు (ఎమ్.ఎల్.ఎ), ఎ. కమలాదేవి, ఎస్. రామనాథం, ఎ. గురువరెడ్డి, ఎన్. సత్యనారాయణరెడ్డి, కె.ఎల్. మహేంద్ర, ఎ. లక్ష్మీనరసింహారెడ్డి, తీగల సత్యనారాయణ (ఎమ్.ఎల్.ఎ), రాజబహదూర్‌గౌర్ (కార్యదర్శి) ఉంటారు.

రు. 30 వేలు విలువగల ఆహార ధాన్యాల స్వాధీనం

50 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 4 : గతవారం నిఘా విభాగం జరిపిన దాడిలో 45 మంది దొంగ రవాణా వ్యాపారులతోబాటు 50 మందిని అరెస్టుచేసినట్లు సూపరింటెండెంటు శ్రీ గురునాధరావు చెప్పారు. 30,000 రూపాయల విలువచేసే 2.86 క్వింటాల్స్ ఆహార ధాన్యాలను ఆ విభాగం స్వాధీనపరచుకొంది. ఘనాపూర్‌లో 12000 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకొనడం జరిగింది. కత్తిపూడిలో ఒక బియ్యం మిల్లుపై దాడి జరిపి అధికారులు 68 క్వింటాల్స్ లెక్క తేల్చని బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

ఖమ్మంలో వైద్యసిబ్బంది కళాసి అసోసియేషన్ బ్రాంచి

హైదరాబాద్, మార్చి 4 : ఖమ్మంలో (వ్యవస్థ హెడ్‌క్వార్టర్సు) వైద్య— ఆరోగ్య సిబ్బంది కళాసి అసోసియేషన్ బ్రాంచిని స్థాపించుకున్నారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శాసన మండలి సభ్యుడు శ్రీ హిరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు. జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి సభను ప్రారంభిస్తూ బాధ్యతలను, హక్కులను సమానంగా నిర్వహించాలని కోరారు. శ్రీ రాజయ్య, శ్రీ రామచంద్రరావు ప్రభృతులు సిబ్బంది సమస్యలపై మాట్లాడారు.

అసోసియేషన్ బ్రాంచిని ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్‌కు అనుబంధింప చేయాలని తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ రామచంద్ర వందన సమర్పణ చేశారు.

రేడియో

గురువారం, మార్చి 6
శ. క. 1890 ఫాల్గుణ 15

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, మంగళధ్వని, 6—35 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పాటము, 7—45 వాద్యసంగీతం, 8—30 విజయవాడవలె, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 షేక్ హుస్సేన్: క్లారినెట్, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 ఆం. వా., 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 బాలవిహార్, 7—00 తె. వా., 7—15 పుత్రకామేష్టి పురాణ కాలక్షేపం, 7—30 లలిత సంగీతం, 8—00 సీరు కోరినపాటలు, 8—45 జానపద గేయాలు, 9—15 షేక్ హుస్సేన్ క్లారినెట్, 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పాటము, 8—30 పి. సూర్యారావు మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 కె. కన్నన్: వేణువు, 1—50 తె. వా., సాయంత్రము: కె. కన్నన్: వేణువు, 5—55 స్థానిక ప్రకటనలు, 6.15 ప్రాం. వా., 6—15 గ్రామలక్ష్మి, 6—30 చిత్రతరంగిణి, 7—00 తె. వా., 7—15 పంటసీములు, 7—45 లలిత సంగీతం, 8—25 గానసుధ, 9—15 లలిత సంగీతం, 10—00 పి. సూర్యారావు, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, , 7—30 పి. సరోజ, పి. లలిత, 8—45 గీతమంజరి, 9—15 ఎస్. ఇ. సుబ్రహ్మణ్యం, 10—00 నీలాసుబ్రహ్మణ్యం: గాత్రం, 10—30 పావనాలై ఈమని శంకరశాస్త్రి: వీణ, మధ్యాహ్నము: 12—30 ఎస్. ఇ. సుబ్రహ్మణ్యం, గాత్రం, 1.00 నీలా సుబ్రహ్మణ్యం: గాత్రం, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రము: 6—45 చిత్రగానం, 8.00 ఎస్. ఎల్. గానసరస్వతి, 9—30 మదురై పకుడి రాజగోపాల అయ్యర్, 10—00 చిత్రగానం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి,: బెంగుళూర్ రమణి అమ్మాళ్, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము: 1—40 మద్రాస్ ఎ వలె, 1.50 తె. వా., సాయంత్రము: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 మహిళామండలి, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి పి. ఎ. పెరియనాయకి, 7—30 వాద్య సంగీతం, 7—45 చిత్రగానం, 8—25 అంజలి, 10—35 ప్రసార సమాప్తి.



సొగసుగా కనపడుటకు

హకోబా

ఎంబ్రాయిడర్డ్ వస్త్రాలు

హకోబా అను పేరు అల్లిక బట్టం యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. తయారుచేయువారు: హెచ్చి కార్పొరేషన్ లిమిటెడ్, 18, అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1.

RATAN BATRA/EC/TEL/248

ప్రిన్సిపల్ డీలర్లు :

ఠాకూర్‌దాస్ ఛత్రాం, 105 గోడౌన్‌వీధి, మద్రాసు—1.

టి. మంగారాం, 45, రతన్ బజార్, మద్రాసు—3.

గోబింద్రాం ఆత్మారాం, 10, 11 ఆరుముగం మొదలియార్‌లేన్, చిక్‌పేట, బెంగుళూరు—2.

రాంచంద్ బ్రదర్సు, 1—2, కరీం బిల్డింగు, చిక్‌పేట, బెంగుళూరు—2.

సింధ్ క్లాత్ స్టోర్సు, షాపునం. 1102, పతేర్‌గట్టి, హైదరాబాద్ (ఏ.పి)

ఎంబ్రాయిడరీ మార్ట్, 39, చంపగల్లి, బొంబాయి—2.

ఖాళీ టిన్నులు

నూనె, నెయ్యి, జీడిపప్పు, వగైరా నింపుటకు 18.5 లీటర్ల (17 కేజీ) కొత్త ఖాళీటిన్నులు సప్లయి చేయగలము. వివరములకు వ్రాయండి.

ఏ. కే. కార్పొరేషన్ (పి) లిమిటెడ్

టిన్నుల మాన్యుఫాక్చరర్లు :

మలకాపురం - విశాఖపట్టణం-6.

ఫోన్స్ : 2852, 3478.

హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడ పోస్టుద్వారా ట్యూషను ఇచ్చుచున్నాము. ప్రాక్టీసు చేయుటకు, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషన్‌కు తయారగుటకు చాల ఉపయోగకరము. మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ.

6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు ఇప్పుడు

యల్-ఐ-సి జీతం సేవింగ్స్ స్కీములో పాల్గొనవచ్చు



ఇప్పుడు రాష్ట్రం మొత్తానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్తింపజేసింది

ఆంధ్రప్రదేశ్ అంతటాగల రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలలో పనిచేస్తున్న నాన్ గజెటెడ్ ఆఫీసర్లు అందరికి శాశ్వతంగా యల్ఐసి జీతం సేవింగ్స్ స్కీమును అనువర్తింపజేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినదని ప్రకటించడానికి చాలా సంతసిస్తున్నాము.

ఇప్పుడు యన్‌జిఓలు అందరూ ఈ స్కీముద్వారా క్రమంతప్పకుండా కొంత సొమ్మును ఆదా చేసుకొని, తద్వారా తమ కుటుంబాలకు రక్షణ చేకూర్చుకోవచ్చు.

యల్ఐసి జీతం సేవింగ్స్ స్కీములోని సదుపాయాలు

- తగ్గింపు ప్రీమియం రేట్లతో మీ పేరున ఒక జీవిత బీమా పట్టా. మీకు కావలసిన బీమా పట్టాను మీరే ఎన్నుకోవచ్చు. ఈ పట్టా సొమ్ము ఎవరికి ఇవ్వగోరుతున్నారో వారిని మీరే నియమించవచ్చును.
- జీతాల బట్వాడా సమయంలో ప్రీమియం సొమ్ము మినహాయింప బడుతుంది. అందుచేత బీమా ప్రీమియం బకాయిపడే ప్రమాదం వుండదు.
- పురుషులు 30 నుంచి 45 ఏళ్ల వయస్సు లోపున వున్నట్టయితే, బీమా పట్టా మొత్తం రు. 7,500/- వరకు వైద్య పరీక్షతో నిమిత్తంలేదు. అలాగే 30 సంవత్సరాల లోపలివారికి పట్టా మొత్తం రు. 10,000/-ల వరకు వైద్య పరీక్షతో నిమిత్తంలేదు.

జీవిత బీమాతో మీ కుటుంబానికి రక్షణ ఖాయం

"జీతాల రోజు అంటే ఇక నుంచి నుంచి వర్థతిపై కుటుంబానికి రక్షణ" అనే విశేష కరపత్రంకోసం మీ సమీపంలో గల యల్ఐసి కార్యాలయంతో సంప్రదించండి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H-4
ఉదయం

ఆంధ్రప్రభ



సంపుటి : 34 సంచిక : 63 విజయవాడ 6-3-1969 గురువారం 8 పేజీలు: 12 పైసలు

నదీజలాల పరిష్కారానికి ఇందిర, మురార్జీల కడపటి యత్నం

త్వరలో ముఖ్యమంత్రులతో చర్చలు: సామరస్య సాధనకు రెండు నెలల వ్యవధి

కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 5: కేంద్ర మంత్రివర్గం నేడు సమావేశమై, అపరిష్కృతంగా పడిఉన్న కృష్ణా-గోదావరి నదీజలాల సమస్యను పరిశీలించి, రాష్ట్రాలమధ్య విభేదాలు పరిష్కరించడానికి మరి రెండు నెలల వ్యవధి ఇవ్వడానికి నిర్ణయించినది.

ఈ వ్యవధి కాలంలో ఈ సమస్యతో సంబంధం గల రాష్ట్రాలమధ్య సామరస్యం కుదర్చడానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ప్రయత్నం చేయవచ్చునని కూడా ఆశిస్తున్నారు.

ప్రధాని, ఉప ప్రధాని, ముఖ్యమంత్రులతో కూడా త్వరలోనే సంభాషణలు జరిపే అవకాశం ఉన్నది.

సామరస్య సాధనకై జరిగే ఈ ఉన్నత స్థాయి ప్రయత్నాలు కనుక విఫలమైన పక్షములో ఈ సమస్యను అంతర్ రాష్ట్ర నదీ జలాల చట్టం క్రింద పరిష్కర్తృత్వానికినివేదించడానికి కేంద్ర మంత్రివర్గం కోరవచ్చు.

శ్రీమతి ఇందిరా గాంధికి కొంచెం అస్వస్థతగా ఉన్నందువల్ల శ్రీ దేశాయి మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

గత ఒక దశాబ్దంగా నదీజలాల వివాదం పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఏదో ఒక ఆటంకం కలుగుతూనే ఉన్నది. 1967లో శ్రీమతి గాంధి అధ్యక్షతన ఒకసారి ముఖ్యమంత్రుల చర్చలు జరిగాయి. ఆ తరువాత, అధికార స్థాయిలో అనేక పర్యాయాలు చర్చలు జరిగిన కూడా. కాని ఈ చర్చలలో ఒక పరిష్కారం కుదరలేదు. నదీజలాల వినియోగంపై అభిప్రాయ భేదాలు వచ్చాయి. ఇది ఇలా ఉండగా ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ భారత ప్రధాన న్యాయమూర్తిని కోరడం జరిగింది. ఆ తరువాత ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలెనా లేక రెండు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయవలెనా అనే విషయంపై విభేదాలు వచ్చాయి. రెండు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయాలని మైసూరు ప్రభుత్వం కోరింది ఆంధ్రప్రదేశ్ ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని పట్టుబటింది.

7 గురి సజీవ దహనం

సిల్చార్ మిఠాయికొట్టు అగ్ని ప్రమాదంలో

సిల్చార్, మార్చి 5: సిల్చార్‌లోని ఒక మిఠాయి కొట్టులో గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి, నిద్రిస్తున్న ఏడుగురు సజీవంగా దహనమైపోయారు. మృతి చెందినవారిలో ఒకరు మిఠాయి కొట్టు యజమాని, మిగిలినవారు అతని క్రింద పనిచేసే ఉద్యోగులు. మరి ఆరు దుకాణాలు ఈ అగ్నిప్రమాదంలో దగ్ధమైనవి. మిఠాయికొట్టులోపల ఒక పొయ్యిలో నుండి మంటలు వ్యాపించినట్లు చెప్పబడింది. లక్ష రూపాయల మేరకు నష్టం ఉంటుందని అంచనా. నేడు నగరంలోని దుకాణాలన్నీ శోకసూచకంగా మూసివేశారు.

'సంగాన్ని మార్చే హక్కు గవర్నర్‌కు లేదు'

మంత్రివర్గం హెచ్చరిక

...ర్ మంత్రిమండలి సభ ... విషయంలో రాజ్యాంగరీత్యా అధికారం ఉన్నదని, గవర్నరు ...న వాదాన్ని పశ్చిమ బెంగాల్ ... అంగీకరించలేదు.

బెంగాల్ మంత్రివర్గం నేటి మధ్యాహ్నం ఈ విషయంలో గవర్నర్‌కు ...డానికి నిర్ణయించినట్లు ...ద్వారా తెలుస్తున్నది రేపు బడ్జెట్ సమావేశం ప్రారంభంలో మంత్రివర్గం ... ప్రసంగాన్ని యథాతథ్యంగా ...రని మంత్రి మండలి ఆశిస్తున్నది. వీరకు ఒక లేఖ ద్వారా ... నిర్ణయించింది.

యునైటెడ్ ఫ్రంట్ లెజిస్లేచర్ పార్టీ ఏర్పాటు చేసినట్లు పార్లమెంటరీ ... చీఫ్ విప్ శ్రీ జతిన్ ... సుధీర్ కుమార్ ... [illegible]

...సంయుక్త సమావేశంలో ...సిన తీర్మానాన్ని గురించి చర్చించ... ఫ్రంట్ నేటి సాయంత్రం ... బెంగాల్ మంత్రివర్గం తీసుకున్న ... ఆమోదించింది. గవర్నర్ బదిలీ వ్యవహారాన్ని నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ ఉప నాయకుడు శ్రీ జ్యోతిబాసుకు ...ందినట్లు తెలియజేశారు.

ప్రధాని వేరే యిందుకై తమ ప్రయత్నాలను తాము చేస్తున్నారు.

సమైక్య సంఘటన ప్రభుత్వం విషయంలో అవలంబించవలసిన వైఖరి విషయమై మంత్రివర్గంలో ఎట్టి అభిప్రాయ భేదాలు లేవని అధికారికంగా ప్రకటించబడినది. అభిప్రాయ విభేదాలు కలవని వెలువడిన పత్రికా వార్తలు ఖండించబడినవి.

దేశీయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ చవన్ నిన్న పార్లమెంటులో చేసిన ప్రకటన కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం వారి ఏకగ్రీవ ఆమోదాన్ని పొందినదని కూడ అధికారికంగా ప్రకటించబడినది.

ఆది తన శాఖకు సంబంధించిన విషయం కనుకనే శ్రీ చవన్ పార్లమెంటులో నిన్న పై ప్రకటన చేశారు. ప్రధాని అజయ్ ముఖర్జీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఇందులో క్రొత్త ఏమీ లేదు. సాధ్యమైనంత వరకు ఆయా రాష్ట్రముల ముఖ్యమంత్రులను సంప్రతించడం ప్రధానికి పరిపాటియే.

ఢిల్లీ ఆశాభావం

ఢిల్లీ, మార్చి 5: ధర్మవీరను పశ్చిమ ... నుండి తొలగించివేయు విషయమై ... సంఘాలు అంతగా ... ప్రధానమైన ఈ విషయంపై ... తెగేదాకా బిగించడానికి యిష్టపడక ... ప్రత్యేక రాజకీయ, ప్రభుత్వ అధి... ఆశిస్తున్నవి.

పశ్చిమబెంగాలు శాసనసభలో గవర్నర్ శ్రీ ... రేపు ప్రారంభించవలసి యున్నది. ధర్మవీరను సాధ్యమైనంత త్వరలో బెంగాలు నుండి తొలగించదలచు ... కేంద్రం యింతకు పూర్వమే తెలియ...

...ర్నరు విషయమై కాని, లేక గవర్నరు చదువవలసిన ప్రసంగ విషయమై కాని ... అధికారికంగా ఎట్టి సంప్రదింపులూ ...చడం లేదు. పనులు ... జరుగుచున్నవి.

నేటి ఉదయం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పశ్చిమబెంగాల్ విషయం ... లేదు. కొద్దిపాటి అనారోగ్య హేతువు ప్రధాని ఈ సమావేశానికి హాజరుకాలేకపోవడమే యిందుకు కారణం. దాని ... సమగ్రంగా పరిష్కరించడానికి ... నిర్విరామంగా కొనసాగుచునే ...



ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులకొరకు ఎదురు చూస్తున్నానుని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసనసభలో 'అవసర' బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ అన్నారు.

బీహార్ మంత్రుల ప్రమాణస్వీకారం వాయిదా

అధిష్ఠానవర్గంతో చర్చల నిమిత్తం ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

పాట్నా, మార్చి 5:— జనతా పార్టీ అధ్యక్షుడు, రామనగర్ రాజా అయిన శ్రీ కె. ఎన్. సింగ్‌ను మంత్రివర్గంలో చేర్చుకొనడంసందర్భంగా ఏర్పడిన ప్రతిష్టంభన ఫలితంగా నేటి మధ్యాహ్నం జరుగవలసిన బీహార్ మంత్రివర్గ మొదటిజట్టు సభ్యుల ప్రమాణ స్వీకారం వాయిదా పడింది.

అనుకున్న ప్రకారం నేడు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిఉన్నట్లయితే, ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వానికి ముక్కూ, మొగమూ ఏర్పడి వుండేవి.

ఈ సందర్భంగా జనతాపార్టీ, కాంగ్రెసు పార్టీల మధ్య ఏర్పడిన చీలికల ఫలితంగా కాంగ్రెసు ఏర్పాటుచేయదలచిన సంయుక్త మంత్రివర్గం ఉనికికే ముప్పు వాటిల్లు పరిస్థితి ఏర్పడినది. మంత్రివర్గ సభ్యుల పేర్ల జాబితాను తాను సమర్పించ లేకపోవడానికి గల కారణాలను శ్రీ హరిహరసింగ్ రాజభవన్‌కు వెళ్ళి గవర్నరుకు వివరించిన తరువాత, మంత్రివర్గ ప్రమాణం వాయిదా వేయబడినట్లు ప్రకటించబడినది.

నిన్నటినుండి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప తో టెలిఫోన్‌లో ఎడతెరిపి లేకుండా సంభాషణలు జరుపుతున్న ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం ముఖాముఖి చర్చల నిమిత్తం విమానంపై ఢిల్లీ వెళ్ళి కాంగ్రెసు అధిష్టాన వర్గాన్ని కలుసుకుంటున్నారు.

ఫిబ్రవరి 26 వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ హరిహరసింగ్ యిన్నాళ్ళు ఏకసభ్య మంత్రిమండలిగా వ్యవహరిస్తున్నారు.

ఏమైనా సరే తనకు మంత్రి పదవిని యివ్వక తప్పదని జనతా పార్టీ అధ్యక్షుడు, ఏమైనాసరే రామనగర్ రాజాకు మంత్రివర్గంలో స్థానం యివ్వరాదని కాంగ్రెసు అధ్యక్షుడూ మొండిగా పట్టుబట్టడం వల్ల యీ ప్రతిష్టంభన ఏర్పడిందనిఅభిజ్ఞవర్గాలద్వారాతెలియు చున్నది.

ఇదికాక, ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధిష్ఠానవర్గం తమ పార్టీలోని అసమ్మతి వర్గీయులకు నచ్చచెప్పి, వారిని ఎలాగైనా కూడ గట్టుకు రావలసి యున్నది. మాజీ మంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ ఆరు నూరైనా, నూరు ఆరైనా కాంగ్రెసు మంత్రుల సంఖ్యలో తనకు మూడవ వంతు వాటా ఉండితీరవలసిందేనని భీష్మించుకు కూర్చున్నారు.

ముఖ్యమంత్రి, శ్రీ రాయ్ యిద్దరూ గత రాత్రి ప్రొద్దుపోయే వరకూ ఢిల్లీలోని కాంగ్రెసు అధ్యక్షునితో టెలిఫోను మీద సంభాషణలు జరుపుతున్నప్పటికీ, యీ వివాదం తెగలేదు. ఇది ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ కూడా శ్రీ రాయ్‌కు మధ్య ఏర్పడిన పట్టుదలకాక, ముఖ్య మంత్రికి, మధ్యంతర ఎన్నికలలో పాల్గొనని స్థానిక కాంగ్రెసు అగ్రనాయకులమధ్య ఏర్పడిన వివాదంగా గోచరిస్తున్నది. కాంగ్రెసు అధిష్ఠానవర్గ నాయకులతో చర్చల నిమిత్తం శ్రీ దరోగారాయ్ కూడా నేడు ఢిల్లీకివెళ్ళారు. రామనగర్‌రాజామంత్రికావడాన్ని అసమ్మతి వర్గీయులుకూడా వ్యతిరేకిస్తున్నారు.

పశ్చిమ జర్మనీ సరిహద్దులలో రష్యా సైనిక, టాంకు దళాలు

ఫెడరల్ అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా తూర్పు జర్మనీచే సరిహద్దుల మూసివేత

పశ్చిమ బెర్లిన్, మార్చి 5: కమ్యూనిస్టుల బెదిరింపులను లెక్కచేయకుండా నూతన ఫెడరల్ అధ్యక్షుని ఎన్నికకు బాన్ రాజకీయవేత్తలు నేడిక్కడ సన్నాహాలు చేస్తుండగా, పశ్చిమజర్మనీ సరిహద్దులలో మూడు వందలకుపైగా సోవియట్, తూర్పుజర్మనీ టాంకులు సమీకరించబడినవి. ఎన్నికలు ప్రారంభం కావడానికి కొద్ది గంటలు ముందుగా తూర్పుజర్మనీ అధికారులు బెర్లిన్‌నుంచి హెల్మెస్టైట్‌కు పోయే మార్గాన్ని మూసివేశారు.

గతరాత్రి పశ్చిమ బెర్లిన్‌నుంచి సరిహద్దులు దాటి కార్లలో వచ్చిన అనేక మంది ఈ టాంకులు, సైనిక శకటాలు మహోగ్రవాహంవలె పశ్చిమ జర్మనీ వైపు సాగిపోవడం చూశారు.

ఆ దృశ్యాన్ని ఒక ప్రయాణికుడు అప్రాంతమంతా టాంకులు, సైనిక వాహక శకటాలతో క్రిక్కిరిసివున్నట్లు చెప్పారు.

భారీఎత్తున టాంకుల సంచలనానికి కారణం పశ్చిమజర్మనీ సరిహద్దులలో 50 మైళ్ళ లోపు దాడికి సూచనకావచ్చునని మిత్రరాజ్యాల వర్గాల వారు అన్నారు.

బెర్లిన్ సంక్షోభ పరిష్కారానికి ఏమైనా చివరి అవకాశం వుందేమో పశ్చిమ, తూర్పు జర్మనీల మధ్య దౌత్య పరంగా యత్నాలు జరుగు తున్నవి.

రష్యా హెచ్చరిక

బెర్లిన్ నగరం విషయంలో పశ్చిమ జర్మనీ అనుసరిస్తున్న ప్రమాదకరమైన, మొండివైఖరి కారణంగా, బెర్లిన్‌చుట్టూ గల సోవియట్ విమానాలు, సేనలను సర్వసన్నద్ధంగా వుంచినట్లు రష్యారక్షణ సంస్థ ప్రకటించింది.

సోవియట్ సాయుధ దళాల వార్తాపత్రిక 'రెడ్‌స్టార్' నిన్న ఈ విషయం తెలుపుతూ బుధవారంనాడు ఎన్నికలు జరపడానికి పశ్చిమ జర్మనీ గైకొన్న నిర్ణయం ప్రపంచ ప్రజాశాంతికే ప్రమాదమని అన్నది.

తూర్పు జర్మనీలో ఒక చోటగల సోవియట్ ఫైటర్ బాంబురు విమానాలపై ఎట్లు సర్వసన్నద్ధంగావుండి, బయలుదేరడానికి అనుమతికోసం నిరీక్షిస్తున్నారని, ఈ విమానాలు వెళ్ళ వలసిన మార్గం అంతా మాపుల మీద సిద్ధంగా వుందని ఆ పత్రిక అన్నది.

పశ్చిమ జర్మనీ సరిహద్దులను ఆనుకొని వున్న సోవియట్ టాంక్‌దళం కమాండర్ ఒకరు "మేము ఎట్టి పోరాటానికైనా సిద్ధంగా వున్నా" మని అన్నట్లుఆ పత్రిక ప్రకటించింది.

చెకస్లవాకియాతో రష్యా జోక్యానికి పథకం చేసిన సోవియట్ మార్షల్ ఇవుడీ ఎన్నికను నిలిపివేయడానికి సైనిక జోక్యం బెదిరింపుల వెనుక దాగినట్లు తెలుస్తున్నది.

తూర్పుజర్మనుల సూచనకు బాన్ తిరస్కృతి

బెర్లిన్, మార్చి 5: పశ్చిమ బెర్లిన్‌తో నేడు ఫెడరల్ అధ్యక్షుని ఎన్నికకు చేసుకొన్న ఏర్పాట్లను తారుమారు చేసే ఉద్దేశంతో తూర్పు జర్మనీ నిన్న పశ్చిమ బెర్లిన్ పౌరులకు కమ్యూనిస్టు ప్రాంతంమీదుగా పయనించడానికి అనుమతి పత్రాలను జారీ చెయ్యగలమన్న తన ప్రతిపాదనను పునరుద్ఘాటించింది.

అయితే ఆ ప్రతిపాదన రాయబారాలకు ప్రాతిపదిక కాజాలదని పశ్చిమ జర్మనులు యించుమించుగా వెన్వెంటనే తిరస్కరించారని ఫెడరల్ ప్రభుత్వం ప్రతినిధి కాన్రాడ్ అహ్లర్స్ అన్నారు.

తూర్పు జర్మనీ ఉప విదేశాంగ మంత్రి మైకేల్‌కోల్ ఒక పశ్చిమ జర్మన్ అధికారిని తూర్పు బెర్లిన్‌కు పిలిపించి గంటసేపు జరిపిన సమావేశంలోనే ఈ ప్రతిపాదన చేశారు.

పశ్చిమ బెర్లిన్ ప్రతినిధులు తూర్పు జర్మనీ ప్రతినిధులు — తూర్పు జర్మనీ కోరికపై తూర్పు బెర్లిన్‌లో నిన్న సమావేశమైనట్లు పశ్చిమ బెర్లిన్ సిటీ సెనెట్ ప్రెస్ ఆఫీసు ప్రకటించింది.

సెనెట్ చాన్సెలరీ అధికారి హోర్స్ గ్రెబెర్, తూర్పు జర్మనీ ఉప విదేశాంగ మంత్రి మైకేల్‌కోల్‌కు మధ్య ఒక గంటసేపు సంభాషణలుజరిగాయని సెనెట్ ప్రకటించింది.

రష్యన్, తూర్పుజర్మన్ సైనిక విన్యాసాలు

మాస్కో, మార్చి 5: సోవియట్ తూర్పు జర్మనీ ప్రజాసైన్యం నాయకులు నిన్న యిక్కడ జరిపించిన విన్యాసాలలో ఆధునిక యుద్ధ పద్ధతులను నిర్వహించే శక్తియుక్తులు తమకు కలసిని విరివాసంపొందించినట్లు టాస్

(మిగతా 3 వ పేజీలో)

బెర్లిన్, మార్చి 5: పశ్చిమ బెర్లిన్‌ను హెల్మ్‌స్టెడ్ గస్తీకేంద్రంతో కలుపుతున్న అంతర మండల రహదారిని మూడు గంటలసేపు మూసివేసిన తర్వాత, తూర్పు జర్మనీ అధికారులు నేటి ఉదయం 11 గంటలకు (స్థానిక కాలమానం) ఇరువైపుల ప్రయాణాలకు వీలుగ తిరిగి తెరిచారు.

అడుగు పెడితే యమలోక ప్రాప్తి

రష్యాకు చైనా హెచ్చరిక

హాంకాంగ్, మార్చి 5: రష్యన్ సైనికులు ఇకముందు చైనా భూభాగంలో అడుగు పెడితే 'వచ్చిన వారు రావడమేకాని, తిరిగి వెళ్ళడం లేదని,' కమ్యూనిస్టు చైనా సోవియట్ యూనియన్‌ను హెచ్చరించింది. చైనాలో ఒక వైపు నుండి ఇప్పటికీ సోవియట్ వ్యతిరేక ప్రదర్శనలు ఉధృత స్థాయిలో కొనసాగుతుండగా అతి తీవ్రమైన పరిణామంతో కూడిన ఈ హెచ్చరికను పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

చైనా త్రివిధ బలాలకు చెందిన క్రింది స్థాయి కమాండర్లు క్రెమ్లిన్ కొత్త 'చక్రవర్తుల' (జార్లు) 'శిరస్సులు ఛిద్రం' చేస్తామని ప్రతిన పూనారు. సోవియట్ రష్యాను సమూలంగా తుడిచిపెట్టివేస్తామని వారు హెచ్చరించారు.

చంద్ర శకటంలో వ్యోమగాముల ప్రవేశం

అపోలో యాత్రలో మరొక అద్భుత చర్య

హ్యూస్టన్, టెక్సాస్, మార్చి 5: అపోలో—9 యాత్రిక త్రయంలో ఒకరైన రసెల్ స్వైకార్ట్ నేడు అంతరిక్ష నౌకలోని కమాండ్ మాడ్యూల్ (యాత్రికులు కూర్చునే విభాగం) నాసిక్ గుండా, నెమ్మదిగా ప్రాకుతూ వెళ్ళి, నౌకలో అమర్చబడి ఉన్న చంద్రశకటం లోనికి ప్రవేశించడం ద్వారా అంతరిక్షయాత్ర చరిత్రలో ప్రధానంగా ఒక మహాద్భుత విన్యాసం నిర్వహించాడు. చంద్రశకట విభాగం స్పైడర్ ఇతడే.

అపోలో—యాత్రలో అత్యంత క్లిష్టమైన ఘట్టం ఇది. చంద్రశకటం లోనికి ప్రవేశించడంతో, ... అతి తీవ్రమైన చిక్కులు ఎదురైనట్లు మొదట్లో వార్తలు వచ్చాయి. అంతరిక్ష నౌకలోని ప్రధాన విభాగం నుంచి, ఇద్దరు వ్యోమగాములను చంద్రశకటం లోనికి బదిలీ చేయడం ఈ ప్రయోగంలో అతి ప్రధానమైన ఘట్టం.

ఒక గంట తర్వాత రెండవ వ్యోమగామి కూడా చంద్రశకటంలో ప్రవేశించాడు.

చంద్రశకటం లోనికి ప్రవేశించిన తర్వాత వ్యోమగామి రసెల్ స్వైకార్ట్ ... [illegible] ... వైద్యులు తెలియజేశారు. ఉదయం వాంతిచేసుకున్నట్లు కూడా అతడు చెప్పారు.

చంద్ర శకటంలోనికి ప్రవేశించిన ... రసెల్ ఏడు నిముషాలపాటు టెలివిజన్ తెరపై కనుపించాడు. కాని, అతడు అంత కులాసాగా, హుషారుగా కనబడలేదు. రసెల్ నీరసంగా ఒకసారి నవ్వాడు. తర్వాత ఉత్సాహసూచకంగా ఒకసారి బొటన వ్రేళ్ళు ఎత్తి, సంకేతం చేశాడు. టెలివిజన్‌పై కనుపించిన ఏడు నిమిషాల లోను రసెల్ ఎక్కడా కదలలేదు. అతనితో ఎటువంటి కదలికా కనుపించ లేదు. ఇంచుమించు స్థాణువులా, నిశ్చలంగా వుండి పోయాడు.

ఉమ్మడి మత్స్య కేంద్రంగా పులికట్టు సరస్సు అభివృద్ధి

మద్రాసు, మార్చి 5: పులికట్ సరస్సును తమిళనాడు ఆంధ్ర ఉమ్మడి మత్స్య పరిశ్రమ కేంద్రంగా చతుర్థ ప్రణాళికలో అభివృద్ధి చేయుటకు నిర్ణయించారు.

ఈ పథకాన్ని పులికట్ సరస్సు అభివృద్ధి పథకం అని పిలుస్తారు. ఈ పథకానికి మొత్తం రు. 60 లక్షల వ్యయం కాగలదని అంచనా. మద్రాసు రాష్ట్రం రు. 20 లక్షల వ్యయం భరిస్తుంది.

174 చదరపుమైళ్ళగల ఈ ప్రాంతంలో చేపలు విస్తారంగా దొరికే అవకాశం ఉన్నది. చేపలు పట్టడానికి కొత్త బోట్లు తెప్పించడం, జాలరులకు నైలాన్ వలలు సప్లై చేయడం మొదలగు సదుపాయాలు కల్పించడానికి కూడా సంకల్పించారు.

ఈ ప్రాజెక్టువల్ల 5000 మంది జాలరుల పరిస్థితి మెరుగుపడుతుంది.

ఎత్తైన ప్రదేశాలలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయుడానికి రు. 25 లక్షలు చతుర్థ ప్రణాళికలో కేటాయించారు. ఉదకమండలంలో కొడైకెనాల్‌లో చేపల పెంపకం క్షేత్రాలు నిర్మించడానికి కూడా ఏర్పాట్లు చేస్తారు.



బీహార్ రైతులకు ఋణాలభారం తగ్గింపు

పాట్నా, మార్చి 5: బీహార్ రైతులకు అనావృష్టి సమయంలో సహాయ కార్యక్రమం క్రింద ఇచ్చిన ఋణాలను ఒక పరిమితి మేరకు రద్దుచేయడానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి సర్దార్ హరిహరసింగ్ ప్రకటించారు. కుటుంబానికి 100 రూపాయల వరకు ఋణాలను రద్దుచేసినట్లు ముఖ్యమంత్రి తెలియచేశారు.

1967 లో అనావృష్టి పరిస్థితి ఏర్పడినప్పుడు వ్యవసాయదారులకు మూడున్నర కోట్ల వరకు ఋణాలను పంపిణీ చేశారు.

వ్యవసాయదారుల నుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన ఋణాల మొత్తం 22 కోట్లు ఉన్నది. ధాన్యం లెవీని కూడా సగంవంతు వరకు తగ్గించాలని నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి తెలియచేశారు. సగంవంతు ధాన్యం చెల్లిస్తే పూర్తి చెల్లించినట్లు కాగలదని 7 లక్షలమంది వ్యవసాయదారులకు జారీచేసిన నోటీసుల్లో రాష్ట్ర ప్రభుత్వం తెలియచేసింది.

లెవీని చెల్లించిన రైతులకు క్వింటాల్‌కు రు. 3—25 నుండి రు. 5 వరకు బోనస్ చెల్లించాలని కూడా నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

తాడేపల్లిగూడెంలో విశాలాంధ్ర దినోత్సవం

తాడేపల్లిగూడెం, మార్చి 4: "రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడలేకపోయిన బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం రాజీనామా చేయాలనీ, రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టి, అసెంబ్లీని రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలు జరిపించాలనికేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మార్చి 1 వ జరిగిన విశాలాంధ్ర దినోత్సవ సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి భూపతిరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

ఇటీవల రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లు, హింసాకాండ, లూటీలు, హత్యలకు ఎవరు బాధ్యులో నిర్ణయించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో విచారణసంఘం నియమించవలసిందనికోరుతూమరోతీర్మానంచేశారు.

సమావేశంలో డాక్టరుతేతలి సత్యనారాయణమూర్తి, ప్రత్తి శేషయ్య, ఎస్ నరసింహారావు, జి. కె. సత్యం, కోనా సూర్యనారాయణమూర్తి, జె తులసీదాసు, డి. వి. సుబ్బారావు, వేకుండి బిజెక్ ప్రసంగించారు. (స. వి)

ఉదార విద్యార్థుల సహాయం

నూజివీడు, మార్చి 4: నల్గొండలో సజీవదహనంచేయబడిన డిప్యూటీ సర్వేయర్ శ్రీ ఎస్. వి. రంగాచార్యులు కుటుంబ సహాయార్థం నూజివీడు తాలూకా ఉదార హైస్కూలు విద్యార్థులు రు 85 లు వసూలు చేసి వారి సతీమణి శ్రీమతి సాతులారి వెంకటమ్మకు మనియార్డరుద్వారా పంపారు. (స. వి)

దేవదారు నూనె
వాడికీల గురించి జాగ్రత్త
ఎల్లప్పుడు "ప్రకాశ్" మాత్రమే వాడండి. అది ఒక్కటే నమ్మకమైన బ్రాండ్.
వివరములకు
ప్రభాత్ జనరల్ ఏజన్సీస్,
12 ఎలింగిచెట్టి వీధి, మద్రాసు- 1.
Phone 27340 Grams "PINEO".
ఇంకను బొంబాయి, కలకత్తా, ఢిల్లీ
హోషియార్ పూర్ (పంజాబ్

హోమియోపతి
"హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇస్తున్నాము. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషన్‌కు తయారగుటకు చాల ఉపయోగకరము. మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ.
6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

కావలెను
రెండు నెలల వరకు తాత్కాలికముగాదిగువ ఉద్యోగములకు తగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు విజయవాడ, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, రీజనల్ మేనేజర్‌చే కోరడమైనది.
1 ఉద్యోగముపేరు: టెక్నికల్ అసిస్టెంట్
2 ఖాళీలసంఖ్య: పదమూడు
3 జీతము రు 250—(అన్నికలుపుకొని నెలకు)
4 అర్హతలు: 1. అవసరము. బి. ఎస్‌సి (అగ్రికల్చర్).
2 అభిలషణీయము: నేషనల్‌సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లోవరిప్రాసెసింగులో గల అనుభవము.
5 డ్యూటీ స్థలము: ఆంధ్రప్రదేశ్‌లో ఎచటనైనా
6 వయస్సు 25 సం.ల లోపు
7 ఇంటర్వ్యూ తేది 10—3—69 ఉ. 11 గం కు.
8 ఇంటర్వ్యూ స్థలము: రీజనల్ ఆఫీసు, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్. (భారత ప్రభుత్వ సంస్థ)30.1.4/1 కూర్మయ్యవీధి, అరండల్ పేట, విజయవాడ—2.
పై అర్హతలు కలిగియుండి ఉద్యోగమునకు దరఖాస్తు చేయ దలచినవారు, ఇంటర్వ్యూకు ఉ10.గం కు ఒరిజనల్ రికార్డులతోను వయస్సు, అర్హతలు, అనుభవము వగైరా తెలుపు పూర్తి వివరములు గల లిఖిత పూర్వకమైన దరఖాస్తుతోను హాజరు కావలెను.

శ్రీ కీలకనామసంవత్సర
ఫాల్గుణ కృ. విదియ
1969 మార్చి 5. బుధవారం
విదియ ప. 10—25
హస్త. రా 11—31
వర్జ్యం: ఉ. 7—52 మొ 9—28 వరకు

దివ్యచేతన అంతస్సత్తను తీర్చిదిద్దేతీరు

పూర్వమునుండి దిగివచ్చిన దివ్య చేతన నీ అంతస్సత్తకు విమోచనం కల్పించడంతో పాటు నిర్దుష్టంగా దానిని తీర్చిదిద్దడానికి కూడా కృషిచేస్తుంది. ప్రకృతి విభాగముల నొక్కొక్క దానినే గైకొని అట్లు తీర్చి దిద్దడంలో త్రోసిపుచ్చవలసిన దానిని త్రోసిపుచ్చుతూ ఉన్నతి కల్పించవలసిన దానికి ఉన్నతి కల్పిస్తూ క్రొత్తగా సృష్టించవలసినదానిని సృష్టిచేస్తూ ప్రకృతి యందంతటా వినూత్న సామరస్యం విలసిల్లేటట్లుగా చేస్తుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1969 మార్చి 6, గురువారం

రాయలసీమ అవసరాలు

మూడు సంవత్సరాల క్రితం మహారాష్ట్ర, మైసూరు, మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రులు తిరుపతిలో సపరివారంగా సమావేశమై, ఈ నాలుగురాష్ట్రాల్లోని అనావృష్టి ప్రాంతాలకు కరువు కాటకాల నుంచి శాశ్వత రక్షణ కల్పించే ఒక బృహత్పథకాన్ని రూపొందించారు. తరువాత ఈ ముఖ్యమంత్రి చతుష్టయం ప్రణాళికా సంఘం వారిని, కేంద్ర మంత్రులను కలిసి ఈ పథకం అమలు జరగడానికి కావలసిన నిధులను కేటాయించవలసిందిగా అర్థించారు. తిరుపతి సమావేశంలో కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రిగా పాల్గొన్న శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఎంతో సానుభూతి చూపారు.

కేంద్ర ప్రభుత్వ సానుభూతికి ఎప్పుడూ కొరతలేదు. సానుభూతి సహాయంగా మారవలసి వచ్చినపుడే ప్రకటనలకు మాటలు దొరికినంత సులభంగా పథకాలకు రూపాయలు దొరకడంలేదు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వాలకు శాంతి భద్రతల సంరక్షణ పెద్ద సమస్య అవుతున్నది. ఆర్థిక సమస్యలు రాజకీయ సమస్యలుగా మారిపోతున్నవి. ప్రాంతీయ అసమానతల తొలగింపునకు స్వాతంత్ర్యం సంపాదించడానికి సాగించినంత తీవ్ర దీక్ష, పోరాటం సాగించవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఈ పోరాటం ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంలో ప్రారంభమైంది. రాయలసీమలో కూడా ఉద్యమం ప్రారంభించవలసి వస్తుందని మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో పలువురు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాయలసీమ క్షామం నేటి సమస్యకాదు. పది దశాబ్దాలుగా ఈ జిల్లాలు ప్రతిఅయిదారుసంవత్సరాలకు దారుణమైన కరువు కాటకాలను ఎదుర్కొంటూ వున్నవి. అప్పటి కప్పుడు తాత్కాలిక సహాయ కార్యక్రమాలను ప్రారంభించడం తోనే ప్రభుత్వం చేతులు కడిగివేసుకుంటూ రావడంవల్ల, ఆందోళనను సాగించడానికి అవకాశం వుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని క్షామ నివారణ పథకాలపై శ్రద్ధచూపడం లేదు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి రాయలసీమ సదస్సు అధ్యక్ష పీఠం నుంచి వివరించినట్లు కరువు కాటకాలను నివారించలేకపోయినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం సమంజసం కాదు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలోని అనావృష్టి ప్రాంతాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. వారు కొన్ని పథకాలను కూడా తయారు చేయించారు. ఏమి ప్రయోజనం ? వాటిని అమలు చేయడానికి కావలసిన డబ్బును కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ మంజూరు చేయలేదు. పార్లమెంటులోని ఆంధ్రసభ్యులు క్రిందటి సంవత్సరం ప్రధాన మంత్రిని కలిసి అనావృష్టి ప్రాంతాల్లో క్షామ నివారణ చర్యలు తీసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన డబ్బును మంజూరు చేయవలసిందని కోరారు. ఎవరెన్ని విధాల చెప్పినా, చెప్పకున్నా కేంద్ర ప్రభుత్వము సానుభూతి ప్రదర్శన దశ నుంచి కదలనే లేదు.

ఉప ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ స్వయంగా రాయలసీమలోని అనావృష్టి ప్రాంతాలు కొన్నింటిని గత సంవత్సరం సందర్శించి వెళ్లిన తరువాత కేంద్ర ప్రభుత్వ వైఖరిలో కొంతమార్పు అయినా వస్తుందని ఆశించగా, తీవ్ర ఆశాభంగం కలిగింది. ఏ సదస్సు జరిగినా, ఏ ఆందోళనను సాగించినా, అవి కేంద్ర వైఖరిలో మార్పు తీసుకురావడానికి తోడ్పడాలి. హైదరాబాద్‌లో జరిగిన సదస్సు తీర్మానానుసారం ఏర్పడే ప్రత్యేక సంఘం క్షామ నివారణకు ఒక బృహత్పథకాన్ని రూపొందించే కార్యక్రమంతోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని మేల్కొల్పే బాధ్యతను కూడా వహింపవలసి వుంటుంది.

పదిహేను సంవత్సరాల మీద నాలుగు వందల కోట్ల రూపాయిలను ఖర్చుచేయడం ద్వారా నెల్లూరు రాయలసీమ జిల్లాల్లో క్షామాన్ని శాశ్వతంగా నివారించే అవకాశం వుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మొత్తాన్ని సమీకరించడానికి చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఈ నాలుగు వందలకోట్ల రూపాయిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే సంపాదించాలని లేదు. వీలున్న ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రయివేటు పారిశ్రామిక సంస్థలను, పెట్టుబడిదారులను ప్రోత్సహించవచ్చును. నూట యాభై కోట్ల రూపాయలమేరకు ఈవిధంగా నిధులను సేకరించి పరిశ్రమలను స్థాపించడంవల్ల ప్రజలకు కొంతు గోలు శక్తిని కల్పించవచ్చును.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమష్టి బాధ్యతగా గుర్తించి ఈ కార్యక్రమాన్ని అమలు జరపడానికి పూనుకొనని పక్షంలో నాల్గవ పంచవర్ష ప్రణాళికలోనే పరిస్థితి ఇంకా విషమించే ప్రమాదం వుంది.

గవర్నరు ధర్మవీర బదిలీకై రగడ

పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ధర్మవీరను అచటినుండి బదిలీ చేయించడానికై జరుగుతున్న రగడ చూస్తుంటే విచారం కలుగక మానదు. వెనుకటికంటె హెచ్చయిన బలదర్పాలతో తిరిగి అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంతో వేగడం తనకు చాలా కష్టమవుతుందని ముందే గ్రహించిన శ్రీ ధర్మవీర తనను వెంటనే వేరొక చోటికి బదిలీ చేయవలసిందిగా ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి వ్రాసుకొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కొంత దూరదృష్టితో ఆలోచించి ఆ ప్రకారం చేసివుంటే ఏ చిక్కు వుండేదికాదు. కనుక, నేడు ఏర్పడిన ఈ క్లిష్ట పరిస్థితికి ప్రధానమైన జవాబుదారీ ఒకవిధంగా కేంద్ర ప్రభుత్వానిదని చెప్పవలసినదే.

కాని, మధ్యంతర ఎన్నికలలో విశేష బలాధిక్యతతో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంటు అధినాయకులు శ్రీ ధర్మవీరపట్ల కొంత ఉదారతతో వ్యవహరించడానికిబదులు అనవసరంగా పగపట్టి, ఫలాని తేదీలోగా ఆయనను బదిలీచేసితీరాలని కేంద్ర ప్రభుత్వానికి ఒకవిధంగా అల్టిమేటం ఇచ్చి, ప్రతిష్ఠకు సంబంధించిన విషమ సన్నివేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొనవలసి వచ్చేటట్లు చేయడంవల్ల, నేటి విషమ పరిణామ విషయంలో ఫ్రంటు నాయకుల జవాబుదారీ కూడా ఎంతమాత్రమూ తక్కువది కాదు. లోగడ తమను బర్తరఫ్ చేసిన గవర్నరే తప్పనిసరిగా తమ పునరాగమనమునకు తలయొగ్గి చట్టబద్ధుడై తమ సలహాల ననుసరించి ప్రవర్తించడానికి సంసిద్ధుడై వుండడంకంటే ఘనతరమైన విజయం వేరొకటి తమకు ఏముంటుంది? కాని, దురదృష్టవశాత్తు వారి ఆలోచనలు ఈఉదారపక్కెలో నడిచినవి కావు.

తమ ప్రభుత్వాన్ని పూర్వం బర్తరఫ్ చేసినవాడన్న క్రోధం కొద్దీ ఆయనను బదిలీచేయించి తమ పగ తీర్చుకోడమే వారు తమ పనిగా పెట్టుకున్నారు. తమకు తోచినదే న్యాయమనేడి ధోరణియే తప్ప, ఒక ప్రత్యేకపరిస్థితియందున్యాయం మరొకరికి మరొక విధంగా తోచవచ్చునని అంగీకరించగల విశాల బుద్ధి వారికి లేదు. సంకుచితత్వం, వారిలో జీర్ణించి పోయిన హేతువు చేత, శ్రీ ధర్మవీరనే కాక, కేంద్ర ప్రభుత్వాన్నికూడా ఇదే సమయంలో గట్టిగా ఒకపూపుపూసి చూడాలని వారు నిశ్చయించుకొన్నారు. కేంద్రం తనతో సహకరిస్తే తాము కేంద్రంతో సహకరిస్తామని వారన్నది వట్టి మాటయే. లేని యెడల, శ్రీ ధర్మవీర బదిలీ విషయంలో కేంద్రానికి ఆ విధంగా "అల్టిమేటం" పంపడం జరిగి వుండేదికాదు.

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం శ్రీ ధర్మవీరను వీలైనంత త్వరలో బదిలీ చెయ్యడానికే నిశ్చయించుకొని వుంది. కాని, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి ముఖ్యంగా కావలసినది శ్రీ ధర్మవీరబదిలీకావడం కంటే, కేంద్రప్రభుత్వాన్ని వూపిరి సలపనివ్వకుండ ఊదరపెట్టి ఆ బదిలీని సాధించా మనిపించుకోడం. ఇట్టి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వానికి పట్టుదల పెరగడంలో మాత్రం ఆశ్చర్య మేమున్నది? శ్రీ ధర్మవీరను బదిలి చెయ్యడం ఖాయమే కాని, అది యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం జబర్దస్తీగా పెట్టిన గడువులో మాత్రం జరగకూడదు. ఇదీ కేంద్ర ప్రభుత్వం పట్టుదల — దాని నెలాగైనా సడలగొట్టి కేంద్ర ప్రభుత్వంపై గెలుపు సాధించుకోవాలనే పట్టుదల యునైటెడ్ ఫ్రంటు నాయకులది.

ఈ సన్నివేశంలో ఇంకొక పేచీ వేసి శ్రీ ధర్మవీరను ఇరకాటంలో పెట్టాలని కూడా ఫ్రంట్ అధినేతలు ఆలోచించారు. పశ్చిమ బెంగాల్ శాసనసభను మొదట్లో అనుకొన్నదానికంటె ముందుగా 6 వ తేదీనే సమావేశం చేయించి, అందు గవర్నరు ప్రసంగంలో ఆయనచేతనే ఆయన పూర్వ చర్యలను ఖండింపచెయ్యాలని వారి ప్రయత్నం — రాజ్యాంగ చట్ట మర్యాద ప్రకారం గవర్నరు ప్రసంగం ఎలా వుండవలసినదీ నిర్ణయించి తయారు చేయించేది మంత్రివర్గమేకదా మరి ? ఫ్రంట్ మంత్రివర్గం ఉదార ప్రవృత్తి కలదైతే అటువంటి అనుచిత ప్రస్తావనలను గవర్నరు ప్రసంగంలో చొప్పించడానికి ఇష్టపడదు. దురదృష్టవశాత్తు వారి కట్టి ఉదార ప్రవృత్తి లేకపోయినందుచేతనే ఆ అనుచిత ప్రస్తావనలను ప్రసంగంలో ప్రవేశపెట్టడమే కాక, వాటిని దాటవెయ్యకుండ పూర్తిగా శ్రీ ధర్మవీర చదివితీరాలని పట్టుపట్టడం కూడా జరుగుతూ వున్నది.

దేశంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు చక్కగా వర్ధిల్లాలని కోరే వా రెవ్వరూ ఈ కుటిల పరిణామాలను హర్షించరు. పరిస్థితులను అనవసరంగా విషమింపజేయవలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి టెలిఫోనుద్వారా ఫ్రంటునాయకులకు విజ్ఞప్తి చేశారు. చిట్టచివరి నిమిషంలోనైనా ఫ్రంటు నాయకులు తమ పట్టుదలను విడనాడి సామరస్య పూర్వకంగా ఈ సమస్యా పరిష్కారానికి కొంత సౌమ్యవృత్తితో దోహదం చెయ్యగలరనే ఆశిద్దాము.

చైనాలో పెక్కుచోట్ల రష్యా వ్యతిరేక ప్రదర్శనలు

ఆదివారంనాటి ఘర్షణలవల్ల ఆక్షేపణగా

హాంగ్‌కాంగ్, మార్చి 5: పెక్కుమంది చైనీస్ సైనికుల మృతికి, గాయపడడానికి కారణమైన ఆదివారం నాటి చైనా సోవియెట్ సరిహద్దు సంఘర్షణల పట్ల చైనా అంతట నిన్న అసమ్మతి ప్రదర్శనలు కొనసాగాయి.

ఇది చైనీస్ ప్రజలకు వ్యతిరేకంగా జరిగిన "దారుణమైన నేర"మనీ, సోవియెట్ యూనియన్ చైనీస్ భూభాగంపై ఏ దండయాత్రయినా జరిపితే దానిని త్రిప్పి కొట్టగలమనీ పెకింగ్ ఇన్నర్ మంగోలియా, హునాన్, చెకియాంగ్ రాష్ట్రాలలో జరిపిన ప్రదర్శనలలో పాల్గొన్న చైనీస్ ప్రజలు ప్రతిజ్ఞలు చేశారనీ చైనీస్ రేడియో ప్రకటనలు తెలుపుతున్నాయి. గత రెండు రోజులలోను పెకింగ్‌లో 17,00,000 మంది పౌరులు, సైనికులు పాల్గొన్నారని పెకింగ్ రేడియో అన్నది.

నిన్న ఉదయంనుంచి అర్ధరాత్రివరకు సోవియెట్ రాయబారి కార్యాలయంముందు ప్రదర్శనలు జరిగాయని, 'కొత్త జారులు నశించాలి' 'సోవియెట్ రివిజనిస్టు, సోషల్ ఇంపీరియలిజం నశించాలి' అనే నినాదాలు చేశారనీ పెకింగ్ రేడియో అన్నది.

సాంస్కృతిక విప్లవం సాగించిన 70కోట్ల మంది చైనీస్ ప్రజలతో చెలగాటమాడతగదని ఇన్నర్ మంగోలియా విప్లవ సంఘంఉపాధ్యక్షుడు ఉతాహో హ్యూహాట్ నగరంలోఅన్నారు.

పూనాకు రష్యా రక్షణమంత్రి రాక

పూనా, మార్చి 5: ప్రస్తుతం దేశంలో పర్యటిస్తున్న సోవియెట్ రక్షణ మంత్రి మార్షల్ ఆండ్రి గ్రెచ్‌కో, సోవియెట్‌సైన్యాధికారులు, రాజకీయ సలహాదార్ల బృందం నేటి ఉదయం ఆగ్రానుంచి ఇక్కడకు వచ్చారు.

మార్షల్ గ్రెచ్‌కో బృందం విమానాశ్రయం నుంచి ఇక్కడికి సమీపంలోని ఖడక్‌వాస్లాలో గల జాతీయ రక్షణ అకాడమీకి వెళ్ళారు.

అవినీతి నిర్మూలనకు పాకిస్తాన్‌లో కొత్తప్రభుత్వం కృషి

ప్రతిపక్షాల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5: అందరికీ ప్రాతినిధ్యం వహించే నూతనప్రభుత్వంఏర్పడినప్పుడు సామాన్య మానవుని సమస్యల పరిష్కారానికి అది కృషి చేయగలదని పాకిస్తాన్‌ల ఎనిమిది ప్రతిపక్షాలుగల ప్రజాస్వామిక కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ నవాబ్‌జాదానసరుల్లా ఖాన్ నిన్న ప్రకటించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో మార్చి 10న కొనసాగే చర్చలకు ఒక అంగీకారయోగ్యమైన సూత్రాన్ని రూపొందించే నిమిత్తం కార్యాచరణ సంఘం సమావేశం ప్రారంభమవుతున్న సందర్భంగా శ్రీనవాబ్‌జాదా ఈ ప్రకటన చేసినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది. కొత్త ప్రభుత్వం పరిపాలనలో అవినీతిని, రాజకీయ సంబంధమైన అవినీతిని నిర్మూలించడానికి కృషి చేయగలదని శ్రీ నవాబ్ జాదా చెప్పారు.

కొత్త ప్రభుత్వం జాగిర్దారీ పద్ధతిని అంత మొందించి పలుకుబడిగలవారికి కేటాయించినఅన్ని ప్రభుత్వభూములను తిరిగి తీసుకొనగలదని, వాటిభూములులేని వారికి పంచి పెట్టగలదని ఆయన తెలియ జేశారు.

విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వగలదని, డాక్టర్లు, పోస్టల్ సిబ్బందిపట్ల సానుభూతిని ప్రకటించ గలదని శ్రీ నవాబ్‌జాదా వ్యాఖ్యానం చేశారు. ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో ప్రారంభించడానికి వీలుగా, అవసరమగు రాజ్యాంగ సవరణలను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం చాలా శ్రద్ధాసక్తులతో యోచిస్తున్నట్లు ఆయనచెప్పారు. గుత్తాధిపత్య ధోరణులను కొత్త ప్రభుత్వం నిరుత్సాహ పరుస్తుందని కూడా ఆయనతెలియజేశారు.

కొత్త ప్రభుత్వం లక్ష్యాలు, ఆశయాలను గురించి ఆయన వివరించారు. ఏ పార్టీకీచెందని నాయకుడు, గత చర్చలలో పాల్గొన్నవారు అయిన ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ కూడా ఈ సమావేశానికిహాజరైనారు. కొద్దిమంది చేతుల్లోనేసంపద రూపొందుతూ ఉండిపోయినందున ఉత్పన్నమగు తున్న సమస్యలనుకొత్త ప్రభుత్వం పరిష్కరించ గలదని, జాతీయకరణ, అవసరమగు సర్దుబాట్లు చేయ గలదని ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో తెలిపారు.

వైద్యశాఖ అధికారుల సమ్మె

న్యూఢిల్లీ, మార్చి 5: పశ్చిమ పాకిస్తాన్‌లో రెండవ తరగతికి, మూడవ తరగతికి చెందిన వైద్య శాఖాధికారులు(మెడికల్ ఆఫీసర్లు) నిన్న రాత్రి సమ్మె చేసినట్లు పాకిస్తాన్ రేడియో తెలియ జేసింది.

ఇజ్రేల్‌లో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు

టెల్‌అవీవ్, మార్చి 4: 1967లో పశ్చిమ ఆసియాలో యుద్ధం సంభవించినినాటి నుంచీ ఇజ్రేల్‌కు నాయకత్వం వహించిన నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చెయ్యడానికి యిక్కడ వేర్వేరు రాజకీయ పక్షాల మధ్య రాయబారాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వ పక్షమైన లేబర్‌పార్టీ నాయకులు కహల్ నేషనల్ బ్లాక్ లోని తమ సహచరులతోను, ఇతర పక్షాలతోను సమాలోచనలు జరుపుతున్నారు. మాజీ విదేశాంగమంత్రిణి శ్రీ గోల్డా మేయర్ పతి అంగీకరించేపక్షంలో ఆమె ప్రధానిగా మిశ్రమమంత్రివర్గం కొన్ని రోజులలోనే ఏర్పాటు కావచ్చు.

తమిళనాడు అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుల బెదిరింపు

మద్రాసు, మార్చి 5: ప్రతిపక్ష నాయకుని హక్కులు మున్నగు వాటిని గురించి అసెంబ్లీ నిబంధనలలో ఇదమిత్థంగా ఏమీ లేదని నేడు తమిళనాడు అసెంబ్లీలో సహకార మంత్రి శ్రీ ఆదితనార్ అన్నమాటలకుకాంగ్రెస్ సభ్యులు కోపించు కున్నారు. సభనుండితాము నిష్క్రమిస్తామని కూడా వారు బెదిరించారు.

నిబంధనల ఈ విషయాన్ని గురించి ఏమీ పేర్కొనక పోయినప్పటికీ ప్రతిపక్ష నాయకుని హోదాను గుర్తించి, అధినపట్ల గౌరవ మర్యాదలు చూపడం సంప్రదాయంగా వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధితెలియజెప్పి, ప్రతిపక్ష సభ్యుల ఆగ్రహావేశాలనుచల్లార్చారు.

సహకార మంత్రి తనమాటలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పుకోవాలి, లేనిచో తాను తన వర్గం వారు సభనుంచినిష్క్రమిస్తామని ప్రతిపక్ష నాయకుడు శ్రీతిరుమన్ స్పష్టంచేశారు.

సంప్రదాయాన్ని తప్పక పాటిస్తామని శ్రీ కరుణానిధి హామీ ఇచ్చినమీదట అలజడి మణిగింది.

చతుర్థప్రణాళికలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత

డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5:

ఇరిగేషన్ ప్రాజెక్టులకు వాణిజ్య ప్రమాణాలు వర్తించవని, ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరినా, చేకూరకపోయినా వాటికి నాల్గవ ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

చతుర్థ ప్రణాళిక ఇరిగేషన్ కార్యక్రమం ఇంకా ఖరారు కాలేదని ఆయన అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రత్యక్ష ఫలితాలు కలిగించడం లేదని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడిన మాట నిజమేనని ఆయన అన్నారు.

"జాతీయ ఆదాయం, వ్యవసాయోత్పత్తి పెంపొందేటట్లు చూడడానికే ఇరిగేషన్ ప్రాజెక్టులకు మనం అత్యధిక ప్రాధాన్యతఇవ్వవలసి ఉన్నది. ప్రత్యక్ష ప్రయోజనాలు కలుగనంత మాత్రాన ఈ ప్రాజెక్టులు నష్టదాయకమని భావించడం సరియైన పద్ధతి కాదు". అని డాక్టర్ కె. ఎల్. రావు వివరించారు.

నదీజలాల వివాదం

కృష్ణా—గోదావరి నదీజలాల వివాదం విషయంలో తగు పద్ధతి ద్వారా సమస్యా పరిష్కారానికి తీవ్రంగా కృషి చేయగలమని ఆయన తెలిపారు.

శ్రీ ముల్కా గోవిందరెడ్డి ప్రశ్నకుడాక్టర్ రావు సమాధానం ఇచ్చారు.

కృష్ణా—గోదావరి నదీజలాల వివాదంపై ఒక ట్రిబ్యునల్‌ను నియమిస్తున్నారా, రెండు ట్రిబ్యునల్సును నియమిస్తున్నారా అని ప్రశ్నించగా అందుకు ఆయన వివరంగా సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

నర్మదా జలాల వివాదంపై కడసారి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని అది కూడా విఫలమైతే, పరిష్కర్తృత్వసంఘానికినివేదించవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం 112 మిలియన్ ఎకరాలకుగాను 47 మిలియన్ ఎకరాలసేద్యపుభూమి నీటిపారుదల క్రిందికి తేబడినదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానంతరం 22 మిలియన్ ఎకరాలు నీటి పారుదల క్రిందికి తెచ్చామని చెప్పారు.

సిగరెట్లపన్నుతో చలువరాతి మెట్లు

ఈ దివరలో బడ్జెట్టు వచ్చిందంటే ఏ కొద్దిమందికో తెలిసేది. తక్కిన వాళ్ళు ఆ విషయం పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు వ్యాపారస్థులకు, వ్యవసాయదారులకూ, గృహస్థులకు బడ్జెట్ విషయం క్షుణ్ణంగా తెలుసు.

పైగా జనవరి నెల వచ్చినప్పటినుంచే బడ్జెట్ పేరు చెప్పడం ప్రారంభిస్తారు. గత జనవరిలో కొందరు గృహిణులు గాజులు దుకాణానికి వెడితే ఎక్కువ ధర చెప్పడం జరిగిందట. 'ఇదేమిటి, మొన్నటి ధరకూ, ఇప్పటి ధరకూ ఇంత తేడా వుంది ?' అంటే

"అవునండి త్వరలో బడ్జెట్ రాబోతోంది. అప్పుడు గాజులమీద సుంకం పడితే ధరలు పెరిగి పోతాయని సరుకు విడుదల చెయ్యడం లేదు. దాంతో గిరాకీ ఎక్కువయింది.' అని చెప్పేశాడు.

బడ్జెట్ మేఘం - లాభాలవర్షం

ఫిబ్రవరి నెలలో బడ్జెట్ మేఘం వ్యాపించి, ఏ వ్యాపారంలో పిడుగులు పడతాయో తెలియక, అలా సరుకులు ఖాళీచేసి కూర్చుంటారు వ్యాపారులు. అయితే, దాచిన వస్తువులమీద అధిక లాభం అనే జడివాన కురుస్తుందని తెలుసు గనుక. ఆ వాహిని సరికట్ట డానికి తగిన ప్రయత్నాల్లో వుంటారు. బడ్జెట్‌కు ముందే చాలామంది ఈ వానలో పెట్టె వుంచిన జనలు నిండి పోతాయి.

కాదనేవా రెవరు ? ఫలాని వస్తువ ధర కడంలే దంటే వినేవా రెవరు ? ధర పెరిగిందంటే దయ తలచి వచ్చి ఇప్పించే దెవరు ? డిశంబరు నెలనుంచే సిగరెట్లు వ్యాపారస్తులు సరుకు దాచుకొని సంబరాలు పడుతూ బడ్జెట్ శుభవార్త కోసం వేచి కూర్చున్నారు.

వా రో ఆరు పైసలు ఎక్కిస్తే, వీరో పదిహేను పైసలు ఎక్కించవచ్చు. ఈలోగా దాచిన సరుకు బోలెడు లాభం దోచుకోవచ్చు. అందుకని ప్రతి జనవరినుంచి ప్రతి సిగరెట్టు ఖరీదు పెరిగింది. అద్దితే బతిమాలి తెచ్చుకోవడం అలవాటు చేసుకున్నందుకు తిట్లు కొవడం, ఈ ప్రాయశ్చిత్త కాండ ఏ సంవత్సరం తప్పదు. సుమారు ముప్పయి సంవత్సరాలుగా సిగరెట్లమీద పన్ను లేకుండా ఏ బడ్జెట్ బయట పడటం లేదు. ఎంత ఎక్కువైనా త్రాగేవాళ్ళు మానడం లేదు. పొగ త్రాగేవారంటే అతి లోకువ అయిపోయింది ప్రభుత్వానికి. ఇం కేది త్రాగిన వూరుకుంటారుగాని, పొగ త్రాగేవాళ్ళమీద పగ పట్టడం మాత్రం మానుకోరు.

ఏ పూర్వాన్నైనా పొగ పీల్చేవారి సంఘం లేదు. వీరి తరపున విజ్ఞప్తులు లేవు. సంపాదక లేఖ లన్నా వుండవు కనీసం. అలాంటిది ఈ విషయంలో సత్యాగ్రహ లేం చెయ్యగలరు ? నిరాహార దీక్ష లేం పట్టగలరు ? పడితే సొమ్ము వాలక ఇళ్లల్లో వాళ్ళు నిరాహారవ్రతం పట్టవలసిందేగని, పొగత్రాగేవారి కెలాంటి ఉద్యమం లేదు.

అందువల్ల ఈ పన్నులు ఇలా సాగుతూనే వుంటాయి. ప్రభుత్వ మహా సౌధానికి చలువ రాతి మెట్లలాగా? ఆంధ్రప్రభలో కార్టూన్లలాగా చుట్టలు చుట్టుకోవడం అలవాటు చేసుకొంటే తప్ప, ఈ సిగరెట్లపై వేట ఆగదనిపిస్తుంది.

ప్రొద్దున పత్రికలలో బడ్జెట్ వచ్చిందనుకోండి, మధ్యాహ్నానికే ధాని ప్రచారం ప్రాకిపోయింది మారుమూలలకు. ఒకటవ తేదీ మధ్యాహ్నం కుంకుడు కాయలు అమ్మకానికి వచ్చాయి. 'పోనీ సబ్బుల ఖరీదు ఎక్కువవుతోంది కదా, రెండు మానికలు కొని ఇంట్లో పోద్దాం ... వేసవి కాలం వెళ్ళిపోతుంది' అని పిలిచాం.

అతగాడు మానికకు పావలా ఎక్కువేసి చెప్పాడు. "ఇదేమిటి ? ఇంత ధర పెరిగింది? కాయలు చూస్తే మామూలుగానే వున్నాయి" అన్నాం.

"కాయ మామూలు కాయా ? రెండు చితక్కొట్టి వేడినీళ్ళలో వెయ్యండి. షాంపూ నురుగు రావలసిందే. రెండు కాయలతో తలంటి పోసుకోవలసిందే ?" అన్నాడు.

"షాంపూ సంగతి కూడా తెలుసు తాతా నీకు ?" అన్నాను.

ఆ "ఆ మాత్రం తెలియదూ...కుంకుడు కాయ రసం పిండగా అది తయారు చేసేది ? సీసాల్లో పోసేటప్పటికి సోకు ఎక్కువై ఏ ధర పడితే ఆ ధర పెట్టి కొంటారు. సంచుల్లో పోసి తెస్తే ఇన్ని బేరాలు. పండు చూడండి ఎలా వుందో ? అల్‌బకారా లాగా ఎంత మెత్తటి కాయో ? కాయలు కొట్టక్కర్లా, అసలు ... గింజ అల్లాగ్గా తీసి అవతల పారెయ్యవచ్చు' అన్నాడు.

"సరే ? నువ్వు చెప్పింది బాగానే వుంది. మరి ధర పెంచావేం అన్నాను.

సబ్బులెక్కడి కొంటారు కుంకుళ్ళేగతి

"నష్టం చేయమంటారు? బడ్జెట్ రాలా! అప్పుడే సబ్బులు దాచేస్తున్నారు. అమ్మితే మాత్రం అంత ఖరీదు పెట్టి ఎవరు కొంటారు ? ఆ గిరాకీ కుంకుడు కాయలకు తగలదు వచ్చి ... ఒక నెల పోతే మీకు కుంకుడు కాయ కనిపించ దసలు. నా దగ్గర పాతసరుకుంది కనుక, ఒక పావలా లాభం వేసుకుని ఇస్తున్నా. అంటూ బడ్జెట్‌పై వ్యాఖ్యానం చెప్పాడు అవలీలగా.

ఇక పోతే పంచదార క్యూడా ఏదో దిష్టి కొట్టిం ది దేశంలో. ఇంత తీపి నోట్లో గుమ్మరించుకొందాం ఏ అమావాస్యకో, పూర్ణిమకో న్న ఆశ కూడా అడుగంటుతోంది. 'దీనమాగా వెళ్ళి గోపాలం ఒక కిలో పంచదార ఇయ్యవయ్యా అని తెచ్చుకునే రోజులు ఎప్పుడో పోయాయి గదా ?

పంచదారకు చీట్లు, క్యూలు, పడిగాపులు తిర దాలు, సంతకాలు ఇంత్రీ డాలు, చీకటి బజార్లు, ఇవన్నీ తీపివుట్టా చేరిన చేదు పలకులు. ఇంకా తీపేం నోట్లో పడుతుంది? ఎవరోఅన్నట్లు తీపికి ప్రసిద్ధి చెందిన గుజరాత్ మంత్రిగారే తీపికి తాళం పెట్టడం ఆశ్చర్యంగా వుంది.

కాఫీకిబదులు ధనియాల, వేపవేళ్ల కషాయాలు

మంత్రిగారి ఉద్దేశ్యం ప్రజల్లో క్రమక్రమంగా కాఫీ అలవాటు తప్పించాలని అయి వుంటుంది. టీటీ స్థానంలో జావ, చోడి అంబలి, పలుచటి గంజి, ధనియాల కషాయం వేపవేళ్ల కషాయం ఇత్యాదులు సేవించి, ఆరోగ్య భాగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన గారి అభిమతమై వుంటుంది. ఈదెబ్బతో దేశంలో కాఫీ సముద్రాలు ఇంకిపోవుగాక ? అన్నట్లుంది పంచదార గిరాకీవార్త చదువుతుంటే.

ఇద్దరు పెద్ద మనుష్యులు బడ్జెట్‌నుగురించి ఇలా మాట్లాడుకొంటున్నారు. "తోటు చెప్పుతారు... పూడ్చడానికి మార్గాలు ఆలోచిస్తారు. తోచినవాటిమీద పన్నులు ఎక్కువ వేసివూరుకుంటరు. దేనిమీద వేస్తే వూరుకోరు ప్రజలు ?

"పైగా ఈ సంవత్సరం రైతుల మీద క్యూడా వచ్చింది పన్నుల జాతరు. వారికి సంపద పన్నులు ... ఏదో వర్షం కొంచెం తల ఎత్తుకొంటే బాగుంటుం దనుకొంటే అలా కదలడం లేదు. లూబ్రికేటింగ్ ఆయిల్సు మీద పన్ను.

ఏతామెత్తాలి లేదా మోటతోలాలి

ఇక వ్యవసాయదారుల పంపింగ్‌సెట్లు ఏం పని చేస్తాయి ? మళ్ళీ ఏతాము లెత్తాలి. లేదా పూర్వపు గూడలు, కారాములూ, మోటలు బయలుదేరాలి. మరి ఒక ప్రక్క అధికపంట అంటూ ఇలా నిరుత్సాహ పరిస్తే వ్యవసాయం ఏం సాగుతుంది ? మళ్ళీ విదేశీ దిగుమతులే ప్రాప్తమా ? " అని ఆయన నిరాశ చెందారు.

రెండో వ్యక్తి ఇలా అన్నాడు : "ఈ అప్పుటికంటే మన మా నలభైకోట్లపైచిలుకు వున్నాం కదా ... తలకో మూడో, నాలుగో పన్ను వేస్తే ఈ నూట యాభైకోట్ల లోటుభర్తీ కాదూ ? ఒక్కసారి కట్టివేస్తారు ... ఈ వస్తువులమీద పన్ను, ఆ వస్తువులమీద పన్ను అనే గొడవ వుండదు. ఏదైనా వచ్చి మన తలలమీద పడేదేగా ?

'తలకు నాలుగు రూపాయ లిస్తే, ఇక ధరల పెరుగుదల గొడవ ఉండదు' అన్నాడు.

"అలా చేస్తే బాగానే ఉంటుంది. అదీ కాక పోతే దొంగ వ్యాపారాలు చేసేవాళ్ళనూ, కల్తీ వ్యాపారాలు చేసే వాళ్ళనూ పట్టుకొని జరిమానాలు వేస్తే ఎంత సొమ్ము వస్తుంది ? వాళ్లను వదిలి, గృహస్థులకిలా టీకాలువేస్తే ఎంతకాలం భరిస్తారు ?' అన్నా డాయన.

బడ్జెట్ టీకాలు అలవాటై పోయినాయి ప్రజలకు. ఏటు పొడుస్తారో తెలియదుగాని— ఏటా పొడవడం మాత్రం తప్పదు.

—రావూరు

చిత్రజగత్తు

'కొత్తగా కారు కొన్నారుగా! నడిచిపోతున్నారేం?....'
'మనుషులు నడవడానికే చోటు లేదు! కారు ఎక్కడ నడిపేది ?....'

వుడ్రో విల్సన్ శాంతి కాంక్ష

ఐరోపాలో ఉన్న అమెరికన్లు ఈ వారంలో జాతీయ దినోత్సవాన్ని వుడ్రోవిల్సన్ స్మరణ దినంగా జరుపుకొంటున్నారు. డా విల్సన్ 1912లో అమెరికాకు 28వ ప్రెసిడెంటు అయినారు.

శ్రీ విల్సన్ అధికారంలో ఉన్న మొదటి సంవత్సరాలలోనూ అమెరికన్ కార్మికుల, చిన్న రైతుల స్థితిగతులను మెరుగు పరచ గట్టి కృషి చేశారు. పెద్దపెద్ద గుత్త సంస్థల పెత్తనాన్ని తగ్గించి, ప్రతి పౌరునికిరింత న్యాయమూ, అవకాశాలూ కల్పించ ఆయన ఎంతో కృషి జరిపారు.

1916 నవంబరులో శ్రీ విల్సన్ తిరిగి రెండవసారి ప్రెసిడెంట్ పదవికి ఎన్నికైనప్పుడు ఆ రాజకీయ జీవితంలో ఒక మార్పు ప్రారంభమైంది. అప్పట్లో బ్రిటన్, [illegible], రష్యా దేశాలు జర్మనీతో యుద్ధంలో [illegible] ఉన్నవి. చివరికి అమెరికా కూడా ఈ యుద్ధంలో [illegible] తప్పదని [illegible] యుద్ధం [illegible] లాలాల సమష్టి కోసం అని [illegible] సుస్థిరత్వానికి, అన్నిదేశాల స్వాతంత్ర్య హక్కులను పదిలపరచడానికి, [illegible] తోడ్పడే ప్రపంచ [illegible] జరిగే పోరాటం అమెరికా [illegible] చారు. శ్రీ విల్సన్ [illegible] శాంతి పథకంలో [illegible] వివరించా [illegible]

1917 ఏప్రి[illegible] జర్మనీ [illegible] యుద్ధం ప్రకటి[illegible] అమెరికా కాంగ్రెసును కోరి[illegible] ఇట్లా చెప్పారు "[illegible] ఏవీ లేవు. [illegible] రాజ్యాలను జయిం[illegible] మనకు లేదు. మనం స్వేచ్ఛగా చేసే త్యాగాలకు ఎవరి నుంచి పరిహారాలు కోరము."

ఆ తరువాత 30 లక్షల అమెరికన్ సేనలను అట్లాంటిక్ మహాసముద్రం అవతల పంపటం జరిగింది. తీవ్ర పోరాటం అనంతరం 1918 నవంబరు 14—సూత్రాల [illegible] విల్సన్ [illegible] ప్రాతిపదికపై యుద్ధవిరమణ [illegible] ప్రతిపాదించింది. 1919 [illegible]లో శాంతి సంధి జరిగింది [illegible] నానాజాతి సమితి ఏర్పాటుకు ఒప్పందం కూడా జరిగింది [illegible] నుంచి తిరిగివచ్చి ఈ ఒప్పందం [illegible] వలసిందిగా అమెరికా సెనేట్ [illegible] అమెరికా రాజ్యాంగం ప్రకారం [illegible] దం కావాలి.

ఇది ఇట్లా ఉండగా దేశంలో [illegible] అనుకూలురు, శ్రీ విల్స[illegible] గా ర్లులా కలిసి నానాజా[illegible] చేరికను నిరోధించటానికి [illegible] విధంగా ప్రపంచ వ్యవహారాలలో అమెరికా పాల్గొనకుండా నివారించటానికి తీవ్ర ప్రయత్నించారు.

"ఈ పోరాటంలో ముందు ముందు సంభవించగల [illegible] మరెన్నో లక్షల మంది యువకులు [illegible] ప్రజల తుది స్వేచ్ఛ కోసం [illegible] చేయవలసి వుంటుంది" అని ఆయన [illegible] చెప్పారు.

ఆ తరువాత కొద్ది రో[illegible] విల్సన్ ప్యూబ్లో (కలొరాడో)లో ఒక [illegible] సభలో ప్రసంగించటానికి వెళ్ళినప్పుడు ప్రజలు పది నిమిషాల సేపు కరతాళ ధ్వను[illegible] ఆయనకు స్వాగతం చెప్పారు. "మన [illegible] కులు ప్రాణత్యాగం చేసింది తిరిగి యుద్ధాన్ని నివారించే లక్ష్యం కోసం" అని అన్నారు.

ఆ రాత్రి బాగా అలసిపోయిన ప్రెసిడెంట్ విల్సన్ నరాల బలహీన వ్యాధికి [illegible] పోయారు. దానినుంచి ఆయన మళ్ళీ [illegible] లేదు. అట్లానే, సుస్థిర శాంతికి [illegible] కాదగిన నానాజాతి సమితిని గురించిన ఆశలు కూడా అనతికాలంలో వమ్ము అయినవి. అమెరికా మళ్ళా ఏకాకి విధానాన్ని చేపట్టింది. మళ్ళా 20 ఏళ్ళకే ఆయన భయపడ్డంత [illegible] ఐంది. రెండవ ప్రపంచ యుద్ధం వచ్చి పడింది. మొదటి దానికంటె మరింత ఘోరమైన యుద్ధం ఇది. పారిస్ శాంతి సభలలో ప్రెసిడెంటు విల్సన్ ఎరి[illegible] పోయారని ప్రత్యర్థులు విమర్శించారు. [illegible] విధానాన్ని అనుసరిస్తున్న అమెరికన్ [illegible] ట్‌తో వ్యవహరించటంలో ఏమాత్రం [illegible] బాటు వైఖరి చూపలేదని వీరు విమర్శి[illegible] అయినప్పటికీ, ఆయన ముందుచూపూ, నాయకత్వం మానవకోటికి ఒక నూతన లక్ష్యాన్ని సృష్టించింది.

—చెస్టర్

అఖిలభారత స్థాయిలో కాంగ్రెస్‌పై పోరాటం

వామపక్ష ప్రజాస్వామ్య పార్టీలకు కేరళ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

త్రివేండ్రం, మార్చి 5: వామపక్ష ప్రజాస్వామ్య పార్టీలన్నీ రాష్ట్ర స్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకూ కాంగ్రెస్‌తో పోరాటానికి తలపడాలని కేరళలో యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఒక విజ్ఞప్తి చేశారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు నిండి మూడవ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా శ్రీ నంబూద్రిపాద్ ఒక ప్రత్యేక వ్యాసం వ్రాస్తూ జాతీయ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ విధానాలన్నిటిలో తమ ప్రభుత్వానికి వేరే దృక్పథాలు గలవని, దేశంలోని ప్రజాస్వామ్య, సోషలిస్టు శక్తుల కేంద్రీకరణ తమ ఆశయమని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇపుడు కేంద్రంతోను, దాని విధానాలతోను వ్యతిరేకించేది ఒక్క కేరళ మాత్రమే కాదని తేలిందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలను, ఇకముందు బెంగాల్ ప్రజలుకూడా వ్యతిరేకించగలరని ముఖ్య మంత్రి అభిభాషించారు.

అటువంటి రాజకీయ దృక్పథంతోనే మరొక రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏర్పడడంతో తమ పోరాటం మున్ముందు మరింత ఫలవంతం కాగలదనే విశ్వాసం కలుగుతుందని ఆయన అన్నారు.

రెండు రాజకీయ వర్గాల మధ్య ప్రతిష్ఠంభన నిదర్శనం గత రెండేళ్ళుగా కేంద్రంతో కేరళ జరుపుతున్న పోరాటమే నని, కేంద్రంతో పోరాటం ఒక్క కేరళకే పరిమితం కాదని, అఖిలభారత ప్రాముఖ్యత గల సమస్యలు అనేకం వున్నవని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆహార అవసరాల దృష్ట్యా కేంద్రం యొక్క ఆహార విధానాన్ని వ్యతిరేకించవలసి వచ్చిందని, అలాగే రాష్ట్ర ప్రణాళికకు ఎక్కువ మొత్తం కేటాయించి, [illegible] పారిశ్రామిక పథకాలను విరివిగా [illegible] కోరాలని కేరళ కోరుతున్నదని, వివిధ రాష్ట్రాల మధ్య వ్యత్యాసాల నివారణకు ఇది అవసరమని, కేంద్రంవద్దగల వనరులను సమానంగా పంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాలతో సహా కేరళ వలె పెక్కు ప్రభుత్వాలు కోరుతున్నవని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

పెక్కు సమస్యలపై కేరళ ప్రభుత్వ విధానాలు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత నాయకులను, కేంద్ర మంత్రులను భయ విహ్వలులను చేసినవని, కేరళలో కాంగ్రెస్ నాయకులు కూడా బియ్యం సరఫరాలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని ప్రచారం చేస్తున్నారని, నిజానికి ప్రతినెలా కనీసం 75 వేల టన్నుల బియ్యం సరఫరా చేయగలమని కేంద్రం తాను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయిందని ఆయన అన్నారు.

ఫ్రంట్‌లోని వివిధ పార్టీల మధ్య కలతలు రేపడానికి రాష్ట్ర కేంద్ర నాయకులు ఆహారం, తదితర సమస్యలను సాకుగా తీసుకున్నారని ఆఖరికి 1968 సెప్టెంబరు — నవంబరులో ఢిల్లీలో కొందరు కేంద్ర మంత్రులు ముఖ్యంగా న్యాయమంత్రి శ్రీ గోవిందమీనన్ బెదిరింపులకు దిగారని ముఖ్యమంత్రి అన్నారు.

"కేరళ ప్రభుత్వంపై విరుచుకుపడడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఎందుకంటే దేశంలో ఎక్కడైనా కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొన్నదంటే కాంగ్రెస్ నాయకులు సహించ లేదన్నది నిస్సందేహం. అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించే, ప్రభుత్వాన్ని ముఖ్యంగా, కమ్యూనిస్టు (మార్క్సిస్టులు) లు వున్న ప్రభుత్వాన్ని వారు పనిచేయనివ్వరు. ఉదాహరణకు చతుర్థ పంచవర్ష ప్రణాళికపై ఏకాభిప్రాయానికి జాతీయాభివృద్ధి మండలిలో కేరళ ప్రతినిధి నిరాకరించారు. పెక్కు సందర్భాలలో కేరళ ప్రతినిధులు గైకొన్న వైఖరి అఖిల భారత స్థాయిలో చర్చనీయాంశమైందంటే, కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం రూపొందించిన విధానాలు, కార్యక్రమాలు ఎంతటి సవాలును ఎదుర్కొంటున్నవో తెలుస్తున్నది" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

గుంటూరులో మంగళవారంనాడు పిల్లల హోలీపండగ ఉత్సాహం

సరిహద్దు సంఘర్షణలో రష్యా సేనానితోపాటు పెక్కుమంది సైనికుల మృతి

సోవియెట్ పత్రిక కథనం

మాస్కో, మార్చి 5: ఉస్సురీ నది వద్ద చైనీస్ దళాలతో గత ఆదివారంనాడు జరిగిన సరిహద్దు సంఘర్షణలో, సోవియెట్ సరిహద్దు గస్తీ కేంద్రానికి చెందిన ఒక కమాండర్‌తో పాటు, ఆయన దళంలోని అనేక మంది సైనికులు చనిపోయినట్టు సోవియెట్ యూనియన్ నేడు వెల్లడించింది.

ఈ సంఘటనపై సోవియెట్ ప్రభుత్వ కథనం దానికి సంబంధించిన వివరాలు తొలిసారిగా నేడు వెల్లడించబడ్డాయి. రష్యా పసిఫిక్ సరిహద్దు ప్రాంత కేంద్ర కార్యాలయం నుంచి, ఈ సంఘటనపై అందిన వివరాలను ట్రేడ్ యూనియన్ పత్రిక 'ట్రడ్' ప్రచురించింది.

రష్యా కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇవి:

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం దాదాపు 11 గంటలకు ఈ సంఘటన జరిగింది. వాతావరణం అప్పుడు దట్టమైన పొగమంచుతో నిండి వుంది. ఉస్సురీ నదికి ఆవలి వైపున చైనా తీరం నుంచి సాయుధులైన ఒక గుంపు, దాదాపు 200 మందికి పైగా, రష్యా హద్దుల వైపుకు, హఠాత్తుగా కదిలి వచ్చారు.

గుర్తుపట్టడానికి వీలు లేకుండా వీరంతా తెల్లటి ఆకులు కొమ్మలు కప్పుకొని ఉన్నారు స్థానిక గ్రామస్థులేమో అని పొరపడడానికి ఎటువంటి చిహ్నాలు కనిపించలేదు. వారిని చూసిన వెంటనేఆచ్ఛాదనలో ఉన్న సైనికులని అనిపించింది.

సోవియెట్ వ్యతిరేక నినాదాలు చేస్తూ, ఈ చైనీయులు సోవియెట్ భూభాగంలో ఉన్న దామన్‌స్కీ దీవివైపు కదిలి వచ్చారు. దానితో సంఘర్షణ ప్రారంభమయింది.

చైనా వాదన

ఈ దీవి తమదేనని, ఇది చైనా భూభాగంలోనే చేరిఉన్నదని చైనా వాదన. ఈ దీవికి 'చెయెన్‌పావో తావో' అని చైనా పేరుపెట్టింది కూడా. సోవియెట్ సైనికులు ఈ దీవిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారని, ఇదే సంఘర్షణకు దారితీసిందని చైనా ఆరోపించింది.

ట్రడ్ పత్రిక ఇది కేవలం అభూతకల్పన అని ఖండిస్తూ చైనీస్ సైనికులు లోపలికి చొచ్చుకురాగానే సోవియెట్ సరిహద్దు దళాలు వారికి ఎదురు వెళ్ళి, సరిహద్దును ఉల్లంఘిస్తున్నట్టు ముందు హెచ్చరించాయని, దీనికి సమాధానంగా ఉస్సురీ నది ఆవలి వైపున మాటువేసి ఉన్న చైనీస్ దళాలు మర తుపాకులతో, స్టెన్‌గన్లతో 'మా సైనికులపై' ఒక్కపెట్టున కాల్పులు సాగించాయని వివరించింది. సరిహద్దు దాటివచ్చిన చైనీస్ గుంపులోని సాయుధ బందిపోట్లు కూడ కాల్పులు జరిపారు. సోవియెట్ సైనికులు ఆయుధాలు పైకి ఎత్తలేదు. గుండెంకు మాత్రం అన్ని పట్టుకున్నారు. ఇటువంటి పరిస్థితులలో మామూలుగా పాటించే ఆచారం అది. తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్న ఈ సోవియెట్ దళాలపై చైనీస్ బందిపోట్లు మరతుపాకులతో కాల్పులు జరిపారు. సాహసోపేతుడైన ఇక్కడి సరిహద్దు గస్తీ దళం కమాండర్ దురదృష్టవశాత్తు చనిపోయాడు. ఆయనతోపాటు, ఆయన సహచర సైనికులు కూడ అనేకమంది చనిపోయారు. అయితే మిగతా సోవియెట్ సైనికులు చైనీయులను సరిహద్దు ఆవలకు తరిమికొట్టాయని 'ట్రడ్' పత్రిక వెల్లడించింది. అయితే సోవియెట్ సైనికులు ఖచ్చితంగా ఎంతమంది చనిపోయిందీ, చైనీస్ వైపున ఎన్ని నష్టాలు సంభవించినదీ ఈ పత్రిక వెల్లడించలేదు. తమ సరిహద్దు సైనికులు కూడా కొందరు చనిపోయినట్టు చైనా ఇంతకుముందు ప్రకటించింది.

ముఖ్యమంత్రిపై ఆరోపణలు నిరాధారం

పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసుపై హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 5: పశ్చిమ గోదావరి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం విషయమై ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి దురుద్దేశంతో వ్యవహరించారని ఆరోపణచేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను నిన్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి త్రోసిపుచ్చారు.

రాజకీయవేత్త, న్యాయవాది శ్రీ ఎస్.కె.వి. కృష్ణావతారం ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. తన పదవీకాలాన్ని పొడిగించలేదని, దీనికి కారణం అధికారుల అసంతృప్తి కాదని, ముఖ్యమంత్రికి గల రాజకీయ వైషమ్యమే దీనికి కారణం అని ఆయన ఆ పిటిషన్‌లో ఆరోపించారు.

స్వర్గీయ శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నాయకత్వం వహించిన అసమ్మతి వర్గానికి తాను చెందిన వాడినని పిటిషనర్ తెలియజేశారు.

కాంగ్రెస్ టిక్కెట్టు కొరకు పిటిషనర్ శ్రీ సంజీవరెడ్డి వద్దకు వెళ్ళిన కారణంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయనపై క్రోధం వహించారని దీనిలో పిటిషనర్ పట్ల వైషమ్యానికి గురైనారని ఆరోపించబడింది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడడానికి హక్కుగలదని ఎవరూ కోరడం జరగకూడదని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

దురుద్దేశంతో వ్యవహరించారన్న ఆరోపణలపై ప్రస్తావిస్తూ, ముఖ్య మంత్రి కౌంటర్‌ను దాఖలు చేయడానికి నిర్ణయించలేదన్నారు న్యాయమూర్తి.

ఈ ఆరోపణలకు తగినంత ఆధారఉన్నదన్న విషయమై తాను సంతృప్తి చెందడం లేదని న్యాయమూర్తి ప్రకటించారు. తన నిర్ణయానికి న్యాయమూర్తి కారణాలు ఇలా వివరించారు.

కోర్టు నిర్ణయాన్ని కోరినవారు ఆరోపణలు చేయబడిన వ్యక్తిపై ఫిర్యాదుచేయాలి. ఇది సక్రమమైన, న్యాయ బద్ధమైన విధానం ప్రత్యేక కేసుకు సంబంధించి కోర్టు ఉత్తర్వు జారీచేయ బడిన వ్యక్తి ఆరోపణలు చేయబడిన వ్యక్తి కానప్పుడు, ఆ వ్యక్తికి తనపై ఆ ఆరోపణలు చేయబడ్డాయని గ్రహించలేని ప్రమాదం ఉన్నది.

"హోంశాఖ సహాయ కార్యదర్శి శ్రీ పి. రామచంద్రన్ కౌంటర్ అఫిడవిట్‌లో కేసు వివరాలన్నీ తనకు క్షుణ్ణంగాతెలుసునని అన్నారు. ఆయన కేసును పరిశీలిస్తున్నందున రికార్డులను చదవడంవలన ఆయన అన్నమాట న్యాయ బద్ధమేనని తోస్తుంది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గానూ, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గాను రెండు పదవీ కాలాలను పిటిషనర్‌కు కలెక్టర్ సిఫార్సు చేయలేదని రికార్డులు వెల్లడించాయి. ప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని అంగీకరించింది. కలెక్టర్ దృక్పథంలోని సహేతుకంగాని అనేక అంశాలను సెక్రటేరియట్ వివరించలేదు.అందువలన కలెక్టర్, సెక్రటేరియట్ సూచనలపై ముఖ్యమంత్రి వ్యవహరించివుంటే, ఆయన దురుద్దేశంతో వ్యవహరించలేదని చెప్పవలసి వస్తుంది."

గుంతకల్-ధర్మవరం జంట రైలుమార్గం

మైసూరు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

బెంగుళూరు, మార్చి 5: గుంతకల్ — ధర్మవరం మధ్య బ్రాడ్‌గేజి జంట రైలు మార్గాన్ని నిర్మించడానికి ధర్మవరం—బెంగుళూరు ల మధ్య ప్రస్తుతం ఉన్న రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చడానికి రైల్వేశాఖ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సమ్మతించినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. అక్కప్ప నేడు మైసూరు అసెంబ్లీలో తెలియజేశారు.

ఇన్‌కమ్‌టాక్స్ బకాయిలు

న్యూఢిల్లీ, మార్చి 5: 30—9—68 నాటికి ఇన్‌కమ్‌టాక్సుబకాయిలు రు.471.11 కోట్లమేరకు ఉన్నట్లు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో తెలియజేసారు.

మోగా, మార్చి 5: పంజాబ్ విధాన సభలోని వామ పక్షాలన్నీ 'ప్రోగ్రెసివ్ గ్రూపు'గా ఏర్పడ నిర్ణయించినట్లు యు. ఎస్. పి. రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ రత్నాన్‌సింగ్ బాఖ్యా తెలిపారు.

బిర్లాలపై దర్యాప్తు కమిషన్ నియామకానికి మురార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 5:— బిర్లా సంస్థలపై ఆరోపణలను దర్యాప్తు చేయడానికి ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సభ్యులు, వామపక్ష, ప్రతిపక్ష సభ్యులు, చేసిన అభ్యర్థనను ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి నేడు రాజ్యసభలో త్రోసిపుచ్చారు.

బిర్లా కంపెనీలపై ఆరోపణలను గురించిన చర్చలో జోక్యం చేసుకుంటూ ఈ సందర్భంలో ప్రభుత్వం తన విధ్యుక్త ధర్మాలను విస్మరించిందనే ఆరోపణను తీవ్రంగా ఖండించారు. చేయవలసిన దర్యాప్తు యావత్తు చేశామని, ఇంతకంటే ఒక కమిషన్ చేయ గలిగినదీ, చేయగలిగిందీ ఏమీ లేదని ఆయన అన్నారు. పెక్కు ఆరోపణలు ఆధార రహితంగా కన్పిస్తున్నవని ఆయన అన్నారు. ఆర్థిక సంస్థల ద్వారా బిర్లాలకు రుణాలు మంజూరుచేసే విషయంలో ఏ విధమైన ప్రత్యేక పక్షపాతం చూపడం జరుగలేదని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు. ఎల్. ఐ. సి. రుణాల విషయంలో కూడా ఏ విధమైన పక్షపాతం చూపటం జరుగలేదని ఆయన అన్నారు.

దర్యాప్తు కమిషన్ నియామకానికి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 5: బిర్లాసంస్థలపై వచ్చిన ఆరోపణలను గురించి దర్యాప్తు చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలన్నసూచనను నేడు లోక్‌సభలో పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ తిరిగి త్రోసిపుచ్చారు.

రాజ్య సభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ తాను సమర్పించిన ఒక మెమోరాండంలో కొన్ని ఆరోపణలు చేయడం జరిగింది.

నేడు లోక్ సభలో ప్రతిపక్ష సభ్యులు ఈ విషయాన్ని తిరిగి గట్టిగా ప్రస్తావించారు. ఈ ఆరోపణలన్నిటినీ ప్రభుత్వం పరిశీలించినదనీ, విచారణకు కమిషన్‌ను నియమించవలసిన అగత్యంలేదని భావించినదని మంత్రి శ్రీ అహమ్మద్ స్పష్టం చేశారు. అవసరమనుకున్న సందర్భాలలో ప్రభుత్వం చర్య తీసుకున్నదని ఆయన చెప్పారు.

బిర్లా సంస్థల నుండి కొందరు కేంద్ర మంత్రులకు నిత్యం డబ్బు అందుతున్నదని, ప్రధానికి కూడా ఈ సంస్థలతో లావాదేవీలు కలవని శ్రీ జోతిర్మయబాసు, శ్రీ జార్జిఫెర్నాండెజ్‌లు చేసిన ఆరోపణలను శ్రీ అహమ్మద్ ఖండించారు. ఇవి పూర్తిగా నిరాధారాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో మంత్రులకూ, సభ్యులకూ మధ్య కొంత వాగ్వాదంజరిగింది. శ్రీ బాసు తనపై చేసిన ఆరోపణలను రైల్వే మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్‌ఖండించారు. ఒకనిర్దిష్టమైన సందర్భాన్ని పేర్కొని బుజువు చేయవలసిందిగా శ్రీ అహమ్మద్ శ్రీ బాసును సవాలు చేశారు. ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ అనిరుద్ధన్, శ్రీ ఇంద్రజిత్‌గుప్తా మున్నగువారు చర్చలలో పాల్గొన్నారు.

ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలకు శ్రీమతి తారకేశ్వరీసిన్హా, డాక్టర్ సుశీల నయ్యర్‌తో సహా పలువురు కాంగ్రెస్ సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

శ్రీ బాసు ఆరోపణలు పూర్తిగా అర్థరహితమైనవని శ్రీమతి సిన్హా అన్నారు.

క్రూరమైన ఆరోపణలుచేసి సభా గౌరవాన్ని కించపరచవద్దని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి సభ్యులను హెచ్చరించారు.

సభ్యులకు 'సూట్ కేసు'లు

న్యూఢిల్లీ, మార్చి 5: బిర్లా సంస్థలపై చర్చలో పాల్గొనకుండా, సభ్యులను అకట్టుకునే నిమిత్తం బిర్లాల తరఫున వారికి 'సూట్ కేసులు' ఇస్తున్నట్టు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. జి. కులకర్ణి రాజ్యసభలో చేసిన ఆరోపణ ఒక స్వల్ప సంచలనానికి దారితీసింది. ఇంతలో ఆయన తన ఆరోపణను ఉపసంహరించుకోడంతో సంచలనం సర్దుమణిగింది.

ఈ ఆరోపణపై స్వల్పకాలం జరిగిన చర్చలో అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులని తారతమ్యం లేకుండా అందరూ పాల్గొన్నారు. ఈ ఆరోపణను హక్కుల కమిటీకి నివేదించాలని సభ్యులు కోరారు. ఈఆరోపణ సభ్యుల నిజాయితీనే శంకించడంవంటిదని సభ్యులు అన్నారు. తమ నిజాయితీపై వచ్చే ఎట్టి ఆరోపణ నైనా తృణప్రాయంగాపరిగణించవలసిందిగా రాజ్యసభ చైర్మన్ సభ్యులకు సలహాఇచ్చారు.

'సభ్యులుయావన్మంది గౌరవ సభ్యులు' అని శ్రీ వి. వి గిరి అన్నారు. ఈ విషయాన్ని హక్కుల కమిటీకి నివేదించాలని సభ్యులు పెక్కుమంది కేకలువేస్తూ ఉండగా, శ్రీ కులకర్ణి ఇలా అన్నారు: "సూట్ కేసులు పంచుతూ' ఉన్నట్లు నేను విన్నాను. ఇది చెప్పడంవల్ల సభ్యులకు నేను ఆగ్రహం కలిగించిన పక్షంలో నేను నామాటలను ఉపసంహరించుకుంటూ ఉన్నాను. ఒకరిపై అభాండం వేయటం నా ఉద్దేశంకాదు. ఎవరికి తోలు పెట్టెలు పంచిపెట్టారో కూడా నాకు తెలియదు. నేను నామాటలు ఉపసంహరించు కుంటు న్నాను'.

రు.24,398కోట్లఖర్చుతో ప్రణాళిక ముసాయిదా

కేంద్ర మంత్రి మండలికి సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 5: ఖరారుచేసి కేంద్ర మంత్రి మండలికి సమర్పించిన చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో మొత్తం రు 24,398 కోట్లు వివిధ కార్యక్రమాలకు పెట్టుబడిగా పెట్టడానికి నిర్ణయించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి రు 8332 కోట్లు, రాష్ట్రాల పెట్టుబడి రు 6,066 కోట్లు, ప్రయివేటు రంగం పెట్టుబడి రు 10,000 కోట్ల మేరకు వుంటుంది. కేంద్ర ప్రణాళికకు అదనంగా రు 2450 కోట్లు అవసరమనీ, ఈ మొత్తంలో రు 850 కోట్లు లోటుబడ్జెట్ విధానం ద్వారాను, రు 1600 కోట్లు అదనపు పన్నుల ద్వారా లేక దేశీయంగా సేకరించే రుణాల ద్వారాను పూరించవచ్చునని ముసాయిదాలో పేర్కొనబడింది.

రాష్ట్రాలు రు 1109 కోట్ల మేరకు అదనపు వనరులను సేకరించవలసి యున్నది. చతుర్థ ప్రణాళికలో రు 2514 కోట్ల మేరకు విదేశీ సహాయం లభించగలదని అంచనా వేశారు. మార్చి 22, 23 తేదీలలో జాతీయ అభివృద్ధిమండలి సమావేశం ఏర్పాటుచేసి, రాష్ట్రాలు పరిశీలించే నిమిత్తం ప్రణాళిక ముసాయిదాను రాష్ట్రాలకు పంపడానికి తాత్కాలికంగా నిర్ణయించారు. కేంద్ర మంత్రిమండలి ఈ ముసాయిదాపై చర్చించి ఆమోదించే ముందు స్వల్పమైన మార్పులు చేయవచ్చునని కూడా భావిస్తున్నారు.

సమైక్య ఆంధ్రకై 'బంద్'

హైదరాబాద్, మార్చి 5: ప్రత్యేక తెలంగాణా వ్యతిరేక ఫ్రంట్ అనే ఒక సంస్థ మార్చి 11 న సమైక్య ఆంధ్రప్రదేశ్ రక్షణకై బంద్ జరుపవలసిందిగా నగర ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఉర్దూ వారపత్రిక 'ఇన్సాఫ్‌దర్' ఎడిటర్ ఈ సంస్థకు అధ్యక్షులు.

'బాల్ పాయింట్' సిరా వాడ వచ్చును

న్యూఢిల్లీ, మార్చి 5: ఇక నుండి ఫారములు మనిఆర్డర్ పత్రాలను, సేవింగ్ అకౌంట్ ఫారాలను పూర్తిచేయడానికి 'బాల్‌పాయింట్' సిరాను వాడవచ్చుననీ, అయితే ఈ వ్రాత విస్పష్టంగా, నిర్దుష్టంగా ఉండాలని ఆదేశిస్తూ తంతి తపాలా శాఖ ఒక ప్రకటన జారీచేసింది.

అయితే మనీఆర్డరు సొమ్మును తీసుకొను వ్యక్తి మాత్రం విధిగా సిరాతోనేసంతకంచేసి, డబ్బుతీసుకోవాలి.

ఉగాదిలోగా జీతాలు పెంచకపోతే ప్రత్యక్ష చర్య

ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుని అల్టిమేటమ్

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5: ఎన్. జి. వో. ల వేతనాల స్కేళ్ళు, అలవెన్సులను సవరిస్తూ మార్చి 19 వ తేదీలోగా (ఉగాదికి ముందు) ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఇది జరుగని పక్షంలో ఉద్యోగులు ప్రత్యక్ష చర్యకు పూనుకోవడం తప్పనిసరి కాగలదని రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో హెచ్చరించారు.

మార్చి చివరివారంనుంచి ప్రత్యక్ష చర్య ప్రారంభమవుతుందని అన్నారు ఆయన.

ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో ఎన్. జి. వో. ల ప్రసక్తి లేకపోవడంపట్ల శ్రీ శ్రీరాములు విచారం వెలిబుచ్చారు.

తన ప్రకటనలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఉద్యోగులు ఎంతో గట్టి ఒత్తిడి తేగా, 1965 లో ప్రభుత్వం, రాష్ట్రంలోని మొత్తం 4 లక్షల 50 వేలమందిఎన్ జీ వో ల వేతనాల స్కేళ్ళు అలవెన్సులు, ఇతర ఉద్యోగస్థితిగతులను పరిశీలించే నిమిత్తం ఒక పేకమిషన్‌ను ఏర్పాటు చేసింది. 1967 లో ఈ పేకమిషన్ ప్రభుత్వానికి తన నివేదిక అందజేసింది. ఉద్యోగ సంఘాలన్నీ ఈ సంఘం సిఫార్సులను త్రోసిపుచ్చాయి. దానిపై ఈ చిక్కు సమస్యకు సంతృప్తికరమైన ఒక పరిష్కారం సాధించేనిమిత్తం 1968 జనవరిలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతనప్రభుత్వం అధికారుల కమిటీ ఒకదాన్ని ఏర్పాటుచేసింది.

"ఎయిటీజి, ఇంటి అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సు, మూలవేతనంతో కరువుభత్యం విలీనం మొదలైన అంశాలకు సంబంధించిన ప్రధాన సూత్రాలపై స్థూలంగా ఒక అంగీకారం కుదిరినట్టు, ఈకమిటీ ఒకఅభిప్రాయం కలిగించినప్పటికీ, ఫలితంలో చివరకి ఏదీ జరుగలేదు.

ఈదోరణి చూస్తుంటే ఎన్. జి. వో.ల సమస్యను ప్రభుత్వం అసలు దృష్టిలోకి తీసుకోదలచలేదా అని అనుమానం కలుగుతున్నదని శ్రీ శ్రీరాములు ఆందోళన వెలిబుచ్చారు,

"ఒత్తిడి, ఆందోళనలకు తప్ప, నిగ్రహంతో: ఓరిమితో, హేతువాదానికి కట్టుబడి చేసే విజ్ఞప్తులకు ప్రభుత్వం తల ఒగ్గదేమో. అట్టి అభిప్రాయానికి తావు ఇచ్చే పరిస్థితులు ఇటీవల తలయెత్తాయి. నిజంగా ఇది దురదృష్టకరం" అని అన్నారు ఆయన.

సంస్మరణ

పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద అభినవ గంగాధర సుబ్రహ్మణ్య భారతీస్వామి,

(లోగడ శివగంగ పీఠాధిపతులు)

జననం : సౌమ్య సం. జ్యేష్ఠ బహుళనవమి.

బ్రహ్మీభూతం : ప్లవంగ సం॥ ఫాల్గుణ బహుళ చవితి.

గ్రహబలం

7-3-69 శుక్రవారం

ఫాల్గుణ బహుళ విదియ పగలు సుమారు [illegible] చవితి వం[illegible] [illegible] వృద్ధి [illegible] యోగం మంచిది చిత్త మంచిదికాదు [illegible] కార్యములు— ప్రయాణములు విడుచుట మంచిది

మేషం: ఉదయం ఉన్న అనుకూలత సాయంకాలానికి [illegible] వచ్చు నూతన ప్రయత్నాలు—ప్రయాణాలు ఆపి సామాన్యకార్యక్రమాలు చూచుకోవడం మంచిది ఆటంకాలు [illegible].

వృషభం: మధ్యాహ్నానికి విూ ప్రయత్నాలుఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు అనుకూలి[illegible] కాని ఉష్ణ ప్రకోపం వలన ఆరోగ్యభంగం పట్టుదల— కోపం—చిరాకు కలుగవచ్చు

మిథునం: ఆశించిన ప్రయోజనాలు సిద్ధిస్తాయి వ్యవహారజయం శత్రువులకు మీ పేరు చెపితే హడలు పుడుతుంది వృత్తి ఉద్యోగ మూలక ఆదాయం కీర్తి

కటకం: అనుకూలమైన రోజు. వృత్తి ఉద్యోగాలలో ఘనత గౌరవం. తిరుగులేని అధికారం ప్రదర్శిస్తారు. పలుకుబడితోపనులు సాధిస్తారు. అధికారులతోను రాజకీయ వేత్తలతోను సమావేశం.

సింహం: ఈరోజు క్రమక్రమంగా విూ ప్రయత్నాలుసాగి సాయంకాలానికి అనుకూలిస్తాయి. స్థిర—చర, ఆస్తుల వ్యవహారాలు ఒక దారికివస్తాయి. ఇంటియందు పట్టుదలలు పెరిగినా భోజన సౌఖ్యంలభిస్తుంది.

కన్య: మీరు ఆశించిన ఆర్థిక ప్రయోజనాలు చేకూరవు. విూ శూరత్వం. ధైర్యం ఉపయోగపడి వ్యవహారాలు అనుకూలిస్తాయి. సోదర వర్గ అనుకూలత, కీర్తి లభిస్తాయి.

తుల: విశ్రాంతిలేని కార్యక్రమాలతో విసుగుదల. కుటుంబ పరిస్థితులు—ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పత్యక్షమయిన ఇబ్బందిరాదు.

వృశ్చికం: ఎన్నో సమస్యలు—ప్రయాణ సూచనలు. త్రిప్పట—ప్రయాస. అయితే ధైర్యం సడలదు. పనులు ఆగిపోవు. ప్రతిష్టకు భంగంరాదు. ఆరోగ్యంలోపించవచ్చు.

ధనుస్సు: వృత్తి ఉద్యోగాలలో ఆదాయానికి లోపంరాదు. కాని ఆడంబరంగా ఖర్చులు కూడా ఉంటాయి. ఆలోచనలతో బుర్రకు విశ్రాంతి ఉండదు. తలనొప్పి తెచ్చుకోకండి. మూలవారికి వ్యతిరేకత హెచ్చు.

మకరం: అనుకూలమయిన కాలం ప్రయత్నించి సాధించలేనిదేమీ లేదు. వృత్తి వ్యాపార మూలకలాభం స్థిరాస్తి సంబంధ ఆదాయం, జయం.

కుంభం: ఉదయంపూట ఆటంకాలు ప్రయాస నిరాశ—నిస్పృహ. మధ్యాహ్నానికి కొంత అనుకూలం. భయపడకండి. దైవధ్యానం చేయుటం మంచిది.

మీనం: అనుకూలత లేనిరోజు. వ్యర్థ ప్రయాసలు కాని పనులకు త్రిప్పట, ఆరోగ్యభంగం, ఆహార విహారములందు అసంతృప్తి. వృత్తి వ్యాపార వ్యవహారపుచిక్కులు [illegible] వారు వీరివల్ల జాగ్రత్త వహించాలి.

అంతరంగిక వ్యవహారాలలో విదేశీ జోక్యాన్ని సహించబోము

శ్రీ దినేష్‌సింగ్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 5: కాశ్మీర్‌లోగాని, మరింకెక్కడైనాగాని మన అంతరంగిక వ్యవహారాలలో ఇతరులు జోక్యం చేసుకోడాన్ని ప్రభుత్వం సహించబోదని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ మొన్న రాజ్యసభలో పునరుద్ఘాటించారు.

శ్రీ రాజనారాయణ్, శ్రీ ఎ.జి. కులకర్ణి ప్రవేశపెట్టిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, పాకిస్తాన్‌లో ఇటీవల ఉత్పన్నమైన పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి శ్రీ దినేష్‌సింగ్ తిరస్కరించారు. అది పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని ఆయన అన్నారు

"పాకిస్తాన్ సుస్థిరంగా వుండి, అభివృద్ధి చెందాలనే మనం ఆకాంక్షిస్తున్నాం. అయితే కాశ్మీర్‌లోగాని, మరింకెక్కడైనా గాని మన అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోడాన్ని మనం సహించబోము" అని ఆయన స్పష్టీకరించారు.

పాకిస్తాన్ మాజీ విదేశాంగమంత్రి శ్రీ జడ్.ఎ. భుట్టో ఇటీవల నిర్బంధంనుండి విడుదలైన తరవాత చేసిన భారత వ్యతిరేక ప్రకటనలను శ్రీ రాజనారాయణ్ ప్రభృతులు భారత విదేశాంగ మంత్రి దృష్టికి తెచ్చారు. పాకిస్తాన్‌లో ఇటీవల అల్లర్లు జరిగిన కారణంగాను, తిరిగి అధికారంలోకి రావడానికి శ్రీ భుట్టో చేస్తున్న ప్రయత్నం దృష్ట్యాను కూడా ఆయన చేసిన ప్రకటనలను గమనించవలసి వుంటుందని వారు అన్నారు.

శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ, శ్రీ భుట్టో ప్రస్తుతం ఒక సామాన్య పౌరుడేననీ అందువల్ల ఆయన మాటలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవద్దనీ సభ్యులకు సలహా చెప్పారు.

శ్రీ భుట్టో ఫిబ్రవరి 4వ తేదీన నిర్బంధం నుండి విడుదలైనప్పటి నుంచి కాశ్మీర్ సమస్యపై అనేక ప్రకటనలు చేశారనీ, పాకిస్తాన్ ప్రభుత్వంలో ఆయనకు ఎట్టివిధమైన పాత్ర లేకపోవడంవల్ల ఆయన అభిప్రాయాలన్నీ వ్యక్తిగతమైనవే అవుతాయనీ, అయితే ఆయన అభిప్రాయాలు ఏమైనప్పటికీ అవి కాశ్మీర్ భారతదేశంలో ఒక భాగమేననే నిజాన్ని మార్చలేవనీ శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

శ్రీ రాజనారాయణ్ కాల్‌అటెన్షన్ తీర్మానాన్ని చదవడానికి లేచి నిలబడగానే, ఒక సామాన్య పౌరుడు చేసిన ప్రకటనలపైన, పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలపైన సభలో చర్చించరాదని శ్రీ అర్జున్‌అరోరా అన్నారు. అయితే చైర్మన్ శ్రీ వి.వి. గిరి ఈ అభ్యంతరాన్ని త్రోసిపుచ్చారు.

ఫరాకా బరాజ్ వ్యవహారం

ఫరాకా బరాజ్ నిర్మాణం అనుకున్నదానికంటె ఒక సంవత్సరం ముందుగానే పూర్తికాగలదనే ఆశాభావాన్ని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నిన్నలోక్‌సభలో వ్యక్తపరిచారు. 1971 నాటికి ఆ ప్రాజెక్టు గుండా నీరు విడుదల చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

తటస్థరాజ్యాల శిఖరాగ్ర సభ

చైనాను ఆహ్వానించక పోవచ్చు నని ఆదాం మాలిక్ సూచన

జకార్తా, మార్చి 5: ఇండోనేసియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఆదాంమాలిక్ నిన్న జరిపిన ఒక ఇంటర్వ్యూలో చైనా పాకిస్తాన్‌లను గురించి కొన్ని చిత్రమైన విషయాలను వెల్లడించారు.

రాబోయే తటస్థ రాజ్యాల సమావేశంలో పాల్గొనే అవకాశం చైనాకు యివ్వబడకపోవచ్చునని, పెక్కు రాజ్యాలు చైనాను ఆహ్వానించడానికి వ్యతిరేకంగా వున్నవనీ, ఏమైనప్పటికీ కయిరో, బెల్‌గ్రేడ్, అడిస్‌అబాబాలలోవలెనే ఒక చోట సన్నాహకసంఘం సమావేశం ఏప్రిల్ మొదటి తేదీన జరిగినపుడు యిది నిర్ణయం కాగలదనీ డాక్టర్ మాలిక్ అన్నారు.

సమావేశంలో వివాదోపవాదాలు లేకుండా సంపూర్ణసమైక్యత నెలకొనాలన్న అభిప్రాయంతోనే సమావేశానికి యింతవరకువిలంబన జరిగిందని ఆయన అన్నారు. పాకిస్తాన్‌తో ఒకటి రెండు వర్గాలకు రాజకీయంగా చైనాతో సాన్నిహిత్యం కోరడం తప్పితే పాకిస్తాన్ ఎన్నడూ చైనాకు అనుకూలం కాదనేతాను నమ్ముతున్నానన్నారు.

తాను శ్రీ అయూబ్‌ను కలుసుకొన్నాననీ, పాకిస్తాన్ ప్రజలు యిప్పుడు ప్రజా స్వామ్య వ్యవస్థను కోరుతున్నారనీ శ్రీ మాలిక్‌అన్నారు.

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీలో ప్రయోగాత్మకంగా పని ప్రారంభం

(ఆంధ్ర ప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 5: రు 4.5 కోట్ల వ్యయంతో—ప్రపంచ శిశు సంక్షేమ సమితి సహకారంతో ఇక్కడ నిర్మించిన పాలపొడి ఫ్యాక్టరీలో నిన్న ప్రయోగాత్మకంగా పని ప్రారంభించారు.

ఈ సందర్భంలో డెన్మార్కుకు చెందిన పాడిపరిశ్రమ నిపుణులు ఇంజనీర్లు శ్రీ ఓ.బి.డి. బర్న్స్, శ్రీ పీటర్సన్ (లార్సన్ అండ్ టూబ్రో సంస్థ) పాలపొడి ఫ్యాక్టరీలోని యంత్రాలు పనిచేసే విధానం పరిశీలించారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం 1963 అక్టోబరు 2న ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు.

న్యూఢిల్లీ, మార్చి 5: గోవా దేశభక్తుడు శ్రీ మోహన్‌రానడెను నిన్న ఇక్కడ లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సన్మానించారు.

శ్రీ మురార్జీదేశాయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 5: భారతీయ పంచాంగం ప్రకారం ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌కి నేడు 73 సంవత్సరాలు నిండినవి.

ఇంగ్లీషు కేలండర్ ప్రకారం ఆయన జన్మదినం ప్రతి లీప్ సంవత్సరంలో ఫిబ్రవరి 29న వస్తుంది.

కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్, శ్రీ కె. కె. షా, శ్రీ సత్యనారాయణ సిన్హా, ఇతరమంత్రులు, సహచరులు నేడు శ్రీ దేశాయ్ నివాసానికివెళ్ళి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మద్రాసు, మార్చి 5: ఇథియోపియాలో ఇండియా రాయబారి శ్రీ ఎ.సి. అంగేశన్ [illegible] నిన్న ఉదయం ఇక్కడి ఆస్పత్రిలో చేరారు.

పశ్చిమ జర్మనీ సరిహద్దున రష్యా టాంకులు

(1వ పేజీ తరువాయి)

వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ విన్యాసాలు వార్సా సంధి రాజ్యాల సేనాని మార్షల్ ఐలినయుష్ బోవిస్కీ నాయకత్వంలో మొన్న జయప్రదంగా జరిగాయని టాస్ అన్నది.

నిక్సన్ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 5: ప్రెసిడెంట్ నిక్సన్ నిన్నరాత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ తన యూరోప్ పర్యటనఅక్కడి రాజ్యాలకు అమెరికా పట్ల ఒక నూతన విశ్వాసాన్ని రేకెత్తించిందనీ అమెరికా ఫ్రాన్సుల మధ్య సంబంధాలు ఒక వారం రోజుల నాటికంటె యిప్పుడు చక్కబడినవనే తాను భావిస్తున్నాననీ అన్నారు.

యూరోప్‌ను అమెరికా ఏకం చెయ్యజాలదనీ, యూరోపియన్ రాజ్యాల విభేదాలలో చిక్కు పడరాదనీ కూడా శ్రీ నిక్సన్ అన్నారు.

వార్సాలో ఫిబ్రవరి 28న అమెరికన్ చైనీస్ ప్రతినిధుల సమావేశం ఏర్పాటు భంగపడినందున చైనా అమెరికాలమధ్య దౌత్య సంబంధాలు చక్క బడవచ్చునని అంతగా ఆశ పడనగత్యం లేదని ప్రెసిడెంట్‌నిక్సన్ అన్నారు.

పశ్చిమ బెర్లిన్‌లో పరిస్థితి తీవ్రంకాకుండా సోవియెట్‌యూనియన్ తన పలుకుబడిని వినియోగించ వచ్చునని తాను విశ్వసిస్తున్నానన్నారు

అమెరికాతో ఉన్నతస్థాయి జరగవలసివున్న ప్రతి ముఖ్యమైన రాయబారాలకు విఘాతం కలిగించవచ్చును కనుక రష్యా ఈ పరిస్థితి క్లిష్టం కావాలని అభిలషించక పోవచ్చు ననే తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాంలో ప్రస్తుతం జరుగుతున్నకమ్యూనిస్టు ముట్టడి తన లక్ష్యాలను సాధించలేకపోయిందని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

ఈ కొత్త దాడులు గత సంవత్సరంలో అమెరికా ఉత్తర వియత్నాంలమధ్య జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నవేమో పరిశీలించే నిమిత్తం రక్షణమంత్రి మెల్విన్ లెయిర్డ్ బుధవారంనాడు సైగాన్‌కు వెడుతున్నారనీ శ్రీ నిక్సన్ పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాం నగరాలపై ముట్టడులు కొనసాగితే దానికి తగిన ప్రతిచర్య జరగగలదని పరిస్థితి సమగ్రంగా పరిశీలించ బడుతున్నదనీ ఆయన అన్నారు.

55 నిమిషాల పాటు టెలివిజన్‌లో ప్రసారం చేయబడిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ రష్యాతో సంభాషణలు, బెర్లిన్ పరిస్థితి చక్కబడడం, ఫ్రాన్సుతో సామరస్య పూర్వక సంబంధాలు పెంపొందించుకోవడం తన మనస్సులో వున్నవని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

పశ్చిమ ఆసియా పరిస్థితి చక్కబరచడానికి మిత్రరాజ్య సమితిలో అగ్రరాజ్య చతుష్టయం మధ్య సంభాషణలు త్వరలో ప్రారంభం కాగలవనే తాను ఆశిస్తున్నానన్నారు.

అయితే దక్షిణ వియత్నాం నగరాలపై దాడులు సహించబోమనీ, తగు ప్రతి చర్య జరుగగలదనీ శ్రీ నిక్సన్ వక్కాణించారు.

సంగ్రహ ప్రకటనలు

ఔషధములు

మెర్క్యూరోసాల్ (రక్తశుద్ధి బిళ్ళలు)

స్వల్లరంగు, రాగిరంగు మచ్చలు, చర్మవ్యాధులు పోగొట్టును 60బిళ్లలు రు. 12 00 డా వి సుబ్బారావు,గాంధినగరం,విజయవాడ 3

అద్దెకు

ఏలూరు పవరుపేట స్టేషన్ రోడ్డు మీద భారీ వ్యాపారస్థులకు ముందు షోరూము. వెనుక కాళీస్థలము సుమారు 400 చ. గ లు గోడవునుకుగానీ, పెద్ద పరిశ్రమకుగానీ అద్దెకు కలదు వివరములకు ఎస్ సుబ్బారాయుడు, గంగానమ్మ స్కూలు, ఎదురుగా పడమర వీధి, ఏలూరు

ఏజంట్లు కావలెను

రబ్బరు స్టాంపులు ఆర్డర్లు, సేకరించి పంపినచో మంచి కమిషన్ యివ్వబడును

(శ్రీ గణపతి రబ్బరు స్టాంపు వర్క్సు), అగ్రహారం, గుడియాత్తం, ఎన్ ఎ

టెండరు నోటీసులు

శ్రీశైల దేవస్థానం(టౌన్ను పోర్న్ కు సంబంధించిన క్వైర్లు సైజులు 1) 9 00× 20, 2) 8 25×20, 3) 5 90× 15 గలవాటిని రిపోలింగు, మరియురిప్రేడింగు చేయగల కంపెనీలవార్లు సదరు దేవస్థానము ఆఫీసుకు తమ చార్జీల వివరములు సీలువేసిన టెండర్లలో పంపగలరు. టెండరు కాలపరిమితి ది 1—4—69 నుండిమూడు సంవత్సరములు. టెండర్లు చేరవలసిన ఆఖరు తేది 15—3—69 ది 17—3—69తేది సాయంత్రం 5 గం లకు టెండర్లు తెరువబడును డిపాజిట్లు రూ 500—లు

వివరములు దేవస్థానంఆఫీసు నుండితెలుసుకొనగలరు కారణము తెలుపకయే టెండర్లను నిరాకరించుటకు దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్కి అధికారము గలదు.

కార్యనిర్వహణాధికారి.
శ్రీశైల దేవస్థానము
(వయా) మార్కాపురం. శ్రీశైలం.

నోటీసు

విజయవాడ సబార్డినేట్ జడ్జి కోర్టులో
O S No 24 of 1963
E P No 23 of 1966

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా —వాది.

1. భీమశంకర్ రంగనాథ కాల్వార్, 2 గోవింద రంగనాథ కాల్వార్, 3. విష్ణురంగనాథ కాల్వార్, 4 మిద్దె రామకృష్ణ రావు, 5 మిద్దె జగన్నాథరావు, విజయవాడ—ప్రతివాదులు.

ప్రతివాదులకు చెందిన దిగువ స్థిరాస్తులు విజయవాడ, ఫస్టు అడిషనల్ సబార్డినేట్ జడ్జి కోర్టు యెదుట 24—3—69 ఉ. 11 గం. కు వేలం వేయడమగును.

ఆస్తుల వివరణ

అయిటం నం 1— దిగువ హద్దులలో కృష్ణా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టులో విజయవాడ సబ్ రిజిస్ట్రేషన్‌లో కొత్త సర్వేనం. 5/29, రివిన్యూవారు నం, 3, బ్లాక్ నం. 4, ఎన్. టి ఎస్ నం 283, మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 3116 గల, విజయవాడ లోని, విజయవాడ మునిసిపాలిటీ, మెయిన్ బజారువీధి వారు నం 6, డోర్ నం 216 గల సుమారు 247 చ గ ల స్థలము, మేడ బిల్డింగుతో వేలం జరుగును.

ఉత్తరము శ్రీ కావూరి పేరయ్య ఆస్తి.
దక్షిణం. శ్రీ జాలారి కృష్ణమూర్తి ఆస్తి.
తూర్పు మెయిన్ బజారు
పడమర శ్రీ జాలారి కృష్ణమూర్తి ఆస్తి.

మరియు అందులోని అన్ని చెట్లు పాదలు ఇతర తంగ ల్నాద లతోను మినరల్సుతోను,అన్ని గోడలు, మార్గముల హక్కు, వాటర్ కోర్సులు ఈజ్‌మెంట్సు లిబర్టీస్ అందుకు సంబంధించిన లేదా సాక్షికంగా సంబంధించిన అన్ని సౌకర్యములు హక్కులతోను వేలం జరుగును

డిక్రీ హోల్డరు విలువ రు 50,000—
అమీనా విలువ — రు. 2,00,000—

అయిటం 2 దిగువ హద్దులలో కృష్ణా రిజిస్ట్రేషను డిస్ట్రిక్టులో విజయవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్టులో విజయవాడలోని విజయవాడ మునిసిపాలిటీ, గవర్నరుపేట—(బకింగ్‌హాంపేట) వారు నం 20, డోర్ నం 344, మరియు 545 గలవి లక్ష్మిటాకీస్ సినిమా మరియు వాణిశ్రీస్ వున్న బిల్డింగుతో యావత్తు స్థలము వేలం జరుగును

ఉత్తరము గ్రాండు ట్రంకు ఏలూరు రోడ్డుమీద శ్రీ చిన్నకోట నరసింహారావు ఆస్తి.
దక్షిణం కాశేశ్వరరావు రోడు .
పడమర రాజగోపాలాచారి రోడ్డు.
తూర్పు శ్రీ హిర్‌జీ గన్‌పత్ దేవరాజా

సుమారు1520 చ గ ల స్థలం,అందులిన్ని చెట్లు,పాదలు, తంగల్నాదులతోను మినరల్సు తోను, అన్ని గోడలు, మార్గముల హక్కు, వాటర్ కోర్సులు ఈజ్‌మెంట్స్, లిబర్టీస్, అందుకు సంబంధించిన లేదా సాక్షికంగా సంబంధించిన అన్ని సౌకర్యములతోను రివిన్యూ వార్డు నం 9,బ్లాక్ నం 5 ఎన్ టి ఎస్. నం. 203, 204, మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 15344 కలిగినది వేలము జరుగును. డిక్రీ హోల్డరు విలువ రు 30 000— అమీనా విలువ రు. 1,75,000—

పి అప్పారావు,
అడ్వకేటు, విజయవాడ.

MATRIMONIAL

నెలకు 500 రూ లు సంపాదించు చున్న 25 సం ల వైదీకి, ఆరామద్రావిడ శాఖ అందమైన యువకునకు, అందమైన కన్య కావలెను. అన్ని వివరములతో బాక్సు నం. 2557 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ 3

కావలెను

తిరువళ్ళువార్ తమిళ పాఠశాల హైస్కూలు, (ఎ పి ఎన్. రామస్వామి నాడార్ బిల్డింగు) విజయవాడ—3

దిగువ ఉద్యోగములకు తమిళం మీడియం టీచర్లనుంచి 10—3—69 వరకు దరఖాస్తులు దిగువసంతకందారుచే కోరడమైనది. స్త్రీలు, పురుషులు దరఖాస్తులు పెట్టవచ్చును. ట్రైయినింగు కాని వారు కూడా దరఖాస్తులు పంపవచ్చును.

1 లెక్కలు, సైన్సు, సోషల్ స్టడీస్‌లో గ్రాడ్యుయేట్ టీచర్సు.
2. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు.
3. హింది పండిట్

ఒకే కుటుంబ సభ్యులకు ప్రాధాన్యం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం అలవెన్సులు యిస్తారు.

కరస్పాండెంట్, విజయవాడ—3.

టెండరు నోటీసు

మాధవరాయుడుపాలెం గ్రామ పంచాయతీ

రాజమండ్రి తాలూకా, మాధవరాయుడుపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ దిగువనుదహరించిన పనిచేయుటకుగాను సీల్డు టెండర్లు ది 10—3—1969 సం. రం తేది మధ్యాహ్నము గం. 3—00 లవరకు పంచాయతీ సర్‌పంచ్‌గారిచే తీసుకొనబడి అదే రోజు మధ్యాహ్నము గం. 3—30 లకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

మాధవరాయుడుపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలోని మురమండ పంటకాల్వ కుడి గట్టు 0/2 నుంచి 0/5 ఫర్లాంగు రాళ్ళమధ్య గ్రావెలు రోడ్ వేయుటకు యెస్టిమేటు మొత్తం రు. 4000 —.

కట్టవలసిన ధరావత్తు మొత్తం రు 200

(సం.) అన్నందేవుల బ్రహ్మయ్య,
సర్‌పంచ్

టెండరు

విజయవాడ మునిసిపాలిటి
Rc No E 2—16251/68

దిగువ పనికి సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో శక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరుకు 24—3—69 సా. 3 గం. వరకు చేరులాగున కోరడమైనది. సదరు టెండర్లు అదేరోజు. మునిసిపల్ ఆఫీసులో శక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరుచే మ. 3—30 గం. కు తెరవడమగును. ఎట్టి కారణములు తెలుపకుండనే ఏటెండరుగాని అన్నిటెండర్లు గాని అంగీకరించుటకుగాని నిరాకరించుటకు గాని కౌన్సిలుకు హక్కు కలదు. టెండరు ఫారములు సదరు పనికి తెలిపిన ఖరీదును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి21—3—69 మ. 3 గం. వరకు పొందవచ్చును. కంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ యింజనీరు ఆఫీసులో ఆఫీసు వేళలలో చూడుకొనవచ్చును.

1. కే. టి. రోడ్డుమీద ఐ.డి. ఆస్పత్రి నుంచి వైనవరం గేటువరకు ఇంటిగ్రేటెడ్ మిల్కు ఫ్యాక్టరీకి సి. సి. అప్రోచి రోడ్డు వేయుట.

ఎస్టిమేటు మొత్తం రు. 1,60,000
టెండరు డిపాజిట్టు రు. 4000 —
దరిమిలా డిపాజిట్టు రూ. 4000 —
టెండరు ఫారం ఖరీదు. రు. 30 —

షరా ఎస్టిమేటుకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్తు) ఆమోదమునకు లోబడి, టెండరుదారులు టెండర్లను దాఖలు చేయవలెను.

(సం.) ప్రేంచంద్,
శక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసు

పెంటపాడు గ్రామ పంచాయతి

పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు గ్రామ పంచాయతీకి 1969—70 ఆర్థిక సంవత్సరమునకు వలయు యీక్రిందివి సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు పిలవటమైనది సదరు టెండర్లు ది. 12—3—1969 వ తేది సాయంత్రం గం. 4—00 ల వరకు యీ క్రింది సంతకము చేసినవారిచేగాని లేక వారి అనుమతి పొందిన మరొకరిచేగాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజున సాయంత్రము గం 4- 30 లకు తెరువబడును.

1. స్టేషనరీ సామాన్లు ధరావత్తు రూ. 25 —
2. ప్రజారోగ్య సామాన్లు ధరావతు రూ. 25 —
3. కిర్సనాయిల్ లైటింగు సామాన్లు ధరావత్తు రూ. 25 —
4. ఎలక్ట్రికల్ లైటింగుకు ట్యూబల్బులు ధరావత్తు రూ. 25 —
5. పంచాయతీవి రెండు ఎద్దులను మేపుట ధరావత్తు రూ. 25 —

టెండరు షరతులు తదితర వివరములు పంచాయతీకార్యాలయము పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

బి. హెచ్. బలరామరాజు,
పెంటపాడు, కార్యనిర్వాహకోద్యోగి,

కావలెను

ఈ దిగువ ఉద్యోగములకు అనుభవంగల పనివార్లనుండి వెంటనే దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఫోర్‌మెన్, 2 ఆటోమోబైల్ మెకానిక్స్, 3 లేత్ టర్నర్స్, 4. ఫిట్టర్సు, 5 వెల్డర్స్, 6 కార్పెంటర్స్, 7 పెయింటర్స్, 8 బ్లాక్‌స్మిత్, 9. సిలెండరు బోరర్, 10 లైన్ బోరర్, 11. ఫ్యూయెల్ పంపు క్యాలి బ్రేటర్.

నవభారత్ ఆటో వర్క్సు, శ్రీకాకుళం.

టెండరు నోటీసు

కడియపులంక గ్రామ పంచాయతి

రాజమండ్రి తాలూకా కడియపులంక గ్రామపంచాయితీకి ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 14—3—69వ తేదీ మధ్యాహ్నం 2 00 గంటలకు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును అదే రోజు సాయంత్రం 4—00 గంటలకు హాజరయిన టెండర్దార్ల సమక్షమున తెరువబడును ప్రతి టెండరు నిర్ణీత డిపాజిట్టుతో దాఖలు చేయవలెను తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

కడియపులంక

(1) చర్చివద్ద నుండి కోటిపల్లి కాల్వరేవు వరకు మెటల్ రోడు వేయుట
ఎస్టిమేటుమొత్తం రు2000—
చెల్లించవలసినధరావత్తు రు 100—

(2) బోర్సు వెంకటాయుడుగారి యింటి వద్ద నుండి సి హెచ్ తాతబ్బాయి గారి యింటివర్కు మెటల్ రోడ్డు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు1000—
చెల్లించవలసినధరావత్తు రు 50—

(3) పుల్లా వెంకటావుగారి యింటి వద్ద నుండి చాల్నాటి పోశయ్యగారి యింటి వర్కు మెటల్ రోడ్డు వేయుట
ఎస్టిమేటుమొత్తం రు1100—
చెల్లించవలసినధరావత్తు రు 55—

(4) అక్కివర్సు పట్టాభి యింటివద్ద నుండి మెండు సత్యంగారి యింటి వర్కు మెటల్ రోడ్డు వేయుట
ఎస్టిమేటుమొత్తం రు1800—
చెల్లించవలసినధరావత్తు రు 90—

(5) కామిసెట్టి సత్యంగారి యింటివద్ద నుండి పెనుమాక సూర్యారావు గారి యింటివర్కు గ్రావెలురోడ్డు వేయుట
ఎస్టిమేటుమొత్తం రు 500—
చెల్లించవలసినధరావత్తు రు 25—

(6) గట్టి చంద్రరావు గారి వీధి గ్రావెల్ రోడ్డు వేయుట
ఎస్టిమేటుమొత్తం రు1000—
చెల్లించవలసినధరావత్తు రు 50—

(7) కామిరెడ్డి వీర్రాజు గారి యింటివద్ద గల మంచినీటి నూతికి ప్లాటుఫారం కట్టుట.
ఎస్టిమేటుమొత్తం రు 800—
చెల్లించవలసినధరావత్తు రు 40—

(8) బందిలిదొడి రిపేర్లు చేయుట.
ఎస్టిమేటుమొత్తం రు1700—
చెల్లించవలసినధరావత్తు రు 85—

(9) నార్ని మాచరయ్యగారి స్థలము వద్ద గల పబ్లిక్ లెట్రిన్‌కు గోడ నిర్మించుట
ఎస్టిమేటుమొత్తం రు2000—
చెల్లించవలసినధరావత్తు రు 100—

(10) ఎలిమెంటరీ స్కూలువద్ద మరియు రేడియో రూము వద్దగల గోతులను పూడ్చుట
ఎస్టిమేటుమొత్తం రు1200—
చెల్లించవలసినధరావత్తు రు 60—

బుర్రిలంక

(11) గొల్లలవీధి గ్రావెలు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు 800—
చెల్లించవలసినధరావత్తు రు 40—

(12) రామాలయం వద్ద నుండి శింగలారి పోతురాజుగారి యింటివర్కు మెటల్ రోడ్డు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు1600—
చెల్లించవలసినధరావత్తు రు 80—

(13) నరమామిడి బలరామయ్య యింటి వద్ద నుండి గట్టి సత్యన్నారాయణగారి యింటివర్కు మెటల్ రోడు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు 800—
చెల్లించవలసినధరావత్తు రు 40—

(14) సమితి నూతివద్ద నుండి తూపాటి వెంకటావు యింటి వర్కు మెటల్ రోడ్డు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు 700—
చెల్లించవలసినధరావత్తు రు 35—

(15) తూపాటి వెంకటావు యింటివద్దగల ట్యూబువెల్‌కు సిమ్మెంటు డ్రెయిను, మరియు ప్లాటుఫారం కట్టుట.
ఎస్టిమేటుమొత్తం రు3700—
చెల్లించవలసినధరావత్తు రు 185—

వెంకయ్యమ్మపేట

(16) రామాలయం రోడ్డు మెటల్ రోడ్డు వేయుట.
ఎస్టిమేటుమొత్తం రు1000—
చెల్లించవలసినధరావత్తు రు 50—

(17) హరిజన పేటలో మంచినీటి నూతికి ప్లాటు ఫారం కట్టుట.
ఎస్టిమేటుమొత్తం రు 800—
చెల్లించవలసినధరావత్తు రు 40—

(18) వెంకయ్యమ్మపేట పి డబ్ల్యు డి. ఇరిగేషన్ ఛానల్ పైన ఫుట్‌పాత్ సిమ్మెంటు స్లాబును వేయుట
ఎస్టిమేటుమొత్తం రు1200—
చెల్లించవలసినధరావత్తు రు 60—

(సం) డి. సత్యనారాయణ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తమిళనాడులో ఉగ్రవాదుల చర్యలపై నిఘా

ముఖ్యమంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 4· రాష్ట్రంలో నక్సల్‌బరివాదుల కార్య కలాపాలను కనిపెట్ట వలసిందని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు సూపరింటెండెంట్లు అందరినీ ఆదేశించారని ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు శాసనసభలో తెలిపారు.

కేరళ సరిహద్దులను ఆనుకొనివున్న అన్ని ప్రాంతాలలో అదనపు పోలీసుదళాల తరలింపు, సరిహద్దుల కాపలాలో గట్టిచర్యలు గైకొన్నారని ఆయన చెప్పారు.

బ్రిటన్‌కు పాకిస్తాన్ ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 5 : స్వర్గీయ మహమ్మద్ అలీ జిన్నాను గురించి బ్రిటిష్ వార్తాపత్రిక 'సండే టైమ్స్'లో ఒక వ్యాసం ప్రచురించినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న బ్రిటిష్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేసినదని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

పాకిస్తాన్‌లో బ్రిటిష్ హైకమిషనర్ సెలవులో ఉన్నందున డిప్యూటీ హైకమిషనర్‌ను ఇస్లామాబాద్‌లోని విదేశాంగ కార్యాలయానికి పిలిపించి ఆయనకు ఈ ఆక్షేపణ అందజేశారు

విజయవాడ అగ్నిబాధితులకు కలెక్టరు సహాయం

మచిలీపట్నణం, మార్చి 5 విజయవాడలోని భాస్కరరావుపేటలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాద బాధితుల సహాయార్థం కృష్ణా జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి రు. 4,600లునగదుసహాయం మంజూరుచేశారు.

సంగ్రహ ప్రకటనలు

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for Executive Officers, Subordinate Officers Parts I, II, P W D, Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests Postal Tuition offered Previous years questions/answers and summaries also available for above tests Prospectus free

Apply to Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8

ప్రకటనలు

ట్రేడ్‌మార్కులు — పేర్లు— పేటెంట్లు, —డిజైనులు— కథలు—పాటలు కాపీరైటు కల్ ఇండియా గవర్నమెంట్ రిజిస్ట్రేషనుకు సంప్రదించండి వివరములు ఉచితము.

ఎల్ ఆర్ స్వామి, తేనాంపేట,
మద్రాసు—18 ఫోన్ 443629.

కావలెను

పేరొందిన మా భవాని జంపకానాలకు, పక్కదుప్పట్లకు మంచి షరతులమీద కమిషన్ ఏజంట్లుకావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

శివకుమార్ ఇండస్ట్రియల్స్,
పో. బా. నం. 38, భవాని పోస్టు,
వయా ఈరోడ్, తమిళనాడు.

అమ్మకము

డాడ్జి మోడల్ 1955 మంచి కండిషన్‌లో వున్నది అమ్మకమునకు కలదు. కొత్త పెయింటు, మెత్తలు, వివరములకు — 36354 మరియు 72337 సంప్రదించండి.

టెండరు నోటీసు

చెన్నూరు పంచాయతీ సమితి

ఆదిలాబాదుజిల్లా చెన్నూరు పంచాయతీ సమితి కార్యాలయమునకు విద్యుత్ సరఫరా కొరకు వైరింగు మొదలగునవి చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్ల యొద్దనుండి ది 12—3—69 సాయంత్రం 3 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు అంగీకరించబడును. ఎస్టిమేటు చేయబడిన మొత్తం రు. 4975. రు. 5—05 పంపిషెడ్యూలు ఫారము తెప్పించు కొనేది. అన్ని వివరములు షెడ్యూలు ఫారములో కలవు.

కట్టా సాంబయ్య.
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

మంగితుర్తి గ్రామ పంచాయతీ
పిఠాపురం: తాలూకా, తూర్పు గోదావరిజిల్లా.

ఈ దిగువ పనిచేయుటకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్ద నుండి సీల్డు టెండర్లు పంచాయితీ ఆఫీసులో ది 10—3—69తేది ఉదయం 9 గంటలలోగా పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే తీసుకోబడి అదేరోజున4 30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్ పంచాయతీకిచెల్లించి రశీదు టెండరతో జతపర్చినచో టెండరు అంగీకరింపబడును. టెండరు షరతులు పని వివరము ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకోవచ్చును.

బుచ్చి తిమ్మరాజు పేటకు వీరపకు మధ్య యేలేరు నదిపై కాలిబాట వంతెన నిర్మించుట

ఎస్టి మేటు విలువ. రు. 5000—00
డిపాజిటు రు. 250—00

సర్‌పంచ్

డెల్టా గన్నవరం హత్యకేసు :

'అక్విడక్టు 4 వ ఆర్చివద్ద యువతిని గోదావరిలో విసిరారు'

కొత్తపేట మేజిస్ట్రేటు కోర్టులో

నలుగురు ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ

అంబాజీపేట, మార్చి 5. తూర్పు గోదావరిజిల్లా డెల్టా గన్నవరంలో గత సెప్టెంబరు 2వతేదీ రాత్రి జరిగిన జంట హత్యల సందర్భంగా కొత్తపేట జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ జి. ఎల్ ఎస్ సోమయాజులు ముందు మార్చి 1వ తేదీన విచారణ ప్రారంభమయింది ఆ రోజు విచారణలో ప్రత్యక్ష సాక్షులగు రిక్షాడ్రైవర్లు శ్రీ ఎన్నపు ఆనందరావు, శ్రీ చుట్టుగుళ్ల తాతయ్య, బాలునిచేయిని చూచిన శ్రీ దొమ్మేటి కొండయ్య గలరు. ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎమ్. అనదుల్లా, నిందితుల తరపున శ్రీ ఎ భాష్యనార్లు నాయుడు హాజరయారు

ఒకటవ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ ఎన్నపు ఆనందరావు ఇలా తెలిపాడు· "ఐదు నెలల క్రితం ఒక నెలలో 2వ తేదీ సోమవారం సాయంత్రం గం 7 కు పాతగన్నవరం(డెల్టా గన్నవరం) రిక్షాస్టాండులో నా రిక్షాలోకూర్చున్నాను ఒక ఆడమనిషి 3 ఏండ్ల పిల్లవానిని చంకన ఎత్తుకుని, నిలబడి వుంది 1వ నిందితుడు అయిన బొలిశెట్టి సూర్యనారాయణ రెండు రిక్షాలు తీసుకురమ్మనమని కేకవేశాడు అప్పుడు అదే రిక్షాస్టాండులో వున్న శ్రీ చుట్టుగుళ్ళ తాతయ్యను పిలిచాను 1వ నిందితుడు ఆ ఆడమనిషిని,పిల్లవానిని చుట్టుగుళ్ళ తాతయ్య రిక్షాలో ఎక్కమన్నాడు నారిక్షాలో 1వ నిందితుడు, 2వ నిందితుడు అయిన పెద్దిరెడ్డి రాధాకృష్ణ ఎక్కి, మా రిక్షాలను బస్సుస్టాండ్‌కు ఉత్తరంగా ఉన్న రహదారి బంగళాకు తీసుకుపొమ్మన్నారు చుట్టుగుళ్ళ తాతయ్య రిక్షాను రోడ్డుపైనే ఆగమని, నా రిక్షాను బంగళా కాంపౌండులోనికి తీసుకుపొమ్మన్నారు అక్కడ వారు బంగళావాచ్‌మన్ శ్రీ గుత్తుల సుబ్బారావుతో ఏదో మాట్లాడి, తిరిగి నారిక్షా వద్దకువచ్చి అందులోకి ఎక్కారు ఈసారి మారిక్షాలను నాల్గవ నిందితుడు ఏతం వెంకటావుకు చెందిన ధాన్యంమిల్లు దగ్గరకు పోనీయమన్నారు మేము ఆవిధంగానేచేశాము. అక్కడ 2వ నిందితుడు ఆ యువతిని, పిల్లవానిని మిల్లులోకి తీసుకువెళ్ళారు మాకు కిరాయి ఈయమని అడుగగామాతోమాకింకా పనుంది మళ్ళీ పిలుస్తాం, వేరే ఎవరికీ కిరాయికి పోకండని ఒకటవ నిందితుడు మాతో చెప్పాడు. మేము సినిమాహాలువద్ద టీత్రాగి వచ్చి రిక్షాస్టాండ్‌లోనే ఉంటామని అతనితో చెప్పి, ఆ విధంగానే చేశాము రెండవ ఆట సినిమా వదలిన రెండు గంటలకు రెండవనిందితుడు నన్ను, చుట్టుగుళ్ల తాతయ్యను లేపి, మారిక్షాలను నాల్గవనిందితుని రైసుమిల్లు వద్దకు తీసుకుపోయాడు అక్కడ 1వ, 2వ, 3వ నిందితులు ముగ్గురూ ఆ యువతినిమోసుకొనివచ్చి నాగాడు రిక్షాలో ఉంచారు.రెండవ నిందితుడు కూడా అందులోనే ఎక్కి ఆ యువతిని తన తొడలపై అనించి పట్టుకునికూర్చున్నాడు. అప్పుడు ఆమె మూల్గుతూ వుంది. స్పృహలేదు ఒకటవ, మూడవ నిందితులు చుట్టుగుల్ల తాతయ్య రిక్షాలో ఎక్కారు. నారిక్షాను తాతయ్య, తాతయ్య రిక్షానునేను తోలవలసిందిగా ఒకటవ నిందితుడు మాకు చెప్పగా, ఆ విధంగానే చేశాము. రిక్షాలను రాజోలువైపు పోనిమ్మని 1వ నిందితుడు మాకు చెప్పాడు. 2వ నిందితుడు,ఆ యువతి రిక్షాముందుకు పోతుండగా మా రిక్షాఅనుసరించింది. గన్నవరం బ్రిడ్జి వరకు వెళ్ళిన తరువాత, నా రిక్షాను ఆపుచేయించి, 1వ, 3వ నిందితులుముందు పోతున్న రిక్షాను నడుస్తూ అనుసరించారు. నా రిక్షా ఆగినచోటికి 50 గజాల దూరంలో 'ధమ్ము' మనే శబ్దము వినబడింది. "అయ్యా బాబోయ్"అని చుట్టుగుళ్ల తాతయ్య పెట్టిన కేక కూడా నాకువినబడింది. అదివిన్న 5 నిమిషములకు చుట్టుగుళ్ల తాతయ్య తన రిక్షాలో నావద్దకువచ్చాడు. రిక్షా ఖాళీగా వుంది. తన రిక్షాను అక్విడక్టు యొక్క 4వ ఆర్చివద్దకు చేరగానే ఆపుచేయించి ముగ్గురు ముద్దాయిలూ ఆ యువతి కాళ్ళు, చేతులు, నడుము పట్టుకుని గోదావరిలో పారవేశారని తాతయ్య నాతో చెప్పాడు. తాతయ్య వెనుకనే ముగ్గురు నిందితులు మేమున్న స్థలానికి వచ్చారు. "ఏంతపనిచేశారు బాబూ"అని వారిని నేనడుగగా, "ఎక్కడా చెప్పకండి. ఎవరికైనా చెప్పారంటే మీ ప్రాణాలు ఇలాగే పోతాయి" అని మమ్మల్ని బెదిరించారు. 2వ నిందితుడు గూడు రిక్షాలో ఎక్కాడు రెండవ రిక్షాలో 1వ, 3వ నిందితులు కూర్చున్నారు మారిక్షాలను తిరిగి నాల్గవ నిందితుని రైసుమిల్లుదగ్గరకు తీసుకుపొమ్మన్నారు. ఆ సమయంలో కూడా మేము రిక్షాలను మార్చుకునేతొక్కాం. 2వనిందితుడు నాకు తాతయ్యకు చెరి రు 10 ఇచ్చాడు. మిల్లు దగ్గర నాల్గవనిందితుడు కూర్చుని వున్నాడు. "మీకు కావలిస్తే ఇంకా డబ్బు ఇస్తాం. ఎక్కడా చెప్పకండిరా" అని ఒకటవ నిందితుడు అన్నాడు. అక్కడి నుండి మేము మారిక్షాలతో వెళ్ళి పోయాము. ఆ రిక్షా ఇంక ఉండరాదని ఆ మర్నాడు మూడవ తేదీన శ్రీ నాగేశ్వరరావు అనే బ్రాహ్మణునికి అమ్మివేశాను. 2వ తేదీ రాత్రి జరిగినసంగతి ఎవరికీ చెప్పలేదు. ఒక నెల తొమ్మిదిరోజుల అనంతరం అంబాజీపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టరుగారు గన్నవరం వచ్చి, దర్యాప్తుచేస్తూండగా విషయాలన్నీ చెప్పాను. ఆయన వ్రాసుకున్నారు "

క్రాసు పరీక్షలో 2వ, 4వ ముద్దాయిల యొక్క, 3వ, 1వ ముద్దాయి యొక్కచుట్టరికాలు, బంధుత్వాలు సాక్షి తనకు తెలియవన్నాడు గన్నవరంలో సినిమాహాలు 4వనిందితుడు, శ్రీ అడ్డగళ్ల వుల్లారావులు కలిసిఉండిపనట్లు తనకుమొదటతెలియదనియు, ఆసినిమా యాతంవారిదని దర్మిలా తెలిసిందని సాక్షి చెప్పాడు. చీకటిగా ఉన్నందున, ఆమె తనరిక్షాలోఎక్కినందున, ఆయువతి మెడలో నగలున్నవీ, లేనివీ తనకు తెలియ దన్నాడు ఆమె వద్ద పంచివున్నట్లుగాని, చెప్పులు ధరించినట్లుగాని సాక్షి తాను చూడలేదన్నాడు.

చెట్టు క్రింద యువతి ఎంత సేపటినుండి వున్నదీ, ఎక్కడనుండి వచ్చినది తనకు తెలియదని, 1వ ముద్దాయి 7గం కు తన రిక్షాను పిలిచి నపుడు మాత్రమే ఆయువతిని చూశానని చెప్పాడు ఆ కుర్రవానిని మరల చూడలేదన్నాడు ముద్దాయిల తరపు న్యాయవాది ఈ సాక్షిని క్రాస్ పరీక్ష చేసిన సందర్భంలో సాక్షి నిక్షేపంగా ప్రశ్నించరాదని కోర్టువారు న్యాయవాదికి సలహా ఇచ్చారు.

శ్రీ తాతయ్య సాక్ష్యం

రెండవ సాక్షి శ్రీ చుట్టుగుళ్ల తాతయ్య తన సాక్ష్యంలో ఎన్నపు ఆనందరావుసాక్ష్యంతో పేర్కొన్న అంశాలు ధృవీకరించాడు. ఆ సంఘటన జరిగిన నాటి రాత్రి రెండవసారి రైసు మిల్లు వద్దనుండి స్టాండుకు వచ్చిన తరువాత, మిగిలిన రాత్రంతా భయం వలన తను, ఆనందరావు ఒకే రిక్షాలో కూర్చుని గడిపివేసుకుని, మర్నాటి నుండి రిక్షా త్రొక్కడంమాని వేశానని చెప్పాడు. మాకు కాపులంటే వున్న భయం కొద్దీ విషయాన్నెవరికీ చెప్పలేదని, పోలీసువారు అడిగినపుడు మాత్రమే వివరాలు తెలియ చేశానని చెప్పాడు

ముద్దాయి తరపు న్యాయవాది చేసిన క్రాస్ పరీక్షలో ముద్దాయిల మధ్య గల పరస్పరబాంధవ్యాలు తనకు తెలియదని, ఒకటవసాక్షి, తను రిక్షాను అమ్ముతున్నట్లు చెప్పాడేగాని, అమ్మే సమయంలో తాను లేనట్లు చెప్పాడు. 1వ, 2వ నిందితులు ఎక్కడి నుండి బస్‌స్టాండ్‌కు వచ్చిందీ తెలియదు ఆ యువతితో వారే మైనా మాట్లాడేరేమో తెలియదు. ఒకటవ నిందితుడుపురమాయించగా ఆమెను, "ఎలానా వారు, ఎక్కమంటున్నారు రా అమ్మా!" అని ఆమెను రిక్షా ఎక్కించాను నెల తొమ్మిది రోజులకు అంబాజీపేట పోలీసువారు నన్ను, ఆనందరావును రహదారి బంగళాకు పిలిపించారు జరిగిన సంఘటన గురించి మాకేమైనా తెలునునేమోనని అడిగారు (ఈ దశలో 164 సెక్షన్ వ్యతిరేకమని, ప్రశ్న వైఖరిని కోర్టువారు నిరసించారు) ఆ రోజు నేను నా మడముకు వెళ్ళి భోజనము చేయలేదు ఇళ్ళకు వెళ్ళలేదు మూడేళ్ళుగా రిక్షా త్రొక్కుతున్నాను

శ్రీ కొండయ్య సాక్ష్యం

మూడవ సాక్షి శ్రీ దొమ్మేటి కొండయ్య విచారణలో దిగువ అంశాలు తెలిపాడు. "నాకు ఒక ఎకరం స్వంత భూమి వుంది గన్నవరంలో ఆ భూమి వుంది. 5 మాసాల క్రిందటనేను నా భూమిలో చెరకు పాతుతున్నాను. అపుడు కూలీలు బొక్కా కొండయ్య, ఇంకొక బొక్కా కొండయ్య, నక్కా వీరమ్మలు కూడ నాతో వున్నారు. నా చేలో చంటికుర్రవానిలేతాకు ముంజేయి భాగాన్ని చూశాను. ఏ నక్కలో, కుక్కలో ఆ చేతిని తెచ్చి పడవేసిఉంటాయని అనుకొని, ఒక కర్రతో ఆ చేతిని బొడవ ప్రక్కన పడవేసి, అనంతరం మాపని మేం చేసుకున్నాం. ఇది జరిగిన 20 రోజుల అనంతరం అంబాజీపేట పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు ఆ సంఘటన గురించి అడిగారు.

క్రాస్ పరీక్షలో 4వ నిందితుని రైసు మిల్లు ప్రక్కనగల ఇల్లు అడబాల సత్యనారాయణ దేమో తనకు తెలియ దన్నాడు. అతడు పప్పులు అమ్ముకొంటాడు కదా ఎరుగవా అని డిఫెన్సు న్యాయవాది అడిగాక, ఎరుగుదునని అంగీకరించాడు 4వ ముద్దాయి రైసుమిల్లు నకు, తన చెరుకు తోటకు సుమారు 6ఫర్లాంగుల దూరం వుంటుందని, 'రాళ్ళగుండి' (శ్మశానం) 2 ఫర్లాంగుల దూరం ఉందని చెప్పాడు. సెప్టెంబరు నెలలో ఎరద బాగా వస్తుందని, బ్రిడ్జి బరాబరికి(అక్విడక్టు)వరద వస్తుందని వరదరోజుల్లో తన పొలంలో కూడా నీరుపారుతుందని చెప్పాడు.తను చూసిన చేతికి మాంసం వున్నట్లు, నెత్తురు ఆ చేతికిగాని, ఆ సమయంలోగాని లేనట్లు తెలిపారు. సబ్ ఇనస్పెక్టరు వచ్చే వరకు చేతి గొడవ ఎవరికి చెప్పలేదు. ఆ చేతి గొడవ ఎవరి ద్వారాను వినలేదు కదా, అని డిఫెన్సు న్యాయవాది ప్రశ్నించగా, ప్రశ్న పద్ధతిని కోర్టువారు నిరసించారు.

మరొక ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ కూచి గోపాలకృష్ణారావు(పత్రికా రచయిత)సాక్ష్యానికి ప్రవేశ పెట్టబడిన వెంటనే విచారణలేకుండానే 6వ తేదీకి వాయిదా వేయ బడింది.

విచారణ జరుగుతున్నంత సేపు కోర్టు బయట వందలాది ప్రజలు ఆసక్తితో వేచి వున్నారు. (మ. వి)

ప్రాచ్య భాషాపండితులకు ఉద్యోగాలు

విశాఖజిల్లా పండితుల మహాసభ విజ్ఞప్తి

విశాఖపట్నణం, మార్చి5· విశాఖపట్నణం జిల్లా భాషా పండితులు సింహాచలంలో ఇటీవల [illegible] ఓరియంటల్ డిగ్రీలు గల [illegible] ప్రస్తుతం హయ్యర్ సెకండరీ స్కూలులో [illegible] వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్న జూనియర్ కళాశాలలో కొనసాగించవలెనని తీర్మానించారు

[illegible] ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను రెండవ గ్రేడు పండితుల [illegible] క్రియబద్ధం చేయా [illegible] కోరారు

[illegible] సేకరించి విజయనగరంలోని మహారాజా సంస్కృత కళాశాల శత జయంతి ఉత్సవాలు [illegible] నిర్ణయించారు.

శ్రీ ఆర్ ఎం నారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు విజయనగరం సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం ఎం శేషాచారి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎన్ [illegible] ఆచార్యులు ప్రసంగించారు. (మ.వి)

"పొద్దెక్కిన కొద్దీ సూరీడు వేడెక్కాడు, కాని [illegible] నడుస్తున్నా నా బాట్లీబాయి మోటరు వేడెక్కలా!"



ఇది బాట్లీబాయి మోటరు. అందు వల్లనే నిర్విరామంగా పని చేసినా అది వేడి ఎక్కదు. ఆగ పోదు.

- ఒడుదుడుకులు లేక పనిచేస్తుంది
- భారీ లోడ్‌లకు తగిన విస్తార నిర్మాణం
- అవిరామమైన రేటింగ్
- క్లాస్ ఎ ఇన్సులేషన్
- గ్యారంటీ కలది.

వివరాలకు సంప్రదించండి,
బాట్లీబాయ్
10_16_458, మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ • సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు_2 • కోయంబత్తూరు, మద్రాసు & ఎర్నాకులంలో కూడా.

జోనోడైన్



(క్లోరోడైన్ లాంటిది)
కలరా, వాంతులు, జిగట విరేచనములు కడుపు నొప్పి, అజీర్ణం మరియు వాయువులకు సుటువైన ఔషధము

గ్లోబ్ కెమికల్ కం. బొంబాయి 25

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,

ముషీరాబాద్ - హైదరాబాద్.

టెండరు నోటీసు

ఏ పి. ఎస్ ఆర్. టి. సి. దిగువ బస్సు స్టాండులలో 1-4-69 నుండి 31—3—70 వరకు దిగువ తెలిపిన వివరముల ప్రకారం కాంటీన్సు, ఫ్రూట్ స్టాల్, పాన్ అండ్ సోడా స్టాల్సు మొదలైన రిఫ్రెష్‌మెంటు స్టాల్సు, బుక్ స్టాల్సు వగైరా నడుపుకొనడానికి సుస్థాపితమైన పేరొందిన కంట్రాక్టరులనుంచి సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములో కోరడమైనది.

డివిజన్ పేరు	స్టాల్ టైపు	స్థలము
సిటీ డివిజన్	కాంటీన్	1. బర్కత్‌పుర 2 సికింద్రాబాద్ 3 కూకట్‌పల్లి
హైదరాబాద్ డివిజన్	సైకిల్ స్టాండ్	1. సిటీబస్ స్టేషన్ (జోర్రి...)
	కాంటీన్	1. పటంచెరు (ఒకే స్థలం) 2. ఆదోని
	సోడా అండ్ పాన్ షాపు	1. నంద్యాల
	ఫ్రూట్ షాపు	1. నంద్యాల
కృష్ణా డివిజన్	కాంటీన్	1. నూజివీడు
	ఫ్రూట్ స్టాల్	1. నూజివీడు
	కాంటీన్, పాన్ షాపు	1. తిరువూరు (లభించిన స్థలం)
గుంటూరు డివిజన్	కాంటీన్	1 గుంటూరు 2 మంగళగిరి (ఒకే స్థలం) 3. వినుకొండ 4 రేపల్లె 5 ఒంగోలు 6 మాచర్ల 7 చీరాల
	ఫ్రూట్ స్టాల్	1 మంగళగిరి (ఒకే స్థలం) 2 ఒంగోలు 3. పొన్నూరు 4. చీరాల
గుంటూరు డివిజన్	పాన్, సోడా స్టాల్	1 మంగళగిరి (ఒకే స్థలం) 2. వినుకొండ 3. ఒంగోలు 4 చీరాల
	బుక్ స్టాల్	1 మంగళగిరి (ఒకే స్థలం)
	ఫ్లవర్ స్టాల్	1 చీరాల
పశ్చిమ గోదావరి డివిజన్	కాంటీన్	1 తాడేపల్లిగూడెం 2 భీమవరం 3 నిడదవోలు 4. కొవ్వూరు 5. పాలకొల్లు
	కాంటీను, పాన్‌షాపు	1. ఏలూరు (ఒకే స్థలం) 2. నరసాపూర్
	ఫ్రూట్ స్టాల్	1 తాడేపల్లిగూడెం 2 భీమవరం
	బుక్ స్టాల్	1 తాడేపల్లిగూడెం 2 భీమవరం
	బుక్ స్టాల్, ఫ్రూట్‌స్టాల్	1. నరసాపూర్ 2. పాలకొల్లు
	టీ షాపు	1. పాలకొల్లు
కరీంనగర్ డివిజన్	కాంటీన్	1. సంగారెడ్డి
	ఫ్రూట్ స్టాల్	1. హనుమకొండ

టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 5— వంతున ఆయా డివిజనల్ కంట్రోలరు నుంచి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు ఆయా డివిజనల కంట్రోలరుకు 25 3 69 మ 12 గం. లోగా చేరునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదే రోజు హాజరైన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరవడమగును.

జనరల్ మేనేజర్.

యున్నమూరి వెంకటనారాయణ

శ్రీ వెంకట సత్యనారాయణ సిల్క్ పాలెస్

వారి

"ఎయిర్ కండిషన్డ్ క్లాత్ షో రూం"

ఏలూరు రోడ్. గుడివాడలో నేడే ప్రారంభం

(ఆంధ్ర పత్రిక ప్రత్యేకానుబంధం)

బీచా వెంకటనరసింహారావు

ఈ శుభసమయమున
ఇవే మా శుభాకాంక్షలు
Devatha Silk House
పట్టుచీరల వ్యాపారం
చిక్‌పేట, బెంగుళూరు-2.

సర్వవిధముల జయప్రదము కావాలని ఆకాంక్షిస్తూ
శ్రీ కుమార్ శిల్క్సుహౌస్
పట్టు చీరెల వ్యాపారం
బెంగుళూరు-2.

మనఃపూర్వక శుభాభినందనలతో
భూషణ్ శిల్క్సుహౌస్
పట్టు చీరెల వ్యాపారం
బెంగుళూరు - 2.

శుభాభినందనలతో
రామ లక్ష్మణ్ అండ్ కంపెనీ
పట్టు చీరెల వ్యాపారం
బెంగుళూరు-2.

మా హృదయపూర్వక అభినందనలతో
శ్రీ కమలా శిల్క్ హౌస్,
పట్టు చీరల వ్యాపారం.
బెంగుళూరు-2.

ఈ శుభసమయమున
ఇవే మా శుభాకాంక్షలు
గ్రంధి శిల్క్సు హౌస్
పట్టు చీరల వ్యాపారం
బెంగుళూరు-2.

హృదయపూర్వక
శుభాకాంక్షలతో
శ్రీ రఘువేంద్ర శిల్క్ హౌస్
పట్టు చీరల వ్యాపారం
బెంగుళూరు-2.

దినదినాభివృద్ధి కావాలని
ఆకాంక్షిస్తూ
సి. ఆర్. సత్యనారాయణ అండ్ సన్సు
పట్టు చీరల వ్యాపారం
బెంగుళూరు-2.

జయప్రదము కావాలని కోరుతూ
రాజారామ్ టెక్స్ టైల్సు
రాజారామ్ శిల్క్సు హౌస్
పట్టు చీరల వ్యాపారం
బెంగుళూరు-2.

శుభప్రదం కావాలని
ఆకాంక్షిస్తూ
రామదాస్
లాలీ శారీస్
ఫాన్సీ చీరల వ్యాపారం
కోయంబత్తూర్.

శుభాకాంక్షలతో
మడకం
లక్ష్మీనారాయణ
అండ్ బ్రదర్
పట్టు చీరల వ్యాపారం
ధర్మవరం.

హార్దికాభినందనలతో
రవికుమార్
ఫాబ్రిక్సు
బెడ్‌షీట్సు తయారుచేయువారు
కరూర్.

గుడివాడకు అతి సుందరమైన 'ఎయిర్‌కండిషన్డ్ క్లాత్ షో రూం'

ఆంధ్రదేశంలో గణుతి కెక్కిన గుడివాడ సంస్కృతిలోను, సాహిత్యంలోను అగ్రగణ్యమైన పట్టణంగా పేర్గాంచినది. ఈ పట్టణమున 1961 సంవత్సరమునుంచి ప్రస్తుతం వ్యాపారము చేయుచు అందరి ఆదరాభిమానాలను చూరగొను భాగ్యము మా కబ్బినందునకు గర్వించుచున్నాము.

మా శ్రీ వెంకట సత్యనారాయణ సిల్క్ పాలెస్ 1961 లో స్థాపించబడి ప్రజలందరి సహకారంతో దినదినాభివృద్ధి చెందకలిగినది. నేటికి గుడివాడ పట్టణానికిఅతి సుందరమైన నూతన 'ఎయిర్‌కండిషన్' క్లాత్ షో రూంను సమర్పింప కలిగినందుకు మేమెంతయు సంతసిస్తున్నాము. సామాన్యముగా ఇంత భారీగా నిర్మింపబడిన షో రూంల్లో ధరలు చాల ఎక్కువగా యుంటాయని కొందరు అపోహపడుటకు అవకాశములేకపోలేదు. ఎందువల్లనంటే షో రూంలకు అయే ఖర్చు అధికము. ఎక్కువ ధరల ద్వారా కొనుగోలుదారు నుండియేకదా రాబట్టుకొనడమగునని అనుకొనడం సహజము. కాని నిజానికి ఏవ్యాపారస్తులు ఆవిధంగా చేయుజాలరు. కొనుగోలుదారులకు అన్ని సౌకర్యములు కలిగించుట ద్వారా వారిని సంతోషపరిచి అమ్మకములను వృద్ధి చేసుకొని తద్వారా ఎక్కువవ్యాపారమును, ఆదాయాన్ని రాబట్టు కుంటానికి ప్రయత్నిస్తారు. మా వుద్దేశ్యముకూడ అదే:

మా షో రూంలో సకల మిల్లుల వారి అన్నిరకముల వస్త్రములు లభించును. ఉదా: కంచి, ధర్మవరం, బెనారస్, బెంగుళూరు, ఆరణి, తంజావూరు చీరెలు, మఫత్‌లాల్, కాలికో, గ్వాలియర్, బిన్నీ మొదలయిన మిల్సు వారి టెర్లిన్, టెరికాట్ షర్టింగులు, సూటింగులు, చీరెలు, ఇంకా ధోవతులు, ఒకటేమిటి: సకల రకములు సరసమైన ధరలకు లభించును. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకుంటారని, మా ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఒకసారి మా షోరూంకు దయచేస్తారని ఆశిస్తున్నాము.

ఈ షోరూం ఇంత అందంగా బహుత్వరలో నిర్మించుటలో తోడ్పడి, సలహాల నిచ్చిన అందరి స్నేహితులకు, పనివాండ్రకు మా కృతజ్ఞత తెలుపుకొను చున్నాము.

"ఇంతింతై, వటుడింతయై . . . . బ్రహ్మాండమంతై" అన్నరీతిని ప్రతిసంవత్సరం నూతనోత్సాహంతో మీ సహకారంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లగలదని ఆశిస్తున్నాము. సరుకులు నాణ్యం — ధరలు సరసం. ప్రజానీకాన్ని సంతృప్తి పరచుటయే మా పరమావధి — ఆ ఆశయమే మా పాలిట రక్ష. వ్యాపార దీక్ష.

యున్నమూరి వెంకటనారాయణ,
బీచా వెంకటనరసింహారావు,
మానేజింగు పార్ట్‌నర్స్.

శ్రీ వేంకట సత్యనారాయణ
శిల్క్ ప్యాలెస్, గుడివాడ

ది. 6—3—69న ఉ.గం. 3—59 లకు వారు తమ "ఎయిర్ కండిషన్డ్ క్లాత్ షో రూం" ప్రారంభోత్సవము మరియు "శ్రీ లక్ష్మి, సరస్వతిపూజ" జరుపు శుభ సందర్భమున ఎల్లరూ రావలసినదిగా కోరుటకు సంతోషిస్తున్నారు.

ప్రోగ్రాం (రా. గం10లకు)
ప్రపంచ ప్రఖ్యాత నాట్యాచార్య
శ్రీ కోరాడ
నరసింహారావు
M.A.,I.D.D. (పారిస్)
బృందము వారిచే కూచిపూడి మరియు జానపద నృత్య ప్రదర్శనములు జరుపబడును.

హృదయపూర్వక
శుభాకాంక్షలతో
LOTUS TEXTILES
ఫాన్సీ చీరల వ్యాపారం
కోయంబత్తూరు.

శ్రీ వెంకటసత్యనారాయణ సిల్క్ పాలెస్
వారి
ఎయిర్ కండిషన్డ్ క్లాత్ షో రూం.
ప్రారంభోత్సవ శుభసమయమున మా శుభాకాంక్షలు
క్రిషన్‌చంద్ చల్లారాం (ఇ) ప్రై. లి;
స్టాకిస్టు: బొంబె డైయింగ్ అండ్ గ్వాలియర్ మిల్స్
గోడౌన్ స్ట్రీట్. మద్రాసు - 1.

మా హృదయపూర్వక శుభాభినందనలు
బోడగల కృష్ణయ్యా,
వెండి, జరీ చీరల వ్యాపారం.
వెంకటగిరి టౌన్,
నెల్లూరు జిల్లా.

హృదయపూర్వక అభినందనలతో
మాడా రాధాకృష్ణయ్య
వెండి జరీ చీరల వ్యాపారం
వెంకటగిరి టౌన్,
నెల్లూరు జిల్లా.

ఈ శుభసమయమున
ఇవే మా శుభాకాంక్షలు
శ్రీ కుసుమ హరనాథ్
శిల్క్సు హౌస్
హోల్ సేల్ క్లాత్ మర్చంటు
108, వస్త్రలత
విజయవాడ-1

హృదయపూర్వక
శుభాకాంక్షలతో
పి. ఆర్. తిమ్మప్ప
కంపెనీ,
పట్టు చీరల వ్యాపారం
ధర్మవరం

దినదినాభివృద్ధి కావాలని
కోరుతూ
రాజన్ ట్రేడర్స్
స్టాకిస్టు:
జ్యోతి ప్రింటెడ్ శారీస్
గోడౌన్ స్ట్రీట్, మద్రాసు-1.

సర్వవిధముల
జయప్రదముకావాలని కోరుతూ
పచ్చిపులుసు బాలకృష్ణ
అండ్ కంపెనీ
హోల్ సేల్ క్లాత్ మర్చంటు
వస్త్రలత,
విజయవాడ-1.

ఈ శుభసమయమున మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
P. Venkateswara Rao, P.Subba Rao
95 ఏ, ఓల్డ్ హనుమాన్ లేన్,
బొంబాయి - 2.

దిన దినాభివృద్ధి కావాలని కోరుతూ
శ్రీ వెంకటసత్యనారాయణ టెక్సుటైల్సు,
105, వస్త్రలత,
విజయవాడ - 1.
ప్రొ: బీచా పిచ్చయ్య అండ్ కంపెనీ.

సర్వవిధముల జయప్రదము
కావాలని కోరుతూ
M. Vijayaraghavulu & Bros.,
ప్యూర్ శిల్కు శారి మర్చంట్సు,
ఆరణి.
ఫోన్: 29.

హృదయపూర్వక
అభినందనలతో
కాసెట్టి
వెంకటదాస్ సన్సు
పట్టుచీరల వ్యాపారం
ధర్మవరం

శుభాభినందనలతో
భాస్కర
శిల్క్సు వారు
పట్టుచీరలు వ్యాపారం
ధర్మవరం

శుభాభినందనలతో
ఆర్. అశ్వద్ధనారాయణ అండ్ బ్రదర్స్
పట్టు చీరల వ్యాపారం
ధర్మవరం

హార్దికాభినందనలతో
★
శ్రీ పరలక్ష్మి ఫాబ్రిక్సు
జరీ చీరల వ్యాపారం
వరయూరు

ఈ శుభసమయమున
ఇవే మా శుభాకాంక్షలు
గంజి చంగయ్య
వెండి జరీ చీరల వ్యాపారం
వెంకటగిరి టౌన్, నెల్లూరు జిల్లా

సర్వవిధముల జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ
శ్రీ రాజ్యలక్ష్మి టెక్సుటైల్స్
ప్రొ: కందుకూరి సుబ్బారావు అండ్ కంపెనీ
34-ఎ, వస్త్రలత
విజయవాడ - 1.

దినదినాభివృద్ధి కావాలని ఆకాంక్షిస్తూ
రవణం బ్రదర్స్ అండ్ కంపెనీ
జరీ చీరెల వ్యాపారం
కొత్తపల్లి
(వయా) పిఠాపురం

శుభాభినందనలతో
కే. జి. ఎం. ఆదికేశవశెట్టి కంపెనీ,
హాండ్‌లూమ్ మర్చంట్సు,
సేలం - 1.

హృదయపూర్వక శుభాకాంక్షలతో
★
ఎం. నటేష్ మొదలియార్
పట్టుచీరల వ్యాపారం
కాంచిపురం

హృదయ పూర్వక శుభాకాంక్షలతో
వై. పి. నారాయణ సెట్టి
హాండ్‌లూమ్ మర్చంట్సు,
సేలం - 1.

దినదినాభివృద్ధి కావాలని కోరుతూ
ఏ. వి. మునుస్వామి మొదలియార్
అండ్ సన్సు
పట్టు చీరల వ్యాపారం,
కాంచిపురం

శుభాభినందనలతో
ఎస్. కె. పి. బ్రదర్స్ అండ్ కంపెనీ,
పట్టుచీరల వ్యాపారం,
కాంచిపురం

హృదయ పూర్వక అభినందనలతో
A. E. T. A. లోకనాధ మొదలియార్
పట్టుచీరల వ్యాపారం
కాంచిపురం.

శుభాకాంక్షలతో
సి. ఎస్. హరి మొదలియార్,
పట్టు చీరల వ్యాపారం,
కాంచిపురం.

కటక్‌ఫాస్ట్ జవాన్ బ్రాండ్

కోటెడ్ ఎబ్రేసివ్‌లు

ఫ్లింట్, ఎమెరీ
అల్యూమినియం ఆక్సైడ్
సిలికాన్ కార్బైడ్

JAWAN BRAND

మా ఏజెంట్లు:
ఆర్. సుబ్బరామన్ అండ్ కో (ప్రై) లి.
11/12 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-1.

కటక్‌ఫాస్ట్‌తో ఖర్చు తగ్గించుకోండి!

Criterion-CF-2110A

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

వేలం అమ్మకము

దిగువ తెల్పిన సరుకుల అమ్మకమునకు నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలిలో 10—3—1969 తేది ఉ. 10—00 గం.లకు మైన్స్ సబ్‌స్టోర్సు, నైవేలి—2 వద్ద (నైవేలి రైల్వేస్టేషను సమీపమున) బహిరంగ వేలము జరుపబడును.

1.	టి. యం. బి. బస్సు	2 నం. లు
2.	విల్లీస్ జీపులు	5 నం. లు
3.	సూపర్ బి. డబ్ల్యు. డి. 6 ట్రాక్టర్	1 నం.
4.	ఇనుము తుక్కు	65 టన్నులు షుమారుగ
5.	205 లీటర్ల కెపాసిటీ పీపాలలో వేస్టు ఆయిల్	షుమారు 31,000 లీటర్లు 155 పీపాలు
6.	వివిధ సైజుల ఉపయోగింపబడిన మరియు ఉపయోగింపబడని టైర్లు	
7.	ఉపయోగింపబడని వెల్డింగ్ రాడ్‌లు.	
8.	ఉపయోగి పబడని కట్టడపు సామానులు.	
9.	ఉపయోగింపబడని స్టేషనరీ అయిటములు మరియు ఇతర సరుకులు.	

అమ్మకపు నిబంధనలు, ఇతర వివరములు మా వేలం దార్లగు మెస్సర్స్ మర్రే అండ్ కంపెనీ 5, తంబుచెట్టి వీధి, మద్రాసు—1. వద్దనుంచి పొందవచ్చును.

నైవేలి—1, దక్షిణఆర్కాటుజిల్లా. } కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ అండ్ పర్చేజ్.

వోటువేసే వయస్సు 18 కి తగ్గించాలి

శ్రీ భుట్టో సూచన

న్యూఢిల్లీ, మార్చి 5: ఎన్నికలలో యువతరంవారు కూడా పాల్గొనడానికి వీలుగా వోటు వేసే వయస్సు 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించాలని పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ ఆలీ భుట్టో నిన్న కోరినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

నిన్న సాయంకాలం కరాచీలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, వయోజనవోటు హక్కు ప్రాతిపదికగా దేశంలో ఎన్నికలు జరిపించే అవకాశాన్ని గురించి ప్రతిపక్షాలు తమలోతామే చర్చించుకోవాలని శ్రీ భుట్టో అన్నారు. దేశంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల మార్పు రావాలనే ప్రజలు కోరుతున్నారని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఠాకూర్ వి. హరిప్రసాద్

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5: ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఠాకూర్, వి. హరిప్రసాద్‌కు రాజభవన్‌లో నిన్న ఇక్కడ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ స్వాగతం ఇచ్చారు. మండలి సెలవు శిబిరాన్ని నిర్వహిస్తున్నది. ఇందులో 50 మంది పిల్లలు పాల్గొంటున్నారు.

విశాఖ జవహర్ పార్కులో 'బాపూమందిర్' నిర్మాణం

మహిళా శిబిరం ముగింపు సందర్భంలో శ్రీమతి దుర్గాబాయి ప్రకటన

విశాఖపట్నం, మార్చి 5: ఉన్నత విద్య అవసరం లేదనీ, ఆర్థిక ఇబ్బందులు తీరేదాకా వేచి వుండాలని కొన్ని సందర్భాలలో వ్యక్తమవుతున్న ధోరణి పట్ల ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లెయ్య విచారం వ్యక్త పరిచారు.

ఆకెళ్ళ మహిళా భవనంలో జరిగిన శిబిరం ముగింపు ఉత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ బుల్లెయ్య నిజంగా ఉన్నత విద్యను వ్యతిరేకిస్తున్న యెడల, అందరికీ విద్యావకాశం కల్పిస్తున్న రాజ్యాంగ సూత్రాన్ని రద్దు చేయాలని అన్నారు.

సమాజాభివృద్ధికై మహిళా కార్యకర్తల శిబిరం నిర్వహించబడటంపట్ల ఆయన హర్షాన్ని వ్యక్తపరిచారు.

గాంధీజీ శతజయంత్యుత్సవాల మహిళల, బాలల విభాగం రాష్ట్ర సంఘం అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షత వహిస్తూ, ద్వారకానగర్‌లోని జవహర్ పార్కు ఈ జిల్లాలో బాపూమందిర్ నిర్మాణానికి ఇవ్వబడుతుందని అన్నారు.

డాక్టర్ ఎం.వి.కృష్ణారావు, డాక్టర్ హెచ్. ఎం. లాజరస్‌లు ప్రసంగించారు.

మురికివాడల నిర్మూలన కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలనుంచి వచ్చిన మహిళా కార్యకర్తలు మూడు రోజులపాటు నిర్వహింపబడిన ఈ శిబిరంలో పాల్గొన్నారు.

ప్రస్తుత సమస్యల పరిష్కారానికి గాంధీజీ సందేశాన్ని సర్వత్రా వ్యాప్తి పొందించవలసిన ఆవశ్యకతను గూర్చి టౌన్‌హాలులో ప్రారంభ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు.

డాక్టర్ ఎం. వి. కృష్ణారావు శిబిరాన్ని ప్రారంభిస్తూ, గాంధీజీ నిర్మాణ కార్యక్రమములో మహిళలకు ప్రముఖస్థానం మొసగబడిన దన్నారు. ప్రతి జిల్లాకు బాపూమందిర్ వుండా లన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షత వహిస్తూ, రాష్ట్ర బడ్జెట్‌లో బాలభవన్‌లకు రు. 75 లక్షలు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.

మార్చి 8, 9 తేదీలలో రాష్ట్ర స్థాయిని సదస్సు జరుగుతుందని ఆమె అన్నారు. ప్రత్యేకంగా పురుషులకు ఒక సంఘం లేదనీ, మహిళల సంఘమే పురుషులకు కూడా వర్తిస్తుందనీ ఆమె అన్నారు. రు. 25,000 లు నిధులు సేకరించి ప్రతిజిల్లాలోను బాపూమందిర్‌లు నిర్మించా లన్నారు. ధనానికి కొరత లేదనీ, కార్యకర్తలే అవసరమనీ అన్నారు.

నాగార్జునసాగర్, భద్రాచలం, సింహాచలం వంటి ప్రదేశాలలో గాంధీ మ్యూజియాలు నెలకొల్పబడతాయి అన్నారు.

శ్రీ సి. డి. దేశముఖ్ ప్రసంగిస్తూ, మనం గాంధీజీని మరచిపోతూ ఉండగా, అనేక ఇతర దేశాలు గాంధీజీ శతజయంత్యుత్సవాలు జరుపుతున్నా యన్నారు. గత 20 సంవత్సరాల లోను అధికార వ్యామోహం పెరుగుతూ, నియమాలను, సూత్రాలను లక్ష్యం చేయక పోవడం కూడా దానితోనే జరుగుతున్న దన్నారు. ఇది గ్రామాలకుకూడా వికేంద్రీకరణమై వ్యాపించిన దన్నారు.

దేశం అరాచకంపాలు కాకుండాను, శాంతి భద్రతలకు భంగంవాటిల్లకుండాను వుండేందుకుగాను మహిళలు యువజనుల సహాయంతో గాంధీజీ సందేశాన్ని వ్యాప్తి పొందించాలని శ్రీ దేశముఖ్ అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షోభాన్నికూడా గాంధీజీ పద్ధతి ననుసరించి, విజ్ఞులైనవారి మధ్యవర్తిత్వంలో అందరూ కలిసి కూర్చుని సాధించుకోవచ్చునని శ్రీ దేశముఖ్ హితవు చెప్పారు.

కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం ప్రసంగిస్తూ రాష్ట్ర స్థాయిలో మహిళా సంక్షేమానికి నిధులు కేటాయించి, ఆవి 10 సంవత్సరాల తరువాత మాత్రమే మురిగిపోయేటట్లు చేయాలని సూచించారు.

తూర్పు గోదావరి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి అడ్డేపల్లి వివేకానంద దేవి, రాష్ట్ర ఉపసంఘం సభ్యురాలు శ్రీమతి విద్యాదేవి ఓంప్రకాశ్‌లు కూడా ప్రసంగించారు.

అంతకుముందు శాసనసభ్యురాలు శ్రీమతి రామకూమారీదేవి స్వాగతం చెప్పారు.

తాను జిల్లా కలెక్టరు బాపూజీ మందిర్ నిర్మాణానికి స్థలం సమకూర్చగలమని మున్సిపలు ఛైర్మన్ శ్రీ జి.వి. రమణ శ్రీమతి దుర్గాబాయికి హామీ ఇచ్చారు.

జిల్లా సంఘం కార్యదర్శి కుమారి పి. జగన్మోహిని ప్రసంగిస్తూ, తాము బాపూమందిర్ నిర్మాణానికి ధనం సేకరిస్తామని తెలియజేశారు. (మ. వి.)

పాలపొడి మజ్జిగవాడగా 70 మందికి స్పృహతప్పిన స్థితి

సత్తెనపల్లి సేవాసదనంలో సంఘటన

సత్తెనపల్లి, మార్చి 5: స్థానిక శ్రీ సాధువమ్మ సేవాసదనంలో విద్యార్థినులు 70 మంది నిన్న మధ్యాహ్నం మజ్జిగ భోజనం తీసుకున్న అనంతరం కొద్దిసేపటికి స్పృహతప్పి పడిపోయారు. వెంటనే స్థానిక డాక్టరును తమ సిబ్బందితో కబురంపగానే వచ్చి ఆ బాలికల ప్రాణాలను కాపాడారు.

ఈ మజ్జిగకు వినియోగింపబడిన పాలపొడి ఇటీవలనే రెడ్‌క్రాస్ సంఘం నుంచి నీరికి అందగా దానిని వాడడం నిన్నటినుంచే ప్రారంభించినట్లు తెలియజేయబడింది.

ఈ వార్త వినగానే గ్రామంలోని ప్రజలు అనేకమంది విచ్చేసి ఈ దృశ్యాన్ని తిలకించారు.

ఈ 70 మంది విద్యార్థినులలోను బర్మా కాందిశీకుల బిడ్డలు 60 మంది వున్నారు.

శ్రీమతి త్రిపురనేని సాధువమ్మ గత 25 సంవత్సరాల నుంచి ఈ హాస్టలు నిర్వహిస్తున్నారు. ఈ సంఘటనకు ఆమె పడిన మనోవేదన వర్ణనాతీతము.

స్థానిక డాక్టర్లు కొడాలి రంగారావు, గోగినేని కోటయ్య, పంచాయతీ సర్పంచ్ డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రి హుటాహుటిని తమ సిబ్బందితో వచ్చి చికిత్స జరిపి 70 మంది బాలికలను కాపాడారు.

ఈ సంగతి విన్న వెంటనే తాసిల్దార్ శ్రీ శ్రీరంగం కృష్ణమూర్తి ఆ హాస్టల్‌కు వచ్చి పరామర్శించారు.

మిగిలిన పాలపొడిని వినియోగించడం ఆపివేసి పరిశీలనకై కొంత భాగాన్ని పై అధికారులకు పంపే ఏర్పాటు చేశారు. (మ. వి.)

రామచంద్రపురంలో వేంకటేశ్వరాలయం

హైదరాబాద్, మార్చి 5: ఇక్కడకు సమీపాన రామచంద్రపురంలో భారత్ భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీ పారిశ్రామిక వాడవద్ద శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణం చురుకుగా సాగుతున్నది. ఏప్రిల్ 23న కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుంది. అందుకు విస్తృతమైన ఏర్పాట్లు గావిస్తున్నారు.

ఎస్. ఎం. రిక్ మృతి

బెంగుళూర్, మార్చి 5: హిందుస్తాన్ ఏరోనాటిక్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎయిర్ కమొడోర్ ఎస్. ఎం. రిక్ నిన్న మృతి చెందారు. ఆయన భారత విమాన దళంలో వివిధ హోదాలలో పనిచేశారు.

ఇండియాకు అంతరాతీయ అభివృద్ధిసంస్థసహాయంలోకోత

వాషింగ్‌టన్, మార్చి 5: అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి ఇండియా, పాకిస్తాన్‌లకు సమకూరేనిధులు తగ్గించబడుతున్నవని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్కు ప్రతినిధుల సభకు చెందిన బ్యాంకింగ్, కరెన్సీ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు.

ఈ సహాయం యించుమించుగానగానికి తగ్గించబడిందని ఆయన అన్నారు.

భిలాయ్ ఉక్కుఫ్యాక్టరీలో మిగులు సిబ్బంది

న్యూఢిల్లీ, మార్చి 5: భిలాయ్ ఉక్కు కర్మాగారంలో ప్రస్తుతం 25,487 మంది పనిచేస్తున్నారని ఈ సంఖ్య చాలా ఎక్కువేననీ, మిగులు సిబ్బందిని దాని అభివృద్ధి ప్రాజెక్టులో చేర్చుకొనేంతవరకు, లేదా బొకారో వంటి కొత్త యూనిట్లలోకి తరలించేంతవరకు అదనపు సిబ్బందిని చేర్చుకొనడం జరగదని ఉక్కుశాఖ మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా లోక్‌సభలో నేడు తెలిపారు.

ట్రాక్టర్ క్రిందపడి బాలిక దుర్మరణం

నంద్యాల, మార్చి 5: నూనెపల్లె నుంచి బాజారుకు చెరకు తీసుకుని పోతున్న ఒక ట్రాక్టరు ట్రెయిలర్‌లో ఉన్న పదేళ్ళ బాలిక పడుకున్న ట్రాక్టర్ నుండి దిగడానికి ప్రయత్నించిన సందర్భంలో దుర్మరణం పాలైంది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. నాగన్న దర్యాప్తు జరుపుతున్నారు. (మ. వి.)

డేటైమ్ డేట్ టైమ్

లక్ష్మీస్ బాలరీనా వాయిల్స్

నిత్యం ధరించేందుకు, అన్ని సందర్భాలకు అనుగుణమైనవి. అందమైనవి. లక్ష్మీస్ బాలరీనా వాయిల్స్.

తేలికైనవి. ముడతలు పడనివి, అద్భుతమైన డిజైన్లు.

లక్ష్మీస్ బాలరీనా వాయిల్

బాలరీనా—వాయిల్స్‌లో సాటిలేనిది.

ది లక్ష్మీ మిల్స్ కంపెనీ లిమిటెడ్ కోయంబుత్తూరు

ప్రశస్తమైన వస్త్రాలకు పెట్టింది పేరు

విక్రయానికి ఏజెంట్లు:
వెంకటేశ్ వస్త్రాలయ మద్రాసు-1
రామ్‌కో స్వదేశీస్ కోయంబుత్తూరు
రిటెయిల్ షో రూమ్: 17/93 ఒప్పనకర స్ట్రీట్ కోయంబుత్తూరు.

Criterion - LM2139

ఒక చిత్రములో ప్లాస్టిక్ గులాబీ పువ్వులు, మరియొక దానిలో అసలు గులాబీ పువ్వులు వున్నాయి. ఏది అసలు? ఏది నకలు?

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?



ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.

కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైన్‌కు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు నాణ్యత, విశ్వాసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు కలవు. అందువలన నకలీదారులు, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.

కిర్లోస్కర్ ఎవి 1. వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే 'మల్టీ-పర్పస్' డీసెల్ ఎంజిన్.

దృఢత్వము, ఆధారనీయత, పొదుపుతనము, చాలాకాలం మన్నిక మరియు నిరంతరము తృప్తికరంగా పని చేయుటలో దానికి అదే సాటియైనది. ఇంతేగాక, అది సత్వరం ఇచ్చే, ఉచితమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, అమ్మకం తరువాత సర్వీసు సదుపాయం గలది.

Kirloskar
ఎవి 1-5 హార్స్ పవర్ డీసెల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు దాని నకలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

రాజధానిలో వైభవంగా హోలీ ఉత్సవాలు

న్యూఢిల్లీ, మార్చి 5: నిన్న రాజధానిలో పౌరులు హోలీపండుగ అతి వైభవంగా జరుపుకొన్నారు.

ఉదయం పలువురు ప్రముఖులు ప్రజలు రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్‌లో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకుని ఆయనకు హోలీ అభినందనలు తెలియజేశారు.

సాయంత్రం తీన్‌మూర్తి భవన్‌లో భోజపురి సమాజ్‌వారు హోలీ ఉత్సవం ఏర్పాటు చేశారు. దీనికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కూడా హాజరైనారు.

కరీంనగర్‌జిల్లా పరిషత్తు సమావేశం

కరీంనగర్, మార్చి 5: జిల్లా సెంక్షన్ కమిటీ వ్యవహారాలను సమీక్షించుటకు ఒక కమిటీని నియమించడానికి కరీంనగర్ జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో తీర్మానించబడింది.

ఈ సందర్భంలో ఆసనసభవారాన్ని వచ్చే సమావేశంలో అందజేయడానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య పరిషత్తుకు హామీ ఇచ్చారు.

నాలుగవ స్థాయీసంఘానికి శ్రీమతి అమృతబాయిని, మొదటి స్థాయీ సంఘానికి శాసనమండలిసభ్యుడు శ్రీ చెన్నకేశవ రెడ్డిని మూడవ స్థాయీ సంఘానికి శ్రీ పి. వి. నరసింహారావును ఎన్నుకున్నారు.

1968—69 సవరింపబడిన బడ్జెటును, 1969—70 బడ్జెటు అంచనాలను పరిషత్తు ఆమోదించింది.

కలెక్టరు శ్రీ మాలకొండయ్య జిల్లాలో అనావృష్టి సహాయ కార్యక్రమాలను నిమిత్తం ఇంతవరకు రు. 2,42,600 లు వ్యయంచేయబడినట్లు తెలియజేశారు.

నూతనము!

తలనొప్పులకు, అధిక శక్తియుత బాధానివారిణి



పవరిన్ అదనపు శక్తిగల బాధానాశక టాబ్యూల్

బాధను లొంగదీస్తుంది... త్వరగా, సురక్షితంగా

ఇదిగో బాధానాశకానికి క్రొత్త రూపం—దానికి పెట్టిన పేరే పవరిన్
—బాధను లొంగదీయటానికి సురక్షితమైన పద్ధతి

పవరిన్ పాటించదగ్గ టాబ్యూల్—బాధను నివారించు వేగంలోను, బాధతో పోరాడు శక్తిలోను, ఎక్కువ కాలం నిలిచెడు నివారణ గుణంలోను సరిక్రొత్త కల్పన. పవరిన్ బాధతో కూడిన ఉద్వేగాన్ని తగ్గించి ఉపశమనం కలిగిస్తుంది.

ఈ సరిక్రొత్త నివారణ ప్రత్యేక సూత్రానుసారం రూపొందించబడింది.

అందుచేత, పవరిన్ శక్తిగలది. గాని, హానిలేనిది.

ఒకసారి మీకుగాని, మీకు ప్రియమైన మరెవ్వరికైనా బాధ అనుభవిస్తుంటే, తటపటాయించక పవరిన్ అందుకోండి—శక్తిగల బాధానివారిణి, గాని హానిలేనిది.

EXTRA-STRENGTH POWERIN ANALGESIC Tabules

తలనొప్పికి, పన్ను నొప్పికి, నెలసరి నొప్పికి, జలుబు, ఫ్లూ వల్ల కలుగు అసౌఖ్యతకు శ్రేష్ఠమైనది.

ఒక్క గోళరూప మాత్ర సులభంగా మ్రింగవచ్చును

పవరిన్ బాధను లొంగదీస్తుంది

W-4-273 TL

రిజిస్టర్డ్ యూజర్: జెఫ్రి మానర్స్ అండ్ కం. లిమిటెడ్

తిరువూరులో జూనియర్ కాలేజీని స్థాపించాలి

ప్రభుత్వానికి తాలూకా ప్రముఖుల విజ్ఞప్తి

తిరువూరు, మార్చి 5: తిరువూరు తాలూకాలో 175 వేల జనాభా ఉన్నది. యిక్కడ కృష్ణాజిల్లాపరిషత్‌వారిచే 9 బాలుర హైస్కూళ్ళు, ఒక బాలికలహైస్కూలున్నూ, ఆంధ్ర సర్వోదయసంఘంవారిచే పోస్టు బేసిక్‌స్కూలు నడుపబడుతున్నవి. తిరువూరుకు పదిమైళ్ల సరిహద్దులలో ఖమ్మంజిల్లా మధిర తాలూకాలో కూడా చాలాహైస్కూళ్ళు ఉన్నాయి. యీ పాఠశాలలలో విద్యనభ్యసించిన విద్యార్థులకు కాలేజీవిద్య నభ్యసించుటకు 50 కిలోమీటర్లకుతక్కువ దూరంలో యెచ్చటను కాలేజీలులేవు. యీ ప్రాంతంలోపరిశ్రమలు గాని, ప్రయాణసౌకర్యాలుగాని, వ్యాపారావకాశాలుగాని చాలాతక్కువగావుండి, వ్యవసాయం కేవలం వర్షాధారంపైన ఆధారపడివున్నందున, కృష్ణాజిల్లాలో మిగిలినప్రాంతాలకన్నా ఆర్థికంగా వెనుకబడివున్నప్రజలు గనుక, యిక్కడ చదివిన విద్యార్థులలో చాలామంది దూరప్రాంతాలకువెళ్లి కాలేజీవిద్య నభ్యసించుట చాలాకష్టంగావున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 1969—70 సం. లో ఇంటర్‌మీడియట్ కోర్సును యేర్పాటుజేసి జూనియర్ కాలేజీలను యేర్పాటు చేయుటకు స్థానికావసరాలను, అవకాశాలను పరిశీలించుటకు కమిషన్‌లను యేర్పాటుచేసి ఉన్నారు. ఈ కమిషన్‌వారు ఫిబ్రవరి 17 వ తేదీన తిరువూరుకు వచ్చినప్పుడు శ్రీ పేట బాపయ్య అధ్యక్షతక్రింద తాలూకా తరపున కమిషన్‌వారికి తిరువూరులో జూనియర్ కాలేజీని స్థాపించవలసిన అవసరాన్ని,- యిక్కడగల అవకాశాలను ఒక విజ్ఞప్తిపత్రంద్వారా సమర్పించారు.

జూనియర్ కాలేజీస్థాపనను గురించి ప్రభుత్వంవారు త్వరలో నిర్ణయాలనుతీసుకొనగలరని తెలుస్తున్నది. తిరువూరు తాలూకా విద్యలో చాలావెనుకబడి ఉన్నది కావున ప్రభుత్వంవారు స్వయంగా యిక్కడ ఒక కాలేజీని స్థాపించవలసినదిగా ప్రభుత్వంవారికి విజ్ఞప్తిచేస్తున్నాము.

తిరువూరులో కాలేజీస్థాపనకు ప్రభుత్వంవారికి మన ప్రాంతీయులచే చేయగలసహకారాన్ని నిర్ణయించుకొనుటకు మార్చి 3 వ తిరువూరు బాలురహైస్కూలులో శ్రీ పేట బాపయ్య అధ్యక్షతక్రింద సమావేశం జరిగింది.

పొగాకు ధరల పెరుగుదల

పంటతక్కువ కారణమని వ్యాపారస్థుల వివరణ

[illegible], మార్చి 5: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రాకముందే ఇక్కడ పొగాకు ధరలు రూపాయకు ఇరవై ఐదు పైసలు చొప్పున పెరిగాయనీ, ఉత్తరాదిన పొగాకు పంట దెబ్బతినడమే దానికి కారణమని నిన్న సాయంత్రం ఇక్కడ కొందరు పొగాకు వర్తకులు తెలియజేశారు. పాత పొగాకు నిల్వలు అయిపోయాయని కూడా వారు అన్నారు.

సిగరెట్ల ధరలు పెంచుతూ కొన్ని కంపెనీల వారు నేటి సాయంత్రం తమ ఏజెంట్లకు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ ధరలు ఒక్కొక్కరకానికి పెట్టెకు రెండుపైసలు నుంచి పదిపైసలు దాకా పెరిగాయి. టోకుగా ఈ పెరుగుదల గరిష్ఠ పరిమితి పది పైసలు వుంటే చిల్లరగా 25 పైసల వరకూ పెంచి అమ్ముతున్నారు. ఖరీదుగల రకాలకు గిరాకీ యేర్పడింది. దీనికి బడ్జెట్ ముందు చాలామంది వరకు నిల్వచేయడం కూడా ఒక కారణం.

సిమెంటు ధర

సిమెంటు బస్తా ధర ఒక వారం పదిరోజులలో ఒక రూపాయి పెరిగింది.

కిరసన్ నూనె చిల్లర వర్తకులకు పెద్ద కంపెనీలు (ఉత్పత్తి సంస్థలు) విడుదల చేయడం లేదు అని [illegible] సాయంత్రం ఒక చిల్లర వర్తకుడు తెలియజేశాడు. బడ్జెట్‌కు ముందు లీటరు ధర 52 పైసలు వుండేది. రేపు కిరసన్ నూనె మార్కెట్లో విడుదల కాగలదని తెలుస్తున్నది.

స్వామిదయానందజీ గీతోపన్యాసాలు

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, మార్చి 4: "జీవించి వంతకాలమూ సుఖంగా వుండటమే భౌతికవాదులకూ, ఆధ్యాత్మిక వాదులకూ లక్ష్యమనీ, కాని, ఆధ్యాత్మిక చింతనతో కూడిన ఐహిక జీవితం మాత్రమే శాశ్వతానందం చేకూర్చగలదనీ స్వామి దయానందజీ నిన్న సాయంత్రం ఇక్కడ అన్నారు.

ప్రాథమిక అవసరాలు తీరడంతో జీవితగమ్యం సిద్ధించినట్లయితే,— దేవాలయాలు మూసివేసి ఆధ్యాత్మిక గ్రంథాలను పెట్టెలలో దాచిపెట్టవచ్చుననీ, జీవితానందం, ఆధ్యాత్మిక కృషితో పెనవేసుకుని వుండబట్టే ప్రపంచంలో ద్వైతము, భక్తి వేదాంతముల ఆవశ్యకత కనపడుతున్నదని ఆయన అన్నారు. గీతాసార మథనమువల్ల వివిధమైన ప్రయోజనం పొందగలమో—గీతను గూర్చి యిదివరకు తెలియనివారికి సైతం తెలియజెప్పడమే తన ఉపన్యాస ముఖ్యోద్దేశమని ఆయన వివరించారు.

స్వామి దయానంద గీతోపన్యాసాలు నిన్న సాయంత్రం 6—30 గంటలకు సుధాకర్ లితోవర్క్సు (రామానగరం) ప్రాంగణంలో ప్రారంభంఅయినాయి. చిన్మయ మిషన్ విజయవాడవారు యేర్పాటుచేసిన ప్రవచనంగాలు మార్చి 20 వరకూ వుంటాయి.

నిన్న సభకు శ్రీ కొంకిమళ్ల నాగభూషణరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహం ఉపన్యాసాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ టి. నారాయణస్వామి చిన్మయ మిషన్ తరపున స్వాగతం చెప్పారు. శ్రీ కె. రామం (సుధాకర్ లితోవర్క్సు) ఈ ఉపన్యాసాలకు తగిన ఏర్పాట్లు చేశారు. శ్రీ పి.వి.ఆర్. సూర్యప్రకాశరావు అభినందనలు తెలిపారు.

ఐతానగర్‌లో అగ్నిప్రమాదం

తెనాలి, మార్చి 4: ఐతానగర్‌లో మునిసిపల్ హైస్కూలు పాకల్లో 8 వ క్లాస్ రూమూలు, ఫర్నిచర్ నిన్నరాత్రి అగ్నిప్రమాదంలో భస్మీపటలమైనవి.

స్టేషన్ ఫైర్‌ఆఫీసరు శ్రీ రామచంద్రరావు వెంటనే ప్రమాదస్థలానికి వెళ్ళి, మంటలను అదుపులో పెట్టారు. రు 10 వేలు విలువగల ఆస్తి నష్టమైనట్లు భావిస్తున్నారు.

ప్రైమరీ టీచర్ల అభ్యర్థనలు

ఏప్రిల్ 2న ఆందోళనకునిర్ణయం

హైదరాబాద్, మార్చి 5: మార్చి 30 నాటికి తమ అభ్యర్థనల విషయమై ఎటువంటి పరిష్కారం చేయకపోతే ఏప్రిల్ 2న ఢిల్లీలో ఆందోళనను, రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడానికి అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య నిర్ణయించింది.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జనార్దనరావు చెప్పారు.

సమాఖ్య జాతీయ కార్యవర్గం, జాతీయ కార్యాచరణసంఘం సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయనఅన్నారు. రు 150—300 లు కనీసవేతనం, కేంద్ర కరువుభత్యం ఇవ్వాలని, దేశంలో ప్రాథమిక విద్యను దేశం అంత ఒకేలా నిర్వహించాలని, ప్రాథమిక విద్య గ్రాంటు కమిషన్‌ను నియమించాలని, శాసనమండలి ఎన్నికలలోవోటింగ్ హక్కు ఇవ్వాలని వారి అభ్యర్థనలు.

టిక్కెట్‌లేని ప్రయాణికుల నుండి రు. 11 వేలు వసూలు

విశాఖపట్నం, మార్చి 4 : వాల్తేరు రైల్వే డివిజనులో ఇటీవల మూడు రోజులపాటు టిక్కెట్టులేని 2810 మంది ప్రయాణికుల వద్దనుంచి రు. 11,000 లు వసూలు చేయబడినవి.

సొమ్ము చెల్లించజాలక పోయిన వారిపై కేసులు పెట్టబడగా, 40 మందికి పైగా జైలు శిక్షలు విధింప బడినవి. (మ. వి.)

నంద్యాల, మార్చి 5: జిల్లా పరిషత్ వైస్—చైర్మన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, ఇల్లూరు గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసును అప్‌గ్రేడ్ పోస్టాఫీసుగా చేసిన సందర్భంలో ఆభవనానికి ప్రారంభోత్సవం చేశారు.

'ప్రత్యేక తెలంగాణా వాదం అర్థరహితం'

సిరిసిల్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఏ. వి. రాజారెడ్డి ప్రకటన

సిరిసిల్ల, మార్చి 5 : ప్రత్యేక తెలంగాణా వాదన అర్థరహితమనీ, అది సోదరుల మధ్య చిచ్చుపెట్టడం వంటిదనీ కాగా ఈ వాదమును విడిచిపెట్టాలనీ విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణా రక్షణలు పూర్తిగా అమలు జరుపగలరని పరిపూర్ణ విశ్వాసం వ్యక్తపరుస్తూ సిరిసిల్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఏ. వి. రాజారెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇలా అన్నారు :

"తెలంగాణా రక్షణలు చిత్తశుద్ధితో సంపూర్ణంగా అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్రంలోని ప్రతి నాయకునిపైన, ప్రతి పౌరునిపైన వున్నది. ఈవిషయంలో ప్రాంతీయ విచక్షణ లేకుండ అందరు ఏకాభిప్రాయంతో వున్నారు. కాని ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులు ఎంతో విచారాన్ని కలిగిస్తున్నాయి.

"చిరకాలంగా తెలుగు ప్రజలు సమైక్యంగా వుండాలనే వాంఛ ఆంధ్రప్రదేశ్ అవతరణతో సిద్ధించింది. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ — భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికినది, మన రాష్ట్రమేనని సగర్వంగా చెప్పుకుంటున్న ఈ తరుణంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర వాదన సోదరుల మధ్య చిచ్చు పెట్టడం లాంటిది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడటం ఎవరికీ శ్రేయోదాయకం కాదు. దానివల్ల రాష్ట్రం అన్నిరంగాలలో వెనుకబడి, అభివృద్ధి కుంటుబడే ప్రమాదమున్నది.

"కాబట్టి, విద్యార్థులు భావి పౌరులుగా తమ బాధ్యతలను గుర్తించి, ప్రత్యేక తెలంగాణా వాదమును వదలిపెట్టి, తెలంగాణా రక్షణల అమలుకై, శాంతియుత పద్ధతుల ద్వారా ప్రయత్నించుట ముదావహము. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, తెలంగాణా రక్షణలను చిత్తశుద్ధితో అమలుపరచగలరని సంపూర్ణ విశ్వాసము."

పశ్చిమగోదావరిలో నీటి ఎద్దడి

హైదరాబాద్, మార్చి 4 : పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట తాలూకాలలో బొత్తిగా వర్షాలు లేక పంటలు పండలేదని త్రాగే నీటికి కూడా చాలా యిబ్బంది వచ్చిందనీ, పంచాయతీ రాజ్ మంత్రికి శాసనసభ్యులు శ్రీయుతులు గద్దె విష్ణుమూర్తి, మాళే వెంకటనారాయణ, కె. రామమోహనరావు, కె. రామిరెడ్డి, కె. బుచ్చిరెడ్డి నిన్న నివేదించారు.

వీరు పంచాయతీ రాజ్ మంత్రికి సమర్పించిన పత్రంలో రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ ఐ. జె. నాయుడు స్వయంగా చింతలపూడి, పోలవరం, కొవ్వూరుకుతాలూకాలలో పర్యటించి మంచినీటి సరఫరాను ఎక్కువ గ్రాంటు యిస్తామని లోగడ వాగ్దానం చేశారనీ పోలవరం, బుట్టాయిగూడెం కొయ్యలగూడెం గోపాలపురం, నల్లజర్ల సమితులలో ఇప్పటి నుంచి వేసవి 4 మాసాలు మంచినీటి ఇబ్బంది ఎక్కువగా ఉంటుందనీ తెలియజేశారు. అందువల్ల ఈ 9 సమితులలో కొత్తగా నూతులు తవ్వించడం, విద్యుచ్ఛక్తి సహాయంతో నీటిని సరఫరా చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టడానికి కనీసం రు. 4 లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయాలని వీరు కోరారు.

హైదరాబాద్, మార్చి 4: పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి 'జేక్' చిత్రకళా ప్రదర్శనకు వేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. సూర్యప్రకాశ్, లక్ష్మన్‌గాడ్, దేవరాజ్, షరీఫ్ వేసిన చిత్రాలు ఇందులో ప్రదర్శించారు.

విద్యార్థులు స్కూళ్ళకు హాజరయ్యేట్లు చేయాలి

అధ్యాపకులకు, తలితండ్రులకు విద్యామంత్రి శ్రీ నరసింహారావు హితవు

వరంగల్, మార్చి 5: విద్యాసంస్థలకు హాజరుకావడమా మానడమా అనే విషయం విద్యార్థులకే విడిచిపెట్టి, వాటిని తెరిచి వుంచడానికేఎల్లప్పుడు ప్రభుత్వం సంసిద్ధంగావుంటున్నదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడ ప్రధానోపాధ్యాయులు, విద్యాసంస్థల తదితర అధిపతుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. అదే విధంగా తమ పిల్లలు తరగతులకు హాజరయ్యేట్లు చేసే బాధ్యత వారి తల్లి దండ్రులపై వున్నదని మంత్రి అన్నారు.

విద్యార్థులు తమ చదువులకు ఎట్టి అంతరాయం కలుగ కుండా చూసుకోవలసినఆవశ్యకతను గూర్చి పేర్కొంటూ, తరుచువారు తరగతులకు హాజరు కాకుండా నిలిచిపోవడం వలన వారిజీవితాలలో కలిగే విష ప్రభావాన్ని గూర్చి ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులకు నచ్చ జెప్పాలని మంత్రిఅన్నారు.

జిల్లాలో పరిస్థితిని గూర్చి తెలుసుకొనేందుకు మంత్రి శ్రీ నరసింహారావు, జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. దొరైస్వామి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. శ్రీనివాసరావులతో సమావేశమైనారు. మంత్రి , జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. ధర్మారెడ్డి, శాసనసభ్యుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి, శాసనమండలి సభ్యుడు శ్రీ జె. ముత్యం రెడ్డిలను కూడా కలుసుకున్నారు.

ఆ తరువాత ఆయన, జనవరి 28న గృహదహనాలు, లూటీలకు గురియైన బాధితులను కలుసుకుని విచారించారు.

ఇక్కడకు విచ్చేసిన వాణిజ్య, కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి స్థానిక అధికారులను , కార్మిక నాయకులను, తదితరులను కలుసుకొని జిల్లా పరిస్థితిని గూర్చి తెలుసుకొన్నారు. (మ. వి.)

నూజివీడు కాలేజీ విద్యార్థుల సమ్మె విరమణ

నూజివీడు, మార్చి 4: స్థానిక కళాశాల విద్యార్థులు దాదాపు 37 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించి నిన్న తరగతులకు హాజరైనారు.

స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు కూడ సమ్మెను విరమించి రెండురోజులుగా తరగతులకు వెళ్ళుచున్నారు. అయితే బాలుర పబ్లిక్ సర్వీస్ హైస్కూలు విద్యార్థులు 5 వ తేదీవరకు సమ్మెను కొనసాగించటానికి నిర్ణయించారు. (మ. వి

రాజమండ్రిలో సమ్మె విరమణ

రాజమండ్రి, మార్చి 2 : రాజమండ్రి పట్టణంలోని విద్యార్థులు గత 33 రోజులుగా చేస్తున్న సమ్మెను మార్చి 1 న విరమించారు. పట్టణంలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు యథాప్రకారంగా పనిచేస్తున్నాయి. వ. ఎ. వి

జూదరులకు జుల్మానాలు

విజయవాడ, మార్చి 4: [illegible] నిబంధనక్రింద సెకండ్‌క్లాస్‌బెంచి మేజిస్ట్రేటు శ్రీ కె. వి. కోటేశ్వరరావు, ఏడుగురు వ్యక్తులకు రు. 150 లనుంచి రు. 200 ల వరకూ జుల్మానాలు విధించారు. [illegible] డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహామూర్తి ఆధ్వర్యాన, ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. నాగయ్య అరెస్టు చేశారు. రు. 2,055 లు గవర్నరుపేటలోని ఒక ఇంటిపై దాడిచేసిన సందర్భంలో పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.

గనులలో ప్రమాదాల తగ్గుదలకై కార్మికుల కృషికి ప్రశంస

భద్రతావారోత్సవాలు ప్రారంభమైనప్పటినుంచి ప్రమాదాలు తగ్గినట్లు ప్రకటన

[illegible], మార్చి 5 : 1962 లో ప్రప్రథమంగా బొగ్గుగనులలోను ఆ తరువాత ఇతర గనులలోను ప్రారంభింపబడిన "భద్రతా వారోత్సవాలు" మూలంగా గనులలో ప్రమాదాలు 45 శాతం వరకు తగ్గిపోయినవనీ, గనుల కార్మికులలో భద్రత విషయంలో వారి కర్తవ్యాలు , బాధ్యతలను గుర్తించడం ఎంతగానో పెంపొందినదనీ గనుల భద్రతకు చెందిన వరంగల్ డివిజన్ జాయింట్ డైరెక్టరు శ్రీ హెచ్. ఎస్. అహూజా ఇక్కడ అన్నారు.

ఫిబ్రవరి 17 నుంచి 23 వరకూ జరిగిన భద్రతా వారోత్సవాలలో ముగింపు సందర్భంగా ఏనిమిది సున్నపురాయి క్వారీలకు చెందిన మేనేజర్లు, ఇతర ఆఫీసర్లు, కార్మికులను స్వాగతం చెబుతూ నిన్న సందర్భంలో శ్రీ అహూజా పై విధంగా అన్నారు.

[illegible] సిమెంట్స్ డైరెక్టరు శ్రీ ఎం. సీతారామారావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎల్. [illegible] క్వారీ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ ఎ. పి. దువా 'సావనీర్'ను ఆవిష్కరించారు.

శ్రీ డి. ఎస్. దత్, శ్రీ కె. ఎం. మూర్తి, శ్రీ ఎల్. ఎస్. బిన్నింగ్ ప్రభృతులు ప్రసంగించారు.

కందిరాయుపల్లి సున్నపురాయి క్వారీ ప్రథమ బహుమతిని, సీతారాంపురం క్వారీ ద్వితీయ బహుమతిని పొందాయి.

శ్రీ కె. ఆర్. రాజేంద్రరావు వందన సమర్పణ చేశారు. ఆ తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. (మ. వి.)

శివకామి షుగర్స్ పనివారి సమ్మె

తణుకు, మార్చి 4: [illegible] యూనియన్ [illegible] కోరుతూ తణుకులోని శివకామి [illegible] మిల్లులోని దాదాపు 200 మంది ఉద్యోగులు, కార్మికులు ఫిబ్రవరి 25 నుండి సమ్మెజరుపుతున్నారు. లేబరు ఆఫీసరు జరిపిన రాజీయత్నాలు విఫలమైనట్లు పనివారి యూనియన్ ప్రతినిధి ప్రకటించారు. (మ.వి.)

సైరబ్బర్

ట్రక్‌లకు కారులకు పోతపోసిన రబ్బరు విడిభాగాలు



- సైరబ్బర్ కిట్‌లు ఫియట్ 1100 హిందుస్థాన్ అంబాసడర్ ల్యాండ్ మాస్టర్‌లకు
- సైరబ్బర్ కిట్‌లు ఫ్రంట్ సస్‌పెన్షన్‌కు
- సైరబ్బర్ విడిభాగాలు పార్గో, అశోక్ లేల్యాండ్ కామెట్ (ట్రక్‌లు, ప్రీమియర్ కారులకు)

సైరబ్బర్ పోతపోసిన విడిభాగాలు ఎంతో విశిష్టమైనవి. ప్రఖ్యాతమైన ఆటోమొబైల్ తయారీదారులకై అసలైన ఒరిజినల్ సరంజామాగా ఇవి ఉపయోగింపబడుతున్నాయి.

అధికంగా రాపిడిని తట్టుకోడానికి చాలాకాలముకు సైరబ్బర్ విడిభాగాలు దిగుమతి కావింపబడిన సింథటిక్ రబ్బర్‌తో నిర్ణయాలకు అనుగుణ్యంగా తయారవుతాయి. అన్ని సైరబ్బర్ విడిభాగాలు తీవ్రంగా పరీక్ష చేయబడి తయారీదారులు ఏర్పరచిన నియమాలను అనుసరించి వుంటాయి



TVS SIRUBBER

నిస్సందేహంగా నమ్మండి-టి.వి.యస్

మీకు కావలసినవాటికి వీరిని సంప్రదించండి:

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఎస్టేటు, రబ్బర్ యూనిట్, మదురై-7.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

లోక్ సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల మరాఠీ దిన పత్రిక



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56 • భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.



క్రీడాలోకం

జాతీయ ఫుట్‌బాల్‌లో ఆంధ్రప్రదేశ్ ఓటమి

బెంగుళూరు, మార్చి 5 : ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్పులో, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ను 3—1 గోల్సు ఓడించి సెమీఫైనలు చేరింది.

ఆట ప్రారంభించిన 3 వ నిముషంలోనే గోలుకీపర్ సలీం పొరబాటువల్ల మహారాష్ట్ర గోలు చెయ్యగల్గింది. రంజిత్ థాపా దూరంనుండి ఎత్తుగా గోలుపైపును పంపిన బంతిదూరంగా పోగలదనే తలంపుతో, సలీం దానిని పట్టుటకు ప్రయత్నం చెయ్యకుండా నిలబడగా, బంతి సూటిగా గోలులోకి వెళ్లింది. 17 వ నిముషములో అక్బర్ అందచేసిన బంతిని చక్రవర్తి దాటిగా గోలులోకి పంపగా, ఆంధ్ర స్కోరు సమంచేసింది. కాని వెంటనే గ్రాసియస్ చేసిన గోలుతో, విరామ వేళను మహారాష్ట్ర 2—1 తో ముందుంది. విరామం తర్వాత, ఆంధ్ర బంతిని మహారాష్ట్ర ఆవరణలోనే వుంచగల్గి, ఒత్తిడి చేసింది. అయితే, గోలుచేసే వ్యూహం ఒక్కసారి కన్పించలేదు. ఆట ఆఖరులో, డిరిక్ సౌజా బంతికి వేజిక్కగా ఆంధ్ర గోలుపైపును తీసుకెళ్లి, డిఫెండరు విదానంగా అడ్డురాగా, అదనుదొరికి బంతిని దాటిగా సలీంకు అందకుండ గోలులోకి పంపగల్గాడు. మొదట్లో పొరపాటు లేనట్లయితే, ఆట తీరుసుబట్టి ఆంధ్ర గెల్వవలసింది.

బొంబాయి, పంజాబ్ పోటీసమం

కొచ్చిన్, మార్చి 5 : జాతీయ హాకీ ఛాంపియన్ షిప్పులో పంజాబ్, బొంబాయి మధ్య నిన్న జరిగిన మొదటి సెమీ ఫైనలు ఎవ్వరూ గోలుచేయకుండా సమమయింది.

పంజాబ్ హాఫ్‌లైనులో ఒలింపిక్ త్రయం ఫార్వర్డులకు అండగా వుండక పోవటంతో, పంజాబ్ పార్వర్డులు తమకు తామే కష్టించి దాడులు, చెయ్యాలని ఎంతో ప్రయత్నించారు. బొంబాయి డిఫెన్సు జాగరూకతతో వుస్తుండున, బొంబాయి పార్వర్డులు దాడులు ఎక్కువ చేయలేకపోయినందున, ఈ పోటీలో గోలుకీపర్లు శ్రమించవలసిన అవసరం కలుగలేదు.

వచ్చే సంవత్సరం హాకీ ఛాంపియన్‌షిప్ పంజాబులో జరుపుటకు ఫెడరేషన్ నిశ్చయించింది. బొంబాయిలో 19 ఏండ్ల ఆటగాళ్లను పరిమితమైన జూనియర్స్ ఛాంపియన్ షిప్ నిర్వహించుటకు, వీలైతే ఒక అంతర్జాతీయ క్రీడోత్సవం నిర్వహించుటకు ఫెడరేషన్ అనుమతించింది. మండలవారి పోటీలను పునరుద్ధరించి హైదరాబాద్‌లో నాటిని నిర్వహించే ఏర్పాటు చేయుమని ఫెడరేషన్ కోరింది.

హైదరాబాద్ బాస్కెట్‌బాల్ లీగ్

హైదరాబాద్, మార్చి 5 : నైజాం కాలేజీ గ్రౌండులో జరిగిన స్థానిక బాస్కెట్‌బాల్ పోటీలో, రోడ్ ట్రాన్స్‌పోర్టు, ఆంధ్రప్రదేశ్ పోలీసును ఒక్క పాయింటు తేడాతో ఓడించగా, పోటీ ఎంతో ఉత్తేజంగా సాగింది.

పోటీ ప్రారంభించిన 5 నిముషములో ట్రాన్స్‌పోర్టు 14—4 పాయింట్లతో ఆధిక్యం పొందింది. విరామ సమయానికి పోలీసు జట్టు కొంతవరకు పుంజుకోగా, ట్రాన్స్‌పోర్టు 26—24 పాయింట్లతో ముందుంది తర్వాత మరింత ఉత్సాహంతో పోలీసు ఆడగా, ఆఖరి నిమిషము ఉత్సాహంతో వచ్చేసరికి పోలీసు 48—47 తో ఒక్క పాయింటు ఆధిక్యం సాధించింది. చిట్టచివరి క్షణంలో విట్టల్ బాస్కెట్ చేయగా, ట్రాన్స్‌పోర్టు 49—48 తో గెల్వగల్గింది.

ట్రాన్స్‌పోర్టుకు అబ్దుల్ టాక్సీ 14, నాగేష్ 11, షఫుల్ 9, పోలీసుకు ఆండ్రూస్ 19 చార్లెస్ 17 పాయింట్లు చేశారు.

నెల్లూరు టెన్నిస్

నెల్లూరు, మార్చి 5 : నెల్లూరు ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటు ప్రారంభమయి, ఇప్పుడిప్పుడే పోటీలు ఎక్కువగా జరుగుట మొదలిడాయి. బయటవూరు ప్రముఖ ఆటగాళ్ళు రానున్నారు.

సీనియర్స్ : డి. పద్మనాభదాస్ — కె. వి. రమణారెడ్డి 6—4, 6—1, మహమ్మద్ హఫీజా— సి. వి. రమణయ్య 6—0, 6—1.

డబుల్సు : బాబురావు, పార్టనర్ — బి. విశ్వనాథం, పార్టనర్ 6—1, 6—3, మహమ్మద్ ఉల్లాహ్, మదన్‌గోపాల్ — కె. వి. కృష్ణారెడ్డి, రమణారెడ్డి 6—0, 6—1.

జూనియర్స్ : టి. రమణ—అన్సారి 7—5, 6—2, జె. వి. విలియమ్స్—డి.జె. శర్మ 6—4, 6—2, ఆర్. ప్రభాకర్ — ఎస్. బాలసుందరరావు [illegible] పి. వి. రమణారెడ్డి — యస్. అశోక్‌రెడ్డి 6—1, 6—3.

రేడియో

శుక్రవారం, మార్చి 7
శ. క. 1890 ఫాల్గుణ 16

హైదరాబాదు ఎ 405.4

ఉదయం:6—30 వందేమాతరం, మంగళధ్వని, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 గాంధిమార్గము, 7.40 స్వరవల్లరి,7—45సుత్తివాల,8—30వాద్య గోష్ఠి. మధ్యాహ్నం: 11—45ప్రాథమిక పాఠశాలలకు, 12—30కార్మికుల కార్యక్రమం, 1—00తరుణి మండలి, 1—40 చిత్రసీమ, 1—50తె. వా., 2—00లలితసంగీతము, సాయంత్రం:6—05 ప్రాం.వా., 6—25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6—30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00తె. వా., 7—15 శాంత కోరిక కథానిక, 7—30చిత్రసీమ, 7—45రసమంజరి, 8—15 లలితా పంచవటిన్, 8—45 లలితసంగీతం, 9—15 చిత్రసీమ, 9—30 మండా బలరామశర్మ: వేణువు, 10—35ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం:6—00వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 గాంధిమార్గము, 7—40 డి. పశుపతి, 8—30 హైదరాబాద్‌వలె. మధ్యాహ్నం: 11—45 ప్రాథమిక పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00తరుణి మండలి, 1—50 తె వా, సాయంత్రం:5—30 డి. పశుపతి, 5 55 స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—15 లలితసంగీతం, 6—30 డి.సూర్యప్రభ:వయొలిన్, 7—00తె. వా., 7.15 పంటసీమలు, 7—45 రసమంజరి, 8.15 నవశక్తి సంగీతరూపకం, 9—15 చిత్రతరంగిణి, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళధ్వని, 6—45 వి. మాణిక్యం: నాదస్వరం, 8—00 రాగం, తానం, పల్లవి: దేవకోట్టై నారాయణ అయ్యంగార్: వీణ, 8—45 చిత్రగానం, 9—15 టి. ఎస్. కృష్ణవేణి: గాత్రం, 9—45 వాద్యసంగీతం: వయొలిన్, 10—00 వి. మాణిక్యం: నాదస్వరం, 10—30 మధురగీతం,మ:12—30 తిరువావడుదురై కె. వెంకటరామన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సా: 6—30 వాద్యసంగీతం, 8—15 ఇన్నిసై కరువిగల్:నాదస్వరం, 9—15పార్వాటి కె.వి. నారాయణస్వామి,11—00ప్రసార సమాప్తి.

2 వ వారం
శ్రీ లీలామహల్-నెల్లూరు
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు

ఖానే ఖుదా
(మక్కాయాత్ర—టెక్నికలర్)

6-3-69 విజయవాడ - వినోదాలో మ్యాట్నీలో ప్రారంభం



లలితా ఫిలిమ్స్ వారి, ★ చరణదాసి ★
ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, రమణారెడ్డి, అంజలి, సావిత్రి, జానకి, కన్నాంబ, మొదలగువారు.
దర్శకుడు : టి. ప్రకాశరావు. సంగీతం : ఎస్. రాజేశ్వరరావు.
నిర్మాత : ఎ. శంకరరెడ్డి. — మహాలక్ష్మి రిలీజ
అతిత్వరలో: విశాఖపట్టణము, కాకినాడ, రాజమండ్రి, గుంటూరు.

6-3-69 నుండి ఉదయం ఆటతో ప్రారంభం:
శ్రీ లీలా మహల్ - విజయవాడ
7 శుక్ర, 8 శని, 9 ఆదివారం కూడా ఉదయం ఆటలు కలవు.
ప్రతి రోజూ 3 ఆటలు.



★ ప్రచండ పిడుగు ★
(సినిమాస్కోప్ కలర్)
— సఖర్జీ ప్రదర్స్ రిలీజ్.

ప్రతి ఆట "హౌస్‌ఫుల్" కలక్షన్లతో నడుచున్న అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం
గోపాలకృష్ణ ప్రొడక్షన్స్
"కథానాయకుడు"
విజయవాడ: శ్రీ రామాటాకీస్, రాజకుమారి టాకీస్
రోజూ 3 ఆటలు.
గమనిక: ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ చిత్రం రాజకుమారి టాకీసులో ది. 12—3—69 రాత్రి వరకే ప్రదర్శింపబడును.

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-2. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H-4
ఉదయం

NURJEHAN SCENTS COMPANY
అమోఘ పరిమళ సృష్టి
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్ & బ్రిలియన్‌టైన్
నూర్జహాన్ సెంట్స్ కంపెనీ, పిఠాపురం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 65 విజయవాడ 8-3-1969 శనివారం 8 పేజీలు: 12 పైసలు

RAJA SNOW
రాజా
టాల్కమ్ పౌడరు
RAJA BAR SOAP
for easy washing:

రాష్ట్రంలో ఇటీవలి అరాచకానికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

మంత్రివర్గంపై ప్రతిపక్షనాయకుడు శ్రీ గౌతు లచ్చన్న తీవ్ర విమర్శ

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల మానసిక సమైక్యత సాధించాలని సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 7: రాష్ట్రంలో ఇటీవల ప్రజ్వలించిన అరాచకానికి, అల్లకల్లోలానికి, అమానుష హింసా సంఘటనలకు మంత్రివర్గానిదే పూర్తి బాధ్యతకాని, ప్రజలది ఎంత మాత్రంకాదని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు శాసనసభలో, రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్రం పేరు ప్రతిష్ఠలు మంటపాలై పోయినవని, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్య భావసమైక్యాన్ని సాధించడానికి మన నేతృత్వంలోనే మార్పు తీసుకునిరావడం అవసరమని శ్రీ లచ్చన్న అన్నారు. ఈసమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఆయన సహచరులు చిత్తశుద్ధితో హృదయ పూర్వకంగా ప్రయత్నించడం లేదనికూడా శ్రీ లచ్చన్న ఆరోపించారు

ముఖ్యమంత్రికి సూచన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండేళ్ళు పదవినుండి విరమించుకుని, ఢిల్లీ కారపక్షం ఒక తెలంగాణా నాయకుని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కూడా శ్రీ లచ్చన్న సూచన చేశారు. "రాష్ట్రంలో ఈనాడు ఎంతోఅవసరమైన సుహృద్భావ వాతావరణాన్ని, శాంతియుత సదవగాహనను సృష్టించవలెనంటె, మీరు రాజీనామా చేయుడం అవసరమేకాదు, న్యాయంకూడా', అని శ్రీ లచ్చన్న ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కోరారు. అడుగడుగునా హాస్యం, వ్యంగ్యం, విమర్శ తొణికిసలాడుతుండగా శ్రీ లచ్చన్న తన ప్రసంగాన్ని అతి తీవ్ర దోరణిలో రసవంతంగా కొనసాగించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఉదంతానికి యూనతృత్తా అధికార పక్షానిదే బాధ్యతఅని, 1967 ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి చౌకబారు ప్రచారపు పద్ధతులద్వారా ప్రజాభిమానం సంపాదించుకోడానికి ప్రయత్నించారని ఆయన విమర్శించారు. ఉస్మానియా విద్యార్థులలో చీలికలు రావడానికి కొందరు మంత్రులు కూడా కారణమని ఆయన ఆరోపించారు.

శ్రీ లచ్చన్న యింకా యిలా అన్నారు : తెలంగాణాకు యిచ్చిన హామీలను చిత్తశుద్ధితో పూర్తిగా అమలుచేసివుంటే, వానిని తిరిగి పొడిగించవలసిన అవసరం ఏర్పడి వుండెది కాదు. విద్యార్థి ఆందోళన సెప్టెంబరులోనే ప్రారంభ మయింది. సకాలంలో ఈ సమస్యను పరిష్కరించజాలకపోతే మునుముందు ఇది చాలా తీవ్ర పరిణామాలకు దారి తీయ డం, పరిస్థితులు పూర్తిగా విషమించడం తథ్యం.

సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న తెలంగాణా రక్షణ లను గురించి ప్రస్తావించరాదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. వి. ఎస్. చలపతి రావు తెచ్చిన అభ్యంతరాన్ని డిప్యూటీ స్పీకరు త్రోసిపుచ్చారు.

తన పార్టీ ప్రాంతీయ సంఘ నాయకులతో జరిపిన చర్చలను ప్రస్తావిస్తూ, శ్రీ లచ్చన్న యిలా అన్నారు:

"ప్రస్తుతం తెలంగాణాలో పనిచేస్తున్న ఉద్యోగులు జీవనోపాధి పోయి, అల్లాడాలని తాము కోరడం లేదని, ప్రాంతీయ సంఘ నాయకులు తెలియజేశారు. అర్హులైనవారికెల్లరకు జీవనోపాధి లభించి తీరవలెనని వారు కూడా ఒప్పుకున్నారు.

"తెలంగాణా మిలుగు నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రకటించవలసిందిగా తెలంగాణా నాయకులు కోరిన కోరికను ఎవరూ పట్టించుకొనడం లేదు. రాష్ట్రంలో నేటి ఉద్రిక్తతకు అదే కారణం. సీనియర్ గెజెటెడ్ ఉద్యోగుల విషయంలో తెలంగాణాకు న్యాయం జరుగలేదు. జనవరి 19 వ తేదీ ఒప్పందంపై చేవ్రాలు చేసిన వారిలో నేను కూడా ఒకడను. (మిగతా 3వ పేజీలో)

రాయలసీమ సదస్సు రెండవ సమావేశం

తిమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: రాయలసీమ సదస్సు రెండవ సమావేశం మార్చి 16 న ఉదయం 9—30 గంటలకు న్యూ లెజిస్లేటర్స్ హాల్‌లో జరుగగలదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు, ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. క్షామ నివారణ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని, శాశ్వత ప్రాతిపదికపై క్షామ నివారణకు ఒక బృహత్ ప్రణాళికను రూపొందించాలని, ప్రభుత్వాన్ని ఈసదస్సు కోరనున్నట్టు ఆయన తెలియచేశారు.

తెలంగాణా సదస్సు

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం రెండురోజుల పాటు జరపడానికి తలపెట్టిన సమావేశం మార్చి 8 వ తేదీ సా 4 గం. లకు స్థానిక రెడ్డి హాస్టల్లో ప్రారంభమవుతుంది. ప్రజలు కోరుకున్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్నిగూర్చి సమావేశం పేర్కొంటుందని చెప్పబడింది.

న్యూఢిల్లీలో బాష్పవాయువు ప్రయోగం

న్యూఢిల్లీ, మార్చి 7 ఆహార సబ్సిడీని తొలగించారని తెలిసి అందుకు నిరసన తెలియజేసిన ప్రదర్శకులపై పోలీసులు నేడిక్కడ బాష్పవాయువు ప్రయోగించారు. ఇక్కడ చాందినీ చౌక్, బాడ్స్ చౌక్‌లలోని కొట్లులపై ఆఫీసులపైన ప్రదర్శకులు రాళ్ళు రువ్వారు.

ముఖ్యమంత్రి పీఠంపై తెలంగాణా నాయకునికి చోటు

వెనుకబడిన తరగతుల సంఘం తీర్మానం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 7 ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన పదవి విరమించుకుని ఒక తెలంగాణా నాయకునికి అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంఘం ఒక తీర్మానంలో కోరింది

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన ఈసంఘ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఈమేరకు ఒక తీర్మానం ఆమోదించింది

రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని కూడా ఈతీర్మానం కోరింది. అల్లరులలో నష్టపోయినవారికి, మృతుల కుటుంబాలకు కార్యవర్గం తన సానుభూతిని తెలియజేసింది.

విద్యార్థులు తాము నష్టపోయిన కాలాన్ని భర్తీ చేసుకోవడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోను, కళాశాలల్లోను పరీక్షలు వాయిదావేయాలని కార్యవర్గం మరొక తీర్మానంలో కోరింది

జంటనగరాలలోని ఆంధ్ర సిబ్బందికి అదనపు ఉద్యోగాలు కల్పించిన అనంతరం ఏర్పడే ఖాళీలలో డిపార్ట్ మెంటల్ పరీక్షలతోగాని, పబ్లిక్ సర్వీసు పరీక్షలతో గాని నిమిత్తం లేకుండా తెలంగాణావారిని నియమించాలని ఈ సంఘం సూచించింది

వెనుకబడి తరగతులకు చెందిన ఇతర వర్గాలవారి జాబితాను రూపొందించడంలో వెనుకబడిన తరగతుల కమిషన్ జాప్యంపట్ల కార్యవర్గం ఆందోళన, ఆశాభంగాన్ని వెలిబుచ్చింది. 1969 ఏప్రిల్‌లోగా ఈజాబితాను సిద్ధంచేయవలసినదిగా వెనుకబడినతరగతుల కమిషన్‌ను ప్రభుత్వం కోరాలని కార్యవర్గం మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది

గాంధారా
ఛమ్,ఛమ్,ఛమ్ ఛమ్ చెమ్మచెక్క, పైసైసైసై చక్కనిచుక్క
ఇది వివంకలులేని వెలవంక,ఎదురు చూస్తుంది చూడరా వావంక.
హేమాఫిలిమ్స్‌వారి
సప్తస్వరాలు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:వేదాంతంరాఘవయ్య సంగీతం:టి.వి.రాజు



కృష్ణా,గోదావరి నదీ జలాల వివాదాన్ని రాజీగా పరిష్కరించేందుకు ప్రధాని, ఉప ప్రధాని మరొకప్రయత్నం చేయాలని కేంద్ర మంత్రిమండలి సూచన.

అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనకు శాసనసభ అనుమతి నిరాకరణ

కనీసఓట్లు రానిఫలితం: ఓటింగ్‌లో పాల్గొనని డెమొక్రటిక్ ఫ్రంట్

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 7 రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టదలచిన 6 అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనకు శాసనసభ నేటి సాయంత్రం అనుమతి నిరాకరించినది.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అవిశ్వాస తీర్మానాలను ఒక్కొక్క దానిని, ఒకదానివెంట ఒకటి వోటుకు పెట్టారు. ప్రతి పర్యాయం తీర్మానాల ప్రతిపాదనకు అనుకూలంగా వోటు చేసిన సభ్యుల సంఖ్య ప్రతిపాదనకు అవసరమైన కనీస వోట్ల సంఖ్యకు తక్కువగానే ఉన్నది. అంటే, తీర్మాన ప్రతిపాదనకు అనుమతించవలెనంటే కనీసం 58 వోట్లు అవసరం. కాని, ప్రతి పర్యాయమూ తీర్మాన ప్రతిపాదనకు అనుకూలంగా వోటు చేసిన సభ్యుల సంఖ్య 28 కి మించ లేదు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనీ, ప్రాంతీయ అసమానతల పరిష్కారం పట్ల శ్రద్ధ వహించలేదనీ, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైనదనీ, మిన్నంటుతూ ఉన్న ధరలను అదుపులో పెట్టలేక పోయిందనీ, ప్రజలపై పన్నుల భారం విపరీతంగా మోపుతున్నదనీ, "వ్యవసాయ కూలీలపై, పేద రైతులపై భూస్వాముల నిరంకుశత్వాన్ని" అదుపులో పెట్టక సహాయపడుతున్నదనీ, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణచి వేయడానికి పోలీస్ దమన నీతిని ప్రయోగిస్తున్నదని ఈ అవిశ్వాస తీర్మానాలను ప్రతిపక్షాలవారు ప్రతిపాదించ దలిచారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేసిన పక్షంలో అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవడానికి తనకు అభ్యంతరం లేదని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ బదిరీవిశాల్‌పిట్టీ అన్నారు.

నోటీసు యిచ్చిన తీర్మానాన్ని ఉపసంహరించుకోడానికి షరతు ఉండరాదని సభాపతి అన్నారు.

ఆ తరువాత ప్రతిపక్షాలవారు తీర్మానాన్ని వోటింగుకు పెట్టాలని వత్తిడి చేశారు. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సి.పి. ఐ), శ్రీ రాఘవరెడ్డి (సి. పి. ఐ.) నోటీసు యిచ్చిన అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనను 28 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా వోటు చేయడంతో శాసనసభ త్రోసిపుచ్చింది.

శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) శ్రీ సి. వి. కె. రావు (ఇండిపెండెంట్), శ్రీ తరిమెల నాగిరెడ్డి (కమ్యూనిస్టు మార్క్సిస్ట్) నోటీసు యిచ్చిన అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనను కూడా 28 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా వోటు చేసిన ఫలితంగా శాసనసభ త్రోసిపుచ్చడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్), శ్రీ అన్నదాత మాధవరావు (జనసంఘ్) నోటీసు యిచ్చిన అవిశ్వాస తీర్మానానికి కూడా శాసనసభ అనుమతిని నిరాకరించింది. దీనికి కూడా 28, లేక 29 సభ్యులు మాత్రమే అనుకూలంగా వోటు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ(మితవాద) కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్) రిపబ్లిక్‌పార్టీ, ఇండిపెండెంట్లు, ఎస్. ఎస్. పి., మజ్లిస్ సభ్యులు తీర్మానాలకు అనుకూలంగా వోటు చేశారు. డెమో (మిగతా 3 వ పేజీలో)

మంత్రులు-స్కూటర్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 7: 1967—68 సంవత్సరంలో ప్రభుత్వ కోటానుండి స్కూటర్లను పొందినవారి జాబితాలో విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గారి పేరు ఉన్నదని, మంత్రులేమైనా స్కూటర్లపై వెళ్ళడానికి నిర్ణయించారా అని శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (స్వతంత్ర) నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగారు. ప్రభుత్వ కోటానుంచి స్కూటర్లు ఏ ప్రాతిపదికమీద కేటాయింపబడుతూ ఉన్నదీ తెలుసుకొనగోరుతున్నానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వానికి లభించే కోటానుబట్టి, దరఖాస్తుదారుల అవసరాలనుబట్టి ప్రాధాన్య క్రమంలో స్కూటర్లు కేటాయించబడుతున్నవని వివరించారు.

విశాఖవద్ద ఫ్లోటింగ్ క్రేన్ల ఫ్యాక్టరీ

హైదరాబాద్, మార్చి 7: డచ్ ప్రభుత్వ ఆర్థిక, సాంకేతిక సహాయంతో విశాఖపట్టణం వద్ద రెండుకోట్ల రూపాయల పెట్టుబడి మీద 'ఫ్లోటింగ్ క్రేన్ల'ను ఉత్పత్తిచేయు ఫ్యాక్టరీ ఒకటి నిర్మించబడనున్నదనీ, యీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ఆమోదం నిమిత్తం ఢిల్లీకి పంపబడినవనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడుశాసనసభలో కాంగ్రెసుసభ్యుడు శ్రీ బి. నిరంజనరావుకు సమాధానంగా తెలియచేశారు.

జిల్లాఅభివృద్ధిబోర్డుల, పరిషత్తుల మధ్య సమన్వయం మృగ్యం

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యుల విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 7 : జిల్లా అభివృద్ధి బోర్డులు, జిల్లా పరిషత్తుల మధ్య సమన్వయ, సహకారాలు మృగ్యంగా ఉన్నాయనీ, ఈ బోర్డులు సాధించుతున్న ప్రగతి శూన్యమనీ, ఇవి పరిషత్తులకు గుదిబండలుగా తయారవుతున్నవని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు విమర్శించారు.

శ్రీయుతులు ఏ. మాధవరావు, జి. శివయ్య జిల్లా అభివృద్ధి బోర్డుల గురించి వ్రాసిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవి వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధనకు ఏర్పరచ బడినవనీ, గత సంవత్సరం నుంచి పని చేస్తున్నాయనీ, ఇవి సాధించే ప్రగతిని బట్టి వీని నిర్వహణ విధానంలో ముందుముందు మార్పులు చేయవచ్చునని సూచించారు.

జిల్లా పరిషత్తుల స్థాయిలోను, పంచాయతీ సమితుల స్థాయిలోను, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయనీ, వీనితోపాటు జిల్లా అభివృద్ధి బోర్డులు కూడా పనిచేస్తున్నవని, ఈ మూడు ప్రస్తుతం యిచ్చే ఆర్థిక సహాయం ఆధారంగానే పని చేస్తున్నప్పుడు వీని కార్యక్రమాల మధ్య సమన్వయ సహకారాలు ఏ విధంగా ఉన్నాయని శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు ప్రశ్నించగా, ఈ బోర్డులు పనిచేస్తున్న తీరుపై 'అవాల్యుయేషన్' నివేదికలు లభ్యమైన తర్వాత అన్ని అంశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నివేదికలు ఈ ఏడాది మధ్యలో ప్రభుత్వానికి చేరగలవని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ రత్నసభాపతి, జిల్లాఅభివృద్ధిబోర్డులు, జిల్లా పరిషత్తుల కార్యక్రమాలను శాసనసభ్యులు, ఎం ఎల్ సి లు తెలుసుకోవలసిన అవసరం లేదా అని ప్రశ్నించారు.

జిల్లా అభివృద్ధి బోర్డుల కార్యక్రమాలను పరిషత్తుల సర్వసభ్య సమావేశంలో చర్చించవచ్చును. పరిషత్తులు తమ అభిప్రాయాలను, సలహాలను అభివృద్ధి బోర్డులకు తెలియజేయవచ్చును.

విషయంతెలిస్తేగదా విచారణ

ప్రశ్న : అభివృద్ధి బోర్డుల కార్యకలాపాలు తెలుస్తేకదా ? వానిని జిల్లా పరిషత్తులు సమీక్షించేది ? చర్చించేది ?

తెలంగాణా పీపుల్సు కన్వెన్షన్ సన్నాహకవర్గ సభ్యులు

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణా పీపుల్స్ కన్వెన్షన్‌కు యీ క్రిందివారు లాల్కా (మిగతా 3 పేజీలో)

రష్యా, చైనా సరిహద్దు పొడవునా పెకింగ్ సాయుధబలాల సర్వసన్నద్ధత

హాంకాంగ్, మార్చి 7: చైనా—సోవియెట్ సరిహద్దు 4000 మైళ్ళు పొడవునా, కోస్తా ప్రాంతాలలో చైనా సాయుధ బలాలను సర్వసన్నద్ధం చేస్తూ ఉత్తర్వు చేసారు. గత ఆదివారంనాడు మంచూరియాలో చైనా, సోవియెట్ సాయుధ బలాలమధ్య ఘర్షణ జరిగిన తరువాత ఈచర్య తీసుకున్నట్లు 'పెకింగ్ రేడియో ప్రకటించింది.

మావో ఆదేశానుసారం, దండయాత్ర తలపెట్టిన వారిని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టి వేయగలమని, దండయాత్రను త్రిప్పికొట్టగలమని పెకింగ్ రేడియో పేర్కొన్నది. చైనా విమోచనసైన్యం కళ్ళలో ఒత్తులు వేసుకుని దేశ భద్రతను పరిరక్షించడానికి దీక్ష వహించి ఉన్నదని పెకింగ్ రేడియో పేర్కొన్నది.

ప్రదర్శనల ఉధృతం తగ్గుదల

పెకింగ్‌లోని సోవియెట్ రాయబార కార్యాలయం ఎదుట, నాలుగు రోజులుగాసాగిన ప్రదర్శనల ఉధృతంతగ్గి క్రమంగా ప్రశాంతి నెలకొన్నది.

విద్యుచ్ఛక్తి బోర్డుకు ముల్కీరూల్సు వర్తించవు

హైకోర్టు డివిజన్‌బెంచి నిర్ణయం: న్యాయమూర్తి కుప్పుస్వామి తీర్పు ఖాయం

హైదరాబాదు, మార్చి 7: విద్యుచ్ఛక్తిబోర్డు లోకల్‌అథారిటీకాని లేక ప్రభుత్వ ఏజెంటుకాని కాదనీ, అది హేతుపుగా ప్రభుత్వ ఉద్యోగ చట్ట (నివాసార్హతల) నిబంధనలు యీ బోర్డు ఉద్యోగులకు వర్తించవని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తీర్పునిచ్చింది.

ప్రభుత్వ చట్ట ఉద్యోగ నిబంధనలు విద్యుచ్ఛక్తి బోర్డుకు వర్తించనేరవని లోగడ న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి యిచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావుగార్లు నేడు ఖాయం చేశారు.

న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి తీర్పుపై అపీలు వచ్చినది. ప్రభుత్వ ఉద్యోగ చట్ట నిబంధనలను విద్యుచ్ఛక్తి బోర్డుకు కూడా వర్తింపచేయవలెనని కోరుతూ ఒక రిట్ పిటిషన్ కూడ దాఖలు చేయబడినది.

15 ఏళ్ళనుండి తెలంగాణాలో నివసిస్తున్నవారినుండి జూనియర్ ఇంజనీరు (విద్యుచ్ఛక్తి) ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవని, విద్యుచ్ఛక్తి బోర్డు చేసిన ప్రకటన చట్టవిరుద్ధమని తీర్మానించవలసినదిగా కోరుతూ కొందరు మొదటి తరగతి ఇంజనీరింగు పట్టభద్రులు ఒక రిట్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగ చట్ట నియమ నిబంధనలు విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగాలకు వర్తించవని కూడా వారు పేర్కొన్నారు. న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి యీ రిట్‌పిటిషన్‌ను ప్రవేశపెట్ట నున్నారు. అపీలు దాఖలు చేయబడినది.

మహబూబ్ నగర్ జిల్లాలో విద్యుచ్ఛక్తి బోర్డులో అప్పర్ డివిజన్‌గుమాస్తాగాపనిచేయుచున్న మరొక వ్యక్తి తనను అకౌంటెంట్ పదవి నుండి క్రిందకు పంపడాన్ని సవాలు చేస్తూ మరొక రిట్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. విద్యుచ్ఛక్తిబోర్డు ఉద్యోగాలకు కూడా ముల్కీ నిబంధనలు వర్తిస్తవి కనుక, తెలంగాణా ఉద్యోగాలలో యితరులను నియమించ వద్దని దరఖాస్తుదారుని వాదం. ఖాళీ లేకపోవడం వల్ల యితడు క్రిందకు పంపబడ్డాడు.

రాజ్యాంగచట్ట 12, 16 నిబంధనలను, ప్రభుత్వ ఉద్యోగ చట్టం 3 వ విభాగాన్ని ప్రస్తావిస్తూ, న్యాయమూర్తులు యిలా అన్నారు:

"ఉద్యోగ అభ్యర్థులకు వసతి అర్హతను నిర్ణయించే అధికారం పార్లమెంటు కేంద్ర ప్రభుత్వానికి మొత్తం మూడు రకాల అధికారాలలోనూ రెంటింటి విషయంలో మాత్రమే యిచ్చింది.

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రింద ఏ సబార్డినేటు ఉద్యోగానికైనా లేక పదవికైనా లేక కేంద్ర పాలిత ప్రాంత పరిపాలకుల క్రిందనున్న ఉద్యోగాలను, 2. కంటోన్మెంటు బోర్డు కంటే భిన్నమైన లోకల్ అథారిటీ క్రింద సర్వీసు, లేక పోస్టులు.

వదిలిపెట్టబడిన యితర అథారిటీ మూడవ రకం. రాష్ట్ర, లేక, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన యితర అథారిటీల విషయంలో బుద్ధిపూర్వకంగా గాని, లేక మరో విధంగాగానీ పార్లమెంటు ఎట్టి ఏర్పాటు చేయలేద.

రాజ్యాంగచట్ట 16 (3) కు సంబంధించి లోకల్ అథారిటీ, యితర అథారిటీల ప్రతిపత్తి నివ్వడం రాజ్యాంగచట్ట ఆశయ మను వాదాన్ని పరామర్శిస్తూ న్యాయమూర్తులు యిలా అన్నారు:

"ఈ వాదాన్ని మేము అంగీకరించజాలకున్నాము. అవి రెండు నిర్దిష్ట, విభిన్న మూలలో వాడబడినవి. ఒకే అర్థాన్ని అభివ్యక్తం చేయుడానికి రాజ్యాంగచట్ట నిర్మాతలు కాని లేక పార్లమెంటు గాని, రెండు వేర్వేరు పదాలను ఉపయోగించారని అనుకొనడానికి తగిన ఆధారమేదీ లేదు. అలా అనుకోవడానికి వీలు లేదు.

ప్రభుత్వ అనుమతితో విద్యుచ్ఛక్తి బోర్డు అప్పులు తీసుకున్నంత మాత్రంచేతగానీ, గత ఆర్థిక సంవత్సరం జమా ఖర్చుల లెక్కలను విద్యుచ్ఛక్తి బోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించ వలసి యుండటం చేతగాని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశసూచనలను విద్యుచ్ఛక్తి బోర్డు విధిగా పాటించవలసి యుండటం చేతగాని, లేక యీ అన్ని కారణాలను పురస్కరించుకుని కాని, విద్యుచ్ఛక్తి బోర్డును 'లోకల్ అథారిటీ'గా, భావించడానికి వీలులేదు.

ప్రత్యేక చట్టసమ్మత సంస్థీతి గల సంస్థను ఆ సంస్థ ఏదోవిధమైన ప్రభుత్వ కంట్రోలుకు లోబడి యున్నంత మాత్రాన ప్రభుత్వ ఏజన్సీగా భావించడానికి వీలు లేదు.

'విద్యుచ్ఛక్తి బోర్డు లోకల్ కాదన్న డానికి మే మేమాత్రమూ యుంచడం లేదు. కనుక యీ బోర్డు ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ చట్ట నిబంధనలు వర్తించవు."

రిట్ అపీలు, రిట్ పిటిషన్ రెండూ వేయబడినవి.



ఇంటర్ చేంజిబుల్
గ్లాస్ వాన్
హైపోడెర్మిక్ సిరెంజి
ప్రపంచమంతటా ఎగుమతి జరుగుతున్నది
హిందూస్తాన్ సిరింజెస్ (ప్రై) లి.,
44 ఇండస్ట్రియల్ ఏరియా, ఫరిదాబాద్ హర్యానా

గొప్ప
తగ్గింపు
అమ్మకము!
10% నుంచి 25% వరకు ఆదాపొందండి
మార్చి 15 వరకు మాత్రమే.
సిల్కు చీరలు
కాంచీపురం, బెనారస్ ఇంకా ఇతర రకాలు.
పి. బి. లక్ష్మణ సా అండ్ బ్రదర్స్,
సాగర్ పర్కు ... మద్రాసు—17. ఫోన్: 443435
త్వరపడండి. ఉత్తమమైనవాటిని ఎన్నుకోనండి.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ ప్రింటింగు టెండరు నోటీసు

1969—70 సం.కు శ్రీకాకుళం జిల్లా పరిషత్తునకు అవసరమైన అచ్చుపనులు చేయుటకు సీలువేసిన టెండర్లు తే 21.3.69ది సాయంకాలము నాలుగుగంటల వరకు తీసుకొనబడును. టెండర్లు కాగితాలు, స్వయముగాగాని, పోస్టు ద్వారాగాని జిల్లాపరిషత్ కార్యదర్శి వారికి పంపుకోవచ్చును. అదే తేదీ సాయంకాలము 4—30 గంటలకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల ఎదుట సదరు టెండర్లు శ్రీ సెక్రటరీ వారో లేక వారిచే క్రమమైన అధికారము పొందిన వారిచే శ్రీ అధ్యక్షుల వారి సమక్షమందు తెరువబడును. టెండరు ధరావత్తు రు 50—లు (అక్షరముల యాభై రూపాయలు) శ్రీకాకుళం జిల్లా పరిషత్ "జనరల్‌ఫండ్సు" నిధికి చలానా కట్టి టెండరుతో జతపర్చనిచో టెండర్లు అంగీకరించబడవు. అచ్చు టెండరు ఫారము మరియు టెండరు షరతులు జిల్లాపరిషత్ "జనరల్ ఫండ్సు"నకు రు 2— (అక్షరముల రెండు రూపాయలు) చలానా కట్టి ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. కావలసిన వారికి పోస్టు ద్వారా పంపబడును

(Sd) C. ARJUNA RAO
Asst. Collector & Secretary.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు టెండరు నోటీసు

పోర్టు ఏరియాలో 40 ఎం. ఎం. నుంచి 50 ఎం. ఎం. గ్రానైట్ మెటల్ జాలును బి. బి. లైన్సుకు ఏర్పాటు చేయుటకొరకు అనుభవము గల కాంట్రాక్టరులనుంచి నిర్ణీత ఫారములో సీలు టెండరులు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు చీఫ్ ఇంజనీరు గారిచే 25.3.69 మధ్యాహ్నం 3 గం. వరకు తీసుకోబడును. టెండర్లు అదే రోజున 3-05 గం కు టెండరు కమిటీచే అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లను పొందుటకు టెండరు ఫారముల సెట్టు 1 కి రు. 15 (పదిహేను రూపాయల వంతున) నగదుగా ఆఫీసు రోజులలో ఫైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అక్కౌంట్సు ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వద్ద చెల్లించి సదరు ఫారములు పొందవచ్చును. రసీదు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు చీఫ్ ఇంజనీరుకు టెండరు ఫారముల నిమిత్తం పెట్టుకునే అప్లికేషనుకు జతపరచవలెను

టెండరు పెట్టదలచినవారు గత ... సం. లో రు. 1,76,000 కు తక్కువ కాకుండా ఇటువంటి పనులు చేసినట్లు రుజువుగా టెండరు ఫారముల కొరకు పెట్టుకునే దరఖాస్తుతో జతపరచవలెను. లేనిచో టెండరు ఫారములు జారీ చేయబడవు

టెండరు ఫారములు పోస్టు ద్వారా కావలసినవారు పోస్టేజీ ప్యాకింగు వారీ ఖర్చులకుగాను పొందవచ్చును. రు. 15 — లకే పొందవచ్చును.

ఎస్టిమేటు విలువ: రు. 1 76,452

(సం) ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీర్.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసు పంచాయతీరాజ్ రోడ్స్ & బిల్డింగ్సు శ్రీకాకుళం

చిట్ టెండరు నోటీసు

నెం 12/68—69 తా 25—2—69

శ్రీకాకుళం జిల్లాలో గవర్నమెంటుబోర్డ్లకు 69—70 సం.లకు, మెటలు సప్లై పనులకు, డివిజన్లు మెంటు పనులలో సీలు వేసిన టెండర్లు (శ్రీకాకుళం రోడ్సు అండ్ బిల్డింగ్స్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో ది 21—3—69 న శుక్రవారము మధ్యాహ్నము 3 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు అదే దినము గం 3—15 ని లకు తెరువబడును

పనియొక్క వివరములు ధరావత్తుసొమ్ము టెండరు ఫారముల ఖరీదు మొదలగు వివరములు డివిజను, సబ్ డివిజను, సెక్షను ఆఫీసులలోని నోటీసు బోర్డులందు చూచి తెలుసుకొనవలెను

టెండరు ఫారములు నోటీసులో వుదహరించిన ప్రకారము శ్రీకాకుళం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర "3 అడర్ రెమిటెన్సు" పద్దునకు కట్టిన చలానా జతపరుస్తూ పెట్టు దరఖాస్తుమీద ఆఫీసు పని దినముల కాలములో 14—3—69 నుండి 18—3—69 సాయంకాలము 5 గంటల వరకు శ్రీకాకుళం రోడ్సు అండ్ బిల్డింగ్సు డివిజను ఆఫీసులో పొందవచ్చును ఎవరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు పద్యాల కొరకు దరఖాస్తులు 18—3—69తేది సాయంకాలము 5గంటల వరకు మాత్రము తీసుకొనబడును

ప్రతి పని కెదురుగా పుదహరించినట్టి టెండరుతో కట్టవలసిన ధరావత్తు సొమ్ము "డిపాజిట్సు సి జిట్లు పద్దునకు శ్రీకాకుళం రోడ్సు మరియు బిల్డింగ్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర గవర్నమెంటు ట్రెజరీలో జమకట్టి సదరు చలానా మాత్రమే ప్రతి టెండరునకు జతపర్చవలయును. ధరావత్తు సొమ్ము రొక్కముగాగాని, ఏ యితర బాండ్లు రూపముగాగాని అంగీకరించబడదు

ఎప్రూవ్‌డ్ కాంట్రాక్టర్లు పద్ధతిని పనులు జరిగొంబడును. టెండరు ఫలితములన్నియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి సర్వహక్కులు.

హెచ్ రాఘవేంద్రరావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రోడ్సు అండ్ బిల్డింగ్సు, శ్రీకాకుళం.

శ్రీ కీలక నామ సంవత్సర
ఫాల్గుణ బహుళ విదియ
1969 మార్చి 8 శనివారం
... 8-21
... 10-15
... 3—34 ... 5—5

యోగసిద్ధికి ముఖ్యకీలకం

హృదయ కేంద్రం అంతర్ముఖంగా దాని వెనుకనుండే చైత్యపురుషుని వైపునకూ, బుద్ధి కేంద్రాలు ఊర్ధ్వముఖముగా వాటి పైన ఉండే దివ్య చేతన వైపునకూ ఉన్మీలనం చెందడమే సాధనలో ముఖ్యముగా జరగవలసినది. ఇట్టి ఉన్మీలనం ద్వారా చైత్య పురుషునకూ దివ్య చేతనకూ నడుమ అనుబంధ మేర్పాటు కావడమనేదే యోగసిద్ధికి ముఖ్య కీలకం.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 8, శనివారం

విద్యాభివృద్ధికి నూతన కార్యక్రమాలు

విద్యా ప్రమాణాల అభివృద్ధి కొరకై, వచ్చే విద్యా సంవత్సరం నుంచి క్రొత్త కార్యక్రమాలనుకొన్నింటిని విద్యాలయములలో ప్రవేశపెట్ట నున్నట్లు కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్ వి. రావు మొన్న న్యూఢిల్లీలో, విద్యా పరిశోధనకూ, శిక్షణకూ సంబంధించిన జాతీయ కౌన్సిల్‌లో విద్యా విస్తరణ పథకాలయందు శిక్షణ పొందుతున్నవారికి శిక్షణ ముగిసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఎఱింగించారు.

డాక్టరు రావు ఈ సందర్భంలో వివిధ సాంఘికసంక్షేమ కార్యక్రమాలలో విద్యార్థులనూ, ఉపాధ్యాయులనూ పాల్గొనేటట్లు చేయ దలచడాన్ని గురించి ప్రస్తావించడాన్ని బట్టి, ఈ నూతన కార్యక్రమాలు విద్యాలయాల ఆవరణ లోపల గాక వాటికి వెలుపల అమలుజరపబడేవిగా వుండగలవనేది సుస్పష్టమే. చుట్టు పట్ల గల ప్రజా జీవనంలో వారినిపాల్గొనేటట్లు చెయ్యడం దీని ప్రధాన లక్ష్యం. నిజానికి ఇది కూడా అనుభవ పూర్వకంగా విజ్ఞానసంపదను పెంపొందించుకోవడమే కదా.

విద్యాలయాల ఆవరణలో, పాఠ్య ప్రణాళికకు సంబంధించి, పుస్తకాలద్వారా సంపాదించే విజ్ఞానం ఒక రకం. అది కూడా కావలసినదే. విద్యార్థులకు అది తక్కగా ఒంట పట్టేటట్టు చెయ్యాలంటే, విద్యాలయాలలోశిక్షణ సౌకర్యాలనుఎంతగానో మెరుగు పరచవలసిన అవసర మున్నది. సుశిక్షితులైన ఉపాధ్యాయులకు తగిన వేతనాలతో తగినంత మందిని నియోగించడం మొదలుకొని, క్రమ శిక్షణతో విద్యార్థులు వారికడ విద్యాభ్యాస మొనరించే పరిస్థితులను కల్గించడం వరకూ గల ఈ సమస్య పరిష్కార విధానం ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయుదగినది కాదు.

కాని, విద్యా ప్రమాణాల అభివృద్ధి అంటే కేవలం పుస్తక జ్ఞానాన్ని పటిష్ఠం చెయ్యడమే కాదు. పుస్తక జ్ఞానంతోపాటు లోకానుభవం పెంపొందడం కూడా అత్యంతావశ్యకం. పుస్తకాలుచదివి తెలుసుకునే దానికి కంటితో ప్రత్యక్షంగా చూచి గ్రహించేదీ, చేతితో స్వయంగా చేసి నేర్చుకొనేదీ తోడు కావాలి. వీటి కన్నిటికీ తగిన అవకాశాలను విద్యాభ్యాస సందర్భంలో విద్యార్థులకు కల్పించడమే అత్యవసరంగా జరగ వలసి వున్నది.

చుట్టు పట్ల గల ప్రజాజీవన సమస్యలతో పెనవేసుకొని, వారి కష్ట సుఖాలలో తాము కూడ పాల్గొంటూ విద్యార్థులు ఆ సమస్యల పరిష్కారానికి తాము కూడా ఎడనెడ పాటు పడుతూ వుండే యెడల, అది కూడా వారి విజ్ఞానానుభవ సంపదను బాగుగా వృద్ధి పొందించేదే అవుతుంది. విద్యాభ్యాసం ముగిసినపిమ్మట వారు పనిచేయ వలసి వచ్చేది కూడా ఆ జీవన రంగంలోనే కనుక, దాని ప్రత్యక్షానుభవం విద్యార్థి దశలో వారికి అలవడేటట్టు చెయ్యడం కూడా అత్యంతావశ్యకమే.

విస్తరణ కార్యక్రమాలనేవి ఇందుకొరకే ఉద్దిష్టమైనవి. విద్యార్థుల విజ్ఞాన సముపార్జన కీవి మరింత దోహదంచేసేవేకాని, అంతరాయంగా పరిణమించేవికావు. అలా అంతరాయంగా పరిణమించకుండే పద్ధతిలోనే వీటిని రూపొందించవలసి వుంటుంది. విద్యాలయాలలో చదువుకునే చదువుకూ, విద్యాలయాల వెలుపల వివిధ కార్యక్రమాల ద్వారా నేర్చుకొనేదానికీ ఈ సమన్వయాన్ని సాధించేపద్ధతిలోనే, విద్యా ప్రమాణాల అభివృద్ధి కృషి కొనసాగడం అవసరం.

విద్యారంగంలో, పరిశోధనలకూ, ఆ పరిశోధనల ఫలితాలను అమలు జరపడానికై సుశిక్షితులైన ఉపాధ్యాయులను తయారు చెయ్యడానికి గల ప్రాముఖ్యాన్ని ఈ సందర్భంలో విస్మరించడానికి వీలు లేదు. వెనుకటి అనుభవాలను సద్వినియోగ మొనర్చుకొంటూ నూతన ప్రయోగాల ద్వారా విద్యా ప్రమాణాల అభివృద్ధికి నిరంతరమూ కృషి చేయు గలుగుతూ వుండేదే విద్యారంగంలో నిజమైన పరిశోధన. కేంద్ర విద్యా మంత్రి ప్రస్తావించిన నూతన కార్యక్రమాలు ఈ అభివృద్ధి సాధనకు చక్కని ఉపకరణములుగా రూపొంద గలుగుటయే కావలసినది.

ఆంధ్ర రేవుల అభివృద్ధి

ఇటు నెల్లూరు జిల్లా నుంచి అటు శ్రీకాకుళం జిల్లా వరకూ ఆంధ్రప్రదేశ్ కోస్తాలో ఎన్నో రేవులు నావల రాకపోకలకు అనుకూలంగా అభివృద్ధి చేయ తగినవి వున్నవి. ఒక్క విశాఖపట్టణం తప్ప భారత దేశం తూర్పు కోస్తాలో మద్రాసు తరువాత ఆధునిక వసతులు గల రేవులే లేవు. అందువల్ల కోస్తా నౌకావ్యాపారాభివృద్ధికి అవకాశం లేక సరుకుల రవాణాకు ఎక్కువగా రైళ్లమీద, లారీలమీదా ఆధార పడవలసి వస్తున్నది. ఇంత రైళ్లు ఏవారూ ఎను ఏర్పాటు చేసినా రద్దీ తగ్గడం లేదు. వీటిదృష్ట్యా తూర్పు కోస్తా ప్రాంతంలోని కృష్ణపట్నం, ఓడరేవు, మచిలీపట్నం, కాకినాడ, భీమునిపట్నం మొదలైన రేవులను మధ్య రకం నౌకల రాక పోకలకు వీలుగావృద్ధి చేయడం అవసరంగా కన్పిస్తున్నది.

చిన్న రేవుల అభివృద్ధి విషయమై విచారణకు, పథకాలను రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం సిఫార్సుల మేరకు అయినా ఇంత వరకూ చర్యలు తీసుకో లేదు. బందరు రేవు అభివృద్ధి విషయంలో ఇంత వరకూ తీసుకున్న చర్యలు చెప్పుకో తగినట్టు లేవు. అయినా మధ్య రకం నౌకల రాక పోకలకు పూర్వంకంటె ఇప్పుడు ఎక్కువ వసతి వుంది. అలాగే కృష్ణపట్నం రేవు కూడా కోస్తా నౌకా వ్యాపారానికి ఉపయోగ పడుతుంది.

బుధవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర చిన్న రేవుల బోర్డు బందరు, కృష్ణపట్నం రేవుల ద్వారా ఎరువుల దిగుమతికి సత్వరచర్యలు తీసుకోవలసిందిగా ఆహారకార్పొరేషన్‌ను అర్థిస్తూ చేసిన తీర్మానాన్ని ఎరువుల కార్పొరేషన్ కూడా సానుభూతితో శ్రద్ధగా పరిశీలించ గలదని ఆశిస్తున్నాము. ఎరువుల దిగుమతులతో పాటు రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న ఆహార ధాన్యం ఎగుమతులకుకూడా ఈ రేవులను వినియోగించవచ్చును.

కోస్తా— నౌకావ్యాపారం వృద్ధి వల్ల సరకుల రవాణాలో తరుచు ఏర్పడు తున్న ప్రతిష్టంభనను చాలా వరకు నివారించ వీలవుతుంది.—నౌకా నిర్మాణ పరిశ్రమ విస్తరణకు అవకాశం వుంటుంది. మన కోస్తా ప్రాంతాన్ని పూర్తిగా వినియోగించు కునేందుకు ఒక సమగ్రమైన పథకాన్ని తయారు చేసికోవలసివుంది. ఇటీవలనే పశ్చిమ తీరంలో క్రొత్త రేవుల నిర్మాణానికీ, ఉపయోగంలోవున్న రేవుల అభివృద్ధికీ కేంద్రప్రభుత్వం చర్యలుతీసుకుంటున్నది. తూర్పు కోస్తాలో కూడా మద్రాసు, కొచ్చిన్‌ల మధ్య కూడా రేవులను అభివృద్ధి చేయ దానికి కేంద్రప్రభుత్వము శ్రద్ధగా పని చేస్తూవుంది.

మద్రాసు— విశాఖపట్టణం మధ్య కూడా కనీసం మూడురేవుల నైనా అభివృద్ధి చేయడంఅవసరం. కాకినాడ రేవు అభివృద్ధి గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కాలంగానో కేంద్రాన్ని కోరుతూ వుంది. శ్రీ కొత్త రఘురామయ్య నౌకాశాఖ మంత్రిగా వుంటున్నారు గనుక, ఆంధ్రరేవుల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడంజరుగుతుందని, నాల్గవ ప్రణాళికలో ఈ రేవుల అభివృద్ధికి ఇతోధికంగా నిధులు కేటాయింపగలరని ఆశింపవచ్చు.

52 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి

న్యూఢిల్లీ, మార్చి 7: 1969—70లో 52 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోదలచినట్లు ఆహార వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నేడు రాజ్యసభలో శ్రీ నందకిశోర్ భట్‌కు తెలిపారు.

శ్రీ సూరజ్ ప్రసాద్‌కు ఆయన లిఖిత పూర్వకంగా సమాధానం ఇస్తూ 1969 ఫిబ్రవరి 1 నాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద 40 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వలున్నవని ఆయన చెప్పారు.

శ్రీ సూరజ్ ప్రసాద్ మరొక ప్రశ్నకు రేడియో, సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీ గుజ్రాల్ సమాధానం ఇస్తూ వచ్చే ఏప్రిల్ 1 నుంచి ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం నుంచి కూడా వాణిజ్య ప్రకటనలు ప్రారంభం కాగలవని అన్నారు

బొంబాయి—పూనా—నాగపూర్ రేడియో కేంద్రాలలో ఈ వాణిజ్య ప్రసారాల వల్ల 1967 నవంబరు నుంచి 1968 సెప్టెంబర్ వరకు రు 33,10,301ల నికర లాభం వచ్చిందని, ఢిల్లీ కేంద్రం వల్ల రు 40 లక్షల ఆదాయం రావచ్చునని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

కాంగ్రెస్ దశసూత్ర ఆర్థిక కార్యక్రమం అమలుకు చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 7 ఫరీదాబాద్‌లో కాంగ్రెస్ మహాసభ ప్రారంభం కావడానికి ముందు తమ కార్యక్రమం నిర్ణయించుకునే నిమిత్తం కాంగ్రెస్ సోషలిస్టు సమితి తన సభ్యుల సమావేశాన్ని ఏప్రిల్ ఏడ తేదీన ఏర్పాటు చేయున్నది. 1967 ఏప్రిల్‌లో ఎ ఐ సి. సి. ఆమోదించిన దశసూత్ర ఆర్థిక కార్యక్రమాన్ని త్వరిత గతిని అమలు జరిపే విషయమై సోషలిస్టు సమితి సభ్యులు పట్టు బడతారు

నిన్న జరిగిన సారూప్య సంఘం సమావేశానికి శ్రీ కె డి మాలవ్యా శ్రీ హెచ్.డి. మాలవ్యా, శ్రీమతి ... మోహన్ ధారియా, చంద్రశేఖర్ ... శ్రీ ఎ.కె సిన్హా హాజరయ్యారు

సైగాన్‌కు అమెరికా రక్షణమంత్రి రాక

సైగాన్, మార్చి 7: అమెరికా రక్షణ మంత్రి మెల్విన్ లెయిర్డు నిన్న సైగాన్ చేరుకోగానే, ఇటీవల వియత్‌కాంగ్ దళాలు విచక్షణ లేకుండా కాల్పులు సాగించడం ఇటీవల అమెరికా ఉత్తర వియత్నాముల మధ్య కుదిరిన అవగాహనకు విఘాతమని ప్రకటించారు. పారిస్ సమావేశంలో సాధించినది ఏమయినా ఉన్నప్పటికీ ఈ కాల్పులవల్ల విచ్ఛిన్నం కాగలదని హెచ్చరిక చేశారు.

దీనవలన పారిస్ చర్చలు నిలుపుదల కావడానికి దారితీయవచ్చునని అన్నారు.

ప్రజా స్వామ్య పరమార్థం

శ్రీ ఎం. కె. గాంధీ

సర్వోదయ (శ్రేయస్సాధన) కొరకు ప్రజలలోని అన్ని వర్గాలవారి శారీరక, ఆర్థిక, మానసిక శక్తులను వినియోగించు ఒక కళ, విజ్ఞానమే సారతః ప్రజాస్వామ్యము.

నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రతివ్యక్తికీ, స్త్రీ గాని, పురుషుడు గాని, స్వయంగా ఆలోచించగల శక్తిని తగు పద్ధతుల ద్వారా బోధించి, అలవడ చేయాలి. అప్పటికైన ఇలా విప్లవాన్ని సాధించడం యెట్లా అన్నది నాకు తెలియదు. అన్ని పరిస్థితులలో విష యంలో పెరిగే ఇలా సౌందర్యంగా కనీసం ఇంట గెలిచి రచ్చ గెలవాలని సూత్రం తెలుసును. దేశంలోని ప్రతివ్యక్తీ ఆ దేశపు సమస్త ప్రజలయొక్క వివిధ ప్రయోజనములకు, ఆకాంక్షలకు ప్రతినిధ్యం వహిస్తున్నా ఉన్నది ప్రజాస్వామ్య తంత్రసారం. అయితే, అది విశిష్ట ప్రత్యేక ప్రయోజనములు కాదు. వాస్తవానికి కాదనుకొనాడదు కూడా. కాని, అట్టి ప్రత్యేక ప్రాతినిధ్యం అవసరముండకూడని లేదడం గుణం కాదు. దోషమే. అది అసమగ్రతకు, అసంపూర్ణతకు సూచకం.

భారత ప్రజాస్వామ్యంలో గ్రామం ఏక మైన కేంద్ర బిందువు. కేంద్రంలో 20 మంది కూర్చొని నిర్ణయించేది నిజమైన ప్రజాస్వామ్యం కాదు. ప్రతి గ్రామంలోని ప్రజలు దానిని తామే పునాదులనుండి కట్టుకు రావాలి. ప్రజాస్వామ్యంలో పిరికితనానికి తావు లేదు. తమకు ఏలాటి సంస్కరణలు కావాలి లేదా వలదని, ప్రత్యేక అమలు ... అని వారు కోరుకుంటే, వారి ప్రతినిధులు సమర్థనను (సాధికారిక శక్తి,ముఖ్యా), వైభవం ఏర్పాటు చేసే వారి అవసరాలు తీర్చాలని వారి. ప్రజాసాహిత్య దృక్పథం యొంత సుముఖంగా వుంటు కార్యసిద్ధి అంత సులభం.

గెలుపోటములు

ఒరుల ధన ప్రాణ ప్రియములకు హాని కలుగకుండా ఏ వ్యక్తి కా వ్యక్తి స్వేచ్ఛగా స్వయం పాలన గల్గడమే ప్రజాస్వామ్యానికి ఆ ... గెలుపు. దండనలు, శాసనముల ద్వారా ప్రజలను నీతిపరులను, ధర్మపరాయణులను చెయ్యలేము. సమాజంలోని అల్పులు ఉన్నతుల ఔదార్యాలతో పూర్తి తాదాత్మ్యాన్ని సాధించగలిగి, వారికంటే సంతృప్తులుగా సుఖతరంగా జీవించగలరని కూడ నమ్మి దీక్ష వహించి ఆ స్వామి కై నిశ్చలంగా కృషిచేస్తున్నారో ప్రజాస్వామ్య వాదులని చెప్పుకోదగినవాడు అతడు మాత్రమే యోగ్యుడని నా విశ్వాసం.

సహజంగా ప్రజాస్వామిక వాది, యేపని కైనా క్రమశిక్షణ పుట్టుకతో వచ్చింది. దైవి కములు, మానుషములు నైన సమస్త విధులకు, శాసనములకు ఎదురు చెప్పకుండా విధేయుడై ఆచరించడానికి ప్రజాస్వామ్యం వానికి సహజంగా అలవడుతుంది. అతడు మంచికి చెడుకు ఎప్పుడూ వెనుకాడడు. ప్రజా స్వామ్యాన్ని సేవించవలెనని ఎవరు ఆశిస్తున్నారో, వారు మునుముందుగా ఇలా గెలుపోటముల పరీక్షకు నిలువగలిగివారు లేదా ఏ భావాలు పారలేని విషయాలు, కావున ఎక్కువ పక్షపాతం లేని వారే. ఇలా సమస్త వర్గాల విశ్వాసం కావాలి.

ప్రజాసేవ. రాజకీయాధికారం

ప్రజాసేవకులకు రాజకీయాధికారం అవసరమని యిప్పటికి కొన్ని సార్లు చెప్పాను. అంతేకాక, తాము చేయు సేవకు అధికార పదవులకు యోగ్యత కలుగుతుంది. వారితో నిరంతర సంపాదం ఉండడం ప్రజలకు చాలా అవసరం. అట్టివారిని దేశ్యమీద నిక్కింపచ వచ్చును. ప్రజలు తమకు గల శక్తిని గురించి, దానిని తెలిపినా, సక్రమ పద్ధతులలో వినియోగించుకోగలిగితే పరిస్థితులు అన్నీ వాటంతట అవి క్రమంగా చక్కబడతవి.

ఏమైనా ఆపదలు, పొరపాట్లు జరిగితే, కర్తవ్యంగా భావించి, ప్రజాస్వామ్యంలో ప్రజలు అంతటితో తృప్తి పడరు. కాదు, కూడా ఉదయకుంటే ప్రభుత్వాన్ని అధికారం విడిచి తొలగించుమంటారు. అంతరాని, అంటరానితనం, ఉద్యోగాలు, ప్రభుత్వాలు, పన్నెండు లక్షల వారికి కావలసిన అభివృద్ధి నిరంతరం కలిగించి ప్రజలు నదీ జలాల విషయంలో సైనికులు సేవలు ప్రత్యేకం కాదు. మానవ సేవా ... జరిపే ...

అధికార లాభాల సిద్ధాంతాన్ని తిరస్కరించాలి ఆర్థిక సంస్థలను తిర్గవెనాలి. దాని పలం కారణం. ఆ పద్ధతి పరిరక్షణ ప్రజలు దక్కించి ... పరిపాలనకు పెట్టిం కట్టడమే కారణం. అల్పసంఖ్యాకు వారు ... పన్నెండు తక్కువ మంది ... సత్యాగ్రహాల ... అల్పసంఖ్యాక వర్గీయులు అభిప్రాయభేదం, ఇలా వారు కె ... నదీజలాల ... అల్పసంఖ్యాక వర్గాలవారి గోడు పట్టించుకునే ... కష్టనష్టాలు ... సహకారం...

జ్ఞాని తారు. ... ప్రతి దేశం తన సంస్కృతి, సంప్రదాయాలు ఆధారంగా ప్రజాస్వామ్య విధానాలను ఏర్పరుచుకుంటాయి. ఏ దేశం తనకు తాను ప్రత్యేకమైన విధానాన్ని ... అంత కాలం గాఢా ఉండాలి. అన్ని మతాలవారికీ, అన్ని వర్గాలవారికీ, అన్ని సిద్ధాంతాలవారికీ, ఇలా విశాల భూఖండంలో తావుండాలి కనుక ఏదిరికివారు ఏయేయు గలిగించడాన్ని ఒక్కొక్క వారి దృక్పథాన్ని కాదా అనిగాక చేసుకోవటానికి చిత్తశుద్ధిలో ప్రయత్నించడం కూడ ఏది. వారి దృక్పథాన్ని, అభిప్రాయాన్ని పూర్తిగా అంగీకరించి, వారితో ఏకీభవించకపోయినా వారికి సహనం వహించి, తన అభిప్రాయాన్ని అతడు ఒప్పించాలని యెంతగా కోరుతుంటారా, అంతగా

(మిగతా 5 వ పేజీలో)

ఆలోచనలు

పిల్లలు పుట్టగానే- బుద్ధులు పుట్టుకురావాలి

"ఈ వేదనయుకటాగుపడడు. నాకు పూర్తిగా తెలుసు. నీకీ కోపం నే పదే తిప్పలా భరించుటకు తెలియాలి... మొండి ఘటమై పోయాడు. ప్రతి రోజూ పది గంటలు గొంతు చించుకుంటున్నా ... ఏం లాభం ?" అని గృహిణి తన కుమారుణ్ణి గురించి తన అభిప్రాయం అంటున్నది.

"మాయా డొండాక గోలీకాయ లాడుతున్నావటమ్మా... ఆ నలుగురు కుర్రాళ్లు దుమ్ముంతా దున్నడంలో, అదివచ్చి నోళ్ళలో, ముక్కుల్లో పడుతోంది. ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుంది ఎదిరి "పెడితే" అంటూ ప్రక్కింటి టావిడ వచ్చి గోలీకాయల చాంపియన్ తల్లితో చెబుతుంది.

ఆ తల్లి వెంటనే అనే మాట ఇది —

"ఏట్లాగాట్లా ఏడవనీ ... ఎవరు పడితారా బడుద్ధాయితో. తప్పే చెప్పే అంకెళ్ళు పడిపోయాయి. వాడి కా ఆట ఆడకపోతే తోచదు. వెళ్ళకపోతే పిచ్చి దయ్యాలు పట్టినట్లు ఏడుస్తాడు.

'బడినుండి యింటికి రాగానే ముఖం, చేతులు, కాళ్లు కుద్రి, ఇంత పొడరు కొట్టి, ఉతికిన లాగూ చొక్కా యిచ్చి కాసేపు వరండాలో కుర్చీ వేసుకుని కూర్చోరా బాబూ అని ప్రతిమాలి చచ్చా ... ఎప్పుడు తుర్రుమన్నాడో వెళ్ళిపోయాడు.

దేవుడికో దణ్ణం పెట్టి వాణ్ణి వదిలేశా

"ఏ ఏడుగంటలకో గాని ఇంటికి రాడు ... ఆ రావడమన్నా ఎలా వస్తాడు ? వట్టి ఎలుగుబంటి వేషంతో వస్తాడు ...పీడనా నా కొడుకు అనిపిస్తుంది. ఏం చెయ్యను చెప్పండి ? అందుకని దేవుడికో దణ్ణంపెట్టి వదిలేశా ?"

"వదిలేశానంటే ఎలా వర్ధనమ్మా గారూ .. పిల్లల పోషణలో కొంచెం శ్రద్ధ ఉండాలి. వాళ్ళకు ఆ కథ, ఈ కథ చెప్పి కాలక్షేపం చేయించాలి. చెడిపోయిన తర్వాత చేసే దేం వుంటుంది ? అని ప్రక్కవాపాయమ్మగారు కర్తవ్యం బోధిస్తుంది.

"బాగానే వుంది మీరు చెప్పేది ... వాళ్ళను కూర్చోబెట్టు కొని కథలు చెపుతుంటే — కాసేవు ఉడకేసుకుని తినడం మానేయమంటే ? ఉపోషా ఉంటూ పిల్లల పోషణ చెయ్యాలిక" అని వర్ధనమ్మ సమర్థన.

"మీరెంతన్నా చెప్పండి ... పిల్లల విషయంలో తల్లుల బాధ్యత ఎక్కువనే మాట సత్యం' అంటుంది ప్రక్కింటావిడ.

"ఇంక సరియం ? తల్లుల బాధ్యత లేమిటి? ఇంటివుంటుకు ఎంతవరకుంటుంది ? మహా వుండే పొట్ట విడిదేదాకా ఉంటుంది అప్పైన ఆడదేం చేస్తుంది ? ఈ తండ్రి చెప్పుకోవాలి తక్కిన విషయాలు. అన్నీ ... అందులో నా కసలు చెప్పిన మాట విననివాళ్ళంటే అమిత రోషం ఇలా. వాళ్ళ ముఖం చూడ బుద్ధి పుట్టదు. " అని నిర్వచనం.

విజంగా ఈ రోజుల్లో తల్లులకు పిల్లల్ని చూస్తే అంతులేని అసహనం ఏర్పడుతోంది. ఎదురుగా వుండి లేడికూనల్లాగా ఎగిరి గంతులు వేస్తుంటే చూచి ఆనందించి, కౌగిల్లోకి తీసుకుని గారాబం చేయడం తగ్గి పోతున్నాయి.

తల్లి మనసు పరచి దానిమీద పరుగులెత్తించాలని శాస్త్రం.దిన్నిగమనించేవా రెవరు ? వాళ్ళు అవతలకు పోతే హాయిగా పత్రిక చదువు కోవచ్చుననో, పడుకొని నిద్రపోవచ్చుననో, రెండూ కాకపోతే తన మనస్సు తనే పూజించెండు లాగా ఎగరేసి పట్టు కుంటూ ఎక్కడలేని ఆనందం పొందవచ్చుననో వారి అభిప్రాయం.

పిల్లల దగ్గరకు రావడం, తల్లులు చేతులు జాచి కౌగలించుకోవడం, ఈ అపూర్వ ప్రపంచంలో ఒక ప్రశాంత దృశ్యం. దానికి కూడా తల్లులు హోర్చుకోలేక పోతున్నారు. మొన్న ఒక చిన్న అమ్మాయి బడినుంచో ఎక్కడనుంచో వచ్చి తల్లి మెడ వేసుకుంది "మా అమ్మ" అంటూ.

నువ్వు నా కూతురువని అందరికీ తెలుసు

ఆ తల్లి ముఖం చిటచించి, "నేను మా అమ్మననీ, నువ్వు నా కూతురువనీ, అందరికీ తెలుసులేవే. ఎందుకు నన్నిట్లా గుంజి చంపుతావు ? వదులు. —' అని చేతులు లాగి దూరంగా తోసేసింది ఆ పిల్లను. పిల్లలకి పువ్వు ఆ కాసు ఆనందం కూడా 'కట్‌చేసే' తల్లులు తయారవడం విచారకరమైన విషయం.

మా బంధువులో ఒకావె ఉండేది. పిల్లలు ఏదో చెప్పాలనో, అడగాలనో 'అమ్మా' అని పిలిస్తే చాలు, వెంటనే ఆమె ఇలా అనేది. "ఎందుకు ఎప్పుడూ అలా అమ్మా అమ్మా అంటూనాడదరి చస్తావ్... మా అమ్మ చచ్చిపోలేదులే.పోతే ఎవరనా వచ్చి చెపుతారు... కాసేపు ఆలాపీడి తొలగిపో" అనేది.

ఆ తల్లి హృదయంలో ఎంత కాఠిన్యం దాగి వుందో తెలిసే దా మాటలతో. పిల్లలు అమ్మా అని మధ్య మధ్య పిలవడం మానితె ఇంకా ఆ తల్లి బ్రతుకెందుకు ? గుహలో ఎలుగుబంటి లాగా గోళ్ళతో గోడలు గీరుకుంటూ ఏడవడం డఒ. నిక?

పసివాళ్ళు 'అమ్మా'అని ఆప్యాయంగా పిలవడంలో వేద స్వరాలకు మించిన స్వరం వుంది. అమ్మ అనగానే "ఏయ్" అనడంలో వింత నినాదం వుంది.

ఇంట్లో పిల్లలుంటే అల్లరి చేస్తారని ఏదో పనిమీద అటూ ఇటూ పంపడం, ఆడుకోవడానికి అనుమతి యిచ్చి పొమ్మనడం వల్లైతా చాకచక్యాలన్నీ చూపిస్తూ ఉంటారు తల్లులు.

అమ్మమీదపడి కోతి కొమ్మచ్చు లేమిటి?

పిల్లలు పుట్టిన తర్వాత 'పిల్లలు లేని ఇంటి' మీద వ్యామోహం చాలా ఏర్పడుతాయి కొందరు తల్లులకు.

"అమ్మనీ, పడి కోతి కొమ్మచ్చు లాడతా రేం ఖర్మమ్మరా ... గుమ్మం దాటి ఒక్క క్షణమన్నా అవతలకు పోరేం ? కుంటి వాళ్లా ? గుడ్డి సన్నాసులా ?" అని వారిని తిట్టి పోస్తానే వుంటారు.

కొంచెం బుద్ధి తెలిసిన పిల్లలున్న ఇంట్లో ఒక తల్లి అదమాయిస్తూ ఇలా అంది. "మీరు నన్ను కొంపలో బ్రతకనిచ్చేలాగ లేరు. ఈ బాధ ఆ పడలేను ... మీరు నోరు మూసుకు పడుండే రాతా, నేను సంసారం చేసే రాతా — రెండూ కనిపించడంలా. నాకు వళ్ళు మండిందంటే చెప్పకుం డాలేచిపోతాను ఇంట్లోనుంచి."

అది విన్న ఒక పిల్లవాడు "ఒక ఫోటో తీయించుకు వెళ్ళి 'కనిపించడం లేదు' అని పత్రికలో వేయించ డానికికా వలసివస్తుంది" అన్నాడు .అతనికంటే కొంచెంపెద్దఅమ్మాయి "మాతో చెప్పకపోతే మానేగాని, ఎక్కడి కెళ్ళావో కొంచెం నాన్నతో నైనా చెప్పిపో ఆయన వచ్చి కలుసుకుంటూ వుంటారు ... ఆయనంటే యిష్టమేగా నీకు ... మేమంటేనేగా కోపం " అంది.

ఆ తల్లి ఎంత చిన్నపుచ్చుకోవాలో, ఆ మాటలు గుండెల్లో ఎలా గుచ్చుకోవాలో ఆలోచించాలి.

అపరేషన్ తోకాని అపతరించలే నువ్వు

మొన్న ఒకామె మూడు నెలల గుడ్డును ఆడించలేక విసుగు పుట్టి తిడుతూ "నువ్వసలు నన్ను ఏడిపించుకు తినడానికే పుట్టావు. సామాన్యురాలివి మాత్రం కావు. నీ అసూయత్వం మొంచె తెలిసింది. ఆపరేషన్‌తో గాని నువ్వు అవతరా మెత్త లేదు. అని.

ఇలాంటి విసుగులు, చిడ్యూరపు మాటలు, ఎన్నో వుంటాయి. తల్లులు ఆలోచించుకుని విరమించుకుంటే పిల్లల కెంతో కే మం.

—రాపూరు

కాలగర్భంలో దాగిన లక్ష్మీ నరసింహాలయం

రచన: శ్రీ ఆర్. పరశురాం

మహబూబునగరం జిల్లా అచ్చంపేట తాలూకాలోని ఉప్పునుంతల (శైలమునకు ఉత్తరముగ శ్రీ ఉమామహేశ్వర క్షేత్రమునకు పదిహేనుమైళ్ళ దూరములో కాలగర్భంలో దాగి నిత్య ఆరాధనలకు దూరమై సుందర శిల్ప మూర్తులతో, కైలాస, వైష్ణవ సంప్రదాయములకు చెందిన దేవతలతో ఒప్పుతున్న మహిమాన్వితమైన క్షేత్రం ఉంది.

మహబూబునగరం నుండి అచ్చంపేటకు చేరుకుంటే దానికి ఆరుమైళ్ళ దూరంలో లక్కేశ్వరం అనే గ్రామం ఉంది. దానికి రెండుమైళ్ళ దూరమున కొండలమధ్య ప్రకృతి సౌందర్యమైన పెద్ద కోటు ఒకటి ఉంది. అందులో నిర్మితమైన స్థలంలో ఒక సెలయేరు ప్రవహిస్తూంటుంది. సెలయేటికిఇరు వైపుల ఉన్న ఎత్తైన కొండలుదానికి ఎతమైన పూర్వాభిముఖమైన ఒక గుహాలయం ఉంది ఏ నాడు ఏ పుణ్యాత్ములు స్థాపించారో ఆ గుహాలయాలలో నవనారసింహ మూర్తులను— నవనారసింహ మూర్తులలో ప్రముఖం, వరాహనారసింహ మూర్తి, యోగనారసింహమూర్తి, ఉగ్రనారసింహమూర్తి, లక్ష్మీ నారసింహమూర్తి విగ్రహములున్నవి. హిరణ్య కశిపుని సంహరిస్తూ భీషణాకారంతో యున్న నరసింహమూర్తిలో ఎంతో శిల్ప గాంభీర్యం అవుపడుతూంది. ఆ మూర్తి ఉగ్ర రూపంలో రాక్షసుణ్ణి సంహరిస్తూ, శంఖ చక్ర విన్యాసముతో బహు భుజములతో విలసిల్లుతూ యున్న ప్రహ్లాద మూర్తికి తన అభయ హస్తాన్ని చూపుతున్నాడు. నీల కరుణా రసాలను ఒలుకపోసేవో— అనిపించేటట్లుగా యుంటుంది ఆ మూర్తి ఆ ప్రక్కనే యున్న యోగనారసింహమూర్తి వరిస్తే ఆయన శాంతమూర్తియై యోగంలో మునిగి యున్న సిద్ధ పురుషుని లాగ కూర్చొని యున్నాడు శిల్పి ఉలి మొనలో నిలిచి నైపుణ్యం ఉండో వరదవలకు నవమూర్తులను నిర్మించాడేమో! ఈ గుహాలయం యొక్క ముందరి భాగంలో ఉన్న చిన్న గుహలో వైష్ణవ సాంప్రదాయమునకు చెందిన ఆళ్వారులు ప్రతిష్ఠింపబడి యున్నారు. ఈ గుహాలయానికి కొద్ది పై భాగానికి వెళ్ళితే అచట ఒక చిన్న గుహలో సిద్ధి వినాయకమూర్తి, ఆ ప్రక్కనే శ్రీ హయగ్రీవమూర్తులు వున్నారు. నరసింహాలయానికి ఇరువైపుల మరికొండు దేవాలయాలున్నవి కుడివైపు మహిషాసురుణ్ణి సంహరిస్తున్న అష్టభుజవిలాసిని మహిషాసురమర్దని ఎడమవైపుదేవాలయంలో శివలింగం ప్రతిష్ఠింపబడి యున్నది ఈ కొండపైభాగంలో వివరణ పెద్ద భైరవమూర్తి క్షేత్ర పాలకుడుగా ఆయుధధారియై నిలుచున్నాడు. అలాగే కొండపై ఆంజనేయ స్వామి యున్నాడు ఈ దేవాలయం ఎత్తైన చెట్లు, దట్టమైన తీగలు గుబురు పొదల మధ్యలో యున్నది.

స్వామి ఆలయానికి ముందు సహజమైన ఎత్తైన పెద్ద చెట్టు కొమ్మలతో రెమ్మలతో ధ్వజరూపంలో యుంది దానికే వేదిక నిర్మించి బడి యుంది. వేరే ధ్వజస్తంభం ఎందుకు కనుకున్నారేమో పెద్దలున్నట్లు ఆ చెట్టు మాత్రమే యుంది వేరే ధ్వజస్తంభం వేసిలేదు అప్పుడప్పుడు కొందరుయోగులు సిద్ధులు వచ్చి ఆ దేవాలయాలలో నివసిస్తూ వెళ్తూ యుంటా రని ప్రాంతీయులు చెప్తూ యుంటారు ముప్పై సంవత్సరాలకు పూర్వం కాశీదాసు అనే సాధకుడు నాలుగు సంవత్సరాలు అచట నివసించి మహిమాన్వితుడుగా మహిమా నిరంతరమూ తంత్రోక్త పూజలు జరుపుతూ యుండేవాడని ప్రాంతీయుల చెప్తు తున్నారు

పదిహేను సంవత్సరాలకు పూర్వం ఒక సాధకుడు ఆయుదారు సంవత్సరాలు ఈ గుహాలయంలో నివసించాడు ఆయన సాధ ఏమోకాని తెండుసార్లు ప్రత్యక్షమైనాడు. తిరిగి కొలుకొనేవాడు కాని చివరకు మరోసారి సర్పమై దక్షిణదిశగా వెళ్ళిపోయాడు. ఈ విధంగా ఇప్పటికీ స్థానికులు, గుహకు రావాలి ఆయన వారు ఎవరో సాధకులు వస్తూ పోతూనే వుంటారు. శ్రీశైలం క్షేత్రమునకు చెంది చరిత్రలు ఎన్నో ఈ ప్రాంతంలో యున్నవి. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండ ... శ్రీపర్వతేశ్వర కల్పంలో పేర్కొనబడిన ఉదరకేశ్వరము, పరశురామేశ్వ...

లేఖలు

ఉపాధ్యాయులను తొలగించే ప్రమాదం నివారించాలి

అయ్యా,

మార్చి నెల తేదీ ... నాటి ... సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ... ప్రకటన ... మా ఉపాధ్యాయుల ... అనేక మంది ఉపాధ్యాయులు ... తొలగించబడే ... ఈ సమస్య పరిష్కారమునకు ...

... హెడ్మాస్టర్లు ... టీచర్లు ... తొలగింపబడే ... అనేకమంది ఉపాధ్యాయులు ... తొలగించే ప్రమాదం ...

— కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో ... ఉపాధ్యాయులను తొలగించే ... జీ.ఓ. ... సేకండరీ గ్రేడ్ ... తీర్మానాలు ... విద్యాశాఖ ... ద్వారా ... కార్యకర్తలకు విజ్ఞప్తి చేయుచున్నాను.

పి. భుజంగరావు,
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు
(ప్రధాన కార్యదర్శి)

ఆగ్రా, తాడిపత్రి, తిరుపతి ... ప్రాంతాలలో ... ఎంతో ... ఉంది.

'ధరల పెరుగుదలను అరికట్టాలి'

అయ్యా,

నానాటికి పెరిగిపోతున్న ధరలు ... ప్రజాజీవితానికి పెద్ద ఆఘాతంగా పరిణమిస్తోంది. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉండుట లేదు. నిత్యం వాడుకునే వస్తువులు ఒగ్గిరం ... ఎంత ఉండవలసిన స్థాయి కంటే ఎక్కువగా ఉంటున్నాయి. బియ్యం ... పేద ప్రజలు ఎలా జీవిస్తుంది? ప్రజా ప్రభుత్వంలో పేదలు ... ఇలా ఎందుకు కొనసాగాలి? ఈ విషయాన్ని ప్రభుత్వాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకొని పేదలకు ప్రజలకు ఆహారవస్తువులు సక్రమంగా చేయాలని ఆశిస్తున్నాను.

కా. లక్ష్మీనారాయణ, (ఎపిలిస్టు మెంబర్)

అన్నవరంలో భక్తుల కష్టాలు

అయ్యా, మహాదివ్య క్షేత్రమయిన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానమునకు వెళ్ళి శ్రీ స్వామివారిని సేవించుకునే భక్తులకు నివాసయోగ్యములయిన వసతి సౌకర్యములు కరువయినవంటే దేవాదాయ ధర్మాదాయాల శాఖవారు ఎంతటి అవ్యాఖ్యాత్పాలవుతున్నారో మాబోటి భక్తులు ఎంతటి కష్ట నష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నదో గ్రహించ ప్రార్థన. ఉన్న రెండు మూడు సత్రములలో భక్తులకు నివాసయోగ్యమయిన గదులు బహు తక్కువ. సత్రములలో దేవాలయాధికారులే పుంటున్నట్లు తెలుస్తున్నది.

అదిగాక రాత్రులు గడుపుటకు నివాసయోగ్యమయిన గదులులేక పోయినవి. కనీసము సామానులు భద్రపరచుకునే ఆఫీసు కూడా లేకపోవుట చాలా విచారించవలసిన విషయము. దొంగల బెడదవలన బయట హాలులో ఉండుటకు బహుబాధలను ఎదుర్కొనవలసి వస్తున్నది. శ్రీ దేవస్థానంవారు మాబోటి యాత్రికుల కష్ట నష్టాలను కొంచెము ఆలోచించి కనీసము త్వరలో ఒక "సామానులు భద్రపరచు కునేఆఫీసు"ను స్థాపించి సహాయపడుదురని ప్రార్థిస్తున్నాను. ఒక భక్తు...

'సార్! నాకు ప్రమోషన్ వచ్చిందట! ఏదీ....ఆ కాయితం ఒక్కసారి ఇవ్వరా నా చిన్నారి!

అల్పప్రాంతాల అభివృద్ధికి చిన్నరాష్ట్రాల ఏర్పాటు

తెలంగాణావంటి సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా శ్రీ జయప్రకాశ్ సూచన

మద్రాసు, మార్చి 7: ఇటీవల తెలంగాణాలో జరిగినటువంటి సంఘటనలకు చోటు ఇవ్వకుండా వుండడానికి చిన్నచిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేయడం అవసరమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ ప్రతిపాదించారు.

ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చిన్న రాష్ట్రాల ఏర్పాటువల్ల ప్రజలకు, ప్రభుత్వానికిమధ్య సాన్నిహిత్యం పెంపొంది అభివృద్ధికి దోహదం కాగలదని అన్నారు.

పెద్ద రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి కావడం, కొన్ని అలాగే ఉండడంవల్ల, ఆ ప్రాంతాల మధ్యసంఘర్షణలు జరుగుతుంటాయని, ఎక్కువస్వతంత్ర ప్రతిపత్తితో చిన్న రాష్ట్రాలుంటే కేంద్రంకూడా పటిష్టంగా వుండగలదని ఆయన అభిభాషించారు.

ఉత్తర ప్రదేశ్‌ను రెండుగా విభజించాలన్న ప్రతిపాదనకు తన తండ్రి సుముఖులన్నసంగతి తనకు తెలియదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నమాటలగురించి ప్రశ్నించగా, శ్రీ జయప్రకాశ్ సమాధానమిస్తూ కొద్ది సంవత్సరాల క్రితం తాను స్వర్గీయ నెహ్రూకు సన్నిహితుడుగా వుండే సమయంలో తాను యు.పి.ని రెండుగా విభజించాలని సూచించగా, శ్రీ నెహ్రూ "రెండేమిటి? మూడెందుకు చేయకూడదు" అన్నారని చెప్పారు.

సరిహద్దు వివాదాలు, నదీ జలాల వివాదాలను శాశ్వతంగాపరిష్కరించుకుని, ప్రజలు తమ శక్తి యుక్తులను ఆర్థికాభివృద్ధికివెచ్చించాలని, అట్టి పరిష్కారాలకు పార్లమెంటు కొన్ని మార్గాలు నిర్దేశించాలని, ఈపని మెజారిటీ ఓటుతోగాక, వివాదాల పరిష్కారానికి, అన్ని పార్టీల అంగీకారంతో కుదరాలని, ఇలాజరిగిన పిమ్మటకూడా వివాదాలు తల ఎత్తితేవాటిని ఉన్నతస్థాయి న్యాయమూర్తులకు నివేదించి, వారి అభిప్రాయాన్ని కచ్ తీర్పు వలెమన్నించి తీరాలని శ్రీ జయప్రకాశ్ ఉద్ఘాటించారు.

శ్రీ దేశాయ్ ప్రతిపాదనలకు మద్దతు

గ్రామీణ రంగంనుంచి వనరులను సమీకరించడానికి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ బడ్జెట్ ప్రతిపాదనలను వామ పక్షాలు వ్యతిరేకించటం చాలా విడ్డూరంగా వుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ఇండియావంటిదేశంలో ఆర్థికాభివృద్ధికి ప్రతిపాదనలుగా వచ్చే అన్ని మార్గాలను వినియోగించు కోవలసి వుందని, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బాధ్యతను విస్మరిస్తున్నవని, అదనపు వనరుల సమీకరణ విషయంలో ప్రతిపక్షాల పాత్ర నిర్మాణాత్మకంగా కంటె, రాజకీయంగా వుందని' రాష్ట్ర ప్రభుత్వాలుభూమి శిస్తులను రద్దుచేసి, అదనపు నిధులను పెంచకుండా ఆదాయాన్ని తగ్గించుకుంటే, మరి కేంద్రం అదనపు పన్నులు విధించకుండా,నిధులను ఎలా సమకూర్చు కొనగలదు? అని ప్రశ్నించారు.

వ్యవసాయరంగ ప్రగతికై ఇరిగేషన్, ఎరువులు, విద్యుచ్ఛక్తి, హైబ్రిడ్ విత్తులు అవసరమని, సహకారంతో వ్యవసాయ దారుల ఆదాయం పెరుగుతున్నదని, అటువంటప్పుడు ఈ ఆదాయంపై ఎందుకు పన్ను విధించరాదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

గ్రామీణ రంగంనుంచి అదనపు నిధుల సేకరణకు ఈ ప్రతిపాదనలను శ్రీ దేశాయ్ సహమంత్రులే వ్యతిరేకించిన వార్తలు తనకు విస్మయంగొలిపినవని, వ్యవసాయ సంపదపై సంపద పన్నును శ్రీ దేశాయ్ ప్రతిపాదించారని, కొందరు పారిశ్రామిక వేత్తలు కూడా వ్యవసాయాన్ని చేపట్టారని, వారికి కూడా ఈ ప్రతిపాదనలు వర్తిస్తాయని, కనుక ఈ ప్రతిపాదన నుంచి వ్యవసాయదారులను ఎందుకు మినహాయించాలో తెలియడంలేదని ఆయన అభి భాషించారు.

కేరళ అసెంబ్లీనుండి ప్రతిపక్షాల వాకౌట్

త్రివేండ్రం, మార్చి 7: రాష్ట్ర అసెంబ్లీ సమావేశం నుంచి మొత్తంమీద కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్ ప్రతిపక్షాలు వాకౌట్ జరిపి, రెవెన్యూమంత్రి పార్లమెంటరీ మర్యాదలకు భిన్నంగావర్తించడంపట్ల, ఫ్రంట్ ప్రభుత్వం పౌర స్వాతంత్ర్యాలను అణచివేయడంపట్ల ఆక్షేపణగా సభా కార్యక్రమాన్ని బహిష్కరించాయి.

వాకౌట్‌కు ముందు కేరళ కాంగ్రెస్‌నాయకుడు శ్రీ కె. ఎం. జార్జి మరికొందరు కాంగ్రెస్ సభ్యులు ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానంపై ప్రభుత్వ ప్రతిపక్షాల సభ్యులు కేకలతోపెక్కు నిమిషాలపాటు గందరగోళం చెలరేగింది.

తమిళనాడు అసెంబ్లీనుండి వాకౌట్

మద్రాసు, మార్చి 7: ప్రతిపక్ష నాయకుని హోదా గురించి వ్యాఖ్యానంపై రవాణా మంత్రి శ్రీ ఎస్.పి. ఆదిత్యన్ విచారం వెలిబుచ్చినందుకు నిరసనగా తమిళనాడు శాసనసభనుండి కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు శ్రీ కురుతిరుమన్ ప్రసంగిస్తూ స్వర్గీయ అన్నాదురై అనేక సందర్భాలలో తన పొరపాటులను సరిదిద్దుకొంటూ విచారం వెలిబుచ్చిన సందర్భాలు కలవని, కాని ఆదిత్యన్ ఈ పని చేయలేదని విమర్శించారు.

ఒక వ్యవహారం ముగిసివుండగా దానిపై తిరిగి కాంగ్రెస్ నాయకుడు రెచ్చగొడుతున్నారని ఆర్థిక మంత్రి మదియజగన్ అన్నారు.

గ్రహబలం

9-3-69 ఆదివారం

ఫాల్గుణ బహుళ షష్ఠి మంచిదికాదు. వ్యాఘాతనామయోగం మంచిది కాదు. విశాఖ సాధారణ కార్యక్రమాలకు తప్ప ఆక్కివస్తాటికి మంచిదికాదు.

మేషం: పైకి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కాని యోగభంగం సూచన. దైవ పుణ్యకార్యాలకు ఆటంకాలు. మానసిక జడత్వం. నిరుత్సాహం. వైరాగ్యం.

వృషభం: కార్యాలకు ఆలోచనలకు సంబంధం లేదు. ఆరోగ్యం లోపించవచ్చు. వ్యాపార లాభాలు పడిపోయే అవకాశం సాధారణ వృత్తి ఉద్యోగ నిర్వహణకు భంగంరాదు.

మిథునం: ఏమీ తోచని ఆలోచనలు. కుటుంబంలో ఆవాంతరాలు. గృహశాంతి లోపం. అయినా పుస్తకపఠనం, సంగీత సాహిత్య వ్యాసంగం బంధు దర్శనం.

కర్కాటకం: వ్యాపార వ్యవహార పేచీలు, సోదర వర్గంతో అభిప్రాయ భేదాలు. వృత్తి ఉద్యోగాలలో మందకొడితనం. నిరాశ. నిస్పృహ. నిరంతర నిద్రాకాంక్ష.

సింహం: మాటలలో పొరపాటు పడి ఎదుటి వారిని నిందించకండి. కుటుంబంలో వాక్కలహ సూచన. అయినా కార్యసాధన స్వల్పాదాయం. భోజన సౌఖ్యం.

కన్య. కళత్రంతో కలహ సూచన ఆరోగ్య భంగం చెప్పేదొకటి చేసేదొకటి. మవునం సర్వార్థసాధకం. వృత్తి వ్యాపారములందు దైవదర్శన కాంక్ష. ధ్యానంచే శాంతి.

తుల: మానసిక నిరుత్సాహం వేదాంత గోష్ఠి, వైరాగ్యం. అయితే ఆరోగ్యం బాగుంటుంది. చేసిన ప్రయత్నాలు క్రమానంతరం ఫలిస్తాయి.

వృశ్చికం: అనుకూలమయిన త్రిప్పట ఆటంకాలు ఆదిలో తప్పవు. ధనసంబంధమైన ఆస్తి సంబంధమయినలావాదేవీలంటూ యి సంతానవర్గమున ఆరోగ్యలోపం. వ్యయాధిక్యత.

ధనస్సు: వృత్తి ఉద్యోగ వ్యవహారాలలో విభేదాలు పుణ్యకార్యాలకు విఘ్నాలు అయితే యత్నకార్యానుకూలం. స్వల్ప ఆదాయం.

మకరం: మీ ఆలోచనల మీకు పనికిరావు. కాని ప్రత్యక్షమయిన ఇబ్బందులు రాకుండా వృత్తి ఉద్యోగాలు గడచిపోతాయి. ఖర్చు ఎక్కువయినా యత్నకార్యానుకూలం.

కుంభం: ఆర్థిక సంబంధ లావాదేవీలతో మెలకువ అవసరం. కుటుంబమున ఆకస్మిక పరిణామములు అదృష్టం కనిపించి అదృశ్యము కావచ్చు. ఆలోచనవలన శ్రమతప్ప ఫలితంలేదు.

మీనం: శరీర ఆరోగ్యమును, వృత్తి ఉద్యోగాల లోను వడిదుడుకు పరిస్థితులు. మనో వేదన. మాట పోటుపోవుటచే పలుకుబడి తగ్గుటకు అవకాశం ప్రయాణముల, ప్రయత్నాలు వ్యర్థం.

ఉద్దండరాయపాలెం అగ్నిప్రమాదంలో రు. 5000 నష్టం

మంగళగిరి, మార్చి 7: ఇక్కడకు 10 మైళ్ల దూరంలో ఉన్న ఉద్దండరాయపాలెంలో ఒక రైతు అంజయ్య ఇల్లు 6వ తేదీ అగ్ని ప్రమాదంలో తగలబడి పోయింది. 3600 విలువగల వంద రూపాయల నోట్లు 300 విలువగల 10 రూపాయల నోట్లు 24 బస్తాల ఆహారధాన్యాలు తగలబడినవి.

మొత్తం అయిదువేల రూపాయల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తున్నది.

ముక్కపల్లో అగ్నిప్రమాదం

నిజామాబాద్, మార్చి 7: ఇక్కడకు 5 మైళ్లదూరములోగల ముక్పల్ గ్రామంలో మార్చి 4 అర్ధరాత్రివేళ సంభవించిన అగ్నిప్రమాదంలో 18పశువులపాకలు, మూడు ఇండ్లు, ఒక గేదె, ఒక ఆవు, 250 బండ్ల గడ్డివాము కూడా దగ్ధమైనాయి. అగ్ని మాపక దళంవారు ఆర్మాత్రే వచ్చి తెల్లవారే వరకు మంటలతో పోరాడి ఆర్పివేశారు.

కామారెడ్డి తాలూకాలోని లింగాపురం గ్రామంలో సంభవించిన మరో అగ్నిప్రమాదంలో ఆహారధాన్యాలు, రెండు ఇండ్లు భస్మీపటలమైనాయి. (మ. వి.)

హౌస్ సర్జన సమ్మె కొనసాగింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: గుంటూరు, విశాఖపట్టణం, కాకినాడలలో హౌస్ సర్జన్ల సమ్మె నాల్గవ రోజు కూడా కొనసాగుతున్నట్లు ఇక్కడ అందిన అధికార వార్త వల్ల తెలియ వచ్చింది.

వరంగల్, విశాఖ పట్టణాలలో పూర్తిగా సమ్మె జరుగుతున్నదని కాకినాడలో 150 మంది, గుంటూరులో 138 మంది హౌస్ సర్జన్లు సమ్మెలో చేరారని దీనికి ముందు వచ్చిన అధికార వార్త తెలియ జేసింది.

'అన్నా'కు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ జోహార్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మృతికి రాష్ట్ర శాసనసభ నేడు తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఆయనకు జోహార్లు సమర్పించుతూ తీర్మానాన్ని ఆమోదించింది.

సభా నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు.

స్వర్గీయ అన్నాదురైకి జోహార్లు సమర్పించుతూ ఆయనమృతి కేవలం ఒక్క తమిళనాడుకేగాక యావద్భారతదేశానికే తీరనిలోటు అని ముఖ్యమంత్రి అభిభాషించారు. శ్రీ అన్నాదురై నిరాడంబరత, వినయగుణ సంపత్తిని ముఖ్యమంత్రి వేనోళ్ళ కొనియాడారు.

శ్రీ అన్నాదురై కేవలం ఒక మహానాయకుడే కాదు ఆయన గొప్ప వక్త. ప్రతిభావంతుడైన రచయిత, జర్నలిస్టు, సంఘసేవాపరాయణుడు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వర్గీయ అన్నాదురై మొదట శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ అధినేతృత్వం క్రింద ద్రవిడకజగం పార్టీలో చేరి, తర్వాత అందులోనుంచి వైదొలగి, ద్రవిడ మున్నేట్ర కజగాన్ని స్థాపించి, దానికి ఏకైక నాయకుడుగా సముజ్జ్వల పాత్ర నిర్వహించారు.

భారత యూనియన్ నుంచి విడిపోయి, ప్రత్యేక ద్రవిడనాడు స్థాపనకై శ్రీ అన్నాదురై మొదట సంకల్పించుకొన్న విషయం అందరికీ తెలిసినదే. అయితే తర్వాత ఆయన ఈ ఉద్యమాన్ని విరమించుకున్నారు. 1967 జనరల్ ఎన్నికలలో ఆయనపార్టీ అఖండ విజయాన్ని సాధించి, శ్రీ అన్నాదురై ప్రభుత్వాధికారాన్ని చేపట్టారు.

శ్రీ అన్నాదురై పేదల సముద్ధరణకై తన యావచ్ఛక్తిని ధారవోసిన నాయకుడు. కేంద్ర ప్రభుత్వంతో ఆయన చక్కని సంబంధాలు నెరపుకుంటూ వచ్చిన కార్యదక్షుడు అని శ్రీ బ్రహ్మానందరెడ్డి కీర్తించారు.

అభివృద్ధి సంఘాల సమావేశాలు, ఇతర కమిటీల సమావేశాలలో శ్రీ అన్నాదురైను అనేక పర్యాయాలు తాను కలిసికోవడం జరిగిందని, శ్రీ అన్నాదురై చేసే సూచనలు ఎంతో నిర్మాణాత్మక మైనవిగా ఉండేవని ముఖ్యమంత్రి అన్నారు.

లచ్చన్న జోహార్లు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ శ్రీ అన్నాదురై వెనుకబడిన వర్గాలవారికి పెట్టనికోటగా నిలబడిన మహా నాయకుడు అని, నిమ్నజాతుల సముద్ధరణకై మొదటినుంచీ ఆయన ఎనలేని కృషి సాగించారని జోహార్లు సమర్పించారు. డి. ఎం. కె. పార్టీ మొదట బ్రాహ్మణ విద్వేషాన్ని రెచ్చగొట్టినా, అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత సంకుచిత ధోరణులలో పడి కొట్టుకుపోకుండ, వాటికి అతీతంగాగల దక్షతను నిరూపించుకున్నదని శ్రీ లచ్చన్న అన్నారు.

''అన్నాదురై ప్రజలమనిషి. తన వచో వైభవంతో ప్రజలను స్ఫూర్తివంతం చేసిన మహా నాయకుడు'' అని అన్నారు శ్రీ లచ్చన్న.

శ్రీ రాజేశ్వరరావు (మితవాద కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ తమిళనాడులో 20 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఒక ప్రతిపక్షం ప్రభుత్వాధికారాన్ని చేపట్ట గలిగిందని, శ్రీ అన్నాదురై రాజకీయ రంగంలో ఆలస్యంగా అడుగుపెట్టినా, ప్రజల సమస్యలను అవగాహన చేసుకోవడంలో ఆయనకుగల స్ఫూర్తి, పేదలపట్ల, పీడితులపట్ల ఆయనకు గల ప్రేమానురాగాలు ఆయన నొక మహానాయకునిగా తీర్చిదిద్దినవని అన్నారు.

శ్రీ అన్నాదురై తమిళనాడు రూపురేఖలనే మార్చివేశారని, అనేక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని, ప్రజల హృదయాలలో 'అన్నా' స్థానం శాశ్వతమైనదని శ్రీ బి. నరసింహారెడ్డి ప్రస్తుతించారు.

శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ శ్రీ అన్నాదురై కేవలం ఒక రాష్ట్రానికి మాత్రమే గాక యావద్భారతానికి చెందిన జాతీయ నాయకుడు అని అభివర్ణించారు. చేనేత పారిశ్రామికుల పట్ల ఆయనకుగల ప్రేమాభిమానాలను వివరించడానికి శ్రీ ప్రగడ కోటయ్య ఈ సందర్భంలో ఒక సంఘటన గుర్తుకు తెచ్చారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో చేనేత పారిశ్రామికులు ఇటు కేంద్రంనుంచి, అటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులు లభించక అనేక చిక్కులు ఎదుర్కొంటున్న తరుణంలో శ్రీ అన్నాదురై ముందుకు వచ్చి, తమకు ఏవిధంగా తోడ్పడినదీ శ్రీ ప్రగడ కోటయ్య వివరించారు. శ్రీ అన్నాదురై తోడ్పాటు ఫలితంగానే అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిని కలిసికొని చేనేత పారిశ్రామిక ప్రతినిధులు తమ కష్టాలు చెప్పుకోవడానికి వీలుపడిందని శ్రీ కోటయ్య అన్నారు.

శ్రీ మాధవరావు (జనసంఘం) ప్రసంగిస్తూ శ్రీ అన్నాదురై చేపట్టిన విధానాలు, అనుసరించిన సూత్రాలు ఎంతో విశిష్టమైనవని, ఆయన గొప్ప జాతీయ నాయకుడు అని అభివర్ణించారు.

శ్రీ బద్రీవిశాల్ పిట్టీ (ఎస్. ఎస్. పి) అన్నాదురై చిత్తశుద్ధిని వేనోళ్ల కొనియాడారు. పార్టీ దృష్ట్యా శ్రీ అన్నాదురైతో తనకు భేదాభిప్రాయాలు ఉన్నా ఆయన చిత్తశుద్ధిని, నిజాయితీని విస్మరించలేనని, ఈ ఉదాత్త లక్షణాలవల్లనే ప్రజలు ఆయనను ఒక మహానాయకుడిగా కొలిచి ఆరాధించారని ఆయన ప్రస్తుతించారు.

శ్రీ అన్నాదురై ప్రభుత్వాధికారాన్ని చేపట్టడం ద్వారాగా, ప్రజాసేవద్వారా గొప్ప నాయకుడు అయూరని శ్రీ సి వి. కె. రావు అభివర్ణించారు.

శ్రీ అన్నాదురై గొప్ప నాయకుడు అని, తమిళనాడ్‌లో డి. ఎమ్. కె. అధికారంలోకి వచ్చి, ప్రభుత్వ సారథ్యాన్ని చేపట్టిన రెండేళ్ల స్వల్ప వ్యవధిలోనే శ్రీ అన్నాదురై ప్రజాభిమానాన్ని చూరగొని, వారి హృదయాలలో శాశ్వతస్థానాన్ని సంపాదించుకోగలగడం గణనీయమైన విషయమని శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ప్రస్తుతించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య 1952 నుంచి శ్రీ అన్నాదురైతో తనకు పరిచయం కలదని, తమిళభాషా, సంస్కృతుల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషిచేశారని కీర్తించారు.

శ్రీయుతులు శివయ్య, కె. మునిస్వామి, పి. గున్నయ్యగార్లు కూడ ప్రసంగించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ శ్రీ అన్నాదురైపట్ల సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభావం వ్యక్తం చేశారు. ''స్వర్గీయ అన్నాదురైపట్ల తమిళ ప్రజల ప్రేమాభిమానాలు ఎనలేనివి. మద్రాసులో ప్రతి ఇంట స్వర్గీయ అన్నాదురై చిత్రపటాన్ని మనం చూస్తాం. ఆయన అనుయాయులు ఆయనను ఒక దైవంగానే పూజించారు. శ్రీ అన్నాదురై కార్యదక్షుడు. ప్రజలను ప్రేమించిన మనిషి. ప్రజలపట్ల ఆయనకుగల అవ్యాజానురాగాలు వర్ణనాతీతం. ఈ ఉదాత్త లక్షణాలన్నీ మూర్తీభవించి, భారతజాతి ఉత్తమ నాయకులలో ఒకరిగా ఆయనని తీర్చిదిదినవి'' అని సభాపతి అభివర్ణించారు. తర్వాత సంతాప తీర్మానం ఆమోదించబడినది. సభ్యులు రెండు నిమిషాలపాటు లేచి నిల్చుని మవునం పాటించారు. స్వర్గీయ అన్నాదురైపట్ల గౌరవసూచకంగా అయిదు నిమిషాలసేపు సభ వాయిదా వేయబడినది.

రామగుండం వద్ద వస్త్ర పారిశ్రామికవాడ

కేంద్రం అనుమతించినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: ప్రభుత్వోద్యోగుల 'పెర్సనల్' ఫైళ్ళలో వారు ఏవిధంగా ఉద్యోగం చేస్తున్నదీ వివరాలు వ్రాసి ఉంచవలసినదిగా అధికారులకు ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు ముఖ్యమంత్రి రాష్ట్ర శాసన సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. మాధవరావుకు చెప్పారు.

సాలూరు పోలీసుపై స్థానిక ప్రజలు కొందరు చేసిన ఆరోపణలు శ్రీకాకుళం జిల్లా కలెక్టరు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జరిపిన దర్యాప్తులో ఋజువు కాలేదని శ్రీ జి. శివయ్యకు ఆయన చెప్పారు.

అవసరాన్నిబట్టి దరఖాస్తులనుబట్టి సరుకు నిల్వనుబట్టి ప్రభుత్వ కోటానుండి స్కూటర్లు కేటాయిస్తున్నారని శ్రీ ఇ. ఈశ్వరరెడ్డికి ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న తాత్కాలిక గుమస్తాల 'రెగ్యులరైజేషన్' విషయమై ప్రభుత్వం ఒక పరీక్షను నిర్వహించిన దని శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజుకు ఆయన చెప్పారు.

జిల్లా పరిపాలనను పటిష్టం చేసే విషయమై ఎం. టి. రాజు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

రామగుండం వద్ద వస్త్ర పారిశ్రామిక వాడను నెలకొల్పడానికి సంబంధించిన స్కీమును కేంద్రప్రభుత్వం ఆమోదించినదని పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ ఆర్. మహానందకు, శ్రీ పి. వెంకటరెడ్డికి చెప్పారు. ఈపారిశ్రామికవాడ నిర్మాణానికయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వం ఋణాలు గ్రాంటులు రూపంలో భరిస్తుంది. బర్మా శరణార్థులకు పునరావాసం కల్పించడానికి ఉద్దేశింపబడిన ఈపారిశ్రామిక వాడలో 1000 నివాస గృహాలు, విద్యా వైద్య సౌకర్యాలు ఉంటవి. 350 మర మగ్గాలు తెప్పించడానికి ఆర్డర్లు పెట్టామని వీటిలో బర్మా శరణార్థులకు ఉపాధి కల్పింబడుతుందనీ రాష్ట్రంలో ప్రస్తుతము 335 కుటుంబాల బర్మాశరణార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

విజయనగరం, సామర్లకోట, గుడివాడ, గుంటూరు, అనకాపల్లి, విజయవాడ, తెనాలి మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేదని మున్సిపల్ పాలనా వ్యవహారాల మంత్రి శ్రీ చెంచురామానాయుడు శ్రీ సి. వి. కె. రావుకు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో తయారైన చిత్రాలకు ప్రోత్సాహక పథకం ప్రారంభించినప్పటినుండి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసినదని జనసంబంధశాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీమతి జె. ఈశ్వరీబాయికి తెలిపారు.

1966—67, 67—68 సంవత్సరాలలో కొత్తపరిశ్రమలు నెలకొల్పడానికి లైసెన్సు మంజూరుచేసే నిమిత్తం 52 దరఖాస్తులు కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయబడినవని మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ బద్రి విశాల్‌పిట్టి (ఎస్. ఎస్. పి. కి) చెప్పారు.

అనుమతి నిరాకరణ

(1వ పేజీ తరువాయి)

క్రాటిక్ ఫ్రంట్ (స్వతంత్ర, జనకాంగ్రెస్) వోటింగులో పాల్గొనలేదు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ లచ్చన్న వివరణ

ప్రతిపక్షాలు నోటీసు యిచ్చిన అవిశ్వాస తీర్మానాలను తమ పార్టీ ఎందుచేత బలపరచలేదో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న పత్రికా విలేఖరులకు వివరించారు. ఆయన తన ప్రకటనలో ఈ క్రింది విధంగా అన్నారు:

ఇటీవల రాష్ట్రంలో అరాచకానికీ, అనేక అమానుష సంఘటనలకు దారితీసిన తెలంగాణా ఆందోళన కు గత 13 సంవత్సరాలుగా అధికార పీఠంపై కూర్చున్న పార్టీదే బాధ్యత అని, తెలంగాణా రక్షణలు సక్రమంగా అమలుచేయక పోవడానికి కూడా, వివిధ ముఖ్యమంత్రుల నేతృత్వంలో రాష్ట్రాన్ని ఏలిన ఈ పార్టీదే బాధ్యత అని అందరికీ తెలుసు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో, ప్రజల ధన మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించలేక ప్రభుత్వం పూర్తిగా విఫల మయింది. ఈ విషయంలో ప్రతిపక్షాలమధ్య భిన్న అభిప్రాయాలకు ఆస్కారం ఎంతమాత్రం లేదు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనే విషయంలో ఎట్టి అనుమానంలేదు. ప్రభుత్వం ఇంకా కొనసాగే హక్కును, అధికారాన్ని, కోల్పోయిన మాట స్పష్టం.

బాధ్యత గల ఏ పార్టీ అయినా ఏ వ్యక్తి అయినా, ఇటువంటి సందర్భంలో పదవినుండి నిష్క్రమించి, పరస్పర అవిశ్వాసాన్ని, అనుమానాన్ని తొలగించే సక్రమ వాతావరణాన్ని సృష్టిస్తుంది. కాని, దురదృష్టవశాత్తు ప్రస్తుత మంత్రివర్గం వైఖరి మరొక తీరుగా ఉన్నది. ఏదో ఒక విధన తన బలాన్ని కూడగట్టుకుని, పదవిని సుస్థిరంగా అంటిపెట్టుకుని ఉండడానికి ప్రస్తుత మంత్రివర్గం ప్రయత్నిస్తున్నది.

ఈ ఘట్టంలో అన్ని విధాలైన అక్రమ మార్గాలను, సాధనాలను ఉపయోగించి, నిరాశ పొందిన వర్గాల మద్దతును కూడగట్టుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ కారణా లన్నింటినీ పురస్కరించుకుని, ప్రతిపక్షాలు ప్రవేశపెట్టే ఏ అవిశ్వాస తీర్మానమైనా కాంగ్రెసు సభ్యులందరూ ఐక్యం కావడానికే తోడ్పడుతుంది కాని, మరొక విధంగా దోహదకారి కాదని డెమోక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు భావించారు.

ఇందుకు బదులుగా తెలంగాణా రక్షణలను అమలు చేయడంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలోనూ, ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి చర్చ జరుపవడంవల్ల హెచ్చు ప్రయోజనం సాధించవచ్చునని రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని దృష్టికి తీసుకుని దావడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని మేము భావించాము.

నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, మార్చి 7: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన క్షేత్రాలలో పనిచేసేవారి యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎ. బాలిరెడ్డి ఏడుంరోజులపాటు సాగించిన నిరాహారదీక్షను నిన్న విరమించారు. ఎమ్మెల్యే పాల్గొన్నందుకుగాను [illegible]

బీహార్‌లో 12 మంది మంత్రుల ప్రమాణస్వీకారం

పాట్నా, మార్చి 7: కాంగ్రెస్ నాయకత్వాన బీహార్‌లో మిశ్రమ మంత్రివర్గానికి చెందిన 12 మంది మంత్రులు నేటి మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ కనుంగో వీరందరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

వీరిలో ఎనిమిది మంది మంత్రులు కాంగ్రెసుకు చెందినవారు. ఇద్దరు జనతా పార్టీ, శోషిత్‌దళ్, జార్ఖండ్ పార్టీకి చెందిన ఒకరు వంతున మంత్రులను నియమించారు. బీహార్ మిశ్రమ మంత్రివర్గంలో మరికొందరు నియమించబడతారని తెలుస్తున్నది. నేడు ప్రమాణస్వీకారం చేసినది కొందరు మాత్రమే.

జనతా పార్టీకి చెందిన కామాక్షి నారాయణ సింగ్ విషయంలో ఇంతవరకు ప్రతిష్టంభన ఏర్పడింది. నేడు ఆయన కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ విలేఖరులతో మాట్లాడుతూ, మంత్రుల సంఖ్య 40 మించి పోవచ్చునని, పరిపాలనా శాఖలను తరువాత నిర్ణయించగలనని తెలియజేశారు.

గవర్నర్ శ్రీ కనుంగో మంత్రుల ప్రమాణ స్వీకారం నిమిత్తం తన కటక్ ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు.

శ్రీ లచ్చన్న తీవ్రవిమర్శ

(1వ పేజీ తరువాయి)

నైనమాట నిజమే. రాష్ట్రంలో త్వరగా ప్రశాంత పరిస్థితి ఏర్పడగలదను పేరాశతో నేను ఆ ఒప్పందంపై చేవ్రాలు చేయడం జరిగింది. కాని, చాలా తమాషాగా ఆ మర్నాడే రాష్ట్రంలో అల్లరులు పెద్ది యెత్తున బయలు దేరినవి. అఖిలపక్ష సమావేశం వారు విడుదల చేసిన ప్రకటన ఆశించకానికి దారి తీసింది, లేనిది తీవ్రంగా ఆలోచించవలసిందిగా సభ్యులను వేడుకుంటున్నాను.

ప్రజల మధ్య శాంతి సుహృద్భావాలను నెలకొల్పడాని కుద్దేశించబడిన ప్రకటన అల్లకల్లోలాలకు దారితీసింది. ప్రజలు ఈ ప్రకటనను త్రోసిపుచ్చాలని నేను ఫిబ్రవరి 2 వ తేదీ నే ప్రకటించాను. తెలంగాణా ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పాదుకొల్పాలి. బడ్జెట్టు సమావేశాలను వాయిదా వేయడం తప్పు. 'వోట్ ఆన్ అకౌంట్' అవసర మేమి వచ్చింది? తెలంగాణాలో అర్హతలు గల వారి కెల్లరకూ వెంటనే ఉద్యోగాలు యివ్వాలి.

శాసనసభలో గందరగోళం

హైదరాబాద్, మార్చి 7: నేటి శాసనసభా సమావేశం చివరలో సభలో కొద్దిసేపటి గందరగోళం జరుగ్గా, సభాపతి శ్రీ సుబ్బారెడ్డి వచ్చి ఉద్రిక్తులైన సభ్యులను శాంతి పరచవలసి వచ్చింది.

రాష్ట్రంలో అల్లర్లు అరాచక పరిస్థితిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. లచ్చన్న, మరి కొందరు తెచ్చిన తీర్మానంపై నేడు ప్రసంగించవలసిన వారిలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మాలె వెంకటనారాయణ చిట్టచివరి వారు.

శ్రీ నారాయణ జనవరి 19 వ తేదీన జరిగిన అఖిలపక్ష ఒప్పందంపై కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రధానంగా ప్రతిపక్ష నాయకుడుచేసినప్రకటనలను ప్రస్తావిస్తూ అవి పరస్పర విరుద్ధంగా వున్నవని పేర్కొంటూ ప్రతిపక్ష నాయకుడు వీటిని ఖండిస్తారా అన్న భయంతో శ్రీ లచ్చన్న యిట్టి స్వవచన వ్యాఘాతానికి తలపడారనిఅన్నారు.

శ్రీ లచ్చన్న వెంటనే లేచి నిలబడి, యీ ఆరోపణలకు తాను అప్పటికప్పుడు వెంటనే జవాబు చెప్పితీరాలని పట్టుపట్టారు.

శ్రీ వెంకటనారాయణ ప్రసంగం పూర్తి అయిన తరువాత జవాబు చెప్పడానికి అనుమతి తప్పకుండా యివ్వబడుతుందని అధ్యక్షస్థానం మీద నున్న శ్రీ వి. కె. నాయక్ యెంతగా నచ్చచెప్ప ప్రయత్నించినా లాభం లేక పోయింది. శ్రీ లచ్చన్న తన పట్టును వదల లేదు. డిప్యూటీ స్పీకరు ఆయన కోరికను మన్నించ లేదు. దానితో యితర ప్రతిపక్ష సభ్యులు శ్రీ లచ్చన్నకు మద్దతుగా లేచి నిలబడి బల్లలను బాద మొదలుపెట్టారు. కాంగ్రెసు సభ్యుని ప్రసంగం వినిపించ లేదు.

డిప్యూటీ స్పీకరు లేచి నిలబడి తమ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా విజ్ఞప్తి చేసినా ప్రతిపక్ష సభ్యులు వినిపించుకొన లేదు.

ఈ దశలో సభాపతి శ్రీ సుబ్బారెడ్డి తిరిగి సభా మందిరంలో ప్రవేశించి, ఎవరి సీట్లలో వారు కూర్చోవలసిందిగా సభ్యులను ఆదేశించారు.

కొద్దిసేపు చర్చ అనంతరం సభాపతి శ్రీ లచ్చన్నకు అవకాశమిచ్చారు.

అభివృద్ధి బోర్డులు

(1వ పేజీ తరువాయి)

లిక సభ్యులుగా ఎన్నిక చేయబడ్డారని కన్వీనరు శ్రీ మదన్‌మోహన్ తెలియచేయుచున్నారు.

శ్రీయుతులు సి. వెంకటరామారెడ్డి, ఎస్. జగన్మోహనరెడ్డి, పి. జనార్ధనరెడ్డి, సి. మాణిక్యరావు, జి పి. సాక్సేనా, రఘువీరరావు, సి నారాయణ రెడ్డి, ఎం సత్యనారాయణ, ఎం రామచంద్రారెడ్డి, వీరప్రతాపు, జి. ఇ. అంజయ్య, కెప్టెన్ అన్వారి.

శ్రీ లచ్చన్న : అభివృద్ధి బోర్డులు తీసుకునే నిర్ణయాలను ఎప్పటి కప్పుడు శాసనసభ్యులకు తెలుపాలని ప్రభుత్వం ఏమైనా ఆదేశాలను ఇచ్చిందా?

సమాధానం : బోర్డులు సాధించిన ప్రగతి నివేదికలు, ఈ సంవత్సరం మధ్యలో అన్ని జిల్లాలవి అందుతాయి. పరిషత్తు సభ్యులైన ఎం.ఎల్. ఏ లు స్థాయీ సంఘ సభ్యులకు బోర్డుల కార్యకలాపాలు ఎప్పటి కప్పుడు తెలుపబడుతాయి.

ప్రశ్న : జిల్లా అభివృద్ధి బోర్డులు తమ పనులను పూర్తి చేసిన తర్వాతనే జిల్లా పరిషత్తులకు తెలుస్తున్నది. బోర్డులుచేసే ఖర్చు విషయాలు జిల్లా పరిషత్తుల ఆమోదానికి ముందుగా తెలుపబడడం లేదు.

సమాధానం : ఇవి అడ్‌హాక్ సంస్థలు. అత్యవసర సందర్భాలలోనే ఇట్టి ఖర్చులు జరిగినా వానిని పరిషత్తులు సమీక్షించవచ్చు.

శ్రీ కేశవరావు : అభివృద్ధి బోర్డుల కార్యక్రమాలను జిల్లా పరిషత్తుల అజెండాలో చేర్చాలి.

షెడ్యూల్డు కులాలకు ప్రాతినిధ్యం

ప్రశ్న : ఈ బోర్డులలో షెడ్యూల్డు కులాలకు, ప్రాతినిధ్యం యివ్వడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటున్నది?

సమాధానం : ఈ బోర్డులు అందరికీ ప్రాతినిధ్యం యివ్వడానికి కల్పించబడలేదు. చిన్న పరిశ్రమలు, వ్యవసాయరంగం అవసరాలు తీర్చి అభివృద్ధిని త్వరిత పరచడమే వీని లక్ష్యం.

రాయల సీమలో జిల్లా అభివృద్ధి బోర్డు సర్వ స్వతంత్రంగా వ్యవహరిస్తున్నా ప్రభుత్వానికి ఏమైనా నివేదికలు అందా?

సమాధానం : వీని నిర్మాణంలో ఉద్దేశించిన లక్ష్యాలు సాధించబడకపోతే [illegible] తో మార్పులు తేవచ్చు.

వివిధ అభివృద్ధి శాఖలు పబ్లిక్ వర్క్సు, ఎలెక్ట్రిసిటీ బోర్డు మధ్య సమన్వయం ఇవి పెంచడం లేదని ఒక సభ్యుడు పేర్కొన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇండి) : జిల్లా బోర్డులు సాధించే ప్రగతి ఏమోగాని, ఇవి ఉరితాళ్లుగా తయారైనవి. వీటిని వెంటనే రద్దు చేయాలి.

మెడగంటలుకూడా కావచ్చు

ముఖ్యమంత్రి : ఇవి ఉరితాళ్లు, గుదిబండలని ఎందుకు అనుకోవాలి ? మెడగంటలు కూడా కావచ్చు.

ప్రశ్న : అభివృద్ధి బోర్డులు సర్వాధికారాలు గల సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి. ఇవి పరిషత్తులకు లోబడి పనిచేయాలి.

సమాధానం : ఇవి సర్వాధికారాలు గల సంస్థలు కావు పరిషత్తుల అభివృద్ధి కార్యక్రమాలకు దోహదమివ్వడానికి ఏర్పరచబడినవి

ప్రశ్న : ఇవి ఎం. టి. బోర్డులా? [illegible] బోర్డులా ?

సమాధానం : అవి రెండూ కావు. వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధికై ఏర్పరచ బడినవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇవి ప్లానింగుకు, ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు, [illegible] వృద్ధికి, అవరోధంగా ఉన్నాయి.

సమాధానం : ఇవి జిల్లా పరిషత్తుల కార్యక్రమాలలో జోక్యం చేసుకొనడానికి ఏర్పడలేదు.

శ్రీ పాంవెల్లి : మనం వికేంద్రీకరణ నుంచి కేంద్రీకరణకు రావడం నేతిబీరకాయలో నెయ్యిని వెదకడం వంటిది. ఈబోర్డులను రద్దుచేస్తారా ?

సమాధానం . వికేంద్రీకరణ నుంచి కేంద్రీకరణ మంచిదే కాని, ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కు పోదు.

ఇజ్రేల్ ప్రధాని

టెల్‌అవివ్, మార్చి 7: ఇజ్రేల్ ప్రధాని మంత్రి పదవికి అభ్యర్థిగా లేబర్‌పార్టీ నామినేషన్‌ను మాజీ విదేశాంగమంత్రిణి శ్రీమతి గోల్డామీర్ నేడు ఆమోదించారు. పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో శ్రీమతి గోల్డామీర్ అభ్యర్థిత్వాన్ని అధిక సంఖ్యాకులు బలపరచారు. ఆమెను బలపరుస్తూ మొత్తం 287 వోట్లు వచ్చాయి.

'స్వర్ణ పాదుకలతో' రోదసిలో నడక

హ్యూస్టన్ (టెక్సాస్), మార్చి 7: అపోలో యాత్రికుడు రసెల్‌స్క్వైకార్ట్ నిన్న భూప్రదక్షిణం సాగిస్తున్న తన నౌకలో నుంచి వెలుపలికి వచ్చి, రోదసిలో అడుగు పెట్టాడు.

అంతుతెలియని అనంత శూన్యాకాశంలో ఒక అమెరికన్ వ్యోమగామి కాలూనడం, అమెరికా అంతరిక్షయాన చరిత్రలో ఇదే ప్రథమం. వ్యోమగామి స్క్వైకార్ట్ భూమండలానికి 12 మైళ్ళ ఎత్తున రోదసీలో అడుగుమోపాడు. తన వాహనంనుంచి బయట కాలూని, అనంత విశ్వాన్ని తిలకిస్తూ ''ఈ దృశ్యం మహోద్భుతంగా ఉన్నది''—అని అభివర్ణించాడు అతడు.

స్క్వైకార్ట్ ప్రత్యేకమైన రోదసీ కవచాన్ని ధరించాడు. ప్రాణవాయువు సరఫరా చేసే యంత్రాంగం కూడా ఈ కవచానికి అమర్చబడి ఉన్నది.

స్క్వైకార్ట్ నాలుగు అడుగుల పొడవుగల ఒక లోహపు పలకంపై నిల్చుని బహిర్దృశ్యాన్ని అవలోకించాడు.

అప్పుడు అతడు తన కాళ్ళకు నడకను అదుపులో ఉంచడానికి వీలుగా ప్రత్యేకమైన 'స్వర్ణపాదుకలు' ధరించాడు.

రక్షాబంధనంగా రోదసీ నౌకనుంచి ఒక నైలాన్ త్రాడు అతని నడుముకు కట్టబడి ఉన్నది.

అరుణతార దర్శనం

నౌకనుండి వెలుపలికి అడుగు పెట్టగానే రాత్రివేళల్లో నౌకా యాత్రికులకు త్రోవచూపు అరుణ నక్షత్రాన్ని (అల్ డెబాన్) దర్శనం చేసుకుని స్క్వైకార్ట్ ఆశ్చర్యానందాలను వ్యక్తం చేశాడు. తోటి రోదసీ యాత్రికులతోను, భూతల కేంద్రంతోను, నిపుణులతో అతడు కులాసాగా మాట్లాడాడు. అప్పుడు అతని కంఠస్వరం స్పష్టంగా వినిపించింది.

అంతులేని శూన్యాకాశంలో రోదసీనౌనుండి ఎవరి సహాయంలేకుండా అడుగుపెట్టిన మొదటి అమెరికన్ పౌరుడు స్క్వైకార్ట్. అయితే ఇంతవరకు రోదసిలో విహరించిన వారిలో ఇతను 10వ వాడు మాత్రమే.

స్క్వైకార్ట్‌కు ముందు అయిదుగురు అమెరికనులు, ముగ్గురు రష్యన్లు రోదసిలో నడక సాగించారు. కాని ప్రాణవాయువుతనవెంట ఉంచుకుని రోదసిలో విహరించిన మొదటి అమెరికన్ స్క్వైకార్ట్. ఇతనికి ముందు రోదసీ నౌక నుండి యాత్రికులు ప్రాణవాయువు స్వీకరించేవారు.

మొత్తం 37 నిమిషాల 30 సెకన్లు స్క్వైకార్ట్ శూన్యాకాశంలో విహరించారు. వాస్తవానికి వెనుక నిర్ణయించిన కార్యక్రమం అనుసరించి రెండు గంటలు పైగా స్క్వైకార్ట్ విహరించవలసి ఉన్నది. కాని నిన్నటి రోజున స్క్వైకార్ట్‌కు సుస్తీ చేసినందున ప్రారంభంలో రోదసీనౌక కార్యక్రమాన్ని రద్దు చేశారు.

రోదసిలోకి స్క్వైకార్ట్ అడుగుపెడుతున్న దృశ్యాలను భూమికి టెలివిజన్ ద్వారాప్రసారం చేశారు.

అపోలో నౌకలో ఒక భాగం నుండి మరొక భాగానికి యాత్రికులు ప్రాకివెళ్లడానికి ఉపయోగించిన గొట్టం భాగాన్ని టెలివిజన్ తెరలపై అమెరికన్లు చూడ గలిగారు.

'గీతాసందేశం, గాంధిజీనిర్మాణ కార్యక్రమం వ్యాప్తిచేయాలి'

శ్రీకాకుళం పర్యటనలో శ్రీ దేశ్‌ముఖ్ దంపతుల విజ్ఞప్తి

శ్రీకాకుళం, మార్చి 7: గీతాసందేశాన్ని, గాంధీజీ సూత్రాలను, నిర్మాణకార్యక్రమాన్ని అనుసరిస్తూ వ్యాప్తి నొందించవలసిన ఆవశ్యకతనుగూర్చి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, శ్రీమతి దుర్గాభాయ్ దేశ్‌ముఖ్‌లు నిన్న నరసన్నపేటలోని గోఖలే బాలమందిరంలో జరిగిన సంఘసేవాకార్యకర్తల, స్వాతంత్ర్య యోధులసమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. గాంధిశతజయంత్యుత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎల్. దాసు ఏర్పాటు చేసిన ఈసభకు దాదాపు 400 మంది కార్యకర్తలు జిల్లా అంతటి నుంచి విచ్చేశారు. వృద్ధ కాంగ్రెసు వాది శ్రీ పి. స్వామి బాబు అధ్యక్షతవహించారు.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వాలు, స్వాతంత్ర్య యోధులు కంటతడి పెట్టవలసిన స్థితి కలిగించడం క్షేమం కాదని శ్రీ దాసు స్వాగతం చెబుతూ అన్నారు.

శ్రీమతి దుర్గాభాయ్‌దేశ్‌ముఖ్ ప్రసంగిస్తూ కాంగ్రెసు ఎన్నికలు, అధికారంపట్లమాత్రం ఆసక్తి వహించి, గాంధిజీ నిర్మాణకార్యక్రమాన్ని అమలు జరపడం మరచి పోయిందనీ, కస్తూరిబా, గాంధీజీ కంటె ఆరు నెలలు వయసులో పెద్ద అని కాగా, వీరుభయుల శత జయంత్యుత్సవాలు ఒకేసారి జరుపడం సముచితంకాగలదని ఆమె అన్నారు. ప్రతి జిల్లాలోను ఒక గాంధి భవనం నిర్మింప బడుతుందని ఆమె అన్నారు. కలెక్టరు ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో ఆమె ప్రసంగించిన సందర్భంలో గాంధి భవనం, పార్కు నిర్మాణానికి ఒక యకరం స్థలం కేటాయించడానికి వాగ్దానం చేశారన్నారు.

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ గాంధిజీ సూత్రాలను గూర్చి పేర్కొంటూ, గీతాసూక్తులైన విచార, ఉచ్చార, ప్రచార, ఆచారములు గాంధీజీ జీవితంలో ప్రతిబింబించాయని అన్నారు. ప్రస్తుతనాయకులు గీతను, గాంధేయ మార్గాన్ని విస్మరించారని అన్నారు. తాను యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడుగా వున్నప్పుడు యూనివర్శిటీలలో గాంధి భవనముల నిర్మాణానికి అవకాశం కల్పించామని చెబుతూ, కాలేజీలలోను, పాఠశాలలోను గీత బోధించాలని అన్నారు. ప్రజాస్వామ్యం విజయవంతంకావడానికి గీత ఏవిధంగా సహాయభూతమయేదీ ఆయన వివరించారు.

బాలమందిరంలోని 50 మంది బాలలు గీతా శ్లోకాలను పఠించారు. ఈ బాలమందిరంలోని ఒక అనాధ హరిజన బాలుడు ఇప్పుడు మూడవ సంవత్సరం వైద్య విద్య సభ్యసిస్తున్నాడని తెలుసుకుని దేశ్‌ముఖ్ దంపతులు హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీ టి. ఎస్. గుప్త వందన సమర్పణ చేశారు. (మ. ప్ర.)

'మంచు మనిషి' కై చైనా సేనల గాలింపు

హాంగ్‌కాంగ్, మార్చి 7: హిమాలయపర్వత శ్రేణులలో ఇండియా—చైనా సరిహద్దులలో కాపలాపున్న లక్ష 50 వేల మంది చైనా సైనికులను ''మంచు మనిషి'' కోసం గాలించ వలసిందని హెచ్చరించారు.

టిబెట్ గ్రామస్థుడొకడు ఈ మంచు మనిషివార్త రావడంతో గత డిసెంబరులో చైనా సైన్యానికి ఉత్సాహం కలిగింది.

ఈ మంచు మనిషి నిటారుగా నిల్చున్నప్పుడు 10—12 అడుగుల ఎత్తున భయంకరంగా వున్నాడని ఆ గ్రామస్థులు అక్కడి స్థానిక సైనిక దళానికి తెలిపారు.

ఈ వార్తను నమ్మిన చైనా సైన్యాధికారులు విశ్వసించి, మంచు మనిషినిపట్టుకోడానికి వలలనేత్రాళ్ళు, ఎంతో [illegible] సేనలను కూడా పంపించారు.

మాతృనౌక నుంచి చంద్ర శకటం వేర్పాటు

అపోలో యాత్రలో కీలక ఘట్టం

హ్యూస్టన్, టెక్సాస్, మార్చి 7: అపోలో - 9 అంతరిక్షనౌకలోని చంద్రశకట విభాగం (లూనార్ మాడ్యూల్) మాతృనౌక నుంచి నేడు విడి పడడంతో, చంద్రలోకంపై మానవుడిని దించడానికి సంకల్పించిన ప్రయోగ నాందీ కార్యక్రమంలో అత్యంత క్లిష్టమైన ప్రమాద భూయిష్టమైన ఘట్టం ప్రారంభమైనది.

నెలాఖరున బర్మాకు ప్రధాని రాక

రంగూన్, మార్చి 7: ఈ నెలాఖరు నాటికి ప్రధాని ఇందిరాగాంధి బర్మాను దర్శిస్తారు. బర్మాలో ప్రధాని పర్యటన కార్యక్రమంగురించి ప్రస్తుతం పరిశీలనలో ఉంది.

చేనేత పరిశ్రమకు చేయూత నివ్వండి

కో-ఆప్టెక్స్

చేనేత వస్త్రములను కొనండ

ప్రత్యేక రిబేటు 10%

5-3-69 నుండి 11-3-69 వరకు

మా విక్రయకేంద్రాలు, ప్రైమరీ వీవర్స్ కో-ఆపరేటివ్ సొ[illegible] అన్నింటిలోను ఇవ్వబడును.

తమిళనాడు (మద్రాస్ స్టేట్)

హేండ్‌లూం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటి లి॥

★ సంగ్రహ ప్రకటనలు ★

అమ్మకము

ఇంగ్లీషు రోడీ 25 హా. ప. యింజను, రష్యన్ 14 హా. ప. ట్రాక్టర్, ఇండియన్ ట్రెయిలర్, ఇతర పరికరములు అమ్మకానికి గలవు. వివరములకు

చెంగల్వ జగన్నాధరావు,
పెక్కులి ఏ. పి.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగములకు శిక్షణ ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised),
Suryaraopet, Vijayawada-2.

అమ్మకము

ఆస్తి అమ్మకం

విజయవాడ, గాంధీనగరం, కేకినిమహల్ ఎదురుగా దిగువ తెలిపిన స్థలముతో సహా బిల్డింగు అమ్మకానికి కలదు.

టి. ఎస్. నం. 922, పాత డోర్ నం. 18—228 కొత్త డోర్ నం.18—196. అసెస్‌మెంటు నం. 13928నం. 8 బ్లాకు హద్దులు:తూర్పు: సన్యాసిరాజువీధి, దక్షిణం : కాజాపోలిసెట్టి గారి స్థలం కొంతవరకుజాయింటుగా గోడ కొంతవరకు, పడమర:వేమూరి శివరామశాస్త్రి కాళీస్థలం, ఉత్తరం:పాటిబండ్ల శేషయ్యగారి స్థలం. ఈ హద్దు అమధ్యవున్న ఖాళీ స్థలం డాబా బిల్డింగు కట్టుబడి గ. 127. అ. 4½ లు. సుమారు ఖరీదు:, రు. 31,000. వివరములు గోపుశేషావతారం, గవర్నరుపేట, విజయవాడ నుంచి తెలుసుకొనవచ్చును. ఫోన్ నం. 6372.

సూనె జగన్మోహనరావు.
విజయవాడ.

ప్రకటన

శ్రీ చిత్తూరు మార్కెటు కమిటీ.

రు చిత్తూరు

డిస—12—68 ఆంధ్రప్రభ, టెండరు నోటీసు పాకాలా, పలమనేరు యార్డులందు పబ్లిక్ లెట్రిన్స్ మరియు యూరినల్సు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం:పాకాలా రూ3950—లు
ఎస్టిమేట్‌మొత్తం: పలమనేరురూ 3760—

కనుపరచిన పనికి గాను సీలువేసిన టెండర్లు ఈ కార్యాలయమునకు చేరుట 20.1.69 వ తేది నుంచి 25.3. 69వ తేది సా.3గంటల వరకు పొడిగించబడినది. అదేరోజు 4—30 గంటలకు టెండర్లు తెరువబడును.

ఎన్. అహ్మద్ హుస్సేన్,
సెక్రటరీ

టెండరు నోటీసు

కోటిపల్లి గ్రామపంచాయతీ

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా, కోటిపల్లి గ్రామ పంచాయతీకి 1969—70 సంవత్సరమునకు ఈ దిగువ ఉదహరించిన సామాన్లుకు సీలువేసిన టెండర్లు పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే ది 15 3 1969 సం రం తేదీ శనివారము మధ్యాహ్నం గం 4—00ల వరకు స్వీకరించి గం. 4—30 ని లకు తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

పంచాయతీ చెత్త బండిఎ లాగే ఎద్దును మేపుటకు చెల్లించవలసిన ధరావత్తు రు. 20—00

2) వీధిలైట్లు వెలించుటకు కిర్సనాయిలు అగ్గిపెట్లు సప్లయి చేయుటకు.
చెల్లించవలసినధరావత్తు రు 10 —

ఎస్. తాతారావు బి ఏ.
కార్యనిర్వహణాధికారి.

వేలం నోటీసు

కోటిపల్లి గ్రామపంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, కోటిపల్లి గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని, వారి అధికారము పొందిన మరియొకరిచేగాని, ఈ క్రింద ఉదహరించిన అయిటములు ది 15.3.1969 తేది శనివారము మధ్యాహ్నం గం. 2—30ని.లు నుండి పంచాయతీ కార్యాలయములో బహిరంగవేలము వేయబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1) కోటిపల్లి ప్రక్క బస్సు మరియు బండ్లస్టాండులలో 1969—70 సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకునే హక్కు.
చెల్లించవలసినధరావత్తు రు200 —

2) గోదావరికి దక్షిణ భాగమున గల బస్సు మరియు బండ్లస్టాండులలో 1969—70 సంవత్సరములో రుసుములు వసూలు చేసుకునే హక్కు.
చెల్లించవలసినధరావత్తు రు200 —

3) పంచాయతీచే తయారు చేయించబడిన కంపోస్టు ఎరువులు పొందు హక్కు.
చెల్లించవలసినధరావత్తు రు 5 —

పంచాయతీచే ఖరీదు చేయబడిన వార్తాపత్రికలు పొందు హక్కు.
చెల్లించవలసినధరావత్తు రు 5 —

ఎస్. తాతారావు బి.ఏ.
కార్యనిర్వహణాధికారి.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests. Prospectus free.

Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

వైద్యము

తెలమచ్చలు

మా అనుభవసిద్ధమైన ఆయుర్వేదఔషధం 'డాగ్మాత్రు' తేలికగా తెల్లమచ్చలను పోగొట్టును. దాని శక్తిని ఒక వారంలో పునవే చూపును. చర్మం స్వాభావికరూపం పొందును. రోగులస్థితి పూర్తిగా తెలపండి. ప్రచారము కొరకు పైపూత మందు: సీసా ఒకటి ఉచితంగా 1000 మందికి పంపెదము.

Manager, RAM PHARMACY — 6, P.O. Katri Sarai (Gaya).

వేలం నోటీసు

నక్కపల్లి పంచాయతీ సమితి

నక్కపల్లి పంచాయతీ సమితి యాజమాన్య మునగల నక్కపల్లి వారపు సంతలో 1969—70 సంవత్సరమునకు సుంకము వసూలు చేసుకొను హక్కును సదరు పంచాయతీ సమితి కార్యాలయములో తే. 20—3—69 ది సాయంత్రము 3 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

పాటలో పాల్గొనదలచినవారు రు. 100 లు ముందుగా ధరావత్తు చెల్లించవలెను.

పాట షరతులు, మొదలగు వివరములు పంచాయతీ సమితి కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

టి. జోగిరాజు,
బ్లాకు అభివృద్ధి అధికారి,

టెండరు నోటీసు

తాటిపాక గ్రామ పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా, రాజోలుతాలూకా, తాటిపాక గ్రామపంచాయితీలోని యీ దిగువ నుదహరించిన పనిచేయుటకు సదరు పంచాయితీ కార్యనిర్వాహకాధికారిచేగాని లేక వారను మతి పొందిన వారిచేగాని ది12—3—69సంరం. బుధవారం మ. 3—00 గంటలవరకు సీలు వేయబడిన టెండరు దరఖాస్తులు తీసికొనబడును. నిర్ణీతధరావతు చెల్లించి టెండరు పెట్టు కొనవలెను. మరియు అదే రోజు సాయంత్రం 3—10 నిమిషములకుహాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువ బడును ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకొవచ్చును

పి. ఎస్ రోడ్డు నుంచి శ్రీ పెద్ది రెడ్డి శిరాముల గారింటివరకు గల వీధికి సిమ్మెంటు రోడు వేయుట గురించి

ఎస్టిమేటు రూ 4000
ధరావతుసొమ్ము రు 200—

(సం) హెచ్ చిట్టి రాజు,
Executive Officer

వేలం మరియు టెండరునోటీసు

పలమనేరు గ్రామపంచాయతీ ఆధీనముగల ఈ దిగువ కనబర్చు వాట్లయందు 1969—70 సం,నకు సుంకము వసూలు చేసికొను హక్కును పలమనేరు గ్రామ పంచాయతీ కార్యాలయమున 15—3—1969 తేది శనివారము పగలు 2 గంటలకు ఎగ్జిక్యూటివ్ అధారిటీవారిచేగాని, లేక వారి అనుమ పొందిన వారిచేగాని బహిరంగముగా ఏలము వేయబడును. ఏలములో పాల్గొనువారు రు 100 ధరావత్తు చెల్లించవలయును.

(1) వారపు పశువుల సంతలో రుసుము వసూలు చేసికొనుట.
(2) వారపు కూరగాయలు వగైరా సంతలో రుసుము వసూలు చేసికొనుట.
3) వారపు పశువుల సంతలో పేడ ప్రోగు చేసికొనుట.
(4) బస్టాండులోగల నాలుగు దుకాణములు.
1. బ్రాహ్మణ కాఫీక్లబ్ భోజనశాల.
2. సోడా, బీడి సిగరెట్ స్టాలు.
3. పండ్లు పుష్పముల అంగడి.
4. మిలిటరీ కాఫీక్లబ్ భోజనశాల నడుపుకొనుట.
(5) బస్టాండుకు రాగల బస్సులు, టాక్సీల నుండి రుసుము వసూలు చేసికొనుట.
(6) స్లాటర్ హౌస్ నుండి రుసుమువసూలు చేసికొనుట.
(7) దినసరి మాంసపు దుకాణముల నుండి రుసుము వసూలు చేసికొనుట.

మరియు 15.3.1969 తేదీ పగలు 11 గంటలవరకు ఈ పంచాయతీకి మూడు కన్సర్వెన్సీ ఎద్దు లను సప్లయి చేయుటకు సీలు టెండర్లు కోరబడుచున్నవి. ఎద్దు ఒకటికి మాస అద్దెకు తెలియజేస్తూ రు. 100 —ధరావత్తు చెల్లించవలెను.

షరా : 1. ఏలములో పాల్గొనువారు ఈ పంచాయతీ 26—2—1969 తేదీనాటి ఏలపు నోటీసు నిబంధనలకు లోబడినవారై యుండవలెను.

2. ఈ పంచాయతీకి ఏలాటి పన్నులు, రుసుములు, మరియు యితరవిధమైన బాకీలు యున్నవారు ఏలములో పాల్గొనుటకు అనర్హులు.

పలమనేరు, సం) సి. నారాయణచెట్టి,
చిత్తూరుజిల్లా, కార్యనిర్వాహకాధికారి,
తే26.2.69 పలమనేరు గ్రామపంచాయతీ

ప్రకటన

మీ తీరిక వేళలలో రు. 1000 సంపాదించడానికి దివ్యమైన తరుణము. వెంటనే ఫ్రీ శాంపిల్సుకు వ్రాయండి.

Angoora Shawls P.B. No. 80 Ludhiana.

పుస్తకములు

డ్రాయింగ్, పెయింటింగు గైడ్ కంప్లీటు గైడు 400 చిత్రములతో ఫ్రీ హాండ్ డ్రాయింగు, డిజైనింగు, కమర్షియల్ ఆర్టు, సైన్ బోర్డు కలర్ స్కీముతో పెయింటింగు యితర డ్రాయింగ్ పనులు నేర్చుకొనవచ్చును. ధర రు 6— పోస్టేజి రు 1—25. వివరములకు:

ILFA BOOK DEPOT (AP)
Rafat ganj Aligarh (U.P)

అమ్మకము

డాడ్జి మోడల్ 1955 మంచి కండిషన్‌లో వున్నది అమ్మకమునకు కలదు. కొత్త పెయింటు, మెత్తలు, వివరములకు: — 36354 మరియు 72337 సంప్రదించండి.

టెండరు నోటీసు

సామర్లకోట పంచాయతీ సమితి

తూర్పుగోదావరి జిల్లా,కాకినాడతాలూకా, సామర్లకోట పంచాయతీ సమితికి ఈ క్రింది నుదహరించిన వివరములు గల (స్పెసిఫికేషన్స్) సుమారు 7 సీలింగు ఫానులు సమితి ఆఫీసులో సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ది 15—3—1969వ తేదీ మధ్యాహ్నం 4—00 గంటల వరకు, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు వారిచే సమితి ఆఫీసు భవనములో తీసుకొనబడును.

వివరములు (స్పెసిఫికేషన్స్)
"56" సైజు సీలింగ్ ఫాను కంట్రోలరు, స్విచ్, వైరులతో పూర్తిగా"

టెండరు షరతులు ఆఫీసు పనిచేయు వేళలలో సమితి ఆఫీసు నందు పొందవచ్చును.

(సం) దూర్వాసుల సాంబమూర్తి,
బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్

ప్రకటన

తిరుపతి మునిసిపాలిటీ

తిరుపతి మునిసిపాలిటీకి సంబంధించిన కూరగాయలమార్కెట్టు,మాంసంమార్కెట్టు (మూడు) జంతువధశాలు, బస్సుస్టాండునందలి అంగడి, రేణిగుంట, చంద్రగిరి రోడ్లపైవున్న టోలుగేటు షెడ్లును ఒక సంవత్సరం అనగా 1.4.69 తేదీ నుండి 31.3.70 తేదీ వరకు రుసుము వసూలు చేసుకొను హక్కును 14.3.69 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలనుండి అవసరమైనయెడల దరిమిలా రోజులలో మునిసిపల్ ఆఫీసులో సెక్రెటరీ వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని వేలం వేయబడును. ఇతర విషయములు విపులముగా తెలుసుకొనగలవారు, ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) వి.వి.రాఘవరావు, బి.ఏ.
సెక్రటరీ,
మునిసిపల్‌ఆఫీసు, తిరుపతి
28—2—69.

వేలము నోటీసు

కశింకోట గ్రామ పంచాయతీ

తే. 18.3.69ది మంగళవారం మధ్యాహ్నము 3 గంటలకు విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి తాలూక, కశింకోట గ్రామపంచాయతీ యొక్క 1969—70 సం.రంలో రోజువారీ, వారపు మార్కెట్టు, కార్టుస్టాండు, మరియు కమేళాలలో రుసుములు వసూలు చేసుకొను హక్కును పంచాయతీ కార్యాలయములో బహిరంగ వేలము వేయబడును. కావలసినవారు రు 5000 —లుకు తక్కువ కాకుండ సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను. షరతులు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

1. రోజువారీ మార్కెట్టుకు.
ధరావత్తు రు 100—లు
2. వారపు మార్కెట్టుకు
ధరావత్తు రు 100—లు
3. కార్టుస్టాండుకు
ధరావత్తు రు 100—లు
4. కమేళా ధరావత్తు రు 25—లు

(సం.) సాదినేని సత్యనారాయణ,
కార్యనిర్వహణ అధికారి.

వేలం నోటీసు

పొదిలి గ్రామపంచాయతీ, నెల్లూరు జిల్లా

1969—70 సంవత్సరములకు, పొదిలి పంచాయతీ ఆధీనములోగల బస్సుస్టాండు, కూరగాయల మార్కెట్టు, బండ్లదొడ్డి, జంతువధశాల ఫీజువసూలు చేసుకొను హక్కు, పందియెరువు ప్రోగుచేయు హక్కున్నూ, 1968—69 సంవత్సరములలో తయారు చేయబడిన, కంపోస్టు యెరువు, దినసరి, వార పత్రికలు తే 20—3—1969 బేస్తవారము మధ్యాహ్నము 2 గంటలకు పంచాయతీ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

EXECUTIVE OFFICER

టెండరు నోటీసులు

శ్రీ రామా ఫైనాన్స్ కార్పొరేషన్. బొబ్బిలి.

ఎ.పి.వి. 5254 రిజిస్ట్రేషన్ నెంబరు కలిగిన 65 మోడలు బెడ్‌ఫోర్డు లారి కొనుటకు గాను సీలువేసిన టెండర్లు యిందు మూలముగా కోరడమైనది. టెండర్లు 12.3.69 తేది మధ్యాహ్నం 12 గం. వరకు అంగీకరించబడును. ఆదినముననే సాయంత్రం 4 గం.లకు తెరువబడును. టెండరుతోపాటు దరఖాస్తుదారు రు 500 — అయిదువందల రూపాయలు నగదు రూపముగాగాని, డ్రాఫ్టు రూపముగాగాని, పేఆర్డరు రూపముగాగాని మా విశాఖపట్నం ఆఫీసులో అందేలాగున టెండరు డిపాజిట్ జతపరచవలెను. టెండరు ఖాయపడిన యెడల సదరు టెండరు దారునకు టెలిగ్రాం ద్వారా తెలియజేయబడును. ఆలాగు తెలియపరచిన వారము దినములలోగా పూర్తి పైకము టెండరు డిపాజిటు అయిదువందల రూపాయలు మినహాయించి అందజేయవలయును. అలాగు జరుగని పక్షమున టెండరు డిపాజిటు పైకము కోల్పోవుదురు తే 12.3.69ది ముందు యే తేదీనైనను కార్పొరేషన్ మేనేజింగు పార్టనరు వారికి టెండర్లు ఖాయపరచుటకుగాని అంగీకరించుటకు గాని యేకారణముచేనైనా తిరస్కరించుటకుగాని సర్వహక్కులు గలవు. లారీ మా విశాఖపట్నం ఆఫీసు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును.

విశాఖపట్నం—4
స్వ్యాకాలని 43.521 మేనేజింగ్ పార్టనరు.

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈ క్రింద వివరించిన పని టెండరు నోటీసు నందు వివరించిన షరతులకు లోబడి చేయుటకై మున్సిపల్ సెక్రటరీ తే. 15—3—69దిన సా. 4గంటల వరకు సీల్డు టెండర్లు దాఖలు నేయగోరబడుచున్నవి, టెండర్లు ఆదే దినమున సా. 4—30 గంట. లకు, ఆ సమయములో హాజరు కావలసిన టెండరర్ల యెదుట తెరువబడును. ఒక్కొక్క పనికి ఎదురుగా తెలుపబడిన విధముగా టెండర్ షెడ్యూలు ఖరీదు 14—3—69 తేదీ సాయంత్రము 4 గంటల వరకు ఆఫీసు పనివేళలలో పని దినములలో చెల్లించి మునిసిపల్ ఇంజనీరు ద్వారా టెండరు షెడ్యూళ్లు పొందవచ్చును. టెండరు డిపాజిట్టు మొత్తము 14.3.69 తేదీ వరకు మున్సిపల్ ఖజానాలో ఆఫీసు పని దినములలో పనివేళలలో చెల్లించవచ్చును. అట్లు చెల్లించి పొందిన చలానాలు ఆయా టెండర్లతో జతపరచవలెను.

1. విజయరామరాజుపేట ఏరియాలో బర్మా కాందిశీకులకు మార్కెటు ఏర్పాటు చేయుటకు షాపులు స్టాల్సులు గల మూడు బ్లాకులు కట్టుటకు.
ఎస్టిమేటుమొత్తం రు 112000—
డిపాజిట్టు మొత్తం రు 2800—
టెండరుఫారంఖరీదు రు 20 —

(సం.) ఎం. వెంకటేశ్వరరావు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి.

టెండరు నోటీసు

సర్వాపురం తాలూకా యలమంచిలి కస్బా పంచాయతీకి వీధిదీపములు వెలిగించుటకు 1969—70 సం.రంకు తెల్ల కిరసనాయిలు సప్లై చేయుటకు సీలువేసిన టెండర్లు ది 17—3—1969 సం.రం. మధ్యాహ్నం 4 గంటల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని తీసుకొనబడును. అదేరోజు సాయంకాలము 4—30 నిమిషాలకు టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. టెండరుతోటాటు రు50—లు ధరావత్తు చెల్లించవలెను. ధరావత్తు లేని టెండర్లు చెల్లబడవు.

యలమంచిలి ఎస్.జి.కృష్ణంరాజు బి. ఏ,
కస్బాపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

గొల్లపాలెం గ్రామ పంచాయతీ

తూర్పుగోదావరి జిల్లా కాకినాడతాలూకా, గొల్లపాలెం గ్రామపంచాయతీ తాలూకు ఈ దిగువ నుదహరించిన అయిటములకు 1969—70 సం.రంనకు యిజారా హక్కులు వసూలు బహిరంగవేలము పాటలు ది 13—3—69 గురువారం మధ్యాహ్నం గం. 2—00లకు పంచాయతీ ఆఫీసులో పంచాయతీ సర్పంచ్ వారిచేగాని వారి అనుమతి పొందిన అధికారమీయబడిన మరియొకరిచేగాని జరిగింపబడును.

1. డైలీమార్కెట్టు
2. వీక్లీ మార్కెట్టు
3. కార్టుస్టాండు
4. నెం 1 కొట్టు అద్దె లీజు
4. కంపోస్టు
6. రీడింగురూం తాలూకు పాతన్యూస్ పేపర్ల వేలము.
7. వ్యాపారము నిమిత్తము తోలుకొని పశువులన ప్రతి ఆదివారము గొల్లపాలెం గ్రామపంచాయతీ ఏరియాలో నిలుపుదల చేసి మకాము చేయు పశువులపై పశువుల యజమానుల వద్దనుండి ఫీజులు వసూలు చేసుకొను హక్కులు.

షరా: పాట షరతులు, డిపాజిట్టు వివరములు వగైరా యితర విషయములు పంచాయతీ కార్యాలయము పనిచేయు అప్పి వేళలలోను అడిగి తెలుసుకొనవచ్చును.

SARPANCH &
Executive Officer (Incharge)

ధర్మవీర బదిలీపై ప్రధాని హామీ

న్యూఢిల్లీ, మార్చి 7:—

పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, ఉపముఖ్య మంత్రి శ్రీ జ్యోతి బాసు నేడిక్కడ ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకుని వివిధ ఇతర సమస్యలతో పాటు, రాష్ట్రానికి నూతనగవర్నర్‌నునియమించే విషయం కూడా చర్చించారు.

తాము అధికారం స్వీకరించిన తరవాత పశ్చిమబెంగాల్ నాయకులు ప్రధాన మంత్రితో సమావేశం జరపడం ఇదే మొదటిసారి.

యాభై నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో చర్చలు అత్యంత స్నేహపూర్వకంగాను, సుహృద్భావ పూర్వకంగాను జరిగినట్లు తెలుస్తున్నది.

దీనికిముందు పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర కూడా ప్రధాన మంత్రిని కలుసుకుని 45 నిమిషాలసేపు సమాలోచనలు జరిపారు. తనను సాధ్యమైనంత త్వరలో విడుదల చేయువలసినదని ఆయన ప్రధానికి తిరిగి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. రాష్ట అభివృద్ధికి సంబంధించిన విషయాలను గురించి కూడా శ్రీ ధర్మవీర ప్రధానితో చర్చించారు.

శ్రీ ధర్మవీరను బదలీ చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీకి, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుకు తెలియజేశారు.

అయితే శ్రీ ధర్మవీర స్థానే గవర్నర్‌గా ఎవరిని నియమించేదీ ఈ సమావేశంలో ప్రస్తావనకు రాలేదని అభిజ్ఞ వర్గాలవారుభావిస్తున్నారు.

శ్రీ ధర్మవీర మార్చి 10న కలకత్తాకు తిరిగి రానున్నారు.

శ్రీ చవన్ ప్రకటన

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరను బదిలీచేసేవిషయం కేంద్రంపరిశీలిస్తున్నట్లు హోంమంత్రి శ్రీ వై.బి. చవన్ కూడా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఏ.పి. చటర్జీ, మరి 9 మంది సభ్యులు ప్రవేశపెట్టిన సాధారణ తీర్మానానికి ఆయన సమాధానం ఇచ్చారు. బెంగాల్ గవర్నర్‌ను వెనుకకు పిలిపించనందుకు వామపక్షానికి చెందిన ప్రతిపక్ష సభ్యులు కేంద్రాన్ని విమర్శించారు. ఒక గంట సేపు చర్చ జరిగింది. బెంగాల్‌లో యున్నె యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వంతో కేంద్రం పూర్తిగా సహకరించగలదని శ్రీ చవన్ తెలియజేశారు.

సోమవారం లోక్‌సభచర్చ

న్యూఢిల్లీ,మార్చి 7: బెంగాల్ మంత్రివర్గంతయారుచేసిన ప్రసంగ పాఠం నుండి కొన్ని భాగాలను వదలి వేసి గవర్నర్ శ్రీ ధర్మవీర తన ప్రసంగం కొనసాగించిన సంఘటనపై సోమవారం సాయంత్రంనాలుగు గంటలకు లోక్‌సభ చర్చిస్తుంది.

ఢిల్లీకి బెంగాల్ మంత్రుల రాక

న్యూఢిల్లీ, మార్చి7:బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ, డిప్యూటీముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబాసు, ఆహార మంత్రి శ్రీ సుధీన్ కుమార్‌లు నేడు ప్రప్రథమంగా రాజధానికి వచ్చారు.

వారికి విమానాశ్రయంలో ఢిల్లీలోని బెంగాలీ విద్యార్థులు ఘనస్వాగతం ఇచ్చారు.

గవర్నర్ శ్రీ ధర్మవీర కూడా అదే విమానంలో వచ్చారు.

శ్రీ జయప్రకాష్ నారాయణ్ ప్రకటన

మద్రాసు, మార్చి 7 : పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ధర్మవీర తమ ప్రసంగాన్ని సక్రమంగా చదవకపోవడంవల్ల యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీతోను, కేంద్ర ప్రభుత్వం తోను పోరాటం సాగించడానికి బల్లమైన సాధనం దొరికినట్లయిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ అన్నారు.

శ్రీ నారాయన్ ఒకప్రకటనచేస్తూ ఈ విధంగా పేర్కొన్నారు : "పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభం తొలగి పోతుందనే ఆశించాను. అయితే కేంద్రం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమే కాక, పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు పార్టీ ప్రతిష్ఠకే తీవ్రంగా దెబ్బతీసింది. కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉంటే ఇటువంటి రాజ్యాంగ విరుద్ధమైన చర్యను కాంగ్రెసు పార్టీ తీవ్రంగా ఖండించి ఉండేది."

"శాసనసభ ప్రారంభంకాకముందేగవర్నర్ వెనుకకు పిలువనంపివుంటే కాంగ్రెసు తన ఓటమిని మర్యాదగా అంగీకరించిందని భావించేవారు."

సంగ్రహప్రకటనలు

కావలెను

ఒక నీపర్ లేడి డాక్టరు, నీపర్ ఆఫీసు అసిస్టెంటులు కావలెను. ఆకర్షణీయమైన జీతము, లాడ్జింగు సౌకర్యములు యివ్వడమగును. పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపండి. బాక్సునం.2554 ఆంధ్రప్రభ, విజయవాడ.

నోటీసు

సామర్లకోట పురపాలక సంఘము

ది. 1.4.1969 నుండి 31.3.1970 వరకు సామర్లకోట పురపాలక సంఘము వారికి చెందిన ఈ దిగువ లీజుకు సంబంధించిన రుసుములు వసూలు చేసుకొను హక్కును సదరు మునిసిపల్ ఆఫీసు వద్ద శకటరీ గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 20—3—1969 గురువారము సాయంత్రం 3—00 గంటల నుండి బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు ధరావతు కాలములో చూపిన మొత్తములను కట్టి పాల్గొనవలెను. పాటలకు సంబంధించిన షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చును.

లీజు వివరము

1) వారపు మరియు రోజువారీ మార్కెట్టులలో రుసుము వసూలు చేసుకొనే హక్కు.
ధరావత్తు రు 500 —
2) పశువుల వారపుసంతలో వసూలు చేసుకొనే హక్కు.
ధరావత్తు రు 25 —
3) పశువుల కబేళాలో ప్రతిరోజు రుసుము వసూలు హక్కు.
ధరావత్తు రు 50 —
4) గొర్రెలు మేకలు కబేళాలో ప్రతిరోజు రుసుము వసూలు హక్కు.
ధరావత్తు రు 50 —
5) పబ్లిక్ వీధులలో, స్థలములలో పంది పెంట ఏరుకొను హక్కు.
ధరావత్తు రు 10 —

టెండరు నోటీసు

1969—70 సం.నకు ఈ దిగువ నుదహరించిన వస్తువులను సప్లై చేయుటకు గాను ది. 21—3—69 శుక్రవారము సాయంత్రం 3—00 గంటలలోగా సీలువేసిన టెండర్లు కార్యదర్శి గారిచేగాని వారిచే ఉత్తరవులు పొందిన వారిచేగాని తీసుకొనబడును. టెండరుదారు ప్రతి అయిటమునకు ఎదురుగా చూపబడిన ధరావత్తు కట్టిన రసీదు టెండరు ఫారమునకు జతపరచవలెను,శాంపిలు వస్తువులు పంపవలెను. వచ్చిన టెండర్లు అదే రోజు సాయంకాలము 4—00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు అయిటమునకు రు 2—లు చొప్పున చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలందు పొందవలెను.

(1) ఎద్దులకు కావలసిన గడ్డిదానాలు.
ధరావత్తు రు 375 —
2) ట్రాక్టరు ఆయిల్సు.
ధరావత్తు రు 200 —
3) కాన్సర్‌వెన్సీ ఆర్టికల్సు.
ధరావత్తు రు 75 —
(4) వర్కర్లకు కొబ్బరినూనె, సబ్బులువగైరా
ధరావత్తు రు 250 —
(5) స్టేషనరీ, టౌను ప్లానింగ్, ఇంజనీరింగ్ పుడ్‌సాంప్లింగు వగైరా సామాన్లు
ధరావత్తు రు 300 —
(6) ప్రింటింగు రు 25 —
(7) వాహనాలు, జంతువులు వగైరా లైసెన్స్ బిళ్లలు.
ధరావత్తు రు 25 —

(సం) జి. పద్మనాభరావు,
సెక్రటరీ

ప్రసంగంలోని భాగాల తొలగింపు సంప్రదాయ విరుద్ధంకాదు

తనచర్యకు బెంగాల్‌గవర్నర్ సమర్థన

కలకత్తా, మార్చి 7: నిన్న బెంగాల్ శాసన సభ సంయుక్త సమావేశాలను ప్రారంభించినపుడు తను ప్రసంగంలో కొన్ని భాగాలను వదలివేయడంతో సంప్రదాయాన్నిఉల్లంగించడం జరగలేదని గవర్నర్ శ్రీ ధర్మవీర నేటి ఉదయం ఇక్కడ అన్నారు.

పిఠని సాంకేతిక సంస్థలో స్నాతకోపన్యాసం ఇవ్వడానికి నేటి ఉదయం ఢిల్లీవెళ్ళబోయే ముందు ఆయన డమ్‌డమ్‌లో ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానం ఇస్తూ పై విధంగా అన్నారు.

ప్రసంగం పాఠాన్ని పూర్తిగా చదవవలసిన బాధ్యత తనకు వుంటే, ప్రసంగాన్ని పూర్తిగా చదవడానికి తనకు అభ్యంతరకరంగా తోచే విషయాలను అందులో చేర్చకుండా వుండవలసిన బాధ్యత కూడా మంత్రిమండలిపై గలదని శ్రీ ధర్మవీర విలేఖరులకు చెప్పారు.

ప్రసంగంలో రెండు పేరాలను చదవనని తాను ముందుగానే ముఖ్యమంత్రికి లేఖ వ్రాశానని శ్రీ ధర్మవీర చెప్పారు.

అయితే మంత్రిమండలి ప్రసంగాన్ని పూర్తిగా చదవాలని తనను మళ్ళీ కోరిందని, మళ్ళీ ఆలోచించి ఆ భాగాలను చదవరాదనే నిర్ణయించుకున్నానని, అందువల్ల ఆ రెండు పేరాలు చదవనందుకు మంత్రివర్గం ఆశ్చర్య పడ పనిలేదని గవర్నరు చెప్పారు.

"శాసనసభను సమావేశపరచడానికి కారణం ప్రభుత్వ విధానం గురించి, రాష్ట్ర ప్రగతి గురించి వివరించడం. నేను ఆ రెండు పేరాలు తప్ప ప్రసంగంలో ఏ ఒక్క కామాను, పుల్‌స్టాపును కూడా వదలిపెట్టలేదు" అని ఆయన చెప్పారు.

గతంలో ఫ్రంట్ మంత్రివర్గం బర్తరఫ్‌పై జుడిషియల్ నిర్ణయాన్ని గురించి ఆయన ప్రస్తావించి, జుడిషియరీకి కూడా తానే అధిపతినైనందున దానికి వ్యతిరేకంగా తానలా చెప్పగలనని ఆయన అన్నారు.

నిన్న ప్రారంభ సమావేశం తీరు గురించి ప్రశ్నించగా, శ్రీ ధర్మవీర "జీవితంలో సుఖంతో పాటు కష్టాల్ని కూడా చవిచూడాలి" అన్నారు.

శ్రీ ధర్మవీర మార్చి 10న కలకత్తాకు తిరిగి వస్తారు.

రాజ్యాంగానికి విరుద్ధమని విధానసభ స్పీకరు శ్రీ విజయకుమార్ బెనర్జీ ముక్తకంఠంతో, అసందిగ్ధంగా ఘోషించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ పక్షం ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యను బాహాటంగా గౌండడం చూచి రాష్ట్ర ప్రజలు నివ్వెరపోయారు. ఇదే సభామందిరంలో శ్రీ ముఖర్జీ 197 నవంబరు 29వ తేదీన పై చర్యను నిర్ద్వంద్వంగా ఖండించారు. ఈ నిరంకుశ దోషిని రాష్ట్రమంతా ఒక్కుమ్మడిగా తక్షణం ప్రతిఘటించింది. ఈ అక్రమ చర్యలను ప్రజాస్వామిక విహితపద్ధతులో తీవ్రంగా నిరసించిందిగా సమైక్య సంఘటన నాయకులు చేసిన ఆదేశాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలు తమ తీవ్ర అసమ్మతిని తెలియచేసే పద్ధతి అమోఘం. అపూర్వం. నిస్సా, ఎం లేకుండా రాజ్యాంగ చట్టాన్ని త్రోసిరాజని అక్రమంగా అధికారాన్ని చేజిక్కించుకున్న అధికారులకు వ్యతిరేకంగా నగరాలతోను, గ్రామీణ సీమలలోను, పారిశ్రామిక కేంద్రాలలోను లక్షలాది జనం ఒక్కుమ్మడిగా ప్రజాస్వామిక పద్ధతిలో ప్రదర్శనలు జరిపారు. తన ఆధీనంలో ఉన్న సమస్త దమననీతిని, దండనీతిని వినియోగించి ప్రజల ప్రజాస్వామ్య విహిత స్వేచ్ఛాధికారాలను అణగద్రొక్కడానికి గద్దెమీదనున్న మైనారిటీ ప్రభుత్వం తన యావచ్ఛక్తినీ వినియోగించింది. ఇంతచేసినా ఆ ప్రభుత్వం మూడునెలలకు మించి అధికారంలో ఉండలేకపోయింది. ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న సమైక్య సంఘటన ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించవలసిందిగా ప్రజలంతా కోరినప్పటికీ, కేంద్రప్రభుత్వ అధికారవర్గాల ఈఅభ్యర్థనను తృణీకరించి ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను ప్రవేశపెట్టినవి.

తమ యిష్టం వచ్చిన హారిని - అధికార పీఠానికి ఎన్నుకునే అవకాశాన్ని మధ్యంతర ఎన్నికలు పశ్చిమబెంగాలు పౌరులకు యిచ్చినవి. పౌరుల రాజకీయ పరిజ్ఞాన పరిణతిని కూడా ఈ మధ్యంతర ఎన్నికలు అసందిగ్ధంగా వెలుగులోకి తెచ్చినవి. సమైక్య సంఘటన విజయం ప్రజల విజయమే. ప్రజాస్వామ్య విజయం. ప్రజాస్వామ్య పరిరక్షణపై ప్రాణములర్పించిన వీరులెల్లరి మహా విజయం. ఈ విజయం ప్రజావాహిని ఖాతరు చేయనివారి కెల్లరకు పెద్ద హెచ్చరిక."

ధర్మవీర ప్రసంగంపై అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7: పశ్చిమబెంగాల్ శాసనసభ సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగాన్ని చదువునప్పుడు, శ్రీ ధర్మవీర వదలిన భాగాలు ప్రసంగ భాగాలుగా పరిగణింపబడవనని నిన్నరాత్రి యిచట అధికారికంగా ప్రకటించబడినది.

అయితే ఏ సభ్యుడైనా ఈ భాగాలను శాసనసభా మందిరంలో చదివిన యెడల అవి శాసనసభా కార్యక్రమ అంతర్భాగంగా గణుతించబడతవని కాని, వానికి రాజ్యాంగ చట్ట సమ్మతమైన గవర్నరు ప్రసంగ ప్రతిపత్తి నవుకూడదు.

ధర్మవీర స్థానంలో ఎవరిని గవర్నరుగా నియమించాలి అను విషయంతో ప్రధాని రేపు ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీని కదిలించి చూస్తారు. గవర్నరు పదవికి కొందరి పేర్లు సూచించబడినవి. ఈ పేర్ల జాబితాలో ఎవరు తమకు సమ్మతమైనది రాష్ట్ర నాయకులు తెలియచేస్తేగాని, ఆ వ్యక్తి పేరుగాని, లేక ఆయన ఎపుడు పదవి స్వీకారం చేసేదికాని ప్రకటించబడదు.

అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము లిరువురి చేత వారింపబడిన వ్యక్తి, గవర్నరు పదవిని స్వీకరించడానికి సుముఖుడై ఉండడము కూడ చాలా అవసరం. చాలామంది పశ్చిమ బెంగాల్ గవర్నరు పీఠం అధిరోహించడానికి సుముఖంగా లేరని తెలియవస్తున్నది.

గవర్నర్ ప్రసంగంపై శ్రీ జ్యోతిబాసు ప్రకటన

కలకత్తా, మార్చి 7: రాష్ట్ర ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంప్రారంభోపన్యాసంలో గవర్నర్ రెండు పేరాగ్రాఫులను వదలివేయడంతో నిన్న, పశ్చిమ బెంగాల్ చరిత్రలో నూతన ఘట్టం సృష్టించబడిందని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న ఇక్కడ అన్నారు.

అసెంబ్లీ నిన్నటికి వాయిదా పడినప్పుడు భవనం బయట చేరిన జనాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, 1967లో ఫ్రంట్ ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా రద్దుచేసి, పార్టీ ఫిరాయించిన వారితో ప్రభుత్వాన్ని స్థాపించినందువల్ల వచ్చిన అవమానానికి ప్రతిగా, బెంగాల్ ప్రజలు మధ్యంతర ఎన్నికలలో తగు సమాధానం ఇచ్చి మరొకసారి చరిత్రను సృష్టించారని అభిభాషించారు.

చట్టవిరుద్ధమని అభినందన తీర్మానంలో విమర్శ

కలకత్తా, మార్చి 7 : పశ్చిమ బెంగాలు గవర్నరు శ్రీ ధర్మవీర రాష్ట్ర శాసనసభలో నేడు చేసిన ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రములో నెనుకటి యున్నె యునైటెడ్‌ఫ్రంట్ మంత్రివర్గాన్ని రాజ్యాంగ విరుద్ధంగా రద్దుచేసినదానికి సంబంధించిన రెండు భాగాలను గవర్నరు చట్టవిరుద్ధంగా వదిలి వేశారని సభ్యులు పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని శ్రీ రాబిన్ ముఖర్జీ (సి. పి. ఎం.) ప్రతిపాదించగా, శ్రీమతి గీతా ముఖర్జీ (సి. పి. ఐ.) బలపరిచారు. గవర్నరు ప్రసంగం అనంతరం అసెంబ్లీ నేటి సాయంత్రం 4 గంటలకు సమావేశమైనప్పుడు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యుడు సిద్ధార్థ శంకర్ రే ఈ తీర్మానంపై లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డరును స్పీకర్ విజయకుమార్ బెనర్జీ త్రోసిపుచ్చారు. తీర్మానం సక్రమంగా ఉన్నదని స్పీకర్ చెప్పగానే సభ వాయిదా పడింది.

ప్రభుత్వ ఖర్చును తగ్గించే అవకాశాలు తక్కువ

పార్లమెంటు సలహాసంఘంలో శ్రీ మురార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 7: 1969—70 బడ్జెట్‌లో పరిపాలనా వ్యయంతో పాటు, ఇతర ప్రణాళికేతర వ్యయం తగ్గించడానికి అవకాశాలు తక్కువని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో స్పష్టం చేశారు. 1110 కోట్ల వరకు రక్షణ శాఖకు కేటాయించడం తప్పనిసరి అయినదని, చైనా, పాకిస్తాన్ శత్రువైఖరి దృష్ట్యా రక్షణకు ఎక్కువ ఖర్చుపెట్టడం తప్పనిసరి కాగలదని అన్నారు.

ఉద్యోగులకు కరవుభత్యం పెంచడంలో పాటు, ప్రణాళిక పథకాలక్రింద ఖర్చును కూడా ప్రణాళికేతర పద్దులక్రింద చేర్చడం జరిగిందని అన్నారు.

కొత్త బడ్జెట్ ప్రతిపాదనలపై సమావేశంలో చర్చ జరగలేదని తెలియవచ్చింది.

నాల్గవ ప్రణాళిక ముసాయిదాకు తుది మెరుగులు దిద్దడం పూర్తిఅయినదని, ఈ నెలలోనే కేంద్ర మంత్రివర్గం, తరువాత జాతీయ అభివృద్ధిమండలి ఈ ముసాయిదాను పరిశీలించగలదని శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

ప్రణాళిక ముసాయిదాలోనే ఏ మేరకు విదేశ సహాయం అవసరమో పేర్కొనగలమని తెలియజేశారు. వస్తుల నిబంధనలు, ఏమూల్య పద్ధతి గురించి ప్రజలలో బాగా ప్రచారం అవసరమని కొందరు సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది.

పన్నులు చెల్లించేవారికి ఇబ్బంది కలిగించకుండా నివారించే నిమిత్తం తగిన సలహాలను ఇవ్వవలసిందని సభ్యులను శ్రీ మురార్జీ కోరారు.

తన ఆదాయం గురించి తప్పు సమాచారం ఇచ్చే వారిని శిక్షించాలని ఉపప్రధాని స్పష్టం చేశారు.

రాబడిపన్ను బకాయిలను సత్వరగతిని పూర్తిచేసే విషయమై తీసుకొంటున్న చర్యలను వివరిస్తున్న పత్రం ఒకదానిని పార్లమెంటు సభ్యులకు సమర్పించారు.

సిక్కిం,భూటాన్‌లకు ఆర్థిక సహాయం

కలకత్తా, మార్చి 7:సిక్కిం, భూటాన్‌లకు 1968—69లో ఇండియా నుంచి మొదట అంచనాల కన్న ఎక్కువ సహాయం లభించినట్లు అధికార వర్గాలవారు తెలిపారు.

భారత ప్రభుత్వం 1968—69 లో సిక్కింకు రు 2 కోట్ల 61 లక్షలను, భూటాన్‌కు రు 3 కోట్ల 81 లక్షలను కేటాయించింది. కాని వరద సహాయ కార్యక్రమాలు, తదితర పథకాల అవసరాలకు ఈ మొత్తాన్ని పెంచి సిక్కింకు రు 3 కోట్ల 70 లక్షలు, భూటాన్‌కు రు 5 కోట్ల 71 లక్షలుఇచ్చారు.

1969—70లో కూడా భారత ప్రభుత్వం సిక్కింకు రు 2 కోట్ల 48 లక్షలు, భూటాన్‌కు రు6 కోట్ల 75 లక్షల సహాయాన్ని కేటాయించింది.

నేపాల్‌కు 1968—69 ఈ బడ్జెట్‌లో రు 12 కోట్లను కేటాయించినా రు 11కోట్ల 18 లక్షలను మాత్రమే ఇచ్చారు. ఈ తగ్గింపుకు కారణం ఈ సహాయాన్ని నేపాల్‌త్వరగా వినియోగించుకొన లేకపోవడం.

1969—70లో నేపాల్‌కు రు 14కోట్ల 50 లక్షల సహాయాన్ని అంద చేయ దలిచారు.

ప్రజాస్వామ్య పరమార్థం

(వ పేజీ తరువాయి)

అటవి అభిప్రాయాన్ని మనం మన్నించి ఆరోగ్యవంతమైన ప్రజాజీవితాని కీడు రాదు. అట్టి సమాజమే, దేశమే 'ప్రజా' యోగ్యం.

అసహిష్ణుత, యెదిరియెడ ద్వేషగా మొరటు, మోటుగా ప్రవర్తించే వంటివి ఎప్పుడైనా సభ్య సమాజంచే వర్జించబడతవి. ఇవి ప్రజాస్వామ్యానికి నిండుగా విరుద్ధములు.

ఎదిరి వాదాన్ని వినడానికి మనం సిద్ధంగా లేకపోతే ప్రజాస్వామ్య మనికి అవకాశమే లేదు. ఎదిరి అభిప్రాయాలను వినడానికి నిరాకరించినా, విస్మృతవాత వానిని వేళాకోళం పట్టించినా, మనం న్యాయ ధర్మాలకు, హేతువాదానికి తిలోదకా లిచ్చినవారమగుచున్నాము. అసహిష్ణుత అలావుంటే పోతే మనం సత్యాన్ని కాలేము. మనం సర్వజ్ఞులం కాము. మన జ్ఞానం పరిమితి. అయితే, పరమేశ్వరుడు మనకనుగ్రహించిన కొద్దిపాటి వెలుగు తోడ్పాటుతో పురోగమించడానికి జంకరాదు. నిర్భయంగా ముందుకు సాగాలి. బుద్ధిగుహావాటాలను బంధించుకు కూర్చోనరాదు. మనం ఇంతకాలం సత్యమని నమ్మినది సత్యమే కాకపోవచ్చును. అట్టి విపరీత పరిస్థితులలో సైతం మైక్లబ్యం పనికిరాదు. మనోమందిర గవాక్షాలను తెరచి యుంచడం వల్ల క్షాళిత సకల వ్యాళిశ్యమై సత్యం మరింత వన్నెకెక్కి ప్రకాశించగలదు.

గుణం ముఖ్యం

నాకు రాశికం కంటే గుణం ముఖ్యం. వీసెడు యినుము కంటే తులం బంగారం మంచిది. భయానుమానాలు, అపశకునాలు, పరస్పర విరుద్ధ ప్రయోజన సంఘర్షణలు, మూఢ విశ్వాసాలు, నమ్మకం లేకపోవడం వంటి అనేకమైన దోష సంకులమైన వర్తమాన ప్రపంచంలో సంఖ్యాబలాన్ని నమ్ముకోవడం శ్రేయస్కరం కాదు. అంతేకాదు, సంఖ్యాబలాన్ని నమ్ముకోవడంవల్ల ప్రమాదం కూడా ఉన్నది. సుశిక్షితమైన సంఖ్యాబలాన్ని అదుపులో పెట్టడం చాలా కష్టం. అది ఆత్మ వినాశాభిముఖంగా పరుగెత్తుచున్న మహా సంరంభం. అదియెటుపోవుచున్నదో యెవరికీ తెలియదు. ఎందుకు పోతున్నదో అంతకు ముందే తెలియదు.

అభ్యర్థిగా నిలబడువారిని నేనొకటే ప్రశ్నవేస్తాను "నీవు నిజంగా సమర్థుడవా? అవసరానికినిలబడగలవా?" అని. ఈపరీక్షలో నెగ్గితే చాలు. ఆ [illegible] సంఖ్యాబలం కల వర్గంలవారి నుండి మొట్టమొదట అభ్యర్థిని ఎన్నిక చేస్తాను. నేను ఈ విధంగా అల్పసంఖ్యాకవర్గాలవారికి న్యాయమైన ప్రాధాన్యం యిస్తాను. అయితే, యిందువల్ల జాతీయ సంక్షేమం ఏంతమాత్రం దెబ్బతినరాదు. జాతీయశ్రేయస్సంక్షేమము అంటే భారతదేశం మొత్తం శ్రేయస్సు, హిందువులయొక్క, లేక ముస్లిములయొక్క, లేక ఏ ఒకవర్గంయొక్క శ్రేయోమాత్రం కాదు. నేను అల్పసంఖ్యాక వర్గానికిచెందినవాడనేఐ నిన్నీరుభయపడటంలేదు. కొన్నిసమయాలలో ఇది గొప్పఅదృష్టంకూడా. అల్పసంఖ్యాక వర్గానికిచెందినవాడనైయుండ లనిప్రార్థనఅని నేను పెక్కుసార్లు అంటూ వచ్చాను. కృతకమైన యీ అధిక సంఖ్యాక వర్గాలవల్ల నా అభివృద్ధి పదేపదే కుంఠిత మగుచున్నది.

ఆదర్శ ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యం, ప్రజాసామాన్య 'సరాసరి' లేక 'సగటు'కు ప్రాతినిధ్యం వహిస్తుంది. సరాసరికి తక్కువగా ప్రాతినిధ్యం వహించినా, ఆశ్చర్యం లేదు. కనుక ప్రజాస్వామిక సంస్థలు సమాజంలో అట్టడుగు నిరుపేద వర్గాలకు విద్యాబుద్ధులుకరపు భారాన్ని స్వీకరించాలి. సాంఘిక దురాచారాలను,మూఢవిశ్వాసాలనూ తొలగించడానికి పూనుకోవాలి. అట్టి సమాజంలో ఇతడు క్రైస్తవుడు, అతడుకాడు, ఇతడు పురుషుడు, ఆమె స్త్రీ యను విచక్షణకు, విభేదాలకు అణుమాత్రమైనా తావుండదు.

ప్రజాస్వామ్యం నిజంగా జయప్రదంగా చేయాలంటే ప్రజలకు కావలసింది చదువు పేరుతో చలామణి యగుచున్న అక్షరజ్ఞానం కాదు. సదసద్వివేక పటుమైన విద్య.

అధికారంవల్ల మనుష్యుల గుడ్డివారు, చెవిటివారు అవుతారు. వారి కెదురుగా వున్న ఎన్నవుడో వారికి కనుపించవు. చెవి నిల్లు కట్టుకుని పోరినా వినిపించదు. అధికార మదాంధమైన ప్రభుత్వం ఏమి చేస్తుందో, ఏమి చేయదో ఎవరూ చెప్పలేరు.

రాజకీయాధికారం దానంతట అదే గమ్యం, ప్రాప్యం కాదు. అదియిది జీవితంలోని అన్ని రంగాలలోని పరిస్థితులను మెరుగు పరచి, ప్రజా హితోపకర సుఖ శాంతులను సంపాదించడానికి ఉపయోగించు సాధనమాత్రం రాజకీయాధికారం. రాజకీయాధికార మంటే జాతీయ ప్రతినిధులద్వారా జాతీయ జీవితాన్ని క్రమపరచుశక్తిసామర్థ్యములఅర్థం. జాతీయ జీవనం తనంత తానుగా స్వేచ్ఛచే క్రమపద్ధతులవెంట నడవగలిగితే, అప్పుడు ప్రతినిధులతో అవసరమే లేదు. అది ఉన్నతస్థాయి అరాచక పరిస్థితి. ఆ ప్రభుత్వంలో ఏ వ్యక్తికా వ్యక్తే ప్రభువు. అంతా స్వయం రాజా, స్వయం మంత్రీగా సాగిపోతుంది. ఎవరిదారి వారి యొకరి దారి కడ్డంరాదు. కనుక ఆదర్శరాజ్యంలో ప్రభుత్వమంటూ ఉండదు. కనుక రాజకీయాధికార మంటూ ఉండడానికే వీలులేదు. ఆదర్శ రాజ్యాన్ని పూర్తిగా భూమి మీద అవతరింపచేయడం ఎన్నటికీ సాధ్యం కాదు. ఏ ప్రభుత్వం చాల తక్కువగా పరిపాలిస్తుందో అదే ఉత్తమ ప్రభుత్వమని థోరో అన్న కారణ మిదే.

అధికారాన్ని అందరికి పంచకుండా అన్నిటినీ ప్రజాస్వామ్యాన్నిసాధించడం అసంభవం. అయితే, ప్రజాస్వామ్యం 'గుంపు' ప్రభుత్వంగా మారకుండా జాగ్రత్త పడాలి. [illegible] కార్మికులకూ కూడా వ్యవహారపాలనలో వాటా ఉన్నది.

ప్రజాస్వామ్యం చాలా గొప్ప సంస్థ. దానిని ఎప్పుడూ [illegible]. దీనికి విరుద్ధంగా అసలు ప్రజాస్వామ్యమే [illegible] అధికారదుర్వి[illegible]

యోగాభ్యాసకాలాలు సాధ్యమైనంత ఎక్కువగా తగ్గించడం.

ప్రజాస్వామ్యం-అహింస

అహింసా పద్ధతుల ద్వారా మన మాశించు చున్న అభ్యుదయమైన ప్రజాస్వామ్యం, స్వరాజ్యం యెన్నటికీ స్థాపించబడదు. ప్రత్యర్థులను విధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని స్థాపించలేము. ఆ పద్ధతివల్ల వ్యక్తి స్వాతంత్ర్యం భంగించబడుతుంది. అకలుషితమైన అహింసా వరిసరాలలో మాత్రమే వ్యక్తి స్వాతంత్ర్య మహాపద్మం సర్వతోముఖంగా వికసిస్తుంది.

పాశ్చాత్య ప్రజాస్వామ్యం గొప్ప అగ్నిపరీక్ష నెదుర్కొంటున్నది. అది యిప్పటికే చాలవరకు విఫలమైపోయిందని నాకు అనిపిస్తూ వుంటుంది. ప్రజాస్వామ్య మహావటంవేరావి, మైన క్షేత్రమని నిరూపితం కావాలి. ప్రజాస్వామిక అంతర్దర్శనం భారత వసుంధరలోనే వికసించాలి. నేటి ప్రజాస్వామ్యంలో మాట నిజమే. కానీ అంతమాత్రంచేత యీ దోషాలు ప్రజాస్వామ్యంలో ఉండక తప్పదని సిద్ధాంతం చేయరాదు. కేవల సంఖ్యాబలాన్ని బట్టి ప్రజాస్వామ్య పటాన్ని నిర్ణయించడం కూడ తప్పే.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడితేనే అభివృద్ధి

హైదరాబాద్, మార్చి 6: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేస్తేనే తెలంగాణాలోని సామాన్య ప్రజల, కార్మిక వర్గాల పరిస్థితి మెరుగుపర్చవచ్చునని ఇటీవల రాజీనామా చేసిన ఆంధ్రప్రదేశ్ లేబర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టక్కీన్ నేడిక్కడన్నారు.

తెలంగాణా ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ కేవలం నినాదాలతో పగటి కలలతో కాలం వెలిబుచ్చుతున్న తెలంగాణా నాయకులు సామాన్య ప్రజలను వంచన చేస్తూ వచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సాధించడానికి సామాన్య ప్రజలు, కార్మిక వర్గం సన్నద్ధులు కావలసిదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

బదిలీ ఉత్తర్వుల అమలు జరపాలి

భద్రాచలం కార్యాచరణసంఘ కన్వీనరు ఆర్.కె.చౌదరివిజ్ఞప్తి

భద్రాచలం, మార్చి 7: భద్రాచలం డివిజన్‌కు చెందినవారై వరంగల్లు జిల్లా కరీమాబాదులోని పారిశ్రామిక శిక్షణ సంస్థలోని స్టోర్ కీపరుగా పని చేయుచున్న శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పనిచేయుచున్న శ్రీ ఎం. అంకమ్మగార్లు ముల్కీలు లేకపోవడం వల్ల జి. ఒ. 36 క్రింద బదిలీ చేయబడ్డారని పత్రికా విలేఖరులకు తెలియజేస్తూ, భద్రాచలం కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ ఆర్. కె. చౌదరి యింకా యిలా అన్నారు:

"జనవరి 28 వ తేదీన పై యిరువురి యిళ్ళు లూటీ చేయబడినవి. భద్రాచలం డివిజన్‌ను కూడా తెలంగాణాతో సమాన ప్రతిపత్తిపై చూడవలసిందిగా మంత్రివర్గం కైకొన్న నిర్ణయం దృష్ట్యా, భద్రాచలం సమస్య తేలేవరకు వారి బదిలీ ఉత్తర్వును అమలు చేయకుండా నిలిపి ఉంచాలి. వారు నష్టపడిన ఆస్తులకు పూర్తి పరిహార మివ్వాలి.

"తెలంగాణాలో పనిచేయుచున్న భద్రాచలం డివిజనుకు చెందిన వారి క్లెర్కులకు తమ వృత్తి ఉద్యోగాలకు చెందిన పూర్తి వివరాలను అంద చేయవలసిందిగా కోరుతున్నాను."

తెలంగాణా పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 7: మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నిన్న తెలంగాణాలో రాజకీయ పరిస్థితిని గూర్చి చర్చించింది. మూడురోజులపాటు జరిగే ఈ సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమయింది. శివసేన ఆందోళన, మధ్యంతర ఎన్నికలు, పార్టీ నిర్వహణకు సంబంధించిన సమస్యలను గూర్చి కూడా సమావేశం చర్చించింది.

హత్యానేరంలో శిక్షలేకున్నా వారసత్వ హక్కుల రద్దు

ఖమ్మం కేసులో హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

హైదరాబాద్, మార్చి 7: హంతకునకు అతి జుగుప్సాకరమైన హత్యద్వారా, చనిపోయిన వ్యక్తినుండి ఆస్తి వారసత్వ హక్కు ద్వారా సంక్రమించడానికి వీలులేకుండా చేయడమే హిందూవారసత్వ చట్టంలోని 25వ సెక్షన్ ఆశయమని, కేవలం న్యాయ శాస్త్రరీత్యానే కాక నైతిక సూత్రాలకు అనుగుణంగా ఈ నిబంధన రూపొందించబడిందని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఒబులరెడ్డి ఒక తీర్పులో స్పష్టం చేశారు. ఖమ్మంజిల్లా సెషన్స్‌జడ్జి తీర్పుపై అపీలు కేసులో ఒక దరఖాస్తునుత్రోసి పుచ్చుతూ న్యాయమూర్తి పై విధంగా అన్నారు.

హైకోర్టుకు అపీలు చేసుకొన్న వ్యక్తి పై తండ్రిని చంపినట్టు ఆరోపణ వచ్చింది. తండ్రితోపాటు, మేనమామనుకూడా తీవ్రంగా గాయ పరచారు. ఇక్కడ హత్య జరిగినప్పటికీ తగిన సాక్ష్యాధారాలు లేనందున ముద్దాయిని సెషన్స్‌జడ్జి విడుదల చేయవలసి వచ్చింది.

విడుదలయిన వెంటనే తన చేతుల్లో మృతి చెందిన తండ్రి ఆస్తిలో వాటా కావాలని మిగిలిన సోదరుల యిద్దరిని కోరినప్పటికీ వారు ఇవ్వలేదు.

హిందూవారసత్వ చట్టంలోని 25,27 నిబంధనలు అనుసరించి హత్యానేరానికి పాల్పడిన అతనికి ఆస్తిలో వాటాలేదని మిగిలినసోదరులు అభ్యంతరంతెలిపారు. తనకు శిక్ష విధించలేదు. కాబట్టి నిర్దోషినని, అందుచేతవాటా కావాలని ముద్దాయి వాదం.

హిందూవారసత్వ చట్టం 25వ నిబంధన అనుసరించి హత్య చేసిన వ్యక్తికాని, హత్య ప్రోత్సహించినవ్యక్తికాని, చనిపోయిన వ్యక్తి తాలూకు ఆస్తిలో వాటా పొందడానికి అర్హత లేదు. హత్యానేరానికి శిక్ష విధించినప్పుడే వారసత్వానికి అనర్హత ఉండాలన్న నిబంధన లేదని, న్యాయమూర్తి స్పష్టం చేశారు.

ఇక్కడ ముద్దాయి విషయంలో నేరం స్పష్టంగా ఋజువుకాకపోయినప్పటికీ హత్యలో అతని పాత్ర గలదన్న విషయం తేలినది అందుచేత తండ్రి ఆస్తిలో వాటాకు అనర్హుడని న్యాయమూర్తి స్పష్టంచేశారు.

ప్రమోషన్ నిలుపుదల చేస్తున్న విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వు రద్దు

హైదరాబాద్, మార్చి 7: ప్రాంతీయ భాష పరీక్షలలో కృతార్థుడు కాదన్న కారణంగా స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ డి. ఎల్. నారాయణ ప్రమోషన్ నిలుపు చేస్తూ విద్యాశాఖ డైరెక్టర్ జారీచేసిన ఉత్తరువును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి రద్దు చేశారు. 1962 జనవరి 1న జారీఅయిన జి.వో. 78ననుసరించి ప్రాంతీయ భాషల పరీక్షలను నిర్ణయించారు.

స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ (రెండవ గ్రేడ్) ఉద్యోగాలలో నియమించిన తరువాత ఆరేళ్ళలో ఈ పరీక్షలలో కృతార్థులు కావాలి. అయితే 50 సంవత్సరాలు నిండిన వారికి ఈ నిబంధన వర్తించదు. తరువాత ఈ వయస్సు పరిమితిని 45 ఏళ్ళకు తగ్గించారు.

15(జి) నిబంధన మేరకు ప్రాంతీయ భాషల పరీక్షలలో కృతార్థులుకాని వారికి ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయాలని ఉన్నది. కాని ప్రమోషన్ నిలిపి వేయాలని అందులో లేదు.

విద్యాశాఖ డైరెక్టర్ నిర్ణయం సరియైనది కాదని పిటిషనర్ ప్రమోషన్ విషయమై పరిశీలించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

చేనేత వస్త్రాల రిబేటుగా రు 90 లక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే త్వరలో విడుదల

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: రు. 90 లక్షల మేరకు పేరుకుని పోయిన రిబేటు నిధిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్నదని బొంబాయిలోని అఖిలభారత చేనేత వస్త్రాల మార్కెటింగ్ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. సోమప్ప నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు. పరిశ్రమల కార్యదర్శులతోను, ఇతర అధికారులతోను తాను సంభాషణలు జరిపాననీ, రానున్న కొద్ది వారాలలో ఆర్థిక పరిస్థితి మెరుగు పడవచ్చుననీ, శ్రీ సోమప్ప చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం చేతిలో 'సెస్ ఫండ్' ఉన్నంత వరకూ సకాలంలో నిధులు విడుదలై చేనేత పారిశ్రామికులు ఇబ్బంది పడేవారు కాదనీ మూడవ ప్రణాళికలో ఈ సెస్సు నిధిని కేంద్రం రాష్ట్రాలకు అప్పగించినదని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులను సకాలంలో విడుదల చేయలేక పోవడం వల్ల చేనేత పారిశ్రామికులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. చదువుకున్నవారు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉన్న కారణంగా నేడు యువకులలో అశాంతి ఏర్పడినదని, దీనిని పరిష్కరించడానికి చేనేత పరిశ్రమను, చేతి పరిశ్రమలను అభివృద్ధి చేయడం అవసరమని, శ్రీ సోమప్ప సూచించారు. తమ సంఘం రు. 12 లక్షల విలువైన వస్త్రాలను జపాన్, బ్రిటన్, ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నదన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చేయడంలో భారతదేశం జపాన్‌ను అనుసరించాలని ఆయన సలహా యిచ్చారు.

హైదరాబాద్‌లో హాండ్‌లూం హౌస్ నిర్మాణానికై మొజాంజాహీ రోడ్డులో స్థలం యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినట్లు శ్రీ సోమప్ప తెలిపారు. ఈ ఎయిర్ కండిషను చేనేతవస్త్రాల విక్రయ శాలను నిర్మించడానికి రు. 8 లక్షలు ఖర్చవుతుం దన్నారు. చేనేత పరిశ్రమను చూడడానికి ప్రత్యేకంగా ఒక క్యాబినెట్‌హోదాలో మంత్రి ఉండాలని ఆయన కోరారు.

గుంటూరుజిల్లాలో పంచదార మిల్లు స్థాపనకు ప్రభుత్వ నిర్ణయం

కలెక్టర్ శ్రీ వెంకటరత్నం వెల్లడి

నర్సరావుపేట, మార్చి 7: 1972 సంవత్సరం అంతానికి గుంటూరు జిల్లాలో గల పల్లె గ్రామాలలో 80 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదని జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మార్చి 1 వ తేదీన యిచ్చటకు సమీపంలో గల జొన్నలగడ్డ గ్రామ విద్యుచ్ఛక్తి దీపాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు శాసనమండలి సభ్యుడు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, యిలా అన్నారు:

గుంటూరు జిల్లాలో ఒక పంచదారమిల్లు నెలకొల్పుటకు ప్రభుత్వము నిర్ణయించినదని, యీ మిల్లు నిర్మాణానికి 40 లక్షల రూపాయలు పెట్టుబడిక్రింద ప్రజలనుండి వాటాధనము సమకూర్చవలయునని, నాగార్జునసాగర్ ఆయకట్టు రైతుల మహాసభను వచ్చే నెలలో ఏర్పాటు చేయదలచినామని, మంత్రులు, శాసనసభ్యులు, పుస్తకాధికారులు, సాంకేతిక నిపుణులు, మొదలగు ప్రముఖులు పాల్గొనగల యీ సభలో ఆయకట్టు రైతులు ఎదుర్కొనుచున్న సమస్యలు, వాటి నివారణోపాయములకు తీసుకోదగు తక్షణ చర్యలను గురించి చర్చించి, ఒక కార్యక్రమాన్ని రూపొందించబడగలదని అన్నారు.

శ్రీ వెంగళరెడ్డి ప్రసంగిస్తూ గ్రామాభ్యుదయానికి రైతుల సంక్షేమానికి రాజకీయ వైషమ్యాలను ప్రక్కకునెట్టి సమిష్టిగా కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కపిలవాయి కాశీ రామారావు శ్రమదానంతో గ్రామాభ్యుదయానికి పూనుకోవాలని అన్నారు. శ్రీనంద్యాల కోటి రెడ్డి అచిర కాలములో యీ గ్రామానికి విద్యుచ్ఛక్తి దీపాలనుపొందగలుగుటకు శ్రమదానంతో సహకరించిన గ్రామస్థులను అవసరమయిన సహాయాలు వెంటవెంటనే అందించిన అధికారులను, పెద్దమనుష్యులను అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. (స వి)

తెలంగాణా రక్షణల అమలుకు మరొక కొత్తసంస్థ అవతరణ

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణా రక్షణల అమలుకు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి మరొక కొత్తసంస్థ అవతరించింది. ఈ కొత్త సంస్థకు అధ్యక్షుడు, స్థానిక అడ్వకేట్ శ్రీ బాబురామదయాళ్, మరొక అడ్వకేట్ శ్రీ ప్రభాకర్‌కులకర్ణి ప్రధానకార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఫోరంఅనే ఈకొత్త సంస్థ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రనినాదానికి వ్యతిరేకం. అయితే తెలంగాణాకు ఇచ్చిన హామీలు అమలును ఇది కోరుతున్నది. కాని రక్షణల అమలును కోరే ఇతర సంస్థలవలె వాటి అమలుకు కొంత వ్యవధి ఇవ్వాలని అభిప్రాయపడుతున్నది.

ఒకే భాష, సంస్కృతి ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని, ఇప్పటి సమస్యలకు రాష్ట్ర విభజన పరిష్కారంకాజాలదని శ్రీరామదయాళ్ అన్నారు.

రాష్ట్రం ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం సాధక బాధకాలను ఆయన వివరిస్తూ, దేశంలో నాలుగవ పెద్ద రాష్ట్రమైనఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

ఈ ఫోరం ఒక పత్రికా ప్రకటనచేస్తూ ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టును చేపట్టి, విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన సమస్యపై కేంద్రంతో తిరిగి సంభాషణలు ప్రారంభించాలని అన్నది.

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్,

1969 యూనియన్ బడ్జెట్ కారణంగా తమ సిగరెట్లకు సవరణచేసిన ధరలను ప్రకటిస్తున్నారు.

హైకోర్టు	10 సిగరెట్లు	35 పై.	10 సిగరెట్ల ప్యాకెట్
చార్‌మినార్ స్పెషల్	10 ,,	30 ,,	,,
షా-ఇ-డెక్కన్	10 ,,	30 ,,	,,

అమలులోవున్న చోట స్థానిక పన్నులకు లోబడి ఈ ధరలు వుండును.

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

అగ్రశ్రేణికి చెందిన ప్రజానాయకుడు అన్నా

ఆంధ్ర శాసనమండలి జోహారు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: ఇటీవల దివంగతులయిన మద్రాసు మాజీముఖ్యమంత్రి అన్నాదురైకి నిన్న రాష్ట్ర శాసన మండలి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన అగ్రశ్రేణికి చెందిన ప్రజానాయకుడని, ప్రజల భావాలను, ఆకాంక్షలను ఎరిగి వారి అభ్యున్నతికికృషిచేశారని దేశ సమైక్యతకు నిర్మాణాత్మకంగాదోహదం చేశారని పలువురు శ్రీ అన్నా గుణగణాలను ప్రస్తుతించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నాదురై మృతికి సంతాపాన్ని ప్రకటించే తీర్మానాన్ని ప్రతిపాదించారు. అన్నాదురై 60 సంవత్సరాలలోపునే మరణించారని, వారి మృతి తమిళనాడుకే కాక పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు, మొత్తం భారత దేశానికి తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి తమకు అన్నాదురైతోగల పరిచయాన్ని వివరించారు. తాము ఆయన ఇద్దరుపచ్చయప్ప కళాశాలలో చదువుకొన్నారని, డిగ్రీలు తీసుకున్నారని, ఇద్దరు జననమొందిన సంవత్సరమొక్కటేనని చెప్పారు. ద్రవిడమున్నేట్ర కజగం తొలుత ప్రత్యేక ద్రవిడ స్థాన్‌ను కోరిన తర్వాత ఆ అభిప్రాయాన్ని మార్చుకున్నదని, దేశ సమైక్యతకు దోహదమిచ్చినదని, అన్నా నాయకత్వంలోనే ఆ పార్టీ బాగా బలపడి, అధికారంలోనికి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నాదురై ఒడుదుడుకులులేకుండా ప్రభుత్వాన్ని నడిపారని, పొరుగు రాష్ట్రాలతో సామరస్య సంబంధాలను పరిపోషించుకున్నారని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీ వి.రామారావు(జనసంఘ్) అన్నాకు తమపార్టీ సానుభూతిని తెలిపారు. ఆయన గొప్ప ప్రజానాయకుడనడంలో సందేహం లేదని, కేంద్రంతో సామరస్య సంబంధాలను, నెలకొల్పడమేకాక, సంప్రతింపుల ద్వారా ఎట్టి సమస్యలనైనా పరిష్కరించవచ్చునని నిరూపించారని అన్నారు ఆయన.

శ్రీ ఎన్.డి.ఎం. ప్రసాదరావు(మార్క్సిస్ట్) అన్నాదురై సామాన్య ప్రజల కోసం, కార్మికుల కోసం కృషిచేశారని అన్నారు. శ్రీమక్దూం మొహియుద్దీన్ (మితవాద) అన్నాదురై ప్రజానాయకుడని, దేశసమైక్యతకు ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని వదిలి వేశారని హిందీ వ్యతిరేకతను కూడా క్రమంగా తగ్గించేశారని అన్నారు. శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం(టీచర్సు) మన దేశం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించిన అనంతరం ఇంతగా ప్రజాభిమానాన్ని చూరగొన్ననాయకుడు బయలు దేరలేదన్నారు.

శ్రీ ఎస్. రోశయ్య(స్వతంత్ర) ఉన్నతశ్రేణికి చెందిన ఉత్తమ నాయకుడని, చిత్తశుద్ధితో ప్రజలకు మేలుకోసం పనిచేశారని శ్రీ అన్నాదురైకు జోహార్లు అర్పించారు.

ఇంకా శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు (కాం), శ్రీ బియాబాని(కాం) ప్రసంగించారు.

చైర్మన్ శ్రీపీడతల రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఒక ప్రక్క 'వేర్పాటు దోరణులు తల ఎత్తుతున్న క్లిష్ట సమయంలో శ్రీ అన్నాదురై మృతితో తీరని నష్టంవాటిల్లిందని, దేశ సమైక్యతకు, పటిష్టతకు కృషిగావించిన వ్యక్తి శ్రీ అన్నాదురై' అని అన్నారు.

మండలి తీర్మానాన్ని ఆమోదించగా, సభ్యులు ఒక నిముషంసేపు లేచినిలబడిమౌనం పాటించారు. శాసన మండలి మార్చి 10 సాయంత్రం 4 గంటలకు వాయిదాపడిందని చైర్మన్ ప్రకటించారు.

అన్నాదురైకి చికిత్సవిషయంలో ఆరోపణల దర్యాప్తుకు కమిటీ

మద్రాసు, మార్చి 6: స్వర్గీయ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్.అన్నాదురై అస్వస్థతతో ఉన్న కాలంలో ఆయనకు సరియైన చికిత్స చేయించలేదన్న ఆరోపణలను గురించి పరిశీలించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించాలని నేడు తమిళనాడు అసెంబ్లీలో ఒక డి. ఎం. కె. సభ్యుడు, ఒక కాంగ్రెస్ సభ్యుడు సూచించారు.

రాష్ట్ర బడ్జెట్‌పై నేడు నాల్గవనాటి చర్చలలో పాల్గొంటూ శ్రీ ఆశైతంబి (డి. ఎం. కె.) ఈ సూచన చేయగా, శ్రీ రామచంద్రదొరై (కాంగ్రెస్) దానిని బలపరిచారు.

రాష్ట్ర లాటరీ(రాఫిల్) పథకం పేదవారికి కష్టాలు తెచ్చిపెడుతుంది. కనుక దానిని విరమించాలనికూడా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చిటిస్ సూచించారు.

నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలిక మృతి

దర్యాప్తు ప్రారంభం

హైదరాబాద్, మార్చి 6: ఇక్కడ నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గతవారం డ్యూటీలో నున్న ఒక లేడీ డాక్టరు యిచ్చిన ఇంజక్షను ఫలితంగా మృతి చెందినట్లు చెప్పబడిన అయిదు సంవత్సరాల బాలిక విషయమై సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంజక్షను యిచ్చిన రెండు గంటల తర్వాత ఆ బాలిక మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజమల్లారెడి జరిపిన పరిశోధన బట్టి వెల్లడయింది.

మృతిచెందిన ఆ బాలిక బంధువులు యిచ్చిన ఫిర్యాదుపై కేసు రిజిష్టరు చేయబడింది.

ఆమెరికన్ బలాల ఉపసంహరణకు ఎల్.ఎన్.ఎఫ్,

పారిస్: మార్చి 6: అమెరికన్ సాయుధ బలాలను బేషరతుగా, పూర్తిగా ఉపసంహరించాలని, సైగాన్‌లో కీలుబొమ్మ ప్రభుత్వానికి స్వస్తి చెప్పాలని జాతీయ విమోచనోద్యమ పక్షం నేడు తిరిగి ప్రారంభమైన పారిస్ శాంతి సంభాషణలతో కోరింది.

హౌస్‌సర్జన్ల సమ్మె కొనసాగింపు

విశాఖపట్నం, మార్చి 7: విశాఖపట్నం కె. జి. ఆసుపత్రి హౌస్ సర్జన్ల సమ్మెను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలోను హౌస్ సర్జనుల సమ్మె పూర్తిగా జరుగుతున్నదని అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ గోవర్ధనరావు అన్నారు. తమ కోరికలు నెరవేరేవరకు సమ్మె కొనసాగింపగలమని కూడా ఆయన అన్నారు. (ప. వి.)

లేబర్‌పార్టీ ప్రధానకార్యదర్శి రాజీనామాకు ఆమోదం

హైదరాబాద్, మార్చి 6: ఆంధ్రప్రదేశ్ లేబర్‌పార్టీ వర్కింగ్ కమిటీ నిన్న ఇక్కడ అత్యవసర సమావేశం జరిపిపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎ. టాస్కీన్ రాజీనామాను ఆమోదించింది. రాజీనామాపట్ల విచారం వెలిబుచ్చింది.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చేరడానికి నిశ్చయించుకొన్న అనంతరం శ్రీ టాస్కీన్ రాజీనామా సమర్పించారని, పార్టీ కార్యవర్గం రాజీనామాను ఆమోదించినట్లు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ టి. అంజయ్య అన్నారు.

అజ్ఞాతనాగాలకు చైనా ఆయుధాల సరఫరా అరికట్టడానికి చర్యలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 6: నాగవిద్రోహులకు చైనానుంచి ఆయుధాలుఅందకుండా అరికట్టే నిమిత్తం ప్రభుత్వం తీసుకున్నచర్యలను గురించి కేంద్రమంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు రాజ్యసభలో వివరించారు.

ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ శ్రీ సింగ్, చైనానుంచి నాగవిద్రోహులకు ఆయుధాలు అందకుండారాష్ట్ర ప్రభుత్వమూ, భద్రతా దళాలు అనేకచర్యలు తీసుకున్నవని తెలియజేశారు. భద్రతా కేంద్రాలను పటిష్ఠం చేశామని, ఈ కేంద్రాలలో అదనపు పోలీసులను నియమించారని, రహస్య పోలీసు యంత్రాంగాన్ని కూడా అభివృద్ధి పరిచామని ఆయన వివరించారు. ఈ ఆయుధాలు వస్తున్న మార్గాలలో గట్టి కాపలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

చైనాలోని యున్నాన్ రాష్ట్రంలోని కేంద్రాల నుండి అజ్ఞాతనాగాలకు ఆయుధాలు, ఆయుధ శిక్షణ లభిస్తున్నదని శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు.

స్వాతంత్ర్యానంతరం 5136 కిలో మీటర్ల రైలు మార్గాలు

న్యూఢిల్లీ, మార్చి 6: దేశ స్వాతంత్ర్యం సిద్ధించిన 1947 ఆగస్టు 15 నుంచి ఇంతవరకు 5,136.52 కిలో మీటర్ల కొత్త రైలు మార్గాలను నిర్మించి, రాక పోకలకు తెరచినట్లు, 1207. 77 కిలో మీటర్ల పొడవుగల మార్గాలు ప్రస్తుతం నిర్మాణంలో వున్నట్లు రైల్వేమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నిన్న లోక్‌సభలో లిఖిత పూర్వకంగా తెలిపారు.

"నా
వుల్ఫ్ సాండర్
మూలకంగా
నాకు పది అంతల టైము
తగ్గుతోంది!"

బొంబాయిలోని చవనీస్ అంక్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌లోనున్న శ్రీ వి. జి. చౌదరి గారు తెలుపుతున్నారు.

"త్వరగా పనిచేయుటకు మరియు చక్కని ఫినిష్‌కు ప్రతి సాండింగ్ పనికి సరియైన పనిముట్టు కావాలి. నా కార్ఖానాలో ఉత్తమమైన వుల్ఫ్ పోర్టబుల్ ఎలెక్ట్రిక్ సాండర్ ఉంది. దానితో ఒక పనివాడు మామూలుగా ఒక పనికి తీసుకొనే టైములో పది పనులను పూర్తిచేస్తాడు. పైగా ఫినిష్ దివ్యముగా ఉంటుంది. టైము మరియు పనిచేయుటకయే ఖర్చులలో గమనీయమైన పొదుపు అవుతుంది. దానితో ఎక్కువ పనిచేసినా, నాకే బాధలూ లేవు-పైగా లాభములు మాత్రమే వచ్చేయి!"



లోహము, చెక్క, కాంక్రీటు మరియు రాయిమీద త్వరగా, ఖచ్చితముగా డ్రెస్సింగ్ మరియు పాలిషింగ్ పనులను చేయుటలో వివిధోపయుక్తమైన సాండర్‌గా చేసే ఉపకరణములతో వుల్ఫ్ పోర్టబుల్ ఎలెక్ట్రిక్ సాండర్ మూడు ప్రాథమిక డిజైనులలో లభిస్తోంది

వుల్ఫ్ రకములలో సులువుగా కొనిపోదగిన ఇతర పోర్టబుల్ ఎలెక్ట్రిక్ ఉపకరణములు: డ్రిల్స్, బ్లోవర్స్, గ్రైండర్స్, రంపములు మరియు నట్‌సెట్టర్స్/స్క్రూ డ్రైవర్స్ వాటమైన విడిభాగములు సహా. వివిధోపయుక్తమైన ఉపకరణములు, సులువుగా కొనిపోదగిన ఉపకరణములు, ఖర్చును తగ్గించే ఉపకరణములు, లాభములను హెచ్చించే ఉపకరణములు.

ఉచిత వివరముల ప్రతులకు, ప్రదర్శనలకు, ప్రత్యేక సమస్యలపై సాంకేతిక సలహాలకు ఈ ఎడ్రసుకు వ్రాయండి.

దేశమంతటా అలుముకొనియున్న అత్యంత సామర్థ్యమైన సర్వీస్ స్టేషనుల ద్వారా అమ్మకాల అనంతరం సేవ (సర్వీస్) గ్యారంటీ చేయబడింది.



Wolf

ర్యాలీ గ్రూప్ ఉత్పత్తి

పూర్తి వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి:
ర్యాలీస్ ఇండియా లిమిటెడ్, 21, రావెలిన్ స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 166, బొంబాయి 1. ■ 16, హేర్ స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 198, కలకత్తా 1. ■ 320, లింగిచెట్టి స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 153, (జి.పి.ఓ.) మద్రాసు-1. ■ 1, హనుమాన్ రోడ్, పోస్టు బాక్సు నం. 714, న్యూఢిల్లీ 1.

Fieldmarshal

గవర్నమెంటు పరీక్షితము. 5/6 హె.పి.

ఫీల్డ్‌మార్షల్
వెర్టికల్ డీజెల్ ఇంజనులు
దేశవిదేశాల్లో కర్షకునికి
సిరులకట్టలు తోడ్పడుతున్నాయి

రోలర్ బేరింగ్ల ప్రాణమువల్ల మీకు గలుగు సౌఖ్యం!

తక్షణ, సమర్థమైన వ్యయానంతర సర్వీసు

తయారుచేయువారు:
పటేల్ మానుఫాక్చరింగ్ రాజకోట

బాట్లీబాయ్

అనేక మధ్య-ప్రాచ్య కర్షకులు పొరబడతారా!

10—16—456, మునిసిపల్ ఆఫీసురోడ్, విజయవాడ.
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు.
అసోసియేట్: బాట్లీబాయ్ ప్రైవేట్ లిమిటెడ్, సిల్వర్‌జూబిలీ పార్క్‌రోడ్, బెంగుళూరు—2



ఇంపాల్ (IMPAL)

విస్తృతపర్చబడింది మీకు మంచి సేవచేయడానికి

నమ్మకమైన దిగుమతి చేయబడిన GM విడిభాగాలను మీకు ప్రత్యేకంగా సరఫరా చేస్తాము. వీటితోబాటు బండ్ల స్వంతదారులకు సకాలంలో సరియైన విడిభాగాలు అవసరమైనన్ని అందజేయడానికి మన దేశంలో తయారయే విశిష్టమైన మోటారు విడిభాగాల సరఫరాకు పూనుకున్నాము.

ఇక మీకు అవసరమైన ఈ ఆటో విడిభాగాలు ఇంపాల్ వారివద్దనుండి లభిస్తాయి.

టార్షన్-టివియస్ స్ప్రింగులు మరియు లీఫులు
స్వస్తిక్-టివియస్ ఆయిల్ సీలులు
బ్రేక్స్ ఇండియా-గర్లింగ్ బ్రేక్ సరంజాము మరియు లైనింగులు సన్‌కాస్ట్ వీల్ హౌసింగులు
బ్రేకు డ్రమ్‌లు మరియు కింగ్-పిన్నులు
సైరబ్బర్ ఇంజను మౌంటింగులు, బుషింగ్ కిట్లు
డెమ్ ఇండియా ట్రాన్స్‌మిషన్ గియరులు
MJC ఆటోమా బాయిల్ స్విచ్‌లు
ABC బేరింగులు
ఆటోలెక్ ఆటో భాగాలు

నమ్మకమైన GM విడిభాగాలు షెవర్లె, బ్యూయిక్, ఓల్డ్స్‌మొబాయిల్, పోంటియాక్, క్యాడిలాక్, GMC ట్రక్‌లు, వాక్స్ హాల్ కారులు బెడ్‌ఫర్డ్ ట్రక్‌లు, మరియు ఓపెల్ బండ్లకు
డెల్‌కో ప్రొడక్టులు AC ఫ్యూయల్ పంపులు
TRW టొలెడో ఇంజను, ఛాసిస్ విడిభాగాలు
కెంట్‌మూర్ టూల్స్, గ్యారేజి సరంజాము
పెడ్రిక్ పిస్టన్ రింగులు
బాల్, రోలర్ & టేపర్ రోలర్ బేరింగులు
అన్నీ భారతదేశపు STC వారి సహకారంతో దిగుమతిచేయబడినవి.

TORSION · SIRUBBER · Swastik TVS · TVS · SUNKAST · AFMA MADE IN INDIA · MJC · STEYR LIC. ABC · BETTER THAN BEST · GM PARTS & ACCESSORIES · Delco · AC · TRW TOLEDO · VAUXHALL

మీరు టివియస్‌ను నమ్మవచ్చు

ఇంపాల్ వారు అమ్మే ఆటో విడిభాగాలను మీరు నమ్మవచ్చు
ఇండియా మోటార్ పార్ట్స్ & అసెసరీస్ లిమిటెడ్
1/155 మౌంటు రోడ్డు, మద్రాసు-2 (టివియస్ కంపెనీల గ్రూపుకు చెందిన సంస్థ)

సన్నకారు రైతాంగానికి ఋణసౌకర్యాలు

ప్రణాళికలో రు 3150 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 7:

గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా చిన్నతరహా రైతులకు ఎక్కువగా ఋణ సౌకర్యాలు కల్పించాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు కోరారు. చిన్న రైతులకు ఋణాల విషయంలో సభ్యుల అభిప్రాయాలతో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే ఏకీభవించారు.

ప్రస్తుత గ్రామీణ ప్రాంతాల ఋణాల అవసరాలలో 35—40 శాతాన్ని సహకార రంగమే తీర్చుతున్నదని, అయితే కొన్ని ప్రాంతాలలో సహకారరంగం ఈ శాతం కంటె తక్కువగా ఉపయోగపడుతున్నదని, ఆ లోపాన్ని నివారించడానికి కృషి జరుగుతుందని శ్రీ షిండే చెప్పారు.

చతుర్థ ప్రణాళిక పరిశీలక బృందం గ్రామీణ ప్రాంతాలలో స్వల్పకాలిక ఋణాలకు రు 1550 కోట్లను, మధ్య దీర్ఘకాలిక ఋణాలకు రు 1600 కోట్లను అంచనా వేసిందని ఆయన చెప్పారు.

ఋణాల తేలికగా లభ్యం కావడానికి ఋణ సహాయ పద్ధతులను సవరించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని శ్రీ షిండే చెప్పారు.

వ్యవసాయ రంగానికి ఋణాలుగా వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లలో 19 శాతాన్ని మాత్రమే పెంచవలసిందని జాతీయ ఋణ మండలి ఎందుకు కోరిందని శ్రీ ... ప్రశ్నించగా అడిగారు.

సహకార, సమాజాభివృద్ధి శాఖల స్టేట్ మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి సమాధానమిస్తూ, సహకార రంగం ఈ ఋణాలు 40 శాతాన్ని భర్తీ చేస్తున్నదని, చతుర్థ ప్రణాళికలో ఈ లక్ష్యం మరింత ఎక్కువ వుంటుందని, ... ఋణాల మొత్తాన్ని రు100 కోట్ల నుంచి రు 300—400 కోట్లకు పెంచగోరుతున్నామని చెప్పారు. అధిక భాగాన్ని భరించడానికి వెలుగు సహకార రంగాన్ని పటిష్టం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

గన్నవరంసమితిలో మూషిక నిర్మూలన

ఈ ... లో అమలుకు

... ఫీల్డు కార్యాలయ ప్రకటన

విజయవాడ, మార్చి 7: గన్నవరం సమితిలోని ... మూషిక నివారణ ఉద్యమానికి సమితి అధ్యక్షుడు డాక్టర్ సి. ఎల్. రాయుడు ప్రారంభించారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

... మూషిక నిర్మూలనకు ... జింక్ ఫాస్ఫైడ్ ... వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డి. సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం. అప్పలనాయుడు, ... అధికారి శ్రీ ఆర్. నరసింహం ... ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఉద్యమ ప్రాధాన్యతను గూర్చి వివరించారు. గ్రామాలలో ఈ పథకం అమలుకు ... పథకం ఒకదానిని ఏర్పాటు చేశారు.



తెలంగాణా ప్రజల ఆందోళన న్యాయమైంది

శ్రీ గోరా ప్రకటన

విజయవాడ, మార్చి 7. 1956 లో చేసుకున్న పెద్దమనుష్యుల ఒప్పందం పూర్తిగా అమలు జరుగనందున తెలంగాణా ప్రజల ఆందోళనలో కొంత న్యాయం ఉన్నదని తాము అభిప్రాయపడుతున్నామని సర్వోదయ నాయకుడు శ్రీ గోరా నిన్న ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

శ్రీ గోరా 12 మంది శాంతి యాత్రికులతో కలిసి కృష్ణా, నల్గొండ జిల్లాలలో పర్యటించారు. 21 రోజులలో 23 గ్రామాలు తెలంగాణా లోనూ 4 ప్రాంతాలు కృష్ణా జిల్లాలోను ఆయన పర్యటించారు.

సిరిలో వరుసగా వరంగల్ ప్రాంతములో పర్యటించారు.

తెలంగాణాలో పెద్దమనుష్యుల ఒప్పందాన్ని అమలు చేయడంలో తెలంగాణా ప్రాంతానికి చెందని సోదరులు ఎంతో హృదయపూర్వకంగా కృషి చేయాలని శ్రీ గోరా కోరారు.

ప్రత్యేక తెలంగాణా వాదం గూర్చి చెపుతూ అది తెలంగాణాలో పెద్దమనుష్యుల ఒప్పందం అమలు జరుపకపోవడంవల్ల కలిగిన అన్యాయాలవల్ల ఏర్పడిన పరిస్థితిని భూస్వామిక శక్తులు అవాదాన్ని రేకెత్తించాయి అని ఆయన అన్నారు.

తెలంగాణా శాసనసభ్యులతో ప్రత్యేక మంత్రివరాన్ని ఏర్పాటు చేసి తెలంగాణా రక్షణలను వారికి అప్పగించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రజలలో ఏర్పడిన అపోహలను తొలగించి శాంతిని నెలకొల్పవచ్చునని శ్రీ గోరా అన్నారు.

మేనెలలోగా రాజీనామా

పాకిస్తాన్ ప్రతిపక్షాల అల్టిమేటం

ఢిల్లీ, మార్చి 7: అఖిల ప్రాంతీయ విద్యార్థి కార్యాచరణ సంఘం కోరికలకు వ్యతిరేకంగా తూర్పు పాకిస్తాన్ ప్రావిన్షియల్ అసెంబ్లీలోని సమైక్య ప్రతిపక్షాల సభ్యులు మే 3వ తేదీ నాటికి తమ రాజీనామాలు సమర్పించడానికి నిర్ణయించారు. మార్చి 3వ తేదీ లోగా రాజీనామా చేయవలసినదిగా ప్రొవిన్షియల్, నేషనల్ అసెంబ్లీల సభ్యులకు, ప్రాతిపదిక ప్రజాస్వామ్య సంస్థలకు కమిటీ 'అల్టిమేటం' ను ఇచ్చింది. ఈ విషయాన్ని ఖాతరు చేయకపోతే వారిచేత రాజీనామా చేయించేందుకు తీరు తెన్నుల కార్యాచరణ సంఘం పేర్కొన్నది.

... హిందువులు, ... పాకిస్తాన్ భవిష్యత్తు ... అయూబ్‌తో జరిపే సమావేశంలో ప్రాతినిధ్యం కల్పించవలసినదిగా నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా ... కోరారు.

ప్రెసిడెంట్, ప్రతిపక్షాల మధ్య రెండవ దఫా సంభాషణలు రావల్పిండిలో మార్చి 10న జరుగుతాయి. అయితే ఈ చర్చలు త్వరలో జరగాలని మౌలానాభాషానీ కోరారు.

పాకిస్తాన్ ప్రతిపక్షాల సమావేశం

లాహోర్, మార్చి 7. పాకిస్తాన్ ప్రతిపక్షాల ప్రజాస్వామ్య కార్యాచరణ సమితి ఇక్కడ సమావేశమై, విద్యార్థుల అఖిలపక్ష కార్యాచరణ సమితి సూచించిన 11 అంశాల కార్యక్రమాన్ని అయూబ్ ప్రభుత్వం ఆమోదించాలని తీర్మానించింది. ... పాకిస్తాన్ అంతటా సమ్మె ... వ్యాపించి స్టాక్ మార్కెట్ ధరలు పడిపోయినవి. దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగింది.

గన్నవరం బ్లాకులో కేంద్ర ప్రభుత్వ అధికారి పర్యటన

విజయవాడ, మార్చి 7. కేంద్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖ విస్తరణ శాఖ కమీషనర్ శ్రీ డి. వి. రెడ్డి గన్నవరం బ్లాకులో పర్యటించి అధికోత్పత్తి, ప్రత్తి విస్తరణ పథకాలను తనిఖీచేశారు. సమితి అధ్యక్షుడు డాక్టర్ సి.ఎల్. రాయుడుతోను, ఇతర రైతులతోనూ ఆయన చర్చలు జరిపారు. తైచుంగ్ నేటివ్—1, ఐ. ఆర్. 8, ఐ. ఆర్. 48 వరి రకాలు, హి. 216 ఎ., ఎస్ 122 ప్రత్తి, ఎస్ పి. హెచ్ 1 జొన్న ... ఆయన ... సంతృప్తిని ప్రకటించారు.

... కేంద్రాలను కూడా ఆయన చూశారు.

వివాహము

విజయవాడ, మార్చి 7: కృష్ణా జిల్లా, కపుతరం గ్రామ వాస్తవ్యులు, శ్రీ బొబ్బా వీరభద్రరావు ద్వితీయ పుత్రిక, చి.సౌ. దేవికి పెనమకూరు కాపురస్తులు శ్రీ పెద్ది వెంకట సుబ్బయ్య రెండవ కుమారుడు, చి. తాతారావుకు మార్చి 5 రాత్రి కపుతరంలో వివాహం జరిగింది.

పాకిస్తాన్‌లో శాంతియుత వాతావరణం ఏర్పాటుకు సూచన

అయూబ్‌కు ప్రతిపక్షాల మరొక అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 7: పాకిస్తాన్‌లోని ఎనిమిది ప్రతిపక్షాల ప్రజాస్వామిక కార్యాచరణ సమితి "దేశంలో అనుకూల వాతావరణం" నెలకొల్పవలసిందంటూ మరొక కోరికను వెలిబుచ్చింది. తన కెరివ్ పూర్తి అయ్యేనాటికి అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం సహా తమ కోరికలలో పెక్కింటిని సాధించిన ప్రతిపక్షాలు విద్యార్థుల అఖిల పక్ష కార్యాచరణ సమితి తెలిపిన 11 కోరికలను అంగీకరించవలసినదిగా కోరింది.

ప్రజాస్వామిక కార్యాచరణ సమితి నిన్న యిక్కడ మూడు రోజుల సమావేశాన్ని ప్రారంభించినపుడు ఆమోదించిన ఒక తీర్మానంలోనే ఈ కోరికను తెలియజేసింది. ఒక గంటన్నర సేపు సమాలోచనలు జరిపిన సమితి తన సమావేశాన్ని నేటికి వాయిదా వేసింది.

తూర్పు పాకిస్తాన్‌లో విద్యార్థి కార్యాచరణ సమితి (శ్రామిక వర్గాలను కూడా చేర్చు) కొన్ని యిప్పుడు అతి శక్తి వంతమైన రాజకీయ పక్షంగా రూపొందింది.

విద్యారంగంలో ఎక్కువ సౌకర్యాలు కలిగించాలని, ఏయోజన వోటు హక్కు ప్రాతిపదికగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ, బ్యాంకుల బీమా కంపెనీల జాతీయకరణ, కార్మికులకు న్యాయమైన వేతనాలు, బోనస్, రైతులపై పన్నుల తగ్గింపు మున్నగు వాటిని విద్యార్థుల కోరారు.

దేశంలో సమ్మెలు కొనసాగుతూవుండడం ఫలితంగా ఎర్ర ధరలు పడిపోయి, ప్రతి ధరలు పెరిగాయని అధికారులు అన్నారు.

కరాచీ రేవు కార్మికులు నిన్న సమ్మె ప్రారంభించారు. డాక్యార్డు సమ్మె మూడవరోజున కూడా కొనసాగింది. కరాచీ గ్యాస్ కంపెనీ పనివారు రెండురోజులుగా సమ్మె చేసున్నారు. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్వేస్ వారు వేతనాలు హెచ్చించాలని ఒత్తిడి చేస్తున్నారు.

పాక్ సంఘర్షణలో ఆరుగురి మృతి

రావల్పిండి, మార్చి 7: పాకిస్తాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతంలో పోలీసులకు, విద్యార్థులకు జరిగిన సంఘర్షణలో కనీసం ఆరుగురు మరణించారని, చాలమందికి గాయాలు తగిలినవని వార్త అందినది.

విలేఖరుల గోష్ఠిలో ప్రతిపక్ష కార్యాచరణ సంఘం పెషావర్ శాఖ అధ్యక్షుడయిన అబ్దుల్ జబ్బార్ సమీద్ ఈ విషయం తెలిపారు. గత కొన్ని రోజులుగా జరిగిన సంఘర్షణలలో మూడు జీపులను తగులపెట్టారు.

కళాశాల విద్యార్థుల మధ్య ఒక ప్రభుత్వాధికారి తన జీపును తోలుకుని వెళ్ళినపుడు విద్యార్థులు రెచ్చిపోతూ తగల పెట్టడానికి ప్రయత్నించడంతో సంఘర్షణ ప్రారంభమయింది.

చిచ్చు రగిలిన రవ్వ

హైదరాబాద్, మార్చి 7: ఇప్పుడు పెద్ద దావానలం వలె వ్యాపించిన తెలంగాణా అశాంతికి మూలకారణం విద్యుచ్ఛక్తి బోర్డులో ప్రమోషన్ల ఆంధ్ర ప్రాంతం వారి గుత్తహక్కుగా మారిపోవడమేనని విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. టి. కన్నప్ప యిక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విమర్శించారు.

చతుర్థ ప్రణాళికలో విశాఖ ఔటర్ హార్బరు

లోక్‌సభలో శ్రీ రఘురామయ్య ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7:—

ముడి ఇనుమును చేర వేసే భారీ నౌకల రాక పోకలకు వీలుగా చతుర్థ ప్రణాళికాకాలంలో విశాఖ పట్టణం వద్ద ఔటర్‌హార్బర్‌ను నిర్మించనున్నట్లు షిప్పింగ్, రవాణా శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్ సభలో తెలిపారు.

ఈ ఔటర్ హార్బర్‌లో ముడిఇనుమును నౌకలకు ఎత్తడానికి, అవసరమైన ఆధునిక సౌకర్యాలు కూడా వుండగలవని ఆయన చెప్పారు.

శ్రీ గడలింగనగౌడ్ ప్రశ్నకు శ్రీ రఘురామయ్య సమాధానమిస్తూ విశాఖలో ముడి ఇనుము నిర్వహణ విభాగాన్ని రు 57 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయదలచినట్లు, అందువల్ల ప్రతి ఏటా 45—60 లక్షల టన్నుల ఇనుము ఎగుమతి కాగలదని, ఈ నిర్మాణాలు వచ్చే అక్టోబర్ నాటికి పూర్తికాగలవని చెప్పారు.

వ్యవసాయ సంపదపై పన్ను విధింపు

పలువురు కాంగ్రెస్ సభ్యుల సౌముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 7: నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో కేంద్ర బడ్జెట్టుపై వివిధ వర్గాల సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలు పూర్తిగా అన్యోన్య విరుద్ధంగా, ఒకదాని కొకటి ఉత్తర దక్షిణ ధ్రువాలుగా ఉన్నవి. అయితే, అన్నింటి కంటే ఆశ్చర్యకరమైన సంగతి ఒక టుంది ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి వ్యవసాయ రంగంపై విధించిన పన్నులను చాలా మంది బలపరిచారు.

ఇంత కాలమూ పారిశ్రామికరంగమే పన్నుల బరువును భరిస్తూ ఉన్నదనీ వ్యవసాయ రంగం కూడా యీ బరువులో కొంత పంచుకోవలసిన సమయం ఆసన్నమైందనీ, ఆర్థిక మంత్రిని బలపరిచేవారి వాదం.

శ్రీమతి సుధారెడ్డి మొట్టమొదటి సారిగా ప్రసంగిస్తూ, శ్రీ మురార్జీని పూర్తిగా బలపరిచారు. వ్యవసాయ రంగం ఎల్లకాలం పన్నుల బెడద లేకుండా ఉండడానికి వీలులేదని ఆమె అన్నారు. పండ్ల తోటల సంఖ్య నాటికీ పెరిగిపోతున్నదనీ, యీ పెట్టుబడి మొత్తం దొంగసొమ్మేననీ, యీ సొమ్ములో సొంతదారులు అపారమైన అక్రమ లాభాలను ఆర్జిస్తున్నారని కూడా మాజీ ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు.

దేశం ఆహారరంగంలో స్వయం సమృద్ధి అధిగమించి, గడ్డుసమయంలో ఎరువుల మీద, వ్యవసాయ ఉత్పత్తులమీద పన్ను విధించడం చాలా తప్పని వ్యతిరేకులు అన్నట్లు తెలియవచ్చింది. ఈ విధమైన అధ్యక్షతతో ఉన్న శ్రీ దేశాయితో శ్రీ పి. ఎల్. బారుపాల్ ఘర్షణపడ్డారు. ఈ పన్నులను తాను తీవ్రంగా ప్రతిఘటించి తీరుతానని సభ్యుడు శపథం చేశాడని చెప్పబడుతున్నది. సభ్యుడు అత అభిప్రాయాన్ని వెలిబుచ్చిన తీవ్రతకు శ్రీ మురారీ దేశాయి ఆక్షేపణ తెలియ జేశారు.

మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పెరిగి పోవడంపట్ల పలువురు సభ్యులు ఆందోళన వెల్లడించారు. రాబడిపన్ను పెంపకంవల్ల ధరలు పెరుగుతవని శ్రీ బకర్ ఆలీ మీర్జా విమర్శించారు.

ఎరువులపై సుంకం విధింపును చాలా తీవ్రంగా తప్పుబట్టినవారిలో శ్రీ నవల్ కిషోర్ శర్మ, శ్రీ బాలాపాల్‌గార్లు ముఖ్యులు ... సుంకాన్నికూడా వీరువిమర్శించారు ... శ్రీ చంద్రజిత్ యాదవ్ యిలా అన్నారు.

"వ్యవసాయంమీద అపారమైన లాభాలు గడిస్తున్న సంపన్న భూస్వాముల పైననే యీ పన్నుల విధించ బడినని జాతీయ ఆర్థిక సూటానికి హాని వంతు వారు చెల్లించడానికి యీ పన్నులు అవకాశం యిచ్చుతున్నవి సభ్యుల పన్నులను మొత్తంమీద కొట్టి పారవేయడానికి ప్రయత్నించడం కంటే చిన్నకారు రైతులకు సహాయం చేయడం మేలు అని విన్నదున్నై తమ శక్తి యుక్తులను వినియోగించడం మంచిది.

మధ్యతరగతి ప్రజలపై అదనపు భారాన్ని విధించుటెట్టి చర్యలైనా తీవ్రంగా ప్రతిఘటించు విషయంలో శ్రీమతి మంగళా తల్వార్ శ్రీ మీర్జాకు బాసటగా నిలబడ్డారు. చక్కెర, విద్యుచ్ఛక్తి పరికరాలమీద పన్నును రద్దు చేయవలసిందని ఆమె కోరారు వివిధ రాష్ట్ర ప్రభుత్వములు విధించిన గరిష్ట పరిమితికి లోబడిన భూములను సంపద పన్ను నుండి మినహాయించవలసిందిగా శ్రీ శివనారాయన్ అన్నారు.

శ్రీ దామాన్ బడ్జెట్ ప్రతిపాదనలపట్ల హర్షం ప్రకటించారు. నిరుడు కొన్ని చర్యల ఫలితంగా పారిశ్రామికాభివృద్ధి పెరిగిందని ఆయన అన్నారు.

మేలిరకం సన్నబట్టపై పన్నుల పెంపకాన్ని శ్రీమతి సుధారెడ్డి వ్యతిరేకించారు. చక్కెరపై అదనపు పన్ను విధింపును రద్దు చేయవలసిందని కూడా ఆమె ఆర్థిక మంత్రిని కోరారు.

ఆకులమన్నాడు వైఖానస విద్యాలయందగ్ధం

విజయవాడ, మార్చి 7: మచిలీపట్టణం సమీపంలోగల ఆకులమన్నాడు గ్రామంలో ఫిబ్రవరి 25వ తేదీ మధ్యాహ్నం గం.1—00 పురాతన గ్రంథ నిలయమై ప్రసిద్ధి వడసిన శ్రీ వైఖానస విద్యానిలయము అగ్నికి ఆహుతియైనది. ఈ నిలయములో సంక్షిప్త మొనర్పబడిన పురాతన తాళపత్ర లిఖిత శ్రీ వైఖానస సాగమ సూత్ర వ్యాఖ్య గ్రంథములు పెక్కు దగ్ధమైనవి. విద్యానిలయాధికారులు శ్రీమాన్ పండిత రొంపిచర్ల శ్రీనివాసభట్టాచార్యులు మంటలను సహితము లెక్కచేయక కొన్ని గ్రంథములను సంరక్షించిరి. నాలుగు తరముల నుండి పెద్దలచే వ్రాసిన గ్రంథములు సేకరించబడి ఇక్కడ సంరక్షించబడుచున్నవి. ఈ నిలయం ఆవరణలోని రెండు పూరిండ్లు గూడ దగ్ధమైన ఆస్తినష్టము షుమారు 25 వేలు వుంటుంది.

ఈ నెలలో విశాఖమురుగు నీటి పథకం పని ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 7: విశాఖపట్నం భూగర్భ మురుగునీటి పారుదల పథకం కార్యక్రమం ఈ నెలలో ప్రారంభించబడుతుంది. 50 వేల జనాభా కలిగి ఉన్న ప్రాంతానికి చెందిన బ్లాకు పని వచ్చే సంవత్సరానికి పూర్తి అవుతుంది. చీఫ్ ఇంజనీర్ శ్రీ వి.ఆర్. సత్యనారాయణరావు, ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. వెంకటరత్నం నేడు ఒకటవ బ్లాకును పరిశీలించారు. కొండరు కూడా ఈ పని నిమిత్తం పిలువబడ్డాయి. (ఏ. పి)

టిటాఘర్‌లో పోలీసు కాల్పులు

కలకత్తా, మార్చి 7: గతరాత్రి 24 పరగణాల జిల్లాలలోని టిటాఘర్‌లో గృహ దహనాలకు, రాళ్ళ వర్షానికి సమకట్టిన ఇరు వర్గాల ప్రజలను చెదర గొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

కాల్పులలో అనేకమంది గాయపడ్డారు. రాళ్ళు రువ్విన కారణంగా 30 మంది గాయపడ్డారు.

గతరాత్రి పది గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ఈ సందర్భంగా దాదాపు వంద మందిని అరెస్టు చేశారు.

అమలాపురం, మార్చి 7: స్థానిక కళాశాల నిన్నటినుండి తిరిగి తెరువబడినది. హైస్కూళ్ళు, ప్రాథమిక పాఠశాలలు యథామామూలుగా పనిచేయుచున్నవి. పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

హనుమాన్‌జంక్షన్‌లో అట్టల ఫ్యాక్టరీ

తిరువూరుకు రిగ్గు

విజయవాడ, మార్చి 7: తిరువూరు తాలూకాలో నీటి ఎద్దడిని నివారించడానికిగాను వ్యవసాయ ఆర్థిక సహాయసంస్థ 'రిగ్' ను ప్రతి పంచాయతీకి యిచ్చి సహాయపడగలమని జిల్లా కలెక్టరు శ్రీ సి. శ్రీనివాసశాస్త్రి ... రాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

జిల్లాలో పరిశ్రమల ప్రగతిని గూర్చి ముచ్చటిస్తూ, గత జనవరి నెలలో జరిగిన పారిశ్రామిక సదస్సు అనంతరం ప్రతి పంచాయతీ సమితికీ అక్కడ గల అవసరాలు, అవకాశాలను గూర్చి తెలియజేయవలసిందిగా వ్రాశామన్నారు.

కంకిపాడు, ఇబ్రహీంపట్నంలలో సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇవిగాక మరొక చక్కెర ఫ్యాక్టరీ కూడా నెలకొల్పడానికి అవకాశం వుందనీ, మూడు ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

అటబోర్డు ఫ్యాక్టరీ

కైకలూరులో అట్టబోర్డు ఫ్యాక్టరీ నిర్మించే ప్రతిపాదనను విరమించి, ఇప్పుడు హనుమాన్ జంక్షన్‌లో నెలకొల్పడానికి నిర్ణయించినట్లు చెప్పారు.

లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, మార్చి 7: మామూలు కార్యక్రమానికి సంబంధించిన ఒక అంశంపై నేడు లోక్‌సభలో తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య వ్యవహారాల సలహా సంఘం 30వ నివేదికను ఆమోదించవలసిందని సభను కోరారు. సర్వసాధారణంగా సభ ఆమోదిస్తుంది. అయితే నేడు కంపెనీ విరాళాలు నిషేధంబిల్లును కార్యక్రమంలో చేర్చినందున ఎస్. ఎస్.పి. ఇతర ప్రతిపక్షాల సభ్యులు ఆగ్రహించారు.

మంత్రులు వాగ్దానాలు భంగం చెయ్యడం అంటే యిదేనని శ్రీ మధులిమాయే ఆక్షేపణ చెప్పి కంపెనీ విరాళాల నిషేధం బిల్లును ఒక ప్రభుత్వం బిల్లు స్థానే ప్రవేశపెట్టాలని సూచిస్తూ ఒక సవరణ ప్రతిపాదించారు.

"డాక్టర్ రామసుభాగ్‌సింగ్ యిచ్చినహామీ ఏమైనట్లు? బిల్లుపై చర్చకు ఎందుకుఅనుమతించలేదు?" అని ప్రశ్నించారు.

శ్రీ ఎస్. ఎ. డెంగే, శ్రీ చింతామణి పాణిగ్రాహి ఆయనను సమర్థించారు.

ముఖ్య వ్యవహారాలపై చర్చకు పిదప బిల్లుపై చర్చకు అవకాశం యివ్వ బడగలదని శ్రీ రఘురామయ్య అన్నారు.

సవరణను స్పీకర్ త్రోసిపుచ్చ శ్రీ లిమాయే ఓటుతీసుకోవాలన్నారు. ప్రభుత్వ బిల్లుకే అనుకూలంగా వోట్లు వచ్చాయి.

నదీజలాల వివాదంపై మైసూరు ప్రభుత్వ వైఖరి

రాష్ట్ర ప్రయోజనాలకు హానికరమగు ప్రతిపాదనను సమ్మతించబోమని వీరేంద్ర పాటిల్ ప్రకటన

బెంగుళూరు, మార్చి 7: కృష్ణా, గోదావరి నదీజలాల వివాదం విషయంలో పరిష్కారానికి ఏదైనా కొత్త ప్రతిపాదన వచ్చేయెడల, దానిని రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగకుండా అప్పటి పరిస్థితులను బట్టి, యోగ్యతలను బట్టి పరిశీలించడం జరుగుతుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడు మైసూరు అసెంబ్లీలో తెలియజేశారు.

రాష్ట్ర ప్రయోజనానకు భంగం కలిగే ఎట్టి ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించబోదని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

వివాద పరిష్కారానికి ట్రిబ్యునల్ ఏర్పాటు చేసే విషయం కేంద్రం కొన్నాళ్ళపాటు వాయిదా వేసినట్లు, ఇందుకు సంబంధించిన రాష్ట్రాల మధ్య మరల ఒకసారి చర్చలు జరపదలచినట్లు తాను పత్రికలలో వార్తలో చదివానని శ్రీ పాటిల్ చెప్పారు. అయితే, ఈ విషయంలో తనకు అధికారికమైన సమాచారం ఏదీ అందలేదని ఆయన అన్నారు.

కొత్త ప్రతిపాదనలేవైనా కేంద్రం యోచిస్తున్నదేమో తనకు తెలియదని కూడా ఆయన అన్నారు.

ఏమైనా, కొత్త ప్రతిపాదనలను కేంద్రం చేసే యెడల యోగ్యతలను బట్టి దానిని పరిశీలించడం జరుగుతుందని మైసూరు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.





నేషనల్



* కల్టివేటర్ * కేజ్ వీలు * త్రెషరు * లెవెలర్సు

ఇంకను ఇతర వ్యవసాయ పరికరములు అన్ని రకములు ట్రాక్టర్లకు తగినవి.

తయారు చేసినవారు:

నేషనల్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్

అంధ్ర చేంబర్ బిల్డింగు 272/273 అంగప్పనాయుకన్ వీధి,

పో. బా. నం. 1616.

మద్రాసు - 1.

(బ్రాంచీలు: 1—బి, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ డక్కన్. మెయిన్ రోడ్, కాకినాడ తూ. గో. జిల్లా), హైరోడ్, చిత్తూరు.

సమైక్యతా రక్షణకు ట్రేడ్ యూనియన్! నాయకులతో సంఘం

న్యూఢిల్లీ, మార్చి 7: సమైక్యతా రక్షణకు ఒక ప్రజా ఉద్యమాన్ని రూపొందించడానికి మార్గగామిగా పనిచేయడానికి ట్రేడ్ యూనియన్ నాయకులతో ఒక సంఘాన్ని నియమించారు.

ఈ సంఘానికి కేంద్ర కార్మిక శాఖమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ అధ్యక్షులు.

సంఘంలో సభ్యులు: శ్రీయుతులు అబిద్ అలీ, జి. రామానుజం, వి. వి. ద్రావిడ్, కాంతి మెహతా, యస్. వి. గిరి, మహేష్ దేశాయ్, మొహమ్మద్ ఇస్మాయిల్, కె. టి. కె. తంగమణి, పి. కె. జోషి, బి. యస్. దాతర్, కె. యం. త్రిపాఠి.

జాతీయ సమైక్యతా మండలి స్థాయీ సంఘం సిఫార్సుల ప్రకారం ఈ సంఘాన్ని నియమించారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ భవిష్యత్తు

శ్రీ నర్గుండ్‌కర్ నివేదికపై ఆధారపడివుందని ప్రకటన

భద్రాచలం, మార్చి 7: బొగ్గుతో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పే విషయం, బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. నర్గుండకర్ జరిపే దర్యాప్తు సిఫార్సుపై ఆధారపడివుంటుందని బేరియం కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ నర్గుండకర్ నివేదిక మూడు నెలల లోపున అందగలదని భావిస్తున్నారు. కేంద్ర మంత్రిమండలిశాఖల పునర్విభజన జరగక పూర్వం పెట్రోలియం, కెమికల్స్ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఇక్కడకు విచ్చేసిన సందర్భంలో, ఈ ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై శ్రీ బాలసుబ్రహ్మణ్యంతో చర్చించారు బేరియం కెమికల్స్ లిమిటెడ్‌కు కేంద్రం పరిపూర్ణ సహాయాన్ని మంత్రి హామీ ఇచ్చారు. (మ. వి.)

రాష్ట్రంలో పప్పు ధాన్యాల పైర్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: ఖరీఫ్‌పంటలో కందులు మినహాయించి, ఇతర పప్పుధాన్యాల పైర్లను 1413200 ఎకరాలలో వేసినట్లు తేలింది. అయితే గతసంవత్సరంలో పోల్చినప్పుడు ఇది 8 శాతం తక్కువ.

పెసలు, మినుములు, ఉలవలు వగైరా పైర్లు ఇవి. తెలంగాణా ప్రాంతంలోపప్పు ధాన్యాల పైర్లు ఎక్కువ. వర్షాలు తగ్గినందున ఈ పైర్లు వేసే భూమి విస్తీర్ణత తగ్గింది.

68.69 రకాల పప్పు ధాన్యాల ఉత్పత్తి 65 వేల టన్నులు మాత్రమే. గతసంవత్సరం 91 వేల టన్నులవరకు ఉత్పత్తి అయింది.

పోస్టాఫీసులద్వారా 'నిరోధ్‌ల' విక్రయం

న్యూఢిల్లీ, మార్చి 7: సంతాన నిరోధానికి పురుషులు వాడే రబ్బరు తొడుగు (నిరోధ్) ను పోస్టాఫీసులలో విక్రయించే అవకాశాన్ని, మిగతా వివరాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ పార్లమెంటు సంప్రదింపుల సంఘానికి నిన్న చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీ సమావేశానికి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె. కె. షా అధ్యక్షతవహించారు.

ఈ ప్రతిపాదనకు పోస్ట్‌మెన్ యూనియన్‌నుంచి ఎట్టి వ్యతిరేకత రాలేదని కూడా ఈ కమిటీకి తెలిపారు.

సంతాన నిరోధక మాత్రలను డాక్టర్ల సలహా ప్రకారం సేవించవలసివున్నందున వాటిని ఇలా విక్రయించే ప్రతిపాదన లేదు.

జాతీయ ఫుట్‌బాల్ రైల్వేస్ ఘోర పరాజయం

బెంగుళూరు, మార్చి 7: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్పులో మాజీ చాంపియన్లు రైల్వేస్, రాజస్థాన్‌పై 1—6 గోల్సుతో ఘోరపరాజయంపొందింది. రాజస్థాన్ సెంటర్ ఫార్వర్డు మఘన్‌సింగ్ వరుసగా నాల్గు గోల్సు చేసి, హాట్‌ట్రిక్‌తో బాటు, తనజట్టు ఘన విజయమునకు సారధిగా ఘనత పొందాడు.

మొదట్లో, మఘన్ గోలు చెయ్యగాఇదేదో వింతగా భ్రమించి, రైల్వేస్ త్వరలో ఆధిక్యం పొంద గలదని ప్రేక్షకులు భ్రమపడ్డారు. తర్వాత సోదరులు మఘన్, చెయిన్‌సింగ్‌లు జతగా దాడులపై దాడులచేసి, రైల్వేస్‌పై పూర్తి ఆధిక్యం చూపగా, భారత ఫుట్‌బాల్‌లో రాజస్థాన్ ఒక ప్రముఖస్థానం కల్పించు కొన్నదని గుర్తించారు. రైల్వే డిఫెన్సులో కల బోరియలను ఇట్టే గ్రహించి, రాజస్థాన్ ఫార్వర్డులు కదం త్రొక్కారు. మొదటి గోలుతర్వాత తిరిగి 8, 13, 28వ నిముషములో మఘన్ వరుసగా గోల్సు చేశాడు. విరామవేళకు, రాజస్థాన్ 5—0 గోల్సుతో ముందుంది. ఉత్తరార్ధంలో కూడ రాజస్థాన్ తన ఆధిక్యం నిల బెట్టుకుంది.

రైల్వే ఫార్వర్డులకు అవకాశమేరాలేదు. వచ్చిన వాటిని రాజస్థాన్ డిఫెన్సు ఆపగల్గింది. ఆఖరిలో రైల్వేస్ ఒక్కగోలు చేసినా, పేరు నిలబెట్టుకో లేకపోయింది.

జాతీయ హాకీ ఫైనలుకు పంజాబ్ చేరిక

కొచ్చిన్, మార్చి 7: ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ చాంపియన్‌షిప్పులో, పంజాబ్ రెండవపోటీలో 1—0 గోలు ఆధిక్యం పొంది బొంబాయిని ఇదేరేడోతో ఓడించిఫైనలు చేరింది. (మొదటి పోటీ గోలు లేకుండ సమమయింది.)

ఈ చాంపియన్ షిప్పులోని జట్లు గోల్సు చెయ్యక పోవటం పరిపాటయినట్లు కన్పిస్తోంది. నిన్న ఆట మొరటుగా సాగి, ఉభయ జట్ల ప్రతిభపై చెడు ముద్ర పడింది. బొంబాయి డిఫెన్సు ఈ పోటీలో రాణించింది. పంజాబ్ చేసిన ఒక్కగోలు అదృష్టం వల్ల వచ్చిందే. తమ పరిధిలోకి వచ్చిన బంతిని జగ్‌జిత్ ఆపి, తార్సెంసింగ్‌కు అంద చెయ్యగా అతడు బల్దేవ్‌కు అందచేశాడు. బొంబాయి ఆటగాళ్లు దీనినిగమనించలేదు. బల్దేవ్ బంతిని ముందుకు వేగంగా తీసుకెళ్లి గోలు చేశాడు.

నెల్లూరు టెన్నిస్

నెల్లూరు, మార్చి 7: ఉత్సాహవంతంగా జరుప నడుతున్న స్థానిక టెన్నిస్ టోర్నమెంటులో ఇప్పు డిప్పుడే పోటీలు విస్తృతంగా సాగ మొదలిడాయి. టెన్నిస్ అభిమాని, కడప జిల్లా కలెక్టర్ శ్రీ యం. వి. రావు, విశాఖ నుండి పోలారెడ్డి మొదలగువారు పాల్గొనుటచే ఈ పోటీలు ఆసక్తి దాయకంగా నడుస్తున్నవి.

ఫలితాలు: జె. వీరభద్రరావు—ఆర్ ప్రభాకర రావు 6—4, 6—2., కారే—వేణు గోపాలరావు 6—4, 5—7—6—2., జె. భయంకర్ బి. బాలసుందరరావు 6—1, 6—3,, బాలయ్య—పద్మనాభదాస్ 8—6, 6—1., జి.వి. చలం—హుస్సేన్ 6—1, 6—0.

డబుల్స్: పోలారెడ్డి, ఐసక్‌దాస్—ఆర్. వి. రెడ్డి, ఎ.వి.కె. మూర్తి, 6—1, 6—2., జి.వి.చలం, వి. వెంకట్రామయ్య—యం.వి. రావు, వీరభద్రరావు 6—4, 6—4., హర్షవర్ధనరావు, ఇక్బల్—భగవాన్‌దాస్, వేణుగోపాల్ 6—2, 1—6, 6—3.

జూనియర్స్: పరంజిపె—రఘునాథరెడ్డి, 6—0, 6—1.

అంతర్ కళాశాల టి.టి.లో న్యూసైన్సు గెలుపు

హైదరాబాద్, మార్చి 7: స్థానికనైజాం కళాశాలలో జరుగుతున్నఅంతర్ కళాశాల టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్పు ఫైనలు పోటీలు, న్యూసైన్సు కళాశాల ఉస్మానియా కాంపస్ కళాశాలను 4—1 పోటీలతో ఓడించి చాంపియన్‌షిప్పు సాధించింది. ఈ పోటీలు లీగ్ పద్ధతిన, డేవిస్ కప్పుతో వలె 5 పోటీలమేర జరిగినవి.

న్యూసైన్సు కాలేజీ జట్టులో కె. రమేష్ యం. లక్ష్మీకాంత్, కాంపస్ జట్టులోసర్వార్ హుస్సేన్, మురళీధర్ ఆడారు.

ఓపెన్ వ్యక్తిగత టోర్నమెంటులో కాసిం అలి, షబీర్ అహమ్మద్, మోహన్ కిశోర్, రాజగోపాల్‌లు సెమీ ఫైనలు చేరారు.

పాకిస్తాన్ టెస్టులో మిల్‌బరన్ సెంచరి

కరాచి, మార్చి 7: ఇక్కడ ఇంగ్లండ్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఆఖరి మూడవ క్రికెట్ టెస్టులో నిన్న ఆట ఆఖరుకు ఇంగ్లండ్ఇంగ్లండ్ ఒక వికెట్టు నష్టానికి 245 పరుగులు చేసింది. సెటింంచ్‌స్కోరు: (౨౦౬—౧వి.)

స్పిడోఫారంలో లేనందున, అతని స్థానే వచ్చిన మిల్‌బరన్ 137 పరుగులతో సెంచరి చేసి నిన్న ఆట ఆఖరుకు అజేయుంగా వున్నాడు. అసలు మిలబరన్ ఈ జట్టులో లేడు. కౌడ్రే, మరొక బాట్స్‌మన్‌ను దెబ్బ అవల్ల ఆడలేరేమోనను సందేహంతో మిల్‌బరన్‌ను రప్పించారు. క్రిందటి ఆస్ట్రేలియన్ సీజన్‌లో పశ్చిమ ఆస్ట్రేలియా జట్టులో మిల్ బరన్ ఆడి రాణించాడు. ఇతడు పెర్త్ నుంచి నేరుగా రెండవ టెస్టుకు ముందుగా డాకా చేరాడు.

నిన్న మిల్‌బరన్ సెంచరీ చేయగానే, కొందరు ప్రేక్షకులు అతనిని ప్రశంసించుటకు వచ్చినట్లుగా, గ్రౌండులో కివచ్చి, పాకిస్తాన్ కెప్టెన్ సయీద్ అహమ్మద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరందరూ మాజీ కెప్టెన్ హనీఫ్ మహమ్మద్ అభిమానులు ఆట ఆఖరిలో కూడా, ప్రేక్షకులు గలభా చేయగా, ఆట 40 నిముషములు ముందుగా ఆపేశారు.

రెండవ క్రికెట్ టెస్టులో వెస్టిండీస్‌చే 297 పరుగులు

వెల్లింగ్టన్, మార్చి 7: నేడిక్కడ వెస్టిండీస్, న్యూజీలాండ్‌మధ్య ప్రారంభ మయిన 2వ క్రికెట్ టెస్టులో నేటి ఆట ఆఖరుకు వెస్టిండీసు మొదటి ఇన్నింగ్సులో 297 పరుగులు చేసింది. ప్రతిగా, న్యూజీలాండ్ ఆట ఆఖరుకు, వికెట్టు నష్టపోకుండా 2 పరుగులు చేసింది.

వెస్టిండీసు ఇన్నింగ్సులో బుచర్ 50 లాయిడ్ 44, పోబర్సు 20, నర్స్ 21,, కారూ 17, ఫ్రెడరిక్స్ 15 చేశారు. న్యూజీలాండ్ పోస్టు బౌలర్ తేనిటివేశం 5 వికెట్లు తీసుకొని రాణించాడు. టాస్ గెల్చి, న్యూజీలాండ్ కెప్టెన్ వెస్టిండీసును బాట్ చేయమని కోరాడు.

నిరాహార దీక్ష

విజయవాడ, మార్చి 7: ఇక్కడ విద్యుత్ ఉద్యోగ సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. వి. ఎస్. కామేశ్వరరావు నిన్న కూడా తమ నిరాహారదీక్షను కొనసాగించారు.

సూపరింటెండింగు యింజనీరు శ్రీ ఎన్. నూర్‌సింగ్ సత్యాగ్రహ శిబిరాన్ని సందర్శించి, సిబ్బంది కోర్కెలపరిష్కారానికి తాను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డునుంచి ఉత్తర్వులను పొంద వలసి వున్నదని అన్నారు. శ్రీ కామేశ్వరరావు అందుకు జవాబుగా కొన్ని కోర్కెలను ఎస్. ఇ. అంగీకరించవచ్చునని అన్నారు.

'గోవింద' నామస్మరణంలో ఆదిశంకరుల అభీష్టం

శ్రీ కంచికామకోటి పీఠాధిపతుల వివరణ

విజయవాడ, మార్చి 7: "ఆదిశంకరులు అద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించారు. దిగ్విజయ యాత్ర చేశారు. భాష్య గ్రంథాలను రచించారు. ఇవన్నీ పండితులకు మాత్రమే అందుబాటులో ఉంటే, ఆబాల గోపాలానికీ వారి 'భజగోవింద' శ్లోకాలు అందుబాటులో ఉన్నాయి. వాటివల్లగోవిందనామస్మరణం విశేష వ్యాప్తి పొందింది" అని శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీచరణులు విజయవాడలోని (అబ్బీపేట) హరిహర బ్రహ్మ క్షేత్రంలో ఇటీవల ప్రదోష సమయానంతరం భక్తకోటి నుద్దేశించి ఉద్బోధించారు,

ఇంకా ఆయన యిలా ఉపదేశించారు:

"శ్రీ మహావిష్ణువునకు కేశవాది నామములున్నవి. సహస్రనామము లున్నవి కాని, 'గోవిందనామం'అన్నింటికన్నావ్యాప్తిలోకివచ్చిన నామం. తిరుపతికి వెళ్లేతైర్థికులువిశేషభక్త్యావేశంతో 'గోవిందనామ స్మరణ చేయుడం మనం చూస్తూనే ఉన్నాం. ఆ గోవింద పదంతో ఆది శంకరుల ఆశయం మరొకటి కూడా ఉన్నది. వారి గురువులు గోవింద భగవత్పాదాచార్యులు. అందువల్ల గురునామం తదభేదమైన భగవన్నామంతో 'భజగోవిందం' అని మనలను ప్రబోధించారు. 'గోవింద యోగీంద్ర మథాస్య శిష్యం శ్రీ శంకరాచార్యం' అని మనం గురు వందనం చేస్తున్నాము. అంతేగాక, ఆచార్యుల వారే తాము రచించిన 'వివేక చూడామణి' అనే గ్రంథంలోనే "గోవింద పరమానందం మద్గురుం ప్రణతోస్మ్యహం" అని స్పష్టంగా చెప్పుకున్నారు.

ఈ శ్లోకాన్ని ఆదిశంకరు లిలా చెప్పారు:

"నారాయణ కరుణామయ,
శరణం కరవాణి తావకౌ చరణౌ,
ఇతి షట్పదీ మదీయే,
వదన సరోజే సదావసతు"

వదన సరోజం అంటే ముఖమనేది ఒక పద్మం. 'షట్పది' అంటే తుమ్మెద. అది ఎల్లప్పుడూ ఝుంకారం చేస్తూ ఉంటుంది. తామర పువ్వులో ఉండే సుగంధాన్ని, మకరందాన్ని ఆశించి అందులో పరిభ్రమిస్తూ ఉంటుంది. దీనికే భ్రమర మని పేరువున్నది. శ్రీశైలంలోని అమ్మవారికి కూడా భ్రమరాంబిక అనే పేరున్నది.

పసిపిల్లల ముఖాలు తామర పువ్వుల లాగానే ఉంటవి. కానీ, నిజమైన తామరపువ్వులోనే తుమ్మెదలు సంచారంచేసి, మకరందాన్ని ఆస్వాదించుతవి. 'షట్పది' అంటే ఆరు కాళ్ళు కలది అని అర్థం. ఆరు మాటలని కూడా అర్థం ఉన్నది. పదం అంటే కీర్తనం అని కూడా అర్ధ మున్నది. మువ్వ క్షేత్రయ్య కీర్తనలు 'పదాలు' గా విశేష ప్రశస్తిని పొందినవి.

పై శ్లోకంలో 'నారాయణ మొదలు 'చరణ' వరకు ఆరు పదము లున్నవి. మన ముఖం మాంసమయ మైనది. పై ఆరు పదములు మనం నోటితో ఉచ్చరిస్తూ ఉంటే నిజంగా మన వదనం సరోజ మవుతుంది. భగవన్నామ మకరందం, సుగంధం ఆస్వాద్యము లౌతవి. కనుక షట్పది అంటే ఆరు పదాలు మన ముఖంలో నివసించాలని మనం కోరుకోవాలి.

అంతేగాక, పదం అంటే శ్లోకం అని కూడా అర్థం ఉన్నది. ఆరు శ్లోకాలను కూడా ఆచార్యులవారు మనకు అనుగ్రహించారు.

అందులో మొదటి శ్లోక మిది:

"అవినయ మపనయ విష్ణో!
దమయమనః శమయవిషయ మృగతృష్ణాం
భూతదయాం విస్తారయ,
తారయ సంసార సాగరతః"

—ఇందులో మొదట నాలోవున్న అవినయాన్ని పోగొట్టవలసినదని ప్రార్థన ఉన్నది. విద్యతో పాటు వినయ సంపాదన మనకు కావాలి. శాంతం మర్యాద, గాంభీర్యం, ఈ గుణాలను మనకు అలవడాలంటే అవినయాన్ని మన దరికి రానీయ కూడదు. వినయ సంపద కోసం మనం పరమాత్మున్ని ప్రార్థించాలి. మనస్సును మనకు లొంగేటట్లు చూచుకోవాలి. అప్పుడు ప్రపంచ సుఖాలనే ఎండమావులతో మనకు సంబంధం తగ్గుతుంది. సర్వ ప్రాణులయందు దయాభావం వృద్ధిపొందుతుంది. క్రమంగా సంసార సాగరం నుండి బయటపడవచ్చు.

రెండవ శ్లోక మిది:

"దివ్యధునీ మకరందే
పరిమళ పరిభోగ సచ్చిదానందే
శ్రీపతి పదారవిందే
భవభయ ఖేదచ్ఛిదే వందే"

"మన మనస్సునకు శాంతి కావాలి. దివ్యధుని అంటే గంగానది. అది శ్రీమహావిష్ణు పాదములందు ఉద్భవించింది. శ్రీపతి పదములు అరవిందములు. అందు ఉద్భవించిన గంగాను. మకరందం. ఆ పాదారవిందముల పరిమళము అపూర్వమైనది, సచ్చిదానంద పరిమళ మది శాశ్వతమైన జ్ఞానము ఆనందమే ఆ పరిమళ స్వభావము. అది సంసార భయాన్ని, దుఃఖాన్ని నశింపజేస్తుంది. అందువల్ల ఆ శ్రీపతి పదారవిందములకు మొక్కుతూ ఉండాలి.

మూడవ శ్లోక మిది:

"సత్యపి భేదాపగమే
నాథ! తవాహం న మామకీనస్త్వం
సాముద్రోహి తరంగః
క్వచన సముద్రో న తారంగః"

జీవునకు, పరమాత్మకు గల భేదదృష్టి విడచి, విచారించినట్లయితే జీవుడే నిత్యానంద స్వరూపంలో కలిసి పోతాడు. కనుక, మనమే పరమాత్మలో ఐక్యమై పోతాము. ఎప్పటికైనా మనమే ఈశ్వరునిలో చేరేవాళ్ళమని దీని భావం. దీనికి సముద్ర దృష్టాంతాన్ని ఇక్కడ చెప్పారు. సముద్రం పరమాత్మ స్థానీయమైనది. దాని తరంగాలే జీవులు. సముద్రము యొక్క తరంగాలు అనివ్యవహారం ఉన్నది. తరంగము యొక్క సముద్రమని ఎవ్వరూ భావించరు. కనుక, జీవ పరమాత్మల సంబంధం, తరంగ, సముద్ర సంబంధం వంటిది. భేద వ్యవహారం లేనప్పుడు సముద్రము, తరంగాలు ఒకటే అని ఎలా తెలుస్తుందో అలాగే జీవ పరమాత్మలు కూడా ఒక్కటే నని గ్రహింపవచ్చు.

నాలుగవ శ్లోక మిది:

"ఉద్ధృత నగ నగభిదనుజ
దనుజ కులామిత్ర మిత్రశశిదృష్టే,
దృష్టే భవతి ప్రభ వతి
న భవతి కిం భవతి రస్కారః?"

ప్రబంధ నిర్మాణంలో అంతాది అనే ఒక పద్ధతి ఉన్నది. మొదటి పదంలోని తుది అక్షరాలతో రెండవ పదాన్ని ఆరంభించడం పై శ్లోకంలో మనం చూడవచ్చు. గోవర్ధన పర్వతాన్ని ఎత్తినవా డా పరమాత్మ. అతడే ఉపేంద్రుడు. రాక్షస కులాని కతడు శత్రువు సూర్యచంద్రు లాయనకు కన్నులు. ఆయన సాక్షాత్కారం మనకు కలిగితే ఈ సంసారం తప్పకుండా అంతర్ధానం కాకతప్పదు.

ఐదవశ్లోక మిది:

"మత్స్యాదిభి రవతారై
రవతారవతా వతా సదావసుధాం
పరమేశ్వర పరిపాలో
భవతా భవతాపభీతోహం"

ఆ పరమాత్మ మత్స్యాద వతారములను ధరించాడు. ఆయన సృష్టించిన జీవస్వరూపాలు బహు విధములు. తాను సృష్టించిన రూపాలలోనే తాను మరల అవతరించడం ఒక విశేషం. దిగిరావడం అని అవతార పదానికి అర్థం. మత్స్యాది అవతారాల్లో ఒక క్రమ పరిణామం కన్పించుతుంది. సంసార తాపభీతిని తొలగించడానికి అవసరములైన అవతారములను ఆయన పొందాడు.

ఆరవ శ్లోక మిది:

'దామోదర గుణమందిర
సుందర వదనారవింద గోవింద?
భవ జలధి మథన మందర
పరమం దర మపనయ త్వంమే'

శేషగుణము లన్నింటికీ ఆ పరమాత్మ నిలయం. లావణ్యం అనేది ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా మనకు గోచరమవుతూ ఉంటుంది. కాని, అందాని కంతకూ పరాకాష్ఠ ఆ పరమాత్ముడే. మరల ఈ భవసాగరాన్ని మథించే మందరం కూడా ఆయనే. దరం అంటే భయం. పరమమైన దరం. సంసార భయం. దాన్ని ఆయనే పోగొట్టాలి.

ఈ విధంగా అవి ఆరు పదాలు. అనగా ఆరు శ్లోకాలు. 'నారాయణ కరుణామయ' అనే శ్లోకంలో కూడా ఆరు పదాలు భగవంతుని ప్రార్థించేవి ఉన్నవి. వీటిని మనకు ఆదిశంకరులు ప్రసాదించారు. ఈ భావాలు మనలో వృద్ధి పొందాలి. ఈ పదాలను మనం నోటితో ఉచ్చరిస్తే మన వదనం తప్పక సరోజ మవుతుంది. మకరందం, సుగంధం వాటంతట అవి ఏర్పడుతవి. ఈ షట్పదితో మనకు అవినాభావ సంబంధం కలిగి తీరుతుంది.

ఈనాడు జీవనప్రమాణం వృద్ధిచేసుకోవడం కోసం విశేష కృషి జరుగుతున్నది. ఆనాడు రామరాజ్యంలో కూడా జీవన ప్రమాణం బాగానే వుండేదని వాల్మీకి వ్రాశాడు. రామాయణంలో 'మకుటం' లేని మనిషి లేడని వర్ణింపబడి ఉన్నది. (బ్రహ్మ తేజస్సు, క్షాత్రతేజస్సు, సమృద్ధిగా ఉన్నప్పుడే మనం సర్వం సాధించుకో గలుగుతాము.

కేవలం మాటలు చెప్పినందువల్ల ప్రయోజనం లేదు. కాళిదాస మహాకవి రాములవారి వంశాన్ని వర్ణిస్తూ, "జ్ఞానే మౌనం, క్షమా శక్తౌ" అని సూటిగా చెప్పినాడు. జ్ఞానం కలవాడు విశేషంగా మాట్లాడ నక్కర లేదు. తక్కువగా మాటలాడటం వల్లనే ఎక్కువగా కార లాభం జరుగుతుంది. ఎక్కువగా మాటలాడటం వల్ల కార భంగం కలిగే అవకాశం కూడ లేకపోలేదు. అలాగే శక్తి లేనప్పుడు క్షమించడంలో విశేష మేమీ లేదు. సర్వశక్తులు ఉండి కూడా సహనం వహించడం లోనే విశేషమున్నది.

శ్రీవారి ఉపనా సా నంతరం ఇటీవల సికింద్రాబాద్‌లో శ్రీవారి ఆదేశానుసారం నిర్వహింపబడిన 'ఆగమ వాస్తు భారత శిల్పసదస్సు' లోని విశేషాలను తెలిపే చలనచిత్రం ప్రదర్శనం జరిగింది. అలాగే గత మహామాఘంలో మహామాఘ సందర్భంగా కుంభకోణంలో రెండు లక్షలమంది తైర్థికులు పవిత్ర స్నాన కార్యక్రమాన్ని చిత్రించిన చలనచిత్ర ప్రదర్శనం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది.

కేడియా ఇంజిన్లు

5 హా.ప. 1500 ఆర్.పి.ఎం. (డీసెల్) | 6 హా.ప. 650 ఆర్.పి.ఎం. (కూడ్)



నిర్మాతలు:
కేడియా బ్రదర్స్
20. కామెర్స్ హౌస్, మెడోస్ స్ట్రీట్, బొంబాయి—1.
టెలిఫోన్: 257793 అండ్ 257?4.
ఇతర రేంజిలు: 6/7, 8/9, 10/11 హా. పవారిజంటల్.

తక్కావిమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించడమైనది.

అధికారం పొందిన డీలర్లు:
యిమంది కృష్ణారావు అండ్ బ్రదర్స్, అల్లూరు సీతారామరాజు రోడ్, సూర్యాబాగ్, విశాఖపట్టణం:—2. బ్రాంచి: విజయనగరం. (ఏరియా: శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి) 2. వెల్డన్ మెషినరీ అండ్ స్పేర్సు, కాన్వెంటువీధి, విజయవాడ—1 (ఏరియా: పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు) 3. అగ్రి యింజనీరింగ్ కార్పొరేషన్ 16, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—3, (ఏరియా: హైద్రాబాద్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్), 4. శ్రీ దేవీకుమారి ఎలెక్ట్రికల్స్, 5/141, సుభాష్ రోడ్డు, న్యూటవున్, అనంతపూర్, (ఏరియా: అనంతపూర్), 5. విజయా డీసెల్ సేల్స్, 18—1—49, హైరోడ్, చిత్తూరు, (ఏరియా: చిత్తూరు) 6. శ్రీ దుర్గా ట్రాక్టర్ వర్క్సు, 8/325 బి. ఆల్మాస్‌పేట, కడప (ఏరియా: కడప), 7. విశ్వవెంకట ఏజన్సీస్, స్టేషన్‌రోడ్, నిజామాబాద్, (ఏరియా: నిజామాబాద్, నెల్లూరు, మహబూబ్ నగర్) 8. ఫెర్టిలైజర్స్ అండ్ అలయిడ్ సేల్సు కార్పొరేషన్, స్టేషన్ రోడ్డు, కర్నూలు (ఏరియా: కర్నూలు).
(ప్రాతినిధ్యములేని ఏరియాలలో డీలరు షిప్పుకు వ్రాయండి)



రేడియో

ఆదివారం, మార్చి 9
శ. క. 1890 ఫాల్గుణ 18

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, 7—45 స్మృతిమాల, 8—30 లాల్గుడి జయరామన్: వయొలిన్, మధ్యాహ్నము: 12.30 కార్మికుల కార్యక్రమము, 1—00 రంగవల్లి 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 2—00 చిత్రసీమ, 2—15 బాలవినోదం, 3—00 కడుపు చుమ్మలు నాటిక, రెండు రెళ్ళు ఆరు నాటిక, సాయంత్రము: 6—00 ఆంగ్లములో వార్తలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు, వార్తా ప్రసారము, 6—30 గ్రామసీమలు, 7—00 తె. వా., 7—30 లలిత సంగీతం, 7—45 తరుణభారతి, 8—15 క్షయ వ్యాధి, దాని నివారణోపాయములు, ప్రసంగం, 8—25 ఈ మాసపు పాట, 8—30 మీరు కోరిన పాటలు, 9—15 రాగం, తానం, పల్లవి 10—00 విజయవాడ వలె, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తి రంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, 8—30 బొమ్మరిల్లు, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రంగవల్లి, 1—50 తె. వా., 3—00 కడుపు చుమ్మలు: నాటిక, రెండురెళ్ళు ఆరు: నాటిక, సాయంత్రము: 5—30 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, రిలే, 6—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 బ్రహ్మనాయుని అపుదార్యం పీఠపదం, 7—00 తె. వా., 7—15 పంటసీమలు, 7—45 తరుణభారతి 8—15 చిత్రతరంగిణి, 9—15 రాగం, తానం, పల్లవి, బి. రామచంద్రరావువయొలిన్, 10—00 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళ ధ్వని, 7—30 చిత్రగానం, 8—15 బి. కృష్ణమూర్తి, ఆర్. కె. వెంకట్రామ శాస్త్రి వయొలిన్, 10—30 హిందుస్థానీ సంగీతం: బిస్మిల్లాఖాన్: షహనాయ్, మధ్యాహ్నము: 12—00 పి. వి. రమణన్, 1—00 ఆర్. రాజలక్ష్మి: వీణ, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, 3—00 మీరుకోరిన పాటలు, 4—30 వి. ఆర్. గజలక్ష్మి, 5—30 చిత్రగానం, 6—30వాద్య సంగీతం, 6—45 చిత్రగానం, 10—30 ఆర్. రాజలక్ష్మి: వీణ, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 అంజలి గీతం, 7—30 మద్రాసు ఎ వలె, 8—30 ఆటవిడుపు, 9—15 వాద్య సంగీతం మధ్యాహ్నము: 1—40 మద్రాసు ఎ వలె, 1—50 తె. వా., 2—00 అఖిలభారత నాటక కార్యక్రమము, నిరీక్షణ, సాయంత్రము 6—05 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—30 గీత మాలిక, 9—15 ఢిల్లీనుండి రిలే, 10—35 ప్రసార సమాప్తి.

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

1923

సంపుటి : 34 సంచిక : 66 విజయవాడ 9-3-1969 ఆదివారం 12 పేజీలు: 15 పైసలు

9-3-69

ఆరోగ్యమే మహాభాగ్యము
శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద ఔషధములు సేవించుటవలన పొందవచ్చును
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
అంతర్వేది
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు

వేకో మాదీఫల
గర్భిణీ స్త్రీలకు కలుగు వాంతులను, మలబద్ధకము పోగొట్టి వాత పైత్యములను నివారించు ప్రత్యేకత కల్గి వున్నది. అన్ని మందుల షాపులలో దొరకును. "వేకో" (Registered Trade Name) గ్యారంటీగా ఉచితము.
ఏజంట్లు: సీతారామా జనరల్ స్టోర్సు, (ఏజన్సీస్)
విజయవాడ-1. — సికింద్రాబాద్ 3

ప్రాంతీయ అసమానతల తొలగింపు ఒకటే పరిష్కారమార్గం

శాంతిభద్రతల పరిస్థితిపై అసెంబ్లీ రెండవనాటిచర్చలో వావిలాలప్రభృతుల ఉద్వేగపూరిత ప్రసంగాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 8:

రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితి: శాసనసభ రెండవ నాటి చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు ఇటీవల అశాంతి పరిస్థితికి ప్రభుత్వ బాధ్యతపై భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చినప్పటికీ, ప్రాంతీయ అసమానతల నివారణకు అభివృద్ధి పథకాలు అమలు జరపడం ఒక్కటే మార్గమని నొక్కి చెప్పారు.

శ్రీ లచ్చన్న ప్రతిపాదించిన తీర్మానంపై నేటి చర్చలో పాల్గొన్న మొత్తం 11 మంది సభ్యులలో భూస్వాములు, పెట్టుబడిదారుల దోపిడీ విధానం ఫలితమే నేటి అశాంతి పరిస్థితి అన్న శ్రీ టి. నాగిరెడ్డి వాదన ఇతరసభ్యుల ప్రసంగాలకంటె భిన్నంగా ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆవేశంతో, ఆవేదనతో ప్రసంగం కొనసాగించారు. తెలంగాణాకు వచ్చి స్థిరపడిన అమాయకులయిన ఆంధ్ర కుటుంబాలపై జరిగిన దౌర్జన్య చర్యలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ రుద్ధ కంఠంతో ప్రసంగిస్తూ ఉద్వేగంతో ఆయన కొంత ప్రసంగించలేకపోయారు. ఆంధ్రప్రదేశ్ [illegible] ఎరగని ఈ అమానుష పరిస్థితి [illegible] కంటె త్వరగా తాను చనిపోవడం మేలని [illegible] శ్రీ వావిలాల వ్యాఖ్యానించారు.

సభలో పాల్గొన్న కాంగ్రెస్ వాద [illegible] తెలంగాణా రక్షణల అమలు జరపడం [illegible] తెలంగాణా కాంగ్రెస్ [illegible] ఆ ప్రాంతంవారికి ఉద్యోగాలలో జరిగిన అన్యాయాలు గురించి, మిగులు నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం పొరపాటులను మాత్రమే ప్రస్తావించారు. ప్రభుత్వ వైఖరిని ఈమేరకు వారు విమర్శిస్తూ వారు జాగ్రత్తవహించారు. తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. వాసుదేవరావు, శ్రీ పి. నరసింగరావు ప్రసంగం జాగ్రత్తగా నడచింది. అయితే సందర్భోచితమైన చోట నిర్మొగమాటంగా వీరు విమర్శించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ అవిభాజ్యతను ప్రస్తావించారు. డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ పురుషోత్తమ్ మాత్రం తెలంగాణా ఆందోళన వెనుక ఏ రాజకీయపార్టీ హస్తం లేదని, ప్రజలనుండి దాని అంతట అదే ఈ ఆందోళన బయలుదేరిందని అన్నారు.

కాంగ్రెస్ వాదుల ప్రసంగాలలో ప్రాంతీయ ప్రయోజనాల స్వభావం స్పష్టంగా కనిపించింది. కాని మొత్తం అందరు ప్రభుత్వ బలహీన వైఖరిని దుయ్యబట్టారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం కార్యక్రమాలపై నివేదిక కాపీలను సభ్యులకు పంచిపెట్టారు. ఈ సంఘం సమావేశం వివరాలు రహస్యమైనవి. ఆంధ్రప్రాంతం సభ్యులు నివేదిక అంశాలను విమర్శించారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా ప్రతిపక్ష నాయకులు, పత్రికలు [illegible] విమర్శించారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన ప్రసంగంలో "పత్రికల బాధ్యతారహిత వైఖరిని" విమర్శించారు. రామచందరావు అను పేరుతో ఒక పూర్తిచేసిన ప్రకటనను ప్రచురించడంతో పత్రికలు బాధ్యతలేకుండా వ్యవహరించినట్లు ఆయన ఆరోపించారు. ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థి నాయకుడనని చెప్పుకుంటూ శ్రీ రామచందరావు పేరుతో సమ్మె ప్రారంభించాలని జారీ అయిన ప్రకటనవల్ల అశాంతి ప్రబలిందని పేర్కొంటూ, ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముందు నాజీలు జర్మన్ పార్లమెంటును తగలపెట్టడంతో దీనిని పోల్చారు.

'ఆంధ్ర ఉద్యోగుల అవినీతి' చర్చలపై శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ టి. పురుషోత్తమరావు మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. కాని సకాలంలో స్పీకర్ జోక్యం వల్ల వాగ్వివాదం అదుపుదాటి పోకుండా అరికట్టబడింది.

తెలంగాణా ఇంజనీర్లు తమవెంట ఆంధ్ర ప్రాంతంనుండి కంట్రాక్టర్లను కొనిరావడం గురించి, తెలంగాణా మిల్లర్ల కంటె ఆంధ్ర ప్రాంతం మిల్లు యజమానులకు ప్రాధాన్యం ఇవ్వడం గురించి శ్రీ టి. పురుషోత్తమరావు ప్రస్తావించారు. ఈవిధానంవల్ల 17 తెలంగాణా మిల్లులు మూసివేయడం జరిగిందని అన్నారు.

శ్రీ చలపతిరావు : ఆంధ్రలో తెలంగాణాకు చెందిన కలెక్టర్లు, సబ్ జడ్జీలు ఎంతమంది ఉన్నారు ?

డిప్యూటీ స్పీకర్ : ప్రతి ప్రకటనను ఖండించ వలసిన అవసరంలేదు.

శ్రీ లచ్చన్న : ఈ వ్యవహారంపై దర్యాప్తు జరగాలి. దీనికి శ్రీ చలపతిరావుగారు అంగీకరిస్తారు.

శ్రీ పురుషోత్తమరావు : నేను దీనికి సంసిద్ధమే.

ప్రస్తుత తెలంగాణా ఆందోళన సమస్యను ప్రభుత్వోద్యోగులను బదిలీచేయడం ద్వారా పరిష్కరించ జాలమని, అభివృద్ధి ప్రణాళికలను అమలుపరచడం ఒక్కటే పరిష్కార మార్గమని శ్రీ బి. నరసింహారెడ్డి (మార్క్సిస్టు కమ్యూనిస్టు) నేడు రాష్ట్ర శాసనసభలో అన్నారు.

-రాష్ట్రంలో శాంతి — భద్రతల పరిస్థితిపై నేటి ఉదయం చర్చ కొనసాగిన సందర్భంగా ఆయన చర్చలో పాల్గొన్నారు. ప్రాంతీయ అసమానతలను, వెనుకబడిన తనాన్ని తొలగించడంలో గత 12ఏండ్లలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడుగు అయినా ముందుకు పోలేకపోయినదని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణసమయంలో తెలంగాణాకు ఇచ్చిన హక్కులు భావి అభివృద్ధికి ప్రాతిపదిక మాత్రమేనని ఆయన అన్నారు. అయితే వీటి అమలులో కొన్ని లోపాలు జరిగినట్లు స్వయంగా ముఖ్యమంత్రి అంగీకరించారని, వాటిని ఉల్లంఘించిన ఫలితంగానే ప్రత్యేక తెలంగాణా ఆందోళన వచ్చినదని చెప్పారు. పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అను నినాదం మొదట శ్రీ పి.సుందరయ్య ఇచ్చినదేనని శ్రీ నరసింహారెడ్డి అన్నారు. ఈనాడు సోదరుల మధ్య కలహాలు, వైషమ్యాలు తలఎత్తినవని, రాష్ట్రంలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం వైదొలగవలెనని రాష్ట్రం అంతటా ప్రజలు కోరుతున్నారని ఆయన వాదించారు.

నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య, ఆర్థిక ఇబ్బందులు ప్రస్తుత ఆందోళనకు ప్రధాన కారణాలని ఆయన తెలియజేశారు. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు ప్రజల దృష్టిని మరలించడానికి 'ఒక వర్గం' అలో

(మిగతా 3 వ పేజీలో)



ధర్మవీరస్థానే పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమించడానికి తగిన వ్యక్తికొరకు చూస్తున్నానని ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీకి ప్రధాని చెప్పారు — వార్త.

రాజ్యసభకు ఆనందం ఎన్నిక

హైదరాబాద్, మార్చి 8: ఆంధ్రప్రదేశ్ శాసనసభా నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం. ఆనందం రాజ్యసభకు ఎన్నికైనారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ విభాగ కార్యదర్శి, రిటర్నింగ్ ఆఫీసరునైన శ్రీ జి.వి. చౌదరి నేటి మధ్యాహ్నమిక్కడ ప్రకటించారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఎన్నిక చెల్లనేరదని ప్రకటించబడడంవల్ల ఖాళీయైన స్థానానికి శ్రీ ఆనందం తరపున మాత్రమేనామినేషన్ పత్రాలు దాఖలు చేయబడినవి. నామినేషన్ పత్రాల ఉపసంహరణకు నేడే చివరిరోజు. మధ్యాహ్నం 3 గంటలకు గడువు ముగిసిన వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఆనందం రాజ్యసభకు ఎన్నికైనట్లు ప్రకటించారు.

శ్రీ ఆనందం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ఉంటున్నారు. ఆయన యీ డిప్యూటీ ఛైర్మన్ పదవికి రాజీనామా యిచ్చారు.

వరంగల్ జిల్లాలో మంచినీటి కొరత పరిష్కారానికి పథకం

బావుల త్రవ్వకం కార్యక్రమాలకై 14 సమితులకు రు. 70 వేలు కేటాయింపు

హనుమకొండ, మార్చి 8: వరంగల్ జిల్లా గ్రామాలలో ఇప్పుడున్న మంచినీటి బావులను మరింత లోతుగా త్రవ్వకాలు జరిపడానికి, జిల్లాలోని 14 పంచాయతి సమితులకు, ఒక్కొక్క సమితికి రు. 5 వేల చొప్పున, రు. 70 వేలు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ పి. కె. దొరైస్వామి నేడు, ఇక్కడ తెలియచేశారు. ఇందునిమిత్తం తమ నిధులు వినియోగించుకోడానికి గ్రామ పంచాయతీలకు అధికారం ఇచ్చినట్లు ఆయన తెలియచేశారు.

ప్రతి ఒక్క సమితిలోను 30 లేక 35 గ్రామాలకు ఈసదుపాయం లభ్యంకాగలదు. వేసవికాలంలో మంచినీటికొరత తీర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది. ఒక ఏర్ కంప్రెసర్‌ను ఇప్పుడే జనగామకు పంపినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఒకటి రెండు రోజులలో మరొక డ్రిల్లింగు రిగ్ కూడా రాగలదని ఆయన అన్నారు. ఆతరువాత ఈరిగ్‌ను వరంగల్ పట్టణానికి పంపగలమని, ఇప్పుడున్న రెండు రిగ్గులతోపాటు మంచినీటిబావుల త్రవ్వకం కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించడానికి వీలుంటుందని ఆయన అన్నారు. నరకాలలో మంచినీటి కొరత సమస్యకూడా ఏప్రిల్ నాటికి పరిష్కారం కాగలదని ఆయన అన్నారు. అప్పటికి నరకాల ప్రాంతంలో గ్రామీణ నీటిసరఫరా పథకం పూర్తి కాగలదని ఆశిస్తున్నానని శ్రీ దొరైస్వామి తెలియచేశారు.

విశాఖపట్టణం, మార్చి 8: హౌస్ సర్జన్ల కోరికలను బలపరుస్తూ ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు నేడు ఇక్కడ సమ్మెచేశారు.

జంటనగరాలలో ఊరేగింపులపైనిషేధం

నగరపోలీసు కమిషనర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 8: హైదరాబాద్, సికిందరాబాద్ నగర పోలీసు పరిమితులలోపల ఐదుగురుకంటె ఎక్కువమంది గుమికూడరాదని వూరేగింపులు జరపరాదని ఆదేశిస్తూ పోలీసు కమిషనర్ నేడొక నిషేధ ఉత్తరువును జారీచేశారు. కత్తులు, కర్రలు, తుపాకులువగైరా మారణాయుధాలను ధరించి వీధులలో తిరగడాన్ని, రాళ్ళు వగైరాలను వీధులప్రక్క గుట్టలుగా పేర్చడాన్ని కూడా యీ ఉత్తరువు నిషేధిస్తున్నది.

ఈ ఉత్తరువు మార్చి 9 వ తేదీనుండి మార్చి 15 వ తేదీవరకు అమలులో ఉంటుంది. అయితే పోలీసులకు, సైనికదళాలకు మతోత్సవ, వివాహ, మరణాదులను పురస్కరించుకుని జరుగువూరేగింపులకు యీనిషేధ ఉత్తరువు వర్తించదు.

రెండు పాకిస్తాన్ నగరాలలో హర్తాళ్

న్యూఢిల్లీ, మార్చి 8: పశ్చిమ పాకిస్తాన్‌లోని రెండు ప్రధాన నగరాలు—రావల్పిండి, కరాచీలలో హర్తాళ్ జరిగి దుకాణాలు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయబడడంతో ఆ నగరాలలోని పౌరజీవితం స్తంభించిపోయింది

(మరికొన్ని వార్తలు 11వ పేజీలో)

డాక్టర్ కె.ఎల్. రావుపై మైసూరు అసెంబ్లీలోవ్యాఖ్యలుశోచనీయం

కేంద్ర మంత్రులు దేశ క్షేమంకోసం కృషి చేస్తారని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: డాక్టర్ కె. ఎల్. రావును కేంద్రంలో 'ఆంధ్రుఏజెంటు'గా చిత్రిస్తూ మైసూరు అసెంబ్లీలో కొందరు సభ్యులూ, మంత్రులూ వ్యాఖ్యానించడంశోచనీయమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో అన్నారు.

కేంద్ర మంత్రులు ఏ రాష్ట్రానికిచెందిన వారైనా, రాజ్యాంగ రీత్యా యావత్తు దేశం సంక్షేమంకోసం పనిచేస్తారని, వారిని వారి రాష్ట్రాల ఏజెంట్లుగా చిత్రించడం భావ్యంకాదని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అయితే దీనిపై ప్రతి విమర్శ చేసి ఆక్షేపణ చేయడం హుందాకు తగినది కాదని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(ఇండిపెండెంట్) ఈ విషయమై కొన్ని పత్రికలలో ప్రకటించిన వార్తలనుసభ దృష్టికి తీసుకుని వస్తూ, ప్రభుత్వం ఈ విమర్శలను తీవ్రంగా ఖండించాలని అన్నారు.

ఈ సమయంలో ముఖ్యమంత్రి సభలో లేరు.

కృష్ణా గోదావరి నదీజలాలవివాద పరిశీలనకు రెండు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసే విషయంపై డాక్టర్ కె. ఎల్. రావు ఒక ప్రకటనచేశారని, ఆ తరువాతడాక్టర్‌రావును ఆంధ్ర ఏజెంటుగా చిత్రిస్తూ, మైసూరు అసెంబ్లీలో కొందరు సభ్యులూ, మంత్రులూ వ్యాఖ్యానం చేయడం జరిగిందని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆక్షేపణ తెలపగలదా అని శ్రీ గోపాలకృష్ణయ్య ప్రశ్నించారు.

(మిగతా 3 పేజీలో)

కాంగ్రెస్ కార్యవర్గానికి సి.సుబ్రహ్మణ్యంరాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 8:

బీహార్ మంత్రివర్గంలో రాంఫుర్‌రాజాను చేర్చుకోడానికి ముఖ్యమంత్రి హరిహర్‌సింగ్‌ను అనుమతించినందుకు నిరసనగా, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీనుండి రాజీనామా చేశారు.

వర్కింగ్ కమిటీ నేటి సాయంత్రం సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామాలేఖను పరిశీలించి రాజీనామా ఉపసంహరించుకోవల సిందిగా ఆయనను కోరడానికి నిర్ణయించినది. శ్రీ సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం సమావేశానికి హాజరుకాలేదు.

ఓం శ్రీ సాయిబాబాయనమః
బదరీ, కాశ్మీరు, కేదార్‌నాథ్, పంచద్వారకలతో సహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలకు
శ్రీ సాయిబాబా యాత్రా స్పెషల్-పాలకొల్లు
65 రోజులు — 45 క్షేత్రాలు.
3-5-69 తేది భీమవరంనుండి పూర్తి ట్రయిన్ బయలుదేరును.
ఫస్టుక్లాసు, స్లీపింగ్‌కోచ్, డైనింగ్‌కార్ సౌకర్యములు కలిగియున్నది.
ఆర్యావర్త ముఖ్యస్థానములలో 32 పర్యాయములు ఉత్తర, దక్షిణ యాత్రలు నడిపి విశేష ఖ్యాతి నార్జించిన మా బండికి టి 1 కి. 50 రూ.లు. విద్యాన్సు పంపి టిక్కట్లు బుక్ చేసుకొనగోరెదము.
వివరములకు: ఈరంకి నారాయణమూర్తి,
ఆర్గనైజరు — లజపతిరాయ్‌పేట,
పాలకొల్లు, ప. గో. జిల్లా.



రాజధానిలో 'ప్రత్యేక తెలంగాణా' సదస్సు ప్రారంభం

ఆవేశపూరిత గీతాలాపనలు: ప్రత్యేకరాష్ట్ర పటం ఆవిష్కరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: నేటి సాయంత్రం 5 వేలమంది పైగా ప్రజలతో క్రిక్కిరిసిన రెడ్డి హాస్టల్ ఆవరణంలో ప్రత్యేక తెలంగాణాసదస్సు ప్రారంభమైనది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, తెలంగాణా పాలిటెక్నిక్స్ విద్యార్థుల స్వాగత సమితి అధ్వర్యంలో ఈ సదస్సు ప్రారంభమైనది. శ్రీమతి [illegible] దాలక్ష్మి అధ్యక్షత వహించారు.

జిల్లాల నుండి 400 మంది ప్రతినిధులు

జిల్లాలనుండి 400 మందికి పైగా ప్రతినిధులు సదస్సుకు విచ్చేశారు. ప్రతినిధులకు, సదస్సుకు హాజరయ్యే పెద్దలకు, వసతికై విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి.

ప్రత్యేక తెలంగాణా గీతాల ఆలాపన

ప్రత్యేకతెలంగాణాను కోరుతూ ఆవేశపూరితమైన గీతాలు ఆలాపన చేసినప్పుడు సదస్యులు హర్షధ్వానాలు చేశారు.

ఈసదస్సునుద్దేశించి యువతప్రముఖ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున్.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు ప్రతినిధులకు స్వాగత వచనాలు పలికారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర స్థాపనకై ఆందోళనజరపడానికి కారణాలను ఆయన వివరిస్తూ, ప్రస్తుత రాష్ట్ర వ్యవస్థలో తెలంగాణా ప్రజలు 'రెండవ శ్రేణికి' చెందిన పౌరులుగా మాత్రమే మనుగడ కొనసాగిస్తున్నారని, ప్రతి ఒకదానికి సానుభూతి లేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని చేయిచాచి అడిగి అధారపడవలసి వస్తున్నదనిఆత్మగౌరవంగల ఏవారుడు ఈపరిస్థితిని సహించజాలడని అన్నారు.

ఈ కారణాలవల్లనే, విద్యార్థులుప్రత్యేక తెలంగాణాకు పిలుపునిచ్చి, ప్రజలకు ముందుబాట చూపించినారని ఆయన అన్నారు. తెలంగాణా రాష్ట్రసాధనకు ఎట్టి త్యాగమైనా చేయుడానికి విద్యార్థులు వెనుకాడబోరని ఆయన అన్నారు. తెలంగాణా రాష్ట్ర స్థాపన అనైక్యతకు దారితీయుబోదని కూడా ఆయన అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ శాఖ అధిపతి శ్రీ రావాడ సత్యనారాయణ సదస్సును ప్రారంభించారు. మొండిపట్టు దొరణిని అవలంబించరాదని, ఆచరణసాధ్యమైన పరిష్కార మార్గాన్ని యోచించి అని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేక పబ్లిక్ సర్వీసు కమిషన్, ప్రత్యేక బడ్జెట్ ఉండేవిధంగా ఒక ఆచరణాత్మకమైన పరిష్కారమార్గాన్ని రూపొందించుకోడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

తెలంగాణా ఉద్యమం ప్రజలలో అంతర్గర్భితంగా ఉన్న అశాంతికి నిదర్శనమేనని, అంతేకాని ఎవరో కొందరు రాజకీయవాదులూ, గూండాలు, పురిగొల్పడంవల్ల బయలుదేరింది కాదని, శ్రీ సత్యనారాయణ అన్నారు. [illegible] గోవిద్యార్థులఉద్యమంలో [illegible] ఆలక్ష్య దీక్షను ఆయన ప్రశంసించారు. అయితే తెలంగాణా ప్రాంతానికి చెందనివారి భయాందోళనలను నివారించడం అవసరమనికూడా ఆయన హెచ్చరించారు. తెలంగాణా సిబ్బందికి ఎక్కువ అన్యాయాలు జరిగినవని శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు.

తెలంగాణా దేశపటం

అంతకుముందు శాసన సభ్యుడు శ్రీ టి. పురుషోత్తంరావు, ప్రజలు "జై తెలంగాణా", అని హర్షధ్వానాలు చేస్తుండగా, 'ప్రత్యేక తెలంగాణారాష్ట్ర పటాన్ని' ఆవిష్కరించారు.

'రిగర్ వీక్లీ' ఎడిటరు ఈ సభ్యుని బహూకరించారు.

శ్రీ రావాడ సత్యనారాయణ తన ప్రసంగం కొనసాగిస్తూ, మార్చి 3 వ తేదీన జరిగిన బంద్, తెలంగాణా ఉద్యమానికి ప్రజానీకం మద్దతు ఉన్నదనేవిషయాన్ని స్పష్టం చేస్తున్నదని అన్నారు.

విశాలాంధ్ర ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా, తెలంగాణా ప్రజలకు మేలు కలగలేదని, అందుచేత ఇప్పుడు ఈవిషయాన్ని పునః పరిశీలించాలని తెలంగాణా ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే భావనమహాత్మాగాంధిగురించి,ఇప్పుడు, తెలంగాణా, ఆంధ్ర, రెండు ప్రాంతాలకు రెండు రాష్ట్రాలు ఏర్పాటు చేయడం తప్పిదమేమీ లేదని ఆయన అన్నారు.

కౌరవ, పాండవులు

ఆయన తన దీర్ఘాస్త్ర వాదాన్ని సమర్థిస్తూ, మహాభారత గాథను ప్రస్తావించి, కౌరవ పాండవులు వేర్వేరు గృహాలలో పెంచి ఉంటే మహాభారత యుద్ధం జరిగి ఉండేది కాదని ఆయన అన్నారు.

ధర్మరాజు లేడా

ఇప్పుడు ఈ ఆధునిక భారతంలో, ప్రస్తుత పరిస్థితులలో, సమస్యలను పరిష్కరించగల ధర్మరాజు లేడని ఆయన అన్నారు.

లక్ష్యసాధనకు శాంతి మార్గాన్ని ఆయన

(మిగతా 3 వ పేజీలో)



బాంబే



P.V.C & RUBBER INSULATED
కేబుల్స్
సోల్ ఏజంట్లు:
M. బాలసుబ్రహ్మణ్యం
నాయగరసువ్ స్ట్రీట్, విజయవాడ-1.
బ్రాంచి: హౌస్ నెం. 5-1-230, జామ్ బాగ్, హైదరాబాద్-1

జననం: 15—7—1899
నిర్యాణం: 5—3—1969

వినుకొండ మాణిక్యాలు

రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి, నరసాపురం పై తేదీన పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. పెదకార్యము 20—3—1969 వ తేదీన నర్సాపురంలో వారి నివాసగృహమందు జరుపబడును. కావున బంధు మిత్రులెల్లరకు యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
కు మా రు లు.

వాయిదాలలో ట్రాన్సిస్టర్



ప్రత్యేక నెల్ ఫీలక: 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి. వ్రాయండి.

TELE-CENTRE (APV-10),
Post Box No. 1484, Delhi-6.

ఫెర్రడాల్
మీరు ఈదినము తీసుకొన్నారా?



పార్కే-డేవిస్ వారి ఉత్పత్తి
శుచిర కమైనది. బలము నిచ్చునది విటమినులు కలిగి పుష్టినిచ్చు టానిక్.
మీ కుటుంబ ఆరోగ్యమునకు మూలమైనది
LAISONS 96

తంతి, తపాలా శాఖ

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు కలిగిన సింగిల్ జోనుగా ఏర్పాటైన రాజమండ్రి టెలిగ్రాఫ్ యింజనీరింగు డివిజనులో ది. 1—4—69 నుంచి 31—3—1970 వరకు గల ఆర్థిక సంవత్సరమునకు తంతితపాలా శాఖ బిల్డింగు లకు (రు. 5,000 ల వరకు ఖర్చు అయ్యే) చిన్న పనులు, సాలీనా మరమ్మత్తులు చేయడానికి సీల్డు టెండర్లు 25—3—69 సా. 3 గం. వరకు అప్పుడు స్టేట్ పి.డబ్ల్యు.డి. సి. పి. డబ్ల్యు. డి. స్టేట్ ఆర్ అండ్ బి. పి. అండ్ టి సివిల్ వింగ్, రైల్వేస్ లోకల్ అడ్మినిస్ట్రేషన్, (పంచాయత్ రాజ్) ఎం. ఇ. ఎస్. పి. అండ్ టి. డిపార్టుమెంటల్ కంట్రాక్టర్లనుంచి కోరడమైనది.

టెండరు ఫారములు పనుల వివరములు కంట్రాక్టు షరతులు వగైరా డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, రాజమండ్రి నుంచి పొందవచ్చును. ఇందుకు గాను రు. 3 (వాపసు చేయరు) ఫారం 1 టికి స్వయంగా గాని, మనీఆర్డరుద్వారా గాని, 3—3—69 నుంచి 18—3—69 వరకు ఆఫీసు రోజులలో చెల్లించ వలెను. టెండర్లు గడుపు తేదీన సా. 4 గం. కు హాజరైన టెండరుదారులు, లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షమున తెరవడ మగును.

DAVP-710 (572)/68

శ్రీ కీలకనామసంవత్సర

ఫాల్గుణ కృ. పంచమి
1969 మార్చి 9, ఆదివారం
బహుళ పంచమి ఉ. 6—41
షష్ఠి తె. 4—42 వరకు
విశాఖ రా. 9—1
వర్జ్యం: రా.12—45 మొ2—15 వరకు

చైత్యపురుషోన్మీలనం సాధించుటకు మార్గం

చైత్య పురుషచేతన ఉన్మీలన మగుటకు హృదయ కేంద్రమున ఏకాగ్రతా సాధన మావశ్యకం. ఈశ్వరుడు మనలో అభివ్యక్తమై చైత్య పురుషునిద్వారా మన ప్రకృతి పరివర్తన కధినేత కావలెననెడి ఆకాంక్ష దీనికి ముఖ్యం. ప్రార్థన, భక్తి, ప్రేమ, ఆత్మ సమర్పణ ఈ సాధన కాధార భూతములు. మన మాకాంక్షించెడిదాని కవరోధక మైన దానినెల్ల త్రోసివుచ్చడం కూడా దీనితో పాటుగా జరగవలసి వుంటుంది.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 9, ఆదివారం

సన్నకారు రైతులకు ఋణ సౌకర్యాలు

భారతదేశం ఆహారధాన్యాల విషయంలో త్వరితగతిని స్వయంసమృద్ధిని సాధించాలంటే ఆధునిక వ్యవసాయపద్ధతులననుసరిస్తూ రైతులు ఎక్కువ పంటలు పండించడానికి వీలుగా వారికి ఋణసౌకర్యాలను సకాలంలో కలుగజేయడం అత్యంతావశ్యకం. ఏలనంటే పొలాలలో ఎప్పుడు చేయించవలసిన పనులను అప్పుడు ఆలసించకుండా రైతులు చేయించ గలిగేటందుకు అదనులో వారికి చేతిలో డబ్బుండాలి. సర్వసాధారణంగావారిస్థితిగతులుఇందుకు భిన్నంగా వుండడం పరిపాటి అయినందుచేతనే తరచుగా వారు హెచ్చు వడ్డీలకు అప్పులిచ్చే షావుకార్ల చేతులలో చిక్కి ఋణాలపాలై కోలుకోలేనిస్థితిలో వుండడం సంభవిస్తూ వుంటుంది.

రైతులోకాన్ని—ముఖ్యంగా సన్నకారురైతులను—ఈ విషవలయం నుంచి ఉద్ధరించి వారి అభ్యుదయ సాధనతోపాటుగా ఆహారధాన్య సమృద్ధిని దేశప్రజకు ఒనగూర్చాలంటే తక్కువ వడ్డీలకు సకాలంలో వారికి ఋణసౌకర్యం అమరేటట్లు చేయడం విధాయకం. విపరీతమైన షరతులు విధించబడి ఋణాలు సన్నకారురైతులకు అందుబాటులో లేకుండ చేయబడినా, లేక అదనులో చేతికందని విధంగా ఆ ఋణాలను మంజూరు చేయడం జరిగినా, అట్టి ఋణసదుపాయ కల్పనవల్ల వారికి కలిసి వచ్చేది ఏమీవుండనేరదు. సహకారరంగంద్వారా రైతులోకానికి ఇవ్వబడే ఋణాలలో అత్యధికభాగం సంపన్నులైన పెద్దరైతులకే చేజిక్కుతూ సన్నకారులు ఏ విధంగా ఎప్పటివలె నిస్సహాయస్థితిలో ఉండిపోవలసి వస్తూన్నదీ లోకమెరిగినదే.

రైతులోకాన్ని ఉద్ధరించాలనే కాంక్ష ప్రభుత్వానికి నిజంగావుంటే, ఈ పరిస్థితులు మారడానికి సత్వర చర్యలు తీసుకోవాలి. అత్యధిక సంఖ్యాకులైన సన్నకారురైతులకు ఈ ఋణసదుపాయాలు కడుసులువుగా అదనులో ఒనగూడేటట్టు చెయ్యడానికి, చట్టనిబంధనలను కూడా అవసరాన్నిబట్టి మార్చి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవాలి. స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలలో ఎవరికి ఏవి అవసరమో అవి వారికి సత్వరమే లభించేటట్లుగా తగిన ఏర్పాటులన్నీ చెయ్యాలి. ఈ పద్దుల క్రింద నిధుల కేటాయింపులు సమృద్ధిగా జరిగితే తప్ప పనులు చురుకుగా కొనసాగవుగనుక, ప్రభుత్వం ఆ విషయంలో కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకోడం అవసరం.

చతుర్థప్రణాళికలో గ్రామీణ ప్రాంతాలయందు వినియోగానికి, స్వల్పకాలిక ఋణాల నిమిత్తంగా రు 1550 కోట్లు, మధ్యకాలిక ఋణాల నిమిత్తంగా రు 1600 కోట్లు కావలసివుంటాయని పరిశీలక బృందం అంచనా వేసినట్టు రాజ్యసభలో ఆహారశాఖమంత్రి శ్రీ షిండే తెలియజేశారు. ఈ అంచనా ప్రకారంగా నిధులకేటాయింపునకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తూ వున్నదనే విశ్వసించవచ్చు. ఋణాలు రైతులకు తేలికగా లభ్యమయ్యేటందుకు వీలుగా ఋణసహాయ చట్టాలను సవరించవలసివుందిగా రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగినదని కూడా మంత్రి వక్కాణించారు. రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో తమబాధ్యతను నిస్సంకోచముగా నిర్వర్తించడమే కావలసినది.

గ్రామీణప్రాంతాలకు అవసరమైన ఋణసౌకర్యాలలో నూటికి దాదాపుగా 40 పాళ్లు సహకార సంస్థలద్వారా కలుగజేయడం ప్రస్తుతం జరుగుతూవున్నదనీ ఈ శాతమును ఇంకా హెచ్చుచేసి సహకారసంస్థలద్వారా ఇంకా విస్తృత స్థాయిలో ఈ ఋణసదుపాయకల్పన జరిగించే ప్రయత్నమున్నట్టు మంత్రి తెలియజేశారు. అయితే, ఈ విస్తృతి ఏ మాత్రంగా వుండగలదో ఆయన వివరించలేదు. వాణిజ్య బ్యాంకులకు లభించే అదనపు డిపాజిట్లలో నూటికి 19 పాళ్లు వ్యవసాయ రంగంలో ఋణసౌకర్యాలకల్పన నిమిత్తం వినియోగింప జెయ్యాలని జాతీయ ఋణసదుపాయ మండలి సిఫారసు చేసినట్టుగా చెప్పబడుతున్నది. ఇది చాలుతుందా, చాలదా అనేది, సహకారసంస్థలద్వారా ఋణ సౌకర్య విస్తృతి ఏ ప్రమాణంలో ఉండ గలదనే దానిపై ఆధారపడి వుంటుంది.

ఏది ఎలావున్నా, రైతులకు—ముఖ్యంగా సన్నకారురైతులకు—కావలసిన ఋణాలు ఏ విధమైన పేచీలూ లేకుండా సకాలంలో వారికి అందచేసే ఏర్పాట్లను ప్రభుత్వం అతిశీఘ్రంగా చెయ్యడమనేది అత్యంతావశ్యకం. ఆహారధాన్యాలకై తిరిపమెత్తుతూ విదేశాల వెంట తిరుగాడే దైన్యావస్థ భారత దేశానికి అప్పుడుగాని తప్పదు.

అనావృష్టి సమస్య

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల అప్పుడే తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. చెరువులు ఎండిపోయి, నూతులు వట్టిపోయి ప్రజలు మంచి నీటికి కూడా ఇబ్బందిపడుతున్నారు. కృష్ణా, నెల్లూరు, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లోని మెట్ట ప్రాంతాల పరిస్థితి రోజురోజుకూ విషమిస్తున్నది. ఎండల తీవ్రత ఇప్పటికే దుర్భరంగా వున్నా అసలు వేసవి ముందేవున్నది. ఏప్రిల్, మే నెలల్లో అనేక గ్రామాల్లో పట్టణాల్లోనూ నీటిచుక్కలేని ప్రమాద పరిస్థితి ఏర్పడే సూచనలు కన్పిస్తున్నవి.

రాష్ట్రంలో ఇటీవల ప్రజ్వరిల్లిన విధ్వంసక చర్యలు కారణంగా మంత్రులు పర్యటనలను మానుకోవడంవల్ల వారికి ఈ పరిస్థితిని స్వయంగా చూచే అవకాశంలేదు. ఈ పరిస్థితులు ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లుకూడా లేదు. ఏ ప్రాంతంలోనూ నివారణచర్యలుగాని, సహాయ కార్యక్రమాలుగాని ప్రారంభంకాలేదు. పిఠాపురం, నూజివీడు, తిరువూరు, ఉదయగిరి తాలూకాలనుంచి స్థానిక ప్రముఖులు అక్కడి పరిస్థితులను గురించి చేస్తున్న ప్రకటనలు అమిత ఆందోళన కరంగా వుంటున్నవి. నేడు ఏర్పడిన క్షామపరిస్థితులను తొలగించడానికి సకాలంలో చర్యలు తీసుకొనకపోతే క్షామం తీవ్రరూపందాల్చే ప్రమాదంవుంది.

రాయలసీమ ప్రాంతంలోనూ, తెలంగాణాలోనూకూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగాలేవు. దాదాపు అయిదుసంవత్సరాలుగా ఈ ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు వదలకుండా వుంటున్నవి. ప్రభుత్వం తీసుకుంటున్న సహాయచర్యలు ప్రజల ప్రాథమిక అవసరాలనుకూడా తీర్చలేకుండా వుంటున్నవి. పెద్ద ఎత్తున క్షామనివారణ కార్యక్రమాలను కొనసాగించడానికి కేంద్రం ఇంతవరకూ ఆర్థిక సహాయం చేయకపోవడంవల్ల, ప్రజలవలెనే ప్రభుత్వంకూడా నిస్సహాయస్థితిలో వుంటున్నది.

క్రిందటి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం కోరిన రిగ్గు లన్నైనా కేంద్రం ఇంతవరకూ పంపలేదు. రాష్ట్రానికి కావలసినన్ని రిగ్గులన్నైనా కేంద్రప్రభుత్వం సకాలంలో అందజేస్తే మంచినీటి కొరతను నివారించ వీలవుతుంది. రిగ్గుల వినియోగంలో రాష్ట్రప్రభుత్వ విధానంపట్ల కూడా ప్రజల్లో అసంతృప్తి ఏర్పడివుంది. ఎక్కువ అవసరంవున్న ప్రాంతాలకు రిగ్గులను అందజేయడంలేదనే విమర్శకు అవకాశం ఇవ్వక, రాష్ట్రప్రభుత్వం ఉన్నరిగ్గులన్నైనా వివిధప్రాంతాల అవసరాలను గమనించి సర్దుబాటు చేయడం అవసరం. పంటల పరిస్థితి ఎలావున్నా, ప్రజలకు వేసవిలో మంచినీటి కొరత లేకుండా చూడటం ప్రభుత్వ కనీసబాధ్యత.

స్వాతంత్ర్య భారతంలో - గవర్నర్లు, వారి అధికారాలు

నేటి రాజ్యాంగంలో 'గవర్నర్' పదవి కొంత విమర్శకూ, విషమ చర్చకూ లోనైన మాట సత్యం. కొందరు అసలీ పదవి అనవసరమని హెచ్చరించడం కూడా జరిగింది.

"గవర్నరు పదవి అనవసరం"

—1947లో శ్రీమన్నారాయణ అగర్వాల్ ప్రకటన.

"ప్రజాస్వామ్యం ఏర్పడిన తర్వాత, అందరి కంటె ఎక్కువ అవహేళనపాలైంది గవర్నరు. తన చర్యలను తను సమర్థించుకొనే హక్కు అతనికి లేదు. ఆయనఎక్కడ ఏ ఉపన్యాస మిచ్చినా ముఖ్యమంత్రిచేత అది ముందుగా ఆమోదించబడాలి. ఇక మన గవర్నరు చేసే పనులేమిటి? బాలికల పాఠశాలలు, హాస్పటళ్లు, సినిమాలు, కొన్ని కొన్ని సందర్భాలలో మిఠాయి దుకాణాలు,—వీటికి ప్రారంభోత్సవాలు జరపడం.

—జె. బి. కృపలానీ.

"గవర్నర్లంటే ఎవరికీ లెక్కలేదు. బ్రిటిష్ పరిపాలన కాలంలో గవర్నర్లు అవునన్నా, కాదన్నా ఆ మాటల్లో కొంత అధికారం వుండేది. ప్రస్తుత రాజ్యాంగంలో పాపం గవర్నర్లు చెయ్యగలదేంవుంది?"

—మద్రాసు గవర్నరుగా వుండగా శ్రీ శ్రీ ప్రకాశ "గవర్నరు పదవులు కేవలం గౌరవ హోదాలుగా మార్చడం ఎంతో మంచిది'

—డాక్టరు పట్టాభి సీతారామయ్య, (మధ్య ప్రదేశ్ గవర్నరు పదవి వదిలివచ్చిన తర్వాత) "గవర్నర్లు ప్రజాసేకంలోనైతిక విభూతిని పెంపొందించే స్థితిలో వుండటం అవసరం"

—మహాత్మాగాంధి.

గవర్నరు పదవులు ఇలాటి విమర్శలకు లోనుకావడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి ఆర్థిక రీత్యా ఆ పదవికి అయ్యే అమితమైన ఖర్చు. రెండవది—ఆ పదవికిఎక్కువ అధికారాలు లేక పోవడం. ఇందులో మొదటి కారణాన్ని వివరిద్దాం—

మన రాజ్యాంగ ప్రకారం గవర్నరుకు నెలకు రు 5,500 జీతం ముట్టుతుంది. పదవికి నియమించగానే దుస్తులు కొనుక్కోవడానికిగాను రూ. 600లు ఇస్తారు. అదే సమయంలో రాజభవన్ అలంకారం వగైరాలకుగాను రూ 70,000 ఇస్తారు. గవర్నరు సంచారాలకు, ఇతరత్రా రాజభవన్ లో అయ్యే ఖర్చులకు సంవత్సరానికి రూ. 4,92,900 లు మంజూరు అవుతుంది.

అనవసరపుహోదాఅధికవ్యయం

ఒక అవసరమైనపదవి, తగిన హోదాలో నడవడానికిఇంత మొత్తం ఖర్చుపెట్టడంలో కొంతన్యాయం గోచరించవచ్చు. కాని చాలా మంది దృష్టిలో 'అనవసరపుహోదా' అనిపించుకొనే స్థానానికి ఇంత సొమ్ము వెచ్చించడం దుబారాగా భావించడంలో ఆశ్చర్య మేమీ లేదు. మంత్రివర్గంచెప్పిన చోట్లా విని "అవును" జపం చెయ్యడానికి ఇంత సొమ్ము ఖర్చు పెట్టడంలో ప్రభుత్వానికి, ప్రజలకూ ఎంత ప్రయోజనం కలుగుతోందని నూటిగా ప్రశ్నించేవారు బయలు దేరడంలో ఆక్షేపణ ఏంవుంటుంది. అందువల్ల ఈ అక్కరలేని, అదనపు పదవినిఎంత త్వరగా రద్దు చేస్తే అంత మంచిదని భావించేవారి సంఖ్య ఎక్కువగా వుంటే వుండవచ్చు.

అందువల్లనే విశిష్టమైన ఆర్థిక దృష్టిగల డా. పట్టాభిగారు గవర్నరు పదవిగౌరవ పదవిగా మార్చడం మంచిదని సలహాఇచ్చారు. ప్రభుత్వ రంగాలలో అక్కడక్కడా—తక్కువస్థాయిలో—కొన్ని గౌరవపదవులు వున్నాయి. మునిసిపల్ ఛైర్మెన్, కార్పొరేషన్ మేయరు, మేజిస్ట్రేటులు కొందరు వరిపరి సంఘాల అధ్యక్షులు మొదలైన పదవులు గౌరవ పదవులే.

ఈ పదవులలో చేరడానికి ప్రజాభిమానం, నైతిక విలువలూ అవసరం. ఇలాటి ప్రత్యేకతలుగల వ్యక్తులు గౌరవ పదవులలంకరించి దేశంలో ఒక మంచి సాంప్రదాయం నెలకొల్ప గలిగారు ఆదిలో. రాను రాను నైతిక విలువలకు గల ప్రాధాన్యం తగ్గిపోతున్నట్లుగా కూడా కొందరు భావిస్తున్నారు. కనుక గవర్నరు పదవులుగౌరవ పీఠాలుగా రూపొందాలంటే— ప్రజాసేవ, వ్యక్తిగతమైన సద్గుణాలు గల మహనీయులు కావలసివస్తారు. ఈ ఎన్నికకు ఎంత మంది నిలబడగలుగుతారనేది ఒక సమస్య.

'జీతంలేనిగవర్నర్లు కావాలి'

ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, ఇతర రకాల ప్రభుత్వాలలో కంటె ఖర్చు ఎక్కువ అనే మాట నిర్వివాదాంశం. మొదటి జనరల్ ఎన్నికలకురూ10,40,00000ఖర్చు అయిందని ప్రకటించారు. తర్వాత పార్లమెంటు సభ్యులకు శాసన మండలి శాసన సభాసభ్యులకు అయ్యేఖర్చుచాలావుంది. వీటి వన్నిటిని లెక్కలోకి తీసుకుంటే గవర్నర్ కిచ్చే రూ 5,500 జీతం అంతగా పట్టించుకోవలసిన అంకెగా కనిపించదు.

అయితే కొందరు గవర్నర్లు తమంతట తామే జీతాలు తగ్గించుకొంటేఅభ్యంతరం లేదు. శ్రీ సి. యం. త్రివేది ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగా వున్నకాలంలోఆయన జీతాన్ని రూ 1530కి తగ్గించుకొన్నారు. ఇలా అందరూ తగ్గించుకొంటే, అతి బీద దేశమైన భారత దేశానికి కొంతమేలుచేయడమేకాకుండా, వారికిగల దేశసేవాసక్తి వెల్లడి అవుతుంది. తద్వారా ప్రజలకువారిమీదా, వారి పదవిమీదా అంతులేని అభిమానం ఏర్పడుతుంది.

వ్యక్తిగతంగా గవర్నరు "మూగ భాగస్వామి"గా వుండటంకొన్ని కొన్ని సందర్భాలలో అనివార్యం కావచ్చు. కాని అయన తనకున్న స్థానం ద్వారా రాష్ట్రానికి చేయదగిన సేవ చాలా వుంది. మంత్రి వర్గానికి పెద్దగా నిలిచి అందించ తగిన సలహాలుచాలా వున్నాయి. కనుక గవర్నరు పదవిని"అవును, అవును"అనే స్థానానికి దిగజార్చి మాట్లాడటంలో సబబు ఎక్కువగా కనిపించదు.

మునిసిపల్ ఛైర్మెన్ పదవికీ గవర్నర్ పదవికీ చాలా వ్యత్యాసం వుంది. రాష్ట్రానికి సంబంధించిన పెద్ద పదవి గవర్నర్ షిప్. సత్పరిపాలనకూ, సామరస్య సాధనకూఆయన చేయగల సహాయం చాలా వుంది. కొందరి దృష్టిలో గవర్నర్ పదవిని 'జీతంలేని గౌరవ పదవిగా' మార్చడం అనేది అంత ఇష్టంగా వుండదు. 'మునిసిపల్ ఛైర్మన్ పదవి గౌరవ పదవి అయినా, ఆయన ప్రక్కనే కమీషనర్ అనే ఉద్యోగిని నిలబెట్టడం లేదా.

అదే రీతిగా గవర్నరు పదవి గౌరవ పదవిగా మారినప్పుడు మరో ఉద్యోగిని నిలబెట్టడం అవసరం కదా. అది ఎంత వరకు సమంజసం. గవర్నర్ జీతం తీసి వెయ్యడమెందుకు, మరొకరికి జీతామిచ్చి ప్రక్కనే నిర్మించడమెందుకు. అని ప్రశ్నలు చాలా రావడానికి అవకాశాలున్నాయి. కనుక గవర్నర్లను జీతం లేకుండా 'గౌరవ మూర్తులుగా నియమించడం అంత సమంజసం కాదని పిస్తుంది.

పోతే గవర్నర్ కు వుండే పెద్ద భవనాలు, సిబ్బంది వగైరాలను గురించిన చర్చ ఒకటి వుంది. ప్రజా సేవే ముఖ్యకర్తవ్యము సుమా అంటూ వారిని తీసుకువెళ్లి ఒక కుటీరంలో కూర్చోబెట్టడం, ఒక గుర్రపు బండిలో అవసరమైన చోటకల్లా తిరిగి రమ్మనడం మంచిది కాదు. ఒక రాష్ట్రానికి అధిపతిగా నియమించబడిన వ్యక్తికీ, అతడు అధిష్ఠించిన స్థానానికి ఒక ప్రత్యేకతా, ప్రాదుర్భావం కల్పించవలసిన అవసరం ఎంతో వుంది.

హోదావుంచి- భోగంతగ్గించాలి

గవర్నరు ఒక వ్యక్తి కాదు—ఒక సంస్థ. ఒక ప్రతినిధి మాత్రమే కాదు. ఒక ప్రముఖ స్థానానికి అధిపతి. ఆయన్ని కలుసుకోవడానికి విదేశాలనుంచి అనేకమంది పెద్దలు, ప్రభుత్వాధిపతులు, ప్రతినిధులూ వస్తూ వుంటారు. వారికి తగిన గౌరవ ప్రతిపత్తులు కల్పించడం గవర్నరువిధి. భారత ప్రభుత్వ పరిపాలనా స్థాయిని నిరూపించే సంపదలు ఆయన వద్ద గోచరించాలి. ఆయన చుట్టూ వున్న వాతావరణంలో అవి ప్రతిబింబించాలి. కనుక ఈ ఖర్చును తగ్గించడానికి ప్రయత్నించడం అంతమంచిదికాదు. అయితే కొంతవ్యయాన్ని తగ్గించడానికి ప్రయత్నించడం—ఇంతకుముందు చెప్పినట్లు మన బీదదేశానికి కొంత మేలే అవుతుంది. అయితే ఒక్క విషయంమనస్సులో వుంచుకోవాలి—గవర్నరు పదవికి సంబంధించిన హోదాలకు భంగంకల్పించకుండా, భోగాలు తగ్గించుకోవడంలో కొంత మంచి వుంది. అది పెద్ద త్యాగమని కూడా అనిపించుకోదు.

ఇండియా ప్రెసిడెంట్ గవర్నర్లను నియమిస్తాడు. గవర్నర్ ముఖ్యమంత్రిని, ఆయన సలహాతో ఇతర మంత్రుల్ని నియమిస్తాడు. ఈ నియామకాల విషయంలో గవర్నర్ తన పెద్ద మనిషి తనంవల్ల చేయతగిన సేవ చాలా వుంది.

మంత్రివర్గాలమధ్య వంతెన

గవర్నర్ పదవి తొలగించాలనే ప్రశ్నలు బయలు దేరినప్పుడు ఆయన మంత్రి వర్గాలను నియమించడమొక్కటే కాదు. మంత్రిత్వాలు తొలగి, క్రొత్తమంత్రిత్వాలు ఏర్పడే మధ్య కాలంలో నెరవేర్చవలసిన విధులు చాలా వున్నాయి. అవి ఈ కాలంలోమరీఎక్కువఅయినాయి. గవర్నరు మంత్రివర్గాలకు మధ్య వంతెనగా నిలవడం గమనింప తగిన విషయం. ఒక్కొక్కప్పుడు గవర్నరు పరిపాలన సాగించవలసివస్తుంది. ఆ అవసరాలు ఇప్పుడు మరీ ఎక్కువైనాయి. కనుక గవర్నరు పదవి రద్దు చెయ్యడంవల్ల చాలా వెలితి ఏర్పడుతుంది.

గవర్నరుల నియామకానికి — నిర్వహణకు సంబంధించిన వివరాలు మరోసారి ప్రస్తావిస్తాను.

—రావూరు

మేలో ఖమ్మంజిల్లాలో పంచాయతీ ఎన్నికలు

ఎన్నికల అధికారి ప్రకటన

భద్రాచలం, మార్చి 8: జిల్లా రివెన్యూ అధికారి, పంచాయతీ ఎన్నికల అధికారి శ్రీ కె. వి. ఎస్. గాడ్ 1969 మే నెలలోఖమ్మం జిల్లాలోని 384 గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

లోగడ 1964 లో పట్టణ మున్సిపాలిటీలుగా ఉన్న గార్ల, మధిర, ఇల్లెందు గ్రామాలలోకూడా ఈ సంవత్సరం పంచాయతీ ఎన్నికలు జరుగ గలవని ఆయన అన్నారు. 1964 లో జరిగిన ఎన్నికలలో కొన్ని గ్రామాలు ఏ గ్రామ పంచాయతీ వర్గం క్రిందకు రాకుండా వున్నవి. అట్టి గ్రామాలన్నీ ఈ సంవత్సరంలో గ్రామ పంచాయతీలుగా రూపొందుతున్నవని అన్నారు. 7 గ్రామ పంచాయతీలు 1964 తర్వాత ఎన్నికలజరిగి నందునఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు ప్రకారంఅయిదు సంవత్సరాల కాలం పూర్తి కానందునఆ గ్రామ పంచాయతీ ఎన్నికలు మేలో జరుగవనిఅన్నారు. మూడు గ్రామాలు తమ పేరెంట్ గ్రామ పంచాయతీ నుండి హైకోర్టు ఉత్తర్వుద్వారా విడిపోయినందున ఈ సంవత్సరం అట్టి గ్రామాలయిన పాండురంగాపురం, ఈశ్వర—మాధారం, చూచి రేవులగూడెంలు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా రూపొందినవని ఆ ఆయన అన్నారు. (మ. వి.)

కంగాడిరిజర్వాయరుపని శీఘ్రగతిని చేట్టాలి

శ్రీ లచ్చన్న కోర్కె

హైదరాబాద్, మార్చి — రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని శ్రీకాకుళం జిల్లాలోని కంగాడి రిజర్వాయరు పనిని శీఘ్రగతిని చేపించాలని కోరారు. ఈ రిజర్వాయరువలన 2 గ్రామాలకు మేలు కలిగి 20,000 ఎకరా భూమి సాగులోకి రాగలదని శ్రీ లచ్చన్న తెలిరు.

ఈవిషయమై త్వరితగతిని చర్య తీసుకునేటట్టు చూస్తానని శ్రీ లచ్చన్నకు మంత్రి హామీ ఇచ్చారు. శ్రీ లచ్చన్నవెంట శ్రీ ఎస్. సన్యాసి అప్పారావు, శ్రీ కె. అప్పలనాయుడు ఉన్నారు.

చిత్రజగత్తు

'ఆయన ఎన్నికల్లో అట్లా తిరిగారు ... అంతా పోడేసని.... ఆయన మంత్రి అయినారుగా!

ఇప్పుడు మరి ... ఆయనగారి కోటాలో స్కూటర్ తెప్పించి యిస్తే... అల్లుడి అలకతీరి ... పండక్కి వస్తాడేమో! ....'

మాచ్ ఖండ్ ప్రాజెక్టు ఒప్పందంపై తగాదా లేదు

శాసనసభలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్: మార్చి 8: మాచ్ ఖండ్ ప్రాజెక్టుపై ఒరిస్సాతో కుదిరిన ఒప్పందంపై వివాదమేదీలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభకు తెలియచేశారు.

ఈ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ 12 కోట్ల రూపాయలు, ఒరిస్సా 5 కోట్ల రూపాయలు వెచ్చించినవని వెల్లడిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు జవాబుగా యింకా యిలా అన్నారు: "డుడుమా జలపాతంవద్దనుండి గరిష్ఠ పరిమితికి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి దానిని రెండు రాష్ట్రములలోను గరిష్ఠ అభివృద్ధిని సాధించడమే ఈఒప్పందం లక్ష్యం. ఈ ఒప్పందం అవిభక్త మద్రాసు రాష్ట్రం ఒరిస్సా రాష్ట్రములమధ్య జరిగినది.

ఉదయగిరి తాలూకాలో భయానక కాటకస్థితి

ఇటీవల ఇరవై రోజులపాటు నేను, మా ఉదయగిరి నియోజకవర్గం స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ చింతంరెడ్డి పిచ్చిరెడ్డి, శ్రీ మాతంగినారాయణ, శ్రీ అవుల వెంకట్రామయ్య మున్నగువారితోకలసి మా తాలూకాలో గల ప్రతి చిన్నగ్రామము పర్యటించాము. గ్రామాదులలో నిత్యము గంజిలేక, చేసుకొనుటకు పనులు లేక అలమటిస్తున్న ప్రజల నెందరినో చూచాము. ప్రభుత్వసహాయము నకై ఎదురుచూస్తున్న ప్రజల హాహాకారాలు ఎల్లచోట్ల వినిపించాయి. తాలూకా మొత్తముపై ఇరవై గ్రామాదులు మినహాయిస్తే తతిమ్మా గ్రామాదులన్నిటిలో మంచినీటికి అప్పుడే కటకటలాడుతున్నారు. సేద్యపు బావులలో నీరులేనందున చాల గ్రామాలలో పైర్లు వేయనేలేదు. అచ్చటచ్చట వేసిన పైర్లు ఎండిపోతున్నవి. ఆ ప్రజల ఆర్తనాదములనుచూస్తుంటే హృదయము తరుక్కుపోతుంది. రైతు కుటుంబాలస్థితే ఇంత అధ్వాన్నముగా యున్నప్పుడు వారిని ఆధారము చేసుకొని బ్రతుకుతున్న వ్యవసాయకూలీల, వృత్తికార్మికుల కుటుంబాలదీనస్థితి మరి శోచనీయంగా యున్నది. గత రెండుసంవత్సరములనుండి సరిగా వర్షాలు లేనందువలన ఎక్కువభాగము పైర్లువేయనేలేదు. ఏ కొద్ది ప్రాంతములోనో, ఆదునుతప్పి పైర్లు వేసినప్పటికి అవి ఎండిపోయినవి. బావులక్రింద చెరువులక్రింద వేసిన రాగి, జొన్న పైర్లు, పేను, బంక కాటుక లక్కతెగుళ్లవల్ల, నీటి కొరతవల్ల పాతిక పంట కూడా చేతికి అందేటట్లులేదు. ఈ విపత్కరపరిస్థితులలోరైతాంగము కొట్టుమిట్టాడు తుండగా వారిగోడు వినిపించుకోకుండానే స్థానికాధికారులు పాత బకాయిలతో శిస్తులు వసూళ్ళుచేస్తున్నారు. పన్ను చెల్లించే శక్తిలేనివారి ఆస్తులు జప్తులు చేస్తామని, పశువులను వేలము వేస్తామని బెదిరిస్తున్నారు. ఎచ్చటచూచినా దీనాలాపమే కనిపిస్తున్నది. ఇటీవల ముఖ్యమంత్రి ఈ ప్రాంతం పర్యటించిన అనంతరం కొన్ని సహాయ కార్యక్రమాలు ప్రారంభించడము, ఆ పనులు అలపెట్టి పెట్టకముందే చాలినంత ధనములేదనే నెపముతో పనులను నిలిపివేయవలసినదిగా ప్రభుత్వము ఆదేశాలివ్వడము జరిగింది. అది వింటుంటే మరింత విచారము, ఆశ్చర్యము కలిగిస్తున్నది. దుర్భర దారిద్ర్యమున్నందున ఉదయగిరి తాలూకా ప్రజలను రక్షించవలసిన అవసరము ప్రభుత్వానికి నిండుగా కలదని ఆ ప్రజలప్రతినిధినైన నేను ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే ఉదయగిరి తాలూకాను శాశ్వతకరవు ప్రాంతముగా ప్రకటించికరవునివారణకార్యక్రమాలను చేపట్టాలని, వేలకొలది వృత్తి జీవనాలను కోల్పోయిన గ్రామీణ ప్రజలకు పనులు కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వమువారిచే పరిశోధింపబడి పనులు ప్రారంభించి చేస్తూ చేస్తూ నిలిపివేసిన చెరువుల నిర్మాణము వాటి మరమ్మతులు, రహదారుల నిర్మాణము వాటి మరమ్మత్తులు, సేద్యపుబావులలో పూడికతీయుటకు, లోతుచేయుటకు, క్రొత్తగా త్రవ్వుటకు మంచినీటి బావులలో పూడిక తీయుటకు లోతుచేయుటకు క్రొత్తగా త్రవ్వుటకు విరివిగా ధనసహాయము చేయుటతోబాటు రిగ్గులు పవర్ డ్రిల్లులు సరఫరాచేయాలి. శిస్తు వసూళ్ళను నిలుపుదలచేయడమేగాక రెమిషన్ ప్రకటించాలి. ప్రతి రెవిన్యూ గ్రామములో ఆహారధాన్యపు దుకాణములనుతెరచి చౌకగా ధాన్యము అమ్మించాలి. ఈ విషమపరిస్థితులలో ప్రభుత్వము ప్రజలను ఆదుకోకపోతే ఎంతో భయానక పరిస్థితి ఏర్పడగలదని తద్వారా కలివాపులు తప్పవని ప్రభుత్వమునకు తెలియజేస్తున్నాను.

—శ్రీ ధనెంకుల నరసింహం

నూజివీడు తాలూకాలో క్షామ పరిస్థితులు

కృష్ణా జిల్లా నూజివీడు తాలూకాలో యీ సంవత్సరం కూడ కరవు పరిస్థితులేర్పడినవి. గత నాలుగైదు సంవత్సరాల నుండి యీ తాలూకాలో వర్షాభావం వలన అన్నిరకముల పంటలు పూర్తిగా ఫలించలేదు. గతసంవత్సరం బావులలో నీరులేక ప్రజలు మంచినీటికి కూడా యిబ్బంది పడుతూ యున్న సందర్భంలో, పంచాయతీ సమితులు, పంచాయతీలు బావులు లోతుచేయుట, బోరింగులు వేయుట మొదలగు పనులు జరిపించుట మూలముగా మంచినీటికి కొంతవరకు కొరత తీరినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు యీ తాలూకాను కరవు ప్రాంతముగా ప్రకటించి కరవు నివారణ పనులు చేపట్టి వ్యవసాయ కూలీలకు జీవనాధారం కల్పించిరి. గత సంవత్సరమువలెనే యీ సంవత్సరము కూడ పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. బావులలో నీరు చాలావరకుతగ్గిపోయినది. స్వంత బావులు పూర్తిగా ఎండిపోయినవి. పబ్లిక్ బావులలో నీరు యింక షుమారు ఒకమాసం వరకు సరిపోవునా? లేదా? అని సందేహాముగా యున్నది. ఇక మధ్యతరగతి కుటుంబాలు, వ్యవసాయ కూలీలు పరిస్థితులు చాలా అధ్వాన్నముగా యున్నవి. వ్యవసాయ కూలీలు పల్లపు ప్రాంతాలకు వెళ్లి దాళవా వరినాట్లు పనులు చేసి దోమల బాధలవలన అనారోగ్యము, కలరా మొదలగు వ్యాధులతో తిరిగివచ్చిపోతూ యున్నారు. యీ తాలూకా ప్రాంతమంతయు మెట్టప్రాంతమై యుండుటచేత సకాలములో వర్షము లున్నప్పటికి పంటలు అంతంతమాత్రముగా యుండును. ఇక వర్షాభావం వలన కలిగెడి కష్టము చెప్ప నలవికాదు. ముఖ్యంగా పశువులకు కూడా మేతకు నీటికి తీవ్రకొరత యేర్పడినది.

ఈ పరిస్థితు లిట్లుండగా రెవిన్యూ డిపార్టుమెంటువారు 1375 వ ఫసలీనుండి 1378 వ ఫసలీవరకు శిస్తులు వసూలుకు చాలా కఠినచర్యలు గైకొని రైతుల వద్ద నుండి వసూలు జరిపించుట "గోటిచుట్టుపై రోకలిపోటు వంటిది"గా యున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ ప్రాంతమును సందర్శించికూడ యీ సంవత్సరముకూడ కరవు ప్రాంతముగా యీ తాలూకాను ప్రకటించకపోవుట చాలా దురదృష్టకరమై యున్నది.

పై పరిస్థితుల దృష్ట్యా యీ సంవత్సరముకూడ యీ నూజివీడు తాలూకాను కరవుప్రాంతముగా ప్రకటించి మనుష్యులకు పశువులకు నీటికొరత నిర్మూలనకు బావులను లోతుచేయుట, నూతన బావుల త్రవ్వుట అభివృద్ధి కార్యక్రమములు చేపట్టి వ్యవసాయ కూలీలకు జీవనవృత్తి కల్పించుట మరియు శిస్తులు, ఋణాల వసూలు నిలుపుదల చేయించ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిని కోరుతున్నాను.

శ్రీ పోగుల వెంకటరావు,
సర్పంచ్, రమణక్కపేట.

పిఠాపురం తాలూకా క్షామ పరిస్థితి

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంతాలూకా వర్షాభావము వలన పూర్తిగా పంటలు పండక రైతాంగము నిత్యావసర వస్తువులు సేకరించుకొనుటకు డబ్బులేక, పశువులకు మేత లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాకుండా అచ్చట కార్మిక ప్రజలకు పనులు లేక, తినతిండిలేక కట్టు బట్టలేక కష్టములకు గురి అవుతున్నారు. పిఠాపురం తాలూకా మెట్ట ప్రాంతమైన గొల్లప్రోలు, బి. ప్రత్తిపాడు, భోగాపురం, రాపర్తి పర్తి, వన్నెపూడి, కొడవలి, ధర్మవరం, పల్లి, దుర్గాడ, విజయనగరం, చేబ్రోలు, మల్లవరం, మొదలైన గ్రామాలు సుమారు 8 సంవత్సరములనుండి క్షామ బాధపడుచున్నవి. త్రాగుటకు నీరు లేక ఏవిధముగను జీవించలేక కొన్ని గ్రామముల నుండి బీదప్రజానీకం వలస పోవు చున్నారు. ముఖ్యముగాఅంతేకాకుండాపిఠాపురం పట్టణం సుమారు 40 వేలు ప్రజానీకము గల నగరం మునకు గొల్లప్రోలు రక్షిత మంచినీరు 30 వేల ప్రజానీకము గల గ్రామం పశువులు లేక అనేక ఇబ్బందులు చెందుచు చనిపోవడం పశువులకు గడ్డిలేక నీరులేక కొన్ని గ్రామము వారు కూడా సంభవించింది. ప్రతిగ్రామ వెంటనే పిఠాపురం తాలూకా చేయుటకు రిగ్గులను త్రాగేనీరు నిమిత్తము నీరుసప్లయి యంత్రములు పంపించి సంవత్సరములనుండి చేసి కరువుతో అల్లాడుచున్న ప్రాంత సుంతటిలోను క్షామ ప్రజానీకము జీవించుటకు సుమారు యిరువది లక్షలు రూపాయలకు తక్కువ కాకుండా కరువుపనులు కల్పించుటకు గ్రాంటు చేయవలెనని, యీ తాలూకాకు రైతులు పొలం నీరుతీసుకొనుటకు కనీసము నాల్గు యంత్రములనుయిచ్చి, రైతులు గోతులు బావులు నిర్మించు కొనుటకు తోడ్పడవలెనని కోరుతున్నాము. అనేకసంవత్సరముల పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడుతాలూకాలు బాధపడుచున్న కరువుబాధనుండికాపాడుటకువీలే రిజర్వాయరు నిర్మాణం కొరకు వెంటనే ప్రారంభించాలని రైతులు అడ్వాన్సు బెటరుమెంటు లెవీ యిచ్చుటకు సిద్ధముగా యున్నారుగానలెవీవసూలునకు వెంటనేఉత్తర్వు యిప్పించ వలెను. ఈ రిజర్వాయరు నిర్మాణపు కార్యక్రమము ప్రారంభించక అశేష ప్రజానీకమునకు పనికల్పించుటయే గాక నాల్గు తాలూకాలకు బహుకాలమునుండి యున్న నీటి కొరత తొలగి అనేక వేల యకరముల భూమి సేద్యమై కరువునివారించును. చాలకాలముగా యీ ప్రాంతము అన్నివిషయముల వెనుకబడియున్న ప్రాంతము కాబట్టి వెంటనే క్షామ నివారణకు పై కార్యక్రమములు ప్రారంభింపవలెనని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేయు చున్నాను.

వై. సూర్యనారాయణమూర్తి

గంగాధర సమితి గ్రామాలలో అనావృష్టివల్ల దుస్థితి

కరీంనగర్, మార్చి 8: గంగాధర సంచాయతీ సమితిలో దాదాపు 55 గ్రామాలలో గత రెండు మూడుసంవత్సరములనుండి అనావృష్టికి గురి ప్రస్తుతసంవత్సరం భయంకర పరిస్థితులకులోనయినవి. క్రొత్త వేసిన నీటివనరులు చాలావరకు యెండిపోయి బావులు బీటలువారినవి. ముఖ్యంగా సమితిలోని రామడుగుఫిర్కా గ్రామాలలో నీటివిద్దడి ఏర్పడింది. బావుల రంపై వున్న పరిసైరు నీరులభ్యము, ఎండిపోవుచున్నది. త్రాగేనీటికి కూడా తీవ్ర కొరత ఏర్పడింది. విద్యుత్ మోటారు మోటలద్వారా పశువులకు బహుకష్టముతో నీటినిఅందచేయుచున్నారు. చాలావరకు బావులు ఎండిపోయినప్పటికీ వేరే ఆధారములు లేనందున ఎండిపోయిన బావులలో పూడిక తీయుచున్నారు. ఒక్కొక్క బావిలో గుండి, గోపాలరావుపేట, సత్యారెడ్డిపల్లె గ్రామములలో దాదాపు 50 నుండి 60 అడుగులలోతును, తిర్మలాపూర్, వెదురుగట్ల, బూరుగుపల్లె, నారాయణపూర్, నామాపూరం, వందనిరి, సర్పంచులు గ్రామాలలో దాదాపు 40 అడుగులలోతువరకు త్రవ్వారు. అయినప్పటికి నీరులభించక ఈ గ్రామాల ప్రజలు నిరాశచెందుచున్నారు. మరి బావులలో రాయి మొదలగు అడ్డంకులు వున్నందువలన ప్రజలు మరింత వ్యయ ప్రయాసలకు గురిఅయి ఆర్థికదుస్థితి పాలగుచున్నారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి కరీంనగర్ జిల్లాలో పర్యటించినపుడు యిక్కడి అధికార, అనధికారులతో యీ పరిస్థితుల గురించి చర్చించారు. తద్వారా భూగర్భ జలసంపద వినియోగించుకొనే రీతిలో వారు యిక్కడి ప్రజలకుగట్టి హామీ యిచ్చియుండిరి. కాని యింతవరకు ప్రజానీకం పనికమునుంలపులుజరగలేదు.

(మిగతా 3వ పేజీలో)

అహింసా పద్ధతులద్వారా నేటి సమస్యల పరిష్కారం

సాధ్యమని గాంధిబోధలపై శిబిరాన్ని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 8: మహాత్మా గాంధి ప్రజల మనిషి అనీ, ఆయన ప్రచారం చేసిన అహింసాసిద్ధాంతం, నేడు ప్రపంచాన్ని కలవరపెడుచున్న అన్ని వివాదాలను, కలహాలను, సంఘర్షణలను తుదముట్టించగల మహాశక్తివంతమని నేటి ఉదయం స్థానిక ఆంధ్ర మహిళా సభలో ప్రసంగిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ గాంధి శతజయంత్యుత్సవ సంఘంవారు హైదరాబాద్‌లోని భారతీయ అంతర్జాతీయ కేంద్రంవారు సంయుక్తంగా నిర్వహిస్తున్న యూత్‌శిబిరానికి మేధావులు, విద్యాధికులు, సంఘసేవకులు, విద్యార్థులు, రాజకీయ సేవకులు పలువురు హాజరైనారు.

శ్రీ వి.బి. రాజు యింకా యిలా అన్నారు. "గత రెండు దశాబ్దములలోను మహాత్మాగాంధి సిద్ధాంతములయొక్క, బోధలయొక్క ప్రయోజనోపయోగములు సన్నగిల్లినవనీ, వర్తమానదేశకాల పరిస్థితులలో వానికి స్థానం లేదనీ కొందరు బుద్ధిమంతులు భావిస్తూ ఉండవచ్చును. కాని ఆవూహ శుద్ధతప్పు. మహాత్మాగాంధి సర్వచింతనాధారకు మూలభూతములైన ప్రధానసిద్ధాంతములు విశ్వమానవకోటిలో అత్యధిక సంఖ్యాకుల మానసిక దృక్పథాన్ని ప్రభావితమొనర్చి, వారిరక్తంలో జీర్ణించిపోయినవి. దేశ, విదేశాలలోని పలువురు మహానాయకుల, రాజకీయ, ఆర్థిక దృక్పథాలను మహాత్ముని బోధలు తీర్చిదిద్దినవి. ఈశిబిరంలో పాల్గొంటున్నవారు గాంధి సిద్ధాంతములను విరివిగా ప్రచారంలోకి తీసుకొనిరావడంద్వారా నేడు దేశాన్ని కలవరపెడుతున్న పెక్కు సమస్యల పరిష్కారానికి వలసిన మార్గాన్ని అన్వేషించి, కనుగొనగలరని విశ్వసిస్తున్నాను.

హైదరాబాద్ భారతీయ అంతర్జాతీయ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ సి. డి. దేశ్‌ముక్ శిబిరాన్ని ప్రారంభిస్తూ యిలా అన్నారు:

"ముఖ్యమంత్రి అధ్యక్షత క్రింద ఏర్పాటైన శత జయంత్యుత్సవ సంఘము, శ్రీ వి. బి. రాజు నాయకత్వం క్రింద ఏర్పాటైన స్థాయీ సంఘమూ రెన్నాళ్ళపాటు జరగవలసిన యీ శిబిరాన్ని ఏర్పాటు చేయవలెనని సూచించారు. విద్యాధికులు మేధావులు, బుద్ధిజీవులునైన వారు తావిచ్చట స్వేచ్ఛగా, నిర్భయంగా జరుపు అన్యోన్య భావవినిమయంద్వారా గాంధీ సిద్ధాంత మూలసూత్రాలపై కొత్తవెలుగు ప్రసరింపచేయగలరేమో చూడడమే యీశిబిర ప్రధాన లక్ష్యం.

ప్రపంచ విద్యా వైజ్ఞానిక సమితివారు రానున్న అక్టోబరులో పారిస్‌లో మహాత్మా గాంధి చింతనాధారపై సదస్సు నేర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా క్షమవద్ద లో పెక్కు సదస్సులను నిర్వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు చూపిన చొరవ, క్రియాశీలత మెచ్చుకోదగినవి".

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముక్ వందన సమర్పణ చేశారు.

తెలంగాణా సదస్సు

1వ పేజీ తరువాయి

రించాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

వందేమాతరం ప్రసంగం

శ్రీ వందేమాతరం రామచంద్రరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన తరువాత వృద్ధి విషయంలో తమ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని తెలంగాణా ప్రజలు ఆశించారని, కాని వారిపట్ల ఆశించినదానికి భిన్నమైనవైఖరిని ప్రదర్శించిన కారణంగా ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ప్రారంభించవలసి వచ్చిందనిఅన్నారు. నాలుగు లక్షలు మటుకే జనసంఖ్య గల నాగాలాండ్, పదిలక్షలకు తక్కువ జనసంఖ్య గల మణిపూర్ స్వయం ప్రతిపత్తిగల ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడే కృషి జరుగుతున్నప్పుడు, తెలంగాణాకు ప్రత్యేకరాష్ట్రం ఎందుకు ఇవ్వరాదని శ్రీ వందేమాతరం ప్రశ్నించారు. ప్రస్తుత వ్యవస్థతో సంతృప్తి చెంది సంతోషిస్తున్నవారు మంత్రులు, వారి బంధువులు తప్ప మరెవరూ లేరని ఆయన అన్నారు. నూతన రాష్ట్రం రూపురేఖలు దిద్దడంలో మైసూరు మహారాష్ట్ర ప్రజలుకూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కె. ఎల్. రావుపై మైసూరు ఆరోపణలు

(1వ పేజీ తరువాయి)

చారు. ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలెనాలేక రెండు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయవలెనా లేక ఒకే సభ్యుని అధ్యక్షతన రెండు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయవలెనా అనే విషయాన్ని కేంద్రం ఇప్పటికీ సమాలోచిస్తున్నదని, మైసూరు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమైనవని శ్రీ వి. బి. రాజుఅన్నారు.

డాక్టర్ రావుపై ఈ వ్యాఖ్యలు చాలా బాధ కలిగించేవని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సభలోకి వచ్చేవరకు వేచి ఉండవలసిందిగా శ్రీ వావిలాలను ఆయన కోరారు.

ముఖ్యమంత్రి సభలోకి వచ్చిన తరువాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఆంధ్రులపై ఒరిస్సాలో ఇటీవలి ఆందోళనగురించి, మైసూరు అసెంబ్లీలో డాక్టర్ కె. ఎల్. రావుపై వ్యాఖ్యలను గురించి ప్రశ్నించారు. శ్రీ ఆర్. మహానందకూడా మైసూరు అసెంబ్లీ సభ్యుల దోరణిని విమర్శించారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

గ్రహబలం

10-3-69 సోమవారం

ఫల్గుణ బహుళ సప్తమి మంచిది. హర్షణ నామ యోగంమంచిది.అనూరాధ. నూతనకార్యాచరణకు పెట్టుబడులకు మంచిది. దక్షిణ దిశ ప్రయాణములకు శుభం. తూర్పు దిశ ప్రయాణములకు సూర్యోదయమునుండి గం. 3 ని. 12 కలపిన కాలం వారశూల. ఆ పైన శుభం. వర్జ్యం, దుర్ముహూర్తం గమనించవలయును.

మేషం: ప్రయాణములందు ప్రమాద సూచన. ప్రయత్న విఫలము. వృథా ప్రయాణ, అకాలభోజనం సాధారణ వృత్తి వ్యవహారములకు హానిలేదు. మవునం మంచిది. ఖరీదువాటికి మంచిలేదు.

వృషభం: వ్యవహారములందు పట్టుదలలు. కార్యహాని, కళత్ర సోదర వర్గముతో అభిప్రాయ భేదములు మానసిక అశాంతి. అయితే సాధారణ కార్యక్రమాలు సాగుతాయి.

మిథునం: యత్నకార్యానుకూలం. ఆరోగ్యాభివృద్ధి. ఋణక్షయము. శత్రునాశనము. వ్యవహార జయం. వృత్తి ఉద్యోగ వ్యాపార మూలక అదృష్టయోగము.

కర్కాటకం: వృత్తి ఉద్యోగములందు అధిక శ్రమ, కార్యభారముచే విశ్రాంతిలేని ఆలోచనలతో హడావిడి జీవనము. అయితే సంఘం గౌరవం. కీర్తివ్యాప్తి.

సింహం: ఇంట, బయట శాంతి తక్కువ. కళత్ర వర్గరూపమగు అదృష్టము. శత్రువులచేత చిక్కిన సొమ్ము వసూలు కాగల సూచన. వ్యయాధిక్యత. కార్యశూరత.

కన్య: శత్రురోగ ఋణ బాధలనుండి విముక్తి సూచన. పుత్రవర్గమునకు ఆరోగ్యభంగం, వ్యవహారజయం. యత్న కార్యానుకూలం ఆదాయాభివృద్ధి కాని సేవకజనులనుండి వ్యతిరేకత కలుగవచ్చును.

తుల: ఆదాయమునకు లోపముండదు. కాని కుటుంబమున శాంతి తక్కువ. సూటిపోటి మాటలతో విరోధాలు తెచ్చుకొనవద్దు. బద్ధకము, నిరంతర నిద్రాసక్తి.

వృశ్చికం: మీ ధైర్యస్థైర్యములకు ప్రతిపక్షమువారు ఆశ్చర్య పోగలరు. ఆత్మవిశ్వాసము. శత్రుబాధ ఉన్నా, జయం మీదే. యత్న కార్యానుకూలం.

ధనుస్సు: మనస్సు నిలకడ వుండదు. బుద్ధి పనిచేయదు. సమస్యల ప్రవాహంలో ఎదురీత తప్పదు. త్రిప్పట, అకాల భోజనం. సౌఖ్యలోపం. వృత్తిలో శ్రమ.

మకరం: గృహ వాతావరణమున విరక్తి, శాంతిలోపం అయినా వివాహ పనుల ఆగవు. వ్యవహారాలు కలిసి వస్తాయి. ఆదాయం బాగుంటుంది. విజయం లభిస్తుంది.

కుంభం: చిరకాలాగత శ్రమ తొలగిపోతుంది. వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో క్రమాభివృద్ధి ధైర్య స్థైర్యాలతో ముందడుగు వేస్తారు, జయం పొందుతారు.

మీనం: కుటుంబమున అశాంతి, ధనసంబంధముగా సమస్యల పరంపర. తీవ్రాలోచనలచే నిద్రాభంగం. అయితే వృత్తి మూలకంగా ఆదాయం వుంటుంది. మాటలలో జాగ్రత్త అవసరం.

గాంగాధర సమితి గ్రామాల్లో అనావృష్టి

2 వ పేజీ తరువాయి

పశువులకుమేతలేదు. ప్రజలకు త్రాగేందుకు మంచినీరువసతులుకూడాలేవు. ఆస్వీ కార్తె సేద్యముకొరకు నీటివసరులలో నీరు లేకపోవుటయే కాకుండారాబి పరిపంటలు చాలా వరకు ఎండిపోయినవి. కర్షకులకువేరే ఆర్థిక వసరులులేక కుటుంబపోషణ, పశుపోషణ దుర్భరమైనది. ఇవి ఇలా ఉండగా నీటివసరుల మరమ్మతులవంటి నిర్మాణాత్మక కార్యక్రమములను నిధులులేవన్న కారణాన చేపట్టలేదు. బావులమరమ్మతులు మరియు వాటిని లోతు చేసే పథకంక్రింద యిచ్చే అప్పులను కొద్దిమందికిమాత్రమే అందినట్లు తెలుపుతున్నారు.

ఇట్టిపరిస్థితులలో ప్రభుత్వమునీరు, పశువులమేత కొరకు తగుచర్యలు తీసుకోవలయునని, భూమితనఖా బ్యాంకు అప్పుల నిర్ణీత కాలమును కనీసము ఒకసంవత్సరమైనా పొడిగించి నీటియిబ్బందుల నివారణ కార్యక్రమమును చేబట్టవలయునని గంగాధరసమితి ప్రజలు ప్రభుత్వమునుకోరుతున్నారు. (మ. వి

వ్యవసాయంపై సంపదపన్నుకు లోక్‌సభ సభ్యుల వ్యతిరేకత

న్యూ ఢిల్లీ, మార్చి 8: లోక్‌సభలో బడ్జెట్‌పై నిన్న చర్చ ప్రారంభమయినప్పుడు వ్యవసాయ రంగంపై తొలిసారిగా విధించిన పన్నులపట్ల సభ్యులు తీవ్ర ప్రతికూల్యం వెలిబుచ్చారు. ఒక్క ఏడాదిలోనే ఆహారోత్పత్తి పెరిగిందని అంచనాలకు దిగడం తొందరపాటుచర్య కాగలదని జ. సంఘ్ నాయకుడు శ్రీ వాజపేయి హెచ్చరిక చేశారు. వర్షాలు రానిపక్షంలో తిరిగి క్షామ పరిస్థితి నెలకొనగలదని, సంపదపన్ను విధించ వలసినంతగా గ్రామీణులు అభివృద్ధి కాలేదని ఆయన స్పష్టం చేశారు.

అస్సాం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవతి ప్రసంగిస్తూ, ఎరువులపైన, వ్యవసాయోత్పత్తులపైన పన్ను విధించడానికి ఇది తగిన సమయం కాదని స్పష్టం చేశారు.

సోమవారంనాడు తిరిగి బడ్జెట్‌పై చర్చ కొనసాగుతుంది.

దీనికి ముందు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వాజపేయి ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయ సంపదపై పన్ను విధించడానికి కేంద్రానికి అధికారాలు ఉన్నట్లు మాజీ అటర్నీ జనరల్ ద్వారా అడిగి తెలుసుకున్నట్లు శ్రీ మురార్జీ వివరించారు.

ప్రాంతీయ అసమానతల తొలగింపు కృషి: అసెంబ్లీ సభ్యుల సూచనలు

(1వ పేజీ తరువాయి)

చించారని ఆరోపించారు.

తెలంగాణా ప్రజలు ఇక ఓరిమి వహించజాలరని ఒక మంత్రి అన్నట్లు శ్రీ నరసింహారెడ్డి ఆరోపించగా జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జోక్యం కలిగించుకుని తాను ఎన్నడూ అలా అనలేదని స్పష్టం చేశారు.

రాయలసీమ సభను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నరసింహారెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు తెలంగాణా, రాయలసీమ తరపు న్యాయవాదులుగా వ్యవహరించడం బాగాలేదని అన్నారు.

శ్రీ ఎ. వాసుదేవరావు (కాంగ్రెస్)మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇటీవలి సంఘటనలను నిరసించారు. రాష్ట్ర సమైక్యతను కాపాడుకోవలసిన అవసరాన్ని గురించి సభ్యులందరూ ఆందోళనపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇతర వెనుకబడిన ప్రాంతాలవలెనే తెలంగాణాను అలక్ష్యం చేయడం జరిగిన దనడం సరియైన మాట కాదని అన్నారు. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా తెలంగాణాకు అన్యాయం చేసినదనే వాదితో తాను ఏకీభవించ జాలనని కూడా ఆయన తెలియజేశారు. అవసరమగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని, పరిస్థితి ఇంకా విషమించి అపోహలకు త్రోవతీసే విధంగా సభ్యులు ఎంత మాత్రం వ్యవహరించరాదని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రజలు పరస్పర అవగాహనతో సోదరులవలె మెలగాలని విజ్ఞప్తి చేశారు.

ఆందోళన వెనుక ఏ రాజకీయ పక్షమూ లేదని శ్రీ టి. పురుషోత్తమరావు (డి. ఎఫ్.) అన్నారు. ఏమైనా ఇది రెండు మాసాలుగా కొనసాగుతున్నది. కనుక దీనికి కారణాలు అన్వేషించవలసి ఉన్నదని, సమస్యను రాజకీయ, ఆర్థిక సాంఘిక దృక్కోణాల నుంచి పరిశీలించవలసి ఉన్నదని ఆయన తెలియజేశారు. తెలంగాణాలో విశేష సంఖ్యలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను గురించి ప్రస్తావిస్తూ, మనం ఎన్నిమాటలు చెప్పినా బాధపడుతున్న తెలంగాణా ప్రజలను సంతృప్తిపరచజాలవని అన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు(కాంగ్రె) జోక్యం కలిగించుకుని, ఆంధ్ర ఇంజనీర్లు, కంట్రాక్టర్లు మున్నగువారి ప్రాబల్యాన్ని గురించి మాట్లాడడం సరికాదని, 20 మంది జిల్లా కలెక్టర్లలోనూ 15 మంది తెలంగాణావారని అన్నారు.

శ్రీ లచ్చన్న : ఈవిషయంలో విచారణ జరపమని శ్రీ చలపతిరావు తమ పార్టీ నాయకుని కోరనివ్వండి. మేము సిద్ధంగానే ఉన్నాము.

కొత్తరకం నాయకులు, పెట్టుబడిదారులు, అధికారులు తెలంగాణాను 'దోచుకుంటున్నా'రని, శ్రీ పురుషోత్తమరావు ఆరోపించారు. ప్రస్తుత ఉద్యమం చిన్న విషయం కాదని, ఒత్తిడిద్వారా దీనిని అణచజాలరని ఆయన అన్నారు.

ప్రారంభంలో శ్రీ మాదె వెంకటనారాయణ (కాంగ్రె) నిన్నటి తన ప్రసంగాన్ని కొనసాగించారు. అఖిలపక్ష ప్రకటనపై సంతకాలు చేసి ఇప్పుడు ఆ బాధ్యతనుంచి తప్పుకోజూచేవారు ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని, ఆయన ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరేవారు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని సూచించగలరా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ లచ్చన్న : అధికారంలో ఉన్న పార్టీయే ఒక తెలంగాణా వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవలసి ఉంటుందని మేము చెప్పాము.

శ్రీ వెంకటనారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బహుశా శ్రీ రంగా చీవాట్లు వేయగా శ్రీ లచ్చన్న తన మనస్సు మార్చుకున్నారని , అఖిలపక్ష ప్రకటన బాధ్యతనుండి తప్పుకోవా లనుకుంటున్నారని అన్నారు.

దీంతో సభలో తిరిగి పెద్ద గందరగోళం బయలుదేరింది. ప్రతిపక్ష సభ్యులందరూ ఆక్షేపణ తెలుపడానికి లేచి నిలుచున్నారు.

అంతట డిప్యూటీ స్పీకరు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నందుకు సభ్యుని మందలించారు. ప్రసంగాన్ని ముగించవలసినదిగా సభ్యుని కోరారు.

తెలంగాణా అభివృద్ధి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిపాలనలో తెలంగాణాలో క్రమ పద్ధతిన అభివృద్ధి జరిగినదని శ్రీ జి. వెంకటరెడ్డి (కాం) అన్నారు. తెలుగువారు కలలుగన్న విశాలాంధ్ర ఏ విధంగా సాధ్యపడినదీ వివరించి, రాష్ట్ర అభివృద్ధి ఎట్టి ఒడిదుడుకులు లేకుండాజరుగుతున్నదనిఅన్నారు.

తెలంగాణా ప్రాంతం వెనుక బడినదనాన్ని ఎవరూ అశ్రద్ధ చేయరాదనీ, ఈ రెండు ప్రాంతాల సమైక్యతకు చిత్తశుద్ధితో కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు. తెలంగాణాలో నానాటికిపెరుగుతున్న నిరుద్యోగం ఒక సమస్యగా తయారైనదనీ, తెలంగాణా మిగులు నిధులపై దర్యాప్తు జరిగినదనీ, ఆడిటర్ జనరల్ పంపిన అధికారి ఈ నిధుల లెక్కలు చూస్తున్నారని కూడ చెప్పారు.

ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ముఖ్యమంత్రిని సమర్థిస్తూ, నవంబరులో జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణామిగులు నిధులపై ప్రకటన, జనవరి 19న కుదిరిన అఖిలపక్ష ఒప్పందం ముఖ్యమంత్రి నిజాయితీకితార్కాణ అని శ్రీ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణా కమిటీ విడుదల చేసినట్లు భావించబడుతున్న కరపత్రంలో మిగులునిధులు రు. 100 కోట్లు ఉన్నదనీ, మొత్తం తెలంగాణాలో ఎక్కడా అభివృద్ధి జరగలేదనిపేర్కొనడం విచారకరమైన విషయమని ఆశ్చర్యం వెలిబుచ్చుతూ ఇది రెండు ప్రాంతాల ప్రజల మధ్య సత్సంబంధాలకు నష్టంకలిగించగలదని శ్రీ రెడ్డి అన్నారు.

తెలంగాణా అభివృద్ధి పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అందరికి తెలిసిన విషయమే. శ్రీ ఎన్. సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తెలంగాణాజిల్లాముఖ్య పట్టణాలలో ఆసుపత్రులుగాని, విద్యుచ్ఛక్తిగాని ఉండేదికాదని చెప్పారు.

శ్రీ ఎ. మాధవరావు(జనసంఘ)మాట్లాడుతూ ఒకసారి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అది ఆంధ్రప్రదేశ్‌లాగానే కొనసాగాలని దీనిని విభజించరాదని అన్నారు. తెలంగాణా ఉద్యోగుల సర్వీసు స్థితిగతులను సరిగా చూడలేదనీ, తెలంగాణా మిగులు నిధులను శీఘ్రగతిని వినియోగించడంలేదనీ ఆంధ్రులు తెలంగాణాకువలసవచ్చి స్థిరపడుతున్నారనితెలంగాణావారు ఫిర్యాదు చేశారు. తెలంగాణా నిధులు మళ్ళించవలసినదిగా ఆంధ్రులు ఎన్నడూ కోరలేదు. ఏదో రాజకీయ అవసరాలకు ఆ విధంగా మళ్ళించి ఉండవచ్చు. ఆంధ్రప్రాంతానికి మళ్ళించిన తెలంగాణా నిధుల కేసులను ప్రభుత్వము జాబితాగా రూపొందించి ఇవ్వాలని శ్రీ మాధవరావు కోరారు. బడ్జెట్‌లో తెలంగాణా నిధులు వేరుగా చూపించి ఉండాల్సిందన్నారు.

మంత్రులు చేసిన తప్పులకు ప్రజలుఅనుభవిస్తున్న శిక్షలు

శ్రీ మాధవరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంత్రులు చేసిన తప్పులకు ప్రజలు శిక్షలు అనుభవించాల్సి వస్తున్నదన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు ప్రజలను శాంతింపజేయడానికి యత్నిస్తున్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రులంటూఎవరూ లేరు.ఆంధ్ర మంత్రులు, తెలంగాణా మంత్రులు మాత్రమే ఉన్నారు.

కాంగ్రెస్‌పార్టీలో విశ్వాసంపై ఏర్పడిన క్లిష్ట పరిస్థితే దీనికి కారణమని పేర్కొంటూ అతి ఘోరమైన అపరాధాలు చేస్తున్నకాంగ్రెస్‌వాదులు ప్రజలఉద్రేకంచెందరాదని కోరుతూ ఉన్నారు. పార్టీకి ప్రయోజనకరంగా ఉండేవిధంగా వారు లోపాలు సవరిస్తున్నారు.

నేటికి కూడా ప్రాంతీయ సంఘం సమావేశాలకు పత్రికా విలేఖరులను ఎందుకు పిలవడంలేదో, సంఘం నివేదికలు కొన్ని రహస్యంగా ఎందుకు ఉంచుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఒకే ఎన్. జి. ఓ సంస్థ

సర్వీసు సంఘాలలో రాజకీయాలు తీసుకు రావద్దని శ్రీ మాధవరావు విజ్ఞప్తి చేశారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వో.ల సంఘాలను ఒకే సంస్థగా విలీనం చేయాలి. తెలంగాణా, ఆంధ్ర ఉద్యోగులను తమవికాని ప్రాంతాలకు బదిలీ చేసినట్లయితే సమైక్యతకు అది దోహదం చేయగలదన్నారు.

వరంగల్‌లో ఆంధ్రులపై దాడులు, దౌర్జన్యాలు జరిగినపుడు పోలీసులు కేవలం కళ్ళప్పగించి చూశారని విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని ఆయన పోలీసులను తప్పుబట్టారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలలోను, దక్షిణ మధ్య రైల్వేలోను, ఇతర రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో ఆంధ్ర ఉద్యోగులకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిపాలన లోపాలకు జాప్యమనేది ప్రధాన కారణమని పేర్కొంటూ, మంత్రులు తమ పర్యటనలు తగ్గించుకుని ఫైళ్ళను శీఘ్రగతిని పరిశీలించి పరిష్కరించినట్లయితే ఈ జాప్యం తొలగుతుందని ఆయన సూచించారు.

తెలంగాణా ప్రజల అవసరాలు గమనించడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం అనేక ఉపసంఘాలను నియమించినదని శ్రీ పి. నర్సింగరావు (కాం) చెప్పారు. వారు సమర్పించిన నివేదికలు ప్రభుత్వానికీ, శాసన సభ్యులకు పంపడమైనదని అయితే ఆ సూచనలు అమలు జరగలేదని, చెప్పారు.

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు (కాం): 1961లో ప్రచురించిన శ్వేతపత్రాన్ని బట్టి ప్రభుత్వం చర్య తీసుకున్నది.

ఆందోళనకు కారకులు

శ్రీ నర్సింగరావు ప్రసంగం కొనసాగిస్తూ ఇందులో ప్రతిపక్షానికి బాధ్యతలేదనడానికి కూడా వీలులేదు. నిర్లక్ష్య వైఖరి, అన్ని రంగాలలో జరిపిన అన్యాయం తెలంగాణా ఆందోళన ప్రజ్వలనకు కారణాలని అన్నారు. సెక్రటేరియట్‌లో రెండు గ్రూపులున్నవి —ఆంధ్ర, తెలంగాణా.

తెలంగాణాలో భూములను ఆంధ్రులు ఆర్థికంగా ముందంజ వేస్తున్నందు వల్ల కొనుక్కున్నారని తెలంగాణావారు తమ అసంతృప్తిని వెలిబుచ్చారు. ప్రభుత్వోద్యోగాలలో ఆంధ్రులు ఆధిపత్యం వహించారు.

ఆవిధంగా నిస్పృహ పెరిగిపోయి, ఈ విషయం వీధులకెక్కి ప్రజలు చర్య తీసుకోవాల్సి వచ్చింది. కొంతమంది ప్రస్తుత పరిస్థితికి తెలంగాణాలోని కాంగ్రెసు వారు బాధ్యులని ఆరోపించారు. అయితే దీనికి కారణం అన్ని రాజకీయ పార్టీలలోని ప్రముఖులు ఏకగ్రీవాభిప్రాయమని నేను చెబుతున్నాను.

వరంగల్‌లో సంఘటనలు జరిగిన తర్వాత తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడూ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (కాం) ఆ ప్రాంతానికి వెళ్ళి ప్రజలను శాంతింపజేశారు. వారిని ప్రజలు ఈవిధంగా అడిగారు. "తెలంగాణా రక్షణలు అమలు జరపడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదా? ఆంధ్రులు ప్రభువులుగాను, మనం బానిసలుగాను ప్రవర్తించరాదు."

తెలంగాణాలోని తెలుగువారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆంధ్రులు వచ్చి స్థిరపడితే వారిని కాదనీ, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన గుజరాతీలు, మర్వాడీలు, మొదలగు వారిని ఎలా సహించారని కొందరు ఆంధ్రులు ప్రశ్నించారని పేర్కొంటూ శ్రీ నరసింగరావు అందుకు సమాధానంగా ఇక్కడ స్థిరపడిన ఈ ఆంధ్ర భాషేతరులు తెలంగాణా వారితో కలసిపోయారనీ, వారి మధ్య సమైక్యత వర్ధిల్లుతున్నదని అన్నారు. ఆంధ్ర ఉద్యోగులకు అనుకూలంగా ఉండే విధంగా నిబంధనలను అన్వయించి అమలు జరిపారని ఆయన ఆరోపించారు. సహకారశాఖలో అనేక సంఘటనలను ఆయన ఉదహరించారు.

శ్రీ నరసింగరావు యింకా యిలా అన్నారు. "తెలంగాణా జిల్లాపరిషత్తు అధ్యక్షులే శిక్షితులైన ఆంధ్ర ప్రాంత ఉపాధ్యాయులను తమ పాఠశాలలో కావాలని కోరి నియమించారను వాదమొకటి ఉన్నది. తెలంగాణాలో శిక్షితులైన ఉపాధ్యాయులను మాత్రమే నియమించితీరవలెనను నిబంధనను సడలించవలసిందిగా తెలంగాణా ప్రాంతీయ సంఘం కొంతకాలంగా ప్రభుత్వానికి నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నది.కాని ప్రభుత్వం యిందుకు ఒప్పుకోలేదు. తెలంగాణా మిగులు నిధులు ఈయేడు వెచ్చించబడతవని ప్రభుత్వం తరుచుగా అనడం వింటున్నాము.కాని ఆ పని మాత్రం జరగడం లేదు.

"ఇక తెలంగాణా అభివృద్ధి, ప్రణాళికా నిధుల మొత్తానికి సంబంధించిన అంకెలు, లెక్కల సంగతి. అచ్చంగా అంకెల మీద ఆధారపడడం చాలా ప్రమాదకరమైన సంగతి. తెలంగాణా శాసనసభ్యులు రాజకీయస్థాయిలో యింకా నిలదొక్కుకోలేదు. కార్యసాధనకు కావలసిన పూర్వరంగాన్ని సిద్ధం చేయడమెట్లో వారెరుగరు. కాని ఈ విషయంలో పండబారిన ఆంధ్ర శాసనసభ్యులు మాత్రం విప్లవాత్మకమైన కౌలుదారీ చట్టం ఆంధ్రకు విస్తరించబడకుండా జాగ్రత్త పడ్డారు.

తెలంగాణా మంత్రులు తమ మాటను, వాదాన్ని నెగ్గించుకోలేదు.

శ్రీమతి ఈశ్వరీబాయి చాలా తీవ్రంగా ప్రసంగించారు. ప్రతిపక్ష సభ్య వర్గాలు పలుమార్లు కరతాళధ్వనులు చేసినవి. ఆమె తమ ప్రసంగంలో యిలా అన్నారు:"1965 పెద్దమనుషుల ఒప్పందంలో ఉప ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి ఒక నిబంధన ఉన్నది. ఆ నిబంధన శ్రీ డి. సంజీవయ్య హయాంలో మినహాగా మరెప్పుడూ పాటించబడలేదు. తెలంగాణాలో కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు పలువురున్నారు. కాని ఈ నిబంధనను ఎందుకు పాటించడం లేదని అడిగే లావూ, చేవా వారికి లేవు.బడి పిల్లల మీద, కళాశాలా విద్యార్థుల మీద జరిగిన అత్యాచారాలను స్వయంగా వెళ్ళి చూచే ధైర్యం కూడ ఈ తెలంగాణా మంత్రులకు లేకపోయింది. బయటకు వెళ్ళడమంటేనే వారికి భయం.

శ్రీ సి.వి.కె. రావు—పూలదండలు మెళ్ళో వేస్తారని తెలుస్తె, వారు తప్పక వెళ్ళి ఉండేవారు. రాళ్ళు పడతవంటే మాత్రం వారు గుమ్మం కదలరు. (నవ్వులు)

కాంగ్రెసు మంత్రులు విద్యార్థులలో కూడ ముఠాలు సృష్టించడం చాలా సిగ్గుచేటైన పని. అధికారులు లంచగొండ్లు ముఖ్యమంత్రి, మంత్రులు కూడ, విద్యార్థి సంఘాలలోముఠాతత్వాలను, వర్గ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి— గౌరవనీయులైన సభ్యురాలు బాధ్యతారహితంగా మాట్లాడరాదు. ఆమె ఎవరిని లంచగొండ్లని నిందిస్తున్నదో, ఆ ఉద్యోగులు శిలవుడు అనలే మాట్లాడరు.

శ్రీమతి ఈశ్వరీబాయి— మంత్రిగా ఉంటున్న బాధ్యతారాహిత్యం ఏమిటో నాకు తెలియడం లేదు. నేను చేసిన ఆరోపణ నిజమని, యథార్థమని నాకు తెలియును.

"పోచంపాడు ప్రాజెక్టు నిధులు కుదించుకపోతున్నవి. జనవరి 19వ తేదీ పెద్దమనుషుల ఒప్పందం చాలా తొందరపాటు చర్య. ఫిబ్రవరి 28వ తేదీకి అన్ని సమస్యలను పరిష్కరించి తీరాలని గడువును నిర్ణయించడంవల్ల చట్ట సంబంధమైన చిక్కులెన్నో తలయెత్తినవి.

డబ్బుకోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రభుత్వం శ్రీ కుమార్‌లలిత్ నిర్ణయించు తెలంగాణా మిగులు నిధులను తెలంగాణాలోనేఖర్చు పెట్టడం ఎలా సాధ్యం? ఆంధ్ర ప్రభుత్వం వట్టి దివాలా కోరు ప్రభుత్వం.

8000మంది తెలంగాణా ఉద్యోగులు తమ సీనియారిటీని కోల్పోయారు. జనవరి 24వ తేదీన విజయవాడలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ఆయన అచ్చంగా ఆంధ్ర ప్రాంతానికి మాత్రమే ముఖ్యమంత్రి కాని, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ముఖ్యమంత్రి కారన్న ధోరణిలో నడిచింది. రక్షణలు, ముల్కీ నిబంధనలు ఉండవని ఆయన విజయవాడలో అన్నారు. పామును చంపదలచుకున్న వ్యక్తి కర్ర విరుగుతుందేమోనని భయపడ్డట్లుగా ఉన్నది కాంగ్రెసు సభ్యుల ధోరణి.

"ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అనామకం. తెలంగాణా పౌరులు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకుల వలె ఉన్నారు. తెలంగాణా మంత్రులు వెంటనే రాజీనామా యివ్వాలి. అల్లకల్లోలమంతకూ కాంగ్రెసు పార్టీయే పూర్తి బాధ్యత వహించితీరాలి."

శ్రీ జి.సి. వెంకన్న— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లేక స్వతంత్రపార్టీ తాత సొమ్ము కాదు. ప్రాంతీయ అసమానతలను తొలగించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిరంతరంగా కృషిచేయాలి.

మజ్లిస్ సభ్యుడు శ్రీ అలాఉద్దీన్‌ఒవాసీ వేర్పాటు దోరణులను నిరసిస్తూ, తెలంగాణా రక్షణ షరతులలో ఉర్దూ ప్రతిపత్తి కూడ ఒకటని హెచ్చరించారు.

శ్రీ టి. నాగిరెడ్డి— "ప్రభుత్వం అవలంబిస్తూ వచ్చిన ఆర్థిక విధానంలోని లోటుపాట్లే ప్రాంతీయ అసమానతకు మూలకారణం. కాంగ్రెసు సభ్యులలో ఒకరు 'ప్రగారం' అంటూ మాట్లాడారు, స్వార్థశక్తులు మాత్రమే యిట్టి ప్రచార కార్యక్రమంలో గడిదేరినవని నా అనుభవం. నేటి క్లిష్ట పరిస్థితి ప్రజాస్వామ్య వైఫల్యానికి గుర్తు. నిజమైన విప్లవం జరక్కుండా ప్రజాస్వామ్యం తనంతతానుగా సమస్యలను పరిష్కరించజాలదనడానికి ప్రత్యక్ష తార్కాణం. స్వల్పకాలిక ప్రాతిపదికపై ప్రాంతీయ అసమానతలను ఉగ్గడించడం జరుగుచున్నది. అదే లేకపోతే కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పవలెనని 1956లోకొన్న నిర్ణయం యింతవరకు ఎందుకు ఫలించలేదు. ఆ తరువాత విజయవాడలో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించవలెనన్న ప్రతిపాదన కూడ కాగితంమీదనే నిలిచిపోవడానికి కారణమేమిటి? రెండవకంటి వానికి తెలియకుండా విశాఖపట్టణంలో ఎరువులఫ్యాక్టరీ నిర్మించబడడం, ఉత్పత్తి ప్రారంభించడం కూడ జరిగింది. ఎందుకని యిలా జరిగింది. కారణం అందరికీ తెలిసిందే. అమెరికాకు చెందిన సంస్థ ఈ నిర్మాణ భారాని స్వీకరించడమే యిందుకు కారణం. అమెరికాలో ఉత్పత్తి యైన నఫ్తాతో యిది ఎరువులను ఉత్పత్తి చేస్తుంది. అనవసరంగా ఆధారపడిన ముడిసరుకులలో ఫ్యాక్టరీలను నిర్మించాలను వాదం బుట్టదాఖలైంది. కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించబడి ఉంటే 5వేల మందికి జీవనోపాధి లభించి ఉండేది. కాని ఈ సంగతి ఎవరికీ పట్టలేదు.

"సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల నాయకత్వం క్రింద నడచిన ప్రజోద్యమ ఫలితంగానే తెలంగాణా కౌలుదారీ చట్టం అమలు చేయబడింది. కేంద్రమూ రాష్ట్రాలు తాము తీసుకున అప్పుల తాలూకు వడ్డీయైనా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్ ఢిల్లీని అప్పడగుతే, ఢిల్లీ వాషింగ్టన్‌ను అప్పు అడుగుతుంది. అమూల్యమైన, అపారమైన మన ఆర్థిక వనరులు బూడిదలో పోసిన పన్నీరైపోతున్నవి. భూస్వాములకు, గత్త పెట్టుబడి దారులకు అనుకూలమైన ఆర్థిక విధానాన్ని అనుసరించడం వల్ల పరిస్థితి మరింత విషమిస్తుందని హెచ్చరిస్తున్నాను. ప్రాంతీయ అసమానతలు, నానాటికి పెరుగుచున్న నిరుద్యోగత, అంతకంతకు విదేశీ సహాయంపై ఆధారపడడం ఈ అన్ని విపరీతముల వల్ల ఉత్పన్నం కాగల మహా క్లిష్ట పరిస్థితి ప్రజావిప్లవం ద్వారా గాని శాశ్వతంగా పరిష్కరింపబడజాలని సమయం రావడం తథ్యం. ఇదంతా 20 ఏళ్ళ దుష్పరిపాలనా ఫలం. మనం ఆర్థికంగా గాని లేక రాజకీయంగా గాని స్వతంత్రులము కాము. పరిపాలనా వ్యవస్థను తారుమారుచేసి ప్రజాసందోహం సామ్రాజ్య వాదంపైన, భూస్వామివాదం మీద తిరుగుబాటు చేసినప్పుడు మాత్రమే దేశానికి మేలు జరుగుతుంది. అట్టి విప్లవమే రావాలికాని నాకంటె ఆనందించే వాడు మరొకడు ఉండడు.

శ్రీ జి. మల్లారెడ్డి (పి.డి.సి) — ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం తెలంగాణాను పూర్తిగా బలపరచిన వారిలో నేనొక్కణ్ణి. ఫజల్ అలీ కమిషన్ ముందు సాక్ష్యమిస్తూ, తెలంగాణాను ఆంధ్రలో విలీనం చేయడానికి ముందు వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడం చాలా అవసరమని వాదించాను. రక్షణలు అమలు జరిగినవోలేదో తెలుసుకునే వివేకం తెలంగాణా మంత్రులకు లేకపోయింది.

కమ్యూనిస్టులే కారణం: వావిలాల నిశిత విమర్శ

చాలా ఉద్రేకంగా మాట్లాడుతూ శ్రీ వావిలాల ఈ దారుణ సంఘటనలకన్నిటికీ కమ్యూనిస్టులే బాధ్యులని ఎలుగెత్తి ఉద్ఘోషించారు.

చీలిపోయిన కమ్యూనిస్టులు వెంపలా పోతూ అదేమిటని అడిగారు.

శ్రీ వావిలాల— మీరు వామపక్ష శక్తులకు కళ్ళెం వదలి దేశం మీదకు వదిలారు. మీలోని వర్గ విరోధాల వల్ల అంతఃకలహాల వల్ల, ముఠా రాజకీయాల వల్ల మీరుగా దేశం మీదకు వదలిన తీవ్ర వామపక్ష శక్తులను సహీకరించి, అదుపులో పెట్టి, వానిని ఏకోన్ముఖం చేయలేక పోయారు మీరు. ఇప్పుడు రాష్ట్రంలో మూడు కమ్యూనిస్టు పార్టీలున్నవి. అభివృద్ధి నిరోధక శక్తులు మీ ఈ బలహీనతను, చేతకానితనాన్ని దొరకబుచ్చుకుని నానా బీభత్సం చేసి పారవేసినవి.

శ్రీ టి. నాగిరెడ్డి (మాజీ అతివాద కమ్యూనిస్టు) —అవును. వారు తమ లక్ష్యాన్ని, గమ్యాన్ని మరిచిపోయారు.

ముఖ్యమంత్రి—శ్రీ టి. నాగిరెడి తెచ్చిన సవరణతో శ్రీ వావిలాల ప్రకటించిన అభిప్రాయాలతో ఏకీభవిస్తాం. (నవ్వు)

శ్రీ వావిలాల—అసలు ఆ రాఘవరావు గారెవరో ఆయన ఎక్కడ నుండి వూడిపడ్డాడో, అసలు ఆయన ఎలా రంగ ప్రవేశం చేశాడో, ఆయన పాత్ర ఏమిటో నాకు యింత వరకు అంతుబట్టడం లేదు. సమ్మె జరపవలసిందిగా ఒక ప్రకటన చేయవలసిన అవసరం ఆయనకు ఎందుకు కలిగిందో కూడ నాకు అర్థం కావడం లేదు. ఆ ప్రకటనకు అనవసరంగా విశేష ప్రాముఖ్యాన్నిచ్చి పత్రికలు గొప్పగా ప్రకటించడం కూడ తప్పే. ఇది నాజీ పార్టీ హయాంలో రీచ్‌స్టాక్ దహనకాండ వార్త వంటిది.

"ప్రజలను మరింత ఉద్రిక్త పరచి, మరింత తీవ్రమూ, నిష్ఠురములైన ప్రతీకార భావాన్ని ప్రజలలో రగల్చడం మినహాగా ఈ ప్రకటన సాధించిందేమిటో నాకు బోధపడడం లేదు. కమ్యూనిస్టు పార్టీ మూడు ముక్కలైపోతే: కాంగ్రెసు పార్టీ 56 చెక్కలైపోయింది. కాంగ్రెసు పార్టీలో నేడు సమైక్య కార్యదక్షత మచ్చుకైనా లేదు. స్థిరమైన లక్ష్యమూ, ఆదర్శమూ, గమ్యమూ ప్రయోజనమూ అంతకుముందే అంతరించిపోయినవి. సర్వార్పణ త్యాగబుద్ధికి, ప్రజాసేవా తత్పరతకూ ఏనాడో నామరూపాలు లేకుండా పోయినవి.

ఉర్దూ, ఇంగ్లీషు కొట్లాటలో ఈ గంటూ ఒకటే ఉన్నదనే విషయాన్ని విస్మరించారు. సర్వసమగ్ర సంపూర్ణ రాష్ట్రం నేడు బహుధా విశ్లథమై ప్రాంతానికొక రాష్ట్రము, జిల్లాకొక రాష్ట్రము కావాలను దుర్గతి వచ్చింది. ప్రభుత్వానికిగాని, సంఘానికి గాని ఆత్మగౌరవ ప్రతిష్ఠలుంటూ ఏమీఉన్నట్లు తోచదు. బూతుసినిమాలను, బాల్బులు, కొట్లాటల సినిమాలను చూచిచూచి అపమార్గం వెంట కొట్టుకుపోతున్న యువతరాని గదమాయించి, నిలబెట్టి దారిచూపిన వాడుడు లేడు. అసలు వారి గోడును పట్టించుకునే వాడే లేడు.

"జనవరి 19వ తేదీన ముఖ్యమంత్రి నివాసగృహంలో కుదిరిన రాజకీయ ఒప్పందం అచ్చంగా మానవతాకారుణ్య ఉదారభావ స్ఫూర్తితో కుదిరిన ఒప్పందం. అంతకు మించి అందులో ఎట్టి రాజకీయాలు లేవు. పై ఒప్పందం ఫలితంగా నిరుద్యోగులైన ఆంధ్ర ప్రాంతీయుల కోసం అదనపు ఉద్యోగాలను సృష్టించవలెనను నిర్ణయం అచ్చంగా మానవతా దృష్టితో తీసికొనబడిన నిర్ణయం.

"కేవలం మానవతా కారుణ్య ఉదారభావ మహిమమైన ఆ ఒప్పందం యింత అల్లరికి, ఆగానికి కారణమైందంటె మనమంతా సిగ్గుతో తలవంచుకోవాలి. అప్రతంపై నేరాలు చేసిన శ్రీ సి.వి.కె. రావు వంటి వారు యాగీగాలావంగా దానిపై సంతకం చేశారని నేడు ప్రజలకు చెప్పడం అంతకంటె సిగ్గుచేటు.

శ్రీ సి. వి. కె. రావు— జరిగిదంతే కనుక మేము అలా చెప్పాల్సి వచ్చింది.

శ్రీ వావిలాల (మరింత బిగ్గరగా) —మనం కూడా ప్రజా ప్రతినిధులమే. మనం అంత తెలివిగా బాధ్యతారహితంగా మాట్లాడరాదు.

ఈదశలో సభ రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా పడింది. రేపు కూడా చర్చ కొనసాగుతుంది.

శ్రీ కె. విద్యాసాగర్‌రావు ఎన్నిక

కరీంనగర్, మార్చి 8: స్థానిక జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యాలయంలో మార్చి 3 వ తేదీన జరిగిన 21 మంది సభ్యుల సమావేశంలో శ్రీ కె. విద్యాసాగర్‌రావును చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి హమ్మాండ్ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. (మ. వి

నెల్లూరుజిల్లాలో రహస్యమద్యా విక్రయశాలలపై దాడులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 8: జిల్లాలో గత మూడు రోజులుగాఅనేకచోట్ల ఎక్సైజ్, మద్యనిషేధశాఖ జరిపిన దాడులలో పెద్ద మొత్తంలో దొంగసారా స్వాధీనమైంది. గుంటూరు, ఎక్సైజ్, మద్యనిషేధశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. పార్థసారధి ఈదాడులను నిర్వహించారు.

నెల్లూరు పట్టణంలో అనేక సారాదుకాణాలపై దాడి జరిపి ఎక్కువ మొత్తంలో సారాయిస్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు, కొవ్వూరు, గూడూరు తాలూకాలలో చాలా చోట్ల దాడి జరిపి కేసులు నమోదు చేశారు.

సుళ్ళూరు పేటలో, దొంగ కంపెనీ పేరుతో ఉన్న కొన్నివేల సీసాల దొంగ సారాయిస్వాధీనమైంది. ముగ్గురు ప్రముఖ మందుల వ్యాపారస్తులను అరెస్టు చేశారు. ఈ మందుల దుకాణాలకు విజయవాడ, హైదరాబాద్‌లలో ఉన్న అనేక ప్రైవేట్ కంపెనీలతో సంబంధం ఉన్నట్లు తెలుస్తున్నది.

డిప్యూటీ కమిషనర్ తమ సిబ్బంది సహాయంతో నెల్లూరు తాలూకాలలోని పల్లె ప్రాంతాలలో దొంగ సారాబట్టీలను పెక్కింటిని ధ్వంసంచేశారు.

మద్యనిషేధంపై తీవ్రంగా కృషిచేయవలసిందిగా స్థానిక మద్య నిషేధశాఖ సిబ్బందిని హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

ఇకముందు కూడా ఇటువంటి దాడులు జరగనున్నట్లు అర్థమవుతున్నది.

పూర్తి.



సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

Xth Class, S.S.L.C. మెట్రిక్, సెవెంత్ ఫారము పి. యు. సి. విద్యార్థులకు అపూర్వ అవకాశము పరీక్షలకు తయారుకాలేమని నిరుత్సాహపడవద్దు 13 సంవత్సరములు అనుభవముకల ఉపాధ్యాయులచే నజ్జక్టుక. 2 పేపర్లు చొప్పున ఇంపార్టెంట్ సెలెక్టు చేయబడినది. దీనిని చదివి తేలికగా పరీక్షలలో కృతార్థులుకండి. గత పరీక్షలలో 80 నుండి 100 వరకు మేము సెలక్టుచేసిన ప్రశ్నలు వచ్చినవి. క్లాసు, గ్రూపు, విలాసము వివరముగా వ్రాస్తూ రు. 3—75 ఎం.ఒ.చేసినంపార్శెంటు పేవర్సెటు పంపెదము. పోస్టేజి ఉచితం.

B. S. CHANDRA PUBLICATIONS, 27-5-15/2, Opp Gopuvari Choultry, Buckinghampet, Vijayawada-2.

ప్రకటన

రాజవొమ్మంగి పంచాయతి సమితి

ది 21—3—69 వ తేదీన తూర్పుగోదావరి జిల్లా, యెల్లవరం తాలూకా రాజవొమ్మంగి పంచాయతీ సమితి వారి అధీనమందున్న రాజవొమ్మ., జడ్డంగి వారపు మార్కెట్లలోని 1969—70 సం. నకు రుసుములు వసూలు చేసుకునే హక్కు రాజవొమ్మంగిపంచాయతీ సమితి కార్యాలయములో మధ్యాహ్నం 2—00 గంటలకు పంచాయతీ సమితి మండలాభివృద్ధి అధికారి వారిచే గాని, వారిచే అధికారము పొందిన వారిచే గానీ, పాట వేలం వేయబడును. వివరములు రాజవొమ్మంగి పంచాయతీ సమితి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు

టెండరు నోటీసులు

సాలూరు మునిసిపాలిటి

1969—70 సం. నకు సాలూరు మునిసిపాలిటీకి కావలసిన స్టేషనరీ, వైరింగు సామగ్రి (ప్రింటింగు, మరియు బైండింగు పనులు వాహనములు మరియు బండ నెంబరు ప్లేట్లు పబ్లిక్ హెల్త్, పబ్లిక్ వర్క్సు మరియు వాటరు వర్క్సుకు సంబంధించిన వస్తువులు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు సెక్రటరీ గారిచే తే. 25—3—69 ది. సాయంత్రం గం. 4ల వరకు తీసుకొనబడును. సదరు టెండరు ఆ దినముననే సాయంత్రం 4—30 గం. లకు తెరువబడును. నోటిఫికేషను యొక్క షరతులు, కావలసిన సామగ్రి, ధరావతు వివరములు మొదలగునవి ఆఫీసు పనిచేయు కాలములో కనుగొనవచ్చును.

(సం). ఆర్. రామారావు., సెక్రటరీ.

గణపవరము పంచాయతి సమితి పశ్చిమ గోదావరి జిల్లా

పశ్చిమ గోదావరిజిల్లా, గణపవరము పంచాయతీ సమితికి 900 ఘనపు టడుగుల టేకుకర్ర సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు ది. 20—3—69 తేదీకి గణపవరము సమితి కార్యాలయములో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే తీసుకొనబడి, అదే రోజున టెండరుదార్ల సమక్షములోగానీ, లేక వారి ఏజంట్ల ఎదుట గాని, సాయంత్రము గం. 4—30 లకు తెరువబడును.

టెండరు దాఖలు చేయువారు రూ. 250 ధరావతు నిమిత్తము సమితి నిధులకు జమకట్టి అట్లు జమకట్టిన రసీదును టెండరుతో పాటు పంపించవలెను. పూర్తి వివరములకు మరియు టెండరు షెడ్యూలుకు రూ. 5—10 లు ఆఫీసు వేళలందు ది. 17—3—69 నుండి 18—3—69 వరకు పొందవచ్చును. ఏ కారణము తెలుపకయే టెండర్లు నిరాకరించు అధికారము బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారు పొంది యున్నారు.

(సం). పి. సుబ్బిరెడ్డి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు ఇన్‌చార్జి., గణపవరము.

తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు తాలూకా, అన్నవరంలో వేంచేసియున్న శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానమునకు ది 1—4—1969 నుండి ది 31—3—1970 వరకు ప్రభుత్వమువారిచే ఆమోదించబడిన ఎ జి మార్కు స్వచ్ఛమైన నెయ్యి పై దేవస్థానము కొండపై సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

1 ప్రతి టెండరుదారు తన టెండరులో దేవస్థానములో చెల్లించిన రూ 1000 — రశీదు జతపరచుకోవలెను.

2 నెయ్యి పై కాలములో దేవస్థానమువద్ద తూచి అప్పచెప్పవలెను

3 తమ తమ ఇన్‌కంటాక్సు చెల్లించి నట్లున్నూ, తమ సాల్వెన్సీని 50,000 కు తక్కువ కాకుండా తెలియపరచుచూ తహసీలుదారు వద్ద నుండి తీసుకొని చూపవలెను.

4. హెచ్చు టెండరరు ముందుగా కట్టిన ధరావతు కాక, రు. 400 లు ధరావతు కట్టవలెను. సదరు సొమ్ముపై వడ్డీ యివ్వబడదు.

5. సీలు టెండర్లు ది. 20—3—69 సాయంత్రం 3 గంటల వరకూ తీసుకొనబడి అదే రోజున సాయంత్రము 4 గంటలకు టెండరుదారు సమక్షమున తెరువబడును.

6. టెండర దారు సుమారుగా నెల 1 కి 800 కె. జి. ల నుండి 1,000 కె. జి. వరకు నెయ్యి సప్లయి చేయవలసి యుండును. నెయ్యి సప్లయి చేయుటకు కె. జి. ఒకటికి రేటు టెండరులో ఉదహరించవలెను.

7 మిగిలిన విషయములు దేవస్థానం వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

Executive officer.

ప్రకటన

కలం స్నేహితులు

ప్రపంచంలోని అన్ని దేశముల స్నేహితుల (స్త్రీలు, పురుషులు) మీ పరిచయాన్ని కోరుచున్నారు. ఆడ్రసులకై రు. 2 — ఎం.ఒ.చేయండి. Modern Pen Friends Society, Old Municipal Office Road, Vijayawada-1

అమ్మకము నోటీసు

బందరు రావూనాయుడుపేట 20/14బిలో పని చేయుచున్న స్టెయిన్‌లెస్‌స్టీలు వర్క్ షాపులోని మెషినరీ, డైసు, పరికరములు వగైరా అమ్మబడును. వివరములకు:

తాడేపల్లి సీతారామారావు, 11/153 మున్సిపలు ఆఫీసు ప్రక్కరోడ్డు, బందరు

పాలిసీ పోయినది

జీవిత భీమా కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవిత భీమా కార్పోరేషన్ ఆక్టు క్రింద స్థాపితము)

డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం.

డాక్టర్ బొండా రాధాకృష్ణ, ఎం. బి. బి. ఎస్. మరియు శ్రీమతి బి. ఎల్. మాణిక్యాంబ జీవితములపై ఎల్. ఐ. సి. మచిలీపట్నం, డివిజనల్ ఆఫీసు జారీచేసిన నెం. 12946284 గల పాలసీ పోయిన కారణమున ఈ తేదీ నుండి ఒక నెల లోపుగా ఎట్టి అభ్యంతరములు మావద్ద దాఖలు కానిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

మచిలీపట్నం, 9—3—69 (సం). ఎం. రామారావు, డివిజనల్ మేనేజరు.

టెండరు నోటీసు

బెల్లంపూడి గ్రామ పంచాయతి

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేటతాలూకా బెల్లంపూడి గ్రామ పంచాయతీ తాలూకు ఈ క్రింద ఉదహరించిన పనులకు సీలు టెండరు ది. 16—3—1969 మధ్యాహ్నం 3 గం. లకు సర్పంచ్ గారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని, సదరు ఆఫీసు దగ్గర బహిరంగముగా టెండరు తీయబడును. టెండరులో పాల్గొనువారు నిర్ణీత డిపాజిట్లు మేరకు చెల్లించి పాడుకొన వలయును. టెండరు షరతులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వేలము వేయబడు వివరము :

1. బి. టి. రోడ్డు బెల్లంపూడిలోని హరిజనపేట
   ఎస్టిమేటు : రు. 5,000
   కట్టవలసిన డిపాజిట్టు పైకము : 250
2. బి. టి. రోడ్డు కర్ణంగారి వీధి నుంచి సమితి రోడ్డు వరకు
   ఎస్టిమేటు : రూ. 5,000
   కట్టవలసిన డిపాజిట్టు పైకము 250
3. బెల్లంపూడిలో చెరువు త్రవ్వుట
   ఎస్టిమేటు : రూ. 23,000
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 575
   పై పనులు అన్నియు ఎస్టిమేటు ప్రకారము చేయుటకు)

(సం). యర్రావగడ శ్రీరామమూర్తి, సర్పంచు,

టెండరు నోటీసు

సత్తెనపల్లి గ్రామ పంచాయతి

సత్తెనపల్లి పంచాయతీ ఏరియాలో పంచాయతీ కాన్సర్వెన్సీ బండ్లకు ది.1—4—69 నుండి ది. 31—3—70 వరకు మూడు ఎద్దులను సప్లయి చేయుటకున్నూ, ది. 24—3—69 తేదీ సోమవారం ఉదయం గం. 10—30 లకు సీల్డు టెండర్లు తీసుకొనబడును.

యీ పంచాయతీ వారి అధీనములో నున్న యీ దిగువ ప్రదేశములలో 1—4—69 నుండి 31—3—70 వరకు రోజువారి రుసుములు వసూలు చేసుకునే హక్కును ది 24—3—69 తేదీ సోమవారం ఉదయము గం. 11—00 లు లగాయతు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగానీ, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. వేలము షరతులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళ అందు తెలుసుకొనవచ్చును.

వేలంపాట తాలూకు వివరములు :

1. రోజువారీ కూరగాయలు, మరియు పండ్ల మార్కెట్టు
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 100
2. రోజువారీ మాంసము చేపల మార్కెట్టు
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 50
3. 1 వ వార్డులోని జంతువధశాల
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 50
4. 6 వ బ్లాకులోని జంతువధశాల
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 50
5. కంపోస్టు ఎరువు వేలం (ప్లాట్లవారిగా)
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 100
6. పాతవార్తా పత్రికలు
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 25
7. బస్సుస్టాండు, ప్రయివేటు బస్సులు ఫీజు వసూలు చేసుకునే హక్కు
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 25
8. మూడు కన్సర్వెన్సీ బండ్లకు ఎద్దులు సప్లయి చేయుట
   కట్టవలసిన డిపాజిట్టు : రూ. 100

(సం). కె పిచ్చిరెడ్డి., కార్యనిర్వహణాధికారి.

ప్రకటనలు

శ్రీకాకుళం మునిసిపాలిటి

శ్రీకాకుళం మ్యునిసిపాల్టీకి చెందిన 79 గోడౌన్సు మరియు 40 స్టాల్సు గుత్తకైన స్టాల్సు హక్కులు 1969—70 సంనకు 14—3—69 శుక్రవారము ఉదయము 11 గంటలనుండి మ్యునిసిపల్ కార్యాలయములో మ్యునిసిపల్ సెక్రటరీ గారిచే బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు మ్యునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

కె. వి. సుబ్రహ్మణ్యం, సెక్రటరీ, శ్రీకాకుళం మ్యునిసిపాల్టి

ప్రకటన

ఇందుమూలముగా ఎల్లరకూ తెలియచేయునది ఏమనగా

నేనుమువారు కె సం. ఈ. క్రిందటకంకిపాడు కాపురస్థుడు దావులూరు గోపాలకృష్ణమూర్తి గారికి, పెదఓగిరాల కాపురస్థుడు గుంటక పెదసుబ్బారెడ్డి గారి కుమారుడు స్వామిరెడ్డి గారికి కేటాయుపై జా కాంకరు ఖాళీకాగితముపైన సంతకముచేసి ఇచ్చియున్నాను. సదరు కాగితము ఇటీవల నా విరోధుల హస్తగతమగుచున్నట్లుగా తెలియుచున్నది. సదరుఖాళీకాగితమును ఎవరైనను ఏవిధముగానైనను పూర్తిచేసుకుని నాకు నష్టము కలిగించే యెడల అందులకు నేనుబాధ్యుడనుకానవియూ, అట్లుసృష్టించుకొనువారిపైన తగుచర్యలు తీసుకొనబడుననియు తెలియచేయుటమైనది.

పెదఓగిరాల, ది8—3—1969. ఇట్లు, బొమ్మారెడ్డి లక్ష్మీనరసారెడ్డి వ్రాలు.

టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటి

Roc. No. 770/69-A1-(1)

ఇందుమూలముగ తెలియచేయునదేమనగా ది 18—3—69 వ తేదీమంగళవారము సాయంత్రము 3—00 గం లవరకు తెనాలి మునిసిపల్ కౌన్సిలువారికి 1969—70 సం. నకు కావలసిన ది 4—3—69 వ తేదీగల టెండరు నోటీసులోని ఐటముల నప్లై కి గాను టెండర్లు కోరబడుచున్నవి. వలయువారు టెండర్లను దాఖలుచేయుతేదీలోపల మునిసిపల్ ట్రెజరీ లేక యుండు షెడ్యూల్డుభేరీదు యున్నూ, డిపాజిట్లు టెండరు నోటీసులో మదహరింపబడిన విధముగా చెల్లించి టెండర్లు విడివిడిగా దాఖల చేయవలయును.

ఇతరవివరములు ఆఫీసు పనిచేయువేళల యందు తెలిసికొనవచ్చును.

M. A. JABBAR, కమీషనరు.

వేలము నోటీసు

తెనాలి మునిసిపాలిటి

Roc. No. 770/69-A1-(2)

ఇందుమూలముగ తెలియజేయునదేమనగా ది 20—3—69 వ తేదీగురువారము ఉదయము 9—30 గం. నుండి అవురమైతే ఆతర్వాతతేదీలలోను తెనాలి మునిసిపల్ కౌన్సిలువారి అధీనములోగల (1) కూరగాయల మార్కెటు (2) చేపలమార్కెటు (3) జంతువధశాల మరియు మాంసముమార్కెటు 4) పెరుగుమార్కెటు (5) రోడ్డు మార్జినులలో మరియు (6) ఫ్రూట్‌మార్కెటు (పూరచెర్వు)లలో ఫీజు వసూలుచేసికొనే హక్కులను మరియు ముమస్వామినాయుడు రోడ్డులోని షాపులు గుత్తకిచ్చుటకుగాను 1969—70 సం. నకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయువేళల యందు తెలిసికొనవచ్చును.

M. A. JABBAR, కమీషనరు.

టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటి

1969—70 సం నకు ఈ క్రింద నుదహరించినవి సరఫరా చేయుటకు గాను "69—70 సం నకు గాను సరఫరా చేయుటకు టెండరు" అని పైన వ్రాయబడిన సీలువేయబడిన టెండర్లు సెక్రటరి గారిచే గాని వారిచే అధికారము పొందిన వారిచేగాని ది 24—3—69 వ తేది సాయంత్రం 3—30 గం లకు అందుకొని, ఆదినముననే సాయంత్రం 4—00 గం. లకు ఆ సమయమునకు హాజరులోవున్న టెండరుదారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరుదాని కెదురుగా నుదహరించిన మొత్తము ధరావతుతో చేర్చి పంపవలెను. టెండరు దాఖలు చేయుటకు గల సాధారణ షరతులు, ప్రత్యేక షరతులు తగు తపాలబిళ్లలు అంటించిన కవరు పంపి మునిసిపల్ ఖజానాలో రూ. 0—25 పైసలు చెల్లించి పొందవచ్చును.

1. వరి గడ్డి (ఒకటవ రకం పొలుకట్లు మరియు సన్నాలు)
   కావలసిన మొత్తం 1,250 క్వింటాల్సు
   ధరావతు రూ. 870—
2. జనపకట్ట (ఒకటవ రకం పువ్వుతో సహా)
   కావలసిన మొత్తం 240 క్వింటాల్
   ధరావతు రూ. 600—

(సం.) యస్. పి. యస్. కె. జానకిరామరాజు మ్యునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి మరియు సెక్రటరీ ఇన్‌చార్జి. మచిలీపట్నం మునిసిపాలిటి.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

ఇండియన్ రెమిడీస్, విజయవాడ 1

మావద్ద చక్కని ఆయుర్వేదౌషధములు, డా. నైషధూర్యనారాయణరావుగారివైద్యగ్రంథములు. అలోపతియ ద్రవ్యవిజ్ఞానం రు 16/-) గృహవైద్యం (రు 3/-) దొరకును పోస్టేజి అదనం. వ్రాయండి.

కావలెను

ఏజన్సీ పరము మేనేజి చేయుటకు మంచి అనుభవము, సమర్థత గలిగిన ఒక ఆఫీసు మేనేజరు కావలయును. వలయు జీతము తెల్పుచూ సదరన్ ట్రేడర్స్,3—4—659, నారాయణగూడ, హైదరాబాద్‌కు వ్రాయవలయును.

వైద్యము

నత్తియుందా ? డా. నూరత్‌కర్ 'ఆంటి స్టామర్ సెట్టు' వాడి చక్కగా మాటాడండి ఆనేకులు లాభపడ్డారు. RAMAKANT BROS. 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

తెలుగుభాషయందే హోమియోపతి వైద్యశాస్త్రము తపాలాద్వారా నేర్చుకొని డాక్టరు అవండి. వివరములు ఉచితముగ పంపబడును.

డైరెక్టరు, కర్నాటక హోమియోపతి కాలేజి, నం. 61,11 వ మెయిన్‌రోడ్డు 13వ క్రాస్ మల్లేశ్వరం, బెంగుళూరు3.

వైద్యము

డా॥ కాశీ లివర్‌క్యూర్ — పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు, అనానలకు.

డా. కాశీ మెడిసిన్ హౌస్, కాళ్ళకూరి శీతారామయ్య), గుడివాడ.

EDUCATIONAL

నెలకు రు 250 నుండి 350 గల ఉద్యోగములు చేయుటకు, ట్రెయినింగ్ ఇవ్వబడును. వివరములకు రు1 ఎం.ఒ.చేయుము. స్కాలర్‌షిప్పులు కలవు.

Central Telegraph & Telephone Training College (Recognised) Arundalpet 9th Line GUNTUR-2.

వైద్యము

బొల్లకు హోమియో (ఫోసెల్) 1930 సం. నుండి మందులవలన బాగుచేస్తున్నవారి. యస్. ఎ. కరీము అండ్ సన్స్ ఆస్పత్రి. మార్కెట్టు, విజయనగరం.

ఏజంట్లు కావలెను

రబ్బరు స్టాంపులు ఆర్డర్లు, సేకరించి పంపినచో మంచి కమిషన్ యివ్వబడును.

(శ్రీ గణపతి రబ్బరు స్టాంపు వర్క్సు, అగ్రహారం, గుడియాత్తం, ఎన్. ఎ.

కావలెను

జపాన్ ఆర్టు చీరలు, టెరిలిన్ సూటింగ్‌లు, రెడీమేడ్ దుస్తులు, శాలువలు, నైలాన్ సాక్సు, స్టైలు వగైరాలకు ఆర్డర్లు సేకరించడానికి నెలకు రు 650— లేదా మంచి కమిషన్ మీద సేల్సుమన్ కావలెను. శాంపిల్సుకు వ్రాయండి.

SWASTIKA. (APV-55) Box 1564, Delhi.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests Prospectus free.

Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

ఇండియా ఫ్రాన్సులమధ్య విభిన్న రంగాలలో సహకారం

ఉభయదేశాలమధ్య ఢిల్లీ చర్చలలో అంగీకారం

న్యూ ఢిల్లీ, మార్చి 8: ఇండియా, ఫ్రాన్సుల మధ్య విభిన్న రంగాలలో సహకారాన్ని విస్తృతం చేయవచ్చుననే అంగీకారంతో ఉభయ దేశాలమధ్య సంప్రతింపులు నిన్న ఇక్కడ ముగిసినవి.

సమావేశానంతరం గత రాత్రి వెలువడిన సంయుక్త ప్రకటనలో పెక్కు అంతర్జాతీయ సమస్యలపై రెండు దేశాలకు గణనీయమైన ఏకాభిప్రాయం లుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

అయితే సమావేశంలో చర్చించిన అంతర్జాతీయ సమస్య లేమిటో ఈ ప్రకటనలో తెలుపలేదుగాని పశ్చిమాసియా, వియత్నాంలపై ఉభయ దేశాలు పరస్పరాభిప్రాయాలను వ్యక్తం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఈసారి సమావేశం పారిస్‌లో జరుగుతుంది. సమావేశం తేదీని ఉభయదేశాలు పరస్పరం తర్వాత నిర్ణయిస్తారు.

నిన్నటి ముగింపు సమావేశం అంతర్జాతీయ సమస్యలు, సాంస్కృతిక సంబంధాలు, సాంకేతిక సహకారానికి సంబంధించినట్లు తెలుస్తున్నది.

రాజ్యసభలో ప్రైవేట్ సంభాషణల ప్రసక్తి

న్యూఢిల్లీ, మార్చి 8: కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా నిన్న రాజ్యసభలో గడచిన హోంమంత్రి శ్రీ చవన్‌తనతో ఏదో ఇష్టాగోష్ఠిగా సాగిన ప్రైవేట్ సంభాషణల సమాచారాన్ని వెల్లడించారు.

మధ్యంతర ఎన్నికల సమయంలో తాను హోం మంత్రిని బెనారస్ విమానాశ్రయంలో కలుసు కున్నానని, శ్రీ చవన్ అపుడు ఎంతో ఉల్లాసంగా తనను ప్రముఖులగదిలోకితోడ్కొనివెళ్ళి, కాఫీ ఇచ్చి "భూపేష్! ఈ సారిబెంగాల్‌లో మేము మిమ్మలి ఓడిస్తున్నాము" అన్నారని శ్రీ గుప్తా చెప్పారు.

కాంగ్రెస్ తిరిగి అధికారానికి వస్తుందనే ఆశతోనే కేంద్రం శ్రీ ధర్మవీర్‌ను బెంగాల్ గవర్నర్‌గా వుంచినదనడానికి శ్రీ గుప్తా ఈసంగతి గుర్తు చేశారు.

అయితే సభాధ్యక్షుడు శ్రీ వి.వి. గిరి వెంటనే "స్నేహితుల మధ్య ప్రైవేటు సంభాషణ లనుఇక్కడ ప్రస్తావించడం మంచిదికాదు. అందులో ప్రమాదంవుంది. నేను నాగదిలో అనేక మందితో ఎన్నో సంగతులు మాట్లాడుతుంటాను" అన్నారు.

తర్వాత శ్రీ చవన్, శ్రీగుప్తాను చూచి నవ్వుతూ "అంటే మా పార్టీ ఓడిపోతుందని చెప్పమంటారా?" అన్నారు.

తాను ఎన్నికల ప్రచారంలో హోంమంత్రిగా గాక, కాంగ్రెస్‌వ్యక్తిగా పాల్గొన్నానని, ఆసంభాషణ కేవలం స్నేహితుల మధ్య సంభాషణ మాత్రమేనని శ్రీ గుప్తా అన్నారు.

నామినేషన్ పద్ధతికి స్వసిచెప్పే బిల్లుకు లోక్‌సభ తిరస్కృతి

న్యూ ఢిల్లీ, మార్చి 8: రాష్ట్ర శాసన మండలికి రాజ్యసభకు సభ్యులను నామినేట్ చేసే గవర్నర్ల, రాష్ట్రపతి అధికారాన్ని తొలగిస్తూ, రాజ్యాంగాన్ని సవరించాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ సి. సి. దేశాయ్ ప్రతిపాదించిన సవరణబిల్లును లోక్‌సభ నిన్నతిరస్కరించింది.

సాహిత్యం, లలితకళలు, సాంఘిక, విజ్ఞాన శాస్త్ర రంగాలలో నిష్ణాతులయినవారిని నామినేట్ చేయడం ఈ పద్ధతియొక్క ఆశయం. కాని పాలకపక్షం ఈ అధికారాన్ని తన స్వార్థానికి ఉపయోగించు కుంటున్నదని శ్రీ సి. సి. దేశాయ్ ఆరోపించారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

న్యూ ఢిల్లీ, మార్చి 8: మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై నిర్ణయాన్ని ఆశించినదానికి భిన్నంగా కాంగ్రెస్ కార్యవర్గం నిన్న వాయిదా వేసింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిన్న సమావేశమై ఈవివాదాన్ని క్లుప్తంగా మాత్రమే చర్చించినది.

చవన్‌తో ధర్మవీర చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 7: పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర నిన్న కేంద్ర హోం మంత్రి శ్రీ చవన్‌ను కలిసికొని సంభాషణలు జరిపారు.

ఫ్రాన్సు ద్రవ్య విపణిలో సంక్షోభం

పారిస్, మార్చి 8: ఫ్రాన్సులో పారిశ్రామిక సంక్షోభంతోపాటు, ప్రజ్వోల్బణ ఫలితంగా ఫ్రాంకువిలువ దెబ్బతినే ప్రమాదం తిరిగి ఏర్పడినందున యూరోపు అంతటా బంగారం ధర విపరీతంగా పెరిగి పోయింది.

వెంటనే ఫ్రాంకువిలువ పడిపోగలదని ఎవరూ అంచనా వేయడంలేదుకాని కరెన్సీబదులు బంగారం రూపంలోసొమ్ము దాచుకోవాలనే తాపత్రయం పెరిగింది.

అవున్సు బంగారంరేటు 48.37 డాలర్లు. 1948 తరువాత ఇంత ఎక్కువగా బంగారం ధర పెరగడం ఇదే మొదటిసారి.

ఒక వేపు వేతనాలు హెచ్చింపు కొరకు ఫ్రెంచి కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వంతో సంప్రతింపులు సాగిస్తూనే మంగళవారంనాడు దేశ వ్యాప్తంగా సమ్మె జరపాలని పిలుపు నిచ్చారు. ఆరోజే రాజ్యాంగ సంస్కరణలపై రెఫరెండం గురించి ఫ్రెంచి పౌరులను ఉద్దేశించి డిగోల్ ప్రసంగించనున్నారు.

గుంటూరులో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల నిరాహారదీక్ష

గుంటూరు, మార్చి 8: తరుచు చేస్తున్న బదిలీలు, జీతాల చెల్లింపులో జాప్యం, రిటైరైన ఉపాధ్యాయులకు పి. ఎఫ్. చెల్లించడంలో జాప్యం, సకాలంలో ప్రయివేటు మేనేజిమెంటులకు గ్రాంటులు ఇవ్వకపోవడం మొదలగు విషయాలపై నిరసన తెలియజేస్తూ ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల దళం ఒకటి నేడు కలక్టరేటు ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించింది. ఇది రెండు రోజులపాటు జరుగుతుంది.

కాకినాడలో 50 మంది రిలే నిరాహారదీక్ష

కాకినాడ, మార్చి 8: ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయుల యూనియన్ కార్యవర్గ నిర్ణయానుసారం తమ కోరికల సాధనకై జిల్లాసంఘం కార్యదర్శి శ్రీ ఎం. నరసింహస్వామి, మరో 49 మంది ఉపాధ్యాయులు 24 గంటల రిలే నిరాహార దీక్షలను నిన్న ఉదయం గం. 9లకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రారంభించారు. వీరిలో 7గురు ఉపాధ్యాయినులువున్నారు. నేడు కూడా మరో జట్టు ఈ దీక్షలు జరుపుతారు.

1967 జనవరిలో 55 సంవత్సరాల వయస్సు వచ్చి పదవీ విరమణ చేసిన వారిని హైకోర్టు నిర్ణయం ప్రకారం తిరిగి ఉద్యోగంలో నియమించక పోవడం, తరుచు బదిలీలు జరపడం, సర్వీసు నిబంధనలు నిర్ణయించ డంలో జాప్యంలపట్ల నిరసన సూచకంగా ఈ రిలే నిరాహారదీక్షలు జరుపుతున్నారు. (మ.వి)

బందరు నిరాహారదీక్ష

మచిలీపట్టణం, మార్చి 8: కృష్ణాజిల్లా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సంఘం నిన్న ఉదయంనుండి కలెక్టరు కార్యాలయం వద్ద రెన్నాళ్ళు జట్టువారీనిరాహారదీక్షను ప్రారంభించింది.

నిన్నటి జట్టు 30 మందికి కార్యదర్శి శ్రీ దాసరి సామ్యుయేల్ నాయకత్వం వహించారు. నేడు నిరాహారదీక్షను జరిపిన రెండవ జట్టు 25 మందికి అధ్యక్షుడు శ్రీ కొండపాటి డేవిడ్ నాయకత్వం వహించారు.

మార్చి 10 వ తేదీన ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులను కలుసుకొని, వారి సమస్యలను చర్చించగలనని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి తెలియజేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల అభివృద్ధికి వ్యయం

ప్రణాళికలలో కేటాయింపుల వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 : గడచిన మూడు ప్రణాళికలలో అనగా 1956 నుంచి 1969 వరకు ప్రణాళికల మొత్తం పెట్టుబడి రు. 773.92 కోట్లలోను ఆంధ్రప్రాంతానికి కేటాయించిన మొత్తం రు. 460.33 కోట్లు కాగా, తెలంగాణా ప్రాంతానికి కేటాయించిన మొత్తం రు 313.59 కోట్లు. అనగా, ఆంధ్ర ప్రాంతానికి మొత్తం పెట్టుబడిలో 59.5 శాతం, తెలంగాణా ప్రాంతానికి 40.5 శాతం కేటాయించినట్లు ప్రభుత్వ పత్రికా ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది.

1966—69 సంవత్సరాల సాలుసరి ప్రణాళికల్లోనూ, ఆంధ్రకు కేటాయించిన పెట్టుబడి మొత్తం రు. 130.33 కోట్లు కాగా, తెలంగాణాకు కేటాయించినపెట్టుబడి మొత్తం రు. 102.57 కోట్లు. పదమూడేండ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో ఉభయ ప్రాంతాలనాయకులూ తెలంగాణా రక్షణల విషయంలో ఒక పెద్దమనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఉభయ ప్రాంతాలలో ఖర్చు మొత్తాల పంపిణీలకు సంబంధించి, రాష్ట్ర వనరుల పరిమితి మేరకు ఖర్చుల కేటాయింపు బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి శాసనసభకు అప్పగించడానికి ఈ ఒప్పందంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, కేంద్ర, సాధారణ పరిపాలన పద్దుల క్రింద కొత్త రాష్ట్రం వ్యయాన్ని ఉభయ ప్రాంతాలూ నైష్పత్తికంగా భరించాలని, తెలంగాణా ఆదాయంలో మిగులు మొత్తాన్ని తెలంగాణా అభివృద్ధికై ప్రత్యేకంగా అట్టేపెట్టి, ఖర్చు చేయాలని, ఈ ఒప్పందంలోని షెరతులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటు కేటాయింపులు చేయవచ్చునని, ఒప్పందంలో అంగీకరించ బడినది. దీనికి అనుగుణంగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఖర్చు మొత్తాల నిష్పత్తి 2:1 గా, రెండు, మూడు ప్రణాళికల్లోనూ, తరువాత సాలుసరి ప్రణాళికల్లోనూ, అమలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇవి :

రెండవ ప్రణాళిక

రెండవ ప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకుగాను ఆంధ్రలో ఖర్చుచేసినమొత్తం రు. 1137.48 లక్షలు. తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేసిన మొత్తం రు. 642.43 లక్షలు. సహకార రంగం, సామాజిక అభివృద్ధి కార్యక్రమం క్రింద ఆంధ్ర ప్రాంతానికి ఖర్చు రు. 1284.71 లక్షలు. తెలంగాణా ప్రాంతానికి ఖర్చు రు. 672.01 లక్షలు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి కార్యక్రమాల క్రింద మొత్తం ఖర్చు రు. 9596.33 లక్షల్లో ఆంధ్రవాటా రు. 6533.75 లక్షలు కాగా తెలంగాణావాటా రు. 3012.58 లక్షలు.

పరిశ్రమలు, గనులు రంగంలో ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు రు. 657.92 లక్షలు. తెలంగాణా ప్రాంతంలో ఖర్చు రు. 357.23 లక్షలు. రవాణా, కమ్యూనికేషన్లు: ఆంధ్రలో ఖర్చు రు. 632.97 లక్షలు. తెలంగాణాలో ఖర్చు రు. 319.49 లక్షలు. సాంఘిక సంక్షేమ రంగంలో ఆంధ్రలో ఖర్చు రు. 2099.28 లక్షలు. తెలంగాణాకు రు. 1206.01 లక్షలు. ద్వితీయ ప్రణాళిక మొత్తం ఖర్చు రు. 18860.30 లక్షలలో ఆంధ్రప్రాంతం వాటా రు. 12418.18 లక్షలు కాగా, తెలంగాణా వాటా రు. 6442.02 లక్షలు.

మూడవ ప్రణాళిక

తృతీయ ప్రణాళికలో మొత్తం వ్యయం రు. 35241.60లక్షలలో తెలంగాణా వాటా రు. 14660.15 లక్షలు కాగా, ఆంధ్ర వాటా రు. 20581.45 లక్షలు.

మీ శరీర-ఉత్తేజమునకు ఉల్లాసమునకు ఖుషూత్-
ద్రాక్షాసవ
బలవర్ధక టానిక్
SAN
ఫార్మా లేబొరేటరీ బద్వేల్ (AP)

పండిత డి. గోపాలాచార్యులవారి
బాల పాళ
బిడ్డలకు రుచికరమైన టానిక్కు
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు

వాయిదాలలో ట్రాన్సిస్టరు
బినాకా — 69 నంబరు 1 ట్రాన్సిస్టర్ పరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు ధర రు. 165 నెలసరి రు. 10—వాయిదాలలో ప్రతి తాలూకా గ్రామానికీ సప్లయి చేస్తాము.

TA-TA SALES, Kolhapur Road, Delhi-7.

హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇచ్చుచున్నాము. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంట 'బి' రిజిస్ట్రేషన్‌కు తయారగుటకు వీలు ఉపయోగకరము. మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి, 6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

గ్రామపంచాయతీ కార్యాలయం చిన్నతిప్ప సముద్రము

ఆర్. ఓ. సి. నెం. /69,

ప్రకటన

చిత్తూరుజిల్లా, మదనపల్లె తాలూకా చిన్నతిప్ప సముద్రము గ్రామ పంచాయతీ రిజిస్టరు కాంట్రాక్టు దారులనుండి 15—3—69వ తేదీ సాయంత్రము 3—30గంటల వరకు క్రిందచూపబడిన పనులకు సీలువేసిన టెండరులు చిన్న తిప్ప సముద్రము పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే గానీ, వారి అనుమతి పొందినవారిచేగానీ, తీసుకొనబడి, అదే దినము సాయంత్రము 4—30గంటలకు హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. మిగత విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	పని వివరము	ఎస్టిమేటు మొత్తము రు.	ధరావతు కట్ట వలసిన రు.
1.	చిన్న తిప్ప సముద్రము— మట్లవారిపల్లె రోడ్డు నుండి వంకపడ్డిపల్లె అప్రోచ్చిరోడ్డు	3700—	185—
2.	దుబ్బిగానిపల్లె వీధులు రిపేరు	1200—	60—
3.	పశువుల ఆసుపత్రి రిపేరి	1000—	50—
4.	దుబ్బిగానిపల్లె రోడ్డులో కాల్వలు కట్టుట	2100—	105—
5.	గొల్లపల్లె మిట్టలో మురుగుకాల్వలు కట్టుట	2400—	120—
6.	పాగాకులవారి హరిమందిరమునుండి హరిజన వాడ రోడ్డు వరకు మురుగు కాల్వ కట్టించుట	2600—	130—

ఎస్. బి. :—పై పనులు పనిచేయునట్లు వుత్తర్వు ఇచ్చినప్పటినుండి 3 మాసములలో పని పూర్తిచేయవలసి యుండును. లేనంతట డిపాజిట్టు పంచాయతీకి జప్తు కట్టు కొని పనులను కంట్రాక్టరుల పేరునుండి కమ్మీ చేయబడి వేరే టెండరులు పిలువబడును.

(సం.) సి. నరసింహారెడ్డి, కార్యనిర్వహణాధికారి గ్రామ పంచాయతీ, చిన్న తిప్పసముద్రము

డివిజనల్ ఫారెస్టు ఆఫీసు హున్నూర్ డివిజన్, హున్నూరు.

నోటిఫికేషన్

ఇందుమూలమున ప్రజలకు తెలియపరచున దేమనగా, ఈడివిజను క్రింద దిగువ చూపిన వివిధ డిపోలలోని వివిధ రకముల కలప ఆ యా మొత్తములలో బహిరంగ వేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుచేగాని, ఆయనవల్ల అధికారము పొందిన ఏయితర ఆఫీసరుచేగాని అమ్మకము జరుగును.

షెడ్యూలు

క్ర. సం.	డిపో ప్రదేశం	అమ్మకం తేది వేళ	అమ్మకమునకు ఉంచిన పరిమాణము	
1.	2	3	4	
1.	గవర్నమెంటు టింబరుడిపో, హున్నూరు	20—3—69 నుండి 23—3—69 (నాన్ షిప్‌మెంట్) ఉ. 10 గం. నుంచి సా. 5 గం. ప్రతి రోజు	టేకు : 200 ఎం 3 / " 10 ఎం 3 / టేకు 1000 " / మారి 350 " / నంది 250 " / రొన్నె 15 " / అడవి కొయ్య 100 " / టేకు స్తంభములు 70	
2.	గవర్నమెంట్ టింబరు డిపో, కల్‌కెట్టా	24—3—69 నుంచి 27—3—69	టేకు 100 ఎం / టేకు 300 ఎం / హొన్నె 300 ఎం / మారి 100 ఎం / నంది 100 ఎం / అడవి కొయ్య 100 ఎం	
3.	పులిగోడె టింబరు డిపో (తితిమాతి రేంజి)	28—3—69	అన్నిరకముల కలప 150 ఎం	
4.	కొరంగెరె టింబర్‌డిపో (కల్‌హళ్లా రేంజి)	31—3—69	అన్నిరకముల కలప 150 ఎం	
5.	ముర్కాల్ సామిల్స్ డిపో (ముర్కాల్)	1—4—69	రంపం పట్టిన అన్ని రకముల పైవాటు నెస్టు 250 లాట్లు 800	

ఎ. అమ్మకం ఒక్కొక్క రోజు ఉ. 10 గం. కు ప్రారంభ మగును

బి. పరిమాణములు హెచ్చుతగ్గులుగా ఉండును

1. షరతులు, రూల్సు వివరములు మామూలుగా ఉండును. వాటిని దరఖాస్తుమీద డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు హున్నూరు డివిజన్ హున్నూరు నుంచి, పొందవచ్చును

2. లోగడ అమ్మకములోని డిఫాల్టర్లు అమ్మకములో పాల్గొనుటకు వీలులేదు.

3. డిఫాల్టరుల కలప తిరిగి అమ్మకం జరుగును

4. అమ్మకంలో మొదటిసారి పాల్గొనువారు తాము ఎవరి జూరిస్‌డిక్షనులో మామూలుగా నివసిస్తున్నారో లేదా ఆస్తి కలిగి వున్నారో, సదరు నోటిఫైడ్ ఏరియా తాలూకా తహశీలుదారు, చేర్మన్, విలేజి పంచాయత్, ప్రెసిడెంట్ తాలూకా బోర్డు మునిసిపాలిటి నుంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టును పొంది అమ్మకం జరిపే ఆఫీసరుకు చూపించవలెను

5. ఇతరుల తరపున పాట పెట్టదలచినవారు లీగల్ పవర్ ఆఫ్ అటార్నీ అమ్మకం జరిపే ఆఫీసరు వద్ద డిపాజిటు చేయవలెను.

6. ఒక్కొక్క డిపోకు విడివిడిగా రు. 500 ధరావతుసొమ్ము చెల్లించవలెను.

7. పాట మొత్తంలోకి నంతు సొమ్ము పూర్తి సేల్సుటాక్సు, అమ్మకం పూర్తి అయిన తరువాత వెంటనే చెల్లించ వలెను. లేనియెడల వారుకొన్న లాటుల అన్ని క్లెయిములను కోల్పోవుదురు. వారి రిస్కుమీద కలప తిరిగి అమ్మకమునకు పెట్టడమగును.

(సం) సయ్యద్ హుస్సేన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు. హున్నూరు డివిజన్ హున్నూరు.

ఆంధ్రప్రభ కళాసాహిత్య విజ్ఞానవేదిక

పావన పెన్నానదీతీరాన ప్రసిద్ధ దేవాలయాలు

శ్రీ మారేమండ రామారావు

నెల్లూరునగరం పెన్నానది దక్షిణతీరాన ఉన్నది. ఈ నగరానికిపూర్వం విక్రమసింహపురం అనీ,సింహపురం అనీ పేర్లు ఉండేవి. ఆ రోజులలో ఇది పాకనాడు, ముండనాడు, తొండమండలం అనే మూడు విభాగముల క్రిందలిలో ఉండేది. చోళరాజుల కాలంలో ఇది జయంగొండచోళమండలములోని, చేది కులమాణిక్యవలనాడులోని పడనాడులో చేరి ఉండేది. ఈ నగరంలో రంగనాయకస్వామి ఆలయమూ,మూలస్థానేశ్వరాలయమూ కలవు.

రంగనాయకుల ఆలయం పెన్న ఒడ్డున రంగనాయకులపేటలో ఉన్నది. ఈ ఆలయం ఒక దిబ్బమీద ఉన్నది. ఈ దిబ్బకు తల్పగిరి అనీ ఆలయంలోని దేవుడికి తలశయనప్పెరుమాళ్ అనీ, పళ్లికొండనాథుడనీ అనే పేర్లు శాసనములలో కనిపిస్తాయి. దీనిలో 20కి పైగా శాసనములు కలవు. ఇవి చోళ, పాండ్య,తెలుగు చోడ రాజ వంశములకు సంబంధించినవి. ఈ శాసనములనుబట్టి ఈ ఆలయము క్రీ. శ. 1000 ప్రాంతపుది అనిపొందింప వచ్చును. ఈ ఆలయం సాంప్రదాయంలో నిర్మించబడినది.

ఈ గుడి పెన్న ఒడ్డున ఒక ప్రాకారం లోపలి-ఆవరణలో ఉన్నది. దీనికి తూర్పున ఒకటి, పడమట ఒకటి రెండు గోపురద్వారములు కలవు. ఆలయం తూర్పు ముఖంగా ఉన్నది. ఆవరణ పడమటి గోడ లోపలివైపున కొన్ని చిన్న కట్టడములు ఉన్నవి. వీటిలో పాకశాలా, ఒక మండపమూ, అద్దాలమంటపమూ, రంగనాయకి గుడి ముఖ్యములు. ఆవరణ ఉత్తరపుగోడకి దగ్గరగా ఒక విశాలమైన మంటపం ఉన్నది. దీనివెనుక ఆండాళ్ ఆలయం ఉన్నది. ఈ ఉత్తరపు గోడను ఆని వాహన శాల, ఆళ్వారుల గుడి ఉన్నవి.



రంగనాయకాలయ గోపురం, మూలస్థానేశ్వరాలయ గోపురం

ఈ ఆవరణ మధ్యని మరి ఒక ఆవరణ కలదు. ఈ రెండవ ఆవరణంపైన కప్పు ఉన్నది. ఈ రెండవ ఆవరణలో పడమట మంచి తూర్పుగా గరుడాళ్వారు గుడి, వైకుంఠ ద్వారమూ, మహామంటపమూ,ముఖమంటపమూ, దానికి మూడువైపులా ప్రదక్షిణమూ, ఈ ప్రదక్షిణం మధ్య రంగనాయకులు గుడి ఉన్నవి. ఈ మంటపముల లోనూ, ప్రదక్షిణములోనూ ఉన్నస్తంభములన్నీ చోళశైలిలో ఉన్నవి. గర్భగృహం గోడల మీదా కుడ్య స్తంభములూ కోష్ఠములూ కలవు. దీనిపైన గల విమానం వెడల్పుగా ఉన్న ఆయతాస్య విమానం. లోపల శయనమూర్తి ఉండుట వలన దీనిని ఈ విధంగా నిర్మించారు. గర్భగృహంలో పడమటగాఉన్న పెన్నానది ముఖంగా, సుధ అనేమున్నంతో మలచబడి, శేషతల్పశాయి అయిన రంగనాయక స్వామి విగ్రహం ఉన్నది.

మూలస్థానేశ్వరాలయం

ఈ శివాలయం నెల్లూరులో మూలపేటలో ఉన్నది. దీనికి తూర్పున ఒకేఒక గోపుర ద్వారంగల ప్రాకారం ఉన్నది. ప్రాకారం మధ్య విశాలమైన ఆవరణకలదు. ప్రాకారపు తూర్పు గోడను ఆని వీరభద్రుడి గుడి, సహస్ర లింగముల గుడి, ఒక మంటపమూ ,అనేక విగ్రహములున్న మరి ఒక మంటపమూ ఉన్నవి. ఈ ఆవరణమధ్య మూలస్థానేశ్వరాలయమూ, భువనేశ్వరి ఆలయమూ కలవు. ఇవన్నీ చోళులకాలపు నిర్మాణములే.

ఆవరణ మధ్య మరి ఒక చిన్న ప్రాకారం లోపల మూలస్థానేశ్వరాలయం ఉన్నది. ఈ ఆవరణకున్నూ పైన కప్పు ఉన్నది. ఈ శివాలయంలో ఒక వసారా, దానివెనుక ముఖ మంటపమూ, దానిని ఆని మూడు వైపులా ప్రదక్షిణమూ కలవు. ప్రదక్షిణం మధ్య గర్భగృహమూ, అంతరాళమూఉన్నవి. వసారా ముందు నంది మండపమూ, ధ్వజ స్తంభమూ ఉన్నవి. వీటిలోని స్తంభములున్నూ చోళ శైలికి చెందినవే. గర్భగృహం గోడల వెలుపలివైపు కుడ్య స్తంభములూ, శాలాకోష్ఠములూ అనేక అలంకారములు ఉన్నవి. ఈ కోష్ఠములలో బ్రహ్మ, విష్ణు, దక్షిణామూర్తుల విగ్రహములు కలవు. అంతరాళం గోడల వెలుపలి వైపు కల కోష్ఠములలో దుర్గా, గణపతి విగ్రహములు ఉన్నవి. గర్భ గృహం మీద ఏకతల వేసర విమానం ఉన్నది.

శివాలయానికి ఉత్తరంగా దేవీఆలయమున్నది. దీని చుట్టూ కూడా పైన కప్పుగల ఉపాకారం కలదు. లోపల ముఖ మంటపమూ, ప్రదక్షిణమూ, అంతరాళమూ, గర్భగృహమూ కలవు. గర్భగృహంపైన వేదులుపైన ఆయతాశ్రవిమానం ఉన్నది. లోపల దేవి విగ్రహం ఉన్నది.

నా కవితా లక్ష్యము

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

నమస్కారము రాయప్రోలు సుబ్బారావు గారూ !

"పద్యాలు మీకావ్యాలు చదువుతున్నాము గానివానిలో మీ యుద్దేశమేమిటో తెలియజెయ్యండి." అని నన్నొకసారి బెజవాడ స్టేషనులో నాక సారస్వతీ ప్రియుడడిగినాడు. నా కవిత్వాన్ని గురించి నేనే చెప్పుకొనవలసిన పరిస్థితి ఏర్పడింది.

"మామిడి కొమ్మ మీద
కలమంత్ర పరాయణుడైన కోకిల
స్వామికి మ్రొక్కి
యీ యభినవ ధ్వని ధారణ కుద్యమించితిన్"

"కోమల గౌతమీ రుచులకున్
కదళీఫల పాక సిద్ధికిన్
లేములు దీర్చుమా తెనుగు
లేత ముదుళ్ళు వెలారు వేడుకన్"

మామిడి కొమ్మ మీద కోకిలస్వామి అంటే నా దృష్టిలో వాల్మీకి మహాముని. ఆదికవి కాబట్టి నమస్కరించాను అనుకొంటారు. ఈనా అభినవ స్వరకల్పనకు వాల్మీకి రామాయణమే సహకరించినది. నాకు చిత్రం వేస్తుంది. కొంతమంది నాయెదుటనే నన్ను ఏదో అన్నట్లుగా బల్కుతారు. నేనే అది నవంగా నవకాలంలో కవిత్వోద్యమాన్ని ఏర్పరిచినాననినాకా విషయంలో అహంకారముందని మీరంటారు గదూ. నాకే అహంకారములేదు. ఈవిధంగా నన్నాను.

"పూర్వలక్షణములు దిద్దు బుద్ధిలేదు
అతి నవీనముల్ శాసించు నహముగాదు
నవ్యకావ్య దృష్టిని చూపినాడనంతె
కలదుగాదె "అనుక్తంబు" (గణనమందు"

నేను కొంతవరకే చెప్పాను. నేను చెప్పనివి చాల ఉండవచ్చు. "అనుక్తమన్యతో గ్రాహ్యం" అన్నట్లుగా నా గ్రంథాలు చూచి తెలిసికొనండి నానాటలబట్టి గ్రహించండి.

నేను కూడ మొదట్లో నా అన్నారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారితో కలసి అవధానాలు చేశాను. లోకంకూడా మెచ్చుకుండనే అనుకొంటాను. ఒకనాడు బుచ్చిరెడ్డిపాలెంలో నేను తలంటి పోయించుకుంటున్నాను. కళ్ళల్లో పాలచుక్కలు వేయించుకున్నాను. తెల్లని దృష్టులు పాలధారలుగా వచ్చి నా కనులలోని పయోధారలతో కలసిపోయినది. నాకపుడు నా గురుదేవుల శాంతినికేతనము గుర్తుకొచ్చినది. గురుదేవుల సేవాలు "మీ— తెలుగు పలుకులలో చాలవిశేషమున్నది" అని అవధానాలతో ఏదో సాగిపోవుటకంటె గురుదేవులమాటలు పాలపొంగులుగ ఉబుకునప్పటికి తెనుగులోని లేతప్పదులులను పెల్లార్పవలయునని వేడుక కల్గింది. అందుకనే తెలుగు నాడులో లలిత పదాలముగా ప్రసరించిన శబ్దములను ఉపాసించవలయు ననుకొన్నాను.

"మూడుకోట్ల జీవత్కంఠముల నహర్నిశలు ప్రతిధ్వనించుచు ఈ విశాల సుందరాంధ్ర భూనభోంతర పరివ్యాప్తమౌనని అమృత శబ్దాంతరము వాక్శయంత్రు"
"నన్నయాక్షర రమ్య ప్రసన్న ఫణితి సోమయాజి అర్థాన్నుక్త సువిశతోక్తి"

పాదివి పోషించ వలయు ననుకొన్నాను. వైదేశికుల పరిపాలనలో దేశానికి భవదారిద్ర్యం పట్టింది. అందరు భావదాన్యశైనారు. తను విషయములను నేమియు నాదరించుటలేదు. ఇటువంటి భావదాస్యం పట్టితే లోకం పదితరాలు నశించుతుంది. నాలోకం బాగుపడాలి. నేను ఏదైనా యత్నం చేయాలి. అందువలననే "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అనే చోదన నాలో ప్రస్ఫుతిరిగింది. "జల్లికం కెపరమాప్రుతము లేద"ను విశయం పెట్టుకొని నాదేశ ప్రజలను మేల్కొలపటానికి నాలోని చేతన మేల్కొనింది. అచేతన నాకు వేదని నిచ్చింది. అందుకోసం నా ఆంధ్రజాతికోసం, నాజాతిని ఉత్తేజింప చేయటానికి ఒక భావోద్యమము అనుసరించాను. అది నా గురువుల చరణ సేవావలను.

ఒకటిమాత్రం గుర్తు పెట్టుకుంటాను నేను శాంతినికేతనమునకు వెళ్ళకపూర్వమే నా హృదయంలోఅమృతవర్షంకురిపించుకొన్నాను. నా హృదయక్షేత్రం మొలకెత్తింది. గురుదేవుల సన్నిధిలో పండించుకొన్నాననిమీకు తెలుసు.

శ్రీలు పొంగిన జీవగడ్డయు
పాలు వారిన భాగ్యసీమయు
వ్రాలినది ఈ భరతఖండము
భక్తి పాడర తమ్ముడా!
నవరసమ్ములు నాట్యమాడగ
చివురు పలుకులు చెవులవిందుగ
కవితలల్లిన కాంత హృదయుల
గారవింపవె చెల్లెలా!
దేశ గర్వము దీప్తి చెందగ
దేశ చరితము తేజరిల్లగ
దేశ మరసిన ధీరపురుషుల
తెలిసిపాడర తమ్ముడా!

నేను ఎంత ఏది చెప్పినా తెలుగు దేశానికి దీపితను చేకూర్చాలి అనుకొన్నాను. మధ్యమధ్యలో ఇతరుల పెత్తనాలువచ్చి తెలుగు దీపదనాన్ని కషాయితంచేస్తే ఆ చేదు కట్ట లేక ఏదో అంటానేగాని నా కెవరిమీదా అనాదరం లేదు.. మన సంగీతాన్ని గురించి చెప్పినప్పుడు ఇంకా ఇటువంటి విషయాలు చెప్పినప్పుడు ఎవర్నో ఏమో అన్నానని మీరను కొనిప్రమాదములు చేయవద్దు. సత్య ప్రియములు రెండు మానవునకు ప్రేమాధ్యయన (పతి-పాదక మాత్రములుగా నుండాలని అనుకొన్నాను. అందుకొరకే జగమంతను ప్రేమించాలి అని, అణువు అణువులోను సర్వమంగళ ప్రేమ లక్ష్మి ఉన్నదనిభావించాను. రాగముక్తుడయిన నిర్గుణ తాత్త్వికులు చెప్పేదినాకురుచించదు. సగుణుడైనకవి రాగ రక్తుడు. ప్రపంచంలో అంతటా సౌందర్యమే భావిస్తాడు. దానినే అందించుతాడు.

కందెందో నిత్యసుందర
లలితాలంబన మనంతలావణ్యమును
జ్వాల హస్తమొకటి తన్నం
గళాభినయ రూపణంబె కావ్యకళనహా

సచ్చిదానంద కల్యాణ వదనమైన యీ మనోహర జగత్తులోనికి వచ్చి ప్రేమరసప్రసారము గుర్తించాలని ఉద్ఘోషించారు. ఈ దృష్టితోనే ఉపాసించాను. నా ఉపాస్యదేవి అనంత లావణ్య సముజ్జ్వలహస్తము అభయ హస్తముగా వరద హస్తముగా సాక్షాత్కరింప జేసింది. నాకు జగమంతాల విధంగానే కల్పించింది. నాపై అభిమానం కలవారు నన్ను ఋషి అన్నారు. నేను కావ్య ఋషిని కాగలనా మిత్రుల అభిమానమును కాదన గలనా ?

ఒకసారి నైజాము రాజ్యంలో సర్ అక్బరు హైదరీతో మాట్లాడుచు

ఆనంద భానుమతీ విభా
ధానంది పదార్థ ఫలరసాలసకాలా
మానవతి బ్రహ్మనటిని
జ్ఞానోత్థన్య స్తనవతిసాహితియోసహా

అనేనాహాదురీ దర్శనంలోని భావాన్ని వ్యాఖ్యానిస్తు ఆనందాద్వ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే అని ఉపనిషత్ తత్వాన్ని అనుగతంగా సమన్వయిస్తు పలికాను. అక్బరు హైదరీఆనంద పులకితుడయినాడు. నాగురుదేవులు కూడ ఉపనిషత్తులలోనితత్వాన్ని తన సాటి లోకంలో సమన్వయించు కుంటూ విశ్వమునకు ఉపదేశంగా ఇచ్చారు. నేనుకూడ ఉపనిషద్వీధుల సంచారములో దర్శించిన విశేషాలనే అందించాను. ఈ అభిప్రాయంతో చూస్తే లోకంలో మనము సౌందర్యమునే చూడగలము. మన ప్రక్కనున్న వాళ్ళను మనము తొలగించి వేస్తామా? పోషిస్తామా? వారిలో దాగియున్న పరిమళాన్ని మాధుర్యాన్ని అందుకోవాలని నేను 'కష్టకమల'లో సందేశించాను.

ఒక్కటి మాత్రం నిజం. నేను శృంగారం ఒక్కటేరసం అనుకొంటాను. విరక్తి మాచించే శాంతమనేది నా మనసుకు బట్టలేదు. జగమంతా సుందరమే. రసభోజనైన భోజమహారాజు శృంగారం ఒక్కటే రసమన్నారు. అంతదాక ఎందుకు? మన తెలుగు కోలాచల మల్లినాథసూరి కుమారుడు. కుమారస్వామి సోమపీఠి ఈ విధంగా అన్నాడు. యస్మాయిభావరతిరేవనిమిత్త భేదాత్ శృంగార ముఖ్య నవనాట్య రసీ భవన్తి ఆనందయేత్ సహృదయాంస్తటనాయ కాదీన్ సహజపూర్ణ రసోస్మి సోహమ్"

శృంగారం అంటే కేవలము ప్రేయసీ ప్రియులకు సంబోధించిన అంగాంగ సంబంధముతో కూడుకొన్న భోగరాపమైన అభ్యంతర శృంగారముగాదు. జీవుడైన ప్రాణికి సహజంగా హృదయ గాఢంగా ఉన్న ప్రేమా దర్శమే శృంగారమని అంటాను. వాగర్థముల ప్రణయములలో నాకదే రీతి కప్పుడుతుంది. సోదరీ సోదరులు పరస్పరం ప్రేమ కలవారే. చెల్లెలు అత్తవారింటికిపోతే సోదరుడు సోదరి విరహంతో వ్యథ పడతాడని నేనంటే ఎందు కలా విస్తుపోతారు. నా కావ్యాలు చదవండి మీకు తెలుస్తుంది. ఉదయాన లేచి తలుపు తీయగానే ఎదుట కన్పడే వికసించే అరుణారుణ పుష్పము చూచినప్పుడు ఎంత ప్రవృత్తి ఆనందము కలుగుతుందో అందరకు తెలిసినదే. అటువంటిది కనబడకపోతే ఎంత బాధగా నుంటుందో బాగా తెలియాలిఅని ఎంతెంతో వ్రాశాను. నాయికా నాయకులలో రసాంత్యమునకు నాయికమాత్రమే సమగ్ర పరితార్థ మగుతుంది. సురతసంపర్క లేని అవుల శృంగారంకావాలి అని నేను భావించి నా కావ్యాలలో నిరూపించాను.

"ఇంత లేని కాటుక కన్ను లె సురుకోలు
నందుకొనగ పువ్వుల బంతులాడనవ్వు
మార్గమడుగదిత్తరపోయి నిర్గమించు"

అను గ్రామ కన్యలవాలకాన్ని

"స్నానమాడి పెన్నేరులర జార ముడిచి
నొసల కుంకుమ పాదాలప సుపు మెరయ
క్షీరశాటి తాటిచి తులసిని భజించు
తీనరూపము మహత్వ శృంగారమము"

ఇట్లే నానావిధ శృంగారములు నిండా భావించవచ్చు. అసలు జగత్తులోనే శృంగారము కూడియున్నది. పార్వతి పరమేశ్వరుల దాంపత్యమును, సరస్వతి బ్రహ్మదేవుల దాంపత్యమును, యామిని చంద్రుల మిథున అనురక్తిలో పద్మినిమిత్రుల వధూవరుల వలపులో నిషయు సురత ప్రసక్తిలేదు. మనశృంగార కవులు ఇటువంటి దానినే భావించారు.

ఏక దేశ నిష్ఠంబైన ఈ యమేయ దివ్య శృంగారమునే గురితింత్రు నేడు నవ్య కవికులపుత్రుల సంతతముయున ప్రకృతియందునుమానవ ప్రకృతియందు నా కవిత్వ దర్శనవిధానముగానే నున్నది. దానినే నిరూపిస్తూ మాధురీ దర్శనము లక్షణ గ్రంథంగా వ్రాశాను.

ఒకసారి నెల్లూరులో నా కవిత్వాన్ని నేను వినిపిస్తూ పుంటే ఒక బంధుడు ఏదో సందేహించి నా కవిత్వాన్ని ఆక్షేపించాడు. దానికి సమాధానం చెప్పద మనే వ్యాజంగానా కవి సభాలందరకుచెప్పుకోవాలని సభామకుటమునో మాధురీ దర్శనం వ్రాశాను. లక్ష్యం ఇచ్చాను. లక్షణమును సమర్పించాను. ఇటువంటిదే రసమ్యాలోకము కాదు. కవి రమ్యమునే దర్శించాలి. దానినే ఉపదేశించాలి. ఇది

మిగతా 7వ పేజీలో

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ఉద్యమం

శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు

శాసనం(కాన్స్టిట్యూషన్) ... నామును కేంద్ర ప్రభుత్వ శాసనమా... (ప్రాథమికపు హక్కులు మార్చే హక్కు పార్లమెంటుకు ఉండాలా — ఉండనక్కరలేదా అనేది — ప్రజా ప్రభుత్వం కావాలనుకునే ప్రతి పౌరుడూ ఆలోచించ వలసిన అతి ముఖ్య విషయం. అది భారత రాజ్యాంగ చరిత్రా, పరదేశ రాజ్యాంగ చరిత్రలు — మన దేశంలోను, ఇతర దేశాలలోను, ఇవ్వబడ్డ కోర్టు తీర్పులు చదువుకుని న్యాయవాదులు కోర్టులలో వాదించ వలసిన విషయం మాత్రమేనని అనుకోకూడదు. కనుక సాంకేతిక పదజాలం ప్రయోగాని పూర్తిగా తగ్గించి సర్వ పౌరులకు ఈవిషయమై ప్రచారము చేయవలసిన బాధ్యత దేశక్షేమం కోరేవారికి ఉంది. అయితే దీని గురించి చెప్పడానికి కొంత ఉపోద్ఘాతం అవసరం.

మన దేశంలో పూర్వకాలంలో అయితే లా— (న్యాయశాస్త్రము — తర్కమనే అర్థంలో కాదు) అంటే ధర్మ శాస్త్రమే. ఆకాలంలో రాజు ధర్మ శాస్త్రానికి కర్త కాడు, వివరణకారుడూ కాడు. ధర్మశాస్త్రానికి అర్థం చెప్పవలసిన బాధ్యత కొని అర్హతలు కల పండితులది. శాస్త్రంతో మార్పులు కూడా అర్థ ప్రతిపాదన అనే రూపంలోనే సాధారణంగా జరుగుతూ ఉండేది. నిజమైన మార్పులు చేసే హక్కు వివరణకారుల కంటె కూడా ఎక్కువ అధికారం కలిగి స్వార్థరహితులైన ఋషులది, ఋషితుల్యులది. అసలు సిద్ధాంతం ప్రకారం వారి ధర్మశాస్త్ర కర్తృత్వం కూడా వేదార్థావిష్కరణమే. ఈ సూక్ష్మ విచారణ ఈ సందర్భంలో అప్రస్తుతం. ధర్మశాస్త్ర కర్తృత్వం ఋషులది, తద్వివరణం పండితుల కర్తవ్యం అని వ్యావహారికంగా చెప్పవచ్చును. అట్టి ధర్మశాస్త్రాన్ని దాని అర్థ వివరణను అనుసరిస్తూ దాన్ని అమలు జరిపే బాధ్యతమాత్రమే రాజుది. రాజుకు ఆనాడు శాసన కర్తృత్వం లేదు. ధర్మపాలక నాయకత్వం మాత్రమే ఉండేది. అదే రాజుకు ఉండిన ప్రభుత్వాధికారం. ఆనాడు రాజుకు ఉండిన అధికారం బాధ్యత — ఆచరణలో నేటి పార్టీ మంత్రివర్గానికి సంక్రమించింది. ధర్మశాస్త్రము — 'లా' పర్యాయ పదములుగా ఉపయోగిస్తే — దానిని చేసే హక్కు మార్చే హక్కు — శాసనసభలకు సంక్రమించింది. పూర్వకాలంలో అయితే మన దేశంలో అది ఋషిస్థానం. ఆ 'లా' కు నేడు అర్థం చెప్పే హక్కు — అది పూర్వకాలము ధర్మజ్ఞులైన పండితుల బాధ్యత — కోర్టులకు సంక్రమించింది. ప్రజా ప్రభుత్వంలో ఈ త్రివిధ విభజన అనగా శాసనంచేసే అధికారం గల శాసన సభలు, శాసనాలను అమలు పరిచే ప్రభుత్వ నాయకత్వంగల మంత్రివర్గాలు 'లా' కు అర్థవివరణ చేయవలసిన కోరులు రాజ్యాంగానికి చాలా ముఖ్యమైన భాగాలు. రాజ్యాంగ శాసనం (సంవిధానం) లో చేయబడ్డ విషయ విభజనను Division of Subjects ను అతిక్రమించకుండా ఈనాటి కేంద్ర శాసనసభలు, రాష్ట్ర శాసనసభలూ — అందులో చెప్పబడ్డ విధానం (Procedure) ప్రకారం — ఏమి శాసనంచేస్తే అదే 'లా'. ఆ 'లా' చెల్లుతుందా లేదా అని చెప్పడానికి ఒక ఒరిపిడిరాయి ఉంది. ఆ శాసనం పౌరుల ప్రాథమికపు హక్కులను భంగించితే చెల్లదు. అట్టి హక్కులను శాసనం భంగించిందా లేదా అని సందేహం కలిగితే దానిని తీర్చే అధికారం కోర్టులది. ఏదైనా ఒక శాసనం ప్రాథమికపు హక్కులను భంగిస్తున్నదని, కనుక అది చెల్లదని కోర్టు తీర్పు ఇస్తే, ఆదిసంవిధానం(కాన్స్టిట్యూషన్) లో పేర్కొనబడ్డ ప్రాథమికపు హక్కుల వల్ల వచ్చింది కనుక ఆ హక్కులనే మార్చివేసి, శాసనసభ — అందులో మెజారిటీ పార్టీ అయిన ప్రభుత్వ పక్షం — ఆ చిక్కును తప్పించుకో కూడదా అని ప్రశ్న. ఇదివరకు ఇట్టి చిక్కులను తప్పించుకుంటూ ప్రాథమికపు హక్కులను మన పార్లమెంటు చాలా సార్లు మార్పు చేసింది. భారత రాజ్యాంగ శాసనాన్ని సమగ్రంగా పరిశీలించి ప్రాథమికపు హక్కులను మార్చే 'లా' కూడా తక్కిన 'లా' ల (శాసనాల) వంటిదేనని, అది అప్పటికి ఉన్న ప్రాథమిక హక్కులను భంగిస్తుంది కనుక చెల్లదనీ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పు ప్రాథమిక హక్కులకు ఇకముందు చేసే సవరణలకు మాత్రమే వర్తిస్తుందని ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. అప్పటినుంచి ఈ తీర్పు ప్రజా ప్రభుత్వంలో శాసనసభలకు ఉండదగ్గ శాసన కర్తృత్వ సార్వభౌమతకు భంగం అనీ ఆ తీర్పునుంచి తప్పించుకునే నిమిత్తం సంవిధానాన్ని తగు విధంగా మార్చాలని కొందరి అభిప్రాయం. అది సాధ్యమువునా కాదా అనే 'లా' కు సంబంధించిన చర్చ ఎట్లా ఉన్నా, ఈ ప్రయత్నం సమంజసమా అనేది ముందు ఆలోచించాలి. దీన్ని భారత ప్రజలు, అతి ముఖ్యవిషయంగా పరిగణించి శాసనసభ్యులకు ముక్తకంఠంతో అంటే తమ అభిప్రాయాన్ని పాటించకపోతే అంతటితో తమ రాజకీయ జీవితానికి సమాప్తి అనే విషయం నాటేటట్లుగా నాటి చెప్పాలి.

ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అందరూ అంగీకరిస్తారు. దానికంటె వాంఛనీయమైన గత్యంతరమూ లేదు. అయితే ప్రజా ప్రభుత్వాన్ని గురించి కొన్ని పొరబాటు అభిప్రాయాలు ప్రచారంలో ఉన్నాయి. వాటిని గురించి ముందుగా చెప్పాలి. ప్రజా ప్రభుత్వం అంటే అధిక సంఖ్యాకుల పరిపాలన అని స్థూలంగా అనుకుంటారు. ఎక్కువ వోట్లు తెచ్చుకున్నవారు ఎన్నిక అవడం, వారిలో గరిష్ఠ సంఖ్యాకుల పార్టీవారు ప్రభుత్వభారం వహించడంవల్ల ఈ అభిప్రాయం కలిగేమాట నిజమే. ప్రజాభీష్టం తెలుసుకోవడానికి ఈ ఎన్నికల విధానం తప్ప మార్గాంతరం లేకపోవడంవల్ల దాన్ని తీసివేయడానికి వీలు లేదు. అయితే ఎట్టి వోటింగు విధానంతో ఫలితం ఎక్కువ తృప్తికరంగా ఉంటుందని విచారించి ఒకవేళ అందులో కొన్ని మార్పులు చేసినా అసలు ఎన్నికల పద్ధతిని పూర్తిగా తీసివేయాలని ఎవరూ అనరు. కాని ఈ గరిష్ఠ సంఖ్యాకుల ప్రభుత్వం అనేది ప్రజా హితానికి ఒక సాధనం కాని పరమావధి కాదు. గరిష్ఠ సంఖ్యాకులు చేసే ప్రతిసీ ప్రజా ప్రభుత్వ సూత్రాలను ఎల్లప్పుడు అనుగుణంగా ఉండి తీరుతుందనేది సిద్ధాంతరీత్యా కాని చారిత్రాత్మకంగా గాని సమర్థించడానికి వీలులేదు. ఎన్నికలు రద్దు చేస్తూ, శాసనసభ్యత్వం నేటి శాసన సభ్యుల జీవితాంతం ఉన్నట్లు లేకపోతే వారి వంశ పారంపర్యం ఉండాలని పార్లమెంటు

మిగతా 8 వ పేజీలో

భారతదేశమూ-ప్రపంచమూ

శ్రీ ఎం. కె. గాంధి

నా సందేశమునా, నేను అవలంబించువద్ధతులనూ, కనీసం వానికి సంబంధించిన ప్రధాన విషయాలలోనైనా, యావత్ప్రపంచమూ చాల వరకు ఆమోదించిందనీ, వీని విలువను గుర్తించి, అవలంబించుచున్నవారి సంఖ్య పాశ్చాత్య దేశాలలో కూడా నానాటికి పెరుగుచున్నదనీ తెలుసుకోవడం నాకు చాలా ఆనందాన్ని, అంతకుమించిన సంతృప్తిని కలిగిస్తున్నది. అహంకార గంధ విసర్జితుడనై, వినమితశిరస్కుడనై మనవి చేసుకుంటున్నాను.

రక్తపాతంతో ప్రపంచమంతా గోసిపోయిందని హృదయాంతరాళం ఘోషిస్తున్నది. ఈ రక్తపుటాని నుండి బయటపడడమెట్లా అని లోకం— యావత్తూ తహతహలాడిపోతున్నది. ప్రళయ భయసంత్రస్తమైన జగత్తుకు దారి చూపగల మహోద్యమం యీ సనాతన భారత పుణ్యక్షేత్రానికి లభించగలదని ప్రగాఢ విశ్వాసంతో ఆత్మస్తుతి చేసుకుంటున్నాను.

విద్యావివేకసంపన్నమై సవరమ్మానప్రపంచం అహర్నిశం ఒకదానినొకటి నిర్మూలించుటకు కత్తులు నూరుచున్న సర్వతంత్ర స్వతంత్ర రాజ్య బాహుళ్యాన్ని కోరడంలేదు. తప్పకరేకులవలె పరస్పరాధీనతా స్నేహ కర్ణికా ప్రతిష్ఠితములైన బహురాజ్య కుసుమశత ప్రకల్పిత వైజయంతికోసం నిరీక్షిస్తున్నది. కాని ఆలక్ష్యం యింతలో అందకపోవచ్చును. దానిని మా దేశమే సాధిస్తుందను ప్రగల్భోక్తులు పలకడంకూడా నాకు ఇష్టం లేదు. విశ్వజనీనమైన పరస్పరాధీనతా ధర్మాన్ని ఆమోదించడంలో నాకు విప్రతిపత్తి ఏమీ గోచరించడంలేదు.

భారతదేశమే కనుక సత్యాహింసలద్వారా తన గమ్యాన్ని చేరుకోగలిగితే, కోట్లాది జనం రాత్రింబవళ్ళుగా తపిస్తున్న ప్రపంచ శాంతి సంస్థాపనకు భారతదేశం చేసిన సేవ చాలా యెక్కువగనే ఉండగలదనే నా అభిప్రాయం. అంతేకాదు చిరకాలంగా విదేశాలనుండి తాను పొందుతున్న మహోపకారానికి కొద్దిపాటి—ప్రత్యుపకారం చేసిందికూడా కాగలదు.

విశ్వ సంస్కృతి పరిరక్షణకు పరస్పరం సహకరించుకోవలసిందిగా ప్రపంచ జాతులను, దేశాలను అభ్యర్థిస్తున్నాను. అయితే యీ సహకారం, సహకరణయోగ్యములైన స్వతంత్ర దేశాలమధ్యగల ఐచ్ఛిక సహకారమై ఉండాలి.

దుర్భాక్రమణను ప్రతిఘటించడానికీ, ఆర్థిక సహకారంద్వారా సర్వతోముఖ అభ్యుదయాన్ని సాధించడానికీ స్వతంత్ర భారత ప్రజాస్వామ్యం యితర స్వతంత్ర దేశాలతో కలిసి పనిచేయడానికి వెనుకాడదు. స్వేచ్ఛా ప్రజాస్వామ్య మూలబంధంపై స్థిరమైన శాంతియుత ప్రపంచ వ్యవస్థను నెలకొల్పడానికి భారతదేశం కృషిచేస్తుంది. ప్రపంచ ప్రజలను, విజ్ఞానమును మానవాభ్యుదయానికి వినియోగించడమే స్వతంత్రభారత ఆశయం.

అహింసాలతకే అచ్చమైన ప్రజాస్వామ్య కుసుమం పూస్తుందని నా నమ్మకం. ప్రజాస్వామికనాడి తన దేశ ఆయుధ సంపత్తిని ప్రపంచంముందు ఆడంబరంగా ప్రదర్శించడానికి సిగ్గు పడుతాడు. తన ప్రభుత్వంయొక్క నైతిక బలసంపత్తిని చూచి గర్వపడతాడు.

గాలి, వెలుతురు లోనికి రాకుండా ఇంటి గుమ్మములను, కిటికీలను మూసుకొని కూర్చోవడం నాకు గిట్టదు. అన్నిదేశాల సభ్యతలు, అన్ని జాతుల సంస్కృతులు నాయింట్లో యథేచ్ఛగా ప్రవేశించవచ్చును. అయితేయూ తాకిడి నన్ను ఉన్మూలించుకుపోగా ఉండరాదు. ఇంకొకరి పంచనబడి బతకడం నాకంత కూడా గిట్టదు. బిచ్చగాడుగా, బానిసగా యింకొకరి వాకిట్లో నేను నిలబడలేను. మడికట్టుకు కూచోవడం నాకు నచ్చరాదు. అయితే ఒకమాట. తనసంస్కృతిని అవగాహన చేసుకుని, దాని సారాన్ని వంటబట్టించుకోకుండా యితర సంస్కృతులను అర్థంచేసుకోవడానికి ప్రయత్నించవలదని మాత్రం నేను సవినయంగా సూచిస్తున్నాను.

భారతదేశం విఫలమైతే, ఆసియా మరణించినట్లే. భారతదేశంలో ఎన్నో సంస్కృతులు, సామ్రాజ్యములు, నాగరికతలు పుట్టి పెరిగినవి. విదేశాలనుండి వచ్చి పొదుకొన్నవి. ఆసియా, ఆఫ్రికాలలోని పసున్న దలిత జాతులకు భారతదేశం ఆశాజ్యోతిగా, నేను చుక్కగా నిలబడాలని నా ఆకాంక్ష. ఆసియా ఆశియావాదులకేఅనువాదాన్ని నేను ఒప్పుకోను. అది యూరపియన్ వ్యతిరేక సమావ్యాకారాదు. ఆసియా కూపస్థ మండూకంవలె, ఉండాలని కోరుకుంటే తప్పు, మనం ఆసియా

(మిగతా 7 వ పేజీలో)

కేశ సంస్కరణ

తల వెంట్రుకలు మొదలగు వానిని సంస్కరించుకొన వలసి యుండిన ఉదయమునసే కాలకృత్యములను తీర్చుకొనిన పిదప చేసుకొన వలయును.

కేశాది సంస్కరణ గుణము

"పోష్టికం వృష్య మాయుష్యం
శుచిరూప విరాజనమ్,
కేశశ్మశ్రు నఖాదీనాం
కల్పనం సంప్రసాధనమ్."
(చరక సంహిత)

తల వెంట్రుకలు, గడ్డము, మీసము, గోళ్లు — మొదలగువానిని కత్తిరించుకొనుట శరీరపుష్టిని గలిగించును, పుంస్త్వమును వృద్ధి చేయును, ఆయుస్సును పెంచును, శుభ్రతనిచ్చును, అందమును పెంపొందించును. గోళ్లకుగోరింటాకునుసారిబాయుట మొదలగు వానిని చేయుట చేతను శరీర పుష్టి మొదలగునవి గలుగును.

కేశాది సంస్కరణ నియమము

"త్రిః పక్షస్య కచ శ్మశ్రు
నఖ రోమాణి వర్ధయేత్,
న స్వహస్తేన దంతైర్వా
స్వానంచాను సమాచరేత్."
(అష్టాంగ సంగ్రహము)

పది రోజుల కొకసారి తలవెంట్రుకలు గడ్డము, మీసము, గోళ్లు, శరీరమునందలి రోమములు — వీనిని కత్తిరించుకొనవలయును. తల వెంట్రుకలు మొదలగువానిని తన చేతితో కత్తిరించుకొనుట కూడదు, గోళ్లను పండ్లతో కొరికి తీసివేయుటయు తగదు. కేశాదులను సంస్కరించుకొనిన వెంటనే స్నానము చేయవలయును.

ముక్కు వెంట్రుకలను పీకరాదనుట

"ఉత్పాటయేత్తు రోమాణి
నాసాయాం న కదాచన
తదుత్పాటయతో దృష్టేః
దౌర్బల్యం త్వరయా భవేత్."
(భావప్రకాశము)

ముక్కులోని వెంట్రుకలను ఎప్పుడును పీకరాదు. ముక్కు లోని వెంట్రుకలను పీకుటచేత కంటిచూపుడు బలహీనత వేగిరముగ నేర్పడుచున్నది. (ముక్కులోని వెంట్రుకలను క్షౌరము చేయించుకొను నప్పుడు కత్తిరించుకొనవచ్చును.)

—చదలవాడ
రాజరాజేశ్వరశర్మ

సవితాదేవి కవితాలేఖ

ఏమండి కవిగారూ! నమస్కారం ఏమి చేస్తున్నారు?
క్షేమంగా ఉన్నారా? ప్రస్తుతం ఏమికావ్యం రచిస్తున్నారు?
ఇదిగో మీకు లేఖ వ్రాస్తున్నాను. నేనండి మీ సవితను
పదే పదే పత్రికల్లో చదువుతున్నాను మీ కవితను.

మిమ్మల్నీ మీ కవితల్నీ మెచ్చుకునే దాన్ని
మీకు ప్రశంసాలేఖలు కురిపించే దాన్ని
అప్పటిలా మీ కవిత్వాన్ని అభినందించ లేనప్పుడు
అప్పటిలా నా ధన్యవాదాలు అందించలేనప్పుడు.

పుస్తకంలోని పుటలు పుంఖానుపుంఖంగా నింపుతున్నారు
మస్తకంలోని పరిక్రొత్త సరుకు మార్కెట్టులోకి
దింపుతున్నారు
కవిత్వం వ్రాసివేసి కవిత్వం మీద కవిత్వం వ్రాస్తున్నారు
సత్యం మైకంలోపడి మానవత్వం మరచిపోతున్నారు.

పంక్తి మీద పంక్తి పకడ్బందీగా సంధిస్తున్నారు
బలవంతంగా భావాన్ని పదాలలో బంధిస్తున్నారు
స్వార్థమైన బరువులో పద్యం నడుము వంగుతున్నది
స్వార్థం పరమార్థాన్ని దిగమ్రింగుతున్నది.

కవిత్వం అంటే ఉపదేశాలూ ఉపన్యాసాలూ కానేకాదు
సిద్ధాంతాలూ హేతువాదాలూ అసలేకాదు
కల్లాకపటం తెలియని పల్లెపడుచులా ఉండ వలసిన
కవిత్వం చిన్నగి
కళ్ళద్దాలు ధరించి వేదికనెక్కి ఉపన్యాసాలు దంచుతున్నది.

కవీ! దివినుండి ఇప్పుడే దిగివచ్చిన ప్రసక్తమైపోతున్నావు
సందేశాల ఆవేశంలో అందానికి దూరమౌతున్నావు
అడ్డదిడ్డమైన రేఖల్లో అందాన్ని అన్వేషిస్తున్నావు
ముందు కన్పించే అందాలబొమ్మను ఎందుకో ద్వేషిస్తున్నావు.

అనుభూతి ఆర్ద్రత ఏమాత్రం లేకుండా
పరవశించి భావనలో కరిగిపోకుండా
ఏమి లాభం స్వామీ రామునిమీద పద్యాలు వచించి
చెవుల్లో ప్రయోగటం లేదా కవితాక్రౌంచి కరుణ సంచించి.

కదలటం లేదా ఎదలో క్రౌంచపక్షి ఆక్రందనం
ఆ ఆక్రందనమేగా ఆదికవి హృదయస్పందనం
నిషాదుని మీద నీ దృష్టిని నిలుపుకున్నావు
నిషాద విహ్వల విహంగిని విస్మరించావు.

ఒక నిష్ఠుర నిషాదుని నిశిత శరం దూసుకు వచ్చింది
ఒక మహోత్తర కావ్యాన్ని విశ్వానికి అందిచ్చింది

మళ్ళీ మళ్ళీ పుడుతున్నాడు గిడుతున్నాడు మానవాలు నరుడు
కావ్యం వ్రాసిన కవిమాత్రం కలకాలం అజరామరుడు.

నిరపరాధైన కిరాతుని నారసం చూచి నీవు భీతి చెందకు
నిర్భాగ్యుడైన నిషాదుని నిరీక్షించి నీవు భయపడకు
విశ్వకల్యాణకరమైన సృష్టి కార్యానికి విముఖుడవు కాకు
నిరంతర రససవంతికి పరాఙ్ముఖుడవై పారిపోకు.

అపరాధియైన ఆ వ్యాధుడు మాత్రం ఎవడు?
ఆలోచిస్తే ఆదికవి వాల్మీకి మొదటి రూపమే అతడు
క్రౌంచాన్ని కొట్టినందుకు కవికి వచ్చింది కోపం
ఎట్టఎదుట నిలబడింది విడిచిపెట్టిన మొట్టమొదటి రూపం.

దారుణమైన నీరోని ఆ రూపాన్ని పారద్రోలు దూరంగా
క్రూరమైన దాని కుటిల దంష్ట్రలు గ్రుచ్చుకుంటాయి
నీకు ఘోరంగా
పెద్దమనిషి బుద్ధిమంతుడు అనే పేరుకోసం తహతహలాడి
కరుణామయి కవితను బలిచేస్తావా కనికరం విడనాడి.

ఓహో! ఎందుకయ్యా విను!! కవిత్వానికి ఆలంబనం
"నారీకుతల్లి".
ఆమె సహజ సౌభాగ్యంతో పుష్పించిన కల్పవల్లి
ఓహో! వినుకయ్యా విను!! కవిత్వానికి జీవ ద్యుతి "ధరిత్రి"
విశ్వవిలాసం వేదయున్న విశ్వధాత్రి.

కవిత్వాన్ని కవిత్వంగా గౌరవించడం కవికి పాండిత్యం
కవిత్వమనేది సత్య సనాతనం నిత్యనూతనం
క్రొత్తదైనా పరిక్రొత్తదైనా కవిత్వం కవిత్వమే
ఉత్త ఉపదేశాలు మానివేయి ఉదాత్తమైన కవిత్వం వ్రాయి.

అంటున్నాను లేఖ మూడు ముక్కల్లో ముగిస్తున్నాను
ప్రియమైన కవీ! ఒక్కసంగతి హెచ్చరిస్తున్నాను
ఒలిచిందన్నా సముద్రంలో మునిగి పోకుండా
చింతమాను అందాల పాలకడలిలో తేలియాడుమా.

కొంచె దేవో ఆలోచించు అవిధంగా ఆచరించు
కొంపంగా చెప్పినా గొప్పగా గ్రహించు
కవిత్వం చైతన్యవంతమైన సింగార ఝరి
ఆ రేసానికి అనుభూతి మహోన్నత హిమగిరి.

అనుభూతిలేని ఇష్ట హృదయముని వాడే
మధురిమ మరుడు తాళిగట్టిన అందాల రాణి
ఉన్నాసాలు విట్టపెట్టి ఉత్తమంగా సృష్టించు కవిత
ఉంటాను — ఇట్లు ప్రియమైన — నీ సవిత—

(ఆకాశవాణి — విజయవాడ కేంద్రంవారి సౌజన్యంతో) ఈ రచన రిఖార్కు చేస్తున్నా జరిగిన కవిసమ్మేళనంలో ప్రసారితము.

హిందీమూలం : నరేంద్ర

—కరుణశ్రీ

కథానిక

అత్తాకోడళ్ళు

హిందీ: కె. గో. నిగమ్

తెలుగు: శ్రీ పురిపండా

ఆ వీధిలో అందరూ మధ్యరకం కుటుంబం వాళ్ళే నివసిస్తున్నారు. ఇంటింటా మట్టి పొయ్యిలే. డబ్బు రొక్కటం వల్ల అత్తా కోడళ్ల మధ్య పోరు సాగుతూనే వుంటుంది. గృహ యుద్ధాల్లో తరుచు కొడుకులు కోడళ్ల పక్షమే, లోకం కళ్ళు కప్పడానికి మాత్రం తల్లుల్ని సమర్థిస్తూ మాట్లాడతారు. పరాయి కొడుకుల మీదా, కోడళ్ల మీదా దుమ్మెత్తి పొయ్యడం మామూలు రివాజు. ఇంకా విశేషమేమిటంటే, ఇలా దుమ్మెత్తి పోసేవాళ్ళు రెన్నాళ్ల పూర్వమే తమని తాము సమర్థించు కోడంకోసం ''నాలుగు గిన్నెలున్న చోట చప్పుడుకాకుండా వుంటుందా?'' అనడం కద్దు.

అయితే రూపలాలు గారింట సమస్యలు మరోరకం. వారి గృహ యుద్ధం డబ్బు చాలక కాదు, డబ్బు అధికం కావడం వల్ల. యుద్ధంలో రూపలాలు పూర్తిగా తల్లిపక్షం. అతడి ఆదాయం పెరగడంతో గోమతికి సుఖమన్నది లేకుండా అయింది. 'భర్త రాబడి అధికమైతే భార్యకష్టాలు అధికమవుతాయి'—అన్నమాట పరిగ్గా నిజం.

రెండు మూడేళ్ల క్రితం రూపలాలు వివాహం జరిగినప్పుడు, గోమతినీ, పారెసరంజా ముఖమూ చూసి 'రూపలాలు అదృష్టం మంచిది' అని అందరూ అన్నారు. నిజం కూడా అంతే. నూరురూపాయల గుమాస్తాకి గోమతి, అంతమారే అధికమే.

రూపలాలు కూడా గోమతిని కట్టుకుని ఆనందం పట్టలేక పోయాడు. వరం దొరికి నట్లు సరదాపడ్డాడు. ఇంట్లో అమ్మా, నాయనమ్మా రూపలాలు వైఖరి చూసి గోమతినిఅరిచేతిలిమ్మపండులా చూసుకున్నారు. ఇంట్లో అడుగుపెట్టడంతోనే అమ్మ తాళాల గుత్తి గోమతి చేతిలో పెట్టి ఇంటి యజమానురాలిని చేసింది. తాను దాచిన డబ్బూ దస్కమూ, బంగారమూ నాయనమ్మ ఇట్టే ఆమెకు చెప్పేసింది. అంతకుముందురూపలాలు తల్లి వెయ్యిమార్లు ఎంత ప్రయత్నించినా అంతుచిక్కనివ్వలే దామె. అత్తా కోడళ్లిద్దరూ—రూపలాలు అమ్మా, నాయనమ్మా గోమతి అడుగులకి మడుగులొత్తే వారు. ఇద్దరూ రాత్రింబగళ్ళు ఇరుగుపొరుగు అమ్మలక్కలకి వినిపించేట్టు మాక్కైన పొమెతలు విసిరేవారు. 'మా కోడలు లక్షమందిలో ఒకతె. కాగడానేసి వెదికినా ఇంకోచోట ఇలాటి కోడలు కనపడదు'' అనేది తల్లి. ''రత్నాల మూట. లోకంమీది కోడళ్ళలాగ అత్తల మొహాల మీద చేతులాడించి కయ్యాలాడే కయ్యాల మారికాదు మా కోడలు'' అనేది నాయనమ్మ. ''లక్ష్మీదేవి ఇంటో అడుగుపెట్టింది, ఏడాది తిరక్కుండా రూపలాలుకి ప్రమోషను వచ్చింది'' అనేది తల్లి. ''కోడలు రావడమేమిటి ఇల్లు బంగారం పంట పండింది'' అనేది నాయనమ్మ.

నిజానికి అలాగే వుండేది. ఏడాదిలోపునే రూపలాలు జీతం వందరూపాయల నించి రెండువందల ఏభైరూపాయలకి పెరిగింది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు వినేవాళ్ళు. వాళ్లలో వాళ్ళు ఇద్దరినీ వేళాకోళం చేస్తూ మూసులాడుకునేవాళ్లు. 'పడమంత్రపు సిరి' అనే దొకామె. 'మాసి కంచుగిన్నె, ఎప్పుడూ మోగుతూనే వుంటుంది' అనేది మరొక ఇల్లాలు. 'ఇంకా ఒక కాయ కాయలేదు ఇపుడే ఇంత. కొడుకో కూతురో పుడితే ఆ వీధిలో కోడళ్లని బతకనివ్వ రనుకుంటాను' అనేది మరో ఆమె. ''శేరు వుడికే కుండలో శేరున్నర పడితే ఏమవుతుంది? పొంగి పైన పడుతుంది,'' అనేది ఒక చూడలేని పొరుగమ్మ. ''ఈ రూపలాలుని ఎవరడిగేవారు, ఇది ఉబ్బరవచ్చి పడడం కాకపోతే మరేమిటి?'' అనేది మరొకతె. ''దానికి పోశీరా తెన్నూ వుంటే ఈ ఇంటి కెందుకు వస్తుంది, మతి లేని మొగుడికి గతిలేని పెళ్లాం'' అనేదొక ముసలమ్మ.

అమ్మకీ నాయనమ్మకీ ఇదంతా వుప్పంది పోయేది. ఇద్దరూ తమ దాబామీదికి వెళ్లి చిప్పులు చెరిగేవారు.

''మా రూపలాలుకి ఈ వాడలో పెళ్లి చెయ్యలేదు. అందుకని అందరికీ కడుపుమంట. ఉన్నవీ లేనివీ పుట్టిస్తున్నారు'' అంటంది అమ్మ.

''మేం మా కోడల్ని ఎగ్జిబిషనుకి పంపేలా ఏమన్నానా, గుణం కావాలి కాని అందం కడుకురా తాగుతామా,'' అనేది నాయనమ్మ.

''గుణం ప్రధానం, రూపం! పందికీవుంది రూపం,'' అనేది అమ్మ. ఇలా అత్తా కోడళ్ళు గంటల తరబడి ఎత్తిపొసేవారు. అయితే ఈపద్ధతి ఎంతోకాలం సాగలేదు. ఏడాది విండిందో లేదో రూపలాలుకి ఇంక్రిమెంటు వచ్చింది. జీతం రెండున్నర రెట్లు పెరిగే సరికి అతడి గర్వం పదిరెట్లు పెరిగింది. గోమతి తన అంతస్తుకంటె తక్కువ అనిపించింది. మెల్లిమెల్లిగా ఆమెమీంచి మనస్సు మళ్లడం మొదలైంది. మొదట ఆమెని పల్లెత్తు మాట్లాడనివాడు ఇప్పుడు మాటిమాటికీ కసరడం, కేకలువేయడం మొదలు పెట్టాడు.

అతడి వైఖరి చూసి అమ్మా నాయనమ్మా కూడా తమ వైఖరి మార్చుకున్నారు. అంతవరకు గోమతిని మెచ్చుకోడంలో రూపలాలు వెనక పల్లవి పట్టేవాళ్ళు, ఇప్పుడు ఆమె తప్పులు పట్టడంలో అతడికి తాళం వేస్తున్నారు. అంతవరకు గోమతి కదిల్తే కంది పోతుందన్నట్టు చూసేవాళ్ళు కూచున్నదగ్గిర నించి లేవనిచ్చేవాళ్లు కాదు, ఇప్పుడు నిమిషం విలవనివ్వడంలేదు. ఇంటి చాకిరీ అంతా గోమతిచేతే చేయిస్తున్నారు. ప్రతి పనిలోనూ తప్పులెంచుతున్నారు. మాటమాటకీ ఎత్తిపొడుపులు విసురుతున్నారు.

గోమతి నీల్గాడింది. అయిన పాపం, రోజూ నీళ్ల బాల్చీలు మోయడంతో సరిపోయేది. అత్తా కోడళ్ళు ఇద్దరూ మిటుకూ మిటుకూ చూస్తూ కూచునేవాళ్ళు. పిసరంత కనికరం పడేవాళ్ళు కారు.

గోమతి ఆడపిల్లని ప్రసవించింది. అత్తా కోడళ్లు అదేమీ పటించుకోనైనా లేదు. గోమతి చచ్చిపోతే రూపలాలుకి మరో చక్కని అమ్మాయిని వెదికి ముడివేస్తారు' అనుకునే వారు లోకులు.

గోమతి పుట్టింటి వారికి కబురందింది. కొంచెమైతే అల్లుడు అలుగుతాడన్న భయంతో ఎంతో మనంగా బాలసారె విడిపారు. 'బిడ్డ పుడితే ఇంతగా ఇచ్చి పుచ్చుకోడం ఎక్కడా చూడలేదు' అన్నారు వయస్సు మళ్లిన ముసలమ్మలు. రూపలాలు అమ్మా, నాయనమ్మా మొహాలు ముడిచేశారు. ఒక్కొక్క వస్తువూ తీసి దూరంగా పెట్టారు. ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఎవరూ ఏమీ అనలేదు. కాని ఓ ముంగిలి ముసలమ్మ వుండబట్టక అవలిసిన మాట అనేసింది. ''చెడ్డ అనుకోకండి తోచింది అంటాను. మీరు మానపుయింలో ఏం ఖజానా కుమ్మరించేశారు ఇంతకన్నా?''

ఇది వినడంతోనే అత్తా కోడళ్లిద్దరూ ముంగిలి ముసలమ్మమీద విరుచుకు పడ్డారు. చచ్చినంత పనయింది ముసలమ్మకి.

''ఇదికూడా ఇవ్వకపోతే యేం? ఇమ్మని ఎవరైనా అడిగారా? పెళ్ళేలా చేశారో దేవు డెరుగు, ఆడపిల్లని కని మా కొంప ముంచేసింది'' అంది అమ్మ.

''ఇవ్వడం పేరంటే తలుపులుబిగించి పడుకుంటారు వాళ్ళు'' అంది నాయనమ్మ.

గోమతి కళ్లలో నీళ్లు తిరగడం చూసి అమ్మ గర్జించింది. ''ఏడుపే నేర్పిందా మీ అమ్మ, మరేమైనా నేర్పిందా? ఎంత వంగనాచివే, పాపం! ఏమీ ఎరగవు,'' అంది నాయనమ్మ.

కన్నది ఆడపిల్ల కనక గోమతి కష్టాలు మరింత మితిమీరాయి. పాపం! పిల్లనే చూస్తుందా, ఇంటిపనులే చూస్తుందా? ఓనాడు తొమ్మిది కొట్టే దాకా వంట చెయ్యలేక పోయింది. రూపలాలు విరుచుకుపడ్డాడు.

''ఇప్పుడే అయిపోతుందిట. అమ్మాయి జ్వరంతో పుక్కిరి బిక్కిరిగా వుంది'' అంది గోమతి. ''మాటకి మాట జవాబు చెప్తున్నావా?'' అంటూ గావుకేకలు వేశాడు రూపలాలు.

''అమ్మాయికి ఏందశ పట్టిందో, ఈ దరిద్రం దాపురించింది'' అంటూ అందుకుంది అమ్మ.

''ఇలాటి కోడలి యుదాన పడకుండా కాపాడాలి భగవంతుడు'' అంటూ బాణాలు రువ్వింది నాయనమ్మ.

సాయంత్రం రూపలాలు నాయనమ్మతో ఆలోచించాడు. నాయనమ్మ తెడ్డు వంటిది. ఉంపుడుకత్తెని ఉంచుకోడం ఆ దినాల్లో పురానా కుటుంబాల్లో గౌరవం. పెద్ద మనుషుల మర్యాద వారి ఉంపుడు కత్తెలబట్టి వుండేది.

''బాగుంది,ఒదిలెయ్యి'' అంది నాయనమ్మ ఆడదంటే ఏమిటి, మగాడి కాలి చెప్పు.

అమ్మ అడ్డుపడ బోయింది. కాని రూపలాలు గద్దించి 'ఈయింట్లో అదైనా వుండాలి, లేదా నేనైనా వుండాలి'' అనడంతోనే ఆమె కూడా అంగీకరించింది.

రెండు మూడు దినాలయాక అత్తా కోడళ్లు ఆలోచించి ఏదో నెపం పెట్టి గోమతిని ఆమె కన్నారింటికి పంపేశారు. నెలలుమీద నెలలు దాటినా పిలవడం పేరెత్తలేదు. అత్తా కోడళ్లు ఆలోచించి రూపలాలుకి మరో పెళ్లి కోసం ప్రయత్నిస్తున్నారని గోమతితల్లికి కబురందింది.

ఓనాడు గోమతి తల్లి రూపలాలు ఇంటికి వచ్చింది. నాయనమ్మ పాదాలు ముట్టుకుని రెండు రూపాయలు వుంచి అమ్మ పాదాలు తాకింది. ఆమెని చూడడంతోనే అత్తాకోడళ్ల మొహాలు బుంగల్లా తయారయాయి. పాదాలు ముట్టి గోమతి తల్లి వియ్యపురాలితో అంది— ''ఎల్లుండి చైత్రం. ఎలాటి తల్లిన్మా యిది. కన్నకూతుర్ని ఇంటనించి తరిమేస్తున్నాది అని మీరనవచ్చు. కాని మనవరాలి తొలి పుట్టుకరోజు, మీరు అనుమతిస్తే — రేపు పుట్టుకరోజు పండగ మీరు ఇక్కడే జరిపించండి.''

''అలాగే జరిపించవచ్చు'' మొహం మరింత బుంగలా పెట్టి అంది అమ్మ. కాని కూతురు పుట్టుకరోజు అక్కడే జరుపుకోనీ మీ అమ్మాయి.''

''కాదమ్మా, అత్తవారింటజరపడమే శోభ ఇల్లాలికి. మరో ముహూర్తమున్నా లేదు దగ్గిరలో.''

''ముహూర్తం లేకపోతే పోనీ, అక్కడే వుండనీ'' అంది నాయనమ్మ.

''అలా అంటూ వేమమ్మా?'' తడబడుతూ అంది గోమతి తల్లి, ''పిల్లని కన్నారింట అట్టే పెట్టవచ్చా? నా శక్తి మాత్రం ఎంతని, అయినా ఏతల్లి అలాటి కసాయిపని చేస్తుంది?''

గోమతి తల్లి అన్నమాటకి అత్తా కోడళ్ళు నోటిగా జవాబు చెప్పలేకపోయారు. ఆమాటా ఈమాటా అని వాదించబోయారు.

''అయినా ఇలాటి కోడల్ని తెచ్చుకుని మురగబెట్టుకోమా మేం? అదంటే నా కొడుక్కి సుతరామూ నచ్చదు'' అంది అమ్మ.

''ఇది నాయిల్లు కనక కన్నాళ్ళూ గడిచాయి. మరో యిల్లయితే ఆ కొరివిని కొయ్యిని తొలినాడే జుత్తుపట్టుకు బైటికి ఈడ్చేసేవారు'' అంటూ తాళం వేసింది నాయనమ్మ.

''ఇంతకీ నీ అల్లుడి వడుగు. తపలగడితో వున్నాడు'' అంది అమ్మ. గోమతి తల్లి లోపలి గదిలోకి వెళ్లి రూపలాలుతో అంది— ''ఏం నాయనా! వారులేని గంగిగోవుని బాధపెడతావా?''

'ఏం, కన్నారింట కూడా శాంతి లేదా?'' తేరిపార చూస్తూ అన్నాడు రూపలాలు.

''భర్త ఆదరించని ఆడదానికి ఎక్కడా వుండదు నాయనా శాంతి.''

''నా కిదంతా ఏమీ తెలీదు. దానికీ నాకు ఏమీ సంబంధం లేదు.'' చీదరిస్తూ అన్నాడు రూపలాలు.

''నువ్వేమో గడ్డిపరకలా తుంచేశావు సంబంధం. నేనెలా తెంచగలనూ, నువు తప్ప దానికి దిక్కెక్కడ మరి,'' గోమతి కంటం నొక్కుకు పోయింది.

''ఒకటోరకం పొగరుబోతు ఆడది'' రూపలాలు అరిచాడు.

''పొగరుబోతయితే నువు వప్పుకోవాలి ప్రేమచూపో, నాలుగు తగల నిచ్చో — ఎలా నీకు వీలైతే అలాగ. నువు దాన్ని ముక్కముక్కలు కోసెయ్యి, నేను నోరు విప్పితే అడుగు. అంతేకాని ఇలా లోసిపారెయ్యకు.''

ఇలా ఎంతో ప్రాధేయ పడింది. రూపలాలు పాదాలమీద కన్నీళ్ళు కార్చింది. కాని పిసరంతా చలించలే దతడు. చివరికి గోమతి తల్లి ఆఖరి ప్రయోగం ప్రయోగించింది.

''నేను నీకు అప్పగించేస్తాను. ఏంచేస్తావో నువ్వే చూసుకో ఈ ఇంటికి కోడలిగా వచ్చిందది. ఇప్పుడు దాని శవమే ఇక్కణ్ణించి వెళుతుంది. సాయంకాలానికి మీ ఇంటికి వచ్చేస్తుంది. నీ ఇష్టం నువ్వేం చేస్తావో,''

మళ్లీ పెళ్లాం మెడకి చుట్టుకుంటుం దని గ్రహించేశాడు రూపలాలు. ఉన్నపళాన లేచి అరిచాడు — ''ఇదిగో, ఇంతదాకా ఎంతో సహించాను. కాని స్పష్టంగా చెప్పేస్తున్నాను, అలాంటి చెడునడత ఆడదాన్ని నా కణం కూడా నా ఇంట వుండనివ్వను.''

గోమతి తల్లి నిట్టూర్పు విడిచింది. కళ్లనించి కన్నీళ్ళు ధారలు కట్టాయి.

ఇరుగు పొరుగు తగు మనుష్యులు మధ్య పడి రాజీ కుదర్చడానికి ప్రయత్నించారు. కాని రూపలాలు స్పష్టంగా చెప్పేశాడు— ''ఎవరింటి సంగతి వారు చూసుకోండి. నా ఇంటి విషయంలో మరొకరికి తలనొప్పి దేనికి?''

''గురివింద గింజ కింది నలుపు కానదట. ఇతర్లవేపు వేలు చూపుతుంది.'' అంది అమ్మ.

''నాముందు ఎవరైనా మాటాడితే వుల్లిపాయ ఒలిచేసినట్టు ఒలిచేస్తాను బంధువుల్లో పొంతోడిగిన ఇల్లెవరి దుందని,'' అంది నాయనమ్మ.

కొన్నాళ్ళు గడిచాయి. గోమతికంటే చెడ్డ అమ్మాయి నయినా ఎవరూ తనకి ఇవ్వరని రూపలాలుకి తెలిసిపోయింది.

ఒకనాడు రూపలాలు అక్క తన అయిదు గురు పిల్లలతో ఏడుస్తూ మొత్తుకుంటూ వచ్చేసింది. భర్త ఆమెని కొట్టి ఇంటినించి తరిమేశాడు.

ఆమెను చూడడంతోనే ఒళ్లు మండుకొచ్చింది తల్లికి. ''ఏం, అలాటి ఇలాటి ఇంటిపిల్ల అనుకున్నాడా వాడు, చిన్నమాటకే చెయ్యి చేసుకుని ఇల్లు వెళ్లగొట్టాడూ? రెండు రోజుల్లోనే తెలుస్తుంది, చెవులు నులుపుకుని వస్తాడో లేదో చూద్దురు కాని'', అంది.

రూపలాలు తనలో తాను అనుకున్నాడు. ''నాకు బుద్ధి చెప్పాడుకదా, తానే ఇలా చేశాడేం?

నెలలు గడుస్తున్నాయి, కాని అల్లుడు దగ్గిరనుంచి కబురులేదు. పూర్వం నాలుగు దినాలైనా ఒదిలి వూరుకునేవాడు కాదు: ఉన్న నాలుగు రోజులూ ఉదయం సాయం కాలం హాజరయేవాడు. అత్త ఒకటి రెండు పార్లు కబురుపెట్టింది రమ్మని. అయినా అల్లుడు రాలేదు. రూపలాలుకి రొక్కటం వచ్చింది. ధరలు పెరిగిపోయి ఇబ్బంది హెచ్చింది. నాయనమ్మా, అమ్మా, అక్కా అందరూ పగలనక రాత్రనక ఒకటే గోల. తుదకి రూపలాలు స్వయంగా బావగారింటికి బయలుదేరాడు. బయల్దేరే ముందు అమ్మ చెప్పింది— 'మునేమీ అనకు నాయనా, అమ్మ రమ్మందని మాత్రం అల్లుడితోచెప్పు. సాయంకాలం ఆఫీసునుంచి ఇలా రమ్మను.'

సాయంకాలం అల్లుడు వచ్చాడు. రాగానే అందుకుంది అత్త — 'ఇనాళ్ళదారి తప్పావా నాయనా, మామీద ప్రేమపోతే పోయింది, పిల్లలమీదైనా ఇంత ప్రేమ లేదా? వూరిగ్గా ఒదిలే పెట్టేశావా?''

అన్నిప్రశ్నలకీ అల్లుడు గంభీరంగా ఒక్కటే జవాబు చెప్పాడు— ''అలాగే అనికోండి.''

అల్లుడు పోట్లో నాటి పోట్లోనే వుంది. చప్పున అంది అత్త— ''ఒదిలెయ్యడం అంత నవ్వుతా లనుకున్నావా?''

''మూడు ముళ్లు కట్టిన పెళ్లాం. ఏం తెచ్చుకుందీ,వుంచుకుందీనా?'' తాళం వేసింది నాయనమ్మ.

''ఏమైనా కానీండి, పగలూ రాత్రి గొ తప్పిపోతుంది కదా!'' వెమ్మదిగా అన్నాడ, అల్లుడు.

''పారేస్తే కంకర, కొజ్జంవేస్తే ముత్యం. వసందూ, నాపసందూ పెళ్లికి ముందే చూసు కోవాలి. ఇప్పుడు గడువుకు పోవడమేమంచిది'' అంది అత్త.

''ఏదన్నా మంచిది మరోటి కుదిరితే చూడండి, నాకు అయిదు వందలు కట్నం ముయినా దొరుకుతుంది'' వ్యంగ్యంగా అన్నాడు అల్లుడు.

అత్తగారికి అర్థం కాలేదు. ''అప్పుడు నువ్వే అక్కర్లేదన్నావు కట్నం. పెళ్లప్పుడు ఈడూ జోడూ కుదిరింది. పిల్లలు పుట్టాక దాని అందచందాలు పడిలాయి. నీకు అయిదు వందలు జీతం అయిందంటే, ఇదీ దాని భాగ్యంవల్లే అయిందేమో ఎవరికి తెలుసు?''

''ఈమాటల కేంలెండి, పోనీయండి. ఒక్క రోజుకూడా పడదు'' చిరాకుగా అన్నాడు అల్లుడు. అత్తకి దుఃఖం వచ్చింది.

''నేనీకు ఏం హానిచేశాను? ఎందుకింత దుఃఖపెడతావు నన్ను?'' అంటూ వలవల కన్నీరు కార్చింది.

అల్లుడికి అవకాశం దొరికింది. ''ఇవాళ మీకు బోధపడింది, కూతుర్ని హింసపెడితే తల్లి హృదయం ఎంతబాధపడుతుందో, ఆవాళ రూపలాలు భార్యని ఇదే ఇంటినించి తరిమేసినప్పుడు ఈతల్లిగుండె ఎక్కడికి పోయింది?''

ఇది విని మాటాడలేక పోయింది అత్త నొక్కుకు పోతున్నగొంతుకతో అంది — ''కోడల్ని తగిలెయ్యడం నాకు సుఖంగానే వుందనుకుంటున్నావా బాబూ? కొడుకు చేసిం దానికి మరో ఉపాయం లేకపోయింది.''

''మేం వాడిమాట కాదంటే ఎలా గడుస్తుంది?'' పల్లవి పాడింది నాయనమ్మ.

''అన్నివిధాలా కపుకులే నాకు. ముందు నుయ్యి, వెనక గొయ్యి. నాకు ఇదేలా కూతురో అదీ అలాగే కూతురు'' అంది అమ్మ.

''నాకు అదంతా తెలీదు. మీరు అత్తా కోడళ్ళు పట్టుపడితే రూపలాలు ఎలా భార్యని తీసుకురాడో చూస్తాను.'' అన్నాడు అల్లుడు.

కొంచేపట్లో రూపలాలు ఆఫీసు నుంచి వచ్చేశాడు. అమ్మదగ్గిర అన్నీ విని అక్కతో అన్నాడు —

''ఇదంతా మీరందరూ కూడబలుక్కుని ఆడిన నాటకం అన్నమాట.''

అనంతరం అల్లుడు వెళ్లి గోమతిని తీసుకు వచ్చాడు. వస్తూనే రూపలాలుతో అన్నాడతడు. ''నేను ఉదయాన్నే మీ అక్కయ్యని తీసుకు దయచెయ్యాలి.''

రూపలాలు మాటాడలేదు. మనసులో కోపం మొహంలో తెలియనీయకుండా లోపలికి వెళ్లిపోయాడు.

మర్నాడు ఉదయం గోమతి వంటింట్లో వంట చేస్తుంది. కొత్తింట్లో కూతురు ఏడుపు లంకించుకుంది. అతని ఆఫీసుకు వేళయిపోతూవుంది. రూపలాలు అమ్మతో అన్నాడు— ''అమ్మా, దాంతో చెప్పు, ముందు పిల్లా, తరవాత తిండీ అని.''

అమ్మ తియ్యనిమాటలతో కోడల్ని అంది— ''ఎంతసేపయి చెపుతున్నాను తల్లీ! నువ్వు వినకుండా వున్నావు. ముందు పాపని వూరుకో బెట్టమ్మా!''

నాయనమ్మ పల్లవి పట్టడం మానలేదు— ''ఇప్పటి తల్లులు ఇంతే. పిల్లల ఏడుపుని వినిపించుకోనైనా వినిపించుకోరు.''

అమ్మ వంటకి కూచుంది. కోడలి రచ్చొ పట్టుకుని అంది— ''నువ్వు పాపని వూరుకో బెట్టు. ఈపని నేను చూస్తాలే.''

సాహిత్యంలో విలువలు:

సాహిత్యానికి సత్యదృష్టి అత్యంత ప్రధానం

శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు

'ఈ కావ్యంబాగుంది, ఆ కావ్యం బాగుండ లేదు', 'ఆ కావ్యంకంటె ఈ కావ్యం బాగుంది'—ఇటువంటిమాటలువక్తమనస్సులో ఉన్న కొన్నివిలువలను సూచిస్తాయి. మొదటి వాక్యానికి అర్థం: కావ్యం బాగుండాలంటే ఏ యేవిలువలు అవసరమని వక్త అనుకొంటు న్నాడో అవి ఈ కావ్యంలో పుష్కలంగా ఉన్నా యనీ, ఆ కావ్యంలో శూన్యంలనీ, ఆ విలువలు ఈ కావ్యంలో ఉన్నంత ఎక్కువరాశిలో ఆ కావ్యంలో లేవు అని రెండో వాక్యంసారాంశం. సాహిత్య విమర్శ ఫలవంతం కావాలంటే విమర్శకుడు తనవిలువలను ముందుగాచెప్పి, ప్రత్యేక కావ్యాలకు ఆ విలువలను అన్వయింపజేసి సాధించిన నిర్ణయాలు ఆటుతరువాత ప్రకటించడం అవసరం. ఏవిలువలు ఆదరించదగ్గవో, ఏవి నిరాకరించదగ్గవో ఏతరాని కాతరంవారిలో చర్చ జరిగి ఆ తరంలో ఎక్కువమంది ఆమోదించే విలువలు నిర్ణయమైతే ఉదాత్తసాహిత్యం, ఉత్తమసాహిత్య విమర్శ ఆవిర్భవించే అవకాశం ఏర్పడుతుంది.

భాషలాగే సాహిత్యమూ మానవుని సంఘ జీవితానికి సంబంధించినది. శాస్త్రీయపద్ధతులలో మానవుని సంఘ జీవనప్రక్రియలను అనుశీలించడానికి పూనుకొన్నమానవ, సంఘ, ఆర్థిక, మనశ్శాస్త్రాలవంటి సాంఘిక శాస్త్రాలన్నిటిలోనూ 'విలువ' అనేభావం చాలా ప్రధానమైంది. సాహిత్యశాస్త్రానికి కూడా 'విలువ'నుగూర్చిన చర్చ జీవగర్ర.

ఆహారం, నిద్రవంటివి కొన్ని మాత్రమే మానవునికి పుట్టుకతోనే సంక్రమించే విలువలు. చాలా విలువలు ఆటుతరువాత సంఘ జీవనంవల్ల అలవడేవే! ఆరంభంలో శిశువు ఆకలి అయినపుడే ఏడుస్తుంది. తల్లి వచ్చి పాలిచ్చి వెళ్ళిపోకుండా కాసేపులాలించి ముద్దు పెట్టుకొని మరీవెళుతూంటే, నాలుగురోజులు ఆదిఅలవాటయేసరికి 'తల్లిలాలన—బుజ్జగింపు' అనేమరో కొత్తవిలువ నేర్చుకుంటుందిశిశువు. కడుపునిండుగా ఉన్నప్పుడు కూడా ఏడవడం సాగిస్తుంది. తల్లివచ్చి బుజ్జగిస్తేనేగాని ఊరుకోడు.

''ఒకవస్తువు, లేక భావం అతిసూక్ష్మ ప్రక్రియలద్వారా మానవునివేదన (feeling) నీ, అభిలాషని సంతృప్తి పరచగలశక్తే ఆ వస్తువుకి లేక భావానికి ఉండేవిలువ''* అని 'విలువ' నిర్వచింప బడింది. — మానవునివేదనలూ, అభిలాషలూ చాలాభాగం సంఘజీవన ఫలితంగా ఏర్పడేవి కావడంవల్ల వేర్వేరుసంఘాలలో, వేర్వేరు కాలాలలో అవి భిన్నంగా ఉండడం సహజం. అందుచేతవిలువలలో వైవిధ్యమూ, విభిన్న దేశకాలాల విలువలమధ్య వైరుధ్యమూ గోచరిస్తున్నాయి.

సంఘ జీవనంవల్ల వ్యక్తి నేర్చుకొన్న వేదనలనూ, అభిలాషలనూ సంతృప్తిపరచే విలువలు ఎన్నిచెప్పినా—ఆ సంఘంవారికే పరిమితంకాక తప్పదు. ఉదాహరణకు: కన్యాదానం, వధువుని వరుని ఇంటికి అంపకాలు చెయ్యడంవంటి ఆచారాలు అమలులో ఉన్న మన సంఘంలో కాళిదాసుని అభిజ్ఞానశాకుంతలములోని—

''యాస్యత్యద్య శకుంతలేతి హృదయం సంస్పృష్టముత్కంఠయా
కంఠస్తంభిత బాష్పవృత్తి కలుష శ్చింతా జడం దర్శనమ్
వైక్లబ్యం మమతా వదీదృశ మహో స్నేహా దరణ్యౌకసః
పీడ్యన్తే గృహిణః కథంను తనయా విశ్లేష దుఃఖైర్నవైః''

అనే ఈ శ్లోకం కలిగించే అనుభూతిని మరొక ఫ్రెంచి, ఆంగ్లేయాది సంఘంవారిలో ఉద్బుద్ధంచేయలేకపోవచ్చు. పాశ్చాత్యదేశాలలో వివాహమైన విహారయాత్ర (honeymoon) కు బయలుదేరే వధూవరులకు బంధు మిత్రుల సంతోషంగా టాటా చెప్పడమే జరుగుతుంది. గాని, ఉత్కంఠ,గాద్గద్యం,వైక్లబ్యం— ఏవీ వారిలో కనుపించవు. అందుచేత అలాంటి సందర్భాంలో భారతీయుల 'దుఃఖం అర్థరహితమైంది'గా వారికి తోచవచ్చు. కేవలం స్నేహభావంవల్ల వియోగం కలిగించే విషమ వ్యథకంటె సంతతి విశ్లేషంవల్ల తల్లిదండ్రులు మన సంఘంలో పొందుతున్న దుఃఖం మరింత తీవ్రమైంది. యుక్తవయస్సు వచ్చిన బిడ్డల తాత్కాలిక వియోగం వల్లకలిగేదుఃఖం సర్వజంతు సాధారణమైంది కాదు. సంఘ జీవనంవల్లనే మనసులో కలిగిన విలువలది. మరికొన్నాళ్లకు మన సంఘవ్యవస్థ పూర్తిగామారి, ప్రేమవివాహాలు ఎక్కువై పాశ్చాత్య సంఘ సదృశంగా మన సంఘంకూడా తయారైననాడు మనకూ కాళిదాసుని పై శ్లోకం నవ్వు తెప్పించడం జరుగవచ్చు. మళ్లీ ఆ అభిజ్ఞాన శాకుంతలంలోదే మరో శ్లోకం చూడండి:

''ఆలక్ష్యదంత ముకుళా ననిమిత్తహాసై:
రవ్యక్త వర్ణ రమణీయ వచఃప్రవృత్తీన్
అంకాశ్రయప్రణయిన స్తనయాన్ వహన్తో
ధన్యాస్తదంగ రజసా మలినీభవన్తి.''

పసిపాపలు ముద్దులొలికేపాలపళ్లు బయట పెడుతూ అకారణంగానే మాటిమాటికీ నవ్వు లొలకబోస్తారు. వచ్చీరాని తొక్కుపలుకులతో శ్రవణానందంచేస్తారు. కన్నముద్దు చేస్తేవచ్చి ఒళ్లోతప్ప క్రింద కూర్చోరు. నర వాహనప్రియు లువాళ్లు. అలాంటి పసిబిడ్డల్ని ఎత్తుకొని వాళ్ల ఒంటిధూళి తమ ఒంటినిండా పట్టించుకొనే అదృష్టానికి నోచుకొన్నవాళ్లు ఎంతధన్యులోగదా! పుత్రసౌఖ్యంలోనించి తండ్రులకు ఎక్కడ ఏ పసిబిడ్డ కనిపించినా మనసులో కలకవేసే భావపరంపర ఇది. పెద్దలకు పిల్లలంటేముద్దు. ఉండడం దేశకాలాబాధితమైన సహజప్రవృత్తి. అందుకే ఈ శ్లోకంలోని అనుభూతిని ఏ కాలంలోని ఏ సంఘంలోని వ్యక్తి అయినా కొంతవరకైనా పంచుకోగలుగుతాడు.

ఇటువంటిదే మరో శ్లోకం—అభిజ్ఞాన శాకుంతలంలోదే:''రమ్యాణి వీక్ష్యమధురాంశ్చ నిశమ్యశబ్దాన్పర్యుత్సుకోభవతి యత్సుఖితోపి జంతు: తచ్చేతసా స్మరతినూన మబోధపూర్వమ్ భావస్థిరాణిజననాంతర సౌహృదాని''.

మనకు నిత్య పరిచితంగానే ఉంటూ,అయినా వాటికి కారణం బోధపడని అంశాలు మన చుట్టూ ఎన్నో ఉన్నాయి. వాటికారణాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస సర్వమానవులలోనూ సహజంగా కనిపించే లక్షణం. అలాంటి ఒక అంశాన్ని తీసుకొని వ్రాసినశ్లోకం అవడంవల్ల, ఇది కూడా సార్వ జనీనం అనవచ్చు. కొన్ని కొన్ని దృశ్యాలు అందంగా అనిపిస్తాయి. ఆకలిదప్పులు కూడా మరచి అలే చూస్తూ ఉండిపోతాం. అలాగే కొన్ని కొన్ని ధ్వనులు మధురంగా వినిపిస్తాయి. మనల్ని మైమరపిస్తాయి. ఏమిటి దీనికి కారణం? దీని అంతస్సత్త్వం ఏమిటి? ఎన్నిలక్షలసార్లు సమాధానాలు చెప్పినా ఎప్పటి కప్పుడు మళ్లీ ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోతుంటుంది. అయితే—ప్రతి జవాబూ తాత్కాలికంగా అయినా తనకు అందని దాన్ని దేన్నో అందుకొన్న తృప్తి ప్రశ్నకు కలిగిస్తూ ఉండడం ఇందులోని విశేషం. ఈ ప్రశ్నకు కాళిదాసు చెప్పిన జవాబు ఇది: ''జన్మాంతరాల సౌహృదాలు— అంటే స్నేహాలు— మన మనస్సులో మనకు తెలియకుండా పేరుకొని ఉన్నాయి,అందువల్ల ఆ దృశ్యాలూ,మధురమైన శబ్దాలూ ఆ సౌహృదాలను మనం స్మరించేట్టు చేస్తున్నాయి. సుందర వస్తు దర్శనంవల్ల, మధురశబ్ద శ్రవణం వల్లమనకు ఆనందం కలగడంలోని కిటుకు ఇదే'' అంటాడు కాళిదాసు.

భారతీయ వాఙ్మయం ప్రారంభ దశలో— వేదకాలంనాడు—సాహిత్యం, శాస్త్రం వేరు వేరుకావు. వేదంలో ప్రతి ఒక్కటి ప్రతి మంత్రం అటుశాస్త్రమూ, ఇటు కావ్యమూ కూడా. వాటిని దర్శించినవారు ద్రష్టా, కవి రెండూను. అవి జీవితాన్ని ఒకేసమగ్రదృష్టితో చూసిన రోజులు. ఒకేపరతత్త్వానికి చెందినవి గదా— సత్యం, శివం, సుందరం అనే మూడు అంశలూ! అందుచేత అన్నిటిప్రతిపాదించే ప్రతి ఉక్తిలోనూ ఆమూడు అంశలకూ సమప్రాధాన్యం ఉండడం సహజం. విశ్లేషకదృష్టి ప్రబలిన తరువాతికాలంలో సత్యాంశ ప్రతిపాదకాలు శాస్త్రాలుగానూ, సుందరాంశ ప్రతిపాదకాలు కావ్యాలుగానూ, శివాంశ ప్రతిపాదకాలు స్మృతులూ, నీతి శాస్త్రాలుగానూ విడిపోవడం జరిగింది.

వేదంలో కవ్యాండకు సంబంధించిన మంత్రాలను పరిహాసే ప్రకృతివర్ణన పరమైన ఉషస్సూక్తం(ఋగ్వే 4.51) వంటివిగాని,

(మిగతా 7 వ పేజీలో)

* " . . . . Capacity for satisfying feeling and desire in various intricate ways." — I. A. Richards: Principles of Literary Criticism, p. 47.

వారం వారం: ఆకాశవాణి

(ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు)

రచన: ''కౌండిన్య''

ఈ వారం వరుసగా నాలుగయిదురోజుల కార్యక్రమాలు వినగలిగాను. మొదటి కార్యక్రమం 23 వ తేదీరాత్రి 8—15 నిముషాలకు హైదరాబాదుకేంద్రంనుంచి ప్రసారమయిన ప్రసంగం. ''మారుతున్న సమాజం —సామాన్యమానవుడు'' అన్నశీర్షికతో ''వ్యాపారపద్ధతులను'' గురించిన ప్రసంగం ఒకవిధంగాచూస్తే ప్రసంగం బాగుందని చెప్పవచ్చు చదివినరీతికూడి బాగానే ఉంది. అయితే అదివిన్నంతసేపు ఈ కార్యక్రమం హైస్కూలు విద్యార్థులకు కాదుగదా అనిపించింది కారణం విషయవిపులీకరణ అంత సులభంగా బొలురకుచెప్పినరీతిగా ఉండడం. ఆ సమయంలో వచ్చేప్రసంగాలు యింకకొంచెం బరువుగా ఉండవచ్చు అంతమరీసులభంగా ఉండనవసరంలేదు. ఆ సమయంలో ఎక్కువగా వినేశ్రోతలు చాలావిషయాలలో కొంత తెలిసినవారూ, వయస్సులో కూడా యువదశ దాటి మధ్యవయస్సుకలిగి అనుభవం గడించిన వారూను. వారికి యీ ప్రత్యేక విషయంలో అంతపాండిత్యంగాని ప్రతిభగాని లేకపోయినా కొంచెంక్లిష్టమయిన విషయాలనుకూడా గ్రహించగల వయఃపరిపాకమూ ప్రజ్ఞ కలవారునూ. అందువల్ల యింకాకొంచెం ఎక్కువ విషయాలు చెప్పినప్పటికీబాధలేదు. యీ సమయంలో ప్రసారమయ్యే ప్రసంగాలస్థాయి కొంచెంహెచ్చుగా ఉండడం అక్షేపణీయం కాదుసరికదా వాంఛనీయంకూడాను.

ఇక 24 వ తేదీన 7—45 నిముషాలకు ప్రసారమయిన, విశ్వవిద్యాలయాలకై నిర్దేశింపబడిన కార్యక్రమం. అందులోని మొదటి అంశం, ''యువపరీక్షలేనా'' అన్న అంశంపై చర్చ. బాగానేఉంది. ముఖ్యంగా వనితా మహావిద్యాలయ విద్యార్థిని నిర్వహణం. అయితే నిర్వహణలోబిగిలేదు. యింతకంటె ఉదాత్తంగా సమర్థవంతంగా నిర్వహించి ఉండవచ్చు. చివర నిర్వాహకులుతాము, యిదివరకు తమకుతెలియని విషయాలనెన్నింటినో యీ చర్చవల్ల తెలుసుకున్నామని చెప్పడం అంత ఉచితంగాలేదు. అదినమ్రత అనిపించుకోదు. వారికిఅనేక విషయాలలో అభిజ్ఞత ఉన్నదనే ప్రాతిపదికపైనేవారిని నిర్వాహకులుగా నియమించారు. యింకొకవిషయంకూడా. చర్చించిన అంశాలు చాలవరకు చర్చనీయాంశానికి చెందినవి. అందువల్ల ''యువపరీక్షలేనా'' అన్నమీమాంసకు సరియయిన న్యాయంచేకూరలేదు. ఇక రెండవఅంశం, ''సంగీతనవంతి'' అనిపెద్ద పేరుతో ప్రసారమయిన సావేరిరాగాలాపన. మూడవ అంశం ''పరిచయం'' అనిచెప్పారు. పరిచయకర్త కార్యక్రమంలో ''ఉ'' ''ఆ'' అని బరువుగా మంద్రస్థాయిలో, ''అతిమంద్ర'' స్థాయిలో నిర్జీవంగా వూకొట్టడంతోనే తృప్తి చెందారు. ప్రిన్సిపాల్ రమణగారు తమ కళాశాలనుగూర్చి విపులంగానేచెప్పారు. కాని ''కామర్సుకాలేజీ'' అన్నదానికి ''వాణిజ్య కళాశాల'' అన్నారు. ఈ అనువాదం సరి అయినదేనా అనేసందేహం కలిగింది. ఎందుచేత నంటే అక్కడ బోధించేది ''వాణిజ్యం''కాదు వాణిజ్యసంబంధమైన విషయాలు. ప్రవారంతో ఉన్నపదంమరి అదేనేమో?

25 వ తేదీన ప్రసారంచేసిన వార్తావాహినిలో కొన్ని రికార్డింగులు తప్పుస్పీడులో రికార్డు అయినట్లు కనిపిస్తుంది. ఇది సరిచూసుకొని ఉండవచ్చు. ఇట్టిసాంకేతిక లోపాలను సకాలంలో సరిచేసుకోవడం అవసరం.

26 వ తేదీన విజయవాడనుంచి 7—45 నిముషాలకు ప్రసారమయిన ''చిన్నపురెడ్డి'' నాటిక, అమరునాడుకాబోలు హైదరాబాదు నుంచి ప్రసారమయిన ''ఉత్తమాయిల్లాలు'' నాటికా చాలా బాగున్నాయి. యివి రెండూ యిదివరకు ప్రసారమయినవే అయినా వాటిలో ఉన్నత ఉత్కృష్టతవల్ల,తిరిగివిని ఆనందించ వీలయింది. ''చిన్నపురెడ్డి'' నాటి లోని సహజ వాతావరణసృష్టి, ఉత్తమాయిల్లాలులో అభూతభావుకత, అపూర్వకథాసృష్టి చాలా బాగున్నాయి. మొదటిదానిలో ''చిన్నపు'' పాత్రధారి, రెండవనాటికలోని ''యెంకి'' పాత్రధారిణి చాలాసమర్థతతో తమపాత్రలను ఒప్పించారు. మొదటినాటికలో ''రత్తి'' ఆక్రందనం సహజం అయినా కళాత్మకత కొంచెం జుగుప్సాకరంగా ఉంది. మొత్తానికి వినదగ్గ నాటికలు.

కాలక్షేపం

''త్రికగా పేరు సంపాదించటానికి ఏమార్గ మేమిటి బైరాగీ!'' అని అడిగాడు కంపు.

''మార్గాలు లేకేం, చాలా ఉన్నాయి. కాని అన్నిటికన్నా సులువైన మార్గం ఒక్కటే ఉంది'' అన్నాను.

''ఏమిటది?'' అన్నాడు ఆతురతగా కంపు.

''నువ్వు చావటం!'' అన్నాడు.

''ఆ ఆ! ఏమన్నావ్!'' అన్నాడు కంపు.

''అమంగళం ప్రతిహతమవుగాక!''అన్నాడు మాసిన గడ్డం నిమురుకొంటూ.

''కంపు చావటమే! ఆంధ్రదేశం ఏమైపోతుంది?'' అన్నాడు తి. శ.

''ఆ భయం ఏమాత్రం లేదు. నీవి చిరాయుః'' అన్నాడు నీలమేఘం.

''కీర్తి సంపాదించటానికి చనిపోవటమంత సులువైన మార్గం మరొకటి లేదు. గర్భశత్రువులు కూడా బ్రతికి ఉన్నంతవరకూ నువ్వెప్పుడు చస్తావా అని శాపనార్థాలు పెట్టిన వాళ్ళుకూడా నువ్వు చావగానే ''అయ్యో పాపం! వచ్చినపోయాడే'' అని లేని ఆప్యాయత కనబరుస్తారు. నీ గురించి శోకసభలు జరుగుతాయి. పత్రికల్లో రాస్తారు. బ్రతికి ఉన్నంత వరకూ నీ పేరు తలవనివాళ్ళుకూడా నీ నామం జపిస్తారు. జీవితకాలంలో నువ్వు తమ కెక్కడ అడ్డుతగులుతావో అని నిప్పు వెండ్చిన ప్రత్యర్థులు కూడా ముక్తకంఠంతో మెచ్చుకొంటారు. నీ కీర్తి అమాంతం పెరిగిపోతుంది. చావులో ఎన్ని సుగుణాలున్నాయో చస్తేకాని అర్థంకాదు'' అన్నాను.

''నీ మాటలన్నీ వింటుంటే చస్తేనే బాగుండేట్టుందే!'' అన్నాడు కంపు.

''చస్తే చచ్చావుకాని ముందు పత్రికా విలేఖరులకు కబురు చెయ్యి!''అన్నాడు తి. శ.

''ఎందుకని?'' అని అడిగాడు కంపు.

''నీ మరణ వార్త నీకన్నా చక్కగా ఎవరు వ్రాసుకోగలరు?'' అన్నాడు నీలమేఘం.

''అవును. లేకపోతే మన జీవిత వివరాలు పత్రికల్లో ఆనాకులు వెవాకులు రాస్తారు'' అన్నాడు కంపు.

''అందుకనే ముందు పత్రికా విలేఖరులకు కబురు చెయ్యమనేది:'' అన్నాడు నీలమేఘం.

''సరేకాని తీరా వాళ్ళందరకూ కబురు చేసిన తర్వాత చావకపోతే!'' అని ప్రశ్నించాడు కంపు.

''అప్పుడు నదరు పత్రికల వాళ్ళంతా నిన్నెట్లాగైనా చిత్రవధ చేస్తారు.'' అన్నాను.

''కాబట్టి ఇది ప్రమాదమే!'' అన్నాడు కంపు.

''మరో సులువైన మార్గం లేకపోలేదు'' అన్నాడు.

''ఏమిటది?'' అన్నాడుకంపు ఆశగా.

''నువ్వు ఏ కుతుబ్‌మీనార్ మీదనుంచో, లేక పార్లమెంట్ భవనంమీదనుంచో దూకి చచ్చిపోయావనుకో అప్పుడు పత్రికలవాళ్ళు తప్పకుండా నీ గురించి వ్రాస్తారు. లేకపోతే నీకు రెండు గుండెలో, నాలుగు చేతులో ఆట్లాంటివేమన్నా ఉన్నాయనుకో అప్పుడు కూడా ఫరవాలేదు. నీ గురించి వ్రాస్తారు'' అన్నాను.

''అంటే గంగిరెద్దులాగావా?'' అన్నాడు తి. శ. అమాయకంగా.

కంపు కొరకొరా చూశాడు.

''లేకపోతే ఏదో సమస్య గురించి ఆత్మదహనం చేసుకో!'' (కంపు గడగడా వణికాడు.)

''నీ కది నచ్చనట్టుంది. పోనీ ఆమరణ నిరశన వ్రతం పూను! కాని ఈ రెండు పద్ధతులలోనూ వచ్చిన చిక్కేమిటంటే, ప్రజలందరినీ పీడించే బలమైన సమస్య కావాలి'' అన్నాను.

''మరి అలాంటిది లేకపోలేదే!'' అన్నాడు కంపు.

''అప్పుడు నిన్ను తలచేవాడే ఉండడు!'' అన్నాను.

''గట్టి చిక్కేనే!''

(మిగతా 7 వ పేజీలో)

తెగిందా! బర్నాల్ వేయండి





బర్నాల్
గాయాలను త్వరగా మాన్పుట ఖాయం

రేఖా చిత్రాలలో గాంధి జీవిత కథ-100

'హే రామ్': గాంధిజీ 'హే రామ్' అంటూ నేల కొరిగిపోయిన స్థలంలో ఒక శిలా ఫలకంమీద 'హే రామ్' అని వ్రాసి ఉంటారు. ఆయన ఉపాసించేవాటిలో ఈ ప్రపంచంలో ఎక్కువ ఏమీ కోరివుండేవారు కాదేమో! ఆయన రాముడు మానవు లందరికీ 'దేవుడే', 'ఆయనకు మానవసేవే మాధవసేవ'

గ్రహస్థితి

మేషంలో శని ప్రవేశం, కన్యలో గురు కేతువులు, వృశ్చికంలో కుజుడు, మకరంలో బుధుడు, కుంభంలో 13 వరకు రవి — తర్వాత 14 నుండి మీనంలో, మీనంలో రాహువు వక్ర శుక్రుడు, తులావృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

తారాబలం-చంద్రబలం

9—3—69 మొదలు 15—3—69 వరకు

మేషం

(అశ్విని భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారంలో బుధ శుక్రులు, 13 వరకు రవి అనుకూలురు. జన్మలో శని సంచార ప్రారంభంచే ఏలినాటి శని రెండవ ఘట్టంలోకి వచ్చింది. మీకు శారీరక అనారోగ్యబాధలు— పనుల యందాలస్యము— వ్యాపార వృత్తులలో శత్రుబాధ — వ్యతిరేక వాతావరణం తప్పవు. శనికి తైలాభిషేకం — దానం — జపం జరిపించుకొనుటవుంచిది. ప్రస్తుతం ఆరోగ్య లోపం, ప్రయాణాలలో వివాదాల సూచన — కార్యవిఘ్నం — అకాల భోజనం, వృత్తి ఉద్యోగాలలో వృథా శ్రమ — కార్యభారం హెచ్చుగా వుంటాయి. వారాంతంలో పరిస్థితులు మెరుగుపడవచ్చును. 14, 15 తేదీలు అనుకూలం.

వృషభం

(కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1,2 పా)

ఈవారంలో గురుడు, రవి శుక్ర కేతువులు అనుకూలురు. ఏలినాటి శని ఆరంభమయినది. ఇంతకాలం మీకు అన్నిరంగాలలోను అనుకూలత ఉంటూవచ్చింది. ఇప్పుడు ద్వాదశశని ఆరంభమయినందున వృత్తి ఉద్యోగాలలో వ్యయ ప్రయాసలు, త్రిప్పట, వ్యర్థ ప్రయత్నాలు, అధికమయిన ఖర్చులు, అదృష్టము కలిసి రాకపోవుట మున్నగు ఫలితాలు రానున్న రెండున్నర సంవత్సరాలలోను చవిచూడవలసి వుంటుంది. శనికి తైలాభిషేకం, జపం దానం, శనిస్తోత్ర పఠనం చేయడం మంచిది. ఈవారం ఆరంభంలో ఉష్ణ పదార్థ భక్షణం వలన అనారోగ్యం, కళత్రవర్గంతో పట్టుదలలు వృత్తిలో శ్రమాధిక్యత వుంటాయి. వారం రెండవ భాగంలో శుభవార్తా శ్రవణం, దైవ పుణ్యకార్యాలు నెరవేర్చటం, వృత్తి ఉద్యోగ మూలక ఆదాయం, సంఘ గౌరవం ఏర్పడతాయి. 12, 13 తేదీలు మంచివి కావు. 14, 15 తేదీలు తీవ్రాలోచనలున్నా అనుకూలం కార్యజయం. ఆర్థిక లాభం.

మిథునం

(మృ. 3, 4పా—ఆర్ద్ర, పు.1, 2,3 పా)

ఈ వారంలో కుజుడు, బుధుడు, రవి శని అనుకూలురు. మీకు గ్రహబలం క్రమంగా అనుకూలిస్తున్నది. శని మేషప్రవేశం వలన గతకాలంలో వృత్తి ఉద్యోగాలలో ఏర్పడిన అవాంతర పరిస్థితులు తొలగి రానున్న రెండున్నర సంవత్సరాలలో క్రమంగా శుభ పరిణామాలు ఏర్పడతాయి. సుఖ సౌఖ్యాలు వ్యవహార జయం పొందుతారు. ఈవారంలో మీకు సాధ్యంగాని పని అంటూ వుండదు. వృత్తిలో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. శత్రువులు మీ దృక్పథం నుండి విడివడి కారుచీకట్లకు పలస పోతారు. మీ పేరు వింటే భయభ్రాంతులై పోతారు. వ్యవహారాలు కలిసివచ్చి శాంతి లభిస్తుంది. వ్యాపారంలో లాభాలుంటాయి. కళత్ర వర్గ మూలక అనుకూలత— సంఘంలో పేరు ప్రతిష్ఠల పెంపు — మిత్రుల సహాయం వుంటాయి. వారాంతంలో శుభ సంబంధమయిన ప్రయాణాలు — వృత్తిలో శ్రమాధిక్యత వుండవచ్చు. విజయవంతమయిన కాలం. 11, 12 తేదీలు అనుకూలం 14, 15 తేదీలు గమనించి వ్యవహరించుట ఉత్తమం.

కర్కాటకం

(పునర్వసు 4 పా— పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో కేతువు, శుక్రుడు అనుకూలురు. గ్రహానుకూలత లోపించినప్పుడు మెలకువగా, ఓపికగా గడపడం మంచిది. మేష శని ప్రవేశం గతకాలంలో మీకున్న మానసిక ఆందోళన తగ్గించవచ్చును. అయితే రానున్న రెండున్నర సంవత్సరాలలోనూ కూడా ఎక్కువ శుభాన్ని ఆశించే వీలులేదు. వృత్తి ఉద్యోగాలలో కార్యభారం — శత్రుత్వాలు వుంటాయి. మీ పేరు ప్రతిష్ఠలు చూసి అసూయపడే వారుంటారు. జాగరూకులై వుండండి. ఈవారంలో ఇంట బయట మీ ప్రతాప శౌర్యాలు ప్రదర్శిస్తారు. పదుగురిలో గౌరవాదరాలు లభిస్తాయి. వృత్తి వుద్యోగమూలమయిన పలుకుబడి, యత్న కార్యసాఫల్యం సిద్ధిస్తాయి. విందు వినోదాలతో కాలం గడుపుతారు. శుభ పుణ్య కార్యాలు కలిసి వస్తాయి. ఆర్థికంగా పరిస్థితులు బాగుంటాయి. 12, 13, 14, 15 తేదీలు అనుకూలం. ప్రయత్న లాభం. కార్యసిద్ధి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈవారంలో గురుడు, బుధుడు, అనుకూలురు. గ్రహబలం చాలదు. మీ ఉత్సాహం ఎంతవరకు ఉపయోగపడుతుందో మీకే అర్థం కాదు. మేష శని ప్రవేశంవలన రానున్న రెండున్నర సంవత్సరాలలోను ఆవేదన, పితృవర్గమునకు ఆరోగ్య భంగం, ప్రయత్నాలు కలసిరాకపోవుట, శత్రువర్గ భీతి, బంధువుల వ్యతిరేకత ఉండవచ్చును. శనికి తైలాభిషేకం, జపం, దానం జరిపించటం మంచిది. ఈ వారంలో ఇంట బయట విశ్రాంతిలేని కార్యక్రమాలు, కుటుంబ ఖర్చులవలన ఆర్థిక కటకట, వృథా ఆలోచనలతో కాలక్షేపం, వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత, బంధు మిత్రులతో అభిప్రాయభేదాలు వుంటాయి. ఈవారాంతంలో పరిస్థితులు కొంచెం మెరుగు పడతాయి. స్నేహితులు బంధువులు అనుకూలిస్తారు. శుభ పుణ్య కార్య ప్రయాణాలు కలిసివస్తాయి. వృత్తిలో సాధారణ అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. 9, 14, 15 తేదీలు మంచివి.

కన్య

(ఉ. 2, 3, 4 పా—హ., చి. 1, 2 పా)

ఈ వారంలో కుజుడు, 13వరకు రవి అనుకూలురు. శనిమేష రాశికి ప్రవేశించడంతో గ్రహబలంతగ్గిపోవడంవలన యత్నకార్యాలు ఫలించకపోవుట, వృత్తి వ్యాపారాలలో శ్రమ, త్రిప్పట, ఆర్థికంగా ఇబ్బందులు, కుటుంబంలో అనారోగ్య పరిస్థితులు మొదలైన ఫలితాలు రానున్న రెండున్నరసంవత్సరాలలోను అనుభవానికి రావచ్చును. శనిదేవునికి జపం, దానం, తైలాభిషేకం జరిపించుకొనుటచే శాంతి లభించే అవకాశాలున్నాయి. ఈ వారంలో సాధారణవృత్తి ఉద్యోగాలకు ఎటువంటి ఆటంకాలు రావు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. సాహసంతో కూడిన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీపరాక్రమం, పలుకుబడి ఉపయోగపడతాయి. శత్రువులున్నా ఏమీ చేయజాలరు, వారాంతంలో శుభ పుణ్య కార్యాలోచనలు, పుత్రమూలక సుఖం, కించిత్ అనారోగ్యం ఏర్పడ వచ్చును. 10, 11 తేదీలు మిక్కిలి అనుకూలం. చిత్తా నక్షత్ర జాతకులకు కార్యసాధనలో ఎక్కువ అవకాశం లభిస్తుంది.

తుల

(చిత్త 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ వారంలో 14 నుండి రవి, రాహువు అనుకూలురు. శని సప్తమ రాశిచలనం రానున్న రెండున్నర సంవత్సరాలలోను కొన్ని వడిదుడుకు పరిస్థితులకు అవకాశం కల్పించవచ్చును. కుటుంబంలోని సంతానమునకు కళత్రమునకు ఆరోగ్యం లోపించేవీలున్నది. ఏపని చేయాలన్నా ఉత్సాహం ఉండదు. ప్రతిపనిలోను అశ్రద్ధ, బద్ధకం ఏర్పడతాయి జీవితంపై వైరాగ్యంవరకు వెళ్లే దోరణి వుంటుంది. శనికి జపం—అభిషేకం, దానం ఇవ్వడం, స్తోత్రపఠనం చేయడం మూలంగా కొంతశాంతి లభిస్తుంది. ఈ వారంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులలో చికాకులుంటాయి. విసుగు మాటల కాఠిన్యత అరికట్టి మౌనంగా కాలంగడపండి. దైవ ధ్యానం—పుణ్యకార్యాలు ఆచరించి దుష్టశక్తుల ప్రభావాన్ని అరికట్టండి. ఇంటబయట గౌరవ భంగం రాకపోయినా తటస్థభావం ఏర్పడి క్రియా శూన్యులు కాగలరు. సాధారణ వృత్తి ఉద్యోగాలు తప్ప, నూతన ప్రయత్నాలు వ్యాపారాలు సాగవు. 9, 12, 13 తేదీలుఅనుకూలం.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో గురుడు, కేతువు, శుక్రుడు, శని అనుకూలురు. శని మేష ప్రవేశం నాలుగైదు సంవత్సరాలనుండి మొద్దుబారిన మీ బుద్ధిని — మనస్సును చిగురింప చేస్తుంది. మనోవేదన — భయం, మటుమాయ మవుతాయి. కొండంత ధైర్యం ఏర్పడిపదుగురిలో మీపరాక్రమం చూపగలుగుతారు. శత్రువులు వికావికలైపోతారు. ఆరోగ్యంకుదుటబడుతుంది. శాంతి సుఖం, జయం లభిస్తాయి. రానున్న రెండున్నర సంవత్సరాలలోను మీరు ప్రయత్నించి సాధించలేనిదేమీ లేదు. ఋణవిమోచన పాపనాశనం కలుగుతాయి. ఈవారంలో వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం — నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక తొందరలు తగ్గి ఆదాయం లభించి కుటుంబంలో శాంతి ఏర్పడుతుంది. ధైర్యసాహసాలతో చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార రంగం లోనివారికి వారాంతంలో ఆకస్మిక అదృష్టం కలిగే సూచనలున్నాయి. మీమాటకు తిరుగులేదు. మీ పనులకు ఆటంకాలు రావు. జయంమీదే. ముందడుగువేసి ప్రయత్నాలు సాగించండి. 10, 11, 14, 15 తేదీలు అనుకూలం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో బుధుడు, 13 వరకు రవి, శుక్రుడు అనుకూలురు. మేష శని సంచారం రానున్న రెండున్నర సంవత్సరాలలోను మీ మనస్సుకు వేదన కలిగించే సంఘటనము సూచిస్తుంది. కుటుంబంలోను, సోదరవర్గంలోను కలతలు, ఆర్థికసంబంధ చిక్కులు ఋణబాధ, కార్యవిఘ్నాలు, నిలకడలేని ఆలోచనలు, మొదలైన ఫలితాలుంటాయి. శనికి జపం, దానం, అభిషేకం, నిరంతర స్తోత్ర పఠనంచేసి శాంతి పొందండి. ఈవారం ఆదిలో ప్రయాణం, అందు వస్తు సామగ్రి —డబ్బు నష్ట సూచన కలదు. జాగ్రత్త అవసరం. వ్యర్థంగా త్రిప్పట ధనవ్యయం కలిగే అవకాశాలున్నాయి. వారంమధ్యనుండి పరిస్థితులలో కొంత అనుకూలత కనిపించి ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగ వృత్తులలో ధైర్య సాహసాలు చూపగలుగుతారు. స్వల్పంగానైనా ఆదాయం లభిస్తుంది, శ్రమమాత్రం వుంటుంది. కళత్ర ఆరోగ్య భంగంవలన గృహశాంతి తక్కువ. 12, 13 తేదీలు కొంత అనుకూలం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈవారంలో శుక్రుడు, గురుడు, కుజుడు 14 నుండి రవి, రాహువు అనుకూలురు. మీ రాశినాథుడు శనిదేవుడు మేషరాశిలో సంచారం ఆరంభించడంవలన రానున్న రెండున్నర సంవత్సరాలలోను గృహ వాతావరణంలో శాంతి లోపం, సుఖ సౌఖ్యాలకు భంగం, పేరు ప్రతిష్ఠలకుహాని, పనులలో ఆలస్యం వృత్తిలో ఉత్సాహలోపం మొదలైన ఫలితాలుండవచ్చును. శనికి జపం దానంమొదలైన శాంతులవల్ల కొంత అనుగ్రహం లభించవచ్చును. ఈవారం మీకు గ్రహబలం అనుకూలంగా వుంది. ప్రయత్నించిన ప్రయాణాలు, కార్యాలు నెరవేరుతాయి. స్థిరాస్తి సంబంధ వ్యవహారాలు, పెట్టుబడులు లాభదాయకంగా వుంటాయి. కళత్రవర్గ అనుకూలతఉంటుంది. పదిమందిలో మీకీర్తి వ్యాపించి గౌరవ మర్యాదలు ఏర్పడతాయి. శుభ సంబంధమయిన వార్తలు అందుతాయి. బంధు మిత్రులతో విందు వినోదాలతో కాలం గడుపుతారు. శాస్త్ర విజ్ఞాన పరిశోధకులకు నూతన అభిప్రాయాలు సిద్ధాంతాలు బలపడుతాయి. 10, 11, 14, 15 తేదీలు అనుకూలం.

కుంభం

(ధనిష్ఠ, 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

ఈవారంలో కుజుడు, శుక్రుడు, శని అనుకూలురు. గత ఏడు సంవత్సరాలనుండి మీరు పడిన కష్టాలకు అంతులేదు. అనేక విధాల కృంగిపోయిన మీకు మేష శని సంచారం రానున్న రెండున్నర సంవత్సరాలలోను ధైర్య స్థైర్యాలను, ప్రయత్న సాఫల్యాలను, కీర్తిని, ఆర్థికాభివృద్ధిని, వ్యాపార, వృత్తి వ్యవహారాలలో సాహసంతో కూడిన జయాన్ని చేకూర్చి సర్వవిధాలా రక్షిస్తుంది. ముందడుగు వేసి ప్రయత్నించి, జయం, లాభం పొందండి. ఈవారం వృత్తి వ్యాపారాలలో అధికలాభాలుంటాయి. మీ పలుకుబడికి లొంగనివారుండరు. ఉద్యోగస్తులకు పై పదవులకు వెళ్లే సూచన వున్నది. శత్రువులు మీనీడచూసి భయపడి మారుమూలలకు పలసపోతారు. రాజకీయరంగంలో వడిదుడుకులున్నా జయంమీదే, వారాంతంలో శుభ పుణ్యకార్యాలు కలిసివస్తాయి. 10, 11, 12, 13 తేదీలు యత్నకార్య సాఫల్యం గౌరవ మర్యాదలు.

మీనం

(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈవారంలో గురుడు, బుధుడు, శుక్రుడు అనుకూలురు. శని జన్మనుండి మేషంలో ప్రవేశించాడు. గత ఐదు సంవత్సరాలనుండి పడిన బాధలు ఒకరకం అయితే, ఇప్పుడు ఒకవిధంగా వుంటాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితులలో కష్టనష్టాల అనుభవమే వుంటుంది. ఎక్కువ ఆశించి నూతన ప్రయత్నాలు చేయడం మంచిది కాదు. గురుదేవుని అనుగ్రహంఆపత్కాలంలో ఉపయోగపడుతుంది. శనికి జపం, దానం, అభిషేకం చేయించి శాంతి పొందండి. ఈ వారం శుభగ్రహబలం కొంతవరకుఉపయోగపడుతుంది. వృత్తి వ్యాపార ఉద్యోగాలు లాభసాటిగా సాగకపోయినా, నష్టదాయకంగా మాత్రం వుండవు. స్వల్ప లాభాలు ఆశించవచ్చును. వారారంభంలో మానసిక చికాకులున్నా క్రమంగా శాంతి ఏర్పడి సాధారణ ప్రయత్నాలు ఆటంకాలు లేకుండా సాగుతాయి గౌరవానికి లోటుండదు 14, 15 తేదీలు మిక్కిలి అనుకూలం. కార్యసిద్ధి. జయం.

ప్రాచీన నాణాల గిరాకి

ఇటీవల బ్రిటన్‌లోని వర్సెస్టర్‌లో ప్రాచీన వస్తు సామగ్రి వేలంపాట జరిగినప్పుడు 1930 నాటి షిల్లింగ్ నాణాలు అయిదు పౌన్లవి పాటకు పెట్టగా ఒకరు 170 పౌనులు యిచ్చికొన్నారు. 1935 సంవత్సరపు అర్ధక్రౌన్ నాణెం 120 పౌనులు రాబట్టింది. వీటికి పోస్టులో కూడా విదేశాలనుంచి వేలంపాట జరిగింది. అమెరికా, కెనడా, స్విట్జర్లెండు, జర్మనీలనుంచి చాలామంది ఉత్తరాలలోనే వేలంపాట పాడారు.

వ్యవసాయమునకు, పరిశ్రమలకు
టెక్స్‌మో
మోటారు మరియు పంపులు
మానోబ్లాక్ సెట్లు



టెక్స్‌మో ఇండస్ట్రీస్
మెట్టు పాలయం రోడ్ ఆర్. ఎస్. పురం. కోయంబత్తూరు-2.
బ్రాంచీలు: మద్రాసు. మదురై. సేలం. తిరుచ్చి & బెంగుళూరు. పార్క్ రోడ్. విజయవాడ 4-3-129. హిల్ రోడ్. సికింద్రాబాద్-3.
NalinT1.101-T8

కాలక్షేపం

(6 వ పేజీ తరువాయి)

''కాబట్టి అలాంటి సమస్యను కూడా నీవే పుట్టించు'' అన్నాను.

''అదెలాగా?'' అని ప్రశ్నించాడు కంపు.

''మన ప్రక్క ప్రాంతంలోనో లేక మన ప్రాంతంలో మరోభాగంలోనో మన ప్రజలకు (అంటే కొందరికి) అన్యాయం జరుగుతున్నదని ఒక ఆందోళన లేవదియ్యి! ఆ ఆందోళనకు నాయకత్వం వహించు. కొంచెం పాకంపుదిరిన తరువాత ఆమరణ నిరశనవ్రతం పూను. అప్పుడు చూడు పత్రికలవాళ్ళు, ప్రజానాయకులు అంతా నీవద్దకు ఎలాపరుగెత్తుకువస్తారో!'' అన్నాను.

''మరి అలాంటి సమస్య దొరకవద్దా'' అన్నాడు కంపు.

''అందులోనే ఉంది కిటుకంతా. ఇప్పుడు సమస్య ఎత్తుకొంటే నీ పేరు మారుమ్రోగిపోయే ప్రమాదం లేకపోలేదు'' అన్నాను.

''రచయితలకు జరిగే అన్యాయాలనుగురించి ఆందోళన లేవదియ్యి'' అన్నాడు తి. శ.

''అప్పుడుగాని పత్రికలవాళ్ళంతా నిన్ను బహిష్కరించరు'' అన్నాడు నీలమేఘం.

''వద్దొద్దు! అలాంటి ఆందోళన మన కొద్దు.'' అన్నాడు కంపు తొందరగా.

''పోనీ, పత్రికలవాళ్ళకు జరుగుతున్న అన్యాయాలనుగురించిఆందోళన లేవదియ్యి'' అన్నాను.

''అంటే?''

''అంటే పత్రికలు అంతా కొని చదవాలని, ఒకరి పత్రిక ఒకరుగానీ, ఒకే పత్రిక పదిమంది గానీ, చదవగూడదని ఆందోళన లేవదియ్యి'' అన్నాను.

''అప్పుడు గాని ప్రజలు నిన్ను దేహశుద్ధి చెయ్యరు'' అన్నాడు నీలమేఘం.

''గట్టి చిక్కేనే, ముందు గొయ్యి, వెనక నుయ్యి'' అన్నాడు కంపు.

''కాబట్టి ప్రస్తుతానికి ఉన్న పేరుతో తృప్తిపడి పూరుకో.'' అన్నాడు తి. శ.

''తృప్తిలోనే సుఖమున్నది.'' అన్నాడు మహర్షి గడ్డం నిమురుకొంటూ.

—బైరాగి

ద్రాక్షపంటపోటీలో ప్రపంచ రికార్డు స్థాపించిన జీడిమట్ల రైతు సాగిరాజు పెద్ద సోమరాజుకు (హైదరాబాద్ జిల్లా) వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి రెండవ తేదీన బహుమతిని అందజేస్తున్నప్పటి చిత్రం

నేటి రైతాంగం:

జీడిమట్ల రైతుకు ఉద్యాన పండిత బిరుదు

ద్రాక్ష పండ్లు పండించడంలో మొత్తం ప్రపంచంలోనే విజయం సాధించిన హైదరాబాద్ జిల్లా జీడిమట్ల గ్రామస్థుడు శ్రీ సాగిరాజు పెద్ద సోమరాజుకు ఈ నెల రెండవతేదీని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి జీడిమట్లలోని ఒక ద్రాక్ష తోటలో జరిపిన సన్మాన సభలో వెయ్యిరూపాయల నగదు బహుమానంతోపాటు 'ఉద్యానపండిత' బిరుదం కూడా ఇచ్చి సత్కరించారు.

శ్రీ సోమరాజు 1967—68లో యకరానికి 32 టన్నుల ద్రాక్ష పండించి 'వరల్డ్ రికార్డు' సృష్టించారు. ఇంతవరకు ఏ దేశంలోనైనా ద్రాక్ష యకరానికి 25 టన్నులుమించి పండించినవారు లేరు. అదయినా స్పెయిన్‌లోనే జరిగింది. ఈ విధంగా శ్రీ పెదసోమరాజు తన రాష్ట్రానికేగాక మొత్తం మీద భారత దేశానికే గౌరవ ప్రతిష్ఠలు గొనితెచ్చారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి ఇటువంటి రైతుకు రాష్ట్ర బహుమతులే గాక పద్మ భూషణ, పద్మశ్రీవంటి జాతీయ అవార్డు లివ్వాలన్నారు.

శ్రీ పెద సోమరాజువంటి రైతులు అధికోత్పత్తి సాధనకు చేసే కృషికి ప్రభుత్వం నుంచి సర్వ విధాల సహాయం లభించేటట్లు చూడగలనని ఆయన హామీ యిచ్చారు. అయితే ద్రాక్ష పండ్ల 'మార్కెటింగ్'కు తగినంత కృషి ఇంకా జరగడంలేదన్నారు. వచ్చే సీజన్ నుంచి వీటిని విదేశాలకు ఎగుమతి చేయించే ప్రయత్నాలు కూడా జరగగలవన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ కూడా శ్రీ సోమరాజును అభినందించారు. ఒకప్పుడు బీడు భూములుగా వదిలివేయబడినవి యిప్పుడు సస్యశ్యామలములై కన్నుల పండుగ చేస్తున్నవన్నారు.

కొన్ని ఏళ్ళ క్రితం ఇళ్ల పెరట్లలోనే ద్రాక్ష పండించేవారనీ, యిప్పుడు జంటనగరాల చుట్టూ సుమారు 3000 యకరాలలో ద్రాక్ష తోటలు వేయ బడివున్నవని అయన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఏ. సర్వశ్రీ ఉమామహేశ్వరరావు, సూర్యనారాయణరాజు, సోమరాజులు కూడా శ్రీ పెద సోమరాజు కృషిని ప్రశంసించారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జి. ఎల్. నరసింహారావు, మొక్కలరక్షణ శాఖాధికారి శ్రీ పి. శంకరరావు ఈ సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

భారతదేశమూ-

5వ పేజీ తరువాయి

వాదాన్ని ఆమోదించలేము, ఆసియా ప్రపంచానికంతకూ మార్గోపదేశకం కావాలి.

ఆసియాలో వివారంతా ఏకప్రపంచ సాధనకు కృషిచేయగలదని ఆశిస్తున్నాను. ఈలక్ష్యాన్ని సాధించడానికిగల సాధనోపాయాలను అన్వేషించాలి.

స్థిర నిశ్చయంతో మనమంతా ఒకటిగా నిలబడికృషిచేస్తే, యీ లక్ష్యాన్ని మనం యీతరంలోనే సాధించవచ్చును. శకలితమైన యీ ప్రపంచంలో జీవించడం నాకు యిష్టంలేదు. నాజీవితకాలంలోనే 'ఏకప్రపంచా'న్ని సాధించాలని నా ఆకాంక్ష.

ప్రపంచ భవిష్యత్తుపై వేసున్నంత భయ సందేహాలు ముందెన్నడూ లేవు. ప్రపంచం యిలా హింసాత్మకంగా ఉండిపోవలసిందేనా? ఈదారిద్ర్యమూ, క్షుద్బాధ, దైన్యము ప్రపంచానికి తప్పవా? మన అస్తిత్వం బలపడుతుందా? లేక ప్రపంచమంతా నాస్తికమై పోకతప్పదా? ఏమైనా పెద్దవారు ఒకటి రాకతప్పనిసరియైతే అవారు స్వభావలక్షణ యుక్తమైనటువంటివి? ఆ మార్పు యుద్ధంద్వారా రానున్నదా? లేక నిస్సహంద్వారా రానున్నదా? శాంతియుతంగా వస్తుందా?

రేపటి ప్రపంచమూ, సత్యమూ అహింసా ప్రతిపాదిత మూలాలంపై నిర్మించబడాలి. అది ప్రథమ సూత్రం. మిగిలినవి ఆవెనుకనే వస్తాయి. అసంభవమనీ, అప్రాప్యమనీ, మొదట్లో అనిపించవచ్చును. కాని అది యెంతమాత్రం అప్రాప్యంకాదు. దానిని యిప్పుడు యిక్కడే యీ క్షణంలో సాధించవచ్చు.

రేపటి ప్రపంచంలో యుద్ధాలు ఉండవు. సైన్యాల అవసరం లేదు. రక్తపాత ప్రమేయము లేదు. ఆ ప్రపంచంలో జగజ్జనకుడైన పరమేశ్వరుని యందు ప్రగాఢ విశ్వాసముంటుంది. అస్తిత్వం వెనుకటికంటె లోతైన, బలిష్ఠమైనదిగ ఉంటుంది. ఒక విధంగా ప్రపంచం యొక్క ఉనికియే ఆధ్యాత్మిక దర్శనంపై ఆధారపడి ఉన్నది. ఆధ్యాత్మికతను నిర్మూలించడానికి జరుగు ప్రయత్నాలన్నీ విఫలం కాకతప్పదు.

అహింసా మూలబంధం మీద మాత్రమే ప్రపంచ రాజ్య మహావ్యవస్థాపత్య నిర్మాణం సాధ్యమవుతుంది.

అంతర్జాతీయ వ్యవహారాలలో హింసను పూర్తిగా విసర్జించాలి.

భారతదేశ కృషివల్ల స్వాతంత్ర్య ప్రజాస్వామిక రాజ్యాలతో అట్టి ప్రపంచ రాజ్య సమాఖ్య ఏర్పడడమే సంభవిస్తే, రామరాజ్య నిర్మాణం సులభతరమని, అనివార్యమని ఆశించవచ్చును.

నా కవితా లక్ష్యం

5 వ పేజీ తరువాయి

నాతత్వము. నా గురుదేవుల అనుగ్రహంతో నా తెనుగుమాత కటాక్షంతో నేనీ విధంగా ప్రవచించాను.

నా శారదామూర్తికి చిన్న విన్నపము.

ఆచారమునకు దాస్యము చేయుచునువంట యిల్లు దాటరాని పూర్ణేందు ముఖుల ఉదయాన్నముడుపులు నోడలిచెప్పుటదీసి క్షేత్ర సేవలు చేయు సేద్య గాండ్ర బ్రతికిజాన్నాళ్ళు తిరని కష్టి రెక్కల విరిచి జీవించెడి పేద జనుల తను పోవు వీధులన్ రాకరాదనుచుడు రత్నుల ద్రోసిన చెప్పరాని వాండ్ర పూలతో నిండి కమ్మదనాల చిమ్ము పున్నకనికుంజపుం జారిపొంత బిలిచి నా జనము నాదు దేశము అనంగజాల ఇంత జ్ఞాన భిక్షా దానమిమ్ము తల్లి''

(గుంటూరు సంస్కృత కళాశాలలో చేసిన ప్రసంగం సంగ్రహ పఠం)

సాహిత్యానికి సత్యదృష్టి అత్యంత ప్రధానం

(6 వ పేజీ తరువాయి)

మానవప్రవృత్తి చిత్రణపరమైన''—అక్షకితవనింద'' (ఋగ్వే—10. 34) అనే సంవాదంవంటివిగాని, సృష్టి రహస్యాన్నిగూర్చి జిజ్ఞాసచేసే ఉపనిషత్తులుగాని, ఒక సంఘానికో, ఒకకాలానికో పరిమితంకాకుండా సర్వకాలాలలోనూ సార్వజనీనంగా ఆదరింపబడే విలువలు గలవి. ఆంగ్ల సాహిత్యంలోనూ

"An Elegy in a Country Church-yard"1
"Rubayat of Omar Khayyam"2
"On the receipt of My Mother's Picture" 3
"Adonis"4

1. Thomas Gray (17116-'71).
2. Edward Fitzgerald (1809-'83).
3. William Cowper (1731-1800).
4. John Keats (1795-1821).

కావ్యాలు అలాంటి విశ్వజనీనమైన విలువగలవి కనిపిస్తున్నాయి.

సంఘ జీవనంలో వ్యక్తి నేర్చుకొనే సాంఘికమైన విలువలకంటే సర్వమానవ సహజమైన స్వతస్సిద్ధమైన విలువలు సాహిత్యంలో మరింత ఆదరించదగినవి. అని అంగీకరిస్తే, వేదంలోని ''నాసదీయ సూక్తం'' భారతీయ సాహిత్యంలోనేకాదు, ప్రపంచ సాహిత్యంలోనే—ఉత్కృష్ట రచనలలో ఒకటి అనిపిస్తుంది.

''నాసదాసీన్నో సదాసీత్తదానీం
నాసీద్రజో నోవ్యోమాపరోయత్ !
కిమావరీవః కుహకస్య శర్మన్
అంభః కిమాసీద్గహనం గభీరమ్,,
నమృత్యురాసీ దమృతంనతర్హి
నరాత్ర్యా అహ్న ఆసీత్ ప్రకేతః
ఆనీదవాతం స్వధయా తదేకం
తస్మాద్ధాన్యన్న పరః కించనాస''
తమ ఆసీత్తమసా గూఢమగ్రే
ప్రకేతం సలిలం సర్వమా ఇదమ్
తుచ్ఛ్యేనాభ్వపిహితం యదాసీత్
తపసస్తన్మహినా జాయతైకమ్,,
కామస్తదగ్రే సమవర్తతాధి
మనసో రేతః ప్రథమం యదాసీత్
సతో బంధుమసతి నిరవిందన్
హృది ప్రతీష్యా కవయో మనీషా ,,
తిరశ్చీనో వితతో రశ్మిరేషామ్
అధః స్విదాసీ దుపరి స్విదాసీత్
రేతోధా ఆసన్ మహిమాన ఆసన్
స్వధా అవస్తాత్ ప్రయతిః పరస్తాత్,,
కో అద్ధా వేదక ఇహ ప్రవోచత్
కుత ఆయాతా కుత ఇయం విసృష్టిః
అర్వాగ్దేవా అస్య విసర్జనేనా
థాకో వేద యత ఆబభూవః
ఇయం విసృష్టిర్యత ఆబభూవ
యదివాదధే యదివాన
యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్
సో అంగవేద యదివానవేదః''

(ఋగ్వే 10. 129

('లేదు 'లేకపోవడం', లేదు 'ఉండడం' అప్పుడు లేదు వాతావరణం, లేదు ఆదతీతంగా ఆకాశం మరి ఏ విటుంది? ఎక్కడ ఎవరిని రక్షణలో? గహనం, గభీరం అయిన జలం గానిఉందా?

లేదు మృత్యువు, అమృతత్వమూ లేదు
లేదు రాత్రి— లేదు పగలు
గాలిలేనిచోట పూపిరితీస్తూ 'ఏదో'ఉంది దాన్ని మించి వేరేమీ లేదు.

చీకటేఉంది—చీకటి కడుపులో దాక్కొని ఆదిలో ఇదమిత్థమనరాని జలమయం ఈ సర్వం దానిసుంచి పుట్టిందది—శూన్యత్వం కప్పుకొని అంతస్తపస్సుచే, ఆత్మ శక్తి ఫలితంగా కోరిక ఆదిలో ఉద్భవించింది. మనస్సు పుట్టడానికి మూలబీజంగాదా అది హృదయ చక్షుస్సుతో గాలించి కనిపెట్టారు. 'ఉండడానికి' లేకపోవడానికి ఈ తొలిలంకెకవులు.

దాని కిరణాలు అడ్డంగా ప్రసరించివిలు దానికి క్రిందిఏముంది? పైనదేముంది? ఆరేత శక్తిహిత శక్తులా? అతీంద్రియగుణాలా? క్రింద శక్తి, మీద యత్నం.

ఎవడికి తెలుసిది? ఎవడు చెప్పగలడు?
ఎక్కణ్ణించి వచ్చింది? ఎక్కణ్ణించి ఈ సృష్టి?
సృష్టి పుట్టింతర్వాతనేగదా దేవతలు పుట్టింది
ఎవడికితెలుసు—మరి ఎక్కణ్ణించి వచ్చిందో?

ఎలాంటి నమ్మకాలూ, భ్రాంతులూ లేని నిసర్గమైన, ప్రాకృతమైన మనస్సు సృష్టి జరగడానికి ముందున్న స్థితిని గురించి చేసిన ఆలోచనా పరంపర ఇది. అంటే— స్థిమితంగా ఈజీచేర్లో కూచొని తత్త్వవేత్త సాగించే శుష్కశాస్త్ర చర్వణంవంటిది కాదిది. ఆవేదనతో, ఉద్వేగంతో అంతశ్చక్షువు విప్పి తెలియరాని రహస్యం తెలుసుకోవాలనే మథన ఈ సూక్తంలో ప్రతిమాటలోనూ కనిపిస్తుంది. అందుకే ఇది కావ్యం. ''హృది ప్రతీష్యా కవయో మనీషా'' అనే పాదంలో 'ఋషయః', అవో 'ప్రతినః' అవో అనకుండా 'కవయః' అనడం గమనించదగింది.

ఇలాంటి ఉత్తమ కావ్యఖండికలు ఉపనిషత్తులలో అడుగడుగునా కనిపిస్తాయి:

''ద్వా సుపర్ణా సయుజా సఖాయా
సమానం వృక్షం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి
అనశ్నన్నన్యో అభిచాకశీతి''

(ముండక—3.1.1.)

''అనుపశ్య యథాపూర్వే ప్రతిపశ్య తథాపరే
సస్యమివ మర్త్యః పచ్యతే సస్యమివ
జాయతే పునః''

(కఠక—1.1.6)

(గతించిపోయినవారి సంగతి చూడు—ఇప్పుడున్న వారి సంగతి చూడు. సస్యంలాగ పండిపోతాడు మనుష్యుడు. సస్యంలాగ తిరిగి అంకురిస్తూంటాడు).

''ఆత్మానం రథినంవిద్ధి శరీరం రథమేవతు
బుద్ధింతు సారథిం విద్ధి మనః
ప్రగ్రహమేవచ''

(కఠక—1.3.3)

(నీ ఆత్మరథికుడు, శరీరమే రథం నీ బుద్ధి సారథి, మనస్సే పగ్గం)

''ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ని
బోధత
క్షురస్య ధారానిశితా దురత్యయా
దుర్గం పథస్తత్కవయో వదన్తి''

(కఠక— 1.3.14)

(లేవండి మేల్కోండి!)
సాధించ దగ్గ వరాలేవో తెల్సుకోండి
కత్తివాదర లాంటిది సాధనమార్గం—
అత్యంత దుర్గమం—అంటారు కవులు)

''న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం
నేమా విద్యుతో భాన్తి కుతోయమగ్నిః
తమేవ భాన్తమనుభాతి సర్వం
తస్య భాసా సర్వమిదం విభాతి''

(కఠక—2. 2. 15)

(అక్కడ సూర్యుడు వెలగడు, చంద్రుడూ, నక్షత్రాలూ కనపడవ్, మెరుపులులేవు, అగ్ని లేదు, ప్రకాశించే ఆతడినుంచే సర్వం ప్రకాశిస్తుంది, ఆతగాడి వెలుగు వల్లనే సర్వం వెలుగుతుంది).

ఈశావాస్య మిదగ్ం సర్వం
యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః మాగృధః
కస్య స్విద్ధనమ్''

(ఈశావాస్య—1.)

('జగత్తులో సర్వం ఈశ్వరుడిచేత కప్పబడి ఉంది' అనే త్యాగభావంతో జీవించు— పరుడి ఆస్తి ఆశించకు).

(సశేషం)

కడుపు సంబంధమైన నొప్పులకు, బాధల చికిత్సకు
బాక్లా
(భారత ప్రభుత్వ రిజిస్టర్డ్ నం. 168344)
ఉదరశూల, అమ్లశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు. మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.
1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు అదనం. కోరినచో స్టాకు ధరలు తెలుపబడును.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.
ది బాక్లా ఔషధాలయం
149, మహాత్మా గాంధీ-రోడ్, కలకత్తా-7
Telugu

శుభ్రంగా ఈక మృదుత్వంవలె నున్నగా గడ్డం చేసుకోండి.
ఫ్లూరో కార్బన్ అంచులున్న
బ్లూ ప్రిన్స్ బ్లేడు
వాడండి

రూపవాణి

'బొమ్మలు చెప్పిన కథ'లో విజయ నిర్మల.

తెలుగు చిత్రంగా ఎదిర్ నీచ్చల్

తమిళనాటకంగా, చలనచిత్రంగా దిగ్విజయంపొందిన "ఎదిర్ నీచ్చల్"అనే తమిళ చిత్రాధను శ్రీరమణచిత్రవారు తెలుగులో నిర్మించడానికి సన్నాహాలు జరుపుతునారు. ఎస్. వి. చలం సమర్పించే యీ చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వం నిర్వహిస్తాడు. చిత్రనిర్మాత టి. మోహన్‌రావు, యువకవి రాజశ్రీ యీ చిత్రానికి మాటలు, పాటలు వ్రాశారు. ఇటీవల అరుణాచలం స్టూడియోలో సౌండ్ ఇంజనీర్ ఇ. ఐ. జీవాచే నిర్మాతలు తను చిత్రానికి నాలుగుపాటలు రికార్డు చేయించారు. సుశీల, ఘంటసాల, పి.బి. శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం, పిఠాపురం నాగేశ్వరరావులు పాడిన నాలుగు పాటలకు సంగీత దర్శకుడు కుమార్‌చక్రవర్తి బాణీలు కూర్చాడు. ఛాయాగ్రాహకుడు పి.భాస్కర్ రావు, నటీనటుల సాంకేతిక బృందం ఎంపిక జరిగిన అనంతరం చిత్రం షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభమవుతుంది.

సురేష్ మూవీస్ ప్రొడక్షన్ నం. 2 ముహూర్తం

సురేష్ మూవీస్‌వారి ద్వితీయ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం మార్చి 1వతేదీన వాహినీ స్టూడియో ఆరవ ఫ్లోర్‌లో చక్కగా జరిగింది. విజయా అధిపతి శ్రీ బి. నాగిరెడ్డి కెమెరాను స్విచాన్‌చేయగా శ్రీ చక్రపాణి క్లాప్ కొట్టారు. అక్కినేని నాగేశ్వరరావు, కె. ఆర్. విజయలు ఈ తొలి సన్నివేశ చిత్రీకరణలో నటించారు. ఈ చిత్రంలో నాగేశ్వరరావు బెస్తవాడుగ, కెప్టెన్‌గా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తొలి రోజు షూటింగ్‌లో నాగేశ్వరరావుబెస్తవానిపాత్రలో కనిపించారు. ఈ చిత్రానికి నిర్మాత డి. రామానాయుడు, దర్శకుడు జి. వి. ఆర్. శేషగిరిరావు, కెమెరామన్ పి. భాస్కరరావు, తుర యూర్‌మూర్తి వ్రాసిన కథకు ఆచార్యఆత్రేయ మాటలు వ్రాశారు. విశ్వనాథన్ సంగీత దర్శకుడు.

"బందిపోటు దొంగలు"లో నాగేశ్వరరావు, ప్రభాకరరెడ్డి

బందిపోటు దొంగలు

ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు సమర్పణలో జి. సుబ్బారావు, జి. రాజేంద్ర ప్రసాదులు నిర్మించిన మాధవీపిక్చర్స్ చిత్రం "బందిపోటు దొంగలు" మార్చి 13 వ తేదీన విడుదలవుతుంది. కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో తయారైన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే ఆయనే రచించారు. ఎస్. ఆర్. నంది మాటలు వ్రాశారు. ఆరుద్ర, దాశరథి, శ్రీశ్రీ, సి. నారాయణరెడ్డి పాటలువ్రాయగా, పెండ్యాల సంగీత దర్శకత్వం నిర్వహించారు. కెమెరామన్ ఎస్. వెంకటరత్నం, కళాదర్శకులు కృష్ణారావు, సూరన్న. సారథీ స్టూడియోస్‌లోనిర్మించిన ఈ చిత్రంలో అక్కినేని, జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, త్యాగరాజు, కె. వి. చలం, అతిథి నటుడుగా ముక్కామల, భీమరాజు, కనుమూరి సత్యనారాయణ, టిప్‌టాప్ సత్యం, వెంకట్రావు, మాస్టర్ దుర్గేష్, మాస్టర్ రెడ్డి, జమున, కాంచన, సూర్యకాంతం, రుక్మిణి, ఉషాబాల, , ఉషకుమారి, మీనాకుమారి, బేబీసుమబాల, అతిథి నటీమణులుగా రాజసులోచన, జయంతి నటించారు. ఈ చిత్రాన్ని ఆంధ్రలో లక్ష్మీ ఫిలింస్, నైజాములో వాణి, సీడెడ్‌లో జయలక్ష్మి, మైసూరులో సుధాచిత్రవారి ద్వారా విడుదల అవుతుంది.

• • •

పూర్వం హిందీలో వచ్చిన 'మదర్ ఇండియా'ను తెలుగులో తీస్తున్నారు. ఇందులో జమున ప్రధాన పాత్ర వహిస్తున్నది. సంగీతం శ్రీ ఎస్. రాజేశ్వరరావు కూరుస్తున్నారు.

శ్రీలక్ష్మీనారాయణ కంబైన్స్ చిత్రం కదలడు-వదలడు

నిర్మాతలు కె. సీతారామస్వామి, జి.సుబ్బారావులు శ్రీ లక్ష్మీనారాయణకంబైన్స్‌పతాకం క్రిందనిర్మిస్తున్న "కదలడు—వదలడు" జానపద చిత్రం ఇప్పటికి సుమారు 12 రీళ్లు తయారైంది. బి. విఠలాచార్య దర్శకత్వంతో తయారవుతున్న యీ చిత్రానికి కథ,మాటలు వీటూరి వ్రాశాడు. సి. నారాయణరెడ్డి, కొసరాజు, దాశరథి, వీటూరి పాటలు వ్రాశారు. టి. వి. రాజు సంగీత దర్శకుడు, ఛాయాగ్రాహకుడు హెచ్. ఎస్. వేణు, కళాదర్శకుడు నాగరాజన్, ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, జయలలిత ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్నారు. రామకృష్ణ, విజయలలిత, సత్యనారాయణ, ధూళిపాళ, ముక్కామల, త్యాగరాజు, రామదాసు, బాలకృష్ణ, హేమలత, ఛాయాదేవి, ఎస్. ఎస్. రాజేశ్వరి నటిస్తున్నారు. అసోసియేట్‌డైరెక్టర్ వైకుంఠరామశర్మ ఏప్రిల్ నెలాఖరుకు నిర్మాణం పూర్తి కానున్న ఈ చిత్రాన్ని ఆంధ్రలో విజయా కంబైన్స్, నైజాంలో దివ్యదత్తవారు విడుదలచేస్తారు.

• • •

'పాపకోసం' అనే తెలుగు చిత్రాన్నిహిందీలో 'నన్హాఫరిస్తా' అనే పేరుతో నిర్మాత శ్రీ బి. నాగిరెడ్డి తీస్తున్నారు. దాదాపు పూర్తి కావచ్చింది. ఏప్రిల్‌లో విడుదల అవబోతున్నది.

ఏర్కాడులో తారకరామా లొకేషన్

తారకరామా చిత్రనిర్మాణసంస్థ అధినేత వి. పుండరీకాక్షయ్య 'చైనా టౌన్' ఆధారంగా తెలుగులో తయారు చేస్తున్న చిత్రానికి చెందినకొన్ని దృశ్యాలు చిత్రీకరణను ఫిబ్రవరి 24వ తేదీనుంచిపకవారం రోజులపాటు సేలం సమీపానగల ఏర్కాడులో ఔట్‌డోర్‌షూటింగ్ కొనసాగించారు. ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్న ఎన్. టి. రామారావు, కె. ఆర్. విజయ, శశిరేఖ, రాజనాల, ప్రభాకరరెడ్డి, అర్జ జనార్దనరావులు ఈ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ చిత్రానికి బి. వి. సుబ్బారావు దర్శకత్వం నిర్వహిస్తున్నారు. మాటలు మద్దిపట్లసూరి వ్రాశాడు. సి. నారాయణరెడ్డిపాటలువ్రాయగా టి. వి. రాజు సంగీతం సమకూరుస్తున్నారు. ఛాయాగ్రాహకుడు ఎస్. ఎస్. లాల్, కళాదర్శకుడు మాధవపెద్ది గోఖలే. ఇప్పటికి ఈ చిత్రానికి చెందిన ఏడు పాటలు రికార్డుచేశారు. సుమారు పది రీళ్లు చిత్రం తయారైంది.

ముగ్గురు మరాటీలు

శోభన్‌బాబు, రామకృష్ణ, పద్మనాభం, బాలయ్య, గుమ్మడి, కృష్ణకుమారి, రాజశ్రీ, మున్నగువారితో జ్యోతీప్రొడక్షన్స్‌వారు శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంతో నిర్మిస్తున్న "ముగ్గురు మరాటీలు" చిత్రంకొత్తగా ఏర్పడిన పంపిణీ సంస్థ నళినీఫిలింస్‌ద్వారా ఏప్రిల్‌లో ఆంధ్రలోను, శంకర్ కంబైన్స్ ద్వారా సీడెడ్‌లోను విడుదల కానున్నది.

ఈ సంస్థలే త్వరలో "ప్రతీకారం" చిత్రాన్ని కూడా విడుదల చెయ్యనున్నారు.

'ఉపకార్' కు భాషా భారతి అవార్డు

బొంబాయిలో ఇటీవల ఏర్పడిన నూతన సాంస్కృతికసంస్థ 'భాషాభారతి' 1968 ఉత్తమచిత్రంగా 'ఉపకార్'కు ద్వితీయ ఉత్తమ చిత్రంగా 'బలరామ్‌శ్రీకృష్ణ'కు అవార్డులను బహూకరించింది. హిందీని, ఇతర భారతీయ భాషలను సినిమాలు, రేడియో పత్రికలద్వారా ప్రచారంలోకి తీసుకురావడమే ఈ సంస్థ స్థాపనోద్దేశం.

'గండికోట రహస్యం'లో ఎన్. టి. రామారావు, జయలలిత.

రష్యాలో సినిమా ప్రేక్షకుల పెరుగుదల

గత సంవత్సరం సోవియట్ యూనియన్‌లో సినిమాలు చూసినవారి సంఖ్య 4650 మిలియన్లు. ఇది 67 లో కన్న 150 మిలియన్లు ఎక్కువ. అంటే టెలివిజన్ పోటీని సినిమా తట్టుకు నిలబడుతున్నదన్నమాట. సోవియట్ యూనియన్‌లో ప్రతి పౌరుడూ సగటున ఏడాదికి 20 మార్లు సినిమా చూస్తాడు. యూరప్‌లో చాలా భాగంలోకన్న ఇది ఎక్కువే. పెద్ద పట్టణాలలో సినిమాలు రోజంతా నడుస్తూనేవుంటాయి. అయినా జనాకర్షణగల చిత్రం చూద్దామనుకొంటే ఖాళీలేవుండవు. అందుకే నేడు రష్యాలో 1,50,000 సినిమా హాలులున్నాయి. ఇంకా కొత్తవి నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇవిగాక సైన్సు ఫిలిములు, డాక్యుమెంటరీలు, కార్టూన్లు చూపించే హాలులు వేరేవున్నాయి.వాటిని కూడా పెంచేందుకు ప్రయత్నంవుంది. ప్రతివారమూ అయిదు కొత్తవిపూర్తి నిడివి ఫిలిములూ, 15 షార్టు ఫిలిములూ విడుదల అవుతున్నాయి.

ఒకే సినిమాకోసం 15 వేల యూనిఫారాలు

మాస్ ఫిలిమ్ దుస్తుల దుకాణాలు వాటర్లూ యుద్ధం ఫిలింకోసం 15,000 యూనిఫారాలను తయారుచేస్తున్నాయి. ఇటలియన్ డినో డి లారెన్‌టిస్ స్టూడియోల సహకారంతో సెర్జీ బండార్చుక్ ఈ ఫిలిమ్ తీస్తున్నారు.

ఇంగ్లీషు ట్రూపర్లు, స్కాటిష్ క్యురాసేర్లు, ప్రష్యన్ హుస్సార్లు తదితరులు ఇంకా అనేకులు అనాడు వేసుకొన్న యూనిఫారాలు ఈ చిత్రానికిగాను తయారవుతున్నాయి.

ఎ. ఎమ్. ప్రొడక్షన్స్ చిత్రం

ఎ. ఎం. ప్రొడక్షన్స్ సాంఘిక చిత్రం ఇటీవల వాహినీస్టూడియోస్‌లో ప్రారంభమైంది. కె. ఆర్. విజయ, రాజశ్రీ, గీతాంజలి, కృష్ణ, శోభన్‌బాబు, ప్రభృతులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆదుర్తి నరసింహమూర్తి దర్శకుడు. కోదండపాణి సంగీత దర్శకుడు. నిర్మాతలు:కె. ఆనందమోహన్, కె. వి. ఎస్. అప్పారావు.

తెలుగులో తులాభారం

మలయాళంలో అపూర్వ విజయాన్ని సాధించిన చిత్రం 'తులాభారం' ను జెమినీ ఫిలిమ్ ఎంటర్‌ప్రైజెస్ వారు తెలుగులో పునర్నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని తమిళంలో కూడా శ్రీ వినాయక్ సుప్రియా కంబైన్స్ నిర్మిస్తున్నారు. మలయాళం చిత్రాలలో ఎక్కువగా కనిపించే తెలుగుతార శారద మలయాళం తులాభారంలో కథానాయికపాత్ర ధరించింది. తెలుగు, తమిళ చిత్రాలలో కూడా ఆమె అదేపాత్రను పోషిస్తున్నది. ఇంకా శోభనబాబు, హరనాథ్, కాంచన, గుమ్మడి, రమణారెడ్డి, చలం, నిర్మల ఇతరులు ఇందులో ఉన్నారు. దర్శకుడు వి. మధుసూధనరావు. శివరామకృష్ణ మాటలు, వ్రాస్తున్నారు. సంగీతం కె. మహదేవన్, కెమేరా ఎల్లప్ప.

భలే అబ్బాయిలు

రజతోత్సవ చిత్రం 'పక్' ఆధారంగా శ్రీ దేవి కంబైన్స్ నిర్మిస్తున్న తెలుగుచిత్రం 'భలేఅబ్బాయిలు' ఉగాదికిరిలీజు అవుతుంది, నిర్మాత తోటసుబ్బారావు. కృష్ణ,కృష్ణంరాజు. రామ్మోహన్, రేలంగి, గుమ్మడి, కె. ఆర్. విజయ, గీతాంజలిప్రభృతులుఇందులోఉన్నారు సంగీతం ఘంటసాల. దర్శకుడు పేకేటిశివరాం.

"షతరంజ్"లో రాజేంద్రకుమార్, వహీదా రహమాన్

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ఉద్యమం

(5 వ పేజీ తరువాయి)

ఒక శాసనంచేస్తే, ఆ 'లా' చెల్లవచ్చు. కాని అట్టి శాసనంతో దేశం ప్రజా ప్రభుత్వానికి స్వస్తి చెప్పినట్లే. మెజారిటీ సభ్యులు చేసిన శాసనమే కదా దానిలో ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకత ఏమిటని వాదిస్తే హాస్యాస్పదంగా ఉంటుంది. లేదా ప్రభుత్వాన్ని విమర్శించిన వారందరినీ జైలుకు పంపవచ్చునని శాసనం చేస్తే అదీ గరిష్ఠ సంఖ్యాకులు చేసిన శాసనమే. కాని అట్టి శాసనం వచ్చిన తరువాత దేశంలో ప్రజా ప్రభుత్వం మిగిలి ఉందని బుద్ధిమంతు డెవరైనా అనగలరా? జర్మను నియంతగా ఉండిన హిట్లరు కూడా ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా వ్రాయబడ్డ సంవిధానం ప్రకారం ప్రజలచేత ఎన్నుకోబడి, శాసనసభల వల్లనే సర్వాధికారాలు పొంది నియంత అయినవాడే. తరువాత పార్లమెంటుకు స్వస్తి చెప్పాడు. అందువల్ల హిట్లరు చేసినదంతా ప్రజా ప్రభుత్వమని ప్రజల కోరిక ప్రకారం చేయబడ్డదేనని ఎవరైనా వాదిస్తే వాడిని పిచ్చివాడని అనవలసి వస్తుంది. పార్లమెంటు కాని ప్రభుత్వం కాని కొన్ని మర్యాదలను సంప్రదాయాలను అతిక్రమించ నంతవరకే ప్రజా ప్రభుత్వం అమలులో ఉంటుంది. అంతేకాని గరిష్ఠ సంఖ్యాకులు చేసిందంతా ప్రజా ప్రభుత్వం కాదు.

ప్రజా ప్రభుత్వం సురక్షితంగా ఉండాలంటే శాసన సభలు కాని ప్రభుత్వం కాని అతిక్రమించ కూడదని అవధులు చాలా ఉన్నాయి. ఆ అవధులు దాటకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రజల మీద — పత్రికల మీద — చాలా ఉన్నది. ఆ అవధులన్నిటిని గురించి చర్చ ఇప్పుడు అనవసరం. వాటిని గురించి ప్రత్యేకంగా వివరించాలి. అయితే వాటిలో ముఖ్యమైనది ప్రాథమికహక్కులు. ప్రజా ప్రభుత్వానికి ఆధారభూతమైన ఒక విషయం ఉంది. ఈనాడు మైనారిటీలో ఉన్నవారు రేపు మెజారిటీ పార్టీగా మారడానికి సావకాశం రక్షించాలి. ఆ సావకాశానికి మూలస్తంభాలు, వ్యక్తిస్వాతంత్ర్యం, సభా స్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం, అందరి ప్రజలకు కొన్ని ప్రధాన విషయాలలో సమానమైన అవకాశాలు మొదలైనవి. ఈ వ్యక్తుల హక్కులకు మాత్రం ఒక పరిమితి లేదా అని అడగవచ్చు. ఉంది. దేశద్రోహం చేసే హక్కు ఎవరికీ లేదు. వ్యక్తి స్వాతంత్ర్యం గరిష్ఠ ప్రమాణంలో ఉన్న ఇంగ్లాండులో కూడా, యుద్ధ సమయంలో — జర్మనీకి సహాయభూతుడుగా ఉండినందుకు బ్రిటిషు మంత్రులలో ఒకరైన ఎల్. ఎస్. అమెరీ కుమారుడిని, అతని తండ్రి మంత్రిగా ఉండగానే — ఉరితీశారు. నేరం చేసే హక్కు ఎవరికీ లేదు. అట్టి హక్కు ఉంటే ఇతర పౌరులకు స్వస్థతతో జీవించే హక్కుపోతుంది. ప్రభుత్వం దండనీతిని సమర్థంగా నిర్వహించకపోతే ప్రాథమిక హక్కులు నశిస్తాయి. నిజమైన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పౌరుడూ పాలకయంత్రాన్నిఅవసరమైతే చట్టబద్ధంగాఎదిరించినా ప్రభుత్వ యంత్రం వల్ల బాహాటంగాగానిపరోక్షంగాగాని యిబ్బందికి గురి కాకుండా ఉండాలి. హిమాలయ పర్వతాలు భారతదేశానికి ఉత్తరంగా ఉన్నాయని చెప్పడానికి కాదు వాక్స్వాతంత్ర్యం. ఆనాటి ప్రభుత్వానికి, మెజారిటీకి ఇష్టం లేని భావాలుకూడా నిస్సంకోచంగా ప్రకటించడానికి. ఈ ప్రాథమిక హక్కులనేవి నాగరక ప్రభుత్వం ఉన్న ప్రతిదేశంలోను పౌరునకు — మానవుడుగా అతనికి ఉండవలసిన హక్కులని అర్థం చేసుకోవాలి. నిజానికి భారత ప్రాథమికపు హక్కులు, జర్మను ప్రాథమికపు హక్కులు, అనే వాటిలో — అవి వారివారి సంవిధానాలలో వ్రాయబడ్డా — నిజానికి చారిత్రక దృక్పథంలో, నాగరకతా దృక్పథంలో, ప్రజా ప్రభుత్వ దృక్పథంలో, మానవత్వ దృక్పథంలో — దేశకాల భేదంలేదు. స్వరాజ్యం రాకపూర్వం కాంగ్రెసు వీటిని గురించి తీర్మానం చేసింది. కాంగ్రెసు సభ్యత్వపు చందాకు ఇచ్చిన రసీదు వెనుకవైపున భారత పౌరులు కోరే ప్రాథమిక హక్కులు ముద్రించబడి యుండేవి. నిరంకుశ ప్రభుత్వాల నుంచి మానవుని హక్కులు కాపాడడానికి ఇవి ఉద్దేశించ బడ్డాయి. ఏసంస్థ నుంచి పౌరులను రక్షించడం ఈ హక్కుల ప్రయోజనమో ఆ హక్కులను మార్చే హక్కు ఆ సంస్థకే ఉంటే ఆ హక్కులు ఎంత సురక్షితంగా ఉంటాయి ?

ఐతే ఈ హక్కులలో దేని సంవిధానాన్ని మార్చే స్వాతంత్ర్యము ఇతర దేశాలలో పార్లమెంటుకు ఉన్నప్పుడు భారత దేశంలో ఎందుకు ఉండకపోవాలని ఒక ప్రశ్న. కాని ఒక్కవిషయం ప్రజాస్వామ్యం కోరేవారందరూ గమనించాలి. మన దేశంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిర్మించడానికి బదులు వాటిని భగ్నంచేసే శక్తులే ఎక్కువగా ఉన్నాయనే సంగతి గుర్తించవలసియుంది. ఈ విషయంపై విపులంగాచర్చించవలసిన అంశాలు చాలా ఉన్నాయి. ఇక్కడ ఆ సమగ్ర చర్చ సాధ్యం కాదు. స్థూలంగా కొన్నిమాత్రం చెప్పక తప్పదు. మన దేశంలో నిశ్చితమైన రాజకీయాభిప్రాయాలతో ఓట్లు వేసే సంప్రదాయం స్థాపించబడకపోగా దాన్ని విచ్ఛిన్నంచేసే శక్తులే ప్రకోపించి యున్నాయి. అదికాక బ్రిటిషు ప్రభుత్వం ఉన్నప్పుడు ఏర్పడ్డ ప్రభుత్వ యంత్రమే — అదే దృక్పథం, సంప్రదాయాలతో — ఐతే అంతకంటె తక్కువ సమర్థతతో—పనిచేస్తున్నది.

ఈవిషయమా అటుండగా, ఈ సందేహాల నివృత్తి అవడానికి కొన్ని అంశాలు గ్రహిస్తే చాలు. 1215 వ సంవత్సరంలో ప్రజల హక్కులను గుర్తిస్తూ బ్రిటిషు రాజాచేత (మాగ్నాకార్టా) అనే ఒక పత్రాన్ని సంతకం చేయించారు. ఇప్పటివరకు ఇంగ్లాండులో దాన్ని అమలు జరపకూడని అవసరం ప్రభుత్వానికి గాని వాటిని మార్చవలసిన అవసరం పార్లమెంటుకు గాని కలగలేదు. అమెరికా సంవిధానం అమలులోకి వచ్చిన 1787 లగాయతు ఇప్పటివరకు ప్రాతిపదిక హక్కులకు సంబంధించిన సవరణలు 13 వచ్చాయి. అవి అన్నీ క్రొత్త హక్కులను కలిగించేవి, ఉన్నవాటిని విస్తృత పరిచేవి మాత్రమే. ఒక్కటి కూడా వాటిని సంకుచిత పరిచేది లేదు. మన దేశంలో ఈ సందర్భంలో 18 సంవత్సరాలలో ఎన్నో సవరణలు వచ్చాయి. అన్నీ ప్రాథమిక హక్కులను ఏదోవిధంగా సంకుచిత పరిచినవే. అసలు 1950 లో అమలులోకి వచ్చిన సంవిధానంలోనే, ఇతరదేశపు ప్రాథమిక హక్కులతో పోలిస్తే అవి సంకుచితంగానే ఉన్నాయి. వాటిలో ప్రాథమిక హక్కులపై పెట్టబడిన పరిమితులు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధమైనవి కూడా ఉన్నాయి. ఇప్పుడు మన సంవిధానంలోని ప్రాతిపదిక హక్కుల వల్ల ప్రభుత్వం ఎదుర్కొనడానికి సాధ్యంకాని పరిస్థితి యేమిటో ఎవరూ చెప్పడంలేదు. కోర్టు వారు ఈ హక్కులు సవరించే స్వాతంత్ర్యము శాసనసభకు లేదని తీర్పు చెప్పినప్పటి నుంచి ఎట్లాగైనా ఆ స్వాతంత్ర్యము సంపాదించవలననే తహతహ పాలకులలో గోచరిస్తున్నది. అందువల్ల కూడా అట్టిహక్కు ఈ పార్లమెంటుకు ఉండడం సమంజసంకాదు.



"యమలోకపు గూఢచారి"లో కృష్ణకుమారి, జగ్గయ్య

జపానీ విద్యార్థుల ఎదుగు బొదుగులు

జపాన్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఫర్నిచర్ సరిపడటంలేదని జపాన్ ప్రభుత్వం ఇటీవల జరిపిన ఒక సర్వేలో కనుగొన్నది. విద్యార్థులు ఉపయోగించే బల్లలు, కుర్చీలు వారికి సరిపడటంలేదనీ, 1000 మంది విద్యార్థులలో ఏడుగురు మాత్రమే సౌకర్యంగా కూర్చోగలుగుతున్నారని ఈ సర్వేద్వారా వెల్లడయింది.

పాతపడిపోయిన ఈ స్కూలు ఫర్నిచరు ఎదుగుతున్న విద్యార్థులకు వీలుగా లేదు. గత ఏడాది 6 వతరగతి చదివే విద్యార్థి సగటు ఎత్తు 139.7 సెంటిమీటర్లు ఉన్నదనీ, 20 సంవత్సరాల వెనుక ఈ వయస్సువిద్యార్థిఎత్తు 9.3సెంటిమీటర్లు తక్కువగా ఉండేదని తేలింది. బాలికలలో ఈ ఎత్తు మరీ ఎక్కువగా పెరిగింది.

స్టట్‌గార్ట్ 'జూ' లో ఉన్న మైసూర్ ఏనుగు గుస్సు టెలిఫోన్‌లో మాట్లాడ దానికి ప్రయత్నించింది. అయితే టెలిఫోన్ ఎక్స్చేంజిలో ఉన్నవారికి ఫోన్‌లో ఏనుగు వూపిరి పీల్చడం మాత్రమే వినిపించింది. చివరకు ఏనుగు గుస్సుకు విసుగెత్తి వెళ్ళిపోయే లోగా టెలిఫోన్ పరికరం ముక్కముక్కలై పోయింది. మర్నాడు ప్రెస్‌ఫోటోగ్రాఫరు వచ్చినప్పుడు తిరిగి అట్లాగే చేసింది.

జాతీయాలు; వాటి పుట్టుపూర్వోత్తరాలు

జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం

పిల్లలకు ఉగ్గు పెడుతూ తల్లులు 'జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం'అని అంటూ వుంటారు. ఇలా అనివారి పొట్టలు నిమురుతూ ఉంటారు.

సుష్టుగా భోజనం చేసి, భుక్తాయాసంతో బాధపడుతూ తినిన పదార్థాలు ఇట్టే జీర్ణమై పోవడానికి కూడా కొందరు బొజ్జలు నిమురుకుంటూ ఈ మాట అంటూ ఉంటారు.

పురాణ సంబంధమైన ఈ జాతీయం పుట్టడానికి కారణమైన కథ ఇది:

పూర్వం వాతాపి, ఇల్వలుడు అను రాక్షసులు ఉండేవారు. వీరిద్దరూ అన్నదమ్ములు. సింహిక, విప్రచిత్తుల కుమారులు. మణిమతిపురం వీరి నగరం.

ఇల్వలుడు ఒకనాడు సకల కోర్కెలనూ సిద్ధింపజేసే మహామంత్రం ఉపదేశించమని ఒక బ్రాహ్మణుని అడిగాడు. అయితే, అందుకు అతను నిరాకరించాడు. అప్పటి నుంచీ ఇల్వలుడికీ వాతాపికీ బ్రాహ్మణ ద్వేషం ఏర్పడింది. ఇద్దరూ మాయోపాయం చేత బ్రాహ్మణులను చంపుతూ, వారి ధనాన్ని అపహరిస్తూ వచ్చారు.

వీరిద్దరూ మునుల వేషం వేసుకుని వచ్చే పోయే బ్రాహ్మణులనూ, ఇతర బాటసారులనూ భోజనానికి పిలిచేవారు. అతిథి పూజయందు మిక్కిలి శ్రద్ధాభక్తులు కల వారివలె నటించేవారు. వీరు కామరూపులు కనుక ఏరూపం కావాలంటే ఆ రూపం ధరించ గలిగి ఉండేవారు.

వచ్చిన అతిథిని మర్యాదచేసి కూర్చో బెట్టే వారు. వాతాపి మేకరూపం ధరించే వాడు. ఇల్వలుడు ఆ మేకను కోసి, మాంసం వండి అతిథికి పెట్టేవాడు. అతిథి భోజనానంతరం "హోరీ వాతాపీ ఎక్కడున్నావురా రారా?"—అని పిలిచేవాడు.

అప్పుడు వాతాపి ఆ అతిథి పొట్ట చీల్చుకుని బయటికి వచ్చేవాడు. ఆ విధంగా వారిరువురూ అతిథులను చంపి వారి మాంసం భక్షించడమేకాక వారి ధన ద్రవ్యాలను కూడా అపహరించేవారు. ఈ రీతిగా వాతాపి, ఇల్వలుల వద్ద అపారమైన ధనం పోగయింది.

ఇది ఇలా ఉండగా అగస్త్య మహర్షికి ఒకసారి చాలా ధనం అవసరం అయింది.

ఆయన గొప్ప తపస్సంపన్నుడు. మహిమ కలవాడు. ఆయన భార్య పేరు లోపాముద్ర. మహా పతివ్రత.

ఒకనాటు లోపాముద్ర తనకు మంచి వస్త్రాలు, సొమ్ములు, అలంకారాలు తెచ్చి పెట్టమని భర్తను కోరింది. అయితే, వనాలలో సంచరిస్తూ కందమూలాదులు భక్షిస్తూ, తపస్సు చేసుకునే మునివద్ద ధనం ఎలా ఉంటుంది కనుక?

అగస్త్యుడు ఆలోచించాడు. ఆయన సంకల్ప సిద్ధుడు. తన తపోబలం చేత ఎంత ధనమైనా సృష్టించుకోగలడు.కానీ అస్థిరమైన ధనం కోసం తన తపశ్శక్తిని ధారపోయడం ఆయనకు ఇష్టం లేదు. అందువల్ల ఎవరినైనా అడిగి ధనం తెచ్చుకుందామని బయలుదేరాడు.

కొందరు రాజుల దగ్గరికి వెళ్ళి అడిగాడు. కానీ, వారి వద్ద వారికి సరిపడినంత ధనం మాత్రమే ఉండడంచేత అగస్త్యుని కోర్కె నెరవేర్చలేకపోయారు.

అంతట వాతాపి, ఇల్వలుల వద్ద అపారమైన ధనం ఉన్నట్టు ఆయనకు తెలిసింది. అంతేకాక ఆ రాక్షసులిద్దరూ బ్రాహ్మణులనూ, బాటసారులనూ మాయోపాయంచేత చంపుతున్నారని, వారినుండి తమను కాపాడమని బ్రాహ్మణులు అనేకమంది వచ్చి ఆయనతో మొరపెట్టుకున్నారు. తన కార్యసాధనతోపాటు లోకోపకారం చేయవచ్చునన్న తలంపుతో అగస్త్యుడు వాతాపీ, ఇల్వలుల వద్దకు వెళ్ళాడు.

ఎప్పటివలెనే ఆ రాక్షసులు అగస్త్యుని మర్యాదచేసి గౌరవించారు. ఇల్వలుడు వాతాపిని మేకగా మార్చి ఆ మాంసం వండి పెట్టాడు. అగస్త్య మహాముని సుష్టుగా భోజనం చేశాడు. ఇల్వలుడు చేసిన మోసం తెలుసుకున్నవాడు కాబట్టి అలా భోజనం చేసిన వెంటనే "జీర్ణం,జీర్ణం, వాతాపి జీర్ణం?"— అని పలుకుతూ తన పొట్ట నిమురుకున్నాడు అగస్త్యుడు.

ఆయన వాక్కు అమోఘం కనుక, పొట్టలో ఉన్న వాతాపి జీర్ణమైపోయాడు. ఇల్వలుడు ఎప్పటివలె "వాతాపీ, రారా?" అని పిలిచాడు కాని, అతను రాలేదు.

అప్పుడు ఇల్వలుడు, ఆ మహాముని తపోబలం వల్ల తన సోదరుడు మరణించడం చూచి భయపడి పోయాడు. అగస్త్యుడు కోరిన ధనం ఇచ్చి పంపాడు. నాటినుంచీ ఇల్వలుడు బ్రాహ్మణులనూ, అతిథులనూ ఆ విధంగా మాయతో చంపే అవకాశం లేకుండాపోయింది.

అగస్త్యుల వారి వాక్కు తలచుకుంటూ "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం?"— అని పిల్లలకు పొట్ట నిమిరితే, ఉగ్గుబాలు, ఇట్టే జీర్ణమై బిడ్డలకు పుష్టి కలుగుతుందన్న నమ్మకం ఏర్పడింది. ఆవిధంగా లోకంలో ఈ జాతీయం వాడుకలోకి వచ్చింది.

—రెంటాల



అన్ని టౌన్లలోను స్టాకిస్టులు కావలెను.

బురద నీరునుండి మంచినీరు

విజ్ఞాన వీధి

కావలసినవి:

చిన్నవస్త్రపేలిక, బురదనీరు ఉన్నపాత్ర, శుభ్రంగా ఉన్నగ్లాసు.

చేయవలసింది:

వస్త్రపేలికను బొమ్మలో చూపినట్లుగా బురదనీరు ఉన్న పాత్రలో ఒకచివరఉంచి, రెండవచివర గ్లాసులోకి వ్రేలేటట్లు చేయండి. ఆ వస్త్రంగుండా నీరు నెమ్మదిగా ప్రవహించి క్రిందవున్న గ్లాసులోకి చేరుకొంటుంది. ఈ నీరుశుభ్రంగా వుంటుంది.

ఎందు చేత:

వస్త్రంలోని సన్ననిరంధ్రాలద్వారా చిన్నవైన నీటి అణువులు ప్రవహిస్తూపుడు పెద్దవైన బురదకణాలు నిలిచిపోతాయి.

విభిన్నమైన అణువుల మధ్యగల కారణంగా నీరు వస్త్ర పేలికను ...

—బాపు

ఎన్నికల అవసరాలకు తగినట్లుగా పార్టీ యంత్రాంగం

న్యూ ఢిల్లీ, మార్చి 8: ఎన్నికల అవసరాలకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని ఆయత్తపరచడానికి కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ సంఘం తనసుముఖతనువ్యక్తంచేసింది.

దీనిని దృష్టిలో పెట్టుకుని పునర్వ్యవస్థీకరణ సంఘం, పార్టీ మూలవిభాగం 'నియోజక వర్గ స్థాయిలో సంఘంగా' ఉండాలని సిఫార్సు చేస్తున్నది. ప్రతి నియోజకవర్గ సంఘం క్రింద, 'బూత్ కమిటీలు' అనేవి అనేకం ఉంటాయి. ఎన్నికల పోలింగ్‌బూత్ ప్రాదేశిక పరిమితులవలెనే ఈ కమిటీలు పనిచేస్తాయి.

దొంగ సభ్యత్వాన్ని తొలగించడానికిగాను, ప్రాథమిక సభ్యత రుసుము, ప్రస్తుతం సంవత్సరానికి 25 పైసలుగా ఉన్నదానిని రెండేండ్లకు ఒక రూపాయిగా హెచ్చించాలని పునర్వ్యవస్థీకరణ సంఘం కోరుతున్నది.

క్రియాశీలక సభ్యత్వానికి, ఏడాదికి తప్పనిసరిగా 50 మంది ప్రాథమిక సభ్యులను చేర్చవలసిన అవసరం లేదు. అయితే, ఒక క్రియాశీలక సభ్యుడు పార్టీకి ప్రస్తుతం చెల్లించే ఒక రూపాయిని ఏడాదికి రు 10 లుగాహెచ్చించాలనిసంఘంసిఫార్సుచేయనున్నది.

కాంగ్రెస్, భారతీయ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మరింత సన్నిహితంగా పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించేటట్లు చూడాలని సంఘం వాంఛిస్తున్నది. ఈరెంటిమధ్య సరియైన సన్నిహిత సంబంధ బాంధవ్యాలు లేకపోవడంవల్లనే ఎన్నికలలో పరాజయాలకు లోనుకావలసి వచ్చినదని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరొక క్రొత్త పరిచయం

మంచాలకు పోలిథిన్ టేపు

(క్రొత్త ఫ్యాషనులో ప్లాస్టిక్ నవ్వారు)

పోలిథిన్ నవ్వారు ప్రత్యేకతలు:

★ నూతన ఫ్యాషన్—వినూత్న ఆకర్షణ.
★ రెండువేల పౌను బరువునుకూడా భరిస్తుంది.
★ ఇతర ప్లాస్టిక్‌లవలె మండదు—సాగదు.
★ వివిధ రంగులలో లభ్యమవుతుంది.
★ నల్లులబాధ వుండదు.
★ మంచమునకు వుంచియే సబ్బునీటితో కడగవచ్చును.
★ వెల పరిమితము — మన్నిక అపరిమితము

ఇ. ప్లాస్టిక్ ఇంటర్నేషనల్ బొంబాయివారిచే తయారు చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ అంతటా స్టాకిస్టులు కావలయును.

ఇతర వివరములకు యీ దిగువ అడ్రసుకు వ్రాయుండి.

మెసర్స్ సదరన్ ట్రేడర్స్,
3—4—659 నారాయణగూడ, హైదరాబాద్-29
గ్రాములు: "లక్ష్మి" ఫోన్: 32702.

భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్
బెంగుళూరు - 17.

హైదరాబాద్‌లో వారి జోనల్ ఆఫీసుకు వసతి కావలెను.

ప్రత్యేక బంగళా 2000 చ. అ. ల నేల ఏరియాతోను, పార్కింగు సౌకర్యములతోను ముఖ్యంగా తగిన కాంపౌండుతో మంచి వాడలో కావలెను. బిల్డింగు పూర్తి వివరములు, అద్దె, చ. అ. లలో ఏరియా రేటు, సీల్డు కవరులో "Offer to office accommodation" అని మార్కుచేసి 24—3—69 లోగా దిగువ అడ్రసుకు పంపండి.

మేజర్ ఎం. పి. ఎస్. మీనన్
జోనల్ మేనేజరు,
భారత్ ఎర్త్ మూవర్సు లిమిటెడ్, బెంగుళూరు—17.

విదేశాలలోని ఆంధ్రుల అభివృద్ధికి సహాయం

అంతర్జాతీయ సదస్సు ప్రతిపాదన పరిశీలనలోకలదని విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 8:— ఆంధ్రుల అంతర్జాతీయ సమ్మేళనాన్ని యేర్పరచే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో కలదని, విదేశాలలోని ఆంధ్రుల విద్యా, సాంస్కృతిక అభివృద్ధికై అవసరసహాయాన్ని అందచేయగలదని నేడు రాష్ట్ర శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలిపారు.

మలేసియాలో ఆంధ్ర సాంస్కృతిక ప్రతినిధిగారాష్ట్ర ప్రభుత్వంచే పంపబడిన శ్రీ యెర్రోజు మాధవవారినుండి ఏదైనానివేదిక ప్రభుత్వానికి అందినాదా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి మలేసియాలోనిఆంధ్రుల సంఘం 5 ప్రతిపాదనలు చేసిందని చెప్పారు. అవి: 1. మలేసియా నుంచి వచ్చే తెలుగు విద్యార్థులకు రాష్ట్రంలోని వైద్య, తదితర వైద్య కళాశాలలో పది సీట్లను సారిజర్వు చేయుడం. 2. ఆలిండియా రేడియో ఢిల్లీ హైదరాబాద్, విజయవాడ, మద్రాసుకేంద్రాల నుంచి విదేశాలలోని ఆంధ్రులకై ఎక్కువ తెలుగు కార్యక్రమాలను బ్రాడ్‌కాస్ట్‌చేయుంవడం 3. ఆంధ్రుల అంతర్జాతీయ సమ్మేళనాన్ని ఏర్పరచడం 4. మలేసియాలోని ఆంధ్రుల గ్రంథాలయాలకు తెలుగు పుస్తకాలను పంపడం. 5. మలేసియాకు తెలుగు చిత్రాలను పంపడం.

ప్రశ: మలేసియాలో ఆంధ్రుల సంఖ్య ఎంత వున్నదో తెలుపుతారా?

జవాబు: సంఖ్య వివరాలు ఖచ్చితంగా చెప్పలేము. అక్కడ పెద్ద సంఖ్యలోనే తెలుగువారున్నారు.

శ్రీ గున్నయ్య: ఇతర దేశాలలోనిఆంధ్రులు మన పూర్వవైభవాన్ని చాటుటకు నిదర్శనంగా క్రమంగా వారు తెలుగు సంస్కృతిని విస్మరింప బడకుండా చేయాలి.

శ్రీ సుబ్బయ్య: మలేసియాకు పుస్తకాలను, ఫిలింలను పంపే విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు?

జవాబు: పుస్తకాలు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.

వలన చిత్రాలను పంపే విషయం రాష్ట్ర ప్రభుత్వపరిధిలోనిది కాదు. రేడియో ప్రోగ్రాముల బ్రాడ్ కాస్ట్ విషయం కేంద్ర ప్రభుత్వానికి నివేదించాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ప్రపంచతెలుగు మహా సభకు విదేశాలలోని తెలుగు వారందరిని ఆహ్వానిస్తారా?

జవాబు: ఆ ప్రతిపాదన ఆలోచనలోఉన్నది. ఏర్పాటు చేసినప్పుడు అందర్ని ఆహ్వానించుతాము.

శ్రీ కాటూరి మునిస్వామి: ఈ మధ్య మన రాష్ట్రంలో ఏర్పడిన కల్లోలం పరిస్థితి దృష్ట్యా తెలంగాణాలోనిఆంధ్రప్రాంతంవారిని "గోబాక్"అని అంటున్నారు. ఈ విధంగా ఇతర దేశాలు ఇతర రాష్ట్రాలలోని తెలుగువారు వెళ్లిపోవాలనిచెప్తే తిరాకుండా ప్రభుత్వంచూడాలి.

జ: మన రాష్ట్రంలోని అంతరంగికవ్యవహారం ఇతర దేశాలు, మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో విపరీత పరిస్థితులు ఏర్పడితేలుగు వారికి ప్రమాదం ఏర్పడితే రక్షణ విషయం ఆలోచిస్తాం.

ప్రశ్న: మలేసియాలోను ఇతర దేశాలలో ఆంధ్రుల రక్షణ విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

జ: ఇంకా అట్టి పరిస్థితి ఏర్పడ లేదు. ఏయే దేశాలలో ఎంతమంది ఆంధ్రులు ఉన్నది వివరాలను సేకరించాలని ఒక సభ్యుడు సూచన చేశారు.

శ్రీ నూతి వెంకటనారాయణ: తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతర్జాతీయ తమిళ సదస్సును ఏర్పాటు చేసింది. మన ప్రభుత్వం ఇంకా ఆలోచించే స్థితిలోనే ఉంది. ఆంధ్రుల అంతర్జాతీయ సదస్సు జరుపడానికి ఇంకా ఎన్నేళ్ళు పడుతుంది?

జ: ఇంకొకళ్లు చేశారని మనం తొందరపడటంవల్ల వారిని కాపీచేసినట్లవుతుంది.

శ్రీ వావిలాల: ఇతర దేశాలలోని ఆంధ్రుల సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటులు ఇస్తున్నదా?

జ: ఇతర రాష్ట్రాలలోని ఆంధ్రులసంస్థలకు ఆర్థిక సహాయాన్ని చేస్తున్నాం. విదేశాలలోని ఆంధ్రుల సంస్థలలో ఏమైనా అభ్యర్థనలను చేస్తే ప్రభుత్వం పరిశీలించగలదు.

ప్ర: మలేసియాలోని ఆంధ్రుల పిల్లలకు తెలుగులో విద్యా సౌకర్యాలు అనినంతగా లేవు. వారు క్రమంగా తమ తెలుగు సంస్కృతిని మరచిపోతున్నారు.

జ: వారు కోరితే ప్రభుత్వం తాను చేయగల సహాయాని గురించి ఆలోచిస్తుంది.

అమెరికా స్థావరంపై రాకెట్ దాడులు

సైగాన్, మార్చి 8: నిన్నతెల్లవారుజామున టనాంగ్ వద్దగల అమెరికా సైనిక స్థావరంపై వియత్‌కాంగ్‌లు 12 రాకెట్ దాడులు జరిపారు. అర్ధరాత్రి తర్వాత ఈ దాడి ప్రారంభమైంది. అయితే ఎట్టినష్టం జరగలేదు.

ఆర్థికవనరుల సమీకరణలో రాష్ట్రాలకు హెచ్చువాటా

కేంద్రానికి పశ్చిమబెంగాల్ నాయకుల సూచన

న్యూ ఢిల్లీ, మార్చి 8: ప్రస్తుతం ఉంటున్న కేంద్ర — రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో పూర్తిగా మార్పుతేవడం అవసరమని పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం నిన్న కేంద్రానికి తెలియజేసింది. వనరుల సమీకరణలో రాష్ట్రాలకు మరింత భాగస్వామ్యం ఉండడానికి వీలుగా అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని కూడా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సూచించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయముఖర్జీ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌లతో చర్చలు జరిపిన సందర్భంగా, గవర్నర్ ధర్మవీరను బదిలీచేసే విషయంతోపాటు ఆర్థిక సమస్యలు అనేకం ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చాయి.

సమావేశం అనంతరం శ్రీ అజయముఖర్జీ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, వెంటనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇతోధిక నిధులు కావాలని ప్రధానిని కోరినట్లు తెలియజేశారు. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న నాల్గవ పంచవర్ష ప్రణాళికను ఒక ఏడాదిపాటు వాయిదా వేయవలసినదని తాము సూచించినట్లు కూడా ఆయన చెప్పారు.

ఈ నెలాఖరున జరిగే జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రణాళికను గురించి, సాధన సంపత్తుల సమీకరణను గురించి తాము ఒక ప్రత్యామ్నాయ వైఖరిని అవలంబించ దలచినట్లు శ్రీ జ్యోతిబాసు తెలియజేశారు. కేంద్రంతో సత్సంబంధాలు నెలకొల్పుకోవా అన్నదే తమ అభిమతమని శ్రీ అజయముఖర్జీ అన్నారు.

కేంద్రానికి రాష్ట్రం చెల్లించవలసిన ఋణాల విషయంలో పద్ధతిని మార్చవలసినదని కూడా పశ్చిమ బెంగాల్ నాయకులు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఋణాలలో 50 శాతం మాఫీ చేయవలసినదని శ్రీ జ్యోతిబాసు సూచనకు శ్రీ మురార్జీ సుముఖంగా లేరు. కంపెనీలపై పన్నులలో రాష్ట్రానికి వాటా కావాలని, రాష్ట్ర ప్రణాళికతో నిమిత్తంలేని కలకత్తా పట్టణ అభివృద్ధి పథకాలకు కేంద్రం సహాయం చేయాలని యునైటెడ్ ఫ్రంట్ నాయకులు కోరారు.

వచ్చే జూలైలో రాష్ట్రపతి ఫ్రాన్స్ పర్యటన

న్యూ ఢిల్లీ, మార్చి 8: రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ వచ్చే జూలైలో ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు.

ఫ్రాన్స్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ బీన్ డి లిస్కోవ్‌స్కి నేడిక్కడ విలేఖరుల సమావేశంలో ఈవిషయం వెల్లడిస్తూ 'రాష్ట్రపతికి స్వాగత మివ్వబోతున్నందుకు మాకెంతో సంతోషంగా వుంది' అన్నారు.

రాష్ట్రపతి గత సంవత్సరం జూన్‌లో ఫ్రాన్స్‌లో పర్యటించవలసి వుంది. కాని అప్పుడు అక్కడ రాజకీయ కల్లోలం దృష్ట్యా పర్యటన రద్దు అయింది.

పోర్టుబ్లెయర్‌కు జంటనావికుల రాక

కలకత్తా, మార్చి 8: మామూలుబోటులో అండమాన్ దీవులకు బయలుదేరి విజయం సాధించిన లెఫ్టినెంట్ జార్జి డ్యూక్, పిపాకి చటర్జీలు నేటి ఉదయం 9—30 గంటలకు పోర్ట్ బ్లేయర్‌కు చేరినట్లు నేడిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ నావికులిద్దరు రెండురోజుల క్రితం లాండ్‌ఫాల్ దీవి చేరుకున్నారు. వారు 11 న పోర్ట్‌బ్లెయర్ నుంచి ఢిల్లీకి ...ంలో వస్తారు.

Bojat

5 H.P. —1500 RPM
6 H.P.—650 RPM

మీఅభివృద్ధికి ప్రశస్తమైనపెట్టుబడి

బొజాట్ ఇంజన్లు

తక్కావిఋణముక్రింద కొనుగోలు చేయుటకు ప్రభుత్వంవారిచే ఆమోదింపబడినది.



6 H.P.—650 RPM

బొజాట్ అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్,
ఎనికేపాడు — విజయవాడ-8.

"ఆశించడంకాదు, పొదుపువల్ల సాధ్యమౌతుంది"

...మీ కోర్కె నెరవేర్చుకోండి

ప్రజలలోను, పలు ప్రాంతాలలోను బహుళ వ్యాపారంగల సంస్థ.

30 నెలల క్రితం ఆమె "సెంట్రల్"లో రికరింగ్ డిపాజిట్ ఎకౌంట్‌నుతెరచి ప్రతినెల రు.500 దాచుతూ వచ్చింది. ఈమె దాచుకున్న డబ్బు నేడు రు. 16,150 లు తెచ్చి పెట్టాయి. క్రొత్త కారును కొనాలన్న ఆవిడ కోర్కె నెరవేరింది.

సెంట్రల్‌కు చాలాకృతజ్ఞతలు

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
హెడ్డాఫీసు: మహాత్మాగాంధీ రోడ్, బొంబాయి-1.
డి. పి. పటేల్-చైర్మన్.

PNB-CBI.66/69.A.

ఉఁరేయి, సులభంగా జీర్ణమయ్యే శిశువాహారం ఏదీ లేదట్రా?

తప్పక ఉంది, మీయమ్మ అమూల్‌స్ప్రే పేరు వినలేదా?

అమూల్‌స్ప్రే పిల్లలకు చాలా సులభంగా జీర్ణమయ్యే దుగ్ధాహారం. ఆరం వయస్సు పిల్లలకు కూడా నిస్సంశయంగ ఈయవచ్చు. అది ఉత్కృష్టమైన స్ప్రేడ్రైయింగ్ పద్ధతిలో పాలనుగూర్చి బాగుగా తెలిసిన అమూల్‌వారి చేత తయారు చేయబడుతుంది. (ఇప్పుడు అమెరికాలో శిశువాహారాలన్నీ యీ ఆధునిక స్ప్రేడ్రైయింగ్ పద్ధతిలోనే తయారుచేస్తున్నారు.) ఈ విధమైన తయారీలో పాలను జాగ్రత్తగా, మరొకప్పటికంటె తక్కువ శీతోష్ణోగ్రతలో చికిత్స చేస్తారు. ఇందువల్ల ప్రోటీనుల శ్రేష్ఠత ఎక్కువగా నిలిచియుంటుంది. మీ బిడ్డ మొదటి సంవత్సరములోనే త్వరత్వరగా పెరగాలి—యీసమయంలో తన పుట్టుకబరువును మూడంతలు చేసుకోవాలి. అమూల్‌స్ప్రేలో మెదడు, శరీరముల అభివృద్ధికి పెరుగుదలను వృద్ధిచేయు ప్రోటీనులున్నవి. అమూల్‌స్ప్రేలో విటమిన్లు (మొత్తం ఏడు), కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు నిజానికి మీ బిడ్డ సత్వరంగా, పుష్టిగా పెరుగుటకు కావలసినవన్నీ ఉన్నాయి. అమూల్‌స్ప్రే తల్లిపాలకు బదులుగాగాని, అనురూపక ఆహారంగాగాని ఉపయోగించండి.

శ్రీమతి హరల్ రాయ్ ముని, సిరాబజార్, బొంబాయి, యిలా అంటున్నారు: "6 వారాలప్పుడే మా విమల్‌కు పూర్తిగా అమూల్‌స్ప్రే పట్టించవలసివచ్చింది, మొదటినుండే. అది మా అబ్బాయికి బాగా సరిపడింది. వాడు ఆరోగ్య ప్రతిరూపమువలె ఉన్నారు."

అమూల్‌స్ప్రే
తల్లిపాలకు అద్భుతమైన మారు పేరు

ASP/AD-8

బ్రూక్ బాండ్ బ్రూ ఇన్‌స్టంట్

క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!

ఇది క్షణంలో అయేది! సమయం మిగిలిస్తుంది! డబ్బు ఆదా చేస్తుంది!

బ్రూ చెయ్యడం అతి సులభం! బ్రూ క్షణంలో తయారవుతుంది! ఒక కప్పులో అర చెంచాడులో వేడినీళ్ళు పొయ్యండి అంతే. రుచికై పాలు పంచదార కలపండి, నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి, హడావిడి గాని, గొడవ గాని, వడపోయటంలో సమయనష్టం గాని బ్రూ తో లేదు. అదీ గాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.

బ్రూక్ బాండ్ వారిచే ఎంతో శ్రద్ధతో చేయ బడినది.

6 గంటలు రోదసిలో విహరించి అపోలోతో చంద్రనౌక అనుసంధానం

భవిష్యత్తులో చంద్రోపరితలంపై మానవుడు కాలూనడానికి తొలిప్రయత్నం సఫలం

హ్యూస్టన్, మార్చి 8:— అపోలో నౌకనుండి విడివడి ఆరుగంటలపాటు అంతరిక్షంలో అతి ప్రమాదభరితస్థితిలో విహరించేసిన అనంతరం చంద్రనౌక నిన్న మాతృనౌక కమాండ్ మాడ్యూల్‌తో విజయవంతంగా సమాగమించెందడంతో ఈ వేసవిలో చంద్రమండలంపై మానవుని దించే ప్రయత్నం సఫలీకృతమైనది.

రెండు నౌకలు అనుసంధానం చేయబడ్డాయని వ్యోమగామి డేవిడ్‌స్కాట్ రోదసీ కేంద్రం అధికారులతో చెప్పారు. కక్ష్యలో ఒకచోట 'సాలీడు ఆకృతి' పోలిన ఈ చంద్ర శకటం మాతృనౌకకు 190 కిలోమీటర్ల దూరంవరకు వెళ్ళింది. చంద్రనౌకలోని వ్యోమగాములు జేమ్సు మెక్‌డవిట్, రస్సెల్ ష్వైకార్ట్ నిన్న చంద్రనౌకను ప్రయోగించి చంద్రమండల ఉపరితలంపై దిగడానికి అవసరమైన వాందీకార్యక్రమాన్ని జయప్రదంగా పూర్తిచేసుకొని అపోలో 9 నౌకలోకి సురక్షితంగా అడుగుపెట్టారు.

ఇద్దరు వ్యోమగాములు చంద్రనౌకలో 12 గంటలపాటుగడిపి వారువిడిగా విన్యాసాలు జరిపారు. ఆ సమయంలో అపోలో కమాండ్ మాడ్యూల్ డేవిడ్‌స్కాట్ ఒక్కరే నడిపారు.

భూమిచుట్టూఅపోల నౌక పదిరోజులపాటు తిరుగుతూ జరిపే కార్యక్రమాలలో అత్యంత ప్రమాదభూయిష్టమైన, అతిసంక్లిష్టమైన ఘట్టం ఇది.

ఈ పునస్సమాగమం కార్యక్రమం అంతా అనుకొన్నట్టు ఖచ్చితంగా జరిగింది. జాతీయ రోదసీ వ్యవహారాలసంస్థ అధికారులు ఈ కార్యక్రమం జయప్రద మవడంపట్ల పూర్తి సంతృప్తి వెల్లడించారు.

వ్యోమగాములు తాము బాగా అలసిపోయి వున్నాంఅని, ఆకలివేస్తున్నదని అన్నారు. అనుసంధాన ప్రక్రియజరిగిన తర్వాత "మేము 3 రోజులవరకు నిద్రపోయి విశ్రాంతి తీసుకొంటాము" అనిష్వైకార్ట్‌కంట్రోల్ కేంద్రం అధికారులతోచెప్పారు

10 రోజుల కార్యక్రమంలో మిగిలిన రోజులలో ముఖ్యంగా రోదసీయానానికి సంబంధించిన ప్రయోగాలు మాత్రమే జరపడానికి నిశ్చయించారు. ఆ సమయంలో ఇంతటి క్లిష్టమైన కార్యక్రమాలు ఉండవు.

ఈ అనుసంధానప్రక్రియ నిర్ణీతకార్యక్రమానికి పావుగంటముందే జరిగింది. అంతా పథకం ప్రకారం సవ్యంగా జరిగింది. కమాండ్ మాడ్యూల్‌కుగల అనుసంధాన సాధనం చంద్రశకటంలో రంధ్రాకృతిలో ఉన్న విభాగంలోకి చొచ్చుకొనివెళ్లగానే వాటంతటవే స్ప్రింగ్ సాధనాలు రెండు నౌకలనుగట్టిగా బంధించివేశాయి. ఇదిజరిగిన వెంటనే అనుసంధానం చేయబడిందని తెలుపడానికి ఒకశబ్దం వినపడింది.

ఇండియాకు రష్యా న్యూస్‌ప్రింట్

మాస్కో, మార్చి 8: రూపాయి చెల్లింపు పద్ధతిపై ప్రస్తుతసంవత్సరంలో 40 వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను సోవియెట్ యూనియన్ ఇండియాకు సర్వరా చేయనున్నది.

ఇందుకు సంబంధించిన కాంట్రాక్టుపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి.

విశాఖలో హౌస్‌సర్జన్ల సమ్మె కొనసాగింపు

విశాఖపట్నం, మార్చి 8: విశాఖపట్నంలో నిన్నకూడా సర్జన్ల సమ్మె కొనసాగింది: ఈ సమ్మెవల్ల కింగ్‌జార్జి ఆస్పత్రిలో మామూలుగా జరిగే కార్యకలాపాలకు వివిధమైన అంతరాయం కలగలేదని, సీనియర్ స్టాఫ్ నర్సులు ఇంజక్షన్‌లు మున్నగుపనులకు హాజరైనారని ఆస్పత్రి అధికారులు తెలిపారు.

పూళ్ళ, మార్చి 8: పశ్చిమ గోదావరిజిల్లా పూళ్ల గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో 4 పూరిండ్లు, 2 పశువుల పాకలు, రెండు గడ్డివాములు దగ్ధమైనాయి.

గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సౌకర్యాలు

శ్రీ మురార్జీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 8: బ్యాంకింగ్ వ్యాపారాన్ని గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పరచి, గ్రామసీమల సౌభాగ్యానికి తోడ్పడ వలసినఅవసరం కలదని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ బ్యాంకింగ్ కమిషన్‌కు సూచించారు.

నిన్న ఇక్కడ కమిషన్ తొలి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఈ కమిషన్‌ను ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

శ్రీ ఆర్. జి. సరైయా దీనికి అధ్యక్షులు.

స్టేట్ బ్యాంకులతో సహా దేశంలో ప్రధానమైన బ్యాంకులనీ అధిక కేంద్రీకరణ వలన దెబ్బ తిన్నవని, అధిక వికేంద్రీకరణలో పునర్వ్యవస్థీకరించుకోడం ద్వారా ఈ లోపాన్ని నివారించుకోవాలని శ్రీ దేశాయ్ సూచించారు.

పెకింగ్‌లో సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలపట్ల రష్యా నిరసన

తమసిబ్బంది రక్షణకు చర్యలు గైకొనాలని మాస్కో హెచ్చరిక

మాస్కో, మార్చి 8: పెకింగ్‌లోని సోవియెట్ పౌరులను, వారి ఆస్తులను ప్రదర్శకుల బారినుంచి రక్షించడానికి తగు చర్యలు గైకొన వలసిందని రష్యా చైనాను కోరిందని 'టాస్' వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

ఇటీవల పెకింగ్‌లో రష్యా రాయబార కార్యాలయం చైనీస్ ప్రదర్శనలకు నిరసన తెలుపుతూ పైవిధంగా కోరారు.

పెకింగ్‌లో రష్యా వ్యతిరేక ప్రదర్శనలవల్ల రాయబార కార్యాలయం పనికి అంతరాయం కలిగిందని, మార్చి 3, 4 తేదీలలో టాస్ విలేకరులను, ఇద్దరు రాయబార కార్యాలయోద్యోగులను అవమానించి దౌర్జన్యం జరిపారని టాస్ అన్నది.

చైనా అధికారులు పెకింగ్‌లో రష్యా కార్యాలయాల పనులకు అంతరాయం కలిగించే పరిస్థితులను, సోవియెట్ సిబ్బంది భద్రతకు ప్రమాదం తెచ్చే పరిస్థితులను సృష్టిస్తున్నదని ఈ లేఖలో అన్నారు.

ఈలేఖను మొన్న ఇక్కడి చైనా రాయబార కార్యాలయానికి అందజేశారు.

రష్యా ఆరోపణ

ఇదిలా వుండగా ఉస్సూరి నదివద్ద గత ఆదివారం జరిగిన సంఘర్షణలో చైనా సైనికులు 31 మంది రష్యా సైనికులను వధించారని రష్యా నిన్న ఆరోపించింది.

వీరందరిని చైనా సైనికులు కాల్చి చంపిరని, గాయపడ్డవారిని కూడా చంపారని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. మరణించిన సైనికులను పరీక్షించిన వైద్య బృందం ఈవిషయాలు వెల్లడించారు. కొందరు రష్యన్ సైనికుల మొహాలను గుర్తించడానికి వీలులేకుండా చిత్రవధ చేశారని ఆయన చెప్పారు.

పరస్పర నిందారోపణలు

హాంగ్‌కాంగ్, మార్చి 8: చైనాకు వ్యతిరేకంగా సోవియెట్ యూనియన్ విధ్వంసక చర్యలు, ఆందోళన, శత్రుత్వం, దుష్ప్రచారం, కవ్వింపు చర్యలు కొనసాగిస్తున్నదని, తన జనాభాలో అయిదింట ఒక వంతుమంది సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలు సాగిస్తున్నారని చైనీస్ పత్రికలు నిన్న ప్రకటించాయి.

సోవియెట్ నాయకులపై వరుసనుఅయిదవ రోజున కూడా చైనీస్ పత్రికలు, రేడియోలు ఇంతకుముందెన్నడూ కనీవిని ఎరుగనిదోరణిలో నిందారోపణలను కొనసాగించాయి.

పెకింగ్ లోని తమ రాయబారికార్యాలయం ఎదుట సాగుతున్న ప్రదర్శనలకుబదులుగాకాబోలు రష్యనులు వేలకు వేలుగా నిన్న మాస్కోలోని చైనీస్ రాయ బారి కార్యాలయం వెలుపల బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపిన సమయంలోనే చైనీస్ రేడియోకేంద్రాలు సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా దేశం అంతటజరుగుతున్న ప్రదర్శనలను గురించిన వార్తలను ప్రచారం చేస్తూ వచ్చాయి. ఆదివారం నాడు ఉస్సురీ నది ప్రాంతంలో జరిగిన సంఘర్షణ గురించి ఆక్షేపణగా రష్యా,చైనాలు రెండూ ప్రదర్శనలు సాగిస్తున్నాయి. సంఘర్షణకు రష్యా కారణమని చైనా, చైనా కారణమని రష్యాలు నిందించు కొన్నాయి. తమ సైనికులు 31 మందినిహతులైనారనిమాస్కో ప్రకటించగా, తమ సైనికులు అధికంగా నష్టపడ్డారనిచైనా అన్నది.

రష్యాతో యుద్ధానికి చైనా సన్నద్ధత

టోకియో, మార్చి 8 :— వారం రోజులనాడు చైనా—సోవియెట్ సరిహద్దులో సంఘర్షణ జరగడాన్ని పురస్కరించుకుని ఇప్పుడు చైనీస్ సాయుధబలాలు రష్యాతో యుద్ధానికి సన్నద్ధమౌతున్నట్లు నేడు పెకింగ్ రేడియో ప్రకటించింది.

చైనా సైన్యాలు, నౌకా దళాలు, విమాన దళాలు పెద్దఎత్తున యుద్ధానికి ఆయత్తమవుతున్నాయి.

దుష్ట తంత్రజ్ఞులైన సోవియెట్ రివిజనిస్టులు ఇకమీదట కూడా చైనాపై దాడి కొనసాగిస్తూ, చైనా భూభాగంలోనికి చొచ్చుకుని వచ్చినట్లయితే, ఆ ప్రయత్నాలన్నిటినీ చైనీయులు వమ్ము చేయగలరని నేడు టోకియోలో ప్రసారమైన పెకింగ్ రేడియో వార్తలు పేర్కొన్నాయి. ఈ రేడియో ప్రకటన చైనీస్ భాషలోనే ఉన్నది.

చైనా అంతటా నగరాలలో 26 కోట్ల మంది చైనీస్‌మిలిటరీ, పౌరులు ప్రదర్శనలు జరిపారని కూడా పెకింగ్ రేడియో తెలియజేసింది.

రష్యానుంచి ఏ దాడి జరిగినా సరే దానిని అణచివేసి, మాతృదేశాన్ని సంరక్షించుకోడానికి సిద్ధంగా ఉండవలసినదని కార్మిక సైనిక ప్రధాన కార్యస్థానానికి హెచ్చరికలు చేయబడినట్లు కూడా రేడియో ప్రకటన వివరించింది.

మార్చి 2 వ తేదీన డమాన్‌స్కీ దీవిలో సోవియెట్ సరిహద్దు గారులపై చైనీస్ సైనికులు దాడిచేశారు. 31 మందిని చంపి, 14 మందిని గాయపరిచారు. చైనీస్ చర్య అలనాడు చాంగ్‌కైషేక్ 1920, 1930 ప్రాంతంలో రష్యాపై దాడిచేసి జరిపిన ఘాతుక కృత్యం లాంటిదేనని నేడిక్కడ సోవియెట్ విదేశాంగ కార్యాలయ పత్రికా విభాగం అధినేత శ్రీ లియొనిడ్ జమియాటెన్ ఒక విలేఖరుల గోష్ఠిలో అభివర్ణించారు.

మరణించిన సోవియెట్ సరిహద్దుగార్డుల ఫొటోలు ఈ సమావేశంలో ప్రదర్శించబడినవి. మరతుపాకి కాల్పులకు లోనై వారి ముఖాలు గుర్తించ వీలులేనంత వికృతంగా మారిపోయి ఉన్నాయి.

రష్యా, చైనాల మధ్య సంబంధాలు చాలా అధ్వాన్నంగా ఉన్నవని, చైనీస్ కనుక కవ్వింపు చర్యలు మానినచో ఈ సంబంధాలు ఇంకా విషమించ గలవని శ్రీ జమియాటెన్ ఒక జపనీస్ విలేఖరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సభనుంచి హఠాత్తుగా కొసీగిన్ నిష్క్రమణ

మాస్కో, మార్చి 8: సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్ నిన్న ఇక్కడ బోల్షోయ్ థియేటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా ఒకసమావేశం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా మధ్యలో సమావేశంనుండి వెళ్ళిపోయారు.

సమావేశంలో ఆయనకొక చీటీ అందజేయబడిన తరవాత ఆయన ఈ పనిచేశారు. కమ్యూనిస్టుపార్టీ ప్రథమకార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ చెవిలో రెండుమాటలు రహస్యంగా చెప్పి ఆయన ఆడిటోరియంనుంచి గబగబా వెళ్ళిపోయారు. అయితే, ఇందుకు కారణం ఏమిటో తెలియలేదు.

చైనా, ఇండొనేసియా పౌరసత్వచట్టం రద్దు

జకార్తా, మార్చి 8:ఇండోనేసియా,చైనాల మధ్య 14 ఏళ్ళుగాగల పౌరసత్వ ఒప్పందాన్ని రద్దుచేస్తూ ఇండోనేసియా పార్లమెంటు నిన్న ఒక బిల్లు ఆమోదించింది.

1955లో కుదిరిన ఈ ఒప్పందాన్ని మూడేళ్ళ పిమ్మట పార్లమెంటు ధ్రువీకరించగా, 1960లో అమలులోకి వచ్చింది. ఆ ఒప్పందం 1978 వరకు అమలులో వుండాలి.

అయితే ఈ కొత్త బిల్లువల్ల ఇండోనేసియాలో చైనీయులకు ఇక్కడి పౌరసత్వం లభిస్తుంది.

లోక్‌సత్త, జనసత్త పత్రికలకు ఋణం

న్యూఢిల్లీ, మార్చి 8:లోక్‌సత్త, జనసత్త పత్రికలకు లోగడ నిర్ణయించినట్లు రు 25 లక్షల ఋణాన్ని ప్రభుత్వం ఇవ్వడేదని రేడియో సమాచారశాఖ కేంద్రమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న రాజ్యసభలో తెలిపారు.

ఇండొనేసియా భూకంపంలో 600 మంది దుర్మరణం

జకార్తా, మార్చి 8: ఇండోనేసియా సెలిబస్ దీవులలో పశ్చిమ కోస్తా పొడవునా పట్టణాలలో ఘోర భూకంపం సంభవించి, సముద్రం అల్లకల్లోలమై పెద్ద పెద్ద అలల తాకిడి కారణంగా కనీసం ఆరు వందలమంది జాడ తెలియడం లేదని, బహుశా వీరు మరణించి వుండవచ్చునని అంటారా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

రెండు వారాల క్రిందట సంభవించిన ఈ దారుణభూకంప ప్రాంతాలకు వెళ్ళిన సహాయ బృందాలనుంచి అందిన వార్తల ప్రకారం జాడ తెలియని వారిలో అనేకమంది సముద్రపు ఒడ్డుకు కొట్టుకు వచ్చారని, భూకంపంవల్ల అల్లకల్లోలం అయిన సముద్రంలో బ్రహ్మాండమైన కెరటాలు పశ్చిమ కోస్తా నగరాలను చుట్టుముట్టినవని తెలుస్తున్నది.

ఈ భూకంపంవల్ల సంభవించిన నష్టం వివరాలను దక్షిణ సిలిబస్ గవర్నర్ కర్నల్ అచ్మద్ లామో తెలుపుతూ, భూకంప ప్రాంతాలనుంచి 60 వేల మంది ఖాళీ చేసిపోయారని, వారి కిపుడు నిలువ నీడ లేకుండా వుందని తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద ఆయకట్టు అభివృద్ధి

శాసనసభలో మంత్రివివరణ

హైదరాబాద్, మార్చి 8: తుంగభద్ర ప్రాజెకు దిగువ కాలువక్రిందఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టర్ చేయబడిన మాగాణి భూమి 37165. 48 ఎకరాలని, నీటిపారుదల సౌకర్యాలు కలిగించబడిన మెట్టభూమి 108174. 64 ఎకరాలని ఈ భూమి కాక దిగువకాలువ నీటితో 30 చెరువుల క్రింద 2409.69 ఎకరాలభూమికి సేద్యపునీరు లభిస్తున్నదని నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సహకారశాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి తెలియ జేశారు. శాసన సభ్యుడు శ్రీ టి.జి. ఎస్. తిమ్మయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు.

1967—68 పంట సంవత్సరంలో కాలువక్రింద 35866. 33 ఎకరాలమాగాణి ఆయుకట్టు 51356. 32 మెట్ట ఆయకట్టు అభివృద్ధి చేశారు.

దిగువ కాలువక్రింద భూములకు నీరు వాడకం ఆపివేసినందున ఉప్పుతేలి భూములు చెడిపోతున్నవని ఈ విధంగా భూములు చెడిపోకుండా నివారించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసికొన గలదా అని శ్రీ సుబ్బయ్య ప్రశ్నించారు.

క్యాలి-క్లాత్ రిటైలు షాపు
కాళేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ-2
ప్రకటన
స్టాకు నిలవ అమ్మకము 15-3-69 వరకు మాత్రమే
కాలిక్లాత్ (కాలికో మిల్లుల గుడ్డలు) అనేక రకాలకు ఆకర్షణీయమైన డిస్కౌంటు లభించును.





షా. ఇ. దక్కన్

శ్రీ మోహన్ డిక్షనరీ
పాకెట్ సైజు—ఫుల్ క్యాలికో
572 పేజీలు వెల రు. 2—25.
శ్రీ మోహన్ ప్యాస్ "కీ"లు
3 నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు లభించును
శ్రీ మోహన్ బుక్ డిపో,
శివారంగం వాక్, విజయవాడ—1.

రోజా
సువాసన
ముక్కుపొడి — పొగాకు
తయారుచేసినవారు: ఎస్. వి. కె. ఎం. అండ్ సన్స్, దిండిగల్. (తమిళనాడు)

PLASTIC AGE
బ్రాండ్
పోలిథిన్ పైపులు
12 ఎం ఎం నుంచి 75 ఎం ఎం బోర్
లైట్ మరియు నార్మల్ గేజి
PEP PLASTICS
పివిసి క్లియర్ ట్రాన్సపరెంట్ ట్యూబింగులు కలర్డు స్లీవింగులు, గార్డెన్ హోస్
కృషి హోస్
మరియు
ఎక్కువ బలిష్టము- ఎక్కువ డెన్సిటీ ఎలెక్ట్రికల్ కండ్యూట్లకు, సాధారణ పనులకు
పోలిథిన్ పైపుల నిమిత్తం
దిగువ వారిని సంప్రదించండి.
మాన్యుఫాక్చరర్లు:
PLASTIC EXTRUSION PRODUCTS
543, Kelbadevi Road, Bombay-2 Phone: 310168

కన్నింటికి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్త శర్మ

వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి.
...రం: 9 మార్చి ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం. శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసు రోడ్డు, ఫోన్: 118.
విజయవాడ: 10 మార్చి ఉ. 7—30 గం. నుండి మ. 1 గం., సాయంత్రం 4 గం నుండి రాత్రి 7 గం. వెల్‌కం హోటల్ సువాతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ 286.
గుంటూరు: 11 మార్చి ఉ. 7—30 నుంచి మ. 1 గం. సా. 4 గం. నుంచి రా. 7గం) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్ ఫోన్:181
ఒంగోలు: మార్చి 12: ఉ 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) హోటల్ అభిలాష, జి. టి. రోడ్ ఫోన్: 171.
నెల్లూరు: 13 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) శ్రీకోశలాలాడ్జి కనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా, ఫోన్ 376.
తిరుపతి: 14 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. ల వరకు) బాలాజి లాడ్జి ఫోన్ 4.
కదిరి: 15 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) జైరాంవిలాస్ పోస్టాఫీసు రోడ్.
కర్నూలు: 16 మార్చి ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) ఉడ్‌లాండ్స్ హోటల్ ఫోన్ 220.
అనంతపురం: 17 మార్చి (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) హోటల్ ఆరం బోర్డింగ్ అండ్ లాడ్జింగు, న్యూ టౌన్ ఫోన్: 218.
మదనపల్లె: 18 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) అశోక్ హోటల్
వేలూరు: 19 మార్చి ఉ. 7—30 నుంచి సా. 4 గం. గణేష్ మాన్షన్, గాంధీ రోడ్., ఫోన్: 1103
మద్రాసు: 20, 21 మార్చి ఉ. 7—30 నుండి మ. 1 గం. వరకు మరియు సా. 4—00 నుండి రా. 7 గం. ల వరకు) ఉడ్‌లాండ్సు హోటల్ ఎడ్వర్డ్ ఎల్లియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్: 83111.
క్షణం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.
పై కార్యక్రమము గుర్తుంచుకొనిదిగువ జబ్బులకు వారి గొప్ప వైద్యసలహా పొందండి
గుండెజబ్బులు జీర్ణాశయవ్యాధులు, మతిభ్రమ అతిమూత్రము, భగందరము, మూలశంఖ, నరముల బలహీనత, విశిరత్తములు, మూర్ఛ శ్వేతకుష్టు, ఉబ్బసము, నడుము నొప్పులు ఇంకా అనేక దీర్ఘమైన మొండి రోగములు.
KALPA PHARMACY
Navaratna Chowk, Jullundur City. KP—NP—12-B

డెల్టా గన్నవరం హత్య కేసు:

వాచ్‌మన్ సుబ్బారావు ద్వంద్వ సాక్ష్యం

ప్రాసిక్యూషన్‌చే సాక్షి కడలి నరసింహమూర్తి విరమణ

అంబాజీపేట, మార్చి 8: తూర్పు గోదావరి జిల్లా డెల్టా గన్నవరంలో సెప్టెంబరు 2వ తేదీన జరిగిన జంట హత్యల కేసులో ప్రాసెక్యూషన్ సాక్షులు మరో ఇరువురు రహదారి బంగళా వాచ్‌మన్ శ్రీ గుత్తుల సుబ్బారావు, పత్రికా రచయిత శ్రీ కూచి గోపాలకృష్ణరావు, కొత్తపేట జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎల్. ఎన్. సోమయాజులు యెదుట మార్చి 6న విచారణ చేయబడ్డారు.

రహదారి బంగళా వాచ్‌మన్ సాక్ష్యం

శ్రీ గుత్తుల సుబ్బారావు తన సాక్ష్యంలో "నేను ప్రస్తుతం అమలాపురంలోని రహదార్లు, భవనాల శాఖకు చెందిన సిమెంట్‌స్టోర్ లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాను. మూడునెలల క్రిందటి వరకు సుమారు 8 సంవత్సరాలు పాత గన్నవరంలోని రహదారి బంగళావాచ్‌మెన్‌గా పనిచేశాను. 1వ, 2వ నిందితులు అయిన బోలిసెట్టి సూర్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రాధాకృష్ణ నాకు తెలుసు. నాకు, 3వ, 4వ నిందితులు అయిన నలాది జగన్నాథం అనే జగం, ఏతం వెంకటాపు తెలియదు. 1వ, 2వ నిందితులు ఎప్పుడూ బంగళావద్దకు రావడంగాని, గదిని గురించి నన్ను అడగడం గాని జరగలేదు. 1వ, 2వ నిందితులు 1968 సెప్టెంబరు 2వ తేదీన మొదట ప్రాసిక్యూషన్‌సాక్షి రిక్షాలో బంగళావద్దకు రావడంగాని, గది ఖాళీగా ఉందా? అని గాఅడగడంగాని జరుగలేదు అన్నాడు.

"నీవు అంబాజీపేట పోలీస్ సబ్ ఇనస్పెక్టరు గారి ముందు స్టేట్‌మెంటు ఇచ్చావా? అని ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ ఎమ్. అసదుల్లా సాక్షిని ప్రశ్నించాడు.

"నావద్ద 1968 సెప్టెంబరు 26న అంబాజీపేట సబ్‌ఇనస్పెక్టరుగారు స్టేటుమెంటు తీసుకున్నారు. ఆ స్టేట్‌మెంటు ఎగ్జిబిట్1గా దాఖలు చేయబడింది. రాజోలులో జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారి ముందు 1968 అక్టోబరు 14వ స్టేట్‌మెంటు ఇచ్చాను" అని సాక్షి అన్నాడు. ఈ దశలోసాక్షి తన స్టేట్‌మెంటుకు విరుద్ధంగా తిరిగిపోయిన కారణంగా సాక్షిని క్రాసుపరీక్ష చేయుటకు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అసదుల్లా కోర్టువారి అనుమతిని కోరారు. అందుకు డిఫెన్సు న్యాయవాది ఎట్టి అభ్యంతరము తెలుపలేదు. సాక్షిని క్రాసుపరీక్ష చేయుటకు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు కోర్టువారు అనుమతి నిచ్చారు.

క్రాసు పరీక్షల సాక్షి వాచ్‌మెన్ ఈ విధముగా తెలిపాడు. "నాకు తెలుగు చదవనూ, వ్రాయనూ తెలుసు. నేను గవర్నమెంటుఉద్యోగిని. నెలకు రూ. 85లు జీతం వస్తుంది. నేను పాతగన్నవరం (డెల్టా గన్నవరం)లో వాచ్‌మెన్‌గా పనిచేసిన రహదారి బంగళాప్రైవేట్ వారిది. ప్రైవేట్ సూపర్‌వైజరు అమలాపురం వారు వారిపై అజమాయిషీ చేసే అధికారి (ఇమ్మీడియేట్ సుపీరియర్) మా అసిస్టెంటు ఇంజనీరువారు అమలాపురంలోనే వున్నారు. హెడ్ క్వార్టర్సు కూడ అమలాపురమే. నేను పాతగన్నవరం నివాసిని. నాకు 1వ, 2వ నిందితులతో పరిచయం వుంది. నేను, 3వ, 4వ నిందితులను గూడ ఎరుగుదును. 1,4 నిందితులందరూ తెలగ కులస్థులు. మా ఊళ్లో తెలగ కులస్థులకు బలం తక్కువ. పలుకుబడి గల కుటుంబం కాదు. నేను 8 ఏళ్ళుగాప్రైవేట్ శాఖలో పనిచేస్తున్నాను. రెండవ నిందితుని "యాతం కృష్ణ" అని కూడ అంటారు. 1968 సెప్టెంబరు 2వ తేదీ రాత్రి7—30 లకు 1వ, 2వ నిందితులు 1వ సాక్షి అగు శ్రీ ఆనందరావు రిక్షాలో రహదారి బంగళా వద్దకు నా దగ్గరకు వచ్చి తమకు ఒక గది కావాలన్నారు. ఎందుకని నేను వారిని అడిగాను. ఒక యువతితో గడపడానికి అని వారు నాకు జవాబు చెప్పారు. నావద్ద గది తాళాలు లేవనీ, గది ఖాళీగా కూడ లేదని నేను వారితో చెప్పాను. దర్యాప్తు సందర్భంగా అంబాజీపేట పోలీస సబ్ ఇనస్పెక్టరుగారు గన్నవరం వచ్చి నన్ను అడిగినపుడు, 1968 సెప్టెంబరు2వ తేదీ రాత్రి 7—30 కు 1వ, 2వ నిందితులు 1వ సాక్షి యగు ఆనందరావు రిక్షాలో రహదారి బంగళావద్ద నావద్దకు వచ్చి తమకు ఒక గది కావాలని, తాము ఒక యువతినితెచ్చుకున్నామని నాతో చెప్పారని చెప్పాను అని సాక్షి అన్నాడు.

"రాజోలు జ్యుడిషియల్ ఫస్టుక్లాసుమేజిస్ట్రేటు ముందు సాక్ష్యమిస్తూ 1968 సెప్టెంబరు 2 తేదీ 7—30 ప్రాంతాలలో 1వ, 2వ నిందితుల రహదారి బంగళావద్ద నా దగ్గరకు వచ్చి బంగళా ఖాళీగా వుందా? అని అడుగగా ఖాళి లేదని, 3 వ తేదీ వరకు చీఫ్ ఇంజనీరువారి నిమిత్తం రిజర్వు అయిందని వారికి చెప్పానని, అంతట వారు (1వ,2వ నిందితులు) వెనుకకు మరలి పోయారని తెలిపాను. నేను ఎగ్జిబిట్ 1 లో పేర్కొన్నవన్నీ అంబాజీ పేట పోలీస్ సబ్ ఇనస్పెక్టరుగారికి ఇచ్చిన స్టేటుమెంటు, రాజోలు జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారు రికార్డుచేసిన నాయొక్కవాఙ్మూలం, ఈ మూడింటిలోనూ పేర్కొన్నవన్నీ యథార్థము.

ప్రాసిక్యూషన్ న్యాయవాది:"ముందుగా నేనడిగినపుడు తెలియ దన్నావు కదా! వారు (1, 2 నిందితులు) రాలేదన్నావు కదా! ఇపుడు మరల అవునని, వారు వచ్చారని ఒప్పుకుంటున్నావు. ఎందువలన?

సాక్షి:మొదట ఆవిధంగా చెప్పడానికి, తర్వాత ఇంకో విధంగా చెప్పడానికీ కారణం చెప్పలేను.

ప్రా. న్యా:ఈ కోర్టులో ఇక్కడ వున్న నిందితులకు, వారి సంబంధీకులకు భయపడుతున్నందువలననే నీవు ఆ విధంగా చెప్పావని అంటాను. అవునా?

సాక్షి: అది సరికాదు.

ప్రా.న్యా:నీవు పాత గన్నవరం రహదారి బంగళాలో పని చేసే టప్పుడు బంగళాలోకి సాధారణంగా ఎవరైనా 'పెద్దలు' ఆడవారిని తీసుకుని వస్తే నీవు వారికి తాళాలిస్తూండేవాడి వంటాను. అవునా?

సాక్షి:అది సరికాదు.

అనంతరం డిఫెన్సు న్యాయవాది శ్రీ భవ్య కార్ణ నాయుడు చేసిన క్రాసు పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు.

"మొన్న మార్చి 1న జరిగిన వాయిదా నాడు సెలవుపై కోర్టుకు వచ్చాను. ఆ రోజు ఉదయం 10—30కి కోర్టుకు వచ్చాను. ఒక గంట మాత్రమే ఉన్నాను. అనంతరం నన్ను అంబాజీపేట పోలీసు స్టేషనుకుచెందిన హెడ్ కానిస్టేబులుగారు కొత్తపేట పోలీసు స్టేషనులో సాయంత్రం వరకూ వుంచారు. సాయంత్రం అక్కడ నుండే అమలాపురం వెళ్ళిపోయాను. ఆ రోజున మరల కోర్టుకు రాలేదు. నిన్న ఉదయం 11—30లకు అమలాపురం నుండి అంబాజీపేట పోలీసుస్టేషనుకు మరల రప్పించబడ్డాను. అప్పటి నుండి అక్కడే వుండి ఈ రోజున కోర్టుకు తీసుకుని రాబడ్డాను. ఇపుడు కోర్టులోనేవున్న మఫ్టీ కానిస్టేబుల్(అంబాజీపేట) నావెంటనే వున్నాడు.

ఆ కానిస్టేబుల్ కోర్టులో వుండటానికి డిఫెన్సువారికి అభ్యంతరమా? అని కోర్టువారు అడుగగా తమకు అభ్యంతరం లేదని, న్యాయవాది తెలిపాడు.

సాక్షి యింకా యిలా అన్నాడు: రహదారి బంగళాలో అంబాజీపేట సబ్‌ఇనస్పెక్టరుగారు నావద్ద తీసుకున్న స్టేటుమెంటును, ఆయనే స్వయంగా వ్రాశారు. ఆ రిపోర్టులో సంతకం మినహా తేదీ వగైరాలేమీ నేను వేయ లేదు. అక్కడ ఆయన నేను మాత్రమే వున్నాము. ఇతరు లెవరూ లేరు. ఆ రోజున నా స్టేటుమెంటు తీసుకోవడం మినహా వారు నన్ను వేరే విచారణ జరపలేదు. నేనెపుడూ అంబాజీపేట పోలీసు స్టేషనులో నిలకడగా ఉండిపోలేదు. స్టేటుమెంటు తీసుకున్న తర్వాత రాజోలు వెళ్ళే పర్యంతరం నేను అంబాజీ పేట పోలీసు స్టేషనుకు వెళ్ళ లేదు. రాజోలువెళ్ళే టప్పుడు పాత గన్నవరం నుండి అంబాజీపేట పోలీసు స్టేషనుకు వచ్చి అక్కడ నుండి రాజోలు వెళ్ళాను. ఆనాడు నేను అంబాజీపేట స్టేషనుకు వెళ్ళే సరికి అక్కడ 1, 2 సాక్షులైన రిక్షా డ్రైవర్లు వున్నారు.

పత్రికావిలేఖరి సాక్ష్యం

ఆ తరువాత విచారణ చేయ బడిన పత్రికా రచయిత శ్రీ కూచి గోపాలకృష్ణరావు ఇలా తెలిపారు:

"నా స్వగ్రామం ముంగండ. ప్రస్తుతం పది సంవత్సరాలుగా అంబాజీపేటలో నివసిస్తున్నాను. నేను పత్రికా విలేఖరిని. నేను కొన్ని వదంతులను అనుసరించి 1968 సెప్టెంబరు 14వ తేదీన పాత గన్నవరంలో, గోదావరినది ప్రక్కనే గల "రాళ్ళగండి" దగ్గరకు వెళ్ళాను. (వదంతులను (హియర్‌సే) ఆధారం గాగల సాక్ష్యాన్ని అనుమతించరాదని డిఫెన్సు వారనగా, ప్రాసిక్యూషన్ అందుకు తీవ్రఅభ్యంతరం తెలిపారు.

తన సాక్ష్యాన్ని కొన సాగిస్తూ శ్రీ కూచి గోపాలకృష్ణరావు ఇలా అన్నారు "గన్నవరంలో ఘోర హత్య జరిగినట్లు, హతులకుసంబంధించిన అస్థిపంజరం అక్కడవున్నట్లు తెలియడం వలన "రాళ్ళ గండి" వద్దకు వెళ్ళాను. "రాళ్ళ గండి" వద్ద ఆడమనిషి తాలూకు, పొడవైన జుట్టు, పుర్రె, రెండు ఎముకల చూశాను. అవి గోదావరికి సమీపంగా రావుపై వుండగా ఫొటోగ్రఫీ నిమిత్తం వాటిని పైకి తెచ్చాను. ఆ ప్రాంతం పాతగన్నవరం సరిహద్దు లోనిది. వాటినిఎత్తయిన ఖాళీ ప్రదేశానికి తెచ్చిఫోటో తీశాను. పత్రికలలో ప్రచురణ చేయించే నిమిత్తం వాటిని ఫోటో తీశాను. బయట వున్నట్లయితే, కుక్కలు, నక్కలు తీసికొని పోతాయేమోనని, తినివేస్తాయేమోనని, అనుకోవడంవలన చుట్టు ప్రక్కల గల పొదలలో వాటిని దాచాను. 1968 అక్టోబరు 13వ తేదీన అంబాజీపేట సబ్‌ఇనస్పెక్టరుగారు మరి 5 గురు పంచాయతీ దార్లు నాతో "రాళ్ళగండి". వద్దకు రాగా వారికి వాటిని జుట్టు, పుర్రె, ఎముకలు) చూపాను. సబ్‌ఇనస్పెక్టరు వాటిని స్వాధీన పరచుకొని పంచాయతీ జరిపారు.పంచాయతీ సమయంలో నన్ను ఆయన విచారణజరిపారు.

డిఫెన్సువారి క్రాసు పరీక్షలో "రాళ్ళగండి" అక్కడక్కడకు దక్షిణంగా వుందని, 1968 సెప్టెంబరు 11వ తేదీ సాయంత్రం,తాను అంబాజీపేటలోని, తన ఆఫీసు వద్ద ఉండగా సమాచారం తెలిసిందని సాక్షి శ్రీ గోపాలకృష్ణరావు చెప్పారు.

మరొక ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ కడలి నరసింహామూర్తి కూడ ఈ రోజు కోర్టుకు హాజరయాడు. కాని ప్రాసిక్యూషన్‌వారుఅతని విచారణ మాను కున్నారు.

అనంతరం కేసు విచారణ మార్చి 13వ తేదీకి వాయిదా పడింది. (మ. వి.)

మారిన విలువలు నాటక ప్రసారం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: హైదరాబాద్ రేడియోకేంద్రం "రంగవల్లి" కార్యక్రమంలో (ఆదివారం మధ్యాహ్నం 1 కు) శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి వ్రాసిన 'మారినవిలువలు' నవలను నాటక రూపంలో ప్రసారం చేయనున్నది. మొదటిభాగం మార్చి 9న వినవచ్చు. ఈ నాటకాని విజయవాడ రేడియోకేంద్రంలో కూడా వినవచ్చును.

విద్యార్థుల కోర్కెలు తీర్చడానికి పశ్చిమ పాక్ ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 8: ఇటీవల జరిగిన అల్లరుల సందర్భంగానిర్బంధింపబడినవిద్యార్థులను విడుదల చేస్తూ వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించాలన్న సూచనను పశ్చిమపాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించినట్లు పాకిస్తాన్ రేడియో శుక్రవారంనాడు ప్రకటించింది.

గురువారంరాత్రి జరిగిన ప్రభుత్వ ప్రకటనను ఉదహరిస్తూ విద్యార్థులు తెలిపినముఖ్యమైన కోరికలు యించుమించుగా అన్నీ అంగీకరించబడినవని పాకిస్తాన్ రేడియోఅన్నది. ప్రభుత్వం విద్యార్థులకు శ్రేయస్కరమైన విధానాన్నే అనుసరించగలదని కూడా ప్రభుత్వ ప్రకటన అన్నది.

ప్రతిపక్షాల కార్యాచరణ సమితి సమావేశం

పాకిస్తాన్‌లోని ఎనిమిది ప్రతిపక్షాల ప్రజాస్వామిక కార్యాచరణసమితినిన్న (రెండవ రోజున) కూడా సమావేశమైంది.

గురువారంనాటి సమావేశంలో వీరు విద్యార్థుల కోర్కెలన్నిటిని అంగీకరించ వలసిందని యిప్పటికే నిర్బంధంలో వున్నవారి నందరినీ విడుదల చెయ్య వలసిందనీ దీనివల్ల వారివిద్యాధ్యయనానికి ఏర్పడిన అవరోధం తొలగి పోగలదనీ సూచించింది.

ఇప్పుడు ఏ విద్యార్థి నిర్బంధంలో లేడని, విద్యార్థుల ముఖ్యమైన కోరికలన్నీ తీర్చ బడగలవని ప్రభుత్వం ప్రకటించింది.

తూర్పుపాకిస్తాన్‌లో మూక ఉమ్మడి అల్లర్లు

కరాచీ, మార్చి 8: తూర్పు పాకిస్తాన్‌లో మూక ఉమ్మడిగా రేగుతున్న అల్లరుల ఫలితంగా జమల్పూర్‌లో అయిదుగురు మరణించారని, వారిలో ఇద్దరు నిలువున దహించబడ్డారని, ఒకరిని కొట్టి చంపివేశారనీ యిక్కడ అందిన విశ్వసనీయమైన వార్తలు తెలుపుతున్నాయి.

చనిపోయినవా రందరూ నేరస్తులని పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది. అంతకు మించి ఏ వివరాలను ప్రకటించలేదు.

దీనితో నాలుగు మాసాల క్రితం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభమైన దాదిగా యిప్పటికి మృతి పొందినవారి సంఖ్య కనీసంలో నూరు అవుతున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో దౌర్జన్యాలు చెలరేగినది మొదలు స్థానికాధికారులు చిత్రవధ చెయ్యబడుతూ వచ్చారు. అయితే తూర్పు పాకిస్తాన్‌లోను, పశ్చిమపాకిస్తాన్‌లో కూడా అనీతికి పాల్పడిన వారిని పోలీసులు కాపాడుతున్నారనే అనుమానంపై గుంపులు నేరస్తులను శిక్షించిన సందర్భాలు కూడా వున్నాయి.

జమల్పూర్, ఢాకాకు వాయవ్యంగా వుంది. అక్కడ తీవ్ర ధోరణి ననుసరిస్తున్న విద్యార్థి కార్యాచరణ సమితి యించుమించుగా పది లక్షలమంది ప్రజలపై తమ పరిపాలనను అప్పుడప్పుడు విధిస్తూనే వుంటుంది.

కార్మికుల అశాంతి ఆందోళనలు పశ్చిమ పాకిస్తాన్‌లో కూడా తీవ్రరూపం ధరించాయి.

సమ్మె చేస్తున్న కార్మికులు లూటీలకు, విధ్వంసక చర్యలకు పాల్పడడం ఫలితంగా ప్రతి మిల్లులలోను, ఇతర ఫ్యాక్టరీలలోను పనిపాటులు నిలిచిపోయినవి. ఈ కార్మికులపై కంజీఫోతిమా అనే కార్మిక కార్యాచరణ సమితి నాయకురాలి పలుకుబడి ప్రభావాలు చాల మట్టుకు వ్యాపించాయి. ముఖ్యంగా పాత సరిహద్దు రాష్ట్రం కార్మికులు ఈమె ఎలా చెబితే అలా నడుస్తారు.

కరాచీ రేవు కార్మికుల సమ్మె మూడవ రోజులో ప్రవేశించింది.

పశ్చిమ పాకిస్తాన్ కాలేజీ ఉపాధ్యాయుల సంఘం రేపు సమ్మె జరగాలని ఆదేశించింది.

విద్యామంత్రి అజీ అన్వరుల్ హక్ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ వుండగా కోపోద్రిక్తులైన ఉపాధ్యాయులు ఉపన్యాసం యివ్వకుండా నిలిపివేశారు.

విద్యార్థులు ఆయనచే తన పదవికి బలవంతంగా రాజీనామా పత్రంపై సంతకం చేయించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు ఆయనను కారులో తీసుకుపోయారు.

రావల్పిండిలో పోలీసు కాల్పులు తొమ్మండుగురికి గాయాలు

న్యూఢిల్లీ, మార్చి 8: రావల్పిండిలో నిన్న సాయంకాలం జరిగిన బహిరంగ సభలో సంఘర్షణకు తలపడ్డ రెండు వర్గాల ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులలో తొమ్మండుగురు గాయపడ్డారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

సమావేశం జరుగుతూ వుండగా ఒక వర్గంవారు రాళ్లు విసరడంతో సంఘర్షణ చెలరేగింది. కాల్పులకు పిమ్మట పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పత్రికలలో గుత్తసంస్థల పరిశీలించేఅధికారం లేదు

న్యూఢిల్లీ, మార్చి 8: పత్రికారంగంలో గుత్తధోరణుల పరిశీలనకై ఒక కమిటీని ఏర్పాటుచేయాలన్న ఆలోచన ప్రతిపాదన లేదని సమాచారమంత్రి శ్రీ గుజ్రాల్ రాజ్యసభలో వెల్లడిచేశారు.

అయితే ప్రెస్‌కౌన్సిల్ ఒక ఉపసంఘాన్ని నియమించిందని అన్నారు.

చలనచిత్ర పరిశ్రమకు ప్రభుత్వ పథకం

శాసనసభలో మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సమర్థన

హైదరాబాద్, మార్చి8: ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశ పెట్టిందని, రాష్ట్రంలో తయారైన చలనచిత్రాలలో 75 శాతం యీపథకంక్రిందికి వస్తాయనీ నిన్న శాసనసభలో శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ తెలియచేశారు. ఈపథకంవల్ల మంచి ఫలితాలే కలుగుతున్నాయనికూడా ఆయన అన్నారు.

చలనచిత్ర పరిశ్రమను కీడవాళ్ళు నిర్వహిస్తున్నారనా ప్రభుత్వం ప్రజాధనాన్ని యీవిధంగా వ్యయపరుస్తున్నది అని సభ్యుడు ప్రశ్నించగా సామాన్య ప్రజలకు ఆనందాన్ని, విజ్ఞానాన్ని, చలన చిత్రాలు కలుగచేస్తున్నవి కనుక ప్రభుత్వం యీవిధంగా ప్రోత్సాహాన్నియిస్తున్నదని మంత్రి అన్నారు.

కొయ్యలగూడెం, మార్చి 8: పోలవరం తాలూకా రామన్నగూడెంలో కొత్తగా పెట్టిన బ్రాంచి పోస్టాఫీసుకు ఏలూరు పోస్టల్ ఇనస్పెక్టర్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఏజన్సీ సేవాసంఘ కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్. నందాను పోస్టుమాస్టర్‌గా నియమించారు.

మంత్రివర్గం మార్పులపై ముఖ్యమంత్రి మౌనం

హైదరాబాదు, మార్చి 8: కర్నూలు జిల్లాలో పోలీసులు ఒక వ్యక్తిని తీవ్రంగా కొట్టారను ఆరోపణలను పురస్కరించుకుని అతివాద కమ్యూనిస్టు శ్రీ టి. నాగిరెడ్డి ప్రవేశపెట్ట దలచిన వాయిదా తీర్మానానికి సోమవారంనాడు సమాధాన మివ్వడానికి సర్వసిద్ధంగా ఉండవలసిందిగా సభాపతి స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న ప్రభుత్వాన్ని ఆదేశించారు.

ఈ ఆలస్యంవల్ల వాయిదా తీర్మాన ప్రతిపాదన లక్ష్యమే దెబ్బతింటున్నదని శ్రీనాగిరెడ్డి అభ్యంతరం తెలియచేశారు.

బృహత్తర సమస్యను మరింత పటిష్టంగా పరిష్కరించు నిమిత్తం ముఖ్యమంత్రి మంత్రివర్గాన్ని పునర్నిర్మించ మన్నారని ఫిబ్రవరి 7 వ తేదీ పత్రికలలో వెలువడిన వార్తను ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు సభవారి దృష్టికి తెచ్చారు.

సభాపతి — అది వట్టి వూహాగానం.

శ్రీ సి. వి. కె. రావు — అయ్యా! దీని నింత తేలికగా త్రోసివెయ్యడానికి వీలులేదు. దీనికి ముఖ్యమంత్రి జవాబుచెప్పాలి.

శ్రీ రావు యింకా ఏమేమో అంటూ ఉండగా ముఖ్యమంత్రి యిలా అన్నారు: "సభ్యుడు ఏమి మాట్లాడదాని కైనా నేను ఆతనికి స్వేచ్ఛనిస్తున్నాను.

శ్రీ రావు అన్న మాటలను రికార్డులనుండి తొలగించవలసిందిగా సభాపతి ఆదేశించారు.

శ్రీ జి. లచ్చన్న — ముఖ్యమంత్రి అభిప్రాయ మేమిటో విననివ్వండి.

సభాపతి — మంత్రివర్గ పునర్నిర్మాణ విషయం తెలుసుకోడానికి, నిజానికి, ప్రతిపక్ష సభ్యులకంటె కాంగ్రెసు సభ్యులు ఎక్కువ ఆదుర్దా పడుతూ ఉంటారు. ముఖ్యమంత్రి తలచుకుంటే యీ వూహాగానాలకు నిజంగా స్వస్తి చెప్పించవచ్చును. అయితే ముఖ్యమంత్రి చేత బలవంతంగా జవాబు చెప్పించడం నావల్ల కాదు. సభాపతి ముఖ్యమంత్రి వైపుకుతిరిగి యిలా అన్నారు: "ముఖ్యమంత్రి మంత్రివర్గాన్ని విస్తరించవలెనని అనుకుంటున్నదీ లేనిదీ తెలుసుకోవాలని ప్రతిపక్ష నాయకుడు కోరుతున్నారు. దీనికి ముఖ్యమంత్రి చెప్పే జవాబేమైనా ఉన్నదా?

ముఖ్యమంత్రి మవునంగా వూరుకున్నారు.

శ్రీ లచ్చన్న — మవునం అంగీకారం క్రిందనే లెక్కగా నేను భావిస్తాను. (నవ్వు)

సభాపతి — వారెట్లా అనుకున్నా బాధ లేదు. (నవ్వు)

సభాహక్కుల తీర్మానం

శాసనమండలి ఉదయం 11 గంటలకు, శాసనసభలో మధ్యాహ్నం 12 గంటలకు బడ్జెటును ప్రవేశపెట్టడాన్ని పురస్కరించుకుని తాము సభాహక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్ట దలచుకున్నట్లు శ్రీ జి. లచ్చన్న, శ్రీ సిమ్మా జగన్నాథం మరిఇద్దరు సభ్యులు సభాపతికి తెలియచేశారు.

ఈ తీర్మాన ప్రవేశంపై నేడు తన నిర్ణయాన్ని తెలియచేయ గలనని సభాపతి అన్నారు.

శ్రీ మహానంద — ఆసరలో హౌస్‌సర్జన్ల సమ్మెను సభవారి దృష్టికి తెచ్చారు.

దీనిని ఒక తీర్మాన రూపంలో ప్రతిపాదించవలసిందిగా సభాపతి సభ్యునకు సూచించారు.

శ్రీ పి. వెంకటరెడ్డి ఒక సావధాన తీర్మానం ద్వారా నెల్లూరుజిల్లా అంబవరం, కొత్తపల్లి గ్రామాలలో జరిగిన సంఘటనలను సభవారి దృష్టికి తెచ్చారు.

ఇవి రెండు ముఠాలకు సంబంధించిన సంఘటనలనీ, పోలీసులు తగు చర్యలు తీసుకున్నారనీ ముఖ్యమంత్రి తెలియచేశారు.

శ్రీ జనసంఘ సభ్యుడు శ్రీ మాధవరావు, అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణరావు, శ్రీ వి. నరసింహారెడ్డి, ప్రభుత్వులు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రాజేశ్వరరావు, శ్రీ గోవిందరావుగార్లు పంపించిన తీర్మానాలను ప్రవేశపెట్టుకోవడానికి సభాపతి అనుమతి నిరాకరించారు.

పైన్
ప్రామాణ్యమైన రేడియో అండ్ ట్రాన్సిస్టర్స్


ఏజన్సీలకు వ్రాయుండి.

M/s. LALIT ELECTRONICS
11E, KAMLA NAGAR, DELHI-7
PHONE: 223875
-A, MADAN STREET CALCUTTA-13
PHONE: 236592
13, RITCHI STREET MOUNT ROAD, MADRAS-2
PHONE: 84258

ప్రతి ఇంటిలో అత్యవసరము
మీ ధాన్యములు, పిండి, సంబార దినుసులు కీటకముల బారినుండి కాపాడుటకు
జండు
పరద్ బిళ్లలు
వాడండి. ధాన్యములు, పిండి, సంబారదినుసులు, ఎండిన పండ్ల వర్తకులకు మిక్కిలి ఉపయోగకరము.
ప్రతిచోట దొరకును.

సవ్యమైన పెంపకానికి రక్త బోర్నవిటా శక్తి!

ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్నవిటా ఇవ్వాలి. బోర్నవిటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.
రుచికరమైన శక్తి పోషకమైన బోర్నవిటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరిస్


శక్తి, ఉత్సాహం-మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్నవిటా
Bensons/0391 TEL.

డిస్కౌంట్ అమ్మకం
cali—cloth Retail Shop
(కాలి మిల్స్ గుడ్డలు, అహమ్మదాబాద్)
సంతోషపూర్వకముగా ప్రకటించునదేమన
విశిష్టమైన రకాల సాలుసరి క్లియరెన్సు అమ్మకములు
15-3-69 వరకు
వారి దిగువ కాలికాత్ రిటైల్ షాపులలో జరుగును.
క్యాలి—క్లాత్® రిటైల్ షాప్
సిల్వర్ జ్యూబిలి పార్కు రోడ్, బెంగళూరు-2
2. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
527, సంపిగె రోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు-3.
3. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
9వ మెయిన్ రోడ్డు, 3వ బ్లాకు (కెనరాబ్యాంకు ప్రక్కన)
జయనగర్, బెంగుళూరు-11.
4. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
మిల్లగ్రెన్ సెంటర్, బెంగుళూరు-1.
ఇపుడే ప్యాకింగు విప్పడమైనది.
కాలి-కుట్, కాలి-సెంత్ చీరలు, కాలి-ఎస్టర ధోవతులు, కాలినిట్ షర్టింగులు. అనేక రకముల 'కాలిస్ట్రెచ్' సాక్సు, కార్డిగన్స్, స్వెట్టర్స్-వేర్, సాక్సు పాంట్సు వగైరా వగైరా.

అతి త్వరలో విడుదల !
డూప్లికేటు గూఢచారి
విజంట్లకు సవాల్ !
విషవలయ ముఠా నాయకులకు
చావు గంట !

ఆ కా శ
అ గ్గి పి డు గు
C M 001
CAPTAIN MARVEL
—ఫ్రార్నా। సాడక స్ట్ర రిలీజ్

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చదవండి

రూ. 5 లక్షలు స్వాహా చేసిన ప్రజానాయకుడు !

("ప్రత్యేక విలేఖరి")

విజయవాడ, మార్చి 8: జనతా హౌసింగ్ స్కీము పేరుతో పేద ప్రజలకు తక్కువధరలో ఇళ్లుకట్టించి ఇస్తామని వందా వందా వసూలుచేసి గోవిందా కొన్నాడు దయానందం. ఈ సంగతి ఆ అమాయకులకు తెలిసిరు వాళ్ళ దగ్గర వసూలుచేసిన మొత్తంకూడా ఏం లెక్కవకాదు. ఒకటి రెండూ వందలు అంత కన్నాదు—ఐదులక్షలు. ఈ దయానందం సంగతి కనిపెట్టిన మరొక మహానుభావుడు ఈ అయిదు లక్షలూ దయానందానికి అంద కుండా నట్టుకుని పరారీ అయ్యాడు. ఎవరా మహానుభావుడు? ఇంత తెలివైన దయా నందం దగ్గర అంత గమ్మత్తు ఎలా చేయ గలిగాడు? వివరాలకు "క ళా ంకుడ" చిత్రం చూడండి. Advt.

రేడియో

సోమవారం, మార్చి 10
శ. క. 1890 ఫాల్గుణ 19

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 పద్మా గోపాలకృష్ణన్, 7—30 సంస్కృత పాఠము, 7—45 వాద్యసంగీతం, 8—30 కె. చంద్రమవుళి, మధ్యాహ్నము: 11—45 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఉమని శంకరశాస్త్రి: వీణ, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా, 2—00 లలిత సంగీతం, సాయంత్రము: 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామసీమలు, 7—00 తె. వా., 7—30 చిత్రసీమ, 8—00 రేడియో కళాశాల, 8—15 కె.చంద్రమవుళి, 9—30 జానపద గేయాలు, 9—45 మహాత్ముని దివ్యజీవిత రూపకం, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—30 సంస్కృత పాఠము, 7—45 సంగీత శిక్షణ, 8—30 హైదరాబాద్‌వలె, మధ్యాహ్నము: 11—45 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 చిత్రతరంగిణి, 1—50 తె. వా., 2—01 వాద్యసంగీతం, సాయంత్రము: 5—30 ఆలీ హుస్సేన్ శహనాయ్: సితార్ యుగళం, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 లలిత సంగీతం, 6—30 వాద్య చిత్రం, 7—00 తె. వా., 7—15 పంటసీమలు, 7—45 రేడియో కళాశాల, 8—15 ఢిల్లీనుండి రిలే, 9—30 జానపదగేయాలు, 9—45 గాంధీజీ అద్భుత జీవితం రూపకం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళ ధ్వని 6—55 టి.వి.సుందరం: నాదస్వరం, 7—30 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 8—45 చిత్రగానం, 9—45 సంగీత మంజరి, 10—00 టి. వి. సుందరం: నాద స్వరం, 10—30 మధురగీతం, మధ్యాహ్నము: 12—30 సులోచనా రాసుహన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రము: 5—45 వి. ఆర్. గజలక్ష్మి, ఎస్. చంద్రశేఖరన్, 6—50 చిత్రగానం, 9—45 రాగం, తానం, పల్లవి: శిర్కాళి గోవిందరాజన్, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము. 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రము: 6—05 మద్రాస్ ఏ వలె, 6—30 ప్రాయశ్చిత్తం నాటిక, 7—00 తె. వా., 7—15 సులోచనా రాణి, 7—45 డి. కె. పట్టమ్మాళ్, 8—25 గీతమాలిక, 9—30 వాద్యసంగీతం, వయొలిన్, 10—00 హిందూ స్థానీ సంగీతం, విశ్వంబరనాథ్ తోతారాం, 10—35 ప్రసార సమాప్తి.

క్రీడాలోకం

జాతీయ హాకీ ఫైనలుకు రైల్వేస్ చేరిక

కొచ్చిన్, మార్చి 8: ఇక్కడ జరుగు తున్న జాతీయహాకీ చాంపియన్‌షిప్స్ సెమీ ఫైనలు రెండవ లీగ్ పోటీలో, రైల్వేస్‌బెంగాల్‌పై 1—0గోలు ఆధిక్యం పొంది, మొత్తం మీద 4—0 గోల్సుతో ఫైనలు చేరింది. ఫైనలులో రైల్వేస్, పంజాబ్‌తో ఆడాలి.

మొదటి పోటీలో బాగా వెనుక బడి, నిన్న ఆటలకి బెంగాల్ తిరుగు దెబ్బ తీసే అవకాశం పొందలేదు. కాగా, సమ ఫాయాలో బెంగాల్ ఆటను గౌరవప్రదంగా కొనసాగించింది మొదటి సారివలె, కొద్ది సేపు చెదురుగా ఆట సాగిన తర్వాత, రైల్వేస్ ఒక్క ఉదుటున దాడులు ప్రారంభించింది. త్వరలోనేబక్సీర్‌ద్వారా గోలు చేసింది. దీంతో, బెంగాల్ ఫుల్‌బాక్, ఒలిం పియన్ గురుబక్స్‌సింగ్, తన స్థానం వదలి, ఫార్వర్డులకు చేయూతగా ముందుకు కదలి ఆడాడు. ఈ మార్పువల్ల బెంగాల్ 5పెనాల్టీ కార్నర్లు సాధించింది. కాని గోల్సు వల్లకాలేదు.

మొదట్లోనే గోలు రాగానే, రైల్వేస్ ఫార్వర్డులు ఎక్కువగా శ్రమించ తలచ లేదు.దీంతో ఆటలో వన పోయింది.

అస్సాంపై మద్రాస్ ఘనవిజయం

బెంగుళూరు, మార్చి 8: ఇక్కడ కంఠీరవ స్టేడియంలో జరుగుతున్న జాతీయ ఫుట్ బాల్ చాంపియన్‌షిప్పులో, మద్రాసు,అస్సాంను 6—1 గోల్సుతో ఓడించిఘన విజయంసాధించింది.

మద్రాసు ఫార్వర్డులు పొందికతో ఆడు టయేకాక, చొరవగా దాడులు చేశారు.

మద్రాసు విరామముందు 2 గోల్సు, తర వాత 4 గోల్సు చేసింది. మద్రాసుకు జావ్వన్, విక్టర్, వలసిస్వామి తల ఒక 2 గోల్సుచేశారు. అస్సాంకు బసంతకాబూల్ ఒక గోలు చేశాడు.

గ్రావ్నే సెంచరి

కరాచి, మార్చి 8: ఇక్కడ ఇంగ్లండ్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న మూడవ, ఆఖరి క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్‌నిన్న ఆట .ఆఖరుకు మొదటి ఇన్నింగ్సుల 6 వికెట్ల నష్టానికి 412 పరుగులు చేసింది. వెటర బాట్స్ మన్ గ్రావ్నే 105 పరుగులతోసెంచరీ చేశాడు. నిన్న సెంచరీ చేసి అజేయంగా నిలబడిన మిల్‌బరన్ 139పరుగులకు అవుటయినాడు. నేటి లంచ్ స్కోరు: 507—7 వి.

నెల్లూరు టెన్నిస్

నెల్లూరు, మార్చి 8: ఇక్కడ జరుగు తున్న ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో,ఐసక్ డాస్, రెడ్డాం సింగిల్స్ సెమీఫైనలు చేరారు.

ఇప్పటివరకు ఐసక్‌డాస్, పోలారెడ్డి మధ్య జరిగిన సింగిల్స్ పోటీ మేటిది. డాస్6—3, 3—6, 6—0తో గెల్చాడు. మొదటిరెండు సెట్లు చతురతతోసాగి, ప్రేక్షకులనుముగ్ధ పరిచాయి. 3వ సెట్టులో, డాస్ బాగానర్వ్ చేయుటమేగాక, వాలీలో నేర్పు చూపగా, డస్సి పట్లుకన్పడిన పోలారెడ్డి పెద్దగా ప్రతిఘటించ లేక పోయాడు.

రెడ్డాం ఆటలో బహుముఖ ప్రజ్ఞ చూపు తున్నాడు. కొంత ధాటి తక్కువైనా, దీనివల్ల అతడు తన విజయములు సులభంగా సాధిస్తున్నాడు.

నేటి ఉదయం జరిగిన సెమీ ఫైనల్సులో, రెడ్డాం, పంకజ్ పరంజపై ను 2—6, 6—2, 6—1తో, ఐసక్‌డాస్, జి.వి. చలం ను 3—6, 6—2, 6—1తో ఓడించి ఫైనలు చేరారు. రెండు పోటీలు పుత్తేజంగా జరిగినవి.

ఫలితాలు:ఐసక్‌డాస్—కె. నరసింహారావు 6—3, 4—6, 6—0, రెడ్డాం—జె. భయంకరరా6—3, 6—1, జి. వి. చలం—హఫీజ 6—3, 6—3, జె. వీరభద్రరావు—బాలయ్య 6—3, 6—3, జూనియర్సు: ఆర్. ప్రభ కర్—పి. కామేశ్వరబాబు6—1, 6—1, జి. భయంకర్—జె. విలియమ్స్ 6—2, 6—0, పి. పరంజపె—కార్యా 6—2, 5—7, 6—0.

ఆంధ్ర కేసరి టెన్నిస్

నర్సపూర్, మార్చి 8: ఇక్కడజరుగు తున్న ఆంధ్రకేసరి టెన్నిస్ టోర్నమెంటులో స్థానిక ఆటగాళ్లతోపాటు, ఎస్. యల్.కాంతారావు(కాకినాడ), డి. జె. భాస్కర్ మొదలగు ప్రాంతీయ ప్రముఖ ఆటగాళ్లు పాల్గొను చున్నా ఈ పోటీలు విశేషాసక్తితో నిర్వహించుట మరొక విశేషం.



ప్రేక్షకులతో విజయభేరీ మోగిస్తున్న చిత్రం.
తప్పక చూడండి!
విజయనగరం..శ్రీరామా
తణుకు..వెంకటేశ్వర
నిడదవోలు..రామకృష్ణ
మండపేట..సూర్యపిక్చర్‌ప్యాలెస్
బీరొ..ప్రసాద్ పిక్చర్‌ప్యాలెస్
నరసరావుపేట..ఎండీలటాకీస్
అతిత్వరలో
మచిలీపట్నం..దుర్గామహల్

మద్రాసు సినీ లేబరేటరీ సత్యాముూవీస్
డ్రైవర్ మోహన్
దర్శకత్వం: పి. నీలకంఠన్
సంగీతం: యం.ఎస్.విశ్వనాథం-హామూర్తి
గౌతమి రిలీజ్

12-3-69 నుండి మ్యాటినీతో ప్రారంభం!
నాజ్ అప్సర (ఎ. సి.) - గుంటూరు
శ్రీ వెంకటనాగదేవి - రాజమండ్రి



సుప్రసిద్ధ సంస్థ
జ్యోతి
ఈనాటి విద్యార్థులు
ఉపాధ్యాయులు
తల్లిదండ్రులు
నాయకులు
చూసి తీరవలసిన
మేటి చిత్రం!
మ్యూజిక్ బసంత్‌ప్రకాష్
SUVARNA



శభాష్! రాజ్‌కుమార్!
అంటూ-లక్షలాది ప్రజలు ప్రశంసిస్తున్న
మేటి చిత్రం! 75 లక్షల రూపాయల
వ్యయంతో నిర్మించిన మధుర ప్రేమగాథ!
మేరే హుజూర్
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: శంకర్ జైకిషన్
గుంటూరు శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్



బావులు



కాంక్రీటు కళ్లము

కాంక్రీటు పుల్లు, పాతర్లు

తక్కువ వ్యయముతో చక్కని ఇళ్లు
ఇవి.....ఇంకెన్నో
మన్నికకు మన్ననకు ప్రసిద్ధి గాంచిన
దుర్గా బ్రాండు
కె.సి.పి. బ్రాండు
పోర్ట్‌లెండ్ సిమెంటుతో
చక్కగా నిర్మింపవచ్చును
ఉచిత సాంకేతిక సలహాలకు మాకు వ్రాయండి
తయారు చేయువారు:
ది ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ
ది కె. సి. పి. లిమిటెడ్ (రామకృష్ణ సిమెంటు) మాచెర్ల

సదరన్ రోడ్‌వేస్
నిర్వహించుచున్న

- 366 బస్సులు,
- 225 లారీలు
- 48 ట్రెయిలర్లు
- 135 లారీ రూట్లు
- 147 బస్సు రూట్లు
- రోజుకు 156290 కిలో మీటర్లు నడుచుచున్నవి.

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ ప్రజలను సేవించుటకు
ఈ సంస్థ

- వేర్‌హౌస్‌లతో 443 ఆఫీసులు
- 4599 మంది ప్రత్యేక శిక్షణ ఇవ్వబడిన సిబ్బంది

కలిగియున్నది

మీరు నమ్మదగినది టి వి ఎస్
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
(టి వి ఎస్ గ్రూపు కంపెనీలలో ఒకటి)
మదురై



FDS5R1039TS

మీరు నేటి తెలివైన తల్లా
లేక మామూలుగా వున్నారా?
ఈ క్రింది విషయములను చదివి తెలుసుకోండి:

చనుబాలు లేక పాల ఆహారముల నుండి గట్టి ఆహారమునకు మీ బిడ్డ క్రమంగా, అలవాటు పడుట ఎంత ముఖ్యమో మీరు తెలుసుకొన్నారు గదా!

బాగుంది.
అయితే. దానిని గురించి మీరు ఏం చేయదలచుకొన్నారు?





మీరు ఇంట్లో చేయబడే ధాన్యపు ఆహారము ను ఇవ్వ దలచుకొన్నారా? అయితే, దానిని వండడానికి గంటల తరబడి పట్టుతుంది. బహుశా మీ బిడ్డకు అది నచ్చక పోవచ్చును. అంతేగాక, బిడ్డకు దాని వలన సంపూర్ణ పోషకత్వము లభించదు.

మీరు ఫారెక్స్ ఇవ్వ దలచుకొన్నారా?

అల్లాగయితే మీరు నిజంగా తెలివైన తల్లియే.

ఫారెక్స్ సాధారణంగా చంటిబిడ్డలకు ఇవ్వబడే మొదటి గట్టి ఆహారము. ఫారెక్స్ సులభంగా జీర్ణమగును. మరియు బిడ్డకు సంపూర్ణ పోషకత్వము ను యిచ్చును. అది ఎంతో శుభ్రంగా తయారుచేయబడి వాడడానికి సౌకర్యంగా వుంటుంది.

దానిని అతి సునాయాసంగా తయారు చేసుకో వచ్చును. ఫారెక్స్‌తో కావలసిన పరిమాణములో పాలు, పంచదార కలిపి తేనే బిడ్డ ఆహారము తయారై పోతుంది. ప్రారంభంలో మీ బిడ్డకు కొద్ది కొద్దిగానే ఫారెక్స్‌ను ఇవ్వండి.

తరువాత క్రమంగా ఎక్కువగా ఇవ్వండి. ధాన్యపు ఆహారము, విటమిన్లు, ధాతువులు మరియు ఇనుప వస్తువుతో బాటు, సరియైన పరిమాణంలో ప్రోటీన్‌లు గల ఫారెక్స్ మీ బిడ్డకు ఎంతో ఉత్తమమైనది.



ముందుగానే పాకమొనర్చబడిన ఈ ఆహారములో చంటి బిడ్డలు దృఢంగా పెరుగుటకు కావలసిన అన్ని పోషకత్వములు వున్నాయి. అందుచేతనే ప్రపంచమంతటా, తల్లులు ఫారెక్స్ మీదనే ఆధారపడతారు.

ఫారెక్స్ పుస్తకము ఉచితంగా పొందుటకు క్రింది కూపన్ పంపండి:

నా బిడ్డకు నేను ఇవ్వగల అత్యుత్తమమైన ఆహారమును తెలుసుకో గోరుచున్నాను. దయచేసి నాకు ఒక ఫారెక్స్ పుస్తకమును పంపండి. తపాలా ఖర్చుల నిమిత్తం 20 పైసల స్టాంపును నేను జతపరిచాను. ఈ ఎడ్రస్‌కు పంపండి.

పేరు..
అడ్రెసు..
.... APW

ఫారెక్స్ పోస్టు బాక్స్ 202 బొంబాయి-1

ఫారెక్స్ — చంటి బిడ్డల మొదటి గట్టి ఆహారము
Glaxo
గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్
GLO. 8073 TL

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor, P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H-4

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరేటరీస్ లిమిటెడ్

ఉదయం
ఆంధ్రప్రభ
సంపుటి : 34 సంచిక : 67 విజయవాడ 10-3-1969 సోమవారం 6 పేజీలు: 12 పైసలు

రాచ మర్యాదలు

న్యూఢిల్లీ, మార్చి 9

1969-70 సంవత్సరంలో మాజీ సంస్థానాధీశులకు, వారి బంధు పరివారానికి భారత ప్రభుత్వం రు. 48,000,000 మేరకు రాజభరణాలను ఏర్పాటు చేసినదని అధికారవర్గాల వారు తెలిపారు. 1968-69 లో ఏర్పాటుచేసిన మొత్తం 48,300,000 రూపాయలు.

'ఏది ఏమైనా విధ్యుక్తధర్మం విడనాడడం నా తత్వంకాదు'

ముఖ్యమంత్రి పదవినుండి వైదొలగవలెననే ప్రతిపక్షాల అభ్యర్థనకు బ్రహ్మానందరెడ్డి తిరస్కృతి

తెలంగాణా అభివృద్ధికిహామీ: మూడురోజుల చర్చ అనంతరం తీర్మానం త్రోసివేత

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 9:

"ఎట్టి పరిస్థితులలోకూడా నేను బాధ్యతలనుండి తప్పుకొనే వ్యక్తిని కాను. ఎవరో కొందరు ఏదో అన్నారుకదా అని విధ్యుక్తధర్మాన్ని విడనాడడం నా తత్వానికే విరుద్ధం' అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో శాంతి భద్రతల పరిస్థితిపై చర్చకు సమాధానం ఇస్తూ నిర్ద్వంద్వంగా ప్రకటించారు.



"నేను బాధ్యతలనుంచితప్పుకొనడానికిప్రయత్నించే వ్యక్తిని కాను. నావిధ్యుక్తధర్మాన్ని, నాపైఉన్న బాధ్యతలనూయథాశక్తులా నిర్వహించి తెలంగాణా వారైనా, లేక ఇతర ప్రాంతాలకు చెందిన వారైనా, అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి కృషి చేయడమే నాకర్తవ్యమని మీకు స్పష్టంచేస్తున్నాను"అని అన్నారు ముఖ్యమంత్రి.

ఆంధ్ర తెలంగాణా ఆందోళన సమయంలో ప్రజల ఆస్తులకు, మాన ప్రాణాలకు రక్షణ కల్పించలేకపోయినందుకు ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వాలన్న ప్రతిపక్షాలవాదాన్ని త్రోసిపుచ్చుతూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"ఎవరో కొందరు ఏదో అన్నారని పదవి విడిచిపుచ్చి వెళ్ళిపోవడం బాధ్యతల నుంచి తప్పించుకోవడమే అవుతది. అటువంటిది నా తత్వంకాదు."

ముఖ్యమంత్రి ఈ మాటలు అన్నప్పుడు కాంగ్రెసు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమయిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు తెచ్చిన తీర్మానం మూడురోజుల చర్చ అనంతరంశాసనసభ త్రోసిపుచ్చినది

ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు, రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి సాధనకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ చర్యలను వివరిస్తూ ముఖ్యమంత్రి దాదాపు 75 నిమిషాలు సుదీర్ఘోపన్యాసం చేశారు.

శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమయిందని, ఆందోళన అదుపు తప్పిపోయిందని ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ఆయన త్రోసిపుచ్చారు. స్వప్రయోజనపరులైన కొన్ని వర్గాల వారు కావాలని పనికట్టుకొని వ్యాపింపచేసినవదంతులు ఉభయ ప్రాంతాల ప్రజలలో చిరగలించి, తెలుగు సోదరుల మధ్య సుహృద్ సంబంధాలకు ఎంతటి దారుణ నష్టంచేసినదీ ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ప్రధానంగా గుర్తుకు తెచ్చారు.

ప్రభుత్వం తెలంగాణీయులకు నేడు క్రొత్తగా ప్రత్యేక సదుపాయాలను కలుగచేస్తానని ఒప్పుకొనలేదనీ, అంగీకరించబడినరక్షణలు వెంటనేఅమలు చేయబడతవనిమాత్రమే హామీయిచ్చినదనీ, ఆంధ్ర ప్రదేశ్అవతరణకే 19ఒప్పందం ఆధారమని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

(మిగతా 3 :జీలో)

ప్రత్యేక తెలంగాణా ఆత్మహత్యాసదృశం

ప్రజలకు ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 9: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరడం ఆత్మ హత్యా సదృశమని, మోహం వీడి కసితీర్చుకొనసేయడమే కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రజలను హెచ్చరించారు.

జూబిలీహాలులో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామికమండలుల సమాఖ్య వారి సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ రాష్ట్రములో ఇటీవలి అల్లరుల వల్ల వ్యవసాయమైన పారిశ్రామిక వాతావరణానికి విరోధం ఉందని, అయితే ఇది తాత్కాలికమే కావచ్చునని, అందరం కలసి సమిష్టిగా కృషిచేయడం అవసరమని, మరొక విధంగా ఆలోచించడంఅంటే దూరదృష్టి లోపించడమే అని అభిభాషించారు.

రాష్ట్రంలో అవసరమైన పెట్టుబడులు పెట్టలేదని తాను కేంద్రానికి ఫిర్యాదు చేశానని, అందుకై మనం కేంద్రంపై పోరాడి, దాన్ని ఒప్పించి న్యాయం సమకూర్చుకోవాలని ఆయన అన్నారు.

"వారు నాకు అన్యాయం చేశారు గనుక నేను ఇండియా నుంచి వెళ్ళిపోతానని నేను అనలేను. అలా అనడం నాకు సాధ్యం కాదు. అందువల్ల వెనుక బడిన తనం ఎక్కడున్నా, ఇరిగేషన్, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తిపై ఎక్కువ పెట్టుబడులకు కృషి చేసి అభివృద్ధిసాధించాలి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

ప్రత్యేక తెలంగాణా విషయంలో ముఖ్యమంత్రి ప్రస్తావించి వర్తక వాణిజ్యాల అభివృద్ధికి విస్తృత రాష్ట్రం అవసరమని అందరూఅంగీకరించే సత్యమని, ప్రభుత్వ దృష్టి కూడా అదేనని, వివిధ రంగాలలో వుంటున్న మనం స్నేహితులుగా మాట్లాడ గలిగితే, మరొక విధమైన చర్య(ప్రత్యేక తెలంగాణా) ఆత్మహత్యాసదృశమని వారికి నచ్చచెప్పాలని అభిభాషించారు.

ఉత్పత్తిని పెంచి సంపదను వృద్ధిచేయాల్సిన బాధ్యత వర్తక, పారిశ్రామిక రంగాలవారి పైవుందని ఆయన అన్నారు.

మానవ పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కోసం తాను త్వరలో జిల్లాలలో పర్యటించి, కలెక్టర్లు, పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరుపనున్నట్లు తెలిపారు.

తాను కలకత్తా వెళ్ళిన సందర్భంగా రాష్ట్రంలోకి బయటనుంచి ఎక్కువ పెట్టుబడులు రాగల అవకాశాలు కనపిస్తున్నవని, అలాగే మార్చి ఆఖరు వారంలో గాని ఏప్రిల్ మొదటి వారంలోగాని బొంబాయి కూడా వెళ్ళనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

సదసీ విరవణ చేస్తున్న శ్రీ బన్సీలాల్ గుప్తా ముఖ్యమంత్రికిస్వాగతం చెప్పారు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భాను ప్రసాదీవందన సమర్పణ చేశారు.

హాంకాంగ్, మార్చి 9: అమెరికన్ దళాలు సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వ సేనలు తమ భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించు కున్నాయని కంబోడియా, అమెరికా, దక్షిణ వియత్నాంలకు ఆక్షేపణ తెలిపింది.

విద్యార్థుల ప్రతిజ్ఞ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9: ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతూ ఉస్మానియా యూనివర్శిటీవిద్యార్థుల కార్యాచరణకమిటీ ఏర్పాటుచేసిన సమావేశానికి రెడ్డిహాస్టల్ గ్రౌండ్సులో 20 వేలమందిప్రజలు హాజరైనారు.

ప్రత్యేక తెలంగాణాకై శాయశక్తులా కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞచేసినారు. 'జై తెలంగాణా' అని, 'జై హింద్' అని వారు నినాదాలు గావించారు.

నగర అడ్వొకేట్ శ్రీ జగన్మోహన్ రెడ్డి ఈ ప్రమాణంచేయించారు.

రాష్ట్రంలో భావసమైక్యతా సాధనకు పీపుల్స్‌ఫ్రంట్

హైదరాబాద్, మార్చి 9: దేశ శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర సమైక్యతా రక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రజలమధ్య భావ సమైక్యతను పెంపొందించవలసిన అవసరం ఏర్పడిందని శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కె. రామారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీ బి. వెంకటరామిరెడ్డి, శ్రీ వి. యస్. సుందరరావు, శ్రీ యస్. ఏ. ఖాదిలు నేడొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అట్టి భావ సమైక్యతా సాధనకు పై ప్రముఖులు కన్వీనర్లుగా పీపుల్స్ ఫ్రంట్ అనేదానిని నెలకొల్పదలిచారు. ఈ ఫ్రంట్ త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి వివరాలను రూపొందిస్తున్నది.

గోదావరి జలాల మళ్లింపుపై ప్రాథమిక దర్యాప్తు సమాప్తి

విశాఖపట్నం, మార్చి 9 : గోదావరి నదీ జలాలను రాజమండ్రినుండి విశాఖకు సరఫరా చేయడానికి సంబంధించిన పథకంపై దర్యాప్తు జరపవలసిందిగా ప్రభుత్వం విశాఖపట్నం ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. వెంకటరత్నంను ఆదేశించింది. ఈ పథకం ప్రకారం రోజుకు 20, 30, 40 మిలియన్ గాలన్ల వరకు విశాఖకు నీరు సరఫరా అవుతుంది.

ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావు నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తు పూర్తి అయినదని, ఇందుకు సంబంధించిన అంచనాల వివరాలు ఒకటిరెండు మాసాలలో సిద్ధం కాగలవని వెల్లడించారు.



రష్యాపై చైనా నిర్విరామంగా వాగ్యుద్ధం ప్రారంభించిందని వార్త

సూయెజ్ పొడవున ఇజ్రేల్, ఈజిప్ట్ దళాల మధ్య భీషణ సమరం

రెండు అరబ్ నూనెశుద్ధి కర్మాగారాల విధ్వంసం: వరుసగా రెండు రోజులపాటు పోరాటం

టెల్అవీవ్, మార్చి 9: ఈజిప్టు, ఇజ్రేలీ సేనలమధ్య సూయజ్‌కాల్వ పొడవున శనివారం రాత్రి ఐదు గంటలసేపు భీషణ పోరాటం జరిగిన పిమ్మట, తిరిగి నేడు రెండవరోజునకూడా పోరాటం ప్రజ్వరిల్లినట్లు ఇజ్రేలీ సైన్యం నేడిక్కడ ప్రకటించింది. గతరాత్రి సూయజ్‌వద్దగల ఈజిప్టు నూనెశుద్ధి కర్మాగారులపై ఇజ్రేలీ సేనలు అగ్నివర్షం కురిపించాయి.

గత రాత్రి ఏడు గంటలసేపుసాగిన పోరాటం సమితి పరిశీలకులు సైనిక సంధి కుదిర్చిన పిమ్మటరాత్రి 10—40 గంటలకు ముగిసింది. కాని 13 గంటల పిమ్మట నేడు తిరిగి పోరాటం చెలరేగింది. నేటి పోరాటం కూడా నిన్నటి చోటనే జరిగింది.

ఈజిప్టు సేనలు నేడు మొదటి పోరాటం ప్రారంభించినట్లు, చిన్న ఆయుధాలతో ప్రారంభమైన పోరాటం నిన్నటి వలె కాల్వ పొడవునా విస్తృతం అయినట్లు ఇజ్రేలీ సైనిక ప్రతినిధి తెలిపారు.

ఇజ్రేలీ సేనలు నేడు సూయజ్ కాల్వపొడవునా స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రము 3—15 గంటలకు(భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6—45(గంటలు) శతఘ్నులు, మోర్టారులతో కాల్పులు జరిపినట్లు ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఈజిప్టు సేనలు ఎదురు కాల్పులు జరిపినవని. పోరాటం కొనసాగుతున్న దని ఆయన చెప్పారు.

కయిరో ప్రకటన

ఇజ్రేలీ సేనలు ఎల్‌కాంటారా, ఇస్మాయిలియా, సూయజులపై అగ్ని వర్షం కురిపిస్తున్నవని ఆయనకుచెప్పారు.

శనివారం రాత్రి సూయజ్ కాల్వ పొడవునా ఐదు గంటలసేపు జరిగిన దాడిలో ఐదు గంటలసేపు జరిగిన దాడిలో రెండు ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలు, మూడు రిజర్వాయర్లు విధ్వంసం అయినట్లు ప్రత్యక్షసాక్షి ఒకరు నేడు తెలిపారు.

ఇజ్రేలీ, ఈజిప్టు సేనల మధ్య సంఘర్షణలో మూడువేల టన్నుల పెట్రోలు మంటలకు ఆహుతి అయిందని, కొన్ని లక్షల డాలర్లనష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు.

ఇస్మాయిలియా వద్ద కాల్పులలో ఒక పౌరుడు మరణించాడని, ముగ్గురు గాయ పడ్డారని, ఈజిప్టు పత్రికలు నేడు ప్రకటించినవి. ఒక సైనికుడు మరణించినట్లు 15 మంది గాయపడినట్లు ఒక సైనిక ప్రకటనలో తెలిపారు.

పశ్చిమాసియా యుద్ధం చెలరేగినప్పటి నుంచి సముద్రంలోనేవున్న ఒక నౌక, ఒక ఆయుధగిడంగి, ఇస్మాయిలియాలో పెక్కు భవనాలు బాగా దెబ్బతిన్నవని, ఆ నౌక కూడాసంఘర్షణ పిమ్మట అగ్ని జ్వాలలతో నిండుకున్నదని కొన్ని వార్తలు తెలుపుతున్నవి.

ఈజిప్టు అంతటా బ్లాకౌట్

ఇజ్రేలీ యుద్ధ విమానాల దాడి నుండి రక్షించుకునే నిమిత్తం ముందు జాగ్రత్త కోసం యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌దేశీయాంగ మంత్రి షరావీగొమా ఆదివారం నుండి ఈజిప్టు అంతటా బ్లాకౌట్ విధిస్తూ ఉత్తరువులు జారీ చేశారు.

సూయెజ్ కాలువ ప్రాంతంలో ఈజిప్టు సేనలు తిరిగి దురాక్రమణ జరిపాయని ఆరోపిస్తూ ఇజ్రేలీ ప్రభుత్వం తన నిరసనతెలియజేస్తూ భద్రతా మండలి అధ్యక్షునికి ఒక లేఖ పంపింది.

కాంగ్రెస్ మహాసభలు వాయిదాపడే సూచన

న్యూఢిల్లీ, మార్చి 9: కాంగ్రెస్ మహాసభలు మరి కొన్ని నెలలు వాయిదా పడవచ్చు. హర్యానా నాయకులు, మహాసభల ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూర్చుకునే పరిస్థితిలో లేరని తెలుస్తున్నది. మహా సభలు జరపడానికి ప్రత్యామ్నాయ సన్నాహాలను గురించి ఆలోచిస్తున్నట్లు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ తెలియ జేశారు.

అమృత్‌సర్, మార్చి 9: గురునానక్ 500వ జయంతి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగావచ్చిన ఆహ్వానాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అంగీకరించారు.

ప్రత్యేక రాష్ట్రం సిద్ధించే వరకు విద్యార్థుల సమ్మె

తరగతులహాజరుకారాదని తెలంగాణా విద్యార్థుల సమావేశం తీర్మానం

హైదరాబాద్, మార్చి 9:— ప్రత్యేక తెలంగాణారాష్ట్రం సిద్ధించేవరకు తరగతులకు హాజరు కావలదని తెలంగాణాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను కోరుతూ తీర్మానాన్ని తెలంగాణా విద్యార్థుల సమావేశంలో నేడిక్కడ ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈతీర్మానాన్ని సమా విద్యార్థి కార్యాచరణసంఘం ఆమోది

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆర్ట్సుకళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడు, శ్రీ రమాకాంత్ ఈ శిబిరంలో ప్రసంగిస్తూ ప్రత్యేక తెలంగాణా పార్టీ ఒక దానిని నెలకొల్పాలని, ఈ ఉద్యమం జయప్రదం చేయడానికి ఏ రాజకీయపార్టీ వారైనా ఈ కొత్త పార్టీలో చేరవచ్చునని, తెలంగాణా అభివృద్ధికి కృషిచేస్తున్నప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సిద్ధించు తాను కళాశాలలకుగాని, పరీక్షలకుగాని కాదో వని అన్నారు.

భాషా దురంధరులు నిర్మూలించే కృషికి ప్రత్యేకరాష్ట్ర అవసరమని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

కొన్ని సంవత్సరాలక్రితం, దక్షిణ భారతదేశంలో సంస్కృతులసమ్మేళనంగా ఉన్న తెలంగాణా భారత దేశానికే ఆదర్శ ప్రాయమైన రాష్ట్రమని ఆ తీర్మానంలో అన్నారు. కంటున్న తెలంగాణా విభిన్న సంస్కృతుల సమ్మేళనంగా రూపొంది, భాషోన్మాదులకు అతీతంగా వుండగలదని కూడా తీర్మానంలో అన్నారు.

శనివారంనాటి ప్రత్యేక తెలంగాణా సదస్సు ప్రారంభ సమావేశంలో ప్రజలు, శ్రీ మల్లికార్జున్ సూచన ప్రకారం తెలంగాణా ఆందోళనలో ప్రాణాలు కోల్పోయినవారి స్మృత్యర్థం రెండు నిముషాలు మౌనం పాటించారు.

నిన్నటి సభలలో హైదరాబాద్ మాజీ మేయరు శ్రీ వై. రామమూర్తి నాయుడు, రిటైర్డు చీఫ్ ఇంజనీర్ మేజర్ రంగస్వామి కూడా వున్నారు.

మోడీ మృతి

బొంబాయి, మార్చి 9 : ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, రాజనీతి ప్రముఖుడు సర్ హోమీ మోడీ నేటి ఉదయం బొంబాయిలో మరణించారు. సర్‌హోమీ మోడి దీర్ఘకాలంగా అస్వస్థతతో ఉన్నారు.

రాజీనామా ఉపసంహరణకు సుబ్రహ్మణ్యం తిరస్కృతి

బీహార్ విషయంలో చేయదగినది ఏమీలేదని నిజలింగప్ప వివరణ

న్యూఢిల్లీ, మార్చి 9: కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా కోరినప్పటికీ, తన రాజీనామాలేఖ ఉపసంహరణకు శ్రీ సుబ్రహ్మణ్యం నిరాకరించారు. తన నిర్ణయంలో మార్పులేదని శ్రీ సుబ్రహ్మణ్యం మధ్యాహ్న విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

బీహార్ మంత్రివర్గంలో రామ్‌ఘర్ రాజా చేర్చుకోడానికి కాంగ్రెస్ కార్యవర్గం అనుమతించినందుకు నిరసనగా శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామా అందజేశారు.

విలేఖరులు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకోగా బీహార్‌లో ఎట్టి చర్యతీసుకోవాలో తెలియడంలేదని, మంత్రివర్గంనుండి రాజీనామా ఇవ్వాలని రామ్‌ఘర్ రాజాను ఏవిధంగా కోరవలెనోతెలియడంలేదని అన్నారు.

"రామ్‌ఘర్ రాజా మంత్రివర్గంలో చేరడం మాలో ఎవరికి ఇష్టంలేదు. కాని హరిహర సింగ్ ముందే హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. మార్చి 4 వ తేదీనాడే రామ్‌ఘర్ రాజా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలియగా, మేము అప్పుడేయిందుకు శ్రీ హరిహరసింగ్‌ను ఢిల్లీకి పిలిపించాము. రామ్‌ఘర్ రాజాతో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటు చేయాలా అవసరం లేదా అన్నది ప్రధాన సమస్య. ఈ పరిస్థితికి శ్రీ హరిహర సింగ్ బాధ్యత తనదే అని అంగీకరించి, రాజీనామాకు సిద్ధపడ్డారు కాని కాంగ్రెస్ కార్యవర్గం అందుకు అంగీకరించలేదు" అని వివరించారు శ్రీ నిజలింగప్ప.

శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికావిలేఖరులకు తరువాత తన రాజీనామా లేఖ పత్రాన్ని విడుదల చేశారు. తాను తొందరపడి ఈ నిర్ణయానికి రాలేదని, బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటుచేయడానికి కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్ణయం ఆరాష్ట్రానికే కాక, ఇతర రాష్ట్రాలలో పార్టీ ప్రతిష్టకు ప్రయోజనాలకు నష్టం కలిగించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తన లేఖలో వివరించారు.

బీహార్‌పై నిర్ణయాన్ని తాను వ్యతిరేకించానని కార్యవర్గ సభ్యులలో చాలామంది బీహార్ పరిస్థితిపట్ల అసంతృప్తి వెలిబుచ్చినప్పటికీ చివరకు ఇక చేయగలిగినది ఏమీ లేదని స్పష్టం చేయబడిందని ఈపరిస్థితులలో తన రాజీనామా ఇవ్వక తప్పలేదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

కార్యవర్గంనుండి రాజీనామా ఉపసంహరించుకోవాలని ఇతర సభ్యులు అందరు కోరుతున్నట్లు శ్రీ సాదిక్ ఆలీతరువాత ఒక లేఖలో తెలియజేశారు. శ్రీ సాదిక్ ఆలీ లేఖ పత్రాన్ని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు.

రాష్ట్ర పరిస్థితిపై దర్యాప్తుకు నిష్పాక్షిక ట్రిబ్యునల్

కేంద్ర హోంమంత్రికి తెలంగాణా పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 9: ఆంధ్రలో రెండు ప్రాంతాల మధ్యగల అసమానతలగురించి దర్యాప్తుచేసి, ఉభయ ప్రాంతాల నాయకులమధ్య కుదిరిన పెద్దమనుషుల ఒప్పందంలోని హామీలు, రక్షణల అమలుకు తగిన మార్గాలను రూపొందించడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి, లేక రిటైరైన ఒక ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన నిష్పాక్షికమైన ట్రిబ్యునల్ ఒకదానిని నియమించాలని తెలంగాణాకు చెందిన ఏడుగురు పార్లమెంటుసభ్యులు కేంద్రహోంమంత్రి శ్రీచవన్‌నుకోరారు.

జమ్మూ—కాశ్మీర్ ప్రాంతంలోప్రాంతీయ అసమానతల దర్యాప్తుకు ఇటీవల శ్రీ గజేంద్ర గడ్కర్ అధ్యక్షతన నియమించిన సంఘంవలె ఈ ట్రిబ్యునల్‌ను నియమించాలని వారు సూచించారు.

ఈ ట్రిబ్యునల్ వివిధ శాఖల వారి ప్రతినిధివర్గాలతోపాటు, వ్యక్తిగత సాధక బాధకాలను కూడా విచారించాలని, పార్లమెంటు సభ్యులు సూచించారు.

ఈ ట్రిబ్యునల్ తీర్పుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధిగా కట్టుబడి వుండాలని, అందువల్ల ఆ తీర్పును ఎట్టి మినహాయింపులు లేకుండా నెలలోగా అమలు జరిపేటట్లుచూడాలని వారు అన్నారు.

శ్రీ చవన్‌కు పంపిన ఈ విజ్ఞాపనపత్రంపై సంతకాలు చేసిన పార్లమెంటు సభ్యులు వీరు: శ్రీ నారాయణరెడ్డి(నిజామాబాద్), శ్రీగంగారెడ్డి (అదిలాబాద్), శ్రీ రాజారామేశ్వరరావు (మహబూబ్‌నగర్), శ్రీమతి సంగం లక్ష్మీబాయ్(హైదరాబాద్), శ్రీ సురేంద్రరెడ్డి (వరంగల్), డాక్టర్ జి. ఎస్. మేల్కోటే (హైదరాబాద్.)

హైదరాబాద్ రాష్ట్రంలోని 9 తెలంగాణా జిల్లాలను ఆంధ్రలో విలీనం చేసినపుడు ఆ ప్రాంత అభివృద్ధి పథకాలను సిఫారసు చేయడానికి, తెలంగాణా ప్రజల భయాందోళనలను తొలగించడానికి భారత ప్రభుత్వం ప్రాంతీయ సంఘాన్ని నియమించిందని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 12 సంవత్సరాలైనా, తెలంగాణాప్రాంత ప్రజలలో తమ ప్రాంతం అభివృద్ధినిర్లక్ష్యం చేశారన్న భయం కలగడం దురదృష్టకరమని వారు అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులలో పనిచేస్తున్న మాజీ హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా ఉద్యోగులలోఎంతో నిరాశ, నిస్పృహలు ప్రబలినవని, భారత ప్రభుత్వం నిర్దేశించిన సూత్రాలను అనుసరించక, రాష్ట్ర ప్రభుత్వ స్వీయ విధానాలు అవలంబించడంవల్ల తెలంగాణాఉద్యోగుల కంటె, ఆంధ్ర ఉద్యోగులకే మేలు చేకూరిందని వారు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్ర ఉద్యోగులకు అనుకూలంగా వున్న భారత ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే అమలు జరుపుతూ, తెలంగాణావారికి అనుకూలమైనవాటినిఅలక్ష్యం చేస్తున్నదని వారు అన్నారు.

తెలంగాణాప్రాంత ఉద్యోగులను రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో కుదిరిన ఒప్పందము ప్రకారం చూడడంలేదని, విద్యార్థులలోను, ప్రభుత్వ ఉద్యోగులలోను, ప్రజలలో తమ హక్కులు గట్టిగా అమలు జరపగలవనే విశ్వాసాన్ని పెంపొందించడం అవసరమని, కనుక నిష్పాక్షికమైన ట్రిబ్యునల్ ఏర్పాటు అత్యంతావశ్యకమని వారు శ్రీ చవన్‌కువిజ్ఞప్తిచేశారు.

ఉస్మానియా స్వర్ణోత్సవ చిహ్నంగా తపాలాబిళ్ళ

న్యూఢిల్లీ, మార్చి 9 : ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవ చిహ్నంగా మార్చి 19 వ తేదీన ఒక ప్రత్యేక తపాలా బిళ్ళ విడుదల కానున్నది.

బాపట్ల ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాల హాస్టల్
భవన నిర్మాణ సహాయార్థము
పద్మశ్రీ నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమక్షమున
గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన
16—3—69 వ తేదీ ఆదివారము రాత్రి 6—30 గం.లకు
బాపట్ల ఆర్ట్సు కాలేజీ ఆవరణలో
రాజసులోచన అండ్ పార్టీచే
నాట్య ప్రదర్శన జరుగును

వాయిదాలలో ట్రాన్సిస్టర్



మీడియమ్ షార్ట్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి వ్రాయండి.
TELE-CENTRE (APV-10), Post Box No. 1484, Delhi-6.

సురాజ్ మల్స్ నాణ్యమైన వజ్రాలు గ్యారంటీయైన 22 క్యారట్ బంగారు నగలు
313, నేతాజీ రోడ్, మద్రాసు-1.

కేంద్ర పొగాకు పరిశోధనాలయం, రాజమండ్రి-1.

సవరణ

ఈ పేపరులో 4—3—69 తేదీ ప్రచురించిన పై ప్రకటనలో కొటేషనులు తీసుకునేది 15—3—61 బదులు 15.3.69 ని చదువుకొనవలెను.

ఒరిజినల్ రంగూన్ పేరొందిన ఫ్లయింగ్ టైగర్ బాం

జలుబు, ఫ్లూ, తలనొప్పి, రొమ్మునొప్పి, బెణుకులు, కండరములు, ఎముకలు, అవయవముల నొప్పులు అమోఘంగాను, శీఘ్రంగాను తగ్గును.
ఏజంటు: మహావీర్ డ్రగ్ హౌస్, పో. బా. 644, బెంగుళూరు—2. ఫోన్: 71507

క్రొత్త పామోలివ్ షేవ్ బ్రష్ మీ క్షౌరమునకు ఎక్కువ సుఖమును చేకూరుస్తుంది



ఇదుగో పొగమైన క్రొత్త బ్రష్ వచ్చింది నురుగుతో అద్భుతంగా పనిచేస్తుంది! ప్రత్యేకంగా తయారుచేయబడిన ఈ రోమాలు మృదువైనవి మరియు ఎక్కువ నురుగును కలిగించుటకు అనుకూలించే సరియైన విధంగా అమర్చబడినవి. సులభంగా పట్టుకొనుటకు అనువుగా పిడి రూపొందించబడింది. రేపటి నుంచి సుఖక్షౌరము నిమిత్తం, నేడే పామోలివ్ షేవ్ బ్రష్ను తీసుకోండి!
PSB.G-2 TL

న్యూఢిల్లీ, మార్చి 9: ఉత్తర ప్రదేశ్ కు చెందిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ గణపత్ సహాయ్ (87) నిన్న యిక్కడ ఉదయం మృతిచెందారు.

శ్రీ కీలక నామసంవత్సర

ఫాల్గుణ బహుళ సప్తమి
1969 మార్చి 10, సోమవారం
సప్తమి రా. 2—19
... రా. 7—29
వర్జ్యం: రా. 12—40 నుం 2—09 వరకు

రాష్ట్ర విచ్ఛిత్తికి దారితీయగల ఉద్యమాన్ని అరికట్టాలి

హైకోర్టు డివిజన్ బెంచి ఇటీవల నాన్ ముల్కీల బదిలీ ఉత్తరువుపై యిచ్చిన తీర్పుతో తెలంగాణా ప్రాంతంవారికి ప్రత్యేక రక్షణలు కల్పిస్తూ అమలులోవున్న 'ముల్కీ చట్టం' దాని ననుసరించి రూపొందించిన నిబంధనలు రాజ్యాంగబద్ధమైనవే అన్న అంశం స్పష్టమైంది.

రాజ్యాంగంలోని 16వ సూత్రం రెండవ నిబంధనను పురస్కరించుకొని ఒక రాష్ట్రం లేదా యూనియన్ భూభాగంలోని ప్రజలకు ప్రత్యేక సౌకర్యాలను దఖలు పరచే అవకాశం పార్లమెంటుకు వున్నప్పటికీ అది ఒక రాష్ట్రంలోని ఒక భాగంలో జీవిస్తున్న ప్రజలకు అనుకూలంగాను మరొక భాగంలోని ప్రజలకు వ్యతిరేకంగాను విచక్షణ చూపవచ్చునా అనే ప్రశ్న ఉత్పన్నం కాకపోదు.

చట్టరీత్యా ఈ విషయం పరిష్కారం అయినప్పటికీ ప్రత్యేకంగా ఆంధ్రుల శ్రేయస్సుకు మొత్తంమీద దేశం శ్రేయస్సుకు ఒకే రాష్ట్రంలోని కొన్ని ప్రత్యేక వర్గాల ప్రజలకు అటువంటి ప్రత్యేక సౌకర్యాలను సమకూర్చడం అవసరమా అనే సమస్య యింకా మిగిలేవుంది.

రజాకార్ల ఉద్యమం

అటువంటి సౌకర్యాలు యిప్పటికే తెలంగాణాలో వేర్పాటు ధోరణులు తల ఎత్తడానికి బీజాలునా గాయి. లోగడ జరిగిన రజాకార్ల ఉద్యమం ఇండియాలో మిగిలిన ప్రాంతాల నుంచి హైదరాబాద్ను విడదీయడానికే ఉద్దేశించబడింది అనే విషయాన్ని మనం విస్మరించరాదు. ఆ ఉద్యమం సఫలమై వున్నట్లయితే ఇండియా నడిబొడ్డులో మరో "పాకిస్తాన్" ను మనం ఎదుర్కొనవలసి వుండేవాళ్లం. సర్దార్ పటేల్ ధర్మమా అని పోలీసు చర్య జరగడంతో హైదరాబాద్ ఇండియాలో భాగంగానే వుండిపోయింది.

అయితే రజాకార్లు తెలంగాణా ప్రజల సహాయంతో తమ పోరాటాన్ని మరో రూపంలో కొనసాగించారు.

రజాకార్లు తమ ఉద్యమ సమయంలో సేకరించుకున్న ఆయుధాలన్నిటినీ కమ్యూనిస్టులకిచ్చి వేశారు. దానితో తెలంగాణా కమ్యూనిజానికి ఆటపట్టయింది. ఈ విషయంలో రజాకార్లు వారి వెనుక వున్నారని రూఢిగా చెప్పవచ్చు.

అయితే సర్దార్ పటేల్ తన ఉక్కు హస్తంతో దానినణచివేశారు. ఆ తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం ఏర్పాటయింది. అప్పటికీ తెలంగాణా ప్రజలు కనీసంలో అయిదేళ్ల పాటు వేరుగా వుండి పోవాలనే అభిలషించారు. తెలంగాణాలోని హిందువులు ముస్లిములు కూడా ఈ ప్రతిపాదనల్లో నేతలు కలిపారు. కాని విశాలాంధ్రవాదులు సాగించిన ఆందోళన ఫలితంగా తెలంగాణా వెన్వెంటనే ఆంధ్రప్రదేశ్లో భాగంగా వుండాలని పండిట్ నెహ్రూ నిర్ణయించారు.

తెలంగాణాకు రక్షణలు

ఏమైనప్పటికీ తెలంగాణా నాయకులు తమ వేర్పాటు ధోరణులను కొనసాగిస్తూనే వున్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు యివ్వాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణా ప్రజల ఒత్తిడికి లొంగిపోయి "ముల్కీచట్టం" ఆమోదించడం ద్వారా వారికి ప్రత్యేక సౌకర్యాలు మంజూరు చేశారు. తెలంగాణా పూర్వ చరిత్ర దృష్ట్యా ప్రభుత్వం ఈ విధంగా మృదు ధోరణి వహించడం అంత మంచిపని కాదనే చెప్పాలి. ఈ సందర్భంలో ఒక్క సంగతిని గమనించాలి. హైదరాబాద్ సంస్థానంలోని కన్నడ, మహారాష్ట్ర ప్రాంతాలు తెలంగాణావలె ఏ కల్లోలాన్ని రేపలేదు. సంతోషంగా తమ భాషా వర్గాలలో చేరాయి.

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్

ఒకటి మైసూరు లోను, మరొకటి మహారాష్ట్రలోను చేరింది. వారు తమ తమ రాష్ట్రాలలో ఏ ప్రత్యేక సౌకర్యాలను, హక్కులను కోరలేదు. ఏ హక్కులూ వారికి ఆయా ప్రభుత్వాలు యివ్వనూలేదు.

రాయలసీమ మాటేమి?

తాము వెనుకబడి వున్నామన్న ఆరోపణతోనే తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు యివ్వాలన్న వాదాన్ని వారు సమర్థించుకొంటున్నారు. రాయలసీమ ప్రాంతమంతా కాకపోయినా అందులో చాలా భాగమైనా వెనుకబడి వుందనే విషయం అందరికీ తెలిసినది. అయితే వారికి ఎటువంటి ప్రత్యేక సౌకర్యాలనూ సమకూర్చలేదు. శ్రీబాగ్ ఒడంబడిక దానిపై సంతకాలు జరిగినతర్వాత అతి త్వరితంగానే విస్మృతమైపోయింది.

అప్పట్లో అధికారులు ఏ పరిస్థితులను, ఏ కారణాలను పురస్కరించుకొని తెలంగాణా ప్రజలకు సౌకర్యాలను సమకూర్చడం సమర్థనీయమని భావించారో ఆ పరిస్థితులు ఈనాడు లేవు. ఆంధ్రరాష్ట్రం విభజనకు, తెలంగాణా వేర్పాటుకు దారితీయగల ఈ సౌకర్యాలను మరో అయిదు సంవత్సరాలపాటు కొనసాగించవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ఇది నిప్పుతో చెరలాట మనే నేను భయపడుతున్నాను. ఇది అనుకోకుండా విచ్ఛిన్నకర ధోరణులను ప్రోత్సహించడమే నవి నేను తలపోస్తున్నాను.

జాతీయసమైక్యతను సాధించడానికి తీసుకునే ప్రతిచర్యకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఆందోళన మరుగున రజాకార్లు కల్పిస్తున్న అవరోధాలు కనిపిస్తూనే వున్నాయి.

భారత భూమి నడిబొడ్డులో మరో పాకిస్తాన్ను స్థాపించడానికి తాము చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో, విశాలాంధ్ర అవతరిస్తే తమఅధికారాన్నికోల్పోతామోనని భయపడిన వాటు ముఠాలు రజాకార్లతో కలుస్తున్నారు కొందరు తెలంగాణా అవకాశవాదులతో చేతులు కలిపి ఈ ఉద్యమం లేవదీశారు. కాగా ఈ చట్టం కాల పరిమితిని మరో అయిదేళ్లపాటు పొడిగించడం కేంద్ర ప్రభుత్వానికి న్యాయమైన చర్య కానేరదు. ఈ విధంగా లొంగుబాటుకు రాకతి...ని ఒత్తిడికి రాష్ట్ర ప్రభుత్వం లోబడడంకూడా అభిలషణీయం కాజాలదు.

కేరళలో ముస్లింజిల్లా

ప్రజలలో ఒకవర్గాన్ని సమాధానపెట్టడం విచ్ఛిన్నకర ధోరణులకు దారి తీసి, ఇతరులను కూడా యిదే విధంగా ఆందోళన చెయ్యడానికి ప్రేరేపిస్తుంది. ఇంతకు ముందే కేరళ ముస్లిములు తమ మెజారిటీ వున్న ప్రత్యేక జిల్లాను కావాలని ఆందోళన ప్రారంభించారు. దేశ విభజనానంతరం, మతం ప్రాతిపదికగా పాకిస్తాన్ అవతరించిన వెంటనే శిఖ్కులు శిఖ్కుస్తాన్ కావాలని మాస్టర్ తారాసింగ్ నాయకత్వంలో ఉద్యమం లేవదీశారు. వారి ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోయింది. పాత పంజాబ్ శిఖ్కు హిందూ మెజారిటీలతో పంజాబ్ హర్యానా రాష్ట్రాలుగా చీలిపోయింది. పాకిస్తాన్ అవతరణకు మతం ప్రాతిపదిక అనే విషయాన్ని ఈనాటికీ అంగీకరించనట్లే, దాని విషయంలో కూడా కులం ప్రాతిపదికలంటే ఎవరూ ఒప్పుకోవడంలేదు. అయితే యివి కాదనరానిసత్యాలు: వీటిని గమనించకతీరదు.

ప్రత్యేక నాగరాష్ట్రం కోసం జరిగిన ఆందోళనను విదేశాలనుంచి మన దేశానికి లక్షలకు లక్షలుగా ద్రవ్యం గొనిరావడానికి అనుమతించబడిన క్రైస్తవ మిషనరీలు ప్రోత్సహించారు. హిందువులు కేవలం భారత దేశంలోనే వుండి పోతున్నారు. దేశంలోని సంస్థానాలు జమీందారీలు రద్దయి మతాతీత లౌకిక రాజ్యాంగవ్యవస్థ కల దేశమని ప్రకటించుకొన్న తర్వాత హిందువులకు మనదేశంలోగాని విదేశాలలోగాని హిందూ మత ప్రచారానికి ఎవరి సహాయమూ లభించడంలేదు. ఈ పరిస్థితులలో కుల మతాలు ప్రాతిపదికగా ఇండియా ప్రత్యేక ప్రాంతాలుగా చీలిపోయి జాతీయ సమైక్యతావాదం అరణ్యరోదనమై పోయినా ఆశ్చర్య పడనగత్యం లేదు.

పాకిస్తాన్కు రజాకార్లకు తెలంగాణా క్రీడారంగం కాకుండా మనం చూడవలసిన అవసరం ఎంతైనా వుంది. క్రిందటి సారి తెలంగాణా ఉద్యమం రేగినప్పుడు రజాకార్ల సహాయం పొందిన కమ్యూనిస్టులు తిరిగి యిప్పుడు ఈ ప్రత్యేక రక్షణల ఆందోళన సందర్భంలోవారితో కలిసి వ్యవహరిస్తున్నట్లు తోస్తుంది. కేరళలో ప్రత్యేక ముస్లింజిల్లా వాదాన్ని కమ్యూనిస్టులు సమర్థిస్తున్నారు. చాలా మంది కమ్యూనిస్టులు మావో సె—టుంగ్ ప్రభుత్వాన్ని ప్రస్తుతిస్తూ పోస్టర్లద్వారానేమీ, ఇతర విధాలుగానేమీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి స్వస్తి చెప్పించి నియంతృత్వ వ్యవస్థను నెలకొల్పడానికి నిర్విరోధ ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఈ ప్రమాదాన్ని గుర్తింత వలసినదని, రాజకీయంగా మరింత అనుకూల వాతావరణం ఏర్పడగానే ప్రత్యేక రాష్ట్రానికి ఆందోళన ప్రారంభించడానికిసాధనం కాగల ప్రత్యేకసౌకర్యాలను తెలంగాణాకు మంజూరు చెయ్యవలదని ప్రభుత్వానికి విజ్ఞాపన చేస్తున్నాను.

సోవియెట్ కాన్సలేట్ ముందు నక్సలైట్ విద్యార్థుల ప్రదర్శనలు

చైనాపై దురాక్రమణ జరిపినందుకు నిరసన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కలకత్తా, మార్చి 9: చైనాపై సోవియెట్ యూనియన్ సాయుధ దురాక్రమణ జరిపిందని నిరసిస్తూ, నక్సలైట్ విద్యార్థులు కలకత్తాలోని సోవియెట్ కాన్సలేట్ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు. నక్సలైట్ విద్యార్థులు సోవియెట్ వ్యతిరేక నినాదాలు చేస్తూ కోసిగిన్, బ్రెజ్నేవ్ల దిష్టిబొమ్మలను దహనంచేశారు.

సోవియెట్ చర్యను తీవ్రంగా నిరసిస్తూ కాన్సలేట్ అధికారులకు వారు ఒక మెమోరాండం సమర్పించారు.

నక్సలైట్ విద్యార్థులు ఢిల్లీలోని చైనా దౌత్య కార్యాలయానికి ఒక తంతిపంపుతూ, పెకింగ్ తీసుకున్న ప్రతిచర్యలను తాము సమర్థిస్తున్నామని పేర్కొన్నారు.

'విద్యార్థిలోకంలో అశాంతి: న్యాయశాస్త్ర అధ్యాపకుల పరిశీలన

జయపూర్, మార్చి 9: 'శాసనాలపట్ల రాజ్యాంగ నిబంధనలపట్ల విద్యార్థులు విధేయులై ఉండడానికి చేయవలసింది ఏమిటి? డిసెంబర్లో జయపూర్లో జరుగనున్నఅఖిల భారత న్యాయశాస్త్ర అధ్యాపకుల సమావేశంలో చర్చించనున్న ప్రధానాంశం ఇది.

అలీఘర్ యూనివర్శిటీ న్యాయశాస్త్ర విభాగం అధ్యక్షుడయిన హాఫిజ్—ఉల్—రెహమాన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సాంఘిక రంగంలోను, న్యాయశాస్త్ర నిబంధనల లోను అమలు జరపవలసిన సంస్కరణలుగురించి సమావేశం పరిశీలిస్తుంది.

ఖమ్మం విద్యార్థుల అప్రకటిత సమ్మె

ప్రత్యేక తెలంగాణాను బలపరుస్తూ

ఖమ్మం, మార్చి 9: ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తూ ఖమ్మం కాలేజి విద్యార్థులు మార్చి 6వ తేదీ నుంచి ప్రకటింపబడని సమ్మె చేస్తున్నారు.

హైదరాబాద్ నుంచి విద్యార్థి నాయకులు శ్రీ మదన్మోహన్, శ్రీ జగన్మోహనరెడ్డి గత గురువారంనాడు ఇక్కడకు వచ్చారు. విద్యార్థులలో ఒక వర్గంవారు సమ్మె కారణం తెలుపడంలేదు. ఈ సమ్మెకు విద్యార్థి నాయకులు కారణం తెలుపకుండగ సోమవారంనుంచి తరగతులకు హాజరు కావలసిందిగా ఖమ్మంవిద్యార్థుల కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ జి.మనోహర్ కాలేజి, పాఠశాలల విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. (మ. వి.)

శ్రీ పాలకోడేటిచే నిరాహారదీక్ష ప్రారంభం

రాజమహేంద్రవరం, మార్చి 9: ప్రపంచ శాంతిని, జగత్కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ 75 ఏళ్ళ వృద్ధ కాంగ్రెసువాది, పత్రికా రచయిత అయిన శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు నిన్నటి నుంచి సప్తాహిక నిరాహారదీక్షను ప్రారంభించారు".

కేంద్ర మంత్రుల విమాన ప్రయాణాలు

లోక్సభలో ప్రతిపక్షసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ మార్చి 9: డబ్బు తీసికొని అయినప్పటికీ కేంద్ర మంత్రులు భారత వైమానికదళం విమానాలను అనధికార ప్రయాణాలకు వినియోగించుకొనడానికి రక్షణ మంత్రిత్వశాఖ నిబంధనలు అనుమతించడం ఇతరరాజకీయ పక్షాల నాయకులకు ఈ సౌకర్యంకలిగించక పోవడం విచక్షణను సూచిస్తున్నదని ప్రతిపక్ష నాయకులు 7న లోక్సభలో ఫిర్యాదు చేయగా హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా ఏవిధమైన విచక్షణ చూపడం లేదన్నారు.

అయితే నిర్దిష్టంగా ఏ సూచన అందినా జరిగితే నిబంధనలను మార్పుచెయ్యడం విషయమై ప్రభుత్వం యోచించగలదని శ్రీ ఎన్.జి. రంగాకు తెలియజేశారు.

హైకోర్టు జడ్జీల నియామక పద్ధతులసవరణకువ్యతిరేకత

న్యూఢిల్లీ, మార్చి 9: హైకోర్టు న్యాయమూర్తుల నియామక పద్ధతులను సవరించాలన్న ప్రతిపక్ష సభ్యుల సూచనను హోంమంత్రి శ్రీ చవాన్ లోక్సభలో వ్యతిరేకించారు. పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధానమిస్తూ న్యాయమూర్తుల నియామకంలో కూడా రాజకీయ విచక్షణ కందన్న ఆరోపణను ఖండించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తుల సలహాల పురస్కరించుకొని హైకోర్టు న్యాయమూర్తులను నియమించే ప్రస్తుత విధానం సరియైనదని శ్రీ చవాన్ సమర్థించారు.

ప్రధాన న్యాయమూర్తి సిఫార్సులను తోసిపుచ్చిన సందర్భాలు చాలా తక్కువని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

త్రివేండ్రం, మార్చి 9: దక్షిణాదిన నెలకొల్పదలచిన ప్రాంతీయ మెడికల్ కళాశాలను కేరళలో నెలకొల్పవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు కేరళ ఆరోగ్య మంత్రి శ్రీ వెల్లింగ్టన్ 7న శాసనసభలో తెలియజేశారు.

బీహార్ మంత్రివర్గానికి బాలారిష్టాలు

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి విషమ పరీక్ష

న్యూఢిల్లీ, మార్చి 9: తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాంగ్రెసు కార్యవర్గం నుండి ఆకస్మికంగా రాజీనామా చేయడంతో, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఒక తీవ్రవిషమ ఘట్టాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. బీహార్ మంత్రివర్గంలో రామ్ఘర్ రాజాను చేర్చుకోడానికి అనుమతించినందుకు కాంగ్రెస్లోని ఒక వర్గంలో అంతర్గర్భితంగా ఉన్న అసంతృప్తి ఒక్కమారు అగ్నిపర్వతంవలె బద్దలయినట్లయింది. కాంగ్రెస్ కార్యవర్గం ఇక కాసేపటికి సమావేశం కానున్నదనగా శ్రీ సుబ్రహ్మణ్యం తన రాజీనామా లేఖ పంపించారు. శ్రీ సుబ్రహ్మణ్యం తన నిర్ణయాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి తెలియచేశారట కూడా. శ్రీ దరోగారాయ్ వైఖరి ఒక తీవ్ర ప్రతిష్టంభనగా పరిణమించవచ్చునని కూడా కాంగ్రెస్లోని అన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజీనామా వార్తను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్అలీ పత్రికావిలేఖరులకు తెలియచేశారు. శ్రీ సుబ్రహ్మణ్యం తన రాజీనామాను ఉపసంహరించుకోరని గట్టి పట్టుదలతో ఉన్నట్లు కూడా తెలుస్తున్నది.

బీహార్ వ్యవహారం నిన్నటి కార్యవర్గ సమావేశంలో కూడా ప్రస్తావనకు వచ్చిందని తెలుస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఈ సమస్య పరిష్కార బాధ్యత తను తీసుకున్న తరువాత, శ్రీ సుబ్రహ్మణ్యం పరిస్థితిని ఇంతకు తీసుకుని రాజీనామా పెట్టి, కార్యవర్గంలో సంక్షోభం ... ద్యోతకమౌతున్నది కూడా.

జనతాపార్టీ కాంగ్రెసుతో పొత్తు పెట్టుకోడం తగదని, శ్రీ సుబ్రహ్మణ్యం (సభ్యులు) నిన్న తీవ్ర స్వరం చేస్తూ పిదప, శ్రీ నిజలింగప్ప తన అధ్యక్షపదవికి రాజీనామా చేస్తానని అన్నట్లు తెలుస్తున్నది. వర్కింగ్ కమిటీ సభ్యులంతా వెంటనే ఆయనకు అండగా నిలిచి, ఈ విషయంలో అటువంటి తీవ్ర చర్య గైకొనవద్దని నచ్చచెప్పి నివారించినట్లు తెలుస్తున్నది. ఇలా ఉండగా బీహార్లో కాంగ్రెస్ సంకీర్ణ మంత్రివర్గం, బాలారిష్టాలు గడిగట్టెక్కుతుందా అని అనేక మంది కాంగ్రెస్ ప్రముఖులు సంశయం వ్యక్తంచేస్తున్నారు. దరోగారాయ్ ప్రమాణ స్వీకారం చేయటానికి నిరాకరించారు. అసమ్మతి వర్గీయులు ప్రత్యర్థికి తమ మద్దతును ఉపసంహరించడం కూడా లేకపోలేదు.

బీహార్ మంత్రివర్గంలో రామ్ఘర్ రాజా ప్రవేశంపై విమర్శ

పాట్నా, మార్చి 9: బీహార్ మంత్రివర్గంలో జనతాపార్టీ నాయకుడైన రామ్ఘర్ రాజా శ్రీ కామాఖ్యనారాయణ సింగును చేర్చడం స్వర్గీయ నెహ్రూ స్మృతికే తీరని అవమానమని, లోహియా సోషలిస్టు 'హెలికాప్టర్ పార్టీ' అన్నారని శ్రీ లోక్తాంత్రిక్ కాంగ్రెస్ కార్యదర్శి ఆర్. శాండిల్య నేడిక్కడ ఒక ప్రకటన విమర్శించారు.

కాంగ్రెసుపార్టీ సోషలిజం లక్ష్యాన్ని విడిచిందని ఆ అన్నారు.

వాయిదా తీర్మానానికి స్పీకర్ తిరస్కృతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరా, మార్చి 9: శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఆర్. సత్యనారాయణరాజు (సి. పి.) నేడు శాసనసభలో వాయిదా తీర్మానం పెట్టడానికి చేసిన అభ్యర్థనను స్పీకర్ బి. వి. సుబ్బారెడ్డి అనుమతించలేదు. కి సంబంధించిన తీర్మానం ఒకటి సచర్చకు రానున్నదని స్పీకర్ చెప్పారు. రైతు ఆందోళన సందర్భంగా మెదక్జిల్లాశివపేటలో పోలీసు కాల్పులపై చర్చించాలని తీర్మానం ప్రవేశపెట్టబడింది.

ఈతీర్మానం చర్చకు వచ్చినప్పుడు సభ్యులు మాట్లాడవచ్చునని అయితే మంత్రులతోసహా ఎవరిపైనా వ్యక్తిగతమైన విమర్శ చెయ్యరాదని ప్రభుత్వ కార్యకలాపాలను విమర్శించవచ్చునని సుబ్బారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రితో హౌస్సర్జన్ల చర్చలు

హైద్, మార్చి 9: ఇక్కడ హౌస్ సర్జన్ల సమ్మె తొమ్మిదవ రోజైన నిన్న కూడాసాగింది. హౌస్ సర్జన్ల సంఘం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుసుకుని తమ ఇబ్బందులను వివరించారు. పేర్కొన్న విషయాలను పరిశీలించి ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై ఈ రోజు హౌస్ సర్జన్ల ప్రతినిధులతో ఆయన చర్చించి తిరిగి డ్యూటీలో ప్రవేశించవలసిందని హౌస్ సర్జనులకు ముఖ్యమంత్రి యిచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

...పేట విద్యార్థుల సహాయం

...పేట, మార్చి 9: ...పేట ఉన్నత విద్యార్థులు, శ్రీ శ్రీ ... కుటుంబ సహాయార్థం రు 100—00 వసూలుచేసి ... ద్వారా ఇచ్చారు. విద్యార్థినాయకులు శ్రీ ... తెలియచే (సు వి)

పశ్చిమకృష్ణా డివిజన్కు అదనంగా నీటి సరఫరా

మంత్రి శ్రీ సిద్ధారెడ్డి హామీ

తెనాలి, మార్చి 9: కృష్ణా పశ్చిమ డివిజన్లో రైతాంగం దాళవాసాగుకు నీరు లేక ఇటీవల చెందుతున్న ఆందోళనను శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య, ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డిని రెండవ తేదీన హైదరాబాద్లో కలుసుకొని వివరించగా, ప్రస్తుతం లభ్యమగుచున్న నీరు కాక అదనంగా రోజుకు వెయ్యి క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ నుండి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు హామీ నిచ్చారు. ఏప్రిల్ రెండవ వారంనుండి నీటి సమస్య ఉంటూ వుండదని కూడా స్పష్టం చేశారు.

నాగార్జునసాగర్వద్ద హోంగార్డుల శిక్షణ శిబిరం

గుంటూరు, మార్చి 9: హోంగార్డ్స్ డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ టి. సాల్మాన్ 7న సాయంత్రం నాగార్జునసాగర్ వద్ద హోంగార్డుల శిబిరం ప్రారంభిస్తూ హోంగార్డులు పొందే శిక్షణను ప్రజాసేవలో వినియోగించుకోవాలని హితవు చెప్పారు.

హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ కె.ఎస్. రామారావు స్వాగతం చెప్పారు. సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు. గుంటూరు, ఒంగోలు, నర్సరావుపేటల నుంచి దాదాపు 150 మంది హోంగార్డులు వారం రోజులు శిక్షణ ఇచ్చే ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. (మ.వి)

కమ్యూనికేషన్ల మంత్రి రాజధాని రాక

హైదరాబాద్, మార్చి 9: కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కరీంనగర్నుండి నిన్న తిరిగి రాజధానికి చేరుకున్నారు.

చిత్రజగత్తు

'మీ జాతకం దివ్యంగా వుంది! ఈ పూట్లో స్కూటర్మీద బజారుకి వెళ్ళి...సలక్షణంగా వస్తారు!!..
సరే...! నే తిరిగి వచ్చాకనే నీ డబ్బులిస్తా!...'

300 ఏళ్ళ క్రితం యూరోపియన్ వ్రాసిన సంస్కృత వ్యాకరణం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బొంబాయి, మార్చి 9: 300 ఏళ్ళ క్రితం ఒక యూరోపియన్ పండితుడు రచించిన సంస్కృత వ్యాకరణ గ్రంథం రోమ్నగరంలోని నేషనల్ సెంట్రల్ లైబ్రరీలో ఇటీవల బయటపడింది. సుమారు 1660 సంవత్సర ప్రాంతంలో హెన్రిక్ రాత్ అనే ఒక మిషనరీ పండితుడు ఈ వ్యాకరణాన్ని రచించారు. దేవనాగరి అక్షరమాలను, తదనుబంధమైన వివరణను 1667 లో అథనాసియస్ కిర్చర్ ప్రచురించారు. ఆ తరువాత ఈ వ్రాత ప్రతి జాడ లేదు. డాక్టర్ ఎ. కామత్ పిదప దీనిని కను గొన్నారు. డాక్టర్ పౌలినస్, 1790లో, రోమ్లో తొలి ముద్రిత సంస్కృత వ్యాకరణాన్ని ప్రచురించారు. దానికి 130 సంవత్సరాల క్రితమే డాక్టర్ రాత్ సంస్కృత వ్యాకరణాన్ని రూపొందించారు.

సైగాన్, మార్చి 9: అమెరికా సైనికులు నేడు 150 మంది వియత్కాంగ్ దళాల సైనికులను తాయ్నిన్ రాష్ట్రంలో నిహతంచేశారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

అన్నవరందేవస్థానం వ్యవహారం: గుంటూరు సహకారసంఘం రద్దుకు చర్యలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9: సాంకేతిక విద్యాసంస్థలలో ప్రవేశించడానికి విద్యార్థుల గరిష్ట వయఃపరిమితి 21 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలకు పెంచబడుతుందని విద్యామంత్రి నేడు శాసనసభలో వెల్లడించారు. శ్రీ పి. మాధవరావు (జనసంఘ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సాంకేతిక విద్యావ్యవహారాల బోర్డు త్వరలో దీనికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటుందనీ, సాధారణ విద్యా సంస్థలలో ప్రవేశ వయస్సులో మార్పేమీ ఉండబోదని మంత్రి చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయుల శిక్షణ సౌకర్యాలను అభివృద్ధి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

సంచార గ్రంథాలయాలు

తమిళనాడులో మాదిరిగా హైదరాబాద్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోగా సంచార గ్రంథాలయాలు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సంకల్పించిందని విద్యామంత్రి చెప్పారు. శ్రీ పి.ఐ. సత్యనారాయణరాజు (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

శ్రీ టి.సి. రాజన్ (డి.ఎఫ్) ప్రశ్నకు సమాధానమిస్తూ, హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుల ఉద్యోగాలను సెకండరీ గ్రేడుకు పెంచవలసిందిగా ప్రభుత్వం పంచాయతీ సమితులను ఆదేశించిందని మంత్రి చెప్పారు. శ్రీ జి. శివయ్య (సి.పి.ఐ) వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, చిత్తూరు జిల్లాలో పంచాయతీ సమితుల క్రింద ఉన్న కొన్ని పాఠశాలల్లో ఈ ఉత్తరువులు అమలు పరచక పోవడాన్ని గురించి తాము పరిశీలించగలమని మంత్రి తెలియజేశారు.

స్థానిక అవసరాలను బట్టి ప్రైవేటు యాజమాన్యాలు ఇంగ్లీషు బోధనా భాషగా బాలవిహార్ కాన్వెంట్లను నిర్వహించుకోవచ్చునని మంత్రి శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అన్నవరం దేవస్థానం వ్యవహారం

శ్రీ పి.వి. నరసింహారావు దేవాదాయ శాఖ మంత్రి తరపున శ్రీ సి.వి.కె. రావు (ఇండి) ప్రశ్నకు సమాధానమిస్తూ, అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానం యాజమాన్య నిర్వహణలో రు 15.4 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపింపబడుతున్నదని వెల్లడించారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు ఇంకా పూర్తికాలేదని కూడా ఆయన చెప్పారు.

సహకార శాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ సి.వి.కె. రావుకు సమాధానమిస్తూ, తూర్పుగోదావరి జిల్లా, శంఖవరం పంచాయతీ సమితిలో అనావృష్టి వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధి నిమిత్తం మంజూరు చేయబడిన రు 48 లక్షలలో రు 2.44 లక్షలు వినియోగింపబడిందని వెల్లడించారు. ఈ మొత్తాన్ని మూడు సంవత్సరాల కాలంలో వినియోగించుకోవాలి.

తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ క్రింద 37165.48 ఎకరాలు మాగాణి భూమి, 108174.64 ఎకరాలు మెట్ట సాగులోకి వచ్చాయనీ, అయితే 30 చెరువుల క్రింద సాగయ్యే 2909.69 ఎకరాలు ఇందులో చేర్చబడలేదనీ శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ టి.జి.ఎల్. తిమ్మయ్య (కాం)కు సమాధానంగా తెలియజేశారు.

ఆయకట్టులో చేరని భూములు సేద్యం చేసుకోడానికి తాత్కాలికంగా పర్మిట్లు ఇవ్వడాన్ని 1967—68 నుండి నిలిపివేశారని సహకార మంత్రి చెప్పారు.

ఉరకవల్లి దెబ్బతినే ఆయకట్టులో లేని భూములను ఆయకట్టులో చేర్చే విషయాన్ని రెవిన్యూబోర్డు పరిశీలిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

సిరిసిల్ల విద్యుత్ ప్రాజెక్టు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి)కు సమాధానమిస్తూ, కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో గ్రామీణ విద్యుత్ సహకార ప్రాజెక్టు నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, దీనివల్ల ఆ తాలూకాలో 173 గ్రామాలకు ఇళ్ళకు, వ్యవసాయ ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుందని సహకార మంత్రి వెల్లడించారు.

గుంటూరు వినియోగదార్ల సహకార సంఘం

శ్రీ గద్దె వెంకటరెడ్డికి సమాధానమిస్తూ, గుంటూరు వినియోగదార్ల సహకార సంఘం ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని సహకార మంత్రి వెల్లడించారు. ఈ సంఘాన్ని రద్దు చేయడానికి సహకార సంఘాల రిజిస్ట్రారు చర్యలు తీసుకున్నారని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర భూమి తనఖాబ్యాంకుల నుండి బుణాలు తీసుకున్న రైతుల నుండి, ముఖ్యంగా అనావృష్టి వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలోని రైతుల నుండి బాకీలు బలవంతంగా వసూలు చేయలేదనీ, అయితే చెల్లించగలిగిన స్తోమతుగల పెద్ద రైతుల నుండి బలవంతంగా వసూలు చేయడం జరిగిందని సహకార మంత్రి తెలియజేశారు.

భూమి తనఖాబ్యాంకులు ఋణాల వసూలు చేయడంతో జరిగిన కృషిని ఆయన అభినందించారు. క్రిందటి సంవత్సరం బుణంగా ఇవ్వబడిన మొత్తంలో 98 శాతం వరకు తిరిగి రాబట్టారనీ, అందువల్ల ఈ సంవత్సరం ఈ బ్యాంకు ప్రాథమిక, జిల్లా బ్యాంకులకు రు 40 కోట్ల మేరకు అప్పుగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదనీ ఆయన చెప్పారు.

నెల్లూరు మునిసిపల్ బడ్జెట్లో రు. 2.86 లక్షలు మిగులు

పట్టణ పారిశుద్ధ్యం, రోడ్లస్థితిపై పలువురుసభ్యుల విమర్శ

నెల్లూరు, మార్చి 9: నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ రు. 2.86 లక్షల మిగులు గల 1969—70 బడ్జెట్ అంచనాలను ఆమోదించింది.

మొత్తం ఆదాయం రు. 68,80,456లు కాగా వ్యయం రు. 65,94,085 చూపబడినందున మిగులు రు. 2,86,551లు ఏర్పడుతున్నది.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఛైర్మన్ శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

మూలాపేటలో హైస్కూలు భవనానికి రు. 1లక్ష, మద్రాసు బస్సుస్టాండు, ఆత్మకూరు బస్సు స్టాండుల వద్ద దుకాణాలనిర్మాణానికి రు. 2.50 లక్షలు, సంతమార్కెట్ అభివృద్ధికి రు. 40 వేలు, రోడ్ల నిర్వహణకు రు. 75 వేలు, కొత్త రోడ్ల డెయినులనిర్మాణానికి ఒక్కొక్కదానికి రు. 50,000 లు బడ్జెట్లో కేటాయించబడినవి.

రోడ్ల నిర్వహణకు, దోమల బాధనిర్మూలనకు అధికంగా నిధులు కేటాయించి ప్రాధాన్యం ఇవ్వాలనీ, ఆహారపదార్థాల్లో కల్తీ నివారణకు ఆరోగ్య శాఖవారు తగు చర్యలుగైకొనడం లేదనీ మితవాద కమ్యూనిస్టు శ్రీ పి. రామకోటయ్య అన్నారు.

ఆస్తి పన్నులు, వృత్తి పన్నులు హేతుబద్ధంగా విధించబడలేదని ఆల్డర్మన్ శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అన్నారు. టౌన్ప్లానింగ్ శాఖ పట్టణంలో భవనాల నిర్మాణంలో నియమ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని ఆయన విమర్శించారు.

వైద్య సహాయానికి అధికంగా నిధులు కేటాయించాలని శ్రీ సి.వి. నరసింహం అన్నారు.

పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితిని విమర్శిస్తూ, మల్లప్ప చానల్ తో పారుదల అరికట్టడాన్ని తొలగించాలని అన్నారు.

మునిసిపల్ సిబ్బంది తమ విధ్యుక్త ధర్మాలను సరిగా నిర్వర్తించడంలేదని ఉ. గ. కమ్యూనిస్టు శ్రీ ఎన్. వి. కృష్ణయ్య అన్నారు.

రోడ్లను సక్రమంగా నిర్వహించకపోవడంలో ఇంజనీరింగ్ శాఖ అలక్ష్యాన్ని ఛైర్మన్ అంగీకరిస్తూ, ఈ విషయంలో కౌన్సిలు నిక్కచ్చి ఆందోళనచెందుతున్న దన్నారు. సవరింపబడిన బడ్జెటు అంచనాలలో రోడ్ల నిర్వహణకు తగినన్ని నిధులు కేటాయించబడలేదనీ, పట్టణాభివృద్ధికి అనువుగా బడ్జెట్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేర్చబడినవనీ ఆయన అన్నారు.

1968—69 సవరింపబడిన బడ్జెట్ను, 1969—70 బడ్జెట్ అంచనాలను కౌన్సిలు ఏకగ్రీవంగా ఆమోదించింది. (ప. వి.)

హైదరాబాద్లో నూనె ధరలు పెరుగుదల

సరకురావడం తగ్గిన ఫలితం

హైదరాబాద్, మార్చి 9: హైదరాబాద్ నూనెమార్కెట్లో ఈ వారం తగినంత సరకు రాకపోవడంవల్ల, ఒకవైపు గిరాకీఉండడం మూలంగా వేరు శనగ విత్తనాలు, నూనెధరలు బాగా పెరిగిపోయింది. బడ్జెట్ సమర్పణతరువాత ఒకటి రెండు రోజులలో ధరలు నిలకడగా ఉన్నట్లు కనిపించాయి. కాని పంటలు సరిగా లేక పోవడంవల్ల మద్రాసు రాష్ట్రంలో వర్షాలుతగ్గి అక్కడ సరకు నిల్వ తక్కువగా ఉన్నట్లు వార్తలు రావడంవల్ల ఒక్కపూవున ధరలు పెరిగినవి.

యు. పి., మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్రల నుండి వేరు శనగ సరకు కొనుగోలు నిమిత్తం బేరాలు వచ్చినవి. ఈ సారి భారీ ఎత్తున వ్యాపారం జరిగింది.

80 కిలోల వేరుశనగ విత్తనాల బస్తా ధర 145 నుండి 165రూపాయలకు పెరిగింది. వేరు శనగ నూనె 10 కిలోలకు రు. 1—50 వంతున పెరిగింది. గతవారం రు 37—50 ఉండగా ఈవారం నూనెధర రు 39—00. సరకు నిల్వలు తగ్గినందున తగినంతగా నూనె అమ్మకం సాగలేదు.

ఆముదాల సరకు ఎక్కువ అమ్మకం కాలేదు. ప్రతి రోజూ 2500 బస్తాల వంతునమార్కెట్లోకి వస్తున్నది. క్వింటాలుకు రు 102నుండి రు 105 వరకు ధర ఉన్నది. ఆముదం ధర రు 23 నుండి 25 వరకు ఉన్నది.

వేరు శనగ చెక్కకు దక్షిణాదినుండి, మహారాష్ట్ర నుండి ఎక్కువ బేరాలు రావడంతో 70 కిలోల బస్తా ధర రు 42నుండి43.50కి హఠాత్తుగా పెరిగింది. ఆముదం చెక్కధర రు 22కు నిలకడగా ఉండిపోయింది.

బెంగాల్కు24లక్షలటన్నుల ఆహారధాన్యాలు లోటు

న్యూఢిల్లీ, మార్చి 9: పశ్చిమబెంగాల్కు ఈ సంవత్సరం 24 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు లోటువుంటుందని ఫ్రంట్ ప్రభుత్వం అంచనావేసింది. ఈ లోటును కేంద్రం పూర్తిగా భరించాలని కోరుతున్నారు.

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ సుధీన్కుమార్ శాత్ 7న విలేఖరులతో ఈ విషయంచెప్పారు.

గోధుమలవినియోగంపై ప్రచారం

తమిళనాడు ప్రభుత్వ వ్యతిరేకత

మద్రాసు, మార్చి 9: బియ్యం, ఇతర ఆహార పదార్థాల బదులు గోధుమల వినియోగం గురించి ప్రచారాన్ని విరమించవలసిందని అఖిలభారత మహిళల ఆహార మండలికి తమిళనాడు ప్రభుత్వం సూచించినట్లు తెలియవచ్చింది.

తమిళనాడు శాసనమండలి సమావేశంలో శ్రీమతి క్లబ్వాలా జాదవ్ ఈవిషయం తెలియచేస్తూ ప్రభుత్వ వైఖరినిమార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర బడ్జెట్పై చర్చలో పాల్గొంటూ ప్రజలకు తగిన బలవర్ధకాహారంపై అఖిలభారత మహిళా ఆహార మండలి చౌకకాలంగా ప్రచారం చేస్తూ వచ్చిందని ఈ ప్రచారాన్ని ప్రభుత్వం ఎందుకు నిలిపివేయాలో అర్థం కావడంలేదని శ్రీమతి క్లబ్వాలా జాదవ్ అన్నారు. ప్రభుత్వ నుండి మేము గ్రాంటు కోరడంలేదు. అలాంటప్పుడు ప్రచారాన్ని విరమించాలని ఎందుకుకోరాలి" అని ఆమె ప్రశ్నించారు.

తమిళనాడు రైతుల ఇబ్బందులు

మద్రాసు, మార్చి9: ఎరువులపై హెచ్చు ఎక్సైజ్ డ్యూటీ వేయడంవలన తమిళనాడులోని రైతులకు కలిగే ఇబ్బందులు నేడు ఇక్కడకు రానున్న కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్రాంకు విన్నవించడం జరుగుతుందని 8 వ రాష్ట్ర అసెంబ్లీలో తమిళనాడు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి చెప్పారు.

ఈ హెచ్చు పన్ను వలన ఎరువుల ధరలు పెరిగి పోతాయని ఆయన అన్నారు. రైతులపై అదనపు భారం రు 2 6 కోట్లుమేరకు గలదని ఆయన తెలిపారు.

తెల్లిచేరి కేసులో నిందితుల పిటిషన్ తిరస్కృతి

తెల్లిచేరి, మార్చి 9: తెల్లిచేరి పోలీసు స్టేషన్పై దాడి కేసులో నాయకులైన కునిక్కల్ నారాయణన్, ఆయనభార్య మందాకిని, కె. పి. నారాయణన్లతో సహా నిందితుల తరపున దాఖలు చేసిన ఒక పిటీషన్ను జుడిషియల్ మెజిస్ట్రేట్ 7 న కొట్టి వేశారు.

తమ నిర్బంధ కాలాన్ని పొడిగించడానికి సెషన్సు జడ్జి అధికారాన్ని సవాలు చేస్తూ వారు పిటిషన్ దాఖలు చేశారు.

తూర్పుపాకిస్తాన్‌లో ఘోరకలి: నడివీధిహత్యలు,సజీవదహనాలు

ఢాకా, మార్చి 9:

పాకిస్తాన్‌లో ఇటు ఢాకా, అటు రావల్పిండి తదితర ప్రధాన నగరాలలో సమ్మెలు, లూటీలు, విచ్చలవిడిగా దాడులు, వీధి పోరాటాలు, గృహదహనాలేగాక, నిండుప్రాణాలకు నడివీధిలో నిప్పుపెట్టి, అల్లరి మూకలు సజీవదహన కాండలకుకూడా తలపడడంతో, హింసా దౌర్జన్యాలు పరాకాష్ఠనందుకొని, దేశంలో ఇంచుమించు అంతర్యుద్ధ జ్వాలలు అలముకొన్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లోని జమాల్‌పూర్ ప్రాంతంలో ఆగ్రహోదగ్రులైన ప్రజలు పట్టపగలు నడివీధిలో పదిమందిని పట్టుకుని క్రూరంగా బాది, హింసించిచంపివేశారు. వీరిలో కొందరిని సజీవంగా దహనం చేసినట్లు అధికారవర్గాల వార్తలుతెలియజేస్తున్నాయి.

మృతులలో కొందరు ఎవాజీ నేరస్తులని, పాడి పశువులను ఎత్తుకుపోయే దొంగల ముఠాకు చెందినవారని తెలుస్తున్నది. ఆగ్రహోదగ్రులైన ప్రజలు వారిలో ఐదుగురిని కర్రలతోబాది చంపివేశారు మరికొందరికి పీలుపునానిప్పుపెట్టి సజీవంగావారిని కాల్చి చంపివేశారు.వారి ఇళ్ళకూడా తగులబెట్టబడ్డాయి.

ఈ నడివీధి హత్యా దురంతాలకు నిన్న అయిదుగురు బలికాగా,వారారంభంలో మరి అయిదుగురు బలి అయినట్లు అధికారవర్గాల వారు అన్నారు.

అల్లరి మూకలు ఉద్యమం రవాణా చేస్తున్న 16 పడవలపై కూడా దాడి జరిపి, లూటీ చేశారు.

తూర్పు పాకిస్తాన్ అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు అక్కడి పరిస్థితిని అదుపులో పెట్టడానికి జమాల్‌పూర్ సబ్ డివిజన్ ప్రాంతానికి నిన్న హుటాహుటి బయలు దేరి వెళ్ళారు.

సంఘర్షణలు: ఒకని మృతి

ఇది ఇలా ఉండగా పశ్చిమ పాకిస్తాన్ లోని గుజరాత్‌పట్టణంలో నిన్న వ్యక్తి రీకార్మికులకు, పోలీసులకు మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగి ఒకరు చనిపోయారు. ఇద్దరు పోలీసులతోసహా అనేక మందికి గాయాలు తగిలాయి.

కార్మిక గుంపులు ఒక ఫ్యాక్టరీపై దాడి జరిపిదాన్ని కొల్లగొట్ట డానికి ప్రయత్నించగా, పోలీసులులాఠీచార్జీ జరిపిబాష్పవాయువుప్రయోగించినట్లు, పరిస్థితి అప్పటికికూడా అదుపులోకి రాకపోవడంలో కాల్పులు జరిపినట్లు పాకిస్తాన్ రేడియో నేటి ఉదయంప్రకటించింది.

దిర్‌రాష్ట్రంలో తిరుగుబాటు: 17 మంది మృతి

వాయువ్య పాకిస్తాన్‌లోని 'దిర్' రాష్ట్రంలో గత మంగళవారంనాడు సైనిక దళాలకు, రాజకీయ ప్రదర్శకులకు మధ్య జరిగినసంఘర్షణలో నలుగురు చనిపోయినట్లు పెషావర్ నుంచి వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటన తెలియ జేస్తున్నది.

అనధికార వర్గాల వార్తలైతే మృతుల సంఖ్య 17వరకు ఉంటుందనిఅంచనావేశారు.

పాకిస్తాన్‌లో అంతర్భాగంగా దిర్‌రాష్ట్రం ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగి ఉన్నది. అక్కడి ప్రభుత్వ ఏజెంటు కార్యాలయంపై గతమంగళవారంనాడు కొందరు ప్రజలు గొడ్డళ్ళు, రైఫిల్స్‌పట్టుకొని దాడి జరపడానికి యత్నించగా ఈ సంఘర్షణ జరిగిందట.

రావల్పిండి, కరాచీలలో పౌరజీవితం స్తంభన

పాకిస్తాన్ రాజధాని రావల్పిండిలో, కరాచీలో నిన్నపూర్తి హర్తాల్ జరగడంతో దైనందిన జీవన కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

కరాచీలో, సమ్మె సాగిస్తున్న తంతితపాలా సిబ్బంది నిన్న, బయటి ప్రపంచంతో కరాచీకి ఎటువంటి సంబంధాలు లేకుండా కేబిల్ తీగలను కత్తిరించివేశారు.

లాహోర్‌లో కూడా తంతి తపాలాసిబ్బంది సమ్మె కొనసాగుతున్నది.

పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఏర్‌లైన్స్‌సిబ్బంది నిన్న సమ్మె సాగించడంతో రావల్పిండి నుంచి రానుపోను విమాన సర్వీసులన్నీ రద్దు చేయ బడ్డాయి.

పశ్చిమ పాకిస్తాన్‌లో ఉపాధ్యాయులుకూడా సమ్మెకు తలపడడంతో అశాంతి జ్వాలలు మరింత తీవ్రరూపం ధరించాయి.

కమ్యూనిస్టులపై వావిలాల విమర్శ నిజంకాదు

హైదరాబాద్, మార్చి 9: రాష్ట్రంలో ఇటీవల కల్లోల పరిస్థితికి కమ్యూనిస్టు లేకారణమని శ్రీ వావిలాల నిన్న అసెంబ్లీలో సాగించిన ఆరోపణ గురించి ఈ క్రింది సవరణ ప్రచురిస్తున్నాము. కమ్యూనిస్టులే పరిస్థితికంతా కారణమని శ్రీ వావిలాల చెప్పలేదని హార్...విలేఖరికితెలియ జేశారు. శ్రీ వావిలాల ఈ క్రింది విధంగా తెలియ జేస్తున్నారు.

"ప్రజాస్వామ్య ఉద్యమాలను ఇంతకాలం విస్మరిస్తూ వచ్చిన కమ్యూనిస్టు పార్టీలో అనేక చీలికలు వచ్చినందున, రాష్ట్రంలో అభ్యుదయ శక్తులకు నాయకత్వం లేకుండా పోయింది. దీనివల్ల రాష్ట్రం అంతటా సాంఘిక వ్యతిరేక శక్తులు విజృంభించాయి. ప్రజాస్వామిక శక్తులు సంఘటితంగా లేకపోవడమే దీనికి కారణం. సంఘవ్యతిరేక శక్తులు రంగంలో ప్రవేశించి, పరిస్థితిని అల్లకల్లోలం చేశాయి. కాబట్టి కమ్యూనిస్టులేఈ పరిస్థితికి కారణమని ఆలోచించడం సరికాదు. కమ్యూనిస్టుపార్టీ ఐక్యంగా ఉన్న (ప్రతి చోటా) ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను నిరోధించ గలిగింది.

"విశాలాంధ్ర కొరకు కమ్యూనిస్టుపార్టీ ఆందోళన సాగించింది. ప్రజాసమీకరణద్వారా ఆంధ్రప్రజల సమైక్యతకొరకు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేసింది.

గిరిజనుల దాడులు

శ్రీకాకుళంజిల్లా గ్రామంలో ఒకని హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9: నిన్న శ్రీకాకుళం జిల్లాలోని పికారిగ్రామంలో గుంపుస్వామి ఇంటిపై 200 మంది గిరిజనులుదాడి చేసి ఆయనను హత్య గావించి, మరో ముగ్గుర్ని గాయపరచి వేయి రూపాయలు విలువగల దుస్తులు, నగలు అపహరించుకొని వెళ్లినట్లు నేడిక్కడ పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన అధికార పూర్వకవార్త తెలియవచ్చింది.

ఆదే జిల్లాలోని గొరిపురంలో పి. రామస్వామి ఆయన కుటుంబ సభ్యులను భయపెట్టిఆయనకు చెందిన చెరువునుండి 400 చేపలను 300 మంది గిరిజనుల గుంపు అపహరించుకొని వెళ్లినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

శాంతిభద్రతల పరిస్థితి: ముఖ్యమంత్రి సమాధానం

1వ పేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో కేంద్ర పెట్టుబడి ఎందుకు హెచ్చుగా ఉన్నదీ ముఖ్యమంత్రి వివరించారు.

"ఈ నగరం రాజధాని కావడమే ఇందుకు కారణం. అన్నిమార్గాలకూగమ్యం ఒక్కటే కదా! ఒక రాష్ట్ర రాజధానిలో పెట్టుబడి ఎక్కువగా ఉండడం సహజం. అది ఇప్పుడూ ఎప్పుడూ కూడా ఎక్కువగానే ఉంటుంది—" అన్నారు ముఖ్యమంత్రి.

తెలంగాణా మిగులునిధులు

1956 నుంచి 1968 మార్చి 1 వరకూ తెలంగాణా రెవిన్యూ రాబడిని గురించి అకౌంటెంట్ జనరల్ శ్రీ కుమార్‌లలిత్ పరిశీలించి, తెలంగాణా మిగులునిధులు ఎంతో కచ్చితంగా తెలుసున్నారని, ఆయన త్వరలోనే తన నివేదిక అందజేయవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఈ నివేదికను మార్చి 12 లేక 13 తేదీలలో అసెంబ్లీముందు ఉంచగలనని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తెలంగాణాలో మరిరెండు ట్రైనింగ్ కళాశాలలు

తెలంగాణా ప్రాంతంలో మరిరెండు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు నెలకొల్పనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇవి మే 1 నుంచి గాని లేదా ఆఖరుకు మే 15 నుంచి కాని ప్రారంభించ బడవచ్చునని ఆయన చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు అమలుకు గట్టిగా కృషి చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

గోదావరి జలాలు వరంగల్ చేరడానికి వీలుగా వాటిని'వనియార్'వదిగుండా మళ్ళించడంతోసహా గోదావరీజలా లన్నింటినీ పూర్తిగా వినియోగించుకునే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

1965 లో 3506 మంది గజిటెడ్ ఆఫీసర్లకుగాను 2091 మందిని క్రమంగా పదవులలో స్థిరీకరించడం జరిగినదని, తక్కినమే మరి 1415 మంది స్థిరీకరణకై కృషి జరుగుతున్నదని తెలియజేశారు.

తెలంగాణాహక్కుల అమలుకు కేంద్రంనుండి సీనియర్ అధికారి

ఉద్యోగుల ప్రమోషన్లు ఇతర వ్యవహారాలకు సంబంధించిన తెలంగాణా హక్కులను సక్రమంగా అమలుజరిగేటట్లు చూడడానికై ఒకసీనియర్ అధికారిని పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

భద్రాచలం భవిష్యత్తు

మొదట తూర్పు గోదావరి జిల్లాలో ఉండి ఇప్పుడు ఖమ్మంజిల్లాలో ఉన్నటువంటి భద్రాచలం భవిష్యత్తును గురించి, మొదట కృష్ణా జిల్లాలో ఉండి ఇప్పుడు నల్గొండ జిల్లాలో చేర్చబడిన మునగాల భవితవ్యాన్ని గురించి అభిప్రాయం నిమిత్తం తెలంగాణా ప్రాంతీయ సంఘానికి నివేదించడం జరిగినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రభుత్వరంగంలో ఎరువుల ఫ్యాక్టరీ

కొత్తగూడెంవద్దగాని లేదా రామగుండం వద్దగాని, బొగ్గు ఆధారంగా ఎరువులఫ్యాక్టరీ ఒకదానిని ప్రభుత్వరంగంలో నెలకొల్పాలని గట్టిగా కృషి చేస్తున్నామని, ఇందుకు తప్పక అనుమతి లభించగలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో గల కేంద్ర పరిశ్రమలలో లోగడ సిఫార్సుచేసినట్లు రాష్ట్ర అభ్యర్థులు 80 శాతానికి బదులు 90 శాతం అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించవలసిన అవసరాన్ని గురించి ప్రభుత్వం త్వరలోనే కేంద్రానికి వ్రాయగలదని ఆయన అన్నారు.

ఆర్థిక పెరుగుదల దిగజారి పోవడం, ప్రణాళిక్రింద కేటాయింపులు తగ్గిపోవడం—ఇవే తెలంగాణాలో తీవ్ర ఆర్థిక దుస్థితికి ప్రధాన కారణాలని చెప్పారు. ఈ కారణంగానే విద్యావంతులైన యువకులు, సాంకేతికంగా యోగ్యతగల విద్యార్థులు తీవ్రనిరుద్యోగ సమస్యను ఎదుర్కోవలసివచ్చినదని అన్నారు.

వివరాలు వెల్లడిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి "1965—66 లో అభివృద్ధికిగాను రాష్ట్రం రు. 104 కోట్లు ఖర్చుచేసింది. 1967—68 లో రు. 90 కోట్లు 1968—69 లో రు. 75 కోట్లు వ్యయంచేసింది. 1969—70 లో ఇందుకుగాను రు. 70, రు. 71 కోట్లు కేటాయిస్తున్నాము. ఇంత భారీఎత్తున వ్యయంచేయడంవల్ల కూడా ఆర్థిక స్తబ్దత ఏర్పడింది—" అని తెలియ జేశారు.

రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రి, సభవారికి నచ్చేటట్లుగా వివరించారు. కేంద్ర కేటాయింపులు హెచ్చుగా సంపాదించుకోడానికై చేస్తున్న ప్రయత్నాలను గురించి చెప్పారు. ముఖ్యమంత్రి ఈ విషయాలు చెపుతున్నప్పుడు కాంగ్రెస్‌సభ్యులు పదేపదే హర్షధ్వానాలు చేశారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఎక్కడా కూడా తమనిష్పక్షధర్మాన్ని విడనాడి, బాధ్యతను ఇతరులకు అప్పగించేధోరణి కించిత్తు అయినా కనిపించకుండా చాలా హుందాగా దృఢసంకల్పంతో తన కర్తవ్య నిర్వహణను గురించి వ్యక్తంచేశారు.

ముఖ్యమంత్రి ప్రసంగించిన తరువాత శ్రీ గౌతులచ్చన్న, శాంతి భద్రతల నరికంచవలసినదిగాను శాంతిని నెలకొల్పవలసినదిగాను, తెలుగుమాట్లాడే ప్రజలమధ్య సంబంధాలను మెరుగుపరచవలసినదిగాను ప్రభుత్వానికి హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేశారు.

శాసనసభ వివరాలను గురించి ప్రకట...

త్వమూ, మంత్రివర్గమూ తెలుసుకోలేక పోయిందనీ, ఇందుకు అవసరమైన సాధారణ జ్ఞానం లేకపోయినదనీ శ్రీ లచ్చన్న ఆరోపించారు.

"శ్రీ లచ్చన్నకుగల సాధారణజ్ఞానం నాకు అక్కర్లేదు." అని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు.

దీనికిముందు ముఖ్యమంత్రి, గత మూడు రోజులుగానూ, ప్రస్తుతపరిస్థితిపై ముఖ్యంగా శాంతిభద్రతల పరిస్థితిపై సభ్యులు తమ ప్రసంగంలో వ్యక్తంచేసిన అభిప్రాయాలను శ్రద్ధగా ఆలకించానని చెప్పారు. సరియైన సమైక్యతకై తీసుకున్నచర్యలు సభ్యులకు తృప్తి కలిగించలేదని చర్చనుబట్టి స్పష్టమైంది. ఆరోపణలు లేదా ప్రకటనలలోని నిజానిజాలనుగురించిగాని, యోగ్యతా యోగ్యతలనుగురించికానీ ముఖ్యమంత్రి చర్చించ దలచలేదు. ఎట్టివారోప వాదాలకు దిగడానికికూడా ఆయన ఇష్టపడలేదు. ఇటీవలి సంఘటనలలో కష్టనష్టాలకు గురియైనవారికి ముఖ్యమంత్రి తమహృదయపూర్వక సానుభూతిని అందజేశారు.

రాష్ట్ర సమైక్యత

ఈ సంఘటనలకు కారణా లేమిటో పలువురు స్నేహితులు పరిశీలించారు. అవిరాజకీయ కారణాలో లేక,ఆర్థిక కారణాలోకావచ్చు. కాని జాతీయసమైక్యత, రాష్ట్రసమైక్యత అనేవి కేవలం కాంగ్రెస్‌పార్టీకే సంబంధించిన విషయాలుకావు. ఇవి అన్ని రాజకీయపక్షాలకూ కూడా బాధ్యతగలవిషయాలు. ఆర్థిక స్తబ్దత ఒక కారణం. గత నాలుగేండ్లలోనూ కేటాయింపులు తగ్గిపోయినవి. మనవశంలో లేని పరిస్థితులు ఇవి. అనవసరమైన వదంతులు పరిస్థితిని మరింత విషమంచేశాయి. శ్రీ వావిలాల చెప్పినట్లు వీటికి పత్రికావారలు కూడా తోడైనాయి. 1956 ఒప్పందం కేవలం తెలంగాణాహక్కుల పరిరక్షణకు సంబంధించినది మాత్రమేకాదు. భావసమైక్యతకు అవసరమగుమానసికస్థితిని కల్పించే పత్రం ఇది. ఎటువంటి అనుమానాలను, అపనమ్మకాన్నీ తొలగించడానికై ఉద్దేశించిన పత్రంఇది. ఆంధ్ర, తెలంగాణాల సరియైన సమైక్యతకు ఈ హక్కులు ఉద్దేశించబడినవి.

ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సర్దుబాటుచేసుకోవలసి ఉన్నది. అంతేకాని మనం ఈ హక్కులను అమలుపరచడంలేదన్న భావాన్ని కలిగించరాదు. అన్నిపార్టీలవారు జాతీయ సమైక్యతను వ్యక్తంచేశారు. కనుక ఈ బాధ్యత అందరిపైన ఉన్నది. ఒకపార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా, జాతీయసమైక్యత,రాష్ట్ర సమైక్యతఅనేవి శాశ్వతమైన విషయాలు. జనవరి19న అన్నిపార్టీలవారు హక్కులనుమనఃపూర్వకంగా అమలుపరచి తీరాలనే నిర్ణయానికి వచ్చారు. అలా అమలుపరచడమేకాక, అపోహలను తొలగిస్తాము, లోపాలను సర్దుబాటు చేస్తామని మేము తెలంగాణా ప్రజలకు హామీ

(మిగతా 2 వ కాలంలో)

నూజివీడులో నీటి ఎద్దడి: కొళాయిల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రద్ధవహించాలి

నూజివీడు, మార్చి 8 : నూజివీడులోని శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులు మార్చి 6 వ తేదీన శ్రీ సుంకర వెంకటప్పయ్య అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"నూజివీడు పట్టణంలోనూ, నూజివీడు తాలూకాలోని అనేక గ్రామాలలోనూ గత మూడు సంవత్సరాలనుండి వర్షాలు లేకపోవడం వల్ల ఈ సంవత్సరం వేసవికాలం ప్రారంభంలోనే నీటి ఎద్దడి ఏర్పడింది. చాలా నూతులలో నీరులేక ఎండిపోయాయి. కొన్ని గ్రామాలలో — అనగా ఈదర, బిల్లనపల్లి వగైరా గ్రామాలలో నీరుగల నుయ్యి ఒక్కటైనా లేదు. అప్పడే పశువులు నీరు దొరకక తల్లడిల్లుతున్నాయి. నూజివీడు పట్టణంలో కూడా కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా కొత్త పేటవంటి చోట్ల నీరులేక ప్రజలు, కాలవ ప్రాంతాలకు వలసపోవడం ప్రారంభించారు. ఈనాడు పట్టణంలో మంచినీరు లేక ప్రజలు కటకటలాడుతున్నారు. బిందె ఒక్కింటికి 0—12 పైసలకు కూడా దొరకడం కష్టమవుతున్నది. దీనిని గుర్తించి నూజివీడు పట్టణానికి పంపులు ఏర్పాటు చేయు నిమిత్తం కేంద్ర మంత్రి శ్రీ కె. ఎల్. రావుగారు, జిల్లాకలెక్టర్‌గారు తీసుకున్న చర్యలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున, ఏప్రిల్ మొదటి వారానికైనా నీరు సరఫరా జరుగగలట్లు కనబడటంలేదు. ఈ వేసవిలోనైనా ఈ కొళాయిల నిర్మాణం జరగకపోతే ప్రజలు దుర్భర బాధలకు లోనవడమే గాక, వలసపోవడం కూడా జరుగుతుంది. కనుక అధికారులు ఈ ముఖ్య విషయాన్ని గుర్తించి, కొళాయిల నిర్మాణాన్ని ఏప్రిల్ మొదటివారం లోగా పూర్తి అయినట్లు ప్రభుత్వం వారు చూడాలని కోరుతున్నాము."

పి.సి.పి & కో. పెరిదేపి (నెల్లూరు జిల్లా)
వారి ప్రఖ్యాతి గాంచిన శాస్త్రీయ ఔషధములు

సిద్ధమకరధ్వజ	సరిపిట
అన్నివిధములగు శాసకాస సంబంధ వ్యాధులకు, నరముల బలహీనత, అశక్తతలకు పోగొట్టి కాంతి, తేజస్సు, శక్తికల్గించు రాజౌషధము 10 గ్రా. రు. 85—00	(మకరధ్వజ సహితము) వాజీకర ఔషధము. నరముల పటుత్వమును, పుష్టిని, కండర పటుత్వము కల్గించు ఉత్తమ టానిక్. 240 గ్రా. రు. 6—75.

నారసింహ లేహ్యము	రోజాపుష్ప లేహ్యము
సర్వ మేహములు, అత్యుష్ణము అశక్తత, పిత్తపుత్తులను పోగొట్టి, బలము, కాంతి, రక్తవృద్ధి, ధాతుపుష్టి శక్తి కల్గించును. డబ్బా 1 కి రు 5—25	అజీర్ణము, మలబద్ధము, సర్వవాయువులను పోగొట్టి కాలవిరేచనము పోషణ కల్గించును. జీర్ణశక్తిని వృద్ధి పొందించును. డబ్బా రు. 2—00

సువర్ణసూత్యావరం	గంధక రసాయనం
అన్నివిధములైన పైత్య వ్యాధులకు, అమ్లపైత్యము, వాంతులు, ఎక్కిళ్ళు, కడుపు తిరుగుట, గుండెదడ, దద్దుర్లు, గుండెలో మంట, పైత్య జ్వరములు, అరుచి, దాహము మొ. వ్యాధులపై పనిచేయును. 10 గ్రా. రు. 18—00	శాస్త్రీయముగా శుద్ధిపరచబడిన గంధకము చేర్చి తయారు చేయబడినది. అన్నివిధములగు అపరిశుభ్ర రక్త సంబంధ వ్యాధులకు, పొడలు, దురద, తీట మొ. అన్ని వ్యాధులమీద వాడతగినది. డబ్బా రు. 3—75. పైపూతలకు తామరతైలం డబ్బా 1.30

అన్ని రకముల దీర్ఘ వ్యాధులకు సలహాలు ఉచితము; పోస్టు ఖర్చులు ప్రత్యేకము; పెద్ద క్యాటలాగు ఉచితము; ఏజన్సీలకు వ్రాయండి.
65 సంవత్సరములుగా ముసేవయందున్నది

ప్రత్యేక తెలంగాణా నినాదం నిరాశోపహతుల ఆక్రందం

—శాసనసభలో టి. ఎస్. మూర్తి విశదీకరణ

హైదరాబాద్, మార్చి 9:

ప్రత్యేక తెలంగాణా నినాదం 'నిరాశాక్రందనం' పైనా, సర్వీసుల విషయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాలను గురించి లోగడ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినిపించుకున్న నాధుడు లేడని, నేటిఆందోళన నాడు ప్రభుత్వం ప్రదర్శించిన నిర్లక్ష్యపై ఖరి ఫలితమేనని, కొందరు ఉద్యోగులు తామేదో దేశంనుండి ఊడిపడ్డధోరణిలో దర్పాహంకారాలు ప్రకటిస్తూ బడాయిలు పోతుంటారని. సమైక్య జాబితా తయారీలో చాలా ఆలస్యం జరుగుతున్నదని డాక్టర్ టి.ఎస్. మూర్తి నేడు శాసనసభలో వక్కాణించారు.

శ్రీ టి. ఎస్. మూర్తి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "ముఖ్యమంత్రి లోగడ జరిగిన త... దిద్దుకొనడానికి నేడు సిద్ధంగా ఉన్నా, ప్రజలు ఆయన మాటను నమ్మే దశలో లేరు. ప్రజల మనసులు అసంతృప్తితో కుతకుతలాడిపోతున్నవి. 12ఏళ్ళుగా తప్పుదారిని నడచిన బండిని ఒక్కమారుగా దారిన పెట్టడం ఎట్లా సాధ్యమా అని తెలంగాణా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతా ఒకే భాష మాట్లాడువారైనా చిత్తవృత్తులలో స్వభావ ధర్మములలో వారి తేడా ఉన్నదను అభిప్రాయం ఒకటి లోతుగా నాటుకుపోయింది. ఈ అపోహను తొలగించి, నిజమైన 'తెలుగు వ్యక్తిత్వాన్ని' సర్వతోముఖంగా వికసింపచేయాలి. 15 రోజులుగా అల్లర్లు, అరాచకం తాండవించినా ఏ మంత్రి ప్రజల మధ్యకు వచ్చిన పాపానపోలేదు. అపమార్గం పట్టిన ఉద్యమాలవల్ల రాష్ట్రానికి యెంత నష్టం సంభవించిందీ ప్రజలవద్దకు వెళ్ళి, ముఖాముఖి వారికి నచ్చచెప్పే ధైర్య స్థైర్యాలు యీ మంత్రులకు కరవైనవి. కాని యీ మంత్రులే పత్రికలలో సుదీర్ఘమైన ప్రకటనలను పరంపరగా విడుదల చేస్తూ వచ్చారు. ఈ విపరీత పరిస్థితికి వారే కారణం. వారంతా ఒక నాటకమాడుతున్నారు. ఈ దురంతాలకు కాంగ్రెసు పార్టీయే కారణమని అగ్ర కాంగ్రెసువాది ఒకరు నాతో అన్నారు.(ప్రతిపక్ష సభ్యుల కరతాళ ధ్వనులు.) నేటి పరిస్థితి చాలా హృదయవిదారకంగా ఉంది. ఆందోళన ఉద్యమ విత్తనాలు నిముషాలమీద మొలకెత్తి, అల్లుకున్నవంటే అవి పడ్డ భూమి మంచి పదునులో ఉండి ఉండాలి. ఒక పుష్కరంగా పేరుకుపోయిన అసంతృప్తి, నిరాశా నిస్పృహలు ఒక్కసారిగా అగ్నిపర్వతంవలె బ్రద్దలై వెలికివచ్చినవి. అధికార దాహ జాడ్య పీడితులైన కాంగ్రెసువాదులే యీ పరిణామాలకు బాధ్యులు. వారిలో కొందరు బుద్ధిమంతులు, పెద్దమనుష్యులు పగలు సమైక్యవాదమంత్రాన్ని జపిస్తూ, రాత్రులు ప్రత్యేక తెలంగాణా నినాద శంఖాన్ని పూరిస్తున్నారు.

"బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని కూలద్రోయడమే వారి లక్ష్యమైతే, చట్టసమ్మతమైన పద్ధతిలో వారు తమ లక్ష్యాన్ని సాధించవచ్చును.

కేవలం అసంతృప్తి వివాదాలతో క్రుంగిపోయిన వారుమాత్రమే ప్రత్యేక తెలంగాణా ఆందోళన సాగిస్తున్నారనుకోవడం పొరపాటని పరస్పరం అనుమానాలు అపోహలు తొలగించడానికి అవసరమని శ్రీ లక్ష్మీకాంతరావు విజ్ఞప్తి చేశారు.

సిగ్గుపడవలసిన సంఘటనలు

ఇటీవల జరిగిన సంఘటనలుచూసి ఆంధ్రులందరు సిగ్గుపడవలసి ఉన్నదని పరస్పర సహకారంబదులు, విద్వేషంతో వ్యవహరించడం వల్ల పరస్పర వినాశానికి దారితీయగలదని శ్రీ బుచ్చిరామయ్య హెచ్చరించారు. తెలంగాణా అభివృద్ధికి పెట్టుబడి అవసరమయినప్పుడు ఇతరప్రాంతాలవారు పరిశ్రమలస్థాపనకుముందుకువచ్చినప్పుడు అనుమాన దృక్పథంతో చూడరాదని కోరారు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ ప్రస్తుత ఆందోళన దౌర్భాగ్య సంఘటనలవల్ల రాష్ట్ర భవిష్యత్తుపై లేనిపోని అనుమానాలు కలిగిస్తున్నారని అన్నారు. తెలుగుప్రజలలో కొందరు అధికులు, కొందరు తక్కువవారన్న అభిప్రాయంతగదని, ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన బమ్మెరపోతన కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడు తెలంగాణాకు చెందిన మహనీయులని, అందుచేత తాముతక్కువ వారమనే అభిప్రాయం తెలంగాణావారికి ఉండరాదని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలో ప్రజలమధ్య భావసమైక్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలన్నిటిని తీసుకొన్నదని, ప్రజలలో కూడా ఇదే అభిప్రాయంకలదని, కాని రాజకీయ స్థాయిలో మాత్రం సమైక్యత సాధించలేదని అన్నారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలమధ్య విభేదాలు తొలగించడానికి రాష్ట్రానికి 'విశాలాంధ్ర' నామకరణంచేయడం మంచిదని శ్రీ చలపతిరావు సూచించారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూనిస్టు) తన ప్రసంగంలో రాష్ట్రాన్ని విడగొట్టడం ఎవరితరంకాదని స్పష్టంచేశారు. తెలంగాణాకు అన్యాయం జరగాలని ఆంధ్రప్రాంతంవారు ఎవరూ కోరడంలేదని, అసలు తెలంగాణావారికి జరిగిన అన్యాయాలు గురించి వారికి ఇటీవల వరకు తెలియదని అన్నారు.

తెలంగాణా ప్రజలలో వేర్పాటుధోరణి లేనప్పటికీ కొందరుస్వార్థపరులు ఆందోళన లేవదీశారని ఆరోపించారు.

అదనంగా ఉద్యోగాలు ఏర్పాటుచేసినప్పుడు తెలంగాణావారిని ఆంధ్రలోను, ఆంధ్రప్రాంతం వారిని తెలంగాణాలోను నియమించాలని సూచించారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇండి) ప్రసంగిస్తూ తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రులపై జరిగిన దౌర్జన్యాలను ప్రస్తావించి, విచారంవ్యక్తం చేశారు. తెలంగాణా విషయంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతిపక్షాలు చేసిన సూచనలను, విమర్శలను ప్రభుత్వం ఖాతరుచేయలేదని, ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానం దీనికికారణమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దు చేసి ఇటీవల జరిగిన సంఘటనలపై దర్యాప్తు సాగించాలని కోరారు. రాయలసీమ, విశాఖపట్టణాలలో శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయడం మంచిదన్నారు.

శ్రీ సి. చెంగయ్య (ఇండి) ప్రసంగంలో తెలంగాణా రక్షణలను బలపరుస్తూనే ఆంధ్ర ప్రాంతానికి కూడా ఇలాంటిరక్షణలు అవసరమని సూచించారు. తెలంగాణా ప్రాంతం ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ముఖ్యమంత్రి ఆ ప్రాంతాలలో పర్యటించాలని సూచనచేశారు. ...దత్తి చేసి పదలిపెట్టినట్లయితే... ఇలాగే హైదరా...

(మిగతా 5 వ పేజీలో)

(6 వ కాలం తరువాయి)

కూడా ఇచ్చాము. మిగులు నిధులను ప్రభుత్వం తెలంగాణా అభివృద్ధికి వినియోగిస్తుందని మరల స్పష్టంచేస్తున్నాను.

లచ్చన్న ప్రసంగం

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం పూర్తి కాగానే తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఇబ్బందులు, కల్లోలపరిస్థితికి ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితికి ప్రతిపక్షాలు కూడా కారణమని ముఖ్యమంత్రి ఆరోపించడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు.

'12 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. ఈ పరిస్థితికి మేమెలాబాధ్యులం అవుతాము అని లచ్చన్న ప్రశ్నించారు. రాష్ట్రం శాంతిభద్రతల రక్షణకై సైనిక సహాయాన్ని ప్రభుత్వం అర్థించవలసిరావడాన్నిబట్టి ప్రభుత్వం ఏపరిస్థితిలో ఉన్నదీతెలుసుకోవచ్చునని ఈ కల్లోలపరిస్థితికి అసలు మూలకారణాలు గురించి ముఖ్యమంత్రి తెలుసుకోవడం అవసరమని శ్రీ లచ్చన్న విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర పరిస్థితిపై శ్వేతపత్రాన్ని ప్రకటించి, మైనారిటీవర్గాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దు చేయుట పొరపాటనీ ప్రభుత్వంపై ఖరిని విశితంగా విమర్శించారు.

హైదరాబాద్‌లో జయప్రదంగా తెలంగాణా సదస్సు నిర్వహించు ప్రస్తావించి, దీనివల్ల రాగలపరిణామాలు ఎలాంటివో అర్థం కావడంలేదని అన్నారు. జనవరి 19 అఖిలపక్ష ఒప్పందంనుండి బయటపడడానికి తాను ప్రయత్నించడంలేదని ఆ ఒప్పందం ప్రజలను సంతృప్తి పరచడంలేదని మాత్రమే తాను స్పష్టంచేశానని శ్రీ లచ్చన్న వివరించారు.

కల్లోలపరిస్థితివల్ల తమ ఉద్యోగాలను వదలిపెట్టి పోయిన ఆంధ్ర ప్రాంతంవారి పట్ల సానుభూతి ప్రకటించి, వారువెళ్లిపోయిన రోజులకు జీతాలు ఇవ్వాలని సూచించారు.

దీనిపై ముఖ్యమంత్రి జోక్యంకలిగించుకొని, సర్వీస్‌లో లోపం ఉండదని వీరికి వేతనాలు ఉండగలవని హామీయిచ్చారు.

శ్రీ లచ్చన్న ప్రసంగంలో ప్రస్తావించి ఉన్నందున శ్రీ చొక్కారావు ప్రసంగించడానికి స్పీకర్ అనుమతించారు.

శ్రీ చొక్కారావు ప్రసంగిస్తూ శాసన సభ్యులు అందరు రాష్ట్రానికి చెందినవారని ప్రత్యేక తెలంగాణాను ఎవరుకోరడంలేదని స్పష్టంచేశారు.

తెలంగాణాపై శీతకన్ను

హైదరాబాద్, మార్చి 9:నిజాం సాగర్ ప్రస్తావన వచ్చినపుడు తెలంగాణా విద్యార్థులు పలువురు ఉద్రిక్తులు కావడానికిగల కారణాలను శనివారంనాడు జరిగిన 'ప్రత్యేక తెలంగాణా' కన్వెన్షన్‌లో ఉస్మానియా విశ్వ విద్యాలయ ఫిజిక్సు శాఖాధిపతి శ్రీ రావాడ సత్యనారాయణ చేసిన ప్రసంగంవల్ల తెలుసుకొనవచ్చును.

శ్రీ రావాడ సత్యనారాయణతమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "దాదాపు ప్రస్తుతం నాగార్జునసాగర్ డాం ఉన్న ప్రాంతంలోనే డాం కట్టడానికి నిజాం ప్రభువు 1920 లోనే ఒక బృహత్తర పథకం ముసాయిదారూపొందించారు. తెలంగాణాలోని నల్గొండ జిల్లా పరిసర ప్రాంతాలలోని మెట్ట భూములకు సేద్యపు నీటి పారుదల సౌకర్యాలను కల్పించడమే నిజాం తయారు చేసిన 'డాం' పథకం ప్రధాన లక్ష్యం. 10 కోట్ల రూపాయల ఖర్చుచేసి, రెండు, మూడుకొండలను తొలిస్తేగాని యీ 'డాం' నిర్మాణం సాధ్యం కాదని అప్పటి నిజాం ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు అభిప్రాయ పడ్డారు. ఖర్చు ఎక్కువైనా విస్తారమైన భూభాగాన్ని సస్యశ్యామలం చేస్తుంది.కనుక 'డాం'ను నిర్మించడం అవసరమేనని కూడ ఆయనసలహాయిచ్చారు కాని కొన్ని కారణాలవల్ల అప్పట్లో ఆ పథకం అమలుకాలేదు.

"పోలీసు చర్య జరిగిన తరువాత యీ పథకాన్ని పునరుద్ధరించి, దానిని అమలు చేయాలను ఆలోచనకూడ వచ్చింది. కాని యింతలోనే విశాలాంధ్ర అవతరించడం,తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం జరిగింది. ఆ తరువాత మూల పథకం సొమ్ము రూపాయలు లేకుండా మార్చి బడినది. ప్రధానంగా ఆంధ్రప్రాంతాలైన 'గుంటూరు' వగైరా జిల్లాల ఉపయోగం నిమిత్తం కొత్త నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించబడినది. మూల పథకంలోని యీమార్పువల్ల తెలంగాణాకు పంపినసీరు—లక్ష్యం కాకుండా పోయింది. తెలంగాణాప్రాంతముల అసలు ఆక్షేపణయిది. నేను యిందుకు సంబంధించిన వివరాలను ఒక ఇంజనీరు నుండి సేకరించాను.

గ్రహబలం

11-3-69 మంగళవారం

ఫల్గుణబహుళ అష్టమి మంచిదికాదు. రాజవాయోగం మంచిదికాదు. సిద్ధినామ యోగం మంచిది. జ్యేష్ఠ, సర్వకార్యములు—ప్రయాణములు విడుచుట మంచిది.—

మేషం: వృత్తి ఉద్యోగాలలో శత్రుబాధ. నిలకడలేని పనులు, వ్యర్థ ప్రసంగాలు — కాలక్షేపాలు. ప్రయాణములు చేయుట మంచిదికాదు. కృత్తికవారు మెలకువతో వ్యవహరించుట శ్రేయస్కరం.

వృషభం: పట్టుదలతో పనులు సాధిస్తారు. ఆకస్మిక ఆదాయం కలసిరావచ్చు. వృత్తి ఉద్యోగాలలో గౌరవం. విష్ణు సందర్శనం, ధ్యానం, జ్ఞాన జిజ్ఞాస.

మిథునం: మీకు — కుటుంబంలోని వారికి ఆరోగ్యలోపం వుండవచ్చును. కాని ఆర్థికంగా లోపంరాదు. వృత్తి ఉద్యమాలు పెరుగుతాయి. యత్నకార్యాలు అనుకూలిస్తాయి. వ్యవహారజయం. ఋణవిముక్తి.

కర్కాటకం: వృత్తి వ్యాపారములలో నిలకడలేనిస్థితి. భావ ఆకాశవీధిలో ప్రయాణం. విజ్ఞాన విద్యాసంబంధ గోష్ఠి, కృషి. కళత్ర ఆరోగ్యలోపం. అయినా బాధలేదు.

సింహం: ధనసంబంధమయిన చికాకు వ్యాపార వృత్తులలో ఎగుడు దిగుడు పరిస్థితులు. ఆదాయమును మించిన ఖర్చులు. ప్రయాణ సూచన.

కన్య: వృత్తి ఉద్యోగ వ్యాపారములందు అనుకూలత. వేదాంతశ్రవణం. మహాపురుష దర్శనం, దైవధ్యానం. ప్రయత్న సాఫల్యం. పరాక్రమ ప్రవృత్తి. బంధుమిత్ర సమాగమం — సభాగౌరవం.

తుల: స్థిరాస్తి విక్రయించు ఆలోచనలు లాభపాటిగానే వుంటాయి. విద్యా విజ్ఞాన గోష్ఠి, ఇంటియందు బంధువుల ఆగమనం. వృత్తి ఉద్యమాలలో గౌరవం ఆర్థికలోపం ఏమీ బాధించదు.

వృశ్చికం: ఆరోగ్యమునకై ఔషధ సేవ ఖర్చు. వృత్తి వ్యాపారమూలక లాభం.అదృష్టం ధైర్య సాహసాలతో చేసిన పనులు కలసివస్తాయి.

ధనుస్సు: త్రిప్పట, శ్రమ. అకాలభోజనం అనుభవించవచ్చు. అయితే వృత్తిలో ఆదాయము, మాటల నేర్పుతో యత్నకార్యానుకూలత, మృష్టాన్న భక్షణం.

మకరం: వ్యర్థంగా ఆలోచించకండి. శాస్త్రజ్ఞులకు నూతన విషయ పరిజ్ఞానం. శాస్త్రచర్చ. గోష్ఠి. సభా గౌరవం. వృత్తి ఉద్యోగమూలక అదృష్టం.

కుంభం: వృత్తి ఉద్యోగాలలో ఆవేశం పనికిరాదు. తెలివి తేటలు సమయానికి ఉపయోగపడకపోవచ్చును. ఉన్నదానిలో తృప్తిపడటం మంచిది.

మీనం: స్థిరం చరాస్తుల ఆదాయం కళత్ర మూలక అదృష్ట సూచన: మనోవేదన శిరోబాధలంగం గరిమేడలవలన ప్రయాణం లేదు. ఇచ్చున మంచిది.



సంగ్రహ ప్రకటనలు

స్మారకార్థము

లేటు ఎల్. శ్రీరాంసింగ్ సి. టి. ఓ. (రిటైర్డు) జననము 23—12—1913 మరణం 2—3—1969. ఆయన ఆత్మకు శాంతికలుగుగాక.

ప్రకటించినది
భార్య,కుమారులు, కుమార్తెలు, బంధువులు.

EDUCATIONAL

నెలకు రు 250 నుండి 350 గల ఉద్యోగములు చేయుటకు, ట్రెయినింగ్ ఇవ్వబడును. వివరములకు రు1 ఎం.ఓ.చేయుము. స్కాలర్‌షిప్పులు కలవు.

Central Telegraph & Telephone Training College. (Recognised)
Arundalpet 9th Line GUNTUR-2.

కావలెను

అర్టు సిల్కు చీరలు, టెరిలిన్ షర్టు, పాంట్ పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— మీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి వివరములకు వ్రాయండి.

ARVIND AGENCIES (APV-44), P.O. Box 1468, Delhi-6.

100% టెరిలిన్ షర్టు పీసులు, సూటు పీసులు, చీరలకు కమీషన్ లేదా నెలకు రు 225 నుండి రు.495 జీతంమీద ఏజంట్లు కావలెను.

షరతులకు పుల్ సైజు పాదపుశాంపిలుకు వ్రాయండి.

SHAKTI AGENCIES (APV). Qutab Road, Delhi-6.

చిట్ టెండరు నోటీసు

పంచాయతీ సమితి, తెనాలి

ఆర్.సి.నం.1380/68.బి. 5.3.1969

ఈ క్రింద తెలిపినపనులకు సీల్డు టెండర్లు తెనాలి, బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసర్ వారిచే, రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 24.3.1969 సాయంత్రము గం. 4—00ల వరకు పొందబడి అదే రోజు సాయంత్రం గం. 4—30 లకు తెరువబడును. టెండరు షెడ్యూలు ది. 20—3—69 నుండి 22.3.69 వరకు పంచాయతీ సమితి పనిచేయు వేళ యందు వాని ఖరీదుగల ట్రెజరీ చలానా దాఖలు చేసి పొందవచ్చును.

1) పనిపేరు:— పెదగాదెలవర్రులోని పంచాయతీ సమితి ఎలిమెంటరీ స్కూలుకు స్పెషల్ రిపేర్లు.
2) టెండరుషెడ్యూలు ఖరీదు: రు5—00 సేల్సుటాక్సు:— రు 0—15
3) ఎర్నెస్టు మనిడిపాజిట్: రు 100 —
4) పనిపూర్తి కావలసినకాలం:3మాసములు.

(సం) పి.ఆర్. సోషాల్.
బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు, తెనాలి.

కొలకలూరు గ్రామ పంచాయతీ

తెనాలి తాలూకా కొలకలూరు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ క్రింద తెలిపిన మొత్తముంగుడు పనులకుగాను ది 20.3.69 సాయంత్రము (వాట) 4—00గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు ఆరుమకొబడి హాజరైతున్న టెండరుదార్ల సమక్షమున 4—30గం. లకు తెరువ బడును. వివరములు ఆఫీసుపనిచేయు కాలములో తెలిసికోనవచ్చును.

1 కొలకలూరు పంచాయతీ ఏరియాలో మెటలు; గ్రావెలు వగైరా పనులు చేయుట.

పనుల విలువ రు 17600—
చెల్లించవలసిన డిపాజిట్టు రు 880—

(సం) యం. ఆదినారాయణ
కార్యనిర్వాహకోద్యోగి

ప్రకటన

1965 సం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము యొక్క 83 మరియు 351 సెక్షను అనుసరించి.

తాత్కాలికముగా నమస్తమైన వారికి తెలియజేయునదేమనగా నర్సరావుపేట మునిసిపల్ ఏరియాలోని, వ్యవసాయ భూములపై విధించబడుచున్న ఆస్తిపన్నుల రేటును, వర్తతిని సవరణ చేయుచూ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల ఆక్టు 85(4) క్రింద ఈ దిగువ నుదహరించిన పద్ధతిని మరియు రేట్లు ప్రకారము ది. 1.4.1969వ తేదీ నుండి సదరు వ్యవసాయ భూములపై పన్నులు విధించుటకు, ది. 10.2 1969వ తేదీగల నెం. 443రు.గల నర్సరావుపేట మునిసిపల్ కౌన్సిల్ తీర్మానములో నిర్ణయించబడినది. కావున సదరు నిర్ణయమునకు ఆక్షేపణలు ఈ ప్రకటనకు ది. 30.3.69వ తేదీ లోపున నర్సరావుపేట మునిసిపల్ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ గారికి దాఖలు చేసిన, సదరు విషయము పునః విచారణ చేసి సదరు నిర్ణయము ఖాయపరచబడును.

వ్యవసాయ భూములపై గవర్నమెంటు వారు విధించు సంవత్సర లాండు రివిన్యూ పన్ను మొత్తంలో 25% సదరు వ్యవసాయ భూమిపై సంవత్సర మునిసిపల్ ఆస్తిపన్ను విధించబడును.

విద్యాపన్ను:— సాధారణ పన్నులో నూటికి 19½, పా. వ. విధించబడును.

లైబ్రరీ సెస్సు:—సాధారణ పన్నుపై ప్రతి ఒక్క పూర్తి రూపాయికి 4 పైసలు చొ.న విధించబడును.

(సం) ఇ. రామచంద్రన్,
సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్.
నర్సరావుపేట.

ప్రకటన

స్త్రీ తీరిక వేళలతో రు. 1000 సంపాదించడానికి దివ్యమైన తరుణము. వెంటనే ఫ్రీ శాంపిల్సుకు వ్రాయండి.

Angoora Shawls P.B. No. 80 Ludhiana.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered Previous years questions/answers and summaries also available for above tests Prospectus free

Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

వేలము నోటీసు

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా కొలచనకోట గ్రామమునందు ది24.3.69 ఉ. 11—00గం. మంచి స్థితిలో నున్నక్లెయిన్. ఖరీదును 12/14. ఖ,హెచ్. పి.756 ఆర్. పి. ఎమ్ ఇ. నెం. 267 బహిరంగవేలం నందు విక్రయించబడును. పాటలో పాల్గొనుటకు చెల్లించవలసిన ధరావతు రూ—500— వివరములు సదరు గ్రామ పంచాయతీనుండి తెలుసు కొన వచ్చును.

(సం) ఘంటా పున్నయ్య,
సర్పంచ్, కొలచనకోట.

పెదపాలెం పంచాయతీ

దొప్పట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

1) ఎస్. నెం.222/2 లోని పాడు బడిన శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు,సామాను, స్థలము కాక
2) ఎస్.నెం. 220/2 లో యం. 0—4 సెంట్ల విస్తీర్ణములోగల ఒంగ్రదుమట్టి గుట్ట పంచాయతీ ఆఫీసువద్ద 20.3.69 ఉదయం 10గంటల వేలం వేయబడును.

టెండరు:—

1. ఎస్. నెం. 222/2లో రీడింగ్ రూము నిర్మాణము ఎస్టిమేటు రు 14700— డిపాజిట్టు రు 750— టెండరు ఆఖరు తేదీ 20—3—69సాయంకాలము 5 గంటల వరకు.

సర్పంచ్.

ప్రకటనలు

ప్రీ లఘు మాత్రము

ఉచిత భోజన వసతులతో ఆంధ్రమెట్రిక్ 69 నుండి 71 సం. వరకు చెప్పబడును. ఈ స్కూలు 8—8—59 నుండి నడుస్తూ యున్నది. అర్హతలు:

ఇందు ప్రవేశించి చదవదలచినవారు 66 సంవత్సరములోగాని అంతక్రితముగాని చదువు మానివేసినవారుగా ఆయుండవలెను. సెకండు ఫారంపాస్సై థర్డుఫారం తప్పినా హైస్కూలు ఫారం తప్పినా పాసైనా ఇందుచేరవచ్చును. 18 సంవత్సరములు నిండి 35 సంవత్సరములలోపువారినిమాత్రమే చేర్చుకొనబడుదురు.

నిబంధనలు:

మా స్కూలునందు ప్రవేశించువారు ముందు రు. 50 — లు అడ్వాన్సు కట్టవలెను.
2 సరి. చదివి పరీక్షలు వ్రాసి వారి వారి ఇంటికి వెళ్ళునప్పుడు అడ్వాన్సు డబ్బు తిరిగి ఇవ్వబడును. 15—4—69 వరకు అప్లికేషనులు తీసికోనబడును.తరువాత ఇంటర్వ్యూకి పిలిచెదరు.సారితఖర్చులవిూద రావలెను. వచ్చునప్పుడు చదివిన సర్టిఫికేటు ఏజ్ సర్టిఫికేటు తీసుకుని రావలెను.

ఇట్లు,
మోదుకూరు, కె. పున్నమ్మ,
మోదుకూరు: తెనాలితాలూకా: సెక్రటరీ.
గుంటూరు జిల్లా, మహిళా సమాజము.

ఇండ్లు, ఇండ్లస్థలముల అలాటుమెంటు

దిగువ వాటిని అలాటు చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

(ఏ) తక్కువ ఆదాయం గలవారికి ఇండ్లు 20—3—69 నుండి 3—4—69 వరకు దరఖాస్తులు తీసుకొను కడపటి తేదీ — 14—4—69.
(బి) మధ్యరకం,తక్కువ ఆదాయం గలవారికి ఇండ్ల స్థలములు, సీతమ్మధార, లాసన్స్‌బే లేఅవుట్సులో 24—3—69 నుండి 19—4—69వరకు. దరఖాస్తులు తీసుకొను కడపటి తేదీ 28—4—69.

ఇదివరకే దరఖాస్తులు పంపినవారు తమ దరఖాస్తులను రెన్యూ చేయవలెను.

దరఖాస్తు ఫారములు,ప్రాస్పెక్టను వగైరా ఇండ్లకు, ఇండ్ల స్థలములకు వరుసగా రు. 5 — రు, 3—50 చెల్లించి దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

(సం) జి. రంగారెడ్డి.
చేర్మన్,
టౌన్ ప్లానింగ్ ట్రస్టు, విశాఖపట్నం.

టెండరు

కర్నూలు మునిసిపాలిటీ

మునిసిపల్ కాన్సర్వెన్సీ బరడ్లకు నెలసరి అద్దె పద్ధతిమీద 1969—70 సం. కు 10 ఎడ్లలను సప్లయి చేయుడానికి సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 24.3.69 సా 4 గం. వరకు కర్నూలు మునిసిపల్ ఆఫీసులో కోరడమైనది. టెండరు అదే రోజున హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడుగును. టెండరు ఫారములు, షరతులు ఒక్కొక్క దానికి రు. 2—04 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, కర్నూలులోని మునిసిపల్ హెల్తు ఆఫీసునుంచి పొందవచ్చును. నిర్ణీత గడువు దాటి చేరిన టెండర్లు పరిశీలించడం జరగదు.

(సం.) శంకర్‌రావు దేశాయ్,
కమీషనర్.

ప్రకటన

శ్రీ మదానందతీర్థ ట్రావెల్, గుంటకల్(ఏ.పి)

వారియొక్క వార్షిక కేదార, బదరీ, కాశ్మీరుతో సహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర తేదీ 1—4—69న బయలు దేరును. రెండు పూటల భోజనముతో ఒకటికెట్టు 550రూపాయలు.వివరములకు: డాక్టర్ ఎల్. వి. శాస్త్రి, తిమ్మనచర్ల పోస్టు, గుంటకల్ (ఏ.పి.).

నోటీసు

శ్రీశైలం దేవస్థానమునకు సంబంధించబడిన(1) ఒక ఎంబాసిడరు కారు ఏ.పి. క్యూ 1909 నెంబరు గలది 1962 వ సం. మోడలు డిప్పి, (2) బెంజి బస్సు ఏ. పి. క్యు 316 నెంబరు గలది 1958 సం. మోడలు గలది 45 సీట్లు గలదిన్ని, (3) బెంజి బస్సు ఏ. పి. క్యు 1047 నెంబరు గలదిన్ని 1959 సం. మోడలు గల ది 45 సీట్లు గలదిన్ని, 22—3—69 తేదీ సాయంత్రము 3 గం. బహిరంగ వేలములో అమ్మబడును. పాటలో పాల్గొన దలచినవారు ప్రతి యొక్క బండికి 1,000 రూ. ధరావత్తు ముందుగా చెల్లించి, కారు, బస్సులను వున్నవి వున్నట్లుగా చూచుకొని పాడుకొన వలయును. పాట దేవాదాయ కమీషనరు (హైదరాబాదు) వారి ఆమోదపు ఉత్తరువులకు లోబడి జరుపబడును. పాటను ఎట్టి కారణములు తెలుపకయే ఏ పరిస్థితిలో గాని నిలిపి వేయుటకు దేవస్థానము వారు అధికారము కలిగి యుండురు. కారు, బస్సులను చూచుకొనగోరువారు ది. 10—3—69 తేది 22—3—69 తేదీలలో చూచుకొనవచ్చును. వివరములు ఆఫీసు నుండి తెలుసుకొనగలరు.

కార్యనిర్వాహణాధికారి,
శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం,
వయా : మార్కాపురం.

టెండరు నోటీసు

కపులూరు గ్రామ పంచాయతీ

ఓజియావాడ తాలూకా కపులూరు గ్రామ పంచాయతీ యేరియాలో యీ దిగువ నుదహరించిన పనులు నిర్వహించుటకు గాను ది 17—3—69న ఉదయము9 గంటలకు పంచాయతీ కార్యాలయము వద్ద సర్పంచ్ గారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు పుదయము10—00గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు పరిశీలించబడును. టెండరు దారు ఎస్టిమేటు మొత్తములో 5%—డిపాజిట్టు చెల్లించవలెయును. అట్లు చెల్లించిన టెండర్లు మాత్రమే తీసుకొనబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

1 హరిజనవాడ మాదిగల బావికి ప్లాటు ఫారం పనిని నిర్వహించుట
ఎస్టిమేటు మొత్తము రూ 1500—
చెల్లించవలసిన డిపాజిటు రూ 75—
2 హరిజనవాడ మాలల బావికి ప్లాటు ఫారం పనిని నిర్వహించుట
ఎస్టిమేటు మొత్తము రూ 1300—
చెల్లించవలసిన డిపాజిటు రూ 65—
3 ముస్లింల బావికి ప్లాటు ఫారం పనినీ నిర్వహించుట
ఎస్టిమేటు మొత్తము రూ 1100—
చెల్లించవలసిన డిపాజిటు రూ 55—
4 ఆర్ఎస్ నెం. 453 గల పోరంబోకు స్థలములో మంచినీటి బావి త్రవ్వించుట
ఎస్టిమేటుమొత్తము రూ 3250—
చెల్లించవలసిన డిపాజిటు రూ 165—
5 కొండా సుబ్బారావు యింటి వద్ద నుండి చావలి షరీఫ్ యింటివరకు స్ట్రేయిన్లు—మంచినీళ్ల బావికు వెళ్లే రోడ్డులో గల కల్వర్టు రిపేరు చేయుట— పూడిపోయిన తూములు (ఆర్.సి.సి.) తీసి మరల వాటినే బిగించుట.
ఎస్టిమేటు మొత్తము రూ 250—
చెల్లించవలసిన డిపాజిటు రూ 15—

(సం) గుదే తిరుపతిరావు,
సర్పంచ్,

టెండరు నోటీసు

శ్రీ రామా ఫైనాన్స్ కార్పొరేషన్. బొబ్బిలి.

ఏ.పి.వి. 5254 రిజిస్ట్రేషన్ నెంబరు కలిగిన 65 మోడల్ బెడ్‌ఫోర్డు లారి కొనుటకు గాను సీలువేసిన టెండర్లు యిందుమూలముగా కోరడమైనది. టెండర్లు 12.3.69 తేది మధ్యాహ్నం 12 గం. వరకు అంగీకరించబడును. అదేసమయమునే సాయంత్రం 4 గం.లకు తెరువబడును. టెండరుతోపాటు దరఖాస్తుదారు రు 500 — ఆయుదువందల రూపాయలు నగదు రూపముగాగాని, డ్రాఫ్టు రూపముగాగాని, పేఆర్డరు రూపముగాగాని మా విశాఖపట్నం ఆఫీసులో అందేలాగున టెండరు డిపాజిట్ జతపరచవలెను. టెండరు ఖాయపడిన యెడల సదరు టెండరు దారుకు టెలిగ్రాం ద్వారా తెలియజేయబడును. ఆలాగు తెలియపరచిన వారము దినములులోగా పూర్తి పైకము టెండరు డిపాజిటు ఆయుదువందల రూపాయలు మినహాయించి అందజేయవలయును. అలాగు జరుగని పక్షమున టెండరు డిపాజిటు పైకము కోల్పోవుదురు. తే 12.3.69ది ముందు యే తేదీ నైనను కార్పొరేషన్ మేనేజింగు పార్టనరు వారికి టెండరు, ఖాయపరచుటకుగాని అంగీకరించుటకు గాని యేకారణముచేనైనా తిరస్కరించుటకుగాని సర్వహక్కులు గలవు. లారీ మా విశాఖపట్నం ఆఫీసు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును.

విశాఖపట్నం—4
విజ్ఞాపనల 43.521 మేనేజింగ్ పార్టనరు

ఏప్రిల్ 12 వ తేదీన భద్రాచలం డివిజన్ బంద్

భద్రాచలం, మార్చి 9 : మార్చి 30 వ తేదీలోగా భద్రాచలం డివిజన్ ప్రజలకు తెలంగాణాతో సమాన ప్రతిపత్తిని కల్పించవలసిందని, అట్లు జరగనియెడల ఏప్రిల్ 12వ తేదీన భద్రాచలం డివిజన్ బంద్ ఉద్యమం జరగగలదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ యిచుటకు 60 మైళ్ళ దూరంలో వెంకటాపురంలో నిన్న సాయంత్రం రాజా మధుసీటీరాం భూపతిదేవ్ జమీందార్ భవనంలో సమావేశమైన భద్రాచలం డివిజనల్ పీపుల్సు ఆందోళన కార్యాచరణ సమితి తీర్మానించింది.

తెలంగాణా ప్రజా ప్రతినిధుల వెల్లడను బహిష్కరించడానికి, ప్రభుత్వ ప్రతినిధు లెల్లరను, మంత్రులను కాని, అధికారులను కాని ఆహ్వానించి, లేక వారిని అనుగమించి, లేక వారికి ఆతిథ్యమిచ్చు వ్యక్తుల వెల్లడనా వెలివేయడానికి, శరవంత్రములద్వారా వారిని విధికెక్కించడానికీ, యీ సందర్భంగా ఉద్యమించి కాగల ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి కూడ కార్యాచరణ సంఘం తీర్మానించుకున్నది.

శ్రీరామనవమి రోజున భద్రాచలంలో పూర్తి హర్తాల్‌ను జరపవలెనను సూచనను వీరు త్రోసిపుచ్చారు. శ్రీరామచంద్ర ప్రభుదర్శనార్థంవచ్చు యాత్రికులకుయిబ్బంది పెట్టడం హింసించడం చాల పాపమని వారు అభిప్రాయపడ్డారు. రానున్నపదవారుమి ఎన్నిక బహిష్కరించడం, స్థానిక శాసనసభ్యులచే రాజీనామా యిప్పించడం వంటి సూచనలను కూడ వీరు త్రోసిపుచ్చారు. తమ కోర్కెలు ఆమోదించబడువరకు ఏప్రిల్ 20 వ తేదీనుండి ఒక వ్యక్తి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొనడాన్ని కూడ వీరు బలపరిచారు.

"గత పదేళ్ళుగా తమకు జరిగిన ఆర్థిక నష్టాన్ని తూడదీసుకొను నిమిత్తం తమ ప్రాంతానికి ప్రత్యేక విధులను ఏర్పాటు చేయవలెననికూడ వీరు కోరారు.

కార్యాచరణ సంఘంవారు శాసనసభ్యురాలు శ్రీమతి వాణీరమణరావు అధ్యక్షత క్రింద ఒక సాధ్య సభను ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి డాక్టర్ రాజబాబు ఉపాధ్యక్షుడుగానూ, కోశాధికారిగా వ్యవహరిస్తారు. శ్రీ కె. చౌదరి, శ్రీ పి. రామమోహనరావుగార్లు కార్యదర్శులు. మరొక 9 మంది సభ్యులు. రాజా రామభూపతిదేవ్ జమీందార్ ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

సర్వేను పరిస్థితులను, సాంకేతిక సమస్యలను పరిశీలించు నిమిత్తం మరి రెండు ఉపసంఘాలు ఏర్పాటు చేయబడినవి. కార్యాచరణ సంఘ సభ్యుల ప్రతినిధివర్గం 17 మంది ప్రముఖ తూర్పాములతో కలిసి మార్చి 16 వ తేదీలోపుగా ముఖ్యమంత్రిని, ప్రాంతీయ సంఘ అధ్యక్షుని కలుసుకుంటారు.

20 మంది హిమ సమాధి

టెహరాన్, మార్చి 9 : టెహరాన్‌కు ఉత్తరానగల కాందోవర్ కనుమలో 700 అడుగులలోతైన లోయలో హిమవాలు కల ఉరవడికి ఒక కారు, నాలుగు ట్రక్కులు పడి పోగా, 20 మంది మరణించినట్లు ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. మంచు పెళ్ళలతో పూడుకునిపోయిన నలుగురిని సహాయక బృందాలు వెలికి తీయగలిగారు. వీరితో ఒకరు మరణించారు. కాందోవన్ సొరంగంతో ఇరువైపులా మార్గం లేకుండా మంచు గడ్డలు విరిగిపడి మూసివేశాయి. కార్లలో ఉన్న 80 మందిలోపలే చిక్కుకుని పోయారు. సొరంగం ద్వారంలో మూసుకొనిపోయిన మంచుగడ్డలను నాలుగు గంటలు త్రవ్విన తరువాత సహాయ బృందాలు లోపలికి త్రోవచేసుకొగలిగారు.

పుదుచ్చేరిలో పోలింగ్

పుదుచ్చేరి, మార్చి 9:పుదుచ్చేరిలో మధ్యంతర ఎన్నికలకు పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమయింది.మొత్తం 2. 29 లక్షలమంది వోటర్లలో, సాయంత్రానికి 70శాతం మంది వోటు వేశారు.

పుదుచ్చేరి పట్టణంలో ఉదయంవేళపోలింగ్ మందకొడిగానున్నా, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం చురుకుగాసాగింది. పురుషుల కంటె స్త్రీలు అధికసంఖ్యలో వచ్చి వోటు వేశారు. వందలాది స్త్రీలు బిడ్డలను చంకనెత్తుకొని క్యూలలో వేచినిలబడ్డారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రెండు పోలింగ్ కేంద్రాలవద్ద మారుపేర్లు చెప్పి దొంగవోట్లు వేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఇంతకు తప్పించి, అవాంఛనీయమైన సంఘటనలేవీ జరుగలేదు.

ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సేన్ వర్మ నేటి ఉదయం వివిధ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి చూశారు.

నెల్లూరు, మార్చి 9 : ఇచటకు 5 మైళ్ళ దూరంలోగల దొమదముడుగు గ్రామంలో కార్మికులకు, రైతులకు మధ్య జరిగిన సంఘర్షణలో యిరువురు మరణించారు. మరొక 21 మందికి గాయాలు తగిలినవి.

స్వార్థపరుల దుష్ప్రచారాలకు విద్యార్థులు మోసపోరాదు

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఉద్బోధ

కరీంనగర్, మార్చి 9 : స్వార్థపరులు చేసిన నిరాధారమైన విష ప్రచారానికి బలియై స్థానిక విద్యార్థులు అపమార్గం పట్టారని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆంధ్రప్రదేశ ప్రతినిధికి తెలియచేశారు.

శ్రీ నరసింగరావు యింకా యిలా అన్నారు: "తెలంగాణా రక్షణలను తప్పక అమలు జరిపి తీరగలమని ప్రభుత్వం హామీ యిచ్చిన తరువాత కూడ, ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని కొనసాగించడంలో అర్థంలేదు. అసలు యింకెట్టి ఉద్యమాన్ని నడపవలసిన అవసరమే లేదు. విద్యార్థులు తమ దృష్టిని చదువుమీద మాత్రమే కేంద్రీకరించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలు అపమార్గం పట్టకుండా తగు హితశిక్షణ నివ్వాలి. సంఘ విద్రోహశక్తుల విషప్రచారానికి; పిల్లలుబలికాకుండా పెద్దలు జాగ్రత వహించాలి. మార్చి 15 వ తేదీలోపుగా తెలంగాణా రక్షణలను అమలు జరపకపోతే తెలంగాణా మంత్రులు రాజీనామా యిస్తారని 54మంది తెలంగాణాశాసనసభ్యులు ప్రభుత్వానికిచ్చిన శ్రీముఖం కేవలం నిరాధారం. అనధికార పూర్వకమైన బెదరింపు పది.

పెక్కుమంది శాసనసభ్యులు ఆ ప్రకటనను ఖండించారు. అట్టి ప్రకటన చేయవలసిందిగా ఏ శాసనసభ్యునకు అధికార మివ్వలేదు."

జ్ఞానానందం హత్య కేసులో ఇద్దరికి యావజ్జీవ శిక్ష

ఏలూరు, మార్చి 9: తలారి జ్ఞానానందం హత్యకు సంబంధించిన కొట్ల ముప్పురు హత్య కేసులో ముద్దాయిలు కర్రిజోజి అనే జోగయ్య, కర్రి చిన్నప్ప లిద్దరికీ యావజ్జీవ శిక్ష, మరో నలుగురికి మూడేసి ఏళ్ల కఠినశిక్ష విధిస్తూ పశ్చిమ గోదావరిజిల్లా అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీమిర్జా కాశింబేగ్‌తీర్పుచెప్పారు.

జంట హత్యల కేసులో ఆరు సంవత్సరాలు శిక్ష విధింపబడిన, మరణించిన తలారి జ్ఞానానందాన్ని బెయిలుపై విడుదల చేయగా,అతని ప్రత్యర్థి వర్గానికి చెందిన ముద్దాయిలు అతను ఇంటికి చేరగానే దాడిజరిపి కర్రలతో కొట్టి చంపారని ప్రాసెక్యూషన్ కేసులో పేర్కొనబడింది.

ప్రాసెక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ శ్రీ డి. శివకుమార శాస్త్రి ముద్దాయిల తరపున శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం వాదించారు. (మ. వి.)

నిజామాబాద్ జిల్లాలో పాక్షికంగా 'బంద్'

నిజామాబాద్, మార్చి 9: ఆర్మూర్, బన్సువాడలలో తెలంగాణా "బంద్" పూర్తిగా జరిగింది. బోధన్, కామారెడ్డిలలో పాక్షికంగా జరిగింది. నిజామాబాద్‌లో కూడా పాక్షికంగా బంద్ జరిగింది. (మ. వి)

డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, హుజూర్ డివిజన్, హుజూర్.

నోటిఫికేషన్

ఇందుమూలముగ ప్రజలకు తెలియపరచునదేమనగా, ఈడివిజను క్రింద దిగువ చూపిన వివిధ డిపోలలోని వివిధ రకముల కలప ఈ యీ మొత్తములలో బహిరంగ వేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుచేగాని, ఆయనవల్ల అధికారము పొందిన ఏయితర ఆఫీసరుచేగాని అమ్మకం జరుగును.

షెడ్యూలు

వ. నెం.	డిపో ప్రదేశం	అమ్మకం తేదీ వేళ	అమ్మకమునకు లభించు పరిమాణము
1.	2	3	4
1. గవర్నమెంటు టింబరుడిపో, హుజూర్	20—3—69 నుండి 23—3—69 (నాన్ షిప్‌మెంట్) ఉ. 10 గం. నుంచి సా. 5 గం. ప్రతి రోజు	టేకు : 200 ఎం 3 " 10 ఎం 3 టేకు 1000 " మాతి 350 " నంది 250 " హొన్నె 15 " అడవి కొయ్య 100 " టేకు స్తంభములు 70	
2. గవర్నమెంట్ టింబరు డిపో, కలిజెట్టు	24—3—69 నుంచి 27—3—69	టేకు 100 ఎం 3 టేకు 300 ఎం 3 హొన్నె 300 ఎం 3 మాతి 100 ఎం 3 నంది 100 ఎం 3 అడవి కొయ్య 100 ఎం 3	
3. పతిగోడె టింబరు డిపో (తిరుమాలి రేంజి)	28—3—69	అన్నిరకముల కలప 150 ఎం 3	
4. కొలంగెరె టింబర్‌డిపో (కలిహాల్ రేంజి)	31—3—69	అన్నిరకముల కలప 150 ఎం 3	
5. మురికోలి సామిల్స్ డిపో(మురికోలి)	1—4—69	కలపం పట్టిన అన్ని రకముల పైఅలు వేస్టు 250 లాట్లు 800 "	

ఏ. అమ్మకం ఒక్కొక్క రోజు ఉ. 10 గం. కు ప్రారంభ మగును.
బి. పరిమాణములు హెచ్చుతగ్గుగా ఉండును

1. షరతులు, రూల్సు వివరములు మామూలుగా ఉండును. వాటిని దరఖాస్తుమీద డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు హుజూర్ డివిజన్ హుజూర్ నుంచి, పొందవచ్చును.
2. లోగడ అమ్మకములోని డీఫాల్టర్లు అమ్మకములో పాల్గొనుటకు వీలులేదు.
3. డిపోల్లో రుల కలప తిరిగి అమ్మకం జరుగును.
4. అమ్మకంలో మొదటిసారి పాల్గొనువారు తాము ఎవరి జారిన్ డిక్లరుతో బూమీలుగా నివసిస్తున్నారో లేదా, ఆస్తి కలిగి వున్నారో, సదరు హోటేస్ ఫెడ్ ఏరియా తాలూకు తహశీలుదారు, చేర్మన్, విలేజి పంచాయతీ, ప్రెసిడెంట్ తాలూకా బోర్డు మునిసిపాలిటి నుంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేట్లును పొంది అమ్మకం జరిపే ఆఫీసరుకు చూపించవలెను.
5. ఇతరుల తరపున పాట పెట్టదలచినవారు లీగల్ పవర్ ఆఫ్ అటార్నీ అమ్మకం జరిపే అఫీసరు వద్ద డిపాజిటు చేయవలెను.
6. ఒక్కొక్క డిపోకు విడివిడిగా రు. 500 ధరావత్తు సొమ్ము చెల్లించవలెను.
7. పాట మొత్తంలో సెల్సుటాక్సు, అమ్మకం పూర్తి అయిన అనువాటి వెంటనే చెల్లించవలెను. లేనిచో వారు కొన్న లాటుల అన్నికి యిదుములను కోల్పోవుదురు. వారి రిస్కుమీద లాటు తిరిగి అమ్మకమునకు పెట్టబడును.

(సం.) సమ్యూల్ కుప్పేన్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
హుజూర్ డివిజన్, హుజూర్.

ప్రకటన

శ్రీ సింహాచల క్షేత్రంలో ఈ దిగువ తెలియజేయబడిన తేదీలలో కళ్యాణ, చందనయాత్ర, వైశాఖపౌర్ణమి, ఉత్సవములు జరుగును.

సదరు ఉత్సవములలో ప్రత్యేక ప్రయాణ సౌకర్యములు, ఇతర సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

1. కళ్యాణోత్సవములు : తే 29—3—69 ది లగాయితు 3—4—69 అఖరు.
కల్యాణము, రథోత్సవము, తే 29-3-69 ది రాత్రి
2. చందన యాత్ర : (నిజరూప దర్శనము) 19—4—69.
3. వైశాఖ పౌర్ణమి : 2—5—69.

కళ్యాణోత్సవములలో ప్రతి నిత్యము, పురాణ కాలక్షేపములు, గీతోపన్యాసములు, నాదస్వర గానము, హరికథా కాలక్షేపములు జరుగును. తే. 31—3—69దిన పండిత సదస్సు, కవితాగోష్ఠి, సత్కారములు జరుగును. కల్యాణ సమయమందు శ్రీ స్వామి వార్కి కట్నములు సమర్పించవచ్చును. భక్తులెల్లరు పై మూడు ఉత్సవములకు విచ్చేసి శ్రీ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి యాశీర్వాదమునకు పాత్రులగుదురుగాకయని కోరుచున్నాము.

ప్రత్యేకము దిగువ నుంచి కొండకు దేవస్థానము వారిచేబస్సు నడుపబడుచున్నది.

విశాఖ జిల్లా, వాల్తేరు రైల్వేస్టేషనులో దిగినయెడల విశాఖపట్నం నుంచి తొమ్మిది మైళ్ల దూరమునగల సింహాచల గ్రామములోనికి సిటీబస్సులు యున్నవి.

సింహాచలం రైల్వేస్టేషను నుంచి సింహాచల గ్రామమునకు టాక్సీలు, రెండెడ్ల బండ్లు, విశాఖపట్నం నుంచి వచ్చు సిటీబస్సుల ద్వారా రావచ్చును.

ఇట్లు,
సి. కోటయ్య చౌదరి,
కార్య నిర్వహణాధికారి
సింహాచలం దేవస్థానం, సింహాచలం.

మునిసిపల్ ఆఫీసు, మచిలీపట్నం

1969-70 సం. టెండరు నోటీసు

1969—70 సం. నకు ఈ క్రింద నుదహరించినవి సరఫరా చేయుటకు గాను "69—70 సం., నకు గాను సరఫరా చేయుటకు టెండరు"అని పైన వ్రాయబడిన సీలు వేయబడిన టెండర్లు సెక్రటరిగారిచే గాని వారిచే అధికారము పొందినవారిచే గాని ది. — 24—3—69 వ తేదీ సాయంత్రం 3—00 గం.లకు అందుకొని, ఆ దినమునవే సాయంత్రము 3—30గం. లకు ఆసమయమునకు హాజరులోవున్న టెండరు దారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరు దానికెదురుగా నుదహరించిన మొత్తము ధరావతుతో చేర్చి పంపవలెను. టెండరు దాఖలు చేయుటకు గల సాధారణ షరతులు,ప్రత్యేకషరతులు తగు తపాలా బిళ్ళలు అంటించిన కవరు పంపి మునిసిపల్ ఖజానాలో రూ. 0.25 పైసలు చెల్లించి పొందవచ్చును.

వ. నెం.	సరఫరాచేయు వస్తువులు.	కావలసిన మొత్తం.	ధరావతు
1.	విలువు కమ్మీలు (టేకు)	6	రు. 50
2.	అడ్డకమ్మీలు (టేకు)	6	"
3.	ఊడిగాలు (టేకు)	6	"
4.	ఆకులు (టేకు)	100	"
5.	రిమ్ములు (తుమ్మ)	50	"
6.	అడ్డలు (తుమ్మ)	10	"
7.	ఇనుప పట్టాలు	20	"
8.	తీగమేకులు 2" 10 కే. జి.		"

ఇందులో చూపిన వస్తువుల సంఖ్య అవసరాన్ని బట్టి హెచ్చుతగ్గులకు లోబడి ఎక్కువ గాని, లేక తక్కువగాని తీసుకోనబడును.

(సం) యస్. పి. యస్. కె. జానకిరామశాస్త్రి,
మ్యునిసిపల్ ఆరోగ్య శాఖాధికారి మరియు కమీషనరు
ఇన్—ఛార్జి,
మచిలీపట్నం మునిసిపాలిటి.

వస్తు

జాతీయ ప్రభుత్వము

పెట్టుబడిగా తగువిధంగా ఉత్తమమయిన పెట్టుబడి. ప్రకాశము నమ్మకమైన వడ్డి నిస్తుంది. ప్రతి 100 రూపాయల డిపాజిట్టూ 5 ఏండ్ల తర్వాత 128 రూపాయలవుతుంది.

డిపాజిట్లు 50 రూపాయల గుణకాలలో 70,000 పోస్టాఫీసులలో, 2,300 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దాని సబ్సిడియరీలలో తీసుకోబడుతున్నాయి.

ఒక వ్యక్తి 25,000 రూపాయలవరకు డిపాజిట్ చేయవచ్చును. ఇద్దరు కలిసి 50,000 రూపాయలవరకు డిపాజిట్ చేయవచ్చును.

ఈ డిపాజిట్లపై వచ్చిన వడ్డీ పన్ను ఉండదు.

జాతీయ పొదుపు ఉద్యమం సంస్థ

లేని వడ్డీ

DAVP 68/309

చెమటకాయలు

నికో సబ్బు రుద్దు కొని స్నానము చేస్తే అది చెడదీర్చి చెమట కాయలనుండి ఉపశమనము కలిగించును. మరియు అది శరీరదుర్గంధము పోగొట్టుచేయును.

నికో®

క్రిమిసంహారక సబ్బు

ఉత్పత్తి

JAISONS 16

అనావృష్టి గ్రామాల జాబితా సమర్పించాలని కలెక్టర్లకు ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 9:

క్షామ నివారణ చర్యలను త్వరితగతిన విస్తరింపచేయడానికై రాష్ట్రంలో అనావృష్టివల్ల దెబ్బతిన్న గ్రామాల జాబితాలను సవివరంగా తెలుపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరినదని నేడు రాష్ట్ర శాసనసభలో రెవిన్యూ, సివిల్ సప్లయిల శాఖమంత్రి శ్రీ వి. బి. రాజు తెలియచేశారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి శ్రీ వి. బి. రాజా సమాధానమిస్తూ పైవిధంగా చెప్పారు.

గత సంవత్సరం సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అనావృష్టిపై ఏర్పాటుచేసిన మహాసభను పురస్కరించుకుని వివిధమైన నివారణ చర్యలు అమలు జరిగిందీ తెలుపవలసినదని శ్రీ సి. వి. కె. రావు కోరగా మంత్రి శ్రీ వి. బి. రాజా పైవిధంగా సమాధానం యిచ్చిన పిమ్మట, ఆయన యింకా మాట్లాడుతూ రాష్ట్రంలోని అనావృష్టి నివారణపైన రు. 17 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చుపెట్టినదని చెప్పారు.

అనావృష్టి పరిస్థితిపై ఒక అరగంట సేపు చర్చ జరపడానికి శ్రీ జి. శివయ్య (సి. పి. ఐ.) ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ అనుమతించారు. ఇదిగాక అదే విషయంపై చర్చ జరిపే నిమిత్తం వచ్చిన 74 తీర్మానాలను స్పీకర్ అనుమతించలేదు. మొదటి తీర్మానం మీద అవసరమైతే మరికొంతకాలం అనుమతించగలనని ఆయన అన్నారు. కావాలంటే ఈ విషయంపై సాధారణ చర్చకు అనుమతి యివ్వగలననిస్పీకర్ చెప్పారు.

శ్రీకాకుళం, నల్గొండ, నిజామాబాద్, అనంతపురం జిల్లాలలో క్షామ నివారణ చర్యలకుగాను చాలా పెద్ద మొత్తాలు ఖర్చు చేయడం జరిగిందని శ్రీ వి. బి. రాజా అన్నారు. శ్రీ రాజా శ్రీ ఆర్. మహానంద (డి. ఎస్.) కు సమాధానమిస్తూ చల్లపల్లి రాజా మూడు వేల ఎకరాలకై అభ్యర్థించగా గ్రాంటు ప్రయోజనార్థం 1166 ఎకరాల 76 సెంట్ల భూమి విషయమై కృష్ణా జిల్లా ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల్ చల్లపల్లి రాజాకు అనుకూలంగా అనుమతించిందని, ప్రస్తుతం ఈ కేసు హైకోర్టులో నడుస్తున్నదని అన్నారు.

తిరుపతి హైదరాబాద్‌మధ్య విమాన సర్వీసు

తిరుపతి, హైదరాబాద్‌లమధ్య విమాన సర్వీసులకొరకు ఒక విమానాశ్రయాన్ని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్మిస్తున్నదని, రెండు ప్రదేశాలమధ్య 1970 మార్చినాటికి విమాన సర్వీసులు ప్రారంభం కాగలవని శ్రీ రాజా శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (మార్కిస్ట్)తో అన్నారు.

జైళ్ళ సంస్కరణ

జైళ్ళశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు శ్రీ పి. బి. సత్యనారాయణ రాజుకుజవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో జైళ్ళ సంస్కరణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఖైదీలకు సమీకృత ఆహార సదుపాయాలు, ఆస్పత్రులు, అనంతపురం మధుల ఆలీ కరీంనగర్‌లో వ్యవసాయ కాలనీల విస్తృతీకరణ, రాజమండ్రి సెంట్రల్ జైల్లులో, సికింద్రాబాద్ జిల్లా జైలులో ఆల్యూమినం ఫ్యాక్టరీల స్థాపన జైళ్ళ సిబ్బందికి లైబ్రరీ గ్రంథాలు జైళ్ళలో వేతనాల విధానం మున్నగు సౌకర్యాలు కలుగచేయడానికి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ప్రొబేషన్ హాస్టళ్ళను, నాలుగు జూనియర్ సర్టిఫైడు స్కూళ్ళు, రెండు సీనియర్ సర్టిఫైడు స్కూళ్ళు, 18 రిసెప్షన్ హోమ్‌లు కేస్‌వర్కర్లు, ప్రొబేషన్ ప్రాంతాలలో ఇన్‌స్పెక్టర్లు, 15 మంది జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్లు నియామకం, అడ్వాన్సు శిక్షణ కార్యక్రమం, బిగ్ బ్రదర్ స్కీము, మున్నగు వాటితో సహా మొత్తం 11 స్కీములను 6వ ప్రణాళికలో చేర్చారని మంత్రి చెప్పారు. 5వ ఫైనాన్సు కమిషన్ కొరకు జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదికలోకూడా ఈ స్కీములుచేర్చినట్లు మంత్రి తెలిపారు.

కల్లుగీత పనివారి సహకార సంఘాలు

ఎక్సైజ్‌మంత్రి శ్రీ బి. సత్యనారాయణ శ్రీయుతులు తీగల సత్యనారాయణకు, ఆర్. మహానంద సమాధానమిస్తూ, తెలంగాణాలో పనిచేస్తున్న కల్లుగీత పనివారి సహకార సంఘాలకు కల్లు దుకాణాలు అప్పచెప్పడం విషయమై సక్రమమైన కాలంలో ప్రభుత్వం పరిశీలించగలదని అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో 1744 సహకార సంఘాలున్నాయని ఆయన చెప్పారు.

జామారబ్

శక్తివంతమైనది & తర తక్కువైనది



తయారు: అమృతాంజన్ లిమిటెడ్

ఆమ్‌స్టో పో. బాక్స్ 518 మద్రాసు-3 పో. బాక్స్ 16468 బొంబాయి-16

1969 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరును, మీ చిరునామాయును, వ్రాసి ఒక పోస్ట్‌కార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం సౌఖ్యం మొదలైన వివరములు, దుష్ట గ్రహ శిక్షణలకు శాంతి విధానముతో

పాటు రు. 1.25పైలకు పంపగలము. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A.P.)
P.B. No. 86, JULLUNDUR CITY

కృష్ణా, గోదావరులమధ్య నూనె నిక్షేపాలు

రాష్ట్రంలో బయల్పడినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 9:

కృష్ణా, గోదావరి నదుల మధ్యప్రాంతాలలో నూనె నిక్షేపాలు బయల్పడినవని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో సభ్యుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం తెలిపారు.

నూనె నిక్షేపాలు బయల్పడిన సంగతిని తాను కేంద్రానికి తెలిపానని, ఆప్రాంతంలో ఇంకా అన్వేషణ సాగించడానికి అవసరమైన డ్రిల్లు యంత్రాలు, ఇతర యంత్ర పరికరాలకోసంతాను ప్రధానికిలేఖ వ్రాశాననివివరించారు.

కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పే విషయంలో విఫలమైనందుకు వచ్చిన విమర్శలను ముఖ్యమంత్రి ప్రస్తావించి కొత్తగూడెంలోగాని, రామగుండంలోగాని బొగ్గుపై ఆధారపడే ఎరువుల ప్రాజెక్టును కేంద్రరంగంలో నెలకొల్పే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతున్నదని, ఆప్రాజెక్టు లభించగలదనే ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా నినాదం

(3వ పేజీ తరువాయి)

జాడను ఇక్కడ అభివృద్ధి చేశాను. స్థానికులు వదలిపెట్టి వెళ్లాలనికోరితే వెళ్ళడానికిసిద్ధమే అని అన్నారు చెంగయ్య.

ఇటీవల ఆందోళనలో ముఖ్యమంత్రి, మంత్రులు తమ ఆజ్ఞల సంరక్షణలోనేమాత్రమే జాగ్రత్త వహించారని ఆరోపించారు.

ప్రత్యేకరక్షణలరద్దుఅవసరం

శ్రీ వరారికుశం (ఫ్రంట్) ప్రసంగిస్తూ ప్రత్యేకరక్షణలనురద్దుచేసి, అందరు ఆంధ్రులుగా సమైక్యతతో వ్యవహరించాలని సూచించారు.

ఆంధ్రులవల్ల తెలంగాణా ప్రాంతంవారికి అపోహలు, అనుమానాలు ఉండడం విచారకరమని, దీనికి బ్రహ్మానందరెడ్డి కారణం కాదని, స్వాతంత్ర్యానికి తెలంగాణామంత్రులు, వెనుకటి ముఖ్యమంత్రులు ఈ పరిస్థితికి కారణమని శ్రీ కె. ప్రభాకరరావు విమర్శించారు.

వెనుక ఇచ్చినహామీలను భంగపరచడం, వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించడం అన్నది పాలకపక్షానికి కొత్తకాదని శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (మార్కిస్టు) విమర్శించారు.

ఆంధ్ర, తెలంగాణాప్రాంతం కాంగ్రెస్ నాయకులు పరస్పరవిరుద్ధమైన ప్రకటనలు జారీచేస్తూ ప్రజలనురెచ్చగొడుతున్నారని ఆరోపించారు.

దీనికిముందు శ్రీ నావిలాంగోపాలకృష్ణయ్య నిన్న మిగిలిపోయిన ప్రసంగాన్ని కొనసాగించారు. గతాన్నివిస్మరించి తెలుగు వారందరు సమైక్యంగా వ్యవహరించాలని, తెలుగు భాషను వెంటనే అధికారభాషగా ప్రకటించాలని సూచనచేశారు. పోచంపాడు ప్రాజెక్టుకు ఈ ఏడాది 10 కోట్లు వినియోగించాలని, తెలంగాణా మిగులునిధులను అయిదేళ్లవరకు ఉపయోగించాలని, రాష్ట్రం అంతట మద్య నిషేధాన్ని అమలుజరపాలని, వరంగల్ ప్రత్యేక యూనివర్సిటీని నెలకొల్పి దానిని కాకతీయ విశ్వవిద్యాలయం పేరుతో వ్యవహరించాలని సూచించారు.

భావ సమైక్యతను సాధించడంలో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని నిందించడం తగదు అని శ్రీ కోన ప్రభాకరరావు(కాం) అన్నారు. ప్రజలంతా అందుకు కృషి చేయాలన్నారు. బాధ్యతనుండి తప్పించుకొనడానికి ప్రయత్నించి, ప్రభుత్వాన్ని మాత్రమే నిందించడం ప్రతిపక్షానికి తగదని శ్రీ గోవర్ధన్(కాం)అన్నారు. ప్రతిపక్షాల పాత్రను విమర్శిస్తూ ఆంధ్రులు వెను తిరిగి వెళ్లాలని అంతవరకు శాంతి ఉండదని ఒక సమావేశంలో ముఖ్యమంత్రి సమక్షంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుఅన్నారని ఆయన తెలిపారు.

ఈ విమర్శలకు శ్రీ పి.సుబ్బయ్య, సిహెచ్. రాజేశ్వరరావు(కమ్యూ) నిరసన తెలుపుతూ కమ్యూనిస్టు పార్టీ విశాలాంధ్ర కొరకే పాటుపడుతున్నదని, శ్రీ రెడ్డి ప్రకటన సహించరానిదని, అలాగ మాట్లాడడంఅక్రమం అనికూడా వారు వాదించారు. ప్రతి పక్షాలు అంటున్న దానికి వ్యతిరేకంగా ప్రభుత్వంతోనూ, పాలనా పక్షంతోనూ ప్రజలకు విశ్వాసం ఉన్నదని శ్రీ గోవర్ధనరెడ్డి అన్నారు. అన్ని పబ్లిక్ సర్వీస్ పరీక్షలు తెలుగులో నిర్వహించాలని ఆయన కోరారు.

ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితికి బాధ్యతఅంతా ముఖ్యమంత్రిదేనని శ్రీ బద్రివిశాల్‌పిట్టీ (ఎస్. ఎస్. పి.) ఆరోపించారు.

ముఖ్యమంత్రి, ఆయనమంత్రివర్గ సహచరులు ప్రజలలో విశ్వాసం కలిగించడానికి వివిధ జిల్లాలలో పర్యటించాలని అన్నారు ఆయన. తెలంగాణా బంద్, ఆందోళన గూర్చి ప్రభుత్వం తక్కువ అంచనా వేయరాదని ఆయన హెచ్చరించారు.

ఏదో ఒక పరిష్కారం గనుక చూపించక పోతే ఈ అసంతృప్తి పోదు. కాంగ్రెస్ 12 ఏళ్ల నుండి పరిపాలిస్తున్నది. బాధ్యతనుండి ప్రస్తుత ముఖ్యమంత్రి తప్పించుకోలేరు అని శ్రీ పిట్టీ అన్నారు.

ఆందోళన సమయంలో నష్టపడినవారికి నష్ట పరిహారం చెల్లించాలని శ్రీ ఎం. వీరరాఘవరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత సంఘర్షణలకు కారణం భాషా రాష్ట్రాలని, హైదరాబాద్‌లకి ప్రత్యేక ఫెడరల్ యూనిట్ కమిటీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని శ్రీ జంగారెడ్డి అన్నారు.

పది రోజులలోగా పంచదార కార్డుల పంపకం ప్రారంభం

రాజమండ్రి, మార్చి 9 : వేలాది పంచదార కార్డులు పంపకంలేని కారణంగా రాజమండ్రి పట్టణంలో కార్డులులేని ప్రజలు ఈనాడు కె. జి. ఒక్కింటికి రు. 3—70 పైసలుపెట్టి పంచదార కొనుక్కోవలసి వస్తున్నదని, కాబట్టి దరఖాస్తులు దాఖలా చేసిన వారికి లోగడ ప్రత్యామ్నాయ చీటీలు ఇచ్చినవారికి వెంటనే పంచదార కార్డులు ఇవ్వాలని, విపరీతంగా రోజు రోజుకు పెరిగిపోతున్న పప్పులు, నూనె వగైరా ఆహార పదార్థాల ధరలను అదుపులో పెట్టాలని, చౌకబియ్యం డిపోలను వెంటనే వివిధ వార్డులలో తెరవాలని కోరుతూ మార్చి 8వ తేదీ ఉదయం రాజమండ్రి పట్టణ యువజన సంఘం తరపున పట్టణ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ కొయ్యాని అప్పారావు, కార్యదర్శి శ్రీ నచ్చారపు చెల్లారావు, శ్రీ వరదా బ్రహ్మానందంలు స్థానిక సబ్‌కలెక్టర్ శ్రీ పి. విశ్వేశ్వరరావుకు ఒక మహజరు సమర్పించారు.

పై విషయాలపై పూర్తి విచారణను విన్న తర్వాత సబ్‌కలెక్టర్ పదిరోజులలోగా పంచదార కార్డుల పంపకానికి తగిన చర్యలు తీసుకుంటానని, ప్రస్తుతం 5 వేల క్వింటల్స్ బియ్యం పట్టణ అవసరాలకు మంజూరు చేయబడ్డాయని, బియ్యం పంపకానికి తగిన మార్గాలను, విధానాలను యువజన సంఘం సూచించాలని, ఈ విజ్ఞప్తి పత్రంపై తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. (న. వి.)

విజయవాడలో లారీ ప్రమాదం

కాశేశ్వరరావుమార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్‌కు నష్టం

విజయవాడ, మార్చి 9:నిన్న రాత్రి స్థానిక బస్తీలో కాశేశ్వరరావు మార్కెట్‌వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్‌కు లారీ ఢీకొనడం వల్ల అది 'గొడుగు'ధ్వంసం అయింది. పోలీసులు డ్రైవర్ను కష్టడీలోకి తీసుకున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య అధ్వర్యాన సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ బుర్రిరాజా దర్యాప్తు చేస్తున్నారు.

మీరు దానిని "వింత పానీయం" అని పిలుస్తారు నవీన, తరుణ

నిషాన్ మధుర పానీయపు టాబ్లెట్స్

గణేశ్ ఏజన్సీస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

SEI పంపులు, మోటార్లు
వ్యవసాయంలోను, పరిశ్రమలలోను ఎక్కువ ఉత్పత్తికి నిర్మించబడినవి.



"ఎస్ఇఐ" పంపుతో పూర్తిగా కట్టబడిన మోటారు తయారు చేసినవారు:

నదరన్ యింజనీరింగ్ ఇండస్ట్రియల్స్,
343, అవనాశి రోడ్డు, కోయంబత్తూరు-18.

దక్షిణ ఇండియాలో సెల్లింగ్ ఏజంట్లు:
గార్డన్ వుడ్‌రాఫ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
1/21 నార్త్ బీచ్‌రోడ్డు—పి. బి. నం. 42, మద్రాస్—1
ఆథరైజ్డ్ డీలర్లు : రవి ఎలెక్ట్రికల్ స్టోర్సు
ప్రకాశం రోడ్డు — విజయవాడ—2.

ఎం. బి. టి. (వెస్ట్)

సంతోషపూర్వకముగా ప్రకటించునదేమన
మద్రాసు-కోస్తా ఆంధ్ర, దక్షిణ కేరళలోని ఖాతాదారులకు
సేవ చేయడానికి

కారవాన్ గుడ్సు కారియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సి. జి. సి.)

వారితో కలిసి వ్యవహరిస్తున్నాము.

మద్రాసు బెంగుళూరు ట్రాన్సుపోర్టు కంపెనీ (వెస్ట్)
నరకుల రవాణాదారులు (Cargo movers)

హెడ్డాఫీసు : బొంబాయి.
అడ్మినిస్ట్రేటివు ఆఫీసు : శెంగల్ హనుమంతయ్యరోడ్,
బెంగుళూరు - 27.

కారవాన్ దేశమంతటా వ్యవహరించును.

కారవాన్ గుడ్సు కారియర్స్ ప్రైవేట్ లి., (సి. జి. సి.)

హెడ్డాఫీసు: బొంబాయి

మామూలుగా ఎం బి. టి. (వెస్టు)
(కార్గోమూవర్సు) అను పేరుతో వ్యవహరింపబడుచున్న
మద్రాసు బెంగుళూర్ ట్రాన్సుపోర్టు కంపెని (వెస్టు)
వారితో కలిసి
సంతోషపూర్వకముగా ప్రకటించున దేమన
వారి బ్రాంచీలు దక్షిణ ఇండియాలో
(కోస్తా ఆంధ్ర, తమిళనాడు, దక్షిణ కేరళ)
దేశమంతటా సరుకులు బుకింగు చేయడానికి డెలివరీకి అంగీకరించును.

కారవాన్ గుడ్సు కారియర్స్ ప్రైవేట్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : 18, లాల్‌బాగ్ ఫోర్టు రోడ్డు, బెంగుళూరు-4.

సుఖంగా క్షౌరం చేసుకోడానికి తక్కువ ఖర్చుకు

వాడండి



భారత్

రేజర్ బ్లేడ్లు

ఇతర ప్రొడక్టులు:
భారత్ సేఫ్ రేజర్లు *భారత్ షవ్ సోప్స్ *భారత్ షేవింగ్ బ్రష్‌లు.



ప్రపంచంలో విమాన ప్రయాణీకులు 1967 కంటె 1968లో 12% అధికం. మేము ఇంకో అడుగు ఎక్కువ సాధించాం.
విమాన ప్రయాణాలలో మా వంతు పెరుగుదల 17%.
గత సంవత్సరములో మేము 1.87 మిలియనుల ప్రయాణీకులను తీసుకువెళ్ళాం ...
అంతేకాదు,
ఈ సంవత్సరం మా లక్ష్యం 2 మిలియన్లు.

అయినా మా ఛార్జీలు ప్రపంచంలోనే అతి తక్కువ!
ఆశ్చర్యం అక్కరలేదు-ఇది అక్షరాలా నిజం.
పైగా ఏడంటే ఏడు రూపాయలకేకూడా విమానపు టిక్కెట్టు!
అది త్రిపురలో కమాల్‌పూర్ నుండి ఖోవాయ్‌కి.
అందరూ మాగురించే అద్భుతంగా చెప్పుకుంటున్నారంటే ఆశ్చర్యమెందుకు!
మేము సాధించే పనులే ఇందుకు కారణం.

Indian Airlines
పురోగమిస్తున్న ఎయిర్‌లైన్



క్రీడాలోకం

నెల్లూరు టెన్నిస్‌లో ఐసక్, దాస్ గెలుపు

నెల్లూరు, మార్చి 9 : నెల్లూరు క్లబ్ జరిగిన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో, ఐసక్‌దాస్ (కోలార్), ఎస్. కె. రెడ్డాం (విశాఖ)ను ఫైనలులో ఓడించి, సింగిల్స్ చాంపియన్‌షిప్ సాధించాడు. ఈపోటీ 5 సెట్లమేర సుదీర్ఘంగా సాగిన తర్వాత, ఐసక్‌దాస్ 6—4, 5—7, 6—4, 2—6, 6—3 తో గెల్చాడు. ఈ పోటీలో, శిప్పుహేండర్సైన దాస్ వాలీలో రాణించగా, అతడు గెల్వగల్గాడు. ప్రతిగా, రెడ్డాం, అప్పుడప్పుడు ధాటిగా సర్వ్‌చేసి, ఆధిక్యం పొంద చూచినా లాభంలేకపోయింది. ఆఖరి సెట్టులో దాస్ 3—1 ఆధిక్యంపొందిన తర్వాత, రెడ్డాం 2 గేములు సాధించగా, ఈ సెట్టు రసవత్తరంగా ముగియ వచ్చునని తోచింది. ఇంతలోనే, రెడ్డాం బ్యాక్‌హేండ్ పాయింటు జారవిడుచుట ప్రారంభించగా ఐసక్‌దాసు బంతిని అప్పై దూకించి, 3 గేములు వరుసగా గెల్చి, విజయం పొందాడు.

జూనియర్స్ ఫైనలులో పంకజ్ ఏరంజిపై, జి. భయంకర్‌ను 6—2, 6—3 తో సులభంగా గెల్చాడు.

రైల్వేస్, పంజాబ్ ఫైనల్ సమం

కొచ్చిన్, మార్చి 9 : ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ చాంపియన్‌షిప్పులో, హోల్డర్సు రైల్వేస్, పంజాబ్ మధ్య నిన్న జరిగిన ఫైనలు 1—1 గోల్సుతో సమమయింది.

కేరళ హాకీ సంఘం చేసిన ప్రచారంపై, వేలాది ప్రేక్షకులు ఈ పోటీ చూడడానికి వచ్చారు. అయితే, ఈ పోటీ మొరటుగా సాగి, భారత హాకీ ఔన్నత్యంపై శోచనీయమైన ముద్రపడింది. ముఖ్యంగా ఇద్దరు ఒలింపియన్లయిన బల్బీర్ (పంజాబ్), బల్బీర్ (రైల్వేస్) మధ్య దరిదాపు కొట్లాట జరిగింది. పంజాబు మేనేజరు బరిలోకి పరుగున వెళ్లి, వారి విడదీసిన తర్వాత, అంపైరు వారిద్దర్ని బయటకు పంపాడు. ఇట్టి వ్యక్తిగత వైషమ్యాలు పెరిగిన, వీరు భారత జట్టులో కలిసికట్టుగా దేశ ప్రతిష్టకై ఆడగలరా ?

పోటీ మొత్తంమీద, ప్రతిభారీత్యా, పంజాబ్ జట్టులో సెంటర్‌హాఫ్‌గా ఆడిన ఒలింపియన్ అజిత్‌పాల్‌సింగ్ మేటిగా ప్రశంసపొందాడు. పార్వర్డులకు బంతిని అందచేయుటకు ముందు వెళ్లుతూ, డిఫెన్సులో తన స్థానమునకు వెనుదిరిగి వెళ్లుటలో, అజిత్‌పాల్‌సింగ్ ఎంతో చతురత, వేగం చూపాడు. ఇతడు ప్రతిభ వల్లనే పంజాబు ముందు గోలుచేయగల్గింది. అజిత్‌పాల్, ముందుకు వెళ్లి, టార్సెంకు బంతి అందచేశాడు. టార్సెం బంతిని కొంత ముందుకు తీసుకెళ్లి, కాపుదలగా వెంట వస్తున్న అజిత్‌పాల్‌కు తిరిగి అందచేయగా, అతడు సెంటర్ పార్వర్డు బల్దేవ్‌సింగ్‌కు గోలుచేసే అవకాశం కల్పించాడు. బల్బీర్ ద్వయం కొట్లాట తర్వాత, పంజాబ్, కొంత కలవరపడి, జంకుతో ఆటకొనసాగించింది. ఆట్టివేళ, ఉత్తరార్థం 15 వ నిముషములో, పురాన్‌ను హార్మిక్ అడ్డగించినందుకు పెనాల్టీ కార్నర్ను రైల్వేకు లభించింది. రైల్వేస్ ఫుల్‌బ్యాక్ ముక్త్యాయిన్ గోలుచేశాడు. ఆఖరిలో ఉభయ జట్లు నిదానంగా ఆడాయి.

ఇతర వార్తలు

కరాచీలో ఇంగ్లండ్, పాకిస్తాన్ మధ్య ఆఖరి 3 వ క్రికెట్ టెస్టులో ప్రేక్షకులు ఆటస్థలంలోకి చొరబడి, ఆట నిలుపుదల చేయుమని కోరుతూ, హింసాకాండకు పూనుకోగా, టెస్టు పోటీ రద్దుచేయబడినట్లు పాకిస్తాన్ క్రికెట్ అధ్యక్షుడు ప్రకటించాడు. దొరికిన మొదటి విమానంలో తన జట్టు గృహోన్ముఖులు కాగలరని యం. సి. సి. క్రికెట్ జట్టు మేనేజర్ లెస్లి ఏమ్స్ తెలియచేశాడు. క్రికెట్ ఇతిహాసంలో సంఘటనవల్ల పోటీ రద్దుచేయబడుట ఇదే ప్రథమం.

భారత ప్రభుత్వం విదేశీ ద్రవ్య మారకం లభింప చేయకపోయిన తమ భారత పర్యటన రద్దు చేయవలసివచ్చునేమోనను అనుమానం ఆస్ట్రేలియన్ క్రికెట్ వర్గములలో కల్గినట్లు తెలుస్తోంది.

రేడియో

మంగళవారం, మార్చి 11
శ. క. 1890 ఫాల్గుణ 20

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, మంగళధ్వని, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె. 7—45 సంకీర్తనం, 8—30 విజయవాడ వలె మధ్యాహ్నము: 11—45 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 2—00 లలిత సంగీతం, సాయంత్రము: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6—30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 పద్యపఠనం, 7—30 లలిత సంగీతము, 7—45 వార్తావాహిని, 8—00 మీరు కోరిన పాటలు, 8—30 గానసుధ, 9—15 వాద్యసంగీతం, 9—30 విజయవాడ వలె, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 షేక్ సుభాన్ సాహెబ్: క్లారినెట్, 7—45 సంగీత శిక్షణ (జూనియర్లకు), 8—30 ఎస్. రాజం, మధ్యాహ్నం: 11—45 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—50 తె. వా., సాయంత్రము: 5—30 షేక్ సుభాన్ సాహెబ్: క్లారినెట్, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 పురాణ కాలక్షేపం, 6—30 కల్పలత, 7—00 తె. వా., 7—15 పంట సీమలు, 7—45 రేడియో వార్తావాహిని. 8—15 ఢిల్లీనుండి రా రిలే, 8—35 గానసుధ, 9—15 లలితసంగీతం, 9—30 మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల, విజయనగరం, డాక్యుమెంటరీరూపకము, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 6—45 సంగీతామృతం, 7—30 పి. ఎస్. వేదాచలం, 8—45 గీతమంజరి, 9—15 శెర్మాదేవి ఎస్. వెంకటరామన్: వీణ, 9—45 జె. వనజ, 10—30 ఎస్. బాలమురళీకృష్ణ, మధ్యాహ్నము: 12—00 శెర్మాదేవి ఎస్. వెంకటరామన్: వీణ, 12—30 ఎ. ఆర్. కన్నన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రము: 6—30 వాద్యసంగీతం, 6—45 చిత్రగానం, 9—15 హెచ్. రామచంద్ర శాస్త్రి: వేణువు, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రము: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 పుస్తకపరిచయము, 7—00 తె. వా., 7—15 ఎ. ఆర్. కన్నన్, 7—45 చిత్రగానం, 8—25 ఇతర ప్రాంత సంగీతం 10—35 ప్రసార సమాప్తి.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 9: భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద) జాతీయమండలి సమావేశం ఇక్కడ ఏప్రిల్ 5 నుండి 12 వరకు జరుగుతుంది. ఇక్కడ కేంద్ర కార్యవర్గ సమావేశం ఏప్రిల్ 3న ప్రారంభమవుతుంది.

న్యూ హిందూస్తాన్
అంబాసడర్ కార్లు
హిందూస్తాన్ చేసినవి

మేము గుంటూరుజిల్లాకు 1-3-69 నుంచి ప్రిఫర్డు సబ్-డీలర్లుగా నియమింపబడివున్నాము. అంబాసడర్ కార్లకు రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు 10-3-69 నుంచి కోరడమైనది.

శ్రీనివాస మోటార్స్
పి. బి. నం. 123
గుంటూరు-1. (ఏ. పి.)
ఫోనులు : 70 లేదా 597 లేదా 1477

మైళ్లకొలది
టి.ఐ. సైకిల్ చైన్‌లతో
సునాయాసమైన ప్రయాణం

టి ఐ. సైకిల్ చైన్‌లు నిర్విరామమైన శ్రమకు కూడా తట్టుకోగలిగే విధంగా తయారుచేయబడినవి. టి.ఐ. సైకిల్ చైన్‌ల దృఢమైన నిర్మాణమూ, సునాయాసమైన కదలికా, అనంతమైన ప్రయోగశాల కృషి, ప్రయోగ భూమిపై జరిపిన పరీక్షల ఫలితమే. 1890 నుంచి ప్రపంచంలో రోలర్ చైన్‌లు తయారుచేయు పెద్ద సంస్థలలో ఒకటైన డైమండ్ చైన్ కంపెనీ, యు.ఎస్.ఎ., సాంకేతిక సహకారంతో టి.ఐ. సైకిల్ చైన్‌లు మేలైన ఉక్కుతో తయారైనవి.

TI సైకిల్ చైన్‌లు

తయారుచేయు వారు:
టి.ఐ. డైమండ్ చైన్ లిమిటెడ్, మద్రాసు-1.
కర్మాగారం: అంబత్తూరు, మద్రాసు-53.

ఒక TI అనుబంధము



ఉగాది పండుగకు పట్టుచీరెలు సరిక్రొత్త స్టాకులు కలవు.

సౌందర్యాధిక్యతకు ఉత్తమ సాధనము!

మనోహరమైన రంగులలో
భారతీయ కళానైపుణ్యతకు పేరొందిన
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు బీసెంటురోడ్డు
మరియు
M/S శిష్టాలక్ష్మీపతిశాస్త్రి కాంగ్రెసు ఆఫీసురోడ్డు
శిల్కు శారీస మర్చంట్సు. గవర్నరుపేట, విజయవాడ-2.



ఫోల్డీలక్సు
స్టీల్ ఫోల్డింగు ఫర్నిచరు
గ్యారంటీతో
మన్నిక, సుఖము, పొడిమికి
హామి యిచ్చును.

నాణ్యత అకస్మికంగా లభించేది కాదు. దీర్ఘకాలం పరిశోధనలవల్ల, ప్రగతివల్ల అది సాధ్యపడుతుంది. క్రోంలైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారుచేసిన ప్రతి ఫోల్డీలక్సు స్టీల్ ఫోల్డింగ్ ఫర్నిచరుకు ఆ పోషాకు నాణ్యతకు, గట్టికి, మన్నికకు, పొడిమికి 'క్రోంలైట్'రు పేలు గ్యారంటీఇస్తుంది. శ్రేష్ఠమైన ఉక్కుతో అన్నిఫోల్డీలక్సు ఫర్నిచరు పోషాకులు 'హాలోరివిటెడ్' గా తయారగును. ఈ విధానము

కేవలము 'క్రోంలైట్—వారి ప్రత్యేకత దీనివల్ల పోషాకులు ఎక్కువ దృఢంగాను అందంగాను వుండును. ★ ఫోల్డీలక్సుఫర్నిచరుతుప్పుపట్టకుండ,అరిగిపోకుండతయారైనవి. దీనితోపాటు శ్రేష్ఠమైన ముడి సామగ్రి, పనితనమువల ఫోల్డీలక్సుస్టీల్ ఫోల్డింగు ఫర్నిచరు గొప్ప పేరుపొందినది. ★ మీ అభిరుచికి తగిన అనేకరంగులలో దొరకును. వాటికి 'క్రోంలైట్' సీల్ వుండేట్లు రూఢి పరచుకోండి. ఇదే మీకు గ్యారంటీ.

తయారు చేసినవారు :
క్రోంలైట్ ఇండియా ప్రైవేట్ లి.

హెడ్డాఫీసు: పి 35 ఇండియా ఎక్స్‌చేంజి ప్లేస్, కలకత్తా—1.
వర్క్సు: 38/39 జె. టిటిరోడ్డు, ఘుసూరి, హౌరా—7

మద్రాసు,ఆంధ్రప్రదేశ్, మైసూరుకు డిస్ట్రిబ్యూటర్సు: మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 7/8, వరాంట్ రోడ్, మద్రాసు—2. ఇంకను హైదరాబాద్, బెంగుళూరు.
కేరళకు : సి. పి. లోనప్పెన్ అండ్ సన్స్, (బ్రాడ్వే, ఎర్నాకులం, కొచ్చిన్—11.

ఆహారోత్పత్తిని పెంచండి
క్రాంప్టన్-యస్ యఫ్
పంపు సెట్టులు మరియు
క్రాంప్టన్ స్టార్టరతో

క్రాంప్టన్-యస్ యఫ్ పంపుసెట్టు:సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైనుకావింపబడి. క్రాంప్టన్ స్టార్టర్తో మీ పొలాలకు నీరు పెట్టుకొడానికి విశిష్టమైనవి. అతితక్కువ ఖర్చుతో నిర్వహించవచ్చు. రిపేరీలుండవు. సాధారణ జాగ్రత్తతో విడిభాగాల పీరియాయింపు అవసరముండదు. క్రాంప్టన్ మోటారులు: స్క్రీన్ రక్షణ గలవి లేక 'A' క్లాస్ ఇన్సులేషన్‌తో ఎంత మాత్రము కారని ఎన్‌క్లోజర్ లేక పూర్తిగా ఎన్‌క్లోజేడ్. I H.P. నుండి 10 H.P. రేటింగులవరకు 'E' క్లాస్ ఇన్సులేషన్‌తో ఫాను చేతచల్లబడేవి. తయారు చేయువారు:

క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్. బొంబాయి.
క్రాంప్టన్-పార్కిన్‌సన్ లిమిటెడ్, ఇంగ్లండు వారి లైసెన్సును అనుసరించి.

SF.పంపులు—క్రాంప్టన్ మోటారులకు అనువుగా బేస్ ప్లేటులతోను వంగే ఫ్లెక్సిబుల్ కప్లింగులతోను. తయారు చేయువారు: సుబ్బయ్య ఫౌండరీ, కోయంబత్తూరు.

క్రాంప్టన్ స్టార్టర్లు—ఏ తయారీ మోటారుకైనాసరే వీటిని ఉపయోగించడము నిరపాయకరము. సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్, నో-వోల్టు కోయిల్ మరియు థెర్మల్ ఓవర్‌లోడ్ రక్షణ ఏర్పాట్లుతో.

క్రాంప్టన్ భారత దేశంలో ఎక్కువగా అమ్ముడు పోయే మోటారులు.
S.F. క్రాంప్టన్ స్టార్టర్‌తో పొలాలకు నీరు పెట్టడానికి విశిష్టమైన పంపుసెట్టులు.
క్రాంప్టన్ స్టార్టర్ భారతదేశంలో వ్యవసాయదారులు ఎక్కువగా వాడేదేఇది.



Crompton-SF

మీ అవసరాలకు మీ దగ్గర ఉండే క్రాంప్టన్ డీలరును సంప్రదించండి లేక
ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కం., (మ) లిమిటెడ్
19/66, మచిలీపట్నం రోడ్, విజయవాడ 183/184, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ (DN)
హెడ్డాఫీసు: 49/51. సెకండు లైను బీచి, మద్రాసు-1
ce-4088

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No.

కె. హోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

ఉదయం
ఆంధ్రప్రభ
సంపుటి : 34 సంచిక : 68 విజయవాడ 11-3-1969 మంగళవారం 6 పేజీలు: 12 పైసలు



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గోవిందనారాయణ్‌సింగ్ రాజీనామా

విజయరాజె సింధియా ప్రకటన: నూతన నాయకునిగా నరేంద్రసింగ్ ఎన్నిక

భోపాల్ మార్చి 10

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ శాసనసభ సంయుక్తదళ్ సభ్యుల సమావేశంలో నేటిరాత్రి తన రాజీనామాను సమర్పించినట్లు సంయుక్తదళ్ నాయకురాలయిన రాజమాత విజయరాజె సింధియా ప్రకటించారు.

రాజీనామాను అందజేస్తూనే తన స్థానంలో ముఖ్యమంత్రిగా రాజా నరేంద్రసింగ్ పేరును శ్రీ నారాయణసింగ్ ప్రతిపాదించినట్లు రాజమాత వెల్లడించారు.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ రాజానరేంద్రసింగ్ అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన దీనికి ఎప్పుడూ వ్యతిరేకి కారని రాజమాత స్పష్టం చేశారు.

దీనికి ముందు రాజా నరేంద్రసింగ్‌తో రాజమాత చర్చించారు. కొంతకాలం క్రితం శ్రీ రాజా నరేంద్రసింగ్ కాంగ్రెసును వదలి వెళ్లిపోవడమేకాక, రాష్ట్ర శాసన సభ సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చారు.

శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ తన అన్న మాటను నిలుపుకొని రాజా నరేంద్రసింగ్‌కు అనుకూలంగాముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడం హర్షించదగిన విషయమని రాజమాత వ్యాఖ్యానించారు. నరేంద్రసింగ్‌కు ముఖ్యమంత్రి పదవి విషయమై వెనుక తాను గోవిందనారాయణసింగ్‌కు హామీ యివ్వడం జరిగిందని ప్రకటించారు.

మధ్యప్రదేశ్ సంయుక్తదళ్ సభ్యుల సమావేశం 10 నిమిషాలపాటు జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి రాజీనామా ఇచ్చిన వెంటనే ఈవిషయం రాజమాత ప్రకటించారు.

తరువాత శ్రీ గోవిందనారాయణ్ ఇతర పార్టీ సభ్యులతో కలిసి రాజభవన్‌కు వెళ్ళారు.

అసెంబ్లీసమావేశాలలో పాల్గొనబోను
శ్రీ అచ్యుతరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: ప్రతిపక్ష సభ్యుల తీర్మానంపై మాట్లాడడానికి సభ్యులు ముందుగా సభానాయకునివద్దనుండి అనుమతి తీసుకోవాలని లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కొత్త నిబంధనను విధించిన కారణంగా తాను శాసనసభ సమావేశాలలో పాల్గొన బోవడంలేదని ప్రముఖ కాంగ్రెస్ శాసనసభ్యుడు, తెలంగాణా ప్రాంతీయకమిటీసభ్యుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి ప్రభ విలేఖరితో నేడుచెప్పారు.

ప్రతిపక్ష సభ్యుల తీర్మానంపై తాను ... స్పీకర్ అనుమతి ఇవ్వాలని అయన అన్నారు. సభానాయకుని అనుమతి తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పారని ఆయన అన్నారు. ఈ విధానానికి శ్రీ అచ్యుతరెడ్డి ఆశ్చర్యం ప్రకటించి తాను శాసనసభ సమావేశాలలో పాల్గొనడంలేదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజుతోను, వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డితోనూ చెప్పారు. మార్చి 9 న శ్రీ అచ్యుతరెడ్డి పేరు సభాపతి పిలిచారు. "నేను సమావేశంలో ఉండనని తెలుసుండి కూడా స్పీకర్ నాపేరు ఇవ్వడం చాలా ఆశ్చర్యంగా ఉంది" అని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలతో అయూబ్ రౌండ్‌టేబుల్ చర్చలు

కరాచీ, మార్చి 10: పాకిస్తాన్‌లో ఒక నూతన రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసే విషయమై ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కూ, ప్రజాస్వామిక కార్యాచరణసంఘం నాయకులకూ మధ్య నేడు రావల్పిండి రవుండు టేబుల్ సమావేశంలో రెండు గంటల సేపు సంభాషణలు జరిగాయి.

ప్రెసిడెంట్ అతిథి భవనంలో జరిగిన సమావేశంలో ఇండిపెండెంట్ నాయకులు ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్, తూర్పు పాకిస్తాన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి సయద్ మహబూబ్ ముర్షద్‌లు కూడా పాల్గొన్నారు.

ఫిబ్రవరి 21న ప్రెసిడెంట్ అయూబ్ ఒక రేడియో ప్రసంగంలో తాను ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయబోనని, పదవీకాలంలో పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులను ప్రవేశపెట్టి రాజ్యాంగ బద్ధమైన ఏర్పాట్లు చేస్తానని స్పష్టం చేయడం జరిగింది. (మరికొన్ని పాకిస్తాన్ వార్తలు నాల్గవ పేజీలో)

అనుబంధ పద్దుల సమర్పణ

హైదరాబాద్, మార్చి 10: ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1968—69 సంవత్సరానికి రు. 38,79,07,600 ల మేరకు అనుబంధపద్దులను నేడు శాసనసభలో సమర్పించారు.



శాంతి భద్రతలపై మూడురోజులు రాష్ట్ర శాసనసభలో తీవ్ర చర్చ జరిగిన తరువాత ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయింది.

ఎరువులపై పన్నుపట్ల లోక్‌సభలో తీవ్ర విమర్శ
బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 10: బడ్జెట్‌పై లోకసభలో నేడు రెండుగంటలపాటు అసమగ్రమైనచర్చ జరిగిన సందర్భంలో వ్యవసాయ సంపదపైన, ఎరువులపైన, పంపుసెట్లపైన పన్నులవిధింపు ప్రాధాన్యం వహించింది.

డి. ఎం. కె. డిప్యూటీ నాయకుడు శ్రీ ఎన్. కె. మనోహరన్ మాట్లాడుతూ "వ్యవసాయసంపదపై పన్నువిధించడానికి శ్రీ మొరార్జీ చేసిన ప్రతిపాదన రాష్ట్ర వ్యవహారాలలో కేంద్రం జోక్యంపెట్టుకొనడమే కాగలదనీ, ఈ ప్రకటన నిజానికి రాష్ట్రాలపై ప్రచ్ఛన్నయుద్ధం సాగించడమే"నని అన్నారు.

రాష్ట్రాలకూ కేంద్రానికీమధ్య ఏర్పడే వివాదాలపరిష్కారానికి అంతర్‌రాష్ట్ర సలహా సంఘాన్ని ఏర్పాటుచెయ్యాలనిఆయన అన్నారు.

శ్రీమతి సావిత్రీనిగం (కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్) ఈ ప్రతిపాదనను సమర్థించారు. అయితే నగరాలలోని సంపన్నులు తమ ద్రవ్యాన్ని భూసంపదగామార్చివేసుకొన్నవారిపై పన్నువిధించడానికిఉద్దేశించబడిన ఈ పన్నుపై విమర్శ ఆమెకు అర్థంకాలేదు.

మితవాద కమ్యూనిస్టువర్గం ఉపనాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ తాను పట్టణ ప్రజలు తమభాగ్యాన్ని భూములుకొనడానికి వినియోగించినపుడు పన్ను విధించడానికి వ్యతిరేకినికానని అయితే, ఈ పన్ను విధించే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వాలకు వదలి వరవాలనే తన పార్టీ అభిలషిస్తున్నదని అన్నారు. పేదలకు వ్యతిరేకంగా సంపన్నులకు అనుకూలంగా పెక్కుసౌకర్యాలను సమకూర్చిన బడ్జెట్‌ను ఆయన తీవ్రంగా విమర్శించారు.

శ్రీ ఎన్. ఆర్. దవాని (కాంగ్రెస్: మహారాష్ట్ర) ఎరువులపై పన్నువిధింపు 'తొందరపాటు' కాగందనగా శ్రీ శివకుమార్‌శాస్త్రి (ఇండిపెండెంట్ యు. పి.) పంపింగ్‌సెట్లపై పన్నును వ్యతిరేకించారు.

రైతులనుంచి సామాన్య ప్రజలనుంచి డబ్బు రాబట్టడానికి శ్రీ దేశాయ్ ప్రయత్నించడం 'చెరకుగడ్డనుంచి రసంతీయడానికి ప్రయత్నించడం'' వంటిదని ఆయన అన్నారు.

ఏప్రిల్ 9లోగా ప్రత్యేకతెలంగాణా: హైదరాబాద్ సదస్సు తీర్మానం
—"రుద్రసేన" అవతరణ: క్విట్ 'తెలంగాణా' నినాదాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 10:

ఏప్రిల్ 9 వ తేదీలోగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆదివారంనాడు రాత్రి ఇక్కడ రెడ్డి హాస్టల్ ఆవరణలో ఏర్పాటైన విద్యార్థి సదస్సు తీర్మానించింది.

రాష్ట్ర ఉభయ శాసనసభలలోను ఉన్న తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రతినిధుల పైన, తెలంగాణామంత్రులపైనా, తెలంగాణా ప్రజలకు విశ్వాసం సడలిపోయిందనీ అందువల్ల నిన్నటినుండి (మార్చి 9) నెలరోజులలోగా తెలంగాణాకు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాలని కోరుతున్నారనీ ఈతీర్మానంలో స్పష్టీకరించారు.

రాష్ట్రపతి పాలన

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటయ్యే లోగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం స్థానే రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని విద్యార్థి సదస్సు పేర్కొన్నది.

పాయంత్రం గం. 6 లకు ప్రారంభమైన ఈసదస్సు రాత్రి గం. 1—30వరకు కొనసాగింది. ఈసమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షత వహించారు.

"పరిపాలనా శృంఖలాలను విచ్ఛిన్నంచేసి, తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి సిద్ధించడానికి తెలంగాణా వీరపుత్రులమైన మేం ప్రతిజ్ఞ చేస్తున్నాం" అని ఈసమావేశానికి హాజరైన సుమారు 20 వేలమంది ప్రతిజ్ఞ చేశారు.

గత 12 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలు "అన్యాయాలను" సహించారనికూడా ఈప్రతిజ్ఞలో స్పష్టీకరించారు.

న్యాయవాది, హైదరాబాద్ నగర జనసంఘ్ మాజీ కార్యదర్శి వీరు ఇటీవలే ఆపార్టీనుండి రాజీనామా చేశారు) శ్రీ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

క్విట్ తెలంగాణా

విద్యార్థి నాయకుడు శ్రీ శ్రీధరరెడ్డి "క్విట్ తెలంగాణా" అనే కొత్త నినాదాన్ని లేవదీశారు. తెలంగాణా ప్రజలు ఇప్పుడు రక్షణలు అమలుపరచమని కోరడంలేదనిఆయన అన్నారు. మహాత్ముడు "క్విట్ ఇండియా" ఉద్యమాన్ని ఆగస్టు 9 వ తేదీన ప్రారంభించారని పేర్కొంటూ ఆయన భారత దేశ చరిత్రలో 9 వ తేదీకి చారిత్రాత్మకమైన విశిష్టత ఉన్నదని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కావడానికి విద్యార్థులు విత్తనాలు నాటారనీ, ఇక ఈవిత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి పలవంతంచేయవలసిన బాధ్యత తెలంగాణా ప్రజలమీద ఉన్నదని అన్నారు.

'రుద్రసేన'

యువతరంవారిచే ప్రత్యేక తెలంగాణా ఉద్యమం నడిపించే "రుద్రసేన" అనే ఒక నూతన సంస్థను ఏర్పాటు చేసినట్లు మరొక విద్యార్థి నాయకుడు వెల్లడించారు. ప్రజల శ్రేయస్సు కోసమే 'రుద్రసేన' పాటుపడుతుందని దేనికి ఈసేన చాటిచెబుతుందని ఆయన అన్నారు.

తెలుగు ప్రజల సమైక్యాన్ని సూచించడానికి "ఆంధ్రమాత" అనే పదాన్ని వాడడాన్ని మరొక విద్యార్థినాయకుడు ఖండించారు. జాతి అంతకూ తల్లి 'భారతమాతే'నని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని విమర్శిస్తున్నవారు తెలంగాణా భారతయూనియన్ నుండి విడిపోవడం వ్యాఖ్యానిస్తున్నారనీ, ఇది తప్పని చాలామంది ఈసమావేశంలో పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా దేశ సమైక్యాన్ని పెంపొందిస్తున్నదనీ, తెలంగాణా ఉత్తర, దక్షిణ సంస్కృతుల భాషల మేలుకలయిక అనీ పలువురు వక్తలు స్పష్టీకరించారు.

కమ్యూనిస్టు నాయకులు తెలంగాణా సమస్యను, ప్రజా పోరాటాన్ని కలగాపులగం చేసి ప్రజలలో అయోమయ పరిస్థితి సృష్టిస్తున్నారనీ తెలంగాణాలో భూస్వాములపై పోరాటం అనేది జరగడం లేదనీ పలువురు అన్నారు.

నాయకులపై విజ్ఞప్తి

ఒక విద్యార్థి ఒక గేయాన్ని పాడుతూ తెలంగాణా రాజకీయ రంగంలో పెద్దలైన డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తదితరులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చేరాలని ఆహ్వానించాడు. గేయం పూర్తయిన తర్వాత ఈ విద్యార్థి మాట్లాడుతూ పైన పేర్కొన బడినటువంటి నాయకులు అనేక సంవత్సరాలుగా తెలంగాణాకు అన్యాయం చేసి పాపం కట్టుకున్నారనీ, ఇప్పుడు ఈ ఉద్యమంతో

మిగతా 3వ పేజీలో

కార్యాచరణ మండలి ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 10: తెలంగాణాలో వివిధ జిల్లాలకు చెందిన తెలంగాణా ప్రజా సదస్సు ప్రతినిధులు ఇక్కడ సమావేశమై, ఒక కార్యాచరణమండలి ఏర్పాటు చేశారు. ఈ మండలిలో ప్రతి జిల్లా నుండి, జంట నగరాల నుండి ఇద్దరు సభ్యులకు ప్రాతినిధ్యం వుంటుంది.

శ్రీ మదన్‌మోహన్ ఈ మండలికి కన్వీనర్‌గా వుంటారు. పికెటింగ్, సత్యాగ్రహం వంటి కార్యకలాపాలను ఈ కార్యాచరణమండలి నిర్వహించనున్నట్లు తెలుస్తున్నది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం యొక్క ఆవశ్యకతను గురించి కేంద్ర ప్రభుత్వానికి వివరించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి ఈ మండలి నిర్ణయించింది.

దొంగనోట్ల స్వాధీనంపై రాజ్యసభలో రభస
భూపేష్‌గుప్త ఆరోపణకు కాంగ్రెస్ సభ్యుల తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 10: రాజ్యసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు "ఇది నకిలీప్రభుత్వం" అని ఆరోపించడంతో కాంగ్రెస్‌సభ్యులు ఆక్షేపణగా గొంతెత్తి కేకలు వేశారు.

"భూపేష్ తన ఆరోపణలనుఉపసంహరించుకోవాలి" అని పెక్కుమంది బిగ్గరగా అన్నారు.

"మేము ఆయన చెప్పేది వినబోము" అని కొందరు బెదిరించారు.

అయితే శ్రీ గుప్త వారి ఆక్షేపణలను లక్ష్యపెట్టకుండానే "ఇది నకిలీప్రభుత్వం అని "మరొకసారి అంటున్నాను" అన్నారు.

కొన్నినిమిషాలపాటు గందరగోళం చెలరేగింది. ఆ తర్వాత స్వతంత్రసభ్యుడు ప్రొఫెసర్ ఎం. రత్నస్వామి "ఈప్రభుత్వం నకిలీప్రభుత్వం నకిలీపనులు చేసేప్రభుత్వంకాదు అని శ్రీ గుప్త అభిప్రాయమై వుండాలనే మేము తలపోస్తున్నాను" అన్నప్పుడు సభలో కొంతశాంతి ఏర్పడ్డది.

కోయంబత్తూరుకు చేరువగావున్న పుగలూరులో కోటి రూపాయల విలువగల రెండు రూపాయల దొంగనోట్లను స్వాధీనంచేసుక్ సంఘటనపై శ్రీదహ్యాభాయ్‌పటేల్(స్వతంత్ర) కాల్ అటెన్షన్ తీర్మానాన్ని సభ చర్చిస్తున్న సమయంలోనే యిది జరిగింది.

తీర్మానానికి ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సి. సెఠీ జవాబిస్తూ మార్చి 6 వ తేదీని అయిదులక్షల రూపాయలనోట్లు స్వాధీనం చేసుక్ న్నామని వాటిని స్వాధీనంచేసుకొన్నప్పుడు నోట్లపై నెంబర్లు వెయ్యలేదనీ రిజర్వుబ్యాంకు గవర్నర్ సంతకంకూడా నకిలీదేననీ అన్నారు.

ముద్రించబడిన లేదా అప్పుడే చెలామణి చెయ్యబడుతున్న దొంగనోట్లను స్వాధీనంచేస

(మిగతా 3 వ పేజీలో)

రు. 18 కోట్లకు పైగా భూమిశిస్తుబకాయిలు
అసెంబ్లీలో మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: 1968 మార్చి 31 నాటికి వసూలు గాకుండా మిగిలిపోయిన భూమిశిస్తు బకాయిలు మొత్తం రు. 18,45,59,524 మేరకు కలదని నేడు అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజా చెప్పారు.

శ్రీ ఎన్. వేమయ్య, మరో ఇద్దరు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ మంత్రి పై సమాచారం ఇచ్చారు.

అదే తేదీకి తక్కావి, వ్యవసాయ రుణాల రూపంలో రు. 3,50,69,855 ల మేరకు బకాయిలు ఉన్నట్లు మంత్రి చెప్పారు.

1967 లో రాష్ట్రంలో హరిజనులకు, హరిజనులు కాని ఇతర భూవసతిలేని పేద రైతులకు మొత్తం 2,03,428 ఎకరాల భూమిని ఇచ్చినట్లు మంత్రి శ్రీ పి. గున్నయ్యకు తెలియజేశారు.

హరిజనులకు 26 శాతం భూములు ఇచ్చారు.

శ్రీశైలం ప్రాజెక్టుక్రింద నష్టపరిహారం సమస్య

శ్రీశైలం లేక పోచంపాడు ప్రాజెక్టుల క్రింద నష్టపరిహారం ఇవ్వడానికి అంచనాల సంఘం ఏర్పాటు చేయలేదని నీటిపారుదల మంత్రి శ్రీశైలం సిద్ధారెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ పి. సుబ్బయ్య (కమ్యూ) తో చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన నీటిలో మునిగే గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించే సమస్యలపై సలహా ఇవ్వడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు

(మిగతా 3వ పేజీలో)

అసెంబ్లీ కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 10: మార్చి 11, 12, 13, 14 తేదీలలో రాష్ట్ర శాసనసభ బడ్జెట్ (వోట్ ఆన్ అక్కౌంట్) పై చర్చను కొనసాగిస్తుంది.

1969—70 సంవత్సరానికి బడ్జెటుపై వోట్ ఆన్ అక్కౌంట్‌పై మార్చి 15 న చర్చిస్తుంది.

మార్చి 17 వ తేదీన 1968—69 సంవత్సరానికి వ్యయంపై అనుబంధ అంచనాల గురించి చర్చ, వోటింగు జరుగుతుంది.

మార్చి 18 వ తేదీన అప్రోప్రియేషన్ బిల్లులపై సభ చర్చిస్తుంది. అనాటితో శాసనసభ సమావేశాలు ముగుస్తాయి.

రెండురోజులలో హౌస్ సర్జన్ల సమ్మె విరమణ
ముఖ్యమంత్రి హామీ ఫలితం

హైదరాబాద్, మార్చి 10: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో సంప్రతింపుల అనంతరం ఉస్మానియా ఆస్పత్రి హౌస్‌సర్జన్లసంఘం అధ్యక్షుడయిన డాక్టర్ మసూద్‌అలీమీర్జా ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ ఒకటి రెండురోజులలో సమ్మెనువిరమించే అవకాశం కలదని ప్రకటించారు. శ్రీ మీర్జా, ఇతర కార్యవర్గ సభ్యులతో కలసి ముఖ్యమంత్రిని, జన సంబంధ శాఖమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీతో సంభాషణలు సాగించారు.

జూలై నాటికి హౌస్‌సర్జన్ల కోర్కెలను ప్రభుత్వం పరిశీలించి ఒక నిర్ణయానికి రాగలదని ముఖ్యమంత్రి హామీయిచ్చినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని హౌస్‌సర్జన్లుకలసిపోరాడుతున్నారని ఇక మీదటకూడా ఈ సమైక్యత ఉండగలదనే ఆశిస్తున్నానని శ్రీ మీర్జా అన్నారు. 10 రోజులుగా రాష్ట్రం అంతటా వేయిమంది హౌస్‌సర్జన్లు సమ్మె సాగిస్తున్నారు.

బియ్యం సేకరణ ఉత్తర్వుకు సమర్థన

హైదరాబాద్, మార్చి 10. 1967 రాష్ట్రప్రభుత్వ బియ్యంసేకరణ ఉత్తర్వు క్రమమైనదేనని హైకోర్టు నేడుతీర్పులో స్పష్టంచేసింది. వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన కొందరు రైస్ మిల్లర్లు దాఖలుచేసుకున్న రిట్‌పిటిషన్లను న్యాయమూర్తి శ్రీ చిన్నప్పరెడ్డి కొట్టివేశారు.



హైదరాబాద్‌లో విద్యార్థుల సమ్మె
కళాశాలలవద్ద పోలీసుదళాల కాపలా

హైదరాబాద్, మార్చి 10: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడేవరకు తరగతులను బహిష్కరించాలని తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు నేడు తరగతులకు రాలేదు విద్యార్థులు జట్లు జట్లుగా యూనివర్శిటీ ఆవరణంలో తిరుగాడుతూ, తరగతులకు వెళ్ళబోతున్న ఇతర విద్యార్థులను సమ్మెలో చేరవలసిందని కోరారు.

ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ దేశపాండే, నిజాం కళాశాల, ఉస్మానియా స్త్రీల కళాశాల మామూలుగానే పనిచేస్తున్నాయని అన్నారు.

ఆర్ట్సు కళాశాలలో ఉదయం పూట కొందరు విద్యార్థులు తరగతులకు హాజరైనా, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బృందం ఒకటి అక్కడకు రావడంతో విద్యార్థులంతా బయటికి వచ్చివేసినట్లు ఒకరు చెప్పారు.

నగరంలోని అనేక ఇతర కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు కూడా తరగతులకు హాజరు కాలేదు.

నగరంలోని వైద్య కళాశాలల విద్యార్థులు కూడా తరగతులు బహిష్కరించారు.

వరంగల్‌లో కూడా విద్యార్థులు సమ్మె చేసినట్లు వార్తలు వచ్చాయి.

హైదరాబాద్‌లోని అన్ని కళాశాలల వద్ద సాయుధ పోలీసు గస్తీ దళాలను, కేంద్ర రిజర్వు పోలీసు దళాలను కాపలా వుంచారు.

విద్యార్థినాయకుని విజ్ఞప్తి

ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ మల్లికార్జున్, నేడొక ప్రకటనలో విద్యార్థులు శాంతియుతంగా వ్యవహరించాలని, ప్రత్యేక తెలంగాణా లక్ష్యసాధనకు భంగం వాటిల్లచేసే ఎటువంటి హింసా దౌర్జన్య చర్యలకు దిగవద్దని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ఉద్యోగుల ఆందోళన కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 10: తమకోర్కెలు సాధించడానికి అవసరమైన కార్యక్రమం రూపొందించే నిమిత్తం తెలంగాణా ఎన్. జి. ఒ. లు, ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు ఒక కార్యాచరణసంఘాన్ని ఏర్పాటుచేశారు. మార్చి 17 వ తెలంగాణా ఉద్యోగుల దినోత్సవాన్ని జరపడానికి కార్యాచరణ సంఘం నిర్ణయించింది. ఏప్రిల్ మొదటివారంలో సమ్మె ఉంటుంది. మార్చి 24, 25 తేదీలలో రిలే నిరాహార దీక్షలనుకొనసాగిస్తారు.

తెలంగాణా ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోర్కెలలో ప్రధానమైనవి:

(1) ప్రభుత్వడిపార్టుమెంటులు,స్థానికసంస్థలనుండి నాన్—ముల్కీల తొలగింపు.

(2) సెక్రటేరియట్‌లో సమానస్థాయిలో డిపార్టుమెంటు అధినేతలు నియమించాలి.

(3) తెలంగాణా ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో సీనియారిటీ జాబితా.

(4) వేతనాలసాయి పెరిగినందున 300 రూపాయలలోపు వేతనాలుగల ఉద్యోగాలలో రిజర్వేషన్ నిబంధనను సవరించాలి. 700 రూపాయల వేతనాలుగల ఆంధ్ర ఉద్యోగులకు ముల్కీనిబంధనలవర్తింపు.

(5) తెలంగాణా ఉద్యోగులను ఏదో ఒక సాకుతో ఉద్యోగంనుండి విరమింపచేయడానికి ఉద్దేశించిన జి. ఓ.లురద్దు చేయాలి.

(6) ఉద్యోగాలలో తెలంగాణావారిని చేర్చుకొనడానికి 30 సంవత్సరాల నిబంధన.

(7) 1947 వేతనాల సవరణల అనుసరించి వేతనాలవర్తింపు.

(8) హైదరాబాద్ రాష్ట్రంలోపలి ఉద్యోగులు అందరకు ఇంటిఅద్దె అలవెన్సు.

(9) నాన్‌ముల్కీల తొలగించిన తరువాత

(మిగతా 3 వ పేజీలో)

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-56
వారి సిగరెట్ల ప్రస్తుత ధరల
ప్రకటన

		రు పై
పనామా	20 సిగరెట్లు	1-10
ఎస్క్వైర్ (ఫిల్టర్ టిప్)	10 ,,	0-55
టాజ్ (బ్రౌన్)	10 ,,	0-50
గేలార్ (ఫిల్టర్ టిప్)	10 ,,	0-50
గోల్డెన్స్ గోల్డు ఫ్లేక్	10 ,,	0-40
టాజ్ మహల్	10 ,,	0-30
డైమండ్ ఇండియన్ గోల్డు ఫ్లేక్	10 ,,	0-27

చూడండి
Fieldmarshal
ఫీల్డ్‌మార్షల్
డీజెల్ ఎంజన్లు లేక రోలర్
బేరింగులమధ్య ఏందున
మీకెటువంటి లాభాలో



● మరింత శక్తినిస్తుంది
● తక్కువ నూనె ఖర్చు
● ఒడుదుడుకులేకుండ నడుస్తుంది
కార్ఖానా నిర్మాణం
రక్షణ, సమర్థమైన
విక్రయానంతర సర్వీసు .
తయారుచేయువారు:
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజ్‌కోట్-2
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
బాట్లీబాయ్
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్.
10-16-456 మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ
అసోసియేట్. బాట్లీబాయ్ ప్రైవేట్ లిమిటెడ్ సిల్వర్‌జూబిలీ పార్క్ రోడ్, బెంగుళూరు—2.

కనిపించుటలేదు
నా తల్లి సరస్వతమ్మ మతిస్థిమితం లేనందువల్ల రెండవ తేదీ నుండి కనిపించుటలేదు వయస్సు 70 సంవత్సరాలు సన్నగా ఎర్రగా వుంటుంది. పేరు అడిగితే చెబుతుంది
కనిపించినవారు నాకు తెలియచేయ గోర్తాను
అట్లూరి రామమోహనరావు
ఫోన్: 4500 మరియు: 4411
నవోదయ పబ్లిషర్సు,
విజయవాడ—2.



ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి వ్రాయండి.
TELE-CENTRE (APV-10).
Post Box No. 1484. Delhi-6.

రు 500/- నుండి రు 12000/-
అప్పు దొరకును
వివాహము వ్యాపారము ఇల్లు కొరకు స్కూటర్ నగరాలకు స్వంతపూచీ మీద అప్పు దొరకును. సులభమైన 60 వాయిదాలలో తీర్చవచ్చును. ఫ్రీ ప్రాస్పెక్టసుకై నేడే ఇంగ్లీషులోగాని హిందీలోగాని వ్రాయండి
KUBER FINANCE PVT. LTD.
SEETLA (K-31), AMRITSAR.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ
పౌల్ట్రీ రిసెర్చి స్టేషన్, కాకినాడ
టెండరు నోటీసు
తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ కోళ్ళ పరిశోధనా కేంద్రమునకు 1—4—1969 నుండి 31—3—1970 వరకు కావలసిన తవుడు, నూకలు వగైరా సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు తేది — 25—3—69 మధ్యాహ్నం 3—00 గం.ల వరకు అంగీకరించబడును. సదరు టెండర్లు అదేరోజున 5—00 గంటలకు దీనికి సంబంధించిన కమిటీ మెంబర్లచే తెరువబడును.
ఈ టెండరుకు సంబంధించిన ఫారములు షెడ్యూలు మరియు ఇతర షరతులు రూ. 5—15 లు రొక్కంగాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి ఈదిగువ ఆఫీసునుండి పొందవచ్చును.
ఇతర విషయాలకు ఈదిగువ ఆఫీసునుండి పనిచేయు సమయములందు పొందవచ్చును.
సూపరింటెండెంటు,
పౌల్ట్రీ రిసెర్చి స్టేషన్, కాకినాడ.

ఏలూరులో ఇళ్ళ దోపిడీ నేరాలు

ఒకని అరెస్టు : ఆస్తులు స్వాధీనం

ఏలూరు, మార్చి 10: ఇక్కడ తూర్పు వీధిలో ఒక ఇంటిలో జరిగిన దొంగతనం సందర్భంలో పోలీసులు ఎల్పాటి బాలాంజనేయులు అనువానిని అరెస్టుచేసి ఈ దొంగతనానికి సంబంధించిన 99 కాసుల బంగారంతో పాటు, అనేక ఇతర ఇళ్ళ దోపిడీల సందర్భంలో దొంగిలింపబడిన ఆస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. కిషన్‌సింగ్ ఎర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.బి. ప్రభాకరరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ సి.హెచ్.వి. నారాయణరావు, శ్రీ హెచ్. జి. షిషాలు ఈ అరెస్టు జరిపి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (మ.వి)

శ్రీ కీలక నామసంవత్సర
ఫాల్గుణ బహుళ సప్తమి
1969 మార్చి 11, మంగళవారం
బహుళ సప్తమి రా. 11—48
జ్యేష్ఠ సా 5—45
వర్జ్యం: రా.10—08 మొ2—37 వరకు

బుద్ధికేంద్రముల ఊర్ధ్వ ముఖోన్మీలనకు మార్గం

పూర్వముఖముగా బుద్ధి కేంద్రముల ఉన్మీలనం మొదట శిరస్సులోను, పిమ్మట శిరస్సుకు పైననూ చైతన్యము ఏకాగ్రం చెయ్యడంవలన సాధ్యమవుతుంది. దివ్యశాంతి, దివ్యశక్తి, దివ్య తేజస్సు, దివ్యజ్ఞానం, దివ్యానందం సీలోని కవత ంచవలెననెడి తీవ్రాకాంక్ష, తీవ్రేచ్ఛ దీనికి అవశ్యకములు. మొదట అవతరించవలసినది శాంతి.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 11, మంగళవారం

శాంతి భద్రతలపై అసెంబ్లీ చర్చ

అల్లరులను ప్రోత్సహించడం తమ హక్కు అనీ, శాంతి భద్రతల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత అనీ ప్రతిపక్షాల నాయకులు భావించినంతకాలం రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు ఏవీ పరిష్కారం కావు. అల్లరులను నిరోధించి, శాంతి భద్రతలను రక్షించడం ఒక్క ప్రభుత్వ బాధ్యతే అని ప్రజలు, ప్రతిపక్షాలు భావించితే, రాష్ట్ర ప్రభుత్వ సాధన సంపత్తి, శక్తి సామర్థ్యం అంతా ఆ బాధ్యతా నిర్వహణలోనే ఖర్చు అయిపోతూవుంటవి.

అరాచకశక్తులను అదుపు చేయడం ప్రజలకు సాధ్యమైనంతగా ప్రభుత్వానికి సాధ్యంకాదు. ప్రతిపక్షాలు కల్లోలాన్ని అతి సులభంగా ప్రోత్సహింప కలుగుచున్నవే గాని, అవి ప్రారంభమైన తరువాత వాటిని అదుపుచేయగల శక్తి, ఆందోళనను క్రమబద్ధం చేయగల సామర్థ్యం ప్రతిపక్షాలకు లేకుండా వున్నవి. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడ లేకపోయినదనే ప్రతిపక్షాల ఆరోపణ కేవలం నిరాధారమైనది కాదు. పరిస్థితి పూర్తిగా విషమించేవరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనవలసిన చర్యలను గురించి విచారించనేలేదు. ఆందువల్లనే ప్రజలు స్వస్థానాలను వదలి, ప్రాణభయంతో తల దాచుకొనడానికి ఎక్కడెక్కడికో వెళ్లిపోవలసివచ్చింది. ప్రజ లీవిధంగా వెళ్లిపోలేదని ముఖ్యమంత్రి అయినా చెప్పలేరు.

రాష్ట్ర శాసనసభలో శాంతి భద్రతల పరిస్థితిపై మూడు రోజులు జరిగిన చర్చకు సమాధాన మిస్తూ "ఏది ఏమైనా విధ్యుక్త ధర్మం విడనాడడం నా తత్వంకాదు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రికి ఉండవలసిన తత్వాల్లో అది ముఖ్యమైనదే. అయితే ఆ విధ్యుక్త ధర్మ నిర్వహణకు అవసరమైన మన స్తత్వం అంతకంటే ముఖ్యమైనది. విధ్యుక్త ధర్మాన్ని ఆచరించినప్పుడు గాని, ఆ ధర్మాన్ని పరిత్యజించిందీ, పాటించిందీ వెల్లడికాదు.

ముఖ్యమంత్రి రాజీనామాచేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైనదని, మంత్రులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినారని వాదించిన ప్రతిపక్ష సభ్యులు తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి నిర్మాణాత్మకమైన సూచనలు ఏమీ చేయలేదు. ముఖ్యమంత్రి రాజీనామా అసలు సమస్యకు పరిష్కార మార్గంకాదు. ముఖ్యమంత్రి పదవి కొరకు, కొన్ని ఉద్యోగాలకొరకు తెలంగాణావారు ఈ ఆందోళనను సాగిస్తున్నారని చెప్పేవారు తెలంగాణా ప్రజలకు తీరని అపచారం చేస్తున్నారు. నాలుగు మంత్రి పదవుల కొరకు, పది ఉద్యోగాలకొరకు ఈ ఆందోళన ప్రారంభమైనదని అభిప్రాయపడినంతవరకూ అసలు సమస్యా పరిష్కారానికి దారి కన్పించదు.

ఈ చర్చవల్ల ఒక్క విషయం వెల్లడి అయింది. క్రిందటి పన్నెండు సంవత్సరాల్లోనూ తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరుగలేదనే విషయంలో అన్ని పక్షాలవారూ ముఖ్యమంత్రితో సహా అంగీకరించారు. కనుక తెలంగాణా వారు ఇప్పుడు సాగిస్తున్న ఆందోళన సబబు అయినదే అని కూడా అంగీకరించవలసి వుంటుంది. తెలంగాణా ప్రజల్లో నేటి ప్రభుత్వం పట్ల విశ్వాసం కలిగించడానికి ఏ చర్యలు అవసరం అనే విషయాన్ని ముఖ్యమంత్రి విచారించవలసివుంటుంది. శాసనసభలో జరిగిన మూడురోజుల చర్చకు సమాధాన మిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణాప్రాంత అభివృద్ధికి నేటినుంచి తీసుకొనదలచిన చర్యలను వివరించారు. వచ్చే అయిదు సంవత్సరాల్లో తెలంగాణా మిగులు నిధులను పూర్తిగా ఆ ప్రాంతంలోనే ఖర్చుచేయదలచినట్లు హామీ ఇచ్చారు. ఈ హామీలు తెలంగాణా ప్రజలను తృప్తిపరచలేవని అప్పుడు స్పష్టమైనది. తెలంగాణా నిధులతోనే తెలంగాణా ప్రాంత అభివృద్ధి కార్యక్రమం పూర్తి అవుతుందని ఆర్థిక శాస్త్రవేత్తలు ఎవ్వరూ అంగీకరించరు.

తెలంగాణా మిగులు నిధులతో పాటు తెలంగాణా ప్రాంతం సర్వతో ముఖ అభివృద్ధికి మరెంతో సొమ్ము ఖర్చుచేయవలసి వుంటుంది. ముఖ్యమంత్రి ఆవిధమైన హామీ ఇవ్వవలసి వుంటుంది. తెలంగాణా అభివృద్ధికి ఈ మిగులు నిధులు చాలవని, ఇంతకాలం ఆ నిధులను ఇతరత్రా ఖర్చుచేయడం వల్ల తెలంగాణా అభివృద్ధి కాలేదని భావించడం వల్లనే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అవసరమనీ, సాధ్యమనీ ఒకవర్గం వారు భావించడం జరుగుతూ వుంది. ముఖ్యమంత్రిగాని, ముఖ్యమంత్రి రాజీనామా ఇస్తే అన్ని సమస్యలూ పరిష్కారం కాగలవని వాదించిన ప్రతిపక్ష ప్రముఖులుగాని ఈ వ్యవహారాన్ని విచారించనేలేదు. ప్రత్యేక తెలంగాణా కోరిక 'ఆత్మహత్యా సదృశం' అని శపించినందువల్ల ప్రయోజనం లేదు. దాదాపు మూడు మాసాలుగా ప్రత్యేక తెలంగాణా ఆందోళన జరుగుతూ వుంటే అందుకు సంబంధించిన ఆర్థిక విషయాలను ముఖ్యమంత్రి ఈ చర్చ సందర్భంలో వివరించకలిగి వుండవలసింది.

రాష్ట్ర శాసనసభలో మూడు రోజులు జరిగిన చర్చను ఎవరికివారు రాజకీయ ప్రయోజనాలను పొందడానికి ఉపయోగించుకొన్నారేగాని, సామాన్య ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను అన్వేషించడానికి ఈ చర్చను వినియోగించుకొనకపోవడం విచారకరం.

బీహార్ మంత్రివర్గ నిర్మాణం గొడవ

బీహారులో శ్రీ హరిహరసింగ్ తలపెట్టిన మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నం ప్రమింగడానికీ, క్రక్కడానికీ వీలుకాని సంకటావస్థలో పడింది. మంత్రివర్గంలోనికి శ్రీ రామ్‌ఘర్ రాజాను చేర్చుకొనడానికి నిశ్చయించడం మూలంగా ఏర్పడిన విపరీత సన్నివేశమిది.

కాంగ్రెస్ సోషలిస్టు లక్ష్యాలను వ్యతిరేకించే జనతాపార్టీతో పొత్తు కలుపుకోడమే మొదట అప్రశస్తం. ఆ విషయంలో ఒకవేళ కొంత రాజీ పడేటందుకు వీలున్నా సుప్రీం కోర్టు అభిశంసనలకు గురి అయిన రామ్‌ఘర్ రాజాను మంత్రివర్గంలోనికి తీసుకొనిరాదలచడం మరింత ఆక్షేపణీయం. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో సహా పలువురు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు సైతం దీనిపై ఆమోద ముద్ర వేయనుంకించడం అత్యంత విడ్డూరం.

మిశ్రమ మంత్రివర్గంలో జనతా పార్టీని భాగస్వామిగా చేర్చుకొన్నా శ్రీ రామ్‌ఘర్ రాజాను చేర్చుకొనడానికి వీలుండదని మొదట్లో అందరూ అనుకున్నదే. శ్రీ రామ్‌ఘర్ రాజా సైతం ఆదిలో ఈ అభిప్రాయంతో ఏకీభవించి, తాను కాకుండా తనచే నిర్దేశించబడినవారు మాత్రమే మంత్రివర్గంలో చేర్చుకోబడేటందుకు అంగీకరించడం జరిగింది. కాని, ఇంతలోనే మరల ఏమి తంత్రం కొనసాగినదో, తుదకు ఆయన కూడా మంత్రి పదవి నలంకరించడానికి సిద్ధమైనారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ విషయమై తీవ్రమైన ఆక్షేపణ ప్రకటించి కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చేటంతవరకూ గూడ శోక పోతే గప్పచుప్పుగా ఈ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ వ్యవహార కాండ అవ్యాహతంగా సాగిపోయేదే. కాంగ్రెసు గౌరవ ప్రతిష్ఠలు దీనిమూలంగా ఎంతమేరకు మట్టి గలిసిపోతాయనేది ఆ తరువాతి మాట.

కావికాలం వచ్చి, అత్యధికసంఖ్యాకబలంతో మంత్రివర్గ నిర్మాణం చేసే తాహతు కాంగ్రెసుకు లేనప్పుడు ఇతర పార్టీలతో పొత్తు కూడి అది మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నించడం అవసరమే కావచ్చు. కాని, ఆ మంత్రివర్గ నిర్మాణానికి కూడా ఒక నీతి, నియమమూ ఉండాలి. ఎలాగో అలా అధికార స్థానాల నాక్రమించడమే ముఖ్య లక్ష్యం కారాదు. అనురూపమైన ఆలోచనా ధోరణిగల పార్టీలతో కలుపుకొన్న పొత్తు మాత్రమే కొంత కాలంపాటు నిలిచి పరిపాలనం ఒడుదుడుకులులేకుండాకొనసాగడానికి వీలౌతుంది. లేనియెడల, అంతస్సంఘర్షణ లనేకం బయలుదేరి అప్రతిష్ఠను మరింతగా తలకుచుట్టుకొని ఆ పొత్తు తిరిగి విచ్ఛిన్నం కావడానికి ఎంతోకాలం పట్టదు.

హీనదశలో ఉన్న కాంగ్రెసు గౌరవ ప్రతిష్ఠ అను దేశంలో ఇనుమడింప జెయ్యడం ఎట్లనేదే మిశ్రమ మంత్రివర్గ స్థాపనలో సైతం కాంగ్రెసుకు ముఖ్య లక్ష్యంగా వుండడం అవసరం. ఘనమైన పద్ధతిలో మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం చెయ్యలేకపోతే ఆ ప్రయత్నము ప్రతిపక్షాలకే వదలివేసి తాను ప్రతిపక్షంగా వుంటూ ప్రతిపక్ష ధర్మాలను నిర్వర్తించడం శ్రేయస్కరం — ప్రజల మన్ననల నందుకొనేవిధంగా వ్యవహరించడానికి అనువైన అవకాశాలు ఏ అవస్థలోనైనా లభిస్తాయి.

మారిపోయిన నేటి దేశ పరిస్థితులలో కాంగ్రెసు ఎన్నికలకు పూర్వమందుకూడా అనురూపలక్ష్యాలుగల ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తులు కల్పించుకోడం అవసరమేమో అనిపిస్తున్నది. ఏలనంటే, అత్యధిక సంఖ్యాబలంతో కాంగ్రెసు ఎన్నికలలో గెలుపొంది నిస్సవత్నంగా అధికారం చలాయించే రోజులు వెనుకబట్టినట్టు నేటిపరిణామములబట్టి స్పష్టపడక మానదు. తిరిగి మంచిరోజులు వచ్చి ప్రజాభిమానమును సంపూర్ణముగా చూరగొనగల స్థితిని చిక్కబట్టుకొనే పర్యంతమూ ఇతర పార్టీలతో పొత్తు కలుపుకొనే విధానాలను కాంగ్రెస్ ప్రత్యేక శ్రద్ధతో అనుసరించడం అపేక్షణీయమే.

అయితే, ఏ పరిస్థితులలోనూ ప్రజల దృష్టిలో తన యోగ్యతను భ్రష్టపరచుకొనేపొత్తులనుమాత్రం వర్జించడానికే కాంగ్రెసు సర్వథా కృతనిశ్చయమై వుండడం అవసరం. కూడని పొత్తులతో నైతికంగా దిగజారిపోయే కాంగ్రెసు తనను తానే ఉద్ధరించుకోలేని దుస్థితిలో పడిపోయేటప్పుడు ఇక దేశాన్ని ఉద్ధరించడ మనేది ఎలా సంభవిస్తుంది?

బీహారు గవర్నరుగా దీర్ఘకాలం పనిచేసి బీహారు పరిస్థితులను బాగుగా ఎరిగిన శ్రీ యం. అనంతశయనం అయ్యంగారు శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామాను గొప్పగా ప్రశంసించడం గమనించదగినది. శ్రీ రాంఘర్ రాజావంటి వారితో పొత్తు కలుపుకొనే బదులు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా, శ్రీ భోలా పశ్వాన్ శాస్త్రివంటి ప్రాత కాంగ్రెసు నాయకులను మంత్రివర్గంలో చేరవలసిందిగా కాంగ్రెస్ ఎందుకు ఆహ్వానించగూడదు, అని ఆయన ప్రశ్న. వ్యక్తిగత విబేధభావాలచే ఐకమత్యమును కోల్పోయి ఛిన్నాభిన్నమై పోయినందువల్లనే కాంగ్రెసుకు ఇప్పుడీ పాట్లు అనివార్యంగా సంప్రాప్త మవుతున్నవి.

పాలకొల్లు మహిళా మండలి వార్షికోత్సవం

పాలకొల్లు, మార్చి 20: పాలకొల్లు మహిళా మండలి దశమ వార్షికోత్సవం, బాలవిహార్ తృతీయ వార్షికోత్సవం మార్చి 8వ శ్రీమతి ఆర్. టి. అనంతలక్ష్మి అధ్యక్షతన ఇక్కడ జరిగినాయి. శ్రీమతి పోలిసెట్టి లంబ స్వాగతం చెప్పారు. శ్రీమతి అనంతలక్ష్మి, డాక్టర్ శకుంతలాదేవి, శ్రీమతి అంత్యల శారదాదేవి మహిళామండలికార్యకలాపాలను, మహిళలబాధ్యతలనుగురించివక్కాణించారు. శ్రీమతి బంగారు రాజేశ్వరి ఆర్య కార్యదర్శి నివేదికను సమర్పించారు. శ్రీమతి బంగారు సావిత్రి తొలకవందన సమర్పణ చేశారు.

నూతన సంవత్సరానికి ఈ క్రిందివారితో కార్యవర్గం ఎన్నికైనది. శ్రీమతులు పోలిసెట్టి కమలాంబ: అధ్యక్షురాలు, ఆర్. సత్యవతి: ఉపాధ్యక్షురాలు, ఎన్. అనసూయ: కార్యదర్శిని, ఆర్. నిర్మల, ఎ. ఆండాళ్ళు: సహాయ కార్యదర్శినులు, బి. రాజేశ్వరి ఆర్య: కోశాధికారిణి, బి. లక్ష్మీనరసమ్మ, బి. సావిత్రిబాబు ఎ. రత్నమాల, కె. మంగతాయారు, ఎం. శకుంతల, ఎ. శారదాదేవి, ఎం. ఆండాళ్ళు, ఎం. సీతామహాలక్ష్మి, వి. సర్వలక్ష్మి సభ్యురాండ్రు. (మా. వి.)

అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదనలో జాప్యం

ముఖ్యమంత్రి లోపంలేదని సభాపతి రూలింగ్

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 10:

బడ్జెట్‌ను ముందు శాసనమండలిలో ప్రవేశపెట్టడం సభా సంబంధ నలకు విరుద్ధమని ఆరోపిస్తూ శ్రీ సి. వి. కె. రావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభాహక్కుల సంఘానికి నివేదించవలసిన అవశ్యకతలేదని, ఈ వాదనలో పటుత్వంగాని, దోషారోపణకు ప్రత్యక్షాధారంగాని లేదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

ఈ విషయంపై సభాపతి తమ రూలింగ్‌లో ఇలా అన్నారు:

"ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి 1969—70 సాలుసరి ఆర్థిక నివేదికను మార్చి 3వ తేదీన శాసనమండలిలో ముందు అదేరోజు ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టి, తర్వాత అదే రోజు ఉదయం 11—45 గంటలకు శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా సభాహక్కులకు భంగకరంగా వ్యవహరించారని, కనుక ఈ విషయాన్ని సభాహక్కుల సంఘానికి నివేదించి, వారి అభిప్రాయాన్ని తెలిసికోవాలని కోరుతూ, శాసనసభ నిబంధనావళిలోని 173 సూత్రం క్రింద మార్చి 7వ తేదీన శ్రీ గౌతులచ్చన్న అధితరుల నుంచి, దీనికి ముందు మార్చి 4వ తేదీన శ్రీ సి.వి.కె. రావు నుంచి రెండు నోటీసులు వచ్చాయి.

"కారణాలు ఎటువంటివైనప్పటికీ అవి సమర్థనీయమైనా, కాకపోయినా బడ్జెట్‌ను శాసనమండలిలో ప్రవేశపెట్టిన తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టడం సక్రమమైనదైనా, రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలకు ఆయువుపట్టు అయిన బడ్జెట్ ప్రతిపాదనలను ముందు శాసనసభకు బదులు శాసనమండలిలో వెల్లడించడం సభాహక్కులకు భంగకరమవుతుందా' అన్నదే ఇక్కడ పరిశీలించవలసిన విషయం.

"ఈ సమస్యపై నా అభిప్రాయాన్ని ప్రకటించడానికి ముందు బడ్జెట్ ప్రతిపాదనను శాసనసభకు ముందు, శాసనమండలిలో దేనికి ప్రవేశపెట్టవలసి వచ్చినదో దానికి సంబంధించిన వాస్తవ విషయాలను వివరించి, అప్పైన ఇందులోని మంచిచెడ్డలను పరిశీలించడం సముచితమని నేను భావిస్తున్నాను.

"రెండు నోటీసులను పరిశీలించి చూస్తే, బడ్జెట్‌ను శాసనసభలో ఆలస్యంగా ప్రవేశపెట్టడానికి దారితీసిన పరిస్థితుల గురించి గాని, దాన్ని ఒక సభాహక్కుల సమస్యగా పరిగణించడానికి దోహదం చేసే కారణాలను గురించి గాని వాటిలో ఎటువంటి ప్రస్తావన లేదు. అయితే ఈ సందర్భంలో ఒక విషయాన్ని గుర్తుకు తేవడం అవసరం. 1969—70 బడ్జెట్ అంచనాలను మార్చి 3వ తేదీ ఉదయం 11 గంటలకు ఉభయ శాసనసభలలో ప్రవేశపెట్టబడతాయని సభ్యులకు నోటీసులు అందజేయబడ్డాయి. దీని ప్రకారం, అంటే ఈ నోటీసులలో సూచించబడిన కార్యక్రమాన్ని నిర్వర్తించడానికిగాను మార్చి 3వ తేదీ ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశమయింది. ఇద్దరు కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తి అయిన తర్వాత, ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే లేచి నిలబడగానే దాదాపు యావన్మంది సభ్యులు, మార్చి 3వ తేదీన బడ్జెట్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఒక అభ్యంతరం లేవనెత్తారు. దీనికి కారణాలను ఇక్కడ వివరించవలసిన అవసరం లేదు.

"దానిపై జరిగిన చర్చ సుమారుగంట కాలాన్ని మింగివేసింది. సభాపతి సభ్యులందరి వాదనలు విని తన రూలింగ్ ప్రకటించారు. శాసనసభ నిబంధనానుసారం సభలో యుదకటొన్నైనా, ఒక అంశంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రతిపాదించే హక్కు సభ్యులకు ఉన్నదని, ఇది ఒక్క విహితమైన హక్కు మాత్రమేగాక, ప్రపంచంలోని అన్ని శాసనసభలు దీన్ని ఎంతో అమూల్యమైన హక్కుగా పరిగణిస్తున్నవన్న విషయాన్ని ప్రత్యేకంగా ఇప్పుడు నేను వివరించవలసిన అవసరం లేదు. విషయం ఇది కనుక, సభ్యుల అమూల్యమైన ఈ హక్కులను ఏవిధంగా నేను భంగించడానికి ప్రయత్నించినా అది అనుచితమేగాక, అన్యాయమైనదే అవుతుంది.

"కాబట్టి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన సభ్యులకు, వారు తమ అభిప్రాయాలు వెలిబుచ్చడానికి తగిన అవకాశం ఇచ్చిన తర్వాత, నేను నా రూలింగ్ ప్రకటించాను. సభలో సమయం అప్పుడు 11—45 గంటలు అయింది.తర్వాత నేను బడ్జెట్‌ను ప్రతిపాదించవలసినదిగా ముఖ్యమంత్రిని కోరాను. ఆయన ఆ ప్రకారం చేశారు.

"దీన్ని బట్టి బడ్జెట్ ప్రతిపాదనలో జాప్యానికి కారణంసభ్యులు లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డరేనని ఇందులో ముఖ్యమంత్రి లోపం ఏమీలేదని స్పష్టమవుతున్నది. అసాధారణమైన, అనివార్యమైన పరిస్థితులలో నిర్ణీత సమయానికి మించి ఆలస్యంగా సభలో ప్రవేశపెట్టడం జరిగినది. దీనికి ముఖ్యమంత్రిపై గాని, సభానిబంధనల ననుసరించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన సభ్యులపైగాని లోపం ఎంచవలసిన అగత్యం లేదు."

దక్షిణాసియా త్రాం నాయకులతో అమెరికా రక్షణమంత్రి చర్చలు

సైగాన్, మార్చి 9: అమెరికన్ రక్షణ మంత్రి శ్రీ మెల్విన్‌లెయిర్డ్ 8: వియత్నామ్ నాయకులను కలుసుకొన్నప్పుడు బహుశా దక్షిణ వియత్నామ్ నగరాలపై తీసుకోదగు ప్రతీకార చర్యలను గురించి చర్చించి వుండవచ్చునని తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళికలో విశాఖ ఔటర్ హార్బర్ పథకం

ప్లానింగ్‌కమిషన్‌కు కేంద్ర రవాణాశాఖ సిఫార్సు: శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి :10

రు. 30 కోట్లవ్యయంతో విశాఖవద్ద ఔటర్ హార్బర్ నిర్మాణం పథకాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చవలసిందిగా భారత ప్రభుత్వ రవాణాశాఖ ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేసిందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి నరసింగరావు నేడు రాష్ట్ర శాసనసభలో తెలియచేశారు.

శ్రీ బి. నిరంజనరావు (డెమోక్రాటిక్ ఫ్రంట్) ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఈవిషయాన్ని తెలియచేశారు.

ప్లానింగ్ కమిషన్ ఇంకా ఈపథకానికి తుది రూపం ఇవ్వవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఔటర్ హార్బరు నిర్మాణంపై, ఆయన సవివరమైన నివేదికను తయారుచేసే విషయంలోను, సలహా సంప్రతింపులనిమిత్తము ఒక ప్రైవేట్ కంపెనీతో (మెస్సర్ హిరాలీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్) ఏర్పాట్లు చేసుకోడానికి కేంద్రప్రభుత్వం విశాఖరేవు అధికారులకు అధికారం ఇవ్వడం జరిగిందని కూడా మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి ముడి ఇనుము, కడలాకు రేవుద్వారా ఇతర చోట్లకు ఎగుమతి చేసేందుకు ఎన్నో ఎగుమతి అవకాశాలున్నాయని మంత్రి అన్నారు. ముడి ఇనుము ఎగుమతి పెరుగుతుందని ఆయన అన్నారు.

ఔటర్ హార్బర్

ఇనుము ఎగుమతి సాలుసరి 10 మిలియన్ టన్నులనుండి 12 మిలియన్ టన్నులకు పెరుగగలదని ఆయన అన్నారు.

ఆహా ఓహో

క్రిందటి వ్యాసంలో పిల్లల్ని తల్లులు బెదిరించడం, బీదరించుకోవడం, వివాటు పెట్టడం వగైరాలు వ్రాశాను.

పిల్లలను పెంచడాన్ని గురించి అనేక వ్యాసాలు ప్రచురించబడ్డాయి చాలామంది గ్రంథాలు కూడా వ్రాశారు తల్లి—పిల్లల సంబంధం మానవులలోనేకాదు — అన్ని ప్రాణులకూ అనుభవ సిద్ధమైన విషయం. వారు పుట్టినప్పటినుంచీ ఎలా పోషించడమూ అన్వేషణ తల్లి హృదయంలో మెదులుతూనే వుంటుంది.

ఎడ్గర్‌నెట్టో ఈ విషయంలో వ్రాస్తూ— "పిల్లల పోషణ అనేవిషయం వారు పుట్టిన తర్వాత ఆలోచించడంకాదు. వారు గర్భంలో వున్నప్పటినుంచీ ఆలోచించాలి. అది ఆలోచనకు వరి అయిన సమయం.

పిల్లలు పుట్టకముందే ప్రణాళిక !

"ముందుగా తనుపెరిగినట్లు పెరిగితేచాలా. ఏమన్నా మార్పులు అవసరమా? అని ఆలోచించాలి. దానివల్ల అనుభూతితోకూడిన చతురత ఏర్పడుతుందికనుక బిడ్డడు కడుపులో వున్న నవమాసాలలో స్వేచ్ఛగా తను ఆలోచించుకొని, బిడ్డడు పుట్టేటప్పటికి ఒక ప్రణాళిక తయారుచేసుకోవచ్చు" అని నెట్టో అందించిన సందేశం.

ఎందరుతల్లులిలా ఆలోచిస్తారా సమయంతో! లలాటేసమయంలో పిల్లలపెంపకాన్ని గురించిన ఆలోచనలు తలెత్తుతాయా? అనేదికూడా సందేహించవలసిన విషయం.

"అయిదారునెలల్లో అమ్మవుతాబోతున్నావు, ఎలాపెంచుతావో — ఎంతటివాణ్ణి (శక డాన్ని) తెస్తావో?" అని ఎవరైనా కాబోయే తల్లిని ప్రశ్నిస్తే . . .

"అదంతా నాకేం తెలియదు. ఆరునెలలు పెరిగేదాకా మా అమ్మ చూసుకొంటుంది. ఆతర్వాత మా అత్త గారుంది. అవిడ మనుమడో, మనుమరాలో అంటుంది. ఆ మాత్రం చూసుకోదేమిటీ?

వాళ్ళ కర్మనుబట్టి వాళ్ళు పెరుగుతారు

"అయినా పిల్లలెలా పెరుగుతారా అన్న దిగులు ఇప్పటినుంచీ దేనికి? తిరకమార్చుని మనస్సు చెడగొట్టుకో మంటారా? . . . మనమెన్ని అవస్థలుపడ్డా ఎన్నికలులుగన్నా—వాళ్ళ కర్మనుబట్టి వాళ్ళు పెరుగుతారు" అని ఆమె వేదాంతపు మెట్టు మీద ఒక చిటికెవేసి, బాధ్యత తను గుటుక్కున మింగివేస్తుంది.

పిల్ల పుట్టే ముచ్చటగా కనిపిస్తున్నప్పుడే వారినిచూచి ఆనందించడం, మాతృ హృదయం స్పందించడం జరుగకపోతే కడుపులో వున్నప్పుడు —వారి భావిజీవితాన్ని గురించి కలలుకంటారా? తను స్వప్నాలను పటుకోవడానికి కలలన్నీ దాచుకొంటారా?

గర్భవతులుగా వున్నప్పుడు వారికి ఇలాంటి ఆలోచనలుతోచవు . . . (పక్కనున్న వాళ్ళు తోచనివ్వరు. ఇంట్లోవారందరూ "నీకేం ఇష్టమోచెప్పు — నే చెయ్యలేకపోతే బజారునుంచి తెప్పించి ఇస్తాము . . . అంతే కోరికలు మాత్రం దాచుకోవద్దు' అని తల్లి ప్రతిక్షణం అడుగుతూవుంటుంది. కారంతెనగపప్పు దగ్గరనుంచి వేరుశనక్కాయలవరకూ, సీతాఫలపుకాయల దగ్గరనుంచి బీడీలవరకూ, జంతికల దగ్గరనుంచి చలివులను — ఒకటేమిటి ఏది అడిగితే అది తెప్పించి ఇస్తారు.

"నీకేం కోరికగా వుందమ్మా?" అంటే "లక్షణసంపన్నుడైన కుమారుడమ్మా"అనిగాని అందం, అణకువ తొణికిసలాడే ఆడపిల్ల" అని చెప్పడం సామాన్యంగా జరగదు.

కొందరుమాత్రం "ఏడోనెలలో ఒక ఎంబ్రాయిడరీచీర, ఎనిమిదోనెలలో ఎర్రంచు వెంకటగిరిచీర, తొమ్మిదో నెలలో కొబ్బరికాయ జరీ కలరుచీర — ధారసాలకు కడివిన్నట్టు— అని అప్పగిస్తూవుంటారు. తల్లి కట్టిన చీరలలో గర్భంలోవున్నశిశువు పరిపుష్టి చెందుతున్న—భాగ్యోదయానికి సంబంధించిన దీవన అందుకొని తేజోవంతులౌతుందా!...

మొన్న ఒక అమ్మాయికి పురుడువచ్చే సమయం దగ్గరపడిందని, భర్త అడిగాడట ఏమైనా కోరికలుంటేచెప్పు ఎందుకు అవస్థ పడతావు? అని.

ఆస్పత్రిలో పురుడు - ధారసాలకు పట్టుచీర

అంటే ఆవిడ ఇలా చెప్పిందిట—"అవునిక ఆస్పత్రిలో పురుడుపోయడం, అమ్మవాళ్లుదగ్గర ఇక్కడేవుండటం, తర్వాత నేనిళ్లి ఆరునెలలు అమ్మదగ్గర వుండటం. ఈ ఆరునెలలో నేను పోట్టుకు డబ్బులు అన్నీ తార తకు . . . . ధారసాలకి పట్టుచీర కొనడం . . . . ఇవి చెప్పకలేకంటూ వాకేం తోచటం.

అప్పుడాయన ఇలా అన్నాడుట: మొదటి రెండు అంశాలూ విన్నాను కొంచెం ఆలోచించి తెల్పుకొని, తర్వాత నిషెదం చెబుతాను . . . . ఉన్న నిజం నీతో చెప్పేశాను" అని.

మొన్న ఒకావిడ గర్భవతుల గురించి మాట్లాడుతూ ఇలా అంది: "పూర్వం గర్భవతులుగావున్నవాళ్లు ఏ పురాణమో, పుణ్యకథో వింటూవుండేవారు. ఇలాటి సత్కాలక్షేపాలు చేస్తే కడుపులోవున్న శిశువుకు ఎంతోబలం, సంస్కారం ఏర్పడుతుందట.

"ఏదీచేతకాకపోతే హరినామస్మరణచేసినా సంచిదే. పుణ్యం వాళ్ళు సరినన్ని అంటారు. ఏ రిలాగా నంటేనే గర్భంలోవున్న ప్రహ్లాదుడంతటి భక్తుడైనా . . . హిరణ్య కశ్యపుడి అరుపులు వింటే పాడుపాపాటిని తలకొట్టుకుంటాడా? . . .

గర్భవతికి డిటెక్టివ్ పఠనం

"ఈ రోజుల్లో చాలామంది ఏవేవో పుస్తకాలు చదువుతారు నీళ్ళుపోసుకున్నప్పటినుంచి. ఒకామె ఆ సమయాలల్లో ఎల్లెడ డిటెక్టివులు చదివిందట. గర్భంలో శిశువు ఏలాతయారవుతాడు హత్యలు చేసేవారుగా తయారైనా ఆశ్చర్యంలేదు. మరో ఆవిడ నీళ్ళుపోసుకొని వారానికో రెండువుస్తకాలుచిత్రాలు చూచి చక్కావచ్చింది.

మొన్ననే కొడుకుపుట్టాడు. వాడు గోడ లెక్కి దూకుతాడో, చెట్లకొమ్మలు పుచ్చుకు వేలాడుతాడో, కర్రసాము, కత్తియుద్ధం మొదలుపెడతాడో చెప్పలేం—అని ఆవిడ ఎంతో చింతాక్రాంతురాలైంది.

అయిదారుగురుపిల్లల్నికన్న ఒక ఇల్లాలు నాతో అనుక్షణంతిట్టేపొస్తూ వేస్తుంటుంది. 'పుట్టించేవారమన్నా పాపం—చిన్నవాళ్ళు—ఇలా పీడించుకుతింటేఏమైపోతారు . . . తల్లికి మించి వాళ్ళకెవరుంటారు అంది?" అంటే "అందుకాదు. . . వీళ్లంతా గుదిబండలల్లే వచ్చి నామెడకుపడ్డారు. శేవడానికి వీల్లేదు. . అడుగువెయ్యడానికివీల్లేదు" అన్నదామె.

"అదేమిటమ్మా బిడ్డల్నికన్నతర్వాత వాళ్లను చూసుకోవద్దూ, నమలాయించవద్దూ . . . మరి సంతానాన్నివాళ్ళు ఎవరిచ్చుకోవాలి పెళ్లేనా?" అంటే

రామరామా! సంసారం పట్టి సంత అయింది

"ఈ సంతానం కావాలని ఎవరేడ్చారు? ఏదురుగాలిగింపా వారు సంసారంలా బట్టి సంత అయిపోయింది" అని ఆవిడ తనఆక్రోశం వివరిస్తా మహాతురాలైనట్లు మాట్లాడింది.

ఒకావిడకు రెండేళ్ళ కుమారుడున్నాడు ఎంతో అందంగావున్నాడు. అప్పుడుడుగులు వేస్తూ, కటకట్సులతో చప్పట్లు వేస్తూ ఇంట్లో తిరుగుతుంటే ఎంతో ముచ్చటగా వుంది.

ఆవిడకొడుకుఎంచేటా కనిపించలా, మరుపోనిం కనిపించలా పైగా పాటపాటకీ అంటూవాండి వీడికి మూడో ఏడు ఎప్పుడువస్తుందా అని ఎదురుచూస్తున్నా. లాగానే తీసుకుపోయి అ కాన్వెంటులోవేసేస్తా. అక్కడితోగాని వీడి గొడవ అణగదు. . . ఒకటే సంపుకుతింటున్నాడు" అని.

ఆ రెండుసంవత్సరాల పిల్లబుగ్గలపసివాడిని కాన్వెంటుకి పంపేదాకా ఆవిడకు పరిశాంతి లేదుటపాపం! పోషణ చేతకాక దూషణకు దిగడంటూ పరిపాటి అయింది.

అలాంటి పిల్లలు పెరి, స్వంతంగానే బుద్ధి తెచ్చుకొనివతాచ్చుదేవ భవి లోనిత్రతింజాకి

—రామూరు

చిత్రజగత్తు

'పెళ్లి వారంరోజులు కూడాకాలేదు! అప్పుడే వచ్చాశావేం?.....'

'తెల్లటి అప్పులాళ్లు పీక్కుతింటున్నారు! పైగా — జైలుకూడా అంత వాళ్లు పోనాది!!.....'

నదీ జలాల వివాదం పరిష్కారం

మహారాష్ట్ర గవర్నర్ వెల్లడి

నాగపూర్, మార్చి 10. నది జలాల పరిష్కారం విషయంలో చొరవ తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ నేడు మహారాష్ట్ర శాసనసభ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు. వెంటనే ఒక మధ్యవర్తిత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కూడా మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాల విషయం పరిశీలించవలసిన అగత్యం ఉన్నది కాబట్టి, ఉభయనదులకు ఒకే ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం ఉచితమనికూడా కేంద్రానికి గట్టిగా నచ్చచెప్పినట్లు కూడా ఆయన తెలియజేశారు. కుల, మత, జాతి, భాషా వివక్షత లేకుండా అన్ని వర్గాలవారికీ రాష్ట్రప్రభుత్వం తగు రక్షణ కల్పించగలదని ఆయనహామీఇచ్చారు మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు విషయంలో పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వం త్వరలో చేకూర్చగలరనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం

న్యూఢిల్లీ, మార్చి 9: మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదపరిష్కారం రాష్ట్రపతి

కొనసాగే సూచనలు కనుపిస్తున్నవి.

వర్కింగ్‌కమిటీచర్చ వాయిదా కారణం నిజలింగప్ప ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అంత ఆరోగ్యంగా లేకపోవడం అనితెలుస్తున్నది.

ఉభయ ముఖ్యమంత్రులు శ్రీ వి. నాయక్, శ్రీ వీరేంద్రపాటిల్‌లు ఆరగంట సేపు చర్చలు జరిపినప్పటికీ పరిష్కారానికి ఉభయపక్షాల చర్చలకు తాముపథకం వేయలేదని చెప్పారు.

ఇండియా, ఫ్రాన్సుల సంప్రతింపులు సమాప్తి

న్యూఢిల్లీ, మార్చి 10:ఇండియా ఫ్రాన్సుల మధ్య సంప్రతింపులు మొన్న ఇక్కడ ముగిసిన తరువాతవెలువడిన సంయుక్త ప్రకటన 'ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై రెండుదేశాల అభిప్రాయాలు 'చాలామట్టుకు ఒకే విధంగా వుండడం, తృప్తికరం" అన్నది.

రెండు దేశాలమధ్య వివిధరంగాలలో సహకారం పెంపొందించుకొనే అవకాశాలు పెక్కు కలవనే తాము నమ్ముతున్నామని సరిహోసంఘాల సభ్యులు అన్నారు.

వీరు ఏ అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపినదీ వివరించక పోయినప్పటికీ పశ్చిమ ఆసియా, వియత్నాంపై చర్చ జరిగి వుంటుందని ఊహించుకొంటున్నారు. వీరి తరువాతి సమావేశం పారిస్‌లో జరుగుతుంది.

నిన్నటి సంభాషణలు వీరు అంతర్జాతీయ సమస్యలను గురించి, సాంస్కృతిక సంబంధాలను గురించి, సాంకేతిక సహకారాన్ని గురించి చర్చించి వుంటారని తెలియవస్తున్నది.

'విజ్ఞతతోనే వివాదాలు'

విశాఖపట్నం, మార్చి 10: మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ వివాదాలను విజ్ఞతలేనివానిగా ప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి వర్ణిస్తూ, నిర్మాణ సేనల నిర్మాణం పట్ల ఆయన ప్రతికూలాన్ని వ్యక్తపరచారు. మైసూరువారు ఏ ఇతర ప్రాంతంలవున్నా స్థానిక ప్రజలతో కలిసిమెలిసి వుంటారనికీర్తి గన్నారని, ఈ సంప్రదాయాన్ని నిలబెట్టాలనీ శ్రీ రెడ్డి గతరాత్రి ఇక్కడ కన్నడసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇక్కడ వివిధ పరిశ్రమల కేంద్రాలను సందర్శించినట్లు ప్రస్తావిస్తూ ఔటర్ హార్బర్ పథకం అమలు జరగడంతో విశాఖపట్టణం ఇండియాలో కెల్ల ప్రముఖ రేవు కాగలదని అన్నారు.

డాక్టర్ బి. ఆర్. కె. అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. సుబ్బారావు గవర్నరు దంపతులను పరిచయం చేసి స్వాగతం చెప్పారు. శ్రీ జి. ఎన్. కేశవమూర్తి నివేదిక సమర్పించారు. శ్రీ ఎం. ఎన్. సీతారామయ్య కూడా ప్రసంగించారు. గవర్నరు పరివారం నేడు ప్రత్యేక విమానంలో కోసికె వెళ్ళారు. (మా. వి.)

'కర్నూలుజిల్లా హరిజనులపై హింసాకాండ నిజంకాదు'

ఆరోపణలపై విచారణజరుగుతున్నట్లుముఖ్యమంత్రిప్రకటన

హైదరాబాద్, మార్చి 10: కర్నూల్ జిల్లాలోని పర్ల గ్రామంలో 8 మంది హరిజనులను హింసించారని ఆరోపిస్తూ శ్రీ టి. నాగిరెడ్డి ప్రవేశపెట్టిన ఒకసావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు. ఈ వ్యవహారం దర్యాప్తులో ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి అందజేసిన వివరాలలోని సత్యాన్ని గురించి ప్రశ్నిస్తూ శ్రీ టి. నాగిరెడ్డి ఏదేదో అడ్డుచెప్పడం జరిగింది. అయినా ముఖ్యమంత్రి, ఈ గ్రామంలో జరిగిన సంఘటనలను గురించి ఒకనివేదిక చదివారు. పర్ల, కె. నాగలాపురం అనేవి కర్నూలు జిల్లాలో ప్రక్కప్రక్క గ్రామాలని ముఖ్యమంత్రి చెప్పారు.

1964 లో జరిగిన పంచాయితీఎన్నికలలో శ్రీ సుద్రం పెద్ద హుస్సేన్ రెడ్డి, శ్రీ నాగప్ప అనేవారు వారి వారి గ్రామాలకు సర్పంచ్ లుగా ఎన్నిక అయినారు. వారిద్దరూకూడా అప్పుడు కమ్యూనిస్టులే. అయితే 1965 లో నాగలాపురం సర్పంచ్ కమ్యూనిస్టుపార్టీ నుంచి వైదొలగి కాంగ్రెస్ లో చేరారు. 1963 లో జరిగిన సాధారణ ఎన్నికలలో శ్రీ పెద్దహుస్సేన్ రెడ్డి తనపార్టీ అభ్యర్థి నిలబడ రచలేదు. అప్పటినుంచీ రాజకీయ స్పర్ధలు పెరిగాయి. శ్రీ పెద్ద హుస్సేన్ రెడ్డి చనిపోయారు. ఆయన సోదరుడు ప్రెసిడెంట్ పదవికి పోటీచేసి కమ్యూనిస్టు ప్రత్యర్థిని ఓడించారు. శాంతిభంగం కలిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 1968 నవంబర్ 17 న పర్ల గ్రామంలో వాదిగ నరసన్న అనే అతన్ని హత్యచేశారు. ఈ నేరంపై కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వాదులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

ఈ దశలో శ్రీ నాగిరెడ్డి ఏదోచెప్పగా ముఖ్యమంత్రి, కమ్యూనిస్టులు ఒక్కరే సత్యం చెపుతారనేదానితో తాను అంగీకరించనని బదులు చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి: కాని పోలీసులు అంగీకరించారు.

ముఖ్యమంత్రి: అలాంటప్పుడు పక్షపాతానికి తావు ఎక్కడున్నది.

ముఖ్యమంత్రి తనప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ హత్యకేసు దర్యాప్తులో ఉన్నదని తెలియజేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 10 న కమ్యూనిస్టు పార్టీకి చెందిన 8 మంది ఇతరులు పొలం నుండి ధాన్యం దొంగిలించారు.

శ్రీ నాగిరెడ్డి: హత్యచేసిన వారిపేర్లు వెల్లడించడంమీకు ఇష్టంలేదు. కాని, ధాన్యం దొంగిలించిన వారిపేర్లు చెప్పడానికి మాత్రం చాలా కుతూహలపడుతున్నారు.

ముఖ్యమంత్రి: నేను కేవలం సంఘటనలను గురించిమాత్రమే వివరిస్తున్నాను. ఫిబ్రవరి 14 న కూడా ఇటువంటిదే మరొక ప్రయత్నం జరిగిందికానీ దానిని విఫలంచేశారు.

శ్రీ నాగిరెడ్డి: ఇది కట్టుకథ. ఈ వ్యవహారంలో న్యాయవిచారణ జరగాలని నేను కోరుతున్నాను. హరిజనులపట్ల వివక్షత చూపుతున్నారు.

ముఖ్యమంత్రి: లేదు. ఈ వ్యవహారం కమ్యూనిస్టులకూ కమ్యూనిస్టేతరులకూ మధ్య జరిగినదిగా కనిపిస్తున్నది. ఫిబ్రవరి 18 న సుంకిరెడ్డి అనే అతనిపై చిన్నబుంకన్న, మరి 7 గురు దౌర్జన్యం జరిపారు. కేసుపమోదు చేశారు.

శ్రీ నాగిరెడ్డి: దౌర్జన్యచర్యలకేకాక కాల్పులకుకూడాఒడిగట్టినవారి పేర్లు మీరు ఎందుకు చెప్పరు?

ముఖ్యమంత్రి: క్రిమినల్ చట్టంలో అటువంటి వివక్షతలేదు. ఫిబ్రవరి 26 న ఉదయం 11—45 గంటలకు కోడుమూరు సబ్ ఇన్ స్పెక్టర్ నాగలాపురం సమీపాన చింతలతోపులో ఎల్లప్పను మరి 7 గురినిఅరెస్టు చేశారు. వారిలో ఇద్దరివద్ద 12 గుండ్ల నాటుపిస్తోళ్ళుండగా పోలీసులు పట్టుకున్నారు.

శ్రీ నాగిరెడ్డి: పన్నెండుగుండ్ల పిస్తోలు అంటే?

ముఖ్యమంత్రి: అదేమిటో కమ్యూనిస్టులకే తెలియాలి.

శ్రీ నాగిరెడ్డి: కాదు. కాంగ్రెస్ వారికే బాగాతెలుసు.

ముఖ్యమంత్రి: ఇతరులవద్ద ఈ తెలున్నాయి. అరెస్టుచేయబడినవారిలో అయిదుగురు రెండు కేసులలో ముద్దాయిలు. పరారీలో ఉన్నారు. అప్పుడు మాత్రం అందరినీ కోడుమూరు పోలీసుస్టేషన్ కు తీసుకువెళ్ళడం జరిగింది.

శ్రీ నాగిరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు జవాబుచెపుతూ, వారిని ఆ మరునాడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని అన్నారు.

మరల మధ్యలో శ్రీ ఎ. మాధవరావు, శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, శ్రీనాగిరెడ్డి జోక్యం కలిగించుకున్నారు.

శ్రీ నాగిరెడ్డి ధోరణిచూస్తే వార్తాపత్రికలలో పెద్దప్రచారం పొందడానికి ఆయన ఇలావ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నదని ముఖ్యమంత్రి అనగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న అందుకు అభ్యంతరం తెలిపారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం కలిగించుకుని, ప్రతిదశలో జోక్యంకలిగించుకోడం సబబుకాదని, ముఖ్యమంత్రి తన ప్రకటన ముగించేవరకూ ఓరిమి వహించవలసినదని శ్రీ నాగిరెడ్డికి సలహా ఇచ్చారు.

ఒక పిటిషన్ ఆధారంగా, అరెస్టు అయిన వారిని వైద్యపరీక్షకై కర్నూలు జనరల్ ఆస్పత్రిలో హాజరుపరచవలసినదని మేజిస్ట్రేట్ ఉత్తర్వుచేసినట్లు శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఎద్దులబండిమీదినుండి పడిన కారణంగా వారికి స్వల్ప రుక్మత ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ కనుగొన్నారని అన్నారు.

వారిని హింసించినట్లు ఒక ప్రయివేటు ఫిర్యాదు దాఖలుచేయబడింది. హింసించడాన్ని గురించి ఒకటెలిగ్రాం ఆధారంగా, కర్నూలు కలెక్టర్ ఆదేశానుసారం సబ్ డివిజన్ మేజిస్ట్రేటు మార్చి 2 న కోడుమూరు పోలీసుస్టేషన్ ను హఠాత్తుగా సందర్శించారు. కానీ అక్కడ హరిజనులెవరూలేరు. వారు 'జుడిషియల్ కస్టడీ'లో ఉన్నారు.

సరియైన విచారణకు ఏర్పాట్లుచేయకపోతే పరిస్థితి అదుపుతప్పి పోగలదని, ప్రజలే దానిని చేపట్టగలరనీ శ్రీ నాగిరెడ్డి అన్నారు.

స్పీకర్: సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నివేదిక అందినపిదప, ఈ హింసకు కారకులైన అధికారులపై చర్యతీసుకోమని మనం ముఖ్యమంత్రిని కోరవచ్చు.

దీనికిముందు శ్రీ నాగిరెడ్డి తన తీర్మానంపై మాట్లాడుతూ, అరెస్టు అయినవారిని ఆనాడే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచలేదని పోలీసుస్టేషన్ లో హింసించారని ఆరోపించారు.

గ్రహబలం

12—3—69 బుధవారం

సౌ ఫాల్గుణ బ. నవమి. మంచిదికాదు. వ్యతీపాతనామయోగం. మంచిదికాదు. మూల, సాధారణ కార్యక్రమాలు నిర్వహించవచ్చును. పశ్చిమదిశ ప్రయాణములకు శుభం.. ఉత్తరదిశ ప్రయాణములకు సూర్యోదయము మండి గం. 4 ని. 48 కి కలిసిన కాలం వారశూలం. వర్జ్యం దుర్ముహూర్తము గమనించవలెను.

మేషం: ఆశ పెడమూపుతుంది. అందని ద్రాక్ష పండ్లకు అర్రులుచాచి ప్రయోజనం ఏమిటి? ఆయా సాధారణ వృత్తి ఉద్యోగాలు పడచిపోతాయి. ఖర్చులు మాత్రం కానుకొనివుంటాయి.

వృషభం: అనుకూలమయిన రోజు కాకపోవచ్చు. వృత్తిలో శ్రమ, అకాలభోజనం, త్రిప్పట, ఆరోగ్యభంగం వుంటాయి. అయినా దైవ సంబంధ పుణ్యకార్యాలు దర్శనం చేయవచ్చును. రోహిణివారికి అనుకూలత — తక్కువ.

మిథునం: సాధారణ వృత్తి ఉద్యోగాలకు ఆటంకాలు రావు. బంధువులు, స్నేహితులు వస్తారు. ఇంట విందు వినోదాలు జ్ఞాన సంబంధ గోష్ఠి, జయం. సుఖ సౌఖ్యానుభవం.

కర్కాటకం: దిగ్విజయమైన రోజు. స్పెక్యులేషన్ ఫలిస్తుంది. వృత్తి వ్యాపారమూలక లాభం. వ్యవహారములలో జయం. గౌరవం సాహిత్య వ్యాసంగం.

సింహం: వృధా ఆలోచనలతో కాలంగడపకండి. ప్రయత్నిస్తే వృత్తిలో ఆదాయం లభిస్తుంది. మాటల పొరబాట్లు, తికమకలు కొని తెచ్చుకోవద్దు.

కన్య: దైవదర్శనం. విద్యావిజ్ఞానగోష్ఠి, బంధుమిత్ర సమాగమం. స్థిరాస్తి వ్యవహార జయం. గౌరవప్రదమువుజీవనం. మృష్టాన్న భోజనం. సుఖం.

తుల: వ్యయ ప్రయాసలు, అనారోగ్యబాధలు, అధికవ్యయం ఉండవచ్చును. అయితే ప్రత్యక్ష మయిన ఇబ్బందులు రావు. వైరాగ్యప్రవృత్తి, వేదాంతగోష్ఠి, ప్రయాంతర కార్యసాధన.

వృశ్చికం: ఆకస్మిక ధనాదాయ సూచన. అధిక వ్యయం. నూతన వస్త్ర, వస్తు సంపాదన. విలాస జీవనం. వృత్తి వ్యాపారానుకూలత. వినోద కాలక్షేపం. భోజనసౌఖ్యం.

ధనుస్సు: ఆరోగ్యలోపం, కార్యభారం, ప్రయత్నములకు ఆటంకాలు. అయితే మీ శ్రమ ఫలించి సంఘంలో గౌరవం పొందుతారు, విందు వినోదాలలో పాల్గొంటారు. ధైర్యస్థైర్యాలు లభిస్తాయి.

మకరం: నిలకడలేని కార్యక్రమాలు. వృధా ప్రసంగాలు. త్రిప్పట. ప్రయాణ సూచన. గృహమున సుఖ సౌఖ్యాలకోసం పుణ్యకార్యాలు కలసివస్తాయి. శ్రవణంవారికి మెలకువ అవసరం.

కుంభం: వృత్తి వ్యాపారమూలక ఆదాయం. ప్రోత్సాహం. ప్రయత్న కార్యానుకూలం. కుటుంబ సౌఖ్యం, వ్యవహార విజయం. శుభం.

మీనం: కీర్తి దిగంత వ్యాప్తి పొందుతుంది వృత్తి ఉద్యోగాలు గౌరవంగా సాగుతాయి. బంధువుల మిత్రుల ప్రోత్సాహంవుంటుంది. కళా వైజ్ఞానిక సంబంధ గోష్ఠి, విందు వినోదాలు.

గురుగ్రహ సందర్శన

అపోలో యాత్రికుల అపూర్వ విజయం

హూస్టన్ (టెక్సాస్) మార్చి 10: రోదసీ పీఠంలో ప్రదక్షిణ యాత్ర చేస్తున్న అపోలో—9 అంతరిక్ష యాత్రికులు తమ యాత్రామార్గంలో బృహస్పతి గ్రహాన్ని సందర్శనం చేసుకుని ఫోటోలు తీసి, రోదసీ యాత్ర చరిత్రలో ఒక నూతన ఘట్టానికి నాంది పలికారు.

భూతలంలోగల కంట్రోల్ కేంద్రం అధికారులు ఈ అద్భుత విజయాన్ని హర్షిస్తూ భవిష్యత్తులో రోదసీ విహారానికి వెళ్ళే అంతరిక్ష యాత్రికులకు ఇది ఒక కొత్త పుంత అని అభివర్ణించారు. అంతరిక్ష యాత్రిక త్రయం కర్నల్ డేవిడ్ స్కాట్, కర్నల్ జేమ్స్, రస్సెల్, వివిధ దృశ్యాలు ఫోటోలు తీస్తు పరిభ్రమణ సాగిస్తూండగా ఈ గురు గ్రహ సందర్శనం చేయడం తటస్థించింది. లోగడ అమెరికన్ రోదసీ యాత్రికులు తమ గమన మార్గాన్ని తెలుసుకోడానికి, నక్షత్రాలను, భూమి ఉపరితల దృశ్యాలను సంకేత ప్రమాణాలుగా ఉపయోగించేవారు. అయితే ఇకముందు ఈవిధమైన అవసరం ఉండదని రోదసీ కేంద్ర నిపుణులు భావిస్తున్నారు. ఉదాహరణకు చెప్పవలెనంటే పట్టపగలు చంద్రమండలం చుట్టూ ప్రదక్షిణ చేస్తుంటే, నక్షత్రాలు కాని, ఇతర గుర్తులుకాని కనిపించవు.

అపోలో యాత్రికులు నేడు గురుగ్రహదర్శనం పెక్కుసార్లు చేసుకోడం మాత్రమేకాక, బృహస్పతి ఉపగ్రహాలు పన్నెండింటిలో నాలుగింటిని కూడా చూశారు.

వ్యోమగాములకు విశ్రాంతి

హూస్టన్, టెక్సాస్, మార్చి 9: అమెరికా ప్రయోగించిన అపోలో—9 లోని వ్యోమగాములు నిన్న తమ అంతరిక్ష యాత్ర సులభంగానే సాగించారు. వీరు ఐదు రోజులుగా నిర్విరామంగా ప్రయాణం చేస్తున్నారు. ఈ వేసవి కాలంలోనే చంద్రమండలం మీద మానవుడు అడుగుపెట్టగలడనే అమెరికా ఆశిస్తున్నది.

వ్యోమగాములు జేమ్స్ మెక్ డివిట్, డేవిడ్ స్కాట్, రస్సెల్ స్క్వైకార్ట్ అంతరిక్ష యాత్రలో అత్యంత క్లిష్టమైన ఘట్టాన్ని అధిగమించి పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు.

చంద్రుని కక్ష్యలోకి మానవులను పంపడానికి ఇది చంద్రనౌక చేసే తొలి ప్రయోగాత్మక ప్రయత్నం.

వ్యోమనౌకలో ఇక మామూలుగా కొనసాగించవలసిన కార్యక్రమాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

నైఋతి అమెరికా, మెక్సికోలలో ఉన్న సౌరజనపదలపై పరిశోధన జరిపే నిమిత్తం అపోలో—9 వ్యోమనౌక ఆ ప్రాంతాల ఛాయాచిత్రాలను రికార్డు చేస్తుంది.

అపోలో—9 ఇంతవరకు సాధించిన విజయంపై ప్రోగ్రామ్ డైరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ శామ్యూల్ ఫిలిప్స్ వ్యాఖ్యానిస్తూ, అపోలో—9 తన అంచనాలను అధిగమించి సాగిపోయిందనీ, జరుగనున్న అంతరిక్ష యాత్రలో చంద్రుని మీద మానవుడు అడుగు మోపడం తథ్యమనే ఆశ కలుగుతున్నదనీ పేర్కొన్నారు.

రాకెట్ ప్రయోగం

హూస్టన్, మార్చి 9: ప్రధానమైనరాకెట్ ను పేల్చడంలో తొలియత్నం విఫలంకాగా, తిరిగి ప్రయత్నించి, అపోలో—9 రోదసీ నౌక ఆస్ట్రేలియా పడమర కోస్తాపై నిప్పుముఖ్యమైన రాకెట్ ను విజయవంతంగాపేల్చగలిగింది.

కరాచి, మార్చి 10: లాహోర్ లో విద్యార్థి ప్రదర్శకులు అమెరికా సమాచారశాఖ లైబ్రరీ గేటుకు నిప్పుపెట్టి బయటఉన్న అమెరికన్ వాన్ ను తగలపెట్టారు.

మంత్రులు, అధికారుల లోట్లు విచారణకు ప్రత్యేక కమిషన్

అనధికార ప్రముఖులతో ఏర్పాటుచేయాలని సూచన: శాసనసభలో బడ్జెట్ చర్చ ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 10

మంత్రుల లొసుగులూ, లోటుపాట్లూ, అధికారుల అవినీతిచర్యలు, దర్యాప్తు చేయడానికి ప్రజానాయకులతో ప్రముఖులతోకూడిన ఒక దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటుచేయాలని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ బి.రత్నసభాపతి నేడు శాసనసభలో విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్ పై ఐదురోజులు జరిగే చర్చను ప్రారంభం చేస్తూ శ్రీ రత్నసభాపతి ఈ విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయమంత్రిపై ఆరోపణ

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఎరువుల పంపిణీ విషయంలో లైజాన్ ఆఫీసర్ ను తొలగించి డిప్యూటీ అగ్రికల్చరల్ ఆఫీసర్ తో లాలూచీ అయినట్టు ఆరోపణ ఉన్నదని శ్రీ రత్నసభాపతి అన్నారు.

శ్రీ రత్నసభాపతి ఆరోపణ చాలా తీవ్రమైనదని, ఇందుకు సంబంధించిన మంత్రి దీనిని గమనించి సమాధానం చెప్పవలెనని అప్పుడు అధ్యక్షపీఠంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ.కె. నాయక్ అన్నారు.

ఈ ఆరోపణ తాను పూర్తిగా తెలిసే చేశానని శ్రీ రత్నసభాపతి అన్నారు.

అభివృద్ధి పథకాలకు తగినంత నిధులు లేకపోవడం, జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు తగినంతగా నిధులు కేటాయించకపోవడం, అన్నిస్థాయిలలో అవినీతి—ఈ విషయాలను సభ్యులు, కాంగ్రెస్ వారు, ప్రతిపక్షం వారు ఉభయులూ తమ ప్రసంగాలలో ప్రధానంగా ప్రస్తావించారు.

శ్రీ కె.వి. వేమారెడ్డి (కాంగ్రెస్) దేశాభ్యుదయానికి భంగకరమైన ప్రాంతీయ దురభిమాన ధోరణులను, వేర్పాటు ధోరణులను విమర్శించారు. రాయలసీమలోని దుర్భర పరిస్థితులను ఆయన ముఖ్యంగా ప్రస్తావించి రాయలసీమ అభివృద్ధికి భారీయెత్తున సహాయం చేయాలని కోరారు. కోటి రూపాయల నిధితో ఒక పథకం అమలు చేయాలని రాయలసీమ సదస్సు ఇటీవల చేసిన తీర్మానం రాజకీయాలకు అతీతంగా ఉండగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ డి. ఆంజనేయులునాయుడు (కాంగ్రెస్) మాట్లాడుతూ, మదరాసు నగరంలో ఇప్పటికీ 70,000 కంటె ఎక్కువ సంఖ్యలో ఆంధ్రులు నివసిస్తున్నారని, అయినా డి.ఎం.కె. ప్రభుత్వం వల్ల వారికి ఎట్టి ఇబ్బంది కలగడం లేదని, ఆంధ్రప్రదేశ్ లో రెండు ప్రాంతాల మధ్య ఉద్రేకాలు, వైషమ్యాలు పెరగడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.

హరిజనులకు, గిరిజనులకు సంక్షేమానికి ఎక్కువ నిధులను కేటాయించాలని శ్రీ పోతుల గున్నయ్య కోరారు. హరిజనుల, గిరిజనుల వసతివాడల నిర్మాణం త్వరగా పూర్తికావడానికి ఒక ప్రత్యేక హరిజన్ హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హరిజన బాలునికి నెలకు ఇచ్చే స్టైపెండు, రు. 20 నుండి రు 30కి పెంచాలని ఆయన కోరారు.

కేంద్రం నుండి ముందుగా ఆర్థిక సహాయాన్ని రాబట్టడానికి తక్షణ చర్యలను తీసుకోవాలని శ్రీ పూలసుబ్బయ్య కోరారు. కేంద్రం, రాష్ట్రం మధ్య సంబంధాలు మెరుగుపడగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాయలసీమకు ఉదారంగా గ్రాంటులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

శ్రీ ఆర్.బి.యు. కృష్ణ (కాంగ్రెస్) లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలని కోరారు.

శ్రీ ఎస్. రాములు (కాంగ్రెస్) మాచెర్ల—నాగార్జునసాగర్— హైదరాబాద్ రైలు మార్గం నిర్మాణం విషయంలో రైల్వే బోర్డుతో ప్రభుత్వం గట్టికృషి జరపాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ ప్రాంతంలో ఒక చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

శ్రీ రాజబాలి (సి.పి.ఎం) మాట్లాడుతూ ఇది బడ్జెట్ సమావేశం వలె లేదని, బహుశః ఆంధ్ర తెలంగాణా ఆందోళన చర్చించడానికి ఏర్పాటుచేసిన సమావేశం వలె ఉన్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనావృష్టి నివారణకు మంజూరు చేసినారు. 5 లక్షలు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు. పెక్కు ప్రాంతాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నదని ఆయన అన్నారు.

శాసనసభ రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా వేయబడినది.

5 ఏళ్లకు ఒకసారి కనీస వేతనాల సవరణ

శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: 5 ఏళ్లకు ఒక పర్యాయం కనీస వేతనాల రేట్లను 1948 కనీస వేతనాల చట్టం క్రింద సమీక్షించి, సవరించడంఅవసరమని కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి శ్రీ బద్రి విశాల్ పిట్టీతో అన్నారు. షెడ్యూలు సిబ్బందికి సంబంధించి వేతనాల రేట్లను సమీక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకుంటున్నదని, వాటిని అవసరమైతే సవరించగలదని ఆయన అన్నారు.

1962లో పొగాకు, బీడీ ఫ్యాక్టరీలలోని సిబ్బందికి స్థిరీకరించిన వేతనాలను 1966, 1968 లలో సమీక్షించారని, వ్యవసాయ కూలీల వేతనాలు 1968లో సమీక్షించారని మంత్రి చెప్పారు.

మంత్రి శ్రీ సి. వి. కె. రావు (ఇండి) కు జవాబిస్తూ, 1960 దుకాణాలు, సంస్థల చట్టం 9వ సెక్షన్ సవరణకు విజ్ఞప్తులను పురస్కరించుకుని గత ఏడాది సమావేశం జరిపారని, ఆదివారంనాడు షాపులుమూసివేయాలని ఆనాడు ఉద్యోగులు సెలవు ఇవ్వాలని, పుర జనుల సౌకర్యార్థం ఏ ప్రాంతంలోనైనాఏతర గతికి చెందిన షాపులైనా ఫలానా రోజున మూసివేయడానికి ప్రభుత్వానికి అధికారం ఇవ్వాలి ఆ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చారని తెలిపారు. ఆనాడు పత్రికలవారి, సమావేశంలోను గల అభిప్రాయాని బట్టి 8 క్లాజులలో ఉపనిబంధన (1) లో 'సోమవారం' కు బదులు "ఆదివారం" ఉంచడానికి సవరణ చేయబడిందని శ్రీ కె. వి. నారాయణరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో చేతి పనుల కళాకారుల శిక్షణ కేంద్రాలు మొత్తం 24 ఉన్నాయని మంత్రి శ్రీ ఆర్. మహానందకు తెలిపారు. ఈ సంస్థలపై 1966 — 67 లో రు. 1,03,20,964 ఖర్చయినదని ఆయన చెప్పారు.

సేవాదళం ఎన్నికలు

విజయవాడ, మార్చి 10: పెనుమాక్ల పేట శ్రీ లాల్ బహదూర్ సేవాదళం అధ్యక్షులుగా శ్రీ కాగిత పుల్లేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ చిరుపల్లి రంగారావు ఎన్నికైనారు.

ఏప్రిల్ 9 లోగా ప్రత్యేక తెలంగాణా

1(వ పేజీ తరువాయి)

చేరి తమ పాపాలను ప్రక్షాళితం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ప్రత్యేక తెలంగాణాకోసం శాసనసభా భవనం సమీపంలో నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యకు శిబిరం ఏర్పాటుచేయడానికి రాష్ట్రప్రభుత్వం తిరస్కరించిందని పలువురు విమర్శించారు. గాంధీజీ కలలుగన్న ప్రజాస్వామ్యం ఇదేనా అని వారు ప్రశ్నించారు.

ప్రభుత్వ కార్యదర్శులలో తెలంగాణావారు

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఇ. వి. పద్మనాభన్ మాట్లాడుతూ ఆంధ్రప్రాంతానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల వివిధ శాఖాధిపతుల కమిషనర్ల పేర్లు తదితర ఉన్నతాధికార్ల పేర్ల జాబితాను చదివారు. ఈజాబితా చదవడం పూర్తయిన వెంటనే సభికులు "సిగ్గుచేటు", "సిగ్గుచేటు" అనికేకలువేశారు.

శ్రీమతి టి. సదాలక్ష్మి మాట్లాడుతూ, తాను అవకాశాన్ని వినియోగించుకుని స్వప్రయోజనాన్ని సాధించుకునే అసంతృప్తివర్గానికి చెందిన రాజకీయవేత్తను కానని, అన్నారు. జనవరి 19 వ తేదీన అఖిలపక్షాల మధ్య ఒప్పందం కుదిరిన పిమ్మట కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తూండడంవల్ల, ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సమర్థిస్తూ తాము రంగంలోకి వచ్చారని శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

ఇటీవల తెలంగాణా ప్రదర్శకులపై "పోలీసుల దౌర్జన్యాన్ని" ఖండిస్తూ, ఈసదస్సు తెలంగాణా కోసం ప్రాణత్యాగం చేసినవారికి తన సానుభూతి ప్రకటించింది.

తరగతులకు గైర్ హాజర్

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యేవరకూ తరగతులకు హాజరు కారాదని విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తూ ఈసదస్సు ఒక తీర్మానం చేసింది. సభికులు ఈ తీర్మానంపట్ల తమ హర్షం వెలిబుచ్చారు.

వేలాది ప్రజలు ముక్తకంఠంతో "జై తెలంగాణా" "జైహింద్" అంటూ నినాదాలు చేశారు.

గుంటూరు హైస్కూలులో అగ్ని ప్రమాదం

గుంటూరు, మార్చి 10: చంద్రమౌళి నగర్ ప్రాంతంలో పాటిబండ్ల సీతారామయ్య హైస్కూలులోని పెద్ద పూరిపాక ఈ రాత్రి తగుల బడిపోయింది. కొద్దిగా బల్లలు, కుర్చీలను బయటకి తీసికుని రాగలిగారు. ప్రక్కన ఉన్నదన్న షెడ్డు మాత్రంఅగ్ని ప్రమాదానికి గురి కాలేదు.

రెండు గంటల తరువాత అగ్ని మాపకదళం వారు మంటలను చల్లార్చ గలిగారు.

దొంగనోట్లపై రభస

(1వ పేజీ తరువాయి)

కోడానికి తీవ్రమైన చర్యలను తీసుకోవాలని పెక్కుమందిసభ్యులు కోరారు.

ఈ చర్యలకు రాష్ట్రప్రభుత్వాలదే బాధ్యత అని ఇటువంటి సందర్భాలలో రాష్ట్రప్రభుత్వాలకుతోడ్పడే నిమిత్తం కేంద్ర దర్యాప్తు సంఘం 'ఆర్థిక నేరాలవిభాగాన్ని' ఏర్పాటుచేసిందని శ్రీ సేఠీ అన్నారు.

విదేశాలలో ముద్రించబడిన భారత కరెన్సీ చెలామణీ వారించడానికి రహస్య పోలీసుశాఖను ఏర్పాటుచెయ్యాలని శ్రీ ఏ. జి. కులకర్ణి సూచించారు.

ఆర్థిక నేరాల దర్యాప్తు సంఘమే ఈ విషయంలో విచారణ సాగిస్తున్నదని శ్రీ సేఠీ అన్నారు.

శ్రీ గుప్త పేర్కొన్న పి. ఎల్. 480 నిధుల చెలామణీని గురించి శ్రీ సేఠీ మాట్లాడుతూ ఈ నిధులు చాలావరకు బ్యాంకులలో వున్నవనీ, అమెరికన్ రాయబారి కార్యాలయంవద్దవున్న కొద్దిపాటి ద్రవ్యంచెలామణీలో లేదని ఆయన అన్నారు.

లోక్ సభలో మురార్జీ ప్రకటన

తమిళనాడు ప్రభుత్వంనుంచి అందిన సమాచారాన్నిబట్టి పుగలూరులో క్రిందటి వారం 5,25,000 రూపాయల విలువగల రెండురూపాయల దొంగనోట్లు స్వాధీనంచేసుకొనినట్లు తెలుస్తున్నదనీ రాష్ట్ర పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారనీ ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఢిల్లీలో దొంగ అర్థరూపాయి నాణాలు స్వేచ్ఛగా చెలామణీ అవుతున్నవనీ శ్రీ మణి అన్నారు.

భూమిశిస్తు బకాయిలు

(1వ పేజీ తరువాయి)

ప్రాజెక్టు క్రింద మునిగే గ్రామాల ప్రజలకు భూములను ఇవ్వడంపై ఈ కమిటీ కొన్ని సిఫార్సులు చేసిందని మంత్రి చెప్పారు. ఈసిఫార్సులను ప్రభుత్వం పరిశీలించి అవసరమైన ఉత్తర్వులను జారీచేసింది. పునరావాస విభాగమును శ్రీశైలం ప్రాజెక్టుకు, పోచంపాడు ప్రాజెక్టుకు వర్తింప చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. పోచంపాడు ప్రాజెక్టుకుకూడా అటువంటి కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

ఉద్యోగుల ఆందోళన

1వ పేజీ తరువాయి

ఖాళీస్థానాలలో తెలంగాణావారిని నియమించడానికి నిబంధనలను సడలించాలి.

(10) తెలంగాణాఉద్యోగులకు ఇళ్ళనిర్మాణ

(11) తెలంగాణా ఉద్యోగులకు జరిగే అన్యాయాల పరిశీలనకు సుప్రీంకోర్టు జడ్జి అధ్వర్యాన ఉన్నతాధికారకమిషన్ ఏర్పాటు.

శాంతి, భద్రతల పరిరక్షణలో రాష్ట్రప్రభుత్వం వైఫల్యం

శాసనమండలిలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా జనసంఘ సభ్యుని విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నేటి సాయంత్రం బడ్జెట్ పై (ఓట్ ఆన్ అకౌంట్)చర్చప్రారంభించింది. అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి సమావేశానికి అధ్యక్షతవహించారు.

ప్రశ్నోత్తరాల సమయం తరవాత, రెవిన్యూ మంత్రి శ్రీ పి. బి. రాజు, ముఖ్యమంత్రి తరఫున 1968—69సంవత్సరానికి మొత్తం రు. 38,79,07,600 మేరకు అనుబంధ పద్దులను సమర్పించారు. (ముఖ్యమంత్రి తరువాత వచ్చారు.)

బడ్జెట్ పై చర్చ ప్రారంభిస్తూ, శ్రీ వి. రామారావు(జనసంఘం) ప్రభుత్వం, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం చూపుతున్నదని అవినీతికి ఆలవాలంగా ఉన్నదని ఆరోపించారు. ఈ ఆరోపణల పరిశీలనకు ఒక కమిషన్ ను నియమించాలని కోరారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన బాధ్యతలనూ, విధులనూ నిర్వర్తించడములో ప్రభుత్వం విఫలమైనదని, ప్రభుత్వం కనుక సకాలంలో, సవ్యంగా వ్యవహరించి ఉన్నట్లయితే పరిస్థితి నేడున్నంత అధ్వాన్నంగా ఉండేదికాదని శ్రీ రామారావు అనారు.

గత రెండేండ్లుగా రాష్ట్రంలో సరియైన పరిపాలన లేదని ఆయన అన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖను గురించి పేర్కొని దీనిని పునర్నిర్మించాలని, పోలీసు సిబ్బంది ఉద్యోగ పరిస్థితులు పరిశీలించి మెరుగు పరచాలని సూచించారు. వరంగల్ వద్ద ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని స్థాపించడమో లేదా ప్రత్యామ్నాయంగా కేంద్రప్రభుత్వం ఉస్మానియా యూనివర్శిటీని చేపట్టడమో జరగాలని ఆయన గట్టిగా కోరారు.

జూనియర్ కళాశాలలుప్రారంభించే ప్రతిపాదనను శ్రీ డి. సుబ్రహ్మణ్యం(పట్టభద్రుల నియోజకవర్గం) వ్యతిరేకించారు. విద్యార్థికి 18 ఏండ్లు వచ్చేవరకూ హైయ్యర్ సెకండరీ విద్య ఉండాలని అన్నారు. హైయర్ సెకండరీ స్కూళ్ళలో సాంకేతిక, ఫ్యాక్టరీలో పనిలాంటి 'ప్రాక్టికల్' అనుభవం సౌకర్యాలు కలిగించడం అవసరమని సూచించారు.

కళాశాల ఉపాధ్యాయులకు కరువు భత్యం పెంచాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో ఆర్థిక స్తోమతను గురించి పరిశీలించడానికి ఒక శాస్త్రీయ ప్రణాళికనురూపొందించాలని సూచించారు.

మద్యనిషేధం రద్దుకుసూచన

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం రద్దుచేసి వనరులను పెంపొందించుకోవాలని, ఆబ్గారీ

ఏహో దూర ప్రాంతాలరూట్లు తప్ప రాష్ట్రములో తక్కిన బస్సు రూట్లు ప్రయివేటు యజమానులకు అప్పగించాలని శ్రీ కె. రోశయ్య (స్వతంత్ర) అన్నారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి బోర్డు మొదలు, చర్మ పరిశ్రమ బోర్డు వరకు 14 శాసన బద్ధమగు బోర్డులున్నాయని, ఈబోర్డులపై ప్రభుత్వం వృధాగా ధనవ్యయం చేస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ ఎ. జోసెఫ్(కాం) మాట్లాడుతూ తెలంగాణా హక్కుల రక్షణ విషయమై అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలను కూడా కూడగట్టుకునిరాగలిగినందుకు ముఖ్యమంత్రిని శ్లాఘించారు. హరిజనుల, హరిజన క్రైస్తవుల సంక్షేమానికి ఇతోధికంగా నిధులు కావాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బియాబాని(నామినేటెడ్) ప్రభృతులు ప్రసంగించిన తరువాత అప్పుడు అధ్యక్షస్థానంలో ఉన్న శ్రీ కె.రామచంద్రారెడ్డి సభను మంగళవారం సాయంత్రం 4గంటలకు వాయిదా వేశారు.

బందరు రేవువద్ద రాతి కట్ట

చతుర్థప్రణాళికలోచేర్చినట్టు మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 10: మచిలీపట్నం రేవు దక్షిణ వైపున రు. 3.10 లక్షల వ్యయంతో, సముద్రపుకోత నివారించే నిమిత్తం రాతికట్ట నిర్మాణం పనిని చతుర్థ ప్రణాళికలో చేర్చుతున్నట్టు కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు శాసనసభలో శ్రీ తులాబందుల వాగ్యేశ్వరరావుకు తెలియచేశారు.

మచిలీపట్నం రేవు నుండి ఇనుపఖనిజం ఎగుమతి 1965 ఏప్రిల్ నుండి తగ్గుముఖం పట్టిందని, ఖనిజాలు, లోహాల కార్పొరేషన్ 1964నుండి ఈరేవుద్వారాఎగుమతులుకావాలని నిలుపు చేసినట్లు చెప్పజాలనని ఆయన అన్నారు. మచిలీపట్నంరేవుఅభివృద్ధికి రు. 125 లక్షల వ్యయంతో పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కూడా మంత్రి తెలియజేశారు.

హైదరాబాద్, మార్చి 10: 1967, ఆంధ్రప్రదేశ్ బియ్యం సేకరణ(మిల్లువద్ద ధరలు) ఉత్తర్వు చెల్లుతుందని హైకోర్టు తీర్పు చెప్పింది.

వ్యక్తిగత విమర్శలపట్ల మురార్జీదేశాయ్ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 10: కాంగ్రెస్ పార్టీలోను, వెలుపల తనపైన విశృంఖలంగా అడ్డు అదుపు లేకుండా దుష్ప్రచారంకొనసాగే పక్షములో రాజకీయ జీవితంనుండి విరమించే విషయమై ఆలోచించవలసివస్తుందని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో తీవ్రమైన హెచ్చరిక చేశారు.

కాంగ్రెసు సంస్థలో క్రమశిక్షణారాహిత్యంపైన, మధ్యంతర ఎన్నికలఫలితాలపైన కొనసాగిన అసమగ్ర చర్చలో జోక్యం కలిగించుకుని ప్రసంగిస్తూ తనపై కొనసాగుతున్న వ్యక్తిగత దుష్ప్రచారంపట్ల, ఆరోపణలపట్ల మురార్జీ విచారాన్ని వ్యక్తం చేశారు.

శ్రీమతి తారకేశ్వరీ సిన్హా, మాజీమంత్రి శ్రీ ఎ. కె. సేన్ సమస్యను ప్రస్తావించడమే కాక బీహార్ విషయంలో హైకమాండ్ అనుసరించిన విధానాన్ని రామలఖన్ రాజాను బీహార్ మంత్రివర్గంలో చేర్చుకొనడంపట్ల నిరసనగా శ్రీ సి. సుబ్రహ్మణ్యం కార్యవర్గానికి రాజీనామా గురించి పేర్కొన్నారు.

ఈ సందర్భంలో శ్రీ మురార్జీ వల్ల రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ చేస్తున్న ఆరోపణలను సిరు పేర్కొన్నారు.

కొందరు సభ్యులు శ్రీమతి సిన్హా, శ్రీ ఎ. కె. సేన్ వైఖరిని బలపరుస్తూ సమగ్ర చర్చ కావాలని సూచించారు. శ్రీమతి ఇందిరాగాంధీ సభనందున అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ మురార్జీదేశాయ్ జోక్యం కలిగించుకొని ప్రసంగిస్తూ ప్రధాని వచ్చేవరకు విమర్శలను నిలిపివేయవలసిందని సలహా ఇచ్చారు.

తనపై వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు నిరంతరం కొనసాగుతూఉన్నవని, ఈసందర్భంలో నిర్మొగమాటంగా చెప్పవలసి ఉన్నదని అధ్యక్ష పదవిలో ఉండగా ఆరోపణలకు సమాధానంచెప్పడానికివీలులేదని శ్రీ మురార్జీ అన్నారు. కాబట్టి ప్రధాని సమక్షంలో సభ్యులు ప్రసంగించడం మంచిదని సూచించారు.

తనపై దుష్ప్రచారం అడ్డు అదుపు లేకుండా కొనసాగే పక్షంలో పార్టీఅనుమతించే పక్షంలో రాజకీయరంగం నుండి విరమించే విషయమై ఆలోచించవలసిఉంటుందని శ్రీ మురార్జీ ఈ సందర్భంలో హెచ్చరించారు.

తరువాత చర్చ తీవ్ర స్థాయిలో ఉండగా ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షా తో శ్రీమతి తారకేశ్వరీ సిన్హా వాగ్యుద్ధానికి తల పడ్డారు.

పార్టీలో క్రమ శిక్షణారాహిత్యానికి శ్రీమతి సిన్హాకు కూడా బాధ్యత కలదని, ఆరోపిస్తూ అనేక పత్రికల్లో శ్రీమతి సిన్హా సాగిస్తున్న రచనలను శ్రీ కె. కె. షా ఉదహరించారు. దీనికి శ్రీమతి సిన్హా సమాధానమిస్తూ తాను ఎవరిపైన వ్యక్తిగత దూషణలకు దిగలేదని శ్రీ చంద్రశేఖర్ ఆ పని చేశాడని ఆరోపించారు.

టాప్ రహస్యము!

క్రొత్త బినాకా టాప్ లో మాత్రమే ఒక రహస్యమైన పదార్థము ఉంది కనుక యీ టూత్ పేస్టు మీ నోటిలో అన్ని మూలలకు, పళ్ల మధ్య చిన్న చిన్న సందులలోనికి చొచ్చుకొని పోయి ఆ చోట్లలో ఉన్న సూక్ష్మ క్రిములను నాశనము చేస్తుంది. అందుకనే మీ నోరు రోజంతా సంపూర్ణముగా శుభ్రముగా, పూర్తిగా తాజాగా ఉంటుంది. అలా మీ నోటి ఆరోగ్యమునకు సంపూర్ణ రక్షణ కలుగుతుంది!

ఈ విదర్శనమును మీరు చూడగలరు! పరిశోధనాగారములో జరిగే యీ పరీక్షను నేడే మీ యింట్లో చేసి చూడండి!





బినాకా టాప్... సంపూర్ణ నోటి రక్షణ యొక్క రహస్యము

సంగ్రహ ప్రకటనలు

కావలెను

సువ్యవస్థిడమైన ఒక పెద్ద ఫ్యాక్టరీ తరపున వారి ప్రొడక్టులకు ప్రాతినిధ్యం వహించుటకు రాయలసీమ, కోస్తా ఆంధ్రలో తిరుగుటకు ప్రతినిధులు కావలెను. లోగడ అనుభవం పర్టిక్యులర్స్ వివరములతో ఇంగ్లీషులో వ్రాయండి. బాక్సు నెం. 2558 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

జపాన్ అర్బు చీరలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ దుస్తులు, శాలువలు, నైలాన్ సాక్సు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు మంచి కమీషను మీదగాని, నెలకు రు. 650—జీతం మీదగాని సేల్స్‌మన్ కావలెను. శాంపిల్సుకు వ్రాయండి.

FOREIGN AGENCIES (66),
Box 1456, Delhi-6.

టెండరు నోటీసు

గరికపాడు గ్రామ పంచాయతి
ఖమ్మం జిల్లా

ఈ క్రింద చూపబడిన పనికి సీలు వేసిన టెండర్లు రెండవసారి కోరబడుచున్నవి. టెండరుదార్లు డిపాజిట్ మొత్తమును పంచాయతీ ఆఫీసులో జమచేసి రసీదు పొంది, ఆట్టి రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. టెండరు ది 18.3.1969 సాయంత్రం మూడు గంటల వరకు సర్పంచ్ గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం.4—00 లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనగలరు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం: రు 7,200 —
టెండరు డిపాజిట్టు: రు 360 —

సర్పంచ్.

పాణ్యం గ్రామపంచాయతీ కార్యాలయము కర్నూలు జిల్లా.
ఆర్.ఓ.సి. నం. 41/69 తేది 4.3.69

ఈ క్రింద తెల్పబడిన పనులకు గాను కర్నూలు జిల్లా, పాణ్యం పంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని, వారి అనుమతి పొందబడిన వారిచేగాని 17—3—69 తేదీ సోమవారం సా. 3 గం. వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆదే రోజు సా. 4—00 గంటలకు టెండరుదార్ల సమక్షములో అవి తెరువబడును. టెండరులను ఆమోదించుటకుగాని, నిరాకరించుటకుగాని కార్యనిర్వాహణాధికారిసంపూర్ణమైన హక్కు కల్గియుండును.

1) డొంగురస్తాలో కాలువకు రిటైనింగ్ వాలు కట్టుట.
ఎస్టిమేటు రు 4428 —
డిపాజిట్టు రు 220 —
2) డొంగురస్తాలో కాలువకు రిటైనింగ్ వాలు కట్టుట.
ఎస్టిమేటు రు 4428 —
డిపాజిట్టు రు 220 —
3) డొంగురస్తా వద్ద డబుల్ వెంటెడ్ కల్వర్టు కట్టుట.
ఎస్టిమేటు రు 5000 —
డిపాజిట్టు రు 250 —
4) డొంగురస్తా నుండి కర్నూలు—కడప రోడ్డు వరకు ప్రత్యేకమైన రిపేరీలు.
ఎస్టిమేటు రు 3500 —
డిపాజిట్టు రు 175 —
5) గడ్డంపేటలో కల్వర్టు కట్టుట.
ఎస్టిమేటు రు 1700 —
డిపాజిట్టు రు 85 —

(సం) ఎం. వెంకటరెడ్డి
సర్పంచ్.
కార్యనిర్వహణాధికారి.

ఆగిరిపల్లి గ్రామ పంచాయతి

కృష్ణా జిల్లా, ఆగిరిపల్లి గ్రామపంచాయతి కార్యాలయమునందు, ది. 17.3.69 తేదీ సోమవారం సాయంత్రము గం. 4—00ల వరకు దిగువ సంతకము చేసిన వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని, దిగువ సప్లయిలకు గాను సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం గం. 4—30లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుతోపాటు సప్లయి ఎదురుగా చూపిన డిపాజిట్టు చెల్లించి క్రమమైన రసీదు పొంది జతపర్చవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకునేది.

(1) 1969—70 సం.రమునకు గాను ఈ పంచాయతీకి కావలసిన దిగువ వివరముల ప్రకారం బెంగాల్ కంపెనీ 'స్వ్యా' బల్బులు మరియు ట్యూబ్ లైట్లు.
40 వాట్సు 'స్వ్యా' బల్బులు—200
3 అడుగుల ట్యూబ్‌లైట్లు— 4
చెల్లించవలసినడిపాజిట్టు రు 20—
(2) 1969—70 సం.రమునకు గాను ఈ పంచాయతీ రబ్బిషు బండి లాగుటకుగాను ఒక దున్నపోతును సప్లయి చేయుట.
చెల్లించవలసినడిపాజిట్టు రు 20—
(3) 1969—70 సం.రమునకు ఈ పంచాయతీ స్వీపర్లచే ప్రోగు చేయుబడిన చెత్త బండిలో వేసి, కంపోస్టు స్థలమునందు వేసి, బండి తోలుటకు గాను ఒక కార్మికుడు.
చెల్లించవలసినడిపాజిట్టు రు 20—

(సం) మహమ్మద్ కమురుద్దీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

EDUCATIONAL

నెలకు రు 250 నుండి 350 గల ఉద్యోగములు చేయుటకు, ట్రెయినింగ్ ఇవ్వబడును. వివరములకు రు1 ఎం.ఓ.చేయుము. స్కాలర్‌షిప్పుల కలవు.
Central Telegraph & Telephone Training College (Recognised)
Arundalpet 9th Line GUNTUR-2.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests, Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests Prospectus free
Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(1956 జీవితభీమాకార్పొరేషన్ ఆక్ట్ క్రింద స్థాపించబడినది)
మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసు.

శ్రీఆట్లూరు రామశాస్త్రి జీవితముపై మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసుచే జారీచేయబడిన—12800437 నంబరు పాలసీ పోయినదని తెలుపబడినందు వలన ఈ తేదీ లగాయతు ఒక నెలలోగా మార్కెట్టు ఆక్షేపణలు చేరనిచో డూప్లికేట్ పాలసీ జారీ చేయబడును.
మచిలీపట్టణము, 9.3.69 (సం) ఎం. రామారావు, డివిజనల్ మేనేజరు.

నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా 1969—70 సం. నకు ఏలూరు మ్యునిసిపాలిటీవారి తాలూకు మార్కెట్లు (మెయిన్ మార్కెట్టు, ఆది వారపేటమార్కెట్టు, శ్రీపొట్టి శ్రీరాములు మార్కెట్టు శ్రీ నరహరిసెట్టి మార్కెండేయ కూరగాయల మార్కెట్టు, వరియు చింతలపూడి రోడ్డులోని మ్యునిసిపల్ స్థలములు వద్దగల [illegible] మార్కెట్టు జంతువధశాలల (గొడ్ల కబేళా మేకల కబేళా పాడియు పందుల కబేళాలు)టోలుగేట్లు మొదలైనవాటిలో రుసుములు వసూలుచేసుకొను హక్కును ది.17—3—69వతేదీ ఉదయము 11—0గం.లనుండి మ్యునిసిపల్ ఆఫీసు ఆవరణలో శ్రీ కటరీగారిచేగాని లేక వారిచే అనుమతించబడినవారిచే గాని బహిరంగముగా 1969—70 సం.రమునకు సంబంధించిన సేలు నోటీసులోని నిబంధనల మేరకు వేలము వేయబడును.
సేలు నోటీసులు మరియు ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.
(సం.) ఎస్. నాగేశ్వరరావు,
శ్రీకటరీ ఇన్ చార్జి.

టెండరు నోటీసు

కాకినాడ మునిసిపాలిటీ

దిగువ ఆయిటములు 1969—70 సం. కు సప్లయి చేయుడానికి సీల్డు టెండర్లు కాకినాడ మునిసిపాలిటీ శ్రీకటరీచేగాని ఆయన ప్రతినిధిచేగాని 26—3—69 సా. 4 గం. వరకు తీసుకుని అదేరోజు సా. 4—30 గం. తెరవబడుగును.

1. బియ్యం పొట్టు
డిపాజిట్టు రు. 315 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —
2. ఉలవలు
డిపాజిట్టు రు. 370 —
షెడ్యూలు ఫారం ఖరీదు రూ. 2 —
3. నువ్వులనూనె పిట్టు
డిపాజిట్టు రు. 450 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —
4. వరిగడ్డి
డిపాజిట్టు రూ. 450'—
షెడ్యూలు ఫారం ఖరీదు రూ. 2 —
5. పచ్చగడ్డి
డిపాజిట్టు రూ. 500 —
షెడ్యూలు ఫారం ఖరీదు రూ. 2 —
6. ఎద్దులకు లాడములు కొట్టుట.
డిపాజిట్టు రూ. 40 —
షెడ్యూలు ఫారం ఖరీదు. రు. 2 —
7, సువన్ 100 ఇసి ఫార్ములేషన్ ఆఫ్ మైజా కంపెనీ.
డిపాజిటు రూ. 165 —
షెడ్యూలు ఫారము ఖరీదు. రు. 2 —
8. శుద్ధమైన కొబ్బరినూనె
డిపాజిట్టు రు. 675 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —
9. కన్సర్వెన్సీ సామానులు
డిపాజిట్టు రు. 1315 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —
10. మైలతొట్లు
డిపాజిటు రు. 300 —
షెడ్యూలు ఫారం ఖరీదు. రు. 2 —
11. గుల్లసున్నం.
డిపాజిటు రు. 150 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —
12. 501 భార్ సబ్బులు
డిపాజిటు రు. 200 —
షెడ్యూలు ఫారం ఖరీదు రు. 2 —

డిపాజిటు మొత్తములు నగదుగా మునిసిపల్ ట్రెజరీలో 25—3—69 లోపల చెల్లించవలెను. షెడ్యూలు ఫారములు 25—3—69 వరకు అమ్మబడుగును. మిగత వివరములు పబ్లిక్ హెల్తు సెక్షన్, కాకినాడ మునిసిపల్ ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఎస్. నరసింహారావు,
శ్రీకటరీ.



నెలకు రు 5 వాయిదాలలో ఫిలిప్స్ 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలసరి రు 5— వాయిదాలలో పొందండి. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము. ఇంగ్లీషులో వ్రాయండి.
JAPAN TRANSISTORS (APV),
Kolhapur Road, Delhi-7.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

శ్రీ రాఘవేంద్ర మోడల్ పేపర్సు జవాబులతో 10 వ క్లాసు ఇంగ్లీషు రు. 1—50, తెలుగు రు. 1—50, హిందీ రు. 1—00, సోషల్ రు. 1—50, నేచురల్ సైన్సు రు. 1—00, ఫిజికల్‌సైన్సు రు 1.25, కాంపోజిట్ లెక్కలు రు. 2—00, జనరల్ లెక్కలు రు. 1—75, 7 వ తరగతి లెక్కలు గైడు రు. 3—00.
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—1.

ప్రకటన

నెలకు రు 600 — సంపాదించండి. 'పానసోనిక్' 3 బాండ్ ఆల్‌వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరుకు ఆర్డర్లు బుక్‌చేయుటకు 30% కమీషనుమీద ఏజంట్లు కావలెను. ఉచితసరతులకు, కాంపిల్ ట్రాన్సిస్టరుకు వ్రాయండి
PANASONIC INDIA
(APM—27) U. B. 1137, Delhi-6

కావలెను

టువల్సు, కలర్ పీసులు డైమండ్ తోవతులు, లినెన్ తోవతులు, చేతిరుమాళ్లు వగైరా పేరొందిన మా మాన్యుఫాక్చరింగ్ టెక్స్టయిల్ సరుకులకు కాన్వాసు చేయుటకు మంచి కమిషనుమీద అనుభవంగల హాండ్‌లూం టెక్స్టయిల్ ఏజంట్లు కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
RAMAN & RAJU,
Manufacturers of Handloom Textile Goods
Post Box No. 178, Erode.

మహారాజా కాలేజి. విజయనగరం-2

ప్రిన్సిపాల్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరడమైనది. స్కేలు రు. 700—40—1100 మరియు గవర్నమెంటు రేట్ల ప్రకారం డి. ఏ. దిగువ అర్హతలు కలిగివుండటం అవసరం.
(ఏ) కాలేజీలో బోధించు సబ్జెక్టులలో ఒకదానిలో ఫస్టు లేదా సెకండ్ క్లాస్ ఎం. ఏ., (డాక్టరేటు డిగ్రీకాని, స్కాలర్లీ పబ్లికేషన్లు గాని అదనపు అర్హతగా ఉండును).
(బి) ఒక కాలేజీలో లెక్చరరుగా కనీసము 10 సం. ల అనుభవము.
(సి) వైస్ ప్రిన్సిపాల్, అసిస్టెంటు ప్రిన్సిపాల్ లేదా డిపార్టుమెంటు హెడ్‌గా సుమారు అయిదు సంవత్సరముల అడ్మినిస్ట్రేటివు అనుభవము.
ఉద్యోగంలో ఖాయం చేయకముందు లెక్చరర్లకు విధించిన కాలమునకు మించని గడువువరకు కొత్త ప్రిన్సిపాలు ప్రొబేషనులో పనిచేయవలసి వుండును.
పూర్తి విద్యార్హతలు, అనుభవము ఇతర పునశ్చాత్మకమైన కృషి వగైరా వివరములతో దరఖాస్తులు దిగువ సంతకందారుకు 10—4—69 వరకు చేరవలెను. దరఖాస్తు కాపీలు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుకు రిజిస్టర్డు పోస్టుద్వారా పంపవలెను. అభ్యర్థులు ఇంటర్ వ్యూకు నిర్ణీతమైన తేదీకి తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.
కరెస్పాండెంటు.

వేలం మరియు టెండరునోటీసు

Roc. No. 27/69 of 1-3-69.

1. పెద్దతిప్ప సముద్రం గ్రామ పంచాయతిలో 1969—70 సం. నకు 1.వారపు కూరగాయల సంత, 2. మాంసపు అంగళ్ళయందు రుసుములు వసూలు చేసుకొను హక్కునుబహిరంగవేలంలో 21—3—69న తేదీన సాయంత్రం 3 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే విక్రయించబడును. వేలంలో పాల్గొన దలచినవారు నిర్ణీత డిపాజిట్టును చెల్లించి పాటపాడుటకు అర్హత పొందియుందురు.

2. మరియు 69—70వ సం.నకు ఈ క్రింద నుదహరించినవి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు వారిచే 20—3—69 తేదీన గురువారం 11 గంటలకు తీసుకోబడి అదేరోజున 12 గంటలకు హాజరైన టెండరుదార సమక్షములో తెరువబడును. ఇతర విషయములు ఆఫీసుపనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1 1969—70 సం. నకు తెల్ల కిర్సనాయిల్ 200 లీటరు బ్యారెలు 1కిరేటు చెల్లించ వలసిన డిపాజిట్టు రు. 50—
2. 1969—70 సం. నకు పంచాయతీలోని చెత్త, కుప్పలు తోలుట.
చెల్లించ వలసినడిపాజిట్టు రు 50—
3. 1969—70 సం. నకు ఆఫీసు స్టేషనరీ పి.హెచ్.ఆర్టికల్సు మరియు లైటింగ్ ఆర్టికల్సు(లిస్టు మేరకు) సప్లయిచేయుట చెల్లించవలసిన డిపాజిట్టు రు. 30—
4. 1378వ ఫసలీకి పి. టి. ఎం. చెర్వులోని చేపలను పట్టుకొను గుత్త హక్కును 30—6—1969 తేదీవరకు)
చెల్లించవలసిన డిపాజిట్టు రు 1(0

సం) వి. గోపాలనాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పి. టి. ఎం. గ్రామపంచాయతీ.

సూయజ్ యుద్ధరంగంలో ఈజిప్ట్ సర్వసేనాని జనరల్ రియాద్ మృతి

రెండురోజుల పోరాటంలో ఈజిప్షియన్ పెట్రోలు టాంకులు మరికొన్ని విధ్వంసం: ఇజ్రేల్‌కుకూడా తీవ్రనష్టాలు

కయిరో, మార్చి 10: ఈజిప్టు, ఇజ్రేలీ సేనలు 24 గంటల వ్యవధిలో రెండవరోజు - నిన్న భీషణ యుద్ధానికి తలపడడంతో, సూయజ్ కాల్వ పొడవునా తిరిగిశతఘ్ని గర్జనలు మార్మోగాయి. శనివారం రాత్రి అయిదు గంటలసేపు సాగిన సంఘర్షణ సద్దుమణిగి, 13 గంటలు గడవకముందే ఉభయపక్షాల మధ్య తిరిగి పోరాటం ప్రజ్వరిల్లింది. ఈజిప్టు సర్వసేనాని జనరల్ అబ్దుల్ మోనిమ్‌రియాద్ యుద్ధరంగంలో నిన్న మరణించాడు.

ఇజ్రేలీ దళాల శతఘ్ని కాల్పులకు గురియై జనరల్ రియాద్ గాయపడి మరణించినట్లు ప్రెసిడెంట్ నాసర్ కార్యాలయం గతరాత్రి ప్రకటించింది. సూయజ్‌వద్ద వరుసగా రెండురోజులపాటు కొనసాగిన ఈ భీషణ సమరంలో ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలకు అతితీవ్రమైన నష్టం కలుగజేసినట్లు, ఈజిప్టు సైనిక శిబిరాలనుకూడా అనేకం విధ్వంసం చేసినట్లు టెల్అవివ్‌లో ఇజ్రేలీ అధికారులు ప్రకటించారు.

ఈ సంఘర్షణ ఫలితంగా పశ్చిమాసియాలో తిరిగి ఉత్పన్నమైన తీవ్ర విషమ పరిస్థితి పట్ల నిరసన తెలియజేస్తూ, ఉభయదేశాలు ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలతో భద్రతాసంఘానికి ఫిర్యాదు చేశాయి. అయితే భద్రతాసంఘం సమావేశం కావాలని ఏ దేశం కూడా కోరలేదు.

సూయజ్ ప్రాంతంలో అత్యంత ప్రధానమైన ఒక ఎరువుల ఫ్యాక్టరీని ధ్వంసం చేసినట్లు, సూయజు దక్షిణ కొసలో ఇబ్రహిమ్ రేవులోని మూడు ఈజిప్షియన్ పోర్టులకు కూడ నష్టం కలుగచేసినట్లు ఇజ్రేలీ అధికారులు పేర్కొన్నారు.

నిన్నటి పోరాటంలో ఇజ్రేల్ వైపున కూడా తీవ్ర నష్టాలు సంభవించాయి. 100 మంది ఇజ్రేలీ సైనికులు చనిపోవడమో, గాయపడడమో జరిగిందని ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

మూడు ఇజ్రేలీ స్పాటర్ విమానాలను కూల్చివేసినట్లు కూడా కయిరో ప్రకటించింది.

31 ఇజ్రేలీ టాంకులు విధ్వంసం చేయబడ్డాయి. ఇజ్రేల్‌కు చెందిన 11 సైనిక పరిశీలక కేంద్రాలను, ఆయుధ సామగ్రితో నింపబడివున్న 13 సైనిక వాహనాలను విధ్వంసం చేసినట్లు కూడా ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

సూయజ్‌నుంచి ఎల్‌కాంటారావరకు 70 మైళ్ళు ప్రాంతంలో ఉభయ పక్షాలమధ్య శతఘ్నులు భారీ మోర్టార్లులతో కాల్పులు జరిగాయి. స్థానిక కాలమానప్రకారం నిన్న సాయంత్రం 3—15 గంటలకు పోరాటం ప్రారంభమైనట్లు ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

పోరాటం ప్రారంభమయే సమయానికి, శనివారంనాటి కాల్పులలో దగ్ధమైన ఈజిప్టు నూనె శుద్ధి కర్మాగారాలనుంచి మంటలు ఇంకా వెల్వడుతూనే ఉన్నాయి.

సమితి పరిశీలక కేంద్రంపై కాల్పులు

సూయజ్ ఆవలి వైపున, ఇజ్రేలీభాగంలో వున్న సమితి సైనిక పరిశీలక కేంద్రం ఒకటి ఈజిప్షియన్ల కాల్పులకు గురి అయినట్టు ఇజ్రేల్ సైనిక ప్రతినిధి ఒకరు అన్నారు.

పోరాట విరమణ

సాయంత్రం 3—10 గంటలకు ప్రారంభమైన ఈపోరాటం 6—35 గంటలవరకు కొనసాగిందని, తర్వాత సమితి సైనిక పరిశీలకులు సంధి కుదిర్చిన పిమ్మట పోరాటంముగిసినట్టు ఇజ్రేల్ ప్రతినిధి వివరించారు.

నిన్నటి పోరాటంలో 14 మంది ఇజ్రేలీ సైనికులుమాత్రమే గాయపడినట్లు ఈయన చెప్పారు.

సినాయ్‌నుంచి కొన్ని ఇజ్రేలీ సేనల పలాయనం

ఇజ్రేల్ దళాలకు తీవ్ర నష్టాలు కలుగజేసినట్టు యుద్ధ విరమణతర్వాత సినాయ్‌లోని కొన్ని స్థావరాలను ఇజ్రేలీ దళాలు ఖాళీ చేసి వెళ్ళిపోవడాన్ని చూసినట్టు కయిరోనుంచి నిన్నరాత్రి వెలువడిన ఒక సైనిక ప్రకటన పేర్కొన్నది. ఇజ్రేలీ సైనికులు అధమం 100 మంది చనిపోవడమో, గాయపడడమో జరిగిందని 31 ఇజ్రేలీ టాంకులు, 11 సైనిక పరిశీలక కేంద్రాలు, ఆయుధ సామగ్రితో ఉన్న 13 సైనిక వాహనాలు అయిదు శతఘ్ని మోర్టార్‌బ్యాటరీలు ధ్వంసంచేయబడ్డాయని రెండు విమాన విధ్వంసకదళాలు 26 శతఘ్ని మోటార్ బ్యాటరీలను నిర్వీర్యం చేయడం జరిగిందని ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు వివరించారు.

ఈజిప్టు వైపున ముగ్గురు సైనికులు చనిపోయారు. 13 మంది గాయపడ్డారు. అయితే పౌరులు ఎంతమంది నష్టపోయినదీ ఈప్రతినిధి వివరించలేదు.

నిన్నటి పోరాటంలో ఈజిప్షియన్ పౌరులకు చెందిన 6 ఇండ్లు, ఒకమసీదు, ఒక పాఠశాల దెబ్బతిన్నట్లు ఈసైనికప్రతినిధిచెప్పారు.

మంత్రులతో నాసర్ సమాలోచనలు

ప్రెసిడెంట్ నాసర్ గతరాత్రి తన మంత్రివర్గాన్ని సమావేశపరిచి, ఇజ్రేల్ దాడుల ఫలితంగా ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితిని గురించి చర్చించినట్లు కయిరోలో ఒక అధికార ప్రతినిధి ప్రకటించారు.

టెల్ అవివ్ ప్రకటన

సూయజ్‌వద్ద నిన్న మొన్న జరిగిన శతఘ్ని పోరాటంలో ఈజిప్షియన్ సూనెశుద్ధి కర్మా[illegible]

గాలెల్లు భారీఎత్తున నష్టం కలుగజేసినట్టు మరికొన్ని పెట్రోల్ టాంకులను విధ్వంసం చేసినట్టు, టెల్అవివ్‌లో నిన్నరాత్రి వెలువడిన ఒక అధికార ప్రకటన పేర్కొన్నది.

ఈజిప్షియన్ల కవ్వింపు చర్యల ఫలితంగా తీవ్రస్థాయిలో చెలరేగిన ఈపెద్ద సంఘర్షణతో ఇజ్రేలీ దళాలు అన్నిరకాల ఆయుధాలు వినియోగించవాయనీ, సూయజ్ పశ్చిమ ప్రాంతంలోని ఈజిప్షియన్ స్థావరాలకు తీవ్రనష్టం వాటిల్లినట్లు విశేషంగా సైనిక నష్టం కూడా జరిగినట్లు ఈప్రకటన పేర్కొన్నది.

సూయజ్‌వద్ద శతఘ్ని కాల్పులతో దగ్ధమైపోయిన ఈజిప్షియన్ నూనెశుద్ధి కర్మాగారం నుంచి లేచిన మంటలు అనేక మైళ్ళవరకు కనిపించినట్టు, ఇజ్రేల్ రేడియో విలేఖరి ఒకరు చెప్పారు.

సూయజ్ కాల్వవద్ద నిన్న, మొన్న జరిగిన సంఘర్షణలలో ఈజిప్షియన్ దళాలు తిరిగి భారీఎత్తున శతఘ్నులను వినియోగించడాన్ని బట్టి చూస్తే సరిహద్దుల పొడవునా తిరిగి యుద్ధ ప్రజ్వలనకు ఈజిప్టు సంకల్పించినట్టుస్పష్టమవుతున్నదని ఇజ్రేల్ ప్రధాని గతరాత్రి వెలువరించిన ప్రకటనలో పేర్కొన్నది.

గత అక్టోబరులో ఇజ్రేలీ కమాండోలు, ఎగువ ఈజిప్టులోని లక్సర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న వంతెనలు, విద్యుచ్ఛక్తి కర్మాగారాలపై జరిపిన దాడితర్వాత, ఈజిప్షియన్ దళాలు భారీఎత్తున శతఘ్నులను వినియోగించడం ఇదే ప్రథమమని ఈప్రకటన పేర్కొన్నది.

జనరల్ రియాద్ మృతికి ఈజిప్ట్ సంతాపం

ఈజిప్టు సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ మోనిమ్ రియాద్, సూయజ్ వద్ద నిన్న శతఘ్ని పోరాటంలో ఆసువులు బాసినట్లు ప్రెసిడెంట్ నాసర్ కార్యాలయం గతరాత్రి ప్రత్యేకంగా వెలువరించిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

1967 జూన్ యుద్ధం తర్వాత జనరల్ రియాద ఈజిప్టు సర్వసేనాధిపత్యాన్ని స్వీకరించాడు. సూయజ్ ఇరువైపులా ఈజిప్టు, ఇజ్రేలీ దళాలమధ్య శతఘ్ని పోరాటం కొనసాగుతుండగా జనరల్ రియాద్ యుద్ధరంగంలోకి వెళ్ళి ప్రత్యక్షంగా పాల్గొన్నారని శత్రు శతఘ్నులనుంచి వెలువడిన ఒక అగ్నిగోళం జనరల్ రియాద్ నిలబడి ఉన్న ఒక స్థావరంపై నిప్పులు కురిపించగా ఆయన మరణించడని ఈప్రకటన పేర్కొన్నది.

"ప్రమాదాన్ని లెక్కచేయకుండా జనరల్ రియాద్ యుద్ధరంగం అగ్రశ్రేణిలోనికి చొచ్చుకుని వెళ్ళారు. శత్రు శతఘ్నులనుంచి వెలువడిన ఒక అగ్నిగోళం ఆయన నిలబడిన ప్రాంతంపై నిప్పులు వర్షించగా గాయాలతో ఆయన నేలకొరిగాడు. భగవంతుడు ఆయన మరణాన్ని కోరాడు కాబోలు, గాయాలనుంచి ఆయన బ్రతికి బయటపడలేదు. జనరల్ రియాద్ అలాగే కన్నుమూసాడు" అని ఈ ప్రకటన పేర్కొన్నది.

యుద్ధం రగిల్చింది ఈజిప్ట్

మిత్రరాజ్యసమితి, మార్చి 10:సూయెజ్ తీరప్రాంతంలో శనివారంనాడు జరిగిన యుద్ధాన్ని మొదట ప్రారంభించింది ఈజిప్టు సాయుధ బలాలేనని, 16 పరిశీలక కేంద్రాలు తనకు తెలిపినట్లు మిత్రరాజ్యసమితి పరిశీలక బృందం ప్రధానాధికారి జనరల్ ఆడ్‌బుల్ నిన్నరాత్రి తెలియజేశారు. ఇజ్రేల్ సాయుధ బలాలు, మరతుపాకులతో, శతఘ్నులతో, ఈ కాల్పులకు బదులు చెప్పినట్లు ఆయన తెలియచేశారు ఈయుద్ధంలో ఒక సమితి పరిశీలక కేంద్రంబాగా దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

రియాద్‌కు అంత్యక్రియలు

కయిరో, మార్చి 10: అయిదులక్షల మంది ఈజిప్షియనులు — వేలాది ప్రజలు గొలుగొలుమని ఏడిపిస్తూ "మిమ్మల్ని చంపినందుకు పగతీర్చుకొంటాం" అని కేకలువేస్తూ ఈజిప్షియన్ సర్వసేనానికి అంత్యక్రియం సందర్భాన తమ భక్తిగౌరవాలు తెలుపుకొన్నారు.

అంత్యక్రియలకు భౌతికదేహాన్ని గోపిపోలంగా పెక్కుచోట్ల క్రిక్కిరిసివున్న ప్రజలు పోలీసు శ్రేణులను ఛేదించి "మీకోసం మాప్రాణాలను ధారపోసి పగతీర్చుకొంటాం" అనే నినాదాలతో ఎలుగెత్తి ఏడిచారు.

లెబనాన్ గ్రామంపై ఇజ్రేల్ కాల్పులు

జోర్డాన్ హద్దులలోకూడా సంఘర్షణ

కయిరో, మార్చి 10: సూయజ్‌వద్ద ఈజిప్షియన్ దళాలతో ఒకవైపు సంఘర్షణ జరుగుతుండగా, ఇజ్రేల్ - కమాండో దళాలు నిన్న లెబనాన్‌సరిహద్దులోని మార్కియే అనే గ్రామంపై మోర్టార్ కాల్పులు జరిపాయి. అయితే ఎటువంటి నష్టాలు సంభవించలేదు. జోర్డాన్ సరిహద్దులలో కూడ ఉభయపక్షాల మధ్య సంఘర్షణలు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

జోర్డాన్ లోయ ఎగువ ప్రాంతంలోని ఇజ్రేలీ సైనిక కేంద్రం ఒకదాన్ని జోర్డాన్ దళాలు ఈసంఘర్షణలో విధ్వంసంచేసినట్లు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

స్థానిక కాలమాన ప్రకారం నిన్న మధ్యాహ్నం 2—30 గంటలకు ఇజ్రేలీ దళాలు మొదట కాల్పులు జరుపగా, జోర్డాన్ దళాలు ఎదురు కాల్పులు జరిపాయనీ,జోర్డాన్ వైపున ఎటువంటి నష్టాలు సంభవించలేదని ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా సిరియన్ సరిహద్దులను ఆనుకుని ఉన్న రెండు ఇజ్రేలీ గ్రామాలపై ఆరబ్ గెరిల్లా దళాలు రాకెట్లతో దాడిజరిపి తీవ్ర నష్టాలు కలిగించినట్టు పాలస్తీనా విమోచనోద్యమం నాయకులు ప్రకటించారు.

విశాఖ సమీపంలో రోదసీ వాతావరణ పరిశోధన కేంద్రం

రు. 6.8 లక్షల పథకానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ ఆమోదం: వైస్‌ఛాన్సలర్ల సమావేశం వాయిదా

విశాఖపట్టణం, మార్చి 10: వాతావరణ పరిస్థితులపై సమానాంతరముగా పిచేగాలు అను మెటోర్‌రాడార్‌తో పరిశీలించే రోదసీ పరిశోధన పథకాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రారంభించనున్నది.

నేటిమధ్యాహ్నం ముగిసిన రెండురోజుల సిండికేట్ సమావేశం పి. ఎల్. 480 కార్యక్రమంక్రింద పూర్తిగా పెట్టబడి సమకూరే రు. 6.8 లక్షల పథకాన్ని ఆమోదించింది. వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వాతావరణపరిస్థితులలో సమాంతరంగా పిచేగాలుల పరిశోధనలు మెటోర్‌రాడార్‌తో జరిపే పథకం ఇండియాలోకెల్లా ఇక్కడే ప్రప్రథమంగా ఈ పథకం అమలుజరుగనున్నదని ఈ పథకం నిర్వహిస్తున్న ఫిజిక్సు శాఖలోని ప్రొఫెసర్ రామచంద్రరావు అన్నారు.

ఈ పథకానికి కేటాయించిన సొమ్ము మొత్తం మూడుసంవత్సరాలలో వ్యయంకాగలదని, ఒకటి రెండుసంవత్సరాలలో మెటోర్ రాడార్ నెలకొల్ప బడగలదని కూడా ప్రొఫెసర్ రామచంద్రరావు అన్నారు. ఇక్కడకు పదిమైళ్ళ దూరంలోగల నగరంపాలెంలో లేబొరేటరీ భవనం నిర్మింపబడుతున్నదనీ, అదే రోదసీ వాతావరణ పరిశోధన కేంద్రం కాగలదనీ అన్నారు. త్రివేంద్రంకు పదిమైళ్ళ దూరంలోగల తుంబా పరిశోధనా కేంద్రానికి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందిన వ్యక్తియే ఆధిపత్యం వహిస్తున్నారన్నారు.

రాడార్ నిర్మాణానికితోడ్పడేందుకు విదేశీయ నిపుణులసేవను పొందేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు.

తెలంగాణా విద్యార్థులు తరగతులకు హాజరు కారాదని చేసిన నిర్ణయం దృష్ట్యా ఉస్మానియా వైస్‌చాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి వేడుకక్కడకురానందున వెంటేసాయంత్రం జరగవలసిన ముగ్గురు వైస్‌చాన్సలర్ల సమావేశం వాయిదాపడింది. ఈ సమావేశంలో జూనియర్ కాలేజీలసమస్య పరిశీలించవలసి వున్నది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ వి. సి. వామనరావు వాల్తేరు వస్తూ మార్గంలో హైదరాబాదులోనే నిలిచిపోయారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య బుధవారం మధ్యాహ్నం హైదరాబాదు వెళతారు. ఆనాటిసాయంత్రంగాని, మార్చి 13 వ తేదీనగాని వైస్‌చాన్సలర్ల సమావేశం అక్కడ జరుగవచ్చును.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి జరుపవలసిన గాంధీజీ శతజయంత్యుత్సవ ఏకస మందిర ప్రారంభోత్సవం వాయిదా వేయబడింది. (మ. వి)

పూరీ-హైదరాబాద్ రైలును రద్దుచేయరాదు

రాజమండ్రి ప్రయాణీకుల సంఘం తీర్మానం

రాజమండ్రి, మార్చి 10: రాజమండ్రి ప్రయాణీకుల సంఘం అడ్‌హాక్ కమిటీమార్చి 8న శ్రీ శ్రీకాకుళపునత్యానందం అధ్యక్షతను సమావేశమై దక్షిణ మధ్య రైల్వే అధికారులను, ప్రస్తుతం నడుస్తున్న పూరీ—హైదరాబాద్, హైదరాబాద్— పూరీ ప్యాసింజర్లను రద్దు చేయవద్దని, గోదావరి స్టేషన్‌లోని ఉత్తరవైపునున్న రెండవ ప్లాట్‌ఫారంపైన కూడా టిక్కెట్లు ఇచ్చే ఏర్పాటు చేయవలసిందనీ, మునుపటి మాదిరిగానేగోదావరి స్టేషన్‌లో కలకత్తా—మద్రాసు, మద్రాసు—కలకత్తా మెయిల్ రైలుబళ్ళను ఆగవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

కాకినాడ నుండి రంగంపేట, పెద్దాపురం, రాజానగరం మీదుగా తిరుపతికి ఒక ఎక్స్ప్రెస్‌బస్సు సర్వీసును నడపాలనీ, భీమవరం, గుంటూరు, విజయవాడలకు పోయే ఆర్. టి. సి. బస్సులను ఇప్పుడు కోటిపల్లి బస్సుస్టాండ్‌లో కూడా ఆపవలసిందిగానూ ఆర్. టి. సి. అధికారులను కోరుతూ తీర్మానించారు.

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు, డాక్టర్ ఎం. మల్లికార్జునరావు, శ్రీ కుసుమ నాగన్న, శ్రీ పట్నాకరపు వెల్లూరావులను కమిటీలోకి తీసుకుంటూ తీర్మానించారు. శ్రీయుతులు ఎస్. వి. చౌదరి, గాజుల సుబ్బారావు, వి. వెల్లూరావు, శ్రీ ఎన్. [illegible] అంజనేయులు చర్చలలో పాల్గొన్నారు. (మ. ప్ర.)

ఇళ్ళు కట్టుకునేందుకై హరిజనులకు ధన సహాయం

కొవ్వూరుగూడెం, మార్చి10: గోపాలపురం సమితి ప్రాంతంలోని కొవ్వూరుపాడు గ్రామంలో గల 50 మంది హరిజనులకు, దర్మవరం గ్రామంలోని 45 మంది హరిజనులకు ఒక్కొక్కరికి ఇండ్లు కట్టుకునే నిమిత్తం రు. 100—00 లు చొప్పున రెండు గ్రామాల హరిజనులకు రు. 9,500 ల ధనసహాయం సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరిసర్వారాయుడు పంచిపెట్టారు. (మ. వి)

లాహోర్ సభలో హింసా ప్రజ్వలన

భసానీ అనుకూల వ్యతిరేకవర్గాలమధ్య ఘర్షణ

కరాచీ, మార్చి 10: ఆదివారంనాడు లాహోర్‌లో జాతీయ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భసానీ ప్రసంగిస్తున్న బహిరంగసభ హింసాకాండకు దారితీసింది. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో రావల్పిండిలో ప్రారంభంకానున్న రౌండ్ టేబిల్ సమావేశంలో విద్యార్థులకు రైతులకు పనివారికి తదితర అల్పసంఖ్యాక వర్గాలవారికి ప్రాతినిధ్యం ఇచ్చేవరకు చర్చలలో పాల్గొనరాదని శ్రీ భసానీ ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేయగానే సభలో అల్లరి బయల్దేరింది.

సభలో ఒకవర్గంవారు మౌలానా భసానీ పలుకులకు అభ్యంతరంచెబుతూ ఆయనకు వ్యతిరేకంగానినాదాలుచేశారు.వెంటనేభసానీఅనుకూలవర్గంవారుకోపోద్రిక్తులయ్యారు.ఒకవర్గంపై మరొకరు రాళ్ళు విసురుకున్నారు.

ఈలోగా అల్లరిమూకలు బర్కత్ మహ్మద్ హాల్‌లోని కుర్చీలు, బల్లలు ధ్వంసం చేసి హాలుకు నిప్పుపెట్టడానికి ప్రయత్నించారు. ఒక ప్రైవేటు కారును దగ్ధంచేశారు.

పోలీసులు రంగంలోకి దూకి పరిస్థితిని అదుపులో పెట్టారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

రావల్పిండిలో ముస్లిమ్‌లీగ్ అయూబ్ అనుకూలవర్గం ఒక సమావేశం ఏర్పాటుచేసి, ప్రస్తుత పదవీకాలం పూర్తయిన వెంటనే గద్దెదిగడానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసుకున్న నిర్ణయాన్ని పున: పరిశీలించవలసిందిగా ఆయనను కోరుతూ ఒక తీర్మానం చేసింది.

తర్వాత జరిగిన పూరేగింపులో అయూబ్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో మైమెన్‌సింగ్ జిల్లాలో విద్యార్థులు ఒక స్థానిక ప్రాథమిక ప్రజాస్వామ్యసంస్థ నాయకుని ఇంటిని చుట్టుముట్టి ఆయన వెంటనే రాజీనామా చేయాలని గందరగోళం చేశారు. ఇంటిలోపలినుండి వచ్చిన తుపాకిగుళ్ళవల్ల ఒక విద్యార్థి మరణించాడు.

తూర్పు పాకిస్తాన్‌లో ఇంకా అనేకచోట్ల రక్తపాతం జరిగినట్లు వార్తలందాయి.

గత నవంబర్‌లో అయూబ్ వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి ఇంతవరకు 107 మంది చనిపోయారు. రేపు ప్రారంభం కానున్న రౌండ్ టేబిల్ సమావేశంలో పాల్గొనరాదని మౌలానా భసానీ, శ్రీ జడ్. ఏ. భుట్టో ఇరువురూ నిర్ణయించుకున్నారు.

బుధవారంనుండి సమ్మె చేస్తున్న డాక్ పనివారు సమ్మెవిరమణకు జరిపిన సంప్రతింపులు విఫలమయ్యాయి.

మైమెన్‌సింగ్‌జిల్లాలో విద్యార్థి మృతి

ఢక్కా, మార్చి 9: తూర్పు పాకిస్తాన్‌లోనిమైమెన్‌సింగ్‌జిల్లాలోగల షెర్పూరా పోలీసుస్టేషన్ అధికారపరిధిలోవున్న ప్రాంతంలోని కౌన్సిల్ చైర్మన్ ఇంటినుంచి తుపాకి కాల్పులు జరిగినప్పుడు ఒక విద్యార్థి హతుడైనట్లు, ఒకరుగాయపడ్డారనిపాకిస్తాన్ రేడియో అన్నది.

శ్రీ వేణుగోపాలస్వామికి వెండికవచం బహూకరణ

యలమంచిలి, మార్చి 10: యలమంచిలి గ్రామంలో వాలాపురాతనంగా గొల్లల కొండపైన వేంచేసివున్న శ్రీ వేణుగోపాలస్వామి వారికి ప్రస్తుతం శ్రీకాకుళంజిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ కె. వీరబ్రహ్మాచారి 106 తులాల బరువు గల వెండికవచాన్ని వేదోక్తంగా బహూకరించారు. (మ. వి)

భుట్టో, భసానీ ఒప్పందం

ఢాకా, మార్చి 10: నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానాభసానీ, పీపిల్స్ పార్టీ నాయకుడు భుట్టో మూడు అంశాలుగల ఒక ఒప్పందంపై సంతకాలు జరిపినట్లు నిన్న ఆదివారంనాడు లాహోర్‌లో ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. ఇస్లామిక్ సిద్ధాంతాల ప్రాతిపదికపై దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని స్థాపించడం దేశ వ్యవహారాల్లో విదేశ జోక్యాన్ని పరిహరించడం మొదలైన లక్ష్యాలు ఆధారంగా ఈ ఒప్పందాన్ని రూపొందించారు.సీటో, సెంటో వంటి సైనిక కూటాల నుండి పాకిస్తాన్ ఉపసంహరించుకోవాలని కూడా ఈ ఒప్పందంలో పేర్కొనబడినది.

బెల్‌గ్రేడ్ మహాసభలను రష్యా, వార్సాదేశాలు బహిష్కరించే సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెల్‌గ్రేడ్,మార్చి 10:మంగళవారంనాడు ప్రారంభం కానున్న యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మహాసభలకు, సోవియెట్ యూనియన్, వార్సాసంధి రాజ్యాలు హాజరుకావడం లేదని ద్వాత్య వర్గాలవారు భావిస్తున్నారు. సోవియెట్ బహిష్కరణ నిర్ణయం విజమేనా అని ప్రశ్నించగా యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు నేడు దానిని ధృవీకరించడానికికాని, ఖండించడానికికాని నిరాకరించారు. బెల్‌గ్రేడ్ మహాసభలకు హాజరుకావడానికి బల్గేరియా గతవారంలో అంగీకరించినట్లు తెలిసిందికాని, ఇప్పుడు సోవియెట్ నిర్ణయాన్ని పురస్కరించుకొని, బల్గేరియా తన నిర్ణయాన్ని మార్చుకోవచ్చునని కూడా భావిస్తున్నారు. యుగోస్లావియా ఉత్తర వియత్నాంను గట్టిగా బలపరిచే దేశమైనప్పటికీ, హానోయ్ ప్రభుత్వం కూడా తన ప్రతినిధి వర్గాన్ని బెల్‌గ్రేడ్ మహాసభలకు పంపించడం లేదు. భారత జాతీయ కాంగ్రెసు మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని శ్రీ [illegible] ప్రతినిధిగా పంపనున్నట్లు తెలుస్తున్నది. ఇండియానుండి మొత్తం 7 ప్రతినిధివర్గాలు బెల్‌గ్రేడ్ మహాసభలకు హాజరుకాగలరని తెలుస్తున్నది. డాంగేవర్గం కమ్యూనిస్టు పార్టీ ప్రజాసోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీలు తమ ప్రతినిధి వర్గాలను పంపనుగలరట.

వివాహం

శ్రీ యనమండ్ర లక్ష్మీనారాయణ కుమారుడు చి. హరివరప్రసాదరావుకు, శ్రీధర దక్షిణామూర్తి పుత్రిక చి. సౌ. సుమిత్రాదేవికి ఫిబ్రవరి 20 వ తేదీన కుంచనపల్లిలో వివాహం జరిగింది.

బీహార్‌లో కాంగ్రెస్ గౌరవ పునరుద్ధరణ

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

తిరుపతి, మార్చి 10: బీహార్ మంత్రివర్గంలో రాంఘర్‌రాజాను చేర్చు కున్నందుకు నిరసన సూచకంగా కాంగ్రెసు కార్యవర్గంనుంచి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజీనామాచేయుడాన్ని సాహసంగా వర్ణిస్తూ మాజీ బీహార్ గవర్నరు శ్రీ ఎం. అనంత శయనం అయ్యంగార్‌ఆయనను అభినందించారు. బీహార్ రాష్ట్రానికి ఐదు సంవత్సరాలు గవర్నరుగా పున్నందువల్ల ఆ రాష్ట్ర వ్యవహారాలు ఆయనకు బాగా తెలిసి యున్నందున రాంఘర్‌రాజాను మంత్రివర్గంలో చేర్చే బదులు శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా,శ్రీ భోలా పస్వాన్‌శాస్త్రిలవంటి వృద్ధ కాంగ్రెసు నాయకులను ఆహ్వానించివుండ వలసిందని శ్రీ అయ్యంగార్ సూచించారు. కాంగ్రెసు తన పూర్వ ప్రాబల్యాన్ని, గౌరవాన్ని తిరిగి పొందడానికి ఇది ఒక్కటే సరియైన చర్య కాగలదని ఆయన అనారు.

బెంగాల్ గవర్నర్ చర్యకు సమర్థన

మధ్యంతర ఎన్నికల తరువాత బెంగాల్ శాసన సభలకు ప్రారంభోత్సవం జరుపుతూ చేసిన ప్రారంభోపన్యాసంలో రెండు పేరాలను గవర్నరు చదవకుండా విడిచేయడం న్యాయసమ్మతమేనని శ్రీ అయ్యంగార్ అన్నారు. గవర్నరు చదివిన భాగాలు మాత్రమే ఆయన చేసిన ప్రసంగం కాగలవనీ, ఆ విధంగా చదివిన భాగాలు మాత్రమే శాసన సభా వ్యవహారాలు అయి, ఆభాగాలపైన మాత్రమే చర్చ జరగాలని గవర్నరు చదువని భాగాలపై చర్చ జరుగరాదని కూడా శ్రీ అయ్యంగార్ తన అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

రాష్ట్రంలో అంతర్భాగంగా తెలంగాణాకు ప్రత్యేక ప్రతిపత్తి

—శ్రీ హయగ్రీవాచారి సూచన

హైదరాబాద్, మార్చి 9: తెలంగాణా ప్రాంతీయ సంఘానికి కార్యనిర్వహణాధికారాలు లేకపోవడం వల్ల, తెలంగాణాకు రక్షణ కల్పించే కట్టుదిట్టమైన యంత్రాంగంగా కృషి చేయలేకపోయిందని, తెలంగాణా ప్రాంతీయ సంఘం మాజీ చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అస్సాంలో గిరిజన ప్రాంతాలను అంతర్భాగంగా ఏర్పాటు చేసినట్లే తెలంగాణాను కూడా రాష్ట్రంలో అంతర్భాగంగా ఉండే మరొక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం ఒక్కటే ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారమార్గమని ఆయన సూచించారు.

పోచంపాడు ప్రాజెక్టును నిర్లక్ష్యంచేయడం ఒక్కటే తెలంగాణా నిర్లక్ష్యం చేయబడిందనడానికి ప్రధాన తార్కాణమని ఆయన అన్నారు.

జనవరి 19 వ తేదీన జరిగిన అఖిలపక్ష ఒప్పందంతోపాటు కూడా తెలంగాణా ప్రజల భయాందోళనలు తొలగించలేదనీ, తెలంగాణా రక్షణలకు సంబంధించి ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు జరపకపోవడం వల్లనే ప్రస్తుతం ఈ ఆందోళన తలెత్తిందని ఆయన స్పష్టీకరించారు.

వివాహం

కాకినాడ ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ శ్రీ రాయప్రోలు వెంకట ఆంజనేయశర్మ సోదరి చి. సౌ. విజయలక్ష్మికి, శ్రీ వేదాంతం లక్ష్మీకాంతం కవి మనుమడు చి. శేషశాయికి ఫిబ్రవరి 26 న హైదరాబాద్‌లోని విజయనగర కాలనీలో వివాహం జరిగింది.

వాయిదాలలో ట్రాన్సిస్టరు



'SONEO' జపాన్ మోడల్ 3బాండ్‌ఆల్ వరల్డు ట్రాన్సిస్టరు ఇపుడు ఇండియాలో నెలకు రు. 10— వాయిదాలతో దొరకును. ప్రతి పట్టికను గానానికి పంపుతాము.

SONEO INDIA (APV), P.B. 1142, Delhi-6.

తిమ్మారెడ్డి వ్యాఖ్య: ఈశ్వరీబాయి ఆక్షేపణ

హైదరాబాద్, మార్చి 9: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం ఆందోళన కొనసాగిస్తున్నవారికి వ్యతిరేకంగా శ్రీ తిమ్మారెడ్డి ప్రకటనలు చేశారని అందువల్ల ఆయనపై చర్య తీసుకోవాలని శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఆర్. పి.) అన్నారు.

కర్నూలులో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ తిమ్మారెడ్డి ప్రత్యేక తెలంగాణా కోసం ఉద్యమం సాగించేవారు దేశద్రోహులని" అన్నారని శ్రీమతి ఈశ్వరీబాయి ఆరోపించారు. "దేశద్రోహులు" అనే పదం అభ్యంతరకరమైనదనీ అందువల్ల మంత్రిపై చర్యతీసుకోవాలనీ ఆమె అన్నారు. బాధ్యతగల మంత్రులు బహిరంగసభలలో ఇటువంటి ప్రకటనలు చేయరాదని కూడా ఆమె అన్నారు.

అధికారంలో ఉన్నపార్టీ యొక్క చర్యలవల్లనే తెలంగాణా ఆందోళన ఉత్పన్నమయిందని పేర్కొంటూ, ప్రత్యేక తెలంగాణాకోసం ఆందోళన సాగించేవారు "దేశద్రోహులు" ఎట్లా అవుతారని ఆమె ప్రశ్నించారు.

సభ నిబంధనావళి ప్రకారం ఈ విషయాన్ని ఒక తీర్మానం రూపంలో తమ దృష్టికి తేవాలనీ అప్పుడే తాము దానిని పరిశీలించ గలుగుతామనిస్పీకర్ శ్రీ బి.వి.సుబ్బారెడ్డి చెప్పారు.

అగ్నిప్రమాద బాధితులకు సహాయం

నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలోని అవులమందలో అగ్నిప్రమాదానికి గురియైన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు 60 ల వంతున సహాయం అందజేశారనీ, ఇదికాక ప్రతి కుటుంబానికి రు. 200లు ఋణంగా ఇచ్చారనీ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు చెప్పారు.

ఫిబ్రవరి 23 వ తేదీన జరిగిన ఈ ప్రమాదంలో రు. 2,27,000 ల నష్టమైందనీ, ఒకరు మరణించారనీ, కొన్ని పశువులు కూడా చనిపోయాయనీ మంత్రి చెప్పారు.

శ్రీ ఆర్. మహానంద ఈ ప్రమాదాన్ని గురించిమంత్రి దృష్టికి తెచ్చారు.

రాయలసీమ కన్వెన్షన్ సారథ్య సంఘం

ఏర్పాటు వార్తపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

హైదరాబాద్, మార్చి 9: రాయలసీమ, కర్నూలు జిల్లాల ప్రతినిధులతో రాయలసీమ కన్వెన్షన్‌కు ఒక సారథ్యసంఘం నెలకొల్పబడినదని వెలువడిన వార్తను ఖండిస్తూ శ్రీ హోబులరెడ్డి నిన్న ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ హోబులరెడ్డి తమ ప్రకటనలో యిలా అన్నారు: "నాకు తెలిసినంతవరకు కన్వెన్షన్ ఎట్టి సారథ్య సంఘాన్ని ఏర్పాటు చేయలేదు. ఇది తమకు తాముగా ఏర్పరిచివారు నియమించుకున్నసంఘం ఇది కన్వెన్షన్‌చే ఏర్పాటు చేయబడిన సంఘంకనుక దీనికెట్టి విలువా, మన్ననా లేవు. రాయలసీమ తరఫున వ్యవహరించే అధికారం ఆసంఘానికి లేదు.

శ్రీ సి. బాలిరెడ్డి ప్రకటన

సారథ్య సంఘం ఏర్పాటుచేయబడినదని ప్రకటించిన రాయలసీమ కన్వెన్షన్ కన్వీనరు శ్రీ సి బాలిరెడ్డికి పైన పేర్కొనబడిన శ్రీ హోబులరెడ్డి ప్రకటనను చూపించగా ఆయన ఆంధ్రప్రభ ప్రతినిధితో యిలా అన్నారు: "కన్వెన్షన్ సారథ్య సంఘాన్ని నియమించింది. సమావేశం పూర్తికావడానికిముందే సభనుండి వెళ్ళిపోయిన శ్రీ హోబులరెడ్డికి బహుశః సారథ్యసంఘంఏర్పాటునుగురించి తెలియకపోవచ్చును. సారథ్య సంఘంలో చేరవలసిందిగా శ్రీ హోబులరెడ్డిని కూడా ఆహ్వానిస్తున్నాము".

తెలంగాణా ఎన్. జి. వోల 4 వ సర్వేపార్టీ కార్యవర్గం

హైదరాబాదు, మార్చి 9: తెలంగాణా ఎన్. జి. వోల సర్వేసెటిల్మెంటు, రికార్డుల నాలుగవ సర్వేపార్టీ వరంగల్ శాఖ ఇటీవల శ్రీ వి. శేషారావు అధ్యక్షతన సమావేశమై ఈ క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ వి. సురేందర్ (అధ్యక్షుడు), శ్రీ కె. సత్యానందం (ఉపాధ్యక్షుడు), శ్రీ కె. సీతాపతి (కార్యదర్శి), శ్రీ ఎం. ఏ. కరీం (ఆర్గనైజింగ్ కార్యదర్శి), శ్రీ ఏ. రంగారెడ్డి (సంయుక్త కార్యదర్శి), శ్రీ ఇక్బల్ అహ్మద్ (కోశాధికారి), శ్రీ మహమ్మద్ మహమూద్‌ఖాన్ (సహాయ కోశాధికారి).

ఆహారరంగంలో త్వరలో స్వయంసమృద్ధి సాధన

మద్రాసు సభలో జగ్‌జీవన్‌రాం ఆశాభావం

మద్రాసు, మార్చి 9: వ్యవసాయాభివృద్ధికి అనుసరిస్తున్న నూతన విధానాల ఫలితంగా అద్భుతమైన భావితలో ఆహారం విషయంలో స్వయంసమృద్ధికి భారతీయుల వ్యవసాయిక నిపుణతానికి దేశం 'సహాయపడు'తుందని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడిక్కడ పేర్కొన్నారు.

భారత ఎరువుల సంఘం దక్షిణ ప్రాంతాల [illegible] ఆధ్వర్యంలో భక్తవత్సలం వ్యవసాయోత్పత్తిపై రెండు రోజుల సదస్సును ప్రారంభిస్తూ ఈ కొత్త విధానాల ఫలితంగా ప్రాంతాల వారి కార్యక్రమాలను చేపట్టడం వల్లనే ఉత్పత్తి అధికమైనట్లు కేంద్రీకరించుకున్నారు.

ఎక్కువ పంటలనిచ్చే రకాలను వాడటం ఒకటేగాక కొన్ని పంటలను పండించడం ఎరువులు, ఆహార సాంకేతిక పద్ధతులను అనుసరించడంద్వారా సాధ్యమైనంతవరకు తక్కువ కాలంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించే అవకాశాలను, భారతీయ రైతులు వినియోగించుకొనడం హర్షదాయకమని మంత్రి అన్నారు.

ఈ కొత్త విధానంతో ఎరువులవినియోగం ఎక్కువైన పెరుగుతున్నదన్నారు.

నాలుగు దక్షిణ రాష్ట్రాలు 1973—74 నాటికి 2,86,00,000 టన్నుల ఆహార ధాన్యాలను పండించడానికి ప్రణాళికలను రూపొందించుకొన్నవని ఆయనన్నారు.

ఎరువుల వినియోగానికి నీటి పారుదల సౌకర్యాలు కూడా అవసరమని అన్నారు. గోదావరి కృష్ణానదుల జలాన్ని పూర్తిగా వినియోగించుకొనడమేగాక చెరువులను, బావులను కూడా సక్రమంగా ఉపయోగించుకోవాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ఎరువులపై పదిశాతం సుంకం విధింపుపై విమర్శలకు సమాధానమిస్తూ ఎప్పుడూ ఎవరూ కొత్త పన్నులను హర్షించరనీ, చతుర్థ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యమీయబడిందనీ వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన పనులకు ఎక్కువగా ద్రవ్యం కావాలని మంత్రి సూచించారు.

ఎరువులపై కొత్త సుంకాన్ని కొన్ని సంవత్సరాలపాటు వాయిదా వేయాలని ఎరువుల సంఘం ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. సి. కోఠారి అన్నారు.

కొత్త పన్నులను ఉపసంహరించు కోవాలని తమిళనాడు ప్రభుత్వ వ్యవసాయమంత్రి శ్రీ పి. గోవిందస్వామి సూచించారు.

మంత్రి శివర్రిశతం తన బాధ్యతను నిర్వహిస్తూనే తాను శాయశక్తులా సహాయం చెయ్యగలనన్న వాగ్దానాన్ని తాను నిలుపుకొంటానన్నారు. పిమ్మట రైతులకు తన పంటలకు న్యాయమైన ధర కిట్టేటట్లు చూడటంద్వారానే ప్రోత్సాహం కలుగగలదన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ ఢిల్లీనుండి మద్రాసుకు నేటిమధ్యాహ్నం వచ్చినపుడు తమిళ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, ఆయన మంత్రులు విమానాశ్రయంలో కలుసుకున్నారు.

50 వేల ఏళ్లనాటి రాకాసి జలచరం

మెక్సికోసిటీ, మార్చి 9: 50 వేల ఏళ్లనాటి బ్రహ్మాండమైన సముద్ర జంతువు శిలాజం (శిలారూపంచెందిన జంతువు అవశేషం) మెక్సికో తీరానికి గత శుక్రవారంనాడు కొట్టుకొనివచ్చినట్లు అతి పురాతన జల చరాల పరిశోధనా సంస్థ అధికారులు ప్రకటించారు. ఇటువంటి శిలాజాన్ని మానవుడు మున్నెన్నడూ చూచి యుండలేదని వారన్నారు.

ఈ విచిత్ర జలచరం ఆర్కిటిక్ మంచు ప్రాంతంలో చిక్కుకొనిపోయి ఈ విధంగా శిలాజంగా రూపొందిందని మెక్సికో జాతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ టెర్నాల్డ్ విల్లా చెప్పారు. ఆ మంచు కరుగగా అది బయటపడిందని ఆయన అన్నారు. ఈ జంతువు మృత దేహం బరువు 35 టన్నులు ఉంటుందని కొంతమంది శాస్త్రజ్ఞులు అంచనా వేశారు.

ఈ జంతువుకు పెద్ద బుల్‌డాగ్‌కు ఉన్న ముఖం వంటి ముఖం ఉన్నది.దాని కళ్లు కారుకు ముందుండే లైట్ల ప్రమాణంలో ఉన్నాయి.

రాకెట్ విధ్వంసక ఆయుధాల ప్రయోగం

నిక్సన్ ప్రభుత్వానికి సెనెట్ విదేశ సంబంధాలసంఘంఅభ్యర్థన

వాషింగ్టన్, మార్చి 9: రష్యాతో ఆయుధాల కంట్రోల్‌పై రాయబారాలు ప్రారంభించేవరకు రాకెట్ విధ్వంసక ఆయుధాల ప్రయోగాన్ని ఆపి వుంచవలసిందిగా సెనెట్ విదేశ సంబంధాల సంఘం నిన్న అధికార రీత్యా నిక్సన్ ప్రభుత్వాన్ని కోరింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధకంపై అందజేసిన నివేదికలో నైట్‌హావ్, భద్రతాసంఘం తీర్మానాలు యిచ్చిన హామీలు ఏ విధంగాను ఇతర దేశాల రక్షణకు అమెరికా ఇచ్చిన ఒప్పందాలను విస్తృతీకరించడం లేదనే తాము భావిస్తున్నామని కమిటీ అన్నది.

సెనెట్‌కు పంపబడిన ఈ ఒడంబడికపై సోమవారంనుంచి సమగ్రమైన చర్చజరుగనుంది.

మధ్యప్రదేశ్‌లో సత్యాగ్రహానికి కాంగ్రెస్ నిర్ణయం

భోపాల్, మార్చి 9: మధ్యప్రదేశ్‌లో పాలనా పార్టీ ఎస్. వి. డి. కి వ్యతిరేకంగా సత్యాగ్రహం జరపడానికిమధ్యప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ సమావేశం నేడు ఏకగ్రీవంగా నిశ్చయించింది.

యునైటెడ్ ఫ్రంట్ విధానాలకు జాతి ఎత్తిన ఆందోళనలేవనెత్తడానికి గత వర్షం ఐదులో కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం చేసిన నిర్ణయానికి కమిటీ ఒక తీర్మానంలో ఆమోదించింది.

సత్యాగ్రహం జరపడం విషయమై తగు చర్యలు తీసుకొనే దానికి అధికారం కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా,కు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మిశ్రీలాల్ గంగ్వాల్‌కు అధికారం ఇచ్చింది.

గీరుకోకండి!
చర్మవ్యాధులతో బాధపడకండి.
ఎగ్జిమా, రింగ్‌వామ్, స్కేబీస్ మొదలగు చర్మ వ్యాధుల నుండి మీకు త్వరగా, నిరపాయంగా, పూర్తి నివారణము లభించును.
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

తయారుచేయువారు: అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4.

మద్యపాన నిషేధ సమస్యపై దేశంలో రెఫరెండం

ఢిల్లీ జాతీయ సదస్సులో శ్రీ ధేబర్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 9: మద్య నిషేధానికి సంబంధించిన ఎంత మంచి చట్టం అయినా, ప్రజల అండ దండ లేనిదే అది జయప్రదం కాదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

మద్య నిషేధానికి సంబంధించిన రెండురోజుల జాతీయ సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తూ, కొన్ని రాష్ట్రాలలో చట్టాలు చేసినా, దాని ప్రభావం ప్రజలపై అంతగా లేదనీ, ప్రజలలో మంచి విరివిగా ప్రచారం చేస్తూ ఉంటే మాత్రం అది జయప్రదం కాగలదని అభిభాషించారు.

మద్యపాన దుష్పరిణామాల గురించి యువతరానికి చాటి చెప్పడం అవసరమని, యువతరం అండదండలు లేనిదే మద్య నిషేధానికి సంబంధించిన ఏ కార్యక్రమం జయప్రదం కాజాలదని శ్రీ కామరాజ్ వ్యాఖ్యానించారు.

మరొక కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, ఈ సమస్యపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి దేశంలో రెఫరెండం జరపాలని కోరారు.

మద్య నిషేధంపై శాసనానికి అధికసంఖ్యాకుల మద్దతు వ్యక్తం చేయగలుగుతుందంలో తనకు సందేహం లేదని శ్రీ ధేబర్ అభిభాషించారు.

మద్య నిషేధంపై రెఫరెండం జరుగనున్న పక్షంలో ప్రజాభిప్రాయ సేకరణకు జనరల్ ఎన్నికలలోవలె ప్రత్యేక విభాగాన్నిఏర్పాటు చేయవచ్చునని శ్రీ ధేబర్ అన్నారు.

మద్యపానానికి అలవాటు పడినవారువల్ల జనంలో అట్టడుగున పడివున్నవారేగాని, ఉన్నత స్థాయివారు కాదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఈ సమావేశానికిసందేశం పంపుతూ మద్యనిషేధాన్ని ఆదరించేవారు కూడా అది వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయగలదని గ్రహించక తప్పదన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, శ్రీ రాజగోపాలాచారి కూడా సందేశాలు పంపారు.

గుండెమార్పు శస్త్ర చికిత్సలకు బదులు సులువైన చికిత్స

జెనివా, మార్చి 9: హృద్రోగాలను నివారించడానికి గుండెమార్పు శస్త్ర చికిత్సలతో నిమిత్తంలేని ఒక కొత్త శస్త్ర చికిత్సమార్గాన్ని స్విస్ సర్జన్ ఒకరు రూపొందించారు.

జెనివా కాంటన్ ఆస్పత్రిలో కార్డియో వాస్క్యులర్ సర్జరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ చార్లెస్ హన్ ఈ సులువైన శస్త్రచికిత్సను మొన్నరాత్రి 650 మంది శస్త్ర చికిత్సా నిపుణులకు చూపించారు.

ఆయన ఈ కొత్త పద్ధతిలో రోగి కాలు నరంలో కొంత భాగాన్ని శస్త్ర చికిత్సచేసి గుండెకు రక్త ప్రసార వేగాన్ని తగ్గించారు.

40 ఏళ్ల పురుషునికి ఇట్టి శస్త్ర చికిత్స చేయడాన్ని టెలివిజన్‌పై చూచిన ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులెందరు కూడా ఈ పద్ధతి బాగున్నదన్నారు.

ప్రొఫెసర్ హన్ ఇట్టి సులువైన శస్త్ర చికిత్స చేయడం ఇది 12వ సారి.

సర్ హోమీమోడి జీవిత విశేషాలు

బొంబాయి, మార్చి 9: ప్రముఖ పారిశ్రామికుడు, రాజనీతి దురంధరుడు, కళాప్రముఖులైన సర్ హోమీమోడి హాస్యోక్తి చతురుడు లిబరల్ రాజకీయవాది. ఈయన సర్ ఫిరోజ్‌షా మెహతా జీవిత కథను వ్రాశారు. 1921లో ప్రకటించబడిన యీ పుస్తకం 1964లో తిరిగి ముద్రించబడినది. స్వాతంత్ర్యానికి పూర్వం శ్రీమోడి బొంబాయి నగర పౌర జీవితంలో చాల ప్రధానమైన పాత్రవహించారు. స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులలో ఈయన ఒకరు.

శ్రీ మోడి 1881 సెప్టెంబరు 23వ తేదీన జన్మించారు. బొంబాయి సెయింట్ క్జేవియర్ కళాశాలలో చదువుకున్నారు.1935 లకి 'సర్' బిరుదం బహూకరించబడినది.నిరుటి వరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడుగాఉండేవారు సర్‌దొరాబ్‌టాటా ట్రస్టుకు కూడా యీయన అధ్యక్షుడు.

1929 అప్పటి ఇండియన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు కావడంతో శ్రీ మోడి రాజకీయ జీవితం ప్రారంభమైనది. 1943వరకు సభ్యులుగా ఉన్నారు. 1929లో జరిగినమొదటి రౌండుటేబులు సమావేశం సభ్యులు. 1934 లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్యులుగా నియమించబడ్డారు. 1937లో జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశానికి యజమానుల తరపు ప్రతినిధిగా హాజరైనారు.

41—43 వరకు వైస్‌రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారు. రాజ్యాంగపరిషత్తు సభ్యులు కొద్దికాలం బొంబాయి తాత్కాలిక గవర్నరుగా పని చేశారు. ఆ తరువాత ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా నియమించబడి,49—52 వరకు ఆ పదవిలో ఉన్నారు.

గ్రెచ్‌కోకు వీడ్కోలు

న్యూఢిల్లీ, మార్చి 9:సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ ఎ. ఎ. గ్రెచ్‌కో ఏడు రోజుల పాటు మన దేశంలో పర్యటించి నేడు మాస్కోకు బయల్దేరి వెళ్ళారు.

రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, స్టేట్ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, డిప్యూటీ మంత్రి శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ, తదితర ఉన్నతాధికారులు శ్రీ గ్రెచ్‌కోకు వీడ్కోలు చెప్పారు.

చైనా దురాక్రమణ వైఖరిని గురించి, ఇండియాకు సోవియట్ ఆయుధాల సరఫరా గురించి మార్షల్ గ్రెచ్‌కో ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపారు.

కొన్ని సమస్యల పరిశీలనకై ఉపసంఘం ఏర్పాటు

పాకిస్తాన్ ప్రతిపక్ష కార్యాచరణసమితి చర్య

న్యూఢిల్లీ, మార్చి 9: గురువారం,శుక్రవారం తాము జరిపిన చర్చల సందర్భంగా ఉత్పన్నమైన కొన్ని సమస్యలపై ఒక నివేదికను రూపొందించే నిమిత్తం ఎనిమిది ప్రతిపక్షాల కేంద్ర ప్రజాస్వామిక కార్యాచరణసమితి తొమ్మండుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

ఎనిమిది పక్షాలకు చెందిన ఒక్కొక్క సభ్యుడు—సమితికి చెందని ఎయిర్ మార్షల్ అస్ఘర్‌ఖాన్‌లు ఈ ఉపసంఘంలో ఉన్నారు. వీరు 8 వ సాయంకాలం లాహోర్‌లో సమావేశమైనపుడు కేంద్ర కమిటీకి తమ నివేదికను అందజేస్తారు.

ఆకాశవాణి ప్రత్యేక ప్రసార కార్యక్రమం

విజయవాడ, మార్చి 10: విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంలో విజయవాడ ఆకాశవాణి కేంద్రం మార్చి 11 వ తేదీ రాత్రి గం. 9—30 లకు ప్రత్యేక కార్యక్రమం ప్రసారం చేస్తుంది.

వియత్నాంలో శాంతిసంస్థాపనకు భారత-ఫ్రెంచి సంయుక్త కృషి

ఫ్రెంచి విదేశాంగమంత్రి లిపోస్కీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9: తగు తరుణంలో భారత — ఫ్రెంచి దేశాలు వియత్నాం సమస్యా పరిష్కారానికి తగు చర్యలు సంయుక్తంగా గైకొను అవకాశాలు కలవని ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ జాన్ డి లిపోస్కీ నిన్న విచట పత్రికా విలేఖరులకు తెలియ చేశారు.

భారత ప్రభుత్వ ప్రతినిధులతో రెండ్రోజుల పాటు సంభాషణలు జరిపిన ఫ్రెంచి విదేశాంగ మంత్రి యింకా యిలా అన్నారు:

"అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ ప్రత్యేక దేశంగా జెనీవా ఒప్పందం మేరకు ఆ ప్రాంతంలో శాంతిని నెలకొల్పు విషయంలో భారతదేశానికి ప్రత్యేకించి గురుతర బాధ్యత ఉన్నది. మొదట్లో, ఎన్ని ఆటంకాలు, అత్యంతరాలు పొడచూపినా ప్యారిస్ సంభాషణలు కొనసాగుచునే ఉన్నవి. వాషింగ్టన్, హనోయ్ రెండూకూడ త్రికరణ శుద్ధిగానే శాంతి సంభాషణలు కొనసాగిస్తున్నవి.

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై భారత, ఫ్రెంచి దేశాల మధ్య దృక్పథ సామ్యం విస్తారంగా ఉన్నది. నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న పెక్కు సహన సమస్యల విషయంలో భారతదేశం ప్రకటిస్తున్న మానవతా దృక్పథ విలసిత, నిష్పాక్షిక వైఖరి ఫ్రెంచి పౌరుల ప్రశంసల నందుకొనుచున్నది.

"భారత ప్రభుత్వ ప్రతినిధులలో నేను జరిపిన సంభాషణల ఫలితంగా ఉభయదేశాల విశిష్టతలను పరస్పరం లెస్సగా అవగాహన చేసుకొన కలిగాము. ఇంతవరకు నేను వివిధ దేశ ప్రభుత్వములలో జరిపిన సంభాషణలకన్న భారతదేశంలో జరిపిన యీ సంభాషణలు నాకు అత్యంత హర్ష సంతృప్తులను కలిగించినవి. ఈ రెండు దేశాల మధ్య, చిన్న కాని పెద్దకాని అభిప్రాయ భేదమే నాకు గోచరించలేదు.

"చైనా — సోవియట్ సంబంధాలు అంతలో మెరుగయ్యే సూచనలేమీ నాకు గోచరించడంలేదు. పరిస్థితులు యింకా అధ్వాన్నంగా తయారౌతవని నేను భయపడుతున్నాను.

"దూరప్రాచ్య పరిణామాలు తూర్పుయూరపులోని ఉద్రిక్త పరిస్థితిని తగ్గించగలవరకు రెండు జవాబులున్నవి. ఒకేసారి రెండు రంగాలలో పోరాడడానికి రష్యా ఇష్టపడక పోవచ్చును.తత్ఫలితంగా రష్యా పశ్చిమయూరపుకు, ప్రధానంగా అమెరికా వైపుకు మొగ్గవచ్చును.లేదా యూరపులోని సోషలిస్టు దేశా[illegible] యీ ప్రమాదాన్ని తుదముట్టించడానికి ప్రయత్నించవచ్చును [illegible] జెకోస్లొవేకియాలో జరిగినదదే.

"ఆగ్నేయాసియాలో శాంతి చాల వరకు చైనా వైఖరిపై ఆధారపడియుంటుంది. చైనా ఎంత దురుద్దేశంగా బైటకి గోచరించిన దానిని శాంతి పథమునకు మళ్లించ వలెను భారత దృక్పథంతో నేను ఏకీభవిస్తున్నాను. మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వముండి తీరాలని ఫ్రాన్సు మొదలునుంచి వాదిస్తున్నది.

"అగ్రరాజ్యాలు పశ్చిమాసియాలో ప్రతిస్పర్ధులిరువరకూ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సాధించి తీరాలి మిత్రరాజ్య ప్రతినిధి శ్రీ గున్నార్ జారింగ్ పశ్చిమాసియాలో శాంతి ప్రతిష్ఠాపనకు చేసేకృషి విఫలమైందని నేను అనుకోను కాని, ఆయనకు ఒక్కని కృషి వల్లనే యీ చిక్కు సమస్య సుడి విడుతుందని ఫ్రాన్సుకు నమ్మకంలేదు.

పాకిస్తాన్‌కు ఫ్రాన్సు ఆయుధాలను సప్లయి చేయడం కేవలం వర్తక సరళిచర్య ఇంతకు మించి దానివెనుక గూఢార్థమేదీ లేదు. తాష్కెంట్ ఒప్పందం తూచ తప్పకుండా అమలు జరగాలనీ, తద్వారా భారత—పాకిస్తాన్ సమస్యలన్నీ పరిష్కారం కావాలని ఫ్రాన్సు కోరుచున్నది.

"ఉన్నత భారత దేశాలమధ్య పెక్కురంగాలతో విస్తృత ప్రాతిపదికపై అన్యోన్య సహకారాలను అపారమైన అవకాశాలున్నవి.భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్.కౌల్‌తో జరిపిన సంభాషణలు యీ అభిప్రాయాన్నే బలపరచినవి. ఈ రెండు దేశాలలోను, యీ రెండు దేశాలు కలిసి సంయుక్తంగా మూడు దేశాలను సంయుక్త పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడానికిగల అవకాశాలు చర్చించబడినవి. ఇందుకు సంబంధించినవివరాలు సేకరించబడుతున్నవి. ఈ ముఖంగా యింతవరకు కృషిజరగక పోవడం చాలా దురదృష్టకరం.

ఫ్రెంచి వైజ్ఞానిక బృందం ఒకటిత్వరలో భారతదేశానికి రానున్నది. భారత దేశంలో ఫ్రెంచి భాషాధ్యయనసంస్థను స్థాపించు విషయం పరిశీలనలో ఉన్నది.

"వర్ధమానదేశాలకు ఫ్రాన్సు తాను చేయ దగిన సహాయం చేయ లేదనడం తప్పు."

కంబోడియా సరిహద్దు మీదుగాతీవ్రపోరాటం

సైగాన్, మార్చి 9: కంబోడియన్ సరిహద్దు పొడుగునా గతమూడు రోజులలో సాగిన పోరాటంలో 21 మంది అమెరికన్ సైనికులు నిహతులైనారని, 89 మందిగాయపడ్డారని ఒక సైనిక ప్రతినిధి వెల్లడించారు.

ఇప్పటికి నలుగురు ఉత్తర వియత్నామీస్ మృతదేహాలు మాత్రమే కనిపించాయని ఈ ప్రతినిధి అన్నారు.

అయితే ఉత్తర వియత్నామీస్ మృతి చెందిన తమ సైనికుల దేహాలను రహస్యంగా ఖననం చేసే నిమిత్తం తొక్కుపోయివుండవచ్చునని ఈ ప్రతినిధి అన్నారు.

కంబోడియాకు తూర్పున ఆరు మైళ్ల దూరంలోని కోంటం రాష్ట్రంలోని అడవుల గుండా అమెరికన్ సైనికులు చొచ్చుకుపోయినపుడు సోమ, మంగళవారాలలో జరిగిన సంఘటనలలోనే ఎక్కువగా గాయపడ్డారు.

అడవులలో ఇప్పటికీ దాగివున్నట్లు అనుమానించబడుతున్న 600 మంది ఉత్తర వియత్నామీస్ సైనికుల కోసం రాకెట్లు ప్రయోగించే హెలికాప్టర్లు గాలిస్తున్నాయి.

ఏలూరు రోటరీక్లబ్‌లో ప్రసంగం

ఏలూరు, మార్చి 10: నవలా రచయిత శ్రీ పోలాప్రగడ సత్యనారాయణ గత శుక్రవారంనాడు స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సమరవంతంగా కృషి జరపాలని అన్నారు.

డాక్టర్ వి.వి. గోపాలకృష్ణ సమావేశానికి అధ్యక్షత వహించారు. (ము.వి)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టువింగ్)

గోదావరి వాలే సర్కిల్ నం. 2,

ధరూర్ కాలనీ - జగతియాల్ - కరీంనగర్ డిస్ట్రిక్టు.

Tender Notice No. [illegible]/69-70

[illegible] టెండర్లు కోరడమైనది.

క్ర. నెం.	పని పేరు	పని సుమారు విలువ రు.	ట్రెజరీ చలానుద్వారా చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు.	అమ్మకం పన్నుతో టెండరు డాక్యుమెంట్ల ఖరీదు (వాపసురాదు) రు.	మార్కు జోట్ తేదీనుంచి పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5	6
1	పోచంపాడు ప్రాజెక్టు, గోదావరి నార్త్ కెనాల్, కే. ఎం. 16.48(ఎం.10/1+629) వద్ద పెద్ద వాగు మీద అక్విడక్టుకు సూపర్ స్ట్రక్చర్ నిర్మాణము. (ఎ) కెనాల్ ట్రఫ్ మరియు రోడ్డు బ్రిడ్జికి ఆర్. సి. సి. దూలములు, డెకింగులతో	21.00 లకలు	52,500	రు 82.40	మొదటిస్టేజి. జూన్ 1970 2వ స్టేజి జూన్ 1971
	(బి) ప్రత్యామ్నాయంగా ట్రఫ్ మరియు రోడ్ బ్రిడ్జికి ప్రీస్ట్రెస్డ్ సిమెంటు కాంక్రీటు దూలములు, ఆర్. సి. సి. తో	"	"	"	"

1 టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. గోదావరి వాలే సర్కిల్—11, ధరూర్ కాలనీ, జగతియాల్ తాలూకా, కరీంనగర్ జిల్లా (ఏ. పి.) వారికి 15—4—69 మ. 3 గం. వరకు తీసుకుని, అదే రోజు మధ్యాహ్నం 3—30గం.కు తెరవబడును. టెండరు డాక్యుమెంట్ల కొరకు వాటి ఖరీదు నగదుగాగాని మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి దరఖాస్తులు 15—3—69 వరకు దాఖలు చేయవలెను. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు జతపరచకుండ పంపే దరఖాస్తులు, గడువుతేదీ దాటిన తరువాత చేరు దరఖాస్తులను నిరాకరించ వచ్చును.

2 టెండరు డాక్యుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు, పి. డబ్ల్యు. డి. గోదావరి వాలే సర్కిల్ నం. 2, ధరూర్ కాలనీ, జగతియాల్ యందు పని రోజులలో చూచుకొన వచ్చును. టెండరు షెడ్యూల్సు 20—3—69 నుంచి సప్లయి చేస్తారు. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకం దారు ఆఫీసు నుంచి పొంద వచ్చును. టెండరు దారులు తమ దరఖాస్తులలో నిర్దిష్టంగా కోరితే టెండరు డాక్యుమెంట్లనుపోస్టులో పంపెదరు. టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా కావలసినచో టెండరు డాక్యుమెంట్ల ఖరీదుకు అదనముగా రు .2—50 చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లుపోస్టులో ఆలస్యమైననూ, పోయినగాని అందుకు దిగువ సంతకం దారు బాధ్యత వహించరు. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయరు.

3 ఎట్టి కారణములు తెలుపకుండగనే ఏ టెండరుగాని అన్ని టెండర్లు గాని పాక్షికంగాగాని పూర్తిగాగాని నిరాకరించుటకు సూపరింటెండింగ్ యింజనీర్, పి. డబ్ల్యు. డి.గోదావరి వాలే సర్కిల్—2 ధరూర్ కాలనీ, జగతియాల్‌వారికి హక్కు కలదు.

4 పైన నిర్దేశించిన ధరావతు సొమ్ము డిపాజిట్టు రివిన్యూ డిపాజిట్టుకు జమకట్టి పోచంపాడు ప్రాజెక్టు మెయిన్ కెనాల్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నం. 1, పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు పేర ఎండార్సు చేయవలెను.

ధరావతు సొమ్ము డిపాజిట్టు రు 10,000—మించిన యెడల, రు 10,000 లు నగదుగా చెల్లించి, మిగతా మొత్తమును షెడ్యూల్డు బ్యాంకుల నుంచి బ్యాంకు గ్యారంటీ యిచ్చిన చాలును.

5 కాంట్రాక్టు ఫారం అప్పం.

పి. టి. రెడ్డి,
సూపరింటెండింగ్ యింజనీరు, పి. డబ్ల్యు. డి.,
గోదావరి వాలే సర్కిల్ నం, 2, జగతియాల్.

గుంటూరు మునిసిపాలిటీ,

టెండరు నోటీసు

Rc. F2-2425/69 dated 6-3-69

దిగువ అయిటములు 1969—70 సం.కు సప్లయి చేయ టానికి సీల్డు టెండర్లు 20—3—69 మ. 3గం.వరకు. ముఖ్యంగా మాన్యుఫాక్చరర్లనుంచి,కోరడమైనది.టెండర్లు అదే రోజు సెక్రటరీచేగాని ఆయనవల్ల అధికారం పొందినవారిచేగాని అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షమున తెరవడమగును. టెండరు షెడ్యూల్సు మునిసిపల్ హెల్త్ ఆఫీసరు నుంచి 15—3—69మ. 2 గం.లగాయతు పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్ల కొరకు వాటి ఖరీదు చెల్లించిన రశీదుతో దరఖాస్తులు 20—3—69మ. 1 గం. వరకు తీసుకుంటారు.

టెండరు పెట్టదలచినవారు ఆయా అయిటముకు తెలిపిన టెండరు డిపాజిట్టు 20—3—69 మ. 1 గం. వరకు చెల్లించ వలెను.

టెండరు డిపాజిట్ చెక్కుల ద్వారా అంగీకరించరు. నగదును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. లేదా గుంటూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద మునిసిపల్ సెక్రటరీ పేర డ్రా చేసిన క్రాస్డు డిమాండు డ్రాఫ్టు టెండరుతో జత పరచ వచ్చును.

చెక్కులు జత పరచిన టెండర్లుగాని టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లుగాని టెండరు తెరచు సమయమున వెంటనే నిరాకరించడమగును.

ఎట్టి కారణములు తెలుప కుండగనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు మునిసిపల్ కౌన్సిలుకు హక్కు కలదు.

వ.నెం	సప్లయి చేయవలసిన సరుకు పేరు	టెండరుషెడ్యూల్ ఖరీదు	టెండరు డిపాజిట్టు
		రూ	రూ
1	కొబ్బరి నూనె, టవల్సు(హాండ్‌లూం) నగం బార్ సబ్బులు (501)	10—20	1000—
2	కాన్సర్వెన్సీ సామానులు	6—12	600—
3	కాన్సర్వెన్సీ యినుప సామానులు	8—16	800—
4	కాల్చిన సున్నం	7—14	750—
5	పశుగ్రాసం వస్తువులు	6—12	600—
6	పెట్రోలియం ప్రొడక్టులు(ల్యూబ్రికెంట్‌ఆయిల్స్)	20—40	2000—
7	ఆంటి మస్కిటో లార్విసైడల్ నూనె	51—00	5000—
8	పారిస్ గ్రీన్	5—10	500—
9	పినాయిల్, బ్లీచింగ్ పౌడరు	2—10	200—

(సం) కాకూర్ లాల్,
సెక్రటరి.



వివరములకు:
సికింద్రాబాదు 16/184 రాష్ట్రపతి రోడ్
విజయవాడ 27-23-24 గోపాలరెడ్డి రోడ్ గవర్నరుపేట
విశాఖపట్నము క్రైగ్‌కోర్టు, పోర్టుస్ట్రీట్
బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు

చట్టాల తెలుగు తర్జుమాలు న్యాయవాదులకు అప్పగించాలి

—కృష్ణాజిల్లా న్యాయవాదుల సమాఖ్య విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 10: రాష్ట్ర ప్రభుత్వం చట్టాలకు అనువాదాలుచేసేటప్పుడు అధికారికమైన హిందీ మాటలతోపాటుగా వాటికిసమానమైన తెలుగు మాటలనుకూడా తప్పక వాడాలని విన్న పుత్యాప్పం ఇక్కడ సమావేశమైన కృష్ణాజిల్లా న్యాయవాదుల సమాఖ్య కార్యవర్గం తీర్మానించింది.

విజయవాడ న్యాయవాద సంఘం కార్యాలయంలో జరిగిన ఈసమావేశానికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పాటిబండ సుందరరావు అధ్యక్షత వహించారు.

చట్టాల అనువాదాలలో హిందీ మాటలతో పాటు తెలుగు మాటలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, అలా తెలుగుసమమాటలు పర్యాయపదాలు కాని సందర్భాలలో ఇంగ్లీషు పారిభాషిక పదాలనే వుంచాలనీ కార్యవర్గం తీర్మానించింది.

అధికార భాష, కోర్టులలో వాడు వ్రాసిన భాష, చట్టాల తెలుగు అనువాదాలపై దీర్ఘంగా జరిగిన చర్చలలో జిల్లాలోని 9 పట్టణాలలోనూ గల న్యాయవాదుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ గత సమావేశం వివరాలు తెలిపారు. శ్రీ పాటిబండ సుందరరావు మాట్లాడుతూ బీదవారికి ఉచితంగా న్యాయ సౌకర్యం కలుగ చేసే పథకం ఏప్రిల్ 1 నుంచి ఈ జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు తాలూకాస్థాయిలో తహసిల్దార్, సీనియర్ బి.డి.ఓ. గవర్నమెంటు ప్లీడరు, రిటైర్డు న్యాయాధికారి మొదలైన వారితో ఒక కమిటీని నియమించాలని కోరారు.

భాషా సమస్యపై, చట్టాల అనువాదాలపై చేసిన తీర్మానంతో ప్రభుత్వం న్యాయవాదులకు తగిన ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతభాషా సాహిత్యవేత్తలకు అవకాశం ఇచ్చి, శ్వేతపత్రం, వర్కింగ్‌పేపర్లపై తగిన అభిప్రాయాలను తెలుసుకోవాలని కోరారు.

రాష్ట్రంలోని న్యాయవాదసంఘం అధ్యక్షులను ప్రభుత్వం అధికార భాషా సమస్యపై నిర్వహించనున్న గోష్ఠికి పిలవాలని కోరారు.

అనువాదాలను సమర్థులైన వారిచేత, తెలుగు, సంస్కృతం ఇంగ్లీషు భాషా కోవిదుల చేత చేయించాలని కూడా ఈ కార్యవర్గం కోరింది. ఇందుకు న్యాయవాదులను, న్యాయమూర్తులను కూడా నియమించాలని కోరింది. ప్రతిబిల్లు కాపీలను, న్యాయవాద సంఘాలకు పంపాలని కూడా ఈ సమావేశం కోరింది.

అనువాదాల విషయమై జరిగిన చర్చలలో ఇందరు న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ భాగవతుల రామారావు మాట్లాడుతూ తర్జుమాలు తెలుగులో వుండాలనీ, సమర్థ వంతులు నిర్వహించాలనీ, సామాన్యులకు కూడా భాష అందుబాటులో వుండాలనీ అన్నారు.

విజయవాడ న్యాయవాద సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి నూకాజేని మల్లికాంబ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ బంద్యాల హైనార్ అభినందనలు తెలిపారు.

నాటక పోటీలు

విజయవాడ, మార్చి 10: శ్రీరామనవమి సందర్భమున పద్మభూషణ్ శ్రీఅద్యుదేవర కాశేశ్వరరావుకళాపరిషత్‌నాటక పోటీలు 1969 మార్చి 28, 29, 30 తేదీలలో 7వ, వారు మహంతిపురములో శ్రీ మారుతీ కళానికేతన్ వారు కృష్ణా, గుంటూరు జిల్లాల వారికి నిర్వహించనున్నారని కార్యదర్శి శ్రీ రాంపిళ్ళ సూర్యనారాయణ శివాలయంవీధి, విజయవాడ—1 వ్రాస్తున్నారు.

సంస్కృత పండితులు శ్రీ బాబార్యాచారి మృతి

విశాఖపట్టణం, మార్చి 10: బాబార్యాచారిగా ప్రసిద్ధులైన శ్రీ శివకోటి వరాహ నరసింహాచార్యశాస్త్రి 8వ ఇచట తమ 85 వ ఏట మరణించారు. శ్రీ శాస్త్రిగారు గొప్ప సంస్కృత పండితులు. ఆయుర్వేద, హోమియో వైద్యం చేసేవారు.

చిన్నతనంలో నాటకాలలో వేషాలువేసేవారు. కుంచినటులు. మార్దంగికులు. కవి, దైవజ్ఞులు. వారికి ఆంధ్రలో మాత్రమేకాక మద్రాసు, ఉత్కళ, వంగ రాష్ట్రాలలోకూడ మంచి పేరున్నది.

మంగళగిరి రథోత్సవానికి 'విఘ్నం'

మంగళగిరి, మార్చి 10: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి రథోత్సవము 4 వ తేదీ బయలుదేరుటలో మొదట రథం మోకుతెగి కొందరు క్రిందపడగా స్వల్పగాయాలుతగిలినవి. మధ్యలో రెండుచోట్ల రథం మోకులలో ఒకటి పొడుగు, రెండవది పొట్టి అయినందున ప్రక్కకువచ్చి ఆఖరుకు మధ్యలో ఒక యింటి చూరు తగిలి, రథచక్రము దిగబడి అచ్చటనే పెద్దబజారులో ఆగిపోయినది వేరే వాహనముమీద స్వామివారి వుత్సవము జరిపారు. (మ. వి.)

గుంటూరులో శ్రీరమణ కేంద్రం

గుంటూరు, మార్చి 9: భగవాన్ శ్రీ రమణమహర్షి ఉపదేశాలను వ్యాప్తి చేయుటానికిగాను—చంద్రమవుళీనగర్‌లో ఈ నెల 3వ తేదీన శ్రీ రమణ కేంద్రం స్థాపించడమైంది. శ్రీ ఎం.ఆర్. నాగేశ్వరరావు శ్రీ రమణుని అపురూపత్వాన్నిగురించి ప్రసంగించారు. శ్రీ రాయిడి నాగేశ్వరరావు శ్రీ చం రచించిన 'సుధ' కావ్యంలోని వచన గీతాలకు సంగీతాన్ని కూర్చి మనోహరంగా సంకీర్తన చేశారు. వారం వారం సంకీర్తన, గోష్ఠులు ఏర్పరచాలని కార్యకర్తలు నిర్ణయించారు.

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ప్రాథమికోపాధ్యాయులకు సకాలంలో వేతనాలు

ప్రభుత్వ కొత్త ఉత్తర్వుపై విశాఖ కలెక్టరు వివరణ

విశాఖపట్టణం, మార్చి 10: ప్రాథమికోపాధ్యాయుల రెండురోజుల రిలే నిరాహారదీక్షలు 8వ తేదీతో ముగిసినవి.

ఆరుగురు స్త్రీలతో సహా 60 మంది ఉపాధ్యాయులు 7వ ఇక్కడ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష ప్రారంభించి ఆ తరువాత జిల్లాపరిషత్తు కార్యాలయం ఆవరణకు మార్చుకున్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలన్నదే ఉపాధ్యాయుల ప్రధాన కోరిక అని ఇప్పుడు కొత్తగా జారీచేయబడిన ఉత్తర్వునుసరించి ఆ కోరిక నెరవేర గలదని సమితి ఉపాధ్యాయులకు బి.డి.వో.లు, పరిషత్తు ఉపాధ్యాయులకు పరిషత్తు డిప్యూటీ కార్యదర్శి ప్రీఆడిట్ (ముందుగా ఆడిట్ జరపడం) లేకుండా వేతనాలు చెల్లిస్తారని జిల్లా కలెక్టరు పి.ఎల్. శివరాం అన్నారు. వారి మిగతా కోరికలు కూడా నెరవేర్చడానికి కృషి జరుగుతుందన్నారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ పి.వి. సుబ్బయ్య కూడా ఇదేవిధంగా హామీ ఇచ్చారు. (మ.వి)

శంఖవరం సమితి గ్రామాలలోఅగ్నిప్రమాదాలు

235 ఇళ్ళు దగ్ధంకాగా 1000 మంది నిర్వాసులు

పెద్దాపురం, మార్చి 10: శంఖవరం పంచాయతీ సమితిలోని ఉద్దండ జగన్నాథపురం, కొంటగిశివారు కొత్తూరులలో సంభవించిన అగ్నిప్రమాదంలో 235 పూరిండ్లు భస్మీపటలమైనాయి. మార్చి 6వ తేదీన సంభవించిన ఈ అగ్నిప్రమాదం వలన దాదాపు వేయిమంది నిర్వాసులైనారు.

శంఖవరం సమితి ఉపాధ్యక్షుడు శ్రీ రాజా ఏనుముల తిస్పర్యుడ్డార వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళి శ్రీ రావు బుచ్చిఅప్పారావు, శాంతి ఆశ్రమానికి చెందిన శ్రీ రాజాజీల తోడ్పాటుతో అగ్నిబాధితులకు భోజన, తాత్కాలిక గృహవసతి సౌకర్యం కల్పిస్తున్నారు. (మ.వి)

సత్యవాణిపాలెంలో 120 పూరిండ్లు దగ్ధం

విశాఖపట్టణం, మార్చి 10: మహేంద్ర గడ్డ వాటర్‌వర్క్స్ సమీపంలోని సత్యవాణిపాలెంలో 8న సంభవించిన అగ్ని ప్రమాదంలో 120 పూరిండ్లు దగ్ధమైనాయి. దాదాపు 150 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. 9వ తేదీ ఉదయం వరకు కూడా అగ్నిమాపక దళంవారు మంటలతో పోరాడి ఆర్పివేశారు. (మ. వి.)

బాపట్లలో రాజసులోచన బృందం నృత్యప్రదర్శన

బాపట్ల, మార్చి 10: బాపట్ల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హాస్టల్ భవననిర్మాణ సహాయార్థము 16వ తేదీ ఆదివారం సాయంత్రం శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమక్షమున, గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం, అధ్యక్షతన బాపట్ల ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో రాజసులోచన బృందంవారిచే నాట్యప్రదర్శన జరుగుతుందని ఎడ్యుకేషనల్ సొసైటీ వారు తెలుపుతున్నారు.

దేశ్‌ముఖ్ దంపతులకు శ్రీకాకుళంలో రోటరీ క్లబ్బువారు స్వాగతమిచ్చిన సందర్భంలో తీసిన చిత్రం. ఈసందర్భంలో సాహిత్య ఏకాడమీ సభ్యులు శ్రీ అరవిల్లి లక్ష్మీనారాయణాచార్యుల వారిని డా. దేశ్‌ముఖ్ పండిత శాలువ ఇచ్చి సత్కరించారు.

అస్తమిస్తున్న అయూబ్

వాషింగ్టన్, మార్చి 10: ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన పదవీకాలం పూర్తి అయ్యేలోపుగానే గద్దె దిగక తప్పదు. పాకిస్థాన్‌నుండి వస్తున్న అమెరికన్ వార్తలు ఈ విషయాన్ని ధ్రువపరుస్తూ ఉన్నాయి. న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ప్రత్యేక శీర్షికా రచయిత శ్రీ సి. ఎల్. సల్జ్‌బర్గర్ వ్రాసిన ఒక వ్యాసంలో, అయూబ్‌ఖాన్ పతనం, ప్రజా ప్రాబల్యం కవంగా సన్నగిల్లుతున్నదని, అధికార ప్రాబల్యం పోయిన తరువాత, ఏదో సత్యం వ్యాప్తంగా పరిణమిస్తుందని ఆయన అన్నారు.

విశాఖజిల్లా అసిస్టెంటు సర్జన్ల నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 10: ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంటు సర్జన్ల అసోసియేషన్ విశాఖపట్నంజిల్లాశాఖ ఇటీవల ఇక్కడ సమావేశమై తమ కోరికలు సాధించుకునేందుకు త్వరలో నిరవధికంగా సమ్మె జరపడానికి నిర్ణయించారు.

హౌస్‌సర్జన్ల కోరికలను బలపరుస్తూ మరో తీర్మానం చేశారు.

ఐ.ఎం.ఎస్. వర్గం వారిని అసిస్టెంటు సర్జన్లుగా ఈరాష్ట్రానికి 50 శాతం కోటా యుంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీ పోస్టుగ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కూడా సమ్మె చేస్తున్న హౌస్‌సర్జన్ల కోరికలను బలపరుస్తూ తీర్మానించి, తాము హౌస్‌సర్జన్లుగా పనిచేయకుండా వుండడానికి నిర్ణయించారు. (మ. వి)

కణితి, మధురవాడ ఫిర్కాలలో నీటికొరత

విశాఖ కలెక్టరుకు వినతిపత్రం

విశాఖపట్టణం, మార్చి 10: శాసనసభ్యుడు శ్రీ పోతిన సన్యాసిరావు విశాఖ తాలూకాలోని కణితి, మధురవాడ ఫిర్కాలకు చెందిన కొన్ని గ్రామాల సర్పంచ్‌లు నీటికొరత వున్న గ్రామాలకు రిగ్‌లు, పవర్ డ్రిల్లులు సరఫరా చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ఒక మెమోరాండం సమర్పించారు. ఈ మెమోరాండం ప్రతిని వారు రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఆర్. ప్రకాశ్ రావుకు కూడా పంపారు. (మ.వి)

రేడియో

బుధవారం, మార్చి 12
శ. క. 1890 ఫాల్గుణ 21

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఎం. కేశవరావు: వయొలిన్, 7—45 సంకీర్తనం, 8—30 జయా సారంగపాణి, 11—45 ఉన్నత పాఠశాలలకు. మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—40 చిత్రసీమ, 1—50 తెలుగులో వార్తలు, సా: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామసీమలు, 7—00 తెలుగులో వార్తలు, 7—30 చిత్రసీమ, 7—45 చక్రవ్యూహం చిరంజిత్ హిందీ నాటికకు తెలుగు అనువాదం, 8—15 ఎమ్. కేశవరావు: వయొలిన్, 8—45 పుస్తకసమీక్ష, 9—45 లలిత సంగీతం, 10—00 జయా సారంగపాణి, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తెలుగులోవార్తలు, 7—15 హైదరాబాద్ వలె, 8—30 హైదరాబాద్ వలె, 11—45 ఉన్నత పాఠశాలలకు, మ: 12—30 కార్మికులకార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—50 తెలుగులో వార్తలు, సా: 5—30 ఎ. శ్యామసుందర్ వీణ, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 వాద్యబృందం 6—30 జానపద గేయాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 పంటసీమలు 7—45 చక్రవ్యూహం చిరంజిత్ హిందీ నాటికకు తెలుగు అనువాదం, 8—15 చిత్రతరంగిణి, 9—15 అయవిన్యాసం, 9—30 ఢిల్లీనుండి రిలే, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 6—45 సంగీతామృతం 7—30 చెంబై వైద్యనాథయ్యర్, 8—15 విజయా శేషాద్రి, 8—45 చిత్రగానం, 9—15 ఎస్.ఎస్. గణేశపిళ్లై: వయొలిన్, 9—45 వాద్యసంగీతం: వీణ, 10—00 ఎస్. లలిత, 10—30 మధురగీతం, మ: 12—30 విజయా శేషాద్రి, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సా: 6—30 వాద్యసంగీతం: క్లారినెట్, 6—45 చిత్రగానం, 9—30 ఎం.ఎస్. గణేశపిళ్లై: వయొలిన్, 10—00 చిత్రగానం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మ: 1—40 మద్రాస్ ఎవలె 1—50 తెలుగులో వార్తలు, సా: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 బడిపంతులు తమిళ నాటికకు తెలుగు అనువాదం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఎస్.ఎస్. సదాశివం, 8—00 చిత్రగానం, 8—15 సంగీతమంజరి, 8—30 మద్రాసు ఎ వలె, 9—15 ఢిల్లీ నుండి రిలే, 9—45 నాద్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి.

క్రీడాలోకం

జాతీయ హాకీ: రైల్వేస్‌కు ఛాంపియన్ షిప్

కొచ్చిన్, మార్చి 10: ఇక్కడ జరిగిన జాతీయ హాకీ ఛాంపియన్ షిప్పులో వరుసగా రెండవ సారి జరిగిన ఫైనలులో హోల్డర్లు రైల్వేస్‌ను 1—0 గోలులో ఓడించి, పంజాబు చాంపియన్‌గా రంగస్వామి కప్పు పొందారు.

మొదటిసారి ఇద్దరు ద్వయంమధ్య జరిగిన కోట్లాటలు విన్న అంపైర్లు ఆటగాళ్ళకు ముందుగానే తమ హెచ్చరిక చేశారు. ఉభయజట్లు దానిని పాటించి ఆడగా ఆట సున్నితంగా సాగింది. పోటీబిగువుగా సాగిందాడి ప్రతిదాడులతో చూడముచ్చట వేలాది ప్రేక్షకులను రంజింపచేసింది.

విరామం వరకు ఎవ్వరూ గోలు చేయలేదు. తర్వాత 11 వ నిమిషములో కాకతాళీయంగా వచ్చిన పెనాల్టీ కార్నరునుండి జగజిత్ యుక్తిగా పంజాబు గోలుచేసింది. జగజిత్ బంతిని అందుకొని ముందుకు న్యూపుచేసినట్లు నటించి, బల్దేవ్‌కు అందచేయగా బల్దేవ్ గోలులోకి పంపాడు. ఇప్పటివరకు పంజాబ్ దాడులలో రైల్వేస్‌కు ఊపిరి సలుపనివ్వలేదు. గోలు ఆధిక్యం పొందిన పిదప, పంజాబ్ డిఫెన్సుకు ప్రాధాన్యం ఇచ్చింది. దాంతో, రైల్వేస్ గోలుచేయుటకు అవకాశం పొంది దానికై తీవ్ర ప్రయత్నం చేసింది. అయితే కాలం కలిసిరాలేదు. పంజాబ్ గెల్చింది.

నర్సపూర్‌టెన్నిస్‌లో భాస్కర్ విజయం

నర్సపూరు, మార్చి 10: ఇక్కడ జరిగిన ఆంధ్రకేసరి టెన్నిస్ టోర్నమెంటులో, ఏలూరు యువకుడు డి. జె. భాస్కర్ సింగిల్స్, డబుల్స్ రెండూ గెల్చాడు.

సింగిల్స్ ఫైనలులో భాస్కర్ బి. సూర్యనారాయణమూర్తిని 6—1, 6—1 తో డబుల్సులో భాస్కర్, కాంతారావు జతగా బి. యస్. మూర్తి, యం. జగన్నాధరావులను 6—2, 1—6, 6—4 తో ఓడించాడు.

సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. వెంకటాచయ్య అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీమణి శ్రీమతి కిషన్ సింగ్ బహుమతి ప్రదానం చేశారు.

నెల్లూరు టెన్నిస్ సమాప్తి

నెల్లూరు, మార్చి 10: ఇక్కడ గతవారం పైగా జరిగిన వోపెన్ టెన్నిస్ టోర్నమెంటు నిన్న ముగిసింది. విశాఖకుయువకుడు ఆంధ్ర ప్రముఖ జూనియర్లలో ఒకడైన ప్రకాశ్ చలంబిపి జూనియర్స్ సింగిల్సు, డబుల్సు, సీనియర్స్ డబుల్సులో గెల్చి ట్రిపిల్ క్రౌన్ ఘనత పొందాడు.

సీనియర్స్ డబుల్సులో పరంజిపె, రెడ్డాం జతగా బసవకొండ, పోలారెడ్డి పై 7—5, 7—5 భాయంకర్ జతగా, కామేష్ బాబు, జె. బి. యస్. శర్మను 6—2, 6—3 తో నేపోడించారు.

జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సావిత్రిబహుమతి ప్రదానం చేశారు. యువకులకు శిక్షణ ఇచ్చిన శ్రీ పోలారెడ్డికి, బాగా ఆడి ఓడినందుకు జి. వి. చలం (కాళహస్తి) కి ప్రత్యేక బహుమానాలు ఇవ్వబడినవి.

శ్రీ ఆర్. యల్. రెడ్డి బహుమతి ప్రదానం సభకు అధ్యక్షత వహించి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి స్టేడియం నిర్మాణంలో జాప్యం తనకు బాధ కల్గిస్తున్నదని చెప్పారు. జిల్లా కలెక్టరు ఈ టోర్నమెంటుకు 400 రూపాయలు గ్రాంటు ఇచ్చారు.

స్టేట్‌బ్యాంక్ ఉత్తమ క్రీడాకారుడుగా డానస్

హైదరాబాద్ మార్చి 10: ఇక్కడ జరిగిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అంతర్ సర్కిల్ ఆటల పోటీలలో మద్రాసు ప్రతినిధి డానస్ ఉత్తమ క్రీడాకారుని బహుమతి పొందాడు. ఇతడు ఏనాటుబాపుల్లో ప్రథముడుగా 110 హార్డిల్సులో రెండవ వాడుగా వచ్చాడు.

100 మీటర్లను 10.9 సెకన్లలో పరుగు బహుమతులపొందిన డానస్ (మద్రాస్) స్టేటుబ్యాంకునరుగుమేళా ఘనతపొందాడు.

హైదరాబాదు ప్రతినిధులు సుందరరాజు, వి. పి. పాల్గొని రెండు 4×100 మీ. రిలేలో హైదరాబాదు జట్టు రెండవ స్థానం పొందాయి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశంలలు విన్న సాధించిన ఖ్యాతి.

64 పాయింట్లతో మద్రాసు ఛాంపియన్ సర్కిల్‌గా, 55 పాయింట్లతో బొంబాయి సర్కిల్ రన్నర్స్‌గా గణుతికెక్కారు.

సర్వీసెస్, మైసూరుపోటీడ్రా

బెంగుళూరు, మార్చి 10: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్పులో హోల్డర్లు మైసూరు, సర్వీసెస్ మధ్య రెండవసారిగా జరిగిన క్వార్టరు ఫైనలు పోటీ 1—1 తో సమమయింది.

విరామం వేళకు మైసూరు పెనాల్టీ నుండి లభించిన గోలులో 1—0 తో ఆధిక్యంలో వుంది. తర్వాత 19 వ నిమిషములో సర్వీసెస్ స్కోరు సమంచేసింది.

ఉభయ జట్లులు బాగాఆడినవి. మైసూరు సర్వీసెస్‌కన్న ఎక్కువ పోరుగా ఆడింది.

కరాచీలో క్రికెట్ టెస్ట్‌మ్యాచి రద్దు

ప్రదర్శకుల దౌర్జన్య ఫలితంగా

కరాచీ, మార్చి 9: ఇంగ్లండ్ క్రికెట్ క్రీడాకారులు పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న ఇక్కడ ఆడవలసియున్న మూడవ టెస్ట్ మ్యాచి 600 మంది ప్రదర్శకులు దౌర్జన్యానికి దిగిన కారణంగా నిలిపివేయవలసివచ్చింది.

ప్రదర్శకులు స్టేడియంలో ప్రవేశించగా ఆటగాళ్ళు పెవిలియన్‌వైపు పరిగెత్తారు. ప్రదర్శకులు స్టంపులు, కుర్చీలువిరగ్గొట్టారు. పోలీసులు ప్రదర్శకులను అదుపులోకి తెచ్చారు. ఇంగ్లండ్ క్రీడాకారులు వెంటనే దొరికిన విమానంలో తిరిగి వెళ్ళిపోతున్నారని మేనేజర్ ప్రకటించారు.

ఆంధ్రకేసరి టోర్నమెంటు ఫైనల్సు పోటీలు సమాప్తం

నరసాపురం, మార్చి 10: ఆంధ్రకేసరి టోర్నమెంటు ఫైనల్సు పోటీలు నేడు పూర్తి అయినవి. డబుల్సు పోటీలు శ్రీ కాంతారావు (కాకినాడ) కె. జి. భాస్కర్ (ఏలూరు) కలసి డి. సూర్యనారాయణమూర్తి, ఎమ్. జగన్నాధరావు (నరసాపురం) జట్టును 6—2, 1—6, 6—4 స్కోరుతో ఓడించారు.

సింగిల్స్‌పోటీలు డి. జి. భాస్కర్ (ఏలూరు) డి. సూర్యనారాయణమూర్తి 6—1, 6—1 స్కోరుతో ఓడించారు.

సాయంకాలం సబ్‌కలెక్టర్ శ్రీ వెంకటాచయ్య అధ్యక్షతన బహుమతుల పంపిణీ జరిగింది. జిల్లా పోలీసు సూపరింటెండెంటు కిషన్‌సింగ్ సభను ప్రారంభించారు. శ్రీమతి కిషన్‌సింగ్ బహుమతులను పంచిపెట్టారు.

సెక్రటరీ శ్రీ నిడుమోలు వెంకటేశ్వరరావు నివేదికను సమర్పించారు. శ్రీ రామానుజరావు వందనసమర్పణ చేశారు.

ఇతర వార్తలు

వెస్టిండీసు, న్యూజిలాండు మధ్య రెండవ క్రికెట్‌టెస్టులో వెస్టిండీసు 2వఇన్నింగ్సులో 148 పరుగులు మాత్రమే చేసింది. రోజాపైగా ఆట వుండగా న్యూజిలాండు 164 పరుగులు చేసిన గెల్చే పరిస్థితి ఏర్పడింది. (వెస్టిండీసు 297, 148—న్యూజిలాండు 282)

లాహోరులో జరుగుతున్న అంతర్జాతీయ క్రీడోత్సవంలోపాకిస్థాన్ బెల్జియంను 3—0 గోల్సుతో, ఫ్రాన్సు, ఆస్ట్రేలియాను 2—0 తో తూర్పు జర్మనీ, కీన్యాను 2—0 గోల్సుతో ఓడించాయి.

పాకిస్థాన్‌లో పర్యటించుటకువెళ్ళి, కల్లోలపరిస్థితులలో అపూర్వంగా ఆఖరు టెస్టు పూర్తిచేయులేక తీరని ఆశాభంగం పొందిన యం. సి. సి. క్రికెట్ జట్టు లండన్ తిరిగి చేరింది. ఏడాదిలో 3 సంవత్సరాలకు యం. సి. సి. పాకిస్థాన్ పర్యటనకు వెళ్ళే అవసరం లేదని, ఈలోగా అదేశంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడగలదనే ఆశాభావం ఎం. సి. సి. మేనేజరు వెల్లడి చేశారు.

విశాఖపట్నంలో జరుగుతున్న పోర్ట్ సత్యనారాయణ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో, సెయింట్ మేరీస్ క్లబ్, పోలార్ స్టార్స్‌క్లబ్‌ను 3—2 గోల్సుతో ఓడించింది. విరామ సమయానికి, పోలార్ స్టార్ 2—1 గోల్సులో ముందుంది. విజేతలకు బెర్నార్డు న్యూయియర్, పరాజితులకు గురుపులు రక్షణ బల ఒక గోలు చేశారు.

జాంపళ్లు తిని వాచీ తాకట్టు పెట్టిన యువకుని విచిత్రోదంతం

(ప్రత్యేక విలేఖరి)

సారథి అనే బి.ఏ. చదువుకున్న యువకుడు పార్కు దగ్గర పళ్ళు అమ్ముకుంటున్న జయలక్ష్మి దగ్గర జాంపళ్లు తినేసి, డబ్బు లివ్వడానికి జేబులో చెయ్యిపెట్టాడు. తెల్లమొహం వేసి నా పర్సు పోయిందన్నాడు. 'నీలాంటి రకాల్ని చాలా మందిని చూశాను. ఎవరికైనా లేకపోతే ముక్కు చెక్కేస్తాను.'' అంటూ సారథి షర్టు పట్టుకుంది. పబ్లిక్ పార్కు దగ్గర—పైగా పదిమంది వచ్చిపోయే చోట వాగ్వాదాలు అంటున్న జయలక్ష్మి ధోరణికి ఏం చెయ్యాలో తోచక చేతికున్న వాచీతీసి తాకట్టుపెట్టాడు. ఆ వాచీ తీసుకువెళ్ళి జయలక్ష్మి తన యింట్లో జాగ్రత్త చేసింది. గాని ఆమె తాగుబోతు అన్న ఆ వాచీ అపహరించి పేకాటకు, తాగుడుకు ఖర్చుపెట్టాడు. ఆ మరునాటిదినం సారథి డబ్బు ఇచ్చి తన వాచీ తనకు ఇవ్వమని పండ్లు అమ్మే జయలక్ష్మిని అడిగాడు. గాని ఆమె వద్ద వాచీ లేదు గదా—తరువాత ఏమి జరిగింది ఈ విచిత్రోదంతం వివరాలు తెలుసుకోవాలంటే గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ 'కథానాయకుడు' చిత్రంలో చూడండి.

Advt.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

తెల్లమచ్చలు

తెల్లమచ్చలు గల సూటికి నూరుమందికి అన్నివిధములైన చర్మవ్యాధులు, మా ఆయుర్వేద మందుతో నయమైనవి. 3 రోజులలో మచ్చల రంగు మారును. ఒక బుడ్డి మందు ఉచితము. మోసపుమందులగురించి జాగ్రత్త. ఒకసారి వాడి చూడండి.

D. D. PHARMACY,
P.O. Katrisarai (Gaya)

మీ దగ్గు మీ ప్రసంగాన్ని నాశనం చేస్తుంది
సువాలిన్ తీసుకోండి
అమోఘమైన దగ్గు మరియు గొంతు పేస్టిల్

బాధాకరమైన గొంతులు, దగ్గులు మరియు జలుబులు మిమ్ములను ఏ సమయంలోనైనా వశపరచుకోవచ్చు: ఇంటిలోను లేక ఆఫీసులోను, పనిలోను లేక ఆటలోను, ఇంటా లేక బయటా. ఈ ప్రమాదాన్ని నివారించండి — సువాలిన్ దగ్గర ఉంచుకోండి!

సువాలిన్—ఇంటి యందు, రుచిలో ఆహ్లాదముగా ఉండి, అమోఘంగాను, తొందరగాను పనిచేస్తుంది. దగ్గుగా పరిణమించే తెరలను అరికడుతుంది. జలుబు బాధను తగ్గించండి. బాధాకరమైన గొంతులకు ఉపశమనం చేయండి. ఒక్క సువాలిన్‌ను చప్పరించండి. అనువైన పేకెట్లలో దొరుకుతుంది.

సువాలిన్‌తో మీరు బేధాన్ని కనిపెట్ట గలుగుతారు.

Hamdard
హమ్‌దర్ద్ వారి విశిష్ట తయారు

అదనపు శక్తిని కలిగించును

పిన్న పెద్దలను చురుకుగా మరియు ఉత్సాహముగా ఉంచుతుంది



డెక్‌స్ట్రానిల్-డి ని మాత్రమే కావాలని కోరండి

డెక్‌స్ట్రానిల్-డి

(కేల్షియమ్, ఫాస్ఫరస్ మరియు విటమిను డి తో పోషకవంతముగా చేయబడిన గ్లూకోజు)

నిల ప్రోడక్ట్స్ లిమిటెడ్, 98, దాదర్ మెయిన్ రోడ్, బొంబాయి 14

RATAN BATRA/NP/TEL/19

ఈయన ఒక్కరే మా ఖాతాదారుడు

రామయ్యగారు అలాగే అనుకొంటారు

మేము కోరుకొనేదీ అదే. మేము ఆయనకు ప్రత్యేకమైన సౌకర్యములను యిస్తాము. వ్యవసాయదారులకు తప్పకుండా యివ్వవలసిందే! ఆయనకు తక్కువ రేటు వడ్డీ మీద డబ్బు యిచ్చేము. దానితో ఆయన ట్రాక్టర్లు, డ్రెయిన్లు మరియు యితర వ్యవసాయిక పనిముట్లు కొనుక్కొన్నారు. పొలములో ప్రత్యేకమైన పంటలను పండించుకొని ఆయన ఎక్కువ లాభమును సంపాదించుకొంటున్నారు. (దేశమునకు ఎంతో అవసరమైన విదేశీ మారకద్రవ్యమును తెచ్చిపెడుతున్నారు.)

రామయ్యగారికి మా అండదండలు ఎప్పుడూ ఉన్నాయి. అందుకనే ఆయన ఒక్కరే మా ఖాతాదారుడనని ఆయన అనుకొనుటలో ఆశ్చర్యమేమీ లేదు. మా లక్షలాదిమంది ఖాతాదారులూ యిలాగే అనుకొంటారు! (బాగుందా? మీరూ మా ఖాతాదారులయి చూడండి.)

సిరిసంపదలకు అక్షయపాత్ర
ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము: 1908) రిజిష్టర్డ్ ఆఫీస్: మాండ్వి, బరోడా
భారతదేశములో మరియు విదేశములలో 300 పైగా బ్రాంచీలు కలవు

Shilpi-BOB-17/66 tel

PRABHA, VIJAYAWADA
...USLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 69 విజయవాడ 12-3-1969 బుధవారం 8 పేజీలు: 12 పైసలు

చకోర్ గ్రైప్‌మిక్చ్యూర్

చిన్నపిల్లల ఆరోగ్యంకాపాడి ఉత్సాహాన్ని పెంచును. అన్ని షాపుల్లో దొరకును
డిస్ట్రిబ్యూటర్లు: సీతారామా జనరల్ స్టోర్సు, (ఏజన్సీస్)
విజయవాడ—1. — సికింద్రాబాద్—3.
డీలర్లకు ఉచిత బహుమతులు: కలవు.

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు

TEXMOTOR
ఒకసంవత్సరము గ్యారంటీ
నకిలీలను చూచి మోసపోకండి

టెక్స్‌మో ఇండస్ట్రీస్ కోయంబత్తూరు.

మధ్యప్రదేశ్‌లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం

40 మందికి పైగా శాసనసభ్యులు సంయుక్తవిధాయక్‌దళ్‌తో తెగత్రెంపులు

భోపాల్, మార్చి 11:—

మధ్యప్రదేశ్‌లో అధికార సంయుక్త విధాయక్‌దళ్‌కు చెందిన 40 మందికిపైగా శాసనసభ్యులు, అధికారంలో ఉన్న యునైటెడ్‌ఫ్రంట్‌తో తాము తెగత్రెంపులు చేసుకున్నట్లు తెలియజేస్తూ రాష్ట్ర గవర్నర్‌కు సంయుక్తంగా ఒక లేఖ వ్రాసినట్లు అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. సి. శుక్లా నేటి రాత్రి ప్రకటించారు.

ఈ శాసనసభ్యులలో కొందరు కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకున్నారని, తక్కిన వారు కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పడే ప్రభుత్వాన్ని బలపరచ దలచుకున్నారని శ్రీ శుక్లా తెలియజేశారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె. శుక్లా, డిప్యూటీ మంత్రి శ్రీమతి ఆశాలతాయాదవ్‌లతో సహా ఈ సభ్యులలో 20 మంది లోగడ కాంగ్రెస్‌నుంచి వైదొలగినవారేనని ఆయన అన్నారు.

లోగడ కాంగ్రెస్ నుంచి వెళ్ళిపోయినవారు ఇంకా పలువురు తిరిగి పార్టీలో చేరిపోయే అవకాశం కలదని శ్రీ శుక్లా సూచించారు.

ఇది ఇలా ఉండగా 'ప్రోగ్రెసివ్ లెజిస్లేటర్ల వర్గం' కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తన సంసిద్ధతను తెలుపడమే కాక నేడు ఒక సమావేశంలో శ్రీ శ్యామ సుందర్ శ్యామ్‌ను అసెంబ్లీలో తమ నాయకునిగా ఎన్నుకున్నది. తమవర్గంలో 20 మంది ఎం. ఎల్. ఏ. లు ఉన్నారని వీరిలో చాలామంది జనసంఘానికి లేదా రాజమాత వర్గానికి చెందినవారని శ్రీ శ్యామ్ తెలియజేశారు. వీరిప్పుడు సంయుక్త విధాయక్ దళ్‌తో తెగత్రెంపులు చేసుకున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు మెజారిటీ: శ్రీ మిశ్రా ప్రకటన

భోపాల్, మార్చి 11: మధ్యప్రదేశ్ అసెంబ్లీలో తమకు తగినంత మెజారిటీ, మద్దతు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రతిపక్షనాయకుడు శ్రీ డి. పి. మిశ్రా నేడు ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు. ఈ విషయం తాను రాష్ట్ర గవర్నర్‌కు తెలుపుతున్నట్లు కూడా ఆయన చెప్పారు.

"297 మంది సభ్యులు గల అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 119. మెజారిటీకి 7 మంది సభ్యులు అవసరం ఉన్నారు. ఇంకా చాలామందిమాకు మద్దతు ఇస్తున్నారు"— అన్నారు శ్రీ మిశ్రా.

ఇప్పుడు కాంగ్రెస్‌కు తగినంత మెజారిటీ ఉన్నప్పటికీ స్థిరత్వం కోసం కలిసివచ్చే పార్టీలతో పొత్తు కుదుర్చుకోడానికి సంసిద్ధంగా ఉండగలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకునే కాంగ్రెసేతర సభ్యులు తమను బలపరుస్తున్న వారు ఎందరో గవర్నర్‌కు వ్రాసే లేఖలో తాను తెలియ జేయగలనని శ్రీ మిశ్రా అన్నారు.

అసెంబ్లీ సచివాలయం తెలిపిన దానినిబట్టి నేటి ఉదయానికి అసెంబ్లీలో పార్టీ బలాబలాలు ఇవి: కాంగ్రెస్119, లోక్‌సేవక్‌దళ్

మిగతా 3వ పేజీలో



కాంగ్రెస్‌పార్టీ సభ్యులు తనపై విమర్శలను విరమించకపోతే రాజకీయాలనుంచి వైదొలగిపోతానని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష సమావేశంలో ప్రకటించారు.

ప్రత్యేక తెలంగాణాకై నిరాహార దీక్షలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11: ప్రత్యేక తెలంగాణాకై అభ్యర్థిస్తూ శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 8 వ రోజు. శ్రీ బాపూజీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉన్నది. ఆయన తన దీక్ష సాగిస్తున్నారు. ఆయన చాలా నీరసంగా ఉన్నారు.

నేడు ఆయనతోబాటు మరి ఇద్దరు విద్యార్థులు చేరి రిలే దీక్ష సాగిస్తున్నారు. రేపు మరి ఇద్దరు విద్యార్థులు దీక్ష కొనసాగిస్తారు.

ప్రత్యేక తెలంగాణాకై అభ్యర్థిస్తూ కొద్దిరోజుల క్రితం ఇస్లామియా బజార్ స్కూలు విద్యార్థినులు రిలే నిరాహారదీక్ష సాగిస్తున్నారు. మెహదీపట్నం మల్టీపర్పస్ హైస్కూలువిద్యార్థులు ఒక రోజు నిరాహారదీక్ష సాగిస్తున్నారు. నేడు మరో ఇద్దరు బాలురు వారితోచేరి దీక్ష సాగిస్తున్నారు.

శ్రీ మురార్జీపై ఆరోపణలు:

క్షమాపణ చెప్పడానికి శ్రీ చంద్రశేఖర్ తిరస్కృతి

కార్యవర్గ సమావేశంలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11:—

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌పై చేసిన ఆరోపణలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నచ్చచెప్పినప్పటికీ క్షమాపణ చెప్పడానికి రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ఉత్తరప్రదేశ్ నిరాకరించడంతో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో ఈ విషయమై ఏర్పడ్డ విషమస్థితి కొత్తమలుపు తిరిగింది.

శ్రీ చంద్రశేఖర్ ప్రధానితో 45నిమిషాలు సంభాషించినపుడు ఆమె కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ సమావేశంలో జరిగినది వివరించారు. శ్రీ చంద్రశేఖర్ తన పరిస్థితిని వివరిస్తూ, తాను చేసినదానికి క్షమాపణచెప్పవలసిన పని లేదన్నారు.

ఆ తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "ఒకరి గౌరవాన్ని, ప్రతిష్ఠను కాపాడుకోడానికి చేసే ప్రయత్నానికి గర్వ పడాలి గాని విచార పడవలసిన అగత్యం లేదన్నారు.

చర్చ చివరి ఘట్టంలో ప్రధాని అన్నట్లు చెప్ప బడుతున్న ఒక మాటపై కొంత గందరగోళం చెలరేగింది. ఇంచుమించుగా సభ్యులందరూ లేచి...

బిర్లాలపై ఆరోపణల దర్యాప్తుకు విచారణ సంఘాన్ని నియమించడానికి మంత్రివర్గం వ్యతిరేకంగా నిర్ణయించినప్పటికీ ప్రభుత్వ నిర్ణయం ప్రజలలో కొందరికి నచ్చలేదనే సంగతి తనకు తెలుసునని ఆమె అన్నారనీ దీనివల్ల విచారణసంఘం ఏర్పాటు చెయ్యరాదనే మంత్రివర్గం నిర్ణయించినట్లు పార్టీకి సూచించారనీ కొందరు సభ్యులు అన్నారు.

మంత్రివర్గం నిర్ణయానికి తాను వ్యతిరేకి కానని శ్రీమతి గాంధీ స్పష్టీకరించినందున ఈ సమస్యను తిరగ తోడరాదని శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అన్నారు.

పార్టీ కార్యవర్గానికి ప్రధాని హామీ

బిర్లా వ్యవహారాలపై చర్చసందర్భంగా శ్రీ మురార్జీదేశాయ్‌పై చేసిన ఆరోపణలకు "క్షమాపణ" చెప్పవలసినదిగా శ్రీ చంద్రశేఖర్‌కు, "ఆయన మిత్రులకు" నచ్చ చెప్పడానికి తాను ప్రయత్నిస్తానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హామీ ఇచ్చారు.

తాను వారిని కలుసుకోలేని, నచ్చ చెప్పలేని పోయినట్లయితే ఈవిషయంలో తీసుకోదలచిన చర్యను కార్యవర్గం స్వేచ్ఛగా నిర్ణయించవచ్చునని ఆమె అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

శాసనసభ సభ్యత్వానికి శ్రీ నాగిరెడ్డి రాజీనామా

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం సడలడమే తన నిర్ణయానికి కారణమని వివరణ: సాయుధ పోరాటం తప్పదని సూచన

హైదరాబాద్, మార్చి 11:—

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఒక శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఈ చర్చలో పాల్గొంటూ శ్రీ నాగిరెడ్డి యిలా అన్నారు:

"ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జయప్రదంగా ప్రతిఘటించజాలక పోవడంతో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నాకుగల విశ్వాసం పటాపంచలైపోయింది. నేనింతకాలంగా పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలని తేలిపోయింది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యామోహంలో పడి 16 ఏళ్ళ అమూల్యమైన కాలాన్ని వృధా చేశాను. సాయుధ విప్లవం మినహాగా ప్రజలకు శుభశాంతులను, హర్షానందములను సమకూర్చగల మార్గం మరొకటి లేనేలేదను స్థిరనిశ్చయానికి వచ్చాను. నక్సల్‌బరి, శ్రీకాకుళములలో అట్టి విప్లవచార్యలు యిప్పటికప్పుడే గోచరించ నారంభించినవి".

శ్రీ నాగిరెడ్డి 1952 అనంతపురంనుండి అవిభక్త మద్రాసు శాసనసభకు ఎన్నికైనారు. 1956 లో లోకసభకు ఎన్నికైనారు. 1962 లోను 67 లోను కూడా అనంతపురం జిల్లానుండియే ఆంధ్రప్రదేశ్ శాసనసభకుఎన్నికైనారు.

శ్రీ నాగిరెడ్డి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

'అనాయకులైన ప్రజలపై పోలీసులు అత్యాచారాలు జరిపిన పెక్కు సందర్భాలలో దర్యాప్తు జరిపించడంగాని, తగు చర్యలు కైకొనడంగాని ప్రభుత్వానికి చేతకాకపోయింది. పోలీసులు కొట్టిన దెబ్బలకు వ్యవసాయ కూలీ ఒకడు మరణించాడు. నేను విరుడు శాసనసభలో యీవిషయాన్ని ప్రస్తావించాను. కాని యింతవరకు దానిపై ఎట్టి చర్య తీసుకోలేదు. అట్లే పోలీసులు ఒక హెూటల్ వర్కరునుకూడా చావకొట్టారు. దానివిషాద కూడా ప్రభుత్వం ఎట్టి చర్య కైకొనలేదని తెలుసుకుని నేను విభ్రాంతుడనైనాను. పశ్చిమ గోదావరి, ఖమ్మం, మరి కొన్ని జిల్లాలలో అనాయక ప్రజలపై పోలీసులు జరిపిన అత్యాచారాలను పట్టించుకున్నవారు లేరు. ఇదేమని నిలబెట్టి అడిగిన నాధుడులేడు. ఇట్టి పరిస్థితులలో ఒకే ఒకమార్గం మనకుశరణ్యం.

ప్రజలను మేల్కొల్పాలి

ప్రజలను రెచ్చగొట్టడమే అన్యాయం ... 1962 ... ప్రజలకు ... భూస్వాములు ... సందర్భంగా ... లేకపోయారు. శ్రీకాకుళం జిల్లా సాయుధ పోరాటానికి నాంది, ... ఇంకా ... భూస్వాములు ...

"పరిస్థితులను ... అధికారులు ... ప్రజలు ... రాష్ట్రంలో ... జరిగిన తర్వాతనే నేను ఇప్పటికిప్పుడు శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యిచ్చివేస్తున్నాను. ... నాకు సభ్యత్వం ... తిరుగుబాటు ...

అప్పటికి ... చర్చలు ... తిరుగుతారు ... ప్రజలను వెన్నుపోటుకు గురిచేసే ... ప్రజలను సమాయత్తపరచడానికి పీపుల్స్ వార్ ... నేను నిర్ణయించుకున్నాను. గ్రామీణ ప్రజలను సమీకరించడానికి ... ఒక దోపిడీ ... కొల్లగొట్టబడుతున్నదీ ప్రజల దృష్టికి తీసుకు రావడానికి శాయశక్తులా ప్రయత్నించవచ్చునని అశించాను. అంతవరకు ... నాకు తెలుసును. అయితే కర్తవ్యమేమిటి? దేశం బృహత్తర పరమ సహజ ఆర్థిక, రాజకీయ సమస్యలను ప్రతిష్టంభం ఎదుర్కొంటున్నది. ప్రజల గోడు పట్టించుకొకుండా వారిని వారి గతికి వదలడమేనా మనం చేయవలసింది? ప్రజాశ్రేయః ప్రయోజనములకు సంబంధించి నంతవరకు యీ శాసనసభ పట్టి 'కబుర్లపోగు' తప్ప మరేమీకాదు.

"దేశ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చలు జరపడంవల్ల మనం అణుమాత్రమైనా మంచిని సాధించగలమని మీలోఎవరైనా విశ్వసిస్తుంటే, ఆనమ్మకం అవిశ్వాసం కేవలం ఆధారరహితమని, యీచర్చలవల్ల ఏమిడీ అంత మంచి, మేలు జరగదని నా 16 ఏళ్ళ అనుభవంలో సభవారికి మనవిచేసుకుంటున్నాను. అచిర కాలంలో విభ్రాంతి పొగమంచువలెవిచ్చిపోక తప్పదని హెచ్చరిస్తున్నాను.

ముందు కార్యక్రమం

"శాసన సభలలో లేక పార్లమెంటులో చర్చలద్వారా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ వ్యతిరేక విధానాలను మార్పించగలమను కోవడం వట్టి భ్రమ. ఇది నా అనుభవం. రేపో, మాపో మీకూ యిదే అనుభవంలోకి వస్తుంది. మీ ఆశలు అడియాసలని తేలిపోతుంది. పోతే గత్యంతరమేమిటి? ప్రజలను రెచ్చగొట్టడమొక్కటే మార్గం. దోపిడీదారులపైనా, భూస్వాములపైనా వారిచే తిరుగుబాటు చేయించాలి. అట్టి తిరుగుబాట్లను నడుపు నిమిత్తమే నేను శాసనసభనుండి నిష్క్రమిస్తున్నాను. ఈ శాసనసభ బాదర బందీ లేనప్పుడే నేను నాకున్న

(మిగతా 3వ పేజీలో)

పోర్ట్‌ట్యూఫిక్ వద్ద అరబ్ ఇజ్రేలీ సేనల భీషణ సమరం

టెల్‌అవీవ్, మార్చి 11:—

అరబ్ రిపబ్లిక్, ఇజ్రేలీసేనల మధ్య గతవారాంతంలో భీషణపోరాటం జరిగిన సూయజకాల్వవద్ద నేడుతిరిగి రెండుసార్లు పోరాటం ప్రజ్వరిల్లినట్లు ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఇదిలావుండగా అరబ్ దేశాల విదేశాంగమంత్రులు గతరాత్రి కయిరోలో సమావేశమై ఇజ్రేలీ దురాక్రమణను ఎదుర్కొనడానికి సమష్టిచర్యలు గైకొనాలని అభిప్రాయపడ్డారు.

సూయజ్‌కాల్వ పడమటివైపున గల ఈజిప్టు సేనలు స్థానిక కాలంప్రకారం ఉదయం 10—30 గంటలకు (భారత కాలమానంప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు) చిన్న ఆయుధాలతో మొదటిసారి కాల్పులు ప్రారంభించారని ఇజ్రేలీప్రతినిధి చెప్పారు.

పిమ్మట గ్రేట్‌బిట్టర్‌లేక్, పోర్ట్‌ట్యూఫిక్ ప్రాంతం, ట్యూఫిక్‌కు ఎనిమిది మైళ్ళదూరంలో గల మరొక ప్రాంతం మొత్తం మూడువైపుల నుంచి మరతుపాకులు, శతఘ్నుల కాల్పులు ప్రారంభమైనవని, ఇజ్రేలీసైనికులు ఎదురుకాల్పులు జరిపారని, ఈ పోరాటం రెండుగంటలపాటు సాగిందని, ఒక ఇజ్రేలీసైనికుడు స్వల్పంగా గాయపడ్డాడని ఆ ప్రతినిధి తెలిపారు.

ఈ మొదటి పోరాటం మధ్యాహ్నం వరకు జరిగింది. తర్వాత కాల్వ ప్రాంతం పొడవునా ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

పోర్ట్ ట్యూఫిక్ వద్ద భీషణ పోరాటం

పిమ్మట సాయంత్రం 3—45 గంటలకు భారత కాలమానం ప్రకారం రాత్రి 7—15 గంటలకు ఈజిప్టు సేనలు సూయజ్ కాల్వపొడవునా, పోర్ట్ ట్యూఫిక్ ప్రాంతంలో భారీ ఎత్తున శతఘ్నులతో తిరిగి పోరాటాన్ని ప్రారంభించినట్లు, ఈజిప్టు — ఇజ్రేల్ సేనల మధ్య భీషణ పోరాటం జరుగుతున్నట్లు కూడా ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

కయిరోలో ఉన్నతస్థాయి చర్చలు

కైరో, మార్చి 11: అరబ్ దేశాల విదేశాంగ మంత్రులు నిన్నరాత్రి కైరోలో సమావేశమై పశ్చిమాసియాలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని గురించి చర్చించారు. ఇజ్రేల్ దురాక్రమణను అరికట్టడానికి అరబ్ రాజ్యాలు వెంటనే సమైక్యంగా సమర్థవంతమైన చర్యలు గైకొనాలని నొక్కి వక్కాణించారు.

సూయజ్ పొడవునా అరబ్, ఇజ్రేలీ సేనల మధ్య జరిగిన భీషణ సమరంలో ఈజిప్టు సాయుధబలాల ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ మునీమ్ రియాద్ మరణించిన సందర్భంగా అరబ్ విదేశాంగ మంత్రులు నిన్న అరబ్ లీగ్ ప్రధాన కార్యాలయంలో కలుసుకున్నారు.

జోర్డాన్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్ మునీమ్ అల్ రిఫాయ్ సమావేశం ప్రారంభం కావడానికి ముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "ఈ పరిస్థితిలో మన బాధ్యతలకు అనుగుణమైన నిర్ణయాలు మనం తీసుకోవాలి" అని అన్నారు.

పశ్చిమాసియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి జరుగుతున్న కృషిని ఇజ్రేల్ భగ్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

యుద్ధంలో చనిపోయిన ఈజిప్టు సాయుధ బలాల ప్రధానాధికారి మృతికి గౌరవ సూచకంగా ఈసమావేశంలో ఒకనిమిషంసేపు మౌనం పాటించారు.

అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాలెక్ హసానా మాట్లాడుతూ ఇజ్రేల్ కవ్వింపు చర్యలు పెచ్చుపెరిగిపోతున్నాయనీ, వీటిని అదుపులో పెట్టి పశ్చిమాసియాలో శాంతి ఏర్పడడానికి మిత్రరాజ్య సమితి కృషి చేయలేకపోతున్నదనీ అన్నారు.

ఇజ్రేల్‌కు యుద్ధ సామగ్రి మరి కొంత అందినట్లు వార్తలు వచ్చాయని కూడా ఆయన అన్నారు. దీనికి సంబంధించిన వివరాలు మాత్రం ఆయన వెల్లడించలేదు. అంతే అమెరికా, బ్రిటన్‌లు రెండూ ఇజ్రేల్‌కు టాంకులు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలపై శ్రీ హసానా ఈవిధంగా వ్యాఖ్యానించారని పరిశీలకులు భావిస్తున్నారు.

దౌత్యవర్గాల ఆందోళన

సమితి, న్యూయార్క్, మార్చి 11 సూయజ్ కాలువ పొడవునా ఇజ్రేలీ, ఈజిప్టు సేనల మధ్య ఇటీవల జరిగిన యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో శాంతి సాధనకు సమితి చేసే ప్రయత్నాలనట్లు దౌత్యాధికారులు తమ ఆందోళన వెలిబుచ్చారు.

(మిగతా 3 వ పేజీలో)

రామగుండంవద్ద ఎరువుల ఫ్యాక్టరీ

ప్రాథమిక నివేదిక పరిశీలనలో ఉన్నదని శాసనసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11: రామగుండం వద్ద బొగ్గుపై ఆధారపడిన ఎరువులఫ్యాక్టరీ విద్యుచ్ఛక్తి ఉత్పాదకకేంద్రం, ల్పో ఉష్ణోగ్రత కార్బనైజేషన్ ప్లాంటుల నిర్మాణానికి సంబంధించిభారత ఎరువుల కార్పొరేషన్ వారు తయారుచేసిన ప్రాథమిక నివేదిక కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో బద్రీవిశాల్‌పిట్టికి జవాబుగా తెలియ చేశారు.

మంత్రి యింకా యిలా అన్నారు: ల్పో ఉష్ణోగ్రత కార్బనైజేషన్ ప్లాంటు ప్రాజెక్టు నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడినది. ఈ ఫ్యాక్టరీ నుండి ఉత్పన్నములగు అనుషంగిక వస్తువుల కుగలగిరాకీదృష్ట్యా, యిది ఆర్థికంగా గిట్టుబాటైన ప్రాజెక్టుగానే భావించబడుతున్నది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కొత్తగూడెం, రామగుండములలో చెరియొక 240మెగా వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తిగల కేంద్రాలనుస్థాపించింది. ఒక్కొక్కటి 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదకశక్తిగల మరి రెండు కేంద్రాలు కూడ బోర్డు త్వరలో నెలకొల్పబడనున్నది.

మరొక అనుబంధప్రశ్నకు జవాబుగా మంత్రి గురుమూర్తి యిలా తెలియజేశారు: భారత ఎరువుల కార్పొరేషన్ వారు రామగుండంవద్ద ఎరువులఫ్యాక్టరీనొకదానిని స్థాపించ వలెనని ఆలోచిస్తున్నారు. ఇది జెంకెటిక్‌ంగా ... కార్బనైజేషన్ ప్లాంటునూ ... నిర్ణయించబడలేదు. కార్బ నిర్మిస్తున్నారు.

శ్రీ కేశవరావు — ఆంధ్రప్రాంతీయులను ఆంధ్రప్రాంతాలకుబదిలీచెయ్యాలనేదింగికరదం దృష్ట్యా ఆంధ్ర ప్రాంతంలో ఏరిన్ని పరిశ్రమలను స్థాపించడంమంచిది.

మంత్రి శ్రీ గురుమూర్తి — నీరు, బొగ్గు ఎట్సెట్రా పుష్కలంగా లభించడం, సాంకేతికయోగ్యత మున్నగు అంశాలపై ఆధారపడి పారిశ్రామిక కేంద్రప్రాంతాలు ఎన్నిక చేయబడతవి.

గత రెండేళ్ళలోనూ 1174 మంది పోకిస్థానీలు హైదరాబాదువచ్చి వెళ్ళారనీ, వీరిలో 20 మంది ప్రభుత్వంయిచ్చిన గడువునుదాటి యిక్కడ ఉన్నారనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి ఈశ్వరిబాయ్‌కు తెలియ చేశారు.

కేంద్రం అనుమతి లేకుండా హైదరాబాదు నగరం చంద్రాయణగుట్ట వద్దగల కేంద్ర రిజర్వు పోలీసుశిబిరాన్ని సుదూర ప్రాంతానికి తరలించడానికి వీలులేదనీ, ఒకవేళ తరలించినా రాష్ట్రప్రభుత్వమే అన్నివసతి సదుపాయములను సమకూర్చవలసి ఉంటుందనీ ముఖ్యమంత్రి శ్రీ తీగలసత్యనారాయణకు తెలియచేశారు.

ఈ శిబిరంలోనివారు రాత్రులందు చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనీ, అందువల్ల స్త్రీలకు చాలాయిబ్బందిగా ఉన్నదనీ శ్రీ సత్యనారాయణ ఆరోపించారు.

ఒకస్త్రీని ఎత్తుకుపోయిన నేరానికి చంద్రయణగుట్ట కేంద్ర రిజర్వుపోలీసుకు చెందిన ఒకరిపై చర్యకైకొనగబడినదనీ, అతనికి 6 నెలలకఠినశిక్ష విధించబడినదనీ ముఖ్యమంత్రి తెలియచేశారు.

వివిధ రాష్ట్రాల రోడ్డు రవాణా కార్పొరేషన్ల అధ్యక్షులుసమావేశం జూలై 29న జంషెడ్‌పూర్‌లో జరిగిన సందర్భంగా,ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌అధ్యక్షుడు పాల్గొన్నారా అని శ్రీ సి. వి. కె. రావు(ఇండి) ప్రశ్నించారు.

రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరు కాలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం ఇచ్చారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికలపై సంతానం కమిటీ చేసిన సిఫార్సులను అమలు పరచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మునిసిపల్ పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు శ్రీ బి. నిరంజనరావుకు(డి. ఎఫ్.) తెలియ జేశారు.

శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నకు జవాబు చెపుతూ మంత్రి, రాష్ట్రంలో పౌరసంస్థల ఎన్నికల నిర్వహణాధికారిగా మునిసిపల్‌పరిపాలనా వ్యవహారాల డైరెక్టరు వ్యవహరించగలరని చెప్పారు.

శ్రీ బద్రీ విశాల్‌పిట్టీకి(ఎస్. ఎస్. పి.) సమాధానం ఇస్తూ మంత్రి, రాబోవు పౌర ఎన్నికలలో 'మార్కింగ్ పద్ధతి' ద్వారా ఓటు చేసేటందుకు వీలుగా నిబంధనలు సవరించబడగలవని అన్నారు.

శ్రీ ఆర్. మహానంద బస్సు టిక్కెట్లపై పుష్కరం లెవీ లేదా యాత్రికుల పన్నువిధించే నిబంధనలు ఎమైనా రోడ్డు రవాణా కార్పొరేషన్ రూల్సులో ఉన్నాయా? ఉంటే అవి ఏమిటి?

ముఖ్యమంత్రి ఇందుకు సమాధానమిస్తూ అటువంటి నిబంధనలేవీ లేవని అన్నారు. ఐతే పుష్కరాల వంటి ఉత్సవసమయాలలో బస్సు చార్జీలను మామూలు చార్జీలకన్నా 15శాతం హెచ్చించవచ్చునని చెప్పారు.

రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సవరించబడిన వేతనాల విషయంలో వాటిని వ్యాఖ్యానంనిమిత్తం ఉద్యోగుల యూనియన్‌కు పంపామని సమాధానం కోసం నిరీక్షిస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ సి. వి. కె. రావుకు (ఇండి) తెలియ జేశారు. తక్కిన కోర్కెలు ఇంకా పరిశీలనలో ఉన్నవని అన్నారు.

నెల్లూరు బస్సు ఆపరేటర్లు ఏవైనా అప్పీళ్ళు దాఖలు చేశారా అని శ్రీ ఆర్. మహానంద(డి. ఎఫ్.) అడుగగా, అలాంటి వేవీ లేవని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

పరిశ్రమలకై వ్యయం

తృతీయ ప్రణాళికలో పరిశ్రమల క్రింద రు. 15, 19, 13,000లు, కుటీర పరిశ్రమల క్రింద రు. 39,57,000 రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిందని, పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ పి. గున్నయ్యకు (కాంగ్రె) తెలియ జేశారు.

శ్రీయుతులు టి. పురుశోత్తమరావు, కె. వెంకటేశ్వరరావు, డి. సత్యనారాయణలకు సమాధానం ఇస్తూ పరిశ్రమల మంత్రి, ప్రభుత్వ ముద్రణాలయంఅభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన ప్రత్యేకాధికారి సిఫార్సులను కొన్ని అమలు పరిచామని, నిధులు లేక తక్కిన వాటిని అమలు పరచడం విరిచి పోయినదని తెలియ జేశారు.

రాష్ట్రంలో ప్రభుత్వ ముద్రణాలయ అభివృద్ధికై సిఫార్సులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని భారత ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయ జనరల్ మేనేజరును నియమించిన దని మంత్రి చెప్పారు.

రాష్ట్ర మునిసిపాలిటీల మండలి ఎగ్జిక్యూటివ్ చేసిన సిఫార్సులలో మునిసిపాలిటీలకు ఆల్డర్‌మెన్‌ను రద్దు చేయాలన్న సిఫార్సు ఒకటి అని ఈ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మునిసిపల్ మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు తెలియజేశారు.

పుష్కరంలో తప్పిపోయిన పిల్లలు

కృష్ణా పుష్కరాలలో తప్పిపోయిన 619 మంది పిల్లలను కనుగొని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగినదని, పిల్లలు ఇలా తప్పిపోవడానికి వారి తల్లిదండ్రులే బాధ్యులని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ సి. వి. కె. రావుకు తెలియజేశారు.

తిరుమలకు బస్సులు

గూడూరునుంచి తిరుమలకు బస్సులు నడపడానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి నాలుగు తాత్కాలిక పర్మిట్లు మంజూరు చేయబడినవని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ ఎ. ఈశ్వరరెడ్డికి (డి. ఎఫ్.) చెప్పారు.

దూర ప్రాంతాల యాత్రికుల సౌకర్యార్థం

(మిగతా 3 వ పేజీలో)

బీహార్‌లో కాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గానికి తొలి విజయం

—స్పీకర్‌గా శ్రీ రామ్‌నారాయణ్ మండల్ ఎన్నిక

పాట్నా, మార్చి 11: శ్రీ రామ్‌నారాయణ్ మండల్ (కాంగ్రెస్) నేడు బీహార్ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైనారు. శ్రీ రామ్‌నారాయణ్ తన ప్రత్యర్థి శ్రీ ధనిక్‌లాల్‌మండల్ (ఎస్. ఎస్. పి.)ను 6 ఓట్ల తేడాతో ఓడించారు. ఇది కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వం సాధించిన తొలి విజయం.

భారతీయ క్రాంతిదళ్ సభ్యులు ఆరుగురు ప్రతిపక్షానికే ఓటు వేశారు. వీరు ... జార్ఖండ్‌పార్టీ సభ్యులు, ఏడుగురు నేడు సభకు హాజరు కాలేదు.

సభాపతి పదవికి శ్రీ మండల్ పేరును ... ముఖ్యమంత్రి శ్రీ హరిహర సింగ్, స్పీకర్ పదవికి శ్రీ ధనిక్‌లాల్ పేరును ప్రతిపాదించారు. శ్రీ జగ్‌దేవ్‌ప్రసాద్ (సోషలిస్టు) బలపరచారు.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్

నేషనల్ డీలక్సు 3బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10— వాయిదాలలో పొందండి.
MUSIC & SOUND (APV-10)
P.O. Box NO. 1576, Delhi-6.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాత్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
JOOL-327 TEL

వీలునామా నోటీసు

W.E. 1/69.

కృష్ణాజిల్లా గన్నవరం సబ్‌రిజిస్ట్రారు యిలాకా తోటవల్లి గ్రామకాపురస్థురాలు మండ్య అంజయ్యగారి ధర్మపత్ని నాగభూషణమ్మ తన తాలూకు విజయవాడ తాలూకా ఉన్నవారు గ్రామంలోని యు 3—14 ట్లు (రూ 1,271 లు) శేరీపల్లంభూమిని తన మూడవ కుమార్తెయగు వల్లూరువల్లి రత్న కుమారి తన అనంతరం స్వాధీన పర్చుకొని దానాదమన విక్రయాది హక్కులతో అనుభవించునట్లు ది 15—9—1968 వ తేదీన ఒక వీలునామా వ్రాయించి దర్మిలా చనిపోయినట్లు చెప్పుచూ ఆమె కుమార్తె వల్లూరుపల్లి రత్నకుమారి రిజిస్ట్రరు చేయువలసినదిగా కోరుతూ యీ ఆఫీసులో ది 26—2—69న దాఖలు చేసియున్నారు. సదరు వీలునామా ఉత్పత్తిని గురించి విచారణ చేయుటకు ది 10—4—1969 కి వాయిదా వేయబడినది. సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఆక్షేపణలు తెలియజేయు కక్షిదారులు తమ సాక్ష్యసాధనములతో సదరు వాయిదాకు ముందుగానే గన్నవరం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలయును. సాక్షులకు సమను చేయించుకొన కోరువారు వాయిదా తేదీకి ముందుగా హాజరై అందుకు అవుసరమగు రుసుము చెల్లించుకొన వలసినదిగా యిందుమూలమున తెలియజేయడ మైనది.

వి. బంగారయ్య శర్మ.
సబ్ రిజిస్ట్రారు, గన్నవరం.
సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, 7—3—69

రీజనల్ ట్రెయినింగ్ సెంటర్, పెవ్వాపేట

విలేజి పాటరీ ఇండస్ట్రీలో 6 నెలల ట్రెయినింగు కోర్సులకు అడ్మిషన్ నిమిత్తం 20—3—69 లోగా చేరునట్లు దరఖాస్తులు డిస్ట్రిక్టు ఖాదీ అండ్ విలేజిఇండస్ట్రీస్ ఆఫీసర్, రీజనల్ పాటరీ ట్రెయినింగ్ సెంటర్, పెవ్వాపేట, పి. ఒ. తిరూర్, చెంగల్పట్టు జిల్లా, మద్రాసు స్టేట్ వారిచే కోరడమైనది.

1. కోర్సు పేరు — కావలసిన అర్హతలు
(ఎ) జూనియర్ సూపర్‌వైజర్లు — మెట్రిక్ లేదా ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు.
(బి) ఆర్టిసన్స్ — విలేజి పాటరీ ఇండస్ట్రీ పరిజ్ఞానం.
2. ప్రాధాన్యం : కో ఆపరేటివు సొసైటీలు, రిజిస్టర్డు ఇన్‌స్టిట్యూషనులు పంపిన వారికి, కుమ్మరపని వృత్తిగాగలవారికి ప్రాధాన్య మివ్వడమగును.
3. స్టయిపెండు, టి. ఏ : కుమ్మరపని వృత్తిగాగలవారికి రు. 75— యితరులకు రు. 60— స్టయిపెండు యిస్తారు. ప్రయాణ అలవెన్సు (క్రింద ఖర్చులు, డి. ఏ., ట్రెయినింగు సెంటరులో చేరుటకు వారివారి యిండ్లకు తిరిగి పోవుటకు, పరిశీలన యాత్రలకు గాను వివిధ ప్రదేశములకు వెళ్ళుటకు ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ కమిషన్ అనుమతించు రేట్ల ప్రకారం యిస్తారు. సెలెక్టు అయిన అభ్యర్థులు వారి ప్రయాణం బయలుదేరే నగరు రశీదులను చూపించవలెను. కుమ్మరపని వృత్తిగా కలిగి వున్నవారు అవిధముగా తహశీలుదారు నుంచి గాని బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరునుంచిగాని సర్టిఫికెటు చూపించవలెను.
4. వయస్సు దరఖాస్తుదారులు 18, 35 సం ల మధ్య వయసు గ్రూపులో వుండవలెను.

దరఖాస్తులు కైపుచేసి దిగువ ఫారములో వుండవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు. (విడి అక్షరములు)
2. అడ్రెసు (విడి అక్షరములు)
3. పుట్టిన తేదీ
4. విద్యార్హతలు
5. కులము
6. ఏదైనా ప్రాక్టికల్ అనుభవము

ప్రతిభను బట్టి సెలెక్షనులు సరాసరి చేయడమగును.

(సం) ఏ పిచాండి
డిస్ట్రిక్టు ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ ఆఫీసరు
మద్రాసు—14.

శ్రీ కీలకనామసంవత్సర

ఫాల్గుణ బహుళ నవమి
1969 మార్చి 12, బుధవారం
బహుళ నవమి రా. 9—11
మూలా ప. 3—54
వర్జ్యం: ప.2—25 మొ 3—54 : దుర్ముహూర్తం రా 12—46 మొ 2—15 : ర.

సాధకుల అనుభూతులలో భేదములు

దివ్యకాంతి, దివ్యశక్తి కలిసి కొందరు సాధకులలోనికి మొదట అవతరిస్తాయి. కొందరిలోనికి దివ్యతేజస్సు, కొందరిలోనికి దివ్యానందము, కొందరిలోనికి దివ్యజ్ఞానప్రవాహము మొదట అవతరించడం కద్దు. కొందరికి మొదట పూర్వము ఈ దివ్యశక్త్యాదుల సాక్షాత్కారమై పిమ్మట వారి రచనలకి ఆరోహించడమో లేక అవే వారిలోనికి అవరోహించడమో జరుగుతూవుంటుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 12, బుధవారం

శ్రీ నాగిరెడ్డి రాజీనామా

రాష్ట్ర శాసనసభా సభ్యత్వానికి శ్రీ తరిమెల నాగిరెడ్డి రాజీనామా చేయడంలో ఆశ్చర్యకరమైనదేమీ లేదు. కాని ఆ రాజీనామాను సమర్థించుకునేందుకు వారుపార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై చేసిన విమర్శలు మాత్రం ఆశ్చర్యం కలిగిస్తున్నవి. ప్రపంచంలోని ప్రముఖ కమ్యూనిస్టు రాజ్యాల్లో కూడా అవి ఎంత నామమాత్రమైనా, పార్లమెంటులు వనిచేస్తూనే వున్నవి. వాటికి ఎన్నికలు అమెరికా, బ్రిటన్, భారత దేశాల్లో జరిగినట్లు జరక్కపోయినా, ఎన్నికల లాంఛనాలను ఆ దేశాలూ పాటిస్తున్నవి. శ్రీ నాగిరెడ్డి ప్రారంభించదలచిన సాయుధ పోరాటం విజయవంతమై వారికి అధికారం లభించినా వారు కూడా ఏదో ఒక రూపంలో శాసనసభలను స్థాపించి వాటిద్వారానే రాజ్యపాలన చేయవలసి వుంటుంది. శాసనసభలకే వారు అవకాశం ఇవ్వకపోతే వారు నిర్మింపదలచిన రాజ్యాంగ వ్యవస్థ కేవలం నియంతృత్వమే అవుతుంది. అయితే వారు ఆ నియంతృత్వాన్ని శ్రామికవర్గం నిర్వహించే ప్రజాస్వామిక నియంతృత్వమని వచ్చును.

శ్రీ నాగిరెడ్డి ముందుగానే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదని స్పష్టంగా ప్రకటించడం వల్ల ప్రజలు వీరి సాయుధ పోరాటం గురించి, ఆ సాయుధ పోరాటం సాధించే 'స్వర్గం' గురించి ముందుగానే తెలుసుకోవడానికి వీలు కలిగింది. శ్రీ నాగిరెడ్డి ఈవిధంగా ప్రకటించడానికి, ప్రవర్తించడానికి కారణాలు లేకపోలేదు. ప్రధాన కారణం నేడు కమ్యూనిస్టు నాయకత్వాన్ని ఆవహించిన నిస్పృహ; నైరాశ్యం. పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలను మినహాయించితే మిగతా రాష్ట్రాల్లో కమ్యూనిస్టుపార్టీలు చేస్తున్నది, చేయ కలిగింది ఏమీ లేకుండా వుంది. ఇప్పటికే మూడు ముక్కలైన భారత కమ్యూనిస్టుపార్టీ ఇంకా చెక్కలయ్యే సూచనలు కన్పిస్తున్నవి. శ్రీ నాగిరెడ్డి మార్క్సిస్టు పార్టీనుంచి బయటపడి ఉగ్రవాద పార్టీని స్థాపించుకొన్నారే గాని, ఇప్పుడు ఆ పార్టీలోనే చీలికలు ఏర్పడినవి. ఒకసర్గం వెంటనే రాష్ట్రంలో సాయుధ పోరాటాన్ని ప్రారంభించాలని నిశ్చయించి, శ్రీ నాగిరెడ్డి కార్య విధానంపట్ల అసంతృప్తి చెందింది. ఈ వర్గంవారు శ్రీ నాగిరెడ్డి నాయకత్వం వదిలి మరొక పార్టీని స్థాపించుకునేందుకు సన్నద్ధమౌతున్నారు. ఈ వర్గానికి ప్రజాపత్యం వహించేది శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కమిటీ కావడంవల్ల శ్రీ నాగిరెడ్డి తిరిగి ఏకాకి అయ్యే ప్రమాదం ఏర్పడింది.

ఎన్ని కమ్యూనిస్టు పార్టీలనుంచి బయటికి వచ్చినా ఏ పార్టీలోనూ స్థిరపడే అవకాశంలేనప్పుడు శ్రీ నాగిరెడ్డి ప్రవాహం చూచుకోవాలి, గాలివాలు చూచుకుని తెరచాప ఎత్తకపోతే ముందుకు పోయే అవకాశం లేదు. రాజకీయాలనుంచి, ముఖ్యంగా కమ్యూనిస్టు రాజకీయాలనుంచి, ప్రజా ఉద్యమాల నుంచి వైదొలగడం శ్రీ నాగిరెడ్డి మనస్తత్వానికి, శారీరక శక్తికి విరుద్ధం. అనుయాయులను అనుసరించకపోతే నాయకత్వం నిలవని పరిస్థితి ఏర్పడినప్పుడు శ్రీ నాగిరెడ్డి స్థితిలో వున్న వారెవరైనా వారివశానే ప్రవర్తించెదరేమో !

కేరళలోనూ, పశ్చిమ బెంగాల్ లోనూ శ్రీ నాగిరెడ్డి వర్గములు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్నా, లేకపోయినా తమలక్ష్యాన్ని పొందడానికి ఆ యంత్రాంగాన్ని సాధనగా ఉపయోగించుకుంటున్నారు. మరి శ్రీ నాగిరెడ్డికి హఠాత్తుగా పార్లమెంటరీ డెమోక్రసీ ఎందుకింత విషతుల్యమైందో? రాష్ట్రములో కమ్యూనిస్టు ఉద్యమం పూర్తిగా దెబ్బతినిపోయింది. కమ్యూనిస్టు పార్టీ కలదో లేదో అనే స్థితి ఏర్పడింది. వీరు నిర్వహించగల ప్రజా ఉద్యమాలు కూడా ఏమీ లేవు. శ్రీకాకుళం జిల్లాలో నైసర్గిక పరిస్థితులు, ఆర్థిక స్థితి పోరాటానికి అనుకూలంగా వున్నవి. అక్కడ వీరు కల్లోలాన్ని కల్పించి పరిపాలన సాగకుండా చేయగలిగినా, ఆ ఉద్యమం ఆ జిల్లా సరిహద్దులను దాటే అవకాశం లేదు. విశాఖజిల్లాకైనా వ్యాపించలేదు.

అయితే తెలంగాణా జిల్లాల్లో ప్రారంభం కానున్న ఉద్యమాన్ని ముందుగా చేపట్టి ఆ ఉద్యమానికి నాయకత్వంవహించవచ్చుననే ఆలోచనతో శ్రీ నాగిరెడ్డి రాష్ట్ర శాసనసభలో ఈ ప్రకటన చేసివుండవచ్చును. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి ఇప్పుడు కమ్యూనిస్టులు సుముఖులు కాకపోయినా, ఆ ఉద్యమను సాయుధ పోరాట రంగం విస్తృతం కావడానికి తోడ్పడుతుందనే ఆశ కలిగితే వీరి కోరికను బలపరచవచ్చును. రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిణామాలను శ్రద్ధగా గమనించవలసి వుంటుంది.

శ్రీ నాగిరెడ్డి 16 సంవత్సరాలు సభ్యుడుగా వున్న శాసనసభలను అవహేళన చేయడానికి ప్రయత్నించడం శోచనీయం. శాసనసభలువారు అభిప్రాయపడినట్లే తయారైవుంటే అవి అలా తయారుకావడానికి శ్రీ నాగిరెడ్డికూడా యథాశక్తి తోడ్పడినారు. వారి అభిప్రాయాలకు ఎంత ప్రచారం లభించినా, ప్రజలకు శాసనసభలపట్ల ఉన్న గౌరవం తగ్గదు. వీ రేవిధంగా వర్ణించినా ఈ సర్వాధికార సమన్విత శాసనసభలను న్యూనత పరచలేరు.

హద్దులు మీరుతున్న అబ్దుల్లా

మధ్య ఐకమత్యానికి [illegible] దంత జెయ్యడానికై [illegible] 21—14 ములను చేసే నిమిత్తం గజేంద్రగడ్కర్ కమిషన్ నియమితం కాగా ఆ కమిషన్ సిఫారసులలో అనువైనవాటిని కొన్నింటిని అమలు జరుపడానికి కాశ్మీరు ప్రభుత్వం ఉద్యుక్తమౌతూ వుంటే, కాశ్మీరుకు మహోపద్రవమేదో జరగబోతున్నట్టుగా షేక్ అబ్దుల్లా విపరీతమైన హంగామా చేయనారంభించడం ఆశ్చర్యకరమే.

అంతేకాదు, కాశ్మీరునుండి పాకిస్తానుకు లోగడ వెడలిపోయినవారి తాలూకు ఆస్తులను పాకిస్తాన్ నుండి కాశ్మీరుకు వెడలి వచ్చిన వారికి ఇదివరలోనే కేటాయించడం జరిగివుండిన పరిస్థితిలో ఆ ఆస్తులపై హక్కులను శాశ్వతంగా [illegible] వారికి దఖలుపరచాలని కాశ్మీరు ప్రభుత్వం ప్రయత్నించడం కూడా షేక్ అబ్దుల్లాకు ఈనాడు కంటక ప్రాయంగానే వున్నది. మొదట్లో, తాను కాశ్మీరు ప్రధానిగా ఉన్నకాలములో జరిగినవే ఈ ఆస్తుల కేటాయింపులన్నీ అనే సంగతి అత డీ సందర్భంలో బొత్తిగా మరచిపోవడం మరీ ఆశ్చర్యకరం.

హిందూ ముస్లిం విద్వేషాలను పెంచడానికై అత డీ సన్నివేశంలో చేసిన ప్రయత్నం మరింత గర్హించదగినది. ముస్లిము ఆస్తులు హిందువుల కివ్వడం ఎంతమాత్రమూ జరగరాదట. మత విబేదముల కతీతమైన 'సెక్యులరిజం' తన లక్ష్యమైనట్టుగా ప్రగల్భాలు చెప్పుకొనే అబ్దుల్లా నిర్వాసితులకు ఆస్తుల కేటాయింపులో ఈ విబేద బుద్ధి చూపడం ఏంతగా లేదా? ఇంతకూ ఈ కేటాయింపులు తన హయాములో, తనకు ఇప్పుడు కుడిభుజంగా పనిచేస్తూ వున్న మీర్జా అఫ్జల్ బేగ్ శరణార్థుల పునరావాస కల్పన శాఖకు మంత్రిగా వున్నప్పుడు చేసినవేకాని ఇప్పుడు క్రొత్తగా చేస్తూవున్నవి కావు.

అయితే మాత్రమేమి? ఏ నాడతడు తన రాజకీయ జీవితంలో అమాంతం ఒక పెద్ద పల్టీకొట్టి, భారతదేశంతో కాశ్మీరు చేరికను మొదట్లో మన సాతా హర్షించినవాడే ఎదురు తిరిగి తీవ్రంగా వ్యతిరేకించడం మొదలు పెట్టాడో, అప్పటినుంచీ అతని బుద్ధి పెడమార్గం పట్టి అంతకంతకు అధోగతిలోకిపోతూనేవున్నది. ఏండ్లు గడిచిపోతూవున్నా అతనికి పట్టిన మైకం వదలలేదు.

కాశ్మీరును స్వతంత్ర రాజ్యంగా రూపొందించుకోవాలి అని అతని కోరిక. కాని అది సాధ్యమేనా అనే ప్రశ్నతో అతనికి నిమిత్తం లేదు. చారిత్రక పరిణామాలు దానిని విరుద్ధంగా నడచినవనే సంగతి నతడు గమనించడు. కాశ్మీరుకోసమై పాకిస్తాన్ తగాదా పెట్టుకొని దెబ్బలాడుతూ వున్నది గనుక, స్వతంత్ర కాశ్మీరు నిర్మాణమున కది మంచి అనుకూలమైన పరిస్థితి అని అతని భ్రమ. కాని, అతడీ పెడమార్గంలో పడకుండా భారతదేశంలో కాశ్మీరు చేరికవిషయమున తన పూర్వ నిర్ణయానికే నిశ్చలంగాకట్టుబడివుంటే, పాకిస్తాన్ బయలుదేరదీసిన వివాదం ఏనాడో పూర్తిగా బలముడిగి చచ్చిపోయివుండేది కాదా ?

పాకిస్తాన్‌కోరేది తనలో అంతర్భాగమైన కాశ్మీరుగాని, స్వతంత్రంగా వుండే కాశ్మీరును కాదు. కాశ్మీరును బలాత్కారంగా కబళించాలని రెండు మార్లు పాకిస్తాన్ ప్రయత్నం చేసి విఫలమయింది. కాని, ఛుట్టో ప్రభృతులకు మాత్రం ఈ బలప్రయోగ సాధనపై ఇంకా ఆశ వదలలేదు. కాశ్మీరు పేరట పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టుతూ వారు గావించే ఉన్మత్త ప్రలాపములకు మేర లేకుండా వున్నది. వారి దోరణులను చూస్తున్న కొలదీ మన అబ్దుల్లాగారికి సైతం తందనా లెక్కువైనాయి.

ఇటీవల 'ఈద్' పండుగ సందర్భంలో కాశ్మీరు ప్రజలను తిరుగుబాటుకు రెచ్చగొట్టుతూ అతడు చేసిన ప్రసంగం ఈ విపరీత మనస్తత్వాన్నే వెల్లడిచేస్తూ వున్నది. కాశ్మీరు ప్రభుత్వం గాని, భారత ప్రభుత్వం గాని ఇక దీనిని ఉపేక్షించడం మహా ప్రమాదకరమే అవుతుంది. ఉపేక్షించిన కొలదీ మరింత తెంపరియై హద్దుమీరి ప్రవర్తించేవాని నిక ఎంతకాలం సహించడం ?

అహమ్మదాబాద్‌లో బాష్పవాయు ప్రయోగం

పై ప్రజలదాడి

అహమ్మదాబాదు [illegible] బాదులో విద్యాపాయంత్రం కుర్‌పూర్ ప్రాంతంలోని ఒక పోలీసు చౌకీపై రాళ్ళు రువ్విన 4 వేల మంది అల్లరి మూకను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. రాళ్లదెబ్బలకు ఒక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుతో సహా ఎనిమిది మంది పోలీసులకు గాయాలు తగిలాయి.

రోడ్డుమీద వెడుతున్న ఒక లాగుడుబండిని పోలీసు శకటం వచ్చి ఢీకొని దానికి నష్టం కలుగజేయడంతో ఈ అల్లరి ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. ఆ బండిలో కొన్ని ముఖ్యమైన మత గ్రంథాలు ఉన్నాయట. బండి బోల్తా కొట్టడంతో కొన్ని చెడిపోయాయి. జరిగిన నష్టానికి పోలీసులు క్షమాపణ చెప్పుకోవాలని ప్రజలు పట్టుపట్టగా వారు అందుకు ఒప్పుకోలేదు. దానిపై ఆగ్రహం వచ్చి 4 వేల మంది ప్రజలు పోలీసు చౌకీపై దాడి జరిపి రాళ్లు రువ్వారు.

కోరంలేక పార్లమెంటు వాయిదాలు

ప్రజలు భరించవలసి వస్తున్న నష్టం

మద్రాసు, మార్చి 11 : కోరం లేకపోవడం వల్ల పార్లమెంటుసమావేశాలు తరుచు వాయిదా పడటం పట్ల మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

తమిళనాడు ఎగువ సభలో ప్రసంగిస్తూ, డాక్టర్ మొదలియార్ యింకా యిలా అన్నారు: "కేంద్ర మంత్రులే 50మంది పైచిలుకు ఉన్నారు. వారంతా హాజరైనా చాలు, కోరం సరిపోవడానికి. ఒక రోజు పార్లమెంటు వాయిదా పడితే, పేద పౌరుడు కొన్ని లక్షలరూపాయలు నష్టపడవలసి వస్తున్నది.

"కొన్ని రాష్ట్రాలలో మంత్రుల సంఖ్య 30, 40 దాకా వుంది. తమిళనాడు మంత్రుల సంఖ్య మాత్రం 11 మాత్రమే. మంత్రివర్గ సభ్యుల సంఖ్యను ఇంతకంటె పెంచవద్దని ముఖ్యమంత్రి కరుణానిధిని కోరుతున్నాను."

రష్యాకు చైనా నిరసన

హాంకాంగ్, మార్చి 11 : మాస్కోలో చైనా రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరుపగడంపట్ల చైనా తన నిరసన తెలియజేస్తూ సోవియట్ యూనియన్‌కు ఒక పత్రాన్ని పంపించిందని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖకు ఈ నిరసన పత్రాన్ని ప్రదర్శనలు జరిగిననాడే అందజేశారని పెకింగ్ రేడియో పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్ విచ్ఛిత్తిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నివారించలేరా?

చినికి చినికి గాలివాన వచ్చింది. పిడిపిడి పెనుతుపానుగామారింది. ఈతుపానులో ఎన్ని మహావృక్షాలు వాలిపోతావో, ఎన్ని భవంతులు కూలిపోతావో, ఎందరు పోరిగిపోతారో చెప్పలేని స్థితి ఏర్పడింది. బడ్జెట్ అంచనాలు తయారుచేసినట్లు చేస్తే రాబడి కంటే పోయేదే ఎక్కువగా వుంటుందని మాత్రం చెప్పవచ్చు.

ఒక వాడలో చిన్న పూరిగుడిసెకు నిప్పు పెడితే, అగ్నికి వాయువు తోడై, వాడ వాడా భస్మమై పోతుంది. అగ్నిమాపక దళాలు ఆర్పలేని మంటలు, నాలుగు దిశలకూ వ్యాపించి భగుగుపారుగు, పూరిపాకలు, కాంక్రీటు భవనాలు అనే విచక్షణ కూడా లేక పూరంతా మరుభూమిగా మారిపోతుంది.

విపత్కర పరిస్థితి

ఈనాడు రాష్ట్రంలో పరిస్థితి ఎంత విపత్కరంగానో వుంది. మంటలు వారం పదిరోజుల కిందటి వరకూ ఆకాశం వైపుగానే పోతూ వున్నవి. పొగ తెరలు మాత్రమే అటూ ఇటూ వ్యాపిస్తూ వచ్చినవి. నిప్పులేకుండా పొగరాదనే ఇంగ్లీషు నానుడిని రాష్ట్ర నాయకులు మరిచిపోయినారు. వారి చుట్టూ వ్యాపించిన పొగ, సెగ వారికి ఇంతవరకూ తగిలినట్లు లేదు. అందువల్లనే అధికారంలో కూర్చున్న వారు పొగకూ పొగమంచుకూ తేడా తెలుసుకోలేక పోయినారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం నినాద దశ నుంచి ఉద్యమదశలో ప్రవేశించింది. ఉద్యమం ఉధృతం కాబోతున్న సూచనలు చూడదలచిన వారందరికీ కన్పిస్తున్నవి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాత్రం చూడలేక పోతున్నారు. రాజధానిలో రెండురోజులు జరిగిన తెలంగాణా సదస్సు కూడా ముఖ్యమంత్రిని మేల్కొల్పలేక పోయింది. ప్రత్యేక తెలంగాణా కోరిక ఆత్మహత్యా సదృశం అని వాణిజ్య ప్రముఖుల సభలో చెప్పి, అన్నిప్రాంతాలలోను ఈ భావాన్ని ప్రచారం చెయ్యాలని సూచించారు.

విచ్ఛిత్తిని నివారించగల వ్యక్తి ఒక్కరే

ప్రత్యేక తెలంగాణా కోరిక ఆత్మహత్యా సదృశం అవుతుందో కాదో కాని, ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానం మాత్రం ఆత్మహత్యా సదృశం అని చెప్పవలసి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ విచ్ఛిత్తిని నివారించగల వ్యక్తి రాష్ట్రంలో ఒక్కరే ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఈ నాడు ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చి, కాంగ్రెస్‌పక్ష నాయకుడుగా ఉంటూ, తెలంగాణా నాయకులలో సమర్థులూ, ప్రజా విశ్వాసాన్ని పొందిన వారు, రాష్ట్ర సమగ్ర, సర్వతో ముఖ్య [illegible] నియమించి, రాయలసీమ వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి రాష్ట్ర సమైక్యతను కాపాడవచ్చును తెలంగాణా ప్రత్యేకరాష్ట్ర ఆందోళన కేవలం ముఖ్యమంత్రి పదవి కొరకేనా అన్న ప్రశ్న ఈ సందర్భంలో ఎవరైనా అడగవచ్చును.

ముఖ్యమంత్రి పదవి వారి కిస్తే, ప్రత్యేక రాష్ట్ర ఆందోళనను విరమిస్తారనే గట్టి నమ్మకం లేనప్పుడు, శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఎందుకు చేయాలి ? నిజమే. ముఖ్యమంత్రి రాజీనామా చేసినా, పరిస్థితులలో మార్పు వచ్చే అవకాశం లేకపోతే శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని కోరడం అనవసరమే. అయితే, తెలంగాణా నాయకులలో ప్రజలలో ఆంధ్రులపట్ల విశ్వాసం కలుగడానికి చర్య కొంతవరకు తోడ్పడవచ్చును.

ఎనిమిది సంవత్సరాల అనుభవం

హైదరాబాద్ చరిత్రలో 1948 పోలీసు చర్య తరువాత ప్రజా ప్రభుత్వం ఏర్పడి నప్పటినుంచి 1956 నవంబరులో ఆంధ్రప్రదేశ్ అవతరించే వరకూ తెలంగాణా నాయకుడే ముఖ్యమంత్రిగా వున్నారు; అన్ని ఉద్యోగాలూ తెలంగాణా వారికే వుంటూ వచ్చినవి. అధికారం తమకే వున్నదనే తృప్తి, తెలంగాణా విద్యాధికులకూ, మేధావులకు వుంది. 1948 కి పూర్వం హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణావారు అధిక సంఖ్యాకులుగా వున్నా, రాజ్యాధికారం ఎప్పుడూ ఇతరులకే ఉండేది. అన్య రాష్ట్రాలనుంచి వచ్చినవారే అధికారం చలాయిస్తున్నారు. హైదరాబాద్ నైజాము ప్రధానమంత్రులుగా ఎక్కడెక్కడి వారినో తెచ్చి నియమించుతూ వచ్చారు.

హైదరాబాద్ సంస్థానంలో వున్నప్పటి స్థితి

ఈ విధంగా రాజకీయాధికారం అన్య ప్రాంతాలవారి పరం కావడం వల్ల ఆర్థిక శక్తి కూడా వారికే సంక్రమించింది. హైదరాబాదులో పెత్తనం అంతా ఉత్తర ప్రదేశ్ నుంచి వచ్చిన వారిదిగానే వుండేది. చదువులు, ఉద్యోగాలు, పదవులు, తెలంగాణావారి దాకా రానేలేదు. ఆ విధమైన రాజకీయ, ఆర్థిక, సాంఘిక బానిసత్వం నుంచి విముక్తి పొందడానికే ఆంధ్ర పితామహుడు మాడపాటి హనుమంతరావుగారు, స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డిగారు, దివాన్ బహదూర్ వెంకట్రామారెడ్డిగారు, రాజధానిలో ఆంధ్ర విద్యా సంస్థలను స్థాపించి, సంస్థానంలో ఆంధ్ర ఉద్యమం ప్రారంభించడానికి ఆంధ్ర మహాసభను స్థాపించారు. నైజాం నవాబు నిరంకుశత్వం నుంచి విముక్తి పొందడానికి వారు ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన శాంతియుత పద్ధతులలో ప్రజల

ప్రాతికూల్యాన్ని ప్రతిఘటిస్తూ, బ్రహ్మాండమైన ఉద్యమం నడిపారు. తెలంగాణా ప్రజలను విశాలాంధ్రకు సుముఖులుగా చేసింది ఆ ఆంధ్రమహాసభా ఉద్యమమే. వాస్తవానికి 1956 వ సంవత్సరంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో కొందరు హైదరాబాద్ విభజనను ప్రతిఘటించి, హైదరాబాద్ సంస్థానాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఆందోళన చేసినా, మరి కొందరు తెలంగాణా జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరినా ప్రజా సామాన్యం మధ్యతరగతికి చెందిన విద్యావంతులు విశాలాంధ్రనే బలపరచడం జరిగింది. హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతంవారు బొంబాయి, మైసూరు రాష్ట్రాల్లో చేరిపోవాలని గాఢంగా కాంక్షించడం కూడా విశాలాంధ్ర ఏర్పాటుకు దోహదం చేసింది.

తిరిగి పన్నెండుసంవత్సరాల 'పరాయివారి' పెత్తనం

పన్నెండు సంవత్సరాలైంది. ఈ పన్నెండు సంవత్సరాల్లోనూ తెలంగాణా వారెవ్వరూ ముఖ్యమంత్రి కాలేదు. రాయలసీమకు చెందిన వా రిద్దరు ముఖ్యమంత్రులైనారు. ఆ తరువాత సర్కారు జిల్లాలకు చెందినవారు ముఖ్యమంత్రి అయినారు. ముఖ్యమంత్రి కాతగినవారు ఆ బాధ్యతను నిర్వహించడానికి సమర్థులైనవారు తెలంగాణా జిల్లాల్లో లేరా ? నాలుగు జిల్లాలున్న రాయలసీమకు ముఖ్యమంత్రి పదవి రాగా, తొమ్మిది జిల్లాలున్న తెలంగాణాకు ముఖ్యమంత్రి పదవి ఎందుకురాదు? ఈ

పూర్వాపరాలు

ప్రశ్న తెలంగాణా రాజకీయ నాయకులను కలవరపెట్టడం సహజం.

అలాగే ఉన్నత పదవులుకూడా. రాష్ట్రములో మూడు విశ్వవిద్యాలయాలున్నవి. ఒక్క విశ్వవిద్యాలయానికైనా తెలంగాణా వారు ఉపాధ్యక్షులు కాలేకపోయినారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఉపాధ్యక్షులైన డాక్టర్ వామనరావు హైదరాబాదీ గాని, తెలంగాణావారు కాలేరు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షపదవి ఖాళీ అవుతున్నప్పుడు గుంటూరు నుంచి డాక్టర్ నరసింహారావును దిగుమతి చేసారే గాని, డాక్టర్ రావాడ సత్యనారాయణ గానీ, మరొకరు గానీ, ఆ పదవికి అర్హులని ప్రభుత్వం భావించలేదు ఉస్మానియా [illegible] ఇప్పుడు తెలంగాణా వారు కాదు రిజిస్ట్రారు శ్రీ దేశపాండే వారు కాదు డాక్టర్ వామనరావుగారే హైదరాబాదీ మాత్రమే.

ఉపాధ్యక్షపదవికి మనిషే దొరకలేదా?

పోతే, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి ఖాళీ అయితే, డాక్టర్ రావాడను ఎందుకు నియమించలేక పోయినారు ? వారు డాక్టర్ చెన్నారెడ్డికి కావలసినవా రనే అభ్యంతరం ఉంటే మరొకరిని నియమించి వుండవచ్చును. ఇక వ్యవసాయ విశ్వవిద్యాలయం వస్తే తిరిగి రాయలసీమకుచెందిన శ్రీ పుల్లారెడ్డిని ఉపాధ్యక్షుడుగా నియమించారు. రిజిస్ట్రారు పదవి కూడా ఆంధ్ర ప్రాంతం వారికే ఇవ్వడం జరిగింది.

తెలంగాణా లోని విద్యాధికులలో అసంతృప్తి ప్రబలడానికి రావాడ వంటి మేధావులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలనడానికి ఈ పరిస్థితులే కారణం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినా, 1948 కి పూర్వం ఏ స్థితిలో వున్నారో, 1956 తరువాత తెలంగాణావారు అదే స్థితిలో ఉన్నారనే భావం ప్రబలింది. విశ్వవిద్యాలయాలలో వున్న ఈ పరిస్థితులే తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ప్రముఖ పాత్రవహించడానికి కారణం.

అంతేకాదు, ఇప్పటి మంత్రివర్గంలో తెలంగాణావారు తొమ్మండుగురు వున్నారు కదా వారిదే మెజారిటీ గదా అని అనుకుంటే, వాస్తవంగా జరుగుతూ వున్న విషయాలను కళ్ళారా చూచి, స్వయంగా అనుభవిస్తున్న తెలంగాణా వారికి మంత్రులెంతరున్నా, ముఖ్యమంత్రి పదవి లేనంత కాలం ప్రయోజనంలే దనే భావం కలిగింది. తొమ్మండుగురు మంత్రులూ నవగ్రహాలేగాని, అందులోని మూలవిరాట్టు అను గ్రహించందే ఏమీ లాభంలేదని తేలింది. మంత్రులుకూడా చెప్పుకున్నారు "మాదేముంది? అంతా ఆయనదే!" అని. 1953వ సంవత్సరంలో, రాయలసీమ వారు ఆంధ్రరాష్ట్రానికి సుముఖులు ఎలా అయినారు ? రాజధానిని కర్నూలులో ఏర్పాటు చేశారు. స్వర్గీయ ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రి అయినా కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి వారికి ఉప ముఖ్యమంత్రి హోదా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి రాయలసీమవారు. వీ టన్నింటివల్లా ఆంధ్ర రాష్ట్రం తమదే అనే భావం రాయలసీమవారిలో కలిగింది 1956వసంవత్సరంలో ఆ 1960 లోనూ ముఖ్యమంత్రులు రాయలసీమ వారే అయినారు అందువల్ల రాయలసీమ [illegible] అభివృద్ధి జరిగింది [illegible] పెద్దగా నష్టము జరక్క పోయినా, కర్నూలులో వైద్య కళాశాలను తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని

ఏర్పాటు చేయడం వల్ల అసంతృప్తి ఏర్పడలేదు.

తెలంగాణాకాల

తెలంగాణా ప్రాంతం పనులు ఏమైనా జరిగాయో విశ్వవిద్యాలయం కాగితు [illegible] వరంగల్లులో ఏర్పడిన ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు కేంద్రప్రభుత్వ దయవల్ల ఏర్పడినవి. పోతే, కోస్తా జిల్లాలవారు నాగార్జున సాగరు కావాలంటే శ్రీ సంజీవరెడ్డి తుంగభద్ర ఎగువ కాల్వ విషయంలో పట్టు బట్టి, ఏకకాలంలో రెండూ జరిగేటట్లు చేశారు. మరిపోచంపాడు విషయంలో అలాంటిది జరుగలేదు. కొత్తగూడెం థర్మల్ స్టేషన్, రామగుండం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం పని, మాచ్‌ఖండ్ పని జరిగినట్లు జరుగుతూ వుందా ?

ఇదే విధంగా నాగార్జునసాగర్ కుడి కాల్వలను ఎక్కువ ప్రాంతాలకు ఉపయోగపడునట్లు నవరించే ప్రయత్నాలు జరిగినవే గాని, ఎడమ కాల్వను ఎక్కువ నీరు ఇచ్చి, ఎక్కువ ప్రాంతం లాభించేటట్లు చేయాలని విచారించారా ? కృష్ణా నీరును మద్రాసుకు అందచేస్తా మంటున్నారే గాని, తెలంగాణా నీటి కొరతను ప్రాంతాలకు మళ్ళిస్తామని అన్నారా ?

ఇలాంటివి ఎన్నో ఈ 12 సంవత్సరాలలోనూ ఒక దానిపై ఒకటి పేరుకుని నేడు ప్రత్యేక తెలంగాణా ఉద్యమ ప్రజ్వలనకు తోడ్పడినవి.

ఆరని జ్వాలలు

ఈ ఉద్యమం [illegible] కనీ, ఈ [illegible] ఆరిపోతుందని కాని, [illegible] ప్రత్యేక తెలంగాణా కేవలం రాజకీయ [illegible] కాదు. ఆర్థిక [illegible] ఉద్యమం [illegible] ప్రత్యేక తెలంగాణా [illegible] ఉద్యమం [illegible] తెలంగాణావారు [illegible] ప్రజల విశ్వాసాన్ని [illegible] ఉద్యమాన్ని [illegible] ఏర్పడుతుంది. [illegible] విధంగా చేయడం [illegible].

పాకిస్తాన్‌కు [illegible] డాక్టర్ అలీఫ్ హైదరాబాదీయే. [illegible] ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర [illegible] ప్రారంభమైనప్పుడు, సదస్సులో ప్రత్యేక తెలంగాణా పటం [illegible] పదవులపై గాక, ఆంధ్రజాతి అభ్యుదయం మూలపై [illegible] అని [illegible].

ఈ ప్రమాదాన్ని తప్పించే మార్గం లేదా?

[illegible] 'దర్యాజా' [illegible] నికివా శేషఫ్ఫన్) [illegible] జలి [illegible] భవిష్యత్తును బలి చేస్తారా

పాటన్ టాంకుల సరఫరా విషయంలో పాకిస్తాన్‌కు చుక్కెదురు పరిస్థితి

—నిక్సన్ అంగీకరించకపోవచ్చునని అభిజ్ఞవర్గాల సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, మార్చి 11: పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగాగాని, లేక టర్కీ ద్వారా పరోక్షంగాగాని ఆయుధ సరఫరా కొనసాగించాలని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి చేసిన సిఫార్సులకు నిక్సన్ ప్రభుత్వం బహుశా అంగీకరించక పోవచ్చు. రాజకీయ పరిశీలకులు ఈ విషయాన్ని అంత ఖచ్చితంగా చెప్పలేక పోతున్నా, అభిజ్ఞ వర్గాలలో ఒకవిధంగా ఈ భావం వ్యక్తమవుతున్నది. టర్కీ ద్వారా పాకిస్తాన్‌కు మొదటి 100 పాటన్ టాంకులు సమకూర్చడానికి ఆలోచనలు జరిగాయి. తర్వాత అది నంగా మరి 500 టాంకులు సప్లయి చేయడానికి యోచిస్తున్నట్టు వార్తలు వచ్చాయి.

పాకిస్తాన్‌లో అమెరికా పలుకుబడిని, ఆయుధాలతో కొలిచి చూస్తున్న కొన్ని వర్గాలవారు ప్రస్తుతం అక్కడి కల్లోల పరిస్థితిని ఆధారం చేసుకొని, ఇండియాకు రష్యా సైనిక సహాయం విషయంపై కల్పనలతో కథలు అల్లి ప్రచారం సాగించడం ఈ సందర్భంలో గమనించవలసిన ముఖ్యాంశం. భారతదేశానికి 400 మిగ్ విమానాలను సమకూర్చడం ద్వారా ఇండియాతో సోవియట్ యూనియన్ పలుకుబడి విపరీతంగా పెరిగిపోయిందని, అంతేగాక మరొకవైపు ఆయుధ సహాయం పేరుతో పాకిస్తాన్‌ను కూడా ఆకట్టుకుని, భారత ఉపఖండంలో అమెరికాను త్రోసిరాజనడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని ఈ వర్గాల వారు ప్రచారం సాగిస్తున్నారు.

అయితే వివాదాస్పదమైన సలహాలకు అవకాశం యివ్వని ప్రెసిడెంట్ నిక్సన్ ఈ వర్గాల ఒత్తిడికి తలవగ్గడని, భారత ఉపఖండంలో ఆయుధ వ్యాపార పోటీ నుంచి అమెరికాను బయటికి లాగడానికి లోగడ జాన్సన్ అనుసరించిన ధోరణిని ఆయన కొనసాగిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పెషావర్ వద్ద నున్న అమెరికా గూఢచారి కేంద్రాన్ని తొలగించే కార్యక్రమం దాదాపు పూర్తి అయినప్పటికీ కనుక, అమెరికా ఇప్పుడు లేనిపోని అపమార్గాలు త్రొక్కకుండ, ఇండియా, పాకిస్తాన్‌ల పట్ల మరింత రాగ విద్వేషరహితంగా వ్యవహరించడానికి అవకాశం ఏర్పడవచ్చు.

అమెరికా ప్రభుత్వ వర్గాల వారిలో సైనిక ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సైనిక బలం విషయంలో సమతుల్య పరిస్థితిని పరిరక్షించాలన్న వాదానికి కాలదోషం పట్టిందనే భావం స్పష్టంగా వినవస్తున్నది. చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి గాను ఇండియా తన సైనిక పాటవాన్ని పెంచుకొన్నప్పుడల్లా పాకిస్తాన్‌కు కొత్తరకం ఆయుధాలు సమకూర్చి, భారతదేశాన్ని బలహీన పరచాలనే వాదన అర్థరహితమేగాక, భారత ఉపఖండంలో ఆయుధ పోటీని తగ్గించాలని చేస్తున్న ప్రవచనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడమే అవుతుందన్న అభిప్రాయం నానాటా వినవస్తున్నది.

వాషింగ్టన్ పోస్టు కథనం

న్యూయార్క్, మార్చి 11: పాకిస్తాన్‌కు ఆయుధాల అమ్మకంపై విధించిన నిర్బంధాలను తొలగించి, ఆయుధ సరఫరాను పునరుద్ధరింపజేసే విషయంలో, నిక్సన్ ప్రభుత్వాన్ని ఎలాగైనా సరే ఒప్పించడానికి, పాకిస్తాన్‌లోని అమెరికా దౌత్య ప్రతినిధులు అనేకవిధాల ప్రయత్నిస్తున్నట్టు 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక వార్తలు వెల్లడిస్తున్నవి.

ప్రెసిడెంట్ అయూబ్ గద్దె దిగడానికి అంగీకరించినప్పటికీ, దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఉన్న అయోమయ పరిస్థితి దృష్ట్యా, పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా పునరుద్ధరణ అత్యవసరమని వారు వాదిస్తున్నారట. అంతేగాక పాకిస్తాన్ భావి రాజకీయ స్వరూపాన్ని నిర్ణయించే విషయంలో సైనిక బలాలు అత్యంత కీలకమైన పాత్ర నిర్వహించనున్నవి కనుక, ప్రస్తుత తరుణంలో అమెరికా చేయూత అత్యవసరమని వారు పట్టుపట్టుతున్నట్టు ఈ పత్రిక పేర్కొన్నది.

ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఉన్నపాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ బెంజిమిన్ ఈ విషయాన్ని గురించి శ్రీ నిక్సన్‌తో జరుపనున్న చర్చలలో గట్టిగా పట్టుపట్టవచ్చునని భావించబడుతున్నది.

పాకిస్తాన్‌కు కొత్తగా ఆయుధాలు అందచేయాలని, టర్కీ ద్వారా 100 పాటన్ టాంకులు సమకూర్చే విషయంపై చాలా కాలంగా వాయిదాపడి ఉన్న ఒప్పందాన్ని ఒక కొలిక్కి తేవాలని, ఇవిగాక వచ్చే ఆయిదేళ్ళలో మరి 500 టాంకులు సప్లయి చేయడానికి అమెరికా హామీ ఇవ్వాలని ఈ పత్రికవారు కోరుతున్నారు. మూడవ పక్షం ద్వారా జరిగే ఈ అమ్మకాలు అనివార్యమైతే, అమెరికా తనంతట తానే ఆయుధాలు సప్లయి చేయాలని కూడా వారి వాదన.

గ్రెచ్‌కోకు పాక్ రక్షణమంత్రి విందు

రావల్పిండి, మార్చి 11: సోవియట్ రక్షణమంత్రి ఆండ్రీ గ్రెచ్‌కో పాకిస్తాన్‌లో 7 రోజులపాటు పర్యటించే నిమిత్తం నిన్న రావల్పిండికి వచ్చారు. పాకిస్తాన్‌లో త్వరలో శాంతి పరిస్థితులు ఏర్పడగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

పాక్ రక్షణమంత్రి శ్రీ ఎ. ఆర్. ఖాన్ శ్రీ గ్రెచ్‌కో గౌరవార్థం నిన్నరాత్రి విందు ఏర్పాటుచేశారు.

చిత్రజగత్తు

'అయ్యో...ఇది కాఫీయా! కషాయమా ?...'

పాలనాడురాలేదు, పంచదారలేదు. క్షణంలో కాఫీ కావాలంటే సరి తయారుచేస్తాను. కళ్ళుమూసుకు తాగండి!

రాజకీయాలనుంచి సయ్యద్ మీర్ ఖాసీమ్ నిష్క్రమణ

కాశ్మీర్ పి. సి. సి. అధ్యక్షపదవికి, అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా

జమ్మూ, మార్చి 11: జమ్మూ, కాశ్మీర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మీర్ ఖాసిం ఆ పదవికి రాజీనామా ఇచ్చారు. ఆయన నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అధ్యక్ష పదవినుంచే గాక రాజకీయాలనుంచికూడా వైదొలగుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి, జమ్మూ కాశ్మీర్ శాసనసభ సభ్యత్వానికికూడా రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చారా అని ప్రశ్నించగా "నేనిప్పుడు రాజకీయాలలో లేనుగనుక మీరు ఎలాగైనా భావించవచ్చు" అన్నారు.

శ్రీ ఖాసిం నేటి ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌తో రెండు గంటలపాటు సుదీర్ఘ సంభాషణలు జరిపారు. కాని ఆ చర్చల వివరాలను ఆయన వెల్లడించలేదు.

తన నిర్ణయం వ్యక్తిగతమైందని, ఇతర కాంగ్రెస్ నాయకులను ప్రభావితం చేయరాదని అన్నారు.

రాజీనామాను ఉపసంహరించు కొనవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు టెలిఫోన్‌లో కోరారని ఆయన చెప్పారు.

"నేను రాజకీయాలలో 25 సంవత్సరాలున్నాను. ఇతర ప్రభుత్వోద్యోగులవలె నేనుకూడా వైదొలగడం మంచి"దని శ్రీ ఖాసిం అన్నారు.

తన రాజీనామా ఉపసంహరణ ప్రశ్నలేదని ఆయన స్పష్టంచేశారు.

ప్రధాని మంతనాలు

శ్రీనగర్, మార్చి 11: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ మీర్‌ఖాసీమ్ నేడురాజీనామా ఇవ్వడంతో ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌తోను, శ్రీ ఖాసింతోను టెలిఫోన్‌లో చర్చలుజరిపారు.

శ్రీ ఖాసింగారికొన్న తీవ్ర నిర్ణయంవల్ల ఏర్పడిన సంక్షోభపరిస్థితి కేంద్ర నాయకుల ప్రమేయంలేకుండా స్థానిక పార్టీస్థాయిలో సర్దుమణగే అవకాశంలేదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

పార్టీలో చేర్పాటుదోరణులను ఎదుర్కొనవలసిన ఈ సమయంలో ఈ కొత్త పరిస్థితి ఏర్పడింది.

శ్రీ ఖాసిం రాజీనామా వార్త శ్రీనగర్‌లో చేర్పాటువర్గంవారికి హర్షంకలిగించిందిగాని వారు బయటపడలేదు.

—3—69 గురువారం

ఫాల్గుణ బహుళ దశమి పగలు. వర్జ్యం... నామయోగం మంచిది. పూర్వాషాఢ ...లు 2—30 వరకు ఆపైన ఉత్తరాషాఢ. సాధారణ కార్యక్రమములకు మంచిది. పశ్చిమ ప్రయాణము లకు శుభం. దక్షిణ దిశ ప్రయాణములకు సూర్యోదయకాలమునకు సం 8 ని 48కలిపిన కాలం వారశూల. ఆపైన శుభం. వర్జ్యం, దుర్ముహూర్తం గమనించాలి.

మేషం: ఉద్యోగ వృత్తి వ్యాపారాలలో వ్యతిరేకత. ఆర్థిక సంబంధములైన లావాదేవీలు, కళత్ర ఆరోగ్య భంగం, ఖర్చుల పరంపర. నిరంతరాలోచన. విసుగు.

వృషభం: శ్రమకు అంతుండక పోవచ్చును. ఆరోగ్యము లోపించవచ్చును. అయితేకార్య సాధన, వ్యవహార జయం, అకాలమయినా మృష్టాన్న భోజనం. మృగశిరకు అనుకూలత తక్కువ.

మిథునం: పుత్ర వర్గ మువారితో అభిప్రాయ భేదములు విశా పౌరుషమునకు శత్రువుల సవాలు, విలాస వస్తు సంపాదనా నిమిత్తము ఆడంబరపు ఖర్చులు.

కర్కాటకం: శత్రుజయం, ఆరోగ్యాభివృద్ధి, ఋణవిముక్తికాని గృహమున అభిప్రాయ భేదములు అనారోగ్యం, వృత్తిలోపల్ప లాభం.

సింహం: రవియుతులకు—కవులు: నూతనరసనా వ్యాసంగము. ఇతరులకు కళావినోద సందర్శనము, వృత్తి ఉద్యోగములలో లేని ట్నుండును. కాని ప్రత్యక్షమైన ఇబ్బంది ఉండును.

కన్య: ఆర్థిక సంబంధ లావాదేవీలు, గృహవాతావరణమున అశాంతి, విద్యా శాస్త్ర ప్రసంగములు, శ్రవణానంతర సౌఖ్యం. విందు వినోదాలు.

తుల: ఆరోగ్యం బాగుండదు. శ్రమ తప్పదు. కానిసాధారణ కార్యక్రమాలకు లోటురాదు. ధనలోపం బాధించదు. కొన్ని పనులు క్రమంగా కలిసివస్తాయి.

వృశ్చికం: ధనాదాయము బాగుండవచ్చును. దైవ దర్శనాభిలాష, విలాస జీవన భంగము, బంధు మిత్రులతో సరససల్లాపములు. వృత్తిలో గౌరవం.

ధనుస్సు: స్త్రీమూలక సౌఖ్యలోపం, విద్యా భంగం, బంధు మిత్రులలో అభిప్రాయ భేదాలు. వ్యవహార లాభములందు ఎగుడు దిగుడులు, పైకి గాంభీర్యం. శౌర్యం.

మకరం: పుత్రులవారికి ధన వ్యయం, సోదర వర్గ విభేదములు, అంతరంగిక శత్రు సంజాతము వృత్తి ఉద్యోగ వ్యవహారము లందు నిలకడలేని స్థితి అయినా బాధలు ప్రత్యక్షంగా ఇబ్బందుల నివ్వవు.

కుంభం: అనుకూలమైన రోజే! అయితేసాధారణ కార్యక్రమాలు మాత్రం కలిసి వస్తాయి. స్పెక్యులేషన్‌తో మోసం ఉగా అనుభవిస్తారు. వ్యాపార లాభాలలో ఎగుడు దిగుడు పరిస్థితులు.

మీనం: స్త్రీలతో కలహ ప్రసంగాలు. ... కొదిమంది ఇచ్చును. ఆప్త ప్రత్యక్షంగా బాధించవచ్చు, వృత్తిలో గౌరవం, సౌఖ్యాన్ని ...టి.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 11: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రేపుసాయంత్రం అత్యవసరంగా సమావేశం కానున్నట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ నేడిక్కడ తెలిపారు.

ఢిల్లీలోని సభ్యులు ఈ సమావేశం విషయాన్ని టెలిగ్రాంలద్వారా తెలిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యం హాజరుకారట

మద్రాసు, మార్చి 11: రేపుసాయంత్రం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీఅత్యవసరసమావేశానికి తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం హాజరుకావడం లేదు.

రేపటి సమావేశం గురించి నేడ ఢిల్లీనుంచి తిరిగివచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యానికి తెలుపగా తాను రేపు ఢిల్లీ వెళ్ళనని, ఇక్కడ తనకు ఎన్నో కార్యక్రమా లున్నవని చెప్పారు.

వర్కింగ్‌కమిటీకి రాజీనామాను ఆమోదించారా అనిప్రశ్నించగా 'ఇంకాలేదు' అని ఆయన చెప్పారు.

కచ్‌ప్రాంతంలో నూనెగనుల కోసం పాకిస్తాన్ త్రవ్వకాలు

లోక్‌సభ సభ్యులకు శ్రీ దినేశ్‌సింగ్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 11: కచ్ ప్రాంతంలో ఒక మిట్ట ఎవరికి చెందినదనే అంశంపై వివాదం ఏర్పడిన సమయంలో అక్కడి చమురు గనులకోసం పాకిస్తాన్ త్రవ్వకాలు ప్రారంభించినట్లు వెలువడిన వార్తలు నిజం కావని భారత విదేశాంగమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు లోక్‌సభతో పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది మరి నలుగురు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిచ్చిన సందర్భంలోనే శ్రీ దినేశ్ సింగ్ పైవిధంగా అన్నారు.

కచ్ సరిహద్దు నిర్ణయంతో ఉత్పన్నమైన విభేదాలను గురించి చర్చించే నిమిత్తం ఇండియా పాకిస్తాన్‌ల ప్రతినిధులు త్వరలోనే సమావేశం కానున్నారని కూడా శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు.

ఆరవ కంట్రోల్ స్తంభం ఏర్పాటుచేసిన ఈమిట్ట ఎవరిదన్న అంశంపై కలిగిన అభిప్రాయ భేదాన్ని తొలగించుకొనే నిమిత్తం రెండుదేశాల ప్రతినిధులు సమావేశం కావాలని పాకిస్తానే కోరిందని ఆయన వివరించారు.

పాకిస్తాన్ భారత భూభాగాన్ని ఆక్రమించుకోకుండా చూడగలమని మీరు హామీ ఇస్తారా అని ప్రశ్నించగా 'నిస్సందేహంగా హామీ ఇస్తా'నని ఆయన అన్నారు.

పాకిస్తాన్ సరిహద్దుకు అవలివైపు తన భూభాగంలో చమురుకోసం త్రవ్వకం సాగిస్తే దానికి భారత ప్రభుత్వం అభ్యంతరం ఏమీలేదని శ్రీ దినేశ్ సింగ్ అన్నారు.

సాయుధపోరాటానికి శ్రీ నాగిరెడ్డి సన్నాహం

(1వ పేజీ తరువాయి)

సమస్త కాలాన్నీ, శక్తి యుక్తులను ప్రజా శ్రేయస్సంపాదనా మహోద్యమంలో వెచ్చించే అవకాశం లభిస్తుంది. నేను కటువుగా మాట్లాడినా, ఉద్రేకంగా మాట్లాడినా ఓపిక పట్టిన సభవారికి, సభాపతికి, మంత్రులకు చాలా కృతజ్ఞుడను. సభా కార్యకలాప స్వాతంత్ర్యం విషయమై నేను పొందిన తీరని ఆశాభంగంతో పాటు, యీసమావేశాలాకు కొన్నిమధుర స్మృతులు కూడా నా హృదయ పీఠికలో శాశ్వతంగా భద్రపరచబడినవి.

ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించుకోవలసిందిగా శ్రీ వావిలాల శ్రీ నాగిరెడ్డిని అభ్యర్థించారు. ఆయన లేనిలోటు ... సభామందిరంలో కనిపిస్తుంటని కూడా శ్రీ వావిలాల అన్నారు.

డిప్యూటీ స్పీకరు: మీరు సభలో ఉండటం చాలా అవసరం. అయితే తుదినిర్ణయం మీదే.

శ్రీ నాగిరెడ్డి తమ కాగితాలను తీసుకుని సభా మందిరంనుండి వెళ్ళిపోయారు.

పత్రికా విలేఖరులతో గోష్ఠి

జాతీయాభివృద్ధి, ఆర్థికవ్యవస్థ పటిష్ఠం పెరుగుదల, ... సంబంధించినంతవరకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపూర్తిగా విఫలమైనదని తమ నిశ్చితాభిప్రాయాన్ని శ్రీ నాగిరెడ్డి పత్రికా విలేఖరుల సమావేశంలో పునరుద్ఘాటించారు. శ్రీ నాగిరెడ్డి యింకా యిలా అన్నారు: "ప్రజలపై పాలకవర్గ ప్రభావం ఉండి తీరుతుంది. ప్రభుత్వంపైన దీని ప్రభావం ఉన్నా లేకపోయినా నాకు అక్కరలేదు. ప్రజలకు భ్రాంతి వదిలిపోయింది. సమస్యల పరిష్కారానికి వారే స్వయంగా వీధుల కెక్కుతున్నారు. విప్లవ బీజాలు యిప్పుడిప్పుడే అక్కడక్కడమొలకెత్తుతున్నజాడలుగోచరిస్తున్నవి. ప్రజలలో జరిగిన యీవిత్త సంక్షోభ పరిణామ ఫలితంగా విప్లవాత్మక నాయకత్వం ఆవతరించడం తథ్యం. యీనాయకత్వం,యీ విప్లవం సమాజబంధాన్నే మూలమట్టంగా కదల్చి, మార్చివేస్తవి.

విప్లవం శాంతియుతంగా ఎలా ఉంటుంది ?

ప్రశ్న: శాంతియుత విప్లవం సాధ్యమనే మీరు అభిప్రాయపడుతున్నారా?

జవాబు— ప్రజా విప్లవం శాంతియుతంగా ఉండడమెట్లా సాగుతుంది. అది అసంభవం, అసాధ్యం. ప్రపంచంలో లోగడ జరిగిన యిట్టి విప్లవాలచరిత్రలు వన్నిటిని ఆకళింపు చేసుకుంటున్నాను. ప్రజా విప్లవ రహితంగా ఏమీ సాధించజాలమని మన చారిత్రకానుభవంచెబుతున్నది. హింసాధారంగా ప్రజావిప్లవ ముండడానికే వీలులేదు. విప్లవ రహితంగా సమాజంలో ముఖ్యమైన మార్పులు ఎన్నడూ రావు. అది పెక్కుసార్లు ప్రపంచ చరిత్రలో నిరూపించబడినది.

ప్రశ్న— విదేశాలనుండి ఆయుధ సహాయం అందుతుందని మీరు అనుకుంటున్నారా? మీకు ఆయుధ సహాయం ఎక్కడనుండి వస్తుందని మీరు భావిస్తున్నారు?

విదేశాలనుంచి ఆయుధసహాయం

జవాబు— క్యూబాకు ఎక్కడ నుండి వచ్చింది?వియత్నాంకుఎక్కడనుండి వచ్చింది? బర్మాకు ఎక్కడనుండి వచ్చింది. మాకూ అంతే. అలాగే మాకూ ఆయుధ సహాయం అందుతుంది. విప్లవకాలంలో చైనాకుఎక్కడనుండి ఆయుధాలు అందినవి? అలాగే ఇక్కడి ప్రజలకు ఆయుధాలు అంది తీరుతవి.

ప్రజలే తమకు కావలసిన ఆయుధాలను తామే ఉత్పత్తి చేసుకుంటారు. స్వాతంత్ర్యం వచ్చిన 21 ఏళ్ళ తరువాత మరొక విప్లవం అవసరముండదని నేను మొదట్లో అనుకున్నాను. కాని, ఈ నాడు మరొక రకం సామ్రాజ్య వాదం దేశాన్ని పరిపాలిస్తున్నదని గుర్తించాను.

ప్రశ్న: దేశ పరిస్థితి సాయుధ విప్లవానికి అనుకూలంగా ఉన్నదని మీరు భావిస్తున్నారా?

జవాబు: దేశ పరిస్థితి పెక్కేండ్లుగా సాయుధ విప్లవానికి మంచి వీలుగా ముగ్గబారి వుంది. అయితే, కమ్యూనిస్టు పార్టీ చేతకానితనమే, అసమర్థతే యింతకాలం విప్లవానికి ఆటంకంగా ఉంటూ వచ్చింది. మేమంతా విప్లవానికి ద్రోహం చేయడం వల్లనే యింతవరకూ విప్లవం ఫలించలేదు.

"విప్లవాత్మక కమ్యూనిస్టు సిద్ధాంత దర్శనం వల్ల మాత్రమే విప్లవాన్ని తీసుకురావడం సాధ్యం. ఆ వ్యవస్థతన్నైన ప్రజా ఉద్యమం లేకుండా ఏ విప్లవ కమ్యూనిస్టు తత్త్వం విజయాన్ని సాధించ జాలదు.

ప్రశ్న: దేశంలో యిప్పటికే మూడు కమ్యూనిస్టు పార్టీ లున్నవి కదా ? ఈ మీ కొత్త సిద్ధాంతాలతో మీరు మరొక కొత్త పార్టీని స్థాపిస్తారా ?

మరొకపార్టీ స్థాపించే ఆలోచన లేదు

జవాబు: ప్రస్తుతానికి నా కట్టి అభిప్రాయమేదీ లేదు. సాయుధ పోరాటం ద్వారా ప్రధానంగా వ్యవసాయ రంగంలో ప్రజా ఉద్యమాన్ని నడిపించడం పట్ల విశ్వాసం గల విప్లవాత్మక శక్తులన్నీ కేంద్రీకరించబడతవి. పర్యవసానంలో అన్ని శక్తులూ ఏకమవుతవి.

శ్రీకాకుళం, నక్సల్‌బరీ ప్రాంతాలలో దీని కప్పుడే అంకురార్పణ జరిగింది. ప్రజా జీవిత మహాప్రవాహ మధ్యంలో ఒక పెద్ద సుడిగుండం ఏర్పడింది. అందుకు సందేహం లేదు.

"ఆంధ్రప్రదేశ్‌లో సమన్వయ సంఘం ఒకటి యింతకు పూర్వమే కృషి ప్రారంభించింది. అన్ని విప్లవోద్యమాలు దీనితో చేతులు కలుపవచ్చును—వారు యిప్పుడే చేతులు కలిపినా పోరాటం మాత్రం కొనసాగుతూనే ఉంటుంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంటే-

ప్రశ్న: విప్లవానంతరం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పడుతుందా ?

జవాబు : అవును. అయితే, మరొకరకం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. ఇప్పటి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కార్యకారి కాగలదని భ్రమించడమే నేను చేసిన గొప్ప తప్పు

ప్రశ్న : మీ విప్లవం ఏ రూపంలో వుంటుంది ?

జవాబు : చైనాలో సాంస్కృతిక విప్లవం, క్యూబాలోని సాయుధ విప్లవం పద్ధతిలో వుంటుంది.

ప్రశ్న : మీరు అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోతారా ?

జవాబు: ప్రస్తుతానికియిక్కడే వున్నానుగా.

ప్రశ్న : మీ నియోజకవర్గంలో ఉపయెన్నికపై మీ అభిప్రాయ మేమిటి ?

వోటు చేయకూడదనేదే నా వైఖరి. పోలింగులో పాల్గొనరాదు. నేను ప్రజలకు కూడా యిదే చెబుతాను."

శ్రీ నాగిరెడ్డి కొంతకాలం యిక్కడ వుండి ఆ తరువాత స్వంత జిల్లా అనంతపురంవెడతారు.

చంద్రశేఖర్ తిరస్కృతి

(1వ పేజీ తరువాయి)

రెండు గంటలసేపు తీవ్ర ధోరణిలో నడిచిన చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్న సమయంలో సభ్యులు వ్యక్తిగత దూషణను మానాలని సభ్యులను ప్రధాని శ్రీమతి గాంధి గట్టిగాకోరారు.

తమకు నచ్చని ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను విమర్శించే అధికారాన్ని సభ్యులు పూర్తిగా వినియోగించుకో వచ్చునని ఆమె అన్నారు.

విచారణ సంఘం ఏర్పాటుకు ప్రతిపక్షం ప్రవేశపెట్టే సవరణలకు వ్యతిరేకంగా వోటు చెయ్యాలనే కార్యవర్గం నిర్ణయం సభ్యులకు తెలియజేయబడింది. ఒక్క సభ్యుడు మాత్రమే ఈ సలహాకు వ్యతిరేకంగా వోటు వేశారు. కొందరు తటస్థంగా వుండిపోయారు. మిగిలినవారు విప్ ఆదేశాన్ని మన్నించారు.

విప్‌ను ధిక్కరించిన సభ్యునిపై తీసుకోదగు చర్యను నిర్ణయించే నిబంధనలు లేకపోవడంపట్ల శ్రీమతి గాంధీ ఆందోళన వెలిబుచ్చారు.

బిర్లా వ్యవహారాలపై చర్చ సందర్భంగా పెక్కుమంది పార్టీ సభ్యులు కొన్ని ప్రతిపక్ష సవరణలకు అనుకూలంగా వోటు చెయ్యగోరారు. పెక్కుమంది సభ్యులు నోటిమాటగా అనుమతిని కోరారు. ఒక సభ్యుడు మాత్రం లిఖితపూర్వకంగా కోరారు.

లోగడ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగాను, కొన్ని సమయాలలో పార్టీ సలహాకు వ్యతిరేకంగాను సభ్యులు వోటుచేసిన సందర్భాలను పేరు పేర్కొన్నారు.

మురార్జీ ప్రకటన

ఉప ప్రధాని శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ వ్యక్తిగతంగా తన్ను దూషించినా యిబ్బంది లేదన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడం తీవ్రమైన విషయం అన్నారు. శ్రీ చంద్రశేఖర్ తన్ను, ప్రభుత్వాన్ని కూడా నిందించారన్నారు. బిర్లాలకు అనుకూలంగా తానుకొన్ని నిర్ణయాలు చేశాననీ బిర్లాలతో వ్యాపార సంబంధాలుగల ఒక సంస్థలో తాను డబ్బు డిపాజిట్టు చెయ్యడం అక్రమంగా చిత్రించాని శ్రీచంద్రశేఖర్ ఆరోపించారని ఉపప్రధాని అన్నారు.

దీనితో అసలు సంబంధంలేని బడ్జెట్‌ను కూడా ఆయన పైకి లాగారని ఉపప్రధాని అన్నారు. ఇది తన్ను వ్యక్తిగతంగా న్యూనత పరచడానికి శ్రీ చంద్రశేఖర్ దురుద్దేశంతో చేసిన పని అనీ, ఆయన అందరి విషయంలోను యిదే పద్ధతి ననుసరించడం పార్టీ ప్రతిష్ఠను మంటకలపడం తప్ప మరేమీ కాదని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ యిటీవల శ్రీ జగన్నాథరావును గురించి మాట్లాడుతూ కొన్ని విషయాలను బాహాటంగా తారుమారు చేసినపుడు తాను ప్రభుత్వం తగు చర్య తీసుకొన గలగడానికి వీలుగ అసలు సంగతులనుచెప్పవలసినదిగా సవాల్ చేస్తే, శ్రీ చంద్రశేఖర్ గొప్పగా ఆ సవాల్‌ను అంగీకరించినా, ఇంతవరకు ఆ వివరాలను అందజేయలేదని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రధాని వైపు చూసి "నేను నిజాయితీ పరుడను కానని ఆయన నిందిస్తున్నపుడు ఉపప్రధానిగా పనిచేయ్యడం మీకుగాని, ఎవరికీగాని, చివరకు నాకుగాని, గౌరవప్రదం కాదుగదా" అని శ్రీ దేశాయ్ అన్నారు.

... ఒక సభ్యుడు నేను "నిరంకుశంగా ప్రవర్తిస్తున్నా" నని నిందించినపుడు మీరు (ప్రధాని) ఏ చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

రాజ్యసభలో స్వయంగా వివరించగలననే సాకుతో శ్రీ చంద్రశేఖర్ అన్నిరకాల నిందారోపణలు చెయ్యడానికి శ్రీమతి యశోదారెడ్డి అభ్యంతరం చెప్పారు.

ఈ విమర్శల మరుగున ఏదో వుండాలనే అభిప్రాయం కలుగుతున్నదని శ్రీ సురేష్ దేశాయ్ అన్నారు.

'ప్రభుత్వ నిర్ణయాలే కల్లోలానికి కారణం'

అసెంబ్లీలో శ్రీ పి.వి.జి. రాజు ఆరోపణ

హైదరాబాద్, మార్చి 11 : ఆంధ్ర ఉద్యోగులందరినీ తెలంగాణానుంచి పంపించి వేయాలని ముఖ్యమంత్రి తొందరపాటుతో గైకొన్న నిర్ణయమూ, జనవరి 19న అఖిల పక్ష సమావేశం నిర్ణయం వలన కలిగిన తీవ్ర అసంతృప్తి, రాష్ట్రంలో చిక్కులకూ, కల్లోలాలకూ కారణమైనవని నేడు రాష్ట్ర శాసన సభలో శ్రీ పి. వి. జి. రాజు(కాంగ్రెస్)ఆరోపించారు.

బడ్జెట్‌పై(వోట్ ఆన్ అకౌంట్) రెండవ నాటి చర్చసందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ పి.వి.జి. రాజు, ముఖ్యమంత్రి ఇటువంటినిర్ణయం తీసుకోవాలనడం సరియైన మాట కాదని అన్నారు. ఆయన చర్య మూలంగా ఆందోళన, అల్లరులు జరుగడం సహజమని చెప్పారు.

సమైక్యత అవసరమని, దేశంలో ఏమూలనైనా స్వేచ్ఛగా పనిచేసుకునే హక్కు రాజ్యాంగము కల్పిస్తున్నదని, చెపుతూ శ్రీ పి. వి. జి. రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఎట్టి నిర్బంధాలు ఉండరాదని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన హామీలను కచ్చితంగా అమలు పరిచి తీరాలని, ఇది ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి తన బాధ్యత నుంచితప్పుకోడానికి వీలులేదని, రాష్ట్ర పరిపాలనను నిర్వహిస్తూ ఆయన ఒక క్రిమినల్ లాయరు ధోరణిలో వ్యవహరించరాదని శ్రీ రాజు అన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడే సమయం వచ్చిందా అని తాను విస్మయపడుతున్నానని శ్రీ కె. లక్ష్మీనరసింహారావు (కాంగ్రె) అన్నారు. గత రెండు నెలలుగా జరుగుతున్న సంఘటనలను ప్రభుత్వం చాలా తేలికగా తీసుకోడం చాలా విచారాన్ని కలిగిస్తున్నదని ఆయన చెప్పారు.

మూడు ప్రణాళికల వల్ల తగినంత అభివృద్ధి కనిపించక పోవడం పట్ల శ్రీ వెంకటరెడ్డి (కాంగ్రె) విచారాన్ని వ్యక్తం చేశారు. అనేక ప్రాంతాలలో మంచినీరు కొరవడినదని, పంచాయతీరాజ్ సంస్థలకు నిధులులేవని ఆయన విమర్శించారు.

మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టాలని శ్రీ వై. వెంకట్రావు కోరారు.

శ్రీ జంగారెడ్డి (జనసంఘ) దొంగసర్టిఫికెట్లను గురించి ప్రస్తావించారు. కాకతీయ వైద్య కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఉదారంగా గ్రాంట్లు మంజూరు చేయాలని శ్రీ డి. వెంకటేశం సూచించారు.

అభివృద్ధికి, ఇరిగేషన్‌కు ఉదారంగా గ్రాంట్లు ఇవ్వాలని శ్రీ గొట్టిపాటి సుబ్బరాయుడు సూచించారు.

అంతట సభ తిరిగి రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా పడింది.

వరంగల్, విశాఖ నీటి సరఫరా పథకాలు

వ్యవసాయ కార్యక్రమాలలో కార్మికుల శ్రమను తగ్గించడానికై రష్యన్ పద్ధతులను ప్రవేశ పెట్టవచ్చునని, లక్షలాది ఎకరాలలో విత్తనాలు చల్లే పనిని విమానాల ద్వారా నిర్వహించవచ్చునని ఆయన సూచించారు.

వరంగల్, విశాఖపట్నాల నీటి సరఫరా పథకాలను సత్వరం పూర్తి చేయాలనికోరారు.

త్రిభాషా సూత్రాన్ని శ్రీ రాజు ప్రశంసించారు. దీనివలన ప్రభుత్వానికి అఖిల భారత విద్యాసర్వీసులు ప్రవేశపెట్టడానికి వీలవుతుందనిఆయన అన్నారు. దేశమంతటికీ ఒకే విధమైన శాస్త్రీయ పరిభాష ఉండాలని అన్నారు. దేవనాగరి అంకెలు ప్రవేశపెట్టడాన్నిఆయన విమర్శించారు. రోమన్ అంకెలే దేశం అంతటా కొనసాగాలెనని చెప్పారు.

శ్రీ డి. సత్యనారాయణ (డి. ఎఫ్.) మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమాలలో తెలంగాణా మంత్రులు పాల్గొనడంలేదని విమర్శించారు. కాగా కొందరు ఆంధ్ర మంత్రులు రాయలసీమ సభలో పాల్గొన్నారని అన్నారు. రాయలసీమకు అన్యాయం జరిగితే తాము రాజీనామా చేస్తామని చెప్పే స్థితికి కూడా కొందరు ఆంధ్ర మంత్రులు వెళ్లారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారికి ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు చేసిన సూచనకు తాను సుముఖుడను కానని, ఎందుచేత నంటే, అక్కడ మిగులు ఏమీ లేకుండాపోయినదని ముఖ్యమంత్రి అయినవారు 'ముంపు'కి పోవలసి ఉంటుందని ఆయన వివరించారు.

ఎగువ ప్రాంతాలకు ఉదారంగా గ్రాంట్లు ఇవ్వాలని శ్రీ జి. విష్ణుమూర్తి (కాంగ్రె)కోరారు.

భీషణ పోరాటం

1వ పేజీ తరువాయి

ఇజ్రేల్, ఈజిప్టు పరస్పరం ఆరోపణలు చేసుకొంటూ భద్రతా మండలికి లేఖలు వ్రాశాయి. అయితే శనివారంనాడు ఈజిప్టు సేనలే ముందు కాల్పులు ప్రారంభించాయని సూయెజ్ కాలువ పొడుగునా ఉన్న 16 మిత్ర రాజ్య సమితి సైనిక పరిశీలక కేంద్రాలు తెలియజేసినవని పశ్చిమాసియాలో సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ ఆడ్‌బుల్ నిన్న రాత్రి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేశారు.

జెరూసలెంలో నిన్న ఇజ్రేల్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్బా ఈబన్ పశ్చిమాసియా ఉథాంట్ దూత గున్నార్ జారింగ్‌ను కలుసుకుని చర్చలు సాగించారు.

ఇజ్రేల్ అభ్యర్థనకు ఉథాంట్ తిరస్కృతి

ఇజ్రేలీ విమానాశ్రయాలపై ఇకముందు అరబ్ దేశాలు దాడిజరపకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఇజ్రేల్ సమితికి చేసిన అభ్యర్థనను ప్రధాన కార్యదర్శి ఉథాంట్ త్రోసిపుచ్చారని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉథాంట్ ఇజ్రేల్ విదేశాంగ మంత్రి అబ్బా ఈబన్‌కు లేఖవ్రాస్తూ, 1967, నవంబర్ 22 వ తేదీన భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అమలు జరపడానికి అరబ్, ఇజ్రేల్ పక్షాలు రెండూ అధికార పూర్వకంగా తమ అంగీకారాన్ని ప్రకటించినప్పుడే పశ్చిమాసియాలో సుస్థిరమైన శాంతి నెలకొనగలదని స్పష్టీకరించారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ

(1వ పేజీ తరువాయి)

నేరుగా ప్రయాణ సౌకర్యాలకై దేవస్థానం బస్సులు నడపదలచినట్లయితే దూరపు ప్రాంతాలకు పర్మిట్లు ఇచ్చేవిషయం ప్రభుత్వం పరిశీలించ గలదని ముఖ్యమంత్రి చెప్పారు.

మహబూబ్‌నగర్‌వద్ద ఒక ఉన్ని మిల్లును నెలకొల్పే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ బి. నిరంజనరావుకు తెలియజేశారు.

పోలీసు కాల్పులు

1966—67, 1967—68 లలో 45 సందర్భాలలో పోలీసు కాల్పులు జరిగినవని, కాల్పుల సంఘటనలపై 20 మేజిస్టీరియల్ విచారణలు జరిగినవని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీయుతులు బద్రీవిశాల్ పిట్టి, నాగిరెడ్డి, కె. గోవిందరావు, వావిలాల గోపాలకృష్ణయ్యలకు తెలియజేశారు. వ్యక్తులు మరణించిన కుటుంబాల సభ్యులకు నష్టపరిహారం చెల్లించామని, 1966—67, 1967—68 పోలీసు కాల్పులలో 45 మంది మరణించారని చెప్పారు.

భారత ప్రభుత్వం మంజూరు చేసిన గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరాసహకారసంఘాలు అయిదింటిలో ఒకటి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లావద్ద ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ జి. శివయ్య(కమ్యూనిస్టు) : చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకాలో నేను ఇటువంటి సహకార సంఘాన్ని ఏర్పాటు చేయదలచాను. దీనిని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

సభ్యుడు ఈవిషయంలో ఒక ప్రతిపాదన చేస్తే ప్రభుత్వం తప్పక పరిశీలించ గలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కాంగ్రెస్ మంత్రివర్గం

1వ పేజీ తరువాయి

88, జనసంఘం 62, ఎస్. ఎస్. పి. 9, పి. ఎస్. పి. 9, మితవాదకమ్యూనిస్టు 1, నామినేటెడ్ 1. ఇండిపెండెంట్లు 6.

గవర్నర్ అస్వస్థత

భోపాల్, మార్చి 11: మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేటి ఉదయం నుంచీ అస్వస్థతతో ఉన్నారు.

అందువల్ల గవర్నర్ తన అన్ని కార్యక్రమాలనూ, ఇంటర్వ్యూలనూ మూడు రోజుల వరకూ రద్దు చేసుకున్నారు.

రాజీనామా ఆమోదం

భోపాల్, మార్చి 11: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ నేటి ఉదయం గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డిని కలిసికొని రాజీనామా పత్రం సమర్పించారు. గవర్నర్ ఆయన రాజీనామాను ఆమోదించినట్లు తెలుస్తున్నది.

అధికార సంయుక్త విధాయక్‌దళ్ శ్రీ రాజా నరేష్‌చంద్రసింగ్‌ను ముఖ్యమంత్రి పదవికి నూతన నాయకునిగా యెన్నుకొన్నట్లు పేర్కొంటూ గవర్నర్‌కు రాజమాతవిడిగా మరొక లేఖ అందజేసినట్లు తెలుస్తున్నది.

శాసనసభ వాయిదా

ప్రస్తుతం బడ్జెట్ సమావేశం సాగిస్తున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం నేడు వాయిదా వేయబడినది.

హౌస్ సర్జన్ల స్టయిఫండ్ హెచ్చింపునకు మంత్రి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 11: ప్రస్తుతం సమ్మెచేస్తున్న హౌస్ సర్జన్‌ల స్టైఫండును హెచ్చించడానికి ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ నేడు నిరాకరించారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, మరి 11 మంది ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి సమాధాన మిస్తూ, రాష్ట్రంలో హౌస్ సర్జన్‌లకు మహారాష్ట్రలో వారికంటె ఎక్కువగా ఇస్తున్నట్లు చెప్పారు.

గత పదిరోజులుగా నెయ్యిమంది పైగా హౌస్ సర్జన్‌లు సమ్మె చేస్తున్నారని, వారు అసెంబ్లీకి రాగా పోలీసులు చేయి చేసుకున్నారని, కొందరు గాయపడ్డారని శ్రీమతి ఈశ్వరీబాయ్ అన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అసెంబ్లీ ఆవరణలో సాయుధ పోలీసు లుండడానికి కారణం ఏమిటన్నారు.

అధ్యక్ష స్థానంలోవున్న డిప్యూటీ స్పీకర్ తాను విషయాన్ని విచారించగల నన్నారు.

శ్రీయుతులు సి. వి. కె. రావు, యస్. రాఘవరెడ్డి, మహానంద, పి. సుబ్బయ్య, కె. బుచ్చిరాయుడు, రత్న సభాపతి కూడా ప్రసంగించారు.

వైద్యవిద్యార్థులపై లాఠీచార్జి

హైదరాబాద్, మార్చి 11: శాసనసభా భవనం సమీపంలో మెయిన్‌రోడ్డు పక్కనే నిరాహారదీక్ష జరుపుతున్న నలుగురు హౌస్ సర్జన్లను నేటి ఉదయం చూడడానికి వచ్చిన వైద్య విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు.

పోలీసులు లాఠీలు ప్రయోగించారని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. ఉపకార వేతనాలు పెంచాలని కోరుతూ హౌస్‌సర్జన్లు నిన్నటి నుండి రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. సోమవారంనాడు నిరాహారదీక్ష చేసిన వారి స్థానే నేడు మరొక కొత్త జట్టు నిరాహారదీక్ష ప్రారంభించింది.

ఈ విద్యార్థులను చూసే నిమిత్తం ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి, గాంధి ఆస్పత్రులకు చెందిన సుమారు 70 మంది విద్యార్థులు నేటి ఉదయం నిరాహారదీక్ష జరుగుతున్న ప్రాంతానికి వచ్చారు.

జంటనగరాలలో 144వ సెక్షన్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉండడం వల్ల విద్యార్థులను గుమిగూడ వద్దని పోలీసులు హెచ్చరించారు. అయితే విద్యార్థులు ఈ హెచ్చరికను లక్ష్యపెట్టక పోవడమేకాక దురుసుగా కూడా వ్యవహరించారని పోలీసు వర్గాల వారు అన్నారు. వెంటనే పోలీసులు వారిని వెనుకకు నెట్టివేశారు.

విద్యార్థులపై అనవసరంగా చేయిచేసుకున్నారనీ, చాలామంది గాయపడ్డారనీ, గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకువెళ్ళారని ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పారు.

ఈ సందర్భంలో నలుగుర్ని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

నిరాహారదీక్ష చేస్తున్న హౌస్‌సర్జన్లకు తమ సానుభూతి తెలియజేస్తూ వైద్య విద్యార్థులు లాంఛన ప్రాయంగా సమ్మె జరిపారు.

నగరంలో పలుచోట్ల నిరాహార దీక్షలు

హైదరాబాద్, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఇంజనీరింగు ఉద్యోగుల సంఘ జనరల్ సెక్రటరీ శ్రీ మహేంద్ర నిన్న ఉదయం 11 గంటలకు వ్యవసాయ డైరెక్టరు కార్యాలయం ముందు 'ఆమరణ నిరాహారదీక్ష' ప్రారంభించారు.

తమ కష్ట నిష్ఠూరాలను పురస్కరించుకుని యూనియన్ తయారుచేసిన కోరికల జాబితా పైకి అధికారుల దృష్టిని మళ్ళించడమే తన యీ నిరాహారదీక్ష లక్ష్యమని ఆయన తెలియచేశారు.

హౌస్ సర్జన్ల నిరాహార దీక్ష

డాక్టర్ జైపాల్ ఇజ్రేల్, కృష్ణారావు, చంద్రశేఖరరెడ్డి, వై. కృష్ణప్రసాద్ గార్లు నేటి ఉదయం నుండి ... నిరాహార దీక్షలు ప్రారంభించారు. 24 గంటలతరువాత మరొక నలుగురు హౌస్ సర్జన్లు నిరాహార దీక్ష ప్రారంభిస్తారు.

తెలంగాణా కష్ట నిష్ఠూరములపై ప్రజల దృష్టిని కేంద్రీకరింపజేయు నిమిత్తం శాసనసభా భవన సమీపంలో శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్య నిరాహారదీక్ష కొనసాగించు చున్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారం కాకుంటే కమ్యూనిస్టు ఉద్యమం

శాసనమండలి చర్చలో శ్రీ వై. వి. కృష్ణారావు హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: తెలంగాణా సమస్యను ప్రభుత్వం పరిష్కరించక పోతే, ఆ ప్రాంతం ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూడడానికి తన పార్టీ ఉద్యమం ప్రారంభించ గలదని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు రాష్ట్ర శాసన మండలిలో తెలిపారు. తెలంగాణాకు ప్రత్యేక మంత్రివర్గం, సెక్రటేరియట్ ఉండాలని, మిగులు నిధుల వినియోగించి తెలంగాణాను వారు అభివృద్ధి పరచాలని ఆయన అన్నారు. తెలంగాణాలో ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్‌తో ముఠా తత్వమే కారణమని ఆయన తెలుపుతూ, నల్గొండజిల్లాలోని మిరియాల గూడాలో ప్రజలలో భీతావహం సృష్టించినందుకుపోలీసులను సభ్యుడు నిందించాడు.

'సమైక్య ఆంధ్ర' కు అనుకూలంగా శ్రీ జి. నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతానికి వాగ్దానం చేసిన హక్కుల రక్షణను అమలు పరచడాని ముఖ్యమంత్రి శాయశక్తుల కృషి చేయాలని అన్నారు.

క్షామ పరిస్థితులను పరిశీలించే శాఖను రాష్ట్రంలో నెలకొల్పాలని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో లోటును ప్రభుత్వం ఎలా భర్తీ చేస్తుందని శ్రీ దావనయ్య(మార్క్సిస్టు) అడిగారు.

బ్లాక్ డెవలప్‌మెంటు శాఖను విమర్శిస్తూ ఈ శాఖ రాష్ట్రంలో అభివృద్ధికి తోడ్పడలేదన్నారు. బియ్యపు మిల్లుల నుండి బియ్యం బస్తాలవలె యూనివర్శిటీలనుండి గ్రాడ్యుయేట్లు వస్తున్నారని శ్రీ అక్కెం కోటయ్య (కాం) అన్నారు. ప్రతి ఏడాది యూనివర్శిటీ నుండి వచ్చే గ్రాడ్యుయేట్లకు ప్రభుత్వం తగు ఉద్యోగాలు సృష్టించాలని అన్నారు.

లెజిస్లేచర్ సమావేశం ముందే ఏర్పాటు చేసివుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఇంత క్షీణించేవికావేమో అని శ్రీ జె. ముత్యాల్ రెడ్డి(టీచర్లు) అన్నారు.

ఎంతో కాలం నుండి నిరీక్షిస్తున్న సమగ్ర విద్యా బిల్లును ప్రభుత్వం లెజిస్లేచర్‌లోఇంత వరకు ప్రవేశ పెట్ట లేదని, జూనియర్ కాలేజీల విషయమై ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టం చేయాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంతంలో మద్య నిషేధాన్ని రద్దు చేయాలని ఆయన అన్నారు. పంచాయతీ రాజ్‌ను కూడా రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయంపై సంపద పన్నువిధింపును వ్యతిరేకిస్తూ శ్రీ టి. వీరభద్రరావు(కాం) మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధికి ఇది తీవ్ర అఘాతం కాగలదన్నారు.

రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టడానికి రాష్ట్రం వెలుపల గల వ్యాపారులనుఆకర్షించడానికి స్వేచ్ఛా లైసెన్సింగ్ విధానాన్ని ప్రభుత్వము అనుసరించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని పంచాయతీ సమితులకుప్రత్యక్ష ఎన్నికలు జరపాలని శ్రీ జి. కృష్ణమూర్తి(కాం) కోరారు.

కేంద్రానికి ఋణపడి ఉండటమే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్నఆర్థిక దుస్థితికి కారణం అని శ్రీ గిరిధరరావు(ఇండి) అన్నారు. రాయలసీమ ప్రాంతంలో తీవ్ర క్షామ పరిస్థితి కలదని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీ పి. నరసింహారావు అన్నారు.

ఉభయ ప్రాంతాలు కలిసిన తర్వాతే రాజధానికి వచ్చిన ఆంధ్ర అధికారులు తెలంగాణా సిబ్బందికి చాలా అన్యాయాలు చేశారని శ్రీ హీరాలాల్ మోరియా(కాం) అన్నారు.

రాష్ట్రంలో క్షామ నివారణ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రధానమైన సమస్య అని శ్రీ వెంకటస్వామి రెడ్డి (సాకాం) అన్నారు. మండలి బుధవారం సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది.





మీ పంప్ సెట్‌కు కావలసినంత రక్షణ లభిస్తోందా ?

లేకపోతే మోటారు కాలిపోవచ్చును. తరువాత దానిని రీవైండ్ చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అంతే కాక, మీ పొలములో నీటి సరఫరా ఆగిపోతుంది. ఒక నమ్మకమైన స్టార్టర్ కొనుటయే మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ యిచ్చుటకు మంచి మార్గము. అందుకు ఒక ఎల్ అండ్ టి ఎల్‌కె స్టార్టర్ కొనండి. ఇది తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 రకములో మరియు స్టార్-డెల్టా రకములో లభిస్తుంది

ఓవర్‌లోడింగ్ జరిగినా, లేక కరెంట్ యొక్క వోల్టేజ్ తగ్గినా, యీ స్టార్టర్లు వెంటనే ట్రిప్ అయి కరెంటును ఆపి మోటారు కాలిపోకుండా రక్షణ యిస్తుందని మీరు నిశ్చయంగా నమ్మవచ్చును. కనుక, ఎల్ అండ్ టి ఎల్‌కె స్టార్టర్‌తో మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ ఇవ్వండి. తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 స్టార్టర్లు 7.5 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్‌కె 1 స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్ వి 1 స్టార్-డెల్టా స్టార్టర్లు 7.5 హెచ్. పి. వరకు గల మోటార్లకు సరిపోయేవి ఉన్నాయి.

L&T LK స్విచ్‌గియర్ డివిజన్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఒ. బాక్సు 278, బొంబాయి 1 • పి. ఒ. బాక్సు 619, కలకత్తా 1 • పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాసు 2 • పి. ఒ. బాక్సు 323, న్యూ ఢిల్లీ 1

అధికారం పొందిన స్టాకిస్టులు :

విజయవాడ : శేఖర్ అండ్ కావు. సికింద్రాబాద్ మరియు విశాఖపట్టణం: యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్.

అనంతపూర్ : శ్రీరామా మోటార్ అండ్ జనరల్ స్టోర్సు.

సంగ్రహ ప్రకటనలు

WANTED

ఇండియాకు టెక్నికల్ సేపుల్సు కావాలి. మెట్రిక్ చదివినవారికి ఉద్యోగంరావాలి, అంటే మావద్ద ట్రయినింగుపొందండి. స్టయిఫండు గలదు. వివరములకు వ్రాయండి.

ది సెంట్రల్ టెక్నికల్ ట్రయినింగ్ కాలేజి, 5 వ లైను, అరండల్ పేట, గుంటూరు—2.

అద్దెకు

నూజివీడు శ్రీనివాస్ పిక్చర్‌ప్యాలెస్ అద్దెకు ఇవ్వబడును.

ప్రొప్రయిటరు
పి. సీతారామమ్మ
వివరములకు వి. భాస్కరరావు,
నూజివీడు.

కావలెను

త్వరగా అమ్ముడుపోయే వినియోగదారుల ప్రొడక్టులకు ఆకర్షణ, చురుకుదనముగల సేల్సు—కం—ప్రొపగాండ బాలికలు కావలెను. మంచిజీతము, కమీషను ఇవ్వడమగును. విద్యార్హత లేకపోయినా పరవాలేదు.

KHAMAR BROS.,
Samarangam Chowk, Vijayawada-1.

బలిమెలా డాం ప్రాజెక్టులో లోడింగు అన్‌లోడింగుకలుపుకొని మూడు కిలోమీటర్ల లోపల రవాణాకు మట్టి సప్లయికి ట్రక్కులు కావలెను. ఆసక్తిగలవారు తమ రేట్లను దిగువ అడ్రెసుకు తెలపండి.

కే. రామచంద్రరావు,
మేనేజింగ్ పార్టనరు,
ఎస్. ఆర్. సి. కంపెని,
జానకీరాం వీధి, శ్రీనగర్,
విశాఖపట్నం — 4.

జ్యోతిషము

పరమాద్భుత జ్యోతిషము

ప్రపంచంలో ప్రతి మానవునకు ప్రతి రోజు కష్ట సుఖములకు సంబంధించిన విషయములలో ఏవియైనను తప్పక జరుగుచుండును. కావున వానిని తెలుసుకొని ప్రవర్తించుట ప్రతియొక్కరి విధి. మేము రాబోవు 360 రోజులకు రోజువారీగా శ్రీ హగ్రాణి మహిమచే విశదముగా మంత్ర శాంతులతో అదృష్టము వ్రాసి రు 5 లకే పంపుచున్నాము. వి. పి. ఖర్చులు ప్రత్యేకము. ఒక్కసారి పరీక్షించిన మా ప్రయాస గమనించగలరు. రు 1 తపాల బిళ్లలతో జననకాలము లేక పూర్తి పేరు, మీవారు వయసు తెలియపరచిన చాలును.

— శ్రీ వాగ్దాణి జ్యోతిషాలయం
నంద్యాల కర్నూలు జిల్లా

వేలం ప్రకటన

నరసాపురం శారదా థియేటర్

నరసాపురంటాకీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారితాలూకు, నరసాపురంలో నిర్మింపబడినట్టి శారదాథియేటర్ (సినిమా) దానికి సంబంధించిన స్థలము, మిషనరి, ఫర్నిచర్, యితరసామగ్రి పూ 28—3—1969 తేదిని పగలు 3 గంటలు లగాయతు బహిరంగ వేలము వేయబడును. ఇందుకుసంబంధించిన అన్నివివరములు, పాటషరతులు శారదాథియేటర్‌వద్ద మేనేజింగు డైరెక్టరుగారి నుండి పొందవచ్చును.

(Sd) Ch. REDDEPPA DHAVEJI,
మేనేజింగు డైరెక్టర్.

టెండరు నోటీసు

భట్ట్రిప్రోలు గ్రామ పంచాయతి
Roc No. 130/69-A3, dt. 4-3-69.

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, భట్ట్రిప్రోలు గ్రామ పంచాయతీకి ఈదిగువ తెల్పిన అంశములు సప్లయి చేయుటకు ది. 21—3—69 వ తేదీ సాయంత్రము 4—00 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివుఆఫీసరుగారిచేపంచాయతీఆఫీసులో సీలువేసిన టెండర్లు స్వీకరింపబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. 1968—69 వ సంవత్సరమునకు పబ్లికు హెల్త్ మీనియల్సుకు డ్రస్సు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన ధరావతు రు. 100.00
2. 1968—69 వ సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ మీనియల్సుకు చెప్పులు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన ధరావతు రు. 10.00
3. ఈపంచాయతీకి స్టీలు బీరువా సప్లయి చేయుట (5 ఖానాలు కంది)
   చెల్లించవలసిన ధరావత్తు రు. 25.00
4. 1969—70 వ సం. రమునకు తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన ధరావత్తు రు. 10.00
5. 1969—70 వ సం. రమునకు అగ్గి పెట్టెలు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన ధరావత్తు రు. 5.00
6. 1969—70 వ సంవత్సరమునకు— దున్న పోతులు సప్లయిచేయుట.
   చెల్లించవలసిన ధరావత్తు రు. 50.00

భట్ట్రిప్రోలు, (సం.) పి. జనార్దనరావు,
ది. 4—3—69. ఎగ్జిక్యూటివు ఆఫీసరు,

పుస్తకములు

ఎంబ్రాయిడరీ డిజైను బుక్కు 350 డిజైనులు—ఆధునికమైనపూటరన్ను పూలు, అందమైనదృశ్యములు, మోనోగ్రాములు ఎక్సెట్రా ఇన్‌స్ట్రక్షన్సుతో ధర రు.6 పోస్టేజిరు 1.25

ILFA BOOK DEPOT (12 D)
ALIGARH.

కలం స్నేహితులు

ఒకరినొకరు చూడకపోయినా సుదూర ప్రాంతంలోని విభిన్న వ్యక్తుల మధ్య ఆత్మీయత, ఏహహోంధ్రుల పరిచయం, సదభిభావముగల దేశ విదేశ స్త్రీ పురుషుల స్నేహం, పరస్పరం వ్యాపార, విద్య, వివాహ ఉద్యోగసహకార అవకాశాలు—కల్పించే ఈ సంస్థ సభ్యులవ్వండి. ప్రాస్పెక్టసుకు 15 పైసల స్టాంపులు పంపండి.

అభ్యుదయ కలం స్నేహితులసంఘం 16.9.3 అప్పర్‌రెల్లిస్ట్రీట్, విశాఖపట్నం—1

నోటీసు

ది గుంటూరు సిటీ కన్స్యూమర్సు కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సులిమిటెడ్, గుంటూరు నెం.బి 2113కు యొక్క కార్యకలాపములను 1964 ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివ్ సొసైటీల 7వ ఆక్టు 64 (1) సెక్షను క్రింద, ఆంధ్రప్రదేశ్ కో—ఆపరేటివు సొసైటీల రిజిష్ట్రారు వారు, వారి ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 15361/69 పెచ్.2 (69) ది. 11—2—1969తో, ముగింపుచేయుచూ, ఉత్తర్వులు జారీచేస్తూ, ఈ దిగువ సంతకము చేసిన వారిని 65 (1) సెక్షన్ క్రింద సదరు స్టోర్సు లిక్విడేటరుగా నియమించియున్నారు.

కాబట్టి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు పై ఆక్టు క్రింద జారీచేసిన రూల్సులో 51(బి)ని, అనుసరించి, పై స్టోర్సు నుండి ఎవ్వరికైనను బాకీలు రావలసియున్న యెడల, సదరు క్లెయిములను సరియైన వివరములతోనూ, ఋజువులతోనూ ఈ నోటీసు ప్రకటించిన తేదీ నుండి రెండునెలల లోగా, లిక్విడేటరునైన నాకు పంపవలసినదిగా కోరడమైనది.

ఎస్. కాలేషావలీ
కో—ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్/లిక్విడేటర్
ది గుంటూరు సిటీ కన్స్యూమర్స్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్
(లిక్విడేటెడ్)
3వ లైన్ బ్రాడీపేట, గుంటూరు.

టెండరు నోటీసు

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం విజయవాడ.

"స్టేషనరీ, ప్రింటింగ్ టెండర్‌నోటీసు".

ది 1969—1970 సం.లో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానమునకు సంబంధించిన అన్ని విధములైన స్టేషనరీ సామానులు, మరియు అచ్చుపనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 22—3—69 సాయంకాలము 3—00 గంటలకు చేరునట్లుగా స్వయముగాగాని పోస్టుద్వారా గాని పంపవచ్చును. అదే తేదీ సాయంత్రం 4—00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల ఎదుట సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తెరువబడును. టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. టెండరు ధరావత్తు రు 250 — ఆఫీసులో కట్టవలెను.

డి. నందగోపాలరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నంబూరు గ్రామ పంచాయతి

గుంటూరు తాలూకా నంబూరు గ్రామ పంచాయితీకి 1969—70 వ సం.కు కాబట్టిన ఈ దిగువ ఉదహరించబడిన పనులకు ది. 22—3—69వ తేదీ సాయంత్రము గం. 3—00 లకు పంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని ఈ దిగువ ఉదహరించబడిన టెండర్లు తీసికొనబడి అదేరోజుసాయంత్రం గం.3.30 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. మూడవ పరువ నెం.కు కొటేషను మాత్రమే కోరబడుచున్నది. ధరావతు చెల్లించని టెండర్లు తీసికొనబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో స్వయముగా తెలిసికొనవచ్చును.

1. 1969—70వ సం.కు పంచాయితీకి కావలసిన తెల్ల కిరసనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయి చేయుట.
   చెల్లించవలసినధరావతు రు 50 —
2. 1969—70వ సం.కు పంచాయితీ బండ్లకు మనిషిలో వహ దున్నపోతును సప్లయి చేయుట.
   చెల్లించవలసినధరావతు రు 50 —
3. గ్రామపంచాయితీలో ఇండ్ల నెంబర్లు వేయుటకుగాను నెంబరు ప్లేటులు సప్లయి చేయుటకు కొటేషన్లు.
   చెల్లించవలసినధరావతు రు 50 —
4. శాంతినగరములో గుజ్జుల కోటిరెడ్డిగారి ఇంటివద్ద బావికి పళ్లెము కట్టుటకు;
   చెల్లించవలసినధరావతు రు 35 —
5. కొండా గోపిరెడ్డిగారి చేనువద్ద నుండి రేగులగుంట వరకుమట్టిరోడ్డు వేయుట
   చెల్లించవలసినధరావతు రు250 —
6. శేకూరు మురుగు కాల్వనుండి రెండవ బ్రాంచి కాలువ వెంబడి పంచాయితీ లిమిట్సులో 12½ ఫర్లాంగులు మట్టి రోడ్డు వేయుటకు.
   చెల్లించవలసినధరావతు రు250 —
7. జొన్నల నాగిరెడ్డి గారి యింటి నుండి మందాళ సాంబిరెడ్డి గారి యింటివరకు గ్రావెలుతో రోడ్డు వేయుట.
   చెల్లించవలసినధరావతు రు 40 —

కె. రామిరెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తూర్పు పాకిస్తాన్‌కు ప్రాంతీయ స్వతంత్రప్రతిపత్తి

అయూబ్‌తో చర్చలలో ప్రతిపక్ష నాయకుల స్పష్టీకరణ

రావల్పిండి, మార్చి 11: ప్రతిపక్షాలు కోరుతున్న పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం ఏర్పాటు, ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తి, వయోజన వోటింగు ప్రాతిపదికపై సరాసరి ఎన్నికలు మున్నగు అంశాలపై సోమవారం నాడు రెండుగంటలసేపు రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చలు జరిగినవి.

తన పార్టీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ తన ప్రతినిధివర్గ సభ్యులతో చర్చల సరళిని సమీక్షించి మంత్రివరాన్ని సమావేశపరిచారు.

రౌండ్ టేబిలు సమావేశానికి ప్రత్యేకించి ఆహ్వానించబడిన ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ యిలాఅన్నారు: "మేము కోరుతున్న రాజ్యాంగ సంస్కరణలను అమలు జరిపిన తరువాత, పదవి విరమణం చేయవలసిందిగా అయూబ్‌ఖాన్‌ను కోరాలి. ఆపదవీకాలం పూర్తియైన తరువాత తిరిగి అధ్యక్ష పదవికి తాను పోటీ చేయదలచుకోలేదని గత నెలలో ఆయన ప్రకటించారు".

రౌండ్ టేబుల్ సమావేశ చర్చలు మంగళవారంకూడా కొనసాగుతవి. ఈ సమావేశానికి ఎయిర్‌మార్షల్ అస్గర్‌ఖాన్‌తోపాటు, తూర్పు పాకిస్తాన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం. ముర్షేద్‌కూడా హాజరైనారు. అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ సైనిక ఒప్పందాలు రద్దుచేయాలనీ, నూతన ఆర్థిక విధానాలను అమలుచేయాలనీ, విద్యాభ్యాస సౌకర్యాలను విస్తరింప చేయాలనీ, విద్యార్థులు కోరుచున్న కోరికలను ప్రస్తావించారు.

ఈకోరికలను విశదీకరించ వలసిందని శ్రీ అయూబ్‌ఖాన్ షేక్ ముజిబర్ రహ్మాన్‌ను కోరారు. శ్రీయుతులు అబ్దుల్ వాలిఖాన్, ఎయిర్‌మార్షల్ అస్గర్‌ఖాన్, మఫ్టీ మహమ్మద్ అహ్మద్‌గార్లు కూడా ప్రసంగించారు. పశ్చిమ పాకిస్తాన్‌ను విభజించడంపై ఖాన్ అబ్దుల్ వలీఖాన్ మాట్లాడారు.

ప్రజల ఆర్థికపరిస్థితి, దేశంలో శాంతిభద్రతలు

ప్రజాస్వామ్య కార్యాచరణ సంఘ కన్వీనరు నవాబ్జాదా నస్రుల్లాఖాన్ పాకిస్తాన్‌లో శాంతి భద్రతల పరిస్థితిని విద్యార్థి సమస్యలను, కార్మిక అశాంతిని, ప్రజల ఆర్థిక పరిస్థితిని గురించి సుదీర్ఘంగా ప్రస్తావించారని సమావేశానంతరము వెలువడిన సంయుక్త ప్రకటన తెలియచేయుచున్నది. పాకిస్తాన్‌లో రాజ్యాంగ సంస్కరణలను అమలుచేయాలని కోరుచున్నది. కూడా యీయయనే.

జనాభా ప్రాతిపదికపై శాసనసభ ప్రాతినిధ్యంఉండాలని, ఏకకేంద్ర ప్రతిపత్తిని రద్దుచేయాలని కోరుతూ షేక్ ముజిబర్ రహమాన్ కరెన్సీ, విదేశ వాణిజ్యం, విదేశీ సహాయం విదేశమారక ద్రవ్యఆర్జన, పన్నుల వగైరా విషయాలకుకూడా ప్రస్తావించారు.

రాజ్యాంగ సమస్యలపై తుది పరిష్కారాన్ని రూపొందించేముందు తూర్పు, పశ్చిమ పాకిస్తాన్లలోని పరిస్థితులను కూడా ఆకళించకోవలసి ఉంటుందని ఖాన్‌వలీఖాన్ కోరారు.

రాజ్యాంగ చట్టంలో ఇస్లాం మత మూల సిద్ధాంతాలను, సూత్రాలను చొప్పించాలని మహమ్మద్ సూచించారు.

కల్లోలపరిస్థితిపట్ల ఆందోళన

పాకిస్తాన్‌లో నేడు కానవచ్చుచున్న శాంతి భద్రతల పరిస్థితిపై సమావేశం ఏకగ్రీవంగా ఆందోళనను ప్రకటించింది. పాకిస్తాన్‌లో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడడానికి వలసిన సమస్త చర్యలను కైకొనవలసిందిగా వీరు ప్రభుత్వాన్ని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం కావాలన్నది. పాకిస్తాన్‌లో ఆర్థిక... ఏర్పడాలన్న దేశంలో శాంతి భద్రతల స్థిరమైన పునాదులపై నెలకొల్పడం ప్రథమ అవసరమని యీ సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

అరాచక చర్యలను ప్రోత్సహించువారు పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య సంస్థాపనకు ద్రోహం చేసినవారగుచున్నారని ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ ప్రత్యేక ప్రకటనలో పాకిస్తానీలను హెచ్చరించారు.

సమాజవ్యవస్థ పునర్నిర్మాణం

పాకిస్తాన్‌లో ప్రతి వ్యక్తి సుఖ సంతోషాలను కలిగించు విధంగా సాంఘిక, ఆర్థిక వ్యవస్థనుపునర్నిర్మించాలని సోమవారంపుద్యాహ్నం పెషావర్‌లో ప్రసంగిస్తు శ్రీ భుట్టో సూచించారు.

విద్యారంగంలో ఏర్పడిన అనిశ్చిత అరాచక పరిస్థితికి గల కారణాలను పేర్కొని, నివారణ చర్యలను కైకొను నిమిత్తం విద్యార్థి, ఉపాధ్యాయ, విశ్వవిద్యాలయ ప్రతినిధులతో ఒక రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అవసరమని ప్రసిద్ధ కవి ఫైజుఅహ్మద్ ఫైజు సూచించారు.

సమావేశ ప్రారంభంలో అయూబ్‌ఖాన్ హాజరులందరను వేదికపై ఎదురేగి కలుసుకుని పలకరించారు. నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భాషాని రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి నిరాకరించారు. విద్యార్థి, రైతు, అల్పసంఖ్యాక వర్గ ప్రతినిధులను సైతం ఈ సమావేశంలో పాల్గొననిస్తేగాని తాను పాల్గొనని ఆయన ప్రకటించారు. పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు జనరల్ మూసాసోమవారం రావల్పిండి చేరుకున్నారు.

తిరిగిచర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 11: దేశంలో అమలు జరపదగ్గ రాజకీయ రాజ్యాంగ సంస్కరణలను గురించి ప్రతిపక్ష నాయకులతో చర్చించే నిమిత్తం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ఏర్పాటు చేసిన రవుండ్‌టేబుల్ సమావేశాలలో మూడవది రావల్పిండిలో ప్రారంభమైందని పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం ప్రకటించింది.

కరాచీలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ సిబ్బంది సమ్మె

కరాచీ, మార్చి 11: పదివేలమంది కరాచీ రేవు కార్మికులు నేటి ఉదయం సమ్మె విరమించిన సమయంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ లైన్స్, సిబ్బంది నిన్న అర్ధరాత్రినుంచి హెచ్చు వేతనాలు కోరుతూ సమ్మె చేశారు.

పోర్టు ట్రస్టు అధికారులకు, పనివారికి మధ్య వేతనం, కరువు భత్యం సమస్యలపై ఒప్పందం కుదరడం ఫలితంగా నేటి ఉదయం ఆరు గంటల నుంచి సమ్మె విరమించబడింది.

సంగ్రహప్రకటనలు

అమ్మకము

విచిత్రమైన రేఖా చిత్రం

ఇద్దరు మహాత్ములు గల ఈ చిత్రం రు 2— మణిఆర్డరు ద్వారా పొందగలరు. సైజు10"×14"తపాలా ఖర్చులు ఉచితం.

డి. వెంకటరావు,
విశాఖపట్నం పోర్టు—బి.20.

కావలెను

ఆర్ట్ సిల్కు చీరలు, టెరిలిన్ షర్టు, పాంటు పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— మీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి వివరాలకు క్యాటలాగ్‌కు వ్రాయండి.

ARVIND AGENCIES (APV-44),
P.O Box 1468, Delhi-6.

ప్రకటన

మీ తీరిక వేళలలో రు. 1000 సంపాదించడానికి దివ్యమైన తరుణము. వెంటనే ఫ్రీ శాంపిల్సుకు వ్రాయండి.

Angoora Shawls P.B. No. 80
Ludhiana.

టెండరు నోటీసులు

శ్రీశైల దేవస్థానపత్రి(టూప్సు) పొర్మకు సంబంధించిన ప్రింటింగు 1) ... ×20., 2) 8.25×20., 3) 5.90×15. గలవాటిని రిపేరింగు, మరియురీబైండింగు చేయగల కంపెనీలవార్లు సదరు దేవస్థానము ఆఫీసుకు తమ చార్జీల వివరములు సీలువేసిన టెండర్లలో పంపగలరు. టెండరు కాలపరిమితి ది. 1—4—69 నుండిమూడు సంవత్సరములు. టెండర్లు చేరవలసిన ఆఖరు తేది 15—3—69.ది 17—3—69తేది సాయంత్రం 5 గం.లకు టెండర్లు తెరువబడును. డిపాజిట్టు రూ 500—లు.

వివరములు దేవస్థానంఆఫీసు నుండితెలుసుకొనగలరు. కారణము తెలుపకయే టెండర్లను నిరాకరించుటకు దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగార్కి అధికారము గలదు.

కార్యనిర్వహణాధికారి.
శ్రీశైల దేవస్థానము.
(వయా) మార్కాపురం. శ్రీశైలం.

వేలం నోటీసు

కర్నూలు జిల్లా, కోసిగి పంచాయితి

కర్నూలు జిల్లా, కోసిగి పంచాయితికి సంబంధించిన వారపు సంతమార్కెట్టు, బండ్లపెట్ట, మరియు కమేలాల వద్దులందు 1969—70 సం. నకు రుసుములు వసూలు చేసుకొను హక్కును ఈ క్రింద సంతకము చేసినవారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని 15—3—69 తేది సాయంకాలము 4గం.కు కోసిగి పంచాయితీ ఆఫీసు ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడును. దీనికి సంబంధించిన వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

కోసిగి, (సం) మహమ్మద్ దస్తగిరి,
4—3—69. కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, కోసిగి పంచాయితి

కర్నూలు జిల్లా, కోసిగి పంచాయితికి ఈ క్రింద పేర్కొనబడినవి 1969—70 సం. నకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 15—3—69 తేదీ మధ్యాహ్నం 2 గం. వరకు తీసుకొని అదేరోజు 3గం.లకు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయు కాలములలో తెలుసుకొనవచ్చును.

1. కసువు, మైలబండ్లకు రెండెద్దులు, రెండు దున్నపోతులు సప్లయి చేయుట.
   ధరావతు రు 200—
2. వీధిలాంతర్లకు కావలసిన కిరసనాయిల్ సప్లయి చేయుట.
   ధరావతు రు 200—

కోసిగి, (సం) మహమ్మద్ దస్తగిరి,
4—3—69 కార్యనిర్వహణాధికారి

ఒకేవేతనాల స్కేళ్లు వీలుకాదు

మురార్జీ స్పష్టీకరణ

ఆంధ్రప్రభ ప్రతినిధి

న్యూఢిల్లీ, మార్చి 11: దేశంఅంతటా ఒకేవిధమైన జీతాలప్రమాణం ఏర్పాటు చెయ్యడం చాలాకాలంవరకు సంభవంకాదని భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న లోకసభలో పేర్కొన్నారు.

పనికితగ్గ వేతనంయివ్వాలన్న సూత్రానికి సంబంధించి ఒకరు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ సూత్రం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు వర్తిస్తున్నదని అయితే వేర్వేరు రాష్ట్రాలలోను స్థానిక సంస్థలలోను వాటి ఆదాయంబట్టిపుల్ జీతాల ప్రమాణాలు భిన్నంగా ఉంటున్నవని శ్రీ దేశాయ్ అన్నారు.

పురుషులకు, స్త్రీలకు సమాన వేతనాల సమస్యపై కూడా శ్రీ దేశాయ్ యిదేవిధంగా సమాధానమిచ్చారు.

పుదుచ్చేరిలో మిశ్రమ మంత్రివర్గం

పుదుచ్చేరి, మార్చి 11 : మధ్యంతర ఎన్నికల ఫలితాలను బట్టి భారత యూనియన్‌లో పుదుచ్చేరి విలీనమైన తర్వాత తొలిసారిగా అక్కడ కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఈ విషయాన్ని ఇంతలో గట్టి నిర్ధారణగా చెప్పడానికి అవకాశం లేదు.

ఒక సమిష్టి కార్యక్రమం ప్రాతిపదికగా డి. ఎం. కె. తో కలిసి మిశ్రమ మంత్రివర్గంలో చేరే విషయంపై ఒకటి రెండు రోజులలో తమ పార్టీ ఒక నిర్ణయం గైకొనగలదని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి.సుబ్బయ్య అన్నారు.

పుదుచ్చేరి కాంగ్రెసు అగ్రనాయకుడు, రెండుసార్లు ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డి యనార్, డి. ఎం. కె. అభ్యర్థి చేతులలో అత్యల్ప మెజారిటీతో వోడిపోవడం కాంగ్రెసుకు పెద్ద దెబ్బ.

ఎవరికీ మెజారిటీరాని పరిస్థితి

పుదుచ్చేరి, మార్చి 11: పుదుచ్చేరి అసెంబ్లీకి జరిగినమధ్యంతర ఎన్నికలలో డి. ఎం. కె. పార్టీ ఏకైక పెద్ద పార్టీగా రూపొంది నప్పటికి ఏపార్టీ కూడా పూర్తి మెజారిటీని సంపాదించలేకపోయింది.

అసెంబ్లీస్థానాలు 30. నేటిరాత్రిఅన్ని స్థానాలకూ ఫలితాలు ప్రకటించారు. డి. ఎం. కె. 15 స్థానాలు, మితవాద కమ్యూనిస్టులు 3 స్థానాలు గెలుచుకున్నారు. ఈ రెండు పార్టీలు ఎన్నికల పొత్తు కుదుర్చుకుని పోటీ చేశాయి. కాంగ్రెస్ 20 స్థానాలకు పోటీచేసి 10 స్థానాలు మాత్రమే గెలుచుకున్నది. గత ఎన్నికలలో 22 స్థానాలు సంపాదించుకోగలిగింది.

ఇద్దరుఇండిపెండెంట్లుకూడా గెలుపొందారు.

కేరళలో మోప్లాస్తాన్ ఏర్పాటు ఆలోచన

దేశవిచ్ఛేదానికి దారితీయగలదని జనసంఘ్ నాయకుడు వాజపేయీ తీవ్ర హెచ్చరిక

మద్రాసు, మార్చి 11: భారతదేశంలో చిన్నచిన్న పాకిస్తాన్లను సృష్టించడానికి ముస్లిములు వేసిన బృహత్తర దేశ విచ్ఛేదక పథకంలోని అంతర్భాగమే కేరళలో 'మోప్లాస్తాన్' ఏర్పాటు ఆలోచన అని జనసంఘ నాయకుడు శ్రీ ఎ.బి. వాజపేయీ నేడు భారత జాతిని హెచ్చరించారు.

కొచ్చిన్ నుండి వచ్చిన జనసంఘ నాయకుడు విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తు యింకాయిలా అన్నారు:

"దేశంలో వివిధప్రాంతాలలో ముస్లిములు అధిక సంఖ్యలోగల భాగాలు క్రమేణ ప్రత్యేక రాష్ట్రములుగా రూపొందుతవి. ముస్లిములు అధిక సంఖ్యలో గల ప్రాంతాలలో కేరళలో మోప్లాస్తాన్, బెంగాలులో బంగిస్తాన్ హైదరాబాద్‌లో ఉస్మానిస్తాన్, నవాకిస్తాన్ సిద్దికిస్తాన్, మోవిస్తాన్ వంటి ప్రత్యేక ముస్లిమ్ జిల్లాలను స్థాపించడానికి మహమ్మదీయులు ప్రయత్నిస్తున్నారు. కేరళలో మోప్లాస్తాన్ ఏర్పాటు ప్రతిపాదనకు, పశ్చిమ బెంగాలు మరి రెండు ముస్లిం జిల్లాల ఏర్పాటు ఆలోచనకు చాల దగ్గర సంబంధమున్నది.

1940లో రహ్మత్‌అలి ప్రకటించిన ఒక పుస్తకంలో పాకిస్తాన్ ఏర్పడడంతో ముస్లిం సామ్రాజ్యానికి అంకురార్పణ జరిగిందని వ్రాశాడు. ఈ దోరణి దేశమునంతను చిన్నభిన్నం చేయువరకు ఆగదు. సెక్యులరిజమని, జాతీయ సమైక్యత అని రాత్రింబవళ్లు నిద్రాహారములు లేకుండ కాకిగోలగా అరుస్తున్న రాజకీయ పార్టీలే ఈ విచ్ఛేదకర దోరణులను ప్రోత్సహించడం, బలపరచడం మరి విపరీతం. 'ఒకదేశం, ఒక జాతి' అను భావాన్ని దృఢపర్చిం చేస్తే తప్ప, మనం ఈ వేర్పాటు దోరణులను నిర్మూలించజాలము.

కేరళలో 'మలాపురం' జిల్లా ఏర్పాటును ప్రతిఘటిస్తు సత్యాగ్రహం నడపు నిమిత్తం జనసంఘపార్టీ స్వచ్ఛంద సేవకులను సమీకరిస్తున్నదని కూడ శ్రీ వాజపేయీ వెల్లడించారు.

రొయ్యూరులో స్త్రీ హత్య

గన్నవరం, మార్చి 11: కృష్ణాజిల్లా కంకిపాడు దగ్గరలోగల రొయ్యూరు గ్రామం వెలుపలగల చెరకుతోటలో మార్చి 9 వ తేదీ ఉదయం 25 సంవత్సరాలస్త్రీ హత్యగావించబడింది. విజయవాడరూరల్ డిఎస్‌పి. శ్రీ ఎ. పి. రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో విజయవాడ తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వి. కృష్ణారావు, కంకిపాడు ఎస్. ఐ. శ్రీ కె. వీరన్నసహాయంతో కేసుదర్యాప్తు చేస్తున్నారు.

ధర్మవీరపై అభిశంసనకు లోక్‌సభ తిరస్కృతి

ప్రతిపక్షాల తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, మార్చి 11: రాష్ట్ర మంత్రివర్గం అసెంబ్లీలో యివ్వడానికి తయారుచేసిన ప్రసంగంలోని కొంతభాగాన్ని చదవకుండా దాటివేసినందుకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరను అభిశంసించాలని సూచించే ప్రతిపక్షం తీర్మానాన్ని నాలుగున్నర గంటలపాటు తీవ్రచర్చకుపిదప లోకసభ నిన్న మూజువాణి వోటుద్వారా తిరస్కరించింది.

గవర్నర్‌చర్య 'రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధ' మని నిరూపించడానికే ఈ తీర్మానం ఉద్దేశించ బడింది.

ఈ విషయాన్నే పూర్తిగా 'మరచిపోవలసినదని,' యిదివరకుగాని, ప్రభుత్వానికిగాని రాష్ట్ర అసెంబ్లీకిగాని, రాష్ట్ర ప్రభుత్వానికిగాని గౌరవప్రదమైనది కానేరదని హోం మంత్రి శ్రీ చవాన్ విజ్ఞాపనచేశారు.

పశ్చిమ బెంగాల్ కొత్త యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి లోగడ కలిగిన "పరాజయాల"ను మనస్సులో పెట్టుకొని, రాష్ట్ర నాయకుని పరాభవించడానికిపూనుకొనక, 'విజేత' వలె వ్యవహరించవలసిందని కూడా హోం మంత్రి కోరారు.

చర్చను ప్రారంభించిన పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ పశ్చిమ బెంగాల్ గవర్నర్ చర్యనునిరసించారు. శ్రీ ధర్మవీర చర్య గవర్నర్ అంటేనే ప్రజలలో నిరసన భావం కలిగించిందన్నారు.

శ్రీ ఎస్. దండేకర్ కాంగ్రెస్ సభ్యులలో పాటు శ్రీ ధర్మవీరచర్యను సమర్థిస్తూ, తాను పదవినుంచి విరమించుకొనడానికి అవకాశమీయవలసిందన్న గవర్నర్ కోరికను మన్నించనందుకు కేంద్రప్రభుత్వాన్ని విమర్శించారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిణామాలకు ఇరువర్గాలకమ్యూనిస్టులు సంయుక్త సోషలిస్టులు సహా ప్రతిపక్షాలన్నీ గవర్నర్‌చర్యను తీవ్రంగా నిరసించారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) శ్రీపి. రామమూర్తి (మార్క్సిస్టు కమ్యూనిస్టు) లు కూడా గవర్నర్‌ను విమర్శించగా అపార్థక్యవలాని 'ఆ రాష్ట్రంలో ఏర్పడివున్న అసాధారణ పరిస్థితి దృష్ట్యా గవర్నర్‌ను నిరసించే అధికారం తమకులేదన్నారు.

మాజీ న్యాయమంత్రి శ్రీ ఏ. కె. సేన్, కేంద్రన్యాయమంత్రి శ్రీపి. గోవిందమీనన్ గవర్నర్‌చర్య రాజ్యాంగవిరుద్ధంకాదన్నారు.

ఆయన వదిలివేసినభాగం రాష్ట్రంహైకోర్టు తీర్పుకు పరోక్షంగా సంబంధించినదని శ్రీ సేన్ అన్నారు.

శ్రీ వల్లూరు కేశవరావు కంకిపాడు సమితి అధ్యక్షునిగా ఎన్నిక

విజయవాడ, మార్చి 11: కంకిపాడు పంచాయతీసమితి అధ్యక్షుడుగా శ్రీ వల్లూరి కేశవరావు నిన్నసాయంత్రం జరిగిన ఎన్నికలో గెలుపొందారు. ఆయనతో పోటీచేసిన శ్రీ పిడికిటి మాధవరావుకు 24 వోట్లురాగా, శ్రీ కేశవరావుకు 26 వోట్లువచ్చాయి. అంతకు ముందు శ్రీకేశవరావు ప్రమాణస్వీకారం చేసుకున్నారు.

ఈ ఎన్నికను సబ్‌కలెక్టరు శ్రీ టి. నాగరత్నం నిర్వహించారు. శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావుమృతివల్ల ఈ ఎన్నిక అవసరం అయింది. శ్రీ కేశవరావు శ్రీ పూర్ణచంద్రరావు అగ్రసోదరుడు.

వావిలాల విమర్శపై సి. వి. కె. రావువివరణ

హైదరాబాద్, మార్చి 11: జనవరి 19న జరిగిన అఖిలపక్ష సమావేశంలో సోదాలు కాపీలు ఇచ్చి సభ్యులచేత సంతకాలు పెట్టించారని శ్రీ సి. వి. కె. రావు ఒక బహిరంగ సభలో అన్నట్లు తెలియవచ్చినట్లు మార్చి 8 వ శ్రీ అప్పుడు తీర్మానంపై చర్చ సందర్భంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చెప్పారు.

ఈ పత్రంపై పంద్రాలలో సహా 45 మంది శాసనసభ్యులు సంతకం చేయడం జరిగింది.)

దీనిపై శ్రీ సి. వి. కె. రావు 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో తన వైఖరిని విస్పష్టం చేస్తూ "ఈ ఆరోపణను నేను పూర్తిగా నిరాకరిస్తున్నాను. కొన్ని పత్రికలలో ప్రకటించినట్టు నేను పత్రంపై సంతకం పెట్టనే లేదు" అని తెలియజేశారు.

ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం వాయిదా

హైదరాబాద్, మార్చి 11: ప్రతి ఏట ఉగాదినాడు ఆంధ్రప్రభుత్వం జరుపుతున్న ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం ఈ ఏడది వాయిదా పడింది. నవంబర్ 1 వ తేదీన జరుగుతుందని అధికారపూర్వకంగా ప్రకటించారు.

రోజా

సువాసన
అగరుబత్తి — పొగాకు
తయారుచేసినవారు: ఎన్. వి. కె. వి. అండ్ సన్స్, దిండిగల్. (తమిళ్‌నాడు).

పంచాయతీ సమితి కార్యాలయము, ముమ్మిడివరం

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించినఫారములో చూపబడిన పనులకు సీలువేయబడిన టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండిగాని, ఏపంచాయితీ ఏరియాలో జరుగునో ఆ పంచాయితీ సర్పంచువద్దనుంచిగాని, ముమ్మిడివరం పంచాయితీసమితి కార్యాలయములో ది14—3—69 ఉదయము, గం. 11—00 నుండి సాయంత్రము గం3—30 వరకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని వారి ప్రతినిధిచేగాని తీసుకొనబడును. మరియు అదేరోజు సాయంత్రము గం4—00లకు సదరు సీలువేయబడిన టెండర్లు, టెండర్లలో పాల్గొనబడిన కంట్రాక్టర్ల ఎదుటగాని, వారి ప్రతినిధుల యెదుటగాని, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచేగాని, వారి ప్రతినిధిచేగాని తెరువబడును.

టెండరు షెడ్యూల్సు ది. 12—3—69తేదీ నుండి ఆఫీసు సమయములో వారి దరఖాస్తుపై యీ కార్యాలయమునందు అమ్మబడును. సదరు అప్లికేషనుతోపాటు యీ దిగువ ఫారములో చూపబడిన మొత్తము సమితి ఆఫీసులో చెల్లించి రశీదుపొంది సదరుదరఖాస్తునకు జతపరచవలయును.

సదరు టెండరులో పీగిపోయినవారికి షెడ్యూలు ఖరీదు, సేల్సుటాక్సు ఎట్టి పరిస్థితిలోను వాపసు చేయబడదు.

వ. నెం.	పనియొక్క వివరము.	ఎస్టిమేటు విలువ. రు.	టెండరు షెడ్యూలు ఖరీదు. రు.	సేల్సు టాక్సు. రు. పై.	టెండరు డిపాజిట్టు రు.
1.	పల్లంకుర్రు ఓవారు బట్టుచెరువు సాంఘిక పాఠశాలా భవనమునకు మరమత్తులు.	4500—	5—	0—15	225—
2.	జనేపవరం సాంఘిక సంక్షేమ పాఠశాలా భవనమునకు మరమత్తులు.	4000—	5—	0—15	200—
3.	పల్లంకుర్రు సమితి ప్రాథమిక పాఠశాల భవనమునకు మరమత్తులు.	2000—	5—	0—15	100—
4.	ఎ. వై. రోడ్డునుండి కొమానపల్లి పోవు రోడ్డునకు రిపేరు.	4500—	5—	0—15	225—
5.	ఎ. వై. రోడ్డునుండి తాళ్లేలంక పోవు రోడ్డునకు రిపేరులు.	5000—	5—	0—15	250—
6.	కందికుప్ప విలేజిరోడ్డునకు రిపేరు.	5000—	5—	0—15	250—

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు.

లోక్‌సత్తా చదవండి
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

సూపరింటెండింగ్ యింజనీర్ ఆఫీసు, పంచాయత్‌రాజ్, కడప.

దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో రిజిస్టర్డుకంట్రాక్టర్లనుంచి సూపరింటెండింగ్ యింజనీర్ పి. ఆర్. కడపవారిచే ఆయన ఆఫీసువద్ద 18—3—69 సా. 4—00 గం.వరకు తీసుకొని అదేరోజు సా. 4—15 గం.కు హాజరైన టెండరుదారుల లేదా వారి ఏజంట్ల సమక్షమున సూపరింటెండింగ్ యింజనీర్, పి. ఆర్. కడపవారిచే గాని ఆయన ప్రతినిధిచేగాని తెరవబడుగును. టెండరు డాక్యుమెంట్లు ఆఫీసు వేళలలో 11.3.69 నుంచి 15—3—69 వరకు ఎగ్జిక్యూటివు యింజనీర్ జిల్లాపరిషత్ కర్నూలువారిచేఆయన ఆఫీసువద్ద జారీచేయడమగును. ఇందుకుగాను సదరు పనికితెలిపిన టెండరు షెడ్యూలు ఖరీదును అమ్మకంపన్నుతో చెల్లించిన ట్రెజరీ రశీదును జతపరిచి లిఖితపూర్వకమైనదరఖాస్తు పెట్టుకొనవలెను. ఈ సొమ్ము ఏపరిస్థితులలోను వాపసు చేయరు. సొమ్ము "కర్నూలు జిల్లా పరిషత్ ఫండ్సు" జమకు చెల్లించవలెను.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించినతేదీ అసాధారణ శలవురోజైనయెడల, టెండరు మరునాడు ఇదివరకే నిర్ణయించిన వేళకు తీసుకొని పైననిర్దేశించినప్రకారం తెరవడమగును.

ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు కడప పంచాయత్ రాజ్ సూపరింటెండింగు యింజనీరుకు హక్కు కలదు.

అన్ని రేట్లు మాటలలోను అంకెలలోను రూపాయలు, పైసలలో తెలుపవలెను.

ఇన్‌కంటాక్సు లేదా సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పకుండ టెండరుతో జతపరిచి పంపవలెను.

ధరావతు సొమ్ము డిపాజిట్టు ఆయా పనికి తెలిపిన ప్రకారం కర్నూలుజిల్లాపరిషత్ ఫండ్సు జమకు ట్రెజరీలో చెల్లించి చలానాగాని లేదా నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టు ఎగ్జిక్యూటివు యింజనీర్ జిల్లాపరిషత్ కర్నూలు పేర ఎండార్సుచేసిగాని పంపవలెను. ధరావతు సొమ్ము డిపాజిట్టు క్రింద ఏవి చలాను ఒక్కొక్క పనికి జతపరచవలెను. చెక్కులు బ్యాంకు డ్రాఫ్టులు, నగదు ఎట్టిపరిస్థితులలోను అంగీకరించరు.

వ. సం.	పనిపేరు.	పని సుమారు ఖరీదు	టెండరు డాక్యుమెంట్ల ఒక్కొక్క సెట్టు ఖరీదు	ధరావతు సొమ్ము	పూర్తిచేయ వలసిన కాలము	కంట్రాక్టు స్వభావము,
1.	చింతకుంటలో ఎస్. ఎస్. టాంకు—కం—సెడిమెంటేషన్ టాంకు నిర్మాణం.	4.10 లక్షలు.	20—40	10,250	9 నెలలు	ఎస్.ఎస్.
2.	హెడ్‌వర్క్సు, సిఫిల్ వర్క్సు, ఫిల్టర్ బెడ్సు వగైరా నిర్మాణం.	1.63 లక్షలు.	20—40	4,075	9 నెలలు	ఎస్.ఎస్.
3.	(ఏ) పోర్సు మెయిన్ 1.77లక్షలు (బి) డిస్ట్రిబ్యూషన్ మెయిన్సు 1.88/3.65 లక్షలకు స్పెషల్సు, వాల్వులు, వగైరా కంప్లీటుగాసహా (పెజర్‌పైపులు 3" మరియు 8" (డయా) (ఆర్. సి. సి., ఏ. సి. సి. లేదా పి. వి సి.) వివిధ సైజులలో సప్లయిచేసి, పరిచి, జాయింటుచేసి, పరీక్షించుట.	3.65 లక్షలు.	33—66	18,998	9 నెలలు.	? 2

(సం) వి. వి. ఆర్ శంకర్,
సూపరింటెండింగు యింజనీర్, పి. ఆర్. కడప.

సైకిళ్ల దొంగతనాలకు 2 ఏండ్ల కఠినశిక్ష

విజయవాడలో మేజిస్ట్రేటు తీర్పు

విజయవాడ, మార్చి 11: రు. 20వేల ఖరీదుగల 90 సైకిళ్లను దొంగిలించారనే నేరారోపణను విచారించి ఐదుగురు వ్యక్తులకు స్థానిక సెకండ్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎం. బుచ్చిరాజు, ఒక్కొక్కరికి రెండు సంవత్సరాలపాటు కఠిన శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ బందా వెంకటప్పయ్య ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

కేసు వివరాలు

గతనెల 28 వ కేదారేశ్వర పేటలో ఒక ఇంటిపై దాడిచేసి స్థానిక సి. సి. ఎస్. శ్రీ పి. సత్యనారాయణ సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు వి. వి. రంగారావు, పి. అప్పలరాజు, పి. వి. రఘునాథరావు, వి. ప్రతాప్, వి. ఆదినారాయణగార్లు ఈముఠాను పట్టుకున్నారు. ఈముఠాలో చెల్లగురువుల వెంకటేశ్వరరావు, ఎ. బెర్నార్డ్, పానుగుమాటి వెంకటేశ్వర్లు, జీతం వెంకటరమణ, సువర్ణగంటి వెంకటేశ్వర్లు వున్నారు.

పట్టణ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి ఈదాడికి ఆధ్వర్యం వహించారు.

వివాహం

విజయవాడ, మార్చి 11: శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కుమారు చిరంజీవి పావన శాస్త్రికి శ్రీ పసుమర్తి వెంకట్రామ శాస్త్రి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రాజేశ్వరికి ఈనెల 7 వ తేదీన గుంటూరులో వివాహం జరిగింది. ఈసందర్భంలో జరిగిన కవి సమ్మేళనంలో ప్రముఖకవులు పలువురు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

మీ కుటుంబానికి కావలసిన బలవర్ధినిని ఇవ్వండి వారికి

సింకారా

ఇవ్వండి

అత్యావశ్యకమైన విటమినులు, శక్తి నిచ్చే ఖనిజాలు మరియు మొక్కల పోషకాల సమతుల టానిక్. ఇవన్నీ కలిపి మీకు ప్రియమైనవారు ప్రతిదినము ఉపయోగించిన శక్తిని తిరిగి సమకూరుస్తాయి. శరీర వర్ధనిని క్రమంలో నుంచుతాయి, ఆహారాన్ని జీర్ణింపచేస్తాయి. పిల్లలు ఆరోగ్యవంతమైన మనుష్యులుగా పెరగటానికి తోడ్పడుతాయి.

Hamdard

హమ్‌దర్ద్ వారి విశిష్ట తయారు



విజయవాడలో డెల్టా కలెక్టర్ల సమావేశం

పౌర సరఫరా విషయాలపై చర్చలు

విజయవాడ, మార్చి 11: డెల్టా జిల్లాల కలెక్టర్ల సమావేశం నేటి ఉదయం యిక్కడ కెనాల్ గెస్టుహౌసులో పౌరసరఫరా శాఖ కమిషనర్ శ్రీ కె. గురుస్వామి అధ్యక్షతన జరిగింది. రెండవ పంట ధాన్యం ప్రొక్యూరుమెంటు ఇతర పౌర సరఫరా విషయాలను గూర్చి వీరు చర్చించారు.

ఈ సమావేశానికి పౌరసరఫరా శాఖ డిప్యూటి కమిషనర్ శ్రీ ఎం.ఎ. హాటిం, ఫుడ్‌కార్పొరేషన్ రీజియనల్ మేనేజరు బ్రిగేడియర్ సంయూద్, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి, పశ్చిమ గోదావరి కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, గుంటూరు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం, తూర్పుగోదావరి కలెక్టరు శ్రీ పి.ఎస్. కృష్ణన్, నెల్లూరు కలెక్టర్ శ్రీ శంకరన్ ప్రభృతులు హాజరైనారు. గుంటూరు జిల్లా మిల్లర్ల తరపున శాసనసభ్యుడు శ్రీ కె. దోశయ్య ప్రభృతులు శ్రీ గురుస్వామిని కలుసుకుని మిల్లుల లెవీ క్రింద 30 వేల టన్నులు ఇచ్చామనీ ఇంకా ఎక్కువ అడిగితే ఇవ్వలేమనీ చెప్పారు. ఇప్పటికే లాభాలు లేక జిల్లాలో 60 మిల్లులు మూతపడ్డాయనీ మరొక 20 మిల్లులు మూతపడే ప్రమాదం వున్నదనీ రాయబారవర్గం వారు చెప్పారు. మిల్లులకు నష్టం జరగకుండా చూస్తామని శ్రీ గురుస్వామి రాయబార వర్గానికి హామీ ఇచ్చారు. శనగలు కొనుగోలుకు నూకల విడుదలకు గల నిబంధనను తొలగించవలని కూడా మిల్లర్లు కోరారు.

బ్రిగేడియర్ సంయూద్ ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో గోధుమలు పుష్కలంగా వున్నాయని అన్నారు.

గోల్డామీర్‌కు ఆహ్వానం

జెరూసలెం, మార్చి 11: ఇజ్రేల్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేసే బాధ్యత అప్పగించే నిమిత్తం తాను శ్రీమతి గోల్డామీర్‌ను పిలిపిస్తున్నట్లు ఇజ్రేల్ అధ్యక్షుడు జల్మన్ షజార్ నిన్నరాత్రి ప్రకటించారు.

హైదరాబాద్‌లో క్రిస్టియన్ పాఠశాలల మూసివేత

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: జంటనగరాల ప్రాంతంలో క్రిస్టియన్ మిషన్లు నడుపుతున్న మొత్తం 9 హయ్యర్ సెకండరీ ఎలిమెంటరీ పాఠశాల లన్నింటినీ నేడు మూసివేశారు.

కొన్ని పాఠశాలల్లో గత కొద్దిరోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నప్పటికీ నేటి ఉదయం వరకు బయటివారి జోక్యం లేదు.

విద్యార్థులు బయటి వారి ప్రోద్బలంతో పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులను తరగతులకు హాజరు కాకుండా చేస్తున్నారనీ, పాఠశాల భవనంలో ప్రవేశిస్తున్నారనీ, ఈ పాఠశాలల ప్రధానాధ్యాపకులు తెలియజేశారు. ఈ కారణంవల్ల పాఠశాలలను మూసివేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఒక ప్రధానాధ్యాపకులు అన్నారు.

పాఠశాల ఆవరణంలోనే హాస్టళ్లు ఉండటంవల్ల పరిస్థితి మరి కొంచెం కష్టమవుతున్నదని మరొకరు అన్నారు.

మార్చినెల మధ్యనుండి ప్రారంభం కావలసిన పరీక్షలు వాయిదా పడ్డాయని ఎవరో విద్యార్థులకు చెప్పారనీ, అయితే అది నిజం కాదని మరొక పాఠశాల ప్రధాన అధ్యాపకులు అన్నారు.

వీరిలో కొంతమంది విద్యా శాఖ డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డిని కలుసుకున్నారు.

వారు పోలీసు రక్షణ కోరినట్లు తెలుస్తున్నది.

సంస్థల అధికారులు కోరితేతప్ప, విద్యాసంస్థలలో ప్రవేశించడానికి పోలీసులు నిరాకరిస్తున్నట్లు విచారించగా తెలియవచ్చింది.

ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలోని కళాశాలలలో నేడుకూడా విద్యార్థుల సమ్మె కొనసాగింది. నగరంలోని ఇతర కళాశాలలలో బహుస్వల్పసంఖ్యలో విద్యార్థులు హాజరైనారు.

నిరాహారదీక్ష సాగిస్తున్న హౌస్‌సర్జన్లపట్ల సానుభూతి సూచకంగా గాంధి వైద్యకళాశాల, ఉస్మానియా వైద్యకళాశాలల విద్యార్థులు నేడు ఒకరోజు లాంఛన ప్రాయంగా సమ్మెచేశారు.

నగరంలోని హైస్కూళ్ళలో కూడా విద్యార్థులు బహుస్వల్పసంఖ్యలో హాజరైనారు.

ఉదయం తరగతులకు విద్యార్థులు వచ్చారు కాని తరవాత ఇళ్ళకు వెళ్ళిపోయారు.

బస్సులపై రాళ్ళు

ఒకటి యూనివర్సిటీరోడ్డుపైన, ఒకటి నారాయణగూడాలోను — రెండు బస్సులపై విద్యార్థి ప్రదర్శకులు రాళ్ళురువ్వి అద్దాలు పగులగొట్టారు.

తిమ్మారెడ్డిపై అసెంబ్లీలో తీర్మాన ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 11: ప్రత్యేక తెలంగాణా కోరే వారు దేశద్రోహులని గత నెల 28వ తేదీన కర్నూలులో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రసంగించినట్లు పత్రికలలో ప్రచురితమైన వార్తపై నేడు శాసనసభలో శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ తిమ్మారెడ్డి తాను ఆవిధంగా మాట్లాడలేదనీ, తాను ఏవిధంగా మాట్లాడింది పత్రికలకు సవరణ పంపామనీ తెలిపారు.

శ్రీమతి ఈశ్వరీబాయి మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఆ విధంగా మాట్లాడటం ఇది మొదటిసారి కాదనీ, అన్ని పత్రికలలో ఆ వార్త ప్రచురితమైనదనీ, ఒక బాధ్యత కల వ్యక్తి అట్లా మాట్లాడలేదనీ సవరణ ఇచ్చినంత మాత్రాన ఎవరూ విశ్వసించరని అన్నారు.

స్పీకర్ దీనిపై, ఆరుగురు ఒకటిన్నర గంటలు చేసిన ప్రసంగాన్ని పత్రికలు ఆరు వాక్యాలలో ప్రచురించాయనీ, ఆ వార్తలో ప్రసంగ వివరాలన్నీ లేవనీ అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి 'మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరినప్పుడు ఆంధ్రులు దేశభక్తులుగానూ, తెలంగాణా వారు కోరితే దేశద్రోహులుగానా' అని అడిగారు.

పోలవరం ప్రాజెక్టు దర్యాప్తుకు ముఖ్యమంత్రి హామీ

ప్రాజెక్టు ప్రయోజనాలపై శ్రీ బ్రహ్మానందరెడ్డికి ప్రతినిధి వర్గం వివరణ

యలమంచిలి, మార్చి 11: పోలవరం ప్రాజెక్టు ఆధ్వర్యాన శ్రీ గద్దెం సన్యాసిరావు డాక్టర్ బి. వి. పరమేశ్వరరావు, (అధ్యక్ష, కార్యదర్శులు) విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల శాసనసభ్యులు, హైదరాబాదులో మార్చి 5 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని, విశాఖ, ఉభయ గోదావరి జిల్లాల మెట్ట ప్రాంతాల అభివృద్ధికై గోదావరి జలాలను మళ్లిస్తూ, పోలవరం వద్ద ప్రాజెక్టును నిర్మించవలసిందనీ, ఈ సందర్భంలో వెంటనే సవివరంగా దర్యాప్తు జరుపాలని గట్టిగా కోరారు.

ప్రభుత్వం ఈ సందర్భంలో ఈ ప్రాజెక్టుకు అంచనాలు రూపొందించి, నిరుద్యోగం నివారించి, ఇంజనీర్లకు ఉపాధి కల్పించేందుకు ఆసక్తత చెందుతున్నదని ముఖ్యమంత్రి ఈ ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు విశాఖ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సాగి సీతారామరాజా, శాసనసభ్యులు సాగి సూర్యనారాయణ రాజా, (చీఫ్ విప్) ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు, టి. చిట్టెనాయుడు, ఎస్. సత్యనారాయణ, కె. అప్పలనాయుడు, కె. అప్పుడు దొర, కె. గోవిందరావు, శ్రీమతి రామకుమారి దేవి, పి. సాంబమూర్తిరాజా, బి. సత్యనారాయణ ఎస్. వి. గంగరాజు, జి. అప్పలస్వామి (విశాఖ జిల్లా), ఎస్. వి. వి. కృష్ణంరాజు, వై. సూర్యనారాయణమూర్తి, వి. నారాయణ మూర్తి, సి. హెచ్. బి. కృష్ణంరాజు, (తూర్పు గోదావరి) లు కూడా ఉన్నారు.

అంతకు ముందు ఈ ప్రతినిధివర్గ సభ్యులు శాసనసభ్యుడు శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు అధ్యక్షతను సమావేశమై గోదావరి జలాల మళ్లింపు విషయం చర్చించి, ముఖ్యమంత్రిని కలుసుకునేందుకు తీర్మానించారు. (మ. వి.)

రాజమండ్రి పేపర్‌మిల్స్‌లో భద్రతాశిక్షణ తరగతులు

రాజమండ్రి, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. నరసింహరాజు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్సులో 40 మంది ఇంజనీర్లకు పారిశ్రామిక భద్రతా శిక్షణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు. పేపర్‌మిల్సు కార్యదర్శి శ్రీ ఆర్. వి. మహేశ్వరి స్వాగతం చెప్పారు. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ పి. ఎస్. హంగల్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

సహాయ కార్యక్రమాలకు రు 1.8 లక్షలు

యలమంచిలి, మార్చి 11: యలమంచిలి పంచాయతీ సమితిలోని తంతాడి, వాకపాడు, బంగారుపాలెం గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి రు. 60,000 ల చొప్పున రు. 1.8 లక్షలు విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం అనావృష్టి సహాయ కార్యక్రమాల క్రింద రోడ్ల నిర్మాణానికి మంజూరు చేశారు.

రాయలసీమ అభివృద్ధినిధి

శాసన మండలిలో శ్రీ వి. బి. రాజు వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి 1943 లో దేశభక్త కొండా వెంకటప్పయ్యచేతుల మీదుగా ప్రారంభింపబడిన నిధి రాయలసీమ [illegible] వివరణ నిధి విషయం గూర్చి రాష్ట్ర శాసనమండలిలో నేటి ప్రశ్నోత్తరం ప్రస్తావనకువచ్చింది.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఈ నిధికి ఏర్పాటైన కమిటీ రాయలసీమ జిల్లాల ప్రజలకు సహాయార్థం రు. 89000 ఇచ్చినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ఇటీవలే ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి తెలిపారని చెప్పారు.

అంతకు ముందు శ్రీ వి. రఘురావుకు సమాధానమిస్తూ తమ వాహనాలను రిజిస్టర్ చేయడం కొరకు వచ్చే ప్రజలచే బలవంతంగా జాతీయ పొదుపు సర్టిఫికెట్లు, కొనేట్లు చేయరాదని రోడ్డు రవాణా అధికారులకు ఆదేశ మివ్వడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

విశాఖ హెవీ ప్లేట్స్ కర్మాగారంలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 11: విశాఖపట్నంలో నిర్మాణంలో ఉన్న హెవీప్లేట్స్, వెసెల్స్ కర్మాగారంలో కొద్దినెలలలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని రాజ్యసభలో మంత్రి శ్రీ సి. ఎమ్. పూనాచా తెలియజేశారు. శ్రీ సందా నారాయణప్ప ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలియజేశారు.

ఫ్యాక్టరీకి అవసరమైన యంత్ర పరికరాల దిగుమతికి ప్రయత్నిస్తున్నామని, రెండుకోట్ల విలువగల యంత్ర పరికరాలను దిగుమతికి ఆర్డర్ చేశామని మంత్రి శ్రీ పూనాచా పేర్కొన్నారు.

ఇళ్ళ దోపిడీదొంగల అరెస్టు: ఆస్తుల స్వాధీనం

గుంటూరు, మార్చి 11: నర్సరావుపేటలోను, గుంటూరులోను ఇండ్ల దోపిడీ నేరాల సందర్భంలో పోలీసులు ఆస్తులు స్వాధీనపరుచుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఇలా స్వాధీనం చేసుకోబడిన ఆస్తులలో చేతి గడియారాలు ట్రాన్సిస్టర్లు, కెమెరాలు, యితర వస్తువులు కలవు. (మ. వి.)

శ్రీమతి అన్నాదురైకు వాజ్‌పేయ్ సానుభూతి

మద్రాసు, మార్చి 11: భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయ్ నిన్న శ్రీమతి రాణి అన్నాదురైను కలుసుకుని శ్రీ అన్నాదురై మృతికి తన సంతాపం తెలియజేశారు.

శ్రీ వాజ్‌పేయ్ అన్నాదురై సమాధిని దర్శించి, సమాధిపై పుష్పహారాలను ఉంచారు.

ప్రధాని తనయునికి ప్రభుత్వ ఋణం: రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 11: 'ప్రధాని కుమారుడు శ్రీ సంజయ్‌గాంధి, తనకు ఒక కోటి రూపాయలు ఋణం ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికేమైనా దరఖాస్తు పెట్టుకున్నారా' అని జనసంఘ సభ్యుడు శ్రీ డి. తెంగారి నేడు రాజ్యసభలో ప్రశ్నించారు.

ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి.సి. సేథీ "లేదు" అని సమాధానమిచ్చారు.

శ్రీ తెంగారి, శ్రీ రాజ్‌నారాయణ్, దీనికి సంబంధించి కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ, 'చిన్న కార్లు తయారుచేసే ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి శ్రీ సంజయ్‌గాంధి ఒక కోటి రూపాయలు ఋణం ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి దరఖాస్తు పంపుకున్నారా' అని ప్రశ్నించారు.

వార్తాపత్రికలలో వచ్చిన ప్రతివార్తను ఖండించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని శ్రీ సేథీ అన్నారు.

ప్రభుత్వానికి శ్రీ సంజయ్‌గాంధి ఎటువంటి దరఖాస్తు పెట్టుకోలేదనీ, వారి పారిశ్రామిక లైసెన్సు కోసం దరఖాస్తు పెట్టుకున్నది లేనిదీ పారిశ్రామికాభివృద్ధి మంత్రిని ప్రశ్నించవలసి ఉంటుందనీ శ్రీ సేథీ స్పష్టీకరించారు.

మురార్జీ ఆస్ట్రేలియా పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 11: ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి, ఆసియా అభివృద్ధి బ్యాంక్ రెండవ వార్షిక సమావేశంలో పాల్గొనే నిమిత్తం వచ్చేనెల ఆస్ట్రేలియా వెళుతున్నారు. తిరుగు ప్రయాణంలో శ్రీ దేశాయి సింగపూర్, కౌలాలంపూర్‌లను దర్శిస్తారు.

తరచు మూత్రం విసర్జిస్తున్నారా!

తరచుగా మూత్రవిసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. అది రోజురోజుకు వ్యాధిగ్రస్తుడిపై తన ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి తీస్తుంది.

ఈ వ్యాధివల్ల బాధపడు వారు అధికదాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట, దురద, చర్మ వ్యాధులు, కాలేయ మాంద్యము, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్రకోశము కలిగి వుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ల వాతము, దృష్టిమాంద్యము, నిద్ర లేకుండుట, అతిసారము, రొమకుదుపులు, శారీరక మానసిక బలహీనత, అలసట, వీర్యనష్టము, నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయగోరదగినది. మేము "ఉచిత వైద్య సలహా" యిచ్చెదము. ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు, ఉపవాసములు లేక కఠిన ఆహార నియమములు లేకుండా, శక్తి పొందుటకు సహాయపడెదము.

BARRYS REMEDIES LABORATORIES (G)
Wellesley Square. Calcutta-16.



బాట్లీబాయ్ నుండి నమ్మకమైన కొయ్య పనుల యంత్రములు

బాట్లీబాయ్ వద్ద పలువిధ రకముల కొయ్య పనుల యంత్రములు గలవు. సుప్రసిద్ధ అందానర్, న్యూటన్ అండ్ న్యూటన్ కొయ్య పనుల యంత్రములు లాగ్ సా ట్రాలీ, లాగ్ బ్యాండ్ మిల్, (ఆటోమేటిక్) మోటర్‌తో నడపబడే బ్యాండ్ సా యంత్రము, హెవీ డ్యూటి బ్యాండ్ మిల్, వడ్రంగ పనుల సామాను.

బాట్లీబాయ్ వద్దగల కొయ్యపనుల యంత్రములు సాటిలేని స్థిరతకు, సామర్థ్యమునకు, మన్నికకు మరియు ఖచ్చితత్వమునకు రోపొందిన మంచి పనిచేయునట్లు నిర్మింపబడినవి.

గ్రేడ్ I న్యూటన్ బ్యాండ్‌సా పనిచేస్తున్నది.

నిర్మింతువారు : గ్రాండ్ ఫౌండ్రి (రిజిస్టర్డ్), జలాం, బెంగాల్.

ఏకైక అమ్మకపుదారులు :

BATLIBOI బాట్లీబాయ్ ఫోర్బ్స్ స్ట్రీట్, బొంబాయి-1

BB 212 TL

HURRY UP!

ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఫండ్

8 వ రాఫిల్ డ్రా తేదీ 30-3-69

త్వరలో సమీపిస్తున్నది

ఇదివరకే లక్షలాది ప్రజలు తమ టిక్కెట్లను కొనుక్కున్నారు

ఈ రోజు మీరు ఎందుకు కొనగూడదు?

రు. 2 లక్షలు గెలవండి

టిక్కెట్టు ఒక రూపాయి మాత్రమే

చీఫ్ పాట్రన్ :
హెచ్. ఇ. ఖండూభాయ్ కే. దేశాయి,
ఆంధ్రప్రదేశ్ గవర్నరు

పాట్రన్స్:
1. శ్రీ కే. బ్రహ్మానందరెడ్డి.
గౌ. ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్.
2 శ్రీ జి. లచ్చన్న
ప్రతిపక్ష నాయకుడు ఏ. పి. లెజిస్లేటివ్ అ

చేర్మన్:
శ్రీ మహమ్మద్ ఇబ్రాహీం అలి అన్సారి,
గౌ. ఆరోగ్య, వైద్యశాఖామంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వైస్ చేర్మన్:
1. గౌ. విద్యామంత్రి ఏ. పి. ప్రభుత్వం
2. గౌ. పంచాయతీరాజ్ మంత్రి ఏ. పి. ప్రభుత్వం
3. గౌ. సాంఘిక సంక్షేమ శాఖామంత్రి ఏ పి. ప్రభుత్వం

గౌ. కార్యదర్శి:
కాకూరి వి. హరిప్రసాద్,
స్పెషల్ ఆనరరీ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్.

చేర్మన్, పబ్లిసిటీ కమిటీ :
ఏ. కృష్ణస్వామి అయ్యంగార్, ఐ ఏ.ఎస్.
స్పెషల్ శెక్రటరీ టు గవర్నమెంటు.

గౌ. కోశాధిపతి :
పి సీతాపతిరావు.
జనరల్ మేనేజరు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్.

టిక్కెట్లు ఇపుడు జంటనగరాలలోని సూపర్ బజార్లలో లభించును.

టిక్కెట్లు ఇంకను ఆంధ్రప్రదేశ్‌లో అందరు డిస్ట్రిక్టు కలెక్టర్ల ఆఫీసులలో దొరకును.

ప్రైవేట్ ఏజన్సీలు ఆకర్షణీయమైన షరతుల మీద [illegible]ల్గొనవచ్చును.

టిక్కెట్లు 28—3—69 వరకు అమ్మకమునకు దొరకును

మిగతా వివరములకు :

ఆనరరీ శెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఫండ్

హెచ్. నం. వి. 5—8—51 లక్ష్మీ భవన్, ఫతే సుల్తాన్ లేన్,

నాంపల్లి, హైదరాబాద్-1.

Grams: "WELFARE"　　　　Phone: 44091

ఐశ్వర్యము. అభ్యుదయము: ఏ. పి. సంక్షేమనిధి ధ్యేయములు



Kleertone

క్లీర్‌టోన్ స్టీల్ ఫోల్డింగు ఫర్నిచరు

CROMEBRITE గ్యారంటీతో

మన్నిక, సుఖము, సొగసుకు హామీ యిచ్చును.



నాణ్యత ఆకస్మికంగా లభించేది కాదు. దీర్ఘకాలం పరిశోధనలవల్ల, ప్రగతివల్ల సాధ్యపడుతుంది. క్రోంబ్రైట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారుచేసిన ప్రతి క్లీర్‌టోన్ స్టీల్ ఫోల్డింగ్ ఫర్నిచరుకు ఆ సామాను నాణ్యతకు, గట్టిదనానికి, మన్నికకు, సొగసుకి 'క్రోంబ్రైట్' సీలు గ్యారంటీ ఇస్తుంది. శ్రేష్ఠమైన ఉక్కుతో అన్ని క్లీర్‌టోన్ ఫర్నిచరు సామానులు 'హొరొరివెటెడ్' గా తయారగును. ఈ విధానము కేవలము 'క్రోంబ్రైట్'—వారి ప్రత్యేకత. దీనివల్ల సామానులు ఎక్కువ దృఢంగాను, అందంగాను వుండును. ★ క్లీర్‌టోన్ ఫర్నిచరు తుప్పుపట్టకుండ, అరిగిపోకుండాతయారైనవి. దీనితోపాటు శ్రేష్ఠమైన ముడి సామగ్రి, పనితనమువల్ల స్టీల్ ఫోల్డింగు ఫర్నిచరులో క్లీర్‌టోన్ గొప్ప పేరుపొందినది. ★ మీ అభిరుచికి తగిన అనేకరకములలో దొరకును. దానికి 'క్రోంబ్రైట్' సీల్ వుండేట్లు చూచి కొనుడు. ఇదే మీకు గ్యారంటీ.

క్లీర్‌టోన్ డీలర్లందరివద్దగాని దిగువ చోటగాని దొరకును.

ఉత్తమమైన జీవనమునకు క్లీర్‌టోన్ ప్రాడక్టులు

GRA జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్

నేషనల్ ఎక్కో రేడియో అండ్ ఇంజనీరింగ్ కంపెనీ లి.,

విభాగములు: బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, బెంగుళూరు, సికింద్రాబాద్, పాట్నా, ఎర్నాకులం.

ప్యారెగాన్

ELPAR

ఎల్పార్ నమ్మకమునకు మారు పేరు

ప్యారెగాన్ ఎల్పార్ సాటిలేని బట్ట. ఈ బట్ట అంటే అందరికీ ఎంత నమ్మకము! దానిని కొనుటలో, దానిని తొడుగుకొనుటలో నమ్మకము. వేరే ఏ బట్ట అయినా ఇంతకంటె ఎక్కువ ఇవ్వగలదా?

- సూటింగ్స్
- షర్టింగ్స్
- చీరలు

ప్యారెగాన్ టెక్స్టైల్ మిల్స్, బొంబాయి-13

స్థానికులకు అధికశాతం ఉద్యోగాలు కేటాయింపు

ప్రభుత్వరంగ పరిశ్రమలలో ఉద్యోగుల నియామకంపై రాజ్యసభలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 11 : ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏ రాష్ట్రంలో స్థాపించబడినవో ఆ సంస్థలకు సంబంధించిన ఉద్యోగాలను అధిక సంఖ్యలో ఆ రాష్ట్ర వాసులకే ఇవ్వాలని నిన్న రాజ్యసభలో ప్రశ్నల సమయంలో వివిధ రాష్ట్రాలకు చెందిన సభ్యులు సూచించారు.

ఈసూచనకు జవాబుగా పరిశ్రమలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఇలా అన్నారు :

"నెలసరి 500రూపాయలకు లోబడి వేతన మిచ్చు ఉద్యోగాలకు ఏ ప్రాంతంలో ప్రభుత్వ రంగ ప్రాజెక్టు నిర్మించ బడినదో, ఆ ప్రాంతం వారికే ఇవ్వవలసిందని, స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారాను, స్థానిక వార్తా పత్రికలలో ప్రకటనలద్వారాను అందిన దరఖాస్తులనుండి వ్యక్తులను ఎన్నిక చేయవలసిందని, అనుదిగ్గాను, నిర్వాహకులకు రై న ఉత్తరువులు లోగడ జారీ చేయబడినవి. సాంకేతిక, యాజమాన్య రంగాలకు చెందిన మధ్యరకం, ఉన్నత స్థాయి ఉద్యోగాలకు అఖిల భారత ప్రాతిపదికపై కేవలం యోగ్యతాతిశయాన్ని బట్టే మాత్రమే అభ్యర్థి ఎన్నిక చేయవలసిందని, కూడా ఆదేశించడమైనది.

ప్రభుత్వరంగ పరిశ్రమలకు వలసిన ఉద్యోగుల ఎన్నిక విషయంలో తమ రాష్ట్రానికి చెందిన వారికి తగు ప్రాతినిధ్యం ఇవ్వబడటం లేదని ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ సభ్యులు రాజ్యసభలో తమ అధిక్షేపణను తెలియజేశారు.

ఈ విషయంపై తరువాత ప్రత్యేకించి ఒక గంటసేపు చర్చకు అనుమతించ గలనని చైర్మన్ శ్రీ వి. వి. గిరి అన్నారు.

మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రభుత్వ ఆశయాన్ని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏ రాష్ట్రములో నెలకొల్పబడ్డవో, దానికి చెందిన ఉన్నతోద్యోగాలలో ఆ రాష్ట్రము వారిని నియమించ రాదను ఆంక్ష ఏదీ లేదు. ప్రభుత్వ ఆదేశం, ఉత్తర్వు ఉల్లంఘించబడిన సందర్భ మేదైనా ఉంటే, అందుకు సంబంధించిన వివరాలను నాకు అందిస్తే, నేను ఆ విషయం తప్పక పరిశీలిస్తాను."

పత్రికలచే వేజ్ బోర్డు సిఫార్సుల అమలు

శ్రీ కె.వి. నారాయణరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను ఈ క్రింది పత్రికలు, సంస్థలు అమలు జరిపాయని శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రజ్యోతి, డక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, సియాసత్, మిలాప్, రహ్నుమాయే—దక్కన్, డక్కన్ న్యూస్, కృష్ణా పత్రిక, ఆంధ్రజనత, విశాలాంధ్ర, జాగృతి, ఆంధ్రపత్రిక.

మిగతావారు వేజిబోర్డు సిఫార్సులను సవాల్ చేశారు. ఆ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టులో నడుస్తున్నది.

ఈ విషయమై ఫిర్యాదుచేస్తే కార్మిక శాఖ పరిశీలించగలదని మంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అనుబంధపు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాష్ట్రంలో 33 వార్తా పత్రికలు, వార్తాసంస్థలు ఉన్నాయని, వర్కింగ్ జర్నలిస్టులకు వేజ్ బోర్డు సిఫార్సులను 14 పత్రికలు అమలుజరిపాయని ఆయన చెప్పారు.

కేంద్ర వేతన నిర్ణాయకసంఘం స్వీకరించి ఇట్టి రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ ఉద్యోగులమొత్తం వేతనాలు తీసుకొన్నారని మంత్రి శ్రీ జగదీశ్వర్ రెడ్డి (ఎస్. ఎస్. పి.) ప్రశ్నకు సమాధానం చెప్పారు.

వేజిబోర్డు సిఫార్సులఅమలుపై ప్రతినెల సమీక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

బిర్లా వ్యవహారాల దర్యాప్తు సమస్య

ప్రత్యేక సంఘం ఏర్పాటుకు రాజ్యసభ నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 10. బిర్లా పరిశ్రమలకు వ్యతిరేకంగా జరిగిన ఆరోపణల దర్యాప్తునకు ఒక ఉన్నతాధికార విచారణ సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలనే సూచనను రాజ్యసభ నేడు తిరస్కరించింది.

ఈ సూచనకు అనుకూలంగా పదిమంది వోటు వెయ్యగా 88 మంది వ్యతిరేకంగా వోటు చేశారు.

విచారణసంఘం ఏర్పాటుకు ప్రతిపక్షం చేసిన ప్రతిపాదనను ప్రభుత్వ పక్షం సభ్యులలో ఒక్కరు శ్రీ ఎం. పి. భార్గవ (కాంగ్రెస్) సమర్థించారు.

చర్చకు ప్రాతిపదిక అయిన ఆరోపణలుగల మూడు సవరణలను ప్రవేశపెట్టిన శ్రీ చంద్రశేఖర్, విచారణ సంఘం ఏర్పాటును సమర్థించిన ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు శ్రీ మోహన్ ధారియా, శ్రీ కృష్ణకాంత్ లు వోటు తీసుకొన్న సమయంలో సభలో లేరు.

ప్రభుత్వం ఇంతకు ముందే దర్యాప్తు జరిపించి, కొన్ని కేసులను కోర్టులలో దాఖలు చేసినందున విచారణ సంఘాన్ని నియమించవలసిన పని లేదని పరిశ్రమల అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రకటించిన పిదపనే వోటు తీసుకోవడం జరిగింది.

శ్రీ చంద్రశేఖర్ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ 1967—68 బడ్జెట్లో బిర్లా అల్యూమినియం కంపెనీకి 'సౌలభ్యాల' నిచ్చారని, బిర్లా సంస్థల ఏజన్సీ తీసుకున్న తన కుటుంబంలోనివారిసంస్థకు ద్రవ్యంఇప్పించారని ఆరోపించిన పిదపనే శ్రీ అహమ్మద్ జోక్యం పెట్టుకొన్నారు.

క్రిందటి వారం జరిగిన చర్చలో శ్రీ దేశాయ్ జోక్యంపెట్టుకొని 44ఆరోపణలలోని వివరాలకు (మెమొరాండంలోని ఆరోపణలు 88) జవాబిచ్చారు.

శ్రీ దేశాయ్ క్రిందటి వారంలో తన వివరణకు సమాధానమిచ్చినపుడు సభలో హాజరుకాని శ్రీ చంద్రశేఖర్ తన ప్రసక్తిను, శ్రీ దేశాయ్ ప్రసక్తిను దర్యాప్తు చెయ్యడానికి రెండు సభల సభ్యులతోను ఒక కమిటీ నియమించాలన్నారు. ఇటువంటిచర్యలుతలపెట్టడం ద్వారా శ్రీ చంద్రశేఖరు సభా కార్యక్రమాన్ని, నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని కొందరు కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహంతో ఆక్షేపణలు చెప్పారు.

శ్రీ చంద్రశేఖర్ నేడు శ్రీ మురార్జీ దేశాయ్ ని విమర్శిస్తూ తాను నేటి ఉదయమే రాజ్యసభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరికి వ్రాసిన లేఖలోని భాగాలను ఉదహరించినపుడు శ్రీ దేశాయ్ సభలో లేరు. ఈలేఖ ప్రతులను ఆయన శ్రీ దేశాయ్ కి, ప్రధానికి కూడా పంపారు.

17 మంది అధ్యాపకులకు యు. జి. సి. అవార్డు

న్యూఢిల్లీ, మార్చి 10: విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ 1968—69 సంవత్సరానికి వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన 17మంది అధ్యాపకులకు అవార్డులు ఇవ్వడానికి నిర్ణయించింది ఈ అవార్డుల క్రింద సంవత్సరానికి ఒక్కొక్కొక్కరికి, వేలు గౌరవ భృతిగాను, వార్షిక గ్రాంటు గావెయ్యిరూపాయలు ఇస్తారు

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ ఎస్ రామకృష్ణశాస్త్రి, మద్రాసు క్రిస్టియన్ కాలేజీకి చెందిన శ్రీ పి. ఆర్. పి ప్రిన్సిపల్ గుణోమా, స్టాటిస్టిక్స్ లో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ కె. నాగభూషణంకు ఈ అవార్డులు వచ్చాయి.

పదవీ విరమణచేసిన అధ్యాపకుల సేవలను వినియోగించుకునే నిమిత్తం విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ ప్రారంభించిన పథకం క్రింద ఈ అవార్డులు పైన పేర్కొన్న అధ్యాపకులకు ఇవ్వబడతాయి.

శాసనమండలి ఖాళీ స్థానానికి పోటీ

హైదరాబాద్, మార్చి 10 రాజ్యసభకు శ్రీ ఆనందం ఎన్నికయినందున శాసనమండలిలో ఖాళీ అయిన స్థానానికి ఉపాధ్యాయుల నియోజకవర్గం అభ్యర్థిగా శ్రీ కె రామచంద్రారెడ్డి పేరును ప్రతిపాదించారు. రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం 9న లేదీన నిర్ణయించింది. ఉపాధ్యాయుల యూనియన్ కార్యదర్శి శ్రీ పి రామబ్రహ్మం ఈ విషయం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర సిబ్బంది సమాఖ్య

హైదరాబాద్, మార్చి 10 కేంద్ర ప్రభుత్వ రంగాలతో కూడిన "ఆంధ్రప్రదేశ్ కేంద్ర సిబ్బంది సమాఖ్య" నిన్న ఇక్కడ రూపొందింది సహకారానికి భారత్ భారీ విద్యుత్పరికరాల సిబ్బంది అసోసియేషన్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

శ్రీ మోడీపట్ల లోక్ సభ సభ్యుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 10: హెచ్. డి. మోడీ, శ్రీ గణపతిసహాయ్, శ్రీ ఎస్. ఆర్. నార్ మైత్రిల మృతిపట్ల లోక్ సభలో అన్నిపార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు ప్రధాని ఇందిరాగాంధి తన ప్రసంగంలో శ్రీ మోడీ మహోన్నతవ్యక్తి అని అభివర్ణించారు శ్రీ గణపతిసహాయ్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహాయోధుడని, శ్రీ మైత్రి విద్యావేత్త అని జోహారు అర్పించారు

స్పీకర్ సంజీవరెడ్డి ఇతర పార్టీలనాయకులు శ్రీ మోడీ గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. తరువాత ఒక నిముషంపాటు సభ్యులు మౌనంపాటించారు.

నీటిసరఫరా స్కీములు

శ్రీ తోటరామస్వామివివరణ

హైదరాబాద్, మార్చి 10: పంపులద్వారా నీటి సరఫరా స్కీములను గూర్చి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పంచాయితీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి కొన్ని ప్రాంతాలలో స్థానిక ప్రజలుకాని, పంచాయితీలుగాని పన్నెండున్నర శాతం విరాళంతో ముందుకు రావని, అప్పుడు స్కీములను ప్రభుత్వం మంజూరు చేసిందని నేడు అసెంబ్లీలో తెలిపారు.

మిగిలిపోయిన పనిపూర్తి అయ్యేంతవరకు కొత్త స్కీములను ప్రభుత్వం చేపట్టదని ఆయన అన్నారు.

విశాఖపట్నంలో అరకు లోయలో చిన్న పట్టణం నిర్మించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ఇరిగేషన్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి శ్రీ ఆర్. మహానందం ప్రశ్నకు చెప్పారు. అరకు లోయ అభివృద్ధికి స్కీమును ఈ ప్రయోజనార్థం ఏర్పాటైన కమిటీ తయారు చేసిందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాల భూమి బదలాయింపు (క్రమబద్ధీకరణ) 1959 క్రింద నిబంధనలు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు తెలిపారు. నిబంధనలను రూపొందించడంలో జరిగే ఆలస్యం వలన చట్టం అమలులో ఎటువంటి అంతరాయం జరగదని ఆయన అన్నారు.

మద్రాసులో 126 గుడిసెలు దగ్ధం

మద్రాసు, మార్చి 11 : ట్రిప్లికేన్ ప్రాంతంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 126 గుడిసెలు దగ్ధమైపోయాయి. 5 గురు గాయపడ్డారు. 12 ఫైర్ ఇంజన్లు హుటాహుటిని వచ్చి మంటలను అదుపులో పెట్టాయి.

ఈ అగ్నిప్రమాదానికి కారణం ఏమిటో తెలియదు.



ఏస్ టీ మిమ్మల్ని ఎల్లప్పుడూ గెలిపిస్తుంది

ఉచితము!
ప్రతి ప్యాకుతోను ఒక చక్కని బహుమానము.
బహుమానము స్టాకులు ఉన్నంత వరకు లభిస్తుంది.

క్రొత్త

టాటా—ఫిన్లే టీ
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TFA-13 TEL

ట్రాన్సిస్టర్ ను నెలసరి రు 10/— ల వాయిదాలమీద పొందండి

"వాక్ మ్యాన్". 3 బాండ్లు ...

WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY
KALYANPURA
DELHI-6

హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇవ్వుచున్నాము. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషన్ కు తయారగుటకు చాల ఉపయోగకరము. వివరములకు వ్రాయండి.
ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
8, స్ప్రింగర్ వీధి, మద్రాసు—1.



పాదాలలో ఆనెలా? చింతపడవద్దు. పాదాలలోని ఆనెలను వ్రేళ్ళతో పోగొట్టవచ్చు. వెల రు 3— స్వయంగా తేక ఆర్డరుతో రు 2— పంపించి వి. పి. పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్,
డి.నెం. 300, 19 కుమారప్ప వీధి, (మురుగన్ టాకీస్ సమీపం)
మద్రాసు—1, ఫోన్ 37533.

విల్స్ ఫిల్టర్ ఇండియాలోని అన్ని ఫిల్టర్ సిగరెట్లకంటే ఎందువలన ఎక్కువగా అమ్ముతున్నాయి?

ఎందుకనగా, విల్స్ ఫిల్టర్లోని అమోఘమైన ఫిల్టరూ, ఏర్చికూర్చిన పొగాకులు అతి నికరంగా చేర్చబడి పరస్పరార్థము తయారైన విల్స్ ఫిల్టర్లో పొందగల్గే అసమానమైన సంతృప్తినీ ఇంక ఏ ఇతర ఫిల్టర్ సిగరెట్టూ ఇవ్వలేదు కనుక, అందుచేతనే ఇండియాల్లోనేకాక దక్షిణ ఆసియా అంతటిలోనూ అన్ని ఫిల్టర్ సిగరెట్లకంటే ఇది ఎక్కువ అమ్ముడవుతూన్నదంటే ఆశ్చర్యంలేదు.

కొద్దిగా అదనపు ఖర్చుతో విల్స్ ఫిల్టర్లో మీకు అంతకు ఎన్నో రెట్లు విలువ లభ్యమౌతుంది.



"పరస్పరార్థము సృష్టింపబడిన" మేళవింపే ఈ ఫిల్టర్ సాంప్రదాయము



వేలంపాటల రాబడిని పంచాయతీలకు క్రమకట్టే సమస్య

కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు

తాడేపల్లిగూడెం, మార్చి 11:— చేపల పాటల ద్వారా, తదితర సాలీనా వేలంవల్ల వచ్చే ఆదాయం గ్రామపంచాయతీలకు జమ కట్టే విషయాన్ని ఆలోచిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతనునరి పల్లెలోని గణపవరం సమితికార్యాలయంలో సమావేశమైన జిల్లా అభివృద్ధి మండలి పరిశీలన జరిపింది. సమితిఅధ్యక్షుడు శ్రీ జూపల్లె వెంకట్రామయ్య స్వాగతం చెప్పారు.

రు. 2 లక్షల అంచనా వ్యయంతో వెంకయ్య వోయ్యేరు కాలువ మీద కొమ్మర వద్ద వంతెన నిర్మాణం, పడమటి విప్పర్రు, గణపవరం, వాకపల్లి గ్రామాలలో, గ్రామపంచాయతీ సెస్సు నుండి 10 శాతం తగ్గింపుగా వచ్చే ఆదాయం నుండి నిర్మించవలసిందని సమితి కోరింది.

వరి ఉత్పత్తి పరచిన విత్తనాల ధర తగ్గించవలసిందని, అది సాధ్యం కాకపోతే వ్యవసాయదారులకు 'సబ్సిడీ' రూపంలో సహాయం చేయవలసిందని సమావేశం కోరింది. పందికోడు, కొడపాడు డ్రయినులలోని ఆక్రమణలను తొలగించవలసిందని మండలి సమావేశం అభ్యర్థించింది. శ్రీ యుతులు సిహెచ్. వెంకటపతిరాజు (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్), బి. తాతయ్య, ఇంకా ఇతర జిల్లా అధికార్లు ఈ సమావేశానికి వచ్చారు. (మ. వి.)

ఏలూరు రోటరీక్లబ్‌లో శ్రీ స్థానం, శ్రీమతి స్వెత్లానా ప్రసంగాలు

ఏలూరు, మార్చి 11: సుప్రసిద్ధ రంగస్థల నటుడు పద్మశ్రీ స్థానం నరసింహారావు తన నటనానుభవాలను గూర్చి గత మంగళవారం నాడు ఇక్కడ రోటరీక్లబ్ సమావేశంలో వివరించారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి. వి. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

అంతకు ముందు శ్రీమతి స్వెత్లానా (రష్యా) ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్‌లో—తెలుగు సాహిత్యంపై ప్రజల ఆసక్తిని గూర్చి పేర్కొన్నారు.

శ్రీ కె. శ్రీరామచంద్రమూర్తి స్వాగతం చెప్పారు. కుమారి చంద్రిక కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. (మ. వి.)

ఫిబ్రవరిలో అన్నవరం దేవస్థానం ఆదాయం

పెద్దాపురం, మార్చి 11: అన్నవరంలోని శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానానికి ఫిబ్రవరి మాసంలో మొత్తం రు. 1,66,178—40 లు ఆదాయం వచ్చిందని, మొత్తం ఖర్చు రు. 1,06,131—04 అయినదని దేవస్థానం … అసిస్టెంట్ కమిషనర్ … వివరాలు తెలియచేశారు. (మ. వి.)

సత్తువ సన్నగిల్లుతుందా?
అదనపు శక్తి వెంటనే యిచ్చు యుక్తి గ్లాకోస్-డి®
(ఒక గరిటెడు తీసుకోండి: లేదా త్రాగి బలమిచ్చు గ్లూకోస్ పేయంగా తయారుచేసుకోండి)
గ్లూకోస్-డి శుద్ధమైన గ్లూకోస్—శక్తి కారణము. విటమిను డి, కాల్షియము, ఫాస్ఫరసుతో బలపరచబడినది.
Glaxo
గ్లాక్సో లేబరేటరీస్ (ఇం.) లి. యొక్క విభాగము. … వెరసలి రోడ్ వర్లి, బొంబాయి.18. …
HTA-GLO-5267

బ్యాలెట్ పెట్టెలో ఉత్తరం

పుదుచ్చేరి, మార్చి 11: కాలాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన మధ్యంతర ఎన్నికలో ఒక బ్యాలటు పెట్టెలో ఉత్తరం ఒకటి కనిపించింది. ఈ ఎన్నికలో నెగ్గిన శ్రీ ఫరూక్ మారికర్ వ్యక్తియ అన్నాదురైకు 'సిసలైన అనుచరుడు'' అని ఈ ఉత్తరంలో ఉంది.

శ్రీ మారికర్ మాజీ కాంగ్రెసు ముఖ్యమంత్రి.

ఒక రూపాయి నోటు, ఇంకా మరి కొన్ని నాణాలు కూడా కొన్ని బ్యాలెట్ పెట్టెలలో కనిపించాయి.

తడికల గ్రామంలో శివలింగ ప్రతిష్ఠ

భీమదేవరపల్లి, మార్చి 11:— తడికల గ్రామంలో ఇటీవల ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. రాధాకృష్ణరావు తదితర గ్రామ పెద్దల ఆధ్వర్యాన స్థానికంగా నిధులు వసూలు చేసి ఒక దేవాలయాన్ని నిర్మించారు.

గ్రామస్తులు ఫిబ్రవరి 26న ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ దేవాలయమునందు శివలింగ ప్రతిష్ఠ జరిపారు.

ఆ ఆవరణలోనే ఆంజనేయ స్వామికి మరో దేవాలయం కూడా నిర్మించారు. వేలాది భక్తులు ఈ సందర్భంలో హాజరై పూజలు, అభిషేకాలు జరిపారు.

ఈ దేవాలయంలో నిత్యార్చనకు గ్రామస్థులు ఏర్పాటు చేశారు.

గణపవరం సమితిలో వంతెనల నిర్మాణాలకు రు. 93 వేలు మంజూరు

తాడేపల్లిగూడెం, మార్చి 11: "పెదనింద్ర కొలనులో గ్రంథాలయం, దొంతవరంలో వంతెన, అక్లేష్ డైను మీద వంతెన నిర్మాణం (పడమటి విప్పర్రు), వాడపల్లిలో వంతెన నిర్మాణం, జగన్నాథపురంలో వంతెన నిర్మాణాలకు రు. 93,500లు మంజూరు చేస్తూ గణపవరంపంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ జూపల్లి వెంకటరామయ్య అధ్యక్షతను సమావేశమై గత మంగళవారం నాడు తీర్మానించింది. సామాజికాభివృద్ధి కార్యక్రమాల క్రింద వ్యవసాయం అభివృద్ధికి గాను ఓవర్ ఆల్ ప్రోగ్రాం రు. 6,000—లకు ఆమోదిస్తూ సమావేశంతీర్మానించింది. ముందుగా ములుగు లక్ష్మీనరసింహాచార్యులు, (ముగ్గుళ్ళ) సర్పంచ్‌గా ప్రమాణం స్వీకారం చేశారు. (మ.వి.)

ఖమ్మంజిల్లా జనసంఘం సమావేశం

ఖమ్మం, మార్చి 11: తెలంగాణా రక్షణలు వ్యక్తమంగా అమలుపర్చడానికి గాను ప్రతిపక్షాలు ప్రతిపాదించిన … అవిశ్వాస తీర్మానాన్ని బలపర్చాలని … భద్రాచలం డివిజన్ ప్రాంతాన్ని తెలంగాణా ప్రాంతంగా పరిగణించి వాటి రక్షణలు అమలు … ఖమ్మంజిల్లా … కార్యవర్గం శ్రీ అగడపాటి వెంకట్రామయ్య అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది. భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతమైనందున దాని అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని … కోరింది. శ్రీ ఎల్. ఎస్. రాజా, శ్రీ కోర్లపాటి వెంకటేశ్వర్లు సమావేశంలో పాల్గొన్నారు.

నరసింగపల్లిలో పంచాయతీ కార్యాలయ భవనం

యలమంచిలి, మార్చి 11: కశింకోట పంచాయతీ సమితిలోని నరసింగపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ సాగి సూర్యనారాయణరాజు గత సోమవారంనాడు ప్రారంభోత్సవం జరుపుతూ విశాఖజిల్లాకు గోదావరి జలాలను మళ్లించి శాశ్వతంగా కరువు నివారించాలని అన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ జి. కృష్ణంనాయుడు, సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రరాజు, శ్రీ వి. సన్యాసినాయుడు ప్రసంగించారు. శ్రీ మజ్జి సూర్యనారాయణ వందనసమర్పణ చేశారు.

తెనాలి రోటరీక్లబ్ కార్యవర్గం

తెనాలి రోటరీక్లబ్బు సర్వసభ్య సమావేశం క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ యు. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఇటీవల స్థానిక రెడ్డి కాసుహాలులో జరిగింది. 1969—70 సంవత్సరానికి ఈ దిగువ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీయుతులు ఉప్పల … సుబ్రహ్మణ్యం: అధ్యక్షుడు, డాక్టరు ఎలిసాని … నారాయణరావు: ఉపాధ్యక్షుడు, తాడేపల్లి వీరయ్య శాస్త్రి: గౌరవ కార్యదర్శి, ఇంటూరి శివప్రసాదు: సహాయకార్యదర్శి, బండారి … మహేశ్వరరావు: కోశాధికారి, సి హెచ్. నరసింహారావు: సార్జంట్—ఎట్—ఆరమ్స్, డాక్టరు బలిజేపల్లి పుల్లయ్య, డాక్టరు కోగంటి వీరయ్య, కల్యాణి యువ. కృష్ణమూర్తి, యస్. వెంకటాచలయ్య—డైరెక్టర్లు.

* * *

తెనాలి కో ఆపరేటివ్ సేల్సు సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా, ఈ దిగువ నూతన పాలకవర్గం ఎన్నికొనబడింది. శ్రీయుతులు మొవ్వా ఉమామహేశ్వరరావు—అధ్యక్షుడు, వి. పుల్లూరి సత్యనారాయణ—కార్యదర్శి, … రంగారావు—సహాయకార్యదర్శి, బొద్దులూరి …, … కోటేశ్వరరావు, … వాగ్దేవిరావు డైరెక్టర్లు. (మ.వి.)

శాంతి భద్రతల రక్షణ బలప్రయోగం ద్వారా సాధ్యంకాదని ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 11: బలప్రయోగం ద్వారా శాంతి భద్రతలను కాపాడటం అసంభవమని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి విద్యార్థుల సద్భావసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ గాంధీ శతజయంతి ఉత్సవ సంఘంవారు హైదరాబాదులోని భారతీయ అంతర్జాతీయ కేంద్రం వారు కలిసి సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.

"ప్రజానాయకులు సమైక్యతా దృష్టితో పెట్టుకుని బహిరంగ సభలలో ప్రసంగించాలి. సమాజంలో ప్రధానంగా విద్యార్థి ప్రపంచంలో సుహృద్భావ పూరితమైన వాతావరణం నెలకొనడానికి దోహదం చేయు విధంగా ప్రసంగించాలి."

ఈ సంఘంవారు గాంధీసూత్ర, సిద్ధాంత ప్రచారానికి ఉపయోగించు చిన్న పుస్తకాన్ని తయారుచేసి, ప్రకటించడం అవసరమని రెవిన్యూ మంత్రి … సూచించారు.

మహాత్మా గాంధీ సూచించిన హరిజన సంక్షేమ దర్శనానికి అనుగుణంగా హరిజనసంక్షేమ ప్రత్యేకించి ఉద్యోగాలను ప్రారంభించడం అవసరమని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

గాంధీ దర్శనాన్ని, చింతనా ధారను ప్రచారం చేయడానికి ఉద్యోగులనుండి … సహకారాలు అవసరమని శిబిర డైరెక్టరు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ సూచించారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ కూడా ప్రసంగించారు. శ్రీ ఎం. ఎ. రంగోపాలన్ వందన సమర్పణ చేశారు.

మార్చి 19 న ఒంగోలుకు శ్రీ కామకోటిస్వామి రాక

ఒంగోలు, మార్చి 11: శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యస్వామివారు మార్చి 19న తేదీ నుండి ఇక్కడ వసంత నవరాత్రులు జరపడానికి కార్యక్రమాన్ని నిర్ణయించారు. శ్రీ స్వామివారు మార్చి 17వ తేదీకి ఒంగోలు చేరుకుంటారు. పంతులపేటలోని శ్రీ గొల్లపూడి శివరామయ్య భవనంలో ఈ కార్యక్రమం జరపడానికి ఇక్కడి భక్తబృందం ఏర్పాట్లు చేస్తున్నది. (మ.వి.)

రేపల్లెలో 30 బళ్ల గడివామి దగ్ధం

రేపల్లె, మార్చి 11: ఇటీవల రేపల్లెలో శ్రీ వేజళ్ల … గారికి చెందిన 30 బళ్ల గడ్డివామి, పశువుల పాక ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతి అయినాయి. సుమారు 1500 రూపాయల ఆస్తినష్టం జరిగిందని అంచనా వేయబడింది. దగ్గరలో ఉన్న ధాన్యపు కొట్టం రక్షింపబడింది. (మ.వి.)

గురువారెడ్డిపాలెం అగ్నిబాధితులకు లయన్స్‌క్లబ్ సహాయం

ఒంగోలు, మార్చి 11: ఇటీవల గురువారెడ్డిపాలెంలో సంభవించిన అగ్నిప్రమాదంలో నిర్వాసితులైన 67 కుటుంబాల వారి సహాయార్థం లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఉపాధ్యక్షుడు శ్రీ … ఒంగోలు సబ్‌కలెక్టరు శ్రీ … కు రు. 200ల చెక్కు అందజేశారు. (మ.వి.)

శ్రీకాకుళంలో మశూచి వలన ముగ్గురి మృతి

శ్రీకాకుళం, మార్చి 11: శ్రీకాకుళం పట్టణంలో మశూచి ప్రబలంగా వున్నది. దాదాపు 33 మందికి సోకగా ముగ్గురు మరణించారు.

మునిసిపల్ కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం జిల్లా ఆరోగ్యశాఖాధికారితో సంప్రదించి మశూచి నిరోధానికి చర్యలు తీసుకొంటున్నారు. (మ. వి.)

శ్రీ మండలి వెంకట్రామయ్య మృతి

…, మార్చి 11: … శ్రీ మండలి వెంకట్రామయ్య (65) మార్చి 9న … మరణించారు. … గ్రామ పంచాయతీ అధ్యక్షుడుగాను, … అధ్యక్షుడుగాను … సేవ చేశారు.

… శ్రీ మండలి వెంకట కృష్ణారావు వీరి … (మ.వి.)

శ్రీ నిడదవోలు దక్షిణామూర్తి మృతి

నిడదవోలు, మార్చి 11: … శ్రీ నిడదవోలు దక్షిణామూర్తి (76) మార్చి 8న ఇక్కడ … మరణించారు. … (మ.వి.)

అమలాపురం, మార్చి 11: అమలాపురం రోటరీక్లబ్ సమావేశంలో ఇటీవల '…' అనే విషయంపై … ప్రసంగించారు. కార్యదర్శి … అధ్యక్షత వహించారు. … సీతారామ్ వందనసమర్పణ చేశారు. (మ.వి.)

పదవ తరగతి పాఠ్యగ్రంథంలో వింత సూక్తులు

బెంగుళూరు, మార్చి 11: భర్త ముఖాన ఒకటో రెండో రూపాయలు పారవేస్తే, అతడు చిన్న 'కుక్క'లా వెంటాడుతాడు.

లేదా, అందమైన చీర కట్టుకుని తళుకు బెళుకులు ఒలికించు, అతడు నీకు దాసుడవుతాడు.

ఇవి మైసూరు రాష్ట్రంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఉద్దేశించబడిన ఉపవాచకంలోని సుభాషితాలు.

శాసనసభలో నిన్న విద్యాశాఖ పద్దులపై చర్చ సందర్భంలో … సభ్యుడు శ్రీ ఎం. ఎస్. కృష్ణన్ సభ్యులకు సూక్తులను చదివి వినిపించారు. పాఠ్యగ్రంథనిర్ణాయకసంఘంలో విద్యాశాఖాధికారి సభ్యుడై ఉండికూడా ఇటువంటి పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం అత్యంత శోచనీయమని ఆయన అన్నారు.

నర్సాపురం మార్కెట్ భవనాలు ప్రారంభం

నర్సాపురం, మార్చి 8: నర్సాపురం పురపాలక సంఘంవారు రు. 65 వేల వ్యయంతో నిర్మించిన మార్కెట్, … మార్చి 4 వ తేదీన మునిసిపల్ ఛైర్మన్ శ్రీ … ప్రారంభోత్సవం చేశారు. సభకు … శ్రీ ఎస్. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. మునిసిపల్ కార్యదర్శి శ్రీ పి. బాలకృష్ణరావు, శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ … వెంకట శ్రీరామమూర్తి, శ్రీ … సీతయ్య, శ్రీ ద్వారపూర్ణచంద్రరావులు మాట్లాడారు. (మ. వి.)

గాంధీ జయంత్యుత్సవాలు జరుపుటకు శ్రీకాకుళం మున్సిపల్‌కౌన్సిల్ తీర్మానం

శ్రీకాకుళం, మార్చి 11: శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో గాంధీ శతజయంత్యుత్సవాలు జరపడానికి ఇటీవల తీర్మానించబడింది. ఈ ఉత్సవం నిర్వహించడానికిగాను శ్రీ ఎల్లా నరసింహంను అధ్యక్షునిగా ఎన్నికొనడమైంది. పట్టణంలోనున్న సాంఘిక సేవా కార్యకర్తలను కోఆప్టు చేసుకోవడానికి అధికారమివ్వబడింది. దీనికి శ్రీ బి. వైకుంఠరావు కన్వీనర్. (మ. వి.)

శ్రీ పొట్టి శ్రీరాములుకి స్మారక నిధి విరాళాలు

పెద్దాపురం, మార్చి 11: సామర్లకోట … క్షుడు శ్రీ వత్సవాయి సోమరాజు అధ్యక్షతను ఇటీవల సామర్లకోటలో సమావేశమై సమితి నిధుల నుంచి వందరూపాయలు, గ్రామ పంచాయతీల నిధుల నుంచి పదేసి రూపాయల చొప్పున శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకనిధికి విరాళాలు ఇచ్చేందుకు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. (మ. వి.)

వి వా హం

విజయవాడ, మార్చి 11: మహ్మద్ ఇబ్రహీంబేగ్ కుమార్తె శ్రీ బరకుదార్ ఇస్మాయిల్ బేగ్‌కు, జనాబ్ ఎం.కె. జానీ సాహెబ్ ద్వితీయ కుమారునికు మార్చి 9న వివాహం జరిగింది.

'మహిళలు సేవాదృక్పథం అలవరచుకోవాలి'

విశాఖలో మధ్యప్రదేశ్ గవర్నరు సతీమణిహితవు

విశాఖపట్నం, మార్చి 11: మహిళలు సేవా దృక్పథాన్ని ప్రధానంగా అలవరచుకోవాలని భోపాల్ ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి సరోజమ్మ కె. సి. రెడ్డి నిన్న విశాఖపట్నం ఇన్నర్‌వీల్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

పనిచేసే మహిళల విద్యాకార్యక్రమం … పాఠశాలకు ఒక హాస్టలును కూడా భోపాల్ క్లబ్ నిర్వహిస్తున్నదని ఆమె అన్నారు.

ఇటీవల చండీగఢ్‌లో జరిగిన అఖిల భారతీయ మహిళా మహాసభకు హాజరైన కుమారి పి. జగన్మోహిని మహాసభ తీర్మానాలను వివరిస్తూ అశ్లీల ప్రచురణలను నిషేధించవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు. అశ్లీలమైన గోడ పోస్టర్లు … స్త్రీలకు బయటకు వెళ్ళడమే కష్ట మని … దేశ మంతటా అందరికీ ఒక సివిల్ కోడ్‌ను వర్తింప జేయాలన్నారు.

శ్రీమతులు సి. గంగాబాయి, యశోదా శంకరరావు, నరాల కృష్ణమూర్తి, పార్వతి, లక్ష్మీజగన్నాధరావులు కూడా ప్రసంగించారు. శ్రీమతి రేఖా అగర్వాల్ అధ్యక్షతవహించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి, పోర్టు ట్రస్టు అధ్యక్షుడు శ్రీ హెచ్. సాంబమూర్తి, జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుస్ సలాంఖాన్‌లు కూడా వున్నారు. (మ. వి.)

పశ్చిమ గోదావరి జిల్లా సివిల్ అసిస్టెంటు సర్జన్ల కోరికలు

ఏలూరు, మార్చి 11: పశ్చిమ గోదావరి జిల్లా సివిల్ అసిస్టెంటు సర్జన్ల అసోసియేషన్ కార్యవర్గం గత శనివారం నాడు ఇచ్చట సమావేశమై 33 1/3 శాతం ప్రత్యేక అలవెన్సు నిరసనతో తీసుకునేందుకు తీర్మానించారు. ప్రత్యేక అలవెన్సు 50 శాతానికి పెంచాలని … తీర్మానించారు. సివిల్ అసిస్టెంటు సర్జన్ల శ్రేణికి కేటాయించబడిన 50 శాతం ఐ. ఎం. ఎస్. ఉద్యోగాలు మంజూరు చేయాలని కూడా వారు కోరుతున్నారు. ప్రత్యేక అలవెన్సును ప్రత్యేక వేతనంగా పరిగణించి, పెన్షన్ సందర్భంలో కూడా దీనినిగణనలోనికి తీసుకోవాలని కార్యవర్గం కోరింది.

అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టరు యం. రాజేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. (మ. వి.)

పూరీ - హైద్రాబాద్ ప్యాసింజరును తిరిగి ఉద్ధరించాలి

మధిర, మార్చి 11: మధిర న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ అప్పి వెంకటేశ్వరరావు, వర్తకసంఘం అధ్యక్షుడు శ్రీ పుల్లఖండం పురుషోత్తం గుప్త, జిల్లా జనసంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ ప్రకాశరావు సంయుక్త ప్రకటనచేస్తూ మార్చి 1వ తేదీనుండి అనాదిగా తెలంగాణా ప్రాంతంలో నడపబడుతున్న పూరీ—హైదరాబాదు ప్యాసింజర్‌ను విజయవాడ—హైదరాబాదుల మధ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులు రద్దుచేయడాన్ని విమర్శిస్తూ, ఈరైలును పునరుద్ధరించాలని కోరారు. (మ. వి.)

రోటరీక్లబ్ సమావేశం

విజయవాడ, మార్చి 11: స్థానిక రోటరీ క్లబ్ సమావేశం … డాక్టర్ బి. వి. ఆర్. కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. వి. ఎస్. మణి ఇంటర్ ఆక్టు క్లబ్ (రోటరీయువకుల్లబ్) ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు.

రేడియో

గురువారం, మార్చి 13
శ. శ. 1890 ఫాల్గుణ 22

హైదరాబాదు ఎ 405.4
ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పీఠము, 7—45 వాద్య సంగీత్, 8—30 విజయవాడ వలె. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6—30 గ్రామ లక్ష్మి, 7—00 తె. వా., 7—15 పురాణ కాలక్షేపం, శ్రీరామజననం, 7—30 లలిత సంగీతం, 8—00 సిరుకోరిన పాటలు, 8—45 జానపద గేయాలు, 9—15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, 10—00 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ
ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పీఠం, 7—45 సుబుద్ధ సంగీత్, 8—30 ఏలూరు సత్యనారాయణ, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 పిప్పళ్ళ మీరాదాన్: నాదస్వరం, 1—50 తె. వా. సాయంత్రం: 5—30 ఏలూరు సత్యనారాయణ, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 బాలవినోద్, 6—30 చిత్రతరంగిణి, 7—00 తె. వా., 7—15 సంటసీమలు, 7—45 లలిత సంగీతం: 8—25 గానసుధ, 9—15 లలిత సంగీతం, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, ఆదివాసులు, 10—00 పిప్పళ్ళ మీరాదాన్: నాదస్వరం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ
ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 7—00 వాద్య సంగీతం: వేణువు, 7—30 టి. వి. సుబ్రహ్మణ్యం, 8—45 గీతమంజరి, 9—15 కె. ఆర్. వసంత, లీలా నరసింహన్: గాత్రం, 10—00 కలక్కాడ్ ఎన్. మహాదేవన్, 10—30 మధురై ఓ. ఎస్. సేతురామన్, పొన్నుస్వామి: నాదస్వరం. మధ్యాహ్నం: 12—00 జానపద గేయాలు, 12—15 వాద్య సంగీతం, 12—30 ఎస్. ఆర్. గీతారమణి: గాత్రం, 1—00 కలక్కాడ్ ఎన్. మహాదేవన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రం, 6—45 చిత్రగానం, 8—00 టి. రుక్మిణి, 9—15 వాద్య సంగీత్, 9—30 అఖిలభారత రూపకకార్యక్రమము (తమిళం) ఆదివాసులు, 10—00 చిత్రగానం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ
ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రం: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 మహిళామండలి, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 వాద్య సంగీతం, 7—45 చిత్రగానం, 8—25 అంజలి, 9—15 ఢిల్లీ నుండి రిలే, 9—30 ఎస్. ఎస్. అనంతరామన్: వయొలిన్, 10—35 ప్రసార సమాప్తి.

కరీంనగర్‌లో 'బంద్' జయప్రదం

కరీంనగర్, మార్చి 11: 'తెలంగాణాబంద్' సందర్భంగా మార్చి 3 వ తేదీన కరీంనగర్ పట్టణంలోని అన్నిదుకాణాలు, హోటళ్ళు, పాఠశాలలు, కళాశాల, తదితర చిన్నచిన్నకొట్లు, సినిమా థియేటర్లు పూర్తిగా మూసివేయబడ్డాయి. … జరిగే మార్కెట్ స్తంభించిపోయింది. వాస్తవానికి పట్టణంలోని అన్నిషాపులు మూసివేయబడినప్పటికీ 30 శాతంవరకు మాత్రమే షాపులు మూసివేయబడ్డాయని … వర్తకులు ఆశ్చర్యచకితులయ్యారు. ఈ బంద్‌వల్ల ఏవిధమైన అవాంఛనీయసంఘటనలు జరగలేదు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పోలీసులు గస్తీతిరిగారు. పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏవిధమైన ఆటంకం లేకుండా పనిచేశాయి. విద్యార్థులు శాంతియుతంగా ప్రవర్తించి ఎట్టి ఉల్లంఘనలు జరపలేదు.

యోగసాధన సంఘం కార్యక్రమంలో మార్పు

విజయవాడ, మార్చి 11: చైత్ర శుద్ధ నవమికి విజయవాడ త్రిలింగ పీఠంలో ఏర్పాటు చేయబడిన శ్రీ ప్రభుజీవారి జన్మదినోత్సవ కార్యక్రమములు అనివార్య కారణముల వలన ఏప్రిల్ 26వ తేదీ శుద్ధ నవమినాడుజరుగునట్లు మార్పు చేయబడినదని విజయవాడ యోగ సాధన సంఘంవారు తెలుపుతున్నారు.



బటన్ నొక్కితే పనిజేయును మోటరు

నీరు నిండుతుంది పైరు పండుతుంది!



నిస్సందేహంగా, మీరు సీమెన్స్ యంత్ర సామగ్రిపై ఆధారపడితే, మీ పొలాలకు నీటి సరఫరా దండిగా మీరు పొందగలరు. మీ సమీపంలోని సీమెన్స్ డీలరును సంప్రదించండి. పంపులు, మోటర్లు, స్టార్టర్లు, స్విచ్ ఫ్యూజ్ యూనిట్లు, కేబుల్స్—మీకు ఉపయోగకరమైనవి అన్నింటినీ అతను చూపగలడు. ఇంతేకాదు, మీకు వలసిన సహాయం, సలహా మరియు విపులమైన సేవ అతని వద్ద మీకు లభించగలదు—మీకు ఒక మిత్రుని వంటివాడు. ప్రపంచమంతటా అందరు రైతులు సీమెన్స్ యంత్రసామగ్రిని వాడుతున్నారు. అట్లాగే మీరు కూడా వాడవచ్చు.

సీమెన్స్ ఇండియా లిమిటెడ్
అహమదాబాద్ . బెంగుళూరు . బొంబాయి . కలకత్తా . హైదరాబాద్ . లక్నో . మద్రాస్ . నాగపూర్ . న్యూ ఢిల్లీ . పాట్నా . రూర్‌కేలా . త్రివేండ్రమ్ విశాఖపట్నము.

మీ కార్బ్యురేటర్‌ను
SOLEX
ఎకానొకిట్‌తో
సాటిలేని సామర్థ్యతతో పనిచేసే ఉన్నతస్థాయిని ఉంచండి.
స్వల్పమైన ధరకలిగి, అన్నీ ఒకేచోట అమర్చిపెట్టబడిన పొదుపైన ప్యాక్ ఈ ఎకానొకిట్.
మీ బండి చిక్కుపెట్టుతున్నట్లు—దానిలో ఏదో లోపం ఉన్నట్లు. అది స్తబ్ధుగా ఉన్నట్లు. ఆక్సిలరేషన్ మందగొడిగా ఉన్నట్లు. పెట్రోలు అధికంగా కాలుతున్నట్లు మీకు కనిపిస్తున్నదా? అయితే మీరు ఈ విషయంయొక్క "ఆయుపుపట్టు"ను—మీ కార్బ్యురేటర్‌ను—గమనించాలి. నిరంతరమైన వాడకంతో అరిగిపోయిన మీ జెట్లు జాగ్రత్తగా కొలిచిపెట్టబడ్డ మిశ్రమాన్ని అవకతవకచేస్తాయి. అందుమూలంగా పనిచెయ్యటం లుజ్జపరుతుంది, నిర్వహణ ఖర్చులు ఎక్కువౌతాయి. ఎకానొకిట్ ప్రతి 25,000 కిలోమీటర్లకు కార్బ్యురేటర్‌లో నూతన జీవం పోస్తుంది.



తక్కువ ధరగల ఈ మారుభాగాల కిట్ అస్వస్థమైన మీ ఆటోమొబైల్‌కు ఉత్తమ చికిత్స. కుదుమట్టంగా, నిక్కచ్చియైన పనితనంతో నిర్మించబడ్డ ఇది మీ కార్బ్యురేటర్‌కు ప్రతి 25,000 కిలోమీటర్లకు నూతన జీవితం ఇవ్వటానికి అవసరమైన విభాగాలు సన్నిహితంగా కలిగియుంది. ఇది తేలికగా జేరవెయ్యటానికీ, తేలికగా అమర్చటానికీ అనువైనది. ఇతర వివరాలకు మీ సమీపంలో వున్న సోలెక్స్ డిస్ట్రిబ్యూటర్‌ను చూడండి. లేదా మాకు వ్రాయండి.



SOLEX కార్బ్యురేషన్‌లో అగ్రగణ్యత పొందింది



కార్బ్యురేటర్స్ లిమిటెడ్
29, మౌంట్ రోడ్డు, మద్రాసు.2.
FDSC96778
డిస్ట్రిబ్యూటర్లు:
రాణె ప్రైవేట్ లిమిటెడ్, 51-డి మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్



మా జ్యేష్ఠ కుమార్తె చి. రామకృష్ణశాస్త్రి, చి. ల. సౌ. శ్రీలక్ష్మీదేవి వివాహ సందర్భమున ది 2—3—69 న ముహూర్తానికి, 5 వ తేదీ విందునకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులకు, శుభాకాంక్షలందజేసిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాభివందనములు తెలియపరచుచున్నాము.

ఇట్లు,
శ్రీ, శ్రీమతి వి. ఆర్. శాస్త్రి.



హిట్! హిట్! బాక్సాఫీస్ హిట్!
ఉత్తరహిందూస్థానంలో రజతోత్సవాలు జరుపుకోనున్న యీ చిత్రం ఆంధ్రలో కూడా అధిక కలెక్షన్లు వసూలు చేస్తోంది!
మేరే హుజూర్
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం:- శంకర్ జైకిషన్
రామకృష్ణ... సీడెడ్: బాలాజీ పిక్చర్స్

శ్రీ వెంకట నాగదేవి - రాజమండ్రి

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం
సుప్రా ఫిలిమ్స్
జ్యోతి జలే
పిల్లలుగల ప్రతి తల్లి, తండ్రి చూసి, వారి పిల్లలకు చూపవలసిన మేటి చిత్రం!
దర్శకుడు:- సత్యేన్ బోస్
సంగీతం బసంత్ ప్రకాష్
V.R.R. పిక్చర్స్ రిలీజ్
తదుపరి చిత్రం: నాజ్ అప్సర (ఏ.సి.) - గుంటూరు

మిస్త్రాంధిదు ఏజెంటు:
ది జెనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
(కలకత్తా, కోయంబత్తూరు, బెంగుళూరు, ఎర్నాకులం, సికిందరాబాదు)

క్రీడాలోకం

జాతీయ ఫుట్‌బాల్:

రాజస్థాన్‌పై మద్రాసు గెలుపు

బెంగుళూరు, మార్చి 11: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్పులో, మద్రాసు, రాజస్థాన్‌ను 4—1 గోల్సుతో ఓడించి, సెమీఫైనలు చేరింది.

మొదటి అర్ధగంటలో, రాజస్థాన్, మద్రాస్ కన్న బాగా ఆడి, ఎన్నో దాడులు చేసింది. ముఖ్యంగా మాఘన్‌సింగ్ బంతిని గోలులోకి పలుమార్లు యుక్తివంతంగా దూకించాలని ప్రయత్నించాడు. మద్రాసు గోలుకీపర్ ప్రతిభావంతంగా అతని ప్రయత్నములను అరికట్టాడు. ఈరీత్యా ఆట రక్తికట్టింది. ఆట ప్రతిగా నడుస్తున్నా, మద్రాసు రాజా ఎత్తుగా అందచేసిన బంతిని విక్టర్ గోలు చేయగా, విరామ వేళకు మద్రాసు గోలు ఆధిక్యంలో వుంది.

ఉత్తరార్ధంలో, మద్రాసు పోర్వర్డులు ఎకువ పొందికతో ఆడి ప్రతి దాడులు చేయ ప్రారంభించారు. 10 వ నిముషములో తిరిగి విక్టర్ గోలుచేశాడు. దీంతో, రాజస్థాన్ ఉద్వేగంగా ఆడింది. మద్రాసు డిఫెన్సు, రాజస్థాన్ పార్వర్డులను అపుటకు విశేషంగా శ్రమించింది. ఆట బిగువుగా సాగి, ప్రేక్షకులను ఎంతో ఉత్తేజపరిచింది. 31 వ నిముషములో, రాజస్థాన్‌కు జనీరథ్ గోలు చేయగా, మద్రాసు ఆధిక్యం 2—1 అయింది. దీంతో రాజస్థాన్ పార్వర్డులు ఇంకా పాషిరుగా ఆడగా, పోటీ పతాక స్థాయినందుకొంది. ఇంతలోనే, విక్టర్, తనకు అందిన బంతిని, వేగంగా రాజస్థాన్ గోలువరకు తీసుకెళ్ళటమే కాక, గోలుచేశాడు. మద్రాసు 3—1 లో స్థిరపడింది. విక్టర్ హాట్ ట్రిక్ ఘనత పొందాడు. ఇప్పటికి, రాజస్థాన్ పార్వర్డులు పట్టు విడువకుండా ఆడారు. కాని తిరిగి ఆఖరిలో జాన్సన్ మరొక గోలుచేసి, మద్రాసు విజయం పూర్తి చేశాడు.

ప్రేక్షకులు కోరేది, చూడవచ్చేది ఇటువంటి పోటీయేనని మా ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

ఏలూరు టేబుల్ టెన్నిస్‌లో వీరభద్రరావు గెలుపు

ఏలూరు, మార్చి 11: స్థానిక ఏలూరు క్లబ్‌వారు నిర్వహించిన వి. ఆర్. కె. టేబుల్ టెన్నిస్ టోర్నమెంటులో, జి. వీరభద్రరావు (గుంటూరు) సింగిల్సులో గెలుపొందాడు.

ఫైనలు ఫలితాలు:

సీనియర్స్: జి. వీరభద్రరావు — టి. భాస్కరరావు(విశాఖ)21—23, 21—19, 21—17, 16—21, 24—22.

డబుల్సు: శ్రీ టి. హెచ్. ప్రసాదరావు, ఆనంద్‌కుమార్ — (విశాఖ) — జి. వీరభద్రరావు, ఆర్. వి. అప్పారావు (గుంటూరు) 21—17, 17—21, 21—17, 21—18.

మురళీకృష్ణ — పి. రాజరత్నం 21—14, 17—21, 21—13, 21—15.

డబుల్సు: జి. వి. లక్ష్మణరావు జి. వి. రంగారావు—పి.రాజరత్నం పెర్మాసర్(వాకోవర్)

రేపల్లె బాడ్మింటన్‌లో ఆర్. టి. సి. గెలుపు: శ్రీ సీతారామశాస్త్రికి సన్మానం

రేపల్లె, మార్చి 11: స్థానిక తాలూకా క్లబ్ వారిచే నిర్వహించబడిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, ఆంధ్ర, దక్షిణాదినుండి వచ్చిన ప్రముఖ 40 జట్లులతో ఆరురోజులపాటు వేలాది ప్రేక్షకులను రంజింపచేశాయి.

సీనియర్ ఫైనలులో ఆర్. టి. ఆర్. సి. మచిలీపట్నం, శంకరుపగురు, జూనియర్‌లో రైల్వే ఇన్‌స్టిట్యూషన్ విజయవాడ, శ్రీకృష్ణ పైపు హైదరాబాద్. మొదటి రెండు బహుమతులు అందుకొన్నారు.

ఈసందర్భంలో బహుముఖ క్రీడాభిమాని మువారు అర్ధ శతాబ్దంనుంచి బాల్ బాడ్‌మింటన్ ఆటలో ప్రముఖుడై అనేక పోటీలలో విజయాలను సాధించి ఈఆట పురోభివృద్ధికి ఆంధ్రసంఘం స్థాపకుడుగా ప్రఖ్యాతి పొందిన శ్రీ ప్రభల సీతారామశాస్త్రిని సన్మానించారు. ఈసభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ డాక్టరు మైనేని సీతారామయ్య అధ్యక్షత వహించి శ్రీ శాస్త్రిని కాశ్మీరు శాలవతో సన్మానం చేశారు.

పలువురు స్థానిక ప్రముఖులు శ్రీ శాస్త్రి ప్రతిభావిశేషాలను వారి నిర్విరామ కృషిని వివరించారు. ఆటలలో పర్వు, 'రుప్రధానమని ఇవి ప్రధానంగా శ్రీ శాస్త్రిలో కలవని, స్వస్థానంలో సన్మానం పొందటంతోనే శ్రీ శాస్త్రి మిత్రులను, పెద్దలను పిన్నలను ఎంతగా ఆకర్షించినది యీసభయే అందుకు ప్రమాణమని అన్నారు. 13 సం. ల నుంచి యీపోటీలు అభివృద్ధితో నిర్వహిస్తున్న తాలూకాక్లబ్‌వార్ని అభినందిస్తూ, ఆటలతో పండుబారిన ప్రముఖ ఆటగాళ్ళను ప్రతి సంవత్సరం ఒక్కొక్కరిని సన్మానించటకు విజ్ఞప్తిని చేశారు.

శ్రీ శాస్త్రి ఇంత ఉత్సాహంతో మిత్రులు జరిపిన సన్మానమునకు తమకృతజ్ఞత చెప్పారు. విజేతలకు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ యం. రామచంద్రారెడ్డి బహుమతిప్రదానం చేశారు. (మ. వి.)

నెల్లూరు ఆదాయశాఖవారి ఆటల పోటీలు

నెల్లూరు, మార్చి 11: నెల్లూరు సర్కిల్ ఆదాయశాఖ ఆటల పోటీలలో యం. ఎ. రహీం ఉత్తమ క్రీడాకారుడుగా బహుమతి పొందాడు.

విజేతల పేర్లు:

వాలీబాల్: కె. గోపాలస్వామి, బి. వి. సూర్యనారాయణ, ఎన్. చెంచయ్య, కె. వసంతకుమార్, బి. అస్విరెడ్డి. టి. హరనాద్.

బాల్ బాడ్మింటన్ (డబుల్సు): యం. ఆంజనేయులు, సి హెచ్. భాస్కరశాస్త్రి, (రైన్సు), యం. ఆంజనేయులు బి. యస్. రామస్వామి, సి హెచ్. భాస్కరశాస్త్రి, ఎన్. శ్రీనివాసరావు.

షటిల్ బాడ్మింటన్: (డబుల్సు) బి. వి. సుబ్బారావు, యం. ఎ. రహీం, (సింగిల్సు), యం. ఎ. రహీం

టేబుల్ టెన్నిస్: (సింగిల్సు) ఆర్. భాస్కరరావు, (డబుల్సు) యం. వి. కుప్పుస్వామి, దొరైస్వామి,

టెన్నికాయిట్ (డబుల్సు: పి. వి. పద్మనాభరావు, కె. దొరైస్వామి, (సింగిల్సు): ఎన్. శ్రీనివాసులు.

చదరంగం: కె. హనుమంతరావు.

నెల్లూరు అసిస్టెంట్ కమీషనరు శ్రీ కె. గోపాలస్వామి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి విజయలక్ష్మి గోపాలస్వామి బహుమతి ప్రదానంచేశారు. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరు శ్రీ బి. వి. సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ గెలుపు

వెల్లింగ్టన్, మార్చి 11: ఇక్కడ వెస్టిండీసు, న్యూజిలాండ్ మధ్య జరిగిన 2వ క్రికెట్ టెస్టులో, న్యూజిలాండు 6 వికెట్ల తేడాతో గెల్చింది. న్యూజిలాండ్ వెస్టిండీసుపై గెల్వటం ఇది రెండవసారి. మొదటిసారి, 1956 లో ఆక్లాండ్‌లో జరిగిన టెస్టులో న్యూజిలాండ్ గెలిచింది 1929—30 నుండి ఈ ఉభయ దేశాలమధ్య టెస్టులు ప్రారంభమయ్యాయి.

స్కోరు: వెస్టిండీసు: 297, 148

న్యూజిలాండ్: 282. 168(4 — వికెట్లకు 62 నాటౌట్లు)

కొత్తగూడెం షటిల్‌లో డాక్టర్ బాబూరావు విజయం

కొత్తగూడెం, మార్చి 11: కొత్తగూడెం కొలరీసు ఆఫీసియల్సు సంఘం వారిచే నిర్వహించబడిన షటిల్ బాడ్మింటన్ పోటీలలో డాక్టరు బాబూరావు సింగిల్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్సు మూడింటిలో గెల్చి, ఘనత జయం సాధించాడు.

ఫలితాలు: (వరుసక్రమంలో)

షటిల్ బాడ్మింటన్: (సింగిల్సు) డాక్టర్ బాబూరావు, ఎస్. రాములు (డబుల్సు): డాక్టర్ బాబూరావు, ఎస్. రాములు, వి. సుందరరాజన్ కె. వి. యస్. మూర్తి, (మిక్స్‌డ్ డబుల్సు:

ఎస్. రాములు, శ్రీమతి జైస్వాల్ కెప్టెన్ బి. యస్. సింగ్, వి. కె. సుందరరాజన్, (డబుల్సు) ... బి. బి. సింగ్, సుందరరాజన్, హెచ్. ఎ. రంగస్వామి.

టెన్నిస్: (సింగిల్సు): బి. వింటిల్‌టన్, జి. బాలకృష్ణ, (టేబుల్ టెన్నిస్): కె. యస్. దేవదాస్, జి. బాలకృష్ణ, (క్యారమ్స్) వి. కె. సుందరరాజన్, జి. బాలకృష్ణ, బి. బి. సింగ్, ఎరిక్ ఫెర్నాల్.

మణుగూరులో ఆటలపోటీలు

భద్రాచలం, మార్చి 11: మార్చి 10 నుండి 4వ తేదీ వరకు బూర్గంపాడ్ తాలూకా మణుగూరులో శ్రీ బి.బి.వి.కె. జ్ఞాపకార్థం జరిగిన ఆటల పోటీలలో భద్రాచలం జట్టు "వాలీబాల్" కప్పును గెల్చుకున్నది. ఈ జట్టులో రాష్ట్ర ఆటగాడు శ్రీ కోటగిరి మురళీమనోహర్ (కేప్టన్), పాణి, కృష్ణదాస్, కృష్ణ, శ్రీరాం, కాంతారావు, వీరస్వామి వాయుడు, బాలకృష్ణలు ఉన్నారు.

బాడ్‌మింటన్ (5)లో కొత్తగూడెం టీముపై భద్రాచలం టీము ఓడిపోయింది.

బాడ్‌మింటన్ డబుల్సులో కొత్తగూడెం రెడ్డి, దుర్గయ్యలు, భద్రాచలం మురళి, పాణిలపై గెలుపొందారు.

బూర్గంపాడ్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ తోటకూర వెంకటప్పయ్య బహుమతులు అందచేశారు. (మ.వి)

ఇతర వార్తలు

లాహోర్‌లో జరుగుతున్న అంతర్జాతీయ హాకీ క్రీడోత్సవంలో మలేషియా, స్పెయిన్‌ను 3—1 గోల్సుతో ఓడించింది.

శ్రీ వి. వి. గిరిచే అమృత్‌సర్ స్వర్ణ దేవాలయ సందర్శన

అమృతసర్, మార్చి 9: ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ ప్రసిద్ధ స్వర్ణాలయాన్ని సందర్శించారు. శ్రీ గిరికి శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ సిక్కు చరిత్ర గ్రంథాలను బహూకరించింది. శ్రీ గిరికి 'సరోపా' (వస్త్ర బహూకరణ)ను బహూకరించారు. అనంతరం శ్రీ గిరి చారిత్రాత్మక జలియన్‌వాలాబాగ్ సందర్శించారు. స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన వీరుల స్మృతికి ఒక నిముషంపాటు మౌనం పాటించి "స్వాతంత్ర్యజ్వాల" అనే స్మారకమందిరంపై పుష్పగుచ్ఛం ఉంచారు.



పేరొందిన మా 'ఉషా' బనియన్లకు బ్రేసియర్సుకు ఆంధ్రరాష్ట్రమంతటా జిల్లావారి ఏజెంట్లు కావలెను. ఈ వ్యాపారంలో లోగడ అనుభవము గలవారు. మరియు ముందుగా అడ్వాన్సు చెల్లింప గలవారు మాత్రమే వ్రాయవలెను.

ఉషా నిటింగ్ కంపెనీ
పి. బి. నం. 364 తిరుప్పూర్ — 4.

రేపే విడుదల్
ఉదయం ఆటతో ప్రారంభం
A.S.R. ఆంజనేయులు సమర్పించు
మాధవీ పిక్చర్స్

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: K.S. ప్రకాశరావు
నిర్మాతలు: T. సుబ్బారావు_G. రాజేంద్రప్రసాద్

విజయవాడ	-	రాజకుమారి	అమలాపురం	-	లీలామహల్
,,	-	నవరంగ్	కర్నూలు	-	అలంకార్
విశాఖపట్టణం	-	సరస్వతీపిక్చర్‌ప్యాలెస్	,,	-	నవరంగ్
గుంటూరు	-	శ్రీ శ్రీనివాస్	కడప	-	కృష్ణా
నెల్లూరు	-	శ్రీరామ్ (ఎయిర్‌కండిషన్)	,,	-	భాస్కర్
రాజమండ్రి	-	శ్యామలా టాకీస్	తిరుపతి	-	ఐ.యస్. మహల్
కాకినాడ	-	విజై	,,	-	రామ్‌రాజ్
తెనాలి	-	అలంకార్	అనంతపురం	-	శ్రీ వెంకటేశ్వర
విజయనగరం	-	సరస్వతి టాకీస్	,,	-	నీలం థియేటర్
ఏలూరు	-	రమామహల్	ప్రొద్దుటూరు	-	చాంద్
మచిలీపట్టణం	-	శ్రీ నవకళా	హైదరాబాద్	-	సాగర్
గుడివాడ	-	శ్రీ వెంకటేశ్వర	,,	-	అప్సర (లాల్‌దర్వాజా)
భీమవరం	-	శ్రీనివాసమహల్	,,	-	సంగం (ఎయిర్‌కండిషన్)
తణుకు	-	రాయల్ టాకీస్	సికిందరాబాద్	-	అంజలి
తాడేపల్లిగూడెం	-	విజయ టాకీస్	వరంగల్లు	-	నవీన్
శ్రీకాకుళం	-	శ్రీనివాసమహల్	నిజామాబాద్	-	అశోక్
ఒంగోలు	-	జయరాం	ఖమ్మం	-	శ్రీనివాస
చీరాల	-	మోహన్	భారత్ టాకీస్	-	మహబూబ్‌నగర్
రామచంద్రపురం	-	శ్రీ రాజగోపాల్	14-3-69 నుండి		అలంకార్‌టాకీస్-పర్లాకిమిడి

త్వరలో: గుంతకల్, నంద్యాల, బళ్ళారి, అనకాపల్లి

ఆంధ్ర:- లక్ష్మీఫిలిమ్సు
సీడెడ్:- జయలక్ష్మి
నైజాం:- వాణి
మైసూర్:- సుభాచిత్రా

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 70 విజయవాడ 13-3-1969 గురువారం 6 పేజీలు: 12 పైసె

పి.యస్.ఆర్.వక్కపొడి
స్పెషల్ అన్‌స్వీటు, స్వీటు
పి.యస్.ఆర్.కాఫీ&వక్కపొడి MFG. Co.
P.B.No.173 • విజయవాడ-1 PHONE No.5360

నిరుపేదగా మారిన పద్మనాభుడు

త్రివేంద్రం, మార్చి 12

తిరువనంతపురం అధినాధుడు, శ్రీ పద్మనాభస్వామివారి భూములను యావత్తు కేరళ ప్రభుత్వం కౌలుదార్లకు ఇచ్చివేస్తున్నది. ఇందుకుమార్కిస్టుమంత్రి గౌరీథామస్ బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించారు. ఈ బిల్లు ఫలితంగా దేవమాన్యాలపై దేవుని అధికారాలు హక్కులన్నీ కౌలుదార్లకు భుక్తమై పోతాయి.

రాష్ట్రంలో ఆందోళన పరిస్థితికి కాంగ్రెస్ అంతఃకలహాలే కారణం

బడ్జెట్‌పై శాసనసభ చర్చలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

తెలంగాణా రక్షణలను సత్వరమే అమలుజరపాలని ప్రభుత్వానికి అభ్యర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 12:— రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై నేడు కొనసాగిన చర్చలో సభ్యులు తెలంగాణా రక్షణలను సత్వరంగా అమలు జరపాలని అభ్యర్థిస్తూ, ప్రస్తుత ఆందోళనకు కాంగ్రెస్ పక్షంలోని ముఠాతత్వమే కారణం అని వారు నిశితంగా విమర్శించారు.

అన్ని సమస్యలను కాలమే పరిష్కరిస్తుందని ఉదాసీనవైఖరి ప్రమాదకరం అని, రాష్ట్ర సమైక్యతకు గట్టి చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

రాష్ట్ర శాసనసభలో నేటి ఉదయం బడ్జెట్ (వోట్ ఆన్ అక్కౌంట్) పై చర్చ కొనసాగింది. కడప జిల్లాలో ఉప్పు ఖరీఫేషన్ ప్రాజెక్టులను చేపట్టాలని శ్రీ రహమతుల్లా విజ్ఞప్తి చేస్తూ 1962 లో తాగురుపేట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు కాని ఇంత వరకు దానిని పూర్తి చేయలేదని ప్రభుత్వం ఈవిధమైన వైఖరిని అవలంబిస్తే ముందు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయం లభించడం కష్టం అని అన్నారు. పరిశ్రమల [illegible] తాలూకాకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని కోరారు.

మద్య నిషేధాన్ని రద్దుచేయాలని, దీని వల్ల ఎక్కువ ఆదాయం లభించగలదని శ్రీ ఒ. వెంకట సుబ్బయ్య (కాం.) కోరారు. నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాల ప్రయోజనార్థం సోమశిల ప్రాజెక్టు, కణుపూరు, కావేరి కాలువల నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన అభ్యర్థించారు.

విద్యావిధానంలో తరుచూ మార్పులు చేయడంవలన ప్రమాణాలు తగ్గిపోతున్నాయని— ఆయన అన్నారు.

సభలో సభ్యులు చేసే నిర్మాణాత్మక సూచనలన్నీ బధిరునివద్ద శంఖం వూదినట్లుగా వృధా అవుతున్న కారణంగా తమ సభ్యత్వానికి రాజీనామాచేసిన శ్రీ టి. నాగిరెడ్డిని, శ్రీ కె.మునుస్వామి (స్వ.) అభినందించారు. పన్నులు పెంచారు ఆదాయం పెరిగింది కాని ప్రభుత్వము ఆడబ్బుతో ఏంచేస్తున్నది? అనిఆయన అడిగారు.

హరిజన సంక్షేమ పథకాలవల్ల హరిజనులకు ఏటువంటి ఉపయోగం సహాయం కలుగడంలేదని ఆయన ఫిర్యాదుచేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌లు పనిచేసే తీరును ఆయన విమర్శించారు.

వేసక్షమిషా చికిత్సలు చేసేందుకు హరిజనులకు డబ్బు ఎరచూపుతున్నారని ఆయన ఆరోపించారు. వెనుకబడిన తరగతుల కమిషన్ సంగతి ఏమిటో స్పష్టంగా చెప్పాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతం ఏర్పడ్డ పరిస్థితిపట్ల శ్రీ మునిస్వామి విచారం వెలిబుచ్చుతూ ఆంధ్రేతరులుకూడా నానాహింసకు గురవుతున్నారని ఆయన అన్నారు.

ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి వెనుక ఉన్న వారికి నిర్దిష్ట ఆశయాలు, ధైర్య సాహసాలు ఉంటే వారు బహిరంగంగా — ప్రత్యేక తెలంగాణాకై అభ్యర్థించాలని ఆయన కోరారు.

శ్రీ ఎ. వాసుదేవరావు : దయవుంచి మమ్మల్ని ఆమేరకు ప్రేరేపించకండి కాలమే అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఉదాసీన వైఖరిని అవలంబించడం ప్రమాదకరం అని శ్రీ ఎ. రామిరెడ్డి (కాం) అన్నారు.

రాష్ట్ర సమైక్యతను సంరక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని శ్రీ రామిరెడ్డి సూచించారు. "మనమంతా ఆంధ్రులమే, మనం మనకొరకే ఈ సమస్యను పరిష్కరించుకొందాం. విశాల దృక్పథంతో యోచిస్తే ప్రస్తుత ఆందోళన స్వల్పమైనదే. మన రాష్ట్ర హోదా దిగజారిపోకుండా మనం కాపాడుకోవాలి" అని ఆయన అన్నారు. మొదట రాష్ట్ర శ్రేయః ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని డాక్టర్ నాగన్న (కాం) అన్నారు.

రాజమండ్రిలో పేపర్ మిల్లులు ఒక ప్రైవేట్‌పార్టీకి అప్పగించడంవల్ల అక్కడ ఏర్పడ్డ అసంతృప్తిని గూర్చి శ్రీ సి. ప్రభాకర చౌదరి (కమ్యూ) ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజలంతా — వారు రాయలసీమవారైనా,

(మిగతా 3 వ పేజీలో)

వరంగల్ విద్యార్థుల సమ్మె కొనసాగింపు

శుక్రవారం జిల్లా కన్వెన్షన్

వరంగల్, మార్చి 12: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసంవాదిస్తున్న విద్యార్థులు వరుసన మూడవరోజున కూడా నేడు సమ్మె కొనసాగించారు. వరంగల్ జిల్లాలోని విద్యార్థులు శుక్రవారంనాడు సాయంకాలం ఆరు గంటలకు హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశమై తమభావికార్యక్రమాన్ని నిర్ణయించుకొంటారని ఒక విద్యార్థి ప్రతినిధి అన్నారు.

పాఠశాలలకు విద్యార్థుల గైర్‌హాజర్

హైదరాబాద్, మార్చి 12: ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుజరిగేంతవరకు తరగతులకు గైరుహాజరు కావాలని విద్యార్థి కార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపును అనుసరించి రెండవరోజుకూడా తెలంగాణా జిల్లాలో, జంటనగరాలలో అన్ని [illegible]

నేడు ఉస్మానియా యూనివర్సిటీ నిర్జన ప్రదేశంగా కనిపించింది. అవరణలో తరగతులు ఏవీ జరగలేదని యూనివర్సిటీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

నగరంలో అక్కడక్కడ రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. గన్‌ఫౌండ్రీలో మిషన్ స్కూలు వద్ద విద్యార్థులు స్కూలు వద్ద విద్యార్థులు పోలీసుల బృందంపై రాళ్ళు రువ్వారు. కాని ఎవరూ గాయపడలేదు. సాయుధ పోలీసులు విద్యార్థులను తరిమికొట్టారు. ఆర్.బి.వి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల, కొన్ని ప్రైవేటు స్కూళ్లు నేడు పనిచేయలేదు. రాజేంద్ర వ్యవసాయ కళాశాల

తిరుపతివద్ద విమానాశ్రయం

న్యూఢిల్లీ, మార్చి 12: తిరుపతి వద్ద నూతన విమానాశ్రయ నిర్మాణానికి, రోడ్డు వేయడానికి 200 ఎకరాలభూమిని ఉచితంగా ఇవ్వగలనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధృవపరచిందని టూరిజం, పౌరవిమానయాన మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

విమానాశ్రయ నిర్మాణానికి తిరుపతి దేవస్థానం రు 15 లక్షలను విరాళంగా ఇవ్వనున్నదని, ఈ పథకాన్ని పౌరవిమానయాన శాఖ పథకాలలో చతుర్థ ప్రణాళికలో చేర్చనున్నట్లు మంత్రి తెలిపారు.

ఉగ్రవాద కమ్యూనిస్టు నాయకుడు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతంలో జరుగుతున్న సాయుధ పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయడానికి నిశ్చయించు కున్నారు.

డి. పి. మిశ్రా ఎన్నిక రద్దు

జబల్పూరు, మార్చి 12: 1963 మే నెలలో మధ్యప్రదేశ్ శాసనసభ ఉప ఎన్నికలో విజయంసాధించిన శ్రీ డి. పి. మిశ్రా ఎన్నిక చెల్లనేరదని హైకోర్టు డివిజన్‌బెంచి తీర్పు చెప్పింది. డి. పి. మిశ్రా ప్రస్తుతం మధ్య ప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్‌నాయకుడు.

తిరిగి 1967 జనరల్ ఎన్నికలలో శ్రీ డి. పి. మిశ్రా ఎన్నిక అయినప్పటికీ ప్రజాప్రాతినిధ్యం చట్టం 100(1) సెక్షన్ క్రింద అక్రమ చర్యలకు ఒకసారి ఎన్నిక రద్దు అయిన తరువాత ఆరుసంవత్సరాలవరకు శాసనసభ, పార్లమెంటుకు ఎన్నిక కావడానికి అర్హత ఉండదు.

1963 ఉప ఎన్నికలో శ్రీ డి. పి. మిశ్రా అక్రమచర్యలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు రుజువయినవని హైకోర్టు న్యాయమూర్తులు అభిప్రాయం వెలిబుచ్చారు. ఉప ఎన్నికలో శ్రీ మిశ్రాతో పోటీచేసిన పి. ఎస్. పి. అభ్యర్థి శ్రీ కమల్‌నారాయణశర్మ దాఖలు చేసుకొన్న పిటిషన్‌పై ఈ తీర్పుచెప్పారు.

వైద్య విద్యార్థులపై లాఠీచార్జి జరగలేదు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 12: నిన్న శాసనసభా మందిరం ఆవరణలో ప్రవేశించిన గాంధీ వైద్య కళాశాల విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందను ఆరోపణను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు త్రోసిపుచ్చారు.

ముఖ్యమంత్రి యిలా అన్నారు "శాసనసభా భవనం ముందు నిరాహారదీక్ష జరుపుతున్న హవుస్ సర్జన్లను చూడడానికి నిన్న ఉదయం సుమారు వందమంది విద్యార్థులు గుంపుగా వచ్చారు. సభలు, సమావేశాలు నిషేధ ఉత్తరువు అమలులో ఉన్న హేతువుగా పోలీసులు అయిదుగురికంటె ఎక్కువ మందిని గుమికూడనీయక పోవడం సహజం. పోలీసులు విద్యార్థులను వెనక్కు నెట్టారు. ముగ్గురు విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకుని, తరువాత విడిచిపెట్టారు''.

వైద్య విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందని నిన్న శ్రీమతి ఈశ్వరీబాయ్ చేసిన ఆరోపణకు జవాబుగా ముఖ్యమంత్రి పైవిధంగా తెలియచేశారు.

శ్రీ సి. వి. కె. రావు — ప్రభుత్వం వారి సమస్యనెందుకు పరిశీలించదు?

ముఖ్యమంత్రి — హవుస్ సర్జన్లకిస్తున్న స్టైపెండు మహారాష్ట్రలో కంటె ఎక్కువ అయినప్పటికీ ప్రభుత్వం యీవిషయాన్ని పరిశీలిస్తుంది.

శ్రీ జంగారెడ్డి — విద్యార్థులపై లాఠీ ప్రయోగం జరగలేదని పోలీసులు చేసిన ప్రకటనను నమ్మడమెట్లు?

శ్రీ పూల సుబ్బయ్య — ఈవిషయాన్ని తప్పక పరిశీలించగలమని నోటిమాటగా హామీ యిచ్చినందువల్ల ఒరిగేదేమీలేదు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 12: జాతీయాభివృద్ధి మండలి సమావేశాలు ఏప్రిల్ 19, 20 తేదీలలో జరుగుతాయి.

ఈ సమావేశాన్ని మార్చి 22వ తేదీన జరపడానికి మొదట్లో నిర్ణయించారు.

అయితే కేంద్ర మంత్రివర్గం నిన్న సమావేశమై, ఈ సమావేశాలను వాయిదా వేయడానికి నిర్ణయించారు.

న్యూ ఢిల్లీ, మార్చి 13: రాజ్యసభసమావేశాలను మార్చి 31 వరకు పొడిగించినట్లు డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వయొలెట్ ఆల్వా ప్రకటించారు.

నలుగురు తెలంగాణా మంత్రుల 'ఘెరావ్'

విద్యార్థుల ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో నూతన ఘట్టం: పలువురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 12:— ప్రత్యేక తెలంగాణాకొరకు ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు నేడు మొదటిసారిగా తెలంగాణా ప్రాంతానికి చెందిన నలుగురు మంత్రులను 'ఘెరావ్' చేయడంతో, ఇంతవరకు సాగుతున్న ఆందోళన నూతన ఘట్టంలో పడింది. ఈ నలుగురు మంత్రులు శాసనసభకు వెడుతూవుండగా అటకాయించి ఘెరావ్ చేశారు.

మంత్రుల కార్లముందు విద్యార్థులు దారి కడ్డంగా పడుకుని అటకాయించారు. మిగిలిన విద్యార్థులు కార్ల చుట్టుముట్టారు. పోలీసులు నాలుగుచోట్ల జోక్యం కలిగించుకుని విద్యార్థులను కస్టడీలోకి తీసుకొన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఆమోదించి, రాజీనామా సమర్పించేవరకు తొమ్మిదిమంది తెలంగాణా మంత్రులను ఘెరావ్ చేయగలమని విద్యార్థుల ప్రతినిధి తరువాత విలేఖరులకు తెలియజేశారు.

శాసనసభలో ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీని ఘెరావ్ చేయడంగురించి, మంత్రి నుండి స్వయంగా సమాచారం సంపాదించడానికి ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రయత్నించాడు. కాని ఈ విషయమై తాను చెప్పదగింది ఏమీలేదని ఆయన అన్నారు.

రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజును కూడా విద్యార్థులు ఘెరావ్ చేశారు. తరువాత విలేఖరులు కలుసుకోగా ఈవిషయమై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డిని కూడా విద్యార్థులు ఘెరావ్ చేశారు.

వి. బి. రాజు ఇంటిముందు ఘెరావ్ తీవ్రంగా జరిగింది. రెవిన్యూమంత్రి కారులో బయటికి రాగానే చాలామంది యువకులు అటకాయించగా, విధిలేక కారును లోనికి తీసుకుని రావలసి వచ్చింది తరువాత పోలీసులు [illegible] విద్యార్థులను చెదరగొట్టారు.

తెలంగాణా మంత్రుల ఇళ్ళవద్ద పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు ఉదయమే సిద్ధారెడ్డి, నరసింగరావు గార్ల ఇళ్ళకు వెళ్ళి విజ్ఞప్తి పత్రాలను అందజేశారు.

హైదరాబాద్ నగరంలోని విద్యార్థులు తమ పాఠశాలలముందు గుమిగూడి నినాదాలు చేశారు. కొన్ని ప్రాంతాలలో నిరాహార దీక్షలను ప్రారంభించారు.

నగరంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు పోలీసులు కొందరిని నిర్బంధంలోకి తీసుకొన్నారు. కాని జంటనగరాలలో ఏటి సంఘటనలు జరగలేదని పోలీస్‌కమిషనర్ తెలియజేశారు.

విద్యార్థులు గుమిగూడకుండా నివారించడానికి పోలీసులు గస్తీ ఏర్పాటుచేశారు. హైదరాబాద్‌లోను, పరిసరాలలోను కళాశాలలు హైస్కూళ్ళు దాదాపు పనిచేయలేదు.

మద్రాసు, మార్చి 12: తమిళనాడు శాసనమండలి తిరిగి మార్చి 25వ తేదీన సమావేశమవుతుంది.

సంయుక్తదళ్ నాయకుని గవర్నర్ ఆహ్వానించినట్లు చవన్ వెల్లడి

లోక్‌సభలో ప్రతిపక్షాల తీర్మానం ఓటమి

న్యూ ఢిల్లీ, మార్చి 12: మధ్యప్రదేశ్‌లో నూతన మంత్రివర్గ స్థాపన నిమిత్తం సంయుక్తదళ్ నూతన నాయకుడు శ్రీ రాజా నరేంద్రసింగ్‌ను వెంటనే గవర్నర్ ఆహ్వానించనందుకు 'అసమ్మతి తెలియజేస్తున్న' ప్రతిపక్షాల తీర్మానాన్ని లోక్‌సభ నేడు తిరస్కరించింది.

మూడు గంటలపాటు తీవ్ర వాదోపవాదాలతో చర్చ కొనసాగిన అనంతరం ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది.

సంయుక్తదళ్ నూతన నాయకుని మంత్రివర్గం ఏర్పాటు నిమిత్తం గవర్నర్ కె. సి. రెడ్డి ఆహ్వానించినట్లు హోంమంత్రి శ్రీ చవన్ లోక్‌సభలో తెలియజేశారు. శ్రీ చవన్ ప్రకటన ప్రతిపక్షాలకు సంతృప్తి కలిగించక పోవడంతో తీర్మానంపై తీవ్రస్థాయిలో చర్చ కొనసాగింది.

రాజా నరేంద్రసింగ్‌ను మంత్రివర్గం ఏర్పాటు విషయమై ఆహ్వానించి, పార్టీ రాజకీయాలలో జోక్యం కలిగించుకున్నందుకు గవర్నర్‌ను వెనక్కు పిలిపించాలని, దీనికి అంగీకరిస్తే తన తీర్మానాన్ని ఉపసంహరించుకొనగలనని శ్రీ మధులిమాయే ఒకదశలో హామీ యిచ్చారు. ఇదే సమయంలో శాసనసభ సమావేశాన్ని నిరవధికంగా నిలుపుదల చేయడం అన్నది ముఖ్యమంత్రి సలహాపై జరిగిందని కూడా తెలియజేశారు.

సంయుక్తదళ్ నాయకుని మంత్రివర్గం ఏర్పాటు విషయమై గవర్నర్ ఆహ్వానించినందున ఇక ప్రతిపక్షాల తీర్మానంపై చర్చ కొనసాగించ వలసిన అవసరం ఏమున్నదని కాంగ్రెస్ సభ్యులు ప్రశ్నించారు.

కాని స్పీకర్ సంజీవరెడ్డి వీరి అభ్యంతరాన్ని త్రోసిపుచ్చి తాత్కాలిక ముఖ్యమంత్రి సలహాపై శాసనసభ సమావేశాన్ని నిలుపుదలచేసే అధికారం గవర్నర్‌కు గలదా అన్న అంశాన్ని పరిశీలించవలసి ఉన్నదని స్పష్టం చేశారు.

శ్రీ లిమాయే తన ప్రసంగంలో మధ్యప్రదేశ్ గవర్నర్ చర్య తీవ్రమైనదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంకట సుబ్బయ్య నిర్భయంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చడం ప్రశంసనీయమని అన్నారు.

శ్రీనరేశ్ చంద్ర సమ్మతి

భోపాల్, మార్చి 12: మధ్యప్రదేశ్‌లో నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందన్న రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి ఆహ్వానాన్ని విధాయక్‌దళ ప్రతినిధి సరన్

(మిగతా 3వ పేజీలో)

మధ్యప్రదేశ్ అసెంబ్లీ వార్తలు - 3 వ పేజీలో

తెలంగాణా నిధులపై లలిత్‌కుమార్ నివేదిక

కౌన్సిల్‌లో ప్రతిపక్షసభ్యుల వాదం

హైదరాబాద్, మార్చి 12: తెలంగాణా మిగులు నిధులపై కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీ లలిత్ కుమార్ నివేదిక కాపీలను సమర్పించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టిన ఫలితంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై శాసనమండలిలో ముందు నిర్ణయించిన రీతిగా నేడు చర్చ ప్రారంభం కావడానికి వీలులేక పోయింది.

లలిత్ కుమార్ నివేదికను దృష్టిలోపెట్టుకుని చర్చను కొనసాగించడం మంచిదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు సూచించగా, శ్రీ వి. రామారావు (జనసంఘ) బలపరిచారు.

దీనిపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ రేపు ఉదయం 11 గంటలకు శాసనసభ స్పీకర్, శాసనమండలి అధ్యక్షులతోపాటు వివిధపార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి శాసనసభలో ఈ నివేదికను సమర్పించే విషయమై చర్చించగలనని ముఖ్యమంత్రి అన్నారు.

ఉభయ శాసనసభలలో కనీసం ఒకదానిలో అయినా నివేదికను సమర్పించిన తరువాతనే ఇతరులతో దీనిపై చర్చించవచ్చునని శ్రీ డి. సుబ్రహ్మణ్యం సూచించారు.

బడ్జెట్‌పై చర్చను కొనసాగించడం పట్ల సభ్యులకు ఇష్టమేనా అని అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి సూచించగా దానికి ప్రతిపక్ష సభ్యులు అంగీకరించారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి కొంతసేపు ప్రసంగించారు. తరువాత రేపు సాయంత్రం 4 గంటలకు శాసనమండలి వాయిదా పడింది.



కనపడుట లేదు

మల్లిరెడ్డి సాంబిరెడ్డి, 16 సం.లు, ఎత్తు షుమారు 5 అ.లు, ఎరుపు, సన్నగా వుండును. ఈ కుర్రవాని ఆచూకి తెలిపిన లేదా అప్పజెప్పిన తగు బహుమతి ఇవ్వబడును

బాబూ!

నీవు వెళ్ళినప్పటి నుండి మేమంతా దిగులుతో యున్నాము. మీ అమ్మ మంచము పట్టినది. వెంటనే తిరిగి రావలయును.

మల్లిరెడ్డి భీమిరెడ్డి, చినకూరపాడు. సత్తెనపల్లి తాలూకా, గుంటూరు జిల్లా.

ఉగాది పండుగలు సంతోషంగా జరుపుకోడానికి

సిల్కు, నైలెక్సు, డార్లన్ చీరలు ఇంకను సూటింగులు, షర్టింగులు మా వద్ద కొనండి.

సిటిజన్

83, జయచామ రాజేంద్ర రోడ్, బెంగుళూరు-2

ఫోన్: 24000

వాయిదాలమీద ట్రాన్సిస్టర్



నేషనల్ షిలిక్సు 3బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు వెలసరి రు. 10— వాయిదాలలో

పొందండి. Music & Sound (APV-10) P.O. Box NO. 1576, Delhi-6.

హిందూస్థాన్ షిప్ యార్డు లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

గాంధిగ్రాం. విశాఖపట్టణం

ఇండియా

మిగిలిపోయిన హాట్‌రోల్డు బ్లాక్‌షీట్లు బి.ఎస్ 1079 గ్రేడు '0'—16.0×900×2500 మరియు 20జ×900×2500 "వున్నవి వున్నట్లుగా" అమ్మకము నకులభించును. ఆసక్తి కలవారు సీల్డు టెండర్లు 24—3—69 లోగా రు 2500—లు టెండరు డిపాజిట్టు కు విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ విశాఖపట్నం పేర, జారుచేసిన బ్యాంకు డ్రాఫ్‌తో పంపవచ్చును. టెండర్లు 25—3—69 ఉ. 11 గం. కు [illegible]

ఆర్. సి. చిత్రా, కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్.

ఆంధ్ర సేట్ వేలూరు, మద్రాసుపిలుపు

మీ జబ్బుల కన్నింటికి కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి దిగువచోట్ల సంప్రదించండి.



నెల్లూరు: 13 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం.ల వరకు) (శ్రీకోపులలాడ్జి కనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా, ఫోన్ 376.

తిరుపతి: 14 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం.ల వరకు) బాలాజి లాడ్జి ఫోన్ 4.

కదిరి: 15 మార్చి (ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) క్లైరాండిలాన్ పోస్టాఫీసు రోడ్.

కర్నూలు: 16 మార్చి ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) ఉడ్‌లాండ్స్ హోటల్ ఫోన్ 220.

అనంతపురం. 17 మార్చి (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) హోటల్ ఆరం బోర్డింగ్ అండ్ లాడ్జింగు, న్యూ టౌన్ ఫోన్: 218.

మదనపల్లె: 18 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) అశోక్ హోటల్.

వేలూరు: 19 మార్చి ఉ. 7—30 నుంచి సా. 4 గం. [illegible] గాంధి రోడ్., ఫోన్: 1103

మద్రాసు: 20, 21 మార్చి ఉ. 7—30 నుండి మ. 1 గం.వరకు మరియు సా. 4—00 నుండి రా. 7 గం. ల వరకు) ఉడ్‌లాండ్సు హోటల్ ఎడ్వర్డ్ ఎల్లియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్: 83111.

క్షణం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమమును గుర్తుంచుకొని దిగువ జబ్బులకు వారి గొప్ప వైద్యసలహా పొందండి. గుండెజబ్బులు జీర్ణాశయవ్యాధులు, పాతిభవం అతి మూత్రము, భగందరము, మూలశంఖ, నరముల బలహీనత, విసరక్తములు, మూర్ఛ శ్వేతకుష్ఠు, ఉబ్బసము, నడుము నొప్పులు ఇంకా అనేక దీర్ఘమైన మొండి రోగములు.

KALPA PHARMACY

Navaratna Chowk, Jullundur City. KP—NP—12-C

అమెరికా క్షమాపణ

వాషింగ్టన్, మార్చి 12: వియత్నాం యుద్ధంలో నిమగ్నమై ఉన్న సందర్భంలో తమ నౌకాదళ సైనికులు లావోస్ భూభాగాన్ని అతిక్రమించినందుకు అమెరికా లావోస్‌కు క్షమాపణ చెప్పుకున్నదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

శ్రీ కీలక నామసంవత్సర

ఫాల్గుణ బహుళ దశమి

1969 మార్చి 13 గురువారం

బహుళ దశమి: రా. 8—40

పూషా: ప 2—06

వర్జ్యం: రా 9—20 ను 10—59 వరకు

అనుభూతుల వైవిధ్యం

దివ్యచైతన్యం కొందరిలో శిరస్సు, హృదయం, నాభి. మూలాధార స్థానములలోనికి క్రమముగ అవతరించి శరీరమంతటా వ్యాపించవచ్చు. మరికొందరిలో, అట్టి అవతరణమున్నప్పటికి ఏమీ లేకుండ దివ్య శాంత్యాదుల ఉన్మీలనం మాత్రమే సంభవించవచ్చు. విశ్వచేతనలోనికి విస్తరణం కొందరిలో జరుగగా, ఆకస్మికముగా విశాలత నొందిన బుద్ధిలోనికి జ్ఞానం పొర్లుకొనిరావడం వేరొక కొందరిలో ఘటిల్లవచ్చు. ఎట్టి అనుభూతికైనను సాధకుడు సిద్ధమై వుండవలసిందే.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 13, గురువారం

సూయజ్ ప్రాంతంలో భీషణ సమరాలు

సూయజ్ కాల్వ కిరువైపులా గల ఇజ్రేలీ, ఈజిప్షియన్ శతఘ్ని దళాల మధ్య ఇటీవల పదే పదే చెలరేగిన భీషణ సమరాలు సంప్రదింపులద్వారా పశ్చిమాసియా సమస్యా పరిష్కారాన్ని మరింత దుస్సాధ్యం చేస్తున్నాయని చెప్పక తప్పదు. ఈ ప్రాంతంలోని మిత్రరాజ్య సమితి పరిశీలక బృందాల కథనం ప్రకారం ఈ పోరాటము లన్నింటి యందునూ మొట్టమొదటగా కవ్వింపు చర్యలు జరిపినది ఈజిప్టీయులే. కానీ, ఇందుమూలముగా వారు ఇజ్రేలీల చేతులలో మరల తీవ్రంగా దెబ్బతినడం సంభవించినదే తప్ప, అంతకంటే సాధించ గలిగిన ప్రయోజనం శూన్యం.

ఈ సంఘర్షణల సందర్భంలోనే ఈజిప్టు తన సర్వసేనానిని కోల్పోవడం కూడా సంభవించినది. సమితిచే నియమితుడైన మధ్యవర్తి తోడ్పాటుతో శాంతి సాధన మార్గాల నన్వేషించడానికి బదులు ఈజిప్టు చీటికీ మాటికీ ఈ కవ్వింపు చర్యలకు దిగడం వల్ల ఏమి సాధించ దలచుకుంటున్నదో అర్థం కావడం లేదు. ఈ కవ్వింపు చర్యలు ఒకవేళ తనకు విజయాన్ని చేకూర్చిపెట్టితే, వెనుకటి ఘోర పరాజయాన్ని కొంత వరకు కూడదీసుకుని హెచ్చుబలంతో రాజీ సంప్రదింపులకు దిగే అవకాశం ఉంటుందని బహుశా దాని అభిప్రాయమై ఉండవచ్చు. కానీ, ఈ కవ్వింపుల పర్యవసానం దీనికి కేవలమూ భిన్నంగా తయారవుతూ ఉన్న సంగతి సుస్పష్టమే.

ఇజ్రేల్‌పై పాలస్తీనా విమోచనోద్యమపు గెరిల్లా దళాలు కొనసాగించే దాడుల ఫలితాలు కూడా ఇంచుమించు ఇదే రకంగా వుంటున్నవి. అరబ్ రాజ్యాలలో స్థావరాలేర్పరచుకుని, వాటి అండదండలతోనే ఈ గెరిల్లాదళాలు తమ దాడులను కొనసాగిస్తున్న వనే సంగతి కాదనడానికి వీలులేదు. వాటికీ తమకూ సంబంధం లేనట్లు ఈ రాజ్యాలు బుకాయించడం మాత్రం జరుగుతూ వున్నది. ఈ పరిస్థితిలో ఇజ్రేల్ వివిధ అరబ్ రాజ్యాలలో పాలస్తీనా గెరిల్లాల స్థావరాలుగా తాము భావించిన వాటిపైన ఎడనెడ తీవ్రమైన దాడులు జరుపుతూ, ఆ యా రాజ్యాలకు విశేషనష్టాలను కలిగిస్తూ వుండడంలో ఆశ్చర్యం లేదు.

1967 యుద్ధంలో తా నాక్రమించిన అరబ్ రాజ్య భూభాగాల నుండి తన సేనలను పూర్తిగా ఉపసంహరించుకోడానికి ఇజ్రేల్ అంగీకరించే పక్షంలోనే ఇరు పక్షాల మధ్య రాజీ కుదరడానికి వీలుంటుందనే మాట వాస్తవమే. పశ్చిమాసియాలో ఇజ్రేల్ ఉనికిని ఆమోదించి, అంతర్జాతీయ జల మార్గాలను ఇజ్రేల్ నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చునని సైతమూ గుర్తించడానికి అరబ్ రాజ్యాలు సిద్ధమయ్యే టప్పుడు, అరబ్ రాజ్యాలు కోరే సైనికోపసంహరణను నిరాకరించడం ఇజ్రేల్‌కు ఎంతమాత్రమూ సులభం కానేరదు. ఈ సైనికోపసంహరణం జరిగితీరాలని భద్రతా సంఘం ఇదివరలోనే తీర్మానించి ఉన్నది. ఇజ్రేల్ తప్పని సరిగా అందు కంగీకరించే టట్లు చెయ్యడానికి తగిన వాతావరణాన్ని కల్పించడమే ఇప్పుడు కావాలి. అరబ్ రాజ్యాల కవ్వింపు చర్యలు ఈ అనుకూల వాతావరణ సృష్టికి ఎంతమాత్రమూ దోహదం చెయ్యనేరవు.

అరబ్ రాజ్యాల కవ్వింపు చర్యల దృష్ట్యా, తన ఆక్రమణలోని భూభాగాలలో తాను మరింత దృఢంగా తిష్ఠ వేసుకుని అక్కడ నుంచి ససేమిరా కదలకుండా వుండడానికే ఇజ్రేల్ నిశ్చయించు కోవచ్చును. యుద్ధ పద్ధతి ద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని అరబ్ రాజ్యాలు ఇప్పటికీ ఆశిస్తూ వుంటే, వాస్తవిక పరిస్థితులను బొత్తుగా అవి గుర్తించలేక పోతున్నాయనే అనుకోక తప్పదు. యుద్ధ పద్ధతి అరబ్‌రాజ్యాలకే లాభదాయకంగా పరిణమిస్తుందన్న హామీ ఏమీ లేదు. పైపెచ్చు అది వాటికి మరింత నష్టదాయకంగా కూడా పరిణమించవచ్చు. ఇటీవలి కవ్వింపు చర్యల ఫలితంగా అది సాధించ నేర్చినది ఏమిటి ?

యుద్ధ పద్ధతిద్వారా కాక, రాజీ సంప్రదింపులద్వారానే పశ్చిమాసియా సమస్య పరిష్కారం కావడం శ్రేయస్కరం. కవ్వింపు చర్యలతో సమస్యను మరింత విషమింప చెయ్యక అరబ్ రాజ్యాలు వాస్తవిక పరిస్థితులను గుర్తిస్తూ ధీరోదాత్తతతో ప్రవర్తింప నేర్చినప్పుడు సమితి ఆధ్వర్యాన కొనసాగే రాజీ సంప్రదింపులు వాటి శ్రేయోభివృద్ధులకు భంజకంగా పరిణమిస్తవని భయపడవలసిన పని లేదు.

హౌస్ సర్జన్ల సమ్మె

రాష్ట్రంలో హౌస్ సర్జన్లు పన్నెండు రోజులుగా సమ్మెచేస్తున్నా వీరి కోరికల విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చర్యా తీసుకోలేదు. కాగా, ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ అన్సారీ మంగళవారం శాసనసభలో వచ్చిన ప్రస్తావనను పురస్కరించుకుని వీరి కోరికలను ప్రభుత్వం మన్నింప జాలదని, ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో హౌస్ సర్జన్ల కంటే ఆంధ్రప్రదేశ్ హౌస్‌సర్జన్లు ఎక్కువ సౌకర్యాలను అనుభవిస్తున్నారని ప్రకటించారు. మంత్రి వెల్లడించిన వివరాలను బట్టి చూచినా మహారాష్ట్రలో ఉపకార వేతనం తక్కువగా వున్నా, ఇతర సౌకర్యాలు కొన్ని అధికంగా వున్నట్లు స్పష్టమవుతున్నది.

ఉపకార వేతనాన్ని వంద రూపాయలు పెంచాలనే హౌస్ సర్జన్ల కోరికను మన్నించి నందువల్ల ప్రభుత్వానికి అదనంగా అయ్యే ఖర్చు పన్నెండు లక్షల రూపాయలు మాత్రమేనని వీరి సంఘ అధ్యక్షుడు వాదిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈఅదనపుఖర్చును భరించగల స్థితిలో లేదు. అయితే, హౌస్ సర్జన్ల రెండవ కోరికను మన్నించి నందువల్ల ప్రభుత్వాదాయం సుమారు సలక్షై వేల రూపాయల మేర మాత్రం తగ్గుతుంది కనుక, ఈ కోరిక నైనా వెంటనే మన్నించవచ్చును. హౌస్ సర్జన్ల నిబంధనల ప్రకారం ఒక సంవత్సరం పనిచేసిన తరువాత, మరొక సంవత్సరం కూడ పనిచేయ దలచినప్పుడు ప్రభుత్వం వారినుంచి నెలకు ముప్పయి రూపాయలు వసూలుచేయాలనే నిబంధన సబబుగా లేదు.

హౌస్ సర్జన్లు వృత్తిలోనో, ఉద్యోగంలోనో ప్రవేశించే ముందు మరి కొంత అనుభవం పొందాలని కుతూహల పడుతున్నప్పుడు వారి నుంచి రుసుము వసూలు చేయడం ఏ దృష్టితో చూచినా, న్యాయంగా కన్పించదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రుసుము వసూలును మానివేసి, ఇతర సౌకర్యాలను కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని మంత్రి హామీ ఇస్తే హౌస్ సర్జన్లు వెంటనే సమ్మె విరమించవచ్చు.

దాదాపు వెయ్యి మంది హౌస్ సర్జన్లు సమ్మె చేస్తుంటే ఆస్పత్రులలో పరిస్థితి మామూలుగానే వున్నదని, రోగులకు ఏ విధమైన అసౌకర్యం కలుగడం లేదని మంత్రి శ్రీ అన్సారీ అన్నారు. హౌస్ సర్జన్ల సంఘాధ్యక్షుని ప్రకటన ఇందుకు పూర్తిగా విరుద్ధంగావున్నది. వారి అభిప్రాయాలు ఏమైనా ఈసమ్మెను కొనసాగ నివ్వడం ఎవ్వరికీ ప్రయోజనకరంగాదు. క్రిందటి వారం హౌస్ సర్జన్ల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసిన తరువాత ఒకటి రెండు రోజులలో సమ్మెను విరమించే అవకాశం వున్నదని ప్రకటించారు. సమ్మె కొనసాగుతూ ఉండడమేగాక కొందరు పంతులవారి నిరాహారదీక్షను సాగిస్తున్నందు వల్ల మరింత క్లిష్టమైనది. నిరాహార దీక్ష సాగిస్తున్న వారిని పరామర్శించ డానికి వెళ్లిన వైద్యవిద్యార్థులపై మంగళవారం రాజధానిలో లాఠీచార్జీ చేయడం వల్ల కొన్ని అనుబంధ సమస్యలు ఉత్పన్న మవుతున్నవి.

ముఖ్యమంత్రి వెంటనే జోక్యం కలిగించుకుని సమ్మెవిరమణకు తోడ్పడగల హామీలను ఇవ్వడం అవసరం. ప్రభుత్వం ఇంతకంటె అతి ముఖ్యమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. ఈ చిల్లర సమస్యలను పెరగనివ్వడం వాంఛనీయం కాదు.

అసెంబ్లీవద్ద రిజర్వు పోలీసులు

సభాపతి శ్రీ సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 12: శాసనసభా మందిరం ఆవరణలో రిజర్వు పోలీసు లుండడంతో ముఖ్యమంత్రి కెట్టి సంబంధమూ లేదనీ, ఆవరణ లోపల ఏమి జరిగినా పోలీసులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని సభాపతిగా తాను పోలీసు యిన్‌స్పెక్టరు జనరలును హెచ్చరించానని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభకు తెలియజేశారు.

శ్రీమతి ఈశ్వరీబాయి ప్రశ్నకు జవాబుగా తమ యింగితాన్ని విపులీకరిస్తూ సభాపతి యింకా యిలా అన్నారు:

"ప్రజలు బాధించ బడుతున్నారని నాకు వార్తలు అందడంవల్ల ఆవరణ లోపల ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడవలసిందిగా నేడు పోలీసులను ఆదేశించాను ఏ అవాంఛనీయ సంఘటన జరిగినా పోలీసులపై నేనే చర్య తీసుకొనవలసి వుంటుందనికూడ నేను హెచ్చరించాను.

సమ్మె చేస్తున్న హౌస్ సర్జన్లపై లాఠీ చార్జి చేయడం చాలా అన్యాయమనీ, హౌస్ సర్జన్లు విద్యావంతులు, క్రమశిక్షితులూ నని, డేరా నిర్మించ కొనడానికి అనుమతించవలసిందిగా శాసనసభా మందిరం ముందు నిరాహార దీక్ష చేయుచున్నవారు కోరిన కోరికను మంజూరు చేయవలసిందనీ, లేనియెడల శాంతిభంగ మేర్పడి, రక్తపాతం జరిగే ప్రమాద ముత్పన్నం కాగలదనీ శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు.

శ్రీ బంగారయ్యచెట్టి 'రక్తపాతం' అను పదాన్ని ప్రయోగించడం పట్ల అభ్యంతరం తెలియజేస్తూ యిలా అన్నారు:

"సభా మందిరం లోనికి రావాలన్నా, అక్కడ నుండి బైటికి వెళ్ళాలన్నా సభ్యులు చాల భయపడుతున్నారు. కనుక ఆ రణంలోపల శాంతి భద్రతలను పరిరక్షించడానికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకొనవలసిందిగా కోరుచున్నాను.

శాసనసభా మందిర సమీపంలో నిరాహార దీక్ష జరుపుతున్న శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య సంగతిని శ్రీ టి.పురుషోత్తం ప్రస్తావించగా, సభాపతి యిలా అన్నారు:

"ఈసందర్భంగా తగు చర్య తీసుకొనవలసిందిగా నేను మంత్రిని కోరాను."

కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి రాజీనామా

జమ్ము, మార్చి 12: జమ్ము, కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి సయ్యద్‌మీర్‌ఖాసిమ్ రాజీనామా చేసిన 24 గంటలలోనే శ్రీ త్రిలోచన్‌దత్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేయడంతో కాశ్మీర్ కాంగ్రెసులో ఉత్పన్నమైన సంక్షోభం మరింత తీవ్రస్థాయి నందుకున్నది.

పార్టీలో ఇటీవల వచ్చిన పరిణామాల పట్ల చాలా మంది కాంగ్రెసు శాసనసభ్యులు తమ ఆందోళన వ్యక్తపరచారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ జి.ఎం. సాదిక్, ఆయన మంత్రివర్గ సహచరులు మాత్రం నిబ్బరంగానే ఉన్నట్లు కనుపించారు.

నల్గొండ యు. డి. సి. ల రిట్‌పై హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 12: తమ్ము క్రింది పదవులకు పంపుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువులను సవాలుచేస్తూ నల్గొండజిల్లా రెవిన్యూ శాఖలో పనిచేయుచున్న కొందరు అప్పర్ డివిజన్ గుమస్తాలు దాఖలు చేసుకున్న మూడు రిట్‌పిటిషన్లను ఆంధ్ర హైకోర్టు నేడు ప్రవేశ పెట్టుకున్నది.

దరఖాస్తుదారులు పెక్కు పర్యాయాలు డిప్యూటీ తహశీలుదార్లుగా పనిచేశారు. తమకంటె జూనియర్లను డిప్యూటీ తహశీలుదారు పదవులలో కొనసాగనిస్తున్నారనీ, డిప్యూటీ తహశీలుదారులుగా ప్రమోట్ కావడానికి తాము అర్హులమనీ, అర్హులుగాని జూనియర్లను డిప్యూటీ తహశీలుదార్లుగా కొనసాగనివ్వడం పక్షపాత దూషితమైన చర్య అని పిటిషనర్ల వాదం.

అర్హులైన సీనియర్లను క్రిందకుపంపి, అనర్హులైన జూనియర్లను పై పదవులలో నియమించడాన్ని కాని లేక కొనసాగనివ్వడాన్ని కాని నిబంధనలు అనుమతించడం లేదనీ, అట్టి చర్య పక్షపాత దూషితమైన చర్యగానే భావించవలసి ఉంటుందనీ న్యాయమూర్తి శ్రీ చిన్నప్పరెడ్డి అభిప్రాయపడ్డారు.

తూర్పుగోదావరి జిల్లాలో మంచినీటి కొరత

—శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 12: తూర్పు గోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలో మంచినీటి కొరత ఏర్పడిందని, శ్రీ ఎం. వీరరాఘవరావు (డి.ఎఫ్) నిన్న శాసనసభ దృష్టికి తీసుకుని వచ్చారు. రైతులు రు. 20 లక్షల మేరకు తక్కావి [illegible] కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, ఇందులో రు. 5 లక్షలు మాత్రమే మంజూరు చేశారని ఆయన అన్నారు. భూగర్భ జలధారలను పరిశీలించడానికి ఇంత వరకు రిగ్ యంత్రాలను సప్లయి చేయ లేదని ఆయన అన్నారు. రెవిన్యూ మంత్రి శ్రీ ఎ.బి. రాజు సమాధానమిస్తూ, తూర్పుగోదావరి జిల్లాలో అనావృష్టి నివారణ కార్యక్రమానికై 1968 ఏప్రిల్ నుండి 1969 ఫిబ్రవరి వరకు, ప్రభుత్వం రు. 66,12 లక్షల రూపాయలు వ్యయం చేసిందని, తక్కావి ఋణాల నిమిత్తం రు 7.4 లక్షల మంజూరు చేసిందని రెండు రిగ్గులను ఈ జిల్లాకు పంపించామని చెప్పారు.

15 న రాయలసీమ నాయకుల సమావేశం

శాసనసభ్యుడు శ్రీ పి. బసిరెడ్డి ప్రకటన

ప్రొద్దుటూరు, మార్చి 12: రాయలసీమ మహాసభ కన్వీనరును సారథ్య సంఘాన్ని నియమించి, తదుపరి కార్యక్రమాన్ని రూపొందించుటకు గాను, రాయలసీమ మహాసభను తిరిగి సమావేశపరచుటకు తేదీని, స్థలాన్ని నిర్ణయించుటకు గాను మార్చి 15 వ తేదీ సాయంత్రం గం. 4 లకు హైదరాబాదులోని ఎం. ఎల్. ఏ. క్వార్టర్సులో అప్పటికి అక్కడ వుండే నాయకులతో ఒక సమావేశం జరపాలని సూచిస్తూ, శాసనసభ్యుడు శ్రీ పి. బసిరెడ్డి నేడు ఒక ప్రకటన చేశారు.

ఆయన తమ ప్రకటనలో ఇలా అన్నారు:

"రాయలసీమ మహాసభ పాతన ఎం.ఎల్.ఏ. ల క్వార్టర్సులో ఈ నెల నాలుగవ తేదీన జరిగింది. అనేక మంది ప్రసంగించిన అనంతరం రాయలసీమలో క్షామ నిర్మూలనకు త్వరలో ఒక బృహత్పథకాన్ని రూపొందించి, ఆ పథకాన్ని అమలుజరుపడానికి సహాయం కోసం కేంద్రప్రభుత్వాన్ని కలుసుకోవాలని సూచిస్తూ తీర్మానించబడింది.

"ఈ పై తీర్మానాన్ని ఆమోదించడంతో మహాసభ ముగిసింది. ఆమహాసభ యెదుట కన్వీనరు లేదా, సారథ్యసంఘాల నియామకంవిషయం ఎట్టి ప్రతిపాదన చేయబడలేదు. అలాంటి సంఘ మేదీ నియమింపబడలేదని శ్రీ కె. వోబులరెడ్డి చేసిన ప్రకటన సరియైనదే. ఆ మహాసభలో ఒక సంఘం ఏర్పాటుచేయబడి నట్లు శ్రీ సి. బాలిరెడ్డి తన ప్రకటనలో పేర్కొనుట సరికాదు.

"మహాసభ యెదుట అలాంటి ప్రతిపాదన ఏదీ చేయబడలేదని ఆ మహాసభకు హాజరైన శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, మరి కొందరు కూడా ధృవపరుస్తున్నారు.

"శ్రీ బాలిరెడ్డి మరి కొందరు మిత్రులు మహాసభ పూర్తి అయిన తరువాత న్యూ ఎం.ఎల్.ఏ.ల క్వార్టర్సులోని ఒక గదిలో ఒక గంట సేపు కూర్చుని వారికి తోచిన రీతిని కొన్ని పేర్లు వ్రాసుకున్నారని వారిలో ఒకరు చెప్పారు.

"ఈ మహాసభ శ్రీ బాలిరెడ్డిని కన్వీనరుగా గాని, సారథ్యసంఘాన్ని గాని, [illegible].

"రాయలసీమలో క్షామ నివారణకు ఒక సమగ్ర పథకం రూపొందించడానికి మార్చి 16 వ తేదీన ఎం. ఎల్. ఏ. ల క్వార్టర్సులో రాయలసీమ మహాసభ జరుగుతుందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రకటించడం కూడ వింతగా వున్నది. ఈ మహాసభ శ్రీ తిమ్మారెడ్డికి సమావేశం జరుపడానికి అధికారం యివ్వలేదు. మహాసభకు ఏ మంత్రి అధ్యక్షత వహించరాదని ఆ మహాసభలో ఏకగ్రీవంగా వ్యక్తపరచిన అభిప్రాయం శ్రీ పి. తిమ్మారెడ్డికి తెలుసును.

"మహాసభ కన్వీనర్ అంటూ, సారథ్య సంఘాన్ని కూడా ప్రకటించిన శ్రీ సి. బాలిరెడ్డి 16 వ తేదీ సమావేశం విషయం మౌనం వహించివున్నారు. శ్రీ తిమ్మారెడ్డి 16 వ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే, ఆయన ఏ హోదాలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నదీ పేర్కొనలేదు.

"ఈ పరిస్థితి లలో కన్వీనర్‌ను సారథ్యసంఘాన్ని నియమించడానికి మరింత స్వేచ్ఛాపూరిత వాతావరణంలో మరొకసారి రాయలసీమ ప్రతినిధులతోను, నాయకులతోను మహాసభ సమావేశం జరగాలి.

ఫ్రాంక్ విలువ రక్షణకు డీగోల్ శపథం

దేశాన్ని తిరిగి అల్లకల్లోలంలో ముంచెత్తవద్దని ప్రజలకు విజ్ఞప్తి

పారిస్, మార్చి 12: గడచిన యేడాది ఆర్థిక సంక్షోభంనుంచి ఫ్రాన్స్ ఇప్పుడిప్పుడే కోలుకుని, కొత్త సంస్కరణలను అమలు పరుచుకుంటున్న తరుణంలో, కార్మికులు తిరిగి ఆందోళనోద్యమాన్ని చేపట్టడం జాతీయ ఆర్థిక రంగంలోను, అంతర్జాతీయ ద్రవ్య విపణిలోను ఫ్రెంచి కరెన్సీని తిరిగి అగచాట్ల పాల్జేయడానికే దారితీయగలదని హెచ్చరిస్తూ ఏది ఎటువచ్చినా ఫ్రాంక్ విలువను రక్షించి తీరుతానని ప్రెసిడెంట్ డీగోల్ ప్రకటించారు.

దేశమంతటా నిన్న 24 గంటలపాటు జరిగిన సమ్మె చివరి ఘట్టంలో జనరల్ డీగోల్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఫ్రాన్స్ అభ్యున్నతికై తాను చేపట్టిన సంస్కరణల పట్ల విశ్వాసం ఉంచాలని పదేపదే విజ్ఞప్తి చేశారు.

గడచిన యేడాది మే, జూన్ నెలలలో చెలరేగిన సమ్మెలు, దాడులు నవంబర్‌లో ద్రవ్య సంక్షోభాన్ని గురించి ప్రస్తావించి, ఈ సంక్షోభాన్ని ఎవరైతే తెచ్చిపెట్టారో, వారే ఇప్పుడు తిరిగి ఫ్రెంచి కరెన్సీ పతనానికి గోతులు త్రవ్వుతున్నారని, ఏది ఎటువచ్చినా సరే ఫ్రాంక్ రక్షణకు తన యావచ్ఛక్తిని ధారపోసి కృషి చేస్తానని ఈ విషయంలో ప్రజల అండదండలు ఎప్పటికీ తనకు ఉంటాయని గట్టినమ్మకం ఉన్నదని జనరల్ డీగోల్ అన్నారు.

గడచిన యేడాది సంక్షోభంనుంచి దేశం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో తిరిగి మళ్ళీ అశాంతిని రెచ్చగొట్టడానికి యత్నిస్తున్న తన ప్రతిపక్షాలను జనరల్ డీగోల్ ఈవిధంగా అభివర్ణించారు:

"వీరు ప్రగతి నిరోధకులైనా, అయి ఉండాలి లేదా ప్రజలలో ఎటువంటి అశాంతి పొడచూపినా దాన్ని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగించుకుని, దేశాన్ని ఏదో ఒక రోజున నియంతృత్వంలో ముంచెత్తడానికి దుష్ట యత్నం సాగిస్తున్నవారైనా అయి ఉండాలి."

అంతే ఈ ప్రతిపక్షాల ఎత్తుగడలు ఎన్నటికీ నెగ్గవని, చివరికి వారికి పరాజయం తప్పదని డీగోల్ హెచ్చరించారు.

రెఫరెండమ్

జనరల్ డీగోల్ తన ప్రసంగంలో సెనేట్ ప్రాంతీయ సంస్కరణల విషయంపై వచ్చే నెలలో జరుగనున్న రెఫరెండమ్ గురించి కూడా ప్రస్తావించారు.

ప్రజల అభ్యుదయానికే వోటు వేస్తారో, లేక అరాచకానికే వోటు వేస్తారో ఈ రిఫరెండమ్ నిర్ణయిస్తుందని అన్నారు ఆయన.

పోలీసులతో కార్మికుల సంఘర్షణలు

24 గంటలపాటు కార్మికులు నిన్న దేశవ్యాప్తంగా జరిపిన ఈ సమ్మె ఫలితంగా ఫ్రాన్స్‌లో పారిశ్రామికజీవితం యావత్తూ పూర్తిగా స్తంభించి పోయినది. వివిధ కార్మిక సంఘాలకు చెందిన 2 లక్షలమంది కార్మికులు నిన్న పారిస్ వీధులలో బ్రహ్మాండమైన వూరేగింపు, ప్రదర్శనలు జరిపారు.

బాస్టిలీ భవనంవద్ద భద్రతా దళాలకు ప్రదర్శకులకు మధ్య జరిగిన సంఘర్షణలలో ఎందరో గాయపడ్డారు.

ఈ సంఘర్షణలలో హోటళ్ళ కిటికీలు అనేకం ధ్వంసమై పోయాయి. గాయపడిన వారిలో హెచ్చుమంది వామపక్షాలకు చెందిన యువ కార్మికులు పోలీసులు 60 మందిని అరెస్టు చేశారు.

యూరప్‌లో బంగారం ధర పతనం

లండన్, మార్చి 12: యూరప్ అంతటా నిన్న అన్ని మార్కెట్లలో బంగారం ధరలు ఒక సారి పడిపోయినవి. స్పెక్యులేషన్ వ్యాపారస్తులు వెనక్కి తగ్గిపోయారు.

వారంరోజులక్రితం బంగారం మార్కెట్లపై ఎగబడిన కొనుగోలుదార్లు, ఉన్న నిల్వలను అమ్మకొని లాభం చేసుకోవడానికి ప్రయత్నించేసరికి బంగారంధర గంట గంటకు పడిపోవడం ప్రారంభించింది. లండన్‌లో ఔన్స్ 87.5 సెంట్లకు, పారిస్‌లో 48.31 సెంట్లకు ధరలు పడిపోయాయి.

బంగారంధర ఒకవైపు పడిపోతుంటే స్టెర్లింగ్ విలువ పెరగడం మరొక విశేషం.

ఫ్రాన్స్ పరిణామాలే ఈఒడిదుడుకులకు కారణమని, బంగారం ద్రవ్యవారకం మార్కెట్ నిపుణులు అభిప్రాయం వెలిబుచ్చారు.

చిత్రజగత్తు

నిక్కచ్చంలాంటి ఉద్యోగం కాస్తా చివరి రోజుల్లో వదులుకు, వచ్చాడు! దౌర్భాగ్యుడు!

ముందు జాగ్రత్త పడ్డాడు. ఇంకా వుంటే ఎన్ని కేసులు వచ్చేవో తెలిసేదీ వాడు.

చవన్‌తో ప్రధాని చర్చలు

మీర్ ఖాసిమ్ రాజీనామాపై

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న హోం మంత్రి శ్రీ వై.బి. చవన్‌ను కలుసుకున్నారు.

జమ్ము, కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి సయ్యద్ మీర్‌ఖాసిమ్ రాజీనామా చేయడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి వారు చర్చించినట్లు తెలియవచ్చింది.

రాష్ట్రంలో భూగర్భ జల సంపద సర్వే కార్యక్రమం

15 జిల్లాలలో అమలు: శాసనమండలిలో వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 12: 35,300 చదరపు కిలోమీటర్లకు పైబడిన వైశాల్యం గల భూమిలో, మొత్తం 15 జిల్లాలలో, భారత భూగర్భ సర్వేశాఖవారు భూగర్భ జల సంపదపై సర్వే జరిపారని వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి మంగళవారం సాయంకాలం ప్రశ్నల సమయంలో శాసనమండలికి తెలియజేశారు.

రాష్ట్రంలోని భూగర్భ జలసంపద సర్వే, విషయంలో లోగడ ఎట్టి చర్యలు తీసుకొనబడినవి ముందెట్టి చర్యలు తీసుకొనబడగలవు అని శ్రీ వై. సి. రంగారెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి యిలా అన్నారు:

"భారత భూగర్భ సర్వేశాఖవారు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో సైతం సర్వే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. భారత భూగర్భ సర్వేశాఖవారి తోడ్పాటులో ఉభయ గోదావరులు కృష్ణా, గుంటూరు జిల్లాలలోని డెల్టా, మెట్ట ప్రాంతాలలో 7500 గొట్టపు బావులను త్రవ్వడానికి ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. కృష్ణా, గోదావరి జిల్లాలలో 'డ్రిల్లింగు' పనులు జరుగుచున్నవి. ప్రయోగాత్మక ప్రాతిపదికపై అచట నచట భూమిలోనికి గొట్టాలు దింపబడుచున్నవి. 1968 సెప్టెంబర్‌లో ఆమోదించబడిన భూగర్భ జలసంపద అన్వేషణ, సర్వే పథకం క్రింద విశాఖపట్టణం, మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాలలోను ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలోను విస్తృత ప్రాతిపదికపై భూగర్భ జలసంపద సర్వే కార్యక్రమం అమలు చేయబడుతుంది".

కొత్తబావుల త్రవ్వకం, పాత బావులను లోతు చేయుడం కార్యక్రమ సందర్భంగా కడపజిల్లాలో విద్యుచ్ఛక్తితో పనిచేయు డ్రిల్లులు రెండు, చేతితో పనిచేయు డ్రిల్లులు అయిదు, రాళ్ళను పగులగొట్టు యంత్రం ఒకటి పని చేయుచున్నవని శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి—కడప జిల్లాలో భూగర్భ జలసంపదను కనుగొను నిమిత్తం భూగర్భ సర్వేవారు జరిపిన కృషి ఫలించినమాట నిజమేనా?

శ్రీ తిమ్మారెడ్డి — అసలు అట్టి సర్వే జరగనేలేదు. అసలు బావుల త్రవ్వకానికి సబ్సిడీ యివ్వబడలేదని మంత్రి శ్రీ ఎం. బి. రాజుకు జవాబుగా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయబడిన బహుశాఖ ప్రదర్శన పథకం భారత ప్రభుత్వం పేరితమనీ, యీపథకం 67—68 లో ప్రవేశ పెట్టబడినదనీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి శ్రీ సి. వి. కె. రావుకు తెలియచేశారు.

ముఖ్యమైన గ్రామ ట్యాంకులు సర్వసాధారణంగా పంచాయతీసమితుల కేంద్రకార్యాలయాలు [illegible] ఏర్పాటు చేయబడుచున్నవని మంత్రి శ్రీ ఎల్. ఎన్. రాజు రెడ్డికి తెలియచేశారు.

బంగాళా దుంపలను పండించడానికి ప్రభుత్వం రైతులకు సరాసరి అప్పులు మంజూరు చేయ లేదనీ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ వారు [illegible] నిమిత్తం జహీరాబాద బంగాళా దుంపల పెంపకందారుల సహకార సంఘానికి ఒక లక్ష రూపాయలను అప్పుగా యిచ్చారని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి శ్రీ ఆర్. మహానందకు తెలియచేశారు.

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రఖ్యాత జర్నలిస్టు శ్రీ కె. రామమూర్తి నిన్న సాయంత్రం ఇక్కడ మరణించారు. ఆయన కేరళ దిన పత్రిక మాతృభూమి, హిందూ డెయిలీ, సంయుక్త కర్ణాటక పత్రికలకు ప్రతినిధిగా పనిచేశారు.

సోవియట్ రక్షణమంత్రి భారత పర్యటనపై చైనా [illegible]

హాంకాంగ్, మార్చి [illegible] రక్షణమంత్రి [illegible] చైనాకు వ్యతిరేకంగా [illegible] చేస్తున్న నిదర్శనమని [illegible] లో ఉన్న తుర్కిస్తాన్‌పై [illegible] డర్ లేక్ కెండ్ కూడా సోవియట్ రక్షణ మంత్రి తో కలిసి భారత పర్యటనకు వచ్చినట్లు చైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

ఒక వారం రోజులు చైనా — సోవియట్ సరిహద్దు [illegible] ఈ మంత్రి భారత ప్రభుత్వ అధికారుల [illegible] ఈ ప్రకటన పేర్కొన్నది.

'హౌస్ సర్జన్‌ల కోరికలు వెంటనే పరిష్కరించాలి'

విశాఖ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

విశాఖపట్టణం, మార్చి 12: హౌస్ సర్జన కోరికలను వెంటనే పరిష్కరించి వారు తమ పనులలో తిరిగిచేరేట్లు చేసి ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ విశాఖ పట్టణం మునిసిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఈ వివాదం పరిష్కరించుటలో జరుగుతున్న తీవ్ర జాప్యంపట్ల కౌన్సిల్ విచారాన్ని వ్యక్తపరచింది. హౌస్ సర్జన్‌ల కోరికలపట్ల ప్రజలు సానుభూతి చూపించి బలపరుస్తున్నారని కూడా ఛైర్మన్ ప్రవేశపెట్టిన ఈతీర్మానంలో తెలియజేయబడింది.

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జి. వి. [illegible] సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎస్. అప్పలరాజు, బి. సన్యాసిరాజు, ఎస్. పైడితల్లి నాయుడు, ఎస్. ఎన్. రెడ్డి, డాక్టర్ ఎం. ఆర్. జీన్, అల్లాడి సూర్యనారాయణ శాస్త్రి, వి. ఎల్. ఎస్. రాజు, మాయదాసు, ఎస్. అప్పారావు, ఎస్. సూర్యారావు, బి. నాగరాజు, జె. ఎల్లాజీలు చర్చలో పాల్గొన్నారు.

నేటికి 11 రోజులుగా సాగుతున్న హౌస్ సర్జన్ల సమ్మె సందర్భంగా డాక్టర్ సి. వి. రావు నిన్న ప్రారంభించిన నిరాహారదీక్ష నేడు కూడా కొనసాగించారు.

అసెంబ్లీ వద్ద మెడికల్ విద్యార్థులపై పోలీసులు లాఠీ ప్రయోగం జరపటం పట్ల హౌస్ సర్జన్ల అసోసియేషన్ తీవ్రంగా నిరసిస్తూ, అరెస్టు చేయబడిన నలుగురిని వెంటనే విడుదల చేయాలని కోరింది.

ప్రభుత్వ ప్రకటనలో కొత్త ఏమీలేదనీ, తమ కోరికలు నెరవేరేవరకు సమ్మె కొనసాగుతుందని కూడా అసోసియేషన్ ఈ ప్రకటనలో పేర్కొన్నది. (మ. వి.)

పాక్ జర్నలిస్టులకు విద్యార్థుల బెదిరింపు

ఢాకా, మార్చి 12: జమాయిత్—ఇ—ఇస్లామీ పక్షానికి చెందిన విద్యార్థులు నిన్న ఢాకాలో అనేక వార్తాపత్రికల కార్యాలయాలలో ప్రవేశించి, గందరగోళం చేశారు. తమ వ్యవహారాలకు సంబంధించిన వార్తలను మొదటి పేజీలో ప్రచురించని పక్షంలో పత్రికా కార్యాలయాలను దగ్ధం చేస్తామని, జర్నలిస్టులను వధిస్తామని కూడా బెదిరించారు.

కొన్ని దిక్కుమాలిన విద్యార్థులు పత్రికా కార్యాలయాల ముందు మావో సూక్తుల గల అట్టలను తగులబెట్టి, దేశంలో ఉన్న సోషలిస్టు శక్తులు, పెకింగ్ అనుకూల వరమైన జాతీయ అవామీ పార్టీని నాశనం చేయడానికి తాము నిర్ణయించుకున్నామని ప్రకటించారు.

మార్చి 20 నుండి ఉదయం పాఠశాలలు

హైదరాబాద్, మార్చి 12: వేసవికాలం వెంటపడిన కారణంగా మార్చి 20 నుండి రాష్ట్రంలోని పాఠశాలలన్నీ ఉదయం 8.30 నుండి 1—00 గం. వరకు పనిచేస్తాయని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. ప్రతాపరెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

'పత్రికా వార్తలు నిరాధారం'

రాంఘర్‌రాజా సమస్యపై ముఖ్యమంత్రి స్పష్టీకరణ

పాట్నా, మార్చి 12: జనతా పార్టీ నాయకుడు రాంగఢ్ రాజా శ్రీ కామాఖ్యా నారాయణ సింగ్ తనంతట తానుగా మంత్రివర్గం నుండి ఉపసంహరించుకునేట్లు చూడవలసిందిగా కాంగ్రెస్ అధిష్టానవర్గం తన్ను ఆదేశించినట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలు కేవలం నిరాధారమని [illegible], బీహారు ముఖ్యమంత్రి సర్దార్ హరిహరసింగ్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ హరిహరసింగ్ యింకా యిలా అన్నారు.

"నేను ఢిల్లీలోని అధిష్టాన వర్గంతో చర్చలు, సంప్రతింపులు జరుపుతున్నమాట నిజమే. ఈ సందర్భంగా నేను ఒకటి రెండు రోజులలో ఢిల్లీ వెడుతున్నాను. అయితే, ఈ చర్చలకు, సంప్రతింపులకు, రాంగఢ్ రాజా సమస్యకు ఎట్టి సంబంధమూ లేదు.

"నేను ఈ వివాదంలో చిక్కుకొనరాదని ఎంతో ప్రయత్నిస్తున్నాను. కాంగ్రెసు అధిష్టానవర్గం రాజీనామా ఇమ్మని నన్ను ఆదేశించినా లేక ముఖ్యమంత్రి పదవిలో ఉండరాదని నాకు తోచినా మరొక్కక్షణం నేను ఆ పదవికి రాజీనామా యివ్వడం తథ్యం. మొదటి జాబితాలోని ముగ్గురు మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం తీసుకొనబడుతుంది. మార్చి 13 వ తేదీన సంయుక్త శాసనసభా సమావేశంలో గవర్నరు ప్రసంగించిన వెంటనే ఢిల్లీ వెళ్ళి, ఆ మర్నాటికి తిరిగి పాట్నా చేరుకుంటారు."

బంగారంవిలువపతనం

[illegible] మార్చి 12: [illegible] ఇక్కడ, బహిరంగ మార్కెట్లో బంగారం విలువ దాదాపు ఒక డాలర్ మేరకు తగ్గింది. 12 టన్నుల బంగారాన్ని అమ్మకం చేశారు.

సూయెజ్ రేవులో మూడు ఈజిప్టు నౌకలపై కాల్పులు

ఒక నౌక మునక, రెండింటికి నష్టం

టెల్ అవీవ్, మార్చి 12: ఇస్రేలీ సేనలు సూయజు రేవులో ఉన్న మూడు ఈజిప్టు నౌకలపై శతఘ్నులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పులవల్ల ఒక నౌక మునిగిపోయిందనీ, రెండవ నౌకకు నిప్పంటుకున్నదనీ, సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇస్రేలీ సేనలు ఈజిప్టుకు చెందిన మూడు టాంకులను కూడా ధ్వంసం చేశాయి.

క్రిందటి వారాంతంలో మాదిరిగానే సూయెజ్ కాలువపొడవునా ఇస్రేల్, ఈజిప్టు సేనల మధ్య భీషణ సమరం జరిగింది.

తొలి కాల్పులు స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం గం. 1—45 పోర్ట్ ట్యూఫిక్ ప్రాంతంలో ప్రారంభమై క్రమంగా సూయజు కాలువ పొడవునా వ్యాపించాయి. కాల్పులు విరమించ వలసిందిగా సమితి పరిశీలకులు సూచన చేసినప్పటికి యుద్ధం ప్రారంభమైన గం. 3—45 లకు కాల్పులు నిలిచి పోయాయి. అయితే, మరొక రెండు గంటల తరువాత కాల్పులు జరిగాయి. కొద్ది నిముషాల పాటు జరిగిన ఈ కాల్పులలో ఒక ఇస్రేలీ సైనికుడు స్వల్పంగా గాయపడ్డాడు. నిన్న జరిగిన యుద్ధంలో ఇస్రేలీ పక్షంలో ఒకరు మరణించారు, ఇద్దరు గాయపడ్డారు.

జోర్డాన్ పశ్చిమ తీరంపై నాబ్లస్‌కు ఆగ్నేయంగా ఎల్ ఫోటా వద్ద జరిగిన భీకర సమరంలో ఇద్దరు ఇస్రేలీ మేజర్లు, ఒక సైనికుడు మరణించారని సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ యుద్ధంలో ఏడుగురు గెరిల్లాలు కూడా చనిపోయారు. రష్యాలో తయారైన కొన్ని తుపాకులతో సహా కొంత యుద్ధ సామగ్రి కూడా పట్టుబడింది.

రైలు మార్గం ధ్వంసం

న్యూయార్కు, మార్చి 12: ఇస్రేల్, సినాయ్ ఎడారిలో ఉన్న రైలుమార్గంలో ఒక చోట చాలా భాగాన్ని పెరికివేసి, రైలు పట్టాలను, స్లీపర్లను సూయజ్ కాలువ పొడవునా తన సైనిక స్థావరాలను పటిష్ఠం చేసుకోవడానికి వినియోగించుకున్నారని నిన్న న్యూయార్క్ టైమ్సు ప్రకటించింది.

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటిష్ వారు సినాయ్ యెడారికి అడ్డంగా ఈ రైలు మార్గాన్ని నిర్మించారు. కైరో నుండి జెరూసలేంకు వెళ్ళు రైలు ఈ మార్గం మీదుగా వెళ్ళేది.

ఈ రైలు మార్గాన్ని ఇస్రేల్ నాశనం చేసినట్లు తమ టెల్ అవీవ్ విలేఖరి తెలియజేశాడని న్యూయార్క్ టైమ్సు ప్రకటించింది.

ఈజిప్టు ఆరోపణ

ఇస్రేలీ సేనలు శతఘ్నులు మోర్టార్లు ఉపయోగించి కాల్పులు జరిపాయనీ, సమితి ప్రధాన పరిశీలకుడు లెఫ్టినెంట్ జనరల్ ఆడ్‌బుల్ చేసిన విజ్ఞప్తిని ఖాతరు చేయలేదనీ ఈజిప్టు ఒక సైనిక ప్రకటనలో ఆరోపించింది.

క్రిందటి వారాంతంలో జరిగిన యుద్ధంలో ఈజిప్టు సాయుధబలాల ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ అబ్దెల్ మొనీమ్ రియాద్ మరణించిన దృష్ట్యా సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ ఆడ్‌బుల్ సమితి సైనిక పరిశీలక కేంద్రాలను తనిఖీ చేసే నిమిత్తం నేడు ఇస్మైలియాలోనే ఉన్నారు.

ఈజిప్టు సేనలు ఇస్రేలీ స్కైటర్ విమానం ఒకదానిపై కాల్పులు జరిపాయనీ, విమానం కాలువ తూర్పుతీరం మీద కూలిపోయిందనీ ఈజిప్టు ఈ సైనిక ప్రకటనలో పేర్కొన్నది.

స్థానిక కాలమానం ప్రకారం గం. 7.15 లకు జనరల్ బుల్ కాల్పులు విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారనీ, కాని ఇస్రేలీ సేనలు ట్యూఫిక్ రేవు పైన, ఇస్మైలియా, ఫెర్డాన్ పట్టణాల పైన కాల్పులు కొనసాగిస్తూనే ఉన్నవనీ ఈ సైనిక ప్రకటనలో వివరించారు. ఈ యుద్ధంలో ఇస్రేల్‌కు భారీనష్టం సంభవించిందనీ, 5 ఇస్రేలీ ఫైటర్ విమానాలు నాశనమయ్యాయనీ, ఇంకా 22 టాంకులు, 15 వాహనాలు, 10 రాకెట్ స్థావరాలు, ఆరు పరిశీలక కేంద్రాలు, మందు గిడ్డంగులు ధ్వంసమయ్యాయనీ కూడ ఈజిప్టు ప్రకటించింది.

ఇస్రేల్ రక్షణమంత్రి ప్రకటన

ఈజిప్టు సినాయ్ ప్రాంతంలోను, గాజా లోను గత మూడు నెలలుగా 41 సార్లు కాల్పుల విరమణను అతిక్రమించిందని ఇస్రేల్ రక్షణ మంత్రి మోషేదయాన్ నిన్న ఇస్రేల్ పార్లమెంటులో ప్రకటించారు.

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇంతవరకు రష్యా 200 కోట్ల డాలర్ల మేరకు అరబ్ రాజ్యాలకు ఆయుధాలు సరఫరా చేసినట్లు అంచనా వేయబడిందని ఇస్రేల్ రక్షణ మంత్రి వెల్లడించారు.

జనరల్ ఆడ్‌బుల్ ప్రకటన

సమితి: మార్చి 12: గత నాలుగు రోజుల్లోను ఈజిప్టు సేనలు మూడుసార్లు ఇస్రేలీ సేనలపై తొలి కాల్పులు జరిపాయని సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ ఆడ్‌బుల్ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేశారు.

గ్రహబలం

14-3-69 శుక్రవారం

పిల్లలబహాళ ఏకాదశి మంచిది. అందరికి ఉపవాస దినము. పరిఘనామయోగం మంచిది కాదు. ఉత్తరాషాఢ పగలు గం. 12 వరకు ఆపైన శ్రవణం మంచిది. ఉత్తరదిక్ ప్రయాణములకు నూతన కార్యారంభమునకు శుభం. పశ్చిమదిక్ ప్రయాణములకు సూర్యోదయ కాలమునుండి గం. 7 ని. 12 కలిసినకాలం వారశూల.వర్జ్యం,దుర్ముహూర్తంగమనించాలి.

మేషం: వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలు. కొందరికి నిలకడలేని స్థితి. ఆర్థిక ప్రయోజనాలు సిద్ధించినా వ్యయాధిక్యత గౌరవ భంగము మాత్రం లేదు.

వృషభం: విజ్ఞానశాస్త్ర సంబంధమయిన పరిశోధన. కృషిలో రాణింపు, విద్యార్థుల స్థితి. గృహమున శుభ సంబంధ వినోద విలాసములు, మృష్టాన్న భోజనం.

మిథునం: సోదర వర్గమువారితో అభిప్రాయ భేదములు ఋణము చేయు సూచన, అకాలమయినా షడ్రసోపేత భోజనసుఖం. యత్న కార్యాలకు శ్రమ. ఆటంకం.

కర్కాటకం: అనవసర భయ సందేహములు, ఆర్థిక సంబంధమయిన లావాదేవీలు తలయెత్తినా మీతెలివి తేటలవలన సమసిపోవచ్చును. కళత్ర, కుటుంబ సౌఖ్యం.

సింహం: శత్రు, ఋణ, బాధానివృత్తికై అధిక వ్యయం, యత్న కార్యానుకూలం, కుటుంబమున కలతలు, అభిప్రాయ భేదములు.

కన్య: వృత్తి ఉద్యోగ వ్యవహారాలలో గౌరవం లభ్యం. లాభం. శుభ పుణ్యకార్య వ్యయం. శారీరక ఆరోగ్యలోపం ఔషధ సేవనం. విజ్ఞానశాస్త్ర సంబంధ ఆలోచనలు.

తుల: శత్రు పీడానివారణ, వ్యవహార జయం. ఆరోగ్యభంగం. ఋణావసరం. మధ్యాహ్నానికి సంఘ గౌరవం. విద్యా విజ్ఞాన సంస్కృతి చర్చ. కీర్తి వ్యాప్తి. దైవ దర్శనం.

వృశ్చికం: వృత్తి ఉద్యోగాలలో కలతలు. అయితే ప్రత్యక్షమయిన ఇబ్బందులు రావు. కొందరు అవమానము కలిగించవలెనని ఆలోచిస్తారు. మెలకువ అవసరం.

ధనుస్సు: అదృష్ట భంగం.మాటలలోనిలకడలేని స్థితివలన పరుల దృష్టిలో చులకనకావచ్చు. అయితే గృహమున భోజన సౌఖ్యం, సంగీత సాహిత్య గోష్ఠి.

మకరం: ఉదయం నిలకడలేనితనం, ఆరోగ్య లోపం కళత్రంతో స్పర్థలు, కార్యములకు ఆటంకములు మధ్యాహ్నం గోష్ఠినందు పరిచయం, విజ్ఞానగోష్ఠి, గౌరవం.

కుంభం: కుటుంబ సంబంధమయిన చికాకులు అభిప్రాయ భేదాలు, ఆర్థికంగా ఎగుడు దిగుడు పరిస్థితులు ఉన్నా మధ్యాహ్నం, శత్రుజయం, ఋణ విమోచన, ప్రయాణ సూచన. పుణ్యకార్య వ్యయం.

మీనం: ఉదయం శత్రు సంచలనం. ఆరోగ్య లోపం. ఆశా భంగం, క్రియా శూన్యత మధ్యాహ్నం దైవదర్శనం, సంగీత సాహిత్య విజ్ఞాన గోష్ఠి, కళత్ర సౌఖ్యం. వృత్తిలో లాభం. గౌరవం.

భూమి శిస్తు రెమిషన్ యివ్వబడని గ్రామాలు

శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు హామీ

హైదరాబాద్, మార్చి 12: శిస్తు రెమిషన్ యివ్వబడిన గ్రామాల పేర్లను ప్రకటించ వలసిందిగా తాను చిత్తూరుజిల్లా కలెక్టరును కోరాననీ, యింకా రెమిషన్ యివ్వవలసిన గ్రామాలేవైనా ఉంటే, ఆ సమాచారాన్ని తనకు సభ్యులు అందజేసిన యెడల వాటి విషయంలో సైతం ఉత్తర్వులు జారీచేయబడగలవనీ రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభకు తెలియచేశారు. భూమిశిస్తు వసూలు సందర్భంగా ఏవైనా అక్రమాలు జరిగితే వానిని కూడా సవాదు చేసుకొనవలసిందిగా ప్రభుత్వం కలెక్టరును ఆదేశించగలదనీ, మంత్రి రాజా శ్రీ డి. వెంకటేశం, మరి యిరువురు అనావృష్టి పీడిత ప్రాంతాలలో భూమి శిస్తు వసూళ్లపై తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబుగా తెలియజేశారు.

ప్రభుత్వం సందేహాస్పదములైన విధానాలను అవలంబిస్తున్నదను ఆరోపణను ఖండిస్తూ మంత్రి శ్రీ రాజు యింకా యిలా అన్నారు:

"ప్రస్తుతం మెట్టభూములకు సైతం శిస్తు రెమిషన్ యిచ్చు పద్ధతిని క్రొత్తగా ప్రవేశపెట్టింది. లోగడ మాగాణి భూములకు మాత్రమే శిస్తు రెమిషన్ యివ్వబడేది. ఈ భూమికి రెమిషన్ యివ్వవచ్చునా రాదా అను విషయాన్ని ప్రభుత్వమూ, లేక మంత్రి, లేక రెవిన్యూ బోర్డు అధికారులు తమకు తామై స్వతంత్రంగా నిర్ణయించ లేరు. ఇట్టి విషయాలలో స్థానికులైన మునసబు, కరణం, రెవిన్యూ ఇనస్పెక్టరు వంటి చిన్న ఉద్యోగులపై ఆధార పడడమే చాలకాలంగా వస్తున్న ఆచారం. అనావృష్టిబాధ యెరుగని ప్రాంతాలలో సైతం భూమిశిస్తు బకాయీలను పూర్తిగా వసూలు చేయరాదని మంత్రివర్గం నిర్ణయించింది. బకాయిలలో సగం మాత్రమే వసూలు చేయబడుతుంది.

పల్లపు భూములే, మెట్ట భూములుగా పరిగణించ బడుతున్న భూములకు శిస్తు రెమిషన్‌ను విస్తరింపజేయు విషయాన్ని తాను పరిశీలించ గలనని మంత్రి రాజా శ్రీ ఎస్. వేమయ్యకు మాట యిచ్చారు.

గుంటూరు పోలీసులకు గృహవసతికి స్థలసేకరణ

గుంటూరు, మార్చి 12: పోలీసుల సంక్షేమ సంఘం కానిస్టేబుల్సుకు, మినిస్టీరియల్ ఉద్యోగులకు, అర్హులైనవారికి ఉచితంగా ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు గాను లయోలా పబ్లిక్ స్కూలుకు ఎదురుగా నల్లపాడులో 14 ఎకరాల స్థలాన్ని సేకరించింది. దీనిని 150 ప్లాట్లుగా విభజిస్తారు. గృహ నిర్మాణానికి సహకార సంఘం ద్వారా ఋణాలు ఇప్పించేందుకు పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంత నాయుడు ప్రయత్నిస్తున్నారు. (మ. వి.)

రాష్ట్రాలు నిర్వహిస్తున్న లాటరీ టిక్కెట్ల అమ్మకం

భారత శిక్షాస్మృతి సవరణకు కేంద్రప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 12: ఒక రాష్ట్రం లాటరీ టిక్కెట్లను మరొక రాష్ట్రంలో ఆరాష్ట్రం "అనుమతి" లేనిదే విక్రయించడానికి వీలులేకుండా కేంద్ర ప్రభుత్వం భారత శిక్షాస్మృతిని సవరించ బోతున్నదని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల కాలంలో పేర్కొన్నారు.

డాక్టర్ భాయ్ మహావీర్ (జనసంఘం) అడిగిన అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనడానికి ఏరాష్ట్రమైనా తీసుకొనే చర్యలకు కేంద్రం అభ్యంతరం చెప్పదనీ, అయితే తనకు తానై లాటరీ నిర్వహించడం విషయమై కేంద్ర ప్రభుత్వం యిప్పటికీ నిర్ణయానికి రాలేదనీ శ్రీ శుక్లా అన్నారు.

లాటరీలు పెట్టే రాష్ట్రాలు రాజ్యాంగంలోని 46 వ సూత్రాన్ని ఉల్లంఘిస్తున్నవని ఒక సభ్యుడు ఆరోపించగా తగిన కట్టుదిట్టాలతో లాటరీల నిర్వహణ 'ప్రజలను పీడించడం' క్రిందరాదని, హర్యానా, కేరళ, మద్రాసు, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు లాటరీలు నిర్వహిస్తున్నవని, అస్సాం, మహారాష్ట్రలు ప్రారంభించబోతున్నవని, ఈ రాష్ట్ర ప్రభుత్వాలనుంచి అందిననివేదికలనుబట్టి అవి రాబడిని పెంచుకొనడానికి దోహదమిస్తున్నవనే తెలుస్తున్నదనీ మంత్రి అన్నారు.

ఒక రాష్ట్రం నిర్వహిస్తున్న లాటరీ టిక్కెట్లను మరో రాష్ట్రంలో దాని ప్రభుత్వం అనుమతి లేనిదే విక్రయించరాదన్న షరతుపైనే భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతించిందని ఆయన అన్నారు.

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాల టిక్కెట్లు అమ్మడానికి అనుమతించక పోవడం ప్రభుత్వ విధానానికి సంబంధించిన విషయ మన్నారు.

ఢిల్లీ యూనియన్ భూభాగాన్ని అనుమతించక పోవడానికి కారణం దురుద్దేశం కాదనీ, ఢిల్లీకి అనుమతించడం ప్రభుత్వవిధానాన్ని ప్రతిఫలించ వచ్చుననీ, తానే లాటరీ నిర్వహించడం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రానందువల్లనే ఢిల్లీ యూనియన్ భూభాగానికి అనుమతి నివ్వడంలో విలంబన జరుగుతున్నదనీ శ్రీ శుక్లా వివరించారు.

జీతాల పొదుపు భీమా పథకం

హైదరాబాద్, మార్చి 12: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు నెలసరి జీతాలనుంచి కొంత ధనాన్ని పొదుపుచేసుకునే పథకాన్ని ప్రవేశపెట్టడానికి జీవిత భీమా సంస్థకు అనుమతి ఇచ్చినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలిలో తెలిపారు.

శ్రీ వై. పి. రంగారెడ్డి (ఇ. సం) ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కృష్ణాపుష్కరాలసమయంలో 13 దొంగతనాలకేసులు వచ్చినవని, పుష్కరాలసమయంలోను, ముందుగాను జేబుదొంగలను,దుష్ప్రవర్తనగలవారిని అరెస్టు చేయడానికి ఏర్పాట్లు జరిగాయని తెలిపారు.

హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచి స్థాపనకు కేంద్రాన్ని అర్థించడానికి చర్యలు గైకొనవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎట్టి సూచనలు అందలేదని శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు ముఖ్యమంత్రి తెలిపారు.

కాఫీతోటలు, వర్తకాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ స్థాపనను ప్రభుత్వం ప్రతిపాదించలేదని ఆ సభ్యునికే పరిశ్రమలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తెలిపారు.

దామరమడుగు గ్రామం తగాదాపై అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, మార్చి 12: మార్చి 9 వ తేదీన నెల్లూరు జిల్లాలోని దామరమడుగు గ్రామంలో కొట్లాట ఫలితంగా ఇద్దరి మృతి గురించి శాసనసభలో శ్రీ బెజవాడ పాపిరెడ్డి మరి ఇద్దరు కలిసి కాల్ అటెన్షన్ తీర్మానం ప్రతిపాదించారు. దీనిపై ప్రకటన గావిస్తూ ఒక పాత విషయంలో రైతులమధ్య తగాదా జరిగిందని, దీనివల్ల ఇద్దరు మరణించడమే కాక, 20 మందికి గాయాలు తగిలినవని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తరువాత పోలీసు అధికారులు తీసికున్న చర్యలను వివరించారు.

ఆయకట్టు భూములకు నష్టం కలిగే విధంగా అక్రమంగా ఏర్పాటుచేసిన కాలువ తలుపులనుతెరవడంపట్ల శ్రీ పాపిరెడ్డి ఫిర్యాదు చేయగా ఈవిషయమై కలెక్టర్‌ను విచారించ గలనని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

యస్. వి. డి. నాయకునకు గవర్నరు ఆహ్వానం

1వ పేజీ తరువాయి

గవర్నర్ రాజా నరేశ్‌చంద్రసింగ్ ఆమోదించారు

రాజా నేటిమధ్యాహ్నం గవర్నర్‌ను కలుసుకొని తమ అంగీకారాన్ని తెలిపారు.

మంత్రివర్గం ప్రమాణ స్వీకారం లేదీని రేపు మధ్యాహ్నం మూడుగంటలకు తెలుపగలనని ఆయన గవర్నర్‌కు చెప్పారు.

న్యూఢిల్లీ, మార్చి 12: కేంద్ర మంత్రి వర్గ అంతరంగిక వ్యవహారాల సంఘం నేడు సమావేశమై మధ్యప్రదేశ్ పరిణామాలను గురించి చర్చించినది.

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

(1వ పేజీ తరువాయి)

తెలంగాణావారైనా, కోస్తావారైనా — వారికి ప్రస్తుత ప్రభుత్వంలో విశ్వాసం లేదని ఆయన అన్నారు.

ప్రాంతీయ కమిటీలు

రాష్ట్రంలో 3 ప్రాంతాలకు 3 ప్రాంతీయ సంఘాలు ఏర్పాటుచేసి తమ ప్రాంతాలలో ధనం ఖర్చుచేసుకొనడానికి వాటికి అధికారాలు ఇవ్వాలని శ్రీ ప్రభాకర చౌదరి సూచించారు.

నిరుద్యోగం, ప్రజలలో నైరాశ్యం, సోషలిస్టు సమాజ నిర్మాణ వైఫల్యం ప్రస్తుత ఆందోళనకు కారణాలని శ్రీ కె. రామిరెడ్డి (కాం) అన్నారు. బ్యాంకులలో మనం ఉంచిన డబ్బును మన రాష్ట్రంలోని బ్యాంకులు మాత్రమే వినియోగించాలని, ఈ విధంగా మాత్రమే మనం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టగలం అని ఆయన అన్నారు.

మామూలు బడ్జెట్ కాకుండా వోట్‌ఆన్ అక్కౌంట్ బడ్జెట్ సమర్పించడం వలన ప్రభుత్వపు దివాలాకోరు విధానాలు బహిర్గతమయినాయని శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) విమర్శించారు. మంచినీరు, ఆహారం, నిరుద్యోగం మున్నగు సమస్యలు ఇకా పరిష్కరించవలసి యున్నదని, ప్రాంతీయ తత్వాన్ని రూపుమాపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన అన్నారు.

మేలురకం విత్తనాలు మాత్రమే వ్యవసాయ దారులకు సప్లయి చేయాలని శ్రీ కె. కాంతయ్య (కాం) అన్నారు. తెలంగాణా ప్రజలు తామువిడిపోవడం అభిలషించడం లేదని అన్నారు. తెలంగాణా అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపాలని ఆయన కోరారు.

ప్రస్తుతం మనకు గల వనరులను సద్వినియోగ పరుచుకొనవలెనని, విరామకు అవకాశం లేదని అన్నారు. శ్రీ వై. సత్యనారాయణ మూర్తి (కాం.)

ఒరిస్సా సరిహద్దులోని గ్రామాలకు ప్రత్యేకంగా అభివృద్ధి పథకాలని శ్రీ ఎం. వెంకటరామ నాయుడు (డి. ఎఫ్.) అన్నారు.

క్రమశిక్షణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. శ్రీ సిహెచ్. మల్లికార్జున (కాం.)

ఆంధ్ర — తెలంగాణా విభేదాలను మానవతా దృక్పథంలో యోచించాలని అన్నారు శ్రీ పి. పిచ్చయ్య (కాం). రక్షణల విషయమై ప్రభుత్వ ఉత్తర్వులను అధికారులు అమలు పరచలేదని,అందువల్లనే ఈఆందోళన లేవనెత్తారని అన్నారు ఆయన. కాంగ్రెస్ వాదులలో రెండు వర్గాలున్నాయి. రాష్ట్రంలోని సంఘర్షణకు ఇదే కారణం అని ఆయన అన్నారు. "కాంగ్రెస్ వారిలో సమైక్యతకు మనం పాటుపడాలి. తెలంగాణావారిని సంతృప్తి పరచాలి" అన్నారు ఆయన.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

అన్ని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు శ్రీ ఏ. కృష్ణమూర్తి (డి.ఎఫ్.) శాంతిభద్రతల స్థితి బాగావుందని అనడం అర్థంలేని మాట అని ఆయన అన్నారు.

పరిశ్రమలలో రాష్ట్రం వెనుకబడి వున్నదని ఆయన అన్నారు.

వంశధార ప్రాజెక్టు చేపట్టాలని ఆయన కోరారు. రాయలసీమ, తెలంగాణా అభివృద్ధికి శ్రద్ధాసక్తులు కనబరిస్తే వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాల మాట ఏమిటి? అని ఆయన అడిగారు.

గృహాలు నిర్మించుకొనడానికి వీలుగా హరిజనులకు ఎక్కువ భూములు ఇవ్వాలని శ్రీ జి. సైదయ్య (కాం) కోరారు.

హాస్టళ్లలో నివసించే హరిజన విద్యార్థులకు ఎక్కువ స్టైఫెండ్ ఇవ్వాలని శ్రీ టి. సి. మారెప్ప (కాం) కోరారు.

కేంద్ర సహాయం మొత్తం బడ్జెట్‌లో లేదని సెప్టెంబర్‌లో అసలు బడ్జెట్‌ను సమర్పించినప్పుడు అదనంగా పన్నులు విధించడం గూర్చి ప్రభుత్వం ఆలోచించవచ్చని శ్రీ ఎ. మాధవరావు (జనసంఘం) అభిప్రాయపడ్డారు. హవుసింగ్ బోర్డుచే గృహాల కేటాయింపు గూర్చి, హైకోర్టులో నడుస్తున్న కేసుగూర్చి తీవ్రమైన ఆరోపణలు చేశారాయన. ప్రతి ప్రభుత్వ ఉత్తర్వును కోర్టులలో సవాల్ చేస్తున్నారని పరిపాలనా వ్యవహారాలు కోర్టులు చూస్తున్నాయో, ప్రభుత్వం చూస్తున్నదో తెలియడం లేదని ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు. సభ్యుని ఆరోపణలు అభ్యంతరకరమైనవని న్యాయశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు అధ్యక్షునికి తెలిపారు. కోర్టులపైన వ్యాఖ్యానించడంగాని, చట్టంపట్ల అగౌరవంగా మాట్లాడడంగాని తగదని ఆయన అన్నారు.

తెలంగాణా రక్షణలను సక్రమంగా అమలు జరపాలని శ్రీమతి రెడ్డి రత్నం (కాం) కోరారు.

కొంతమంది తెలంగాణా మంత్రులను, ఆరోగ్య మంత్రిని విద్యార్థులు ఘెరావ్ చేశారని శ్రీ డి. వెంకటేశం (పి. డి. పి.) అన్నారు. ఏమి జరిగిందో చెప్పవలసిందని ఆయన శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీని అడిగారు

మంత్రి జవాబివ్వలేదు.

తెలంగాణాకు ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఉండాలని శ్రీ జిన్నా మల్లారెడ్డి (పి డి. పి.) కోరారు.

మంచినీరు, ఆహారధాన్యాలు, పశుగ్రాసం కొరతను గూర్చి శ్రీ పి. వెంగయ్య ప్రస్తావించారు. గాంధీ శతవార్షిక జయంతి సంవత్సరంలో మంచినీరు దొరకని ప్రదేశాలుండడం అవమానకరం అని అన్నారు. తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న ఆంధ్రులపై జరిపిన అత్యాచారాలను ఆయన ఖండించారు. ఈ దుస్థితికి కారణం ప్రభుత్వమేనని ఆయన అన్నారు. తెలంగాణాలో ముల్కీలకు పాలనా పార్టీ యే కారణం అని శ్రీ ఆర్. భూమారావు (డి ఎఫ్.) అన్నారు. తెలంగాణా ప్రజలకు ప్రభుత్వంలో విశ్వాసం పోయిందని ఆయన అన్నారు. తెలుగు ప్రజలుతమలో తామ దెబ్బలాడుకోవడం శోచనీయం అని శ్రీ జి. శివయ్య (కమ్యూ) అన్నారు. తెలంగాణా రక్షణలను త్వరగా అమలుజరపడం ప్రభుత్వ విధ్యుక్త ధర్మం అని ఆయన అన్నారు.

ఇంతటితో అసెంబ్లీ సమావేశం ముగిసింది. తిరిగి రేపు ఉదయం 8—30 కు సమావేశం ప్రారంభ మవుతుంది.

పాకిస్తాన్ భావి వ్యవస్థపై రౌండ్‌టేబుల్ చర్చలు

ప్రతిపక్షనాయకుల మధ్య విభేదాలు లేవని కార్యాచరణసమితి వర్గాల సూచన

న్యూఢిల్లీ, మార్చి 12: పాకిస్తాన్ భావి రాజకీయ వ్యవస్థను నిర్ణయించడానికి నిర్దేశించబడిన రౌండ్‌టేబుల్ సభ నిన్న సాయంకాలం రెండవ సమావేశాన్ని ప్రారంభించింది.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్, ప్రతిపక్ష నాయకులు, ఇతరులు నేటి ఉదయం మూడున్నర గంటలపాటు సమావేశమై తిరిగికలుసుకొనడానికై నిర్ణయించింది. ఉదయం జరిగిన సమావేశంలో నేషనల్ అసెంబ్లీలోని ప్రతిపక్షనాయకులు శ్రీ నూరుల్‌అమీన్, మైన ముంతాజ్ మహమ్మద్‌దౌలతానా (కౌన్సిల్ ముస్లింలీగ్) సిహెచ్. మహమ్మద్ ఆలీ(నిజామే—ఇస్లామీ) తమ అభిప్రాయాలను వివరించారు.

సమావేశానికి ముందు ప్రతిపక్షాలు కూడ బలుక్కొనే వచ్చామనీ, వారిలో ఏ విభేదాలూ లేవనీ ప్రజాస్వామిక కార్యాచరణ సమితికి సన్నిహితులైన వర్గాలవారు అన్నారు.

అయితే పాకిస్తానీ పత్రికలు కార్యాచరణ సమితికీ, ప్రెసిడెంట్ అయూబ్ ముస్లింలీగ్ ప్రతినిధివర్గానికీ మధ్య మూడు విషయాలలో అభిప్రాయ భేదాలు ఏర్పడిన వన్నారు.

అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ తూర్పు పాకిస్తాన్‌కు ఎక్కువస్వపరిపాలనాధికారం కావాలని, పట్టుబట్టడం ఒకటి, పార్లమెంటులో జనాభా ప్రాతిపదికగానే కేంద్రములో ప్రాతినిధ్యం లభించాలనడం మరొకటి అని పత్రికలు వివరించాయి.

సింధు, బెలుచిస్తాన్, వాయవ్య సరిహద్దు రాష్ట్రాలను పంజాబ్‌తో ఒకేరాష్ట్రంగా కలిపి వుంచరాదన్న నేషనల్ అవామీపార్టీ నాయకుని వాదం మూడవది.

మాజీ ప్రధాని సిహెచ్.మహమ్మదాలీ, ప్రజాస్వామిక కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ నవాబ్జాదా నసరుల్లాఖాన్‌లు షేక్, ఖానవలీఖాన్‌ల అభిప్రాయాలలో ఏకీభవించలేక పోయారట.

ప్రతిపక్ష నాయకులతో అయూబ్ చర్చలు

నేడుకూడా కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ఆయన ముస్లింలీగ్ ప్రతినిధివర్గం పాకిస్తాన్ ఎదుర్కొంటున్న రాజకీయ సమస్యలను పరిష్కరించే నిమిత్తం ప్రతిపక్షనాయకులతో నేడు తమ రౌండ్‌టేబుల్ చర్చలను పునఃప్రారంభించారు.

వీరి చర్చలు నేటి ఉదయం 10—25 గంటలకు (స్థానిక కాలమానం) ప్రారంభమై ఇంకా కొనసాగుతున్నవని పాకిస్తాన్ రేడియో అన్నది.

అయిదున్నరగంటలసేపు జరిగిన నిన్నటి చర్చలదృష్ట్యానే నేటి సమాలోచనలు కొనసాగుతున్నాయి.

ప్రజాస్వామిక కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ మహమ్మద అలీ, నిన్నటి రౌండ్‌టేబుల్ సమావేశానంతరం కార్యాచరణసమితి సభ్యులు పరస్పరంగా సంప్రతించుకొన్నారని వివరించారు. రౌండ్‌టేబుల్ సమావేశంముందున్న సమస్యలపై ఏకాభిప్రాయానికి రావడానికే వీరు ప్రయత్నిస్తున్నారు.

ఇదేసమయంలో ముస్లింలీగ్ కార్యదర్శి శ్రీ అబ్దుల్‌కాసిమ్ తూర్పుపాకిస్తాన్‌లో విధ్వంసక చర్యలద్వారా కల్లోలంలేపడానికి యత్నిస్తున్నవారిపై తీవ్రమైన చర్యతీసుకోవాలని, అటువంటి వ్యక్తులపట్ల ప్రజలు తీవ్రమైన నిరసన తెలియజేయాలని అన్నారు.

డాక్టర్ల సమ్మె

ఢాకా వైద్యకళాశాల హౌస్‌సర్జన్ల సమ్మెపట్ల సానుభూతి సూచనగా తూర్పుపాకిస్తాన్‌లోని డాక్టర్లు నాలుగుగంటలసేపు సమ్మె చేశారు.

హౌస్‌సర్జన్లు హెచ్చువేతనాలు, ఇతరసౌకర్యాలు కోరుతూ వారంరోజులు సమ్మెచేస్తున్నారనీ వీరి కోరికలు చాలావరకు తీర్చబడినట్లు తూర్పుపాకిస్తాన్ ప్రజారోగ్యశాఖ ప్రతినిధి అన్నారని కూడా పాకిస్తాన్ రేడియో అన్నది.

రౌండ్‌టేబుల్ సభనుంచి అస్ఘర్‌ఖాన్ వాకౌట్

కరాచీ, మార్చి 12: "విదేశాల పలుకుబడి ప్రోత్సాహాలకు" లోబడి వర్తిస్తున్నట్లు ఆరోపించబడిన ఎయిర్ మార్షల్ అస్ఘర్‌ఖాన్ నేడు రావల్పిండిలో జరుగుతున్న రౌండ్‌టేబుల్ సమావేశం నుంచి ఆ ఆరోపణలపట్ల ఆక్షేపణగా సమావేశం నుంచి వాకౌట్ జరిపారు.

తిరిగి సమావేశానికి రావలసినదిగా కొందరు నచ్చచెప్పారు కాని బయటవున్న పత్రికా ప్రతినిధులకు సమావేశం జరుగుతున్న భవనం నుంచి కేకలు వినిపించాయి.

ప్రభుత్వంలోని కొందరు స్వార్థపరులు ప్రజాస్వామికోద్యమాన్ని అణచివేయడానికి తగుసాకుకోసం కల్లోలం రేపడానికి ప్రయత్నిస్తున్నారని అస్ఘర్‌ఖాన్ సోమవారంనాడు ఆరోపించడంతో ఈవివాదంప్రారంభమైంది.

తెలంగాణాకు ప్రత్యేక మంత్రిత్వశాఖ

శ్రీ వై. వి. కృష్ణారావు వివరణ

హైదరాబాద్, మార్చి 12: తెలంగాణా అభివృద్ధి నిమిత్తం ప్రత్యేక మంత్రిని నియమించి, అందుకు తగిన డిపార్టుమెంటును నెలకొల్పాలని మాత్రమే తాను సూచించినట్లు శాసనమండలిలోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు నేడొక ప్రకటనలో వివరించారు.

తెలంగాణాకు ప్రత్యేక మంత్రివర్గంతో పాటు, సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ వై. వి. కృష్ణారావు సూచించినట్లు పత్రికలు ఒక వార్తను ప్రకటించాయి. ఇది నిజంకాదని శ్రీ కృష్ణారావు ప్రకటనలో పేర్కొన్నారు.

మద్య నిషేధంపై వై. వెంకటరావు వివరణ

హైదరాబాద్, మార్చి 12: మంగళవారం నాడు అసెంబ్లీ బడ్జెట్ (వోట్ ఆన్ అక్కౌంట్)పై చర్చజరుగుతున్నప్పుడు, మద్యనిషేధాన్ని రద్దుచేయాలని శ్రీ వై వెంకటరావు అభ్యర్థించారు. (ఆయన మద్యనిషేధాన్ని సమర్థించలేదు). అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం లభించాలంటే మద్యనిషేధాన్ని అమలు పరచడం అతిముఖ్యం అని ఆయన అన్నారు.

రాజీనామా ఉపసంహరణకు సుబ్రహ్మణ్యం షరతు

మద్రాసు, మార్చి 12: బీహార్ మంత్రివర్గం నుండి రామ్‌ఘర్ రాజా వైదొలగే పక్షంలో కాంగ్రెస్ కార్యవర్గం నుండి తన రాజీనామా ఉపసంహరణ విషయమై ఆలోచించ గలనని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు. విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, బీహార్‌లో జనతాపార్టీతో కాంగ్రెస్ పొత్తునకు మొదటినుంచి తాను వ్యతిరేకినని స్పష్టం చేశారు.

తన రాజీనామా గురించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో క్రమశిక్షణ సమస్య క్రింద ప్రస్తావించడం విడ్డూరంగా ఉన్నదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

కోస్తాజిల్లాల సౌకర్యానికి గుంటూరులో వెటర్నరీ కళాశాల

చతుర్థప్రణాళికలో నెలకొల్పనున్నట్లు అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 12:— చతుర్థ ప్రణాళికాకాలంలో కోస్తా ప్రాంతానికై గుంటూరులో ఒక వెటర్నరీ కళాశాలను ప్రభుత్వం నెలకొల్పదలచిందని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

శ్రీ తులాబందుల నాగేశ్వరరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గుంటూరులో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రం ఒకటి పని చేస్తున్నందున, ఆంధ్ర ప్రాంతానికి వెటర్నరీ కళాశాలనుకూడా అక్కడే ఏర్పాటుచేయదలచినట్లు వివరించారు.

కడప జిల్లాలో భూగర్భ నీటివనరులను గుర్తించడానికి జరిగిన సర్వే నిరుపయోగం అయిన మాట నిజమేనా అని శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి ప్రశ్నించారు.

అందుకు శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిస్తూ జిల్లాలో పనికి రెండు విద్యుచ్ఛక్తి డ్రిల్లు యంత్రాలు, 5 చేతి డ్రిల్లుయంత్రాలు, రెండు రాళ్ళనుపగులగొట్టే యంత్రవిభాగాలను బావుల త్రవ్వకానికి, వున్నవాటిని లోతు త్రవ్వడానికి తరలించారని తెలిపారు.

శ్రీ యం. బి. రాజారావు (కాం) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ బావుల త్రవ్వకానికి ఈ సంవత్సరం సబ్సిడీ ఇవ్వలేదన్నారు.

శ్రీ సి. వి. కె. రావుకు మంత్రి సమాధానమిస్తూ బహుళార్థ సాధక ప్రదర్శన పథకాన్ని భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో 1967—68 లో రాష్ట్రంలో అమలు జరిపారని చెప్పారు.

ఉపాధ్యాయుల జీతాల బట్వాడాకు చర్యలు

విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) కు సమాధానమిస్తూ జిల్లాపరిషత్తులు, సమితులక్రింద పనిచేసే ఉపాధ్యాయుల జీతాలబట్వాడాలో జాప్యాన్ని నివారించడానికి 1969 ఫిబ్రవరినుంచి ప్రభుత్వం "కంకరెంట్ ఆడిట్"ను ప్రవేశపెట్టిందన్నారు.

దీనికితోడు ఉపాధ్యాయుల జీతాలకు నిధులు తీసుకొని, పంచడానికి బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, సమితులు,జిల్లాపరిషత్‌ల అధ్యక్షులకు అధికారాలు ఇవ్వబడినవని, మంత్రి చెప్పారు.

శ్రీకాకుళం కలెక్టరేట్‌ముందు కొందరు ఉపాధ్యాయుల నిరాహారదీక్షకు కారణం బకాయిల చెల్లింపునుకోరుతూగాని, ప్రస్తుత జీతాల చెల్లింపులో జాప్యానికి నిరసనగా కాదని మంత్రి తెలిపారు.

సహకార శాఖమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీ కె. రామనాథం ప్రశ్నకు సమాధానమిస్తూ కృష్ణాజిల్లా, మండపల్లి సహకార సంఘం మాజీఅధ్యక్షునిపై ఎరువుల దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారంలో రు. 18,857 లను సంవత్సరానికి 15 శాతం వడ్డీతో సహా వసూలు చేయడానికి చర్యలు గైకొనబడుతున్నట్లు, అప్పుడే రు 3815 లను వసూలుచేసినట్లు వివరించారు.

హైదరాబాద్ వ్యవసాయ సహకారసంఘం విషయంలో ఒక 'లిక్విడేటర్'ను ప్రభుత్వం నియమించిందని శ్రీ పి. వెంకటరెడ్డికి చెప్పారు.

హార్స్‌లీ కొండలు స్కూలు

తిరుపతి—తిరుమల దేవస్థానాలు హార్స్‌లీ కొండలలో పబ్లిక్‌స్కూలును మూసివేయ నిర్ణయించిందా అని శ్రీ కె. రామనాథం ప్రశ్నించగా, దేవాదాయ శాఖమంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు లేదని చెప్పారు.

ఆ పబ్లిక్‌స్కూలు ఏటా రు 25 వేలు నష్టంవస్తున్నా, ఆ సంస్థ చక్కగా పని చేస్తున్నందున దాన్ని కొనసాగించడానికి దేవస్థానంబోర్డు నిర్ణయించిందని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో సహకారమిల్లులు

శ్రీయుతులు ప్రగడకోటయ్య, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు, శ్రీ డి. నరసింహంలకు సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమాధానమిస్తూ రాష్ట్రంలో 142 సహకార బియ్యంమిల్లులు గలవని తెలిపారు. వీటిపై రు 252.80 లక్షల పెట్టుబడి పెట్టారని, వీటిలో 1968 జూన్ 30 నాటికి 77 సహకారమిల్లులే పనిచేస్తున్నాయని వీటిలో 30 మిల్లులకు రు 2 లక్షలకుపైగా లాభంరాగా, 25 మిల్లులకు రు 4,27,949ల నష్టంవచ్చిందని మంత్రి వివరించారు.

నల్గొండజిల్లా యాదగిరిగుట్టలో ప్రహ్లాదపురి వద్ద రు 2,45,000 ల అంచనా వ్యయంతో ఒక ధర్మసత్రం నిర్మాణాన్ని తిరుమలదేవస్థానంబోర్డు చేపట్టిందని దేవాదాయ శాఖమంత్రి శ్రీ రామలింగరాజు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డికి చెప్పారు.

ఎక్కువ రిగ్ యంత్రాలకు కృషి

1968—69 లో ప్రభుత్వానికి 22 రిగ్ యంత్రాలు అందినట్లు శ్రీ యస్. రఘురెడ్డికి శ్రీ యం. వెంకట నారాయణకు వ్యవసాయమంత్రి చెప్పారు.

ఆ రిగ్‌యంత్రాలను జిల్లాలవారీగా ఈ క్రిందివిధంగా కేటాయించారు. తూర్పుగోదావరి 4, పశ్చిమగోదావరి 2, కర్నూలు 3, మహబూబ్‌నగర్ 2,నల్గొండ 3,చిత్తూరు 2 హైదరాబాద్ 1, అనంతపురం 3, నెల్లూరు 1, కృష్ణా 1.

వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ 1968—69 లో ఇంకా ఎక్కువ రిగ్ యంత్రాల సేకరణకు కృషి చేస్తున్నదని, ఆ సంస్థ కార్యకలాపాల గురించి ఒకటిరెండు, రోజులలో నివేదించగలనని, వాటి అభివృద్ధికి సభ్యులు సూచనలు చేయవచ్చునని మంత్రి చెప్పారు.

శ్రీ టి. సి. రాజన్ ప్రశ్నకు దేవాదాయ శాఖమంత్రి శ్రీ రామలింగరాజు సమాధానమిస్తూ దూరప్రాంతాలనుంచి వచ్చేబస్సులు నేరుగా తిరుమలకొండలమీదకు వెళ్ళడానికి అనుమతించే ప్రతిపాదనలేదని చెప్పారు.

నెల్లూరుకు డ్రిల్లుయంత్రాలు

శ్రీ ఎ. మాధవరావు ప్రశ్నకు శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిస్తూ నెల్లూరు జిల్లాలో ఇపుడు మూడుడ్రిల్లు యంత్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. వాటిలో రెండు రాష్ట్రప్రభుత్వానివని. ఒకటి భారతప్రభుత్వ భూగర్భ సర్వేశాఖ వారిదని ఆయన చెప్పారు.

శ్రీయుతులు మాధవరావు, టి. పురుషోత్తమరావు, పి. బి. సత్యనారాయణరాజా, టి. సి. రాజన్‌లు భూగర్భ జలాన్ని సేకరించే నిమిత్తం రిగ్‌లనుసంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడడానికి విదేశక్రితం కేంద్రం ఒక అధికారిని పంపిన సంగతి గురించి ప్రశ్నించగా, మంత్రి ఆ హక్కులను తృతీయ ప్రణాళికలో ఆ శాఖ సేకరించిందని చెప్పారు.

మధ్యప్రదేశ్ శాసనసభ సమావేశం నిలుపుదల

గవర్నర్ కె. సి. రెడ్డి ఉత్తర్వు

భోపాల్, మార్చి 12: మధ్యప్రదేశ్ శాసనసభను 'ప్రొరోగ్' చేస్తూ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడు ఉత్తర్వు జారీచేయడంతో, సంయుక్త విధాయక్‌దళ్ వర్గాలవారిలో పెద్ద కలకలం బయలుదేరి, రాష్ట్ర రాజకీయాలు మరొక విచిత్రమైన మలుపుత్రొక్కాయి.

ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు సాగిస్తున్న అసెంబ్లీ నేటి ఉదయం 11 గంటలకు సమావేశం కాగానే శాసనసభను 'ప్రొరోగ్' (నిరవధికంగా నిలుపుదల) చేస్తూ గవర్నర్ తనకొక ఆదేశం పంపించినట్లు సభాపతి శ్రీ కె.సి. పాండే సభవారికి చెప్పారు. దానితో సభలో పెద్ద కలకలం బయలుదేరి సిగ్గుసిగ్గు అని కేకలు వినిపించాయి. సంయుక్త విధాయక్‌దళ్ సభ్యులు 'రాజ్‌పాల్ ముర్దాబాద్' అని కూడా కేకలు వేశారు. దీనికి ప్రతిగా కాంగ్రెసు స్థానాల నుంచి పెద్ద పెద్ద కేకలు వినిపించాయి.

సభలో గందరగోళం

సభాపతి ఈ ప్రకటన చదివి వినిపిస్తున్నప్పుడు కేకలు, పెడబొబ్బలతో సభాంగణం యావత్తు గందరగోళంతో మునిగిపోయింది. ఎస్.వి.డి. సభ్యుల కేకలు వారికి ప్రతిగా కాంగ్రెస్ సభ్యుల కేకలు మరీమరీ మితిమీరిపోయాయి.

గవర్నర్‌తో ముఖ్యమంత్రి సమావేశం

దీనికి ముందు నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సింగ్, ఉప ముఖ్యమంత్రి శ్రీ వి.కె. సక్లేచా రాజభవన్‌కు వెళ్ళి గవర్నర్‌ను కలిసికొన్నారు. శాసనసభను 'ప్రొరోగ్' చేయవలసిందిగా గవర్నర్‌కు వీరు సలహా ఇచ్చినట్లు రాజభవన్ వర్గాల వార్తలను బట్టి తెలుస్తున్నది.

శాసనసభ ప్రొరోగ్ చేయబడిన కొద్ది సేపటిలో, సభాపతి శ్రీ కె.సి. పాండే తన కార్యాలయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ శాసనసభలో ఆయా పార్టీల బలాబలాల తాజా పరిస్థితిని తెలియజేయవలసిందిగా తనను కోరారని ఆ ప్రకారం గవర్నర్‌కు వివరాలు అందజేశానని చెప్పారు.

207 మంది సభ్యులు గల అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 119 అలా ఉంచి, కొత్తగా మరొక 20 మంది సభ్యులు కాంగ్రెసులో చేరినట్టు తనకు జాబితా అందినదని కొత్తగా ఏర్పాటైన 'ప్రోగెస్ గ్రూపు'కుకూడా 22 మంది బలం ఉన్నదని స్పీకర్ అన్నారు.

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 12: సంయుక్త విధాయక్‌దళ్ నూతన నాయకుడు రాజా నరేష్ సింగ్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర అసెంబ్లీని మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నిరవధికంగా వాయిదా వేసి స్తంభనం చేసినందుకు చర్చజరిపి తీరాలని ప్రతిపక్షాలు నేడు లోక్‌సభలో గట్టి పట్టుపట్టేసరికి దాదాపు 45 నిముషాలసేపు సభలో పెద్ద గందరగోళం చెలరేగింది. గవర్నర్ చర్యపై సభ్యులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తూ ఇది ప్రజాస్వామ్యాన్ని నిలువునా పాతివేయడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య కూడా ప్రతిపక్షాలతో కలవడంతో సభలో మరింత సంచలనం ఏర్పడింది. చివరకు సభాపతి సంజీవరెడ్డి చర్చకు అంగీకరించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి "కాంగ్రెస్ బంది", అని రాజ్యసభలో శ్రీ రాజ్‌నారాయణ్ విమర్శించగా, శ్రీ కె.సి. రెడ్డి 'అస్వస్థత' కేవలం 'రాజకీయ అస్వస్థత' మాత్రమేనని లోక్‌సభసభ్యులువిమర్శించారు.

"శ్రీమతి రెడ్డి తాత్కాలిక గవర్నర్‌గా వ్యవహరిస్తూ, కాంగ్రెస్ నాయకులతో మంత్రివర్గం ఏర్పాటుపై మంతనాలు జరుపుతున్నారా?", అని లోక్‌సభలో పలువురు సభ్యులు ఆగ్రహంతో ఆరోపించారు.

"లోక్‌సభలో జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారి వాజపేయి ఈ ప్రసక్తి తీసుకువచ్చారు. సభ వెంటనే మధ్యప్రదేశ్ వ్యవహారాన్ని చర్చించాలని ఆయన కోరారు.

శ్రీ మధులిమాయే, తన ముందున్న కాగితాలను ముక్కలుచేసి విసిరేసి ఇక సహించేది లేదన్నారు. వెంటనే సభలో పెద్ద గందరగోళం బయలుదేరింది.

అందరినీ కడుపుబ్బ నవ్విస్తూ

3 వ వారంలో

అడుగిడుతూంది!



పడోసన్

(ఈస్ట్‌మన్ కలర్)

రాజశ్రీ పిక్చర్స్ ప్రై. లిమిటెడ్ రిలీజ్

నాగవిద్రోహుల అలజడి

కొహిమా, మార్చి 12: చైనాలో శిక్షణ పొంది చైనా ఆయుధాలతో తిరిగివచ్చిన నాగా విద్రోహులు దాదాపు వెయ్యిమంది నాగభూమికి అతి చేరువలో ట్యుయన్‌సాంగ్ నుంచి మణిపూర్ వరకు సరిహద్దు పొడవునా జట్లు జట్లుగా నిలచి ఉన్నట్లు అభిజ్ఞ వర్గాల వార్తలు తెలియ జేస్తున్నాయి. గడచిన వారాంతంలో ముగ్గురు విద్రోహులు నాగభూమిలోకి రహస్యంగా చొచ్చుకురాగా భద్రతా దళాలు వారిని అరెస్టు చేశారు. చైనా రైఫిల్స్, మందుగుండు సామగ్రితో పాటు కొన్ని పత్రాలను కూడా వారి వద్దనుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా చైనాలో శిక్షణ పొందిన 150 మంది నాగవిద్రోహులు మణిపూర్ రాష్ట్రంగుండా దక్షిణదిశగా నాగభూమి హద్దులలోనికి ప్రవేశించినట్లు ఇంఫాల్ నుంచి అనధికార వర్గాల వార్తలు తెలియజేస్తున్నాయి.

పంటలభీమా పథకం ఖర్చు కేంద్రమే భరించాలి

శాసనసభలో ప్రశ్నపై మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 12: పైరుల భీమా పథకాన్ని కేంద్రపథకంగా పరిగణించి ఆపథకం అమలుకయ్యే మొత్తం సొమ్మును నాటికి నూరుపాళ్ళు ఆంధ్రప్రభుత్వాని కిప్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నల సమయంలో వెల్లడించారు.

శ్రీ సి.వి.కె. రావుకు జవాబుగా మంత్రి యింకా యిలా అన్నారు: "ఈపథకం అమలు చేయడానికి 77 లక్షల రూపాయలదాకా ఖర్చుకావచ్చును. ఈపథకాన్ని చతుర్థ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది.

శ్రీ సి.వి.కె. రావు—పైరుల భీమా పథకం అమలుకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టడంపై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించిందా? రాష్ట్రప్రభుత్వం కేంద్రానికిసూచనలేమైనా చేసిందా? కేంద్రం ఖర్చును భరిస్తే యీపథకాన్ని ప్రయోగాత్మక ప్రాతిపదికపై అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుందా?

మంత్రి—మొత్తం సొమ్మును ఇప్పించవలసిందిగా రాష్ట్రం కోరగా, రాష్ట్ర ప్రభుత్వం యీపథకానికి కేటాయించు మొత్తంలోసగానికైనా సమకూర్చ డానికి కేంద్రం సుముఖంగా ఉన్నట్లు తోస్తున్నది. ఈవిషయంపై రాష్ట్రం కేంద్రంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుచున్నది. కేంద్రం తన సూచనలను ఒప్పుకొనవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. పంజాబువంటి ఇతర రాష్ట్రాలుకూడా యీపథకం అమలుకయ్యే పూర్తి మొత్తాన్ని కేంద్రమే సమకూర్చవలెనని కోరినవి.

"పశువుల భీమావిషయమై కూడా కేంద్రంతో సంప్రతింపులు జరుగుచున్నవి. ఈఅన్నిటికి వాంఛిగా రైతులకు సప్లయి చేయబడిన ఎలక్ట్రిక్ మోటార్ల విషయంలో భీమాపథకాన్ని ప్రవేశపెట్టడానికి వ్యవసాయ—పరిశ్రమల కార్పొరేషన్ నిశ్చయించినది.

"పైరుల భీమా పథకాన్ని అమలు చేయడమే సంభవిస్తే, పైరుల అమ్మకందరపై గరిష్ట పరిమితిని నిర్ణయించవలసి ఉంటుంది. ఇతరదేశాలలో సర్వసాధారణంగా రైతుసంఘాలే పైరుల, పశువుల భీమా పథకాలను అమలు చేస్తే, ఏప్రభుత్వానికీ దానితో సంబంధ ముండదు.

శ్రీ ఆర్. మహానందకు జవాబుగా మంత్రి యిలా అన్నారు: "డెల్టా ప్రాంతాలలో డిపి పద్ధతులపై రైతులు నారుమళ్ళను పెంచడాన్ని వ్యవసాయశాఖవారు ప్రోత్సహిస్తున్నారు.

శ్రీ బి. నిరంజనరావుకు జవాబుగా మంత్రి యిలా అన్నారు: "చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ప్రతిజిల్లాకు ఒక భూతత్వ పరిశోధక ప్రయోగశాలను ఏర్పాటుచేయు పథకమొకటి చేర్చబడినది. మెదక్ జిల్లాకు సంబంధించినంతవరకు యీప్రయోగశాల సంగారెడ్డిలో ఏర్పాటుచేయ బడుతుంది".

ప్రపంచకమ్యూనిస్ట్ ఉద్యమానికి ఈనాటికీ స్టాలినిజం ప్రమాదం

బెల్‌గ్రేడ్ మహాసభలో టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, మార్చి 12: యుగోస్లావ్ కమ్యూనిస్టు శ్రీ టిటో ఏ ఒక కమ్యూనిస్టు పార్టీనో సమాలంకంగా చేసుకుని దాని చుట్టూరా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం యావత్తు చేతులు కట్టుకుని ప్రదక్షిణలు చేయడమనే విధానాన్ని ప్రెసిడెంట్ టిటో నిన్న ఇక్కడ హెచ్చరిక చేశారు. స్టాలినిజం తాలూకు విష వాయులు ఇంకా ప్రపంచ కమ్యూనిజంపై వాలుకలు చాస్తూనే ఉన్నవని, ఈ పరిణామాలను ప్రపంచకమ్యూనిస్టులు జాగ్రత్తగా కనిపెట్టి ఉండాలని టిటో హెచ్చరించారు. యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ మహాసభలను ప్రారంభిస్తూ మార్షల్ టిటో ఈ హెచ్చరిక చేసారు.

ఇది కేవలం ఒక వ్యక్తి ఆరాధనాతత్వం మాత్రమేకాక, దీనివలన ఇంకా ప్రమాదకరమైన పరిణామాలు అనేకం ఉన్నవని టిటో అన్నారు.

స్టాలిన్ నాయకత్వ కాలంలోనే యుగోస్లావియా సోవియెట్ యూనియన్‌ల బాటలు వేరుకావడం ప్రారంభమైనదని, అయినప్పటికీ కేవలం వ్యక్తి ఆరాధనా తత్వం వల్లనే ఇది సంభవించిందని భావించరాదని ఆయన అన్నారు.

7 ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు ఈ మహాసభలను బాయ్‌కాట్ చేశాయి.

ఇరవై సంవత్సరాలుగా క్రెమ్లిన్, పెకింగ్‌ల ఏకాధిపత్య ధోరణిని నిరసిస్తూ వచ్చిన మార్షల్ టిటో మహాసభలను ప్రారంభిస్తూ, చెకొస్లావాకియాపై సోవియెట్ ఆధ్వర్యంలో నడిచిన వార్సాదేశాల దండయాత్రను ఖండించారు. ఇది స్టాలినిజం తాలూకు హింసాధోరణికి నిదర్శనమేనని ఆయన అన్నారు. యుగోస్లావియా రూపొందించుకున్న కమ్యూనిజం స్వతంత్ర భావంతో, మానవత్వంతో కూడినదని ఆయన అన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యా ప్రాతిపదికగా సోషలిజం అభివృద్ధికై సైనిక బలప్రయోగం ద్వారా ఆటంకం కలిగించడానికి ప్రయత్నిస్తే, కమ్యూనిజం వివరీత విపత్కర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అన్నారు.

యుగోస్లావియాపై దండయాత్ర ప్రమాదం లేదని ఆయన అన్నారు. అయితే, చెకొస్లావాకియాపై దండయాత్ర జరిగి నప్పటి నుండి యుగోస్లావియా తన సరిహద్దులను, భూభాగాన్ని పరిరక్షించుకోడానికి ఒక భూతల సేనను ఏర్పాటు చేసుకుని రక్షణ కృషిని పటిష్టంగా కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ మహాసభలకు సోవియెట్‌పార్టీ ప్రతినిధివర్గం, తూర్పుయూరోపియన్ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధివర్గాలు హాజరుకానందుకు ప్రెసిడెంట్ టిటో విచారాన్ని వ్యక్తం చేశారు. చెకొస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గం కూడా ఈ మహాసభలకు హాజరు కాలేదు. ఒక్క రుమేనియా పార్టీ ప్రతినిధివర్గం మటుకు హాజరైంది.

శ్రీ కొరపాటి అరెస్టు

హైదరాబాద్, మార్చి 12: 'ప్రత్యేక తెలంగాణా' ఏర్పడాలని గత ఎనిమిది రోజులుగా ఇక్కడ అసెంబ్లీ భవనం ముందు నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యను ఆత్మహత్యా ప్రయత్నం క్రింద పోలీసులు నేడు అరెస్టు చేసి, ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు.

ఆయన చాలా నీరస స్థితిలో ఉన్నారని వైద్యులు చెప్పారు.

శ్రీ పట్టాభిరామయ్యతో కలిసి 24గంటల 'రిలే' నిరాహారదీక్ష సాగిస్తున్న న్యాయసైన్స్ కళాశాల విద్యార్థులు జె. సూర్యనారాయణరావు, ఎస్. సుభాష్‌లను కూడా పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

శ్రీ కొరపాటి దీక్ష ప్రారంభించి నేటికి 9 రోజులయింది. ఇవాళ తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులు ఆయన్ని అరెస్టుచేసి, ఉస్మానియా ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు.

శ్రీ పట్టాభిరామయ్య చాలా నీరసంగా ఉన్నారు. గడచిన ఎనిమిది రోజుల్లో 11 పౌండ్ల బరువు కోల్పోయారు. ఉస్మానియా ఆసుపత్రిలో ఆయన పడకకు దగ్గరగా ఒక పోలీసును కావలా ఉంచారు. ఆత్మహత్య ప్రయత్న నేరం క్రింద 'సాంకేతికంగా' ఆయనను నిర్బంధంలో ఉంచారు.

ఆసుపత్రి వైద్యులు ఆయనకు గ్లూకోజు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు.

శ్రీ కొరపాటిని పోలీసులు వచ్చి తీసుకు పోగానే, ఆయన దీక్ష సాగించిన స్థలంలో వెంటనే కొందరు యువకులు రెండుజట్లుగా (ఏడుగురు ఒక జట్టు, నలుగురు ఒక జట్టు) రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. శ్రీ కొరపాటిని బలవంతంగా ఆస్పత్రికి తీసుకు పోయారని, విద్యార్థుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నవని నినాదాలు రచించబడిన అట్టలు 'పేవ్‌మెంట్' ప్రక్కన కనిపించాయి.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఇ.వి. పద్మనాభన్, మాజీ మేయర్ శ్రీ రామమూర్తినాయుడు దీక్ష సాగిస్తున్న విద్యార్థుల వద్ద కొద్దిసేపు కూర్చుని వెళ్లారు.

హౌస్‌సర్జనుల నిరాహారదీక్ష

వీరికి కొద్దిదూరంలోనే, మరొక నలుగురు హౌస్‌సర్జన్‌లు, నిన్నటి జట్టు స్థానే, కొత్తగా నేడు 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు. వీరు పేర్లు ఇవి:— డాక్టర్ జి.వి. సుబ్బారావు, డాక్టర్ ఎం. జయచంద్రనాయుడు, డాక్టర్ పి. నాగేశ్వరరావు, డాక్టర్ వై. హేమప్రసాద్.

హైస్కూలు విద్యార్థుల నిరాహార దీక్షలు

ప్రత్యేక తెలంగాణా నినాదాన్నిసమర్థిస్తూ మెథాడిస్ట్ బాలుర మల్టీపర్పస్ హైస్కూలు గేటు వద్ద, ఇస్లామియా బజారులో చంచలగూడ ఉన్నత పాఠశాల వద్ద రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నవి.

ఆల్‌సెయింట్స్ హైస్కూలు గేటు వద్ద కూడా నేటి ఉదయంనుంచి కొందరు విద్యార్థులు బైఠాయించి కూర్చున్నారు.

హాస్టల్ విద్యార్థులు కూడా నిరాహార దీక్షలలో పాల్గొంటున్నారు.

సమాజాభివృద్ధికార్యక్రమాల నిర్వహణ

ఆంధ్రప్రదేశ్ గవర్నరు సూచన

హైదరాబాద్, మార్చి 12: సమాజాభివృద్ధి వ్యవహారాలకు సంబంధించిన జాతీయ బోధనా సంస్థలో ఈవేళ, సిడ్కోలు ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయి, సమాజాభివృద్ధి కార్యక్రమం అన్నది దేశం కర్షకుల ఉద్యమంగా రూపొందాలని, అలా జరిగినప్పుడే అది ఫలప్రదమవుతుందని అన్నారు.

ఈసంస్థలో నిర్వహించిన 62 వ కోర్సు ఇప్పుడు ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వాలలో, సమాజాభివృద్ధి కార్యక్రమాల విషయంలో విధానాలను రూపొందించటంలో సంబంధం గల ఉన్నతాధికారులూ, జిల్లా పరిషత్తుల అధ్యక్షులూ, రాష్ట్ర శాసనసభల సభ్యులూ వంటి అనధికారులూ ఈతరగతులకు హాజరైనారు. మున్నెన్నిది రోజులపాటు ఈశిక్షణ సాగింది. ఇక్కడి బోధనా సంస్థలో ఇలాంటి కోర్సులు ఏడింటిని, ప్రతి సంవత్సరం నడుపుతారు.

వేర్వేరు గ్రామాలమధ్య రాకపోకలు సౌకర్యాలూ, ఇతర కమ్యూనికేషన్ సదుపాయాలూ గనక మెరుగయ్యే పక్షంలో, మనదేశంలో అహింసాత్మక విప్లవాన్ని నిజంగా సాధించగలమన్నారు గవర్నర్ శ్రీఖండూభాయిదేశాయ్.

ఈ బోధనాసంస్థ అధిపతి శ్రీ ఆర్. ఎస్. హార్డీపూర్ గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. సంస్థ నిర్వాహకవర్గం అధ్యక్షుడు శ్రీ యస్. యస్. మొజుందార్, సిడ్కోలు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పంచాయితీ రాజ్యశాఖ కమీషనర్ శ్రీ ఐ. జె. నాయుడు కూడా ఉన్నారు.

లయన్స్ క్లబ్

విజయవాడ, మార్చి 12: స్థానిక లయన్సు క్లబ్ సమావేశం శ్రీ పి. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ కె.సి. గంగాల్ ఖటీసం మంగుళూరులో జరిగిన జిల్లా సమావేశం వివరాలు తెలిపారు.

పుదుచ్చేరిలో కాంగ్రెసేతర ప్రభుత్వం

పుదుచ్చేరి, మార్చి 12: పుదుచ్చేరిలో మొట్టమొదటి సారిగా అయిదారు రోజులలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడనున్నది. పుదుచ్చేరిలో రాష్ట్రపతి పరిపాలన కాలం 6నెలలు మార్చి 17వ తేదీతో పూర్తి కానున్నది. మొత్తం 30 మంది సభ్యులు గల పుదుచ్చేరి శాసనసభలో డి.ఎం.కె. 15 స్థానాలను గెలుచుకున్నది. కాని మూడు స్థానాలను గెలుచుకున్న కమ్యూనిస్టు పార్టీ సహకారం లేకుండా డి.ఎం.కె. పార్టీ స్వతంత్రించి స్థిరమైన ప్రభుత్వాన్ని స్థాపించజాలదని భావించబడుచున్నది. పుదుచ్చేరి డి.ఎం.కె. సభ్యులు మద్రాసులో తమ పార్టీ అధిష్ఠాన వర్గంతో చర్చలు, సంప్రతింపులు జరుపుతున్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ ఎన్. గురుస్వామి కూడా నిన్న సాయంత్రం తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గంతో సంప్రతింపులు నిమిత్తం మద్రాసు వెళ్ళారు. వారు మద్రాసులో డి.ఎం.కె. నాయకులను కూడ కలుసుకుని సంయుక్త ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలపై చర్చలు జరపగలరని తెలియుచున్నది.

పుదుచ్చేరిలో డి.ఎం.కె. పార్టీ ఏర్పాటు చేయు ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరచగలదని తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. కల్యాణసుందరం పత్రికా విలేఖరులకు తెలియచేశారు. ఈ ఏర్పాటు ఎన్నికల ఒప్పందంలోని భాగమేనని కూడ ఆయన అన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, తదితర డి.ఎం.కె. నాయకులతో చర్చలు జరపవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గం తనను, పుదుచ్చేరిశాసనసభకు కొత్తగా ఎన్నికైన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి సుబ్బయ్యను ఆదేశించిందని శ్రీ కల్యాణసుందరం చెప్పారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం గైర్‌హాజరు

న్యూఢిల్లీ, మార్చి 12: యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు బెల్‌గ్రేడ్ తన ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిర్ణయించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు సోవియెట్ యూనియన్ వలెనే, బెల్‌గ్రేడ్ మహాసభలో పాల్గొనరాదని నిర్ణయించింది. వివిధ నాయకులు, వివిధ రాష్ట్ర వ్యవహారాలలో నిమగ్నులై ఉన్నారు కాబట్టి, బెల్‌గ్రేడ్ మహాసభలకు పంపడానికి కోరగా ప్రతినిధులు లేరని కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్ సభ్యుడు ఒకరు పేర్కొన్నారు. సోవియెట్ యూనియన్, బల్గేరియా, హంగరీ, పోలండ్, హంగరీ, తూర్పుజర్మనీ, చెకొస్లావాకియా, మంగోలియాలు తమ ప్రతినిధి వర్గాలను పంపే నిర్ణయాన్ని విరమించుకున్నాయి.

ఇండియా, ఇటలీ ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 11: 1968—69 లో భారతదేశానికి ఋణాలచెల్లింపువిషయంలో సహాయం క్రింద 5.5 మిలియన్‌ల (రు, 4.13 కోట్లు) డాలర్ల మేరకు ఇండియా, ఇటలీ ప్రతినిధుల మధ్య నేడు ఇక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినవి. 1968 మే లో జరిగిన ఇండియా సహాయక దేశాల సమావేశంలో ఇటలీ తన వాటా క్రింద ఈ మొత్తాన్ని సమకూర్చడానికి అంగీకరించినది.

రాజ్యసభలో చర్చకు వచ్చిన 3వ తరగతి రైలుప్రయాణికుడు

న్యూఢిల్లీ, మార్చి 12: నేడు రాజ్యసభలో రైల్వే బడ్జెట్‌పై ప్రారంభమైన చర్చలో ఒక్క సభ్యుడు కూడా రైల్వేలగురించిఒక్కమంచిమాటఅనలేదు.

మూడవ తరగతి ప్రయాణికులను గొర్రెల మందలవలె చూస్తున్నారని, టిక్కెట్ కొంటే బండిలో సీటు దొరకదని, బోగీలన్నీ నానా చండాలంగా వుంటాయని, స్నానాల గదుల్లో పుంజే సిటి గొట్టాలు కారుతుంటాయని, తాగే నీరు వుండదని, ప్రయాణీకుల సొమ్ముకు భద్రతలేదని, సభ్యులు ఎంతో ఫిర్యాదులు చేశారు.

రైల్వేలలోకేటరింగ్‌కూడాఅధ్వాన్నంగా వుందని ఒక సభ్యుడంటే, మరొక సభ్యుడు డైనింగ్ కార్లలో వుండే పరిచారకుల వేషం దీపాలు తుడిచేవారి వేషంవలె వుంటుందన్నారు.

రైళ్ళలో ఏర్పడే కూరలలో నిప్పు ఎందుకు ఎక్కువగా వాడతారని ఒక సభ్యుడు అడిగాడు.

మరొక సభ్యుడు రైళ్ళలో విక్రయించే టీ త్రాగితే వాంతు లొస్తుంటాయి. ఎందుకని? అని అడిగారు.

రాజ్యసభ చర్చా సమయంలో సభ్యులు తమ అనుభవాలను ఇలా ఏకరువు పెడుతుంటే రైల్వేల కొత్తమంత్రి అన్నిటిని శ్రద్ధగా విని, కొన్నిటి గురించి 'నోట్సు' వ్రాసుకున్నారు.

మరొకమూడురోజులుజరిగే విస్తృత చర్చలో ఎట్టి వాగ్యుద్ధాలు, కేకలు, గోల వినిపించలేదు. సభలో ఒక సందర్భంలో కోరం లేకున్నా, అదృష్టవశాత్తు ఆ సంగతిని ఎవరూ సవాలు చేయలేదు.

నిన్నటిచర్చను ప్రతిపక్ష సభ్యుడు ప్రొఫెసర్ యం. రత్నస్వామి ప్రారంభిస్తూ, ఎక్కువ రైల్వే లైనులను నిర్మించి, ఎక్కువ రైళ్ళను ప్రవేశపెట్టి, టిక్కెట్లు లేని ప్రయాణీకులపై ఇంకా దాడులు జరపాలన్నారు.

వెలువడింది అన్నదాత

వ్యవసాయదారుల సచిత్ర మాస పత్రిక

మార్చి సంచిక

గోధుమ పైరు చేసే విధానం చాలులో ఎరువూ, విత్తనమూ వేసే నూతన పరికర పరిచయం అధిక ఆదాయానికి పంట మార్పిడి పద్ధతి, సన్నకారు రైతుల అభివృద్ధికి సూచనలు, పైర్లకు తెగుళ్ళు ఎలా వస్తాయి, జపానులో అధిక పరిపంట దిగుబడిని ఎలా సాధిస్తున్నారు, లేగదూడల పెంపకం, సంకరజాతి పశువుల అభివృద్ధి, కుమారి వాసిరెడ్డి సీతాదేవిగారి చిన్నకథ, మహిళలకు ఆసక్తిదాయకమైన వంటావార్పూ, చూలాలి పోషణ, శిశు సంరక్షణ ఇత్యాది అంశాలపై చక్కని వ్యాసాలు ఈ సంచికలోని ప్రత్యేక ఆకర్షణలు.

ఇవికాక, మరికొన్ని ఆసక్తిదాయకమైన వ్యాసాలు, మామూలు శీర్షికలూ ఉన్నాయి. విజ్ఞాన ప్రదమైన త్రివర్ణ ముఖచిత్రం, విషయ వివరణ కుసకరించే పలు చిత్రాలలో మార్చి సంచిక సర్వాంగ సుందరంగా వెలువడింది.

నేడే మీ కాపీని ఏజంటు వద్ద కొనండి.

అన్నదాతకు చందాదారులు కావటం ఉత్తమం.

విడి ప్రతి వెల రూపాయి.

సాలుచందా రూ. 12/—

అన్నదాత

వ్యవసాయదారుల సచిత్ర మాస పత్రిక

ఆబిడ్ సెంటర్,

హైదరాబాద్-1.

Kiron

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పళ్ళచిగుళ్ళ బాధలను దంతక్షయమును నిలుపును

చిన్నా, పెద్దా అనే భేదం లేకుండా అనేకులు అయాచితంగా పంపిన ప్రశంసా పత్రాలు ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు శ్రేష్ఠతను చాటుతున్నాయి. ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఇగుళ్ళు మరియు పళ్ళ జాగ్రత్తకై ప్రత్యేకముగా మాత్రమే తయారు చేయబడినది. ప్రతి రాత్రి, ఉదయమూ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు వేసి మీ పళ్ళను బ్రష్‌తో తోముకుంటే నిశ్చయంగా మీ ఇగుళ్ళు ఆరోగ్యవంతమైనవిగానూ, మీ పళ్ళు దృఢముగా, నిగనిగ లాడేవిగాను వుంటాయి.

ఫోర్‌హాన్స్—ఒక దంత వైద్యునిచే నిర్మించబడిన టూత్ పేస్టు

ఉచితము! 'పళ్ళు ఇగుళ్ళను గురించి మీరు తీసుకోవలసిన శ్రద్ధ' అనే రంగుల చిన్న పుస్తకం. ఇంగ్లీషు, తెలుగు భాషలలో లభిస్తున్న యీచిన్న పుస్తకము కావలసిన మేరకు యీ కూపన్ 15 పైసల తపాలా బిళ్ళలతో పాటు (తపాలా ఖర్చుల నిమిత్తం) మానర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నెం. 10031, బొంబాయి-1కి పంపండి.

పేరు ______ వయస్సు ______

చిరునామా ______

భాష ______

"Z 4"





సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

6 నెలలలో రేడియో అండ్ ట్రాన్సిస్టర్ రిపేరింగు సాయంకాలం తరగతులలో తెలుగులో నేర్పబడును. వివరములకు రు.0—20 కవరు పంపించ వలయును.

శ్రీనివాస్ రేడియో ఇంజనీర్స్,
వేల్పూరు రోడ్, తణుకు. ప. గో.

ప్రకటనలు

ట్రేడ్‌మార్కులు — పేర్లు— పేటెంట్లు—డిజైనులు— కథలు—పాటలు కాపీరైటు ఆల్ ఇండియా గవర్నమెంట్ రిజిష్ట్రేషనుకు సంప్రదించండి. వివరములు ఉచితము.

ఎల్. ఆర్. స్వామి, తేనాంపేట,
మద్రాసు—18. ఫోన్: 443629.

పుస్తకములు

"ఆధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15.50 తపాలా ఖర్చు 2—00.

Cottage Industry (NA-21) P.B. No. 1262, August Kranti Marg, Delhi-6.

పాలసీ పోయినది

జీవిత భీమా కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవిత భీమా కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపితము).
డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం.

శ్రీ గంజి రామమోహనరావు జీవితముపై మేము జారీచేసిన నెం. 12853466 పాలసీ పోయిన కారణమున ఈ తేదీనుండి 1 నెల రోజులలోపుగా యెట్టి అభ్యంతరములు మావద్ద దాఖలు కానిచో డూప్లికేటుపాలసీ జారీచేయబడును.

మచిలీపట్నం, (సం) ఎం. రామారావు,
13—3—69 డివిజనల్ మేనేజరు.

ప్రకటన

కాకినాడ మునిసిపాలిటి

ది. 2.3.69వ తేది ఆంధ్రప్రభలో ప్రచురించిన నోటిఫికేషను తాలూకు కాకినాడ మునిసిపాలిటీకి చెందిన మార్కెట్ల వగైరాల 1969—70 సం.నకు సంబంధించిన వేలం పాటలు 14.3.69వ తేదీకి బదులు 20.3.69వ తేదీ లక్ష్మీవారము ఉదయము 10—00 గం.లకు జరుగునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

(సం) ఎస్. నరసింహారావు,
సెక్రటరి.

నర్సారావుపేట తాలూకా జాలాది గ్రామ కాపురస్తుడు మాచం వెంకట సుబ్బయ్యగారి కుమారుడు వీరయ్య నాక్లయింటు అయిన బొమ్మట్లగ్రామకాపురస్తురాలు పోలకంమస్తాను భార్య నాగరత్నమ్మను జాలాది మున్సబుగారు పిలుచుకొనిరమ్మన్నారని మోసవిధముగా నాక్లయింటును బొసట్లనుండి జాలాది 30 సం. వయస్సుగల యువకునిద్వారా ది6—3—69 రాత్రి పిలిపించి మునసబుగారు పొగాకు బ్యారెనీ వద్ద నున్నారనేమిషతో గ్రామముచివరనున్న పుగతోటలోనికి కారుమీద నా క్లయింటును తీసుకొని వెళ్లినారు. అక్కడ మాచంవీరయ్య మరికొందరు రౌడీలు కత్తులు చూపించి నా క్లయింటును బెదిరించి ఆమెకు ప్రాణభయముకలిగించి, ఆమెచేత కొన్ని వ్రాశి యున్న స్టాంపులమీద,కొన్నితెల్ల కాగితములమీద వేలిముద్రలు వేయించుకొని ఆమె బంగారుగొలుసును తెంచుకొని పారిపోయినారు. కాన నాక్లయింటు ఆస్తులకు సంబంధించి యెవరికేని యెట్టి దస్తావేజులుగాని కంట్రాక్టులుగాని, ప్రోనోట్లుగాని వ్రాసి బడి నప్పటికీ అట్టివిచట్ట సమ్మతము కానేరవని చెల్లనేరవని యిందుమూలకముగా నాక్లయింటు వల్ల సంజాయిషీ పొంది తెలియచేయడమైనది.

A. R. KOTESWARA RAO,
B.A. B.L.,
Advocate, Bapatla.
11—3—69

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D: Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests. Prospectus free.
Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised),
Suryaraopet, Vijayawada-2.

వేలం ప్రకటన

భట్టిప్రోలు గ్రామ పంచాయితి

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, భట్టిప్రోలు గ్రామపంచాయితి కూరగాయల మార్కెటు పాట 1969—70 సంవత్సరమునకు ది 21—3—69 తేది ఉదయం 11—00 గంటలకు భట్టిప్రోలు గ్రామ పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు యితర వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. 1969—70 సంవత్సరమునకు పంచాయితి కూరగాయల మార్కెటులో శీలవసూలు చేసుకొనే హక్కు. చెల్లించవలసినధరావతు రు 250 —
2. 1968—69 సంవత్సరపు కంపోస్టులో ఎరువు తోలుకొనే హక్కు. చెల్లించవలసినధరావతు రు 50 —
3. 1968—69వ సంవత్సరపు పాత వార్తా పత్రికలు వేలం పాట. చెల్లించవలసినధరావతు రు 10 —

(సం) పి. జనార్దనరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
భట్టిప్రోలు గ్రామ పంచాయితి

ప్రకటనలు

నా క్లయింటయిన శ్రీ గేవర్‌చంద్ నర్సింగ్‌జీ, శివాలయం వీధి, విజయవాడ—1, వారి తరపున తెలియజేయునది యేమనగా—

షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు శ్రీ గోపు శేషావతారము వగైరాల వద్ద కొని, క్రయ దస్తావేజు వ్రాయించుకొనుచున్నారు. సదరు ఆస్తిని ది. 14—11—1906వ లేటు గోపు తిరుమలయ్యగారికుమార్తె వెంకట సుబ్బయ్య, లేటు మాజేటి జానయ్య గారి కుమారుడు నాగభూషణం, లేటు కాట్రగడ్డ పిచ్చయ్య గారి కుమారుడు నరసయ్య గారలు, లేటు యూసింసాహెబు డఫేదారు గారి కుమారుడు జాగీర్దార్ఆహందుల్లా సాహెబు, జాగీర్దారు భార్య ఫాతిమాబీబీసాహెబా, జాగీర్దారు అహందుల్లా సాహెబు కుమార్తె నూరుల్లా సాహెబు గారలవల్ల వ్రాయించుకొని, బెజవాడ సబ్‌రిజిష్ట్రారు వారి ఫైలులో 2694/1906 నెంబరుగా రిజిష్టరైన అసలు క్రయ దస్తావేజు కనుపడలేదని చెప్పి అందుకు నకలును క్రయదారులైన గోపు శేషావతారము వగైరాలు నా క్లయింటుకిచ్చుచున్నారు. సదరు అసలు క్రయ దస్తావేజు ఏసందర్భములోనైన ఎవరివద్ద నుండినను నా క్లయింటుకు పదిరోజులలో తెలియపరచవలెను. లేనియెడల క్రయాస్తిపైన హక్కులున్నవనిగాని, నా క్లయింటు పొందే క్రయము చెల్లదనిగాని ఎవరు ఎటువంటి ఆక్షేపణలు చెప్పినను చెల్లవని తెలియజేయడమైనది.

షెడ్యూలు

విజయవాడ—1 టవున్‌లో శ్రీ జనార్దన రైసుమిల్లు వోనర్సు ఫరము తాలూకు డోరు నెం. 11—58—6 గల సుమారు 396 చదరపుగజముల నివేశనస్థలమున్నూ,అందులో నున్న పెంకుటి గోడౌన్సుకు హద్దులు:

తూర్పు: కాజ వెంకటేశ్వర్లు గారి తాలూకు డాబాకొట్టు గోడ హద్దు.

దక్షిణము: శ్రీ తటవర్తి నరసింహమూర్తి గారి భార్య సుబ్బరాజా గారి మేడ గోడ హద్దు.

పడమర: మునిసిపల్ సందు.

ఉత్తరము: మునిసిపల్ సందు కొంత, శ్రీ గోపు శేషావతారము గారి కొట్టు గోడ హద్దు కొంతవరకు.

విజయవాడ హరిఅనంత పద్మనాభశాస్త్రి
12.3.69 అడ్వకేటు.

టెండరు నోటీసు

రీజనల్ హౌసింగ్ యింజనీర్ 2, ఏ. పి. హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహి రోడ్, హైదరాబాద్-1.

దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు రీజనల్ హౌసింగ్ యింజనీర్ 2, ఏ.పి. హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహి రోడ్, హైదరాబాద్—1 వారిచే, 21—3—69 మ. 3—00 గం. వరకు తీసుకొని అదేరోజు మ. 3—30 గం. కు తెరవడమగును. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు 17—3—69 వరకు తీసుకొనడమగును. దరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు పంపవలెను. ఈసొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయరు. టెండరు షెడ్యూలు డాక్యుమెంట్లు ఈ ఆఫీసు నుంచి ఆఫీసు వేళలలో 18—3—69 లగాయతు 20—3—69 వరకు పొందవచ్చును. టెండరు అంగీకరించే అధారిటీ ఎట్టి కారణములు తెలుపకుండగనే టెండర్లను నిరాకరించు హక్కు కలిగివున్నది.

వ.నం	పనిపేరు	పనినుమారువిలువ	ధరావతుసొమ్ము డిపాజిట్టు	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తిచేయవల సినకాలం.	కంట్రాక్టు ఫారం
1.	2	3	4	5	6	7
		రు	రు	రు		
1.	సంజీవరెడ్డి నగర్ కాలనీలో సదరు స్థలమువద్ద ఐరన్ (గిల్సు) సైజ 4'—0" × 4'—0" (స్పెషు డిజైన్సు ప్రకారం) (1 నుంచి 9) 348 సప్లయి చేయుట.	25,056—	527—	12—40	2 నెలు	క 2
2.	సంజీవరెడ్డి నగరు కాలనీలో సదరు స్థలంవద్ద ఐరన్ (గిల్సు) వెంటిలేటర్లు సైజ 1'—6"×1'—6"(స్పెషు డిజైన్సు 1 నుంచి 3 ప్రకారం) 1585 సప్లయి చేయుట.	9,510—	238—	10.33	2 నెలు	క 2

షరతులు:

ఏ. టెండరుతో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపరచవలెను.

బి. వివిధ డిపార్టుమెంటులలో పనుల అనుభవం సర్టిఫికెట్లు సర్టిఫైడ్ కాపీలు దాఖలు చేయవలెను.

సి. దిగువ తెలిపిన అకౌంట్ హెడ్‌కు హైదరాబాద్, గన్‌ఫౌండ్రి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో ధరావతు సొమ్ము డిపాజిట్టు జమకట్టిన చలానా టెండరుతో జతపరచవలెను.

"T. Deposits & Advances Part II Deposit not bearing interest other deposit A/cs. Deposits of L. Funds. Other Misc: Funds with pass book Deposit A/c, Chairman, Andhra Pradesh Housing Board, Hyderabad.

(సం.) డి. అప్పారావు.
రీజనల్ హౌసింగ్ యింజనీర్ నం. 2,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, హైదరాబాద్.

వైశ్య బ్యాంక్ లి.,
అవెన్యూ రోడు, బెంగళూరు-2.

ఫిక్సెడ్ డిపాజిట్లమీద హెచ్చు వడ్డీరేట్లు లభించును.

91 రోజులు అంతకుపైన 6 నెలలలోపు సొలుకు 5½%

6	నెలలు	12	,,	,,	6%
12	,,	24	,,	,,	6¼%
24	,,	48	,,	,,	6½%
48	,,	60	,,	,,	6¾%
60	,,	90	,,	,,	7¼%
90	,,			,,	7½%

ధర్మ సంస్థలకు, విద్యా సంస్థలకు, అసోసియేషనులకు, క్లబ్బులకు, లాభములు తీసుకొనని యితర సంస్థలకు డిపాజిట్లమీద అదనంగా సాలుకు 1/4% అనుమతించబడును.

24-3-69 ప్రారంభము
మా సదాశివపేట బ్రాంచి
(మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్)

గన్నవరం సమితిలో మూడు పంటల పథకం

2 వేల ఎకరాల సాగుకు రైతులు ముందంజ

గన్నవరం, మార్చి 12 : కృష్ణా జిల్లా, గన్నవరం సమితిలో ఏడాదికి మూడు పంటలు పండించే పథకం క్రింద 2 వేల ఎకరాల సాగుకు సమితి అధ్యక్షుడు డాక్టర్ పి. ఎల్. రాయుడు ఆధ్వర్యాన ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఈ సందర్భంగా వీరవల్లి, వీరపనేనిగూడెం, బుద్దవరం, ముస్తాబాద, సావారుగూడెం, వెల్దిపాడు గ్రామాల ప్రజలు మిక్కిలి ఉత్సాహంతో ముందంజ వేస్తున్నారు. జూన్ నెల మొదటి వారం లోనే నీటి సరఫరా జరుగుతుందని కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి చెప్పారని గన్నవరం బి. డి. ఒ. శ్రీ కె. జి. అప్పారావు తెలియజేశారు.

ఈ మూడు పంటలలోను మొదటి పంటగా బోదన బసంగి గానీ, ఎం. టి. యు—20 (ఎర్ర బసంగి) గాని వేయవచ్చును. రెండవ పంటగా ఐ. ఆర్.—8, మూడవ పంటగా తైచుంగ్ నేటివ్—1, హంస మున్నగు వరి రకాలు వాడవచ్చునని, మొదటి పంటకు మే నెలలో నారు పోసి, జూన్ మొదటి వారంలో నాట్లు జరిపి, సెప్టెంబరులో కోత కోయాలని రెండవ పంట అక్టోబర్‌లో నాట్లు వేయాలని శ్రీ అప్పారావు అన్నారు.

ఇందుకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు సమితి నుండి సరఫరా చేయుటకు, రైతులకు కావలసిన అప్పులు పెద్యాలు బ్యాంకులద్వారా ఏర్పాటుకు డాక్టర్ రాయుడు కృషి చేస్తున్నారు.

రెండు ట్యూబెక్టమీ శిబిరాలు ప్రారంభం

గన్నవరం సమితి అధ్యక్షుడు డాక్టర్ పి. ఎల్. రాయుడు ఆధ్వర్యాన మార్చి 20 వ తేదీ నుండి పెద అవుటపల్లి, వీరవల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ట్యూబెక్టమీ శిబిరాలు ప్రారంభం చేయుటకు ఏర్పాట్లు ఉత్సాహంతో జరుగుచున్నవి.

ఈ సందర్భంగా గన్నవరం సమితి కార్యాలయంలో మార్చి 10 వ తేదీన బి. డి. ఒ. శ్రీ కె. జి. అప్పారావు అధ్యక్షతను సమావేశం జరిగింది. మెడికల్ ఆఫీసర్లు, ఎన్. ఎల్. డబ్ల్యు. లు ఆర్. ఎం. పి. లు పాల్గొన్నారు. ఉద్యోగి కొక గ్రామం వంతున లక్ష్యం పెట్టుకుని ముమ్మరంగా ప్రచారం చేయాలని శ్రీ అప్పారావు ఆదేశించారు.

మెడికల్ ఆఫీసర్లు శ్రీయుతులు ఎ. అమరేంద్రరావు, కె. రామనాథం ఫిలిం ప్రదర్శనల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

ఎకరాకు పది గ్రాముల జింకు సల్ఫేట్

గన్నవరం సమితిలోని కృష్ణా గ్రామాలలోని రైతులకు మూసిక నిర్మాణం కార్యక్రమం క్రింద ఎకరాకు 10 గ్రాములవంతున ఉచితంగా జింక్ సల్ఫేటు సరఫరా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి. డి. ఒ. శ్రీ అప్పారావు, సస్యరక్షణ శాఖలోని ఆదిశేషయ్య, కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. (మ. వి)

బావుల త్రవ్వకానికి రెండున్నర లక్షలు

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ప్రకటన

నిజామాబాద్, మార్చి 12 : నిజామాబాదు జిల్లాలో క్రొత్త మంచినీటి బావుల త్రవ్వకానికి, ఉన్నవానిని లోతు చేయడానికి ప్రభుత్వం 2 న్నర లక్షల రూపాయలను మంజూరు చేసిందని, అనావృష్టిపీడిత ప్రాంతాలైన కామారెడ్డి, దోమకొండ, మద్నూర్, యెల్లారెడ్డి, ఆర్మూరు తాలూకులలో గ్రామం ఒకటికి నాలు గైదు బావులను లోతుచేసే అవకాశ మున్నదని, కలెక్టరు శ్రీ డి. శంకర గురుస్వామి మార్చి 8 వ తేదీన పత్రికా విలేఖరులకు తెలియజేశారు. వ్యవసాయ, పరిశ్రమల కార్పొరేషను వారు సప్లయి చేసిన రెండు కంప్రెసర్లు ఒకటి రెండు రోజులలో కామారెడ్డి, దోమకొండ, తాలూకులలో పని ప్రారంభించనున్నవని, మరొక వారం రోజులలో యింకొక రెండు కంప్రెసర్లు రాగలవని కూడా కలెక్టరు వెల్లడించారు. నిజాంసాగర్ ఆయకట్టు క్రింద 1,700 ఎకరాల చెరకు పైరుకు నీరు సప్లయి చేయబడుతున్నదనీ, ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే అభివృద్ధి పన్ను వసూలుచేయబడగలదని, నిజాం సాగర్ మరమ్మత్తు పనులుకూడా అత్యవసర ప్రాతిపదికపై వెంటనే చేపట్టబడనున్నవని కూడా కలెక్టరు తెలియజేశారు.

బియ్యం ధర పెరుగుదల సంగతిని ప్రస్తావిస్తూ పేద తరగతి ప్రజలకు జొన్నలు చౌకగా సప్లయి చేయబడగలవని కూడా ఆయనవారిచ్చారు.

గత రెండేండ్ల మీద జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి మెరుగయిందని, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు తగ్గుముఖం పట్టిన వని కూడా ఆయన తెలియజేశారు.

లారీ ఢీకొని బాలిక మరణం

విశాఖపట్నం, మార్చి 12: నిన్న ఒక తొమ్మిదేళ్ళ పిల్లకు లారీ కొట్టగా, ఆ అమ్మాయిని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌కు చేర్చిన పిమ్మట మరణించింది. విశాఖపట్నం నుండి పెందుర్తికి ఒక లారీ వెడుతుండగా వేపగుంట వద్ద ఈ ప్రమాదం సంభవించింది. లారీడ్రైవర్‌ను అరెస్టుచేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మృతి

ఏలూరు, మార్చి 11 : స్థానిక న్యాయవాది శ్రీ కె. నాగభూషణంచౌదరి (70 వ) మార్చి 5వ తేదీన యిక్కడ మృతి చెందారు ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. ఆయన వివిధ స్థానిక ప్రజాసంస్థలలో అనేక పదవులు నిర్వహించారు.

కీన్యాతో హాకీ పోటీలకు భారత జట్టు

కొచ్చిన్, మార్చి 12: లాహోర్ హాకీ క్రీడోత్సవంలో పాల్గొనుచున్న కీన్యా హాకీ జట్టు భారతదేశంలో రెండు పోటీలు ఆడుటకు ఒప్పుకుంది.

ఈరెండు పోటీలకు భారత జట్టుకు ఈ క్రింది వార్ని ఎన్నికచేశారు.

సెంటియాగో, సురిందర్ పాల్ సింగ్, ఇంధా, రమిందర్‌సింగ్, టహీర్ హుస్సేన్, గోవిందరాజ్, ఎడిక్రుత్, అజిత్‌పాల్, హర్‌పాల్, ఉత్తయ్య, మొనప్ప, పీటర్ (కెప్టెన్), బల్దేవ్, హరచరణ్, సుందర్‌సింగ్, పురాన్‌సింగ్, కె. ఫెర్నాండెజ్.

ఒక్క పురాన్‌సింగ్ మినహా, మిగిలినవారందరూ భారత శిక్షణ కేంద్రమునకు పిలువబడినవారే. ఈరెండు పోటీలు ఎక్కడ జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు. బహుశః జలంధర్, అమృతసర్‌లో జరుగవచ్చునని తెలుస్తున్నది.

లాహోర్ క్రీడోత్సవంలో భారతజట్టు పాల్గొనలేని కారణంగా, ఈఅవకాశం వినియోగించుకుని కొంతమంది యువకులకు ప్రవేశం కలిగించారు.

జాతీయ ఫుట్‌బాల్

బెంగుళూరు, మార్చి 12: ఇక్కడ కంఠీరవ స్టేడియంలో జరుగుతున్న జాతీయఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్సులో నిన్న త్రిపుర, మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోటీ డ్రాగాసాగి ఎవ్వరూ గోలుచేయకుంటే సమమయింది.

జాతీయ ఛాంపియన్‌షిప్పులో మొదటిసారిగా ఆడుతున్న త్రిపుర, సామాన్య స్థాయిలో ఆడగల మధ్యప్రదేశ్ జట్టునుండి - ప్రేక్షకులు ఆశించినది ఏమీ లేనందున, ఆట గమనంకాని స్థాయికాని ప్రేక్షకులను ఆకర్షించలేదు. వారి ఆటలు, ఉపయోగకరంగా లేవు పుకారై ప్రయత్నించారు గోల్ పడలేదు.

ఇంగ్లండ్ పర్యటనలో సోబర్సు నాయకత్వం అనుమానం

ఆక్లండ్, మార్చి 12: ఇంగ్లండ్‌లో పర్యటించుటకు వెళ్లే వెస్టిండీసు క్రికెటు జట్టుకు తనను కెప్టెన్‌గా నియమించినట్లు తెలియవచ్చినా, తాను వెళ్లటం అనుమానాస్పదమని గారిసోబర్సు ఇక్కడ వెల్లడి చేశారు.

వెస్టిండీసు సెలక్టరు ఆస్ట్రేలియన్ పర్యటనపై తనను రిపోర్టు పంపమన్నారని, అది అందకముందే వారు జట్టు ఎన్నిక చేయుడం కొంత విడ్డూరంగా భావించారు. తన రిపోర్టు అందిన తర్వాత సెలక్షను జరిగినట్లయితే జట్టులో కొన్ని మార్పులు తప్పక వుండేదని ఆయన అన్నారు.

స్క్వాష్ రాకెట్స్‌లో సెల్వరాజ్ ఓటమి

కాకినాడ, మార్చి 12: ఇక్కడ జరుగుతున్న మొదటి ఓపెన్ స్క్వాష్, బిలియర్డ్సు టోర్నమెంటులో, ప్రముఖ వెటరన్ సెల్వరాజ్ (బెంగుళూరు), స్క్వాష్‌లో, ఎ. జోసెఫ్ (సికింద్రాబాద్) పై 26—64, 43—70 తో ఓడారు. జోసెఫ్ మొదటి గేములో 24, రెండవదానిలో 22 బ్రేకు చేసి రాణించాడు.

బిలియర్డ్సు సెమీ ఫైనలులో ప్రముఖ ఆటగాళ్లైన ఖరదత్ అలీఖాన్ (ఆంధ్రఛాంపియన్) గుప్తా (మద్రాసు), మధ్య పోటీ రసవత్తరంగా సాగి, ఆఖరిలో 92. 41 బ్రేకులు చేసి, గుప్తా 931,856పాయింట్లతో గెల్చాడు. అప్పటికి ఖరదత్ 812—758 తో ముందున్నాడు.

కొన్ని ముఖ్య ఫలితాలు: (స్క్వాష్)- సిద్ ఖరదత్ అలీఖాన్—ఎస్. సుందర రాజన్ 70—34, 66—29, ఎ సిమ్సన్—రఘు 69—24, 59—28, ఆర్ కృష్ణారావు—డాక్టర్ యస్ యస్ శాస్త్రి 70—25 95—7, (బిలియర్డ్సు) సెల్వరాజ్—యస్ మద్నారావు 719—385

చీరాల బాల్ బాడ్మింటన్

చీరాల, మార్చి 12: శ్రీ వద్దెపల్లి య్యనాయుడు స్మారక బాడ్మింటన్ పోటీలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంత నాయుడు రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభం చేస్తారు ఆంధ్ర సంఘం కార్యదర్శి శ్రీ ఎ రామమోహనరావు పతాకం ఎగురవేస్తారు.

ఈపోటీలలో ప్రముఖజట్లు పాల్గొను చున్నవి.

ఇతర వార్తలు

తూర్పు గోదావరి జిల్లా బాలికల క్రీడోత్సవాలు కపిలేశ్వరపురంలో జరుగుతున్న సందర్భంలో జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి మహేశ్వరి మాట్లాడుతూ బాలురతో బాటు స్పెషల్‌గా చెల్లిస్తూ ఆటలలో బాలికలు అనక్తి చూపకపోవటం శోచనీయమని చెప్పారు. దేహారోగ్యం, ఆరోగ్యం పెంపొందించుటకు క్రీడలు ఎంతో ఉపకరించగలవని గుర్తుంచుకోవాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణగారు సెలవిచ్చారు.

రేడియో

శుక్రవారం, మార్చి 14
శ. శ. 1890 ఫాల్గుణ 23

హైదరాబాదు ఎ 405.4

ఉదయం.6—30వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 గాంధి మార్గము, 7—40 స్వరవల్లరి, 7—45 స్తుతిమాల, 8—30 వాద్య గోష్ఠి. మధ్యాహ్నము 11—45 ప్రాథమిక పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 తరుణీమండలి, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 2—00 లలితసంగీతం, సాయంత్రం: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయదారులకు వర్తా ప్రసారం, 6—30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తె. వా., 7—15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం, 7—30 చిత్రసీమ, 7—45 రసమంజరి సాహిత్య కార్యక్రమము, 8—15 సువర్ణ శిఖరం, 8—45 లలితసంగీతం, 9—15 చిత్రసీమ, 9—30 విజయవాడ వలె, 10—35 ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 గాంధిమార్గము, 7—40 ఎన్. సి. వి. జగన్నాధాచార్యులు, 8—30 హైదరాబాద్ వలె. మధ్యాహ్నం:11—45 ప్రాథమిక పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 తరుణీమండలి, 1—50 తె. వా., సాయంత్రం: 5—30 ఎన్. సి. సి. జగన్నాధాచార్యులు, 5—55 స్థానిక ప్రకటనలు, 6—00 ప్రాం. వా., 6—15 పద్య పఠనం, 6—30 మెహమూద్ ఖాంసాహెబ్:క్లారినెట్, 7—00 తె. వా., 7—15 పంట సీమలు, 7—45 రసమంజరి, 8—15 మెహమూద్ ఖాంసాహెబ్: క్లారినెట్, 9—15 చిత్రతరంగిణి, 9—30 మన్నార్‌గుడి శ. సావిత్రి అమ్మాల్:గోటు వాద్యం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళగానం, 6—45 సి. మీనాక్షి సుందరం: నాదస్వరం, 8—00రాగం, తానం, పల్లవి, కె. రాఘవన్, 8—45 చిత్రగానం, 9—15 ఎల్. రాజలక్ష్మి:గాత్రం, 9—45 వాద్య సంగీతం:వయొలిన్, 10—00 సి. మీనాక్షి సుందరం:నాదస్వరం, 10—30 మధుర గీతం. మధ్యాహ్నం: 12—30 తిరువళ్ళూర్ కృష్ణన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్య గోష్ఠి, సాయంత్రం:6—30 వాద్య సంగీతం, 9—15 లాధ, జయలక్ష్మి, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం:6—55 వందేమాతరం, మంగళ ధ్వని, 7—00 తె. వా., 7—15 అంజలి గీతం, మధ్యాహ్నం:1—40మద్రాస్ ఎ వలె, 1—50తె. వా సాయంత్రం: 6—05 మద్రాస్ ఏ వలె, 6—30 మందువా లోగిలి: నాటిక, 7—00తె. వా., 7—15 ఎల్. రాజలక్ష్మి:గాత్రం, 7—45 చిత్రగానం, 8—15 అంజలి, 8—30 వాద్యసంగీతం, 9—15 ఢిల్లీనుండి వలె, 10—35 ప్రసార సమాప్తి.

సాలుసరి స్టాకు
నిలవ అమ్మకము
10% నుంచి 5% వరకు
ధరల తగ్గింపు
10-3-69 నుంచి 18-3-69 వరకు మాత్రమే
బెనారెస్ సిల్కు చీరలు, కంజీవరం, బెంగుళూరు, ధర్మవరం
యింకను ఇతర అనేక రకములు
శ్రీ లక్ష్మీ భాండార్
పానగల్ పార్కు, టి. నగర్, మద్రాసు-17.
ఫోన్ : 444696

విండెల్

ఎలక్ట్రిక్ మోటార్లు
మోనోబ్లాకు పంపు సెట్లు
విండెల్ ఇండస్ట్రీస్
38, కావస్‌జీ పటేల్ స్ట్రీట్ ఫోర్టు, బొంబాయి-1.
ఏజెంట్లు:-
1) ఫోనిక్స్ స్టోర్సు, కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ.
2) సావిసుగో (ఇండియా) ఇండస్ట్రీస్, కాకినాడ-2.

పూర్ణచంద్రరావు హత్య కేసులో అభియోగ పత్రం దాఖలు

రంగయ్య, భాస్కరరావులు నిందితులని ఆరోపణ :

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 12: కంకిపాడు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు హత్యకేసులో పోలీసులు నేడు ఇరువురిపై ప్రాథమిక అభియోగ పత్రం స్థానిక సెకండ్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎం. బుచ్చిరాజుగారి కోర్టులో దాఖలు చేశారు.

అందులో శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు అసాధ్యుడు మనిషి, ఆపి, ఎప్పుడూ అల్లరి ముఠాను వెంబడి వేసుకు తిరుగుతూ వుండేవాడనీ, ఈ కేసులో నేడు రెండవ ముద్దాయిగా పేర్కొనబడిన వెన్నుపాటి భాస్కరరావు పటమట పంచాయితీ ప్రెసిడెంటు కావడానికీ, కె నేరు కృష్ణారావు కంకిపాడు పంచయతీ సమితి ఉపాధ్యక్షుడు కావడానికీ, శ్రీమతి వెన్నుపాటి విద్య పంచాయితీ సమితి అధ్యక్షురాలు కావడానికీ పూర్ణచంద్రరావు అడ్డొచ్చాడనీ, అందుచేత ఈ కేసులో పేర్కొనబడిన మొదటి ముద్దాయి రంగయ్య (పూర్ణచంద్రరావు నౌకరు)కు వెన్నుపాటి భాస్కరరావు అప్పుడప్పుడూ డబ్బు ఇస్తూ వుండేవారనీ, పూర్ణచంద్రరావుగారి కుక్కను తోటలోకి తీసుకుపోయారనీ ఇంకా నలుగురు వ్యక్తులు వచ్చి 1969 జనవరి 16న రాత్రి హత్య చేశారనీ ఈ ప్రాథమిక అభియోగ పత్రంలో పోలీసులు పేర్కొన్నారని తెలుస్తున్నది. నేడు మేజిస్ట్రేటు కోర్టులో రెండవ ముద్దాయి శ్రీ భాస్కరరావు తరఫున ఒక బెయిల్ అప్లికేషన్ దాఖలు చేయబడింది. ముద్దాయి తరఫు న్యాయవాది శ్రీ వెలిగేటి రామయ్య తన వదనలో ఇలా పేర్కొన్నారు: "జనవరి 16న రాత్రి హత్య జరిగింది. ఆ రాత్రి 2—30కు శ్రీ పూర్ణచంద్రరావుగారి భార్య శ్రీమతి కనకదుర్గ ఒక స్టేటుమెంటు ఇచ్చింది. అందులో ఆరుగురు మహ్మదీయులు—పటమట లంకకు చెందినవారు తన భర్తను హత్య చేసినట్లుగాను, ఆమె నౌకర్లు రంగయ్య, రామకృష్ణ వద్దకు వెళ్ళినట్లుగాను పేర్కొన్నది. అదే రోజు శవపరీక్ష సమయంలో నౌకర్లు రంగయ్య, రామకృష్ణ, బావిలేని సాంబశివరావులను విచారించగా పటమటలంకకు చెందిన ఆరుగురు మహ్మదీయులు చంపారని చెప్పారు. తర్వాత ఫిబ్రవరి 23న రంగయ్యను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు ఆమె కుపం మార్చారు". శేషగిరిరావు భాస్కరరావు వద్దెరాలు నలుగురికి డబ్బు యిచ్చి పూర్ణచంద్రరావు ఇంటికి పంపి అది పెలతో పొడిచారనీ, రంగయ్య ముద్దాయిగా వుండి ఒప్పుదల స్టేట్‌మెంటు ఇచ్చాడని పేర్కొన్నారు. ఇది పూర్ణచంద్రరావు సోదరులు, రంగయ్యను లోబర్చుకుని చెప్పించారని భాస్కరరావు తరఫున న్యాయవాది వాదించారు.

బెయిలు దరఖాస్తుపై ప్రాసిక్యూషన్ తరఫున్యాయవాదివాదన రేపుకొనసాగుతుంది

శ్రీ కంచర్ల శ్రీ రామారావు కూడా శ్రీ భాస్కరరావు తరఫున న్యాయవాదిగా పని చేస్తున్నారు.

భాస్కరరావుపేట నివాసుల పునరావాసం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 12: భాస్కరరావుపేటలోని వారికి చిట్టినగర్‌లో ఎక్కువ పారిశుధ్య సౌకర్యాలు, విద్యా సౌకర్యాలతో పునరావాసం కల్పించడానికి ఢిల్లీ సిటీ ప్లానర్సు శ్రీ వి. జి. ఫెర్నాండెజ్, శ్రీ ఆర్. సి. కె. గుప్త గార్లు నేటి ఉదయం, రాష్ట్ర ప్రభుత్వ టౌన్ ప్లానింగ్‌శాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ పి. వి. జానకిరామన్‌తో కలసి చర్చలు జరిపారు.

ఈచర్చలలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. సాంబశివరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు శ్రీ ఎస్. డి. ప్రసాదరావు ప్రభృతులు పాల్గొన్నారు.

భాస్కరరావుపేట కృష్ణాలంకకు ఇవతల వైపు వున్నది. ఇది చాలా పల్లపు ప్రాంతం. ఇక్కడ తరచు అగ్ని ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి.

తోవ తప్పిన విమానం : ప్రమాదంలో ఇద్దరి మృతి

బొగొటా, కొలంబియా, మార్చి12: తోవ తప్పించిన ఒక విమానం క్యూబాకు తిరిగి ప్రయాణం చేయకుండా పోలీసులు నిరోధించిన సంఘటనలో కనీసం ఇద్దరు మరణించారు. పెక్కుమంది గాయపడ్డారు. ఈ కొలంబియా విమానం 25 మంది ప్రయాణీకులతో, ఐదుగురు సిబ్బందితో బయలుదేరింది.

హొమియోపతి
హొమియోపతిలో వేసవి ఇంగ్లీషు తెలుగుభాషలలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇవ్వబడును. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషన్‌కు తయారగుటకు వీలు. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, శ్రీనగర్ వీధి, మద్రాసు—1.

వాయిదాలలో ట్రాన్సిస్టరు
దినాకా— 69 నంబరు 3 బాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు ధర రు. 165 నెలసరి రు. 10—వాయిదాలలో ప్రతి చోటుకు పంపుతాము.
TA-TA SALES,
Kolhapur Road, Delhi-7.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టువింగ్)
గోదావరి వాలీ సర్కిల్ నం. 2,
దరూర్ కాలనీ - జగతియాల్ - కరీంనగర్ డిస్ట్రిక్టు.
Tender Notice No. 7/GVC-II/69-70

క్రింద తెలిపిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టరులనుంచి సీలుచేసిన టెండరులు కోరడమైనది.

క. నెం.	పని పేరు	పని సుమారు విలువ రు.	టెండరు వలనుద్వారా చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు.	అమ్మకం వస్తుతో టెండరు డాక్యుమెంట్లు ఖరీదు (వాపసురాదు) రు.	మార్చి ఓట్ తేదీనుంచి పూర్తి చేయ వలసిన కాలం
1	2	3	4	5	6
1	పోచంపాడు ప్రాజెక్టు, గోదావరి పోత్ కెనాల్, కే. ఎం. 16.48 (ఎం.10/1 + 629) వద్ద పెద్ద వాగు మీద అక్విడక్టుకు సూపర్ స్ట్రక్చర్ నిర్మాణము. (ఎ) కెనాల్ ట్రఫ్ మరియు రోడ్డు బ్రిడ్జికి ఆర్. సి. సి. దూలములు, డెకింగుతో	21.00 లకలు	52,500	రు 82.40 జూన 1970	మొదటిస్టేజి 2వ స్టేజి జూన్ 1971	
	(బి) ప్రత్యామ్నాయంగా ట్రఫ్ మరియు రోడ్ బ్రిడ్జికి ప్రీస్ట్రెస్డ్ సిమెంటు కాంక్రీటు దూలములు, ఆర్. సి. సి. తో	,,	,,	,,	,,

1 టెండరు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. గోదావరి వాలీ సర్కిల్—II, దరూర్ కాలనీ, జగతియాల్ తాలూకా, కరీంనగర్ జిల్లా, (ఏ. పి.) వారిచే 15—4—69 న, 3 గం. వరకు పుచ్చుకొని, అదే రోజు మధ్యాహ్నం 3—30గం.కు తెరవబడునుగాను. టెండరు డాక్యుమెంట్లు కొరకు వాటి ఖరీదు నగదుగాగాని మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి దరఖాస్తులు 15—3—69 వరకు దాఖలు చేయవలెను. టెండరు డాక్యుమెంటు ఖరీదు జతపరచకుండ పంపే దరఖాస్తులు, గడువుతేదీ దాటిన తరువాత చేరు దరఖాస్తులను నిరాకరించబడును.

2 టెండరు డాక్యుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు, పి. డబ్ల్యు. డి. గోదావరి వాలీ సర్కిల్ నం. 2, దరూర్ కాలనీ, జగతియాల్ యందు పని రోజులలో తీసుకొనవచ్చును. టెండరు షెడ్యూల్సు 20—3—69 నుంచి అమ్ముట చేస్తారు. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకం దారు ఆఫీసు నుంచి పొందవచ్చును. టెండరుదారులు తమ దరఖాస్తులో నిర్దిష్టంగా కోరిన తప్ప టెండరు డాక్యుమెంట్లుపోస్టులో పంపరు. టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా కావలసినచో టెండరు డాక్యుమెంట్ల ఖరీదు కు అదనముగా రు 2—50 చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లు పోస్టులో ఆలస్యమైనగాని, పోయినగాని అందుకు దిగువ సంతకం దారు బాధ్యత వహించరు. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయరు.

3 ఏదే కారణములు తెలుపకుండగనే ఏ టెండరుగాని అన్ని టెండర్లు గాని పాక్షికంగాగాని పూర్తిగాగాని నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.గోదావరి వాలీ సర్కిల్ —2 దరూర్ కాలనీ, జగతియాల్ వారికి హక్కు కలదు.

4 పైన నిర్దేశించిన ధరావతు సొమ్ము డిపాజిట్లు ఏవిధంగా చెల్లించవలెనో ఇతర వివరాలు పోచంపాడు ప్రాజెక్టు, పెయిన్ కెనాల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్ నం. 1, పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు పేర సెండార్సు చేయవలెను.
ధరావతు సొమ్ము డిపాజిట్లు రు 10,000—మించిన యెడల, రు 10,000 లు నగదుగా చెల్లించి, మిగతా మొత్తము షెడ్యూల్సు బ్యాంకుల నుంచి బ్యాంకు గ్యారంటీ యిచ్చిన చాలును.

5 కాంట్రాక్టు ఫారం అంప్రెం.

పి. టి. రెడ్డి,
సూపరింటెండింగ్ యింజనీర్, పి. డబ్ల్యు. డి.,
గోదావరి వాలీ సర్కిల్ నం. 2, జగతియాల్.

ఆకర్షణీయమయిన యీ బహుమతులు గెలవండి!
అనోలియం "నినాదం పోటీ"లో పాల్గొనండి!
ఈ పోటీ ఆంధ్రప్రదేశ్. తమిళనాడులకు మాత్రమే పరిమితము.
రు. 1500 గెలవండి
నేడే పాల్గొనండి-ఇది ఎంతో సులభం
మొదటి బహుమతి: 750 రెండవ బహుమతి: 500 మూడవ బహుమతి: 250
ముగింపుతేదీ 31 మే 69
అనోలియం అత్యుత్తమమైనది, ఎందుకంటే...
పేరు ____ చిరునామా ____ షాపు పేరు ____ అడ్రసు ____

అనోలియం కోల్డ్ రబ్
జలుబులను నివారించే మరో దివ్యమైన శక్తి
ఇలాంటి మరే యితర లేపనంకన్నా ఎంతో ప్రయోజనకరమైనది
క్రిమినిముక్తి / అంటదు / మరిమెత్తనిది
నేడే ఒక టిన్ను కొనండి
అమృతాంజనం లిమిటెడ్‌వారి ఉత్పత్తి

చాలామంది ప్రతినెల నెలకువేలు సంపాదించు
చున్నారు. దీనియందు 960
వెల రూ. 15.50 తపాలా
Cottage Industr

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and publishedat Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

RAJA SNOW
రాజా
టాల్కమ్ పౌడరు
RAJA BAR SOAP
for easy washing.

ఉదయం
ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 72 విజయవాడ 15-3-1969 శనివారం 6 పేజీలు: 12 పైసలు

గ్రామ్స్: 'ఫారం స్టీల్' ఫోన్: 6226 అండ్ 5268
మన్నికకు, దార్ఢ్యతకు



ఫారం స్టీలు ప్రొడక్ట్స్, [illegible], విజయవాడ 2.

ఎరువులు, వ్యవసాయ సంపద పన్నుల ప్రతిపాదన పునఃపరిశీలన

అసెంబ్లీ భవనంలో తెలంగాణా నినాదాలు

హైదరాబాద్, మార్చి 14: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణంలో నేటి ఉదయం ఆకస్మికంగా ప్రత్యేక తెలంగాణా నినాదాలు ప్రతిధ్వనించాయి. పోలీసులు ఈసందర్భంగా కొంతమంది యువకులను అరెస్టు చేశారు.

ఈ యువకులు ఎలాగో అసెంబ్లీ ఆవరణంలోకి చొచ్చుకువచ్చి, నెమ్మదిగా 'విజిటర్స్ గ్యాలరీ' దగ్గరకు చేరుకొని ఒక్కసారిగా నినాదాలు చేయడం ప్రారంభించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో అసెంబ్లీ ఆవరణం నలుదిక్కులా ఈ నినాదాలు ప్రతిధ్వనించాయి. యువకులు 'జై తెలంగాణా' అని కూడా నినాదాలు చేశారు.

14 మంది అరెస్టు

"ఆంధ్రుల ప్రాబల్యం [illegible]ంచాలి" "మేము విడిపోతాం' అన్న నినాదాలు కూడా

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రుల అభిమాన పండుగ
'శ్రీ సౌమ్య' ఉగాదికి
15-3-69 నుండి 22-3-69 వరకు
15వ అఖిలభారత చేనేత వారోత్సవాలు
మార్చి 23 నుండి 30వ తేదీవరకు
(మార్చి 16వ తేది ఆదివారం మినహాయించి) 15 రోజులు.
కోప్‌ఫాబ్రిక్స్ కానుక
10% రిబేటు
మా అన్ని విక్రయశాలల్లోనూ, యీ సంఘమునకు అనుసంబంధించబడిన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల్లోనూ యీ రిబేటు యివ్వబడును.
కావలసిన అన్నిరకాల చేనేత వస్త్రాలను యిపుడేకొని లాభం పొందండి.
రూపాయికి 10 పైసలు ఆదా చేయండి.
ఆంధ్ర చేనేత సహకార సంఘము, లి.
విజయవాడ-3.

లోక్‌సభలో శ్రీ దేశాయ్ సూచన: ప్రైవేట్ కంపెనీలకు మినహాయింపులపై సమర్థన

రాష్ట్రాలకు విస్తృతాధికారాలపట్ల విముఖత

న్యూఢిల్లీ, మార్చి 14:— బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఎరువులు, విద్యుచ్ఛక్తితో పనిచేసే పంపులపై ఎక్సైజ్ పన్నులు, ఎన్నో తీవ్ర విమర్శలకు గురిఅయిన వ్యవసాయ సంపదపై పన్ను గురించి కేంద్ర మంత్రివర్గం తప్పక పునరాలోచించగలదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో సూచించారు.

1969—70 కేంద్ర బడ్జెట్‌పై అయిదు రోజులపాటు జరిగిన చర్చకు ఉపప్రధాని శ్రీ దేశాయ్ సమాధానం ఇస్తూ, పారిశ్రామిక రంగంలో మాంద్యం నుంచి బయల్పడడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో పరిశ్రమలపై అధికభారం మోపడం ఆత్మహత్యా సదృశమని, అందువల్ల కంపెనీల వ్యవస్థకు మినహాయింపులు ఇవ్వడం సమర్థనీయమని అభిభాషించారు.

అవసరమైన రైతాంగానికి హాని కలుగకుండా వుండడానికి తగిన విధానాన్ని రూపొందించే వర్షంలో తాను బడ్జెట్‌లో ప్రతిపాదించిన వ్యవసాయ సంపదపై పన్ను గురించి పునరాలోచించ గలనని శ్రీ దేశాయ్ తెలిపారు.

"అయితే ఆపని చేస్తాం, ఈపని చేస్తాం అని ప్రస్తుతం నేను చెప్పజాలను. ఆపన్నులను మొదట ప్రతిపాదించినపుడు అవి వ్యవసాయానికి నష్టం కలిగించవనే ప్రతిపాదించడం ఒరిగింది. అయితే ఈవిషయంలో భేదాభిప్రాయా లుండవచ్చు" అని ఉపప్రధాని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఇతర ఎక్సైజ్ సుంకాల సంగతిని కాని, ఆదాయం పన్ను పరిమితిని రు. 10,001 నుంచి రు. 20 వేలకు పెంచడంపై వచ్చిన విమర్శల గురించి కాని శ్రీ దేశాయ్ ప్రస్తావించలేదు.

కంపెనీల వ్యవస్థకు బడ్జెట్‌లో ప్రతిపాదించిన మినహాయింపులను కేంద్ర ఆర్థిక మంత్రి సమర్థించారు.

జనుము, వస్త్రాలు, తదితర పరిశ్రమలకు కల్పించిన సదుపాయాలు, మినహాయింపులను పారిశ్రామిక శక్తిని సంపూర్ణంగా వినియోగించుకొనడం, ఎక్కువ ఎగుమతుల దృష్ట్యా అవగాహన చేసుకోవాలని ఉపప్రధాని అభిభాషించారు.

శ్రీ దేశాయ్ 70 నిముషాలపాటు ప్రసంగిస్తూ పెక్కు సందర్భాలలో తనకు, తనను సవాలుచేసిన ప్రతిపక్ష సభ్యులకు మధ్య జరిగిన తర్జన భర్జనలను ప్రస్తావించారు.

శ్రీ దేశాయ్ ఎరువులపై ఎక్సైజ్ సుంకాన్ని సమర్థిస్తూ, చిన్న రైతులు ఎరువులను బ్లాక్‌మార్కెట్‌లో విక్రయిస్తున్నా రనగానే, ప్రతిపక్ష సభ్యులేగాక, కొందరు కాంగ్రెస్ సభ్యులు కూడా నిరసన తెలిపారు.

ఎరువులు, ద్యుచ్ఛక్తితో నడిచే పంపులపై పన్నులు, వ్యవసాయ సంపదపై పన్నుల ప్రతిపాదనలపై పెక్కు విమర్శలు వచ్చిన విషయాన్ని తాను కాదన జాలనని ఆయన అన్నారు.

"కేంద్ర మంత్రివర్గం తీవ్రంగా పరిశీలించవలసిన అంశా లున్నవి. వాటిని మంత్రివర్గం తప్పక పరిశీలిస్తుంది. అయితే ఆపని చేస్తాం, ఈపని చేస్తాం అని నేను చెప్పజాలను" అని ఆయన అన్నారు.

వ్యవసాయ సంపదపై పన్ను రాజ్యాంగానికి

(మిగతా 3 వ పేజీలో)

శ్రీకాకుళంలో ఉగ్రవాద కమ్యూనిస్టు కలాపాలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: శ్రీకాకుళం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాలలో ఉగ్రవాదకమ్యూనిస్టుల కార్యకలాపాలను అంతమొందించడానికి ప్రభుత్వం తీవ్రంగాకృషిచేస్తున్నదనిముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడురాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

శ్రీ కె. కోటేశ్వరరావు ప్రవేశ పెట్టిన ఒక సావధాన తీర్మానంపై ప్రకటనచేస్తూ ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా ఏజన్సీప్రాంతాలలో గిరిజనుల హింస, దౌర్జన్య కాండలవల్ల చిక్కు ఏర్పడినదని చెప్పారు.

"గత సంవత్సరం కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఫలితంగా శ్రీకాకుళంలో గిరిజనులుఉగ్రవాదులైన విప్లవకారులతో చేరారు. హింస, దౌర్జన్యాల ద్వారా పోరాటాన్ని తీవ్రతరం చేశారు. పరిస్థితిని ఎదుర్కొనడానికి, అక్కడ గిరిజనుల హింసా కాండను అణచి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినంత స్థానిక పోలీసు బలాన్ని, రిజర్వు బలాన్ని అక్కడ అట్టేపెట్టినది."—అని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

అనావృష్టి ప్రాంతాలలో శిస్తు రెమిషన్

శ్రీయుతులు ఎ. చెంగలరెడ్డి (కాంగ్రెస్) వి. కృష్ణారావు(కమ్యూనిస్టు)లు ప్రవేశపెట్టిన మరొక సావధాన తీర్మానంపై రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఒక ప్రకటన చేస్తూ, అనావృష్టి ప్రాంతాలలో ఎంత మేరకు శిస్తు రెమిషన్ ఇచ్చేదీ ప్రభుత్వం త్వరలోనే ప్రకటించగలదని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ చెంగలరెడ్డి మాట్లాడుతూ కొన్ని రెమిషన్ రేట్లను ఇప్పుడు కూడా అనుసరిస్తున్నారని అన్నారు. రెమిషన్ రేట్లను సవరించాలని ఆయన కోరారు.

నరోత్తమరెడ్డి

ఉస్మానియా తాత్కాలిక వైస్-ఛాన్సలర్

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి నేడు, శ్రీ ఎన్. నరోత్తమరెడ్డికి తమ పదవీ బాధ్యతలను అప్పగించారు. శ్రీ నరోత్తమ రెడ్డి యూనివర్శిటీ సీనియర్ సభ్యుడు. ఆయన వైస్-ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి 1957సం. రు లగాయతు ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా ఉన్నారు. ఆయన ఒక మాసం రోజులు సెలవుమీద వెడుతున్నారు. ఈ సెలవును ఇంకా ఆయన పొడిగించవచ్చు. ఆయన పదవీకాలం ఏప్రిల్ 30తో ము. యనున్నది.

టెల్‌అవీవ్, మార్చి 14: జోర్డాన్ భాగంలోని అరబ్ గెరిల్లా స్థావరాలపై ఇజ్రేలీ విమానాలు నేడు బాంబులు కురిపించినట్లు తాజావార్తలు తెలుపుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యత్యాసాలు

కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 14: గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలను అణచివేస్తూ ఒక ప్రత్యేకవర్గం ప్రజలు అధికారానికి రాకుండా చూడడానికి కృషి జరవలసివుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి తెలియజేశారు.

బడ్జెట్‌పై చర్చను సమీక్షిస్తూ కొత్త రకం విత్తనాలు, భూములకు నీటి పారుదల సౌకర్యం కలిగించిన వారికి అమితమైన లాభం చేకూరడంతో నీటి పారుదల సౌకర్యం కలిగించిన వారికీ, అటువంటి సౌకర్యంలేని వారికీ మధ్య వ్యత్యాసం ఏర్పడినందు వల్లనే వ్యవసాయ సంపదపై పన్ను విధించవలసి వచ్చిందని ఆమె అన్నారు.

కొంతమంది ఈ వ్యత్యాసాన్ని స్వప్రయోజనానికి వినియోగించే అవకాశం వుందని అయితే ఏవైనా చిక్కులు ఎదురైతే ఉపప్రధాని వాటిని పరిశీలించ గలరని శ్రీమతి గాంధీ అన్నారు.

సభ్యుల సూచనలను జాగ్రతగా పరిశీలించ గలనని శ్రీ మురార్జీ హామీ యిచ్చారు.

చర్చలో పాల్గొన్న వారందరూ వ్యవసాయ సంపదపైని, పంపులు, ఎరువులపై పన్ను విధింపును విమర్శించారు.

వ్యవసాయ సంపదపై పన్ను విధించే భారాన్ని రాష్ట్రాలకు వదలి వుండవలసిందని శ్రీ డి. ఎస్. తివారీ అన్నారు.

ఈ పన్నులపై తాము వోటు వేయబోమని కొందరు సభ్యులు అన్నారు.

మిల్లర్లకు గొప్ప అవకాశము
ది. 22—3—69వ తేది శనివారం కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు, డోకిపర్రు గ్రామములలో గోదాములు వేలము వేయబడును. మిగతా వివరములు మా ఆఫీసులో తెలిసికొనవచ్చును.
డి. కె. సుధాకరరావు.
డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్
కోపరేటివ్ సొసైటీస్, గుడివాడ.
గుడివాడ
10—3—69.

హైకో ఫాబ్రిక్స్
ఉగాది పర్వదిన - స్వర్ణావకాశము
త్వరపడండి!
ఉగాది పండుగ సందర్భమున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనుమతించబడిన
10%
ప్రత్యేక రిబేటు
15-3-69 నుండి 22-3-69వరకు
(16-3-69 ఆదివారం మినహా)
మా హైకో ఫ్యాబ్రిక్స్ అన్ని విక్రయశాలలో యివ్వబడుచున్నవి.
మరియు
(1) 2—4—437 రాంగోపాల్ పేట, సికింద్రాబాదు
2) 8/81 స్టేషన్ రోడ్డు, వరంగల్‌లో గల మా క్లియరెన్స్ కౌంటర్లలో 20% నుండి 50% రిడక్షన్‌తో పాటు 10% రిబేటుకూడా యివ్వబడును.
హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లి.,
నారాయణగూడ, హైద్రాబాదు—29 (ఆం. ప్ర.)

ప్రకటన
క్రొత్త పరిమళముగల
అంబికా దర్బార్‌బత్తి
ది. 1—4—1969 నుండి
15 గ్రాముల ప్యాకెట్టుకు రు. 0-02 పైసలు
30 గ్రాముల ప్యాకెట్టుకు రు. 0-04 పైసలు
ఇప్పుడు ఉన్న ధరల మీద హెచ్చింపబడినది.
ఒక ముఖ్య గమనిక
ది 31—3—69 లోపుగా మాకు చేరు ఆర్డర్లకు మా బాధ్యత లేదు.
ఆర్డరు యిచ్చేవారు ది. 1—4—69 తర్వాత పంపవలసి వుంటుంది.
ఇట్లు
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)
ప్రొ: ఆలపాటి రామచంద్రరావు
ఫోన్ నెం: 216 గ్రామ్సు: అంబికా
ఏలూరు, ఆంధ్రప్రదేశ్.

డిస్ట్రిబ్యూటర్లకు
చక్కని అవకాశం
అంబికా దర్బార్ బత్తి మరియు మా యితర ప్రోడక్ట్సులు ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మదరాసు, కేరళలో అన్ని ప్రదేశములలో స్థానికంగా ఒక్కొక్క ప్రదేశమునకు ఒక్కొక్క డిస్ట్రిబ్యూటరును నియమించదలచినాము. వారివారి వ్యాపారము అనుభవములతో సేల్స్‌టాక్సు రిజిష్టర్ డీలర్ అయివుండి చిల్లర వర్తకులకు సక్రమముగా మా ప్రోడక్ట్సులు పంపిణీ చేయుటలో అనుభవముగల డిస్ట్రిబ్యూటర్సుచే అప్లికేషన్సు ది. 31-3-1969 తేదీలోగా మాకు చేరునట్లున్నూ, ఆయా ప్రాంతములో మా ప్రోడక్ట్సు నెల 1 కి యెంత సరుకు డిస్ట్రిబ్యూట్ చేయగలరో వారి నిశ్చయమైన అభిప్రాయమున్నూ మాకు తెలియపర్చవలసినది. వచ్చిన అప్లికేషనులు పరిశీలన అనంతరము మెరుగుగా వున్న అప్లికేషన్‌దార్లకు మాత్రమే మా నిబంధనలు పంపుతాము.
ఇట్లు,
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)
ప్రొ. ఆలపాటి రామచంద్రరావు
ఏలూరు (ఆంధ్రప్రదేశ్)
ఫోన్ నెం. 216. గ్రామ్సు: అంబికా.

జ్యోతి యూనిబిల్ట్
భారతదేశములో ఎంతో ఎక్కువగా నకలు చేయబడుతున్న పంపు- ఎందుకు?
దాని రహస్యము పరిశోధన. జ్యోతియొక్క ఆధునికమైన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రము అందచేసే పారిభాషిక పరిజ్ఞానపు ఫలితముగా యీ పంపు సాటిలేని డిజైనుతో, హెచ్చు కాలము చికాకులులేని సర్వీసు యిచ్చేలా, మరియు తక్కువ విద్యుచ్ఛక్తి ఖర్చు అయ్యేలా తయారుచేయబడినది. అందువలన అందరూ దానిని నకలు చేద్దామనుకోవడము సహజమే.
సైజు: 25 మి.మీ. × 25 మి.మీ. నుండి 150 మి.మీ. × 150 మి.మీ. వరకు
సామర్థ్యము: నిమిషమునకు 4500 లీటర్ల వరకు * నీరు ఎక్కేఎత్తు: 50 మీ. వరకు



everest/502/JY
బ్రాంచి 69-సి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్—3 ఫోన్ 7?05
డిస్ట్రిబ్యూటర్లు: షా ఆటో ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
రాష్ట్రపతి రోడ్, పి. బా. నం 83, సికింద్రాబాద్ ఎ.పి. ఫోన్: 72121.

దుర్మరణము



షుమారు 35 సంవత్సరముల వయస్సు, చామనిచాయ వర్ణము, గుండ్రని ముఖము, ఎడమచేతి కీలులో గాయపు గుర్తు, ఎత్తు షుమారు 5' 5'' మామూలు ఒంపుగల మనిషిని ఎవరో గొంతునులిమి చంపివేసి కలికిరి దగ్గర రైల్వే బ్రిడ్జి క్రింద 25—1—69 వ తేదీన పండబెట్టి యుండినారు. చనిపోయిన మనిషి గుర్తు తెలిసినచో వాయల్‌పాడు సబ్ ఇన్‌స్పెక్టరుకు తెలియచేయ కోరిక

డి. శివగంగిరెడ్డి,
పోలీసు ఇన్‌స్పెక్టరు, పీలేరు. చిత్తూరుజిల్లా.



TRESSA
WITH THE EMBOSSED
SWISS QUALITY SYMBOL

ఖచితంగా టైంచూపేటమంటే టెస్సా తయారుచేసేవారికి పట్టుదల ఒకనిమిషం ముందుగాని ఆలస్యంగాని వుండకూడదు. ఎప్పుడు సరిగా టైంచూపేటి టెస్సా అవిధంగా సరైన టైంచూపే అద్భుతమైన షాక్‌ప్రూఫ్ వాటర్‌ప్రూఫ్ వాచీలు. ఇండియాకు ఇండెంటింగ్ ఏజంట్లు

జస్మిన్ ట్రేడర్సు
305 యూసఫ్ మెహరల్లీ రోడ్
బొంబాయి—3 (ఇండియా)
Gram "JASMITRADE"
Phone 327965
టెస్సా వాచ్ కంపెని లిమిటెడ్.
స్విజర్లాండ్.

TAKE A TRUE TIME
TRESSA
ADVERTS-JT-18

నీటమునిగి ముగ్గురు బాలికల మృతి

కొత్తగూడెం, మార్చి 14: కొత్తగూడెంకి పంచాయితీ సమితిలోని పెనుబల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు గిర్ర చుక్కమణి (10), బాలనాగమ్మ (8), సీతమ్మ (10 [illegible] సింగరేణి బొగ్గుగనుల [illegible] ఈతకు వెళ్ళి నీటమునిగి మరణించారు సమీపంలోని వారు వాళ్ళను బయటకు తీశారు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె నరసింగరావు పంచనామా జరిపి శవాలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు

కొత్తగూడెంలో ప్రశాంతస్థితి

ఇతర తెలంగాణా జిల్లాలలో జరుగుతున్న ఆందోళనల ప్రభావం కొత్తగూడెం, పాల్వంచ లలో ఏమీలేదు [illegible] మార్చి 13 నుంచి ఏమీ విశేషాలు [illegible]. (ప. వి.)

శ్రీ కీలకనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ ద్వాదశి
1969 మార్చి 15, శనివారం
బహుళ ద్వాదశి: సా. 2—07
శ్రవణ: ప. 10—56
వర్జ్యం: ప 2—44 మొ 4—15 వరకు

పూర్ణయోగపద్ధతుల తోడ్పాటు

పూర్ణయోగ పుంతలి ఈ ఏకాగ్రతాసాధన ఫలించడానికి, పూర్ణయోగ పద్ధతులలో ఏ ఒక దానినైనా ఒక్కొక్కప్పుడు సహాయకంగా తీసుకోడానికి అవకాశమున్నది. ఉదాహరణకు, అద్వైత మార్గపు జ్ఞానసాధనలో, నేను మనస్సు కాదు, ప్రాణంకాదు, ఇంద్రియములుకాదు, శరీరంకాదు, అంటూ మన: ప్రాణేంద్రియ శరీర తాదాత్మ్యమును త్రోసిపుచ్చే పద్ధతి ఈ రీతిగా ఏకాగ్రతా సాధనకు సహాయకారి కాగలిగినదే. —శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 15, శనివారం

చంద్రశేఖర్‌పై చర్య సమస్య

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ పై చేసిన వ్యక్తిగతమైన నిందారోపణలకుగాను ఆతనిపై క్రమశిక్షణచర్య గైకొనడాన్ని గురించిన సమస్య కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చర్చకు రాక తప్పలేదు. క్షమాపణ చెప్పుకోడానికి శ్రీ చంద్రశేఖర్ నిరాకరించినందు వలన ఈ విషయంలో ఏదో చేసి తీరవలసిన అవసరం కాంగ్రెసు కార్యవర్గానికి ఏర్పడింది.

శ్రీ చంద్రశేఖర్‌పై క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరుగని పక్షంలో తాను రాజీనామా యివ్వవలసివస్తుందని శ్రీ మురార్జీ సూచించిన సంగతి పాఠకులకు తెలిసినదే. శ్రీ మురార్జీ రాజీనామా యివ్వడ మంటే కేంద్ర ప్రభుత్వం చీలికల్లో తీవ్ర విషమ సన్నివేశాన్ని ఎదుర్కొనడమన్నమాటే. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం కొంతకాలంపాటు సుస్థిరంగా వుండి, దేశాన్ని ఒడుదొడుకులనుండి కాపాడాలని కోరేవా రెవ్వరూ ప్రస్తుతం ఈ దుష్పరిణామాన్ని వాంఛించరు.

ఏమి చూచుకున్న మొండిధైర్యంతోనో, తాను క్షమాపణ చెప్పుకోడానికి శ్రీ చంద్రశేఖర్ ససేమిరా అంగీకరించ లేదు. దానిని అలా వదిలివేసి పూరుకుంటే కాంగ్రెసు వ్యవహారాలు మరింత చిక్కులోపడక తప్పవు. కాని, ఈ సమస్యను విచారించిన కార్యవర్గం ప్రత్యేకంగా దీని విషయమై తనంతట తానొక చర్య తీసుకోడానికి ఇష్టగించక, క్రమశిక్షణ రాహిత్యంఅనేదానిని మొత్తం మీద తీవ్రంగా ఖండిస్తూ, అట్టి క్రమశిక్షణోల్లంఘనం చేసినవారిపై సముచిత స్థాయిలలో చర్య తీసుకోవడం అవసరమనీ మాత్రం నిర్దేశించింది. అనగా, క్రమశిక్షణోల్లంఘనకు పాల్పడినది అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యులైతే అఖిలభారత కాంగ్రెసు కమిటీ, శాసనసభా కాంగ్రెసు పార్టీ సభ్యులైతే ఆ పార్టీ సర్వసభ్య సమావేశాలు తగిన చర్య తీసుకోవలసి ఉంటుందన్నమాట.

ఇది ఒక విధంగా సముచితమైన నిర్ణయమేననుటకు సందేహంలేదు. ఏలనంటే, ప్రత్యేకించి శ్రీ చంద్రశేఖర్ గావించిన క్రమశిక్షణోల్లంఘనమునే కాక, మొత్తం మీద సంస్థలో జరిగే క్రమశిక్షణోల్లంఘనము లన్నింటికీ తగిన ప్రక్రియను నిర్దేశించ వలసిన బాధ్యత కాంగ్రెసు కార్యవర్గానికున్నది. నిజానికిది ఇప్పుడు క్రొత్తగా నిర్ణయమపేక్షిస్తున్న విషయం కాదు. క్రమశిక్షణోల్లంఘనలపై చర్య తీసుకోవలసిన అవసరాన్ని కాంగ్రెసు కార్యవర్గం ఏనాడో గుర్తించింది. అది సరిగా అమలు జరిగేటట్లు హెచ్చరిక చెయ్యడమే ఇప్పుడు కావలసినది. కాంగ్రెసు శాసన సభ్యులు జరిపే క్రమశిక్షణోల్లంఘనలపై ఆయా శాసన సభా పక్షాలు వెంటనే తగిన చర్య తీసుకుంటూ వుంటే తప్ప, కాంగ్రెసు శాసనసభ్యులలో నేడు విపరీతంగా వ్యాపిస్తూ వున్న యీ జబ్బును అరికట్టడం సాధ్యం కాదు.

ఏతావతా శ్రీ చంద్రశేఖర్ పై క్రమశిక్షణ చర్య గైకొనే బాధ్యత ఇప్పుడు కేంద్ర కాంగ్రెసు శాసన సభా పక్షం పైన పడింది. ఇది ఎంత వరకు పటిష్ఠంగా జరుగ బడుతుం దనేదే ప్రశ్న. దీని కొక పెద్ద తంతువున్నది. ఏ విషయ క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోకూడదు, అని ఆ వ్యక్తికి ముందు నోటీసు ఇవ్వాలి. తరువాత ఆ సమస్య పార్టీ సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు మూడింట రెండు వంతుల మెజారిటీతో అతనిపై తీసుకో దలచిన చర్య ఆమోదించబడాలి. అంత మెజారిటీని ఆ ప్రతిపాదన సంపాదించుకోలేక పోయినట్లయితే, క్రమశిక్షణ చర్య బుట్టదాఖలా అయిన దన్నమాటే.

బహుశా ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకున్నందు వల్లనే శ్రీ చంద్రశేఖర్ క్షమాపణ చెప్పుకోడానికి నిరాకరించి ఉండవచ్చు. పైగా సర్వసభ్య సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చేసరికి, శ్రీ చంద్రశేఖర్ వంటివారు మరి కొందరు బయలుదేరి శ్రీ మురార్జీపై తమ అక్కసును వెళ్లబోసుకుని మరి కొంత హంగామా చెయ్యవచ్చు. ఇదంతా పార్టీని తుదకు ఎక్కడికి తీసుకుని పోతుందో చెప్పడం కష్టమే.

ఇంతకూ, బిర్లా కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తుకు కమిషన్‌ను నియమించ వలసిన అవసరంలేదన్న నిర్ణయం గైకొన్నది కేంద్రమంత్రి వర్గం. కనుక, ఒక్క ఉప ప్రధానియే గాక, ప్రధానితో సహా తక్కిన కేంద్ర మంత్రివర్గ సభ్యులందరూ కూడా దానికి బాధ్యులే. అట్టి సందర్భంలో, శ్రీ మురార్జీ ఒక్కడే దానికి బాధ్యుడైనట్లు, బిర్లా కంపెనీలపై అతడు పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్లు, వ్యక్తిగత నిందారోపణలను బహిరంగంగా రాజ్యసభా వేదికపై పదే పదే చెయ్యడం ఏమి న్యాయం?

శ్రీ మురార్జీపై ఈ అప ప్రచారాలను ప్రధాని గట్టిగా ఖండించు కొని ఖండించి ఉండవలసినది. తన వక్తగ ఆమె ఆ విధంగా కల్పించు కొనక పోయినందువలననే ఈ సమస్య పట్ల తీవ్ర వైఖరి నవలంబించి శ్రీ మురార్జీ శ్రీ చంద్రశేఖర్‌పై క్రమశిక్షణ చర్యకు పట్టుపట్టవలసి వచ్చింది. ఏది ఎలావున్నా ఒకే పార్టీకి చెందినవారు యుక్తాయుక్త విచక్షణలేక, తోటి సభ్యులపై బహిరంగంగా ఇట్టి నిందారోపణలకు దిగడం అక్రమం. కాంగ్రెసు అధినేతలు ఇప్పటికైనా ఇందలి ప్రమాదమును గుర్తించి ఇట్టి క్రమశిక్షణోల్లంఘనలు జరుగకుండా తగిన కట్టుదిట్టాలు చేసుకోకపోతే కాంగ్రెసు భవిష్యత్తు అంధకార బంధురం కాక తప్పదు.

విజయవాడ మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం

విజయవాడ, మార్చి 14: విజయవాడ మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం నేడు 1,58,380 మంది వోటర్ల పేర్లను ప్రకటన చేయడంతో ప్రారంభం అయినాయి.

నామినేషన్లను ఏప్రిల్ 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకూ స్వీకరిస్తారు. 3వ తేదీ కూడా అదే సమయంలో స్వీకరిస్తారు. 4వ తేదీ ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు.

స్క్రూటినీ 5వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు 7వ తేదీ సాయంత్రం 3 గంటలతో పూర్తి అవుతుంది.

నికర జాబితా (ప్రకటన అప్పీళ్లు లేకపోతే (నిబంధన 12(1) ననుసరించి) 9వ తేదీ ప్రకటిస్తారు. అప్పీళ్లు వున్న వాటిని 14వ తేదీన ప్రకటిస్తారు.

పోలింగుతేదీ 28.

వోట్ల లెక్కింపు 29వ తేదీన.

ఈ ప్రకటన మున్సిపల్ పరిపాలనా వ్యవహారాల డైరెక్టరు శ్రీ ఎం. లోకనాథన్ పేరిట జారీ అయింది. నేటి సాయంత్రం మున్సిపల్ కార్యదర్శి, స్పెషల్ఆఫీసరు అయిన శ్రీ పేమ్ చంద్ ఇక్కడ పత్రికలవారికి ఈ షెడ్యూలును విడుదల చేశారు.

పట్టణంలో 1961 జనాభా లెక్కలననుసరించి 2,33,624 మంది పౌరులున్నారు.

నేడు మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనే వోటర్ల సంఖ్య 1 లక్షా 58 వేల 380 మంది.

ఈరు 38 వార్డులలోనూ 44 గురు కౌన్సిలర్లను ఎన్నుకోవాలి. వార్డుకు సగటున 3,600ల మంది వోటర్లు వుంటారు.

44 గురు కౌన్సిలర్లలో మూడు స్థానాలు స్త్రీలకు, మూడు స్థానాలు షెడ్యూల్డు తరగతులకు రిజర్వు చేశారు.

రెండున్నర సంవత్సరాల క్రిందట మున్సిపల్ కౌన్సిల్ రద్దు అయింది. మే 9న తిరిగి కొత్త కౌన్సిల్ అధికారంలోకి వస్తుంది.

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

పాట్నా, మార్చి 14: బీహార్‌లో కాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభ నేడు చర్చకు అనుమతించింది.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రామానంద తివారీ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ప్రతిపక్ష సభ్యులు యాభైమంది బలపరిచారు.

తీర్మానంపై ఎప్పుడు చర్చ జరిగేదీ తర్వాత ప్రకటిస్తానని సభాపతి శ్రీ రామ్ నారాయణ్ మండల్ అన్నారు.

'విద్యార్థుల హాజరు చాలా ప్రోత్సాహకరం'

సుల్తాన్‌బజార్ విద్యాసంస్థల పరిస్థితిపై అధికారిక ప్రకటన

హైదరాబాద్, మార్చి 14: సుల్తాన్ బజార్, చార్మినార్ ప్రాంతాలలోని కళాశాలలకు, పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్య చాలా ప్రోత్సాహకరంగా ఉన్నదని నేడిచట అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

విద్యాశాఖ డైరెక్టరు, డిప్యూటీ పోలీసు కమిషనరు నేడు నగరంలోని పాఠశాలలన్నిటినీ చూచినారు. సైఫాబాద్ డివిజన్‌లోని పాఠశాలలకు, కళాశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్యమాత్రం చాల నిరుత్సాహ జనకంగా ఉన్నదని తెలుస్తున్నది.

పాఠశాలలలోకి ప్రవేశించి హాజరైన విద్యార్థులను బయటకు వచ్చివేయవలసిందిగా బెదిరిస్తున్న కొన్ని వర్గాలవారిని అరికట్టేయు నిమిత్తం కొన్ని పాఠశాలల ప్రధానాధికారులు పోలీసు సహాయాన్ని కోరారు. కాని పోలీసులు యీ అభ్యర్థనను మన్నించలేదు. విద్యాశాఖ డైరెక్టరు ద్వారా యీ అభ్యర్థనను అందచేయవలసిందిగా పోలీసులు పాఠశాల అధికారులకు సూచించారు.

అన్ని విద్యాసంస్థలలోనూ పోలీసులు కావలా కాస్తున్నారు. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్ళుచున్నవిద్యార్థులను ఆటకాయించి వారిపై పోలీసులు తగు చర్యలు గైకొని విద్యార్థుల మార్గాన్ని నిష్కంటకం చేస్తున్నారు.

మూసివేయబడిన పారిశ్రామిక శిక్షణా కేంద్రం మినహాగా సికిందరాబాద్‌లోని శాఖలన్నీ విద్యాసంస్థలకు విద్యార్థులు మామూలు సంఖ్యలో హాజరైనారు. మిగిలిన ప్రాంతాలలోమాత్రం విద్యార్థులు గత రెండునెలలోవలెనే ఉదయం కాసేపు బళ్లో ముఖం చూపించి, తరువాత గైరు హాజరయ్యే పద్ధతిలో మార్పులేదు.

కొన్ని కళాశాలలముందు పాఠశాలలముందు జట్లుగా నిరాహారదీక్షలు కొనసాగుచున్నవి.

ప్రత్యేక తెలంగాణాపై కరీంనగర్‌జిల్లా మహాసభ

మార్చి 16 న ఏర్పాటు

కరీంనగర్, మార్చి 14: ప్రత్యేక తెలంగాణా కోరుతూ మార్చి 16 వ తేదీన ఇక్కడ కరీంనగర్ జిల్లా మహాసభ తిరందాజ్ టాకీసులో జరుగుతుందని తెలంగాణా రాష్ట్ర కార్యాచరణ సంఘం సభ్యుడు శ్రీ ఎం. సత్యనారాయణ తెలియజేస్తున్నారు.

జిల్లా విద్యార్థుల కార్యాచరణ సంఘం తో కూడా కలిసి సంయుక్త ఆధ్వర్యాన ఈ మహాసభ జరుగుతున్నది. విద్యార్థుల కార్యాచరణ సంఘానికి శ్రీ ఎ.భూపతిరెడ్డి, శ్రీ కె. రామచందర్ కన్వీనర్లు.

శ్రీ కొరకాటిపట్టాభిరామయ్యను అరెస్టు చేయడం పట్ల నిరసిస్తూ, ప్రత్యేక తెలంగాణా ఏర్పడే వరకు తరగతులకు హాజరు కారాదని విద్యార్థుల సంఘం నిర్ణయించింది. (మ.వి)

హౌస్ సర్జన నిరాహార దీక్ష కొనసాగింపు

హైదరాబాద్, మార్చి 14: శాసన సభామందిరంముందు హవుస్ సర్జన్ల నిరాహార దీక్ష నేడుకూడా కొనసాగుచున్నది. ఇప్పటికి 14 రోజులుగా జంటనగరాలలోని బోధనా చికిత్సాలయములలో పనిచేయు హవుస్ సర్జన్లెవరూ తమ పనులకు హాజరుకాలేదు.

వాడపల్లివద్ద కృష్ణపై వంతెన నిర్మాణం వాయిదా

శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 14: ధనాభావ హేతువుగా వాడపల్లివద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రస్తుతానికి వాయిదా వేసిందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు శాసనసభలో శ్రీ ఎస్. రామరెడ్డికి సమాధానంగా తెలియచేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈవంతెన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిన దని కూడా మంత్రి వెల్లడించారు.

రెండు నదులనుండి ఉపలభ్యమానము లగుచున్న నీటిని మరింత ప్రయోజనాత్మకంగా ఉపయోగించు నిమిత్తం కృష్ణా గోదావరి డెల్టాలలోని కాలువల ఉనికిపాటు నమూనాను మార్చవలసిందిగా ప్రణాళికాసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించలేదని నీటి పారుదల మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి శ్రీ బి. నిరంజన రావుకు తెలియచేశారు.

గోదావరి బరాజ్

గోదావరి బ్యారేజి నిర్మాణానికి ప్రణాళికా సంఘంవారి అనుమతికోసం ఎదురు చూస్తున్నామని శ్రీ సిద్దారెడ్డి శ్రీ పి. గున్నయ్యకు తెలియచేశారు.

గోదావరి ఆనకట్ట నిర్మాణం నిమిత్తం అభివృద్ధి సుంకాన్ని ముందుగా వసూలు చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినప్పటికీ, వసూలు పని ఇంతవరకు ప్రారంభంకాలేదని శ్రీ సిద్దారెడ్డి శ్రీయుతులు ఆర్. సత్యనారాయణరాజు, శ్రీ పి. శేషావతారం గార్లకు తెలియజేశారు. శ్రీ సిద్దారెడ్డి యింకా యిలా అన్నారు: ''ప్రాజెక్టుకు శంకు స్థాపన ఎప్పుడు జరిగేదీ యింతలో చెప్పడానికి వీలు లేదు. రాష్ట్ర ప్రభుత్వంనుండి కొన్ని వివరణలను రాబట్టగోరిన కేంద్రజలవిద్యుచ్ఛక్తి కమిషన్‌వారు తయారుచేయుచున్న బ్యారేజి నమూనాకోసం రాష్ట్రప్రభుత్వం ఎదురు చూస్తున్నది. ఇందుకు సంబంధించిన కార్యకలాపాలను చూచునిమిత్తం ఒక ప్రత్యేకోద్యోగి నియమించబడ్డారు''.

బుడమేరు పై వంతెన కట్టడం 1965 మార్చిలో ప్రారంభమైనదనీ, యీనిర్మాణం సెప్టెంబరు 29 వ తేదీకి పూర్తి కాగలదనీ, యీవంతెన నిర్మాణానికి 17 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని నవరించబడిన అంచనాలు తెలియచేసినవని కూడా మంత్రి శ్రీ సిద్దారెడ్డి శ్రీ బి. నిరంజనరావుకు తెలియచేశారు.

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం యీసాలు బడ్జెట్‌లో 6 కోట్ల రూపాయలు కేటాయించబడినవనీ, యీప్రాజెక్టుపై యిప్పటికి మొత్తం 10 కోట్ల రూపాయలు వెచ్చించబడినవని మంత్రి శ్రీ సిద్దారెడ్డి శ్రీ సి.వి. కె రావుకు తెలియజేశారు.

ప్రాంతీయ సంఘంకోసం ప్రత్యేకించబడిన నిధులు యీప్రాజెక్టు నిమిత్తం వెచ్చించబడినవనీ, యీప్రాజెక్టు కర్నూలుకై కొంత సొమ్ము బడ్జెట్‌లో ప్రత్యేకించబడినదనీ దిగువ మానాయిర్ చిన్న నీటిపారుదల పథకం పోచంపాడు ప్రాజెక్టులో చేర్చబడవచ్చునని మంత్రి శ్రీ సిద్దారెడ్డి ఒక అనుబంధ ప్రశ్నకు జవాబుగా తెలియచేశారు.

చెరకు సెస్సు రోడ్లక్రింద బృహత్ప్రణాళికలో 172 రోడ్డుపనులు చేర్చబడినవనీ, యీప్రణాళికకు పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీరు పరిశీలిస్తున్నారని మంత్రి తోట రామస్వామి శ్రీ కె. గోవిందరావుకు తెలియచేశారు.

గ్రామ డెవలప్‌మెంట్ ఆఫీసరు సర్వీసు క్రమబద్ధత సందర్భంగా పంచాయితీ సమితి మేనేజర్లకు కొంతకాలం కేటాయించడానికి ప్రభుత్వం సంకల్పించిందనీ ఈ ప్రతిపాదన ప్రస్తుత్య పరిశీలనలో ఉన్నదనీ, పంచాయితీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి శ్రీ టి.సి. రాజన్‌కు తెలియచేశారు.

పరిశ్రమ వాణిజ్య వర్గాలవారి వినియోగం నిమిత్తం ఎగుమతుల అభివృద్ధిపై ప్రభుత్వం ఒక పుస్తకాన్ని ప్రచురించ సంకల్పించుచున్నదని వాణిజ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి శ్రీ స్వర్ణ వేమయ్యకు తెలియచేశారు.

నెల్లూరు జిల్లాలో సుళ్ళూరుపేట, శ్రీహరి కోటలమధ్య రోడ్ల నిర్మాణానికి చిన్న వంతెనం నిర్మాణానికి కేంద్ర రహదారి నిధులనుండి 16 లక్షల రూపాయలు వెచ్చించబడినవని మంత్రి శ్రీ రామస్వామి శ్రీ కె. మునిస్వామికి తెలియచేశారు.

సుళ్ళూరుపేట, శ్రీహరికోటల మధ్య ప్రాంతంలో 'రాకెట్ ఉపగ్రహం' ప్రయోగ కేంద్రం అను కేంద్ర ప్రాజెక్టు బహుశః నిర్మించబడవచ్చునని కూడా మంత్రి తెలియచేశారు.

టాంకర్‌తో ఢీకొని రష్యన్ నౌక మునక

24 మంది మృతి

పోర్ట్స్‌మౌత్, వర్జీనియా, మార్చి 14: ఉత్తర కరోలినా తీరంలో ఒకరష్యన్ ట్రాలర్ నౌక ఒకటాంకర్‌ను గుద్దుకొని తలక్రిందులు కాగా, నౌకలోని సిబ్బంది యాభైమందిలో 24 మంది సముద్రంలో మునిగి చనిపోయారు.

సముద్రం లోతట్టు ప్రాంతాలలో చేపలు పట్టడానికి ఉపయోగించే నౌక ఇది.

ఇటువంటి సోవియట్ నౌకలు దాదాపు 100 పైగా ఈ ప్రాంతంలో తిరుగాడుతున్నాయి.

టాంకర్ నౌక పనామా దేశానికి చెందినది. పేరు 'ఎస్సో' హాంబర్గ్. దీనికి పెద్ద నష్టం ఏదీ సంభవించలేదు. సోవియట్ నౌకలోని సిబ్బందియాభైమంది మునిగిపోయినట్లు, ఒక్కరుకూడా బ్రతికి బయట పడలేదని అమెరికా కోస్తా రక్షక దళాల ప్రతినిధి ఒకరు అన్నారు.

అయినప్పటికీ విమానాలలో ఇంకాగాలింపు జరుగుతున్నది.

వియత్నాం హోమం

హనోయ్, మార్చి 14: ఫిబ్రవరి 23 నుండి మార్చి 4వ తేదీ వరకు తొమ్మిది రోజులలోనూ, దక్షిణ వియత్నాంలో జరిగిన ప్రతిఘటనలలో, ఎదురుదాడులలో 25,000 మంది అమెరికన్ సైనికులతోసహా 45,000 మందిని నిహతం చేయడమో లేక గాయపరచడమో జరిగినట్టు జాతీయ విమోచనోద్యమ పక్షం సైనిక కార్యాలయం నిన్నరాత్రి ప్రకటించింది.

చిత్రజగత్తు

'ఈపుధ్య మంత్రిగారు మహా దురుసుగా మాట్లాడుతున్నారే ... ఏమిటి కథ ?'

'బహుశా పేపర్లో రోజూ పేరు పడడానికి ... ప్రజలు తన రహస్యాల్ని తెలుసుకోకుండా వుండేందుకు కావచ్చు.'

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో కరువుపరిస్థితి

సహాయ చర్యలు జరపాలని శ్రీ మూర్తిరాజు విజ్ఞప్తి

విజయనగరం, మార్చి 14: గుంటూరు శతజయంత్యుత్సవ సందర్భంలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో పర్యటన చేస్తున్న శ్రీ పి. హెచ్. వి. పి. సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఎ.) ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు:

''శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో [illegible] (ప. వి.)

తాంతియాతోపే ధరించిన సైనిక అంగరఖా: భారతదేశానికి బ్రిటన్ సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 14: 1857 విప్లవంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గజగజలాడించిన భారత స్వాతంత్ర్య సమరవీరుడు తాంతియాతోపే పవిత్ర అవశేషాలను బ్రిటిష్ సైనిక మ్యూజియమ్‌అధ్యక్షుడు జనరల్ మాస్టర్‌వోయ్ లండన్‌లో నిన్న భారత హైకమిషనర్ శ్రీ ఎస్ ఎస్.ధవన్‌కు అప్పగించారు.

తాంతియాతోపే ధరించిన బంగారు జరీ సైనిక అంగరఖా,లోపాటు పవిత్రమైన ఆయన కేశఖండిక ఒకటి — ఈ అవశేషాలలో ఉన్నవి. 1859ఏప్రిల్‌లో తాంతియాతోపేను ఉరితీసిన తర్వాత బ్రిటిష్ అధికారులు వీటిని భద్రంగా పదిలపరిచి ఉంచారు.

దాదాపు ఒక శతాబ్దంగా బ్రిటిష్ మ్యూజియమ్‌లో ఇవి భద్రం చేయబడి ఉన్నాయి.

జనరల్ మాస్టర్‌వోయ్, ఈ సమర్పణోత్సవ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ బ్రిటిష్ పరిపాలన నాటి భారత సైన్య సాంప్రదాయాలను గురించి ప్రస్తావించి, స్వాతంత్ర్య సముపార్జనానంతరంకూడా భారతదేశం ఈ విశిష్ట సాంప్రదాయాలను పాటించడం గణనీయమైన విషయమని, దీని తామెంతో గర్విస్తున్నామని అన్నారు.

భారత హైకమిషనర్ శ్రీ ధవన్ దీనికి సమాధానంగా ఇలా అన్నారు :

''తాంతియా తోపేతోపాటు 1857 విప్లవంలో పోరాడి వారంతా దేశభక్తులు, స్వాతంత్ర్య వీరులనే చారిత్రక సత్యాన్ని బ్రిటిష్ సైన్యం, బ్రిటిష్ ప్రజలుగుర్తించారన్నది ఇప్పుడు స్పష్టమవుతున్నది.

బ్రిటన్, భారత దేశాల ప్రజలమధ్య సుహృద్భావ సంబంధాలనుమరింత దృఢతరం చేయడానికి ఈ అవశేషాల సమర్పణ ఎంతైనా తోడ్పడ గలదనడం నిస్సందేహం''.

రెండు ప్రాచీన నగరాల శిథిలాలు లభ్యం

జెరూసలెం, మార్చి 14: 'గడస్' ప్రాంతంలో ఇజ్రేలీ పురాతత్వ శాస్త్రవేత్తలు సాగిస్తున్న త్రవ్వకాలలో క్రీస్తుకాలంనాటి ఒక ప్రాచీన నగర శిథిలాలు ఇటీవలె బయటపడ్డాయి.

ఈ శిథిలాలను ఇంకా త్రవ్వగా వాటిఅడుగున, దీనికంటె ప్రాచీనమైన మరొక పట్టణం కూడా బయట పడింది.

బహుశా ఈ పట్టణం బైబిల్‌లో, జాషువా ఉపాఖ్యానంలోని 16వ పరిచ్ఛేదంలో పేర్కొనబడిన 'సోస్‌సిటీ', అయి ఉండవచ్చునని ఇజ్రేలీ పురాతత్వ శాస్త్రవేత్తలు అన్నారు.

మొదట బయల్పడిన పట్టణం కుమ్రాన్ శిథిలాలకు దక్షిణంగా 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నదట. 20 వరుసలు కూడా ఈ శిథిలాలలో కనబడ్డాయి. ఒక సమాధికి దగ్గరలో హిబ్రూ అక్షరాలు చెక్కబడిన ఒక కూజా కూడా కనిపించింది. కాలిపోయిన ఒక భవన శిథిలాలక్రింద క్రీస్తుపూర్వం, 37, క్రీస్తుశకం 46 సంవత్సరాల మధ్యకాలం నాటి నాణాలు కూడా కొన్ని దొరికాయి. హిరాడ్ చక్రవర్తి, ఆర్కెటాస్ అగ్రిపా మొదలైన రాజులబొమ్మలు ముద్రికలు వాటిపైన ఉన్నాయి.

రామగుప్తరాజు నిర్మించిన నగరం

న్యూఢిల్లీ, మార్చి 14: రెండు జైన శిలా శిల్పాలపైన చెక్కిన శాసనాలనుబట్టి గుప్తవంశపు రాజు మహారాజాధిరాజ రామగుప్తనిర్మించినవారిచారిత్రక నగరంగా నిర్ణయించబడింది. మహారాజాధిరాజ రామగుప్త సముద్రగుప్తుని కుమారుడు, 2వ చంద్రగుప్తుని జ్యేష్ఠ సోదరుడు. రామగుప్తుడు అన్నఆయనకుసంబంధించినకొన్ని నాణాలు ఇదివరకు లభించి నప్పటికీ, గ్రంథాలలో, ఆటువంటి రాజు పేరు పేర్కొనబడి నప్పటికీ, శాసనాలలో ఆయన పేరు ఎక్కడా కనిపించకపోయేటప్పటికి గడచిన 50 ఏళ్లలోనూ చరిత్రకారులు, అసలు గుప్తరాజు ఉన్నాడా, లేడా నిర్ణయించ లేక పోయారు.

ఈ శాసనాలు క్రీస్తు తర్వాత నాలవ శతాబ్దంలోని గుప్తుల లిపిలోవున్నాయి. చంద్రప్రభ, పుష్పదంత అన్న రెండు జైన శిల్పాలను రామగుప్తరాజు చెక్కించినట్లుగా వీటినిబట్టి తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పురావస్తుశాస్త్రం, వస్తు ప్రదర్శనశాలల విభాగంవారు ఈ శాసనాలను కనిపెట్టారు. రాష్ట్రశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సి.కృష్ణ, ఈ శాసనాల తాలూకు ముద్రణలు భారత పురావస్తుశాస్త్ర సర్వేశాఖకు చెందిన పురాతన లోహ శిలాశాసనాల పరిశీలనా ప్రధానాధికారికి డాక్టర్ జి. ఎస్.గాయ్‌కు పంపారు. ఈ శాసనాలు దేనికి సంబంధించినవో తెలుసుకొని ప్రచురించటానికి గాను వీటిని సంపాటంజరిగింది. వీటిని జాగ్రత్తగా పరిశీలించినమీదట డాక్టర్ గాయ్, ఇది రామగుప్త రాజుకు సంబంధించి వుండటంతో, భారత చరిత్ర ఆధ్యయనం చేసిన పండితులకు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని కలిగివున్నాయన్న నిర్ణయానికి వచ్చారు.

భారత పురావస్తుశాస్త్ర సర్వే శాఖ తాలూకు పత్రికలో ఈ శాసనాలను వివరంగా ప్రచురిస్తారు.

చాలాకాలంక్రింద ఒకరికి లంకెబిందెలు మూడు వేలరూపాయలు చేతికి వచ్చాయి. చాలామందికి ఆ విషయం తెలిసింది. 'పాపం, కొంచెం సుఖ పడతారు' అని సంతోషించారు, కొందరు బుద్ధిమంతులు.

కొందరు వివరాలు కనుక్కోవడానికిబయలు దేరారు. ఒకాయన అన్నాడు ''నాతోచెప్పకుండా చేసేశారేం వ్యవహారమంతా...నేనైతే ఇంకో అయిదు వందలు ఎక్కువ వచ్చే ఉపాయం చూపేవాణ్ణి, ఒకళ్లకి మేలు చేయడానికేం... అందులో మీకూ, మాకూ దూరమా ఏమన్నానా? ఇప్పుడేదో ఇలావున్నాంగాని, మేను కటి రోజుల్లో మనవాళ్లు ఎంత ఇదిగా వుండే వాళ్లు?'' అని లెక్చర్ దంచాడు.

''ఏదో అయిపోయింది. ఈ కాస్తదానికి మీకెందుకు శ్రమ ఇవ్వాలా అనుకొన్నాం. అంతేగాని మిమ్మల్ని మరిచిపోయి కాదు. మీరెవరు మాకెప్పటికైనా 'బ్యాంకు బాలెన్సే'' అన్నారు అది విన్నవాళ్లు.

ఎండు బుగ్గల్ని ఎడాపెడా నొక్కుకుంటూ...

ఆ మర్నాడు ఒక ముసలమ్మగారువచ్చింది గుంగుబా ''అదేమిటి. పొలం అదీ అమ్మారటగా, అంత తెలిగ్గా ఇచ్చేసుకొన్నారేం ఏనాడోపెద్దలు సంపాదించుకున్న పొలాన్ని అలా పుక్కిలించి ఉమ్మేసినట్లు తీసేసుకుంటారా.

ఈ రోజుల్లో పేట చెక్కంత భూమి కొనగలరా మళ్లీ. పది గింజలు దొంట్లో పండుతుంటే—చద్దో బొద్దో ఒక ముద్ద తిని బతకవచ్చు కదా. స్థిరాస్తులు తరతరాలుగావుంటాయిగాని—రూపాయలు కావరాలు చేస్తాయా?'' అని ఎండు బుగ్గల్ని ఎడాపెడా నొక్కుకొంటూ చెప్పింది కొంచెం సేపు.

యువతరానికి చెందిన ఒక నవలామణి మాత్రం ''మంచి పని చేశారు. పొలాలంటే మాత్రం ఏంలాభం? 'కాపు'లు సరిగాఉండటం లేదు. 'టాక్సు' లెక్కువైపోతున్నాయి. భూములు ఒకళ్ళకిస్తే 'రెంటు కలెక్షన్' చాలా డిఫికల్టు అవుతోంది. కాష్ వుంటేచాలా మంచిది. బ్యాంక్‌లో పారేసి చెక్కు పుస్తకం చేతో పుచ్చుకుంటేఎంతోహాయిగావుంటుంది. మంచి పనిచేశారు, మంచిపని'' అని పెద్దగా ప్రసంగించింది.

''ఏంచేస్తాం కాస్త పొలం వుంచుకొని. దగ్గరగావున్న వాళ్లకు దాని మీద అభిమానం లేదు. దూరంగా ఉన్నవాళ్లం తాపత్రయపడి లాభం లేదు—అందుకని ఏదో కాడికి అంటు గట్టేశాం'' అన్నారు వారు.

''బ్యాంకులో పడెయ్యండి. వెంటనే పడెయ్యండి, సగం సేవింగ్సు,సగం ఫిక్సెడ్ డిపాజిట్, అంతే'' అని ఆవిడ సలహా ముగించి సొలిసిటర్ లాగా వెళ్లిపోయింది.

భోజనాలైనాక మీకో సలహా చెప్తుతా...

ఆ మర్నాడో పెద్ద మనిసి పని కట్టుకొని ఉరునుంచి వచ్చాడు సలహా చెప్పడానికి. ''మీకో సలహా చెప్పడానికి వచ్చాను, భోజనాలైనతర్వాత తీరికగా మాట్లాడుదాం'' అంటూ ఆ రోడ తిప్ప వేశాడు. వచ్చినట్టు భోజనంపెట్టారు. ఒక సవాశేరు నెయ్యి, ఒక పావలా పెరుగు, అర్ధరూపాయి కూరలు తెచ్చి.

భోజనాలైనాయి. అప్పుడా పెద్ద మనిషి అన్నాడు ''మీరు ఇంట్లోనే వుంటారుగా. ఒక్క కునుకు తీసి లేచి మాట్లాడుదాం—ప్రశాంతంగా ఉంటుంది. మంచి ఆలోచన నిద్రకళ్లతో ప్రారంభించడమెందుకూ? అని.

నిద్ర సరతు కూడా అయింది. ఆ వచ్చిన పెద్ద మనిషి, ఆ ఇంటికోడల్ని పిలిచి ''ఒక అర కప్పు కాఫీకూడా పోసియ్యమ్మా. ... కాసేపు మాట్లాడి వక్కా పోతాను— ఇంటి దగ్గర బోలెడు పనులున్నాయి. పోనీ మన వాళ్ళుగదా తోచిన సలహా చెప్పిపోదాం బాగు పడితే సంతోషిద్దాం' అని వచ్చానంటూ తన దయాగుణాన్ని వల్లిస్తాడు.

మొత్తానికి సలహా తింటూ వుంటుందిగా ఏదో ఒకటి. ప్రపంచంలో అన్నిటి కంటె తేలిక పని—ఇంకోళ్లకు సలహా చెప్పడమేగా. మరి ఈ పెద్ద మనిషి చెప్పిన సలహాయిది: ''మీరొక్క పని చెయ్యండి. పొలంఅమ్మితే అమ్మారు. ఈ సొమ్ముతో నాగార్జునసాగర్ కాలవక్రింద—కుడి ఎడమల తర్వాత తేల్చుకొందాం—నాలుగెకరాలొస్తుంది కొనండి.

చిల్లరవాడే సొమ్ము- చిల్లపెంకులతో సమానం

''కొనేం చెయ్యం? వ్యవసాయానికి సొమ్ము కావాలిగదా అనుకోంటున్నారు. మరేం భయం లేదు. గవర్నమెంటు అప్పు ఇస్తుంది. ఇప్పుడప్పుడే తీర్చాలనేభయంలేదు. వివరీవాయిదాలు మీ మనుమలు తీర్చినా తీర్చవచ్చు. చిల్లరగా వాడటం మొదలు పెడితే సొమ్ము చిల్లపెంకులుగా తిరిపోతుంది. వెంటనే పొలం కొనండి. నన్ను వెళ్ళి ముందు చూచి రమ్మంటే చూచి వస్తాను'' అని సలహా. ఈ సలహాచెప్పడం దానికి అవసరమైన వివరాలు అందించడం, వీటితో వినుగెత్తి సూర్యుడు అస్తమించడం, ఆయనగతి రాత్రికూడా అక్కడేవిశ్రమించడం తప్పదుగదా!

మరో పెద్దమనిషి వచ్చి ఇలా చెప్పాడు : అదివరకే అంతా ఆలోచించుకుని అంకెలు గుణించుకుని వచ్చిన దీమాతో ''మీరు పొలం అమ్మి సొమ్ము చేసుకొన్నారని విని ఎంతో సంతోషించాను. సొమ్ము చేతులో వుంటే— గొప్పగా సంపాదించ తగిన అవకాశాలు చాలా వున్నాయి.''

నిశ్చింతగా పడుండా అయితే ఎనిమిది వస్తాయి

ఉదాహరణకు చెపుతాను — ''నాలుగు వందలు పెట్టి ఒక గొడ్డ్ గేదెను కొనండి.. తక్కిందంతా బ్యాంకులోపారెయ్యండి. ప్రొద్దున ఎనిమిది లీటర్లు, సాయంత్రం ఎనిమిది లీటర్లు కలవకుండా అమ్మితే రోజుకు పదహారు రూపాయలు, కలిపితే కలిపినంత లాభం.

మరీ ధర్మంగా వుండాలంటే నాలుగులీటర్లు కలపండి. ఆసీళ్ళ అమ్మకంతో గేదెను మేప వచ్చు. తక్కినదాంట్లో ఎనిమిది ఇంటిక్రింద వాడండి... ఎనిమిది పెట్టెల్లో వెయ్యండి. ఇల్లు గడవగా నెలకు రెండు వందలు పైగా మిగులుతాయి. ఏడాదికి రెండువేల నాలుగు వందల లాభం. అసలు రాబడి ఏడు వేల పైచిలుకు. నాలుగువందలుపెట్టుబడిలో అంతి సంపాదన వచ్చేమార్గం మరొకటి వుందా!..

వెన్న అమ్మితే మైదా మనల్ని ఎంతో రక్షిస్తుంది. కిలోకు పావు కిలో తేలిగ్గా కలుస్తుంది. కేవలం మైదాపిండి లాభంతో మనం మేడలు కట్టించవచ్చు. ఇంకా చాలావున్నాయి మార్గాలు. పాంపాడి తెచ్చి, పాలుచేసి మన పాలు కొంచెం కలిపితే అంతా లాభమే'' అని పాపపుణ్యాలమాట విచారించకుండా ఎంతోధీమాగా వ్యాపార రహస్యాలు చెప్పివేశాడు.

ఈసలహామాత్రం చాలామందికి నచ్చింది. పాలు పితకడానికి ఇంటిల్లపాదీ అంగీకరించారు. గాని గేదెను కడగడానికి, గడ్డి వెయ్యడానికి—ఎవరూ ఒప్పుకోలేదు. అంతా ఆలోచించి నౌకర్ని పెడదామన్నారు. వాడి జీతంకోసం క్షీరంలో గంగను ఎక్కువగా ప్రవేశపెట్టాలనుకొన్నారు. ఈసమస్యను అంతా తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

ఫీజు లేకుండా - తాజా సలహా

మరో రోజున కొంచెం దేశభక్తి, బజారు వ్యాపారాలమీద ఆసక్తి, పిలువని పేరంటాలమీద అనురక్తి కలిగిన ఒక నడివయస్సు నారీమణి వారింట్లో పట్టమధ్యాహ్నం వేళ ప్రత్యక్షమై—''ఇలాంటిసందర్భాలలో ఎందరెందరో వచ్చి ఏవేవోసలహాలుచెపుతారు.మీరు వినకండి. సొమ్ము పాడు చేసుకోకండి నే చెప్పేమాట కాస్త చెవిని వేసుకోండి... మీకు తాజా సంపాద చెపుతా... నాకేం ఫీజు ఇవ్వక్కర్లా.

''కుమారి సింగర్ మిషన్ను కొనండి — వాయిదాల పద్ధతి మీద..ఒక్కొక్క తోటి కోడలికి ఒక్కొక్కటి ఇవ్వండి. రెండు మాసాలు నే వచ్చి ట్రయినింగ్ ఇస్తా.. మగాళ్ళు, పిల్లలూ అంతా నేర్చుకోవచ్చు. నవ్వుతున్నారా. కావాలంటే రండి చూపిస్తా.. ఆ పక్కవీధిలోనే వున్నారు.

వాళ్ళింట్లో మూడు మిషన్లున్నాయి. మూడు నెలలైందికొని. ప్రస్తుతం రోజుకి ఆరు రూపాయలు సంపాదిస్తున్నారు ఇంకో రెండు నెలలు పోతే పది ఆలాగా సంపాదిస్తారు. హాయిగా ఇంట్లో కూర్చునిఆమాత్రం సంపాదిస్తే చాలదూ?

ఆ ఇంట్లో మగపిల్లలు జేబులు కత్తిరిస్తారు. పెద్దవాళ్ళు మెడలు కత్తిరిస్తారు. ఆడవాళ్ళు చీరలుపోసి అందిస్తే మగవాళ్ళు నిమిషంలో కుట్టిపారేస్తున్నారు. పగలంతా కత్తిరింపులు, రాత్రి ఒక్క గంట మిషన్.. ఇంకా ఫ్యాషన్ కత్తిరింపులో పడితే రోజుకి పాతిక సంపాదన.. నామాట విని సింగర్ మిషన్ను కొనండి.ఏడాదిలో మళ్ళీ మూడెకరాలు కొంటారు .. అని సలహా.

ఇలా బయటివాళ్ళు అనేక రకాలుగా సలహాలు చెపుతుంటే — ఇంట్లోవాళ్ళు కూర్చుని ఎవో ఆలోచనలు చేస్తున్నారు. వాళ్ళకు నిద్ర పట్టడంలేదు, ఆ అనిమిషుల గొడవ మరోసారి.

—రావూరు

పాకిస్తాన్‌కు రష్యా టాంకులు

ఇండియా ఆందోళన: రాజ్యసభలో శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14: సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌కు 40 టాంకులు సప్లై చేసిన విషయం వాస్తవమేనని ధ్రువీకరిస్తూ రష్యా రక్షణమంత్రి శ్రీ గ్రెచికో ఇటీవల భారతదేశానికి వచ్చిన సందర్భంలో ఈవిషయంలో మనం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశామని రక్షణ సామగ్రి ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు. శ్రీ మిశ్రా ఒక సావధాన తీర్మానానికి సమాధానం ఇస్తూ ఈవిషయాన్ని తెలియజేశారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా విషయంలో మన ప్రభుత్వం వైఖరిని సోవియట్ యూనియన్‌కు ఈవరకే తెలియచేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు. పాకిస్తాన్ ఆయుధ సంపత్తిని పెంపొందించుకోవడంలో న్యాయం ఎంతమాత్రం లేదని లోగడ మూడుపర్యాయాలు పాకిస్తాన్ ఇండియాపై దండయాత్ర చేసిందని సోవియట్ యూనియన్‌కు తెలపడం జరిగిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కుకొన్ని పాటిఆయుధాలుమాత్రమే సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సోవియెట్ యూనియన్ భారత ప్రభుత్వానికి హామీ ఇచ్చిందని, ఈ నిర్ణయంవల్ల భారత సోవియెట్ మైత్రికి భంగం కలుగబోదని కూడా సోవియెట్ యూనియన్ హామీ ఇచ్చిందని ఆయన అన్నారు.

కొన్ని టాంకులు ఈ వరకే పాకిస్తాన్‌కు చేరుకొన్నట్లు మంత్రి తెలియచేశారు.

అణ్వాస్త్ర సంధి

వాషింగ్టన్,మార్చి 14: అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధ సంధిని అమెరికా సెనేట్ నిన్న ఇక్కడ ధ్రువీకరించింది.

గ్రహబలం

16-3-69 ఆదివారం

ఫాల్గుణ బహుళ త్రయోదశి. పగలు [illegible] 1 గం. వరకు మంచిది. ఆపైన చతుర్దశిమంచిదికాదు. ధనిష్ఠ పగలు [illegible] 10—20 వరకు ప్రయాణములకు మంచిది. ఆపైన శతభిషం మంచిదికాదు. ఉత్తరదిశ ప్రయాణములకు శుభం, పశ్చిమ దిశ ప్రయాణములకు సూర్యోదయ కాలమునుండి గం. 7 ని 12 కలిసిన కాలం వారశూల. ఆపైన శుభం. వర్జ్యం, దుర్ముహూర్తం గమనించి [illegible]. సిద్ధయోగం మంచిది.

మేషం: వృత్తి వ్యాపారములందు శ్రమాధిక్యత ఉన్నా లాభసూచన. మీ పలుకుబడివల్ల వ్యవహారజయం. మధ్యాహ్నం శుభవిలాస సంబంధమయిన వ్యయం.

వృషభం: పలుకుబడి, ప్రతిష్ఠల వ్యాప్తి. కార్యసాధన దీక్ష, వృత్తి ఉద్యోగాలలో ఆవేశం తగదు. ఆర్థిక లాభం వ్యయం. సాయంత్రం విలాస జీవనం పుణ్యకారాచరణ.

మిథునం: ఉదయం శత్రుజయం. వ్యవహార వ్యాపార లాభం, మధ్యాహ్నం వృత్తిలోను స్త్రీలు, స్నేహితులు మొదలైనవారితోను విభేదాలు ఆటంకాలు.

కర్కాటకం: శరీర శ్రమవల్ల ఆరోగ్య భంగం తిప్పట అకాల భోజన అసౌఖ్యం. మధ్యాహ్నం పెద్దలతో చేసేలు మత శాస్త్ర సాహిత్య విమర్శ. పుష్యమి వారు ఉదయం, ఆశ్లేష వారు మధ్యాహ్నం జాగ్రత్తగా వుండాలి.

సింహం: తీరుబడి ఉండదు. తగిన పని ఉండదు. అయితే మీ చిత్తవృత్తి క్షణక్షణం విపరిణామం పొంది కాలాన్ని వ్యర్థంగా వెళబుచ్చవచ్చు. ఆడంబరపు ఖర్చులు సరిపడని అమితాహార భక్షణం. అనారోగ్యం.

కన్య: సాహసంతో చేసిన ప్రయాణాలు — ప్రయత్నాలు మధ్యాహ్నం లోపున ఫలిస్తాయి.ఆతరువాత దైవ పుణ్యకార్యాలు— సాంస్కృతిక సభా గౌరవంవృత్తి మూలక లాభం. స్త్రీవర్గానుకూలత.

తుల: ఉదయం వాక్చాతుర్యంచే బిరుదు పొందుతారు. ఆలోచనా వేగాలు లోకాలలో పయనిస్తాయి. మధ్యాహ్నం మిమ్మల్ని చూసినవారు క్రియాశూరులని గుర్తిస్తారు.

వృశ్చికం: స్థిరాస్తి మూలక ఆదాయం, ఆకస్మిక అదృష్ట సూచన, మీ ధైర్య సాహసాల ప్రకటనావకాశం. మధ్యాహ్నం వృత్తిలో ఆటంకాలున్నా ఖర్చు అధికమయినా ఆర్థిక లాభం.

ధనుస్సు: [illegible] ఉపయోగపడవు. కొన్ని ప్రయత్నాలు సాగవచ్చు. కాని సాహసం చేయలేరు. తిప్పట వ్యర్థ వ్యయ ప్రయాసలు, మధ్యాహ్నం బంధుమిత్ర గోష్ఠి, విద్యా వైజ్ఞానిక శాస్త్ర చర్చ.

మకరం: మాటలలో పొరబాట్లు దొర్లనిచ్చిన తరువాత పెదవి కొరికి ప్రయోజనం లేదు. ఉదయం ఆర్థిక లాభం. మధ్యాహ్నం సాహసంతో చేసిన ప్రయత్నాలు ఫలం. ఆడంబరపు ఖర్చులు. విందు వినోదాలు.

కుంభం: [illegible] ప్రయుక్తులక. ఎటువంటి వారు ముగ్ధులవుతారు. మీకు ఒరిగే దేమిటి? దైన్యం, విచారం, అనారోగ్యం, మనోవ్యథ, మధ్యాహ్నం మెరుగు.

మీనం: తీవ్ర వేదనతో బుద్ధికి పరితాపం, వ్యయ ప్రయాసలతో ఆటంకాలతో తిప్పట, ప్రయాణ సూచన, మధ్యాహ్నం దైవపుణ్యకార్యాలు, కళాజీవనం, బంధుమిత్రులతో విందు వినోదాలు.

ఉస్మానియాలో విధ్వంసకాండ

జెనెటిక్స్ విభాగంపై విద్యార్థుల దాడి

హైదరాబాద్, మార్చి 14: ప్రత్యేక తెలంగాణా వర్గానికిచెందిన విద్యార్థులుఉస్మానియా యూనివర్సిటీఆవరణలోనిజెనెటిక్స్‌శాస్త్ర విభాగంపై దాడిచేసి ఎంతో విలువగల సామగ్రినిపనిముట్లసముదాయాన్ని విధ్వంసం చేశారు.

ఉస్మానియాఆవరణలో కళాశాలల మూసివేత

హైదరాబాద్, మార్చి 14: ఉస్మానియా విశ్వవిద్యాలయఆవరణలోని కళాశాల లన్నిటినీ నేటి నుంచి మార్చి 19 వరకు మూసివేశారు.

ఆవరణలో నేటి ఉదయం ఇరువర్గాల విద్యార్థుల మధ్య ఘర్షణవల్ల అధికారులు ఈ చర్య తీసుకున్నారు.

అయితే ఇది ఆవరణ వెలుపలగల కళాశాలలకు వర్తించదు.

విద్యార్థివర్గాల మధ్య ఘర్షణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14:ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులలో రెండు వర్గాలకు చెందినవారు నేటి ఉదయం యూనివర్సిటీ ఆవరణలో ఘర్షణకుతలపడ్డారు. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులో పెట్టవలసి వచ్చింది. వీరిలో ఒకరు ప్రత్యేక తెలంగాణా వాదులు, మరొకరు తెలంగాణా రక్షణల మాత్రం కోరుతూ ప్రస్తుతసమైక్య ఆంధ్రప్రదేశ్ కొనసాగవలెననేవారు. విద్యార్థులు రాళ్ళురువ్వగా మూడు శకటాలకు నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా విద్యార్థుల నిరాహార దీక్షలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: హైదరాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాల విద్యార్థులు వంతుల ప్రకారం నిరవధికంగా నిరాహారదీక్ష ప్రారంభించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమానికి సానుభూతి సూచకంగాను, ప్రస్తుతం సమ్మె చేస్తున్న హౌస్ సర్జన్ల పట్ల సానుభూతిగాను ఈ నిరశనదీక్ష ప్రారంభించబడింది.

నేడు నలుగురు విద్యార్థులు వంతుల ప్రకారం నిరశన వ్రతం మొదలుపెట్టారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఉద్యమాన్ని బలపరుస్తూ వంతుల ప్రకారం పది ఇతర కళాశాలలు, హైస్కూళ్ళలో కూడా నిరశన దీక్షలు కొనసాగుతున్నవి. వాటిలో నిజాం కళాశాల, మెథడిస్ట్ హైస్కూలు, ఇస్లామియా బజార్ బాలికల హైస్కూలు ఎన్నదగినవి.

తిరిగిఉద్యోగంలోచేర్చుకున్న ఉపాధ్యాయుల వేతనాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: అక్టోబరు 1 తరువాత తిరిగి ఉద్యోగంలో చేర్చుకోబడిన ఉపాధ్యాయులకు విద్యాసంవత్సరం ఆఖరు వరకూ, వారు సదరీ విరమణ చేసిననాటి వేతనాలూ, అలవెన్సులే పుచ్చుకునే టట్లు అనుమతించాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ప్రభుత్వం ఇట్టి చర్య తీసుకున్నందుకు శాసనమండలి సభ్యులు శ్రీయుతులు డి. ఎస్. సుబ్రహ్మణ్యం, కె. కోటేశ్వరరావు (ఉపాధ్యాయ ప్రతినిధులు) ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణా నినాదాలు

1వ పేజీ తరువాయి

వినిపించాయి. ఈ కేకలు విని బయట ఏంజరుగుతున్నదో అన్న ఆదుర్దా కొద్దీ, శాసనసభ్యులు యావన్మంది గబగబా వెలుపలికి వచ్చారు. శాసనసభ సిబ్బంది కూడా పరుగుపరుగున బయటికి వచ్చారు. అసెంబ్లీ భవనం వెలుపల బందోబస్తు డ్యూటీలో ఉన్న పోలీసులు వెంటనే లోనికి పరుగెత్తుకు వచ్చారు. తర్వాత ఒక పోలీసు వాహనం వచ్చింది. నినాదాలు చేస్తున్న యువకులందర్నీ అందులో ఎక్కించి తీసుకుపోయారు. పోలీసు వార్తలను బట్టి 14 మంది యువకులను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. సెంట్రల్ క్రైమ్‌స్టేషన్‌కు తీసుకు వెళ్ళిన తర్వాత కూడా యువకులు అక్కడ 'జై తెలంగాణా' నినాదాలు సాగిస్తూనే వచ్చారు.

పోలీస్ కమిషనర్‌తో సభాపతి చర్చలు

ఈ సంఘటన జరిగిన వెన్వెంటనే సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, పట్టణ పోలీసు కమిషనర్ శ్రీ బి.ఎస్. కల్యాణరావును తన కార్యాలయానికి పిలిపించి, అసెంబ్లీ ఆవరణంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయడానికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించారు. శాసనసభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి కూడా చర్చలలో పాల్గొన్నారు.

అరెస్టు చేయబడిన యువకులు ఒక్కొక్కరే, లేక జంటలు జంటలుగా అసెంబ్లీ భవనం ఆవరణంలోకి చొప్పుకు వచ్చారని, విజిటర్స్ గ్యాలరికి వెళ్ళే మెట్ల వద్ద మఫ్టీ పోలీసులు వారిని నిలిపివేశారని కమిషనర్ సభాపతికి చెప్పారు.

అసెంబ్లీ ప్రధాన భవనంలోనికి ప్రవేశించే ప్రతి వ్యక్తిని తనిఖీ చేయడంతో పాటు, భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయడానికి పోలీసు కమిషనర్ తర్వాత ఉత్తర్వులు జారీచేశారు.

అధ్యాపకుల నిరాహార దీక్ష

హైదరాబాదు, మార్చి 14: కరవు బత్తెం పెంపుదలకు కళాశాలాధ్యాపకులకు కూడ వర్తింప చేయ వలసినదిగా కోరుతూ కళాశాలాధ్యాపకులు నలుగురు ఒక జట్టుగా శాసనసభా మందిర పరిసరంలోని ఒక రోడ్డు ప్రక్కన నేటి ఉదయం 8—30 గంటలకు నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఈ జట్టువారి నిరాహారదీక్ష అసెంబ్లీ సమావేశ ముగింపు తేదీ 18వ వరకు రోజూ కొనసాగగలదని అనుబంధ కళాశాలాధ్యాపక సంఘంవారు నేడు ప్రకటించారు.

వివేకవర్ధనీ సాయం కళాశాలాధ్యాపకుడు శ్రీ కె. ఆర్. కృష్ణమాచార్యులు, న్యూ సైన్సు కళాశాలాధ్యాపకుడు శ్రీ స్వామిరెడ్డి న్యూసైన్సు సాయంకళాశాలాధ్యాపకుడు శ్రీ సి. నరసింహాచారిగార్లు నేడు నిరాహార దీక్ష ప్రారంభించిన మొదటి జట్టులోనివారు.

6వారాలక్రితం రాష్ట్రంలోని కళాశాలాధ్యాపకులెల్లరు దాదాపు 4500 మంది కరవు బత్తెం పెంపుదలను తమకు కూడా విస్తరింప చేయవలసిందిగాకోరుతూ ముఖ్యమంత్రికి తలా ఒక కార్డు వ్రాశారు. శాసనసభ్యుల దృష్టిని యీసమస్యపైపు మళ్ళించడమే యీ నిరాహార దీక్ష లక్ష్యం.

కళాశాల అధ్యాపకుల జీతాలు పెంచబడినవి కనుక కరవు బత్తెం పెంపు దలను వారికి వర్తింప చేయడానికి వీలులేదని ప్రభుత్వం అభిప్రాయ పడుచున్నదనీ, అయినప్పటికీ, ఈ సమస్య ప్రభుత్వ దృష్టిలో ఉన్నదనీ తెలియ వచ్చింది.

ఖమ్మం, మధిరలలో నీటి కొరత

ఖమ్మం, మార్చి 14: గత ఫిబ్రవరి నెలనుంచే ఖమ్మం జిల్లాలో నీటికొరత ఏర్పడింది. జిల్లా అంతటా రాబీపంట దెబ్బతిని, గ్రామాలలో బియ్యం కొరతకూడా ఏర్పడింది. ఖమ్మం మధిర తాలూకాలలో పరిస్థితి మరీ దుర్భరంగా వుంది. లోతుబావులు కూడా ఎండిపోయినవి. పేరుపొందిన పెద్ద చెరువులలో కూడా నీటిచుక్కలేక పశువులకు కూడా నీరు దుర్లభంగా వుంది. అనావృష్టివలన గత సంవత్సరం దెబ్బతిన్న రైతులు ఈసంవత్సరం కార్మికులను వినియోగించుకోజాలని స్థితిలో పడినారు. (మ. వి.)

బకింగ్‌హాంకాలువ అభివృద్ధికి రు. 200 లక్షలతో పథకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: రు. 200 లక్షల వ్యయంతో బకింగ్‌హామ్ కాలువ అభివృద్ధికి సమగ్రమైన పథకం ఒకటి తయారుచేయబడింది. ఇందుకుగాను తాత్కాలికంగా చతుర్థ ప్రణాళికలో రు. 60 లక్షలు కేటాయించబడినవి కూడా.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జి. వి. నరసింగరావు నేడు శాసనసభలో ఈ విషయం తెలియజేశారు.

36 వ మైలునుంచి, 175 వ మైలు వరకూ కాలువ పరిరక్షణను గురించి శ్రీ ఎన్. వేమయ్య ప్రవేశపెట్టిన ఒక సావధాన తీర్మానానికి మంత్రి సమాధానం ఇచ్చారు ఆంధ్రప్రదేశ్‌లో ఈ కాలువ పొడవు 160 మైళ్ళు అని మంత్రి చెప్పారు.

పడవల రాకపోకలు మామూలుగా సాగుతున్నాయి. ఏమైనా ఇబ్బందులు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు వాటిని తొలగించడానికి చర్య తీసుకోబడుతుంది. పూడుతీసే కార్యక్రమానికి గాను బడ్జెట్‌లోను రు. 5 లక్షలు కేటాయించ బడినవి. ఈ వ్యవహారాన్ని ఉపేక్ష చేసే ప్రశ్న లేదు'' — అని శ్రీ నరసింగరావు వివరించారు.

శ్రీ వై. వెంకటరావు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి సమాధానం ఇస్తూ, కృష్ణా పశ్చిమ డెల్టాలో రెండవ పంటకు అవసరమగు నీరు సర్దుబాట్ల ద్వారా విడుదల చేయబడుతుందని తెలియజేశారు.

కృష్ణా డెల్టాలో రెండవ పంటకుగాను 6.5 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేయాలని విజయవాడ సభలో నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.

దీనికి ముందు సభ్యుడు మాట్లాడుతూ ముఖ్యంగా ఏప్రిల్ 1 నుంచి 15 వరకూ రెండవ పంటకుగాను నీరు అవసరమనిఅన్నారు.

తెలంగాణాసమస్యలపరిష్కారానికి ప్రత్యేకరాష్ట్రం మార్గం కాదు

బడ్జెట్ చర్చ సందర్భంలో కల్వకుర్తి సభ్యుని హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14: **ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంవల్ల తెలంగాణా సమస్యలు పరిష్కారం కాబోవని, ప్రస్తుతపు ఆందోళన, యువకులలో గూడుకట్టుకునిపోయిన నైరాశ్యానికి బాహ్య వ్యక్తీకరణమేనని శ్రీ జయపాల్‌రెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తన తొలి ప్రసంగంలో అన్నారు.**

కల్వకుర్తి నియోజకవర్గంనుండికాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ జైపాల్‌రెడ్డి బడ్జెట్‌పై చివరినాటి చర్చలో పాల్గొంటూ పైవిధంగా అన్నారు.

ప్రస్తుత తెలంగాణా ఉద్యమానికి కేవలం రక్షణల అమలులో లోపం ఒక్కటే కారణం కాదని, ఇంతేకాకుండా ఈ ఆందోళనకు [illegible] కూడా [illegible] కారణంగానే ఈ ఆందోళన ఏర్పడిందని ఆయన అన్నారు.

అవసరమైనది అభివృద్ధికాని, వేర్పాటు కాదనే విషయాన్ని తెలంగాణా విద్యార్థులు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంతే కాకుండా తెలంగాణా మిగులు నిధులపై కుమార్‌లలిత్ అవార్డును ప్రశ్నించి తర్కోపతర్కాలకు దిగవలదని కూడా శ్రీ జైపాల్‌రెడ్డి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ మిగులు నిధులను మాత్రమేకాక తెలంగాణా అభివృద్ధికి మరిన్ని నిధులను వ్యయించేసి, ప్రాంతీయ అసమానతను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి.వి.కె.రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత శోచనీయ స్థితికి రాజకీయవాదుల అదే బాధ్యత అని, దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ప్రాంతానికి ప్రత్యేకంగా పరిగణన ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం సమర్థంగా పనిచేసేటట్లు తెలంగాణా అభివృద్ధికి కృషి చేసేటట్లు తెలంగాణాప్రజకృషి చేయాలని ఆయన అన్నారు. విద్వేషాలవల్ల, అనుమానాలవల్ల శ్రేయస్సు చేకూరదని ఆయన అన్నారు. విద్యార్థులు చదువులపట్ల శ్రద్ధ వహించాలని, రాజకీయవాదుల ప్రభావంలో పడిపోకూడదని ఆయన విజ్ఞప్తిచేశారు. శ్రీ టి. నాగిరెడ్డి రాజీనామాను గురించి ప్రస్తావించి, పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థపై ఆయనకు విశ్వాసం పోయిందని శ్రీ సి.వి.కె. రావు అన్నారు.

శ్రీ జి. వెంకట రెడ్డి: గౌరవ సభ్యుడు శ్రీ నాగిరెడ్డి వైఖరిని సమర్థిస్తున్నారు. కమ్యూనిస్టు సభ్యుని వలెనే శ్రీ సి.వి.కె. రావు గారు కూడా రాజీనామా చేయకూడదా ?

శ్రీ సి.వి.కె. రావు: 'నేను మీకోరికమన్నించదలచలేదు. ఇక్కడే ఉండి మీ పార్టీ పరిపాలన అంతాన్ని చూడదలిచాను.'

విప్లవం ఆయుధాల ద్వారా సాధించ గలమని అనుకోవడం కేవలం వెర్రిఅని ఆయనఅన్నారు.

ప్రజలలో చైతన్యం రావాలని, ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి ఒక పటిష్ఠమైన ఉద్యమం అవసరమని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి పదవికి పోటీచేసి,నూతనాధ్యాయాన్ని సృష్టించవాలని శ్రీ సి.వి.కె. రావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. పిచిరెడ్డి(పిడిఎఫ్) ప్రాంతీయాభిమానాలను రెచ్చ గొడుతున్న వారిపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ముఖ్యమంత్రినిప్రశ్నించారు. వారు కాంగ్రెస్‌వాదులు పలుకుబడి కలవారు కావడమే దీనికి కారణమా అనిప్రశ్నించారు.

సోమశిల ప్రాజెక్టువిషయంలో మద్రాసు ప్రభుత్వం చేసిన సూచనను పెద్దలనిరాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును త్వరలోచేపట్టడానికివీలుగా మద్రాసు ప్రభుత్వంతో సంప్రతించాలన్నారు. ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు మున్నగువారు ఇంకా ఒక ఏడాదికిరిపైతే రవుతారనగానే ఉపకారవేతనం కార్డులను సిద్ధంచేయించి అందజేయాలన్నారు.

వెనుక బడిన కులాల పరిస్థితిని చకరాబరచే వరకు ప్రజారాజ్యంరూపొందబోదని, అనావృష్టి ప్రాంతాలకు త్వరితంగా సహాయం చేస్తూవుండాలనీ శ్రీ ఎం. బి. రాజారావు(కాం) అన్నారు.

శ్రీ కె. సి. రంగయ్య(కాం)చెట్టి ఉద్రేకముతో మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ అభివృద్ధికి అవసరమైన చర్యలన్నిటిని ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

ఆంధ్ర తెలంగాణాల మధ్య రేగుతున్నవివాదంలో రాయలసీమను మరిచిపోతున్నారనీ, ఘట్టిగా ఆందోళన చేసేవారికే ఏదో ఫలితం దక్కేటట్టు కనిపిస్తున్నదనీ తుంగభద్ర హైలెవెల్‌ఛానెల్ రెండవ దశ నిర్మాణానికి తగిన నిధులు కేటాయించ లేకపోవడం విచారకరమనీ అన్నారు. నెల రోజులుగా బియ్యంకోటా విడుదల కాని అనంతపురం జిల్లాకు వెంటనే బియ్యం సరఫరాను అందచేయ్యాలన్నారు.

శ్రీ ఏ. ఈశ్వరరెడ్డి ముఖ్యమంత్రినితాత్కాలిక బడ్జెట్‌ను (వోట్ ఆన్ ఎకౌంట్) ప్రవేశపెట్టినందుకు , శాంతి భద్రతలను కాపాడలేకపోయినందుకు విమర్శిస్తూ ఆయన వైదొలగాలన్నారు. ప్రజలు ధైర్య విశ్వాసాలను కోల్పోతున్నారనీ, మంత్రులు గొర్రెతోళ్ళనుకప్పుకొన్న తోడేళ్ళవలె వ్యవహరిస్తున్నారనీ అన్నారు. తిరుపతిలోని రూయా యా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చెయ్యాలని సూచించారు.

శ్రీ కె. సోమేశ్వరరావు (కాంగ్రెసు) ఆంధ్ర తెలంగాణా ప్రజల మధ్య అపోహలు, విద్వేషం నెలకొనడం పట్ల విచారం వెలిబుచ్చారు.

శ్రీ వీరభద్ర గౌడ్(కాంగ్రెస్)తమ జిల్లాలో విద్యా సౌకర్యాలను హెచ్చించాలన్నారు.

శ్రీ ఎస్. రాములు (డిపిఎఫ్) మాట్లాడుతూ కృష్ణా నాగ్దానాలకు మోసపోయిన తెలంగాణా ప్రజలు యిప్పుడు మేల్కొని న్యాయం జరగాలని కోరుతున్నారనీ, ఆది నుంచీ ప్రభుత్వం భావ సమైక్యతకు తగు చర్యలు తీసుకోలేదనీ, ఆంధ్ర ఉద్యోగుల వైఖరి కూడా అందుకు తోడ్పడ లేదనీ అన్నారు. ఈ విభేదాలను మంత్రులు స్వలాభానికై వినియోగించుకొంటున్నారనీ, మొత్తం మీద మంత్రివర్గంపశ్చాత్తాపపడి రాజీనామాచెయ్యాలనీ ఆయన సూచించారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు(మితవాద కమ్యూనిస్టు) ఈ సమస్యంలో జోక్యం పెట్టక [illegible], తెలంగాణాకు చెందని సభ్యులు హైదరాబాద్‌లో పరిస్థితిని గురించి మాట్లాడుతున్నపుడు నిగ్రహం ప్రదర్శించాలన్నారు. గోరంతలు కొండంతలు చెయ్యడం తీవ్రపరిణామాలకు దారి తీయ వచ్చునని ఆయన అన్నారు.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి(ఇండిపెండెంట్) ప్రభుత్వం ఖర్చులో చాలా దుబారా కలదని విమర్శిస్తున్నదని, కనుకనే అభివృద్ధి పథకాలకు తగినంత ద్రవ్యం లేకున్నదనీ అన్నారు. రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా అనవసర శాఖలను రద్దు చెయ్యాలనీ, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలనీ, తెలంగాణావారి యిబ్బందు ను తొలగించడం పట్ల సముదార వైఖరి ననుసరించాలనీపేర్కొన్నారు.

శ్రీ టి. సత్యనారాయణ(మితవాద కమ్యూనిస్టు) ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగానే తెలంగాణాకు అన్యాయం చేశారనీ, ముఖ్యమంత్రి యింతకు ముందు ముఖ్యమంత్రులుగా వున్న వారు కూడా ఈ కేసులో ''ప్రథమనిందితులు'' అనీ అన్నారు. తెలంగాణా ప్రజలు తమ హక్కుల రక్షణను మాత్రమే కోరారని అన్నారు.

శ్రీ శివరావు పెట్కార్(కాంగ్రెసు)రక్షణలను అమలు పరచడంలో అడ్డు పడిన ఉద్యోగులను విమర్శిస్తూ వేర్పాటు దోరణులకు ప్రభుత్వం అవకాశమీయరాదన్నారు.

శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు(కాం) నాయకులందరూ కలిసి రాష్ట్రంలో ఏర్పడ్డ విషమ స్థితిని తొలగించాలన్నారు.

శ్రీ కె. ఎస్. నారాయణ(కాంగ్రెసు)ప్రభుత్వ [illegible] ఉద్యోగాలు, నిధులు, సమైక్యతల విషయంలో జరిగినఅన్యాయాన్నిపట్టి కాంగ్రెసు సభ్యులు గాని, మంత్రులుగాని ప్రజలవద్దకు వెళ్ళి సమాధాన పరచలేని పరిస్థితి యిప్పుడు ఏర్పడివున్నదన్నారు.రాజకీయ సమస్యలపరిష్కార మార్గాలనవలంబించడం అవసరమైతే, వాటికి న్యాయసూత్రాలద్వారాపరిష్కారమార్గాలకోసం చూస్తున్నారనీ తెలంగాణా వారి వాదాన్ని సానుభూతితో పరిశీలించడమేగాక, విశ్వాసాన్నికలిగించగల వ్యక్తిని ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థానే నియమించాలనీ ఆయనసూచించారు.

శ్రీ బద్రి విశాల్‌పిట్టీ(ఎస్ ఎస్ పి)అసలు ''నేరస్థుడు'' ముఖ్యమంత్రి అయినపుడు ప్రధాన కార్యదర్శిని నిందించడం దేనికనిప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితి ఉద్రిక్తంగాఉందనీ, అది ఇంకా క్లిష్ట రూపం ధరించవచ్చునీ పోలీసు కాల్పుల ద్వారా సమస్య పరిష్కారం కాదనీ అన్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదానికి వ్యతిరేకంగా ప్రచారంచెయ్యడానికి ప్రభుత్వం తన సిబ్బందిని ఉపయోగించరాదన్నారు. ప్రత్యేక తెలంగాణా అవతరిస్తే అది ప్రస్తుత ప్రభుత్వం అసమర్థతను రుజువు చెయ్యగలదని కూడా ఆయన అన్నారు.

శ్రీ మాలే వెంకటనారాయణ(కాంగ్రెస్) అనభిలషణీయనినాదాలవల్లనే పరిస్థితి యింత వరకు వచ్చిందనీ, అసెంబ్లీ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు ప్రజల వద్దకువెళ్ళి కలిసి మెలిసి వుండవలసిన అవశ్యకతను గురించినచ్చ చెప్పడమేకాక ఆంధ్ర తెలంగాణా ప్రజలలోని సందేహసుమానాలను నివృత్తి చెయ్యాలనీ అన్నారు. ఏలూరు జనరల్ ఆసుపత్రి అవసరాలను ప్రభుత్వం స్వీకరించాలన్నారు.

శ్రీ వై. చెంచయ్య(కాంగ్రెస్) రేపల్లె తాలూకాలో రోడ్లు వేయించాలని సూచించారు.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి(పి.డి.పి.) ఆంధ్ర తెలంగాణా వివాదాన్ని కట్టు దిట్టంగా పరిష్కరించాలన్నారు.

శ్రీ కె. రామయ్య(కాంగ్రెసు, బడ్జెట్‌ను హర్షించారు.

శ్రీ పి. శేషావతారం(మితవాదకమ్యూనిస్టు) తెలంగాణా రక్షణలను ప్రభుత్వం అమలు జరపాలన్నారు.

శ్రీ వి. లింగారెడ్డి (కాంగ్రెసు) ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో ప్రభుత్వాన్ని బలపరిచారు.

శ్రీ ఎం. సి. హెచ్. నాగయ్య(డి.పి.)రక్షణలను అమలు జరిపి, అరాచకత్వాన్ని తుద ముట్టించాలన్నారు.

శ్రీ జి.సి.వెంకన్న(కాంగ్రెస్)ముఖ్యమంత్రి పాలనలోనే రాయలసీమలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిని కొనసాగుతున్నాయన్నారు.

శ్రీ బి. వి. రమణయ్య(రిపబ్లికన్) ఆంధ్రప్రదేశ్ చీలిపోరాదన్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి(కాంగ్రెస్)మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుండాలనీ, తెలంగాణా మంత్రులు ప్రజల విశ్వాసాన్ని నిలుపుకొనలేకపోతే రాజీనామా యివ్వాలనీ అన్నారు

శ్రీ కె. గోవిందరావు(మితవాదకమ్యూనిస్ట్) రాష్ట్రం ఆర్థిక విధానాన్ని పూర్తిగా మార్చాలనీ, మద్య నిషేధాన్ని రద్దుచెయ్యాలనీఅన్నారు.

శ్రీ టి. సి. తిమ్మయ్యశెట్టి కాంగ్రెస్ ఆదోని తాలూకాలో ఇరిగేషన్ పనులుఇంకా ఎక్కువగా జరిపించాలన్నారు.

శ్రీ జి. బి. అప్పారావు(డిఎఫ్) ప్రత్యేక తెలంగాణా ఏర్పడరాదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ జి. లచ్చన్న, శ్రీ వి. బి. రాజులతో రాజకీయ పరిష్కారమార్గాన్ని గురించి సంప్రతించవలసినదిగా ముఖ్యమంత్రికి సూచించారు.

శ్రీ కె. నారాయణస్వామి(కాంగ్రెస్)ముఖ్యమంత్రిని ఆయన పరిపాలన దక్షతకు అభినందించారు.

శ్రీ డి. నరసింహం(డి ఎఫ్) రక్షణలను అమలు జరపాలన్నారు.

శ్రీ ఇ. వాడపల్లి(కాంగ్రెస్)మెట్టప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలని కోరారు.

శ్రీ కె. అంజన్‌రెడ్డి(డిపిఫ) కాంగ్రెస్ నాయకులు శాంతి యాత్ర సాగించాలన్నారు.

శ్రీ జి. సత్యనారాయణ(కాంగ్రెస్)తెలంగాణాకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుని కూడా మంత్రివర్గంలో చేర్చుకోవాలన్నారు.

శ్రీ వి. రామారావు(జనసంఘం)విశాఖపట్టణానికి ఎక్కువగా అర్థిక సహాయంజరగాలన్నారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (పి. డి. పి) ఆంధ్రలో మద్య నిషేధంహాస్యాస్పదంగా పరిణమించిందన్నారు.

శ్రీ కె. వెంకటేశ్వర్లు(కాంగ్రెస్)శ్రీ జి. సూర్యనారాయణ(కాంగ్రెస్) శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వాన్ని సమర్థించారు.

శ్రీ బుచ్చిరాయుడు (ఇండిపెండెంట్) ఆంధ్రలో మద్య నిషేధంరద్దుచెయ్యాలన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(ఇండిపెండెంట్) రాష్ట్రం తల పెట్టిన మూడు పథకాల నిర్వహణ ఫలితం చాలా తక్కువగావుందన్నారు. రాష్ట్ర వ్యవహారాలను ప్రభుత్వం సరిగా నిర్వహించలేదన్నారు.

సమావేశం శనివారం ఉదయం 8—30 గంటలకు వాయిదా వేయబడింది.

నెల్లూరుజిల్లా మెట్ట ప్రాంతాలలో దుర్భరమైన మంచినీటి కొరత

ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా వివిధ పథకాలు ఇంతవరకు అమలు జరగని స్థితి

నెల్లూరు, మార్చి 14: గత మూడు సంవత్సరాలనుంచి వరుసగా అనావృష్టి వలన నెల్లూరు జిల్లాలోని దాదాపు అన్ని మెట్ట ప్రాంతాలలోను నీటి సమస్యను ఎదుర్కోవటంతో పాటు పంటలు దెబ్బతిన్నందువలన ఆర్థికలితో గ్రామాలలో ప్రజలు గడుపవలసిన ఆందోళన పరిస్థితి ఏర్పడింది. పశుగణంకూడా పశుగ్రాసానికి నీటికి మొహం వాచిన దుర్భర స్థితి ఏర్పడింది.

కందుకూరు, కనిగిరి కావలి పట్టణ ప్రాంతాలలో మంచినీటి బావులు ఎండిపోవడం వలన ఈ ప్రాంతాలలో పరిస్థితి మరీ విషమంగావుంది. ఈ ప్రాంతాలకు దూర ప్రాంతాలనుంచి ఎలాంటి నీరులభిస్తే అలాంటి నీటిని సరఫరా చేస్తున్నారు.

కందుకూరులో ఒక బకెట్ నీరు 10పైసలనుంచి 15 పైసలవరకు విక్రయిస్తున్నారు. కాగా సామాన్య మానవునికి త్రాగేనీరు కూడా దుర్లభంగావుంది.

మూడు తాలూకాల్లో దారుణ పరిస్థితి

దర్శి, కనిగిరి, పొదిలి తాలూకాలలో నీటి సమస్యమరింత హృదయ విదారకంగావుంది.

ఈ ప్రాంతాలలో బావులలోతు చేయించడానికి, ఇతర మార్గాలద్వారా నీటి సరఫరాకు తగు చర్యలు గైకొనడం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్‌తెలియజేశారు.

జిల్లాలో ప్రస్తుతం నాలుగు రిగ్‌లు పని చేస్తున్నట్లు కూడా ఆయన తెలియ జేశారు.

కందుకూరు తాలూకాలో రిగ్‌లద్వారా430 అడుగులలోతు త్రవ్వబడినప్పటికీ కడివెడునీరు కూడా లభించలేదని ఆయన అన్నారు. కాగా 30 అడుగుల వ్యాసంతో కందుకూరు ప్రాంతంలకిని వివిధగ్రామాల చెరువు తట్టులలో మూడు నూతులు నిర్మించబడు తున్న వన్నారు.

మరో 12 గ్రామాలలో కూడా బావులు లోతు చేయ బడు తున్నవన్నారు.

దర్శితాలూకాలో పర్యటించిన శాసన సభ్యుడు శ్రీ ఆర్ మహానంద ఆ ప్రాంతంలో పరిస్థితి మిక్కిలి ఆందోళన కరంగా వున్నదన్నారు. మూసి, చిలకలూరు, గుండ్లకమ్మ నదులు, దోర్నపువాగుల వెంటనున్న గ్రామాలలోకూడా ఇదివరలో ఎల్లప్పుడు నీరు వుండేబావులుకూడా ఎండి పోయాయని ఆయన అన్నారు.

తక్కువడబ్బు మంజూరు

గుంటూరుజిల్లాలోని ఒక్క వినుకొండ తాలూకాకే మంచినీటి సమస్య నెదుర్కొనేందుకు రు. 70,000 లు మంజూరు చేయగా నెల్లూరుజిల్లా మొత్తానికి రు. 20,000లు మంజూరుచేసి ప్రభుత్వం విచక్షణను పాటిస్తున్నదని ఆయన అన్నారు. ఈ ప్రాంతాలలో దర్యాప్తు జరిపి వెంటనే నీటిసమస్య పరిష్కరించాలన్నారు.

కనిగిరి, కందుకూరు వంటి ప్రాంతాలకు రూపొందించబడిన మంచినీటి సరఫరా పథకాలు ఒక్క టికూడా అమలు జరుపలేదు.

ఒక్కొక్క పథకానికి రు. 10 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

మూడు సంవత్సరాల క్రితం అప్పటి మంత్రులు డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీ నరసయ్య, స్వర్గీయ సుబ్బారెడ్డి ప్రారంభించి శంకుస్థాపన జరిపిన కనిగిరి పథకం 1969 ఏప్రిల్ 1 నాటికి పూర్తి కాగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గత సెప్టెంబరులో ప్రజలకు హామీ ఇచ్చి నప్పటికీ ఇంతవరకు అక్కడ పనియే ప్రారంభంకాలేదు.

కందుకూరు మంచినీటి సరఫరా పథకం ఇంకా రాష్ట్ర సెక్రటేరియట్ బీరువాలోనే భద్రంగా వుంది.

రు. 12లక్షల కావలి పథకం కూడా సాంకేతిక ఆక్షేపణల మూలంగా బుట్ట దాఖలు చేయబడింది. కావలి మునిసిపాలిటీరూపొంది ఒక సంవత్సరం మాత్రమే అయినందున దానివద్ద ఈ పథకం అమలు జరుపడానికి నిధులు లేవు ప్రభుత్వం, మునిసిపాలిటీ ధనంలో వ్యయ పరచ జాలదనే సాంకేతిక ఆక్షేపణతో ఈ పథకం బుట్ట దాఖలు చేసింది.(మ.వి.)

నాల్గవ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టు

హైదరాబాద్, మార్చి 14: సోమశిల ప్రాజెక్టును నాల్గవ ప్రణాళికాకాలంలోచేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని, అభివృద్ధి లెవీలో మొదటి వాయిదా వసూళ్ళు అందగానే పని ప్రారంభించడం సాధ్యపడుతుందని నేడు అసెంబ్లీలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ శీలంసిద్ధారెడ్డి తెలియ జేశారు.

రెండవ పంటకు కనిగిరి రిజర్వాయరులోని నీరు విడుదలపై శ్రీ ఎ. మాధవరావుప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి జవాబు ఇస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

ప్రతి రిజర్వాయరు క్రింద, లేదాప్రాజెక్టు క్రింద ఆయకట్టులోఅభివృద్ధి ఉన్నదనిమంత్రి చెప్పారు. కొన్ని భూములను శాశ్వతమండలంలో చేర్చారని, ఇతర భూములకు రెండవపంటకు నీరు లభ్యమైనదని మంత్రి చెప్పారు.

''ఈ ఏడాది పొరపాటు జరిగింది. వాటికి సంబంధించిన నిబంధనలు తిరిగి ప్రచురిస్తున్నారు. రెండవ పంటకు నీటి సప్లయి విషయమై శాశ్వత మండలంలోని భూములకు ఈ నిబంధనలు వర్తించవని ఆయన అన్నారు. ఇతర పంటలకు నష్టం కలుగ కుండా ''పిల్లిపెసర'' కు నీరు సప్లయి చేయడం ఇప్పుడు సాధ్యమేనని మంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ మాధవరావు ఇతర భూములకు నీరు సప్లయి లేకుండా రెండవ పంటకు ప్రతి ఏడాది రిజర్వాయరు క్రింద గల భూములకు నీరు సప్లయి అవుతున్నదని ఫిర్యాదు చేశారు. దఫాలవారీగా నీరు లభ్యమయ్యే ప్రాంతాలకు నీరు సప్లయి నిలిపివేయడమనే ప్రశ్నే లేదని శ్రీ బి. పాపిరెడ్డి అన్నారు. ఈ ఏడు 10 వేల ఎకరాలకు నీరు సప్లయి అయిందని ఆయన అన్నారు. రిజర్వాయరు క్రింద గల ఇతర భూములను శాశ్వత మండలంలో చేరుస్తారా అని శ్రీ ఎస్. వేమయ్య అడిగారు.

సర్వీసులలో తెలంగాణా అభ్యర్థులకు అన్యాయం

ఉన్నతాధికారసంఘం నియామకానికై ప్రాంతీయ కమిటీ అభ్యర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: సర్వీసుల విషయానికి సంబంధించిన విషయాలనుకొత్తగా పరిశీలించే నిమిత్తం నిష్పాక్షికమైనటువంటి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలనితెలంగాణా ప్రాంతీయ కమిటీ కోరింది.

ప్రాంతీయ కమిటీ నివేదికను నేడు అసెంబ్లీకి అంద జేశారు.

మొదట ఇచ్చిన వాగ్దానాలు, హామీలు, తీవ్రంగా ఉల్లంఘించబడిన కారణంగానేతెలంగాణా సర్వీసు సిబ్బందిలో ఎక్కడ లేనిఅసంతృప్తి ఏర్పడినదని, దీనివల్లనే భావసమైక్యతకూ ఉద్యోగులు ఐక్యతకూ భంగం కలిగినదని కమిటీ తన నివేదికలో నిశితంగా విమర్శించింది. తెలంగాణా ఉద్యోగుల ప్రమోషన్ను మున్నగువాటి విషయంలో చాలా అన్యాయం జరిగినదని నివేదిక పేర్కొన్నది. ప్రాంతీయ పదవులలో తక్షణమే నాన్—ముల్కీలందరినీ తొలగించివారి స్థానే ముల్కీలను నియమించవలసినదని, పబ్లిక్ సర్వీసులో తగు భాగస్వామ్యం లేని తెలంగాణా అభ్యర్థులకు ఖాళీ స్థానాలలో నియమించవలసినదని కమిటీ సూచించింది. ముల్కీ నిబంధనలను చట్టబద్ధమైన సంస్థలకు కూడా వర్తింప జేయాలని కోరింది.సెక్రటేరియెట్, సర్వీసులలోనూ, డైరెక్టరేట్‌లలోనూ కూడా తెలంగాణా ప్రాంతానికి ఉండవలసినంత ప్రాతినిధ్యం లేదని విమర్శించింది.

శ్రీ మురార్జీ సూచన

(1వ పేజీ తరువాయి)

వ్యతిరేకం కాదని, తానీవిషయంలో ఇప్పటి, లోగడ అటార్నీ జనరల్‌ను సంప్రదించానని, రాజ్యాంగంలో 248 నిబంధనక్రింద కేంద్రం అట్టి పన్ను విధించవచ్చుననే వారు అన్నారని, ఇది రాష్ట్రాల జాబితాలో లేదని, ఈవిషయంలో పూర్తిగా చట్టబద్ధమైనదనడంలో తనకు సందేహం లేదని ఉపప్రధాని అన్నారు.

అసలైన రైతులకు ఎట్టి ఇబ్బంది కలుగకుండా వుంటేందుకు ఒక పథకాన్ని రూపొందించడానికి తాను యత్నిస్తున్నానని, ఆకొత్త పన్నులు 1970—71 నుంచి మాత్రమే అమలులోకి రాగలవని, ఇప్పటి కిపుడే చర్యలు గైకొనడం తన కిష్టంలేదు గనుక, ఆపన్ను ఈసంవత్సరం వుండదని, ఏరైతును బాధ పెట్టడం తనకు ఇష్టం లేదని, అందువల్ల ఇందులో ఏమైనా తొలగించడానికి వీలైని ఇబ్బంది లుంటే అసలీ విషయా న్నంతటినీ తాను పూర్తిగా పునరాలోచించ వలసి వుంటుందని శ్రీ దేశాయ్ వక్కాణించారు.

తన బడ్జెట్ ఎదుగూ, బొదుగూ లేనిది కాదని, అందులో అభివృద్ధి వుందని, ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఈ బడ్జెట్ ఉద్దేశింపబడిందని, మనం క్లిష్ట పరిస్థితులను దాటి, చక్కని మార్గం వైపు పురోగమించబోతున్నామని ఆయన పేర్కొన్నారు.

రక్షణ వ్యయంలో కోతకు విముఖత

సివిల్, రక్షణ వ్యయాలను తగ్గించే అవకాశాలను శ్రీ దేశాయ్ త్రోసిపుచ్చారు. రక్షణ వ్యయాన్ని రు. 100 కోట్లకు తగ్గించాలన్న వాదం వాస్తవికంగా లేదని, గత పంచవర్షాల్లో ఆధునిక పరికరాలు తెప్పించామని, దేశాన్ని సక్రమంగా రక్షించడానికి రక్షణ శాఖ అవసరాలను తీర్చుతుండాలని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు.

లోటు ఆర్థిక పరిస్థితి గురించి ఉప ప్రధాని ప్రస్తావించి, కొన్ని పరిస్థితుల ప్రోద్బలంవల్ల, అవసరాలను పెరిగినందుకు లోటు బడ్జెట్‌కు రు. 250 కోట్లు ప్రత్యేకించ వలసి వచ్చిందని ఈవిషయంలో ఎవరూ మాత్ర రీత్యా ఏడుచుకొన జాలరని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్రాల ఆర్థికసంబంధాలను గురించి శ్రీ దేశాయ్ ప్రస్తావించి, రాష్ట్రాలకు ఇప్పటికే కేటాయించినవాటి కంటే మళ్ళీ కొత్త కేటాయింపులకు కేంద్రం వద్ద వనరులు లేవని శ్రీ దేశాయ్ స్పష్టీకరించారు.

అన్ని అధికారాలను రాష్ట్రాలకే ఇచ్చి, కేంద్రం నామమాత్రంగా వుండాలన్న వాదనను తాను అంగీకరించజాలనని ఉపప్రధాని అభిభాషించారు.

కేంద్రం పటిష్ఠంగా వుండి, అవసరాలకు తగినన్ని పెద్ద నిధులు లేకుంటే, అదిరాష్ట్రాలకు ఎక్కువ ధనాన్ని కేటాయించజాలదని శ్రీ దేశాయ్ అభిభాషించారు.

ప్రకటన

★  ★

శ్రీ సింహాచలం క్షేత్రంలో ఈ దిగువ తెలియజేయబడిన తేదీలలో కల్యాణం,, చందనయాత్ర, వైశాఖపౌర్ణమి, వుత్సవములు జరుగును.

సదరు ఉత్సవములలో ప్రత్యేక ప్రయాణ సౌకర్యములు, బసలు మొదలగు సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

1. కల్యాణోత్సవములు : తే 29—3—69 దీ లగాయితు 3—4—69 ఆఖరు.

కల్యాణము, రథోత్సవము, తే 29-3-69 దీ రాత్రి

2. చందన యాత్ర : (నిజరూప దర్శనము) 19—4—69

3. వైశాఖ పౌర్ణమి : 2—5—69.

కల్యాణోత్సవములలో ప్రతి నిత్యము, పురాణ కాలక్షేపములు, గీతోపన్యాసములు, నాదస్వర గానము, హరికథా కాలక్షేపములు జరుగును. తే. 31—3—69దిని పండిత సదస్సు, కవితాగోష్ఠి, సత్కారములు జరుగును. కల్యాణ సమయమందు శ్రీ స్వామివార్కి కట్నములు సమర్పించవచ్చు. భక్తులెల్లరు పైమూడు ఉత్సవములకు విచ్చేసి శ్రీ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి యాశీర్వాదమునకు పాత్రులుగుదురుగాకయని కోరుచున్నాము.

ప్రత్యేకము దిగువ నుంచి కొండకు దేవస్థానము వారిచేబస్సు నడుపబడుచున్నది.

విశాఖ జిల్లా, వాల్తేరు రైల్వేస్టేషనులో దిగినయెడల విశాఖపట్నం నుంచి తొమ్మిది మైళ్ళ దూరమునగల సింహాచల గ్రామములోనికి సిటీబస్సులు యున్నవి.

సింహాచలం రైల్వేస్టేషను నుంచి సింహాచల గ్రామమునకు జట్కాలు, రెండెడ్ల బండ్లు, విశాఖపట్నం నుంచి వచ్చు సిటీబస్సుల ద్వారా రావచ్చును.

ఇట్లు,
సి. కోటయ్య చౌదరి,
కార్య నిర్వహణాధికారి
సింహాచలం దేవస్థానం, సింహాచలం.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఆంధ్రప్రదేశ్‌లో ఆకర్షణీయమైన మంచి కమీషనుపై ప్రఖ్యాతి చెందిన ఇండియన్ డ్రగ్ హౌస్ మైసూరు 4 వారి ఆయుర్వేద ఔషధములు ప్రచారము, అమ్మకము చేయుటకు డిస్ట్రిబ్యూటరు కావలెను. వివరములకు ఈ క్రిందివారితో సంప్రతించవలెను.

డాక్టర్. రాజాబహార్
ప్రొప్రయిటర్: ఇండియన్ డ్రగ్ హౌస్ 788/52 శ్రీనివాసఅగ్రహారం, మైసూరు 4

వేలం నోటీసు

ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ
గుంటూరు తాలూకా

ప్రత్తిపాడు గ్రామ పంచాయతి శివారు నిమ్మగడ్డవారిపాలెం గ్రామంలోని డి. నెం. 348లో గల చెరువులోని తుమ్మచెట్లు ది 22—3—1969 తేదీన ఉదయం 10 గం.లకు బహిరంగ వేలము వేయబడును. వివరములకు పంచాయితీ కార్యాలయం పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

బొలె పరమేశ్వరుడు.
సర్పంచ్ మరియు ఇ. ఓ. యిన్‌ఛార్జి.

నోటిఫికేషను

పురపాలక సంఘము, నిడదవోలు

పురపాలక సంఘమునకు డూప్లికేటరు సప్లై చేయుటకు ది 24—3—1969వ తేదీ సాయం కాలము 4గం.లకు సీలు వేయబడిన కొటేషన్లు కార్యదర్శిగారిచే తీసుకొనబడును. డూప్లికేటరుకు సంబంధించిన పూర్తి సమాచారముతో కొటేషన్లు దాఖలు చేసుకోవలెను.

యస్. యస్. రామక్రిష్ణారావు,
కార్యదర్శి.

పుస్తకములు

"ఆధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకమే అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15.50 తపాలా ఖర్చు 2—00.

Cottage Industry (NA-92) P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

ప్రకటన

శ్రీ దత్తాత్రేయ ఎస్. భగోజీఅనువ్యక్తి సేల్సు రిప్రెజెంటేటివ్‌గా మా సంస్థ అనగా సుందరమ్ ఇండస్ట్రీస్ (పి). లిమిటెడ్ సికింద్రాబాదులో పనిచేయుచు 1—3—69 నుండిఉద్యోగమునకు రాజీనామా ఇవ్వడమైనది. కాబట్టి అతను కంపెనీ తరపున చేయు పనులకు కంపెనీవారు బాధ్యులు కారని తెలియపరచడమైనది.

సుందరమ్ ఇండస్ట్రీస్ (పి) లిమిటెడ్,
సికింద్రాబాదు.

నోటీసు

అనకాపల్లి మున్సిపల్ ఆఫీసు

ప్రజలకు యిందుమూలముగా తెలియపరచున దేమనగా 1965 వ సం. ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము సెక్షను 85 4) క్రింద అనకాపల్లి మున్సిపల్ ఏరియాలోనున్న వ్యవసాయ భూములపై గవర్నమెంటుకు చెల్లించు భూమిశిస్తుపై అర్ధ సంవత్సరమునకు రు. 7½ శాతం చొ. వ్యవసాయ భూమిపన్ను తే 1—4—69 ది నుండి విధించుటకు అనకాపల్లి పురపాలక సంఘంవారు తమ తే 18—9—68నెం. 343 తీర్మానములో నిర్ణయించినది. ప్రభుత్వమువారు జి. ఒ. ఎమ్. నెం. 151 ఎం. ఎ. తే 21—2—69 లో ఆమోదించినందున పై విధింపుకు ఏమైనా ఆక్షేపణలు గాని, సలహాలుగాని వ్రాతలో ప్రచురణచేసిన తేదీనుండి నెలదినముల లోపున తీసికొనబడి పరిశీలింపబడును. అటుపైని చేరిన సలహాలు గాని, ఆక్షేపణలుగాని నిరాకరించబడును.

(సం.) వెంకటేశ్వరరావు.
సెక్రెటరీ యిన్‌ఛార్జి,
అనకాపల్లి మున్సిపాలిటీ.

ప్రకటన

భీమవరం డి॥ మున్సఫువారి కోర్టులో

ఒ. యస్. 96/67 ఐ.ఏ. 442/68

వాదులు: తంగుటూరి లక్ష్మీ నరసింహంపైన్ రా ప్రతివాదులు :

1. పేకేటి కూటరెడ్డి,
2. యీ రామకృష్ణారెడ్డి,
3. యీ వెంకట సత్యనారాయణ,
2—3 ప్ర. ద్ను మై. గార్డియన్‌తండ్రి
1 ప్రతివాది. సా. చెరుకువాడ.

ప్రతివాదులపైన వాదులు ఈ నెంబరున పొందిన డిక్రీని ఐట్టి పై కోర్టులో జరుపుచున్న వారంటు విచారణను గురించి ప్రతివాదులకు వేలం నోటీసు నిమిత్తము ది31.3.69 తేదీకి వాయిదా వేయబడినందున సదరు తేదీన పగలు 10—30 గంటలకు ప్రతివాదులు హాజరుకాని యెడల పరోక్షముందు వుత్తర్వులు జారీకాబడును.

(సం.) యస్. వి. పద్మశేషశాయి,
డిక్రీ హోల్డరుల అడ్వకేటు, భీమవరం.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for: Executive Officers; Subordinate Officers Parts: I; II; P.W.D; Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years questions/answers and summaries also available for above tests. Prospectus free.
Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు: విద్యార్థులు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised),
Suryaraopet, Vijayawada-2.

టెండరు

విజయవాడ మునిసిపాలిటీ

ప్యూ జర్లకు, నిక్కర్లకు చేనేత ఖాకీ డ్రిల్ గుడ్డ, బుష్‌కోట్లకు, షర్టులకు చేనేత ఖాకీ మాటి గుడ్డ సైవాటికి కుట్టు చార్జీలతో కూడ సప్లయి చేయుడానికి సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో సెక్రటరి అండ్ స్పెషల్ ఆఫీసరుకు 18—3—69 సా. 3—00గం. వరకు చేరులాగున కోరడమైనది. చేరిన టెండర్లు ఆదేరోజు స్పెషల్ ఆఫీసరుచే సా. 3—30 గం.లకు తెరవడబడును. టెండరు షెడ్యూలు రు 5— మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి 17—3—69 సా. 3—00 గం.వరకు పొందవచ్చును.

(సం) ప్రేమ్‌చంద్
సెక్రటరి అండ్ స్పెషల్ఆఫీసర్

టెండరు నోటీసు

గొల్లప్రోలు పంచాయితీ

పిఠాపురం తాలూకా గొల్లప్రోలు పంచాయతీకి యీ దిగువ మదహరించిన వాటికి ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని ది 17—3—69 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3—00 గంటల వరకు టెండర్లు అందుకొనబడును. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పని చేయు కాలమందు పొందవచ్చును.

1. 1969—70 సం. ము పంచాయతీకి కావలసిన తెల్ల కిర్సనాయిలు మరియు అగ్గిపెట్టెలు.
ధరావత్తు రు. 25—00
2. 1969—70 సం ముసకు రెండు పబ్లిక్ హెల్తు ఎద్దులు సప్లయి చేయుట
ధరావత్తు రు 50—00

(సం) బి శ్రీరామమూర్తి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

రీ టెండరు నోటీసు

పులుగుర్త గ్రామ పంచాయితీ
తూర్పు గోదావరి జిల్లా

ది. 10—3—69వ తేదీని రామచంద్రపురం తాలూకా పులుగుర్త గ్రామ పంచాయితీ తాలూకు ఈ దిగువ మదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలువగా టెండర్లు ఏమియు రానందున సదరు పనులు చేయుటకు ది. 25—3—69 తేదీ మంగళవారం మధ్యాహ్నం గం. 3—00లవరకు పులుగుర్త గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే గాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని సీలువేసిన టెండర్లు స్వీకరించబడి ఆదే రోజున హాజరైన టెండరుదార్ల సమక్షమున గం. 4.00 టలకు తెరువబడును.

టెండరు డిపాజిట్ పంచాయతీ కార్యాలయములో చెల్లించి రసీదు పొంది టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. డిపాజిట్ చెల్లించని సకాలములో చేరని టెండర్లు నిరాకరించబడును.

1) కచేరి చావిడి వద్దగల పిల్లరుపాయింటు నకు ప్లాటుఫారం కట్టి జాస్తి నాగరాజు గారి యింటివరకు డ్రయిను కట్టుట.
ధరావత్తుసొమ్ము రు 110—00
2) రెడ్ల రామాలయం వద్దగల పిల్లరు పాయింటుకు ప్లాటుఫారంకట్టి గొల్లల చెర్వువరకు డ్రైన్ కట్టుట.
ధరావత్తుసొమ్ము రు 110—00
3) శివాలయము వద్దగల పిల్లరుపాయింటుకు ప్లాటుఫారం కట్టి పుంతవరకు డ్రైన్ కట్టుట.
ధరావత్తుసొమ్ము రు 55—00
4) గొడ్తి నారాయణమూర్తి గారి యింటి నుండి పోతుల రామచంద్రరావు గారి యింటివరకు డ్రైన్ కట్టుట
ధరావత్తుసొమ్ము రు 70—00
5) పులుగుర్త లక్ష్మణరావుగారి యింటి నుండి జాస్తి వెంకన్నగారి పశువుల శాల వరకు డ్రైన్ కట్టుట
ధరావత్తుసొమ్ము రు 180—00
6) వెత్సామాణిక్యం యింటినుండి జాస్తి వెంకన్నగారి పశువుల శాలవరకు పాత డ్రైన్ మరమ్మతు
ధరావత్తుసొమ్ము రు 40—00
7) పల్ల పాలెం రోడ్డు తిరిగి గ్రావెలు వేయుట
ధరావత్తుసొమ్ము రు 170—00
8) హరిజనపేట ఆది ఆంధ్రపేట లోని రోడ్లు గ్రావెలు బైండెజి చేయుట
ధరావత్తుసొమ్ము రు 5—00
9) శెట్టి బల్జిపేటలోని నాల్గు రోడ్లు తిరిగి గ్రావెలు చేయుట
ధరావత్తుసొమ్ము రు 30—00
10) శ్రీనగరం పేఠ తిరిగి గ్రావెలు వేయుట
ధరావత్తుసొమ్ము రు 15—00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నదీజలాలపై మురార్జీ మధ్యవర్తిత్వం

మైసూర్ ముఖ్యమంత్రికి కేంద్రం లేఖ

బెంగుళూరు, మార్చి 14:

కృష్ణా, గోదావరీ నదీజలాల వివాదంపై మధ్యవర్తిత్వం నెరపడానికి ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి సుముఖంగాఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్‌కు వ్రాసినలేఖలో సూచించబడినట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

జాతీయాభివృద్ధి మండలి సమావేశ సందర్భంగా ఢిల్లీకి రానున్న ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో శ్రీ దేశాయ్ ఈ విషయాన్ని చర్చించ మన్నారని కూడా ఈ లేఖ తెలియజేయుచున్నది.

అయితే, శ్రీ మురార్జీ దేశాయ్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన పై యిచట అధికారికమైన వ్యాఖ్య ఏదీ వెలువడలేదు.

కృష్ణా, గోదావరీ నదీ జలాల వివాదాన్ని పరిష్కరించడానికి కట్టకడపటి ప్రయత్నం జరుగుతున్నదనీ, యీ ప్రయత్నం ఫలించక పోతే యీ వివాదం రెండు వేర్వేరు ట్రిబ్యూనలు లకు, కృష్ణకు ఒకటి, గోదావరి ఒకటి నివేదించ బడగలదనీ, కేంద్ర నీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు యిటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనవల్ల తెలియవచ్చింది.

కృష్ణా, గోదావరీ నదీ జలాల వివాదం అన్యోన్యాపేక్ష కనుక దీనిని ఒక ట్రిబ్యునలుకు నివేదించాలని మైసూరు ప్రభుత్వం మొదటి నుంచి కేంద్రాన్ని ఒత్తిడి చేయుచున్నది.

వాగ్దానాల రైలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 14: నిన్న రాజ్య సభలో డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ రైల్వే బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ఒక వాగ్దానాల జాబితాను ఏకరువుపెట్టారు. ఆయన వాగ్దానాలు ఇవి:

"టికెట్లు కొన్న ప్రయాణీకులందరికీ తప్పకుండా రైళ్లలో సీట్లు దొరికేట్లు కృషి చేస్తాను.

దేశంలో ఎక్కువ రైలుమార్గాలు వేస్తాము. కన్యాకుమారి అగ్రానికి శ్రీనగర్‌కు మధ్య ఒక పెద్ద రైలుమార్గం నిర్మించడం మా చరమ లక్ష్యం.

ఎక్కువ రైళ్ళు కూడా వేస్తాము. ఇప్పుడున్న రైళ్ళకు ఎక్కువ బోగీలు తగిలిస్తాము.

అన్ని జిల్లా కేంద్రాలకు రైలు మార్గాలు ఉండేట్లు చూస్తాము.

ముఖ్యంగా తూర్పు ప్రాంతంలో ఎక్కువ రైలుమార్గాలు ఉండాలని నా అభిలాష. ఎందుకంటే ఈ ప్రాంతం యుద్ధతంత్ర రీత్యా చాలా ప్రాధాన్యం గలది.

అగర్తలా, ఇంఫాల్‌లకు మధ్య రైలు మార్గాలు వేస్తాము.

ఒరిస్సా, కేరళ రాష్ట్రాలలో కూడా కొత్త రైలు మార్గాలు వేస్తాము.

ఏ ప్రాంతాన్ని కూడా విడిచిపెట్టేది లేదు.

చతుర్థ ప్రణాళిలో రైల్వేల అభివృద్ధికి రు. 1600కోట్లు ఖర్చుచేస్తాము.

దక్కన్ క్వీన్‌కు రేడియో టెలిఫోన్ ఏర్పాటు చేస్తాము.

డైనింగ్ కార్లలో వడ్డనలు చేసే వారి యూనిఫారమ్‌ల రం: మార్చే విషయాన్ని ఆలోచిస్తాము (ముదురు నీలం అని కొందరు సభ్యులు, బూదిరంగు అని మరికొందరు సభ్యులు సూచించారు)

రైల్వే సిబ్బందికి ఎక్కువగా గృహ వసతి, విశ్రాంతి గదుల సౌకర్యం కలిగిస్తాము.

గుజరాత్‌లో 'చిన్నకారు' ఫ్యాక్టరీ

అహమదాబాదు, మార్చి 14: ఒక గుజరాత్ సాంకేతిక నిపుణుడు 1967నుండి ఒక చిన్న కారు నమూనాను రూపొందిస్తున్నారు. ఈ ఏడాది చివరకు ఈనమూనా పూర్తి కాగలదని, పరిశ్రమలమంత్రి జస్వంత్ మెహతా నిన్న గుజరాత్‌అసెంబ్లీలో తెలియ చేసారు. ఈ నమూనా సంతృప్తికరంగా తోచిన పక్షంలో దీనిని ఉపపరిశ్రమగా చేపట్టవచ్చునని గుజరాత్ మంత్రి అన్నారు. బహుశ: జామ్‌నగర్‌లో ఈ చిన్నకార్ల ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

హౌస్ సర్జన్ల సమ్మెపట్ల సానుభూతి

వరంగల్, మార్చి 14: కాకతీయ మెడికల్ కాలేజి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ కార్యవర్గం డాక్టర్ ఎస్. నరసింహారావు అధ్యక్షతను సమావేశమై సమ్మె చేస్తున్న హౌస్ సర్జన్‌లన్యాయమైన కోరికల వెంటనే ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినారు.

హైదరాబాద్‌లో గత మంగళవారంనాడు శాంతియుతంగా సమ్మె చేస్తున్నహౌస్‌సర్జన్లపై పోలీసులు లాఠీ చార్జి జరపడం పట్ల నిరసనను తీర్మానించారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చదవండి

సంగ్రహప్రకటనలు

వైద్యము

తెల్ల మచ్చలు

మా అనుభవసిద్ధమైన ఆయుర్వేదౌషధం 'డాగాక్రతు' తేలికగా తెల్లమచ్చలను పోగొట్టును. దాని శక్తిని ఒక వారంలోపుననే చూపును. చర్మం స్వాభావికరూపం పొందును. రోగులస్థితి పూర్తిగా తెల్పండి. ప్రచారము కొరకు సైపూతి మందు: సీసా ఒకటి ఉచితంగా 1000 మందికి పంపెదము.

Manager, RAM PHARMACY — 6, P.O. Katri Sarai (Gaya).

టెండరు నోటీసు

గుమ్మడిదుర్రు గ్రామ పంచాయితీ

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా గుమ్మడిదుర్రు గ్రామపంచాయితీలో ఈదిగువ సుదహరించిన విలువగల పనులు చేయుటకు ది. 24—3—1969వ తేదీ సా.4 గం. ఈ దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడును. అదే రోజు సా. 4—30ని. టెండరుదార్ల సమక్షములో సీళ్ళు తెరువబడును. చెల్లించవలసిన డిపాజిట్ 5% . డిపాజిట్లు లేని టెండర్లు నిరాకరించబడును. తదితర విషయములు ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. పక్కా సైడు డ్రయిన్లు నిర్మాణము.
డిపాజిట్లు రు 2250 —
2. హరిజనవాడలోని పక్కాసైడ్ డ్రైన్స్ నిర్మాణము.
డిపాజిట్ రు 1600 —
3. వెల్లుటూరిపాడు గ్రామములో మట్టి రోడ్లు నిర్మాణము.
డిపాజిట్ రు 3700 —

కొనేటి వెంకటేశ్వర్లు,
సర్పంచ్.

తిరిగి అధ్యక్ష పదవికి పోటీ చేయనని అయూబ్ వాగ్దానం

రావల్పిండి, మార్చి 14: పదివిధ సూత్రాల కార్యక్రమంలో పేర్కొన్న లక్ష్యాలను సాధించిన ఫలితంగా, ప్రజాస్వామ్య కార్యాచరణ సమితి తన రద్దు చేసినట్లు సమితి కన్వీనర్ నవాబ్ అజాదాన్ ఉల్లాఖాన్ నిన్న తెలియ చేశారు.

ఇదిలా ఉండగా దాదాపు ఒక దశాబ్దంగా ఎదురులేని ఏకచ్ఛత్రాధిపత్యం సాగించిన ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రతిపక్షాల ఒత్తిడికి తలఒగ్గి, తన పదవీకాలం పూర్తి కాగానే తిరిగి అధ్యక్ష పదవికి పోటీ చేయబోనని కూడావాగ్దానం చేశారు.

రాజ్యాంగ బద్ధంగా శాంతియుతంగా అధికారాన్ని బదిలీ చేయదలిచాననీ, తగు విధంగా ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్పు చేయదలిచానని కూడా అయూబ్ వాగ్దానం చేసారు.

పాకిస్తాన్‌పై సైనిక శాసనాన్ని అమలుచేసి,ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమించి, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అనువైన వాతావరణాన్ని అయూబ్‌ఖాన్ కల్పించ వచ్చునని ఈ పత్రిక పేర్కొన్నది.

'ఆంధ్ర సేన' ఏర్పాటు

విశాఖపట్నం, మార్చి 14: ఆంధ్రుల అభ్యున్నతికై కృషి చేసే నిమిత్తం, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థుల యూనియన్ నేడు 'ఆంధ్రసేన' ఏర్పాటు చేయడానికి నిర్ణయించినది. ప్రభుత్వ, ప్రైవేటురంగంలోని పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం కోసం, ఆంధ్రుల అభ్యున్నతి కోసం కృషి చేయడం ఆంధ్ర సేన లక్ష్యాలు. ఉద్యోగాలలో ఆంధ్రులకు తగిన నిష్పత్తిలో న్యాయం చేయాలని, ఈ ఉద్యమంలో తమతో సహకరించాలని, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థుల యూనియన్ ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులకు, ఇతర యూనివర్సిటీల విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలలో రు 500 అంతకు తక్కువ జీతం గల ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థుల యూనియన్ కోరింది. రు. 500కు ఎక్కువ వేతనాలుగల ఉద్యోగాలలో అయినా సరే స్థానికులనే నియమించాలని, లేకుంటే ప్రభుత్వం తన ఉద్యోగులను పంపించాలని విద్యార్థుల యూనియన్ కోరింది. ముఖ్యమంత్రికి, పరిశ్రమల మంత్రికి, కేంద్రానికి పెక్కుసార్లు ఈ విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని, ఆంధ్రలో ఆంధ్రుల ఉద్యోగ పరిస్థితి ఏమాత్రం తృప్తికరంగా లేదని విద్యార్థుల యూనియన్ తన తీర్మానంలో పేర్కొన్నది.ఉదాహరణకు భారత హెవీప్లేట్, వెస్సెల్స్ ఫ్యాక్టరీలలో పై హోదాకు చెందిన రు. 1100 నుండి రు 2000లేక రు. 2500 వరకు వేతనం గల ఉద్యోగాలలో, 75 శాతం, తక్కువ హోదాకు చెందిన ఉద్యోగాలలో దాదాపు 50 శాతం ఆంధ్రేతరులే ఉన్నారని, ఆంధ్ర అభ్యర్థులను త్రోసిపుచ్చి ఆంధ్రేతరులను నియమించడం జరుగుతూ ఉన్నదని విద్యార్థుల యూనియన్ ఈ తీర్మానంలో పేర్కొన్నది. భారత్ హెవీ ప్లేట్స్, వెస్సెల్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగ పరిస్థితుల పరిశీలించే నిమిత్తం, ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలని యూనియన్ ప్రభుత్వానికి సూచించింది.

రెవిన్యూబోర్డు రద్దుకు తమిళనాడు సంకల్పం

—జమాబందీ పద్ధతికికూడా స్వస్తి

మద్రాసు, మార్చి 14: తమిళనాడులో 167 సంవత్సరాలనాటి రెవిన్యూ బోర్డును రద్దుచేసి, దానిస్థానే శాఖాధిపతుల ద్వారా రెవిన్యూ బోర్డు చేసే పని నిర్వహింప జేయడానికే ప్రభుత్వం సంకల్పించినట్లు తమిళనాడు ఆర్థికమంత్రి శ్రీ కె. వి. మదియళగన్ శాసన సభలో నేడు ప్రకటించారు.

విధానాలను నిర్ణయించి, అధికారులతోడ్పాటుతో ప్రభుత్వం వాటిని అచరింప జేయడానికి మరింత వీలు చిక్కగలదని, త్వరలోనే ఈ విషయంపై తుది నిర్ణయం జరుగగలదని ఆయన అన్నారు.

రెవిన్యూ పద్దు క్రింద రు. 1. 77కోట్ల మేరకు ఖర్చులను ప్రతిపాదిస్తూ 'జమాబందీ' పద్ధతిని రద్దు చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీమదియళగన్ ప్రకటించారు.

జమాబందీని రద్దుచేసి, డిపార్ట్ మెంట్ పద్ధతిలో అక్కౌంట్‌లు పరిష్కరించే విధానం ప్రవేశపెట్టబడుతుందని, పరిపాలనా యంత్రాంగాన్ని 'పరిశుద్ధం' చేయడానికిఈచర్యతలపెట్టబడిందనిఆయనఅన్నారు.

వ్యవసాయ దారులు ప్రత్యక్షంగా, వ్యక్తిగతమైన శ్రద్ధా పక్షులు ప్రదర్శించ గలిగడానికి సీలుగా, రాష్ట్రంలోని భూమినిమరింత సమాన ప్రాతిపదికపై పంపిణీ చేయడానికి గాను ప్రభుత్వం ఒక శాసనం తీసుకు రావాలని కూడా యోచిస్తున్నదని అన్నారు ఆయన.

శ్రీ వి. వి. గిరి ఆంధ్ర పర్యటన రద్దు

ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: ఈ నెల 15, 16 తేదీలలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజయనగరం, విశాఖపట్నాల్లో నిర్వహించవలసిన కార్యక్రమం రద్దు అయినది.

విజయవాడ-హైదరాబాద్ పాసింజర్ పునరుద్ధరించాలి

ఖమ్మం, మార్చి 14: మార్చి 1వ తేదీ విజయవాడ—హైదరాబాద్‌లమధ్య రద్దుచేయబడిన పూర్తీ—హైదరాబాద్ ప్రయాణీకుల రైలుబండిని పునరుద్ధరించాలని కోరుతూ ఖమ్మం పుర పాలకసంఘం రైల్వేబోర్డు అధ్యక్షునికి సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజరుకు వినతి పత్రాలు సమర్పించింది. (మ. వి.)

ఆంధ్రసమైక్యతకు అవిరళ కృషి

పీపుల్స్ ఫ్రంట్ సన్నాహక కమిటీ సమావేశం ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: ఆంధ్ర ప్రదేశ్‌లో భావసమైక్యతకు కృషి చేయడానికి దీక్ష వహించిన పీపుల్స్‌ఫ్రంట్ సన్నాహక సంఘం సమావేశం మార్చి 12 న ఇక్కడ శ్రీస్వామి రామానందతీర్థ అధ్యక్షతన జరిగింది రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని సమావేశం పరిశీలించింది. శ్రీయుతులు కోదాటి నారాయణరావు, ఎస్. ఆర్. వెంకటేశం, వావిలాల గోపాలకృష్ణయ్య, జొన్నాడి యజ్ఞనారాయణ, ఎ. వాసుదేవరావు, కె. రామారెడ్డి, జె. మల్లారెడ్డి, ఎల్. నారాయణ, జె. రాధాకృష్ణారెడ్డి, జి. వెంకటస్వామి, టి. అంజయ్య, హాసిం, సి. వి. హెచ్. రావు, నండూరి ప్రసాదరావు, బి. వెంకటరామరెడ్డి, ఎ. ఎల్. సుందర్రావు, వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహించిన ఇతర ప్రముఖులు సమావేశానికి హాజరైనారు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా పటిష్టమైన, సమైక్య ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేయాలని, వేర్పాటు దోరణులను ఖండిస్తూ, ఆ సమైక్యతను సంరక్షించడానికి శాయశక్తులా కృషి సాగించాలని కమిటీ కోరింది.

తెలంగాణా రక్షణలను కట్టుదిట్టంగా అమలు పరచాలని కమిటీ తెలియజేసింది. సీనియారిటీ, సర్వీసుల విలీనీకరణ మున్నగు సమస్యలను ప్రత్యేక కమిటీకి నివేదించాలన్న ప్రతిపాదను సమావేశం పరిశీలించింది.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభ్యుదయం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీ అభిప్రాయ పడింది. ఇందుకు ప్రత్యేక పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.

రాష్ట్ర ప్రజల భాషా తెలుగు దాని సమైక్యతకు తోడ్పడుతుందని సమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది. తెలుగును రాష్ట్రంలో అధికార భాషా చేయడానికి అమలు పరచడానికి శీఘ్ర కృషి జరగాలని సమావేశం తెలిపింది.

రు. 100 నగదుగాని/డ్రాఫ్టు గాని/మణిఆర్డరుగాని చెల్లించి 2.5 హా.ప.

జావా మోటార్ సైకిల్ గెలవండి

(బ్యాంకు గ్యారంటీ క్రింద)
(A prize scheme as per Sec (2) Cl (2) (a) of the Madras Chit Fund Act of 1961)

ఇండియాలో ఎవరైనా మెంబరు కావచ్చును. గెలుపొందినవారు మిగతా వాయిదాలు చెల్లింప నవసరంలేదు. గెలుపొందని వారికి 50 వ నెలలో జావా లభించును. మొదటి డ్రా 20—4—69 రు 80 లు 10—4—69 లోగా మొదటి డ్రాకు చెల్లించండి.

Durgarani & Co., 8 Zindha Sahib St.,
(Behind Regal Talkies) Madras-1.
15% కమీషన్‌పై ఏజంట్లు కావలెను.

శరవేగంతో భారీ బరువుతో



....క్షుణ్ణంగా పరీక్ష చేసిన CLEVITE ఇంజన్ బేరింగులు

క్లెవైట్ — 1919 నుండి ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్లతో సన్నిహిత సంబంధం కలిగి వున్నవి. వేగం, బరువు మోసే శక్తి, వృద్ధి చేయుడానికి ఇంజనీర్లు పెంపొందించినఅభ్యుదయ అభివృద్ధులతో అవినాభావ సంబంధం కలిగివున్నవి.
ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్ల సమన్వయ ఉత్తమమైన సామగ్రితోను సాంకేతిక కౌశలముతోను పరిష్కరించుటకు నిర్విరామంగా పరిశోధనలు కొనసాగుతూ క్లెవైట్ బేరింగులు నేడు 50 సంవత్సరముల అనుభవఫలితములకు ప్రతిబింబములై వున్నవి.



బైమెటల్ బేరింగ్స్ లిమిటెడ్
క్లెవైట్ కార్పొరేషన్, క్లీవ్‌లాండ్, ఓహియో, యు. ఎస్. ఏ. వారితో సాంకేతిక సహాయ సహకారము కలిగివున్న సంస్థ.
పెంబియం, మద్రాసు-11.
అమాల్గమేషన్ గ్రూప్ యూనిట్ కంపెనీ.

BB-118

వసంతంలో పాదాల రక్షణకు కొన్ని చిట్కాలు

మీరు వీధి నొడుక్కున్నా హాయిగా, విచ్చలవిడిగా వుండాలంటారు. అన్నా, నడుపాయంగా, చల్లదనాన్నిచ్చేలావుండాలి - ఇవన్నీ బాటా తయారు చేసే శాండల్స్, చెప్పులలోవున్నాయి. మీ ప్రియమైన బాటా షాపులో అంకారకరకాలు, రంగు రంగుల్లో వున్నాయి. హాయిగా, చీకూ చింతా లేకుండా కాలక్షేపం చేసేందుకు విశ్రాంతి. చేతలో, పీరులో, బరువులో క్రొత్తదనముంది. నాణ్యమైన నడకతో, బాగా సరిపోయేలా, పనితనంపుట్టి నడుస్తూ చాలాకాలం మన్నూ తాయలన్నీ బాటా జోళ్లలాగే పేరుపొందాయి. దయ చేసి, నేడే ఓ జతలొడుక్కు చూతండి.



మీనా 10.50
బాబా 6.50
శతపన్ 8.95
హీరేన్ 11.95
ఉత్తం 19.95
ఫ్లావెర్ 15.95

ముఖ్యమంత్రిపై ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 14: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ మహేంద్రరెడ్డి తన పట్ల కక్షతో వ్యవహరించి, చివరకు సస్పెన్షన్ ఉత్తర్వుకు కారకులయ్యారని ఆల్ ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు చెందిన శ్రీ ఎమ్. ఇ. రెడ్డి దాఖలు చేసుకున్న రిట్ పిటీషన్ విచారణకు న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు అంగీకరించారు.

తాను నీలం సంజీవరెడ్డి జిల్లాకు చెందిన వాడనీ, ఆయన రాజకీయ వాదిని అయి నందున, అందువల్ల ముఖ్యమంత్రి కక్షతో వ్యవహరించారని, వెనుకటి ఇన్‌స్పెక్టర్ జనరల్ నంబియార్‌కు వ్యతిరేకంగా ప్రకటన చేయాలని శ్రీ మహేంద్రరెడ్డి కోరగా తాను నిరాకరించడం కూడా కక్షకు కారణమని పిటీషన్‌లో శ్రీ ఎమ్. ఇ. రెడ్డి పేర్కొన్నారు.

మరొక హత్యల కేసులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచనలను తానువిరాకరించినట్లు కూడా శ్రీ ఎమ్. ఇ. రెడ్డి తెలిపారు. శ్రీ మహేంద్రరెడ్డికి, తనకు అనేక విషయాలలో ఏర్పడిన విభేదాల గురించి పిటీషన్‌లో పేర్కొన్నారు.

శ్రీ వెంగ్మాన ఆరోపణలు ఉన్న ఇతర పోలీసు ఉద్యోగులను సస్పెండ్ చేయలేదని తన విషయంలో నే కక్షతో వ్యవహరించారని పిటీషన్ దారుడు అనేక ఉదాహరణలనుఇచ్చారు.

సస్పెండ్ అయిన కేంద్ర ఉద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 14: క్రిందటి సంవత్సరం సెప్టెంబర్ 19న జరిగిన సమ్మెలో పాల్గొన్నందుకుగాను సస్పెండు చేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులందరిని తిరిగి వారివారి పనులలో చేర్చుకోడానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దౌర్జన్యకాండ ఆరోపణంపై సస్పెండు చేయబడిన వారికి ఈ నిర్ణయం వర్తించదు.

హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నిన్న ఈ విషయాన్ని లోక్‌సభలో వెల్లడించారు.

కేంద్ర మంత్రి జగన్నాధరావుకు సతీవియోగం

విశాఖపట్నం, మార్చి 14 : కేంద్రప్రభుత్వం పెట్రోలియం, రసాయనాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాధరావు సతీమణి శ్రీమతి జానకమ్మ నిన్న మధ్యాహ్నం కింగ్ జార్జి హాస్పిటల్‌లో మరణించారు. ఆమె కొంతకాలంనుండి అస్వస్థతగానున్నది. శ్రీ జానకమ్మ తన భర్తను నలుగురు కుమార్తెలను, ఇద్దరు కుమారులను శోకంలో వదిలి వెళ్లారు.

జిల్లా పరిషత్, చిత్తూరు
టెండరు నోటీసు

దిగువ పనులకు టెండర్లు చిత్తూరు జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చే 22—3—69 సా. 4—00 గం. వరకు ఆయన ఆఫీసులో తీసుకొనబడును.

క. నం.	పనిపేరు	ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు.	అమ్మకం పన్ను	పూర్తిచేయవలసిన కాలం.
1.	ఎం పేడుల్ పెల్ట్ ఆవి స్టాఫ్ క్వార్టర్సు నిర్మాణము.	183—00	10—00	0—30	30.6.1969
2.	ఎంపేడులో హెల్తు విజిటర్, హెల్తు ఎడ్యుకేటర్, ఆక్సిలరీ నర్సు, మిడ్‌వైఫ్, కంపౌండర్ క్వార్టర్సు నిర్మాణము.	663—00	10—00	0—30	30.6.1969
3	ఎంపేడుల్ డాక్టరు క్వార్టర్సు నిర్మాణము.	313—00	10—30	0—30	30.6.1969

పై పనులకు టెండరు షెడ్యూల్సు 18—3—69 లగాయతు 21—3—69 వరకు ఆఫీసు వేళలలో అమ్మకమునకు లభించును. ఇతర వివరములు మామూలే. ఈ ఆఫీసు నోటీసు బోర్డులో అంటించిన టెండరు నోటీసులో వాటిని చూచుకొనవచ్చును.

షరా: ఎల్.ఎస్. కంట్రాక్టు: రేటెడ్ టెండర్లు

(సం) వి. లక్ష్మయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
(జడ్.పి) చిత్తూరు.

గుంటూరు జిల్లా పరిషత్
ప్రకటన

గుంటూరు జిల్లాపరిషద్ యాజమాన్యమున నున్న పాఠశాలలలో గల ఖాళీలను పూర్తి చేయుటకుగాను వివిధ పద్ధతుల క్రింద 1969 సంవత్సరము జనవరి నెలలో దరఖాస్తులను కోరిన విషయము పాఠకులకు విదితమే.

ఈ క్రింద చూపిన తేదీలలో ఉద్యోగమునకు దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేయుటకు నిర్ణయించబడినది. దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూ కార్డులు పంపబడినవి. ప్రస్తుతము సమితుల ఆధ్వర్యమున ఉద్యోగములలో నున్నవారు తమ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరునుండి, హైస్కూల్లో పనిచేయువారు ప్రధానోపాధ్యాయుల వద్ద నుండి సర్వీసు వివరముల సర్టిఫికేట్లు తీసుకొని వచ్చి ఇంటర్వ్యూ కాలమందు చూపవలెను.

తేది	సమయము	ఉద్యోగము
24—3—1969 నుండి 31—3—1969 వరకు	ఉ. 10.00 నుండి మధ్యాహ్నం గం.1.00వరకు; మధ్యాహ్నము గం. 2.30 నుండి సాయంత్రము గం.5.00వరకు	హయ్యర్ గ్రేడ్ టీచర్లు (తెలుగు)
1—4—1969	—డిటో—	గ్రేడు—2 తెలుగు పండితులు మరియు గ్రేడ్—2 హిందీ పండితులు
2—4—1969	—డిటో—	డ్రాయింగు మాష్టర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు అగ్రికల్చరల్ ఇన్‌స్ట్రక్టర్లు
3—4—1969 నుండి 5—4—1969 వరకు	—డిటో—	వర్కు మేస్త్రీలు
7—4—1969 మరియు 8—4—1969	—డిటో—	క్లరికల్ అటెండర్లు
9—4—1969	—డిటో	క్రాఫ్ట్ టీచర్లు లైబ్రేరియన్లు మెడికల్ ఆఫీసర్లు ఆయుర్వేదిక్ మరియు అలోపతిక్ కాంపౌండర్లు సీవింగు ఇన్‌స్ట్రక్టర్లు
10—4—1969	—డిటో—	గ్రేడు—1ఉర్దు మున్షీలు గ్రేడు—2ఉర్దు మున్షీలు ఉర్దూ హయ్యర్ గ్రేడ్ టీచర్లు ఉర్దూ సెకండరీ గ్రేడ్ టీచర్లు ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు మ్యూజిక్ టీచర్లు
11—4—1969	—డిటో—	సైన్సు బి.ఇడి.లు
14—4—1969	—డిటో—	లెక్కలు బి.ఇడి.లు సోషల్ బి.ఇడి.లు

ఏ కారణము చేతనైనను ఇంటర్వ్యూ కార్డులు దరఖాస్తుదారులకు చేరనియెడల, నకలుమూలముగ దరఖాస్తులు పంపినవారు, ఉద్యోగమునకు కావలసిన అర్హతలుగలవారు పైన నిర్ణయించిన తేదీలలో వారి వద్దనున్న సర్టిఫికేట్లతో సహా గుంటూరు జిల్లాపరిషద్ ఆఫీసులో జిల్లా సెక్షను వద్ద యెదుట ఆయా తేదీలలో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును.

జిల్లాపరిషత్ కార్యాలయము,
ది 13—3—1969 అమరావతి

(సం) జి. వి. రెడ్డియ్య,
కార్యదర్శి.

కుమార్ లలిత్ నివేదిక వివరాలు

హైదరాబాద్, మార్చి 14: 1956 నవంబరు 1వ తేదీ నుండి 1968 మార్చి 31వ తేదీ నాటికి తెలంగాణా మిగులు నిధులు 63.39 కోట్ల రూపాయలున్నట్లు లెక్క తేలిందని భారత ఆడిట్ జనరల్ చే నియమించబడిన అకౌంటెంట్ జనరల్ శ్రీ కుమార్‌లలిత్ అందచేసిన నివేదిక వల్ల తెలియవచ్చింది.

శ్రీ కుమార్‌లలిత్ తన నివేదికలో ఇంకా ఇలా తెలియచేశారు. "ప్రభుత్వం ఇచ్చిన అన్ని వివరణలను - పరిగణనలోనికి తీసుకున్న తరువాత ఈ రెండు ప్రాంతాల పెట్టుబడి ఖర్చును, అప్పులను, అడ్వాన్సులను, బోర్డుల కార్పొరేషన్ల కార్యకలాపాల వగైరాలను లెక్కలోకి తీసుకున్న తరువాత ఈ మొత్తం 34.10 కోట్ల రూపాయలని లెక్కగా తేలింది.

"ఋణాలు, అడ్వాన్సులు 'పెట్టుబడి' క్రిందకు ఎలా వస్తాయో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం అకౌంట్లను ఆచార పద్ధతుల ప్రకారం కాని లేక మామూలుగా వాణిజ్య అకౌంటు పద్ధతి ప్రకారంగాని ఋణాలను, అడ్వాన్సులను పెట్టుబడి ఖర్చుగా పరిగణించరు. కనుక అప్పులను, అడ్వాన్సులను 'పెట్టుబడిగా' పరిగణించని యెడలతెలంగాణా మిగుల్చు నికరం మరొక 3.62 కోట్ల రూపాయలు పెరుగుతుంది.

హైదరాబాద్ నగర రాబడికి సంబంధించి 1959 సూత్రాన్ని అమలు చేయవలసిందిగా ప్రభుత్వం స్పష్టీకరించింది. అంటే ప్రత్యేకించి ఆంధ్రకు సంబంధించినట్లు పేర్కొనబడని యెడల ఆ ఆదాయాన్ని తెలంగాణాకే జమకట్టవలెనని ఆ 1959 సూత్ర సారాంశం. అయితే ఈ కేటాయింపు ఈ దిగువ వికేంద్రీకరణలకు లోబడి ఉండాలి.

"ఏ పారిశ్రామిక సంస్థనైనా కేంద్ర కార్యాలయం వద్ద చెల్లించబడిన అమ్మకం పన్ను, ఆ సరుకు ఎక్కడ ఉత్పత్తి అయినదో ఆ ప్రాంతానికే చెందుతుంది.

"భారత ఆహార కార్పొరేషన్ విషయంలో కేంద్ర కార్యాలయంలో చెల్లించబడిన అమ్మకం పన్నును ఆయా ప్రాంతాలలో జరిగిన వ్యాపారాన్ని బట్టి కేటాయించాలి."

"అమ్మకం పన్నును అమ్మకం జరిగిన చోటనే జమకట్టాలికాని, సరుకు ఉత్పత్తి అయిన లేక పన్ను చెల్లించబడిన ప్రాంతానికి జమకట్టరాదు. అమ్మకం ఖచ్చితంగా ఎక్కడ జరిగిందీ అను విషయమై నమ్మదగిన లోగట్టా దొరకని పక్షంలో అమ్మకం పన్ను మొత్తాన్ని ఆ సరుకు ఉత్పత్తి అయిన ప్రాంతానికే జమకట్టడం సరియైన పనిగా తోచదు.

"1959 ఒప్పందాన్ని తు.చ. తప్పకుండా అక్షరశః పాటిస్తే, హైదరాబాద్ నగరంలో చెల్లించబడిన అమ్మకం పన్ను మొత్తం తెలంగాణాకే జమకట్టవలసి వుంటుంది. కాని ఈ పద్ధతి వల్ల అసలు పరిస్థితి నిర్దుష్టంగా తెలియదు.

నమ్మకమైన సమాచారం దొరకని పరిస్థితిలో యుక్తకాలంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ఆచార పద్ధతులనే అవలంబించినయెడల తెలంగాణా నికరం మిగులు నిధులు అమ్మకం పన్ను మీద మరొక 4.77కోట్ల రూపాయలు పెరుగుతవి. తత్ఫలితంగా తెలంగాణా మిగులు నిధుల మొత్తం 42.49 కోట్ల రూపాయలు అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన 1956 మొదలుకొని 1968 మార్చి వరకు తెలంగాణా మిగులు నిధుల గురించి, రాష్ట్ర ప్రభుత్వం, ఆడిటర్ జనరల్ మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాల గురించి ప్రతిపాదనల కేటాయింపుల గురించి వివిధ భాగాలుగా లలిత్‌కుమార్ నివేదికలో పొందుపరచారు.

మిగులు నిధులు లెక్క విధానం

ముఖ్యమంత్రి కోరికపై మిగులు నిధుల అంచనా నిమిత్తం ఆడిటర్ జనరల్ తనను నియమించడం గురించి తరువాత అఖిలపక్ష ఒప్పందం ప్రాతిపదికపై రాష్ట్రంలో రాబడి పంపిణీ గురించి నివేదికలో ప్రస్తావించారు.

ఈ ఒప్పందం మేరకు (1) ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్య ఇప్పటి పద్ధతిలో రాబడి, ఖర్చుల పంపిణీ ఉంటుంది. (2) రాష్ట్రంలో పెట్టుబడి ఖాతా క్రింద ఖర్చులు మినహాయించి ఖర్చులో తెలంగాణాలో జరిగే ఖర్చు మధ్యగల వ్యత్యాసానికి తెలంగాణా రెవిన్యూ ఖాతాలో మిగులు మొత్తాన్ని చేర్చడం ద్వారా ప్రతి ఏటా ఆ ప్రాంతం మిగులు మొత్తం అంచనా వేస్తారు. (3) ప్రభుత్వ కార్పొరేషన్లు, ఇతర సంస్థల ఆదాయం, ఖర్చులను ప్రభుత్వ ఆదాయ వ్యయాల వివరాల్లోనే లెక్కిస్తారు. విద్యుచ్ఛక్తి బోర్డు విషయంలో మాత్రం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, హైటెన్షన్ ట్రాన్స్‌మిషన్ లైన్ల విషయంలో రెండు ప్రాంతాలమధ్య పైన పేర్కొన్న రీతిగా పంపిణీ చేస్తారు. ఇక పోతే గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణ పథకాల ఖర్చులను ఆయా ప్రాంతాలలోవినియోగించిన మొత్తాలను దృష్టిలో పెట్టుకుని పంపిణీ చేస్తారు. (4) తెలంగాణా నిమిత్తం నిర్వహిస్తున్న పారిశ్రామిక ట్రస్టును ఇకముందు కూడా కొనసాగిస్తారు.

జనవరి 24న హైదరాబాదుకు వచ్చిన తరువాత మిగులు నిధుల అంచనా కార్యక్రమంలో ప్రభుత్వం తనకు అందచేసిన సహాయం గురించి పేర్కొన్నారు. 'ప్రాంతీయ కమిటీతో సంప్రతించి తెలంగాణా మిగులు నిధుల అంచనాలకు సంబంధించిన నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తెలియపరచిందని నివేదికలో వివరించారు.

ప్రభుత్వం వెనుక జారీచేసిన ఉత్తర్వుల కాపీలను అందచేసిందని, అయితే తరువాత విద్యుచ్ఛక్తి పథకాల ఖర్చుల విషయంలో కొన్ని వివరణలు అందినవని పేర్కొన్నారు. 1959 లో విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటయినప్పటికి విద్యుచ్ఛక్తి పథకాల ఖర్చు విషయంలో తెలంగాణా మిగులు నిధుల అంచనా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో పరిశీలించడం జరిగింది.

నాగార్జునసాగర్ డామ్ ఖర్చులో 2 : 1 నిష్పత్తి వంతున ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్య విభజించాలని నిర్ణయించారు. ఇక కాలువల ప్రవ్వకం విషయంలోఆయాప్రాంతాలలో జరిగిన ఖర్చును అనుసరించి పంపిణీ చేయాలని భావించారు.

విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో కూడా విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటు కాకముందు జరిగిన ఖర్చును 2 : 1 నిష్పత్తిలో విభజించాలని నిర్ణయించారు.

తరువాత ప్రాంతీయ కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తిని పురస్కరించుకొని ఈ క్రింది సంస్థల ఖర్చును కూడా 2 . 1 నిష్పత్తి మేరకు విభజించాలని నిర్ణయించారు.

(1) ఫతెమైదానములో స్టేడియమ్ఖర్చు
(2) హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రభుత్వ లైబ్రరీ.
(3) రవీంద్ర భారతి.
(4) మ్యూజియమ్.
(5) రాష్ట్ర ప్రభుత్వ ప్రాచీన పత్రాల సంస్థ.

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీ ఖర్చును కూడా 2 : 1 నిష్పత్తి క్రింద విభజించారు.

1960 శతవత్సరంలో పేర్కొన్న శాఖాని అభివృద్ధికి, వైద్య పథకాలకు సంబంధించిన ఖర్చును ఆంధ్రప్రాంతానికే 1960—61 ఆర్థిక సంవత్సరం వరకు జమ పరచాలని నిర్ణయించారు. తరువాత ఖర్చును 2 : 1 నిష్పత్తిలో విభజించాలని నిర్ణయించారు.

1956 సంవత్సరానికి ముందులేని నూతన కోర్సులుగల సాంకేతిక విద్యాసంస్థల ఖర్చును, వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల గ్రాంట్లను 2 : 1 నిష్పత్తిలో విభజించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

తెలంగాణా మిగులు నిధుల అంచనాగురించి జనవరిలో వ్రాసిన లేఖలోని అంశాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28 వ తేదీన మరొక లేఖలో కొన్ని వివరాలను అందచేసింది. దీనిని అనుసరించినప్పుడు వెనుకటి సూచనలను పాటించ నవసరంలేదని లలిత్ కుమార్ పేర్కొన్నారు.

ప్రాంతీయ సంఘంతో సంప్రదించిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వం మిగులు నిధుల పంపిణీకి నిర్ణయించిన నిబంధనలను అనుసరించి తెలంగాణా నిధులను తాను అంచనా వేసినట్లు కుమార్ పేర్కొన్నారు. ఈపద్ధతి మేరకు 1956 నవంబరు 1 నుండి 1968 మార్చి 3 వరకు మిగులు నిధులను అంచనా వేయడం జరిగింది.తాను ఏపద్ధతిలో మిగులు నిధులను అంచనా వేసినదీ కూడా వివరించారు.

1956 వరకు పెన్షన్ల మొత్తాన్ని రాష్ట్ర రెవిన్యూ ఖాతాలో కలిపి తరువాత, పెన్షన్ల ఖర్చు పెరుగుదలను మాత్రం 2 : 1 నిష్పత్తి క్రింద విభజించాలని 1959 లో రూపొందించిన నిబంధనలలో స్పష్టం చేయబడింది. కాని 1956 నాటికి రెండు ప్రాంతాల మధ్య పెన్షన్ల ఖర్చు ఏమిటో స్పష్టంగా తెలియదు. కాని తాను ఉజ్జాయింపుగా ఈ పెన్షన్ల ఖర్చును రెండు ప్రాంతాల మధ్య విభజించినట్లు కుమార్ పేర్కొన్నారు.

అదేవిధంగా ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి పథకాల క్రింద తీసికొన్న ఋణాలకు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని ఏపద్ధతిలో పంపిణీ చేసినది వివరించారు.

పెట్టుబడిఖాతా ఖర్చుల విభజన

పెట్టుబడి ఖాతా క్రింద ఖర్చును ఏపద్ధతిలో పంపిణీ చేయవలసి ఉన్నదో 1959 నిబంధనలలో పేర్కొనలేదు. అందుచేత రెవిన్యూ ఖాతాక్రింద వివిధ శాఖల క్రింద విభజన పద్ధతినే అనుసరించడం జరిగింది.

తరువాత అఖిలపక్ష ఒప్పందం అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న కార్పొరేషన్లు, బోర్డులను ప్రభుత్వ శాఖలవలెనే పరిగణించి, వాటి ఖర్చును లెక్కించాలని నిర్ణయించారు. అయితే ప్రభుత్వానికి మెజారిటీ వాటాగల కంపెనీల ఖర్చు విషయం ఈఒప్పందంలో ప్రస్తావించలేదు. ఈపద్ధతివల్ల ఆర్. టి. సి., విద్యుచ్ఛక్తి సంఘం, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, లఘుపరిశ్రమల కార్పొరేషన్ మైనింగ్ కార్పొరేషన్, మొదలైనవాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. మిగిలిన సంస్థలనుండి డివిడెండ్ల రూపంలో వచ్చే ఆదాయాన్ని రెవిన్యూ ఖాతాక్రింద జమచేశారు.

కార్పొరేషన్లు బోర్డులు ప్రాంతీయ ప్రాతిపదికపై అకౌంట్లను నిర్వహించడంలేదు. విద్యుచ్ఛక్తి బోర్డు విషయంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, హైపవర్ ట్రాన్స్‌మిషన్ లైన్ల క్రింద అయిన ఖర్చు వివరాలను అందజేయాలని కోరడం జరిగింది. ఈ ఖర్చునుమాత్రం 2 : 1 నిష్పత్తి క్రింద విభజించారు. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో ఆయా ప్రాంతాలలో జరిగిన ఖర్చును పరిగణనలోకి తీసికొన్నారు. అలాగే విద్యుచ్ఛక్తిబోర్డు రాబడిని కూడా 2 : 1 నిష్పత్తిక్రింద కేటాయించారు.

ఆర్. టి. సి. సంస్థ ఖర్చు విషయంలో మొత్తం రాబడి, ఖర్చులతోపాటు, ఆయా ప్రాంతాల రూట్లను అనుసరించి లాభనష్టాల లెక్కల వివరాలను రూపొందించారు. రెండు ప్రాంతాలలోని రూట్లను అనుసరించి, లాభనష్టాలను విభజించారు. 1968 మార్చి నాటికి ఆయా ప్రాంతాలలో గల బస్సుల సంఖ్య ప్రాతిపదికపై పెట్టుబడిఖర్చు వివరాలను ఆర్. టి. సి.సంస్థ అందజేసింది. అయితే అన్ని సంవత్సరాల ఈ వివరాలను ఇవ్వడం వీలుకాలేదు. వివరాలు పూర్తిగా లేనందున ఆర్. టి. సి. లో ఆయా సంవత్సరాలలో ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి వినియోగం ప్రాతిపదికపై రెండు ప్రాంతాల మధ్య పెట్టుబడిని ఉజ్జాయింపుగా విభజించారు.

ఇతర సంస్థల విషయంలో ఖర్చును కూడా ఆయా ప్రాంతాల వారీగా ఖర్చును, పెట్టుబడిని ఉజ్జాయింపుగా అంచనావేసి విభజించారు.

ఆంధ్ర ప్రాంతంలోని పారిశ్రామికసంస్థలు హైదరాబాద్ నగరంలో చెల్లించిన అమ్మకం పన్ను వివరాలను రెవిన్యూబోర్డు అందజేసింది. అదేవిధంగా ఆహార కార్పొరేషన్ చెల్లించిన అమ్మకం పన్ను వివరాలను కూడా అందజేశారు. ఈ లెక్కలను తనిఖీచేసే అవకాశం నదుపాయం తనకు లేదని శ్రీ కుమార్ లలిత్ పేర్కొన్నారు.

రెవిన్యూ ఖాతా క్రింద 1956 నుండి 1968 మార్చి వరకు తెలంగాణా మిగులు నిధుల క్రింద 63.93 కోట్లు ఉండగలదని తేల్చారు. ఇక తరువాత పెట్టుబడి ఖాతా క్రింద రెండు ప్రాంతాలలోను వినియోగించిన ఖర్చులు మినహాయించగా 34.10 కోట్లు మిగులు నిధులు ఉండగలవు.

ఫిబ్రవరి 22 వ తేదీ లేఖలో పెట్టుబడి ఖాతా క్రింద ఖర్చు అనగా ఏమిటో ప్రభుత్వం వివరించింది. ఇందులో ఋణాలు, అడ్వాన్సులను చేర్చాలని ప్రతిపాదించారు. అయితే పెట్టుబడి ఖాతాలో వీటిని చేర్చడం ఎలాగో తనకు అర్థం కావడంలేదని తెలియజేశారు. ఋణాలను, అడ్వాన్సులను చేర్చని పక్షంలో తెలంగాణా మిగులు నిధులకు అదనంగా 3.62 కోట్లు చేర్చవలసి ఉంటుందని అన్నారు.

హైదరాబాద్ నగరంలో వసూళ్ల గురించి కుమార్ లలిత్ తన నివేదికలో ఈక్రింది విధంగా వివరించారు. 1959 నిబంధనల మేరకు స్పష్టంగా పేర్కొన్న సందర్భాలలో మినహా, మిగిలిన హైదరాబాద్ వసూళ్లు తెలంగాణాకు చేర్చవలసి ఉంది. అయితే అమ్మకం పన్ను విషయంలో హైదరాబాద్‌లో చెల్లించినప్పటికీ, ఆయా ప్రాంతాలలో ఉన్న పారిశ్రామిక సంస్థలు చెల్లించినవి ఆ ప్రాంతానికే చేరుతుంది.

ఆహార కార్పొరేషన్ అమ్మకం పన్ను ఆయా ప్రాంతాలలో సాగిన వ్యాపారం అనుసరించి ఉండగలదు.

అమ్మకం పన్ను అన్నది సరకు ఉత్పత్తి అయ్యే స్థలం కాక, సరకు అమ్మకం జరిగిన చోటనే వసూలు అవుతుంది. కాని ఆయా ప్రాంతాలలో అమ్మకం వివరాలు లేనందున, ఉత్పత్తి అయిన ప్రాంతాన్ని అనుసరించి అమ్మకం పన్ను వసూళ్లను చేర్చడం కూడా అంత మంచిదికాదు. 1959 నిబంధనలను, ఖచ్చితంగా పాటిస్తే హైదరాబాద్‌లో వసూలయ్యే అమ్మకం పన్ను యావత్తు తెలంగాణాకు కేటాయించ వలసి ఉంటుంది. అప్పుడు ఈ లెక్కలు కూడా సరిగా ఉండవు. వెనుకటి పద్ధతులనే అనుసరిస్తే అమ్మకం పన్ను వసూళ్ల క్రింద తెలంగాణామిగులు నిధులకు 4.77 కోట్లు చేర్చవలసి ఉంటుంది. అప్పుడు మిగులు నిధుల మొత్తం 42.49 కోట్లు కాగలదు.

విద్యుచ్ఛక్తి పథకాల ఖర్చుల విషయంలో ఖర్చుల కేటాయింపు చేయడం చాల చిక్కులతో కూడినదని కుమార్ లలిత్ పేర్కొన్నారు. ఉదాహరణకు తుంగభద్ర, మాచ్‌ఖండ్, మొదలైనవి అంతరరాష్ట్ర పథకాలు. ఇవి నిర్మాణదశలో ఉన్నవి. ఈ పథకాల క్రింద ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు విక్రయిస్తారు. ఇప్పుడు రాష్ట్రంలో ఒకే గ్రిడ్ ఉన్నది. ఈపరిస్థితిలో విద్యుచ్ఛక్తి బోర్డు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విద్యుచ్ఛక్తిని వేరుచేయడం కష్టం. ఈ పరిస్థితులలో 1969 అఖిల పక్ష ఒప్పందం మేరకు మాత్రమే విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో మిగులు నిధుల అంచనా జరిగింది.

ఫిబ్రవరి 28 నాటికే నివేదికను సమర్పించాలని మొదట కోరినప్పటికీ ప్రభుత్వ వివరణలు కొన్ని మార్చి 7 వరకు అందలేదు కాబట్టి నివేదిక సమర్పణ పూర్తికాలేదని పేర్కొన్నారు.

అతి స్వల్ప వ్యవధిలోనే మిగులు నిధుల అంచనా కార్యక్రమం ముగించవలసి వచ్చినదని దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికశాఖ, అకౌంటెంట్ జనరల్ తోడ్పడినందుకు కుమార్ లలిత్ కృతజ్ఞత వెలిబుచ్చారు.

తరువాత ఆయా ఖాతాల క్రింద ప్రభుత్వానికి వచ్చిన వసూళ్ల మొత్తం విభజన వివరాలను ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు.

కేంద్ర ఎక్సయిజ్ డ్యూటీలో, ఎస్టేట్ డ్యూటీలు, రైల్వే ప్రయాణీకులపై పన్నులు వసూళ్ల మొత్తమును 2 : 1 నిష్పత్తిలో విభజన చేశారు.

రాబడిపన్ను, తెలంగాణాలో వ్యవసాయ ఆదాయంపై పన్నును తెలంగాణా లెక్కలో చేర్చాలి. ఇక పోతే కేంద్ర రాబడిపన్ను వసూళ్లలో లభించే రాష్ట్రం వాటా ఆంధ్ర, తెలంగాణాల మధ్య 2 : 1 నిష్పత్తిలో విభజించారు.

భూమి శిస్తు, రాష్ట్ర ఎక్సైజ్, స్టాంపు డ్యూటీ, అడవులు, రిజిస్ట్రేషన్, మోటారు వాహనాలపై పన్ను, అమ్మకం పన్ను, న్యాయశాఖ, జైళ్లు, పోలీసు, విద్య, వైద్యం, వ్యవసాయం, పశుపోషణ, సహకారశాఖ, పరిశ్రమలు, సప్లయి మొదలైన శాఖల క్రింద ఆయా ప్రాంతాలలో వసూలయిన మొత్తం ఆ ప్రాంతం మొత్తంలో చేర్చాలి. ఆంధ్ర ప్రాంతానికి స్పష్టంగా చెంది ఉన్నవాటిని మినహాయించి హైదరాబాద్‌లో వసూలయిన మొత్తం తెలంగాణాకే కేటాయించాలి.

వడ్డీ : ఆయా జిల్లాలలో వసూలయ్యే మొత్తం ఆ ప్రాంతానికే చెందాలి. వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వం సెక్యూరిటీలపై వడ్డీని తెలంగాణాకు , ఆంధ్ర ప్రాంతంలోని పెట్టుబడులపై వచ్చే డివిడెండ్లు, వడ్డీ మొత్తాన్ని ఆ ప్రాంతానికి కేటాయించాలి.

హైదరాబాద్ కేంద్రంలో మిగిలిన వసూళ్లను 2 : 1 నిష్పత్తిలో విభజించాలి.

శాసన సభ్యునకు 'సెలవు' మంజూరు

హైదరాబాద్, మార్చి 14:అనారోగ్యంగా ఉంటున్న శాసనసభ్యుడు శ్రీ శ్వేతా చంపతి రామకృష్ణ రంగారావుగారు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభా సమావేశాలకు హాజరుకాకుండుటకు శాసనసభ నేడు అనుమతి నిచ్చింది.

ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ సాగి సూర్యనారాయణరాజుకు బదులుగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యీ మేరకు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడినదనిసభాపతి ప్రకటించారు.

'మిరపసనాన'

హైదరాబాద్, మార్చి 14: మిరపకాయలనుండి సనాణను తీయడానికి గల అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య, వాణిజ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేటి ఉదయం శాసనసభకు తెలియచేశారు.

నగం పండిన మిరపకాయలనుండి అమెరికాలో సనాణ పిండుచున్నమాట నిజమేనా అనీ, అది నిజమైతే రాష్ట్ర ప్రభుత్వం అందుకు వలసిన యంత్రసామగ్రిని కొనుగోలుచేసి, మన రాష్ట్రంలో అపరిశ్రమను స్థాపించనున్నదా అనీ, ఆయంత్రసామగ్రి ఖరీదు ఏమాత్ర ముంటుందనీ శ్రీ టి. ఎస్. రాజన్ అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి శ్రీ నారాయణ రెడ్డి ఇలా అన్నారు "అమెరికాలోవలెఇక్కడ కూడా మిరపకాయలనుండి సనాణను తీయుడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమెరికానుండి సేకరిస్తున్నది. పూర్తి వివరాలతో సమాచారం అందినవెంటనే ఆట్టి పరిశ్రమను మనరాష్ట్రములో నెలకొల్పడంలో గల సాధక బాధకాలు పరిశీలించబడతవి.



అభ్యుదయ వాణిని వినండి
రేడియో మాస్కో
అనేక విషయములపై మిక్కిలి ఆసక్తి కలిగించు ప్రోగ్రాములను ప్రతిరోజు వినవచ్చును.
తెలుగు (18, 16,19 మీటర్ బాండ్స్)
సా. 5—30గం. నుండి 6 గం.
రా. 8—00గం. నుండి 8—30గం.

బస్సు అమ్మకము
1962 మోడల్ — సుందరం మోటార్సు బాడీ టి. ఎస్. బెంజి బస్సు: వివరములకు: భారత మోటార్సు, ఫోన్ 159రాజమండ్రి. శ్రీ వెంకటరమణ ఫైనాన్స్ కంపెనీ రాజమండ్రి. ఫోన్ నెం. 400

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ
కాలేజి ఆఫ్ వెటెరినరి సైన్సు, తిరుపతి
టెండరు నోటీసు

పశువైద్య కళాశాల, తిరుపతి, చిత్తూరు జిల్లా, తిరుపతి పశువైద్య కళాశాల ప్రిన్సిపాలు, పశుగ్రాసము, దాణా వగైరా 1—4—1969 నుండి 31—3—1970 వరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 17.3.69వ తేదీ సాయంత్రము 3 గంటల వరకు కోరుచున్నాము.

టెండరు వేయదలచినవారు దరఖాస్తు ఫారము ఇతర వివరములు ప్రిన్సిపాలు ఆఫీసు నుండి రూ 5—10 పై డబ్బు రూపమునగాని మనియార్డరు రూపమునగాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారము, డబ్బు ఎట్టి పరిస్థితులలో నైనను వాపసు ఇవ్వబడదు, మరియు సదరు టెండరు ఫారము మరియొకరికి చెల్లనేరదు.

అధికారం పొందిన డీలర్లు: సికింద్రాబాద్ ఎర్ని అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్., ఇంజనీరింగ్ సేల్స్ అండ్ సర్వీస్ కార్పొరేషన్, అగ్రోసైన్సు., హిందూపూర్: స్వామి ఏజన్సీస్., చీరాల: యునైటెడ్ ఎలెక్ట్రికల్ ఏజన్సీస్, మహబూబ్‌నగర్: ఎస్. బి. ఎలెక్ట్రికల్స్, సేల్స్ అండ్ సర్వీస్. విజయవాడ: గురుదత్త ఎలెక్ట్రికల్స్, కుసుమ హరనాద్ ఇంజనీరింగ్ కంపెనీ., రాజమండ్రి: చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్, విజయనగరం: సన్ ఇంజనీరింగ్ కంపెనీ, నిడదవోలు: వేణుగోపాల్ ఇంజనీరింగ్ కంపెనీ.

నేడే మ్యాటినీతో ప్రారంభం!
శ్రీ విజయ – రాజమండ్రి
చలి పిడుగును మరపించే ఆకాశ అగ్గిపిడుగు – ఫిరంగి గుండ్లకు దూరని ఉక్కు శరీరం-మరువరాని మార్వెల్ రహస్యములు.

ఆకాశ అగ్గిపిడుగు CMOOI
(Captain Marvel CMOOI)
—పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్

లోక్ సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

విజయ
పంపులు, మోటార్లు
అమర్చి మీ ఫలసాయము వృద్ధిపరచండి.



విజయ ఫౌండ్రీ కోయంబత్తూరు-18

గిరిజన గ్రామాలలో మంచినీటి కొరత నివారణకు కృషి
ఖమ్మంజిల్లాకు ప్రభుత్వం రు. 2.5 లక్షలు మంజూరు

భద్రాచలం, మార్చి 14: గిరిజన గ్రామాలలో మంచినీటి ఎద్దడి నివారణకై ప్రభుత్వం రు. 2.5 లక్షల రూపాయలు ఖమ్మం జిల్లాకు మంజూరు చేసినదని, వారం రోజులలో ఈనివారణకార్యక్రమం మొదలుపెట్టబడునని జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమ్‌చంద్ పాటిదార్ తెలియజేశారు.

సింగరేణి కాలరీ కంపెనీ 2 రిగ్గులు, వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్‌వారు రెండు కంప్రెషర్లు సరఫరా చేస్తున్నారని, అవి రాగానే పని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

వేసంగిలో మంచినీటి కొరత తీర్చుటకై తీవ్ర కృషిచేస్తున్నామన్నారు.

గిరిజనప్రాంతాలకు 127 రేడియో సెట్లుమంజూరు

గిరిజన గ్రామాలలో రేడియో ప్రసారాల ద్వారా ఆధునిక వ్యవసాయం, తదితర కార్యక్రమాలు చేపట్టుటకై ఈసంవత్సరం గిరిజన గ్రామాలలో నుమారు 127 రేడియో సెట్లను మంజూరు చేశామని అతిత్వరలో వీటిని నెలకొల్పుతామని జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమ్‌చంద్ పాటిదార్ వెల్లడించారు. ప్రస్తుతం 84 రేడియోలుమాత్రం కలవని భద్రాచలం, నూగూరు,బూర్గంపాడ్ తాలూకాలలోని గిరిజన గ్రామాలలో ఇంకా నెలకొల్ప బడగలవని ఆయన చెప్పారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మికప్రతినిధుల ఎన్నిక

ఐ. యల్. టి. డి. కంపెనీ కార్మిక ప్రతినిధుల ఎన్నిక శ్రీపంతి వీరాస్వామి (కంపెనీ పర్సనలు ఆఫీసరు) జరిపించారు.

ఫెడరేషన్ తరపున అభ్యర్థులకు 188 వోట్లు వచ్చాయి. అభ్యర్థులు శ్రీయుతులు బండారు పుల్లమ్మ, మంగిపిరస్వాములు ఎన్నికయ్యారు. ప్రత్యర్థులకు (యూనియన్) 135 వోట్లు వచ్చాయి. (స. వి.)

విజయవాడలో భజన కార్యక్రమం

విజయవాడ, మార్చి 14: మద్రాసుకు చెందిన ఆడదానంద భజనబృందం వారు నిన్న సాయంత్రం కోటరి ఆడిటోరియంలో 3 గంటలసేపు తమ కార్యక్రమం నిర్వహించారు. వీరు ఉత్తర హిందుస్థానంలో పర్యటించి మొన్నరాత్రి కలకత్తానుంచి ఇక్కడకువచ్చారు. వీరికి డాక్టర్ వి. రామమూర్తి నాయకత్వం వహిస్తున్నారు. ఈబృందంలో 55 మంది సభ్యులు వున్నారు.

గాంధీనగరం భక్తబృందం అధ్యక్షులు శ్రీ జి. కె. మోహనరావు, న్యాయవాదసంఘం, కన్నడ సేవాసంఘం, మొదలైన సంస్థల తరపునభక్తబృందంవారికిపూలమాలలు వేశారు.

క్రీడాలోకం

మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్‌చే 417 పరుగులు
నర్స్ డబుల్ సెంచరి

క్రైస్ట్‌చర్చి, మార్చి 14: ఇక్కడ వెస్టిండీసు, న్యూజీలాండ్ మధ్య జరుగుతున్న ఆఖరి మూడవ టెస్టులో వెస్టిండీస్, తన మొదటి ఇన్నింగ్సులో 417 పరుగులు చేసింది. ప్రతిగా, నేటి ఆట ఆఖరుకు న్యూజీలాండ్ 2 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసింది.

నేటి ఆటలో, నర్స్ విన్యాసకన్న విజృంభించి 258 పరుగులతో డబుల్ సెంచరి చేశాడు. న్యూజీలాండ్‌లో ఇంతవరకు ఇంతటి బాటింగ్ చూడలేదని వార్త. నర్స్ 35 ఫోర్లు, ఒక సిక్సరు చేశారు. ఆఖరిలో సిక్సరు చేయబోయి స్టంపు చేయబడ్డాడు.

నిన్న ఆటలో నర్స్ దూకుడుగా బాట్ చేసి, 122 పరుగులతో సెంచరీచేసి అజేయంగా వున్నాడు. అప్పటికి కార్యూ 82 పరుగులతో వున్నాడు. ఆఖరిలో చిన్న జల్లు పడుతున్నా, వీరు బాట్ చేయవలసి వచ్చింది. వెలుతురు లేనందున, ఆఖరి గంటన్నరలో ఆట ఆపివేయబడింది. నేటి లంచ్ వేళకు వెస్టిండీసు 2 వికెట్ల నష్టానికి 305 పరుగులు చేయగా, వెస్టిండీసు పెద్ద ఆధిక్యం పొందే సూచన కన్పడింది. అయితే, లంచ్ తర్వాత, వెస్టిండీసు బాట్స్‌మన్ పూర్తి ఫలితం దృష్టిలో వుంచుకొని, వేగంగా పరుగులు చేయుటకు పూనుకొని మిగతా 8 వికెట్లు 112 పరుగులకే పోగొట్టుకున్నారు.

న్యూజీలాండ్ బాట్స్‌మన్ కూడా వెనుకాడక తమ సహజధోరణితో బాట్ చేశారు.

త్రిపురపై బెంగాల్ గెలుపు

బెంగుళూరు, మార్చి 14: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్పులో, బెంగాల్, త్రిపురను 3–0గోల్స్‌తో ఓడించింది.

దేశంలో ప్రముఖ జట్టులో ఒకటైన బెంగాల్ చిన్న త్రిపురపై 40 నిముషముల వరకు గోలు చెయ్యలేక పోయింది. పైగా, త్రిపుర అవలంభించిన మొదటి డిఫెన్సు వద్దతులకు ప్రతిగా, బెంగాల్ ఫార్వర్డులు వ్యూహములు పన్నలేక పోయారు. ఆట మొదటినుంచి చివరవరకు, బంతి త్రిపుర సగంలోనే వుంది కాని, గోల్సు మాత్రం సాధ్యంకాలేదు. త్రిపుర గోలుకీపర్ వర్మ మరోసారి తన ప్రతిభ చూపాడు. బెంగాల్ జట్టులో భారత ఆటగాళ్ళు ఐదుగురు ఆడారు.

పాకిస్తాన్ క్రీడోత్సవంలో ఆస్ట్రేలియా, పశ్చిమ జర్మనీ పరాజయం

లాహోరు, మార్చి 14: ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ హాకీ క్రీడోత్సవంలో, పాకిస్తాన్, మలేసియా, పాకిస్తాన్ జూనియర్స్, ఫ్రాంసు సెమీఫైనలు చేరాయి.

ఒలింపిక్ సెమీ ఫైనలిస్టు పశ్చిమజర్మనీ మలేషియాపై 0–1 గోల్సుతో వోడింది. పెక్కుమంది జర్మన్ ఆటగాళ్ళు ఇక్కడి వాతావరణమునకు అలవడక అస్వస్థతగా వుండినందున వోడారని తెలుస్తోంది.

ఇండియాపై గెల్చి, పాకిస్తాన్‌తో బాటు ఒలింపిక్స్‌లో ఫైనలుకు చేరిన ఆస్ట్రేలియా, పాకిస్తాన్ జూనియర్స్‌పై 0–2 గోల్సుతో వోడటం అందర్ని ఆశ్చర్యపర్చింది. విరామం వరకు ఆస్ట్రేలియా చాంపియన్ జట్టు వలె ఆడింది. ఉత్తరార్థంలో ఆస్ట్రేలియన్ ఆటగాళ్లు అలసి, నిదానంగా ఆడారు.

సింహళంపై హైదరాబాద్ ఆధిక్యం

హైదరాబాద్, మార్చి 14: ఇక్కడ సింహళం, హైదరాబాద్ మధ్య జరుగుతున్న వార్షిక టెన్నిస్ పోటీలో, నిన్న మొదటి రోజు ఆఖరుకు హైదరాబాద్, 5–2 ఆధిక్యం పొందింది. మిశ్రా సోదరులు ప్రతిభయే ఇందుకు కారణం.

ఫలితాలు: ఎస్.పి. మిశ్రా— కుమారా 6–1, 6–0, ఎస్.ఎస్. మిశ్రా— ఫెర్నాండ్స్ 6–1, 6–0.

(స్త్రీలు): రేఖామిశ్రా— కొడగొడా 6–3, 6–2, ఫెర్డినాండో— శ్రీమతి జాక్సన్ 6–2, 6–4.

మిక్సెడ్ డబుల్సు: ఎస్.పి. మిశ్రా, రేఖా మిశ్రా—పింటో, మల్లెగొడా 6–2,6–4.

వెటరన్స్: జార్జిఎర్నెస్ట్— ఎస్.ఎ.ఖాదర్ 6–2, 6–2 ఏతిరాజులు— డి. సిల్వా 6–4, 4–6, 6–0.

గుప్తాపై కృష్ణారావు గెలుపు

కాకినాడ మార్చి 14: స్థానిక లిటరరీ ఎసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న వోపెన్ స్నూకర్స్ బిలియర్డ్స్ టోర్నమెంటులో ఆర్. కృష్ణారావు (సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్టిట్యూటు) టి.వి. గుప్తా (మద్రాసు)ను 950–734 పాయింట్లతో వోడించాడు.

మొదట్లో చేసిన 66 బ్రేకులతో కృష్ణారావు మొదట్నించి ముందంజలో వున్నాడు. ఇదికాక కృష్ణారావు 54, 51, 59తో, గుప్తా 66, 56లో అర్ధశతం బ్రేకులు చేసినా పోటీ ఆశించిన స్థాయి అందుకోలేదు.

ఫతేమైదాన్ టెన్నిస్

హైదరాబాద్, మార్చి 14: ఇక్కడ ఫతేమైదాన్ వారు నిర్వహిస్తున్న వోపెన్ టెన్నిస్ టోర్నమెంటులో ఎన్. శ్రీనివాసరావు ఖాన్‌ఖాన్‌ను 7–5, 6–3తో వోడించి సెమీఫైనలు చేరాడు.

ఇతర ఫలితాలు: జూనియర్స్: ఆర్.ఎస్. మిశ్రా—ఇబ్రాహీంఖాన్ 6–8, 6–2, 6–2, ఇబ్రాహీంఖాన్—భార్గవ 4–6, 6–2, 8–6, సురేష్—సుధాకర్ 6–1, 6–1, గిరిధర్ ప్రసాద్— శ్రీనివాస్ 6–2, 4–6, 6–2.

సబ్‌జూనియర్స్: జగదీష్‌చందర్— సతీష్ 7–5, 6–1, నస్సీర్—మాధ్యూ 6–3, 6–0, శర్మ—రవీంద్రనాథ్ 6–1, 6–0.

మె.డబుల్స్: గులాంఖాన్, గులామ్ మహమ్మద్—వృద్ధిరాజ్, ప్రభాకరరాజ్ 6–4, 7–5, సురేష్, వెంకటేష్ —భార్గవ, వెంకటేశ్వరరావు 6–1, 7–5, ఎన్. శ్రీనివాసరావు, భానుమూర్తి— గోపాలకృష్ణ, వర్మ 9–11, 6–1, 7–5.

ఇతర వార్తలు

హైదరాబాద్‌లో జరుగుతున్న బి.ఎస్. వెంకటరావు మెమోరియల్ హాకీ టోర్నమెంటులో, ఎ.ఒ.సి. సెంటర్, రిపబ్లిక్ బాయ్స్ క్లబ్‌ను 4–0 గోల్సుతో వోడించి, ఫైనలు చేరింది.

హైదరాబాద్ వై.ఎం.సి.ఎ. 'బి' డివిజన్ కబాడి చాంపియన్‌షిప్ (జాన్‌మాథ్ ట్రోఫీకై) మార్చి 20 నుండి నిర్వహించనున్నది. ఎంట్రీలు 17 వరకు అందచేయవచ్చు.

ఉస్మానియా స్వర్ణోత్సవ స్మారక తపాలాబిళ్లలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవాల సందర్భంగా విడుదలైన మొదటిరోజు కవర్లు, స్మారక తపాలాబిళ్లలు, మార్చి 15 న హైదరాబాద్ జనరల్ పోస్టు ఆఫీస్, ఇమ్మె ఉస్మానియా పోస్టాఫీస్‌వద్ద ఉ. 10–30 కు విక్రయిస్తారు.

స్వదేశాగమనం



శ్రీ ఎస్. కృష్ణమూర్తి, బి.ఎస్‌సి., బి. ఇ. (మెట్) ఎ.ఎం.ఐ.ఐ. ఎం. మెంబర్స్. మైసూరు ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్ భద్రావతి, ఆస్ట్రేలియాలోని మెసర్స్ బోలర్స్ బ్రదర్స్ సంస్థలో "హీట్ ట్రీట్‌మెంటు"లో ఉన్నత శిక్షణ పొంది బెంగుళూరుకు ఆదివారం 16–3–1969 తేది మధ్యాహ్నం 2–10 గంటలకు విమానంలో రానున్నారు. ఆయన ఎస్. వి. శేషప్పగారి (పెనుగొండ తాలూకా, చెరకూరు) పెద్ద అల్లుడు. శ్రీ శేషప్పగారు యిప్పుడు 421 అవెన్యూ రోడ్డు క్రాస్, బెంగుళూరు 2 లో ఉన్నారు.

ఆయన రాకకు సుస్వాగతం పలుకుతూ ఎదురు చూస్తున్న మిత్రులు, బంధువులచే ప్రకటించడమైనది.

రేడియో

ఆదివారం, మార్చి 16
శ. శ. 1890 ఫాల్గుణ 25

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6–30 వందేమాతరం, 6–35 భక్తిరంజని 7–00 తె. వా., 7–15 సంగీత శిక్షణ, 7–30 అమరవాణి, 7–45 నృత్యరూపాలు, 8–30 ఎస్. ఎల్. వసంత కుమారి, మధ్యాహ్నం: 12–30 కార్మికుల కార్యక్రమము, 1–00 రంగవల్లి, 1–40 చిత్రసీమ, 1–50 తె. వా., 2–15 బాలవినోదం, 3–00 అఖండగౌరవం నాటిక, సాయంత్రం: 5–55 ప్రసారవిశేషాలు, 6–05 ప్రాం. వా., 6–25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6–30 గ్రామసీమలు, 7–00 తె. వా., 7–30 లలిత సంగీతం, 7–45 వాద్య సంగీతం, 8–15 భారత సంస్కృతి—ఆంధ్రుల పాత్ర: రెడ్డి రాజులు ప్రసంగం, 8–30 మీరు కోరిన పాటలు, 9–15 రాగం, తానం, పల్లవి నేతి శ్రీరామశర్మ: వయొలిన్, 10–00 సి. హెచ్. పీతాంబరరావు, 11–05 ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6–00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6–10 భక్తిరంజని, 7–00 తె. వా., 7–15 సంగీత శిక్షణ, 7–30 అమరవాణి సంస్కృతకార్యక్రమము, 8–30 బొమ్మరిల్లు, మధ్యాహ్నం: 12–30 కార్మికుల కార్యక్రమము, 1–50 తె. వా., 3–00 అఖండగౌరవం, నాటిక, సాయంత్రం: 5–30 హీరాబాయి బరోడేకర్, 5–55 స్థానిక ప్రకటనలు, 6–05 ప్రాం.వా., 6–15 కస్తూర్బా ఫలి, 7–00 తె. వా., 7–15 పంట సీమలు, 7–45 గానసుధ, 8–00 హైదరాబాద్ వలె, 8–15 చిత్ర తరంగిణి, 9–15 రాగం, తానం, పల్లవి, (హైదరాబాద్ నుండి రిలే), 10–00 హైదరాబాద్ వలె, 11–05 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6–00 వందేమాతరం, మంగళగానం, 6–50 వాద్య సంగీతం, 7–30 చిత్రగానం, 8–00 ఎస్. జానకి, 8–15 జి. వైదేహి, 10–30 హిందూస్థానీసంగీతం, బడేగులాం అలీఖాన్. మధ్యాహ్నం: 1–00 కె. రాజలక్ష్మి: వీణ, 1–30 చిత్రగానం, 1–40 వాద్య సంగీతంగోష్ఠి, 4–30 నాగర్ కోయిల్ ఎస్. గణేశన్, సాయంత్రం: 5–30 చిత్రగానం, 6–45 చిత్రగానం, 8–00 గాత్రం, 10–30 కె. రాజలక్ష్మి: వీణ, 11–00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6–55 వందేమాతరం, మంగళధ్వని, 7–00 తె. వా., 7–15 అంజలి గీతం 7–30 మద్రాస్ ఎ వలె, 8–30 ఆట విడుపు, 9–15 వాద్య సంగీతం, మధ్యాహ్నం: 1–40 మద్రాస్ ఎ వలె, 1–50 తె. వా., 2–00 అఖిలభారత నాటక కార్యక్రమము, హృదయ కమలం, సాయంత్రం: 6–05 మద్రాస్ ఎ వలె, 7–00 తె. వా., 7–15 పి. కె. రామచంద్రన్ పీకే, ఎ.ఎస్. మృణాళిని, 7–30 గీతమాలిక, 8–00 మద్రాస్ ఎ వలె, 11–05 ప్రసార సమాప్తి.

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

పండుగ రోజులు వస్తున్నాయి
ఇప్పుడే శామ్‌సన్స్
కొని వుంచుకోండి

Samsons
ఫ్యాషన్‌లో అగ్రస్థానం • ధర తక్కువ
మీరు చెల్లించే ధర నాణ్యతకు మాత్రమే. ఫ్యాషన్‌కు, స్టైల్‌కు అదనంగా చెల్లించరు. శామ్‌సన్స్ అంతే నైయిల్‌కూడా. దానిలో ఒక భాగమున్నమాట. అందుచేతనే శామ్‌సన్స్ దుస్తులు ధరలో అతి చౌకగాను ఫ్యాషన్‌లో అగ్రస్థానంలోను వుండగలవు. పురుషుల షర్టులు, బుష్‌షర్టులు రు. 6/- నుంచి రు. 50/- వరకు. పురుషుల ట్రౌజర్లు రు. 10/- నుంచి రు. 52/- వరకు రకరకాలు, రకరకాల రంగులలో కలవు. పిల్లల ఉడుపులు: షర్టులు బుష్‌షర్టులు, నిక్కర్లు, ట్రౌజర్లు, జాదా సూట్లు, ఫ్రాక్‌లు రు. 3/- నుంచి రు. 25/- వరకు కూడా. టెరీన్/నూలు షర్టులు కలవు. మురికి మేలిరకం నూలు ట్రౌజర్లు, టెరీన్, టెరీన్/నూలు ట్రౌజర్లు, పాప్లిన్, డ్రిప్-డ్రై, చేనేత, ప్రింటెడ్ బుష్ షర్టులు, షర్టులుకూడా కలవు.

ది బెంగుళూరు డ్రెస్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బెంగుళూరు-27.

ఒకే ఒక చిరునవ్వు

ఒకే ఒక చిరునవ్వు యెంతయో నమస్కయించ వచ్చును. లేక యేదైన సౌజన్య కృత్యము యెవ్వరికైనను. కాని ముఖ్యంగా ఒక క్రొత్తవానికి ఒక క్రొత్త దేశంలో మరియు అటువంటి వారు, భారతదేశము నందలి పెక్కు వింతలను చూచుటకు వేళ్ళకొలది మైళ్ళు పయనించి వచ్చిన ప్రేక్షకులు యీ రోజులలో మనదేశంలో యెంతో మంది వున్నారు. ఇక్కడ కొంత కాలం వుండేవారు. మన చేతి పరిశ్రమ వస్తువులను కొనువారు. మన సేవల నుపయోగించు కొనువారు గత సంవత్సరము విహార యాత్రలు 25 కోట్ల రూపాయల విదేశీ వినిమయమును సంపాదించినది.

అయినను విదేశీయునకు నీవు సహాయము చేయునపుడు నీవు భారతీయ అతిథ్యమనెడి గొప్ప సంప్రదాయమును మాత్రమె కొనసాగించుచున్నావు.

ఒక అతిథి స్వాగతాన్ని అనుభవించుటకు, అతని వాసము సుఖప్రదము చేయుటకు తోడ్పడుచున్నావు. భారతదేశము మనదని పిలిచే హక్కు మనకుంది.

వచ్చేవానికి స్వాగతమిచ్చి ఒక స్నేహితుణ్ణి మరలి పంపించడి!

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టూరిజమ్
గవర్న మెంట్ ఆఫ్ ఇండియా



ASP/TC/31 TEL

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

803929

సంపుటి : 34 సంచిక : 73 విజయవాడ 16-3-1969 ఆదివారం 12 పేజీలు: 15 పైసలు

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టి దానిని ఆయుర్వేదౌషధములు సేవించుట వలన పొందవచ్చును
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

మిగులు నిధులతో తెలంగాణా అభివృద్ధికి త్వరలో సమగ్ర పథకం

ప్రత్యేకరక్షణల అమలుకై 2 విభాగాలు ఏర్పరచనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రంలోని అరాచకశక్తులకు తీవ్ర హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15:

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణలో, విచ్ఛిన్నకర ధోరణుల నిరోధంలో, తెలంగాణా రక్షణల అమలులో, శాసనసభ్యులందరూ తనతో పూర్తిగా సహకరించవలెనని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ఉద్వేగపూరితమైన విజ్ఞప్తి చేశారు.



తెలంగాణా రక్షణల అమలుజరిపే నిమిత్తం త్వరలోనే రెండు ప్రత్యేక వ్యవస్థలను నెలకొల్పనున్నట్లు ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వెల్లడిచేశారు. మిగులు నిధుల వినియోగంపై వెంటనే ఒక పథకం రూపొందించనున్నట్లు ప్రకటించారు.

శాంతిభద్రతలకు భంగకరమైన అక్రమ కార్యకలాపాలను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేయ గలదని, ప్రజా జీవితాన్ని శాంతియుతంగా కొనసాగించడానికి రక్షణ కల్పించగలరని ముఖ్యమంత్రి ప్రకటించినప్పుడు శాసనసభలో హర్షధ్వానాలు మిన్నుముట్టినవి.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోనడానికైనా ప్రభుత్వం వెనుకాడబోదని, ఎటువంటి పరిణామాలు ఎదుర్కొవలసి వచ్చినా ఈ విషయంలో తన వజ్రసంకల్పం చెక్కుచెదరబోదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, అధ్యాపకులు కూడా తమ కోర్కెలు సాధించుకోడానికి ఆందోళన పద్ధతులను అనుసరించడం శోచనీయమని ముఖ్యమంత్రి అన్నారు. బదిలీ, ప్రమోషను, ఉద్యోగాలు, వగైరా సమస్యల విషయంలో అధ్యాపకులు అమాయకులైన విద్యార్థులను ఉపయోగించుకోడం తనకు మరీ బాధ కలిగిస్తున్నదని ఆయన అన్నారు. ఈ ధోరణి కొనసాగితే ఇది ఒక్క రాష్ట్రానికే కాక యావత్తు దేశానికీ తీవ్ర సమస్యగా పరిణమించగలదని ఆయన హెచ్చరించారు.

వరంగల్లు సంఘటనలు

వరంగల్ పట్టణంలో జరిగిన విచారకరమైన సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ, ఈ సంఘటనపై దర్యాప్తు జరిపే నిమిత్తం నియమితులైన ప్రత్యేక కార్యదర్శి తమ నివేదికలో, జిల్లా పరిపాలకులు సక్రమంగా తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించలేకపోయారని పేర్కొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. జనవరి 20వ తేదీ నుండి, 24వ తేదీ వరకు వరంగల్ పట్టణంలో జరిగిన అల్లర్లలో రు 15 లక్షల మేరకు ప్రైవేటు ఆస్తులు నాశనమవడం గాని, లూటీ చేయబడడంగాని జరిగిందనీ, రు 3 లక్షల మేరకు ప్రభుత్వ ఆస్తులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రశాంతంగా జీవిస్తున్న ఆంధ్రులపై సంఘ వ్యతిరేక శక్తులు స్వైర్యంగా అత్యాచారాలు సాగించినప్పుడు తగు చర్యలు తీసుకోలేకపోయిన ఆ జిల్లా కలెక్టర్, డి.ఐ.జి, తదితర ఉన్నతాధికారులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ప్రకటించినప్పుడు సభ చిరునవ్వులతో నిండిపోయింది.

ప్రజల అనుమానాలను తొలగించవలసిన బాధ్యత

తెలంగాణాపై వినియోగించిన నిధుల లెక్కల వివరాలన్నీ తెలియజేసిన పిమ్మట మాట్లాడుతూ "అందువల్ల తెలంగాణాలో ఇన్ని సంవత్సరాలుగా అభివృద్ధి అనేది ఏమీ జరగలేదని అనడం సరియైనది కాదు. అయితే ప్రజలలో ఉన్న అనుమానాలను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన, శాసన సభ్యులపైన, కొంతవరకు ప్రజల పైన కూడా ఉన్నది" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఉపాధ్యాయులు, ప్రభుత్వ సిబ్బంది అనుసరిస్తున్న ఆందోళన వైఖరిని గురించి ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తలిదండ్రులు తమ పిల్లలభవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకపోతే దానివల్ల వచ్చేనష్టం తమకుమాత్రమే కాక యావత్తు రాష్ట్రానికే ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో అత్యధికమైన అర్హతలు గలవారికే ప్రభుత్వరంగంలో గాని, ప్రైవేటు రంగంలోగాని అవకాశాలు ఉంటాయని అటువంటప్పుడు విద్యాభ్యాసం సక్రమంగా లేకపోతే నష్టపోవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు. అందువల్ల విద్యార్థులు ఆందోళనలలోను, రాజకీయ కార్యకలాపాలలోను కాక విద్యపై తమ దృష్టిని కేంద్రీకరించి విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి హితవు చెప్పారు.

విద్యార్థుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి ఎల్లప్పుడూ సానుభూతి వుంటుందనీ వారి సంక్షేమం కోసమే ప్రభుత్వం పాటు పడుతుందనీ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పార్లమెంటరీ సంస్థల మనుగడ

న్యాయం పట్ల గౌరవం ఉన్న ప్రశాంతమైన పరిస్థితులలోనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి దృఢమైన కంఠస్వరంతో అన్నారు.

దీనికి కేవలం ప్రభుత్వానిదే బాధ్యత కాదు. సమాజానికి కూడా. పార్లమెంటరీ సంస్థలను నాశనం చేసే ధోరణులను అణచివేయ

(మిగతా 3 వ పేజిలో)

నాగార్జునసాగర్ నిర్మాణంలో రు 71 లకల పైగా దుబారా

గత ఐదేళ్లలో జరిగినట్లు ప్రభుత్వ ఆడిట్ నివేదిక వెల్లడి

హైదరాబాద్, మార్చి 15: నాగార్జునసాగర్ నిర్మాణం సందర్భంగా గత ఐదేళ్లలో రు 71 లక్షల పైగా మొత్తాన్ని అనవసరంగా ఖర్చు చేసినట్లు నేడు శాసనసభలో సమర్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 1969వ సంవత్సరం ఆడిట్ నివేదికలో వెల్లడి అయింది.

ఈ మొత్తాన్ని 12 పద్దులపై దుబారా చేశారు. అన్నిటిమీద కంటె 1963—64 నుంచి 1966—67 వరకు డిపార్ట్‌మెంట్ ద్వారా ఇసుక సేకరణకు ఎక్కువ మొత్తం రు. 40.30 లక్షలు దుబారా అయింది. కంట్రాక్టర్లు ఇచ్చిన రేట్లు చాలా తక్కువగా వున్నట్లు ఈ నివేదికలో తెలిపారు.

అలాగే మరొక దుబారాఖర్చు 1964—65 లోను, ఆ మరుసటి సంవత్సరంలోను నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ యంత్రాల రవాణాకు అయింది. ఐదు బుల్డోజర్లను పంపారని, వాటిని శ్రీశైలం ప్రాజెక్టు వద్ద పూర్తిగా వినియోగించలేదని, నాగార్జునసాగర్ వద్ద ఆ బుల్డోజర్ల బదులు అంతకంటె ఎక్కువ ఖరీదైన 'టాటమ్ డూపర్ల'ను వాడవలసి వచ్చిందని, రాష్ట్ర అధికారులు తెలిపిన అలవెన్సులు మొదలైన వాటిని లెక్కచూచినా, ఈ పద్దుక్రింద మొత్తం రు. 18.27 లక్షలు అదనపు ఖర్చు అయినట్లు ఈ నివేదికలో తెలిపారు.

ఇంకా ఇతర పద్దులపై అదనపు దుబారా ఖర్చు అయింది.

అత్యవసర సమయాలలో వాడే గేట్లు పనిచేయనందున రు. 3.91 లక్షలు, మట్టి డామ్‌కు అవసరమైన మట్టి చలకుర్తిలో చౌకగా లభ్యమయ్యేది. కాని నుంకేశుల నుంచి తెప్పించినందున మట్టి రవాణాకు రు. 2.20 లక్షలయింది.

ఎడమ కాల్వ ప్రధాన రెగ్యులేటర్‌పై రాతిమంటపం నిర్మాణం పని డిపార్ట్‌మెంట్ ద్వారా నిర్వహించినందున రు. 1.83 లక్షలైంది.

డామ్ తలుపుల భాగంలో కాంక్రీట్ చేయడానికి డిపార్ట్‌మెంట్ పనిక్రింద రు. 1.51 లక్షలు. దీనికి కంట్రాక్టర్లు తక్కువ మొత్తం కోరారు.

ట్రెజరికి డ్రాఫ్టు చెల్లింపులను జాప్యం చేసినందున వడ్డీ నష్టం రు. 1.28 లక్షలు.

కుడివైపు మట్టి డామ్‌కు త్రవ్వకాల సందర్భంగా 1964 సెప్టెంబరులో ఒక కంట్రాక్టర్‌కు రు. 1.07 లక్షలు ఎక్కువగా చెల్లించారు.

ఎడమ కాల్వకు చిన్న కాల్వను త్రవ్వడానికి కంట్రాక్టర్లతో ఒప్పందంలో నిబంధనలను అమలు జరుపనందున రు. 53,800 లు, విద్యుత్ పరికరాలు మొదలైనవాటిని కంట్రాక్టర్ల రేటుకు బదులు బయట కొనడం వల రు. 16,800 దుబారా ఖర్చుఅయింది.

ఈ మొత్తం పది పద్దులలో అనవసరంగా ఖర్చు పెట్టినది రు. 71,07,600 అని ఈ నివేదికలో తేల్చారు.

మద్యనిషేధం త్వరలో రద్దు?

హైదరాబాద్, మార్చి 15: ఆంధ్రప్రదేశ్‌లో మద్య నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయుటకై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించుచున్నట్లు కనిపిస్తున్నది.

శాసనసభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నమాటలు యీ ధోరణి ఆలోచనా పద్ధతినే ధ్వనించినవి.

రాష్ట్రంలో 'ఆంధ్ర ప్రాంత' ఆర్థిక పాటవాన్ని పెంపొందించు సమస్యను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి యిలా అన్నారు "ఇది మద్య నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయుటకై ఆలోచనా పద్ధతితో ముడిపడియున్నది".

ఈమాటలలోని అర్థాంతరాన్ని పసికట్టిన సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

కాశ్మీర్‌లో తిరిగి కల్లోలం తప్పదట

నిర్వాసితుల ఆస్తులగురించి అబ్దుల్లా హెచ్చరిక

శ్రీనగర్, మార్చి 15: జమ్మూలోని ముస్లిం [illegible] ఆపేక్షి ఆక్రమితకాశ్మీర్ నుంచి వచ్చిన నిర్వాసులు స్వార్ధ. ఆక్రమించుకున్న భూములపై వారికి రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్య [illegible] పరచిన పిదప ఏమి చెయ్యవలసినదీ తమ నాయకులు తెలియజేసే వరకు "వేచి వుండవలసిం"దని షేక్ అబ్దుల్లా తన అనుయాయులకు ఆదేశించారు.

షేక్ అబ్దుల్లా నిన్నరాత్రి యిక్కడి ముజాహిద పంజల్ వద్ద జరిగిన అనవ్మతి సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"మేము కల్లోలాన్ని కోరడం లేదు. శాంతిని భగ్నం చెయ్య గోరడం లేదు. అయితే మాకు తప్పని పరిస్థితి కల్పిస్తే మేము రణరంగములో ధైర్యంగా ప్రాణాలు విడుస్తాము. దీనిని పరిహాస ప్రాయంగా భావించ రాదు. ముస్లి

"నిర్వాసులకు భూములపై యాజమాన్యము యిచ్చినట్లయితే రాష్ట్రంలో పరిస్థితి అదుపులో పెట్టడానికి వీలు లేనంతగా తారు మారుకాగలదని. ఇండియాను, ఇక్కడవున్నదాని ఏజంట్లను హెచ్చరించ గోరుతున్నాను."

చైనా రష్యాలమధ్య తిరిగి సంఘర్షణలు

అనేకమంది సోవియెట్ సైనికుల వధ

మాస్కో, మార్చి 15:— చైనా సేనలు దూర ప్రాచ్యం లోని సోవియెట్ భూభాగంపై నిన్న నేడు భారీ ఎత్తున దురాక్రమణకు ప్రయత్నించి, రష్యన్ సైనికులను వధించినట్లు సోవియెట్ యూనియన్ నేడు ఆరోపించింది.

అయితే సోవియెట్ సేనలే నేడు మంచూరియా లోని చెన్‌పావ్ ద్వీపంలోకి చొచ్చుకు వచ్చి, చైనా సరిహద్దు దళాలపై కాల్పులు జరిపినట్లు పెకింగ్ కూడా ఆరోపించింది.

సోవియెట్ ప్రభుత్వం ఈ విషయాన్ని తెలుపుతూ చేసిన ప్రకటనను మాస్కో రేడియోలో వినిపించారు.

మార్చి 2న చైనా, రష్యాల మధ్య సంఘర్షణ జరిగిన డమాన్‌స్కీదీవివద్దనే నిన్న, నేడు సంఘర్షణలు జరిగినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

సాయుధ చైనా సైనికుల ముఠా ఒకటి మళ్ళీ మార్చి 14న సోవియెట్ భూభాగంపై దురాక్రమణకు యత్నించి, నదని, చైనా సేనలు నేడు రష్యా సేనలపై భారీ ఎత్తున శతఘ్నులతోను, మోర్టారులతోను కాల్పులు జరిపినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

"సోవియెట్ భూభాగంపై మళ్ళీ ఇట్టి దురాక్రమణ యత్నాలు జరిగితే, సోవియెట్ రిపబ్లిక్‌లు, ప్రజలు దృఢ సంకల్పంతో దాన్ని ప్రతిఘటించి, అట్టి ఉల్లంఘనలకు తీవ్రంగా సమాధానం చెప్పగల"రని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

చైనా దురాక్రమణ దారులను, సోవియెట్ దళాలు తరిమి కొట్టినవని కూడా మాస్కో రేడియో తెలిపింది.

అయితే ఈ సంఘర్షణలో రష్యా సేనలకు వాటిల్లిన నష్టం గురించి ఆ ప్రకటనలో తెలపలేదు.

చైనా, రష్యాల మధ్య ఉద్రిక్తతను ఇంకా తీవ్రం చేయడానికి, ఇలా దురాక్రమణ వైఖరితో సోవియెట్ వ్యతిరేకోన్మాదాన్ని ముమ్మరం చేస్తున్నదని రష్యా తన ప్రకటనలో అన్నది.

పెకింగ్ ఆరోపణ

హాంగ్‌కాంగ్, మార్చి 15: సోవియెట్ సేనలు నేడు చైనా ఆధీనంలోగల మంచూరియాలోని చెన్‌పావ్ ద్వీపంలోకి చొచ్చుకువచ్చి, చైనా సరిహద్దు దళాలపై కాల్పులు జరిపినట్లు పెకింగ్ ఆరోపించింది.

పెకింగ్ రేడియో ఈ విషయాన్ని ప్రకటిస్తూ "చైనా విదేశాంగశాఖ సోవియెట్ ప్రభుత్వానికి పంపిన ఒక లేఖను పేర్కొన్నది.

ఆత్మరక్షణార్థం చైనా సైనికులు తిరిగి కాల్పులు జరపవలసి వచ్చినట్లు ఆ లేఖలో తెలిపారు.

(సరిహద్దు ఘర్షణపై వార్తలు 9వ పేజీలో)



ఫ్యూమిగ్ & హారిపూం వల్ల అన్ని క్రిమికీటకముల నాశనం నిశ్చయం.



ఆంధ్ర ప్రదేశ్ పంపిణీదార్లు:
పాంచాల్ సేల్సు కార్పొరేషన్
పోస్టు బాక్సు 318, విజయవాడ-2
ఏ ప్రాంతాలవారికైనా ఏజంట్లు కావలెను.

ప్రకటన
క్రొత్త పరిమళముగల
అంబికా దర్బార్‌బత్తి
ది. 1—4—1969 నుండి
15 గ్రాముల ప్యాకెట్టుకు రు. 0-02 పైసలు
30 గ్రాముల ప్యాకెట్టుకు రు. 0-04 పైసలు
ఇప్పుడు ఉన్న ధరల మీద పెంచడమైనది.
ఒక ముఖ్య గమనిక
ది 31—3—69 లోపుగా మాకు చేరు ఆర్డర్లకు మా బాధ్యత లేదు.
ఆర్డరు యిచ్చేవారు ది. 1—4—69 తర్వాత పంపవలసి వుంటుంది.
ఇట్లు
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)
ప్రొ: అలపాటి రామచంద్రరావు
ఫోన్‌నెం: 216 గ్రాములు: అంబికా
ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్.

డిస్ట్రిబ్యూటర్సుకు చక్కని అవకాశం

అంబికా దర్బార్ బత్తి మరియు మా యితర ప్రొడక్ట్సులు ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మదరాసు, కేరళలో అన్ని ప్రదేశములలో స్థానికంగా ఒక్కొక్క పట్టణమునకు ఒక్కొక్క డిస్ట్రిబ్యూటరును నియమించదలచినాము. వారివారి వ్యాపారము అనుభవములతో సేల్సుటాక్సు రిజిష్టర్ డీలర్ అయివుండి చిల్లర వర్తకులకు సక్రమముగా మా ప్రొడక్ట్సులు పంపిణీ చేయుటలో అనుభవముగల డిస్ట్రిబ్యూటర్సుచే అప్లికేషన్సు ది. 31-3-1969 తేదీలోగా మాకు చేరునట్లున్నూ, ఆ యా ప్రాంతములో మా ప్రొడక్ట్సు నెల 1 కి యెంత సరుకు డిస్ట్రిబ్యూట్ చేయగలరో వారి నిశ్చయమైన అభిప్రాయమున్నూ మాకు తెలియపర్చవలసినది. వచ్చిన అప్లికేషనులు పరిశీలన అనంతరము మెరుగుగా వున్న అప్లికేషన్‌దార్లకు మాత్రమే మా నిబంధనలు పంపుతాము.

ఇట్లు,
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)
ప్రొ. ఆలపాటి రామచంద్రరావు
ఏలూరు (ఆంధ్రప్రదేశ్)
ఫోన్ నెం. 216. గ్రాములు: అంబికా.



కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి దంతక్షయాన్ని నివారించండి!





వసంతకాలం వచ్చింది
అన్ని వున్ని గుడ్డలు, బ్లాంకెట్లు
సీజనుకు దాచిపెట్టే ముందు
వాటిని చిమ్మెట పురుగులు
కొట్టకుండా
డ్రై క్లీనింగు చేయించుకోవాలి.
పాలిథిన్‌తో ఎయిర్ టైట్ ప్యాకింగుకు అడగండి
మీ సర్వీసుకు 19 బ్రాంచీలు
ఫ్యాషన్స్ (రిజిస్టర్డ్)
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్
హైదరాబాద్ - సికింద్రాబాద్



హాయిగా వుండండి
ఆరోగ్యంగా కనపడండి
సఫి వాడండి
రక్తశుద్ధికారి

విశ్వవిద్యాలయాల కీలక పాత్ర

ఉస్మానియా తపాలాబిళ్ల విడుదలచేస్తూ గవర్నరు ప్రస్తుతి

హైదరాబాద్, మార్చి 15: విద్యార్థుల వెల్లరను ఒకచో సమావేశపరచి, జాతీయ సమైక్యతలు, సంఘీభావాన్ని పెంపొందించడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ వంటటి ప్రముఖ విద్యా కేంద్రాలు అత్యంత ప్రయోజనకరమైన కీలక పాత్రను నిర్వహించవచ్చునని గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయి నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ తపాలా బిళ్ళను విడుదలచేస్తూ అన్నారు.

శ్రీ దేశాయి యింకా యిలా అన్నారు "మన దేశంలోని ప్రధాన విద్యా కేంద్రాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒకటి, ఇంతటి గొప్ప విశ్వ విద్యాలయానికి చాన్సలర్‌గా ఉండడం నాకు గర్వహేతువు. భారత శిల్పకళా సంస్కృతిని విదేశీయులకు సులభగ్రాహ్యమైనట్టు పద్ధతిలో యిట్టి తపాలా బిళ్ళను విడుదల చేయుచున్న తంతితపాలా శాఖను అభినందిస్తున్నాను"

ఇంతకు పూర్వం పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ డి. ఎల్. రామచందాని ప్రసంగిస్తూ యిలా అన్నారు "బహువర్ణ మనోజ్ఞ తపాలా బిళ్ళను ముద్రించగల ముద్రణాలయం ఒకటి అచిరకాలంలో మన దేశంలో స్థాపించబడనున్నది. ప్రస్తుతం నాసిక్‌లో ఉన్న తపాలా బిళ్ళల ముద్రణాలయం రెండు రంగులకంటె ఎక్కువ రంగుల బిళ్ళలను ముద్రించజాలదు. ఇంకా అందమైన తపాలా బిళ్ళను యితోధికంగా విడుదలచేయవలసిన ఆవశ్యకతను తంతి తపాలాశాఖవారు గుర్తించారు. లక్సెంబర్గు, డెన్మార్కు వంటి చిన్న దేశాలు రంగుల తపాలా బిళ్ళల అమ్మకంతోనే తమ ఖజానాలను నింపుకొనుచున్నవి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ ఎస్. బి. దేశపాండే వందన సమర్పణ చేశారు.

శ్రీ కీలకనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ త్రయోదశి
1969 మార్చి 16, ఆదివారం
బహుళ త్రయోదశి: ప 12—18
ధనిష్ట: ఉ 9—46
వర్జ్యం: సా 4—44 ను 6—17 వరకు

ప్రకృతి పురుషుల వేరొనర్చే సాంఖ్య పద్ధతి

ప్రకృతి పురుషులను వేరుచేసే సాంఖ్యుల పద్ధతికూడా ఏకాగ్రతా సాధనకు సహాయకమే. మనస్సును సాక్షి స్థానంతో నిలిపి మనః ప్రాణ దేహ ప్రవృత్తి సంతమా తనకు సంబంధించని దానిగ పరిగణించడం ఇందు జరుగుతుంది. ఆ ప్రవృత్తి అంతా ప్రకృతికి సంబంధించినదై ప్రకృతిచేత ప్రదర్శించబడుతూ వున్నదిగా సాధకుడు భావిస్తాడు. దీని ఫలితంగా, ప్రకృతి వ్యాపారంకంటె తాను వేరని తలపోసే ఒక విధమైన నిశ్చల నీరవ చైతన్యం అతనిలో పెంపొందుతుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రపత్రిక

1969 మార్చి 16 ఆదివారం

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సప్లయి

కౌరవులకు తన సైన్యాన్ని, పాండవులకు తన సారధ్యాన్ని ఇచ్చి ఉభయులూ తనకు కావలసినవారే నని, తనకు ఎవరిపట్ల పక్షపాతం లేదని "నిరూపించుకున్న" శ్రీ కృష్ణుని మించిన రాజనీతి చతురతను ప్రదర్శిస్తున్నారు సోవియెట్ ప్రధాన మంత్రి కొసిగిన్. రష్యా 'ఆత్మబలం' భారతదేశానికీ, 'అంగబలం' పాకిస్తాన్‌కు త్రూచి ఇచ్చినట్లు వీరు ప్రకటనలు చేస్తున్నారు!

రెండు సంవత్సరాలుగా సోవియెట్ రష్యా విధానంలో విపరీతమైన మార్పు వచ్చినది. భారతదేశం పట్ల వెనుకటి స్నేహభావం కన్పించడం లేదు. హఠాత్తుగా పాకిస్తాన్ రష్యాకు ఆత్మబంధువైంది. కొత్త ఒక వింత, పాత ఒక రోత అన్న ధోరణిలో సోవియెట్ నాయకులు ప్రవర్తిస్తున్నారు. లోగడ ఏ విధానాలకై తే పశ్చిమ రాజ్యాలను దుయ్యపడుతూ వచ్చిందో ఆదే విధానాలను రష్యా ఈ రెండు మూడు సంవత్సరాల్లోనూ అనుసరిస్తూ ఉన్నది.

భారత ఉపఖండంలో ఉద్రిక్త పరిస్థితులను కల్పించే పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి విధానాన్ని రష్యా పశ్చిమ రాజ్యాలకంటే ఎక్కువ ఆసక్తితో, ఉత్సాహంతో అనుసరిస్తూ వున్నది. భారతదేశం ఎప్పటి కప్పుడు ఆధిక్షేపణలను తెలుపుతూవున్నా సోవియెట్ నాయకులు పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయి చేయడం మానలేదు. ప్రారంభంలో ఈ ఆయుధాలు అంత ప్రధానమైనవి, ప్రమాదకరమైనవి కావని భారత ప్రభుత్వాన్ని సమాధాన పరచడానికి ప్రయత్నించారు. క్రమంగా లోగడ అమెరికా చెపుతూ వచ్చిన సమాధానాలనే రష్యా నాయకులూ చెపుతూ వస్తున్నారు.

ఈ ఆయుధాలను పాకిస్తాన్ భారతదేశంపై ఉపయోగించదని రష్యా నాయకులు చెప్పారు. అయినా, పాకిస్తాన్‌కు ఇస్తున్న ఆయుధాల కంటె పటుత్వమైన ఆయుధాలను భారత దేశానికి ఇస్తున్నామని అన్నారు. ఈ ఆయుధాల వ్యాపారం రష్యా—భారత మైత్రికి అంతరాయం కాదని వెనుకటికంటె గట్టిగా, పెద్దగా సోవియెట్ నాయకులు హామీలిస్తున్నారు.

చైనా ప్రాబల్యం నుంచి పాకిస్తాన్‌ను తప్పించా లనే ఆశతో రష్యా ఈ విధానాన్ని అనుసరించుతూ వుండవచ్చును. చైనా — రష్యా సరిహద్దులలో కొంతకాలంగా సంభవిస్తున్న సంఘర్షణల దృష్ట్యా, పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను గట్టి చేసుకోవడం అవసరమని సోవియెట్ నాయకులు భావించి యుండవచ్చును. కాని, పాకిస్తాన్ మైత్రి నిలకడగా ఉండదని, ఆధారపడతగిన మిత్రులు పాకిస్తాన్ నాయకులు కాదని సోవియెట్ నాయకులు గ్రహించడానికి ఎంతోకాలం పట్టదు.

ప్రపంచంలో అన్ని దేశాలతోను పాకిస్తాన్ ఆయుధాలను పొందే ఒకే ఒక ఉద్దేశంతో మైత్రి నెరపుతూ వుంది. ఎవరికి ప్రీతికరమైన వాదం వారిపద్ద చేస్తూ అపారంగా ఆయుధాలను సంపాదిస్తున్నది. పశ్చిమ రాజ్యాలతో కలసి ఏర్పాటు చేసుకున్న రక్షణ ఒడంబడికలను, చైనాను తృప్తి పరచడానికి, రష్యా అభిమానాన్ని సంపాదించడానికి కాదన్న పాకిస్తాన్, ముఖ్యంగా అమెరికాతో అవసరం ఏర్పడినప్పుడు చైనా, రష్యాల అపేక్షలకు విరుద్ధమైన విధానాలను అనుసరించితే, ఆశ్చర్యపడవలసినది ఏమీ వుండదు.

మూడు సంవత్సరాల క్రితం, భారత ఉపఖండంలో శాంతిని సుస్థిరంచేసి, పాకిస్తాన్—భారతదేశాల మధ్య సఖ్యతను పెంపొందించా లనే కోరికతో సోవియెట్ ప్రధాని కొసిగిన్ తాష్కెంట్ ఒడంబడికను కుదిర్చారు. పాకిస్తాన్ ఆ ఒడంబడికను ఉల్లంఘిస్తూ వున్నదని భారతదేశం ఎప్పటి కప్పుడు సోవియెట్ నాయకులకు స్పష్టంచేస్తూ వున్నా, పాకిస్తాన్‌ను మందలించ లేదు. కాగా ఇప్పుడు పాకిస్తాన్‌కు భారీయెత్తున యుద్ధ సామగ్రిని సప్లయి చేస్తూ, రష్యా నాయకులు కూడా ఆ ఒడంబడిక లక్ష్యానికి భంగం కలుగచేస్తున్నారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని పాటించని పాకిస్తాన్ వైఖరిని పరోక్షంగా సోవియెట్ నాయకులు సమర్థిస్తున్నారని స్పష్టమవుతున్నది. కాశ్మీరు విషయంలో కూడా రష్యా ధోరణిలో కొంత మార్పు వచ్చింది. చైనా—భారతదేశ సరిహద్దు వివాదంలో మొదట చైనాను సమర్థించి, తరువాత చైనా నాయకుల సోవియెట్ వ్యతిరేక తత్త్వం కావడంతో తిరిగి భారతదేశ వాదాన్ని సమర్థించడంతో సోవియెట్ నాయకులు ఎంతటి కమ్యూనిస్టులైనా అవకాశ వాదులేనని స్పష్టమైంది.

ఎవరిని విశ్వసించి, ఎవరిమీద ఆధారపడి లాభం లేదని, ఆత్మవిశ్వాసంతో స్వశక్తిపై ఆధారపడేందుకే భారతదేశం కృషి చేయవలసి వుంటుందని సోవియెట్ విధానాల వల్ల తెలిసి వచ్చింది. ప్రభుత్వం ఈ యదార్థ స్థితిని గ్రహించి, నూతన విధానాన్ని రూపొందించుకో వలసి వున్నది. పాకిస్తాన్‌కు సప్లయి చేసిన టాంకులను భారతదేశానికి చేస్తున్న మాటసహాయం ప్రతిఘటించ లేదని సోవియెట్ నాయకులు గ్రహించేటట్లు చేయవలసి ఉంటుంది.

అపోలో విజయ యాత్ర

అమెరికా ప్రయోగించిన అపోలో—9 వ్యోమనౌక అంతరిక్షంలో వివిధ ప్రయోగాలు చేస్తూ పది రోజుల పాటు 151 భూ ప్రదక్షిణములు గావించి, సురక్షితంగా అనుకున్న ప్రకారం భూమికి తిరిగి రావడంతో మానవుని చంద్రమండల యాత్రా సన్నాహ చరిత్రయందు మరొక ముఖ్యమైన ఘట్టం ముగిసిన దని చెప్పవచ్చు.

దీనికిపూర్వం ప్రయోగించబడిన అపోలో — 8 వ్యోమనౌక విజయ గాథతో పోల్చిచూస్తే అపోలో—9 సాధించినది స్థూల దృష్టికి ఏమంత అద్భుతావహమైనదిగా చూపట్టక పోవచ్చును. అపోలో —8 తో ప్రయాణం చేసిన వ్యోమయాత్రికులు భూ ప్రదక్షిణములు చెయ్యడంతో పాటు చంద్రోపరితలానికి 70 మైళ్ల దూరంలో చంద్రమండల ప్రదక్షిణములు కూడా చేసి, విజయవంతంగా భూమికి తిరిగిరావడం జరిగింది. అపోలో — 9 యాత్రికులు ఆ విధంగా చంద్ర మండల సమీపానికి పోయిన వారు కాదు.

కాని, భూప్రదక్షిణములు చేస్తూ వుండే వ్యోమనౌక నుండి చంద్ర నౌకను వేరు చెయ్యడం, తిరిగి కలపడం అనే ప్రయోగములను నిర్దుష్టంగా మొనరించడం కొరకై ప్రధానంగా అపోలో — 9 ప్రయోగం నిర్వహించ బడింది. చంద్రనౌక చంద్రమండలానికి వెళ్లడం, రావడం అనే ప్రక్రియలు ఈ ప్రయోగం ద్వారా మిక్కిలి సుగమం చెయ్యబడినట్లుగా చెప్పబడు తున్నది. చంద్ర మండలానికి మానవుని పంపడానికై ఇకమీద ఎట్టి వెరకోచముూ పొందవలసిన పని లేదు.

కాని, మే నెల మధ్యభాగంలో అమెరికా ప్రయోగించ తలపెట్టిన అపోలో — 10 వ్యోమనౌక చంద్రోపరితలానికి 15 వేల మీటర్ల దూరం వరకూ వెళ్లి రావడానికి మాత్రమే ఉద్దేశించ బడింది. అపోలో — 9 సాధించిన విజయం దృష్ట్యా ఈ ప్రయోగం అనావశ్యకమనీ, చంద్రోపరితలంపై అడుగు పెట్టే మానవుని అపోలో — 9 లోనే పంపవచ్చుననీ కొందరు భావిస్తున్నారు. కాని, తగిన జాగరూకత కొరకై మొదట్నో అనుకున్న పద్ధతి లోనే అమెరికా మే నెలలో ఈ ప్రయోగాన్ని కూడా జరుపడానికి పూనుకో వచ్చును.

ఆటు తర్వాత జులై మధ్యభాగములో అపోలో — 11 ప్రయోగం జరుగుతుంది. మానవుడు పొత్తుగా చంద్రోపరితలం పై అడుగు పెట్టబోయేది ఈ సందర్భంలోనే. అనుకొన్న ప్రకారం ప్రతి ప్రయోగమూ విజయవంతమౌతూ వున్న ప్రస్తుత పరిస్థితులలో, ఇది కూడా విజయవంతం కాగలదనియే దృఢంగా విశ్వసించవచ్చు. ఇంకొక నాలుగు నెలలు వోపిక పట్టితే, ఆ అద్భుత సమాచారం కూడా మన చెవులబడి తీరుతుంది. ఇందులో సంశయించ వలసినది ఏమీ లేదు.

అపోలో —9 ప్రయోగానికి, అమెరికాకు 340 మిలియన్ డాలర్లు—అనగా 255 కోట్ల రూపాయలు ఖర్చు అయినదంటే ఈ అంతరిక్ష యాన కార్యక్రమం లెంత వ్యయ భరితములో తెలికగా ఊహించుకో వచ్చు. కాని, ఎంత వ్యయముతో కూడినదైనా వీటిని సాధించి తీరాలనే అమెరికా నిశ్చయించుకున్నది. ఈ విషయంలో రష్యా కూడ అమెరికాకు తీసిపోయే లక్షణము లేవీ కనిపించడంలేదు. కాని, ప్రస్తుత పరిస్థితులలో మానవుని మొట్ట మొదటగా చంద్ర మండలానికి పంపిన ఘనత తప్పని సరిగా అమెరికాకే దక్కేటట్లున్నది.

అపోలో —9 వ్యోమనౌక యాత్రికులు భూమికి దిగివచ్చిన సందర్భంలో వారికి సుస్వాగతం పలికి వారి విజయాన్ని శ్లాఘిస్తూ ప్రెసిడెంట్ నిక్సన్ భూలోకవాసు లెల్ల రకూ ఉపయోగకరంగా పరిణమించగల ఒక నవయుగానికి ఈ యాత్ర శుభారంభం చేస్తున్నట్లు వర్ణించారు. అంతరిక్ష యాత్రల ద్వారా తాను సంపాదించిన విజ్ఞాన సంపత్తి నంతనూ అమెరికా ఏ తీరున వినియోగించ బోతుందనే దానిని బట్టి గాని, ఈ మాటల విలువను అంచనా కట్టడానికి వీలు లేదు. స్వార్థచింతచే కలుషితం కాని లోకకల్యాణమే అమెరికాకు ఏడుగడ కాగలిగితే అంతకంటె కావలసిన దేముంటుంది ?

'గవర్నర్ గోబాక్' నినాదాలు

ఉస్మానియాలో ప్రత్యేక తెలంగాణా ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 15: నేటి ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో, 'గవర్నర్, తిరిగి పో,' 'ప్రత్యేక తెలంగాణా కావాలి', అని కేకలు వేసిన దాదాపు 200 మంది విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు. పోలీసులు విద్యార్థులను చెదరగొట్టే నిమిత్తం లాఠీలు, కేన్లు ఉపయోగించారు.

ఉస్మానియా యూనివర్సిటీ స్వర్ణోత్సవాల చిహ్నంగా గవర్నర్ నేటి ఉదయం ఒక తపాలా బిళ్ళను విడుదల చేశారు. ఈ సందర్భంలో విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. పోలీసులు తరిమి కొట్టగా, ప్రదర్శకులు ఆర్ట్సు కళాశాలవైపుకు వెళ్ళారు. ఆర్ట్సు కాలేజీ ఇంజనీరింగ్ కళాశాలలమధ్యగల రోడ్డుపై వెళ్ళుతున్న ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు రువ్వారు. ఒక బస్సు కండక్టరుకు నెత్తురు వచ్చేటట్లు తీవ్రంగా గాయాలు తగిలాయి. బస్సుల అద్దాలు పగిలిపోయాయి. ఒక బస్సు బాగా దెబ్బతిన్నది. ప్రయాణీకులు మాత్రం గాయపడినట్లు వార్తలేవి లేవు.

ఆ4. టి. సి. అధికారులు ఈ మార్గంలో బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలుపు చేశారు.

తాము పోలీసులను పిలవలేదని, గవర్నర్ వస్తున్నారు కాబట్టి ఆవరణలో బందోబస్తు ఉన్నదని తాత్కాలిక వైస్ చాన్సలర్ శ్రీ నరోత్తమ రెడ్డి ఆంధ్రప్రభ విలేఖరికి తెలిపారు.

బూర్గంపాడు, నూగూరు తాలూకాల్లో నక్సలైట్లు

శ్రీమతి వాణీ రమణరావు వివరణ

భద్రాచలం, మార్చి 15: బూర్గంపాడు, నూగూరు తాలూకాలలో నక్సలైట్ల కార్యకలాపాల వల్ల భారీ భూస్వాములు తమ ప్రాణాలకు, ఆస్తికి ముప్పువాటిల్లుతుంద నే భయంతో ఉన్నారని శ్రీమతి వాణి రమణారావు (ఎం. ఎల్. సి.) నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు. పోలీసులు రక్షణ కల్పించి స్థానికుల విశ్వాసం కూడా పొందేదాకా విశ్రాంతి తీసుకోవడానికి వీలులేదని ఆమె అన్నారు.

వరంగల్లు జిల్లా నుండి నలుగురు స్త్రీల నాయకత్వంలో సుమారు 50 మంది నక్సలైట్లు వచ్చి నూగూరు తాలూకాలో నిలబడ్డారని, ప్రవేశించి, స్థానిక గిరిజనులను ఆకట్టుకుంటున్నట్లు తెలుస్తున్నదని ఆమె చెప్పారు. ఇప్పుడే కొంత మంది గిరిజనులు నక్సలైట్ల పక్షంలోకి పోయారని కూడా ఆమె చెప్పారు.

ప్రజలు తమ పక్ష రాజకీయాలను, పార్టీ సిద్ధాంతాలను, విస్మరించి నక్సలైట్ల కార్యకలాపాలను ప్రతిఘటించడానికి సంసిద్ధులు కావాలని, వారికి సైనిక శిక్షణ యివ్వాలని ప్రభుత్వం ఒకప్పుడు నిరాకరించిన సలహాను, ఆమె పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం ఈ నక్సలైట్ల కార్యకలాపాలను రాజకీయమైనవిగా భావించరాదని, దానిని విద్రోహ ప్రయత్నంగానే పరిగణించాలని శ్రీమతి వాణి రమణారావు స్పష్టీకరించారు. (ఏ. పి.)

వ్యాఖ్యలు

సముచిత నియామకం

డాక్టరు డి.ఎస్. రెడ్డి సెలవు కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవికి శ్రీ పాకాల నరోత్తమరెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నభినందించవలెను. శ్రీ నరోత్తమరెడ్డికి ఉపాధ్యక్ష పదవి బాధ్యతల నిర్వహణకు అవసరమైన అర్హతలతోబాటు, అనుభవము, సామర్థ్యము కూడా వున్నవి. విద్యార్థి దశ నుంచి, ఆయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అతి సన్నిహితమైన సంబంధంవుంది. తెలంగాణా యువ నాయకులలో ప్రముఖుడు. రాజ్యసభ సభ్యుడుగా, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడుగా రాష్ట్ర వ్యవహారాలలో ప్రధానమైన పాత్రను నిర్వహించారు.

నేడు విద్యార్థి లోకములో ప్రబలి వున్న అసంతృప్తి, తిరుగుబాటు ధోరణులలో విద్యా సంస్థలను నిర్వహించే వారికి కావలసిన నిదానము, నిగ్రహము, మాట పంచితనము, సమస్యలను అర్థం చేసుకునే శక్తి శ్రీ నరోత్తమరెడ్డికి అవసరమైన మోతాదులో వున్నవి. స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డిగారు స్థాపించిన 'గోలకొండ' పత్రిక సంపాదకులుగా, నిర్వాహకులుగా శ్రీ నరోత్తమరెడ్డి తెలంగాణా మహానాయకుల సంప్రదాయాలను అందరి మన్ననలకు పాత్రమగు విధంగా నిర్వహించినారు. ఖచ్చితమైన భావాలు, దృఢమైన అభిప్రాయాలు వున్నా రాజకీయాలలో రాజీలు తప్పనిసరేగాక, కొన్ని సందర్భాల్లో అవసరమని గుర్తించినవారు శ్రీ నరోత్తమరెడ్డి.

విద్యార్థుల సమస్యలను, విశ్వవిద్యాలయ అవసరాలను తెలుసుకున్న శ్రీ నరోత్తమరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విశ్వాసాన్ని కూడా పరిపూర్ణంగా పొందివున్నారు. గనుక, రెండు మూడు సంవత్సరాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రగతికి ప్రతిబంధకంగా వుంటున్న ఆర్థిక, రాజకీయ సమస్యలను సులభంగా, అతి శీఘ్రంగా పరిష్కరించగలరని ఆశింపవచ్చును. తాత్కాలిక బడ్జెట్‌లో రాష్ట్రం లోని మిగతా రెండు విశ్వవిద్యాలయాల కంటె ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఎక్కువ నిధులను కేటాయించారు. ఈ విశ్వ విద్యాలయ ఆర్థిక పరిస్థితి కొంత కాలంగా ఆందోళనకరంగా వుంటున్నది.

ఇటీవలనే స్వర్ణోత్సవం జరుపుకుని దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ప్రసిద్ధికెక్కినది. డాక్టర్ డి. ఎస్. రెడ్డి పదవీకాలం ఏప్రిల్ నెలాఖరుతో పూర్తికానున్నందున శ్రీ నరోత్తమరెడ్డిని శాశ్వత ఉపాధ్యక్షుడుగా నియమించ వచ్చును. అలా చేయడం వల్ల తెలంగాణాకిచ్చిన హామీలను అన్ని రంగాల లోనూ పాటించడానికి, ఎవరు ఎలా ప్రవర్తించినా, ఎందరు ప్రతిఘటించినా జనవరి 19 ఒప్పందాన్ని ప్రభుత్వము అమలుజరిపి తీరుతుందని ముఖ్యమంత్రి స్పష్టంగా వెల్లడించకలిగారు.

నెల్లూరు మెట్టతాలూకాల్లో నీటి పరిస్థితి

నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాలలో మంచినీటి కొరత తీవ్రమౌతున్నది. మూడు సంవత్సరాలు వరసగా వర్షాలు లేనందున నూతులు పూర్తిగా ఎండిపోయినవి. భూమిలో తేమ కూడా లేనందువల్ల నూతులను లోతు చేసినా ప్రయోజనం వుండేటట్లు కన్పించదు.

దర్శి, కనిగిరి, పొదిలి తాలూకాల్లో నూతులను లోతుచేసే కార్యక్రమం ప్రారంభమైనట్లు కలెక్టరు ప్రకటించారు. ఇందువల్ల నీటికొరత తీరుతుందన్న ఆశ అధికారులకు కూడా వున్నట్లు కన్పించదు. కందుకూరు తాలూకాలో 430 అడుగుల లోతుకు పోయినా బిందెడు నీరు లభ్యం కావడం లేదని కలెక్టరు చెప్పారు. ఈ పరిస్థితులలో ఎన్ని రిగ్గులు పనిచేసినా, ఎంత లోతుకు పోయినా పరిస్థితి మెరుగయ్యే అవకాశం లేదనిపిస్తున్నది.

ఇదివరలో ఏరి అసలు పూర్తయి, పథకాలు ఆమోదం పొంది, నిధులు మంజూరు అయినా పనులు మాత్రం ప్రారంభం కానందువల్ల పరిస్థితులలో మార్పు రాలేదు. వర్షించని మబ్బుల్లాగ వుండిపోతున్నవి ప్రభుత్వ వాగ్దానాలు.

మూడు సంవత్సరాల క్రితం పునాది రాయి పడిన కనిగిరినీటి పథకం పూర్తి అయినా ఆ తాలూకాలో పరిస్థితి కొంత మెరుగై వుండేది. పునాది రాయి కూడా కన్పించని స్థితి ఏర్పడింది.

కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు కె.ఎల్. రావు గాంధీ శతజయంతి సంవత్సరంలో గ్రామాల మంచినీటి కొరతను పూర్తిగా తీర్చాలని అందుకు పథకాలు సిద్ధం చేసి వెంటనే అమలు జరుపవలసి వుంటుందని సూచించారు. ఈ సమస్యా పరిష్కార బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే స్వీకరించవలసి వుంటుంది. రాష్ట్రాలకు నిధులు మెట్ట ప్రాంతాల్లోని నూతుల్లాగానే నిండుకున్నవి. అనవసరమైన వ్యవహారాలలో రాష్ట్రాల స్వేచ్ఛను పరిమితం చేయడానికి ఆలోచన చేస్తున్న ప్రభుత్వం అవసరమైన ఇలాంటి విషయాలను విచారించక పోవడం విచారకరం.

బాధ్యతలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివాదాల మధ్య ప్రజలు నలిగిపోతున్నారు. వారి నిస్సహాయ స్థితిని ఎంతోకాలం సహించరు. సహించలేరు.

కరీంనగర్, మార్చి 15 : మలా నాగాద్ సంఘాయుతీ సమితి సర్వసభ సమావేశం సమర్పింపబడిన బడ్జెట్‌ను 1969—70 బడ్జెట్ అంచనాలను ఆమోదించింది. ఈ సమావేశానికి శ్రీ పి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

రాజధాని విశేషాలు:

'తెలంగాణా బంద్': వర్తకుల వివరణ

(ఆంధ్రప్రభ రాజకీయ విలేఖరి)

రాష్ట్ర శాసనసభల సమావేశంతో, ఇచట రాజకీయ సంచలనం ఆరంభమైనందుకుంది. ఒకవైపున ప్రత్యేక తెలంగాణా వాదుల 'బంద్'లు మరొకవైపున తెలంగాణా రక్షణల నినాదాలు ఇంకొకవైపున రాయలసీమ ఆందోళనలు, ఇంకొక వైపున వేతనాలు పెంచకపోతే ప్రభుత్వమును స్తంభింపజేసెద మని ప్రభుత్వోద్యోగుల హెచ్చరికలు, వీనితో రాజధాని నగరంలో ప్రజల చెవులు గింగురుమని పోతున్నాయి.

వీనిలో, ప్రజలను ఎక్కువగా ఆందోళన పరచినది ప్రత్యేక తెలంగాణా వాదులగు విద్యార్థులు ప్రకటించిన "తెలంగాణా బంద్". ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం యెడల తమ కోరికలను ప్రదర్శించవలెనని వీరాదేశించారు. తెలంగాణా శాసనసభ్యులుగాని, మంత్రులుగాని ఆనాడు శాసనసభకు హాజరు కారాదని వీరు ఆదేశించారు. ఈ బంద్‌ల ఉద్యమాన్ని ప్రత్యేక తెలంగాణా వాదను జంట నగరాలలోను, జిల్లాలలోనూ పేరున్న పెద్దలందరు విరసించారు. కాని "బంద్" కార్యక్రమాన్ని మాత్రం అవిద్యార్థులు విరమించలేదు.

"బంద్" కార్యక్రమం కొన్ని జిల్లాలలో సఫలం కాలేదని, వుద్యమ కార్యకర్తలే అంగీకరించారు. మిగిలిన ప్రదేశాలలో మాత్రం విజయవంతమైనదని వెల్లడించారు.

ఈ సందర్భమున బంద్ ఉద్యమ నాయకులలో ఒకరికిని ఒక బట్టలవర్తక సంఘ నాయకునికిని జరిగిన సంభాషణ ఆనాడు షాపుల మూసివేయవలసినదని కోరినపుడు వర్తక సంఘాధికారి ఇచ్చిన జవాబు యిది. "మేము షాపులు మూసివేయుటకు సిద్ధమే కుంటున్నాము. కాని అది ప్రత్యేక తెలంగాణా కొరకు గాదు. మేము షాపులు తెరిస్తే దౌర్జన్యాలు, లూటీలు జరుగవచ్చు. వీటిలో తగినంత పోలీసు బందోబస్తు వున్నది నిజమే. కాని పోలీసులు వచ్చి మీ వివాద చేయు చేసు కొటం, కొట్లాటలు జరిగేటల వరకిష్టం లేదు. అట్టి స్థితిని తప్పించి, శాంతియుతంగా సాగిపోవటం కోసం మేము షాపులను మూసివేయుటకు నిశ్చయించుకున్నాం." ఇది నగరంలో నాడు జరిగిన "బంద్" స్వరూపాన్ని చాలవరకు స్పష్టపరుస్తుంది. ఈ "బంద్" శాంతియుతంగా జరిగినందుకు ఎవరిని ప్రశంసించాలో, ఎవరికి వారే నిర్ణయించుకోవాలి.

• • •

ఇక, తెలంగాణా రక్షణల విషయంలో మాత్రం ఇచట అందరిలోనూ ఇంచుమించు ఏకాభిప్రాయమే కనుపించుచున్నది. కాంగ్రెస్ శాసనసభా పక్షం ఇచట సమావేశమైనపుడు — ఒకరిద్దరు మాత్రం ఆ రక్షణలను అమలు పరుచుట, ఆచరణలో పూర్తిగా సాధ్యమవని శంకించారు. అవి అట్టి పట్టనవ్వుతమైనవి కావను సందేహములును గూడ ఒకరిద్దరు వెలిబుచ్చారు. కాని చట్ట సమ్మతమైనా, కాకపోయినా— "ఇచ్చిన మాటను నిలబెట్టు కొవటం నీతి, ధర్మం. కనుక, ఆనాడు ఉభయ ప్రాంతాల నాయకులూ, పరస్పరం చేసుకొన్న వాగ్దానాలనూ, ఒప్పందాలనూ, తు.చ. తప్పకుండా అమలు జరిపి తీరవలసినదేనని, ఆంధ్ర ప్రాంతపు కాంగ్రెసు సభ్యులందరూ, ఏకగ్రీవంగా అంగీకరించారు. అందుకు అవసరమగు చర్యలను వెనువెంటనే సాగించవలెనని ముఖ్యమంత్రికి అధికారమిచ్చి ఆదేశించారు. తెలంగాణా ప్రాంతము అదాయంతో ఇంతవరకూ ఖర్చుకు పోగా తేలిన మిగులుమొత్తము లను లెక్కగట్టి ఆ మొత్తమును, తెలంగాణా ప్రాంతపు అభివృద్ధికి వచ్చే ఆయిదు వత్సరాలలోనూ పూర్తిగా వెచ్చించవలెనని గూడా శాసనసభ్యులు ముఖ్యమంత్రివర్గమును ఆదేశించటం జరిగింది.

ఈ నిర్ణయాలు, ఇంతవరకూ అమలు జరుపుట సాధ్యం కాదేమంటే— అందుకు కారణం—కోర్టు ఉత్తరువులు మాత్రమేగాని ప్రభుత్వపు అలసత్వం గాదు. ఇది అందరకూ తెలిసిన విషయం. అయినా తెలంగాణా కాంగ్రెసు వాదులు కొందరు, ఈ నెల 15తేదీ లోగా రక్షణల నమలు జరుపవలసినదని తేదీచే తీవ్రమైన చర్యలు దీసుకొనబడునవి హెచ్చరిస్తూ ప్రభుత్వానికి అల్టిమేటమునిచ్చి, ఆరోకాలని పంపటం జరిగింది. ఆ గడువు లోగా అమలు జరుపని యెడల తెలంగాణా మంత్రులు రాజీనామా చెయ్యవలెనని. ఇప్పుడున్న మంత్రివర్గంలో అత్యధిక సంఖ్యాకులు తెలంగాణా వారు. వారిదే ప్రభుత్వాధికారం. కనుక రక్షణలు ఆలోగా అమలు జరిగినా, జరుగకున్నా వీలులేకపోయినా వారిదే బాధ్యత. దానికి ఆంధ్ర ప్రాంతపు మంత్రులుపైగాని, శాసన సభ్యులపైగాని నింద వేయుటకు వీలులేదు. "రక్షణలను" అమలు జరుపవలదని సుప్రీమ్ కోర్టు నిషేధించినప్పుడు ఎవరైనా ఏమి చేయుగలరు.

• • •

ఇకనాటి రత్నాలసీమ నేటి రాయలసీమ. ఆ సీమ యొక్క నేటి స్థితిని, రాయలసీమ ప్రముఖులు, శాసనసభ్యులు, గతవారం ఇచట జరిగిన సదస్సునందు వివరించినపుడు, నిజంగా ఆచటి ప్రజల కష్టాలు దుర్భరంగావే కనిపించాయి. ఆ ప్రాంతమున వ్యవసాయమునకు నీటిమాట యటుంచి త్రాగుటకైనా ప్రజలకు నీరు కనుపించదు. మంచినీటి బావులు లేని గ్రామాలచట ఎన్నో వున్నాయి. కోస్తా జిల్లాల ప్రజలు, మూడ్కారు పంటలను పండించవలెనని కోరుతుంటే, రాయలసీమలో మూడు సంవత్సరాల కొక్క పంట కైనా ఆస్కారం లేదు. పరిశ్రమల మాట అంతకంటే వినిపించదు. కోస్తా జిల్లాలకంటె తెలంగాణా జిల్లాల స్థితి తక్కువగానే వున్నదంటే, రాయలసీమ స్థితి అంతకంటె దుస్థితిగా వుంది. తెలంగాణా వారికి రక్షణలు, ప్రాంతీయ సంఘాలు వున్నాయి. రాయల సీమకు ఏరక్షణ లేదు, ఏ ప్రాంతీయ సంఘం లేదు."

తెలంగాణా రక్షణల గురించి, అభివృద్ధి కార్యక్రమాల గురించి, దిక్కులు మారు మ్రోగేటట్లు ఆందోళనలు జరుగుచున్న ఈ రోజులలో రాయలసీమ నాయకులు, తమ స్థితిని గురించి తెలిపిన పై విషయాలు ఇచటి ప్రజల దృష్టిని కొట్టవచ్చినట్టుగా ఆకర్షించింది. అయితే, రాయలసీమ నాయకులెవరూ, ఆచట ప్రత్యేక రాష్ట్ర పత్తిపత్తిని కోరలేదు. రక్షణలను కోరలేదు. రాయలసీమకు నీటిపనరులను కల్పించి, పరిశ్రమలను ప్రోత్సహించవలసినదని మాత్రమే ఈ సదస్సులో కోరటం జరిగింది. ఒక్క రాయలసీమకేగాక, రాష్ట్రంలో వెనుకబడియున్న ప్రాంతాలన్నిటినీ ఒక మండలంగా నిర్ణయించి వాని అభివృద్ధికి ప్రత్యేకమైన బృహత్పథకాలను నిర్ణయించి అమలు జరుపవలసినదిగా గూడ, ఈ సభలో కొందరు సూచించారు.

నిజానికి రాయలసీమలో నిరంతరం సంభవిస్తున్న క్షామ పరిస్థితులను తొలగించుటకు ఉపాయాలను వెదకుట, ఇదివరకనేకసార్లు, అనేక విచారణ సంఘాలు, ఉపసంఘాలు నియమింపబడ్డాయి. అవి అనేక సిఫార్సులుచేశాయి. సిఫార్సులను అమలు జరుపుట మాత్రమే జరుగలేదు. తాత్కాలికంగా క్షామ నివారణ కార్యకలాపాలలో ఒకభాగంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొన్ని కోట్లు లక్షల ఖర్చుపెట్టుతూనే వున్నది. దానివలన ప్రజల బాధలు తాత్కాలికంగా కొంతవరకు ఉపశమించుచున్నవేగాని, క్షామములు సంభవింపకుండ నివారించుటకుగాని, నిలకడగల జీవనాధారము లను ప్రజలకు వృత్తులను కల్పించుటకు చెప్పదగిన ప్రయత్నమేదీ జరుగలేదు.

ఈ విషయం ప్రభుత్వమునకు తెలియనిది గూడా గాదు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి రాయలసీమ విషయము, రాష్ట్రంలో వెనుకబడియున్న ఇతర ప్రాంతాల విషయము ఇది వరకే కేంద్ర ప్రభుత్వపు దృష్టికి తెచ్చారు. ఒక్క ఆంధ్రలోనేగాక, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో గూడ వెనుకబడియున్న ప్రాంతాలన్నిటినీ కలిపి, ఒక ప్రత్యేక ప్రాంతంగా నిర్ణయించి, ఆ ప్రాంతపు అభివృద్ధి పరచుటకు అవసరమగు మొత్తమును ప్రణాళికలలో కేటాయించవలసినదని గూడా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు గూడ. ఈ సూచనను, మైసూరు, మద్రాసు రాష్ట్రాలు హర్షించాయి. అయినా, నాల్గవ ప్రణాళికలో నైనా కేంద్రం, ఈ విషయమై ఏవిధమగు శ్రద్ధనుగాని గనపరిచినట్లు లేదు.

ఈ స్థితిని గుర్తించిన ప్రతినిధుల నుండి ఆ సదస్సులో ఒక సూచన వినవచ్చింది. అది ఆంధ్రులు తమలో తాము కలహించుకొనుచు విచ్ఛిన్నకర ధోరణులను అనుసరించుచుండటం మానాలి. ఆంధ్రదేశము అంతటి తరపునను నిలచి, దృఢంగా కేంద్ర ప్రభుత్వమునకు నచ్చచెప్పగల నాయకత్వమును సృష్టించు కోవాలి. అంతవరకూ, ఆంధ్రుల గోడును, కేంద్ర ప్రభుత్వంలో ఎవరూ వినరు, వినినా పాటించరు. ఇట్టి నాయకత్వమును, ఇటీవల వరకూ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు కొంతవరకు సాధించుకోగలిగారు. కాని ఇటీవల ఈ రాష్ట్రంలో జరుగుచున్న కొన్ని సంఘటనలు ఆంధ్ర రాష్ట్రపు ప్రాముఖ్యతను, ప్రతిష్ఠను విలువను తగ్గించి వేశాయి. ఆంధ్రులు ఏమాత్రపు అభివృద్ధిని సాధింపదలచుకొనినా ఈ నాయకత్వ లోపమును నివరించుకోవలసి వుంటుంది అని రాయలసీమ సదస్సులో పలువురు హెచ్చరించారు.

మిగిలిన విషయములెటులున్నను, ఈ సదస్సు ఒక్క పనిని మాత్రం చేసింది. అది, సారధ్య సంఘం అను పేరుతో ఒక స్థాయి సంఘాన్ని నెలకొల్పటం. రాయలసీమ అభివృద్ధికి అవసరమగు కార్యక్రమాలను ఈ సంఘం తయారు చేస్తుంది. వానిని అమలు జరుప చేయుటకు ప్రభుత్వమును నిరంతరం వత్తిడి చేయుచుండటం కూడా ఈ స్థాయీ సంఘపు పని. అట్టి వత్తిడి లేకపోతే, ఏ ప్రభుత్వమైనా, ఉపేక్ష వహించుట [illegible] జం. నోరున్న వానిదే రాజ్యం గదా.

• • •

ఇచట వేసవి ఎండలు త్వరితంగా ముదురుతున్నాయి. అయినా, ఈ రాజధానిలో రాజకీయ వాతావరణం మాత్రం మేఘావృతంగా వుంది. మెరుపులు తక్కువైనా ఉరుములు మాత్రం ఎక్కువగా వున్నాయి. బాధ్యతలను తెలియవలసిన ప్రముఖుల నుండి గూడ, వింతవింత ప్రకటనలు వెలువడుతున్నాయి. దీనికి తోడు, ఒక వైపున, తెలంగాణా ఎన్. జి.వో. నాయకులు మరియొక వైపున ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.వో. నాయకులూ, ప్రభుత్వాన్ని బెదరిస్తున్నారు. వేతనాలు పెంచకపోతే దిగ్బంధనం చేసెదమని ఒక వైపున, ఎదుటివారి బెదరింపులకు లొంగిపోయి తమ హక్కులకు భంగం కలుగచేస్తే సహించమని మరి యొకవైపున ఒక వర్గం వారు హెచ్చరిస్తున్నారు. వారి పోటా పోటీల మధ్య ప్రభుత్వపు స్థితి ఇరుకున పడిపోతున్నది. తెలంగాణా ఉద్యోగులకు వారి రాజకీయ నాయకుల అండ దండలున్నాయి. ఆంధ్ర ప్రాంతపు రాజకీయ నాయకుల నుండి తమకు అట్టి సహాయ సహకారాలు లేవనీ, చివరకు తమ కష్టములను గురించిన అవగాహన కూడ లేదని ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.వో.లు నిస్పృహ చెందుచున్నారు. తమ శక్తి మీదనే తాము ఆధారపడవలెననీ అవసరమును బట్టి అన్ని త్యాగాలకూ సిద్ధపడవలసి వుంటుందనీ వీరు భావిస్తున్నారు. అందుచే ఇటు తెలంగాణాలోనూ —అటు ఆంధ్రలోనూ గూడ, ముందు ముందు శాంతిభద్రతల రక్షణకు ప్రభుత్వం తన సర్వశక్తులనూ వినియోగించవలసిన పరిస్థితులు సంభవించు సూచనలే ఇచట విశేషంగా కనుపిస్తున్నాయి.

రావల్పిండికి మాస్కో ఆయుధాల సప్లై అంతర్యం

—ఢిల్లీ రాజకీయవర్గాల తర్జన భర్జన

న్యూఢిల్లీ, మార్చి 15: రానున్న కొద్ది యేళ్ళలో పాకిస్తాన్ సోవియట్ రష్యా నుండి అత్యధునాతన పద్ధతిలో నిర్మించబడిన 200 టాంకులను సమకూర్చుకొననున్నదని అభిజ్ఞ వర్గాల ద్వారా విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పాకిస్తాన్ అమెరికా, చైనా దేశాల వలలో చిక్కుకొనకుండా చేయు నిమిత్తం సోవియట్ రష్యా ఏరగా రావల్పిండికి 40 టాంకులను సప్లయి చేసిందను వార్తను రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న పార్లమెంటులో ధృవపరుస్తూ, రష్యా పాకిస్తాన్‌కు సప్లయి చేయగలనని వాగ్దానమిచ్చిన మొత్తం టాంకులలో ఈ నలుబది టాంకులు మొదట ముద్ద మాత్రమేనని కూడ అన్నారు.

భారతదేశ పర్యటనానంతరం రావల్పిండికి వెళ్ళిన సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ గ్రెచ్‌కో మార్చి 13వ తేదీన పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో జరిపిన సంభాషణలు ఈ పద్ధతి ఆలోచనను ధ్రువపరుస్తున్నవి.

సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌కు సహాయాన్ని కొనసాగించగలదని మార్షల్ గ్రెచ్‌కో గౌరవార్థం శ్రీ అయూబ్‌ఖాన్ ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ సోవియట్ రక్షణ మంత్రి మాట యిచ్చారని రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

ఆ విందులో పాల్గొన్న పాకిస్తాన్ రక్షణ మంత్రి శ్రీ ఏ.ఆర్. ఖాన్, పాక్ ప్రధాన సైనికాధికారి జనరల్ ఆఘ్యాఖాన్ యిరువురూ కూడ ఆయుధ సప్లయిల విషయంలో భారత, పాకిస్తాన్ దేశాలు రెంటింటిని ఖచ్చ సమస్థితిని సాధించవలసిన ఆవశ్యకతను ఉగ్గడించారు.

సోవియట్ రష్యా, పాకిస్తాన్ దేశాల ప్రజలకు పరస్పరం గల సుహృద్భావానికి సోవియట్ రక్షణ మంత్రి రావల్పిండికి రావడం కొండ గుర్తనీ, ఈ రాకవల్ల రష్యా పాకిస్తాన్ దేశాల మధ్య ఉంటున్న మైత్రీ సంబంధాలు మరింత పటిష్ఠం కాగలవని తాను విశ్వసిస్తున్నాననీ పాకిస్తాన్ వైమానిక దళాధిపతి ఎయిర్‌మార్షల్ తాను సోవియట్ రక్షణ మంత్రి గౌరవార్థం ఏర్పాటుచేసినవిందులో ప్రసంగిస్తూ అన్నారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయి చేయవలెనని రష్యా కైకొన్న నిర్ణయంవల్ల భారత దేశానికి సంభవించగల కష్టనష్టాలను, చిక్కులను విదేశాంగ వ్యవహారముల మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వశాఖ వాలాకాలం వరకు కప్పిపుచ్చుటానికి, యిందులో పెద్ద విశేషమేమీలేదని ప్రజలను జోకొట్టడానికి ప్రయత్నించినవి. కాని విదేశాంగశాఖ ఉప మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ 1968 జూలై 22 వ తేదీన యునోసోవియట్ విర్ణయంలోని అంతర్యాన్ని బట్టబయలు చేశారు.

కొన్నిపరిస్థితులవల్ల రష్యా తనవిధానాలకు నూతన రూపకల్పన యివ్వడానికి నిశ్చయించుకున్నదనీ, ఆ నిశ్చయంలోని అంతర్భాగంగానే పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయిచేయడానికి తీర్మానించుకున్నదనీ శ్రీ భగత్ వెల్లడించారు.

పాకిస్తాన్‌కు తన ఆయుధ పాటవాన్ని పెంపొందించుకొనవలసిన అవసరమేమీ తనకు గోచరించడంలేదనీ, వాస్తవానికి మూడువారాల పాక్ దురాక్రమణకు అగ్గమైన భారతదేశం పాకిస్తాన్ యునూతన ఆయుధ సామగ్రిని తనపైనవే ప్రయోగించగలదని ఆందోళన పడడంలో ఆశ్చర్య మేమీలేదని భారత దేశం అప్పట్లో రష్యాకు తెలియచేసింది.

సోవియట్ రష్యా, చైనాల కమ్యూనిస్టు దురాక్రమణలను ప్రతిఘటించడానికి ఈ పరమను సాకుచెప్పి పాకిస్తాన్ లోగడ అమెరికా నుండి 100 కోట్ల డాలర్ల విలువగల సైనిక ఆయుధ సహాయాన్ని సంపాదించడమూ, యిలా సంపాదించిన మొత్తం సామగ్రిని కాశ్మీరుపై తాను జరిపిన దురాక్రమణ సందర్భంగా 1965లో భారతదేశంపైనవే ప్రయోగించడమూ బహిరంగ రహస్యం.

చిత్రజగత్తు

'హలో ... బ్రదర్ ! ... నువ్వు విజయవాడనుంచి వస్తున్నావా ? '

'ఏం ? నా బలుపుచూసి అనుకుంటున్నావా ? రాజధాని కూడా మనకు బాగా అనుకూలంగావే వుంది.'

చతుర్ధ ప్రణాళికలో బందరు రేవు అభివృద్ధి

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15: రు 77 లక్షల 65 వేల వ్యయంతో బందరు రేవు అభివృద్ధి కార్యక్రమాన్ని చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం చేర్చినట్లు కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు.

ఒక డ్రెడ్జరు కొనుగోలు, సరుకుల పడవల సౌకర్యార్థం కలప జెట్టీల నిర్మాణం, 2500 టన్నుల కెపాసిటీగల ఒక ట్రాన్సిట్ షెడ్డు నిర్మాణం, సౌకల కమ్యూనికేషన్లకోసం సింగిల్ స్టేషన్ నిర్మాణం మున్నగు పనులు ఈకార్యక్రమంక్రింద చేపట్టడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

గ్రహబలం

17-3-69 సోమవారం

ఫాల్గుణ బహుళ చతుర్దశి పగలు సుమారు 11—30 వరకు ఆ పైన అమావాస్య మంచిదికాదు. నూతన కార్యక్రమములు పెట్టుటకును, ప్రయాణములు విడుచుట మంచిది. శతభిషం నక్షత్రం పగలు సుమారు 9—30 వరకు మంచిదికాదు, ఆపైన పూర్వాభాద్ర సామాన్యం. అందరికి అమావాస్య తిథి

మేషం: ఉదయం దైవబలంలో పనులు సాధిస్తారు. పుణ్య కార్యాలు నిర్వహిస్తారు. వృత్తులకి అనుకూల ఆదాయం. మధ్యాహ్నం అటంకాలు—త్రిప్పట—శ్రమాధిక్యత—అధికవ్యయం.

వృషభం: అనుకూలమయిన రోజు. ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ పుణ్య కార్యాలో చన చేస్తారు. స్త్రీ మూలక లాభం. విందు వినోదాలు—సుఖజీవనం. వృత్తిలో సాధారణం.

మిథునం: వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారాల ఉదయంవున్న అనుకూలత మధ్యాహ్నం వుండదు. అయితే బంధు మిత్రుల తోను, ఇంట బయట అభిప్రాయ భేదాలు రాకుండా చూచుకోండి. ఆలోచనలతో బుర్రపాడు చేసికోవద్దు.

కర్కాటకం: శ్రమ ఉంటుంది. సుఖంతక్కువ. ఆరోగ్యంలోపించినా ప్రయత్నాలు కొన్ని సాధిస్తారు. వృత్తి వ్యాపారమూలక లాభాలుంటాయి. కొందరికిఆకస్మిక ధనప్రాప్తి.

సింహం: ఉదయం ఆర్థిక పరిస్థితులలో ప్రోత్సాహం స్త్రీ మూలక అనుకూలత. పుణ్య కార్యాచరణం. విందు వినోదాలు. మధ్యాహ్నం వృత్తిల విభేదాలు, ధన విషయక చింత. త్రిప్పట. అధిక శ్రమ.

కన్య: అదృష్టం కలిసివచ్చినా అంతులేని ఖర్చులు తప్పవు. అయితే కార్య హాని జరగదు. విజయంకూడా తప్పదు. మధ్యాహ్నం కళత్రంతో విభేదాలు—ఆరోగ్య భంగం.

తుల: జయాపజయముల మధ్య వూగిసలాట జీవితం ఎడతెగని సమసలు, ఆకస్మికంగా లేని ఖర్చులు. భవిష్యత్తును గూర్చి ఆతంక. దైవధ్యానం. వృత్తిలో ఆదాయం.

వృశ్చికం: వృత్తి వ్యాపార మూలక లాభం. గృహంలో శాంతి లోపించినా, ఆరోగ్యం భంగపడినా బంధు మిత్రుల రాకతో సంసారం భారమయినా భోజన సౌఖ్యం.

ధనుస్సు: విజయం వరిస్తుంది. లాభం పిలుస్తుంది. అదృష్టం కనిపిస్తుంది. వీరకు మాత్రం సందేహాలు తీరవు. భోజన శయన సౌఖ్యాలకు— విలాసాలకు తగినరోజు

మకరం: వృత్తిలో శ్రమ, నిలకడలేని కార్యక్రమాలు, మాటల ఆడంబరాలు, విలాస జీవనేచ్ఛ—ఖర్చులవరంపర సోదరులతో విరోధాలు. మౌనం మంచిది.

కుంభం: విద్యా వినోద కాలక్షేపాలు, వృత్తి, ఉద్యోగ వ్యాపార మూలక ఆదాయం. మధ్యాహ్నం ఆర్థికంగా కటకట ఋణావసరం. మనశ్చాంచల్యం.

మీనం: స్త్రీలతో విరోధాలు తెచ్చుకోవద్దు. శుభ పుణ్య కార్యాలఖర్చులు ఎదురు చూడవచ్చును. ఆరోగ్యం బాగుండక పోవచ్చు. మధ్యాహ్నం ప్రయత్నాలకు విఘ్నులురావచ్చును.

'లోతువంక'ను పేదలకు పంచిపెట్టాలి

చిత్తూరుజిల్లా హరిజన, గిరిజనసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 15: ఎరుకలు, యానాదులు, జీవనోపాధి కోల్పోయిన స్వర్ణకారులు, వెనుకబడిన కులాలవారు, భూవసతి లేనివారు మైన పేదలకు పంచిపెట్టడానికి వీలుగా చంద్రగిరితాలూకా పనపాక్కం అటవీ ప్రాంతంలోని 'లోతువంక'ను రెవెన్యూశాఖకు బదిలీ చేయవలసిందిగా కోరుతూ చిత్తూరు జిల్లా భూవసతి లేని పేదహరిజన గిరిజన వెనుకబడిన తరగతుల సంఘంవారు అటవీ శాఖామాత్యులు శ్రీ తోట రామస్వామికొక నివేదిక సమర్పించుకున్నారు.

'లోతువంక' అడవి వైశాల్యం వెయ్యి ఎకరాలుంటుందని, అందులో విలువగల పెద్ద చెట్లేమీలేవని, అది హేతువుగా అడవులను పరిరక్షించడం అను ప్రశ్న యేపుత్పన్నం కాదని, పైరులు తోటలపెంపకానికి ఉపయోగించే మంచి నీటి వూటలు ఆ ప్రాంతంలో చాలా ఉన్నవని జిల్లా రెవిన్యూ, అటవీ ఉద్యోగులనుండి నివేదికలను రాబట్టి దరిమిలా తుదినిర్ణయం కైకొనవలసిందని యీ నివేదిక మంత్రిని కోరింది.

నివేదికలోని అంశాలను తప్పక పరిశీలించగలనని రాయబారాలకు మంత్రి హామీ యిచ్చినట్లు తెలియుచున్నది.

గ్రామపంచాయతీలచే చౌకదుకాణాల నిర్వహణ

శ్రీ ఎ. జోసెఫ్‌కు (కాంగ్రెస్), రెవిన్యూ, సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజా సమాధానం ఇస్తూ, చౌకదుకాణాలు నడిపే గ్రామ పంచాయతీలను లైసెన్సు ఫీ చెల్లింపు నుంచి మినహాయించినట్లు చెప్పారు.

ఈసదుపాయం పంచాయతీ సమితులకుకూడా వర్తింపజేయవచ్చునని అన్నారు. అయితే సమితులు కొన్ని గ్రామాలను గ్రూపుగా చేర్చుకుని వాటికి చౌకదుకాణాలు నడపవలసి ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం 11804 చౌక దుకాణాలు కలవని, వీటిలో 123 విజయవాడలోను, 24 కర్నూలులోను, 19 అనంతపురంలోను, 540 హైదరాబాద్ జిల్లాలో రేషనింగ్ లేని ప్రాంతాలలోను ఉన్నవని రెవిన్యూమంత్రి వివరించారు.

చవుకదుకాణాలునిర్వహించే పని ఏ వ్యాపారస్తునికిఅప్పగించవలసినదీ, ఆయా వ్యాపారుల పరిస్థితినిబట్టి నిర్ణయించే అధికారం జిల్లా కలెక్టర్లకు కలదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ వాకౌట్

కలకత్తా, మార్చి 15: నేటి ఉదయం పశ్చిమ బెంగాల్ శాసనసభలో కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు, స్పీకరు శ్రీ విజయకుమార్ బెనర్జీ, కలకత్తా యూనివర్సిటీ 'విద్యార్థుల అల్లర్లపై' చర్చకు నిరాకరించగా, కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేశారు.

వ్యవసాయప్రయోజనాలకు వాడే విద్యుచ్ఛక్తి రేట్లు

కనీసచార్జి తగ్గింపుపై ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మార్చి, 15: వ్యవసాయ ప్రయోజనాలకు వినియోగించే విద్యుచ్ఛక్తి కనీస చార్జీలకు మినహాయింపు ఇచ్చే విషయాన్ని తాను విద్యుచ్ఛక్తి బోర్డుతో చర్చించగలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు శాసన సభలో హామీ ఇచ్చారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి, మరి 12 మంది సభ్యుల కాల్ అటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానంఇస్తూ, కొందరు శాసన సభ్యులను చర్చలకు ఆహ్వానించగలనని, ప్రతి విద్యుత్ పంపుసెట్టువల్ల విద్యుచ్ఛక్తిబోర్డుకు సంవత్సరానికి రు 75 నష్టంవస్తుందని, యూనిట్‌కు 12 పైసలధర సబ్సిడీరేటని, అన్నారు.

నిజానికి గ్రామీణవిద్యుదీకరణ నష్టంలో కూడినదని, కనీసరేటు ప్రతిరాష్ట్రానికి మారుతుంటుందని, ఉత్తరప్రదేశ్‌లో ఆ రేటు రు 90 అని, మన రాష్ట్రంలో ఆ రేటు రు 75 వుండాలనుకున్నా, అనేక విషయాలను దృష్టిలో వుంచుకొని రు 50 గా నిర్ణయించటం జరిగిందని, న్యాయబద్ధమైన కనీస రేటువల్ల విద్యుచ్ఛక్తి వాడకంపెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ రాఘవరెడ్డి ఈ రేట్లను రు 25 నుంచి మూడుసార్లు రు 50 వరకు పెంచారని ఫిర్యాదుచేశారు.

శ్రీయుతులు సిహెచ్. రాజేశ్వరరావు, ఎ. మాధవరావు, సి. వి. కె. రావు కనీసరేటును రు 25 కు తగ్గించాలన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్ విద్యుచ్ఛక్తి చార్జీలను మద్రాసులోవలె నాలుగునెలలకొకసారి వసూలుచేయాలని, కనీసరేటును రు 15 కు తగ్గించాలని కోరారు.

విశాఖలో శిస్తు రెమిషన్

విశాఖపట్నం తాలూకాలో శిస్తు రెమిషన్ ఆవశ్యకతపై శ్రీ డి. సన్యాసిరావు కాల్ అటెన్షన్ తీర్మానానికి రివిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానంఇస్తూ, గత జనవరి 10 న జారీచేసిన ఉత్తరువులను సవరిస్తూ రెమిషన్ల మంజూరుకు అనుసరించవలసిన విధానం గురించి సరికొత్త ఆదేశాలు పంపినట్లు చెరకు, మాగాణి పంటలకు వర్తించేఆ కొత్త ఆదేశాలప్రకారం, నాలుగణాలు, అంతకు తక్కువ పంట పండిన పొలాలకు పూర్తి రెమిషన్, నాలుగణాలపైన, ఎనిమిదణాల లోపు పంట పండితే సగంరెమిషన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

ఈ విషయంలో ఇక ఏట్టి ఇబ్బందు లుండవని, రెమిషన్ ఇవ్వవలసిన గ్రామాల సంగతి సభ్యులు ప్రభుత్వం దృష్టికితెస్తే తాను కలెక్టర్‌కు వ్రాయగలనని శ్రీ రాజు చెప్పారు.

శ్రీ కె. యస్. నారాయణ కాల్ అటెన్షన్ తీర్మానానికి మునిసిపల్ శాఖమంత్రి శ్రీ యస్. చెంచురామానాయుడు సమాధానంఇస్తూ, సవరించబడిన హైదరాబాద్ కార్పొరేషన్ చట్టంప్రకారం జంటనగరాలను 96 మునిసిపల్ నియోజకవర్గాలుగా విభజించే ముసాయిదా ప్రతిపాదనపై అభ్యంతరాలు, సలహాలపై దానిని ప్రకటించడం జరిగిందని, మొత్తంమీద 148 సూచనలు అభ్యంతరాలు వచ్చినవని, వాటిని పరిశీలించి త్వరలో తుదిప్రకటన చేయడం జరుగుతుందని వివరించారు.

ఆ సభ్యుడు మునిసిపల్ నియోజకవర్గాల పరిమితి జనసాంద్రత ప్రాతిపదికగా వుండాలన్నారు.

తూర్పు గోదావరిలో పరిశ్రమలు

తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయాధార పరిశ్రమల అభివృద్ధి విషయమై శ్రీ సి. వి. కె. రావు కాల్ అటెన్షన్ తీర్మానానికి పరిశ్రమలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమాధానంఇస్తూ, 1968—69 లో మొత్తం 95 కొత్త పరిశ్రమలను నెలకొల్పదలచినట్లు, వీటిలో 44 అవుడే ప్రారంభమైనట్లు, మరొక 31 పరిశ్రమలు నిర్మాణదశలోవున్నట్లు తెలిపారు.

ఇదేసంవత్సరంలో లఘుపరిశ్రమలపై మొత్తంరు 20 లక్షల పెట్టుబడి పెట్టడం జరిగిందని, స్టేట్‌బ్యాంక్ ఆర్థిక సహాయం చేసిందని ఏమైన దొంగకంపెనీలకు ఆర్థిక సహాయం అందివుంటే దాన్నిపరిశీలించవలసిన బాధ్యత కలెక్టర్‌దని మంత్రి చెప్పారు.

శ్రీ బి. వి. రమణయ్య, మరిద్దరు సభ్యులు అమలాపురం తాలూకాలో రెండవ పంటకు నీరుసరఫరా చేయనివిషయంపై ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి ఇరిగేషన్‌మంత్రి శ్రీ శీలంసిద్దారెడ్డి సమాధానం ఇస్తూ నీరు ఎప్పుడూ వదులుతున్నారని, అమలాపురం తాలూకాలో నీటిసరఫరా పరిస్థితి సంతృప్తి కరంగా వుందని, కాని చివరలోవున్న భూములకుమాత్రం కొంత ఇబ్బంది కలుగుతున్నదని, చెప్పారు.

గోదావరిపై మరో పెద్ద ప్రాజెక్టు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 15: గోదావరిపై మరొక పెద్ద ప్రాజెక్టును నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు, దీనిని ఐదవ ప్రణాళికలోకాని లేక 6వ ప్రణాళికలో కాని చేపట్టే అవకాశం ఉన్నట్టు ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి నేడు శాసనసభలో బడ్జెట్ చర్చకు సమాధానమిస్తూ ప్రకటించారు.

రైతులకు ఎరువుల పంపిణీ

మంత్రి తిమ్మారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15: డెమొక్రటిక్‌ఫ్రంట్ డిప్యూటీ నాయకుడు శ్రీ రత్నసభాపతి తనపై తెచ్చిన ఆరోపణలకు సమాధానమిస్తూ వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు ఎరువుల పంపిణీగూర్చి వివరించి చెప్పారు.

ప్రైవేట్‌సంస్థలు పంపిణీ చేయడం వలన రైతులకు ఎరువులు సకాలంలో సక్రమంగా సప్లయి కాగలవని మంత్రి చెప్పారు. సహకార సంస్థలనుండి రసాయనిక ఎరువుల పంపిణీలో కొంతభాగాన్ని ప్రైవేట్ సంస్థలకు మళ్లించడానికి ఆంధ్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని కేంద్ర వ్యవసాయశాఖ ప్రశంసించిందని మంత్రిఅన్నారు. "కంట్రోలు ధరలకు, అంతకన్నా తక్కువధరలకు ఎరువులు సప్లయికావాలని రైతులు కోరతారు. ప్రైవేట్ వ్యాపారంవలనే ఇదిసాధ్యం అవుతుంది. నిలవా, రవాణా మున్నగువాటికి తక్కువవ్యయం అవుతుంది" అని మంత్రి అన్నారు.

వ్యవసాయమంత్రి వివరాలతోతానుసంతృప్తి చెందలేదని శ్రీ రత్నసభాపతి తెలిపారు.

"నాకుముఖ్యమంత్రిలో విశ్వాసంఉంది. నా ఆరోపణలకు సంబంధించిన పత్రాలను, కాగితాలను ఇస్తాను." అని ఆయన అన్నారు.

భద్రాచలం సమస్యలపై ముఖ్యమంత్రితో చర్చలు

భద్రాచలం, మార్చి 15: ఖమ్మంజిల్లాలో విలీనమైన తర్వాత భద్రాచలంకు సంబంధించి ఉత్పన్నమయిన సమస్యలనుగూర్చి ముఖ్యమంత్రితో, తెలంగాణా ప్రాంతీయకమిటీ చర్చించడానికి నేడు భద్రాచలంప్రజల ఆందోళన కార్యాచరణ కమిటీకి చెందిన 40 మంది సభ్యులుగల ఒకప్రతినిధివర్గం హైదరాబాద్ బయలుదేరి వెళ్ళింది. ఈ చర్చలు రేపు జరుగుతాయి.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు పి. మాధవరావు, పి. రాజబాబు, ఆర్. కె. చౌదరి, ఎం. రామభూపతిదేవ్, శ్రీమతి వాణీరమణారావు ప్రభృతులు ఉన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలలో స్థానికులకు అన్యాయం

తనిఖీవిషయం తెలియదని మంత్రి ఫకృద్దీన్‌అలీ వాదం

న్యూ ఢిల్లీ, మార్చి 15: ప్రభుత్వరంగం లోని పరిశ్రమలలోని క్రింది తరగతి ఉద్యోగాలకు స్థానికులనే ఎక్కువమందిని చేర్చుకోవాలన్న నిబంధనలను ఉల్లంఘించిన విషయం తనకు తెలియదని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహమ్మద్ రాజ్యసభలో ప్రకటించారు.

ప్రభుత్వ పరిశ్రమలలో ఉద్యోగుల నియామకంపై స్వల్ప వ్యవధి చర్చకు సమాధానమిస్తూ తన శాఖక్రింద గల రెండు పరిశ్రమలలో అక్కడి ఉద్యోగాల నియామకం విషయంలో ప్రభుత్వ విధానాన్ని ఉల్లంఘించలేదని, ఇతర శాఖల క్రింద గల పరిశ్రమల విషయంలో ఆరోపణలను గురించి ఆయా శాఖల మంత్రులనే అడగవలసిందని సూచించారు.

ప్రభుత్వ పరిశ్రమలలో క్రింద ఉద్యోగాలకు స్థానికులనే నియమించాలన్న విధానాన్ని పునరుద్ఘాటించారు. 1961 లోనే దీనిపై ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, తరువాత వారం వారం స్పష్టం చేయబడిందని అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలలోని ఉద్యోగాలకు స్థానికులను నియమించడంలేదని ఈ పరిశ్రమలపై ఆధిపత్యం వహిస్తున్న వ్యక్తులు తమ రాష్ట్రాలకు చెందినవారినే నియమించడం మామూలయిందని శ్రీ కోట పున్నయ్య, శ్రీ రేవతీకాంత సిన్హా (సోషలిస్టు) ఆరోపించారు.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని ప్రస్తావించి అక్కడ కసువు వూడ్చేవారు, తోటమాలీలు కూడా జనరల్ మేనేజర్ తన రాష్ట్రం వారినే నియమించారని శ్రీ సిన్హా విమర్శించారు. ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీలో చివరకు ప్యూనులు కూడా మహారాష్ట్ర వెలుపలనుంచి తీసికొని వచ్చారని, ఇట్టి పరిస్థితులలో శివసేన వంటి సంస్థల కార్యకలాపాలను నిరోధించడం కష్టమని శ్రీ బి. ఆర్. పటేల్ హెచ్చరిక చేశారు.

చర్చలో పాల్గొన్న సభ్యులలో చాలమంది ప్రభుత్వ పరిశ్రమలలో ఉద్యోగాలకు స్థానికులను నియమించడం లేదన్న ఆరోపణలను బలపరచారు.

రెండు గంటలసేపు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు అందరు పార్టీ విభేదాలు విస్మరించి ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు.

వివిధ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితి

కాంగ్రెస్‌కార్యవర్గం పరిశీలన

న్యూ ఢిల్లీ, మార్చి 15: ఏప్రిల్ 4 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గం, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులతోను, లెజిస్లేచర్‌పార్టీ నాయకులతోను సమావేశం జరపనున్నది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలోని రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షిస్తారు.

ఆతరవాత రెండు రోజులు కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై ఇతరవిషయాలతో పాటు ఏప్రిల్ 25 నుండి 28 వరకూ ఫరీదాబాద్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభల ఎజెండాను ఖరారు చేస్తుంది.

ఏప్రిల్ 15 నుండి ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు

హైదరాబాద, మార్చి 15: ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., మల్టీ పర్పస్ పరీక్షలు ఏప్రిల్ 15 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి సాయంత్రం శాసన మండలిలో తెలియ జేశారు.

తెలంగాణా అభివృద్ధి

(1 వ పేజీ తరువాయి)

దంలో సమాజం కూడా కొంత బాధ్యతను పంచుకోవాలి' అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రజా జీవితంలో ఆందోళన రేకెత్తించిన వదంతులను గురించి ప్రస్తావిస్తూ, 'సమాజంలో అల్లకల్లోలం సృష్టించిన కొద్దిమందిని సభ క్షమిస్తుందా' అని ఆయన ప్రశ్నించారు.

వేర్వేరు పథకాలను అమలు జరపడాన్ని పర్యవేక్షించడానికి, ఆర్నెల్ల కొకసారి నివేదికలను తయారుచేసి అందజేయడానికి ఒక సంస్థను ఏర్పాటు చెయ్యడానికి అంగీకరించబడిన జనవరి 19 నాటి అఖిలపక్ష ఒప్పందాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఇదే విధంగా ఉద్యోగుల విషయంలోను, ప్రణాళికా లక్ష్యాల విషయంలోను రెండు సంస్థలు ఏర్పాటు కాగలవన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను పరిరక్షించే కృషిలో ప్రజలకు చిత్త శుద్ధి, విశ్వాసముండాలన్నారు. ప్రజలుకూడా బాధ్యత పంచుకొని, కలిసిమెలిసి వ్యవహరించక పోతే రాష్ట్రాన్ని దాన్ని గమ్యానికి గొనిపోవడం, దాని లక్ష్యం సాధించడం ప్రభుత్వానికి సాధ్యం కాబోదన్నారు.

దీనికి ముందు ముఖ్యమంత్రి వ్యవసాయాదాయంపై సంపద పన్ను విధింపుపట్ల తన వైఖరిని వివరిస్తూ తాను దానిని హర్షిస్తున్నా ననడం సబబు కాదన్నారు. ఏ నిర్ణయానికైనా రావడానికి ముందు తాను ఆపన్నుకు సంబంధించిన వివరాలను తెలుసుకొన గోరుతున్నా నన్నారు.

శాంతిభద్రతల సమస్య

సభ్యుల కోరికపై ముఖ్యమంత్రి రాష్ట్రంలో ని శాంతిభద్రతల పరిస్థితిపై ఒక ప్రకటన చేశారు. గత మూడు మాసాలలోను తెలంగాణాలో జరిగిన పెక్కు సంఘటనలను 'ఆంధ్ర ప్రాంతం'లో జరిగిన కొన్ని సంఘటనలను, ఆ సంఘర్షణలలోను, కల్లోలం లోను ప్రజలకు ఆస్తికి సంబంధించిన నష్టాలను, పోలీసు కాల్పులలో మరణించిన ప్రజల సంఖ్యను, అరెస్టయినవారి సంఖ్యను, దుండగులపై బనాయించిన కేసులను సవివరంగా పేర్కొన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద గాని, నేరాలు చేసినందుకుగాని 2300 మంది నిర్బంధించబడ్డారనీ, 541 కేసులు నమోదు చెయ్యబడినవనీ, వాటిలో 187 కేసులలో చార్జిషీట్లు దాఖలు చెయ్యబడినవనీ, 267 కేసులు దర్యాప్తులో వున్నవనీ ముఖ్యమంత్రి వివరించారు. నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదనీ, అయితే ఆలోచించ వలసిన సందర్భాలను కలెక్టర్లు పరిశీలిస్తున్నారనీ ఆయన అన్నారు. పోలీసు కాల్పులలో ఏనమండుగురు మరణించారనీ, 14 మంది గాయపడ్డారనీ ఆయన అన్నారు.

దీనికి ముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాత్రి చేసిన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తెలంగాణా మిగులు నిధుల వినియోగాన్ని గురించి తెలంగాణా నాయకులతోను, ఇతర ప్రముఖులతోను సంప్రతించాలని సూచించారు. సమైక్యంగా వుంటేనే అభ్యుదయాన్ని సాధించ వచ్చుననే సంగతిని విద్యార్థులు గ్రహించాలన్నారు. ఆంధ్ర తెలంగాణాల నాయకులు అన్నివిషయాలను చక్కబరచడంకోసం మరొక ఒడంబడిక చేసుకోవాలనీ, రాష్ట్ర సమైక్యత పరిరక్షితం కాగలదనే తాను ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు.

బడ్జెట్‌పై (వోట్ ఆన్ ఎకౌంట్) ప్రతిపక్షం తరపున అసెంబ్లీలో నేడు చర్చను ముగిస్తూ శ్రీ కాజ రామనాథం (డి. ఎఫ్.) తెలంగాణా కివ్వబడిన రక్షణలను గాని, వాటిని అమలు జరపడాన్ని గాని ఆంధ్రు లెవరూ వ్యతిరేకించడంలే దన్నారు. ఆ రక్షణలను పూర్తిగా అమలు జరపడాన్ని గురించి మిగులు నిధులను ఆ ప్రాంతాల అభివృద్ధికే వినియోగించడాన్ని గురించి ఏకాభిప్రాయం ఏర్పడి వున్నదని ఆయన అన్నారు. ఉద్యోగాల విషయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని దిద్దుబాటు చెయ్యాలన్న విషయంలో కూడా అందరూ ఏకాభిప్రాయాన్నే వెలిబుచ్చుతున్నారని, జనవరి 19 ఒప్పందం అమలు జరగడాన్ని గురించి తెలంగాణా ప్రజలు సందేహించవలసిన ఆవశ్యకతగాని, ఆందోళన చెయ్యవలసిన ఆవశ్యకతగాని ఎంతమాత్రం లేదని ఆయన అన్నారు.

ఏమైనప్పటికి తమ ఉదర పోషణకై ఎంతో దూరంనుంచి యిక్కడకు వచ్చి తక్కువ జీతాలకు పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులు తమకు మార్గంలో అడ్డుపడుతున్నారనే అభిప్రాయం పెట్టుకోవలదని ఆయన తెలంగాణా ఉద్యోగులకు విజ్ఞాపన చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడలేకపోయినట్లు ఆరోపించబడిన పిదప, యిటీవల కల్లోలాలకు పిమ్మట అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఏదైనా ఉందా అనే సందేహం కలిగిన పిదప ప్రభుత్వం ఏవిధంగా అధికారంలో ఉండగలదా అనే తాను ఆశ్చర్యపడుతున్నా నన్నారు. ప్రభుత్వం తెలంగాణా రక్షణలను అమలు జరిపివుంటే ఈ కల్లోలం రేగి వుండేది కాదన్నారు. ఏమైనప్పటికి యిది పార్టీ సమస్య కాదని, రాష్ట్ర సమైక్యతను కాపాడవలసిన బాధ్యత అందరిపైన కలదనీ, రాష్ట్ర విచ్ఛిత్తి తెలుగు ప్రజలంతా సిగ్గుపడవలసిన విషయమనీ ఆయన అన్నారు.

బడ్జెట్‌కు తల తోక లేదనీ దుబారాను తగ్గించి వ్యయ కర్తవ్యాన్ని పాటించడం అవసరమనీ ఆయన అన్నారు. పంచాయితీరాజ్ శాఖలు పనిచేసే విధానాన్ని కూడా విమర్శించారు. ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దు చెయ్యాలన్నారు. తెలంగాణా ప్రజలు తమ మిగులు నిధులు ఆంధ్ర జిల్లాలకు ఖర్చుచెయ్యబడినట్లు భావించడం పొరపాటనీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజల మధ్య స్నేహ సామరస్యాలు నెలకొనాలని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రతిపక్షసభ్యులు 78 కోత తీర్మానాలు వీగిపోయాయి.

అనంతరం అన్ని పద్దులపై వోటింగు జరిగింది. సభ పద్దులన్నింటినీ ఆమోదించింది.



గోదావరి బరాజ్ పథకానికి ఇంకా కేంద్రం ఆమోదం కొరకు ఎదురుచూస్తున్నామని మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి శాసనసభలో ప్రకటించారు

చుండ్రు

ఎల్లప్పుడూ ఉపయోగించినచో నికో సబ్బు చుండ్రు రాకుండా రక్షణ ఇస్తుంది. మరియు నికో సబ్బుతో స్నానము చేస్తే శరీర దుర్గంధము లేకుండా పోతుంది.

నికో
క్రిమిసంహారక సబ్బు
పార్కే-డేవిస్ ఉత్పత్తి
SAISONS 17 ® రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

ఆంధ్రప్రభ
సౌమ్యనామ సంవత్సర పంచాంగం
శ్రీ కె. ఎస్. రామమూర్తిశర్మ సిద్ధాంతిచే
గుణింపబడినది
కాపీలు అమ్మకమునకు సిద్ధంగా వున్నవి
ధర కాపి 35 పైసలు
మీకు కావలసిన ప్రతులకు వెంటనే మా ఏజంట్ల వద్ద ఆర్డరు యివ్వండి.
సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రప్రభ, విజయవాడ.

మీ వెండ్రుకల మంచి రక్షణకు పూసుకొనుము ....
వెండ్రుకలు అందంగాను, పొడుగుగాను
పెరుగుటకు తోడ్పడును.
బెంగాల్ కెమికల్‌వారి
గోల్డెన్ ఆమ్లా హెయిర్ ఆయిల్

కాస్మెటిక్స్ డివిజన్
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసు.

వెనువెంటనే వెలుతురునిస్తూ
ఎక్కువకాలం ఆటివచ్చేది
లీక్ ప్రూఫ్
ఎనర్జిటిక్
బ్యాటరీలు
ఎక్కువ బాగా పనిచేయడానికి వీలుగా ఎక్కువ బాగా తయారు చేయబడింది

1.5 V (NO. 869

కారల్ ఎంటర్‌ప్రైజ్ వారి ఉత్పత్తి
పోల్ డిస్ట్రిబ్యూటర్లు: డొవెల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
138, బెలియాఘాట్ రోడ్, కలకత్తా-15
ఫోన్: 24-2597
DEC/G/3 TEL
ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు మరియు కేరళ జోనల్ డిస్ట్రిబ్యూటర్లు:
సేల్ ట్రెండ్. 42, లాయిడ్స్‌రోడ్. మద్రాసు-14.

రోడ్డువున్న ప్రాంతంలోనైనా
లేని ప్రాంతంలోనైనా



దిట్టమైన
ట్రక్కు, బస్సు టైరు
డన్‌లప్
ఆర్ కె 10

డన్‌లప్ మీకు మార్గదర్శి

★ సంగ్రహ ప్రకటనలు ★

కావలెను

1969వ సం. క్యాటలాగు ద్వారా మంచి కమీషనుపై రబ్బరు స్టాంపు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను.

పుష్పిండస్ట్రీయల్స్, విజయవాడ—1.

వేలం నోటీసు

గవర్నమెంటు మేడపాడు గ్రామ పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా కాకినాడతాలూకా గ. మేడపాడు యొక్క 94 వీధి కిరోసిన్ లైట్లు, క్రర స్తంభములతోసహా కంప్లీటు సెట్లు గలవి మంచి కండిషనులో నున్నవి. గ మేడపాడు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని వారిచే అనుమతింపబడిన వారిచే గాని ది 28—3—1969వ తేదీ శుక్రవారంమధ్యాహ్నం గం.2—00కు గ.మేడపాడు గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద బహిరంగ వేలము వేయ బడును. పాట షరతులు, యితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

(సం) బి. వెంకటేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

కొరివి గ్రామ పంచాయతీ

వరంగల్‌జిల్లా మహబూబాబాద్ తాలూకా కొరివి గ్రామ పంచాయతీ ఆధీనములో, పుష్పసోమవారపు పశువుల సంతలో 1969—70 సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకొనే హక్కును ది 23—3—1969తేది ఉదయము 10 గంటలకు గ్రామపంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచేగాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయ బడును. పాటషరతులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకొన వచ్చును.

ఎ. దేవేందర్‌రావు బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు నోటీసులు

తూర్పు గోదావరిజిల్లా ప్రత్తిపాడు తాలూకా అన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానమునకు ది 1—4—69నుండి 31.3.70 వరకు పై దేవస్థానము వద్ద అప్పచెప్పుటకు సీలు టెండర్లు విడివిడిగా 25—3—1969 తేదీ లోగా కోరబడుచున్నవి. టెండరు పెట్టు ప్రతి ఒక్కరు రు 100—లు ధరావత్తుగా చెల్లించవలెను. మిగిలిన షరతులు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొన వచ్చును. సదరు టెండర్లు ది25—3—69తేదీ సాయంత్రం 3 గంటలకు ఆఫీసులో తెరవ బడును.

1 తమల పాకులు
సుమారుగా కావలసిన సరుకు 30000మోదలు మోద 1కి 100 ఆకులుగల 100 మోదలు రేటు ఉదహరించవలెను.

2 కూరగాయలు
సుమారుగా కావలసిన సరుకు 9000 కేజిలు కె జి 1కి రేటు ఉదహరించవలెను.

(సం) గంపా గోపాలరావు బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రివైజుడు టెండరు నోటీసు

విశాఖపట్టణం మునిసిపాలిటి

మునిసిపల్ ఆఫీసు పబ్లిక్‌హెల్త్ బ్రాంచికి 1969—70సం.కు దిగువ సామానులు సప్లయి చేయడానికి విడివిడిగా సీల్డు టెండర్లు నిర్ణీతఫారములో విశాఖపట్టణం మునిసిపాలిటి సెక్రటరిచే మునిసిపల్ ఆఫీసులో28.3—69 మ. 3 గం. వరకు కోరడమైనది.

టెండరు డిపాజిట్టు 26—3—69 మ. 3 గం. వరకు విశాఖపట్టణం మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. చెక్కులు అంగీకరింపబడవు. ధరావతు సొమ్ము లేకుండ పంపే టెండర్లు పరిశీలనకు తీసుకోనరు.

టెండరు షెడ్యూల్సు ప్రత్యేక గ్రూపు లేదా అయిటం సామానులకురు 5—లుమునిసిపల్ ట్రెజరీలోచెల్లించి 26—3—69 మ. 3 గం వరకు మునిసిపల్ సెక్రటరీనుంచి పొందవచ్చును. మిగతావివరములు ఆఫీసువేళలలో ఎం సి సెక్రటరీనుంచి తెలుసుకొన వచ్చును.

ఈ పేపరులో ఇదివరకు ప్రకటించిన 17—2—69 తేదీ గల నోటిఫికేషనుకు పాక్షిక సవరణగాయీనోటిఫికేషన్ ప్రచురించడమైనది.

1 పశు గ్రాసం గ్రూపు సామానులు
టెండరు డిపాజిట్టురు 6,660—
2 డిటో చిల్లర సామానులు
టెండరు డిపాజిట్టు రు 2,400—
3 కాల్చిన గుల్ల సున్నం
టెండరు డిపాజిట్టు రు 1,000—
4 మైలతొట్లు
టెండరు డిపాజిట్టు రు 1,700—
5 సబ్బులు, టవల్సు, కొబ్బరినూనెవగైరా
టెండరు డిపాజిట్టు రు 4,020—
6 అడవి కట్టె సప్లయి
టెండరు డిపాజిట్టు రు 250—
7 ఎద్దులకు లాడములు కొట్టుట
టెండరు డిపాజిట్టు రు 100—
8 ఏ. డి. వి. అండ్ మోటార్ ట్యూబ్బు వల్కనైజింగు
టెండరు డిపాజిట్టు రు 125—

సెక్రటరి ఎం. సి.

అమ్మకము

ఒక బజాజ్ టెంపో (తీవీలర్— బాడితో— 1965 రిజిస్ట్రేషన్, మైసూరు పర్మిట్— రన్నింగు కండిషనులో వున్నది. అరుదుగా వాడినది. అమ్మకమునకు కలదు. వివరములకు : బాక్సు నం. 2559 కేరాఫ్ ఆంధ్రప్రభ, బెంగుళూరు.

టెండరు

చిత్తూరు కో ఆపరేటివు లాండ్ మార్టుగేజి బ్యాంక్ లిమిటెడ్. చిత్తూరు. ఏ. పి.

బ్యాంకు బిల్డింగు మొదటి అంతస్తు నిర్మించుటకు గాను అనుభవముగల కంట్రాక్టర్ల నుంచి డూప్లికేటులో సీల్డు టెండర్లు ప్రెసిడెంటుకు 31—3—69 మ. 3 గం. వరకు చేరులాగున కోరడమైనది. ఎస్టిమేటు ఖరీదు రు. 29,000— టెండర్లు అదే రోజు సా. 5 గం. కు తెరవడ మగును. టెండరు షెడ్యూలు ఫారములు, ప్లానులు, బ్యాంకు పనిరోజులలో రు. 10— చెల్లించి (వాపసు రాదు) బ్యాంకు సెక్రటరీ నుంచి పొందవచ్చును. ధరావతు సొమ్ము ఎస్టిమేటు విలువలో 2½ పర్సెంటు వంతున టెండరుతో డిపాజిటు చేయవలెను. టెండరు అంగీకరించిన తరువాత 2½ పర్సెంటు అదనంగా చెల్లించవలెను. ధరావతు సొమ్ము డిపాజిట్టు క్రింద చెక్కులు అంగీకరింపరు. అంగీకరించని టెండరు డిపాజిట్లను వాపసు చేయుడమగును.

డి. నరసింహారెడ్డి,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

పులేటికుర్రు గ్రామ పంచాయతీ

ది 24—3—1969 వ సోమవారం మధ్యాహ్నం 4—00గం.లు వరకు తూర్పుగోదావరి జిల్లాపుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యనిర్వాహకాధికారిచేగాని లేక వారి అధికారం పొందినవారిచేగాని పంచాయతీకి ఈ దిగువ అయిటములు సప్లయి చేయుటకు టెండర్లు, కొటేషన్లు పంచాయతీ ఆఫీసులో తీసికొనబడి ఆదే రోజున 4—30 గం.లకు హాజరుగానున్న టెండరు దార్ల సముక్షమున సదరు టెండర్లు కొటేషన్లు తెరువబడును. నిర్ణయించిన డిపాజిట్టు చెల్లించనివారి టెండర్లు నిరాకరింప బడును. యితర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

1 1969—70 సం. నకు చెత్తబండి లాగుటకు ఆద్దెకు ఎద్దును మాత్రం సప్లయి చేయుట.
ధరావత్తు రూ 30—
2 1969—70సం.నకు నెలనెలా కావలసిన తెల్ల కిర్సనాయిలు సప్లయిచేయుట.
ధరావత్తు రూ 30—
3 1969—70సం.నకు పంచాయతీ స్టేషనరీ సప్లయి చేయుట
4 1969—70సం.నకు కిర్సనాయిలు దీపములకు బుడ్లు బర్నర్లు, చిమ్నీలు సప్లయి చేయుట.
5 1969—70సం.నకు చెత్తబండికి రెండు ట్యూబులు సప్లయిచేయుట.

(సం) ఎస్. శ్రీరామరాజు
కార్యనిర్వాహకాధికారి.

ప్రకటన

ఆంధ్ర యూనివర్సిటీ.
రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్ల ఎన్‌రోల్‌మెంటు.

రాబోవు విద్యా సంవత్సరంలో (1.7.69 నుంచి 30—6—70 వరకు) జరుగు సెనేటు ఎన్నికల యందు పాల్గొనదలచిన పట్టభద్రులకు తెలియపరచున దేమనగా, వారు రిజిస్టర్డు గ్రాడ్యుయేట్లుగా ఎన్‌రోలుమెంటు చేయించుకొనేందుకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు రిజిస్ట్రారుకు 30—4—69 మించకుండ చేరునట్లు పంపుకొనవలెను. డిగ్రీవల్ల గ్రాడ్యుయేటు తనపేరు జీవితపర్యంతం రిజిస్టరులో నమోదై వుండుటకు అర్హత కలిగివుండును. గ్రాడ్యుయేట్ల రిజిస్టరు 1969 మే 1 నుంచి జూన్ 30 వరకు, రివిజన్ నిమిత్తం మూసివుంచడ మగును. అకాలములో రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తు పెట్టుకొనువారు 1—7—69 తరువాత దరఖాస్తు చేసినట్లుగా పరిగణించబడుదురు. వారు రాబోవు విద్యా సంవత్సరములోఎన్నికలలో పాల్గొనుటకు అర్హులుకారు.

గ్రాడ్యుయేట్ల రిజిస్టరులో పేర్లు నమోదు చేయించుకొనదలచిన గ్రాడ్యుయేట్లకు ఒక్కొకరికి ఒక దరఖాస్తు ఫారం సప్లయి చేయడ మగును. ఇందుకుగాను వారు స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు పెట్టుకొనవలెను.

దరఖాస్తు ఫారములు మొత్తంగా పంపరు.

రిజిస్టరులో పేర్లు వున్న రిజిస్టర్డు గ్రాడ్యుయేట్లు ఎంట్రీల కరెక్షనుకు, అడ్రసు మార్పులకు, దరఖాస్తు అను రిజిస్ట్రారుకు 31—5—69 లోగా చేరునట్లు పంప వలసిందిగా కోరడమైనది.

రిజిస్టర్డు గ్రాడ్యుయేట్ల అచ్చుజాబితా కాపీయున్ను అదనపు జాబితాలున్ను రు. 10— ఖరీదుగను. పోస్టేజి రు. 5—50 లు. స్పెషల్ ఆఫీసర్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రెస్‌కు, రు. 15—50 పంపి కాపీలు తెప్పించుకొన వచ్చును.

(అనుమతిన)
ఎం. ఆర్. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

పాలకొండ పంచాయతీ

శ్రీకాకుళం జిల్లా పాలకొండ పంచాయితీలో యీ క్రింది పనులు చేయించుటకు గాను సీలు వేయబడిన టెండరు తే22—3—69 మధ్యాహ్నం 4—00గం.ల వరకు సదరు పంచాయితీ కార్యనిర్వాహకోద్యోగి గారిచేగాని వారి అధికారము పొందిన తదితర వుద్యోగిగారిచేగాని పంచాయతీ ఆఫీసులో అందుకొనబడి అదే రోజు మధ్యాహ్నం గం. 4—15 లకు హాజరైన టెండరుదార్ల సముక్షమున తెరువబడును. ప్రతీ టెండరు నిర్ణీత డిపాజిట్టుతో దాఖలు చేయవలెను. తదితర టెండరు షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

1 శిర్లపోతున్నవీధిలో మేసనరీ డ్రయినులు కట్టుట
ఎస్టిమేటు మొత్తం రూ 5,000—
టెండరు డిపాజిట్టు రూ 250—
2 చినకావు వీధిలో మెటలు రోడ్డు వేయుట
ఎస్టిమేటు మొత్తం రూ 1,200—
టెండరు డిపాజిట్టు రూ 60—
3 వాము సెట్టివారి యింటివద్దనున్న నూతికి ప్లాటుఫారం కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రూ 700—
టెండరు డిపాజిట్టు రూ 35—
4 సీతల బంద గట్టుపై పబ్లికు లెట్రిను కట్టుట
ఎస్టిమేటు మొత్తం రూ 2,700—
టెండరు డిపాజిట్టు రూ 135—

ఎం. వి. గోపాలస్వామి
కార్యనిర్వాహకోద్యోగి, పాలకొండ.

తోపగుంట గ్రామ పంచాయతీ

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా తోపగుంట గ్రామపంచాయితీయొక్క యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు గాను సీలు వేయబడిన టెండర్లు ది 25—3—69వ సాయంత్రం3 గం.ల వరకు పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని లేక వారి అధికారముపొందినవారిచే గాని తీసుకొనబడి అదే రోజు గం. 3—30 లకు హాజరయిన టెండరుదార్ల సముక్షములో తెరువబడును. డిపాజిట్టు చెల్లించిన రసీదు జతపర్చని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

1 మండువవారిపాలెంలోని మూరెళ్ళ నరసయ్య ఇంటివద్ద కల్వర్టు కట్టుట
ఎస్టిమేటు మొత్తం రూ 450—
టెండరు ధరావత్తు రూ 22—50
2 మండువవారి పాలెంలో రోపూరివెంకయ్య ఇంటినుండి దిగుమర్తి అక్కయ్యఇంటి వరకుమరియుదిగుమర్తి వెంకట్రాయుడు ఇంటినుండి విష్ణాలయం వరకు గ్రావెలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రూ 818—
టెండరు ధరావత్తు రూ 40—00
3 మండువవారి పాలెంలో మూరెళ్ళ వెంకటేశ్వర్లు కొష్టంనుండి మండువ వెంకటేశ్వర్లు కొష్టం వరకు గ్రావెలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రూ 2200—
టెండరు ధరావత్తు రూ 110—00

తోపగుంట, (సం.) బి. గోపాలకృష్ణమూర్తి
ది 12.3.69. కార్యనిర్వహణాధికారి.

పెద్దాపురం పంచాయతీ సమితి

పెద్దాపురం పంచాయితీ సమితి కోళ్ల ఫారమునకు యీ దిగువ తెలియ పరచిన సరకులు ది 31—3—70వరకు సరఫరాచేయుటకు ది 25—3—69 తేదీ సాయంకాలము గం. 4 ల వరకు టెండర్లు బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు లేక వారి స్థానీయులచే తీసికొనబడును. అదే రోజు సాయం కాలముగం. 4—30లకు హాజరైన టెండరు దార్ల సముక్షమున సమితి ఆఫీసులో తెరువ బడును.

వ నెం	కావలసిన సరకుల వివరము	నెలకుసుమారుగా సప్లయి చేయవలసి నవి
1	బియ్యం నూకలు	6 క్వింటాల్స్
2	రాగి లేక గంటి లేక	6 ,,
3	జొన్న	
4	బియ్యం తవుడు	4½ ,,
5	నూనె తీయబడిన తవుడు (Deoiled Rice Bran)	4½ ,,
6	వేరుశనగపిండి	3½ ,,

ప్రతీ నెల యీ ఆఫీసు ఆర్డరు యిచ్చిన మూడు రోజులలోగా సప్లయి చేయవలెను. సరకు పెద్దాపురం సమితి ఆఫీసులో డెలివరీ యివ్వవలెను. సేల్సుటాక్సు అదనముగాయివ్వబడదు.

పైన తెలపిన నెలవారీ కావలసిన సరకులు తగ్గించుటకుగాని హెచ్చించుటకుగాని సమితికి అధికారము గలదు.

సరకు శుభ్రముగా లేనిచో వాపసు చేయబడును. అట్లు వాపసు చేసిన సరకుప్రాప్తికి నికరమైన సరకును టెండరు దారు మూడు రోజులలోగా తిరిగి సప్లయి చేయవలెను.

ఏ టెండరుగాని, కారణము తెలుపకయే నిరాకరించుటకు సమితికి అధికారము గలదు. టెండరు దారుడు వారి యొక్క టెండరు ఖాయము చేసినపుడు డిపాజిట్టుగా రు 100 పెద్దాపురం పంచాయితీ సమితి నిధులకుజమ కట్టి అగ్రిమెంటు దాఖలు చేయవలెను. టెండరు షరతులకు భిన్నముగా ప్రవర్తించిన యెడల సదరు టెండరు కేన్సిలుచేసి దానివల్ల వచ్చే నష్టమునదరు టెండరు దారునుండి వసూలు చేయ బడును.

(సం.) యస్. హెచ్. డేనియల్.
బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, పెద్దాపురం.

వేలం నోటీసు

గొప్ప అవకాశము

జారవిడవకండి. త్వరపడండి.

శ్రీ రామా బైసెల్ కంపెనీ, అక్షనర్సు
గాంధీనగరము, విజయవాడ—3.

గొప్ప శ్రీమంతుల సామాన్లు, కుటుంబమునకు పనికివచ్చు సమస్త వస్తువులు ది. 16—3—69 వేలము వేయబడును.

టెండరు ప్రకటన

గుడివాడ మునిసిపాలిటి

ట్యూబ్‌లైట్లు,మెర్క్యురీవేపర్ బల్బులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు గుడివాడ మున్సిపల్ కమీషనరుగారిచే ది 29.3.69 సా. గం. 4 వరకు కోరడమైనది. మున్సిపల్ ట్రెజరీలో 25—3—69 వరకు రు. 2— చెల్లించి టెండరు షెడ్యూల్సు ఆఫీసు వేళలలో 29—3—69 వరకు ఇంజనీరు గారి వద్ద నుండి యివ్వబడును. ధరావత్తు సొమ్ము రూ. 150 — లు చెల్లించి సదరు చలానా టెండరుకు జతపరచవలెను. టెండర్లు ది. 29—3—69 సాయంత్రం 4—15 ని. లకు కమీషనరుగారిచే హాజరు అయిన టెండరు దార్ల సముక్షములో తెరువబడును.

కమీషనరు.

వేలం ప్రకటన

కాకినాడ ప్రిన్సిపల్ డి. ము కోర్టులో
O.S. No. 35/1968 E.P. 552/68
వాది: పేరూరి సూర్యనారాయణరావు.
ప్ర.వాదులు: బొగ్గవరపు మూర్యానందరి వ,

ఠి నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ప్రతివాదులు తాలూకు యిస్తిహారు దాఖలా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి ది 1—4—69వ పై కోర్టువారి ఎదుట ఉ. 11 గం లగాయతు వేలం వేయబడును. కావలసినవారు సొమ్ముతో హాజరయి వేలంలో పాల్గొనవలెను. షెడ్యూలు:—

తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సబ్ రిజిస్ట్రారులో చేరిన కాకినాడ గ్రామం తాలూకు మెయిన్‌రోడ్డు వార్డు నె 17రు/8007.ఎ పాత వార్డుకి అంటియింటికి హద్దులు కొలతలు.

తూర్పుమెయిన్‌రోడ్డు గం—34 అ. ఉ 10.35 వి. పడమర విజ్జపు వారి సందు గం—34అ.లు 10.35 వి. ఉత్తరం బొగ్గవరపు వీరరాఘవరావు వాటా ఉ 300 లు సుమారు 91.4వి. దక్షిణంనున్నగొప్పుల సూర్యనారాయణ మూర్తి కొట్టు, శ్రీ కాకర్లపు సుబ్రహ్మణ్యం వగలురా వాటాలు సుమారు ఉ 300 లు 91.4వి. ఈహద్దులుమధ్యనున్న మయిన పెంకుటింట్లు, తలుపులు ద్వారబంధములు కిటికీలు యావత్తు ఈజిమెంటు హక్కులు సహా వాది కిమ్మతు రు 20,000 లు అమీనా కిమ్మతు రు 35,000—లు సదరు ఆస్తిపై 4 తనఖాలువున్నవి.

బచ్చు చినకమలం వాది అడ్వకేటు, కాకినాడ.

టెండరు నోటీసు

అల్లూరు గ్రామ పంచాయతీ

1969 వ సం. రపు మార్చి నెల తే. 25 ది మంగళవారము వుదయము 11 గం. ల వరకు అల్లూరు పంచాయతీ ఆఫీసులో యీ క్రింద ఉదహరించిన పనులకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచేగాని వారివల్ల అధికారము పొందినవారిచేగాని తీసుకొనబడును. యీపనులకు సంబంధించి వాటి కెదురుగా చూపబడిన ధరావత్తు మొత్తములను తే. 24.3.69 ది లోగా పంచాయతీ ఆఫీసులో జమకట్టి టెండరుతోపాటు రశీదు జతపరచి దాఖలు చేయవలయును. అట్లు సకాలములో చెల్లించని ధరావత్తు దారుల టెండర్లు అంగీకరింపబడవు. టెండరుకు సంబంధించిన దస్తావేజులును, షరతులను ఆఫీసు పనిచేయు కాలములో పరిశీలించవచ్చును.

1. రామచంద్రపురం వీధి మెయింటినెన్స్
ఎస్టిమేటు మొత్తం రు. 800 —
ధరావత్తు రు. 40 —
2. బ్రాహ్మణ శ్మశానమునకు పోవు దారి మెయింటినెన్స్.
ఎస్టిమేటు మొత్తం రు. 700 —
ధరావత్తు రు. 35 —
3. కొత్తకాల్వనుండి పేటసత్రం మెటలింగు
ఎస్టిమేటు మొత్తం రు. 585 —
ధరావత్తు రు. 30 —
4. ఆర్. ఇ. రోడ్డునుండి యర్రన గుంట వరకు రోడ్డు ఫారము చేయుట
ఎస్టిమేటు మొత్తం రు. 2000 —
ధరావత్తు రు. 100 —
5. గవర్నమెంటు ఆసుపత్రి కాంపౌండులో కలరాషెడ్ నిర్మించుట
ఎస్టిమేటు మొత్తం రు. 5000 —
ధరావతు రు. 250 —
6. పంచాయతీ ఏరియాలోని యిండ్లకు నెంబర్లు వేయుటకు (తలుపుల పై నలుపు రంగువేసి తెలుపురంగు అంకెలు వేయుట)
ధరావత్తు రు. 100 —

(సం.) పి. రాధాకృష్ణమూర్తి,
కార్యనిర్వాహణాధికారి,
అల్లూరు గ్రామ పంచాయతీ.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

ఇండియన్ రెమిడీస్ విజయవాడ 1

పూజ్య వర్ధకాని ఆయుర్వేద ఔషధాలు, డా. వై. నారాయణరావుగారి పుస్తకాలు ఆల్ పతీయ ద్రవ్యగుణ విజ్ఞానం రు 16/— గృహ వైద్యం (రు 3/—) దొరకును. పోస్టేజి అదనం. వ్రాయండి

వైద్యము

డా॥ కాశీ లివర్‌కేర్ — పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు, అజీర్ణానికి.

డా. కాశీ మెడిసిన్ హౌస్,
(కొల్లూరి సీతారామయ్య), గుడివాడ.

వైద్యము

నత్తియుందా ? డా. పూరత్‌కర్ "ఆంటీ స్టామరింగ్ సెట్టు" వాడి చక్కగా మాటాడండి అనేకులు లాభపడ్డారు. RAMAKANT BROS. 480 Shanwarapeth Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

తెలుగుభాషయందే హోమియోపతి వైద్యశాస్త్రమును తపాలాద్వారా నేర్చుకొని డాక్టరు అవండి. వివరములు ఉచితముగ పంపబడును.

డైరెక్టరు,
కర్నాటక హోమియోపతి కాలేజి,
నం. 61,11 వ మెయిన్‌రోడ్డు, 13వ క్రాస్
మల్లేశ్వరం, బెంగుళూరు 3

కావలెను

జపాన్ అరుసిరలు, టెరిలిన్ సూటింగ్‌లు, రెడీమేడ్ దుస్తులు, శాలువలు, నైలాన్ సాక్సు, షెలు వగైరాలకు ఆర్డర్లు సేకరించడానికి నెలకు రు 650— లేదా నుంచి కమిషన్ పీద సేల్సుమెన్ కావలెను. కాంప్లిమెంటుకు వ్రాయండి.

SWASTIKA. (APV-55)
Box 1564, Delhi.

WANTED

ఇండియాకు టెక్నికల్ సీపులు కావాలి. మెట్రిక్ చదివినవారికి ఉద్యోగంరావాలి, అంటే మావద్ద ట్రయినింగుపొందండి. స్కాలర్‌షిపులు గలదు. వివరములకు వ్రాయండి.

ది సెంట్రల్ టెక్నికల్ ట్రయినింగ్ కాలేజి, 5 వ లైను, అరండల్ పేట,గుంటూరు—2.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised),
Suryaraopet, Vijayawada-2.

కావలెను

రాజమండ్రి పట్టణములో బొంబాయి స్వీట్సు,కలకత్తా రసగుల్లా, గులాబ్‌జాం ఆంధ్రా హాట్సు కారపూస మొదలగునవి తయారు చేయుటకు అనుభవముగల వంటవానినారు కావలెను. వివరములకు బాక్సు నెం.2560 కేరాఫ్, ఆంధ్రప్రభ, విజయవాడ—3.

EDUCATIONAL

నెలకు రు. 250— నుండి 350 గల— ఉద్యోగములు చేయుటకు, ట్రెయినింగ్ ఇవ్వబడును. వివరములకు రు, 1— ఎం. ఒ. చేయుము. స్కాలర్‌షిప్పులు కలవు.

Central Telegraph & Telephone Training College (Recognised),
Arundalpet, 9th Line, GUNTUR-2.

కావలెను

దత్తత

20సం.ల వయస్సు, గ్రాడ్యుయేటు, అందమైన వైశ్య కులమునకు చెందిన యువకుడు దత్తత వచ్చుటకు కలడు. ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలు బాగా తెలియును. దత్తత తీసుకొన దలచినవారు బాక్సు నెం. 256 కేరాఫ్ ఆంధ్రప్రభ,విజయవాడ 3కి వ్రాయుండి.

టెండరు

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం
తిరుపతి.

పుస్తకములు, పీరియాడికల్సు బైండింగు చేయడానికి బుక్ బైండింగు కంట్రాక్టర్ల నుంచి సీల్డు కొటేషనులు దిగువ సంతకం దారుచే కోరడమైనది. షరతులు వివరములు ఇతర స్పెసిఫికేషనులు డైరెక్టరు పేర రు. 2— లకు డ్రాచేసిన క్రాస్డు పోస్టల్ ఆర్డరుతో దరఖాస్తుమీద పొందవచ్చును. టెండర్లు 31—3—69 సా. 4 గం. కు తెరవడమగును.

డైరెక్టరు.

వాయిదాలలో ట్రాన్సిస్టర్



పేరుపొందిన 3 బాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి వ్రాయండి.

TELE-CENTRE (APV-10),
Post Box No. 1484. Delhi-6.



హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషు తెలుగుభాషలలో కూడా పోస్టు ద్వారా ట్యూషను ఇచ్చి ఎం. ఎం. ప్రాక్టీసు చెయ్యడానికి, 'డి', గిఫ్ట్, స్పెషల్ కోర్సు మా ఉపయోగకరమైన మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి,
6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

టెండరు నోటీసు

భీమవరం తాలూకా ఉండిలో సీడ్ మల్టిప్లికేషన్ ఫారం వద్ద ఇరిగేషన్ డ్రెయినేజి చానల్సు త్రవ్వుటకు, గట్లు వగైరా పోసే పనులకు సీల్డు టెండర్లు 20—3—69 మ. 3 గం. వరకు దిగువ సంతకందారుచే కోరడమైనది. పని ఎస్టిమేటు ఖరీదు రు. 5000— పని వివరములు, మిగతా వివరములు దిగువ సంతకందారునుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) జి. సత్యనారాయణరాజు,
డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసర్
పశ్చిమ గోదావరి, ఏలూరు.

నోటిఫికేషన్

ఆంధ్ర ఆయుర్వేద మరియు హోమియోపతి బోర్డులు

3—3—79 ధన్వంతరి భవనం కుర్మగూడ, హైదరాబాదు—27.

పై బోర్డులలో ఆయుర్వేదము, ప్రకృతి, యునాని మరియు హోమియోపతి వైద్య విధానములలో తాత్కాలికముగా రిజిస్టరు పొందిన వైద్యులకు 1969 సం. మే 24, 25 తేదీలయందు పరీక్షలు జరుపబడును. పరీక్షార్థులు అపరాధపు రుసుము లేకుండా దరఖాస్తులతోబాటు పరీక్షా రుసుమును 24—4—69 తేదీలోగా పంపవలయును. ఒక రూపాయి అపరాధపు రుసుముతో 30—4—69 వరకు దరఖాస్తులు పరీక్షా రుసుము పంపుకొనవచ్చును.

పరీక్షార్థులు పరీక్ష రుసుముతోబాటు అదనముగా రెండు రూపాయలు మార్కులు పంపే నిమిత్తం పంపవలసి యుండునని యుందు మూలముగా తెలియపరచడమైనది. పరీక్షా ఫలితములు ప్రకటింపబడిన వెంటనే మార్కుల లిస్టు (Memorandum of Marks) పరీక్షార్థులకు వారివారి చిరునామాలకు పంపబడును.

(Sd.) A. HANUMANTHA RAO
రిజిస్ట్రారు.

టెండరు నోటీసు

జనరల్ సూపరింటెండెంట్, పి డబ్ల్యు వర్కుషాపు, సీతానగరం, (వయా) తాడేపల్లి, గుంటూరు జిల్లా వారిచే ఈ దిగువ నుదహరింపబడిన, అయిటముల అమ్మకపు నిమిత్తమై ది 15—4—69 సాయంకాలం 3—00 గంటల లోపు వరకు సీల్డు టెండర్లు కోరడమైనది.

1 సుమారు 5 టన్నుల బరువు, రెండు ముక్కలుగా ఉన్న పాత కాస్ట్ ఐరన్, ఫ్లైవీల్ — 1
2 మెల్టింగ్ మరియు నాన్‌మెల్టింగ్ మైల్డ్ స్టీల్ స్క్రాప్ — 50 టన్నులు.
3. మైల్డ్ స్టీల్ మరియు కాస్ట్ ఐరన్ (టర్నింగులు, బోరింగులు)—10టన్నులు.

ది. 8—4—69 సాయంత్రము 4—00 గంటల వరకు రూ. 5—75 పై. (ఐదు రూపాయల డెబ్బది ఐదు పైసలు) చెల్లించి, టెండరు షెడ్యూలును యీ దిగువ సంతకపుదారునుండి పొందవచ్చును.

పోస్టు ద్వారా టెండరు షెడ్యూలును తెప్పించుకొన గోరువారు అదనముగా ఇంకొక రూపాయి చెల్లించవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

General Superintendent,
P.W.D. Workshop Division,
Sitanagaram, Guntur Dist.

నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

దిగువ ఆఫీసు మీద అధికార ప్రాంతముతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల విద్యుచ్ఛక్తి వినియోగదారుల అవసరములను తీర్చుటకు 1—4—69 తేదీ లగాయతు నిజామాబాద్‌వద్ద హెడ్‌క్వార్టర్సుతో ఒక క్రొత్త ఎలెక్ట్రిసిటీ ఆపరేషన్ సర్కిలు వ్యవహరిస్తుంది.

1. ఆపరేషన్ డివిజన్, కరీంనగర్ (సౌత్)
2. ఆపరేషన్ డివిజన్, కరీంనగర్ (నార్తు)
3. ఆపరేషన్ డివిజన్, ఆదిలాబాద్
4. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీసు, కరీంనగర్
5. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీస్, నిర్మల్

ఇవి ప్రస్తుతం వరంగల్ ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతములో వున్నవి

6. ఆపరేషన్ డివిజన్,నిజామాబాద్
7. ఎలెక్ట్రిసిటీ అండ్ మెకానికల్ డివిజన్, నిజాం సాగర్
8. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీసు, నిజామాబాద్.

ఇవి ప్రస్తుతం హైదరాబాద్ రూరల్ ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతంలో వున్నవి

పై ఆఫీసులకు సంబంధించిన విషయముల గురించి 1—4—69 లగాయతు, నిజామాబాద్ సర్కిల్, ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరుతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసిందిగా ప్రజలను కోరడమైనది.

(సం) ఆర్. ఎం. శాస్త్రి,
సెక్రటరి.

నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

దిగువ ఆఫీసులమీద అధికార ప్రాంతముతో తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుచ్ఛక్తి వినియోగదారుల అవసరములను తీర్చుటకు రాజమండ్రి వద్ద హెడ్‌క్వార్టర్సుతో 1—4—69 లగాయతు ఒక క్రొత్త ఎలెక్ట్రిసిటీ ఆపరేషన్ సర్కిలు వ్యవహరిస్తుంది.

1. ఆపరేషన్ డివిజన్, కాకినాడ.
2. ఆపరేషన్ డివిజన్, రాజమండ్రి.
3. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీసు, కాకినాడ.
4. ఎలెక్ట్రిసిటీ రివిన్యూఆఫీసు, రాజమండ్రి
5. ఎలెక్ట్రిసిటీ రివిన్యూఆఫీసు, రామచంద్రపురం.
6. ఎలెక్ట్రిసిటీ రివిన్యూఆఫీసు, అమలాపురం

ఇవి ప్రస్తుతము విశాఖపట్టణం ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతములోవున్నవి.

7. ఆపరేషన్ డివిజన్, నిడదవోలు
8. ఆపరేషన్ డివిజన్, ఏలూరు
9. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీసు, కొవ్వూరు
10. ఎలెక్ట్రిసిటీ రివిన్యూ ఆఫీసు, ఏలూరు
11. ఎలెక్ట్రిసిటీ రివిన్యూఆఫీసు, భీమవరం

ఇవి ప్రస్తుతం విజయవాడ ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతములో వున్నవి.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పై ఆఫీసులకు సంబంధించిన విషయాల గురించి 1—4—69 లగాయతు, రాజమండ్రి సర్కిల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో ఉత్తర ప్రత్యుత్తరములను జరుప వలసిందిగా ప్రజలను కోరడమైనది.

(సం.) ఆర్. ఎం. శాస్త్రి,
సెక్రటరీ.

ప్రకటన

చిన్నతరహా పరిశ్రమల ప్రోగ్రాం క్రింద ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఏర్పాటు చేసి ఎత్తివేసిన యూనిట్లు (Wound up units) ఆస్తులను కొనడానికి సీల్డు టెండర్లు డూప్లికేటు కాపీలతో 21—4—69 మ. 3 గం. లోగా హైదరాబాద్—1, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆఫీసుకు చేరులాగున దిగువ సంతకందారుచే కోరడమైనది.

వ. నం.	యూనిట్ పేరు	స్థలము
1.	కార్పెంటరీలో ప్రొడక్షన్ వింగ్	శ్రీకాకుళం
2.	స్టోన్‌వేర్ అండ్ ఆర్టెన్‌వేర్ ప్రొడక్షన్ యూనిట్	అనకాపల్లి, విశాఖజిల్లా
3.	డిటో	విజయనగరం,వైజాగ్‌జిల్లా
4.	స్టీల్ ట్రంకుల మాన్యుఫాక్చరింగ్ యూనిట్	ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూ.గో. జిల్లా.
5.	ఫోటో ఫ్రేమ్సు,ఎలెక్ట్రిక్ కేసింగ్, కార్డు సీల్సుఫర్నిచర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్.	కాకినాడ,తూ.గో. జిల్లా
6.	కార్పెంటరీలో ప్రొడక్షన్ వింగ్	ఏలూరు, ప. గో. జిలా
7.	మవుల్డర్స్ యూనిట్	విజయవాడ, కృష్ణాజి.
8.	కార్పెంటరీలో ప్రొడక్షన్ వింగ్	గుంటూరు
9.	డిటో	నెల్లూరు
10.	డిటో	కడప
11.	డిటో	కర్నూలు
12.	సెరామిక్ వేర్ యూనిట్	ద్రోణాచలం, కర్నూలు జిల్లా.
13.	మోడల్ కార్పెంటరి వర్కుషాప్	మహబూబాబాద్, వరంగల్ జిల్లా.
14.	మోడల్ బ్లాక్‌స్మితీ వర్కుషాపు	వరంగల్
15.	మోడల్ కార్పెంటరీ వర్కుషాపు	వరంగల్
16.	మోడల్ బ్లాక్‌స్మితీ వర్కుషాపు	ఖమ్మం.
17.	కట్లరీ ఇండస్ట్రీ	పెదార్, కరీంనగర్.
18.	స్ప్లింట్స్ అండ్ వీనర్సు ఇండస్ట్రీ	ములుగు, వరంగల్ జిల్లా.
19.	కథా మాన్యుఫాక్చరింగ్ యూనిట్	ములుగు, వరంగల్ జిల్లా.

టెండర్లు 21—4—69 మ. 3—30 గం.కు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారిచేగాని ఆయన నామినీచేగాని ఆయన ఆఫీసువద్ద హాజరైన టెండరు దారుల ప్రతినిధుల సమక్షమున తెరవడమగును. ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరు గాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు దిగువ సంతకందారుకు హక్కు కలదు.

టెండరు షరతు నిబంధనలు, మెషీనరి ఎక్విప్‌మెంటు స్పెసిఫికేషనులు వగైరాలకై రు. 5— చెల్లించి 15—4—69 వరకు హైదరాబాద్—1, పి. పి. చిరాగ్ అలీలేన్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు వ్రాయండి.

(సం) టి. ఎల్. శంకర్,
అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్.

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

తెలుగు నందనంలో వెలుగులు చిమ్మిన

కళాప్రపూర్ణ చిలకమర్తి

శ్రీ పోచిరాజు శేషగిరిరావు

భారతదేశంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి.

ఇది భారత జాతీయమహోద్యమము జరుగుచున్న నాళ్ళలో జనతనాలుకలపై నాట్యమాడిన రసవత్పద్యము. దీని ప్రశస్తి తెలియజేసిన ఈ పద్యము రాజమహేంద్రవరములో ఈనాడు వినిపిస్తే మరునాడు విజయవాడ లైలుంది. తెనుగువారి చేతిలో సొక్కాలపెంచినది. ఆ చాటూక్తికి గల జన ప్రంతటిది. ఇది జాతీయ సారస్వతములో ప్రథమసృష్టి. ఇంతయుసందుకు విపిన్‌చంద్రపాలుల ప్రకటిలు చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు ఆశువుగా చెప్పిన పద్యమిది. ఒక సభాస్థలి యొండ క్రిందట వరకు గోదావరి మండలములో 'సింహాసనం' అని జనంముద్దుగా పిలుచుకునేవారు. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహంగారు, కూచి నరసింహం పంతులు, మూడవవారు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు.

గద్య తిక్కనయని ఖ్యాతి గడించిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి యడుగు జాడలలో సర్వదా అనువర్తించుచు మాధుర్య, ప్రసాద గుణములను తన సర్వ విధ రచనలలోను నిండార సంతరించుకొన్నవారు చిలకమర్తి. ఈయన తెలుగునాట పుట్టిన అంధకవి. కన్నులుండియు చూడనేరని ప్రకృతి సౌందర్యమును తన మనో నేత్రములతో చూచి రసస్పంద సుందరముగా తన నవలలలో జొప్పించు టారాలుగా గానంగిన ప్రజ్ఞా చక్షువు చిలకమర్తి. రంగస్థల ప్రదర్శన యోగ్యములైన నాటకములెన్నింటినో రచించి ప్రేక్షకుల నానందాబ్ధిలో నోలలాడించిన రసలోలుపుడైన నాటక చక్రవర్తి. ఈయనను 'ఆంధ్ర మిల్టన్' అనేవారు. సర్వసామాన్యుడుగా పుట్టి, విశిష్టవ్యక్తిగా పెరిగి, శ్రేయస్కారకములైన రచనలు సాగించి, సమాజమునకై జీవించి, అందులకే సర్వస్వం సమర్పించిన ధన్యజీవి. నిండు దేశాభిమాని.

బహుముఖప్రజ్ఞ

మాటలో, మనసులో, మర్యాదలో, మన్ననలో, కవి. తెలుగున మంచివక్త. చతుర ప్రసంగికుడు. ఆయన అచ్చమైన మానవతావాది. ఊహాలోక జగత్తులో విహరించే ఆదర్శవాది కాక, నిత్యజీవితమున తాను నమ్మిన సత్యాలను ఆచరించి, అందులకై నిలచిన ధీరోద్ధారుడు. అంతే కాదు కృతజ్ఞతా సింధువు. కవి కల్పనా హృదయము ఎంత విశ్వ వ్యాప్తమైన అతని రచన అంత గంభీరముగా మనకు తృప్తి నిచ్చును. సాహిత్యకారుని మానవతా దృష్టియే సృజనకు కర్త.

విశ్వసాహిత్యచరిత్రలో పుట్టంధులై యుండియు మహాకవులు, రచయితలు నైన వారు పలువురు కలరు. గ్రీకు భాషా మహాకవి హోమరు అంధుడు. హోమరు రచించిన కావ్యపట్టము వ్యుత్పత్త్యర్థము ప్రసిద్ధము. ఈ అంధు రచించిన 'ఇలియడ్' తెలుగున మహాభారతము వంటి సర్వోత్కృష్ట రచన. మేధావిభట్లు, కున్నారు ధాతులు గీర్వాణ కవులు. 'పేరడైజ్ లాస్ట్' వ్రాసిన మిల్టను అంగ్లమున కట్టివాడే. ఆ కోవలోనివాడే చిలకమర్తి. వీరి జీవితము ఒకు పాఠశాలా సంస్థాపనము, దేశీయ మహాసభలలో పాల్గొనుట, తెలుగువేల వాలుగు పెరుగా ధారావాహికముగా ఉపన్యాసములిచ్చుట, ఒజ్జరికము, సర్వసంఘ దహనము, అనాథ ప్రేత సంస్కారాదులు చేయుట ఇత్యాదిని ఉటంకించుట.

నాటక చక్రవర్తి

చిలకమర్తి తన 22వ యేట, అనగా 1890లో గయోపాఖ్యాననాటకము వ్రాసినారు. ఇది పరిపూర్ణ ధర్మ చిత్ర భారతము ననుసరించికాక, రామకవి రచిత గయోపాఖ్యాన ప్రబంధము ననుసరించి వ్రాయబడినది. వారు నాటకములలో ముఖ్యముగా రచయితలకు సంబంధితమైన పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టినవి ముఖ్యముగా నాటకములేయనిన తప్పుకాదు. అవి రంగస్థలముపై కెక్కి ప్రదర్శింపబడి ఏతద్రచయితలకు ఎనలేని కీర్తిని సంపాదించిపెట్టినవి. కందుకూరివారికి 'శాకుంతలము', వేదము వెంకటరాయ శాస్త్రిగారికి 'ప్రతాప రుద్రీయము', గురజాడకు 'కన్యాశుల్కము', వ.పు. రాయకవికి 'వేణీ సంహారము', కవి సార్వభౌములు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి 'బొబ్బిలియుద్ధం' బలిజేపల్లి లక్ష్మీకాంతకవికి 'హరిశ్చంద్ర', ధర్మవరము కృష్ణమాచార్యులవారికి 'చిత్ర నళీయము', పానుగంటివారికి 'పాదుకాపట్టాభిషేకము', కాళ్ళకూరి నారాయణరావుగారికి 'మధుసేవ', తిరుపతి వేంకట కవులకు 'పాండవోద్యోగ విజయములు', అఖండ ఖ్యాతినార్జించినవి. నాటక రచనా మూలమునవే వీరింత వారైరేమో అన్నంతగా అనిపించును. కలకత్తా నుండి ఒకమారు పండిత శివనాథశాస్త్రిగారు రాజమండ్రివచ్చి కందుకూరివారి మేడపై బస చేసినపుడు ప్రస్తావవశమున చిలకమర్తి వారిని గూర్చి Local Shakespeare అన్నారట. నిజమున కాయన ఆంతటివాడే. నాటకసమాజములోని సభ్యుల యభిరుచులనుబట్టి రచయితలు నాటకములు వ్రాసెడువారు. తొలుత వీరు ఇన్మానేని హనుమంతరావు నాయుడుగారి ప్రేరణపై నాటకములు వ్రాయసాగిరి. అవి చాలవరకు వచననాటకములే. తర్వాత పద్యములు లేనిదే నాటకములందును సంధింపబడెను. శ్రీ రామనవమి యుత్సవములలోనాడుటకై సీతా కల్యాణ నాటకము రచించిరి. అనంతరము 'పారిజాతాపహరణము', 'కీచకవధ', 'ద్రౌపదీ పరిణయము', 'ప్రమీలార్జునీయము', 'నలచరిత్ర' మున్నగు నాటకములు రచన. భాసుని నాటకముల నాంధ్రీకరించిరి. ఆంగ్లేకృత నాటకములలో 'పార్వతీ పరిణయము' ఒకటి ధర్మవరమువారి 'చిత్రనళీయము'న్నద్ది కదయని వీరు తమ 'నలచరిత్ర'నాటకము మచ్చొత్తింపలేదు.

టంగుటూరి స్త్రీ వేషములు

ఈకవికి విశేషముగా పేరుతెచ్చినది 'గయోపాఖ్యానము'. ఈనాటకమున చిత్రరేఖ, అర్జున పాత్రలు టంగుటూరి ప్రకాశం పంతులుగారు, హనుమంతరావునాయుడుగారు గయుడు వేసెడివారు. ప్రకాశం పంతులుగారి స్త్రీ పాత్రలలో చిత్రాంగి, సత్యభామ, దమయంతి, చిత్రరేఖ అనన్యసామాన్యములు. అర్జున పాత్ర నిర్వహణములో టంగుటూరి మూర్తీభవించిన వీరరసమే అని చిలకమర్తివారి తీర్పు.

నవలా రచయిత

నవలా రచనములను, ప్రహసన ప్రకల్పనమునను వీరేశలింగముగారే వీరికి మార్గదర్శకులు. కందుకూరి యెడల చిలకమర్తికి గల భక్తి యనన్యము. 1893 లో న్యాపతి సుబ్బారావు పంతులుగారు నవలలను ప్రోత్సహించుటకై పోటీలు పెట్టి బహుమతులకు స్వీయధన మెంతో వెచ్చించిన పుణ్య జీవులు. బహుమతి ప్రదానములతోపాటు అచ్చువేసిన ప్రతులు 500 బహుమతి ప్రదానముతో పాటు ఉచితముగా రచయితలకిచ్చెడు వారు. న్యాపతి వారి ప్రోత్సాహములేనిచో నవలలు వ్రాయలేక పోయి ఉండెడివాడ నని చిలకమర్తి వారే చెప్పికొన్నారు. కందుకూరివారు పెట్టిన స్వతంత్ర నవలల పోటీలో 'రామచంద్ర విజయము' బహుమతి నందినది. ఇందు కోసనీము వర్ణన తీరు తీయములార్చుచుండును. పిమ్మట 'హేమలత', 'అహల్యాబాయి', 'సౌందర్య తిలక' 'కర్పూర మంజరి' బహుమతి పొందిన నవలలే. ఆ దినముల కొంకించక తర్వాత నిడదవోలులో సంపన్న గృహస్థులు, సారస్వత పోషకులుగా పేరొందుచున్న స్వర్గీయ కొవ్వూరి చంద్రారెడ్డిగారు తెలుగునాట నవలలను ప్రోత్సహించి, పోషించిన మహనీయులు. వేంకట పార్వతీశ్వర కవుల నవలలకు, శ్రీ చాగంటి శేషయ్యగారి దుర్గేశనందిని, నవాబు నందిని, వంటి వాటికి రెడ్డిగారి ప్రోత్సాహమే హేతువు. శ్రీ చంద్రారెడ్డిగారు నడివయస్సుననే అస్తమించుట తెలుగుసారస్వతమునకు పట్టిన దురదృష్టము. ఆ మహానుభావుని చల్లని నీడను 'దోహదము'న ఎన్ని సాహితీ లతలు ననలెత్తి, విరబూచియుండునో వూహించిన అది యొక కన్నీటి గాథ.

రమేశచంద్రదత్ రచించిన Lake of Palms అను నవల కాంధ్రానువాదమే 'సుధాశరచ్చంద్రము'. ఆ తరువాత, 'మనోరమ' యను మాసపత్రిక, 'దేశమాత' యను వారపత్రిక వీరు నడిపిరి. ఈ పత్రికల కొరకై రాజస్థాన కథావళి, ప్రహసనములు, గణపతి, మహాపురుషుల జీవిత కథలు రచించినారు. న్యాపతివారి ప్రోద్బలముననే భాగవత కథా మంజరి, ధర్మవిజయములను వ్రాసి ప్రచురించిరి. ఋగ్వేదమందొక మండలమును కూడ తెనిగించిరి. రామాయణము నందలి 700 శ్లోకములకు వచనానువాదము సైతము నొనర్చిరి. న్యాపతివారియెడ వీరి కృతజ్ఞత కంతులు లేవు.

నిమ్న జాతులయెడ సానుభూతి

అరువది యేండ్లక్రిందట నీ భావమునకు ఎంతటి విలువగలదో ఆచరించి చూపుట కత్తిపై నడకవలెనెంత కష్టమో మన

(మిగతా 7 వ పేజీలో)



కృష్ణానదిలో సంధ్యవేళ

గాంధీ స్మృతి

సంతత విజదేశ జననీ పదాబ్జనం
సేవాత్మమతి కొండు దైవమేల ?
విరత దీనావళీ గురువరిరక్షణా
యతచిత్తునకు, వేరె, యాత్రలేల ?
సమధికానంద ప్రసన్న మనఃప్రభా
భాసితునకు, నింక, స్వర్గమేల ?
విమల సత్యవ్రతా సమకొనదీక్షిత
కృత శీలునకు, నన్య వ్రతములేల ?
నీదు నుడి విన్న, వే రొండు వేదమేల ?
కాదనుటలేల? వ్యర్థవివాద మేల ?
శాంతి సీమంతినీ భోగి ! సత్యయోగి !
ప్రేమ సంభరితాత్మ ! గాంధీమహాత్మ !

—సోమంచి సూర్యనారాయణ శర్మ

భూరి చరిత్ర పొదివిన

బుక్కరాయ సముద్రము

శ్రీ అవ్వారి ఆదినారాయణ

అనంతపురముచేరువ బుక్కరాయ సముద్రమను గ్రామము కలదు. ఈ రెండింటి నిర్మాత శ్రీ చిక్కప్ప వడయర్‌గారు. శ్రీ చిక్కప్పజీవితచరిత్ర మెట్టిదనిన, బుక్కరాయ సముద్రము సమీపమున దేవరకొండ కలదు. కొండ దిగువ భాగమున హోరూరను గ్రామముండెను. నేడది పూర్తిగా శిథిలమయినది. చిక్కప్ప తల్లి మేళమ్మ. తండ్రి డాకరాజు. వారు నిరుపేదలు. పూట గడుపుట కష్టముగా నుండెను. కరవు కాటకాలలో కడుపు నిండకనందున అప్పటికి సస్యశ్యామల దేశమయిన విజయనగర సామ్రాజ్యము చేర ప్రయాణము సాగించిరి. దారిలో డాకరాజు మరణించెను. ఒకనాడొక దేవాలయమున పసిబిడ్డను పరుండబెట్టి మేళమ్మ భిక్షార్థమై యూరిలో ప్రవేశించెను. అది మంచి ఎండ కాలము. మిట్టమధ్యాహ్నము. పసిబిడ్డపై పుట్టమొక్కటియు లేదు. చేరువపుట్టలో నున్న నాగుబాము పడగవిప్పి ఎండనుండి ఆ పసి కందును కాపాడెను. ఆ వింత దృశ్యమును నాగప్పయను పాములవాడు చూచుచు నేమి జరుగునోయని యచటనే వేచి యుండెనట. అంతలోనే మేళమ్మ తిరిగివచ్చెను. నాగుబాము పుట్టలో చేరెను. పాముల వా డామెను గాంచి "అమ్మా! నీ కొమరుడు మహారాజయిన కావలెను లేదా బిచ్చగాడయిన కావలెను" అని జోస్యము చెప్పెనట. ఆమె ఆ బిడ్డతో విజయనగరము చేరెను. కూలినాలితో జీవితము గడుప నారంభించెను. చిక్కప్ప వీధి బడిలో విద్య నభ్యసింప మొదలిడెను. పువ్వు పుట్టగనే పరిమళించునుగదా! ప్రజ్ఞానిధి యగు చిక్కప్ప విద్యాబుద్ధులతో దినదిన ప్రవర్ధమానమయ్యెను. విద్యాభ్యాసము పూర్తి ముగించిన పిమ్మట విజయనగరము ఆస్థానములో నౌకరుగా ప్రవేశించెను. మసిబొట్టలో కట్టినను మాణిక్యము మాణిక్యమేగదా! ఆస్థానములో సహితము చిక్కప్ప తదితరయుద్యోగుల మన్ననల నాపాదించుచు సేవాధర్మముతో రాజునెడ రాణింపజొచ్చెను. అచిరకాలముననే చిక్కప్ప ఆస్థానమున మంత్రియయ్యెను. రాజుగారికి నమ్మినబంటు. నగరములో రాజుగారు లేని సందర్భమున చిక్కప్పగారే వ్యవహారములను చక్కగా జూచుచుండెనట.

ఒకసారి రాజుగారి కొక లేఖ వచ్చినదట. ఆ లేఖలో యుద్ధసంబంధమయిన విషయములు కలవు. రాజుగారు చదివి ఆ లేఖ నెచటనో యుంచెను. కొన్ని మాసములు చనిన పిదప ఆ లేఖకై వెదకిరట. అది కానరాలేదు. కాని అందలి విషయమును చిక్కప్పగారు పూసగ్రుచ్చినట్లు నుడివిరట. రాజును ఆశ్చర్యముద్రాంకితుడై చిక్కప్ప ప్రజ్ఞావిశేషమునకు నబ్బురపడెను. నాటినుండి ఆస్థానమున చిక్కప్పగారికి గౌరవ మర్యాద లధికమయినవి. లేఖలోని విషయము ప్రకారము బుక్కరాయలు హరిహరరాయలు సైన్యము సమకూర్చుకొని దండయాత్ర వెడలిరి. కొన్ని మాసములు గడచెను. రాజ్యాధికారము చిక్కప్ప చేతులలో నుంచియుండిరి. చిక్కప్పయు పాలనము చక్కగా గావించెను. రాయలు తిరిగివచ్చిరి. రాజ్యాధికారము స్వైకొనిరి. చిక్కప్ప ముక్కుసూటి విశ్వాసముతో మెలగుట గమనించి రాయలు చిక్కప్పను మెచ్చుకొని వడయర్ బిరుదమునొసంగి ప్రధాన మంత్రిత్వము ప్రసాదించి గౌరవించెను. నాటినుండి చిక్కప్పయే ఆస్థానములో సుందరతరమయిన చుక్క. వ్యవహారములలో విశారదుడు. సలహాల నొసగుటలో ననమానుడు. విజయనగర సామ్రాజ్య భవనమునకు మూలస్తంభము.

రాయలు చివరరోజులలో చిక్కప్ప నుద్దేశించి "ఇంతవరకు రాజభక్తితో ఆస్థానమున మెలగితివి. నిస్వార్థ సేవివి. వలసినచో వరములడుగు" మనిరి. చిక్కప్ప తన నామము చిరంజీవము చేయదలచి చిరునగవుతో "స్వామీ! మిమ్ము సేవించితి. మీపేరనె రెండు పట్టణముల నిర్మింప నెంచితి" ననెను. చిక్కప్ప నిస్వార్థతకు రాయ లబ్బురపడి సరేయనెను. చిక్కప్పయు తాను జన్మించిన స్థలముచేరువననె బుక్కరాయల నామమున బుక్కరాయసముద్రమును, రాయలభార్యయగు అనంతమ్మ పేరుతో అనంతపురమును నిర్మించెను. ఈ రెండింటి నడుమ అపార పారావారమువలె దోచు చెరువునొకటి నిర్మించి దానికి సముద్రమను నామముంచెను. ఈ చెరువు నొక కొమ్మన బుక్కరాయసముద్రము, మరియొక కొమ్మన అనంతపురమును గలదు. ఈ అనంతపురమే నేడు జిల్లా ముఖ్యపట్టణమయినది.

బుక్కరాయసముద్రము ఉత్తరభాగమున చరిత్రప్రసిద్ధమయిన కోటబురుజులుగలవు. పూర్వ మీ గ్రామ మిచటనే యుండెనట. చుట్టును దిట్టమైన మట్టి ప్రాకారములుండెడివి. నేడవి శిథిలావస్థలోనున్నవి. పూర్వ కాలపు వైభవ స్మృతులుగా నిలిచియున్నవి. కోట నానుకొని వీరభద్రస్వామి, రామస్వామి ఆలయములుగలవు. నేడీ గ్రామము కోట వెలుపల భాగమున విస్తారముగ వ్యాపించి యున్నది. దక్షిణదిశల కాశీవిశ్వేశ్వరాలయము, ఒక కోనేరును గలవు.

ప్రసిద్ధ పండితులు, కవులు, విమర్శకులు శ్రీ బ్రౌన్, కట్టమంచి రామలింగారెడ్డి, చిలుకూరి నారాయణరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహము, పింగళి లక్ష్మీకాంతము, పిల్లలమర్రి వేంకట హనుమంతరావు, కురుగంటి సీతారామయ్య, సీరిపి ఆంజనేయుల కావ్యము లీ వ్యాసమున కాధారములు.

కొన్ని వత్సరములక్రిత మీ యూర నివసించిన కాపువనిత ముసలమ్మ జగద్విఖ్యాతి నొందిన వీరత్యాగమొనరించినది. ఈమె త్యాగ వృత్తాంతమేమన, ఒకానొకనాడు కుంభవర్షము కురియగా చెరువునొక దినముననే పెల్లుబికి మరువపారెను. వర్షము నిలువలేదు. చెరువు నీరుపట్టలేదు. బ్రహ్మాండమైనవెల్లువ. కట్టపై భాగమున నీరుపొర్లుచుండెను. ఒకచోట గండి పడి నీరు ప్రవహించుచుండెను. కట్ట తెగిపోవునను భయాందోళన ప్రజలలో విపరీతముగ వ్యాపింప యిల్లు వాకిండ్లు విడిచి ప్రాణములరచేతనిడి ప్రజలు బయలుదేర నిశ్చయించిరి. అట్టితరి గంగాధవాని ఒక పవిత్ర హృదయాంతరము నావేశించి నరబలి కావలెనని పలికెనట. అంతట ఎవరిమొగములు వారు చూచుకొనిరి. ఎవరిప్రాణము వారికి తీపికదా! ఒక్కరును ముందుకు రారైరి. అట్టితరి కాపుకులజాడగు బసిరెడ్డి కడకోడలు ముసలమ్మ దైవప్రేరితురాలై ప్రజలను కాపాడ మనోనిశ్చలురాలై నిండుప్రాణము బలి యివ్వ నెంచెను. భర్త పాదపద్మములకు మ్రొక్కిడెను. అత్తమామల సెలవు నడుగుకొనెను. ఇలవేల్పును పూజించి యిల్లు వెడలెను. భక్తి పారవశ్యముతో పురజను లామెను వెంబడించిరి. గండి పడినచోట దండమున్నచో ఆ వీరవనిత ఎల్లరకు నమస్కరించి కూర్చొనెను. తనపై మన్ను కప్పుమనెను. ప్రజలును మన్నుకప్పి గండిబూడ్చిరి. ముసలమ్మ జీవితము ముగిసెను. వర్షము వదలెను. నీరు నిలిచెను. ప్రవాహము పట్టుసడలెను. మేఘములు తెల్లనయ్యెను. ప్రజల భయాందోళనలు తెల్లనయ్యె. పవిత్ర పతివ్రత త్యాగపూతమయిన ప్రశాంత వాతావరణము. ఆ చోట నీమె దివ్యస్మృతిగా నొక కట్ట కట్టబడినది. అదియే ముసలమ్మకట్ట. ఆమె శిలావిగ్రహము కలదు. ప్రజలు నిత్య మామెను పూజింతురు.

(మిగతా 6 వ పేజీలో)

భగవన్నామ మహిమను చాటిన

సంత్ తులసీదాస్

రచన: ఐ. ఎ. ఎజికీల్

అది పీష్వా రాచరికం అస్తమిస్తున్న సమయం. పశ్చిమ భారతంలో ఆంగ్లేయులు అధికారాన్ని చెలాయించడం ప్రారంభించారు. అట్టి పరిస్థితులలో భారతావనిలో ఆధ్యాత్మిక పునరుజ్జీవన ఉద్యమాన్ని తలపెట్టిన ఒక మహావ్యక్తి జన్మించారు. ఆయనే సంత్ తులసీదాస్.

తులసీదాస్ పీష్వా రఘోబా ప్రథమ సంతానం. ఆయనను శ్యామారావు అని పిలిచేవారు. చిన్నతనం నుండి శ్యామారావు ఐహిక జీవనం అంటే ఏవగింపు, అయిష్టత ప్రదర్శించేవారు. ఆయన ఎల్లప్పుడూ 'ఈ సృష్టి ఎందుకు? దేనికొరకు?' అనే ప్రశ్నలకు సమాధానం అన్వేషిస్తూ, ఇహ పర లోకాలకు సంబంధించినసంగతులను జీవిత లక్ష్యాలు గూర్చి ఆలోచించేవారు.

శ్యామారావుకు 12 ఏళ్ళ వయస్సప్పుడు ఇష్టం లేకపోయినా పెళ్ళిచేశారు. కాని ఆయన బ్రహ్మచర్యాన్ని వ్రతం వీడలేదు. ఇందుకు ఆయన భార్య లక్ష్మీబాయ్ ఎంతో సహకరించింది. ఆయన పీష్వా పదవిని కూడా స్వీకరించడానికి తిరస్కరించారు. ఆయనకు పీష్వా పదవిని బలవంతంగా అంటగట్టడానికై ప్రయత్నాలు సాగుతుండగా ఆయన సాధన చేయడానికై అడవులలోకి వెళ్ళిపోయారు.

ప్రభుతంత్ర పద్మవ్యూహంనుండి బయటపడి, శ్యామారావు తులసీదాస్‌గా తన పేరు మార్చుకొని భారతావనిలో పవిత్ర స్థలాలలో సంచరిస్తూ ముక్తిమార్గం గూర్చి బోధలు చేయడం ప్రారంభించారు. చివరకు ఆయన ఉత్తర ప్రదేశ్‌లో అలీఘర్ జిల్లాలోని హాథ్రస్ అనే పూర్లో స్థిరపడ్డారు. ఆ పూరికి మైలుదూరంలో జోగియ అనే గ్రామంలో ఆయన ఒక ఆధ్యాత్మిక కేంద్రాన్ని (ఆశ్రమాన్ని) స్థాపించారు. ప్రతిరోజు ఉదయము, సాయంత్రము ఆయనచేసే బోధ నలువినడానికి వందలాది ప్రజలు అక్కడికి రావడం ప్రారంభించారు.

భక్తిగానం

అప్పుడప్పుడు తులసీదాస్ దైవభక్తి ప్రపూరితమైన అనేక రకాలైన మధుర గీతాలను ఆలపించేవారు. వాటిని ఆయన శ్రోతలకు వినిపించి వారిని ఆనందపరవశుల్ని గావించేవారు వాటిలో వేలాది గీతికలను ముందు తరాలవారికై పదిలపరచడం జరిగింది. ఉత్తర భారతంలో ప్రతిగ్రామంలోను, ప్రతి పట్టణంలోను అవి ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ఆధ్యాత్మికానుభవాల దివ్యసంపద నిక్షిప్తం చేయబడింది. ఈనాటికీ వేలాది ప్రజలకు అవి భక్త్యావేశాన్ని కలిగిస్తూ ఉంటాయనడంలో సందేహంలేదు. "రత్నసాగర్, శబ్దావళి, ఘటరామాయణం" ఆయన రచించిన గ్రంథాలలో ప్రఖ్యాతిచెందాయి.

తులసీదాస్ స్వీయ అనుభవంనుండే రచనలుగావించారు. ఆయనే అన్నట్లు తాను దర్శించిందే ఆయన రచనలలో ప్రతిఫలిస్తుంది.

ఘట రామాయణంలో ఈ అనంతవిశ్వమెలా సృజింపబడిందో వివరించారు ఆయన. వేద, శాస్త్ర, పురాణాలపై అందులో వ్యాఖ్యానించారు. అంతేకాక, కర్మసిద్ధాంతం, దేహాంతరప్రాప్తి, జన్మ, పునర్జన్మల పరంపర మున్నగు అతి నిగూఢ విషయాలను గూర్చి అందులో వివరించారు.

భగవన్నామ మహిమ

భగవన్నామాన్ని జపించడంద్వారా ఐహిక బంధాలనుండి పునర్జన్మనుండి విముక్తి లభించగలదని ఆయన బోధించారు. పరిపూర్ణుడైన సిద్ధుని ఉపదేశం పొందినట్లయితే భగవన్నామాన్ని అంధులు చూడగలరు., బధిరులు వినగలరని ఈనామానికి మానవులు వూహించలేని మహిమాన్విత శక్తిగలదని తులసీదాస్ వెల్లడించారు. ఈనామానికిగల శక్తిసహాయంతో భక్తుడు మహోన్నతమైన ఆధ్యాత్మిక శిఖరాలు జేరుకోగలడు. అక్కడనుండి అక్షరము, వినాశరహితమై అయిన సీమను జేరుకోగలడు.

గురువు ఆవశ్యకత

ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు గురువు చాలా అవసరమని తులసీదాస్ అభిప్రాయం. నిజం చెప్పాలంటే గురువులేనిదే మోక్షం లేదని ఆయన భావించేవారు. రాముడు, కృష్ణుని కన్నా గురువు గొప్పవారని ఆయన ఉద్దేశం. త్రిమూర్తు లధిపతులకన్నా గురువు మిన్న యని తెలుపుతూ గురువంటే ఆయనకు గల పరమ పూజ్యభావం ప్రకటించారు.

లో వెలుగులు

ఇతర మహాపురుషులన్నట్లే 'స్వర్గసామ్రాజ్యం' అనేది మానవుని అంతరాంతరాలలోనే కలదని, దానికొరకు ఎవరికి వారు తమ అంతర్యంలో అన్వేషించుకోవాలని తులసీదాస్ చెప్పేవారు. ఈశ్వరుడు ఆలయాలలోనూ, మసీదులలోను, చర్చిలలోను, పుణ్యస్థలాలలోను లేడని ఆయన అనేవారు.

ఆధ్యాత్మిక సాధనద్వారా ఆత్మసాక్షాత్కారం, భగవత్ సాక్షాత్కారం పొందడమెలాగో ఆయన ఒక మార్గాన్ని చూపారు. ఆసాధనను ఆయన శిష్యులకు నేర్పారు.

ఈవిధంగా తులసీదాస్ ఆధ్యాత్మిక జీవనాన్ని గడుపుతుండగా, పీష్వా సామ్రాజ్యం పతనమైంది. బ్రిటిష్‌వారు రెండవ బాజీరావును కాన్పూరు జిల్లాలోని బిథూరుకు పంపారు.

ఒకరోజున తులసీదాస్ గంగానదీ తీరాన ఉండగా, బాజీరావు అనుచరులలో ఒకరు ఆయనను గుర్తించి, వెంటనే వెళ్ళి ఈవిషయాన్ని బాజీరావుకు తెలిపారు.

బాజీరావు వెనువెంటనే పరుగెత్తుకుని వచ్చి తులసీదాస్ కాళ్ళపైబడి ఇంటికిరమ్మని ఆయనను ప్రార్థించాడు. బాజీరావు తులసీదాస్‌ను తన బంగళాకు తీసుకుని వచ్చాడు. కాని కొన్ని రోజులతర్వాత తులసీదాస్ అక్కడనుండి హఠాత్తుగా వెళ్ళిపోయారు. మళ్ళీ అక్కడకు ఆయన తిరిగి ఎప్పుడూ రాలేదు.

నవీన మార్గం

ఆధ్యాత్మిక సాధనలో సంత్ తులసీదాస్ అతి నవీనమైన మార్గాన్ని ఉపదేశించారు. ఈమార్గాన్ని అనుసరించిన చరణసింగ్‌జీ మహరాజ్ ప్రస్తుతం బియాస్ నదీతీరంలో నివసిస్తున్నారు. ప్రపంచాన్ని పరిత్యజించకుండా ముక్తి మార్గాన్ని అనుసరించాలని తులసీదాస్ బోధించారు. ఒకరిపై ఆధారపడకుండా బ్రతుకు తెరువు కొరకు తానే సంపాదించుకోవాలి. స్నేహితులు, బంధువులు ప్రపంచం పట్ల తన విధులను నిర్వర్తించుకోవాలి. నిరాడంబర జీవితాన్ని గడపాలి తన ఆధ్యాత్మిక అన్వేషణగూర్చి ప్రగల్భాలు పలకకూడదు. దానిని అందరికీ ప్రదర్శింపకూడదని ఆయన హెచ్చరించారు.

ఆధునిక ఋషి సత్తములు అందరివలె తులసీదాస్ జాతి, కుల, మత, వర్ణ విభేదాలను పాటించేవారు కాదు. ఆయన వాటికి అతీతుడుగా జీవించారు. అస్పృశ్యత అన్నా ఆయనకు గిట్టదు. ఆయన శిష్యకోటిలో హిందువులు, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులు ఎందరో ఉన్నారు.

"తమను అనుసరించే మానవాళి ఐహిక బంధాలకు మరికొన్ని చేర్చడానికి మహా పురుషులు ఈలోకంలోకి రారు, వాటినుండి పూర్తిగా వారిని విముక్తుల్ని చేయడానికే వారు అవతరిస్తుంటారు" అని అన్నారు సంత్ తులసీదాస్.

విద్యార్థి

విద్యార్థీ! విద్యార్థీ!
విద్యాభ్యాసం చేయగ,
ఉద్యోగార్హత పొందగ,
సద్యఃఫల మొంద విశ్వ
విద్యాలయ ముందు చేరి
విద్యార్జన చేయకున్న
హృదయం వికసించుటెట్లు?
పదముల జ్ఞాన పథంబున
ముదమార గమించుటెట్లు?
మదితో మేధస్సు కూడ
పదము సాచి పరుగు టెట్లు?

చేయ లేవు జ్ఞానార్జన
జీవిత వలయాల చిక్కి
సుడులందు భ్రమించుచుండ
ఘడియలు చే జారుచుండ,
నిస్సహాయ మను పాములు
బుస్సని బుస కొట్టుచుండ,
అధికారపు జ్వాలలలో
అహం కాలి మండు చుండ!

కాని, విషాదా వృత మగు
నీ నైరాశ్యాని కేమి
కారణమ్ము కదో యని
కలయ జూడ గోచరించె:
మున్నెన్నడు కనని వినని
ఎన్నెన్నో పైశాచిక
శక్తులు, ని న్నావహించి,
రక్త ముడుకు నట్టు కలచి,
కర్తవ్యం మరుగు పరచి,
యుక్తాయుక్తము చెరచి,
శాంతి, దాంతి సౌఖ్యమ్ముల
సొంతముగా త్రుంచి వైచి,
విద్వేషం రెచ్చగొట్టి
హృద్వేగం హెచ్చింపగ
నీ కెక్కడ కలదు వేళ
ఆకళించు కొన జ్ఞానం?
నీ కెక్కడ కలదు మనసు
లోకజ్ఞానాన్ని పొంద?

నిజమే? నిజమే? మరి నీ
ఋజు మార్గం తప్పినపుడు,
జ్ఞానం చేజార్చుప వి
జ్ఞానం చేకూర్చునపుడు,
పౌరునిగా కర్తవ్యపు
తీరు తెన్ను తెలియ నపుడు,
రాజ్యాంగం నడిపించే
భాగ్యం నీ కిప్పినపుడు,
దేశ నాయకత్వం నీ
దేహం పై పడినపుడు,
బాధ్యతా యుతమ్ముగా ని
భాయించుట సాధ్య మగునె?
అంతర్గతీయంగా
సుంతైనను నిలవ గలవె?
కడచిన కాలము రాదను
గడ్డు నిజము తెలియవోయి!
విద్యార్థిగ జ్ఞానార్జన
విధిగా నొనరింప వోయి!

—వసంతరావు వేంకటరావు

గ్రామీణ భారతమే నా భారతదేశం

భారతదేశ సర్వసౌభాగ్యం 7 లక్షల గ్రామాలలో ఉన్నది. ఒక్క సౌభాగ్య మేమిటి వాస్తవం చెప్పాలంటే భారతదేశం ప్రాణమే గ్రామ సీమలలో ఉన్నది. మారుమూలల పడియున్న పల్లెలు, దారీ డొంక లేని వూళ్ళూ, చిన్న చిన్న జనపదాలూ, ఎక్కువ వూళ్ళలో జనాభా కొన్ని వందలకు మించదు. చాలా పల్లెల్లో నాటికిలోపే. అలాంటి పల్లెకు వెళ్ళి అక్కడ స్థిరపడాలనినా కోరిక. నిజమైన కోసలమది. వాస్తవమైన పాంచాల మది. ఒక్కమాటగా ఆర్యావర్త పుణ్యభూమి అది.

ఆదర్శ భారత గ్రామంలో ఆరోగ్య సౌకర్యాలు సమస్తమూ ఉండాలి. చక్కని గాలి, వెలుతురు గల కుటీరాలు, పర్ణశాలలు, గల ఆ వూరు కన్నులపండువుచేస్తుంది. ఈ కుటీర నిర్మాణానికి వలసిన కలప, పై కప్పుకు వలసిన ఆకూ, అన్నీ ఆ వూరికి అయిదు మైళ్ళలోపల చౌకగా లభిస్తవి. ప్రతి కుటీరానికీ ఒక పెరడు ఉంటుంది. పెరట్లో పాదులు పెట్టుకుంటిల్లపాదికీ నిత్యం కావలసిన కూరగాయలు కాయించుకోవచ్చును. పాడిపశువులూ, పంట పశువులను కట్టుకోవచ్చును. వూళ్ళోని వీధులు సందులూ చెత్తా, చెదారం, దుమ్మూ, ధూళిగారా లేకుండా శుభ్రంగా ఉండాలి. అందరికీ అందుబాటుగా బావులుంటవి. దేవాలయాలుంటవి. గ్రామ చావిడి ఉంటుంది. వూరి పశువులకు మేతకు వలసిన పచ్చిక బయలు ఉంటవి. సహకార పద్ధతి పాడికేంద్రం ఉంటుంది. వృత్తివిద్యా బోధన ప్రధానంగా గల ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు ఉండాలి.

గ్రామస్థుల తగాదాలను, వివాదాలను పంచాయతీలు పరిష్కరిస్తవి. ఆ వూరికి కావలసిన ఆహార ధాన్యాలను, కూరగాయలను, పండ్లను అవ్వూరే పండించుకుంటుంది. ఆవూరికి వలసిన ఖద్దరు కూడా అక్కడే ఉత్పత్తి అవుతుంది. ఆదర్శ గ్రామమంటే స్థూలంగా నా అభిప్రాయమది.

ఆవేశాలతో సహా గ్రామ సమాహారమే భారతదేశం. కాని నేను విద్యావంతులు, మేధావులు,

(మిగతా 6 వ పేజీలో)

సాహిత్యాలలో విలువలు:

సాహిత్యానికి సత్యదృష్టి అత్యంత ప్రధానం

(గత ఆదివారం సంచిక తరువాయి)

శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు

ఈ వైదిక కవిత్వం సార్వజనీనం అవడం వల్లనే భారతీయులందరికి ఇష్టంగా అనిపించగలుగుతూంది. ప్రభావితం చేయగలుగుతూంది. సనాతన వేదాలు, ఉపనిషత్తులు కర్తవ్యబోధంగా విశదీకరించడానికి వేదకాలంలో ఉన్న ఆశ్రమాలు క్రమంగా లుప్తమై రామాయణ కాలంనాటికి భారతీయ సంఘం వర్ణాశ్రమ వ్యవస్థ అనే చట్రంలో బిగిసిపోయింది. స్మృతులు వెలసి ఏది ఎలా ఆలోచించాలో, ఎలా వర్తించాలో శ్రీరంగా శాసించడం జరిగింది. అప్పటినుంచే భారతీయ సంఘం పరిష్కృతం (closed) కాడం. నిర్దిష్ట సంఘ ధర్మప్రచారమే సాహిత్యంలో ప్రధానమైన విలువకావడం సంభవించింది. జ్ఞానానికి ప్రాధాన్యంపోయి, కర్మ ప్రాధాన్యం హెచ్చడంతో వర్ణాశ్రమాగత కర్మలను ఉపదేశించడమే సాహిత్యధ్యేయమైంది. సనాతన పుణ్య, అతని సమస్యల్ని ధారణంగా గ్రహించడానికాక, పరిపూర్ణ మానవుణ్ణి ఊహించి అతని వర్తనమూ, ధర్మాలూ ప్రపంచించడానికి పూనుకుంది—ఆదికావ్యం అయిన రామాయణం. ఉదాహరణకు ఈ క్రింది వాక్యాలు చూడండి:

"తవ లక్ష్మణ! జానామి మయి
స్నేహమనుత్తమమ్
విక్రమంచైవ సత్వం చ
తేజశ్చసుదురాసదమ్
మమ మాతుర్మహ ద్దుఃఖ
మతులం శుభలక్షణ!
అభిప్రాయం నవిజ్ఞాయ
సత్యస్య చ శమస్యచ
ధర్మో హి పరమోలోకే
ధర్మే సత్యం ప్రతిష్ఠితమ్
ధర్మ సంశ్రిత మప్యేతత్
పితుర్వచన ముత్తమమ్
సంశ్రుత్య చ పితుర్వాక్యం
మాతుర్వా బ్రాహ్మణస్యవా
న కర్తవ్యం వృథా వీర!
ధర్మమాశ్రిత్య తిష్ఠతా
సోహం న శక్ష్యామి పునర్ని
యోగ మతి వర్తితుమ్
పితుర్హి వచనా ద్వీర కైకేయ్యా
హం ప్రచోదితః
తదేతాం విసృజా నార్యాం క్షాత్ర
ధర్మా శ్రితాం మతిమ్
ధర్మమాశ్రయ మాతైక్ష్ణ్యం
మద్బుద్ధి రనుగమ్యతామ్''
(అయో 21 వ సర్గ—39 నుండి 44)

తమ్ముణ్ణి అడవికి పంపి భరతుడికి రాజ్యం ఇవ్వాలని కైకేయి అన్నప్పుడు లక్ష్మణుడు మండిపడతాడు. "కామ్యశక్తిః క్షియందాతుం భరతా యారి శాసన!" (భరతుడికి రాజ్యం ఇచ్చేసే ఆ తాహతు ఎవరికుంది?) అని గర్జిస్తాడు. తమ్ముణ్ణే అనునయిస్తూ శ్రీరాముడు అంటున్న మాట లివి: నాయనా! నీ శక్తి నాకు తెలుసు. సత్యశమాల అభిప్రాయం తెలియని నా తల్లి దుఃఖం ఎంతటిదైనదో అదీ నాకు తెలుసు. ధర్మమే లోకంలో పరమమైంది. ధర్మంలోనే సత్యం ప్రతిష్ఠితమై ఉన్నది. ధర్మసంశ్రితమైన పితృవాక్యం ఉత్తమమైంది. తండ్రిమాట, తల్లిమాట, బ్రాహ్మణుని మాట వినికూడా దానిని వ్యర్థంచేయరాదు—ధర్మపరుడైన వ్యక్తి. నేను ధర్మపరుణ్ణి గనుక పితృనియోగాన్ని ఉల్లంఘించే శక్తి నాకు లేదు. తండ్రి మాటవల్లనే కైకేయి నన్నీవిధంగా కోరింది. అందుచేత క్షత్రధర్మాశ్రితమైన, అనార్యమైన నీ బుద్ధి మానుకో! తైక్ష్ణ్యం మాను. ధర్మాన్ని ఆశ్రయించి నా బుద్ధి ననుసరించు.''

పితృవాక్య పరిపాలన వంటివి సంఘ శ్రేయస్సును గోరి ఒకానొక సంఘంలోని పెద్దలు నిర్దేశించినధర్మాలు. అవి సర్వసంఘ సమానాలు అనడానికి వీలులేదు. అందుచేత—పాంఘికధర్మ సమర్థకాలైన రామాయణం వంటి కావ్యాలు ఆ ప్రత్యేక సంఘానికే,—అదీ ఆ సంఘం మారకుండా ఉన్నంతవరకే—అర్థవంతాలు కాగలుగుతాయి.

లౌకిక సంస్కృతంలో సంఘధర్మ ప్రబోధానికి కాకుండా మానవునిలోని సహజమైన విలువలకు ప్రాధాన్యం ఇచ్చిన రచన భారతం ఒక్కటే కనిపిస్తూంది. మానవునిలోని దివ్యాంశతోపాటు అతని బలహీనతలనూ, లోపాలను కూడా యథాతథంగా చిత్రించడానికి భారతం పూనుకుంది. భారతంలోని భగవద్గీతలోనూ, ఇతర ఉపదేశక ఘట్టాలలోనూ ఉపనిషద్వాక్కుల ప్రతిధ్వనులు వినిపిస్తాయి: ఆ దృష్టితో భారతం నిస్సందేహంగా పంచమవేదమే! ఇవి కేవల ధర్మాలు, ఇవి కేవల అధర్మాలు'' అని రామాయణంలోలాగ ఇచ్ఛితంగా శాసించడానికి పూనుకోకుండా కర్తవ్యాకర్తవ్యాలవిషయంలో మానవుణ్ణి అడుగడుగునా వేధించే జిజ్ఞాస యథాతథంగా భారతంలో ప్రతిపాదితమైంది. సౌప్తిక పర్వంలో ఈ ఘట్టం చూడండి:

నిద్రాసమయంలో పాండవుల శిబిరంమీద పడి చిత్రవధ చేయడమే అప్పటి తన కర్తవ్యమని కృపాచార్యునికీ, కృతవర్మకూ నచ్చచెప్పే ప్రయత్నంలో అశ్వత్థామ మానవ మనస్తత్వాన్ని గూర్చిన కొన్ని నిత్యసత్యాలు ఇలా ఉపన్యసిస్తాడు:

''ద్రవ్యావాసమ్ము శోకేన ప్రదీప్తే
నాగ్ని నాయుధా
క్రూరం మనస్తతః కృత్వా తాపు
లౌపత్య భావత
పురుషే పురుషే బుద్ధిర్యాయా
భవతి శోభనా
తుష్యన్తి చ పృథక్ సర్వే ప్రజ్ఞయాతే
స్వయా స్వయా
సర్వో హి మన్యతేలోక ఆత్మానం
బుద్ధి మత్తరం
పరబుద్ధిం చ నిందన్తి స్వాం
ప్రశం సంతి జా నక్రుత్

వా... కోపముంచిన పాండవ నాశనమును ఆడుగుడు నగ్గురు పుత్రుండు కృతవర్మయు నతని పాతో కీంచి,

సీ.. వెరపిట్టి కౌరవేంద్రు పంగోజతనమును
యెల్లవడును చనియెడి గిట్టి
తెలగున నిజకార్య దక్షుడు కంకొనస
నొరుల నేర్పులు పట్టనొల్లదాత్మ
బుద్ధిచు మేలని పొడు వస్నుల చిత్త
వృత్తుల నీరించు విధిగతుల
జెండెడు నాత్మీయచేత ప్రవర్తన
మరయుడు డా బ్రాహ్మణ, దలంచు
తలపు గీడుచేసి యే ప్రియమున నోరు
తలపుదుడు ఒట్టు కౌరవుల బిలి
ముదిమి తెచ్చిన తరి గడియుండు విడిచి
యున్యంబులైన నేర్పు లాచరించు
కం. అపదలడి యొక్కడు సద్ధ్యాపరముగా
గడాచి దాని సరిపు శ్రీ
ప్రాపించిన సరదడోదరపునవర్తించు
నది విశుద్ధ పథము.
కం. తగునని మాలకాడు కై
తెగు ఇతడ
వారువుండు తృతీత్వరతర
దగిలిన యుటి పరుహితం
బునగుడెరి
పదుపు నన్యబుద్ధ్మాధగోవస్.

వ. మా రెరుగని యెరిలేదు. నాకుం దోచిన కర్తవ్యంబు మనకుం జెప్పెదను 'తో... కనలు నట్టిది, దాని వినుండు .....'')
-ఆంధ్ర మహాభారతం,సౌప్తిక 144—48)

ఉపదేశాలను ఈ చెవిన విని ఆ చెవిన విడిచి పెడుతూ 'ఆత్మబుద్ధి స్సుఖంచైవ'—అనే భావంతో తనబుద్ధిననుసరించే ప్రతివ్యక్తీ వర్తిస్తూ ఉండడం, అన్యబుద్ధి కూడా ఏయో దేశంలో మార్పు చెందుతూ ఉండడం, ఒకే పర్యవసానం భిన్న భిన్న ఫలితాలవల్లనూ ఒకరికి మంచిదిగానూ, మరొకరికి చెడ్డదిగానూ భాసిస్తూఉండడం—ఇలాంటి వాస్తవిక మనస్తత్వ రహస్యాలతో కూడిన మానవ జీవన దర్శనం — దేశకాల బాధితమైన మానవ దర్శనం— భారతంలో మనకు కనిపిస్తుంది.

భారతీయ సాహిత్యంలో విలువల దృష్టిని రెండు విభిన్న దృక్పథాలను మనం గుర్తించవచ్చు. ఒకటి సర్వమానవ సహజమైన, స్వతస్సిద్ధమైన విలువలతో కూడిన 'ఉపనిషత్—భారత' దృష్టి, రెండు సంఘ ధర్మ ప్రబోధానికి మిక్కిలి విలువనిచ్చే రామాయణ దృష్టి. ఈరెండు దృక్పథాలేకాక భారతీయ సాహిత్యంలో అనంతర కాలంలో మరొక ప్రధాన ప్రస్థానం కూడా — విపుల ప్రచారం పొందింది—మనకు కనిపిస్తుంది. అది భాగవత దృష్టి, భక్తి ప్రధానమైనది. ఆటు—మానవ జీవన వాస్తవికతా జిజ్ఞాసతోకూడిన జ్ఞానమార్గానికీ, ఇటు — సంఘ సుస్థితిని సాధించేందుకూ ఒక నిర్దిష్ట ప్రణాళికను పారంగా కర్తవ్యాకర్తవ్యాలను ఉపదేశించే కర్మ మార్గానికీ, కూడా స్వస్తిచెప్పిన ఈ భక్తి కొన్ని శతాబ్దాలుగా భారతీయ సాహిత్యాలను శాసిస్తున్నది. ఐహిక జీవితంనుంచి ఒకవిధమైన పలాయనాన్ని ఉపదేశిస్తూ, ఆత్మానంద సిద్ధికోసం నిర్వ్యాపారత్వాన్ని భగవత్ శరణాగతిని ఉపదేశించే ఈ భక్తిమార్గమే ఉత్తరాదిని తులసీదాస్, కబీర్‌దాస్, సూర్‌దాస్, విద్యాపతి, చైతన్యుడు, జ్ఞానేశ్వర్, నరసీ భగత్ మొదలైన కవులనూ, దక్షిణాదిని ఆళ్వార్లూ, నాయనార్లూ, పోతన, పురందర దాసు, గోపన్న, త్యాగరాజు,అన్నమాచార్యులు— మొదలైన వారికి ఆలంబనమై, భారతీయ సాహిత్యంలో ప్రధానమైన విలువలలో ఒకటిగా గౌరవం సాధించింది.

19 వ శతాబ్దంలో పాశ్చాత్య సాహిత్యాల విలువలతో మనకు సంపర్కమేర్పడే వరకూ భారతీయ సాహిత్యంలో కనిపిస్తూ వచ్చిన ప్రధానమైన విలువల స్థూల వివరణ మాత్రమే ఇది. కేవలం గుణ బాహుళ్యం దృష్ట్యా చేసిన విభాగమే ఇది. అంతేగాని వేదం లోనూ, భారతంలోనూ సంఘ ధర్మ ప్రబోధమూ, భక్తిభావమూ గాని, రామాయణంలో తాత్త్వికదృష్టి), భక్తిరచనాగాని, అలాగే భాగవతంలో సంఘ ధర్మబోధ, తాత్త్విక విచారణాగాని క్వాచిత్కంగా కూడా కనిపించదని అర్థం చేసుకోరాదు. ఆదిలో ప్రచురంగావున్న తాత్త్వికమైన 'ఉపనిషత్—భారత' దృష్టి క్రమంగా లుప్తమై, నీతిబోధనూ, భక్తికీ పట్టంగట్టిన రామాయణ, భాగవత దృక్పథాలు విపుల ప్రచారం పొందడంతో భారతీయ సాహిత్యాలు చాలావరకు సత్యాంశరహితాలూ, సుందర శివాంశ ప్రధానాలూ కావడం జరిగిందని నా ప్రతిపాదన.

కామం, క్రోధం, శోకం, భయం, జుగుప్స వంటివి సర్వసాధారణాలైన భావాలేకనుక నిజానికి శృంగారాది రసనవకంచితాలైన కావ్యాలు ఈ సందర్భంలో వెలసినవైనా సర్వమానవ సహజాస్వాద్యాలు కావలసినదే! కాని, ప్రాకృతజనుల అక్షరజ్ఞానసంపన్నులు మాత్రమే సర్వం మాన వులకూ సహజానంగా ఆస్వాద్యం అవుతున్నాయి. నాగరికత ప్రబలి సహజ ప్రవృత్తులు రంగు రంగుల దుస్తులు ధరించి గ్రాహ్యాలుగా తయారైన తర్వాత వివిధ సంఘాల కావ్య, శోకాద్యనుభూతులలో భేదం ఏర్పడింది. స్వేచ్ఛాధికమైన శృంగారాదులను శృంగారాభాసలుగా నిర్దేశించిన ప్రాచీనాలంకారికులు ఈ అంశాన్ని స్పష్టం చేస్తున్నారు. వేదాల లోనూ, భవభూతి, ఆంగ్లకవి జాన్ డన్ (John Donne) వంటి వారిలోనూ కనిపించే శృంగారాదులు నాగరికతా ముద్ర తక్కువగా ఉన్నవనీ, కాళిదాసు, షేక్స్పియర్ — ప్రభృతులలో కనిపించే శృంగారాదులు నాగరకతా ముద్ర ఎక్కువగా పడినవని స్థూలంగా మనం గ్రహించవచ్చు. ప్రాకృత భావాలు సత్య, సౌందర్యాంశ సమప్రధానాలూ, నాగరక భావాలు సత్యాంశదూరములూ, కేవల సౌందర్యాంశ ప్రధానములూ.

పాశ్చాత్య సాహిత్యాల ప్రభావంవల్ల దేశభక్తి, జాతీయతాభావం, అశరీరశృంగారం (Platonic love) సామ్యవాద ప్రబోధం వంటి కొత్త విలువలు ఎన్నో ఏర్పడినా, అవి పరిశీలిస్తే పాత విలువలే. అయినా, ఆ పాశ్చాత్య సాహిత్యాలను కూడా సమగ్రంగా పరిశీలించినట్లైతే భారతీయ సాహిత్యాలలో మనం గుర్తించిన ప్రధానమైన విలువలు మూడింటిని వాటిలోనూ మనం దర్శించవచ్చును. తాత్త్వికదృష్టి (metaphysical) నైతికదృష్టి (didactic) ఊహాభావాతి ప్రధానమైన ఆత్మాశయదృష్టి (lyrical) —ఈ మూడే సర్వసాహిత్యాలలోనూ ప్రధానమైన విలువలు. ఆ యా దేశాలలో ఆ యా కాలాలలో ఆ యా విలక్షణ పరిస్థితుల కనుగుణంగా ఒక్కొక్క దృష్టికి ఎక్కువ విల్వ ఏర్పడుతూ వచ్చింది.

''ఏ సంఘంసాహిత్యం ఆ సంఘంవారికే—ఉద్దిష్టమైంది! — ఇతర సంఘాల వారికి అది ఆస్వాద్యం కాకపోతే ఏమిటి?'' అని అడగవచ్చు. పారిశ్రామిక నాగరిక ఆరంభించ పూర్వం పొంగని ఏ సంఘానికా సంఘం ఇతర సంఘాలను గూర్చిన ఎలాంటి ప్రసక్తి లేకుండా తన సంప్రదాయాలతో తాను సుఖంగా జీవిస్తూ సాగిందేమో ఆనాటికొంత సరిపోయేదేమో కాని ఏ సంఘమూ తాను ఎంత పద్ధతులకువ్వా ఇతర సంఘాల సంపర్కంలేకుండా జీవించడం ఈనాడు సాధ్యంకాదు. ప్రపంచంలో ఏ మారుమూల లేచిన ఏ నూతన భావతరంగాలైన నిన్విశేషాలైనా ఆకాశవాణి ద్వారా ప్రాకి, తెలిసో తెలియకుండానో అందరిలో సహజంగా సంచలనం కలిగిస్తున్న రోజులివి. ప్రపంచ సాహిత్యాలు అన్యోన్య ప్రభావితాలు అవుతూ విలువలు ఏకీకృతం అయిపోతున్న రోజులివి. ఈ సంగతి గుర్తించి సాహిత్యపు విలువలను గూర్చిన ఈ భావాలు కలాను గుణంగా సవరించుకోడానికి, నేటి ప్రపంచ సాహిత్యంలోని కనుగుణమైన తమ 'ఉపనిషత్ — భారత' దృష్టిని పునరుద్ధరించుకోడానికి భారతీయ సాహిత్యాలు ఎంతత్వరగా ప్రయత్నిస్తే అంత మంచిది.

ఈ వ్యాసం ముగించేముందు ఇంతవరకు చర్చించిన అంశాలు ఒక్కసారి పునశ్చరణ చేస్తాను. విలువలను గూర్చి చర్చించిన సాహిత్య విమర్శ ఎలాంటి ప్రయోజనమూ సాధించజాలదు. సంఘాచారాలతో పెనవేసుకొన్న భావాలకంటె సర్వమానవ సహజమైన—అనుభూతులు ఎక్కువగా ఆదరింపబడగలవు. సాహిత్యానికి సౌందర్య దృష్టి, శివాదృష్టి కూడా ఆవశ్యకమే అయినా, సత్యదృష్టి మరీఅంత ప్రధానం.

'సాహిత్యం అభినయం కారాదు, ఆత్మ నివేదన కావాలి!'

బుక్కరాయసముద్రము

5వ పేజీ తరువాయి

పొంగళ్ళు పెట్టుదురు. ఆమెను గ్రామదేవతగా గొలుతురు. చెరువునిండిన వెంటనే ప్రతిఏటా పూజలు గావించి వ్యవసాయము నారంభింతురు.

ఈ వీరవనిత త్యాగమే సుప్రసిద్ధకవుల పండితుల హృదయముల నాకర్షించినది. పద్య గద్య పాట, కథానికల రూపములలో నీమె త్యాగము వర్ణింపబడినది. ఈమె త్యాగశీలముచే మొట్టమొదట నాకర్షింపబడినవారు సుప్రసిద్ధ విద్యావేత్త, కవి, పండితుడు, విమర్శకుడునయిన శ్రీ కట్ట మంచి రామలింగారెడ్డిగారు. శ్రీ రెడ్డిగారు పదునెనిమిదవయేట మద్రాసు క్రిష్టియను కళాశాలలో చదువుచుండగనే దొరగారిచే రచింపబడిన బుక్కరాయ సముద్రము చరిత్ర చదివెనట. అందు కాపువనిత ముసలమ్మ గావించిన వీరత్యాగమున కాయన యుబ్బురముపడి బుక్కరాయసముద్రమున కరుదెంచి ముసలమ్మకు పూజలిడి ఆమె యుల్లు దర్శించి గ్రామపరిసరముల పరిశీలించి అనంతపురమున నతని మిత్రుడయిన నారాయణస్వామి ద్వారా యూ వృత్తాంత మంత యునరసి ఒక కావ్యము రచించెను. కావ్యము చిన్నదైనను కథావిశేషముకొంది యైనను రచనా విశేషముచే నా కావ్యము రాణిల్లినది. శ్రీ రెడ్డిగారిది పండిత వంశము. తండ్రియు, తాత ముత్తాతలవారును ఆంధ్రభాష నారాధించిన వారు. ఆదరించినవారు. అర్చించినవారు. ఆశ్రమయునవారు. తాను పండిండవయేటనే భారతము పఠించి భావము చెప్పుచుండెడివాడట. కావున శ్రీ రెడ్డిగారు ముసలమ్మ రచనను ప్రబంధశైలిలో నడిపించినాడు. ఉదాహరణకు

మ. "చలదుత్తుంగ మహోగ్రభంగ పటలీ
సంఘట్టనారావ, ము
జ్జ్వల కూలాగ్ర నటత్తరంగరవ, మంచ
న్మధ భాగ్యామి ధృ
తుల సంపాతి మహోర్మికా నికర
నిరోధంబునుం, గూడగా
నరులున్ ఘోరసరస్సు దిగ్విదళన వ్యాపార
పారీణమై ''

మరియు ముసలమ్మ గుణగణముల నిట్లు ప్రస్తుతించెను.

సీ. వేగమై నాకును లీలమై మెడ మలంచిన గోవుబిండెడు వనరుహాక్షి
బొండుమల్లెలతోట బువ్వులుగోయుచు వనలక్ష్మి యనఁబొల్చు వనజగంధి
బీదసాదలనెల్ల నాదరించుచు గూడు గడుపార బెట్టెడు కన్నతల్లి
వ్యాధిబాధల నెవరైన నడలఁజెప్ప వేయుక కాచెడు విమల చరిత

గీ. బిడ్డ తెల్వరు దమవారి విడిచిపేర జంక నిడికొని మూర్ఛడు సదయహృదయ అమ్మ! నీకట ప్రాయంగ నౌనె బ్రహ్మ కనుచు నూరి వారంద ఆ నడలియుండరి.

సీ. అత్తమ్మ కొంగు వన్నెపూము బట్టికొని తా తిరుగుచుండును బిడ్డ కరణిబాల
ఈవారు పెళ్ళివారలను భేదమేలేదు హృదయు మున్నది యప్పుడెత్తు చెన్న
యేపోజూచిన నెలవృషై కాని చిడిముడి పడదెంత యుధుకు లున్న
దనముద్దు మోము జూచినవాలు
హృదయతా
పంబెల్ల నప్పుడే పాతిపోవు

గీ. మాహా! మామపై గలభక్తి, యనాత్మ విధుని
మీదిమక్కువ, మఱదలమీది కూర్మి, ప్రజలమీది వాత్సల్యంబు, బ్రహ్మకైన జూపశక్యమే వేఱ్ఱుక్క సుదతియందు.

ముసలమ్మ ప్రాణత్యాగమునకై భర్తగారి నడుగుకొనిన విధ మిటుల వర్ణింపబడినది.

కం. అనులక మేలొనరింపని
తనువేలా? కాల్చదగదా? తానొక్కండై
తన వారఆడల నేలా
గున దలయెత్తికొని తిరుగగూడు నరున
కున్.

గీ. విభారు కన్నారజూచుచు గారవింప
గన్ను మూసికొనుట నాకు ఘనముకాదా?
తనకు దమ భార్య యటుచేసెదగు దగు
నని
యెల్లవారును వర్ణింప నింపుకాదా?

ముసలమ్మ నీట ప్రవేశించిన వర్ణన మిట్లు గలదు'

సీ. కన్నెప్రాతీన ఖర కఠోదయకాల
మల్లన ప్రిమంగు జాబిల్లి యనగ
జ్వలదగ్ని శిఖలపై నెలనవ్వుతో దోవు
ధాత్రీ మహాదేవి తనయ యనగ
కెందామరల పారు సుందరమగు లీల
నల్లనల నజాచ్చు నంచయనగ
కాల మహోస్వర్ణకార కుండాగ్నిలో
గిరగించు బంగారు కణిక యనగ

గీ. ప్రళయ కాలానల ప్రభా భాసురోగ్ర
రంగదుత్తుంగభంగ సుప్రాతములకు
గలకనొందక, దరహాసవులర, మంద
మందగతిబోయి, చొచ్చె నమ్మగువనీట.

కావ్యమును ప్రబంధశైలిలో నడిపించుటయేగాక ప్రబంధ పద్ధతుల నిందు పోషించెను. పురవర్ణనము, నాయకా నాయకుల పాత్ర పోషణ, ఋతువర్ణనము నిందు చక్కగా పోషించెను. అక్కడక్కడ గద్యమును రచించెను.అదియు ప్రబంధగద్యముననుకరించినది.

శ్రీ రెడ్డిగారీకావ్యమును రచించి ఆంధ్ర భాషాభిరంజనివారిచే బహుమానము వడసెను. వీరి కవితా ప్రభావమున ముసలమ్మ కథ ఆంధ్రదేశ మంతట వ్యాపించెను. సుప్రసిద్ధ ఆంధ్ర పండితులు, కవులీ కావ్యమును గౌరవించిరి.

శ్రీ పింగళి లక్ష్మీకాంతముగారీ కావ్యము నిట్లు విమర్శనము గావించిరి: "ఇరువది యువవత్సర యుదయుంప నున్న వేగుబోకతో నక్షత్రముపలె మన సారస్వతా కాశమున నవ్య కాంతులతో ఆవిర్భవించిన నూత్నాంధ్ర కావ్యము '' ముసలమ్మ మర్ణము.'' ఈ ముసలమ్మ మర్ణము ప్రతియాంధ్రుడును చదువ వలసిన వీరగాథ. ఇందలి కరు, రసపోషణ, జంత్రగానముల్ మ్రోతలేని నాదమునకై తంతిని గట్టిగా నొక్కి మీటెడు గాయకుని వలె, కరుణ భావావేశముల పొంగి పారలౌకిక నిగ్రహించి నడుపగల కవికే దాని నిశితత్వమును భావితత్త్వమును సంపాదించుట సాధ్యమౌను. ఇందలి కరుణరసన్యాయములు తిక్కన శాంతి పర్వమునందలి కపోతోపాఖ్యానమును తలపించు చుండును.''

రెడ్డిగారి యీ కావ్యమును గుంటూరు కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ పిళ్లలమర్రి వేంకట హనుమంతరావుగారు వి. ఖర్చనము గావించి "సాహిత్యవీగులు'' అను పత్రము రూపమున ప్రకటించిరి. వీరి విమర్శనమును బ్రహ్మశ్రీ కురుగంటి సీతారామయ్యగారును బలపరచిరి.

బ్రౌను దొరగారు అనంతపురమున నుద్యోగము గావించుచు నాంధ్రభాష నేర్వదొడంగిరి. వ్యావహారిక భాషనే వారు వ్రాయుచు మాటాడగల్గిరి. చరిత్ర ప్రసిద్ధమయిన బుక్కరాయసముద్రము వీరి నాకర్షించినది. తాను వ్రాయ నేర్చిన వ్యావహారిక భాషయందే యీ గ్రామచరిత్రము రచించెను. ఇదియే గ్రామచరిత్రలో మొదటిగ్రంథము. (సశేషం)

కాలక్షేపం

గదిలో అడుగు పెడుతూనే "హలో! కంపూ! వాలుగైదు రోజులనుంచీ కనబడటం లేదు !'' అని అడిగాను. కంపు ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు. తిరా చూస్తే పైన జరీ అలువా వేసుకుని సరికొత్త పట్టుబట్టలతో ఉన్నాడు.

''అసలు సంగతేమిటి! చెప్పవోయ్'' అన్నాను.

''చెప్పు ! చెప్పు ! సిగ్గేల భావకవులకు' అన్నాడు మహాకవి. కాబట్టి సిగ్గుపడకూడదు! చెప్పు''అన్నాడు మహర్షి గడ్డం నిమురుతూ

''ఏంలేదు, నేనీ పద్యం ఊరేగింపుకు వెళ్లాను !'' అన్నాడు కంపు.

''ఎక్కడ ? అక్కడేమైనా ఫ్యాక్టరీ లేమైనా ఉన్నాయా? వీరా ఊళ్లో ఉన్నావా వీకేం చేస్తున్నావ్ ?'' అని అడిగాను.

''అసలు సంగతేమిటో చెప్పవోయ్. కంపూ. చెప్పకుంటా నీవు బతుకలేవు. వినకుంటా మేము బతుకలేము'' అన్నాడు నీలమేఘం.

''సరేలేదేం. ఊరేగింపు సభలో నన్ను సంఘంవారు నాకు సన్మానం చేశారోయ్'' అన్నాడు కంపు.

''ఇదా సంగతి ? అట్లా చెప్పు. ఇంకేం ఊరేగింపు ఎవరు తెచ్చారు స్వాగతాల'' అన్నాను.

''లేదు. వెళ్ళే నా దుంప తెంచారు,'' అన్నాడు కంపు.

''ఏం ? తీరా అక్కడిదాకా వెళ్ళిన తరువాత సన్మానం చెయ్యలేదా ?'' అడిగాను.

''చెయ్యకేం, బ్రహ్మాండంగా చేశారు. ఎంత బ్రహ్మాండంగా చేశారంటే ఇకముందు సన్మానం పేరెత్తితే చెప్పు తీసుకు కొట్టు'' అన్నాడు కంపు.

''నాకు చెప్పలు లేవా ఏం కలేదు గనీ అసలేం జరిగిందేమిటి ?'' అన్నాను. నా వాక్యంలో మొదటి భాగం కంపు వినలేదో విన్నా అర్థం కాలేదో ఏమోగాని శాంతంగా సమాధానం చెప్పాడు.

''మీకు ఏమైనా ఆ వూర్లో దేశాభిమానుల కని, వైద్యులు చర్చిలు లేదు. సరే, జేబులో అంటూ స్వంత ఖర్చులు పెట్టుకుని వెళ్ళాను. అక్కడకు వెళ్ళి అడిగితే "విశేషమేమిట్యా, కష్టపడింఛాలి''అన్నారేగాని, డబ్బుల్ ప్రసక్తే లేదు. అక్కడకు వెళ్ళిన తరువాత తెలిసిందేమిటంటే అసలు సన్మానం ఒక రుఖ్యాతి కలిగిన సినీమా తారాసన్మానానికి అదికూడా ఫిట్ జోడించారని.''

''ఎక్స్ట్రా ఒకటితో పెళ్ళిలు ఇళ్ళకు జోడించినట్లుగా?'' అన్నాడు నీలమేఘం.

''పుండుమీద కారం ఎల్లకు మరి ?'' అన్నాడు తి. శ.

''ఏవ రా తారాగణంకి ?'' అని అడిగాను.

''ఆ వైరిగి ఉండవు. నువ్వేకాదు, ఆంధ్ర దేశంలో నాటికి 99 శాతం ఎరిగి ఉండరు! అన్నాడు కంపు కసిగా.

''మరి గంపులగా డెం సరే, దుంపలగా డెం వాళ్లు ఆవిడ నెలా కవిపెట్టారు ?'' అని అడిగాను.

''దాని కొకటి చెప్పారు. ఆ సన్మాన సభకు అధ్యక్షత వహించడానికి ఒకానొక ప్రముఖ మంత్రివర్యులు విచ్చేశారు. సదరు మంత్రి వర్యులు ఈ తారామణిని ఎక్కడో చూశారట. ఆ తారామణికి సన్మానంచేసే సభకైతే అధ్యక్షత వహించడానికి తమ కెలాంటి అభ్యంతరమూ లేదని చెప్పారట. దుంపలగా డెం వారికి ఆ మంత్రిగారితో చాలా పనులున్నాయి కాబట్టి వెంటనే ఒప్పుకున్నారట. '' అని వివరించాడు కంపు అయిష్టంగా అసలు సిద్ధాంతాన్ని పూర్తిగా వివరించలేక.

''అయితే జనం ఎక్కువగా రాలేదన్నమాట' అన్నాను.

''జనమా ! తండోపతండాలు. ఇసుకవేస్తే రాలని జనం. సినిమా తారలు సన్మానమేమిటి? చూడడానికి జనం రాకపోతే మేమేటి ? ఎంత ఎక్కువగా వచ్చారంటే సదరు సభాధ్యక్షుల్ని, సన్మానితురాలినీ, కవి అయిన ఆ పూట్ నిలబడేందుకు కాకపోగా కూర్చొనేందుకైనా కొని నిలబడవలసి వచ్చింది. వేదికమీద ఉన్న మా ట్రంకు పెట్టెలు మంత్రిగారి దగ్గరనుంచి కొనుక్కు వచ్చాను. అక్కడకు వెళ్ళిన తరువాత అర్థరాత్రి దాకా మంత్రిగారికిష్టమైన తను ఆకలి పెట్టుకొని ఉన్నాను.'' అన్నాడు కంపు.

''కాబట్టి సన్మానం సక్రమంగానే జరిగిందంటావు ?'' అన్నాను.

''అంతా ఐపోయాక ... కంపూ, నన్ను ఒకరి, శ్యోపులల్లో సంఘంలో షైట్ల పెట్టరాలో. ''

''షైట్లు పోయింది కాదా ? ఎలా ?'' అని అడిగాను.

''ఈ సభ నిమిత్తం ప్రక్క ఊరునుంచి కరెంట్ తీసుకు వచ్చారు. ఆ విరుగుడ మధ్యలో కరెంట్ పోయింది. పెట్రోమాక్సు లైటు తీసుకువచ్చి, పెట్రోమాక్స్ లైట్లు బిగపెట్టుకుని ఉన్నాం. కొన్ని సందర్భాల్లో వివాదం మొదలయింది. దండలు ఎక్కడ పడి, ఎవ్వరూ దండలు తిరిగి ఒకటి కొట్టుకోవడం జరిగింది. ముందు వరుస కూర్చున్నవాళ్లు కొందరు తనకు అక్కర్లేదనుకున్నారు. కావు, తరువాత ఆ దండలాలవరకు వర్ణించి విసురు కొట్టారు. నెగిలిపోయినవాళ్లు కూడా నాలాగానే భయపడుతున్నాంటూ కుండా తెలుసుకుని, నేను ధైర్యం తెచ్చుకున్నాను. పైగా, మంత్రిగారి కేదన్నా జరిగితే కదా నాకు జరిగేది'' అనుకున్నాను.

''మొత్తంమీద సన్మానం సాధించావు.''

''ఆఁ? దీనికి సన్మానమంటే, మంత్రిగారు ''ఏకాల పేరేమి ఉన్నారు ? ఏవి పుస్తకాలు నే నెప్పుడూ చదవలేదే '' అన్నారు. జనం పిలుస్తున్న కవ్వారు. నాకు యిచ్చినది కొద్దిపాటి లోను ''మంత్రిగారికి పుస్తకాలంటే సినిమా కళలో ఎక్కువ పరిచయమున్నట్లుంది'' అని నేను కని తీర్చుకున్నాను.

''సాధు ! సాధు ! ఏమి చమత్కారం ? నా పరువు నిలబెట్టావు'' అన్నాడు మహర్షి.

''ఇంతకూ ఇతగానికి ఆ కుగ్రామంలో సన్మానం ఎందుకు జరిగింది ? దీనికి ముఖ్య కారణ మెవరూ ? అని కనుక్కో రేం'' అన్నాడు నీలమేఘం.

''తెలిస్తే నువ్వే ఆపోశించండాం ?'' అన్నాడు కంపు.

''ఆ సన్మానసంఘం సెక్రటరీ ఇతని మేన మామ కొడుకు'' అన్నాడు నీలమేఘం.

కంపు గతుక్కుమన్నాడు.

''ఎట్లాగయితేనేం, మంచి పట్టుబట్టలు సంపాదించావు''అన్నాను.

''రేపు ఇతని భార్యా పిల్లలూ ఏవూ యింటి కొస్తే మళ్ళీ పెట్టాలిగా. ఇస్తినివాయినం పుచ్చుకొంటి వాయినం'' అన్నాడు కంపు.

—వైరాగి

గ్రామీణభారతమే నా భారతదేశం

(5 వ పేజీ తరువాయి)

వానిని ఉపేక్షిస్తూ వచ్చారు. గ్రామీణ జీవనం నగర జీవనానికి నకలు కారాదు. నగరాలు సైతం గ్రామీణ జీవన విధానాన్ని అలవరచుకోవాలి. నేడు నగరాలే దేశాన్ని పరిపాలిస్తున్నవి, శాసిస్తున్నవి. గ్రామ సొత్తు గ్యాస్ని కొల్లగొట్టుకుని వానిని పిప్పి చేయుచున్నవి. గ్రామ మహోద్యమం ఫలించాలంటే గ్రామ సంపత్తి భాగ్యసంపదనా ఒక్కసారే యయములై పెలగాలని నా ఖాదీ పరితంత్ర బుద్ధికి తోస్తున్నది.

భారతీయ రైతులతో మాట్లాడిన మొక అనుభవం. అతడు పెద్దవిప్పిగా నేర్చినానం వర్షిస్తుంది. జీవితంలోని మహా సత్యాలు ముక్కావలిసితే ఒకదానివెంట ఒకటిగ రాలి పడతాయి. బయటకు కనిపించు మోటుతనం వెనుక,గాఢమైన, పారమార్థిక దర్శనం. మూఢపూరితమైన సంస్కృతి గోచరిస్తుంది. ధీనినే సంస్కృతి అని పేర్కొంటాను. ఒయటకు వికృతంగా, మోటుగా కనిపించు శరీరం బంధం వెనుక జాముఖమైన అంతర్మా సంస్కృతి మహోజ్వలంగా వికసిస్తూ కన్ను లకు మిరిమిట్లు గొలుపుతుంది. ఆతని పెద్దరికాన్ని నిరక్షరాస్యతను తొలగించి మరుక్షణం లో సభ్యతా సంస్కారాలులా సమాలోచించిన ఆదర్శ స్వాతంత్ర్య పౌరుడు సాక్షాత్కరిస్తాడు.

మనం ఆదర్శ గ్రామీణులుగా రూపొందాలి. శుచి, శుభ్రత, తెలియని పామరులుగా వుండరాదు. ఏది తినాలి, ఎట్లా తినాలి అను విషయం తెలియని అనాగరికులుగా ఉండరాదు. ఏదో యింత వండుకుని, ఆ వండుకున్నదాని ఎట్లో తిని, ఏదోవిధంగా ఆకలి తీరుతుంది కుగ భావించరాదు. ఏ ఆహారం సంపాదించవారికి తెలియచెప్పాలి. ఇష్టానిష్టాలపై ఆధారపడి వ్యవహరించరాదు. ఆ ఇష్టాయిష్టాలు మూల విచారణ చేయాలి.

ఎక్కువ ఖర్చు లేకుండా తమకు కావలసిన కాయలను కాయించుకుని, స్పైటులు పండించుకుని, సుఖంగా, ఆరోగ్యంగా జీవించవచ్చునని వారికి ప్రయోగాత్మకంగా తెలియచేసి, నచ్చచెప్పాలి. ఉడకపెట్టేటప్పుడు ఆకుకూరలలో బలవర్ధక శక్తులు నశిస్తాయి. అని వారికి బోధించాలి. కలాస్ని, డబ్బును, ఆరోగ్యాన్ని పొదుపుగా వాడుకోవడం పెట్ల వారికి నేర్పాలి. భారతదేశంలోని గ్రామాలు పేడకుప్పల నికర్షిస్ ఆక్షేపిం చాడు. ఆట్టి పేడకుప్పలను ఆదర్శ గ్రామాలుగా మార్చాలి. చుట్టూ పైరుగాలి పుష్కలంగా ఉన్నప్పటికీ మన గ్రామీణులు మంచి గాలి ముఖ మెరుగరు. తమ చుట్టూ తాజా కూరలు రాసులురాసులుగా పండుచున్నప్పటికీ తాజాకూర రుచి వారెరుగరు. నేను మత ప్రచారకుని ఆవేశంతో మాట్లాడుచున్నాను. గ్రామాలను సౌందర్య నివాసమందిరాలుగా రూపొందించడమే నా మతం.

దీనికెల్లా ఒక్కటే మార్గం. వారి మధ్యకు వెళ్ళాలి. అక్కడే నివాస మేర్పరచుకుని వారి దొడ్లను వూడ్చాలి. స్త్రీగా ఉన్నవారికిమందరా మాకూయుచ్చిపరిచర్యచేయాలి. వారినొకర్నాగా పనిచేయాలి. వారి నేడో ఉద్ధరిస్తున్న దొరతనంలో ప్రవర్తించరాదు.

గ్రామ పునర్నిర్మాణోద్యమం గ్రామస్తులకెంత విద్యా వివేకదాయకమో, నగరవాసులకూ అంత విద్యా వివేకదాయకం. నగరంనుండి వచ్చిన గ్రామసేవకులు గ్రామీణ దృక్పథాన్ని అలవరచుకోవాలి. గ్రామీణులవలె జీవించడం అభ్యసించాలి. గ్రామీణులకు పస్తే కడుపు నిండా తినకపోవడం ఏదోవ నీ దీనితాత్పర్యం కాదు. అయితే ఒక్కమాట నిజం. మన జీవన విధానంలో సమూలంగా పూర్తి మార్పురావాలి.

అసలైన భారతదేశం 7 లక్షల గ్రామాలలో ఉన్నది. ప్రపంచంలో నిస్సంశయమైన సామాజిక వ్యవస్థను నెలకొల్పడానికి భారత వైఖ్యత పూర్తిగా దోహదం చేయగలదంటే యీ మహాజనమంతా పునరుజ్జీవితం కావాలి.

మన ఉద్యమమందు మనకు అవంచల మైన విశ్వాస ముండాలి. అన్నింటికంటె ముందు అంతులేని ఓర్పు ఉండాలి. గ్రామసేవకులకు క్రొత్త. మనం పురాణ వ్యాధితో పోరాడాలి ఓర్పూ, నేర్పూ, ఎట్లాగంలా ఉంటే దారిలో కొండలు అడ్డొచ్చినా వానిని తొలగించి ముందుకు సాగిపోవచ్చును.

కనుక, యువకులార, నా సలహా యిదే — లాభంలేదని పని విడిచివేయకండి. పట్టుదలతో కృషి కొనసాగించండి. మీరుకూడా గ్రామస్థులలో కలిసి మెలిసి ఉంటూ గ్రామాలను ఆదికతర నివాసయోగ్యములుగా మనోహరము లుగా తీర్చి దిద్దండి. యథాశక్తి నిరక్షరాస్యతా నిర్మూలనా కార్యక్రమాన్ని లమలు చేయడం ద్వారా ప్రతియొక్కడు గ్రామ పునర్నిర్మాణ మహా కృషికి శ్రీ మకారం చుట్టవచ్చును.

మన గ్రామస్తులలో తెలివితేటలకు, విజ్ఞానాలకు, కొరవ లేదు. గ్రామాలలో కవులున్నారు, పరిశోధకులున్నారు. ఒక్కమాటలో సమగ్ర జీవితానికి ఆవశ్యకమైన ప్రతిదీ గ్రామములో లభిస్తుంది.

మన గ్రామాలు నేడు పేడకుప్పలు. రేపు నందనోద్యానాలు కాగలవు. మేధావులకు, కవులకు, శిల్పులకు, చిత్రకారులకు, నివాసభూములు కాగలవు. పై పద్ధతులలో గ్రామ పునర్నిర్మాణోద్యమం తక్షణమే ప్రారంభం కావాలి. గ్రామ పునర్నిర్మాణ ఉద్యమాన్ని తాత్కాలిక ప్రాతిపదికపై గాక, శాశ్వత ప్రాతిపదికపై రూపొందించాలి.

—శ్రీ ఎం. కె. గాంధి

వారం వారం: ఆకాశవాణి

(మార్చి 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు)

ఈ వారం చాలా కార్యక్రమాలే వినగలిగాను. మొట్టమొదటిది 2 వ తేదీ సాయంత్రం 7—45 నిముషాలకు ప్రసారమయిన "మేథావులసదస్సు''. వీరు ఆరోజున తీసుకున్న విషయం అంతకుముందే ప్రతిపాదింపబడిన "కేంద్ర బడ్జెట్''. విషయం చాలా ముఖ్యమయినది ఈ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలు,ఇవాళ్టిరాన్ని, వారితో తాన్ని, ఎలా ప్రభావితంచేయబోతున్నాయి? దేశఆర్థికస్థితి ఏవిధంగామార్చబోతున్నాయి? ఇంతకంటె అనుకూలాలయిన ప్రతిపాదనలు, ముఖ్యంగా దేశప్రజల ఆర్థికస్థితిదృష్ట్యా ఏవైనా ఉండగలవా? ఇత్యాది ఎన్నెన్నో ముఖ్య విషయాలు యీ సదస్సులో చర్చిస్తారు అని ఆశించాను. కాని నిజానికి ఆశాభంగంచెందాను. వారి వారి విభాగాలలోవారు అధికారపూర్వకమైనంతలే, అనుభవజ్ఞులే యీ సభ్యులు. అయినప్పటికీ కార్యక్రమం అంతన్నూ చలా క్రింది స్థాయిలోనే నడిచిందనిచెప్పాలి. రేడియో వారు చర్చనీయాంశాన్ని యీ సభ్యులదృష్టికి ముందేతెచ్చి ఉంటారు. అటువంటప్పుడు వీరు యీ విషయాన్ని గురించి ముందుగా ఆలోచించి, నిశితంగా వారికి వారువిమర్శించుకుని, నిర్దుష్టమయిన అభిప్రాయాలను వెలిబుచ్చడానికి సన్నద్ధులై రావాలసింది. ఒట్టి దేవిడా కనిపించలేదు. అప్పటికప్పుడు తెలుసుకున్న సమస్యపైన అప్పటికి విజ్ఞులైన వారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చి వప్పుడు, దానిలో వారి అనుభవము, నిశిత విమర్శనాశక్తి గోచరమవుతూ ఉంటాయి. అట్టిదేదీ యీ కార్యక్రమంలో కనిపించలేదు. పేలవంగా ఉంది. కారణంతెలియుదు.

నాడే 8—15 నిముషాలకు ప్రసారమయిన ప్రసంగం ఆదాలంతటంగానేఉంది. భావాలలోగాని, పరిశీలనలోగాని నైశిత్యం కనిపించలేదు. మహారుతున్న సినిమాల్లో ఆవిభక్త కుటుంబంయొక్క ఆవశ్యకత, అసమానతలు మరిచి యింకాముఖ్యమయిన విషయాలు ఎన్నో విమర్శనాదృష్టితో పరిశీలించి ఉండవచ్చు. కాని ప్రసంగంలో ఒట్టిది చాలాతక్కువ గోచరించింది. చదివినపద్ధతి కూడా అంత ఉత్సాహజనకంగాలేదు. మొత్తం మీద ప్రసంగం సామాన్యంగా ఉందని చెప్ప వలసివస్తుంది.

ఆమర్నాడు అనగా 3వ తేదీరాత్రి 9—30 గంటలకు ప్రసారమయిన "హాస్యలీపిటల కార్యక్రమం'' బాగానేఉంది. పాటలు బాగున్నాయి. సంధివాక్యాలు, రచన బాగుంది. కాని చదివిన రీతిబాగ లేదు. పట్టిపట్టి బిట్టుగా చదివినట్టు అనిపించే మొత్తం కార్యక్రమం దెబ్బతింటుంది. ఇటువంటి కార్యక్రమాల పూర్వాపర సందర్భం లేకుండా ఒకదానికొకటితో జీవం, సహజత్వం. అది లోపించడం యుట్టి కార్యక్రమాలలో సహజంగానే ఇది దాంపత్యపు పద్ధతి కొన్నిసార్లు కొన్నేళ్ళలో పాఠశాలల ఒకటి విషయంలో ఒక్కచిన్న బాల ఒకటి వంటి కార్యక్రమాలలో చలాచెంచుచిన్నవి రూపొందించబడతాయి. పరిచయంలో అలౌకికత ఇబ్బంది. ఇది పరిచేసుకోలేని అవసరం. ఈ సంభాషణలోనే యింకొకటిక మాట చెప్పవలసింది. ఈ పద్య ఆనేక సందర్భాలలో ప్రసంగ వ్యాసాలు చదవడం జరుగుతోంది. సంసారికులు, కాదనను. కాని ఆ చదివేవారు రేడియో సిబ్బంది లోనివారై యున్నప్పుడు, కొంతజాగ్రత్త అవసరం. కాని ఆ జాగ్రత్త తీసుకుంటున్నట్లు కనిపించటం లేదు.

ఇది దొంగనోట్ల వ్యాపారస్తుని భార్య లయినా, డబ్బు ఉన్నది దాలని కప్పులోని 20 పేలు, ఒకటే రెండూ కాదు, ఒక్కొక్కటి 150 రూపాయల విలువ గల కొనేదా? కొంటుందా? వ్యాపారులే కొ, దానికి వాటిని తిసే సన్నివేశం. ఇక ఆ భార్యాభర్తలు తమకు స్వంత ఖర్చు ఇంటికి తెలియకుండా ఒకరు ఉగ్గించుకుని, కాటు, పూర్తిగా మానుకుని 200, 200 రూపాయలు కూడబెట్టుకుంటారు. ఈ ప్రయత్నం యింటి సభ్యకృతం కాదానికి లభిం 10 వేలకంటె పైనే వారపెట్టి ఉండాలి వాళ్ళు సామాన్య సంసారులు. ఎనిమిదేడి ఖర్చు, చాలి ఖర్చు రెండూ కలిపి ఆ యింటి స్థాయికి 20 రూపాయలకంటె ఎక్కువ ఉంటాయనుకోవడం పొత్తిగా అసహజం. అలాగే ఆ భర్త యొక్క సిగరెట్టు ఖర్చు. అటువంటప్పుడు ఈ పదివేలం కాలంలో యీ "రహస్యాలు'' ఒకరికొకరివి తెలియులేదని రచయిత భావన. అయితే, అది పూర్తిగా వూహాలోకంలోనే సాధ్యం. ఇటువంటి అసహజమయిన సన్నివేశాలను రచయితలు ఎందుకు సృష్టించడం జరుగుతుందో, అంతకంటే కూడా రేడియో వారు యిట్టి అసంబద్ధ, అసందర్భ సన్నివేశాలను ఎందుకు తొలగించరో అర్థం కాదు.

ఆనాడే సాయంత్రం 7—45 నిముషాలకు విజయవాడ నుంచి ప్రసారమయిన ''రస రంజని'' కార్యక్రమం చలా ఉత్తమస్థాయిలోనుందుకుంది. అందులో ఆరుజనం గారి కవిత, ఆరుద్ర కవిత చాలా బాగున్నాయి. అంతకంటే ఏవాడ ఆమోఘము గారి ప్రసంగం లవ్యుత్తమంగా ఉంది. నేటి కవిత్వపు తీరు తెన్నులను అతి సాధ్యంగా విశదీకరించారు. చదివిన తీరు కూడా చలా బాగుండి మొత్తానికి చాలా విజ్ఞానదాయకమూ, ఆనందదాయకమూ అయిన కార్యక్రమం.

8వ తేదీన 7—45 నిముషాలకు విజయవాడ ప్రసారం చేసిన నాటిక ''అంటినంబరు'' చాలాశక్తి కట్టింది. నాటికలో ప్రత్యేకత ఏమీ లేకపోయినా, మంచి పాత్రపోషణలో సందర్భోచిత ధ్వని సంయోగంతో నాటిక బాగుందనిపించింది.

రచన:
"కౌండిన్య"

"నిజం" నాటికపై పరామర్శ

ఆర్యా, శ్రీ 'కౌండిన్య'గారు 'ఆకాశవాణి'ని సమీక్షిస్తూ 16వ తేదీఆదివారము మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారితమైన 'నిజం' నాటికనుగూర్చి, ఎదుట పడ్డారు, అసంస్కారి, దొంగయైన 'సుందరంపి ప్రతను' నాటిక చివరిఘట్టములో యీ పాత్రయొక్క ఉపన్యాసధోరణి వంటి మాటలవల్ల ఆ పాత్రకు యీ భాషగనిపాత్రచేత్యంతసు సంగానిసంస్కారటంగాని జరిగినట్లుగా తేచెప్పారు కానివిజంగా చూస్తే నాటిక రచయిత సుందరంపాత్ర చాలా సహజంగా చిత్రించారని చెప్పవచ్చును. ఏవిధంగా పసిగాళ్ళని మిశత, చెడువైపు బుద్ధులు యీ వ్యక్తియొక్క జీవిత ప్రారంభదశనుండి పెరిగిన వాతావరణ పరిస్థితులపై ఆధారపడి యుండును. గాని మహాలోకిత్వమైన మనోప్రవృత్తి ఒక వ్యక్తికి ఒకోతీరు ప్రయాణించుచు, చెడునడత, ఆత్మ సంస్కారానికి తోడు ఆత్మవిశ్వాసంతో యేదో నొక సత్యాన్వేషణ చెప్పరానిబాధతో నలుగుచు పరిస్థితులలో యార్థిక ఇబ్బందులవల్ల జీవనంలోపడ్డ ఈ. ఆలోచనకర్యవములనెడు చెరువులో మునుగుచు తెలుచు చివరికి ఒక నిర్ణయానికి వచ్చి కల్లగొరిది యాలోచన లేకపోయిందుచు.సుందరం కూడా అటువంటివాడే.

ప్రతి మానవునిలోను మంచియున్నది ఎంతో కొంతయుండితీరును. అయితే అది ప్రాపంచిక వ్యామోహములవల్లనావరణమై కప్పబడియుండును గాని సహజంగా ప్రతిమానవుడు మంచివాడే. ఆ మంచిని అభివృద్ధి చేసి వెలుగులోకి తీసుకువచ్చిన ఆ మానవుడు మంచివాడే సత్యసంధుడు సుందరం ప్రారంభంలో తనపై వచ్చినట్లే మారినా తరువాతకూడ సంచారముచే ఆర్జించి కొంతకాలము నిర్ణయించుకొని తాను కోర్టులో జరిగిన విషయములన్నిటిని యీ తరువాత తన సహజసిద్ధమైన ప్రతివ్యక్తి యొక్కటి తననైతే యుండుననే సమర్థనమైన 'మంచి' వెలువడి, ఒక ఉన్నతమైన స్థాయిలో ఒయటపడినది.

నిజంగా 'నిజం' వంటి నాటికలు కొంత యాలోచన కలిగించునవి.

—ఆర్. రామమూర్తి,
విజయవాడ.



పుస్తక పరిచయం

ఉదాహరణ వాఙ్మయ చరిత్ర

(గ్రంథకర్త: నిడుదవోలు వేంకటరావు. ఎమ్.ఎ. విశ్రాంత ఆంధ్ర భాషా శాఖాధ్యక్షులు. మద్రాసు విశ్వవిద్యాలయం. ప్రకాశకులు: విజయభాస్కర పబ్లికేషన్స్ హైదరాబాదు. ద్వితీయ ముద్రణ: డిసెంబర్ 314 పుటలు. మూల్యము: రు6.00. ప్రతులకు గ్రంథకర్త పేర—ఇ.నెం. 1—1137/5 విద్యానగర్, హైదరాబాదు—13.)

ఉదాహరణమనగా ప్రథమాది విభక్తులు సంబోధన విభక్తిని ఉదాహరిస్తూ దేవతలను, ఉత్తమ పురుషులను స్తుతించు కావ్యవిశేషము. ఛందోబద్ధములో పెక్కు విభాగములు గలవు. వేటియందు మొదలు కాని లేక కళికలందు వీని స్వరూపం ఎవాడి గానో గోచరిస్తున్నది. రాజుల విజయ గాథలకు సంబంధించిన ఉదాహరణములు ప్రసక్తియు వచ్చిందని గానవచ్చును.

"జయోదాహరణం బాహ్వోర్గాపయామాస కిన్నరాన్" అని కాళిదాసు రఘువంశంలో పేర్కొన్నారు. యుద్ధగానాలు ఆగడల దండకములు ఉదాహరణలో ఇవి కూడ చేరినవి. ఇటు సాహిత్యానికే కాక సంగీతానికి కూడా కొంత స్థానం ఉన్నది.

ప్రకృత గ్రంథకర్త సంస్కృతంలో తెలుగులో ఏ ఉదాహరణములున్నా సేకరించి సాహిత్యమంతా కూలంకషంగా పరిశీలించి, వానివాని వాస్తు ఉదాహరణ లక్షణములను సమన్వయించి, విపులంగా ఉన్నవిరళ పేక్షంగా ఈ చరిత్ర సంతరించి భాషకు మంచి సేవ చేసెను. వారి ప్రాచీనమేకాక, 19వ శతాబ్దంలోనివి కాక 20వ శతాబ్దంలో వారివే? నవీనులు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రభృతుల సత్యనారాయణశాస్త్రి ప్రభృతుల రచనలను గూడ ఉదహరించి ఈ గ్రంథానికి సమగ్రతను సనాతనాద్యతను భావ సామరస్యాన్ని సంపాదించినందులకు గ్రంథకర్త ప్రత్యేకంగా అభినందింప దగియున్నారు.

వాఙ్మయాన్ని చారిత్రక దృష్టితో లోతుగా, సర్వతోముఖంగా తరచి చదువరులకు కథ ఆస్వాద్యంగా ఉండేలాగున విశ్లేషణ ఫట్టా లేర్పి కూర్పడం వానిని వ్యాఖ్యానించడం చాలా శ్రమసాధ్యమైన పని అయినా పదుల పుస్తకాలకు షడ్రసోపేత భోజనంలాగ పలు రుచులను అందిస్తూ హైదరాబాదు గర్విస్తున్నది. పెక్కు ఇంది కవు చాటువులను ఒక్కచో చేర్చిన చాటు పద్య రత్నాకరం, చాటుపద్య మణిమంజరి ఇత్యాది గ్రంథాల ఫలె ఈ గ్రంథం వివిధ భాషా శిలా ప్రాసలను వివరించడమేకాక, వివిధ దేశ తాభక్తి తాత్పర్యానికి గూడా దోహదకారిగా ఉండడం విశేషం. కావున ఈ గ్రంథ కర్త కృషి ఉభయుదా అభినందింపదగియున్నది. ఇది భాషలో శాశ్వతస్థాయిగల ఉత్తమ రచన అనడంలో సందేహంలేదు. వెంకటరావుగారి చిరకాల భాషాసేవకి ఉదాహరణ చరిత్ర ఒక చక్కని ఉదాహరణము.

బాలలకు భారతదేశ చరిత్ర

(గ్రంథకర్త శీలాధర్. ఆయన ఇంగ్లీషు కున్నాలనికి తెలుగు. ప్రచురణ. పబ్లికేషన్స్ డివిజన్—కేంద్ర సమాచార శాఖ. ఢిల్లీ—6. డెమ్మి 266పుటలు. వెల రు3.50లు.)

భారతదేశ చరిత్రను 9 మొదలు 14 ఏండ్ల వయస్సు బడిపిల్లలు స్వయంగా చదివి తెలిసికొనే ఆసక్తి కల్గించుటకు ఉద్దేశించి వ్రాయబడింది. అందుచే భాష తేలికగా ఉండాలని అనుకొన్నారు. ఏచరిత్రకైనా ముఖ్యంగా (1) ఆయా విషయాల యధార్థ స్థితి (2) లక్ష్యము (3) భాష.

ఆగ్నేయుల హయాములలో వ్రాయబడ్డ చరిత్రలు కొన్ని సత్యాన్ని మరుగుపరచినవని, భారతీయ దృక్పథంతో వానిని పునర్వ్యవస్థ చేయాలని యత్నేలు కొందరు బుద్ధిమంతులు. శాసనాధులనే కాక పురాణాలను గూడ తరచికొన్ని అంశాలను వెలుగులోనికి తెచ్చారు. ఆర్య ద్రవిడ విభేదం—ఆర్యుల ఉత్తరధ్రువ నివాసం— అక్కడ నుండి భారతావనికి రావడం— వేదకాల నిర్ణయం—అశోకుని కాల నిర్ణయాదులు— అలెగ్జాండరు చరిత్ర మొదలయిన విషయాలలో ఇటీవల చాలా అభిప్రాయ భేదాలు వచ్చాయి. అవేవీ ఎత్తుకోకుండ ఈ గ్రంథం ఎప్పటి ప్రాత పాటే పాడింది. అదిగాక:— బుద్ధుని ప్రసంగంలో "బుద్ధుడు జన్మించిన నాటికి దేశంలో వర్ణవ్యవస్థ వేళ్లుపాతుకొని అనేక దురాచారాలు ... జనానికి ... ఉండేవిగాదు దైవ పర్యవసాన ... ఆంగ్లేయులు ... ఫలితాలు ... దాయిత్వంగా తయారైనాయి. కలుదాదాపు ఉయన బుద్ధభగవానుడు రాజులను సంపన్నులను— బ్రాహ్మణులను సమభావంతో ప్రేమించాడు. అని— జ్ఞానేశ్వర్ గ్రంథ కర్తలు వ్రాసిన "ఏనాడు బ్రాహ్మణులైన బ్రాహ్మణుల కళ్లు తెరిపిన్ల ఒద్దాయి" ఇత్యాది వాక్యాలు కనిపిస్తున్నవి. ఇటువంటి విషయాల యథార్థస్థితి వివాద విషయం. లోగడ ఈ గ్రంథకర్త ఆరవ ద్రవిడులను విమర్శించారు. గౌతమబుద్ధునికి ముందటి వైదిక ధర్మం. "బ్రాహ్మణేభ్యో హస్తాని—అనితి విశ్వ మోహేచ సంవిధానసు ఏర్పడ్డ న:" అని సర్వసమ్మతించింది. పెద్దలు కొన్నట్లుగ్రన్ని అంటే బుద్ధుని కంటే ఎంతో ముందే హిందూ సంస్కృతి సర్వ సమభావాన్ని అటలించిపుండి. ఇప్పుడూ వర్ణవ్యవస్థ ఉన్నది. అంటరాన్లు ఎట్టి దురాచారాలు ఆనాడు ఉండనే లేదు. రామాయణ భారతాలు జాతిని ఏకీకరణం చేశాయి" అని కిరే ఒకచో వాసి వానిని మెచ్చుకొన్నారు. ఆ గ్రంథాలు ఎక్కడ పూజనాసవర్ణవ్యవస్థ—కులాశ్రమాచార నియమాలు ఉన్నాయి. ప్రకృత చరిత్రలో దూషణకు గురియయిన అశోకుడి వానిలో భావన వృత్తములయి ఉన్నాయి. ఆటాటప్పుడు ఈ చరిత్ర పఠించే బాలుడు అవి పొరగా భావించాలో దోషంగా భావించాలో ఉద్దేశిత స్థితిలో పడిపోతాడు. అలాచోట్ల ఒక నిర్దిష్టమైన లక్ష్యం— ఒక ఉద్దేశం గ్రంథకర్త చేయాలి. అలాకాక పూర్తి అయా సంపుటముల జాబితాగా విషయ సాధికార ప్రాయంగా పేజీలను నింపడం అవుతుంది. కాని ఉద్దేశమేమిటంటే. ఇది చరిత్ర కనుక గ్రంథకర్త సొంత అభిప్రాయానికి తావులేదు.

ఇక భాష విషయం:— ఇది చాలా చిన్న పిల్లలకు అర్థమవాలని వ్రాశారు కదా, పరిప్రాజకులు, అభిజాత్యం, రాజ్యప్రసాదం వాహ్య వ్యగయు, ఇత్యాది పదాలు సులభములు గావు. పోతే; వ్యవహార భాష ఉండే సుగమంగా ఉంటుందనుకొన్నారు మంచిదే. కాని తెలుగు పదాలు పద్ధులుగా—వుండి పుండి— తెరిపిళ్లా— హర్షవర్ధన డ్రిదోవ— ఇత్యాదులు—ఛనపు —కంటోపటం — బొత్తరాహన. ఇత్యాది అసంస్కారయుతమున సంస్కృత పదాలు వాడుక చేయుడం బాగలేదు. ఈలాటి గ్రామ్యపదాలు పసితనంలో పిల్లలకు అలవాటు పడితే ఆ మీద వానిని సంస్కరింపడం చాల కష్టం అవుతుంది. ఇందులో కథ ప్రధానంగాని భాష ప్రధానం గాదు అంటారేమో. ఒక గ్రంథం వ్రాసి అచ్చువేసేటప్పుడు— అందులో ప్రభుత్వ పక్షంలో వెలువడినప్పుడు దానిమీద సాధారణంగా ప్రజాణ బుద్ధి విశ్వాసం ఏర్పడు తుంది. వ్యాపార సరస్థలు ప్రచురించే రచనలకంటె అది అన్నివిధాలా ఉదాత్తస్థాయిలో విస్పష్టంగా వుంటుంది అనే భావం పిల్లలకూ పెద్దలకూ ఏర్పడుతుంది. దానిలో భావానికిగాని, భాషకుగాని లక్ష్యానికిగాని ఒకస్థాయి లేనిచో అది పాటకులను తప్పుదారి పట్టిస్తుంది.

కావున పునర్ముద్రణంలో ఈ లోటుపాటులను సవరించి సర్వాంగ సౌష్ఠవంగా తయారుచేసి ఈ రచనను అందిస్తే ఉద్దేశం తప్పక నెరవేరగలదు.

—క. వెం. సు. దీక్షితులు

భద్రజీవనం

[ప్రబోధక గ్రంథం]

రచన: శ్రీ డా. గాలిబాల సుందరరావు

ప్రచురణ: దక్షిణ భాషా పుస్తకసంస్థ. మద్రాసు. వెల: రూ 2—25.

వ్యక్తులు ఏ విధంగా తమ ఆరోగ్యమును కాపాడ కోవాలి. సంఘంలో ఇతరుల ఆరోగ్యం చెడనీయకుండా ఎలావర్తించాలి, పౌరుని బాధ్యత లేమిటి? ప్రభుత్వం బాధ్యతలేమిటి? పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు నిర్మించిన వారి విధులేమిటి? అటువంటి ఫ్యాక్టరీలలో కార్మికుల తమ భద్రతను ఎలా కాపాడుకోవాలి? ఇలాంటి విషయాలన్నీ ఈ పుస్తకంలో విపులంగా వివరింపబడినవి.

దేహమూ, మనస్సూ రెండూ కలిసే ఒక వ్యక్తి సంపూర్ణ రూపమని బాలసుందరరావుగారు నిరూపించారు. అందుచేత దేహమును కాపాడుకోవటము, మనస్సును నిర్మలంగా ఉంచుకోవలసిన అవసరత ఎలాగా ఉంటుందని వారు ఈ గ్రంథంలో విపులమొనరించారు. రోడ్లలో కారు ప్రమాదాలు, ఇండ్లలో విద్యుచ్ఛక్తి ప్రమాదాలు, స్కూలు ప్రమాదాలు అన్నీ, వాటిని నివారించు విధానములు అన్నీ ఈ గ్రంథంలో వివరింపబడినాయి.

ఈ చిన్ని పుస్తకంలో ముఖ్యంగా గమనింపదగినవి, పంచాయతీ, మునిసిపాలిటీ, ప్రభుత్వం వారికి పౌరుల పట్ల బాధ్యతలు. ఈ గ్రంథం చదివిన మన శరీర పరిస్థితులు, నేటి వైజ్ఞానిక యుగంలో గల అనేక ప్రమాదాలు మనకు స్పష్టంగా తెలియవస్తాయి. అందుచేత ప్రతివ్యక్తి చదవ తగిన గ్రంథమిది. ముఖ్యంగా ప్రతి మునిసిపాలిటీ సభ్యులు, పంచాయతీల సభ్యులు తప్పని సరిగా చదువవలసిన గ్రంథమిది.

ఈ గ్రంథంలో భాష సరళి సరళమయినది. అనేక ఇంగ్లీషు పదాలు తప్పనిసరిగా వాడబడినవి. కాని అవి ప్రతి తెలుగు చదువరులకు సులభంగా అర్థం అవుతవి. అచ్చుతప్పులు లేకుండా అచ్చొత్తినందుకు, మంచి ప్రచురణ కర్తలను అభినందించాలి.

మనహాస్యము

[సిద్ధాంత గ్రంథము]

రచన: శ్రీముని మాణిక్యం నరసింహారావు ప్రచురణ: ఆంధ్రసారస్వత పరిషత్తు. హైదరాబాద్. మూల్యం: రూ 6—75.

శ్రీ ముని మాణిక్యం నరసింహారావుగారు హాస్య రచయితలుగా ఎంతో ప్రసిద్ధి కెక్కారు. ఇప్పుడు హాస్యమును గురించే ఆయన గారు ఒక గొప్ప సిద్ధాంతగ్రంథం రచించారు.

హాస ముసు పుట్టించేది హాస్యమని, నవ్వు ఆరు రకాలని వారు నిర్వచించారు. కాని నవ రసములలో హాస్యరసం ఒకటయినా, హాస్య రచన వలన గలిగే ఆనందం రసానందంగా పరిపుష్టిని పొందలేదని అన్నారు. కొద్దికొద్దిగా నవ్వేవాడు దొంగఅని, ధైర్యంగా కడుపారనవ్వగలిగేవాడే రసజ్ఞుడని వారుఘం టాపథంగా నిర్వచించారు.

ఈ మహా గ్రంథం ఆరు ప్రకరణాల్లో వారు రచించారు. మొదటి ప్రకరణం హాసము, —హాస్యము. ఈ ప్రకరణంలో నవ్వు ఎన్ని రకాలో, మంచి హాస్యప్రకృతి ఏలాఉంటుందో వారు నిర్వచించారు. తరువాతి నాలుగు ప్రకరణాలు, శబ్దాశ్రయ హాస్యమని, భావాశ్రయ హాస్యమని, అర్థాశ్రయ హాస్యమని, ఉక్తిమూల హాస్యమని పేర్లు పెట్టి, హాస్యమును రచయితలు ఎన్ని విధాల సృష్టించగలరో అన్న విషయాన్ని రచయిత విపులమొనరించారు. ఈ పుస్తకంలో వారు స్టీఫెన్ లీకాక్, మార్క్ట్వెయిను జెరోంకే జెరోం అను అనేక ప్రసిద్ధ పాశ్చాత్య హాస్య రచయితల రచనలనుంచి ఉదాహరణలు పేర్కొన్నారు. తెలుగు రచయితలలో, కందుకూరి వీరేశలింగంగారిని, మరుపూరి పానుగంటి వారిని, మొక్కపాటివారిని వీరు పేర్కొన్నారు.

ఆరవ ప్రకరణంలో మన సాహిత్యంలోగల హాస్యమును వీరు చర్చించారు. వీరన్నట్లు మన ప్రాచీన రచనలలో విజముయున్ననిమ్నలక్షమయిన హాస్యము తక్కువే. నేటి మన రచయితలు, పాశ్చాత్య రచనలను గమనించే హాస్య రచనలకు పూను కున్నారు.

నిజంగా ఈ గ్రంథమును గురించి వ్రాయాలంటే, మరల అంత గ్రంథం వ్రాయవలసి ఉంటుంది. చాల గొప్ప గ్రంథం శ్రీ ముని మాణిక్యంవారిది. దీనిని ప్రతి ఆంధ్రుడూ చదివితీరవలసిందే.

ఆ. గో.

గ్రహస్థితి

కన్యలో గురు—కేతువులు, మీనంలో రవి—శుక్ర—రాహువులు, మేషంలో శని, వృశ్చికంలో కుజుడు, కుంభంలో బుధుడు, కుంభ—మీన—మేషాలలో చంద్రుడు.

తారాబలం-చంద్రబలం

16 — 3 — 69 మొదలు 22 — 3 — 69 వరకు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పా)

ఈ వారంలో బుధుడు, శుక్రుడు, కేతువు అనుకూలురు. వ్యాపార రంగంలో నూతన మార్గాల ద్వారా లాభం పొందుతారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమ అధికంగా ఫున్నా గౌరవం—మర్యాద— ప్రోత్సాహం లభిస్తాయి. వ్యవహారాలు రాజీమార్గాన అనుకూలిస్తాయి. వారం మధ్యలో ఆకస్మికంగా శుభ పుణ్య కార్యాల నిమిత్తం ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాలతో కాలం గడుపుతారు. అధికంగా ఖర్చయినా మీ ప్రతిష్ఠ నిలబడుతుంది. నూతన వస్తు—వస్త్రలాభం. కార్యసిద్ధి, జయం లభిస్తాయి. ఆర్థికంగా తెలియని బాధవున్నా, ఎవరో ఒకరు సమయానికి ఆదుకుంటారు. వారాంతంలో నిరుత్సాహం. స్వల్పోదయం. 16, 17తేదీలు మిక్కిలి అనుకూలం.

వృషభం

(కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

ఈ వారంలో గురు, బుధ, శుక్ర, రవి, రాహువులు అనుకూలురు. ముఖ్య గ్రహబలం మీకు అన్నివిధాలా ప్రయోజనకరమయిన ఫలితాలనిస్తుంది. స్నేహితుల—అభిమానుల సహాయ సహకారాల వల్ల ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారుల ఆదరణతో—పలుకుబడి వినియోగించుకొని వ్యవహారాలు— రాజకీయ కార్యకలాపాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో గౌరవం—కీర్తి— ఆదాయం కూడా లభిస్తాయి. పైపదవులకు స్థానచలనంతో కూడిన అభివృద్ధి కలుగవచ్చును. శుభ సంతోష కార్యక్రమాలు— విందు వినోదాలు అనుభవిస్తారు. వ్యాపారంతో లాభాలు, కుటుంబ సౌఖ్యం అనుభవిస్తారు. 20వ తేదీ లోపుగా మీరు ప్రయత్నించి సాధించలేనిది ఏమీ లేదు. 21, 22 వృత్తిలో శ్రమాధిక్యత—త్రిప్పట—ఆహార లోపం వల్ల ఆరోగ్య భంగం.

మిథునం

(మృగశిర 3,4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2,3పా)

ఈ వారంలో కుజ, రవి, శనులు అనుకూలురు. క్రూర గ్రహబలం మీకు అనుకూలం కావడం వలన గతవారంలో సంభవించిన దైన్యం, అనారోగ్యం, ఆటంకాలు తొలగి యత్నకార్యసిద్ధి, వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహకర పరిస్థితులు, వ్యాపారస్థులకు ఆదాయాభివృద్ధి, సంఘంలో గౌరవం—పలుకుబడి, శుభ పుణ్యకార్యాలోచనలు కలసిరావడం, విలాసజీవనేచ్ఛ మొదలైన మంచి ఫలితాలు అనుభవించగల అవకాశాలున్నాయి. శత్రు వర్గం నుండి— రాజీబేరాలు సాగవచ్చును. వ్యవహారాలు మీకు అనుకూలంగానే పరిణమిస్తాయి. దైవబలం, బుద్ధిబలం కూడా కలసి మీకు కాలం కలసి వస్తుంది. 21,22 తేదీలు మిక్కిలి అనుకూలం.

కర్కాటకం

(పునర్వసు 4 పా—పుష్య, ఆశ్లే)

ఈ వారంలో కేతువు, బుధుడు, శుక్రుడు అనుకూలురు. గ్రహబలం తక్కువ కావడం వలన కొన్నివడుదుడుకులుఏర్పడి వారారంభంలో మీ వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారాలుచికాకు కలిగించే సూచనలున్నాయి. పరిపరి విధాల ఆలోచనలు— నిలకడలేని పనులు— వృథా ప్రయాణాలు సాగిస్తారు. మనోవేదన మాత్రంతప్పదు. అయితే ప్రత్యేక మయిన ఇబ్బందులు తలెత్తే ప్రమాద స్థితిమాత్రం ఏర్పడదు. వారం రెండవ భాగంలో వడిదుడుకులు క్రమంగా తగ్గుతాయి. వృత్తి ఉద్యోగాలు సాఫీగా సాగుతాయి. వ్యాపారంలో లాభాలు ఆశించేసమయం మాత్రం కాదు. పెట్టుబడులు పెట్టడం మంచిదికాదు. దైవదర్శనం, ఆధ్యాత్మిక వ్యాసంగం చేస్తారు. 21, 22 ప్రయాణాంతర కార్య సాధన. కొంతసేపు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ వారంలో గురువు అనుకూలుడు. గ్రహబలం తక్కువయినప్పుడు దైవబలం మీద ఆధారపడటంతప్ప వేరే మార్గంలేదు. వారారంభంలో కార్యక్రమాల సంరంభంచూస్తే బంగారు కొండ త్రవ్వుకొని రావాలన్న ఆదుర్దా మీలో కనబడుతుంది. ఇదంతా స్వప్న సౌధ విహారంగా వారంమధ్య నాటికి ప్రత్యక్షమయ్యే సరికి మీ మనస్సును, మీరేసమ్మలేకపోతారు. సాధారణ కార్యక్రమాలు — శుభ పుణ్యకార్య ప్రయాణాలుతప్ప, వృత్తి ఉద్యోగ వ్యాపార లావాదేవీలు పరిష్కారంకావు. కలసిరావు. అకాలంలో చేసిన మృష్టాన్న భోజనం, విందులు అనుభవిస్తారు. విలాస వస్తువులకొనటానికి ఖర్చు చేస్తారు. మాటలకు, చేతలకు పొత్తు కుదరనందున వారాంతానికి బుద్ధికి మాద్యం మాత్రం సంక్రమిస్తుంది. 18, 19, 20 తేదీలు యత్నకార్య సాధనకు అనుకూలంకావు.

కన్య

(ఉ. 2, 3, 4 పా— హ., చి. 1,2 పా)

ఈ వారంలో కుజుడు, బుధుడు అనుకూలురు. గ్రహబలం తక్కువయినా, వారంతో మూడు వంతులభాగం మీ ప్రయత్నాలకు కార్యక్రమాలకు అనుకూలంగా వుంటుంది. ఋణం తీర్చడానికి చేసే ప్రయత్నాలు కలసివస్తాయి. వ్యవహారాలు సవ్యంగా పరిష్కారమవుతాయి. ఆరోగ్యం కుదుటబడుతుంది. వృత్తి ఉద్యోగాలు సాఫీగా సాగి పోతాయి. కళత్ర వర్గాను కూలత—కుటుంబ సౌఖ్యం—అవసరమయిన ఆదాయం లభిస్తాయి. దైవ పుణ్య కార్యాలకు ఆటంకాలు రావచ్చును. వారాంతంలో వృత్తిలో శ్రమాధిక్యత అకాల భోజనం—ఆరోగ్యభంగం, పనులలో అలసత్వం, విఘ్నాలు, ఆయినవారితో విరోధాలు సూచింపబడుతున్నాయి. 21, 22 తేదీలు మెలకువతో వ్యవహరించడం మంచిది.

తుల

(చిత్త 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ వారంలో రవి రాహువులు అనుకూలురు. గత కొన్ని వారాలకంటె ఈవారంలో గ్రహబలం తక్కువయినా అనుకూలంగానే వుంటుంది. మోడువారిన మీ మనస్సు తిరిగి చిగురిస్తుంది. పువ్వులు పూసిన సువాసనలు అనుభవానికి దగ్గరగా వుంటాయి. అయితే ఫలం మాత్రం దైవాధీనమే. వృత్తి ఉద్యోగాలలో, వ్యవహారాల—వ్యాపారాలలో మీకు ఇటువంటి ఆశలు రేకెత్తి కొంత మనశ్శాంతిఏర్పడుతుంది. వృథా ఆలోచనలుమాత్రం చేయకుండా నడుంబిగించి కార్య సాధనకు పూనుకుంటే అసాధ్యాలుకూడా కొంతవరకు సాధ్యాలు అవుతాయి. శత్రురోగ ఋణబాధల తీవ్రత తగ్గి స్వస్థత చిక్కుతుంది. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్నసూక్తి మరువకండి. 18, 19, 20 ఉదయం వరకు అనుకూలత తక్కువ.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో గురు, కేతు, శని,శుక్రులు అనుకూలురు. మీరు నడిచేది రాజమార్గం, మీరు చెప్పినదానికి చేసే దానికి ఎదురుండదు. చిరకాలంనుండి ఎదురు చూస్తున్న వ్యక్తులు మీ వద్దకువస్తారు. మీ కోరికలు సిద్ధిస్తాయి. ఆకస్మిక ధన లాభాలతో వ్యాపార వృత్తులు సాగుతాయి. ఉద్యోగులకు పై పదవులతోపాటు ఘనత—గౌరవందక్కుతాయి. ఏరంగంలో నైనా మిమ్మల్ని ఎదిరించి బ్రతక గలవారుండరు. శత్రువులు మీ కంట బడటానికి జంకుతారు. మీ ధైర్య సాహసాలతో సాధించలేనిది ఏదీ వుండదు. శుభపుణ్య కార్యాలుకూడా నెరవేరుతాయి. జయంమీదే ముందడుగు వేయండి. అభీష్ట సిద్ధికలుగుతుంది. 21, 22 మిక్కిలి అనుకూలం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో శుక్రుడుమాత్రంఅనుకూలుడు గ్రహానుకూలత తక్కువేకావచ్చు. కాని వారారంభంలో మీ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయి. బంధుమిత్రులతో శుభ—పుణ్యకార్యాలలో పాల్గొంటారు. విందులు వినోదాలు—విద్యా—శాస్త్ర — సంగీతగోష్ఠులలో పాల్గొనడం సంభవం. అయితే క్రమంగా సుఖంలోపించడం— వృత్తిలో శ్రమ దినాదులు— అభిప్రాయభేదాలు కొంత వరకు అశాంతికి దోహదం చేస్తాయి. వారాంతంలో పరిస్థితులు దిగజారి నిరుత్సాహం—నిస్పృహ ఆవరిస్తాయి. ఆలోచించే ఓర్పుకూడా లోపించి కోపతాపాలు ప్రదర్శిస్తారు. దైవధ్యానంతో కాలం గడపండి. మనశ్శాంతి లభిస్తుంది. 16, 17 తేదీలు అనుకూలం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈ వారంలో గురు, కుజ, శుక్ర, బుధ రవి, రాహువులు అనుకూలురు. ఇంత గ్రహబలం వుండగా ఎందుకంత నిరుత్సాహంతో వుంటారు ? ప్రయత్నిస్తే కాని పని అంటూ వుండదు. వారారంభంలో ఋణాలుచేసికుటుంబ అవసరాలు గడుపుతారు. మాటలతో శత్రుత్వాలు తెచ్చు పెట్టుకోకండి. గొంతునొప్పి వంటి అనారోగ్య బాధలుపడవచ్చు. వారం మధ్య నుండి మీ ప్రయత్నాలకు ఆటంకాలు తొలగి నిరాఘాటంగా విజయం చేకూరుతుంది. ఆకస్మిక ధనలాభ సూచనలున్నాయి. సంఘంలో పలుకుబడి పెరుగు తుంది. వృత్తిలో హోదా నిలబడుతుంది. సోదరవర్గంతో అభిప్రాయ భేదాలు తప్పకపోవచ్చు. అయినా ఇబ్బందిరాదు. వారాంతానికి సుఖ సౌఖ్యాలకై తాపత్రయం బద్ధకం—విరక్తి, ఆరోగ్య భంగం 18,19, 20 ఉదయం వరకు బాగా అనుకూలం.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

ఈ వారంలో శని, శుక్ర, కుజులు అనుకూలురు. ధనలోపంరాదు. వృత్తి ఉద్యోగాలలో నిలకడలేని ఆరోగ్యమయినా పనులు ఆగవు. సంతాన వర్గానికి ఉన్న అనారోగ్యం కొంతబాధిస్తుంది. భోజన సౌఖ్యం—మాటల విలువ మాత్రం తగ్గవు. రాజకీయకారణాలవల్లలంగా కోర్టు వ్యవహారాలు రావచ్చు. మీరు భయపడనవసరంలేదు. దైవబలం—ధ్యానం చేత సాధ్యం అన్న విషయం గమనించండి. వారాంతానికి పరిస్థితులు చక్కబడతాయి.. మీ పరాక్రమం—కార్యశూరత్వం మీకు ఉపయోగపడి కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారం సాధారణంగా అనుకూలంగా వుంటుంది. 21,22 తేదీలు అనుకూలం. కార్యసిద్ధి.

మీనం

(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారంలో శుక్ర గురులుమాత్రం అనుకూలురు. ఆరంభంలో కుటుంబ ఖర్చుల పెరుగుదల — ప్రయాణాలు — వృత్తిలో శ్రమాధిక్యత—అకాల భోజనాలతో క్షణం

మిగతా 8 వ పేజీలో



అధికోత్పత్తి సాధించిన రైతులకు బహుమతులిచ్చే పథకం కింద ఏలూరులో జరిగిన ఉత్సవంలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శ్రీ ... జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ... బహుమతి అందిస్తున్న దృశ్యం

నేటి రైతాంగం:

గైరుహాజరీ భూస్వామ్యం

రచన: శ్రీ బుడిగ సుబ్బరాయన్

శ్రీ కామయ్య పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుమంట్ర సమితి ప్రాంతంలో పేరుపడ్డ మోతుబరి రైతు. తాతలనాటి అయిదెకరాల మాగాణిని కష్టజీవి కామయ్య ఏటా వచ్చే అయివేజుతో పొలాన్ని కొంటూ ఆవిడుకాఏడు పెంచుతూ 1960 నాటికల్లా ముప్పయి అయిదు ఎకరాలు ఖామందు అయ్యాడు. తనకున్న నేల అంతా సొంతసాగు క్రిందనే ఉండడంవల్లనూ కాసో కూసో ఆధునికసేద్య పద్ధతులు అవలంబించడం వల్లనూ అతను సాధించే పంట రాశికలు కూడ అప్రాంతానికి మిన్నగనే ఉండేవి.

రైతు కామయ్యకు ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమారైలు. అభ్యుదయశీల మయిన మనస్తత్వం గలవాడగుటవల్ల కామయ్య మగబిడ్డలందర్నీ పై చదువులకు పంపేడు. పెద్దవాడు సూర్యారావు ఇంజనీరు చదువు సాగించి 1957 లో ఉన్నతవిద్య నభ్యసించడానికని అమెరికా వెళ్లాడు. రెండవవాడు సత్యనారాయణ డాక్టరు చదువుసాగించి గుండె విషయములు ప్రత్యేక శిక్షణ పొంది హైదరాబాదులో ప్రాక్టీసు పెట్టేడు. ఇక మూడవ వాడు మోహన్ బి. కామ్. చదివి వ్యాపార నిర్వహణలో ఉన్నత శిక్షణ పొంది ఏదో విదేశీ కంపెనీలో పెద్ద జీతంమీద ఉన్నత పదవిలో కుదురుకున్నాడు. కొడుకుల్ని చదివించినట్టే రైతు కామయ్య ఉన్నత చదువుసాములు గల అల్లుళ్లను పొంద గలిగాడు. పెద్ద అల్లుడు రంగారావు పేరుమోసిన కళ్ల డాక్టరు. హైదరాబాదులోనే ప్రాక్టీసు పెట్టేడు. చిన్న అల్లుడు శ్రీధర్ ఢిల్లీలో ప్రొఫెసరుగా ఉన్నాడు. రైతు కామయ్యకుగల చదువుసాములు బహుస్వల్పమయినా తన సంతతి ఆధునిక విద్యాగంధం పట్టించి వారంతా సుఖజీవయాత్ర సాగించేలాగున అమర్చ గలిగేడు. 1957 లో అమెరికా వెళ్లిన సూర్యారావు (ఇప్పుడు డాక్టరు రావు) 1961 లో స్వదేశం వచ్చి వివాహం చేసికుని భార్యను తీసికొని మళ్లీ అమెరికా వెళ్లిపోయి అక్కడే స్థిరపడిపోయేడు. ఆ తరువాత సత్యనారాయణకు, మోహన్‌కు కూడ పెళ్లిళ్లయ్యాయి. ఎవరి ఉన్న వూరిలో వారు స్వంత కాపురాలు పెట్టి సుఖంగా కాలక్షేపం చేస్తున్నారు.

1964 నాటికి రైతు కామయ్య పెద్దవాడయిపోయి వృద్ధాప్యం వల్ల సొంతసాగు చెయ్యడం దుర్భరం అయింది. అయినా ఉన్న అనుభవాన్ని ఆసరాగా పాలేళ్ల సాయంతో సంపాదించిన ముప్ఫయి అయిదు ఎకరాలనేలను సొంతసాగు క్రిందనే ఉంచాడు. కుమాళ్లంతా పై చదువులు చదివి ఉద్యోగరీత్యా పై వూళ్ల వెంబడి ఉండడం ఆసరాగా దగ్గర ఎవ్వరూ లేకపోవడం రైతు కామయ్యకు సంబాళించుకోవడం దుర్ఘటమయిపోతూ ఉన్నది. కొడుకులు, కూతుళ్లు ఎప్పుడయినా చుట్టం చూపుకు స్వగ్రామం వచ్చి నాలుగు రోజులు ఉండి వెళ్లడం తప్ప ఇంటి విషయాలు గాని, పొలంపనులు గాని పట్టించుకునే స్థితిలో ఉండేవారు కారు. తండ్రికి సహాయం చేద్దామనే ఆసక్తి ఉన్నప్పటికిని అనుభవం చాలమిచే వారంత నిస్సహాయత ప్రకటించేవారు.

చివరకు 1966 లో రైతు కామయ్య ఖాయిలావల్ల కాలం చెయ్యడం జరిగింది. వారసులంతా పై వూళ్లల్లో ఉండడంవల్ల తండ్రి మరణించిన కొన్నాళ్లకు పొరీతులు ... వాసుకుని ఎవరి వాటాకు వచ్చిన పొలాన్ని వారు చూచుకుంటూ ఉన్నారు. అమెరికాలో ఉన్న డాక్టరు రావు తండ్రి మరణించిన తరువాత ఒక్కసారి స్వదేశానికి రాగలిగాడు. హైదరాబాదులో ఉన్న డాక్టరు సత్యనారాయణ ఏడాదికి ఒకసారి స్వగ్రామానికి మహానూలు వసూలుకుమాత్రం రాగలుగుతున్నారు. మోహన్ కంపెనీవ్యవహారాల్లోసతమతమవుతూ తన పొలం వ్యవహారమంతా చిన్నన్నగారికే చూడమన్నాడు. పెద్దవారు డాక్టరు రావు పొలం ఎప్పటికయినా ఆస్తి ఉండడం మంచిదని ఆ వూరిలో ఒక పెద్దకు అప్పగించి మహసూలు వసూలు బ్యాంకులో కట్టే ఏర్పాటు చేసుకున్నారు. కుమార్తెలకు వచ్చిన వాటాలు కూడ కౌలుకు అమర్చి తిన్న ఉన్న పూరికి తెప్పించుకుంటున్నారు.

అంటే 1966 తరువాత రైతు కామయ్య పొలం పంపకాలలో ఐదువాటా లయింది. కామయ్య పొలం అయిదు వాటాలయి అయిదు గురు రైతులు పండిస్తున్నారు. ఆదర్శంగా చూస్తే, అయిదు చిన్న కమతాలు నిర్వహించడం అయిదుగురికి మలభసాధ్యమే. కాని వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. 1966 కు ముందు రైతు కామయ్య ముప్ఫయి అయిదు ఎకరాలమీద ఎకరా దిగుబడి సగటున ఇరవయిరెండు కాటా బస్తాలుంటే 1968 లో ఈ అయిదుగురి చిన్న రైతులకూ సగటున ఎకరానికి పదమూడు కాటా బస్తాలు పండించడానికి తలప్రాణం తోకకు వస్తున్నది. పైగా అదే పొలం. అందులోనూ 1966తరువాత పంట సాగులు రైతుకు ఆసరాగా తైచుంగ్ నేటివ్—1, ఐ. ఆర్. 8 వంటి అధిక రాలుబడి వంగడాలు రావడమే గాక రసాయనిక ఎరువులు, సస్యరక్షణ దోహదాలు రైతుకు అందుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో సేద్య వసతులు ఒక్కుమ్మడిగా సాంద్ర పథకం క్రింద అందజేస్తున్న రోజుల్లో కామయ్య పొలానికి ఈ దుర్గతి ఏలా పట్టింది ?

అసలు రైతు కామయ్య, డాక్టరు సూర్యారావు, డాక్టరు సత్యనారాయణ, మోహన్ అంతా కల్పిత వ్యక్తులు. కథకట్టు కథ. అయినా ఇప్పుడున్న పరిస్థితులలో 'కామయ్య' కమతాల్లాంటివి కొల్లలు. అంటే పొరుగూరిలో దూరాన్ని ఉద్యోగం చేస్తూ గ్రామంలో భూమి పెట్టుకోవడంవల్లనూ, స్థానిక రైతాంగానికి ఏకసాలు కౌలుమీద అమరకమివ్వడం వల్లనూ ఆ చిన్న రైతు వచ్చేఏడు ఆపొలం తన క్రింద ఉంటుందో ఉండదో అన్న భీతితో శ్రద్ధాసక్తులు చూపకపోవడంవల్లనూ పంట రాలికలు దిగజారిపోతున్నాయి. ఆధునిక సేద్యంపద్ధతులు

మిగతా 8వ పేజీలో

(5 వ పేజీ తరువాయి)

మూహింప వచ్చును. విద్యాగంధ మిసుమంతయు సోకని పతితజాత్యుద్ధరణమునకై సమాజహితమెంచి తామహోహన పాటశాలను స్థాపించి, అందుద్యోగించుచు, దానికై పడ్డ క్లేశము లిన్ని యని చెప్పజాలము. మానవతా దృక్పథమే వారిని సంఘసంస్కరణ ప్రియులనుగా మార్చివైచినది. ఆ పాటశాలలో చదివిన ఇర్వురు విద్యార్థులు పెద్దవారై ఉద్యోగములుచేసి, సుఖ జీవితము నెరపుచు తమ పిల్లనకు లక్ష్మీ నరసింహామని పేరు పెట్టుకొని ఋణము తీర్చి కొనిరన్న అది యెంతటి ఘనత ?

కళాప్రపూర్ణ చిలకమర్తి

యూరి! నిను గొనిన బ్రతుకడటవె పకోడీ

నాలుకపై నాట్యమాడే

నాటిక పద్యాలు

చెప్పుపిల్పువారి చాటు ధారలు, ముఖ్యంగా 'ఉద్యోగ విజయముల' లోని 'జెండాపై పిరాజా' వంటి పద్యములు మలయ మారుతపు పింజలవలె సర్వాంధ్రదేశమున వ్యాపించినవి. పూజ్యులు శ్రీ వేమూరి ప్రభాకరశాస్త్రిగారొక మారు విశాఖ జిల్లాలోని శృంగవరపు కోటకు ఒంటెద్దు బండిపై పోవుచుండగా, పట్నాయకు డొకడు బండి తోలుతూ చెప్పపిల్పువారు చెప్పిన

ఇంజరం బొక సాక్షి యేనాము తా సాక్షి

శంకరం డాతని సాని సాక్షి'

అని చదివి 'సానిసాక్షి' అన్నచోట విరగబడి నవ్వసాగెనా డట! కవికర్ణ రసాయనకారుడు "లోకుల రసనలె యాకులుగా వ్రిప్పినట్టి వవిహో కవితలో" అనిన దందులకే. చిలకమర్తివారి గయోపాఖ్యానములోని

'అల్లుడా రమ్మని యాదరమున పిల్వ

బంపు మామనుబట్టి చంపినాడు'

వంటి పద్యాలు నోటికిరాని ప్రేక్షకులు లేరన్న అతిశయోక్తి కాదు. ఈ నాటకపు ప్రతులు కొలది సంవత్సరములలో లక్షలకు పైబడి అమ్ముడు పోయునవి. ప్రచురణ కర్తలు నిధీశ్వరు లైనారు. కాని పాపము! కవి కటిక నిరుపేదరికముతో జీవిత చరమాధ్యాయము గడుపవలసి వచ్చుట ఎంతటి దుర్భర శోచనీయ స్థితి! ఇప్పటికైనా ఈ దోరణి మారినట్లు కానరాదు. వీరేశలింగం గారివలె వీరూ స్వీయచరిత్ర వ్రాసికొన్నారు. ఆచార్య నిడదవోలు వెంకటరావు, రాయసం వేంకటశివుడు గార్ల (పొత్తా)హము ఈ రచన కాలంబము. ఈ స్వీయ చరిత్ర అనాటి రాజమహేంద్రవర చరిత్రను, తత్కాలీన విద్యా విధానమును చక్కగా నిరూపించుచున్నది.

పన్నులపై పద్యాలు:

'పృథ్వీరాజీయము' ను రెండువందల పద్యములతో వ్రాసిరి. భల్లట శతకము నాంద్రీకరించిరి. దేశీయ మహాసభలకు పోయినప్పుడు ముచ్చటైన పద్యము లెన్నో చెప్పినారు. ఇవి ప్రచార దృష్టితో వ్రాసినవే. మచ్చునకు గోదావరి మండల రాజకీయ సభలో వారు చదివిన పద్యమును గనుడు.

నేల దున్నుదమన్న చాలతరము పన్ను,

నీరు గావలెనన్న నీటిపన్ను

వాణిజ్య మొనరింప వచ్చుబడికి పన్ను

సరకు అమ్మెదమన్న సంత పన్ను

శ్వర అమ్ముదమన్న కలప కింకోక పన్ను

పట్నణంబుల మున్సిపాలు పన్ను,

పారిపోవుదమన్న బండి హాసీల్ పన్ను

కొంపమ్ముకొన్నచో స్టాంపుపన్ను

ఉన్నమట్టుకు తినకుండ నుప్పుపన్ను

ననెడు పన్నులె దిగదీసె జనులనెల్ల

కటకటా! ఎట్లులున్నదో కాపులదశ

సుగుణ ధనులార! జనులార! చూడరయు

పిల్చే గాలికి, త్రాగే కాఫీకి పన్నువేస్తే రసేటంత భయం వేస్తుంది ప్రభుత్వాలను చూస్తే.

పకోడీపై

పద్యాలు గరగర లాడుతూ కమ్మకమ్మగా ఉన్నాయి.

వనితల పలుకులయందును

ననిమిషలోకమునున్న దమృత మటంచున్,

జను లనుకొనెదరు లేదదె!

కనుగొన నీయందె దమృతము గలదు పకోడీ!

ఆ రాపురాణ డో గతి

పోరున మున్నొళ్ల డెప్పె మును సంజీవన్,

మరి ... యెరుగదుగాక యు

మిలియనీరు. దానికితోడు ఏకసంథ గ్రాహి. ఒక్కసారి శబ్దము విన్నారంటే, వారెన్నేండ్ల తర్వాత వచ్చినా గుమ్మంలోకి రాగానే గుర్తుపట్టేవారు. 'ఆంధ్రా స్కాట్' అని ప్రేమతో ఆంధ్రులు వీరిని పిల్చుకొన్నారు. వీరి ప్రహసనములు నవ్వుల తోటలు. కొన్ని ప్రహసనములు సంఘ దురాచారములను జల కడిగి వైచినవి. గొవ్వవరుగు, మహా బధిర ప్రహసనం వంటివి పతితలకు కడుపుబ్బ నవ్వు పుట్టించుచున్నవి.

వీరి నవలలలో గణపతి హాస్యరస పేటిక. అందులో 'శ్రీ రఘురామ చారు తులసీదళధామ' అను దాశరథీశతక పద్యమునకు వీరు చేసిన వ్యాఖ్యచమత్కారచారువైనది. శ్రీరఘురామ—శ్రీరాములవారు, చారు — ఒకనాడు పైత్యము గా ఉండి, చారు కాపించుకొన్నారు. తులసిదళదామ — ఆ దేశములో కరివేపాకు లేదు కనుక తులసిఆకు వేసి పొగడినారు. (ఆ చారు) శమక్షమాది శృంగార గుణాభిరామ — ఆ చారు త్రాగిన తరువాత రాముల వారికి సౌఖ్యము కలిగినదట. రాక్షసులను చంపుటకు — దుర్వార కబంధ రాక్షస విరామ — వారి కంఠరకు క్షయము పుట్టకుండా పోయినదట. జగజ్జన కల్మషార్ణవోత్తారకనామ — ఆ చారు తారక మంత్రము లాగు త్రాగిన జనులందు కల్మషము కొట్టివేసినది. భద్రగిరి — వారి కెంతో భద్రము కలిగినది.

ఒకసారి మేక్మిలన్ కంపెనీవారు వాచకాలు వ్రాయవలసినదని వీరి నడిగినారట ? చిలకమర్తివారా సమయమున డబ్బు అవసరములోనే ఉన్నారు. అయినా పాఠ్యగ్రంథాల వారంలో కూడా లాభము విదేశీ కంపెనీంకే చెందాలా అని వారి అహ్వానమును తిరస్కరించిన దేశాభిమాని.

మెట్కాఫ్‌పై కవిత్వం

వీరు చిన్నప్పుడు అవధానాలు కూడా కొన్ని చేసినారు. అది అవధానములయుగం. కావుననే అమలాపురంలో మంత్రిప్రగడ కవులుల్లయ్య గారి కోర్కెపై అవధానము చేసినారు. రాజమండ్రి ప్రభుత్వ కళాశాలకు ప్రిన్సిపాలుగా మెట్కాఫ్ దొర ఉండేవాడు. వారు 1876 నుండి 1896 వరకు చేసి విశ్రాంతి గైకొని సీమకు పోవు సందర్భమున టౌను హాలులో ప్రశంసా సభ యేర్పాటైనది. అందు వడ్డాది సుబ్బారాయుడుగారు, చిలకమర్తి కవి పద్యాలు చదివారు. ఆ చదివినవారిలో వడ్డాది వారినే బాగున్నవని చిలకమర్తివారు స్వీయ చరిత్రలో వ్రాసికొన్నారు. తన పద ముల గుణముకంటే వారివే శ్రేష్ఠములని పరగుణ ప్రశంసచేయు దిట్టతనము, తెగువ నే డెందరికి?

జ్ఞాపకాల 'మిలియనీర్'

వేపా రామేశం గారికి జ్ఞాపకశక్తి అపారమని వినికిడి. చిలకమర్తివారు కూడా జ్ఞాపకాల

జ్వర నిదానము: వింతలలో వింత

జ్వర మెందులకు వచ్చుననగా, మన కడుపులో బొడ్డు దగ్గర దీప ముండును. ఆ దీప మెకప్పుడు భగ్గున మండి పెద్ద దగును. అప్పుడు లోపల వేడి పుట్టును. లోపల వేడిచేత చర్మము కూడ వెచ్చబడును, లోపల దీపము మండుట చేతనే జబ్బుగా నున్నవారికి కడుపులో మంటలు బయలుదేరును. ఆ దీపము తగ్గి యథాప్రకార మైనచో జ్వరము తగ్గి పోవును. ఆ దీప మారిపోయినప్పుడు మనము చచ్చిపోవుదుము. ఆ దీపము వెలుగుటకే మనము అన్నములో నెయ్యి, చమురు వేసికొనవలెను. చమురు లేకపోతే దీపాలు వెలుగవుకదా ? ఈలా గుననే తరవాణిపై 'శుక్లాం బరధరం' శ్లోకముపై వ్యాఖ్యలు చదివిన కడుపు చెక్కలగు నట్లు నవ్వుదుము.

1928 మార్చి 11 వ తేదీన రాజమహేంద్రవరమున వీరి షష్టిపూర్తి జరిగినది. 1943 లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారు వీరిని 'కళాప్రపూర్ణ' బిరుదముతో సన్మానించినారు. 1944 లో ఆంధ్రాభ్యుదయ రచయితల సంఘము వీరి స్వీయచరిత్రను ప్రకటించి, గౌరవించినది. విదేశీయ ప్రభుత్వమున జరుగుచున్న అన్యాయములను నిరసించుచు, నిర్భీకముగా వ్యాసములు ప్రకటించిన సాహితీ యోధులు. పశ్చిమ గోదావరిజిల్లా ఖండవల్లిలో జన్మించి, రాజమహేంద్రవరంలో సాహిత్య విరవిహారముచేసి, కాకరపర్రులో 1945 లో కన్నుమూసిరి. ఆధునిక యుగమున చిలకమర్తి యొనర్చిన బహుముఖసాహిత్య సేవ అనన్యసామాన్యమైనది. జాతీయ కవిగాను ప్రసిద్ధి. వీరి 'భరతఖండ' పద్యము. ఆయన సాహిత్య కళా ప్రపూర్ణుడు.

ఇండియన్ ట్యూబ్ కంపెనీ లిమిటెడ్,

టాటా-స్టువర్ట్స్ అండ్ లాయిడ్స్ ఎంటర్‌ప్రైజ్

తయారు చేసిన

'ఐటిసి' గాల్వనైజుడు మరియు బ్లాక్ పైపులకు

దక్షిణ మండలమునకు డిస్ట్రిబ్యూటర్లు:



ట్యూబ్స్ అండ్ మల్లేబుల్స్ లిమిటెడ్

99, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1.

బ్రాంచీలు:

1 రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1. | 38/50 మెయిన్ వీధి, కర్నూలు-1.

15-13 ... రోడ్, విశాఖపట్నం | 73687 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఏ. పి.)



'చిత్రకల్పనా' వారి తొలి చిత్రంలో నాగేశ్వరరావు, విజయనిర్మల

రూపవాణి

పంచకల్యాణి - దొంగలరాణి షూటింగ్ ప్రారంభం

శ్రీ సరస్వతీ చిత్రవారు నిర్మిస్తున్న 'పంచకల్యాణి—దొంగలరాణి' చిత్రం పాటల రికార్డింగ్ ఫిబ్రవరి 19వ తేదీన భరణిస్టుడియోలో జరిగింది.

జంధ్యాల పాపయ్యశాస్త్రి రచించిన 'విజయ గోపాలం' అనే కంస వధ నృత్య నాటికకు సంబంధించిన "కథ, కథ కథా, వ్యథ లేని జీవితం వృథా, కథలో కంసుని వధ"—అను చక్కని గీతాన్ని సంగీత దర్శకుడు శ్రీ ఎ. అప్పలరాజా ఆధ్వర్యంలో బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది సత్యం, వసంత పాడగా రికార్డు చేశారు.

ఈ చిత్రం తొలి షెడ్యూలు షూటింగ్ ఫిబ్రవరి 26న పీజస్ స్టుడియోలో ప్రారంభమైంది. పూర్ణా పిక్చర్సు అధినేత శ్రీ జి. కానురాజా క్లాప్ కొట్టారు. సోవియెట్ అసిస్టెంట్ కాన్సల్ జనరల్ శ్రీ కిరోన్‌విచ్ ఆన్ చేశారు. కాంతారావు, విజయలలితలపై ముహూర్తం షాట్ తీశారు. ఈ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖ నటీనటులు, రచయితలు, నిర్మాతలు, దర్శకులు హాజరైనారు. దుర్గాదేవి ఆలయం, రాజభవనం సెట్లలో తొలిషెడ్యూలు షూటింగ్ మార్చి 12వరకూ జరుగుతున్నది.

కాంతారావు, విజయలలిత, త్యాగరాజా, కృష్ణంరాజా, నిర్మల, ఉదయలక్ష్మి, అర్జా జనార్దనరావు, ఏడిద నాగేశ్వరరావు, బలిరెడ్డి సుబ్బారావు, అశోక్‌కుమార్, జయకృష్ణ, వసంత కుమార్, సురేఖ, సుంకర లక్ష్మి, మోదుకూరి సత్యం ముఖ్యగువారు నటిస్తున్న ఈ చిత్రానికి రెంటాలగోపాలకృష్ణ సంభాషణలు, ఏల్చూరి, అనిసెట్టి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, రెంటాల, విజయరత్నం పాటలు వ్రాస్తున్నారు. ఛాయాగ్రహణం సుఖదేవ్, కళ:వలం, కూర్పు:అంకిరెడ్డి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:గిడుతూరిసూర్యం. నిర్మాతలు:నల్ల వెంకట్రావు, గిడుతూరి సూర్యం.

పూర్ణా పిక్చర్సు ద్వారా విడుదలకానున్న చిత్రం ఇది.

ఎల్. విజయలక్ష్మి పునఃప్రవేశం

వివాహానంతరం చలనచిత్ర పరిశ్రమకు అతి దూరంగా వుంటూ వచ్చిన శ్రీమతి ఎల్. విజయలక్ష్మి సురేష్‌మువీ వారి ప్రొడక్షన్ నెం.2తో పునర్దర్శనం మివ్వటానికి అంగీకరించింది. నిర్మాత డి. రామానాయుడుకే ఈ ఘనత దక్కింది. ఈ చిత్రంలో ఆరుద్ర వ్రాసిన పాటకు సంగీత దర్శకుడు విశ్వనాథ్ సమకూర్చిన బాణీలో ఒక పాట ఎల్.ఆర్. ఈశ్వరి చక్కగా పాడింది. అది నృత్య గీతం. ఆ నృత్య సన్నివేశంలో శ్రీమతి విజయలక్ష్మి అతిథి నర్తకీమణిగా తెలుగు వెండితెర మీద పునర్దర్శన మిస్తుంది.

ఈ చిత్రానికి చెందిన షూటింగ్ వాహిని స్టూడియోలో ఏప్రిల్ 1 నుంచి 18వ తేదీ వరకూ సాగనున్నది. ఈ కార్యక్రమంలో అక్కినేని, జగ్గయ్య, నాగభూషణం, కె.ఆర్. విజయ, భారతి, పండరీబాయి, బుచ్చేంద్ర మణి నటించే సన్నివేశాల చిత్రీకరణ సాగుతుంది. జి.వి.ఆర్. శేషగిరిరావు దర్శకుడు. అసోసియేట్ డైరెక్టర్ కె. బాపయ్య, రచన: ఆచార్య ఆత్రేయ, ఛాయాగ్రాహకుడు: పి. భాస్కరరావు, పాటలు: ఆత్రేయ, ఆరుద్ర, ఈ చిత్రంలో సత్యనారాయణ, రాజబాబు కూడా నటిస్తున్నారు.

ఆస్తులు-అంతస్తులు

దిగ్విజయం పొందిన తమిళ చిత్రం 'వణమా పాశమా' ఆధారంగా శ్రీప్రొడక్షన్స్ నిర్మాతలు సుందర్‌లాల్‌నహతా, డూండిలు తయారు చేస్తున్న చిత్రానికి "ఆస్తులు—అంతస్తులు" అని పేరు పెట్టారు. వి. రామచంద్రరావు బి.ఏ. (ఆనర్స్) దర్శకత్వంతో తయారవుతున్న ఈ చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలు వ్రాశాడు. దాశరథి, కొసరాజు, ఆరుద్ర, అప్పలాచార్య పాటలు వ్రాశారు. సంగీత దర్శకుడు: కోదండపాణి, ఛాయాచిత్రగ్రాహకుడు: వి.ఎస్.ఆర్. స్వామి, కళాదర్శకుడు: ఎస్. కృష్ణారావు, నృత్యదర్శకులు: చిన్ని, సంపత్, ఎడిటింగ్: ఎస్.ఎస్. ప్రకాశం, సహదర్శకుడు: బి.ఎస్.ఆర్. ఆంజనేయులు, ఈ చిత్రం షూటింగ్ ఈ నెల 21వ తేదీతో పూర్తవుతుంది. ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, ఎస్.వరలక్ష్మి, రేలంగి, పద్మనాభం, విజయలలిత, ఏడిద నాగేశ్వరరావు, భూసారపు వెంకటేశ్వరరావు, జి. ఎస్. ఆర్. మూర్తి, రామచంద్రరావు. జూనియర్ భాను మతి, బృందావనం చౌదరి, ఉదయలక్ష్మి నటించారు. రాజశ్రీ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం ఆంధ్రలో విడుదలవుతుంది.

'కదలడు — వదలడు' చిత్రంలో ఎన్. టి. రామారావు, జయలలిత

మూడు విభిన్న పాత్రలలో వాణిశ్రీ

భారతీ పిక్చర్స్ పతాకం క్రింద నిర్మాత పి. మల్లికార్జునరావు తయారు చేస్తున్న "మహాబలుడు" చిత్రంలో వాణిశ్రీ మూడు విభిన్న పాత్రలను నిర్వహిస్తుంది. ఈ ప్రత్యేకత గల ఈ చిత్రాని దర్శకుడు, ఛాయాచిత్రగ్రాహకుడు రవికాంత్‌నగాయిచ్. అప్పలాచార్య రచన, సంగీత దర్శకుడు: కోదండపాణి, కళా దర్శకుడు: ఎస్. కృష్ణారావు, నృత్యాలు: శ్రీనివాస్, ఎడిటింగ్: ఎస్.ఎస్. ప్రకాశం. రీరికార్డింగ్ తప్ప మిగిలిన చిత్ర నిర్మాణ కార్యక్రమంతా ముగిసిన ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, గీతాంజలి, కుమారి లక్ష్మి, 'మిస్టర్ మద్రాస్' రామకృష్ణ, నూతన నటుడు అశోక్‌కుమార్, ప్రసాద్, రాజబాబు, రావి కొండలరావు నటించారు.

ఉగాదికి 'భలే అబ్బాయిలు' విడుదల

గుమ్మడి, కృష్ణంరాజు, కృష్ణ, రాంమోహన్, రేలంగి, అల్లురామలింగయ్య, సత్యనారాయణ, ధూళిపాళ, బొగ్గారావు, కె. వి. చలం, వల్లభజోస్యుల శివరాం, కె. ఆర్. విజయ, గీతాంజలి, ఛాయాదేవి, పండరీబాయి, టి. జి. కమల ముఖ్యగువారితోతోట సుబ్బారావు నిర్మిస్తున్న 'భలే అబ్బాయిలు' చిత్రం పూర్తి అయింది. ఈ చిత్రం బోర్డుఫికేషన్ ద్వారా ఉగాదికి విడుదల కానున్నది.

సంభాషణలు:పినిసెట్టి. పాటలు: దాశరథి, కొసరాజు నారాయణరెడ్డి, సంగీతం: ఘంటసాల. పేకేటి శివరాం దర్శకత్వంవహించిన చిత్రం ఇది.

'సత్తెకాలపు సత్తెయ్య' చిత్రంలో చలం, రోజారమణి.

టి. ఎస్. ఎస్. పిక్చర్స్

ఆటబొమ్మలు, సత్యమేజయం చిత్రాల నిర్మించిన టి. సి. సుబ్బన్న టి. సి. ఎస్. పిక్చర్స్ బ్యానర్ క్రింద ఒక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

కాంతారావు, రాజశ్రీ, రామకృష్ణ, త్యాగరాజు, విజయలలిత ముఖ్యగువారు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

వరసగా 15 రోజులు జరిగిన మొదటి షెడ్యూలు షూటింగ్‌లో ఆరు రీళ్ళు చిత్రం పూర్తి అయింది.

గండికోట రహస్యం

డి. వి. ఎస్. రాజా డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద నిర్మిస్తున్న జానపదచిత్రం 'గండికోట రహస్యం' లో ఇటీవల కొన్ని హాస్య సన్ని వేశాలను చిత్రీకరించారు.

"యమలోకపు గూఢచారి" చిత్రంలో ఒక సన్నివేశం

శ్రీపతి ప్రొడక్షన్స్

శ్రీ పతి ప్రొడక్షన్స్ అనే నూతన సంస్థ ఒక అపరాధ పరిశోధక చిత్రాన్ని నిర్మించ డానికి సన్నాహాలు చేస్తున్నది. త్వరలో సెట్సు మీదికి వెళ్ళనున్న ఈ చిత్రానికి కథ:వి. సాంబశివరావు. మాటలు: వడ్డాది. దర్శకుడు:అనిసెట్టి సుబ్బారావు. వి. ఎస్. రావు నిర్మిస్తున్న చిత్రం ఇది.

'జన్మభూమి' చిత్రంలో రాజశ్రీ

తారాశశాంకం

రామకృష్ణాపిక్చర్సువారి 'తారాశశాంకం' పూర్తి అయినట్లు తెలుస్తున్నది.

గుమ్మడి, శోభన్‌బాబు, దేవిక, జ్యోతి, రాధిక ముఖ్యగువారు ప్రధాన పాత్రలు ధరించారు. మానాపురం దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రానికి సంగీతం:టి. వి. రాజు. నిర్మాత: కె. సత్యనారాయణ.

భారీ వ్యయంతో నిర్మించిన ఈ పౌరాణిక చిత్రంలో రంగుల్లో చిత్రీకరించిన ఒక స్వప్న సన్ని వేశం ప్రత్యేక ఆకర్షణ.



లోక్ సత్త చదవండి.
- అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దినపత్రిక





బాలవిహారం

జాతీయాలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు:

ఇసుకతక్కెడ-పేడతక్కెడ

వ్యవహారం అంతా ఇసుక తక్కెడ—పేడ తక్కెడగా ఉన్నదని మనం అంటూ ఉంటాము. అంతా మోసం అనే అర్థంలో ఈ మాట వాడతాము.

తాడి తన్నేవాని తల దన్నేవాడు మరొకడుంటా డన్నట్లు—ఒక మోసగానికి మించిన మోసగాడుంటాడని కూడా దీని భావం. ఇందుకు సంబంధించిన కథ ఇది:

పూర్వం ఒక బాటసారి ఉత్తరాది నుండి దక్షిణాదికి, మరొక బాటసారి దక్షిణాదినుండి ఉత్తరాదికి ప్రయాణం చేస్తున్నారు. అలా ఒకరికొకరు ఎదురుగా ప్రయాణంచేస్తూ వారిద్దరూ ఒక చోట తారసిల్లారు.

ఒకని బుజాన ఇసుక కావడి, మరొకడి బుజాన పేడ కావడి ఉన్నాయి. అయితే,అవతలి వాడి కావడిలో ఏమున్నదో ఇవతలివానికి తెలియదు. అలాగే ఇవతలివాడి కావడిలో ఏమున్నదో అవతలివాడు ఎరుగడు.

మాటల సందర్భంలో ఒకడు తన కావడిలో ఉన్నది ముడి బియ్యమని చెప్పాడు. రెండవవాడు తన కావడిలో ఉన్నది వండిన అన్నం అని తెలియ జేశాడు.

ఇలా వారు, ఎవరిపుటుకు వారు తమ వద్ద నున్న సరుకు కన్నా అవతలివాడి సరుకు విలువైనదీ, శ్రేష్ఠమైనదీ అని భావించి, ఒకరి వస్తువు ఒకరు అపహరించాలన్నతలంపులో ఉన్నారు. ఎవరికివారు ఏమీ ఎరుగనట్లు నటిస్తూ సమయంకోసంనిరీక్షిస్తున్నారు.

ఇలా వారిద్దరూ ఆమాట—ఈమాట చెప్పుకుంటూ సంభాషణ పొడిగించుకున్నారు. చివరకు ఒకరి కావడి ఒకరుమార్చుకునే ఏర్పాటు చేసుకున్నారు.

ఆ విధంగా వారు ఒకరికావడి ఒకరు తీసుకున్నారు. ఎవరిమటుకువారు అవతలివాణ్ణి మోసగించాం కదా అని అనుకుని లోలోపల సంతోషించారు. లాభసాటి బేరం చేశాం కదా అని పొంగి పోయారు.

తరవాత ఎవరి త్రోవన వారు వెళ్ళారు. కొంత దూరంపోయి తమ కావిళ్ళు దింపుకున్నారు. విప్పి చూచుకున్నారు. ఏమున్నది?—ఇసుక కావడివాడికి పేడ కావిడి వచ్చింది. పేడ కావిడివాడికి ఇసుక కావడి వచ్చింది.

అది చూచి ఎవరి మటుకు వారు తెల్లబోయారు. అవతలివానిని మోసగించబోయి తామే మోసగింప బడ్డామే అని ఎవరికివారు విచారించారు. మనమే మోసగాళ్ళమనుకుంటే అవతలివాడు మన కంటే మోసగాడే అని, ఆశ్చర్యపోతూ ఎవరి త్రోవన వారు వెళ్ళిపోయారు.

—రెంటాల



గజంబద్ద వంపు

విజ్ఞాన వీధి

కావలసినవి:

రెండు గజంబద్దలు, దారం, కుర్చీలు బిగించడానికి ఉపకరించే సాధనాలు, బరువులు.

చేయవలసినది:

గజంబద్దలను కుర్చీలపైన ఒకదానిపై ఒకటి బొమ్మలో చూపిన మాదిరిగా ఏర్పాటు చేయండి, వాటి మధ్యన బరువు రాళ్ళు పెట్టండి. అవి ఎంత వంగాయో కొలవండి. తర్వాత అవి కదలకుండా బిగించండి లేదా మేకులు కొట్టండి.ఇప్పుడు బరువులుపెట్టండి. అవి ఈసారి వంగవు.

ఎందుచేత?

గజంబద్ద పై ఉపరితలం అణచివేయబడుతుంది.(ఉపరితలం చిన్నదవుతుంది) క్రింది వైపు ఉపరితలం విశాలమై పొడవు అవుతుంది. అవి ఒకదానిపై ఒకటి వున్నప్పుడు, అవి ఒకదానిపై ఒకటి జారినప్పుడు ఈపొడవులో తేడాలు సులభంగా వస్తుంది. వాటిని గట్టిగా దగ్గరగా బిగించినప్పుడు ఉపరితలాలు ఒకదానిపై నొకటి జారడానికి అవకాశం ఉండదు.

—బాబ్ బ్రౌన్

నేటి రైతాంగం

7 వ పేజీ తరువాయి

ఇతోధికంగా చేపడుతున్న ఈ రోజుల్లో సొంత పంటనే ఉన్నవారు ఇదివరకు ఒక గింజపండే చోటు ఇప్పుడు రెండు గింజలుపండిస్తూ ఉంటే పైరుహాజరీ భూస్వామ్యం వల్ల ఇదివరకు ఒక గింజ పండేచోటు ఇప్పుడు అరగింజ మాత్రమే పండుతున్నది. ఇది చాలా శోచనీయమయిన విషయం.

అయితే, ఇది భూ సంస్కరణ సమస్య అంటారేమో కాదు, ఇప్పుడు సరాయిగోటున్న వారిలో చైతన్యంచ్చి పొలాన్ని సొంతసాగు చేసుకునే వారికి విక్రయించడమో, లేదా గైరుహాజరీ భూస్వామ్యం మీద అదనపు పన్నులు విధించడమో చేస్తే కొంతవరకు పరిస్థితులు చక్కబడవచ్చును. అయితే, ఇది అంత సులభసాధ్యమా అంటే అదీ కాదు. ఏమయినా పైచెప్పిన రైతు కామయ్య పొలం లాంటి కమతాలను సంరక్షించ వలసిన బాధ్యత ప్రగతిపథంలో ఆలోచించేవారి అందరిమీద ఉంది. గైరుహాజరు భూస్వామ్యం మన తిండి సమస్యలో చాప క్రింద నీరులాగా ప్రాకుతూ ఉంది!

వేరుశనగపంట

ఆంధ్రప్రదేశ్‌లో 1968 అక్టోబర్ మాసాంతానికి వేరు శనగ 24,08,100 ఎకరాలలో వేసినట్లు అంచనా వేయబడింది. అంతకుముందు సంవత్సరం 27,92,900 ఎకరాలలో సాగు చెయ్య బడింది. అంటే 14 శాతం తగ్గిందన్నమాట.

రాష్ట్రంలో వేరు శనగ వర్షాధారంగాను, నీటిపారుదల సౌకర్యాల పరంగాను కూడా పండుతుంది. పంటపండే విస్తీర్ణంలో నీటి పారుదల ద్వారా సాగుబడి జరిగే ప్రాంతం 10 శాతం వుంటుంది. ఖరీఫ్ పంట వర్షంమీద ఆధారపడితే రబీపంట చాలామటుకు నీటిపారుదల సౌకర్యాలపై నఆధారపడివుంటుంది.

వేరు శనగ ముఖ్యంగా పండేజిల్లాలు కర్నూలు, అనంతపురం, కడప, విశాఖపట్నం, మహబూబ్‌నగర్, నల్గొండ, శ్రీకాకుళం, విశాఖపట్నం,రాష్ట్రంలో వేరు శనగ సేద్యం జరిగే మొత్తం ప్రాంతంలో 80 శాతం ఈ జిల్లాలలోనే జరుగుతుంది.

ఈ సంవత్సరంశ్రీకాకుళం, విశాఖపట్నం పశ్చిమ గోదావరి, అనంతపురం, నిజామాబాద్ జిల్లాలలో తప్పితే మిగిలిన జిల్లాలలో వేరు శనగ సాగుబడి ప్రాంతం తగ్గింది. దీనికి జూన్, జూలై, ఆగస్టులలో వర్షాభావం ఏర్పడటమన్న అభిప్రాయమే కారణం.

1968—69 లో ఖరీఫ్ పంట 5,72,600 టన్నులు మాత్రమే వుండవచ్చునుకొంటున్నారు. క్రిందటి సంవత్సరంలో 8,55,000 టన్నులు పండింది. అంటే 33 శాతం తగ్గిందన్నమాట.

తారాబలం

(7వ పేజీ తరువాయి)

తీరిక లేకుండా కాలం నడుస్తుంది. వారం మధ్యభాగంనుండి తొందరలు తగ్గుతాయి. కాని స్థిమితం లేకపోయినా కొన్ని ఆటంకాలున్నా ప్రయత్నాలు కొనసాగి కొన్ని కార్యాలు ఫలిస్తాయి. శుభ—పుణ్య కార్యాలు కలిసివచ్చి, విందు వినోదాలతో— విలాస జీవనం గడుపుతారు. దైవ దర్శనం— మహా పురుష ఆశీర్వాదం వంటి ఉత్తమ ఫలితాలు కూడా ప్రాప్తిస్తాయి. వారాంతంలో కుటుంబంలో చికాకులు ఆర్థికంగా వడిదుడుకులు—మాటలతో పొరబాట్లు ఉండవచ్చును. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సాధారణంగా వుంటాయి. 18,19 అనుకూలం.

తూర్పు పాకిస్తాన్ అంతటా దారుణ హింసా ప్రజ్వలన

హత్యలు, దహనాలు, దాడులు మొదలైన రాక్షస కృత్యాలు

కరాచీ, మార్చి 15 —

తూర్పు పాకిస్తాన్ అంతటా హింసాకాండ మరింత ఉధృతరూపంతో ప్రజ్వరిల్లినట్లు వార్తలు అందుతున్నాయి.

ఇటీవలి కల్లోలాలలో 80 మంది చనిపోయినట్లు, 546 గృహాలు అగ్నికి ఆహుతి చేసినట్లు అంచనా వేశారు.

ఆగ్రహపూరితమైన జనసమూహాలు గ్రామాల అధిపతుల గృహాలపైన మేయర్ల గృహాలపైన దాడులు జరుపుతున్నట్లు పత్రికా వార్తల ద్వారా తెలుస్తున్నది. ప్రభుత్వం ఈ సంఘటనలను కేవలం అల్లర్లుగా త్రోసిపుచ్చుతూ ఉన్నప్పటికీ, అధికార అంచనాల ప్రకారం 62 మంది మరణించినట్లు తెలుస్తున్నది.

మదరిపూర్‌లో 8 మంది వ్యక్తులను వీధులలో చావబాది మండుతున్న గృహాల మధ్య వారి మృత కళేబరాలను పడవేశారు.

ఇద్దరి గొంతులు కోసి శిరస్సును కళేబరాన్ని వేరు చేసేశారు.

కొందరి కళ్ళు పెరికి వేసారు.

జమాల్‌పూర్‌లో 221 గృహాలను, మానిక్ గంజిలో 225 గృహాలను పరశురామప్రీతి చేసినట్లు వార్తలవల్ల తెలుస్తున్నది. ఆ గృహాలలో నివసిస్తున్నవారిని, ఆగ్రహపూరితులైన ప్రజలు పూసకోత కోశారు.

హెచ్చు స్వతంత్ర ప్రతిపత్తిని శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా సాధించవచ్చునని, తూర్పుపాకిస్తాన్ అవామీ లీగ్ నాయకుడు షేక్‌ముజిబుర్ రెహమాన్ శుక్రవారంనాడు హామీలు ప్రకటించారో లేదో, హింసాకాండ మరింత ఉధృతమైంది.

"రాజ్యాంగాన్ని త్రోసిపుచ్చడం అసంభవమైన విషయం. రాజ్యాంగాన్ని సవరించవచ్చు," అని షేక్‌ముజిబుర్ రావల్పిండినుండి తూర్పు పాకిస్తాన్‌కు బయలుదేరి వెళ్ళడానికి ముందు పత్రికా విలేఖరులగోష్టిలో అన్నారు. రాజ్యాంగాన్ని త్రోసిపుచ్చాలంటే సైనిక శాసనం ఒక్కటే మార్గమని కూడా ఆయన అన్నారు. ఇది అస్పష్టంగా సైనిక తిరుగుబాటును గురించి హెచ్చరిక చేయడమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అశాంతి నానాటికీ ఉగ్రరూపం ధరించి అయూబ్ ప్రభుత్వం పరిస్థితిని అదుపులో పెట్టలేక విఫలం కావడమే ఈ ఊహాగానానికి కారణం.

డెల్టా గన్నవరం హత్య కేసు:

ప్రాసెక్యూషన్ ఆరోపణలు నిజంకాదని ముద్దాయిల కథనం

పార్టీ తగాదాల వలన ఈ కేసు కల్పించినట్లు

కొత్తపేట కోర్టులో వివరణ

అంబాజీపేట, మార్చి 15: తూర్పు గోదావరిజిల్లా డెల్టా గన్నవరం జంట హత్యల కేసులో మార్చి 13వ తేదీని కొత్తపేట జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ జి. ఎల్. ఎన్. సోమయాజులు నలుగురు ముద్దాయిలు బొలిశెట్టి సూర్యనారాయణ, పెది రెడ్డి రాధాకృష్ణ, సలాది జగన్నాథం అనే జగం, చిత్తం వెంకట్రావులను విచారించారు.

ముద్దాయిలు నలుగురు తమపై ప్రాసిక్యూషను చేసిన నేరారోపణను, తమకు విరుద్ధంగా చెప్పిన సాక్షుల సాక్ష్యాన్ని అబద్ధం అని పేర్కొన్నారు.

ప్రాసెక్యూషన్ సాక్షులైన రిక్షా డ్రైవర్లు శ్రీ ఎన్నాపు ఆనందరావు, శ్రీ చుట్టుగుళ్ల తాతయ్య, బంగారం వాచ్‌మెన్ శ్రీ గుత్తుల సుబ్బారావు, మరొక సాక్షి శ్రీ బొక్కా కొండయ్యల సాక్ష్యాల ఆధారంగా మేజిస్ట్రేట్ శ్రీ సోమయాజులు అడిగిన ప్రశ్నలకు ముద్దాయిలు నలుగురు సమాధానం చెపుతూ "అబద్ధం" అన్నారు.

సంఘటన జరిగిన మరునాడు మొదటి సాక్షి శ్రీ ఆనందరావు ఆ రిక్షాలు అమ్మానవడం కూడా "అబద్ధం" అన్నారు.

పత్రికా రచయిత శ్రీ కూచి గోపాలకృష్ణారావు తన సాక్ష్యంలో పేర్కొన్న అంశాలు ఏవీ తమకు తెలియవన్నారు.

మేజిస్ట్రేటు ముద్దాయిలను "ఇంకా ఏమయినా చెప్పుకుంటారా" అని ప్రశ్నించగా, బొలిసెట్టి సూర్యనారాయణ ఇలా చెప్పారు. పాత గన్నవరంలో పంచాయతీబోర్డు ఎన్నికల సందర్భంగా చాలాకాలంనుండి రెండుపార్టీలున్నవి. శ్రీ కూచి గోపాలకృష్ణారావు, శ్రీ పేరిచర్ల సుబ్బారావు, శ్రీ దొంగ సిల్వాద్రి, ఇంకా లేబరు అంతా ఒక పార్టీ. శ్రీ శింగంసెట్టి కృష్ణారావు, కాపులు, బ్రాహ్మణులు, వైశ్యులు వగైరా కాపులు అంతా వేరొక పార్టీ. రెండు టరములనుండి శ్రీ పేరిచర్ల సుబ్బరాజు ఎంత డబ్బు ఖర్చుపెట్టినా ప్రెసిడెంటు కాలేకపోతున్నారు. అందువలన శ్రీ పేరిచర్ల సుబ్బరాజు పార్టీవారు ప్రోద్బలంకొద్దీ కల్పించి నాపైన ఈ కేసును పెట్టించారు.

రెండవముద్దాయి పెద్దిరెడ్డి రాధాకృష్ణ ఇలా అన్నారు: మా వూరిలో పంచాయతీ ఎన్నికల సందర్భంలో రెండు పార్టీలున్నాయి. ఒక పార్టీ శ్రీ పేరిచర్ల సుబ్బరాజు, శ్రీ కూచి గోపాలకృష్ణారావు, శ్రీ దొంగ సిల్వాద్రి గార్లది. ఇంకొక పార్టీ నాయకుడు శ్రీ శింగంసెట్టి కృష్ణారావు. మేము శ్రీ కృష్ణారావు పార్టీ. రెండు దఫాలుగా శ్రీ సుబ్బరాజు ఒక్కొక్క దఫాకు పదిహేను వేల రూపాయలు ఖర్చుపెట్టుకున్నారు. అయినా పంచాయతీఎన్నికలలో నెగ్గలేదు. ప్రెసిడెంటు కాలేకపోయాడు. పార్టీ కక్షలకొద్దీ శ్రీ సుబ్బరాజు పార్టీవారు నాపైన ఈ కేసును అబద్ధంగా పెట్టించారు.

మూడవముద్దాయి సలాది జగన్నాథం అనే జగం ఇలా అన్నాడు: మా వూరిలో రెండు పార్టీలున్నాయి. ఒకటి శ్రీ పేరిచర్ల సుబ్బరాజు, శ్రీ దొంగసిల్వాద్రి, శ్రీ కూచి గోపాలకృష్ణారావు గారల పార్టీ: మేము శ్రీ శింగంసెట్టి కృష్ణారావుగారి పార్టీ. రెండు దఫాలుగా శ్రీ పేరిచర్ల సుబ్బరాజు పంచాయతీ ఎన్నికలలో ప్రెసిడెంటు కాలేకపోయాడు. ఆ కక్షకొద్దీ శ్రీ పేరిచర్ల సుబ్బరాజు పార్టీవారు నాపైన ఈ కేసు అక్రమంగా పెట్టించారు.

నాలుగవ ముద్దాయి చిత్తం వెంకట్రావు ఇలా అన్నాడు:

"మా పాతగన్నవరం గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు రెండు పార్టీలున్నాయి. చాలాకాలం మా గ్రామానికి శ్రీ పేరిచర్ల సుబ్బరాజు ప్రెసిడెంటు చేశారు. ఆయన పాలనలో అగ్రజాతులకు రక్షణ లేకుండా పోయింది. అప్పుడు కాపులు, బ్రాహ్మణులు, వైశ్యులు, ఒక పార్టీగా శ్రీ శింగంసెట్టి కృష్ణారావు నాయకత్వాన పార్టీ ఏర్పాటు చేసి అపుడు మా వర్గంవారలు శ్రీ కృష్ణారావును ఎలక్షనులో నిలబెట్టి రెండు దఫాలనుండి శ్రీ కృష్ణారావునే ప్రెసిడెంట్‌గా నెగ్గించాము. గత ఎలక్షనులో శ్రీ సుబ్బరాజు కనీసం మెంబరుగాకూడా కాలేదు. ఆయనపై పోటీ చేసిన ఒక కాపు కుర్రాడు నెగ్గాడు. శ్రీ దొంగ సిల్వాద్రి ఆదితర లేబరు అంతా శ్రీ సుబ్బరాజుపార్టీ. శ్రీ సిల్వాద్రి లేబరు సంఘానికి ప్రెసిడెంటు. శ్రీ సిల్వాద్రికి శ్రీ కూచి గోపాలకృష్ణ రావుకు అవిభక్తమైన స్నేహం. శ్రీ సిల్వాద్రికి పాత గన్నవరంలో రైసు మిల్లు ప్రక్కన 20 గజాలలో సారా వ్యాపారంవుంది. శ్రీ పేరిచర్ల సుబ్బరాజు పార్టీ వ్యక్తులందరూ పార్టీ కక్షలతో ఈ కేసును అక్రమంగా పెట్టించారు.

"1969మార్చి 1వతేది శ్రీ దొంగసిల్వాద్రి సాక్షులైన రిక్షా వారిద్దరిని పోలీసు వారితో కూడ తీసుకువచ్చి అబద్ధం సాక్ష్యం చెప్పించాడు."

అనంతరం "ఈ కేసు సందర్భంగా అదనపు సమాచారం సెక్షను 376 ననుసరించి ఏమైనా వుందా? అని మేజిస్ట్రేట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అసదుల్లా నుద్దేశించి ప్రశ్నించగా శ్రీ అసదుల్లా ఇలాచెప్పారు. "చార్జిషీటులో పేర్కొన్న అంశాలను వివరించారు. సాక్షుల సాక్ష్యాలతో, ఇతర సాక్షుల సాక్ష్యాలను సరిపోల్చారు. హతురాలు ఆకుపచ్చ చీర ధరించినట్లు, రిక్షా డ్రైవర్లు చెప్పారు. చార్జిషీటులో పేర్కొన్న సాక్షి కూడ రాళ్ళ గంపవద్ద పుర్రె, ఎముకలు, జుట్టు, చూసినట్లు చెప్పడం మున్నగు అంశాలు సరిపోలినట్లు చెపుతూ' 'అందమైన యువతినిముగ్గురు తీసుకు వెళ్ళి టి. బి. లో గది కాళీలేదనగా తిరిగి రైసుమిల్లులోకి తీసుకు వెళ్ళి మరల అర్ధరాత్రివేళ స్పృహలేని స్థితిలో మూలుగుతూ ఉండగా తీసుకు వచ్చి, రిక్షాలో వుంచి తీసుకు వెళ్ళి గోదావరిలో పారవేయుటకు కారణము ఏమై వున్నది? ఆవిడను పెక్కుమంది మాన భంగము చేయుట వలన స్పృహపోవుట నిదర్శనమై వున్నది. అందువలన ఈ ముద్దాయిలు నలుగురూ ఆవిడను మానభంగము చేసి ఆమె గుట్టు బయటపడునని, ఆమెను స్పృహలేని స్థితిలో గోదావరిలో పారవేయుట ద్వారా సాక్ష్యము లేకుండా చేసినారు. అందు మూలమున భారత శిక్షాస్మృతి 302, ఆర్. డబ్ల్యు 34, మరియు 376 సెక్షన్ల క్రింద చర్య తీసుకోవలసినదిగా కోరుతున్నామన్నారు.

డిఫెన్సు న్యాయవాది శ్రీ భాష్యకార్లు నాయుడు తమ తరఫు వాదన ఏమీలేదన్నారు.

ఈ దశలో విచారణ 15వతేదీకి వాయిదా పడింది. (మ. వి.)

వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో కృషికి అవార్డులు

న్యూఢిల్లీ, మార్చి 15: వ్యవసాయం, ఎగుమతుల అభివృద్ధి, కుటుంబ నియంత్రణ, పారిశ్రామిక సంబంధాలు, శాస్త్ర, సాంకేతిక విషయాలలో పరిశోధన—మున్నగు రంగాలలో గణనీయమైన కృషి చేసినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ముగ్గురు వ్యక్తులకు, మూడు కంపెనీలకు అవార్డులు బహూకరించారు.

భారతీయ పరిశ్రమల, వాణిజ్య మండలి సమాఖ్య, 1967లో ఈ అవార్డులనేర్పాటు చేసింది.

అయిదుగురు సభ్యులుగల నిర్ణేతలసంఘం సిఫార్సు ప్రకారం అవార్డులు అందుకున్నవారు వీరు:

వ్యవసాయం: జయశ్రీ టీ అండ్ ఇండస్ట్రీస్‌లిమిటెడ్ కోయంబత్తూర్. కంపెనీ అవార్డు.

ఎగుమతుల అభివృద్ధి: ముకంద్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్సు లిమిటెడ్ బొంబాయి. కంపెనీ అవార్డు.

కుటుంబ నియంత్రణ: గాడ్రెజ్ అండ్ బోయిస్ కంపెనీతాలూకు శ్రీమతి అలూ మౌడావాలా.

న్యూ సెంట్రల్ జూట్ మిల్స్ లిమిటెడ్ కలకత్తా. కంపెనీ అవార్డు.

జూరీలో డాక్టర్ పి. బి. గజేంద్రగడ్కర్, డాక్టర్ డి. ఎస్. కొఠారి, డాక్టర్ వి. శామస్వామి మొదలియార్లు ఉన్నారు.

మిగులు నిధుల వినియోగంపై ఆరోపణ

ప్రభుత్వంపై విమర్శ

హైదరాబాదు, మార్చి 15: తెలంగాణా ప్రాంతం [illegible] ప్రాంతీయ [illegible] అడ్‌హాక్ కమిటీ [illegible] తెలంగాణా ప్రాంతాల [illegible] ఆరోపించారు.

తెలంగాణా ప్రాంతంలో ఆందోళనకు ఇది కారణమని, తమకు అన్యాయం జరుగుతున్నదనే భావం దీనివల్ల ప్రబలిందని నివేదిక స్పష్టం చేసింది.

ప్రతి [illegible] తెలంగాణా నిధులవినియోగం [illegible] ఆంధ్ర ప్రాంతానికిలోటు మొత్తం [illegible] దీనివల్ల తెలంగాణాకు భారం హెచ్చినదని ప్రాంతీయ సంఘం [illegible].

రానున్న పది సంవత్సరాలలో తెలంగాణా మిగులు నిధులను ఆ ప్రాంతంలో వినియోగించగలమన్న ప్రభుత్వ వాదనను తిరస్కరిస్తూ, దీనివల్ల వెనుకబడిన ఈ ప్రాంతానికి ఒరిగేది ఉండదని అడ్‌హాక్ కమిటీ స్పష్టం చేసింది.

చట్టవిరుద్ధ చర్యల నివారణ చట్టం

కాశ్మీర్‌కు వర్తింపచేయడానికి వీలుగా సవరణబిల్లు

న్యూఢిల్లీ, మార్చి 14: చట్ట విరుద్ధ చర్యల (నివారణ) చట్టం జమ్మూ కాశ్మీర్‌లకు కూడా అనువర్తించడానికి వీలుగా కేంద్ర హోంమంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్న లోక్ సభలో ప్రవేశ పెట్టారు.

ఈ చట్టాన్ని కాశ్మీర్‌కు కూడా వర్తింపచేయడమే సవరణ లక్ష్యమని శ్రీ చవాన్ అన్నారు.

పార్లమెంటు ఈ చట్టాన్ని ఆమోదించినపుడు అది, జమ్మూ కాశ్మీర్‌కు కూడా వర్తింపగలదని ప్రభుత్వానికి సూచించబడింది. అయితే ఈ విషయంలో కొన్ని సందేహాలు ఉత్పన్నం కావడంవల్ల ఈ బిల్లు అవసరమైంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనుగడకు అగ్నిపరీక్ష

లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 15:—

భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనుగడ సందేహంలో పడిన విపరీత విషమ పరిస్థితి నేడు సమాసన్నమైనదని లోక్ సభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి గత రాత్రి స్థానిక రోటరీ క్లబ్బుతో ప్రసంగిస్తూ దేశాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ అనర్గళ ప్రసంగంలో యింకా యిలా అభిభాషించారు:

"అసలు ప్రభుత్వమే బహుముఖ్య సంఘీభావ దూరమై పురోభివృద్ధిగా ఒకే కోటదారిగా ఉంటున్న సమయంలో నేటి విషమ పరిస్థితికి ప్రతిపక్షాలు కారణమని నిందించడంలో అర్థం లేదు. సమగ్ర, సమైక్య భావ దరిద్రమైన ప్రభుత్వం తొడల ప్రజా బాహుల్యానికి విశ్వాసం కుదరడ మెట్లు? ఒక వేళ కుదిరినా ప్రభుత్వాన్ని సర్వాత్మనా బలపరచడానికి బాసటగా నిలబడడానికి కావలసిన శక్తియుక్తులు వా కెక్కడనుండి వస్తవి?

లోగడ శాసనసభలో ఎవరో గవర్నరుపై చెప్పులువిసిరారు. ఇట్టి దుస్సంఘటనలను ఖండించడానికి మాటలు చాలవు. మహాత్మా గాంధివంటి పేరుగల నవ నైతికబల సంపన్నులుగాని జవహర్లాల్ నెహ్రూ వంటి హిమాలయమూర్తులుగాని [illegible] ఆ మహాపురుషుల అడుగుజాడల వెంట నడిచే అదృష్టం నేటి ప్రజలకు కరువు కావడంవల్లనే నేడు ప్రజాస్వామ్యం మనుగడ సందేహంలో పడవలసివచ్చింది.

"ఇది ప్రాంతీయ నాయకుల శకం. ఈ ప్రాంతీయ నాయకులంతా సుసంఘటితులై ఒక్క మనిషిగా నిలబడి వ్యవహరించ గలిగినప్పుడు మాత్రమే మన దేశంలో ప్రజాస్వామ్యం విజయ పతాక నిరువీధిలో విహరించ గలదు. పోలీసు బలగం సహాయంతో ప్రభుత్వాలు పరిపాలనా బాధ్యతలను, భారాన్ని నిర్వహించడాల [illegible] పాకిస్తాన్ [illegible] నిదర్శనం.

త్రైపాక్షిక విధానం

మితవాదు లందరూ ఒక పార్టీగాను, అతివాదు లందరూ మరొక పార్టీగాను యీ రెండింటికీ చెందనివారు యింకొక పార్టీగాను, మొత్తం మూడు రాజకీయపార్టీలను మాత్రమే స్థాపించుకోవాలి. వోటింగు నిర్బంధం చేయాలి. మొత్తం వోట్లలో 51 శాతం వోట్లు గెలుచుకున్న వ్యక్తినే పార్లమెంటు, శాసనసభలకు ఎన్నికైనట్లు పరిగణించాలి. ప్రస్తుతం అమలులో వున్న పద్ధతివల్ల 10 శాతం అంతకు తక్కువ వోట్లు గెలుచుకున్నవారు కూడా శాసనసభలకు ఎన్నికైనట్లు పరిగణించ బడుతున్నారు. ఇలా ఎన్నికైనవారు అధిక సంఖ్యాకుల యిష్టానిష్టాల ప్రమేయం లేకుండా శాసనసభలలో తమ యిష్టం వచ్చినట్లు వ్యవహరించడం జరుగుతున్నది.

"నేనూ ఒకప్పుడు కాంగ్రెసుపార్టీ వాణ్ణే. ఆ పార్టీ ఆదర్శ దృక్పథాలతో నాకుగల సానుభూతి, అనుబంధం యింకా పూర్తిగా తెగిపోలేదు. 2 ఏళ్ల క్రితం లోకసభ స్పీకరుగా ఎన్నికైన వెంటనే నేను ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చాను. సభ్యులు పార్టీలు మారడాన్ని ప్రోత్సహించడం అక్రమత్వానికి కాంగ్రెసు పార్టీ కూడా పాల్పడుతున్నది. ఏ విధమైన ఆకర్షకతలనైనా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆచరణ ద్వారా ప్రోత్సహిస్తున్న కాంగ్రెసు పార్టీ యిదే పనిని యితర పార్టీలు చేసినప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఆ పార్టీలను తప్పు పట్టగలదు?

"అయితే, నేను ఒకనిష్పక్షపాతమైన వ్యక్తినైనంతమాత్రాన ఇటు కాంగ్రెసు, అటు ప్రతిపక్షాలు కూడా నాయెడల అచంచలమైన గౌరవ విశ్వాసాలు కలిగి ఉండటమే నా అదృష్టం. నా అభిప్రాయాలను పార్లమెంటు సభ్యులు నన్ను నా గదిలో కలుసుకున్నప్పుడు దాపరికం లేకుండా చెపుతూనే ఉన్నాను.

"[illegible] ప్రజాస్వామ్యం [illegible] కాంగ్రెసు [illegible] అయితే, ప్రతిపక్షాలు అంతఃకలహాలతో [illegible] విచ్ఛిన్నంగా [illegible] ఉన్నవి. కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక సిద్ధాంతం, ఆదర్శం, గమ్యం అంటూ ఉన్నట్లు లేదు. పాలక పక్షానికి ఒక సిద్ధాంతం, గమ్యం, లక్ష్యం ఉండడం మాత్రమే కాక, అది ప్రతిపక్షాలను [illegible] కాంగ్రెసు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న మాట నిజమే. అయితే, మహాత్మా గాంధి, జవహర్లాల్ నెహ్రూ వంటి దిగ్గంతులు అయుదేళ్ళ [illegible] ఆ పార్టీకి మార్గదర్శకులుగా ఉండేవారు. కాని నేడు నెహ్రూ వంటి మహా నాయకులు లేరు.

"నెహ్రూ వంటి మహానాయకులు [illegible] శుభ మహూర్తం కోసం [illegible] మహాపురుషులు మాత్రమే [illegible] ప్రజాస్వామ్యాన్ని రక్షించ గలరు."

ఏకైక [illegible] భారతంలో అట్టి మహా నాయకులు లేరని, స్త్రీలైనా, పురుషులైనా నేటి నాయకులు అంతా చోటా చోటా ప్రాంతీయ నాయకులు మాత్రమే అని, ఏకైక [illegible] పరిస్థితుల దృష్ట్యా ఆ పరిస్థితిని [illegible] రాజ్యాంగ చట్టాన్ని సవరించినా తప్పు లేదని, రాజ్యాంగ [illegible] ప్రజలకు [illegible] అని శ్రీ రెడ్డి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు.

సోవియెట్ యూనియన్, చైనా సరిహద్దుల మూసివేత

మాస్కో, మార్చి 15: ఉత్తర వియత్నాంకు వెళ్ళే సోవియట్ సరఫరాలనాపు నిరోధించడానికి చైనా తన సరిహద్దులను మూసివేసినట్లు సోవియట్ విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ వర్గాలవారు నిన్న తెలిపారు.

సోవియట్ ఉత్పత్తులు ఏవీ ఉత్తర వియత్నాంకు వెళ్ళకుండా, అటునుంచి ఏవీ రాకుండా సరిహద్దులను ఇలా మూయడం పూర్తిగా తమను బహిష్కరించడమే. ఈ చర్యలో చైనా అంతరార్థం ఏమిటో తెలియదని వీరు అన్నారు.

(తాజా వార్తలు—1 వ పేజీలో)

కె.వి. నారాయణరెడ్డిపై విద్యార్థుల 'ముట్టడి'

వరంగల్, మార్చి 15: విద్యార్థి కార్యాచరణ సంఘం నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, తాము కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డిని నిన్న ఉదయం ముట్టడి పదవికి రాజీనామా చేయాలని కోరినట్లు తెలిపింది.

మంత్రి ఒక వివాహానికి హాజరై హైదరాబాదుకు కారులో తిరిగి వెళుతుండగా విద్యార్థులు ముట్టుముట్టినట్లు, పోలీసుల జోక్యం సిమ్మట మంత్రిని వెళ్లనిచ్చినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

యూనివర్సల్ స్క్రూస్

MANUFACTURERS
UNIVERSAL SCREW FACTORY
CHHEHARTA (AMRITSAR)

CONTACT:
R. S. MONEY & SONS
228, GOVINDHAPPA NAICK ST.,
MADRAS-1.



బాలు బేరింగులు రాపిడిని అరికట్టుటకు: అతి ముఖ్యమైనవిగాన ఎల్లప్పుడు N B C బేరింగులనే వాడండి.

ఆంధ్ర జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
ది ఈశ్వర్ ట్రేడింగ్ కంపెనీ
కాన్వెంటువీధి—పో. బా. నెం. 80,
విజయవాడ — 1.
Phone: 3563 Gram: "HARDWARE"
A-2

ఏ ఉక్కు బీరువా గురించియైనా చాల ప్రత్యేక లక్షణం ఏమిటి?



చందన్ బీరువాలు గురించి ప్రతీ లక్షణం ప్రత్యేకత గలదే



ఎంతో చూడ సొంపైనవి, రూపులో చాల సన్నమైనవి మరియు సుందరమైనవి. వీళ్ళ తరబడి మన్నుటకు, ఉపయుక్తమైయుండుటకు, ప్రత్యేక "సీల్డింగ్" విధానముతోను, తుప్పు నిరోధక ముగను చేయబడినవి. మీ అలంకరణకు అనువగునట్లు ఆకర్షణీయంగా రంగువేయబడినవి. ఒక చందన్ క్యాబినెట్ గృహములందు, ఆఫీసులందు, హాస్టల్స్‌యందు మరెక్కడైనా సరే ఒక ఆకర్షణీయమైన, ఉపయుక్తమైన సొత్తు!

ఈ ఆరు నమూనాల నుండి మీ అవసరాలకు తగినట్టి సరియైన క్యాబినెట్‌ను ఎంచుకోండి!

యూనివర్సల్ మరియు గ్లాస్ డోర్ 981 మిమీ x 914 మిమీ x 483 మిమీ
సెరెనా 1676 మిమీ x 838 మిమీ x 483 మిమీ
గాంటెడ్ 1270 మిమీ x 762 మిమీ x 432 మిమీ
బోర్డుకల్ మరియు లైబ్రరీ 1981 మిమీ x 1067 మిమీ x 610 మిమీ



చందన్—అందమైన అన్ని రకాల స్టీల్ ఫర్నిచర్ కోసం
చందన్ మెటల్ ప్రొడక్ట్సు ప్రైవేటి లిమిటెడ్
గోత్రీ రోడ్, బరోడా-3
everest/315a/CMP TL

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లో అధికారం పొందిన డీలర్లు: గుంతకల్: వాణి ఎలెక్ట్రికల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్. పాలకొల్లు, ఏలూరు: రాధా మోహన్ సెంటర్ ప్రైజెస్, రాజమండ్రి: కాకినాడ. శ్రీ లక్ష్మి ఏజెన్సీస్ విశాఖపట్నం: మెహిదీ ఆఫీస్ స్టోర్స్. ఇంకను ఇతర రాష్ట్రాలలో. ప్రాతినిధ్యంలేని జిల్లాలకు డీలర్‌షిప్ ఎంక్వయిరీలు కోరడమయినది

సేఠ్ కెమికల్ వర్క్స్
160, [illegible], కలకత్తా-7.

[illegible]: మెస్సర్స్ టి. టి. ఎస్. అండ్ కంపెనీ
3-64, [illegible], సికింద్రాబాద్—3. (ఏ. పి.)

తెలంగాణాలో జూనియర్ కళాశాలలు

వచ్చే విద్యా సంవత్సరంనుండి ఏర్పాటు చేయడానికి తనిఖీ కమిషన్ల నియామకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 : వచ్చే విద్యా సంవత్సరం నుండి తెలంగాణాలో ఉన్న సెకండరీ, మల్టీపర్పస్ పాఠశాల లన్నింటినీ జూనియర్ కళాశాలలుగా మార్చే విషయమై పరిశీలించడానికిగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం తనిఖీ కమిషన్లను నియమించింది. ఈ కమిషన్ల చైర్మన్లు ఆ ప్రాంతంలో వున్న పాఠశాల లన్నింటినీ తనిఖీ చేసి, మార్చి 21 వ తేదీలోగా విశ్వవిద్యాలయానికి తమ నివేదికలు పంపవలసి ఉంది.

హైదరాబాద్, మార్చి 15: నేడిక్కడ ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో విద్యార్థుల ప్రదర్శనల సందర్భంగా ఒక యూనివర్శిటీ ప్రొఫెసర్ కారు డ్రైవరుకు రాయివచ్చి తగిలి గాయ పడ్డాడు. డ్రైవరును చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.

బైబిల్ ఈ విధముగా చెప్పుచున్నది



"ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. (రోమా 3:23). నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు. మన నీతిక్రియలు మైలగుడ్డలతో సమానమని ఒక గొప్ప ప్రవక్త సెలవిచ్చి యున్నాడు, మానవుడు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు బదులుగా సృష్టమును పూజించెను. అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారి నప్పగించెను. ఈ భయంకరమైన పాపదాసత్వమునుండి వెలుపలికి వచ్చుట నీకిష్టమైతే జీవితప్రకాశ పత్రికలకు వ్రాయుము.

రామాయపట్టణము, నెల్లూరు జిల్లా.

A-3

నేడే సర్కారుజిల్లాల శాసనసభ్యుల సమావేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15: సర్కారు జిల్లాలకు చెందిన శాసన సభ్యులు మార్చి 16 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడ కొత్త ఎం. ఎల్. ఏ. క్వార్టర్స్‌లోని లెజిస్లేటర్ల క్లబ్‌లో సమావేశం కాబోతున్నారు.

ఈ జిల్లాలోని మెట్ట తాలూకాలలో కరువు పరిస్థితులను గురించి, గోదావరి బరాజ్, డ్రైనేజి పథకాలు, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో ఇరిగేషన్ ఆధారాలు—మున్నగువిషయాలను గురించి వీరు ఈ సమావేశంలో చర్చించ నున్నారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితినిగురించి కూడా చర్చిస్తారని తెలుస్తున్నది.

పబ్లిక్ అకౌంట్సు కమిటీ సభ్యుల ఎన్నిక

శ్రీ బి. వి. సుబ్బారెడ్డిచే జాబితా విడుదల

హైదరాబాద్, మార్చి 15: 1969—70 ఆర్థిక సంవత్సరానికి వివిధ కమిటీలకు యీక్రింది సభ్యులు ఎన్నుకోబడ్డారని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ: సభ్యుల పేర్లు—శ్రీయుతులు డి. వెంకటేశం, ఆర్. సత్యనారాయణరాజు, జి. లచ్చన్న, డి. పాండురంగారెడ్డి, డి.నరసింహం, కె. గోవిందరావు, టి. హిహిదావు, ఎస్. గణేశ్వరరావు, కోన ప్రభాకరరావు, ఏ. భాస్కరరావు, రాముభూపాల్ రెడ్డి, డి. కొండలరావు, కె. రాజమల్లు, పరిగి రామరెడ్డి, ఎం. ఎం. హాసీం, డి. వెంకయ్య, శ్రీమతి టి. ఎస్. అనసూయ ఒక ఖాళీ తరువాత పూరించబడుతుంది. శ్రీ జి. లచ్చన్న యీకమిటీకి అధ్యక్షులుగా పేర్కొనబడ్డారు.

సభాహక్కుల సంఘం—సభ్యుల పేర్లు—శ్రీయుతులు డాక్టర్ టి. ఎస్. మూర్తి, కె. వెంకటేశ్వరరావు, ఎస్. రాములు, ఎ. ఈశ్వరరెడ్డి, సి. హెచ్. వెంకయ్య, జి. నారాయణరెడ్డి, కె. లక్ష్మీనరసింహారావు, జి. సత్యనారాయణరావు, ఆర్. రామసుబ్బారెడ్డి, వి. మునుస్వామప్ప, టి. సి. మరెప్ప, గడ్డెన్న, జి. వెంకటరెడ్డి, టి. చిట్టిబాయుడు శ్రీమతి కమ్మూరిదేవి, డిప్యూటీ స్పీకరు వాసుదేవ కృష్ణాజీ నాయక్ యీసంఘానికి అధ్యక్షులుగా పేర్కొనబడ్డారు.

అంచనాలసంఘం — సభ్యుల పేర్లు — శ్రీయుతులు కుడిపూడి ప్రభాకరరావు, బద్రీ విశాల్‌పిట్టి, సుల్తాన్ సాలాఉద్దీన్ ఒవాసీ, ఆర్. భీమారావు, డి. సత్యనారాయణ, వై. వెంకటరావు, చౌదరిసత్యనారాయణ, కె.అచ్యుతరెడ్డి, ఎన్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు, ఇ. వాడపల్లి, సి. హెచ్. ఎన్. ఆర్. ఎస్. మూర్తి రాజా, సి. హెచ్. వెంకటరావు ప్రగడ కోటయ్య, జి. సి. వెంకన్న, పి. ఒ. సత్యనారాయణరాజా, ఎ. వాసుదేవరావు, పి. నరసింహారావు, టి. రంగారెడ్డి, శ్రీ కె. అచ్యుతరెడ్డి యీసంఘానికి అధ్యక్షులుగా పేర్కొనబడ్డారు.

కళ్యాణ మండపానికి శంకుస్థాపన

రేపల్లె, మార్చి 15: రేపల్లెలోని శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రం పై భాగంలో కళ్యాణ మండప నిర్మాణానికై శ్రీ హనుమాన్‌కాళీ ప్రసాద్‌బాబు ఇటీవల శంకుస్థాపన చేశారు. తర్వాత జరిగిన భక్తుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడు నిత్యం భగవన్నామం జపించాలని అన్నారు. తొలుత శ్రీ బాబుగారిని పూరేగించారు. ఈ కార్యక్రమాన్ని రేపల్లె వైశ్యసంఘం వారు నిర్వహించారు. (మ.వి)

మార్చి25 లోగా తెలంగాణా రక్షణలు అమలు జరపాలి

—కరీంనగర్ జిల్లా మహాసభ తీర్మానం

కరీంనగర్, మార్చి 15 .తెలంగాణారక్షణల సమైక్య ఉద్యమం కరీంనగర్‌జిల్లా శాఖ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతను సమావేశమై తెలంగాణా ప్రజలకు హామీ యివ్వబడిన రక్షణలు అమలు జరుపుటలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం విఫలం కావడంపట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తూ, ప్రజల ఆందోళనపట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరిని తెలంగాణా శాసన సభ్యుల వైఖరిని విమర్శిస్తూ, తెలంగాణా రక్షణలను అమలు జరపడానికి మార్చి 25లోపున చర్యలు గైకొననిచో బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గం, తెలంగాణా శాసనసభ్యుల రాజీనామాలను ఈ ఉద్యమం కోరగలదని తీర్మానించారు.

తెలంగాణా ప్రజల న్యాయమైన హక్కులను సాధించుకునేందుకుగాను కరీంనగర్‌జిల్లాకు చెందిన తెలంగాణా శాసనసభ్యులు, జిల్లాపరిషత్తు, పంచాయతీ సమితులు, గ్రామపంచాయతీలు, సహకార తదితర సంఘాల అధ్యక్షులు మార్చి 31వ తేదీలోపున తమ పదవులకు రాజీనామా చేసి ఈ ఉద్యమంలోవిల్గొనాలని కూడా ఈ తీర్మానంలో కోరారు.

గత బుధవారంనాడు ఈ సమావేశానంతరం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు, తాము కోరిన షరతు ప్రకారం తెలంగాణా శాసనసభ్యులు రాజీనామా చేయని యెడల సమైక్య ఉద్యమం(యునైటెడ్ ఫ్రంట్) హరిచే రాజీనామా చేయించడానికి పత్తి డి గొని రాగలదని "ఆంధ్రప్రభ"కు తెలియజేశారు.

కరీంనగర్ జిల్లాలోని గ్రామ పంచాయతీలు, సమితులు, తదితర ప్రజా ప్రతినిధులు మహాసభ ఈ విషయంలో తుదిగా చర్చించేందుకు మార్చి25వ తేదీన కరీంనగర్‌లో జరుగుతుందని కూడ ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయం పవిత్రతను కాపాడి దుండగుల అల్లరులకు అవకాశం లేకుండా చెయ్యాలన్నారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దర్యాప్తు చేయించాలని డిప్యూటీస్పీకర్ న్నారు.

సామూహిక నిరాహార దీక్ష

హైదరాబాద్, మార్చి 15: శాసనసభ మందిరానికి ఎదురుగా ఉన్న రోడ్డుప్రక్కన నేడు 12 మంది యువకులు ఏకాహ జట్టు వారి నిరాహారదీక్ష ప్రారంభించారు.

తెలంగాణాకు న్యాయంజరుగునట్లు చూచు నిమిత్తం 8 రోజులుగా నిరాహారదీక్ష జరుపుచున్న మాజీ శాసనసభ్యుడు శ్రీ కొరపాటి కవట్టాభిరామయ్యను ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన తరువాత ఆ స్థానంలో ప్రత్యేక తెలంగాణావాదులు యీ సామూదాయక నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఉస్మానియా ఆసుపత్రికి తరలించబడిన శ్రీ కొరపాటి ఆహారం తీసుకొనడంలేదు. మాజిస్ట్రేట్ ఉత్తరువు లేనిదే అతనికి బలవంతంగా ఆహారమివ్వడానికి వీలులేదని వైద్యులు తెలియచేశారు.

ప్రభుత్వం శ్రీ కొరపాటి పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టుచున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో అత్యాచారం అసెంబ్లీలో శ్రీ జైపాల్‌రెడ్డి విమర్శ

హైదరాబాద్,మార్చి 15: కొంత మంది విద్యార్థులు తరగతులకుహాజరు కావలసిందిగా ఇతర విద్యార్థులకు నచ్చ చెప్పడం కొసంఉస్మానియావిశ్వవిద్యాలయఆవరణలో ప్రవేశించినపుడు అక్కడ పోలీసులు లేని సంగతిని శ్రీ జైపాల్‌రెడ్డి(కాంగ్రెస్)నిన్న అసెంబ్లీలో స్పీకర్ దృష్టికి గొనివచ్చారు. విద్యార్థులను కొందరు గూండాలు కొట్టారని, విద్యార్థులు తరగతులు హాజరు కావడానికి యిష్టపడుతున్నారనీ వారికి విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రవేశించే సౌకర్యాలు కలిగించాలనీ ఆయన అన్నారు.

అసెంబ్లీ భవనంలో కట్టుదిట్టాలు

హైదరాబాద్, మార్చి 15: శుక్రవారం నాడు జరిగిన ప్రత్యేక తెలంగాణా ప్రదర్శనల దృష్ట్యా శాసనసభ ఆవరణంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు.

అసెంబ్లీ హాలుకు వివిధ గేట్ల వద్దను, వెలుపలను, లోనికి ప్రవేశించే ప్రేక్షకులను పరిశీలించి ప్రవేశానికి అనుమతిస్తున్నారు.

లారీల ప్రవేశ ద్వారాలవద్దకూడా గట్టి తనిఖీ ఏర్పాటు చేయబడింది. ప్రేక్షకుల గాలరీవద్ద కూడా గట్టి కట్టుదిట్టం చేశారు. ప్రేక్షకుల గాలరీలలో సగానికి సగంమంది కూడ కనుపించడంలేదు. లోపల వరండాలు దాదాపు ఖాళీగా అగుపించాయి.

పాఠశాలలకు విద్యార్థుల హాజరు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15: నగరంలో నేడు చాలా పాఠశాలలు మామూలుగా పని చేశాయి. కొన్నింటిలో 90 శాతం మేరకు విద్యార్థులు హాజరయ్యారని అధికార వర్గాల వారు చెప్పారు.

మెథాడిస్టు బాలుర ఉన్నత పాఠశాల మినహా మిగిలిన క్రిస్టియన్ పాఠశాలలన్నీ మామూలుగానే పనిచేస్తున్నాయి.

రిలే నిరాహారదీక్షలు మామూలుగానే సాగుతున్నాయి.

విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్, మార్చి 15: ప్రత్యేక తెలంగాణావర్గం విద్యార్థి నాయకుడు శ్రీ ఎ. శ్రీధరరెడ్డి, మరి యిద్దరు విద్యార్థులను పోలీసులు ఈప్రదర్శనల సందర్భంలో అరెస్టు చేశారు.

తలా రు. 2ల జరిమానా

హైదరాబాద్, మార్చి 15: అసెంబ్లీ భవనంలో ప్రత్యేక తెలంగాణా నినాదాలుచేసిన 14 మంది యువకులను పోలీసులు మేజిస్ట్రేట్ సమక్షంలో హాజరు పెట్టారు. మేజిస్ట్రేట్ వారికి తలా రెండు రూపాయలు జరిమానా విధించారు. ప్రభుత్వభవనంలో గందరగోళం చేసినందుకు మామూలు కేసు పెట్టి ఈ జరిమానా విధించడం జరిగింది.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు పొడిగింపు

హైదరాబాద్, మార్చి 15: జంట నగరాలలో నేటి రాత్రినుండి 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను మరొక వారం పొడిగించినట్లు పోలీస్(శాంతి భద్రతలు) డిప్యూటీ కమీషనర్ ప్రకటించారు.

జనవరి నెలలో తెలంగాణా ఉద్యమంప్రారంభమైనప్పుడు జంట నగరాలలో నిషేధాజ్ఞలు విధించారు.

కళాశాలాధ్యాపకుల నిరాహారదీక్ష కొనసాగింపు

హైదరాబాద్, మార్చి 15 : కరువు బత్తెం పెంపుదలను కోరుచూ శాసనసభ భవనముందు కళాశాలాధ్యాపకులు చేయుచున్న నిరాహారదీక్ష నేడుకూడా కొనసాగుచున్నది. నేడు 8 మంది జట్టులుగా నిరాహార దీక్ష జరుపుచున్నారు. నిన్న ఆరుగురువారు తమే పాల్గొన్నారు.

ఈనిరాహారదీక్షలో పాల్గొనుచున్నవారు. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతీయులలో శాఖలు గల అనుబంధ కళాశాల ఉపాధ్యాయ సంఘం, ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘ కార్య నిర్వాహకవర్గ సభ్యులు.

హౌస్ సర్జన్ల నిరాహార దీక్ష కొనసాగింపు

హైదరాబాద్, మార్చి 15: తమ స్టైపెండును పెంచవలసిందిగా కోరుచూ హౌస్‌సర్జన్లు నేటికి 6 రోజులుగాఏకాగ్రహ నిరాహారదీక్ష జరుపుచున్నారు.

నేడు డాక్టర్ నరకంటిరావు, డాక్టర్ ఎం.బి. సుందర్ గార్లు నిరాహారదీక్ష జరుపుచున్నారు.

హైదరాబాద్‌లో లాఠీచార్జీపట్ల నిరసన

విశాఖపట్నం, మార్చి 15: హైదరాబాద్‌లో మెడికల్ కాలేజీ విద్యార్థులపై జరిగిన లాఠీ ప్రయోగాన్ని నిరసిస్తూ, ఆ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలనీ, హౌస్ సర్జన్ స్టైపెండు రు. 150 నుంచి రు. 200 లకు పెంచాలనీ కోరుతూ ఇక్కడ బదువుండల మందికి పైగా వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు 13 వ పురవీధులవెంట పూరేగింపు జరిపారు.

నేటికి 12 రోజులుగా హౌస్ సర్జన్లు సమ్మె చేస్తున్నారు. హౌస్ సర్జన్ల అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి. సత్యనారాయణ శర్మ 13న 48 గంటల రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.

వివిధ వైద్య సంఘాలు హైదరాబాదులో లాఠీ చార్జీపట్ల గర్హిస్తూ, తీర్మానించాయి.

హౌస్‌సర్జన్లు సమ్మెమూలంగా ఆసుపత్రి పని పెరిగి పోతున్నందున లోగుల ప్రవేశంపై ఆంక్షలు విధించాలని అసిస్టెంటు సర్జన్ల కార్యవర్గం కె.జి.ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కోరింది. (మ.వి.)

రాష్ట్రంలోఅణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు కేంద్రానికి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15: ఆంధ్రప్రదేశ్‌లో అణువిద్యుత్ కేంద్రాన్ని ఒకదానిని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

సోమశిల సమీపంలో ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించే నిమిత్తం 1962లో అణుశక్తి వ్యవహారాల కమిషన్ వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై కేంద్రంతో సంప్రతిస్తూనే ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ప్రశ్నల సమయంలో శ్రీ ఆర్. మహానంద (డి. ఎఫ్) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం రాష్ట్రప్రభుత్వం ఎదురు చూస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టు ఏర్పాటయ్యే ప్రాంతంలో ఒక మైలు దూరం వరకు మరింకేమీ ఉండడానికి వీలులేదని కేంద్రం తెలియజేసిందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ షరతుకు అంగీకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఈ అణువిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు.

దక్షిణమండల గ్రిడ్

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజా (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అంతరరాష్ట్ర విద్యుచ్ఛక్తి సర్వీసులు కలపడం పూర్తయిన వెంటనే దక్షిణమండల గ్రిడ్ పనిచేయడం ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

మద్రాసు—మైసూర్ అంతర రాష్ట్ర విద్యుచ్ఛక్తి సర్వీసు కలపడం పూర్తయిందనీ, మద్రాసు—కేరళ, ఆంధ్రప్రదేశ్—మద్రాస్, ఆంధ్రప్రదేశ్—మైసూర్‌ల మధ్య పని చురుకుగా సాగుతున్నదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

నెల్లూరుజిల్లాలో రాకెట్ ప్రయోగ కేంద్రం

దేశంలో రెండవ రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట వద్ద ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని పరిశ్రమల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి చెప్పారు. శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (డి.ఎఫ్) ప్రశ్నకు సమాధానమిస్తూ, అణుశక్తి వ్యవహారాల కమిషన్ ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించిందని మంత్రి చెప్పారు.

టాటా కంపెనీలో షేర్లు

శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం బొంబాయిలోని టాటాఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీలో రు 44,21,200లు మేరకు సాధారణ షేర్లు, ప్రిఫరెన్సు షేర్లలో పెట్టుబడి పెట్టిందని శ్రీ గురుమూర్తి చెప్పారు.

శ్రీ పి.ఒ. సత్యనారాయణరాజా ప్రశ్నకు సమాధానమిస్తూ, కర్నూలు జిల్లా ఆదోనిలో వనస్పతి తయారుచేసే ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి సంబంధించి వచ్చిన ఒక దరఖాస్తును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పరిశ్రమల మంత్రి చెప్పారు. ఈ ఫ్యాక్టరీని ఏర్పాటుచేయడానికిసుమారుగా రు16.20లక్షలు కావచ్చునని ఆయన చెప్పారు.

సింగరేణి బొగ్గుగనుల వద్ద రు 30.2 కోట్ల విలువజేసే బొగ్గు వృధాపడి ఉన్నదనీ ఈ బొగ్గును ఏదోవిధంగా వంపిణేయడానికి తీవ్రంగా కృషి జరుగుతున్నదని కూడా శ్రీ గురుమూర్తి చెప్పారు.



మినిట్ జలుబుల-నొప్పి నివారిణి నిమిషాల మీద, ఒకే సారి రెండు విధాలుగ పని చేయునట్లు, సూత్రీకరింప బడింది. జలుబు చేసినప్పుడు ఉపయోగిస్తే, జలుబు ధారమును తగ్గించి, సులభంగ ఊపిరి పీల్చుకొనునట్లు చేస్తుంది. మినిట్ వేట్లులను. నొప్పులను సమర్థంగా తీసేస్తుంది. ఎందుకంటే, అందులో బాహ్య బాధా నాశక మైన మెథిల్ సాలిసిలేట్ ఉంది. కుటుంబమంతటికి పనికి వచ్చే నివారిణి మినిట్. ఎప్పుడు ఒక సీసా ఇంటిలో ఉంచవలెను.

మినిట్

జలుబులు-నొప్పి నివారిణి-మినిట్

సత్వర, శమనకర ద్వివిధ చర్యకొరకు

GMMR 3 TL

జేఫ్రీ మెనర్స్ అండ్ కం, లి.

డిస్కౌంట్ అమ్మకం

calli—cloth Retail Shop

(కాలి మిల్స్ గుడ్డలు, అహమ్మదాబాద్)

సంతోషపూర్వకముగా ప్రకటించునదేమన విశిష్టమైన రకాల సాలుసరి క్రియరెన్సు అమ్మకములు

29-3-69 వరకు పొడిగింపబడినది.

వారి దిగువ కాలిక్లాత్ రిటైల్ షాపులలో జరుగును.

క్యాలి—క్లాత్® రిటైల్ షాప్

సిల్వర్ జ్యూబిలి పార్కు రోడ్, బెంగళూరు 2.

2. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
527, సంపిగె రోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు-3.

3. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
9వ మెయిన్ రోడ్డు, 3వ బ్లాకు (కెనరాబ్యాంకు ప్రక్కన)
జయనగర్, బెంగుళూరు-11.

4. క్యాలి - క్లాత్ రిటైల్ షాపు
మిల్రగెన్ సెంటర్, బెంగుళూరు-1.

ఇపుడే ప్యాకింగు విప్పడమైనది.

కాలి-కుట్, కాలి-సెంత్ చీరలు, కాలి-ఎన్లర్ ధోవతులు, కాలినిట్ షర్టింగులు, అనేక రకముల 'కాలిస్ట్రెచ్' పాంట్సు, కార్డిగన్స్, స్పోర్ట్స్-వేర్, స్కార్ఫ్ పాంట్సు వగైరా వగైరా.

రోజా

సువాసన
అక్కపొడి — పొగాకు
తయారుచేసినవారు: ఎస్. వి. కె. ఎం. అండ్ సన్స్, దిండిగల్. (తమిళ్‌నాడు)

సపట్ లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు!

SAPAT & CO., BOMBAY 2.

ఏజంటు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ—2.

జి-11 గల సింథాల్ యిప్పుడు ఎక్కువ సువాసన సమృద్ధియైన నురుగును యిస్తుంది

మీకు లాభసాటిగా ఉండేలా రెండు సైజులలో లభిస్తోంది

ఈ క్రొత్త, మధ్య రకపు సింథాల్ మీరు కొనగలిగే ధరలో లభిస్తోంది. ఈ సబ్బులో ఒక ధర తప్ప తక్కినవన్నీ ఎక్కువే. ఎక్కువ సువాసన—ఆహ్లాదకరముగా చాల సేపు నిలిచి ఉంటుంది.

ఎక్కువ నురుగు—మృదువుగా, సమృద్ధిగా ఉంటుంది. ఒక్క సింథాల్ లోనే గల, సాటిలేని జి-11 మిమ్మల్ని రోజంతా హాయిగా ఉంచుతుంది.

CINTHOL

INTERPUB/CS/16A TEL

భరించలేని బాధా?
మిక్కిలి శక్తివంతమైన నివారిణిని వాడండి
సాల్‌జాన్
అదే! రంగురంగుల మాత్ర అదే!
తలనొప్పి. జలుబు. ఒంటినొప్పులు.
పంటినొప్పి. కండనొప్పులు. ఫ్లూ.
సాల్‌జాన్ మిక్కిలి శక్తివంతమైన రంగురంగుల మాత్రలని జ్ఞాపకం వుంచుకోండి



కొయ్యలగూడెం సమితిలో అభివృద్ధి పథకాలు

జిల్లా అభివృద్ధిమండలి సమావేశంలో కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

ఏలూరు, మార్చి 15: జిల్లా అభివృద్ధి మండలి కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను కొయ్యలగూడెం పంచాయతీ సమితి కార్యాలయంలో సమావేశమై గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలు, కృత్రిమ విత్తనాల ఉత్పత్తి, చెరువు కంతాలలో బావుల త్రవ్వకం, మంచినీటి సరఫరా పథకాలు, స్వల్పనీటి వసరుల కార్యక్రమాలను సమీక్షించింది.

కొయ్యలగూడెం గ్రామంలో విద్యుచ్ఛక్తి పథకం అమలు జరపడం పూర్తి అయింది. నూరు వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నది. పోలవరం తాసిల్దార్ 32 మందిరైతులకు రు11,500లు తక్కావీ ఋణాలు మంజూరు చేశారు.

జంగారెడ్డిగూడెంలో విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్ నెలకొల్పే పథకం ఇప్పటికప్పుడే మంజూరు చేయబడిందని కొయ్యలగూడెం బ్లాకులోని 22 గ్రామాల నుంచి 725 దరఖాస్తులు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా కోరుతూ అందినవనీ తెలియజేశారు. వాటా మూలధనం క్రింద 400 మంది దరఖాస్తుదారుల వద్ద నుంచి రు. 21,000లు వసూలు చేయబడింది. విద్యుచ్ఛక్తి బోర్డుకు జమకట్టేందుకు ఒక్కొక్క దానికి రు2500లు వంతున భూమి తనఖాబ్యాంకు మంజూరు చేసిందన్నారు. పర్రెంపూడి రైతులు దాదాపు 100 మంది తలొక రు 250లు విరాళాలు చెల్లించగలమని తెలియజేశారు.

లక్కవరం, జంగారెడ్డి గూడెం గ్రామాలలో ఐ.ఆర్.8, కృత్రిమ జొన్న, బజ్రా, మొక్కజొన్న, నాటుపుగాకు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ సమితిలోని తిరుమలాపురం గ్రామంలో శ్రీ కె.ఎల్. వీరరాజు అను రైతు ఎకరానికి 22 క్వింటాళ్ళు కృత్రిమ జొన్న పండించారు.

ఈ సమితిలో చెరువుకంతాలలో నోరు బావుల ఏర్పాటుకు ఆరు చెరువులు ఎన్నిక చేయబడినవి. జిల్లా బోర్‌వెల్స్ అభివృద్ధి పథకాల అభివృద్ధికై 36 దరఖాస్తులు వచ్చాయి. భూమి తనఖాబ్యాంకు ఈ ప్రయోజనానికై రైతులకు ఋణాలు ఇస్తున్నారు.

వచ్చేనెలలో మంచినీటి కొరత తీర్చడానికి బోర్‌వెల్స్ పథకాలు వివిధ గ్రామాలలో అమలు జరుపబడుతున్నాయి. రు. 14,000 వ్యయంతో7 చెరువులు మరమ్మతు చేయబడుతున్నవి.

రైతులకు స్వల్పకాలిక పరపతి క్రింద రు. 4.69 లక్షలు పంపిణీ చేయబడినవి.

'ప్రజాస్వామ్య రక్షణ దినం'

ఈనెల 17న

హైదరాబాద్, మార్చి 15: ప్రత్యేక తెలంగాణాకోసమై ఆందోళన జరుపుతున్న తెలంగాణా పీపుల్స్ కన్వెన్షన్ ఈ నెల 17వ తేదీన "ప్రజాస్వామ్య రక్షణ దినం" పాటించడానికి నిర్ణయించింది. తెలంగాణాఅంతటా ఆరోజున నల్లబాడ్జీలు ధరించిన వలంటీర్లు అన్ని ప్రభుత్వ సంస్థలపైన పికెటింగ్ జరుపుతారని ఈ కన్వెన్షన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.

రష్యన్ నాయకులతో శిఖరాగ్ర చర్చలు

ఇప్పట్లో అవకాశంలేదని నిక్సన్ ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 15: రష్యన్ నాయకులతో శిఖరాగ్ర చర్చల అవకాశం అద్యతనభంలో లేదని ప్రెసిడెంట్ నిక్సన్ నేడు ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు క్రిందస్థాయిలో చర్చలు కొనసాగుతున్నవని, ఇంకా శిఖరాగ్ర చర్చల ఘట్టం చేరుకోలేదని ఆయనఅన్నారు.

SIEMENS

మీ మోటరుకు కనురెప్పలాంటి కాపలాదారు-



క్రొత్త సీమెన్స్ మేన్యుయల్ స్టార్ డెల్టా స్టార్టరు!



ఓవర్‌లోడ్, సింగిల్ ఫేజింగ్ వగైరా పరిస్థితుల నుంచి మీ మోటరును రక్షించుటకు వలయు పద్ధతిలో రిలేలు ఈ స్టార్టరులో అమర్చబడినవి.

పూర్తి వివరాలకు, సీమెన్స్‌వారి అనుమతిపొందిన డీలరును సంప్రతించండి.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సీమెన్స్ ఇండియా లిమిటెడ్
అహమదాబాద్ · బెంగుళూరు · బొంబాయి · కలకత్తా · హైదరాబాద్ · లక్నో · మద్రాస్ · నాగపూర్ · న్యూఢిల్లీ · పాట్నా · పూర్ కేలా · త్రివేంద్రమ్ · విశాఖపట్నము.

అధికారం పొందిన డీలర్లు: సికింద్రాబాద్: పట్నీ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్., యింజనీరింగ్ సేల్సు అండ్ సర్వీస్ కార్పొరేషన్, అగ్రోలైన్సు., హిందూపూర్: స్వామి ఏజన్సీస్., చీరాల: యునైటెడ్ ఎలెక్ట్రిక్ ఏజన్సీస్, మహబూబ్‌నగర్: ఎస్. బి. ఎలెక్ట్రికల్స్, సేల్స్ అండ్ సర్వీస్. విజయవాడ: గురుదత్త ఎలెక్ట్రికల్స్, కుసుమ హరనాధ్ ఇంజనీరింగ్ కంపెనీ., రాజమండ్రి: చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్, విజయనగరం: సన్ యింజనీరింగ్ కంపెనీ, నిడదవోలు: వేణుగోపాల్ యింజనీరింగ్ కంపెనీ.

ఆదిలాబాద్ జిల్లాలో 12 లిఫ్ట్ ఇరిగేషన్‌పథకాలు

రాష్ట్ర అభివృద్ధి బోర్డుకు సిఫార్సు చేసినట్లు కలెక్టర్ శ్రీ అల్లాయార్‌ఖాన్ ప్రకటన

ఆదిలాబాద్, మార్చి 15 ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిమండలి, కలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ అధ్యక్షతను సమావేశమై వివిధ పంచాయతీ సమితులలో 12 లిఫ్ట్ఇరిగేషన్ పథకాలను అమలుజరపడానికి ఆమోదించి ఈ పథకాల మంజూరుకు, ఆర్థిక సహాయానికి రాష్ట్ర అభివృద్ధి బోర్డుకు సిఫార్సు చేసింది.

సత్వర ఫలితాలను ఇచ్చే స్వల్ప నీటివసరుల పథకాలు నాలుగింటిని రు. 1,78,700 వ్యయంతో అమలుజరిపి 400 ఎకరాలు సాగులోకి తెచ్చే పథకాన్ని అమలుజరపడానికి ఆదిలాబాదు పంచాయతీ సమితి అంగీకరించిందని కలెక్టరు అన్నారు. నిర్మల్ సమితి రు. 3,21,400ల వ్యయంతో 1000 ఎకరాలను సాగులోకి తెచ్చే పథకాలు అమలు జరపడానికి అంగీకరించిందన్నారు. ఈ పథకం క్రింద ఆయకట్టుదారులు వాటిని అమలు జరపడానికి అవసరమైతే ఎకరానికి రు.40లు కంటె హెచ్చుగాకుండా భరించడానికి సంసిద్ధత తెలియజేశారన్నారు. ఇరిగేషన్ పథకాల పట్ల గ్రామాలలో వ్యక్తమవుతున్న ఉత్సాహ వైఖరి పట్ల కలెక్టరు హర్షాన్ని వెలిబుచ్చారు. రు. 7,35,000ల వ్యయంతో ఈ పథకాలన్నీ అమలు జరిగితే జిల్లాలో అదనంగా 2000 ఎకరాలు సాగులోకి రాగలదని ఆయన అన్నారు. పంచాయతీ సమితులన్నీ వీటిని అమలు జరపడానికి సత్వరం పూనుకొని జిల్లా ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.

అంతకుముందు కలెక్టరు వివిధ రంగాలలో అమలుజరుగుతున్న అభివృద్ధి పథకాలను సమీక్షించి, మందకొడితనం కన్పించిన చోటల్లా బి.డి.వో.లపై చర్య గైకొనబడగలదని అన్నారు.

జిల్లాలోని వివిధ శాఖల అధిపతులు ఈ సమావేశానికి హాజరయారు.

ఖమ్మం మునిసిపాలిటీ టెండరు నోటీసు

Roc No. 4719|E|68

ఖమ్మం మున్సిపాలిటీలో యీ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. సదరు టెండర్లను ఖమ్మం మున్సిపల్ ఆఫీసులో 18—3—69 సాయంత్రము 4 గంటలలోపున సెక్రటరీ గార్కి ఏర్నెస్టుమని డిపాజిట్టుతో అందజేయవలెయును. టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరయిన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలమందు డబ్బు కట్టి మున్సిపల్ యింజనీరు ఆఫీసునుండి 14—3—69 నుండి 17—3—69 వరకు పొందవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొన్న వలయును.

క.నెం.	పని వివరము	పని సుమారు విలువ	ధరావతు	టెండరు ఫారము ఖరీదు	కంట్రాక్టు విధానము	పనిపూర్తి చేయు గడువు
1.	సిపులు నాల్గు మార్కెటు ఏరియాలో కట్టుట.	24,500—	613—	5.15	క2	30.6.69 31 3 69 వరకు 50% మిగిలినది 30.6.69
2.	సింగిల్ రూము ఇల్లు ఎల్. ఐ. జి. క్రింద ఇ.ఫ్. 1960—61 బ్లాకు నెంబరు 10, రాజేంద్రనగర్‌స్కూలు జహీర్‌పురాలో కట్టుట	4700—	118—	5.15	క2	31.5.69
3.	శానిటరీ ఫిట్టింగు పని రాజేంద్రనగర్ స్కూలు వద్ద కట్టిన సింగిల్ రూము టెనెమెంట్సు ఎల్.టి.అండ్ ఫాఫ్.కు చేయుట	4740—	119—	5.15	క2	30.4.69
4.	ఎలెక్ట్రిఫికేషను పనిరాజేంద్రనగర్ స్కూలు వద్ద కట్టిన సింగిల్ రూము టెనెమెంట్సు ఎల్.టి.అండ్ ఫాఫ్.కు చేయుట	2970—	75—	5.15	క2	30.4.69

(సం.) యస్. జె సుందరరావు,
మున్సిపల్ సెక్రటరి

ఆంధ్ర యూనివర్సిటీ నోటిఫికేషన్

1969 ఏప్రిలులో జరిగే దిగువ పరీక్షలు ఆయా తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తు పెట్టిన అభ్యర్థులు తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు ఆయా పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా వెళ్లి, స్వయంగా హాలు టిక్కెట్లను ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టు చూపించి సదరు సెంటరు చీఫ్ సూపరింటెండెంటు నుంచి పొందవలెను.

మెట్రిక్యులేషను: 7—4—69 మ. 2 గం. నుంచి

ప్రీ యూనివర్సిటీ

పార్టు 1 — 14—4—69
పార్టు 2 — 16—4—69 } ఉ. 8 గం. నుంచి
పార్టు 3 — 18—4—69

బి. ఏ., బి. ఎస్‌సి., బి. ఎస్‌సి. (హోంసైన్సు) బి. కాం. (రివైజుడు రెగ్యులేషన్సు)

మొదటి సం. రం పార్టు 1 — 14—4—69
పార్టు 2 — 17—4—69
రెండవ సం. రం. పార్టు 1 — 26—4—69 } మ. 2 గం. నుంచి
పార్టు 2 — 30—4—69

మూడవ సం. రం. పార్టు 2 — 19—4—69 ఉ. 8 గం. నుంచి

బి. ఏ., బి. ఎస్‌సి., బి. ఎస్‌సి. (హోం సైన్సు) బి కాం. (మాడిఫైడ్ రెగ్యులేషన్సు)

పార్టు 1 — 14—4—69
పార్టు 2 — 19—4—69 } మ. 2 గం. నుంచి

బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. (కొత్త రెగ్యులేషన్సు)

పార్టు 1 — 14—4—69
పార్టు 2 — 19—4—69 } ఉ. 8 గం. నుంచి

ఓరియంటల్ టైటిల్ పరీక్షలు: 14—4—69 మ. 2 గం. నుంచి

డిప్లమో పరీక్ష (సంగీతం) 7—4—69 మ. 2 గం. నుంచి

పి. ఓ. ఎల్. పరీక్ష: 8—4—69 మ. 2 గం నుంచి

మెడికల్ పరీక్షలు: 1. ఎం. బి. బి. ఎస్., 2. ఎం. బి. బి. ఎస్. ఫైనల్ ఎం.బి. బి. ఎస్,

5—5—69 ఉ. 8 గం. నుంచి

యూనివర్సిటీ ఆఫీసు,
వాల్తేరు.
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు.

విజయవాడలో సంగీతసభలు

విజయవాడ, మార్చి 14: శ్రీ విజయదుర్గా సంగీత విద్వత్‌సభ తృతీయ వార్షికోత్సవాలు ఈ నెల 19, 20, 21 తేదీలలో జరుగుతాయి. 19వ తేదీ సాయంత్రం జరిగే సభలో ఉత్సవాధ్యక్షులు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు సన్మానం; బిరుదప్రదానం జరుగును. అదే సమయంలో సద్గురు శ్రీ స్వామి నరసింహారావుకు కూడా సన్మానం జరుగుతుంది. శ్రీ ఎం ఆర్ అప్పారావు అధ్యక్షత వహిస్తారు. తర్వాత శ్రీ బాలమురళీకృష్ణ గాత్ర కచేరీ జరుగుతుంది. శ్రీ దత్తాడ పాండురంగరాజు వాయులీనం, శ్రీ మహదేవు రాధాకృష్ణంరాజు మృదంగం వాయిస్తారు.

మర్నాడు శ్రీ కె వాసుదేవరావు (ఎండోమెంట్సు శాఖ కమీషనర్) ప్రధాన అతిథిగా పాల్గొంటారు. శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రి గాన కచేరీ సాయంత్రం 6 గంటలకు జరుగును. శ్రీ కోటిపల్లి సూర్యప్రకాశరావు వాయులీనం, శ్రీ తిరుపతి రామానుజ సూరి మృదంగం, శ్రీ గుంటుపల్లి కృష్ణమూర్తి కంజీరా వాయిస్తారు. ఈ ఉత్సవాలు సత్యనారాయణపురంలోని శ్రీ విజయదుర్గా కళాభవనంలో జరుగుతాయి.

విజయవాడ ఆకాశవాణిలో ఉగాది కవి సమ్మేళనం

విజయవాడ, మార్చి 15. ఆకాశవాణి విజయవాడ కేంద్రం, 1969 మార్చి 16వ తేదీ ఆదివారం సాయంకాలం 5లకు, రేడియో కేంద్రం ఆవరణలో, కవి సమ్మేళనం నిర్వహిస్తుంది. ప్రత్యేక ఆహ్వానితుల సమక్షంలో జరిగే ఈ సమ్మేళనంలో శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, గుర్రం జాషువ, తుమ్మల సీతారామమూర్తి, పుట్టపర్తి నారాయణాచార్య, శ్రీశ్రీ, ఆరుద్ర, కరుణశ్రీ, దాశరథి, డాక్టర్ సి. నారాయణరెడ్డి, శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ విద్వాన్ విశ్వం, శ్రీ ఆలూరి బైరాగి, శ్రీ షేక్ దావూద్ సాహెబ్, శ్రీమతి వాయుని కృష్ణకుమారి, స్వామి శివశంకర స్వామి పాల్గొంటారు.

ఈయా కవులందరూ ఆ వేళ చదివే తమ కవితలను రికార్డు చేసి, ఉగాది పండుగ సందర్భంగా, మార్చి 19వ తేది బుధవారం ఉదయం 8—30 గంటలకు, ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కేంద్రం నుంచి కూడా వినవచ్చు.

సినిమా పాటల పోటీలు

విజయవాడ, మార్చి 16: విజయవాడ గవర్నరు పేటలో సిటీ కాంగ్రెసు ఆఫీసు కార్యాలయంలో మార్చి 19 ఉగాది ఉదయం నుంచి సాయంత్రం వరకు "అన్నపూర్ణా ఆర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యాన సినిమా పాటల పోటీ ఏర్పాటు చేయబడింది.

వీడ్కోలు సభ

విజయవాడ, మార్చి 15. స్థానిక రాకరపర్తి భావనారాయణ కళాశాలలో బి. యస్ సి. తృతీయ సంవత్సరపు విద్యార్థుల వీడ్కోలుసభ 13న జరిగింది. ఈ సభకు ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఎందరం అధ్యక్షత వహించారు. ఈ కళాశాల అభివృద్ధి ప్రముఖముగా అయినమూ ఈ విధంగా ఉదా జూనియర్ ఏదా వృద్ధులకు ఆదర్శప్రాయముగ ఉండవలెనని, ప్రిన్సిపాల్ ఆయన ప్రసంగములో విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తరపున పంగిమూడి నటరాజ్, కొంపెల్ల శాయసుందర్, కళాశాలలోని తమ అనుభవాలను, అభిప్రాయమును లు గూర్చి ప్రసంగించారు. గ్రంధి పున్నారావు వందన సమర్పణ చేశారు.

విస్సన్నపేట నాగార్జున సాగర్‌ఉద్యోగుల సహాయం

విస్సన్నపేట, మార్చి 15: విస్సన్నపేటలోని నాగార్జునసాగర్ ఉద్యోగులు ఇటీవల తెలంగాణా దుర్భిక్ష సమయంలో సజీవ దహనం గావించబడిన శ్రీ సోమరాజు రంగాచార్యుల కుటుంబ సహాయార్థం రు. 87లకు వారి భార్య శ్రీమతి వెంకటమ్మగారి పేరిట మనియార్డరు చేయించారు. వారు రంగాచార్యులు ఫోటోకి సంతాపం కూడా వెల్లడించారు. (మ. వి.)

ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు

హైదరాబాద్, మార్చి 15: తెలంగాణా ప్రజల అపోహలు తొలగించడానికి ఆ ప్రాంతానికి ప్రత్యేక సర్వీస్ కమిషన్, ఉన్నతాధికారులు వుండాలని, ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలుండాలని నిన్న సాయంత్రం శాసన మండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో శ్రీ మొఖ్దుం మొహియుద్దీన్(కమ్యూ) సూచించారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్ ఆర్థిక సంక్షోభానికి, దివాళాకోరుతనానికి ప్రతిబింబమని ఆయన విమర్శించారు. ఎన్నికలకుముందుగాని, తాత్కాలిక ప్రభుత్వంగాని ఇట్టి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతుందని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రజలు కూడా సమగ్రఆంధ్ర ప్రదేశ్కై సేవచేసి, ఆంధ్ర భాష మాట్లాడే ప్రజల ఏ కరణకు నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాడారని, అయితే గత 12 ఏళ్లలో తెలుగు మాట్లాడే ప్రజల మధ్య సంబంధాలు క్షీణించినవని ఆయన అన్నారు. ప్రత్యేకతెలంగాణా నినాదాన్ని ఆయన ఖండించారు.

తెలుగు మాట్లాడే ప్రజల ఐకమత్యత ఇపుడు ప్రతింత స్వర్ణంపలె వుందని, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా వుండినందున, ఆయన ఇపుడురాజీనామాచేయాలని శ్రీ మొహియుద్దీన్ కోరారు.

తెలంగాణా మిగులు నిధులను ఆ ప్రాంత అభివృద్ధి కేవచ్చిస్తే ఇరిగేషన్, గ్రామీణా విద్యుదీకరణ సౌకర్యాలు పెరిగి వుండేవని, ఇపుడు తెలంగాణాకు డబ్బు వెచ్చించ దలిచినా డబ్బు లేదని, రక్షణలను ముఖ్యమంత్రి అమలు జరుపుతారని తెలంగాణాలో ఎవరూ విశ్వసించరని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు, తెలంగాణాకు ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్, అడిషనల్ చీఫ్ సెక్రటరీ వుండాలని, తెలంగాణాలో పథకాల అమలు పరిశీలనకు అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయంలో ప్రత్యేక ఆడిటర్ వుండాలని ఆయన సూచించారు.

శ్రీ పైడా వెంకటనారాయణ(స్వ)ముఖ్యమంత్రి మే, జూన్ నెలలో పూర్తి బడ్జెట్‌ను సమర్పించాలని, గోదావరి ఆనకట్టను సత్వరం చేపట్టాలని కోరారు.

శ్రీ లింగారెడ్డి(కాంగ్రెస్) ఆహార ధాన్యాల లెవీని రద్దు చేయాలన్నారు.

శ్రీ యస్. రామకృష్ణయ ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టాన్ని అమలు జరపాలన్నారు.

శ్రీ కె. కోటిరెడ్డి(కాం) ప్రభుత్వం తెలంగాణా ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలన్నారు.

శ్రీ అచ్యుతరామరాజు(కాం) మనకు మూడు అకాడమీలున్నా సాంస్కృతిక సమైక్యత సాధించలేకపోవడం విచారకరమని, రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని అన్నారు.

శ్రీ కె. కోటేశ్వరరావు మధ్య నిషేధాన్ని రద్దు చేయాలని, జాతీయ విద్యా విధానం అవసరమని అన్నారు.

రేడియో

సోమవారం, మార్చి 17
శ. క. 1890 ఫాల్గుణ 26

హైదరాబాదు ఎ 405.4

ఉదయం:6—30వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7—00తె. వా., 7—15లయ విన్యాసం, 7—30 సంస్కృతపాఠం, 7—45 గానసుధ, 8—30షేక్ స్పియర్:క్లారినెట్, మధ్యాహ్నం:12—30కార్మికుల కార్యక్రమం, 1—00వింజమూరి లక్ష్మీ, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా. సాయంత్రము: 5—55ప్రసార విశేషాలు, 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయ దారులకు వార్త, ప్రసారం, 6—30 గ్రామ లక్ష్మి, 7—00 తె. వా., 7—30 చిత్రసీమ, 8—15షేక్ స్పియర్:క్లారినెట్, 8—45 నగరవాణి, 9—30జానపద గేయాలు, 9—45 రసమయి, 10—00 వింజమూరి లక్ష్మి, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం:6—00వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—30 సంస్కృతపాఠం, 7—45సంగీత శిక్షణ, 8—30 హైదరాబాద్ వలె. మధ్యాహ్నము:12—30 కార్మికుల కార్యక్రమము, 1—00చిత్రతరంగిణి, 1—50 తె. వా., సాయంత్రం:5—30 జి. వైదేహి, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 ప్రాచీన గేయాలు, 6—30వాద్య చిత్రం, 6—45 గాంధీజీ రచనలనుండి కొన్ని ఘట్టాలు, 7—00తె. వా., 7—15 పంట సీమలు, 9—15 వికాస తరంగిణి, 9—30 జానపద గేయాలు, 9—45 రసమయి(వదరాసుండి రిలే), 10—00 భక్తిరంజని, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళగానం, 6—55వి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: నాథస్వరం, 7—30 ఎస్. కల్యాణరామన్, 8—45 చిత్రగానం, 9—15సంగీతమంజరి, 10—00వి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం:నాథస్వరం, 10—30 మధురగీతం మధ్యాహ్నం: 12—30ఆర్ ఎస్. సుందరం, 1—30 చిత్రగానం, 1—40 భాద్యగోష్ఠి, సాయంత్రము:5—45ఆనంధవల్లి, ఎస్. భవాని, 6—50చిత్రగానం, 8—30 సంస్కృత కార్యక్రమము, 9—45 రాగం, తానం, పల్లవి, టి. కె. జయరామ అయ్యర్:ఫెయిలిన్, 11—00ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55వందేమాతరం,మంగళధ్వని, 7—00తె. వా., 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం:1—40మద్రాస్ ఎ వలె, 1—50 తె వా. సాయంత్రం:6—05 మద్రాస్ ఎ వలె, 6—30 చెక్కుటద్దం కథానిక, ఫిల్మ్‌సంగీతం, 7—00తె. వా., 7—15 ఆర్ ఎస్. సుందరం, 8—25 గీతమాలిక, 9—45 వాద్య సంగీతం, 10—00హిందుస్థానీ సంగీతం రవిశంకర్: సితార్, 10—35 ప్రసార సమాప్తి.



ట్రాన్సిస్టర్‌ను నెలసరి రు. 10/—ల వాయిదాలపైన పొందండి
ప్రవేశపెట్టబడిన సరికొత్త జపాన్ మోడల్ గ్యారంటీ ఇవ్వబడిన "వరల్డ్ వాయిస్". 3 బాండ్లు. ప్రవేశపెట్టబడిన ఆర్డరుతో ఫ్లైట్‌లాంప్ ఉచితం. వి.పి.కి పంపబడును.
వ్రాయండి:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY KALYANPURA DELHI-6

క్రీస్తు జీవిత చరిత్రలోని గమనాంశము లను ఉచితముగా ఇవ్వబడు 13 పాఠములను చదివి పూర్తి చేసినవారికి యోగ్యతా పత్రములు మరియు పుస్తకములను ఇవ్వబడును. ఇప్పుడే ఈ క్రింది విలాసమునకు వ్రాయండి.
W. S. D.
P. B. 36
BANGALORE-1.
ఈ కోర్సు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, తమిళము, మళయాళము మరియు కన్నడములో ఇవ్వబడును.

గెలవండి
రు. 1,00,000 నగదు
ఇంకను సరికొత్త
అంబాసడర్ కార్



హర్యానా స్టేట్ లాటరీస్
మొదటి బహుమతిలో
మూడవ డ్రా 29-3-69
అదనంగా
రు. 1,00,000 బహుమతి
మరియు రు. 25000/- నుంచి రు. 50/- వరకు
499 ఇతర విలువైన నగదు బహుమతులు.
నేడే మీ రూపాయ లక్కీ టిక్కెట్టు కొనండి.
from
ALL AUTHORISED AGENTS
OR
HARYANA STATE LOTTERIES REPRESENTATIVE
S. R. M. VEMURI
C/o Kiran Government Lottery Tickets Sales Corporation,
Brindaban Hotel, Station Road, Hyderabad, and
Hotel Greenland, 117, Infantry Road, Cantonment, Bangalore.
జారీ చేసినది
డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్,
30 జే బిల్డింగ్, సెక్టర్ 17, చండీఘర్.
Newfields

తెలుగు చిత్రం అమ్మకమునకు

15 ప్రింట్లు ఆంధ్ర సీడెడ్ జిల్లాలకు మాత్రం

శ్రీ అంగారూపా ఫిలింస్‌వారి వహోజ్వల చారిత్రాత్మక చిత్రం

"పల్నాటి యుద్ధం"

నట్ఠశ్రీ ఎన్ టి రామారావు భానుమతి జమున కాంతారావు హరనాథ్, గుమ్మడి రాజ్యలక్ష్మి వారు

వివరములకు ఎ సోమేశ్వరరావు.

ప్రొప్రయిటరు అప్సర థియేటరు రాజమండ్రి.



లంసా

చాకొలెట్ టీ

లాసా

స్పెషల్ టీ

మంచి వాసనకు, రుచికి ఒకసారివాడి చూడండి. ఏ మునుచూడని.

నీల్‌గిరి టీ ఎంపోరియం

మొజాంజాహి మార్కెట్, హైదరాబాద్ -ఏపి.

న్యూజీలాండ్‌పై వెస్టిండీస్ ఆధిక్యం

(క్రైస్టుచర్చి, మార్చి 15: ఇక్కడ వెస్టిండీసు, న్యూజీలాండ్ మధ్య జరుగుతున్న ఆఖరి మూడవ టెస్టులో, న్యూజీలాండ్ మొదటి ఇన్నింగ్సులో 217 పరుగులు చెయ్యగా, వెస్టిండీసు 200 పరుగుల ఆధిక్యం పొందింది.

సోబర్సు ఫాలోఆన్ అమలు పర్చగా, న్యూజీలాండ్ తిరిగి బాట్‌చేసి, నేటి ఆట ఆఖరుకు వికెట్టు నష్టపోకుండా 115 పరుగులు చేసి, బాగా కోలుకుంది. దీనివల్ల, వెస్టిండీసు గెలుపు సాధించే అవకాశం సన్నగిల్లింది. గిబ్స్ (64—3వి), హోఫర్డ్ (66—4వి) బాగా బౌల్ చేశారు. ఆఖరిలో మొదటి టెస్టులో సెంచరీ చేసిన బౌలరు బ్రూస్ టేయిలర్ మరొకసారి విజృంభించి న్యూజీలాండ్‌కు తోడ్పడ చూచాడు. అతనికి ఎవ్వరూ అండగా లేకపోయారు. టేయిలర్ 43 పరుగులతో అజేయుంగా వున్నాడు. గిబ్స్ 2 ఓవర్లులో టేయిలర్ 23 పరుగులు చేశాడు.

సోబర్సు న్యూజీలాండ్‌పై చేసిన వ్యాఖ్యపై, వెస్టిండీసు సెలక్షను కమిటీ అధ్యక్షుడు శ్రీ గ్రిఫిత్, ఫిబ్రవరి నెలాఖరులోగా రిపోర్టు అందచేయుమని కోరామని, ఇప్పటి వరకు ఆ రిపోర్టు అందలేదని చెప్పారు, ఇందుచే గత్యంతరము లేక వెస్టిండీస్ బోర్డు నిర్ణయం ప్రకారం, తాము ఇంగ్లండ్ పర్యటనకు వెస్టిండీసు జట్టు ఎన్నిక చేశామని శ్రీ గ్రిఫిత్ వెల్లడి చేశారు.

సర్వీసెస్‌పై మైసూరు గెలుపు

బెంగుళూరు, మార్చి 15: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్పులో, హోల్డర్సు మైసూరు, సర్వీసెస్‌ను 2—1 గోల్సుతో ఓడించి, సెమీఫైనలు చేరింది.

పోటీ పెద్ద స్థాయిలో జరుగక పోయినా, రసవత్తరంగా వుంది. ఉభయ జట్టులు దాడులు ప్రతిదాడులు చేశాయి. విలియమ్స్ నేర్పుగా అందచేసిన బంతిని, బీర్‌బహద్దూర్ బహు వేగంగా గోలులోకి దూకించగా, సర్వీసెస్ విరామ వేళకు 1—0 గోలుతో ముందుంది. సర్వీసెస్ ఇన్‌సైడ్‌రైట్, శ్యాం థాపా, కాలినరం నొప్పివల్ల విరమించగా, సర్వీసెస్ ధాటి బాగా తగ్గింది. దీంతో మైసూరు వైపు మొగ్గు వచ్చింది. ఉత్తరార్థం 20వ నిముషంలో, ప్రభాకర్ ఫ్రీకిక్ నుండి బంతిని వొంగి అందుకొని, గోలులోకి యుక్తిగా హెడ్ చేశాడు. దీంతో స్కోరు 1—1 అయింది. ఇంకా 3 నిముషములుండగా సర్వీసెస్ గోలు దగ్గర, మునియప్ప బంతిని అందుకొని గోలు చేయగా, మైసూరు బ్రతికి బయటపడటమే కాక, ఘనవిజయం సాధించగల్గింది.

చీరాల బాడ్మింటన్

చీరాల, మార్చి 15: జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు శ్రీ ఐడ్లె పుల్లయ్య స్మారక ఓపెన్ బాల్ బాడ్మింటన్ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక మునిసిపల్ ఛైర్మన్ శ్రీ వి. వాగేశ్వరరావు స్వాగతం చెప్పారు.

విన్న ముఖ్య పోటీలలో, శకర్‌నగర్ జట్టు, ఐ.సి.ఎస్, పెరంబూర్‌ను 29—26, 29—6తో 2 పరుగ గేములలో ఓడించింది.

జూనియర్ రౌండ్లు ఫలితాలు: బాబు స్పైస్—రహమతుల్లా జట్టు 29—27, 17—29, 29—24, పెరంబూర్ రైల్వే ఇన్‌స్టిట్యూటు—వి.పి. నాయుడు మెమోరియల్ 29—12, 29—5, పార్టు ఫైర్స్— అంకాపల్లి జట్టు 29—25, 29—24 ఎన్.సి.సి.కొత్తగూడెం— రైల్వే ఇన్‌స్టిట్యూటు పెరంబూరు 29—14, 29—26, వి.పి. నాయుడు మెమోరియల్— శ్రీనివాస స్పైస్ 15—29, 29—15, 29—16

స్నూకర్సులో గుప్తా విజయం

కాకినాడ, మార్చి 15: స్థానిక టౌనరి ఎసోసియేషన్ వారిచే నిర్వహించబడిన బిలియర్డ్సు, స్నూకర్ పోటీలలో, టి.వి.గుప్తా ([illegible]), స్నూకర్సు ఫైనలులో, ఎ.జోసెఫ్ (సికిందరాబాద్)ను 4—2 ఫ్రేములతో ఓడించాడు. మొదట్లో బెరుకులో ఆడిన, జోసెఫ్, తర్వాత బాగా ఆడి, 3, 4 ఫ్రేములు గెల్చాడు. గుప్తా 35 బ్రేక్ చేసి ప్రత్యేక బహుమతి పొందడు.

సింహళంపై హైదరాబాదు గెలుపు

హైదరాబాద్, మార్చి 15: ఇక్కడ సింహళం, హైదరాబాద్ మధ్య జరిగిన వార్షిక టెన్నిస్ పోటీలో, హైదరాబాదు 6—5 పోటీలతో కొద్దిలో గెల్చింది.

డబుల్సులో విక్రమ సోదరులు, సింటో, ఫెర్నాండోలను 6—1, 6—1తో సులభంగా ఓడించి, హైదరాబాదుకు గెలుపుకు ముఖ్య కారకులయ్యారు. విన్న ఇతర పోటీలలో హైదరాబాద్ ప్రతినిధులు ఓడారు.

ఫతేమైదాన్ టెన్నిస్

హైదరాబాద్, మార్చి 15: స్థానిక ఫతేమైదాన్ క్లబ్ వారిచే నిర్వహించబడుతున్న ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో ఎస్.పి. విక్రమ్, ఎస్. శ్రీనివాసరావును 6—0, 6—2తో ఓడించి, ఫైనలు చేరాడు.

కొన్ని ముఖ్య ఫలితాలు: డబుల్స్ (ప్రీ—క్వార్టర్): రాజానరసింహారావు, బి.ఎస్. రెడ్డి క్వా బి.కె. రెడ్డి, గంగాధరరెడ్డి 6—2, 6—3, ఘౌసేఖాన్, హబీబ్ అహమ్మద — ఎం.కె. హుస్సేన్, కృష్ణారావు 6—0, 6—1.

జూనియర్సు: ఆర్.ఎస్. విక్రమ్— వెంకటేష్ 6—4, 6—2, రవికాంత్— ప్రేమనథ్‌మిశ్రా 6—3, 7—5, నర్సరాజా—సుధాకర్ 6—4, 6—1, ఆర్. శర్మ—బాలసుందర్ 6—4, 6—1.

ఇతర వార్తలు

లాహోరులో జరుగుతున్న పాకిస్థాన్ హాకీ క్రీడోత్సవంలో, పాకిస్థాన్ సీనియర్, జూనియర్ జట్టులు రెండూ ఫైనల్ చేరాయి. సెమీఫైనలు, సీనియర్స్, ఫ్రాన్సును 2—1తో; జూనియర్స్, ఇరోనియాను 2—1తో ఓడించాయి.

హైదరాబాదులో జరుగుతున్న బి.యన్. వెంకటరావు మెమోరియల్ హాకీలో, ఇ.ఎం.ఇ. సెంటర్, ఆర్డినెన్స్ కోర్టును 1—0 గోలుతో ఓడించి ఫైనలు చేరింది. ఎక్కా అందచేసిన బంతిని, ఉస్మాన్ గోలులోకి దూకించాడు.

రవీంద్రుని కుమార్తె మీరాదేవి మృతి

కలకత్తా, మార్చి 15: రవీంద్రనాథ్ టాగోర్ కుమార్తె శ్రీమతి మీరాదేవి నేటి ఉదయం ఇక్కడ మరణించారు. ఆమెకు 75 సంవత్సరాలు.

కలకత్తా హైకోర్టులో జ్యోతిబాసు పరువు నష్టం దావా

కలకత్తా, మార్చి 15: పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపైన మరికొందరిపైన కలకత్తా హైకోర్టులో రు 2 లక్షలకు పరువు నష్టం దావా వేశారు.

భారత రక్షణ సూత్రాలలోని 30వ సూత్రం ప్రకారం 1962 నవంబర్ 21 నుండి డిసెంబర్ 19 వరకు, 1965 జనవరి 29నుండి 1966 ఏప్రిల్ 14వరకు తను 'చట్ట విరుద్ధంగానిర్బంధం'లో ఉంచారని శ్రీ బాసు ఆరోపించారు.

అప్పటి హోంశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఆర్.ఎస్.సేన్‌గుప్తా, డమ్ డమ్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్, శ్రీ ద్విజేన్ గంగూలీ, ప్రెసిడెన్సీ జైలు సూపరింటెండెంట్ శ్రీ శాంతి ప్రేమ్‌ఘోష్‌ల పేర్లను శ్రీ జ్యోతిబాసు తమ దావాపత్రంలో పేర్కొన్నారు.

తమను నిర్బంధించడానికి జారీ చేయబడిన ఉత్తరువు చట్ట విరుద్ధమైనదనీ అందువల్ల రాజ్యాంగ చట్టం ప్రకారం తమకు సంక్రమించే ప్రాథమిక హక్కులను భంగ పరచినట్లయిందనీ ఆయన ఆరోపించారు.

పూళ్ల విద్యార్థుల సహాయం

పూళ్ళ, మార్చి 15: స్వర్గీయ ఎస్. వి. రంగాచార్యులు కుటుంబసహాయార్థం పూళ్ళ హైస్కూలువిద్యార్థులు రు. 1—25 ల పనులుచేసి, ప్రధానోపాధ్యాయుని ద్వారా, ఆయన భార్య శ్రీమతిసాతులారి వెంకటమ్మకు పంపారు. (వ. వి.)

2 వారాలలో 12,88,435

మంది ప్రేక్షకులు చూచి 'అద్వితీయం'

అని ప్రశంసిస్తూ. మళ్లీమళ్లీ చూస్తున్న-

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ చిత్రం

కథానాయకుడు మీరు చూశారా?

దర్శకత్వం కె.హేమాంబరధరరావు, కె.గోపాలకృష్ణ పూర్ణాంలిజ్

NAVRANG

ఆంధ్ర దేశంలో శతదినోత్సవం జరుపుకున్న చిత్రం

ఉగాదికి అన్ని ముఖ్య కేంద్రాలలో విడుదల



విజయవంతముగా ప్రదర్శింపబడుచున్న

హమ్ రాజ్

త్వరలో

హసీనా మాన్ జాయేగీ

ఆద్మీ ఔర్ ఇన్సాన్

రాజాసాబ్

బుకింగ్స్‌కు: శ్రీ దుర్గా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విజయవాడ వారితో సంప్రదించండి (ఫోన్ నెం 6415)

Be ons-1351 TL

సవ్యమైన పెంపకానికి శక్తి

బోర్న్‌విటా శక్తి!

శక్తి, ఉత్సాహం

మరియు రుచికోసం

క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

ఈ నెల 19 విడుదల!

యస్.రంగారావు సమర్పించు

శ్రీదేవి కంబైన్స్

భలే అబ్బాయిలు

దర్శకత్వం పేకేటి శివరామ్ B.A.

నిర్మాత తోట సుబ్బారావు

రచన: పినిశెట్టి

పాటలు: సి.నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు, శ్రీశ్రీ

సంగీతం: ఘంటసాల, కెమెరా: చిట్టిబాబు

కూర్పు: బి.గోపాలరావు, కళ: వాలి

నృత్యం: జయరాం

ఆంధ్ర: జ్యోతీ పిక్చర్స్, సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్

నైజాం: దివ్యదత్తా ఫిలింస్

JOTHEE

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరేటరీస్ లిమిటెడ్

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 74 విజయవాడ 17-3-1969 సోమవారం 8 పేజీలు: 12 పైసలు

పెరింబవిలాస్
చికోరీయిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్:
మురుగన్ కంబైన్స్
విజయవాడ-1. ఫోన్ నెం: 6562

అజ్ఞాతనాగాల 'సర్వసేనాని' జనరల్ అంగామీ నిర్బంధం

చైనాలో శిక్షణ పొంది వచ్చిన మరి 200 మంది నాగవిద్రోహుల పట్టివేత

భారీఎత్తున పెకింగ్ ఆయుధాల స్వాధీనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) షిల్లాంగ్, మార్చి 16: అజ్ఞాత నాగాసైన్యం 'సర్వసేనాని' జనరల్ మోవో అంగామీని, ఆయనతోపాటు చైనాలో శిక్షణపొంది వచ్చిన 200 మంది నాగావిద్రోహులను భారతభద్రతాదళాలు గత రాత్రి చక్రబంధంలో ఇరికించి పట్టుకున్నాయి. మరొకదాడిలో నాగా 'ఫెడరల్' ప్రభుత్వ విదేశాంగమంత్రి ఇసాక్ స్వూతో సహా సైనిక దుస్తులలో ఉన్న మరొక 350 మంది నాగా విద్రోహులను కూడా భద్రతాదళాలు పట్టుకున్నట్టు వదంతులు వ్యాపించాయి. అజ్ఞాత నాగా ముఠాలలో ఫిజోవర్గానికి ఇది నిజంగా పెద్ద ఆశనిపాతమే.

నాగభూమిలోని భారత భద్రతాదళాలు వరుసగా నిన్న రెండుచోట్ల మెరుపుదాడులు జరిపాయి. రెండవదాడిలో లొంగిపోయిన 750 మంది నాగవిద్రోహులు కూడా చైనాలో శిక్షణ పొందివచ్చినవారే. పెద్దసంఖ్యలో చైనా ఆయుధాలతోపాటు రాకెట్ లాంచర్లు, మధ్యరకం, తేలికరకం మరతుపాకులతోసహా బోలెడంత మందుగుండుసామగ్రి, వీరివద్దనుంచి స్వాధీనం చేసుకోబడ్డాయి.

భద్రతాదళాలు గతరాత్రి కోహిమాకు ఈశాన్యంగా 80 కిలోమీటర్ల దూరంలో ఈ దాడి జరిపినట్లు అధికారవర్గాలవారు అన్నారు.

మిగతా 3 వ పేజీలో

విమానంలో ఢిల్లీకి తరలింపు

న్యూఢిల్లీ, మార్చి 16: చైనాలో శిక్షణపొందిన నాగవిద్రోహుల నాయకుడు మోవో అంగామిని ప్రశ్నించే నిమిత్తం, భారత విమాన బలానికి చెందిన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. కేంద్ర గూఢచారిశాఖ పోలీసు అధికారులు, ఇవాళ ఆయనను ప్రశ్నిస్తారు. నాగా విద్రోహ గెరిల్లాలతోసహా ఈ ఈయన అరెస్టు, నాగాప్రాంతంలో గూఢచారి యంత్రాంగం సాధించిన ఘనవిజయంగా చెప్పుకుంటున్నారు. క్షణక్షణం కన్నులలో ఒత్తుపెట్టుకుని రహస్య సమాచారాన్నిరాబట్టి ఈయనను, అనుచరులతోసహా పట్టుకోగలిగారు.

కోహిమాకు గవర్నర్ రాక

కోహిమా, మార్చి 16: అజ్ఞాతనాగాల సర్వసేనాని పట్టివేత ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని పరిశీలించే నిమిత్తం అస్సాం, నాగాలాండ్ గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ నేటి మధ్యాహ్నం కోహిమాకు వచ్చారు. శ్రీ బి. కె. నెహ్రూ, నాగాలాండ్ ముఖ్యమంత్రి సేమాను, మంత్రులను, ఉన్నతస్థాయిసివిల్, మిలిటరీ అధికారులను కలుసుకుని చర్చలు జరపనున్నారు.

తనను చంపడానికి ప్రయత్నించినట్టు భసానీ ఆరోపణ

కరాచీ, మార్చి 16: జమాత్-ఇ-ఇస్లామీ చెందిన మితవాద పక్షానికి చెందిన వారు తనను హత్యచేయడానికి ప్రయత్నించారని, వీరు అమెరికన్ సామ్రాజ్యవాదులకు బంటులని మౌలానాభసానీ నేడు ఆరోపించారు. కరాచీ కంటోన్మెంటు రైల్వేస్టేషన్‌లో తనకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన దాదాపు 3 వేల మంది ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఆయన పై విధంగా ఆరోపించారు.

నిన్న పెషావార్ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ ఆగినప్పుడు నలుగురుయువకులు శ్రీ భసానీ ఉన్న పెట్టెలోకి దూసుకునివెళ్ళి ఆయనపై ఒక సీసానువిసిరి, క్రిందికిలాగారు. భసానీకి గాయాలు తగిలాయి "మేము భసానీని చంపుతాము. ఇస్లాంవిరోధిని చంపుతాము," అని కేకలు వేస్తూ వారు భసానీ పెట్టెలోకివచ్చారు.

తూర్పు పాకిస్తాన్‌కుపూర్తిగా ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తి స్థాపించడానికి తాను పోరాటాన్ని కొనసాగించగలనని శ్రీ భసానీ అన్నారు. అమెరికా బ్రిటన్లు పాకిస్తాన్‌కు మిత్రదేశాలుకావని, చైనా, ఇండోనేసియా [illegible] జోర్డాన్‌లు పాకిస్తాన్‌కు మిత్రదేశాలని ఆయన అన్నారు.



యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మంత్రి డాక్టర్ మహ్మద్ బకెర్ మహ్మద్ మార్చి 14 న హైదరాబాద్‌కు వచ్చినప్పుడు రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి కలుసుకున్నప్పటి చిత్రం

తూర్పుపాకిస్తాన్‌కు నౌకలలో సాయుధ బలాల తరలింపు

తిరుగుబాటు అణచివేతకు పశ్చిమ పాక్ ప్రభుత్వం ఉత్తర్వు

బొంబాయి, మార్చి 16:— తూర్పుపాకిస్తాన్‌లో ప్రజల తిరుగుబాటును అణచివేసే నిమిత్తం పశ్చిమ పాకిస్తాన్‌నుంచి సైనికదళాల తరలింపుకు పాక్ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

'ఓషన్ ఎండ్యూరెన్స్', 'ఓషన్ ఎనర్జీ' అనే రెండు నౌకలలో సాయుధ బలాలను, టాంకులను, ఇతర సైనిక సామగ్రిని పాకిస్తాన్ కరాచీనుండి తూర్పు పాకిస్తాన్‌కు తరలిస్తున్నది.

ఒకటి రెండు నౌకలు అప్పుడే కరాచీ రేవునుండి బయలుదేరినట్టు ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజా విప్లవాన్ని అణచివేయడానికి తగినన్ని సాయుధ బలాలు లేకపోవడంవలన, ఇటీవలి వారాలలో అక్కడ కల్లోల ప్రజ్వలన జరిగిన సందర్భంలో, సైనిక శాసనాన్ని ప్రవేశ పెట్టడం సాధ్యపడలేదు.

భారీ ఎత్తున పాకిస్తాన్ సాయుధ బలాలను తూర్పు పాకిస్తాన్‌కు తరలిస్తున్నట్టు వార్తలు అందుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లో సాయుధ బలాల ఉనికి విషయంలో నాయకులు చర్చిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో ప్రజల ధన మాన ప్రాణ సంరక్షణకై తగిన చర్యలు తీసుకోగలమని, పాకిస్తాన్ హోంమంత్రి వైస్-అడ్మిరల్ ఎ. డి. ఖాన్ నేడు హామీ ఇచ్చారు. శాంతిభద్రతలకు భంగంకలిగించే ఎట్టి చర్యలనైనా సహించబోమని ఆయన అన్నారు. ఆయన నేటి ఉదయం రావల్పిండిలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిన్న పహార్ వద్ద మౌలానా భసానీపై ఒక అజ్ఞాత వ్యక్తి అత్యాచారానికి తలపడడాన్ని ఖండించారు. రాజకీయ విభేదాలను పరిష్కరించుకోడానికి మార్గం హింస కాదని ఆయన అన్నారు.

బొంబాయి, మార్చి 16: తూర్పు పాకిస్తాన్‌లో ప్రజల తిరుగుబాటును అణచివేసే నిమిత్తం పశ్చిమ పాకిస్తాన్‌నుంచి సైనికదళాల తరలింపుకు పాక్ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

గవర్నర్‌కు ఉద్వాసన

న్యూఢిల్లీ, మార్చి 16:—పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ పదవినుంచి జనరల్ మహమ్మద్ మూసాను తొలగించి, ఆయనస్థానే శ్రీ యూసఫ్ హరూన్‌ను నియమించడం ద్వారా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు ప్రతిపక్షాలు తెలిపిన మరొక ముఖ్యమైన కోరికను తీర్చారు.

శ్రీ హరూన్ 55 ఏళ్ల వయస్సుగల రాజకీయవాది. కరాచీలో పెద్ద వ్యాపారస్తుడు. ఈయన గవర్నర్ పదవిని వచ్చే గురువారం స్వీకరిస్తారని రావల్పిండిలో అధికార రీత్యా ప్రకటించబడింది.

తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్‌మునిం ఖాన్ కూడా వచ్చే కొద్ది రోజులలోను తొలగించబడి, ఆయన స్థానేమరొకరి నియామకం జరగవచ్చునని అనుకొంటున్నారు.

కొత్త 'జస్టిస్‌పార్టీ' ని స్థాపించిన ఎయిర్

(మిగతా3 వ పేజీలో)

రైలుపెట్టెలో చోటు కోసం అఘాయిత్యం

14 మందికి కత్తిపోట్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) షిల్లాంగ్, మార్చి 16: రంగియా రైల్వే స్టేషన్‌లో నిన్న మధ్యాహ్నం ఒక వ్యక్తి కత్తి పుచ్చుకుని, పిచ్చిపట్టినట్లు చిందులుత్రొక్కుతూ అడ్డంవచ్చిన వారినల్లా పొడిచి 14 మందిని గాయపరిచాడు. అరుగురికి తీవ్రమైనగాయాలు తగిలాయి. రైలుపెట్టెలో చోటుకోసం ఇద్దరు ప్రయాణికులమధ్య తగాదా ఈ అఘాయిత్యానికి దారితీసినట్టు తెలుస్తున్నది. నేరస్తుడిని పోలీసులు అరెస్టుచేశారు.

కోస్తాజిల్లాలకు సమగ్ర అభివృద్ధి పథకం

శాసనసభ్యులసదస్సులో ప్రముఖుల సూచనలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16: కోస్తా జిల్లాలకు చెందిన శాసనసభ్యుల, శాసన మండలి సభ్యుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, తెలంగాణా మిగులు నిధులు అన్నవి రాష్ట్రానికి ఒక శాశ్వత సమస్యను తెచ్చి పెట్టినవని శాసనమండలి సభ్యుడు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం ఇక్కడ ఉద్ఘాటించారు.

ఎక్సైజ్ రెవెన్యూ ద్వారా తెలంగాణా పద్దులో ప్రతియేటా 4 లేక 5 కోట్ల రూపాయలు అదనంగా వచ్చి చేరడంతో ఈసమస్య ఉత్పన్న మయిందని అన్నారు ఆయన.

ఆంధ్రప్రాంతం ధనిక ప్రాంతం అనే అభిప్రాయం ఒకటి నలుగురిలో ఉన్నప్పటికీ నిషేధం ఫలితంగా నిజానికి దీనికి వచ్చే ఆదాయంలో లోటు తప్పడంలేదు. కనుక ఆంధ్ర ప్రాంతంలో మద్య నిషేధాన్ని ఎత్తివేస్తే రెవెన్యూ పెరిగి, తెలంగాణా మిగులు నిధులు అన్నవి. క్రమేణా అంతరించిపోగలవని, అంతేగాక రాష్ట్రంలోని అన్నివెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తెలంగాణా వారినుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా మరిన్ని హెచ్చునిధులు ఖర్చు పెట్టడానికి అప్పుడు అవకాశం ఏర్పడ గలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

సర్వీసుల 'ఇంటెగ్రేషన్' సందర్భాలలో తెలంగాణా ఉద్యోగులకుపారంపర్యంగా సంక్రమించిన సీనియారిటీని లెక్కలోకి తీసుకొనరాదని, ఆంధ్ర సిబ్బంది ప్రయోజనాలకు అది నష్టదాయకమైన విషయమని ఆయన అన్నారు.

దీనికి ముందు శ్రీ ఎస్. వి. సుబ్బరాజు ఈ సదస్సు లక్ష్యాలను వివరిస్తూ కోస్తా జిల్లాలలోకూడా వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నాయని, ఈ ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ఒక సమగ్రమైన పథకం రూపొందించాలని అన్నారు.

శ్రీ టి. వి. ఎస్. ప్రసంగం

డాక్టర్ టి.వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రాంతంలో కృష్ణాజిల్లా, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు, గుంటూరు జిల్లాలో సగభాగం మాత్రమే కొంతవరకు డబ్బున్న ప్రాంతాలని పేర్కొన్నారు. తెలంగాణా వారికి ఇచ్చిన రక్షణలను పూర్తిగా అమలు పరచాలని, రాష్ట్ర సమగ్రత పరిరక్షణ కోసం, అవసరమైతే ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా చేయాలని అన్నారు.

శ్రీ డి. ఎస్. అప్పారావు (శ్రీకాకుళం) ప్రసంగిస్తూ శ్రీకాకుళం, విశాఖజిల్లాలు రెండూ కూడా వెనుకబడిన ప్రాంతాలేనని, వాటి అభివృద్ధి పట్ల ప్రభుత్వం తగినంత శ్రద్ధ వహించాలని అన్నారు.

ప్రత్యేక తెలంగాణా కోసం పోరాటం

కరీంనగర్‌పౌరుల దీక్షాస్వీకారం

కరీంనగర్, మార్చి 16: స్థానిక సినిమా హాలు ఆవరణలో తెలంగాణా విద్యార్థి, పౌర సంయుక్త కన్వెన్షన్‌కు దాదాపు 10 వేల మంది హాజరైనారని, వారంతా ప్రత్యేక తెలంగాణా సాధించువరకు పోరాటాన్ని కొనసాగించడానికి దీక్ష వహించారని యీసభలో ప్రసంగించిన శ్రీ కమల్ కరీంనగరి తెలియచేశారు. వర్తకులు, హోటలుయజమానులు రిక్షాలు లాగువారు, మొదలగు 42 సంస్థలవారు ప్రత్యేక తెలంగాణాను కోరుతూ తీర్మానాలను ఆమోదించారని కూడా ఆయన తెలియచేశారు.

ఈబహిరంగ సభలో దాదాపు 25 మంది ప్రసంగించారు.

రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని కోరుతూ, ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళనను కొనసాగించాలని వీరు తీర్మానించారు.

కలెక్టరు అవలంబిస్తున్న స్నేహదూరమైన వైఖరిని ఖండిస్తూ వీరు, ఆయనను వెంటనే బదిలీ చేయవలసిందిగా కోరారు.

కేంద్రమే స్వయంగా పోచంపాడుప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తిచేయాలని కోరుతూ శ్రీ వి. శ్రీపతిరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని వారు ఆమోదించారు.

మాజీ దేవాదాయ ధర్మాదాయ మంత్రిణి శ్రీ టి. సదాలక్ష్మి కన్వెన్షను ప్రారంభిస్తూ యీ ఉద్యమం యితరుల ప్రేరణ లేకుండా ప్రజల హృదయాలనుండి తనంత తానుగా ఉద్భవించినదని పేర్కొన్నారు.

ఆంధ్రులు అన్ని రంగాలలోను తెలంగాణావారిని లఠగద్రొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. ప్రత్యేకతెలంగాణా ఉద్యమం ప్రజల ఉద్యమమని కన్వీనరు శ్రీ మదన్ మోహన్ అన్నారు.

తెలంగాణా భూములను ఇతరులు ఆక్రమించడం చెల్లనేరదని శ్రీ ఇ. వి. పద్మనాభన్ అన్నారు. తెలంగాణా ఆంధ్రుల వలన రాజ్యమైపోయిందని శ్రీ రఘువీరు అన్నారు. ముఖ్యమంత్రి ఉద్యమ ప్రాబల్యాన్ని తక్కువ అంచనావేస్తున్నారని శ్రీ మల్లి కార్జున్ అన్నారు.

ప్రత్యేక తెలంగాణా అవతరించేవరకూ పాఠశాలలకు హాజరుకావద్దని శ్రీ మల్లికార్జున్ విద్యార్థులకు హితమువదేశించారు.

శ్రీయుతులు అరవిందన్, దయానంద్, అశోకరెడ్డి, లక్ష్మీకాంతరావు, సుధాకరరావు, పుల్లయ్య, రుక్మారెడ్డి, కోటరాజరెడ్డి, తిరుపతిరెడ్డి, జగన్నాధనాయుడు, శాంతా బాయ్ భోపాల్‌రెడ్డిగార్లు కూడా ప్రసంగించారు.

విమాన ప్రమాదం: 92 మంది మృతి

కారకాస్,వెనిజులా, మార్చి 16: వెనిజులా విమాన సంస్థకు చెందిన ఒక విమానం నేటి మధ్యాహ్నం మరకాయిబో విమానాశ్రయం నుంచి బయలు దేరిన కొద్ది క్షణాలలో కూలిపోయి, విమానంలోని 92 మంది ప్రయాణీకులు చనిపోయినట్టు తెలుస్తున్నది.

రక్షణల అమలు గురించి ముఖ్యమంత్రితో చర్చలు

తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో ఉద్యమవిరమణకు సూచన

హైదరాబాద్, మార్చి 16: తెలంగాణా ఆందోళన ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి, తెలంగాణా రక్షణలను సక్రమంగా అమలు చేయడానికి గైకొన వలసిన చర్యలను గురించి చర్చించే నిమిత్తం ముఖ్యమంత్రి కోరికపై తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులు నేడు ఇక్కడ సమావేశమైనారు.

సమావేశానికి 70 మంది శాసన సభ్యులు హాజరైనట్లు, తెలంగాణా రక్షణల అమలుకు సంబంధించి సమావేశంలో సభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు చేసినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పార్టీసభ్యులు సమైక్యంగా ఉండవలసిన ఆవశ్యకతను గురించి పదే పదే నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా శాసనసభ్యులు మార్చి 29వ తేదీన తిరిగి సమావేశమౌతారు.

ముఖ్యమంత్రితో సమావేశానంతరం, పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని విరమించటానికి రాష్ట్రంలో సుహృద్భావ వాతావరణం కల్పించడానికి సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తం అయిందని అన్నారు.

విభేదాలను విస్మరించి సమైక్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారని, తెలంగాణా రక్షణలు అమలుచేసి తీరుతామని ఆయన హామీ ఇచ్చారని పార్టీ ప్రతినిధి అన్నారు. ముఖ్యమంత్రి తిరిగి విశ్వాస ప్రకటన తీసుకోడం అవసరమని, తెలంగాణా ప్రజలలో విశ్వాసం కుదురుకోడానికి చర్యలు తీసుకోవాలని కొందరు సభ్యులు అభిప్రాయపడినట్లుగా కూడా తెలుస్తున్నది.

తెలంగాణా ప్రజాపరిషత్ బస్తీసంఘం ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 16. సికిందరాబాద్ లోని రామగోపాల్‌పేటలో తెలంగాణా ప్రజాపరిషత్ బస్తీ సంఘం ఏర్పాటైంది. ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశానికి శ్రీ డి. [illegible]గమయ్య అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి తెలంగాణా ప్రాంతాన్ని [illegible] వలసిన అవసరాన్ని శ్రీ ఎస్. బి. గిరి, [illegible] నారాయణ, శ్రీ ఎస్. ఆగమయ్య [illegible] శ్రీ ఎస్. శంకరయ్య ప్రసం[illegible]

వికలాంగులకు ఉద్యోగావకాశాలు

ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 16: వికలాంగులకు తాము సమాజానికి ఏవిధంగానుభారం కాదనేభావాన్ని మానసికంగా కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద, సమాజంమీద కూడా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇక్కడ మానసిక ఆరోగ్య కేంద్రంలో వికలాంగుల దశమ ప్రపంచదినం సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటురంగాలలోని సంస్థలలో వికలాంగులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలని కూడా ఆయన అన్నారు.

సమాచారశాఖమంత్రి శ్రీ కొండాలక్ష్మణ బాపూజీమాట్లాడుతూ వికలాంగులకు సహాయం చేయడానికి ఒక లాటరీని ఏర్పాటుచేయాలని సూచించారు. ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ అధ్యక్షతవహిస్తూ ప్రజలు వికలాంగులకు సహాయపడాలని అన్నారు.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ భుజంగరావు స్వాగతం చెప్పారు.

ఏప్రిల్ ఆఖరున రాయలసీమ మహాసభ

కరవు పరిస్థితుల సత్వర నివారణకు సమైక్యకృషి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 16 : నిన్న రాత్రి యిక్కడ అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. చిదంబరరెడ్డి (ఎం ఎల్. సి.) అధ్యక్షతన రాయల సీమ శాసనసభులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులు ఇతర నాయకులు సమావేశమై రాయలసీమ ప్రజా మహాసభ కన్వీనరుగా శ్రీ ఎన్. కె. వి. రెడ్డి (బారెట్లా) ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఏప్రిలు ఆఖరు వారంలో కడప జిల్లాలో మహాసభనుజరిపే నిమిత్తం అవసరమగు చర్యలు తీసుకోడానికి కన్వీనరుకు సమావేశం అధికారం ఇచ్చింది.

రాయలసీమ ప్రాంతాలలో నిరంతరకరువు పరిస్థితుల వలన రాయలసీమ ప్రజలు యావన్మంది మిక్కిలి ఆందోళన చెందుతున్నారని అధ్యక్షులు శ్రీ చిదంబరరెడ్డి అన్నారు. ఈ సందర్భంలో శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు ఇతర నాయకులు తమ విభేదాలు రాజకీయ దృక్పథాలు మరచి సమస్యా పరిష్కారానికి సమైక్యంగా కృషి చేయవలసిన అవసరం కలదని ఆయన అన్నారు.

శ్రీ చేరెడ్డి బాలిరెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో కరువు నివారణకు సత్వర చర్యలు తీసుకునే నిమిత్తం ప్రజలందరి సమైక్య కృషి అవసరం అని అన్నారు. శ్రీ జి. శివయ్య (ఎం. ఎల్. ఏ.) మాట్లాడుతూ, రాయలసీమ ప్రజల మహాసభ ఈ ప్రాంతం ప్రజల ఆర్థికాభివృద్ధికి కరవు నివారణకు కృషిచేయాలి అన్నారు. మహాసభ కన్వీనరుగా శ్రీ ఎం కె. వి. రెడ్డి, పేరును శ్రీ శివయ్య ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా అంగీకరించింది.

సమావేశంలో ఇంకా శ్రీయుతులు పి. బసిరెడ్డి, జి. సి. వెంకన్న, కె వి. వేమారెడ్డి, వెంకటేశం, నాగిరెడ్డి, వెం.య్య, చల్లా సుబ్బారాయుడు, కె. రామచంద్రారెడ్డి, జి. నారాయణ రెడ్డి, పుద్దూరి సుబ్బారెడ్డి, నివర్తి వెంకటసుబ్బయ్య, ఆ డి. ఎస్. రెడ్డి, ఎం కె.వి. రెడ్డి, బేగిరెడ్డి, బాలిరెడ్డి, గంగిలరెడ్డి మున్నగువారు ప్రసంగించారు.

రాయలసీమలో దయనీయమైన పరిస్థితినిగూర్చి పక్షాలంతా ప్రసంగించారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సత్వర సమైక్య కృషి అవసరమని పక్షాలు వక్కాణించారు.

అధ్యాపకుల నిరాహార దీక్ష విరమణ

హైదరాబాద్, మార్చి 16: కళాశాలల అధ్యాపకుల సంఘం సమన్వయ సాధక మండలి నేటి సాయంత్రం 4—30 నుండి రిలే నిరాహార దీక్షను విరమించడానికి నిర్ణయించినది.

జూలై 31 నుండి కాలేజీ అధ్యాపకులకు అధిక కరువుభత్యం ఇవ్వగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు సమన్వయ సాధకమండలి కన్వీనరు శ్రీ ఎస్. శ్రీధరస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

సమన్వయ మండలి సభ్యులు నేటి సాయంత్రము ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు.

హౌస్ సర్జన్ల సమ్మె విరమణ

హైదరాబాద్, మార్చి 16: ఆంధ్రప్రదేశ్ హౌస్‌సర్జన్లసంఘం సంయుక్త కార్యాచరణ సమితి నేడు హౌస్‌సర్జన్ల సమ్మెను విరమించినది.

పుదుచ్చేరి మంత్రివర్గం

పుదుచ్చేరి, మార్చి 16 శ్రీ ఫరూక్ మరికర్ నాయకత్వాన పుదుచ్చేరి మంత్రివర్గం రేపుసాయంత్రం ప్రమాణస్వీకారం చేస్తుంది.

అగ్నిగుండాలలో రాగి, సీసంతో వెండి, కోబాల్ట్, ఆర్సెనిక్, నికెల్ నిక్షేపాలు

న్యూఢిల్లీ, మార్చి 16: అగ్నిగుండాల ప్రాంతంలో, నల్లకొండ, బందాలమెట్టు, దాకొండప్రాంతాలలో ఈ మూడుచోట్ల రాగి, సీసం—రాగి, రాగి—సీసం, నిధి నిక్షేపాలు ఉన్నట్లు భూగర్భ సర్వేశాఖ జరిపిన సర్వే కార్యక్రమంలో వెల్లడైంది.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో 22 కిలోమీటర్ల పొడవున ఈ ఖనిజ నిక్షేపాల ప్రాంతం వ్యాపించి ఉన్నది. భూగర్భసర్వేశాఖ 1958 లో అన్వేషణ ప్రారంభించింది. ఇంతవరకు 50,000 మీటర్లమేర డ్రిల్లింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఈ అన్వేషణ ఫలితంగా ముఖ్యంగా మూడుచోట్ల 16.7 మిలియన్‌టన్నుల రాగి, సీసంనిధులు ఉన్నట్లు దొరికే అవకాశం ఉన్నట్లు తేలింది.

ఇక్కడ దొరికిన ముడిఖనిజాన్ని రసాయనికరీత్యా పరిశీలించిచూడగా, వెండి, కోబాల్ట్, ఆర్సెనిక్, నికెల్ నిధులు కూడా దొరికే అవకాశం ఉన్నట్లు కనుపించింది. అగ్నిగుండాలలో రాగి, సీసమేకాదు, నికెల్, కోబాల్ట్, వెండి నిధులు కూడా వెలికితీసి, ఆర్థికరీత్యా ఈ ప్రాంతం రత్నగర్భ కాగలసూచనలున్నాయి. హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్ సంస్థ రోజుకు 500 టన్నులసీసాన్ని ఉత్పత్తిచేయడానికి ఉద్దేశిస్తున్నది. ప్రథమంలో దొరికిన ముడిఖనిజాన్ని శుద్ధిచేయడం వినియోగించడానికై ఒకపథకం రూపొందించారు. ఇందుకు రు. 5.86 కోట్లు వ్యయం కాగలదని అంచనావేశారు.

ఆంధ్రప్రదేశ్
ఫార్మసిస్టులకు కృతజ్ఞత

ఆంధ్రప్రదేశ్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్స్ ఛాంబరుప్రతినిధులుగా మమ్మును ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిలుకు సభ్యులుగా అత్యధికవోట్లతో ఎన్నుకున్నందుకు కౌన్సిలు వోటర్లందరకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు. దీనిని ప్రతి వోటరు వ్యక్తిగత కృతజ్ఞతాభివందనములుగా స్వీకరించవలసినదిగా ప్రార్థన.

ఫార్మసిస్టులకుసంబంధించిన అన్నిసమస్యలు వాటిపరిష్కారమునకు అనుగుణ్యమైన సూచనలు సలహాలు ఛాంబరుకు మాకు ఎప్పటికప్పుడు తెలియజేయగోరుచున్నాము.

ఎమ్. కే. వి. గుప్తా, (1240 ఓట్లు)
సిటీఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ.
ఫార్మా ట్రేడర్సు, హైదరాబాదు.

మానేపల్లి నాగేశ్వరరావు, (1132 ఓట్లు)
మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో., భీమవరం

సి హనుమంతరావు, (1066 ఓట్లు)
వైజాగ్ మెడికల్ స్టోర్సు వైజాగ్.

ఎమ్. అచ్చయ్య. (1053 ఓట్లు)
ముఖ్యం మెడికల్ స్టోర్సు, కొవ్వూరు అండ్ రాజమండ్రి.

సురాజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్,
మద్రాసు-1.

బహుమానాలలో ట్రాన్సిస్టర్

స్పెషల్ డీలక్స 3 బాండ్ ఆల్ వర్ల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు వెలసరి రూ. 10 — వాయిదా ఆర్డర్ పంపండి వాయిండి
TELE-CENTRE (APV-10), Post Box No 1484 Delhi-6.

ఆంధ్ర సేట్, వేలూరు మద్రాసుపిలుపు
మీ జబ్బుల కన్సల్టేషనుకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతి దిగువచోట్ల సంప్రదించండి.
అనంతపురం: 17 మార్చి (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం) హోటల్ ఆరం బోర్డింగ్ అండ్ లాడ్జింగు, న్యూ టౌన్ ఫోన్: 218.
మదనపల్లె: 18 మార్చి ఉ. 7—30 నుంచి సా. 5 గం. వరకు) అశోక్ హోటల్
వేలూరు: 19 మార్చి ఉ. 7—30 నుంచి సా. 4 గం. [illegible] గాంధీ రోడ్,, ఫోన్: 1103
మద్రాసు: 20, 21 మార్చి ఉ. 7—30 నుండి మ. 1 గం.వరకు మరియు సా. 4—00 నుండి రా 7 గం ల వరకు) ఉడ్‌లాండ్సు హోటల్ ఎడ్వర్డ్స్ ఎల్లియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్: 83111
క్షణం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విచ్చేసినప్పుడు ప్రయోజనం చేయుదురు
పై కార్యక్రమమును గుర్తుంచుకొనిదిగువ జబ్బులకు వారి గొప్ప వైద్యసలహా పొందండి గుండెజబ్బులు, [illegible] ఇత్యాది అనేక దీర్ఘమైన మొండి రోగములకు.
KALPA PHARMACY Navaratna Chowk Jullundur City KP—NP—12—D

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ
కాలేజ్ ఆఫ్ వెటెరినరీ సైన్సు, తిరుపతి
టెండరు నోటీసు
పశుగ్రాసముల (Cattle feeds) సరఫరాకు టెండరు తెరువబడుతేదీ 25—3—69 వరకు పొడిగించ బడినది.
ప్రిన్సిపాల్

1969 లో మీ అదృష్టము
ఏదైన ఒక పుష్పం పేరును, మీ చిరునామాయును వ్రాసిన ఒక పోస్ట్ కార్డ్ మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం సౌఖ్యం మొదలైన వివరములు, మున్ను గ్రహ దోష శాంతి విధానముతో

రూ. 1.25 పై. లకు: [illegible] ఒకసారి చూచిన మీకే తెలియగలదు.
PT. DEV DUTT SHASTRI Raj Jyotshi (A.P.) P.B. No. 86, JULLUNDUR CITY

ఒరిజినల్ రంగూన్ ఉత్పాదిత ఫ్లయింగ్ టైగర్ బాం

జలుబు, పన్ను, తలనొప్పి, [illegible]నొప్పి, కీళ్ళనొప్పులు, కండరములు, ఎముకలు, అవయవముల నొప్పులు అమోఘంగాను, శీఘ్రంగాను తగ్గును.
ఏజంటు: మహావీర్ డ్రగ్ హౌస్, పో. బా. 644, బెంగుళూరు—2. ఫోన్ 71507

చతుర్థ ప్రణాళికకు ఎక్కువ పెట్టుబడి

కేంద్రమంత్రివర్గ సమావేశంలో పలువురి సూచన: బడ్జెట్ ప్రతిపాదనలపై విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 15:— కేంద్ర మంత్రివర్గం నేడిక్కడ రెండుసార్లు సమావేశమై ఆరుగంటలపాటు సుదీర్ఘ సంభాషణలు సాగించినా కూడా చతుర్థ ప్రణాళిక స్వరూప స్వభావాలపై తుదినిర్ణయం గైకొన లేకపోయింది. మంత్రివర్గం సోమవారం నాడు కూడా తిరిగి సమావేశమై ఈ విషయాన్ని పరిశీలిస్తుంది.

ప్రణాళిక గురించి మంత్రివర్గం గత మంగళవారం సమావేశమైనందున, నేడు తుది నిర్ణయం రాగలదని అనుకున్నారు. కాని నేటి సమావేశంలో ప్రణాళిక గురించిన చర్చ కంటె, బడ్జెట్‌పై విమర్శలే ఎక్కువైనందున అది సాధ్యం కాలేదు.

ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ రాజ్యసభలో వుండి, ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. అయితే రాజ్యసభలో వచ్చిన విమర్శలే నేటి సమావేశంలో ఆయన మంత్రివర్గ సహచరుల ద్వారా కూడా వినవచ్చినవి.

ఎరువులు, పంపుసెట్లు, వ్యవసాయ సంపదపై పన్నుల ప్రతిపాదనలను డాక్టర్ వి కె ఆర్ వి రావు, శ్రీ బి ఆర్ భగత్ మినహా మిగతా మంత్రు లందరూ విమర్శించారు.

నేటి సమావేశంలో ప్రసంగించిన వారందరూ ప్రజల పరిస్థితి దృష్ట్యా పెద్ద ప్రణాళికకు అవకాశం లేదని అంగీకరించినా, ప్రణాళికా పెట్టుబడి ఎక్కువగా వుండాలని కోరారు. ముఖ్యంగా డాక్టర్ వి. కె ఆర్. వి. రావు డాక్టర్ కె. యల్. రావు, డాక్టర్ త్రిగుణసేన్, డాక్టర్ కరణ్ సింగ్, శ్రీ సి. యం. పూనాచా లు ఈవిధంగా కోరారు.

శ్రీ బి. ఆర్. భగత్ ఎగుమతులకు ప్రణాళికలో ప్రత్యేక అధ్యాయం వుండాలన్నారు.

ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ చిన్న రైతుల సమస్యల గురించి ప్రస్తావించి వ్యవసాయ ఋణాలను ముఖ్యంగా చిన్న, మధ్యరకం రైతులకు ఇవ్వాలని ఈమేరకు ఒక విధానాన్ని ప్రణాళికలో చేర్చాలని కోరారు.

శ్రీ పూనాచా మాట్లాడుతూ దేశంలో ఉక్కు అవసరాల దృష్ట్యా ప్రణాళికలో ఉక్కు పరిశ్రమకు రు 700 కోట్ల కంటె ఎక్కువగా కేటాయించాలి అన్నారు

నేటి సమావేశంలో ప్రసంగించని ముఖ్యమైన మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ మాత్రమే

శిక్షణపొందని ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధంచేయడానికి కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 విద్యాశాఖ డైరెక్టర్‌తో 1956 నవంబరు 1 వ తేదీ తరవాత నియమితులైన శిక్షణపొందిన, శిక్షణ పొందని పట్టభద్రుల సర్వీసులను క్రమబద్ధం చేసేవిషయమై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు నివేదించాలని రాష్ట్ర సంయుక్త స్టాఫ్ కౌన్సిల్ తీర్మానించినట్లు విద్యా మంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడు శాసన మండలిలో శ్రీ కె. ముత్యాలరెడ్డికి (ఎన్ డి) సమాధానమిస్తూ తెలియజేశారు.

వారి సర్వీసులను క్రమబద్ధం చేయడానికిలీలుగా, అభ్యర్థులను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ జరిపి సెలెక్టు చేసే నిమిత్తం అట్టి ఉపాధ్యాయుల జాబితాను కమిషన్‌కు పంపిస్తామని ఆయన అన్నారు.

శ్రీ కె. కోటేశ్వరరావుకు (ఇండి) సమాధానమిస్తూ విద్యామంత్రి, రాష్ట్రంలో ఏక ఉపాధ్యాయుల్ని [illegible] పాటశాలలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియజేశారు. నిరుద్యోగులుగా ఉన్న ట్రెండ్ ఉపాధ్యాయులు కొందరిని ఈ ఉద్యోగాలలో నియమించడానికిఈ విధంగా అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు

పెన్షన్ పథకం

ఎయిడెడ్ సెకండరీ పాటశాలలలో నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా పెన్షన్ పథకం వర్తింపజేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ ఎం గిరిధరరావుకు (పట్టభద్రుల) విద్యామంత్రి తెలిపారు

యాత్రికులవద్ద రుసుం

కాళహస్తిలో శ్రీ కాళహస్తీశ్వరస్వామి ప్రధాన ఆలయంలో యాత్రికులనుండి పెద్దవాళ్లవద్ద 25 పైసలు, పిల్లలవద్ద 10 పైసలు రుసుం వసూలుచేస్తున్నారని దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి శ్రీ ఆర్ రాములింగరాజు, శ్రీ కె పుణ్యనారాయణకు (జనసంఘం) చెప్పారు

ఆలయలోపలకు మధ్యాహ్నం 1—30, 2 గంటలమధ్య సాయంత్రం 7—8 గంటల మధ్య ధర్మదర్శనానికిఅనుమతించబడిందని అన్నారు

ప్రధాన ఆలయాన్ని దర్శించడానికి వెళ్ళే హరిజనులకు రుసుంమినహాయించాలని శ్రీ అప్పికట్ల జోసెఫ్ (కాం) మంత్రిని కోరారు

ఈ ప్రవేశరుసుం గత 30 ఏండ్లుగా వసూలుచేయబడుతున్నదని, ఇది దేవాలయానికి ప్రధాన ఆదాయములలో ఒకటి, అందుకు ఈ కోరిక మన్నించజాలమని మంత్రి అన్నారు.

కనీసం ఉచితప్రవేశకాలాన్ని హెచ్చించాలని సభ్యుడు కోరారు. పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

రిగ్ యంత్రాలు

శ్రీకాకుళం జిల్లాకు సప్లయిచేయబడిన రెండు రిగ్‌లలో ఒకటి రణస్థలంలో పనిచేస్తున్నదని, రెండవది జిల్లా ప్రధాన కార్యాలయంలో ఉన్నదని, సిబ్బందికి శిక్షణ ఇచ్చే నిమిత్తం వీటిని వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ తీసుకున్నదని, డ్రిల్ త్వరలో ప్రారంభిస్తారని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి శ్రీ ఎస్. టి. పి. వి. ఆచార్యులకు (ఇండి) తెలిపారు.

విశాఖజిల్లాకు సప్లయిచేసిన డ్రిల్ యూనిట్లు వంచిలి వద్ద పనిచేస్తున్నదని చెప్పారు.

ఈ యంత్రాలు రైతులు ఉపయోగించడానికి అవసరమగు నిబంధనలు, పద్ధతుల సమగ్రవివరాలు కార్పొరేషన్ రూపొందిస్తున్నదని శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు. ఏమైనా వ్యక్తిగతంగా రైతుల అవసరాలను నమోదు చేసుకుని డ్రిల్లింగ్ చేయడానికి కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

రాగి గనులు

ఖమ్మంజిల్లా మైలారంపల్లెంచ తాలూకాలో అధికసంఖ్యగా రాగినిధులు కలవని వాణిజ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి శ్రీ ఎస్. డి. ఎస్. ప్రసాదరావుకు(మార్క్సిస్టు) తెలియజేశారు.

ఇంతవరకూ చేసిన పరిశోధనలను పరిశీలించి చూచిన దానినిబట్టి 3.6 శాతం రాగిఖనిజం వున్నదని అన్నారు. ఈ ప్రాంతం ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

ఆస్పత్రి కమిటీల ఏర్పాటు

మంత్రి శ్రీ అలీ అన్సారీ వెల్లడి

హైదరాబాద్, మార్చి 15: జిల్లా, తాలూకా ప్రధాన కేంద్రాల ఆసుపత్రులలో, జనరల్ ఆసుపత్రులలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటయ్యాయని ఆరోగ్య మంత్రి శ్రీ ఇబ్రహిం అలీ అన్సారీ అసెంబ్లీలో తెలిపారు.

ఆసుపత్రి సలహా సంఘంలో (కాకినాడ) శ్రీ సి. వి. కె. రావు(ఇండి) పేరును చేర్చకుండా వదలి వేయడం గూర్చి తాను దర్యాప్తు చేస్తానని మంత్రి శ్రీ అలీ అన్సారీ శ్రీ సి. వి. కె. రావుతో అన్నారు.

అసెంబ్లీ చర్చలలో శ్రీ నాగిరెడ్డి తోడ్పాటు

స్పీకర్, ముఖ్యమంత్రి ప్రభృతుల ప్రశంస

హైదరాబాద్, మార్చి 15 శ్రీ టి నాగిరెడ్డి శాసన సభా సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు, ఆ మేరకు ఆయన పంపిన లేఖ తనకు అందినట్లు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో లాంఛనంగా ప్రకటించారు.

శ్రీ నాగిరెడ్డి చర్యలో మంచి, చెడులను భవిష్యత్తే నిర్ణయించగలదని, అయితే ఆయన లేకపోవడం సభకు ఎంతో లోటని స్పీకర్ అన్నారు. ఆయన వ్యక్తిగతంగా చాలా పెద్ద మనిషని, నిర్మాణాత్మక సూచనలతో అసెంబ్లీ చర్చలకు ఆయన ఎంతో తోడ్పడ్డారని, ఆయన సభలో ఉద్రేకంతో ప్రసంగించినా, బయటకు వచ్చే సరికి ఆదరంతో మాట్లాడతారని, ఈ గుణాన్ని మిగతా సభ్యులు అలవరచుకోవాలని శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ నాగిరెడ్డిని కొనియాడారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ శ్రీ నాగిరెడ్డి అభిప్రాయాలు ఏవైనా ఆయనంటే అందరికీ గౌరవముందని, వ్యక్తిగతంగా ఆయన ఎంతో పెద్దమనిషియని పార్టీ వ్యక్తిగా అంత ప్రమాదకరమైన వ్యక్తి అని అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రయోజనాన్ని శ్రీ నాగిరెడ్డి అంగీకరించకున్నా, అది మున్ముందు ప్రజల స్థితిగతులను పెంపొందించడానికి తోడ్పడగలదని, ఇక శాసన సభా కార్యక్రమాలలో శ్రీ నాగిరెడ్డి లేకపోవడం ఎంతో విచారకరమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ శ్రీ నాగిరెడ్డి మనసును మార్చడానికి తాను చేసిన కృషి ఫలించలేదని, ఆయన రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి, ఆయనతో సంప్రదించి ఒక వ్యక్తిని నిలబెట్టాలని సూచించారు.

శ్రీ నాగిరెడ్డి గుణగణాల గురించి, అసెంబ్లీ చర్చలకు ఆయన తోడ్పాటు గురించి శ్రీయుతులు వి. రమణారెడ్డి (మార్క్సిస్టు), డాక్టర్ టి. యస్. మూర్తి (పి డి. యఫ్.), పి. సుబ్బయ్య(కమ్యూ), ఎ. మాధవరావు(జనసంఘం) వాకాటి గోపాలకృష్ణయ్య(ఇండి), సి. వి. కె. రావు(ఇండి), రంగయ్యచెట్టి(కాం), [illegible], డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీమతి ఈశ్వరీబాయ్(రిప)లు ప్రసంగించారు.

స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 15 : ఉగ్రవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నిన్న సాయంత్రం సభాపతికి తన రాజీనామాను పంపారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం అయిన తర్వాత ఈ విషయాన్ని తెలియజేశారు

శ్రీ నాగిరెడ్డి తన రాజీనామాలేఖలో ఈ విధంగా పేర్కొన్నారు.

"అమెరికన్ సామ్రాజ్యవాదం దేశంలోని అన్ని రంగాలను పాకింది. హిమాలయాలలోని సైనిక పరిశోధనా కేంద్రాలనుండి హైదరాబాదులోని హోం సైన్సు కాలేజి వరకూ అంతటా అమెరికన్ సామ్రాజ్యవాద వ్యాపులు కనుపిస్తున్నాయి.

ఆహారం దగ్గరనుంచి ఆత్మరక్షణ వరకు అన్ని విషయాలలోనూ అమెరికన్ సామ్రాజ్యవాదంపై ఆధారపడవలసి వస్తున్నది. బిర్లాలు టాటాలు విదేశ గుత్త వ్యాపారుల సహకారంతో జాతీయ సంపదను గుప్పిటిలో అట్టిపెట్టు[illegible]

బావులు లోతుచేసే కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 15 హైదరాబాద్ జిల్లాలో బావులను మరింత లోతు చేయడానికి ప్రభుత్వం 2½ లక్షల రూపాయలు మంజూరు చేసింది ఈ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించగలదని హైదరాబాద్ కలెక్టర్ శ్రీ శ్రావణ్ కుమార్, మార్చి 11వ తేదీన జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశంలో ప్రసంగిస్తూ తెలియ చేసారు నూతుల త్రవ్వకాన్ని వెంటనే ప్రారంభించడానికి ఒక పథకాన్నిరూపొందించ వలసిందిగా ఆయన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లను, బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్లను కోరారు.

అవసరమైన సందర్భాలలో గ్రామ పంచాయతీలు తమ నిధులను కూడా ఉపయోగించవచ్చునని కలెక్టర్ గ్రామపంచాయతీలకు తెలియ చేసారు.

ఆత్మానంద నిరూపణం

(శ్రీమతి కమలమ్మ)

ఈనాడు లక్షలకొలది భక్తులు అన్ని దేశాలలోనూ నాపుట్టినరోజు పండుగను ఆనందంగా, విశేష వైభవంతో చేస్తున్నారు. కానీ నా పుట్టినరోజు అదికాదు. మీ మీ హృదయాలలో ఏనాడు ఆత్మానందం నిండునో, ఏనాడు మీరు విజ్ఞానయోగులై, పరిపూర్ణ స్థితిని పొందుతారో ఆనాడే నాకు పుట్టినరోజు.

తెలియని వికారము సాకారము కానేరదు. తాను మానవాతీతుడైన తరువాతనే, తన కతీత రూపాలను నరుడు గుర్తిస్తాడు. పాంచభౌతిక శరీరమున బంధితులయిన వారిని ఉద్ధరించే నిమిత్తం ఆ నిర్గుణుడు పాంచభౌతిక శరీరమును ధరించి అవతరించాలి.

జీవుడు దేవునియొక్క ప్రతిబింబముకాగా, మానవుడు భగవంతుని రూపాంతరము. మానవత్వం దివ్యత్వానికి అతి సన్నిహితమైనప్పటికీ సామాన్యంగా మానవుడు ఈ సామీప్యాన్ని గుర్తించుటలేదు. జన్మ జన్మాంతరాలనుండి తాను యెంతో కృషిచేసి దాటివచ్చిన పశుత్వ స్థాయికి తిరిగి తన మనస్సును దిగజార్చు చున్నాడు.

ముఖ్యంగా జిహ్వా చాపల్యాన్ని వదలాలి. దానివలననే ఇంద్రియాలన్నీ ఉద్రిక్త స్థితిని పొంది మానవుని అధోగతికి దింపుతున్నవి. కనుక ఆహార నియమాన్ని పాటించి, సాత్వికాహారంతో రుచులను చూడాలనే నాలుక అభిరుచిని తగ్గించి, మిమ్మల్ని మీరు ఉద్ధరించుకోండి.

'నిజమైన సుఖమనే దేమిటో?' మీలో మీరు ప్రశ్నించుకోండి. లౌకిక సుఖాలను పెంచిన కొలది అది లభించునా? లభించదు. నిజమైన సుఖసంతోషాలు ఆత్మజ్ఞానంవల్లనే లభిస్తాయి. తానెవడో తెలిసికొన్నచో, తాను సహజంగా ఆనంద స్వరూపుడనని గుర్తించిన నాడే సుఖానుభవం కలుగుతుంది. ఆనంద మనునది బాహ్య ప్రపంచంలో లభించేదికాదు. అది మీలోనే దొరుకుతుంది. ఆత్మసాక్షాత్కారము నొనర్చుకొను నిమిత్తమే ఈ మానవ జన్మ అనే అవకాశం మీకు లభించింది. తానెవడో తెలిసికొనకుండా 'నీవెవరు'? అని ప్రశ్నించుట వ్యర్థమే కదా.

సర్వ సమాన ప్రేమను పెంచుకొని, సర్వులను సమదృష్టితో చూడండి! సర్వ జీవులలోనూ చైతన్యశక్తి అయిన పరమాత్మే వున్నాడనే భావంతో సర్వులను ప్రేమించే స్వభావాన్ని పెంచుకోండి.

మానవునికి ధర్మం ఎంత ప్రధానమో, పవిత్రత అంత ప్రధానమైనది. బుద్ధిబలం వల్ల మానవుడు సాధించలేనిది లేదు. కనుక ప్రేమను పెంచుకొని, సత్య, ధర్మ, శాంతి ప్రేమలతో మీ జీవితానికి ధన్యత చేకూర్చండి.

మానవుడు లోకాన్ని స్వర్గంగా మార్చే శక్తి సామర్థ్యాలుకల విశ్వశిల్పి. ధనస్వరూపుడు. అయితే ఇంద్రియాల వెంటబడి, దేహాభ్రాంతికి బానిసుడై, అరిషడ్వర్గాలకు అవకాశమిచ్చి ధైర్యాన్ని జారవిడిచి, నిరాశతో కూలిపోతున్నాడు. లోకం దుఃఖ సముద్రంలో బాధపడుతున్నది. దీనికి ఆధ్యాత్మిక తత్వమే ఔషధం.

సత్యం, శివం, సుందరం అంటే పరమాత్మ స్వరూపమే. అదియే వ్యక్తి స్వరూపం. ఆత్మతత్వం సత్యమనే వెలుగుద్వారా ఆత్మానందాన్ని పొందాలి. హృదయ పరివర్తనం కావాలి. దుష్కర్మలకు ప్రేరకములైన దుర్భావాలు నశించిపోవాలి. అప్పుడే మానవుని నిజస్వరూపమైన దివ్యత్వమూ, పవిత్రత ప్రకటితమౌతాయి.

'అన్ని చింతలకూ కారణం సంసారమే. సర్వదుఃఖాలకూ కారణం అదేనని తెలుస్తుంది. [illegible] సంసారాన్ని తరించే సిద్ధం. సర్వ కర్మలను భగవత్ కైంకర్యంగా ఫలాపేక్ష లేకుండా అర్పితం చేసినట్లయితే చిత్తశుద్ధి కలిగి జ్ఞాన జ్యోతి వెలుగుతుంది. ఆ జ్యోతివల్ల అజ్ఞానాంధకారం తొలగుతుంది. భగవద్విశ్వాసం లేని మనిషిని భయం, బాధలు, దుఃఖాలు పీడిస్తాయి. ఆ ఒక్క విశ్వాసాన్ని బలపర్చిన మనిషికి అభయ స్వరూపుడు అవుతాడు.

'జగద్గురువులు, జగత్తుకే భారమైన వారు. అలాంటి గురువులు కాకూడదు. మీలోవున్న అజ్ఞానమనే వానికి మీరే గురువులు కావాలి. పరమాత్మ గురువుకాడు. "గుడ" అందుకొరకే అర్జునుడు గుడాకేశా అన్నాడు. గుడా అనగా బెల్లం. తీపితో కూడిన మధురమైనవాడు పరమాత్మ. నిరాకారుడు అయిన 'పరమాత్మ' ఎట్లా చిక్కుతాడు అంటే, ఒక్క ప్రేమతత్వంద్వారానే ఆయన్ని మనం పొందగలం.

ముఖ్యంగా ఇంద్రియ నిగ్రహం లేకపోతే దేనినీ సాధించలేము. రంధ్రం పడిన పాత్రలో పోసిన నీరులాగా వ్యర్థమైపోతుంది. అందుకు ఇంద్రియ నిగ్రహానికి ముఖ్యంగా జిహ్వేంద్రియాన్ని నిగ్రహించాలి. ఆ జిహ్వేంద్రియమే సర్వేంద్రియాలకు ముఖ్యం గనుక అది ఏది అడుగుతుందో దానిని ఇవ్వకుండా కొంతకాలం దీక్షను పట్టినప్పుడు ఆ నాలుక ఇక దేనినీ అడగకుండా వుంటుంది.

అందువల్లనే భారతీయ సంస్కృతి అట్టడుగునపడి, హాస్యాస్పదాలకు గురి అయిపోతున్నది. "ఇంద్రియ నిగ్రహం చేసుకోండి" అని చెప్పే త్యాగులు, భోగులు, గురువులే ఆచరణలో లేక, జిహ్వను అదుపులో పెట్టక పోవడంవల్ల వారిని అనుసరించే ఆస్తికులు కూడా దుర్మార్గమైన మార్గం పట్టి భారత దేశం పవిత్ర ఆస్తికత్వాన్ని నిర్మూలిస్తున్నారు. ఆ నిర్మూలనమైన ఆస్తికత్వాన్ని పునర్నిర్మించేటందుకు మన సాయిభక్తులు అంతా దీక్ష వహించాలని, పవిత్రమైన ఆత్మవిశ్వాసాన్ని బలపర్చడానికి సత్యసాయి సేవాసంస్థలు కానీ, సత్యసాయి భక్తులు కానీ, పవిత్రమైన దీక్షను పూని, ఏవిధమైన

(మిగతా 3 వ పేజిలో)

పన్నులబదులు వృధా ఖర్చు తగ్గించుట మంచిది

రాజ్యసభలో పలువురి సభ్యుల సూచన: ఎరువులపై పన్నుల విధింపునకు ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, మార్చి 15: బడ్జెట్‌లోటును పూడ్చడానికై అదనంగా పన్నులువిధించే బదులు పరిపాలనారంగంలో వృధా ఖర్చును తగ్గించడం ఒక్కటే ఉత్తమ మని రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులలో పలువురు ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు. వృధావ్యయాన్ని నివారించే పక్షంలో అదనంగా పన్నులకు అవసరం లేదని వీరు పేర్కొన్నారు.

పన్నుల విమర్శలకు గురి అయిన వాటిలో ప్రభుత్వ రంగం ఒకటి. ఆర్థిక వనరులలో ఎక్కువ భాగంవినియోగిస్తున్న ప్రభుత్వరంగం కూడా కారణమని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎమ్. కె. మొహతా విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఇక నిర్మాణ ప్రభుత్వ పరిశ్రమల విస్తరణకు ప్రయత్నించరాదని శ్రీ మెహతా విమర్శించారు.

ఎరువులపై పన్నులు విధించడంపట్ల సి. ఎస్. పి. సభ్యుడు శ్రీ బంకా బిహారీదాస్, ఎ. పి. జైన్(కాంగ్రెస్) బి. ఎన్. మండల్ (సోషలిస్టు) వ్యతిరేకత వెలిబుచ్చారు.

వ్యవసాయరంగంపై సంపద పన్నువిధించే అధికారం కేంద్రానికి లేదని శ్రీ ఎ. పి. జైన్ స్పష్టం చేశారు. రాబడి పన్ను అధికారులకు వ్యవసాయరంగం గురించి పరిజ్ఞానం లేదని శ్రీ జైన్ విమర్శించారు.

పంచదారపై సుంకాలు పెంచడం తగదని శ్రీ మండల్, శ్రీ ధాను అన్నారు. టెలిఫోను రేట్లు పెంచడంపట్ల శ్రీ జైన్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో నూతనాంశాలు ఏవీ లేవని, ఉత్సాహం కలిగించేవి శూన్యమని, శ్రీ బి. కె. కౌల్, శ్రీ ఎస్ ఎన్. బండారీ ఆరోపించారు.

అదనపు పన్నులు విధించినప్పటికీ 250 కోట్ల మేరకు లోటు ఆర్థిక విధానం పాటించక తప్పదని, శ్రీ బండారీ విమర్శించారు. ప్రభుత్వ పరిపాలనలో వృధావ్యయమును తగ్గించడం ద్వారా లోటు ఆర్థిక విధానంపై ఆధారపడకుండా నివారించవచ్చునని సూచించారు.

ఎరువులు, పంచదార, కిరోసిన్‌పై ఎక్సైజ్ సుంకాలను తగ్గించే విషయమై పరిశీలన చేయవలసిందని శ్రీ వెంకట్రాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రజలపై పన్నుల భారం పెంచే బదులు కొన్ని మంత్రిత్వ శాఖలను రద్దుచేయడం మంచిదని, రాష్ట్రాలలోని మంత్రిత్వశాఖల వలెనే కేంద్రంలో తిరిగి [illegible] అవసరమని శ్రీ [illegible] అన్నారు.

విద్యార్థుల ఆందోళన ప్రమాదకరం

శాసనమండలిలో ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 15: విద్యార్థులను స్వప్రయోజనపరులు తప్పుదోవ పట్టించే ప్రమాదం కలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసన మండలిలో బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ హెచ్చరిక చేశారు. ఇటీవల ఆందోళనలో పాల్గొన్న యువకులు తీవ్రపరిస్థితిని ఎదుర్కొనవలసిఉన్నదని తల్లిదండ్రులు తమపిల్లలు, చదువునందు ఆసక్తి ప్రదర్శించునట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం కృత నిశ్చయమై ఉన్నదని మంత్రి మరోసారి స్పష్టం చేస్తూ ప్రతిపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమయి నేటికి ఆరవరోజు.

చర్చ ప్రారంభంలో నేడు మొదట ప్రసంగించినది శ్రీ ఎ. డి. ప్రసాదరావు. కాంగ్రెస్ ప్రభుత్వాలకు లోటు ఆర్థిక విధానం అలవాటైపోయినదని, ఎంతో ఎక్కువ ఖర్చుపెట్టినప్పటికీ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో సాధించినది బహు స్వల్పమని శ్రీ ప్రసాదరావు విమర్శించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇటీవల రాష్ట్రంలో జరిగిన సంఘటనల వల్ల రాష్ట్రం పరిస్థితి దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణా ప్రజలలో విశ్వాసం పెంపొందించడం అవసరమని, కుమార్ లలిత్ నివేదికను పరిశీలిస్తున్న తెలంగాణా ప్రాంతీయ సంఘం తన అభిప్రాయాన్ని త్వరలో వ్యక్తం చేయగలదని అన్నారు. ఉద్యోగాలలో జరిగిన లోపాలు గురించి [illegible] కేంద్ర సలహా సంఘానికి నివేదించామని ఇక మిగులు నిధులను తెలంగాణాలోనే వినియోగించగలమని హామీ యిచ్చారు.

ఇటీవల ఆందోళనలో నష్టపడిన వారందరి పట్ల సానుభూతిగలదని, రాష్ట్ర భవిష్యత్తుకై ప్రమాదకరమైన ఆందోళనను శాసనసభ్యులు ఖండించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణానుండి ఆంధ్ర ఉద్యోగుల బదిలీకి సుప్రీంకోర్టు తీర్పు త్వరలో వెల్లడి కాగలదని కొద్ది వారాలలోనే రాష్ట్రంలోని అనిశ్చితపరిస్థితి సద్దుమణగగలదనిఆశిస్తున్నానని తెలంగాణా రక్షణలను అమలు జరుపుటలో ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలదని స్పష్టం చేశారు.

బేసిక్ వేతనంలో కరువుభత్యం విలీనం

తమిళనాడు ఆలోచన

మద్రాసు, మార్చి 15: కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రకారమే, తమిళనాడులో ఉద్యోగులకు కూడా కరువుభత్యాన్ని వేతనంతో కలిపే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తమిళనాడు ఆర్థిక మంత్రి శ్రీ మదియళగన్ నేడు శాసనసభలో తెలియచేశారు.

తలకుమించిన పరిపాలనా వ్యయం

స్వతంత్రసభ్యుని నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 15: ప్రభుత్వం ప్రణాళికేతర పరిపాలనావ్యయాన్ని తగ్గించడానికి తక్షణం ప్రయత్నించాలని, ప్రభుత్వ రంగపరిశ్రమలపై పెట్టిన పెట్టుబడులనుండి తగు ప్రతిఫలాన్ని రాబట్టడానికి నిర్దిష్టంగా కృషిచేయడం అవసరమని నేడు రాజ్యసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ప్రారంభిస్తూ స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. మొహతా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వరంగ పెట్టుబడులనుండి తగు ప్రతిఫలం గిట్టుబాటు లేని యెడల ప్రభుత్వ రంగాన్ని యింకా విస్తరించు కార్యక్రమాన్ని చేపట్టరాదని కూడ ఆయన సూచించారు. ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించునదిగా లేదనియు నిజమైన బడ్జెట్‌కు గీటురాయి అనీ యీ బడ్జెట్ ఆ పరీక్షకు ఏమాత్రం నిలబడజాలదనీ ఆయన విమర్శించారు.

దుబారా ఖర్చు

మొత్తం 25 ప్రభుత్వ శాఖలలోనూ తనిఖీ చేసిన ఆ శాఖలలోను 45 కోట్లరూపాయలు ప్రజాధనం వృధాగా ఖర్చయినట్లు పబ్లిక్ అకౌంట్ల కమిటీ నిరుడు పేర్కొన్నదని, యీ దుబారా మరొక 16 కోట్లు పెరిగినదని తరువాత ఆడిట్ నివేదికలు తెలియ చేసినవని, యీ విధంగా మొత్తం 65కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరైనదని ఆయన విమర్శించారు. ఈ సాలు అదనపు పన్ను రాబడి 151 కోట్ల రూపాయలలో 142 కోట్ల రూపాయలు ప్రణాళికేతర పరిపాలనా వ్యయానికేఖర్చవుతుందని, మరొక 14 కోట్ల రూపాయలను రక్షణ వ్యయం మింగి వేస్తుందని శ్రీ మొహతా అన్నారు. శత్రు దాడిని ఎదుర్కొనే శక్తి తగ్గకుండా రక్షణ వ్యయంలో 100 కోట్ల రూపాయలు తగ్గించవచ్చునని పబ్లిక్ అకౌంట్సు కమిటీ చేసిన సూచనను కూడ ఆయన ప్రస్తావించారు.

తలకు మించిన పరిపాలనా వ్యయభారం అటుండగా పబ్లిక్ రంగ పరిశ్రమలు కూడ ప్రజాధనాన్ని మింగి వేస్తున్నవని ఆయన ఆరోపించారు. 3500కోట్ల పెట్టు బడిగల ప్రభుత్వ రంగ పరిశ్రమమీద 35 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని, ఈదుబారా ఖర్చుకంతకూ వలసిన సొమ్మును ప్రభుత్వం పేదవారిని పిండి వసూలు చేస్తున్నదని ఆయన విమర్శించారు.

అగ్నిప్రమాదంలో బాలిక మృతి

హైదరాబాద్, మార్చి 15: విశాఖపట్నంజిల్లాలోని నిలిగుంట గ్రామంలో బుధవారంనాడు ఒక యింటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని జ్వాలలు చుట్టు ప్రక్కలకు వ్యాపించి 133 ఇళ్ళు దగ్ధం అయినవని, నాలుగేళ్ల బాలిక దుర్మరణం పాలైనట్లు నేడు ఇక్కడకు అందిన అధికార పూర్వక వర్తమానం వలన తెలియ వచ్చింది.

లేఖలు:

'కరుణశ్రీ' గేయంలోని భావం సదుద్దేశ్యమైనదే!

ఆర్యా, 5—3—69 ఆంధ్రపత్రికలో డి.వి.కృష్ణమాచార్యులుగారు,18—2—69 ఆంధ్రపత్రికలోని కరుణశ్రీగారి గేయానికి వ్యాఖ్య అంటూ, ఆ గేయానికి విపరీతార్థం కల్పించారు. కరుణశ్రీగారు ప్రత్యేక తెలంగాణా వాదులను పాకిస్తానుకు పోల్చలేదు. [illegible] "తెలంగాణా వారిగుండెల్లో అగ్నిసంటలు రేకెత్తించడానికి" వ్రాయలేదు. తెలంగాణావారిని దక్షిణ పాకిస్తాను వాదులుగా కానవస్తు విజ్ఞప్తి.

శ్రీ విజయ, నర్సీపట్నం.

ఆర్యా, ఫిబ్రవరి 18 వ తేదీన ఆంధ్రపత్రికలోని కరుణశ్రీగారి గేయంపై మార్చి 5 వ తేదీన శ్రీ డి. వి. కృష్ణమాచార్యులు చేసిన వ్యాఖ్య చదివాను. "ప్రత్యేక తెలంగాణం దక్షిణ పాకిస్తానం" అనటంలో తెలంగాణా వారు [illegible] "కరుణశ్రీ"గారు [illegible] అంతేగాని వారు తెలంగాణాను పాకిస్తానుగా పోల్చలేదు. [illegible]

[illegible] "ఇది ప్రతి తెలంగాణావాది గుండెల్లో అగ్నిసంటలు రేకెత్తిస్తున్నది" [illegible]

గో. వి. కలాధర్, కాజీపేట — వరంగల్.

ఆర్యా, 1969మార్చి5న తేది ఆంధ్రపత్రికలో డి. వి. కృష్ణమాచార్యులుగారి విమర్శ కరుణశ్రీగారి గేయంపై [illegible]

కె. సంపత్కుమారాచార్యులు, [illegible]పల్లి.

ఆర్యా, 1969 ఫిబ్రవరి 18వ తేదీన ఆంధ్రపత్రిక [illegible] కరుణశ్రీగారి గేయంపై [illegible]

[illegible]

దేశంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి

అప్పుడే ఆర్థిక రాజకీయ స్థైర్యం నెలకొనగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 15: దేశంలోని ఆర్థిక వనరులు తగు పద్ధతుల ద్వారా జాతీయ ఆర్థిక సంపద యావత్తూ కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కాకుండా చూడడం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు భారత పారిశ్రామిక వాణిజ్య మండలి సమాఖ్య వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ హెచ్చరిక చేశారు.

ప్రధాని యింకా యిలా అన్నారు "దేశంలోనిఅన్ని ప్రాంతాలు తరతమ భేదరహితంగా సమానమైన అభివృద్ధిని సాధించి, పేదలమధ్య, ధనికుల మధ్య గల తేడా తగ్గించబడినపుడు మాత్రమే దేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ స్థైర్యం నెలకొనడానికి వీలవుతుంది. చతుర్థ పంచవర్ష ప్రణాళికాకాలంలో మనం ప్రాంతీయాభివృద్ధికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేయవలసిఉంటుంది. జాతీయాభివృద్ధి మండలి ఉప సంఘం ఒకటి యీ అంశంపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయు చున్నది. వెనుకబడిన ప్రాంతాలను ఎన్నిక చేసి, వానిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విషయాన్ని ప్రణాళికా సంఘం పరిశీలించి, ఒక పథకాన్ని రూపొందిస్తున్నది.

"నేటి ఆర్థిక, సామాజిక పరిస్థితులలో భారతదేశంలోని గుత్తాధికార ధోరణులపై ధ్వజమెత్తడం అనవసరంకాదు. భారత దేశ పరిస్థితులలో సంపద అంతా పైవారి చేతుల్లో బిగిసిపోవడాన్ని అనుమతించడంకష్టం. దారిద్ర్యమూ, ఐశ్వర్యమూ మానవ కల్పితములు కాని, భగవద్దత్తములు కావు. దేశంలోని ధనికులను [illegible], పేదలను [illegible] లెక్కించాలి.

"ఈ కారణాలవల్లనే అవసరమైన చోట్ల పరిశ్రమలపై కంట్రోళ్ళు విధించకతప్పడం లేదు. ప్రభుత్వానికి కంట్రోళ్ళమీద ప్రత్యేకించి మోజా, వ్యామోహమూ ఏమీలేదు. కంట్రోళ్ళను తొలగించడానికి అనువైన వాతావరణం దేశంలో ఏర్పడిందను నమ్మకం కలిగిన వెంటనే ప్రభుత్వం పెక్కు రంగాలలో కంట్రోళ్ళను చాలావరకు తొలగించడమో, పూర్తిగా తొలగించడమో చేసింది. ముందు అనుసరించవలసిన విధానం చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో ప్రణాళికా సంఘం సూచించింది,

సింగరేణివద్ద బొగ్గుగనులు

హైదరాబాద్, మార్చి 15: సింగరేణి గనులవద్ద రు 3,62 కోట్ల విలువగల నిల్వలు ఉన్నట్లు శాసనసభలో పరిశ్రమల మంత్రి శ్రీ గురుమూర్తి వెల్లడించారు. నిల్వలు తగ్గించడానికి అన్నిప్రయత్నాలు సాగిస్తున్నట్లు ప్రకటించారు.

బొగ్గు నిల్వల వినియోగం పెంచడానికై కొత్తగూడెంలో థర్మల్ విద్యుదాగారం స్థాపనకై సింగరేణి [illegible] ప్రయత్నిస్తున్నదని మంత్రి వెల్లడించారు.

చిత్రజగత్తు

'మా పేటలో మంచినీళ్ళ పంపులు వేయిస్తా నన్నారుగా! ఎప్పుడేయిస్తారు?'

'ఎన్నిక కావడానికి పెట్టిన ఖర్చు తీరిన తరువాత మిగిలే ధ[illegible]యుంటే వేస్తాను.

గ్రహబలం

18-3-69 మంగళవారం

ఫాల్గుణ బహుళఅమావాశ్య పగలు సుమారు 10—20 వరకు ఆపైన సహస్యభై(త)తిన్ పాడ్యమి మంచిది కావు. పూర్వాభాద్ర పగలు సుమారు 9 వరకు ఆపైన ఉత్తరాభాద్ర సాధారణం. నూతన కార్యాలు పెట్టుబడులు, ప్రయాణాలు విడుచుట మంచిది.

మేషం : ఉదయం ఆకస్మిక ప్రయాణాలు. శుభ పుణ్య కార్యాలకు ఆటంకాలు. మధ్యాహ్నం బద్ధం.నిరంతర నిద్రాసక్తి. వృత్తి ఉద్యోగాలలో నిరుత్సాహ వాతావరణం.

వృషభం : ఉదయం వృత్తి ఉద్యోగ వ్యాపారాను కూలత,శుభ కార్యక్రమాలలో పాల్గొనుట మధ్యాహ్నం త్రిప్పట, అకాల భోజనంవల్ల అనారోగ్య లక్షణాలు, పనులకు ఆటంకాలు.

మిథునం : ఉదయం వృత్తి ఉద్యోగాలలోనిలకడ తక్కువ ప్రతిష్ఠా భంగం. మధ్యాహ్నం ఆరోగ్యాభివృద్ధి, ఆకస్మిక ఆర్థిక స్థితి, వ్యాపార లాభం, కార్యానుకూలత.

కర్కాటకం . హృదయంలో భయ సందేహాలు, బుద్ధికి విశ్రాంతిలోపం, వృత్తి ఉద్యోగాలతో (శ్రమాధిక్యత, బద్ధకం, ఏదోవిధంగా పనులు ము ంచుకుని కాలం గడపండి.

సింహం : ప్రయాణాలలో ప్రమాద సూచన. పెట్టుబడులు లాభదాయకం కావు. ఋణ తీవ్రత వేధిస్తుంది. స్త్రీ/ఆర్జిత ఆస్తి సంబంధ వ్యవహారాలలో వ్యతిరేకత.

కన్య : కార్యసాఫల్యం సుదూర మవుతుంది. అశాంతి మనస్సు దగ్గరకు వస్తుంది. ఎటు చూచినా సమస్యల ప్రవాహం. ఈదటానికి శక్తి చాలదు. మౌనం సర్వార్థ సాధకం. హస్తకు మంచిది కాదు.

తుల : ఋణాలవత్తిడి, మనశ్శాంతికి భంగం, అయితే, పనులు సాగుతాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. శత్రు, రోగ బాధలకు ఉపశమన మార్గం కనిపిస్తుంది. విజయం సిద్ధిస్తుంది.

వృశ్చికం : ఉదయం ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మీకు ఆలోచన కల్పిస్తాయి. మధ్యాహ్నం వాటికి పరిష్కార మార్గాలు లభిస్తాయి. అయితే ఆడంబరపు ఖర్చులు తప్పవు. విలాస జీవన వ్యామోహితులు కాకండి.

ధనుస్సు: గృహ వాతావరణను శాంతి, అశాంతి సుఖం, దుఃఖం,చీకటి, వెలుగులతో కప్పబడుతుంది. బంధుమిత్రుల రాకడ, విద్యా సంగీత సాహిత్య ప్రసంగం, వినోద కాలక్షేపం కూడా తప్పవు. ఆర్థికంగా ప్రోత్సాహం స్వల్పం.

మకరం : ఉదయం మార్గకార్యానుకూలం. వ్యాపార జయం, మధ్యాహ్నం పనులలో వడిదుడుకు లున్నా వృత్తిమూలక ధనాదాయం, పు... వినోదం.

కుంభం : ... ఉద్యోగ... లేని ...

అమ్మాన్ శిబిరాలపై ఇజ్రేల్ అగ్నివర్షం

అమ్మాన్, మార్చి 16 : ఇజ్రేల్ విమానాలు నేటి ఉదయమే అమ్మాన్ పరిసర ప్రాంతాలపై బాంబులతో అగ్నివర్షం కురిపించినట్లు జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు. ఇజ్రేలీ విమానాలు రాజధానికి ఉత్తరంగా 50 కిలోమీటర్ల దూరంలోగల జెరాష్ ప్రాంతంపై కూడా బాంబులు వేసినట్లు, దాడులు ఇంకా కొనసాగుతున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

ఈ దాడులు నేటి ఉదయం 6—30 గంటలకు (భారతకాలమానం ప్రకారం10 గంటలకు)ప్రారంభమైనవని ఆయన తెలిపారు.

దాడులలో నష్టాల వివరాలను ఆయన తెలుపలేదు కాని తమ విమాన విధ్వంసక విమానాలు రంగంలోకి దూకినవని, దాడులు కొనసాగుతున్నవని తెలిపారు.

పశ్చిమాసియా సమస్యపై అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలకై జోర్డాన్‌రాజా హుసేన్ కైరోకు బయలు దేరడానికి కొద్ది గంటలు ముందుగా ఈ దాడుల వార్తలు అందినవి.

ఇజ్రేల్ ప్రకటన

టెల్అవీవ్, మార్చి 16: జోర్డాన్‌లోని మూడు అరబ్ గెరిల్లా స్థావరాలపై ఇజ్రేలీ జెట్ విమానాలు దాడులు చేసినట్లు సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

సూర్యోదయానికి ముందు జరిప ఈ దాడుల్లో పాల్గొన్న విమానాలన్నీ సురక్షితంగా తమ స్థావరాలకు తిరిగి వచ్చినవని ఇజ్రేలీప్రతినిధి తెలిపారు.

ఈ మూడు స్థావరాలు వేర్వేరుచోట్లవుండి, గెరిల్లా సేనలకు వినియోగ పడుతున్నవి.

ఒక స్థావరం ఉత్తర జోర్డాన్‌లోని ధిబిన్ వద్ద, రెండవది అమ్మాన్‌కు దక్షిణంగా పది కిలోమీటర్ల దూరంలోని యటావద్ద, మూడవది దక్షిణ జోర్డాన్‌లోని షౌక్‌వద్ద వున్నవి.

ధిబిన్, తుదాదాలవద్దగల స్థావరాలు ఎల్—ఫ గా తెలిసినవి. మూడవదైన షౌబాక్ స్థావరం పాలస్తీనా విమోచనసంస్థ, ఎల్ ఫటా సంస్థకు చెందినవని సైనిక ప్రకటనలో తెలిపారు.

అను రవాణా చెయ్యడానికి అమెరికా ఏర్పాట్లు చేస్తున్నది.

గంటకు 1200 మైళ్ల వేగంతో పయనించే ఈ విమానాల మరామత్తు పనులలో నూరుమంది ఇజ్రేలీ వైమానికులకు శిక్షణ యివ్వబడుతున్నది. అరబ్ వైమానిక బలాలకు రష్యా పంపిన మిగ్ విమానాలకంటె యివి శక్తివంతమైనవట. పదిమంది ఇజ్రేలీ పైలట్లు టెక్సాస్ స్థావరాలలో శిక్షణ పొందుతున్నారట కూడా.

ఇదే సమయంలో జోర్డాన్, లెబనాన్, లిబియా, మొరాకో, సవుదీ అరేబియా, టునీసియాలకు చెందిన 250 మంది అరబ్ వైమానికులకు కూడా విమానాల సర్వీసింగ్ లోను, నడపడంలోను అమెరికా శిక్షణ ఇస్తున్నది.

ఇజ్రేల్‌కు ఫైటర్ విమానాలు

వాషింగ్టన్, మార్చి 16 : ఈనెలలో ఇజ్రేల్‌కు 50 ఫాంటం జెట్ ఫైటర్ విమానా మానం: శత్రు, రోగ, ఋణ బాధ మన శ్శాంతి లోపించవచ్చు. ప్రతిప ఆటం కాలు ఎదురు కావచ్చు. అయితే... దైవ పుణ్య కార్యాలు... ద నారికి ...

శ్రీకాకుళానికి త్వరలో నాగిరెడ్డి పయనం

అనంతపురం, మార్చి 16:శాసనసభ సభ్యత్వానికి ఇటీవలనే రాజీనామా ఇచ్చినమార్క్సిస్టు ఉగ్రవాద నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తనస్వస్థానమైన అనంతపురం విడిచి, త్వరలోనే తాను శ్రీకాకుళంజిల్లా వెళ్ళ బోతున్నానని, తన కార్య కలాపాలకు ఇక అంచి రంగస్థలం అదేనని అన్నారు

శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతంలో ఉగ్రవాదుల ప్రోద్బలంపై గిరిజనుల అల్లరులు, భూస్వాములు పోలీసులపై దాడుల ఫలితంగా దాదాపు ఒక యేడాది నుంచి అక్కడ తీవ్ర అశాంతి నెలకొన్న విషయం పాఠకులకు విదితమే.

కేరళలో మరొక ఉగ్రవాది అరెస్టు

తెలిచ్చేరి, మార్చి 16: గత నవంబరులో తెలిచ్చేరి పోలీసు స్టేషన్‌పై నక్సల్‌బరీ పద్ధతిలో జరిగిన దాడి సందర్భంగా గాలింప బడుచున్న కాలీగా స్సేరి వాస్తవ్యుడు ఇలియాస్ గోవిందన్ నిన్న సాయంత్రం పాపిన్సేరిలో అరెస్టు చేయబడ్డాడు.

ఈసందర్భంగా యిప్పటికి మొత్తం 77 మంది అరెస్టు చేయబడ్డారు

బ్యాంకు రేటు తగ్గించే ప్రతిపాదన ఏదీలేదు

రిజర్వుబ్యాంకు గవర్నరుశ్రీ ఎల్. కె. ఝా హామీ

న్యూఢిల్లీ, మార్చి 16: బ్యాంకు రేటును తగ్గించే ప్రతిపాదన ఏదీలేదనీ, నిరాధారమైన వదంతులను విని మోసపోవద్దనీ రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ ఎల్. కె. ఝా నిన్న పారిశ్రామికులను హెచ్చరించారు.

భారత వాణిజ్య పారిశ్రామిక మండలి సమాఖ్య 42 వ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఝా యింకా యిలా అన్నారు:

"వ్యవసాయోత్పత్తులు పెరగడంవల్లనూ ఎగుమతులు విస్తారంగా పెరగడంవల్లనూ, భారీఎత్తున పెట్టుబడులు పెట్టడానికి అనుకూలమైన వాతావరణం నేడు దేశంలో ఏర్పడింది. ఈచక్కని అవకాశాన్ని చేయి జారిపోకుండా సద్వినియోగ పరచుకొనవలసిందిగా పారిశ్రామికులను అభ్యర్థిస్తున్నాను. అభివృద్ధి పనులకు అవసరమైన ద్రవ్యానికి కొరతలేదు. బ్యాంకులు, తదితర ఆర్థిక సంస్థలు అవసరమైన నిధులను సమకూర్చి పెట్టగల దశలో ఉన్నవి. లోగడకంటే వాటి పరిస్థితి చాలా మెరుగ్గా ఉంది".

పెట్టుబడి అవకాశాల విస్తృతిని గురించి, బ్యాంకుల ఆర్థిక సౌష్ఠవ పెరుగుదలను గురించి శ్రీ ఝావెల్లడించిన ఆశాపహమైన అభిప్రాయాలపట్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ి. ఎం. మోడి, ఉపాధ్యక్షుడు శ్రీ రామనాథ్ దర్ యిరువురు హర్షం వెలిబుచ్చారు.

శ్రీ ఝా యింకా యిలాఅన్నారు "పెట్టుబడి విపణిలోకూడా యిటీవల మంచిమార్పులు వచ్చినవి. బ్యాంకులకు నిధులు పుష్కలంగా ఉన్నవి. రిజర్వు బ్యాంకు నుండి యివి చాలా కొద్దిగా మాత్రమే అప్పుతీసుకొంటున్నవి. కనుక యిట్టి పరిస్థితులలో రిజర్వు బ్యాంకు, బ్యాంకు రేటును గురించి ఆలోచించవలసిన అవసరమే ఉత్పన్నంకాలేదు.

"బ్యాంకు రేటును తగ్గించడంవల్ల బ్యాంకులు అడ్వాన్సు రేట్లు కూడా వాటంతటఅవి తగ్గడానికి దోహదం చేస్తుందను కోవడం అపోహ. బ్యాంకులిచ్చే అప్పుల వడ్డీరేట్లు ఆబ్యాంకులు తమ వద్ద సొమ్ము దాచుకొన్న వారికి యివ్వవలసిన వడ్డీరేట్లపైనను, బ్యాంకు నిర్వహణకయ్యే ఖర్చులమీదను ఆధారపడి ఉంటవి. బ్యాంకులకు తక్కువ వడ్డీకి అప్పులు దొరకాలని పారిశ్రామికులు కోరడం న్యాయంకాదు. తమ పరిశ్రమలు గరిష్ఠ ఉత్పత్తిని సాధించడానికి అవసరమైనంతగా, పున స్సంగానిధుము లభించవలెనని మాత్రమే వారు కోరుకోవాలి."

నర్సు హత్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 16: నక్కవానిపాలెం టి. బి. ఆస్పత్రికి చెందిన నర్సు శ్రీమతి పాట్రికా ఫిలోమెనీగెట్‌రెక్స్‌ను నిన్న ఆస్పత్రిలో డ్యూటీలో ఉండగా కత్తితో పొడిచి చంపినట్లు చెప్పబడుతున్నది. పోలీసులు ఈ సందర్భంలో అమెథర్త జేమ్స్ విలియంగెటొరెక్స్‌ను అరెస్టుచేసారు. క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. పాండురంగారావు కేసుదర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ డిప్యూటీసూపరింటెండెంట్ శ్రీ ఎం. వరహాలరాజా ఆధ్వర్యంవహిస్తున్నారు.

క్రొత్త పన్నుల విధింపుపై తీవ్ర ప్రతిఘటన

హైదరాబాద్, మార్చి 16: క్రొత్త పన్నుల విధింపుకు, పెంపుదలకు తీవ్రంగా ప్రతిఘటించడానికి నేడిచట సమావేశమైన శాసనసభ డెమోక్రాటిక్ ఫ్రంట్ తీర్మానించుకున్నది.

నేటి సాయంత్రం తీర్మానాలను పత్రికా విలేఖరులకు అందచేస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. లచ్చన్నయిలా అన్నారు:"మంచి నీటి సప్లయి, వ్యవసాయం, రోడ్లు, పంటకాలువలు, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, విద్య, అనుపత్రులు వగైరాలపై ఏజిల్లాలో ఎంత ఖర్చైనదీ పూర్తి వివరాలతో జాబితాలు తయారుచేసినవి. పత్రాలను ప్రతి ఒక శాసన సభ్యునకూ అందచేయవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరాము.

ఏహో కొన్ని ప్రాంతాలపైనే కేంద్రీకరించకుండా అన్ని జిల్లాలు సమంగా అభివృద్ధి చెందునట్లుగా ప్రతి జిల్లాకు ఒక వార్షిక అభివృద్ధి పథకాన్ని తయారుచేయవలసిందని కూడా మేము ప్రభుత్వాన్ని కోరాము.

ప్రాంతీయ అసమానతలపై ముఖ్యమంత్రి మునుముందు ఏర్పాటుచేయు అఖిలపక్ష సమావేశాలకు హాజరుకావడంవల్ల ప్రయోజనముండదనికూడా మేముతీర్మానించుకున్నాము.

మద్యనిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి శాసన సభ్యుడు శ్రీ రత్న సభాపతిపై చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరాము.

ఉత్పత్తిదారులవల్ల పొగాకు నిలవలు పెరిగిపోవడం, వెనుకబడిన తరగతుల జాబితాలను ప్రకటించడంలో జరుగుచున్న జాగు రైతులనుండి బలాత్కారంగా భూమిశిస్తులు వసూలుచేయడం మున్నగు వానియెడల డెమోక్రాటిక్ ఫ్రంట్ తన తీవ్రాందోళనను వెల్లడించింది.

విశాఖపట్టణానికి, గోదావరినుండి కాక, వంశధారనుండి నీటిని సప్లయి చేయవలసిందనీ, శ్రీకాకుళం జిల్లా వసనసందివాడ, వంశధార ప్రాజెక్టులను వెంటనే చేపట్టవలసిందనీ వీరు ప్రభుత్వాన్ని కోరారు.

నిజాంసాగర్‌లో పేరుకొని పోయిన ఒండ్రును వెంటనే త్రవ్వించి, ఆప్రాజెక్టు క్రింద రెండు పైరులకు నీటిని సప్లయి చేయవలసిందిగా డెమోక్రాటిక్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చి, ఆస్థానంలో తెలంగాణా శాసనసభ్యుని ముఖ్యమంత్రిగానియ్యకోవడం మినహాగా ఆంధ్ర సమైక్యతా సాధనకు మార్గాంతరం లేదని శ్రీ లచ్చన్న ఉద్ఘాటించారు.

రష్యాకు చైనా హెచ్చరిక

మాస్కో, మార్చి 16 :నిన్న జరిగిన చైనా రష్యాసరిహద్దు పోరాటంలో కనీసం ఒక రష్యన్‌సైన్యోద్యోగి, రష్యన్ సరిహద్దు రక్షణ దళాలకుచెందినవారు పలువురుమరణించియుంటారని సోవియెట్ యూనియన్ నేడు వెల్లడించింది.

పోరాటం జరిగిన తావునుండి పత్రికా విలేఖరులు పంపిన వార్తలు, నేటి పత్రికలలో ప్రకటించబడినవిసైతం, రష్యా నిన్న చైనాకు అందచేసిన అధిక్షేపణలేఖలోని వివరాలకంటె ఎక్కువ విశేషాలనేవీ తెలియ చేయలేదు.

చైనాచే తక్షణమే నిరాకరించబడినదని స్థానిక చైనా వర్గాలచే చెప్పబడుచున్న రష్యా నిరసన లేఖలో యిలా పేర్కొనబడినది "చైనా సేనలు శుక్రవారంనాడు డామన్‌స్కీ ద్వీపాన్ని పట్టుకొనడానికి ప్రయత్నించినవి. ఆ ప్రయత్నంలో భాగంగా అవి నిన్న శతఘ్నులతో రష్యన్లపై పెద్ద ఎత్తున అగ్నివర్షం కురిపించినవి.

నిన్నటికాల్పుల ఫలితంగా మొత్తం ముగ్గురు గాయ పడడంగాని, లేక మరణించడంగాని జరిగింది. కాని దురాక్రమణ దారులు దాడులు ఫలించలేదు. దురాక్రమణదారుల డామన్‌స్కీ ద్వీపం నుండి వెడలనడపబడ్డారు."

మార్చి 2వ తేదీనాడు 31మంది రష్యన్ సైనికుల మరణానికి కారణమైన పోరాటంలో పాల్గొన్న చైనా సైనికుల కంటె ఎక్కువ సంఖ్యలోనిన్న జరిగిన5 గంటలసేపు పోరాటంలో చైనా సైనికులు పాల్గొన్నారని మాస్కోలోని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియ వచ్చింది.

రష్యా కవిఐనిస్టుల రెచ్చగొట్టు చర్యలను మరింత పటిష్ఠంగా ప్రతిఘటించు నిమిత్తం చైనావారు తమ సైనిక సర్వ సన్నద్ధతను మరింత పెంపొందించుకొనడం జరిగిందని వచ్చినా వార్తా సంస్థ తెలియచేసినది.

రష్యాకు చైనాకుగల దూర ప్రాచ్యపు సరిహద్దులోని ఉస్సూరినదిలో ఒక మైలు పొడవుగల యీడామన్‌స్కీలంక ఉన్నది. ఈ లంక ఖబరోవిస్కీఅను సోవియెట్ నగరానికి 110 మైళ్ళ దక్షిణంగా వున్నది.

నిన్నటి సంఘటనల అనంతరం నిప్పుతో చెలగాడడం పనికిరాదని చైనా రష్యాను హెచ్చరించింది.

కొన్నిడజన్ల సోవియెట్ టాంకులు,సాయుధ శకటాలు, పెక్కుసాయుధ సైనిక దళాలు నిన్న ఉదయం మంచుతో కప్పబడినఉస్సూరి నది కాలువను దాటినవనీ, ఆత్మరక్షణ పరతంత్రులైన చైనా సరిహద్దు రక్షణ దళాలు తమ్ము అనవసరంగా రెచ్చగొడుతున్నదురాక్రమణ దారులను తగు గుణపాఠం నేర్పినవని చైనా కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకే రష్యన్లు చైనాప్రాంతంపై అగ్నివర్షం కురిపించ నారంభించారనీ, యీ ద్వీపాన్ని పరిరక్షించుకుంటూ, చైనా సరిహద్దు రక్షణ దళాలపై కూడా రష్యన్లు నిప్పులు కురిపించారనీ, చైనా రక్షణ దళాలు తిరుగు దాడులు జరిపి 6 గంటల తరువాత దురాక్రమణదారులను వెడలనడిపాయనీ కూడ నవచైనా వార్తా సంస్థ తెలియ జేసింది.

హాంగ్‌కాంగ్‌లో వినవచ్చిన పెకింగ్ రేడియోకూడా రష్యాపై యిట్టి ఆరోపణలనే చేసింది.

మాస్కోలో చైనా ఎంబెసీ వద్ద ఘర్షణ

మాస్కో, మార్చి 16: చైనా—సోవియట్ సరిహద్దులో నిన్న క్రొత్తగా చెలరేగిన సంఘర్షణలోసోవియట్ సరిహద్దు దళాలకు చెందిన అధికారి ఒకరు చనిపోయినట్లు మాస్కోలో ఒక ప్రకటన వెలువడడంతో, ఆగ్రహోదగ్రులైన వందలాది రష్యన్‌పౌరులు నేటిమధ్యాహ్నం ఇక్కడ చైనీస్‌రాయబార కార్యాలయాన్ని చుట్టుముట్టి చైనీస్ నాయకులనుతిట్టిపోస్తూ, పిడికెళ్లుయెత్తి, బిగ్గరగా నినాదాలు చేశారు.

ఒకరాయి తగిలి చైనా ఎంబెసీ కిటికీ ఒకటి బద్దలైపోయింది. అయితే పోలీసులు, ఎంబెసీలోనికి ప్రవేశించకుండా ప్రజలను అదుపులోపెట్టారు. గతవారం జరిగిన సంఘర్షణలలో, చైనా ఎంబెసీ కిటికీలు 100 పైగా ధ్వంసమైపోయాయి.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పట్టివేత

హైదరాబాద్, మార్చి 16:నెల్లూరుజిల్లా నుండి వచ్చిన ఒక రోగినుండి 200 రూపాయలు పుచ్చు కున్నారను ఆరోపణలపై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వీర భద్రారెడ్డిని నేటి ఉదయం అవినీతి నిరోధ శాఖోద్యోగులు పట్టుకున్నట్లు నేడిచట తెలియ వచ్చింది.

'సంఘర్షణ దినం'

హైదరాబాద్, మార్చి 16 మార్చి 17 న 'తెలంగాణా ఉద్యోగుల సంఘర్షణదినం' జరపడానికి రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ నిర్ణయించింది. ఆ రోజున ఉపాధ్యాయులు నల్లబాడ్జీలు ధరించి పాఠశాలలకు హాజరవుతారు.

తూర్పు పాకిస్తాన్‌కు సైనికదళాల తరలింపు

(1 వ పేజీ తరువాయి)

మార్షల్ అలీహుర్‌ఖాన్, ఇతర ప్రతిపక్ష నాయకులు జనరల్ మూసా శ్రీ అబ్దుల్‌మోనింఖాన్‌లను పదవులనుంచి తప్పించాలనికోరారు.

ఇంచుమించుగా గత నవంబరుమంచీ ఇప్పటికి 150మంది మృతికి కారణమైన అంతఃకల్లోలాన్ని కేవలం 'శాంతి భద్రతలసమస్య'గా వీరు పరిగణించడమే దీనికి కారణం.

వీరిద్దరూ కూడా ప్రెసిడెంట్ ఆయూబ్ పట్ల అమిత విశ్వాసంగల అధికారులని విదేశ పరిశీలకుల అభిప్రాయం.

పశ్చిమ పాకిస్తాన్ కొత్త గవర్నర్ శ్రీయూసుఫ్‌హరూన్ సింధ్‌రాష్ట్ర ముస్లింలీగ్‌అధ్యక్షుడు. ఆ తర్వాత పాకిస్తాన్ హైకమీషనర్‌గా ఆస్ట్రేలియాలో పని చేశారు. తదుపరి పాకిస్తాన్ కేంద్రమంత్రివర్గంలో కాశ్మీర్ వ్యవహారాల మంత్రిగానియమితులైనారు.

భషానీపై అత్యాచారం

తూర్పు పాకిస్తాన్ నేషనల్ అవామీపార్టీ నాయకుడు మౌలానా భషానీ ప్రయాణం చేస్తున్న రైలు ముల్తాన్‌కు చేరువగా వహీవాల్‌లో శనివారం నాడు ఆగినపుడు నలుగురు యువకులు ఆయన ఉన్న రైలుపెట్టెలో ప్రవేశించి, క్రిందకు లాగి కొట్టడం ఫలితంగా స్వల్పంగా గాయపడ్డారని ఆ తర్వాత పార్టీ కార్యకర్తలు ఆయనను విడిపించారని పాకిస్తాన్ రేడియో తెలుపుతున్నది.

తన్ను కొట్టినది జమ్మత్—ఇ—ఇస్లామీ పార్టీ కార్యకర్తలని శ్రీ భసాని తర్వాత ఆరోపించారు. అయితే ఆ ఆరోపణ నిజంకాదని జమ్మత్‌పార్టీ సెక్రటరి జనరల్ అన్నారు.

పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జల్‌ఫీకర్ ఆలీ భుట్టో మౌలానాపై జరిగిన ఈ దాడిని నిరసిస్తూ ప్రతిపక్ష నాయకుల జీవితాలకు భద్రత లేదన్నారు.

శ్రీ భసాని పశ్చిమ పాకిస్తాన్‌లో15 రోజుల పర్యటన సాగిస్తున్నారు, ఆయన పార్టీ, శ్రీ భుట్టోపార్టీ ఇస్లాం సిద్ధాంతాలు ఆధారంగా దేశంలో ప్రజాస్వామ్యసామ్యవాదాలనునెలకొల్పడానికి ఒక త్రైమాసిక ఒప్పందం చేసుకొనినాయి.

దీనికి ముందుకు ముల్తాన్, ఆనెవాల్‌లో శ్రీ భషానీ ప్రసంగిస్తూ ప్రజల కోర్కెలు తీర్చడానికై తనపార్టీ శ్రీ భుట్టోపీపుల్స్‌పార్టీలు కలిసి పోరాటం సాగించగలవన్నారు.

మూడువారాలలోనేషనల్ అసెంబ్లీ సమావేశం

పాకిస్తాన్ న్యాయమంత్రి శ్రీ ఎస్. ఎం. జఫర్‌లాహోర్‌లో నిన్న ఒక ప్రకటన చేస్తూ వయోజన వోటు హక్కుప్రాతిపదికగా,ప్రత్యక్ష ఎన్నికలు జరిపించి, దేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థను నెలకొల్పడానికి వీలుగా నేషనల్‌అసెంబ్లీ సుమారు మూడు వారాలలో సమావేశమై రాజ్యాంగానికి అవసరమైన సవరణను ఆమోదించగలదన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయాల దృష్ట్యా రాజ్యాంగంలో చేర్చదగు సవరణల వాచిదాలను నిపుణులు సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఇదే సమయంలో శ్రీ నూరుల్ అమీన్, మియాన్‌ముంతాజ్‌దౌల్తానా, సి.హెచ్. మహమ్మద్ అలీలు సహా నలుగురు ప్రతిపక్ష నాయకులుపాకిస్తాన్‌ఎన్నికలకమీషనర్‌నుకలుసుకుని నిష్పక్షికంగా నిర్నిబంధంగా ఎన్నికలు జరిపించడాన్ని గురించి చర్చించారు.

పాకిస్తాన్ రాజ్యాంగ సమస్యల పరిష్కారం

కాజీ మహమ్మద్ అక్బర్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 16: తూర్పు పాకిస్తాన్ నాయకులు రాష్ట్ర స్వపరిపాలనాధికారం, జనాభా ప్రాతిపదికగా ప్రాతినిధ్యం పంజాబ్ నుంచి విలుచి స్థాన్, పశ్చిమోత్తర రాష్ట్రాల ఏర్పాటు కోరగా ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ముస్లింలీగ్ ప్రతినిధివర్గం సభ్యుడు కాజీ మహమ్మద్ అక్బర్ నిన్న లాహోర్‌లో ఒక ప్రకటనచేస్తూ అన్ని రాజ్యాంగ సమస్యలకు ఈ దశలోనే పరిష్కారం కావాలని పట్టు బట్టడం న్యాయం కాదనీ, దీనివల్ల ఎన్నికలకు, శాంతియుతంగా అధికారం మార్పుకు విలంబన జరగవచ్చునని అన్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఈ కోరికలు తీర్చాలంటే రాజ్యాంగంలో ముఖ్యమైన మార్పులు అవసరమని, పరిపాలన దృష్ట్యానేమి, ఆర్థికంగానేమి పెక్కు సమస్యలు ఉత్పన్నం చెయ్యగలవనీ, వయోజనవోటింగ్ ప్రాతిపదికగా ఎన్నికైన పార్లమెంటు ద్వారానే ఈ మార్పులు జరగవలసివుందనీ ఆయని అన్నారు.

నేషనల్ అసెంబ్లీ లోని ప్రతిపక్షనాయకుడు శ్రీ నూరుల్‌అమీన్ శనివారంనాడు రావల్పిండిలో పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశంలో తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులుతమ వాదాన్ని చక్కగా వివరించారని అన్నారు.

మాస్కో ఆహ్వానానికి పాక్ రక్షణమంత్రిఆమోదం

కరాచి, మార్చి 16 : పాకిస్తాన్ రక్షణ మంత్రి వైస్ అడ్మిరల్ రెహమాన్‌ఖాన్ మాస్కో సందర్శించ వలసినదన్న ఆహ్వానాన్ని అంగీకరించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న అన్నారు.

మార్షల్ గ్రెచికో పాకిస్తాన్‌ను సందర్శించి నప్పుడు ప్రెసిడెంట్ఆయూబ్‌ఖాన్‌ను ఇతర సాయుధ బలాల నాయకులను, అడ్మిరల్ రెహమాన్‌ఖాన్‌ను కలుసుకున్నారు.

నారాయణపిళ్ళై మృతి

కొచ్చిన్, మార్చి 16: పూర్వపు తిరువాన్కూర్—కొచ్చిన్ ముఖ్యమంత్రి శ్రీ టి. కె. నారాయణపిళ్ళ నేడు ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో ఉన్న తమ స్వస్థలమైన పారూరులో మరణించారు.

అంగామీ నిర్బంధం

(1 వ పేజీ తరువాయి)

దాదాపు వెయ్యిమంది భద్రతాదళ సైనికులు ఈ ప్రాంతాన్ని హఠాత్తుగా చుట్టుముట్టడంతో నాగవిద్రోహులు ఎటూ కదలలేక ఆయుధాలు అప్పగించి లొంగిపోవలసివచ్చింది. విద్రోహులు మరొక స్థావరానికి తరలి వెళ్లిపోతున్న సమయంలో భద్రతాదళాలు హఠాత్తుగా వారిమీద విరుచుకుపడ్డారట.

దుర్గమమైన అరణ్యమార్గంలో ఇరువైపులా ఎత్తైన కొండలపై భద్రతాదళాలు తుపాకులుగురిపెట్టి నిల్చుని, విద్రోహులను లొంగిపోవలసినదిగా సవాలుచేశారు. హఠాత్తుగా జరిగిన ఈ దాడికి విద్రోహులు నిర్ఘాంతపోయి ఆయుధాలు దించి, లొంగిపోక తప్పలేదు. భద్రతాదళాలు వెంటనే వారిని నిరాయుధంచేసి, నిర్బంధంలోకి తీసుకొన్నారు.

డైరీలు, రహస్యపత్రా అనేకం స్వాధీనం

చైనాలో తయారైన ఆయుధాలతోపాటు ఈ విద్రోహులవద్ద అనేక డైరీలు, రహస్య పత్రాలు ఫోటోగ్రాఫులు కూడా పట్టుబడ్డాయి.

గెరిల్లా యుద్ధ వ్యూహ విధానాలలో దీర్ఘకాలం చైనాలో శిక్షణ పొంది వచ్చిన ఈ నాగవిద్రోహులు, జనరల్ అంగామీ నాయకత్వాన ఇటీవలనే అక్కడనుంచి తిరిగివచ్చి, కొన్ని వారాలపాటు సరిహద్దులో పడిగాపులు పడ్డ అనంతరం, భద్రతాదళాలను కన్నుగప్పి ఈనెల మొదటివారంలో ట్యుయెన్‌సాంగ్ జిల్లాలోకి ఎలాగో ప్రవేశించ గలిగారు. మార్చి 6, 7 తేదీలలో దాదాపు 200 మంది నాగా తిరుగుబాటుదార్లు ట్యుయెన్ సాంగ్ జిల్లాలో ప్రవేశించినట్టు చెప్పబడినది పీరే.

గత పదిరోజులుగా భద్రతా దళాలు వీరి రాకపోకలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ, రహస్యంగా వెన్నాడుతూ వచ్చాయి. గత మంగళవారంనాడు ఖిండెరివద్ద, అస్సాం రైఫిల్స్ దళాలతో సంఘర్షణకు తలపడినది ఈ విద్రోహక ముఠాయే.

భారత భద్రతా దళాలు గతరాత్రిటిరి వేర్పుగా ఒక వ్యూహాన్ని హఠాత్తుగా ఒక్కపెట్టున ఈ ముఠాపై మెరుపు దాడి జరిపి, ఎటువంటి రక్తపాతం లేకుండా, జనరల్ అంగామీని, చైనాలో శిక్షణపొంది వచ్చిన ఆయన అనుచర గణాన్ని గుట్టు చప్పుడుకాకుండాచక్రబంధంలో ఇరికించినట్టు కున్నారు.

జనరల్ మోవూ అంగామీని, ఆయన అనుచర బృందాన్ని పట్టుకోవడంలో భద్రతా దళాలు సాధించిన ఈఘన విజయానికిముఖ్య కారకుడు మేజర్ జనరల్ ఎస్. సి. రావే. ఆయన శుపథకం పన్ని మెలుపుదాడి సాగించాడు.

పట్టుబడిన నాగా విద్రోహులందర్ని ప్రశ్నించడంకోసం ఒక రహస్య స్థలానికి తీసుకువెళ్ళి అక్కడ నిర్బంధంలో ఉంచారు.

జనరల్ అంగామీ పట్టుబడినాడన్న వార్తలు అజ్ఞాత నాగావర్గాలలో ప్రత్యేకించి ఫిజో వర్గంవారిలో తీవ్ర ఆందోళన రేకెత్తించాయి. జనరల్ అంగామీ వయస్సు 39. ఇతడు అవివాహితుడు.ఫిజోకు దగ్గరబంధువు. ఫిజో మేనల్లుడు. సుమారు మూడేళ్ళ క్రితం అజ్ఞాత నాగాలలో ఫిజో అనుకూల వర్గానికి సర్వసేనాని అయినాడు. 1967 డిసెంబరులో యువకులైన నాగ విద్రోహులనేకమందిని చైనాకు వెంటపెట్టుకుని వెళ్ళి, అక్కడ చైనీస్ నిపుణులచే శిక్షణ ఇప్పించి దాదాపు 200 మందితో ఇటీవలనే ఇండో—బర్మా సరిహద్దుగుండా నాగాభూమిలోకి ప్రవేశించాడు. కొహిమాకు సమీపంలో ఉన్న ఖోనామా గ్రామంలో ఇతడు జన్మించాడు. ఫిజో జన్మస్థలంకూడా ఇదే అస్సాంలో ఇతడు ఇంటర్మీడియెట్ పరీక్షలో ఇతడు ఉత్తీర్ణుడైనాడు. 1957 లో అంగామీ తూర్పు పాకిస్తాన్‌నుంచి రాగానే అరెస్టు చేయబడ్డాడు 1958లో విడుదలైనాడు. అప్పటినుంచీ అజ్ఞాత నాగసైన్యంలో ఇతడు అనేక ఉన్నత పదవులను అధిష్ఠించాడు. 1962 మే నెలలో తిరుగుబాటు నాయకుడు స్వర్గీయ కైటో సేమా వెంట తూర్పు పాకిస్తాన్ వెళ్ళాడు. అక్కడనుంచి లండన్ వెళ్ళి ఫిజోతో మంతనాలు జరిపిన తర్వాత, తూర్పు పాకిస్తాన్‌గుండా తిరిగి నాగభూమికి వచ్చి, అజ్ఞాత నాగాలలో చేరాడు.

ఫిజోవర్గంలో కలవరం

'ఫెడరల్' ప్రభుత్వ మాజీ ప్రధాని శ్రీ కుగాటో సుఖాయ్, ఆయన అనుచరులు ఇటీవల తిరుగుబాటు జరపడంతో, అజ్ఞాత నాగాలలో ఫిజోవర్గానికి చెందిన తీవ్రవాదముఠా ముక్కచెక్కలైపోయిన విషయం అందరికీ తెలిసినదే. ఈముఠాకు నాయకుడన్నవాడే లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చైనానుంచి జనరల్ అంగామీ రాకకోసం ఎదురు చూస్తూ ఫిజో వర్గీయులు తమ ఆశలన్నీ అతనిమీదనే పెట్టుకున్నారు.

ఈపరిస్థితిలో జనరల్ అంగామీ పట్టుబడడం, ఫిజోవర్గంవారికి ఎంతటి ఆశనిపాతమో, వేరే చెప్పనవసరంలేదు. ఫిజో వర్గానికి నిజంగానే ఇది అధఃపాతాళానికి అణచివేసే దెబ్బ.

రెండవ దాడి

భద్రతా దళాలు నేటి తెల్లవారుజామున ట్యుయెన్‌సాంగ్ జిల్లా ప్రాంతంలోనే, మరొకచోట అకస్మాత్తుగా దాడి జరిపి చైనాలో శిక్షణ పొందివచ్చిన మరొక 350 మంది నాగవిద్రోహులను పట్టుకున్నట్టు కొహిమాలో వదంతులు వ్యాపించాయి. 'ఫెడరల్' ప్రభుత్వ విదేశంగ మంత్రి ఇసాక్ స్వూ ఈజట్టుకు నాయకుడు.

మార్చి 14 వ తేదీన ఇసాక్‌స్వూ, అతని అనుచరులు నాగభూమిలోకి రహస్యంగా ప్రవేశించారు. జనరల్ అంగామీ అనుసరించిన మార్గంగుండానే వీరు కూడా సరిహద్దు దాటిలోనికి చొచ్చుకు వచ్చారట.

అయితే ఇసాక్‌స్వూ, అతని అనుచర బృందాన్ని పట్టుకున్నమాట ఎంతవరకు నిజమైనది అధికారరీత్యా ఇంకా ధ్రువీకరణ కాలేదు.

ఇసాక్‌స్వూ, అతని అనుచర బృందాన్ని పట్టుకోవడానికి ట్యుయెన్‌సాంగ్ ప్రాంతం అంతటా గట్టి బందోబస్తు చర్యలు గైకొనబడినట్టు ఒక అధికార ప్రతినిధి అన్నారు.

హైదరాబాదు మండల ప్రతినిధుల ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 16: సైనా రంలో బొంబాయిలో వేతన సమస్యా పరిష్కరం నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజిమెంటుకు, అఖిలభారత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆనికి సిబ్బంది సమాఖ్యకు మధ్య జరుగనున్న ద్విపాక్షిక చర్చలలో తమ మండలం తరఫున ప్రతినిధులుగా పాల్గొనునిమిత్తం హైదరాబాదు మండల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆనికి సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కోటయ్య, శ్రీ వి. సూర్యారావు, శ్రీ ఎస్. ఎ. రమణగార్లను ఎన్నిక చేసింది.

ఆత్మానంద నిరూపణ

2వ పేజీ తరువాయి

పదార్థానికి చేయసాధక పరమాత్మ అనుగ్రహానికి మాత్రమే హృదయ పాత్రను సిద్ధంగా ఉంచుకోవాలని నా జన్మదినం రోజున మీకు యిచ్చే సందేశం.

ఇంద్రియాలను అరికట్టుకుని మన పత్యపాయి సంస్థలు ప్రాపంచిక విషయాలకు సంబంధించిన వాటికొరకై ఆశించక, 'భవాశ' అనేదానికి దూరమై, 'భగాశ' అనే దానిని మనం అభివృద్ధి పరచేటందుకు పూనుకోవాలని నేను ఆశిస్తున్నాను.

నన్ను ఆరాధించమని కానీ, నన్నే నమ్మండి అనికానీ నేను చెప్పడంలేదు. తెలియని భగవద్విశ్వాసపరులు నానార్థాలు వెతుకుతున్నారు. నేను మీ వానిని, మీరు నావారు. మీకు ఏ నామము ఇష్టమైతే దానినే స్మరించండి. కీర్తించండి. రామ, కృష్ణ, శివ అని అనేక నామాలు ఉన్నాయి. అన్ని నామములయొక్క అంతరార్థం, అన్నిటి యొక్క దివ్యశక్తి ఒక్కటే అని సాయిభక్తులు దృఢపర్చుకోవాలి. అందరియందూ పరమాత్మ వున్నాడనే భావనతో మిమ్మల్ని మీరు సంస్కరించుకోండి. ఈ కలిలో నామస్మరణమేమీకుతరణోపాయం"

(శ్రీ సత్యసాయిబాబా తన జన్మదినోత్సవ సందర్భంగా భక్తులకు ఇచ్చిన సందేశ సారాంశం.)



సంగ్రహ ప్రకటనలు

కావలెను

రీటచింగ్, ఫినిషింగ్ వర్కర్లు మరియు ఒక డార్కురూం వర్కరు కావలెను.

మోహన్ స్టూడియో, గుంటూరు—1.

BOOKS

ACCOUNT TEST — ANDHRA Pradesh for Executive Officers; Subordinate Officers Parts I; II; P W D. Head-Masters & Deputy Inspectors' Test & Zilla Parishad Tests Postal Tuition offered Previous years questions/answers and summaries also available for above tests Prospectus free

Apply to Account Test Institute, 12/1-B Police Commissioner's Office Road, Egmore, Madras-8.

కావలెను

100% టెరిలీన్ షర్టు పీసులు, పాంటు పీసులు, చీరలకు కమీషన్ లేదా నెలకు రు 225 నుంచి రు.495 జీతంమీద ఏజంట్లు కావలెను.

షరతులకు పుల్‌సైజు పాడవుశాంపిలుకు వ్రాయండి.

SHAKTI AGENCIES (APV). Qutab Road, Delhi-6.

ఆర్టు సిల్కు చీరలు, టెరిలిన్ షర్టు, పాంట్ పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— మీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి పాడవు శాంపిల్సుకు వ్రాయండి

ARVIND AGENCIES (APV-44), P.O Box 1468, Delhi-6.

జపాన్ ఆర్టు చీరలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ దుస్తులు, శాలువలు, నిలాన్ సాక్సు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు మంచి కమీషను మీదగాని, నెలకు రు. 650—జీతం మీదగాని సేల్స్‌మన్ కావలెను. శాంపిల్సుకు వ్రాయండి.

FOREIGN AGENCIES (66), Box 1456, Delhi-6.

అమ్మకము

ఖాళీస్థలము అమ్మకమునకు

గుంటూరు, రింగ్ రోడ్డుకు అనుకొని పుత్తర దక్షిణములుగా యున్న షుమారు 2 యకరములు ఖాళీస్థలము పుత్తరము రింగురోడ్డు వైపు 194 అ. వెడల్పు దక్షిణము రైల్వే లైను ఆనుకొని 201 అ. వెడల్పు గలిగి నాల్గు వైపుల ప్రహరీయున్న, అందులో నివాసయోగ్యమైన ఒక పెంకుటిల్లు, ఒక డాబాగది వున్నవి. నీటి సౌకర్యముకు కుల్లాయి బావిగలిగి అన్ని సౌకర్యములు గలిగియున్నది.

కావలసినవారు బాక్సు నం. 2562 ఆంధ్రప్రభ విజయవాడకు వ్రాయవలయును.

అమ్మకము

భూములు అమ్మకము

1. య. 15—00 ట్లు చీని (బత్తాయి) తోట. ఇందు 500 ఫలితమిచ్చే బత్తాయి చెట్లు 4 బావులు ఒక ఆయిలు ఇంజను ఉన్నది.
2. య. 16—39 ట్లు వేరుసెనగకు లాయకు అయ్యే పుంజ.
3. య. 40—49 ట్లు చెర్వు ఆధారం మాగాణి (ఇందు య 20—00 లు రెండుకార్లు సాగు కాగలదు.

ఈ భూములంతా, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి తాలూకాలో, గూడూరు — ఏర్పేడు రోడ్డు వెంబడి, వెంకటగిరి టవున్‌కు 5 మైళ్ల సమీపంలో ఒకేచోట యున్నవి. పై భూములు కొనదలచినవారు, యీ క్రింది అడ్రసు వారితో సంప్రతింపవచ్చును.

వి. మదన గోపాలకృష్ణ, బారాబంగ్లా, వెంకటగిరి టౌన్, నెల్లూరు జిల్లా.

నోటీసు

శ్రీశైలం దేవస్థానమునకు సంబంధించబడిన (1) ఒక ఎంబాసిడరు కారు ఏ. పి. క్యూ 1909 నెంబరు గలది 1962 వ సం. మోడలు దిన్ని, (2) బెంజి బస్సు ఎ. పి. క్యు 316 నెంబరు గలది 1958 సం. మోడలు గలది 45 సీట్లు గలదిన్ని, (3) బెంజి బస్సు ఎ. పి. క్యు 1047 నెంబరు గలదిన్ని 1959 సం. మోడలు గలది 45 సీట్లు గలదిన్నీ, 22—3—69 తేదీ సాయంత్రము 3 గం. బహిరంగ వేలములో అమ్మబడును. పాటలో పాల్గొన దలచినవారు ప్రతి యొక్క బండికి 1,000 రూ. ధరావత్తు ముందుగా చెల్లించి, కారు, బస్సులను వున్నవి వున్నట్లుగా చూచుకొని పాడుకొనవలయును. పాట దేవాదాయ కమీషనరు (హైదరాబాదు) వారి ఆమోదపు ఉత్తరువులకు లోబడి జరుపబడును. పాటను ఎట్టి కారణములు తెలుపకయే ఏ పరిస్థితిలో గాని నిలిపివేయుటకు దేవస్థానము వారు అధికారము కలిగి యుందురు. కారు, బస్సులను చూచుకొనగోరువారు తేదీ 22—3—69 తేదీ వరకు చూచుకొనవచును. వివరములు ఆఫీసునుండి తెలుసుకొనగలరు.

కార్యనిర్వహణాధికారి, శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం, వయా : మార్కాపురం.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిష్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రెయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

టెండరు

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం

తిరుపతి.

పుస్తకములు, పీరియాడికల్సు బైండింగు చేయడానికి బుక్ బైండింగు కంట్రాక్టర్ల నుంచి సీల్డు కొటేషనులు దిగువ సంతకం దారుచే కోరడమైనది. షరతుల వివరములు ఇతర స్పెసిఫికేషనులు డైరెక్టరు పేర రు. 2— లకు డ్రాచేసిన క్రాస్డు పోస్టల్ ఆర్డరుతో దరఖాస్తుమీద పొందవచ్చును. టెండర్లు 31—3—69 సా. 4 గం. కు తెరవబడమగును.

డైరక్టరు.

వేలం నోటీసు

గుంటూరు తాలూకా పెదకాకాని గ్రామములోవేంచేసియున్న శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు 1—4—69 వ తేదీ నుండి ది 31—3—70 వ తేదీవరకు భక్తులవల్లరాబడు 1) పచ్చి కొబ్బరిచిప్పలు, గుమ్మడికాయలు, (2) కొబ్బరికాయలకొట్లు కౌలు హక్కు క్రింద ఉదహరించిన తేదీయందు ఆ కాలములో దేవస్థానము ఆఫీసు వద్ద బహిరంగవేలములో విక్రయించబడును. పాట పాడదలచిన వారు ఈ క్రింద కనబరచిన డిపాజిట్లను చెల్లించి పాటలో పాల్గొనవలెను.

1. పచ్చి కొబ్బరిచిప్పలు, గుమ్మడికాయలు
   డిపాజిట్టు మొత్తం రు 1000—00లు
   తేది 26—3—69
   కాలము ఉ. 10 గంటలు
2. కొబ్బరికాయల కొట్లు కౌలుహక్కు కొట్టు 1 కి
   డిపాజిట్టు మొత్తం రు 100—00లు
   తేది 26—3—69
   కాలము ఉ. 10 గంటలు

వేలంపాట షరతులు ఇతర వివరములకు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవలెను.

పెదకాకాని, (సం) ఎం. జగన్నాధరావు,
ది 14—3—69. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

కైకరం గ్రామ పంచాయితీ

ఏలూరు తాలూకా కైకరం గ్రామపంచాయితీ 1969—70 నకు, వారపు సంత రోజువారీసంత, కారుస్టాండు మరియు పశువధశాలలలో సీజ వసూలుచేసుకొనేహక్కు పొందుటకు ది 22—3—1969, శని, వారం, మధ్యాహ్నం గం 2—00 నుండి బహిరంగముగా ఆఫీసువద్ద వేలము వేయబడును. మరియు పంచాయితీ ముగుగునిటి బండికి, తుక్కుబండికి ఒక్కొక్క ఎద్దును సప్లయిచేయుటకున్నూ, అదే దినమున సీలు వేసిన టెండర్లు గం 3—00 లోగా తీసికొనబడును. గం 4—00 లకుతెరువబడును. షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

కైకరం, (సం) శానం కృష్ణారావు,
12 3.69. కార్యనిర్వహణాధికారి ఇన్‌చార్జి.

టెండరు నోటీసు

పోడూరు పంచాయితీ

పోడూరు పంచాయితీకి ఈదిగువ సుదహరించిన సామాన్లకు సీలువేసిన టెండర్లు ది 22—3—1969 సా. రం. తేదీ 2—00 గంటలు వర్కు కోరబడుచున్నవి. మిగతా వివరములు పంచాయితీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొన వచ్చును.

1. పరిశుద్ధ నీటి పధకమునకు కావలసిన స్పేరుపార్ట్సు లిస్టు దాఖలా సప్లయి చేయుటకు డిపాజిటు రు. 50—00
2. 1969—70 సం. రం నకు లిస్టు దాఖలా స్టేషనరీ సప్లయి చేయుటకు డిపాజిటు రు. 25—00

(సం.) పంతం సూర్యారావు
ఎగ్జిక్యూటీవు ఆఫీసరు

టెండరు

రాజమండ్రి మునిసిపాలిటి

దిగువ ప్రింటింగు, బైండింగ్ పనులు స్టేషనరీ సామానులు 1969—70 సం.కు సప్లయి చేయుదానికి సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే రాజమండ్రి మునిసిపాలిటీలో 31—3—69 మ. 3—30 గం. వరకు కోరడమైనది. సదరు టెండర్లు అదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవడమగును. టెండరు షెడ్యూల్సు యితర షరతులు వరుసగా రు. 1—, రు. 3— మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

1. స్టేషనరీ సామానులు, యింజనీరింగ్ సామానులు.
   ప్రథమ డిపాజిట్టు రు. 300—
2. డెస్పెన్సరీ సామానులు
   ప్రథమ డిపాజిట్టు రు. 100—
3. ఫారాలు
   ప్రథమ డిపాజిట్టు రు. 25—
4. ప్రింటింగు బైండింగు పనులు
   ప్రథమ డిపాజిట్టు రు 250—

(సం) పి. వీరభద్రరావు,
చేర్మన్

టెండరు నోటీసు

పెద్దాపురం పంచాయితి సమితి

పెద్దాపురం పంచాయితీసమితికి క్వైలరు మోడలు కుట్టుమిషన్లు సప్లయిచేయుటకు గాను టెండరు పిలువడమైనది. సీలువేసిన టెండర్లు ది 25—3—69 తేదీసాయంత్రము 4 గం. లవరకుతీసుకొనబడును. అదేరోజున సాయంత్రము గం. 4—30 నిలకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని పంచాయితీసమితి ఆఫీసులో సదరు టెండర్లు తెరువబడును. టెండరుదార్లుగాని వారి ఏజంట్లుగాని టెండర్లు తెరచుకాలమందు హాజరుకావచ్చును. ఏ ఒక్క టెండరుగాని లేక అన్నిటెండర్లుగాని కారణములు తెలుపకయే నిరాకరించుటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువార్కి అధికారముగలదు. టెండరుదార్లు పెద్దాపురం పంచాయితీసమితి ఫండ్సునకు రు 100—లు డిపాజిట్టు కట్టవలెను.

(సం) ఎస్. హెచ్. డేనియల్,
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు, పెద్దాపురం.

ప్రకటన

చిత్తూరు పురపాలక సంఘం

1969—70వ సంవత్సరమునకుచిత్తూరు పురపాలక సంఘంలోని యీ దిగువ కనపరచిన వాటిలో (1 నుండి 5 వరకు) రుసుములు వసూలుచేయు హక్కును, మరియు పురపాలక సంఘ అంగళ్లను (6 వ అంశము) అద్దెక్రమించుకొనుటకు గుత్త నిబంధన ప్రకటనలోని నిబంధనలకు లోబడి చిత్తూరు పురపాలక సంఘ కార్యాలయములో మునిసిపల్ సెక్రటరీ గారిచే మంగళవారము 25—3—1969వ తేదీ, మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగవేలము వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు రెవిన్యూ డిపార్టుమెంటు వారి వద్దనుంచి సాల్వెన్సీ సర్టిఫికెట్టులతో హాజరై ధరావత్తు రుసుము కట్టి పాటలో పాల్గొనవచ్చును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో కనుగొన వచ్చును.

వ. సంఖ్య	వివరము
1.	మెయిన్ కూరగాయల మార్కెట్టు చిత్తూరు ధరావత్తు మొత్తము : రు. 1500—
2.	కూరగాయల మార్కెట్టు గిరింపేట ధరావత్తు మొత్తము : రు. 150—
3.	కూరగాయల మార్కెట్టు సంతపేట ధరావత్తు మొత్తము : రు. 150—
4.	మాంసము మరియు చేపలమార్కెట్టు చిత్తూరు ధరావత్తు మొత్తము : రు. 300—
5.	జంతువధ శాల చిత్తూరు ధరావత్తు మొత్తము : రు. 300—
6.	శేషాపీరాన్ వీధిలోని 1 నుండి 4 దుకాణములు, చిత్తూరు ధరావత్తు మొత్తము : రు. 200— (ప్రతి ఒక అంగడికి)

చిత్తూరు, (సం) సి.హెచ్. అంజనేయశర్మ
తేదీ 11.3.1969 బి. ఎ.,
మున్సిపల్ సెక్రటరీ, చిత్తూరు.

టెండరు

పంచాయత్ సమితి, మరిపెడ
వరంగల్ జిల్లా

దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములో మరిపెడ పంచాయితీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుచే మరిపెడ సమితి ఆఫీసువద్ద 26—3—69 సా 4 గం వరకు ఎలెక్ట్రిసిటీడిపార్టుమెంటు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి కోరడమైనది. అవసరమైన వివరములు టెండరు ఫారముల ఖరీదుచెల్లించి దరఖాస్తు మీద మరిపెడ, పంచాయత్ సమితి ఆఫీసు నుంచి పొందవచ్చును.

టెండర్లు 26—3—69 సా. 4—30 గం. కు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుచే హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవడమగును. టెండరుతో చెల్లింపవలసిన ధరావతు సొమ్ము డిపాజిట్టు ఆయా పనికి తెలుపడమైనది. సదరు సొమ్ము "S II Deposits and Advances (Deposits not bearing interest — (3) Other Deposits of Local Funds — (c) Other Funds III (b) Panchayat Samithi Fund, Maripada" అకౌంటు హెడ్ క్రింద చెల్లించి సదరు చలాను టెండరుకు జతపరిచి పంపవలెను. ధరావతు సొమ్ము డిపాజిట్టు చలానులేకుండ పంపు టెండరు పరిశీలనకు తీసుకొనరు. ధరావతు సొమ్ము డిపాజిట్టు క్రింద పద్దిగల బాండ్లు అంగీకరించరు.

వివరములు మరిపెడ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరునుంచి ఆఫీసు వేళలలో 25—3—69 లోపల తెలుసుకొన వచ్చును.

నోటు : ఏ టెండరు గాని అంగీకరించుటకు నిరాకరించుటకు స్టాండింగ్ కమిటీ 7— పంచాయతీ సమితి మరిపెడ తుది అధికారము కలిగివున్నది.

1. మరిపెడ సమితి ఆఫీసుకు ఎలెక్ట్రిఫికేషన్
   ఎస్టిమేటు ఖరీదు రు. 9950—
   టెండరు స్వభావం : కే 2
   ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 248.75
   టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 6.50
   పూర్తిచేయవలసిన కాలం 2 నెలలు
2. మరిపెడ ప్రయిమరీ హెల్తు సెంటరుకు ఎలెక్ట్రిఫికేషను.
   ఎస్టిమేటు ఖరీదు రు. 4050—
   టెండరు స్వభావం : కే 2
   ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 101.25
   టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 2.50
   పూర్తిచేయవలసిన కాలము : 2 నెలలు

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,
పంచాయితీ సమితి, మరిపెడ.

'కవిత్వానికి భావావేశం ప్రాణప్రదం'

'కల్యాణ కింకిణి' అంకితసభలో డాక్టర్ యస్వీ జోగారావు అభిభాషణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 16:— కవిత్వానికి భావావేశం ప్రాణప్రదమని, సౌజన్య సురభిళమైన హృదయ తత్వం కవిత్వ రచనలో పొడచూపినప్పుడే అది సర్వ జనానందకరం కాగలదని నిన్న సాయంత్రం యిక్కడ కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆవరణలో జరిగిన 'కల్యాణ కింకిణి' కృతి సమర్పణోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ డాక్టర్ యస్వీ జోగారావు అభిభాషించారు.

కళాశాల అధ్యాపక సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ప్రిన్స్‌పాల్ శ్రీ ఎస్. సుందరం స్వాగతం పలికారు. శ్రీ మహతి శంకర్ సభోపక్రమణిక చదివారు.

శ్రీ యస్వీ జోగారావు యింకా మాట్లాడుతూ సంస్కృత కవుల కాలంలో కృతిసమర్పణోత్సవ సాంప్రదాయం లేదని, పాల్కురికి సోమనాథుడు, నాచన సోమన, తిక్కనల కాలం నుండి ఈసంప్రదాయం తెలుగువారికి అనూచానంగావస్తున్నదని అన్నారు. 'కవిపాదుషా' శ్రీకొప్పరాపూరి సత్యనారాయణగారు రచించిన 'కల్యాణ కింకిణి' కావ్యంలోని సహజ కవితా ధురీణతను గురించి, గుణౌచిత్యాలను గురించి వివరించిన అనంతరం శ్రీ జోగారావు కావ్యావిష్కరణం చేశారు. కృతికర్త శ్రీ కొప్పరాపూరినీ, కృతిభర్త శ్రీ ఉసిరిక జగన్మోహనరావులను ఆయన అభినందించారు.

తరువాత కళాశాల పాలకవర్గం సహాయ కార్యదర్శి అయిన శ్రీ కొప్పరాపూరి సత్యనారాయణ తన 'కల్యాణ కింకిణి' కావ్యాన్ని, కళాశాల పాలకవర్గం కార్యదర్శి, కరస్పాండెంట్ శ్రీ ఉసిరిక జగన్మోహనరావుకు సమర్పించారు. శ్రీ ఉసిరిక జగన్మోహనరావు శ్రీ కొప్పరాపూరి సత్యనారాయణకు కనకాభిషేకం చేసి, శాలువా కప్పి, నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ జగన్మోహనరావు సతీమణి, శ్రీ కొప్పరాపూరి వారి సతీమణికికూడా నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ జగన్మోహనరావు, శ్రీ కొప్పరాపూరి వారలకు కళాశాల అధ్యాపక సమితివారు సన్మానంచేసి, సన్మానపత్రం సమర్పించారు.

కృతికర్త, కృతి భర్త లిరువురూ తమకళాశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రిన్స్‌పాల్ శ్రీ సుందరం మాట్లాడారు. శ్రీ ఆలపాటి రామమూర్తి దంపతులకు శ్రీ జగన్మోహనరావు దంపతులు సన్మానంచేశారు.

శ్రీ ఆలపాటి రామమూర్తి సభలోపాల్గొన్న కవి పండితులయిన శ్రీయుతులు కొండవీటి వెంకట కవికి, కలగ ఆంజనేయ శాస్త్రికి, డా. ర ప్రసాదరాయ కులపతికి, చివుకుల సుందరరామ శర్మకు, ప్రిన్స్‌పాల్ సుందరంకు, కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠికి, బాల కృష్ణ శాస్త్రికి, యస్వీ జోగారావుకు, మహతి శంకర్‌కు సన్మానాలు చేసి, శాలువాలు, నూతన వస్త్రాలు బహూకరించారు.

శ్రీ కలగ ఆంజనేయ శాస్త్రి ఆశీర్వచనం చేశారు. దానశీల, విద్యాపోషక శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి అభినందనలు తెలిపారు. 'కల్యాణ కింకిణి' గ్రంథం కవిత్వ వైశిష్ట్యాన్ని గురించి, 'కవిపాదుషా' శ్రీ కొప్పరాపూరి సత్యనారాయణ సహజ కవితా నైపుణ్యాన్ని గురించి శ్రీ కొండవీటి వెంకటకవి, డాక్టర్ ప్రసాదరాయ కులపతి, శ్రీ చివుకుల సుందరరామశర్మ ప్రభృతులు మాట్లాడారు. అధ్యాపక సమితి కార్యదర్శి శ్రీ వి. వి. రావు. వందన సమర్పణ చేశారు.

సంగ్రహప్రకటనలు

వేలం అమ్మకం

బెంజి వాటర్‌లారీలు, బస్సులు, ఇంటర్నేషనల్ రోడ్‌రోలర్, కాంక్రీటు మిక్సర్లు, ఫెరస్ స్క్రాప్, వేస్టు ఆయిల్, వాడని అయిటములు అనగా కన్వేయరుబెల్టులు, హోసులు, ఎలెక్ట్రిక్ మోటార్లు బేరింగులు వగైరా మైన్సు సబ్ స్టోర్సు, నైవేలిలిగ్నైట్‌కార్పొరేషన్, నైవేలి వద్ద 27—3—69 ఉ. 10 గం. కు అమ్మడమగును. మ్రరేవ్, మద్రాసు—1.

హైదరాబాద్‌లో మేధావుల సదస్సు

మద్రాసు, మార్చి 16 : ఆంధ్రలో ప్రస్తుత పరిస్థితిపై చర్చించడానికి మార్చి 23 న లాయర్లు, డాక్టర్లు, మేధావులు హైదరాబాదులో సమావేశం కానున్నారు. ఈ నాన్ పార్టీ సదస్సును మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు ప్రారంభిస్తారని మద్రాసులోని [illegible] వెలువడిన ప్రకటన ద్వారా తెలిసింది.

మహారాష్ట్రలో చక్కెర ఫ్యాక్టరీ

నాందేడ్, మార్చి 16 : కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోని కలంబార్ వద్ద రు. 3.5 కోట్లతో సహకార రంగంలో నిర్మించిన ఒక చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేశారు.

మృతి

హైదరాబాద్, మార్చి 16 : డిప్యూటీ చీఫ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీర్ (దక్షిణ మధ్య రైల్వే) శ్రీ వి. ఎ. పి. రావు గత శుక్రవారం మరణించారు. ఆయన చాలాకాలంగా అస్వస్థతతో ఉన్నారు. ఆయన వయస్సు 43 ఏళ్లు.

రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా ఒక్కటే తరణోపాయం

ప్రస్తుత పరిస్థితిపై శాసనమండలిలో సభ్యుల సూచన

హైదరాబాద్, మార్చి 16: రాష్ట్రంలోని పరిస్థితిపై నిన్న శాసనమండలిలోమాట్లాడిన నలుగురిలో ఇరువురు సభ్యులు ప్రస్తుత మంత్రివర్గంరాజీనామా చేయాలనికోరారు.

ప్రస్తుత పరిస్థితిపై చర్చ నిన్న మండలిలో ప్రారంభమైనది. ఈ చర్చ సోమవారం కొనసాగుతుంది. చైర్మన్ శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షతవహించారు. చర్చను ప్రారంభిస్తూ శ్రీ రామారావు(జనసంఘ్) ప్రజల విశ్వాసాన్నికోల్పోయిన ప్రభుత్వము ఈ గాంధీ శతజయంతి సంవత్సరంలో రాజీనామా చేసి ఆదర్శ ప్రాయం కావాలని ఇటీవల సంఘటనలకు బాధ్యత ముఖ్యమంత్రిపైనఉందని, ఆయన రాజీనామా చేయాలని, తన పార్టీనుండి కొత్తనాయకత్వం అవతరణకు అవకాశం ఇవ్వాలని అన్నారు. 3 ఏళ్లలోపున మిగులు నిధులను తెలంగాణా లోనే వ్యయం చేయాల ఆయన సూచించారు. ఒకే ఆడిట్ విధానాన్ని అనుసరించాలని ఆయన అన్నారు. తెలంగాణా ప్రత్యేక బడ్జెట్ ఉండాలి. సర్వీసుల సమస్యలను పరిష్కరించడానికి ఉన్నతాధికార కమిటీ నియమించాలని ఆయన అన్నారు.

తెలంగాణా రక్షణల అమలుపై నివేదికను ప్రతి శాసన సభ సమావేశంలో ప్రభుత్వం సమర్పించాలని కూడా శ్రీ రావు సూచనచేశారు.

అనంతరం శ్రీ లోకయ్య(స్వ)మాట్లాడుతూ ఒక ప్రాంతంలోని ప్రజలు ఇంకొక ప్రాంతంలో పూర్తి రక్షణలో నివసించలేని స్థితి రాష్ట్రములో ఏర్పడిందని అన్నారు. మంత్రివర్గం రాజీనామాచేసి, తెలంగాణా ప్రజలలోవిశ్వాసం కలిగించాలని ఆయన సలహా ఇచ్చారు.

రక్షణలను అమలు పరచి, తెలంగాణా నిధులను ఆ ప్రాంతంలోనే ఖర్చు చేయడానికిఅంగీకరించినా తెలంగాణావారు సంతృప్తి పడకపోతే, అప్పుడు తాము ఏం చేయాలో ఆంధ్రులు పునఃపరిశీలించుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

తెలంగాణా మంత్రులు, శాసన సభ్యులు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేసి, వేరే తెలంగాణా కొరకు అభ్యర్థించరాదని తెలంగాణా ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఒప్పించాలని శ్రీ లోకయ్య సూచించారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని కొంత మంది ఆంధ్రులు ప్రోత్సహిస్తున్నారని శ్రీ వి. పురుషోత్తమరెడ్డి(కాం)ఆరోపించారు. ఆంధ్రుడైన కొరపాటి పట్టాభి రామయ్య ప్రత్యేక తెలంగాణాకై ఎందుకు నిరాహారదీక్ష వహించాలి అనిఅడిగారు ఆయన. ఆంధ్రలో మద్యనిషేధాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. ఆందోళన వెన్క అదృశ్యహస్తాలున్నాయన్న ముఖ్యమంత్రి ప్రకటనను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ గిరిధరరావు(జనసంఘ్) న్యాయ విచారణజరిపిఆ అదృశ్యహస్తాల తాలూకు వ్యక్తులెవరో తెలుసుకోవాలని సూచించారు. శ్రీ స్వామి వివేకానంద సూక్తిని ఉటంకిస్తూ తెలుగువారిని ఇతరులు నాశనంచేయలేరని వారు తమ విభేదాలవల్లనే అంతరిస్తారని అన్నారు శ్రీ గిరిధరరావు.

బొగ్గుగని కార్మికులకు సహాయానికై విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16: గతశనివారం అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన సింగరేణి బొగ్గుగని కార్మికులకు వెంటనే సహాయంచేయడానికి తగు చర్య తీసుకోవాలని ఒక ప్రకటనలో నిన్న ఆంధ్రప్రదేశ్ బొగ్గు గనుల సిబ్బంది మజ్దూర్ సంఘం (మంజమ్రి) కార్యదర్శి శ్రీ ఎ. రఘురాములు తెలిపారు.

లక్సెపేట నియోజకవర్గం (మందమర్రి) కి చెందిన కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకు ఆయన విజ్ఞప్తి చేస్తూ ఒకసారి ఆ ప్రాంతానికి వచ్చి, పేద కార్మికులకు సహాయం చేయవలసిందిగా కోరారు.

హర్యానాలో
మహత్తరమైన 1969
సంఘటన
72 వ ఇండియన్ నేషనల్
కాంగ్రెస్ మహాసభ
సందర్భమున
ఫరీదాబాద్‌నందు
ప్రదర్శనము
ప్రారంభము 69 ఏప్రిల్ 3 వ వారం
15 రోజుల వరకు
స్టాల్సు వగైరా వివరములకు:
సెక్రటరీ, ఎగ్జిబిషన్ కమిటీ
ఫరీదాబాద్, ఫోన్: 3284
Pratap/FEC/69

సౌత్ సెంట్రల్ రైల్వే

Tender Notice No. SCR|Track welding|1|1969

దిగువ ఒక్కొక్క పనికి విడివిడిగా సీల్డు టెండర్లు క్రింది సంతకందారుచే కోరడమైనది.

వ. నం.	పని వివరణ	వెల్డింగ్ చేయవలసిన జాయింట్ల సుమారు సంఖ్య	పని సుమారు విలువ	ఒక్కొక్కపనికి చెల్లింపవలసిన ధరావతు సొమ్ము
	విజయవాడ డివిజనులో అల్యూమినోథెర్మిక్ ప్రాసెస్‌తో రైలు జాయింట్ల వెల్డింగు.		రు.	రు.
1.	గుంటూరు విజయవాడ సెక్షన్ కే.ఎం 137/6 నుంచి 239/2.3కు కే.ఎం. 280/6 నుం356/6 వరకు 178 కి. మీ. కు.	18540	5,20,[illegible]	13,098
2.	రాయనపాడు— వాల్తేరు సెక్షన్ కే.ఎం599/7 నుంచి 613/23 వరకు, కే.ఎం [illegible] 62[illegible]			

టివియ[illegible]
టార్[illegible]
లీఫ్ స్ప్రిం[illegible]
యు.కె, బ్రాక్ హౌస్ వ[illegible]
సాంకేతిక సహాయముతో
టివియస్ టార్షన్ స్ప్రింగులు అన్నిరకముల[illegible] బస్సులకు అవసరమైన వాటిని అతి కచ్చితంగా[illegible] టార్షన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైదరాబాద్ వారిచే [illegible] కావింపబడ్డాయి. టివియస్ కంపెనీల ప్రఖ్యాత వెం[illegible]
మీరు టివియస్‌ను నమ్మవచ్చు



టి.వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై-తిరుచి-తిరునల్వేలి-పుదుక్కోటై-సేలం-కోయంబత్తూరు-త్రివేండ్రం-ఎర్నాకుళం
సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమి[illegible]
మద్రాస్-బెంగళూరు-సికిందరాబాదు-విశాఖపట్నము

రాష్ట్రంలో గ్రామోద్యోగుల సహాయ నిరాకరణోద్యమం

నౌకర్ల తగ్గింపు ప్రభుత్వ హామీకి విరుద్ధమని తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 16 సహేతుకమైన తమ కోర్కెలను సాధించడానికి రాష్ట్రవ్యాప్తంగా నేటినుంచి గ్రామోద్యోగులు సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించారు. నిన్న సాయంత్రం యిక్కడ శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానం ఆమోదించారు.

శ్రీ జి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

తీర్మానం పూర్తిపాఠం

నేడు ఇక్కడ జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన తీర్మానం పూర్తిపాఠం.

సుప్రీంకోర్టు తీర్పుననుసరించి గ్రామోద్యోగుల వ్యవస్థలో ఏర్పడిన అనిశ్చిత స్థితిని తొలగించి, గ్రామోద్యోగుల ఉద్యోగ ప్రతిపత్తి, విధులు, బాధ్యతలు మున్నగునవి 9 నెం. లు కావచ్చినా స్పష్టంగా నిర్ధరించక పోవుటచేతనూ, గ్రామోద్యోగులకు ప్రభుత్వము వారిచ్చిన హామీలు అమలు పరచక, అందుకు భిన్నముగా బందెల దొడ్ల నిర్వహణ పంచాయతీలకు అప్పగించుట, మాసూలుదార్లు, గ్రామ వెట్టి, తలయారీలను తగ్గించుటకు చర్యలు గైకొనుట మున్నగు ఉత్తర్వులు జారీ చేయుచున్నందువలనను, గ్రామోద్యోగులపై విధింపబడు అదనపు పనులు ఏర్పడుచూ, అందుకు వెచ్చించవలసిన అదనపు ఖర్చులు చెల్లించక పోవుటచేతనున్నూ, గ్రామోద్యోగుల సమస్యలను గాని, వారి గౌరవ ప్రతిపత్తినిగాని, గుర్తించకుండా అతి స్వల్పమైన కరవు భత్యమును మంజూరుచేసి, గ్రామోద్యోగులను అవమాన పరచుచున్నందుననూ స్థానికాధికారులు గ్రామోద్యోగులపై చట్టవిరుద్ధముగా విచక్షణా రహితముగా తీసుకొనుచున్న క్రమశిక్షణా చర్యలను ప్రభుత్వము అరికట్టలేక పోవుటచేతనున్నూ గ్రామోద్యోగులు తమ విధులను సక్రమముగాను ఉత్సాహముగాను నిర్వహించుటకు ప్రభుత్వము సావకాశము కల్పించక యేవో సాకులతో గ్రామోద్యోగులను త్రిశంకుస్వర్గములో ఉంచుటవల్ల ఈసభవారు తమ తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చుచూ తమ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకొనుటకు గ్రామోద్యోగులు చేసిన తీర్మానాలు, రాయబారాలు సంప్రదింపులు విజ్ఞప్తులు మొదలగు ప్రజాస్వామ్య పద్ధతులు విఫలమగుటచేతను, గ్రామోద్యోగులలో గల వోర్పు, సహనము నశించి గత్యంతరములేక తమ సహేతుకమైన కోర్కెల సాధనకు రాష్ట్రవ్యాప్తముగా గ్రామోద్యోగులు వెట్టి, తలయారీలు యిప్పటినుండి తిరిగి రాష్ట్ర సంఘము ఆదేశించే పర్యంతము ప్రభుత్వ విధులను వేటినీ నిర్వహించకుండా ఆదేశ మయిచ్చుటకు తీర్మానించడమైనది.

"84 —పై తీర్మానమును అమలు చేయుటకున్నూ, అవసరమయిన మార్పులు చేయుటకున్నూ కార్యవర్గము వారికి అధికారము యిచ్చుచూ ఉద్యమ పర్యవసానం తిరిగి రాష్ట్ర మహాసభ యేర్పాటుచేసి తెలియ చేయుటకు తీర్మానించడమైనది.

"85—దివితాలూకా తహశ్శీలుదారు టి. పెద్దిరాజులుగారు దివితాలూకా గ్రామోద్యోగులపై గైకొన్న అక్రమ చర్యలకు నిరసనగా సహాయ నిరాకరణ ఉద్యమము జరుపుటకు కృష్ణా జిల్లా గ్రామోద్యోగుల సంఘమువారు ఇచ్చిన ఆదేశ ... సంఘమువారు రాటిపై చేయుచూ తీర్మానించుటమైనది'.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (కార్యదర్శి) మాట్లాడుతూ గ్రామోద్యోగులను తగ్గించే ప్రతిపాదన 1964 లో ఉపసంహరిస్తూ తిరిగి ఈనాడు గ్రామోద్యోగులను తగ్గించుటకు పూనుకొనడం ప్రభుత్వంఇచ్చిన హామీ తీరని విఘాతం అన్నారు.

గ్రామోద్యోగుల వేతనాలు ఆపుచేయడం, విచక్షణా రహితంగా జుల్మానాలు విధించడం, అక్రమ నేరారోపణలతో గ్రామోద్యోగులను తొలగించడం మున్నగు స్థానికాధికారుల చర్యలను ప్రభుత్వం అదుపులో ఉంచలే దన్నారు.

ఇటువంటి సమస్యలను చర్చించుటకు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సిబ్బంది మండలి సమావేశం జరిపించలేదనీ,వీటన్నింటి దృష్ట్యా గ్రామోద్యోగులు ప్రత్యక్ష చర్య గైకొనుట తప్ప వేరే గత్యంతరం లేదని ఆయన అన్నారు.

తీర్మానం విజయవంతంగా అమలు చేసేందుకు ఈ క్రింది వారితో సారథ్యసంఘం ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు జి. నాగేశ్వరరావు (అధ్యక్షులు) ఎం. సూర్యారావు, డి. సత్యనారాయణ, ఎం. వి. నారాయణ, ఎం. పద్మనాభరావు, చైరి సూర్యనారాయణ కె. వీరభద్రరావు, జి. వి. వెంకట్రావు, డి. వి. సుబ్బారావు, జి. వి. రమణయ్య గార్లు.

రాష్ట్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శుల పర్యటన కార్యక్రమం

22—3—69 శ్రీకాకుళం : శ్రీకాకుళం 23—3—69 విశాఖపట్నం, విశాఖపట్నం, 24—3—69 తూ. గో. జిల్లా, కాకినాడ, 25—3—69 పశ్చి. గో. జిల్లా, తాడేపల్లిగూడెం, 26—3—69 కృష్ణా, విజయవాడ, 27—3—69 గుంటూరు, తెనాలి, 30—3—69 నెల్లూరు, నెల్లూరు.



అజిత్ సోడా బుడ్లు
గట్టిగాజుతో ప్రత్యేకంగా తయారుచేయబడినవి
అజిత్ గ్లాస్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-60

'పంచామృతం'పై ఎక్సైజ్ సుంకం!

పళని క్షేత్రంలో హర్తాళ్

మదురై, మార్చి 15: 'ప్రసాదం' పై ఎక్సైజ్ సుంకం విధింపును నిరసిస్తూ, పళని దేవాలయానికి చెందిన 'పంచామృత' విక్రేతలు నిన్న హర్తాల్ జరిపారు.

ఆ నెలలో పార్లమెంటులోకి ఉప ప్రధాని ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లులో, భద్రపరచిన ఆహార పదార్థాలపై కూడా పదిశాతం ఎక్సైజ్ సుంకం పడుతుంది.

పంచామృతాన్ని కేవలం అభిషేకం కోసం మాత్రమే వినియోగం చేస్తారని, దీనిని ఒక భద్ర పరచిన ఆహార పదార్థంగా పరిగణించరాదని, పళని క్షేత్రానికి చెందిన పంచామృత విక్రేతలు స్థానిక ఎక్సైజ్ అధికారులకు పెక్కుసార్లు మనవి చేసుకున్నారు.

మధుర — రామనాథపురం వాణిజ్య మండలికూడా దైవ ప్రసాదంపై ఈసుంకం విధించడం అక్రమమని నిరసించింది. పంచామృతాన్ని డబ్బాలలో భద్రపరిచే ఆహార పదార్థాలవలె, భారీ ఎత్తున విక్రయం కోసం తయారు చేయడం లేదు. భక్తులు ఈశ్వరునికి. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి అభిషేకం చేయించడం కోసం పంచామృతాన్ని తయారు చేస్తున్నారు.

సభలు - సమావేశాలు

ప్రపంచ దేశాల అవగాహన వారోత్సవాల సందర్భంగా రోటరీక్లబ్బు అధ్వర్యాన 'సమునానా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం 17 వ తేదీన రోటరీ చిల్డ్రన్ ఆడిటోరియమ్‌లో జరుగును.

• • •

ది. 19 వ తేదీ బుధవారం ఉగాది ఉత్సవము డాక్టరు కుప్పా వెంకటావుశాస్త్రిగారి శ్రీ రామకృష్ణ సేవాసమితి సమాజి పీడులో జరుగును.

చెన్‌పావ్ ద్వీపం పొడవునా చైనా సేనల సన్నద్ధత

పెకింగ్‌కు మాస్కో తీవ్ర హెచ్చరిక

హాంగ్‌కాంగ్, మార్చి 16: ఇటీవల రష్యా, చైనా సరిహద్దులలో ఘర్షణలు జరిగిన చెన్‌పావ్ ద్వీప ప్రాంతం పొడవునా, రష్యా మళ్లీ ఎట్టి కవ్వింపు చర్యలు జరిపినా ప్రతిఘటించడానికి వీలుగా చైనా తన బలాన్ని పటిష్ఠం గావించుకుంటున్నట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనా సేనలు మావో సూక్తులను పఠిస్తూ విజయపరంపరను సాధిస్తున్నందున మావో సూక్తుల అధ్యయనంపై ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపుతున్నట్లు ఆ వార్తా సంస్థ తెలిపింది.

రష్యన్ నాయకులు మావో సూక్తులకు భీతిల్లి, సరిహద్దులలో ఇట్టి సంఘర్షణలకు దిగుతున్నారని ఆ ప్రకటనలో అన్నారు.

దూర ప్రాచ్య సరిహద్దులలో నిన్న మొన్న రష్యా, చైనాల మధ్య సంఘర్షణలు జరిగినట్లు మాస్కో, పెకింగ్‌లు పరస్పరారోపణలు చేసుకున్న పిమ్మట, కొత్త కవ్వింపు చర్యల ప్రతిఘటనకు చైనా తన సేనలను పటిష్ఠం చేస్తున్నట్లు ఆ వార్తా సంస్థ వివరించింది.

పెకింగ్ రేడియో ఆరోపణ

మార్చి 2న సరిహద్దులలో జరిగిన ఘర్షణ గురించిన నిజానిజాలను సోవియట్ సరిహద్దు సేనాని, విదేశాంగశాఖ తారుమారుచేస్తున్నట్లు పెకింగ్ రేడియో గత రాత్రి ఆరోపించింది.

రష్యా హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 16:— సోవియట్ భూభాగంపై చైనా దురాక్రమణ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారి తీయగలవని రష్యా నిన్న హెచ్చరించింది.

నిన్న, మొన్న ఉస్సూరి నదిపైగల డమాన్స్కీ దీవిపై చైనా దురాక్రమణ చర్యపట్ల రష్యా చైనాకు నిరసన తెలుపుతూ ఆ ద్వీపం నిస్సందేహంగా సోవియట్ భూభాగంలోనిదే నని స్పష్టం చేసినట్లు ఇక్కడ వెలువడిన 'టాస్' ప్రకటన తెలుపుతున్నది.

ఆ ప్రాంతంపై చైనాకు ఎట్టి హక్కు లేదని ఆ లేఖలో స్పష్టం చేస్తూ, రష్యా హక్కులను ఉల్లంఘించడానికి ప్రయత్నించే పక్షంలో రష్యా ప్రభుత్వం, ప్రజలు అట్టి చర్యలను తీవ్రంగా తిప్పికొట్టగలరని అన్నారు.

చైనా దుస్సాహసం వల్ల రాగల తీవ్ర పరిణామాలకు చైనాయే పూర్తి బాధ్యత వహించ వలసి వుంటుందని ఆ నిరసన లేఖలో స్పష్టం చేశారు.

గన్నవరం సమితిలో జింక్‌సల్ఫేట్ ఉచితసరఫరా

గన్నవరం, మార్చి 16: గన్నవరంసమితిలో మూషిక నిర్మూలన కార్యక్రమంక్రింద సమితి అధ్యక్షుడు డాక్టర్ సి. ఎల్. రాయుడు ఆధ్వర్యాన జింక్‌సల్ఫేట్ ఉచితంగా రైతులకు సరఫరా అవుతున్నది. (మ. వి)

తెలంగాణా నిర్వాసితులకు సహాయం

ఉపాధ్యాయులు, విద్యార్థుల విరాళాలు

విజయవాడ, మార్చి 16 : స్థానిక ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం సబ్‌కలెక్టరు శ్రీ టి. నాగరత్నం అధ్యక్షతన జరిగింది. గొగినేని వసతి గృహం ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణా నుంచి వచ్చిన శరణార్థుల సహాయానికి రు. 1,130 విరాళాన్ని ఈ సందర్భంలో ప్రకటించారు. సొమ్మును సబ్‌కలెక్టరుకు అందజేశారు. ఈ సొమ్మును ఉపాధ్యాయుల సంఘం, విద్యార్థులు, సిబ్బంది వసూలు చేశారు.

శ్రీ నాగరత్నం విద్యార్థులను సిబ్బందిని అభినందించారు. విద్యాసంస్థనుంచి వచ్చిన మొదటి విరాళం ఇదేనని ఆయన అన్నారు.

ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం నిన్న సాయంత్రం జరిగింది. ఆక్టింగ్ ప్రిన్సిపాలు శ్రీ ఎం. వి. రఘువాచార్యులు కళాశాలఅభివృద్ధి నివేదిక చదివారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి వేదవతి ప్రభాకరరావు విద్యార్థులకు, విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

వివాహాలు

విజయవాడ, మార్చి 16: మున్సిఫ్ న్యాయవాది శ్రీ ఎ.ఎస్. రామారావు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి మృణాళిని శశాంక, శ్రీ చంద్ర రామలింగయ్య కుమారుడు చిరంజీవి ప్రసాద్‌కు 14 రాత్రి ఇక్కడ వివాహం జరిగింది.

శ్రీ చలువాది వెంకటరంగం కుమారుడు గ్లాక్సో లాబరేటరీస్ ఉద్యోగి చిరంజీవి సి.వి. పెరుమాళ్లుకూ, శ్రీ కె. సుందరమోహనరావు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రాజేశ్వరికీ మార్చి 6న గుంటూరులో వివాహం జరిగింది.

గుణదలలో విద్యార్థి హత్య

విజయవాడ, మార్చి 16 : నేటి తెల్లవారుజామున గుణదలలో రింగు రోడ్డుపై పి. సుభాష్‌చంద్రబోస్ అనే యువకుని ఎవరో హత్య చేశారు. ఈ యువకుడు స్థానిక ఐ.టి.ఐ. లో చదువుకుంటున్నాడు. వయస్సు 19 సంవత్సరాలు వుంటాయి.

తన తల్లి శ్రీమతి మహాలక్ష్మమ్మను రాయనపాడు రైల్వే స్టేషనుకు తీసుకువెళ్ళి రైలు ఎక్కించడానికి పటమటనుంచి బయలు దేరి వెడుతుండగా ఈ ఘోరం జరిగిందని తెలుస్తున్నది. మెడలో నగలు ఇమ్మని హంతకుడు బెదిరించాడనీ, విద్యార్థి, అతని తల్లి ప్రతిఘటించారని, వారి ఇరువురిని హంతకుడు గాయపరిచాడనీ, బోసు గాయాలవల్ల మరణించాడని తెలుస్తున్నది. మహాలక్ష్మమ్మ ఆస్పత్రిలో కోలుకుంటున్నది.

హంతకుడు కాకీ దుస్తులలో ఉన్నాడనీ, యాసగా 'తెలుగు' మాట్లాడాడనీ, తెలిసింది. హంతకుడు అంతకు ముందు పటమటలో గడ్డివాము వద్ద నిద్రపోతున్న వ్యక్తిని కూడా గాయపరిచాడనీ, టార్చిలైటు తీసుకు వెళ్లాడనీ అనుకుంటున్నారు.

హంతకుడు కేవలం డబ్బుకోసం ఈ దురంతానికి పాల్పడి వుంటాడని భావించబడుతున్నది. ఐతే విలువైన నగలు ఏవీనా హంతకునికి చిక్కలేదు. ఒక బంగారు గొలుసు మాత్రమే తీసుకు పారిపోయాడు. ఇంతలో చుట్టుప్రక్కలవారువచ్చిచేరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు హత్య జరిగినస్థలానికి వెళ్ళి చూశారు.

డి. ఎస్. పి. శ్రీ నరసింహమూర్తి, తాలూకా సర్కిల్ శ్రీ జి. వి. కృష్ణారావు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

అసెంబ్లీకి కార్పొరేషన్ ప్రకటనల సమర్పణ

హైదరాబాద్, మార్చి 15: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రకటనలు (నోటిఫికేషన్లు) అసెంబ్లీకి సమర్పించడంలో ఆలస్యం అవడం తీవ్రమైన విషయంగా భావిస్తూ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇది సభాధిక్కారం అవుతుందని అన్నారు. ఈ విషయాన్ని హక్కుల కమిటీకి పంపడానికి తాను యోచిస్తున్నానని అన్నారు. ఆలస్యం అయినందుని మునిసిపల్ పాలన వ్యవహారాలమంత్రి శ్రీ వెంగళరావు నాయుడు ఒప్పుకొంటూ ఇటువంటివి తిరిగి జరగకుండా చర్యతీసుకొంటున్నట్లు తెలియజేశారు.

నిన్న ఆమొక్క ఎంతో చిన్నదిగా వుండేది. ఆయితే ఈనాడు పెరిగి యింత పెద్దదైంది. సరైన శ్రద్ధచూపిస్తే పెరుదగుల ఎప్పుడూ త్వరితంగా జరుగుతుంది.

మీ చిన్ని పొదుపు మొత్తాల ఎక్కౌంటుకూడా యిదేమోస్తరుగా త్వరితంగా పెరుగుతుంది. మొదట్లో అది ఎంత చిన్నదైనప్పటికీ కూడా క్రమక్రమంగా అది పెరిగి పెద్దదై తీరుతుంది. ఎన్నో మీ అవసరాలని అది తీరుస్తుంది.

మీ బిడ్డ ఉన్నతవిద్యకోసమో, మీకూతురు వివాహం కోసమో, కుటుంబ సౌఖ్యంకోసం సోపానాలు వేసేందుకు కోమీ సేవింగ్స్ ఎక్కౌంట్‌లోని మొత్తం మీకు ఎంతో వుపయోగ పడుతుంది.

మీకు అతిదగ్గరలోవున్న పియన్‌బి బ్రాంచికి వెళ్ళియిప్పుడు పొదుపు చేయ్యటం ప్రారంభించండి. మాకు దేశమంతటా 500కు మించి బ్రాంచీలు వున్నాయి.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
1895 నుంచీ జాతికి సేవచేస్తున్నది
బ్యాంకు చైర్మన్ : యస్. సి. త్రిఖా





10 services through BOMBAY

Now, you will have your choice of 10 gourmet flights a week through Bombay. Starting April, you will also be able to fly Swissair to Colombo and Singapore. And for your flights westbound to Europe and the Americas and eastbound to Hong Kong and Tokyo, there's no more waiting for the day to come around. One of the ten flights, east and west, on shiny jetliners, with convenient arrivals and departures, is bound to suit you. Just talk to your travel agent or drop by our sparkling new offices and we'll be glad to tell you all about these flights and more exciting things which are on the way.

SWISSAIR
soon to link Colombo and Singapore

Bombay 242066/68 • Calcutta 238012 • Delhi 48205/44850 • Madras 82583

PRESVB





హాంగులు తేరు
తక్షణ పానీయపు బిళ్లలు
'సి' విటమిన్లు కలవు. దాహమును ఉపశమింపజేయు తృప్తికరమైన బిళ్లలు. ఆరు రుచులలో లభించును.
నారింజ, అనాస, కోలా, రాస్ప్బెర్రి, నిమ్మ, ఖస్.
6 కా.ల చన్నీటిలో ఒకబిళ్లవేస్తే చాలును.
మీ యిష్టమైన రుచిగలపానీయం తయారగును.
దాహసేవ నిలిచివుండే రుచి
MIG INDUSTRIES,
202, INDO-SAIGON INDUSTRIAL ESTATE
MAROL NAKA, ANDHERI KURLA ROAD, BOMBAY 59 AS.
సికింద్రాబాద్ అండ్ హైదరాబాదులకు డిస్ట్రిబ్యూటర్లు:
గౌరిశెట్టి నరసింహులు అండ్ బ్రదర్స్
సరబజార్, సికింద్రాబాద్ (ఏ.పి.), ఫోన్: 74712.

ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు

స్టేట్ డ్రగ్ ట్రేడ్ చాంబర్ అభ్యర్థుల విజయం

విజయవాడ, మార్చి 16: రాష్ట్ర ఫార్మసీ కౌన్సిలుకు శ్రీయుతులు వద్దులకాశీవిశ్వనాథ గుప్త (విజయవాడ) ఎం. నాగేశ్వరరావు (తెనాలి), పి. హనుమంతరావు (విశాఖపట్నం), ఎం. ఆచార్య (రాజమండ్రి), వి. అప్పలనాయుడు (శ్రీకాకుళం), పి. శ్రీహరి (హైదరాబాదు) ఎన్నికైనారు. ఇందులో మొదటివలుగురు స్టేట్ చాంబర్ ఆఫ్ డ్రగ్ ట్రేడ్ అభ్యర్థులు.

విజయవాడలో బియ్యం ధరలు

విజయవాడ, మార్చి 16: పశ్చిమగోదావరి జిల్లాలో ఒకటికి మూడుపంటలు పండిస్తున్నారు. ప్రక్కనవున్న కృష్ణాజిల్లాలో కూడా మూడు పంటలు పండించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఐతే విజయవాడలో మాత్రం బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

ఫుడ్ కార్పొరేషన్ గత అక్టోబరులో విడుదలచేసిన బియ్యం చౌకగా అమ్మింతారు. తర్వాత బియ్యంధర పెరుగుతూ వచ్చింది. ఒక్కొక్కప్పుడు ఈనాడు క్వింటాల్ రు 112—రు. 114 అమ్ముతున్నారు. ధరతక్కువ అంటే కొత్త బియ్యం, పనంగి కలిపినవి అమ్ముతున్నారు.

కారణాలు

మిల్లర్లు తాము లెవీ బియ్యంఇచ్చి నష్టపడుతున్నామని అంటున్నారు. ఈసగలు కొంటే గాని, ఎగుమతులకు అంగీకరించరాని అప్పం దుకు కొంతనష్టపడ్డాం అంటున్నారు.

ఏది ఏమైనా బియ్యంధర పెరిగింది. మిల్లర్లవద్ద బియ్యంలేదని అంటున్నారనీ—టోకువర్తకులదగ్గరవున్న నిల్వలనుంచి తెస్తున్నామనీ చిల్లరవర్తకులు కొందరు అంటున్నారు.

ధాన్యం ఈనాడు రు 43, రు 45 వుంది. అయితే కొత్త అక్కుళ్లు బియ్యం పన్నులో కలుపుకున్నారు 80 కేజీలు. 85 లకు అమ్మవలసినది ఈనాడు క్వింటాల్ రు. 100 లకు అమ్ముతున్నారు. పెంబరు బియ్యం క్వింటాల్ రు. 134 లు వుంది.

వంటనూనెలు, ఉపరాలు మొదలైనవాటి ధరలు కూడా నెల క్రింది నెమ్మదిగాపెరుగుతున్నాయి.

విజయవాడ పౌరులకు చేదు ఉగాది?

విజయవాడ, మార్చి 16: కీలక నామ సంవత్సరం ఇంకా మూడురోజులలో మొదలు కాబోతున్నది. సౌమ్య ఉగాది ఈసారి విజయవాడ పౌరులకుచేదుగా వుంటుందా అనిపిస్తున్నది. ఇంతవరకూ సివిల్ సప్లయి అధికార్లు పంచదారి మొదటి పక్షంకోటాను విడుదలచేయలేదని వర్తకులు చెప్తున్నారు. ఇటీవల ప్రతిపండగకు ఇలాగేజరుగుతున్నది. పైగా ఇచ్చే కోటాను తగ్గించడంకూడా జరుగుతున్నది.

విజయవాడ ఎయిడెడ్ హైస్కూళ్లకు గ్రాంట్లు

విజయవాడ, మార్చి 16: విజయవాడ జాతీయోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పిళ్లా వెంకటేశ్వరరావు, శ్రీ పెరవలి బుచ్చయ్య కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిని, విజయవాడ క్యాంపులో మార్చి 12 న కలుసుకొని, విజయవాడలోని ఎయిడెడ్ హైస్కూళ్లకు గత రెండు మూడు మాసములకు రావలసిన గ్రాంట్లను విడుదల చేయవలసినదిగాను, విజయవాడ మునిసిపాలిటీలో తెలుగు పండితుల పోస్టులలో పని చేస్తున్న సెకండరీ గ్రేడు, విశారద టీచర్లకు ఎగ్జెమ్షన్ ఇప్పించవలసినదిగాను కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రంసమర్పించారు.

విజయవాడలోని ఎయిడెడ్ హైస్కూళ్లకు గత రెండు మూడు మాసములకు రావలసిన గ్రాంట్లను రెండు మూడు దినములలో విడుదల చేయగలనని డి. ఇ. ఒ. వాగ్దానము చేశారు.

తెలుగు పండితుల పోస్టులలో పని చేస్తున్న సెకండరీగ్రేడు, విశారద టీచర్లకు ఎగ్జెమ్షన్ మంజూరు చేసినట్లుగా ఆయన తెలియజేశారు.

గతంలో యీ తెలుగు పండితుల విషయం శ్రీ పిళ్లా వెంకటేశ్వరరావు డి.ఇ.ఒ. ను కలుసుకొన్నప్పుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సత్వరచర్య తీసుకొన్నందులకు గాను డి. ఇ. ఒ.కు విజయవాడ జాతీయోపాధ్యాయ సంఘం కృతజ్ఞత తెలియజేస్తున్నది.

హైదరాబాద్ జిల్లాపరిషత్ మిగులు బడ్జెట్

సెకండరీ విద్యకు ఎక్కువ కేటాయింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16: హైదరాబాద్ జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం నిన్న శ్రీ ఎం. భోజరెడ్డి అధ్యక్షతన జరిగింది. 1969—70 సంవత్సరం బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది.

కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ కూడా సమావేశానికి హాజరైనారు.

శ్రీ భోజరెడ్డి 1969—70 సంవత్సరపు బడ్జెట్‌ను సమావేశానికి సమర్పిస్తూ, మొత్తం ఆదాయం రు. 1,59,28,854 కాగా, వ్యయం రు. 1,58,79,170 ల మేరకు వుంటుందని అంచనావేసారు.

ముఖ్యంగా సెకండరీవిద్యాభివృద్ధికి రు. 60,64,500 వెచ్చించడానికి కేటాయించడం జరిగింది. క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీల నిర్మాణానికి రు. 3 లక్షలు కేటాయించారు. సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు రు. 14,00,770 కేటాయించారు.

మైనర్ ఇరిగేషన్ పథకాల నిర్వహణకు 10 లక్షలు వ్యయంచేస్తారు.

గ్రామీణ నీటిసరఫరా పథకాలకు రు 14 లక్షలు, గ్రామపంచాయతీలకు ఆర్థిక సహాయం గ్రాంటుల రూపేణా రు 10 లక్షలు వెచ్చించడానికి నిర్ణయించారు. 1968—69 సంవత్సరం, సవరించిన బడ్జెట్ అంచనాలను జిల్లా పరిషత్ ఆమోదించింది.

బొంబాయి, మార్చి 16: సోవియెట్ యూనియన్ సాంస్కృతిక శాఖా మంత్రి మేడం ఇ. ఫర్ట్‌సేవా నిన్న మధ్యాహ్నం మద్రాసునుండి యిక్కడకు వచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల ఉద్యమం

శ్రీ కామేశ్వరరావు నీరసస్థితి

విజయవాడ, మార్చి 16: విద్యుత్ ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కామేశ్వరరావు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి 13 రోజులయింది. ఆయన స్థితి మరింత బలహీనంగా తయారయింది. నాడి 64, బ్లడ్ ప్రెషర్ 105 85. ఈరోజు 'రిలే' సత్యాగ్రహంలో శ్రీ ఆర్. రామదాసుగారు, ఎకౌంటెంటు, మరియు శ్రీ పి. నాగేశ్వరరావు గారు, క్లర్కు, సెంట్రల్ ఆఫీసు పాల్గొన్నారు.

సత్యాగ్రహ కార్యాచరణ సంఘం వారి పిలుపు నందుకొని రాష్ట్రంలో పలుచోట్ల 'రిలే' నిరాహార దీక్షలు, పూరేగింపులు, నిరసన సభలు ప్రారంభమైనవి. కొవ్వూరులో శ్రీ రాధాకృష్ణమూర్తి మరియు శ్రీరామమూర్తి ఉద్యోగుల కోర్కెలు తీరేటంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని ప్రకటించారు. బాపట్లలో, రాజమండ్రిలో విద్యుత్ ఉద్యోగులందరూ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు నిస్తామంటూ తమ కోర్కెలను వెంటనే తీర్చవలసిందిగా ముఖ్యమంత్రికి తదితరులకూ తంతిద్వారా విజ్ఞప్తులు పంపారు. గుంటూరు, నిడదవోలు, నర్సరావుపేట, మచిలీపట్నం, విశాఖపట్నం మొదలైన పట్టణాల్లో ఎలెక్ట్రిసిటీ ఉద్యోగులు నల్లబాడ్జీల ధారణ, 'రిలే' సత్యాగ్రహం, తీర్మానాలు, పూరేగింపులు, నినాదాలు మొదలైన కార్యక్రమాలతో సంఘం చేపట్టిన ఉద్యమానికి పూర్తిగా మద్దతు నివ్వటానికి నిశ్చయించుకున్నారు.

కాకినాడలో యున్. జి. వో. సంఘం ద్వారా సంఘం చేపట్టిన సత్యాగ్రహానికి మద్దతు నిస్తూ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పత్రికలకు పంపారు.

ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొనకపోతే సంఘ సభ్యులు వెంటనే నిరాహార దీక్ష ప్రారంభిస్తామని హెచ్చరిస్తూ భారతీయ మజ్దూర్ సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షులు హైదరాబాద్‌నుండి ఒక ప్రకటనలో అన్నారు.

కొలకలూరు కాల్పులపై విచారణ జరపాలి

ప్రభుత్వానికి స్థానిక కాంగ్రెసువాది తంతి

తెనాలి, మార్చి 15: తెనాలి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ జి. నరసింహారావు గత గురువారంనాడు కొలకలూరులో పోలీసు కాల్పులలో మరణించిన ముగ్గురు శవాలను శవపంచాయతీకి పంపించి, కొలకలూరు గ్రామస్థుల సాక్ష్యాన్ని సేకరించడంద్వారా దర్యాప్తును ప్రారంభించారు.

న్యాయవిచారణ జరపాలి

కొలకలూరులో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ స్థానిక కాంగ్రెసువాది శ్రీ పి. సీతారామయ్య ప్రభుత్వానికి ఒక టెలిగ్రాం పంపారు. ముందుగా హెచ్చరిక చేయకుండానే, అనవసరంగా పోలీసులు కాల్పులు జరిపారని ఆయన తమ టెలిగ్రాంలో పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

కొలకలూరు గ్రామం సందర్శించిన జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అంచా జగన్మోహనరావు, పోలీసులు రెండుగ్రూపులపైన రెండు భిన్న ప్రదేశాలలో, రెండు భిన్న సమయాలలో కాల్పులు జరిపారనీ కాగా, ఈకాల్పులు అనవసరంగా జరిపారనీ అన్నారు.

పోలీసు కాల్పులలో గాయపడిన పదునాలుగు సంవత్సరాల వయస్సుగల విద్యార్థి గుంటూరు ఆసుపత్రిలో ప్రమాద స్థితిలో వున్నట్లు తెలియజేయబడింది. (మ. వి.)

పోస్టల్ ఇ. డి. సర్వీసెస్ కమిషనర్ యూనియన్ తూర్పు కృష్ణా బ్రాంచి సంఘం కార్యవర్గం

మచిలీపట్నం, మార్చి 1: పోస్టల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ సర్వీసెస్ నేషనల్ యూనియన్ తాలూకు తూర్పుకృష్ణా బ్రాంచి యూనియన్ సర్వసభ్య సమావేశం మార్చి 9 వ తేది తాలూకా కూచిపూడిలోని ఉన్నతపాఠశాలలో జరిగింది. సభకు శ్రీ మాజేటి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ డి. రాములు సభలో పాల్గొన్నారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు: శ్రీ సిహెచ్. వి. సుబ్బారావు, కార్యదర్శి: శ్రీ పి. ఎస్. ఆర్. పరమేశ్వరరావు, కోశాధికారి: శ్రీ నరసింహారావు, శ్రీ నరసింహారావు ఏకగ్రీవ సమర్థణ చేశారు.

విద్యుచ్ఛక్తిబోర్డు వైఖరిపట్ల నిరసన

కొవ్వూరు, మార్చి 16: విద్యుచ్ఛక్తి పనివారల కోరికలను ప్రభుత్వదృష్టికి గొనిపోవుటకు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. కామేశ్వరరావు గత పది రోజులుగావిజయవాడలో నిరాహార దీక్ష జరుపుతున్నప్పటికీ ఇంతవరకు వారి కోరికలను నెరవేర్చేందుకు ఎట్టి చర్యలను గైకొనని విద్యుచ్ఛక్తిబోర్డు ఉదాసీనవైఖరిపట్ల విద్యుచ్ఛక్తి పనివారల యూనియన్ కొవ్వూరు శాఖ తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ తీర్మానించింది.

ఇక్కడ రిలే నిరాహార దీక్షలు జరపడానికి కూడా యూనియన్ తీర్మానించింది. (మ.వి.)

డెల్టాగన్నవరం హత్యకేసు: 5 గురిపై చార్జిషీటు దాఖలు

అంబాజీపేట, మార్చి 16: డెల్టా గన్నవరం హత్యకేసు సందర్భంగా కొత్తపేట జ్యుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎల్. ఎన్. సోమయాజులు మార్చి 15 వ తేదీన బొలిసెట్టి సూర్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి, రాధాకృష్ణ, నలాది జగన్నాథం అనే జగం, యీతాళం వెంకటరావు అను అయిదుగురిని నిందితులుగా నిర్ణయించి చార్జిషీటు పెట్టారు. ఈ చార్జిషీటు ఐ. పి. సి. 34 ఆర్. డబ్ల్యు. 302, 376, 201 సెక్షన్ల క్రింద పెట్టబడ్డాయి. వారు సాక్ష్యాధారాలను మరుగుపర్చారని ఆరోపణ చేయబడింది.

రాజమండ్రి సెషన్స్ కోర్టులో ఈ నిందితులను విచారణకు పంపవలసిందిగా ఉత్తర్వు చేయడానికి మార్చి 17 వ కేసును వాయిదా వేశారు.

ప్రాసిక్యూషన్ తరపున ఎ. పి. పి. శ్రీ అనదుల్లా, నిందితుల తరపున శ్రీ ఎ. భాష్యకార్లు నాయుడు వాదించారు. (మ. వి.)

ఆస్తిపన్నుపై సర్‌చార్జి వసూలు సమస్య

తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వు

ఒంగోలు, మార్చి 16: ఆస్తిపన్నుపైన సర్ చార్జి వసూలు చెయ్యకుండా, ఒంగోలు మున్సిపాలిటీపై, ఒంగోలు టాక్సు పేయర్సు యూనియన్ వారు వేసిన దావాలో ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జి శ్రీ కె. పి. నారాయణరావు, తాత్కాలిక ఇంజక్షన్ మంజూరు చేశారు. శ్రీయుతులు ఎం. ఎస్. ఆర్. వి. కృష్ణారావు, కరువది వెంకటేశ్వర్లు యూనియన్ తరపున వాదించారు. (మ. వి.)

వివేకవంతమైన గృహిణి 5 సార్లలో 4 సార్లు ఎన్నుకొనునది నిస్సందేహంగా
స్లేన్స్
Slanes
"స్లేనెక్స్" (ఆరోగ్యవంతమైన ఆహార పానీయము)
"స్లేన్‌కఫే" (ప్యూర్ యిన్‌స్టెంట్ కాఫీ)
"స్లేన్‌కఫే ఫ్రెంచ్" (కాంటినెంటల్ రుచితో కూడిన యిన్‌స్టెంట్ కాఫీ)
రెడ్ ఎస్సెన్స్ (ప్యూర్ సైంటిఫిక్ లైట్ రోస్ట్)
రెడ్ లేబెల్ (ప్యూర్ డార్క్ రోస్ట్)
స్లేన్స్ ఫ్రెంచ్ (డార్క్-లేక లైట్ రోస్ట్, షికరీతో బ్లెండ్ చేయబడినది)

తయారుచేయువారు: ది యునైటెడ్ కాఫీ సప్లయి కో. లిమిటెడ్ కోయంబత్తూరు.
EP-UCS-13

సాఫీగా సైకిల్ తొక్కడానికి
హెర్క్యులిస్ గొలుసులు
హెర్క్యులిస్ సైకిల్ గొలుసు దానిపేరుకు తగినట్లు అసాధారణంగా బలిష్ఠమైనది. హెర్క్యులిస్ గొలుసులు నీలము-నలుపు వెలుపలి ప్లేట్లతోను, గడ్డిరంగు లోపలి ప్లేట్లతోను రెండు చాయల రూపంతో విలసిల్లుతున్నాయి. ఇవి ఆకర్షణీయమైన అరుపచ్చ అట్టపెట్టెలలో ప్యాక్ చెయ్యబడి వస్తున్నాయి. మెత్తగా నడిచే ఈ హెర్క్యులిస్ సైకిల్ గొలుసులు మీ డబ్బుకు ఉత్తమమైన విలువ నిస్తాయి.


HERCULES®
హెర్క్యులిస్ సైకిల్ గొలుసు
ఒక (TI) ఉపసంస్థ
శ్రీ హెర్క్యులిస్ సైకిల్ అండ్ మోటార్ కంపెనీ లిమిటెడ్, ఇంగ్లండు, యొక్క రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు.
రిజిస్టరుకాబడిన వాడకందార్లు: ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు.
PDSHC11187B

సుఖంగా క్షౌరం చేసుకోడానికి తక్కువ ఖర్చుకు
వాడండి


భారత్ రేజర్ బ్లేడ్లు
ఇతర ఉత్పత్తులు: భారత్ సేఫ్టీ రేజర్లు *భారత్ కప్ సోప్స్ *భారత్ షేవింగ్ బ్రష్‌లు.
B.M.A.

గొప్ప ఉగాది కానుక
ఏ మెర్రిట్* కుట్టు మెషీనైనా
మీదే 15/- రూపాయలకే
(బాకీ సొమ్ము సులభ వాయిదాలలో)
ఇంకా సుందరమైన ఒక ఓవర్‌నైట్ బ్యాగ్ ఉచితం!
ప్రతి మెర్రిట్* కుట్టు మెషీన్‌తో పాటు
నగదు చెల్లించి కొన్నా సరే లేక వాయిదా
చెల్లింపు పరతులతో కొన్నా సరే



మీ సమీప సింగర్ షాపులోగాని లేక అధికారం పొందిన వ్యాపారివద్దగాని త్వరగా వెళ్లండి.
ఆంధ్ర ప్రదేశ్‌లో 1969 ఏప్రిల్ 15 తేదీ వరకు మాత్రమే ఈ కానుక అమలు నందుండును.
సింగర్ - మంచి వస్తువులకు పుట్టినిల్లు!
* సింగర్ కంపెనీయొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు. రిజిస్టర్డ్ ఉపయోగదారులు: సింగర్ సోయింగ్ మెషిన్ కంపెనీ.
SM-271 TL

బగల్‌కోట్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టేడియం హౌస్, వీర్ నారిమన్ రోడ్, బొంబాయి—20.

ఫ్యాక్టరీ: బగల్‌కోట్, బీజాపూర్ డిస్ట్రిక్ట్, మైసూరు

సంతోషపూర్వకంగా ప్రకటించునది ఏమన వారి మార్కెటింగ్ మండలం

మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రములు గోవా కేంద్రపాలిత ప్రాంతమునకు విస్తరించబడినది.

మా "బగల్‌కోట్ బ్రాండ్" పోర్ట్‌లండ్ సిమెంటుకు

సిమెంటు అవసరమైనప్పుడు ఆయా రాష్ట్రాల సిమెంటు వ్యాపారులతో సంప్రదించవలెను. వివరములకు వ్రాయవలసినది.

దయచేసి మా సోల్ సెల్లింగ్ ఏజంట్లకు వ్రాయండి.

భారత్ ఓవర్‌సీస్ ప్రైవేట్ లిమిటెడ్,

స్టేడియం హౌస్ బ్లాక్—1, 6 వ అంతస్తు,

వీర్ నారిమన్ రోడ్, బొంబాయి.20

Gram: PUNEET. Phone: 255455 & 255456.

JAISONS

డాక్టర్ ఎస్. శ్రీనివాసరెడ్డి

ఆంధ్రప్రదేశ్, మైసూరు, గోవా, ప్రాంతాలకు జిల్లా 304—ఎస్ 2 లయన్ జిల్లా గవర్నర్‌గా ఎన్నికైన డాక్టర్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి.

క్రమశిక్షణపై కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

అమలుకు గట్టిచర్యలు; ప్రదేశ్ సంఘాలకు కార్యదర్శి సాదిక్ ఆలీ ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 16: క్రమశిక్షణపై కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ అన్ని ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ తీర్మానాన్ని సక్రమంగా అమలుజరిగేటట్లు చూడాలని ఆయన కోరారు.

అన్ని రాష్ట్ర కాంగ్రెసు సంఘాల అధ్యక్షులకూ, కార్యదర్శులకూ, రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకులకూ శ్రీ సాదిక్ ఆలీ ఒక సర్క్యులర్ పంపారు. వ్యక్తులపై ఆరోపణలు ఉన్నా, ఒకరి ప్రవర్తనను గురించి తెలుసుకోవలసివున్నా, ఆ విషయాలను కాంగ్రెస్ అధ్యక్షునకూ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకునకూ నివేదించుకోవలసి ఉన్నదని ఆయన తెలియచేశారు. నూతన భావాలనూ, నూతన భిన్నభావాలనూ ఎప్పుడూ ఆహ్వానిస్తామనీ, అయితే, పార్టీ సమావేశాలకు వెలుపల ఎవ్వరూ పార్టీని విమర్శించరాదనీ, ఇది పార్టీని బహిరంగపరచ గలదని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యవర్గం వచ్చే సమావేశం ఏప్రిల్ 4 నుంచి 3 రోజుల పాటు ఇక్కడ జరుగనున్నది. ఈ సమావేశానికి హాజరు కావలసినదిగా పి. సి. సి. అధ్యక్షులను రాష్ట్ర కాంగ్రెసు శాసనసభ పార్టీల నాయకులనూ శ్రీ సాదిక్ ఆలీ ఆహ్వానించారు. ఈ నాయకులు తమతమ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితులనుగురించి నివేదికలు అందచేస్తారు.

నెల్లూరుజిల్లాలో ఐ.ఆర్.8 పట్ల విశేషంగా రైతుల ఆదరణ

అనావృష్టి ప్రాంతాలకు అత్యంతయోగ్యమైనదని భావన

నెల్లూరు, మార్చి 16: అధికోత్పత్తి సాధక వరివిత్తనం ఐ. ఆర్. 8 పట్ల నెల్లూరు జిల్లాలో రైతుల ఆదరణ విశేషంగా లభించింది. ఈసంవత్సరం అక్టోబరులో ఆకస్మికంగా సంభవించిన వర్షాభావాలంగా మెట్ట ప్రాంతాలలో చెరువుల క్రిందగల ఆయకట్టు ప్రాంతాలలో రైతులు ఈ విత్తనం వాడి తక్కువ వ్యవధిలో ఎక్కువ పంటను సాధించారు.

కొత్తూరు గ్రామంలో శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి 40 ఎకరాల ప్రయోగాత్మక వ్యవసాయ క్షేత్రంలో ఈవిత్తనం వినియోగించి ఎకరానికి 3360 కిలో గ్రాములపంటసాధించారు.

జిల్లాలో దాదాపు 10 వేల ఎకరాల ప్రాంతంలో ఈవిత్తనం వినియోగింపబడుతున్నది. ఈ విత్తనం ద్వారా ఖరీఫ్‌రబీ రెండు పంటల కాలంలో అధికోత్పత్తిని సాధింపవచ్చునని రైతులు భావిస్తున్నారు.

నెల్లూరు తాలూకాలోని ఈదురు గ్రామానికి చెందిన చింతవలరెడ్డి వెంకురెడ్డి అనే అభ్యుదయ రైతు ఎకరానికి 4772.5 కిలో గ్రాముల గరిష్ట పంట సాధించారు.

పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి నాయుడులోని వ్యవసాయ క్షేత్రంలో ఈ విత్తనం వినియోగించి ఎకరానికి 6080 కిలో గ్రాముల గరిష్ట పంటను పొందారు.

కోవూరు తాలూకాలోని సిద్ధిపురం రైతు శ్రీ ఓ. రఘునాథరెడ్డి ఎకరానికి 4875 కిలో గ్రాముల పంట సాధించారు.

అనావృష్టి ప్రాంతాలలో వినియోగించ దగినవిత్తనమని కూడా రుజువైనట్లు వ్యవసాయాధికారులు భావిస్తున్నారు.

ఈ జిల్లాలో ఈ విత్తనానికి ఇంతగా ప్రజాదరణ లభించడానికి జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీఎం.నరసింహారావు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీఅల్లూరిసుబ్బరాజు తదితర వ్యవసాయ పారిశ్రామికాధికారుల కృషియే కారణం. ఈ విత్తనాన్ని విస్తరింప జేయుడానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్ అత్యంత శ్రద్ధ వహిస్తున్నారు.

రైతులకు వ్యవసాయ పరపతిబుణాలు: స్టేటుబ్యాంకు ప్రత్యేక శాఖ ద్వారా లభించనున్నది. (స. వి.)

కృష్ణాజిల్లాలో కెనడా నిపుణుల బృందం

మచిలీపట్నం, మార్చి 16: భారతభూగర్భ జల విభాగం వారిచే ఉయ్యూరు, పెదపారుపూడి, అర్తమూరు మున్నగు గ్రామాలలో త్రవ్వబడుతున్న బోర్‌బావులను కెనడా భూగర్భ నీటి వనరుల సర్వే నిపుణుల ప్రతినిధి వర్గం ఇటీవల సందర్శించారు.

శ్రీ గిన్, శ్రీకార్ ప్రభృతులుగల ఈబృందం వెంట రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ ఉద్యోగులు, జిల్లా అధికారులు ఉన్నారు.

బందరువద్ద 24 అడుగుల సొరచేప లభ్యం

మచిలీపట్నం, మార్చి 16: స్థానిక జాలరులు మార్చి 14 వ తేదీన సముద్రంలో చేపల వేటకై మెక నైజుడు చేపల పడవను తీసుకొని వెళ్లగా వారికి 24 అడుగుల పొడవుగల బ్రహ్మాండమైన సొరచేప (షార్క్) లభించింది. ఈ సొరచేప ముక్కు ఆరుఅడుగులు ఉన్నది అంతే కాకుండా ఈ జాలరులు మరో రెండు పొడవుగల రంగుల చేపను కూడా పట్టుకున్నారు. అయితే ఈ రంగుల చేపను వారు ఆంధ్ర జాతీయ కళాశాల సైన్సు లేబొరేటరికి బహుమతిగా అందచేశారు (పి.టి.ఐ.

NGEF మోటార్లు ఎందుచేత పంపులకు అత్యుత్తమమైనవి?

NGEF మోటార్లు ధూళిలోనికి చొరకుండాను, దృఢముగాను నిర్మింపబడినవి. నిర్విరామంగా పనిచేసినను వేడియెక్కకుండా వుండుటకు ఫ్యాను అమర్చబడినవి. ఇవి పట్టిలు గట్టిన మీ పొలాలలోనికి నూతన జీవమునిచ్చే నీళ్లను పంపు చేయిస్తాయి. ఇతర మోటార్లకు కష్టమయే ఎంత దుష్కరమైన వాతావరణములోను, వోల్టేజిలో ఆకస్మిక హెచ్చుతగ్గులున్నను యీ NGEF మోటార్లు సలక్షణంగా పనిచేస్తాయి. NGEF మోటార్లు ప్రపంచ ప్రసిద్ధిగన్న జర్మను విద్యుత్ యంత్ర నిర్మాతలైన AEG వారి డిజైనులు, సాంకేతిక పరిజ్ఞానము, అనుభవమును అనుసరించి చేయబడినవి.



ప్రత్యేక లక్షణాలు:

- దృఢమైన నిర్మాణము; అల్యూమినియను అచ్చు పోత రోటరుల కలిగినవి
- అధికమైన స్టార్టింగు మరియు పుల్ ఔట్ టార్కు కలవి
- పవరు సప్లైనుండి నేరెస్టుగాను లేక స్టార్-డెల్టా స్టార్టరుతోను స్టార్టు చేయుటకు అనువైన నిర్మాణము.
- ఉత్తమమైన ఇ-తరగతి ఇన్సులేషనుతో సంపూర్ణంగా ఉష్ణమండల అనుకూలంగా తయారు చేయబడినవి.
- ప్రకంపన రహితంగా తిరుగును. డిజైన్ యందు కలిగినవి.

హెడ్ ఆఫీసు: పోస్ట్ బాక్స్ 384, బెంగుళూరు 1. శాఖలు: పోస్ట్ బాక్స్ 6270, బొంబాయి 11. పోస్ట్ బాక్స్ 8122, కలకత్తా-16. పోస్ట్ బాక్స్ 3028, న్యూఢిల్లీ-1. ఇ-1, సెక్టరు-2, దూర్ కేలా-1. పోస్ట్ బాక్స్ 532, బెంగుళూరు-2. పోస్ట్ బాక్స్ 782, మద్రాసు-1.

ఇంతకన్న దృఢమైన మోటారుండుట వట్టిమాట

NGEF LTD LICENSEES AND AGENTS OF **AEG**

NGEF. 7 TL

యన్‌జిఇఎఫ్ డీలర్లు: ఆన్సద్స్ అండ్ కో, నెం. 1, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—3. బుక్కింగ్ శిస్టి రావు అండ్ బ్రదర్స్, ఆల్లూరి సీతారామరాజురోడ్డు, సూర్యాబాగ్, విశాఖపట్నం—2. కటారి సేల్స్ కంపెనీ, లక్ష్మీ భవన్, సత్యనారాయణపురం, విజయవాడ—2.



రత్న పుష్టి లేహ్యం

బలహీనతవల్ల తరుచుగా కల్గు కష్టములు, జీవనములో ఏర్పడు నీరసమును పోగొట్టి బలం, పుష్టి, తేజస్సు, జ్ఞానశక్తి, శరీరమునకు మంచి పుష్టి కలిగించి గొప్పశక్తినిచ్చును. ఉత్తమ గుణమునకు మా లేహ్యం నిదర్శనం. సర్వులకు వాడతగినది. పత్యం లేదు. లేహ్యం ధర: రూ. 10. లు. పోస్టు ఖర్చులు రూ. 5. కావలసినవారు డైరెక్టుగా లేదా వి.పి.పి. ద్వారా పొందవచ్చును.

శ్రీ అంబికా మెడికల్ హాల్

పి. బి. నెం. 300, 19, ఇబ్రహీం మొదలి వీధి, మద్రాసు-1. ఫోన్ నెంబరు: 37535.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్ - హైదరాబాద్.

టెండరు నోటీసు

ఆ. ప్ర. స్టే. ఆర్. టి. సి. క్రింద ఉన్న స్టేషనులలో 1—4—69 నుండి 3—70 వరకు క్రింద తెలిపిన విధముగ ప్రకారం క్యాంటీన్లు, టీ స్టాల్సు, పాన్ అండ్ సోడా స్టాల్సు మొదలైన వాటి నిర్వహణకు టెండర్లు కోరబడుచున్నవి. నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి.

డివిజన్ పేరు	స్టాల్ రకము	స్థలము
సిటీ డివిజన్	క్యాంటీన్	1. జూబిలీహిల్
		2. సికింద్రాబాద్
		3. ఫలక్‌నుమా
హైదరాబాదు రూరల్	మొబైల్ స్నాక్ క్యాంటీన్	1. సెంట్రల్ స్టేషన్ (హోల్డింగ్)
		1. షాద్‌నగర్ (ఒకటే స్థలం)
		2. ఆదోని
	పాన్ అండ్ సోడా షాపు	1. సంగారెడ్డి
	ఫ్రూట్ షాపు	1. సంగారెడ్డి
కర్నూలు డివిజన్	క్యాంటీన్	1. మార్కాపురం
	ఫ్రూట్ స్టాల్	1. మార్కాపురం
	క్యాంటీన్, పాన్ షాపు	1. తిరుపూర్ (అవింభగాల ఒకే స్థలం)
గుంటూరు డివిజన్	క్యాంటీన్	1. గుంటూరు
		2. మంగళగిరి (ఒకే స్థలం)
		3. వినుకొండ
		4. రేపల్లె
		5. ఒంగోలు
		6. బాపట్ల
		7. చీరాల
	ఫ్రూట్ స్టాల్	1. మంగళగిరి (ఒకే స్థలం)
		2. ఒంగోలు
		3. సిన్నూర్పేట
		4. చీరాల
గుంటూరు డివిజన్	పాన్, సోడా స్టాల్	1. మంగళగిరి (ఒకే స్థలం)
		2. వినుకొండ
		3. ఒంగోలు
		4. చీరాల
	బుక్ స్టాల్	1. మంగళగిరి ఒకే స్థలం)
	జ్యూస్ స్టాల్	1. చీరాల
పశ్చిమ గోదావరి డివిజన్	క్యాంటీన్	1. తాడేపల్లిగూడెం
		2. భీమవరం
		3. పాలకొల్లు
		4. కొవ్వూరు
		5. పాలకొల్లు
	క్యాంటీన్, పాన్ షాపు	1. ఏలూరు (ఒకే స్థలం)
		2. నరసాపూర్
	ఫ్రూట్ స్టాల్	1. తాడేపల్లిగూడెం
		2. భీమవరం
	బుక్ స్టాల్	1. తాడేపల్లిగూడెం
		2. భీమవరం
	బుక్ స్టాల్, ఫ్రూట్ స్టాల్	1. నరసాపూర్
		2. పాలకొల్లు
	పాన్ షాపు	1. పాలకొల్లు
తెలంగాణ్ డివిజన్	క్యాంటీన్	1. సంగారెడ్డి
	ఫ్రూట్ స్టాల్	1. హనుమకొండ

టెండరు ఫారము రు ఒక్కొక్కటి రు. 5—చొప్పున ఆయా డివిజనల్ కంట్రోలర్ల నుంచి పొందవచ్చును. మార్చి చేసిన టెండర్లు ఆయా డివిజనలు కంట్రోలరుకు 25.3.69 న 12 గం. లోగా చేరునట్లు పంపవలెను. నిరుకు టెండర్లు అదే రోజు హాజరైన టెండరు దారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును.

జనరల్ మేనేజర్.

రేడియో

మంగళవారం, మార్చి 18
శ. శ. 1890 ఫాల్గుణ 27

హైదరాబాదు ఎ 405.4

ఉదయం:6—30వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7—00తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంకీర్తనం, 8.30 విజయవాడ వలె. మధ్యాహ్నం:12—30కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—40చిత్రసీమ, 1—50 తె. వా., సాయంత్రం: 6—05ప్రాం. వా., 6—15 ఉర్దూలో కార్యక్రమం, 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00తె. వా., 7—30 లలితసంగీతం, 7—45 వార్తావాహిని, 8—00మీరు కోరిన పాటలు, 8—30 గానసుధ, 9—15 వాద్య సంగీతం, 9—30 చిన్నారిపాపలు సంక్షిప్త శబ్ద చిత్రం, 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం:6—00వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 షేక్ బందూ సాహెబ్: వేణువు, 7—45 సంగీత శిక్షణ, 8—30 బి. రామకృష్ణశాస్త్రి. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00వనితావాణి, 1—50 తె. వా., సాయంత్రం: 5—30 షేక్ బందూసాహెబ్:వేణువు, 5—55స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 పురాణకాలక్షేపం, 6—30 కల్పలత, 7—00 తె. వా., 7—15 వంట సీమలు, 7—45 రేడియో వార్తా వాహిని, 8—00 సంస్కృత భాష—ముస్లిముల సేవ ప్రసంగం, 8—25 గానసుధ, 9—15 లలితసంగీతం, 9—30 సంక్షిప్త శబ్ద చిత్రం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళగానం, 6—45 రుక్మిణిరాజగోపాలన్, 8.00 వాద్య సంగీతం, 8—15 అరుణా సి. ఎ. ఎస్. రాజశేఖరన్, 8—45 గీతమంజరి, 9—15 కమలా అశ్వత్థామ:వీణ, 9—45 రాజేశ్వరి సుబ్రహ్మణ్యన్, 10—30 టి. ఎస్. రాజరత్నంపిళ్లె:నాదస్వరం, మధ్యాహ్నం:12.00 కమలా అశ్వత్థామ:వీణ, 12—30గాత్రం, 1—30 చిత్రగానం, 1—40వాద్య గోష్ఠి, సాయంత్రం:6—30 వాద్య సంగీతం,6.45 చిత్రగానం, 11—00ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం:6—55వందేమాతరం, మంగళధ్వని, 7—00తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 వాద్యసంగీతం, మధ్యాహ్నం: 1—50 తె. వా., సాయంత్రం: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 స్త్రీయ కవిత అనిసెట్టి సుబ్బారావు, 7—00 తె. వా., 7—15 గాత్రం, 7—45 చిత్రగానం, 8—25 ఇతర ప్రాంతసంగీతం, 10—35 ప్రసార సమాప్తి.

జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది.
ఆ శక్తిని వినియోగించండి.

కుటుంబ నియంత్రణకు **నిరోధ్‌ను** వాడండి

ప్రభుత్వ సబ్సిడీ ద్వారా ధర తక్కువ
ప్రస్తుతం కొన్ని జిల్లాలలో మాత్రమే లభ్యమవుతున్నాయి

తూర్పుగోదావరిజిల్లా బాలికల క్రీడోత్సవం

రాజమండ్రి, మార్చి 16: కపిలేశ్వర పురంలో జరిగిన తూర్పు గోదావరి జిల్లా గర్ల్స్ బాలికల ఆటల పోటీలలో జిల్లాలోని 525 మంది బాలికలు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీమతి బులుసు రాజేశ్వరమ్మ బహుమతి ప్రదానం చేశారు.

కపిలేశ్వరపురం పరిషదున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సత్యనారాయణ మూర్తి నివేదిక సమర్పిస్తూ బాలికల ఆటల పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు తగిన వసరులు లేనికారణంగా గత 5 సంవత్సరాలుగా బాలికలకు గర్ల్స్ క్రీడోత్సవాలు జిల్లా స్థాయిలో జరగలేదని ఈ సంవత్సరం ఈ ఉత్సవ నిర్వహణకు శ్రీ ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు దంపతులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి క్రీడోత్సవాలు ఘనంగా ముగియటానికి తోడ్పడ్డారని చెప్పారు. చాంపియన్ ఎక్లెటిగా వచ్చిన బాలికకు వారు బంగారు పతకం ప్రతి ఏటా ఇవ్వడానికి అంగీకరించారు.

కిర్లంపూడి పరిషత్ హైస్కూలు విద్యార్థిని కుమారి ఎం. రాజేశ్వరికి ఈసంవత్సరం ఆబహుమతి నందుకొంది.

ఫలితాలు (విజేతల వరుస క్రమంలో)

సీనియర్సు:

త్రోబాలు: అమలాపురం పరిషదున్నత పాఠశాల, ఆత్రేయపురం మహాత్మాగాంధీ హైయ్యర్ సెకండరీ స్కూలు, రింగ్ టెన్నిస్: కాకినాడ మునిసిపల్ గరల్స్ హైస్కూలు, కొమరగిరిపట్నం పరిషత్ హైస్కూలు, బాడ్మింటన్: కాకినాడ మునిసిపల్ గరల్స్ హైస్కూలు, కపిలేశ్వరపురం పరిషత్ హైస్కూలు ఖోఖో: కాకినాడ మునిసిపల్ గరల్స్ హైస్కూలు, యేలేశ్వరం పరిషదున్నత హైస్కూలు, స్కూల్స్ శ్రేణి: కాకినాడ మునిసిపల్ గరల్స్ హైస్కూలు—1, కొత్తపేట పరిషత్ గరల్స్ హైస్కూలు, ఆత్రేయపురం మహాత్మాగాంధీ హైయర్ సెకండరీ స్కూలు—2,

జూనియర్సు:

త్రోబాల్: ఆత్రేయపురం మహాత్మాగాంధి హైయర్ సెకండరీ స్కూలు, కాకినాడ మునిసిపల్ గరల్స్ హైస్కూలు, ఖోఖో: కొత్తపేట పరిషత్ గరల్స్ హైస్కూలు, రావులపాలెం పరిషత్ హైస్కూలు, రింగ్ టెన్నిస్: శీతానగరం పరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలు, కొత్తపేట పరిషత్ గరల్స్ హైస్కూలు.

చాంపియన్: కుమారి ఏం. రాజేశ్వరి (కిర్లంపూడి), కుమారి చి. ఆది వెంకట లక్ష్మికి రన్నర్ అప్.

జూనియర్స్:

కుమారి వి. సరస్వతి (ఆత్రేయపురం), కుమారి బి. వి. ఎస్. ఎస్. నరసమ్మ (రామచంద్రపురం), కుమారి మేరీ ఫిలిప్ (కాకినాడ) కుమారి సి. హెచ్. చంద్రావతి (అమలాపురం), డి. టి. ఎస్. కుమారి (కాకినాడ) లకు జూనియర్స్ ప్రథమ స్థానమూ, కుమారి వి. శారదాదేవి (రామవరం) కి ద్వితీయ స్థానమూ లభించాయి.

చైర్మన్ మెచ్చుకున్న బహుమతి కాకినాడ మునిసిపల్ హైస్కూలుకు చెందిన కుమారి కొమ్మిరెడ్డి మహాలక్ష్మికి లభించింది.

సేవా కార్యక్రమాలకు కపిలేశ్వరపురం హైస్కూలుకు రజితపాత్ర బహూకరించబడింది. (మ. వి.)

ఇటీవల నెల్లూరులో నిర్వహింపబడిన దక్షిణ ఆంధ్ర మండలపు ఇన్‌కమ్‌టాక్సు శాఖ ఆటల పోటీలలో అత్యుత్తమమైన ఆఫీసుకు బహూకరింపబడిన శ్రీ గోపాలస్వామి రోలింగ్ ట్రోఫీను శ్రీమతి విజయలక్ష్మి గోపాలస్వామి, నెల్లూరు ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు శ్రీ బి. వి. సుబ్బారావుకు అందజేస్తున్న దృశ్యం

ఫుట్‌బాల్ పోటీలు

విజయవాడ, మార్చి 16: భగత్‌సింగ్ సేవాదళం వారు, భగత్‌సింగ్ మెమోరియల్ ద్వితీయ వార్షిక ఫుట్‌బాల్ టోర్నమెంట్సు మేనెల 2వ వారము నుండి నిర్వహించుటకు నిర్ణయించారు. దేశవ్యాప్తముగా అనేక పెద్ద టీములు పాల్గొంటాయి. ఎంట్రీలకు ఆఖరు తేది ఏప్రియల్ 20, 1969. వివరములకు సెక్రటరీ, భగత్‌సింగ్ సేవాదళం (స్పోర్ట్స్ విభాగము) రాజారంగయ్యప్పారావువీధి, విజయవాడ—1కు వ్రాయాలని అధ్యక్షులు నాకలరాజారావు వ్రాస్తున్నారు.

గులాం అలీ మెమోరియల్ క్రికెట్

హైదరాబాద్, మార్చి 16: గులాం అలి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనలు పోటీలు నిన్న ఇక్కడ ప్రారంభమయ్యాయి.

లాల్‌బహద్దూర్ స్టేడియంలో జరిగిన పోటీలో, డక్కన్ బ్లూస్, సికింద్రాబాద్ జింఖానా గ్రౌండు పోటీలో, ముర్తుజా అలి సెంచరీ చేయగా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లకు ఆట అనుకూలంగా వుంది.

స్కోరు:

(1) ఎస్. బి. ఐ. 328—8 (యం. ఎ. బేగ్ 109. హుస్సేన్ 44) నైజాం కాలేజి.

(2) ఎస్. బి. హెచ్. 115 (మహేంద్ర కుమార్ 50, నాగేష్ హమ్మద్ 42—6 వి) డెక్కన్ బ్లూస్: 130—9 వి. (దిలీపురెడ్డి 27, నాషర్ మెహతా 27, మహేంద్రకుమార్ 27—4 వి.).

ఫతేమైదాన్ టెన్నిస్
ఫైనల్‌కు మిశ్రా సోదరుల చేరిక

హైదరాబాద్, మార్చి 16: స్థానిక ఫతేమైదాన్ క్లబ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో శివశంకర్ మిశ్రా, శంభునాథ్ మిశ్రాను 6—1, 6—2 తో ఓడించి, ఫైనలులో తన అగ్రజాడు శివప్రకాష్ మిశ్రాతో ఆడే అవకాశం పొందారు.

ఇతర ఫలితాలు:

డబుల్సు — మిశ్రా సోదరులు — హబీబ్ అహమ్మద్, ఫెరోజ్‌ఖాన్ 6—4, 0—1 (అసంపూర్తి).

స్త్రీల సింగిల్స్: [illegible] కుమారి వీణ 6—1, 6—0,

వెటరన్స్: (సింగిల్స్): కొరియా — దలాల్ 8—6, 0—6, 6—4, బి. యస్. శాస్త్రి — జస్టిస్ మాధవరెడ్డి 6—2, 6—1, ఎర్నెస్ట్ — మల్లిఖార్జునరావు 2—1 (విరమణ) (డబుల్సు) ఎతిరాజులు, మిశ్రా — జస్టిస్ పర్వుద్దీన్, ఖాదర్ 6—0, 6—0, మల్లిఖార్జునరావు, కృష్ణమూర్తి యం. ఆర్. జాన్, కె. జాన్ 6—4 (వర్షంవల్ల నిలుపుదల)

లక్ష్మీస్ డేటోన్
కాటన్ షర్టింగ్
మెర్సరైజ్ చేసినది, బ్లీచ్ చేసినది, క్రెజిన్ ఫినిష్ కారణంగా గిన్ మరకలు కానిది రోజంతా ముడతలు పడకుండా ఉండేది. పాస్టెల్ రంగులు, అద్దకపు చెక్కులు, చారలు మీకు నచ్చినవి నేడే మీకు దగ్గరలో ఉన్న షాపులో ఎంచుకొండి

అమ్మకపు ఏజెంట్లు:
వెంకటేశ్ వస్త్రాలయ మద్రాసు
రామ్‌కో స్వదేశీస్ పో.బా. నెం. 113, కోయంబత్తూర్
రాబియల్ షో రూమ్, 37/93, ఒవనకర వీధి, కోయంబత్తూర్

లక్ష్మీ మిల్స్ కంపెనీ లిమిటెడ్ కోయంబత్తూరు
ప్రశస్త వస్త్రాలకు చిహ్నం
Criterion-LM2120 TE

లండన్‌కు వారములో 14 సర్వీసులు ఐరోపా ద్వారా మరియు సహజంగా రోజూ న్యూ యార్కునకు

ప్యారిస్‌కు వారములో 5 సర్వీసులు
ఫ్రాంక్‌ఫర్ట్‌కు వారములో 5 సర్వీసులు
జెనీవాకు వారములో 3 సర్వీసులు
జూరిక్‌కు వారములో 2 సర్వీసులు
ప్రేగ్‌నకు వారములో 2 సర్వీసులు
బ్రుస్సెల్స్‌కు వారములో [illegible]
మాస్కోకు వారములో 2
రోమ్‌కు వారములో 4 సర్వీసులు

ఎయిర్-ఇండియా
సహకారులు: బి. ఒ. ఎ. సి. మరియు క్వాంటాస్
HTA-AI. 7943

మీ ట్రావెల్ డాక్యుమెంట్ల సంబంధించి సమాచారమునకు ఏదైనా సహాయమునకు మీ ట్రావెల్ ఏజంటునుగాని ఇండియన్ ఎయిర్‌లైన్సును గాని సంప్రదించండి.



గ్రైండ్‌వెల్-నార్టన్‌ల కలయిక రెండు అగ్రగణ్యమైన కంపెనీల కలయిక.

గ్రైండ్‌వెల్—భారతదేశములో అబ్రేసివ్స్ పరిశ్రమలో అగ్రగణ్యమైన, మార్గదర్శకమైన సంస్థ. నార్టన్—ప్రపంచములో అబ్రేసివ్స్‌ను తయారుచేయు చాల పెద్ద కంపెనీ.

రెండు ఘనమైన కంపెనీల కలయికతో ఏ ఫలితములు కలుగుతాయి? ఇవిగో ఆఫలితములు:

అంతర్జాతీయ పారిభాషిక నిపుణతల కలయికతో హెచ్చు నాణ్యమైన అబ్రేసివ్స్ తయారుచేయబడతాయి.

అంతర్జాతీయ పరిశోధనా సౌకర్యములతో జాతీయాభివృద్ధి కలుగుతుంది.

అంతర్జాతీయ మార్కెట్లను గురించిన సమాచారములతో దేశమునకు విదేశీ మారక ద్రవ్యము లభిస్తుంది.

ఈ అన్ని సౌకర్యములతో మీ ఉపయోగమునకు హెచ్చు నాణ్యమైన, చాల కాలము మన్నే, సురక్షితమైన తయారులు లభిస్తున్నాయి.

విదేశీ మారక ద్రవ్య సంపాదనకు అంతర్జాతీయ వ్యాపార పరిజ్ఞానము

గ్రైండ్‌వెల్ అబ్రేసివ్స్ లిమిటెడ్
అర్మీ అండ్ నేవీ బిల్డింగ్, మహాత్మా గాంధి రోడ్, బొంబాయి-1.
mcm/ga/147 tel

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-2. Acting editor; P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

ఇం 1931

సంపుటి : 34 సంచిక : 75 విజయవాడ 18-3-1969 మంగళవారం 6 పేజీలు: 12 పైసలు

గౌతమి పంపులు
వాడి మీ నీటి సమస్యలను తీర్చుకొనండి
తయారుచేయువారు: స్టాండర్డు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ, ఫోన్లు: 4839 4840
మధుగార్డెన్సు, మొగల్రాజపురం, విజయవాడ-2.

తాళము బ్యాటరీ మార్కు
మెలురకపు చేనేత లుంగీలు & జేబురుమాళ్ళు
MANUFACTURERS: K.A.S. ZAINULABDIN & CO.

మరొక ఐదేళ్లు ముల్కీ నిబంధనల అమలుకు లోక్‌సభ ఆమోదం

మెలకువతో వ్యవహరించడం అవసరమని శ్రీ శుక్లా హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 17: ప్రభుత్వోద్యోగాల విషయంలో నివాసార్హతలకు సంబంధించిన ముల్కీ నిబంధనలను మరొక అయిదేళ్ళు పొడిగించడానికి ఉద్దేశించిన సవరణబిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది. బిల్లుపై చర్చ సందర్భంలో తెలంగాణా రక్షణల అమలుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల చెలరేగిన అశాంతి, వాదోపవాదాలు ప్రముఖస్థానం వహించాయి.

రాజ్యసభ ఈ బిల్లును ఇంతకు ముందే ఆమోదించింది. హోం శాఖ సహాయ మంత్రి శ్రీ వి.సి. శుక్లా ప్రసంగిస్తూ, తగు ముందు జాగ్రత్తలు తీసుకొని మెలకువతో వ్యవహరించక పోయినట్లయితే, ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ ప్రాంతాలలో తిరిగి అశాంతి చెలరేగే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు కేంద్రం దీక్ష వహించిందని, సభవారికి ఆయన ఈ సందర్భంలో హామీ ఇచ్చారు.

కేవలం ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే గాక, కేంద్రపాలిత ప్రాంతాలైన మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్‌లలో —ఆర్థికంగా వెనుకబడిన ఈ ప్రాంతాలలోని ప్రజలకు రక్షణ కల్పించడానికిగాను— సబార్డినేట్ పోస్టులు, అదితర ప్రభుత్వ ఉద్యోగాలలో అభ్యర్థుల నియామకానికి నివాసార్హతలను ఒక హక్కుగా పరిగణించాలని ఈ బిల్లులోని నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. 1966 తర్వాత పంజాబ్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో చేర్చబడిన ప్రాంతాలకు కూడా ఈ నిబంధనలు వర్తింపజేయడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

చర్చ ప్రారంభంలో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు సభ్యులు శ్రీ ఎన్.జి. రంగా (స్వతంత్ర), శ్రీ పి. వెంకట సుబ్బయ్య (కాంగ్రెస్), శ్రీ ఎం. సుదర్శనం (కాంగ్రెస్) ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వులపై, సుప్రీమ్ కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించే వరకు సభవారు దీన్ని పరిశీలించరాదని కోరుతూ, బిల్లుపై చర్చను నిలిపివేయించడానికి ప్రయత్నించారు.

అయితే, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బకర్ అలీ మీర్జా, ఎస్ ఎస్ పి సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషీ దీన్ని వ్యతిరేకిస్తూ, బిల్లును ఆమోదించడంలో ఎటువంటి ఆలస్యం జరిగినా, తెలంగాణాలో తిరిగి అశాంతిని రెచ్చగొట్టడానికి అది దారితీయగలదని వాదించారు.

హోంశాఖ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా ప్రసంగిస్తూ సుప్రీమ్‌కోర్టు పరిశీలనలో ఉన్న సమస్యకు, ఈ బిల్లుకు ప్రత్యక్ష సంబంధంలేదని స్పష్టం చేశారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్.కె. ఖాదిల్కర్ మంత్రి అభిప్రాయంతో ఏకీభవిస్తూ, సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలను త్రోసిపుచ్చారు.

శ్రీ రంగా విమర్శ

శ్రీ రంగా అంతట బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ, తెలంగాణా ప్రాంతంలో ఇటీవల చెలరేగిన అశాంతి, ఆందోళనలకు ప్రభుత్వం తమను అలక్ష్యం చేసిందనే భావం అక్కడి ప్రజలలో పేరుకుపోవడానికి ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా గద్దెనెక్కిన కాంగ్రెసు ముఖ్యమంత్రులే కారకులని ఆరోపించారు. తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలలు, ఆసుపత్రులలో ఖాళీలు భర్తీచేయడానికి, నాన్—ముల్కీ ఉద్యోగులను నియమించిన జిల్లాపరిషత్తుల 'కాంగ్రెస్' అధ్యక్షులు కూడా దీనికి బాధ్యులని శ్రీ రంగా ఆరోపించారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రులు జిల్లా పరిషత్తులకు ఆధ్వర్యం వహిస్తున్న 'కాంగ్రెస్' అధ్యక్షులు చేసిన ఈ తప్పిదానికి, నాన్‌ముల్కీ ఉద్యోగులను శిక్షించడంగాని, వారిపై నిందమోపడంగాని అన్యాయం. ఉద్యోగాల కోసం వెతుక్కుంటూ ఆంధ్రప్రాంతం నుంచి వచ్చిన యువకులు తెలంగాణా ప్రాంతంలో చోటు సంపాదించుకొన్నారంటే ఆ నేరం వారిని నియమించిన వారిదేగాని, ఉద్యోగులది మాత్రం కాదు. ఇటీవలి అల్లరుల సందర్భంలో ప్రభుత్వం వారికి తగు రక్షణ కల్పించలేకపోయినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని శ్రీ రంగా తీవ్రంగా విమర్శించారు.

నాగసేనానిపై ప్రశ్నలపరీక్ష ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 17: అజ్ఞాత నాగా సర్వసేనాని, 'జనరల్' ఎంగామీని కేంద్ర గూఢచారిశాఖ అధికారులు నేడు ప్రశ్నించడం ప్రారంభించారు.

రెండవ 'సేనాని' అయిన లోపిసె, అంగామీతోసహా, 'సర్వసేనాని' అంగామీని, ప్రశ్నలువేసే వాస్తవాన్ని రాబట్టేనిమిత్తం ఢిల్లీకి తీసుకుని వచ్చారు. అయితే, ఈ ఇద్దరితోపాటు 170 లేక 200 మంది చైనా శిక్షిత నాగా విద్రోహులను అరెస్టు చేసారనే వార్తను రక్షణశాఖ ప్రతినిధి ఒకరు ఖండించారు. మార్చి 15వ తేదీ రాత్రి మైనూపూ అంగామీని, ఉపసేనాని లోపిసెను అరెస్టు చేసేటప్పుడు ఈ ఆకస్మిక దాడిలో కొన్ని చైనా ఆయుధాలను పట్టుకొన్నట్లు రక్షణశాఖ ప్రతినిధి తెలియచేసారు.

"నాగాభూమి సరిహద్దు ప్రాంతంలో నాగా విద్రోహుల సంచలనాన్ని ప్రభుత్వం

ప్రత్యేక తెలంగాణాపై పికెటింగ్ కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 17: తెలంగాణా ప్రజా ప్రతినిధుల సదస్సు (పీపుల్స్ కన్వెన్షన్) వారు తలపెట్టిన ప్రభుత్వ కార్యాలయాలపికెటింగ్ కార్యక్రమం అతి ప్రశాంతంగాసాగిపోయింది. ఈ రోజే తెలంగాణా ఉద్యోగులు కూడా తమ కోర్కెల సాధనకై 'పోరాట దినోత్సవం' జరిపారు.

హైదరాబాద్ నగరంలో ఎక్కడా సంఘటన జరగ లేదు. జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద మాత్రం విద్యార్థుల నినాదాలు విని లోన ఉన్న ఎన్.జి.ఒ.లు బయటికివచ్చి ప్రత్యేక తెలంగాణా నినాదాలు ఇచ్చారు. విద్యార్థులు ఇక్కడ పికెటింగ్ జరిపారు. బయటికివచ్చిన ఉద్యోగులను పోలీసులు తరిమి వేశారు.

తెలంగాణా ఉద్యోగులు నిరసన బాడ్జీలు ధరించారు. ఈ రోజువారు నిరసన దినోత్సవం మరొకవైపు విద్యార్థుల పికెటింగ్ కార్యక్రమాల జరిపారు.

ప్రత్యేక తెలంగాణా కన్వెన్షన్ పట్ల సానుభూతి చూపించే విద్యార్థులు చిన్న చిన్న జట్టులుజట్టులుగా చీలిపోయి ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరపడానికి నిర్ణయించారు.

సెక్రటేరియట్‌వద్ద 13 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. రెవిన్యూబోర్డు కార్యాలయం వద్ద తొమ్మిది మంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నారు.

తెలంగాణా ఉద్యోగులు బాడ్జీలు ధరించి ఆఫీసులకు వెళ్లారు. ఆఫీసులనుంచి బయటికి రావలసిందని విద్యార్థులు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. కాని ఉద్యోగులు మాత్రం ఆఫీసులలోనే ఉండి పోయారు.

లడికా పూల్‌వద్ద పశు గణాభివృద్ధి శాఖకు చెందిన కొందరు తెలంగాణా ఉద్యోగులు విద్యార్థుల నినాదాలు విని బయటికి వచ్చారు. ప్రదర్శన అనంతరం ఉద్యోగులు లోనికి వెళ్లారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలోని కళాశాల ఆఫీసుల ముందు విద్యార్థులు పికెటింగ్ చేశారు. కొంతసేపయిన తరువాత కార్యాలయాలను మూసివేశారు. రిజిస్ట్రార్ ఆఫీసును కూడా పికెటింగ్ చేయగా మూసివేయడం జరిగింది.

ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు అయిదవ రోజున నేడు కూడా రిలే నిరాహార దీక్ష సాగించారు.

అసెంబ్లీ భవనం ముందు 12 మంది వలంటీర్లు నేడు నిరాహార దీక్ష ప్రారంభించారు. శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య డిటెన్షన్‌లో ఉంచినంతకాలం, ఇతర ప్రాంతాలలో రిలే నిరాహారదీక్షలు కొనసాగగలవని పీపుల్స్ కన్వెన్షన్ కన్వీనర్లలో ఒకరయిన కెప్టెన్ అన్వారీ తెలియ జేశారు.

హైదరాబాద్‌లోని భూమి తనఖా బ్యాంకు వద్ద, సికింద్రాబాద్‌లో రెజిమెంటల్ బజార్ వద్ద 18 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. దీనితో అరెస్టయిన విద్యార్థుల సంఖ్య 45కు పెరిగింది.

కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో నేడు ఉద్యోగులను పనిలోకి వెళ్ళనీయకుండా చేసినందుకుగాను పోలీసులు 48 మంది విద్యార్థులను కస్టడీలోకి తీసుకున్నట్లు.

సుందర్‌బన్సు అడవులలోని బెంగాల్ పులులను నిర్మూలించాలన్న సూచనను రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ తిరస్కరించారు—వార్త.

మంచినీటి బావుల త్రవ్వకానికి మరి రు 9 కోట్లు అవసరం

రెవిన్యూమంత్రి వి. బి. రాజు ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 17— రాష్ట్రంలో మంచినీటి బావుల త్రవ్వకానికి మరి రు. 9 కోట్లు అదనంగా వెచ్చించవలసి వుంటుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసినట్లు రెవిన్యూ శాఖ మాత్యులు శ్రీ వి.బి. రాజు నేడు శాసనసభలో చెప్పారు.

రాష్ట్రంలో మంచినీటి కొరత తీవ్రతపై రెండు గంటలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ, శ్రీ వి. బి. రాజు పై విధంగా చెప్పారు.

మంచినీటి కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో మంచినీటి బావుల త్రవ్వకానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించినట్లుకూడా శ్రీ వి. బి. రాజు తెలియ చేశారు.

ఇందుకు కేటాయించిన 17 లక్షలలోను 14 లక్షలు ఖర్చుచేసినట్లు మరి 9 కోట్ల రూపాయలు అవసరమైనట్లు ఆయన తెలిపారు.

వివిధ జిల్లాలలో మంచినీటి కొరతతాలూకు వివరాన్ని తెలపవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్టుకూడా రెవిన్యూమంత్రి తెలిపారు. ముఖ్యంగా వర్షాభావంవల్ల మంచినీటి కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.

ఈఏడాదిలో అనావృష్టి నివారణ కార్యక్రమాల క్రింద తలపెట్టిన 6000 బావుల త్రవ్వకం కార్యక్రమంలో 2325 బావుల త్రవ్వకం రెవిన్యూశాఖ ఆధ్వర్యంలోను, 2125 బావుల త్రవ్వకం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోను ఇంతవరకు పూర్తి అయిందని ఆయన అన్నారు. అంతకుముందు శ్రీ జి. శివయ్య (సి. పి. ఐ.) చర్చను ప్రారంభిస్తూ రాయలసీమ జిల్లాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంజరిగిందని అన్నారు. మంచినీటి బావుల త్రవ్వకాన్ని తక్షణం ఆవశ్యకమైన కార్యక్రమంగా సాగించాలని ఆయన అన్నారు.

వేసవి కాలంలో మంచినీటి కొరత తీవ్రతరం కాకుండా నీటి వనరులన్నీ ఉపయోగించుకోడానికి ప్రభుత్వం తక్షణంపూనుకోవాలని శ్రీ పిల్లవల్లి (డి ఎఫ్) సూచించారు.

కృష్ణా, గోదావరి జిల్లాలలో, కొన్ని మెట్ట ప్రాంతాలలో, తాడేపల్లిగూడెం వంటి ప్రదేశాలలో కూడా మంచినీటి కొరత ఏర్పడిందని శ్రీ మాజేటి వెంకటనారాయణ (కాం) అన్నారు. శ్రీ సుబ్బారావు (కాం) మంచినీటి సరఫరా పథకాలను వెంటనే చేపట్టవలసిన అగత్యం ఎంతైనా ఉన్నదని చాగలనాడు రక్షిత నీటి సరఫరా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు.

వరంగల్ జిల్లా గ్రామాలలో మంచినీటి కొరత చాలా తీవ్రంగా ఉన్నదని, శ్రీమతి విమలాదేవి (కాం.) అన్నారు. వరంగల్ జిల్లా గ్రామాలలో 90 శాతం గ్రామాలు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నవని ఆమె అన్నారు.

తన నియోజకవర్గానికి చెందిన మలక్‌పేటలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు ఇతోధిక కృషిచేయాలని శ్రీమతి సరోజినీ దేవి పుల్లారెడ్డి (కాం.) కోరారు. కొన్ని హరిజనవాడలలో మంచినీటికొరత తీవ్రంగా ఉన్నదని ఆమె అన్నారు. మంచినీటి కొరత ఒక కరవుగా పరిణమించకుండా వెంటనే నీటి సరఫరా పథకాలను అమలుచేయడానికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని శ్రీమతి జయప్రదాదేవి (కాం.) కోరారు.

శ్రీయుతులు ఇ. వాడపల్లి (కాం.) జంగారెడ్డి (జనసంఘ్), సన్యాసిరాజు (ఇండిపెండెంట్), ఆర్. నరసింహరాజు (కాం.), పి. గున్నయ్య (కాం.) చిన్న మల్లారెడ్డి (డి. ఎఫ్.) గోవర్ధనరెడ్డి, సి. వి. కె. రావు, జి. వి. చంద్రశేఖరరెడ్డి, ఎస్. జగన్నాథం, అదితర సభ్యులు మంచినీటి బావుల త్రవ్వకం పథకాలను అమలుచేయవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ ప్రసంగించారు.

రిట్‌పై సుప్రీం కోర్టులో వాదన ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి17: జనవరి 21వతేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ముల్కీ ఆర్డరు ఉత్తర్వును సవాలుచేస్తూ, శ్రీ ఎ.వి.ఎస్ నరసింహారావు, మరికొందరు ఉద్యోగులు దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు వాద ప్రతివాదాలు ప్రారంభమైనాయి.

1957లో పార్లమెంటు చేసిన ప్రభుత్వోద్యోగుల నివాసార్హతల చట్టం రాజ్యాంగరీత్యా చెల్లదని కూడా ఈ రిట్ పిటిషన్‌లో దరఖాస్తుదారులు సవాలు చేసారు.

గుంటూరుపట్టణంలో తీవ్రమైన నీటికొరత

కొన్ని ప్రాంతాలలో పక్షంరోజులుగా ప్రజల దుర్భర పరిస్థితి

గుంటూరు, మార్చి 17 : ఇంకా వేసవి ప్రారంభం కాకుండానే, గుంటూరులో మంచి నీటికొరత తీవ్ర సమస్య అయింది.

నీటికి మొఖంవాచిన స్థితి

కొన్ని ప్రాంతాలలో గత 15 రోజులనుంచి అసలు నీటికే మొఖం వాచిన పరిస్థితి కలుగగా ఇతర ప్రాంతాలలో తగినంత నీటిసరఫరా జరగడంలేదు.

ప్రతి వీధి పంపువద్ద, ముఖ్యంగా కార్మిక ప్రాంతాలలో గంటల తరబడి కుండలతోను, బిందెలతోను స్త్రీ జనం బారులు తీర్చినిలిచి చివరకు కడివెడు నీరైనా లభించక నిరాశతో తిరిగి వెళ్ళిపోవలసిన అవస్థకూడా కలుగుతున్నది. ప్రతిదినము స్త్రీ జనానికి ఇదే పెద్ద సమస్య కాగా వంతులవారిగా ఒకటి రెండు బిందెలు నీరు లభించినా చాలునని తృప్తిచెందుతున్నారు.

జనాభా పెరుగుదల

గుంటూరు జనాభా 1.5 లక్షలు వున్నప్పుడు 12 సంవత్సరాలక్రితం రోజుకు 40 లక్షలు గాలన్ల నీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశింపబడిందనీ, కాగా ఇప్పుడు జనాభా 2.5 లక్షలకు పెరిగిందనీ, అంతేగాక పట్టణానికి ప్రధాన నీటివనరు అయిన సంగం జాగర్లమూడి చెరువులో ఏర్పాటు చేయబడిన ఫంపింగ్ ఇంజన్లు, మోటార్ల సామర్థ్యం తగ్గిపోయినందున సంగంజాగర్లమూడి, వెంకటాయపాలెం నీటివనరుల నుంచి రోజుకు 37 లక్షల గాలన్ల నీరు మాత్రమే సరఫరా అవుతున్నదని మునిసిపల్ ఇంజనీరు "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు.

మునిసిపాలిటీ 75 అశ్వశక్తిగల మోటారును పంపుసెట్లను కొనుగోలు చేసేందుకు ఉత్తర్వులు జారీచేయబడినవనీ, అవి లభించిన అనంతరం ఈ మాసాంతానికి రోజుకు మరో 7 లక్షల గాలన్లు నీటిసరఫరా జరుగవచ్చునని ఆశింపబడుతున్నదనీ ఆయన అన్నారు.

గుంటూరు నీటిసరఫరా పథకం ద్వారా మరో ఐదు పొరుగు గ్రామాలకు కూడా నీటి సరఫరా జరుగుతున్నదన్నారు.

ప్రస్తుతం ఇన్‌చార్జి చైర్మన్‌గా వున్న వైస్‌చైర్మన్ శ్రీ బండా కోటేశ్వరరావు, తగినంత అవసర సొమ్మును వినియోగించి నూతన పథకం అమలు జరిపితేగాని నీటి సమస్య పరిష్కారం కాదని అన్నారు.

ప్రస్తుత నీటి కొరతకు కారణాలను వివరిస్తూ వైస్ చైర్మన్ శ్రీ కోటేశ్వరరావు, ప్రారంభంలో ఈ పథకం ద్వారా 500 వీధి కుళాయిలు, 1000 ఇంటి కుళాయిలు ఏర్పాటు చేయడానికి ఉద్దేశింప బడగా ఇప్పుడు 1500 వీధి కుళాయిలు, 8000 ఇంటి కుళాయిలు ఏర్పాటు చేయబడిన వన్నారు. ఇవిగాక అక్రమంగా ఏర్పాటు చేసుకోబడిన నీటి కుళాయిలు కూడ కలవని, మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఒకే ఇంటిలో ఒకటి కంటె ఎక్కువ కుళాయిలు ఏర్పాటు చేసుకున్న విషయాలుకూడా వున్నాయని ఆయన అన్నారు. గ 12 సంవత్సరాలలోను జనాభా ద్విగుణీకృతం కాగా నీటి వాడకం కూడా పెరిగిపోయింది.

రు. 4 కోట్ల కొత్త పథకం

నాగార్జునసాగర్ కాలువ నుంచి రోజుకు 50 లక్షల గాలన్ల నీటిని సరఫరా చేయగల ఒకనూతన పథకం రు. 4 లేక 5 కోట్ల వ్యయంతో అమలు జరపాలనే ఒక ప్రతిపాదన కలదనీ, ఈపథకం సాధ్యాసాధ్యాలు ప్రస్తుతం పరిశీలనలో వున్నవనీ శ్రీ కోటేశ్వరరావు అన్నారు.

పట్టణంలో నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదనీ, వీధి కుళాయిలు, ఇంటి కుళాయిలు ఇవ్వడంలో పార్టీ పలుకుబడిని వినియోగిస్తున్నారనీ ప్రతిపక్ష కౌన్సిలరు, పట్టణ మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. నాగయ్య ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్ల వార్డులలో సాంకేతికంగా మంజూరు చేయబడని అనేక అక్రమ కుళాయిలు కలవని అన్నారు. కొన్ని గ్రామాలకు, పొగాకు కంపెనీలకు, నెహ్రూనగర్‌కు నీటి మెయిన్‌ల నుంచి నేరుగా సరఫరా ఏర్పాటు చేయడం వలన పట్టణానికి తక్కువ నీరు సరఫరా అవుతున్నదని ఆయన అన్నారు. మెయిన్ పైపులైన్‌ల నుంచి నేరుగా సరఫరా ఏర్పాటు చేయబడిన చోట్ల రోజల్లా నీటి సరఫరా జరుగుతూ వుండగా పట్టణంలోని మిగతా ప్రాంతాలలో రోజుకు ఒకటి రెండు గంటలు మాత్రమే నీటి సరఫరా జరుగుతున్నది.

ఉన్నతాధికార సంఘ స్థాపనకు ముఖ్యమంత్రి తిరస్కృతి

హైదరాబాద్, మార్చి 17: రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలపై విచారణ జరపడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించవలసిన అవసరంలేదని, ప్రభుత్వమే తగినదర్యాప్తు జరిపి సముచిత చర్యలు తీసుకుంటున్నదని నేడు శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కొరవడిన భావసమైక్యతకు దోహదం చేసే కృషి అవసరమని ఆయన అన్నారు. రెండు రోజులుగా రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై శాసన మండలిలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రకటించారు.

దేశ పరిస్థితులకు అనుగుణమైన ఆర్థిక విధానాలను రూపొందించవలసిన ఆవశ్యకత కలదని అయన అన్నారు. బ్యాంకులవంటి ఆర్థిక సంస్థలు చేసే సహాయం ప్రైవేటు రంగానికి కాక, పబ్లిక్‌రంగానికి లభించాలని దేశంలో 80 శాతానికి పైగా కల చిన్నకారు రైతులకు సహకార సంస్థలనుండి ఎక్కువ పరపతి లభింపచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి సమాధానానంతరం ప్రతిపక్షాల తీర్మానం, ఓటుకు పెట్టగా వీగిపోయింది.

విద్యుత్ సిబ్బంది కోర్కెలు

నేడే ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 17: విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల కోర్కెల విషయంలో ప్రభుత్వం సానుభూతితో ఉన్నదని, కార్మిక శాఖ మంత్రి శ్రీ కె.వి. నారాయణరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల కోర్కెల పరిష్కారానికై విద్యుత్ ఉద్యోగసంఘం కార్యదర్శి శ్రీ కామేశ్వరరావు విజయవాడలో మార్చి 5న నిరాహారవ్రతం ప్రారంభించారు. ఉద్యోగుల కోర్కెలలో ఇదివరకే ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తూ ఉన్నదని మంత్రి శ్రీ నారాయణరెడ్డి అన్నారు. బోనస్ వీరికి వర్తించదని ఆయన అన్నారు. యూనియన్‌తో సంప్రతింపులు జరపగలమని కూడా మంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని రేపు శాసనసభలో ఒక ప్రకటన చేయగలనని అన్నారు.

అంతకుముందు శ్రీ ఎ. మాధవరావు ఈ ప్రస్తావన తీసుకుని వచ్చారు. యూనియన్ వారు కోరుతున్న కోర్కెలు న్యాయమైనవే అని, వాటిని పరిష్కరించాలని శ్రీ మాధవరావు విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ, మార్చి 17: జమ్మూ—కాశ్మీర్ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం గడువును ఐదేళ్ళపాటు కేంద్రం పొడిగించినట్టు కేంద్ర హోంమంత్రి శ్రీ చవన్ నేడు లోక్‌సభలో తెలియచేసారు.

వెనిజులా విమాన ప్రమాదం

152 మంది మృతి

మారకాయిబో (వెనిజులా) మార్చి 17: వెనిజులా విమానం ఒకటి మారకాయిబో విమానాశ్రయం నుండి బయలుదేరిన కొద్ది సెకన్లలోనే కూలిపోయింది. దీనివల విమానంలోని 85 మంది ప్రయాణీకులతోపాటు విమానం ఢీకొని క్రిందనున్న వారిలో 67 మంది మరణించారని తెలుస్తున్నది.

విమానం కూలిపోయిన పశ్చిమ వెనిజులా రాజధానిలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించారు.

విమానాశ్రయం నుంచి బయలుదేరగానే విమానం ప్రక్కనేఉన్న లామారూ గ్రామంపై పడిపోయింది దీనివల గ్రామంతటా అగ్నిజ్వాలల వ్యాపించాయి. చాల మంది గ్రామములోని వారు మరణించారు. మృతుల సంఖ్య బాగా పెరగవచ్చునని అధికారులు భయపడుతున్నారు.

'ముష్టికాదు, ఇది హక్కు'

జంటనగరాల అభివృద్ధి నిధిపై కార్పొరేషన్‌లో గందరగోళం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 17: జంటనగరాల అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రు. 40 లక్షలు కేటాయించడాన్ని "ముష్టి" యిచ్చినట్లుగా కాక ఈ చెల్లింపుకు ఒక "హక్కు"గా భావించాలని నేడు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు అలజడి లేవదీయడంతో సభలో గందరగోళంజరిగింది.

మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం హైదరాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ సభ్యులు 94 మంది, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు 38 మంది ఉన్నారు.

నేటి సమావేశానికి హాజరైన 24 మందిలోను 14 మంది ప్రతిపక్షానికి చెందినవారే.

జంటనగరాల అభివృద్ధికి రు. 40లక్షలు కేటాయించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థాయీ సంఘం అధ్యక్షుడు మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ ఏ పేర్పాటులో కృతజ్ఞత తెలియజేశారో సముజాయిషీ చెప్పుకోవాలని ప్రతిపక్ష సభ్యులు శ్రీ దేవేంద్రపురి గోస్వామి (ఎస్. ఎస్. పి.), శ్రీ ఇ. వి. పద్మనాభన్ (ఇండి) శ్రీ అబ్దుల్ ఆల్హాద్ (మజ్లిస్) ఆందోళన చేశారు.

సుమారు 100నిమిషాలపాటు చర్చజరిగిన అనంతరం శ్రీ లక్ష్మీనారాయణమాట్లాడుతూ, "స్థాయీసంఘం అధ్యక్షుడుగాను, మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగాను నేను ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశాను" అని అన్నారు.

అయితే శ్రీ లక్ష్మీనారాయణ ప్రసంగం పూర్తి అయ్యే సమయానికి సభలో తగినంత మంది సభ్యులు లేకపోవడంవల్ల మేయర్ సమావేశాన్ని వాయిదా వేశారు.

ఆంధ్రప్రభ
సౌమ్య ఉగాది ప్రత్యేక సంచిక
సౌమ్య ఉగాది సందర్భంగా 'ఆంధ్ర ప్రభ' ప్రత్యేక అనుబంధంతోసహా మార్చి 19 వ తేదీ బుధవారం పత్రిక 20 పేజీలకు తక్కువ లేకుండా వెలువడుతుంది
ప్రసిద్ధకవుల గేయాలు, మధురాంతకం, కొమ్మూరి కథలు, యుగాదిపండుగ విశేషం, ప్రముఖ రచయితల వ్యాసాలు, సంవత్సర ఫలితాలు ఇంకా ఎన్నో ఆకర్షణలు
విడి సంచిక ధర 25 పైసలు
మేనేజరు
ఆంధ్రప్రభ

ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి
మరియు
విక్రయసంఘము లిమిటెడ్ నం. వై 298
ఎమ్మిగనూరు, కర్నూలుజిల్లా (ఆంధ్రప్రదేశ్)
మా అన్ని విక్రయశాలలందు
ఉగాది పండుగ సందర్భమున
తేది 15-3-69 నుండి 22-3-69 వరకు
రూపాయకు (పది) 10 పైసాలు
ప్రత్యేక రిబేటు ఇవ్వబడును.
మా బెడ్‌షీట్లు, లుంగీలు, పంచలు, దోమతెరలు, చీరలు పక్కారంగులకు, నిఖరమైన కొలతలకు, నాణ్యమైన నేతలకు, సరసమైన ధరలకు ప్రఖ్యాతిగాంచినవి.
ఈ క్రింద కనబరచిన మా విక్రయశాలలు సందర్శించండి.
ఆంధ్రప్రదేశ్ నందు ఆదివాని, కర్నూలు 1 అండ్ 2, అనంతపురం, నంద్యాల, గుంటూరు 1 అండ్ 2 హిందూపురం, కడప, గుంతకల్, తెనాలి, విజయవాడ, మచిలీపట్నం, రాజమండ్రి, కాకినాడ, ప్రొద్దుటూరు, నెల్లూరు, తిరుపతి, గుడివాడ, విశాఖపట్నం, ఏలూరు భీమవరం మరియు విజయనగరం.
మైసూర్ స్టేట్‌నందు రాయచూరు, బళ్ళారి, హోసపేట, హుబ్లీ.
తమకు కావలసిన వస్త్రములను విరివిగా కొని చేనేత పరిశ్రమను ప్రోత్సహించవలెనని ప్రార్థన.
ఇట్లు,
కార్యదర్శి.

రు 500/- నుండి రు 12000/- అప్పు దొరకును

వివాహము వ్యాపారము ఇల్లు కారు స్కూటర్ వగైరాలకు స్వంత హామీ మీద అప్పు దొరకును. సులభమైన 60 వాయిదాలలో తీర్చవచ్చును. (శ్రీ ఫారాలకు నేడే వ్రాయండి.

KUBER FINANCE PVT. LTD. SEETLA (K-31), AMRITSAR.

నొప్పులు, తీపుల నుంచి ఇక బాధపడవద్దు

సిండాల్

పొడరు, బిళ్ళలు, బాం.

SINDOL POWDERS TABLETS BALM

తల నొప్పులు, పంటి నొప్పులు, చెవి పోటు, వెన్ను నొప్పి, జలుబులు, ఫ్లూ, వగైరాల నుంచి శీఘ్రంగా బాధను పోగొట్టును.

ASEPTICUS CO. G.P.O. BOX 560 BOMBAY 1

సౌత్ సెంట్రల్ రైల్వే

అన్‌లోడ్ రోడ్ సర్వీసు పని చేయుటకు టెండర్లు

విజయవాడ రిపాకింగు షెడ్డునుంచి విజయవాడ తారాపేట గుడ్సుషెడ్డు ... గుడ్సుషెడ్డు బిటాజేపల్లి ట్రాన్షిప్ షెడ్డుకు తిరిగి అటునుంచి యిటు "స్మాల్సు" గుడ్సు రవాణా చేసేసందర్భమున అన్‌లోడ్ రోడ్ సర్వీసు పనిచేయుటకు సీల్డు టెండర్లు దిగువసంతకందారు 28—3—69 మ. 3 గం. వరకు పుచ్చుకొనబడును.

వివరములతో నిర్ణీత టెండరు ఫారములు ... టెండరుదారు వ్రాసి ఇచ్చిన అగ్రిమెంటు నమూనాప్రకారం, ఉత్తర సెలవులు సెట్టు 1 కి రు 2 — చెల్లించి (వాపసురాదు) 22—3—69 మ. 3 గం వరకు దిగువసంతకందారు ఆఫీసునుంచి పొంద వచ్చును.

3. ఇంకనువివరములు కావలసినచో దిగువ సంతకందారునుంచి తెలుసుకోవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంటు.

కాఫీ బోర్డు
బెంగుళూరు

1969 ఏప్రిల్‌లో బహిరంగ వేలము ద్వారా పూల్ కాఫీ అమ్మకము ప్రోగ్రాము

బహిరంగ వేలము ద్వారాపూల్‌కాఫీ అమ్మకములు బెంగుళూరు,కాఫీబోర్డు బిల్డింగులవద్ద 1969 ఏప్రిల్‌లో దిగువ తెలిపిన తేదీలలో జరుగును.

1. 10—4—69 మ. 2 గం. నుంచి
2. 24—4—69 ఉ. 11 గం. నుంచి

1969 ఏప్రిల్‌లో కేరళ రాష్ట్రంలో పూల్ ఏజంట్లు — డిపోలవద్ద స్టాకులు నుంచి విడుదల చేయదలచిన మొత్తము 10—4—69 తేదీన విజయవాడ పూల్ సేల్సు డిపోవద్ద స్టాకుల నుండి విడుదల చేయదలచిన మొత్తము 24—4—69, తేదీన బహిరంగ పరచబడును.

1969 ఫిబ్రవరి సగటు ధరలు

1969 ఫిబ్రవరిలో బహిరంగవేలము ద్వారా పూల్ సేల్సులో సేకరించిన సగటు ధరలు (ఎక్సైజు డ్యూటీ, స్పెషల్ ఎక్సైజు డ్యూటీ కలుపుకుని సేల్సుటాక్సు మినహా) దిగువ తెలుపబడ్డ మైనది.

	50 కె. జీ. లకు
1. ప్లాంటేషన్ ఏ. బి.	రూ. 376—00
2. ప్లాంటేషన్ ఏ	రూ. 317—75
3. ప్లాంటేషన్ బి.	రూ. 305—25
4. ప్లాంటేషన్ సిటి	రూ. 300—25
5. ప్లాంటేషన్ ఇసిబల్కు	రూ. 318—00
6. అరబికాచెర్రి పిబి	రూ. 292—00
7. అరబికాచెర్రి ఏబి	రూ. 282—50
8. అరబికాచెర్రి సిటి	రూ. 264—75
9. అరబికాచెర్రిఇసిబల్కు	రు. 275—50
10. రోబస్టాచెర్రి పిబి	రూ. 285—00
11. రోబస్టాచెర్రి ఏబి	రూ. 272—00
12. రోబస్టాచెర్రి సిటి	రూ. 265—75
13. రోబస్టాచెర్రిఇసిబల్కు	రు. 261—75

బి. కృష్ణమూర్తి,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.

మాస్కో - వాషింగ్టన్‌ల మధ్య మరి రెండు టెలిఫోన్ సంబంధాలు

వాషింగ్టన్, మార్చి 17 : మాస్కో, వాషింగ్టన్‌ల మధ్య ఇప్పుడున్న సరాసరి టెలిఫోను లైనుకాక, మరి రెండు టెలిఫోను సంబంధాలు నెలకొల్పారు. మాస్కోలోని అమెరికా రాయబారి కార్యాలయంలోను సోవియట్ విదేశాంగ శాఖతోను ఈ టెలిఫోను సంబంధాలను ఏర్పాటు చేయడం జరిగింది

ఇంతవరకు రెండు రాజధానుల మధ్య అత్యవసరమైన సందేశాలు సామాన్యమైన టెలిఫోను లైను ద్వారా అందచేశారు.

1963లో రష్యా, అమెరికాల ఒప్పందం అనుసరించి మాస్కో, వాషింగ్టన్‌ల మధ్య సరాసరి టెలిఫోను సంబంధం ఏర్పాటు చేయబడింది. అయినప్పటికీ ... ప్రమాద నివారణకు ఈ టెలిఫోను సంబంధాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ కీలకనామ సంవత్సర ఫాల్గుణ బహుళ అమావాస్య

1969 మార్చి 18, మంగళవారం
బహుళ అమావాస్య: ప 9—53
పూర్వాభాద్ర: ఉ 8—43
వర్జ్యం: రా 6—22 ను 7—59 వరకు

దివ్యశక్త్యవతరణం పూర్వాపరములు

ప్రకృతి వ్యాపారం కంటె తాను వేరని తలపోసే నిశ్చలం, నీరవ చైతన్యం సాధకునిలో మొదట నెలకొందడం జరిగినప్పుడు, ఊర్ధ్వమునుండి పర చైతన్యపు దివ్య శాంతిని, దివ్యశక్తినీ త్వరితముగా క్రిందికి గొనితెచ్చి సాధన పూర్ణమున అవ్యాహతంగా పురోగమించడం సుకరమే అవుతుంది. కాని, తరచుగా, సాధకుని ఆకాంక్ష ననుసరించి తొలుత దివ్యశక్త్యవతరణం జరిగి ఆ శక్తి ద్వారా ఆయా పరివర్తనములు సాధించబడుటయూ కలదు.

— శ్రీ అరవిందులు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 18 మంగళవారం

ముఖ్యమంత్రి విజ్ఞప్తి, హెచ్చరిక

రాష్ట్ర శాసన సభలో అవసర ఖర్చుల పద్దులపై అయిదు రోజులు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సమైక్యతా సంరక్షణకు, అరాచక శక్తుల అణచివేతకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో వున్నదని ప్రకటించినందువల్ల ఇటీవలి కల్లోలాల వల్ల స్థైర్యాన్ని కోల్పోయి భయ భ్రాంతులై వున్న రాష్ట్ర ప్రజలకు కొంత వూరట కలిగింది. ఎంతటి అసమర్థపు ప్రభుత్వమైనా, ఎంతటి స్వార్థపరులైన పాలకులైనా, బుద్ధిపూర్వకంగా, పదిమందికీ తెలిసిపోయేటట్లు ఒక ప్రాంతంలో స్వర్గసీమను, మరొక ప్రాంతంలో యమ లోకాన్ని సృష్టించడానికి ప్రయత్నించటం జరుగదు.

తెలంగాణా వారి కీమధ్య కలిగిన అనుమానాలు సహేతుకము కావని, ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో, అందునూ ఉన్నత ఉద్యోగాల విషయంలో తెలంగాణావారికి అన్యాయం జరుగలేదని నిదర్శన పూర్వకంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి నిరూపించారు. మిగులు నిధుల విషయంలోనే తెలంగాణా ప్రాంతానికి జరుగ వలసిన న్యాయం జరుగలేదు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ పొరపాటును సవరి[illegible] ప్రయత్నించక పోవడాన్ని తెలంగాణా ప్రజలు గుర్తించవలసి వుంటుంది.

గత పన్నెండు సంవత్సరాల్లో వరుసగా జరుగుతూ వచ్చిన అన్యాయాన్ని, వచ్చే అయిదు సంవత్సరాల్లో సర్దుబాటు చేయగలనని ఆయన శాసనసభలోనే హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం సహాయం చేసినా, చేయక పోయినా పోచంపాడు ప్రాజెక్టును పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రకటించారు. నాగార్జునసాగరు ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత ఆంధ్రప్రాంతంలో చేపట్ట వలసిన భారీ ప్రాజెక్టులు ఏవీ లేవు. పోచంపాడు, శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికే ఎక్కువ నిధులను వినియోగించ వచ్చును. ఈ యథార్థ విషయాలను గమనించితే ముఖ్యమంత్రి పాటించలేని వాగ్దానాలను చేయులేదని ఎవరికైనా స్పష్టం అవుతుంది. అయితే ముఖ్యమంత్రి ఈ దృఢవైఖరిని, ఈ వాస్తవిక దృక్పథాన్ని ఇంతకు ముందు చూపక పోవడానికి కారణాలు ఏమైవుంటవో తెలియరావడంలేదు. వరంగల్లు - జిల్లాలో జనవరి 20,25 తేదీల మధ్య ప్రజ్వరిల్లిన కల్లోలానికి జిల్లా యంత్రాంగ అసమర్థతే కారణమని స్పష్టమైన తరువాత, అందుకు బాధ్యులైన వారిపై తీసుకునే చర్య ఇతర ప్రాంతంలో వున్న ఉద్యోగులకు తీవ్ర హెచ్చరికగా వుండటం అవసరం.

దాదాపు ఒక సంవత్సరంగా రాష్ట్రంలో పరిపాలనాయంత్రాంగం సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నది. పదిమంది దుష్టులు మొత్తం సమాజాన్ని నిశ్చేష్టం చేయకలిగినారంటే పరిపాలనా యంత్రాంగం ఎంత నిస్సహాయస్థితిలో వున్నదో గ్రహించ వచ్చు. ముఖ్యమంత్రి అన్నట్లు వదంతులు చాలావరకూ ఈ విధ్వంసక చర్యల ప్రజ్వలనకు కారణమై వుండవచ్చు. ఆ వదంతులను ఖండించి యథార్థ విషయాలను ప్రజలకు వివరించడానికి ప్రభుత్వాధికారులు ఎట్టి ప్రయత్నమూ చేయులేదు.

కోదాడ వద్ద జరిగిన కాల్పులలో ఇద్దరు మరణించినట్లు పత్రికలు ప్రకటించగా ఎవరూ మరణించలేదని ప్రభుత్వ ప్రతినిధి పత్రికల వార్తలను తొలిరోజు ఖండించి, రెండురోజుల తరువాత పత్రికల వార్తలను ధ్రువపరచిన ఉదంతాన్ని ముఖ్యమంత్రి మరువలేకపోతున్నాము. ఇలాంటి సంఘటనలే వదంతుల వ్యాప్తికి తోడ్పడినవి.

రాష్ట్రస్థాయిలోనే, కీలకమైన స్థానాల్లో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగవలసివున్నట్లు రెండుమూడు మాసాలుగా రాష్ట్రాన్ని కంపింప చేసిన విషాద సంఘటనలు హెచ్చరిస్తున్నవి.

విద్యార్థులకు, అధ్యాపకులకు, ప్రభుత్వోద్యోగులకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చేసిన విజ్ఞప్తిలో విశేషమేమీలేదు. వారు ఎంతకాలంగానో, ఎన్నోసందర్భాల్లో ఆ విజ్ఞప్తి చేశారు. కాని ఆ విజ్ఞప్తిని పాటించడం అవసరము, ప్రయోజనకరము అని ఎవరూ గ్రహించినట్లులేదు. ప్రభుత్వాన్ని బెదిరించడం, అదిరించడం కొందరికి, కొన్నివర్గాలకు దినచర్యగా వుంటున్నది. ఏసమస్య పరిష్కారం కావాలన్నా, ఏ అభివృద్ధి కార్యక్రమంఅనులుజరగాలన్నా రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడాలి. శ్రీ బ్రహ్మానందరెడ్డి శనివారం రాష్ట్ర శాసనసభలో వివరించినట్లు శాంతి సాధన, సంరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యతేగాదు, ప్రజలబాధ్యతకూడా. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు, ఆర్థిక సహాయాలకు ప్రభుత్వంపై ఆధారపడకతప్పదు. కాని అరాచక శక్తులను అదుపుచేయడానికి కూడా ప్రభుత్వ ప్రమేయంకొరకు వేచి వుంచే అగ్నిప్రమాదానికి గురిఅయిన ప్రజావాసాల్లో మంటలను ఆర్పవలసిన అగ్నిమాపకదళాల రాకకు నిరీక్షించితే కలిగే ప్రయోజనమే కలుగుతుంది.

ప్రజలు ఈ బాధ్యతానిర్వహణకు పూనుకోవాలంటే, ప్రభుత్వం ప్రజలకు ఎక్కువవిశ్వాసపాత్రం కావలసి వుంటుంది. రాష్ట్ర శాసనసభల సమావేశాలు పూర్తి అయిన తరువాత మంత్రులు సన్నిహితత్వాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించడం అవసరం.

ఆర్థిక స్థిరత్వ సాధన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యూఢిల్లీలో భారత పారిశ్రామిక వాణిజ్య [illegible] కొత్తవ సందర్భాన ప్రసంగిస్తూ, దేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ సుస్థిరత్వం ఏర్పడవలెనంటే, అన్నిప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలనీ, ధనికులకూ పేదలకూ మధ్య అంతరం తగ్గడం ఆవశ్యకమనీ ఎత్తిచూపారు.

దేశంలోని వివిధప్రాంతాల అభివృద్ధిలో వ్యత్యాసాలు ఎట్టి విషమ పరిణామాలకు దారితీస్తున్నాయో నేడు ప్రత్యక్షంగా మనందరమూ చూస్తూనే వున్నాము. ప్రాంతీయాసమానతలను తొలగించడానికి తీవ్రకృషి త్వరితగతిని కొనసాగితేతప్ప, దేశానికి భద్రతలేదు. ఈ లక్ష్యసాధనలో, పేదలకూ ధనికులకూ మధ్య వ్యత్యాసాలను తగ్గించుకుంటూ రావడానికి విశేష శ్రద్ధ వహించడంకూడా అత్యంతావశ్యకమే.

వెనుకబడిన ప్రాంతాలను ఎన్నిక చేసి వానిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే నిమిత్తం ఒక పథకాన్ని ప్రణాళికాసంఘం తయారుచేయగలదని ప్రధాని తెలియజేశారు. ఆశించిన లక్ష్యాన్ని ఈ పథకం ఎంతవరకు సాధించగలుగుతుం దనేదే చూడవలసివున్నది. ఆయా ప్రాంతాల ప్రకృతిసంపదను పూర్తిగా సద్వినియోగానికి తెచ్చి దానితోపాటుగా ఆయా ప్రాంతీయప్రజల జీవనోపాధులను గూడా విస్తరింప జేయగలిగితేతప్ప ఈ లక్ష్యసిద్ధి చేకూరడం చాలాకష్టం.

పేదలకూ ధనికులకూ మధ్య వ్యత్యాసాలు తగ్గడం ఎంత అవసరమో దేశంలో సంపద సమృద్ధిగా ఉత్పత్తి కావడంకూడా అంతే అవసరం. సంపద పుష్కలంగా ఉత్పత్తి కానినాడు ప్రజలు పేదరికాన్ని మాత్రమే పంచుకోడం జరుగుతుంది. సంపదుత్పత్తి సర్వసమృద్ధంగా కొనసాగింప చేర్చిన పరిస్థితియందు ప్రజలు సంపదనే పంచుకోగలుగుతారు. ధనికులకూ పేదలకూ మధ్య వ్యత్యాసాలను తొలగించడం అప్పుడు సులభసాధ్యం.

కనుక, ధనికులూ పేదలూ అందరూచేరి సంపత్సమృద్ధి సాధనతో పరస్పరం సహకరించుకొంటూ ప్రత్యేకకృషి చేయవలసిన అవసరమెంతైనా ఉన్నది. సంపదుత్పత్తిని భంగపరిచే సకలప్రవృత్తులనూ వర్జించ గలిగితేతప్ప ఈ ఆశయసిద్ధి కలుగడం దుర్లభం. పారిశ్రామిక రంగంలో యజమానులకూ కార్మికులకూ మధ్య చక్కని సహకారప్రవృత్తి విలసిల్లడం ఇందుకు చాలా అవసరం. ఈ సహకారప్రవృత్తియే దేశ ఆర్థిక సుస్థిరత్వానికి ఒకవిధమైన కొలబద్దయని చెప్పవచ్చు.

విదేశాలకు ఎగుమతులను వృద్ధి చెయ్యడంద్వారానేమి, దేశంలోపల గ్రామీణ ప్రజానీకానికి అవసరమైన వస్తుసముదాయాన్ని పుష్కలంగా ఉత్పత్తిచేయడంద్వారానేమి పారిశ్రామికులు దేశసంపద్విస్తరణకు బాసటకానేటట్లు చేయడంలో ప్రభుత్వం కూడా తన పన్నులవిధానమును, ధరల కంట్రోలు విధానమును తగురీతిని సవరించుకొనడంద్వారా సముచితమైన తోడ్పాటునందచేయవలసిన అవసరమున్నది. ప్రభుత్వం సహకరించడంలేదని పారిశ్రామికులు, పారిశ్రామికులు సహకరించడంలేదని ప్రభుత్వము ఒండొరులపై నిందారోపణలు చేసుకొనే పరిస్థితి దేశంలో ఎంతత్వరగా అంతరిస్తే అంత మంచిది.

ప్రభుత్వానికి కంట్రోళ్ళపై ప్రత్యేకమైన వ్యామోహం ఏమీ లేదనీ, కంట్రోళ్లను తొలగించడానికి అనుకూల వాతావరణం దేశంలో ఏర్పడిందనే నమ్మకం కలిగినప్పుడు పెక్కురంగాలలో వాటిని తొలగించడానికి ఇదివరలో నిశ్చయించినట్లుగానే ఇకముందుకూడా నిశ్చయించ గలదనీ ప్రధాని అన్నారు. కంట్రోళ్ళు పూర్తిగాతొలగించబడే ఆదర్శప్రాయస్థితిని అధికతరోత్పత్తుల్ద్వారా సాధించడానికి అన్నివర్గాలవారూ చిత్తశుద్ధితో కృషిచేయ నేర్చుకొనడమే కావాలి.

ఇజ్రేలీ విమాన దాడులపై భద్రతా సంఘానికి జోర్డాన్ ఆక్షేపణ

మిత్రరాజ్యసమితికార్యాలయం, న్యూయార్క్, మార్చి 17: వరుసగాజరుగుతున్న ఇజ్రేలీ విమాన దాడుల పట్ల జోర్డాన్ నిన్న భద్రతాసంఘానికి ఆక్షేపణ తెలిపింది.

ఈ మాసానికి భద్రతాసంఘానికి అధ్యక్షత వహిస్తున్న కారోమి క్యాటార్డే (హంగరీ)కి ఒకలేఖ వ్రాస్తూ ఈ దాడులు యుద్ధవిరమణ తీర్మానానికి, యుద్ధ విరమణ సరిహద్దు [illegible] కేంద్రీకరించబడినవని జోర్డాన్ అన్నది.

1969 మార్చి 15 వ తేదీని నాలుగు ఇజ్రేలీ జెట్‌ఫైటర్‌విమానాలు ఘునా—అల్—షమ్‌లియా, వానాస్, జమానియా గ్రామాలపై రాకెట్లతోను మరతుపాకులతోను కాల్పులు జరిపాయని ఈ లేఖ ఆరోపించింది.

కాల్పుల ఫలితంగా ఇద్దరురైతులు నిహతులైనారని, తొమ్మండుగురు గాయపడ్డారనీ, రెండు కార్లు ధ్వంసమై, మరి అయిదుకార్లు ఒక ట్రాక్టరుదెబ్బతిన్నాయనీ, పొలాలు కూడా నష్టపడ్డవని జోర్డాన్ ఆరోపించింది.

జోర్డాన్ బలాల కాల్పులు

టెల్‌అవీవ్, మార్చి 17: జోర్డానియన్ బలాలు బెస్సాన్, జోర్డాన్ లోయలలోని ఇజ్రేలీ గ్రామాలపై ఫిరంగులతోను, తుపాకులతోను ఇజ్రేలీ జనావాస ప్రాంతాలపై 75 నిమిషాల పాటు కాల్పులు జరిపినదని, జననష్టం సంభవించలేదని ఇజ్రేలీ సైనిక కార్యాలయం ప్రకటించింది. బెస్సాన్‌లోయలోని నెవోర్ గషర్, మసవాలియూనిపైన జోర్డాన్ లోయలోని టెల్‌కాటిల్, అషడాల్ యాకోవ్‌లపైన జోర్డాన్ సైనికులు కాల్పులు సాగించారట.

లెబనీస్ కాల్పులు

బీరూట్, మార్చి 17: లెబనీస్‌బలాలు తమభూభాగంలోనికి చొరబడిన ఒక ఇజ్రేలీ గస్తీదళంపై నిన్న కాల్పులు జరిపినపుడు కొందరు నష్టపడ్డారని నిన్నరాత్రి యిక్కడ ప్రకటించబడింది.

కాల్పులలో నిహతులైన తమసైనికులను ఇజ్రేలీగస్తీదళం తీసుకుపోయిందని ఒక సైనిక ప్రతినిధి అన్నారు.

ప్రయోగాత్మకంగా జనాభా లెక్కల సేకరణ

హైదరాబాద్, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్‌లో 1971 లో జనాభా లెక్కల సేకరణ జరగనున్నది. అందుకుగాను ముందుగా ప్రయోగాత్మకంగా జనాభా లెక్కల సేకరణ మార్చి 24 నుంచి ఏప్రిల్ 11 వరకూ నిర్వహించనున్నారు.

1971 లో నిర్వహించవలసిన జనాభా లెక్కలకుగాను ఇప్పటికే ఒకసారి ప్రయోగాత్మకంగా జనాభా లెక్కల సేకరణ జరిగినదని రాష్ట్ర జనాభా లెక్కల సూపరింటెండెంట్ శ్రీ టి. వేదాంతం నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు. ఆ అనుభవాన్ని పురస్కరించుకుని, సవరించబడిన కార్యక్రమా ప్రకారం ప్రయోగాత్మకంగా జనాభా లెక్కల సేకరణ దేశం అంతటా మార్చి - ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

అన్ని రాష్ట్రాల జనాభా లెక్కల సూపరింటెండెంట్ల సమావేశం మేలో ఢిల్లీలో జరగగలదని, ఆ తరవాత జనాభా లెక్కల రిజిస్ట్రార్ జనరల్ కార్యక్రమానికి తుదిరూపం ఇవ్వగలరని ఆయన వివరించారు.

వ్యాఖ్యలు

రివెన్యూ బోర్డు ఎందుకు?

రాష్ట్ర పరిపాలనా సంస్కరణలను సూచించుటకు ఏర్పాటు అయిన ప్రతి సంఘమూ రివెన్యూబోర్డును రద్దు చేయాలని సూచించ తూవున్నా ఆబోర్డులు మాత్రం ప్రవర్ధమాన మౌతూనేవున్నవి. కొన్ని రాష్ట్రాలు సాహసించి రివెన్యూ బోర్డులను రద్దుచేసినవి. ఆ రాష్ట్రాల్లో పరిపాలనా స్థాయి పడిపోలేదు. పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడలేదు

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంకూడా రివెన్యూబోర్డును ఎత్తివేయడానికి నిర్ణయించింది. సమర్థవంతమైన పరిపాలనకు ప్రసిద్ధి చెందిన రాష్ట్రాల్లో 'మద్రాసు' ఒకటి. రివెన్యూబోర్డును రద్దుచేయడం వల్ల వెనుకటి ప్రతిష్ఠకు భంగం కలగదనే విశ్వాసం నేటి తమిళనాడు మంత్రివర్గానికి వున్నందువల్లనే ఈ నిర్ణయాన్ని తీసుకోకలిగింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత పరిపాలనా సంస్కరణల విచారణకేర్పడిన సంఘాలు రివెన్యూబోర్డు రద్దు కావాలనే సూచించినా, రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ నిర్ణయం తీసుకోలేదు రివెన్యూ బోర్డు వుండటం ఎంత ప్రయోజనకారి కాదు. నిర్ణయాలు వాయిదా వేయడానికి బోర్డు ప్రభుత్వాలకు బాగా ఉపయోగపడుతూ వున్నది సచివాలయం నుంచి రివెన్యూబోర్డుకు, రివెన్యూబోర్డు నుంచి జిల్లాకలెక్టర్లకు, తిరిగి అదే దారిలో సచివాలయానికి పత్రాలు చేరడానికి ఎంతలేదన్నా రెండు మూడు సంవత్సరాలు పడుతుంది.

ఈ లోపున ప్రజలు విసిగి విసిగి విస్మరించడమో, లేక కార్యాలయాలచుట్టూ తిరగలేక దేవునిపై భారం వేయడమో జరుగుతుంది. జరుగవలసిన పనులు జరుగకుండా చేయడానికి, జరుగరాని పనులు జరిపించడానికి ఈ రివెన్యూబోర్డులు బాగా ఉపయోగపడుచున్నవి.

వీటిని రద్దుచేయడంవలన పరిపాలనకు ఏ విధంగానూ దెబ్బతినదని ఇతర రాష్ట్రాలఅనుభవంవల్లనస్పష్టమౌతూన్నది. కాగా పరిపాలనా ఖర్చులు తగ్గి ప్రభుత్వ వ్యవహారాలలో కాలహరణాన్ని నివారించ వీలవుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా లోగడ ఏర్పాటు అయిన పరిపాలనా సంస్కరణల సంఘాల ప్రతిపాదనమేరకు రివెన్యూబోర్డును రద్దు చేసి, రాష్ట్రాభివృద్ధి మండలిని పటిష్ఠం చేసి, రాష్ట్రాన్ని అయిదు మండలాలుగా ఏర్పరచి ఆయా ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను వాటికి అప్పగించితే ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుంది.

రాయలసీమ మహాసభ

రాయలసీమ జిల్లాలు ఎదుర్కొంటున్న [illegible] ఎదుర్కొంటున్న సమస్యలకు భిన్నమైనవి కావు. కరువు పరిస్థితులు దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఏదో ఒక ప్రమాణంలో ఏవో కొన్ని ప్రాంతాల్లో వుంటూనే వున్నవి.

సర్కారు జిల్లాల్లోని నెల్లూరు ప్రాంతం మూలి ఆ జిల్లాలో ప్రజలు [illegible] అల్పాల్లో ముఖంగా, పై మరచి వున్నారని భావించరాదు. అలాగే రాయలసీమలోని తుంగభద్ర ప్రాజెక్టు, కడప—కర్నూలు కాలవక్రింద రెండు పంటలు, మూడు పంటలు పండిస్తున్న ప్రాంతాలనుచూచి రాయలసీమ వారికే [illegible] కానికి వీల్లేదు.

తెలంగాణాలోనూ మూసీ ప్రాజెక్టు క్రింద, రామప్ప చెరువుక్రింద సారవంతమైన భూములను చూచి తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలు ఏమిటని అడగడంలో అర్థం వుండదు

రాష్ట్ర ప్రణాళికాశాఖ 1966 వ సంవత్సరంలో కరువుపరిస్థితులపై ప్రచురించిన నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో అయిదోవంతు, రాష్ట్ర విస్తీర్ణంలో నాల్గోవంతు తరచు కరువు కాటకాలకు గురి అవుతున్నవి.

ఈ పరిస్థితులలో ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతంలో కరువు నివారణ చర్యలను చర్చించేందుకు సభలు జరపడంకంటే, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలన్నింటికీ చెందిన వారు సమావేశమై కరువు నివారణ మార్గాలను అన్వేషించడం ఎక్కువ యోగ్యంగా వుంటుంది.

రాజధానిలో రెండు మూడు వారాలుగా రాయలసీమ, తెలంగాణా, కోస్తా జిల్లాల పెద్దల సమావేశాలు జరిపి సమస్యలు చర్చించారు. మంచిదే. ఇట్టి చర్యలు ప్రారంభ దశలో అవసరమే.

వీటే ముమ్ముందు ఈచర్యలను ప్రాంతీయ పద్ధతిలోగాక రాష్ట్ర స్థాయిలో జరిపితే ఇటీవల విజృంభిస్తున్న వేర్పాటు ధోరణి అను అరికట్టవచ్చు.

ఏప్రిల్ మాసాంతంలో రాయలసీమ మహాసభను జరపాలని, అందుకు సన్నాహాలు చేయడానికి కన్వీనరుగా శ్రీ యం. కె. వి. రెడ్డిని నియమిస్తూ రాయలసీమ సదస్సు తీర్మానించింది. ఈ మహాసభ రాష్ట్ర వెనుకబడిన ప్రాంతాల మహాసభగా వ్యవహరిస్తే ప్రయోజనకరంగా వుంటుంది.

అధిక పన్నుల పట్ల ఏలూరులో నిరసన

ఏలూరు, మార్చి 17: వివిధ స్థానిక ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో వర్తక ఫెడరేషన్ అధ్యక్షుడైన శ్రీ డి. వి. ఎస్. వర్మ అధ్యక్షతను జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్‌లో నిత్యావసరవస్తువులపై పన్నులు పెంచడం పట్ల నిరసన తీర్మానించారు. (ప. వి.)

పెట్టుబడులపై నిర్బంధాల సడలింపు
ప్రభుత్వానికి వాణిజ్య మండలి ఫెడరేషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 17: దేశంలోని పరిశ్రమలు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకొనుటకు తగినటువంటి వాతావరణమును ప్రభుత్వం కల్పించాలని కోరుతూ భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. "ఆర్థికాభివృద్ధి రంగంలో గమనించదగిన నూతనాంశములు" అన్నదానిపై ఆమోదించినతీర్మానంలో పరిశ్రమలలో విజ్ఞాన శాస్త్ర వినియోగంవాటా హెచ్చినందున వాణిజ్య నిర్వహణ కూడా భారీ ఎత్తున కొనసాగగలదని పేర్కొనడం జరిగింది.

పరిశ్రమల పెట్టుబడులు, ఉత్పత్తిపైనున్న అన్ని రకాల నిర్బంధాలను తొలగించాలని కూడా మండలి తీర్మానంలో అర్థించారు. ఆదేవిధంగా వ్యక్తులపైనా, కంపెనీలపైన పన్నులను తగ్గించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ఎగుమతి, దిగుమతి నిబంధనలను సడలించాలని, ప్రభుత్వ పరిశ్రమలసంస్థల పోటిగా నిర్వహించాలని కూడా వాణిజ్య పరిశ్రమల మండలి సూచన చేసింది.

విదేశ పెట్టుబడులను ప్రోత్సహించాలని, దీనికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తి చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన సరుకు సరఫరా చేయాలని, అక్కడ ఖర్చులను తగ్గించాలని, అధునాతన యంత్రాలను ప్రవేశపెట్టడం వల ఉత్పత్తి హెచ్చి, నిరుద్యోగసమస్య పరిష్కారం కాగలదని కార్మిక సంస్థలుగుర్తించాలని వాణిజ్య, పరిశ్రమల మండలి కోరింది.

విశాఖ హౌస్‌సర్జన్ల నిర్ణయం

విశాఖపట్టణం, మార్చి 17 : స్థానిక కింగ్ జార్జి ఆస్పత్రి హౌస్‌సర్జన్ల సంఘం వారు నేడు అత్యవసరంగా సమావేశం జరిపి, తమ కోర్కెలు ఫలించేవరకు సమ్మెను కొనసాగించడానికి నిర్ణయించారు. గత పదిహేనురోజుల నుండి కొనసాగుతున్న సమ్మె 16 వ రోజైన నేడుకూడా జరిగింది. రిలే నిరాహార దీక్ష నేడు — 8 వ రోజుకూడా నిర్వహించబడింది. హౌస్‌సర్జన్ల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం. పార్వతీశం నిరాహారదీక్ష కొనసాగుతున్నారు.

బొంబాయి, మార్చి 17: తమ సాధక బాధకాలను తొలగించాలని అభ్యర్థిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన జరపడానికి రోడ్‌రవాణా ఆపరేటర్లు నిన్న నిర్ణయించారు.

మంచినీటికి రేషన్ కార్డులు

మద్రాస్, మార్చి 17: ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని ఒక చిన్న పట్టణమైన అంబూరులో మంచినీటికి కూడా రేషన్‌కార్డులు జారీచేశారు. ఆ పట్టణం ఒక్కొక్క కుటుంబంవారు ఈ కార్డుతో రోజుకు ఒ కుండతో నీరుతీసుకొనడానికి అర్హులని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఎం. అన్నామలై నిన్న చెప్పారు. ఆ ప్రాంతంలో తన కుటుంబంలో చాలామంది సభ్యులున్నా ఒక్క రేషన్‌కార్డే ఇచ్చారని అంటూ ఆయన ఆ కార్డును అందరికీ చూపించారు. ఆ రేషన్‌కార్డు మార్చినుండి ఆగస్టువరకు అములులో వుంటుంది.

నూగూరు తాలూకాలో నక్సలైట్ల దురంతాలు
రాజారాముభూపతిదేవ్ ప్రకటన

భద్రాచలం, మార్చి 17 : నూగూరు తాలూకాలో నక్సలైట్ల కార్యకలాపాల పట్ల ప్రజలు భీతావహంతో వున్నారని రాజా [illegible] రామభూపతిదేవ్ ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. మార్చి 12 వ తేదీన వగళ్ళపల్లి అడవుల సమీపంలో ఒక ప్రైవేట్ ఫారెస్టు రేంజి ఆఫీసును ముట్టడించి కొట్టగా, అతనిని ప్రమాద పరిస్థితిలో ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పాడనికూడా ఆయన అన్నారు. అశ్వారావుపురంలో శ్రీ దంతులూరి వీరభద్రరాజుకు చెందిన ఒక ఆయిల్ ఇంజనును తగులబెట్టి మిర్చి, మొక్కజొన్న నిల్వలను దోచుకుపోయారని కూడా ఆయన అన్నారు. నూగూరు తాలూకా ప్రజలు నిస్సహాయులై వున్నారు. (మ. వి.)

యు.పి. అసెంబ్లీస్పీకరుగా శ్రీ ఖేర్ ఎన్నిక

లక్నో, మార్చి 17 : కొత్తగా ఎన్నుకోబడిన ఉత్తరప్రదేశ్ విధానసభ స్పీకరుగా శ్రీ ఎ. జి ఖేర్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త శ్రీ ఖేర్‌ను స్పీకర్ పీఠంవరకు తీసుకొని వెళ్లారు.

ట్రాక్టర్ బహూకరణ

విశాఖపట్టణం, మార్చి 17: ఆస్ట్రేలియా క్షుద్బాధా నివారణసంఘం విశాఖపట్నం యువ రైతుల అసోసియేషన్‌కు ఒక మాసీ—ఫెర్గూసన్ ట్రాక్టర్‌ను బహూకరించింది.

చిత్రజగమ్మ

'నావంతువచ్చేసరికి చీకటి పడకెటుందేమో!... రెండుకోడాకాయలు తీసుకొని... మావారికి అన్నం పెట్టి... అబ్బాయిని పంపించేసినా!!... నాబిందె చూస్తుండుపెన్ని!...'

రిజర్వుబ్యాంకులో ఆంధ్రప్రదేశ్ ఓవర్ డ్రాఫ్టు

[illegible] మార్చి 17: [illegible] రిజర్వుబ్యాంకు [illegible] ఓవర్ డ్రాఫ్టు [illegible] శ్రీ పి. సి. సేథి లోక్‌సభలో తెలియజేశారు. మార్చి 10 వ తేదీనాటికి రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టుల మొత్తాలు ఇవీ:

ఆంధ్రప్రదేశ్	రూ 70 లక్షలు
అస్సాం	రూ 847 లక్షలు
బీహార్	రూ 739 లక్షలు
కేరళ	రూ 643 లక్షలు
మైసూరు	రూ 1037 లక్షలు
నాగాలాండు	రూ 156 లక్షలు
ఒరిస్సా	రూ 537 లక్షలు
రాజస్థాన్	రూ 2456 లక్షలు
ఉత్తరప్రదేశ్	రూ 2068 లక్షలు

రిజర్వు బ్యాంకు నుంచి [illegible] ఓవర్ డ్రాఫ్టుల [illegible] రాష్ట్ర ప్రభుత్వాలు [illegible] కేంద్రం [illegible] శ్రీ పి. సి. సేథి తెలియజేశారు.

[illegible] శీలించడం జరిగిందని అన్నారు.

గతటితో కీలకనామ సంవత్సరం నిష్క్రమిస్తుంది. సౌమ్య ప్రవేశిస్తుంది. ఒకప్పుడు ప్రభవ, విభవలు చదివి అప్పగించడం ఎంతో కష్టంగావుండేది. ఎక్కడ తప్పు చెప్పినారూళ్ళ కర్ర దెబ్బకు—వేళ్ళు వుచ్చిపోతావుండేవి.

తప్పు లేకుండా అరవై అప్పచెప్పినప్పుడు మాష్టారు సంతోషంతో "ఈ [illegible]" సంవత్సరమూ 'పేర్లు' అనిపించి వదిలేవాడు. అప్పటికి కొంత విశ్రాంతి చిక్కేది.

బడినుంచి బయటికి వస్తూ విద్యార్థులు చెప్పుకొనేవారు "నాది ఒక్క తప్పు, రెండు తప్పులు, పది తప్పులు" అంటూ. ఆ అప్పుడు ప్రకారం రూళ్ళకర్ర ప్రయోగాలు జరిగేవి ఆ బడి పంతులు ద్వారా, ముందున్న ఈ సంవత్సరాల ఆసంజ్ఞే వేళ్ళను వాయి కొడుతూవుండేది.

బడిపంతులు కొయ్యరూళ్ల కర్ర దెబ్బలు

ఏ సంవత్సరాలు దెబ్బలు తినిపించాయో తెలియదుగాని, ఇప్పుడు సంవత్సరాలలో ప్రవేశించి జీవిస్తుంచే—ప్రతి సంవత్సరం ఏదో విధంగా వ్యక్తుల్ని దెబ్బ కొడుతున్నట్లే అనిపిస్తుంది.

బడి పంతులు రూళ్ళకర్ర ఒక్క వేళ్ళ మీదనే పడేది. కాని కాల పురుషుడి దెబ్బలు ఎక్కడ తగులుతాయో, తెలుసుకోవడం ఎలా తగులుతాయో కష్టం. కొందర్ని పొట్టమీద కొడతాడు. కొందర్ని ముఖం మీద కొట్టి, తలఎత్తుకోకుండా చేస్తాడు. కొందర్ని మెడ విరగగొట్టేతల మెలి తిరిగేలాగా చేస్తాడు.

కాలపురుషుడి ఇనపరూళ్ల కర్ర దెబ్బలు

కొందర్ని అహంకారం మీద కొట్టి అంతులేని చింతతో నడ్డిరోస్తాడు. కొందరి పదవుల మీదకొట్టి భ్రష్ఠులు చేస్తాడు. కొందరి ముఖాలమీదా, భోగాలమీదా కొట్టి దీనుల జనాభాలో చేర్చి పోతాడు. ఇలా ఎందరెందరినో కాల పురుషుడు ఇనపరూళ్ళకర్ర ప్రయోగించి తన ఘనత ప్రకటించుకొని రేపడుతూ వుంటాడు.

వ్యక్తుల్ని కొట్టడం, బాధపెట్టడం మాట అలా వుంచి దేశ పరిస్థితుల మీదా, ధర్మజీవనం మీదా, సంస్కృతిమీదా, ఇష్టంవచ్చినట్లు ఇనపరూళ్ళకర్రవిసిరి, వాటిని పంపబంగాళం చెయ్యడం ప్రారంభించాడు కాలపురుషుడు. ఆయన నటుడు. ఆ విధంగా వున్నప్పుడు—సంవత్సరాల పేర్లు మారితే వచ్చే లాభం ఏమిటి? ఉగాది వచ్చిందని మనందర్నీ [illegible] వచ్చే ఫలమేమిటి?

ఉగాది పేరు చెప్పి నయులు చేరే కొత్త సంవత్సరాల వల్ల మనం పొందే లాభ మేమిటి? మన వయస్సు లెక్కకట్టుకోవడం క్రొత్త పంచాంగాలు కొనుక్కోవడం వచ్చే సంగతి నంకి చూచి నీళ్లు కారడం తప్ప ఏంలాభం వుంది?

పంచాంగాలు భవిష్యత్తును సూచిస్తూనే వున్నాయి. కొంచెమో గొప్పో హెచ్చరిస్తూనే వున్నాయి. అయినా సంవత్సరం పొడవునా మనకు అన్ని విధాలా మన మామూలే వుంది.

మొన్న ఒకాయన్ని "ఏం బాబు అంత శ్రద్ధగా పంచాంగం కొనుక్కుపోతున్నావు?" అంటే. "అ. ఏం లేదు. అమ్మాయి పెళ్లి లగ్నం అబ్బాయి ఉద్యోగ లగ్నం గురుబలం పెట్టుకుందాం అని. అంతకన్నా ఏంవుంది?" అన్నాడు.

"అవి సరేలే మా జన్మ దినం గురుపెట కొరా. "అని ప్రశ్నిస్తే" అది మరిచి పోయేదెలా? నేమరిచిపోయినా బయటవాళ్ళు మరిచిపోనిస్తారా? ఏ అప్పులవాళ్ళో వచ్చి జాతక మంతా జ్ఞాపకం చేస్తున్నారు. పుట్టిన రోజు మరిచి పోనిస్తారా?" అంటూ వెళ్లి పోయాడు.

కీలకా! నీకొక్క నమస్కారం

కీలక వెళ్లింది. అనేక సమస్యలకు కీలకమైంది. పరిష్కారాలకు ఎంత మాత్రం తోడ్పడలేదు. ప్రాథమికాల రవంతైనా దోహదం కాలేదు. ఎన్నో సమస్యలు తలెత్తి విరుచుకులేచినాయి. దెయ్యాలు కళ్లు తెరుచుకొని చూచినాయి. "కీలకా. నీకొక్క నమస్కారం" అని కాలం గడుప వలసి వచ్చింది.

"కీలకా! వేగరావమ్మ కీలవాణి!"
"శాంతి సౌభాగ్య సంపద సంతరింప అవతరించెను కీలక వాలిని తోన"
"నవ్వ వనమాల కీలకనామమింత"

—ఇలా ఉగాది సందర్భంగా చెప్పుకొన్న పాడుకొన్న, వ్రాసుకొన్న పద్యాలన్నీ కాగితాల మీదే మిగిలిపోయాయి. కీలక చాలా చింతలు కల్పించింది. కీలక పేరు చెప్పుకొని బ్రతుకులు బలవంతంగా లాక్కురావలసి వచ్చింది.

కాల పురుషుడు తన ఇనప రూళ్ళకర్రతో— దేశంలోవున్న ఐక్యతను, సభ్యతను ఆశయాలను, ఆత్మస్థైర్యాన్ని, ప్రశాంతిని చిన్నచిన్నముక్కలుగా కొట్టి [illegible] తయారయ్యాడు.

కీలక ఏలాగో అలా వెళ్ళింది. వెళుతూ ప్రజల హృదయాలలో చాలా వికార ముద్రలు వేసి వెడుతోంది. ఇవి చెరిగేవిగా కనిపించడం లేదు. అన్నదమ్ములు చేతుల పట్టుకు నడుస్తుంచే—ఆ చేతుల మీద దెబ్బకొట్టింది కీలక. సంసారాన్ని గౌరవంగా కొనసాగించుకొంటుంచే ఐక్యత చూచి సహించలేకపోయింది.

కాలపురుషుడి తీర్పు
ఎరుపెక్కుతున్నాయి

సౌమ్య అడుగు పెట్టనున్నది రేపు. పోనీ ఈ నూతన సంవత్సరం ఏదైనా సౌమ్యస్థైర్యానికి శాంతికి దారి తీస్తుందని ఆశిద్దాం అంటే— ఎలాటి లక్షణాలేవీ కనిపించడం లేదు. పురుషుడి కళ్ళు ఇంకా ఎరుపెక్కుతున్న చాయలే కనిపిస్తున్నాయి.

కీలక రెచ్చగొట్టిన అశాంతి, సంక్షోభం లతోనే, ప్రజాజీవనాన్ని [illegible] సౌమ్యలో గోచరిస్తుందా? ఏమో అనుమానమే. అయినా పంచాంగ కర్తలేంచెప్పుతున్నారో చూడండి సౌమ్యసంగతిలోకి—

నవనాయకులలో నలుగురు శుభులు. [illegible] వారు, అయిదుగురు పాపులుండటంవల్ల [illegible] వగ వుంటుందిట.

సౌమ్య—సౌమ్య స్వరూపం దీనివల్ల తెలిసిపోవడంలేదు. మహాత్ముని శత జయంత్యుత్సవ సంవత్సరం ఎలా గడుస్తుందని ఆలోచిస్తే "అతి ప్రకారంగా, హింసా పూరితంగా" అని జవాబు ఇస్తోంది.

సంవత్సర ఫలితాంశాలు కొన్నిటిని గమనించండి—దేశంలో చోరభయం అధికమౌతుందిట. ఇప్పటికే దేశంలో ఘెరావ్, జనాన, ప్రనాన, [illegible] వున్నారు. [illegible] వున్నది. ఈ తెగ మరో అభివృద్ధి చెందుతుందేమో సౌమ్య సంవత్సరంలో.

రాజకీయ భయోత్పాతాలు ...వైరాలు

రాజకీయములందు భయోత్పాతములు కలుగుతాయట. నిర్భయంగా జీవించడం కూడా వుండదన్నమాట. ఎవ్వరికి వైరభయం వుందట. చెప్పాలా? ఇప్పటికే వుందిగా కాంగ్రెసువారిలో, [illegible] పార్టీ, [illegible] దండుకొనే [illegible] విస్తున్నాయి. ఐక్యతమందు కైనా కనిపించడం లేదు.

దేశాధిపతులకు పరస్పర విరోధము, శస్త్ర భయము, ప్రజలలో వైరములు, అనావృష్టి ఉండకుండా అభివృద్ధి చెందుతాయట సౌమ్యలో.

వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ మాసాలలో పెను గాలితో కూడిన ఎండలు కాస్తాయట. రాజకీయపువడగాల్పుల కీవి తోడై ప్రజల్ని [illegible] వడగొట్టివేయ దలిచాయేమో.

ఒక ప్రజలకే కాదు—పశువులకు [illegible] గడ్డు సంవత్సరమిట. [illegible] కనిపిస్తుందిట. పశువుల స్థితి వరి కీడే అన్నా—పాలలో 'పాలు' పంచుకోవలసివస్తుందిగాని అసలు పాలు కావాల్సిన కొద్దీ దొరుకుతాయని చెప్పలేం.

[illegible] పంటలు [illegible] వరి పండుతుందిట. ఆవరాలు, జొన్నలు, [illegible] బాగా పండుతాయిట.

ఉగాది పచ్చడి తింటాం కవిసమ్మేళనం వింటాం

అందాకా పోనీ పడితే—గోధుమలొ[illegible] తిని పొట్ట కాల్చుకుంటూ జీవించవచ్చునని ఆశ ఏర్పడుతోంది. పంచాంగ కర్తలు ఈ ఫలితాలు చెప్పి విరామం [illegible] పంట [illegible] వన్నారు.

చివరకు "సర్వేజనాస్సుఖినో భవంతు" అని శాంతి పఠనం చెప్పారు. సుఖించాలని అందరికీ వుంటుంది. మార్గమే దొరకడం లేదు.

కాకపోతే ఏమిటి సుఖం [illegible] వల్ల కొంత సుఖమేర్పడితే ఏర్పడ వచ్చు.

రేపు ఉగాది కవి సమ్మేళనం వింటాం— ఉగాది పచ్చడి తింటాం. ఉగాది సంచికలు కొంటాం. "సౌమ్య ప్రతిలక్ష్మికి స్వాగతము" అంటాం.

—రాఘవ

గ్రహబలం

19—3—69 బుధవారం

సౌమ్యనామ సంవత్సర చైత్ర శుక్ల పాడ్యమి పగలు సుమారు 9—40 వరకు మంచిదికాదు. ఆపైన విదియ మంచిది. సంవత్సరాది నూతన కార్యారంభమునకు మంచిది. వర్జ్యం — దుర్ముహూర్తం గమనించవలెను. ఉత్తరాభాద్ర పగలు సుమారు 9 గం. వరకు సాధారణం. ఆపైన రేవతి మంచిది. పశ్చిమ దిశ ప్రయాణములకు శుభం. ఉత్తరదిశ ప్రయాణములకు సూర్యోదయమునుండి గం. 4 ని 48 కలపిన కాలం వారశూలం. ఆపైన శుభం. బ్రాహ్మనామ యోగం మంచిది.

మేషం: ఉదయం పనులలో జాప్యం. బద్ధకం. అయినా స్వల్ప ఆదాయం. మధ్యాహ్నము: సోదరవర్గ లాభం — శత్రువర్గ పీడ. భయ—సందేహాలు. మెలకువతో వ్యవహరించాలి.

వృషభం: ఆదాయము — ఖర్చు కలిసి ఉన్నందున ఆర్థిక పరిస్థితిని గూర్చి ఆలోచించనవసరంలేదు. కీర్తి — ప్రతిష్ఠ, గౌరవం మర్యాదలభిస్తాయి. మూర్ఖ మిత్రలాభం. సంతోషం.

మిథునం: అదృష్ట వంతమయినరోజు. ధైర్య స్థైర్యాలు —విద్యా విజ్ఞానశాస్త్ర సాహిత్య గోష్ఠి, బంధుమిత్రులతో స్పర్థలకూ దిగవద్దు. ఒరుప్ర ఆవసరం.

కర్కాటకం: వృత్తిలో ఉత్సాహం వుండదు: ధన అవసరాలు లోభిరవాన్ని తెచ్చిపెడతాయి. యుక్తిగా మాట్లాడబోయి, ఆవేశాలకు లోనుకాకండి.

సింహం: ఉద్యోగంలంలో మధ్యాహ్నం ఉత్సాహంగా వుంటుంది. కర్మ కసూలు చురుకుగా సాగుతాయి. శ్రమ ఫలిస్తుం తప్పదు. ఆదాయం ఆశించినంత వుండదు.

కన్య: ఆశ నిరాశలతో మిశ్రమంగా నడుస్తుంది కాలం. సుఖలోపం, శరీర ఆరోగ్య లోపం చికాకు కలిగిస్తాయి. ప్రత్యక్షమయిన ఇబ్బందులు రావు. అరికంగా లోపంరాదు.

తుల: ఉదయం నైరాశ్యం జీవిత వ్యాపారంలో నిరుత్సాహం. పనులకు ఆటంకాలు, మధ్యాహ్నం ఆలోచనలవల్ల తీవ్రత — ఆవేశం, ఆరికంగాలోటురాదు.

వృశ్చికం: కుటుంబ భారం — సమస్యల పరంపర, వ్యయాధిక్యత, వృత్తిమూలక ఆదాయం, శ్రమానంతర కార్యసాధన — సాహిత్య సంగీత కార్యక్రమం.

ధనుస్సు: వృత్తి ఉద్యోగ వ్యాపార సంబంధమయిన సాహసం. యోగవంతమయిన కాలం. బంధు మిత్రులతో విందు వినోదాలతో కాలక్షేపం. ఖర్చులు ఎక్కువ.

మకరం: మాటలలో తీవ్రత—వింత గొడవలు తారసిల్లవచ్చు. సాధారణ కార్యక్రమాలు విజయవంతంగా వుంటాయి. మధ్యాహ్నం ఉత్సాహం ఎక్కువ.

కుంభం: మీ సౌమ్యత — సాహసం, శాంతం — కోపం ఎదుటివారికి అర్థంగాని ద్వంద్వాలు. కీర్తికి భంగంరానివిధంగా నడుచుకోండి. వృత్తి ఉద్యోగాలలోచురుకుదనం.

మీనం: స్థిమితం లేని కార్యక్రమాలు, వ్యర్థ ప్రయత్నాలు. ఆటంకాలు. ప్రస్తుత ఆలోచనలతో కాలం వెళ్ళబుచ్చడంకంటె మౌనం మంచిది. ఆర్థికలోపంరాదు.

తూర్పుపాకిస్తాన్‌లో తిరిగి దౌర్జన్య ప్రజ్వలన

నలుగురు పోలీసుల మృతి: మూడు సినిమా థియేటర్లు దగ్ధం

కరాచీ, మార్చి 17: అరాచక చర్యలను సహించబోనని ప్రభుత్వం కఠినంగా హెచ్చరించినప్పటికీ తూర్పు పాకిస్తాన్‌లో గతవారం రాజు చెలరేగిన దౌర్జన్యాలలో నలుగురు పోలీసులు నిహతులైనారు.

నిన్న 3000 మంది ధాకాకు ఆగ్నేయంగా 60 మైళ్ళ దూరంలోని లక్స్తాన్ వద్ద ఒక పోలీసు జట్టుపై దాడి జరిపినపుడు వీరు మరణించారు. దాడి జరపడమేగాక అనుమానంపై అరెస్టుచెయ్యబడిన ఐదుగురిని విడిపించారు. గుంపులు వ్యభిచార గృహాలున్న ప్రాంతంపై దాడి జరిపి ఒక వ్యభిచార గృహాన్ని మూడు సినిమాలను ధ్వంసం చేశాయి. ఇదే సమయంలో పశ్చిమ తూర్పు పాకిస్తాన్‌లు రెంటిలోను ఎక్కువ వేతనాలను కోరుతూ అనేక మంది సమ్మెలు చేస్తున్నారు. తీవ్రవాదులైన సామ్యవాదులకు, మితవాదులైన ముస్లిములకు మధ్య ఉద్రిక్తత హెచ్చింది.

పాకిస్తాన్ హోం, రక్షణ వ్యవహారాలమంత్రి వైస్ అడ్మిరల్ అఫ్జల్ రెహమాన్‌ఖాన్ "ఏరూపంలో దౌర్జన్యం జరిగినప్పటికీ సహించబోమని, దౌర్జన్య నివారణకు కఠిన చర్యలు తీసుకొనగలమని" హెచ్చరించారు.

ఢాకాలో మౌలానా అబ్దుల్ హమీదాఖాన్ భషానీపై జరిగిన హత్యా ప్రయత్నం పట్ల ఆక్షేపణగా సమ్మె జరిపించబడుతున్నది.

శ్రీ భషానీ తనపై హత్యా ప్రయత్నం చేసినవారు జమ్యాతే ఇస్లామీ పక్షంవారని, వారు అమెరికన్ సామ్రాజ్యవాదులచేతి కీలుబొమ్మలనీ అన్నారు.

"సోషలిజం అన్న మాట ఉచ్చరించే వారి నోరు మూసివేయించాలని జమ్యాతే—ఇ—ఇస్లామీ అమీర్ మౌలానా అబ్దుల్ అల్లామాదీ ప్రకటించిన 24 గంటలలోపుగానే ఈ సంఘటన జరిగింది.

ప్రెసిడెంట్ అయూబ్ స్థానే అధికారానికి రాగల వారి విషయంలో అప్పుడే పోటీలేర్పడడంతో వామపక్ష వాదులు, మితవాదులూ అంతర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నట్లు పరస్పరం గానిందించుకొంటున్నారు.

పాకిస్తాన్‌ను విదేశాల పలుకుబడి నుంచి విముక్తంచేసి సోషలిజంను గొనిరావడానికి ప్రముఖ వామపక్ష నాయకుడు మాజీ విదేశాంగ మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టోతో ఒక ఒప్పందం చేసుకొన్నారు.

దేశం తూర్పుభాగంలో శ్రీ భషానీకి అమిత మైన పలుకుబడి వుండగా జమ్యాతే—ఇ—ఇస్లాంకు పశ్చిమ భాగంలో ఎక్కువ ప్రాబల్యం వుంది.

పోలీసులపై స్కూలు బాలికల రాళ్ళవర్షం

నారాయణగూడలో సంఘటన

హైదరాబాదు, మార్చి 17: నగరంలో హైస్కూళ్ళకు, కళాశాలలకు నేడు విద్యార్థులు చాలా తక్కువమంది హాజరైనారు. వాటిలో 80 శాతం అసలు పనిచేయలేదు. మిషన్ స్కూళ్ళకు మామూలుగా విద్యార్థులు హాజరైనారు. నారాయణగూడా హైస్కూలుబాలికలు తరగతులనుండి బయటకు వచ్చి ప్రత్యేక తెలంగాణాను అభ్యర్థిస్తూ పేట ఉదయం ప్రదర్శనలు జరిపారు. వారు పోలీసులపై రాళ్ళు రువ్వారు. తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి ఇచ్చేవరకు నిరసనలు తెలియజేస్తామని దీక్ష వహిస్తూ వారు రిలే నిరాహార దీక్షలు సాగించారు.

నల్లకుంట, నారాయణగూడా, ఇతర చోట్లలోని చాలామంది స్కూలు పిల్లలు రాళ్ళు రువ్వినట్లు వార్తలు అందినవి.

ఇది ఇలా ఉండగా కళాశాలలు, స్కూళ్ళలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 24 గంటలపాటు నిరాహార దీక్ష సాగిస్తున్న వారికి విద్యార్థుల సంఘం షామియానాలు ఏర్పాటు చేసింది.

మదరాసు, మార్చి 17: నిన్న, మెట్టూరుకు 43 మైళ్ళ దూరంలో ఉన్న ఒక స్థలంలో యాత్రికుల బృందాన్ని తీసుకుని వెడుతున్న ఒక ట్రక్కు కొండలోయలోపడి 11 మంది మరణించారు. 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఉపముఖ్యమంత్రిని నియమించాలి

శ్రీ జె. బి. ముత్యాలరావు సూచన

హైదరాబాద్, మార్చి 17: పెద్దమనుషుల ఒప్పందాన్ని అనుసరించి, తెలంగాణా సభ్యుల నుంచి ఒకరిని ఉప ముఖ్యమంత్రిగా నియమించాలని, కేంద్ర న్యాయ, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జె.బి. ముత్యాలరావు నేడు సూచించారు. తెలంగాణా రక్షణల అమలులో జాప్యం జరగడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి స్థానే, ఒక సీనియర్ తెలంగాణా ఉద్యోగిని ప్రధాన కార్యదర్శిగా నియమించాలని కూడా ఆయన సూచించారు. తెలంగాణా మిగులు నిధులను సక్రమంగా ఆక్కడ వినియోగించడం జరుగలేదని శ్రీ ముత్యాలరావు విచారాన్ని వ్యక్తం చేసారు. ఈ అన్యాయాన్ని వెంటనే తొలగించగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. కేంద్ర డిప్యూటీ మంత్రి నేడు తెలంగాణా ప్రాంతీయ కమిటీ చైర్మన్‌తో ఇతర సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

వరంగల్ జిల్లా సహకార మార్కెటింగ్ కమిటీరద్దుకు ఉత్తరువు:

హైకోర్టులో రిట్‌కు అనుమతి

హైదరాబాద, మార్చి 17: వరంగల్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కమిటీని రద్దుచేయాలని జారీచేయబడిన ఉత్తరువును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో దాఖలు చేయబడిన ఒక రిట్ దరఖాస్తును హైకోర్టు నేడు అనుమతించింది.

1968 ఆగస్టు 26 వ తేదీన వరంగల్ జిల్లా కలెక్టర్ కమిటీపై కొన్ని ఆరోపణలు చేస్తూ ఒక నోటీసు జారీచేశారు.

1968 ఆగస్టు 23 వ తేదీన జిల్లా కలెక్టరు కమిటీని అధిసంధించి, సహకార సంఘాల చట్టం లోని 34(1) సెక్షన్ క్రింద నోటీసు జారీచేయడం ఆశ్చర్యకరమైన విషయమని న్యాయమూర్తి పేర్కొన్నారు.

తెలంగాణాలోని ఆంధ్ర ఉపాధ్యాయుల సంఘం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: తెలంగాణాలో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతీయులైన ఉపాధ్యాయులు శ్రీయుస్సుకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ అసోసియేషన్ అనే పేరుతో ఒకకొత్త సంఘాన్ని మార్చి 16న ఏర్పాటు చేసుకున్నారు.

నిన్న హైదరాబాద్ ఎన్. జి. ఒ హోంలో జరిగిన సమావేశంలో ఈ కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘం చేసిన ఒక ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలిపారు:

జనవరినెలలో తెలంగాణాలో కల్లోలాలు జరుగు చెలరేగినప్పుడు అనేకమంది ఆంధ్రఉపాధ్యాయులు తమ స్వస్థలాలను విడిచి వెళ్ళవలసి వచ్చింది. వారిలో కొంత మంది కల్లోలాలు చల్లారిన తరువాత తిరిగివచ్చారు.

ఇప్పటికీ వాతావరణం అంతసుముఖంగా లేనందువల్ల, చాలామంది తిరిగి రావడానికి వెనుకాడుతున్నారు. తెలంగాణా కల్లోలాలలో నష్టపడిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతున్నది. అప్పనిసరి పరిస్థితిలో స్వస్థలాలు విడిచి వెళ్ళవలసిన కారణంగా ఉపాధ్యాయులు పై నెలలకు హాజరు కాలేకపోయారు. ఆగైర్హాజరీకాలాన్ని డ్యూటీలో ఉన్నట్లుగా పరిగణించాలనిఈసమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. జనవరి,ఫిబ్రవరి నెలలజీతాలుతక్షణంఇవ్వాలి. తిరిగి వచ్చిన ఉపాధ్యాయుల ధన మాన ప్రాణ రక్షణకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. ఆంధ్రప్రాంతీయులైన ఉపాధ్యాయుల తాలూకు వివరాల్ని పూర్తిగా సేకరించి, వారి కోర్కెలను పరిష్కరించే విషయంలో కృషి చేయడానికి ఈ సమావేశం నిర్ణయించింది.

ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన ఈసంఘం మరి ఏ ఇతర సంఘానికి పోటీ సంఘం కాదని, తెలంగాణా ప్రాంతంలో 1600 మంది ఆంధ్ర ఉపాధ్యాయులు ఉన్నందున వీరికోసం ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయ వలసిన అగత్యం ఏర్పడిందని ఈ సమావేశం పేర్కొన్నది. తెలంగాణా జిల్లాల నుండి 100 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు: అధ్యక్షుడు: శ్రీ జి. లోకనాథం. సహ అధ్యక్షుడు శ్రీ టి.నారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ కె. ఎల్.రావు, శ్రీ సి.హెచ్. ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీవి. భీమశంకరశాస్త్రి, కార్యదర్శి: శ్రీ డి. వెంకటప్పయ్య, కోశాధికారి: శ్రీ వై. దేవేంద్రరావు.

రాష్ట్రంలో ప్రస్తుత స్థితిపట్ల కేంద్రం బాధ్యత

శ్రీ తెన్నేటి ప్రకటన

విశాఖపట్నం, మార్చి17: రాష్ట్రంలో భవిష్యత్తురీపాలనా యంత్రాంగంపైన ప్రజాభిప్రాయాన్ని గూర్చి తెలుసుకునేందుకు ఉభయ ప్రాంతాల ప్రజలలోను పరస్పర విశ్వాసం, సుహృద్భావం పునరుద్ధరించేందుకు గైకొనవలసిన చర్యలను గురించి తెలుసుకునేందుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను పర్యటించడానికి ఉద్దేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిణామాలను గూర్చి శ్రీ విశ్వనాథం ఢిల్లీలో ప్రతిరోజు హోంమంత్రి శ్రీ చవన్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిలతో సంప్రతిస్తున్నారు.

ప్రభుత్వ అభిప్రాయంతో సహా అన్ని పక్షాలవారి కోరికలను గూర్చి దర్యాప్తు జరపడానికి ఏపక్షానికీ చెందని ఒక హైకోర్టు న్యాయమూర్తితోగానీ లేదా ముగ్గురు న్యాయమూర్తులతో గాని ఒక కమిషన్‌ను నియమించ వలసిందిగా ఆయన హోంమంత్రి శ్రీ చవన్‌కు ఒక లేఖ వ్రాశారు.

యంత్రాంగం కదులుతున్నదేగాని అయినా వేగంగా పోవడంలేదనీ, అల్లర్లు జరుగుతున్న రోజులలో యంత్రాంగం త్వరితంగా కదిలి వుంటే పరిస్థితి ఇంతగా విషమించి వుండేది కాదని శ్రీ విశ్వనాథం పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ప్రతిరోజు కేంద్రం పరిస్థితిని పరిశీలిస్తూ పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరింపజేసేందుకు, రాష్ట్రప్రభుత్వంలో పూర్తి విశ్వాసం కల్పించేందుకు అవసరచర్యలు గైకొనాలనీ, రాష్ట్రాలపునర్వ్యవస్థీకరణచట్టాన్నను సరించి ఆవిధంగా చర్యగైకొనేహక్కు కేంద్రానికి కలదని ఆయన అన్నారు.

విశాఖ నీటి సప్లయికై ప్రత్యామ్నాయ పథకాలు

గోదావరి జలాల మళ్ళింపు ఖర్చుతో కూడినదని ముఖ్యమంత్రి ప్రకటన

రు 32 కోట్ల అనుబంధ పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 17

విశాఖపట్టణానికి గోదావరి జలాలను గొట్టాలద్వారా మళ్ళించడం అమిత వ్యయంతో కూడుకొన్నదని, దీనికిబదులు మేఘాద్రిగడ్డ లేక హీరమండలం ప్రాజెక్టు గూర్చి ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియచేశారు.

ప్రతిపక్ష సభ్యుల కోత తీర్మానాలను త్రోసిపుచ్చి, రు 32.93 కోట్ల మేరకు అనుబంధ పద్దులను శాసనసభ ఆమోదించింది.

కేంద్ర ప్రభుత్వేతర సిబ్బందికి వేతన స్కేలును, కరువు భత్యాన్ని అమలు పరచడంలో వైఫల్యం చెందినందుకు శ్రీ కె. మునిస్వామి (డి. ఎఫ్.) రాష్ట్రంలో అన్ని ఆఫీసులలో తెలుగును అధికార భాషగా అమలు పరచడంలోవైఫల్యంచెందినందుకువిమర్శిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇటీవల జరిగిన సంఘర్షణలలో ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడంలో, పునరావాసం కల్పించడంలో వైఫల్యం చెందినందుకు శ్రీ సి. వి. కె. రావు ప్రవేశపెట్టిన కోత తీర్మానాలు వీగిపోయాయి. 26 వోట్లు అనుకూలంగా, 68 వోట్లు ప్రతికూలంగా వచ్చాయి.

అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అత్యవసరాలకు నిధులను సేకరించడానికిగల ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వివరాలతో ఒక మెమొరాండం ఆర్థిక కమిషన్‌కు సమర్పించింది. నిధులనుండి వ్యయాన్ని క్షామ నివారణ కార్యక్రమాలకు మళ్ళించిందని, క్షామ ప్రాంతాలపట్ల నిర్లక్ష్యం వహించారనడంతో నిజంలేదని ముఖ్యమంత్రి అన్నారు.

చాలా ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొన్నది. జనగాంలో రు. 40 వేల వ్యయం కాగల స్కీమును పరిశీలిస్తున్నారు.

కొత్తగూడెం బొగ్గు గనులలో రిట్రెంచ్ అయిన సిబ్బందిని తిరిగి చేర్చుకొనడానికి ప్రయత్నాలు చేశారు.

విశాఖపట్టణానికి మంచినీటి సౌకర్యం కల్పించే నిమిత్తం గోదావరి జలాలను గొట్టాల ద్వారా మళ్ళించడం అధిక వ్యయ ప్రయాసలతో కూడినపని అవడం వలన దానిపట్ల తనకు ఆసక్తి లేదని, ఇందుకు బదులు మేఘాద్రిగడ్డ స్కీము లేక హీరమండలం ప్రాజెక్టు గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణాను నిర్లక్ష్యం చేసి, ఆంధ్ర ప్రాంతానికి ప్రణాళికలలో ఎక్కువ నిధులను వ్యయం చేశారని శ్రీమతి ఈశ్వరీబాయ్ చేసిన విమర్శను ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు. 3 ప్రణాళికా కాలంలో తెలంగాణా అభివృద్ధికి తక్కువ మొత్తం ఖర్చు పెట్టారనడం నిజం కాదు. 3 ప్రణాళికలలో మొత్తం రాష్ట్రానికి రు. 778 కోట్లు ఖర్చు అయినది.

శ్రీమతి ఈశ్వరీబాయ్: "ఆంధ్రలో ప్రభుత్వం రు. 123 కోట్లు ఖర్చుచేసింది. మిగులు నిధులను అసలు ఖర్చే చేయలేదు. వాటిని ఆంధ్ర ప్రాంతంలో వినియోగించారు.

ముఖ్యమంత్రి: "అసలు వివరాలను సభ్యురాలు సక్రమంగా అర్థం చేసుకోలేనందుకు విచారిస్తున్నాను. బహుశా ఆమెకు చెప్పినవారుసరియైన సమాచారం ఇవ్వలేదు."

శ్రీమతి ఈశ్వరీబాయ్: "నాకు సలహాదారులు ఎవరూ అక్కరలేదు. నాకు ఎవరూ బోధించ నవసరంలేదు. ప్రభుత్వ నివేదికను అనుసరించే నేను చెప్పాను."

శ్రీ బి. అచ్చన్న: "ముఖ్యమంత్రి నిందారోపణలు చేయకూడదు."

ముఖ్యమంత్రి: "నేను ఆరోపణ ఏదీ చేయలేదు. ముఖ్యమైన అనేక అంశాలపై సరిగ్గా సలహా నివ్వడానికి అమెరికన్ సెనేటర్లకు సాంకేతిక నిపుణులున్నారు. ఒక్కొక్కప్పుడు "బుద్ధి శుద్ధి" కూడా చేస్తుంటారు. (నవ్వు)

శ్రీమతి ఈశ్వరీబాయ్: "మెదడు శుద్ధి" చేయించుకోడానికి నాకు అటువంటి సలహాదారులు లేరు.

ముఖ్యమంత్రి: నేను ఈ సభ్యురాలును ఉద్దేశించి మాట్లాడడం లేదు. ముఖ్యమైన అంశాలపై మన ఆఫీసర్లనుండి మనం సలహా పొందుతూ ఉంటాం అని మాత్రమే నేనన్నాను. అందులో తప్పేమీ లేదు.

దీనికిముందు శ్రీ ఆర్. మహానంద (డి. ఎఫ్.) అనుబంధ పద్దులపై చర్చ ప్రారంభిస్తూ, మిగిలిపోయిన ప్రణాళికా పథకాలను అమలుపర్చడంలో ప్రభుత్వజాప్యాన్ని విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి, ఆర్థిక వనరులను వికేంద్రీకృతం చేయాలని అన్నారు.

అనావృష్టి ప్రాంతాలలో సహాయక పథకాలకు ప్రభుత్వం తగినంతగా డబ్బు ఖర్చు పెట్టలేదని శ్రీ కె. ఈశ్వరరెడ్డి, (కమ్యూనిస్టు మార్క్సిస్ట్) విమర్శించారు.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం శీఘ్రగతిని గట్టి చర్యలు గైకొనకపోతే, ప్రత్యేక తెలంగాణా ఆందోళన మరింత తీవ్రరూపం ధరించే ప్రమాదం ఉన్నదని, ప్రజలను శాంతపర్చడం అప్పుడు ఎవరితరం కాదని శ్రీ బి. అబ్రహాం (కమ్యూనిస్టు) హెచ్చరించారు.

శ్రీ ఎ. రామారావు (జనసంఘం) సింగిల్ పాయింట్ అమ్మకంపన్ను విధించాలని కోరారు.

లక్షకుపైగా జనాభాగల కొత్తగూడెం పట్టణానికి ఇంతవరకు 'సివిల్ కౌన్సిల్'

రాష్ట్రంలో యితరచోట్ల కూడా అసెంబ్లీసమావేశాలు

లేకపోవడంపట్ల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. పిచ్చయ్య విచారం వెలిబుచ్చారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలు భాయి, భాయి లన్నరోజులలో పశ్చిమకృష్ణా మెంగపేరెంటే ప్రభుత్వ కార్యాలయాలలో కొన్ని ప్రధానమైనవాటిని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో నెలకొల్పాలని శ్రీ కె. మునుస్వామి (డి. ఎఫ్.) సూచించారు. శాసనసభ సమావేశాలను ఇతరచోట్ల కూడా ఏర్పాటు చేయడం సముచితమని ఆయనసెలవిచ్చాన్నారు

శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ప్రసంగిస్తూ తెలంగాణా ప్రాంతాన్ని అలక్ష్యం చేసి, ప్రభుత్వం ఆంధ్రలో హెచ్చునిధులు ఖర్చు పెట్టిందని ఆరోపించారు. ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్ల వివరాలను అందజేయడంలో ముఖ్యమంత్రి విఫలులైనారనిఅన్నారు ఆమె. హవుసింగ్ బోర్డు క్రింద ఇళ్ళ కేటాయింపులలో బోలెడంత అన్యాయం జరిగిందని కూడా శ్రీమతి ఈశ్వరీబాయి విమర్శించారు. హవుసింగ్ బోర్డుకు సంబంధించిన మొత్తం ఖర్చు ఒక వైపు తెలంగాణా పద్దులో చేర్చినప్పటికీ, ఈ బోర్డు కేటాయించిన ఇళ్ళలో పదింట తొమ్మిది ఆంధ్ర ప్రాంతీయులకు పోగా, తెలంగాణా వారికి ఒకటిమాత్రమే లభించడం జరిగిందని ఆమె అన్నారు. తెలంగాణా జిల్లాలలో ఇంత పెద్ద ఆందోళన జరుగుతుంటే తెలంగాణా మంత్రులెవరికీ కూడా అక్కడికి వెళ్ళి చూసే గుండెధైర్యంలేకపోయిందని శ్రీమతి ఈశ్వరీబాయి విమర్శించారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం రానురాను విస్తృతరూపం ధరిస్తున్నట్లు కనిపిస్తున్నదని, ఈపరిస్థితిలో ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వడంమంచిదని శ్రీ టి. సత్యనారాయణ (డి. ఎఫ్) అన్నారు.

శ్రీ లక్ష్మీ యాగం

పిలవారు, మార్చి 17: ఇక్కడ శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో వచ్చేనెల ప్రారంభంలో శ్రీసత్యయుక్తంగా శ్రీ శ్రీలక్ష్మీ యాగం నిర్వహించడానికి పాంచజన్య పరిషత్ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎన్. శేషాచార్యులు, ఉపాధ్యక్షుడు శ్రీ వందవాశి హనుమంతరావు, కార్యదర్శి వి. ఎస్. ఎన్. మూర్తి ప్రభృతులు శ్రద్ధవహించి పనిచేస్తున్నారు. కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక సార్వ్యసంఘం ఏర్పడింది.

సర్వీసుల విషయంలో ప్రాంతీయ సంఘం జోక్యం

ఎన్. జి. ఓ. నాయకుడు శ్రీరాములు విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: గత రెండు మాసాలలోనూ తనపై వచ్చిన అన్ని రకాల ఆరోపణలనూ తొలగించి తన్ను తాను సరిదిద్దుకోవడంలో ప్రభుత్వం విఫలమైనదని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో విమర్శించారు. పైగా ప్రభుత్వం తప్పు చేసినట్లు క్షమాపణ చెప్పుకునే దోరణిని చేపట్టినదని ఆయన అన్నారు.

సర్వీసుల విషయంలో తెలంగాణాప్రాంతీయ సంఘం అధికారాలను గురించి శ్రీ శ్రీరాములు ప్రస్తావించారు. రాజ్యాంగం 371వ సూత్రం క్రింద 1958లో ప్రాంతీయ కమిటీ ఏర్పడేటప్పుడు 'సర్వీసుల' విషయం తెలంగాణాప్రాంతీయ సంఘంలో చేర్చబడలేదని ఆయన స్పష్టం చేశారు.

"అందువల్ల ప్రాంతీయ సంఘం సర్వీసుల విషయంలో పేచీలాంటూ తమకు అన్యాయం జరిగిందని ప్రకటించటం చెప్పుకోవడం విడ్డూరం కలిగిస్తున్నది. ప్రాంతీయ సంఘం సర్వీసులపై నివేదికలు అందజేసి, వ్యక్తిగత సందర్భాలలో కూడా వాదిస్తున్నది. ప్రాంతీయ కమిటీ అధికారంలో లేని విషయాలు ఇవి. ప్రభుత్వమైనా ఈ పద్ధతి ప్రాంతీయ సంఘం అధికారాలకు భిన్నమని, ఈ దోరణిని అరికట్టడానికి ప్రయత్నించక పోవడం శోచనీయం"— అన్నారు శ్రీ శ్రీరాములు.

తెలంగాణా ఆఫీసర్ల సంఖ్య అధికంగా ఉన్నదని చెప్పడం కూడా మా ఉద్దేశం కాదని మేము స్పష్టం చేయదలిచాము. వారిని గురించికాని మరి ఎవరిని గురించికాని నిందవేయడం మా అభిప్రాయం కానేకాదు. వారిలో చాలామంది ఆదర్శమైన ఆఫీసర్లు ఉన్నారు. ప్రాంతీయ తత్వానికి పూర్తిగా అతీతులైన ఆఫీసర్లు ఎందరో ఉన్నారు. ఆంధ్ర ప్రాంతంలోని పెక్కు ప్రదేశాలలో తెలంగాణా కలెక్టర్లతో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులు అసంఖ్యాకంగా ఉన్నారు. వారిని గురించి నిందించవలసిన పని ఎంతమాత్రం లేదు. ఈ ఆఫీసర్లకు కూడా ప్రాంతీయ భయాలేవీలేవు. అయితే, దురదృష్టకరమైన విషయమేమంటే, అసలు ఈ ఉద్యోగాలతో సర్వీసులతో ప్రత్యక్షంగా ఏమాత్రం సంబంధం లేనివారు ఈ ఉద్యోగాల సమస్య బాధ్యతను తమపై వేసుకుని మాట్లాడడం ప్రారంభించారు. అందుచేత వాతావరణం కలుషితం కాసాగింది.ఒక ఆంధ్ర ఆఫీసర్‌కు కాని,తెలంగాణా ఆఫీసర్‌కు కాని, ఉద్దేశాలు అంటగట్టడం సౌష్ఠవమైన పరిపాలనకు శ్రేయస్కరం కాదు. ఈ విధమైన బాధ్యతారహిత దోరణులను అరికట్టలేకపోవడం ప్రభుత్వంచేస్తున్న పెద్ద తప్పిదం. తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరిగిందని ఇంతగా చెబుతున్నారు కాని, ఆంధ్ర ప్రాంత ఉద్యోగుల పరిస్థితిని గురించి ఒక్క మాట కూడా వినిపించలేదు.

1953 అక్టోబర్‌లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి వేరుచేసి, ఆంధ్ర రాష్ట్రాన్ని రూపొందించడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో వివిధ హోదాలలో ఉద్యోగాలు భర్తీ చేయడానికి, మదరాసు నుండి వచ్చిన ఆంధ్ర ఆఫీసర్ల సంఖ్య చాల లేదు. ఆంధ్ర సిబ్బందికే పెద్దఎత్తున ఇటువంటి పదవులకు ప్రమోట్ చేయడం జరిగింది. ఆ తరువాత మూడేళ్ళలోపుగా ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రావతరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగినప్పుడు, ఒక గ్రేడ్ లోని ఆంధ్ర ఆఫీసర్లలో హెచ్చుమందికి మూడేళ్ళ కంటె ఎక్కువ సర్వీసు ఉన్నట్లు చెప్పడానికి వీల్లేకపోయింది.

ఈ దృష్ట్యా చూచి నట్లయితే, కొత్తరాష్ట్రంతో కలిసిన తెలంగాణాలోని ఆఫీసర్లతోపోల్చి నట్లయితే, ఆంధ్ర ఆఫీసర్లకు స్పష్టంగానే అసౌకర్యమే అని చెప్పవచ్చు. ఆంధ్ర సిబ్బంది గురికావలసి వచ్చిన ఈ అసౌకర్యాన్ని ఎవరూ గమనించినట్లు లేదు.

రాజ్యాంగంలోని 371వ అధికరణాన్ననుసరించి రాష్ట్రపతి జారీ చేసిన 1958 ప్రాంతీయ సంఘం ఉత్తర్వులో, ఈ కమిటీ తాలూకుఅధికారాలు, బాధ్యతలు స్పష్టంగా నిర్వచించడం జరిగింది. ప్రాంతీయ సంఘం బాధ్యతలలో, సర్వీసులకు సంబంధించిన విషయాన్నిచేర్చలేదు. ప్రాంతీయ సంఘం ఇపుడు ఈ ఉద్యోగాలసమస్యను పైకి తీసుకునివచ్చి, అన్యాయంజరిగిందని వేలెత్తిచూపడం ఆశ్చర్యకరంగా ఉన్నది. సర్వీసులను గురించి ప్రాంతీయ సంఘం నివేదికలను పంపిస్తూ ఉన్నది. కొందరు వ్యక్తుల విషయంలో కూడ వాదన చేస్తూ ఉన్నది. ఇది పూర్తిగా ప్రాంతీయ కమిటీ అధికార పరిధికి సంబంధించనివిషయం. ఈ పద్ధతి ప్రాంతీయ సంఘం బాధ్యతలకు ఎంతవరకు అనుగుణమో వివారించిప్రభుత్వం ఈ దోరణిని నిరోధించడం గూడా జరుగలేదు. ప్రాంతీయ సంఘం ఉద్యోగులలో ఒక వర్గం వారి కోర్కెల కోసమే ఆందోళన సాగించడం వల్ల, మరో ప్రాంతానికి చెందిన అసంఖ్యాక ఉద్యోగుల కోర్కెలు, ప్రభుత్వ దృష్టిని, శాసనసభ దృష్టిని ఆకర్షించలేక, వారికితగిన మద్దతు లేకుండా పోయింది. రాష్ట్రపతి ఉత్తర్వులో లేని విధంగా, ప్రాంతీయ సంఘానికి ఈ ప్రత్యేకాధికారాన్ని దత్తం చేయడానికి ప్రభుత్వం సిద్ధ పడితే, ఆంధ్ర ఉద్యోగులకు కూడా ఈవిధమైన కమిటీ నొకదానినిఏర్పాటు చేయడం న్యాయమని చెప్పవలసి వస్తుంది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. ఆధారం లేని అసంబద్ధమైన ఆరోపణలు నిరాధారమని ఋజువు చేసే సవివరమైన సమాచారాన్ని ప్రభుత్వం అధికార రీత్యా ప్రకటించాలనివిడంబరంను బమ్మ చేయాలని కోరు తున్నాను.

కమిటీలు వేసినందువల్ల, కమిషన్లనియమించినందువల్ల సమస్య పరిష్కారంకాలేదు. కేంద్ర హోం కమిటీ సహాయంతో సర్వీసుల సంలీనం చాలా వరకు పూర్తి అయింది. ఈ కమిటీనే తిరిగి అవే అభ్యంతరాలను, కోర్కెలను పరిశీలించడంవల్ల ప్రయోజనంలేదు. ఇది కాలచక్రాన్ని వెనక్కు నెట్టడమే అవుతుంది. ఈ సమస్యలకు చాలా వరకుమనో గతమైన అసంతృప్తి హేతువు. అందరూకలిసి ఉమ్మడిగ సమైక్యంగా కృషిచేస్తే సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవచ్చు.

విషంకలిపిన సారా తీసుకుని 7 గురి మృతి

వారణాసి, మార్చి 17: వారణాసిలో గత 3 రోజులలో విషం కలిసిన సారా తీసుకొని 7 గురు మృతిచెందినట్లు పోలీసులు నేడు తెలిపారు.

వాయిదాలలో ట్రాన్సిస్టర్



ఇప్పుడే ... 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి. వ్రాయండి.

TELE-CENTRE (APV-10), Post Box No 1484, Delhi-6.

ఆంధ్రప్రదేశ్‌లో రాగిగనుల వినియోగం

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూ ఢిల్లీ, మార్చి 17: దేశంలో రాగి కొరత ఎక్కువగా ఉన్నందున బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇటీవల నిపెట్టిన రాగిగనుల సద్వినియోగానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నదని కేంద్ర పెట్రోలియమ్, రసాయనిక ద్రవ్యాలు, గనులశాఖ సహాయ మంత్రి శ్రీ జగన్నాథరావు లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ రంధాకర్ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రతి ఏటా 5 వేల టన్నుల రాగిని దిగుమతి చేసుకోవలసి వస్తున్నదని తక్షణావసర ఒక ప్రైవేట్ కంపెనీ ఏడాదికి 9000 టన్నుల రాగి ఉత్పత్తి చేస్తున్నదని మంత్రి తెలియజేశారు. 1973—74 సంవత్సరం నాటికి ఈ కంపెనీ రాగి ఉత్పత్తి 16 వేల టన్నులకు పెరుగగలదని అన్నారు. బ్రిటిష్‌కంపెనీ స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనను మంత్రి త్రోసిపుచ్చారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో రాగి ఉత్పత్తికి వీలయిన గనులు కనుగొన్నట్లు అంతకు ముందు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల, నల్లగొండ,బండాలపెట్ట, దొకుంట ప్రాంతాలలో రాగి, సీసం, మొదలైన నిధి నిక్షేపాలు ఉన్నట్లు తేలింది. ఆంధ్రప్రదేశ్‌లో డ్రిల్లింగ్ పనులు కొనసాగినవి.

45 మంది అల్లరి పిల్లలకు పాఠాలు చెప్పేటప్పటికి **తలనొప్పి** పెట్టేస్తుంది.

అంటున్నారు శ్రీమతి శోభా చినచినకర్, హైస్కూల్ టీచరు



అనాసిన నాకు శీఘ్రంగ నివారణ నిచ్చేటంత శక్తిగలది



అనాసిన్ పిల్లలకు కూడ నమ్మకమైనది

అనాసిన్ శక్తిగలది. ఎందుకంటే ప్రపంచమంతటా డాక్టర్లు హెచ్చుగా సిఫారసుచేసే నొప్పినివారణౌషధము దానిలో ఎక్కువగా ఉంది. అనాసిన్ ఎంతో నమ్మకమైనది. ఎందుకంటే, అది డాక్టరు మందువలె వైజ్ఞానికంగ పరివిధము చేయబడింది. అందుచేతనే, యావద్భారత దేశంలో అనాసిన్ ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పి నివారిణి. తలనొప్పి, జలుబులు, ఫ్లూ, ఒళ్ళునొప్పులు, పంటినొప్పి, ఋతుకాలం నొప్పులకు అనాసిన్ తీసుకోండి.

అనాసిన్ శక్తిగల,నమ్మకమైన నొప్పినివారిణి

A-33-D

Read Usnet Geoffrey Manners & Co. Ltd.

నీటిపారుదలకు గొట్టపు మావులు

పోటిని సామర్థ్యమైన

RMT

ఆర్ ఎమ్ టి కేలిక్స్ కోర్ డ్రిల్స్ మరియు పంపింగ్ సెట్లతో త్రవ్వకోండి. ఇవి

విల్లియర్స్

పెట్రోల్/కెరోసిన్ ఇంజిన్లతో నడుస్తాయి.



విల్లియర్స్ మాస్క్ 25 హెచ్‌ఎస్ (256 సిసి)

GREAVES

Integrity in Industry

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్

మద్రాసు—19, సెకెండ్ లైన్ బీచ్

బెంగుళూరు—అరుణ మేన్షన్స్, 78/1 జయచామరాజేంద్ర రోడ్

కోయంబత్తూరు—ఇండియా హౌస్, ట్రిచీ రోడ్

హైదరాబాద్—షకార్ భవన్, సెక్రెటేరియట్ రోడ్



ఆర్‌ఎమ్‌టి కేలిక్స్ కోర్ డ్రిల్

IC-66-19A TEL

సంగ్రహ ప్రకటనలు

కావలెను

విజయవాడ — తాడేపల్లిలోగల మా పెట్రోలు బంకులో పనిచేయువారు కావలెను. నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్సు ఏలూరురోడ్, విజయవాడనందు స్వయంగా కలుసుకోవచ్చును.

క్లీనర్లు — మద్రాసు రహదారిమీద విజయవాడ — తాడేపల్లిలోగల మా పెట్రోలు బంకువద్ద క్యాంటీను నడుపుటకు ఆసక్తిగల వారు నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్సు, ఏలూరు రోడ్, విజయవాడనందు స్వయంగా కలుసుకోవచ్చును.

WANTED

వైర్‌లెస్ ఆపరేటర్లుగను, స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, ఉద్యోగములుచేయుటకు, ట్రెయినింగ్ ఈ కాలేజీలోనే పొందండి. వివరములకు విద్యార్హతలు తెలుపుచు 50 పై. పంపండి. స్టయిపెండుకలదు.

Indian T. T. College (Recognised)
4/13 Brodipet, Guntur-2.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే నడుపబడు అగ్రికల్చరల్ కోర్సులకు శిక్షణ ఇవ్వబడును. శిక్షణ మూడుమాసములు. బోధన తెలుగులో యుండును.

విద్యార్హతలు: ఎనిమిదవతరగతి ప్యాసయి యుండవలెను. ఎస్. ఎస్. ఎల్. సి లేక హెచ్. ఎస్. సి పందు ప్యాసు లేక ఫేలయిన విద్యార్థిని విద్యార్థులుచేరవచ్చును. ఉత్తీర్ణులయిన వారు ఫీల్డుమెన్ 2 గ్రేడుగను, ప్లాంటు... టీచర్లుగనుపనిచేయవచ్చును. వివరములకు సూపరింటెండెంటు శ్రీ తిరుమల అగ్రికల్చరల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, ధవళేశ్వరం, రాజమండ్రి ఒక రూపాయి ఎమ్. ఓ. చేసి అప్లికేషన్ పొందుపొందవచ్చును.

టెండరు నోటీసులు

గుడివాడ మునిసిపాలిటీ

120 వైటుసాయులుదిమ్మలు సరఫరా చేయుటకు, సీలువేసిన టెండర్లు ది. 23—3—69వ. తేదిసాయంత్రం 4—00 గంటలలోగా గుడివాడ మునిసిపల్ సెక్రటరీ గారిచే స్వీకరించబడును. టెండరుఫారము, స్పెసిఫికేషను ఫారము రూ 2 —లు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. టెండరుతోపాటు రూ 350 — లు డిపాజిట్లు చెల్లించవలెను. అట్లు అందుకొనబడిన టెండర్లు, ఆ రోజు సాయంత్రం 4—30 గంటలకు, అప్పటికి హాజరులోనున్న టెండరుదారుల ఎదుట తెరువబడును.

మునిసిపల్ సెక్రటరీ.

వేలం నోటీసు

పూలపల్లి గ్రామ పంచాయతీ

రామచంద్రపురం తాలూకా, పూలపల్లి గ్రామపంచాయతీ ఈ దిగువ సదరు రించినవాటికి ఈ దిగువసంతకముచేసినవారి చేగాని వారి అనుమతిపొందిన ప్రతినిధి చేగాని ది 22—3—1969 తేదీ శనివారము ఉదయం 10—00 గంటలనుండి తపసంపాదు చెరువుగట్లపైవున్న కొబ్బరిచెట్ల ఫలసాయము వేలంపాటయును, పంచాయతీ చెరువులలో చేపలు పట్టుకొనుహక్కు పాట 12—5—1969తేదీసోమవారము ఉదయం 10—00 గంటలనుండి వేలంపాట జరుపబడును. కొబ్బరిచెట్ల ఫలసాయపాటకు రు 100—00 లు, చేపలపాటకు రు 100 లు డిపాజిట్టుకట్టి పాటలో పాల్గొనవచ్చును. తదితరవిషయములు తెలుసుకొనగోరువారు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. అప్పారెడ్డి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, పూలపల్లి.

రీ టెండరు నోటీసు

సాలూరు మ్యునిసిపాలిటి

ఈ మ్యునిసిపాలిటీలో పనిచేయుచున్న స్కావెంజర్లకు మరియు స్వీపర్లకు 2 రెట్లు యూనిఫారములు 5 వెండర్లు కట్టుటకు గాను ది 31—3—69 తీ సాయంకాలం 4 గంటలవరకు సెక్రటరీగారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడి ఆదేరోజున 4—30 గంటలకు టెండరుదారుల సమక్షమున గాని లేక వారి అనుమతి పొందిన ఏజెంట్ల సమక్షమున గాని తెరువబడును.

ఎస్టిమేటు మొత్తం రూ. 19,500—
టెండరు ధరావత్తు రూ. 490—
టెండరు షెడ్యూలు ఖరీదు రు.1—02

టెండరు ధరావత్తు మ్యునిసిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు పెట్టవలెను. లేనిచో అట్టి టెండరు అంగీకరించబడదు. టెండరు ఖాయపడిన పిదప సెక్యూరిటీ డిపాజిట్ రూ. 490— లు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

ఆర్. రామారావు.
సెక్రటరీ.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములకు ట్రెయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్హతలు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised),
Suryaraopet, Vijayawada-2.

నోటిఫికేషన్

ఆదోని మునిసిపాలిటీ.

స్టేషనరీ సామాను 1969—70 సం కు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు రు 100 — ధరావతుసొమ్ము డిపాజిట్టుతో 25—3—69 సా. 4 గం. వరకు సెక్రటరీచే కోరడమైనది.

సప్లయిచేయవలసిన స్టేషనరీ స్పెసిఫికేషను వివరములు రు 1 — చెల్లించి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) జి. నారయ్య,
సెక్రటరీ.

వేలం నోటీసు

సింహాచలం దేవస్థానం

విశాఖపట్నం తాలూకా శ్రీ సింహాచలం దేవస్థానం వారి (1) బంజరు తోట (సింహాచలం స్టేషను ఎదురు) (2) గోశాలతోట (3) రామస్వామిపేరువు తోట (4) ఉద్యానవనంలోని 5) బుచ్చిరాజుపాలెం తోట (6) పుల్లేటికుర్ర తోట (7) సీతారామస్వామివారి తోట (8) అడవివరంతోట (9) చిత్రాడవారితోట (10) లోవపాలెంతోట అనే తోటలలో వున్న మామిడి, జీడి, పనస మొదలైన చెట్ల ఫలసాయము 1378 వ ఫసలీలో అనుభవించుటకు ది 26—3—69 తీ మధ్యాహ్నం 3 గం. లకు దేవస్థానం ఆఫీసుకద్ద బహిరంగ వేలంపు వేయబడునుగాన పాటాదారులు వేలంపాటలో పాల్గొనవలెను. వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొన వచ్చును.

పి. కె. చౌదరి,
సెలక్షన్ గ్రేడు డిప్యూటీ కలెక్టరు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, సింహాచలం దేవస్థానం.

టెండరు నోటీసు

పి. గన్నవరం పంచాయతీ సమితికి చెందిన పుల్లేటికుర్రు రూరల్ కమ్యూనిటీ సెంటరు నిర్మాణమునకు రు. 5000— లు (అంచనా రూపాయలు లోపు) కలపను 10 అడుగుల నుండి 12 అడుగుల పొడవు 10 అం. ల చెక్క వచ్చే నిడుపాటి దూలములు, వాసాలు మొదలగునవి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ది 27—3—69 తేది సాయంకాలము 4 గం. ల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే తీసుకొనబడును. మరియు ఆదేరోజున సాయంకాలము 4—30 గంటలకు టెండర్లు దాఖలు చేసినవారి సమక్షములో వారి ఎదుట టెండర్లు తెరువబడును.

1. టెండరు దాఖలు చేయువారు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే గాని, వారిచే నియమించబడిన వారిచేగాని ఎంచుకొనబడును.
2. టెండరు దాఖలుచేయు ప్రతి ఆసామి టెండరుతో పాటు రు. 250— లు ధరావత్తు చెల్లించవలెను. ఈ ధరావత్తు సమితి కార్యాలయములో గాని, రాజోలు సబ్ ట్రెజరీలోగాని పి. గన్నవరం సమితి ఫండ్సుకు చెల్లించవలెను. అటాగు సొమ్ము చెల్లించిన రశీదుగాని, చలానుగాని జత పరచని టెండరు ఆమోదించబడదు.
3. కారణము తెలుపుపర్చకుండగనే ఏదైనా టెండరుగాని, లేక అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు అధికారము కలిగియుండును.
4. టెండర్లు తెల్ల కాగితముపై వ్రాసి దాఖలు చేయవచ్చును. టెండర్లలో ఉదహరించు రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. టెండర్లలో కొట్టివేతలుగాని, దిద్దుబాట్లుగాని ఉన్న యెడల అవన్నియు టెండరు దాఖలుచేయు ఆసామి పూర్తి సంతకముతో ఉండవలెను.

ఈ నోటీసులో తెలియపర్చిన షరతులకు, టెండర్లు భిన్నముగ దాఖలు చేసిన యెడల అవి నిరాకరించబడును.

(సం) కె. బలరాముడు,
Block Dev. Officer. పి. గన్నవరం.

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా ప్రత్తిపాడుతాలూకా అన్నవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానము 1969—1971 సం.రములకు అనగా ది 1—4—1969 నుండి 31—3—71 వరకు దేవస్థానం తాలూకు రశీదుపుస్తకములు వగైరా అచ్చువేయుటకు సీల్డు టెండర్లు ది 25—3—1969 తేది 2 గంటలలోగా కోరబడుచున్నవి. తీసికొనబడిన టెండర్లు ఆదేరోజున సాయంత్రం 3—00 గంటలకు తెరువబడును. సెక్యూరిటీ డిపాజిట్టు రూ 100 — (అక్షరాల వందరూపాయలు మాత్రం) దేవస్థానం ఆఫీసులో ముందుగా చెల్లించవలెను. ఇతర షరతులకు, వివరములకు ఆఫీసు వేళలలో తెలిసికొనవచ్చును.

ప్రాంతపుస్తకములు 1/8 డెమ్మీసైజు నుమారు	2,000
భోగం, కేశఖండన పూజలు వగైరా వగైరా 1/16 డెమ్మీ సైజు నుమారు	8,000
ఆఫీసుపుస్తకములు, రిజిష్టర్లు ఫారములు వగైరా.	

అన్నవరం, (సం) గంపా గోపాలరావు. బి.ఏ.
10—3—'69. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సీల్డు టెండర్లు

నగరి గ్రామ పంచాయతీ
Roc. No. 41/69 A1 Dt. 11-3-69

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రిందకనిన పనులుచేయుటకు సీల్డు టెండర్లు 24.3.1969 తేది సాయంత్రం 3—00 గంటలవరకు తీసుకొనబడి, ఆదే రోజున 3—05 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షములోనుండిన టెండర్లు తెరువబడును. టెండరు వేయువారు క్రింద కనిన డిపాజిట్లు కట్టి టెండరు వేయవలెను. డిపాజిట్లు కట్టని టెండరు నిరాకరించబడును. తదితర విషయములు ఆఫీసు పనిచేయుకాలములోతెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు	కట్టవలసిన మొత్తం డిపాజిట్టు
1. గ్రామపంచాయతీ ఆఫీసు భవనమునకు ప్రహరీగోడలు వగైరాలు కట్టుట.	5000	250.00
2. నగరి శ్మశానమునకు చుట్టు ప్రహరీగోడ వగైరాలు కట్టుట.	5000	250.00

(సం) ఎస్. చిన్నస్వామి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు

ప్రొద్దుటూరు మునిసిపాలిటి

ఎల్. ఐ. జి. హెచ్. స్కీము క్రింద 4 క్వార్టర్లు నిర్మించుటకు సీల్డు టెండర్లు ప్రొద్దుటూరు మునిసిపల్ సెక్రటరీచే 25—3—69 సా. 4 గం. వరకుతీసుకొని ఆదేరోజు సా. 4—30 గం. కు తెరవబడును. పని ఎస్టిమేటు ఖరీదు రు. 49,000— టెండరుషెడ్యూలు రు 5— చెల్లించి 17—3—69 నుండి 24—3—69 వరకు ఆఫీసు వేళలలో మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును. టెండరుతో రు 2480 — ధరావతు చెల్లించవలెను.

సెక్రటరీ — ఇన్‌చార్జి.

వేలం ప్రకటన

రాజమండ్రి మునిసిపాలిటి

1969—70 వ సంవత్సరమునకు మార్కెట్లలోను, కభేళాలు వగైరాలలోను, ఫీజులు వసూలు చేసుకొనుహక్కును రాజమండ్రి మున్సిపల్ సెక్రటరీగారిచే ది. 25—3—69 వ తేది ఉదయం 10 గంటలకును, దరిమిలా రోజులలోను పాటముగియువరకు మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. వేలంపాట షరతులు తదితరవిషయములు, వేలంలో పాట పాడ ఉద్దేశించిన వారు ఇందుకుసంబంధించిన తూర్పుగోదావరిజిల్లా గెజిట్టులోకల్ అండ్ మ్యునిసిపల్ సీటులో 1969 వ సంవత్సరపు మార్చి నెల ఎక్స్‌ట్రార్డినరి గజిటుగా ప్రచురణ కాబడిన నోటిఫికేషనులోని షరతులు డిపాజిట్లు తదితరవివరములు మ్యునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) గుణశేఖరుమార్,
మ్యునిసిపల్ సెక్రటరి ఇన్‌చార్జి.

టెండరు నోటీసు

విజయనగరం మునిసిపాలిటీ

1969—70 వ సంవత్సరమునకు, అనగా ది 1—4—69 దినుండి 31—3—70 వ తేదీవరకూ, ఈ దిగువతెలియపరచిన, సరుకులను, సప్లయిచేయుటకుగాను, సీలువేసిన టెండర్లు, ఈ దిగువసంతకందారుచే, మ్యునిసిపల్ ఆఫీసులో ది 4—4—69 వ తేది సాయంత్రం 4—00 గంటలవరకూ తీసుకొనబడును. టెండర్లు, ఆదేరోజున సాయంత్రం 4—30 గంటలకు, టెండరుదార్లు, లేదా, వారి అధికారము పొందిన ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

స్పెసిఫికేషన్ నిబంధనలతో, టెండరు షెడ్యూళ్ళు రూ 5 — లు (వాపసుచేయబడదు) చెల్లించి, ది 20—3—69 వ తేది లగాయతూ, మ్యునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

కావలసిన సరుకులు: పశు గ్రాసపుసరుకులు, ఇతర సామగ్రి, విద్యుత్తు కనెక్షన్లు కట్టుట మొదలగునవి.

మ్యునిసిపల్ ఆఫీసు, (సం) పి. మార్టిన్,
విజయనగరం. సెక్రటరి.

వేలము నోటీసు

టి. టి. డి. కోఆపరేటివు స్టోర్సు లిమిటెడ్
తిరుపతి.

ఖాళీ గోనెలు, టిన్నులు, డీల్‌వుడ్‌కేసులు, ఇతర చిల్లరసామానులు బహిరంగ వేలములో దిగువ సంతకందారుచే 26—3—69 ఉ. 11 గం. కు తిరుపతిలోని టి. టి. డి. కోఆపరేటివుస్టోర్సు వద్ద అమ్మడమగును.

షరతులునిబంధనలు మామూలే.

సుమారు మొత్తములు.

1.	ఖాళీగోనెలు	4000
2.	ఖాళీటిన్నులు. 1 రకం.	2000
	2 వ రకం	2500
3.	డీల్‌వుడ్‌కేసులు	150
4.	వాడిన లారీ టైర్లు	4
5.	ఇతరచిల్లర ఆయిటములు	10 లాట్లు
6.	సైకిల్సు	2

(సం) కే. అనంతాచార్లు,
సెక్రటరి.

కాంబేతీరంలో నూనె అన్వేషణ

బర్మా కంపెనీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 17: బర్మా నూనె కంపెనీ మరి కొన్ని చిన్న సంస్థల సహకారంతో కాంబే సింధుశాఖ తీర ప్రాంతాన నూనె అన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహించడానికై తన సంసిద్ధతను భారత ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం ఉన్నది.

బర్మా నూనె కంపెనీ ప్రతిపాదనవలన, ఈ విషయంలో నూనె, సహజ వాయువుల కమిషన్ ప్రణాళికలకు ఎట్టి అంతరాయం కలుగ బోదు. పైగా అస్సాంలో నూనె అన్వేషణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్న ఆయిల్ ఇండియాసంస్థ పద్ధతులుంటే ఇది ఒక చక్కని పోటీకి దోహదం చేయ గలదు.

బర్మా కంపెనీ ప్రతిపాదనవలన మరొక ప్రయోజనం కూడా ఉన్నది. కాంబేలో క్రూడ్ ఆయిల్ లభ్యమైనట్లయితే, బర్మాషెల్ నూనె శుద్ధి కర్మాగారానికి అది వెంటనే ఉపయోగపడగలదు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

నెలకు రు 600 — సంపాదించండి. 'పెనాసొనిక్' కె బాండ్ ఆల్‌వేవ్లు పోర్టబుల్ ట్రాన్సిస్టరుకు ఆర్డర్లు బుక్‌చేయుటకు: 30% కమీషనుమీద ఏజంట్లు కావలెను. ఉచితవివరములకు, కాటలాగ్ ట్రాన్సిస్టరుకు వ్రాయండి.

PANASONIC INDIA
(APM—37) U. B. 1137, Delhi-6

ప్రకటన

ఖమ్మం మునిసిపాలిటీ. ఖమ్మం

1965 సం. రం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలచట్టము 85(4) సెక్షన్ క్రింద ఖమ్మం మునిసిపల్ సరిహద్దులలో ప్రత్యేకముగా వ్యవసాయమునకు ఉపయోగపడు భూములపై గవర్నమెంటువారికి సంవత్సరము పను చెల్లించు భూమిశిస్తుపై రూపాయకు 0—20 పైలు చొప్పున ఆస్తిపన్ను ది 1—4—1969 వ తేదీనుండి విధించుటకు కౌన్సిలువారు ది 6—3—1969 తేదీగల నెం. 70 లో తీర్మానించియున్నారు. సదరు విధింపుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు తమ ఉత్తర్వు నెం. 6103/జి1/65—23, ఎమ్. ఏ. తేది. 17—1—68 అనుమతించినారు. ఇందుమూలముగా అందరికి తెలియజేయడ మేమనగా ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీలగాయతు 30 రోజుల లోపల సదరు ఆస్తిపన్నుపై ఎవ్వరికిగాని ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల సెక్రటరీ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్‌వారికి వ్రాతమూలకముగా తమ అభ్యంతరములను తెలుపుకొనవలెను. అట్లు ఆక్షేపణలు, అభ్యంతరములుగాని పైన తెలిపిన కాలపరిమితిలో రానియెడల సదరు విధింపు ఆస్తిపన్నుకు, ఏమియు ఆక్షేపణలు, అభ్యంతరములులేవని భావించి ఆదే పన్ను విధింపబడును.

టుస్. కె. సుందరరావు,
సెక్రటరీ,

బహిరంగ వేలము

వేటపాలెం గ్రామ పంచాయతీ
ఆర్. సి. నెం. 85/69

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, వేటపాలెం గ్రామపంచాయతీకి 1969—70 సంవత్సరమునకు ఈ దిగువసామానులు సప్లయిచేయుటకు ది24—3—69 సాయంత్రము 3 గంటలకు ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడి హాజరైన టెండరు దారులసమక్షమున3—30లకుతెరువబడును.

1969—70 సంవత్సరమునకు మార్కెట్టు, కార్టుస్టాండు, జంతువధశాలలో రోజువారి రుసుములు వసూలు చేసుకొనుహక్కు ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. టెండర్లు ఇచ్చువారు, పాటలో పాల్గొన దలచినవారు ధరావత్తును ముందుగా చెల్లించి రసీదును జతపరచవలెను. టెండరు షరతులు పాట వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. స్టేషనరీ సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 50 —
2. లైటింగ్‌సామగ్రి సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 50 —
3. పబ్లిక్‌హెల్తు సామగ్రి సప్లయి చేయుటకు ధరావత్తు రూ. 50 —
4. ఈకద్దు, చెత్తబండ్లకు ఎద్దులు, డ్రైవర్లు సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 100 —
5. పాఠశాల శిశుపోషణాలయమునకు మందులు సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 25 —
6. వీధిలాంతర్లకు తెల్లకిరసనాయిలు సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 15 —
7. మార్కెట్టులో రోజువారి రుసుములు వసూలుచేసుకొనుహక్కు ధరావత్తు రూ. 500 —
8. కార్టుస్టాండులో రోజువారి రుసుములు వసూలుచేసుకొనుహక్కు ధరావత్తు రూ 200 —
9. జంతువధశాలలోరోజువారి రుసుములు వసూలుచేసుకొను హక్కు ధరావత్తు రూ 200 —
10. 1969—70 సంవత్సరమునకు వెహికల్ లైసెన్సుబిళ్ళలు సప్లయిచేయుటకు ధరావత్తు రూ. 10 —

కార్యనిర్వహణాధికారి.

వైర్లెస్ ఇన్‌స్పెక్టర్ల సంఘానికి గుర్తింపు

విజయవాడ సభలో నాయకుల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 17: ఆలిండియా వైర్లెస్ ఇన్‌స్పెక్టర్ల మహాసభ సాయంత్రం ఇక్కడ శ్రీ డి. ఎస్. జెనర్జి అధ్యక్షతన జరిగింది.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ తాడేపల్లి సీతారామారావు స్వాగతం చెప్పారు. వైర్లెస్ ఇన్‌స్పెక్టర్లు తమహక్కులను సాధించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ఆయన శ్లాఘించారు. ఆందోళనవల్ల ప్రయోజనంలేదనీ, సామరస్యంగా సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం తన ప్రారంభోపన్యాసంలో వైర్లెస్ లైసెన్సు ఇన్‌స్పెక్టర్ల సంఘానికి గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఇన్‌స్పెక్టర్లుగా కొంతకాలం పనిచేసినతర్వాత తిరిగి వారిని గుమాస్తాలుగా నియమించడంవల్ల "మానసిక ఆందోళనకు" గురి అవడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

శ్రీ టి. వి. ఎస్. రావు (కార్యదర్శి) కేంద్ర మంత్రులు, ఇతరపెద్దలు పంపిన సందేశాలు చదివారు.

శ్రీయుతులు వి. ఎస్. రావు (మద్రాసు) ఎం. ఎల్. ప్రేమారావు (హైద్రాబాద్) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ జెనర్జి తన ప్రసంగంలో వైర్‌లెస్ లైసెన్సు ఇన్‌స్పెక్టర్లకు "టెన్యూర్‌పద్ధతి" వర్తించరాదనీ, ప్రత్యేకవ్యవస్థను ఏర్పాటుచేయాలనీ ఆయన కోరారు. సంఘంద్వారా మన ధ్యేయాన్ని చేరగలమని ఆయన అన్నారు. నూతన సంవత్సరానికి శ్రీ జెనర్జి అధ్యక్షులుగా శ్రీ వి. ఎస్. ఆర్. చంద్రశేఖర్ ఉపాధ్యక్షులుగా శ్రీ టి. వి. ఎస్. రావు (కాకినాడ) ప్రధాన కార్యదర్శిగా, శ్రీ శంకరన్ (మద్రాసు) సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఎస్. ఎం. అనంత శ్రీనివాసన్ రెండవ సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. ఎం. రాజా కోశాధికారిగా ఎన్నికైనారు. ఈ సభకు దేశం నలుమూలలనుంచి 100 మంది ప్రతినిధులు వచ్చారు.

రేడియో డీలర్లు శ్రీ జంధ్యాలనారాయణమూర్తి, శ్రీ డి. లోకనాథశాస్త్రి ప్రభృతులు పలువురు హాజరైనారు.

శ్రీ టి. వి. ఎస్. రావు అభినందనలు తెలిపారు.

ఆంధ్రసర్కిల్‌కు శ్రీ వి. ఎస్. ఆర్. చంద్రశేఖర్ అధ్యక్షులుగా శ్రీ టి. వి. యస్. రావు కార్యదర్శిగా ఎన్నికైనారు.

తీర్మానములు

ఆల్ ఇండియా వైర్లెస్ లైసెన్సు ఇన్‌స్పెక్టర్ల సంఘమును వెంటనే గుర్తించవలసినదిగా ప్రభుత్వమును ఈ సంఘం కోరుతూ తీర్మానించింది.

ప్రస్తుతము అమలులోయున్న మూడు సంవత్సరముల "టెన్యూరు" పద్ధతిని వెంటనే రద్దు పరచవలసినదిగా కోరుతూ తీర్మానించింది. తర్వాత "టెన్యూరు" పూర్తిగాకున్న ఇన్‌స్పెక్టర్లకు పై విషయములో ప్రభుత్వ నిర్ణయం అందేపర్యంతము వారిని ఆ పదవులలో ఉంచవలసినదిగా మరొక తీర్మానం ఆమోదించింది.

ఆబిద్‌సర్కిల్‌లో నెహ్రూ కాంస్యవిగ్రహ ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 16: గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయి నేటి సాయంత్రం ఆబిద్‌సర్కిల్‌లో స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ప్రధానిగా శ్రీ నెహ్రూ దేశానికిచేసిన అపారమైన సేవను, స్వాతంత్ర్య సమరకాలంలో ఆయన వహించిన కీలకపాత్రను బహుధా ప్రస్తుతిస్తూ గవర్నరు ఇలా అన్నారు: "పండిత జవహర్లాల్ నెహ్రూ గొప్ప రాజనీతి విశారదుడు. అంతర్జాతీయ రంగంలో ఆయన అపారమైన గౌరవ ప్రతిష్ఠల నార్జించారు. నెహ్రూ యువతరానికి ఆదర్శదైవం. ప్రజలంతా ఒక్కమనిషిగా నిలబడి సంఘీభావంతో ప్రవర్తించవలసిందిగా నెహ్రూ తరచు చేస్తూ వచ్చిన హెచ్చరికను మనం ఈనాడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆయనకు ప్రజలయెడ అపారమైన ప్రేమాభిమానాలుండేవి. ప్రజలకుకూడా ఆయనయెడల అట్టి గౌరవానురాగాలు ఉండేవి."

పండిత నెహ్రూ బోధలను అనుసరించవలసిందిగా ప్రజలకు ఉద్బోధిస్తూ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన మేయరు శ్రీమతి కుముద్‌నాయక్ ఆబిద్ సర్కిల్‌కు నెహ్రూ సర్కిల్ అని పేరు పెట్టాలని సూచించారు.

డిప్యూటీ మేయర్ శ్రీ కాశీరాం గవర్నరుకు తదితర ఆహూతులకు స్వాగతంచెబుతూ ఇలా అన్నారు.

"బొంబాయికి చెందిన సుప్రసిద్ధ శిల్పి శ్రీ బి. వి. వాగ్ ఈ కాంస్య విగ్రహాన్ని తయారు చేశారు. ఇందుకు 37 వేల రూపాయలు ఖర్చైనది."

సభ ప్రాంగణం చుట్టూ పోలీసు బందోబస్తు ఏర్పాటువల్ల నిరసనగా ఎస్.ఎస్.పి.కి. చెందిన పురపాలక సంఘ సభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి సభనుండి వెళ్ళిపోయారు. పేవ్‌మెంట్‌పైన నిలబడినవారు కొందరు 'ప్రత్యేక తెలంగాణా నినాదాలు' చేశారు.

కాంస్య విగ్రహావిష్కరణంతోపాటు 6 పావురాలు వదలబడినవి.

స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ కొరపాటి నిరసనస్తితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: ప్రత్యేక తెలంగాణా కోరుతూ నిరాహార దీక్ష ప్రారంభించిన మాజీ శాసన సభ్యుడు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య మంచినీరు తప్పించి మరేవి పుచ్చుకోవడంలేదు. దీక్ష ప్రారంభించినతరువాత 8వ రోజున ఆయన్ను ఉస్మానియాఆసుపత్రిలో చేర్చారు. మామూలుఆహారం తీసుకోవలసిందిగా ఆయనకు చేసిన విజ్ఞప్తులు విఫలమైనవని ఆస్పత్రి అధికారులు చెప్పారు.



నెలకు రు 5 వాయిదాలలో పార్కర్ 3 బాండ్ ఆల్ వేవ్లు పోర్టబుల్ ట్రాన్సిస్టర్ వెలపరి రు 5— వాయిదాలలో పొందండి. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము. ఇంగ్లీషులో వ్రాయండి.

JAPAN TRANSISTORS (APV),
Kolhapur Road, Delhi-7.

చిలకలూరిపేటలో జూనియర్ కాలేజీ

ఆంధ్ర విశ్వవిద్యాలయ కమిషన్ సభ్యుల రాక

నర్సరావుపేట, మార్చి 17: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన జూనియర్ కాలేజి కమిషన్ సభ్యులు చిలకలూరిపేటలో జూనియర్ కాలేజి స్థాపనావకాశాలను పరిశీలించుటకై 11వ తేదీన చిలకలూరిపేటలోని ఆర్. వి. ఎస్. సి. వి. ఎస్. హయ్యర్ సెకండరీ స్కూలును దర్శించారు.

ఆచార్య కె.వి. శాస్త్రి నాయకత్వం క్రింద వచ్చిన ఈ కమిషన్‌లో శ్రీయుతులు సి. వెంకటరావు, డి. ప్రేమస్వరూపులు వున్నారు. వీరితో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. హెచ్. బుల్లా కూడా వచ్చారు. ఈ కమిషన్ సభ్యులు ప్రస్తుత హయ్యర్ సెకండరీ పాఠశాలకు చెందిన భవనాలను, లేబరేటరీని, గ్రంథాలయాన్ని ఖాళీ స్థలాలను పరిశీలించి, తమ పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ సంవత్సరం జూలై నెల నుండి కళాశాల నిర్వహణ కమిట్యాన్ని ఏర్పాట్లను ప్రస్తుతం వున్న భవనాలలో చేయుటకు, కళాశాలను శాశ్వతంగా నడుపుటకు ఈ భవనాలలో చేయవలసిన మార్పులను, నూతన నిర్మాణాలను గురించి సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, డాక్టరు బాపు అంకమ్మలు కమిషన్ వారు కోరిన విషయాలు వివరించారు.

ఈ సందర్భంలో శ్రీ నన్నాతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో మ్యానేజింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణాచార్యులు కమిషన్‌వారి సూచనల ప్రకారం అన్నివేర్పాట్లను వెంటనే పూర్తి చేయగలమని, కళాశాల స్థాపనకు వలసిన వ్యయమును భరించుటకు సిద్ధముగా వున్నామని కమిషన్ వారికి హామీ యిచ్చారు.

శ్రీ కె.వి. శాస్త్రి ప్రసంగిస్తూ హయ్యర్ సెకండరీ స్కూలు కమిటీ వారు, పట్టణ పెద్దలు ఈ సందర్భములో ప్రకటిస్తున్న ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, ఈ ప్రాంతములోని వున్నత పాఠశాలలో ఈ సంవత్సరము 10వ తరగతిలో ఎంతమంది విద్యార్థులు చదువుచున్నట్లు తెలియజేసి, ఈ కాలేజిని స్థాపించుటం ఎంత ఆవశ్యకమో అవగాహన చేసుకున్నామని, ప్రారంభమునుండే ఈ కళాశాల విద్యార్థుల సంఖ్య పూర్తిగా వుండగలదని తోచుచున్నదని అన్నారు. శ్రీ సత్యనారాయణాచార్యులు వందన సమర్పణం చేశారు. (ఏ.ప)

ప్రతి ఇంటిలో అత్యవసరము

మీ ధాన్యములు, పిండి, సంబార దినుసులు కీటకముల బారినుండి కాపాడుటకు

జండు

పరద్ బిళ్లలు

వాడండి. ధాన్యములు, పిండి, సంబారదినుసులు, ఎండిన పండ్ల వర్తకులకు మిక్కిలి ఉపయోగకరము.

ప్రతిచోట దొరకును.

మా విజయవాడ బ్రాంచికి కావలెను

సలుకుబడి, చురుకుదనము, నమ్మకమైన అభ్యర్థులు, రిప్రజెంటేటివులుగా పనిచేయుటకు కమిషన్ మీద ఆంధ్ర ప్రదేశ్ అంతటా ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో అన్ని పట్టణాలనుంచి కావలెను.

వివరములకు, దరఖాస్తు ఫారములకు నేడే వ్రాయండి:

ఇంటిగ్రేటెడ్ ఇన్వెస్టుమెంట్సు అండ్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లి.,
చిట్ ఫండ్ ఎంటర్‌ప్రైజెస్‌వే ఏర్పాటుచేయడమైనది.
39, లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్—1.

ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహిరోడ్, హైదరాబాద్-1.

నోటిఫికేషన్

స్కీము 1, 2 ఫేజ్ క్రింద మహబూబ్‌గంజ్‌లో నిర్మించిన దిగువవివరములుగల ఫ్లాట్స్, అద్దెపద్ధతిమీద ఆంధ్రప్రదేశ్ హౌసింగుబోర్డుచే ఇవ్వడమగును.

క. సం.	స్థలము	టైపు డిజైను	ఫ్లాట్స్ సంఖ్య	నెలసరి అద్దె	డిపాజిట్టు రిజర్వు చేయువలసిన దర్కాలు ధరావతు సొమ్ము
	మొదటి అంతస్తు		1 వ ఫేజ్ క్రింద		
1	మహబూబ్‌గంజ్	2/ఆర్‌టి ఏ	1	రు 95 —	రు 95 —
2	డిటో	2/ఆర్‌టి బి	1	రు 80 —	రు 80—
	2 వ అంతస్తు				
3	మహబూబ్‌గంజ్	2 ఆర్‌టి ఏ	1	రు 85 —	రు 85 —
4.	డిటో	2/ఆర్‌టి ఏ	1	రు 70 —	రు. 70—
5.	డిటో	ఎస్. ఆర్. టి	1	రు 58 —	రు 58 —
	3 వ అంతస్తు				
6.	మహబూబ్‌గంజ్	2/ఆర్‌టి ఏ	1	రు 72 —	రు 72
7.	డిటో	2/ఆర్‌టి బి	1	రు 60 —	రు 60
8	డిటో	ఎస్. ఆర్. టి. ఏ	1	రు 50 —	రు 50 —
9.	డిటో	ఎస్. ఆర్. టి. బి	1	రు 48 —	రు 48—
	2 వ అంతస్తు		2 వ ఫేజ్ క్రింద		
10.	మహబూబ్‌గంజ్	2/ఆర్‌టి	1	రు. 114 —	రు 114 —
	3 వ అంతస్తు				
11.	మహబూబ్‌గంజ్	2/ఆర్‌టి	1	రు 102 —	రు 102—
12.	డిటో	ఎస్. ఆర్. టి.	1	రు 81 —	రు 81 —

దిగువ షరతులకులోబడి ఎలాటుమెంటు జరుగును.

బోర్డుచే అద్దెకుయివ్వబడిన వర్కుషాపు లేదా వర్కుస్థలముల టెనెంట్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడమగును.

ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తూ ఆదే లేదా అటువంటి వ్యాపారం అనగా ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాబ్రికేటర్ల వర్కుచేస్తున్న వారికి 2 వ ప్రాధాన్యం ఇవ్వడ మగును.

ఇతరులకు 3 వ ప్రాధాన్యం.

అద్దె బాకీవున్నవారికి ఫ్లాటును అలాటుచేయరు.

దరఖాస్తు పెట్టదలచినవారు పై ఫ్లాట్లు అద్దెమీద అలాటుమెంటుకొరకు, నిర్ణీత ఫారములో దరఖాస్తులు పంపవలెను. సదరు ఫారములు రు 1.03 చెల్లించి, హైదరాబాద్—1 ముకరంజాహిరోడ్, గాంధిభవన్ ఎదురుగా 'గృహకల్ప'హౌసింగ్‌బోర్డు ఆఫీసులో పొందవచ్చును.

దరఖాస్తు ఫారంపొందుటకు కడపటితేదీ 26—3—69. దరఖాస్తులు పూర్తిచేసి 1—4—69 వరకు దాఖలుచేయవలెను. గడువుతేదిదాటిచేరిన దరఖాస్తులనుపరిశీలింపరు.

అడ్మినిస్ట్రేటివు ఆఫీసరు.

లూకస్ సింహం సహాయంతో నిర్వహణ ఖర్చులు ఆదాచేయండి

తక్షణ చైతన్యంకు అత్యధిక శక్తికి చాలాకాలం మన్నికకు లూకస్ బ్యాటరీ



బ్యాటరీలు . ఇగ్నిషన్ కాయిల్స్ . డిస్ట్రిబ్యూటర్లు . జెనరేటర్లు . హెడ్ లాంపులు . హారన్లు . ఫ్లాషర్లు
రెగ్యులేటర్లు . స్టార్టర్లు . గాలిక్లీనర్ మోటార్లు . సోలినాయిడ్ స్విచ్‌లు . ఆల్టర్నేటర్లు

లూకస్ ఇండియన్ సర్వీస్ మద్రాసు . బొంబాయి . కలకత్తా

డీలర్లు: శ్రీ కృష్ణ మోటార్ అండ్ ఇంజనీరింగు వర్క్సు, పోస్టు బాక్సు నం. 25, విజయనగరం, విశాఖపట్టణం — వర్క్సు అండ్ కంపెనీ, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ — ఎం. టి. ఆటోమొబైల్సు, ఏడేలే షెడ్, బళ్లారి — ఎం. జి. బ్రదర్స్, పో. బా. నం. 13, కర్నూలు — సూర్య సైకిల్ అండ్ మోటార్ ఏజన్సీస్, విజయవాడ.

ఆనుభవజ్ఞులైన గృహిణులు ప్రతిసారి, నిస్సందేహంగా ఆరతి బ్లూనే సిఫారసు చేస్తారు

ఆరతి బ్లూ వాడితే బట్టలకు మన్నిక ఎక్కువ. తెల్లగా, ప్రకాశవంతంగా వుండగలవు.

సేత్ కెమికల్ వర్క్సు
180, జమునాలాల్ బజాజ్ స్ట్రీట్, కలకత్తా-7.

[illegible] అండ్ కంపెని, [illegible] సికింద్రాబాద్—3. (ఎ. పి.)

నందిగామ సమితి జాతీయ ఉపాధ్యాయసంఘంఎన్నికలు

నందిగామ, మార్చి 17 : కృష్ణా జిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘమునకు అనుబంధముగా నందిగామ సమితి జాతీయ ఉపాధ్యాయ సంఘ సమావేశమును నందిగామ ఎస్. ఆర్. ఆర్. ఉన్నత పాఠశాలలో శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నారాయణనేని శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

ప్రధానకార్యదర్శి శ్రీ శంకరకృష్ణ, మైనారిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీ మందా ఆశీర్వాదం, టి. కామాజీ గార్లు, విజయవాడ పట్టణ జాతీయ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పిళ్లా వెంకటేశ్వరరావు, శ్రీ కె. ప్రభాకరరావు, శ్రీ ఎల్. సుందరంగార్లు సభలో ప్రసంగించారు.

ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు : శ్రీ వి. జాన్ కోటయ్య, ఉపాధ్యక్షులు : సిహెచ్. రామచంద్రరావు, కార్యదర్శి : శ్రీ ఎస్. ఖాసిం, సహాయ కార్యదర్శి : శ్రీ సిహెచ్. డేనియల్, కోశాధికారి శ్రీ టి. రాములు, సర్వశ్రీ ఎం. సుభాని, కె. గోపాలం, సిహెచ్. జేమ్సు, వి ధర్మశాస్త్రి, వి. యేసురత్నం, జి. నాగేశ్వరరావుగార్లు కార్యవర్గ సభ్యులు. ఏప్రిల్‌లో జరుగు జిల్లా మహాసభ ఏర్పాట్లు చేస్తున్నారు.

రు. 2½ కోట్లతో కాకినాడరేవు అభివృద్ధి

అసెంబ్లీలో శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

ఆంధ్రప్రభ (ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : నాలుగవ ప్రణాళికాకాలంలో కాకినాడ రేవు అభివృద్ధికి రెండున్నరకోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారని, ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రణాళికను సమర్పించిందని శ్రీ జె. వి. నరసింగరావు నేడు అసెంబ్లీలో చెప్పినారు.

శ్రీ సి. వి. కె. రావు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ, నాలుగవ ప్రణాళికాకాలంలో కోస్తా జిల్లాలోని ఒక మైనర్ రేవు అభివృద్ధికి కేంద్రం ఉద్దేశించిన పథకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ రేవును అభివృద్ధి చేయవలెనని సూచించిందని, ఆ రేవు అభివృద్ధి వల్ల 12,30,000 టన్నుల సరకు రవాణా కావటానికి అవకాశం ఏర్పడుతుందని మంత్రి అన్నారు.

దీనికి ముందు 14 కోట్ల రూపాయల ఖర్చుపై ఆంధ్రలోని మైనర్ రేవు అభివృద్ధికి ఒక పథకం రూపొందించబడినదనీ ప్రణాళికా సంఘానికి చెందిన రవాణా పార్టీ ఆ పథకం సిఫారసును మార్చుకు తెచ్చి, ఐదవ ప్రణాళికాకాలంలో కాకినాడ రేవును అభివృద్ధి చేయాలని కోరారు. రేవు కార్మికులకు పనులు పోకుండా తగు చర్య తీసుకొని దానిని నిలిపివేయించాలని కూడా ఆయన కోరారు.

బ్రెజిల్ వరదలలో 200 మంది మృతి

రియోడి జనీరియో, మార్చి 17 : బ్రెజిల్‌లోని ఈశాన్య రాష్ట్రం అలగోవాస్‌లో భయానకమైన వరదల సంభవించి 200 మందికి పైగా వరదలలో మునిగిపోయినట్లు, ఇంకా అనేకమంది జాడ తెలియనట్లు వార్తలు అందాయి.

రాష్ట్ర రాజధాని మెసీయోలో అందిన తాజా రేడియో వార్తలనుబట్టి ఇంతవరకూ 218 శవాలు వెలికి తీశారు. 7 వేల మందికి పైగా నిరాశ్రయులైనారు. గత కొలదిరోజుల తోనూ సంభవించిన భారీ వర్షాలకు ఈ వరదలు వచ్చాయి.

ఆచార్య మామిడిపూడి చిత్రపటావిష్కరణ

విశాఖపట్నం, మార్చి 17: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్వం అధ్యాపక సిబ్బందిలో పనిచేసిన ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి తైలవర్ణ చిత్రపటాన్ని యిక్కడ విశ్వవిద్యాలయం ఆర్ట్సు కాలేజీలో శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ ఆవిష్కరించిన సందర్భంలో పలువురు ఆయనను ప్రశంసించారు. [illegible] శ్రీ ఎల్. [illegible] అధ్యక్షత వహించారు.

డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు స్వాగతం చెప్పారు.

ప్రొఫెసర్లు బి. సర్వేశ్వరరావు, ఓ. రామచంద్రయ్య, శ్రీ కె. సాంబశివరావు, శ్రీ టి. వి. వి. అయ్యవారు ప్రసంగించారు.

ఆ తరువాత ఆర్ట్సు కాలేజీలో శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షతను, విశ్వవిద్యాలయ గాంధీ శతజయంత్యుత్సవ సంఘం గాంధీ పీ. [illegible] వసేల ఆధ్వర్యాన గాంధీజీ దృష్టిలో 'ఆహార సమస్య' పై సదస్సు జరిగింది.

ప్రొఫెసర్ బి. సర్వేశ్వరరావుస్వాగతంచెప్పారు.

టెలివిజన్ టైప్ ట్రాన్సిస్టర్



3 బాండ్ ఆల్ వరల్డ్ ఫ్రఖ్యాత ఇండియాలో నెలసరి రు. 15 — వాయిదాలతో లభించును. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము. ఫ్రీ ఫోటోతో సంగీతం విని ఆనందించండి.

JAYES (INDIA),
P. B. 1473, (APV) Delhi-6.

ఉపాధ్యాయులకు సంక్షేమ నిధి ద్వారా ఆర్థికసహాయం

విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వివరణ

హైదరాబాద్, మార్చి 17 : ఆంధ్రలోని అన్ని ప్రాంతాలనుండి విజయవాడకు భారీ మొత్తంలో మామిడిపండ్లు రాగలవని, వాటిని స్థానికంగా విక్రయించడం, ఎగుమతి చేయడం జరుగుతుందని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు అసెంబ్లీలో డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుకు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పంటల మార్కెట్ చట్టం (1933) కృష్ణా జిల్లాలో అమలులో ఉన్నదని, దానినిబంధనలు, వాణిజ్య పంటలైన మిర్చి, పొగాకు, ప్రత్తి వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడానికి మాత్రమే వర్తింప జేయబడినవని మంత్రి చెప్పారు.

మార్కెట్ కమిటీలు

వ్యవసాయ మార్కెట్ల చట్టం (1956) క్రింద మార్కెట్ల కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దీని నిబంధనలు ఎక్కడా కూడా వర్తింప చేయబడలేదు. కొత్తచట్టంక్రింద పండ్ల వ్యాపారాన్ని క్రమబద్ధం చేసినప్పుడు, ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర లభిస్తుంది. వినియోగదారు ధర గిట్టుబాటు, సరఫరా పరిస్థితి మెరుగు అవుతుంది.

1968 లో వినాయకుడి [illegible] గాను వ్యాగన్ల సరఫరా పరిస్థితి చాలవరకు మెరుగైనదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

1968 జనవరి, ఫిబ్రవరి నెలలలో నిజాం చక్కెర ఫ్యాక్టరీలు [illegible] నుండి 1530.461 టన్నుల చెరకు కొనుగోలు చేసినదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

శ్రీ పి. మధుసూధనరెడ్డికి (డి. ఎఫ్.) సమాధానం ఇస్తూ జహీరాబాద్ ప్రాంతంనుండి కొనుగోలు చేసిన చెరకునకు టన్ను రు. 150 చొప్పున తక్కిన వారికి టన్ను రు. 110 చొప్పున ఫ్యాక్టరీ చెల్లించినదని ఆయన అన్నారు.

ప్రభుత్వ సహకార చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరాచేసే చెరకునకు రు. 110 ధర 1967 లో ప్రభుత్వం నిర్ణయించినదని, అయితే 1968 లో దీనిని టన్ను రు. 100లకు తగ్గించబడినదని శ్రీ పి. వి. కె. రావుకు (ఇండి) శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు

కర్నూలు మార్కెట్టుయార్డ్

శ్రీ టి. కె. ఎల్. [illegible] (కాం.) వ్యవసాయ మంత్రి సమాధానం ఇస్తూ, కర్నూలు టౌన్ మార్కెట్ కమిటీ నిర్మించిన కర్నూలు మార్కెట్ యార్డుకు భూమి ఖరీదుతో సహా రు. 2,91,195.77 లు వెచ్చించబడినవని తెలియజేశారు.

ఈ యార్డులో 40 దుకాణాలు, ఒక రైతుల షెడ్డు, బండ్లు నిలిచే స్థలం ఏర్పాటు చేయబడినాయి. విక్రయం కాని రైతుల ఉత్పత్తులు నిల్వచేయడానికి కనీసం 40 గిడ్డంగులు కర్నూలు యార్డుకు అవసరము కావలసి ఉన్నవి. ప్రస్తుతం 10 గిడ్డంగులు నిర్మించాలని కర్నూలు మార్కెట్ కమిటీ సంకల్పించుకున్నది. ఇందుకుగాను రు 50 వేల మేరకు అంచనాలు మంజూరు నిమిత్తం, కర్నూలు తోపాటు, ఫలనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు పంపుకున్నది. నిధులు లభ్యమైతే మరి 2 వాణిజ్య గిడ్డంగులు నిర్మిస్తారు

ఉపాధ్యాయుల సంక్షేమ నిధికి 1969 జనవరి 24 నాటికి రు. 92,800.63 లు సమకూరినవని విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ టి. సి. రాజన్‌కు (డి. ఎఫ్.) తెలియజేశారు. ఈ మొత్తం అర్హతగల దుస్థితిలో ఉన్న ఉపాధ్యాయులకు వారిపైన ఆధారపడిన వారికి సహాయం చేసే నిమిత్తం వినియోగించబడగలదని చెప్పారు.



వివరములకు :
సికింద్రాబాదు
18/184 రాష్ట్రపతి రోడ్
విజయవాడ
27.23.24 గోపాలరెడ్డి రోడ్ గవర్నరుపేట
విశాఖపట్నము
క్లైగ్‌కోర్టు, పోర్టుస్ట్రీట్

బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు

EP.8-166

అతనికి చీకటా, చింతా అంటూ ఉండ కూడదు ......



అతని నేర్పు, ఏకాగ్రతల మీదే అనేక మానవ జీవితాలు ఆధార పడి వున్నాయి. చీకూ, చింతా, లేనప్పుడే అతని పనిపాట్లు సాఫీగా జరుగుతాయి.

అందువల్లనే వృత్తి విద్య అవలంభించే వారు, ఇలాంటివారు యూకో బ్యాంక్ నమ్మకంగా సేవచేస్తుందని అన్ని వేళలా చెప్తారు. బ్యాంకు ద్వారానే అతడు ఎప్పుడు కావాలంటే అప్పుడు తన బిల్లులు చెల్లింపగల్గేలా యూకో బ్యాంక్ తోడ్పడుతుంది. ఎవరెవరికి ఎంత యివ్వాలో బ్యాంకుకు వ్రాస్తే చాలు, చెక్కు వ్రాయాలని కూడా మీరు యోచించే అక్కరలేదు. అంతేకాదు, మీరు దాచిన సొమ్ము, తీసుకున్న సొమ్ము వివరాలు బ్యాంక్ ఆజా పైసలతో వ్రాసి పెడుతుంది.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

హెడ్డాఫీస్: కలకత్తా

మీరూ పొదుపు చేయగలరు—
యూకోబ్యాంక్ మీకు తోడ్పడుతుంది.

AP UCO-100

అంద చందాలు
పేరు ప్రఖ్యాతులు
అగ్రస్థానం
అనుకరించాలనిపించేవి



G.E.C.

జి.ఇ.సి. చాలా ఆనందిస్తున్నది

ఎవరెస్ట్

ఎలెక్ట్రికల్ ఫ్యాన్‌లకు వరవడి అవుతున్నందుకు

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
కలకత్తా . గౌహతి . [illegible] . పాట్నా . కాన్పూర్ . న్యూఢిల్లీ . చండీగడ్ . [illegible] . బొంబాయి . అహమ్మదాబాద్ . నాగపూర్ . మద్రాసు . [illegible] . కోయంబత్తూర్ . బెంగుళూర్ . సికింద్రాబాద్ . ఎర్నాకులం

అధికారం పొందిన జి. ఇ. సి. సీలింగ్‌ఫాన్ డీలర్లు:

[illegible] : [illegible] ఎలక్ట్రికల్స్, పి. బా. నం. 10, [illegible] రోడ్డు, [illegible] : [illegible] ఎలక్ట్రికల్ [illegible], [illegible] రోడ్డు, [illegible] : [illegible] (సేలం), [illegible], విజయవాడ—1 : వి. [illegible], [illegible], [illegible] : [illegible], [illegible] : [illegible] ఇంజనీరింగ్ కంపెనీ, [illegible] రోడ్డు, సికింద్రాబాద్—3 : [illegible] ఎగ్రికల్చరల్ [illegible], ఎం. జి. రోడ్, [illegible] : [illegible] అండ్ సన్స్, 4 ఏ. సి. బిల్డింగ్సు, ట్రంకు రోడ్, జహీరాబాద్ : [illegible] కార్పొరేషన్, [illegible] : [illegible] ఎలెక్ట్రికల్ కంపెనీ, [illegible] రోడ్డు, [illegible] : టి. [illegible] ఎలక్ట్రికల్స్ 233, గాంధీ రోడ్.

ప్యారెగాన్

ELPAR

ఎల్‌పార్
నమ్మకమునకు
మారు పేరు

ప్యారెగాన్ ఎల్‌పార్ సాటిలేని బట్ట.
ఈ బట్ట అంటే అందరికీ ఎంత
నమ్మకము! దానిని కొనుటలో,
దానిని తొడుగుకొనుటలో
నమ్మకము. వేరే ఏ బట్ట అయినా
యింతకంటె ఎక్కువ యివ్వగలదా?

• చీరలు
• సూటింగ్స్
• షర్టింగ్స్

ప్యారెగాన్ టెక్స్‌టైల్ మిల్స్, బొంబాయి 13.

everest/519/PTM II

న్యూజిలెండ్, వెస్టిండీసు టెస్టు సమం

క్రైస్ట్‌చర్చి, మార్చి 17: ఇక్కడ న్యూజీలాండ్, వెస్టిండీస్ మధ్య జరిగినఆఖరి, మూడవ క్రికెట్ టెస్టు సమముయింది.

తుది స్కోరు:

వెస్టిండీస్: 417,

న్యూజీలాండ్: 217, 367(6వి)

నేటి సాయంత్రం, వెలుతురు సరిగాలేనందున పోటీ 40 నిమిషములు ముందుగానిలుపబడింది. ఆట ప్రారంభంలోనే, వెస్టిండీస్ కేప్టెన్ సోబర్సు తొలి బాట్స్‌మన్ టర్నర్(38), డౌలింగు (76) వికెట్లు తీసుకోగా, న్యూజీలాండ్ ప్రమాదంలో పడింది. కాంగ్డన్(43), బర్గెస్ మూడవవికెట్టుకు 75, చేయగా కొంత వరకు కోలుకుంది. లంచ్, తేనేటి విరామం మధ్య పొల్లార్డు(44), హేస్టింగ్సు(92)110 పరుగులు చేసి, ఓటమి తప్పించి, పరిస్థితినిస్థిరంచేశారు. తేనీటి విరామం తరాత, ఆట లాంచన ప్రాయంగానే జరిగిందని చెప్పవచ్చు. దీనికి తగ్గట్టు వెల్తురు సరిగా లేక 40 నిముషముల ఆట లేదు.

వెస్టిండీస్‌తో న్యూజీలాండ్ ఈ రబ్బరులో సమఫాయాలో పోటీ పడ గల్గడం విశేషం. ఫాస్టు బవులింగులో మెట్స్, బాటింగ్‌లోఆఖరిలో బ్రూస్ టేలర్ బాటింగ్ ప్రత్యేకతలతోపాటు ఫీల్డింగులో న్యూజీలాండ్‌జట్టు రాణించింది.

చీరాల బాడ్మింటన్‌లో సదరన్ రైల్వే గెలుపు

చీరాల, మార్చి 17: ఇక్కడ జరిగిన శ్రీ వడ్డె పుల్లయ్య స్మారకబాల్‌బాడ్మింటన్ పోటీలలో, శంకర్‌సుగర్‌జట్టును 29—17, 29—18తో ఓడించి, సదరన్ రైల్వే జట్టు సీనియర్స్ చాంపియన్‌షిప్ సాధించింది. వడ్డె పుల్లయ్య మెమోరియల్ జట్టు, ఆర్. టి. ఆర్. సి.ని 29—16, 29—14తో ఓడించి రెండవ బహుమతి నందుకొంది.

జూనియర్స్ ఫైనలులో, బాబు ఫైవ్స్ (హైదరాబాద్)29—11, 29—25తో ఓడించింది.

స్త్రీల ఫైనలులో నెల్లూరు జట్టు, గుంటూరు జట్టును20—29, 29—29 29—25తో ఓడించింది.

జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్స్

బెంగుళూరు, మార్చి 17: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్స్ సెమీఫైనలులో మద్రాసు, మైసూరుపై (3—2)ఒక్కగోలుఆధిక్యంసాధించింది. మరొకసారివీరుఆడినపిదప,విజేతలనిర్ణయంజరుగును.

మైసూరు, నర్సెపోటీకన్న, ఈ పోటీ పైస్థాయిలో జరుగుటయేకాక, ఆఖరిలో మైసూరు మద్రాసుకైగోల్సుఆధిక్యం తగ్గించుటకుచేసిన దాడులవల్ల నిన్న ఆట శిఖరోన్నతి నందుకుంది.

మద్రాసు చక్కటివ్యూహముతో ఆడింది. మైసూరు ఫార్వర్డులనుముందికిరానివ్వడం, డిఫెన్సులో వార్చి ఆపడం, అక్కడ్నించి బంతిని తమ ఫార్వర్డులకు అందచేయడంచేశారు. దీంతో మద్రాసుఫార్వర్డులు తమకు చిక్కిన బంతిని ఒక్కఉదుటునఅంగంలో మైసూరు రక్షణలో నికిత్తినకపోయారు. దాన్నిగోలుకీపర్ సెలెస్టీన్ పలుసార్లు బంతిని ఆఖరిక్షణంలో ఆపాడు. చివర్లో, మైసూరుచేసిన 2 గోల్సు, ఏ గోలు కీపరుకైనా ఆపడం కష్టమేనని మా ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

విక్టర్‌చేసినగోలుతో, విరామవేళకు మద్రాసు 1—0తో ముందుంది. ఉత్తరార్ధంలో మద్రాసు మొదటి 30 నిముషములలో మరి 2 గోల్సుచేయగా, మైసూరు 3 గోల్సు వెనుకబడింది. అయితే ఇప్పటివరకు బిగువుగా ఆడిన మద్రాసు కొంచం వూపిరితీసుకోవచ్చునని తాపీగా ఆడింది. ఇదేఅవకాశముగా, మైసూరుకు 32 వ నిముషములో అజీజ్ గోలుచేశాడు. ప్రేక్షకులు మైసూరును హుషారుచేశారు. తర్వాత ఆటబిగువుగా సాగింది. ఆఖరిలో మద్రాసు ఒకటి, రెండుగోల్సుచేసే అవకాశములనుకొద్దిలో జారవిడిచింది.

నిన్నటి ఆటధోరణిబట్టి, రెండవసారిపోటీ బాగా ఉత్తేజంగా వుండగలదని తోస్తుంది.

గులాం అలీ క్రికెట్

హైదరాబాద్, మార్చి 17: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డెక్కన్‌బ్లూస్‌జట్లు, గులాంఅలి క్రికెట్‌ఫైనలుకుచేరాయి.

ఫలితాలు:

1) ఎస్. బి. ఐ.: 346 — సైదాం కాలేజి 90 (హైదర్‌అలి 22, ఎడ్వర్డ్సు 23—4 వి) పై గెలుపు.

2) ఎస్. బి. ఐ. హెచ్: 115, 115—4 వి—డెక్కన్‌బ్లూస్: 138, 41(7వి)లో ఓటమి.

ఆంధ్ర రాష్ట్ర చదరంగం పోటీలు

విజయవాడ, మార్చి 17: ఆంధ్రరాష్ట్ర చదరంగం చాంపియన్‌షిప్స్ విజయవాడలో మే 1 నుండి జరుపబడునని రాష్ట్ర సంఘం కార్యదర్శి తెలియజేశారు.

ఈ పోటీలు స్విస్‌పద్ధతిన,9రౌండ్లవరకు తొమ్మిదిరోజులు జరుగునని, మే 21 నుండి బెంగుళూరులో జరుగు జాతీయ 'బి' చాంపియన్‌షిప్స్‌లో పాల్గొనేఆంధ్రజట్టుకు మొదటి ముగ్గురి ఈ చాంపియన్‌షిప్స్ ద్వారానిర్ణయించి ఎన్నిక చేయగలరని ఆయన తెలియచేశారు. వచ్చేసంవత్సరంనుండి చాంపియన్‌షిప్ లీగ్ పద్ధతిన జరుపబడునని, ఈ పోటీలలో మొదటి అయిదుగురు లీగ్‌కుఅర్హతపొందుదురని, మిగతా 5 స్థానములకు అర్హతపోటీలు జరుపబడునని కూడా ఆయన తెలియచేశారు.

ఫతేమైదాన్ టెన్నిస్‌లో ఎస్. పి. మిశ్రా గెలుపు

హైదరాబాద్, మార్చి 17: ఆంధ్ర అగ్రశ్రేణి ఆటగాడు ఎస్. పి. మిశ్రా ఫతేమైదాన్ క్లబ్‌లో సింగిల్స్, డబుల్సు రెండూ గెల్చుకున్నాడు.

సింగిల్స్ ఫైనలులో, ఎస్. పి. మిశ్రా, తన తమ్ముడు ఎస్. ఎస్. మిశ్రాను 6—4, 6—0 తో, సోదరులు జతగా, ఏకాక మిశ్రా ద్వయం (ఆర్. ఎస్., యస్. యస్) ను 6—3, 6—4 తో ఓడించారు.

స్త్రీలఫైనలులో కుమారి రేఖామిశ్రా, శ్రీమతి జాన్సన్‌ను 7—5, 6—4 తో, సబ్ జూనియర్స్ డబుల్సు ఫైనలులో, ఇర్ఫాన్ ఫరూక్, సుధాకర్ జతగా, మహేంద్రమిశ్రా, గిరిజానాద్‌మిశ్రాను 8—6, 6—1 తో ఓడించారు.

ఆంధ్ర సహకారశాఖమంత్రి,రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షుడు, శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, ముఖ్యఅతిథిగావిచ్చేసి, బహుమతి ప్రదానం చేశారు.

బీహార్‌పై పంజాబ్ గెలుపు

బెంగుళూరు, మార్చి 16 : ఇక్కడ కంఠీరవ స్టేడియంలో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్పులో, పంజాబ్, బీహార్‌ను 4—0 గోల్సుతో ఓడించి, క్వార్టరు ఫైనలు చేరింది.



కంకిపాడు సమితి నూతన అధ్యక్షుడు శ్రీ వల్లూరి కేశవరావు

పంజాబు జట్టులో పలువురు ప్రముఖ ఆటగాళ్లు వున్నారు. వీరిలో ఆసియా ఆల్‌స్టార్ ఆటగాడు ఇందర్‌సింగ్ వున్నాడు. అయితే పంజాబ్ ఆట క్రమబద్ధంగా లేకపోవటమేగాక, డిబ్లింగ్ ఎవ్వరూ చేయకపోవటం విడ్డూరంగానే వుంది. ఆఖరిలో 2 గోల్సుచేసి, పంజాబు ఘన విజయం పొందినదనే భావన 4—0 తో కల్పించేదా కాని ఆటరీత్యా, పంజాబ్ ముందు ముందు ఇంకా మెరుగుగా ఆడితేగాని పైకి పోలేదు.

లండన్ వక్తృత్వ పోటీలలో భారతవిద్యార్థికి అగ్రస్థానం

లండన్, మార్చి 17: బ్రిటన్‌లో విద్యార్థుల మధ్య జరిగిన వక్తృత్వ పోటీలలో భారత విద్యార్థి శ్రీ రాజీవ్‌ధావన్ ప్రథముడుగా, ఉత్తమ వక్తగా నిర్ణయించబడ్డారు.

శ్రీ ధావన్ ఇక్కడ భారత హైకమిషనర్ కుమారుడు. కేంబ్రిడ్జి ఎమ్మాన్యుయల్ కళాశాలలో చదువుతున్నాడు.

గ్లాస్గో యూనివర్శిటీలో జాతీయ విద్యార్థుల 16 వ వక్తృత్వ పోటీలలో అతనికి ఈ బహుమతి లభించింది.

ఇతర వార్తలు

పాకిస్తాన్ హాకీక్రీడోత్సవంలో, ఫ్రాంసు, మలేషియాను 1—0 గోలుతో ఓడించి మూడవస్థానంపొందింది. విదేశజట్లునుపాకిస్థాన్‌నుండి వెంటనే స్వదేశములకు పంపివేస్తున్నారని, దీనికికారణం దేశంలో ఉద్రిక్తపరిస్థితియే కారణమని తెలుస్తోంది.

గ్లాస్గోలో జరిగిన ఆహ్వాన షటిల్ బాడ్మింటన్ పోటీలలో, టాన్ ఐక్‌హు అంగ్ (మలేసియా),స్వెన్ ఏండర్సన్ (డెన్మార్కు)ను 5—15, 15—4, 15—3 తో ఓడించాడు. రూడీ హార్టోనో, హు అంగ్‌లను ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్పులో సంయుక్త ప్రథమ సీడెడ్ ఆటగాళ్ళుగా శ్రేణి ఇవ్వబడ్డారు.

మద్రాసులో, గోపాలన్ ట్రోఫీకై మద్రాసు, సింహళం మధ్యజరుగుతున్న వార్షిక పోటీ క్రికెట్ పోటీలో సింహళం (256), మద్రాసు (111)పై 145 పరుగులఆధిక్యంపొందింది.

విశాఖపట్నం, మార్చి 17: ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీడి.వి.సాగర్, శ్రీసి.శంకరరావు, శ్రీవై. ప్రభాకరరెడ్డి, కుమారిఆర్. మాధవి, శ్రీమతి సిహెచ్.లలిత, శ్రీఎ. సన్యాసిరాజులకు వివిధ పరిశోధిత వ్యాసాలపై పి. హెచ్. డి. డిగ్రీలను బహూకరించింది.

ఫరీదాబాద్‌లో కాంగ్రెస్ మహాసభలు

ఏప్రిల్ 25,26,27తేదీలలో

న్యూఢిల్లీ, మార్చి 17: కాంగ్రెస్ మహాసభలు ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో ఫరీదాబాద్‌లో జరుగులదయని అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 13న అధికారపూర్వకంగా ప్రకటించింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఇక్కడ ఈ విషయాన్ని తెలుపుతూ అవసరమైతే మహాసభలను ఏప్రిల్ 28 కి కూడా పొడిగించవచ్చునని తెలిపారు.

వర్కింగ్ కమిటీ వచ్చేనెల 4, 5, 6 తేదీలలో ఇక్కడ సమావేశ మవుతుందని ఆయన తెలిపారు. వర్కింగ్ కమిటీ 4 వ తేదీ సమావేశంలో కాంగ్రెస్ శాసనసభాపార్టీల నాయకులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులతో మధ్యంతర ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితిగురించిచర్చలుజరుపుతుంది.

ఏప్రిల్ 5, 6 తేదీలలో కాంగ్రెస్ మహాసభల ఎజెండాను నిర్ణయిస్తారు.

పార్టీ రాజకీయ, ఆర్థిక విధానాలపై నివేదికను సిద్ధం చేయవలసిందని కోరుతూ ఎ. ఐ. సి. సి. శ్రీ సుబ్రహ్మణ్యానికి లేఖ వ్రాసిందని శ్రీ సాదిక్‌అలీ తెలిపారు.

జామా బామ్
శీఘ్రంగా పనిచేయు & చవక ధర



జామా ఆయింట్‌మెంట్ - రబ్ - ఇన్‌హేలర్
తలనొప్పి, జలుబు బాధ నివారణకు

ఆమ్‌సా పో. బాక్స్. 518 మద్రాసు-3
పో. బాక్స్. 16460 బొంబాయి-16

వాయిదాలలో ట్రాన్సిస్టరు

'SONEO' జపాన్ మోడల్) 3బాండ్‌ఆల్ వరల్డు ట్రాన్సిస్టరు ఇప్పుడు ఇండియాలో నెలకు రు 10— వాయిదాలతో దొరకును. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము.

SONEO INDIA (APV),
P B 1142 Delhi-6

“8 సంవత్సరాలలో 3 వికాస్ ఇంజిన్‌లు కొంటిని- ఈ కాలమంతట్లో ఏ ఆటంకమూ కలుగ లేదు!”

అంటున్నారు, శ్రీ బొగద అంజనేయులు. పెరిచేడు గ్రామం, కొత్తపేట తాలూకా, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర-ప్రదేశ్.

“1960 ఏప్రిల్ 11 వ. తేదిన నేను కొన్న మొట్ట మొదటి వికాస్ డీసెల్ ఇంజిన్ 6 హార్. పి. గలది. అప్పటి నుంచి మరుసటి రెండు సంవత్సరాలలో ఇంకా రెండు కొంటిని. గత 8 సంవత్సరములనుండి వాటి పనికి నేను చాల సంతృప్తిచెందియే నా యింటి మిత్రులలో అనేక మందిని వికాస్ డీసెల్ ఇంజిన్‌లను కొనమని ప్రోత్సహించితిని, అదిరంగా వారు 25 ఇంజిన్‌లను కొన్నారు. అవన్నియు ఇప్పటికీ చాల బాగా పనిచేయుచున్నవి. నాకు తెలుసు, నా సంఘ ప్రకారం వాటిని కొన్న వారందరూ వాటిని ఎంచుకొన్నందుకు చాల సంతసించుచున్నారు.

వికాస్ డీసెల్ ఇంజిన్‌లు నడిపే ఖర్చు తక్కువ...స్థిరంగా స్థాపించబడే పెద్దవి మరియు సులువుగా కొనిపోబడే పోర్టబుల్ (తేలికైన) నమూనాలు (మోడెల్స్)లో లభించుచున్నవి...సకాలమందు అవసరమైనప్పుడు విపులంగ సర్వీస్ లభింపగలదు.

వికాస్ డీసెల్ ఇంజిన్
సంపదకు శక్తిని సమకూర్చును.

ప్రభుత్వంచేత ఆమోదించబడినవి: 6, 5½, 8 హార్. పి. (వర్టికల్) రకము

వికాస్ అండ్ వికాస్
విక్రమ్ నగర్, కొల్హాపూర్ (మహారాష్ట్ర)



ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు: ఎగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కంపెని, 4 అండ్ 5 దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

అమిత తీపిదనం గలిగి అత్యుత్తమమైన లిక్విడ్

గ్లూకోజ్

టపియోకా ప్రోడక్ట్స్, చాలకుడి,
వారు తయారు జేస్తున్నారు



అత్యుత్తమంగా, అత్యధికంగా లిక్విడ్ గ్లూకోజ్‌ను దక్షిణ భారతదేశంలో తయారు చేస్తున్న ఉత్పత్తిదారులు.
మీ అవసరాలకు అనుగుణమైన పద్ధతిలో దీనిని సరఫరా చేయగలరు.
పూర్తిగా ఖనిజ విరహితం చేయబడి, అనేక విశిష్ట లక్షణాలను కలిగియున్నది.

సూపర్ గ్రేడ్

జయంతీ మిల్స్ లిమిటెడ్
కాల్‌పూర్, అహమదాబాదు-1
ఏకైక అమ్మకం ఏజంట్లు:
సి దాక్టర్ & కంపెని ప్రైవేట్ లి.
11 బ్రూస్ స్ట్రీట్, బొంబాయి-1.

మా అమ్మకం ఏజంట్లు:
ప్యారీ & కంపెనీ లిమిటెడ్
వారి మద్రాసు సికింద్రాబాదు,
బెంగుళూరు, మదురై వర్తకపు డిపోలలో
సరకు తయారుగా దొరుకును.

రేడియో

బుధవారం, మార్చి 19
శ. క. 1890 ఫాల్గుణ 28

హైదరాబాదు ఎ 405.4

ఉదయం : 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 ఏ. దొరైస్వామి అయ్యంగార్: వీణ, 7—45 సంకీర్తనం, 8—30 ఉగాది కవి సమ్మేళనం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., సాయంత్రం : 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామసీమలు, 7—00 తె. వా., 7—15 వెలుగుబాట, 7—30 చిత్రసీమ, 7—45 నాటక సప్తాహం పెంకిఘటం (విజయవాడ నుండి రిలే), 8—35 గానసుధ, 8—45 నవభారత నిర్మాణం, గాంధీజీ భావాలు విద్యార్థులను గురించి ప్రసంగం, 9—45 లలిత సంగీతం, 10—00 ఏ. దొరైస్వామి అయ్యంగార్: వీణ, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—00 వందేమాతరం, సౌమ్యలక్ష్మి గేయం, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 8—30 ఉగాది కవి సమ్మేళనము, మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—50 తె. వా., 2—01 ఉగాది బాల. సాయంత్రం : 5—30 శ్రీరంగం గోపాలరత్నం, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉగాది పాటలు 6—45 వెలుగుబాట, 7—00 తె. వా., 7—15 పంటసీమలు, 7—45 పెంకిఘటం, షేక్స్పియర్ మహాకవి 'ది టేమింగ్ ఆఫ్ ది ష్రూ' నాటకకు రేడియో అనుసరణ, 9—15 చిత్రతరంగిణి, 9—45 ఎస్. సి. ఏ. జగన్నాథాచార్యులు, 10—00 శ్రీరంగం గోపాలరత్నం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం : 6—00 వందేమాతరం, మంగళధ్వని, 6—45 సంగీతామృతం : ఏ. సుందరేశన్, 7—30 పామాలై: ఎస్. బాలమురళీకృష్ణ, 8—15 గంగా రంగనాథన్ 8—45 చిత్రగానం, 9—15 బి. ఎ. చిదంబరనాథన్: వయొలిన్, 9—45 వాద్య సంగీతం: వీణ, 10—00 గంగా రంగనాథన్, 10—30 మధురగీతం. మధ్యాహ్నం : 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రం : 6—45 చిత్రగానం 9—30 బి. ఎ. చిదంబరనాథన్: వయొలిన్, 10—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం : 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, ఎమ్. ఎల్. వసంతకుమారి, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఉగాది పిల్లల ప్రత్యేక కార్యక్రమం. మధ్యాహ్నం : 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., 2—00 మహిళామండలి, 2—30 ఇంటి కాపురం, సంక్షిప్త శబ్ద చిత్రం సాయంత్రం: 6—30 వానంతిట: గేయాలు, 7—00 తె. వా., 7—15 కాంచీపురం జి. సారంగపాణి చెట్టియార్, 8—00 చిత్రగానం, 8—15 సంగీత మంజరి, 8—30 మద్రాస్ ఎ వలె, 9—45 వాద్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

గురూ...గురూ! సిటీ బస్సుకంటే వేగంగా
పరుగెడుతున్నావ్ ఎక్కడికి?



మేరే హుజూర్
సినిమాకి!
ఆలస్యంగా వెళ్తే...
టిక్కెట్లు దొరకవు!
నేనుకూడా ఆ సినిమాకే
వస్తున్నా!
బస్సు వచ్చేసరికి ఆలస్యం
అవుతుంది!

నాకక్కడ ఓ సీటు అట్టేపెట్టు!

మేరే హుజూర్ చిత్రం
భారత దేశంలోని అన్ని కేంద్రాలలో క్రిక్కిరిసిన
ప్రేక్షకులతో విజయవంతంగా నడుస్తోంది...

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-2. Acting editor: P. NAGESWARA RAO.

చలనచిత్రరంగపు ఎన్నిక
బర్కిలీ

నేను కోరేది బర్కిలీనే ప్రతిసారి మహదానందకరంగా వుంటుంది. కమ్మని రుచి ధారాళమైన పొగతో నాకు సంపూర్ణంగా సంతృప్తినిస్తుంది.

T. L. Kant Rao

అంటాడు కాంతారావు



బర్కిలీ
కమ్మని రుచి ధారాళమైన పొగ

KC-10/68R Te

ANDHRA PRABHA VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H-4

వేకోగ్రైప్ఫ్యూర్
చిన్నపిల్లలఆరోగ్యంకాపాడి ఉత్సాహంగా వుంచును అన్నిషాపుల్లోదొరకును
డిస్ట్రిబ్యూటర్సు: సీతారామా జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ—1 — సికింద్రాబాద్—3
డీలర్లకు ఉచిత బహుమతులు కలవు

ఉదయం
ఆంధ్రప్రభ
సంపుటి 34 సంచిక : 77 విజయవాడ 19-3-1969 బుధవారం 22 పేజీలు: 25 పైసలు

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు

ఫోను: 3347
గ్రాము: TEXMOTOR
ఒకసంవత్సరంగ్యారంటీ
నకిలీలను చూసి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ప్రై) కోయంబత్తూరు. ... రోడ్డు, విజయవాడ-1.

విభేదాలు విస్మరించి రాష్ట్ర పురోభివృద్ధి సాధనకు సమైక్య కృషి

అశేష ఆంధ్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఉగాది సందేశం



(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 18: సౌమ్యనామ సంవత్సరంలో తెలుగు ప్రజలు సౌమ్య వర్తనులై మెలగాలని, చరిత్ర నేర్పిన గుణపాఠాలను మననం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుపట్ల అచంచల విశ్వాసంతో పరస్పరం చేతులుకలిపి ప్రగతిపథంవైపు పురోగమించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉగాది సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఉద్బోధించారు.

రాష్ట్రంలో యిటీవల చెలరేగిన హృదయ విదారక సంఘటనల దృష్ట్యా ఈ నూతన సంవత్సరానికి ఒక ప్రత్యేకత ఉన్నదని, ఈ అనుభవాగ్ని సంస్పర్శ వల్ల ప్రజలు ఒకవిధంగా పరిశుద్ధులుకాగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ప్రజలకు ఉగాది సందేశంలో యిలా అన్నారు: "ఇటీవలరాష్ట్రమంతా పంచుకున్న హృదయ విదారకమైనవిషాదానుభవం దృష్ట్యా నేటి ఉగాది ఒక విశిష్టతను సంపాదించుకున్నది. ఈ అగ్ని సంస్పర్శ వల్ల మనమెల్లరమూ పరిపూతులమైనాము.

"ప్రపంచంలోని మహా సామ్రాజ్యములు వెలి శక్తుల తాకిడికి, ఒత్తిళ్ళ వలనకంటే అంతశ్శత్రు శక్తుల విజృంభణవల్ల విపరీతంగా దెబ్బతిని, నామరూపములులేకుండా పోయినవి అని చరిత్ర మనకు విశదీకరిస్తున్నది

"కనుక మనం చరిత్ర నేర్పిన యీ గుణపాఠాన్ని నేర్చుకుని బాగుపడవలెనంటే ఒక [illegible] మాత్రం విస్పష్టం. మనమంతా కలిసికట్టుగా నిలబడి, ముందుకు సాగడానికి దీక్ష వహించాలి మన కొక మహోజ్వలమైన భవిష్యత్తు కలదను అకుంటిత విశ్వాసమే మనకు ఏడుగడ.

సంకుచితములైన ప్రాంతీయ కుల మత తత్వ ధోరణుల వల్ల ఉత్పన్నమైన అంతకలహాలు కాలదోషం పట్టిందని గుర్తించాలి నేటి జీవన మహా ప్రవాహంలో యీ క్షుద్ర భావాలకు తావు లేదు తెలంగాణా, ఆంధ్ర రెండూ అన్యోన్య పూరకములనీ, పరస్పర పోషకములనీ, గుర్తించి, సమున్నత లక్ష్య సాధనకై యీ రెండు ప్రాంతాలవారు ఒక్క మనిషిగా ముందుకు సాగాలి.

"16 ఏళ్ళక్రితం భారతదేశ వియత్తలంలో ఆంధ్రప్రదేశ్ వేగుచుక్క వలె ఉదయించింది. ఏకభాషవల ఏర్పడిన అనుబంధం ప్రజలలో సమైక్య భావాన్ని పటిష్టం చేయగలదను దివ్య సందేశాన్ని ఆంధ్రరాష్ట్రం ఆవిర్భావం సమస్త భారత దేశానికీ వినిపించింది. దరిమిలా, పరిణామాలు కూడా యీ ఆశను నిరాధార మనికావని, అనుమానములని కానీ [illegible] తోసిపుచ్చ లేదు.

సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 18 : తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగం చేయువారు ముల్కీ అర్హతలను కలిగియుండాలని విధిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1969 జనవరి 21 వ తేదీన జారీ చేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ శ్రీ ఎ. వి. ఎస్. నరసింహారావు దాఖలు చేసిన రిట్ పిటిషనుపై సుప్రీంకోర్టు తన తీర్పును నిలిపి ఉంచింది.

ఈ ప్రభుత్వ ఉత్తర్వుకు కారణభూతమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిర్ధారణ) చట్టాన్ని కూడా యీ రిట్ పిటిషన్ సవాలు చేసింది.

ఈ రిట్ పిటిషన్‌లో ప్రతివాదులుగా పేర్కొనబడినవి ఆంధ్ర ప్రదేశ్ భారత ప్రభుత్వాని [illegible]

అప్రోప్రియేషన్ బిల్లులకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, మార్చి 18 - 1969 ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషన్ (ఓట్ ఆన్ అకౌంట్) బిల్లును 1969 ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషన్ బిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

నేడు రాష్ట్రానికి సంబంధించిన అనర్థాలన్నింటికీ ముఖ్యమంత్రియే మూలకారణమనీ, ఆరోపిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా యిచ్చి తెలంగాణాకు చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రిత్వాన్ని యివ్వవలెనని ప్రతిపక్షనాయకుడు శ్రీ జి లచ్చన్న అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు ముఖ్యమంత్రి రాజీనామాను ఇవ్వాలని కోరలేదు గానీ, గత 12 ఏళ్ళుగా అవిచ్ఛిన్నంగా కొనసాగిన కాంగ్రెసు పరిపాలనయే రాష్ట్రం ఆర్థికంగా, రాజకీయంగా యింత సర్వనాశనం కావడానికి కారణమని ఆరోపించారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బి. నరసింహారెడ్డి కాంగ్రెసు పార్టీని చిల్లుల పడవతో పోలుస్తూ ముఖ్యమంత్రి వైపుకు తిరిగి బిగ్గరగా యిలా అన్నారు

"దేశ కాల పరిస్థితులను ఆకళించుకొని, మీరు సకాలంలో మూటా ముల్లె సర్దుకుని పదవీ పీటం నుండి దిగినియెడల ప్రజా కల్లోలిని మిమ్ము తుడిచి పెట్టడం తథ్యం."

ముఖ్యమంత్రి ప్రసంగం

అతివాద, మితవాద కమ్యూనిస్టులు చేసిన తీవ్ర ఆరోపణలకు నిశిత విమర్శలకూ అణుమాత్రమైనా తడబడకుండా శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభచే జేననిపించుకుని అమోఘమైన విజయాన్ని సాధించు కున్నారు. రాష్ట్రములో స్వయంపోషకమైన నవ్యతతల ఆర్థిక వ్యవస్థకు లోనైన పునాదులమీద నిర్మించు మహోద్యమంలో సభ్యులెల్లరు తనతోపూర్తిగా సహకరించవలసిందని చేసిన అభ్యర్థన ద్వారా శ్రీ రెడ్డి చర్చను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "చతుర్థ ప్రణాళిక మన అవసరాల ప్రాతిపదికపై రూపొందించబడదు మన వనరుల మూలబంధంపై మాత్రమే తయారు చేయబడుతుంది. వనరులను విస్తారంగా సేకరించుకుని, పెంపొందించుకుని వానిని మన రాష్ట్రంలోనే పెద్ద దొర్తున పెట్టుబడిగా వినియోగిస్తే తప్ప, కేంద్రం ఎన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను స్థాపించినా, అంతమాత్రం చేత ప్రాంతీయ అసమానతలు తొలగిపోవు

ఎరువులపై పన్ను

"ఎరువులపై కేంద్రం సుంకం విధించడం చాల తప్పు ఈ సుంకం విధింపు వల్ల ఎరువుల పరిశ్రమాభివృద్ధి దెబ్బతినడం తథ్యం, తత్ఫలితంగా కాలక్రమేణ ఆహారోత్పత్తి స్థైలం ఏడిపోక తప్పదు.

"వెనుకబడిన తరగతుల కమిషన్ నివేదిక జూన్ నెల ఆఖరుకు తయారవుతుంది. నేటి పరిస్థితుల వల్ల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఈ కమిషన్ అధ్యక్షుడునైన శ్రీ మనోహర్ ప్రసాద తమ దర్యాప్తును పూర్తి చేయలేకపోయినారు. అస్తివన్ను చెల్లించు వారందరి నుండి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పన్నును వసూలు చేయవచ్చునుగాని, యితరుల నుండి వసూలు చేయరాదు.

"నీటిపారుదల పథకాల ఆయలు నిమిత్తం కేంద్రం నుండి రాష్ట్రాలు తీసుకున్న ఋణ

మిగతా 3 వ పేజీలో

శుభాకాంక్షలు

సౌమ్యవత్సరం సమైక్యతను, సౌభాగ్యాన్నీ, శాంతిసౌఖ్యాలను ప్రసాదించుగాక! ఈ పండుగరోజున పాఠకులకు, ప్రకటనదారులకు మా శుభాకాంక్షలు. —మేనేజరు
ఆంధ్రప్రభ

డెమోక్రటిక్ ఫ్రంట్ రద్దు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 18 రాష్ట్ర శాసన సభలో 36 మంది సభ్యులతో కూడిన ప్రతిపక్ష డెమోక్రటిక్ ఫ్రంట్ రద్దుచేయబడినది.

స్వతంత్రపార్టీ సభ్యులు 26 మంది, జనకాంగ్రెస్ సభ్యులు 10 మంది కలిసి రెండేళ్ళక్రితం ఈ ఫ్రంట్‌ను ఏర్పాటుచేశారు. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న దీనికి నాయకులు.

ముఖ్యమంత్రికి సహకారం అందజేసే విషయంలో ఫ్రంట్‌లోని స్వతంత్రపార్టీ వర్గానికి, జనకాంగ్రెస్ వర్గానికి మధ్య విభేదాలు ఉప్పతిల్లడమే దీనికి దారితీసినట్టు తెలుస్తున్నది ముఖ్యమంత్రి ఏర్పాటుచేసే సమావేశాలను బహిష్కరించాలని స్వతంత్రపార్టీ నిర్ణయించగా జనకాంగ్రెస్ ముఖ్యమంత్రికి పూర్తి సహకారం అందచేయాలని కోరుతున్నది.

అయితే జన కాంగ్రెస్ లోని ఇద్దరు సభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావు, శ్రీ ఆర్ భీమారావు చీలిపోయారు. బహుశా వీరు స్వతంత్రపార్టీ గ్రూపులో చేరవచ్చు

తెలంగాణా అభివృద్ధికై 70 ప్రత్యేక పథకాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 18: వచ్చే అయిదేళ్లలోను తెలంగాణా మిగులు నిధులను, గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు, మంచి నీటి సరఫరా పథకాలకు, జిల్లాపరిషత్తు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం వినియోగించగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలిలో ప్రకటించారు.

అప్రోప్రియేషన్ బిల్లులపై (వోట్ ఆఫ్ అక్కౌంట్) చర్చకు సమాధానం యిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం ప్రకటించారు.

తెలంగాణాకు నిర్దేశించబడిన ఉద్యోగాలన్నీ తెలంగాణా ప్రజలకే రిజర్వు చేయబడతాయని ముఖ్యమంత్రి మరొక ప్రకటన చేశారు.

తెలంగాణా అభివృద్ధికై ప్రభుత్వం 70 పథకాలను ప్రత్యేకంగా రూపొందించిందని, ఈ పథకాలన్ని ఆచరణకు సిద్ధంగా ఉన్నవని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వచ్చే విద్యా సంవత్సరంలో, తెలంగాణాలో, అదనంగా మరి రెండు ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పబడనున్నవి

పోచంపాడు ప్రాజెక్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై వ్యయభారం తగ్గడం ప్రారంభించడంతో పోచంపాడు ప్రాజెక్టుపై కేటాయింపులు హెచ్చించబడగలవని ముఖ్యమంత్రి అన్నారు.

వరంగల్లు పట్టణంలో నీటి యెద్దడిని నివారించడానికి మనియార్ నదిపై ఒక రిజర్వాయరు నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వ యోచనలో ఉన్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు.

హైదరాబాద్, మిరియాలగూడా, నల్గొండ, మాచర్ల, గుంటూరుల మధ్య (నాగార్జునసాగర్ మీదుగా) రైలుమార్గం ఏర్పాటు విషయంపై సర్వే కొనసాగుతున్న దని, నాల్గవ ప్రణాళికలో దీన్ని చేర్చవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు

రాష్ట్రంలో పోలీసు రాజ్యం కొనసాగుతున్నదన్న ఆరోపణలను ముఖ్యమంత్రి ఖండించారు. శాంతిభద్రతలను పరిరక్షించి ప్రజలకు భద్రత కల్పించడానికే పోలీసు దళాలు నియమించడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

అప్రోప్రియేషన్ బిల్లులను శాసన మండలి మూజువాణి వోటింగులో ఆమోదించినది.

శ్రీయుతులు ఎస్.పి. కె. కూర్మాచార్యులు, రోశయ్య, కె. కోటిరెడ్డి, ముత్యాలరెడ్డి, వై. సి రంగారెడ్డి గార్లు చర్చలో పాల్గొన్నారు

శాసనమండలి వాయిదా

బిల్లుల ఆమోదం అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా వేయబడినది.

సెలవు

తెలుగు సంవత్సరాదిసందర్భంగా మార్చి 19 వ తేదీ బుధవారం మా కార్యాలయానికి సెలవు కనుక 20వ తేదీ గురువారం 'ఆంధ్రప్రభ' వెలువడదు. పునర్దర్శనం మార్చి 21 వ తేదీ శుక్రవారం.

—మేనేజరు.

మా హృదయ పూర్వకమైన ఉగాది శుభాకాంక్షలు!

బెంగాల్
చక్కని వెలుతురుకు
ఇండియాలో మిక్కిలి
ప్రజాదరణ పొందిన
లాంపులు. చక్కని ఎక్కువ
వెలుతురుకు బెంగాల్ వారి
కాయిల్డ్ కాయిల్ వాడండి
మరియు 'హంసా' పాల వెలుగు
లాంపులనే వాడండి.
ఆంధ్ర ప్రదేశ్‌కి సోల్ ఏజెంట్లు:
జి.ఏ. పరుశురాం & కో.,
("BENGAL HOUSE")
హైదరాబాద్-4. A.P.

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

పెరిమి సాంబయ్యకు:

వెంటనే అమ్మకు ఉత్తరం వ్రాయి. శేదా వచ్చివెళ్ళు. విన్నెపరూ తాపరు. అమ్మ మదిగులుగా వుంది. రామనరసింహం.

EDUCATIONAL

సరస్వతీ విద్యాలయము
(ప్రత్యేక తరగతులు)
ఇంగ్లీషు మీడియం ప్రిపరేటరీస్కూలు. థియోసాఫికల్ సొసైటీ—విజయవాడ—2.

నూతన సంవత్సరము ప్రి ప్రైమరీ (Pre-Primary) తరగతిలో చేర్చుకొనుటకు 4 సం. ల నిండిన 50 మంది బాలబాలికలకు ప్రత్యేకతరగతులు ఏప్రిల్ 1నుండి ప్రారంభం. ఇతడులో పెతబస్తీ వారికి 20 సీట్లు ప్రత్యేకించబడినవి. ఇప్పుడుచేరినవారికే రానున్న విద్యాసంవత్సరములో ఉగా పైతరాలలో చదవుటకు అవకాశముండును.

1, 2, 3, 4 తరగతులలో ఖాళీలు ఉన్నచో విద్యార్థి తెలివిబట్టి చేర్చుకొనబడుదురు.

పుస్తకములు

ఇండియన్ రెమిడీస్ విజయవాడ 1

వ్యాయామ చక్కని ఆయుర్వేదౌషధముల, డా. వైశేషనారాయణరావుగారి ఆలోపతీయ దివ్యవిజ్ఞానం రు 16/-) గృహ వైద్యం (రు 3/-) పోస్టేజి అదనం వ్రాయండి

BOOKS

ACCOUNT TEST = ANDHRA Pradesh for Executive Officers; Subordinate Officers Parts I, II; P.W.D; Head-Masters & Deputy Inspectors Test & Zilla Parishad Tests, Postal Tuition offered Previous years questions/answers and summaries also available for above tests Prospectus free
Apply to: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-8.

కోపలేను

అన్ని పిల్కు చీరలు, టెరిలీన్ సూటింగులు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు 500— పైగా ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత వివరములకు, పూర్తి పోడవు కాపీలిప్పుకు వ్రాయండి
ARVIND AGENCIES (APV-44), P O Box 1408, Delhi 6

వైద్యము

బుడ్డలు హైడ్రోసిల్ 1930 సం: నుండి మందులవలన పోగొట్టుచున్నారు. యమ్. ఎ. కరీము అండ్ సన్స్ ఆస్పత్రి. మార్కెట్టు, విజయనగరం.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, ఎయిర్‌లైన్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము.
N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

WANTED

టెలిఫోను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, ఉద్యోగములుచేయుటకు, ట్రెయినింగ్ ఈ కాలేజీలోనే పొందండి. వివరములకు విద్యార్థులు తెలుపుము 50 పై. పంపవలెను. ఉద్యోగములు కలవు.
Indian T. T. College (Recognised) 4/18 Brodipet, Guntur-2.

ప్రకటనలు

ట్రేడ్‌మార్కులు — పేర్లు — పేటెంటు — డిజైనులు — కథలు—పాటలు కాపీరైటు ఆల్ ఇండియా గవర్నమెంట్ రిజిస్ట్రేషనుకు సంప్రదించండి. వివరములు ఉచితము.
ఎల్. ఆర్. స్వామి, తెనాంపేట, మద్రాసు—18 ఫోన్: 443629.

అమ్మకము

స్టాండర్డ్ హెరాల్డ్ 68 మోడల్ మంచి కండిషనులో వున్నది. అమ్మకానికి కలదు. వివరములకు వ్రాయండి
ఆంధ్ర స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్, తాంపిన్ వీధి, విశాఖపట్నం.

ప్రకటన

వై. ఆర్. యస్. హైస్కూలు, రెంటచింతల.

ఈ క్రింద ఉదహరించిన ఉద్యోగమునకు అర్హతకలవారు ది 30—3—69 లోగా దరఖాస్తులను కరస్పాండెంటుగారికి పంపవలెను. ఉద్యోగము సెలవుల వరకు ఉండును. దరఖాస్తులు పంపినవారు స్వంత ఖర్చులపై ది 1—4—69 న ఇంటర్వ్యూకు రాగోరెదము.
1. శిక్షణ బి. ఇడి.
కరస్పాండెంటు.

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ పాడ్యమి. 1969 మార్చి 19, బుధవారం. శుద్ధపాడ్యమి ఉ. 9—31 ఉ. ఉ. 8—54 పర్యంతరం 9.13 ... 5 ...

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ విదియ. 1969 మార్చి 20 గురువారం. శుద్ధ విదియ ఉ. 9—34, రేవతి ఉ. 9—34 వర్జ్యం లేదు.

సద్గురు సహాయావశ్యకత

దివ్య శక్తులు క్రిందికి అవతరించి తనలో పనిచేసెడి సందర్భములో సాధకుడు కేవలం స్వబుద్ధిమీదనే ఆధారపడక సద్గురువు సాశ్రయముచే సమస్తమూ ఆయనకు నివేదిస్తూ, ఆయన నిర్ణయానుసారంగా నడుచుకొనడం అత్యంతావశ్యకం. ఏలనంటే, ఇట్టి సందర్భములలో దివ్య శక్తుల అవతరణచే ఉద్రిక్తములైన ఆ ర ప్రకృతిశక్తులు సాధారణముగా వాటితో మిళితములై వాటిని స్వప్రయోజనముల కొరకు వినియోగించుకొనడం జరుగుతూ వుంటుంది

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1969 మార్చి 19 బుధవారం

సౌమ్యాగమనం

కీలక వెళ్ళిపోయింది. సౌమ్యం ప్రవేశించింది.

మానవ జీవితంపై ఈ ప్రవేశ నిర్గమనముల ప్రభావం పరిమితం. ఒక సంవత్సరకాలంలో ఎంతో అయినా చేయవచ్చును. ఏమీ చేయలేకపోనూ పోవచ్చును. ఎంతజరిగినా, ఏమీ జరగలేదనేభావం ప్రజల్లో వుంటుంది.

కాను; ఎంతో జరుగవలసి వుండగా, అదంతా జరిగేవరకూ ప్రజలు "జరిగింది ఏముంది?" అని ప్రశ్నించుచూనే వుంటారు. గమ్యస్థానం కనుచూపుమేరలో వుంటే ముందడుగు వేయడానికి మనస్సు వుత్సాహపడుతుంది. ఆశించినవి సిద్ధించకపోయినా అపేక్షించితే అందుకోడానికి ప్రయత్నించాలనే ఉత్సాహం ఉడిగిపోకుండా వుంటుంది.

చీకటిమంచి వెలుగులో ప్రవేశిస్తున్న ఈ రోజున కూడా ప్రజలకు గమ్యస్థానం చేరడానికి దారి దొరకడంలేదు. వేగాడుతూన్న జీవితాలు చిగిరించగలవనే ఆశకు ఆధారం అవుపించడంలేదు.

అవసరాలు పెరుగుతూ, అవకాశాలు తరుగుతూ రావడంవల్ల ప్రజల్లో కృషిపట్ల వైముఖ్యం ఏర్పడుతున్నది. "కృషితోనాస్తి దుర్భిక్షం" అన్న ఆర్యోక్తిలో విశ్వాసం తగ్గిపోతున్నది.

నిస్పృహ, నైరాశ్యం ప్రబలి ప్రజల్లో మానవత నశించి దానవప్రవృత్తి ప్రబలుతూవుంది. నిర్మాణ కార్యక్రమాల నిర్వహణకు వున్న శక్తి నిర్మూలన కార్యక్రమాలను నిర్వహించడంలో కన్పించుచు.

నిన్నటితో పూర్తిఅయిన కీలక సంవత్సరం వదలిన విషాదచ్ఛాయల్లో సౌమ్యసంవత్సరం ప్రవేశించింది. ప్రజలకు ఈ సంవత్సరం సౌమ్యస్వభావాన్ని ప్రసాదిస్తే నవ్యాంధ్ర చరిత్రలో ప్రారంభమయ్యే నూతన అధ్యాయం భవిష్యత్తుపై ప్రజలకు విశ్వాసాన్ని కల్గించవచ్చు.

కీలక ఆంధ్రులలో అంతఃకలహాలను కల్పించి, నలుగురిలో నవ్వులపాలు చేసింది. పదిమందిలో తెలుగువాడు తలఎత్తుకు తిరగలేని పరిస్థితిని కల్పించింది. ఆంధ్రజాతి శరీరం అంతా గాయాలమయమైంది. ఆంధ్రప్రదేశ్ ఆకారమే మారిపోయే ప్రమాదం ఏర్పడింది.

ఎన్నిగాయాలనైనా, ఎంతటి గాయాన్ని అయినా కాలం మాన్పివేస్తుందని అంటారు. వర్తమానకాలం ఆ చికిత్స చేయగలదనే ఆశ కలగడంలేదు. కాలానికి వదిలితే పరిస్థితి పూర్తిగా విషమించే సూచనలే ఎక్కువగా కన్పిస్తున్నవి.

అల్లరులద్వారా ఆశయాలు సిద్ధించగలవని, విధ్వంసకచర్యలవల్ల గమ్యస్థానం చేరువవుతుందని ఒక నూతన సిద్ధాంతాన్ని ప్రచారంచేసే ఒక దండు బయలుదేరింది. ఆంధ్రప్రదేశ్‌లోనేకాదు; దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ దండు విడిది చేసింది.

విద్యార్థులు విజ్ఞాన కేంద్రాలను విడిచి వీధుల్లో ప్రదర్శనలకు దిగారు. యువతరంలో క్రమశిక్షణ క్రమంగా క్షీణిస్తున్నది. భవిష్యత్తు వీరిది. వీరిపై దేశభవిష్యత్తు ఆధారపడివుంది. చదువులు మాని, వీధి విన్యాసాలకు దిగిన విద్యార్థులు దేశాన్ని ఆ పద్ధతిలోనేకదా తీర్చిదిద్దగలరు!

తలితండ్రులపట్ల భక్తిలేదు. చదువులపట్ల శ్రద్ధలేదు. ధర్మంపట్ల గౌరవంలేదు. నీతి, నిజాయితీలు 'బ్లాక్‌మార్కెట్'లో కూడా దొరకని వస్తువులైనవి. దుష్టులకు రక్షణ, శిష్టులకు శిక్షణ పంథం పాటిస్తున్న స్మృతి.

దేశం ఏమౌతుంది? మనబిడ్డల గతి ఏమిటి? ఇవి ఎవరి ఆలోచనకూ రావడంలేదు. కీలక సంవత్సరంలో మనం సమష్టిగా సాధించినది ఏమి? ఒకరినొకరు సాధించుకోవడమేనా? అమెరికా శాస్త్రజ్ఞులు చంద్రమండలాన్ని చేరుతూవుంటే మనం నాగలోకానికి దిగడమా?

మన స్వాతంత్ర్యాన్ని దేశాభివృద్ధిని, ప్రజాభ్యుదయాన్ని సాధించడానికి వినియోగించుకుంటున్నామా! లేదు. ప్రజల నిత్యజీవితావసరాలే తీరడంలేదు. కరువు కాటకాలు మనల్ని వదలడం లేదు. మన ఆశలు పైకిచూస్తుంటే మన ఆలోచనలు కిందికి చూస్తున్నవి. ఆశలను, ఆలోచనలను సమన్వయపరచడానికి ప్రయత్నమే కల్పించదు.

సౌమ్య సంవత్సరం ప్రవేశిస్తున్న ఈ పర్వదినాన జరిగినదేమిటో విచారించుకుని జరుగవలసినదేమిటో ఆలోచించుకోవలసివున్నది. మన రాష్ట్రంలో వేర్పాటుదోరణులు ప్రబలుతున్నవి. పెద్దలుకూడా బాధ్యతలు మరచి ప్రవర్తిస్తున్నారు. శాంతిదేవతను స్వప్రయోజనాల సాధనకు బలి ఇస్తున్నారు. రాష్ట్రాన్ని ముక్కలు, చెక్కలు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమైనవి.

ప్రజలకు శాంతిలేదు. ఇక సౌఖ్యమెక్కడ? ప్రభుత్వ మా ప్రవాహంలో కొట్టుకుపోతున్నది. కనీసధర్మాన్ని కూడా నిర్వర్తించలేనిస్థితిలో పడిపోయింది. ఆంధ్రులకు ఒక అపఖ్యాతి వుండనే వుంది. ఏ సంస్థనూ వారు సక్రమంగా నిర్వర్తించలేరట. అందులో అసత్యంలేదని మనం చెప్పనున్నామా? విశాలాంధ్రను స్థిరంగా నిలుపుకోలేకపోయినారని, కలిసి వుండమనిచెప్తే వుండలేకపోయినారని, అందరిచేతా అపహాస్యం చేయించుకుంటామా?

ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నాన్ని నివారించాలి. ఆంధ్రులంతా ఒక్కటే అని నిరూపించాలి. అష్టకష్టముల తోనేగాదు, అభ్యుదయసాధనలోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలోనేవున్నది, వుంటుంది అని తోటివారికి చాటి చెప్పాలి.

సౌమ్య సంవత్సరం మనకు సౌమ్యస్వభావాన్ని ప్రసాదించుగాక! సమస్యలను సౌమ్యంగా పరిష్కరించుకుని రాష్ట్ర సౌభాగ్యాన్ని సాధించే శక్తిని పొందెదముగాక! ఆంధ్రప్రదేశ్ సమైక్యత రక్షణకు నేడు కంకణధారుల మగుదుము గాక!

సౌమ్యాగమన నిర్గమనలు శుభప్రదముగుగాక!

ఈ సంవత్సరము మానవాళికి స్థిరమైన శాంతి సౌఖ్యములను ప్రసాదించుగాక! నిఖిలప్రపంచానికే నూతన సంవత్సరము శుభప్రదముగుగాక!

విశాఖకు నీటిసప్లయి సమస్య

విశాఖపట్టణానికి గోదావరి జలాలను గొట్టాల ద్వారా మళ్ళించే పథకం చాలాఖర్చుతో కూడుకొన్నది కనుక, దానికి బదులుగా ఇతర పథకాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీలో తెలియజేశారు. మేఘాద్రిగడ్డ, హిరమండల ప్రాజెక్టులు ఈ సందర్భంలో వారిచే ప్రస్తావించబడ్డాయి.

ఏ పథకాలు తలపెట్టడానికైనా నిధులకొరత పెద్ద ప్రతిబంధకంగా తయారైన ప్రస్తుతపరిస్థితులలో వీలైనంత తక్కువఖర్చుతో ఫలితాలనిచ్చే పథకాలకొరకు ప్రభుత్వం అన్వేషణ చెయ్యడం మెచ్చదగినదే. కాని, ఈ అన్వేషణ అంతులేకుండా కొనసాగి ఆశించిన ఫలితాలు ఏనాటికీ దక్కక పోవడం జరిగితే ఈ విషయంలో సంతోషించ దగినది ఏమీ వుండదు.

అతివేగంగా పెరుగుతూవున్న విశాఖపట్టణం సిటీ అవసరాలను తీర్చడానికై చేయవలసిన ప్రయత్నాలు జాప్యం పడడానికి వీలులేదు. సన్నిహిత భవిష్యత్తులో ఆ నగరావసరాలను దృష్టిలో పెట్టుకుంటూ కూడా ఈ కార్యక్రమాలను త్వరితగతిని కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. లేనియెడల, ఆ నగరాభివృద్ధిని చేజేతులా అరికట్టినట్లవుతుందని కూడా ఈ సందర్భంలో మనం గుర్తించకతీరదు.

నౌకాశ్రయం విస్తరణ పథకానికితోడు, తుత్తునాగంఫ్యాక్టరీ, ఉక్కు ఫ్యాక్టరీ మొదలైన బృహత్ పథకాలు రూపొంది మన ఆశయసిద్ధికి బాటలు దిద్దవలసివున్న తరుణంలో, విశాఖకు నీటిసప్లయి పథకాలు వెనుకబడి పురోగతికి ఆటంకములు కల్పించడం శ్రేయస్కరం కాదు. వీటిని ఎంతత్వరితంగా చేపట్టి నిర్వహించగలిగితే అంతమంచిది.

గోదావరిజిలాలను విశాఖకు మళ్ళించే పథకం కొంతకాలంగా రాష్ట్రంలో ప్రచారంపొందుతూ వచ్చింది. కేంద్రమంత్రి డాక్టర్ కె. యల్. రావు సూచనల ననుసరించి దీనికొక సునిశ్చిత రూపం ఏర్పడడంకూడా సంభవించింది. నీటిని ఒకదశలో కొంత ఎత్తునకుతోడి అట నుండి గొట్టములద్వారా గమ్యస్థానం వరకూ పారించడమనేది విశేషవ్యయభరితం కావడం సహజమే. కాని, ఒక బృహత్ప్రయోజనంకొరకు తప్పనిసరి అయినప్పుడు ఎంతఖర్చుతో కూడినదానినైనా చేపట్టవలసే వుంటుంది.

అయితే, అదే ప్రయోజనం అంతకంటె తక్కువఖర్చుతో ఇతర మార్గమున సాధించడానికి వీలుంటే, తప్పక ఆ మార్గం అనుసరణీయమే. ముఖ్యమంత్రి సూచించిన మేఘాద్రి గడ్డ, హిరమండల ప్రాజెక్టు వలన యీ ప్రయోజనం నెరవేరేటట్లుంటే, అవశ్యం ఆ కార్యక్రమాన్ని చేపట్టవలసినదే. అనిశ్చితంగా కాలయాపన జరగడం మాత్రం ఆపేక్షణీయంకాదు. అట్టిది జరగకుండా ప్రభుత్వం జాగరూకత వహించడమే కావలసినది.

శ్రీ కామేశ్వరరావు నిరాహారదీక్ష విరమణ

విజయవాడ, మార్చి 18: గత 14 రోజులుగా తమ కోర్కెల పరిష్కారానికై విద్యుత్ ఉద్యోగసంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు ఇక్కడ కొనసాగిస్తున్న నిరాహార దీక్షను నేడు విరమించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది న్యాయమైన కోర్కెలను పరిష్కరించడానికి చర్యలు గైకొంటామని హామీ ఇచ్చిన కారణంగా, శ్రీ కామేశ్వరరావు దీక్షను విరమించారని, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ కె. జి. గుప్త నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యమంత్రి విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది కోర్కెలను అత్యంతంగా సైతం పరిష్కరించుతామనన్నందుకు శ్రీ గుప్త అభినందించారు.

దీక్ష విరమణ వివరాలు

పరిగి మధ్యాహ్నం 1 గంటకు భారతీయ మజ్దూర్ సంఘ అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రామారావు ఒకగ్లాసు నారింజరసం ఇచ్చి, శ్రీ కామేశ్వరరావు దీక్షనువిరమింపచేశారు. శ్రీ రామారావు నిన్న, రాష్ట్ర ముఖ్యమంత్రిని, కార్మికమంత్రిని కలుసుకున్నారు. 'బోనస్' మినహా తక్కిన కోర్కెలను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఛైర్మన్ అంగీకరించారని శ్రీ రామారావు ప్రకటించారు. విద్యుత్ ఉద్యోగసంఘ అధ్యక్షులు శ్రీ వేములజగన్నాథరావు కృషిని ఆయన అభినందించారు.

దీక్షవిరమణ సమయంలో నిరాహారదీక్ష సమయంలో సత్యాగ్రహి ఆరోగ్యాన్ని పరీక్షిస్తున్న డాక్టర్ వి. వి. ఆర్. కుటుంబరావు, స్థానిక ట్రేడ్‌యూనియన్, జనసంఘ నాయకులు శ్రీ జాయన అప్పారావు, దివ్వెలపిచ్చయ్య, ఎ. సత్యనారాయణ మొదలుగువారు, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్. నారుసింగ్ తదితర అధికారులు కూడా హాజరైనారు.

నేడువంతులవారీ నిరాహారదీక్ష కొనసాగించిన ఆరుగురుకూడా తమదీక్షనువిరమించారు. డి. రామచంద్రమూర్తి, జి. ఆదినారాయణ మూర్తి మొదలైన ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ కామేశ్వరరావును అభినందించారు.

విద్యార్థుల వైఖరి మంత్రి శ్రీ గురుమూర్తి విమర్శ

హైదరాబాద్, మార్చి 18: విద్యార్థుల వైఖరి జాతీయ సమైక్యత పెంపొందడానికి దోహదం చేసేటట్లు లేదని పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి [illegible]పేట పబ్లిక్ స్కూలు వార్షిక దినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకోవడానికి వారు కొంత శారీరకంగా, మానసిక చురుకుతనాన్ని సాధించడం అత్యవసరమని ఆయన అన్నారు. విద్యార్థులకు సహాయం చేయడానికి తగిన పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది స్కూలుకు ఉన్నాయని కూడ అన్నారు.

అంతకు ముందు ప్రిన్సిపాల్ శ్రీవత్స వార్షిక నివేదిక చదివి వినిపించారు.

లారీక్రిందపడి ఒకని దుర్మరణం

గుంటూరు, మార్చి 18: గుంటూరు—విజయవాడ రోడ్డు మీద పొగాకు కంపెనీల సమీపంలో నేటి ఉదయం సైకిల్ మీద వెడుతున్న ఒక వ్యక్తి ఒకలారీ క్రిందపడిదుర్మరణంపాలయ్యాడు. శరీరం యావత్తూ రక్తసిక్తమైపోయింది. పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.

నౌక జలప్రవేశం

విశాఖపట్నం, మార్చి 18: విశాఖపట్నం హిందుస్థాన్ షిప్‌యార్డులో మార్చి 20వ తేదీన 'విశ్వశక్తి' అనే సరుకుల ఓడకు జలప్రవేశోత్సవం జరుగుతుంది.

అన్నదమ్ములు

నాయని కృష్ణకుమారి

"అమ్మా. చూడమ్మా. అన్నయ్య
ఒక్క కేకవేశాడు చిన్నవాడు.
అమ్మ పని చేసుకోంటోంది.
ఊపిరాడనంత పని.
చేతినిండా అమ్మకు ఎప్పుడూ పనే.
ఏదో రాసుకుంటూంటుంది.
ఎప్పుడూ మీటింగు లంటుంది.
ఇంటిపని తప్ప పూరందరి పనీ
అమ్మదే.
చిన్నవాడి ఫిర్యాదు అమ్మకు వినిపించలేదు
వినిపించినా,
పనితొందరలో అమ్మ పట్టించుకోలేదు.
చిన్నవాడు రంకెలు పెడుతున్నాడు
'అన్నీ నావే,
అన్నీ నాకే ఇస్తానని
నిన్న నువ్వే అన్నావ్.'"—
గొంతు చించుకుంటున్నాడు
వాడెప్పుడూ అంతే
వాడి కసలు మాట్లాడడం రాదు
మాట్లాడవలసినచోట
పోట్లాడిచూడడం వాడి లక్షణం....
'ఇస్తాలేవోయ్,
నువ్వాడేటప్పడుగు
తప్పకుండా ఇస్తాను'
ఉత్తినే జేబులో నింపుకుని
ఊరేగడానికా
అన్నీ గోలీలు.'—
పెద్దవాడిగోడు—
పెళపెళ మోగుతోంది
వాడూ సామాన్యుడేంకాదు
పోనీలే అని పూరుకునే
పరమసాధువు వాడు కానేకాదు
"అదంతా నీకసవసరం
అవన్నీనావే.
నాయిష్టం, ఆడితే ఆడతాను
లేకుంటే మానతాను
నువ్వు నాజోలికి రాకు
నీ పెద్దరికం నాదగ్గిర వెలగబెట్టకు
ముందు నువ్వీక్కణ్ణుంచి కదలకపోతే
అందిపుచ్చుకుని అవతలికి విసిరేస్తాను"—
చిన్నవాడు దుడుకు పిండం
అన్న జుట్టు చేతుల్లో దొరికించుకున్నాడు
అందినచోటల్లా
ఎడాపెడా వాయిస్తున్నాడు.
లేతతమలపాకులాంటి
కుతిమెత్తని చేతులో
తమ్ముడు కొడుతుంటే
నిజానికి నొప్పి వెయ్యడంలేదు.
అంత చిన్న చేతులు
సొంత అన్నమీద విసిరే ఒడుపుకు
ఆశ్చర్యం కలుగుతోంది.
అంత చిన్న మనసులో
సొంత అన్నమీద పెరిన ద్వేషానికి
ఆవేశం కలుగుతోంది.
"నిన్న సాయంత్రం వాడికి
గోలీలు కొనుక్కోడానికి
బజారుదాకా సాయం వెళ్ళిందీ తనే.
కొట్టు వాడితో గిచి గిచి బేరమాడి
మంచి మంచి వన్నీ
ఏంచి ఇచ్చింది తనే,
వారిలో అయిస్ క్రీం కొనిస్తే
అరవిరిసిన తామరపువ్వులాంటి
ముద్దు మొహంలో
ఆనందం వెల్లి విరియించాడే
అవతలివాడేదన్నా అంటే
అన్నయ్యా అని అంతకు చేరతాడే,
'అన్నయ్య మంచివాడు
అడి ఇంపి జాను చేస్తాడు
అన్నయ దగ్గరుంటే
ఎన్నటికీ ఏలోటూ రాదు నాకు."
అనుకునే ఆపేక్ష అవతలికి నెట్టి
ఇంతలా రెచ్చిపోయాడేమిటి ?
వీడి భరతం పడతాను
పిడిబుగ్గలు చిదిమి
బూరెలు వండిస్తాను
ఎవరడ్డమొస్తారో చూస్తాను....
కోపంతో ఎర్రతామర పువ్వులా
పూగిపోతున్నాడు పెద్దవాడు
అంతులేని ఉద్రేకం పెంచుకొని
ఆవేశపడి పోతున్నారు.
కవులా కావ్యాలా అల్లుకుంటూ
ఓ హాల్లో బంగారు కలల్ని కంటున్న
అమ్మ ఏకాగ్రత విచ్చిపోయింది.
'అబ్బబ్బ. పాడు పిల్లలు,
ఒక్కక్షణం నెమ్మదిగా ఉండనీయరు
దేశంలోఉన్న లక్షా తొంభై సమస్యలతోపాటు
వీళ్లా ఒకపెద్ద సమస్యే....
విసుక్కుంటూ, వీరనారిలా
అడుగులు కదిపింది అమ్మ
పోలీసులచేతుల్లో మెదిలే
లాఠీ కర్రలాంటి చూపుల్ని విసిరింది.
మిలిటరీ జనం కవాతు చేసినట్లు
నడిచిన సేరా కదను తొక్కింది
టియర్ గాస్ సెల్లుల్లాంటి
తిట్ల వర్షం కురిపించింది.
ఆటకట్టించింది.
'చిన్నా పెద్దా లేదు
చదువూ సంధ్యా అంతకంటే లేదు
తిని కూర్చుని
గిల్లి కజ్జాలు తెచ్చుకుంటున్నారు
గొంతెత్తితే చీల్చేస్తాను
అల్లరిచేస్తే పీక పిసికి
గోడవతల పారేస్తాను
పొండి వెధవల్లారా.
పోయి పుస్తకాలు తెరవండి."
అని గట్టిగా అరిచింది.
అమ్మ ఎప్పుడూ అంతే
సమయానికి అయిపుండదు....
తనకు తీరికైనపుడు
తగుదునమ్మా అని వచ్చి
తందనాలు తొక్కి పోతుంది
పెద్దవాడు ఉద్రేకంతో చూశాడు
చిన్నవాడు మూతి ముడారేడు చేసుకుని
అమ్మను మింగేసేటట్టు
మొహం పెట్టాడు—
ఆవేళ రాత్రి—
పడుకున్న పిల్లల కాళ్ళమీదికి
కాలువాలాగి సరిచేద్దామని
పడకగదిలోకి వచ్చింది అమ్మ
వాడిమెడమీద వీడి చెయ్యి
వీడితొడమీద వాడికాలు
ఒకరిమొహాలు వకరు పెటాంచుకుని
అనురాగ సరసిలో విరిసిన
తెలిజంటకలువల్లా మెరిసిపోతున్నారు
అన్నదమ్ములు.
స్వప్న వియద్గంగలో సేదతీరుతున్నారు
శ్వేత హంస యుగళంలా భాసిస్తున్నారు.
పొద్దున్నంతా గర్భ శత్రువుల్లా కొట్టుకున్నారు
నిద్రపొద్దుకు నిండుగా కావిలించుకుని
పండుకున్నారు.
ఆగ్రహమూ అనుగ్రహమూ
వీడదీసినా వట్టలేని
వైరినాగన్నలు
ఎట్లా బ్రతుకుతారో ఏమో....
వీళ్ళు నిండిన కళతో
నిండు మమతల్ని నిలుపుకుంటే
వెయ్యేళ్ళు కలిసి కట్టుగా వర్ధిల్లాలని
మనసులోనే
దీవనల వర్షం కురిపించింది.
కన్నతల్లి.

ఉగాది

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

వచ్చింది శ్రీ సౌమ్యవత్సర వసంతంబు
భువనములు భువనములు పచ్చగా శోభిల్ల.
శుభసూచకముగా అశోకంబు పూచింది
కోకిల సుమంగళ శ్లోకంబు పాడింది.
ఆకురాలగ మోడులయిన అడవులుకూడ
పచ్చిపట్టి చిగిర్చి పసుపాడి నటొప్పె.
దిక్కుదిక్కుల పొటిదిబ్బలను తిప్పలను
మొలకెత్తినవి పచ్చికలు మోహనంబుగా
పూచి పొలిచినవి వేము లుగాది తిరునాళ్ల
తెలి తలంబ్రాలిగాదిగ చల్లుచున్నట్లు,
ఇప్పపువ్వులనోళ్ల చిప్పిల్లినది తేనె
మొలనుండి తలదాక మోదుగు లిగిర్చినవి.
కుంటకట్లలవిగాద గుమ్మళ్లు పండినవి
పూచినవి పెరటిలో జొడ్డుమల్లెల పొదలు.
చిగురాకుల సరాలు చేర్చుక్క గొలుసులుగ
లేతకొమ్మలు పెండ్లికూతుళ్ల వరసయిరి.
పంటపలసాయమును ఇంట చేర్చిన రైతు
చుట్టముట్టించి కూర్చున్నాడు పంచలో
కడుపారమేసి నిలబడి నెమరువు గోవు
కదలక పిదికె చిక్కనిపాలు బిందెలను.
మామిళ్ల సందిళ్ల మంచి కెంపుల నగలు
పెట్టుకొని కులుకుచున్నట్లు మిటారించె.
కన్నెచెర తీరదని కటకటలు పడుచున్న
పేదసాదలవాడ పెండ్లిండ్లు సాగినవి.
కోవెలల నెగతోలి మావిపిందెలు రాల్చి
గోలింతలాడేరు బాలకులు బాలికలు.
కోపాలు తాపాలు వేపపువ్వటు మ్రింగి
ఉపశమనము లడచి ఇష్టమైత్రి కలియండి.
ఏడాదికొకసారి యీ పండుగ ఉగాది
మంకు మతకము లుడిగి మనసారనవ్వండి.

ఉగాదినవ్వులు



వేపపువ్వులు...

గ్రహబలం

20—3—69 గురువారం

చైత్ర శుక్ల విదియ గురువారం పగలు 9—30 ఆపైన తదియ తిథి మంచిది. ఐంద్రనామ యోగం మంచిది రేవతి నక్షత్రం పగలు 9—34 వరకు మంచిది. పశ్చిమదిశ ప్రయాణములు — నూతన కార్యారంభములు పెట్టుబడులు చేయవచ్చును. ఆపై అశ్విని ప్రయాణములకు మంచిది. వర్జం దుర్ముహూర్తం గమనించాలి.

మేషం: ఉదయం మీ సాహసంవల్ల కొన్ని ప్రయత్నాలు సాగిస్తారు. మధ్యాహ్నం ఉత్సాహం తక్కువయినా వృత్తి వ్యాపార మూలక లాభం

వృషభం: ఉదయం అనుకూలత మధ్యాహ్నము పనులకు ఆటంకాలు — శ్రమ — త్రిప్పట — కార్యభారం — భయం, సందేహం అయితే సాధారణ కార్యక్రమాలు సాగుతాయి. ఆశ పనికిరాదు.

మిథునం: ఆరోగ్యం బాగుంటుంది. అదృష్టం కలసివస్తుంది. యత్నకార్యాలు ఫలిస్తాయి.

కర్కాటకం: సాహసంతో చేసే కార్యక్రమాలు క్రమంగానెరవేరుతాయి. వృత్తిలో ఉత్సాహం చూపకపోయినా, భారం తప్పదు.

సింహం: నిరాశా నిస్పృహలతో ఉన్న మీకు మధ్యాహ్నం కొంత వెలుగు కనిపిస్తుంది. పనులు మెల్లగా సాగుతాయి. ఆర్థిక సంబంధమయిన ఇబ్బందులు కొంత వదులుతాయి.

కన్య: అనుకూలత లేనిరోజు. దైన్యం — వృత్తిలో శ్రమ వ్యాపారంలో మందకొడితనం. అయితే దైవ పుణ్యకార్యాలు నెరవేరుతాయి.

తుల: ఉదయం కార్యసాధన. మధ్యాహ్నం పనులలో జాప్యం బడకం. వైరాగ్యభావం. పుణ్యకార్య వ్యయం — శుభ సంబంధ ప్రయాణ సూచన.

వృశ్చికం: యత్న కార్యానుకూలత. శత్రు రోగ ఋణబాధల విముక్తి. స్థిరాస్తి సంబంధమైన వ్యవహారాలలో విజయం.

ధనుస్సు: వృత్తి ఉద్యోగాలలో విభేదాలున్నా మీ ఆధిక్యం చెలాయిస్తారు. గౌరవ మర్యాదలు పొందుతారు. సంగీత సాహిత్య కార్యక్రమాలు, బంధు మిత్ర సమాగమం.

మకరం: గృహ వాతావరణమున నిరుత్సాహం. కుటుంబభారం భరించక తప్పదు. విద్యా కార్యక్రమాలకు భంగం.

కుంభం: అకాలమయినా మృష్టాన్న భోజన ప్రాప్తి. విద్యా సంబంధ వివాదం. జయం. ఆరోగ్య లోపంవున్నా పనులు నిర్వహిస్తారు. ఖర్చులు విశేషం.

మీనం: మాటలలో పొరపాట్లు రానీకండి. కళత్రవర్గానుకూలత

21-3-69 శుక్రవారం

చైత్ర శుక్ల తదియ పగలు [illegible] 10 గం. వరకు మంచిది. అశ్విని పగలు [illegible] వర్జ్యములు విడచి ప్రయాణములు—నూతన కార్యక్రమాలు చేయవచ్చును. ఆపైన తిథి, నక్షత్రం మంచివికావు. సర్వ కార్యములు విడచుట శ్రేయస్కరం.

మేషం: వృత్తి ఉద్యోగ వ్యాపారములందు పెళ్లినడకలు నడుస్తారు. ఉత్సాహం చూపి అడుగువేయాలండి. శుభపుణ్య కార్యాలు విందు వినోదాలు — ప్రయాణ సూచన.

వృషభం: వృత్తిలో శ్రమ వుండవచ్చు ప్రతి పనియందు వైరాగ్య భావం చూపరాదు. మధ్యాహ్నం శుభ పుణ్యకార్యాలకు విశ్రాంతి. విఫలయత్నం. కోరికలు పరుస్తారు.

మిథునం: వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడులు — పుత్రవర్గంతో పేచీలు— స్త్రీలతో విరోధాలు పనికిరావు ప్రజ్ఞా యుక్తితో పనులు సాధించవచ్చు.

కర్కాటకం: ఆర్థికంగా కట్టు, వృత్తిలో శ్రమాధిక్యత. పెద్దలతో వివాదం తగదు. దైవ పుణ్యకార్యాలు విస్మరించకండి.

సింహం: అపకీర్తి భయమూ, వాక్కలహ సూచన. అధికార బాధ్యతలో గర్వాంధులు కారాదు. విలాస జీవనం.

కన్య: అనుకూలమయిన రోజు కాకపోవచ్చు. త్రిప్పట — వృత్తిలో శ్రమ, ఎగుడు దిగుడు పరిస్థితులు. విద్యా వినోద కాలక్షేపాలు దైవకార్యాలు కలసివస్తాయి.

తుల: విరాగం, అనురాగం పెనవేసుకుని మీ మనస్సును ఊగిసలాడిస్తాయి. దైవ ధ్యానం సాగదు. విందు వినోదాలు సాగవచ్చు. ఆర్థికంగా సామాన్యం.

వృశ్చికం: అనుకూలమయిన రోజు. ఖర్చు ఎక్కువని చింతించకండి మధ్యాహ్నానికి వృత్తి వ్యాపార లాభాలు. సుఖ సంతోషాలు.

ధనుస్సు: ఇంట బయట సరిపడని వాతావరణం కలవారికి సమావేశాలు భోజనాది సౌఖ్యాలతో విశ్రాంతి, విద్యా వ్యాసంగం సాగదు. ఏదో విధంగా కాలం గడవడం మంచిది.

మకరం: వృత్తి ఉద్యోగాల భారం వల్ల విసుగు, గృహవాతావరణంలో నిరుత్సాహం.

కుంభం: మాటలలో పొరపాట్లు రాక, భయం — ఆవేశం పెనవేసుకునేటట్లు ప్రవర్తించకండి.

మీనం: మీ మిత్ర ప్రకృతి అందరికీ ఆశ్చర్య జనకంగా వుంటుంది. మాటలు రానివానివలె నటిస్తున్నారనుకుంటారు. మీరుయుక్తిగా ప్రయత్నసాఫల్యం పొందాలి.

శ్రీ కొరపాటి దీక్ష విరమణ

హైదరాబాద్, మార్చి 18: ప్రత్యేక తెలంగాణాకై మార్చి 4 నుండి నిరాహార దీక్ష చేస్తున్న మాజీ శాసనసభ్యుడు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య నేటి ఉదయం తమ దీక్ష విరమించారు. ఆయనకు గ్లూకోజ్ ఇంజక్షన్ ఇచ్చారు. ఉస్మానియా ఆస్పత్రిలో ఆయనకు నాసిక ద్వారా ఆహారం ఇచ్చారు. తనకు వైద్యులు బలవంతంగా ఆహారం ఇచ్చారని ఆయన 'ఆంధ్రప్రభ' విలేఖరితో చెప్పారు. తర్వాత ఆయన [illegible].

శుభాకాంక్షలు
ఉగాది పండుగ సందర్భంగా మా ఖాతాదార్లకు అభిమానులకు విశ్వాసు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
పువ్వాపూడు శ్రీరామ కృష్ణ విలాస్
మేలురకం చేనేత చీరెల ఉత్పత్తిదార్లు,
ఉరయూరు, తిరుచిరాపల్లి-3.
గ్రాం: "SAREES" ఫోన్: 4892, 4809, 6192.

మా ఖాతాదారులకు ఉగాది శుభాకాంక్షలు
మీ మోటారుకార్లకు, లారీలకు, ట్రాక్టర్లకు కావలసిన
రేడియేటర్లు

ఆంధ్రా రేడియేటర్సు,
H.O రైల్వే స్టేషన్‌రోడ్, విజయవాడ—1.
బ్రాంచి: సత్యనారాయణపేట, విజయవాడ—2.

వెండితెరకు ఉగాది పండుగ
మానవకోటికి కాలజ్ఞాన దివ్య సందేశమిచ్చిన మహాత్ముని అమరగాథ
శశికళా పిక్చర్సు ప్రముఖ తారాగణంతో సమర్పించు కళాఖండం
వీరబ్రహ్మంగారి కథ (గేవాకలర్)
రచన: కాంద్రసుబ్రహ్మణ్యం.
నిర్మాతలు: భువనగిరి వెంకటేశ్వరరావు గారోజు బ్రదర్స్.

అందరికీ ఇవే ఉగాది శుభాకాంక్షలు
లక్షలాది ప్రజలు పదేపదే చూసి శభాష్ అని మెచ్చుకుంటున్న
మేరేహమ్‌దర్ద్ వినోద్‌కుమార్ సమర్పించు సురాక్ హిందీ చిత్రం

మేరేహమ్‌జోలీ
ఈస్ట్‌మన్‌కలర్
జితేంద్ర, బబిత, నిరూపారాయ్, వినోద్ మెహ్రా
సంగీతం: శంకర్ జైకిషన్
తప్పక చూడండి!
విజయవాడ: శ్రీనివాస మహల్
గుంటూరు: శ్రీకృష్ణా పిక్చర్ ప్యాలెస్

శేష్‌మహల్ - విజయవాడ
నేడే వ్యాపార ప్రారంభం
INTAQAM
పద్మశ్రీ అశోక్‌కుమార్ సాధనా...సంజయ్ రాజేంద్రనాథ్...హెలెన్ అంజుమహేంద్రు రెహమాన్...జీవన్
అందాలనటి సాధనా సమర్పించు
ఇంతకామ్
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకుడు: R.K.నయ్యార్

శ్రీవెంకటరమణా రిలీజ్
త్వరలో: రాజమండ్రి - నెల్లూరు - కాకినాడ

అసెంబ్లీలో ప్రవేశానికి విద్యార్థుల యత్నం

రాళ్ళు రువ్విన ఫలితంగా 15 బస్సులకు నష్టం; 8 మంది నిర్బంధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 18

రాష్ట్ర శాసనసభా భవనం సమీపంలో నేటి ఉదయం తెలంగాణావాదులు ఒక డబుల్ డెక్కర్ బస్సుకు నిప్పంటించడం, పన్నెండు బస్సులతోసహా కనీసం 15 శకటాలపై రాళ్లవర్షం కురిపించి నష్టపరచడం, పోలీసులపై రాళ్ళు విసరడంలాంటి దౌర్జన్య చర్యలకు దిగడంతో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.

దీనికిముందు, ఉద్యమంసాగిస్తున్నసుమారు 50 మంది విద్యార్థులు పబ్లిక్ గార్డెన్స్ రోడ్డులో అసెంబ్లీకి వెళ్ళే ప్రధానద్వారం వద్దకు త్రోసుకుని వచ్చి, ప్రత్యేక తెలంగాణా నినాదాలు ఇస్తూ అక్కడ బైఠాయించడానికి ప్రయత్నించినసందర్భంలో పోలీసులు లాఠీలతో వారిని తరిమి వేశారు.

విద్యార్థులు నలువైపులా చెల్లాచెదరై పోతూ పబ్లిక్ గార్డెన్స్ నాంపల్లి గేటువద్ద, బషీర్‌బాగ్ క్రాస్ రోడ్స్ వద్ద ఆర్. టి. సి. బస్సులపైన, ప్రభుత్వ శకటాలపైన రాళ్ళ వర్షం కురిపించారు.

ఆదర్శనగర్‌కు వెళ్ళే సందులో ప్రవేశించినప్పుడు విద్యార్థులు పోలీసుల మీద కూడా రాళ్ళు రువ్వారు. అయితే, ఎవరూ గాయపడలేదు. ఈ సందర్భంలో ఎనిమిది మందివిద్యార్థులను అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసుకమీషనర్ శ్రీ బి. ఎస్. కల్యాణరావు తెలియజేశారు.

రోడ్డుకు అభిముఖంగా ఉన్న 'కేఫ్‌జామ్ జామ్' టీ హోటల్ సమీపాన పోగైన విద్యార్థులు పోతూ పోతూ సుమారు 10—40 గంటల వేళ అసెంబ్లీ గేటువైపునకు త్రోసుకుని వచ్చారు. దానిపై దాడి చేయడానికి ప్రయత్నించారు. లోనికి వచ్చే వారిని పరిశీలించే నిమిత్తం అక్కడ ఉన్న పోలీసు బృందం వారి ప్రయత్నాన్ని వమ్ముచేసింది. విద్యార్థులు రోడ్డు మీద బైఠాయించడం ప్రారంభించారు. పోలీసులు అందుకు అనుమతించలేదు. పోలీసులు 8 మందిని నిర్బంధంలోకితీసుకుని, తక్కిన వారిని బలవంతాన అక్కడి నుంచి వెళ్ళిపోయేటట్లు చేశారు. కుర్రవాళ్ళు తిరిగి పోతూ పోలీసులపై రాళ్ళు రువ్వారు. అలాగే ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళు వేశారు. నాంపల్లివద్ద నున్న ఎనిమిది బస్సులపై రాళ్ళురువ్వి అద్దాలు పగుల గొట్టి నష్టపరిచారు. డబుల్ డెక్కర్ బస్సుకు నిప్పు పెట్టగా రెండు సీట్లు దగ్ధమైనవి. అయితే కండక్టరు ప్రయాణీకుల సహాయంతో నిప్పుఆర్పి వేశాడని తెలియ వచ్చింది.

ఈ ఎనిమిది బస్సులలో ఉండే డ్రైవర్లు కండక్టర్లు—శకటాలు వదలి వెళ్ళగా విద్యార్థులు కానివారు కూడా కొందరు బస్సులపై రాళ్ళు రువ్వడంలో నిమగ్నులైనట్లు తెలుస్తున్నది.

బషీర్‌బాగ్‌వద్ద మరొక విద్యార్థుల గుంపు బస్సులపై రాళ్ళ వర్షం కురిపించింది. రెండు డబుల్ డెక్కర్ బస్సులు, రెండు సింగిల్ డెక్కర్ బస్సులు, ఒకలారి(పబ్లిక్‌వర్క్సుశాఖకు చెందినది) కూడా ప్రదర్శకుల రాళ్ల వర్షానికి గురి అయినాయి.

నేడు తొమ్మిదవ రోజు కూడా విద్యార్థులు విద్యాసంస్థలలో తమ తరగతులకు గైరుహాజరైనారు.

అనేక చోట్ల నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. వంతుల ప్రకారం చేసే ఈ దీక్షలలో కొన్ని పాఠశాలల బాలికలు కూడా చేరారు. సికింద్రాబాద్‌లో కూడా కొన్ని సంఘటనలు జరిగినట్లు తెలియ వచ్చింది. ఎక్కువగా పాఠశాలలకు చెందిన విద్యార్థులుపోలీసులు తరిమి వేస్తున్నారు.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన కారణంగావిద్యార్థులను 'బలాత్కారంగా' చెదరగొట్టవలసి వచ్చినదని పోలీసు కమీషనర్ చెప్పారు. అయితే లాఠీ ప్రయోగం జరపలేదని ఆయన స్పష్టం చేశారు.

సికింద్రాబాద్‌లో తీవ్రమైన సంఘటన లేవీ జరగలేదని తెలియవచ్చింది. విద్యాసంస్థలు మామూలుగా తెరిచారు. అయితే విద్యార్థులు మామూలు సంఖ్యలో హాజరు కాలేదు. హైదరాబాద్‌లో అనేకచోట్ల ఉద్రిక్తత అలుముకుని ఉన్నది.

అనేకరోజులుగా పనిచేయకుండా ఉన్న 80 కాలేజి కళాశాలలు, పాఠశాలలలో మరి కొన్ని పాఠశాలలు కూడా చేరాయి. సోమవారంనుంచి గురువారం వరకూ జరగవలసిన ప్రీ—యూనివర్సిటీ పరీక్షలను ఒక మిషన్ స్కూలు వాయిదా వేసింది.

సభ వాయిదా

హైదరాబాద్, మార్చి 18: శాసనసభ సమావేశాలు నేటితో నిరవధికంగా వాయిదా పడినవి.

అప్రోప్రియేషన్ బిల్లులకు ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

మొత్తపు అప్పుల తీర్మానం విషయంలో కేంద్రం మరింత ఉదార వైఖరి అవలంబించాలి. నీటిపారుదల పథకాలపై ప్రతిఫలం 1½ శాతం కంటె ఎక్కువ ఉండడం లేదు. కేంద్రానికి చెల్లించవలసిన అప్పుల తీర్మానం విషయంలో గడువును పెంచడం చాలా అవసరం.

''కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ వారు వంశధార ప్రాజెక్టు పనిని ప్రారంభించడానికి త్వరలో అనుమతి నివ్వగలరని ఆశిస్తున్నాను. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన దర్యాప్తు పనులు యింతకు పూర్వమెప్పుడో ప్రారంభమైనవి. పుంజేరా నదిపై మరొక డామ్ నిర్మింపబడవచ్చు. ఇందుకై ఒక ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయబడినది. పొగాకు ఉత్పత్తి విషయంలో దేశం మొత్తం మీద రాష్ట్రానికి గల అగ్రస్థానం దృష్ట్యా, కేంద్రం యిప్పటికైనా ఒక చట్టబద్ధమైన 'పొగాకు బోర్డు'ను స్థాపించాలి. భారత శిపింగ్ కార్పొరేషన్ వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు వలసిన నిధులను సమకూర్చగోట్టాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్ యెడల శాసనసభ తన అసందిగ్ధమైన ఆమోదాన్ని, అనుకూల్యాన్ని ప్రకటించింది.''

మధ్యనిషేధాన్ని ఎత్తివేయాలని, చతుర్థ ప్రణాళికను జిల్లాల వారీగా అమలు చేయాలని శ్రీ అప్పన్న సూచించారు.

సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

(1 వ పేజీ తరువాయి)

తున్న తరువాత తమ వాదాన్ని ముగిస్తూ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ యిలా అన్నారు:

''భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోను పరిసర ప్రాంతములకంటె తక్కువ అభివృద్ధిలో ఉన్న ప్రాంతా లున్నవి. ఇట్టి వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వారికి ఉద్యోగ విషయాలలో 'ప్రత్యేక అవకాశములు' కలుగ చేయడమే రాజ్యాంగచట్టం 16(3) వ నిబంధన ఆశయం. కనుక యీ సందర్భంగా సవాలు చేయబడిన ప్రభుత్వ ఉత్తరువు న్యాయమైనదే.

ఈ ప్రభుత్వ ఉత్తర్వును నిలబెట్టకపోతే విపరీత పరిణామములు సంభవించవచ్చునని శ్రీ సెతల్వాడ్ అనగానే న్యాయమూర్తులు జోక్యం కలిగించుకుని యిలా అన్నారు:

''ఈ ఉత్తర్వు, లేక చట్టము రాజ్యాంగ చట్ట విహితమైన దా కాదా అని నిర్ణయించునప్పుడు న్యాయస్థానం యిట్టి అప్రధానములైన అన్యాంశములను పరిగణన లోనికి తీసుకొన జాలదు.''

ఈ రిట్ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా, న్యాయమూర్తులు జె. సి. షా, వి. రామస్వామి, జె. కె. మిత్తర్, గ్రోవర్ గార్లు విచారించారు.

ఉగ్ర కమ్యూనిస్టులు మార్చి 7 వ తేదీన గౌరిపురంలో ఒక బందిపోటు జరిపినట్లు తెలియజేయ బడింది.

శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల అరెస్టులు

పోలీసులతో కాల్పులలో ఒకని మృతి

విజయనగరం, మార్చి 18: శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ నక్సలైట్‌గా పేరుపొందిన ఆదిభట్ల కైలాసంను పోలీసులు నిన్న శ్రీకాకుళం జిల్లా గొబ్బూరి తాలూకాలోని కాలవ రాజా పేటలో అరెస్టు చేశారు.

శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన 15 బందిపోటు కేసులలో శ్రీ ఆదిభట్ల కైలాసంకుసంబంధం వున్నదని ఆరోపించ బడింది. కుసుమరాజుపేట గ్రామం పొలిమేరలలో నిన్న ఉదయం పోలీసులకు నక్సలైట్లకు మధ్య పరస్పరం కాల్పులు జరిగినవి. ఈ కాల్పులలో రెడ్డి ఉప్పలస్వామి అనే అతడు మరణించాడు.

సౌమ్య ఉగాది శుభసమయములో మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు
ది ఈశ్వర్ ట్రేడింగ్ కంపెనీ,
డిస్ట్రిబ్యూటర్స్:
N.B.C. బేరింగులు, పేపరు రోలర్ బేరింగులు.
కాన్వెంటు వీధి, పో. బా. నెం. 80,
విజయవాడ-1.
Phone: 3563 Gram: "HARDWARE"

గుంటూరు ప్రాంత పురజనుల కోరికపై మహదవకాశం!
19—3—69 నుండి
గుంటూరు విూ అభిమాన థియేటర్
లిబర్టీలో
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు


ఖానే ఖుదా
(మక్కాయాత్ర—టెక్నికలర్)
ఈ చిత్రం ఇప్పట్లోగుంటూరు తరువాత ఆంధ్రలో ప్రదర్శింపబడదు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్
హకింపేట ఎయిర్ ఫీల్డ్ ఓవర్ రన్ ఏరియాలో క్రాస్ బారియర్ యిరువైపులా తెరిపింగుకు టెండర్లు జారీ చేయుటకు దరఖాస్తులు 1—4—69 లోగా సికింద్రాబాద్, మెడ్‌ఫోర్స్, కమాండర్ వర్క్సుయింజనీర్సు కోరడమైనది. ఎస్టిమేటు ఖరీదు రు 4 లక్షలు. వివరములకు: 19—3—69 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.
DAVP—683(910)/68

యస్.యస్.వాసన్ సమర్పించు వస్తాంది!
Shatranj
EASTMAN COLOR BY GEMINI
జెమినీ వారి
రాజేంద్రకుమార్ * వహీదారెహమాన్ * శశికళ
హెలెన్ * మెహమూద్ in
కోటిరూపాయలకు పైగా వ్యయపరచి నిర్మించిన మహత్తర గూఢచారి హిందీ చిత్రం
షత్రంజ్
ఈస్ట్‌మన్ కలర్ బై జెమిని
దర్శకుడు: పద్మభూషణ్ ఎస్.ఎస్.వాసన్ * సంగీతం: పద్మశ్రీలు శంకర్-జైకిషన్
ఫోటోగ్రఫి - K.H.కపాడియా
శ్రీవెంకటరమణా రిలీజ్

* కెమెరా: K.సుఖదేవ్ * ఎడిటింగ్: అంకిరెడ్డి * కళ: బలం * నృత్యం: పసుమర్తి కృష్ణమూర్తి, K.నారాయణ * మేకప్: నారాయణ
ఉగాది శుభసమయంలో మీకివే మా 'సౌమ్య' శుభాకాంక్షలు!

శ్రీ సరస్వతీ చిత్ర
పంచకళ్యాణి దొంగలరాణి
నిర్మాతలు: గిడుతూరి సూర్యం నల్ల వెంకట్రావు
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గిడుతూరి సూర్యం
డిస్ట్రిబ్యూటర్స్: విజయలక్ష్మి ఫైనాన్సియర్స్, విజయవాడ-3

పది సంవత్సరములుగా ప్రఖ్యాతిగాంచిన

Rabindra

ఉగాది శుభ సమయంలో మీ కిదే మా 'సౌమ్య' శుభాంజలులు

అతి త్వరలో — అమలాపురంలో

న్యూ స్టీల్ కార్నర్

ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

ఇట్లు,

అత్యం సుబ్బారావు,

బ్యాంకర్ అండ్ జనరల్ మర్చంట్, మెయిన్‌రోడ్, అమలాపురం.

ఉగాది శుభాకాంక్షలు

ఫోన్ : 4008

ఆంధ్రా ట్రేడర్సు

కాన్వెంటువీధి, విజయవాడ-1.

ఆథరైజ్‌డ్ డిస్ట్రిబ్యూటర్సు: "గీడోరు" టూల్సు మరియు "డాగరు" బ్రాండు "ఐ టి" టూల్సు; ఫెన్నర్ వి. బెల్టులు అన్ని వర్కుషాపు సామానులు సరసమైన ధరలకు లభించును.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం,

భద్రాచలం

ప్రకటన

శ్రీ సీతారామచంద్రస్వామివారి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవములు

ఈ సౌమ్యనామ సంవత్సరంలో బహుఠ్యంగా చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

శ్రీ సీతారాముల కల్యాణం ది 27—3—1969 గురువారం పగలు సరిగా గం. 12—00 లకు జరుగుతుంది. గం. 11 ల నుంచి గం. 12—00 ల వరకు విజయవాడ ఆలిండియా రేడియోద్వారా కల్యాణ మంత్రాలు ప్రసారం చేయబడుతాయి.

ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ రుద్రరాజు రామలింగ రాజుగారు, శ్రీ శీలం సిద్ధారెడ్డి గారు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.

భక్తులకు ఈమధ్యకాలంలో రాకపోకల విషయంలో కలిగిన అంతరాయాలన్నీ తొలగిపోయినాయి. దాదాపు ఒక మాసంనుంచి వేలాది భక్తులు నిత్యము వచ్చి శ్రీ స్వామివారిని సందర్శిస్తున్నారు. ఈఉత్సవాలకు వచ్చే అశేష జనానికి రాష్ట్ర అన్ని ముఖ్య నగరాలనుంచి ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

భక్తులకు వసతులు మెరుగుపరచడానికి సత్ర నిర్మాణాలకై విరాళాలు సేకరించబడుతున్నాయి. కొందరు భక్తులు సమర్పించిన మొత్తాలతో యిప్పటికే తగు మాత్రంగా వసతి గృహాలు నిర్మాణం చేయబడుతున్నాయి. ఈ ఉత్సవానికి వచ్చే వేలాది ప్రజల లాత్కాలిక నివాసాలకు గాను కొన్ని గదులు, పాకలు, పందిళ్ళు ఏర్పరచబడ్డాయి.

భక్తులు ఈవిధ సమయంలో విచ్చేసి నేడు మనలను ఆవరించియున్న విభేదాలను తొలగించి సమస్త సన్మంగళాలు అనుగ్రహింపమని శ్రీ సీతారామ నూతన వధూవరుల ప్రార్థించి వారం అనుగ్రహ పాత్రులు కాగోరుచున్నాము.

ఇట్లు,

దేవస్థాన పాలకవర్గం, భద్రాచలం

శ్రేయోభిలాషులకు, మా ఖాతాదారులకు నూతన సంవత్సరము "ఉగాది" శుభాకాంక్షలు.



శ్రీ కృష్ణా పెయింట్సు అండ్ హార్డువేర్ స్టోర్సు

ఓల్డు ఆంధ్ర బ్యాంకు రోడ్డు, గుంటూరు-1.

డిస్ట్రిబ్యూటర్సు :

ఎడిసన్స్ - స్పార్టన్ పెయింట్సు - ప్యారి శానిటరి సామానులు.

GEMINI

అయూబ్ ప్రభుత్వానికి భషానీ తీవ్ర హెచ్చరిక

2 నెలలలో కార్మికులకోర్కెలు అంగీకరించనిచో తిరుగుబాటు తప్పదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: అయూబ్ స్థానంలో నూతన రాజకీయ వ్యవస్థ స్థాపనకై తీవ్రస్థాయిలో ఆందోళన సాగుతున్న పాకిస్తాన్‌లో దేశవ్యాప్తంగా కార్మికులు ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యగలరని తూర్పు పాకిస్తాన్ నాయకుడు మౌలానా భషానీ నిన్న అన్నారు.

కార్మికులకు కనీస వేతనం 150 రూపాయలతో ప్రారంభం కావడమేగాక ఉచిత వసతి, వైద్య సౌకర్యం, వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు లభించాలని ఆయన అన్నారు.

తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లు రెండింటిలోను ట్రేడ్ యూనియనుల, విద్యార్థుల ఆదేశంపై సమ్మె జరుగుతున్న సమయంలోనే కార్మికుల అవసరాలను నివరిస్తూ శ్రీ భషానీ ఒక ప్రకటన చేశారు.

సమ్మె చేసే అధికారం, కనీసంలో 150 రూపాయల నెలసరి జీతం, లాభాలలో వాటా ట్రేడ్ యూనియనులు ఏర్పాటు చేసుకొనే అధికారం — ఈ కోర్కెలను బలపరచడం కోసమే సమ్మె చెయ్య వలసిందని పశ్చిమ పాకిస్తాన్ ట్రేడ్ యూనియనుల ఫెడరేషన్ ఆదేశించగా తూర్పు పాకిస్తాన్‌లో విద్యార్థి కార్యాచరణ సమితి శ్రీ భషానీపై పశ్చిమ పాకిస్తాన్‌లో జరిగిన దాడికి, తూర్పు పాకిస్తాన్‌కు స్వపరిపాలనాధికారం సహా తమ కోర్కెలు తీరడానికి సమ్మె జరిపించింది.

వయోజన వోటుహక్కు నివ్వడానికి, పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థను నెలకొల్పడానికి నిర్ణయాలు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం పట్ల తీవ్రమైన అసంతృప్తిని వెలిబుచ్చిన మౌలానా భషానీ కార్మికుల కోర్కెలను రెండు మాసాలలోపుగా తీర్చక పోతే కొన్ని మిల్లులనే స్వాధీనం చేసుకొనడానికి బెదిరించారు.

పాకిస్తాన్‌లో సంపద న్యాయంగా పంపిణీ కాల వ్యవస్థ ఏర్పడాలని ఆయన కోరారు.

ఖాన్ అబ్దుల్ కయూంఖాన్, శ్రీ జెడ్. ఏ. భుట్టోలు శ్రీ భషానీని సమర్థించారు.

పరిశ్రమలలో పనివారికి భాగమివ్వాలని ధరవరలు పరిశీలన కు ఒక కమిషన్ ఏర్పాటు చెయ్యాలనీ శ్రీ కయూంఖాన్ అన్నారు.

పీడిత ప్రజానీకం కోసం శ్రీ భషానీ పోరాడగలరనీ, న్యాయమైన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ నెలకొనాలనీ శ్రీ భుట్టో అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో కార్మికులు సమ్మె చెయ్యడం వల్ల రెండు గంటలపాటు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయింది. రేడియో ప్రసారాలకు కూడా ఇబ్బంది కలిగింది.

శ్రీ భషానీపై దాడికి ఆక్షేపణగా ఢాకాలో అరుణోదయం నుంచి చీకటి పడేవరకు సమ్మె జరిగిందనీ, నలుగురు ఈ దాడి సందర్భంగా అరెస్టయినారనీ పాకిస్తాన్ రేడియో అన్నది.

తూర్పు పాకిస్తాన్‌లోని విద్యార్థులందరూ తమ కోర్కెలను బలపరచడానికి సమ్మెచేశారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను బరంపురంవరకు పొడిగించాలి

అసెంబ్లీలో శ్రీ వావిలాల సూచన

హైదరాబాద్, మార్చి 18: గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను బరంపురం వరకు పొడిగించడం అవసరమని, అది రాష్ట్రం తూర్పుకొస నుంచి వచ్చేవారికి సుకరం కాగలదని సూచిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న అసెంబ్లీలో ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతంలో వలె సికిందరాబాద్ నుంచి గాక నాంపల్లి (హైదరాబాద్) నుంచి బయలుదేరదీయాలని ఆయన కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు వుండలాని అభివృద్ధి చెయ్యడంపట్ల, ప్రయాణ సౌకర్యాల అభివృద్ధిపట్ల అసక్తి లేదని ఆయన ఆరోపించారు.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ నరసింగరావు సమాధానమిస్తూ బరంపురం వరకు ఈ ఎక్స్‌ప్రెస్ ప్రయాణాన్ని పొడిగించడానికి తగిన ద్రవ్యం, రైలుమార్గం శక్తికూడా లేదంగానే పుష్కలంగా రైల్వే జనరల్ మేనేజర్ తెలియజేశారనీ, ఏమైనప్పటికీ తాను ఈ విషయమై జనరల్ మేనేజర్‌ను కలుసుకొని మాట్లాడతానని, శ్రీ గోపాలకృష్ణయ్య, మరికొందరు కూడా రాదగునని అన్నారు. రైలును నాంపల్లినుండి బయలుదేరదీయడానికి మరికొన్ని చోట్ల ఆగే ఏర్పాటుకు చర్య తీసుకొన బడుతున్నదనీ, పూరీ ప్యాసింజర్‌ను మరింత వేగంగా నడిపించడం విషయమై రైల్వే అధికారులు పరిశీలిస్తున్నారని మంత్రి అన్నారు.

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ మరికొన్నిచోట్ల ఆగాలని సూచించగా కాకినాడ మీదుగా నడిపించాలని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

డాక్టర్ సి. కృష్ణారావుకు సత్కారం

హైదరాబాద్, మార్చి 18 : ఆంధ్రప్రదేశ్ పశుపోషణశాఖ డైరెక్టరుపాల కమిషనర్ డాక్టర్ సి. కృష్ణారావు భారత ప్రభుత్వశాఖ (న్యూఢిల్లీ) కమిషనరుగా పదవీ బాధ్యతలను స్వీకరిస్తున్న సందర్భంగా నిన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో హైదరాబాద్ పాల ఉత్పత్తిదారుల సంఘం పక్షాన సెంపకం ధరుల సంఘం ఆయన గౌరవార్థం జరిపిన విందులో సత్కారం చేశారు. వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సత్కార సభలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలలో కార్మికుల భాగస్వామ్యం

లోక్‌సభలో సభ్యుల సూచనకు శ్రీ మురార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 1/: ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలన్న సూచనను లోక్‌సభలో ఉపప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ తిరస్కరించారు. ప్రభుత్వ పరిశ్రమలలో ప్రైవేటు వ్యక్తులవాటాలు ఉండడం అవసరమని అర్థికమంత్రి స్పష్టంచేశారు.

రాజకీయనాయకులు ప్రభుత్వ పరిశ్రమలను నిర్వహించరాదను నిబంధన ఆంటూ ఏదీలేదని, గతంలో ఇలాంటి హామీ ఇవ్వలేదని కూడా ఉపప్రధాని వివరించారు.

ప్రశ్నోత్తరాలసమయంలోనూ ప్రభుత్వపరిశ్రమలనిర్వహణకు సంబంధించిన ప్రశ్నలతో గడచిపోయింది. ప్రభుత్వ పరిశ్రమల ఉత్పాదనశక్తి పూర్తిగా వినియోగింపబడలేదన్న విమర్శ బయలుదేరింది.

ప్రభుత్వ పరిశ్రమలలో తయారయ్యే సరకుల నిమిత్తం ప్రభుత్వశాఖలు కూడా ఆర్డర్లు ఇవ్వడంలేదని ఇద్దరుసభ్యులు ఆరోపించారు. ప్రతిఏటా ప్రభుత్వ పరిశ్రమలకు నష్టాలు వస్తున్నందుపట్ల సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని పార్లమెంటు సభ్యుల కమిటీకూడా దీనిని గురించి దర్యాప్తు సాగిస్తున్నదని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

పరిశ్రమల నిర్వాహకులకొరత ఉన్నదని మంత్రి శ్రీ సేథి అంగీకరించారు.

హైదరాబాద్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యసంస్థ

— స్థాపనకు అవకాశం

హైదరాబాద్, మార్చి 18: ఉస్మానియా వైద్య కళాశాలలో ప్రాంతీయ పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యా పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి శ్రీ మీర్ ఇబ్రహీం అలీ అన్సారీ చెప్పారు.

శ్రీ ఆర్. మహానందకు జవాబిస్తూ మంత్రి ఈ కేంద్రం స్థాపనకు రు. 25 లక్షలు, సాలీనా నిర్వహణ ఖర్చు రు. 4.8 లక్షలు అవుతుందని చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఉన్నత విద్యా పరిశోధనకై భారత ప్రభుత్వము వైద్య విద్యార్థులను విదేశాలకు పంపడంలేదని శ్రీ ఆర్. మహానందకు చెప్పారు.

నర్సులకు గుమాస్తా విధులనుండి విముక్తి కలిగించాలని ప్రభుత్వం యోచించడంలేదని, విశాఖ కింగ్‌జార్జి ఆస్పత్రిలో సూపరింటెండెంటు నర్సులపై అత్యాచారం జరిపిన సంఘటనలో దర్యాప్తు చేసి అటువంటి సంఘటన ఏదీ జరగలేదని మెడికల్ సర్వీస్ డైరెక్టర్ నివేదికలో వెల్లడయిందని మంత్రి శ్రీ పి. వి. జి. రావుతో చెప్పారు.

అంగామీ నిర్బంధంతో అజ్ఞాత నాగాల వైఖరి మారవచ్చు

లోక్‌సభలో శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: కేంద్ర రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ లోక్‌సభలో నేడు ఒక ప్రకటన చేస్తూ "ఇటీవల నాగాఅజ్ఞాత సైన్యాధికారి మువే అంగామిని ఆయనక్రింది అధికారిని నిర్బంధించడంతో తప్పుదారిపట్టిన నాగ విద్రోహులకు శాంతి మార్గాన నడుచుకొని మన ప్రజాస్వామిక రాజ్యాంగ సంప్రదాయాలకు అనుగుణంగా నాగ రాష్ట్రం అభ్యుదయానికి కృషి చెయ్యాలనే అభిప్రాయం కలగవచ్చునన్నారు.

శ్రీ జి. జి. స్వెల్ ప్రవేశ పెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ, నాగారాష్ట్ర ప్రభుత్వాన్ని, భద్రతాదళాల అధికారులను వారు సాధించిన ఈ విజయానికి అభినందించారు.

ఇది ప్రభుత్వానికి సంతృప్తి కలిగించేవిషయమన్నారు.

మువే అంగామీ, ఆయన క్రింది సైనికాధికారి లోవిసే అంగామీలు ఢిల్లీకి గొనిరాబడ్డారనీ వీరినుంచి యిప్పుడు సంజాయిషీ గైకొనబడుతున్నదనీ కూడా శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఐశా కన్యూ నాయకత్వాన చైనాలో శిక్షణ పొంది తిరిగి వచ్చిన మరొక ముఠా మార్చి 14వ తేదీ రాత్రి నాగ రాష్ట్రంలో ప్రవేశించిందనీ, వారిని అటకాయించిన సందర్భంలో నిన్న జరిగిన సంఘర్షణల సందర్భంగా ఇద్దరు నాగాలు, ఒక ఉద్యోగి, కొన్ని ఆయుధాలుపట్టుబడ్డాయనీ, భారత సైనికులెవరూ నష్టపడలేదనీ శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

1966 ఏప్రిల్ నుంచి అజ్ఞాతనాగాలు మువే అంగామీ నాయకత్వంలో శిక్షణ పొంది, ఆయుధాలను సేకరించుకొనడానికి చైనాకు వెడుతూ వచ్చారనీ, వీరిలో కొందరు చైనా నుంచి 1967, 1968లలో చిన్న చిన్న జట్లుగాతిరిగి వచ్చారనీ, వీరిలో చాలా మంది నాగా రాష్ట్రంలో ప్రవేశించే అవకాశం లేక బర్మాలోవుండిపోయారనీ శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు.

మున్సిపల్ శాఖ వ్యవహారాల్లో జాప్యం

అసెంబ్లీకి మంత్రి క్షమాపణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: మున్సిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు నిన్న అసెంబ్లీలో తన శాఖకుసంబంధించిన కొన్ని ప్రకటనలను సభముందుంచడంలో జరిగిన జాప్యానికి విచారంతెలుపుతూ యికముందు ఆ విధంగా జరగకుండా చూడగలనని స్పీకరుకు హామీ యిచ్చారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మంత్రి సమాధానాన్ని అంగీకరిస్తూ ఈ విషయంలో యిక చర్య తీసుకోవలసిన పని లేదన్నారు.

దీనికి ముందు స్పీకర్ శ్రీకాకుళం జిల్లా విద్యాధికారికి వ్యతిరేకంగా శ్రీ ఎం. వెంకటామానాయుడు (డియుఫ్ నోటీసు యిచ్చిన హక్కుల తీర్మానాన్ని నిరాకరిస్తూ యిది క్రమశిక్షణ తీసుకోవలసిన సందర్భమనీ, అయితే ఆ అధికారి క్షమాపణ చెప్పినందున యిక ఎట్టి చర్య అవసరం లేదనీ స్పీకర్ అన్నారు.

మచిలీపట్నం ఆర్ డి ఒ కు వ్యతిరేకంగా తాను ప్రవేశ పెట్టిన హక్కుల తీర్మానాన్ని గురించి శ్రీ బి. నిరంజనరావు స్పీకర్‌కుజ్ఞాపకం చేశారు.

అధికారులకు వ్యతిరేకంగా ఇటువంటి తీర్మానాలు మొత్తం ఎనిమిదున్నవనీ అవి అన్నీ దర్యాప్తు కోసం పంపబడినవనీ స్పీకర్‌అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య(ఇండిపెండెంట్)కు సమాధానమిస్తూ వాణిజ్య పరిశ్రమల డైరెక్టర్ కార్యాలయంలో గుమాస్తాగా పనిచేస్తున్న శ్రీ అజరయ్య నియామకం విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిశీలనమించి దయాదృష్టి ద్యాల దృష్ట్యా మినహాయింపు యివ్వబడిందని అన్నారు. అతడు మదరాసు రాష్ట్రంలో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆఫీసులో పనిచేసేవాడని, విభజన సమయంలో ఆంధ్రకు పంపబడ్డారనీ, అప్పట్లో సర్వీస్‌కమిషన్ పరీక్ష వ్రాసే వుండక పోయినప్పటికీ 15 ఏళ్లు ఉద్యోగం చేసినందున కనికరించి అతని విషయాలలో నిబంధనలను సడలించవలసిందిగా ప్రభుత్వం సర్వీస్‌కమిషన్‌కు సూచించిందని, సర్వీస్ కమిషన్ దీనికి అంగీకరించినందున న్యాయశాఖ అతనికి మినహాయింపును సిఫారసు చేసిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

షెడ్యూలు కులాల సలహా సంఘం

ప్రభుత్వానికి వెనుకబడిన వర్గాల లీగ్ విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: హరిజనుల అభివృద్ధికి పథకాలు తయారుచేసే నిమిత్తం షెడ్యూలు కులాలకు చెందిన అనధికార ప్రతినిధులతో ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల లీగ్ కార్యనిర్వాహకసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలోషెడ్యూలు కులాలు వారి నిమిత్తం నివాస సదుపాయం గల ఒక కళాశాలను ఏర్పాటుచేయాలని కూడా ఈ సంఘం కోరింది.

ఈ సంఘం శ్రీ జె.హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతన నిన్నజరిగినసమావేశమై తెలంగాణా ప్రాంతంలో షెడ్యూలు కులాల అభివృద్ధికిగాను తెలంగాణా మిగులు నిధులలో రు. 8 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరంలో హరిజనుల షెడ్యూలు కులాల అభివృద్ధికి సంబంధించిన పథకాలకు కోటి రూపాయలు కేటాయించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల ఈ సమావేశం తన హర్షాన్ని వెలిబుచ్చింది.

ఈ సంఘం ప్రత్యేక తెలంగాణా కోసమై ఆందోళన జరుపడంపట్ల తన విచారం వ్యక్తపరిచింది

శ్రీ అర్జున్‌కుమార్, శ్రీ ఎస్.వి. జగన్నాథం, శ్రీ ఎ. ఆర్. వీరాస్వామి, శ్రీ డి. మహేందర్, శ్రీ అంబాద్ స్వా, శ్రీ శంకరదేవ్, శ్రీమతి జె. ఎస్. రాజమణిదేవి ప్రత్యేక తెలంగాణా వాదాన్ని ఖండిస్తూ ప్రసంగించారు.

యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడుగా తిరిగి టిటో

బెల్‌గ్రేడ్, మార్చి 16: యుగోస్లావ్ కమ్యూనిస్టు లీగ్‌కు పోటీ లేకుండా ప్రెసిడెంట్ టిటో అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైనారు.

ఇక్కడ జరుగుతున్న పార్టీ మహా సభలో ఎన్నికలు జరిపినపుడు 1261 మంది లోను ముగ్గురు తప్ప మిగిలిన వారందరూ ప్రెసిడెంట్ టిటోకే వోటువేశారు. ఒకరుమాత్రమే వ్యతిరేకంగా వోటు చేశారు. రెండు వోట్లు చెల్లలేదు. వోటింగ్ రహస్యంగా జరిగింది. వోటు ఫలితం ప్రకటించగానే మహాసభలో హర్ష ధ్వానాలు మిన్నుముట్టాయి.

మార్షల్ టిటో వయస్సు 77సంవత్సరాలు. కమ్యూనిస్టుపార్టీకి 32 సంవత్సరాలుగా ఆయన నాయకత్వంవహిస్తున్నారు.

దీనికి ముందు పార్టీ కాంగ్రెస్ 45 మందిని ఎన్నుకొనగా వారు కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జూన్‌లో ప్రధాని జపాన్ సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 18 : ప్రధాని ఇందిరా గాంధీ జూన్‌నెల చివరిభాగంలో జపాన్, ఇండియాలను దర్శిస్తారని తెలియవచ్చింది. జూన్ 23 న ప్రధాని బయలుదేరి వెడతారు.

ఉగాది పండుగ సందర్భంలో మా ఖాతాదారులకు ఉభయులందరు మా శుభాకాంక్షలు

పుత్తూరు కమర్షియల్ ఫైనాన్సు కార్పొరేషన్ (రిజిస్టర్డు)

పుత్తూరు - చిత్తూరు జిల్లా

ఫోన్ నెం. 51

పార్టనర్సు :

శ్రీ ఎమ్. దివాన మొదలియార్,
,, కె. సి. ఆర్. విశ్వనాథం శెట్టి
,, కె. ఎస్ జగన్నాథం శెట్టి
,, కె. సి. ఆర్. పురుషోత్తం శెట్టి,
,, కె. భక్తవత్సలం శెట్టి
,, ఎమ్. సుందరరాజ శెట్టి,
,, సి శ్రీపతి శెట్టి,

ఫిక్సెడ్ డిపాజిట్లకు రు. 12% వడ్డీ యివ్వబడును.

కె. భక్తవత్సలంశెట్టి

మేనేజింగ్ పార్ట్నర్.

TVS

మద్రాస్ మోటార్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

ఇన్‌స్పెక్టరేటు

అనంతపురం (ఆం.ప్ర)

అడ్రసు మార్పు

10-3-69 మొదలు మా ఇన్‌స్పెక్టరేట్ ఆఫీసు కృష్ణా బిల్డింగ్స్

నం. 9/77, సుభాష్‌రోడ్డు, అనంతపురం (ఆం.ప్ర.)

[illegible]

అధిక ఆహార ఉత్పత్తిచేయు కర్షకులకు మా ఉగాది శుభాకాంక్షలు

మేసీ ఫెర్గూసన్ ట్రాక్టర్ల వివరములకు నేడే మమ్మల్ని కలవండి.

బెజవాడ మోటారు స్టోర్సు

మెయిన్ డీలర్సు: ఫెర్గూసన్ ట్రాక్టర్సు

(విజయవాడ నందిగామా, తిరువూరు తాలూకాలకు)

డిస్ట్రిబ్యూటర్సు: డాడ్జి ట్రక్కులు, స్టాండర్డు కార్లు.

ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

ఫోన్ : 6296.

ఉగాది శుభాకాంక్షలు

విజయ సురేష్ వారి **పాపకోసం** చిత్రం విడుదలైన సందర్భములో జరుపబడిన పోటీలో ఈ క్రిందివారు గెలుపొందినారని తెలియజేయుటకు సంతోషిస్తూ వారిని అభినందిస్తున్నాము.

గెలుపొందినవారు

మొదటి బహుమతి :

బిశెట్టి లక్ష్మణరావు [విజయవాడ]

రెండవ బహుమతి :

నీమాల సుబ్బారావు [ఏలూరు]

మూడవ బహుమతి :

దుర్గ [మంగళగిరి]

ప్రత్యేక బహుమతులు

బి రమాదేవి (హైదరాబాద్)
యమ్ వెంకటరమణారెడ్డి (బైరగావిపల్లి)
కాగంటి పరాంకుశం (జడ్రాగంపేట)
బోగాల రామచంద్రరావు (విజయవాడ)
బి. యు. యు. ప్రభాకరరావు (విజయవాడ)

ఇట్లు,

విజయ అండ్ సురేష్ కంబైన్సు

మద్రాసు

బెరెస్ పోర్డు సబ్ మర్సిబుల్ పంపులు

...యంత్రములకు, పరిశ్రమలకు, త్రాగుటకు ఉపయోగపడునట్టి రు. 500 లు ఖర్చుతో 4.6, ల అంగుళాల ...లలో నీళ్లను తోడుటయందు

"బెరెస్ పోర్డు సబ్ మర్సిబుల్ పంపులే"

ప్రఖ్యాతి గాంచినవి. సరసమైన ధరలకు తొందరలో సప్లయి కాగలవు.

3 హార్సుపవరు నుండి 20 హార్సుపవరువరకు గ్యారంటీగా పనిచేయుటయందు ప్రఖ్యాతిగాంచిన

"ధానా"

మోటారులు
పంపుసెట్లు
మోనో బ్లాకు పంపుసెట్లు
5 హెచ్.పి.(4"×4") 5 హెచ్.పి. (3"×3") 7.5(3'×3")
సప్లయి చేయబడును.

వివరములకు:

ది లండన్ ట్రేడింగ్ కంపెనీ

పోస్టు బాక్సు నెం. 44, కాన్వెంటు వీధి, విజయవాడ-1.
టెలిగ్రాము: లక్ష్మీ. ఫోను: 6367.

శ్రీ రామకృష్ణ ఇంజనీరింగు వర్క్సు,

పసలపూడి, (చెల్లూరు వంతెనకు పడమరవైపున)

ఫోను నెం. 78 రు.

రామచంద్రపురం తాలూకా తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్ర)

నూతన సంవత్సరాది శుభాకాంక్షలతో రైతుమహోదయులకు మా విజ్ఞప్తి గవర్నమెంటువారిచే అమోదింపబడిన యీ దిగువ పరికరములు నూతన సంవత్సర సందర్భమున తక్కువ రేట్లకు విక్రయించబడును. స్టాకు రెడీగా యున్నవి.



పద్దర్సు (దమ్ము సెట్లు) ఫారిన్ డిస్కులతో ఇంకను ట్రైయిలర్లు, (స్ప్రింగు కలిగినవి, స్ప్రింగులేనివి, ప్లవు(హెవీ టైపు, స్మాల్ టైపు.) మేసీఫెర్గుసన్, ఇంటర్నేషనల్, ఎస్కార్టు అండ్ ఫోర్సన్ డెస్టా ట్రాక్టర్లకు తగినవి మావద్ద దొరకును.

యీగల బుల్లెయ్య, ప్రొప్రైటర్.

కొలకలూరు కాల్పులపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18: తెనాలి తాలూకా కొలకలూరు గ్రామంలో జరిగిన కాల్పులపై నిన్న అసెంబ్లీలో శ్రీ వి. రామిరెడ్డి ప్రవేశపెట్టిన ఒకసావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ ఉత్తరాది ...కు చెందిన కొన్నినిర్మాణవిషయంలో వివాదం ఉన్నదని, అక్కడ కొన్నిసంఘటనల అనంతరం శాంతి భద్రతలపరిరక్షణకు పోలీసుపికెటును ఏర్పాటుచేశారని ...

"మార్చి 13 న గ్రామంలో రెండువర్గాలవారు కొట్లాటకుసిద్ధమైనారు. పోలీసులు జోక్యంకలిగించుకోగావారిపై రాళ్ళువిసిరారు. ఫలితంగా 10 మందికి గాయాలుతగిలాయి. అప్పుడు పోలీసులు లాఠీచార్జీ చేశారు. అయినా ఫలితంలేకపోయింది. కొందరు పోలీసులపై దాడిచేయడానికి ప్రయత్నించారు. అప్పుడు ఆత్మరక్షణకోసమూ, సంఘర్షణను నివారించడంకోసమూ పోలీసులు కాల్పులు జరపగా ఒకరు అక్కడికక్కడే మరణించారు. అప్పుడుగుంపు చెదిరిపోయింది. ఆయితేవారిలవారు హోటలుసంపుపోసై ఒకరిపై ఒకరు సోడబుడ్లు విసురుకోడం మొదలుపెట్టారు.

ఫలితంగా మరి ఇరువురు మరణించారు. గుంటూరు పోలీసుసూపరింటెండెంటు ఆ ప్రదేశాన్ని సందర్శించారు. కేసునమోదుచేయబడినది—"అని ముఖ్యమంత్రి వివరించారు.

మేజిస్ట్రేట్ నివేదిక అందిన పిదప కాల్పులపై న్యాయవిచారణ జరిపేవిషయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ ప్రాంతం మత ఉద్రిక్తతలు నివారించడానికి పలుకుబడిగలవారితో శాంతిసంఘాలు ఏర్పాటుచేయవలసినదిగా తాను కలెక్టర్‌ను కోరగలనని ఆయన అన్నారు.

కర్నూలు జిల్లాలో హత్యలు

శ్రీయుతులు జి. లచ్చన్న, బి. రత్నసభాపతి ప్రవేశపెట్టిన మరొక సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, మార్చి 6 న కర్నూలు జిల్లా ముదుమల గ్రామంలో ఒక పార్టీవారు ఉల్లిపంట ధ్వంసంచేస్తూ ఉండగా అవతలపక్షంవారు ప్రతిఘటించిన సందర్భంలో ఒకరిని కాల్చి చంపడం, మరొకరుకత్తిపోటుకు గురిఅయి మరణించడం జరిగినదని తెలియజేశారు.

ఈ సందర్భంలో మరి అయిదుగురు గాయపడ్డారుకూడా. మరునాడే గూడూరు పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళారు. శవాలను పరీక్షకు పంపారు. పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్ కూడా మార్చి 8 న ఆ స్థలాన్ని సందర్శించడం జరిగింది. ఇప్పుడుపరిస్థితి ప్రశాంతంగా ఉంది.

ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదు. గత మాసాలు పోసాలుగా సిరా అమ్మకంవిషయంలో కురవ, బోయవర్గాల ప్రజలమధ్య వైషమ్యాలు ఏర్పడ్డాయి. ఇంతకుముందే ఒక హత్యసంఘటన జరిగింది. ఇప్పటికీ ఆ దర్యాప్తులో ఉన్నది.

జనవరిలో కూడా స్త్రీసంబంధమైన కారణంగా ఒకహత్య జరిగినప్పటికీ, ముద్దాయి యిదేచ్ఛగా ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. గత 6 మాసాలలోనూ కర్నూలు, నంద్యాల్ తాలూకాలలో 9 హత్యలు జరిగినవని, మూలీ మంత్రి శ్రీ శంకరరెడ్డి నుంచి వచ్చిన విజ్ఞప్తి దర్యాప్తుకు పంపబడినదని ముఖ్యమంత్రి వివరించారు.

దీనికిముందు శ్రీ లచ్చన్న మాట్లాడుతూ ముదుమల గ్రామంలో ప్రజలను హింసిస్తున్నారని అక్కడ భయాందోళనలు చెలరేగి ఉన్నవని అన్నారు. అక్కడ పలుకుబడిగలవారి మధ్య తలఎత్తిన విభేదాలే ఈ సంఘటనలకు కారణంగా కనిపిస్తున్నదనీ ఆయన ఆరోపించారు.

ప్రత్యామ్నాయ స్థలాలు

గోదావరిపై రెండవ రైలువంతెన నిర్మాణం సందర్భంగా రాజమండ్రిలో పుష్కరంపేట వద్ద ఇళ్ళస్థలాలు కోలుపోయినవారికి ప్రత్యామ్నాయస్థలాలు చూపవలసినదిగా తూర్పు గోదావరి జిల్లాకలెక్టర్‌ను కోరామని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, శ్రీ ఆర్. సత్యనారాయణరాజు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి జవాబుచెపుతూ తెలియజేశారు.

నగదురూపంలో కొంతనష్టపరిహారం ఇచ్చే విషయంకూడా యోచనలో ఉన్నదని చెప్పారు.

ఎల్లారెడ్డిలో అగ్నిప్రమాదం

శ్రీమతి ఈశ్వరీబాయికి జవాబుచెపుతూ రెవిన్యూ మంత్రి ఫిబ్రవరి 21 న ఎల్లారెడ్డి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదానికి 28 గుడిసెలు దగ్ధమైనవని, నాలుగుపశువులు మరణించాయని మొత్తంనష్టం రు. 33 వేలు అనిచెప్పారు.

నష్టపోయిన కుటుంబాలకు కలెక్టరు రు. 1200 సహాయం అందజేశారు.

ఉత్పత్తిదారులపై లెవీ

శ్రీయుతులు వై. వెంకట్రావు, శ్రీ సిహెచ్. నాగయ్య ప్రవేశపెట్టిన మరొక సావధాన తీర్మానానికి శ్రీ వి. బి. రాజు సమాధానం ఇచ్చారు. ఉత్పత్తిదారులను లెవీనుంచి తప్పించే ఉత్పత్తిదారులలెవీ వసూలుచేస్తున్నామనీ, దొంగనిల్వలు కలవారినుండి ప్రభుత్వం, నిల్వలు స్వాధీనంచేసుకోవలసి ఉన్నదని రెవిన్యూమంత్రి అన్నారు.

తెనాలి తాలూకాలో 38 మంది రైతులకు లెవీ నోటీసులు జారీచేశారు. వారిలో 17 మంది మాత్రమే లెవీ ధాన్యం ఇచ్చారు. తక్కినవారివద్ద భారీఎత్తున నిల్వలున్నాయి. కొందరు రిట్‌పిటిషన్లు దాఖలుచేసి స్టే ఉత్తర్వులు సంపాదించారుకూడా.

విజయవాడ మునిసిపల్ ఉద్యోగుల కోర్కెలు

విజయవాడ మునిసిపల్ పనివారికోర్కెల విషయంలో మునిసిపల్ ఉద్యోగుల యూనియన్‌తో చర్చించవలసినదిగా విజయవాడ మునిసిపాలిటీని కోరుతున్నట్లు మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ చెంచురామానాయుడు శ్రీ పి. సన్యాసిరావుకు చెప్పారు. తొలగించబడిన 150 మంది పనివారివిషయం అధికారులు పునఃపరిశీలిస్తారని అన్నారు.

నిజాంసాగర్ రిజర్వాయర్

నిజాంసాగర్ రిజర్వాయర్‌లో పూడు పేరుకోడాన్ని నిరోధించడానికి, నీటినిల్వ చేసేశక్తిని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోబడుతున్నవని ఇరిగేషన్‌మంత్రి శ్రీ శీలంసిద్దారెడ్డి, శ్రీ బి. రత్నసభాపతి ప్రభృతుల ప్రవేశపెట్టిన ఒకసావధాన తీర్మానానికి సమాధానమిస్తూ చెప్పారు. ఇందుకు కేంద్రసహాయాన్ని కూడా కోరినట్లు మంత్రి చెప్పారు.

సభలు-సమావేశాలు

ఉగాది సందర్భంలో విశ్వహిందూపరిషత్తు విజయవాడ శాఖ ఆధ్వర్యాన కృష్ణా జిల్లా రైస్‌మిల్లర్సు అసోసియేషన్ హాలులో మార్చి 19 సాయంత్రం గం. 4—30లకు స్వామి దయానంద మహరాజ్ హిందూ మతముపై ఉపన్యసిస్తారు. శ్రీ లంక వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి పంచాంగ శ్రవణం జరుపుతారు.

•

సాహితీ సమాఖ్య ఆధ్వర్యాన గుడివాడలోని ఇండియన్ బ్యాంకు మేడమీద మార్చి 19 సాయంత్రం గం. 5—30 లకు శ్రీ ఎస్. రామయ్య అధ్యక్షతను కవిసమ్మేళనం జరుగును.

•

విశ్వ హిందూ పరిషత్తు గుంటూరు శాఖ అధ్వర్యాన బ్రాడీపేట నాలుగవలైనుఅడ్డరోడ్డులో మార్చి 19 నుంచి మార్చి 27వరకు వసంత నవరాత్రోత్సవములు, సీతారామ కళ్యాణ మహోత్సవములు ఏర్పాటు చేయబడినవి. ఈ 9 రోజులు ఉపన్యాసాలు, హరికథలు, బుర్రకథలు, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి.

•

గుంటూరులోని (ఫెంట్స్) లిటరరీయేసన్ కృషిలో మార్చి 19 సాయంత్రం గం. 5—30లకు కవితాగోష్ఠి జరుగుతుంది.

•

గుంటూరు యంగ్ మెన్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యాన మార్చి 19 ఉదయం 8.30 గంటలకు అసోసియేషన్ ఆవరణలో ఉగాది మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

•

తెనాలిలోని కౌండిన్య దివ్యజ్ఞాన మందిరంలో మార్చి 19 సాయంత్రం గం. 5—30 లకు చార్టరు దినోత్సవం, ఉగాది మహోత్సవం, పంచాంగ శ్రవణం జరుగుతాయి. తెనాలి ఐ. ఎం. ఏ. హాలులో కూడా ఉగాది మహోత్సవం జరుగుతుంది.

•

ఏలూరులోని వై. ఎం. హెచ్. ఏ అధ్వర్యాన ఉగాది సందర్భంలో మార్చి 19సాయంత్రం గం 5—30 లకు వై. ఎం. హెచ్. ఏ. హాలులో సంగీత కళానిధి, గాయకరత్న శ్రీ మహావాది వెంకటప్పయ్యకు సన్మానం జరుగుతుంది

•

కాకినాడ దివ్యజ్ఞాన సమాజమందిరంలో మార్చి 19 సాయంత్రం గం 4 లకు డాక్టర్ పి. వి. ఎస్. రాజు అధ్యక్షతను కవి సమ్మేళనం జరుగుతుంది.

•

మచిలీపట్నంలోని నరేంద్ర దేవ్ స్మారక కళాసమితి అధ్వర్యాన బందరు పురమందిరంలో మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను శ్రీ పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి 73వ జన్మ దినోత్సవ సన్మానసభ ఏర్పాటు చేయబడింది.

•

...నూతనసంవత్సరసందర్భంగా లలితకళాసమితి 12వ వార్షికోత్సవం సాయంకాలం6గంటలకు యద్దనపూడి వెంకటసుబ్బరాయ భవన ప్రాంగణంలో, డాక్టర్‌నందూరిరామకృష్ణమాచార్య (ప్రభుత్వ కళాశాల కులపతి, అధ్యక్షతన జరుగును.కరుణ శ్రీ—జంధ్యాల పాపయ్య శాస్త్రిగారికి సన్మానం జరుగును.

•

శ్రీ యాజ్ఞవల్క్య సంఘం (కృష్ణామండలం) విజయవాడ వారి ఉగాది కార్యక్రమములు ఆంధ్రకేసరి చౌకు, శివాజీనగర్ విజయవాడనందు నిర్మించబడిన పందిరిలో జరుపబడును. ఉదయంపూజాకార్యక్రమములు సాయంకాలం సభ జరుపబడును.

•

విజయవాడ ఎల్. ఐ. సి. క్లబ్‌లో మార్చి 19 న సాయంత్రం 4 గంటలకు శ్రీ పేరాల భరతశర్మ అష్టావధానం చేస్తారు.

•

స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగు ఉగాది ఉత్సవంలో స్వామి దయానంద మహరాజు హిందూమతమును గురించి ఉపన్యసించెదరు. 'సిద్ధాంతి' శ్రీ లంక వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి పంచాగ శ్రవణము గావించెదరు. స్థలం : కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలు, సమయం : 19.3.69 సాయంత్రం గం. 4—30.

అహ్మదాబాద్, మార్చి 17: ఉత్తరగుజరాత్‌లోనిబనస్కాంతా నియోజకవర్గం నుండి పార్లమెంటుకు జరగనున్న ఉపఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా శ్రీ ఎస్.కె. పాటిల్ పోటీ చేస్తారని తెలుస్తున్నది.

మా శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు



Sole Agents
బాంబే PVC కేబుల్స్
ELLORA ACCESSORIES
RASHMI CHOKES Etc.
QUICKILITE Flourescent Fittings Etc.

ASSOCIATES
టెరిటోరియల్ ఏజన్సీస్
విజయవాడ-1.



సోల్ ఏజంట్సు : BESTOLITE PLASTIC PRODUCTS

మా శ్రేయోభిలాషులకు, అభిమానులకు, వ్యాపారస్తులకు ఉగాది శుభాకాంక్షలు

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి.,

పోస్టు బాక్సు నెం. 42.
రిజిష్టర్డు ఆఫీసు అండ్ ఫ్యాక్టరి,
కాకినాడ-1 (ఆంధ్రప్రదేశ్)

అన్ని ట్రక్కులు, బస్సులు, జీపులు వగైరాలకు కింగ్ పిన్ యూనిట్సు, స్ప్రింగ్ బోల్టులు, మరియు పిన్సు, వాటర్‌పంపు షాఫ్ట్సు, హబ్ బోల్టులు మొదలగునవి.

పెర్కిన్సు ఇంజనులకు
క్రాంకుషాఫ్ట్ రియరు ఎండ్ కవర్సు, పంపు డ్రైవ్‌షాఫ్ట్ మరియు బుష్‌లు, ఆయిలుపంపు షాఫ్ట్‌లు, ఇంజను బెడ్డింగు బోల్టులు మొ॥ ఆటోపార్ట్సు తయారుచేయువారు.

రేటు కాంట్రాక్టుపై 1963 సం.నుండి భారతదేశంలోని అన్ని స్టేటు ట్రాన్సుపోర్టులకు సప్లయిచేయబడుచున్నవి.

ప్రెసిషన్ ఆటోమోటివ్ పార్ట్సుకు నమ్మకమైన పేరు

SRMT

Prabhat

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

"బైకో" ప్రొడక్ట్సు తయారి వారి "ఉగాది" శుభాకాంక్షలు

పుష్పములు మధుర సువాసనలలో రంజిల్లజేయు

★ పరిమళ పుష్పబత్తి
★ బైకో సురంజన్ సెంట్

లను వాడి ఆనందమును ఆహ్లాదమును పొందుడు.

శ్రేష్టమైన పర్‌ఫ్యూమరి అండ్ అగరుబత్తి తయారు చేయువారు.

మట్టుపల్లి సాంబమూర్తి
అరండల్‌పేట, గుంటూరు-2.

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు

వాసు డీసెల్ ఇంజన్లు



* దృఢమైనవి
* నమ్మకమైనవి
* నడుపుటకు సులువు
* ఆయిలుఖర్చు తక్కువ

ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడును.

ల్యాండు మార్టిగేజి బ్యాంకువారిచే మంజూరు చేయబడు తక్కావీ, ఇతితర రుణముల క్రింద సప్లై చేయబడుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే ఆమోదించబడినవి.



5/6 H. P. 650 R.P.M. 5 H. P. 1500 R.P.M.

మ్యాన్యుఫాక్చరర్సు:
వాసు ఇండస్ట్రీసు,

ఫోన్ నం. 6411 P. B. No. 553. విజయవాడ-3 Grams: "VASIND"

మా అధరైజుడు డిస్ట్రిబ్యూటర్లు : 1. అనంతపురం జిల్లాకు: పద్మశ్రీ ఎలక్ట్రికల్స్, బాలాజీ బిల్డింగ్సు, అనంతపురం.
2. చిత్తూరు జిల్లాకు: అయ్యర్ ఏజెన్సీస్ మెకానికల్ వర్క్సు, బస్సుస్టాండు వద్ద, చిత్తూరు.
3. తెలంగాణా ప్రాంతమునకు : వి.గోల్డెన్సు, రాణీగంజ్, సికింద్రాబాద్.

గమనిక: ప్రాతినిధ్యము లేని జిల్లాలకు ఆమోదకరమైన షరతులపై అనుభవంగల డిస్ట్రిబ్యూటర్లు మరియు డీలర్లు కావలెను. వివరములకు: పై అడ్రసు వారిని సంప్రదించండి.

"మాకుప్రత్యేక తెలంగాణా వద్దు: ఆంధ్రులపై దురభిప్రాయంలేదు"

రక్షణలు మాత్రం అమలుజరపాలని

నిజామాబాద్ ఎన్. జి. ఓ. ల సభలో ప్రసంగాలు

నిజామాబాద్, మార్చి 18: తెలంగాణా ఉద్యోగులఆందోళనదినం నిన్న ఇక్కడ శాంతియుతంగా జరిపారు. జిల్లాలోని ప్రభుత్వోద్యోగులందరూ 'నిరసన బాడ్జీలు' ధరించి వారి ధర్మాలను నిర్వర్తించారు.

జిల్లా ఉపాధ్యాయ యూనియన్‌అధ్యక్షుడు శ్రీ కొండలరావు అధ్యక్షతను ఎన్. జి. ఓ.ల హోంలో బహిరంగ సభ జరిగింది. శ్రీ కొండలరావు ప్రసంగిస్తూ, తెలంగాణా రక్షణలను అమలు పరచాలనీ, ఈ ఆందోళనతోఆంధ్రులకెట్టిసంబంధం లేదనీ, తెలంగాణా ఎన్. జి. ఓ లు తమ ఉళల వారీ ఆందోళనను 1958 నుంచి ప్రారంభించారనీ, ఎన్. జి. ఓ.ల కోరికల జాబితాతాహొందించేందుకు ఒకసబ్‌కమిటీ నియమింప బడిందనీ అన్నారు.

అన్ని యూనియన్‌లవారు సమైక్యంగా వుండి తమ కోరికలు నెరవేర్చుకునేందుకు ఎట్టి త్యాగానికైనా సిద్ధపడి వుండాలని జిల్లా ఎన్. జి. ఓ.ల సంఘాధ్యక్షుడు శ్రీ జె. హనుమంతరెడ్డి అన్నారు. తెలంగాణా రక్షణలు అమలు పరచక పోవడానికి ఉన్నతాధికారులదే బాధ్యత అనీ, ఇందుకు బాధ్యులైన ప్రభుత్వ ఆఫీసర్లపై తగు చర్య తీసుకోవాలనీ అన్నారు. ఆంధ్రులపట్ల తెలంగాణావారికి ఎట్టి దురభిప్రాయము లేదని ఆయన అన్నారు.

మార్చి 24, 25 తేదీలలో రిలే నిరాహారదీక్షలు జరుగుతాయనీ, తరువాతి కార్యక్రమాన్ని మార్చి ఏప్రిల్ మొదటి వారంలో నిర్ణయింపబడుతుందనీ ఆయన అన్నారు.

'మాకు ప్రత్యేక తెలంగాణాఅవసరంలేదు. మేము వెంటనే రక్షణలు అమలు జరపాలని మాత్రమే కోరుతున్నాము" అని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ తిరుమల రెడ్డి అన్నారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ రషీద్‌కూడా ప్రసంగించారు. (మ.ని.)

విశాఖపట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

హైదరాబాద్, మార్చి 18: తిరిగి సక్రమంగా ఎన్నికలు జరిగేవరకు విశాఖ పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్‌కమిటీ సభ్యులను ఈ క్రింది వారిని నియమించినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించారు.

శ్రీ కె. బండారీ(అధ్యక్షుడు), శ్రీ ఎస్. అచ్చిరాజు, శ్రీ ఎమ్. ఆర్. దీన్(ఉపాధ్యక్షులు) శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు, శ్రీ ఎప్. అల్వార్ దాసు(కార్యదర్శులు). వీరు కాక 16 మంది కమిటీ సభ్యులను నియమించారు.

సౌమ్య ఉగాది శుభ సమయంలో మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు

S. PANDU MILL STORES & ENGINEERING WORKS,
VIJAYAWADA-1





అనేక సంవత్సరములనుండి మన్నికకు, హెచ్చు దిగుబడికి, పనితనమునకు పేరుపొందిన

రైస్ మిల్లు సామానులు

(అమెరికన్ టైపు రైస్ షెల్లర్సు, జర్మన్ టైపు రైస్‌పాలిష్ కోనులు, రైస్—స్టార్టి సపరేటర్సు, జపాన్‌సిస్టము మోడరన్ టైపు హారిజంటల్ రైస్ పాలిష్‌కోనులు)

తయారుచేయుచూ మీ అభిమానమును విశేషముగా పొందిన మేము ఈ క్రొత్తసంవత్సరం నుండి బిల్డింగులకు, గోడౌనులకు పనికివచ్చే

ఐరన్ రోలింగ్ షట్టర్లు

కూడా తయారుచేయుచున్నామని తెలియజేయ సంతోషిస్తున్నాము. మంచి స్టీలు స్ప్రింగులు, బాల్‌బేరింగులు, తగిన మందముగల రేకు ఉపయోగించబడుచూ గ్యారంటీ మీద డెలివరీ ఇవ్వబడును.

యస్. పండు మిల్ స్టోర్సు అండ్ ఇంజనీరింగ్ వర్క్సు,
పార్కు రోడ్ [ఫోన్: 5507] విజయవాడ-1.
వర్కుషాపు: జవహర్ ఆటో నగర్, విజయవాడ-7.

నూతన సంవత్సర శుభాభినందనలు

శ్రేష్ఠతకు మన్నికకు పేరు పొందినవి



Lalluram

ఆధునాతన ఉక్కు ఫర్నిచరు

తయారు చేయువారు:

లల్లూరాం అండ్ కంపెనీ

హెడ్డాఫీసు: విజయవాడ-1. బ్రాంచి: మద్రాసు.

ఆంధ్రప్రదేశ్ పంపిణీదార్లు:

పాంచాల్ సేల్సు కార్పొరేషన్,

ఏలూరురోడ్, విజయవాడ—2, రామారంగయ్యస్వామివీధి, విజయవాడ1.

లల్లూరాం ఫర్నిచరు ఇచ్చటకూడా దొరకును

చీరాల: మూర్తి ట్రేడర్స్, తాడేపల్లిగూడెం: దారపు నాగేశ్వరరావు, విజయపురి: బృందావన స్టోర్సు, తిరుపతి: పి. సంజీవరెడ్డి అండ్ కంపెనీ, చిత్తూరు: ఇ. అరుణాచల మొదలియార్, కాకరు: కాస్మోరి రేడియో షాప్, మద్రాసు: సరోజ ఏజన్సీస్, మధురై: రాణి ఎన్‌ప్రైజస్, సేలం: నేషనల్ ఏజన్సీస్, ఎర్నాకుళం: జవహర్ ఏజన్సీస్, కొట్టాయం: జాన్ అండ్ జాన్, చిదంబరం: ఎస్. ఎస్. ఎ. దశరథశెట్టి.

ఇతర చోట్ల డీలర్లు కావలెను.

SUVARNA

మా కాతాదార్లకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు

VARALAKSHMI CENTRIFUGAL PUMPS



వ్యవసాయ ఉత్పత్తిని ఇతోధికంగా పెంపొందించుకొనుటకు నమ్మకంగా పనిచేయు

వరలక్ష్మి పంపు సెట్లనే వాడండి

ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడును.

ప్రాతినిధ్యము లేనిచోట్లలో డీలర్లు కావలెను.

తయారుచేయువారు:

వరలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్సు,

మదనపల్లి (చిత్తూరు జిల్లా) ఏ. పి.

Phone: 89 Grams: "LAXMI"

ఫిలిం స్టారుకు ప్రియమైనది

చార్మిలన్

చీరలు ముడతలు పడవు.

మీరు కొనేముందు వాటిమీద ట్రేడ్‌మార్కు చూడండి.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

LAXMI CORPN.,

39-CHAMPA GULLY, M. J. MARKET, BOMBAY-2. TELE: 311782

C. P. ADS.

క్రీడాలోకం

ఫతేమైదాన్ టెన్నిస్ సమాప్తి

హైదరాబాదు, మార్చి 18: స్థానిక ఫతేమైదాన్ క్లబ్ వారిచే నిర్వహింపబడిన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో, సీనియర్ సింగిల్స్ డబుల్సు గెల్చి ఎస్. పి. మిశ్రా, రేఖా మిశ్రా జతగా మిక్సెడ్ డబుల్సు గెల్చి ట్రిపుల్ క్రౌను ఘనత సాధించారు.

జూనియర్‌లో, ఎస్వీ భానుమూర్తి వెటరన్స్‌లో ఎతిరాజులు చెరి రెండు టైటిళ్లు సాధించారు.

ఫైనలు ఫలితాలు:

మిక్సెడ్ డబుల్సు: ఎస్. పి. మిశ్రా, రేఖా మిశ్రా — ఎస్. ఎస్. మిశ్రా, శ్రీమతి జాన్సన్ 6—3, 6—1.

జూనియర్స్: (సింగిల్స్) యస్. భానుమూర్తి — యస్. గోపాలకృష్ణ 6—4, 6—1, (డబుల్సు): భానుమూర్తి, గోపాలకృష్ణ — సురేష్, వెంకటేష్ 6—2, 6—2.

వెటరన్స్: (సింగిల్స్) ఎతిరాజులు — బి. యస్. శాస్త్రి 6—1, 6—2.

(డబుల్సు): ఎతిరాజులు, జి. యస్. మిశ్రా — కృష్ణమూర్తి, మల్లికార్జునరావు 6—1, 6—1.

బెంగాల్, పంజాబ్ పోటీ సమం

బెంగుళూరు, మార్చి 18: ఇక్కడ జరుగుతున్న జాతీయ పుట్‌బాల్ చాంపియన్‌షిప్స్‌లో, బెంగాల్, పంజాబ్ మధ్య జరిగిన క్వార్టరు ఫైనలు పోటీ 1—1 తో సమమయింది.

దేశంలోకెల్ల రెండు ప్రముఖ జట్లమధ్య పోటీ తగు స్థాయి అందుకోలేపోగా, నిర్జీవంగా సాగింది. బెంగాల్ రైట్ పుటుబాల్ భవాని రాయ్ ఒక్కడుమాత్రం తన స్థాయి చూపాడు. మొదట్నించి ఆఖరువరకు రాయ్ ప్రత్యర్థులను అపుటలో జాగ్రత్త వహించి, మెళుకువతో కదిలాడు.

అనవసరమైన పెనాల్టీ అంపైర్ ఇవ్వగా, బెంగాల్ గోలుచేసింది. వెంటనే ఇందర్‌సింగ్ గోలుచేసి స్కోరు సమం చేశాడు. ఈ రెండు గోల్సు అదృష్టంవల్ల వచ్చినవే.

సింహాళంకు మరొకసారి గోపాలన్ ట్రోఫీ

మద్రాసు, మార్చి 18: ఇక్కడ మద్రాసు, సింహళం మధ్య జరిగిన వార్షిక క్రికెట్ పోటీలో, మొదటి ఇన్నింగ్సు అధిక్యంతో, సింహళం గెల్చి, గోపాలన్ ట్రోఫీ నిల్పుకుంది.

ఆఖరిలో పూర్తి ఓటమి ప్రమాదంలో మద్రాసు పడగా, 8 వ వికెట్టుకు నాయుడు, కళ్యాణసుందరం 43 పరుగులుచేసి ఓడకుండా పుండి మద్రాసును కాపాడారు. ఇంతటితో పోటీ రసవత్తరంగా ముగిసింది.

స్కోరు:

సింహళం: 356, 117 (కువార్ 22—6 వి. వెంకటరాఘవన్ 48—4 వి.).

మద్రాసు: 111, 216—8 వి.

రాంమోహనరావు, సునీత రాణికి ఛాంపియన్‌షిప్

గుంటూరు, మార్చి 18: స్థానిక మెడికల్ కాలేజి క్రీడోత్సవం, రాంమోహనరావు, పురుషులలో, సునీతరాణి స్త్రీలలో ఛాంపియన్‌షిప్ సాధించారు.

డాక్టర్ పి. నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ భాస్కర్‌రెడ్డి సతీమణి బహుమతి ప్రదానం చేశారు.

క్రైస్ట్‌చర్చి టెస్టులో ప్రత్యేక బహుమతులు

క్రైస్ట్‌చర్చి, మార్చి 18: ఇక్కడ వెస్టిండీసు, న్యూజీలాండ్ మధ్య జరిగిన ఆఖరి క్రికెట్ టెస్టులో, సీమూరు(?) ట్రైకు బాటింగ్‌లో, హాఫర్డ్, మైట్లండుకు బౌలింగులో, లాంబ్, టర్నర్‌లకు ఫీల్డింగులో ప్రత్యేక బహుమతులివ్వబడినవి.

న్యూజీలాండ్ పర్యటనలో, నర్స్ 558 పరుగులతో, ఎక్కువగా 15 వికెట్లతో రాణించారు. సోబర్సు ఆల్‌రౌండరుగా ప్రముఖంగా వున్నా, 3 టెస్టులలో 70 పరుగులుమాత్రమే చేశారు.

రేడియో

గురువారం, మార్చి 20
శ. క. 1890 ఫాల్గుణ 29

హైదరాబాద్ ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, మంగళధ్వని, 6—35 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతశిక్షణ, 7—30 సంస్కృతపాఠము, 7—45 గానసుధ, 8—30 విజయవాడ వలె, మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 టి.కె. జయరామ అయ్యర్: వయొలిన్, 1—40 చిత్రసీమ. 1—50 తెలుగులో వార్తలు, సా: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—25 వ్యవసాయదారులకు: వార్తాప్రసారం, 6—30 బాలవిహార్, 7—00 తెలుగులో వార్తలు, 7—15 యుగానుసంరక్షణ: పురాణ కాలక్షేపం, 7—30 లలిత సంగీతం, 8—00 మీరు కోరిన పాటలు, 8—45 జానపద గేయాలు, 9—15 టిక్కెటర్ కీర్తనలు, 9—30 నాటక సప్తాహం, రాజా ఈడిపస్, మాతృక: సొఫోక్లిస్ రచించిన ఈడిపస్ గ్రీకునాటకం, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతశిక్షణ, 7—30 సంస్కృతపాఠము (హైదరాబాద్ నుండి రిలే), 7—45 సుబద్ధ సంగీత్, 8—30 వి.బి. కనకదుర్గ, మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మందరంపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్, 1—50 తెలుగులో వార్తలు, సా: 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామలక్ష్మి, 6—30 చిత్రతరంగిణి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 పంటసీమలు, 7—45 హైదరాబాద్ వలె, 9—15 లలిత సంగీతం, 9—30 నాటక సప్తాహం: రాజా ఈడిపస్: (హైదరాబాద్ నుండి రిలే), 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 7—30 సుశీలా అచ్యుతరామన్, 8—30 వాద్యసంగీతం, 8—45 గీతమంజరి, 9—15 శారదాశంకర్, 10—00 ఎ.ఎస్. పంచాపకేశన్, 10—30 చిట్టిబాబు: వీణ, మ: 12—00 ఆర్. శకుంతల, మన్నార్‌గుడి టి. సుందరేశన్, 12—15 వాద్య సంగీతం, 12—30 జానమ్మాదేవిస్, 1—00 ఎ.ఎస్. పంచాపకేశన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సా: 6—45 చిత్రగానం, 8—00 లలితా శేషాద్రి, 9—15 వాద్య సంగీతం, 9—30 శారదాశంకర్, 10—00 చిత్రగానం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతమంజరి (టి.ఎం. సౌందరరాజన్, 7—30 మద్రాస్ ఎ వలె, మ: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తెలుగులో వార్తలు, సా: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 మహిళామండలి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతమంజరి, 7—30 వాద్యసంగీతం, 7—45 చిత్రగానం, 8—25 అంజలి, 9—15 ఢిల్లీ నుండి రిలే, 10—35 ప్రసార సమాప్తి.

శుక్రవారం, మార్చి 21
శ. క. 1890 ఫాల్గుణ 30

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, మంగళధ్వని, 6—35 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గాంధీమార్గము, 7—40 స్వరవల్లరి, 7—45 స్తుతిమాల 8—30 వాద్యగోష్ఠి, మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 తరుణీ మండలి, 1—40 చిత్రసీమ, 1—50 తెలుగులో వార్తలు, సా: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు: వార్తాప్రసారం, 6—30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సర్దుకి: రూపకము, 7—30 చిత్రసీమ, 7—40 నాటక సప్తాహం: జీవనప్రవంతి సంగీత నాటిక (విజయవాడ నుండి రిలే), 8—35 శ్యామశాస్త్రి కృతులు: 8—45 లలిత సంగీతం, 9—15 చిత్రసీమ, 9—30 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తెలుగులోవార్తలు, 7—15 గాంధీమార్గము, 7—40 చల్లపల్లి కృష్ణమూర్తి, 8—30 హైదరాబాద్ వలె, మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 తరుణీమండలి, 1—50 తెలుగులో వార్తలు, సా: 5—30 చల్లపల్లి కృష్ణమూర్తి, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 లలిత సంగీతం, 6—30 రామవరపు సుబ్బారావు: వీణ, 7—00 తెలుగులో వార్తలు, 7—15 పంటసీమలు, 7—45 జీవన ప్రవంతి: సంగీతనాటిక, 9—15 చిత్రతరంగిణి, 9—30 హైదరాబాద్ వలె, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళధ్వని, 8—00 రాగం, తానం, పల్లవి: ఎం.డి. రామనాథన్, 8—45 చిత్రగానం, 9—15 మానామదురై ఎస్. నాగలక్ష్మి, 9—45 వాద్యసంగీతం, 10—00 చెంగల్పట్టు ఎమ్.వి. సిటరాజసుందరం: నాదస్వరం, 10—30 మధురగీతం, మ: 12—30 ఎం. శంకరనారాయణన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సా: 6—30 వాద్యసంగీతం, 9—15 ఎన్. రమణి: వేణువు, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అంజలిగీతం, 7—30 పల్లడర్ సంజీవరావు: వేణువు, ఎం.ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, మ: 1—40 మద్రాసు ఎ వలె, 1—50 తెలుగులోవార్తలు, సా: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 సద్యుతనం(?), 7—00 తెలుగులో వార్తలు, 7—15 మానామదురై ఎస్. నాగలక్ష్మి, 7—45 చిత్రగానం, 8—15 అంజలి, 8—30 వాద్యసంగీతం, 10—35 ప్రసార సమాప్తి.

రాష్ట్రాలకు హెచ్చు అధికారాల సమస్యపై ప్రత్యేక కమిషన్

—తమిళనాడు ముఖ్యమంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 18: రాష్ట్రాలకు మరిన్ని హెచ్చు అధికారాలు లభింపజేయడానికి వీలుగా రాజ్యాంగ చట్టాన్ని సవరించే సమస్యను పరిశీలించే నిమిత్తం, మాజీ న్యాయమూర్తులు న్యాయశాస్త్ర నిపుణులు, ప్రముఖ విద్యావేత్తలతో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని గురించి యోచిస్తున్నామని, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి ఇక్కడ అన్నారు.

ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తర్వాత శ్రీ కరుణానిధి ఢిల్లీ సందర్శనం ఇదే ప్రథమం.

రాజ్యాంగ చట్టాన్ని సవరించడం ద్వారా రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు లభింపజేయాలని డి. ఎమ్. కె. ప్రభుత్వం మొదటి నుంచి వాదిస్తున్నదని అన్నారు ఆయన.

"కేంద్రానికి ఇప్పటికే తలకుమించిన అధికారాలు ఉన్నాయి. వీటిలో కొన్నిటిని రాష్ట్రాలకు వదిలిపెట్టడం ఎంతైనా అవసరం. దీనివల్ల రాష్ట్రాలకు కొన్ని అదనపు అవకాశాలు లభిస్తాయి. రాజ్యాంగ చట్టాన్నిసవరించి, తద్వారానైనా రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు లభింప జేయాలని మేముకోరుతున్నామంటే, దాని అర్థం కేంద్రం బలహీనంగా వుండాలని కాదు. భారత యూనియన్ బలాన్నివుంచుకుని, దేశ సమైక్యత పరిరక్షించబడాలన్నదే మా అభిమతం" అని అన్నారు శ్రీ కరుణానిధి.

దేశంలోని ఇతర కాంగ్రెసేతర ప్రభుత్వాలతో ఈ విషయాన్ని గురించి తానింకాచర్చించలేదని రాజ్యాంగ చట్టాన్ని సవరించే సమస్యపై, కాంగ్రెస్ ప్రభుత్వాలు, కాంగ్రెసేతర ప్రభుత్వాలు రెండింటితోకూడా తాను సమాలోచనలు జరిపాలనుకుంటున్నానని శ్రీ కరుణానిధి అన్నారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను పునర్విచించవలసినదిగా కాంగ్రెసేతర ప్రభుత్వాలన్నీ కలిసి సమష్టిగా కోరాలని వచ్చిన బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ చేసిన సూచనను తమ ప్రభుత్వం బలపరచగలదా అని ప్రశ్నించగా శ్రీ కరుణానిధి" ఇది చాలా మంచి సూచన అని, కేంద్రానికి నచ్చ చెప్పడం ద్వారా, హెచ్చు అధికారాలు రాబట్టుకొనడానికి కాంగ్రెసేతర ప్రభుత్వాలు కృషిచేయాలని, అయితే ఇది పోరాటదోరణిలో గాక సామరస్య పూర్వకమైన దోరణిలో జరగాలని శ్రీ కరుణానిధి అన్నారు.

ప్రధానికి శ్రీ కామరాజ్ సూచన

మద్రాసు, మార్చి 18 కాంగ్రెసేతర రాష్ట్రాల కోరికల దృష్ట్యా కేంద్ర — రాష్ట్ర సంబంధాలను గురించి చర్చించే నిమిత్తం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఒకటి ప్రధాన మంత్రి ఏర్పాటు చేయాలని మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ సూచించారు.

మొన్న ఇక్కడ తమిళనాడు కాంగ్రెస్ కమిటీ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

"రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు వివిధ రాజకీయ పార్టీలు కేంద్రం లోనూ, రాష్ట్రాలలోనూ పరిపాలించే పరిస్థితిని గురించి ప్రస్తావించ బడలేదు. ఇప్పుడు కొత్త పరిస్థితి ఉత్పన్నమైంది. కనుక ప్రధాని ఈ పరిస్థితిని చక్కదిద్దడానికై చొరవతీసుకోవలసియున్నది."—అన్నారాయన.

1972 ఎన్నికల తరవాత రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటుందో చెప్పజాలము కనుక ఈపరిస్థితి తలెత్తినా ఇంకా వాయిదా వేయడానికి(?) శ్రీ కామరాజ్ [illegible] ... కాంగ్రెస్ వారు [illegible] చేశారు. వోట్లకోసం రాజకీయ పక్షాలు ప్రాంతీయ, భాష, కుల, మతాభిమానాలు కలిగి ఉండడాన్ని ఆయన నిరసించారు.

ఈసారి ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే ప్రజలకు ఏంచేయాలో పి. సి. సి. లు చర్చించి నిర్దిష్ట కార్యక్రమాలను రూపొందించుకోవాలని అన్నారు.

హైవోల్టేజి ట్రాన్సఫార్మర్లు తయారుచేయు మా బ్లూ మెన్ సంస్థనుండి

మన రైతుసోదరుల పురోభివృద్ధికి మా ఉగాది కానుకగా ఎలెక్ట్రికల్ మోటార్లను సవినయంగా సమర్పించుచున్నాము.



బ్లూ మెన్

upto 1250 KVA 22 KV

విదేశీ అనుభవముకలిగిన సాంకేతిక నిపుణుల పర్యవేక్షణక్రింద పెద్దఎత్తున నాణ్యమైన మోటార్లు తయారుచేయబడుచున్నవి.

మా ప్రత్యేకతలు:

- ★ ఆంధ్రప్రదేశ్ యొక్క అతి ఉష్ణస్థితికి తట్టుకొనుటకు అనువుగా నిర్మించబడినవి.
- ★ నిర్విరామంగా పనిచేసినా, ISS-325 మేరకు పరిమితమైన తగుమాత్రపు వేడితోనే పనిచేస్తుంది.
- ★ క్లాస్ "ఎ" ఇన్సులేషన్ వాడబడినది.
- ★ దృఢమైన కాపర్ రోటారు వాడబడుటవలన ఏ విధమయిన ఒడుదుడుకులు లేకుండగా చిరకాలం మన్నుతుంది.
- ★ భారీ పనులకు తగిన బలమయిన నిర్మాణము గల్గినది
- ★ ప్రతి మోటారుకు ఒక సంవత్సరం గ్యారంటీ కలదు.

ఇతర వివరములకు:

బ్లూ మెన్ ఎలక్ట్రికల్స్,

ఎనికేపాడు :: :: విజయవాడ-5.

ఫోన్ నెం. 8432 అండ్ 8433.

జిల్లాలవారీ ఏజన్సీలకు అప్లికేషన్లు కోరబడుచున్నవి

మా శుభాకాంక్షలతో

GEMIN

రుచికరమైన, పుష్టికరమైన వంటలకు



మొహార్ రిఫైన్డ్ (డబుల్) గ్రౌండ్‌నట్ ఆయిల్ వాడండి.

తక్కువ ఖర్చుతో పొదుపు చెయ్యండి

ఫోన్: 111 అండ్ 816

మోతీలాల్ హరిప్రసాద్ & బ్రదర్స్ ఆయిల్ మిల్స్

డబుల్ రిఫైన్డ్ ఆయిల్స్,
డి ఆయిల్ బ్రాన్,
డి ఆయిల్ కేక్,
మాన్యుఫాక్చరర్స్, అండ్
ఎక్స్‌పోర్టర్స్.

సంగడిగుంట,
గుంటూరు-3

కాతాదారులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మీకు సుఖదాయకమైన నడకకు
మీ పాదముల సరియైన రక్షణకు

Banu పాదరక్షలు

ఆకర్షణీయమైన డిజైన్లు! అధికమైన మన్నిక!
అందుబాటైన ధర!!
అన్ని బాటా షాపులలోను దొరుకును

బాబు ఇండస్ట్రీస్, రాజమండ్రి-1.
Phone 931
Grams "DURABLE"

అతిత్వరలో మా కేంద్రం నిడదవోలులో ప్రారంభించుచున్నాము.
SUVARNA

లోక్‌సత్తా చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

త్రివేణీ సంగమం

హైదరాబాద్, మార్చి 18: రాయలసీమవారు కుటుంబంలోని ఆడపిల్లలవంటి వారనీ, వారికిచ్చేంత గౌరవప్రతిష్ఠలను వారు శక్తు కాపాడడం కంటె వేరు ధ్యేయం లేద తెలంగాణాలో నేడు. ఆంధ్ర జరుపుతున్నారు పెద్ద కొడుకువంటి వారనీ, కుటుంబవ్యవహారాలు చక్కపెట్టేందుకు దానికి, ఇంటిపట్టును రచ్చ కీడ్చడానికి ఆస్తి సంపాదించడం పేరిట పెద్దకొడుకు పెద్ద కొడుకు ఏర్పాటం వెనుకాడదని శ్రీమతి అనసూయ దేవి బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్నారు. వారి కోరికలు కైకేయి వగా ... అని ఉత్ప్రేక్షించారు.

"తెలంగాణా, ములనీన కోస్తా జిల్లాలు మూడు వేర్వేరు గుమ పుణ్య తీర్థంలో గంగా యమునా సరస్వతి నదులు వలె ఒకదానిలో ఒకటి ఐక్యమైనప్పటికి పోయినప్పుడే రాష్ట్రం ఏ అభివృద్ధినైనా సాధించగలదని కూడ ఆమె అన్నారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ సస్పెన్షన్

హైదరాబాద్, 18: సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఆరోన్ జాన్‌ను సస్పెండు చేస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. ఆయనపై వచ్చిన ఆరోపణలను చేస్తుంది.

వాయిదా కొనుగోలు పద్ధతిపై ట్రాక్టర్లు, రిగ్గులు సరఫరా

వ్యవసాయ పరిశ్రమలపై చర్చకు సమాధానంగా అసెంబ్లీలో శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: రైతుల నిజాయితీని శంకించివారికి కష్టాలు గురిచేయాలనే ఉద్దేశ్యం రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్‌కు లేదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసనసభలో స్పష్టీకరించారు.

వ్యవసాయ పరిశ్రమలపై సుమారు గంట సేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ట్రాక్టర్లు, కంప్రెసర్ రిగ్గులు మొదలైన అనేక యంత్రాలు వాయిదాలు కొనుగోలు పద్ధతిపై సరఫరా చేయబడుతున్నాయనీ, ట్రాక్టర్లపై చిన్నరైతులు చెల్లించే అద్దె సొమ్మును ఋణంగా పరిగణించి కొంతకాలం పోయిన తరవాత వసూలుచేసే అవకాశాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వ్యవసాయ మంత్రి చెప్పారు. భూమి యొక్క స్వభావాన్ని బట్టి, ఎట్టి విధమైన ఫిర్యాదులు రాకుండా, అన్ని జిల్లాల వారికీ ట్రాక్టర్లు సరఫరా చేయబడతాయని ఆయన తెలియజేశారు.

విడిభాగాల సరఫరాను గురించి ప్రస్తావిస్తూ ప్రతి జిల్లాలోను ట్రాక్టర్ యజమానుల సంఘంగా ఏర్పడితే విడిభాగాలు సులభంగా లభ్యమవుతాయని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. వ్యవసాయ యంత్రాలకు పనికివచ్చే విడిభాగాలన్నింటినీ మనదేశంలోనే తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడ ఆయన చెప్పారు.

ట్రాక్టర్ల వంటి వ్యవసాయ యంత్ర సామగ్రి భూస్వాములకు మాత్రమే లభిస్తున్నాయని ఒక సభ్యుడు చేసిన ఆరోపణను ఖండిస్తూ, భూమిని అభివృద్ధి చేయడమే ప్రధానమైన విషయమని మంత్రి అన్నారు. నూరు ట్రాక్టర్ టైర్లు ఇటీవలే అందాయనీ, మరొక వంద వస్తున్నవనీ, 2వేల టైర్లు ఒకేసారి తెప్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆయన వెల్లడించారు.

ప్రతి జిల్లాలోనూ శిక్షణ కేంద్రం

వ్యవసాయదారుల ప్రయోజనార్థం ప్రతి జిల్లాలోను ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సంకల్పించారని వ్యవసాయ మంత్రి చెప్పారు. పశువుల మేత, కోళ్ళ ఆహారం సరఫరా పథకాలను మరికొన్ని ప్రాంతాలకు, ముఖ్యంగా అనావృష్టి వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు విస్తరించనున్నారని కూడా ఆయన చెప్పారు.

రిగ్గులు, ప్రేలుడు పరికరాల గురించి చెబుతూ, ప్రతిజిల్లాకు 40 నుండి 50 రిగ్గుల వరకు అవసరమని తోస్తున్నదనీ, ప్రేలుడు పరికరాల పరిస్థితి క్రిందటి ఏడాదికంటె మెరుగైందని వ్యవసాయ మంత్రి చెప్పారు. ప్రస్తుతానికి రిగ్గులను మంచినీటి బావులను తోడుచేయడానికి, కంప్రెసర్ రిగ్గులను వ్యవసాయ ప్రయోజనాలకూ వినియోగిస్తున్నారనీ, 'యూనిసెఫ్' సరఫరా చేసిన చిన్నరకం రిగ్గులతో రాయలసీమ ప్రాంతంలో 260 గొట్టపుబావులు త్రవ్వారనీ, గోదావరి ప్రాంతంలో కూడా 2,500 గొట్టపుబావులు త్రవ్వడానికి ప్రయత్నం జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ రైతులకు మరింత ఉపయోగపడేలా చేయడానికి సభ్యులు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇంతకుముందు చర్చ జరిగినప్పుడు కార్పొరేషన్ ద్వారా చిన్నరైతులకు సహాయం అందజేయడానికి సంబంధించి సభ్యులు చాలా సూచనలు చేశారు. కొత్త నమూనాలకు అనుగుణంగా కార్పొరేషన్ వ్యవసాయ పరికరాలను తయారు చేయాలనీ, రాష్ట్రం అవసరాలకు తగినట్లుగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయాలనీ శ్రీ కె. గోవిందరావు (సి.పి.ఐ.) సూచించారు. అనావృష్టి వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు ప్రేలుడు పరికరాలు, డ్రిల్లింగు యంత్రాలు సరఫరా చేయాలని శ్రీ పి. వెంకటేశం అన్నారు. పవర్ డ్రిల్ల యంత్రాల రేట్లను పెంచడాన్ని శ్రీ కృష్ణారెడ్డి (కాం) ఖండించారు. అవసరమైన చోట్ల సబ్సిడీ ఇవ్వాలనీ, ట్రాక్టర్లను బాగు చేయడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను వర్క్‌షాపులు ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు. శ్రీ జి. మల్లారెడ్డి (పి.డి.ఎఫ్) ట్రాక్టర్ల విడిభాగాలు దొరకడం కష్టమవుతున్నదనీ కార్పొరేషన్ ఈ విషయంలో రైతులకు సహాయపడాలనీ అన్నారు. ప్రతి తాలూకాలోను 4, 5 ట్రాక్టర్లను అద్దెకు ఇవ్వాలని శ్రీ సుబ్బరామిరెడ్డి (ఇండి) సూచించారు. కార్పొరేషన్ వ్యవసాయ పరికరాలను రైతులకు చౌకధరలకు సరఫరా చేయాలని శ్రీ రాఘవరెడ్డి (స్వతంత్ర) కోరారు. చిన్నరైతులకు సహాయంగా ట్రాక్టర్ల అద్దె రేట్లు తగ్గించాలని శ్రీ జంగారెడ్డి (జనసంఘ్) కోరారు. వెనుకబడిన ప్రాంతాలలో ట్రాక్టర్లను సహకార సంస్థల ద్వారాను పంచాయతి సంస్థల ద్వారాను సరఫరా చేయాలని శ్రీ ఆర్. మహానంద (డి.ఎఫ్) సూచించారు. శ్రీ జి. శివయ్య (సి.పి.ఐ) ప్రతి సమితిలోను ట్రాక్టర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగులకు తగువిధంగా జీతాలు ఇవ్వాలని శ్రీ సి. సుబ్బారాయుడు (కాం) అన్నారు. ఉత్పత్తిదారులకు తగినంత ప్రతిఫలం లభించాలని శ్రీ బచ్చిరాయుడు అన్నారు. శ్రీ పాలవెల్లి (డి.ఎఫ్) ట్రాక్టర్లను ... పద్ధతిపై సరఫరా చేయాలని సూచించారు. ప్రొసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని శ్రీ జి.సి. వెంకన్న (కాం) అన్నారు.

మా కాతాదారులకు, శ్రేయోభిలాషులకు అందరికీ ఉగాది అభివందనములు

శ్రీ బాలాజి మిల్ స్టోర్సు
145-ఏ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్:

డిస్ట్రిబ్యూటర్లు:



1 కాస్మో తయారి మోటార్లకు పంపులకు (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.) మరియు సుగర్ కేన్ క్రషర్సు
2 జ్యోతి (కోయంబత్తూరు) తయారి కాఫీ విత్తనములు గ్రైండర్సు, రోస్టర్సు
3 ఎవిన్న (కోయంబత్తూరు) తయారి నాన బెట్టిన ఆహార ధాన్యములను రుబ్బు మెషీన్లు హోటల్సుకు హాస్టల్సుకు, కాంటీనులకు, ఇంటి వుపయోగమునకు పనికివచ్చును కిస్సాన్స్ ఇండస్ట్రీస్ ద్వారా నుంచి



కాలిక్సు కోర్ డ్రిల్సు ద్వారా
మేము బోరింగ్ బావులను డ్రిల్లింగ్ చేయుటానికి కంట్రాక్టులు సు.
పూర్తి వివరములకు వ్రాయండి

నూతన సంవత్సర శుభాభినందనలు



తక్కువ ఖర్చుతో అధికాహారోత్పత్తి!
మీకు అందుబాటులో వున్న
భారత్
6.H.P 650 R.P.M
ఇంజన్లు ఉపయోగించండి
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే తక్కావి ఋణం క్రింద ఖరీదు చేయుటకు ఆమోదించబడినవి.
తయారు చేయువారు:
భారత్ ఇంజనీరింగ్ కంపెనీ,
కాకవీరయ్య వీధి, విజయవాడ-1
జిల్లాలవారిగా డిస్ట్రిబ్యూటర్ల నియామకానికి దరఖాస్తులు కోరబడుచున్నవి.
SUVARNA

ఉగాది అభినందనలు

SRMT

రెగ్యులర్ పార్శిలు లారి సర్వీస్
మా కాతాదారులకు, అభిమానులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేయుచున్నాము.

SRMT

అన్ని సరుకుల. సురక్షితమైన, నమ్మకమైన, ఆధునిక రవాణాకు అంకితమైయున్నది.
మా సర్వీసు అయిదు ప్రముఖ రాష్ట్రములలో అనగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మరియు మైసూరులలో పరివ్యాప్తమై యున్నది.

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ-1.
Grams 'GREEN' Phone. Nos 60, 297 &329
Prabhat

మా సంస్థకు అదనంగా విజయవాడలో ప్రారంభించిన మా బ్రాంచీకి సుస్వాగతం

धूतपापेश्वर

హైదరాబాద్ బ్రాంచి (ఆంధ్రప్రదేశ్)
జబల్‌పూర్ బ్రాంచి (ఎం. పి.)
ఇండోరు బ్రాంచి (ఎం. పి.)
ఢిల్లీ బ్రాంచి
గిర్గాం మరియు కాల్బాదేవి బ్రాంచీలు (బొంబాయి)
నాగపూర్ బ్రాంచి (మహారాష్ట్ర)
కొల్హాపూర్ బ్రాంచి (మహారాష్ట్ర)

धूतपापेश्वर

పురోగమనము

ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్‌వెల్ - బొంబాయి

ఉగాది శుభసమయమున
విజయవాడలో
మా బ్రాంచి ప్రారంభించడమగునని ప్రకటింప గర్విస్తున్నాము

విజయవాడలో
ధూతపాపేశ్వర్ బ్రాంచి
ప్రారంభసమయమున
మా శుభాకాంక్షలు

धूतपापेश्वर

ధూతాపాపేశ్వర్ డిపోలు:
★ వి. బి. ఖేర్ అండ్ సన్స్, సిటీ పోస్టాఫీసు ఎదుట, పూనా-2.
★ యునైటెడ్ ఏజన్సీస్, 236 సుల్తాన్‌పేట, బెంగుళూరు-2.
★ యునైటెడ్ ఏజన్సీస్, శివ్‌నికేతన్, హుబ్లి

డిస్ట్రిబ్యూటర్లు:
★ శ్రీ మాధవ్ ఔషధిభాండార్, మాధవ్‌నికుంజ్, 14/293 మండి సయీద్ ఖాన్, ఆగ్రా-2.
★ మరాతె జోగ్లెకర్ అండ్ కంపెనీ, గిరిధరనివాస్, రావపుర, బరోడ.
★ పట్వర్ధన్ బ్రదర్స్, రండెరోడ్ పోస్టాఫీసు ఎదుట, దాదర్, బొంబాయి-28
★ బండేవర్ మెడికల్ స్టోర్సు, నందేడ్
★ రాంసింగ్ మెడికల్ హాలు, పర్భాని
★ నారిమన్ అండ్ సన్స్, సాదర్‌బజారు, జాల్నా
★ భరత్‌భూషణ్ ఔషధాలయ, లటూర్

ఉ గా ది శు భా కాం క్ష ల తో



Printed and Published by S. V Swamy, B.A. on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3 Acting editor: P NAGESWARA RAO

ఆంధ్రప్రభ

ఉగాది అనుబంధము

సార్వజనీనమైన యుగాది పండుగ

...టు చూచినా వసంత శోభను వెలార్చుకుంటూ ...గంధాలను విరజిమ్మే పూల ఉద్యానవనాలు కనిపిస్తాడి ...ఉన్నాయి. తొలకరి జల్లు తో భూమాత సల్లబడిది. ...పూరితమైన వాతావరణం దేశం ఎల్లెడలా అలము ...టున్నది పురుషులు, స్త్రీలు, బాల బాలికలు ఏవ్వా ...తో పండుగ చేసుకొనడానికి ఉవ్విళ్ళూరుతున్నారు ఎందు ...కు, పర్వాలకు నెలవైన మన దేశంలో ప్రథమ పర్వ ...ం ఉగాది.

ఏడాదిలో తొలిరోజు

ఏడాదిలో తొలిరోజు ఉత్సవం ఒక్క మనదేశంలోనే ...కాదు, ప్రపంచంలోని ప్రతి ప్రాచీనదేశంలోను జరుగుతూనే ...ఉంది. జనవరి మొదటి తేదీ రోమనులకు ఉగాది. పెక్కు పాశ్చాత్య రాజ్యాలకు కూడా అదే ఇప్పటికీ నూత్న సంవత్సర ప్రారంభమయ్యే రోజు. మనదేశం దక్షిణభాగంలో — ముఖ్యంగా ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రలలో చాంద్రమాన పంచాంగాల ననుసరించే వారికి చైత్రశుద్ధ పాడ్యమి ఉగాది.

మన దేశంలోని వేర్వేరు ప్రాంతాల ప్రజలకు ఇతర ...లో ఉగాది ప్రారంభమవుతుంది. నర్మదా నదికి ఉత్తరాన నివసించేవారికి వృశ్చికం తొలిరోజు కార్తీక శుద్ధ ...నాడు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. ...సౌరమానం ప్రకారం సూర్యుడు మేషరాశిలో ప్రవేశించి ...(ఏప్రిల్ 13) కొందరు ఉగాది పండుగ చేసుకుం... దక్షిణాదిని చాలమంది ప్రజలు సౌరమానం ప్రకా... ఉగాది జరుపుకుంటారు.

ఈ సంవత్సరం ఉగాది మార్చి 19 న జరుపుకుంటున్నాము. ఉగాదినాడు ఏ గ్రహం అధిపత్యం వహిస్తాడుందో, ఆ ఏడాది అంతా ఆ గ్రహాధిపత్యమే కొనసాగుతుందనే ప్రతీతి. మార్చి 19 బుధవారం కనుక, సౌమ్య సంవత్సరానికి బుధుడు అధిపతి అవుతున్నాడు.

యుగాది : ఉగాది

ఈ రోజును యుగాది అని పిలుస్తారు. ఎంతకాలం నుండో ఈ పేరు వాడుకలోకి వచ్చినదీ మనకు తెలియదు. క్రమక్రమంగా 'ఉగాది' గా మారింది. జనసామాన్యం ముఖ్యంగా ఆంధ్రదేశంలో చాలామంది ఉగాది అనే వాడుతూంటారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల ప్రజలు తరతరాలుగా ఒకరి ఆచార సంప్రదాయాలను మరొకరు అనుసరిస్తూ ఉండటంవల్ల, కాబోలు కన్నడ ప్రాంతాల ప్రజలు కూడా ...ఉగాది అనే వాడుతున్నారు.

అనేకం చతుర్ముఖ బ్రహ్మ ఈ రోజునే జగత్తును సృజించా రంటారు. జగత్తు కాల ప్రమాణం నాలుగు యుగాలుగా విభజించబడిందని పురాణాలు చెపుతాయి. అవి కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలు. మనం యిప్పుడు కలియుగంలో జీవిస్తున్నాము. కలియుగం చైత్ర శుద్ధ పాడ్యమినాడు ప్రారంభమైనదని ప్రజల విశ్వాసం.

బ్రహ్మకు ఒకరోజును 'కల్ప'మని చెబుతారు. మన కాల ప్రమాణాన్ని బట్టి ఆ ఒక్క రోజు 864 కోట్ల సంవత్సరాలతో సమానం. ప్రస్తుతం జరుగుతున్నది బ్రహ్మకు 26 వ రోజు. దీని పేరు శ్వేతవరాహకల్పం. ఈ కల్పం లోని రోజే చాంద్రమానాన్ని బట్టి ఉగాది.

నర్మదా, కావేరినదీ మధ్యప్రాంతం అంతటినీ సామ్రాజ్యంగా పరిపాలించిన మహా యోధాగ్రణి చక్రవర్తి శాలివాహనుని పేర ఏర్పడ్డ శాలివాహనశకం ఈ రోజునే ప్రారంభమైంది. కనుకనే ఈ రెండు నదుల మధ్య నివసించే ప్రజలలో అధిక సంఖ్యాకులు ఈ రోజునే ఉగాదిగా పరిగణిస్తారు.

"యుగ" అంటే జంట అని కూడా అర్థం వుంది. ఒక మండలంలో ఏడాదిని రథంతో పోల్చారు. ఆరథానికి రెండు చక్రాలు. అవి అయనాలు. ఒకటి ఉత్తరాయణం, మరొకటి దక్షిణాయనం. కనుకనే ఈ సంవత్సరం 'యుగ' కాగా అది ప్రారంభమయ్యే రోజు యుగాది (ఉగాది) అవుతున్నది.

పండగ కార్యక్రమం

ఉగాది పండుగ చేసుకునే విధానాన్ని ధర్మసింధు మహాభారతం వంటి గ్రంథాలు వివరించాయి. తైలాభ్యంగనం, గృహాలంకరణ, ధ్వజారోహణ, నింబకుసుమ భక్షణ, పంచాంగ శ్రవణం వంటివి ఆనాటి కార్యక్రమాలలో కొన్ని అని ఈ గ్రంథాలు పేర్కొన్నాయి.

ఉగాదినాడు అరుణోదయానికి పూర్వమే నిద్రనుంచి లేచి, తైలాభ్యంగనం చేసుకొనడం ప్రథమ కర్తవ్యం. ఇటువంటి పర్వదినాలలో గంగా లక్ష్మి జలంలోను, తైలంలోను అవతరిస్తారని చెబుతారు. తైలాభ్యంగనం శరీరాన్ని పరిశుద్ధం చెయ్యడమేకాక, మామూలు స్నానాలకంటె ఎక్కువగా ఉత్సాహోత్తేజనాలను కలిగిస్తుంది. ఉదయమే తైలాభ్యంగనమాచరించుకుని ధ్యానము, జపతపాలు, త్యాగము చేసేవారికి సత్ఫలాలు చేకూరగలవని మహాభారతం పేర్కొన్నది. ధర్మసింధువు కూడా తైలాభ్యంగనం అత్యంత ప్రధానమైన చర్య అని అన్నది. అన్ని శుభకార్యాలకు, పవిత్ర కార్యాలకు ముందు స్నానం అవసరం కనుక, తైలాభ్యంగనం చాలా ముఖ్యమైనదనే చెప్పాలి.

సరిగా యిదే రోజు నాటికి వేపచెట్టు పూసి కన్నుల

రచన :

శ్రీ స్వామి హర్షానందజీ

పండుగ చేస్తుంది. వేప చిగుళ్ళు, పూలు తెచ్చి బెల్లం చేర్చి పచ్చడి చేసుకుని భుజిస్తారు. మానవ జీవితం పూర్తిగా పూల శయ్య కాదు, ముళ్ళబాట కాదు. వెలుగుకు వెనుక చీకటి నీడ వుంది కారుమేఘంలో కూడా కాంతిరేఖవుంది. మన జీవిత యాత్రలో సంపూర్ణ సుఖ సంతోషాలను ఆశించడం అర్థం లేని పని. మన జీవితాలు పూర్తిగా దారిద్ర్య సంకటాలకు నిలయాలు అని భావించడం కూడా తప్పే. జీవితంలో సుఖ సంతోషాలను అనుభవించడంతోపాటు కష్టాలను కూడా ఎదుర్కొంటూ ఉండాలి. కనుకనే సుఖ దుఃఖాలను రెంటినీ సమభావంతో ఎదుర్కొనగల ధీరోదాత్తతను మనం పెంపొందించుకోవడం అవసరం. సుఖ దుఃఖాలను, విజయ, పరాజయాలను, లాభ నష్టాలను సమ దృష్టితో చూడా లన్నదే మన వేదాంతం సూచిస్తున్నది. వేప, బెల్లం—ఈ వైఖరినే సూచిస్తాయి. మన వేదాంతంలోని ఈ మహత్తర సందేశాన్ని ప్రజా సామాన్యానికి ఉద్బోధించడం కోసమే ఈ ఆచారం రూపొందింది.

ఈ దృక్పథం మాట యిలా ఉండగా, నింబకుసుమంలోను, పత్రాలలోను, ఔషధి గుణాలున్నట్లు ఆయుర్వేద గ్రంథాలు వివరిస్తున్నాయి. అనేక వ్యాధులను నివారించే శక్తి వీటికి ఉన్నది. వేపరసంలో ఉపయోగించే ఒక్క మోతాదు మందు చాలా రోజుల వరకు గుణ మిస్తుంది.

పంచాంగ శ్రవణం

ఉగాది నాటి కార్యక్రమంలో పంచాంగ శ్రవణం ఒకటి. దేవాలయాలలో, వేదపండితులు పంచాంగం చదివి ప్రజలకు వినిపించాలి. అప్పుడే మనం సంవత్సరం పేరు, వర్షాధిపతి పేరు, ఇతర గ్రహాల తీరు తెన్నులు, శుభాశుభ ఫలాలు తెలుసుకుంటాము. శాస్త్రజ్ఞులైన పండితులు అభించనప్పుడు మనమే చదువుకోవాలి. దీనివల్ల సంవత్సరంలో సంభవించనున్న సంఘటనలను ముందుగానే గ్రహించ గలుగుతాము. శుభ సంఘటనలను హర్షించడానికి కష్టాలను ఎదుర్కొని వాటిని అధిగమించగల మార్గాలను గురించి ఆలోచించుకొనడానికి మనం దీనివల్ల సిద్ధపడగలం.

పతాక ప్రతిష్ఠాపన

దక్షిణాదిన యిప్పుడు పతాక ప్రతిష్ఠాపన కార్యక్రమం అంతగా పాటించబడటం లేదు. అయితే, ఉత్తర కర్నాటకంలో నివసించే కొన్ని మహారాష్ట్ర కుటుంబాలు యిప్పటికీ ఒక జరీఅంచులు వస్త్రాన్ని ఒక గడకర్రకు జెండా వలె కడతారు. దానిమీద గోపురం కాని, కలశం కాని, పెడతారు. ఆ గడకర్రకు మామిడాకులు, వేప ఆకులు, తోరణాలుగా కడతారు. ఈ పతాక ప్రతిష్ఠాపనోత్సవం రాజపట్ల గౌరవానికి సూచనగా శాలివాహనుని కాలంలోనే ప్రారంభమైంది.

దేహశుద్ధి : మనశ్శుద్ధి

ఉగాది నాడు యిల్లు శుభ్రం చేసుకోవడం, అలంకరించడం, పూజ చెయ్యడం వ పాటు. యింటి వెలుపల, లోపల కూడా శుభ్రం చేసుకుంటాము గోడలకు వెల్ల, రంగులు వేస్తాము. పచ్చని మామిడాకుల తోరణాలు కట్టుకుంటాము. వాతావరణం అంతా నవోన్మేషితమై పునరుజ్జీవనం కలిగినట్లుగా ఉంటుంది.

నూతన గృహప్రవేశానికి, నూత్నగృహ నిర్మాణానికి, ఉగాది శుభదినం. దేవి (శక్తి) భక్తులు దేవీ నవరాత్రులు జరుపుకుంటారు. శ్రీరామభక్తులు తమ ఇలవేల్పును పూజిస్తారు. ఈ రోజున నూత్న వస్త్రధారణ చాలా ముఖ్యమైనదని భావిస్తారు. నూత్న వస్త్రాలు శుభానికి సూచన. నూత్న వస్త్రాలు ధరించే వారి హృదయాలను నవచైతన్యోత్సాహ ప్రదీప్తం కావిస్తాయి. ఈ రోజున సంపన్నులు పేదలకు వస్త్రదానం, ఇతర సహాయం చేస్తూ ఉండటం కూడా సంప్రదాయం.

ధర్మార్థ కామమోక్షాలు

వీటన్నింటికంటే ముఖ్యమైన విషయం మరొకటి ఉన్నది. ఈ రోజున పట్టణాలలోని దేవాలయాలలో ప్రత్యేక ఉత్సవాలు, పూజలు జరుగుతాయి. పందిళ్ళలో యక్షగానం, నాటక ప్రదర్శనలు జరుగుతాయి. రైతు సూర్యోదయానికి ముందుగానే లేచి, పొలానికి వెళ్ళి భూమాతకు కైమోడ్పు అర్పించి, నాగలితో కొంత మేర దున్నుతాడు.

ఉగాది కేవలం ఒక కార్యకలాపం మాత్రమే కాదు, ఒక గొప్పపండుగ కూడా. ఇటువంటి పండుగలు, మత కార్యకలాపాలు, హైందవ జీవిత విధానంలో ప్రముఖ స్థానం వహిస్తాయి. మానవ హృదయం ప్రాపంచిక సుఖాలకే ప్రలోభపడడం సహజం. ఒక్కసారిగా ఈ వైఖరికి స్వస్తిచెప్పి ఆధ్యాత్మిక దృక్పథాన్ని పెంపొందించుకొనడం అంత సులభం కాదు. కనుకనే మహర్షులు మనకు నాలుగు లక్ష్యాలను సూచించారు. అవి ధర్మార్థ కామ మోక్షములు. ధర్మానికి లోబడి అర్థాన్ని, కామాన్ని, (కోరిక) అనుసరించడం సామాన్య ప్రజలకు సులభం కావచ్చు. మానవజీవితంలో పండుగలు ప్రముఖ పాత్రను నిర్వహిస్తా యన్నది పరమ సత్యం.

వైవిధ్యవర్తనం : నవ్యత్వావర్తనం

రచన:

శ్రీ కల్యాణసింగ్

నా సదాసీన్నో సదాసీత్తదానీం
నాసీద్రజో నో వ్యోమా పరో యత్
కిమావరీవః కుహ కస్య శర్మన్నంభః
కిమాసీద్గహనం గభీరమ్.
న మృత్యు రాసీ దమృతం న తర్హి
న రాత్ర్యా అహ్న ఆసీ త్ప్రకేతః
ఆనీ దవాతం స్వధయా తదేకం
తస్మాద్ధాన్య న్న పరః కిం చనాస

—నాసదీయసూక్తం, ఋగ్వేదం

సృష్టికి పూర్వం అసత్తూ లేదు, సత్తూ లేదు. అప్పుడు ఈ భూతలం లేదు. ఆ ఆకాశమూ లేదు. అప్పుడు ఎవరు ఎక్కడ ఉన్నారు ? గంభీర జలం ఎక్కడ ఉంది? అప్పుడు మృత్యుత్వమూ లేదు. అమృతత్వమూ లేదు. రాత్రి అనేదీ లేదు, పగలు అనేదీ లేదు. ఆత్మావలంబనంతో ఒక్క బ్రహ్మ పదార్థం మాత్రమే ఉండినది. ఆ బ్రహ్మతత్త్వం తప్ప ఇంకేమీ లేదు.

మరి ఇప్పుడో, అతి విస్తృతమైన ఆకాశం ఉంది. ఆ ఆకాశంలో అసంఖ్యాక నక్షత్రాలూ, సూర్య చంద్ర మండలాలూ, మండన ప్రాయాలుగా విరాజిల్లుతున్నాయి. అమేయమైన విశ్వాంతరాళం ఉంది ఇప్పుడు. దృఢమైన భూమ్యుపరితలంమీద మనం నివశిస్తున్నాం. సువిశాలమైన, సుందరమైన, అద్భుతమైన అవనీతలంమీద ఉజ్జ్వలమైన ఉద్భిజ్జశోభ, జంగమమైన అనంత జంతు సంతతి ఉన్నాయి. రాత్రి ఉంది, పగలు ఉంది. వెలుగు ఉంది, చీకటి ఉంది. మృత్యువే కాదు, మృత్యువును జయించే ధర్మజ్ఞానం కూడా లభించింది మానవునికి.

భూమి గుండ్రంగా తిరుగుతోంది. ఒక్కొక్క చుట్టునకు ఒక్కొక్క దారంపోగు వస్తోంది. అందులో సగం తెలుపు, సగం నలుపు. తెలుపు భాగం పగలు, నలుపుభాగం రాత్రి. చంద్రుడు భూమిచుట్టూ పరిభ్రమిస్తూ అదృశ్యతనుంచి పూర్ణతకూ, పూర్ణత నుంచి అదృశ్యతకూ పరివర్తనం చెందుతూ ఉంటాడు. భూమిచుట్టూ చంద్రుని ఒక పరిభ్రమణం మనకు ఒక నెల అవుతుంది. భూమి సూర్యునిచుట్టూ చేసే ఒక ప్రదక్షిణం మనకు ఒక సంవత్సరం.

భూమి, సూర్యుడూ, చంద్రుడూ నియమిత చర్యగాకాలమనేకర్మాగారంనుంచి దినాలూ, నెలలూ, సంవత్సరాలనూ దొర్లిస్తున్నారు. ఈ నియమిత చర్యలో నిత్య నూతనత్వం ఉంటుంది. పరిపాటిగా జరిగే ఈ ప్రక్రమంలో ఎప్పటి కప్పుడు ఒక అపూర్వత ఉంటుంది. కోడికూత, ప్రత్యూష పవనాలు, పూర్వదిశలోని గులాబీ తళుకులు, అరుణరేఖలు, ప్రభాత గీతంలోని చందో గణాలు చందన్ను ఒకటే ఐనా, ప్రతి ఘడియ గీతమూ ఒక నూతనగీతమే.

సూర్యోదయంలో కొత్త రోజు వస్తుంది. తెల్లవారడం అన్నది కంటికి కనబడే స్పష్టమైన కాలపు మార్పు నెల మారడం, సంవత్సరం మారడం అంత స్పష్టంగా తెలియవు.

చంద్రకళలను గమనించి కాస్త లెక్క వేస్తేనే గాని నెల సంగతి తెలియదు. నెలకు చంద్రమానం ప్రకారమే కాదు, సౌరమానం ప్రకారం కూడా లెక్క కట్టవచ్చును.

ఇక సంవత్సర ప్రారంభంకూడా అనేక విధాలుగా లెక్క కట్టవచ్చును. ప్రాచీనకాలంలో ఒక పంటకాలం నుంచి మరియొక పంటకాలం ఒక సంవత్సరంగా గణించేవారు. ఒక విషువత్తునుంచి మరునటి విషువత్తు వరకూ ఒక ఏడాదిగా లెక్క పెట్టుకోవచ్చును. విషువత్తు అనగా రాత్రి, పగలు సమానంగా ఉండేరోజు. అలాంటి రోజులు ఏడాదిలో రెండు — మార్చి 21, సెప్టెంబరు 23 తేదీలు.

సంవత్సరం అన్నది కాలంలో ఒక విభాగం. సంవత్సరం అంటే సూర్యునిచుట్టూ భూమి చేసే ఒక ఆవృత్తి. అది ఒక వృత్తం. వృత్తానికి మొదలూ, తుదీ నిర్ణయించడం ఎలాగ ? వృత్తంయొక్క ఏ బిందువైనా మొదలు కావచ్చును. ఐనా, ఏదో ఒక నిర్దిష్ట బిందువు దగ్గర మొదలుపెట్టాలిగదా.

గ్రిగోరియన్ పంచాంగం ప్రకారం జనవరి మొదటి తేదీని సంవత్సరాది. యూదుల సంవత్సరాది రోష్ హషనా. అది తిష్రీ అనబడే యూదునెల మొదటి రోజు. ఇది సెప్టెంబరు, అక్టోబరు నెలలలో వస్తుంది. ముస్లి

(మిగతా VII వ పేజీలో)



ఉత్తమమైన పనామా
చల్లగా, సున్నితంగా, తాజాగా,
సువాసనగల పనామా
భారతదేశమంతా లక్షలాది పొగత్రాగు
జనులకు అతి ప్రియమైనది.
అత్యధికంగా అమ్మబడే బ్రాండ్లలో
అది అగ్రశ్రేణికి చెందినది



అతి సుందరమైన ప్యాకెట్టు! భారతదేశంలో
మొట్టమొదట వెలువడిన "పౌచ్" ప్యాకింగ్

పనామా
ఒక మంచి
సిగరెట్టు

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GT 683 TEL Greens Advtg.



ధర్మగోవు

శ్రీ మధురాంతకం రాజారాం

ఆ అడవుల్ని గురించి నేను పుస్తకాలలో చదివాను. పుస్తక విజ్ఞానాన్ని సంపాదించాను. ఎటొచ్చీ ప్రత్యక్షంగా ఆనుభవమే లేకపోయింది! అరణ్యప్రదేశాన్ని గురించి ఇంకొంత వాస్తవిక పరిజ్ఞానం సంపాదించాలన్న జిజ్ఞాస మాత్రం నాలో పుష్కలంగావుంది. అందుకు వీలుగా నా కొక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆవ్యక్తి పేరు సత్యనారాయణ.

హోటళ్ళు వృద్ధి చెందని, పెళ్ళిళ్ళు అజమాయిషీ చేసిన, ... తన ఉద్యోగం చేస్తున్న ... నేను కొంత కాలం పాటు ఒక హోటలుకు వార్డెనుగా పనిచేశాను. అప్పట్లో నాపాలిటికి గడ్డు సమస్యగా పరిణమించింది 'వంట చెరకు'. పూర్వం ... డిపోలున్నాయి. ఒక గుండు ... ఇచ్చిన రూపాయలు పుచ్చుకుంటారు. ... అయిదారు గుండ్ల వంట ... గాని హోటల్లో ఒకనాటి ఖర్చుకు సరిపోదు ... కోసం నెల ఒకటింటికి రెండు మూడు వందల రూపాయలు వ్యయం చేయడానికి గవర్నమెంటు అడిటర్లు ఒప్పుకోరు. ఈ విషయంలో ఎలాగైనా పొదుపుచేయాలి. అందుకు ఉపాయంకోసం అన్వేషిస్తుండగా — నాకు సత్యనారాయణగారిని గురించి తెలిసింది. ఇదంతా ... సత్యనారాయణగారే సూచించాలి. పెళ్ళి అయినను కలుసుకో ... సర్కారులో సఖితో యున్నారు.

సత్యనారాయణగారిప్పుడే క్యాంపు నుంచి తిరిగివచ్చి, ... అటవీశాఖ కార్యాలయంలో కవారన్ని కాఫీతీసుకుంటున్నారు. చెళ్ళి నా అంతట నేనే సన్నాయుడకు పరిచయం చేసుకుని, వచ్చినపని గూడా విన్నవించుకున్నాను.

సత్యనారాయణగారు కవారొక్కటున్నారు. కాఫీ యిప్పించారు. "చకాదండి చెప్పు రుగారా! లోకంలో ఎన్నో ఉద్యోగాలున్నాయి. మీవడికి తగిన ఉద్యోగం వాటు చేయడం మంచిది. హాయిగా, ఆనందంగా పిల్లలకు పాఠాలుచెప్పు కొక ఈఉద్యోగంలోకి ఎందుకొచ్చారండీమీరు. మహాపాస్నగారికి కవిగా పెద్ద పేరుంది. వకా ఆవ్వుడు కాలేజీలో లెక్చరరు. నా గ్రామాలరం కొద్ది నేనీ అటవీశాఖలోకి వచ్చి పడ్డాను. నా ఆవసరాలు ఆ భగవంతుడికే ఎరుకగా వున్నాయి. ఐనా ఉద్యోగంవాటు ఎందుకుగానీ, మీరు వంటచెరకు కోసం నాదగ్గరికి వచ్చారు. ఇదెలా వుందంటే తన ప్రాణ రహస్యం కాస్తా చెప్పి పుణ్యం కట్టుకోమని ధర్మరాజు భీష్ముణ్ణి యాచించినట్టుంది. ఐనా అడవిలో నుంచి కట్టెలుసరికి తెచ్చుకోవడానికి ఫారెస్టర్లు ఎక్కడైనా ఒప్పుకుంటారటండీ?"

నేను తెల్లబోయాను.

"ఫారెస్టుపైన ఫారెస్టరుకు సర్వాధికారాలూ వున్నాయని మీరను కుంటారు. ఫారెస్టుపై కాఫాజే అధికారమే వాకున్నది. పాడు చేసే అధికారంగాదు. నా ఒక్కడికేగాదు, పట్టపు రాజుకైనా యుండే ఇద్దతి! రాజ్యాన్ని నాశనం చేయాలని జూదే రాజును రాజ్యమే నాశనం చేస్తుంది. ఇది నా స్వాభిప్రాయమనుకోండి.

ఈవిషయ్తై నాకు చలా యిండలో అభిప్రాయభేదం వుంది. అది వేరేసంగతి..."

"అర్థం కావడంలేదు. కాస్త విపరంగా చెప్పండి" అన్నాను.

సత్యనారాయణగారు దగ్గరగా జరిగారు.

"ఏ లెక్కన చూసినా మీరు రాష్ట్ర అటవీశాఖ వారి రికార్డుల్ని గమనించాలి. సత్యనారాయణ అన్ని ఫారెస్టరు ఏ గ్రూపులోనైనా అసంవత్స రానికి మించి ఉద్యోగం చేయడానికి వీలులేదని తీయాలి. చేసి వుంటాడు. ... పుత్తూరు, ... ఇన్నాళ్ళనుంచీ నాకైచదువుకున్నా, ... జిల్లాలో ... అడిగినా అడవుల్లో ... అన్ని జిల్లాలలోనూ నేను తిరిగాను. అడవుల వల్ల దేశానికి చాలా ప్రయోజనం వుంది. అవి వచ్చగావుంటే చల్లగా వానలు కురుస్తాయి. దేశం సుభిక్షంగా వుంటుంది. అడవుల వల్ల ... ఏర్పడిందే 'ఫారెస్టు డిపార్టుమెంటు.' ఇదన్నా అభిప్రాయం. నా ఉద్యోగ జీవితంలో ఈ అభిప్రాయంతో ఏకీభవించని వాళ్ళని చూస్తుంటాను. ... పునాదులతో సహా పెల్లగించి ... వేసి ఒక్కొక్క బొగ్గు చేసుకునే వాళ్ళకు రక్తబంధనం కట్టెలు తాలికలకు కోసి టూరు ప్రాంతాలకు తరలించి, భారీవ్యాపారం చేసుకునే వాళ్ళనూ, ఏపీ, ... పుట్టలనుంచి ... వీరర్పు ... పరిణమించాను. వాళ్ళు ... నీకు ... వీరికి అవకాశాలున్న ... నాకు 'మొండిఘటం సత్యనారాయణ' అని పేరు పెట్టారు. ఆ పేరును నేను శిరసావహించాను. నేను వాళ్ళచేతుల్లో తన్నులు తినడానికి ఒప్పుకున్నాను. రాత్త్వులతో వాదన పొట్టు కట్టడానికి ఒప్పుకున్నాను. కానీ నా ఏరియాలో చెట్లు నరకడానికి ఒప్పుకోలేదు. పచ్చి కొయ్యనల్లటి బొగ్గుగా మారే పాపానికి ఒప్పుకోలేదు. ... కొందరు ప్రత్యేకవ్యక్తులు ... నింపుకోడానికి ఒప్పుకోలేదు. ఫలితమేమి టంటారా?— పిల్లి తనపిల్లల్ని నోట కరచుకుని యిళ్ళు తిరుగుతుందిట అలానేను నా పెళ్ళాం బిడ్డలను వెంట బెట్టుకుని దేశంపైన తిరుగు తున్నాను. నేనీ పూరికివచ్చి ఆరుమాసాలైంది. ఇంకొక ఆరుమాసాల్లో నాకు ట్రాన్స్‌ఫరు రావచ్చు. తప్పదు. ... ఆస్పెండ్ చేశా ....''

మాట్లాడి మాట్లాడి సత్యనారాయణగారు వాడు ... చెయ్యలేనన్ని ... కొంత ఆశాభావం ఏర్పడింది.

"అడవిలోనుంచి మీకొక బండి కట్టెలు తెచ్చుకోడానికి నేను పర్మిషనయిస్తానుకోండి! అంతటితో విషయమన్న పరిష్కారమై పోదు. పైగా సందు చూచుకుని బాకా వూదడానికి కొందరు సిద్ధంగా వుంటారు. మీకొక బండి తోలు కొచ్చుకుంటే ... బండ్లు అడవికెళ్ళేను బయటికి చేరవేస్తుంది. ... వద్దు బాబూవద్దు! నేనొక ఉపాయాంతరం చెబుతాను. ఏమిటంటే ... సారి అడవిలో ఎండిపోయిన చెట్లని వేలం వేయిస్తుంది ... డిపార్టుమెంటు. అప్పట్లో మీరొక సారిగా పడిబండ్ల కట్టెలు వేలంలో ఎత్తుకునే ఏర్పాటు నేను చేస్తాను..."

ఏమిటోనండి! అది కట్టెలకోసం చెప్పిన మాట కాదనిపించింది! నామాటకు నాకు పూర్తిగా నమ్మకం ఏర్పడింది. కానీ ఏలరోజులు గడవకముందే ... ఫారెస్టరుగారి దగ్గరనుంచి పిలుపు వచ్చింది. "వేలంపాటలో కట్టెలు కొనుక్కుంటారుగానీ ఒక వందరూపాయలు పట్టి వుంచుకోండి చెప్పరుగారూ ..." అన్నారు సత్యనారాయణగారు.

సత్యనారాయణగారి పుణ్యమా అని హోస్టలు వంట చెరకు సమస్య ఆరు మాసాల వరకు పరిష్కరించబడింది.

హోస్టలు కోసం వేలంనుంచి పెట్టినవంట చెరకును ఏ ప్రత్యేక వ్యక్తికీ అమ్మకపోవడం, సత్యనారాయణగారికి-మూడు వందల రూపాయలు దక్కివుండేవి. పూర్‌ఫెలో! బ్రతకడం చేతకానివారు అని జాలిపడింది లోకం!

సత్యనారాయణగారు తరచుగా బజార్లో కనిపిస్తుండేవారు. నవ్వుతూనా పలకరించేవారు. ఒక సారి హాస్టలుకొచ్చి "మేము వనమహోత్సవం రక్షణవారంజరుపుతున్నామండీ మేష్టారుగారూ ఒక ప్రదర్శనకూడా ఏర్పాటు చేస్తున్నాను. మీ హాస్టలుకుర్రాళ్ళతోడ్పాటు కాస్త అవసరం. చార్టులు, మ్యాపులు వేయించాలి..." అన్నారు.

"వనమహోత్సవాలను సంరక్షించాలా? ఎందుకండీ?" కుతూహలంతో అడిగాను.

"తెలియదా మీకు ప్రకారణంగా వుక్షాలు సంరక్షించకపోతే పశు జంతువుల సంహారం ఎలా జరుగుతుందండీమరి?" సత్యనారాయణగారు విరగబడి నవ్వసాగారు. ఒక నిమిషం తరువాత మళ్ళీ ఆయనే కొనసాగించారు—"అదికాదండీ వనమహోత్సవాలను సంరక్షించడానికి మనుకు చాలా పరిశోధనాలున్నాయి. అన్నింటినీ చెప్పడానికి టైంలేదు. ఒకచిన్న కొక్కటి చెబుతాను. అరణ్యంలో జంతువులు తీర్చిన ... సిరిసంపదలను ... పూర్తిగా ... మీరు ... వాటిని ... ఎప్పుడైతే యిబ్బంది లేదు. టెలిపోతున్న ... అనవచ్చు. గుంట నక్కలాంటి ... అనవచ్చు. కోతిలాంటి ... అనవచ్చు... ఏమంటారు ?''.

నేనుఆశ్చర్యంనుంచి తేరుకోకముందే సత్యనారాయణగారు రంగంనుంచి నిష్క్రమించారు.

ఒకనాటి సాయంకాలం నేనెదో పనిబడి పల్లె ... తో బస్సుదిగాను. అడవిలో ... సత్యనారాయణగారొక ... రోడ్డుమీద కనిపించారు. రోడ్డుపైన ... దుస్తుల్లో ... బిక్క చూపులు చూస్తున్నారు. నేను కనిపించగానే ఆయన ముఖంలో ... వెలిగింది. దగ్గరికి వెళ్ళాను. "అవధ్యానికి ... కనిపించారండీ మేష్టారుగారూ! బస్సు టికెట్టుకు డబ్బులేక నేనీ ... ఏకాకిగా ... రెండు రూపాయలుంటే ... వెళ్ళి పోస్టులుకే పంపిస్తాను..." అన్నారు.

బస్సు టికెట్టుకు కూడా డబ్బులేకపోయిందంటే సత్యనారాయణగారిపరిస్థితి ... వుండాలి. ఆ సందేహమే వెలిబుచ్చాను. "ఇదో నాది వ్యాయామం ... డబ్బుగలవండీ! అది జేబుదొంగకు అరిగేదికాదు..." అన్నారు సత్యనారాయణగారు.

బాగా వాడిపోయిన ముఖం ... చూస్తే ఆయన ... భోజనం చేసి వుండడం గూడా అనుమానాస్పదంగానే వుంది. హోటలుకు తీసుకెళ్ళి టిఫినూ కాఫీయిప్పించాను.

"అసలేం జరిగిందంటే..."

కాఫీతీసుకుంటూ సత్యనారాయణగారు ప్రారంభించారు.

"రెండువేళలప్పుడు ... వెళ్ళాము కట్టాలు కనుక ... సాయంకాలం నాలుగు గంటలై వుంటుంది. నేను వెళ్తున్నది సైకిలు పైన. ఎనిమిది మైళ్ళు ... తిరిగాను లేదో యిరవై కట్టెలమోపు ...''

"కట్టెల మోపులా..." అన్నాను సంకయిస్తూ.

"అప్పుడింకేకట్టెలే! కట్టె లెదుర్కొని తేమిక అవకతవకం, వాకదే వాడుగ ఏళ్ళేరుపైన బండిలా వాళ్ళపై కిడుగుతూకపోయాను విలకటి వరుసగా పేర్లేమిటో చెప్పమన్నాను వాళ్ళొకరి ముఖ ఒకరు చూసుకున్నారు గుర్రుమని పింగారు ... విళ్ళకున్న పేటి వరుసగా బాణాలు వదిలి నట్టు గాటకటమా పేర్లు చెప్పేశారు. 'కోర్టు నుంచీ సమన్లొస్తాయి తీసుకోండి. తలా పాతికరూపాయలు అపరాధం వేస్తారు. చెల్లించండి పో' యింక వెళ్ళండి అన్నాను. నా మాట అనడమే తాలువుస్తున్నట్టుగా వాళ్ళు మోపులు తలపై కెత్తుకుని, కాలికిబుద్ధి చెప్పేశారు. చూను ండగానే ఏచెట్ల చాటుకుండో మటుమాయమై పోయారు. వాళ్ళ వాలకంలో వాకేసో విడ్డూరమ్మైతే కనిపించింది. కానీ అదేమిటో అంతుచిక్కడంలేదు. ఆలోచిస్తూ అలాగే యింకొక ఆరమైలు దూరం ముందుకు వెళ్ళాను. ఈసారి నాకెదురైంది ఒకే ఒక కట్టెలమోపు. దాన్నెత్తుకున్నవ్యక్తికి యాభై యేళ్ళుంటాయి. జుట్టు చిక్కినవాడు, పేగు తెంపిపోయినవాడు, చింకిపీలికలు మాత్రమే కట్టుకున్నవాడు—దారిద్ర్యదేవతకు అంతకు మించిన ముద్దుబిడ్డ మరొకడుండడు. దరిద్రానికి తోడుగా దైవకలాపం అంటు రుగులు! అసిమిత ఆ దార్శ్యాశ్యయి విషయంలో ఆక్షణాలు బుజువైంది. ఎలాగంటారా, చర్మ సంబంధమైన జబ్బేదో వున్నట్టుంది. అది చూడగానే తెలిసిపోతోంది. ..''

"అయ్యో, పాపం ..." అన్నాను.

"పాపమా, ఎవడికి పాపం? పెళ్ళాం కుటుంబ పరకడానికి హరిశ్చంద్రుడు పాపమని పెనుకాడలేదే! మీరూ నేనూ అమాటనగలమా? పైగా యిరవై మంది పైనమాత్రం కేసుపెట్టి ఒకణ్ణి వదిలిపెట్టడంమాత్రం న్యాయమా? నిలవేశాను. మోపు దించమన్నాను. పేరు చెప్పమన్నాను. అతగాడు చేతులు జోడించాడు. వంగి వంగి నా పాదాలు ముట్టుకోబోయాడు. 'బాబూ! తనుబిడ్డ పాపంపుణ్యముంటుంది. నాపేరు వ్రాసుకోకండి' అన్నాడు. విన్నానా నేను లప్పుడుల్సీ నాదగ్గర ఉడకవన్నాను. గత్యంతరంలేక వాడు తనపేరేమిటో చెప్పేశాడు. డైరీలో వ్రాసుకున్నాను. సరే, ఆరోజు రాత్రే చార్జిషీట్లు పూర్తిచేయడం, మరునాడు పైవారికి పంపుకోడం, అన్నివిధులూ సాంగోపాంగంగా పూర్తిచేశాను. ...''

హోటల్లోనుంచి ఈవలికి వచ్చాము. సత్యనారాయణగారి కొక్కటే దురలవాటుంది. తాంబూల చర్వణం. రెండు కిళ్లీలు కొను క్కున్నాను. "తరువాత ఏమైంది" అన్నాను.

"కోర్టునుంచి సమన్లు వెళ్ళాయి. కోర్టు జవాను ఆసేర్లున్న వ్యక్తులకోసం ఆప్రాంత మంతటా గాలించేశాడు. ఏరీ, ఎక్కడున్నారు వాళ్ళు? మొత్తం పేర్లు యిరవై ఒకటి గదండీ! అందులో మొదటి యిరవయ్యి బోగస్‌పేర్లే, ఆ గుండెకాయను చెట్టుతోనే పెకలదీసి వచ్చినట్టు కోతి మొసలితో చెప్పిందట. ఇక్కడ జరిగిందీ అదే. ఆ యిరవై మందీ చెప్పినవి మారుపేర్లు..."

విస్తుపోయాను. ... సత్యనారాయణగారి పైపు చూస్తున్నాను.

"ఇంకేముంది చెప్పిన ఆ యిరవైఒకటో వ్యక్తి ఏ వైపునున్నాడో — ... భార్యాబిడ్డలను ... పోనిచ్చి ... కోర్టు ... తీర్పు ... చేతు ... కట్టెలు ... తీసుకున్నారు...''

గంట ఆరున్నరైంది. ... బస్సు ఏకగ్రీవంగా ...

"ఆ రోజే కోర్టు వాయిదా. ఓపిక్కు ... మొంటు తరపున వాదిగా నేను విన్నవించాను. ప్రతివాదిగా ... కాడు. తీర్పు కూడా జరిగింది..."

"మీరు నన్ను సస్పెన్సులో యింపేస్తున్నారు. తీర్పుసంగతి చెప్పండి" అన్నాను.

"ఎనిమిది రూపాయలు అపరాధం. అది చెల్లించకపోతే ఏడురోజుల జైలుశిక్ష. నేర స్థుడు తనకు ఏడురోజుల జైలే ప్రసాదించమన్నాడు....''

ఏమిసఅలో ... పూర్తయిపోయింది ... కాలేదు.

"కానీ పోలీసులు ... చేసినా దొరికి దొరికి ఈ దౌర్భాగ్యుడే దొరికాడా ... గాడికీ ... వాణ్ణి తీసుకెళ్ళి ... చేయమన్నారు ... వాళ్ళు ... పైకెత్తేశారు.''

నాఆశ్చర్యం ... దాటుతోంది.

చివరకు వచ్చేసరికి టూకీగానే ముగించేశారు సత్యనారాయణగారు — "ఇంక నేను దానికేమంది చెప్ప రుగారూ! ... ఎనిమిది రూపాయలు ... చెల్లించేశాను...''

నా చేతిలోనుంచి రెండు రూపాయలనోట్లు తీసుకుని ... సత్యనారాయణగారు —

ఉగాది

శ్రీ సి. వి. సుబ్బన్నశతావధాని

మదిరేఖ

శ్రీమంతంబగు ధాత్రీ
రామాన్యంబున దోచెన్
స్వామోదంబులు కసూ
రీ వృష్టంబులు తావుల్.

తరళి (?)

నల్లవారుణ సుప్రభా సం
పుల్ల పుష్ప మధుముగ్ధ భృంగ
ప్రోల్లసన్నినదముల్ రచించున్
శ్రుల్ల మావులకు స్తోత్రగీతుల్.

నందిని

క్రమ్మిన తావుల్ కలిపించెనో!
నెమ్మి సఖి శ్రేణి వెలార్చెనో!
ప్రమ్మిన మాత్ప ప్రమదమ్ము డెం
దమ్మున సౌఖ్యాబ్దము పేర్కొనెన్.

రథోద్ధతము

సారె మేషమునసాగి, క్ష్మాజనిల్
సేరి కన్గొనెడు స్వీయమహా సుటిన్
దారి వెంట బుధ దైత్య దేశికా
గారముల్ నిజ దృగగ్ని గీడ్వడన్.

కందము

సురగురుడు కైష్ణవాకృతి
పరగ ధనుర్మీనరాశి పల్లఖుడై
ర్వురవర్ష డేలు గావుత!
పరిత శ్రీకము త్రిలింగ వసుధాతలమున్.

రమ్య సౌమ్య

శ్రీ విఁజమూరి శివరామరావు

వచ్చె శీవితో సౌమ్య సంవత్సరాది,
భాసుర ప్రభాత ప్రభాసమై
చైత్రరథమునై — సకలాంధ్రధాత్రి నవ్య
భావ మహాదాశయముల సుద్దీపమొంద!

వచ్చె సొంపుగా సౌమ్య సంవత్సరాది
మల్లెపూదీవ అల్లు పందిళ్ల క్రింద
వారు నసరసాల కిసాల తోరణాల
త్రోవ — మలయానిలము భక్తితో భజింప!

వచ్చె ప్రీతితో సౌమ్య సంవత్సరాది —
కీలకాబ్ది యర్పించు భాగ్యాలకెల్ల
తానె యజమాని యగుచు — మేలైన ధర్మ
నీతి నియమాల ప్రజలు మన్నింప డంచు!

వచ్చె నింపుగా సౌమ్య సంవత్సరాది —
పంతగించి కో కో యంచు గొంతునెత్తు
కోయిలల పాటలకు పొంగి హాయిమీర
ఝుమ్మనుచు తుమ్మెదలు స్వాగతమ్ము పాడ!

వచ్చె వేడ్కతో సౌమ్య సంవత్సరాది —
రమ్యమై, శాంతి సౌఖ్యాలు గమ్యమంచు!
చీలికలు తొలంగ — తెలుంగునేల యెల్ల
ఏకముగ చెలంగ — వెలుంగు రేక లొప్ప!!

ఉత్సాహ
ఉల్లాసాలకు ...
ఫాసఫస్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్
హైదరాబాద్ - సికింద్రాబాద్

వాయిదాలమీద ట్రాన్సిస్టర్

నేషనల్ ఫిలిప్సు తెలిఫంక్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10— వాయిదాలతో పొందండి. Music & Sound (AFV-10) P.O. Box NO. 1576, Delhi-6.

హోమియోపతి
హోమియోపతిలో తెలుగుభాషలో కూడా పోస్టు ద్వారా ట్యూషను ... ప్రాక్టీసు చెయ్యడానికి, ... వ్రాయండి.
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, ... వీధి, మద్రాసు—1.

కార్లు, ట్రక్కులు, ట్రాక్టర్లకు
బాల్ బేరింగులు
రోలర్ బేరింగులు
టేపర్ రోలర్ బేరింగులు
...
BOMBAY TRADING CORPORATION,
152, Narayan Dhuru Street, BOMBAY-3.

ఆమ్లపిత్తము
కడుపునొప్పి

పచనోల్
తీసుకోండి
—ఇది కడుపునకు విశ్రాంతినిస్తుంది

HDP 4898 A TE

ఆంధ్ర ప్రజానీకమునకు
విశాఖ ఫ్లోర్ మిల్సు
వారి ఉగాది శుభాకాంక్షలు
సుప్రసిద్ధమైన
మా నాగలి బ్రాండు
మైదా, రవ్వ, ఆటా, పొట్టు
తాజా సరకులు గవర్నమెంటువారిచే నిర్ణయింపబడిన ధరలకు అన్ని పట్టణముల లోను ఏరివిగా విక్రయించుచున్న మా ఏజంట్లను సంప్రదించ కోరుచున్నాము.
విశాఖ ఫ్లోర్ మిల్సు
సూర్యబాగ్ : : విశాఖపట్నము-2
ఫోను 2749 Grams FLOUR

[illegible] ఒక పీడకల

డాకర్ సి. నారాయణరెడ్డి

కొమ్మలు కొట్టుకునె
కనుబొమ్మలు తిట్టుకునె.
తీగలు పోట్లాడుకునె
కడుపులో పేగులు కొట్లాడుకునె.

నోళ్లు దిక్కరించుకునె
నాసళ్లు వెక్కిరించుకునె.
చిల్కలు చిచ్చు లుమిసె
నాల్కలు ఉచ్చు లుమిసె.
ఊరూ వాడా చెప్పుకునె
ఇరుగూ పొరుగూ నవ్వుకునె.

వెంకన్న వెలవెలబోయె
మల్లన్న మ్రాన్పడిపోయె.
సింహాద్రి బెంబేలువడె
యాదగిరి దిగాలువడె.
చిన్నయ్య చిన్నబోయె
తిక్కన్న బిక్కవోయె.
పోతన్న సొలిపోయె
సోమన్న సోలిపోయె.
లేపాక్షి బెదిరె
రామప్ప అదిరె.
అమరావతి ఒణికె
పూర్ణకుంభం ఒణికె

దుర్నిమిత్తాలకు ఖుర్దిల్లి
దుర్దశకు తల్లడిల్లి
అమ్మ అరిచింది
అంబ అరిచింది
'అంబా' అని అరిచింది అంబ.
'బాబూ' అని పిలిచింది అమ్మ.
తెప్పరిల్లి చూసింది అమ్మ
కుప్పగూలి లేచింది అమ్మ.

''ఏమిటీ పీడకల?
ఎక్కడిదీ పాడుకల?
ఎవరల్లిరి నా గుండె చుట్టూ
ఈ విషనాగులవల ?
ఎక్కడున్నావురా చిన్నా !
ఏమైనావురా కన్నా !
సత్తెయ్యా ఏమిటిరా
కత్తి నూరుతున్నావు.
శాంతయ్యా ఏమిటిరా
హుంకరిస్తున్నావు.
ఒరే చిన్నా !
ఒరే కన్నా !
మా అమ్మసురా.
ఒక్కొక్క రక్తపు చుక్కను కూర్చి
గుక్కెడు గుక్కెడు స్తన్యంగామార్చి
మిమ్మల్ని కన్నానురా.
ఇన్నేళ్లుగా పెంచుకున్నానురా.
[illegible] పెరుతెస్తారని
[illegible] ఆశల్లు పెట్టుకున్నానురా
ఎందుకురా కొరకొర చూస్తున్నారు
ఎందుకురా జబ్బలు చరుస్తున్నారు.
ఇద్దరిలో నా ఊపిరేవుందని
ఇంతలోనే మరుస్తున్నారు.
తెగిపోదురా రక్తబంధం.
తునిగిపోదురా రాగబంధం.

చిన్నా రావేరా
కన్నా రావేరా
ఎండిపోయిన నాయెద
ఎలా చేపుతుందో చూడరా
ఆరిపోతున్న కళ్లలో
లవరంజి వెలుగు. నింపరా !''

అమ్మను కనగానే
ఆర్తస్వరం వినగానే
సత్తెయ్య కత్తి జారింది
శాంతయ్య కుత్తుక ఏూరింది.
'అన్నా' అన్నాడు సత్తెయ్య
'అమ్ముడా' అన్నాడు శాంతయ్య.
'అమ్మా' అనె ఇరుగుండెలు
అమ్మ మనసు విరిదండలు.
'తల్లీ' అనె ఇరుగొంతులు
తల్లి తనువున పులకింతలు

అమ్మ ఎద చిమ్మింది చిమ్మనగ్రోవిలా
తల్లి మది పాడింది పిల్లనగ్రోవిలా.
అమ్మని చనుబాల వెల్లువలో
కత్తి మొత్తబడింది.
మిసిమి రెక్కల పొత్తిలిలో
కసి కరిగిపోయింది
ఎల్యానికి ఆగ్రహం తరిగింది
శాంతానికి నిగ్రహం పెరిగింది
ముక్కలైన రెండు గొంతుకల్లో
ఒకే ఒక్క స్వరం ఎలికింది.

''అమ్మా! మరిచిపోవే
అంతా ఒక పీడకల
పాడు విధి సరిచిందిలేవే
పరస్పర విద్వేషాలల్ల.

ఇకముందు- రానేరాదు
ఇలాంటి పాడుకల.
అగ్నిలో మొలిచింది చూడు
అనురాగపు మందుమల.

తల్లీ! నీ చల్లని ఒడి
దైవం నెలకొన్న గుడి.
చెదిరిపోని సామ్రాజ్య కృతికి
ఇదే మా మున్నుడి.
కలిసి మెలిసి ఎదిరిస్తాము
కరువులను వరదలను.
కరీంద్రుల మొరాలింపక
గురకపెట్టే ఎరదులను.
ప్రజల్లోకి రప్పిస్తాము
పట్టాభిషిక్తులను
గోడమీది పిల్లివాటు
కొత్తరకం భిక్షులను.
నేటినుంచే జరిపిస్తాము
నిజాయితికి అభిషేకం.
నేతలకు సమర్పిస్తాము
నీతి చంద్రికాలోకం.
కాకత్తిపై ఒట్టువేసే
గౌతమిపై బాసచేసే
పలుకుతున్నాము దీక్ష
ఆపై నీవే రక్ష.

దైవదర్శనానికి ..నిరీక్షణ!

రాయలసీమ - నిన్న నేడు

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి
(సభాపతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ)

కృష్ణరాయునివంటి చక్రవర్తులు, ప్రతిభావంతులైన అనేకమంది మహాకవులు, రసవంతములైన అనేక కావ్యములు వెలసిన రత్నాలసీమ రాయలసీమ. తిరుపతి, కాళహస్తి, శ్రీశైలం, అహోబిలం, మంత్రాలయంవంటి క్షేత్రములుగల పుణ్యభూమి. ఒకప్పుడు మొదలగు క్షేత్రముల కాటపట్టు. తెలుగు సంస్కృతీరంగములో ఆధ్యాత్మికముగాను, సాహిత్యపరము గానుకూడ ఈ సీమకు ఉత్తమస్థానమున్నది.

వైభవములో ఈ ప్రాంతచరిత్ర ఉత్తర సర్కారులవలెను కోస్తా జిల్లాలచరిత్రవలెను, పూర్వపు హైదరాబాదురాష్ట్రము సంతర్భాగములైన నేడు విశాలాంధ్రము నందున్న తెలంగాణా చరిత్రకుకాని తీసిపోదు. అయితే గతకాలపు చరిత్రను చూచుకొని మురిసి పోవుటతో మనపని తీరిపోదు. ఉజ్జ్వలమగు భవిష్యత్తును నిర్మించుట మన కర్తవ్యం.

ఈనాటి తెలంగాణా యిటీవలివరకు నైజాం సంస్థానంలో భాగముగానుండినట్లే ఒకనాడు ఉత్తరసర్కారులు, రాయలసీమకూడ నైజాం రాజ్యములో భాగములే. కర్నాటక యుద్ధములు ఫలితముగా ప్రెంచివారి పలుకుబడి తగ్గుట ఉత్తరసర్కారులు ఆంగ్లేయులవశము అగుట జరిగినది. మైసూరుయుద్ధములతో విజయమువలన ఆంగ్లేయులకు లభించి నైజాము కిప్పబడిన రాయలసీమజిల్లాలు, కొద్దిరోజులకే సైన్యసహకారపద్ధతిపుణ్యమా, అని తిరిగి ఆంగ్లేయులకే దక్కినవి. అంతేగాదు, ఇవి ఆంగ్లేయులకు దఖలుపడుటవల్ల రాయలసీమ జిల్లాలకు దత్తమండలములను పేరుకల్గుటకు కూడ కారణమైనది. ఇప్పుడాపేరు యొక్కవ్యాప్తితో లేకుండుట ముదావహం. ఆంగ్లేయ పరిపాలన దేశంలోని ఇతరప్రాంతములను పీల్చి పిప్పిచేసినట్లే రాయలసీమనుకూడా కష్టనష్టాలకుగురిచేసినా, పారతంత్ర్యములో నున్న రాయలసీమ గర్వపడునట్లు ఎందరో ప్రతిభాశాలురైన కుమారులనుద్భవించిరి. యావత్తు తెలుగుజాతికి నాటకకళలో మెరుగుబాటులు దిద్దిన శ్రీ బళ్ళారిరాఘవ, విద్యావేత్తగా అఖిల భారత ఖ్యాతిని పొంది అనేక విశ్వవిద్యాలయములకు రూపురేఖలు దిద్దుటయేగాక తెలుగులో సాహిత్య విమర్శకు పునాదులు వేసిన ప్రతిభాశాలి డాక్టరు కట్టమంచిరామలింగారెడ్డి రాయలసీమకు గర్వకారణులు. స్వాతంత్ర్యోద్యమముతో ఎన్నోత్యాగములుచేసి, మనదేశములో తొలిరాజకీయఖైదీలలో ఒకరగుటయేగాక పయోజన విప్లవకారకు, గ్రంథాలయోద్యమంకొరకు అహోరాత్రములు శ్రమించిన అకుంఠిత దేశభక్తుడు, ఆదర్శత్యాగమూర్తి శ్రీ గాడిచర్ల

మిగతా వ పేజీలో X

రాయలసీమసాహిత్యకారులు

మహాకవి "పుట్టపర్తి"

విజయనగర కాలము నుండియు — ఆంధ్రసాహిత్యమున — 'రాయలసీమ' విశిష్టస్థానము నేర్పరచికొన్నది. అష్ట దిగ్గజ కవులు రాయలసీమవారే. మల్ల రాజుల కాలములో గొప్ప సాహిత్యము వచ్చినది. అనంత భూపాలుడు పేరెన్నికగన్న కవి. నవరము చిన్న నారాయణప్ప — గ్రంథకర్త. కదిరీపతి మరి యొక ప్రసిద్ధుడు. ఆతని రచనలు గొప్ప లోకానుభవముతో కూడియుండును. రఘునాథ నాయకుని కాలములో రాయలసీమ వారెందరో తంజావూరు ప్రాంతములకు వలసవెళ్ళినారు. యక్షగానకర్తలలో రాయలసీమ వారు కొందరు కలరు. బయలు నాటకములు వ్రాయుటలో 'బెడుదూరి' వారి కుటుంబము ప్రసిద్ధము. 'ముక్కలూరి' కవులును ప్రశస్తికి వచ్చిరి. మొన్న మొన్నటి వరకును — సంస్కృత, సాహిత్యమందు దండెవేసిన కవులు రాయలసీమలో నెందరో యుండిరి. 'పావిడి' 'నాగసముద్రము', 'కుంటిమద్ది', 'కొండవండ్లపల్లి', 'కృష్ణాపురము', 'రాళ్ళపల్లి'— యీ ప్రాంతములలో నున్న కుటుంబము లన్నియు — సంస్కృతాంధ్ర కవిత్వములలో గొప్పవి. క్రిందటి తరములో 'బడికాయల పల్లె' నరసింహాచార్యులు పెద్ద హరికథ కుడు. అతడు ఆశువుగా హరికథను జెప్పెడివాడట! వారు చెప్పిన కవిత్వము లాక్షణికమైనను — ఆశుకవిత్వముల కుండు దుర్లక్షణములు లేకుండుట చిత్రము. 'రాళ్ళపల్లి' వారి తండ్రి తాతలు గొప్ప హరికథా రచయితలు. హరికథకు లనగా మనము — చిన్న అర్థము తీసికొనరాదు. వారందరు విశిష్టమైన సాహిత్య సంపదగల వారు. దానికి తోడు సంగీతమునందు ధోరవ గలవారు. వారి రచనలు సంపూర్ణ సాహితీ సంపత్తుతో తూగాడుచుండును. కాని యీనాటివియన్నియు మనపాలికి సాహిత్యములు కాక పోయినవి. ఆనాటి వారికి — వానిని పెద్దగా ప్రచారము చేసికొని — తామగ్రేసరుల మని పించుకొనవలెనను ఆశ తక్కువ. మనకన్న నెంత గొప్పవారైనను వినయము వారికి భూషణముగా నుండెడిది. ఇందుమించు — ఆకాలమునకే జెందిన 'కట్టమంచి రామలింగారెడ్డిగారు'ఆంధ్రాంగ్ల సాహిత్యముల నాపోశనము చేసిన మనీషి. ఆకాలమున అందరు కవులును —రామలింగారెడ్డిగారి మెప్పు నక్షరులు చాచినవారే. తిక్కన కవిత్వములోని నిగులను—పింగళి సూరన్నలోని రచనా వైశిష్ట్యము — తొట్టతొలుత దేశమునకు చాటి చెప్పిన వాడాయన. రెడ్డిగారి 'ముసలమ్మ మరణము' చక్కని ఖండకావ్యము. ఆయన కవిత్వతత్త్వవిచారము విమర్శనా పద్ధతితో నొక నూతనశకము నారంభించెను. వారిని 'ఆధునిక విమర్శనాచార్యుల'ని చెప్పవచ్చును.

గద్యమునకును పద్యముతో సమానమైనగౌరవమును దెచ్చినవాడు. వారి ''యుద్ధశాస్త్రము'' మరియొక గ్రంథ మున్నది. వ్రాసినది చాల

(మిగతా వ పేజీలో) VII

సౌమ్య ఉగాది

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

క్రొందేం ట్లాడెడు పచ్చిమొగ్గరుచి సంగోరించు పైకంబు చె
ల్మిం దూగాడు రసాల సాల సుమపాళీ రంగపాళీ వియు
త్సందిగ్ధభ్రమణంబులం జిలుగు సీతాకోకచిల్కల్ దువా
ళం దూకించు బుజాల ఎత్తునను చెల్లీ ! సౌమ్య యేతెంచెనో!

వంచిన మోమునెత్త డటు వైపున జూడ దొడంగు జూపు ద
ట్టించిన నాస్యమున్ మురకటెంచుక పోవున వాడు నవ్వులో
బొంచినయట్టి చిట్టి సెలవు ల్గను సూదుల చూపులాన్ను వా
లించిన సౌమ్యభావ మమలీకృతమున్ బొనరించు లీలగా !

ఆకుపొదరిల్లు వొలికయాచు, పొక
ముడి యెడము కాని పెద్ద చిక్కుడు లతాంగి
ఈనె తొలినాగు ముడి గరుకెక్కె నిచట
విరిసిచలి, పూత యిక మొదల్ పెట్టునేమొ !

ఈ చిరుగాలి సవ్వడు లెదేని రహస్యము చెప్పబోవునో
పీచిన వీచికా నివహవీథుల సాధుల బంచభూత హే
లా చరణంబు కాలపు బలంబుమెయిన్ సుమభావ మూనునో
చూచిన ధూర్తు కూడ నడచున్ వినయోద్ధత దేహరేఖగా !

అరసిన లోతుగా నరవ దర్వది బొత్తులు బొత్తులిడ్డ వ
త్సరములయందు సౌమ్య యిది వచ్చెనుబో మన బొత్తిలోన దు
ర్భరములు రాజకీయములు పాలనచేయను జాల దేమొ కా
ని, రసపథీన బాల కమనీయము బుగ్గ చెమర్చెడున్ సఖా !

మూరితి మోమునం బసుపు పూసిన గాటుక కన్నులం దిడన్
వారక సన్నపాటలము వన్నెఘటింప నవాధరంబునన్
తోరము నవ్వుచున్నటుల దోచెడు బొట్టును, బుగ్గచుక్కతో
సూరెల దేవి విగ్రహము చూడుము సౌమ్య ఉగాది నవ్వెనో !

ఒకదానివెంబడి నొక్కటి వచ్చెడు వచ్చినయట్టిదే వచ్చు మరల
పనియు పాటయు లేని పగిదిగా వచ్చెడు నివియు పరాధీనవృత్తు లేమొ?
పరమకాలంబును, పరమేశ భావంబు నవినాకృతమ్ములై తవులునేమొ ?
ఎన్ని ఘోరంబులు, ఎన్ని దుఃఖమ్ములు విసువైన లేదేమొ విసృతి కనుచ

అల్ప సౌఖ్యంబులను కూర్చునట్లు కూర్చు
పేరుతో బిట్టునాశను పెట్టునేమొ ?
పట్టి ప్రతిబింబమున కింత వైభవమ్ము
నెట్లు పట్టించెనో బింబ మింత కనక !

ఇంత పరచబడ్డ ఈ మహాకాలంబు,
ఇంత పరచబడ్డ ఈ మహాజగత్తు,
ఇంత సుఖము సురిగి, యింతటి దుఃఖమ్ము
సణువులందె యెట్లు మణగజేయు !

మొండివి కాల భూతములు, మోహముపెట్టగ నల్పసౌఖ్యముల్
నిండినయట్లు లెంచు నవనీస్థలి, వానిని మించినట్లు ఈ
పండిన సౌమ్య వచ్చినది భావము నందు విచిత్ర చిత్రితా
ఖండల వైభవమ్ము లొలుకన్ చిలుకన్ హృదయార్ద్ర గీతికల్ !

కార్వేటినగర కవీంద్రుడు కురవి రామకవి

డాక్టరు తిమ్మావజ్ఝల కోదండరామయ్య

ఇక్కడ్ల కుర్లపాటి [illegible] 'ఉదారాపక [illegible]' యను సంస్కృత అష్టక [illegible] వాటికం ప్రసిద్ధము [illegible] సంస్కృతాచార్యులుగా [illegible] (శ్రీ టి. వెంకటాచార్యులవారు [illegible] అంగ్లానువాదములతో, [illegible] ప్రకటించిరి. [illegible] విషయములు తెలియవచ్చినవి. వానిలో [illegible] కార్వేటినగర సంస్థానమునకు [illegible] E. Hultzsch [illegible] పాశ్చాత్య పరిశోధకుడు [illegible] (Report I) లో [illegible] ఉత్తరార్కాటు జిల్లాలోని కార్వేటినగర సంస్థాన పాలకుడు [illegible] యున్నది.

[illegible] వెంకటాధ్వరి [illegible] సంస్కృత కవీంద్రుడు రచించిన [illegible] అను కావ్యమునకు సంస్కృతమున నొకవ్యాఖ్యా [illegible] రెండు శ్లోకములు కలవు.

'యచ్చేతః [illegible]
[illegible]
యేనా [illegible]
[illegible]
యశ్చంపూ భారతీయా [illegible]
[illegible]
వ్యుత్పత్త్యై [illegible]
[illegible]
'భ్రాతుః సాహిత్య కలాం [illegible]
[illegible]
విశ్వంజాబర్మం సా వ్యాఖ్యాకృతి శ్రీ కురవి రామః'

ఇతని 'ఉదారాపకపద్ధతి'లో ప్రథమ పాద మిట్లు కలదు:

'అసమధీ కరుణా [illegible]
సదాశివం దేవం'

[illegible] కురవి [illegible] కవి స్వవిషయమును కొంత తెలియవచ్చు చున్నది. అతడు గొప్ప [illegible] [illegible] 'సాహిత్యకళ'ను [illegible] కురవి

గోపాలవిభుని [illegible] తెలియుచున్నది. [illegible] నితడు తన సోదరుడగు కురవి గోపా లుని కడ శిష్యత్వము నెరపి, [illegible] [illegible] సంగ్రహించెను. [illegible] కురవి గోపాలకవి రచించిన గ్రంథములు [illegible] 'సాహిత్య [illegible]' యను వ్యాఖ్యానములో [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] వ్యాఖ్యానములో నితడు మహాభాష్యము, న్యాయశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము, వేదాంతము, గృహ్యసూత్రములు, ఛందశ్శాస్త్రము [illegible] [illegible] 'లాస్య' [illegible] సంస్కృతమున నితడు వ్యాఖ్యాతగా, [illegible] [illegible] 1637 [illegible] వెంకటాధ్వరి రచించిన [illegible]

[illegible] సంస్కృత చంపూకావ్యమునకీతడు వ్యాఖ్యానము [illegible] అప్పయ్య దీక్షితులవారి [illegible] క్రీ. శ. 1683 [illegible] విద్యానాథుడను సంస్కృతాలంకారికుడు [illegible] 'చంద్రిక' యనుపేర [illegible] క్రీ. శ. 1720 [illegible] 18 వ శతాబ్ది పూర్వార్ధమున [illegible]

[illegible]

1. చంపూ భారత వ్యాఖ్యానము: [illegible] చంపూభారతమునకీతడు 'లాస్య'మను పేరుతో నొక వ్యాఖ్యానమును రచించెను. అందలి గద్య మిట్లు కలదు:

'ఇతి శ్రీ [illegible]
[illegible]
[illegible] లాస్యాభిఖ్యే తృతీయస్తబకః'

ఈవ్యాఖ్యానములోని చంపూ భారతమును [illegible] నిర్ణయసాగర ముద్రణాలయమువారు పెక్కు పర్యాయములు ముద్రించిరి. అందలి ముఖపత్రమున [illegible] ''రామచంద్ర బుధేంద్ర రచిత''మని కలదు. [illegible] కురవి రామకవి [illegible] [illegible] రామచంద్ర బుధేంద్రుడు [illegible] రచించిన [illegible] [illegible] వెంకటాచార్యులవారు [illegible]

'His commentary on the Champu Bharata known as 'Lasya' was published many times by the Nirnaya Sagar Press, Bombay of which I was able to get the fifth edition (1950). The title page of this edition, perhaps it was so in other editions too, is misleading as it mentions the commentator as Ramahandra Budhendra instead of Kuravi Rama, or Kuravi Rama Kavi. The commentator of Chempu Ramayana is known as Ramachandra Budhendra. The autor of the 'Lasya' on the Champu Bharata is different from Ramachandra Budhendra(?) and must be mentioned as Kuravi Rama.'

[illegible]—పుట 7.

శ్రీ టి. వెంకటాచార్యులవారి [illegible] 1865 వ సంవత్సరమునందు [illegible] [illegible]

'[illegible] కురవి [illegible] రామేణ [illegible] విదుషీ వ్యాఖ్యాతః [illegible] వ్యాఖ్యాయా'.

దీనిబట్టి యిది రామచంద్ర బుధేంద్ర విరచితమనుట [illegible] సంస్కృత లిపిలో ముద్రించిన నిర్ణయసాగర ముద్రాలయము వారు చేసిన తప్పని తేలినది.

2. కువలయానంద వ్యాఖ్యానము :

అప్పయ్య దీక్షితులవారు రచించిన కువలయానందమును [illegible] విద్యానాథుడను [illegible] 'చంద్రిక' అను పేరుతో నొక వ్యాఖ్యానమును రచించి యుండెను. విద్యానాథుడు క్రీ. శ. 1683 ప్రాంతమున జీవించి యుండెనని తెలియు చున్నది. ఆ వ్యాఖ్యానము [illegible] స్వీయ వ్యాఖ్యానమును నొకదానిని సంస్కృతమందు రచించెను.

3. ఉదారాపకపద్ధతి :

(మిగతా వ పేజీలో) VII

ఈ సంవత్సరం మీ గ్రహబలం

దేశం సుభిక్షంగా వున్నా సుస్థిర శాంతి వుండని సూచన



ఈ సంవత్సరంలో గురుడు కన్య—తులారాసులందును, శని మేషమునందును, రాహువు మీన—కుంభరాసులందును, కేతువు కన్య సింహరాసులందును, కుజుడు సెప్టెంబరు మొదటివారమువరకు వృశ్చిక మందును, తరువాత అక్టోబరు మధ్యభాగమునుండి 1970 జనవరి మధ్యభాగమువరకు మకర—కుంభ రాసులందును, శుక్రుడు మేష రాశియందు [illegible] రాసి యందును సంచరించుచున్నారు.

ప్రధాన గ్రహములు హెచ్చుగానున్నను, జగద్గురువు, [illegible] దేవ గురు దృష్టి ఉన్నందున సంవత్సర ప్రథమార్థభాగములో సామాన్య సర్వము— ద్వితీయార్థ భాగములో అతివృష్టిబాధ, సెప్టెంబరు—నవంబరు మధ్యకాలమున [illegible] బాధలున్ను, మార్చి నుండి మే వరకు—అక్టోబరు మధ్య భాగము నుండి 1970 మార్చి పర్యంతమున్ను దేశమున రాజకీయ ఉద్రిక్త వాతావరణము—శాంతిలోపము ధరల హెచ్చు దలను—ప్రజల కొనుగోలు శక్తి క్షీణించుట మున్నగు కష్టనష్టములున్నను— ఎప్పటి కప్పుడు తుది క్షణములో ప్రశాంతి ఏర్పడును సుమారు [illegible] పంటలు ఫలించి ప్రజలు సుఖింతురు. శుభమ్.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1వ పా)

గురుడు ఆరు—ఏడు స్థానములలోను, శని ఒకటిలోను, రాహువు ద్వాదశ ఏకాదశ స్థానాలలోను, కేతువు ఆరు ఐదు స్థానములలోను కుజుడు సెప్టెంబరు మొదటి వారము వరకు అష్టమమందును సంచరిస్తున్నారు. సంవత్సర ప్రథమార్థ భాగములో గ్రహస్థితి అనుకూలంగా లేదు. వృత్తి ఉద్యోగ వ్యవహారాలలో శ్రమాధిక్యత చికాకులు—ధనవ్యయం— అపకీర్తి— నష్ట కష్టములు సంభవించు సూచనలు గలవు. బంధు మిత్రులతో వివాదములు—ఆరోగ్యభంగము వ్యర్థ ప్రయత్నాలు మనోభీతి వ్యాపారంలో భాగస్థులతో పేచీలు—[illegible] బాధ—శత్రుత్వాలు అనుభవానికి వస్తాయి. నిరాశానిస్పృహలతో ఏమీ తోచని స్థితి ఏర్పడుతుంది. ఆగస్టు నుండి రాహువు, నవంబరు నుండి గురుడు అనుకూలురైనందున సంవత్సర ద్వితీయార్థ భాగంలో పైన చెప్పబడిన దుష్ట ఫలితాలు కొంతనివారణలయి ఇంట శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి కరమయిన మార్పులు సంభవిస్తాయి. యాత్రలు—దేవతాదర్శనాలు, పుణ్యకార్యాలు కలిసివస్తాయి. బంధు మిత్రులు అనుకూలిస్తారు. కుటుంబంలో సుఖశాంతులు లభిస్తాయి. వ్యాపార రంగంలోని వారికిచ్చ [illegible] రానివిధంగా ఆదాయం కనబడుతుంది. విద్యార్థులకు విద్యాజయం లభిస్తుంది. రాజకీయ రంగంలోనివారికి ప్రజా వ్యతిరేకత హెచ్చుగా ఉండవచ్చును. నవంబరునుండి కొంత శాంతి లభించవచ్చును.

జూన్ 14 నుండి—జూలై 15 వరకున్ను సెప్టెంబరు 16 నుండి అక్టోబరు 16వరకున్ను గల కాలము కొంతవరకు అనుకూలము డిశంబరునుండి—జనవరి 14వరకున్ను 1970 ఫిబ్రవరి 12 నుండి మార్చి 13 వరకున్ను మరి కొంత అనుకూలం. శనికి జపం— దానం అభిషేకం కుజ, రాహువులకు జపములు దానములు జరిపించుకొనుటచే అశాంతినివారణకు అవకాశములు కలవు.

వృషభం

(కృ. 2, 3, 4 పా. రో. మృ. 1, 2 పా)

గురుడు ఐదు, ఆరు స్థానములలోను, శని ద్వాదశమునందును, రాహువు ఏకాదశ—దశమస్థానములలోను, కేతువు ఐదు, నాలుగు స్థానాలలోను — సెప్టెంబరు మొదటివారం వరకు సప్తమంలో కుజుడు సంచరిస్తున్నారు. ఇందుచేత సంవత్సర ప్రథమార్థ భాగంలో అప్పుడప్పుడు ఉద్రేక వాతావరణము—మనస్పర్థ భయ సందేహములున్నను, అవి స్వల్ప మాత్రములయినవని గుర్తించవచ్చును. శుభ పుణ్య కార్యాలు కలిసివస్తాయి. సంతానం కలిగి సుఖశాంతులు కుటుంబంలో లభిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమ ఉన్నా ధనాదాయ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. ఉద్యోగులకు స్థానచలనం వున్నా పై పదవులు లభించే సూచనలున్నాయి. వ్యాపారస్థులకు ఖర్చులున్నప్పటికిని అధిక లాభాలు కూడా రావచ్చును. విద్యార్థులు 69 ఏప్రిల్ పరీక్షలలో విజయం సాధిస్తారు. 70 మార్చి పరీక్షలకు కాలం వ్యతిరేకంగా వుంటుంది. 69 సెప్టెంబరు పరీక్షలలో కొన్ని భాగాలలో మాత్రం ఉత్తీర్ణులవుతారు. వ్యవసాయ దారులకు ఆదాయం తృప్తికరంగా వుంటుంది. నూతన వస్త్రాభరణాలు — వస్తువులు కొంటారు. ఋణబాధ తగ్గవచ్చును. కాని పరులకు అప్పుపెట్టి మున్ముందు బాధపడటం మంచిది కాదు.

సెప్టెంబరునుండి గ్రహబలం క్రమంగా తగ్గుచున్నందున ఏలినాటిశని ప్రభావం — కుజాది పాపగ్రహములు హెచ్చుతున్నందువల్ల మనశ్శాంతి లోపించడం — వ్యవహారాలు చిక్కులు. శత్రు రోగ ఋణబాధల అనుభవం తప్పకపోవచ్చును. ఆర్థికంగా కటకట ఏర్పడి ప్రయత్నాలు సాగవు. శుభకార్యాలకు విఘ్నాలు ఏర్పడతాయి. వ్యాపార వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత — [illegible] సంభవిస్తాయి. ఓర్పులో వ్యవహరించడం మంచిది.

మార్చి 19 నుండి ఏప్రిల్ 13 వరకు. జూలై 16 నుండి ఆగస్టు 15 వరకున్ను, అక్టోబరు 17 నుండి నవంబరు 16 వరకున్ను, 1970 జనవరి 14 నుండి ఫిబ్రవరి 26 వరకున్ను మిక్కిలి మంచి కాలములు. ఆగస్టు 17 నుండి అక్టోబరు 17 వరకు డిశంబరు 15 నుండి జనవరి 14 వరకు 70 ఫిబ్రవరి 26 నుండి, మార్చి వరకును, గల కాలములు అనుకూలము [illegible]. గమనించి వ్యవహరించడం మంచిది. శనికి జపం — శాంతి అవసరం. అక్టోబరు నుండి గురు కుజ రాహు కేతువులకు జపములు దానములు — శాంతులు జరుపుట వలన కీడు తొలగును —

మిధునం

(మృగశిర 3,4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా)

గురుడు నాలుగు, ఐదు స్థానములలోను, శని ఏకాదశమందును, రాహువు [illegible] స్థానములందును, కేతువు నాలుగు, మూడు స్థానములందును, కుజుడు ఆరవయింట సెప్టెంబరు ఆరంభము వరకును, సంచరిస్తున్నారు.

సంవత్సర ప్రథమార్థ భాగములో గ్రహ [illegible] శుభ దాయకుడు [illegible] ఫలితాలు [illegible] సంవత్సరంలో [illegible] కాగలవు. [illegible] ఆదాయం లభిస్తుంది. శత్రు రోగ, ఋణాల బాధ [illegible] వ్యవహార జయం లభిస్తుంది. వ్యాపార రంగంలో తగిన విధంగా [illegible] లాభాలు చేకూరుతాయి. ఉద్యోగులు అధికారానికి తిరుగుతుంది. ప్రశంసలతో కూడిన జీతనాభివృద్ధి పొందవచ్చును. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు పూర్తిగా అనుకూలించవు. అక్టోబరులో [illegible] వ్యవహారాలు [illegible] సంవత్సర ద్వితీయార్థ భాగంలో కుజ— రవి—రాహు సంచారము తీవ్ర [illegible] చేసినను, గురు, శనుల బలము [illegible] [illegible] 1970 ఫిబ్రవరి చివర భాగము నుండి సంవత్సరాంతము వరకు [illegible] అనుకూలంగా ఉండుటచే [illegible] ప్రయత్నాలు ఫలించి, సంతృప్తి లభిస్తుంది. శుభ కార్యాలు— పుణ్యకార్యాలు యాత్రలు చేస్తారు. ఋణ విమోచన [illegible] తుంది. వ్యవహారాలలో విజయం. వ్యాపారంలో లాభం, పరీక్షలలో సంపూర్ణ జయం, ఉద్యోగ వృత్తులలో పై పదవులకు [illegible] మంచి ఫలితాలుంటాయి. గౌరవ మర్యాదలతో సంవత్సరం మొత్తం వివాద సుఖ సౌఖ్యాలు అనుభవిస్తారు.

ఏప్రిల్ 13 నుండి—మే 14 వరకున్ను, ఆగస్టు 16నుండి—సెప్టెంబరు 15 వరకున్ను, నవంబరు 16 నుండి— డిశంబరు 15 వరకున్ను 1970 ఫిబ్రవరి చివర నుండి— సంవత్సరాంతము వరకుగల సమయములు మిక్కిలి అనుకూలమైనవి.

మే 14 నుండి జూన్ 14 వరకున్ను, 70 జనవరి 14 నుండి ఫిబ్రవరి 12 వరకు, 69 అక్టోబరు నుండి—నవంబరు వరకున్ను గల సమయములు [illegible] లుండ [illegible]. ఈ సమయములలో సూర్య నమస్కారములు, అంగారక జపం—దానం జరిపించుట ఉత్తమం. రాహుగ్రహదోష నివారణకు దుర్గా పూజ, దానం ఇచ్చుట శ్రేయస్కరం.

కర్కాటకం

(పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష)

గురుడు మూడు, నాలుగు స్థానాలలోను, శని దశమం లోను, రాహువు తొమ్మిది,— ఎనిమిది స్థానాలలోను, కేతువు మూడు, రెండు స్థానాలలోను, కుజుడు, సెప్టెంబరు మొదటి వారంవరకు పంచమంలోను సంచరిస్తున్నారు. పరీక్షలు చేయగా సంవత్సరం మొత్తంపై గ్రహబలం చాలా తక్కువని చెప్పవచ్చు. కుటుంబంలో [illegible] ఆర్థిక పరిస్థితులు [illegible]. వృత్తి ఉద్యోగాలలో [illegible] శ్రమ, స్థానచలనం, [illegible] పరిస్థితి కనిపిస్తున్నాయి. శుభ పుణ్యకార్యాలు [illegible]. [illegible] బాధ, ఋణపీడ, అనారోగ్యం ఎదురు కావచ్చును. విద్యార్థులకు సెప్టెంబరు [illegible] లు అనుకూలం కావచ్చును. 1970 [illegible] పరీక్షలలో కొన్ని భాగాల పరీక్షలలో విజయం సాధిస్తారు. వ్యాపారులలో భాగస్థుల [illegible] ప్రయత్నాలు వాయిదా వేయడం మంచిది. [illegible] ఉత్సాహం [illegible] చేయుట. ధైర్య సాహసంతో [illegible] గడపండి. మే 14 నుండి—జూన్ 13 వరకున్ను, సెప్టెంబరు నుండి —అక్టోబరు 17 వరకున్ను గల సమయములు మిక్కిలి [illegible] కాలము [illegible] ఈ సమయములలో ప్రయత్నాలు ఫలించి కొంత కార్యసిద్ధి కలుగుతుంది.

జూన్ 14 నుండి—జూలై 15 వరకున్ను, డిశంబరు 3 నుండి —70 జనవరి 13 వరకున్ను, 70 ఫిబ్రవరి 12 నుండి మార్చి 13 వరకున్ను గల [illegible] కాలము [illegible] శ్రమలతో వ్యవహరించుట మంచిది.

ఏలిగ్రహ [illegible] శని [illegible] పూజ [illegible] కొలిచిన రక్షణ కాగలదు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

గురుడు రెండు,మూడు స్థానములందును, శని నవమందును, రాహువు ఎనిమిది —ఏడు స్థానాలలోను, కేతువు రెండు, ఒకటి స్థానాలలోను, సెప్టెంబరుమొదటివారంవరకు కుజుడు పంచమంలోను సంచరిస్తున్నారు. సంవత్సర మధ్యభాగమువరకు గురుడు అనుకూలుడై తక్కిన గ్రహములు ప్రతికూలురుగా నున్నందున తీరని మనోవేదన, ఋణ బాధలు, సంతాన వర్గములకు పీడ, వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత, బంధువిరోధాలు, వ్యాపారంలో ఎదురు దెబ్బలు పరిస్థితులు ఉన్నప్పటికిని ప్రతిదాని యందు అదృష్టము తోడ్పడు కలుగును సాధారణ కుటుంబ వ్యవహారములకు ఆటంకములు రాకుండా స్వల్పాదాయము వాత్రము లభించు సూచనలు కలవు.

సంవత్సర ద్వితీయార్థ భాగమునందు, గురుడు వ్యతిరేకియై యున్నందున ఇంట ఒకటి రెండు సమీపము లేకపోవుట — వ్యాపార— వ్యవహారాలు పడిపోవుటకులు — ఆర్థికంగా కటకట, కుటుంబమున అనారోగ్య బాధలు, స్థానచలన సూచనలు [illegible] సమస్యలు కలిగి అశాంతి వాతావరణము కలుగవచ్చును.

జూన్ 14 నుండి — జూలై 16 వరకున్ను, అక్టోబరు 17 నుండి — నవంబరు చివరిభాగమువరకునుగల సమయములు అనుకూలములగుటచే ఈ సమయములందు చేయు [illegible] కలిసిరావచ్చును. విద్యార్థులు అక్టోబరు పరీక్షలలో విజయము కాంచగలరు — 70 మార్చి పరీక్షలలో విజయము లభించుసూచనలు లేవు—

జూలై 16 నుండి — సెప్టెంబరు 16 వరకు, 70 జనవరి 14 నుండి —సంవత్సరాంత్యమువరకున్నుగల సమయములు మంచివి కావు. మెలకువతో వ్యవహరించి, నవగ్రహ శాంతి జరిపించుకొనుట మంచిది.

కన్య

(ఉత్తర, 2,3,4 పా, హస్త, చిత్త 1,2 పా.

గురుడు ఒకటి, రెండు స్థానాలలోను, శని అష్టమంలోను, రాహువు ఏడు, ఆరు స్థానాలలోను, కేతువు ఒకటి, పన్నెండు స్థానాలలోను, కుజుడు, సెప్టెంబరు మొదటివారం వరకు మూడవరాసిలోను సంచరిస్తున్నారు. సంవత్సర ప్రథమ భాగంలో శని గురు రాహు కేతువుల బలం తక్కువయినా— అంగారక బలంవలన మిశ్రమఫలితాలు అనుభవించవచ్చును. అనారోగ్యబాధలు,వ్యవహారపుచిక్కులు వృత్తి ఉద్యోగాలలో శ్రమ, త్రిప్పట—అవమానం ఉన్నా మీటన్నిటినీ ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొనే శక్తి దైవానుగ్రహంవలన మీకు లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఏదోవిధంగా నడచిపోతాయి. నవంబరు నెలనుండి గురుని వలన మీకు అన్నివిధాలా యోగాన్ని కలిగించే సూచనలున్నాయి. శత్రుజయం, వ్యవహార—విజయం, రోగనివారణ, ఋణ విమోచనం, వృత్తి ఉద్యోగములలో అదాయం లభిస్తాయి. వ్యవసాయదారులకు పంటలవలన మంచి ఆదాయము చేకూరుతుంది. వ్యాపారస్థులకు అధిక లాభాలుంటాయి. విద్యార్థులు అక్టోబరుపరీక్...

VI మిగతా ౦ వ పేజీలో



అన్ని టౌన్లలోను స్టాకిస్టులు కావలెను.

జాతిపిత గాంధీ మహాత్మునిచే కొనియాడబడిన

మా "నీల్—కాల్" సిరాలను గత 36 సంవత్సరములుగా వాడి,

ప్రోత్సహించుచున్న మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు,

విద్యార్థులకు, యావే మా నూతన ఉగాది శుభాకాంక్షలు.

మొక్కవ నాణ్యతతో, తక్కువ ధరలో

మీ సేవకు

"నీల్—కాల్" సిరాలు

అందచేయగలమని, మరల విన్నవించుకొనుచున్నాము.

కళాపరిషత్, గుంటూరు-4.

P. B. No. 329 Phone: 612

ప్రకటన

శ్రీ సింహాచల క్షేత్రంలో ఈ దిగువ తెలియజేయబడిన తేదీలలో కల్యాణం, చందనయాత్ర, వైశాఖపౌర్ణమి, ఉత్సవములు జరుగును.

సదరు ఉత్సవములలో ప్రత్యేక ప్రయాణ సౌకర్యములు, బసలు మొదలగు సౌకర్యములు ఏర్పాటు చేయబడును.

1. కల్యాణోత్సవములు: తే 29—3—69 దీ లగాయితూ 3—4—69 ఆఖరు.

కల్యాణము, రథోత్సవము, తే 29-3-69 దీ రాత్రి

2. చందన యాత్ర: (నిజరూప దర్శనము) 19—4—69.

3. వైశాఖ పౌర్ణమి: 2—5—69.

కల్యాణోత్సవములలో ప్రతి నిత్యము, పురాణ కాలక్షేపములు, గీతోపన్యాసములు, నాదస్వర గానము, హరికథా కాలక్షేపములు జరుగును. తే. 31—3—69దిని పండిత సదస్సు, కవితాగోష్ఠి, సత్కారములు జరుగును. కల్యాణ సమయమందు శ్రీ స్వామి వార్కి కట్నములు సమర్పింపవచ్చు. భక్తులెల్లరు పై మూడు ఉత్సవములకు విచ్చేసి శ్రీ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి యాశీర్వాదమునకు పాత్రులుగుదురుగాకయని కోరుచున్నాము.

ప్రత్యేకము దిగువ నుంచి కొండకు దేవస్థానము వారిచే బస్సు నడుపబడుచున్నది.

విశాఖ జిల్లా, వాల్తేరు రైల్వేస్టేషనులో దిగినయెడల విశాఖపట్నం నుంచి తొమ్మిది మైళ్ల దూరమునగల సింహాచల గ్రామములోనికి సిటీబస్సులు యున్నవి.

సింహాచలం రైల్వేస్టేషను నుంచి సింహాచల గ్రామమునకు జట్కాలు, రిక్షాలు, బండ్లు, విశాఖపట్నం నుంచి వచ్చు సిటీబస్సుల ద్వారా రావచ్చును.

ఇట్లు,
సి. కోటయ్య చౌదరి,
కార్య నిర్వహణాధికారి
సింహాచలం దేవస్థానం, సింహాచలం.







ఆంధ్రప్రదేశ్‌లో పంపిణీదారులు.
గ్రామ్సు: జెల్లింగ్స్, ఫోన్: 74324
లక్ష్మీ కంపెనీ
7936/ఎ—1, రాణిగంజి,
సికింద్రాబాదు.

సౌమ్యనామ వత్సర శుభాకాంక్షలు

వ్యవసాయ, పారిశ్రామిక రంగముల పురోభివృద్ధి సౌభాగ్యాలే

"అశ్వమేధ" లక్ష్యం

చక్కని అవశ్యకమైన వర్తనముతో. మేటి నాణ్యతగల్గి, అన్ని ప్రాంతములలో 'అశ్వమేధ' 5/6 హెచ్. పి. 8/9 హెచ్. పి. అయిలు యింజనులు విరివిగా అమ్ముడు పోవుచున్నవి.

మా అమ్మకపుదారులు

రామచంద్రాపురం: చోడవరం [illegible]. కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం: ది అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ యింజనీరింగ్ కంపెనీ, కాకినాడ, రాజమండ్రి: లక్ష్మీ యింజనీరింగ్ కంపెనీ, నిడదవోలు: శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ, గుంటూరు: కుమార్ యింజనీరింగ్ కంపెనీ, ఒంగోలు: శ్రీ మహాలక్ష్మీ యింజనీరింగ్ కంపెనీ, [illegible]: శ్రీ బాలాజి ఎలక్ట్రికల్ కార్పొరేషన్, వెంకటగిరి కోట, కడప, గుంతకల్: ఆగ్రో ఎలక్ట్రికల్ స్టోర్సు, గుంతకల్, ఎమ్మిగనూరు: [illegible] ట్రేడర్సు, అనంతపూరు: ఉషా యింజనీరింగ్ స్టోర్సు, ధర్మవరం. [illegible]: జె. నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్, తిరుపతి: లక్ష్మీ యింజనీరింగ్ కంపెనీ, ఖమ్మం: శ్రీ రామకృష్ణా యింజనీరింగ్ కంపెనీ, కొత్తగూడెం: విజయ ఎలక్ట్రికల్స్, భద్రాచలం: శ్రీ రవి యింజనీరింగ్ కంపెనీ, జగిత్యాల: ధనమంగళ ఏజన్సీస్, సిరిసిల్లా: శ్రీ వేణుగోపాల యింజనీరింగ్ కంపెనీ.

"ప్రాతినిధ్యము లేనిచోట అమ్మకపుదారులు కావలెను"



శ్రీ కొప్పిడి రామం

శ్రీ...త వాచస్పతి : ...
...
అంబికా దత్తుడు : ...
రంగాచార్యులు : ఒక పండితుడు
రాజకృష్ణ తర్క పంచాననుడు : ...
శాండిల్య : సభ్యులు
పార్వతీపతి మొదలైనవారు.

(భగవాన్ రమణ మహర్షి ప్రశంసించిన ఆధ్యాత్మిక పరంపరలో పుంగవ బాధురాలైన సర్వలోకారాధ్యుడు నాయన పూర్వాపరుడు శ్రీ కావ్యకంఠ గణపతిముని. వీరు ప్రస్తుతం విశాఖ జిల్లా బొబ్బిలి సంస్థానంలోని కలువరాయి అగ్రహార నివాసులు. సుప్రసిద్ధ కార్తీక పరాశర సత్కుటుంబం. వీరి తండ్రి శ్రీ నరసింహశాస్త్రి. వీరు కౌండిన్యస గోత్రులు. కాశీ శ్రీ నరసింహ శాస్త్రిగారు వీరి పేరు యుకుని అనుగ్రహాన్ని పొందగలిగినారు. ఆ సమయంలో గణపతిగారు తిరుపతిలో ... ఎన్నోండవ వీరు చేయనుంటాను కావ్యాన్ని అనువదించి, భృంగ సందేశమనే కావ్యాన్ని రచించేరు. 21 వ సంవత్సరంలో ఉమా సహస్రం వంటి సూర్యాన్ని రచించి ... వెళ్ళి పండిత సభలో ... కావ్యకంఠ బిరుదం వారికి లభించింది. మనం నాదా ఆ సభా విశేషం విన్నాం.)

1 వ రంగం

గణపతి : శిశికంఠ వాచస్పతి మిత్రులవారు ఎక్కడ ఉంటారు ?

పార్వతీపతి : ... నేను వారే యీ సభా నిర్వాహకులు. ఏదండి మీరు ఎక్కడి నుంచి వస్తారు.

గణపతి : ...

వాచస్పతి : ...

గణపతి : శుకువారి పండితులు తమరు యీ పరీక్షలో అంగీకరించినారు.

వాచస్పతి : వారు సంతో... రిజువారు పండితులు ... మీరు ... చెప్పండి. వారు యీ సభకు వస్తున్నారా ?

గణపతి : నారాయణ వారు కొన్ని అత్యవసర కార్యాలు ఉన్నవని చెప్పింది. అందుచేత వారి ప్రతినిధిగా యీ ఉత్తరం ఇచ్చి నన్ను పంపించేరు.

వాచస్పతి : "దేవాలయ సమావేశము ... ... తరంగా ఉందే?

పార్వతీపతి : ... ఆ సందేహం ?

వాచస్పతి : ... యీ వికటకవిత్వం ... కీర్తిగానం చేసేరు.

పార్వతీపతి : అయితే యీ యువకుడు కూడా సభకు వంటి సంగతివా ధ్వనించాలు ?

వాచస్పతి : ఏమి, తుంబోలూ రుచి అనుభవించుకు. కాశీవార్యం గంధర్వులే తీసు స్తారు. ఇప్పుడే వేదికపైకి అందరూ వెళ్ళుతున్నారు. తనయుడిని కూడా అక్కడకు తీసుకువెళ్ళు.

2 వ రంగం

గణపతి : అయ్యా ? ఆకుపచ్చని కాశ్మీరుశాలువ వేసుకుని మధ్యన కూర్చున్నవారెవరు ?

అంబికాదత్తుడు : "ఆగచ్ఛ మహాభాగ! ఆగచ్ఛ"

"సత్వరకవితాసవితాగౌడాహం కశ్చిదంబికా దత్తః"

గణపతి : గణపతి రితికవికుంపతిర ...

వాచస్పతి : కుశల ప్రశ్నలోనే పరీక్ష ప్రారంభమైనట్టుంది. రంగాచార్యులవారు యీ వాక్యసత్య్రతిలోని స్వారస్యాన్ని సభ్యులకు అందచేయాలి.

రంగాచార్యులు : ఆదిలోనే సుట్టం రక్తికట్టింది. 'నేను అశుకవితా ప్రదర్శనలో సూర్యునివంటి వాడను. గౌడుడను. నా పేరు అంబికా దత్తుడు'—అని సభాధ్యక్షులవారు తమ్ము తాము పరిచయం చేసుకున్నారు. 'నేను కవి కుంభమునకు అధిపతిని, అతి చక్కటి దాక్షిణాత్యుడను. నన్ను గణపతి అని పిలుస్తారు' అని శ్లోకం తాలూకు రెండవ పాదంలో గణపతిగారు వారి సమాధానాన్ని అందచేసేరు. అంబికాదత్త : అనడంలో వీరారు అంబికకుదత్తపుత్రులు మాత్రమే. గణపతి నవడంచేత నేను గౌరసుడను అని గణపతిగారు అమోఘంగా ... అధ్యక్షులవారు కవితా సవితా అనేచోట మాత్రమే శబ్దాలంకారాలని ప్రయోగించేరు. కాని ప్రత్యర్థి 'పతి. తి పతిరతి దక్షో దక్షి' అనే ఒకే పాదంలో మూడుచోట్ల శబ్దాలంకారాన్ని ప్రయోగించేరు. (కరతాళ ధ్వనులు).

పార్వతీపతి : ... కార్యక్రమాన్ని అనుసరించి అధ్యక్షులవారు ఒక సమస్యను యిస్తున్నారు.

అంబికా దత్తుడు : పిపీలికా చుంబతి చంద్ర మండలమ్.

రంగా : అబ్బా ? ఎంత అమోఘంగా ఉంది. చీమ చంద్రమండలాన్ని ముద్దుపెట్టుకున్నదా ? గణపతి పండితులు దీనిని ఎలా పూరిస్తారో చూడాలి.

గణ : ఇదీ ఒక పెద్ద సమస్యేనా. తాటాకు, గంటం సిద్ధంగా ఉన్నాయి కదూ ? వ్రాసుకోండి —

సతీ వియోగేన విషణ్ణచేతసః

ప్రభోః శయానస్య హిమాలయే గిరౌ

శివస్య చూడాగళితం సుధాశయా

పిపీలికా చుంబతి చంద్రమండలమ్.

రంగా : సతి వియోగంచేత విషాదాన్ని పొందిన మనస్సుతో శివుడు హిమాలయ పర్వతము మీద శయనించేరు. ఆ ప్రభువు శిరస్సు మీదున్న చంద్రమండలాన్ని దానిలో ఉండే అమృత మండలి ఆశచేత పర్వతప్రాంత మందున్న ఒక చీమ స్పృశించింది. కల్పన సహజంగా ఉంది.

వాచ : సమస్యనుదాక్షిణాత్యులు చాలా రమ్యంగా పూరించేరు. ఏదీ యీ సమస్యను చూడండి —

"స్నుషవస్త్రం పరిత్యజ్య పథూః శ్వశుర మిచ్చతి" — కింతు అనవద్య చరిత —

రంగా : ఇది మరీ విచిత్రంగా ఉందే. కోడలు వస్త్రాన్ని విడిచి మామను కోరుతున్నది కుంట కాదు.

గణ : తాటాకు చప్పుళ్ళకి కుందేళ్ళు బెదురుతాయా ? వ్రాసుకోండి —

హిడింబా భీమసైతా నిదాఘే ఘర్మపీడితా

స్నుషవస్త్రం పరిత్యజ్య పథూః శ్వశుర మిచ్ఛతి.

రంగా : భేష్, భేష్ — భీముని భార్య అయిన హిడింబ వేసవియందు స్వేదపీడిత యగుట వలన వస్త్రాలను తొలగించి మామగారైన వాయువును కోరింది. ఈ సమస్యా పూరణంలో సమయస్ఫూర్తి చక్కగా గోచరించింది.

అంబి : మీరు ఒక్క క్షణం ఊరుకోండి ఆచార్యులు గారూ. సమస్యల మాటకేంగాని, ఆ గణపతిశాస్త్రిగారి వ్యాఖ్యానం పూర్తిగా వినవచ్చుండి.

రంగా : అయిన కేమిండి. నిండుకుండ, అన్నం అంతా పట్టి చూడాలా, ఒక్క మెతుకు చూస్తే చాలదా. రఘువంశం ఎనిమిదవ సర్గలో 'స ప్రియామాదాయ'... అనే శ్లోకానికి ఎంత చక్కగా వ్యాఖ్యానం చేసేరు.

అంబి : (ప్రసన్నుడై) దానికేం లెండి. "సర్పాసి మితి" అని స్త్రీలింగం ప్రయోగించవలసిన చోట 'సర్పస్మిన్ మితి' అని ప్రయోగించి మా దాక్షిణాత్య పండితులు తప్పులో కాలు వేసేరు. గణపతిశాస్త్రిగారూ ? ప్రశ్నకు వినండి. "తత్ కిమ్ త్రిభువన సారా తారా నోపాసితా భవతా"

గణ : (వికటాట్టహాసం)

అంబికా : ఏమిటో ఆ వికటాట్టహాసాని కర్థం.

గణ : అంతపెద్ద పండితులకు యింతమాత్రం తెలియలేదా అని — "సారశబ్దం విశేష్యలింగం సారయతి పుక్తస్సేవ్. 'సారా' తారా యతి ప్రసాయా అసాధు ప్రయుక్తస్సో భవతా"

రంగా : అంబికాదత్తులవారు నెకి. తింటుబోయి బొల్తాపడ్డట్టుంది. ఆయన ప్రత్యర్థి వాదంతో దోషాన్ని నెత్తినవేసుకు తానే తప్పుదారి పట్టేరు. సార అని ప్రయోగించవలసిన చోట సారా తారా అని ప్రయోగించి విమర్శకు గురియైనారు.

వాచస్పతి : సమాహో ధీమతామపి అని పూరికే అన్నారా పెద్దలు. ఇరువురు పండితులూ కూడా ప్రతిభా వ్యుత్పత్తులు గలవారని యిప్పుడు రుజువయ్యింది. మన సభాసంప్రదాయాన్ని అనుసరించి గణపతి శాస్త్రిగారికి నేటి సాయంకాలం జరిగే ప్రత్యేక సమావేశంలో పండిత మండలి ప్రశంసాపత్రాన్ని అందచేసి ఆయనను యథార్థంగా గౌరవించాలి.

(సభ్యులు : తథాస్తు (కరతాళ ధ్వనులు)

3 వ రంగం

(అంబికాదత్తునకు జై, గణపతి శాస్త్రిగారికి జై — మంగళ ధ్వనులు)

వాచస్పతి : ఈసమావేశం ప్రార్థనతో ప్రారంభమవుతుంది. శాండిల్య వేదికపైకి వచ్చి ప్రార్థన శ్లోకాన్ని చదవాలి.

శాండిల్య : మాణిక్యవీణా ముపలాలయంతీం

మదాలసాం మంజుల వాగ్విలాసాం

మహేంద్ర నీలద్యుతి కోమలాంగీం

మాతంగ కన్యాం మనసా స్మరామి.

వాచస్పతి : నేను చాలా ముదిసిం. ఈ శారదా రాధన విశ్వశ్రేయస్సు ప తోడ్పడుతుం దన డంలో ఏంతమాత్రం సందేహం లేదు. శ్రీ గణపతిశాస్త్రిగారు విశిష్ట ప్రతిభావంతులైన పండిత జనులు. వారిని సన్మానించడం గీర్వాణీవాణిని సన్మానించడమే అవుతుంది. ఈ సభకు రాజకృష్ణ తర్కపంచాననులు అగ్రాసనాధిపత్యం వహించవలసినదిగా సదస్యుల పక్షాన వారిని ప్రార్థిస్తున్నాను.

(కరతాళ ధ్వనులు)

తర్కపంచాననులు : ఇది సాహిత్య వేదిక. శాస్త్రజ్ఞుడునైనరుడు కంటె ఒక సాహితీవేత్త యీ స్థానాన్ని అలంకరిస్తే ఎంతో బాపుండేది. వయసు మళ్ళినవాడని కాబోలు నన్ను యీ కార్యానికి నియోగించేరు. మీ ఆదేశం నాకు శిరసా వహిదార్యం. సంస్కృత వాణి భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మ. అసేతు హిమాద్రి పర్యంతమూ గల అశేష ప్రజానీకాన్ని సంఘటితం చెయ్యడానికి సంస్కృతభాష వరప్రసాదం వంటిది. ఎక్కడ ఆంధ్రదేశంలో కలువరాయి అగ్రహారం, ఎక్కడ వంగదేశంలో నవద్వీప నగరం ! ఆ అగ్రహారవాసి యీ నగరంలో సన్మానితు డవడానికి కారణం గీర్వాణవాణీ మరందోపాసనమే కదా ? ఈ భారతీపుత్రుని పాండిత్యము, కవితా నైపుణ్యము భారతాంబకు గర్వకారణాలు. పరిషద్ధ్యక్షులైన శ్రీ అంబికాదత్తులు గణపతిశాస్త్రిగారికి కాశ్మీరు శాలువను, సన్మాన పత్రాన్ని సమర్పిస్తారు (కరతాళ ధ్వనులు)

అంబి : అహో యుదద్య శ్రీమద్భిః రసాధారం కవిత్వ మిహ ప్రకటయ్య, సుధియః, సర్వే, సన్తోషమాపాదితాః'. తేనైవ చరితార్థాః సముద్వేనవాసిని: కోవిదా పరమనుశేష గుణ ధామ్నే వివాధపట్టణ ప్రదేశాన్తర్గత 'కలవరాయా' గ్రామ నివాసయే శ్రీమద్ గణపతి శాస్త్రిణే తుభ్యమాశీర్వాదపూర్వక మిదం శ్లోక ముపహరామః

ప్రాచీనైస్సైః కవికుంజరైః

కాళిదాసాదిభిర్యా

ఆ... కీర్తిర్భువనగతా

సై వభూయా దిదానీమ్ !

సద్భిర్భద్రతో యుష్మాకమిహ:

కావ్యకంఠోపాహ్వః

శ్రీ ... భవి

భవాన్ ... భూయాత్.

తర్క : శ్రీ గణపతి శాస్త్రిగారికి నవద్వీపవాసులైన పండితులం కావ్యకంఠ బిరుదాన్ని బహూకరిస్తున్నాము. వాగ్దేవత గణపతి యందు ఉజ్జ్వల కాంతులను ప్రజ్వలింపజేసే మణిమాలవలెనే యీ కావ్యకంఠ బిరుదం శ్రీశాస్త్రిగారి ప్రతిభకు అలంకారమవుతుంది.

సభ్యులు : విజయోస్తు ?

తర్క : ఇప్పుడు మనం శ్రీ శాస్త్రిగారి ప్రతివచనం వింటాం.

గణ : నమో మహద్భ్యః. ఈనాడు నాకు జరిగిన యీ గౌరవం జగదంబ ఆయన వాగ్దేవతకు జరిగినట్టుగా భావిస్తున్నాను. మానవుడు అహంకార మమకారాలను ఎంత ఎక్కువ దూరం తరిమివేయ గలిగితే తాను అభ్యసించిన శాస్త్రం వల్లగాని, కళవల్లగాని అంత ఎక్కువ ప్రయోజనాన్ని సాధించ గలుగుతాడు. కళ, శాస్త్రము మనిశిమమునైన అస్త్రము వంటివి. కర్మాషాన్ని, అజ్ఞానాన్ని క్షాళితంచేసే విశ్వ సౌందర్యాన్ని చూపించడానికి అవి ఉపయోగపడాలి. అధర్మాన్ని, ధర్మంతోను, మూర్ఖత్వాన్ని విజ్ఞతతోను, జయించడానికి శాస్త్రము, కళ ఎక్కువగా ఉపకరించాలి. ఆనందము, సందేశము కళకు పరమ ప్రయోజనాలని కొందరు భావిస్తారు. ప్రతిభా వ్యుత్పత్తుం

(మిగతా ... వ పేజీలో VII

మీకు సంతోషకరమైన

ఉగాది కోరుతున్నాము

★

హాయిగా ఉపహరించండి



చంద్రవిహార్

అత్యుత్తమమైన

హైక్లాస్ శాకాహారపు

బోర్డింగు, లాడ్జింగు

అవెన్యూ రోడ్డు : : బెంగుళూరు-2.

Phone 24472 (PP) Grams "COMFORT"

నూతనము !

తలనొప్పులకు, అధిక శక్తియుత బాధానివారిణి



పవరిన్ టాబ్లెట్లు బాధను తొలగిస్తుంది.

తలనొప్పి, పంటినొప్పి, నడుమునొప్పి, ... అమోఘంగా పనిచేస్తుంది. ...

EXTRA STRENGTH POWERIN ANALGESIC Tablets

PW-3-192 TL



ఒక చిత్రములో ప్లాస్టిక్ గులాబీ పువ్వులు, మరియొక దానిలో అసలు గులాబీ పువ్వులు వున్నాయి. ఏది అసలు? ఏది నకిలీ?

మీరు ఏది అసలైనదో చెప్పగలరా ?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకిలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకిలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.

కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌ను రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైన్‌కు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు నాణ్యత, విశ్వాసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు రంపు. అందువలన నకలీదారులు, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.

కిర్లోస్కర్ ఎవి 1, వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే 'మల్టీ-పర్పస్' డీసెల్ ఎంజిన్.

దృఢత్వము, ఆధారనీయత, పొదుపుతనము, చాలాకాలం మన్నిక మరియు నిరంతరము తృప్తికరంగా పని చేయుటలో దానికి అదే సాటియైనది. ఇంతేగాక, అది సత్వరం ఇచ్చే, ఖచ్చితమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, అమ్మకం తరువాత సర్వీసు సహాయం గలది.



Kirloskar ఎవి 1-5 హార్స్ పవర్ డీసెల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు దాని నకలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కి, పూనా-3 (ఇండియా)

TOH 3 BAY/KOE/69 TEL

మా శ్రేయోభిలాషులకు, ప్రజలకు సుఖ సౌభాగ్యప్రదమైన నూతన ఉగాదిని కోరుతున్నాము



చాంపియన్
బనీయన్లు
చాంపియన్ నిటింగ్ కంపెని, పో. బా. నెంబర్ 236, తిరుపూర్-2

ఈ సంవత్సరం మీ గ్రహబలం

IV వ పేజీ తరువాయి

లలో విజయం పొందుతారు. 70 మార్చి పరీక్షలు కొంత శ్రమకరంగా వుంటాయి. శుభకార్యాలు ఆటంకాలతో ఏదోవిధంగా పూర్తి అవుతాయి. భాగస్వామ్యాలతో వ్యవహారాలు పనికి రావు.

జూలై 16 నుండి 15 ఆగస్టు వరకున్ను, నవంబరు 16 నుండి జనవరి 14 వరకున్ను గల సమయములు మంచివి. యత్న కార్య సిద్ధి పొందగలరు. ఏప్రిల్ 13 నుండి — మే 14 వరకున్ను, ఆగస్టు 16 నుండి సెప్టెంబరు 15 వరకున్ను గల సమయములు మంచివికావు. సోలకువలతో వ్యవహరించుటచే కొన్ని అపాయములు తప్పగలవని చెప్పవచ్చును.

శని, రాహు, కేతు, గురువులకు జపములు దానములు మొదలైన శాంతులు జరిపించుట శ్రేయస్కరము.

తుల

(చిత్త 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3)

గురుడు పన్నెండు — ఒకటి స్థానాలలోను శని సప్తమంలోను, రాహువు ఆరు — ఐదు స్థానాలలోను, కేతువు పన్నెండు పదకొండు స్థానాలలోను, కుజుడు ఆగస్టు పర్యంతం రెండవస్థానంలోను సంచరిస్తున్నారు. గ్రహబలం మొత్తంమీద తక్కువనే చెప్పాలి. వృత్తి ఉద్యోగాలు శ్రమకరంగా సాగుతాయి. ఏవిధమయిన అభివృద్ధిని ఆశించే వీలులేదు. వ్యాపార రంగంలో కూడా నిలకడవుండదు. వచ్చినదానికి —ఖర్చులు పోను మిగిలేదికూడ్యం. అర్థంగాని సమస్యలు — ఆటంకాలు ఎదురు కాగల సూచనలున్నాయి. విద్యార్థుల చదువులు సాఫీగా సాగవు. సెప్టెంబరు పరీక్షలు మాత్రం కొంత ఆశాజనకంగా వుంటాయి. మార్చి పరీక్షలలో కొన్ని భాగాలకు కుడా జయం లభించడం అనుమానం. రాజకీయ, వ్యవహారాలకు రాజీపద్ధతి అవలంబించడం మంచిది. యాత్రలు, శుభ పుణ్యకార్య వ్యయంమాత్రం అక్టోబరులోపునా కలుగవచ్చును. కొంతమందికి దూరదేశ ప్రయాణాలు — విదేశగమనాలు కూడ వుండవచ్చును. కొత్త ప్రయత్నాలు — పెట్టుబడులు మంచివి కావు. వ్యవసాయదారుల స్థితి పెట్టుబడులు కిట్టుబాటు కాగలవని చెప్పవచ్చు. తృప్తికరంగా ఆదాయం వుండదు. ఏవిని చేయనా అన్నీ విఘ్నాలు—అశ్రద్ధ, నిరంతరం. విద్యా పరత ఎదురవుతాయి. మార్చి 19 నుండి— ఏప్రిల్ 13 వరకున్ను, ఆగస్టు 16 నుండి— అక్టోబరు 17 వరకున్ను గల సమయములు యత్న కార్యసిద్ధినివ్వగలవు.

మే 14 నుండి జూన్ 13 వరకున్ను, డిసెంబరునుండి—జనవరి 14 కున్ను,మార్చి 15నుండి— ఏప్రిల్ 6 వరకున్నుగల సమయములు జాగ్రత్తను సూచించుటచే గురు—శని—కుజ రాహువులకు జపములు, దానములు జరిపి శాంతి పొందడం మంచిది.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

గురుడు పదకొండు, పన్నెండు స్థానాలలోను శని షష్ఠమంలోను, రాహువు ఐదు, నాలుగు రాసులలోను, కేతువు ఏకాదశ, దశమ స్థానాలలోను, కుజుడు సెప్టెంబరు మొదటి వారంవరకు జన్మలోను సంచరిస్తున్నారు గత విన నాలుగైదు సంవత్సరాలకంటే ఈ సంవత్సర పూర్వార్థభాగం మీకు భాగ్యయోగవంతమైనదనే చెప్పాలి గురుశుభబలం వల్ల ఉద్యోగస్థులకు పై పదవులు లభిస్తాయి. వృత్తిలో మంచి ప్రోత్సాహం కర్షకులకు వసాయ భూములనుండి మంచి ఆదాయం లభిస్తుంది వ్యాపారస్థులు స్వతంత్రంగా చేసే వ్యాపారాలలో హెచ్చు లాభాలు గడిస్తారు భాగస్థులతో చేసే పనులు — వ్యాపారాలు కలిసిరావు అభిప్రాయ భేదాలవల్లనూ, మోసాల వల్లనూ కష్టనష్టాలు ఎదురుకావచ్చును. విద్యార్థులు అక్టోబరు పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు.

సెప్టెంబరు, అక్టోబరు సగభాగమువరకు గల కాలంలో వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత, కుటుంబ సౌఖ్యాలోపం వ్యాపారాలలో సాధారణ పరిస్థితులు బుణాపసరం—కలుగవచ్చును.

అక్టోబరు మధ్యనుండి నవంబరు వరకుగల సమయంలో ఆరోగ్యాభివృద్ధి, బుణములు తీర్చడం, మీ పరాక్రమంతో పలుకుబడితో వ్యవహారాలలో విజయం సాధించడం, సాహసంతో కూడిన ప్రయత్నాలు —ప్రయాణాలు కలిసిరావడం జరుగుతాయి.

డిసెంబరునుండి — జనవరి మధ్యభాగం వరకు మానసిక విశ్రాంతి లోపించి ఎటూ తేలని ఆలోచనలతో వృధా కాలయాపనచేసే అవకాశాలున్నాయి. ఆరోగ్యం భంగపడవచ్చును. పలుకుబడిని గౌరవాన్ని కాపాడుకోవాలి. మెలకువ అవసరం.

ఫిబ్రవరి చివరిభాగంనుండి — మార్చి వరకు కాలం బాగా అనుకూలంగా గడిచి ఎల్ల తీరిగి మీ కార్యక్రమాలుముందుకు సాగి ప్రయత్నాలు ఫలించి సుఖసంతోషాలు ఏర్పడతాయి. శత్రు రోగ బుణ బాధలనుండి విముక్తులవుతారు. వృత్తి ఉద్యోగాలలో మంచి అవకాశాలు లభిస్తాయి. వ్యాపారంలో అధిక లాభాలుంటాయి. వ్యవహారజయం, కృషి మూలాల ఆదాయం పొందుతారు. యాత్రలు శుభ పుణ్యకార్యాలు చేస్తారు. ఖర్చులు అధికంగా వుండవచ్చును.

అక్టోబరులో గురుజపం, శాంతి చేయించడం—దుర్గాదేవికిపూజలు చేయడం మంచిది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గురుడు, దశమ—ఏకాదశ స్థానాలలోను, శని పంచమంలోను, రాహువు నాలుగు—మూడు స్థానాలలోను, కేతువు పది—తొమ్మిది స్థానాలలోను, కుజుడు ఆగస్టువరకు ద్వాదశంలోను సంచరిస్తున్నారు. సంవత్సర ప్రథమార్థభాగంలో వృత్తి ఉద్యోగాలలో శ్రమ, వ్యవహార సంబంధమయిన సమస్యలు — పేచీలు—తప్పటి అకాల భోజనం, సుఖశాంతులలోపం, మనోవేదన,ఆరోగ్యభంగం ఆర్థికంగా కటకట, బుణాల ఒత్తిడి, ప్రయత్నాలకు ఆటంకాలు, వ్యాపారంలో భాగస్వాములతో కలహాలు, రాజకీయాలలో స్పర్ధలు, పదవులనుండి భ్రష్టత, వ్యవసాయ ఆదాయం చేతికి అందకపోవటం వంటి ఫలితాలు అనుభవించవలసివుంది. ఈ కాలంలో గురు, శని, రాహు, కేతు, కుజ గ్రహాలకు జపం, హోమ, ఆరాధన, దానాలు—నవగ్రహారాధన జరపడం మంచిది.

ఆగస్టు నుండి నవంబరు వరకుపరిస్థితులలో కొంత అనుకూలత కనుపించి శ్రమానంతర కార్యసిద్ధి — స్వల్ప ధనాదాయం, వ్యవహారాలు రాజీకి రావడం, వృత్తి ఉద్యోగాలలో ఆటంకాలు తొలగడం మొదలైన మిశ్రమ ఫలితాలుంటాయి. డిసెంబరు నుండి సంవత్సరాంతంవరకు గ్రహబలం అనుకూలమవడంచేత వృత్తి ఉద్యోగాలలో మార్పులు—పై పదవులకు వెళ్లే అవకాశాలు—వ్యవసాయాదాయం, వ్యాపారంలో అధిక లాభాలు, కుటుంబసౌఖ్యం, సంతానవర్గ అనుకూలత—అభివృద్ధి, శుభ పుణ్యకార్యాలు నెరవేరడం శత్రురోగ బుణబాధలు తొలగిధైర్యస్థైర్యాలు ఏర్పడడం, వ్యవహారవిజయం వంటి శుభ ఫలితాలు అనుభవిస్తారు.

మే 14 నుండి జూన్ 13 వరకు అక్టోబరు 17 నుండి నవంబరు 16 వరకున్ను కొంత అనుకూలం. డిసెంబరునుండి జనవరి 14 వరకు,మా—ఫిబ్రవరి 12 నుండి మార్చి 13 వరకునూ, మిక్కిలి అనుకూలం. పెట్టుబడులు, నూతన కార్యాలు ఫలిస్తాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

గురుడు తొమ్మిది, పది స్థానాలలోను, శని చతుర్థంలోను, రాహువు మూడు రెండు రాసులలోను, కేతులు తొమ్మిది, ఎనిమిది స్థానాలలోను, కుజుడు ఆగస్టు వరకు ఏకాదశంలోను ఉన్నారు. సంవత్సర పూర్వార్థభాగం అన్నివిధాలా మీకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి ప్రోత్సాహవంతంగావుండి ఆదాయం లభిస్తుంది. ఉద్యోగంలో పై పదవులకు వెళ్ళే అవకాశంవుంది. వ్యాపారంలో లాభాలు గడిస్తారు. వ్యవహార విజయం లభిస్తుంది. కుటుంబసౌఖ్యం, బుణ విమోచనం, ఆరోగ్యం శత్రుజయం శుభ పుణ్య కార్యాలలో పాల్గొనడం, బంధుమిత్రులతో ఆనందంగా గడపడం మొదలైన మంచి ఫలితాలు అనుభవానికి వస్తాయి. 69 ఏప్రిల్ పరీక్షలలో విజయం లభిస్తుంది. సెప్టెంబరు పరీక్షలవారికి కొన్ని భాగాలలో విజయం లభించవచ్చు. రాజకీయరంగంలోని వారికి తిరుగులేని పలుకుబడి, గౌరం లభిస్తాయి. పదవులుపొందేవీలు వున్నది.సంవత్సరంలో సెప్టెంబరునుండి కొంత, నవంబరునుండి మరికొంత అనుకూలత తగ్గవచ్చును. తనవాస మధ్యసమయం మిశ్రమంగా వుండి సాధారణ కార్యక్రమాలు సాగిపోతాయి. డిసెంబరునుండి జనవరి 14 వరకుగల కాలంలో బుణబాధలు, శత్రు పీడ, కుటుంబంలో అనారోగ్యం, ఆర్థికసంబంధమయిన కటకట మనోవేదన, భయం మొదలైన వ్యతిరేక ఫలితాలు అనుభవానికి రావచ్చును. వృత్తి ఉద్యోగాలలో శ్రమ, వ్యాపార నష్టం కూడా సంభవం. జనవరి 14 నుండి ఫిబ్రవరి చివరిభాగంవరకు పరిస్థితులు కుదుటబడి ధైర్యస్థైర్యాలు ఏర్పడతాయి. అన్ని రంగాలలోనివారికి స్థిమితం కలుగుతుంది.ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి చక్కబడతాయి, శాంతి లభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

గురుడు అష్టమ, నవమాలలోను,శనిమూడవ స్థానంలోను, రాహువు రెండు — ఒకటి రాసులలోను, కేతువు ఎనిమిది, ఏడు రాసులలోను కుజుడు ఆగస్టువరకు దశమస్థానంలోను సంచరిస్తున్నారు.

సంవత్సర ప్రారంభంనుండి అక్టోబరువరకు మిశ్రమంగా వుంటుంది. అయితే ఏలినాటి శని తొలగిన మీకు తమిశ్రమ ఫలితాలు సంవత్సర ప్రథమార్థంలోనే గోచరిస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో శ్రమ ఉన్నా అనుకూలత ఆదాయము లభిస్తాయి. వ్యాపారంలో వడిదుడుకులున్నా లాభాలు కనిపిస్తుంటాయి. మానసిక విచారాలు, అనారోగ్యాలు తప్పటం ఉన్నా చివరి క్షణంలో ప్రయత్నాలు ఫలిస్తా శాంతి ఏర్పడుతుంది. విద్యార్థులు సెప్టెంబరు అక్టోబరు పరీక్షలలో శ్రమిస్తే పూర్తి విజయము సాధిస్తారు. వ్యవహారాలు రాజీమార్గాన పడతాయి. రాజకీయ వ్యవహారాలలో చికాకు పరిస్థితులున్నా ప్రత్యక్షమయి ఇబ్బందులుండవు. అక్టోబరు మధ్యనుండి డిసెంబరువరకు పరిస్థితులలో అనుకూలత లోపించి ఆరోగ్యం భంగించి, శారీరక మానసిక విశ్రాంతివుండదు. ఫిబ్రవరి చివరినుండి సంవత్సరాంతంవరకు గల కాలం అన్నిరంగాలలోవారికి దిగ్విజయాన్ని—లాభాన్ని చేకూరుస్తుంది. స్థిరాస్తి సంపాదిన శుభ పుణ్యకార్యపరిణామసాధన వస్తుప్రాప్తి, మృష్టాన్న భోజనం, ఉద్యోగంలో అభివృద్ధి విద్యార్థులకు 70 మార్చి పరీక్షలలో సంపూర్ణ విజయం, రాజకీయ వ్యవహారాలలో విజయం వ్యాపారంలో అధిక లాభాలు, కుటుంబసౌఖ్యం, మొదలైన మంచి ఫలితాలు అనుభవానికి వస్తాయి.

సంవత్సరారంభంలో గురు, రాహు కేతువులకు జపం శాంతి జరిపించుకోవటంచే మన శ్శాంతి—సుఖ సౌఖ్యాలు చేకూరతాయి. సంవత్సరం మొత్తంమీద శుభఫలితాలే హెచ్చుగా వుంటాయని విశ్వసించవచ్చును.

మీనం

(పూర్వాభాద్ర4, ఉత్తరాభాద్ర, రేవతి.)

గురుడు ఏడు—ఎనిమిది స్థానాలలోను శని ద్వితీయంలోను, రాహువు జన్మ—ద్వాదశాలలోను కేతువు ఏడు, ఆరు రాసులలోను, కుజుడు ఆగస్టువరకు తొమ్మిదవస్థానంలోను సంచరిస్తున్నారు. అక్టోబరు సగభాగంవరకు ఒక్క గురువున్ను, ఆగస్టునుండి కేతువున్ను తప్ప తక్కిన గ్రహబలం లేకపోవడంవలన సంవత్సరంలో సగభాగంపైగా వృత్తి ఉద్యోగాలలో అధిక శ్రమ, స్వల్పలాభం, వ్యాపారంలో ఎగుడు దిగుడు పరిస్థితులు, పెట్టుబడిరకు లాభం, వ్యవహార రాజకీయాలలో, కలహాలు, చివరకు రాజీ ప్రసక్తి శుభకార్యాలకు ఆటంకాలు కలిగి చివరకు అసంతృప్తికరంగా నెరవేరడం, ఆరోగ్యభంగం అయినా విపరీత పరిణామాలుమాత్రం లేకుండా కాలంగడపటం, కుటుంబంలో అశాంతి వున్నా మనుసంగా సర్దుకుపోయే వారికి మేలు జరగడం,పరీక్ష లలోతక్కువ శ్రమచేసేవారికి—ఎక్కువ శ్రమ చేసేవారికి భేదంలేకుండా వుండి కొన్ని భాగాలుమాత్రం విజయంలభించడంవంటి ఫలితాలు అనుభవానికి వస్తాయి.

డిసెంబరునుండి గ్రహబలం పూర్తిగా లోపించడంవలన వృత్తి ఉద్యోగాలలో శ్రమ—సంజాయిషీ నోటీసులు, జీతభత్యాలలో కోత, ఆకస్మిక స్థానచలనాలు అంతరంగానికి వ్యవహారాలలోఅపజయం, బుణాల వత్తిడి,కుటుంబ పరిస్థితులలో నిరాశ, నిస్పృహలు ఆరోగ్య భంగం, చెడువార్తలు, వ్యాపారమాంద్యం, —అధిక నష్ట కష్టాలు సంభవించు సూచనలున్నాయి. 70 మార్చి పరీక్షలలో విజయం అనుమానం. శుభ కార్యాలకు విఘ్నాలు, ఖర్చులు ప్రయాణాలలో ప్రమాద సూచనలు కలిగించే అవకాశం వుండుటచే చాలా జాగ్రత్తగా మెలగవలసిన కాలమిది. గురు, శని, రాహు, కేతు, కుజ గ్రహాలకు జపములు, దానములు జరిపించి కొంత శాంతిని పొందవచ్చును. మనుసంగా, ఓర్పుగా గడపవలసిన సంవత్సరమిది.

అఖరికి దేవుడైనాసరే

డాక్టరు మాదిరాజు రంగారావు

చినుకు పడింది
సముద్రంలో.
దానితోటు తెలుసుకునే
కోరిక కలిగింది.

జలధిలోని ఉప్పును
సహించలేక పోయింది
గాలి విసురుకూ
నిల్వలేనిదయింది.

కోరిక గాలికి వదలి
బయటికి రావాలని
సతమతమై చివరకు
కలసింది సముద్రంలో.

గ్రీష్మం వచ్చింది
ఆర్భాటాలతో
జలబిందువు లావిరులైపవి.
మారింది కరాళయుతువు
వచ్చింది ప్రసవించుతువు
టపటప చిటికెలలో.

చినుకు పడింది
సముద్రంలో
దానితోటు తెలుసుకునే
కోరిక కలిగింది.

మార్పులో నశించిన
జన్మ—తిరిగి
ఊర్పుతీసికొనినా?
మార్పు నాపగలిగేనా
అఖరికి
దేవుడైనాసరే.

పనిచేయు కార్మికునికి సత్తువ అవసరము

ఇప్పటి ఆహారములో ఎ & డి విటమినులు సాధారణముగా తక్కువ. కార్మికులకు, వేరే ఏ వృత్తిలో నున్నవారికైనను ఈ విటమినులు ఆత్యావసరములు. ఎ & డి విటమినుల పరిపూర్తికై ఈ "స్టేఫిట్" తక్కువ ఖర్చులోనే చురుకుగ పనిచేయు వారికి కావలసిన శక్తినిచ్చుటకే ప్రత్యేకముగ తయారు చేయబడినది. ప్రతిరోజు ఆహారముతో ఒకటి లేక రెండు క్యాప్సుల్సును వాడండి. అనుకూలమైన సీసాలలో వదిల పర్చబడి నిత్యావసరములకు వీలుగా లభ్యమగుచున్నది.

సత్తువ నొసగు
స్టేఫిట్
క్యాప్సుల్స్



తయారుచేయువారు:
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిట్.
ఆయిల్ ఫ్యాక్టరీ డివిజన్, కాలికట్-11.
(కేరళ ప్రభుత్వ సంస్థ)

SISTA'S KSO 225 TEL

కేరళ, మైసూరు, మద్రాసు మరియు ఆంధ్రప్రదేశ్‌కు ఏజంటు:
మెస్సర్స్ హారి అండ్ కంపెనీ, డేర్‌హౌస్, మద్రాసు-1

సొగసుగా కనపడుటకు
హకోబా
ఎంబ్రాయిడర్ వస్త్రాలు

హకోబా అను పేరు అర్థిక లిబ్రం యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. తయారుచేయువారు: హకోబా కార్పొరేషన్ లిమిటెడ్, 18, అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1

RATAN BATRA/EC/1EL/248

ప్రిన్సిపల్ డీలర్లు:
శాకూర్‌దాస్ ఫ్రాతాం, 105 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు—1.
టి. మంగారాం, 45, రతన్ బజార్, మద్రాసు—3.
గోవిందరాం ఆత్మారాం, 10, 11 అవెన్యూ రోడ్, ... చిక్‌పేట, బెంగుళూరు—2.
రాంచంద్ (బదర్సు), 1—2, కిలం బిల్డింగ్సు, చిక్‌పేట, బెంగుళూరు—2.
సింధ్ క్లాత్ స్టోర్సు షాప్ నెం. 1102, పత్తర్‌ఘట్టి, హైదరాబాద్ (ఏ.పి)
ఎంబ్రాయిడరీ మార్టు, 39, ..., బొంబాయి—2.

టీవియస్ వారు
అమ్మే విడిభాగాలు చాలా
నమ్మకమైనవి

TORSION
టార్షన్
స్ప్రింగులు అండ్ లీఫులు



XLO
ఎక్స్ యల్ ఒ
ప్రొపెల్లర్ షాఫ్టులు
అండ్ యూనివర్సల్
జాయింటులు



MAHLE
మాలే
పిస్టనులు



GOETZE
అసలైన
గట్స్ పిస్టన్
రింగులు



TVS
టివియస్‌ను మీరు నమ్మవచ్చు
మద్రాసు, కేరళ, మైసూరు మరియు ఆంధ్రాలకు డిస్ట్రిబ్యూటరులు:
టి.వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై-తిరుచి-తిరునల్వేలి పుదుక్కోట్టై-సేలమ్-కోయంబత్తూరు-త్రివేండ్రమ్ ఎర్నాకులము
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు బెంగళూరు-సికింద్రాబాదు-విశాఖపట్టణము

TVS-4821

కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ కంపెనీవారు కావలసిన ప్రకారము—
ఏ విధమైన మోటర్లనైనా అందుబాటు చేస్తారు.

ఎందుచేత?

ఎందుచేతనంటె భారతదేశములో అత్యధిక మోటర్ల ఉత్పాదకులు, కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ కంపెనీవారు మోటార్లను అత్యంత ఎక్కువ రకాలలో అందుబాటు చేస్తారు. ప్రతి అవసరమునకు తగినట్లు కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ మోటర్ వుంది. ఇంతేగాక, ఏ ప్రత్యేకమయిన పనులకైనా అనుకూలంగా వుండేటట్లు కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ వారు మోటర్లను నిర్మించుటకు పూనుకుంటారు

భారతదేశపు ఎర్పాటులకు ప్రత్యేకంగా నిర్మించబడి, కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ మోటర్లు, ఎంత కఠినమైన పరిస్థితులలోనైనా పూర్తిగా ఆధారనీయమైనవి మరియు వాటిని వాడడం సులభం.

కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ మోటర్లు భారతదేశమందలి చాలా ప్రముఖ ఫ్యాక్టరీలలో చాలాకాలంనుండి వాటికి సమర్థతను ఋజువు చేసుకొన్నాయి.

కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ మోటర్లు 1/4 హెచ్.పి. నుంచి 750 హెచ్.పి. వరకు ఎన్నో రకములలో లభిస్తాయి.



ఉత్పాదకులు:
కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్
పోస్టు బాక్స్ నెం. 1017, బెంగుళూరు-3, ఇండియా
డిస్ట్రిబ్యూటర్లు: ప్యారీ & కంపెనీ లిమిటెడ్
పోస్టు బాక్స్ నెం. 12, మద్రాసు-1   పోస్టు బాక్స్ నెం. 506, బొంబాయి-1 ...
పోస్టు బాక్స్ నెం. 208, కలకత్తా-1   పోస్టు బాక్స్ నెం. 172, న్యూ ఢిల్లీ-1.

ఉగాది శుభాకాంక్షలు

అంబికా షోరూమ్

బ్రాడీపేట, మెయిన్ రోడ్, గుంటూరు-2.

స్వాగతము! సుస్వాగతమ్!!

మంచి తరుణము ఏర్పడినది

గుంటూరు పట్టణ పుర ప్రజలకు చక్కని అవకాశము అందించుచున్నది

మా అంబికా షోరూమ్ లో

ధర్మవరమ్, బెంగుళూరు, కంజీవరం, ఆరణి, బెనారస్.

అనేకదేశములనుండి పట్టు, నూలు వస్త్రములు దొరుకును. మా షోరూమ్‌లో

టెర్లిన్, టెరికాటన్, డెక్రాన్, ఎల్బార్, వార్మిలన్, టాప్లైన్, గ్లాస్కో చీరలు, గ్లాస్కో ధోవతులు, కంట్రోలు ధరలకు ఇవ్వబడును.

— ఇంకా ఇతర మిల్లు వస్త్రములు కంట్రోలు ధరలకు ఇవ్వబడును. మఫత్‌లాల్, ఖటావ్, క్యాలికో, డి. సి. యం. అంబికా, బొంబాయి డైయింగ్ అన్ని మిల్లు వస్త్రములు దొరుకును.

మా షోరూమ్‌లో ప్రతి నిత్యావసరాలు రకములు వచ్చును. ఒక్కసారి మా అంబికా షోరూమ్‌కు దయచేయండి. రుజువు చేసి అమ్మకే తెలియగలదు.

ఫ్లూరో కార్బన్ అంచులున్న

బ్లూ ప్రిన్స్ బ్లేడు

వాడండి





తయారుచేసినవారు :

కోయంబత్తూరు ప్రీమియర్ కార్పొరేషను

(సింగా నల్లూర్ వేట్) లిమిటెడ్

కొయంబత్తూరు—18.

కచేరి: కొత్వాల్ చావడి, మద్రాసు—1.

విజిటింగ్ ... విరాపళ్ళి—ఏలు పురం

రాయలసీమ సాహిత్యకారులు

III (3వ పేజీ తరువాయి)

బల్లుఅమైన విషయము. కాని యిది యెవ్వని పిండుటలేదు. సాహిత్య గ్రంధమును ఎవరైనా ముద్రణ పెట్టినా వెంటనే సమీక్షకొనుట వేసేను.

శ్రీ అనంత కృష్ణశర్మగారు

రామలింగారెడ్డిగారి వెంటనే — అనుట జ్ఞాపకమునకు వచ్చునది రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు. సంగీత, సాహిత్యముల రెంటిని తన సొత్తుగా చేసికొన్నవారు. రామలింగారెడ్డిగారితో ప్రారంభించిన వచన రచనా విధానము — కృష్ణశర్మగారితో క్రొత్త తరవులు సంతరించికొన్నది. లలిత మైన హాస్యము — చెప్పదలచిన దానిని స్పష్టముగా చెప్పుట — పరిష్కృతమైన అభిప్రాయములు — వారి సొత్తు. వారి సీమలు పరిమితములే కావచ్చును. కాని చెప్పెడు దానిలో నత్తలేదు. ఈనాడు గద్యములో కృష్ణశర్మగారికున్న గౌరవము మరెవ్వరికి లేదన్నచో నతిశయోక్తి గాదు. వారు రచించిన 'పెనుగొండ' పాట ప్రసిద్ధమైనది. 'సిరా బాయి' అను కావ్యమును గూడ నొక్క డ జూచితిని. 'శివపూజ' అను పద్యములు లలిత కోమలములు. వీరి యన్నిటికంటెను 'గాథాసప్తశతి' గొప్పది. హాలుడు సేకరించిన గాథల కది యనువాదము. అయినను ఇది స్వతంత్ర కావ్యము. అంత చక్కగా మూలము ననువదించుట — మరెవ్వరును జేయలేని పని. 'వేమన ఉపన్యాసములు', 'నాటకోపన్యాసములు', 'సంగీతోపన్యాసములు', 'నాచన సోముని నవీన గుణములు' ఆంధ్ర సాహితిలో వారి పేరును చిరస్థాయిగ నుంచెను. సంస్కృతమునందును వారి రచన తెలుగులో వలెనే లలిత పేశలము. వీరి యన్నగారు రాళ్లపల్లి గోపాలకృష్ణ శర్మగారు ఈ యర్థనే గతించిరి. వారు జ్యోతిషమందు —అఖిల భారత ప్రసిద్ధులు. గొప్ప విమర్శకులు. సరస కవులు. 'అహల్యాబాయి' అనువారి ఒక్క నవలమాత్రమే మిగిలినది. 'నవరు పోతు' అను వ్యాస సంపుటిని వీరును, వప్పూరు రామాచార్యులుగారును కలిసి రచించినట్లు వినాను.

వావిలకొలను, జనమంచి

రామాచార్యులుగారు 'సాధన' పత్రిక స్థాపించి చాల దినములనుండి రాజకీయములలో, సాహిత్యములలో పోరాడు చున్నారు. చక్కని ఉపన్యాసకులు. వారి రచనలో — మాటలలో హాస్యరసము తొణు కాడుచుండును. హరిసర్వోత్తమరావుగారు కొన్ని గద్య రచనలు చేసిరి. గొప్ప దేశభక్తుడు. కల్లూరు సుబ్బరావుగారు — గొప్ప వక్తలుగా ప్రసిద్ధి కెక్కినవారు. మా చిన్ననాడు "పార్థ కవి రామచంద్రరావు"గారు రచయితలుగా నెన్నికగనియుండిరి. ముఖ్యముగా క్రింద జరము వారిలో చాల ప్రసిద్ధులు — "వావిలకొలను సుబ్బరావు"గారు రెండవవారు జనమంచి శేషాద్రి శర్మగారు. వీరిద్దరును దిగ్గజముల వంటి పండితులు. చాల రచనలు చేసినవారు. సుబ్బరావుగారి రామాయణము గొప్ప ప్రశస్తికి వచ్చినది. 'మందరము' రామాయణమునకు వారి వ్యాఖ్య. దానిని జూచినచో వారి పాండిత్యము యొక్క లోతు, విస్తృతి మన కర మగును. "సుభద్రా పరిణయము", 'కౌసల్యా పరిణయము' మొదలగు వారి పద్య గ్రంథము లెన్నియో యున్నవి. 'కుమారాభ్యుదయము' వారి పాండిత్యమునకు నికషోపలము. 'ఆర్య కథానిధులు' గద్య సాహిత్యములో వెలుగొంది నవి. శేషాద్రిశర్మగారి గ్రంథము అనేక ములు. వారి జీవితమంతయును నొక సాహితీ గంగయని చెప్పవచ్చును. 'సర్వ మంగళా పరిణయము' శర్మగారి రచనలలో ప్రసిద్ధికి వచ్చినది.

అమర కావ్యమును సృష్టించిన రాజశేఖర శతావధాని

తరువాత వారు రాజశేఖర శతావధాని వారు. వారివి సుమారు పదేనిమిది కావ్యము లున్నవి. అవి జాతీయోద్యమపు రోజులు. ఆ దినములలో కవులందరికి ముఖ్యముగ నావేశము దేశభక్తి. నాడు కవులలో చాలమంది దేశభక్తి కావ్యములు వ్రాసినవారే. రాజశేఖర కవి 'రాణాప్రతాప సింహ' యను అమర కావ్యమును సృష్టించినాడు. ఆంధ్ర సాహిత్య మున — దాని స్థానము శాశ్వతముగా నుండ గలదు. రచన యావేశముతో తెగడులాకులు దూకుచుండును. కొన్ని ఘట్టములు హృదయ ద్రావకములు. గత దశాబ్దములో వీరరస మహా కావ్యములకు పునాది వేసి వాడు రాజ శేఖరుడు. ఇట్టిదే 'అమరసింహ' చరిత్ర మరియొక్కటి.

శివభారత కర్త గడియారం శేషశాస్త్రిగారు

వీరును, గడియారము శేషశాస్త్రులుగారును కలిసి రాయలసీమలో 'అవధాన ప్రక్రియ'ను ప్రచారములోనికి దెచ్చిరి. శేషశాస్త్రులుగారి 'శివభారతము' ప్రసిద్ధమే వారు మరికొన్ని కావ్యములు వ్రాసిరి. కాని 'శివభారతము'నకే ప్రశస్తి వచ్చినది. వీరి రచన సంపన్నమైనది. తేట తెనుగులతో — సంస్కృత కవిత్వముతో పోటీగా రచన సేయగల దిట్ట వీరు. కవిత్వము సమర్థముగ నిర్వహించుట నిపుణులు. 'శివభారతము'తో కొన్ని ఘట్టములు — చాల చక్కగా నుండును. ముఖ్యముగ వీరిది వీర కవిత్వము. ఆంధ్ర దేశము వీరిని చక్కగా గుర్తించినది. కలు గోడు అశ్వత్థరావుగారు రెండవారు. నారాయణ కప్పగల్లు సంజీవమూర్తిగారును గలసి — కొంత భారతము ననువదించిరి. అనువదించుట యనగా స్వతంత్ర రచనయే. కన్నడమునుండి కొన్ని గ్రంథములను భాషాంతరీకరించినారు. ఈ ఏకము అశ్వత్థరావుగారు 'వేమన పద్యము' లను కన్నడమున వ్రాసినారు. కప్పగల్లు సంజీవ మూర్తిగారు చాల లలితమైన కవి. అశ్వత్థ రావుగారు కన్నడాంధ్ర సాహిత్యముల కొక వంతెనవంటి వాడు. ధర్మవరము రామకృష్ణ మాచార్యులుగారు నాటక కర్తలుగా చాల సుప్ర ఖ్యాతులు. తెలుగులో సుప్రసిద్ధమైన నాటక

రచనలు ప్రాచుర్యములోనికి వచ్చినవి. చక్కని కవిత్వము. కృష్ణమాచార్యులుగారి రచనలు — రంగమున రక్తికట్టినవి — నుడియొకరి రచనలు రక్తికట్టుట కష్టము. వారివి సుమారు ఏవ్పది నాటకములు. ఏరితో సమాన మైన ప్రతిద్వంద్వి కోలాచలము. శ్రీనివాసరావు గారు. వారును ముప్పదికి పైగా నాటకములు వ్రాసిరి. 'విజయనగర పతనము' గొప్ప కీర్తి తెచ్చినది. బళ్లారి గోపాలాచార్యులు నాటక కర్తలు. ప్రసిద్ధమైన 'రామదాసు' నాటకము వారిదే. జనమంచి సుబ్రహ్మణ్య శర్మగారు సమర్థులైన రచయితలు. వారి 'మహా భాగవత' మిగా చదువదగినది. చిలుకూరి నారాయణరావుగారు గొప్ప పరి శోధకులు. అనేక రచయితలు గద్యకు తెచ్చినవారు. శ్రీ లక్ష్మీనారాయణరావు గారి 'అశోక చరిత్ర' నుంచి కీర్తిని సంపాదించి కొన్నది. నాచన సోముని శైలి గొప్ప సాహితి విమర్శనము. కాండూరి నరసింహాచార్యుల 'రామరాజ్యము' పెద్ద కావ్యము. గంటి కృష్ణవేణమ్మగా రీతరము వారే. శ్రీ నార నాగనార్యుడు చాల గ్రంథములు వ్రాసెను. ధారారుద్ధి కీర్తను పెట్టినది పేరు. శైవ శేషయ్య పరభయంకరుడైన పండితుడు గొప్ప కవి. జోస్యము జనార్దన శాస్త్రి, 'మధుబల్లరి' వారు చక్కని కథనములల్లిన వారు. అవధానం చంద్రశేఖర శర్మ — యీ కోవలోనివాడే. సమర్థుడైన శతావ ధాని. 'అనుముల' వారి 'పరశురామ చరిత్ర' యెప్పుడు వెల్లుజూచునో! సాహితీపరుల కది పండుగ.

యువతరము

వీరి తరువాత రాయలసీమలో యువతరము ప్రారంభమై నదని చెప్పవచ్చును. బెళ్ళారి శ్రీనివాసమూర్తి ఒక లలితుడైన కవి. భావ కవితా యుగములో రంగమున ప్రవేశించిన వాడు. నాటినుండి నేటివరకు వివిధములైన రచనలు చేసినాడు. 'విశ్వం' మరియొక ప్రతిభా శాలి. అతని 'పెన్నేటి పాట' చాల ప్రశస్తికి వచ్చినది. పండితుడు పరిశోధకుడు. రచనలో వైవిధ్యము: భావములో వైవిధ్యము. డాక్టరు జీరెడ్డి చెన్నారెడ్డి పద్య గద్యకర్త. చాల రచనలున్నవి. వై. కె. వి. ఆచార్య సాహిత్య ముతో నిప్పుడు పునాదులేర్పరచు కొను చున్నాడు. 'దేవానాం ప్రియ' రసమయ మైన నాటిక.

వై. సి. వి. రెడ్డి వ్రాసిన 'దక్షిణానిలము' చాల ప్రచారమునకు వచ్చినది. ఈతని 'రంభ' చాల విమర్శనములకు పాత్రమైన కావ్యము. ఇతనివి సుమారైదారు కావ్యము లున్నవి. ఇంకను యెంతో వ్రాయగలకాల మున్నది. బాణాల రామకవి 'కృష్ణకథా వినోది' చక్కని చారిత్రక కావ్యము. సుబ్బ రామప్పగారు మైసూరు యూనివర్సిటీలో చేరి కన్నడాంధ్రములకు సాన్నిహిత్యమును గల్పించుట కెక్కువగా యత్నించుచున్నారు. కశెట్టి సూర్యనారాయణ శర్మ మరియొక పండి తుడు. అతని శక్తి — హైమవ్యాఖ్యలలో వ్యక్తమై సొపుచున్నది. పల్లంపాటి వెంకట సుబ్బయ్య, మధురాంతకం రాజారాం, నాద మునిరాజు — మరికొందరు కథా రచయిత లున్నారు. పల్లంపాటి నవలాకారుడుగా ప్రశస్తికి వచ్చెను. మధురాంతకం రాజారాం వ్రాసిన కథలు సుమారొక నూరు వరకున్నవి. అవియన్నియు సంపుటములుగా ప్రకటిం బడినవి. నాదముని రాజు అల్పాయుష్కుడు అతని కథలు గూడ వ్యాప్తికి వచ్చినవి. కె. సభా బాలసాహిత్యమును వ్రాసిన వాడు. పూతల పట్టు శ్రీరాములురెడ్డిగారు గొప్ప పండితుడు.

తమిళమునందును తెలుగునందును సమగ్ర మైన కృషి చేసినవారు. వారి 'కంబ రామా యణము' గుణమునందును శరీరమునందును పెద్దది.

పిడుగువంటివాడు గజ్జెల మల్లారెడ్డి

యాదవారు రామానుజులు రెడ్డిగారు కొన్ని ఖండ కావ్యములు వ్రాసిరి. వారి గద్య గూడ గొంతకలదు. యువతరములో గజ్జెల మల్లారెడ్డి పిడుగువంటి వాడు. చక్కని రాజకీయ చైతన్యముతో సాహిత్యమున బవే శించిన యువకవి. మల్లారెడ్డి గేయాలు శ్రీ శ్రీ అర్వాత గొప్ప వ్యాప్తిలోనికి వచ్చినవి. సి. వి సుబ్బన్న శతావధాని. ఆ ప్రక్రియను ప్రచార మునకు దెచ్చుటకై యత్నించుచున్నాడు. గౌరి పెద్ది రామసుబ్బ శర్మ సంస్కృతాంధ్రములలో పండితుడు. అవధాన ప్రక్రియకై పాటు పడుచున్నాడు. ఇంకను చిన్న పెద్ద అవ ధానులు చాలమంది తయారైనారు. అగు చున్నారు. చిన్నవారిలో నరాల రామారెడ్డి — శతావధానములు చేయుచున్నాడు. రాజన్న కవి సాహిత్యములో యుద్ద ఊప్పు డు చొరవతో — సాహసముతో ప్రయత్నించుచున్న యువకుడు. తెలుమున్న కళానిధి అనంతపురము వాడు. అతని తెలుగు, మూడు పద్యకావ్యము లీనడుమనే గద్యక వచ్చినవి. ఇంకను చిన్నలు పెద్దలు — సాహిత్యార్చనా మొనర్చు వారెందరో యున్నారు. అన్ని ప్రక్రియలలోను రచనలు సాగుచున్నవి. రాణీపుల్ల రామచంద్రారెడ్డి కథకుడుగా, విమర్శ కుడుగా, నవలా కారుడుగా — స్థాన మేర్పరచి కొన్నవాడు. ఆంధ్ర సాహిత్యముల రాయల సీమ తన భాగమును సమగ్రముగా నిచ్చినది, ఇచ్చుచున్నది.

దిగ్విజయం

X వ పేజీ తరువాయి

గల రచన రసవంతమై పరమాత్మాను భవానికి సుమారు అత్యున్నత ఆనందాను భవాన్ని కలిగిస్తుందంటారు పెద్దలు. చరిత్రకారుడు, వేదాంతి కూడా తన రచ నను మనోహరంగా రూపొందించడానికి యథార్థంగా కావ్యశిల్పం అనుసరిస్తారు. పద్య ప్రయత్నము కాంక్షించే కవి మహో మెట్టు మీదకి వెళ్ళవలసి ఉంది. ఏ శర మాత్మత యీ విశ్వమంతా యిమిడి ఉందో ఏ పరమాత్మ యొక్క సంకల్పం చేత సృష్టి స్థితి లయాలు కలుగుతున్నాయో, ఆ పరమాత్మ తానంటే వేరు కాదనే భావాన్ని అనుభవ పూర్వకంగా గ్రహించాలి. ఈ మహత్తర లక్ష్య సాధనకు గురుదేవుల కృపా దృష్టి, తపస్సు అత్యవసరం. అటు వంటి గురు ప్రసాదమే యీ నా కథా తపస్సును ఫలవంతం చేయగలదని భావిస్తు న్నాను. గురుదేవుల కృపా దృక్కులపై ఎవరు చూసా సెలవు తీసుకుంటాను.

కొత్త పంచాంగం

విజయవాడ, మార్చి 14: బ్రహ్మశ్రీ పిడపర్తి సుబ్బరాయ శాస్త్రి (147-11 డి జాలాన్ గర్, ఎ... మద్రాసు—14 రచించిన శ్రీ సౌమ్యనామ సంవత్సరం పంచాం గం నేడు మా ఆంధ్రప్రభ కార్యాలయా నికి చేరింది.

కురవి రామకవి

IV (వ పేజీ తరువాయి)

ఇది 'దశరూపక' మను రూప లక్షణ గ్రంథ మునకు రచింపబడిన వ్యాఖ్యాన గ్రంథ మని కొందరు విద్వాంసులు పేర్కొనిరి. కాని, యిది యథార్థము కాదు. విజయుని కిది 'వ ల్లకరిత్ర' నార్చి రచించబడినది. ... గ్రంథము. ఇందు పంచకు పైగ శ్లోకప... ఉన్నవి. అవి యుద్ధీయు గ్రాంథిక ... గ్రంథాంతర శ్లోక సంఖ్య యిట్లు ప్రస్తావించబడినది.

ఏకోత్తర శతశ్లోకై
గ్రంథోఽయం కవి పద్ధతిః
ధర్మితా పాదు కులవికుల
స్త్రైరాం దీ ప్త్యా
... సంఖ్యాతా కృత్యా
ప్రీయతాం శంకరో ...

దీనినిట్టి యిందు నూటయిది శ్లోకములు కలవని తెలియుచున్నది. ... క్రింది ఏంగోక ... గలదు. కనుక నూట సంఖ్య ... చెప్పి సంఖ్య ... గ్రంథ రంభమునం దిట్లు కలదు.

'వ్యుత్పత్త్యముదే కథయతి దశరూపక
పర్మ్మ కురవి రామకవిః
యద్యపి పూర్వైః కథితాస్తే
చైత్ర ద్దశరూప ...
వ్యుత్పత్త్యాదా మన్నివ
మగమాయ ... '

దశరూపక ... గ్రంథము లం ... ఏ విషయములు పూర్వ కవులు ... గ్రంథము ... తెలియగోరువారి ... సులభముగా ... గ్రంథ ... చున్నాడు.

దశరూపకముల కవి వ్యాఖ్యానము ... సాగినవి. వారు గ్రంథము రచించుటలో దశరూపకశాస్త్ర మీ విధమై యుండవచ్చు ఇట్టి ... తెలియుచున్నది. దశవిధ రూపకము లకు సంబంధించిన ప్రధాన లక్షణములు ... దెలుప నిర్దేశించినవారగుటచే ఇతడు పెక్కు లక్షణములు ... గ్రంథము ... వాడు.

సమనన్తరము కవి ప్రారంభము గల్పించి నామ సంస్కార తీర్చటకే చూపిం బడును, వారి యాస్వాదనము నింపకోటం ఉండిన యీ విద్యుత్పవిశేషాని విద్యానా దుర్ల చం వ్యాఖ్యానము కూడ ప్రకటింపబడగి యున్నది.

వైవిధ్య కాలం: నవ్యత్వ నర్తనం

(1వ పేజీ తరువాయి)

ముల కొత్త సంవత్సరం మొహరం నెలతో ప్రారంభం అవుతుంది. ముస్లిం పంచాంగం కేవలం చాంద్రమాన పంచాంగం కనుక, ముహ రం నెలని మంచి పలికాలం వరకూ మారుతూ వుంటుంది. సంవత్సరాది వివిధ దేశాలలో వివిధ కాలాలలో వేరు వేరుగా ఉండేది. జనవరి 1, మార్చి 1, 25, సెప్టెంబరు 21, డిసెం బరు 21, 25 ఈ రీతిగా, వీటిలో కొన్ని ఏ కారణమూ లేకుండా నిర్ణయింపబడినవి కొన్ని ఏదో ప్రకృతి విశేషాన్ని పురస్కరించు కొని ఏర్పాటు చేయబడినది. ఉదాహరణకు నిఘంటువు.

గ్రెగోరియన్ పంచాంగంలోని నెలల పేర్లు యాదృచ్ఛికంగా వచ్చినవి. వాటి నామ కరణానికీ, గ్రెగోరియన్ గ్రహాల సంచారానికీ ఎట్టి సంబంధమూ లేదు. ఇక మన దేశంలో వాడుకలో ఉన్న సౌర చాంద్రమానాల పేర్లు హేతుబద్ధంగా ఉన్నాయి. సూర్యుడు ఒక రాశిలో ప్రవేశించి, ఆ రాశిని విడిచేవరకూ ఉండే కాలపరిమితి ఆ రాశి పేరుగల సౌర మాసం అవుతుంది. అలాగే, చంద్రుడు ఒక పూర్ణిమనాడు ఏ నక్షత్రంలో ఉంటే ఆ మాసానికి ఆ నక్షత్రం పేరు వస్తుంది. ఉదా హరణకు ఒక పూర్ణిమనాడు చంద్రుడు చిత్తా నక్షత్రంలో ఉంటే ఆ నెలకు చైత్రం అని పేరు. అదే రీతిగా తక్కిన మాసాలు కూడా.

చాంద్రమానం ప్రకారం కూడా సంవత్స రాది వివిధ కాలాలలో వేరువేరుగా ఉండేది. మార్గశీర్ష, పుష్య, మాఘ, ఫల్గుణ, చైత్ర, వైశాఖ మాసాలలో సంవత్సరాది జరుపు కుంటూ ఉండేటట్లు తెలుస్తోంది.

యుగం అంటే కాలంలో ఒక విభాగం. యుగానికి మరొక రూపం ఉగం. సంవత్సరం అనే కాల విభాగానికి ఆది అన్నమాట ఉగాది అంటే. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహా రాష్ట్ర ప్రాంతాలలో ఉగాది చైత్రశుద్ధ పాడ్యమినాడు జరుపుకుంటారు.

బ్రహ్మ ఆ తిథినాడు సృష్టి ప్రారంభించా డట. ఆ మాట నమ్మినా, నమ్మక పోయినా, నవజీవనానికి నాందిపలికే వసంతఋతువు చైత్ర శుద్ధ పాడ్యమితో ప్రారంభం అవుతుంది అని అనుకుంటే ఆ తిథినాడు ఉగాది జరుపుకోవడం సముచితంగానే తోస్తుంది.

వసంత ఋతువు ప్రకృతిరాణి. కొయిలపాటల నిట్టూర్పు అనే వేడిమిని చూసి, వేసవి విన

యంతో భజింపగా, మకరంద ధారల నెనంతో జడివాన కురిపించి వర్షర్తువు సేవింపగా, వికసించిన పుష్పాల చల్లదనాన్ని కనబరిచి, శర దృతువు కొలుస్తూ ఉండగా, మంచు వసు విషతా హేమంతాన్ని సమర్పించి హేమంతం సామంతం కాగా, శుక పికాల రెక్కలలో ఎగురు కొట్టబడిన పుష్పరజ రూపంలో హిమబిందువు పులకు కప్పంగా యిచ్చి శిశిర ఋతువు ఆశ్ర యింపగా, వసంతం సకల ఋతురాజమై ఒప్పు తుంది అని చమత్కరించాడు ఆధునిక సూర కవి.

కోకిల నాదం కాహళధ్వని కాగా, మకరందం వసంతం కాగా, చిలుక పలుకులు బ్రాహ్మ ణాశీర్వాదాలు కాగా, రాలుతున్న పువ్వులు అక్ష తలు కాగా, తుమ్మెదలు హోమాగ్ని ధూమ రేఖలు కాగా, లతలు పుణ్యస్త్రీలు కాగా, లేచిగురు ... తోరణములు కాగా, పుప్పొడి ... ముగ్గు కాగా, పద్మాలు గంధపు గిన్నెలు కాగా, మన్మథుడు పురోహితుడు కాగా, వన రమా మాధవులకు వివాహం జరిగింది అని కొటికల పూడి కృష్ణకవి వర్ణన.

వివాహం నూతన జీవితానికి శుభారంభం. వన రమా మాధవుల కల్యాణ సూచకమైన వసంతం ప్రారంభం అయ్యే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు నూతన సంవత్సరాన్ని ప్రారం భించుకుంటే అది సముజసంగానే ఉంటుంది కదా.

ఎన్ని అద్భుతాల సంవత్సరాలు గడచిపో యాయో! ఇంకా ఎన్ని అద్భుతాల సంవత్సరాలు కాలగర్భంలో లీనమై పోతాయో, ఐనా ప్రతి సంవత్సరమూ మనోహరమైన వసంతమూ, కుతకుత ఉడికించే గ్రీష్మమూ, కుంభ వృష్టి కురిపించే వర్షఋతువు, వెండివెన్నెల శరత్తూ, ఉహూహూ అని వణికించే హేమం తమూ, ఎండుటాకుల శిశిరమూ వస్తూనే ఉంటాయి. ఈ వృత్తం విరామం లేకుండా ఆవృత్తం అవుతూనే ఉంటుంది. ఐనా ఋతువు ఋతువునకూ భేదమూ, ఆ భేదంలో ఎప్పటి కప్పుడు నవ్యత్వమూ అనుభవంలోకి వస్తూ ఉంటాయి.

కొత్త సంవత్సరపు కొత్తదనంకోసం నిరీక్షించేరోజు ఉగాది. జీవితం నవరసభరితం. శృంగార, వీర, కరుణ, అద్భుత, హాస్య, భయా నక, బీభత్స రౌద్ర, శాంత రసాలు మనకు ఎన్నెన్ని పాళ్ళ నూతన సంవత్సరంలో లభి స్తాయో! వైవిధ్య నర్తనమూ, నవ్యత్వ కర్త నమూ ప్రదర్శించే పర్వం ఉగాది.

సంతోషకరమైన ఈ తెలుగు ఉగాది శుభదినమున మా అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వకమైన అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

బైసన్: బనియన్లలో గొప్ప పేరు



బైసన్

బనియనులు

★ ★ ★

బైసన్ షోరూం

హోల్‌సేల్ అండ్ రిటైల్ బనియన్ సేల్స్

145 లాయిడ్స్ రోడ్, మద్రాసు-6.

ఫోన్ : 82880

వసంత శోభను

పోలిన

చర్మ సౌందర్యం

సులభమే. లానోలిన్ సమృద్ధిగా వున్న బసంత్ మాలతి తో వుండ నెపుండు.

ప్రియమైన మీ నిత్య సౌందర్య పోషణ కార్యక్రమం. చందనపుసూనె, చర్మానికి మృదుత్వాన్నిచ్చే పదార్థాలు బసంత్ మాలతిలో వున్నాయి. చర్మం పొడి పొడిగా వుండి పగుళ్లు వేసి దెబ్బతినను. బసంత్ మాలతి మీ చర్మానికి సరైన పోషక పదార్థాల నిచ్చి చర్మపు టిష్యూలకు బలాన్ని చేకూర్చి జాగ్రత్తగా కాపాడుతుంది. ఒరిగిపోయిన చర్మాన్ని నిగ నిగ లాడుతూ ఆరోగ్యంగా వుండేలా చేస్తుంది బసంత్ మాలతి.

బసంత్ మాలతి వల్లనే మీ ముఖము, చర్మము శుభ్రంగా కళగి నిల్చుండి ఆరోగ్యంగా కనిపిస్తాయి. మీ ముఖానికి, చేతులకు, మెడ చుట్టూ, భుజాలమీంది చేతివ్రేళ్ల కొనలవరకు రాసుకుంటే మీ చర్మం నున్నగా, మెత్తగా, నిగ నిగ లాడుతూ ఆకర్షవంతంగా వుంటుంది.

బసంత్ మాలతి చర్మంలోకి చొచ్చుకొని మరీ శుభ్రం చేస్తుంది. మృదుత్వాన్నిస్తుంది. దాని మైమరిపించే సువాసన హాయినిచ్చి మిమ్మల్ని మురిపిస్తుంది.

మీ చర్మాన్ని శుభ్రం చేసివిన్నె, తెప్పిపుష్టిగా చిరకాలం నిగ నిగ లాడుతుండేలా చేస్తుంది!

బసంత్ మాలతి పూర్తి సౌందర్య పోషణ నిస్తుంది.

డి. కె. సేన్ & కం. ప్రైవేట్ లి., జాబకుసుమ్ హౌస్, కలకత్తా-12

ఉగాది శుభాకాంక్షలతో!
"మనుషుల్ని దగ్గరకు తెచ్చేది మమకారం ఒకటే"!
ఈ మహత్తర సత్యాన్ని నవరస భరితంగా,
నిరూపించిన ఉత్తమ చిత్రం!!
మార్చి 27 విడుదల!
వి.జి.డి. ప్రొడక్షన్స్ వారి
భలే మాస్టారు
నిర్మాత
సి.యస్.రాజు
దర్శకత్వం:
యస్.డి.లాల్
ఆంధ్ర: రాయల ఫిలిమ్స్
సీడెడ్ జయలక్ష్మి పిక్చర్స్
నైజాం దివ్యదత్త ఫిలిమ్స్
తూర్పుగోదావరి జిల్లా: వోల్గా ఫిలిమ్స్
VIJAYA


...ఉగాది శుభాకాంక్షలతో...
2 వ వారం
A.S.R. ఆంజనేయులు సమర్పించు
మాధవి పిక్చర్స్
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: K.S. ప్రకాశరావు
నిర్మాతలు: జి. సుబ్బారావు, G. రాజేంద్ర ప్రసాద్
ఆంధ్ర:- లక్ష్మీ ఫిలిమ్సు
సీడెడ్:- జయలక్ష్మి
నైజాం:- వాణి
మైసూరు:- సుధా చిత్ర
మాటలు: యస్ ఆర్. నంది సంగీతం: పెండ్యాల కెమెరా: కె. వెంకటరత్నం WICA కళ: S. కృష్ణారావు, సూరన్న. B.A కూర్పు: మార్కాండ్
LAKSHMI

ఆంధ్రప్రజలంతా ఐకమత్యంతో మెలగాలి

శ్రీ కంచి కామకోటిస్వామి సందేశం



శ్రీ శ్రీ శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వర జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములవారు విజయవాడ నుంచి తరలివెళ్లు సందర్భంలో అశేష ఆంధ్రప్రజల నాశీర్వదించి ఈ విధంగా సందేశం ఇచ్చిరి:

'రాయలసీమ, సర్కారు జిల్లాలు తెలంగాణా ఈ మూడు స్థలములలో నివసించు ఆంధ్రు లందరూ పరస్పరము సహకరించుకొంటూ, ఐకమత్యంతో వర్ధిల్లుదురు గాక!' అని తెలంగాణా, సర్కారు జిల్లాల సరిహద్దులో నెలకొనివుండి తెలంగాణా రాజ్య ద్రవ్యముతో పూజింపబడుచున్న భద్రాచల శ్రీ సీతాలక్ష్మణ రామస్వామి వారిని వేడుకొనుచున్నారు

తెలంగాణములో భారత ప్రభుత్వమువారు పోలీసు చర్య తీసుకొనుటకు ముందు ఇంచు మించు ఒక సంవత్సర కాలము తెలంగాణా ప్రజలకు శరణ మిచ్చి కాపాడిన సర్కారు ప్రజలు అదే ఉదారభావముతో తెలంగాణా ప్రజలు కోరుచున్న తమ ఉద్ధరణకు తోడ్పడ వలెను

విశాలాంధ్ర మందు, ప్రతి జిల్లా రాజధాని యందు, తెలంగాణా ప్రజల [illegible] భవముతో, శాసనసభను పూర్తిగా అమలుకు తీసుకొని రావడములో కావలసిన ప్రయత్నము చేయుటకున్నూ, ప్రభుత్వమునకు తత్సంబంధ మగు సలహాల నొసంగుటకున్నూ సంఘములను స్థాపించుకొనవలెను. అట్లే తెలంగాణా ప్రాంతములో నివసించు సర్కారు, రాయలసీమల ప్రజల కుటుంబములును, తమకు ఆపత్కాలములో శరణ మిచ్చినవా రనే కృతజ్ఞతతో ప్రతి నగర, గ్రామములలో నుండు ప్రజలు ప్రేమతో కాయుటకు అక్కడక్కడ సంఘము లేర్పరచుకొన వలయును.

కేవల మాంధ్రమే కాదు, శ్రీ పార్వతీదేవి చరణ పూతమై హిమవత్పర్వతము మొదలు శ్రీరాములవారి చరణ పూతమగు సేతువువరకు ప్రతి భారతీయుడు నివసించి, సంచరించు హక్కు స్థిరముగా నిలబడుటకు దేశస్థు లందరూ ఏక మనస్సుతో కోర వలయును.

ఎంత నష్టము వచ్చినా, ఎంత లాభము వచ్చినా ప్రాంతములు మరీ ఛిన్నాభిన్నములై ప్రజలు తమ కాళ్లు చేతులను తామే విరుచుకొని దేశ దౌర్బల్య కారణములగు ఉద్యమములలో జేరరాదు.

తెలంగాణము విడిపోతే - ఇతర ఆంధ్ర ప్రాంతములకు ఆర్థికముగ ఎంత లాభించినా, తెలంగాణాకు ఎంత గౌరవము వచ్చినా దేశము మొత్తమునకు దేశస్థు లందరికి యీ విడిపోవడము చాలా దౌర్బల్య కారణము. ఐకమత్యమే పరమ బలము. శ్రీరాముల వారికి వానరములు, ఉడుత, పక్షి, ఎలుగుబంటి మున్నగు నానా ప్రాణులు గూడ ఏకీభవించి ధర్మ రాజ్యము స్థిరబడుటకు తోడ్పడిన రామాయణ కథను ఆదర్శముగా అవలంబించి శ్రీ భద్రాద్రి రాముని అనుగ్రహముతో ఆంధ్రు లందరూ ఐకమత్యము మంగళకరమైన జీవితమును గడుపుదురు గాక !

ఇతి నారాయణ స్మరణం !!

ఉగాది శుభాకాంక్షలు

శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ

కోయిలమ్మకూత ! క్రొందేటి మ్రోత ! నె
త్తావు లీను క్రొత్త మావిపూత !
సత్య గాంధిగీత ! — నిత్య కల్యాణపా
రమ్య యగునుగాక ! సౌమ్య మాకు !

సకలదేశనుత్య సంగీత సాహిత్య
నృత్య ఝళుల, నాంధ్ర నేత్రకళల,
మోహనార్ద్ర శాంతి సాహిత్య జనతా ప్ర
కామ్య యగునుగాక ! సౌమ్య మాకు !

చదువు సాములందు, పదవి సాములయందు,
సాగులందు, కర్మయోగులందు,
సదమ లానురాగ సాజాత్య ధర్మాభి
గమ్య యగునుగాక ! సౌమ్య మాకు !

"లేమి" కోశమందె, లేమి గావించియు,
"కరవు" "కాటకముల" గరవొనర్చి
పరమ బంధుయోగ్య భాగ్యాయు రారోగ్య
సామ్య యగునుగాక ! సౌమ్య మాకు !

తెలుగుసీమ వింత వెలుగుల విరజల్లి
భారతీయతకును హారతు లిడి,
విశ్వసోదరతకు శాశ్వతాదర్శ సాం
ద్రకామ్యయగునుగాక ! సౌమ్య మాకు !

మధూదయం

శ్రీమతి తేజోవతి

తూర్పున తొలి రేకలు విచ్చుకున్నాయి. విరిసిన ఒకేఒకముద్ద బంతి పూవులా భాసుడు ఉదయించాడు ...

అది ఆకురాలు కాలం వసంతా గమనం కోసం వేయి కన్నులతో ఎదురు చూస్తున్న ప్రకృతి కాంతకు రాత్రులు తరగనిరాత్రులై హిమకరుని శీతల రణాలు ప్రియుని విరహాన్ని మరింత ఎక్కువ చేయగా శోకపరితప్తయై ఆమె విడిచిన కన్నీటి మంచు బిందువులు ఆ సూర్యోదయ సమయంలో మరింతగా మెరిసి ఆమె విరహాన్ని చాటుతున్నాయి.

దినమొక యుగంలా వేచివేచి వేసరిపోయిన ప్రకృతిలో సడలిన ఆశల్లా ఆకులు ఒక్కటొక్కటే రాలిపోతున్నాయి పెరిగిపోతున్న సమస్యల మధ్యనలిగి పోతున్న సామాన్య సంసారిలా, నలుగురు బిడ్డల తల్లియై గొర్రెతోకలాంటి భర్త సంపాదనకు, మండిపోతున్న ధరలకుమధ్య సంధి కుదర్చలేక, ఆశలు చచ్చి జీవచ్ఛవంలాసిన్న వయసులోనే ముసలి రూపుపడిపోయిన పేద యిల్లాలులా తరువులు మోడువారి, నైరాశ్యానికి ప్రతీకలా, సమస్యల ప్రోవులా నిలిచివున్న ప్రకృతి దివాకరుని చూచి మంచు కన్నీటితో యాంత్రికంగా స్వాగతం పలికింది.

ఉత్తరాయణ గమనంలో చురుకుపాలు పుంజుకున్న సూర్యుడు ప్రకృతిని పూరడించడానికి

..."ప్రకృతీ! దిగులు పడకు. నీ అభీప్సిత మీడేరేకాలం రాబోతోంది...అదుగో అటు చూడు. ఆ కోలాహలం."

ఎన్నాళ్ళనుంచో చూచి చూచి విసిగిపోయిన ప్రభుత్వోద్యోగి, తనకు ప్రమోషన్‌వస్తుందంటే నమ్మలేనట్లు ప్రకృతి కూడా దినకరుని మాటలు నమ్మలేకపోయింది ..అయినా ఆశ.

తిరిగి చూచింది ప్రకృతి. ఏమిటాకోలాహలం. అదంతా శివరాత్రిప్రభల సందడా? 'హరహరమహాదేవ' అంటున్న భక్తులకలకలం ప్రకృతిలో గూడు కట్టుకున్న నైరాశ్యాన్ని కదిలించింది.

ఈ చరాచర జగత్తుకు కారణభూతుడైన పరమేశ్వరుడు తన కోరిక మన్నించక పోతాడా? మన్మధుని బ్రతికించి రతీదేవి నను గ్రహించిన వాడు తన పతిని తన కనుగ్రహించకపోతాడా? ఎక్కడో ఆశ తళుక్కు మన్నది

ప్రకృతి హృదయపు ప్రమిదలో వలపుల చమురుపోసి, ఆశల దివ్వెను వెలిగించి, మౌనంగా పార్వతీపతిని ప్రార్థించి గజగజలాడేచలిలో, భక్తులతోబాటు తనూజాగరం చేసింది భక్త్యావేశంలో మునిగిపోయిన ప్రకృతికి చలిబాధ తెలియలేదో, లేక ఆ పరాత్పరునికిధ్యానంతో పాపాలు పారిపోయినట్లే చలి కూడా పారిపోయిందేమో గాని ప్రకృతి మాత్రం అలా ధ్యాన ముద్రలో రెండు రోజులు గడిపింది.

రెండు రోజులకు వసంతుని దూతలావచ్చిన ఫాల్గుణుడు, కన్నీటితో తడిసిన ప్రకృతినిచూచి జాలిపడా డు.

"ప్రకృతి లే ఏమిటిది? ఎందుకిలా వున్నావ్? నీ ఆకుల అందమేది? నీ పూల సౌరభం ఎటు బోయింది? లే ప్రకృతీ లే నీ వసంతుడు వచ్చే వేళయింది. ఉ. లే. లేచి సింగారించుకో" అన్నాడు.

ప్రకృతి పేలవంగా నవ్వింది.

"నా ప్రియుడు వస్తాడంటావాఫాల్గుణా! ఏమో? వసంతుడు నన్ను విడిచివెళ్ళి పదినెలలు కావస్తోంది ఆయన తిరిగి వస్తాడనేఆశతోనే మండు టెండలు భరించాను కుండపోతల్లా కురిసిన వానలూ భరించాను ఎముకలుకొరికే చలినీ ఓర్చుకున్నాను ఇకతట్టుకునే శక్తి నాతో మిగలలేదు ఫాల్గుణా మిగిలలేదు నా ఆశలన్నీ అడియాసలయ్యాయి చూడు ఈ కృంగి కృశించిన మేను చూడు మోడువారిన యీ ఎడద చూడు ఇక లాభం లేదు ఫాల్గుణా. ఈ చీకటి జీవితంలో వెలుగు తొంగిచూడదు."

అంటూ అశ్రు కణాలుగా పండుటాకులు రాల్చింది ప్రకృతి ఫాల్గుణుడు నవ్వాడు.

"ఏమిటిది ప్రకృతీ నీ బిడ్డలకు ధైర్యం చెప్పవలసిన దానవు చీకటి తర్వాత వెన్నెల వస్తుందనీ, కష్ట సుఖాలు పడుగు పేకల్లాంటివనీ, గడ్డు రోజులు తీరిపోతాయనీ మానవాళికి చెప్పనేర్చిన దానివి నీకు నేను చెప్పాలా ప్రకృతీ ఒక్కసారి నీ బిడ్డలవైపు చూడు అహోరాత్రాలు కష్టపడి చెమటోడ్చి పండించిన పంట చేతికందిన నీ రైతు బిడ్డల ముఖంలోద్యోతకమవుతున్న ఆ సంతృప్తిని చూడు. ఇప్పటికైనా విరాళను వదిలెయ్ వస్తున్నాడు. వసంతుడు వస్తున్నాడు ఇప్పుడు దోవలో వున్నాడు నీకోసమే వెతుక్కుంటూ వస్తున్నాడు"

మిగతా 10వ పేజీలో

ఉగాది శుభాకాంక్షలు!

మా రాబోవు చిత్రాలు

భారతి పిక్చర్స్
మహాబలుడు
నిర్మాత పి.మల్లిఖార్జునరావు * దర్శకత్వం: రవికాంత్ నగాయిచ్
కృష్ణ, వాణిశ్రీ నాగయ్య, రాజబాబు, మొ॥

డి.బి.యస్ డేగా ఫిలింస్
అన్నదమ్ములు
నిర్మాతలు డిబి నారాయణ, డి రామగోపాల్‌రెడ్డి
దర్శకుడు వి రామచంద్రరావు, B A (HONS)
కృష్ణ, రాంమోహన్, చంద్రమోహన్, రాజబాబు, విజయనిర్మల, చంద్రకళ, మీనాకుమారి, జ్యోతిలక్ష్మి.

చక్రవర్తి చిత్ర వారి
మరో ప్రపంచం
నిర్మాతలు: అక్కినేని, ఆదుర్తి * దర్శకత్వం ఆదుర్తి
నాగేశ్వరరావు మొ॥

పద్మశ్రీ పిక్చర్స్
ప్రొడక్షన్ నెం.7
నిర్మాత వి వెంకటేశ్వర్లు బి.ఏ * దర్శకత్వం అబ్బి
కథ, మాటలు. భమిడిపాటి రాధాకృష్ణ

డి బి యస్ వారి
ప్రొడక్షన్ నెం.5
నిర్మాత డి బి నారాయణ * దర్శకత్వం ఆదుర్తి
కథ ముళ్లపూడి వెంకటరమణ
నాగేశ్వరరావు మొ॥

శ్రీఫిలింస్
విజయవాడ
సికిందరాబాద్, గుంతకల్

6వ వారం
వెచ్చటి కన్నీరు తనకు తియ్యని,
పాలు పరులకు పంచి యిచ్చిన
ఒక యిల్లాలి పవిత్ర చరిత్ర!
ఏ.వి.యమ్ ప్రొడక్షన్స్
మూగనోము
డైరెక్షన్ డి.యోగానంద్
మాటలు డి.వి.నరసరాజు B.A
నవయుగ

ఆంధ్ర ప్రేక్షక లోకానికి ఉగాది అభివందనలు
నూతన సంవత్సరంలో నూతన సంస్థ

ప్రవీణా పిక్చర్స్
సమర్పించు
ప్రొడక్షన్ నెం.1
కృష్ణ, కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం, అల్లు రామలింగయ్య, సాక్షిరంగారావు, రావికొండలరావు, కె.ప్రసాద్
వాణిశ్రీ, విజయనిర్మల, హేమలత
రచన-దర్శకత్వం. కె.వరప్రసాదరావు MA
సంగీతం-పెండ్యాల కెమెరా వియస్ఆర్ స్వామి. కళ తోట జోతీ విజే
JOTHEE


ఉగాది శుభాభినందనలు
అందమైన - నాణ్యమైన
అలమరాలు - ఇనుపపెట్టెలు
స్టీల్ ఫర్నిచరు
—: తయారుచేయువారు —
గిర్‌ధర్‌లాల్ & కంపెనీ
పోర్ట్‌రోడ్, విజయవాడ ఫోన్: 4096
బ్రాంచి గవర్నరుపేట - విజయవాడ—2. ఫోన్: 4870

పి.సి.ఏ. & కో. పెరిదేపి (నెల్లూరు జిల్లా)
వారి ప్రఖ్యాతి గాంచిన శాస్త్రీయ ఔషధములు

సిద్ధమకరధ్వజం | సరస్వతి
అనేకవిధములగు శ్వాసకాస సంబంధ వ్యాధులను, నరముల బలహీనత, అశక్తతలను పోగొట్టి కాంతి, తేజస్సు, శక్తికల్గించు రాజౌషధము 10 గ్రా. రు 85—00
(మకరధ్వజ సహితము) వాజీకర ఔషధము నరముల సమూత్వమును పుష్టిని కండర పుష్టిత్వము కల్గించు ఉత్తమ టానిక్. 240 గ్రా రు 6—75

నారసింహ లేహ్యము | సోడాపుష్ప లేహ్యము
పూర్వ మేహములు, అతుమైథున అశక్తతలు, విస్తృతనలన పోగొట్టి బలము, కాంతి, రక్తవృద్ధి, ధాతుపుష్టి శక్తి కల్గించును. డబ్బా 1కి రు 5-25
అజీర్ణము, మలబద్ధము, గర్భవాయువు నసొగొట్టి కారవి రేచనము సాఫీగా కల్గించును జీర్ణశక్తిని వృద్ధిపొందించును డబ్బా రు 2—00

సువర్ణసూక్ష్మవటి | గంధక రసాయనం
అనేకవిధములైన పైత్య వ్యాధులను, అమ్లపైత్యము, వాంతులు, ఎక్కిళ్లు, తల తిరుగుట, గుండెదడ, దద్దుర్లు, గుండెలో మంట, పైత్య జ్వరములు, అరుచి, దాహము మొ. వ్యాధులపై పనిచేయును. 10 గ్రా. రు 18—00
శాస్త్రీయముగా శుద్ధిపరచబడిన గంధకము చేర్చి తయారుచేయబడినది. అన్నివిధములగు అపరిశుభ్ర రక్త సంబంధ వ్యాధులకు పాడలు జిల, తీట మొ. అన్ని వ్యాధులమీద వాడ తగినది డబ్బా రు. 3—70. పైపూతలకు తావురతైలం డబా 1 30
అన్నిరకముల దీర్ఘవ్యాధులకు సలహా ఉచితము; పోస్టు ఖర్చులు ప్రత్యేకము; పెద్ద కేటలాగు ఉచితము; ఏజన్సీలకు వ్రాయండి.
65 సంవత్సరములుగా ప్రజాసేవయందున్నవి

ఇంటెగ్రేటెడ్ ఇన్వెస్టుమెంట్స్ అండ్
చిట్‌ఫండ్సు ప్రైవేట్ లిమిటెడ్
చెమిండ్ ఎంటర్‌ప్రైజెస్ చే
ఏర్పాటు చేయబడినది.
చందాదారులకు, ఖాతాదారులకు సుఖసౌభాగ్య ప్రదమైన
నూతన సంవత్సరము కోరుతున్నారు.
అతి కొద్దికాలములో మాకు 50 లక్షలు పైగా వ్యాపారము చేకూర్చిపెట్టినందులకు వారికి మా కృతజ్ఞతాభి వందనములు తెలియజేస్తున్నాము.
** ** **
ఈ సంతోష సమయమున త్వరలో
విజయవాడలో ఒక బ్రాంచి
ప్రారంభింపబడగలదని ప్రకటింప సంతోషిస్తున్నాము.
** ** **
ఆర్జిస్తూ నిలవ చేయండి!
నిలవ చేస్తూ ఆర్జించండి!
ఫోన్: 34322.
39 లాల్‌బహాదూర్ స్టేడియం,
హైదరాబాద్—1. (ఏ పి)
కే. నాగభూషణరావు
మేనేజింగ్ డైరెక్టరు.

మా శ్రేయోభిలాషులందరికి
మా ఉగాది శుభాకాంక్షలు!
మా వద్ద మీకు కావలసిన శ్రేష్టమైన
వజ్రాలు
మాణిక్యాలు
మరకతములు
నీలాలు
వైడూర్యములు
గోమేధకం
చిత్రపనులతో
కూడిన
బంగారు నగలు
వెండి పాత్రలు
ఇంకా అందమైన
బహుమతి వస్తువులు
(Cups - Trophies - Caskets & Replicas)
అసంఖ్యాకముగా మావద్ద లభించును.
మా షోరూమును విజయంచేయ
మిమ్ము కోరుచున్నాము.
బాపాలాల్ & కో
వజ్రాలు, బంగారునగల వ్యాపారులు
రతన్ బజార్, మద్రాసు-3.

'ఏకం సత్ విప్రా బహుధా వదంతి'

మన చుట్టూ మనకు ప్రతిక్షణం గోచరిస్తున్న సమస్తమైన వైవిధ్యమూ ఒకానొక ఏకాత్మక ధర్మసూత్ర సంగ్రథితము. మతాలు సైతం యీ ప్రకృతి ధర్మానికి వెలియైనవి కావు. ఈ ప్రాథమిక ఏకత్వాన్ని శీఘ్రతరంగా సాక్షాత్కరింప చేసుకొనుటానికి మహత్తరసాధనములుగా మానవజాతికి మతములు అనుగ్రహించబడినవి.

క్రైస్తవమతాన్ని, హిందూమతాన్ని ప్రపంచంలో తదితర గొప్పమతాలను తరచి తరచి చూడగా అన్నిమతాలమధ్య కానవచ్చు చున్న అనంతమైన వైవిధ్యాన్ని ఏకసూత్ర గ్రథితం చేయుచున్న యీ ఏకాత్మక సామ్యమే నాకు గోచరించింది. అన్నిమతాలు సత్యాన్ని, అమాయకతను, అకల్మషతను ఏకగ్రీవంగా ఉద్బోధిస్తున్నవి.

మనిషినుండి మనిషి వేరుచేయుడానికి మతములు పుట్టలేదు. మనిషిని మనిషిని స్నేహసూత్రంతో బంధించడమే మతముల ఆశయం. కాని, యీనాడు అట్టి దివ్యఆదర్శ ప్రేరితములై, ఉద్భవించినమతాలు కక్షలకూ, కార్పణ్యాలకు, యుద్ధాలకు కారణం కావడంచాలా శోచనీయం.

అన్నిమతాలలోను అంతర్లీనంగా ఉన్న ఏకమత్యసూత్రాన్ని చేజిక్కించుకొనడం అవసరమను నిర్ణయానికి వచ్చాను. అలాశోధించగా శోధించగానాకు సత్యాహింసలే ఆమహాసూత్రమని గోచరించింది. సత్యాహింసలను తాళపుచెవితో ఏమత పేటికనైనా తెరిచినప్పుడు యితరమతాలతో దానికిగల సాదృశ్యసారూప్యములను, సమానధర్మ సంపన్నతను గుర్తించడం అంత కష్టమనిపించలేదు. ఈ మతాలన్నీ ఒకే చెట్టుయొక్క వేర్వేరు కొమ్మల ఆకుల వంటివి. కాని అన్ని ఆకులకూ కాండం ఒకటే. ఈ ప్రాథమిక ఐకమత్యాన్ని సాక్షాత్కరించుకొన జాలనంత వరకూ మతంపేరిట సంఘర్షణలూ, యుద్ధాలు తప్పవు.

దేవుడొక్కడే అయినప్పుడు ఒకే మతం ఉండ నక్కరలేదా? ఇది విచిత్రమైన ప్రశ్న. ఒక చెట్టుకు కొన్ని లక్షల ఆకు లుంటవి. చెట్టు ఒకటే. అట్లే దేవుడొక్కడేయైనా మనుష్యులెందరో మతాలన్నీ. మనం విభిన్న మత ప్రవక్తలను అనుసరించడంవల్ల యీ ప్రత్యక్ష సత్యాన్ని కాదనజాలకపోతున్నాము. మతానికొక ప్రవక్త. ఒక ఆచార్యుడు. ఉదాహరణకు నేను హిందువునే కాని నా యీశ్వరారాధన పద్ధతి ఏ యితర హిందువుయొక్క, హిందువులెల్లరి యొక్క పూజాపద్ధతి కంటె భిన్నమైనది.

మత సమానత

ఒకమతం యింకొక మతంకంటె గొప్ప దని భావించడంకంటె అవివేకం లేదని గుర్తుంచుకోవాలి.

దైవభీతి కలవారికి అన్నిమతాలు ఒకటే. ఎక్కువా తక్కువాలేదు. దైవభీతి లేని అనుచరులుమాత్రమే నామతం గొప్పదని, నీమతం తక్కువదనిమూ పోట్లాడగులాడుకుంటూ ఉంటారు. పర్యవసానంలోవారు వారిదనిచెప్పుకుంటున్న మతానికే కూడ దూరమై పోతారు.

ముస్లిములు హిందువులను ప్రేమించాలి. అక్కరకోసంకాదు. అవసరంకోసం అంత కన్నాకాదు. ఒక పద్ధతిగా, ఒకవిధానంగాకాదు. తమ మతం తమకుబోధించినదానిని ఆచరణలో పెట్టడంలో భాగంగా ప్రేమించాలి. ఇతర మతాలనుకూడ అట్లే ప్రేమించాలి. సరిగ్గా అదే పద్ధతిలో హిందువులు కూడా మన స్ఫూర్తిగా ముస్లిములను ప్రేమించితీరాలి. తమమతాచార సంప్రదాయ సిద్ధాంతములకు యెంత విరోధంగా కనుపించినా ప్రతి హిందువు ముస్లిములను హృదయ పూర్వకంగా ప్రేమించి తీరాలి.

నేడు మనకు కావలసింది ప్రపంచమంతకూ ఒకే మతంకాదు. భిన్న మతానుయాయుల మధ్య పరస్పర గౌరవ సహిష్ణుతా విశ్వాస సఖ్యతా భావనలు. మృతప్రాయమైన మూస కత్తిన ఏకత్వంకాదు. నానాత్వ పరిశోభితమైన ఏకత్వం. సంప్రదాయాలను, ఆనువంశికములు, శీతోష్ణస్థితి వాతావరణ జన్యములు, పరిసర ప్రాంత ప్రభావితములునైన సదాచార సంప్రదాయములను మాన్పించడానికి జరుగు ఏ ప్రయత్నమైనా విఫలం కాక తప్పదు. అంతేకాదు అట్టి ప్రయత్నాలు ఒకవిధంగా పూజ్యావమానము, అకార్యకరణము, భగవన్నింద వంటి మహాపాపములుగా పరిగణించబడ్డా తప్పలేదు.

మతాలన్నీ ఒకే ఆత్మయొక్క విభిన్న ఉపాధులు. నానాత్వం జగత్తుతో పాటు కల్పాంతస్థాయిగా ఉండేదే. పండితులైన వారు పై మెరుగులను, పై పూతలను తొలగించి, ఆవెనుకవెలుగొందుచున్న ఏకాత్మను ఆరాధించి చరితార్థులౌతారు.

భారతదేశం చాలా విశాలమైనది. జాతి ఎంతకన్న గొప్పది. ఎన్నో సంస్కృతులు యీ ప్రవాహ ప్రవాహంలో విలీనమైనవి. మరెన్నో క్రొత్తవి వచ్చి కలుస్తున్నవి ఇవన్నీకూడ అన్యోన్య పోషకములు, పూరకములు ఈ మహా ప్రయోగ ప్రక్రియ పూర్తికావడానికి చిరకాలం వేచియుండక తప్పనిసరియైతే, అట్లు కల్పాంతం వేచియుండడానికైనా నేను జంకను. నా జీవితకాలంలో అది పూర్తికాక పోవచ్చును. ఈ అనంతకాల వాహినిలో ఏదో ఒక పుణ్య ముహూర్తంలో నా ఆకాంక్ష ఫలిస్తుందను ఆనంద విశ్వాసంతో [illegible] అభిమతం. అట్టి మహా ప్రయోగ సాఫల్యాన్ని భంగించు ఎట్టి పనినీ నేను నా జన్మ కాలంలో చేయ లేదను తృప్తి నాకు చాలును.

—శ్రీ ఎం. కె. గాంధి

సౌమ్య గీతి

శ్రీ చిత్రకవి ఆత్రేయ

స్వాగతమమ్మా! సౌమ్య ఉగాది, సౌమనస్యమున కీవే పునాది!
సామరస్య సౌరభము వీచునులె, సౌభ్రాత్ర సహకారమె పూచునులే!
అనుమానం పొగమంచు తొలగునులే, అనురాగం చిగురాకు తొడుగునులే,
సమన్వయ భ్రమరమ్మ తిరుగునులే, సమానతా సుమ మధువు త్రాగునులే!
మూడు వెలుగుల తెలుగునేలలో, మావి, చింతల, వేపపూలతో,
తెనుగుదనం తేనియను కలుపుకో, తెలుగుజాతి సఖ్యతను నిలుపుకో!
ప్రజాపికం గళమెత్తి పాడునులే, ప్రగతి కేకి పురివిప్పి ఆడునులే,
ప్రకృతికాంత పులకించి మించునులే, ప్రజాకోటి హృదయాలు పొంగునులే!
సౌమ్యవర్ష సందేశం విందాము, సౌమనస్య రథానికి సారథుల మవుదాము,
'మంచి' చందనం పంచిపెడదాము, తెలుగు వెలుగు లోకాన నింపుదాము!

రాయలసీమ - నిన్న నేడు

(3 వ పేజీ తరువాయి)

హరిసర్వోత్తమరావు మరువరాని మహోజ్వల వ్యక్తి. ఆనాడు దేశస్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని నేడు ప్రజాజీవితంలో చురుకుగా పనిచేయుచున్న ప్రముఖులెందరో వున్నారు. వారందరిని పేర్కొనుట అసాధ్యం. కొందరినే పేర్కొనుట అసమంజసం.

ఇటీవలి రాయలసీమచరిత్రలో ప్రాముఖ్యత వహించిన ఉద్యమములు రెండు. ఒకటి స్వాతంత్ర్యోద్యమం. గాంధి పిలుపువిని రాయలసీమ ప్రజానీకం జంకుగొంకులువీడి యెన్నోత్యాగములుచేసిరి. రాయలసీమ స్వాతంత్ర్య ఉద్యమమున నిర్వహించినపాత్ర దేశములోని ఏ ఇతర ప్రాంతపు పాత్రకునూ తీసిపోదు. రెండవ ఉద్యమము ఆంధ్రరాష్ట్రోద్యమము. ఈ ఉద్యమమునకు సంబంధించినంతవరకూ తొలుత రాయలసీమయందు కొన్ని అనుమానము లున్నమాట నిస్సందేహం. దరిమిలా స్వర్గీయ డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య మొదలగు నాయకుల దూరదృష్టివలన 16.7.37 తేదీని పూజ్యులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి గృహము శ్రీబాగ్‌లో ఒక ఒడంబడిక సర్కారు—రాయలసీమ నాయకులమధ్య కుదుర్చుకొనబడినది. రాయలసీమ ఆర్థికాభివృద్ధి, భావి ఆంధ్రరాష్ట్ర రాజధాని—మొదలగు విషయమై షరతులు అందు పొందుపరుపబడినవి. 1953 లో ఆంధ్రరాష్ట్ర రాజధాని కర్నూలు నందుంచబడుట ఆ ఒడంబడిక ఫలితమే. ఆంధ్రరాష్ట్రోద్యమములో కూడ శ్రీయుతులు కడప కోటిరెడ్డి, కల్లూరు సుబ్బారావు—మొదలగు రాయలసీమ ప్రముఖులు ముఖ్యపాత్ర నిర్వహించిరి.

ఈనాడు రాజకీయముగా మన కలలన్నియు యదార్థములైనవి. మనం ఆశించిన స్వరాజ్యం, స్వరాష్ట్రంకూడ లభించినవి. అయితే స్వరాజ్యమయినా, స్వరాష్ట్రమైనా వేరొక ఆశయ సాధనా మార్గములుమాత్రమే. స్వరాజ్యం సురాజ్యస్థాపనకు దారితీయాలి. రాజకీయ స్వాతంత్ర్యంవల్ల ఆర్థిక స్వాతంత్ర్యం మనకు లభించాలి. ఆవేశపూరితములకన్న ఆలోచనతో కూడినపనులు నేడు ముఖ్యం. ఈ సురాజ్య సాధన అనేది స్వరాజ్యస్థాపనకన్నా ఎన్నోరెట్లు క్లిష్టమైనది. ఈ ప్రయత్నంలో రాయలసీమను రెండువిధాలైన సమస్యలు ఎదుర్కొంటున్నవి. అందు కొన్ని దేశమంతటినీ ఎదుర్కొంటున్న సమస్యలు. మరికొన్ని ప్రత్యేకంగా రాయలసీమనే ఎదుర్కొనుచున్న క్లిష్ట సమస్యలు. కరువుకాటకాలకు గురియగుతూ, వ్యవసాయంమాటఅటుంచి త్రాగునీటికేయిద్దడిపడు రాయలసీమనుసుభిక్షంచేయడానికి మార్గాలన్వేషించవలసియున్నది. ఇందుకు యోచనాపటిమ, వజ్రసంకల్పం అత్యావశ్యకములు. కరవు వచ్చినప్పుడు ప్రజలకు సహాయంచేయుటకు సొమ్ముఖర్చుచేసేబదులు దూరదృష్టితో ఆ సొమ్ము కరవులు రాకుండా నివారించుటకే ఖర్చుచేయుట అత్యవసరం.

రాయలసీమ ఆర్థికప్రగతికి అనువైన చర్యలను సవివరంగా ఈ వ్యాసపరిధిలో పేర్కొనుట సాధ్యంకాదు. అయినా కొన్ని ప్రధాన విషయాలను స్థూలముగా సూచించెదను. మనం పరిశ్రమలకొరకు ఎంతమోజుపడినా వ్యవసాయరంగమును నిర్లక్ష్యం చేయరాదు. ఒకవంక పట్టణాల పరిశ్రమల విషయంలో శ్రద్ధచూపుతూ, మరొకవంక గ్రామసీమలు వ్యవసాయాభివృద్ధి కొరకుకూడ కృషిచేయాలి. వ్యవసాయోత్పత్తులు పెంచాలి. మనదేశం వ్యవసాయదేశం అని చెప్పుకొంటూ ఆహారంకొరకు పారిశ్రామిక దేశాలపై నాధారపడే దుస్థితిని అంతమొందించాలి. లక్షలు కోట్లూ పెట్టుబడి అవసరమైన ప్రాజెక్టులు, పరిశ్రమలవిషయంలో మనకు సహజమైన యిబ్బందు లున్నాయి. మనదగ్గర సొమ్ముకొరత వున్నది. కాని మనుష్యశక్తి మనకు అపారంగా వున్నది. కాబట్టి చిన్నచిన్న నీటివనరులద్వారా, గృహపరిశ్రమలద్వారా ఉత్పత్తుల పెంచుటకు ప్రయత్నంచేయాలి. కొన్నాళ్ళపాటు ప్రజల జీవన ప్రమాణం పెంచడానికి పనికొచ్చే పనుల మీదనే దృష్టిని కేంద్రీకరించి అందమైన భవనాల నిర్మాణం—మొదలగు ఆడంబరాలు మానివేయాలి. ప్రతిపనిలో నూ రాశితోనే గాక నాణ్యంలో కూడా సంతృప్తికరమైన ఫలితాలు కల్గినవా అని ఆలోచించాలి. ముఖ్యంగా మన యువకులలో పాఠశాలనుండి కళాశాలకు అక్కడనుండి కార్యాలయానికి గుమాస్తాగిరికి పోదామనే మనస్తత్వంపోయి, చొరవ, త్యాగం అలవడాలి. చిన్నపరిశ్రమలవిషయంలో పంజాబు ఎన్నో సత్ఫలితాలు సాధించినది. మనయువకులు పట్టుదలతో కృషిచేసి మనమా స్థాయిని అందు కొనునట్లుచేయాలి.

రాయలసీమ అభివృద్ధి రాయలసీమప్రజానీకం దృష్ట్యేగాక యావదాంధ్రప్రదేశ్ శ్రేయస్సు దృష్ట్యా కూడా అవసరం. ముస్తఫా కెమాల్‌పాషాకుపూర్వం టర్కీని Sick man of Europe అనేవారు. అట్లాగే రాయలసీమ రుగ్మతలతో బాధపడుట మన రాష్ట్రాభివృద్ధికి ఆటంకం. కాబటి అచ్చటి అభివృద్ధి కార్యక్రమాలనుపటిష్టంచేయుట విషయంలో రాయలసీమప్రజానీకమేగాక ఆంధ్రులందరూ ఆసక్తి చూపగలరని నానమ్మకం. మన శాసనసభలో రాయలసీమ తరపున అనేకమంది ప్రజాసేవాతత్పరులు ఉత్సాహవంతులు అయిన ప్రతినిధులున్నారని నాకుస్వానుభవంవల్ల తెలిసిన విషయం. వీరందరి నిర్విరామకృషి ఫలితంగా రాయలసీమ కరవుకాటకాలకు దూరమై, అన్ని రంగాల్లో పురోభివృద్ధికాంచి, సిరిసంపదలతో తులతూగాలని ఆశిస్తున్నాను.

మధూదయం

(9 వ పేజీ తరువాయి)

"నిజంగా వస్తున్నాడా? అయితే ఎప్పుడు వస్తున్నాడు?"

"ప్రకృతీ యీ విరహంలో నువు నిజంగా పిచ్చిదానవై పోయ్యావు. నీరాజు ఎప్పుడు వస్తాడో నీకు తెలియదా? నేను చెప్పాలా. ప్రతి ఏటా వేయి కళ్ళతో ఆ శుభదినం కోసంఎదురు చూస్తూనే వుంటావు గదా. ఆ రోజు పేరు మర్చిపోయ్యావా? ఉగాది పేరే మర్చిపోయావా ప్రకృతీ?..."

"ఉగాది. అవును ఉగాది. బాగా గుర్తు చేశావు. నిజమే ఆ పేరు వినితేనే నామేను పులకరిస్తోంది. నా ఆశలు జీవంపోసుకుంటున్నాయి. అవును యుగయుగాలుగా యీ పుణ్యదినం వస్తూనే వుంది. చైత్ర శుద్ధపాడ్యమినాడు కదూ. ఓహో. ఎంత చల్లటి కబురు చెప్పావ్ ఫాల్గుణా. ఎంతటి చల్లటి కబురు చెప్పావ్."

ప్రకృతి పులకించింది. ఆ పులకరింతలో సిగ్గు దొంతరలలై మొగ్గ తొడిగాయి. ప్రకృతిలో ఆశలు చివుళ్ళు తొడిగాయి. ఆ చివుళ్ళు క్రమంగా పెద్ద వయ్యాయి.

ఇప్పుడు ప్రకృతి పచ్చని చీరకట్టి, పూవుల సొమ్ములు పెట్టుకొని, మేనికి సురభిళ గంధం పులుముకొని పెళ్ళి చూపులనాటి సిగ్గుల పెళ్ళికూతురిలా ముస్తాబయింది.

ఆ అందం చూచి ఫాల్గుణుడు మైమరిచి చూస్తుండి పోయ్యాడు.

"ఫాల్గుణా ఏడి? నా రాజు వస్తాడన్నావు ఏడి? నీ మాట నమ్మి నేను చూడు ఎలా అలంకరించుకున్నానో. ఆయన వచ్చాక ఆలస్యంకాకుండా పూదోనెలలో తేనెలు దాచాను. పిందెలలో షడ్రసాలను దాచాను. అన్నీ సిద్ధం చేసుకుంటే యింకా నారాజు రాడేం? నా రాజుకు వైతాళికులలా గీతాలుపాడే కోయిలలు కూడా రాలేదేం? ఎందుకింత ఆలస్యమైందంటావు ఫాల్గుణా?"

ఫాల్గుణుడు చిరునవ్వు నవ్వాడు.

"నీ వసంతుడు రాబోతున్నాడని నీ అందమే చెబుతోంది. ఇంక కొద్ది రోజులు ఆగు. వంది మాగధులతో సహా నీ వసంతుడు వస్తాడు. అయితే నీ తొందరలో ఒకటి మర్చావు ప్రకృతీ. ఈ రోజు పూర్ణిమ. నీవు మన్మథ పూజ జరపాలని మర్చావా? సృష్టికి మూలపురుషుడైన విష్ణుమూర్తి తనయుడేఆ మనోజుడు. ఈ సృష్టి యిలా అవిరామంగా సాగిపోవడానికి, యీ సమస్త జీవజాలమూ యిలా కలకాలమూ వర్ధిల్లడానికి యీ మానవాళి భవిష్యత్తుతో జీవించడానికి ఆకుసుమాయుధుడే మూలం. అటు చూడు అప్పుడే మానవులు వసంత నవరాత్రులు జరుపుతున్నట్టున్నారు. వెళ్ళు. నువ్వూ నిండు మనసుతో మన్మథ పూజచేసి ప్రియసమాగమాన్ని వాంఛించు."

ప్రకృతి పరుగున పోయింది. పత్రపుష్పాలు ఫల నివేదనలు అన్నీ సమకూర్చుకుని మన్మథ పూజ నారంభించింది మదనుని పూజలో లీనమైన ప్రకృతి ఒడలు గగుర్పొడిచింది. పూర్ణులలో వెచ్చదనం ప్రకృతి మదనుని పూల బాణాలకు గురియైంది. తాపమోర్వలేని ప్రకృతి కాంతకు రా... చెలికత్తె వింజామరలు తెచ్చి చల్లగా విసురుతోంది...

నవజీవనంతో, నవ చైతన్యంతో అందాల ప్రోవులా వున్న ప్రకృతిని చూచి ఫాల్గుణుడు చకితుడయ్యాడు.

నిరాశతో కృంగి కృశించిన యీ ప్రకృతిలో ఎంత మార్పు. కంటికి మింటికి ఏకధారగా ఏడ్చిన ఆ దుఃఖ మేమయింది! ఈ చైతన్యమంతా యిన్ని నెలలూ ఏ గుండెలలోతుల్లో దాచుకున్నావు ప్రకృతీ! ఈ కమ్మని మల్లెల తావి, యీ మామిడి చివుళ్ళ మెత్తదనం యీ చిన్నారి పొన్నారి వేప పూల సొగసు, ఆ మామిడి పిందెల రుచి యివన్నీ వదిలి నేనువెళ్ళి పోవలసిందేగా?... ఇవన్నీ వసంతుడి సొత్తు...

బాధగా మూల్గింది ఫాల్గుణుడి మనసు. అంతలోనే నిగ్రహించుకున్నాడు. తప్పు. ఏమిటిది? తను కోరేది యీ ప్రకృతి కళ్యాణమేగా. మానవాళిని చైతన్యవంతం చెయ్యడం కంటె తనకు కావలిందేమిటి?

పచ్చని పందిళ్ళు వేయించాడు. మామిడాకుల తోరణాలు కట్టించాడు. తలంబ్రాలుగా వేప పూలు సిద్ధం చేయించాడు. విందు చెయ్యడానికి చెరకు పానం సిద్ధం చేశాడు. పూల పల్లకీ, పక్షుల మంగళ వాయిద్యాలు అన్నీ సిద్ధంచేసి, సర్వాలంకార శోభితయైన ప్రకృతిని పెళ్ళి కూతుర్ని చేసి పీటలమీద కూర్చో పెట్టాడు. కోటి కోర్కెలతో వేయి ఆశలతో పెళ్ళి పీటల మీద కూర్చున్న ప్రకృతిని ఆమె ఆశలు సిద్ధించాలని, ఆమె కోర్కెలుఫలించాలని దీవించి, తాను చల్లగా తప్పుకున్నాడు ఫాల్గుణుడు

వసంతుని రాకతో ప్రకృతి నవజీవనాన్ని ప్రారంభించింది. ఆ ఆనందంలో వలపుల తియ్యదనం, విరహపు వగరుదనం, విషాదపు చేదుతనం అన్నీ మేళవించి అనుభవాల సమ్మిశ్రణంలా కలిపి, జీవితమంటే షడ్రుచుల సమ్మిశ్రితమేనని, యీ నిజాన్ని రుచిచూడ్డంలోనే మానవుని గొప్పతనం యిమిడి వుందని తెల్పుతూ ఉగాది పచ్చడితో మానవాళికి విందు చేసింది ప్రకృతి.

Bojat

కనీస వ్యయంతో
పంటచేలకు
సమృద్ధిగా నీరు
బొజాట్
ఇంజన్లతో
సులభ సాధ్యం

6 H.P. 650 R.P.M. | 5 H.P. 1500 R.P.M.
45 పైసల ఖరీదుచేసే ఒక లీటరు క్రూడాయిల్‌తో లక్ష లీటర్లపైగా నీటిని మీ చేలకు పంపు చేయుగలవు. అనగా ఒక ఎకరమునేలలో రెండు దుక్కుల వర్షపాతమునకు సమానము.
అనుభవజ్ఞులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో, బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ 649 — 1958 మేరకు నిర్మింపబడిన మా బొజాట్ ఇంజన్లు, సాంకేతికంగా నిర్దుష్టమైన నిర్మాణము కలిగి, ఎలాంటి క్లిష్ట పరిస్థితులలో నైనా మన్నికగా, చిరకాలం పనిచేసి, మీ పెట్టుబడికి ఎన్నోరెట్లు ఆదాయాన్నిస్తాయి.
మీ నీటి తోడకపు సమస్యలను మా సాంకేతిక శాఖతో సంప్రదించి ఉచిత సలహాలను పొందండి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే తక్కావీ రుణముల క్రింద కొనుగోలు చేయుబడుటకు ఆమోదింపబడినవి. ఇతర వివరములకు :
బొజాట్ అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్
ఆఫీసు అండ్ వర్క్సు : ఎనికేపాడు—విజయవాడ—5 ఫోన్ నెం. 8433, 8432
డీలర్‌షిప్‌కు వ్రాయండి

సౌమ్య సంవత్సర శుభాకాంక్షలు
క్రొత్త సంవత్సర ప్రారంభంలో మేము
సరికొత్త రేడియోను మీకు అందిస్తున్నాము-
RADART
RADIOS

5 వాల్వులు, 4 బ్యాండ్లు, 2 స్పీకర్లు
పూర్తి ఎ. సి. రేడియో.
చూపులకు ఇంపుగా, కొత్త డిజైనుతో అన్నివిధాలా నవీనమైన రేడియో
మీ గృహాల్లో నవశోభను, మీ అందరికి నూతన ఆనందాన్ని సమకూర్చే కొత్త రేడియో.
మోడల్ 694. రూ. 328/-
అయినా అందరికీ అంద బాటులో వుండే రేడియో
రాడార్ట రేడియోలు, ట్రాన్సిస్టర్లు, చిన్న పెద్ద-అన్ని రకాలునూ
అలాగే సీమెన్స్ రేడియోలు
ధరలు రూ. 165 నుండి రూ. 993 వరకూ
25 సంవత్సరాల సాంకేతిక అనుభవముతో
ఈస్టర్న్ ఎలక్ట్రానిక్స్ (ఢిల్లీ) ఫరీదాబాద్
వారిచే తయారు చేయబడినవి
బ్రాంచిఆఫీసులు : 126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్.
70, మౌంట్ రోడ్, మద్రాస్.
మీ దగ్గరలోవున్న రేడియో షాపులో మా సరికొత్త రేడియోలను చూడవచ్చును.

చీడల నిర్మూలన చరిత్రలోనే అగ్రస్థానం వహించినది :
ఈ ఉగాది శుభదినమున
మా రైతు సోదరులందరికి ఒక శుభవార్త!
★ కొత్త ప్రొడక్టు
★ కొత్త ప్యాకింగులో!
ENTOMA
ఎంటోరిన్ - 25
25% ఎండ్రిన్ గల చిక్కని
ద్రవంగా చేయవచ్చును
250, 500 గ్రాములలోను
1 లీటరు 5 లీటర్ల ప్యాకింగులలోను లభించును.
తయారుచేయువారు :
ఇన్‌సెక్టిసైడ్స్ & అలైడ్ కెమికల్స్
"నారాయణపురం"
వేలచ్చేరిరోడ్, :: :: మద్రాసు - 45.
మరియు
ఎన్‌టోమా ఇన్‌సెక్టిసైడ్స్ అండ్
అగ్రో - కెమికల్స్ (కేరళ)
ఇండస్ట్రియల్ ఎస్టేట్,
ఒలవకోడ్, :: :: పాలఘాట్ - 2.

దూరపుకొండలు

శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు

“...తర్వాత..?” అంది విశాలాక్షి కనుబొమలెత్తి.

రామలక్ష్మి బరువునంతా గుండెల్లోంచి తుడుచుకున్నట్లు బయటకు తేలిగ్గా నవ్వేసింది.

“ఏముంది? ఆయన బయటకుపోయిన టైము చూసుకుని, సామాను తీసుకుని, నేను రైలెక్కేశాను. ....నీ దగ్గరకు వచ్చి వాలాను” అంది.

విశాలాక్షి నిట్టూర్పు ఆపుకోలేకపోయింది. “అతను ఇంటికి తిరిగి వచ్చి నువ్వు కనబడక గాబరా పడే దృశ్యాన్ని వూహిస్తుంటే నీకు బాధగా లేదూ?” అనడిగింది.

రామలక్ష్మి తల అడ్డంగా వూపింది. “లేదు ముమ్మాటికీ లేదు. నా విలువ ఆయనకుతెలిసి రావాలి. నేను తన గురించి ఎంత కుమిలికుమిలి ఏడ్చానో, తనూ నాగురించి అంత కుమిలి కుమిలి ఏడవాలి. స్త్రీ అంటే ఏమిటనుకున్నాడు? విశాలా! కాలేజీలో చదువుకున్నప్పుడు మనం కన్న కలలన్నీ కలలు గానే వుండిపోయాయి. ఒక్క కోరిక తీరలేదు. ఆత్మ హత్య చేసుకుందామని ఎన్ని సార్లనుకున్నాను. అబ్బా! ఈ సంసారం సాగించడం నావల్ల కాదు. ఈ చిత్రవథ నే ననుభవించ లేను. అంతకన్నా ఒంటరిగా జీవితాంతం గడపడం ప్రిఫర్‌చేస్తాను. ఉయూష్ డామ్ వెక్స్‌డ్ విల్‌డట్ ఫెలో. వింటున్నావా?”

“వింటున్నాను. ప్రయాణ బడలికతో వున్నావు. శుభ్రంగా స్నానంచేసి కాసేపు విశ్రాంతి తీసుకుందాం పద.”

విశాలాక్షి రామలక్ష్మిని రెక్క పుచ్చుకుని లోపలకు తీసుకు వెళ్లింది.

మధ్యాహ్నం ఒ గంట పడుకుని నిద్రలేచి, కాఫీ కలుపుకుందామని కిచెన్‌లోకివస్తుంటే తలుపు చప్పుడు వినిపించింది విశాలాక్షికి. తెరిచి చూసేసరికి ఆప్తమిత్రురాలు రామలక్ష్మి.

తనని చూస్తూనే చేతుల్తో చుట్టేసి కావురుమంది.

విశాలాక్షికి అర్థం కాలేదు. ఆమెతెచ్చుకున్న సూట్‌కేసు మెల్లిగా లోపలపెట్టాక సోఫాలో స్నేహితురాల్ని ప్రక్కన కూర్చోపెట్టుకుని సంగతేమిటని అడిగింది.

రామలక్ష్మి చెప్పిన కథ ఇది:

తన భర్త ఆనందరావు నిజ స్వరూపం పెళ్ళయిన మొదటి అయిదారు నెలలూ తెలియలేదుగానీ, తర్వాత నిమ్మదినిమ్మదిగా బయటపడుతూవచ్చిందిట. అతను కంట్రాక్టరు. ఉదయమే నాలుగు గంటలనుండీ హడావిడిగావుంటాడు. అర్థరాత్రి పన్నెండు గంటలలోపుఇంటికి వచ్చి ఎరుగడు. ఎన్నో పన్నా, వ్యవహారం, టెండర్లు అంటూ వుంటాడు. ఆ సూపర్‌వైజర్ వచ్చాడు. ఈ ఇంజనీరు వచ్చాడు అని, వేళగాని వేళ పరుగెత్తుకుపోతూఉంటాడు. అతను రోజూ క్లబ్బులో డబ్బెట్టి పేకాడుతాడని ఆమెకు తెలిసింది. అంతేకాదు అవకాశం వచ్చినప్పుడల్లా డ్రింక్ చేస్తూ వుంటాడు. ఆ అవకాశాలు అనేక రూపాల వస్తూవుంటాయి. ఏ ఇంజనీరుకో పార్టీ ఇవ్వాలంటాడు. దానివల్ల అనేక లాభాలున్నాయంటాడు. మధ్య మధ్య గుర్రప్పందాలాడుతూ వుంటాడు. ఏదో విన్ అంటాడు, ప్లేస్ అంటాడు. ఫోర్‌కాస్ట్ అంటాడు, జాక్‌పాట్ అంటాడు. ఇన్ని వ్యసనాలున్నవాడికి ఆ ఒక్కటే వుండకుండా ...తనెప్పుడూ బయట పడలేదుగానీ, వుండే వుంటుంది....

కథ అంతవరకూ చెప్పాక “విశాలాక్షి” అసలు విషయం వదిలేశావు. నిన్ను సరిగ్గా చూస్తాడా?” అనడిగింది.

రామలక్ష్మి ఆ ప్రశ్నకు సమాధానంచెప్పటానికి కొంచెం వ్యవధి తీసుకుంది. “ఇవన్నీ జరక్కపోతే నేను దీన్ని గురించి ఆలోచించగలిగివుండేదాన్ని, ఇప్పుడు నాకా అవకాశం లేకుండా పోయింది. అతను నాకిష్టంలేని పనులు ఎన్నోచేస్తున్నాడు. ఆ మాటకొస్తే అతను చేసే పనుల్లో ఒక్కటీ నాకిష్టంలేదు. నా భర్త పేకాడతాడంటే నాకు ఎలర్జీగావుంటుంది. నా భర్త తాగుతున్నాడంటే నావళ్ళంతా తేళ్ళూ, జెర్రులూ పాకుతున్నట్లుగా వుంటుంది. అతను బుద్ధిమంతుడుగా వుండాలి. నా కొంగు పట్టుకుని అహర్నిశలూ తిరుగుతూ వుండమని నేననుగానీ నాకు సంతృప్తికలిగేలా అతను ప్రవర్తించాలి. మామధ్య ఇది జరగటంలేదు. కాబట్టి నేను ప్రతిరోజూ జగడం వేసుకుంటాను. లేకపోతే నిద్రమాత్రలు మింగి చచ్చిపోతానని అరుస్తాను. అతను ఎక్సయిట్ అవుతాడు. నేనూ అవుతాను. శత్రువులకన్నా హీనంగా మాట్లాడుకుంటాం. ఇలా జరిగిపోతోంది మా జీవితం.”

రామలక్ష్మి స్నానానికి వెళ్ళాక విశాలాక్షి ఆలోచిస్తూ సోఫాలో కూర్చుంది. ఆమె పెదవులమీద చిన్న మంద హాసం ఉదయించింది.

ఆ సాయంత్రం జీపులో ప్రభాకర్ ఆఫీసు నుంచియింటికి తిరిగి వచ్చే సరికి భార్యతో బాటు మరో స్త్రీ కూడా వుండటం చూశాడు.

“ఈమె నా డియరెస్ట్ ఫ్రెండ్ రామలక్ష్మి. చాలాకాలమ్మైనాక నామీద దయవచ్చివచ్చింది” అని పరిచయం చేసింది.

వాళ్ళిద్దరూ ఒకరికొకరు నమస్కారం చేసుకున్నాక, ఆమెవైపోసారి తేరిగా చూసి, తన గదిలోకి వెళ్ళిపోయాడతను

ఒ పొగాకు కంపెనీలో బైయర్‌గా వుంటున్నాడతను. జీతం దాదాపు రెండువేలుంటుంది. పైన ఎంతయినా రావచ్చు. అది సీజన్‌మీదా, అతని శక్తి సామర్థ్యాలమీదా ఆధారపడివుంటుంది. పైగా జీపు చేతిలోవుంటుంది ఇంకా ట్రావెలింగ్‌లో ఎయిర్ కండిషన్ ఎలవెన్సులూ ఇతర సౌకర్యాలూ చాలా వున్నాయి.

భర్తకి కాఫీ తీసుకుని, విశాలాక్షి లోపలకు వెళ్ళింది. ఒ పావు గంట గడిచాక ప్రభాకర్ ఎటాచ్డ్‌బాత్‌రూమ్‌లో ముఖం కడుక్కుని, డ్రెస్ చేంజి చేసుకుని హాల్లోకివచ్చాడు.

“మీరు వెళ్ళిరండి. నేనీ పూట రామలక్ష్మి ఆలా బయటకు వెళ్ళివస్తాను” అంటోందివిశాలాక్షి.

అతని భారీ విగ్రహం, చకచక అడుగులు వేసుకుంటూ వెళ్ళి జీప్‌లో స్టీరింగ్‌ముందు కూర్చుంది. జీప్ కదిలి వెళ్ళిపోయింది

రామలక్ష్మి ఏదో అడుగ బోయిపూరుకుంది

అమె మనోభావాన్ని కనిపెట్టినట్లుగా విశాలాక్షి “ఆయనతాలూకు ఒ ఫ్రెండింటికివెళదామని, ఉదయమే పోగ్రాం వేసుకున్నాం. పెద్ద అర్జెంటేంకాదులే పద. డ్రెస్‌చేసుకొని తయారవు. అలా సినిమాకి గానీ, షికారుగాని పోయివద్దాం” అంది.

పదిపదిహేను నిమిషాలు గడిచాక యిద్దరూ బయటికొచ్చారు. విశాలాక్షి ఇంటిని లాక్ చేసింది. భర్త దగ్గర డూప్లికేటు కీవుంటుందిట. పనిపిల్ల వాళ్ళు వచ్చేవరకూ బయట వసారాలో కూర్చుని వుంటుంది.

కొంత దూరం నడిచి యిద్దరూ ఒ టాక్సీని ఆపి, అందులో ఎక్కి కూర్చున్నారు.

“నీ హజ్బెండ్‌తో ఎప్పుడన్నా బయటకు వెడుతుంటావా? ఇలా అడుగుతున్నందుకు ఏమీ అనుకోకు” అంది విశాలాక్షి నవ్వింది.

“బహుశా” అంది రామలక్ష్మి కొంచెంగా నవ్వి. “వారు చేసే పన్లన్నీ నేను హర్షించివుంటే మా జీవితంలో యిలాంటి సందర్భాలు చాలా తటస్థ పడి వుండేవి.

విశాలాక్షి మరేమీ తర్కించలేదు.

వాళ్ళు సినిమానుంచి తిరిగి వచ్చే సరికి పది దాటిపోయింది. ప్రభాకరే వచ్చి తలుపుతీశాడు. “నేను భోజనం చేసేశానోయి ఆకలేస్తుంటే. మీరిద్దరూ కానివ్వండి” అన్నాడు.

విశాలాక్షి భర్తముఖంలోకి చూసింది.

ఆ సమయంలో వాళ్ళిద్దరి ముఖాల్లోకి చూసిన రామలక్ష్మికి ఒకరికళ్ళల్లోంచిమరొకరి కళ్ళకు ఎనలేని ఆప్యాయత ప్రవహిస్తున్నట్లనిపించింది.

స్నేహితురాళ్ళిద్దరూకబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేశారు.

విశాలాక్షి ఆమెకుపక్క హాల్లో అమర్చింది. అప్పుడు పదకొండు కావస్తోంది. విశాలాక్షి “ఒక్కదానివే పడుకోగలవా? తోడు పడుకోమంటావా?” అన్నది నవ్వుతూ.

“ఛా, పోవే” అంది రామలక్ష్మితనూనవ్వేసి.

“అయితే సరే. గుడ్‌నైట్” అని చెప్పి విశాలాక్షి వెళ్ళిపోయింది.

రామలక్ష్మి ప్రక్కమీద పడుకుని కాసేపు ఆటూ ఇటూ పొర్లింది గానీ, ఎంతకూనిద్ర రాలేదు. గుబులుగా, దిగులుగా, అసంతృప్తి వుంది. ఒక్కసారి తన జీవితాన్ని తల్చుకుంటే భయంవేసింది. తను పుట్టింటికి వెళ్ళివుంటుందని భర్త అక్కడకు వెళ్ళి చూస్తాడు. కనిపించ దక్కడ. ఇహ అందరకూ కంగారు పుడుతుంది. నానారభస.

తను మొండిగావుండాలనుకుంది. ఎంత బాధ పడింది. ఎంత హింస అనుభవించింది. తను న్యాయం కోసం పోట్లాడుతోంది. తన వెనుక తరతరాల చరిత్రవుంది. ఇది యుగయుగాల సత్యం

ప్రక్కగది తలుపు తెరిచినట్లయింది. ఆమె తల త్రిప్పిచూసేటంతలో హాల్లో లైటు వెలిగింది. గోడ దగ్గర ప్రభాకర్ కనిపించారు. కంగారుగా లేచి కూర్చుంటున్న ఆమెనుచూసి “డిస్టర్బ్ చేశాను. సారీ. ఎంతకూ నిద్ర పట్టడం లేదు. ఇందాక ఇక్కడ రీడర్స్ డైజెస్ట్ పెట్టాను. తీసుకెడదామని.” అంటూ దగ్గరగా వచ్చాడు. ప్రక్కనే ఉన్న సోఫామీదకు వంగి పుస్తకం అందుకుంటూంటే అతనిముఖం కనిపించింది. కళ్ళు ఎర్రగా ఉండి, ఏమిటోగా వుంది అతని ముఖం. తన ప్రక్క మంచినడిచి

(మిగతా 12 పేజీలో)

ఆగ్నేయాసియాపై బౌద్ధవాఙ్మయప్రభావం

రచన: ప్రేమ్ పురాఛత్ర
(థాయిలాండు రాయబారి)

బౌద్ధ మతానికి భారతావనిలో స్థానం లేకుండా పోయినప్పుడు అది సింహళద్వీపంలో ఆశ్రయం పొందింది. అక్కడనుండి బుద్ధుని సందేశం సువర్ణ ద్వీపకల్పమైన థాయిలాండుకు వ్యాపించింది. ఏడు శతాబ్దాలక్రితం బౌద్ధ సన్యాసులు లంకనుండి సుఖోదయ పాలిస్తున్న థాయి రాజ్యానికివెళ్ళి యీమతాన్ని అక్కడ స్థాపించడానికి ఎంతో సహాయ మొనర్చారు. థాయి ప్రజలలో అనేకమంది ఈమతాన్ని అనుసరించడం ప్రారంభించారు. థాయిలాండులో ఈ మతం ఈనాటికీ ప్రధానమైన మతంగా విలసిల్లుతున్నది. సింహళంతో ఏర్పడ్డ ఈ తొలిసంబంధాలు థాయి ప్రజలకు గర్వకారణమైనవి. అనంతరం లంకలోని బౌద్ధులకు చెడ్డరోజులు ప్రాప్తించినప్పుడు “సియాం నికాయశాఖ” నెలకొల్పడంలో థాయి బౌద్ధులు తోడ్పడ్డారు. ఈ శాఖవలన లంకకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాయి.

ఆగ్నేయాసియాలోని ... బర్మా, కాంబోడియా, లావోస్, థాయిలాండ్‌లలోని థెరవాదా బౌద్ధులు సింహళ బౌద్ధులలోపాటు బుద్ధుని ప్రవచనాలుగల పవిత్ర గ్రంథాల పట్ల అభిమానం ప్రదర్శించారు.

‘త్రిపిటక’ గ్రంథం మహా విజ్ఞానసంపత్తి నిండిన ఉద్గ్రంథం ఈ మూడు విభాగాలు — వినయపిటిక, (క్రమశిక్షణగ్రంథం), శుద్ధాంత పీఠిక (ప్రవచన గ్రంథం), అభిధామ పిటిక (తత్వ గ్రంథం) — ఆ ప్రాంతాల వ్యవహార భాషలలోకి అనువదించబడ్డాయి.

బౌద్ధ సాహిత్య పరిశోధనకై కృషిచేసే ఔత్సాహికులు ఆ మూడింటిని కూలంకషంగా పఠించారు. ఆ మూడింటి ప్రభావం “సంఘ” సభ్యులకు, పండితులకు మాత్రమే పరిమితం. ఐహిక వ్యవహారాలలో మునిగితేలే ప్రజలంపైన పరోక్షంగా వాటిప్రభావముంది.

ఆగ్నేయాసియాలోని, టిబెట్, చైనా, కొరియా, జపాన్‌లోని బౌద్ధులలో ‘ధర్మపదం’ సుప్రసిద్ధమైనది

పాలీరచనల ఉత్కృష్టత

తాత్విక, జ్ఞాన ప్రకాశంతో భాసిస్తున్న ఈ పాలీ రచనలు దాదాపు అన్ని భాషలలోకి అనువదించారు. అవి సామాన్యమానవుని హృదయాన్ని కూడా కదిలించి వేశాయి.

“అసత్యంలో సత్యాన్ని అన్వేషిస్తారు. దానినే సత్యమనుకొని భ్రమిస్తారు. దుష్ట యోచనా పథాలలో విహరించేవారు ఎన్నటికీ సత్యాన్ని చేరుకోలేరు”—ఇందులోని భావం సామాన్య మానవునిలో తీవ్రమైన ఆలోచన రేకెత్తించి అతనిని సవాలు చేస్తుంది. ఒక్కొక్కప్పుడు వాటిలో సంహా ఉంటుంది:

“చెడు నన్ను చేరదను ధీమాలో చెడ్డ కార్యాలను గూర్చి అలక్ష్యం చేయకు. నీటి చుక్కలు నిరంతరం పడుతూండడం వలన నీటి పాత్ర నిండిపోతుంది. అదేవిధంగా అవివేకి కొంచెం కొంచెంగా తనను చెడుతో నింపుకొంటాడు” దుష్టకార్యాల వల్ల కలిగే ఫలితాన్ని గూర్చి ఇలా హెచ్చరిక చేస్తాయి:

‘ఆకాశంలోగాని, సముద్ర మధ్యంలోగాని, కొండగుహలలోగాని, భూమిపై మరెక్కడా కూడా దుష్టకార్యాల ఫలితాల శృంఖలాల నుండి విముక్తి పొంది నివశించగల స్థానం దొరకడం దుర్లభం.’’

సులభగ్రాహ్యమైన పరమ సత్యాలను ఎలా బోధించారో చూడండి— “తన అవివేకిత్వాన్ని అర్థం చేసుకొన్న అవివేకి ఆ మేరకు వివేకవంతుడే. కాని తను వివేకవంతుడ్నని విడిసి పడే అవివేకి నిజంగా అవివేకే.’’

‘మిళింద ప్రశ్నావళి, సోలాశపన్హా (16 ప్రశ్నలు) వంటి ఇతర పాలీ గ్రంథాలను వ్యవహార భాషలలోకి అనువదించారు. వాటిని ప్రజలందరు సులభంగా గ్రహించవచ్చును. అటితా ప్రశ్నలు ప్రస్తుత కాలానికి కూడా వర్తిస్తాయి. ఉదాహరణకు:

“ఏది కారణంగా ఈ ప్రపంచం అంధకారంలో మ్రగ్గుతున్నది? అది వివేక నేత్రంతో ఎందుకు చూడలేక పోతున్నది? ఏ బంధం వారిని ఆవిధంగా బంధిస్తున్నది? వారికి ముప్పు కలిగించే అపద ఏమిటి?” ఈ ప్రశ్నలకు బుద్ధుడు ఇలా జవాబిచ్చాడు: “అజ్ఞానం చేతనే మానవులంతా తమస్సులో జీవిస్తున్నారు. వివిధరకాలయిన కాంక్షలచే, అలసత్వంచే వారు వివేకాన్ని కోల్పోతున్నారు. మనస్సులోని తీరని పిపాసే వారిని బంధిస్తున్నది.. అంతులేని దుఃఖమే వారికి రానున్న అపద.’’

విశుద్ధమార్గం

మరొక ప్రసిద్ధ బౌద్ధ గ్రంథం సింహళం నుండే వెలువడింది. అది “విశుద్ధ మార్గం” అనే ఉద్గ్రంథం. దీనిని బుద్ధఘోష అనే బౌద్ధుడు 1500 ఏళ్ల క్రితం సింహళంలో రచించాడు. త్రిపిటకపై అద్భుతమైన వ్యాఖ్యానం ఇది బౌద్ధసాహిత్యంలో ఇది పరమోత్కృష్టమైన ఉద్గ్రంథం.

అనేక భాషలలోకి దీనిని అనువదించారు. ఆగ్నేయాసియాలో మేధావులపై ఈ గ్రంథానికి చెప్పుకోతగ్గ ప్రభావం కలదు. ఏకాగ్రత సాధించడానికి 40 పద్ధతులను రచయిత ఆ గ్రంథంలో వివరించారు. ఈ పద్ధతులు ఆధారంగాఆగ్నేయాసియాలో బౌద్ధులుజీవనం గడిపారు. మహానిర్వాణం ముందు బుద్ధభగవానుడు ప్రియతమ శిష్యుడైన ఆనందుకు ఇలా ఉపదేశించారు:

“ఆనందా! నీకు నీవే విజ్ఞాన జ్యోతివి. నీలోని దివ్యజ్యోతులను నీవే వెలిగించు. నీకు నీవే శరణం పొందు. మరే ఇతర ఆశ్రయాలను ఆకాంక్షించవద్దు. సత్యమే నీకు వెలుగు నిచ్చే పరంజ్యోతి. దానినే శరణం పొందు. ‘సత్యం శరణం గచ్ఛామి’. నిన్ను తప్ప ఇతరుల నెవ్వరినీ శరణు వేడకు.’’

ఈ సందేశమే సమకాలీన థాయి కవిని ఈవిధంగా వ్రాయడానికి ప్రేరేపించింది:

“మానవుడు తన రూపంలో దైవాన్ని సృజించి ఆయనకు మహోసంజనిత శక్తిని కల్పించాడు. ఈ కల్పనలో ఒక అంధ విశ్వాసం పెట్టుకొని జీవిస్తున్నాడు. దైవం పైన గాని, తన విధిపైన గాని ఎవ్వరూ ఆధారపడ కూడదు. తనపైన తాను ఆధారపడాలి. మంచికిగాని, చెడుకిగాని తన జీవిత గమ్యాన్ని తీర్చిదిద్దగల దివ్యశక్తి మనిషిలోనే అంతర్నిహితమై ఉంది. ఇతర మనుష్యులు, దైవం సహాయం లేకుండా తాను చేసిన కార్యాల ఫలితాలు తానే అనుభవించాలి.

మంచి వలన మంచి లభిస్తుంది. చెడు వలన చెడు ప్రాప్తిస్తుంది. ఇవే—ఈ మంచి చెడులే ఈ పుణ్య పాపాలే—మానవ హృదయంలో స్వర్గనరకాలు సృష్టిస్తాయి. ఇదే మనిషిని నడిపించే కర్మ సిద్ధాంతం. ఇదే బుద్ధభగవానుడు ప్రవచించిన చిరంతన సత్యం.’’

జాతక కథలు

ఆగ్నేయాసియాలోనూ, బర్మా, కాంబోడియా, లావోస్, థాయిలాండులలో బాగా ప్రసిద్ధి కెక్కిన బౌద్ధసాహిత్యము జాతక కథలు. 550 వరకున్నాయి. హాస్యం, విజ్ఞానం, ఇంగితజ్ఞానాన్ని మేళవించి వ్రాసిన ఈ కథలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ఆసక్తి జనింపచేశాయి. ఈ కథలన్నింటికే ఒకే లక్ష్యం ప్రజలంతా గ్రహించేవిధంగా బౌద్ధ నీతినివెల్లడించడం. పూర్వజన్మలో బోధిసత్వునిగాఎలుక, కోతి, ఏనుగు, బీదవాడు, ఋషిసత్తముడు, రాజుగా అవతారమెత్తిన ఘట్టాలకు ఈకథలు సంబంధించి ఉన్నాయి. ఈ కథలలో అరణ్యాలు రాజప్రాసాదాలు, విపణులు, వివాహాలు ఇళ్ళు, వ్యభిచార గృహాలు గూర్చి వర్ణించారు. ఏజాతికి భాషకు చెందిన ప్రజల మనస్సులనైనా ఈ కథలు రంజింపచేస్తాయి వారి హృదయ అంతరాలను స్పందింపచేస్తాయి ఆగ్నేయాసియా బౌద్ధులకు చిన్న తనంనుండి ఈ కథలు పరిచయమే వారి...

(మిగతా 12 వ పేజీలో)

ఉగాది ప్రసాదం — జి. విశ్వేశ్వరరావు



మా హృదయపూర్వకమైన
ఉగాది అభినందనలు



మా బల్బులు కొత్త ఆకర్షణీయమైన అద్దపుషైలులో దొరకును.

దక్షిణ ఇండియాకు సోల్ ఏజంట్లు:

రేవతి ఏజన్సీస్

4, స్ట్రింగర్ వీధి,
జి. టి. మద్రాసు-1.
ఫోన్: 2 879
Telegram: "BIJBULB."

వాయిదాలలో ట్రాన్సిస్టరు



చిరునామా — 69 నంబరు 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు ధర రు. 165 నెలకి రు. 10—వాయిదాలలో ప్రతి చోటుకు గ్రామానికి సప్లయి చేస్తాము.

TA-TA SALES.
Kolhapur Road, Delhi-7.

దూరపు కొండలు

11వ పేజీ తరువాయి

వెళ్ళినప్పుడు ఒక విధమైన వాసన వేసినట్టు యుండి తనకు అలవాటయినవాసన. పుస్తకం తీసుకుని ఆమె వంక తిరిగి "థ్యాంక్స్" అని స్విచ్ ఆపేసి, మళ్ళీ గదిలోకి వెళ్ళిపోయాడు.

రామలక్ష్మి మెల్లగా కోలుకుంది. దిగ్భ్రమ తొలగింది. అలను తాగాడా? ఇందాక తాగావే వున్నాడుగా. గదిలో భార్య ఎదుట తాగడా?

ఆమె శరీరం జలదరించింది. తన భర్త ఎన్ని వ్యసనాలు చెయ్యనీగానీ—ఇలాంటి గడవ అవలేదే. ఇంటిలో వాటి స్పర్శ సోకినా ఏకటం ఏమయి వుండేదో.

ఏమయి వుంటుంది? ఆమెకు నవ్వువచ్చింది. ఇంతకన్నా తీవ్రమైన పరిణామం ఏముంటుంది?

ఆమెకు ఏ అర్ధరాత్రికోగాని నిద్ర పట్టలేదు.

వారం రోజులు గడచిపోయాయి. రామలక్ష్మి స్నేహితురాలి యిల్లు పరాయిదిగా ఎప్పుడూ అనుకోలేదుగాని, అక్కడి పరిస్థితులు చూసే చికితురాలవుతూ వచ్చింది.

ప్రభాకర్ తరుచు రాత్రుళ్ళు యింటికి ఆలస్యంగా వస్తూవుంటాడు. ఎంతరాత్రప్పుడు వచ్చినా విశాలాక్షి ఏమీ జరగనట్టు మామూలుగా తలుపుతీస్తుంది. వాళ్ళు మామూలుగానే మాట్లాడుకుంటారు.

ఒకసారి అడిగేసింది "మావారు కూడా యింటికి రాత్రుళ్ళు ఆలస్యంగా చేరుతూంటారు ఇదుమంటూనే"

విశాలాక్షి తల వూపింది.

"ఎందుకలా ఆలస్యం?"

"బహుశా ఫ్రెండ్స్‌తో పేకాడుతూవుంటారేమో. నే నడగను. (గుచ్చి గుచ్చి) రామలక్ష్మి స్నేహితురాలివంక ఆశ్చర్యంగా చూసింది. "ఈ విషయం యింత తేలిగ్గా ఎలా తీసుకుంటున్నావు?" అన్న ప్రశ్న వుంది అందులో.

కొంచెం ఆగి విశాలాక్షి నవ్వుతూ అంది. "ఎప్పుడన్నా పండుగ రోజున, మాయింట్లోనే ఫ్రెండ్స్‌తో పేక వేసుకుని కూర్చుంటారు. అప్పుడప్పుడూ తెల్లవార్లూ నిద్ర లేకుండా కూడా ఆడుతూ వుంటారు."

విశాలాక్షి రామలక్ష్మికి అర్థం కాలేదు.

"నువ్వేమీ అనుకోకపోతే మరో ప్రశ్న. మీవారికి డ్రింకింగ్ హేబిట్ కూడా వున్నట్టుంది."

"ఉంది. ఏ రాత్రుళ్ళు ఒకటి రెండు పెగ్స్ తీసుకోనిదే ఆయనకు నిద్ర పట్టదు. బాటిల్స్ మాగదిలో అల్మైరాలోనే వుంటాయి.

రామలక్ష్మి విద్యుద్ఘాతం తగిలినట్టు అయిపోయి, మరింకేమీ ప్రశ్నలు వేయలేనిదశకు వచ్చేసింది.

ఈ సంఘటనలు జరిగిన రెండు రోజులకే ప్రభాకర్ తన స్నేహితులకు యింట్లో మంచి పార్టీ యిచ్చాడు. వంట వాడిని పెట్టాడు. రెండు కోళ్ళు కోయించాడు. నాలుగు బాటిల్స్ ఫారిన్ ఒపెన్ చేశాడు. గదింతా పువ్వులు, పేకముక్కలు. అర్ధరాత్రి వరకూ పార్టీ యమ్మెంగా సాగింది.

రామలక్ష్మి ఎంత తరచి చూచినా విశాలాక్షిలో ఏమీ మార్పు కనబడలేదు. చెక్కు చెదరకుండా, నిశ్చలంగా వుంది. పై పెచ్చు అవసరం వచ్చినప్పుడు కాస్తో కూస్తో సహాయం చేసేది.

కలగా, అద్భుతంగా, అసహ్యంగా వుంది రామలక్ష్మికి.

మరునాడు స్నేహితురాలి బుజాలు పట్టుకు కుదిపేసింది. "ఎట్లా టాలరేట్ చేస్తున్నావే యీ జీవితం? ఆర్ యు హేపీ? నిజంచెప్పు. ఆర్ యు హేపీ?"

విశాలాక్షి ఏ చలనం లేదు. ఆమెలో బాధ లేదు. ఆమెలో ఆశ్చర్యం లేదు. ఆమెలో అర్థం కాని తనం లేదు.

"కూర్చో, చెబుతాను" అంది నిమ్మదిగా. స్నేహితురాల్ని పక్కన కూర్చో పెట్టుకుంది.

"ప్రపంచంలో యిదివరకు జరగని అనేక విషయాలు యిప్పుడు జరుగుతున్నాయని ఒప్పుకుంటావా?"

రామలక్ష్మి ఆలోచిస్తోంది.

"వర్ణాంత వివాహాలు, వితంతువివాహాలు, విడాకులు...యివన్నీ కాలక్రమంలో సహజమైన స్థితి కంగా వుండటంలోంచి సహజంగా వుండే స్థితికి వచ్చాయి. అలాగే యీ సంసార సమస్యలు.

"చూడూ. నేను ఎన్నో ఎక్సెంట్రిక్ ఫామిలీస్ చూశాను. బార్యాభర్తలిద్దరూ కలిసి క్లబ్బుకి వెడతారు. భార్యలు కూడా తాగుతారని కాదు. అలాంటి పని చేస్తూంటే పక్కన కూర్చోవటం అప్పులోంచి ఫేషన్‌లోకి వచ్చింది. అలాగే రేసెస్‌కూ, పేకాట మొదలైనవాటికి కూడా యీ కాంబినేషన్ అలవాటయిపోయింది. మా వాడు యిప్పుడేదో తప్పుచేస్తున్నాడని బాధ పోయింది. [illegible] మనసుకుంటున్నాను. డబ్బులాడి, పేకాటలో కలలు కల్పుకుంటే ఆశంతోటిప్ప, జీవితాలు సరకం కానటం మిప్ప వేరే ప్రయోజనం వుండదు బహుశా. ఎన్నో కుటుంబాలు చూశాను. అన్నీ యిలాగే వుంటున్నాయి. వాళ్ళకు వృత్తిలోగానీ, సంపదలోగానీ, హోదాలోగానీ, సుఖసంతోషాలలోగానీ లోటు లేదు. అలాంటివాడు దొరికినప్పుడు అలాగే ప్రవర్తించాలి. రోజుకో సంఘాల సమరం చెలరేగేటట్టు చేస్తావా? అది విశాలత్వం అని వారనుకుంటే—అందులోంచి వారిని యివతలకు మనుష్యుల్ని చేయటానికి ప్రయత్నించి సాధిస్తావా? కాపురాలు విడిచి పారిపోతావా? మొగుళ్ళని మార్చేస్తావా?

"నీ జీవితానికి దారి యిదని నేను చెప్పను. లొంగి పొమ్మనీ సలహా యివ్వను. మమ్మల్ని అనుసరించమని సూచనలు చెయ్యను. కానీ, యివన్నీ చెయ్యకుండా ఏం చేస్తావు? పారిపోతావు, తిరిగి వెడతావు, మళ్ళీ పారిపోతావు. మళ్ళీ తిరిగి వెడతావు.

"ఇలా ఎన్ని సార్లు?

"మార్పు లేకపోవటం కన్నా మనమే మారితే మంచిది కదూ.

"నీ యిష్టం. రామలక్ష్మీ నీ యిష్టం."

రామలక్ష్మి వింది. ఆమెకు భయంవేసింది. ఆమె వణికిపోయింది. ఆమె తల్లడిల్లిపోయింది. ఆమె కాళ్ళ క్రిందభూమి కంపించింది. ఆమె కళ్ళ వెంట జలజలమని.......

ఔను. రామలక్ష్మి ఏడుస్తోంది.

ఉగాది స్వాగతము

అల్లంసెట్టి అప్పయ్యకవి

గిమ్మపథ విక్షబస్థితి
భూ ప్యాకాశమునం
పోరు పోగ కీలకమై
రమ్యత దొరగె గతాబ్దము
సౌమ్యుడ! దిగిరమ్ము
మేలుచేల్పుము భువికిన్.

బౌద్ధవాఙ్మయ ప్రభావం

11వ పేజీ తరువాయి

కొని ఆనందిస్తారు. వాటిని చిన్న కథలుగా, ఏకలలుగా, నాటకాలుగా, చలన చిత్రాలుగా రూపొందించారు.

అందువలన ఆధునిక సాహిత్యంపైనా, కళపైనా, వాటికి చాలా ప్రభావం ఉంది.

జాతక కథలలో చివరి 10 ఆగ్నేయాసియాలో బాగా ప్రసిద్ధి కెక్కాయి. వాటిలో ఆఖరిదంటే అందరికీ ఎంతో అభిమానం. ఏది ఎవరు అడిగినా ఇచ్చి వేసే రాజు కథ ఇది. ఆయన ఎవరు ఏది అడిగినా ఇవ్వడానికి తిరస్కరించరు. ఆయన ఏనుగు, గుర్రాలు, రథాలు తన స్వంత పిల్లలు, చివరకు భార్యను కూడా ఇచ్చి వేసిన ఆ రాజు కథను అనేక రకాలుగా ప్రజలు చదివేదే చెప్పుకొనేవారు. ఈ కథను ప్రాచీన ఆధునిక వర్ణచిత్రాలలోకూడా చిత్రించారు. కార్టూన్ చిత్రాలలో దానిని చిత్రించారు. థాయిలాండులో దానిని నాటక రూపంలో, సినిమాగానూ, రేడియో, టెలివిజన్‌లలో ప్రదర్శించారు.

ఈ విధంగా బౌద్ధ సాహిత్యం ఆగ్నేయాసియా ప్రజల జీవితంపై ఎంతో ప్రభావం కలదు. ఇతర సాహిత్య రూపాలు ఎన్ని వచ్చినా, కొత్త జీవన విధానాలు భావాలు ఆవిర్భవించినా ఈ ప్రభావం తరిగిపోలేదు.

'ఎన్నో పరీక్షలకు ఎదురు నిలిచి, పరిరక్షింపబడి [illegible] తల ఎత్తుతున్న బౌద్ధ మతం ఎంతవరకు [illegible] మందిరాలలో స్వేచ్ఛా, విజ్ఞానం, విశ్వాసం, భక్తి, ప్రేమ, కరుణ, సత్యం ప్రకాశిస్తూ ఉంటాయో అంతవరకు బౌద్ధ సాహిత్య వ్యాప్తి చెందుతూనే ఉంటుంది.

(సర్ జేరన్ జయ తిలక స్మారకోపన్యాసం నుండి)

ప్రబోధము

శ్రీ మారెళ్ళ కేశవరావు

అరెరే! అన్నా దమ్ములు పరిహాసాస్పదముగ తమ పట్టుదలలతో
చెతియొక భాగము కోసము పెనుకుదురే! మాతృదేవి నవజీవితమున్.
బంగారు గుడ్డ కోసము కంగారుగ బాతుజంపు ఖలునికథ వలెన్
బంగారుతల్లి కడుపున అంగారముపెట్టు జాతి కపచారమురా!
విసరును పెట్టకురా! భువి రసమయమగు తెలుగుభాష రమణీయతకున్
ముసలము పెట్టకురా! దేశసమైక్యతకు పనలేని శంకలతోడన్.
వేర్పాటనియెడు మంటల నార్పుమురా తెలుగువాడ! అవమానమురా,
కూర్పుమురా సఖ్యత నిక కార్పణ్యము వదలి దేశ కళ్యాణముకై.

శుభకరమైన ఉగాది

ఈ పండుగ ఆనందాన్ని యావజ్జీవం అనుభవించండి!

మీకు మీ కుటుంబానికికూడా నిరవధికరము
సంతృప్తికరము అగు దీర్ఘకాలపు
సంతోషాన్ని కలించుకోండి! శుభస్య
శీఘ్రం—ఈరోజే ప్రారంభించండి
డబ్బు లేదనే కష్టంలేకుండా ముందు
జీవితానికి ఆదాచేయటం మొదలుపెట్టండి.

I.O.B.
మీ పరిచయానికి
చిన్నదైనా
మీ సేవకు పెద్దది

IOB మార్గమొకటుంది

IOBలో మీరు ఆదాచేసుకోటానికి సహకరించేందుకు మాకు అనేక లాభకరమైన ప్రణాళికలున్నాయి. ఒక్కసారి దగ్గరి IOB. ఏజెంటు దగ్గరకు వెళ్లండి. అతడు మీ ఆదాలను పెంపొందిస్తాడు మీ కాతడు యావజ్జీవితపు మిత్రుడవుతాడు.

R N చెట్టియార్
ఛైర్మన్
A. M కరిరేశన్
జనరల్ మేనేజర్

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: 151 మౌంట్ రోడ్, మద్రాసు-2.

పోటీలేని పనితనము

బిన్నీ షర్టులు-బిన్నీ స్టైలులో-ఎక్కువ దర్జాయైనవి

BINNY SHIRTS

బిన్నీ సాంప్రదాయపు అనుసారముగా వస్తున్నవి బిన్నీ షర్టులు

బాల్మోరల్ • కాంక్వెస్ట్ • యోమన్ • గార్డ్స్‌మన్

INTERPUB/BG/12 TEL

తిరుపతి [illegible]: తూ. గో. జిల్లా: శ్రీ రాధాకృష్ణ క్లాత్ స్టోర్సు, అమలాపురం. గుంటూరు: [illegible] షోరూం, గాంధీ పార్కు రోడ్. రేపల్లె: (గుంటూరు జిల్లా) ఎస్. కృష్ణారావు. [illegible]: పులవర్తి వెంకటేశ్వర, మెయిన్ రోడ్, కాకినాడ, ఫేషన్ సెంటర్. నరసాపూర్: ప. గో. జిల్లా, అల్లూరు నరసింహరాజు. గుంటూరు: బ్యాటి బ్రదర్స్, అరండల్ [illegible]. పాలకొల్లు: బంగారు జులి నరసింహారావు కంపెనీ, మెయిన్‌రోడ్డు. శ్రీకాకుళం: [illegible]. ఏలూరు: [illegible] అండ్ కంపెనీ, మెయిన్‌రోడ్. శ్రీకాకుళం: [illegible] స్టోర్స్, పాలకొల్లు రోడ్. తాడేపల్లిగూడెం: రాధా ఎంపోరియం, కే. ఎం. రోడ్, (ఆర్.ఎల్.సి. బిల్డింగ్) [illegible]: (పశ్చిమగోదావరి జిల్లా) [illegible] ఆదినారాయణ [illegible]. గుడివాడ: శ్రీ విజయలక్ష్మి క్లాత్ స్టోర్సు. మచిలీపట్నం: శ్రీ కృష్ణా [illegible]. [illegible]: ఎస్. గులాబ్ [illegible] అండ్ సన్స్ [illegible]: కృష్ణా (బిరర్) అండ్ కంపెనీ. కర్నూలు: [illegible] శెట్టి, [illegible], రాజా వెంకటరావు [illegible] అండ్ సన్స్, దోన్. [illegible] క్లాత్ స్టోర్స్, మెయిన్ బజా[illegible]

ప్రతియొక్క తరగతియందును
అత్యున్నతమైన సిగరెట్లను తయారుచేయు
విల్స్ సంస్థనుండి వెలువడిన

THE WILLS HALLMARK OF QUALITY

విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్

సార్థకమైన ఫిల్టరు
సంపూర్ణమైన రుచితో
మోహింపచేయడానికే
తయారైంది...



పై 55కు
10

...దనలు:
జన్ & కో,
శ్రేష్ఠమైన మద్రాసు నశ్యం శ్రీ ఆర్. ఎస్. సుగంధ ముక్కు పొడి తయారు చేయువారు:
అరక్కోణం (ద.ర. ఏ.) & మద్రాసు—1

REGD TRADE MARK

SWASTIK

రోజా

ROJA

సువాసన
అగరువత్తి — పొగాకు
తయారుచేసినవారు: ఎన్. వి. కె. ఎం. అండ్ సన్స్, దిండిగల్. (తమిళనాడు)

Gram: "CAPABLE" ఫోన్: 29852
సుగంధపరిమళమునకు శ్రేష్ఠత చెందినది

THE MANOHARA PERFUMERY WORKS
TRADE MARK REGISTERED
NO. 220742
BANGALORE-2

మనోహర రోజ్‌దర్బార్ (రిజిష్టర్డ్)
ఆనేక్ దర్బార్ బత్తీ (రిజిష్టర్డ్)
లీకర్ అగర్ బత్తీ (రిజిష్టర్డ్)
తయారుచేయువారు:
ది మనోహర పెర్‌ఫ్యూమరీ వర్క్సు
(రిజిష్టర్డ్)
బెంగళూరు—2 (ఇండియా.)

ఆంధ్రులు ఎవరు? తెలంగాణా వారెవరు?

శ్రీ బెలంకొండ చంద్రమౌళిశాస్త్రి

"త్రేదేవాః ప్రసరత్ప్రసాదమధురాః శ్రీశైల కాళేశ్వర ద్రాక్షారామనివాసినః"
(విద్యానాథుడు)

చరిత్రపిసులుగారు తెలుగువారు. తెలుగు ఇలా వచ్చి, అలనాడు, కర్నూలు (శ్రీశైలము)—(వెలిగందల) కరీంనగరం (కాళేశ్వరము)—(అర్కాపు) గోదావరి (ద్రాక్షారామము) మండల ప్రధ్యస్థమైన పొక్షాత్రా పరమశివుడే రక్షకుడుగా గలిగిన ప్రదేశమే త్రిలింగదేశం, లేదా తెలుగ నాడుగా వ్యవహరింపబడుతూ క్రమక్రమంగా భాషలో సహజంగా కలిగే మార్పులు (అవి జహ విధాలు. అవన్నీ ఇప్పుడు వ్రాసే, చదివే వ్యవధి ఎవరికీ లేదు!) వాటితో ముఖ్యంగా నాటి ప్రభుత్వాధినేతల— అధికారభాషల ప్రాబల్యం వల్లనే 'తెలుగువారు' 'తెలంగా' గానూ, 'తెలుంగునాడు' 'తెలంగాన్' (అదే తెలంగాణా) గానూ తీరిన నామకథనాన్ని మారిన రూపపథకాన్ని కాదంటే పోదు, మరచిపోరాదు!

కాగా, ఒక రెండువందల యేండ్లనాడే యాత్రికులుగానూ, చారిత్రకులుగానూ మన దేశం దర్శించిన గ్రీక్, చైనా, బ్రిటిష్ పెద్దమనుషులు కొందరు 'తెలంగాణా' అంటే 'ఆంధ్రదేశము' అని వ్రాసిన వ్రాతలున్నవి.

కృష్ణదేవరాయలనాడు గూడా 'తెలంగాణా' అంటే విజయవాడ నుండీ దాదాపు విశాఖపట్నం దాకా ఉన్న ప్రదేశాన్ని భావిస్తూన్నట్టు చరిత్రాదుల వల్ల అర్థమవుతున్నది అయితే ఇప్పుడు ఇప్పుడు ఎనిమిది (పదేళ్ళ నించీ తొమ్మిది) జిల్లాలే తెలంగాణా అనే పేరూ, ఆ భావనా, ఎట్లా ఏర్పడ్డది??—

మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి సరిగ్గా మాటయూజై యేండ్లనాడు ఈ అఖండమైన ఖండాన్ని ఒక కొంతదత్తంగానూ, మరి కొంత వినియంగానూ నైజాం బ్రిటీషు వారికిస్తే—వారు సమతలమూ, సారవంతమూ అయిన ముక్కను చూసుకుని, — కొయితం మీద (సరిహద్దు) గీతగీసి ఇదిగో ఇది మీ క్రింద ఉన్న చెక్క 'తెలంగాణా'—మా ఏలుబడిలోకి వచ్చినవి 'ఉత్తర సర్కారు' లూ, 'రాయలసీమ' అంటే, అలా అయినవేగాని, ఇంతకంటే ఈ కథకు ఇంకేమాధారాలున్నాయో తెలియదు! అలా మనం ఇష్టంలేకున్నా చీలిపోయి ఉన్నకాలం '150' ఏండ్లే. చరిత్రలో ఇదేమీ గణనీయమైన కాలం గాదనుకుంటా.

ఏది రాయలసీమ

ఇక 'రాయలసీమ' ఇదేమిటో గూడా చూద్దాం. రాయలేలిన సీమ రాయలసీమ అని అంటున్నారు. ఎంచేతే! ఏ రాయలు? హరిహర రాయలా? నరసరాయలా? కృష్ణరాయలా? రామరాయలా? ఇంకా ఉన్నారు! వివరాలు? వివరాల్లో విసుగెత్తకుండా చెప్పుకోవాలంటే, 'సాహితీ సమరాంగణ సార్వభౌముడైన కృష్ణరాయలనాడే దేశం విస్తరించింది గనుక అయన నుద్దేశించే ఆ మాట పుట్టిందని పెద్దలంటారు!! ఆ దృష్ట్యా చూస్తే 'కటక్' కావలసివున్న... లున్నాయి! అయినప్పుడు అది ఐదు జిల్లాలకే ఎట్లా పరిమితమై, అందులోనించీ (బళ్ళారి) ఒక జిల్లా, ఇందులో నించీ (రాయచూరు) ఒక జిల్లా, కత్తెరబడి నాలుగు జిల్లాలు గానే ఎందుకనుకోవాల్సొచ్చింది? ఎలా జరిగిందనేది వాడుడూ—చెప్పే దిక్కూ ఏదీ??— ఇదంతా పైన చెప్పిన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుతంత్రం! వారు పోయినా, వారి అడుగుజాడలే రాజకీయాలని భావించే మనవారి మంత్రమూ కలిసి అలా జరిగిందేగాని ఇక్కడా అంతకంటే సారస్యం ఏమీ లేదు!

ఏరకంగా చూసినా ఒకే ఒక ముక్క మూడుచెక్కలుచెయ్యబడి, రెంటికి (ఏచూపుతో నైతేనేమి) పేర్లు పెడితే మిగిలివున్న ముక్క ఒక్కటే ఆంధ్రప్రాంతమై, వారు ఆంధ్రులయ్యారా!! అయ్యారు! మిగతా రెండుస్థానాల వారూ ఎవరు?

'తెలంగాణా' వారూ— 'రాయలసీమ' వారూ—!

అవునయ్యా తండ్రీ ఈ దేశంలోనేమీ, ఏదేశానికేమీ భాషను బట్టిగదా ఆ దేశం పేరు. ఇది కాదనరాని ప్రత్యక్ష పురాణమేగదా!! మన భాషకున్నూ చాలాభాషల వలెనే రెండు పేర్లున్నాయి. 'తెలుగు— ఆంధ్రం' అని. కాసేపటికి తెలంగాణా వారిని తెలుగువారందామా! కోస్తావారిని ఆంధ్రులందామా! రాయలసీమవారినేమందాము ? కర్ణాటకు లందామా ?—

తెలుగు వేరు, ఆంధ్ర వేరునా?

అసలు తెలుగు—ఆంధ్రం వేరువేరనా? వీటికి దేశహితాభిలాషులైన మీరిచ్చే నిర్వచనమేమిటి? అచ్చం మన సొంత అభిప్రాయాలు చాలవు! ప్రమాణమేమిటి? ద్రావిడ భాషలని దక్షిణదేశ భాషలన్నీ ఒకే కుటుంబాని చెందిన వని అటూ భాషల పదాల గుండెలు బద్దలు కొట్టి పలుకులురీసి బస్తాలకెత్తి సిద్ధాంత రాద్ధాంతాలు చేసేనేడు - తెలుగు— ఆంధ్రం భిన్నభిన్నాలని అనగలమా! అలా అన్ననాడు ప్రాంతీయంగాగానీ, భాషాపరంగాగానీ, సామాజికంగాగానీ, ఎవరంగాని పొత్తున్నల్యాన్ని సాధించగలమా!!

ఇది మన కథ. దీన్ని అనుకుంటేగాని దీని అభ్యుదయాన్ని గురించి వూహించలేము. దౌర్భాగ్యవశాత్తూ చెలామణీ అయిన ఒక కుతంత్రం సుతంత్రంగా రంగారికి రావటం వాంఛనీయమా!! మనం ఒక ఉదాత్తమైన జాతిగా పురోగమించడానికి అది—ఇదీ చెయ్యవలసిన ఆలోచనలో ఇదొక భాగం. ముఖ్యభాగమే ఇది!! అంతేగాని, మావల్లనే మీరు మనుషులైనారని ఒకరూ, మావల్లనే మీరు బ్రతుకుతున్నారని ఒకరూ, అపత్య ఆవేశ కావేశాలకు లొంగి కంగారుపడిపోయిందా లేదు! మాకు మీ భాష వద్దు మీ చరిత్రా వద్దు మీరూ వద్దు అనంటారా? అంటే అంటారేమో! సేనూహించలేను! మనం గొప్పవారుగా చెప్పుకుండే చంద్రమండల యాత్రికులకు కూడా అందని సంగతది!

అసలు విషయం ఏమిటి?

మరి మీకేంగావాలి? —'అన్నంగావాలి! ఉద్యోగం గావాలి! పదవి కావాలి!!' ఏమిటయ్యా అవి వచ్చే పద్ధతి? 'చూస్తూనే ఉన్నారుగదా అడగటమెందుకు ?'— ఉద్యమం తెరచిన వారిలా అంటున్నారు. "వెనుకబడ్డ ప్రాంతం పేరుతో రాయలసీమకు శ్రీబాగ్ ఒడంబడికా, తెలంగాణాకు (రాష్ట్ర నిర్మాణమప్పుడు) ఢిల్లీ పాక్టూ జరిగాయి. వాటితో వాటి ప్రత్యేకోద్యమాలు వాటికి ఉపశమించి ఏకముఖానికి వచ్చి 'ఆంధ్రప్రదేశ్'గా ఉత్తరదేశ పండితులు చేసిన-నామకరణంతో రూపొందాయి.పన్నెండేళ్లయింది. ఇంతమటుకు: వాటి అమలు పుస్తకాలలో వున్న నీతుల లాంటివే అయినాయి! ఒక్కటీ ఆచరణలో పెట్టలేదు! ప్రజల కండ్లు కప్పేపనులు మాత్రం 'తెలంగాణా ప్రాంతీయ సంఘం' అని ఒకటి పెట్టారు. దానికి ఉపమంత్రి అంత ఉద్యోగం ఒకటి కల్పించి పల్లెత్తి పలుకాడని (తెలంగాణా వారినే కానియ్యండి) పెద్దవారిని వేసుకున్నారు! దానికి ఒకరిద్దర్ని ఎక్కువగా తామేమంటే అదే అనే వారిని మంత్రులుగా జేసుకున్నారు. దేనికి వెతుక్కోకుండా అన్ని వసతులూ అమరివున్న చోట (ఇండియా గవర్నమెంటు శిలాల్లో) ఒకటో రెండో పరిశ్రమలున్నా పెట్టారు. పోయిన ఉర్దూను ద్వితీయ భాష హోదా యిచ్చి బ్రతికించారు.తెలంగాణా ప్రజకుగూ డేల కుంపటిగా వుండే 'ముల్కీ సిస్టంను' దీర్ఘదీర కాలాలకు అనుగ్రహిస్తూ వస్తున్నారు. ఏదో ఇలా చేస్తూ, ఎవరన్నా ఎత్తి ఎచ్చినవాడు వీటిని చూపించి నోరెత్తకుండా చేద్దామనుకున్నారు. ఇలా ఎన్నాళ్ళు చేస్తే ఏం అభివృద్ధి వస్తుంది. ఏరడగాలి. చెప్పే దేవరు. ఈ దశకు కారకులెవరు ? —

బాధ్యత ఎవరిది ?

తెలంగాణా నాయకులూ, మంత్రులదే ఈ బాధ్యత అన్నారు కొందరు. ఇదంతా ముఖ్యమంత్రి గారి బాధ్యతేనన్నారు కొందరు. —ఈ పెద్దలేమన్నారూ! ఇది ప్రజా ఉద్యమం గాదు. దీనివెనుక విధ్వంసభావముందనో అదృశ్యహస్తాల ప్రేరణవుంది. విద్యార్థులు విద్రోహులనుకున్నారు. ఉన్నారు. అంతేనా 'నిజమే తెలంగాణాకు అన్యాయం జరిగింది. దాని రక్షణకు ప్రత్యేకమైన హామీలతో శ్రీఘర్వణ తీసుకుంటాం అంటూ, వారూ ఏమీ ఎరగనట్లే, ఈ బాధ్యతంతా దురదృష్టవంతుల తైనేట్టే సెలవిచ్చారు

ఇలాంటి స్థితిగతులలో ఎవరిని బాధ్యులను చేసి ఏమీ లాభంలేదు అన్యాయం జరిగింది. పాపం వాళ్ళకు న్యాయం చెయ్యాలి అని ఇప్పటికి అంతా అంగీకరించినట్లుంది. దీనికి పరిష్కారం అంటూ ఉన్నదా జరుగుతుందా అని అనుకుంటున్నారు ఇప్పుడందరున్నూ —

'ప్రజ' కంటే 'జనం' మంచిదని ఎలా అన్నది మన ప్రభుత్వం. జనం అంటే పల్లెల్లో కొండదున్నుకు బ్రతుకుతూ, వీలనీ, వీరి చహరా నూ ఎరగని అమాయకులని భావమేమో వాది.

'ఓ మహాజనులారా! సోదర సోదరీమణులారా దేశమంటే మీరే, అన్నం— బట్టా మీరే, ఉప్పూ —పప్పూ మీరే కాఫీ—టీ మీరే మీరు భూమికిమున్ను బిడ్డలు ఆసీ,— 'విద్యార్థులారా! నేటి బాలులారా! రేపటి పౌరులారా! ఎల్లుండి తిరులారా! దేశమంతా మీ మీద చూపు పెట్టుకుసంది. మీరే ఈ బరువు వహించటానికి సిద్ధంగా ఉండాలి ! అనీ, —'మా ప్రియమైన ఉద్యోగులారా! సేవావ్రతులారా! మీరు కదలందీ కాయితం మెదలదు కాయితం కలం ఆడనిదే ప్రభుత్వం నడవదు. ప్రభుత్వం సాగకపోతే ప్రజలు దిక్కులేని వాళ్ళవుతారు మీరే ప్రభుత్వానికీ—ప్రజలకూ వంతెన వంటి వారు దేశ సౌభాగ్యం మీతోనే ఉంది అనీ, వివిధ తరగతుల వారి మధ్యలోకి పోయి, ఒకరికొకర్ని విడదీసే, ఎవరికి వారిని జేసే పెద్దల ఉపన్యాసాల సార సంగ్రహమిది.

నిజం బైటికిరాదా?

నిజానికి ఈ వాక్యాలు ఎత్తుకెత్తు విలువగలవి. కాని, ఇవి నేడు తమ సహజశక్తినే కోల్పోయాయేం!! — దేశంలో ఏదో ఒక అవాస్తవిక పరిస్థితి వ్యాపించిందేమి? నిజం ఎప్పటికీ బైటికిరాదా! ఎవరికి వారు మేండెప్పించే వేదం అంటే చాలదు. వెనుకబడ్డ ప్రాంతం ముందుకు రావాలని అంతా అంగీకరిస్తే— అప్పుడు కొందరు నిపుణుల సహకారం తప్పనిసరి ఆ చూపుతో అప్పుడు తెలంగాణం (అవసరాన్ని బట్టి— అర్హతను చూపి— పత్రికా ప్రకటన ద్వారా) పిలిచి పీటవేసిన వారినీ, సర్టిఫికెట్టుతో ముల్కీ అయితాడు గనుక అలా దాదాపు పదేళ్ల నించీ కాకరి చేస్తున్నవారినీ, ఈ రోజున కాస్త పుంజుకుని లేచి పొమ్మనటం ఉచితమేనా అని అడగ్గలం వెళ్ళగొట్టటాన్ని ఏమనాలో అనలేము వారు విద్యార్థులే గాని వ్యండి ఎవరేగానిండి ప్రజలు!!

ఈ లోపం మేం జేసిందిగాదు. ఎక్కువగా స్థానిక పరిపాలనా నిర్వాహకులే చేశారు. అన్నారు ముఖ్యమంత్రి గారు. అదీ నిజమే. కాని జనాడు జరుగుతోన్న ఈ తతంగాన్ని వారు కాదనకుండడంలో వారికిన్నీ ఇది అంగీకారమే అని అర్థం రాదా!! అదీగాక తమ ప్రభుత్వ శాఖల్లోనూ ఇది తక్కువ జరుగలేదు. ఆయా ప్రభుత్వ శాఖల అధిపతులు ఉద్యోగ నియామకాలలోనేమీ, నిత్యమిత్రుల విషయంలోనేమీ, తెలంగాణా వారిని చులకనగా చూస్తూ వస్తున్నారనేది ఈ ప్రశ్నలనించి వింటూనే ఉన్నాం అన్నిటికంటే ముఖ్యంగా వీరి ఇటు వంటి ఆచరణమే ఈ అనర్థానికి కారణంగా పలువురు పేర్కొంటున్నారు. ఇదెల్లా సాధ్యం? అనడిగితే, 'పెద్దలు వారి తాలూకు వారినో పలుగురికి ఉద్యోగాలియ్యమని చెబితే, వాటితో పాటు వీరు తమ బంధుమిత్రాదులకూ, తమ ప్రాంతం వారికీ, తమ కులం వారికీ ఏదో సలబై ఇస్తూ వచ్చారనే సమాధానం వస్తున్నది! —

కళ్ళుమూసుకు పాలుతాగితే..

అసలు సంగతి. ఏసం అనే మాటలను వీళ్ళర్థం జేసుకోలేరని గాదీ, మనం జేసే పనులను వీళ్ళు చూడడం లేదనిగానీ, అనుకుని ముందు వెనుకలూ, బీదసాదల్నీ, గమనించకుండా తమ ఇష్టం వచ్చినట్లు బండి తోలుకు పోవటం ఎంతవరకుంచిదో కొంచెమైనా ఆలోచించుకోవాలి ప్రభుత్వమున్నూ!

పిడుగుకూ— బియ్యానికీ ఒకటే మంత్రం లాగా అన్నిటికి సత్యాగ్రహం పేరుతో దురాగ్రహమూ, నిరశన వ్రతాల పేరుతో నిరసన వ్రతువులూ చెయ్యటంలో విభవనష్టాలూ, కీర్త్యపకీర్తులూ, మదింపు వేసుకోకుండా, ఆశయం (ఆలోచనలో గాడా) శుద్ధిలేకుండా, చేతికేది అందితే అది తీసుకుని, నోటి కెంతవస్తే అంతా అంటూ, గొప్ప బిప్మే వనిని గొడ్డళ్ళ జమ్మటం తగినదేనా? ఆలోచించుకోవద్దూ ప్రజలు మటుకూ!

ఏ, చిన్న—పెద్ద, పనిగాని, చెప్పుకున్నా— మొదలుపెట్టుకున్నా— అర్జీలూ, మహజర్లూ, తీర్మానాలూ, రాయబారాలూ, చేసినా,—'ఏదో అలాగే చేస్తుంటారు వీళ్ళకు పనేముంది అన్న భావంతో వాసి, తీరా ఎంత జరగాలో అంతా(నాశనం) జరిగాకగాని, ఒక ఆలోచనా— ఒక సంప్రతింపూ—ఒక తీర్మానా చెయ్యటానికి సిద్ధంగాక పోటం దేశానిగ్గానీ, ఏలుబడిగ్గానీ ఎలాంటి మంచో యోచించి ఎప్పటికి మార్గదర్శకం అవుతుందో ప్రభుత్వం!

ఇలా ప్రజలు— ప్రభుత్వమూ ఎవరికివారుగానూ, ఒకరిమీద ఒకరికి నిజమైన గౌరవ మర్యాదలు లేకుండానూ ఎవరికి లాభం! ఎవరికి క్షేమం!!

ఈ ఉపన్యాసం సిమేం చెప్పనక్కరలేదు. మాకు తెలియదా ఏమిటి? అని ఎవరైనా అనవచ్చు. ఇద్దరూ ఎన్నా ఆశ్చర్యం లేదు.

ప్రభుత్వాలతో అనే తాపాతు వాకు లేకున్నా— నా తోడి ప్రజలతోనే విన్నపంగా విన్నవిస్తాను.

ఆంధ్ర—తెలంగాణా అనే వాద వివాదాలు నగ్గరలు చెప్పినా ఏసం నమ్మని నాటి వీరశైవ—వీర వైష్ణవ యుద్ధాలవలెనే తన్నవా ఎలా ఉన్నవి ?

ప్రభుత్వాల ఉత్థాన పతనాలు, పురనాలా... ఇలా చెప్పినట్లే ఉంటున్నాయా అందుకే మన్నా విన్నముందా!

ప్రజ తాము చేయబోయే ఉద్యమం పవిత్రంగానూ, పటిష్ఠంగానూ (హింసా దౌర్జన్యాలతో గాదు) ఉండేట్టూ, బహుజన హితమూ—బహుజన మతమూ కలదిగానూ, విశాలమైన ప్రణాళికతోనూ నిర్ణయించుకుని విశ్వాయకంగా బైటికి రావాలిగాని, ఏదో ఒక కేక బెట్టినట్టు కొంతమంది ఉద్యోగాలు తియ్యటానికో, కొందరికి ఉద్యోగాలు ఇయ్యటానికో అన్నంత మాత్రంగా ఉండి, మన కథలో ఒక పుట నిరర్థకంగా నింపేట్టు చూడటం భావ్యమనా.

సౌలభ్యంకొరకే

ప్రాంతాలుగా పరిగణన

ఒకే రాష్ట్రాన్ని ఇరవై జిల్లాలుగా విభాగించి పిల్చుకుంటున్నట్లే, వ్యవహార సౌలభ్యం దృష్ట్యా కోస్తా—రాయలసీమ— తెలంగాణా —అని చెప్పుకోటంలో తప్పు లేదన్నంతవరకూ సకల సమ్మతమే గావచ్చు. అంతేగాని ఇది 'పెపి లకూ— పూపిలకూ తావులు కారాదని అందరూ అనుకుంటారు.

ఆంధ్రప్రదేశంలో రాయలసీమయేమీ, తెలంగాణామేమీ, వెనుకబడి ఉన్న ప్రాంతాలని (ఇది దీర్ఘకాలం భరించదగ్గ మాట గాదు) అంతా వ్రాతపూర్వకంగా కూడా ఒప్పుకున్నదే (ప్రస్తుత సమరం (ఈ మాటసటానికి నా మనస్సు మిక్కిలి నొచ్చుకొంటున్నది) తెలంగాణాది గనుక—తెలంగాణా శ్రేయస్కాములను అనుకో బడేవారు. దాని అన్ని ప్రాంతాలూ తిరిగి ఎరిగి ఉండి, ఎక్కడెక్కడ ఏమేమి ఎలాఎలా చేస్తే ఎంతకాలంలో అది ఒక దశకు వస్తుందో చతుర్వర్షాలదో పంచవర్షాలదో ప్రణాళిక (పనులూ, ఖర్చు, దాని కూర్పులసిన సంపదా, వివరాలతో) వేసుకుని ముందు ప్రజలముందూ, పిదప ప్రభుత్వం ఎదుటా పెట్టాలి. దాని పూపుకు దేశమంతా కదలాలి—

ఏదో, ఆరళితో తెలంగాణా (పేద) కేక బెడితే, కోస్తా (సంపన్నులైనవారు) వారు మనమూ అలాగే చెయ్యకపోతే నాస్వార్థం అనుకుని ప్రతిధ్వనిగామరీ మోగటం ఎంతవరకు బాగుంటుందో!

ఇంకెన్నాళ్ళీముల్కీ పద్ధతి

కాగా: ముల్కీ పద్ధతి ఇంకెన్నాళ్ళు స్వామీ అది కావాలనేవారూ, దాన్ని పొడిగిస్తున్నాం అనేవారూ, ఆమ వీల్లేదు అనేవారూ దాని బాగోగులను ఎంతవరకాలోచించి ఆలా అంటున్నారో దురూహ్యం. ఒకే రాష్ట్రంలో ఏ ప్రాంతానికి లేని అనుచిత వ్యయప్రయాసాకరమైన ఈ ఉపకారం లాంటి శిక్ష తెలంగాణాకు ఎందుకు ఎన్నాళ్ళు దీనిని (ముల్కీని) సంపాయించటానికి పేదవాడు ఒక ఆడపిల్ల పెండ్లి అంత ఖర్చూ కష్టమూ ఉన్నాయి. తెలంగాణాలో పుట్టిన వాడిల్లా ఈ దండనం తప్పదా ఇది ఇటులవెన్నెర్త్మీలోనికి రాకుండా చెయ్యగలదా అంటే, దొంగిలోస్తా రని కొబ్బరిచెట్టు కువదిబట్ల ఆరవేసిన లాంటి దని గ్రహించని వారెవరూ! ఏ పాటి కోసం ఈ రాయి మోయటం .— కావాలి. అది లేందే వీరు వీరుగా బ్రతకలేరు అని పిడివాదం చేసే కంటే, పోనీ దీనికి ప్రత్యామ్నాయ పద్ధతి (లాభమూ, సుఖమూ, తేలికా అయిన పద్ధతి) లేదా ఇది చట్ట సమ్మతమూ, రాజ్యాంగ సమ్మతమూ అని గొప్పగొప్ప వ్యాయశాస్త్రవేత్తలు అనవచ్చు. అది శాస్త్ర వ్యాఖ్యానమే గాని లోకాన్ని చూసినదేనా ?

— స్కూలుపైనలు నుంచీ పట్టభద్రత దాకా ఎన్నెన్ని ఎంతెంత ఒత్తిగిలున్నా, మనాడు యూనివర్సిటీ ప్రాంతాలకూ తక్కొక్కటి దానికి ఇప్పటిలాగే ఎస్.ఎస్.ఎల్.సి, హెచ్.ఎస్.సి, ఇలా ఉంటే. తెలంగాణా ఆసామీ అంటే హెచ్.ఎస్.సి. కలవాడుగా వచ్చేస్తాడు. దాన్ని ప్రధానంగా గుర్తించే పద్ధతి పెడితే అదే ముల్కీ సర్టిఫికెటు. దానికి ముందరి ఏర్పాటులో ప్రైమరీ మిడిల్ విద్యాభ్యాసం ఆ ప్రాంతపుది ఉంటేనే ఆ హైస్కూల్సులో చేరుకోటమనేది ఉంటే ఇక చీకటి బజారుకు తావే ఉండదు. దీనివల్ల అనీతీ, వ్యవహార క్లిష్టతా, అనవసర శ్రమా, తప్పి తోటివారితో సాటివారుగా భావన యుని వ్రాసా కలుగుతుంది. ఒకానొక ప్రతి దోణి సుంచీ ప్రజల చూపు మళ్ళుతుంది. 'ఈ మున— కాదు అంతరిస్తాయి ఇది ఇంకా హుందాగా హోదాగా ఉండే లాగా అభిజ్ఞులు చేయవచ్చును.

ఇది తెలంగాణపు సకల— సత్వర— అభివృద్ధి కార్యక్రమాలు ఏదో నడదాగా కాక ఆ వేదంతో జాతి అంతస్తు పెరిగే విధంగా తయారుచేసి పెట్టాలి. ఈ కార్యక్రమం అటు ఆదిలాబాదు (దీని అసలు పేరూ, అంతా వాడేదే ఏదులాపురం) పేరు దగ్గర్నించి, మార్పులూచేర్పులూ అందచందాలూ అన్నిటినీ పాటిస్తూ రోజా మారమ్మత్తు చెయ్యాల్సిన అవసరం లేకుండా చక్కని ప్రణాళికతో అలా ఖమ్మం జిల్లా దాకా రావాలి. ఈ పనిని పాత పెద్దలూ, క్రొత్త పెద్దలూ కలిసి చెయ్యొచ్చు.

చేయగల పనులు

ఐదేళ్ళని అంతా అంటూనే ఉన్నారు గనుక, మొదటి రెండేళ్ళు (అన్ని ప్రాంతాలదీ కలిసిన) సొంతం ఆదాయమూ, తరువాతి రెండేళ్ళు (అలాగే) సగం ఆదాయమూ, మూడో రెండేళ్ళు ఆ ప్రాంతంది గాక కొంచెం ఎక్కువగానూ ఖర్చు చేస్తేనూ, ఇప్పుడు ఈ పేరుతో ఉన్నాయంటున్న ముప్పై కోట్లనూ ఈ ఆరేళ్ళలో కలిపితేనూ అనుకున్న పనులకు 'ఫర్వా' లేదు అనేట్టు సరిపోవచ్చు. ఈ స్వల్పకాల వ్యవహారానికి ఎవరుగాని అడ్డు పెట్టకుండా ఉంటే ఇక ఇలాటి గొడవలకు ఆస్కారం ఉండకుండా అందరం ఒకలాగే జీవించవచ్చు. ఇలా, స్వల్పమైన మన ఆదాయంతోనే గాకుండా, పెద్ద పరిశ్రమలూ, రైళ్ళూ, ఆపీ భారత ప్రభుత్వం వారి చేత చేయించగలిగినంత— ఇందు నిమిత్తం వారిని ఏకగ్రీవంగా అందరూ అభ్యర్థించి యైనా సరే పనులు జరిపించవచ్చు.

వీటన్నింటితో పాటు (భారత ప్రభుత్వం వారి) పంచవర్ష ప్రణాళికా కార్యాలున్నూ ఉంటాయి. గనుక—వేసుకున్న ప్లానూ, వచ్చే ధనమూ— దుర్వినియోగమూ, వినియోగం కాకపోవటమూ, ఆలస్యం అవటమూ, జరుగకుండా, అందరూ—ముఖ్యంగా స్థానికులూ— ఆ ప్రాంత నాయకులూ శ్రద్ధాసక్తులతో చూస్తూ చేస్తూ వస్తే, అభ్యుదయం అసాధ్యం గాకపోవచ్చు. అన్నివిధాలా దేశాన్ని పటిష్ఠం చేసుకోవటం వినా ఇప్పుడు దేశానికేమీ ఉద్యమాలు లేవు. క్రొత్త నాయకులు కావాలి. (ప్రభుత్వపు) ప్రణాళికలూ—అభివృద్ధి పథకాలూ—అమలుతో చొరవ తీసుకుంటూ, కష్టించి విద్యార్జన చేస్తూ, విద్యా విషయకం ఆఘాత విఘాతాలను ఎంత త్యాగమైనా చేసి పరిరక్షిస్తూ, దేశ భవిష్యత్తులో ప్రధాన స్థానం ఆక్రమించటానికి విద్యార్థులు సిద్ధమైతే అంతకంటే శుభోదయం దేశానికి మరి లేక పోవచ్చు.

ఇక మానాలి

దేశభక్తులు ఇక లేరని అనుకోటమూ— రాజకీయాలు మాకే తెలుసనుకోటమూ — పదవీ వ్యామోహంతో ప్రజను దోపిడీ చేయటమూ— ఇక మానాలి. ఎలా జరిగేట్టు అందరూ చూడాలి. ఆంధ్రులంటే సాహిత్ జాతికి చెందినవారు. అదేమిటో కొంత కాలంగా (ఆరవారికిలేనైనా) గత భాషోద్వేగం అపుపించటం లేదు.

ఆంధ్రులు సహనానికి పెట్టింది పేరు (అనేక మతాలను, ప్రభుత్వాలను, భాషలను, ఆచారాలను మనం సహించాం) అలాంటి మనకు గృహకల్లోలం— అందునా అది చరమస్థాయి నందుకోటం భరించరాని — సహించరాని పీడకలవలె మావంటి వారి మనస్సులను ఎంత గాయపరచిందో చెప్పలేను.

ఇప్పుడు ఎవర్ని ఎవరు ఏమనీ లాభం లేదు మరచిపోదాం. మారికలా కలిసిపోదాం.

"ఆంధ్రత్వ, మాంధ్ర భాషాచ, నాల్పస్య తపసః ఫలమ్"

(తమిళుడైన) 'అప్పయ్యదీక్షితుల' అభిభాషణమిది.

ఉగాది కానుక
ఊరంకి
బాలా త్రిపుర సుందరమ్మ

కీలకనామము డేగె నిక
క్లేశములెల్ల తొలంగి యెల్లదే
శాలు సుభిక్షమై దనరి,
సఖ్యతగల్గి చరింతు రీపయిన్
బాలన జేయవచ్చె నిదె,
భవ్యమనస్కుడు సౌమ్య వత్సరుం
డేలి శుభోదయం బొసగి,
యెంతొ ముదం బొసగగార్పు
గావుతన్

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
...
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

ట్రాన్సిష్టర్‌ను వెలపరి రు. 10/-లు వాయిదాలమీద పొందండి



వన్‌కొత్త జపాన్ మాడెల్ గ్యారంటీ ఇవ్వబడిన "వాల్వ్ వాయిస్". 3 బాండ్లు, ప్రేమించు మంత్రాలునదిగినదీ అద్భుతమైన నైట్‌లాంప్‌తో. వర్తీ గామములకు, పేటికేసంపవచ్చును. వ్రాయండి:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY KALYANPURA DELHI-6

తరచు మూత్రం విసర్జిస్తున్నారా!

తరచుగా మూత్రవిసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోజురోజుకు వ్యాధిగ్రస్తునిపై తన ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి చేస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడు వారు అధికదాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట జరగడం, చర్మ వ్యాధులు, కాళ్లు మొద్దుబారుట బలహీనులైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్రకోశము కలిగి యుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ళ వాతము, చూపుమాంద్యము, నిద్ర లేకుండుట, అజీర్తి, దురదలు, శారీరక మానసిక బలహీనత, అలసట, నిస్త్రాణ, మరణము సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయగోరిన మైసది. మేము "ఉచిత వైద్య సలహా" ఇచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌కష్టముల ఉపశాంతి మరలా లేక కఠిన ఆహార నియమములు లేకుండా శాంతి పొందుటకు సహాయపడెదము

BARRYS REMEDIES LABORATORIES (G)
10, Wellesley Square, Calcutta-16.



BAYER
ఈగల
హింసకు
ట్యూగాన్
TUGON





ఎందుచేత? ఇండాక్సికో అల్లా గ్యాస్ వెల్డింగ్ రాడ్‌లు, ఫ్లక్స్‌లు ఖచ్చితంగా ఐ.యస్. & బి.యస్. ప్రమాణాలమేరకు నాణ్యతపై పూర్తి అజమాయిషీ కింద ఉత్పత్తి చేయబడుతూ వుండడమే కారణం. భారతీయ పరిశ్రమల స్థితిగతులను దృష్టిలో వుంచుకొని, ప్రత్యేకంగా ఇండియన్ ఆక్సిజన్ రూపొందించిన ఈ రాడ్‌లు, ఫ్లక్స్‌లు సమర్థవంతమైనవి మాత్రమేగాక, చాలా ఆదాయకరమైనవి. అనేక రకాల గ్యాస్ వెల్డింగ్ పనులకుపకరించే ఇండాక్సికో/అల్లా రాడ్‌లు, ఫ్లక్స్‌లు ఇప్పుడు తేలికగా లభ్యం కాగలవు.
కింది పనులకు ఇండాక్సికో/అల్లా గ్యాస్ వెల్డింగ్ రాడ్‌లను, ఫ్లక్స్‌లను మాత్రమే ఎన్నుకోండి:—
- మైల్డ్ స్టీల్ & రాట్ ఐరన్
- హైకార్బన్ & అల్లాయ్ స్టీల్
- స్టెయిన్‌లెస్ స్టీల్స్
- కేస్ట్ ఐరన్
- కాపర్ & కాపర్ అల్లాయ్‌లు
- అల్యూమినియమ్ & అల్యూమినియమ్ అల్లాయ్‌లు
- హార్డ్ సర్ఫేసింగ్
- బ్రేజింగ్

పూర్తి వివరాలకు, సాంకేతిక సమాచారం తెలుసుకోడానికి మీ సమీపంలోగల మా బ్రాంచిని సంప్రదించండి.
IOL ఇండియన్ ఆక్సిజన్ లిమిటెడ్
IOC-152A TE

ఉగాది
శుభాకాంక్షలు!
మాటలు పినిశెట్టి
పాటలు డా. సి. నారాయణరెడ్డి
దాశరధి, ఆరుద్ర
సంగీతం ఘంటసాల
ఎడిటింగ్ కల్యాణసుందరం
స్టూడియో వాహిని
నాగావళ్ళి ఫిలింస్
సమర్పించు
విజేతా ప్రొడక్షన్స్
VIJETA PRODUCTIONS
జరిగిన కథ
డైరెక్షన్:
కె. బాబూరావు
నిర్మాత:
కె. ఎ. ప్రభాకర్
డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్ర: జ్యోతి పిక్చర్స్
నైజాం: దివ్యదత్త
JOTHEE


ఉగాది పర్వదినాన
ప్రేక్షక మహాశయులకు
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు!
గోపాలకృష్ణ ప్రొడక్షన్స్
కథానాయకుడు
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
నిర్మాత కె. గోపాలకృష్ణ
4వ వారం


"మాయింటి మహాలక్ష్మి" "కీలుబొమ్మలు" "నిండుసంసారం" వంటి
రమణీయమైన చిత్రాలను మీ కందించిన మీ అభిమాన నిర్మాత
P. గంగాధర రావు
నూతన సంవత్సర శుభాకాంక్షలతో సమర్పిస్తున్న.......
హైదరాబాద్ మూవీస్ చిత్రం
అర్ధరాత్రి
కుటుంబ గాథా? కాదు,
అపరాధ పరిశోధకమా? కానేకాదు,
మరేమిటి?
అదో మధురమైన అనుభూతి
తెలుగుదేశం, తెలుగుప్రజ
మున్నెన్నడూ చూడనటువంటి
అద్భుతమైన సరికొత్త తరహా చిత్రం
ఎక్కడ? ఎప్పుడు? అంటూ చిరకాలంగా
ఓర్పుతో, ప్రేమతో, ఎదురుచూచిన మిమ్మల్ని
సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తి వేసేందుకు
ఏప్రిల్ 4న
వస్తోంది!
దర్శకత్వం:
సాంబశివరావు
JOTHEE ఆంధ్ర: ప్రీమియర్.. నైజాం: దివ్యదత్త.. సీడెడ్: నవభారత్.. మైసూరు: శారద

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

ఇంటింటా

సంపుటి 34 సంచిక 79 విజయవాడ 22-3-1969 శనివారం 8 పేజీలు 12 పైస



'తెలంగాణాను ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటు చేసే ప్రసక్తిలేదు'

ఏనాడో పరిష్కారం అయిన సమస్యను తిరగదోడే అవకాశంలేదని శుక్లా ప్రకటన

హామీల సత్వర అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొంటున్నట్లు లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21:

తెలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలా లేక ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగంగా వుంచాలాఅన్న సమస్యను లోగడే పరిశీలించడం జరిగిందని, 1966 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణచట్టం అమలులోకి రావడంతో ఆ సమస్య పూర్తిగా పరిష్కారం అయిందని, అందువల్ల తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రసమస్యను తిరిగి తోడే ప్రతిపాదన లేనేలేదని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోక్‌సభలో స్పష్టంచేశారు.

శ్రీ నీతిరాజ్ సింగ్ చౌదరి ప్రశ్నకు శ్రీశుక్లా లిఖిత పూర్వకంగా సమాధానాన్ని ఇస్తూ, తెలంగాణాకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు జరపాలన్నదే అన్ని రాజకీయ పార్టీల కోర్కెఅని ఆ హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిర్ణయం గైకొని, కొన్ని చర్యలు కూడా గైకొన్నదని తెలిపారు.

తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే సమస్యను తిరగ దోడే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ శుక్లా పేర్కొన్నారు.

ఆ ప్రాంతానికి ఇచ్చిన హామీలను సత్వరం అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని, తెలంగాణా ప్రాంతంలోని సబార్డినేట్ సర్వీసులలో కొన్ని ఉద్యోగాలు ఆ ప్రాంతంవారికే రిజర్వు చేయడానికి, తెలంగాణామిగులు నిధులను ఆ ప్రాంతం అభివృద్ధికే వినియోగించడానికి ఇచ్చిన హామీలు ముఖ్యమైనవని మంత్రి అన్నారు.

తెలంగాణా మిగులు నిధులను తేల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కోర్కెపై కంట్రోలర్ —ఆడిటర్ జనరల్ పంపిన ప్రత్యేకాధికారి తన నివేదికను సమర్పించారని, దాన్ని రాష్ట్రశాసనసభ ప్రాంతీయ సంఘం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని శ్రీ శుక్లా వివరించారు.

శ్రీ మధుకర్ అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ శుక్లా సమాధానం ఇస్తూ భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించడంపొరబాటన్న రిజర్వుబ్యాంక్ మాజీ గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ అభిప్రాయంతో ప్రభుత్వము ఏకీభవించదని అన్నారు.

ఈ విషయంలో లోగడ గైకొన్న విధానాన్ని మార్చుకొనవలసిన అవసరం ఏర్పడినట్లు ప్రభుత్వం భావించడం లేదని శ్రీ శుక్లా అభిభాషించారు.

'పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దు'

జనసంఘనాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 21: ప్రత్యేక తెలంగాణా వాదం రోజురోజు సరి క్రొత్త వింత రూపం ధరించడం చాలా శోచనీయమనీ, శ్రీ కొండా లక్ష్మణబాపూజీ చేసిన కట్టుకడపట సూచన కూడ ఆభాసతుదేననీ, ప్రత్యేక తెలంగాణావాదులు పాఠశాలల విద్యార్థుల ద్వారా తమ ఆందోళనోద్యమాన్ని నడపడం అంతకంటే దారుణమైన పనిఅనీ, ప్రత్యేక తెలంగాణా కోసం బాల బాలికల భవిష్యత్తు బలియాయబడినదని చరిత్రకారులు మునుముందు వ్రాయగలరనీ ఆంధ్రప్రదేశ్ జనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేడొక పత్రికా ప్రకటనద్వారా ప్రత్యేక తెలంగాణా ఉద్యమ నాయకులను తీవ్రంగా అభిశంసించారు.

ప్రత్యేక తెలంగాణా సంపాదనోద్యమాన్ని వాయకులనుకునేవారికి అప్పగించి, చదువుసంధ్యల సంగతి చూచు కొనవలసిందిగా శ్రీలక్ష్మీనారాయణ పాఠశాలలకు వెళ్లి బాల బాలికలను హెచ్చరించారు.

బహిష్కరణ

త్రివేండ్రం, మార్చి 21: కేరళ యూనివర్సిటీ సెనేట్‌లో తమకు సముచిత ప్రాతినిధ్యం కల్పించనందుకు నిరసన సూచకంగా సైట్ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ నేడు సెనేట్ సమావేశాన్ని బహిష్కరించారు. సెనేట్ 73 మందిలో 58 మందిమాత్రమే హాజరైనారు.

మహిళలతో సహా పలుచోట్ల నిరాహారదీక్షలు

రాజధానిలో ఉద్యమం పరిస్థితి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21: నేటి ఉదయం ఇక్కడ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమీపానగల బస్ స్టాప్ వద్ద కొందరు విద్యార్థులు 'జై తెలంగాణా' అని నినాదాలు ఇస్తూ రాళ్ళు రువ్వినట్లు తెలియవచ్చింది. విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణలో కూడా ప్రవేశించి, తెరచి ఉన్న అన్ని కళాశాలలనూ సందర్శించారు.

సుమారు 200 మంది విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణలో ప్రవేశించి అన్ని కళాశాలలనూ చూచి వచ్చారని, యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలియజేశారు.

సుల్తాన్‌బజార్, నారాయణగూడా, సైఫాబాద్ ప్రాంతాలలోని నగర హైస్కూళ్ళ వద్ద, కళాశాలలముందు కొందరు బాలబాలికలు పికెటింగ్ జరిపారు. వారు లోపలికి ఎవరినీ రానీయకుండా నిరోధించారు.

ఎస్సామియన్ బాలికల హైస్కూలువద్ద తలదాచుకునే పాక రాత్రి చీకట్లో కొందరు తొలగించివేసినట్లు పోలీసు వర్గాలవారుఅన్నారు.

నేటి ఉదయం యూనివర్సిటీ ఆవరణ ఎడారిలా చూపట్టింది. హాస్టల్‌వద్ద ఎవరో కొద్దిమంది విద్యార్థులు మాత్రమే తిరికగా కూచుని ఉన్నారు. యూనివర్సిటీ ఆవరణలో కళాశాలలు 24 వ తేదీ వరకూ మూసివేయబడినవి.

మహిళల నిరశన దీక్ష

యూనివర్సిటీ మహిళా కళాశాలకు చెందిన మహిళా అధ్యాపకులు అందుకేమీ అధైర్యపడక కొత్తగా పాక నిర్మించుకున్నారు.

నిరశనదీక్ష సాగిస్తున్న యూనివర్సిటీ మహిళా కళాశాల అధ్యాపకులు జనానికి కనపించకుండా అక్కడ 'పరదా' ఒకటి కట్టారు.

విద్యార్థుల నారాయణగూడా, బరకత్‌పూరా, కాచిగూడ, అఫ్జల్ గంజ్, కోటీ మున్నగు చోట్ల తిరగడానికి బస్సులను ఉపయోగించారు. వారు 'తెలంగాణా' అనుకూల నినాదాలు ఇచ్చారు. 'ఆంధ్రులు వెనక్కి పోవాలి' అని కూడా వారిలో కొందరు అరిచారు.

ఆందోళనకు ఖర్చుక్రింద నిధులు, బస్సు ప్రయాణీకులనుండి వసూలుచేస్తూ ఉదయమంతా బడిపిల్లలు గడిపారు. కార్లలో, మోటారు సైకిళ్ళమీద, స్కూటర్లమీద, రిక్షాలమీద పోతున్నవారిని కూడా ఆపి పిల్లలు నిధులు వసూలు చేశారు.

ఎక్కడో చెదురుమదురుగా రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినటు తెలియ వచ్చాయి. అయితే అవేవీ అంత చెప్పుకోదగినవి కావు.

విద్యార్థుల గైర్ హాజరు

పాఠశాలలు, బడులు తెరచినప్పటికీ తరగతులకు హాజరైన విద్యార్థుల సంఖ్య బహు తక్కువ. నగరం అంతటా అనేక చోట్ల విద్యార్థుల ద్దరు, నలుగురు చొప్పున వంతుల ప్రకారం నిరాహార దీక్షలు సాగిస్తూనే ఉన్నారు.

సెనెట్ హాలులో విద్యార్థుల ప్రవేశం

ప్రత్యేక తెలంగాణాకై ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు నేడు ఉస్మానియా యూనివర్సిటీ సెనెట్ హాలులో ప్రవేశించారు.

ఆ సమయంలో సెనేట్‌హాలులో 'అకడమిక్ కౌన్సిల్' సమావేశం జరుగుతున్నది. విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా కావాలని కోరుతూ నినాదాలు ఇచ్చారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా విద్యార్థులపై పోలీసులు జరిపిన అత్యాచారాలను గర్హించవలసినదిగా వారు 'అకడమిక్‌కౌన్సిల్'ను కోరారు. తరవాత వారు, సమావేశానికి అంతరాయం కలిగించినందుకు వైస్—ఛాన్సలర్‌కు క్షమాపణ చెప్పుకొని హాలునుంచి బయటికి వెళ్ళిపోయారు.

భాషావర్గాల హక్కుల పరిరక్షణ

లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 21: భాషా సంబంధంగా అల్పసంఖ్యాకులైన వారి హక్కుల పరిరక్షణ అవసరమని నిన్నసభ్యులు లోకసభలో ఏకగ్రీవంగా ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఉర్దూలో ప్రవచాణ స్వీకారం చేయడానికి యు. పి. శాసనసభలో ఏడుగురు సభ్యులను నిరాకరించడంపై ఒక సావధాన తీర్మానం చర్చకురాగా సభ్యులు ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం జరిగింది.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి రంగామాట్లాడుతూ, రాజ్యాంగ సూత్రాల ప్రాతిపదికపై తీర్మానాన్ని గురించి చర్చకు అభ్యంతరం తెలిపినప్పటికి వారు, ఉర్దూ మాట్లాడే ప్రజల హక్కులకు వ్యతిరేకులు కారని వివరించారు.

స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డిఅభ్యంతరాన్ని త్రోసిపుచ్చుతూ ఇది కేవలం యు. పి. అసెంబ్లీ రూలింగ్ కాదని మొత్తం దేశ సమైక్యతకూ, హిందీ అభివృద్ధికి మైనారిటీ హక్కుల పరిరక్షణకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు.

యు. పి. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోదలచినదని హోం శాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా హామీ ఇచ్చినప్పటికి ఉర్దూ ప్రజల హక్కులను పరిరక్షించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించాలని పలువురు సభ్యులు సూచించారు. మైనారిటీల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్రం శ్రద్ధాసక్తులను చూపడం లేదని వారు విమర్శించారు.



రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకు ఓవర్‌డ్రాఫ్టుల నిలిపివేయడం జరుగుతుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటించారు

ప్రధాని ప్రభృతులతో లక్ష్మణ్ మంతనాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్ ఐకమత్యాన్ని, అఖండతను, అవిభాజ్యతను పరిరక్షించు ఏకైక ఆశయంతోనేతెలంగాణాకు ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తి కావాలని కోరుతూ తా నొక పథకాన్ని రూపొందించడం జరిగిందని రాష్ట్రసమాచార, జన సంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిచట పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప గార్లను నేడుకలుసుకున్న శ్రీ లక్ష్మణ్ తమ యింగితాన్నియింకా యిలా విశదీకరించారు:

'తెలంగాణాకు నేను కోరుతున్న స్వతంత్ర ప్రతిపత్తి ఖచ్చితంగా ఫలానా విధంగా ఉండితీరాలని నేను మొండిగా వాదించడం లేదు. నేను సూచించిన పద్ధతిని బాగా లోతుగా ఆలోచించి, వివరాలను తయారు చేయాలి. కేంద్రం పట్టుబట్టడం వల్లనే తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం జరిగింది కనుక, నేడు ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించి తీరవలసిన గురుతర బాధ్యత కేంద్రంపై అధికతరంగా ఉన్నదని నేను బహుధా వక్కాణిస్తున్నాను. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం తెలంగాణాను ఆంధ్రప్రదేశ్‌లో విలీనంచేయు ప్రతిపాదనను వ్యతిరేకించింది. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకై, దానంతట అదిగా, పరప్రేరణ లేకుండా బయలుదేరిన మహోద్యమం చాలా లోతుగా వేరూని యున్నది గనుక, గత పదేళ్ల నిర్లక్ష్యం వల్ల, ఔదాసీన్యం వల్ల, పోయింది పోగా, మిగిలిన దానినైనా చేజిక్కించుకోడానికి సర్వాత్మనాకృషిచేసి తీరాలి.

శ్రీ నిజలింగప్ప అభిప్రాయం

అస్సాం గిరిజనులు తెలంగాణా ప్రతినిధులు అవలంబిస్తున్న కఠోర వైఖరి చాలా సమంజస మైనదని ఆంధ్రప్రదేశ్ ఐకమత్యానికి, అఖండతకు, భంగం కలుగకుండా తెలంగాణా వర్గీయులకు తృప్తి పరచడానికి ఏదో కొంత చేయడం చాలా అవసరమనీ ఇతరనాయకులను కూడా కలుసుకుని, వారి అభిప్రాయాలనుకూడా తెలుసుకోవా లనుకుంటున్నా నీ ఈ సమస్యను వివిధ దృక్కోణములనుండి నిశితంగా పరిశీలించి, ఆకళించుకొనడానికి ఉన్నత స్థాయి సమావేశం అవసరమని శ్రీ నిజలింగప్పఅన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావుతో కూడా యిచట నాయకులను కలుసుకుంటున్న శ్రీ లక్ష్మణ్ యింకా యిలా అన్నారు : "విశాలాంధ్ర కోసం పోరాడిన వారిలో నేను కూడా ఒకణ్ణి. కనుక నా నిజాయితీని, చిత్తశుద్ధిని అణుమాత్రమైన శంకించడానికి వీలులేదు. కాని, తెలంగాణా హక్కులు, రక్షణలకై ఏర్పాటు చేయబడిన యంత్రాంగం పూర్తిగా విఫలమైనదను నిర్ణయానికి నేను వచ్చాను.

"అవిభక్త మద్రాసు రాష్ట్రంలోఉన్నప్పుడు ఆంధ్రుల చిత్తవృత్తు లెట్లున్నవో నేడు తెలంగాణా వారి చిత్తవృత్తులు కూడా సరిగ్గా అలాగే ఉన్నాయి. ఆంధ్రప్రాంతాలు పూర్తిగా ఉపేక్షింపబడి నిర్లక్ష్యం చేయబడినవనీ, ఆంధ్రతో వెనుకబడినతనం గడ్డకట్టుకుని

(మిగతా 3 వ పేజీలో)

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సన్నద్ధత

భోపాల్, మార్చి 21: శాసనసభను రద్దు చేయడానికి గవర్నర్ శ్రీ కె.సి. రెడ్డి తిరస్కరించడంతో మధ్యప్రదేశ్‌లో 20 నెలల తర్వాత మెజారిటీ బలాన్ని తిరిగి పుంజుకొన్న కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం చేపట్టడానికి అన్ని అవకాశాలు సంతరించుకొని, సర్వ సన్నద్ధమై ఉన్నది.రాష్ట్రంలో ప్రస్తుత ప్రతిష్టంభనకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన మీదటనే శాసనసభను రద్దుచేయరాదని గవర్నర్ నిర్ణయం గైకొనినట్లు రాజభవన్ నుంచి వెలువడిన ప్రకటనలో పేర్కొనబడినవి. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు ఈలోగా అవసరమైన చర్యలు గైకొనబడగలవని ఈ ప్రకటన వివరించినది.

తెలంగాణాలో ప్రతిజిల్లాకు కోటిరూపాయల వినియోగం

బడ్జెట్ కేటాయింపులు పెంచుతూ ముఖ్యమంత్రి ప్రకటన: నెలాఖరులోగా మిగులు నిధులపై ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 21

బడ్జెట్‌లో తెలంగాణాకన్నకేటాయించిన ఏడుకోట్ల మొత్తాన్ని 9కోట్లకు పెంచడానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. దీనివల్ల తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలకు చెరి ఒకకోటి రూపాయలవంతున అభివృద్ధి పథకాలకు లభ్యం కాగలదనిఅన్నారు.

1969—70 బడ్జెట్‌లో తెలంగాణాలో విద్యుచ్ఛక్తి పథకాలకి, ఇతర అభివృద్ధి పథకాలకు ప్రత్యేకంగా ఏడు కోట్లురూపాయలను ముఖ్యమంత్రి కేటాయించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి సంబంధించిన ఉప సంఘం సభ్యులతో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రస్తుతం ఈ కమిటీ తెలంగాణా మిగులు నిధులపై కుమార్‌లలిత్ నివేదికను పరిశీలిస్తున్నది.

ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ అచ్యుతరెడ్డి, శ్రీ కమాలుద్దీన్, శ్రీ టి.రామమల్లు, శ్రీ జె. వెంగళరావు, శ్రీ పి. నరసింగరావు, శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు హాజరు అయ్యారు.

నివేదికను పరిశీలించుటకు మరికొంతవ్యవధి కావాలని ఉపసంఘం సభ్యులు కోరారు. ఈ నెలాఖరునాటికి మిగులు నిధుల మొత్తం గురించి ప్రభుత్వం నిర్ణయించే అవకాశం ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

27న ఢిల్లీకి ప్రయాణం

శ్రీ బ్రహ్మానందరెడ్డి 27న ఢిల్లీకి బయలుదేరి వెడతారు 28వ తేదీని కృష్ణా—గోదావరి జలాల సమస్యపై శ్రీ మురార్జీ దేశాయ్‌తో చర్చించి 29న హైదరాబాద్ చేరుకుంటారు.

30వ తేదీన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్‌తో కలసి ముఖ్యమంత్రి శ్రీశైలమ్ ప్రాజెక్టును దర్శిస్తారు. అక్కడ శ్రీ వీరేంద్ర పాటిల్ హరిహరరాయ గోపురానికి ప్రారంభోత్సవం జరుపుతారు. అదే సమయం లో మైసూరు ప్రభుత్వ ధర్మ సత్రానికి శంకుస్థాపన చేస్తారు.

ఏప్రిల్ 2వ తేదీన తిరిగి ముఖ్యమంత్రి ఢిల్లీకి బయలు దేరి వెడతారు.

పశ్చిమబెంగాల్‌లో ఎగువసభ రద్దు

కలకత్తా, మార్చి 21: పశ్చిమ బెంగాల్‌లో శాసనమండలిని రద్దుచేయడానికి ఉద్దేశించిన తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ జతిన్ చక్రవర్తి ప్రతిపాదించిన అధికార తీర్మానాన్నిప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు సిద్ధార్థశంకర్‌రే బలపరిచారు.

—యునైటెడ్‌ఫ్రంట్ ఎన్నికల ప్రణాళికలో శాసనమండలి రద్దు ఒక ముఖ్యాంశం.

సమైక్య రాష్ట్రంలోనే తెలంగాణాకు సముజ్వల భవిష్యత్తు: మాడపాటి ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు నేడు పత్రికలకు ఈ క్రింది ప్రకటన విడుదల చేశారు:

"తెలంగాణాలో ఇటీవల కొన్నాళ్ళుగా జరుగుచున్న సంఘటనలు నాకు చాల బాధను, ఆందోళనను కలిగిస్తున్నవి. ప్రత్యేక తెలంగాణా నినాదం తెలంగాణా ప్రజలకు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని నేను త్రికరణశుద్ధిగా విశ్వసిస్తున్నాను. తెలంగాణాను విశాలాంధ్రలోని అంతర్భాగంగా భావించుకుని, చిరకాలంగా వసంయురిసిపోతూ వచ్చాము. ఒకనాటి నిజాం పరిపాలనాకాలంలో కూడ సమస్త రాజకీయ, సాంఘిక, విద్యా మహోద్యమాలను 'ఆంధ్ర పతాక' క్రిందనే నడుపుతూవచ్చాము. మనకు ఆంధ్రమహాసభ ఉన్నది. మన విద్య, సంస్కృతి సంస్థలన్నీ ఆంధ్రనామాంకితములు. ఆంధ్రతో కలిసిమెలిసి చేదోడువాదోడుగా వ్యవహరించడంలోనే తెలంగాణా శ్రేయస్సు గర్భితమై యున్నది. ఈ దశలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ప్రయోజనకరం కాదు. గిట్టుబాటు కాదు రాజ్యాంగచట్టాన్ని సవరించకుండా 'ప్రత్యేక తెలంగాణాను' ఏర్పాటు చేయడం సైతం అసంభవమే. రాజ్యాంగ చట్ట సవరణ అవసరానికి ఎన్నో క్రొత్త చిక్కులను ఎదుర్కొవలసి వస్తుంది. దీని ప్రభావం ఉత్తర ప్రాంతాలపై చాలా ఎక్కువగా వుంటుంది. ప్రత్యేక తెలంగాణా వాదం జాతీయ సమైక్యత సాధనకు ఏమాత్రం దోహదం చేయజాలదు."

పీపుల్స్ ఫ్రంట్

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతముల సమైక్యతను సాధించుటకై కల్పించిన కల్పన్యంతో ఏర్పడిన పీపుల్స్‌ఫ్రంట్ ఏప్రిల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక 'కన్వెన్షన్' ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నది.

ప్రముఖ నగర కాంగ్రెస్ వాది, హైదరాబాదు కేంద్ర సహకార యూనియన్ మాజీ అధ్యక్షు డునైన శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత క్రింద గతరాత్రి ఫ్రంట్ సమావేశమైనది. ఈ సమావేశానికి కాంగ్రెసు, జనసంఘ్, అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు, తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరైనారు. ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి.ఎల్. సుందరరావు నేడొక ప్రకటనలో యిలా తెలియచేస్తున్నారు. "తెలంగాణా ప్రాంతానికి సర్వీసుల విషయంలో రక్షణల నివ్వాలనీ, తెలంగాణా మిగులు నిధులను తెలంగాణా కోసమే వినియోగించాలనీ విధించు షరతుపై ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఈ హామీలను వెంటనే పటిష్ఠంగా అమలుచేయాలి.

వార్డుకొక సమైక్య కమిటీ

"విద్యార్థులచేత సమ్మెలను విరమింపచేయడానికి, భావ సమైక్యానికి దోహదం చేయు స్నేహ వాతావరణాన్ని సృష్టించడానికి అనువైన చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను విద్యార్థులకు; తల్లిదండ్రులకు హెచ్చరికడానికి రాష్ట్ర వ్యాప్తంగా సంయుక్త సభలు, సమావేశాలు విస్తృత ప్రాతిపదికపై జరిపించవలెనని ఈ సమావేశానికి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులు తీర్మానించుకున్నారు.

భావసమైక్యతను ప్రోత్సహించేయు కొరకు హైదరాబాద్ నగరంలో ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలెనని కూడ ఈ సమావేశం తీర్మానించింది. కన్వెన్షన్ జరపడానికిఅవసరమైనపూర్వరంగాన్ని సిద్ధంచేయుటకొరకు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత క్రింద ఒక సంఘం నెలకొల్పబడినది.

శ్రీయుతులువావిలాలగోపాలకృష్ణయ్య ఎం.జి. వెంకటస్వామి, ఎస్. ఆర్. వెంకటేశం, శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి, వై.వి. కృష్ణారావు, ఎం.ఎం. హషీం, శ్రీమతి రాజ్యలక్ష్మీదేవి ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో బీభత్సకాండ; నడివీధులలో అయూబ్ అనుయాయుల 'ఉరి'

లండన్, మార్చి 21: తూర్పుపాకిస్తాన్ సర్వత్రా గంగవెర్రులెత్తిన ఆయూబ్ వ్యతిరేక మూకలు స్థానిక అయూబ్ అనుకూల నాయకులను, 'బేసిక్ డెమొక్రాట్లను' చీల్చి చెండాడుతూ చిత్రవధ చేయడాన్ని 'లండన్ టైమ్స్' పత్రిక విలేఖరి ఢాకా నుండి వ్రాసిన హృదయవిదారకంగా అభివర్ణించాడు.

"ప్రజా న్యాయస్థానాలు' అక్కడికక్కడ విచారణలు జరిపి అప్పటికప్పుడు ఉరితీయడం, ఆస్తులను దోచుకోవడం వంటి అరాచక అమానుష హింసా దౌర్జన్యకాండకు బెదరిపోయిన మిల్లు, ఫ్యాక్టరీ యజమానులు రాష్ట్రం వదలి పారిపోతున్నారు. ఢాకాలో ఆసుపత్రులు మూసివేయబడినవి. గ్రామీణులు వారి బంధువులు ఇళ్ళకు చేరవేస్తున్నారు. దూరాదూరాంగా విసిరివేసినట్లున్న పోలీసు స్టేషన్లలోని పోలీసులు భయంతో బిక్కచచ్చిపోతున్నారు. కొందరు పోలీసులు పెద్ద పట్టణాలకు వెళ్ళి తలదాచుకుంటున్నారు. మరికొందరు మూకల చేతులలో హతులైనారు.

"పాలకపక్షమైన ముస్లిం లీగును బలపరుస్తున్న వారి కోసం ఈ మూకలు గ్రామాలను గాలించినవి. తూర్పుపాకిస్తాన్ గ్రామీణ ప్రాంతమంతటా అడ్డూఅదుపు లేని పరమకిరాతక హింసా దౌర్జన్యకాండ బలికొంటున్నది. పందలాది గ్రామాలనేల మట్టమైనవి. నేలాదిగడెంగాలీలునిరాశ్రయులైనారు. గత పదిరోజుల అల్లర్లలోను దాదాపు 150 మంది ఎట్టపగలు, బజార్లలో ఉరితీయబడ్డారు.

"పవె ప్రాంతాలలోని పోలీసులు వెన్ను విరిగి పల్లె ప్రజల మూకలను చూచి నంతనే బారకాసులలోనికి వెళ్ళి దాక్కుంటున్నారు. పోలీసు స్టేషన్లపై దాడులు జరిగినవి. పోలీసు ఉద్యోగులను అక్కడికక్కడ చావచితక కొట్టారు. ఈ మూకలు తమకు గిట్టని వారి తలలు నరికినవి. కొందరిని నిలబెట్టి చేతులలో, కాళ్ళలో మేకులు కొట్టినవి. మరి కొందరిని నదులలో, చెరువులలో జలసమాధి చేశారు. ఇంకొందరిని నిలువునా మంటలలో గిరాటు వైచి, కాల్చివేశారు. మరికొన్ని సందర్భాలలో గ్రామీణులు క్రోధాగ్నికి ప్రజాదరణ దగారులైన పోలీసు ఉద్యోగులు, శిస్తులు వసూలు చేయువారు, గ్రామ సమితి అధ్యక్షులు, బేసిక్ డెమొక్రాట్లు మిడతల దండుపలె యింధనమైనారు.

"ఒంగారి అను గ్రామంలో 15 మంది అనుమానితులను ఎట్టుకుని గతరాత్రి అక్కడికక్కడ నిలబెట్టి ఉరితీశారు. ఇళ్ళకు నిప్పు పెట్టి, ఆ మంటలలో ఆరుగురిని గిరాటు వేశారని ఈ దారుణ సంఘటనను కళ్ళారా చూచిన ఒక వ్యక్తి తెలియచేశాడు. మిగిలిన 9 మందిని ఒక్కరి వెంట ఒకరి తలలు నరికి వేశారు. మరి కొందరిని కాళ్ళూ చేతులు కట్టి ఎదీగర్భంలో గిరాటు వేశారు కొన్ని కుటుంబాలకు కుటుంబాలను గొర్రెలను నరికినట్లు నరికి వేశారు.

బీహార్ ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

పాట్నా, మార్చి 21: బీహార్ మంత్రివర్గంనుంచి జనతాపార్టీ నాయకుడైన రామ్ ఘర్‌రాజాను తొలగించే విషయంపై చర్చలు జరపడానికిగాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఆహ్వానంపై, బీహార్‌ముఖ్యమంత్రి సర్దార్ హరిహర ప్రసాద్ సింగ్ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

సెలవు రోజునకూడా లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 21 · లోకసభ రేపు సెలవురోజైనప్పటికీ సమావేశం కాగలదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

తప్పిపోయినాడు



వబ్బతి జగన్మోహనరావు 16 సం.లు. ఎరుపు, సుమారు 5'. 4 రోజుల నుండి కనిపించుటలేదు ఆచూకి తెలియ పరచిన 116లు యివ్వబడును.

నాయనా, నీవు వెంటనే తిరిగి రావలసింది. నీ గురించి అమ్మ మంచం పట్టినది డబ్బు కావాలంటే పంపుతాము.

పబ్బతి రామశేషయ్య,
జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా. ఫోను: 14



టెలివిజన్ షేప్ ట్రాన్సిస్టర్



3 బాండ్ ఆల్ వర్ల్డు ఇపుడు ఇండియాలో నెల సరి రు. 15 – వాయిదాలలో లభించును. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము ఫోటోతో సంగీతం విని ఆనందించండి.

JAYES (INDIA), P. B. 1473, (APV) Delhi-6.

పెట్టుబడి కావలెను

విజయవాడలో ఒక ఏజన్సీ కంపెనీకి 50,000 — రూపాయలు ఇచ్చి పుచ్చుకొనె పద్ధతి మీద ఒక పెట్టుబడిదారుడు కావలెను. వడ్డీ మరియు సంవత్సరము టర్నోవరు మీద కమీషను ఇవ్వబడును.

బాక్సు నం. 2566

కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు వ్రాయవలెను.

సూపరింటెండెంటు సబ్ జైలు, చింతపల్లి

టెండరు నోటీసు

R.C. 503/69 A

1969—70 సం.రమునకు చింతపల్లి సబ్‌జైలులోని ఖైదీలకు రేషన్లు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది. 28.3.69 తేదీ సాయంత్రము 3 గం.వరకు సబ్‌జైలు సూపరింటెండెంటు గారిచే తీసుకొనబడును. పదరు టెండర్లు, టెండరుదార్ల యెదుట ఆ రోజు సాయంత్రం 5 గం.లకు తెరువబడును. ప్రతి టెండరుదారు రు 400 —లు ధరావతు క్రింద చెల్లించవలెను. శేషను పూర్తి వివరములు, టెండరు షరతులు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎం ఎ. సత్తార్.
సూపరింటెండెంటు సబ్‌జైలు, చింతపల్లి.

PLASTIC AGE
బ్రాండ్
పోలిథిన్ పైపులు
12 ఎం ఎం నుంచి 75 ఎం ఎం బోర్
లైట్ మరియు నార్మల్ గేజి
PEP PLASTICS
పివిసి కియర్ ట్రాన్సుపరెంట్ ట్యూబి ... గార్డెన్ హోస్
కృష్ణ హోస్
మరియు
తక్కువ ఖరీదును ఎక్కువ మన్నిక ఎలెక్ట్రికల్ కండ్యూట్లకు సాధారణ పనులకు
పోలిథిన్ పైపుల నిమిత్తం
దిగువ వారిని సంప్రదించండి.
మాన్యుఫాక్చరర
PLASTIC EXTRUSION PRODUCTS
543 Kelbadevi Road
Bombay 3 Phone 310166

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

24 అ.ం పొడవు ఆర్.సి.సి. స్తంభములు 27అ.ం పొడవు ఆర్. సి. సి. స్తంభములు పోతపోయడానికి తగిన ఫారం—బాక్సులు తయారు చేసే నిమిత్తం సీల్డు టెండర్లు దిగువసంతకం దారుచే ఆయన ఆఫీసువద్ద 4—4—69న. 12 గం. వరకు కోరడమైనది. టెండరుతో ధరావతు సొమ్ము క్రింద రు 340—లకు డిమాండు డ్రాఫ్టు జత పరచి పంపవలెను. లేని యెడల టెండరు చెల్లదు

టెండర్లు అదే రోజు మ. 3 గం కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవడమగును.

టెండరు షెడ్యూలులో పంపవలెను. పదరు షెడ్యూలు రు.10—డివిజన్ ఆఫీసులోచెల్లించి పని రోజులలో ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం వరకు దిగువ సంతకం దారునుంచి పొందవచ్చును

ఎట్టి కారణములు తెలుపకుండగనే టెండరు గాని అన్ని టెండర్లు గాని నిరాకరించుటకు డివిజనల్ యింజనీరుకు హక్కు కలదు.

డివిజనల్ యింజనీర్
(ఎలెక్ట్రికల్)

ఆంధ్ర ఉద్యోగుల పిల్లల ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు

శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 21 : తెలంగాణాలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులకు తమ పిల్లలకు పాఠశాలలనుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు రాక ఇబ్బందులు పడుతూనారని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న విద్యా శాఖడైరెక్టరుకు ఒక లేఖలో ఫిర్యాదు చేశారు.

ఆంధ్ర ఉద్యోగుల పిల్లలకు దాఖలు చేసిన ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ల దరఖాస్తులను త్వరగా తేల్చివేయవలసిందిగా తెలంగాణాలో అన్ని విద్యా సంస్థల అధిపతులకు ఆదేశించవలసిందని లచ్చన్న కోరారు.

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ చవితి
1969 మార్చి 22 శనివారం
శుద్ధ చవితి ప. 10—31, వరకు
భరణి ప. 11—52 వరకు
వర్జ్యం రా. 12—51 ను 2—35 కు

సమర్పణభావప్రాధాన్యం

అసురశక్తుల రాక్షసీమాయ అసాధారణమైన నేర్పుతో పెక్కు భ్రమలను కల్పిస్తూ వుంటుంది. అహంకారం ధరించగల మాయ ముసుగులకు అంతులేదు. హేతువాద ప్రజ్ఞ సరియైన మార్గం చూపలేకపోగా తరచు మనపాలిటి విద్రోహిగా కూడ తయారవుతుంది. ఏ ప్రబలాకర్షణలో పైనా పడిపోయేటట్టు చెయ్యడానికి ప్రాణకోశకామనలు మనలో ఎప్పుడూ సిద్ధంగానే వుంటవికదా. కనుకనే, సమర్పణ భావమునకు పూర్ణ యోగంలో విశేష ప్రాధాన్యం.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 22 శనివారం

రష్యా - చైనా సంఘర్షణలు

రష్యా — చైనా సరిహద్దు సంఘర్షణలు విస్తృత రంగంలో, పెద్ద ఎత్తున యుద్ధానికి దారితీసే సూచనలు కన్పిస్తున్నా, అవకాశాలు లేవని చెప్పవచ్చు. అనేక దశాబ్దాలుగా వివాదగ్రస్తమైవున్న ఈసరిహద్దును సైనిక చర్యలద్వారా పర్దుబాటు చేసుకోగలమని చైనా నాయకులు అయినా భావించరు. పిచ్చి వాని చేతుల్లో రాళ్ళలాగానే చైనా నాయకుల చేతుల్లో అణ్వస్త్రాలున్నప్పటికీ వాటిని రష్యాపై ప్రయోగించే ఉన్మత్తులు కారు మావో ప్రభృతులు.

పాశ్చాత్య రాజకీయవేత్తలు కొందరు ఈ సరిహద్దు సంఘర్షణలు అణ్వస్త్ర యుద్ధానికి దారి తీయవచ్చుననే ప్రచారం ప్రారంభించినా, రష్యా అప్పుడే చైనాను ఈ ధోరణిలో హెచ్చరించినా,చైనా నాయకులుగాని రష్యా నాయకులు గాని అణ్వస్త్ర ప్రయోగానికి తలపడే ప్రమాదం ఇంతలో ఏర్పడదు.

చైనా—రష్యా సరిహద్దులలో ప్రారంభం ఆయ్యే అణ్వస్త్రయుద్ధం ఆ రెండు దేశాలకు మాత్రమే పరిమితమై వుండదు. అమెరికా హిరోషిమాపై తొలి అణుబాంబును ప్రయోగించినట్లు కాదు. రష్యా మొదట అణ్వాస్త్రాలను ప్రయోగించినా చైనా ప్రతీకారచర్యలనుంచి రక్షణను ఏర్పాటు చేసుకోలేదు. అందువల్ల సోవియెట్ నాయకులు త్వరపడి కవ్వింపు చర్యలకు దిగరనే ఆశింపవచ్చును.

చైనాలో పరిస్థితులు విషమిస్తున్నప్పుడు, మావో వర్గీయుల ప్రాబల్యం తగ్గిపోయే ప్రమాదం ఏర్పడినప్పుడు, ప్రజలదృష్టిని సరిహద్దులపైకి మరల్చి దేశంలో కఠిన చర్యలనుతీసుకునేందుకు ఒక సాకును సృష్టించడం పీకింగ్ నాయకులు చాలాకాలంగా అనుసరిస్తున్న విధానమే. దేశరక్షణ ఎలావున్నా, మావో మురావారు ఆత్మరక్షణకు, అధికార సంరక్షణకు రష్యాతో ప్రత్యక్ష యుద్ధానికి దిగరు.

ఫార్మోజా, హాంగ్‌కాంగ్‌లను స్వాధీనం చేసుకునేందుకే పీకింగ్ ప్రభుత్వం ఇంతవరకూ ఒక స్పష్టమైన కార్యక్రమాన్ని రూపొదించుకోలేకపోయింది. ఆర్థికంగానూ, రాజకీయంగానూ చైనాకు రష్యా కలుపుకున్న భూభాగంకంటె ఈ రెండు ప్రాంతాలు ఎక్కువ అవసరం. ఫార్మోజా, హాంగ్‌కాంగ్‌లు చైనా భూభాగంపై దండయాత్ర ప్రారంభించి, నిర్వహించడానికి అనేకవిధాల అనుకూలమైన స్థావరాలు .అయినా ఆ ప్రమాదాన్ని తొలగించుకునేందుకు పీకింగ్ నాయకులు గట్టి ప్రయత్నం ఏదీ చేయలేదు.

వారసత్వపువివాదాల్లో చిక్కుకొన్న చైనా నాయకత్వం ఎవరిపైనా యుద్ధాన్ని విజయవంతంగా కొనసాగింపలేదు. అయితే పాకిస్తాన్‌లో ప్రారంభమైన రాజకీయ కల్లోలం దృష్ట్యా, రష్యాపై తన ఆధిక్యతను రావల్పిండి నాయకులకు నిరూపించడము అవసరమని భావించి ఈ సరిహద్దు సంఘర్షణను ప్రారంభించింది. పాకిస్తాన్‌లో త్వరలో రానున్న రాజకీయ మార్పులలో పీకింగ్ అనుకూల వర్గం వారికి కొంతవూతం ఇవ్వడం అవసరమని కూడా మావో, చౌ ఎన్ లై ప్రభృతులు భావించి యుండవచ్చును.

అధికార స్థానంనుంచి అయూబ్ ఖాన్ తప్పుకున్నప్పటికీని అధికారం భుట్టో వర్గానికి సంక్రమిస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. 1965వ సంవత్సరంలో పాకిస్తాన్‌ను భారతదేశంపై యుద్ధానికి ప్రోత్సహించి, సమయంలో తప్పుకున్నదని చైనాపై పాక్ సైనికాధికారులు అభిప్రాయపడినారు. చైనా వాగ్దానం మేరకు ద్వితీయ శ్రేణిని ప్రారంభించి వుంటే కాశ్మీర్‌నే గాక తూర్పు పంజాబ్‌ను కూడా పాకిస్తాన్‌సేనలు ఆక్రమించి వుండేవని వారు ఇప్పటికీ విశ్వసిస్తూ వుండవచ్చును. ఈవర్గం అధికారంలోకి వస్తే పాకిస్తాన్ చైనాకు దూరమై, రష్యాకు సన్నిహితం కావచ్చు.

ఇటు చైనా, అటు రష్యా కూడా ఈ సరిహద్దు సంఘటనలను పాకిస్తాన్‌లో రానున్న రాజకియ మార్పులను దృష్టిలో పెట్టుకునే సాగిస్తున్నవి. అంతకు మించి ఈ సరిహద్దు సంఘర్షణలకు ఎక్కువ ప్రాధాన్యం లేదు. ఈ యథార్థాన్ని పాకిస్తాన్ నాయకులు గ్రహించక పోతే ఈ ప్రాంతం రణరంగంగా మారే ప్రమాదం మాత్రం వుంది.

ఎరువుల సుంకంపై మురార్జీ భావాలు

రసాయనిక ఎరువులపై కేంద్ర ప్రభుత్వం విధింప దలపెట్టిన పన్ను విషయమై బయలుదేరిన తీవ్ర విమర్శల దృష్ట్యా దానిని గురించి కేంద్ర మంత్రివర్గం పునర్విచారణ చెయ్యగలదని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ రాజ్యసభలో వక్కాణించిన మాట నిజమే కాని, ఇప్పటికీ ఈ విషయంలో ఆయన చేస్తూ వున్న సమర్థనలు చూస్తే పునర్విచారణ విశేష ఫలదాయకంగా పరిణమిస్తుందని తోవడంలేదు.

దేశం మొత్తంమీద సాగుచేయబడే భూమిలోనాలుగోవంతు భూమికి మాత్రమే నీటివసరులు ఏర్పడి వున్నాయనీ, రసాయనిక ఎరువులు వాడబడేది ఈ నాలుగోవంతు భూమిలోనేననీ, రసాయనిక ఎరువులపై పన్ను విధించడం వలన ఈ భూములను సాగుచేసే రైతుల లాభాలు మాత్రమే తగ్గుతవి గాని, ధరలు పెరిగినా ఎరువుల వాడకం మాత్రం తగ్గనేరదనీ శ్రీ మురార్జీ వాదం. గతంలో ఎరువులకు ఇవ్వబడుతూ వుండే సబ్సిడీని తొలగించినప్పుడు ధరలు పెరిగినా ఎరువుల వాడకం పడిపోవడానికి బదులు ఇంకా పెరిగినది కనుక ఇప్పుడు కూడా అలాగే జరగగలదని ఆయనవిశ్వసిస్తున్నారు.

దేశమంతటా రసాయనిక ఎరువుల వాడకాన్ని విశేషంగా ప్రోత్సహించి అధికతరోత్పత్తికి దోహదం చేయవలసివున్న తరుణంలో, ఎరువులు వాడకానికి ఇప్పుడిప్పుడే అలవాటుపడుతున్న రైతులఅలవాటుపై అధిక విశ్వాసముంచి ఎరువుల ధరలతో ఉపప్రధాని ఈవిధంగా చెలగాటలాడ దలచడం సముచితమైన చర్యగా కనిపించదు. సబ్సిడీ తొలగిన సందర్భంలో ధర పెరిగినప్పుడు రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించలేదు గనుక, పన్ను విధించిన దాని ఫలితంగా ధర పెరిగినప్పుడు కూడా అదేవిధంగా వారు ఎరువుల వాడకాన్ని తగ్గించబోరని నిర్ధారణ చెయ్యడం దుస్సాహసమే అవుతుంది.

ఎరువుల ధరలు ఇదివరకే చాల అధికంగా వున్నాయి. పన్ను విధింపు ఇంకా వాటిని పెరిగేటట్టుచేస్తుంది. ధరల పెరుగుదలకు గూడా ఒక పరిమితి ఉండాలి. ఎంత పెరిగినా పెరగవచ్చుననేవైఖరి మహా ప్రమాదకరం. పన్ను విధింపు రూపంలో తాము అనుసంధించి వదలి పెట్టిన బాణం సరాసరి పోయి సరిగా రైతు లార్జించబోయే లాభాలనుమాత్రమే భేదిస్తుందనుకోడం గురికి బెత్తెడుఎడంగా వూహించడంక్రిందికి వస్తుందే కాని వేరుకాదు.

నీటివసరుల గల భూములలో సామాన్య రైతులు సైతం విరివిగా వాడగలిగే పద్ధతిలోఎరువుల సప్లయి గాని, వాటి ధరల ప్రమాణంగాని ఉండడం అత్యంతావశ్యకం. వ్యవసాయంపై ఖర్చు అంతా రైతులు ఋణ సౌకర్యాలను పొంది చెయ్యడం సర్వసాధారణంగాజరుగుతూ వుంటుంది కనుక, ఎరువుల ధర పెరుగుదల ఎక్కువ ప్రతిబంధకం కానేరదని ఒకవేళ సమాధానం చెప్పడం జరగవచ్చు. కాని, ఇలాంటి అధికవ్యయాల ద్వారా రైతుల ఋణభారం పెరిగి తద్వారా వ్యవసాయోత్పత్తుల ధరలుకూడాపెరగడంసంభవిస్తే దేశం మొత్తం మీద ధరలను అదుపులోకి తీసుకు రావాలనే ప్రయత్నానికి ప్రతిబంధకమై పరిణమించదా?

ఎరువులపై పన్ను విధింపు విషయంలో మొదట తనకు తోచిన భావాల సుడిగుండంలోంచి ఒక పట్టాన తప్పించుకొని బయటపడలేక శ్రీ మురార్జీ రాజ్యసభలో పైవిధంగా కొంత తర్జనభర్జన పడినట్టు కనిపిస్తున్నది. కేంద్రమంత్రి వర్గ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చేనాటికైనా ఆయన దీనిలోనుంచి బయటపడి రసాయనిక ఎరువులపై పన్ను విధింపు సంకల్పాన్ని విరమించుకోగలిగితే దేశమంతటా కొనసాగవలసిన అదికతరోత్పత్తి సాధనకు ఎంతగానో దోహదం చేసిన వారవుతారు.

సముద్ర జలాలలో విదేశీ నౌకల ప్రవేశం

శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21: భారత రేవులలోకి మిత్రదేశాలనౌకలుమామూలుగారావడానికి అనుమతించాలన్న విధానాన్ని ఇకముందు కూడా కొనసాగించాలనేప్రభుత్వం నిర్ణయించుకున్నదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌నేడురాజ్యసభలో తెలియ జేశారు. ఇది అంతర్జాతీయ సంప్రదాయాలకూ, మన దేశం ఎప్పుడూ అనుసరిస్తున్నవిధానానికీ అనుగుణమైనదేనని ఆయన అన్నారు.

శ్రీ జె. పి. యాదవ్, మరి ముగ్గురూ ప్రవేశ పెట్టిన ఒక సావధాన తీర్మానానికి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం ఇచ్చారు.

రష్యన్ నౌకలు భారత రేవులను ఉపయోగించుకోవడంపై సోవియెట్ రక్షణమంత్రికి ఇచ్చిన హామీలను గురించి సభ్యులు తమ తీర్మానంలో పేర్కొనడం జరిగింది.

అయితే భారత సముద్ర ప్రాంతంలోఎక్కడైనా ఉద్రిక్తతను సృష్టించడానికి ఏదేశం ప్రయత్నించినా ప్రభుత్వం దానిని వ్యతిరేకించగలదని రక్షణమంత్రి స్పష్టం చేశారు.ఏదేశంతోనూ ఇండియాకు రక్షణ ఒప్పందాలులేవనీ, సోవియెట్ రక్షణమంత్రితో కూడా అట్టి ఒప్పందాలను గురించి చర్చించడం జరగలేదని ఆయన అన్నారు.

ఇంకా అనేక ప్రశ్నలకు జవాబు చెపుతూ శ్రీ స్వరణ్‌సింగ్, ఏదేశం నౌకలైనా సముద్ర జలాలలో స్వేచ్ఛగా విహరించవచ్చునని ఇది అంతర్జాతీయసంప్రదాయమని స్పష్టంచేశారు.

పోస్టల్ సర్వీసులో 'జీరో' సర్వీసు

పెద్దనగరాలలో ప్రవేశపెట్టే ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 21: ప్రభుత్వ పోస్టల్ శాఖలో 'జీరో' సర్వీసు ప్రవేశపెట్టే ప్రతిపాదన ఒకటి గలదని కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ ఎ. జి. కులకర్ణికి తెలిపారు.

తంతి, తపాలాబోర్డు రూపొందించిన ఈ పథకాన్ని ప్రస్తుతం ఫైనాన్స్ శాఖ, రిజర్వు బ్యాంక్ పరిశీలిస్తున్నాయనీ, ఈ కొత్త సర్వీసును దేశంలో మొట్టమొదటిసారిగా ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ప్రవేశపెట్ట దలిచారని మంత్రి చెప్పారు.

ఈ 'జీరో' సర్వీసు అనేక పాశ్చాత్య దేశాలలో వుందని, వాణిజ్య బ్యాంకులు వ్యతిరేకించినా బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఈ సర్వీసును ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని వాణిజ్య బ్యాంకులు, రిజర్వు బ్యాంకు వ్యతిరేకిస్తున్నా దీనిపై రాజకీయ స్థాయిలో నిర్ణయం గైకొంటారా అని శ్రీ కులకర్ణి ప్రశ్నించగా, మంత్రి సమాధానం ఇస్తూ ''రాజకీయ నిర్ణయమే. అది బ్యాంకులు లేక రిజర్వు బ్యాంకు నిర్ణయం కాబోదు'' అన్నారు.

ఈ 'జీరో'సర్వీసుపద్ధతిలో రెండు 'జీరో' అక్కౌంట్ల మధ్య అసలు డబ్బు మార్పిడి జరగకుండానే డబ్బును ఒకరి నుంచి మరొకరికి త్వరగా, చౌకగా పంపవచ్చు. ఇన్సూరెన్స్‌ప్రీమియం, విద్యుచ్ఛక్తి బిల్లులు, టెలిఫోన్ బిల్లు వంటి వాటిని ఈ 'జీరో' అక్కౌంట్ల ద్వారా చెల్లించవచ్చు. ఈ'జీరో' సర్వీసు ఇప్పటి మని ఆర్డర్ సర్వీసుకు అనుబంధంగావుంది. డబ్బు పంపే వ్యయం కూడా తగ్గుతుంది.

ఆంధ్రప్రదేశ్ అవిభాజ్యము'

కోదాడు సమితి అధ్యక్షుని ఉద్బోధ

కోదాడు, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్ అవిభాజ్యమనీ, విద్యార్థులు వేర్పాటు దోరణిని నిరసించాలనీ కోదాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. జితేంద్రరెడ్డి ఇక్కడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రతిపక్ష ప్రభుత్వం, ఆందోళన లేనిదే సమస్యలు పరిష్కరింపబడవనే అభిప్రాయాన్ని ధృవపరుస్తున్నట్టు సంచరిస్తున్నదనీ,ప్రభుత్వ జాప్యమే నేటి ఆందోళనకు కారణమనీ ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి కోదాడు విద్యార్థులు చేయూత నివ్వనందుకు ఆయన వారి నభినందిస్తూ విద్యార్థులు, విద్యపట్ల శ్రద్ధ వహించాలని ఉద్బోధించారు.

శ్రీ ఎం. నాగేశ్వరరావు ప్రసంగిస్తూ కోదాడులో బాలికోన్నత పాఠశాల ఆవశ్యకతను గుర్తించాలన్నారు

శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు, శ్రీ జి. అప్పయ్యలు కూడా ప్రసంగించారు.

సభలు-సమావేశాలు

గుంటూరు కెమెరాక్లబ్ అధ్వర్యాన గుంటూరు రెడ్‌క్రాస్‌సొసైటీ భవనంలో మార్చి 22వ తేదీ సాయంత్రం గం. 6 లకు అమెరికా ఫొటోగ్రాఫిక్‌సొసైటీవారి అత్యుత్తమచిత్రాలు ప్రదర్శింపబడుతాయి.

భాషారాష్ట్రాల భవిష్యత్తు

భాషారాష్ట్రాలు ప్రాంతీయ తత్వాన్ని, అన్యభాషలవారిపట్ల ద్వేషభావాన్ని కల్గించి దేశ సమైక్యతను భగ్నంచేసే శక్తులుగా తయారైనవనే విమర్శ కొన్నాళ్ళుగా వినవస్తూ వుంది.

బొంబాయిలో శివసేన మహారాష్ట్రేతరులపై జరిపిన అకృత్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప 1956 వ సంవత్సరంలో జరిగిన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును పునర్విచారణ చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు.

ఈ విధంగా భాషా రాష్ట్రాలపట్ల దేశంలో వ్యతిరేకభావం పెరుగుతూ వుంది. అయితే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై ఏ ఇద్దరు రాజకీయ తంత్రజ్ఞులు ఏకాభిప్రాయానికి రాలేదు.

కొందరు అయిదారు పెద్ద మండలాలుగా నేటి రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలని అంటున్నారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లాంటి సర్వోదయ నాయకులు చిన్న చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని సలహా ఇస్తున్నారు.

అటు మహారాష్ట్రలోనూ ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చెలరేగిన కల్లోలం భాషాప్రయుక్త రాష్ట్రాల మూలసిద్ధాంతానికే ముప్పు తెచ్చిపెడుతున్నది. అదృష్టవశాత్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ధోరణిలో సమస్యలను పరిశీలించడం లేదు.

బుధవారం రాజ్యసభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా భాషారాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాతి నాల్యాన్ని స్పష్టంగా ప్రకటించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలను రద్దుచేయాలని కొందరు కేంద్రానికి సూచించారని, ఈ భాషా రాష్ట్రాలు దేశంలో వేర్పాటుదోరణులను ప్రోత్సహిస్తున్నవని ఆ సభ్యులు వాదించారని శ్రీ శుక్లా చెప్పారు.

దేశంలో ఈ విధంగా భాషా రాష్ట్రాలకు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభమైతే కేంద్ర ప్రభుత్వం కూడా మొత్తం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వ్యవహారాన్ని తిరిగి పరిశీలించవలసి రావచ్చును.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన వేర్పాటు దోరణులు ప్రత్యేక తెలంగాణా సాధించేందుకు తోడ్పడవుగాని 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డానికిపూర్వం వున్న రాష్ట్రాల పునరుద్ధరణకు దారి తీయవచ్చును.

బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలుగా ఏర్పాటు చేయడం అప్పటి పరిస్థితులదృష్ట్యా వివేకవంతమే అయినా ఇటీవలి పరిణామాల దృష్ట్యా తొందరపాటు చర్యేమోననే సందేహం కొందరికి కలుగ తున్నది.

1967 ఎన్నికలలో కలిగిన అనుభవం దృష్ట్యా కాంగ్రెస్ ఇప్పటి

వ్యాఖ్యలు

రాష్ట్రాల స్వభావంలో మార్పు తేసుకు రావడానికి వాటి స్వరూపాలను మార్చవచ్చు.

బొంబాయిలోని శివసేనవారు గాని తెలంగాణాలో ఏర్పాటుకానున్న రుద్రసేన వారుగాని ఈ ప్రమాదాన్ని గుర్తించడం అవసరం. కొండ నాలుకకు చేసే చికిత్స అసలు నాలుకకే ఎసరుపెట్టకుండా జాగ్రత్త పడాలి.

నదీజలాల తగాదా

నదులలో నీరు తగ్గినా, నదీజలాల వివాదాలుమాత్రం ఎప్పటికీ తగ్గేటట్లు కన్పించదు. కృష్ణా, గోదావరి జలాల పంపకంపై ఒప్పందం జరిగి 18 సంవత్సరాలు అయింది. మరో ఆరు ఏడు సంవత్సరాల్లో ఒప్పందం పునః పరిశీలనవిలాగా జరగవలసి వుంటుంది. అయినా పది సంవత్సరాలుగా మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు 1951 ఒప్పందాన్ని కాదని కృష్ణా, గోదావరి జలాల పునః పంపకం జరగాలని ఆందోళన చేస్తున్నవి.

కేంద్ర ప్రభుత్వం ఎవరినీ కాదనలేని స్థితిలోపడి కాలయాపనచేస్తూవుంది చివరికి ఈవివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలనే రాష్ట్రాల వాదనను అంగీకరించినా, ఇంతవరకూ ఆ ట్రిబ్యునల్‌ను నియమించలేదు కోర్టుకు పోకుండా రాజీగా పరిష్కారం చేయడానికి కడపటి ప్రయత్నం చేయాలని కేంద్రమంత్రి వర్గం నిశ్చయించింది ఉప ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ త్వరలోనే రాజీ సంప్రతింపులను ప్రారంభిస్తున్నారు. ఈ ప్రయత్నం ఫలిస్తుందన్న నమ్మకంలేదు.

1951 ఒప్పందం మేరకే రాజీ ప్రయత్నాలు జరగాలని ఏప్రతిపాదన అయినా దానికి లోబడి వుండాలని ఆంధ్ర ప్రభుత్వం మొదటినుంచి స్పష్టం చేస్తున్నది. ఇప్పటికీ అదే రాష్ట్ర ప్రభుత్వం వైఖరి అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, విధానం స్పష్టంగా ఖచ్చితంగా వున్నంతకాలం ఏ రాజీ సంప్రతింపులలో పాల్గొన్నా ప్రమాదంలేదు. కోర్టుకు పోకుండా పరిష్కారం అయితే అందరికీ మంచిదే. తప్పని సరి అయితే కోర్టుకు వెళ్ళడానికి అందరూ సిద్ధమే.

ఏవిధంగానైనా ఈసమస్య సత్వరంగా పరిష్కారం కావడం అవసరం. శ్రీ మురార్జీ దేశాయ్ మధ్యవర్తిత్వం కాలహరణానికి తోడ్పడరాదని మాత్రం స్పష్టం చేయవలసి వుంటుంది.

మంత్రుల సమిష్టి బాధ్యత

మంత్రులు సమిష్టి బాధ్యత సూత్రాన్ని గుర్తించితే పాటించడానికి ప్రయత్నించవచ్చును. ఆ బాధ్యంనే గుర్తించని మంత్రులు మంత్రివర్గ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించినప్పుడు వారు బాధ్యతారహితంగా ప్రవర్తించారని నిందించడం సబబుకాదు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏర్పడిన మంత్రివర్గాలు అధికారానికిచ్చిన ప్రాధాన్యం బాధ్యతలకు ఇవ్వకపోవడంవల్ల మంత్రులు బాధ్యతలను విస్మరించడానికీగాక, అధికారాన్ని చలాయించడానికి అలవాటు ఆయినారు.

అధికారం తక్కువై బాధ్యతలు ఎక్కువైతే మంత్రిపదవులకు ఇంత పోటీ వుండదు.మంత్రివర్గంలోచేరినప్పటినుంచి పైమెట్టుకు ఎక్కడానికి కుట్రలు పన్నడం కూడా జరుగదు.

ఆంధ్రులు అనేక విషయాల్లో అగ్రగాములు. వాటిలో నాయకుని నమ్మించి కాళ్ళకింద గోతులు తీయడం ఒకటి. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా వుంటే వారిని తొలగించడానికి వారి మంత్రి వర్గంలో వుంటూనే ప్రయత్నించిన వారున్నారు.

అలాగే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విధానాలను బహిరంగంగావిమర్శించినమంత్రివర్యులున్నారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడా ఇది జరుగుతూనే వుంది.

అందువల్ల క్రమశిక్షణ అనేది సమిష్టి బాధ్యత అనేది మంత్రులలోనే గాక కాంగ్రెస్ పార్టీలో కూడా లేకుండా పోయింది. మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణా ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచి మంత్రివర్గాన్ని ఆక్షేపిస్తూ [illegible] చేసేప్రకటనలను ఎన్నింటినోచేస్తున్నారు. మంత్రివర్గంలోని ఎనిమిదుగురు తెలంగాణా మంత్రులది ఒకదారి. శ్రీ కొండా లక్ష్మణ్ ఒకదారి.

ఇంతచేసి చివరికి పదవులు మంత్రిగా గాక వ్యక్తిగా చేస్తున్నానని అంటున్నారు. ఇప్పటి మంత్రివర్గ విధానాలు వారికి నచ్చకపోతే తెలంగాణాకు ప్రాంతీయ స్వాతంత్ర్యం అవసరం అని విశ్వసిస్తే, మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి ఉద్యమానికి నాయకత్వం వహింప వచ్చును. ఇంత త్యాగానికి వారు సిద్ధంగా వున్నట్టు తోచదు.

ముఖ్యమంత్రి ఈ పరిస్థితులలో మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారేమో తెలియదు.ఇచ్చివుంటే శ్రీ కొండాలక్ష్మణ్ విధానం, విమర్శలకు అతీతమే. లేని పక్షంలో తోటి తెలంగాణా మంత్రులను ఇరుకునపెట్టే శ్రీ లక్ష్మణ్ ధోరణిని మార్చడానికి చర్య తీసుకోవడం మంత్రి వర్గ ప్రతిష్ఠను కాపాడ్డానికి అవసరం.

చిత్రజగత్తు

'బావి తవ్వుతున్నారు....మంచి నీళ్ల కోసమా?...'
'లేదు ! వజ్రాలకోసం...'

నాగార్జునసాగర్ ఇంజనీర్ల సమావేశం

కాలువపని తొందరగా సాగించాలని చీఫ్ ఇంజనీరు ఉద్బోధ

కోదాడు, మార్చి 21 నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీరు శ్రీ వి. సూర్యనారాయణ ఇక్కడ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఇంజనీర్ల సమావేశంలో ప్రసంగిస్తూ కాలువ త్రవ్వకం పనులను త్వరితంగా సాగించాలని ఉద్బోధించారు. ఇంతవరకు జరిగిన పనిని సమీక్షిస్తూ, మార్చి ఆఖరుకు రు. 50లక్షలు మిగులగలదని అంచనా వేయబడిందన్నారు.

జగ్గయ్యపేట, మిర్యాలగూడెం, సూపరింటెండింగు ఇంజనీరు తదితర ఇంజనీర్లు ఈ సమావేశానికి హాజరయారు.

చిన్నస్థాయి ఉద్యోగముల నియామకంలో తెలంగాణా వారికి ఎక్కువ అవకాశం కలిగించాలని సమితి అధ్యక్షుడు శ్రీ కె. జితేంద్రరెడ్డి కోరారు.

కేరళ నక్సలైట్లపై అభియోగ పత్రాలు

కాలికట్, మార్చి 21 : కేరళలో పుల్పల్లి, తెల్లిచెరి పోలీసు స్టేషనులపై దాడులు సందర్భంగా అరెస్టు చేయబడి, నిర్బంధంలో ఉన్న నక్సలైట్ ఉగ్రవాదులపై పోలీసులు నేడు జిల్లా మెజిస్ట్రేటు కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేశారు. నక్సలైట్ అగ్ర నాయకుడు శ్రీ కున్నిక్కల్ నారాయణన్ ఆయన భార్య మందాకినీ, కుమార్తె అజిత లతో సహా మొత్తం 148 పై అభియోగాలు మోపబడినవి.

భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

భద్రాచలం, మార్చి 21 : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవం మార్చి 27 వ తేదిన పగలు 12 గంటలకు పాంచరాత్రాగమ మోక్త విధానంగా ఇక్కడ జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ ఆకాశవాణి కేంద్రం వారు ప్రసారం చేస్తారు. ఈ మహోత్సవాలు మార్చి 25 వ తేదీనుండి ఏప్రిల్ 2 వ తేదీవరకు నవాహ్నిక విధానంగా నిత్యం పూరేగింపులతో, నాట్య, నాటక, కథా కాలక్షేపాలతో జరుగుతాయి

మార్చి 22 శనివారం ఉదయం5 గంటలకు, 7 గంటలకు సుప్రభాతం, వేదపారాయణ,అభిషేకం,సాయంత్రంపందిరిలో7గంటలకు సుగ్రీవ పట్టాభిషేకం, హరి శ్రీమతి కోట ధనలక్ష్మమ్మ భాగవతారిణి, 8 గంటలకు శ్రీవారికి సూర్యప్రభ వాహనంపై వూరేగింపు.

మార్చి 23 ఆదివారం ఉదయం 5గంటలకు, 7గంటలకుసుప్రభాతం, వేదపారాయణ, అభిషేకం,సాయంత్రం ఆలయ పందిరిలో 6 గంటలకు శ్రీ కాకాని భద్రాచలంనాద స్వరకచేరీ, 7గంటలకు హనుమత్సందేశం హరికథ: శ్రీమతి కోట ధనలక్ష్మమ్మ భాగవతారిణి, 8 గంటలకు శ్రీవారికిహనుమాన్ వాహనంపై వూరేగింపు.

మార్చి 24 వ తేదీ సోమవారం ఉదయం 5 గంటలకు, 7 గంటలకు సుప్రభాతం,అభిషేకం, వేదపారాయణం సాయంత్రం పందిరిలో 5 గంటలకు శ్రీ భద్రాచల క్షేత్ర చరిత్ర హరికథ: శ్రీ బి నరసయ్యదాసు భాగవతార్, 6 గంటలకు పట్టాభిషేకం హరికథ: శ్రీమతి కోటా ధనలక్ష్మమ్మ భాగవతారిణీ, 8 గంటలకు శ్రీ వారికి వెండి హనుమాన్ వాహనంపై వూరేగింపు, కల్యాణ మండపం పందిరిలో 7 గంటలకు గాత్రకచేరీ: శ్రీ సాగి వెంకటేశ్వరరావు, 9 గంటలకు శ్రీ వెంకట్రామా నాట్యమండలి రాజమండ్రివారి భరత నాట్యం.

మార్చి 25 మంగళవారం ఉదయం5గంటలకుసుప్రభాతం, 7 గంటలకు అభిషేకం,వేదపారాయణం, సాయంత్రం ఆలయంలో 5 గంటలకు దమ్మక్క చరిత్ర హరికథ: శ్రీ బి. నరసయ్యదాసు భాగవతార్, 7 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామివారి నవాహ్నిక తిరుకళ్యాణోత్సవానికి అంకురార్పణ, హోమాలు, ఆలయం పందిరిలో 6 గంటలకు శ్రీ కృష్ణ పాండవీయం హరికథ: శ్రీ ముదపాక మల్లేశ్వరరావు భాగవతార్, 8 గంటలకు శ్రీవారికి వెండి గరుడవాహనంపై వూరేగింపు. కళ్యాణంపందిరిలో 9 గంటలకు శ్రీకృష్ణరాయబారం రంగస్థల నాటకం.

• • •

కొత్తగూడెంలో రైల్వే ఉద్యోగులు, కాలరి, పట్టణ ప్రముఖులు శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతిసంవత్సరం మాదిరిగా మార్చి 19 నుండి 27 వరకు జరుపుతారు నిత్యం హరికథలు, బుర్రకథలు, కూచిపూడి నృత్యాలు, నాటకాలు జరుగుతాయి.

కలిసి వచ్చినంత సేపూ మాసం మరిచేసి నిలుస్తాడు మానవుడు కలసిరావడం లేదని తెలిసినప్పుడు— తులసిదళం చెవిలో పెట్టి, వనమాలిని తలుస్తూ పల్లమాలిన భక్తి కోలకబోస్తాడు.

అలాటి స్థితి వచ్చే వరకూ, మానవుడు తన శక్తిని గురించి గొప్పగా భావించడం సహజం. తన చేతకావడం లేదనీ,తను దిద్దుకొన్న హద్దులు దాటిపోయిన పరిస్థితి ఏర్పడిందనీ తెలిసినప్పుడు ''మనలో ఏం వుంది అంతా ఆ శ్రీనివాసుని దయ. ఆయనే తోడ్పడాలి. ఆయనే మార్గం చూపాలి'' అని చెప్పుకోవడమే కాదు..

చేసేదిలేనప్పుడు ఆ హరి చెవిదగ్గర మొర పెట్టుకోక తప్పదని తెలిసి—ఒక్కసారి ఎలుగెత్తి పిలవడం కూడా నేర్చుకొంటాడు వీలు కుదిరినప్పుడల్లా ఎడంచేత గుప్పిట మీద కుడిచేతి వ్రేళ్లతో చిటికెలు వేస్తూ—

''శ్రీనివాస నీ కృప
లేనిదేమి ఫలము?..
పరమ పావన నీ
స్మరణయేదిక్కని
నమ్మియుంటిరా
నన్ను బ్రోవరా! ..

—అంటూ పాడుకొంటూ,వేడుకొంటూ కాలక్షేపం చేస్తాడు. అది జీవితానికి ఒక వరమే అవుతుంది.

సిరి దొడ్డిత్రోవను పారిపోయింది

ఒక గృహస్థు కొన్నాళ్లు మంచి సిరిలో తులతూగాడు. అప్పుడాయనకుగాని, సతీమణికిగాని, భగవంతుడి పేరెప్పుడు జ్ఞాపకంరాలేదు ''ఆయనతో మనకేం అవసరంలే'' అన్నట్టే గడిచింది వారి జీవితం

అందరూ వచ్చిఆశ్రీమంతుణ్ణి— పలాని కులోద్భవుండు, అపర కుబేరుండు, అనుపమ త్యాగి, నిత్య భోగి—అనిపొగుడుతుంటే బతుకు చుట్టు పొగమంచు ఆవరించి ఉన్న కాస్త జ్ఞానాన్ని త్రుంచుక పోవడంతో—అతనికి భగవంతుని సంగతి అక్కరలేక పోయింది..

ఆయన భార్య లక్ష్మిని మించిన గర్వంతో తలయెత్తింది. కొంతకాలానికి సిరి చెప్పకుండా ఎలా పారిపోయిందో దొడ్డి తలుపు తెరుచుకొని చక్కా పోయింది. వారంతా ఎంత వెతుక్కొన్నా కనిపించలా.. ఇంకేంవుంది కన్నీటి వాహినులు ప్రవహించాయి.

అంతకాలం పొగిడిన వాక్యాలు, రాజకీయాల్లో మరో వర్గానికి మారిన వారిలాగా నినాదాలు మార్చివేశారు ''కులం పేర చెడ గొట్టాడన్నారు తనిగాడు పుట్టాడు. పరమ దరిద్రుడు..సిరిని పోగొట్టుకొన్నాడు''అంటూ వష్టాపష్టాకాలు ప్రారంభించారు

మావారు శనివారాలు... నేను శుక్రవారాలూ

భార్యామణి ''ఏం చేస్తాం జీవితాలు మన చేతులో లేవు...ఆ పరమాత్ముడు ఎలా చెయ్య దలుచుకొన్నాడో ...ఆయన్ని స్మరించడ మొక్కటే మార్గం..క్రిందటి నెల నుంచి మావారు శనివారాలు చేస్తున్నారు నేను శుక్రవారం పూజలు ప్రారంభించా.— పూర్తి ఉపోషంతో, పిల్లలు అంజనేయ దండకం చదువుతున్నారు. మా అత్తగారు భక్తుల చరిత్ర పారాయణం చేస్తోంది. మొన్ననే శని పూజలు చేయించాం. కలిసివస్తే వెంకన్న కల్యాణం చేస్తామని మొక్కుకున్నాం'' అని చెపుతూంది కార్యక్రమమంతా

భగవంతుడెప్పుడో చెప్పకుండా 'బటన్' నొక్కితే తప్ప, కళ్ల వెంట బొటబొట నీరు కారుస్తూ, ఆయన స్తోత్రం ప్రారంభించరు మానవులు.

కాలం సరిగా లేకపోవడం వల్ల, ప్రజలకు కష్టాలు ఎక్కువవడం వల్ల— చాలామంది దారిద్ర్య దేవత బారి నుంచి తప్పించుకోలేక అలమటించడం వల్ల— మనస్సులు భగవంతుని వైపు మళ్లే అవకాశాలు లభిస్తున్నాయి దేశంలో. కారణమేదైనా ఆ పీతాంబరధారిని తలచి తమ అర్జీలు అందించేవరకు రావడంలో కొంత శక్తి, భక్తి లేకపోలేదు...

ఎన్నికలలో గెలిపించు... పన్ను తగ్గించు

ఎన్నికలలో గెలవడం దగ్గరనుంచి—పన్ను తగ్గింపు అపీలులో సహాయం వరకూ, ఆయన్ని ప్రార్థిస్తూనే వున్నారు. పరీక్ష ప్యాసవడం దగ్గిర నుంచి—పదవులో ప్రమోషన్ వరకూ ఆయన దయ కోసం ఎదురు చూస్తున్నారు. పైనున్న అధికారి పడిపోయి ఆ పదవి తనకు కావాలనే కోర్కె దగ్గిర నుంచి— కూతురుకు కుదురైన భర్త కావాలనే కోర్కెవరకూ, ముడుపులు కడుతున్నారు. నడకలు మార్చుకొంటున్నారు

ఏవిధంగా చూచిన దేశంలో భక్తి ప్రపత్తులు ఎక్కువవుతున్నాయనే చెప్పాలి.అందాకా ఎందుకు? ఈ రోజుల్లో రైళ్లు, బస్సులు ఎక్కేవాళ్లు 'మేం సరిగ్గా గమ్యం చేరితే, చేరగానే నీకో నారికేళం సమర్పిస్తాను స్వామీ'' అని మొక్కుకున్న తర్వాతనే మూటలు రిక్షాలో పెడుతున్నారు ..

రిక్షాలో ఎక్కేటప్పుడు కొంచెం ధైర్యంగా వున్నా..అసల రోడ్డు మీద, రిక్షా బర్రున పోయేటప్పుడు— సందు మలుపుల్లో రివ్వున తిరిగేటప్పుడు కొబ్బరికాయ మాట ఎలా వున్నా —''గోవర్ధన గిరిధారీ ..మమ్మల్ని సరిగ్గా ఇల్లు చేర్చు..నీదేభారం'' అనుకోవడం కూడా పరిపాటి అయిపోయింది.

ఇలా ప్రజానీకం చాలా కారణాలుగా భగవంతుణ్ణే స్మరించే అవకాశాలు ఏర్పడినాయి.. ''ధరలు పైకి పోతున్నాయి అందకుండా! ఏంచేస్తాం! ఆ భగవంతుడికో దణ్ణం పెట్టి వూరుకొన్నాం'' అనుకొంటున్నారు చాలామంది గృహస్థులు.

ఆడపిల్ల తండ్రి హరిశ్చంద్రుడు - వియ్యంకుడు విశ్వామిత్రుడు

''ఆడపిల్ల పెళ్లీఈడు కొచ్చింది..వచ్చిందేమిటి—దాటింది కూడా. అయినా యెక్కడా సంబంధాలు కుదరడంలేదు..మగపిల్లవారి తరపు వాళ్లు అడిగే కానుకల మొత్తాలు...హరిశ్చంద్రుణ్ణి విశ్వామిత్రుడు అడిగిన మొత్తమంతా వుంటున్నాం..ఏంచేస్తాం! భారంనీదే నయ్య పాలకడలి శయనా ! అని వూరుకొంటున్నాం'' అని చాలామంది గృహస్థులు దోసిలి ఒగ్గి కూరుంటున్నారు

సౌమ్యనామ సంవత్సరం పంటలు వగైరాలలో, శాంతి సౌభాగ్యాల విషయంలో చాలా కుంటుపడినట్లు పంచాంగాలలో వుంది. కాని ప్రజలలో మాత్రం—ఏరాశిలో జన్మించిన వారికైనా దైవచింతన వుంటుందనిపేర్కొన్నారు.

మేషరాశి: మతిభ్రంశము, స్వజనకలహం, చోరాగ్ని భయం..అపకీర్తి, అల్పసౌఖ్యం, అల్పధనం...దేవతారాధన.

వృషభం: స్వజన విరోధం, దారాపుత్రాది కలహం, ధనలోపం, ఋణబాధ, చోరాగ్ని భయం, రాజకీయపు చిక్కులు...దేవతాసేవ.

మిథునం: తేజోహాని, ధనహాని, అకారణ కలహం. పరులచే చిక్కులు, మోసం, అనారోగ్యం ..దేవతాసేవ.

కర్కాటకం: దారాపుత్రాది కలహం, మనోవ్యాధి, ధనవ్యయం, బంధుజన విరోధం, దేహపీడ, ఋణవృద్ధి...దేవతాసేవ.

సింహరాశి: దేహపీడ, స్త్రీమూలకమైన చిక్కులు, సర్వదాచింత, అపకీర్తి, కృషికి ఆటంకం, అపవాద భయం .దేవతాసేవ

కన్యారాశి: వ్యాధిచే ధనవ్యయం, ప్రాణాపాయకరమైన చిక్కులు, పరులచే అవమానం, అపకీర్తి, అపనింద, శత్రుభయం, రాజకీయమైన చిక్కులు, ధర్మచింత..దేవతాసేవ.

తులారాశి—అన్నీ ఇబ్బందులే. దేవతాసేవ లేదు.

వృశ్చికరాశి— శత్రుజయం, జయం, సుఖం, అకారణ చింత, అకారణ నింద, మనోవ్యాధి.. దేవతాసేవ.

ఏ రాశిలోచూచినా దైవచింతన

ధనూరాశి— స్త్రీకలహం, శత్రుభయం, పరుల చేచిక్కులు, మంత్రసిద్ధి, ద్రవ్యలాభం, కీర్తి...దేవతాసేవ.

మకరరాశి— ఎక్కువ చిక్కులే సూచించబడినాయి. దేవతాసేవ లేదుగాని పాపచింతన వుంది. ఇదీ మంచిదేగా.

కుంభరాశి—కొంతమంచి, కొంత చెడూ వుంది. కాని చివరకు దైవచింతన.

మీనరాశి—ఈ రాశిలో పాపచింతన, దేవతాసేవ—రెండూ వున్నాయి

దీన్ని బట్టి ఒక్క తులారాసి వారికి తప్ప తక్కిన వారికి ఈ సంవత్సరం దైవచింతన వుంటుందనేది స్పష్టమైంది. ఇతర పంటల కంటె భక్తి ఎక్కువగా పండి ఒరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

కాలం మారినందుకు కమలాక్షునర్చన అయినా ప్రాప్తిస్తుందనేది కొంతవరకు సంతోషించవలసిన సంగతి మొరలు విని వరాకు చిత్తగిస్తాడా ఆ ప్రభువు?

—రామారు

ఇండియా, రష్యాలతో చైనా సరిహద్దు వివాదం

దీర్ఘకాలం సంఘర్షణలకు అవకాశం కలదని అమెరికన్ నిపుణుల అంచనా

న్యూయార్క్, మార్చి 21: అధ్యతన కాలంలోనైనా, ఇప్పుడుగాని చైనా తన సరిహద్దులకు వెలుపల ఎట్టి భారీ సైనిక చర్యకైనా పూనుకోగల పరిస్థితిలో లేదనీ, అయితే సోవియట్ యూనియన్, ఇండియాలతో గల దాని సరిహద్దులలో వరుసను ఏవో సమస్యలు ఉత్పన్నమవుతూనే వుండవచ్చుననీ చైనా వ్యవహారాలపై కూలంకష పరిజ్ఞానం కల అమెరికన్ నిపుణులభిప్రాయపడుతున్నట్లు పి.టి.ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

ఈ నిపుణులను 'చైనా పరిశీలకులు' అని కూడా పేర్కొంటూ ఉంటారు. వీరు వచ్చే దశాబ్దంలో అమెరికా, చైనాల సంబంధాలపై ఇక్కడ జరిగిన మహాసభలో నిన్న తమ అభిప్రాయాలను పైవిధంగా వెలిబుచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశం నిన్న ప్రారంభమైంది. వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు.

నిన్న జరిగిన రెండు సమావేశాలలో నిపుణులు చైనా, ప్రపంచ భద్రత, చైనాలో రాజకీయ దోరణులను గురించి చర్చించారు.

పెక్కుమంది నిపుణులు, చర్చలో పాల్గొన్నప్పటికీ పర్యవసానం 'ఆరుగురు గ్రుడ్డివాళ్ళు, ఏనుగు, చక్రవర్తి ఉడుపులు' అనే రెండు నీతి కథల దోరణిలోనే వుందని పరిశీలకులు అన్నారు.

ఎవరికీ చైనాలో ఏమి జరుగుతున్నదీ చివరకు మావో సే-టుంగ్‌కు కూడా తెలియదనీ, అసలు చైనా వ్యవహారాల నిపుణులే లేరనీ ఒక నిపుణుడు ఒప్పుకొన్నారు. కొందరు నిపుణులు అతివాద దోరణిలోను, కొందరు మితవాద దోరణిలోను మాట్లాడారు. అయితే చైనీస్ సాంస్కృతిక విప్లవం ఫలితంపైన, సాధక బాధకాలపైన వీరిలో అభిప్రాయాలు భేదించినప్పటికీ చైనాలో మావో ఆధ్వర్యంలో పరిస్థితులు యిప్పుడు ఎలా అగమ్యంగా వున్నవో, ఆయన తర్వాత కూడా అలాగే వుండగలవనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ అభిప్రాయాన్ని నిపుణులు కానివారు కూడా విచర్చ లేకుండానే వెలిబుచ్చవచ్చు.

సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ నిన్న రాత్రి చైనాపట్ల రాజకీయంగా, దౌత్య విషయకంగా అనుసరిస్తున్న విధానానికి స్వస్తి చెప్పవలసిందని ప్రెసిడెంట్ నిక్సన్‌ను కోరారు.

"మనం ప్రస్తుత విధానాన్ని కొనసాగించడం వల్ల శత్రుభావం తీవ్రమై పరస్పర విధ్వంసనకు దారితీయవచ్చు"నన్నారు.

మిత్రరాజ్య సమితిలో చైనా సభ్యత్వానికి అమెరికా తన ప్రాతికూల్యాన్ని విడనాడాలన్నారు.

తైవాన్‌లోని తన సేనలను అమెరికా ఉపసంహరించడంవల్ల తైవాన్ ప్రతిపత్తిపై రాయబారాల ద్వారా పరిష్కారానికి అమెరికా అభిలషిస్తున్నదనే విషయం చైనాకు విశదం కాగలదని కూడా ఆయన అన్నారు.

గ్రహబలం

23-3-69 ఆదివారం

చైత్ర శుక్ల పంచమి సుమారు 12-21 వరకు, కృత్తికనక్షత్రం పగలు సుమారు 21 వరకు పగలు గం 12 లోపల సాధారణ కార్యక్రమాలు ప్రయాణాలు సాగించవచ్చును ఆపైన అన్ని కార్యములు విడువదగినవంటిది వర్జ్యం లేదు దుర్ముహూర్తం సాయంకాలం.

మేషం — పుత్ర వర్గమూలంగా కుటుంబ వ్యయాధిక్యత, అకాలభోజనం వృష్టి భోజనప్రాప్తి, వాక్చాతుర్యంచే కార్యోన్ముఖులు కావడం మంచిది విరోధాలు పనికిరావు

వృషభం — ప్రయత్నిస్తే సాధించలేనిదేమీ లేదు. ఆరోగ్యంలో కించినా ఉత్సాహం విడిచిపెట్టరు వృత్తి మూలక ఆదాయం, దైవ పుణ్య కార్యాలు

మిథునం — మాటలలో నిదానం లేకపోవడం వలన కార్యాలు చెడ వచ్చును కుటుంబంలో ఆరోగ్య భంగం—అకాల భోజనం ప్రాప్తి, అయితే వృత్తిలో ఆదాయం దైవానుకూలత

కర్కాటకం — ఆకస్మిక అదృష్ట సూచన, సంఘ గౌరవం ధైర్యసాహసాలతో వృత్తి ఉద్యోగాలలో ప్రవర్తించి ప్రశంసలు పొందుతారు బంధు మిత్రులతో విందు వినోదాలు

సింహం — ఆశాపూర్ణ వివాహం, విద్య పోటీపరిస్థితి ఆరోగ్యం బడలికలున్నా, వృత్తి ఉద్యోగాలలో అనుకూలత భోజన సౌఖ్యం ...

... మర్యాదలు సిద్య సాంఘిక సభా కార్యకలాపాలలో పాల్గొంటారు వృత్తి వ్యాపార మూలక లాభం

తుల — ఉదయంపు ముఖ్య కార్యక్రమాలు ముగించుకొని భోజనం ... మంచిది. సాధారణ వృత్తి ఉద్యోగాలలో మెలకువ మంచిది.

వృశ్చికం — వృత్తిలో ఒకింత భేదాలు, అంతరంగిక శత్రుత్వాలు వుండవచ్చును అయినా ధైర్య సాహసాలు ... కాని ఆలోచించి అడుగు వేయండి

ధనుస్సు — సాహసంతో చేసిన ... ఆరోగ్యం లోపించినా ఇబ్బంది రాదు. వృత్తిలో అనుకూలత ఇంటి బంధు మిత్రులతో విందు వినోదాలు, కార్యసిద్ధి

మకరం: మీరు చేసే పనులలో ఆటంకాలుండవచ్చు. ఆలోచన తీవ్రతవల్ల ఏమీ తోచని స్థితి ఏర్పడవచ్చు అయితే తుదివిజయం మీదే కార్యోన్ముఖులు అయి సాధించండి.

కుంభం:— కుటుంబంలో కల్లోల వాతావరణం అశాంతి, వృత్తిలో విభేదాలు. మాటలలో పొరపాట్లు, భోజన సౌఖ్యానికి లోపం రాదు. పనులు నెరవేరవు.

మీనం: ఆరోగ్య భంగం, వృత్తి ఉద్యమాలలో శ్రమాధిక్యత— ఆటంకాలు. అయితే విద్యార్థులకు మంచి వృత్తి వ్యాపారాలలో యోగం, వ్యవహార జయం, కార్య సిద్ధి కీర్తి వ్యాప్తి.

రాజకీయ కారణాలపై ఉద్యోగుల తొలగింపు

తగదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 21: వెనుకటి రాజకీయ వాదనలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగమునుండి తొలగించడం రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులకు భంగకరమని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి తీర్పు చెప్పారు. తాత్కాలిక ఉద్యోగాలకు కూడా ఇది వర్తిస్తుందని ఆయన అన్నారు.

ఎయిర్ సర్వే డ్రాఫ్ట్సుమన్‌గా శిక్షణపొందుతున్న పిటిషనరీ దీని విషయంలో పై ఉద్యోగులు మొదట మెచ్చుకొన్నారు.

తరువాత నెలరోజుల నోటీసు ఇచ్చి ఉద్యోగము నుండి తొలగించివేశారు. తరువాత ఎన్ని విజ్ఞప్తులు పంపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. పోలీసుల రికార్డులో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడని సమాచారం అందినందున అతని ఉద్యోగం పూడింది. కాని తనకు కమ్యూనిస్టు పార్టీకి ఎట్టి సంబంధం లేదని పిటిషనర్ వాదించాడు.

గత జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థికి ఒక పోలింగ్ కేంద్రంలో ఏజెంటుగా మాత్రం పనిచేశానని, కేవలం స్నేహితునిగా మాత్రం ఆ బాధ్యత నిర్వహించానని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున దాఖలు చేసిన అఫిడవిట్‌లో తాత్కాలికోద్యోగి అయినందున తొలగించినట్టు పేర్కొనబడింది. అసమర్థులైన ఉద్యోగులను తొలగించవచ్చునని కాని రాజకీయ కారణాలను పురస్కరించుకొని ఉద్యోగమునుండి తొలగించడం అన్యాయమని న్యాయమూర్తి అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

వివిధ కొత్తకోర్సులు ప్రారంభిస్తూ ఆంధ్ర యూనివర్సిటీ నిర్ణయం

ఐదుగురు ప్రముఖులకు గౌరవ ప్రొఫెసర్ పదవులు

విశాఖపట్నం, మార్చి 21: వచ్చే విద్యా సంవత్సరం (1969—70) నుంచి యూనివర్సిటీ కాలేజీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సంస్కృతంలో సీనియర్ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తుంది.

దీనికి సంబంధించిన నిబంధనలను, శిక్షణావిధానాలను ప్రొఫెసర్ వి. సుబ్బారావు ప్రతిపాదించిన విధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ ఆమోదించింది.

సంస్కృతంలో ఇప్పటికే పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా తీసుకున్న వారికి ఆ భాషలో ఇది ఉన్నత కోర్సు కాగలదు.

ఎం. ఏ. ఆఖరు సంవత్సరంలో విద్యార్థులకు ఇంగ్లీషు భాష, సాహిత్యం విభాగం క్రింద 'కామన్వెల్తు సాహిత్యం' అనే కొత్త పీరియడ్ ప్రారంభించాలని ప్రొఫెసర్ కె. విశ్వనాథం చేసిన ప్రతిపాదనను కూడా ఈ సమావేశం ఆమోదించింది.

విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డర్లకు వచ్చే విద్యాసంవత్సరంనుంచి పార్ట్ టైం బి. ఇ. కోర్సు ప్రవేశపెట్టడానికి తీవ్ర చర్చ అనంతరం కౌన్సిలు ఆమోదించింది. ఈ కోర్సు నాలుగు సంవత్సరాలు గాక ఐదు సంవత్సరాలకు విస్తృత మవుతుంది.

ప్రొఫెసరు బి. సర్వేశ్వరరావు, కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరాంలు కూడా ఈ ప్రతిపాదనను ప్రతిఘటించారు.

వైస్-చాన్సలర్ శ్రీ బుల్లయ్య వారి అభిప్రాయాలతో ఏకీభవించక, ఈ ప్రకారానికి అయే వ్యయం యూనివర్సిటీ అఖిలభారత సాంకేతిక విద్యామండలి భరిస్తుందని తెలియజేశారు.

సిండికేట్ సభ్యుడు శ్రీ కందాళ సర్వేశ్వర శాస్త్రి వైస్ చాన్సలర్‌ను బలపరచారు.

ప్రొఫెసర్ సి. వెంకటరావు ఈ ప్రతిపాదన చేస్తూ అది అమలు పరచడం సాధ్యమేనన్నారు. ఉస్మానియాకు సాధ్యమైనది ఆంధ్రకు కూడా సాధ్యమేనని అన్నారు.

సాంకేతిక నిపుణుడైన ప్రొఫెసర్ సి. వెంకటరావు అది సాధ్యమని చెబుతు వుండగా, అది సాధ్యంకాదని ఇతరులు చెప్పడం తగదని ప్రొఫెసర్ పార్థసారథి అన్నారు.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి రెండు సంవత్సరాల ఇంటర్మీడియేట్ కోర్సు ప్రారంభించడానికి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను ఆమోదించాలని హెదర్ గార్డన్ ప్రతిపాదించిన తీర్మానానికి కౌన్సిలు అంగీకరించింది.

ఎం. ఏ., ఎం. కాం. కోర్సులకు ప్రైవేటుగా హాజరు కాగోరు అభ్యర్థులకు పట్టభద్రులైనప్పటినుంచి వుండవలసిన గడువును ఐదు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలకు తగ్గించాలని ప్రొఫెసర్ బి. సర్వేశ్వరరావు చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది.

ఇతర విశ్వవిద్యాలయముల ప్రాంతాలనుంచి మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరుకాగోరు అభ్యర్థులకు ద్వితీయభాష తెలుగు విషయంలో మరింత సులభతరం చేస్తూ 1970 ఏప్రిల్ నుంచి ఈ కొత్త నిబంధనను అమలుపరచడానికి కౌన్సిల్ ఆమోదించింది.

ప్రింటింగ్ టెక్నాలజీలో సర్టిఫికెట్ కోర్సు ప్రవేశపెట్టడానికి కౌన్సిల్ నిర్ణయిస్తూ ఒక లెక్చరర్ పదవిని మంజూరు చేసింది.

"ఎలక్ట్రికల్ పవర్ సిస్టం" అనే ప్రత్యేక విషయం ప్రారంభించడానికి కూడా నిర్ణయించారు.

మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్‌ని మూడు సంవత్సరాలు ఇంగ్లీషులో గౌరవ ప్రొఫెసర్ పదవిని స్వీకరించాలని కోరుతూ తీర్మానించారు.

డాక్టర్ సి. ఆర్. రావు (స్టాటిస్టిక్స్) డాక్టర్ పి. ఎస్. నారాయణ ప్రసాద్ (ఎకనమిక్స్), ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రి (కెమిస్ట్రీ), ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య (పొలిటిక్స్) లకు గౌరవ ప్రొఫెసర్ పదవులు ఇవ్వడానికి కూడా కౌన్సిల్ నిర్ణయించారు.

బి. ఏ. పార్ట్-2 లో ఆంత్రపాలజీ కొత్త ఆప్షనల్ సబ్జక్టుగా ప్రవేశపెట్టడానికి నిర్ణయించారు.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఎం. ఎస్‌సి. పూర్తి అయిన తరువాత రేడియో ఫిజిక్సు, ఎలక్ట్రానిక్స్‌లలో ఒక సంవత్సరం డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టడానికి నిర్ణయించారు. యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఆదేశానుసారం ఈ పథకం అమలు జరుపబడుతున్నది.

ఎం. ఫార్మ కోర్సును ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలకు పొడిగిస్తూ నిర్ణయించారు. (మ. వి.)

మరొక నాగవిద్రోహ ముఠా పట్టివేత

భారీయెత్తున చైనా ఆయుధాలు స్వాధీనం

కొహిమా, మార్చి 21: చైనాలో శిక్షణ పొంది తిరిగి వచ్చిన నాగ ద్రోహ ముఠాలో మరొక 16 మందిని నాగ భూమిలోని సేమా ప్రాంతలోని ప్రత్యర్థి విప్లవ నాగాలు అటకాయించి, పట్టుకున్నట్లు అభిజ్ఞవర్గాల వార్తలు తెలియజేస్తున్నవి.

ఈ వారం ఆరంభంలో ఈ ముఠాను పట్టుకోవడం జరిగినది.

అజ్ఞాత నాగాలలో విప్లవ వర్గానికి చెందిన ఈ నాగాలకు, చైనా నుంచి తిరిగివచ్చిన విద్రోహులకు మధ్య ఈ సందర్భంలో కొన్ని చోట్ల సంఘర్షణలు జరిగినట్లు, ఉభయ పక్షాలలో కొందరు మృతి చెందినట్లు కూడ ఈ వార్తలు వివరిస్తున్నాయి. అయితే, ప్రత్యర్థి విప్లవ నాగాలు ఎట్లాగైతేనేం ఈ విద్రోహ ముఠాను పట్టుకొని, వారివద్ద బోలెడన్ని చైనీస్ ఆయుధాలను మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి.

ఇది ఇలా ఉండగా, భారత భద్రతా దళాలు నాగా ఫెడరల్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి ఇసాక్ సూ నాయకత్వాన గతవారం బర్మా సరిహద్దు గుండా నాగా భూమిలోకి చొచ్చుకు వచ్చిన విద్రోహ ముఠాను పట్టుకోవడానికి ఎడతెగని గాలింపు సాగిస్తున్నారు.

బర్మాలో 300 నాగాల మరణం

గత సంవత్సరం సంఘర్షణలలో

షిలాంగ్, మార్చి 21: బర్మా ఉత్తర సరిహద్దుల్లోని కాచన్ ప్రాంతంలో గత సంవత్సరం బర్మా సేనలతోజరిగిన సంఘర్షణలలో 300 మందిపైగా అజ్ఞాత నాగాలు నిహతులయినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

చైనాకు వెడుతున్న సమయంలోను, చైనా నుండి గెరిల్లా శిక్షణ పొంది ఆయుధాలతో వస్తున్న సమయంలో బర్మా సైనికులతో వీరికి సంఘర్షణలు జరిగాయి. అజ్ఞాతనాగా తిరుగుబాటు దారుల ఏరివేత కార్యక్రమంలో భారత సైన్యంతో బర్మాసైనికులు సహకరిస్తున్నారు.

పార్లమెంటు సభ్యులకు సౌకర్యం

న్యూఢిల్లీ, మార్చి 20: పార్లమెంటు సభ్యులు హఠాత్తుగా చనిపోయినప్పుడు వారి స్వస్థలాలకు విమానాలలో తరలించగలమని సభ్యులకు అందజేసిన ఒక అధికారపత్రంలో సభ్యులకు తెలియ జేసింది.

కాశ్మీర్ పరిస్థితిపై లోక్‌సభలో ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 21: కాశ్మీర్ రాజకీయ ప్రతిపత్తిని గురించి ప్రభుత్వం చర్చించ దలచుకోలేదని ప్రశ్నోత్తరాల సమయంలో హోంశాఖ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా స్పష్టం చేశారు. ప్రపంచ రాజధానులలో కాశ్మీర్ గురించి ప్రతిసారి చర్చించడం మామూలయినందున జమ్మూ కాశ్మీర్‌లలో ఒకవిధమైన అస్థిర వాతావరణం ఏర్పడిందని శ్రీ హేమ్ బారువా, కె. ఎల్. గుప్త మొదట ఆరోపించారు.

శ్రీ శుక్లా సమాధానమిస్తూ వెనుక ఏమి జరిగినప్పటికీ కాశ్మీర్ సమస్యపై ఇతరులతో చర్చించ దలచుకోలేదని స్పష్టం చేశారు.

షేక్ అబ్దుల్లా ఇటీవల ఏర్పాటు చేసిన కన్వెన్షన్‌కు పాకిస్తానీయులు ఎవరైనా హాజరయినారా అన్న ప్రశ్నకు 'లేదని' మంత్రి సమాధాన మిచ్చారు. నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సగంపైగా అబ్దుల్లా కార్యకలాపాల గురించి సభ్యుల ప్రశ్నలతోనే గడచిపోయింది.

ఇండియాలో కాశ్మీర్ అంతర్భాగ మని మంత్రి స్పష్టం చేసినందుకు హర్షం వెలిబుచ్చుతూనే ప్రధాని ఇందిరాగాంధి, విదేశాంగ మంత్రి దీనికి విరుద్ధంగా ప్రకటించరాదన్న ఆశాభావాన్ని జనసంఘం సభ్యుడు శ్రీ బాలరాజ్ మధోక్ వ్యక్తం చేశారు. కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందవలసినదేనని ఫరూఖ్ చేసిన ప్రకటనను ప్రస్తావించి ప్రభుత్వం ఎందుకు ఈ పరిస్థితిని కల్పించిందని శ్రీ మధోక్ ప్రశ్నించారు.

భారతీయ పౌరుడు ఎవరూ భారత శాసనాలకు వ్యతిరేకంగా భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేయడానికి వీలులేదని మంత్రి శుక్లా స్పష్టం చేశారు. భద్రతా సంఘానికి పెర్గ్రావ్ అందజేసిన విషయం తెలియదని అన్నారు.

కమ్యూనిటీ హాలుకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 20: పరిశ్రమల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి నేడు రాజభవన్ రోడ్డులో (సోమాజిగూడా) ఒక మునిసిపల్ కమ్యూనిటీ హాలుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ ఆయన నగరంలో రోడ్లను వెడల్పు చేయడానికి కార్పొరేషన్ ఒక పథకాన్ని తయారుచేయాలనిఅన్నారు.

డిప్యూటీ మేయర్ శ్రీ కాశీరామ్ అధ్యక్షత వహించారు.

ప్రధాని ప్రభృతులతో లక్ష్మణ్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

పేరుకుపోయిందనీ, అప్పట్లో వారు అధిక్షేపిస్తూ ఉండేవారు. పెద్దమనుష్యుల ఒప్పందం భగ్నం కావడం, తెలంగాణా రాబడిని తెలంగాణాలోనే ఖర్చు పెట్టక పోవడం, ఉద్యోగాలకు సంబంధించిన హామీలు గాలికి కొట్టుకు పోవడంతో తెలంగాణావారికి చాలా తీవ్రమైన మనస్తాపం కలిగింది. చట్ట నిబంధనలు, పెద్దమనుష్యులఒప్పందం ఈనాటికీ ఏ ఒకటీ అమలుకాలేదు. పరిస్థితిని చక్కబరచడానికి ముఖ్యమంత్రి మరి కొందరు ఎంత ప్రయత్నించినా, పరిస్థితి పూర్తిగా చెయిజారి పోయింది.

"ఆంధ్రప్రదేశ్ సమైక్యతను, పరిరక్షించడానికి ఏమి చేయడానికైనా వెనుకాడేది లేదు కాని, ఆ పరిరక్షణ తెలంగాణా శ్రేయః ప్రయోజనాలను బలికోరేదిగా వుండరాదు. 'తెలంగాణా గత 12ఏళ్ళలోనేపూర్తిగా వెనుక బడిపోయిందని భావించరాదు. కొన్ని దశాబ్దాలుగా తెలంగాణా వెనుక బడుతూనేవుంది. అదిఅంతా ఒక విషాదాధ్యాయం. నిజాం హయాంలో ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చిన ముస్లిములు పాలకపీఠం అధిరోహించి మమ్ము నానా చిత్రక్షోభలకు గురి చేశారు. అలాగే మరాఠ్వాడా ప్రాంతం స్థానికులను ఉపేక్షించి పూనా మున్నగు ప్రాంతాలనుండి మహారాష్ట్రులను దిగుమతి చేసింది."

శ్రీ లక్ష్మణ్ రేపు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని ఎల్లుండి ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయిని కలుసుకుంటారు.

ఫ్రెంచి వెస్టిండీస్‌కు యుద్ధనౌక తరలింపు

పారిస్, మార్చి 21: ఆంగ్విలా దీవిపై బ్రిటన్ దండయాత్ర పట్ల వెస్టిండీస్ ప్రజలలో ఆగ్రహావేశాలు రానురాను మిన్నుముట్టుతున్న కారణంగా ఫ్రెంచి వెస్ట్ ఇండీస్ దీవుల వద్ద గస్తీ చర్యలకై ఫ్రెంచి యుద్ధనౌక ఒకటి సైనిక సిబ్బందితో అక్కడికి తరలించబడినట్లు నౌకాదళ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ అన్నారు.

కేలప్పన్ రాజీనామా

కాలికట్, మార్చి 21: ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ కె.కేలప్పన్ తావనూర్‌లోని గ్రామీణ కేంద్రం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు.

అగ్ని ప్రమాదంలో రు. 40 వేల ఆస్తినష్టం

కాకినాడ, మార్చి 21: కాకినాడ తాలూకాలోని పెనుమా గ్రామంలో గత సాయంత్రం సంభవించినఅగ్నిప్రమాదంలో ఒకపెంకుటిల్లు, 29 పూరిళ్లు దగ్ధమైనవి. నష్టం 40 వేల రూపాయలవరకు ఉండవచ్చునని అంచనా వేయబడినది. ప్రాణనష్టం జరగలేదు. కాకినాడ అగ్నిమాపక దళోద్యోగి శ్రీ ఎ. వీరశేఖరరావు తమ సిబ్బందితో హుటాహుటిగావెళ్ళి మంటలను ఆర్పివేశారు.

డాక్టర్ చంద్రశేఖర్

హైదరాబాదు, మార్చి 21: కేంద్రఆరోగ్య మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నేడు ఢిల్లీనుండి ఇచటకు విచ్చేశారు.

న్యాయమూర్తుల ద్వారా ఆంధ్ర, తెలంగాణా వివాదాలపరిష్కారం

రాష్ట్ర సమైక్య సాధనకు శాసనసభ్యుడు శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు కొత్త సూచన

విజయవాడ, మార్చి 21: ఉద్యోగాలలోను, రాబడి లెక్కలలోను ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు గల విభేదాలను, ఒకరు లేదా, ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు నివేదించి, వారి నిర్ణయాన్ని శిరసావహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ సమైక్య సాధనకు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఈ పద్ధతిలో తగిన చొరవ తీసుకోవడం అవసరమని శాసన సభ్యుడు శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు నేడొక ప్రకటనలో సూచన చేశారు.

ఉద్యోగాల విషయంలోగాని, రాబడి లెక్కల విషయంలోగాని తమ ప్రాంతం మంత్రులు తగిన న్యాయం సమకూర్చలేదనే అభిప్రాయం ఆంధ్ర ప్రాంతం ప్రజలకు కలదని శ్రీ చలపతిరావు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగి చాలాకాలమయినదని, ఈ దశలో రాష్ట్ర విభజన వల్ల రెండు ప్రాంతాలకు విపరీత నష్టం కలుగగలదని ఆయన అన్నారు.

శాసనసభ సమావేశాలు ముగిసిన రెండు రోజులలోనే ప్రత్యేకతెలంగాణాను సమర్థిస్తూ శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తి కావాలని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ ప్రకటనలు జారీ చేయడం పట్ల శ్రీ చలపతిరావు ఆశ్చర్యం వెలిబుచ్చారు. శ్రీ రంగారెడ్డి వెనుకటి పెద్ద మనుషుల ఒప్పందంపై సంతకాలు చేసిన వ్యక్తి అని, శ్రీ కొండాలక్ష్మణ్ ఆయన అభిప్రాయాలతో ఏకీభవించి ఢిల్లీకి వెళ్ళిన శ్రీ చొక్కారావు కూడా జనవరి 19 నాటి ఒప్పందాన్ని అంగీకరించిన వారేనని శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు అన్నారు.

శ్రీ చలపతిరావు ప్రకటనలోని మిగిలిన వివరాలు ఇవి:

"విజయవాడలో అతివాద కమ్యూనిస్టు నాయకులు సమావేశమై శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయడం అవసరమని సూచిస్తూ ప్రకటనలు జారీచేశారు.

దీనితోపాటు, శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం పట్ల ఇంతకాలం భక్తి ప్రపత్తులుగల ఎనిమిది మంది తెలంగాణా కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆరోపిస్తూ ప్రకటన చేశారు. తెలంగాణా ఉద్యమం విద్యార్థులకు మాత్రమే పరిమితం కాలేదని, ఈ పద్ధతిలో ఆలోచించడం తీవ్ర పరిణామాలకు దారితీయగలదని కూడా వీరు ప్రకటనలో హెచ్చరించారు."

"ఈ పరిణామాలన్నిటి అంతరార్థమేమిటి?

"జనవరి 19 అఖిలపక్షం ఒప్పందంపై సంతకాలు చేసిన వారు శ్రీ లక్ష్మణ్ ప్రారంభించి, ఒప్పందం పట్ల తమ సమ్మతిని ఉపసంహరించుకొంటున్నారు. శ్రీ లక్ష్మణ్ కాక తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, సోషలిస్టు, రిపబ్లికన్ పార్టీలు ఢిల్లీ ఒప్పందం పట్ల తమ మద్దతును ఉపసంహరించుకొన్నారు. ఈ పరిస్థితులలో ఢిల్లీ ఒప్పందం రాష్ట్రంలో పరిస్థితిని చక్కబరచి, రాష్ట్ర విభజనను అరికట్టగలదని భావించడం ఎంత వరకు సబబు కాగలదు?

'ప్రభుత్వంతో అభిప్రాయ విభేదాలున్నా కలిసి వుండడం మంత్రివర్గంలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉండడం రాజ్యాంగరీత్యా ఎంతవరకు సమర్థనీయం? ఆయన తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించడానికి రాజీనామా అయినా ఇవ్వాలని లేదా ముఖ్యమంత్రి ఆయన రాజీనామాను కోరాలి.''

మంత్రివర్గంలో ఆంధ్రుల సంఖ్య అధికం కాబట్టి ఆంధ్రప్రదేశ్ సమైక్యత కొనసాగడం అసాధ్యమని శ్రీ కొండా వెంకటరంగారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్న అంశాన్ని ప్రస్తావించి, మంత్రుల నిష్పత్తిని 60:40 వరకు నిర్ణయించిన 1956 ఒప్పందంపై శ్రీ వెంకటరంగారెడ్డి ఎలా సంతకం చేయగలిగారని శ్రీ చలపతిరావు ప్రశ్నించారు.

ఈ పరిస్థితులలో ఉద్యోగాలలోను రెవిన్యూ ఆదాయాలలోను తమకు తగు ప్రాంతం మంత్రులు న్యాయం కలిగించలేదనే అభిప్రాయం ఆంధ్ర ప్రాంతం ప్రజలకు కలదని, ఈ పరిస్థితులలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు (ఒకరిని కాని ఇద్దరిని కాని) రెండు ప్రాంతాల సమస్యలను నివేదించి వారి తీర్పునకు బద్ధులై రాష్ట్ర సమైక్యతకు కృషిచేయడం మంచిదని ఈపద్ధతిలో కేంద్ర ప్రభుత్వం కృషిచేయాలని శ్రీ చలపతిరావు విజ్ఞప్తి చేశారు.



సిల్‌వేనియా—6,000 రకాల ఎక్కువైన రకముల ట్యూబులు, విద్యుద్దీపములు ఉత్పత్తి చేయు విశ్వ-వ్యాప్త సంస్థనుండి వచ్చు జగమంతటిలో ప్రకాశవంతమైన ఫ్లోరిసెంట్ ట్యూబ్!



దాని రహస్యం దాని యుత్పత్తి విధానమే
సిల్‌వేనియా ప్రీ హైటింగ్ అడ్వైజరీ సర్వీసుకోసం అనిగండి.
అది కేవలం సిల్‌వేనియా వారికే విదితమైన
అతిశక్తివంతమైన భాస్వర మిశ్రమములో ఉంది.
అత్యుజ్జ్వలమైన కాంతి యివ్వగలిగినట్లు మాత్రీకరించబడినది అతి సమర్థమైన ప్రేప గొట్టములద్వారా ట్యూబుయొక్క ప్రతి దళలమంత భాగములో కూడా ఒకే రీతిగ సమంగా పూత తప్పనిసరిగా పడుతుంది
యంత్రోపకరణములతో కచ్చితంగా రూపొందించబడిన ట్యూబు చివరలు హై-సీన్ మూతలలో సరిగ్గా దూరుతాయి.
ప్రతి ట్యూబు కఠినమైన క్వాలిటీ-కంట్రోల్ పరీక్షలకు 206 సార్లు గురియవుతాయి ఇందువలన మీరు వచ్చే ప్రతి ట్యూబు దీర్ఘకాలము పనిచేయునట్లు గ్యారంటీ చేయబడుతుంది.
మీరు పొందే వెలుగు సాధ్యమైన మేరకు ప్రకాశవంతమైనది.
వీటన్నిటివలన శక్తి, అమరిక, నిర్వహణలమీదనయ్యే ఖర్చు పొదుపు అవుతుంది సిల్‌వేనియా వారినుండి ఫ్లాష్.
ప్రతిరోధక దీపపు బల్బులు ఫ్లోరిసెంట్ ట్యూబ్ సహాయోపకరణములు ఫిట్టింగులు లభిస్తాయి

సిల్‌వేనియా—లైటింగ్‌లో జగన్నేతలు

భారతదేశంలో ఉత్పత్తి చేయువారు:

సిల్‌వేనియా అండ్ లక్ష్మణ్ లి

జనరల్ టెలిఫోన్ & ఎలెక్ట్రానిక్స్ ఇంటర్నేషనల్ ఇన్‌కార్పొరేటెడ్ న్యూ యార్క్, యు ఎస్ ఏ వారి సాంకేతిక సహకారంతో.
హెడ్ ఆఫీస్ 68/2,నజఫ్‌గఢ్ రోడ్ న్యూ ఢిల్లీ 15
శాఖలు 8 సిన్‌ట్‌లర్ స్ట్రీట్ కలకత్తా-16
418 మింట్ స్ట్రీట్ సౌకార్‌పేట్ మద్రాస్-1
68/2 నజఫ్‌గఢ్ రోడ్ న్యూ ఢిల్లీ-15
507 అరుణ్ చేంబర్స్ తార్‌దేవ్ మెయిన్ రోడ్, బొంబాయి-34



సిల్‌వేనియా ఫ్లాష్—ప్రతిరోధక లైట్ బల్బులు దీర్ఘకాల ప్రకాశమునిస్తాయి.

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన సూచనకు కేంద్రం తిరస్కృతి

రాజ్యసభలో శ్రీ చవన్ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21: మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రకటించ వలసినదిగా ప్రతిపక్షం రాజ్యసభలో చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం నేడు తిరస్కరించింది.

మధ్యప్రదేశ్ 'రాజ్యాంగ విషమ స్థితి'పై ప్రవేశపెట్టబడిన కాల్ అటెన్షన్ తీర్మానానికి హోంమంత్రి శ్రీ చవన్ సమాధానమిస్తూ రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విచ్ఛిన్నమైనట్లు గవర్నర్ తెలియజేయలేదని, అందువల్ల కేంద్రం రాష్ట్ర పరిపాలన బాధ్యతను వహించజాలదని అన్నారు.

అక్కడి పరిస్థితిని బట్టి గవర్నర్ కోరక పోయినప్పటికీ కేంద్రం రాష్ట్రపతి పాలనను ప్రకటించ వచ్చునని పెక్కుమంది సభ్యులు సూచించగా శ్రీ చవన్ 'రాజ్యాంగంలోని 356 వ సూత్రాన్ని బట్టి ఆవిధంగా చేసే అవకాశం కేంద్రానికి వున్నప్పటికీ అలా చెయ్యవలసిన అవసరం కనిపించడంలే'' దని అన్నారు.

గవర్నర్ పక్షపాత భావంతో వర్తించాడని ప్రతిపక్ష సభ్యులు వాదించడంతో చర్చ కొంచెం తీవ్రదోరణి ననుసరించింది. ఇదంతా కాంగ్రెస్‌ను తిరిగి అధికారానికి గొనిరావడానికి జరుగుతున్న ప్రయత్నమేనని ప్రతిపక్షాలు అన్నారు.

చర్చలో శ్రీ డి. పి. మిశ్ర ప్రసక్తి వచ్చినపుడు చిన్న తుఫాను రేగింది. శ్రీ బి. బి. దాస్ (పి. ఎస్. పి.) మాట్లాడుతూ "తిరిగి అధికారానికి రాగోరుతున్న అవినీతిపరుడు అని శ్రీ మిశ్రాను ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యులు వెంటనే లేచి పెద్ద పెద్ద కేకలు వేస్తూ ఆక్షేపణ చెప్పారు.

శ్రీ మిశ్రా అవినీతిని హైకోర్టుకూడా గుర్తించిందని శ్రీ దాస్ మళ్లీ అన్నారు.

శ్రీ మిశ్ర ముఖ్యమంత్రి పదవికిఅర్హుడు కాడా అనే విషయంలో హైకోర్టు తీర్పుకు పిమ్మట అటార్నీ జనరల్ సలహా కోరినందుకు గవర్నర్‌పై కూడా విమర్శ జరిగింది.

అసెంబ్లీ రద్దుకు గవర్నర్ తిరస్కృతి

భోపాల్, మార్చి 21: రాష్ట్ర అసెంబ్లీని రద్దు చెయ్యవలసినదిగా సారంఘర్ రాజా నరేష్‌చంద్రసింగ్ యిచ్చిన సలహాను మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడు తిరస్కరించారు.

కొనండి శక్తిని-
భద్రపరచండి శక్తిని-
ఎల్లప్పుడూ
విశ్వసనీయమైన
శక్తిని-
AMCO
అమ్కో సిల్వర్‌కోటెడ్‌తో
కలిపి కొనండి
మీ శకటానికి తగిన
బ్యాటరీ



ఆమ్కో బ్యాటరీస్ లిమిటెడ్, బెంగుళూరు
AM-14-MAC (B) TEL
సేల్స్ అండ్ సర్వీస్ : 158, మౌంట్‌రోడ్, మద్రాసు—2. 282, అవనాశిరోడ్, కోయంబత్తూరు—18.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

"ఆధునాతన కటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము అనేక లాభదాయకమైన 'కటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15.50 తపాలా ఖర్చు 2—00
Cottage Industry (NA-93), P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిష్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్థులు తెలుపుము
N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

కావలెను

ది భారత్ గ్రనైట్స్ (ప్రై) లి. 1815/1, వినాయక్ బిల్డింగ్ సంపిగెరోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు—3.

అనంతపురం జిల్లాలోని ఎరుపురాళ్ళువారు కావలసిన సైజులలో చీల్చి, డ్రెస్సింగ్ చేసి, ఒక సంవత్సరానికి ఒక లక్ష ఘనపుటడుగులు సప్లయిచేయు కాంట్రాక్టర్ల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

నోటీసు

గన్నవరం డిస్ట్రిక్టు మున్సబ్ కోర్టులో
O.S. 146/66 I A. 119/69
చెన్నుబోయ్న వెంకటస్వామి వగైరా—వాద్దులు
పడిశల వెంకటరత్నం మరిముగ్గురు—ప్రతివాద్దులు

ఈ నంబరు దావాలో నాల్గవ ప్రతివాది చింతా కృష్ణారావును, కాపుపాలెం గ్రామ పంటికాల్వ అని పిలువబడే కాల్వలో డయినేజీ హక్కులు కలవని చెప్పే రైతులున్నయెడల వారి తరఫున ప్రతివాదిగా వ్యవహరించుటకు అనుమతి కోరుతూ దాఖలైన పై నంబరు పిటీషనులో జనరల్ నోటీసు నిమిత్తం ది 4—4—69 తేదీకి వాయిదా యున్నది కావున ఆక్షేపణలున్నవారు ఆ రోజు ఉదయం గం. 11—00లకు ఖుద్దున హాజరై తెల్పుకొనవచ్చును.

గన్నవరం — మూరి సర్వభద్రం వాద్దుల అడ్వకేటు. గన్నవరం.

పాలిసీ పోయినది

జీవితభీమా కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా (1956 జీవిత భీమా కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపితము) డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం.

సి. గో. తిల్లా, వయా జంగారెడ్డిగూడెం, తాడవాయ్, లాండ్‌లార్డు శ్రీ కాంతామణి శేషగిరిరావు జీవితముపై యున్నైటెడ్ ఇండియా లైఫ్ అస్సూరెన్స్ కంపెనీ జారీచేసిన నెం. 72171376 గల పాలసీ పోయినట్లు తెలిపినందున ఈ తేదీనుండి ఒక నెలలో వ్రాతలెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును.
మచిలీపట్నం, (సం) ఎం రామారావు,
22—3—69 డివిజనల్ మేనేజర్.

టెండరు నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటి

1969—70 సం. రములో ఈ దిగువ మరిపొరించిన అయిటములు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు శ్రీకాకుళం మ్యునిసిపల్ సెక్రటరీగారిచే గాని వారి ప్రతినిధిచేగాని తే 4—4—69 దీ సాయంత్రం గం. 4 ల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం. 4—30 లక తెరువబడును. టెండరు షెడ్యూలు 1 కి రూ. 2—00లు మునిసిపల్ ఆఫీసులో జమకట్టి పొందవచ్చును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును

1. కన్సర్వెన్సీ సామానులు
టెండరు ధరావత్తు రూ. 100—00
2. శుద్ధమంచన కొబ్బరినూనె
టెండరు ధరావత్తు రూ. 100—
3. 501 బారు సబ్బులు
టెండరు ధరావత్తు రూ. 50—
4. పశుగ్రాసములు
టెండరు ధరావత్తు రూ. 200—
5. పశువులకు నాడములు కట్టుటకు.
టెండరు ధరావత్తు రూ. 25—
6. లార్రీ స్పైడలు ఆయిలు.
టెండరు ధరావత్తు రూ. 100—
7. డీసిలు ఆయిలు యితర మోటారు ఆయిల్సు, గ్రీజు వగైరా.
టెండరు ధరావత్తు రూ. 100—
8. గుల్లముగ్గు సున్నము
టెండరు ధరావత్తు రూ 50—
9. ఆయిలు నిల్వచేయుటకు 200 లీటర్ల సరి క్రొత్త ఖాళీ ఆయిలు డ్రమ్ములు.
టెండరు ధరావత్తు రూ. 50—
10. యినుప స్పైల తొట్లు
టెండరు ధరావత్తు రూ. 50—
11. ఫినైలు
టెండరు ధరావత్తు రూ. 50—

కె. వి. సుబ్రహ్మణ్యం.
మునిసిపల్ సెక్రటరి.

నోటీసు

సబార్డినేట్ జడ్జి కోర్టు, కైపూర్
ఇన్సాల్వెన్సీ టెలిసూటానం. 14 ఆఫ్ 1966
వై. హరనాధరావు— వాది
వై. లక్ష్మి— ప్రతివాది

వై. హరనాధరావు భార్య శ్రీమతి యులమతి లక్ష్మీకి—నివాసం,కలేరు గ్రామం పి.వో. మండపేట, రామచంద్రపురం తాలూకా, తూర్పు గోదావరి జిల్లా.

దాంపత్య హక్కుల పునరుద్ధరణకు సిపైన దాఖలు చేసిన పై దావా నీవు హాజరయేందుకు 31—3—69 ఉ. 10—30 గం.కు వాయిదా వేయడమైనది ఆ తేదీ నీవు స్వయంగా గాని ప్లీడరుద్వారా గాని హాజరుకానిచో నీ పరోక్షమున దావా పరిష్కరించడమగును.

(సం) వి. రామారావు
వాది తరపు అడ్వకేటు.

టెండరు నోటీసు

పశువైద్యశాలకు సంరక్షణకేంద్రమునకు కావలసిన బల్లలు, కుర్చీలు, బెంచీలు, అల్మారాలు, మందులు వగైరాలు, సప్లై చేయుటకుగాను యెమ్మిగనూరు మున్సిపల్ సెక్రటరీగారిచే 25.3.69వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలవరకు టెండర్లు తీసికొనబడును. వివరములకు మున్సిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

(సం) ఎల్. వెంకటేశ్వరరావు,
సెక్రటరీ,
యెమ్మిగనూరు మునిసిపాలిటీ.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియపర్చునది ఏమనగా 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములో సెక్షను 81 (2) మరియు 85(4) ప్రకారము ఒంగోలు మున్సిపల్ కౌన్సిలు వారు ది. 12—3—69వ తేదీ గల నెం.367రు తీర్మానములో ఒంగోలు మునిసిపల్ సరిహద్దుల లోని కేవలము వ్యవసాయమునకు ఉపయోగింపబడు భూములపై ప్రభుత్వము వారికి చెల్లింపబడు ల్యాండు రెవిన్యూపై సంవత్సరమునకు ఈ దిగువ సుదహరించిన విధముగా ది. 1—4—69వ తేదీ నుండి ఆస్తిపన్ను విధించుటకు తీర్మానించియున్నారు.
1) జనరల్ పర్పస్ మీద పన్ను—ల్యాండు రెవిన్యూ మీద సంవత్సరమునకు 25%
2) విద్యాపన్ను— జనరల్ పన్ను మీద 3% సంవత్సరమునకు.
3) లైబ్రరీ సెస్సు— ఒక రూపాయకు 0—04 పైసలు చొప్పున
సదరు నిర్ణయమునకు అక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల లోపల మున్సిపల్ కౌన్సిల్ వారి వివారణ నిమిత్తము దాఖలు చేసుకొనవచ్చును.

శ్రీ జి. రామమూర్తి
సెక్రటరి
ఒంగోలు మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

యెమ్మిగనూరు మున్సిపాలిటి

1969—70 సం.నకు దిగువచూపిన సరకులు సప్లయిచేయుటకు 28—3—69తేది సాయంత్రం 4 గంటలవరకుసీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర, పెట్టదలచిన వారు ఆయా అయిటములక ఎదురుగాచూపిన మొత్తమును 28—3—69 తేదీలోగా డిపాజిట్టు చేసి, టెండరు ఫారముతోసదరురసీదును జతపరచవలెను. టెండర్లు అదేరోజున4—30 గంటలకు టెండరుదారుల సమక్షములో తెరవబడును.

		డిపాజిట్టు మొత్తం రు
1.	వీధి దీపములకుగాను ప్యూజ్ పు 40 వాల్ట్సు బల్బులు, పిన్ పు 40 వాల్ట్సుమరియు 60 వాల్ట్సు బల్బులు మొ.	100
2.	20 వాల్ట్సు 2 అడుగులు గల ట్యూబులైట్లు.	25
3.	స్టేషనరీ మరియు గెస్టెటనర్ డూప్లికేటింగు సామానులు.	100
4.	సైకిలు, బండ్లు మొదలగువాటికి గాను నంబరు ప్లేటులు సప్లయి చేయుట.	10
5.	ట్రాక్టరుకు గామ డీసిలు, మొబైలు ఆయిల్సు ఫైర్‌స్టోన్ లేక డన్‌లప్ ప్యాచ్‌లు. మొ.	200
6.	కాటను వేస్టు	5
7.	డిస్టిలువాటరు, ఆసిడ్ మరియు పుడ్ శ్యాంపిలు సీసాలు.	20
9.	ఫాన్‌బెల్టులు, డీసెలు ఫిల్టర్లు, మొబైలు ఫిల్టర్లు మొ.	10
10.	బ్లీచింగుపౌడరు.	100
11.	ఫినాయిలు.	25
12.	పశువులమేత సరుకులు సప్లయి చేయుట.	50
13.	గానుగచెక్క మరియు బుడ్డం పొట్టు.	50
14.	వులవపిండి.	50
15	తోటగింపలు మరియు యితర కన్సర్‌వెన్సీ పనిముట్లు. వివరములు మున్సిపలు ఆఫీసులో పొందవచ్చును.	50
16.	టెంకాయ పొరకలు.	20
17.	పొడిసున్నము.	20
18.	ప్రింటింగు పనులు.	50
19.	మందులు మరియు క్రిమిసంహారకములు.	20

(సం) ఎల్.వెంకటేశ్వరరావు,
మున్సిపల్ సెక్రటరి.

ఎరువుల వాడకంలో రైతులకు శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 21: ఎరువులవాడకం విషయంలో రైతులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ సంకల్పించుకున్నది. చతుర్థ ప్రణాళికాకాలంలో దేశం అంతటా 100 జిల్లాలలో ఈ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ఆహారశాఖాస్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో ఈ విషయం తెలియజేశారు.

శ్రీయుతులు మోహన్‌ధారియా, ఎ. జి. కులకర్ణి ప్రశ్నలకు జవాబు చెపుతూ శ్రీ షిండే, ఎరువులవాడకం ఇప్పుడు దేశంలో బాగా పెరిగినదని అన్నారు.

తిరువూరులో పోలీసుదాడి: 31 మంది అరెస్టు

తిరువూరు, మార్చి 20: జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్ ప్రభాకరరావు ఆదేశంపై విజయవాడ సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ ఆర్. నాగయ్య, ఇతర సిబ్బంది ఈనెల 15 న ఇక్కడ ఒక క్లబ్‌పై దాడిచేసి 31 మందిని అరెస్టు చేశారు. అక్కడ జూద పరికరాలు, రు. 1,092—50 నగదు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సంగ్రహ ప్రకటనలు

వేలము

బళ్ళారి సిటి మునిసిపాలిటి
కంపోసు ఎరువు వేలం అమ్మకము

బళ్ళారి మునిసిపల్ కంపోస్టు యార్డువద్ద 55 కంపోస్టు ప్లాట్లు 25—3—69 ఉ. 9 గం. కు బహిరంగ వేలంలో లమ్మకము జరుగును. పాట పెట్టదలచిన వారు వేలంలో పాల్గొనుముందు రు 100 — డిపాజిట్ చేయవలెను.

హెచ్. మారిగౌడ
కమీషనరు.

నోటిఫికేషను

ఆంధ్ర యూనివర్సిటీ

రాబోవు బి.ఇడి. డిగ్రీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు యిందుమూలముగ తెలియపరచునదేమనగా, పార్టు 1 (లిఖిత) పరీక్ష ప్రారంభము దిగువ తెలిపిన ప్రకారం వాయిదా వేయడమైనది. పరీక్షకు దరఖాస్తు పెట్టిన అభ్యర్థులు పరీక్ష ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా ఆయా సెంటరు చీఫ్ సూపరింటెండెంటు నుంచి తమ హాల్ టిక్కెట్లను తెచ్చుకొనవలెను.
పార్టు 1 (వ్రాతపరీక్ష) 30.4.69

అనుమతిన
ఎస్. అప్పారావు,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు.

నోటీసు

బెంగుళూరు ఫస్టు మునిసిఫ్ కోర్టులో
ఓ. ఎస్. నం. 2122 ఆఫ్ 1967
వాది : యుడలం ఎన్ గంగాధరశెట్టి అండ్ కంపెనీ.
ప్రతివాదులు : 1. శ్రీ చింతమరెడ్డి వెంకట నరసారెడ్డి, సన్ ఆఫ్ శ్రీ వెంకట సుబ్బయ్య, అడల్టు, మర్చంటు, చన్నవరం సిద్దవటం తాలూకా, కడప జిల్లా.
2. శ్రీ చింతమరెడ్డి పెంచలరెడ్డి, సన్ ఆఫ్ శ్రీ నరసయ్యరెడ్డి, అడల్టు, మర్చంటు చన్నవరం, సిద్దవటం తాలూకా, కడప జిల్లా.

పై కేసులో ప్రతివాదులకు తెలియపరచునదేమనగా, రు. 1494—55 పై. లు కోర్టు ఖర్చులతోను, ప్రస్తుత వడ్డీతోను, రాబట్టుకొనుటకు వాదులు తెచ్చిన పై దావా మీరు హాజరయ్యేందుకు 24—3—69 కి వాయిదా వేయడమైనది. ఆ రోజు మీరు హాజరు కానిచో మీ పరోక్షమున దావా పరిష్కరించడమగును.

కోర్టు అనుమతిన
ఎస్ కే వి చలపతి,
వాది తరపు అడ్వకేటు.
బెంగుళూరు 6—3—69.

ప్రకటన

బెంగుళూరు సిటి
ప్రిన్సిపల్ సివిల్ జడ్జి
కోర్టులో దాఖలు చేయబడిన ఓ. ఎస్. నం. 162/68 ఒరిజినల్ సూటు నోటీసు
వాది— వాణీఫిల్మ్సు డిస్ట్రిబ్యూటర్సు
ప్రతివాదులు— (4) శ్రీమతి దోనెపూడి వెంకటనరసమ్మ.
(5) శ్రీ పొట్లూరి సూర్యప్రకాశరావు
(6) శ్రీ పెండ్యాల వెంకట నరసింహాలు.
నవజ్యోతి ఫిల్మ్స్ భాగస్వాములు— విజయవాడ.

పైన ఉదహరించిన ప్రతివాదులకు ఈ నోటీసు జారిచేయుడమయినది వాదులకు, మీరు, యితర ప్రతివాదులు బాకీ క్రింద చెల్లించవలసిన,మొత్తం రు 55289—42 మ, వడ్డీ, కోర్టు ఖర్చులు,వగైరా పైత్తము రాబట్టుకొనుటకు, పీ పై దావాచర్యలు జరుపబడినవి. ఇచ్చట పై కోర్టువారి యెదుట, మీరు స్వయముగాగాని, వకీలు ద్వారా గాని, హాజరగుటకు ఈ దావా 11—4—1969 తేది నాటికి వాయిదా వేయుబడినది అట్లు మీరు హాజరు కానియెడల, మీరు ఎక్స్‌పార్టీ గా భావించబడగలరు

కోర్టువారి ఉత్తర్వు ప్రకారం
హెచ్.ఆర్. వెంకటరమణయ్య
వాది—వకీలు.

తెలంగాణా సమస్య
ప్రభుత్వానికి 8 మంది శాసనసభ్యుల హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 20: విద్యార్థుల, యువకుల నాయకత్వంలో తెలంగాణా ప్రజలు "శాంతియుతంగా" కొనసాగిస్తున్న ఆందోళనను 'అణచివేయడానికి' ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల తమ ఆందోళన తెలియజేస్తూ ఎనిమిది మంది శాసనసభ్యులు ఒక ప్రకటన చేశారు.

ఈ ఆందోళన కేవలం విద్యార్థులకు మాత్రమే పరిమితమైనదని ప్రభుత్వంగాని, పరింకెవరైనాగాని భావిస్తే అది పొరపాటే అవుతుందని సమస్య యొక్క ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసినట్టే అవుతుందని వారు ఈ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆందోళనకు ఒకటిన్నర కోట్ల మంది తెలంగాణా ప్రజల అండదండలు, సానుభూతి ఉన్నవని కూడా శాసనసభ్యులు స్పష్టీకరించారు.

ఈ శాసనసభ్యులు హింసాకాండను, ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడాన్ని ఖండిస్తూ, యువకులైన విద్యార్థులను పోలీసులు 'అతి కిరాతకంగా' కొట్టడాన్ని ఖండించాలని ఉగ్గడించారు.

ప్రభుత్వం శాంతియుతంగా కొనసాగే ప్రజాస్వామిక ఉద్యమాన్ని బలప్రయోగం ద్వారా అణచివేయడానికి బదులు తెలంగాణా ప్రజలను తృప్తిపరచే విధంగా సరియైన పరిష్కార మార్గాన్ని ఆలోచించాలని, అవిధంగా జరగని పక్షంలో ఇది విషమ పరిణామాలకు దారితీస్తుందనీ, దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందనీ ఈ శాసనసభ్యులు హెచ్చరించారు.

ఈ శాసనసభ్యుల పేర్లు ఇవి శ్రీయుతులు పి.నరసింగరావు, జి. రాజారామ్, ఎం మాణిక్యరావు, జగన్నాధరావు, కె.ఎస్. నారాయణ్, గౌవర్ధనరెడ్డి, టి. అంజయ్య, ఎమ్.ఎమ్. హాసీమ్.

ప్రపంచం బియ్యం ఉత్పత్తిలో రికార్డు

మనిలా, మార్చి 21: ప్రపంచం బియ్యం ఉత్పత్తి రికార్డు స్థాయిని అందుకున్నట్లు 1968 లెక్కలు తెలుపుతున్నాయి. మొత్తం 18 3కోట్ల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్లు ప్రపంచ ఆహార, వ్యవసాయశాఖ వారు విడుదల చేసిన సమాచారం తెలియచేస్తున్నది.

మనిలాలో ప్రపంచ ఆహార సంస్థ ఆధ్వర్యాన వారంరోజులపాటు ,బియ్యంఉత్పత్తిపై ప్రపంచ దేశాల సమావేశం జరుగుచున్నది. ఆహారసంస్థ ప్రధానకార్యాలయం ఉన్న రోమ్‌నగరం వెలుపల 12 సంవత్సరాలలో మొదటి సారిగా ఈ సమావేశం జరుగుతున్నది.

"మరొక చెకొస్లొవాకియా"
ఆంగ్విలా సంఘటనలపై ఆఫ్రేషియన్‌ల వ్యాఖ్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, మార్చి 21: ఆంగ్విలా దీవిపై బ్రిటిష్‌దండయాత్ర విదేశాంగశాఖ పరోక్షంగా బలపరచడంవాటు ఎలా ఉన్నా, ఆఫ్రేషియన్ దేశాలకు చెందిన రాజకీయజ్ఞులు వ్యాఖ్యాతలు కొందరు చెకొస్లొవాకియాపై ఇటీవలసోవియట్ యూనియన్ జరిపిన దండయాత్రతో దీన్ని పోల్చారు. ఈ రెండు సంఘటనలకు స్వరూప స్వభావాలలో ఎంతో వ్యత్యాసం ఉన్నప్పటికీ, చాలా మంది వ్యాఖ్యాతలు బ్రిటిష్ ప్రభుత్వం చర్య 19వ శతాబ్దం నాటి చరిత్రను గుర్తుకు తెస్తున్నదని అభిప్రాయపడ్డారు.

రొడీషియాలో తిరుగుబాటు ప్రకటించిన శ్వేతజాతి స్మిత్ ప్రభుత్వంపై ఐక్యరాజ్య సమితి అనేకసార్లు హెచ్చరించి నప్పటికీ బ్రిటన్ ఎటువంటి పైనిక చర్య గైకొనక పోవడాన్ని, ఈ సందర్భంలో వీరు ముఖ్యంగా గుర్తుకు తెచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం చెపుతున్నట్టు ఆంగ్విలా ద్వీపంలో దారుణ హింసా దౌర్జన్యాలేవీ జరుగలేదని, 55 మిలియన్‌ల జనాభాగల బ్రిటన్ కేవలం 6 వేలమంది మాత్రమే నివసిస్తున్న ఈ చిన్న ద్వీపంపై విరుచుకు పడడం, బ్రిటన్ దురహంకారానికి, జాతి విద్వేషానికి మరొక ఉదాహరణమని ఒక వ్యాఖ్యాత అన్నాడు.

తిరుగుబాటునాయకుని అల్టిమేటమ్

లండన్, మార్చి 21: ఆంగ్విలా దీవి నుంచి బ్రిటిష్ దళాలన్నిటినివెంటనే తొలగించాలని, బ్రిటిష్ కమిషనర్,ఆంథొనీ లీ దేశం విడిచివెళ్లిపోవాలని, ఆలాజరిగే వరకు బ్రిటిష్ ప్రభుత్వంతో ఎటువంటి చర్చలకు అంగీకరించేది లేదని, ఆంగ్విలాదీవి ప్రెసిడెంట్‌గా చెప్పుకుంటున్న తిరుగుబాటు నాయకుడు శ్రీ రోనాల్డ్ వెబ్‌స్టర్ నిన్న బ్రిటిష్ విదేశాంగ శాఖకు ఒక కేబుల్‌గ్రామ్ ద్వారా అల్టిమేటమ్ జారీ చేసినట్లు తెలుస్తున్నది.

ఈలోగా బ్రిటిష్ దళాల ఉనికికి నిరసన నూచకంగా శాంతియుత ప్రదర్శనలు జరుపవలసిందని తన ప్రజలకు ఆయనవిజ్ఞప్తి చేశారు. ఆంగ్విలాదీవి లోపటి పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది బ్రిటిష్ పారాట్రూపుదళాలుత్వరలోనేపై దొంగవచ్చునని వూహాగానాలు కూడ వెలువడ్డాయి.

ఇది ఇలా ఉండగ బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధి నిన్న సమావేశంపై ఆంగ్విలా దీవిలో ఏర్పడిన పరిస్థితి,అక్కడికిసైనికదళాలు తరలించడంలో అంతర్జాతీయ రీత్యా ఉత్పన్నం కాగల సాధక బాధకాలను గురించి పర్యాలోచించింది.

శ్రీ వెబ్‌స్టర్ అమెరికన్ సలహాదారులలో ఒకరిని ఆంగ్విలా దీవినుంచి బ్రిటిష్ అధికారులు బహిష్కరించినట్లు వెలువడ్డ వార్తలు నిజమేనని అభిజ్ఞ వర్గాలవారు ధృవీకరించారు.

తెలంగాణాసమస్యపై ముఖ్యమంత్రితో చర్చలు
కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్‌లో తలయెత్తిన ప్రత్యేకతెలంగాణా ఉద్యమంపట్ల కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు చాల ఆందోళన పడుచున్నట్లు తెలియవచ్చినది.

ఈ ఆందోళనోద్యమ కార్యకలాపాలలో వెల్లడవుతున్న హింసా దౌర్జన్య చర్యల వల్లను, ఏర్పాటు రాజకీయ ధోరణులవల్లను నేడిక్కడ సమావేశమైన పార్లమెంటరీ బోర్డు కలతచెందినట్లు తెలుస్తున్నది. ప్రజల ఐకమత్య, సంఘీభావాలకు దెబ్బతగులని విధంగా పరిస్థితిని చక్కబరచడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవడం ఆవసరమని వీరు భావిస్తున్నారు.

పై నెల మొదట్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యిచ్చటకు వచ్చినప్పుడు ఆయనతో యీవిషయంపై చర్చలు జరుపవలెనని బోర్డువారు నిశ్చయించుకున్నారు.

ఇంతకు పూర్వం ఆంధ్రకు చెందిన పార్లమెంటు సభ్యుల బృందం ఒకటి ప్రధానిని కలుసుకుని, రాష్ట్ర పరిస్థితిని ఆమెకు వివరించారు.

తెలంగాణాలో ఎక్సైజువల్ల రు. 14 కోట్లు రాబడి

హైదరాబాద్, మార్చి 20 : తెలంగాణా మిగులు నిధుల మొత్తాన్ని నిర్ణయించే నిమిత్తం 1956 నుంచి 69 వరకు ఏడాదివారీగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలఆదాయ వ్యయాల వివాదాలపై ప్రత్యేక అధికారి శ్రీ కుమార్ లలిత్ తయారు చేసిన నివేదికను మంగళవారం నాడు అసెంబ్లీకి సమర్పించారు. 1968 లో ఎక్సైజ్ డ్యూటీ(కల్లుసారా) నుండి తెలంగాణాకు వచ్చిన అత్యధిక ఆదాయం రు. 14.40 కోట్లు. ఆంధ్రకు వాటవల్ల రు. 1.58 కోట్లు అధ్యమైనది అడవుల వలన తెలంగాణాకు రు. 4.50 కోట్లు, ఆంధ్ర ప్రాంతానికి రు. 1.65 కోట్ల ఆదాయం లభించింది.

శ్రీఆనందం ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ శ్రీ ఎమ్. ఆనందం నిన్న రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్ర పరిస్థితిపై మేధావుల సమావేశం

మద్రాసు, మార్చి 17: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి నిష్పక్షికంగాను, విజ్ఞతతోను పరిశీలించి సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించే నిమిత్తం 'భాసాఫోరం' ఆధ్వర్యాన న్యాయశాస్త్రం, వైద్యం, ఆర్థిక శాస్త్రం, ఇంజనీరింగ్, సాహిత్యం, కళలు మున్నగు రంగాలలోని ప్రముఖుల, విద్యావేత్తల సమావేశం ఒకటి ఏర్పాటు చేయ సంకల్పించారు.

'భాసాఫోరం' ఏపార్టీకీ చెందని సంస్థ. ఎటువంటి రాజకీయ దృక్పథాలతో నిమిత్తం లేకుండా పైన పేర్కొన్న రంగాలలోని ప్రముఖులతో మార్చి 23 న హైదరాబాద్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేయ దలచారు.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు దీనికి ప్రారంభోత్సవం జరుపుతారు. రాష్ట్ర భవిష్యత్తును గురించి శ్రద్ధాసక్తులు గల విద్యావంతులు ఈ సమావేశంలో పాల్గొన వలసినదిగా 'భాసాఫోరం' సంయుక్త కార్యదర్శి శ్రీ ఉప్పులూరి కాళిదాసు విజ్ఞప్తి చేస్తున్నారు. సాధ్యమైతే ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై సంక్షిప్తమైన పత్రాలు సంయుక్త కార్యదర్శి పేరు 10, పద్మారావునగర్, సికింద్రాబాద్ —2లవి సులావనికి5 పంపవచ్చు.

శ్రీ ఎ. భగవంతరావు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20: తంతి తపాలా సలహా బోర్డు (ఆంధ్ర సర్కిల్) కు శాసన సభ తరఫున ప్రతినిధిగా శ్రీ ఎ. భగవంతరావు(కాం) ఎన్నికైనట్లు స్పీకర్ శ్రీ బి. వి.సుబ్బారెడ్డి అసెంబ్లీలో మొన్న ప్రకటించారు. 1969—70 ఆర్థిక సంవత్సరానికి పబ్లిక్ అక్కౌంట్సు కమిటీలోని ఖాళీస్థానానికి శ్రీ పి. సుబ్బయ్య(కమ్యూ)ఎన్నికైనారని ఆయన ప్రకటించారు.

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యత్వానికి శ్రీ రామభోపాల్‌రెడ్డి రాజీనామా చేసినట్లు స్పీకర్ ప్రకటించారు.

శ్రీ హంపి విరూపాక్షేశ్వరస్వామి రధోత్సవ కార్యక్రమము

31—3—1969 సోమవారం రాత్రి 10—00 గంటలకు శ్రీ పంపా విరూపాక్షేశ్వరస్వామి కళ్యాణోత్సవము.
2—4—1969 బుధవారం ఉదయం 11—00 గంటలకు శ్రీ పంపా విరూపాక్షేశ్వరస్వామి మరియు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవము. మధ్యాహ్నం 3—30 గంటలకు రధోత్సవము.
4—4—1969 శుక్రవారం ఉదయం 11—00 గంటలకు శ్రీ చక్రతీర్థ కోదండరామస్వామి రధోత్సవము రాత్రి 9—00 గంటలకు మన్మథ తీర్థమంద. శ్రీ పంపా విరూపాక్షేశ్వరస్వామి తెప్పోత్సవం.

పై దినములయందు శ్రీ స్వామి ఉత్సవములను అతి విజృంభణముగా జరుపబడును సాంస్కృతిక కార్యక్రమములు సహా ఏర్పాటు చేయబడినది.

గమనిక: 1. పై కనుపరచిన దినములయందు, శ్రీ విరూపాక్షేశ్వరస్వామిని శ్రీ కృష్ణదేవ రాయలచే కొనగబడిన నవరత్నఖచిత సువర్ణముఖ కిరీటముచే అలంకరింపబడును.
2. 2—4—1969 బుధవారం మధ్యాహ్నం 3—00 గంటలకు రెండు రథముల ధ్వజములను, బహిరంగముగా దరఖాస్తు చేసి ఎక్కువ దరఖాస్తు దారునుండి ధ్వజారోహణము చేసిన పిమ్మటే రథోత్సవమును ప్రారంభించబడును.
3. ఎం.ఎస్.ఆర్.టి.సి. వారు యాత్రికుల సౌకర్యమునకు తగు స్పెషల్ బస్సులను ఏర్పరచినారు. కావున భక్తాదులెల్లరు వేంచేసి శ్రీ స్వామి ఉత్సవ కార్యక్రమముల యందు పాల్గొని శ్రీ స్వామి కృపా కటాక్షమునకు పాత్రులు కావలెనని కోరుచున్నాము.

హెచ్. చెన్నబసవనగౌడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, హంపి — ఎస్. శరణప్ప, అసిస్టెంట్ కమీషనరు (హెచ్.ఆర్.సి.ఇ) బళ్ళారి.

విశాఖపట్టణం మునిసిపాలిటి టెండరు నోటీసు

దిగువ సామగ్రి సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 31.3.69 సా. 3—00 గం. వరకు తీసుకొని అదేరోజు మునిసిపల్ ఆఫీసులో మ 3—30 గం.కు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారంపొందిన ఏజంట్ల సమక్షమున తెరవడమగును. రేట్లు ఎఫ్.ఒ.ఆర్ విశాఖపట్టణం రైల్వేస్టేషనుకు తెలుపవలెను. టెండరు డిపాజిట్టు రు 255 — నగదు గాగాని డిమాండు డ్రాఫ్టుగాగాని 25—3—69వరకు చెల్లించవలెను.

వ.నం	వివరణ	కావలసిన సంఖ్య
1	జి.ఎం.స్టాప్ స్క్రూడవున్‌కాక్(20 ఎం ఎం)3/4" లీడర్ తయారి.	200
2.	జి.ఎం స్క్రూడవున్ స్టాప్‌కాక్ (1¼" దయా) 32 ఎం ఎం లీడర్ తయారి.	50
3	టైలర్స్ పాటరన్ పెన్ను వాటకాక్ 15 ఎంఎం లేదా షెర్‌పు ప్రూపు కాక్సు 15 ఎంఎం	100
4.	గాల్వనైజ్డు ఐరన్ రెడ్యూసర్స్ "ఆర్" బ్రాండ్ 20×15ఎంఎం.	400
5.	జి.ఐ. యూనియన్ 20 ఎంఎం "ఆర్" బ్రాండ్.	100
6.	జి.ఐ. ఎల్బో "ఆర్" బ్రాండ్ 20 ఎం ఎం	100

(సం) మిర్జాఆనవర్ బేగ్.
సెక్రటరి ఎం.సి

23—3—69 నుంచి 15—5—69 వరకు బొంబాయిలో జరుగు అఖిలభారత వ్యవసాయ ప్రదర్శనలో దయచేసి హెచ్ టి సి. పెవిలియన్ సందర్శించండి.

విశిష్టమైనదానిని వాంఛించేవారి మొదటిఎన్నిక



తక్కావికి ఆమోదం పొందినది
హెచ్. టి. సి. డీసెల్ ఇంజన్లు మరియు పంపింగ్ సెట్లు

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు : అసోసియేటెడ్ ట్రేడర్సు (డెక్కన్) 'కేజీ మాన్షన్' 8570/2 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ 3
5 హా. ప. 1500 ఆర్.పి.ఎం.

అధికారం పొందిన డీలర్లు

1. పి. శ్రీనివాసులు ఏ. రామకృష్ణమ్మ, మెయిన్ బజారు, ఖమ్మం. 2. రవీంద్ర అండ్ రవీంద్ర, 1—2—95 స్టేషన్‌రోడ్, భోనగిరి(నల్లగొండ జిల్లా) 3. భూమండలి ఏజన్సీస్, రాంబజార్, జగిత్యాల్ (కరీంనగర్ జిల్లా) 4. గౌరిశెట్టి ప్రభాకర్ అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి, కరీంనగర్ 5. జనరల్ మిల్‌స్టోర్స్, 7—4—339, వాసవి భవన్, దేవిరోడ్, నిజామాబాద్ 6.అగ్రో ఇండస్ట్రియల్ మెషినరి అండ్ జనరల్ ఏజన్సీస్, మెయిన్‌రోడ్, జహీరాబాద్ (మెదక్‌జిల్లా) 7. మల్లా సత్యనారాయణ అండ్ బ్రదర్స్, సోంపేట, (శ్రీకాకుళం జిల్లా) 8. ఆటోమొబైల్ స్టోర్సు, పి.వో. ఆముదాలవలస(శ్రీకాకుళం జిల్లా) 9 శారదా యింజనీరింగ్ కార్పొరేషన్ లైబ్రరీ రోడ్, అనకాపల్లి (విశాఖపట్టణం జిల్లా) 10 శ్రీనివాస ఏజన్సీస్ చోడవరం (వైజాగ్‌జిల్లా) 11. మూర్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్, రాజారంగయ్యప్పారావు వీధి, విజయవాడ(కృష్ణాజిల్లా) 12. సుందరం అండ్ కంపెనీ, మిల్‌స్టోర్సు, లాల్‌బహదూర్ శాస్త్రి మునిసిపల్ మార్కెటు బిల్డింగ్సు నరసారావుపేట (గుంటూరు జిల్లా) 13. మహవీర్ ఎలెక్ట్రికల్స్, 262 నేతాజీ రోడ్. తిరుపతి(చిత్తూరు జిల్లా) 14. ఎతిరాజ యింజనీరింగ్ కంపెనీ, 16/11ఉయ్యాల కాలవ వీధి, నెల్లూరు.

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, టెండరు నోటీసు

దిగువ అయిటములు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు అసిస్టెంటు పర్చేజి ఆఫీసరు (జనరల్) ఏ.పి.ఎస్.ఆర్.టి సి. ముషీరాబాద్, హైదరాబాద్—20 ఏ పి. కి చేరునట్లు కోరడమైనది.

	వివరణ	యూనిట్	సుమారు మొత్తం	ముగింపు తేదీ
1.	కండక్టర్లుకు తోలు సంచులు	నం	[illegible]	[illegible]—69
2.	ఎలెక్ట్రోడ్స్ 10 ఎస్‌డబ్ల్యుజి / 8 ఎస్‌డబ్ల్యుజి	[illegible]	[illegible]	22—4—69
3.	కాపర్‌ట్యూబింగ్ 5/16"×3/16" / 3/8"×1/4"	కేజీలు / కేజీలు	720 / 400	23—4—69
4.	అల్యూమినియం బీడింగ్సు: ఫ్లాట్‌మౌల్డింగ్ 1"×1/8" / హాఫ్‌రవుండ్ 3/4" / హాఫ్‌రవుండ్ 1"	మీటర్లు / " / "	10,000 / 4,200 / 10,200	24—4—69
5.	వివిధ సైజులలో పేపరు తెలుపు, కలర్డు కార్డుబోర్డు, పెంచరీబోర్డు లెటర్ ప్రెస్ ఇంకు.			25—4—69

పూర్తివివరములుగల బ్లాంకు టెండరు ఫారములు అసిస్టెంటు పర్చేజిఆఫీసర్(జనరల్) నుంచి ఒక్కొక్క అయిటముకు రు 5— నగదుగాగాని మణిఆర్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. టెండరుదారులు రు 1000 —ధరావతు సొమ్ము క్రింద చెల్లించవలెను సదరు సొమ్ము వాపసు చేయడమగును. ధరావతు సొమ్ము హైదరాబాద్, ముషీరాబాద్ ఏ.పి.ఎస్. ఆర్.టి.సి. చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు చెల్లించునట్లు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. డిమాండు డ్రాఫ్టు టెండరుతో జతపరిచి పంపవలెను. లేనియెడల టెండరును గమనింపరు. టెండరు ముగింపు తేదీ ఆయా అయిటముకు చివరి కాలములో తెలిపినతేదీ మ.2.30 గం.కు తెరచువేళ మ. 3 గం.లకు.

ముషీరాబాద్
హైదరాబాద్—20 జనరల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్
నోటిఫికేషన్

1969 ఏప్రిల్ 20 నుంచి ప్రారంభం కావలసివున్న ఇంజనీరింగ్ తదితర సాంకేతిక పరీక్షలలోని గవర్నమెంటు డిప్లమో పరీక్షలు ఒకనెలవరకు వాయిదావేయడమైనది. మార్పు చేసిన గవర్నమెంటు పరీక్షల ప్రారంభం షెడ్యూలు దిగువ విధముగా వుండును.

1. మెకానికల్, ఎలెక్ట్రికల్ సివిల్ మరియు ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్ యింజనీరింగు, మెటలర్జి, టెక్స్‌టైల్ టెక్నాలజి, ఫార్మసి, సెరామిక్సులో 3 సం.ల డిప్లమో కోర్సులకు ఫైనల్ సం. రం గవర్నమెంటు పరీక్షలు పార్ట్‌టైం డిప్లమో కోర్సుల సెకండ్ సం రం మెకానికల్ యింజనీరింగు కేటరింగ్ అండ్ ఫుడ్ టెక్నాలజీలో 4 వసం. రం శాండ్‌విచ్ కోర్సు మరియు జూనియర్ టెక్నికల్ స్కూలు సర్టిఫికెట్టు — 20—5—69
2. మెకానికల్, ఎలెక్ట్రికల్, సివిల్, ఆటోయింజనీరింగులో 2 సం ల డిప్లమో కోర్సులకు ఫైనల్ సం.రం గవర్నమెంటు పరీక్ష. — 20—5—69
3. యింజనీరింగులో 3 సం. లు, 2 సం ల డిప్లమో కోర్సులకు మొదటి సం.రం గవర్నమెంటుపరీక్ష, ప్రయివేటు అభ్యర్థులకు ఎంట్రెన్సుపరీక్ష, మైనింగ్ సెరామిక్సుకు మొదటి సం. రం గవర్నమెంటుపరీక్ష మెకానికల్ యింజనీరింగులో 2 వ సం. రం శాండ్‌విచ్‌కోర్సు, యింజనీరింగులో పార్టుటైం డిప్లమో కోర్సుల ఫైనల్ సం రం — 30—5—69
4. ఫైన్‌ఆర్ట్సు, కమర్షియల్ ఆర్టుల ప్రిలిమినరీ మరియు ఫైనల్ సం. రం డిప్లమో పరీక్షలు ఆర్కిటెక్చరులో సర్టిఫికెట్ మరియు డిప్లమో పరీక్షలు — 30—5—69

ఆయా నోటిఫికేషన్సు, హాల్‌టిక్కెట్లు దరఖాస్తు ఫారములు దాఖలుచేయుటకు, ఫీజులు చెల్లించుటకు కడపటితేదీ 15—4—69 వరకు పొడిగించడమైనది

(సం.) టి. ఆర్. దాస్,
సెక్రటరి
స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్,
ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్

స్టాకువద్ద దొరకును
ట్రాన్సుఫార్మర్ ఆయిల్
మరియు యితర
పవర్ ఆయిల్సు
ఇండస్ట్రియల్ ఆయిల్సు
వగైరా
స్పెషల్ ఆయిల్స్ రిఫైనరీ
ట్రాంబే. బొంబాయి.
వారు ISS, బిఎస్ఎస్ ఏఎస్‌టిఎం వగైరాలకు అనుగుణంగా తయారు చేసినవి; వెంటనేడెలివరీ చేయడమగును

ఇంకను యితర స్పెషల్ ఆయిల్స్ లభించును

స్విచ్‌గేర్ ఆయిల్	హీట్ ట్రాన్సుఫర్ ఆయిల్స్
ఎలెక్ట్రికల్ ఆయిల్సు	కటింగ్ ఆయిల్సు
రెఫ్రిజరేషన్ ఆయిల్సు	హైడ్రాలిక్ ఆయిల్సు
వైట్ ఆయిల్సు	ఫార్మస్యూటికల్ ఆయిల్సు
అగ్రికల్చర్ స్ప్రే ఆయిల్సు	కాస్మెటిక్ ఆయిల్సు
క్వెంచింగ్ ఆయిల్సు	రోలింగ్ మిల్ ఆయిల్సు వగైరా.

మీ ఆర్డర్లు వెంటనే పంపండి.
POWER CABLES
పవర్ కేబిల్సు ప్రైవేట్ లి,
24 బెల్వెడియర్ అబ్దుల్లా రోడ్, బొంబాయి 1
Phone: 251017, 254593, 257581 & 251557
Cable: "Insulast" Bombay. Telex: 011-726
పవర్ కేబిల్సు రేపటి ప్రగతి నేడు
ఇండస్ట్రియల్ ఆయిల్సు — ప్లాస్టిక్సు కాంపౌండ్సు —ఇన్సులేటెడ్ కేబిల్సు, వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్ — స్టీల్‌వైర్లు—అల్యూమినియంరాడ్స్—ఎ.సి.ఎస్.ఆర్. అండ్ ఏ.ఏ.సి. కండక్టర్లు.

ఆంధ్రయూనివర్సిటీ పోస్టుగ్రాడ్యుయేట్ పరీక్షలు వాయిదా

విశాఖపట్నం, మార్చి 21: ఏప్రిల్ మే నెలలో జరగవలసిన పోస్టు గ్రాడ్యుయేట్ లా, ఇంజనీరింగ్ కోర్సుల పరీక్షలను మూడు వారాలపాటు వాయిదా వేయడానికిఆంధ్రయూని వర్సిటీ సిండికేటు, నిర్ణయించింది. ఎమ్. ఏ ఎమ్. ఎస్. సి. ఎమ్. కామ్, బి. ఫార్మసీ, బి. ఎల్. బి. ఇ. బి. టెక్, వీటికి సంబంధించిన పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలను వాయిదా వేశారు.

బి. ఎ., బి. ఎస్. సి. బి. కామ్., ఎమ్. బి. బి. ఎస్. పరీక్షలను ఇదివరకే యూనివర్సిటీ అధికారులు వాయిదా వేశారు. ఆసమయంలో పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షల విషయం తరువాత నిర్ణయించేగలమని తెలిపారు. ఇటీవల తెలంగాణా ఆందోళన ఫలితంగా ఈ పరీక్షలను వాయిదా వేయవలసి వచ్చింది.

కలకత్తా, మార్చి 21: కలకత్తా నవీనంలో దొంగనాటుగా రాగిలేగలను చేరవేస్తున్న ముఠాపై పోలీసులు కాల్పులు జరపగా ఒకరికి గాయాలు తగిలినవి.

ఈ సంవత్సరాంతంలో శాస్త్రజ్ఞుల సమావేశం

విధానానికి సంబంధించిన తీర్మానంపై చర్చ; ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21: 1969 ఆఖరులో శాస్త్రజ్ఞుల, విద్యావేత్తల సమావేశం ఒకటి జరపనున్నట్లు నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచించారు.

శాస్త్ర విధానానికి సంబంధించిన తీర్మానం అమలు విషయంలో ఎంతవరకు ప్రగతిని సాధించామన్న విషయంపై వివిధ మంత్రిత్వ శాఖలకు అందిన సమాచారాన్నిబట్టి చేసిన పృథక్కరణ ఫలితాల ప్రాతిపదికగా నివేదికను ఈ సమావేశంలో చర్చిస్తారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలకు సంబంధించిన సంఘం మొదట ఈ నివేదికను 1969 జూన్ సమావేశంలో చర్చిస్తారు. ఈ సమావేశం సిఫార్సులను కూడా శాస్త్రజ్ఞుల సమావేశం ముందు పెట్టడం జరుగుతుంది. ఈ సంఘానికి పూర్తికాలం పనిచేసే ఒక కార్యదర్శిని నియమించినట్లు కూడా శ్రీమతి ఇందిరాగాంధి ఒక సభ్యునికి తెలియజేశారు. ఈసంఘం సెక్రెటేరియట్‌లో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలకు, పరిశోధనకు, ఆర్థికశాస్త్రానికి సంబంధించిన ఆరుగురు ప్రతినిధులు ఉండాలని కూడా నిర్ణయించినటు ఆమె చెప్పారు. పార్లమెంటులో నివేదికపై చర్చకు ప్రభుత్వానికి దాపరికమేమీ లేదని ఆమె అన్నారు.

శ్రీ ఎం. పి. భార్గవా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రధానమంత్రి, శాస్త్రవేత్తలు విదేశాలకు వెళ్ళకుండా వారి శక్తియుక్తులను పూర్తిగా ఇక్కడే వినియోగించుకునే సమస్య చాలా జటిలమైనదని అన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సమస్యకు సంబంధించిన ఇతర అంశాలను కూడా పరిశీలించవలసి ఉన్నదని తెలియజేశారు. శాస్త్రజ్ఞులు ఈ దేశంలోనే పనిచేయడానికి వీలుగా వారికి అవసరమగు ప్రోత్సాహం, పరిస్థితులు కల్పించడానికి, అవరోధాలు తొలగించడానికి ప్రభుత్వం సర్వవిధాల కృషి చేయగందని శ్రీమతి గాంధి హామీ ఇచ్చారు.

అభ్యుదయ భావాలుగల శాస్త్రవేత్తలకు వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతున్నదని శ్రీ భూపేష్‌గుప్తా చేసిన ఆరోపణకు శ్రీ బి. కె. పి. సింగ్ అభ్యంతరం తెలిపారు.

ఇది కేవలం అపవాదులు వేయడమని ప్రధానమంత్రి అన్నారు.

కమిటీ తనపని పూర్తిచేయడానికి కాల వ్యవధి నిర్ణయించారా అని శ్రీ భండారీ ప్రశ్నించారు. ప్రధాని సమాధానం చెపుతూ కమిటీని అయిదు 'వర్కింగ్ గ్రూప్' లుగా విభజించామని, ఇనుము కాని ఖనిజాలపై రెండు తాత్కాలిక నివేదికలు అందినవని తెలియజేశారు.

Kirloskar మోనోబ్లాక్ పంపులతో మీ పొలములను ఎక్కువ సారవంతముగా చేసుకోండి

కిర్లోస్కర్ మోనోబ్లాక్ పంపులు ఒక షాఫ్ట్ మీద, ఒక పూర్తియైన యూనిట్లుగా ఉండేలా డిజైనుచేయబడి తయారుచేయబడుతున్నాయి. అందువలన వీటికి వేరే పంపు షాఫ్ట్, పంపు బేరింగ్ మరియు కప్లింగ్ అవసరము లేదు. ఇలా తయారైన పూర్తి యూనిట్లు ఎంతో సులభమైనవి, యిమిడికగా ఉంటుంది—అయినా ఒకటో రకముగా పనిచేస్తుంది.



ప్రధానమైన అంశములు:
- ఎలైన్‌మెంట్ తప్పుటకు తక్కువ అవకాశము
- ఏ విధముగా అయినా అమర్చవచ్చును
- నడుపుటకు అయే ఖర్చు తక్కువ.
- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, వారిచే తయారుచేయబడుతున్న పంపుల యొక్క రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కును తెలుపుతుంది.



తయారుచేయువారు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, దేవాస్ (మధ్య ప్రదేశ్)
రెజిస్టర్డ్ మరియు హెడ్ ఆఫీస్: కిర్లోస్కర్‌వాడి, జిల్లా సంగ్లి, మహారాష్ట్ర.
STUBA

రాకెట్ల నిర్మాణంలో రష్యా అమెరికాను మించిపోవచ్చు

అమెరికన్ ఉపరక్షణమంత్రి డేవిడ్ పాకర్డ్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 21: భూతలంనుంచి ప్రయోగించే రాకెట్ల విషయంలో రష్యనులు ఈ సంవత్సరం అమెరికాను మించిపోగలరని అమెరికన్ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డేవిడ్ పాకర్డ్ నిన్న రాకెట్ విధ్వంసక అస్త్రనిర్మాణ వ్యతిరేకులను హెచ్చరించారు.

1973 నాటికి పరిమితంగా రాకెట్ విధ్వంసక అస్త్రాల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమాన్ని ప్రారంభించడాని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన నిర్ణయాన్ని ఆమోదించ వలసినదిగా రక్షణమంత్రి శ్రీ మెల్విన్ లెయిర్డ్ కాంగ్రెస్ ఉపసంఘాన్ని కోరిన సమయంలోనే ఆయన ఇలా అన్నారు.

అమెరికన్ రాకెట్ బలాన్ని కాపాడే నిమిత్తం రాకెట్ విధ్వంసక అస్త్రాల నిర్మాణాన్ని ప్రారంభించక పోయినట్లయితే 1970 నాటికి దూరప్రాంతాలకు ప్రయోగించగల సోవియెట్ రాకెట్లు అమెరికన్ రక్షణలను భగ్నం చెయ్యవచ్చునని వీరు ఉభయులు సెనెట్ సాయుధ బలాల ఉపసంఘానికి తెలియజేశారు.

టెలివిజన్‌లో ప్రసారం చెయ్యబడినందున రాకెట్ విధ్వంసక అస్త్ర నిర్మాణానికి అనుకూలంగా జరిగిన వాదాన్ని అనేకమంది వినే అవకాశం కలిగింది.

సెనెటర్ స్టువార్ట్ సైమింగ్‌టన్ (డెమొక్రాట్ — మిస్సోరీ) ఈ నిర్ణయం చాలా పెద్ద పొరపాటని వివరించారు.

ఇది ఆయుధ నిర్మాణంలో పోటీకి దారితీయగలదనీ, ఆయుధాల కంట్రోల్‌పై రాయబారాలకు రష్యనులను ప్రోత్సహించడమే గాక వచ్చే 10 ఏళ్లలోను చైనీస్‌నుంచి ఏర్పడదగు అణ్వస్త్ర ప్రమాదాన్ని కూడా హరించగలదని ప్రభుత్వం వాదం.

ఈ చర్యజయప్రదం కాగలదని ఆయుధ పరిశోధన శాఖాధికారి డాక్టర్ జాన్ ఎస్. ఫాస్టర్ నొక్కి వక్కాణించారు.

భారత భూభాగాలకు ప్రమాదం

అమెరికా రక్షణసంస్థ నిపుణుడు డాక్టర్ వెస్లర్ కూపర్ ప్రసంగిస్తూ తన సరిహద్దులను బలపరచుకొన్నట్లు ఇండియాచెబుతున్నప్పటికీ చైనా బహుశా పెద్ద పెద్ద ప్రాంతాలను శీఘ్రగతిని స్వాధీనం చేసుకోవచ్చునని అన్నారు.

"అయితే, పర్వతప్రాంతాలకు దిగువనున్న భూభాగాలపై ముట్టడులుజరిపే శక్తిచైనాకు పరిమితంగానేకలదనీ,ప్రస్తుతపరిస్థితులుసూచిస్తున్న విధంగా చైనాకు సోవియెట్ యూనియన్‌సరిహద్దులోనే నిజమైన సమస్యలున్నమాట నిజమైతేఇతర ప్రాంతాలపై చైనీస్ దురాక్రమణోద్దతిని ప్రదర్శించక పోవచ్చు" నని డాక్టర్ కూపర్‌అన్నారు.

అవసరమైతే అణ్వస్త్ర ప్రయోగం

చైనాకు రష్యా హెచ్చరిక

లండన్, మార్చి 21: చైనా—సోవియెట్ సరిహద్దు సంఘర్షణలు తీవ్రరూపం ధరిస్తే తాను అణ్వస్త్రములతో ప్రతీకార చర్యకు పూనుకోనవలసి వుంటుందని రష్యా చైనాను హెచ్చరించినట్లు గార్డియన్ పత్రిక నిన్న ప్రకటించింది.

చైనీయుల నుద్దేశించి, చైనా భాషలో చేయబడిన ప్రసారంలో ఈ హెచ్చరిక, బెదిరింపు చేయబడినవని ఈ పత్రిక తెలియచేయుచున్నది.

"రష్యా సాయుధ బలాల ముఖ్య ఆయుధాలు అణ్వస్త్రములు. వానికి గల విధ్వంసక శక్తి అపారమైనది. చైనాలోని ఏ ప్రాంతా న్నైనా ఒక్క అంగుళం పొరపాటు లేకుండా ఈ అణ్వస్త్రాలు సర్వనాశనం చేయగలవు. ఈ అస్త్రాలను జలాంతర్గాముల నుండి, విమానాల నుండి కూడా చైనాపై ప్రయోగించవచ్చును. ఈ మారణాస్త్రాలకు మావో సమాధానమేమిటి? చైనాకు యిట్టి ఆయుధాలు లేవని మనాకు తెలియును".

'మావో అధికారదాహమే యీ సంఘర్షణలకు కారణం'

సరిహద్దు వివాదంపై సోవియెట్‌నాయకుని వివరణ

బెంగుళూరు, మార్చి 21: ఎక్కడో మారుమూలగా పడియున్న డామన్‌స్కీ లంక కోసం చైనా — రష్యా సంఘర్షణలకు అంకురార్పణ చేసిందెవరు? ఆ చేసినవారు అలా ఎందుకు చేశారు?

ప్రస్తుతంలో మన దేశంలో పర్యటిస్తున్న ప్రముఖ సోవియెట్ నాయకుడు శ్రీ సత్తార్ ఎం. ఇనూషేవ్ పై ప్రశ్నలకు నేడిచట పత్రికా విలేఖరుల సమావేశంలో యీక్రింది జవాబులు చెప్పారు.

"ఈ రెండు దేశాలమధ్య చిరకాలంగా పాదుకొనియున్న మైత్రిని భంగించు లక్ష్యంతో చైనా నియంత మావో కావాలని బుద్ధిపూర్వకంగా తానే యీ సంఘర్షణలను ఒక పథకం ప్రకారం చాలాదూరం ముందుగా ఆలోచించి ప్రారంభించాడు. తన నాయకత్వానికి దేశం నలువైపులనుండి తీవ్రమైన ప్రతిఘటనలు, సవాళ్లు ప్రారంభం కావడంతో, తన అధికారం చేయిజారి పోకుండా ఉండే నిమిత్తం మావో యీ సాయుధ సంఘర్షణలను ప్రోత్సహించాడు."

ఢిల్లీలో మార్చి 26 వ తేదీనుండి జరుగనున్న శాంతి సమావేశాల్లో పాల్గొనునిమిత్తం యిచటకు వచ్చిన సప్తసభ్య సోవియెట్ శాంతి సమితి ప్రతినిధివర్గానికి ఖజకిస్తాన్‌కుచెందిన యీయన నాయకుడు.

మార్చి 2 వ తేదీనాడు ప్రారంభమైన యీ కొట్లాటలకు పూర్వం చైనా నాయకులు దేశవ్యాప్తంగా రష్యాపై దుమ్మెత్తిపోస్తు ప్రసంగించి, చైనీయులను ఉద్రిక్తపరచారని వారన్నారు.

ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడి యున్న రెండు దేశాలమధ్య యిట్టి సంఘర్షణలు జరగడం సాధ్యమా అను ప్రశ్నకు జవాబుగా శ్రీ మాషెవ్ యిలా అన్నారు. "చైనా ప్రజలు సహజంగా శాంతిప్రియులనేమాట నిజం. కాని మావో, ఆయన అనుచరవర్గం వారిని అనవసరం వట్టిన్ను నేటి సంఘర్షణలకు మార్క్సిజం, లెనినిజంతో ఎట్టి సంబంధమూ లేదు. కమ్యూనిస్టు సమాజం నుండి వెలుపలికి వెళ్ళగోరి చైనా యిట్టి కొట్లాటలకు దిగుతున్నది. డమన్‌స్కీ లంక అప్పుడూ రష్యాదే. ఇతరుల భూమి ఒక్క అంగుళమైనా రష్యాక్కు అక్కరలేదు. మా భూమిని ఒక అరంగుళమైనా యితరులకు వదలడం అంతకంటె కల్ల. ఈ చినుకు గాలివానగా మారేదీ లేనిదీ నేను జోస్యం చెప్పజాలను.

అమృతాంజనము



బెణుకు నొప్పులను చప్పున తగ్గించే చల్లని మందు

- అమృతాంజనము వివిధంగానూ పనిచేయును నొప్పి పుట్టినచోట కొద్దిగా రాస్తేచాలు
- అమృతాంజనము నొప్పిని త్వరగా తగ్గిస్తుంది ఇందులో అత్యంత శక్తివంతమైన పది ఔషధాలున్నాయి
- అమృతాంజనము రాసుకుంటే చల్లగా హాయిగా వుంటుంది ఇందులో కర్పూరం, మెంథాల్ మొదలైనవి చేరివున్నాయి
- అమృతాంజనము ఇన్ని అదిగేస్తుంది ఒక్క సీసా ఎంతోకాలం ఆడివస్తుంది

అమృతాంజన్ లిమిటెడ్ బొంబాయి, హైదరాబాదు
AMR-15 Tel

నేను నా క్లాసులో మొదటి వ్యక్తిగా ఉత్తీర్ణు రాలనయ్యాను...

"మార్చి నెల. పరీక్షలు దగ్గరకి వస్తున్నాయి. ఇంక పరీక్షల కోసం బాగా చదవాలి. వేడిగా వుండే రోజులు కూడా సమీపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నము సమయంలో చాలా వేడిగా వుంది. ప్రతి వ్యక్తి కష్టపడి చదవాలి. పగలు వేడి వల్ల ప్రతి వ్యక్తికి అలసట వస్తుంది. గొంతుక ఆర్చుకు పోతుంది. అల్లాంటప్పుడు కుల్‌టెబ్ నన్ను కాపాడింది. ఒకే ఒక టేబ్లెట్‌తో రుచికరమైన పానీయము తయారైంది. నేను దానిని త్రాగిన తరువాత ఎంత హాయిగా వుంది! దాని తరువాత ఎంత ఉత్సాహముతో చదివాను! నా పరీక్షలో నేను మొదటి వ్యక్తిగా ఉత్తీర్ణు రాలనయ్యాను అంటే ఆశ్చర్యము లేదు...!" ప్రమీల

ఒక కుల్‌టెబ్ టేబ్లెట్ ఖరీదు 10 పైసలకు లోపు మాత్రమే.
అది ఎప్పుడైనా, ఎక్కడైనా హాయిని గొలిపే పానీయము

కెమో-ఫార్మ లేబరేటరీస్ లిమిటెడ్
పి.ఎస్.215, సిపిరి, బొంబాయి 15.

CP.2691 TEL

త్వరపడండి!

ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్

8 వ రాఫిల్ డ్రా తేదీ 30-3-69 త్వరలో సమీపిస్తున్నది

ఇదివరకే లక్షలాది ప్రజలు తమ టిక్కెట్లను కొనుక్కున్నారు
ఈ రోజు మీరు ఎందుకు కొనగూడదు?

రు. 2 లక్షలు గెలవండి

టిక్కెట్లు ఒక రూపాయి మాత్రమే

ప్యాట్రన్:
హెచ్. ఇ. ఖండూభాయ్ కే. దేశాయి, ఆంధ్రప్రదేశ్ గవర్నరు

ప్యాట్రన్స్:
1. శ్రీ కే. బ్రహ్మానందరెడ్డి. గౌ. ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ జి. లచ్చన్న ప్రతిపక్ష నాయకుడు ఏ పి లెజిస్లేటివ్ అసెంబ్లీ.

ఛేర్మన్:
శ్రీ మహమ్మద్ ఇబ్రాహీం అలి అన్సారి, గౌ. ఆరోగ్య, వైద్యశాఖామంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వైస్ ఛేర్మన్:
1. గౌ. విద్యామంత్రి ఏ పి. ప్రభుత్వం
2. గౌ. పంచాయతీరాజ్ మంత్రి ఏ పి. ప్రభుత్వం
3. గౌ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి ఏ పి ప్రభుత్వం

గౌ. కార్యదర్శి:
శాంకూరు వి. హరిప్రసాద్, స్పెషల్ ఆనరరీ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్.

ఛేర్మన్, పబ్లిసిటీ కమిటీ:
పి కృష్ణస్వామి అయ్యంగార్. ఐ.ఏ.ఎస్. స్పెషల్ సెక్రటరీ టు గవర్నమెంటు

గౌ కోశాధికారి:
పి సీతాపతిరావు, జనరల్ మేనేజరు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్.

టిక్కెట్లు ఇపుడు జంటనగరాలలోని సూపర్ బజార్లలో లభించును.
టిక్కెట్లు ఇంకను ఆంధ్రప్రదేశ్‌లో అందరు డిస్ట్రిక్టు కలెక్టర్ల ఆఫీసులలో దొరకును.
ప్రైవేట్ ఏజన్సీలు ఆకర్షణీయమైన షరతుల మీద పాల్గొనవచ్చును.

టిక్కెట్లు 28—3—69 వరకు అమ్మకమునకు దొరకును

మిగతా వివరములకు:
ఆనరరీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్
హెచ్. ఎం. బి. 5—8—51 లక్ష్మీ భవన్, ఫతే సుల్తాన్ లేన్,
నాంపల్లి, హైదరాబాద్-1.

Grams: "WELFARE" Phone: 44091

ఐశ్వర్యము. అభ్యుదయము: ఏ. పి. సంక్షేమనిధి ధ్యేయములు

వ్యవసాయభూములపై పన్ను విధింపునకు నిర్ణయం

ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

ఒంగోలు, మార్చి 20 : ఒంగోలు మున్సిపల్ ప్రాంతంలోని వ్యవసాయ భూములపై పన్ను విధించడానికి మార్చి 13 న జరిగిన మున్సిపలు కౌన్సిలు అత్యవసర సమావేశం తీర్మానించింది. ఈ పన్ను విధింపు, భూమిశిస్తు ఆధారం చేసుకుని పన్నుయొక్క రేటును నిర్ణయించడానికి కూడా తీర్మానించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి సమావేశానికి అధ్యక్షత వహించారు. (ప.వి.)

మతధోరణులపై జాతీయ సమైక్యతామండలి ఉపసంఘం

న్యూఢిల్లీ, మార్చి 21: జాతీయసమైక్యతామండలి స్థాయీ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ప్రాంతీయ తత్వాలపైన, మత తత్వాలపైన లోగడ తాము చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలను గురించి సమీక్షించింది.

మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో మతతత్వ నిరోధానికి స్థానికస్థాయిలలో ఇంకా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరమని సూచించింది.

తెలంగాణా, బొంబాయిలలో ఇటీవల జరిగిన అల్లరులను గురించి కూడా సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది. ఉద్యోగాల విషయంలో నివాసానికిసంబంధించిన నిర్బంధాలనుగురించి కూడా కొందరు సభ్యులు ప్రస్తావించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీఅధ్యక్షతవహించిన ఈ సమావేశానికి పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరైనారు. స్థాయీ సంఘం తిరిగి నేడు కూడా సమావేశం కానున్నది.

మత ధోరణులపై ప్రధాని అధ్యక్షతన జాతీయ సమైక్యతామండలి ఉపసంఘంఒకటి ఏర్పాటు చేయబడింది. జాతీయ స్థాయిలో ఏర్పాటైన ఈ ఉపసంఘం ఎప్పటికప్పుడు దేశంలో మత ధోరణుల పరిస్థితినిగురించి, సమైక్యతామండలి సిఫార్సులు ఎంతవరకు అమలు జరుగుతున్నదనే విషయాన్ని గురించి పరిశీలిస్తూ ఉంటుంది. ప్రభుత్వానికి తగు సూచనలు కూడా చేస్తూ ఉంటుంది.

ఉపసంఘం తొలిసారిగా నేడు సమావేశం కాబోతున్నది. ఈ ఉపసంఘంలో ఇంకా శ్రీయుతులు చవన్, జగజీవన్‌రామ్, నంబూద్రిపాద్, కె. బ్రహ్మానందరెడ్డి, నాద్‌పాయ్, జయప్రకాశ్ నారాయణ, జైరాందాస్ దౌలత్‌రామ్, శ్రీమతి సుభద్రాజోషి మున్నగువారు సభ్యులుగా ఉన్నారు.

గన్నవరం సమితిలో మంచినీటి పథకాలు

రు. 90 వేల వ్యయంతో ఏర్పాటు

గన్నవరం, మార్చి 21: కృష్ణాజిల్లా గన్నవరం సమితిలోని వీరవల్లి, తెంపల్లె గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలు రు 90 వేల వ్యయంతో ప్రారంభం కాబోతున్నవని గన్నవరం బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె.జి. అప్పారావు 18 న తెలియజేశారు.

ఈ మొత్తంలో 50 శాతం ప్రజలు విరాళంగా భరించే పద్ధతిలో ఏర్పాటు జరుగునని, వీరవల్లిలో మరింత హెచ్చు శాతం విరాళాల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎచ్. శాస్త్రి ఆయా గ్రామాల సర్పంచ్‌లకు హామీ ఇచ్చారని శ్రీ అప్పారావు అన్నారు.

వీరవల్లిలో రు 75 వేలు, తెంపల్లెలో రు 15 వేల వ్యయంతో ఈ పథకాలు రూపొందబోతున్నవని, ఇప్పటికి దాదాపు 75 శాతం విరాళాల సేకరణ జరిగిందని ఆయన అన్నారు. వీరవల్లి గ్రామంకు ఏలూరు కాలువ నుండి గొట్టాల ద్వారాను, తెంపల్లెకు బోరింగ్ బావుల నుండి నీటి సరఫరా జరుగుతుంది. ఈ కార్యక్రమం క్షామనివారణ పథకం క్రింద తీసుకొనబడుతుంది.

'ఏ.సి. లేని నెల్లూరు సింహంలేని బోను'

జన్మదినోత్సవ సభలో ప్రముఖుల జోహార్లు

నెల్లూరు, మార్చి 20. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మరణించినటు గత రెండు సంవత్సరాల నుంచి నెల్లూరు జిల్లా అభివృద్ధి కుంటుపడిందని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అన్నారు.

స్వర్గీయ సుబ్బారెడ్డి 64వ జన్మదినోత్సవ సందర్భంలో 17 సాయంత్రం టౌన్‌హాలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్ని వర్గాలకు చెందిన ప్రముఖులు ఆయన వ్యక్తిత్వానికి జోహార్లర్పించారు.

శ్రీ ?స్నసరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఈసభకు అధ్యక్షత వహించారు.

శ్రీ దుర్భారామమూర్తి, తన ప్రసంగంలో శ్రీ సుబ్బారెడ్డి మానవ జీవిత విధానాన్నిఅర్థం చేసుకున్న వ్యక్తి అని, ఇది ఆయన వ్యక్తిత్వంలో ప్రస్ఫుటంగా గోచరిస్తుందని అన్నారు. ఆయన లేని నెల్లూరు, సింహం లేని బోను అయిందిఅని అన్నారు. తను రచించిన గ్రంథాన్ని శ్రీ సుబ్బారెడ్డికి అంకితం చేస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీ ఏ. సి. ప్రజానాయకుడని శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి అన్నారు. ఆయనలోని సద్గుణాలు ఆయన పరిపాలనలో వ్యక్తమైనవని కీర్తించారు.

ఆయన సమర్థ పరిపాలకుడనీ, గొప్పనాయకుడనీ శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ అన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుని సూచన ప్రకారం శ్రీ ఏ. సి. పేరిట నెల్లూరు జిల్లా ప్రజలు ఒక ప్రజా సంస్థను ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి శ్రీ ఏ. సి. కి జోహార్లర్పిస్తూ ప్రసంగించి, ఆదర్శ రైతు అయిన శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డికి, వ్యవసాయంలో సాంకేతిక నిపుణుడైన శ్రీకోటారెడ్డికి బహుమతుల ప్రదానం గావించారు.

శ్రీ బులుసు వెంకటరామమూర్తి, శ్రీ ఏ. సి. జీవితంపై అష్టావధానం జరిపారు.

శ్రీ ఏ. సి. సంపూజ్య సమితివారు వివిధ కళలలో 17 వ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందినవారికి వెండి కప్పులు, ట్రోఫీలుబహూకరింపబడినవి. శ్రీయుతులు పి. ప్రభాకర్, పి. శ్రీధర్, వై. వి. సుబ్రహ్మణ్యం, ఎవ్. నాగేంద్రనాథ్, సురభి నరసింహం, పి. బి. మోనా, ఎస్. ఎవ్. కృష్ణమూర్తి, పి.నారాయణరావులకు ఈ బహుమతులు లభించాయి.

ఉదయం వేదపఠనం, భజనలు, గీతాపఠనం ఏ. సి. సమాధి వద్ద జరుపబడినవి.

నెల్లూరు కేంద్ర గ్రంథాలయం వద్ద రెండువేలమందికిపైగా పేదలకు అన్నదానం చేయబడింది. అన్నదానాన్ని జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ ఏ. చంద్రమౌళి ప్రారంభించారు.

నిడదవోలు, మార్చి 20: తణుకు తాలూకా వేలివెన్నులో భీమవరం టెలిగ్రాఫ్స్ సబ్—డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. శ్రీహరిరావు కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవంచేశారు. ఇది నిడదవోలుకు కలపబడింది. (ప. వి)

పాలకోడేరు ఆయకట్టు భూముల మురుగు పారుదల సమస్య

—కలెక్టర్‌కు విజ్ఞప్తి

భీమవరం, మార్చి 20: పశ్చిమగోదావరి అభివృద్ధి మండలి సమావేశం ఇటీవల పాలకోడేరు గ్రామంలో జరిగింది. జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. జిల్లాకలెక్టరును 'రైతుబాంధవుడు'గా అభివందిస్తూ విస్సాకోడేరుసమితి అధ్యక్షుడు శ్రీ యరకరాజు వెంకట్రామరాజు సత్కారపత్రం సమర్పించారు. పాలకోడేరు గ్రామప్రజల తరపున సర్పంచు శ్రీ కొత్తపల్లి వెంకట్రామరాజు వినతిపత్రం సమర్పిస్తూ మోగల్లు, కుముదవల్లి, పాలకోడేరు గ్రామాలలోని ఆయకట్టుభూములకు మురుగుకాల్వలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. విస్సాకోడేరు సమితిలో జరుగుతున్న పనులను సమీక్షిస్తూ ఇన్ఛార్జి బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సి. హెచ్. కృష్ణమోహనరావు ఒక విజ్ఞాపన పత్రాన్ని కలెక్టరుకు సమర్పించారు.

కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విస్సాకోడేరుసమితివారు అభివృద్ధి పనులకుచేస్తున్న కృషికి, ఆసమితిలోని రైతాంగాన్ని అభినందించారు. గోదావరిపై బరాజ్ నిర్మాణానికి శిస్తుచెల్లించవలసిందిగా రైతులకు విజ్ఞప్తిచేశారు. మురుగుపారుదల కాలువల నిర్మాణానికి కృషి చేయగలననిచెప్పి గునుపూడి దక్షిణడ్రెయిను మరమ్మత్తు చేయుటకు 25 వేల రూపాయలు ఖర్చుపెట్టుటకు అంగీకరించారు. విత్తనాల సరఫరాను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే సలహాను అంగీకరిస్తూ విత్తనాలు మార్టేరులోని శుద్ధి కర్మాగారములో శుభ్రపరచుటకు రానుపోను ఉచిత రవాణాసౌకర్యాలు ఏర్పాటుచేయగలనని కలెక్టరు చెప్పారు. అమోపాలన మొదలగు ఎరువులలో కల్తీ జరుగుచున్నదనే నేరారోపణవిూదతగుచర్య తీసుకుంటానని, సంచదార పంపిణీపద్ధతి సంతృప్తికరంగాలేనిమాట నిజమేనని, అయితే ఫుడ్డువిషయములో తానేమీ చేయలేనని చెప్పారు. విస్సాకోడేరుసమితిలో 1969—70 సం.లో మూడువేల యకరాలను మూడుపంటల పరిశోధనాత్మక పథకంక్రింద ఉద్దేశ్యటకు పథకాలను తయారుచేసి సమితి వారు కలెక్టరుకుఇచ్చారు. శ్రీయుతులు మద్దాల శ్రీరంగనాయకులు, యు. విశ్వనాథ రాజు, యూళ్ళబండిపాలిశెట్టి, దిన్నె వెంకటరెడ్డి, ఉద్ధరాజు బంగార్రాజు, ముప్పనజరపతి రావు, శారి శారి సమస్యలవిూద మాట్లాడారు. (ప. వి)

జలుబులు, ఫ్లూతో
జబ్బుపడడం నాకు కుదరదు.
అంటున్నారు శ్రీమతి ఏంజెలా ఫెర్నాండెజ్, ఒక ప్రైవేట్ నర్సు

అనాసిన్
నాకు శీఘ్రంగ నివారణ
నిచ్చేటంత శక్తిగలది

అనాసిన్
పిల్లలకు కూడ
నమ్మకమైనది

అనాసిన్ శక్తిగలది ఎందుకంటే ప్రపంచంలోకల్లా డాక్టర్లు హెచ్చుగా సిఫారసుచేసే నొప్పినివారణంగము దానిలో ఎక్కువగా ఉంది అనాసిన్ ఎంతో నమ్మకమైనది ఎందుకంటే, అది డాక్టరు మందులవలె వైద్యరీతిగ సరివిధము చేయబడింది అందుచేతనే యావద్భారత దేశంలో అనాసిన్ ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పి నివారిణి. తలనొప్పి, జలుబులు ఫ్లూ, ఒళ్ళునొప్పులు, ఎటువంటి నొప్పి కొందరాలి నొప్పులకు అనాసిన్ తీసుకోండి.

అనాసిన్
శక్తిగల, నమ్మకమైన నొప్పి నివారిణి

A-34 A

Regd User: Geoffrey Manners & Co. Ltd.

MAHENDRA



సమృద్ధిగా పంటలకు
మహేంద్ర
పంపులు, మోనోబ్లాకులు
మోటార్లు అమర్చుకొనండి.

"మహేంద్ర" పంపులు, ఆంధ్ర మైసూరు, తమిళనాడు, కేరళ ప్రభుత్వములు ఆమోదించినవి.

"మహేంద్ర" పంపులు, మోటార్లు, మోనోబ్లాకులు వివిధ సైజులలో లభించును.

Manufacturers :

MAHENDRA ENGINEERING WORKS

PULIAKULAM, 6/433, P.N. Palayam Road, COIMBATORE-18.

Grams : "MAHEE" Phone : 29138

ప్రాతినిధ్యములేని ఏరియాలలో ఏజంటు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

చిరకాలం నిలిచివుండు ప్రకాశమునకు...

Spartan స్పార్టన్ ఆటోమోటివ్ తీర్పుదిద్దులు!

* ఆటోలాకర్స్ * ఆటోమోటివ్ స్టోవింగ్ ఎనామెల్సు, తగ్గులంబంధమైనవి.

స్పెసిఫికేషను ఆటోలాకర్సు గాని, ఆటోమోబైల్ తీర్పుదిద్దులలో కొత్తవైన— ఆటోమోటివ్ స్టోవింగ్ ఎనామెల్సులో గాని స్పార్టన్ ఏకచ్ఛత్రాధిపత్యం వహించింది. స్పార్టన్ లోహపు సర్ఫేసును శాశ్వతంతా అంటివట్టుకుండే ఫినిష్. దాని కాంతి చిరకాలం నిలిచి వుంటుంది.

మీ కారుకు స్పార్టన్ ఆటోమోటివు స్టోవింగ్ ఎనామెల్‌తో ఫినిషింగ్ చేసివుంటే, ... నిర్దిష్టంగా పేర్కొనండి.



అడిసన్స్ పెయింట్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్,

ఠీవిగా చెప్పండి

బ్రహ్మాండంగా అమ్మబడుతోన్న భారత దేశపు పంకా ఏది?

ఉషా

అని పేరే చెప్పాలా ఉషా



ఉషా పంకాల్లో ఎంచుకోనేందుకు రకరకాలు ఉన్నాయి.
ఉషా పంకాలకు కరెంటు చాలా తక్కువ ఖర్చవుతుంది.
ఉషా పంకాల అమ్మకానికి సెంటర్లు 3000కు పైనే వున్నాయి.
ఉషా పంకాల తీరు, స్టైలుదర్జాగా వుంటుంది.
ఉషా పంకాలు ఇబ్బంది పెట్టక అద్భుతంగా పనిచేస్తాయి.
ఉన్నమాటే, ఎవరు చూచినా ఉషా పంకాల్నే కొంటున్నారు.

IAm JE 17/07TEL

ఉషాకు దేశమంతటా మారుమూలల్లోకూడా డీలర్లున్నారు.

ఉషానే కొనుక్కోండి—దాన్ని మించిన పంకాలేదు.

నూతనం!

విన్నారా? హేజలైన్ టాల్క్ ప్రత్యేకత గన్నారా?

స్నానానంతరం అలంకరిస్తుంది అన్ని టాల్కములలాగే మీ దేహాన్ని

మృదుమధుర మనోహర కుసుమ సౌరభంతో గంటల తరబడి గుబాళిస్తుంది మీదేహం.

ఏది దీనిలో క్రొత్తదనం? అదే, దీనికున్న మెత్తదనం!

సమ్మోహనంగాని నాణ్యతర విధానంలో తయారించారు హేజలైన్ తమ నూతన టాల్కం

మీ చక్కని మోముకు మిక్కిలి అందం దక్కించుటలో గణన కెక్కినది!

చిల్లర ధర: రు. 5.43
(స్థానిక పన్నులు అదనము)

భారతదేశపు ప్రప్రథమ యదార్థ వైభవ టాల్కం కొల్లలుగా ఒళ్ళంతా చల్లుకొని ఉల్లాసం కొల్లగొనండి. ఒక వెల్‌కం ఉత్పత్తి

mcm/bw/203 b tl.

వార్తా పత్రికలలో గుత్తాధిపత్య ధోరణులు

పత్రికాస్వాతంత్ర్యానికి భంగంలేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 21: వార్తా పత్రికల పరిశ్రమలో రాను రాను గుత్తాధిపత్యం పెరిగి పోతూ ఉండడంపట్ల తాను ఆందోళన చెందుతున్నప్పటికీ, పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలుగని రీతిలో చర్యలు తీసుకోవలసి ఉంటుందని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

దేశంలో వార్తా పత్రికా పరిశ్రమలో గుత్తాధిపత్యాన్ని నిరోధించడానికి ప్రభుత్వం చర్యతీసుకోడం లేదని శ్రీయుతులు అర్జున్ అరోరా, మోహన్ ధారియా తదితరులు విమర్శించిన సందర్భంలో మంత్రి సమాధానం ఇచ్చారు.

ప్రెస్ కౌన్సిల్ చట్టం నిబంధనల ప్రకారం ప్రెస్ కౌన్సిల్ నిర్వహించే పనులలో వార్తా పత్రికలలో గుత్తాధిపత్యధోరణులను వాటి ఆర్థిక పరిస్థితిని పరిశీలించడం, అవసరమైతే తగు నివారణోపాయాలు సూచించడం ఒకటి అని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

"గుత్తాధిపత్య ధోరణులను గురించి పరిశీలించడానికి ప్రెస్ కౌన్సిల్ ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసింది. సుమారు 10 వేల మందికి ప్రశ్నావళుల పంపింది అయితే 100 మంది దగ్గరనుంచి మాత్రమే సమాధానాలు వచ్చాయి. అందువల్ల ఈ పరిశీలన కొనసాగలేదు. కౌన్సిల్ పంపిన ప్రశ్నావళి వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య సమాధానం ఇవ్వలేదు ఆ కారణంగా ఈవిషయంలో తగు నిర్ణయాలు చేయుడానికి తగినంత సమాచారం లేకపోయింది. కౌన్సిల్ మరొక పరిశీలన జరుపుతున్నది"— అని మంత్రి వివరించారు.

శ్రీయుతులు బి. రామచంద్రన్, బంకబిహారీదాస్ మున్నగువారికి సమాధానం ఇస్తూ శ్రీ గుజ్రాల్ "వార్తాపత్రికలలో గుత్తాధి గుత్తాధిపత్య ధోరణులను గురించి కూడా ప్రెస్‌కౌన్సిల్ పరిశీలించవచ్చుననీ, కౌన్సిల్‌సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం చర్య తీసుకోవచ్చునని ప్రెస్‌కౌన్సిల్ సలహా సంఘం సూచించింది.

సలహాసంఘం నివేదిక ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఏమైనా శాసనముందు, పార్లమెంటు నిర్ణయాలను అనుసరించే ప్రభుత్వంచర్యలు తీసుకోగలదు" అనిస్పష్టంచేశారు.

కన్ననూరులో అగ్నిప్రమాదం

రు. 25 లక్షల ఆస్తి నష్టం

కన్ననూరు, మార్చి 21: జిల్లా మెడికల్ స్టోర్సులో నిన్న సాయంత్రం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. 25 లక్షల విలువచేసే సరుకు ధ్వంసమైంది. పదిమందికి ఒళ్ళు కాలగా గాయాలతో ఆస్పత్రిలో చేర్చారు ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

భవనంలో మంటలు చెలరేగడంతో అనేక పేలుడు ధ్వనులు కూడా వినవచ్చినవి. ఆ మంటలు పరిసర ప్రాంతాలలోని కొబ్బరి చెట్లకు కూడా అంటుకున్నవి.

కన్ననూరు, తెల్లిచేరినుంచి వచ్చిన అగ్నిమాపక దళాలు నాలుగు గంటలసేపు పోరాడినా మంటలు పూర్తిగా ఆరలేదు.

భవనం పై అంతస్థులోని అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు 800 మంది అదృష్టవశాత్తూ ఆసమయంలో ఆటలకు వెళ్ళారు.

పాకిస్తాన్‌కు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ

జాతీయ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

కరాచి, మార్చి 21:— పాకిస్తాన్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు సంబంధించిన బిల్లును ఆమోదించడానికి పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ వెం రోజులలోగా ప్రత్యేక సమావేశం జరుపుతుందనినిన్న అధికారపూర్వకంగా ప్రకటించారు.

న్యాయశాఖ మంత్రి సయ్యద్ మొహమ్మద్ జఫర్ నిన్న రావల్పిండిలో విలేఖరుల సమావేశంలో ఈ విషయం తెలిపారు.

1962లో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రాజ్యాంగాన్ని మనిషికొక ఒటు ఇస్తూ సవరించడానికి, అధికారులను ప్రెసిడెంట్ మంచిశాసనసభకు దత్తం చేయడానికి ఉద్దేశించిన ఈ కొత్త బిల్లు ముసాయిదా రూపొందించబడిందని ఆయన తెలిపారు.

గతవారం ప్రెసిడెంట్‌కు, ప్రతిపక్షాలకు మధ్య రావల్పిండి రవుండ్‌టేబుల్ చర్చలలో కుదిరిన ఒప్పందాన్ని అమలుజరిపే ఈబిల్లులో ప్రధానాంశాలు ఇవి:

1. వయోజన ఓటింగ్ పద్ధతిలో జాతీయ, రాష్ట్ర అసెంబ్లీలను నేరుగా ఎన్నుకోవడం.
2. శాసనసభాధికారం, ప్రభుత్వాధికారంతో పాటు, పార్లమెంటుకు బాధ్యత వహించేప్రధానికి, ప్రెసిడెంట్ మంచి దత్తం చేయడం.
3. రాజ్యాధినేత కేవలం నామమాత్రంగా వుండి, ప్రధాని సలహా ప్రకారం నడచుకోవడం

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌పై అభిమానం

ఆరోపణకు హాథీ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 21: ఇతర కార్మిక శాఖల కంటే భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు విషయంలో ప్రభుత్వం అభిమానంతో వ్యవహరిస్తున్నట్టు వచ్చిన ఆరోపణలను కేంద్ర కార్మికమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ ఖండించారు కార్మిక సంఘాల సభ్యత్వ బలాన్ని అనుసరించి ప్రభుత్వ పరిగణన వుంటుందని ఆయన అన్నారు

కార్మిక సంస్థల సంఖ్య పెరుగుడమే పారిశ్రామిక-రంగంలో అశాంతికి మూలకారణమని శ్రీ సి ఎం బెనర్జీ అభిప్రాయంతో మంత్రి ఏకీభవించారు

జామ్‌బక్

అమ్‌సా పో. బాక్సు 518 మద్రాసు-3 పో. బాక్సు 16460 బొంబాయి-16

అమ్మకమునకు

తణుకులో మెయిన్‌రోడ్డును చేరిన

1400 చ. గ స్థలము రెండువైపుల రోడ్లు, సినిమాహాలు — లాడ్జింగ్ హౌస్— యెదుట కొట్లు—మంచి భవనము నిర్మించుటకు అన్ని సౌకర్యములు కలవు.

వివరములకు :—

"వసుంధర" వారపత్రిక, నరసాపురం, ప.గో.జిల్లా

ఢాకాలో శాంతిరక్షణకు సైనికదళాల పిలిపింపు

నగరంలో తిరిగి దౌర్జన్య ప్రజ్వలన ఫలితం

న్యూఢిల్లీ, మార్చి 21: ఢాకాలో కల్లోల ప్రజ్వలనకు పిమ్మట నిన్న రాత్రి శాంతి భద్రతల రక్షణలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ అసోసియేషన్ సైనికులు పోలీసులకు తోడ్పడుతున్నారు.

గత రెండు వారాలలోను ఢాకాలో చెలరేగిన దౌర్జన్యాలలో కనీసం 35 మంది మరణించివుంటారని పాకిస్తాన్ రేడియోవార్తా ఉదయం ప్రకటించింది.

శాంతి భద్రతల రక్షణలో అధికారులకు తోడ్పడవలసిందిగా ప్రభుత్వం సైనిక శాంతి సంఘాలను కూడా కోరింది.

ఇదే సమయంలో నగరంలో చెలరేగిన దౌర్జన్యాలలోను, విధ్వంసక చర్యలలోను పాల్గొన్నందుకు 45 మంది అరెస్టయినారు.

అప్రాప్రియేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

విమర్శలకు ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 21: 1969—70 సాలుకు భారత సమగ్ర నిధి నుండి 31,73,32,92,000 రూపాయలను తీసుకొనడాన్ని అనుమతించు 1969 అప్రోప్రియేషన్ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు పని చేయుచున్న తీరుతెన్నులను ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులిరువురు నిశితంగా విమర్శించారు.

చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి ఇలా అన్నారు: "ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఇప్పటికంటె సమర్థంగాను, గిట్టుబాటుగాను పని చేయుడానికి వీలుగా కొన్ని చర్యలు చేపట్టబడినవి. మరికొన్ని చేపట్టబడుచున్నవి. ఆహారరంగంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితి నధిగమించు నిమిత్తం పి.ఎల్. 480 విధానం అవలంబించబడినది. దేశం రానున్న రెండు మూడేళ్ళలో ఆహారరంగంలో స్వయం సమృద్ధిని సాధించిన వెంటనే పి.ఎల్. 480 రద్దు చేయబడుతుంది. రాష్ట్రాలు నడుపుతున్న లాటరీలను నిషేధించు అధికారాన్ని రాజ్యాంగ చట్టం కేంద్రానికి ఇవ్వలేదు. హరిజనుల కడగండ్లను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టుతున్నది."

బాధ్యతలను విస్మరించిన మంత్రికి 'శిక్ష'

..., మార్చి 21: రాజస్థాన్ ఖాదీ గ్రామీణ పరిశ్రమలమంత్రి శ్రీ అమృత్‌లాల్ యాదవ్ శాఖలను నిన్న తొలగించుటయేగాక పోర్టుఫోలియో లేని మంత్రిగా చేశారు.

వాణిజ్యశాఖను, ఇరిగేషన్ మంత్రి శ్రీ ... ప్రసాద్ లడ్డాకు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను పరిశ్రమల మంత్రి శ్రీ హరిదేవ్ జోషికి ఇచ్చారు.

నిన్న అసెంబ్లీలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల పద్దులను పరిశీలించవలసివుండగా ఆశాఖ మంత్రి శ్రీ యాదవ్ ముందుగా ముఖ్యమంత్రి అనుమతి లేకుండా గైరుహాజరై నందున ఈ చర్య గైకొన్నట్లు తెలుస్తున్నది. మోటారువాహనాలపన్నుల బిల్లును ప్రవేశ పెట్టవలసి వుండగా కూడాఆయన సభకు ఆలస్యంగా వచ్చినట్లు, బిల్లును ఆయన బదులు ఫైనాన్సుమంత్రి ప్రవేశ పెట్టవలసి వచ్చినట్లు తెలుస్తున్నది.

40 వేల మంది ప్రాణాలను కాపాడిన బ్రెజిల్ ఆర్చి బిషప్

మెసిడో (బ్రెజిల్), మార్చి 21: బ్రెజిల్ ఈశాన్య కోస్తా ప్రాంతంలోనిసావ్‌జోసె డీజెలాజె నగరం తుపాను, వరదల ధాటికి గురికాకుండా సమయ స్ఫూర్తితోవేలాది ప్రజల ప్రాణాలను ఒక పీఠాధిపతి కాపాడాడు.

ఆయన మెసిడో ఆర్చిడియోసిస్ ఆర్చిబిషప్ డామ్ ఎలిను మరియా గోమెస్ డి ఒలివెరా.

శుక్రవారం అర్ధరాత్రి ఆయన చర్చిలో ప్రార్థనలు చేస్తుండగా తుపానుతో కుంభవృష్టి మొదలైంది. వెంటనే ఆయన రానున్న ప్రమాదాన్ని గుర్తించి నగరంలోని 40 వేల మంది జనం నిద్ర లేచేవరకు చర్చి గంటలు మ్రోగించి వారి ప్రాణాలను కాపాడారు.

313 మంది మృతి

మెసిడో (బ్రెజిల్), మార్చి 21: బ్రెజిల్ తీరంలోగల సావ్‌జోసె డిజెలాజె పట్టణంలో ఇటీవల సంభవించిన తుఫాను, వర్షాలవల్ల మృతుల సంఖ్య నిన్నటికి 313 అయింది. వీరిలో 42 మంది పిల్లలు వరదలవల్ల 10వేల మంది నిలువ నీడ కోల్పోయారు. వెయ్యిమంది ఆచూకీ తెలియడంలేదు.

ఉనియావ్ డాస్ పల్మారెస్ పట్టణంలో నిన్న 91 శవాలను గుర్తించి ఖననం చేశారు.

ప్రమాదం నుంచి బయటపడిన వారిని సినిమా థియేటర్లు, పాఠశాలలు, ఇతర భవనాలలో వుంచారు.

ఇదిలా వుండగా ప్రమాదకర ప్రాంతాలలో కుటుంబాలను సైన్యం ఖాళీ చేయిస్తున్నది. వైమానికదళం వారు బట్టలు, ఆహారం, మంచినీరు, మందులు విమానాలనుంచి జారవిడుస్తున్నారు.

విదేశ ఋణాలపై మారిటోరియమ్ సమస్య

రాజ్యసభలో మురార్జీ తిరస్కృతి

న్యూ ఢిల్లీ, మార్చి 21: విదేశ ఋణాల చెల్లింపుపై మారిటోరియమ్ సౌకర్యం కావాలన్న సూచనను రాజ్యసభలో ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ తిరస్కరించారు. ఋణాల చెల్లింపుల వాయిదాలలో కొంత సర్దుబాటు సౌకర్యం కోరడమేకాక, కొన్ని దేశాలనుండి దీనికి అంగీకారం సంపాదించినప్పటికీ, 'మారిటోరియమ్' అనగా ఋణాల చెల్లింపు విషయంలో బాధ్యతలను విస్మరించడమే కాగలదని శ్రీ దేశాయ్ హెచ్చరిక చేశారు.

"ఋణాల చెల్లింపు విషయంలో బాధ్యత లేనట్లు ఈదేశం వ్యవహరించ జాలదు. ఇకముందు కూడా ఈపని జరుగదు" అని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు. ఎగుమతుల ద్వారా దిగుమతులకు కావలసిన సొమ్మును సంపాదించే వరకు విదేశ సహాయంపైఇండియా ఆధారపడక తప్పదని, జాగ్రత్తగా విదేశ సహాయాన్ని ఉపయోగించినప్పుడు ఆర్థికంగా ఇండియా వినాశన స్థితిని అందుకోజాలదని ఉపప్రధాని స్పష్టం చేశారు.

ఆర్థిక వ్యవస్థపై విదేశ సహాయం, ప్రభావం పరిశీలనకు నిపుణుల కమిటీని నియమించాలన్న అభిప్రాయం లేదని కూడా శ్రీ దేశాయ్ తెలియజేశారు ప్లానింగ్ కమిషన్ మొదటినుండి విదేశ సహాయం సమస్యను పరిశీలిస్తున్నదని, విదేశ సహాయం వినియోగాన్ని రావు కమిటీ పరిశీలించిందని శ్రీ దేశాయ్ అన్నారు

షరతులు లేని సహాయం అవసర మయినప్పటికీ కొన్ని దేశాలనుండి నిర్దిష్ట పథకాలకు సహాయం స్వీకరించవలసిన అవసరం కలదని అన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

జయపూరు, మార్చి 21: ఇండిపెండెంటు సభ్యుడు మినహా, ప్రతిపక్ష సభ్యులు అందరు రాజస్థాన్ శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించారు. బేరి కమిషన్ నివేదికను పూర్తిగా ఆమోదించే వరకు శాసనసభ చర్చలలో వీరు పాల్గొనరు.

అంతవరకు వీరందరు శాసనసభ వెలుపల కూర్చొంటారు.

ఎన్నికల చట్టం సవరణల పరిశీలనకు రాజకీయ పక్షాల సమావేశం

న్యూ ఢిల్లీ, మార్చి 21: ఎన్నికల చట్టానికి చేర్పదగు సమగ్ర సవరణలను పరిశీలించే నిమిత్తం స్పీకర్ అధ్యక్షతను అన్ని రాజకీయ పక్షాలను సమావేశ పరచాలంటూ శ్రీ ఏ. బి. వాజపాయీ మొన్న లోకసభలో చేసిన సూచనను కేంద్ర న్యాయమంత్రి శ్రీ పి. గోవింద మీనన్ అంగీకరించారు.

ఎన్నికల చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం సంతోషంగా సమ్మతించగలదని ఆయన అన్నారు

ఎన్నికలలో ఖర్చుల సమస్యకు సంబంధించిన విషయం తరుచూగా ఉల్లంఘించబడుతున్నదని పెక్కుమంది సభ్యులు పేర్కొనగా శ్రీ గోవిందమీనన్ తాను యింతకుముందే ఎన్నికల చట్టానికి సంబంధించి, అన్ని విషయాలను ఎన్నికల కమిషనర్‌తో చర్చించానని, చట్టాన్ని సమగ్రంగా సవరించడానికి తన సిఫారసులను అందజేయుడానికి ఆయన వాగ్దానం చేశారని, ఈ సవరణ తో చట్టంలోని లోపాలు తొలగిపోగలవనే ఆశించవచ్చునని శ్రీ మీనన్ అన్నారు

అప్పటికి ఈ నిర్బంధాలను తప్పించుకొనడానికి యత్నించే ప్రబుద్ధులు చాలామంది వుంటారని కూడా ఆయన అన్నారు.

భారత దేశ రైతు సోదరులారా!

ఈ బస్తాడు చాలు

పుష్కలంగా పంటలు పండించి రెండు చేతులా ఆర్జించు కుందుకు

ఏమంటే రెండు విధాల పనిచేసే ఈ సోనా ఎరువు SONA FERTILIZER వాడితే మొక్కలు త్వరగా, తిరుగా, బాగా ఎదుగుతాయి.

సోనా అమ్మకం చాలా జోరుగావుంది. కారణం తెలుసా?

సోనాలో మొక్కలకు ముఖ్యంగా కావల్సిన రెండురకాల ఆహారం వుంది. నత్రజనితో కాటు కాల్షియం వున్నందున తక్కువ వాడినా మొక్క ఆరోగ్యంగా, బాగా ఎదుగుతుంది

సోనాలోని నత్రజని వల్ల మొక్క తిరుగా, త్వరగా పెరుగుతుంది. తరుచూవాడితే నేల సహజమైన సారాన్ని వృద్ధిచేస్తుంది.

సోనా అన్నిరకాల భూములకూ మంచిదే. ముఖ్యంగా పవిటి భూములకు చాలా మంచిది. ఏమంటే దీనిలోని కాల్షియం పవిటిపోరను విరిచి సారాన్ని వృద్ధిచేస్తుంది.

సోనా ఎరువు వరి, చెరకు, గోధుమ, ప్రత్తి, జొన్న కాఫీ, కాయధాన్యాలు, బంగాళాదుంపలు, మొక్కజొన్న, పొగాకు, కాయగూరలు మొ॥ వాటికి పెట్టింది పేరు.

సోనా ఎరువును నిల్వచేసుకుందుకు, రవాణా చేసేందుకు ఖర్చు చాలతక్కువే. తేమ, నీరు తగిలినా చెక్కుచెదరని పాలిథీన్ సంచుల్లో ప్యాక్ చేయబడుతోంది.

సోనా నిరపాయమైంది. వాడేటప్పుడు నిల్వ చేసేటప్పుడు ప్రత్యేకశ్రద్ధ, రక్షణ అక్కరలేదు.

గుర్తుంచుకోండి: రెండువిధాల పనిచేసే యీ సోనా ధర ఈ రకం ఎరువుల్లో కల్లా చాలా తక్కువ. ఇప్పుడు తక్కువ ఎరువువాడి అద్భుతమైన ఫలితాలను సాధించండి.

సోనా పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు

[పూర్తి వివరాలకు వ్రాయండి: సేల్సు మేనేజర్, ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్సు డివిజన్, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్, 4 ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1]

[...-HS-15/69 TEL]





గుంటూరు-శ్రీ కృష్ణాపిక్చర్ ప్యాలెస్‌లో 3 వ వారం
విజయవాడ-శ్రీనివాస మహల్‌లో 2 వ వారం

75 లక్షల రూపాయలతో
8 సంవత్సరాలు నిర్మించిన రంగుల చిత్రం

★ మేరె మెహబూబ్ వంటి మహత్తర ప్రేమగాథ అందించిన వినోద్‌కుమార్ సమర్పించు మధుర సంగీత భరిత ప్రేమగాథ!
★ ప్రతి ప్రేయసీ ప్రియుడు జంటగా చూసి ఆనందించవలసిన మేటి చిత్రం!
★ లక్నో నగరంలో నిజంగా జరిగిన హృదయాల్ని కదిలించే అమరగాథ!
★ భారతదేశంలో విడుదలయిన అన్ని కేంద్రాల్లో లక్షలాది ప్రజలు చూసి...... ప్రశంసిస్తున్న చిత్రం!
★ గొప్ప సిల్వర్ జూబిలీ చిత్రం

మేరే హమ్‌జోలీ

స్టోల్ మోటారులు



దక్షిణదేశములో గొప్పపేరు పొందిన (యు.ఎమ్.ఎస్.) గ్రూపువారి పర్యవేక్షణలో విదేశములయందు శిక్షణ పొంది అనుభవంగలవారిచే యీ స్టోల్ మోటారులు తయారు చేయబడినవి

దృఢమైనవి • ఎక్కువకాలం పనిచేయును • కరెంటు తక్కువగా తీయును • విశ్వాసంగా పనిచేయును • వ్యవసాయమునకు పనికివచ్చేటట్లు నిర్మింపబడినవి.

జిడి స్టోల్ ప్రైవేటు లిమిటెడ్
కోయంబత్తూరు-18
ఆంధ్ర మైసూరు మద్రాసు గవర్నమెంటువారు అనుమతి పొందినవి.

Nalin GS-III-TG/CBE

నెల్లూరుజిల్లా క్రీడోత్సవం

నెల్లూరు, మార్చి 21: నెల్లూరు జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ వారిచే జిల్లా ఆటల పోటీలు సి ఎ యం ఉన్నత పాఠశాల గ్రౌండులో విజయవంతంగా నిర్వహించబడినవి

ఆటల విభాగంలో, యంగ్ రైజింగ్‌స్టార్స్ క్లబ్, నెల్లూరు, ఎథ్లెటిక్స్ విభాగంలో, ప్యూర్ విద్యార్థి సంఘం, ఐడవరం, స్త్రీల గేమ్సు విభాగంలో దొడ్ల కౌశల్యమ్మ ప్రభుత్వకళాశాల, స్త్రీల ఎథ్లెటిక్స్ విభాగంలో, ఎ బి. యం బాలికా పాఠశాల నెల్లూరు ఛాంపియన్ షిప్ సాధించారు.

వ్యక్తిగత పోటీలలో, కె. జనార్ధనరెడ్డి (గండవరం) పురుషులలో, కుమారి జ్యోతికళ (ఎ బి యం స్కూలు, నెల్లూరు) స్త్రీల విభాగంలో మేటి క్రీడాకారులుగా బహుమతి నందుకొన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయకుమారరావు, పోటీలకు ప్రారంభోత్సవం చేశారు జిల్లా రెవిన్యూ ఆఫీసరు సతీమణి శ్రీమతి అరుణ చంద్రమౌళి బహుమతీప్రదానం చేశారు.

విజేతలపేర్లు:

బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్: యంగ్‌రైజింగ్ స్టార్స్‌క్లబ్, క్రికెట్, హాకీ ఎస్ సి రైల్వే ఇన్‌స్టిట్యూటు, బిట్రగుంట, వాలీబాల్ అల్లూరు యూత్సజట్టు, సాఫ్టుబాల్ నెల్లూర్ యు. సి సి, కబాడీ జడ్ పి. హెచ్.స్కూలు, దొనకొండ, బాల్‌బాడ్మింటన్ జె యస్ ఆర్. యం. క్లబ్, నెల్లూరు, టెన్నిస్ వి. వెంకటరామయ్య, డబుల్స్ వి వెంకటావు, ఎస్ బాలయ్య (వెంకటగిరి), టేబుల్‌టెన్నిస్ పి బన్నాలిబాబు, గూడూరు, డబుల్సు పి. జె. ఆనందరావు, బన్నాలిబాబు.

వెయిట్ లిఫ్టింగ్.యం రాధాకృష్ణ, యం. నారాయణరావు, సుబ్బరామయ్య, టీమ్ చాంపియన్‌షిప్పు శ్రీ నరసింహా టెక్స్‌టైల్స్, నెల్లూరు.

స్త్రీల విభాగం:

బాల్ బాడ్మింటన్ నెల్లూరు లేడీస్‌క్లబ్, టెన్నికాయిట్ డబుల్స్, త్రోబాల్ శ్రీకృష్ణవేని గరల్స్ హైస్కూలు, నెల్లూరు, టేబుల్ టెన్నిస్ కుమారి బి. గిరిజ

ఎథ్లెటిక్స్ 100, 200మి.జి రామమూర్తి, నెల్లూరు, 400, 1000మీ పి. కృష్ణమూర్తి, వాకాడు, 800, 1500, 5000 మీ:కె. జనార్ధనరెడ్డి, గండవరం, హైజంపు, పోల్‌వాల్ట్, డిస్కస్:కె. శ్రీనివాసులురెడ్డి, బొడ్డువారిపాలెం, బ్రాడ్ జంప్:జి. రమణయ్య, షాట్‌పుట్:జి. సి. చొడవ్వ, బిట్రగుంట, జావెలిన్:బి. సముద్రం, బిట్రగుంట, 4×400:కె. జనార్ధనరెడ్డి జట్టు, 4×100 వై. ఆర్. ఎఫ్. క్లబ్.

స్త్రీలు:100మి:కుమారి జ్యోతికళ, 200 400మీ, హైజంపు:కుమారి జి. విజయకుమారి, బ్రాడ్‌జంప్:కుమారి ఆదిలక్ష్మి, షాట్ పుట్, డిస్కస్:బి. ఇంద్రసేన, జావెలిన్:సి. నిర్మల, 4×100మీ:ఎ. బి. యం. గరల్స్ స్కూలు.

పత్రికల సిబ్బంది ఆటల పోటీలు

విజయవాడ, మార్చి21: ఆంధ్రపత్రిక ఎంప్లాయిస్ యూనియన్ వార్షికోత్సవసందర్భంలో నిర్వహించబడిన ఆటల పోటీలలో, ఆంధ్రప్రభ రిక్రియేషన్ క్లబ్ క్రీడాకారులు ప్రముఖంగా వచ్చారు. ఈ క్లబ్ ప్రతినిధులైన వీరయ్య బాలకృష్ణ బాడ్మింటన్‌లో, ఎన్. అప్పారావు, గంగాధరరావు కారమ్స్‌లో, క్లబు జట్టు చెడుగుడులో (పో.ఎ. అప్పారావు(కెప్టెన్), ఎం.వెంకటేశ్వరరావు, యం. నరసింహారెడ్డి, వి. సీతారామరాజు, హనుమంతరావు, ప్రసాద్‌లు) సంపూర్ణ విజయం సాధించారు.

ఆంధ్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం కార్యదర్శి శ్రీ బి. వి. రామారావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి బహుమతీప్రదానం చేశారు. సర్వశ్రీ తుర్లపాటి కుటుంబరావు, బాయిన అప్పారావు, అర్జాదుర్గారావు, ఉపన్యసించారు.

మొదటి ప్రయత్నంగా కొద్దిలో ప్రారంభమయిన ఈ పోటీలు ముందు ముందు విస్తృతం కావాలనే ఆకాంక్ష అందర్లో కన్పడింది.

పంజాబ్‌పై బెంగాల్ గెలుపు

బెంగుళూరు, మార్చి 21: ఇక్కడజరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్పులో, మూడవసారి జరిగిన క్వార్టరుఫైనలు పోటీలో, బెంగాల్, పంజాబ్‌ను 4—1గోల్సుతో ఓడించి, సెమీఫైనలు చేరింది.

రెండుసార్లు సమమయిన తర్వాత, నేటి బెంగాల్ విజయం పెద్ద తేడాతో రావడంఆశ్చర్యంగా కన్పడినా, ఆటలో ప్రతిభ లీత్యావచ్చినదే. బెంగాల్ ఫార్వర్డులు 'రివర్సుపాస్'ను నేర్పుతో ఉపయోగించారు. వీరికి వింగ్ హాఫ్ బ్యాక్సునుండి పూర్తి సహకారంలభించింది. పంజాబు డిఫెన్సులో జబర్దస్తీగా వుంటారు. నిన్న వా రెప్పుడు నిబంధనలుల్లంఘించలేదు. అంపైర్లు కటినంగా ఉన్నారు. దీంతోపంజాబ్ డిఫెండర్సు కొంతవరకు జడుపుతో ఆడారు. వారి డిఫెన్సు దెబ్బతింది. బెంగాల్ గెల్వటం తథ్యమే. అయితే యింత సులభంగా విజయం చేకూరేది కాదు.

మొదటి 2 సార్లువలె, పంజాబ్ ధాటిగా ఆట ప్రారంభించింది. 10 నిముషముల తర్వాతబెంగాల్ ఫార్వర్డులు స్థిమితపడిదాడులు ప్రారంభించారు. హాబిబు సౌరధ్యంలో, వింగర్సు సతీష్‌డే, గంగూలీ జోరుగా ఆడారు. పరిమల్‌డే, హబీబు చేసిన గోల్సుతో బెంగాల్ 2—0గోల్సు ఆధిక్యం పొందింది. ఇందర్ సింగ్ గోలుచెయ్యగా విరామ వేళకు బెంగాల్ 2—1తో ముందుంది.

విరామం తర్వాత తిరిగిపంజాబు దూకుడుగా ఆడింది. పంజాబ్ ఫార్వర్డులు స్కోరు సమం చేసే అవకాశం పోగొట్టారు. బెంగాల్ ఫార్వర్డులు క్రమేపీ పైచెయ్యి సాధించి, పరిమిల్‌డే, గంగూలీ ద్వారా రెండు గోల్సు చేశారు.

ఇంగ్లండ్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్

లండన్, మార్చి 21: వెంబ్లీ స్టేడియమ్‌లో జరుగుతున్న ఇంగ్లండ్ ఓపెన్ బాడ్మింటన్ చాంపియన్ షిప్పులో, అంచనాలమేర, ఇద్దరు ఇండోనేషియన్, ఇద్దరు మలేషియన్ ఆటగాళ్ళు సెమీఫైనలుకు చేరారు.

క్వార్టరు ఫైనలులో హర్టానో(హోల్డరు—సీడ్1), కొజివిరాను 15—9, 15—1తో, సంయుక్త ప్రథమ సీడ్‌రన్నర్ అప్, టాన్ ఐక్ హు ఆంగ్, కె. జాన్సన్(స్వీడన్)ను 15—8, 15—5తో ఓడించారు.

ఇండొనేషియన్ చాంపియన్ దర్మాది, ఎన్. జాన్సన్‌ను 15—9, 15—4, మరొకప్రముఖమలేషియన్ హో‌టాంగ్‌హా,యూరోప్ ముఖ్య ఆటగాడు స్వెన్ ఎండర్సన్‌ను 15—2, 17—14తో ఓడించారు.

నిన్నటి పోటీలలో ముఖ్యంగా, డెన్మార్క్ ప్రముఖ ఆటగాడు, సర్వకాల మేటీలలో ఒకడుగా ఎన్నబడు ఎర్లాండ్‌కాప్సు, కె. జాన్సన్‌పై 7—15, 7—15తోఓడటం గమనీయం. వయస్సు ప్రభావం ఇతని ఆటపై కన్పడింది. కొంతకాలం క్రిందట,సింగిల్సునుండి విరమించగలనని చెప్పిన కాప్స్, ఇకముందు ఆడకపోవటం మంచిది.

సవరణ

18 వ తేదీన ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో లయోలా కళాశాలకు చెందిన డెమాన్‌స్ట్రేటర్ బంగారు వెంకటేశ్వరరావు మరణించినట్లు ప్రకటించడం జరిగింది. చనిపోయిన వ్యక్తి వెంకటేశ్వరరావు కాదు. బాటనీ డెమాన్‌స్ట్రేటర్ శ్రీ బి. వి. రాఘవరావు చనిపోయారు. ఈ పొరపాటును పాఠకులు గమనించ ప్రార్థన.

— ఎడిటర్.

రేడియో

ఆదివారం, మార్చి 23
శ. శ. 1891 చైత్ర 2

హైదరాబాద్ ఎ 405.4

ఉదయం 6—30వందేమాతరం,6—35 భక్తిరంజని, 7—00తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి,7—45 సుప్రభాతం 8—30 ఎన్. పినాకపాణి,మధ్యాహ్నము: 12—30కార్మికుల కార్యక్రమము, 1—00 రంగవల్లి, 1—40 చిత్రసీమ, 1—50తె వా., 2—15 బాలవినోదం, 3—00 నాటక సప్తాహం లక్షలు నాటిక, సాయంత్రం:5—55ప్రసార విశేషాలు,6.25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామ సీమలు, 7—00తె. వా., 7—15 వెలుగు బాట,7—30లలితసంగీతం,7—45 తరుణభారతి, 8—15 వాతావరణశాస్త్ర పరిశోధన ప్రసంగం, 8—25ఈ మాసపు పాట, 8—30మీరు కోరినపాటలు,9—15 రాగం, తానం, పల్లవి, 10—00విజయవాడ వార్తలు, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం.6—00వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, 8—30 బొమ్మరిల్లు. మధ్యాహ్నము:12—30కార్మికుల కార్యక్రమము, 1—00రంగవల్లి,1—50తె వా,3—00 నాటక సప్తాహం,లక్షలు నాటిక, సాయంత్రం: 5—30 డి పాండురంగరాజు: వయొలిన్, 5—55స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—15 విశ్వామిత్ర యాగసంరక్షణ కథాకాలక్షేపం, 7—00తె. వా, 7—15 పంటసీమలు, 7—45 తరుణభారతి కొత్తచిగుళ్ళు రూపకం, , 8—15 చిత్రతరంగిణి, 9—15 రాగం, తానం, పల్లవి.ఎ. వి. ఎస్. కృష్ణారావు, 10—00డి. పాండురంగరాజు: వయొలిన్, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ 416.7 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళధ్వని, 6—50 వాద్య సంగీతం వయొలిన్, 7—30 చిత్రగానం, 8—00మెల్లై శీర్కాళి గోవిందరాజన్, 8—15 ఎస్ పి. రాము, ఎస్. పి శారద, 10—30 హిందూస్థానీ సంగీతం, శరణ్‌రాణి సితార్, 11—55 ప్రాం. వా., మధ్యాహ్నం.12—00టి డి. జయలక్ష్మి, 1—00 ఎన్. పార్వతి వీణ, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, 3—00మీరు కోరిన పాటలు, 4—30 నాగర్‌కోయిల్ హరిహర అయ్యర్, 5—30 చిత్రగానం, 6—45 చిత్రగానం,10—30 ఎన్ పార్వతి.వీణ, 11—00ప్రసారసమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం.6—55వందేమాతరం, మంగళధ్వని, 7—00తె. వా , 7—15 అంజలి గీతం, 7—30 మద్రాస్ ఎ వలె, 8—30 ఆట విడుపు, 9—15 వాద్య సంగీతం మధ్యాహ్నము.1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా , 2—00ఒకనాడు నాటిక సాయంత్రము.6—05మద్రాస్ ఎ వలె, 7—00 తె వా, 7—15ఆర్ బాలసరస్వతీదేవి, పి. బి శ్రీనివాస్, 7—30 గీతమాలిక, 8—00 టి. డి. జయలక్ష్మి, 10—35 ప్రసార సమాప్తి.

మా కాతాదారులు, అభిమానులందరికీ నవే మా నూతన సంవత్సర శుభాకాంక్షలు!

FOR FLAVOUR
THAT LASTS,
TASTE THAT LINGERS
CCC COFFEE.

Specially processed and packed to ensure freshness—oven freshness—CCC COFFEE comes to you in various blends.

® TRADE MARK

Manufacturers:
కర్నాటక కాఫీ కంపెనీ
CARNATIC COFFEE COMPANY
"Sree Sreenivasa Krupa"
Davangere City (Mysore State) Telephone: 136

మంచి ఫ్యాన్‌ను కొనేటప్పుడు గమనించవలసిన విషయములు

(మీరు ఫ్యాన్‌ను కొనుటకు వెళ్లినప్పుడు ఈ ప్రకటనను కూడా తీసుకు వెళ్లండి)

అందంగా వుందో లేదో గమనించండి: రాలిఫ్యాన్ అత్యంత అందమైన ఫ్యాన్—నాజూకైన, ఆధునిక డిజైన్—నాలుగు ఆకర్షణీయమైన రంగులు: నీలం, ఆకుపచ్చ, బేజ్, దంతము—వీటి నుండి మీకు నచ్చిన, రంగులో ఎంచుకోండి.

భిర్యాణమును గమనించండి: రాలిఫ్యాన్ ఖచ్చితముగా బ్యాలెన్సు చేయబడి వుంటుంది—ఒక చోటు నుంచి మరియొక చోటుకు సులభంగా తీసుకు వెళ్లవచ్చును—పిల్లల చేతులు దూరవు, రక్షకరమైన చట్రము—వీరైన 'పుష్-బటన్' కంట్రోలేతో.

పనితనమును గమనించండి: రాలిఫ్యాన్ అవలు శబ్దము చేయకుండా పని చేస్తుంది—ఒక వైపు నుండి మరియొక వైపుకి ఊగుతూ తిరుగుతుంది—ఎక్కువ గాలి విస్తుంది.



పేరు గమనించండి: రాలిఫ్యాన్ అత్యంత నమ్మకమైనది—అది రాలి ఉత్పత్తి—దానికి రెండు సంవత్సరముల గ్యారంటీ వుంది





---------- చుక్కల గీత మీద కత్తిరించండి ----------
రాలిఫ్యాన్‌ను గురించి ఉచితమైన, పూర్తిగా వర్ణించిన పత్రము కోసం ఈ కూపన్‌ను నింపి వీరికి పంపండి:
రాలిస్ ఇండియా లిమిటెడ్, 21 రేవెలిన్ స్ట్రీట్, బొంబాయి1
పేరు..............................
....
విలాసము..............................
....
"APV"

మీకు ఎక్కువ చల్లగాలిని యిచ్చేది... **రాలిఫ్యాన్**

రాలిఫ్యాన్‌లో సీలింగ్, పెడస్టల్, వాల్ మరియు ఎక్జాస్ట్ ఫ్యాన్‌లు కూడ లభిస్తున్నాయి

డిస్ట్రిబ్యూటర్లు:
బెడ్డె ఎంటర్‌ప్రైజెస్, 141 దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-2. Acting editor: P. NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 80 విజయవాడ 23-3-1969 ఆదివారం 12 పేజీలు: 15 పైసలు



ఆరోగ్యమే మహాభాగ్యము
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారు చేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు, ఏజన్సీలు కలవు

మిశ్రా నాయకత్వం సమస్యపై లోక్‌సభలో పెద్ద గందరగోళం

మధ్యప్రదేశ్‌లో కేంద్రం ద్వంద్వ విధానం అనుసరిస్తున్నదని ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 22: ఎన్నికలలో శ్రీ డి. పి. మిశ్రా అవినీతి చర్యలకు పాల్పడినట్లు హైకోర్టు ఆయనను దోషిగా నిర్ణయించి తీర్పు ఇచ్చినప్పటికీ మధ్యప్రదేశ్‌లో నూతన మంత్రి వర్గం ఏర్పాటు చేయవలసినదిగా శ్రీ మిశ్రాను గవర్నర్ ఆహ్వానించవచ్చునా లేదా అన్న విషయంపై కేంద్రప్రభుత్వం అటార్నీ-జనరల్ సలహా కోరడంలోని ఔచిత్యాన్ని సవాల్ చేస్తూ లోక్‌సభలో నేడు పలువురు సభ్యులు ప్రభుత్వ ధోరణిని అతితీవ్రంగా విమర్శించారు.

హైకోర్టు తీర్పు వల్ల, రాజ్యాంగ రీత్యా ఉత్పన్నమైన సాధక బాధకాలను గురించి అటార్నీ జనరల్‌తో సంప్రతించడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు వెలువడ్డ వార్తలను పురస్కరించుకుని శ్రీ ఎ.బి. వాజపేయ్ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై చర్చ సందర్భంగా, సభలో నేడు దాదాపు 50 నిమిషాలు ఈ సమస్యపై తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానం అనుసరిస్తున్నదని సభ్యులు ఆరోపించారు.

హోంమంత్రి శ్రీ చవన్ ఈ చర్చకు సమాధానం ఇస్తూ హైకోర్టు తీర్పు యిచ్చినప్పటికీ శ్రీ డి.పి. మిశ్రా శాసనసభ్యుడుగా ఉండే హక్కు వెంటనే కోల్పోలేదని, మధ్యప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ రాష్ట్ర గవర్నర్‌కు ఆ మేరకు సలహా ఇచ్చిందని పేర్కొన్నారు.

శ్రీ మిశ్రా అర్హతానర్హతల విషయంపై రెండు అభిప్రాయాలు తలయెత్తినవి కనుక కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో అటార్నీ జనరల్ సలహా కోరవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఈ విషయంపై ప్రభుత్వమే తప్ప కాంగ్రెస్ పార్టీ అటార్నీ జనరల్‌తో సంప్రతించలేదని హోం మంత్రి స్పష్టం చేశారు.

శ్రీ ఎ. బి. వాజపేయ్, ఇతర నలుగురు ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. శ్రీ చవన్ సమాధానం ఇస్తూ కాంగ్రెస్ పార్టీ అటార్నీ జనరల్ సలహా కోరే ప్రశ్న లేదని అన్నారు.

"అయితే, ఈ వ్యవహారంలో న్యాయశాస్త్ర, రాజ్యాంగసంబంధమైన అంశాలపై అటార్నీ జనరల్ అభిప్రాయం కోరడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. శ్రీ డి. పి. మిశ్రా ఎన్నికపై మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు దృష్ట్యా ఈ చర్య తీసుకున్నది. ప్రస్తుతం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఉన్న శ్రీ మిశ్రాను మంత్రివర్గం ఏర్పాటు చేయుడానికి గవర్నర్ ఆహ్వానించవచ్చు. ఈవిషయంలో కూడా అటార్నీ జనరల్ అభిప్రాయం స్వీకరించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది" అని హోం మంత్రి శ్రీ చవన్ వివరించారు.

కాంగ్రెస్‌పార్టీ నిర్ణయాన్ని హోంమంత్రి కాదనడం తనకు అమిత ఆశ్చర్యమూ, బాధ కలిగిస్తున్నవని శ్రీ వాజపేయ్ అన్నారు.

"అటార్నీ జనరల్ సలహా కోరాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినదని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పినట్లు వార్తా పత్రికలు పేర్కొన్నాయి. దానిమీదట కొందరు ప్రతిపక్ష నాయకులు స్పీకర్‌వద్దకు వెళ్లి, అటార్నీ జనరల్‌ను ఇలా సంప్రతింపులకు ఉపయోగించుకోడానికి కాంగ్రెస్‌పార్టీకి ఏమి హక్కు ఉందని అడిగారు. అటార్నీ

(మిగతా 3 వ పేజీలో)

ముల్కీ తెలంగాణా వారికి కొత్తగా ఉద్యోగాలు
ప్రభుత్వ పథకం

హైదరాబాద్, మార్చి 22: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ...ఇతర మంత్రులతోను, ప్రధాన కార్యదర్శితోను ప్రభుత్వ ఉద్యోగ పర్వీసు ...సంబంధించిన విషయాలను గురించి ...చారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన వేలాది ...కులకు వివిధ తరగతులలో ఉద్యోగాలు కల్పించడానికి ఒకటి రెండు వెల్లో ...ముచిత మైన పథకం సిద్ధం కాను... తెలుస్తున్నది.

...సంపాత్తు ప్రాజెక్టులకు మరిన్ని హెచ్చు ...ఏర్పాటుచెయ్యడానికి గల అవకా...కూడా పరిశీలించినట్లు తెలుస్తు...

...కర్తృత్వం విరమణకు ... నిర్ణయం

...22: మధ్యప్రదేశ్ ...పార్టీ నాయకత్వ... శ్రీ మిశ్రా నేటి... న్నారు.

...చి 22: రూపాయికి ... పథకాన్ని రాష్ట్రంలో ... ప్రాంతాలకు కూడా విస్తరింప ... నేడు తమిళనాడు ...మంత్రి శ్రీ ఎ. గోవింద ...రారు.

భారత నౌకాదళానికి రాకెట్లు, చోదితాస్త్రాలు

పూనా, మార్చి 22: భారత నౌకాదళానికి అధ్యతన భావిలో రాకెట్లు, చోదితాస్త్రాలు ఇతర అత్యాధునిక ఆయుధాలతో పాటు, టార్పెడోలు, రాడార్ యంత్రాలు, సమకూర్చడానికి తలపెట్టిన పథకాలు చురుకుగా కొనసాగుతున్నవని నౌకాదళాల ప్రధానాధికారి ఆడ్మిరల్ ఎ. కె. చటర్జీ నేడు ఇక్కడ అన్నారు. నౌకాదళ శిక్షణ కేంద్రాలకు ఆధునిక సామగ్రిని సమకూర్చే పథకం కూడ శీఘ్రగతిని నిర్వహించబడుతున్నది.

7,500 మైళ్ళ విస్తీర్ణం గల భారత సముద్ర తీరాన్ని రక్షించుకోడానికి, అవాంతర పరిస్థితులలో శత్రువుపై ఎదురు దెబ్బ తీయడానికి వీలుగా నౌకాదళాల అభివృద్ధికి ప్రభుత్వం తగినన్ని నిధులు సమకూర్చుతున్నదని అన్నారు ఆయన.

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న లోనావాలా వద్ద భారత నౌకాదళానికి చెందిన 'శివాజీ' నౌకలో కవాతు ప్రదర్శన నౌకాదళ వందన స్వీకారానంతరం అడ్మిరల్ చటర్జీ నౌకాదళ అధికారుల సభలో ప్రసంగించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ రాజీనామా చేస్తారా?

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22: "శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నుండి తప్పుకుంటారా? తన మంత్రి పదవికి రాజీనామా యిస్తారా?" ఎవరి నోట విన్నా యిదే ప్రశ్న.

తెలంగాణాకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని కోరుతూ, తాను తయారుచేసిన పథకంపై ఢిల్లీలో ప్రధాని ప్రభృతి అగ్రనాయకులతో చర్చలు, సంప్రతింపులు జరుపుతున్న రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ తన మంత్రిపదవికి రాజీనామా యిచ్చినా అందులో పెద్ద ఆశ్చర్యమేమీ లేదని పలువురు భావిస్తున్నారు.

ఢిల్లీ నుండి హైదరాబాద్ చేరుకున్న తరువాత శ్రీ లక్ష్మణ్ అనుసరించు కార్యపద్ధతి చాలవరకు ఢిల్లీలో ఆయన సాధించిన దానిపై ఆధారపడి ఉండేమాట వాస్తవమైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితిలో కొన్ని అంశాలు మాత్రం కొట్టవచ్చినట్లు కనుపడుచున్నవి.

శ్రీ లక్ష్మణ్ 'తెలంగాణా స్వతంత్ర ప్రతిపత్తి' ప్రతిపాదన, ఆయన ఢిల్లీ యాత్ర చాల పెద్దయెత్తున నెల్లువలె రాష్ట్రాన్ని ముంచెత్తనున్న ప్రతోద్యమ కల్లోలిని కట్టలు తెంచుకుని తెగబడకుండా ఉండడానికి చాలవరకు తోడ్పడగలదని ఒక వర్గం వారు అభిప్రాయపడుతున్నారు. అధికార వర్గాలకు సన్నిహితులైన వారు మాత్రం 'తెలంగాణాకు స్వతంత్ర ప్రతిపత్తి' సాధన స్ఫూర్తిగా 'విశాలాంధ్ర' భావానికి అనుగుణంగా ఉన్నట్లు పైకి గోచరించినప్పటికీ, ఒకసారి ఈ ప్రతిపాదనను ఆమోదించడం అన్ని విషయాలలోను ఈ రెండు ప్రాంతాల వేర్పాటును తాన్ని ఆమోదించడమే కాగలదని అభిప్రాయపడుతున్నారు.

ఇంత ముఖ్యమైన విషయంలో మంత్రి అయిన వానికి, వైయక్తిక, అధికారిక అను రెండురకాల వ్యక్తిత్వాలు ఉండడం అసందర్భమని, అసంభవమని కూడ వీరు భావిస్తున్నారు. గృహకల్లోలాలను సర్దుకొనడానికి కేంద్ర సహాయాన్ని అపేక్షించడం తప్పని కొందరు భావిస్తున్నారు. మరికొందరు కేంద్రాన్ని మరి అంత సవాలుగా చూడరాదని, భారతదేశం మొత్తం అఖండం, ఏకం గనుక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఒకే చెట్టు యొక్క కాండమూ, కొమ్మల వంటివని మరి కొందరు భావిస్తున్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్ 'తెలంగాణాకు స్వతంత్ర ప్రతిపత్తి' ప్రతిపాదనపై తెలంగాణా మంత్రులెవరూ యింతవరకు బహిరంగంగా ఎట్టి వ్యాఖ్యలు చేయలేదు. అభిప్రాయాలను వెల్లడించలేదు. కాని శ్రీ కొండాలక్ష్మణ్ యిటీవలి కార్యకలాపాలు, చర్యలు వారికంతగా నచ్చడం లేదని తెలుస్తున్నది. శ్రీ లక్ష్మణ్ తన పర్యట

మిగతా 3వ పేజీలో

చంద్రశేఖర్ సభలో అల్లరి
10 మంది విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్, మార్చి 22. కేంద్రమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ నేడు ఇక్కడికి రాగానే ఆయన ముందు ప్రత్యేక తెలంగాణా ప్రదర్శనలు జరిపిన విద్యార్థులలో పదిమందిని పోలీసులు అరెస్టు చేశారు.

విపేధాన్గుల ఉల్లంఘన నేరంపై వారిని అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు చెప్పారు.

యూనివర్సిటీ ఆవరణంలోని కళాశాలలు ఆరవ రోజుగా నేడు కూడా మూసివేయబడి ఉన్నాయి.

టొమోటాల వర్షం

హైదరాబాద్, మార్చి 22: కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ ఇక్కడకి రాగానే కొందరు విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా నినాదాలు ఇచ్చారు. "మాకు ప్రత్యేక తెలంగాణా కావాలి, 'ఆంధ్రులపెత్తనం మాకు వద్దు'" అని వీరు నినాదాలుచేశారు.

ఇండియన్ మెడికల్ ఆసోసియేషన్ హాలు వద్ద శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ ఉండగా విద్యార్థులు వచ్చి ఈ ప్రదర్శన జరిపారు. హాలులో ప్రవేశించిన విద్యార్థులు వేదికమీదికి టొమోటాలు విసిరారు. ఒక టొమోటో శ్రీ చంద్రశేఖర్ కాలికితగిలింది. మరికొన్ని టొమోటోలు వేదికమీదవారిపై పడినవి. పోలీసులు కొద్ది నిముషములలో అక్కడకు రాగానే ప్రదర్శకులు వెళ్లిపోయారు.

విద్యార్థినుల నిరాహారదీక్ష

ఉస్మానియా వైద్య కళాశాలకు చెందిన కొందరు విద్యార్థినులుకూడా, కళాశాల యూనియన్ ప్రారంభించిన నిరాహార దీక్షలలో నేడు చేరారు. నారాయణగూడా బాలికోన్నతపాఠశాలలోను, ఇసామియా బజార్ బాలికల పాఠశాలలోను యూనివర్సిటీ మహిళా కళాశాలలోను, అనేక బాలుర పాఠశాలలు, కళాశాలలోను నిరాహారదీక్షలు కొనసాగుతూనే ఉన్నవి.

సికిందరాబాదులోని కొన్ని పాఠశాలలు అతి తక్కువమంది విద్యార్థులతో పనిచేశాయి.

దక్షిణాఫ్రికా జాతివిచక్షణకు సమితిసంఘం నిరసన

ఐక్యరాజ్యసమితి, మార్చి 22: జాతి విచక్షణకు వ్యతిరేకంగా పోరాటంసాగించినందుకు నిర్బంధంలో ఉన్న ఆఫ్రికన్లను విడుదల చేయుడానికై దక్షిణాఫ్రికాపై ఒత్తిడి తీసుకొనిరావలసిందని సమితి జాతివిచక్షణ వ్యతిరేక కమిటీ ప్రపంచదేశాలకు విజ్ఞప్తిచేసింది.

జాతివిచక్షణ ప్రపంచ దినోత్సవ సందర్భంగా రంగువిచక్షణ నిబంధనల క్రింద న్యాయస్థానాలలో విచారణలను రద్దుచేయవలసిందని దక్షిణాఫ్రికాను ఈ కమిటీ కోరింది.

ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుకు అభ్యంతరం లేదు
ఇద్దరు కాంగ్రెస్ ఎం. పి.ల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22: తెలంగాణాకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వవలసిన అవసరాన్ని గురించి కేంద్ర నాయకులతో చర్చించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హుటాహుటిని ఢిల్లీకి రావడం పట్ల పార్లమెంటు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ ఒక ప్రకటనలో ఆశ్చర్యం వెలిబుచ్చారు.

సమాచారమంత్రి శ్రీ లక్ష్మణ్ బాపూజీ తమ ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రివర్గం తోను, ముఖ్యమంత్రితోను చర్చించి, వారిని ఒప్పించి ఉండవలసిందని శ్రీ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆ విధంగా చేస్తే యీనాటి పరిస్థితిలో కొంత ఉద్రిక్తత తగ్గిఉండేదని ఆయన అన్నారు.

శ్రీ సూర్యనారాయణ ఇంకా యిలా పేర్కొన్నారు:

"శ్రీ లక్ష్మణ్ బాపూజీ తాము ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సమర్థించడం లేదని అంటూంటే, మరొక ప్రముఖ తెలంగాణా నాయకుడు శ్రీ కొండా వెంకట రంగారెడ్డి తాము ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలని కోరుతున్నామని స్పష్టీకరించారు. దీనివల్ల తెలంగాణా ప్రజల అభిప్రాయం ఏమిటో అర్థం చేసుకోడం కష్టం. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని తెలంగాణా నాయకులు పట్టుబడితే, భారత ప్రభుత్వం దీనికి అంగీకరిస్తే, కోస్తా జిల్లాలు, రాయలసీమకు చెందిన ఆంధ్రప్రాంత ప్రజలకు అభ్యంతరం లేకపోవచ్చు. అయితే రాష్ట్రంలో ఒక ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వడానికి ఒకసారి అంగీకరిస్తే తర్వాత ప్రతి జిల్లా వారు ఇదే విధంగా ఆందోళన చేయుటకన్న".

వెనుకబడిన ప్రాంతాలు, అవి తెలంగాణా లోగాని, రాయలసీమలో గాని, కోస్తా జిల్లాలో గాని, ఎక్కడ ఉన్నప్పటికీ, వాటి అభివృద్ధికి కృషి చెయ్యడమే ఈ సమస్యలో ప్రధానమైన విషయమని, వీటి అభివృద్ధికి అదనంగా నిధులు ఇచ్చే పెడితే ఎవరూ అభ్యంతరం చెప్పబోరని, శ్రీ సూర్యనారాయణ పేర్కొన్నారు తెలంగాణా మిగులు నిధు లన్నింటినీ, ఆ ప్రాంతం అభివృద్ధికి వినియోగించినప్పటికీ ఎవరికీ అభ్యంతరం ఉండదని కూడా ఆయన స్పష్టీకరించారు.

తెలంగాణా వేర్పాటు
శ్రీ ఎస్. వి. రంగరాయ నాయుడు సూచన

న్యూఢిల్లీ, మార్చి 22: అస్సాంలోని గిరిజన ప్రాంతాలవలె — అనగా రాష్ట్రంలో ఉపరాష్ట్రంగా తెలంగాణా విడిపోవడం మంచిదని లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎస్. వి. రెంగరాయ నాయుడు (ఆంధ్రప్రదేశ్) వ్యక్తంచేశారు.

శ్రీ నాయుడు నేడొక ప్రకటనచేస్తూ "కేవలం తెలంగాణా ప్రజల క్షేమంకోసమేకాక, ఆంధ్రప్రాంత ప్రజలశ్రేయస్సు దృష్ట్యా కూడా అస్సాంలో గిరిజన ప్రాంతాలు విడ్పడిన పద్ధతిపై తెలంగాణాను వేరుచేయడం అవసరం అనిపిస్తున్నది" పేర్కొన్నారు. ఈ రెండు ప్రాంతాల ప్రజలమధ్య సత్సంబంధాలు ఇప్పటికే దెబ్బతిన్నవని, ఇదే పరిస్థితి ఇంకా కొనసాగితే పరిస్థితి ఇంకా క్షీణించవచ్చునని ఆయన అన్నారు.

"ఏలాంటి విషమ పరిణామాలు సిద్ధించకుండా ఉభయ ప్రాంతాల తెలుగువారు స్నేహితులుగానే విడిపోవడం శ్రేయస్కరం"— అన్నారు శ్రీ నాయుడు.

సజీవదహనం

ఖాట్మండూ, మార్చి 22: నైరుతి నేపాల్ లోని నావల్‌ప్రాసి పట్టణంలో నిన్న రాత్రి దారుణమైన అగ్నిప్రమాదం సంభవించి 24 మంది సజీవంగా దహనమైపోయారు.

తాజా వార్త
గూడవారి హిందీ కలర్ చిత్రం
"షత్రంజ్"
...లోని 21 థియేటర్లలో మొట్టమొదటి వారంలోనే రు. ...,978— (వినోదపు పన్ను మినహాయించి) వసూలు చేసి, చలన చిత్ర ప్రదర్శన ప్రారంభించినది మొదలు ఇప్పటివరకూ హిందీ చిత్రానికి ...కానటువంటి ఆల్ టైము రికార్డు సృష్టించింది.

ఉస్మానియా అధ్యాపకులకు కరవుభత్యం హెచ్చింపు
వచ్చే నెలనుంచి పూర్తిగా నగదు రూపంలో చెల్లింపు; శ్రీ నరోత్తమరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 22 ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి హెచ్చింపు కరువుభత్యం నగదురూపంలో చెల్లించ బడుతుందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి సెనేట్ సమావేశంలో నేడు ప్రకటించారు.

1966లో కేంద్ర ఉద్యోగులతో సమానంగా అధ్యాపకుల కరువు భత్యాన్ని హెచ్చించడం జరిగింది.

ఈ హెచ్చింపు కరువుభత్యంలోని భాగాన్ని అధ్యాపకులకు చెల్లించగా, మిగతా భాగాన్ని ప్రావిడెంట్‌ఫండ్ ఎకౌంట్లలో జమకట్టారు.

"అధ్యాపకులు ఇప్పటికే ఎంతో కాలం ఓపికపట్టి ఉన్నారని, యూనివర్సిటీ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు మెరుగైనది కనుక 1969 ఏప్రిల్ 1 నుంచి నగదు రూపంలో వారికి పూర్తి కరువు భత్యం చెల్లించవచ్చునని శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు.

ఈ బాకీల చెల్లింపుకు సంబంధించి, యూనివర్సిటీ ఈ విషయంపై ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని, గ్రాంటులు మంజూరు కాగానే సాధ్యమైనంత త్వరలో అధ్యాపకులకు వాటిని చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు.

10% ప్రత్యేక రిబేటు
అఖిలభారత చేనేత సప్తాహము
...69 నుండి 30-3-69 వరకు
"...ఫాబ్రిక్స్"
...ల అమ్మకముపై
...యీ సంఘమునకు అనుబంధించిన ...చేనేత సహకార సంఘాల్లోనూ ...ఇవ్వబడును.

...బానా గ్రౌండ్సులో ...పందిరిలో
...శాసనమండలి అధ్యక్షులు ...ము" ప్రారంభము
...శ్యాన్ ఎ.ఎ.ఎస్.గారిచే



రండి! వినండి!! రక్షణ పొందండి!!!
పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు
రాజమండ్రి జాంపేట పెంతెకోస్తు చెర్చి ప్రక్కన వేయబడిన పందిరిలో 1969 మార్చి 26 నుండి 30 వ తేదీ మధ్యాహ్నము వరకు.

పాస్టరు కే. ఆర్ డేవిడ్.

పరిశుద్ధాత్మపూరులైన స్వదేశ విదేశ భక్తులు ప్రసంగములు చేయుదురు. శ్రీ నటరాజా ముదలియార్ (దక్షిణాఫ్రికా) సంగీతము విని ఆనందించండి. వరముగల భక్తులు రోగులకొరకు స్వస్థత ప్రార్థనలు చేయుదురు. ఉ. 8 గం. మ. 12 గం. రాత్రి 8 గం. ఎల్లరకు స్వాగతము. విరాళములు అంగీకరించబడును.
కన్వెన్షన్ కమిటీ తరపున
పాస్టరు కే ఆర్. డేవిడ్
పెంతెకోస్తు చెర్చి, జాంపేట, రాజమండ్రి—3,

హైకో ఫ్యాబ్రిక్స్
15 వ అఖిలభారత చేనేత సప్తాహము
ది. 23-3-69 నుండి 30-3-69 వరకు
10%
స్వర్ణావకాశము
ప్రభుత్వ ప్రత్యేక రిబేటుతో
మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో,
మరియు
2—4—437 రాంగోపాల్ పేట, సికింద్రాబాదు
8/81 స్టేషన్ రోడ్డు, వరంగల్‌లో తగ్గింపు కౌంటరులో
20% నుండి 50% రిడక్షన్‌తో పాటు 10% రిబేటుకూడా యివ్వబడుచున్నది.
హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లి.,
నారాయణగూడ, హైద్రాబాదు (ఆం. ప్ర.)



శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం
ప్రకటన
శ్రీ సీతారామచంద్రస్వామివారి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవములు

ఈ సౌమ్యనామ సంవత్సరంలో బహురమ్యంగా చేయుడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ సీతారాముల కల్యాణం ది 27—3—1969 గురువారం పగలు సరిగా గం. 12—00 లకు జరుగుతుంది. గం. 11 ల నుంచి గం. 12—00 ల వరకు విజయవాడ ఆలిండియా రేడియోద్వారా కల్యాణ మంత్రాలు ప్రసారం చేయబడుతాయి.

ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ రుద్రరాజు రామలింగ రాజుగారు, శ్రీ కాసు సిద్దారెడ్డి గారు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.

భక్తులకు ఈమధ్యకాలంలో రాకపోకల విషయంలో కలిగిన అంతరాయాలన్నీ తొలగిపోయినాయి. దాదాపు ఒక మాసంనుంచి వేలాది భక్తులు నిత్యము వచ్చి శ్రీ స్వామివారిని సందర్శిస్తున్నారు. ఈఉత్సవాలకు వచ్చే అశేష జనానికి రాష్ట్రంలో అన్ని ముఖ్య నగరాలనుంచి ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

భక్తులకు వసతులు మెరుగుపరచడానికి పత్ర నిర్మాణాలకై విరాళాలు సేకరించబడుతున్నాయి. కొందరు భక్తులు సమర్పించిన మొత్తాలతో యిప్పటికే తగు మాత్రంగా వసతి గృహాలు నిర్మాణం చేయబడుతున్నాయి. ఈ ఉత్సవానికి వచ్చే వేలాది ప్రజల తాత్కాలిక నివాసాలకు గాను కొన్ని గదులు, పాకలు, పందిళ్ళు ఏర్పరచబడ్డాయి.

భక్తులు ఈశుభ సమయంలో విచ్చేసి వేడు మనసాను ఆపరించియున్న విభేదాలను తొలగించి సమస్త సన్మంగళాలు అనుగ్రహింపమని శ్రీ సీతారామ మూర్తుల ప్రార్థించి వారల అనుగ్రహపాత్రులు కాగోరుచున్నాము.

ఇట్లు,
దేవస్థాన పాలకవర్గం, భద్రాచలం

మెషినరీ అమ్మకం

అల్యూమినియం షీటు రోలింగ్ మిల్లు, స్పిన్నింగ్ లేతులు, మోటార్లుతో సహా కంప్లీటుగా మంచి వర్కింగు కండిషనులో వున్నది అమ్మకానికి కలదు.

వివరములకు:
బాక్సు నం. 2564.
కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

సోల్ ఏజంట్లు: M. బాలసుబ్రహ్మణ్యం
రామగోపాల్ స్ట్రీట్...విజయవాడ-1
బ్రాంచి ఆఫీసు: 3-6-1-230, బషీర్‌బాగ్, హైదరాబాదు-1

వాయిదాలలో ట్రాన్సిస్టరు


బినాకా—69 నంబరు 3 బాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు ధర రు. 165 నెలసరి రు. 10—వాయిదాలలో ప్రతి టౌనుకు గ్రామానికి సప్లయి చేస్తాము.
TA-TA SALES,
Kolhapur Road, Delhi-7.

శ్రీ మోహన్ డిక్షనరీ
పాకెట్ సైజు—ఫుల్ క్యాలికో
572 పేజీలు వెల రు. 2—25.
శ్రీ మోహన్ ప్యాన్ "కీ"లు
3 నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు లభించును
శ్రీ మోహన్ బుక్ డిపో,
...వారంగం వాక్, విజయవాడ—1.

అసలు
క్రెస్ట్ హెయిర్ డై
నెరిసిన జుత్తును సహజసిద్ధమైన నల్లని మెరమెరలాడే జుత్తుగా చేయగలదు.

క్రెస్ట్ అడ్వయిజరీ సర్వీసు
పి. బి. నెం. 660. న్యూఢిల్లీ.

ఏ. పి. స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
వేలం నోటీసు

హెవీ మిషనరీ ట్రాన్సుపోర్టుకు వాడిన ఓల్ వుడ్ కేసింగు పలకలు హైదరాబాద్, హైదర్‌గూడ, అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరు వర్కుషాపు యార్డులో 3—4—69 ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌చే వేలం జరుగును.

షరతు నిబంధనల కాపీలు హైదరాబాద్, ట్రూపు బజార్, ఏ. పి. స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీసు నుంచి పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అడవి ఫలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనుకు సం. 1969—70 రం. నకు సంబంధించిన గుగ్గిలం టింబరు, పోల్ అండ్ స్మాల్ టింబరు, వంటచెరకు, ఫాగట్ వుడ్ కూపులు, చిల్లర ఫలసాయం, గుత్తలు తే. 10.4.69 దీ మధ్యాహ్నం 1 గంటకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింప బడినవారు బహిరంగముగ వేలం వేయుదురు. వేలం గుత్తలపూర్తి వివరములు వేలం నోటీసు షరతులు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరువారినుండి తెలుసుకోవచ్చును.

(సం) టి. రామకృష్ణ,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
శ్రీకాకుళం.

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ పంచమి
1969 మార్చి 23 ఆదివారం
శుద్ధ పంచమి వ. 12—26, వరకు
కృత్తిక వ. 2—12 వరకు
వర్జ్యం లేదు

సాధన నిరుపద్రవంగా సాగవలెనంటే—

హృదయకేంద్రం పూర్తిగా వికసించి చైత్య పురుష చైతన్యం నిత్యోపస్థితమై వుంటే ఏ చిక్కులూ రావు. అంతా భద్రంగానే సాగిపోతుంది. కాని, అవర ప్రకృతి వృత్తులు ఏ క్షణంలోనైనా పెల్లుబికి చైత్యపురుష చైతన్యాన్ని మరుగుపరచవచ్చును. ఇట్టి ప్రమాదములకు గురికానివారు కడు కొలదిమంది మాత్రమే. కావున, ఈశ్వరతాదాత్మ్యంపొంది ఈశ్వర స్థానీయుడైన సద్గురుని సహాయం సాధకులకు సామాన్యత: అత్యంతావశ్యకం.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 23 ఆదివారం

కేంద్ర ప్రభుత్వ బాధ్యత

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడా తెలంగాణా ఏ మాత్రం అభివృద్ధి చెందలేదనే అసంతృప్తి ఒక్కటే నేటి ఆందోళనకు కారణం అయితే ఆ హేతువును తొలగించడం కష్టం కాదు. ఈ ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు కారణాలు ఏమిటో, కారకులు ఎవరో ఇప్పటికీ స్పష్టం కాలేదు. పెద్దమనుషుల ఒప్పందం, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణచట్టం హామీలు అమలుజరగలేదనే తెలంగాణా నాయకుల ఫిర్యాదులను రాష్ట్ర ప్రభుత్వం నిరాధారమని త్రోసివేయలేదు. మిగులునిధులు తెలంగాణా అభివృద్ధికి వినియోగం కాలేదనే ఆరోపణను రాష్ట్ర మంత్రివర్గం అంగీకరించింది. రాష్ట్రంలోని అన్నిపక్షాల నాయకులూ తెలంగాణా నాయకుల ఫిర్యాదులను, ఆరోపణలను చాలావరకు సహేతుకమైనవని అంగీకరించి, జనవరి 19 వ తేదీన తెలంగాణా ఉద్యోగుల హక్కులరక్షణకు, తెలంగాణాప్రాంతం అభివృద్ధికి ఒక సమగ్రమైన ఏర్పాటును అన్ని రాజకీయపక్షాల ప్రముఖులు ఆమోదించారు.

తెలంగాణా ఆందోళనకు మిగులు నిధులు వినియోగంకాక పోవడం, ఉద్యోగులకు న్యాయం జరక్కపోవడం కారణం అయివుంటే జనవరి 19 ప్రకటనతో ఆందోళన ఆగిపోవలసింది. ఆ ఆందోళన ఆగిపోలేదు. అదొక ఉద్యమంగా పరిణమించింది. క్రమంగా ఉధృతమౌతూవుంది. బడిపిల్లల అల్లర్లు కావని సంఘ విద్రోహ శక్తుల విధ్వంసకచర్యలు కావని, ఏదో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని సాధించడానికి సాగుతూవున్న ఉద్యమంఅని స్పష్టం అవుతూ వున్నది. ఉద్యమలక్ష్యం మంచి చెడ్డలు వివాదాస్పదం కావచ్చునుగాని, ప్రత్యేక తెలంగాణా కోరిక ఒక ఉద్యమరూపం ధరించిందనే విషయంలో భిన్నాభిప్రాయాలకు అవకాశంలేదు. రాష్ట్రప్రభుత్వం ఈ పరిస్థితిని గ్రహించ కలిగితేనే పరిష్కార మార్గాన్ని తెలుసుకొన కలుగుతుంది.

శుక్రవారంనాడు లోక్‌సభలో హోంశాఖామంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే ప్రసక్తి లేదని స్పష్టం చేయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదంతొలగిపోయిందని సంతృప్తి చెందడానికివీలులేదు. 1956 వ సంవత్సరంలో రాష్ట్రాలపునర్వ్యవస్థీకరణ సందర్భంలో తెలంగాణాను ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటుచేయడానికి గల అవకాశాలను పరిశీలించిన మీదటే ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయడం జరిగినదనీ, ఆ సమస్యను తిరిగి పరిశీలించవలసిన అవసరం లేదనీ శ్రీ శుక్లా స్పష్టంగా ప్రకటించారు. అయితే తెలంగాణా అభివృద్ధి విషయంలోనూ, రక్షణలను అమలు జరిపే విషయంలోనూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను శ్రీ శుక్లా వివరించారేగాని, వాటిపై వారు అభిప్రాయం ప్రకటించలేదు.

భాషారాష్ట్రాల విషయంలోనూ, ఇప్పటి రాష్ట్రాలను తిరిగి వ్యవస్థీకరించే విషయంలోనూ కేంద్ర ప్రభుత్వవైఖరి స్పష్టంగా వివరించినందుకు శ్రీ శుక్లాను అభినందించాలి. అయితే రాష్ట్రాల్లో కొంతకాలంగా తలెత్తి విలయతాండవం చేస్తున్న వేర్పాటుధోరణులకు విరుగుడును వారు సూచింపక పోవడం విచారకరం. క్రిందటి సంవత్సరం మహారాష్ట్రలో జరిగిన విదర్భ ఆందోళననుగాని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న తెలంగాణా ఆందోళననుగాని రాష్ట్రప్రభుత్వాలు అదుపుచేయలేకపోయినవి, అదుపుచేయలేకపోయినవి. శాంతి భద్రతల సంరక్షణబాధ్యత పూర్తిగా రాష్ట్రాలదే అయినా ప్రజల ప్రాథమిక హక్కులరక్షణ బాధ్యత ప్రధానంగా కేంద్రప్రభుత్వానిదే.

కనుక తెలంగాణా ఉద్యమాన్ని పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం ఇలాంటి ప్రాంతీయసమస్యలకుశాశ్వత పరిష్కారాన్ని అన్వేషించే నిమిత్తం ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం అవసరం. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఇలాంటి సమావేశం అవసరమని అభిప్రాయ పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుతూ తెలంగాణావారికి తృప్తికలిగే విధంగా ఈ వ్యవహారాన్ని పరిష్కరించాలనే కాంగ్రెస్ అధ్యక్షుని సూచనను అంగీకరింపని వారుండరు.

రాష్ట్రస్థాయిలో తెలంగాణా సమస్య పరిష్కారం కాగల అవకాశం కన్పించడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు, వీలైనంతశీఘ్రంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల నాయకులను సమావేశపరచి వారిమధ్య ఇటీవల ఉత్పన్నమైన అనుమానాలను, కలిగిన అపోహలను తొలగించడానికి ప్రయత్నించడం అవసరం. ఇప్పటికే రాష్ట్రంలో విద్వేషాలు, అసహనం, పరస్పరదూషణలు, నిందారోపణలు తీవ్రమైనవి. కేంద్రం ఏమాత్రం కాలహరణంచేసినా ఆంధ్రప్రదేశ్‌కే గాక, ఇలాంటి ప్రాంతీయ సమస్యలున్న ఇతర రాష్ట్రాలకుకూడా ప్రమాదం ఏర్పడుతుంది.

తెలంగాణా ప్రతినిధుల సమాధాన వైఖరితో శ్రీ నిజలింగప్పకు విశ్వాసం కలిగింది. అందువల్లవారు ప్రమేయం కల్పించుకుని సామరస్య ధోరణిలో ఈ సమస్యా పరిష్కారానికి ప్రయత్నించితే వారిప్రయత్నాలు ఫలించే అవకాశంవుంది. కేంద్రప్రభుత్వం కూడా తెలంగాణా రక్షణలకు సంబంధించిన హామీల అమలు, మిగులు నిధుల వినియోగంపై ఉన్నత న్యాయాధికారిచే విచారణ జరిపించి జరిగిన లోపాలను సర్దుబాటుచేయడానికి ప్రయత్నించడం అవసరం. ఈ చర్యలు తీసుకోనడంలోఏమాత్రం జాప్యంవున్నా ప్రతిరాష్ట్రంలోనూ ఒక 'తెలంగాణా' ఏర్పడు ప్రమాదం వుంటుంది.

కేంద్ర-రాష్ట్ర సంబంధాల సమస్య

భారత రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వానికీ రాష్ట్రప్రభుత్వాలకూ మధ్య సంబంధాలు ఏరీతిగా ఉండాలి? ఈ సమస్యపై దేశంలో ఇటీవల కొంతకాలంనుంచీ తర్జనభర్జనలు జరుగుతూవున్న సంగతి లోకవిదితమే. రాష్ట్రప్రభుత్వాల అధికారాలు పెంచి ఆ మేరకు కేంద్రప్రభుత్వపు అధికారాలను సంకుచిత పరచాలనీ కోరేటంత వరకూ గూడ ఈ రాద్ధాంతాలు సాగుతూవుండడంచేత, ఈ సమస్య ఇప్పుడు చాలా జరుగురుగా చర్చించవలసిన సమస్యగానే తయారయింది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో కాంగ్రెసు పార్టీలే అధికారంలో ఉంటూ వచ్చినంతకాలం ఈ సమస్య ఉత్పన్నంలేదు. 1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం కేంద్రంలో కాంగ్రెసుపార్టీయే అధికారంలో వున్నా పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతరపార్టీలు అధికారంలోకి రావడంతో ఈ సమస్య బయలుదేరి క్రమంగా తీవ్రరూపం ధరించనారంభించింది.రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలుకావాలి, అనే నినాదం ఎక్కువగా రాజకీయపార్టీ దృక్పథంతో చేయబడుతూవున్న దనడానికి సందేహంలేదు. కేంద్రస్థానంలో అధికారంలో ఉన్న కాంగ్రెసుతో వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసేతరప్రభుత్వాలు ఢీకొనాలంటే రాష్ట్రప్రభుత్వాలకు విస్తృతాధికారాలు ఉండడం అవసరం. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీకి ఈ విషయంలో ఆసక్తి హెచ్చు. కేంద్రప్రభుత్వం దుర్బలమై రాష్ట్రప్రభుత్వాలు బలవంతములైతే, అది వారివిప్లవకార్యక్రమానికి చక్కానిదోహదమౌతుందని వారి ఆశయం.

అది అలావుండగా రాష్ట్రాలకు విస్తృతాధికారాలు కావాలన్న ఆశయం కాంగ్రెసుపార్టీచే పరిపాలించబడే రాష్ట్రాలకుసైతం క్రమంగా ప్రాకేసూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కోరడం ఒకవిధమైన 'ఫ్యాషన్'గా తయారవుతూవున్నదని కూడా చెప్పవచ్చు. ప్రభుత్వాదాయాలు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమధ్య ఏరీతిగా పంపిణీ కావాలనే విషయం వేరు. కేంద్రం దుర్బలమయ్యేరీతిగా పన్నుల విధింపు మున్నగువానివిషయంలో రాష్ట్రప్రభుత్వాధికారాలు విస్తరిల్లాలని కోరడంవేరు. ఏమైనా ఈ సమస్యలు ఉత్పన్నమై రచ్చకెక్కుతూవున్నవి గనుక వీటి నెదుర్కొని తగిన పరిష్కారాన్ని సాధించడం అత్యంతావశ్యకం.

ప్రాంతీయాభివృద్ధి సాధనకు సంబంధించిన అనేక సమస్యలదృష్ట్యా కాంగ్రెసుపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకుసైతం కేంద్రప్రభుత్వంతో ఘర్షణలు తప్పడంలేదు. ఇక కాంగ్రెసేతరపార్టీల ఆధిపత్యంలోని రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వంతో సంఘర్షణలు తీవ్రరూపం ధరిస్తూ వుండడంలోఆశ్చర్యమేముంటుంది? కేంద్రములోని కాంగ్రెసు ప్రభుత్వం వివిధ రాష్ట్రప్రభుత్వాల పట్ల రాగద్వేషాలతో వ్యవహరిస్తూవున్నదనే అభియోగములు తరుచు వినవస్తూ వుండడంకూడా మన మెరిగినదే. ఈ పరిస్థితులలో, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంబంధాలను మరలకూలంకషంగా చర్చించి దేశక్షేమకరమైన పద్ధతిలో నిర్ణయాలు తెల్సుకుని తదనుగుణంగా వ్యవహరించుకోవలసిన తరుణమిది.

కావుననే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జాతీయాభివృద్ధి మండలి స్థాయీసంఘ సమావేశంలో ఈ సమస్యపై చర్చ నుపక్రమించి, పరిష్కారానికి సముచిత సూచనలు కొన్ని తయారుచేయవలసినదిగా స్థాయీ సంఘాన్ని కోరారు. ఈ సమస్యపైననే పరిపాలనా సంస్కరణల కమిషన్ కూడా తగుసిఫారసులను చేయవలసివున్నది. ఆ నివేదిక కూడా త్వరలో వెలువడేటట్లు చెయ్యడానికి ప్రయత్నం జరుగుతున్నదని ప్రధాని తెలియజేశారు. అచిరకాలంలోనే ఈ విషయమై సమగ్రమైనచర్చ జరపడానికి జాతీయాభివృద్ధి మండలి సమావేశం కాబోతున్నది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంబంధాలు సుస్పష్టంగా మరల నిర్ణీతములై, ఎచ్చట ఏ పార్టీ అధికారంలోవున్నా రాజ్యాంగ నిష్పవానికి ఎట్టిలోపమూ రానివిధంగా అములులోకి రావడం అత్యంతావశ్యకం. దీనితోపాటుగా వెనుకబడిన ప్రాంతాలన్నీ సత్వరాభివృద్ధిని సాధించగలిగే రీతిగా ఆర్థిక వనరుల పంపిణీ మొదలైనవి పునర్నిర్దిష్టములు కావడంకూడా అవసరమే.

చిన్న రైతులకు ఋణ సౌకర్యాలు
ప్రత్యేకసహాయసంస్థఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 22: గ్రామీణ ప్రాంతాలలో చిన్నరైతులకు ఋణసౌకర్యాలు, ట్రాక్టరుసదుపాయాలు కల్పించడానికి,మొక్కల రక్షణకు తోడ్పడడానికి వారికొరకు ప్రత్యేక సహాయసంస్థను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వము యోచిస్తున్నదని ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే రాజ్యసభలో నిన్న తెలిపారు. చిన్నరైతులకు ఋణాలపై శ్రీయుతులు ఎ. జి. కుల్‌కర్ణి, చిత్తబాసులు తీసుకొచ్చినచర్చలో జోక్యంకల్పించుకొంటూమంత్రి సహాయసంస్థని వ్యవసాయ, పరిశ్రమల కార్పొరేషన్‌తోబాటు చిన్నరైతులకు తగుసహాయం చేయగలదని అన్నారు.

కొన్నిరాష్ట్రాలలో సహకారోద్యమం బాగా పనిచేస్తున్నప్పటికీ, అది స్వప్రయోజనపరులకు మాత్రమేపరిమితమై యున్నదనీ ఈ రాష్ట్రాలు సహకార శాసనాలను సవరించకపోతే రైతుల శ్రేయః ప్రయోజనాలు పరిరక్షించడంలో అవితోడ్పడజాలవని మంత్రి అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో కౌలుదారీచట్టాలు లోపించడంవలన సహకార సంఘాలనుండి ఋణాలులభ్యంకావడంలో చిన్నరైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని శ్రీ షిండే అన్నారు.

వ్యవసాయ పరపతికార్పొరేషన్‌ను రాష్ట్రాలలో నెలకొల్పడానికి యోచిస్తున్నారని, ఇది రైతులకు ఋణాలు కూడా ఇస్తుందని మంత్రి తెలిపారు.

1973—74 సంవత్సరానికి దీర్ఘకాల ప్రాతిపదికపై రు 1600 కోట్లు, స్వల్పకాలిక ప్రాతిపదికపై రు 1500 కోట్లు రైతులకు ఋణాలుగా ఇవ్వగలమని ప్రభుత్వం విశ్వాసంతో ఉన్నదని మంత్రి తెలిపారు.

పంటల భీమాపథకంపై ప్రభుత్వం ఇంకా ఎట్టినిర్ణయానికిరాలేదు అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రుల సమావేశం

న్యూ ఢిల్లీ, మార్చి 22: ఆహార ధాన్యాల సేకరణ లక్ష్యాన్ని పెంచడంతోపాటు, గోధుమల ధర తగ్గించాలన్న వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సులను ఏప్రిల్ 3 వ జరిగే ముఖ్యమంత్రుల సమావేశం పరిశీలిస్తున్నది. కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ముఖ్యంగా గోధుమలు ఎక్కువగా పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరవుతారు. ధాన్య సేకరణ లక్ష్యం పెంచడంవల్ల దిగుమతులలక్ష్యం కూడా మారవచ్చు. ఈ పథకానికి 52 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొంటారు.

ఆంధ్ర పితామహుని హితోపదేశం

ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు హైదరాబాదు సంస్థానంలో తెలుగువారి అభ్యుదయానికి, తెలుగు భాషావికాసానికి అపారమైన సేవచేసిన వారవడంవల్ల, ఇటీవలి వేర్పాటు ఆందోళనలు వారిని కలవరపెట్టడం సహజం. నైజాం పరిపాలనలో ఉర్దూ ప్రాబల్యంవల్ల తెలుగు భాషకు ఊరూ పేరూ లేకుండా పోతున్న సమయంలో వారునూ స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డిగారున్నూఆంధ్రభాషను,తెలుగుతనాన్ని నిలబెట్టడానికి ఏటి నెదురీదవలసి వచ్చినది. అయినా గట్టుచేరి నైజాం పాలనలోనేతెలుగువారి వ్యక్తిత్వాన్ని కాపాడిరి.

హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయాన్ని స్థాపించిన వారి ఆంధ్రాభిమానాన్నేగాక దూరదృష్టినికూడా కొనియాడవలసివున్నది. అప్పటినుంచీ కూడా, శ్రీ మాడపాటి హనుమంతరావు గారు వారి ప్రకటనలో పేర్కొన్నట్లు తెలంగాణాలోని తెలుగువారందరూ కూడా బ్రిటిష్‌వారి పాలనలోవున్న ఆంధ్రప్రాంతం, వారితో కలిసివుండాలనే ఆశిస్తూవచ్చారు.

తెలంగాణావారికి "ఆంధ్రుల"పై ఆగ్రహం కలగడానికి కారణాలువుండవచ్చును గాని, "ఆంధ్ర"శబ్దంపై ఆగ్రహానికి హేతువులేదు. తెలంగాణాయువకులకు, యువతులకు శతాబ్దాలుగా వృద్ధిపొందిన ఈ అనుబంధాలు అనుభవానికి రానందున ఈ "ఆంధ్ర" వ్యతిరేక ఉద్యమం ప్రారంభమై వుండవచ్చును

శ్రీ మాడపాటి హనుమంతరావుగారు అందరికీపూజ్యులు.వారుఅస్వస్థులై వున్నందున నేటిపరిణామాల నివారణకు ప్రత్యక్షంగా కృషి చేయలేకపోయినారు. అయినా స్వర్గీయ రవీంద్రనాథటాగూర్ శయ్యాగ్రస్తులైవుండి గాద్‌బోగ్‌కన్య ఆరోపణల కిచ్చిన సమాధానధోరణిలో ఆంధ్రపితామహులు శుక్రవారంయావదాంధ్రకు హితోపదేశంచేసినారు. ఆ సలహాను నిర్లక్ష్యం చేయడం అంటే వారిపట్ల మహాపచారం చేసిన ట్లవుతుంది. ఆంధ్రులు ప్రతి ఒక్కరు ఆత్మపరీక్ష చేసుకుని వారి ఉపదేశాన్ని పాటించవలసివుంది.

వ్యాఖ్యలు

ఎగువసభల భవిష్యత్తు

పశ్చిమ బెంగాల్ శాసన మండలిని రద్దు చేయాలని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ఎగువసభల నిరర్థకతను నిరూపించదు. ఎగువ సభలో రాష్ట్రప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన యునైటెడ్ ఫ్రంట్‌కు మెజారిటీ లేదు. అందువల్ల పరిపాలనా నిర్వహణలో కొన్ని చిక్కులురాక తప్పదు.

బ్రిటన్‌లో కార్మిక ప్రభుత్వం లార్డ్స్ సభలో మెజారిటీ లేకపోవటంవల్ల ఇటీవల కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసివచ్చింది. అయితే కామన్సు సభ ఎగువ సభను రద్దు చేయాలని అభిప్రాయ పడలేదు. లార్డ్స్ సభ అధికారాలను పరిమితం చేయాలనీ, మరికొన్ని సంస్కరణలను ప్రవేశ పెట్టాలనీ బ్రిటిష్ ప్రభుత్వంఅభిప్రాయపడింది.

ఎగువ సభలు నిరర్థకమని భావించేవారు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ, ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ వున్నారు. అయినా ఈ సభలను రద్దు చేయలేదు. కొన్ని అసాధారణ పరిస్థితులలో అవి ఉపయోగ పడినవి కూడా.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం తొందరపాటు చర్య కాకపోయినా, అంత అవసరమైనది కాదని చెప్పవచ్చు. ఈ ఎగువ సభల భవిష్యత్తును ఏ రాష్ట్రానికా రాష్ట్రంగానిర్ణయించడం కంటే అఖిల భారత స్థాయిలో అన్ని రాజకీయ పక్షాలు కలిసి చర్చించి ఒక నిర్ణయానికి రావడం సమంజసం.

రాజ్యాంగంలో ఈ ఎగువ సభలు ఏర్పాటుకాని, రాష్ట్రాలకు ఈ సభలను ఏర్పాటు చేసుకునే అధికారం రాష్ట్ర శాసనసభలకు ఇవ్వడం జరిగింది. వీటిని రద్దుచేసే హక్కు రాజ్యాంగ సవరణద్వారా దిగువ సభలకు లభింపవలసి వుంటుంది. ఏమైనా పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం ఈ ఎగువ సభల భవిష్యత్తును గురించి ఆలోచన చేయవలసిన సమయం వచ్చిందని సూచిస్తున్నది.

విజయనగరం సంగీత కళాశాల

రాష్ట్రంలోని అతి ప్రాచీన విద్యా సంస్థలలో విజయనగరం సంగీత కళాశాల ఒకటి. ఆంధ్రదేశంలో లలిత కళలకు ముఖ్యంగా సంగీత, నృత్య కళలకు విజయనగరం పుట్టిల్లుగా వాసి కెక్కినది. విజయనగరం రాజుల కళాభిమానానికి ఔదార్యంకూడా తోడైనందువల్ల ఈసంగీత కళాశాల ప్రవర్థమానమవుతూ దేశానికి సంగీత విద్వాంసుల నెందరినో ప్రసాదించింది.

స్వర్గీయ ఆదిభట్ల నారాయణ దాసు, ద్వారం వెంకటస్వామి నాయుడు గార్లు ఆంధ్రులకు ఎన్ని దశాబ్దాలకైనా తరగని కీర్తి ప్రతిష్ఠలను సంపాదించి పెట్టినారు. వీరికి ఈ కళాశాలతో అతి సన్నిహితసంబంధంవుంది. వీరిపాండిత్యప్రభావం ఈసంస్థపై ఇప్పటికీ చెరగని ముద్రగా వుంటున్నది.

కళలకు, సాహిత్యానికి విజయనగరం రాజుల కాలంలో లభించిన ఆదరణ ప్రజా ప్రభుత్వాల పాలనలో లభించడం లేదు. వీటిపేరుమీద వర్ధిల్లే సంస్థలకు పుష్కల ప్రోత్సాహం సాహితీ వేత్తలకు గాని, కళాకారులకుగాని లేదు. విజయనగరం కళాశాల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించినా కళాశాల అభివృద్ధికి జరుగవలసినది ఇంకా ఎంతో వుంది.

కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరుచేసి ఎక్కువ శాఖలను ఏర్పాటు చేయుడానికి అవకాశం కల్గించి వుండవలసింది. ఈఉత్సవాలే ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు కన్పించదు.

నిధులు లభించి అవకాశం వుంటే ఈకళాశాలను లలిత కళల విశ్వ విద్యాలయంగా వృద్ధి చేయవచ్చును. దేశం అంతటా వ్యవసాయ విశ్వ విద్యాలయాలను నెలకొల్పడం సాధ్యమైనప్పుడు లలితకళల వృద్ధికి ప్రత్యేక విశ్వవిద్యాలయాలు అనవసరమా? వాటి స్థాపన అసాధ్యమా?

చిత్రజగత్

'వెళ్లేది మద్రాసు అంటున్నా అక్కడ ఎన్నాళ్లుంటారో ఈ కూజానీళ్లు తీసుకువెళ్ల తాగడానికైనా వుంటాయి!

రాష్ట్ర మంత్రివ[ర్గం] రాజీనామా చేయ[ాలి]
శాసనసభలలోనిమార్కి[స్టు] నాయకుల ప్రకటన

హైదరాబాదు, మార్చి 20: మంత్రివర్గం వెంటనే రాజీనా[మా]... ఈ మంత్రివర్గం ఇంక ఏమా[త్రం]... రాష్ట్రానికి, ఆంధ్రజాతికి తీర... గలదనీ హెచ్చరిస్తూ శాసనసభలోని ...స్యానిస్టు పార్టీనాయకుడు ... సి హెచ్. రెడ్డి, శాసనమండలిలో పా... శ్రీ నరదూరి ప్రసాదరావులు నేడు ప్రకటన చేశారు.

స్వతంత్రపార్టీ, ఎస్. ఎస్. పి. పార్టీలు అవలంబిస్తున్న వైఖరిని ప్రకటనలో విమర్శించారు.

అధికారపక్షంలోని వారిలో ... లాటయే నేడు రాష్ట్రంలోని విపరీతాలకు కారణమని వారన్నారు.

భూసంస్కరణలు అమలుజరప... పోడుసంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులనీ, ఉక్కుఫ్యాక్టరీ, కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీలనీ, కాకతీయ విశ్వవిద్యాలయాలనీ, సూర్యాపేటలో వ్యవసా... ఇంకనూ ఇతరప్రాంతములలో ... లకు, నర్సులకు శిక్షణ కళా...లనీ, వెనుకబడిన ప్రాంతా[ల] కాభివృద్ధికి చర్యలుగైకొనాల... జీనిపూర్తిగా నిర్మూలించేంద... చర్యలను గైకొనాలేగాని ... ప్రయోజనంలేదనీ ...

8 ... ఆ ... 1966-68 లో ... సభలో ఆ... సి. సేఠీ తె... ఉత్పత్తి అ... అవకాశం క...

రాష్ట్ర శాసనాల హిందీ ఇంగ్లీషు అనువాదాలు
కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 20: రాష్ట్ర శాసనాలన్నిటిని ఇంగ్లీషు, హిందీభాషలలో అనువదింపచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. అధికారభాషాచట్టం అనుసరించి రాష్ట్రప్రభుత్వం తమ శాసనాలను అధికారపాఠమును రెండుభాషలలోను ప్రచురించవలసి ఉన్నందున కేంద్రం ఈ నిర్ణయంచేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతికై శృంగేరీ పీఠాధిపతి ఆకాంక్ష

కాలడి, మార్చి 22:ఆంధ్రదేశము తిరిగి శాంతినిలయము కాగలదని తమ ఆశీర్వాదమని శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ మదభినవ విద్యా తీర్థస్వామి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇక్కడకు విచ్చేసిన భక్తులకు తెలియజేశారు.

జగద్గురు శ్రీ శంకరాచార్యస్వామి ఇక్కడ నిర్మింపబడిన శంకర స్మారక మందిరమును ఆవిష్కరించడానికి మార్చి 5వ తేదీన కాలడికి విచ్చేశారు.

ఆ సమయమున ఉత్తర దేశము నుండి ఆంధ్ర, కర్నాటక, తమిళ, కేరళ బహు ప్రాంతములనుంచి భక్తులు విచ్చేసి జగద్గురువులకు పూర్ణ కుంభంతో స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు, జగద్గురువుకు పాదపూజలుజరిగినవి. విజయవాడ నుంచి వెళ్ళిన శ్రీ జంధ్యాల నారాయణ మూర్తి దంపతులు పాదపూజ జరిపారు.

జగద్గురు కాలడిలోని దేవాలయములను, విద్యాలయములను సందర్శించారు.

శ్రీ శంకరా చార్యస్వామి మార్చి 8 వ తేదీ శ్రీవారు విమానముగా పాల్‌ఘాట్ వెళ్ళారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళిన భక్తులలో శ్రీయుతులు జూలూరి జగదీశ్వరయ్యగుప్త, జంధ్యాల నారాయణమూర్తి, తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

తిరుపతిలో శ్రీఅన్నమాచార్య ఉత్సవాలు

తిరుపతి, మార్చి 22: తిరుపతిలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యోత్సవాలు ముగిసినవి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ కె.వి.వి. సుబ్బరాజుఉత్సవాలను ప్రారంభిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానంవారు భక్తిని పెంపొందింప చేయుటకు యింకను యెక్కువకృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అట్టి కార్యక్రమంలో శ్రీ అన్నమాచార్యుల కీర్తనలను అందరికీ అంద చేయడం ఒకటని తిరుపతిలో శ్రీ అన్నమాచార్యోత్సవాన్ని,తమిళనాడులో 'తిరువైయారులో' జరుపు శ్రీ త్యాగరాజ ఉత్సవ స్థాయిలో జరిపించాలని అన్నారు. ఆంధ్రదేశంలోని అన్ని మూలలనుండికూడ గాయకులు తిరుపతికివచ్చి ఈ ఉత్సవంలో పాల్గొనాలని కోరారు.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ ప్రసంగిస్తూ శ్రీ తాళ్ళపాకవారి సాహిత్యం అసాధారణ సాహిత్యరాశి, నిజమైన తెలుగు భాష, స్వతంత్రమైన పలుకుబడి అన్నమాచార్యుల కీర్తనలలో చూడవచ్చును. పాటలు పాడుట తెలియనివారుకూడ సాహిత్యమునకుగాను చదువుకోవచ్చును. పాటలలో పల్లవి, అనుపల్లవి చరణం.వున్నవి. కాని అన్నమాచార్యులు యెట్లు పాడేవారో తెలియదు.అతని అంతునాకు తెలియడంలేదు. 15వ శతాబ్దంలో కర్నాటక సంగీతంలో మార్పులు వచ్చినవి. అన్నమాచార్యులు సంగీత పద్ధతి మనకు తెలియదు.

సుమారు 4 అడుగుల వెడల్పు 7 అడుగుల పొడవుగల బండలను కష్టపడి తిరుమల నుండి శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు తెప్పించారు. అందులో యెటు అన్నమయ్య పాడెను అనుపద్ధతిని చెక్కినట్లు చెప్పబడు చున్నది. కాని దానిని కనుగొనుటకుసాధ్యం కాకున్నది. కాని వారి వారిష్ట ప్రకారంపాడుకోవచ్చును.

ప్రస్తుతం ఏడు లేక ఎనిమిదివేలు ప్రకటింప బడినవి. ఇంకా ఐదు, లేక ఆరు వేలుండవచ్చును. ఇంతవమాత్రంచాలు అన్నమాచార్యుడు రచనలలో సాహిత్యం ప్రధానం'అన్నారు.

తూర్పుపాకిస్తాన్ గవర్నర్‌గా డాక్టర్ హుదా నియామకం
ఇప్పటికీ ఢాకాలో కల్లోలం: రెండువారాలలో 39 మంది మృతి

కరాచి, మార్చి 22: అరాచకంతో కల్లోలితమైవున్న తూర్పు పాకిస్తాన్‌పై తన అధికారాన్ని నిలుపుకొనడానికి శతవిధాల పోరుతున్న ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న తూర్పు పాకిస్తాన్ గవర్నర్‌గా డాక్టర్ ఎమ్. ఎన్. హుదాను నియమించారు.

రెండు వారాలపాటు తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకాలో 39 మంది మృతికి కారణమైన లాటలు, గృహ దహనాలు సాగిన పిమ్మట ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత శ్రీ హుదా నియామకాన్ని గురించి ప్రకటించారు.

నేరస్థులను, ప్రజాభిమానం కోల్పోయిన అధికారులను గుంపులు చంపివేస్తున్నాయి. ఆడుపుత్తిన ఫ్యాక్టరీ కార్మికులు యజమానులను, వ్యాపారస్థులను హెచ్చు వేతనాలియ్యమని కోరుతూ వారి కార్యాలయాలలోనే ఘెరావ్ చేస్తున్నారు.

పదవీ విరమణకు పూర్వం నాలుగుమాసాలు సెలవు తీసుకున్న అబ్దుల్ మోనింఖాన్ స్థానే శ్రీ హుదా గవర్నర్‌గా నియమించబడ్డారు.

కరాచీలోని రాజకీయ, పారిశ్రామిక వేత్త శ్రీ యూసఫ్ హారూన్ రాజకీయ, పారిశ్రామిక అశాంతి నెలకొన్న పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్‌గా నియమించబడ్డారు.

ఢాకాలో శాంతి భద్రతల రక్షణకు తూర్పు పాకిస్తాన్ తూర్పు రైఫుల్స్ పారా మిలిటరీ సైనికులు , పోలీసులు ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని పాకిస్తాన్ రేడియో అన్నది.

ఢాకా అల్లరులను గురించి తూర్పు పాకిస్తానీ పత్రికలు అతి స్వల్పంగా మాత్రమే వార్తలను ప్రచురిస్తున్నాయి.

ఒక పత్రిక తుపాకి కాల్పులవల్ల గాయపడిన ముగ్గురు యువకులను, తగులబడిపోతున్న ఒక ఇంటినుంచి కొందరు స్త్రీలను గ్రామసేవక దళంవారు విడిపించారని ఒక తూర్పు పాకిస్తానీ పత్రిక అన్నది.

తూర్పు పాకిస్తాన్‌లో అధికారం కోసం సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం నియమించిన గుండాలే ఈ చర్యలకు కారకుల నివామపక్షంవారు అన్నారు.

నేషనల్ అవామీపార్టీ నాయకుడు మౌలానా భషానీ పశ్చిమ పాకిస్తాన్‌లో పర్యటన పూర్తిచేసి నిన్న తూర్పు పాకిస్తాన్‌కు తిరిగివచ్చారు.

ఆయనకు మితవాది అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్‌కు ప్రాబల్యం కోసం పోటీ యిప్పుడు తీవ్రం కావచ్చునని పరిశీలకులు తలపోస్తున్నారు.

మణిసింగ్ సహా పెక్కుమంది కమ్యూనిస్టులు జైలునుంచి విడుదలైన పిదప తూర్పు పాకిస్తాన్‌లో తమ కార్యకలాపాలను పునఃప్రారంభిస్తున్నారు.

హైదరాబాద్‌లో చెక్ ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 21: చెకస్లోవేకియా పరిశ్రమల మంత్రి లుస్టిక్ స్టానిస్లావ్ నాయకత్వాన ప్రతినిధులు మంగళవారంనాడు రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని దర్శించారు. ఈ ఫ్యాక్టరీ చెక్ సహకారంతో ఏర్పాటయింది. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీ సి. బి. రియప్ప చెక్ ప్రతినిధులకు స్వాగతమిచ్చారు.

లేఖలు:
'విద్రోహులకు వీధులు తెలుగుజాతి కర్తవ్యం

ఆర్యా, శాసనసభలో శ్రీ ఏడిసింగరావు గారు (కాం.) (ఆంధ్రప్రభ 9.3.69 పేజీ 3) కొన్ని సందర్భాలలో చరిత్రను తారు మారు చేశారా అనిపించింది.

తెలంగాణా భూములను ఆంధ్రులు తీసు కొన్నారు అని ప్రస్తావించారు. కోస్తా ఆంధ్రులేకాదు గుజరాతీలు ఇత్యాదులుకూడా నేల ఎకరాలు తీసుకుని ద్రాక్ష తోటలు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందే నిజాంసాగరు ప్రాంతంలో కొన్ని భూములు సాగుబడిలోకి తెచ్చింది కోస్తా ఆంధ్రులు. వీటివల్ల తెలుస్తున్నదేమిటంటే భూములు అమ్మేవారు అమ్మారు, కొనేవారు కొన్నారు. దీనిలో తెలంగాణా ఆంధ్రులు కోస్తా ఆంధ్రులు, గుజరాతీలు అని మనం అనుకోటమేగాని, ఆర్థిక సూత్రాలకు కట్టుబడకుండా ఉండలేము. భూములమ్మినవారు తెలంగాణీయులేకదా. అలాగే జంటనగరాలలో ఎంతమంది ఆంధ్రేతర రాష్ట్రప్రజలు వ్యాపారంలో, ఉద్యోగాలలో పరిశ్రమలలో మనను గడ సాగిస్తున్నారో మనం గమనించాలి.

వరంగల్ సంఘటనలు ప్రస్తావించి ఆంధ్రుల బానిసలుగా మనం ప్రవర్తించరాదని వరంగలు వాసులన్నారని తెలియజేశారు ఏతెలంగాణీయుడు ఇంకెవరికి బానిసగా నవసరంలేదు. బానిసగా ఉండదలచని నెవరినీ బానిసలుగా ఉంచలేదన్నది నిదానం. ఆ బానిసగా ఉంచదలు...రా తెలంగాణీయు లేకొవచ్చు, ... కావచ్చు ఏరాజకీయ... మత్ న్నాదసంస్థయో కొ... ఘటించాలిసిందే. ఈవిష... గానా భేదాలెందుకు. ... చేది ప్రజలను ... వాడుకొనే లభివృద్ధి ... ఇంకెవరు కాదు.

రాష్ట్రాలుకూడా వా... ఉన్న రోజులలో ... పడిపోయారు. ఆంధ్ర... వారి సైన్యాలనిక్కడ కొన్న తర్వాత మద్రాసు ... ఖలు చాలమంది ఇక్క... కొన్నారు. వీళ్ళలో ఎవ... పోయారో కాస్త ... ఎంతవరకుంది తెలుగు... సంస్కృతిని అలంబ... మనం వాళ్ళలో కొ... దాయాలను అల... తప్పేమీ లేదు. ద... లున్నాయి. మనలో ... లేదు.

తెలంగాణీయ... లోక్సభ్ రా... లలో సత్తె... తెలంగా... ఆం...

శ్రీ నర్సి... మార్కాప్... కలిసిపో... సవ... అం...



కుటికురా

పదివేల జనాభా మించిన ప్రతి పట్టణానికి ఒక బ్యాంకు

1970 నాటికి నెలకొల్పాలని జాతీయ పరపతిమండలి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 22: పదివేల జనాభా మించిన ప్రతి పట్టణానికి 1970 నాటికి కనీసం ఒక బ్యాంకు వుండాలని జాతీయ పరపతి మండలి నిన్నటి సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చింది.

ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం బ్యాంకింగ్ సౌకర్యాలను విస్తృతం చేయాలని అభిప్రాయపడింది.

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లకు ఋణ సౌకర్యాల నివేదికను ఈ మండలి పరిశీలించి, వాణిజ్య బ్యాంకులు రోడ్డు ట్రాన్సుపోర్టు ఆపరేటర్లకు నేరుగా ఆర్థిక సహాయం అందజేయాలని అభిప్రాయ పడింది.

వ్యవసాయం, లఘుపరిశ్రమలకు ఋణ విస్తరణ ప్రగతిని మండలి సమీక్షిస్తూ వ్యవసాయ ఋణాల లక్ష్యం రు. 325 40 కోట్లు కాగా ఆ మొత్తం రు. 100 కోట్లకు మించిందని, అయితే లఘుపరిశ్రమల ఋణాలు రు. 66 కోట్లు అని భావించింది.

ఋణాల లక్ష్యాలను సాధించడంలో స్టేట్ బ్యాంక్ ప్రముఖపాత్ర వహిస్తున్నట్లు ఈ మండలి భావించింది

వచ్చే సంవత్సరానికి రిజర్వు బ్యాంకు ఈ మండలి స్థాయీ సంఘంతో సంప్రతించి ఋణాల కేటాయింపు హెచ్చింపును నిర్ణయించాలని ఈ సమావేశం నిర్ణయించింది

బ్రెజిల్‌లో రైలు ప్రమాదం

21 మంది మృతి: 18 మందికి గాయాలు

సావోపౌలో, బ్రెజిల్, మార్చి 22: ఇక్కడకు ఉత్తరంగా సుమారు నూరు కిలోమీటర్ల దూరంలో నిన్న సంభవించిన రైలు ప్రమాదంలో 21 మంది ప్రయాణీకులు నిహతులై 18 మంది గాయపడ్డారు.

ఒక ప్యాసింజర్ రైలుకు, ఇంజను ఢీకొనడం ఫలితంగానే ఈ ప్రమాదం సంభవించిందని, ప్రమాద కారణాన్ని దర్యాప్తు చేస్తున్న అధికారులు అన్నారు.

ప్యాసింజర్ రైలు కైరాస్ స్టేషన్‌కు వచ్చినపుడు ఇంజను పాడై పోవడంతో గార్డు మరొక ఇంజిన్‌కోసం పెరూస్ స్టేషన్‌కు కబురు చేశాడని, ఈలోగా ఈరైలు ఇంజను మరావాతు కాగా అది బయలుదేరిందనీ, రెండు స్టేషనుల మధ్య ఇంజను రైలు ఢీకొన్నదనీ, శాం వ్ జొండియల్ రైల్వేసూపరింటెండెంట్ అన్నారు

రాజస్థాన్ అసెంబ్లీ బహిష్కరణ

రెండవరోజుకూడా ప్రతిపక్షాల చర్య

జైపూర్, మార్చి 22: రాజస్థాన్ అసెంబ్లీపై ప్రతిపక్షాలు సాగిస్తున్న బహిష్కరణ రెండవరోజున నేడు కూడా కొనసాగింది. ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీ హాలునలుపల తిష్ఠ వేశారు. 1967మార్చిలో జైపూర్‌లో జరిగిన పోలీసుకాల్పులపై బేరి కమీషన్ నివేదికను ఆమోదించాలన్న తమ కోర్కెను ఒప్పుకొనడానికి మార్చి 25 న అనుమతినివ్వాలని ప్రతిపక్షాలకు చెందిన 13 గ్గురు సభ్యుల కమిటీ కోరింది.

ప్రతిపక్షాలు సోమవారంనాడు అసెంబ్లీ వెలుపల ఒక ప్రదర్శన జరుపుతాయి. సాయంత్రం ఒక బహిరంగ సభకూడా జరిపి [illegible] నిరసిస్తాయి.

పట్నాయక్‌పై చర్యకు ఒరిస్సా ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, మార్చి 22: ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రులు శ్రీ పట్నాయక్, శ్రీ బీరేన్ మిత్రలపై ఖన్నా కమిషన్ తీర్పులకు అనుగుణంగా ఇతర చర్యలు తీసికోగలమని ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. అయితే సివిల్, క్రిమినల్ చర్యలలో ఏపద్ధతిని అనుసరించవలెనన్న దానిపై ఒరిస్సా అధికారులు పరిశీలిస్తున్నారు.

ఏమైనా తొందరపడి ఎట్టి నిర్ణయం తీసికొన దలచుకోలేదని ఆర్. ఎన్. సింగ్‌దేవ్ అన్నారు.

గ్రహబలం

24-3-69 సోమవారం

చైత్రశుక్ల షష్ఠి పగలు సుమారు గం 2 వరకు, సర్వకార్యములు ప్రయాణములు విడుపుగా వుంచిది. ఆ పైన రోహిణి నక్షత్రం సాయంకాలం 4—26 వరకు సాధారణ కార్యక్రమాలకు ఉపయోగం. ఆ పైన ప్రయాణాలకు మంచిది. సాయంకాలం. వర్జ్యం, దుర్ముహూర్తం అడ్డురావు. ఆయుష్మాన్‌యోగం కూడా మంచిది.

మేషం:—గృహ వాతావరణంలో సుఖశాంతులు. ఉద్రేకాలకు తావివ్వవద్దు. భూసంబంధ వ్యవహారాలు చికాకులు కలిగిస్తాయి. నిద్రాభంగం, వృత్తిలో శ్రమ.

వృషభం:—ఆదాయంకంటె ఆడంబరాలఖర్చు అధికం. కీర్తి ప్రతిష్ఠలకు లోపం రాదు. శ్రమానంతర కార్యసిద్ధి. ఉష్ణప్రకోపంవలన ఆరోగ్య భంగం.

మిథునం:—మీ మాటలే మీ శత్రువులు మీ ప్రయత్నాలలో అంతరంగిక విభేదాలు. వృత్తి ఉద్యోగ మూలక ఆదాయం ఖర్చు చేయక తప్పనిస్థితి

కర్కాటకం:—మీరు విశాల భావాలు ప్రకటిస్తారు కీర్తి పతాకలు ఎగుర వేస్తారు. ధైర్య సాహసాలతో చేసిన ప్రయత్నాలు ప్రయాణాలు ఫలిస్తాయి. కార్యసిద్ధి కలుగుతుంది.

సింహం:—వృత్తి ఉద్యోగాలలో గౌరవాభివృద్ధి, ప్రయత్న సాఫల్యం, స్థిరాస్తి వ్యవహార జయం. ప్రయాణాలు అవసరం కావచ్చు.

కన్య:—వ్యాపారంలో లాభించినట్లు భ్రమిస్తారు వృత్తి ఉద్యోగాలలో విలువ పెరిగిందను కుంటారు. కాని అసహాయ శూరత్వం హాస్యాస్పదం కారాదు శ్రమ తప్ప మిగిలేది శూన్యం.

తుల:—వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత, ఆటంకాలు, కాలయాపన, అకాల భోజనం, వాగ్వివాదంవల్ల విరోధాలు. [illegible] సాయంత్రానికి గౌరవం. ఆదాయం,

వృశ్చికం:—శత్రురోగ ఋణ బాధలంటే ఏమిటో మీరే చెప్పబోతారు. అయితే ధైర్య స్థైర్యాలు కలవారు [illegible] రాగలరు. [illegible], అవసరం. ఆశింప్ [illegible] తోసుకు పోరాదు.

ధనస్సు:—మీరు చేసే ఖర్చులు విమర్శలకు గురి కావచ్చును. ప్రయత్నాలు, ప్రయాణాలు ఫలిస్తాయి. కార్యసిద్ధి కలుగుతుంది.

మకర:—భూమిమూలాలాభ, శత్రు జయం, ఆరోగ్యం, వ్యాపారాభివృద్ధి, యత్నకార్యానుకూలం. అయితే ఎందుకో ఆలోచనలు—ఆవేదనలు వుంటాయి.

కుంభం:—మీ తెలివితేటలు ఉపయోగిస్తారు. వదలి వ్యామోహం వెన్నాడు తుంది. ఇంటబయట శత్రువులున్నా, గందరగోళం జరిగినా తొణకవద్దు. ఓర్పు అవసరం.

మీనం:—మీ నలుకుబడివల్ల పుణ్య కార్యక్రమాలునెరవేరుస్తారు. వ్యవహారాలు సాధిస్తారు. మీ పరాక్రమం పేరు ప్రతిష్ఠలను పెంచుతుంది. ప్రయత్నించి సాధించలేనిదేమీ లేదు.

విద్యార్థులు విద్యపట్ల శ్రద్ధవహించాలి

గుంటూరు క్రిష్టియన్‌కాలేజి వార్షికోత్సవంలో హితవు

గుంటూరు, మార్చి 22: ఆందోళనలపట్లకంటె విద్యార్థులు విద్యపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని విజయవాడ ఆంధ్రలయోలాకాలేజి ప్రిన్సిపాల్ ఫాదర్ డి. గార్డన్ ఇక్కడ ఆంధ్ర క్రిష్టియన్ కాలేజి 83వ వార్షికోత్సవం సందర్భంలో జరిగిన విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ హితవుచెప్పారు.

అమెరికాలో గెటిస్‌బర్గ్ కాలేజి ప్రొఫెసర్ హెరాల్డ్ ఏ. డంకెల్ బర్గర్ అధ్యక్షత వహిస్తూ యువకులు దూరదృష్టితో యోచించి నడుచుకోవాలని సలహా ఇచ్చారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జి. థామస్ నివేదిక సమర్పించారు.

శ్రీ జి. ఎల్. డిస్ని, గుంటూరు బిషప్ రైట్. రెవ. ఇగ్నాషియస్ ముమ్మడి, రెవ.ఆర్.జి. డెక్సెటర్ శుభాకాంక్షలు అందజేశారు.

శ్రీ పి. ఎస్. సోమయాజులు అతిథులను పరిచయం చేశారు.

డాక్టర్ ఎస్. జెజాక్ స్వాగతం చెప్పారు. శ్రీమతి ఎం. ఎస్. థామస్, డాక్టర్ ఎస్. జె. గ్లాట్జ్ బహుమతుల ప్రదానం గావించారు.

డాక్టర్ పి. ప్రభుదాస్ వందనసమర్పణచేశారు

నైఋతి ఆఫ్రికా పరిపాలనాధికారం

ఐ. రా. స, న్యూయార్క్, మార్చి 22: నైఋతి ఆఫ్రికా పరిపాలనాధికారాన్ని మిత్రరాజ్య సమితికి అప్పగించవలసినదిగా భద్రతా సంఘం నిన్నరాత్రి దక్షిణాఫ్రికాను కోరింది. దీనికి అంగీకరించనిపక్షంలో దక్షిణాఫ్రికా అవసరమైన 'చర్యల'ను తీసుకోవలసి వుంటుందని భద్రతా సంఘంలో ఆరు ఆఫ్రికన్ రాజ్యాలు, ఆసియా, లాటిన్ అమెరికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం పేర్కొన్నది.



విజయవాడలో ఆకాశవాణి ఉగాదిపండుగ సందర్భంగా నిర్వహించిన కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులు

యు.పి.నుండి త్వరలో గోపాలరెడ్డికి బదిలీ?

ధర్మవీరతోపాటు మరికొన్ని రాష్ట్రాల గవర్నర్ల పదవులలో మార్పులు

న్యూఢిల్లీ, మార్చి 22: గవర్నర్ ధర్మవీరను బెంగాల్‌నుంచి తరలించడానికి కేంద్రం ఒకవైపు ప్రయత్నిస్తున్న సమయంలో ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నుండి తమ గవర్నర్లలో మార్పు అవసరమని సూచనలు వచ్చినట్లు తెలుస్తున్నది. ఒరిస్సా, బీహార్ మైసూరు, యు. పి రాష్ట్రాలు ఇందులో ఉన్నవి.

ధర్మవీర బదిలీఖాయమని తేలిపోయింది. అయితే బెంగాల్‌కు వెళ్ళడానికి మైసూరు గవర్నర్ పథక్‌కు ఇష్టంలేదు. కాని మైసూరుకు వెళ్ళడానికి ధర్మవీరకు మాత్రం అభ్యంతరం లేదట.

బీహార్ గవర్నర్ శ్రీ కనుంగో స్వయంగా బాధ్యతలనుండి తప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కాని ఆయనను పదవినుండి తొలగించే బదులు మరొక రాష్ట్రానికి బదిలీ చేయవచ్చు. ఒరిస్సా గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. అన్సారీ విషయంలో బెంగాల్ ఫ్రంట్ మంత్రివర్గానికి అభ్యంతరం లేదట. కేంద్రం సూచించిన పేర్లు అన్నిటిలోను అన్సారీ బెంగాల్ ప్రభుత్వానికి ఆమోద యోగ్యంగా ఉన్నదని తెలుస్తున్నది.

గవర్నర్ల పదవుల మార్పులు, చేర్పులలో శ్రీ గోపాలరెడ్డి పేరుకూడా వినిపిస్తున్నది. యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త ప్రధానిని కలుసుకొని తమ రాష్ట్రానికి మరొక గవర్నర్‌ను నియమించాలని సూచించారట. ఈపరిస్థితిలో గోపాలరెడ్డి బదిలీ కూడా ఖాయం.

త్వరలో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ రహస్య సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 21: పార్టీ, పార్టీ కార్యవర్గం, స్థాయీ సంఘాలు పనిచేసే తీరును గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ త్వరలోనే రహస్యంగా సమావేశం జరిపే అవకాశం కనిపిస్తున్నది.

ఇటువంటి సమావేశం జరపాలని పలువురు సభ్యులు సూచించడం జరిగింది. వీరు పార్టీ, మంత్రులు పార్లమెంటులో పనిచేస్తున్న తీరును గురించి విమర్శించారు. శ్రీమతి ఇందిరాగాంధి లేనందున ఆమె స్థానే సమావేశానికి అధ్యక్షత వహించినట్టి శ్రీ మురార్జి దేశాయ్ ఈ సూచనకు అంగీకరించారు. ఈ సూచనను శ్రీమతి గాంధికి తెలియజేసి, పలువురు సభ్యులు హాజరుకావడానికి వీలుగా ఒక సెలవు రోజున ఈ సమావేశం ఏర్పాటు చేసేటట్లు ఆమెను అంగీకరింప జేయాలని కూడా నిర్ణయించారు.

వ్యవసాయంపై సంపద పన్నును గురించి శ్రీ మురార్జీ ఒక అంశాన్ని స్పష్టంచేస్తూ, మొదటచేసిన ప్రతిపాదనల ప్రకారం ఈపన్ను వచ్చే సంవత్సరం మాత్రమే అమలులోనికి రాగలదని, కనుక దీనిని వాపస్ ఇచ్చే ప్రశ్న ఉత్పన్నం కాబోదని అన్నారు.

మంత్రిత్వ శాఖలకు అనుబంధంగా ఉన్న స్థాయీ సంఘాల సభ్యులు అనేకులు, మంత్రులు వీటిని ఖాతరు చేయటంలేదని వారు స్థాయీ సంఘాల సమావేశాలకు, ఆఖరుకు పార్టీ సమావేశాలకు కూడా హాజరు కావడంలేదని, ఆరోపించారు.

విజయవాడ శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మార్చి 23 వ తేదీ రాత్రి గం. 7—30 లకు ఆంధ్ర ఆర్ట్సు థియేటర్‌వారు 'ఇన్‌స్పెక్టర్ జనరల్' నాటకాన్ని ప్రదర్శిస్తారు.

తాను నడుపుతున్న గూడ్సు రైలుక్రింద పడి డ్రైవరు మృతి

మంగళగిరి, మార్చి 22: గుంటూరు నుంచి విజయవాడవైపు వస్తున్న గూడ్సు రైలుబండి డీసిల్ ఇంజన్ డ్రైవరు శ్రీ ఆర్. వి. చలం (35) బండి నెమ్మదిగా నడుస్తున్న సందర్భంలో మంగళగిరి — నంబూరులమధ్య కాజ హాల్టు సమీపంలో నేటి ఉదయం దాదాపు గం. 8 లకు బండి నుంచి దిగి రైలుక్రిందపడి మరణించినట్లు తెలియజేయబడింది.

విజయవాడకు చెందిన గూడ్సు బండి డ్రైవరు చలంకు భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు.

విజయవాడనుంచి మరో రైలుఇంజన్‌వచ్చి గూడ్సు బండిని విజయవాడ తీసుకునెళ్ళింది. రైల్వే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

లారీక్రిందపడి ఒకని మృతి

బందరు - చల్లపల్లిరోడ్డుమీద

మచిలీపట్నం, మార్చి 22: 17 మధ్యాహ్నం కాలేఖాన్ పేట ప్రాంతంలో బందరు—చల్లపల్లి రోడ్డుమీద లారీ తన మీదుగా పోవడం వల్ల మచిలీపట్టణానికి చెందిన బుద్దగిరి కోటయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. ఇనుగుదురు సబ్ ఇన్‌స్పెక్టర్, బందర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావుదర్యాప్తు చేస్తున్నారు.

ఆర్. టి. సి. బస్సు లారీని ఢీకొనగా 20 మందికి గాయాలు

మంగళగిరి, మార్చి 22: ఇక్కడికి సమీపంలో ఉన్న కంతేరు డొంకవద్ద 16న ట్రంక్‌రోడ్డు మీద ఒక ఆర్. టి. సి. బస్సు, లారీని ఢీకొన్న ఫలితంగా 20 మంది గాయపడ్డారు. వీరిని గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. మంగళగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

లారీ-కారు ఢీకొని నలుగురికి గాయాలు

శ్రీకాకుళం, మార్చి 22: 17 వ శ్రీకాకుళం పాత చెక్‌పోస్టు గేట్‌వద్ద నాగావళిబ్రిడ్జి మీదనుంచి వస్తున్న ఒకలారీ రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు కారును ఢీకొని పక్కనున్న తా[illegible] కాఫీక్లబ్‌లోకి దూసుకుని వెళ్ళిపోయింది. దీని ఫలితంగా కాఫీ క్లబ్‌లో నలుగురు వ్యక్తులకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

మరొకలారీ అక్కడ ఆగి అందులో వున్న ఒక క్లీనరు కాఫీ త్రాగడానికి ఈ కాఫీక్లబ్బులోకి రాగా ఈ ప్రమాదానికి గురియై హాస్పిటల్‌లో మరణించాడు. మిగతాముగ్గురు హాస్పిటల్లో చేర్చ బడ్డారు.

ఆర్. టి.ఓ. గారు మాత్రం సురక్షితంగానే ఉన్నారు.

ఈ ప్రమాదం నిన్న ఉదయం 8—30 గంటలకు జరిగినది. ఒక గంట వరకు 12 బస్సులు—6 లారీలు—ఇరుపక్కల వదలకుండా వుండిపోవలసి వచ్చినవి.

బొంబాయిలో రు1.19కోట్ల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి, మార్చి 22: ఇండియాలో ఇంతకు పూర్వమెన్నడూ కని విని ఎరుగనంతటి దొంగ బంగారాన్ని పెద్ద ఎత్తున [illegible] స్వాధీనం చేసుకున్నట్లు ఇక్కడ మహారాష్ట్ర అవినీతి నిరోధక శాఖకు దక్కింది.

ఈశాఖ ఉద్యోగస్థులు నేటి తెల్లవారు జామున బొంబాయిలో శ్రీమంతులు నివసించే ఒక ప్రాంతంలోవున్న రెండు కార్లలో గల రు. 1.19 కోట్ల విలువ చేసే 55 వేల తులాల దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ బంగారాన్ని పెద్ద ఎత్తున దొంగతనంగా రవాణా చేస్తున్న సమాచారం అందిన కొద్ది నిముషాలలోనే అవినీతి నిరోధకశాఖ సిబ్బంది సెంట్రల్ బొంబాయిలోని పంచశీల్ పార్కులో గల ఈ రెండు కార్లను పట్టుకున్నారు.

ఈకార్లలో బంగారం దాచిన 55 'జాకెట్లు' పట్టుబడినవి. ఒక్కొక్క జాకెటులో 10 బంగారం బిస్కెట్లువున్నవి. ఒక్కొక్క బిస్కెట్ బరువు 10 తులాలు.

అవినీతి నిరోధకశాఖ రెండేళ్ళక్రితం కట్టి దాడులు ప్రారంభించింది. ఇది 77వ దాడి. నేటి దాడితో ఈశాఖ ఇంత వరకు మొత్తం రు. 10.5 కోట్ల విలువచేసే దొంగ బంగారాన్ని పట్టుకున్నది.

నేటి దాడి అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ శ్రీ సి. బి. వి. సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది.

నంబూద్రిపాద్ తూర్పుయూరప్ పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 22: కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ బహుశ వచ్చే నెలలో తూర్పుయూరప్ దేశాలలో పర్యటన జరుపవచ్చు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన పిదప ఇది సాధ్యం కాగలదని అనుకుంటున్నానని శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

విదేశ పర్యటనకు కేంద్రం నుంచి అనుమతిపత్రం ('పి' ఫారం) లభిస్తుందనే నమ్ముతున్నారా అని ప్రశ్నించగా "గత యేడాది కథ పునరావృత్తం అవుతుందో కాదో వేచిచూద్దాం" అని అన్నారు ఆయన.

శ్రీ నంబూద్రిపాద్‌కు కేంద్రం గత యేడాది ఈ అనుమతి పత్రం ఇవ్వలేదు.

ప్రధానితో శ్రీ కొండా లక్ష్మణ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 22: ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా సమస్యపై నేడు రెండు రోజులకనూడా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చించారు.

తెలంగాణా ప్రాంతానికి ఆంధ్రలో అంతర్భాగంగా ప్రాంతీయ స్వపరిపాలన ప్రతిపత్తి ఇవ్వాలని శ్రీ లక్ష్మణ్ వాదిస్తున్నారు.

ఈ సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకొనాలని శ్రీ కొండా లక్ష్మణ్ ప్రధానిని కోరినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఆదేశంఫలితంగానే తెలంగాణా ఇప్పటి ఆంధ్రప్రదేశ్‌లో చేరిందని, ఆ ప్రాంతం ప్రజలు వ్యతిరేకిస్తున్నా కేంద్రం వగైరాలు శిరసావహించి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం జరిగిందని శ్రీ కొండా లక్ష్మణ్ అభిప్రాయ పడుతున్నారు.

ఆయన వెంట ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు కూడ వున్నారు.

హైదరాబాద్‌లో నిషేధాజ్ఞల పొడిగింపు

హైదరాబాద్, మార్చి 22: జంటనగరాలలో నిషేధాజ్ఞలను పట్టణ పోలీసు కమిషనర్ నేడు మరొక వారంరోజులు— మార్చి 23 నుంచి 29 వరకు పొడిగించారు.

మిశ్రా నాయకత్వ సమస్యపై లోక్‌సభలో గందరగోళం

1 వ పేజీ తరువాయి

జనరల్ ను ప్రభుత్వం లేదా పార్లమెంటు మాత్రమే సంప్రతించవచ్చు. బోర్డు నిర్ణయం చిక్కులు కల్పిస్తుందని తెలుసుకున్నప్పుడు కాంగ్రెస్‌కు బదులు ప్రభుత్వమే అటార్నీ జనరల్‌ను సంప్రతించాలని నిర్ణయించబడినది." అన్నారు శ్రీ వాజపేయ్.

ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం కాకముందు గైకొనబడినదాకలేక తరవాత గైకొనబడిదా అని కూడా శ్రీ వాజపేయ్ ప్రశ్నించారు.

"అందరిలాగే శ్రీ మిశ్రా కూడా ఒక భారత పౌరుడు. శ్రీ మిశ్రావలెనే ఏ ఇతర వ్యక్తి అయినా అవినీతి ఆరోపణలపై ఎన్నికలకు అనర్హుడుగా నిర్ణయించబడితే, వారి విషయంలో కూడా ప్రభుత్వం, అటార్నీ జనరల్‌ను సంప్రతిస్తుందా? పార్టీ సభ్యుని రక్షించడంకోసం అటార్నీ జనరల్‌ను సంప్రతించ బూనుకోవడం అధికారాన్ని దుర్వినియోగం చేయడమేకాగలదు" అని శ్రీ వాజపేయ్ విమర్శించారు.

అవినీతికి పాల్పడినాడని రాష్ట్ర హైకోర్టు శ్రీ మిశ్రాపై తీర్పు ఇచ్చినప్పటికి ఆయనను మధ్యప్రదేశ్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి గవర్నర్ ఆహ్వానించే విషయమై అటార్నీ జనరల్ సలహా తీసుకునే ధోరణిని లోక్‌సభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

తీవ్రమైన వాదోపవాదాలు చెలరేగగా స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి అనేకసార్లు మధ్యలో జోక్యం కలిగించుకోవలసి వచ్చింది. ఒకదశలో శ్రీ సంజీవరెడ్డి, ఇటువంటి తీర్పు సందర్భంగానే మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి 24 గంటలలో పదవికి రాజీనామా ఇచ్చారని సభవారికి జ్ఞాపకం చేశారు. ఇటువంటి సందర్భాలు ఇంకా తనకు తెలుసునని ఆయన అన్నారు.

శ్రీ మిశ్రా అనర్హతల విషయంలో రెండు అభిప్రాయాలున్నకారణంగా ప్రభుత్వమూ, రాష్ట్ర గవర్నరూ కూడా అటార్నీ జనరల్ సలహా తీసుకోవలసి వచ్చిందని హోంమంత్రి శ్రీ వై. బి. చవన్ తెలియజేశారు.

"శాసన సభ్యుడుగా శ్రీ మిశ్రా తన యోగ్యతలను కోల్పోవడంవలసనే జరిగేదికాదని రాష్ట్ర న్యాయశాఖ గవర్నర్‌కు సలహా ఇచ్చింది. ఈవిషయంలో ఇంకా చిక్కు లేకుండా కునే తలంపుతో గవర్నర్ అటార్నీ జనరల్‌ను సంప్రదించవలసివచ్చారు" అని శ్రీ చవన్‌చెప్పారు.

లక్ష్మణ్ రాజీనామా చేస్తారా?

(1 వ పేజీ తరువాయి)

వల్ల తెలంగాణా రక్షణలను తు.చ. తప్పకుండా అమలు జరిపి తీరవలెనని ప్రభుత్వం కైకొన్న నిర్ణయాన్నే ప్రజలు శంకించు పరిస్థితిని తెచ్చిపెడుతున్నదని వీరు భావిస్తున్నారు.

'మాకు ప్రత్యేక తెలంగాణా కావాలి' అని యువకుల జట్లు చేయు నినాదాలతో దిక్కులు పిక్కటిల్లిపోతున్నవి. తెలంగాణా మంత్రులు, కేంద్ర మంత్రులు ప్రసంగించిన అన్ని సభలలోనే ఈ నినాదాలు చేయబడు చున్నవి. ఒక్కొక్కప్పుడు టొమాటోలు ఎగ్గెరాలు వక్తలపై విసరబడడం కూడ కద్దు.

నగరంలో ఎక్కడ చూచినా 'ప్రత్యేక తెలంగాణా' నినాదాల పోస్టర్లు అతికించబడిన షెడ్లు. ఈషెడ్లలో యువతులు, యువకులు జట్లుజట్లుగా ప్రత్యేక తెలంగాణా కోసం నిరాహారదీక్షలు జరుపుతున్నారు.

ఈ నెల రెండవవారంలోనే ఒక రోజున మంత్రి పదవికి రాజీనామా యివ్వడానికి శ్రీ లక్ష్మణ్‌బాపూజీ సిద్ధపడ్డారని, అప్పట్లో శాసనసభ సమావేశాలు జరుగుతూ ఉండడం వల్లనూ, అసలే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేయడానికి ఇష్టం లేకపోవడం వల్లనూ ఆయన ఆనాటి ప్రయత్నాన్ని విరమించుకున్నారని కొన్ని వర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీ కొండాలక్ష్మణ్ రాజీనామా చేయడమే సంభవిస్తే అది ప్రత్యేక తెలంగాణా వాదులకు పెద్ద పండుగే. ఆయన ఒక్క రోజులో శూరుడు, వీరుడూ, ధీరుడూ అయిపోతారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులతో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణా వాదం క్రమశః విద్యావంతుల మద్దతును సంపాదించుకుంటున్నది. శ్రీ కె. వి. రంగారెడ్డి కూడ అటు మొగ్గడం వల్ల వాదానికి బలం చేకూర్చింది. దీనికితోడు శ్రీ ఎస్.బి. రంగా వంటి ఆంధ్ర నాయకులు సమర్థించడం వల్ల మరింత పుష్టి చేకూరింది.

ఆంధ్రప్రదేశ్ రెండుగా చీలిపోకుండా వుండాలంటే శ్రీ లక్ష్మణ్ ప్రతిపాదన ఒకటే యిప్పట్లో శరణ్యమని, కేంద్రము, రాష్ట్రము ఈ ప్రతిపాదనను ఆమోదించాలని యెడల శ్రీ లక్ష్మణ్‌బాపూజీ రాజీనామా తప్పనిసరి కావచ్చునని శ్రీ లక్ష్మణ్‌బాపూజీ సన్నిహితవర్గాలవారు అంటున్నారు.

నగరంలో సభలు-సమావేశాలు

కేంద్ర వ్యవసాయ, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి హైదరాబాదు చేనేత కార్మికుల కేంద్ర సహకార అసోసియేషన్ అధ్వర్యాన 15వ అఖిలభారత చేనేత వారాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ ఉదయం 9—30 గంటలకు నారాయణగూడాలోని 'విఠల్‌హౌస్'లో అమ్మకాలను ప్రారంభిస్తారు.

మంగళగిరిలో జూనియర్ కాలేజికి అవకాశం

మంగళగిరి, మార్చి 22: స్థానిక హయ్యర్ సెకండరీస్కూలును యిన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం [illegible], గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి పరిశీలించి 1969 జూన్ నుండి జూనియర్ కళాశాలగా మార్చడానికి సిఫార్సు చేయగలమని అన్నారు. (మ. వి.)

ప్రత్యేక తెలంగాణా భూస్వాముల నినాదం

రంగారెడ్డి ప్రకటనపై మార్క్సిస్టు నాయకుని విమర్శ

హైదరాబాద్, మార్చి 22. ప్రత్యేక తెలంగాణానినాదంతెలంగాణాలో ఉంటున్నబడాజాగీర్దారుల భూస్వామ్యవాదుల వాదమని రాష్ట్ర శాసనసభలో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"మహారాష్ట్ర మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి, తెలంగాణాలో ఉన్న భూస్వామ్యవాదులకు ప్రముఖ ప్రతినిధి అయిన శ్రీ కె.వి.రంగారెడ్డి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని ఒక ప్రకటన చేశారు. వీరే నెలరోజుల క్రితం ఒక ప్రకటనచేస్తూ ప్రత్యేక తెలంగాణాకు తాము వ్యతిరేకమని రక్షణలను అమలు పరచాలనిమాత్రమే తాము కోరుతున్నామని పేర్కొన్నారు. ఆయన శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని ఆకాశానికెత్తుతూ ప్రశంసించారు. ఆయనను బలపరచాలని సలహా కూడాచెప్పారు. ఇప్పుడు ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో కొంత మార్పు కనిపించడంతో ఆయన ఈ అవకాశాన్ని వాడుకుంటున్నారు. ఇది ఆయన రాజకీయ అవకాశవాద తత్వానికి నిదర్శనం. తన తరగతికి, తన వర్గానికి చెందిన వారికి రక్షణ కల్పించాలనే ఆయన రాజకీయ ఎత్తుగడకు తార్కాణం కూడా".

"ఆంధ్ర మహాసభ కాలంలో ఆయన రాజకీయ రంగంలో ప్రవేశించినప్పటినుంచి మంత్రి వర్గం నుండి తప్పుకున్నప్పటి వరకూ తెలంగాణా భూస్వాములు, జాగీర్దార్ల కోసమే పాటుపడ్డారు. గతంలో మాదిరిగానే, ఇటీవల ఆయన చేసిన ప్రకటనలో అటువంటి అభిప్రాయాలే ప్రతిబింబించాయి".

"ప్రత్యేకతెలంగాణా నినాదం తెలంగాణాలో ఉంటున్న పాత భూస్వామ్య వాదుల వాదం. అధికారంకోసం కాంగ్రెస్‌లో విభిన్నవర్గాలమధ్య ఏర్పడిన సంక్షోభపరిస్థితిని ఆసరాగా తీసుకుని ఈనినాదం తిరిగి తలెత్తింది. ఇది తెలంగాణా ప్రజలకు సహాయపడదు. ప్రాంతీయ అసమానత్వాన్నితొలగించదు. కాకపోగా తెలుగు ప్రజల సమైక్యాన్ని భగ్నం చేస్తుంది తెలంగాణావంటి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి యావత్తు తెలుగుజాతియొక్క సమైక్య కృషి అవసరం".

"ఇరవై ఏళ్ళుగా కాంగ్రెస్ బూర్జువా పరిపాలన వల్లనే నిరుద్యోగ సమస్య, ఆర్థిక సంక్షోభం, ప్రజలలో అసంతృప్తి ఏర్పడ్డాయి. ఈ భూస్వామ్యవాద శక్తులు ప్రజలలో ఏర్పడిన ఈ అసంతృప్తిని ఆసరాగా తీసుకుని ప్రజల దృష్టిని వర్గ రాజకీయాలవైపు మళ్లించాలని చూస్తున్నాయి. స్వార్థపరులైన ఈ రాజకీయ నాయకుల ఘాటి కలలు నిజమైతే తిరిగి పాత భూస్వామ్య విధానాన్ని ప్రవేశ పెట్టాలని తహతహలాడుతున్నారు. అయితే చరిత్రపునరావృత్తం కాబోదని ఈ సందర్భంలో స్పష్టీకరించక తప్పదు."

"నైజాంపాలనపై ఆంధ్ర సోదరుల సహకారంతో జరిపిన పోరాటం ఫలితంగా విశాలాంధ్రలో ప్రజారాజ్యం అవతరించడానికి దారితీసింది. అయితే ఫలితం ఏమంటే విశాలాంధ్ర సిద్ధించింది. కాని ప్రజారాజ్యం ఇంకా ఏర్పడలేదు."

"నాలుగు కోట్ల తెలుగు ప్రజలు ఈఉద్యమాన్ని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌బూర్జువా ప్రభుత్వంపైకి మళ్లించి ప్రజారాజ్య అవతరణకు కృషి చేయడమే మిగిలింది. వెనుకబడిన ప్రాంతాలతోసహా ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అదొక్కటే మార్గం. ప్రత్యేక తెలంగాణాకోసం పాత చరిత్రను తిరిగి నడిపించడంవల్ల ప్రయోజనంలేదని ఈ సందర్భంలో స్పష్టీకరించకతప్పదు''.

ఏలూరు, మార్చి 22: మార్చి నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలో పంపిణీకై 385 టన్నుల పంచదార కేటాయించబడినట్లును, ఫిబ్రవరి నెలలో పంపిణీ చేయబడిన విధంగానే ఈనెలలోకూడా పంపిణీ జరుగగలదని జిల్లా రెవిన్యూ ఆఫీసరు ఒక ప్రకటన చేశారు.

విద్యార్థుల అలజడిపై దర్యాప్తుకు కేంద్ర విద్యామంత్రి తిరస్కృతి

పార్లమెంటుసభ్యులు, వైస్‌ఛాన్సలర్లతో చర్చలు జరపనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 22: దేశంలోని విద్యార్థులలో ప్రస్తుతం చెలరేగుతున్న అశాంతి, ఆందోళనపై దర్యాప్తు చేయడానికి ఉన్నతాధికార కమిటీని ఏర్పాటు చేయాలన్నవిజ్ఞప్తిని త్రోసిపుచ్చుతూ కేంద్ర విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు అందుకు బదులు, ఈతరుణంలో ఏమిచేయాలోతెలుసుకొనడానికై విద్యార్థి నాయకులతో, పార్లమెంట్ సభ్యులతో, వైస్—ఛాన్సలర్లతో, కళాశాల ప్రిన్సిపాల్‌లతో త్వరలో చర్చలు ప్రారంభించనున్నట్లు నిన్న లోక్‌సభలో తెలియజేశారు. నిన్న లెజిస్లేచర్ వ్యవహారాలను అవతల పెట్టి లోక్‌సభ విద్యార్థుల అలజడిపై చర్చించింది. విద్యార్థి సంఘాల ఏర్పాటుకు, కేంద్ర యూనివర్సిటీల సంస్థలలో వారికి ప్రాతినిధ్యం ఇవ్వడానికి వీలు కల్పించే శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి.) బిల్లును చర్చించడానికి లోక్‌సభకు అవకాశం వచ్చింది. చర్చ అసమగ్రంగా జరిగింది. కాని మరొక రూపంలో దానిని చర్చించారు. ఇప్పటికే ఎన్నో కమిటీలు ఉన్నకారణంగా ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలన్నఅభ్యర్థనను మంత్రి తిరస్కరించారు. న్యూఢిల్లీలో సమావేశమయ్యే వైస్—ఛాన్సలర్లతో ఆయన ఈ సమస్యపై చర్చిస్తారు. ఈసమావేశాల వలన భవిష్యత్తులో ఆచరణ యోగ్యమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి వీలుకల్గుతుంది. ఈ సమస్యలను విద్యాశాఖ ఒక్కటే రూపుమాపలేదు. ఈసమస్యలలో ఒకటి నిరుద్యోగం. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజల తోడ్పాటు అవసరం అన్నారు శ్రీ రావు.

ఒంగోలులో వసంత నవరాత్రుత్సవాలు

శ్రీ కామకోటిస్వామిచే ప్రారంభం

ఒంగోలు, మార్చి 22: శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి, జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామివారు యిక్కడ మార్చి 19 వ తేదీ నుండి వసంత నవరాత్రములు జరపడం ప్రారంభించారు. ఈ ఉత్సవాలు చక్కగా జరగడానికి సంతపేటలోని శ్రీ గొల్లపూడి శివరామయ్య భవనంలో అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. రాత్రిపూజల అనంతరం శ్రీ స్వామివారు మాట్లాడారు. శ్రీ స్వామివారికి అద్దంకి గేటువద్ద పుర ప్రముఖులు, భక్తబృందం పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు. పరిసర ప్రాంతాలనుండి అనేక మంది ప్రజలు వచ్చి పూజా కార్యక్రమాలను దర్శిస్తూ, తీర్థప్రసాదాలుతీసుకుంటున్నారు.

గవర్నర్ ప్రసంగానికి స్వస్తి

న్యూఢిల్లీ, మార్చి 22: శాసనసభలో గవర్నరు ప్రసంగం చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ సూచించారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ విధానాలను వివరించే ప్రకటనను ముఖ్యమంత్రే చేయవచ్చును. మనమెందుకు బ్రిటిష్ విధానాన్ని అనుసరించాలి' అని అన్నారు ఆయన.

"ఆవిధంగా చూస్తే అసలు గవర్నరుపదవే అనవసరమని ఒక విలేఖరి అన్నారు. "అది అనవసరమే" అన్నారు సింగ్‌దేవ్.

వచ్చే ఏడుకూడా మూడుపంటల పథకం

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు ప్రకటన

ఏలూరు, మార్చి 22: పశ్చిమ గోదావరి జిల్లాలో వచ్చే సంవత్సరం కూడా మధ్యపంట, మూడు పంటల ప్రయోగాత్మక పథకం కొనసాగింపబడగలదనీ, మధ్యపంట పండించిన రైతులకు దాళ్వాపంట విషయంలో ప్రాధాన్యం ఇవ్వబడుతుందనీ ఈ సందర్భంలో రైతులు తమ బ్లాకు ప్రాంతాలలోని బి. డి. ఒ. లకు దరఖాస్తులు అందజేయాలనీ జిల్లా కలెక్టరు శ్రీ కె.సుబ్రహ్మణ్యం 20న ఒకప్రకటనలో తెలియజేశారు. (వ. వి.)

వల్లభాపురంలో అగ్నిప్రమాదం

ఈమని, మార్చి 22: వల్లభాపురం గ్రామంలో మార్చి 18 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 14పూరిళ్ళు, 2 పశువులపాకలు 20 గడ్డివాములు దగ్ధమైనాయి. తెనాలి, గుంటూరుల నుండి అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను అదుపులోనికి తీసుకు వచ్చాయి. అగ్నిబాధితులకు రు. 600 లు గ్రాంటు మంజూరు చేయబడింది. (మ. వి.)

లక్ష్మీ శ్రీనివాస ట్రావెల్ సర్వీసు

55 రో. బదరి, కాశ్మీరు, కేదార్, కాశీ, గయ ద్వారకలు, కలకత్తా, ఢిల్లీ, బొంబాయి మొ.
31—5—69 వ తేదీ విజయవాడనుండి రయిల్వే స్పెషల్ క్యారేజీలు బయలుదేరును.
2 పూ. భోజనము, కాఫీ, టిఫిన్‌లతో 1 వ తరగతి పూర్తి బర్తు 1475/— రూ
" " " జనతా క్యారేజి పడక వసతితో 675/— రూ
" " " స్నాన, వంటగదుల, వసతిగల టూరిస్టు క్యారేజికి 725/— రూ
టిక్కెట్టు కోరు వారు టి 1 కి 50/— రూ అడ్వాన్సు పంపగలరు.
పూర్తి వివరములకు : వి. సి. రామయ్య, P.P: 4829 P.P: 3704
గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ—2.



ముఖ వర్చస్సును సౌమ్యమైన రక్షణను తక్షణ హాయికి మనోహరమైన సువాసనకు... కుటికురా



కుటికురా
కుటుంబానికంతటికీ అనువైన ప్రయోజనకరమైన టాల్కం పౌడరు

సంగ్రహ ప్రకటనలు

MEDICAL

వైద్య రీత్యా స్త్రీ సమస్యలు: పంజాబు బోర్డులో హోమియోపతీ డాక్టర్ రిజిస్ట్రేషను గురించి ఉచిత ఫోల్డరుకు వ్రాయండి
Punjab Academy Fazilka (Punjab)

కావలెను

అతి తక్కువ ధరకు సిల్కు, కాటన్ జంపరానాలకు చక్క దుప్పట్లకు అనుభవం గల కమీషన్ ఏజంట్లు కావలెను.
వివరములకు :
శ్రీ వల్లీ టెక్సుటైల్స్, భవానీ పోస్టు.

ది భారత్ గ్రనైట్స్ (ప్రై) లి. 1815/1, వినాయక్ బిల్డింగ్ సంపిగెరోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు—3.

అనంతపురం జిల్లాలోని ఏరువురాళ్ళుమాకు కావలసిన సైజులలో ఫీల్డు, డ్రెస్సింగ్ చేసి, ఒక సంవత్సరానికి ఒక లక్ష ఘనపుటడుగులు సప్లయిచేయు కాంట్రాక్టర్ల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

మహాఫ్యాంటెన్ కలాలకు బాల్‌పాయింట్లు వగైరాలకు, తీరిక వేళలలో నెలకు రు. 180 నుంచి రు. 300 వరకు లేదా కమీషన్ మీద ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, శాంపిల్ సెట్టుకు వ్రాయండి
Anglo American Stores (APV) (Regd) P.B. 1122, Delhi-6

ఇంగ్లీషు టైపు బాగా చేయగల గుమాస్తా కావలెను. జీతం వివరములతో వ్రాయండి. వయస్సు 27 సం.పైన. బాక్సు నం. 2565, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

జింపకానాలు, ప్రక్కదుప్పట్లు, సిల్కు గుడ్డలకు మంచి షరతులమీద ఏజంటు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి. అలెగ్జాండర్ టెక్స్‌టైల్స్, భవాని పోస్టు, (వయా) ఈ రోడ్డు ద. ఇండియా.

వైద్యము

బుడ్డలు హైడ్రోసెల్) 1930 సం. నుండి మందులవలన బాగుచేస్తున్నారు. యుస్. ఏ. వరీము అండ్ సన్స్ ఆస్పత్రి. మార్కెట్టు, విజయనగరం.

సత్తువుందా ? డా. సూరత్‌కర్ "ఆంటి స్టార్వక్ సెట్టు" వాడి చక్కగా నూటా వుండి అనేకులు లాభపడ్డారు. RAMAKANT BROS. 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

డా॥ కాశీ లివర్‌కేర్ — ప్లీహ లివర్ అండ్ స్త్రీ వ్యాధులకు, అనాసలకు.
డా. కాశీ మెడిసిన్ హౌస్, కాళ్ళకూరి శీతారామయ్య), గుడివాడ.

EDUCATIONAL

తెలుగుభాషయందే హోమియోపతి వైద్య శాస్త్రమును తపాలాద్వారా నేర్చుకొని డాక్టర్ అవండి. వివరములు ఉచితముగా పంపబడును.
ది రెక్టరు,
కర్నాటక హోమియోపతి కాలేజి, నం. 61,11 వ మెయిన్‌రోడ్డు, 13వ క్రాస్ మల్లేశ్వరం, బెంగుళూరు 3.

WANTED

టెలిఫోను, వైర్‌లెస్ ఆపరేటరు గను, స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, ఉద్యోగములుచేయుటకు, ట్రెయినింగ్ ఈ కాలేజీలో సంపాదించండి. వివరములకు విద్యార్హతలు తెలుపుచు 50 పై. పంపండి. స్టయిపండు కలదు
Indian T. T. College (Recognised) 4/18 Brodipet, Guntur-2.

పుస్తకములు

డ్రాయింగ్, పెయింటింగ్ గైడ్ కంప్లీటు గైడు 400 చిత్రములతో ఫ్రీహాండ్ డ్రాయింగు, ఓబ్జెక్ట్‌ను, కమర్షియల్ ఆర్టు, సైన్ బోర్డు, కలర్ స్కీములతో పెయింటింగు యితర డ్రాయింగ్ పనులు నేర్చుకొనవచ్చును ధర రు 6— పోస్టేజి రు. 1—25. వివరములకు:
ILFA BOOK DEPOT (AP) Rafat ganj Aligarh (U.P)

నోటిఫికేషను

ఆంధ్ర యూనివర్సిటీ

రాబోవు బి.ఇడి. డిగ్రీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు యిందుమూలముగా తెలియపరచునదేమనగా పార్టు 1 (లిఖిత పరీక్ష) ప్రారంభము దిగువ తెలిపిన ప్రకారం వాయిదా వేయడమైనది పరీక్షకు దరఖాస్తు పెట్టిన అభ్యర్థులు పరీక్ష ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా ఆయా సెంటర చీఫ్ సూపరింటెండెంట్ నుంచి తమ హాల్ టిక్కెట్లను తెచ్చుకొనవలెను.

పార్టు 1 (వ్రాతపరీక్ష) 30.4.69

అనుమతిన

ఎస్. అప్పారావు,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు.

పుస్తకములు

ఇండియన్ రెమిడీస్, విజయవాడ 1

మహా ఉద్ద చక్కని ఆయుర్వేదౌషధములు, డా. పై ఘోర్పడ నారాయణరావుగారి వైద్య గ్రంథములు. ఆల్ పతీయు ద్రవ్యవిజ్ఞానం రు 16/- గృహవైద్యం (రు 3/-) దొరకును. పోస్టేజి అదనం. వ్రాయండి.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్హతలు తెలుపుము
N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

X & S.S.L.C. విద్యార్థులు ఈ 3 వారములు చదివితే తప్పక ప్యాస్ అయ్యే "Select Questions with simplified Answers" (వెల 150 పై. మూర్తి పబ్లికేషన్సు, 5/14 బ్రాడీపేట, గుంటూరు—2.

WANTED

మంచి జీతములిచ్చే—రేడియో మెకానిక్స్ టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములకు అర్హతపొందుటకై — వివరాలకు 50 పైసలు పంపండి.
I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

ప్రకటన

కలం స్నేహితులు

త్రీకోవింతమైన విజ్ఞానానికి కలం స్నేహం చేయండి. దేశవిదేశ సభ్యుల (100 వ్యక్తులు) కొరకు రూ 2—యం.ఓ. చేయండి. మిత్ర సమాఖ్య, పార్కురోడ్డు కర్నూలు. (ఆంధ్ర)

రాంపచర్ల శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ ఈశ్వరస్వామి దేవస్థానముల ధర్మకర్త హెచ్. ఆర్. సుబ్రహ్మణ్యం ప్రజలకు తెలియపరచునది పై దేవస్థానముల ఆస్తులు యిన్నట్టికి నా స్వాధీనములో నా మేనేజిమెంటులో యున్నవి. నేనే పై దేవస్థానములో పూజలు వగైరాలు జరిపించుచున్నాను. ఏటి విషయమై ఎవరు ఎన్ని చెప్పినను విని మోసపోకూడదు. ఇతరులు ఎవ్వరైనా ప్రకటనలు చేసిన నర్వ అబద్ధముగా భావించ వలెను.

వంశ పారంపర్య ధర్మకర్త
(హెచ్. ఆర్. సుబ్రహ్మణ్యం)

టెండరు నోటీసు

రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ

కృష్ణా జిల్లా నందిగామ తాలూకా రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో యీ దిగువ ఉదహరించిన విలువగల పని చేయుటకు ది 31—3—1969 వ తేదీ సా. 4 గం. యీ దిగువ సంతకముదారు చేసినవారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడును. అదేరోజు సా. 4 గం. 30 ని. టెండరుదార్ల సమక్షములో సీల్సు తెరువబడును. చెల్లించవలసిన డిపాజిట్టు 5 శాతం. డిపాజిట్టు లేని టెండర్లు నిరాకరించబడును. తదితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

రామిరెడ్డిపల్లి పంచాయితీ లిమిట్సులో మునియేరు మెయిన్ చానల్‌కు కల్వర్టు నిర్మాణము. రు. 7200 —

అబ్బూరు రామచంద్రయ్య,
సర్పంచ్,

పార్వతీపురం మునిసిపాలిటీ

1969—70 సంవత్సరమునకు పార్వతీపురం మునిసిపాలిటీకి :

ఎ. ఎడ్లపేట నిమిత్తం ఎండుగడ్డి, తవుడు, దానా వగైరాలు.
టెండరుఫారం ఖరీదు : రూ. 2—00
టెండరు డిపాజిటు : రూ. 100—

బి. ఏంటిమస్కిటో లార్విసిడల్ ఆయిల్ (ఇండియన్ ఆయిల్ కంపెనీ) మరియు ట్రాక్టరుకు డీసెల్ ఆయిలు ఇంజన్ ఆయిలు వగైరాలు.
టెండరు ఫారం ఖరీదు : రూ 2—00
టెండరు డిపాజిట్టు : రు. 100—

సి. కన్సర్వెన్సీ సామానులు, ప్రివెంటివ్ మెడిసిన్‌కు ఖాళీ సీసాలు, వగైరాలు
టెండరు ఫారం : రూ. 2—00
టెండరు డిపాజిట్టు : రూ. 100—

డి. స్టేషనరీ సామానులు
టెండరుఫారం : రూ. 2—00
టెండరు డిపాజిట్టు : రూ. 50—

ఇ. అచ్చుపనులు, ప్రింటింగు, బైండింగు మొదలుగాగల పనులు.
టెండరుఫారం : రూ. 2—00
టెండరు డిపాజిట్టు : రూ. 100—

వగైరాలు సప్లయిచేయు నిమిత్తం నిర్ణీత ఫారంలో సీలు వేసిన టెండరు సెక్రటరీ వార్కి తే. 10—4—69 ది మధ్యాహ్నం 4—00 గం. లోగా చేరునట్లు కోరబడు తున్నవి. టెండర్లు అదే రోజున 4—15 ని. లకు హాజరయిన టెండరుదారుల సమక్షమున సెక్రటరీ వారిచే గానీ వారి అనుమతి పొందినవారిచే గానీ, తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొన వచ్చును.

(సం). ఎస్. జగ్గిరెడ్డి,
సెక్రటరీ.

ఆంగ్విలా దీవికి అదనపు బలాల తరలింపు

సెయింట్‌జాన్స్, ఆంటిగా, మార్చి 22: అంగ్విలా దీవికి అదనంగా సైన్యాన్ని రెండో బ్రిటిష్ దళాలు తరలి రావడంతో, వేలాది ప్రజలు నిరసన సూచకంగా సామూహిక ప్రదర్శనలు జరిపారు.

రెండు రోజులక్రితం అంగ్విలా దీవిని నలువైపులా చుట్టుముట్టి దాన్ని దురాక్రమించుకున్న బ్రిటిష్ దళాలకు అండగా, ఈ పారాట్రూపు దళాలు కొత్తగా దిగడం ప్రారంభించగానే దాదాపు 8 వేల మంది అంటిగెన్ జాతీయులు (శ్వేత జాతీయులతో సహా) సెయింట్ జాన్స్ నగరంఅంతటా పెద్ద ఊరేగింపు జరిపి, బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

వందలాది బడిపిల్లలతోపాటు, పాఠశాల అధ్యాపకులుకూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అంగ్విలా దీవి బ్రిటిష్, అధిపత్యం క్రింద గల ఆంటిగా అసోసియేటెడ్ రాష్ట్రంలో ఒక భాగం.

మూడు నెలల క్రితం ఈ దీవి బ్రిటిష్ అధికారాన్ని ధిక్కరించి ఈ రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేక రిపబ్లిక్ స్థాపించుకున్నది. గతవారం బ్రిటిష్ దళాలు హఠాత్తుగా దండయాత్ర జరిపి ఈ దీవిని ఆక్రమించు కొన్న సంగతి పాఠకులకు విదితమే.

బ్రిటన్ చర్యకు ఇండియా నిరసన

న్యూఢిల్లీ, మార్చి 22: ... బ్రిటిష్ సైనికచర్యపట్ల ఆ సభలో విన్న పలువురు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

అంగ్విలా సంఘటనలు అత్యంత విచారకరమైనవని, ఎటువంటి అవి 'సంతోషం' కలిగించజాలవని సభాపతి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

బ్రిటన్‌వంటి ఒక బలమైన సామ్రాజ్యవాది బుల్లి రాజ్యాన్ని ధైర్యంగా ఎదిరించి నిలచిన అంగ్విలా ప్రజలకులభించిన దౌర్జన్యం సహించరాదన్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ బి. ఎస్. సోంధి కామన్వెల్త్ నుంచి ఇండియా వైదొలగాలని అన్నారు.

'మాకూ ఉన్నాయి అణ్వస్త్రాలు'

రష్యాకు మావో ప్రతిసవాల్

హాంకాంగ్, మార్చి 22: ఇటీవల తలెత్తిన సంఘర్షణలను పెద్దదిచేసే రాష్ట్రాల ఉద్దేశం కాని, రష్యన్లు గట్టిగా దెబ్బతీయాలని ఆక్రమణ కోరుకున్నప్పటికీ, చైనా నిరంతర సవాలుగా ఉంటుందని హాంకాంగ్ పత్రిక స్టార్ నిన్న ప్రకటించింది.

ఈ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని యీ పత్రిక యీ క్రింది విధంగా వెల్లడించింది:

"సరిహద్దు రెండు సంఘర్షణలకు సంబంధించి సోవియట్ యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దురాక్రమణ దారులను దేశం నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చింది, ఆదే సమయంలో 9వ కాంగ్రెసును జయప్రదంగా జరుపుకునేందుకు చైనా సైనిక దళాలను పోరాటానికి ఉద్బోధించారు.

"రష్యన్లు అణ్వస్త్రాలను ప్రయోగిస్తే, మనవద్దా అణ్వస్త్రాలను ప్రయోగిస్తాము. నిజం. అందుకు ఏకేది లేదు. మనం రష్యన్లను ఓడించడానికి పోరాడవలసిందే. ఈశాన్య ప్రాంతాలను కాపాడుకోవడం కోసమే మనం పోరాడుతున్నాము."

దుర్గాపూర్, మార్చి 22: దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ భద్రతాశాఖకు చెందిన ముగ్గురు అధికారులతోసహా 10 మంది సూపర్‌వైజర్ల పై ఆ శాఖలోని ఉద్యోగులు తొమ్మిది గంటలసేపు ఘెరావ్ జరిపారు.

సంగ్రహ ప్రకటనలు

వేలం ప్రకటన

సమ్మిశగూడెం పంచాయితీ సమితి

1969—70 సం. నకు సమ్మిశగూడెం పంచాయితీ సమితి యాజమాన్యములోని గల చాలు గ్రామములోని చెరువు మోక్కెట్లు లోను, కుమారదేవం గ్రామంలోని చెరువులోను ఫీజులు వసూలుచేయు హక్కులు ది. 26—3—69 వ తేదీని గం 11—00 లకు ఆ యా గ్రామములలో సమ్మిశగూడెం పంచాయితీ సమితి బి. డి. ఒ గారిచే గాని, లేక, వారిచే అధికారం పొందిన వారి యొక్క రిచే గాని, బహిరంగముగా వేలము వేయబడును. పాటలో పాల్గొన దలచినవారు రూ. 200 లు ధరావతు చెల్లించ వలయును వేలపు షరతులు, ఇతర నిబంధనలు గల షెడ్యూలు సమిశగూడెం పంచాయితీ సమితి ఆఫీసులో పొంద వచ్చును

(సం) మహమ్మద్ అబ్దుల్ సుభాన్,
బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరు.

టెండరు నోటీసులు

ఇంటూరు గ్రామ పంచాయితి

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా ఇంటూరు గామ పంచాయతీకి సంబంధించిన మంచినీటి సరఫరా కేంద్రమునకు 7.5 హార్స్ పవర్‌గల మోటారున్నూ, 3".×2½" పంపున్నూ, (టోటల్ హెడ్ 80అ.) "V" బెల్ట్సు డ్రైవింగు పనికివచ్చుమూడు వి. బెల్టులున్నూ, దాని తగిన పుల్లీలున్నూ, బిగించుటకు రెండు సైడ్ (డిల్సున్నూ, సప్లయి చేసి, సదరు కేంద్రమునందు బిగించి, సరియైన కండిషనులో పెట్టుటకు. గాను సీల్డు టెండరు పంచాయితీ కార్య నిర్వాహకాధికారి గారిచే గాని, వారి అధికారము పొందిన వారిచే గాని ది. 3—4—69 వ సాయం, త్రము 3 గంటలకు పంచాయతీ కార్యాలయ ముందు తీసుకొనబడి, అదే రోజు సాయంత్రము గం. 3—30 లకు టెండరుదారుల ఎదుట తెరువబడును. టెండరుతోపాటు పంచాయితీ నిధులకు రూ. 50 చెల్లించిన ధరావతు రశీదు జత పరచవలెను. ధరావతు చెల్లించని టెండరు గాని, షరాముతో రాని టెండరు గాని ఆమోదించబడదు. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం). ఆ. జగన్నాథరావు,
కార్యనిర్వాహక అధికారి.

మునిసిపల్ ఆఫీసు

కదిరి

Roc. No. 394/69-B-2, Dt. 14-3-69

ఈ క్రింద పేర్కొన్న సామానులు వగైరా సరఫరా చేయుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి టెండరు ఫారములు సప్లయి ఫారం తేది టెండరు 7—4—69 తేదీ సాయంత్రము 4 గం. ల లోపుగ శ్రీ మునిసిపల్ సెక్రటరీగారికి చేరునటు పంపుకొనవలయును సదరు టెండరు అదే దినము సాయంత్రము 4—30 గం లకు టెండరుదారుల యెదుట తెరవబడును. టెండరు షెడ్యూలు ఒక్కొక్కటికి రు. 2— లు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి పొందవలెను. ధరావతు చెల్లించని టెండరు అంగీకరింపబడదు. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చు.

1. సేకెనరీ సామానులు
2. కన్సర్వెన్సీ సామానులు
3. ... గానము
4. డీసెల్ ఆయిలు
5. వాక్సినేషన్ సామానులు
6. లైటింగ్ సామానులు
7. కొబ్బరిచిప్పలు
8. బోరుపబ్బులు.
9. ఫుడ్ శాంపిల్ సామానులు
10. ఇంజనీరింగు డ్రాయింగు పరికరములు

(సం). ఏ. సుందరరాజన్.,
14—3—69
సెక్రటరీ.
కదిరి మునిసిపాలిటీ, కదిరి.

కుటుంబనియంత్రణ కార్యక్రమాల వ్యాప్తిలో వైద్యుల పాత్ర

హైదరాబాదు, మార్చి 22: దేశంలో అమలుజరిగే కుటుంబ నియంత్రణ కార్యక్రమాలతో వైద్యులకు సన్నిహిత సంబంధాలు కల్పించ గలిగామని' 'వైద్యవృత్తిలో సమస్యలు' పై 2 రోజులపాటు జరిగే పునశ్చరణ తరగతులను నేడు ప్రారంభిస్తూ కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ చెప్పారు.

జనరల్ ప్రాక్టీషనర్ల కళాశాల చైర్మన్ శ్రీ సాయిబంసీ అధ్యక్షత వహించారు.

అనుమతి ఇనిసుంచి అమలుపరిచేయుటకు వైద్యుల సమస్యలుగూర్చి మాటాడు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ అంటువ్యాధుల నివారణలో, కుటుంబ నియంత్రణను జయప్రదంగా అమలుపరచడంలో వైద్యులు చేయగల కృషిని వివరించారు. ఒక్కొక్క వైద్యునికి లూప్ అమర్చడానికి రు. 11, వేసక్టమీ చికిత్సకు రు. 30 ట్యూబెక్టమీ చికిత్సకు రు. 40 ఇస్తారని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

ఇతరదేశాలలో ప్రత్యేక గావిస్తున్న శాస్త్రీయులు, వైద్యులు, వైద్యులు తాము ఆర్జించిన విజ్ఞానాన్ని భారత ప్రజలకోరకు వినియోగించవచ్చని, భారతదేశంలో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుంటే అయినప్పటికీ తిరిగి ఇండియాకు రావలసినదిగా మంత్రి కోరారు.

టిన్ను కిరసనాయిలు 20 రూపాయలు

బెంగుళూరు, మార్చి 22: మైసూరు పట్టణంలో ఒక టిన్ను కిరోసెన్‌ఆయిల్ రు 20 నుంచి రు 25 వరకు అమ్ముతున్నట్లు శాసనసభలో నిన్న ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రస్తావించారు. టిన్ను కిరోసిన్ ఆయిల్‌ను తానే స్వయంగా 20 రూపాయలు చెల్లించి కొనుక్కోవలసి వచ్చినట్లు ఆయన చెప్పారు.

యు.పి. లో రాజకీయ చదరంగం

లక్నో, మార్చి 22: ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్తా మంత్రివర్గాన్ని ఏవిధంగా నైనా సరే పడగొట్టాలన్న పట్టుదలతో భారతీయ క్రాంతిదళ్ రాష్ట్ర అసెంబ్లీలోని ఇతర రాజకీయ పక్షాల నుండి మద్దతును సమకూర్చుకొనడానికి కంకణం ధరించినట్లు కనిపిస్తున్నది. క్రాంతిదళ్ కార్యవర్గం నిన్న ఈ విషయంలో అవసరమైన చర్యలు గైకొనడానికి పార్టీ అధ్యక్షుడైన శ్రీ చరణ్ సింగ్‌కు అధికారం ఇచ్చినది కూడా.

స్పెయిన్‌లో వెంటనే అత్యవసర పరిస్థితి రద్దు

మాడ్రిడ్, మార్చి 22: స్పెయిన్ అంతటా గత జనవరిలో ప్రవేశపెట్టిన అత్యవసర పరిస్థితిని రద్దు చేయడానికి జనరల్ ఫ్రాంకో మంత్రివర్గం నిర్ణయించింది. ముందు అనుకున్న గడువుకు నెల రోజులు ముందుగా ఫ్రాంకో వారంనాడు అత్యవసర పరిస్థితిని రద్దుచేస్తారు. పత్రికలపై సెన్సార్ నిబంధనలను కూడా తొలగిస్తారు.

ఇండియాలో అమెరికా నూతన రాయబారి

వాషింగ్టన్, మార్చి 22: ఇండియాలో అమెరికా నూతన రాయబారిగా శ్రీ చెస్టర్ బౌల్స్‌స్థానే సెనెటర్ శ్రీ కెనెత్. బి కీటింగ్‌ను ప్రెసిడెంట్ నిక్సన్ నామినేట్ చేయవచ్చునని భావింపబడుతున్నది.

రష్యాకు సూయజ్ కాల్వ కావాలి?

లండన్, మార్చి 22: బ్రిటిషరాజ్యంగానిలేక యితర సోషలిస్టుగాని పశ్చిమ ఆసియా ఏనాటికీ సూయజ్ కాలువ తూర్పు సగాన్ని ఆక్రమించుకోవాలని రష్యావారి యత్నమై ఉండవచ్చునని ఒక బ్రిటిష్ రక్షణ నిపుణుడు శ్రీ నాసిర్ సూచించినట్లు లండన్ గార్డియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక నేడు ప్రకటించింది.

ఈ వార్తను ఆ పత్రికకు అందజేసిన సైనిక విలేఖరి ఒక బ్రిటిష్ రాయబారి ద్వారా ఈ సమాచారం అందిందని పేర్కొంటూ యింకా ఇలా అన్నారు: "ఇట్టి కాలువ ఒప్పందమే కుదరడం సంభవిస్తే, ఆ నీటిదారి నుపయోగించకుండా ఇజ్రేలు రష్యన్లను ఆపలేరు. రష్యన్లు అనాయాసంగా ఆ ప్రాంతంపై అధికారమును నిర్వహించుట కాని విషయం కనుక ఇజ్రేలీలు దానిని పూరాలకి ఆక్షేపిస్తారు.

ఐక్యరాజ్యసమితి, మార్చి 22: కరేబియన్ సముద్రంలోని ఆంగ్విలా దీవిలో పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం ప్రతినిధి వర్గానికి అనుమతించవలసిందని సమితి వలసవ్యవహారాల ఉపసంఘం నేడు నిర్ణయించింది.

రిజర్వు నిధులలో షెడ్యూల్డ్ కులాలకు హెచ్చు వాటా

హైదరాబాద, మార్చి 22: షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి తెలంగాణా రిజర్వునిధుల నుంచి మరిన్ని హెచ్చునిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ దళితజాతులసంఘం అధ్యక్షులు శ్రీ జి. హెచ్. కృష్ణమూర్తి నాయకత్వాన ఈ సంఘం ప్రతినిధులు బుధవారంనాడు ముఖ్యమంత్రిని కలిసికొని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళిన ప్రతినిధుల పేర్లు ఇవి: శ్రీయుతులు జి. వెంకటస్వామి, (ఎమ్.పి.) కె.రాజనర్సు, (ఎమ్.ఎల్.ఎ.) ఎమ్.ఆర్. శ్యామరావు, శాసనమండలిసభ్యులు శివరాత్రి సుమిత్రాబాయి. (ఎమ్. ఎల్. ఎ.) శ్రీమతి జె. ఎమ్. రాజమణిదేవి.

ముఖ్యమంత్రికి ఈ సందర్భంలో పిల్లల విద్యాసన వసతి సమకూర్చి, తెలంగాణా ప్రాంతంలోని గిరిజన వాడలలో మంచినీటి బావుల త్రవ్వకం పనికి ప్రత్యేకం, అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని తక్కువ పరిశ్రమకు సంబంధించిన బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని, ఈ బోర్డుకు మరిన్ని హెచ్చు నిధులు సమకూర్చాలని కూడా వీరు కోరారు.

గత డిసెంబరులో, అనంతపూర్‌లో సబరిగి దళితజాతుల మహాసభ, ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి చేసిన తీర్మానాలను పటిష్టం అమలులోకి తేవాలని, హరిజనుల కష్టనష్టాలను నివారించడానికిగాను సెక్రటేరియట్‌లోని ప్రత్యేకశాఖలో అధికారులేవర హరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని కూడా వీరు కోరారు.

హరిజన సంక్షేమానికి ఏర్పాటైన పరిశ్రమలు, సంస్థలు ఎంత సొమ్ము ఖర్చుచేసిందీ దర్యాప్తు జరిపించాలని కూడా ముఖ్యమంత్రిని వీరు కోరారు.

మంత్రివర్గంలో గిరిజన ప్రతినిధికి స్థానం

హైదరాబాద్, మార్చి 22: రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 12 మంది శాసనసభ్యులు శ్రీ మల్లికార్జునరావు కాంగ్రెస్ నాయకత్వాన బుధవారంనాడుముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని మంత్రివర్గంలో ఒక గిరిజన ప్రాంతపు ఎం. ఎల్. ఏ. ను చేర్చుకోవాలనికోరుతూ ఒకమెమోరాండంలందజేశారు

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు సి.హెచ్. మల్లికార్జునరావు (కాంగ్రెస్), కె. రామిరెడ్డి (కాంగ్రెస్), బి. రాజయ్య (పి. డి పి.) టి చిట్టినాయుడు (కాంగ్రెస్), ఎన్ ఎ. దేవిరెడ్డి కాంగ్రెస్, జి. కొండలరావు (కాంగ్రెస్), కె. కన్నయ్యదొర కాంగ్రెస్, కె. భీమారావు (కాంగ్రెస్), ఎస్. ప్రతాపరుద్రరాజు (స్వతంత్ర), రాజరత్నారావు (పి. డి. పి.) శ్రీమతి పి. వాణి రమణారావు (కాంగ్రెస్) ఉన్నారు.

గిరిజన ప్రాంతాలలో ఇరిగేషన్, విద్య, కమ్యూనికేషన్ల అభివృద్ధికి, మంచినీటి బావుల త్రవ్వకానికి ప్రణాళికలో రు. 10 కోట్లు కేటాయించాలని ప్రతినిధివర్గం కోరింది.



పైలట్
ఆయిల్ యింజన్లు
ఎక్కువ శక్తికి, సాఫీగా పనిచేయుడానికి పేరొందినవి.
★
★ 5/6 హె. వ. పరికల్ స్పీడు 650 ఆర్ పి. ఎం.
★ తక్కువ నూనె వినియోగం
★ వేపర్ సిస్టం
★ స్టార్ రోలర్ బేరింగు

గవర్నమెంటు పరీక్షచేసి గుజరాత్ ఆంధ్ర ఆమోదపుడు జారీ చేశారు

వ్యాపార భోగటాల కొరకు వ్రాయండి
MAVANI ENGINEERING WORKS
Dhebar Bhai Road, RAJKOT-2 (Gujarat)

అధికారం పొందిన డిస్ట్రిబ్యూటర్లు
1 యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పోరేషన్, 147 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
2. గోదావరి ఇండస్ట్రియల్ కార్పోరేషన్, కాకినాడ.
3 సత్యా ఏజన్సీస్, రాజమండ్రి
4. శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, ధర్మవరం.
5. సుధాకర్ అండ్ కంపెనీ, అనంతపూర్,
6. శ్రీ వెంకటేశ్వర మోటారు అండ్ ఎలక్ట్రికల్సు, ఏలూరు.

ట్రాన్సిస్టర్ల చరిత్రలో గొప్పమార్పు యదార్థములు : కటుకథలు కావు !! అవి బాగా పనిచేయుటమే మీకు రుజువు !!!



టోక్యో బజాజ్
3 బాండ్ 2 స్పీకర్ల ట్రాన్సిస్టర్
రూ 125/-
పన్నులు అదనం.



శాంక్యో ఆరంభ్
6 బాండ్ జపాన్ తయారీ
రూ 165/-
పన్నులు అదనం.
శాంక్యో జపాన్ సాంకేతిక పరిజ్ఞానము.

బిక్ ప్రైసుల నుండి దొరకును. రు. 50 — అడ్వాన్సు పంపినవారికి ఇన్సూర్డు వి. పి. హం పబడును.
సేల్సు కావలెను.
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ హోల్‌సేల్లర్సు.
మురళి అండ్ కో
ఫీవర్ ఫాల్ స్పెషల్ షాప్, అబిడ్ రోడ్, హైదరాబాద్—1. ఫోన్ 34289.
బ్రాంచి: సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్, బషీర్‌బాగ్, హైదరాబాద్—29 ఎ.పి.)

షా. ఇ. దక్కన్



సరిక్రొత్తది! ముచ్చటగా కాగితములో చుట్టి మీకు వచ్చుచున్నది, షా. ఇ. దక్కన్! చెక్కు చెదరని రుచి, సువాసనలతో పొందిగ్గా అమర్చి నట్లుంటాయి సిగరెట్లు. ఇపుడు షా ఇ. దక్కన్ కాలుస్తుంటే మీరు పొందే ఆనందమే వేరు. సహజమే కదా!

ఆంధ్రపత్రిక కళా సాహిత్య విజ్ఞాన వేదిక

ఆంధ్ర మాఘము

శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

అనలాకావ మునేరు శిశుపాలవధము. శ్రీశ్రీ ఉపాహారములో కవిసేసే కావ నాను ఏటుట సంస్కృతసాహిత్యములో రెండు కావ్యములకు తిటస్థించెనది. ఒకటి భారవి (కిరాతార్జునీయము) రెండవది మాఘము (శిశుపాలవధము) నిజమునకు—భారవి ఒరవడిలోనే మాఘ రచన మంతయు సాగినది. అంతియేకాక—గ్రంథనామముకూడ తదనుకరణముగానే యుండుట పూహింపని ఒక వింత

'మాఘే మేఘే గతం వయః' అని సుప్రసిద్ధకావ్యవ్యాఖ్యాత మల్లినాథు డన్నాడని ఒక 'వదంతి'. ఈ గ్రంథము వ్యాఖ్యానించుటకే ఇట్లుండ దంపస్సుందరముగ అనువాదము చేయుట ఎంత కష్టతరమో పూహింపవలసినదే. సంస్కృత షట్కావ్యములలో నిండు జీవముతో తెలుగులోనికి వచ్చి ప్రతికి బట్ట కట్టినది—శ్రీనాథుని 'నైషధము'తప్ప మరి యొకటి కాన్పింపదు. మేఘదూతమునకు వచ్చిన చేసిన ఆంధ్రానువాదములలో ఒకటి రెండు 'ఫర్వా'లేదనిపించును.

నేడు మాఘుని శిశుపాల వధమునకు సమగ్రముగ చేసిన ఆంధ్రానువాద మొకటి నా యెదుటకి వచ్చినది. తెలుగు మాఘమనగానే సంస్కృత మాఘములోని కొన్ని ప్రసిద్ధశ్లోకములు జ్ఞాపకమువచ్చి వానికి ఇం దనువాద మెట్లున్నదో అను కుతూహలమున ఒండు రెండు పద్యములు చదివితిని. నిరాఘాటమైన రచనా సిద్ధికిని, ధారా శుద్ధికిని అబ్బురపడితిని. శ్రీనాథుని అనువాదముతరువాత ఇంత ప్రౌఢ సుందరమైన రచనను చదువలే దనిపించినది. అప్పుడు ఇంత చక్కని చిక్కని రచన చేసిన కవి ఎవరు? అను ప్రశ్నము సహజముగా ఉద యుంపక మానదు గదా!

ఈ మాఘానువాదము చేసినది, శ్రీ గోపీనాథము వేంకటకవి. ఈయన వేంకటగిరిప్రభువయిన వెలుగోటి శ్రీరాజ గోపాలకృష్ణ యాచేంద్ర రాజబహదర్‌గారి ఆస్థానకవి. ఈ అనువాదము పై ప్రథమమున కంకితముగా 1887 లో వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి ఆది సరస్వతీ నిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

శ్రీ వేంకటకవిగారి గోపీనాథ రామాయణము ఉన్న తెలుగు రామాయణములలో ఎన్నిక గన్నదని అందరికిని తెలిసిన విషయమే. కాని ఈ మాఘానువాదమునకు రావలసినంత ప్రసిద్ధి రాకుండుట ఆశ్చర్యకరము. ఈయన రామాయణ మాఘములనే కాక బ్రహ్మవైవర్తములోని శ్రీకృష్ణజన్మఖండమును, భగవద్గీతను కూడ తెనిగించెను.

ఈ గోపీనాథుడు అనువాద కర్తయేయయ్యును శ్రీనాథునివలె తన రచనల కన్నిటికిని స్వతంత్ర కావ్య ప్రతిపత్తిని కల్పించిన ఘనుడు. సరళమై అమృతప్రవాహమువంటి వాల్మీకి రామాయణమును తెలిగించుట ఒక యెత్తు. అడుగడుగున పాండిత్య, సౌందర్యము పొలికించు మాఘమును తెనిగించుట వేరొక యెత్తు.

ఈయన 19 శతాబ్దికి చెందిన ఆధునిక కవియే యైనను నవ్యాంధ్రీకరణములవలె తు. చ—ల కోసము పెనుగులాడక పూర్వాంధ్రకవుల గడుసు పోకడలను పట్టుకొనెను.వారి వలెనే. ఈయనయు మూలకవి అక్షరముల కొరకు చూడక అతని అంతర్యములోనికి తొంగి చూచెను. మూలములో లేదుగదా యనిసందేహింపక కథాంశముల సరువవలసినచోట స్వతంత్రముగ రచనము వ్రాసెను. రచనము వ్రాసినను చాలు అనిపించిన చోట కొన్ని శ్లోకములకు వచనమే వ్రాసెను. ఇట్లు ఈ కవి మాఘాంధ్రీకరణము స్వతంత్రమై స్వరసమై సహృదయ ప్రీతి పాత్రము కాదగియున్నది.

ఈ ఆంధ్రమాఘము తెరువగనే అందలి పద్యములు వేనికీ అనువాదము అనిపింపక కవి హృదయమునుండి స్వయముగ దూసికొని వచ్చినట్లుండి తొలుదొల్త పాఠకునితలపైపు త్రిప్పుకొనును. ఈ శ్లోకానువాదము చూడుడు—

''దధాన మంభోరుహ కేసరద్యుతీః
జటాః శరచ్చంద్ర మరీచి రోచిషమ్
విపాక పింగా స్తుహినస్థలీరుహో
ధరాధరేంద్రం వ్రతతీతతీ రివ'' మా.1—5

ఈ శ్లోకార్థ మిది—పద్మకింజల్కమువంటి జడలను ధరించి శరచ్చంద్ర శోభతో కూడిన నారదుడు, హిమప్రదేశమున పుట్టి పండి పచ్చనైన తీగలను ధరించిన హిమవంతుని వలె నున్నాడు. దీనికి ఈయన అనువాదము.

''శరదిందుప్రచయాభుడై విపుల
రంజత్కంజ కింజల్కపుం
జరుచి స్ఫీత జటాచ్ఛటాకలిత
భాస్వన్మౌళియై మునిశ్రీ
కరుడొప్పెన్ తుహినస్థలీరుహ
విపాక స్వర్ణశోభా మనో
హర వల్లీప్రతతీయుతోన్నత
తుషారాద్రిన్ విడంబించుచున్''
(ఆం. మా. 65.)

మూలములోని నారదుని బొమ్మను తెలుగులోకి ఎంత సొగసుగ తెచ్చెనో కవితారసజ్ఞులు గ్రహింపగలరు. 'అంభోరుహ కేసరద్యుతీః' అను మాటలకున్న 'జటాః ధధానం' అను మాటలకును 'విపాక పింగాః' అను మాటలకును ఇందలి అనువాదపు తొడుపుచూచిన ఈతని రచనా రీతి అవగతము కాగలదు.

సంస్కృత భావము తీసికొని తెలుగులో మొలిచినట్లు—తెలుగుకవిదే అన్నట్లు పద్యము వ్రాయుట తిక్కన సొమ్ము. ఆ నేర్పు ఈతని పద్యములందు కలుగొండును.

''విధాయ వైరం సామర్షే నరోఽరౌ య ఉదాసతే
ప్రక్షిప్యోదర్చిషం కక్షే శేరతే తేఽభిమారుతమ్ (2—42)

అరి కృపకృతి జేసి మదిన్
మరచియు పెక్కించినట్టి మనుజుండు పాదజ
చ్చరక నిడి గాలి కెదురుగ
వెరవక నిద్రించువాని విధమున గాదే'' (1—153)

భావము మాఘునిదే కానిండు. దానిని తీసికొని స్వంతముగ మలచి ఏ పూర్వకవి పద్యమువంటి పద్యము వ్రాయవలె నన్న లట్టిది ఈయన హేలగా వ్రాయగలడు. మాఘుని భావము —

మిగతా 8 వ పేజీలో

ఒకరికొకరు

భక్తులపాలిటి ఆపద్బాంధవుడు తిరుమలేశుని లీలలు

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్

కొన్నిసంవత్సరాల క్రితంజరిగిన సంఘటనయిది. అప్పట్లో నేను చిత్తూరులో లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాను. తిరుమల ఆలయంలో గరుడోత్సవం జరుగుతున్నరోజున నేను, నలుగురుస్నేహితులతో కలిసి, ఆ ఉత్సవాన్ని దర్శించడానికి చిత్తూరు నుంచి తిరుపతికి టాక్సీలో వెళ్లాము.

కొండవద్ద చంద్రగిరివైపున కారు ఆపుకొని కాలినడకను పైకివెళ్లాము. ఊరేగింపు జరుగుతూవుండగా ఏడుకొండలవానిని దర్శించుకొన్నాము. మరునాటి ఉదయం కొండనుంచి క్రిందకుదిగి కారులో చిత్తూరుకు బయలుదేరాము.

అకస్మాత్తుగా పదిపదకొండేళ్ల కుర్రవాడు రోడ్డుమీదకువచ్చి, మధ్యగా నిలబడి కారు ఆపవలసినదిగా చేతులు ఊపుతూ సంజ్ఞచేశాడు. డ్రైవరు ఆ కుర్రవానిని ప్రక్కకుతప్పుకోమని హెచ్చరికగా కారు హారన్ నొక్కాడు. ఎన్నిసార్లు హారన్ నొక్కినా ఆ పిల్లవాడు అలా అడ్డంగా నిలబడే వున్నాడుకాని కదలలేదు.

రోడ్డు ఇరుకుగావుండడంవల్ల ఆబాలునికి కుడివైపునుంచిగాని, ఎడమవైపు నుంచిగాని కారునుపోనిచ్చేవీలులేకపోయింది. అందువల్ల కారునుమెల్లగా నడుపుతూ డ్రైవర్ ఆ కుర్రవానికి ఒకటిరెండు గజాలదూరంలో నిలిపివేశాడు.

ఈ ఆకతాయితనానికి చాకుచాలకోపం వచ్చింది. అప్పుడు ఆ పిల్లవాడు చిరునవ్వులో మా కారు కుడివైపుగావచ్చి, ముందు చక్రంవంకచూస్తూ మేము అతణ్ణిపట్టుకోవాలని అనుకొంటూవుండగానే ప్రక్కనేవున్న అడవిలోనికి మాయమైనాడు.

మా కారుమళ్లీ బయలుదేరిందో లేదో అంతలోనే కుడివైపు ముందుచక్రం యాక్సిల్‌నుంచి ఊడి సుమారు పదిగజాల దూరంలో పడింది. మేము కారునుంచి క్రిందికి దిగిచూస్తే, టాక్సీ యాక్సిల్ పూర్తిగా విరిగిపోయి, చక్రం యాక్సిల్ నుంచి విడిపోయిపడివుంది. కారు కొన్ని గజాలదూరం ముందుకు వెళ్లివుంటే చాలా తీవ్రమైన ప్రమాదం సంభవించివుండేది. అటువంటి ప్రమాదం జరగవచ్చునని మేముతెలుసుకొనే అవకాశంకూడాలేదు.

ఆ బాలునికోసం వెదకినాముగాని కనిపించలేదు. ఆ సమయంలో కారు మెల్లగానేనడుస్తున్నందునయాక్సిల్ విరిగిపోవలసినవని కూడాలేదు. అంతకుముందే అది విరిగిపోయిన సంగతిని మేము గమనించలేదు.

మహాప్రమాదంనుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆ బాలుని రూపంలో ఆవిధంగా వచ్చి మమ్ము కాపాడాడనడానికి సందేహం లేదు. తన భక్తులను సర్వకాల సర్వావస్థలలోను రక్షించే ఆపద్బాంధవుడాయన. ఆయన లీలలు అనంతం.''

స్వరాజ్యంలో హక్కుల ప్రసక్తిలేదు

అహింసా ధర్మ ప్రతిపాదిత స్వరాజ్యంలో పౌరులకునాగరికహక్కులపరిజ్ఞానంఅక్కర లేదు. తమ విధులేవో, కర్తవ్య మేమిటో తెలుసుకోవడం మాత్రం చాలా ముఖ్యం. హక్కు లేని విధి అంటూ ఏదీలేదు. కర్తవ్య పరిపాలనంవల్లనిధినిర్వహణంవల్ల ఏహక్కులు సంక్రమిస్తాయో అవే నిజమైనహక్కులు. కనుక తమదేశానికి లేకరాజ్యానికిసేవచెయ్యడంవల్లనే నిజమైన పౌరహక్కులుసంక్రమిస్తవి. తమకు లభించిన హక్కులను అట్టి సత్పౌరులే సక్రమంగా వినియోగించుకొనగలరు.

తమ విధులను సక్రమంగా నిర్వహించడం ద్వారా యెవరు హక్కులను సంపాదించుకుంటారో, అట్టివారు ఆ హక్కులను సమాజ సేవకే వినియోగిస్తారు. స్వార్థసాధనకు ఎన్నడూ వినియోగించరు. స్వరాజ్యమంటే ఆ రాజ్యంలో ప్రతి పౌరుని స్వపరిపాలనా లబ్ధ సమాహారమని అర్థం. వ్యష్టిగా వ్యక్తులు పౌరులుగా తమకుగల విధులను నిష్ఠగా నిర్వహించినప్పుడు మాత్రమే సంపూర్ణ స్వరాజ్యంఅవతరిస్తుంది. అట్టి స్వరాజ్యంలో, సమాజంలో ఎవరూ తమ హక్కుల సంగతి ఆలోచించరు. పట్టించుకోరు. అవసరమైనప్పుడు వాటంతట అవే వస్తవి. విధిని మరింత నిర్దుష్టంగా నిర్వహించునిమిత్తంమాత్రమే అవి లభిస్తవి.

సుష్ఠుగా చేసిన కర్తవ్య పరిపాలన వల్ల మాత్రమేహక్కైనా లభిస్తుంది. ప్రపంచ పౌరులుగా మన విధిని నిర్వహించ గలగడం పై నసేవించడానికి మనకుగల హక్కుకూడా ఆధారపడి ఉంటుంది. ఈపౌలిక దృష్టితో చూచినప్పుడు స్త్రీ పురుషులు తమవిధులను నిర్వచించడం చాలాసులభం. ఏ విధినిర్వహణం వల్ల ఏ హక్కు సంక్రమిస్తుందో కూడా తేల్చాలి. మిగిలిన హక్కులేవీ హక్కులు కావనే

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రుల ఉద్ధరణకై నిఖిలాంధ్ర మహాసభ

శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావు

ఆంధ్రోద్యమ ఆరంభదశలో 1913 సంవత్సరములో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్రమహాసభలో, ఆధ్యక్షత వహించిన శ్రీ బయ్యానరసింహేశ్వరశర్మగారు ఉద్యమ స్వరూపమును గుర్తించి యిటుల నుడివిరి.

ఉద్యమ సంకల్పం

''ఇండియా, బర్మా మున్నగు భూభాగము లందు నివసించుచు (ఆరోజులలో బర్మా 'భారత సామ్రాజ్యములో' అంతర్భాగముగ నుండెడిది) రెండుకోట్ల యిరువై లక్షలు జనాభాగల ఆంధ్ర జాతీయులమెల్లర మిచ్చట నేడు సమావేశమైతిమి. దేశమునందలి యితరజాతులతో పోల్చి చూచిన, మనమే స్థితిలో నుంటిమో గ్రహించుటయే మన ప్రస్తుత కర్తవ్యము. మనలోని లోపాలోపములు వాంఛలు అవసరములు, ఆశయములను, ఆశలను — గుర్తించుకొని మన నైజ్ఞానిక, నైతిక, భౌతికాభ్యుదయమునకును, మనలో మనకు ఐక్యత, సామరస్యములను పెంపొందించుకొనుటకును మనలోగల సాంఘిక లోపములను సవరించుకొని, ఖ్యాతివృద్ధికిగల ఆటంకములను తొలగించుకొని, శ్రేయోదాయకమగు అన్ని జీవితరంగములందును ప్రగతిని సాధించుటకు వలయు లక్షణ మార్గముల నిప్పుడు మన మన్వేషించ వలసియున్నది. ఇందుకై 1. సామరస్యము, 2. ఐక్యత, 3. ప్రగతి, యీ మూడును మన మంత్ర రాజములు. మన యోచనలు, మాటలు, క్రియలు, శాశ్వత సత్యము ఋజువర్తనములపై నాధారపడి—యుండవలెను. కాని తాత్కాలిక ప్రయోజనముల నుద్దేశించి యుండరాదు. మన యుద్యమము గ్రాహ్యముగు నెట్టి నీతికిని నిలబడక, ప్రాస్వస్వప్నగల పాశ్చాత్యయము కాదు. 220 లక్షల జనాభాకిగల అనేకవిధముల ... ఉజ్జ్వలమైన పూర్వచరిత్ర, ప్రేమాతి ప్రియమగు నొక మాతృభాషగలవారికి సంబంధించినది—మన యుద్యమము. పురాతనము, పవిత్రమునగు సంస్కృత భాషకు అనుంగు పుత్రికయై, విస్తృతమును, శ్రావ్యమును, శక్తివంతమునై, ప్రోగ్రపంచమునంతకును ''ఇటాలియన్'' అని ప్రఖ్యాతి బడసిన భాష—మన ఆంధ్రభాష'' అని శ్రీ శర్మగారు ప్రప్రథమమునవే వక్కాణించి యుండిరి. అట్టి ఆంధ్రుల అభ్యున్నతికై ఆనాడు శ్రీ దేశభక్త, శ్రీ శర్మ, శ్రీ ఉన్నవ మున్నగు మహనీయులిచ్చటు నెలకొల్పిన ''ఆంధ్ర మహాజనసభ'' తరువాత, శ్రీ ప్రతాపరెడ్డి, శ్రీ మాడపాటి, శ్రీ కొండా రంగారెడ్డి ప్రభృతులు హైదరాబాద్‌లో స్థాపించిన తెలంగాణా ఆంధ్ర మహాసభయు ఆంధ్రజాతికంతకును ... దైవతములుగ వెలసినవి. గంగాయమునలవలె యీ రెండును మన యుద్యమములు ... సేవించి, పోషించిన పుణ్యనదీ తీర్థములు. తరువాత యీ రెండును దాదాపు కలసిపోయి ఒకే ప్రవాహముగా రూపొంది, ది 1.11.56 తేదిన యిప్పటి ''ఆంధ్రప్రదేశము''ను ఆవిర్భవింపజేయుటకై తోడ్పడినవి. ఇటీవల ఉభయ వర్గీయులలో కొన్ని భేదభావములు, కలహహేతువులు, అంకురించి అందరము కొంత వరకు పరుల యెదుట సిగ్గుపలెపాల్పై, కొన్ని దుస్సంఘటనలను కన్నవిన్నముయెదు రొక్కని, తుదకు ''తెలంగాణాబంద్''ను గూడా అనుభవించితిమి. ఈ మున్నగు దుర్ఘటనలకు గల కారణములగురించి కాని, వీనికి బాధ్యులెవ్వరు? వారిని శిక్షించుటెట్లు? అను విషయములగూర్చి గాని, యీ పుణ్య ఉగాది సమయమున ప్రస్తావింపదలచ లేదు. ఆంధ్రమహాసభకు ప్రథమాధ్యక్షులుడును, నత్యరుషునునైన శ్రీ బయ్యా నరసింహేశ్వర శర్మగారు ప్రప్రథమముననే, ఉద్యమ సంకల్పములో పైన నుదహరించిన ఉన్నతభావము లను ఎంతవరకు మనము త్రికరణ శుద్ధిగా ఆచరించుచున్నాము? ఎంతవరకు మన ప్రవర్తన లోపభూయిష్ఠమయ్యెను? కలిగిన లోపములను సవరించుకొనుట యెట్లు? శ్రీ శర్మగారు ఆదిలో శాసించిన అన్యోన్య సామరస్యము—ఐక్యత—ప్రగతి—అను మంత్ర త్రయము యిరువైనను మనము తు—చ—తప్పకుండా పఠించుటెట్లు? సాధించుటెట్లు? అను విషయమై మాత్రమే నా సోదరాంధ్రులెల్లరకు వారెచ్చుచుటమున్న ఉద్దేశించి యీ వ్యాసము వ్రాయుచున్నాను.

గతసాలున ది 27 ఫిబ్రవరి ''ఆంధ్ర ప్రభలో'' 'శ్రీ జయసూర్య' (కొవ్వూరు) అను నాయన ''తెలుగు ప్రజల అభ్యున్నతికై ప్రత్యేక సంస్థ అవస్యకత'' అను పేరిట ఒకలేఖ ప్రచురించిరి. ఆ వ్యాసములో వారిట్లువ్రాసేశారు. ''మన రాష్ట్ర అభ్యున్నతికి తెలుగు ప్రజల సంస్కృతి, నాగరికతలను సముద్ధరింపజేయగల సంస్థ గాని ఉద్యమం గాని మన రాష్ట్రంలో యింతవరకు లేక పోవడం గమనార్హం. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పార్టీలు ఆంధ్రత్వాన్ని నిర్లక్ష్యం చేస్తూ, మాతృభాషను కూడా మరిచి, కేవలం వోట్ల కోసం మాత్రం ప్రజలను ఆశ్రయించేవిగా ఉన్నవి. ఈపార్టీల నాయకులకు పదవులేగాని ప్రజల సుఖదుఃఖాలు ముఖ్యం కానట్లు కనిపిస్తున్నది. ''ఈదుస్థితిని తొలగించుటకై'' ప్రత్యేకంగా తెలుగు ప్రజలకోసం సుశిక్షితమైన మేధావంతుల నాయకత్వంలో కేవలం రాష్ట్ర శ్రేయస్సుమాత్రం దృష్టిలోనుంచుకొని, కృషిచేయగల సుస్థిర ఆశయములతో మన సంస్కృతి నాగరకత భాష దొన్నత్యాలను వికసింపజేయగల ఒక విసూత్న ఉద్యమం ఆరంభం కావాలనిన్నీ ఆనాడే మన రాష్ట్రానికి నవోదయం'' అనిన్నీ-శ్రీ ''జయసూర్య'' ఆలేఖలోవ్రాసేశారు. కానిఆయన రోదనని, లే హెచ్చరికను ఎవ్వరూ ఆలకించినట్లుగుపడదు

నిఖిలాంధ్రసభ అవసరం

ఆంధ్రప్రదేశావతరణాంతరము ఆంధ్ర మహాసభ హైదరాబాద్‌లోని తెలంగాణా ఆంధ్రమహాసభ ''నిప్పులేనట్టి అగ్నిపర్వతా''లై పోయిరి. ఆరోజులలో కొంత అలజడిచేసిన ''విశాలాంధ్ర మహాసభ'' యున్నాళ్ళనుంచి అందే యిటీవల ''ఆంధ్రప్రభ'' హెచ్చరించేవరకు ఉన్నదో, లేదో, ఎవరికీ తెలియదు. కాని ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాజ్యమును సుస్థిరమొనర్చుటకును, ఉభయాంధ్రులలో ''భావ సమీకరణ''మొనర్చి, వేద మంత్రాలలో చెప్పినట్లుగా, మన సంఘము, వాక్కు, మనస్సులు, మంత్రము, సమితి, లక్ష్యము, హృదయములు, యజ్ఞము, అంతా ఒకటై అంతా సుఖంగా ఉండాలంటే నిఖిలాంధ్ర ప్రజలకి సంబంధించిన ఒక మహాసంస్థ అవసరమని చిరకాలముగా నేను చెప్పుచు వచ్చితిని. కాని బాధ్యులగువారిందు గూర్చి యే విధముగను కలుగజేసుకొనకుండుటచే మంచి రోజు చూచి ది. 1—11—1960 తేదీనాడు (ఆంధ్రావతరణోత్సవ దినమున) యిక్కడే, ''సంజ్ఞా''రూపకమైన ఒక ''ఆంధ్రమహాజనసభ''ను మిత్రుల సహాయముతో నారంభించితిమి. ఆయత్నమింకను సజీవముగానే—యున్నది. కొంత కృషియు జరిగెను. ఆ యత్నమందు వివిధాంధ్ర భాగములవారికిని, రాష్ట్రేతరాంధ్రులకు సుతసుప్రాతినిధ్య మొసంగబడినది. కానివలయుప్రోత్సాహములేమిచే, ఆయత్నము సుస్థిరము కాజాలకపోయెను. ఈ లోగా 1964 ఉగాదినాడు మిత్రులు నన్ను గుంటూరుకు ఆహ్వానింపగా,యీగొడవంతయు సభాముఖమున వారియెదుట వెల్లగక్కి, అన్ని సంఘముల ప్రతినిధులతో నొక నిఖిలాంధ్ర మహాసభను సమావేశపరచమని కోరి యుంటిని. వారందరు ఏకగ్రీవముగా సంగీకరించిరి. ఇందుకుగాను ఒక కమిటీని, సమావేశకర్తను ఏర్పరచిరి. ఆసమావేశకర్త కమిటీ సభ్యుల కృషి ఫలితముగా గుంటూరులోనే యొక బలిష్ఠమగు ఆహ్వాన సంఘమేర్పడినది. ''విఘ్నేశ్వరునిపెండ్లికి వేయి విఘ్నములను'' రీతిగ అచ్చట సభ సమావేశమునకింకను తరుణము ఆసన్నముకాలేదు. ఇంతలో నానూచన మైననే హైదరాబాద్‌లోని మరి కొందరు మిత్రులు యిట్టి సమావేశమునరపమని అంగీకరించి, వారియుచో రాజధాని నగరమునందే సమావేశమునేర్పరచుటకు సంసిద్ధపడిరి. కాని గుంటూరు మిత్రులు తామే సభచేతుమని పట్టుబట్టిరి. ఏమైననేమి? ఇంతవరకు సమావేశము జరుగలేదు. కాపు నే యిటీవల దుస్సంఘటనలు కలిగెనేమో? అని అప్పుడప్పుడు అనిపించుచుండును. శరీరమునకు రుగ్మత కలిగినప్పుడు సకాలములో సరియగుచికిత్సజరుగనిచో విషమ పరిస్థితి రాకుండునా? ఇందుగూర్చి ది. 5—2—69 తేదీ ''ఆంధ్రప్రభ''లో నేనిటుల మిత్రులను తిరిగి జ్ఞాపకపరచి — యుంటిని. వివిధాంధ్రులలో భావైక్యత, జాత్యైక్యత సమకూర్చేదెట్లా?అనేప్రశ్నకు సమాధానం చెప్పుచు, ఆవ్యాసములో నేనిట్లు వ్రాసినాను.

''లోగడ ఆంధ్రమహాసభ, తెలంగాణా ఆంధ్రమహాసభల వంటి ప్రాంతీయ సంఘాలన్నింటినీ విలీనమొనర్చి, సజీవమైన, పటిష్ఠమైన నిఖిలాంధ్రసంస్థ యొక్కటే యీలాటి పనులను చేయగలదు. కావుననే యిప్పటికి దాదాపు పదేండ్లనుండి అట్టి సంస్థకావాలని నేను కోరుచూ వచ్చాను. ఇట్టి యుద్దేశము తోనే గుంటూరులో ఒక సమ్మేళనమును

మిగతా 6 వ పేజీలో

ఆందోళనకరమైన ఆందోళనలు

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ

నేడు దేశములో ఎక్కడ చూచినను ఆందోళనకరమైన ఆందోళనలు కనిపిస్తున్నవి. విద్యార్థులేగాదు, ఉద్యోగులేగాదు, ప్రాంతీయ వాసులేగాదు ఎవరుపట్టినా నేను, నాది, నాకు అన్న స్వార్థచింతే దక్క మేము, మనము, మనది అన్న సమైక్య-భావమునే మరచిపోయినారు. జనులలో ఈ స్వార్థబుద్ధి ప్రకోపించినకొలది ఎప్పుడు గోచరింపని భేదభావములు పొడసూపి ప్రజలను సంకుచిత దృష్టిగలవారినిగా చేస్తున్నవి. సర్కారు జిల్లాలేమిటి? రాయలసీమేమిటి? తెలంగాణా యేమిటి? మూడును మూడు భిన్న ప్రాంతాలుగా గణింపబడుటదాకా వచ్చినది. ఏకభాషా ప్రాంతమైన ఈ ఆంధ్రరాష్ట్రములో ఈ భిన్న దృష్టిఏమిటో అర్థమగుటలేదు. వీరందరు తెలుగువారుకాదా, వీరందరి మాతృభాష తెలుగుకాదా? అయినచో ఈభేదదృష్టులేమిటి? హైదరాబాద్ నైజాం పరిపాలనలో ఉన్ననాడు, తక్కిన 11 జిల్లాలు ఇంగ్లీషువారి పాలనలో ఉన్ననాడు, నైజాంలో రజాకార్ల ఉద్యమం విజృంభించిననాడు, పోలీసు యాక్షన్ వచ్చి తెలంగాణాను అట్టుడికించినట్లు డికించిననాడు తెలంగాణావారు వలస వచ్చిన దెక్కడికి? సర్కారు జిల్లాలకు రాయలసీమ ప్రాంతానికేగదా. అప్పుడు తమరి నెవరు కాదనిరి? వాళ్ళు మనము ఒకటే మనవాళ్లకు కష్టము వచ్చినప్పుడు మనముగాక మరెవ్వరు వారిని ఆదరిస్తారు? అని గదా అందరము అనుకున్నాము. నిజముగా అప్పటి నుంచీ ఆంధ్రులు రాయలసీమవారును సాహసా ఆదరణాతిశయముల నెన్నిరో గాక ... చిక్కులు తొలగించుకొన్న గలిగిరి. అవిషయములన్నియు నేడు తెలంగాణావారు మరచిపోయి గొరంత విషయాలకు కొండంతలుచేసి ప్రాంతీయ తత్వాలువిన్న తాను తమ సిరి సంపదల నెల్లను కొల్లుపోవ్వు చున్నట్లు భావించి కల్పించుకొని రక్షణ సంఘాలు సృష్టించుకొని అలజడి చేయుటయు ఎంత అనుచితమైన విషయమో చెప్పనక్కరలేదు. ''అందరమొకటే. అందర మొకటే'' అన్నభావము రేడియోలో తప్ప మరెక్కడా వినిపించక పోవడము దేశ దురదృష్టమనక తప్పదు.

రేపటి పౌరులుగా నేటి విద్యార్థుల బాధ్యత

నేటి విద్యార్థులు రేపటి పౌరులు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ముందుముందు వారికున్న దేశరక్షణ విషయిక మైన బాధ్యత బహుపెత్తరమైనది. అది భారతజాతి అంతా ఒకటే అనుకుంటే గాని నెరవేరనట్టిది. అట్టివారు ఒక్క రాష్ట్రంలోనే ఒక్క భాషకు చెందినవారే మూడు ప్రాంతాలుగా విడదీసుకొని భేదాలు కల్పించుకొని పోరాడడం ఎంత అక్రమమైన కృత్యము! రైళ్ళు ఆపివేస్తే, బస్సులు తగలబెట్టితే ఆస్తులు నష్టపరిస్తే మనుష్యులు చనిపోతే ఆనష్ట మెవరికి? ఆ నష్టపడినవా రెవ్వరు? ఆ అసువులు కోల్పోయినవా రెవరు? మనవారు గాదా? వారి తల్లిదండ్రుల దుఃఖము మన దుఃఖముగాదా! యువజనులు విద్యార్థిదశలో గురువులకు విధేయులై చక్కగా క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతికి వస్తే అది దేశమున కెంత శ్రేయస్కరము, తమకెంత శ్రేయస్కరము! తమ భావి జీవితాని కెంత ప్రయోజనకరము? ఏవిషయంలో రవ్వంత పొల్లు కనిపించితే అల్లరి చేద్దామా అను భావమే విద్యార్థులకు కలుగరాని చెడ్డతలంపు. దేశ దురదృష్టమో, ప్రజల ఆభాగ్యమో నేటి విద్యార్థుల చిత్తవృత్తులిట్లు విక్షేపము చెందుట అత్యంత సంతాపకరమైన విషయము. పూర్వము సంఘ సంస్కారములకేమి, స్వరాజ్య సంపాదనకేమి, విద్యార్థు లన్ని విధముల సాయపడి ఉన్నారు. ఆనాడు వారు తాము కష్టపడ్డారేగాని పరులను రవ్వంత నొప్పిజేసినవారు కారువారు. అట్టి పవిత్ర భావ ప్రేరితులైన విద్యార్థులవల్ల మన నాయకులెన్నో పనులను సాధింపగలిగినారు. సంఘ సంస్కరణ కార్యములేమి, స్వరాజ్య సంపాదనమేమి, ఇతర ప్రజాహిత కార్యములేమి విద్యార్థిలోకమువల్ల సఫలీకృతమైనవి. మహాత్మాగాంధీ ... గూడ వారెంతో సహాయపడ్డారు. కాని వారెవరునేనా పెద్దలను ముందు పెట్టుకొని వారియందు భక్తిశ్రద్ధలు గలిగి వారు చెప్పినట్లు చేసినారుగాని స్వామి చేసినవారుగారు.

కాని నేటి విద్యార్థుల ఆందోళనల లందులు చూస్తే ఈ కాలేజీలు, ఈ ఉన్నతవిద్యలు ఎందు కేర్పడినవా అనిపిస్తున్నది. ఇందువల్ల వారికి రక్షణ లేదు. ఇతర ప్రజానీకానికి సుఖము లేదు. వెనుక ఒక్కొక్క గురుని సన్నిధిని పదిమంది విద్యార్థులు జేరి తమ అభిమానమైన తర్కమో, వ్యాకరణమో, ఛందమో, వేదాంతమో అర్థశాస్త్రమో న్యాయమో నేర్చెడువారు. వారికి గురువులపైన అత్యంత భక్తి గౌరవము లుండెడివి. ఆ గురువులకు శిష్యులపైన అమిత వాత్సల్య ముండెడిది. ఈనాటి విద్యావిధానములో ఆ గురుశిష్య సంబంధము విచ్ఛిన్నమైనది. వేలాది విద్యార్థులు పందలాది ఉపాధ్యాయులు. లెక్కలేనన్ని విషయాలు. ఎవరి శ్రోత వారిదే. ఒక్కొక్క ఉపాధ్యాయుడు వచ్చి ఒక్కొక్క విషయము బోధించిపోతే చదివినవారు చదవడము. లేని వారు ఏమిమాటలుపోతనర్తభేదాలో, వర్ణభేదాలో, ప్రాంతీయభేదాలు కల్పించుకొని తిరుగుబాటుకు సిద్ధపడు చున్నారు. ఉద్యోగులకేమి, ఉపాధ్యాయులకేమి, ఉన్నతాధికారులకేమి తప్పుచేసిన వారినైనా దండించే ధైర్యము నశించిపోయినది. తప్పు చేసినవారికి దండన విధించిన అధికారి సుఖముగా యింటికి చేరుతాడన్నమాట పోయినది. అధికారుల కను సన్నలలో దిగువవారు మెలగడ మనునదిపోయి, దిగువవారి కనుసన్నలలో పైవారు మెలగవలసి వస్తున్నది. ఎటుచూచినా ఈ అరాజక పరిస్థితి దేశానర్థక మనడానికి సందేహము లేదు. ఈ అరాజక పరిస్థితివల్ల ప్రజల ప్రాణ, మాన ధనములకు రక్షణ పోయింది. ఏ స్వార్థస్వపరుల దుర్బోధవల్లనో యువజనుల లేత మనసులు కలుషితములై హింసాత్మకములైన పెడదారుల పోవుచున్నవి. ఈ అపాయమునుండి దేశ ప్రజలు కాపాడబడవలె నంటే నాయకులైనవారు అధికార వాంఛను, పదవీ వ్యామోహమును ఉజ్జగించి, ప్రజలలోనికి వచ్చి ప్రజలలో తామొకరై ధర్మ ప్రబోధము చేయవలె. అహింసను ఉద్బోధించాలె. బోధించెడివారి త్యాగశీలతనుబట్టి, సత్ప్రవర్తనుబట్టి, స్వార్థరాహిత్యమునుబట్టి ప్రజల మనోభావములు మారిపోతాయి. విద్యాగంధములేని ప్రజానీకమునకైనా మంచిని గ్రహించే శక్తి లేకపోలేదు. దయా సత్య శౌచ త్యాగ అహింసా నిరతులయిన నిస్వార్థ సేవానిరతులను వారిట్టే పసిగట్టగలరు. వారియందు భక్తితో మెలగగలరు.

శాంతిదళ నిర్మాణం అవసరం

ఈ గాంధీ శత వార్షిక జయంతి ఉత్సవ సందర్భములో ఒక శాంతి దళము లేర్పడి ప్రజానీకములో ప్రబోధము గల్పించుటకు కనువైన సాధనములు విద్యార్థి లోకములో యిట్టి శాంతిదళము లేర్పడి ప్రజలను పార్టీలు రాహిత్య కార్యక్రమములయెడ ప్రేరేపించగలిగితే అంతకంటె మహాద్భాగ్యములేదు. మహనీయులైనవారి జీవిత వృత్తాంతములు కథలుగా, ఉపన్యాసములుగా, పాటలుగా పద్యములుగా చెప్పుచు ప్రచారము సల్పిన ప్రజాదరణము అత్యంత సులభముగా చూరగొనవచ్చును. ఆందోళన కరమైన ఆందోళనలు పోగొట్టడానికి ఇదియే ఉత్తమ మార్గము. మహాత్మా గాంధీ జీవితగాథలేమి, ఆయన అనుచరులైన జవహర్‌బాబు, కస్తూర్బా గాంధి, మొదలైనవారి జీవితాంశములేమి ఇందుల కెంతయో తోడ్పడగలవు.

పెద్ద లెల్లరు ఈవిషయమును చక్కగా ఆలోచించి విద్యార్థులకోసం, ప్రజా నాయకులకోసం నేడు చెలరేగిన భేద భావమును పోగొట్టి ఆందోళనకరములైన నేటి ఆందోళనలను అరికట్టుటకు సర్వము తోడ్పడగలరని ఆశించుచున్నాను.

ఆయుర్వేదంలో భోజనవిధి

శ్రీ చదలవాడ రాజరాజేశ్వరశర్మ

స్నానసంధ్యావాదులకు పిదప హితమైన యాహారము మితముగా భుజించవలయును.

హితాహార గుణము:

ఆహారః ప్రీణనః సద్యోబల కృద్దేహధారకః
ఆయుస్తేజః సముత్సాహ స్మృత్యోజోఽగ్ని వివర్ధనః
(సుశ్రుత సంహిత)

హితమైన యాహారము తృప్తిని కలిగించును. వెంటనే బలమును కలిగించును, శరీరమును శిథిలము గాకుండ కాపాడును, ఆయుస్సు, తేజస్సు, ఉత్సాహము, జ్ఞాపకశక్తి, ఓజస్సు, జఠరాగ్ని— వీనిని వృద్ధి జేయును.

భోజన నియమము:

సాయం ప్రాతర్మనుష్యాణా మశనం శ్రుతి చోదితమ్
నాంతరా భోజనం కుర్యాదగ్నిహోత్ర సమో విధిః
(భావ ప్రకాశము)

మనుజులకు రాత్రి మొదటి భాగమున సందునను, ఉదయమునందును భుజించుట వైద్యశాస్త్ర విహితము. వీనికి మధ్య భుజించుట కూడదు. ఈ నియమము అగ్నిహోత్రము సమమైనది.

ప్రాతర్భోజన కాలము:

యామమధ్యే నభోక్తవ్యం యామయుగ్మం నలంఘయేత్ (భావ ప్రకాశము)

ఉదయమున మొదటి యామములో (తొమ్మిది గంటల లోపల) భుజింపరాదు, రెండు యామములను దాటరాదు (పండ్రెండు గంటల వరకు భుజించకుండ నుండరాదు)

రాత్రి భోజనకాలము:

రాత్రౌ తు భోజనం కుర్యాత్ ప్రథమ ప్రహరాంతరే (భావప్రకాశము)

రాత్రి యందు భోజనము మొదటి యామముకాలమునందే (తొమ్మిది గంటల లోపల) చేయవలయును.

ఆహార పరిమాణము:

అన్నేన కుక్షేర్ద్వావంశౌ పానేనైకం ప్రపూరయేత్
ఆశ్రయం పవనాదీనాం చతుర్థమవశేషయేత్
(అష్టాంగ హృదయమ్)

కడుపు యొక్క నాలుగింట రెండు భాగములను అన్నము మొదలగు ద్రవ్యములతోను, ఒక భాగమును నీరు మొదలగు ద్రవ ద్రవ్యములతోను నింపవలెను. నాల్గవ భాగమును వాయువు మొదలగు దోషముల కాశ్రయముగ మిగిల్చి యుంచవలయును. (నై విధమైన యాహారమాత్రా విధానము తీవ్రమైన జఠరాగ్ని దీప్తిలేని వాడు, బలహీనుడైనవాడు, పూర్ణారోగ్యము లేనివాడు, రాజు, ధనికుడు, సుఖజీవి— వీరలకు మాత్రమే యనియు వారికిది యనియు అష్టాంగ సంగ్రహమున చెప్పబడినదిగాన దీనిని సామాన్య విధిగ గ్రహింపవలసి యుండును)

తడికాళ్ళతో భోజనము!

ఆర్ద్రపాదస్తు భుంజీత నార్ద్రపాదస్తు సంవిశేత్
ఆర్ద్రపాదస్తు భుంజానో దీర్ఘమాయురవాప్నుయాత్ (మనుస్మృతి)

తడికాళ్లను గలిగిన వాడయ్యే భోజనము చేయవలయును. పొడికాళ్ళను కలిగినవాడుగనే నిద్రించవలెను. తడికాళ్ళతో భుజించువాడు దీర్ఘాయువును పొందును.

మంగళవస్తు దర్శనము:

సదైవాశు వేలాయాం కుర్యాన్మాంగల్య దర్శనమ్
చిత్తప్రసాదనం విత్యాహాయుర్ధర్మ వివర్ధనమ్ (భావప్రకాశము)

భోజనము చేయు సమయమునందెల్లప్పుడును మనస్సునకు సంతోషమును గలిగించునట్టి మంగళకరమైన వస్తువులను చూడవలయును. ఇట్లు భోజనము చేయునప్పుడు మంగళకరమైన వస్తువులను చూచుట ఆయుస్సును, ధర్మమును పెంపొందించును.

(శేషం)

భారతదేశములో పరమాణుశక్తి పరిశోధనలు

రచన: శ్రీ యస్. విశ్వనాథం

స్వాతంత్ర్యానంతరము భారతదేశము వైజ్ఞానికరంగమున గణనీయమైన కృషిజరిపినది. మన వైజ్ఞానికుల అవిరళకృషిఫలితముననే, నేడు మనదేశమున మూడుపరమాణువిద్యుత్ కేంద్రములు ఏర్పడినవి. వీనిలో తారాపూర్ యందు స్థాపించిన పరమాణు విద్యుత్ కేంద్రము 1 వ ఫిబ్రవరి 1969 వ తేదీనుండి విద్యుదుత్పత్తి ప్రారంభించినది. ఈ సందర్భమున పరమాణుశక్తి, ఉత్పత్తిని గురించి కొన్నివిషయములు తెలిసికొనుట ఎంతయో ముదావహము.

ఈ భువనములో కనబడువస్తువులన్నియు, కొన్ని మూలపదార్థముల సమూహమువలన ఏర్పడును. ఈ మూలపదార్థముల మొత్తంసంఖ్య 103. వీని వివిధమిశ్రమములతో పరియొకమూలములననే వివిధపదార్థములు ఏర్పడుచున్నవి. ఏదైన ఒకపదార్థమునుతీసికొని దానివిభజించినచో అది రెండుముక్కలగును. ఆ ముక్కలను మరలఖండించినచో మరీచిన్నముక్కలు లభించును. ఈ విధముగా పదార్థమును ఖండించుచు వెళ్ళిన తుదకు మానవునికంటికి కనబడని ఒక చాలచిన్నరేణువు లభించును. దీనినే అణువందురు. అణువునుకూడ ఖండించినచో పరమాణువు లనబడే చాల చిన్నరేణువులు లభించును. 19 వ శతాబ్దము పూర్వార్ధభాగమువరకు పరమాణువునే పదార్థపు అల్పాతి అల్పరేణువుగాను, మరియు ఖండింపశక్యముకాని దానిగాను భావించెడివారు. కాని తర్వాత పరమాణువు కూడ చిన్నచిన్న రేణువుల సమూహమని తెలిసికొనబడినది. ముప్పదిసంవత్సరములక్రితము వరకు ఈ చిన్నచిన్న రేణువులసంఖ్య అరువన్న అధికముగా నుండదనితలంచిరి. కాని ఈనాడు వానిసంఖ్య 25 కు పెరిగినది. ప్రతిపరమాణువు అంతరరూపము సౌరమండలమును పోలియుండును. సౌరమండలములో సూర్యుడు కేంద్రముగా నుండును, గ్రహములన్నియు సూర్యునిచుట్టు వివిధకక్ష్యలలో తిరుగుచుండును. అదేవిధముగా పరమాణువు మధ్యభాగమున న్యూక్లియస్ యుండును. దానిచుట్టూ ఎలక్ట్రాన్లు వివిధకక్ష్యలలో తిరుగుచుండును. న్యూక్లియస్‌లో ప్రోటాన్లు, న్యూట్రాన్లు అను రెండువిధములైన ప్రధాన రేణువులుండును. వీనిసంఖ్య మార్పు వలన పరమాణువు తన స్వరూపాన్నికోల్పోయి, రెండవ పరమాణువుగా మారును.

పరమాణుశక్తి రెండువిధములుగా ఉత్పత్తి చేయవచ్చును. ఒకటి పరమాణు సమాగము వలనను, రెండవది పరమాణు విచ్ఛేదన వలనను. మొదటిపద్ధతిలో ఉదజని పరమాణువులను కొన్నిమిలియన్ డిగ్రీసెంటిగ్రేడు ఉష్ణోగ్రతవరకు వేడిచేసినచో ఆ పరమాణువులుకలిసి హీలియమ్‌గామారును. ఈ కలయికలో అధికోష్ణము ఉత్పన్నమగును. ఈ పద్ధతిని న్యూక్లియర్ ఫ్యూజన్‌పద్ధతి అందురు. ఈ పద్ధతి ద్వార ఉత్పత్తిచేయబడినశక్తి మానవాభ్యుదయము కుపయోగించబడుటలేదు. త్వరలోనే దీనిలోని సాధకబాధకాలు నివారించబడునని ఆశింపవచ్చును. రెండవపద్ధతియందు పరమాణువును ఛేదించుటవలన అధికోష్ణశక్తి ఉత్పన్నమగును. ఈ పద్ధతిని న్యూక్లియర్‌ఫిషన్ అందురు. ఈనాడు దీనిద్వారానే పరమాణుశక్తిని ఉత్పత్తిచేసి, మానవాభ్యుదయమునకు ఉపయోగింపబడుచున్నది. ఈ పద్ధతిలో యురేనియమ్ పరమాణువు న్యూక్లియస్, వెలపలినుండి ఒక న్యూట్రాన్‌రేణువుతో కొట్టబడి, రెండుముక్కలుగా విడిపోతుంది. ఈ విచ్ఛేదనలో కొంత యురేనియమ్‌ద్రవ్యరాశి, ఉష్ణశక్తిగా మారుతుంది. ప్రతిసారికిదిలో ఈ ఉష్ణశక్తితోపాటు రెండు లేక మూడు న్యూట్రాన్లుకూడ వెలువడును. ఈ న్యూట్రాన్లు మళ్లీ ఇతర యురేనియమ్‌పరమాణు విచ్ఛేదనకు తోడ్పడుచున్నవి. ఈ విధముగా రెప్పపాటుకాలములో అధికసంఖ్యలో యురేనియమ్ పరమాణువులువిచ్ఛిన్నమై, అధికోష్ణము వెలువడును. ఒక్కగ్రాము యురేనియమ్ నుండి వెలువడిన పరమాణుశక్తి, ఏబది మిలియన్‌టన్నులబొగ్గు కాల్చుట మూలమున ఉత్పత్తి అయ్యే ఉష్ణశక్తితో సమానముగా నుండును. నేడు ఈ అద్భుతపరమాణుశక్తిని ముఖ్యముగా యుద్ధములలో మారణహోమ సాధనాలను తయారుచేయుటలోను, మరియు మానవాభ్యుదయమునకు తోడ్పడు పరమాణుయంత్రాలలో ఉపయోగించుచున్నారు.

ఫిషన్‌రియాక్టరులలో ముఖ్యముగా మూడు భాగములుండును. (1) ఇంధనము (2) మాడరేటరు, (3) కూలంట్. ఇంధన భాగములో పరమాణుఛేదనజరిగి, న్యూట్రాన్లు మరియు ఉష్ణశక్తి ఉత్పన్నమగును. మాడరేటరువిభాగములో చెయిన్ రియాక్షన్‌కు కావలసిన వాతావరణము సృష్టింపబడును. కూలంట్ విభాగము ఉత్పన్నమయినశక్తిని గ్రహించును. యురేనియమ్—235, ప్లుటోనియమ్—239 మరియు యురేనియమ్—233 లు ఇంధనములుగాను, నీరు, బరువునీరు, గ్రాఫైటు, బెరీలియమ్ మొదలగునవి మాడరేటర్లుగాను, నీరు, బరువునీరు మొదలగునవి కూలంట్లుగా నుపయోగించి వివిధములైనరియాక్టర్లు తయారుచేయబడుచున్నవి.

మనదేశమున పరమాణుశక్తి కేవలము మానవాభ్యుదయమునకే ఉపయోగించుట ఎంతయో ముదావహము. నేడు మనదేశమున మూడుపరమాణురియాక్టర్లు పనిచేయుచున్నవి. అవి అప్సర, కెనడ—ఇండియా రియాక్టరు, మరియు జెరిలీనా. ఈ మూడింటిని బొంబాయికి సమీపమునున్న ట్రాంబెలో అమర్చినారు.

(1) అప్సర: దీనిని మనదేశ వైజ్ఞానికులు, కీ. శే. హెచ్. జె. భాభా ఆధ్వర్యమున రూపొందించినారు. ఇది ఆగస్టు, 1956 నుండి పని చేయుచున్నది. దీనికి కావలసిన ఎన్‌రిచ్‌డ్ యురేనియమ్ ఇంధనాన్ని అమెరికా (సం. రా) సప్లయిచేసినది. దీనిలో నీరును మాడరేటరుగా వాడుచున్నారు. దీని మధ్యభాగము ఒక పెద్ద నీటితొట్టిలో అమర్చబడినది. దీనిద్వారా ఫాస్ఫరస్—32, సల్ఫర్—35 ఐడిను—131 బంగారము—198 మొదలగు రేడియో ఐసోటోపులు అధికప్రమాణములో ఉత్పత్తిచేయుచున్నారు.

(2) కెనడ—ఇండియారియాక్టరు: ఇది ట్రాంబె పరమాణుశక్తి విభాగమునందు అమర్చబడినది. దీనిని కెనడ వైజ్ఞానికుల సహాయముచే నిర్మించినారు. ఇది జూలై, 1960 నుండి పనిచేయుచున్నది. దీనిలో నాచ్యురల్ యురేనియమ్ ఇంధనముగాను, బరువునీరు మాడరేటరుగాను మరియు నీరు కూలంటుగా నుపయోగించబడుచున్నవి. దీనిని 134 అడుగులఎత్తు, 120 అడుగులవ్యాసము కలిగిన ఒకపెద్ద స్టీలుకవచమందు అమర్చినారు. దీనినికూడ రేడియో ఐసోటోపులు ఉత్పత్తి చేయుటకును, మరియు పరమాణు పరిశోధన కార్యక్రమములకు వినియోగించుచున్నారు.

(3) జెరిలీనా: ఇది ట్రాంబె పరమాణుశక్తి సంస్థ వైజ్ఞానికులచే నిర్మించబడినది. ఇది జనవరి, 1961 నుండి పనిచేయుచున్నది. దీనిని ముఖ్యముగా పరిశోధన కార్యక్రమములకు వాడబడుచున్నది.

ఈ రియాక్టరులద్వారా తయారుచేయబడిన రేడియో ఐసోటోపులను విద్య, వైద్య, వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగములలో ఉపయోగించుచున్నారు. వీనిని ఆస్పత్రులలో పుట్టకురుపు చికిత్సకును మరియు ఇతర వ్యాధుల పరీక్షలకు నుపయోగించుచున్నారు. వ్యవసాయరంగములో అధిక ఉత్పత్తికి దోహదమగు ఎరువులను తయారుచేయుటకు వీనిని వాడుచున్నారు. పరమాణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుటలో మనదేశము వైజ్ఞానిక రంగమందు మరియొకడుగు ముందుకుపోయినది. పరమాణుశక్తిద్వార విద్యుచ్ఛక్తి సరఫర చేయుడానికి మొదటిప్రక్రియగా మూడు కేంద్రములు ఎన్నుకోబడినవి. త్వరలోనే మనదేశమున ఇటువంటి కేంద్రములు అధిక సంఖ్యలో స్థాపించబడి, విద్యుచ్ఛక్తి కోత నిర్మూలమయ్యి, దేశము పారిశ్రామికముగా ముందంజ వేయగలదని ఆశింపవచ్చును.

నిఖిలాంధ్ర మహాసభ

5 వ పేజీ తరువాయి

సమావేశ పరచవలెనని అక్కడి మిత్రులను హెచ్చరించాను. మిత్రులు వాగ్దానం చేశారు. ఎప్పుడో యీపని జరుగవలసి యుండెను. కాని యింతవరకు సభ జరుగలేదు. ఇప్పుడైనా వెంటనే యిట్టి వివిధ సంఘముల ప్రతినిధులు ఇతర పెద్దలతో సమావేశం జరపడం అవసరం. (ఈ సమస్యాపరిష్కారానికి) గుంటూరు సమావేశమొక్కటే మార్గము. సహిత ఆంధ్ర ఐక్యానికి యింతకాలమునుండియు సాహసించిన గుంటూరు వారు ఎలీ కష్టపడు సమయంలో వెనుకాడుదురని నేననుకోను. అందుచేతనే తిరిగి వారిని యిందుగూర్చి ఇంకొకతూరి హెచ్చరించుచున్నాను". గతమాసములో నాకలా యిట్టిది. —ఇప్పటికీ నా అభిప్రాయం అంతే. అనతికాలములోనే గుంటూరు మిత్రులే సమావేశాన్ని కూడుకొని 1913 లో తాము పూనుకొన్న ఆంధ్రవతానికి పుష్టి రక ఏర్పరుస్తారని ఆశిస్తున్నాను". అంతకంటె యిప్పుడు వ్రాయుట అనవసరమనుకొంటాను.

కాని యిట్లాంటి నిఖిలాంధ్ర సంస్థ యొక్క అవసరమేమిటి? అట్టి సంస్థ యొనర్పదగు మహాకార్యాలేమున్నాయి? ఆ పనులే యిప్పటి ప్రభుత్వము రాజకీయ పార్టీలు నిర్వహింప జాలవా? అనే ప్రశ్నలు చాలా ముఖ్యమైనవి. అందుచే వాటికి టూకీగానైనా సమాధానాలు యివ్వడం అవసరమే.

జరుగవలసిన పనులు

కాని యెన్నటైనా విందులు,గోవిందులు జరిపించవలెనా? లేక యాదార్థముగా చేయవలసిన పనులేవైనా ఉంటవా? నాలుగుభవము నుబట్టి కేవలము ప్రభుత్వము చేసే పనులే కాకుండా అప్రభుత్వముగా ఒత్తిడిచేసి పనులు చేయించుకొనుటకు ప్రజలకు, ప్రజా సంఘాలకు అనేక అవకాశాలుంటాయి. అందులోను ప్రజారాజ్యములో సంఘటిత ప్రజాభిప్రాయానికి ఎంత అవసరముంటుందో అంతా ఎరిగిన విషయమే అట్లా కాకపోతే తిరుగుబాట్లు, దౌర్జన్యాలే గతి అవుతాయి. అయినప్పటికీ పాఠకులకు స్పష్టంగా నచ్చచెప్పుటకై ఆంధ్ర మహాజనుల నెదుర్కొనుచున్న కొన్ని ప్రధాన సమస్యల నిచ్చుట ఉదహరించి తదుపరి కర్తవ్యాన్ని పాఠకులకు విజ్ఞులకు విడచిపెట్టుతాను.

సరిహద్దుల విషయము: మనకీరాష్ట్రం లభించి, 13 ఏండ్లైనది. లోగడ ఒరిస్సా రాష్ట్రం ఏర్పడి 33 ఏండ్లైనది. ఇచ్ఛాపురం, బరంపురం, పర్లాకిమిడి మొదలుకొని బస్తర్, చాందా, కోలార్, హొసూరు వగైరా ప్రాంతాలలో మనకు రావలసిన న్యాయమైన భాగాలకోసం పేరుకి శాసనసభలు "ఏకగ్రీవ తీర్మానం" ఎప్పుడో చేశాయి. దాని కొరకు యేమోదు ప్రయత్నిస్తున్నారు? ప్రభుత్వాధికారులకు ప్రతినిధ్యమూ కాకపోయినా, అప్పుడప్పుడైనా "ఇహూతరాక్" చెప్పుటకు యెవ్వరున్నారు? తుదకు యేదో ప్రయత్నంలో ఆ మధ్య మన ముఖ్యమంత్రి "ఏనకి సరిహద్దు సమస్యలేవీ లేవు—అన్నీ పరిష్కారమైపోయాయి!" అన్నప్పుడుకూడా "కాదండోయి ఇంకా ఉన్నాయి" అని బొబ్బపెట్టడానికైనా ఆయా ప్రాంతాల వారు అనంతపురం నుంచి నే నొక్కడనే దిక్కు కావలసి వచ్చింది. ప్రస్తుత అనవగ్గ ఆంధ్రప్రదేశమును సమగ్రాంధ్రం చెయ్యాలంటే సంఘటితమును, శక్తివంతమును నక్రమమైన ప్రజాభిప్రాయము — ఆందోళనలు చాలా అవసరము.

2. ప్రథమాంధ్ర మహాసభనాడే చెప్పేరు:— దేశభక్త, ఉన్నవ, బి. ఎన్. శర్మ, ఇత్యాదులు—ఆంధ్రోద్యమము సర్వాంధ్రోద్యమమని—ప్రపంచమందలి అందరాంధ్రులక్షేమాభివృద్ధుల నుద్దేశించిన ఉద్యమమని. కాని లక్షలాది రాష్ట్రేతరాంధ్రు లున్నారే! గుండెలమీద చెయ్యి వేసుకుని చెప్పమనండి! మన ప్రభుత్వాలు వీరి యోగక్షేమాలను యేమాత్రం లాభంగానైనా కనుక్కొంటున్నాయేమో,— ఏ ఢిల్లీలోనో, కలకత్తా, లేక బొంబాయిలోనో వీరికి అంటే మన మంత్రులకు పెద్ద పెద్ద సన్మానాలు ఏర్పరిస్తే ఆయా ఆంధ్ర సంఘాలకి ఒకసారి, దడపా పదివేలో, పాతికవేలో విరాళాలు ఇస్తారు. దానితోయీ "రాష్ట్రేతరాంధ్రుల" వ్యవహారం సంపూర్ణమ్ అయిపోతుంది. చెన్నపట్నంలో 5—6 లక్షల తెలుగువారు ఉండరే! వాళ్ళ విద్యాసౌకర్యాల విషయమై ప్రభుత్వం ఏమైనా, ఎప్పుడైనా శ్రద్ధవహించిందా? చివరకు ఏరువులకోసం ఒక "లైజన్ ఆఫీసరును" నియమించవే. ఆ మాత్రం చెయ్యదూ. చెన్నపురి ఆంధ్రుల 'ఆంధ్రత్వ' విలువ? తమిళ నాడులో 30—40 లక్షలమంది ఆంధ్రు లున్నారే! నేడు ఏవరయా పంతులుగారు చివరికి ఆరవతిలోనే తెలుగుఅక్షరాలు, భాష నేర్పించి జ్యోతి ఆరిపోకుండా తంటాలు పడేవారు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన్నప్పటినుండి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి వాళ్ళ గతేమిటి? ఏ ప్రభుత్వమైనా పరిశీలించిందా? ఏ స్పెషల్‌ఆఫీసరునైనా యెప్పుడైనా పంపిందా! కనీసం మంద్రాసు ప్రభుత్వానికి గాని అల్ప భాషా కమీషనరుకీగాని, కేంద్ర ప్రభుత్వానికిగాని యెప్పుడైనా వ్రాసేరా? ఇక పెద్దమూరు మహారాష్ట్ర, మధ్యరాష్ట్రములు, ఒరిస్సా రాష్ట్రములందున్న స్థిరనివాస మున్న ఆంధ్రుల్ని తెలుగువారిగానైనా కాని, లేక ఉద్యోగరీత్యా వెళ్ళినవారికైనా గాని, మన మంత్రులు ఏనాటైనా ఏమైందో తెలియుకొనిరా? ప్రభుత్వకీయులలో ప్రాతం మన్నన... హళ్ళికి హళ్ళి. ఇందుకేనా మన పెద్దలు ఆంధ్రోద్యమమును స్థాపించినది?" అనిపిస్తుంది ఒక్కొక్కప్పుడు.

3. చెన్నపురి విషయము: ఇంతెందుకు? చెన్నపట్నం విషయమైయే చూస్తాం. బ్రతుకు బట్టి చెన్నపురి నిర్మాణాన్నిబట్టి తదితరులతో పాటు ఆంధ్రులకు కూడా అక్కడ కొంత హక్కు ఉన్నదని అంతా అంగీకరిస్తారు. శ్రీ వేమూరు రాజాజా, శ్రీ వేమవరపు రామదాసు గార్ల అభిప్రాయములను బట్టి మద్రాసు ఉత్తరభాగం ఆంధ్రులకు రావాలి. పటేల్ ప్రభృతుల అభిప్రాయం ప్రకారం స్వామీ, శంకరనాయర్, తిరుమలరావు, ఇత్యాదుల అభిప్రాయం ప్రకారం ఢిల్లీవలె, బొంబాయి, మద్రాసులు రెండూ ప్రత్యేక నగరాలు కావలసి యుండెను. చివరకు థార్ కమీషన్‌వారు కూడా యీసూత్రాన్నే ఆమోదించేరు. ఇందుకై—అమరజీవి పొట్టి శ్రీరాములుగారు తమ అసువులను సమర్పించేరు. అక్కడ మన హక్కులు మురిగిపోకుండా ఆంధ్రకేసరి ప్రభృతులు తమ యావచ్ఛక్తితో పోరాడేరు. కాని శ్రీమాన్ రాజాజీ మూర్ఖత్వంవల్లనే నెహ్రూ ప్రకటన యింకోవిధంగా రావలసి వచ్చినది. అప్పటి నుండి నేటివరకు ఆంధ్రప్రభుత్వాలు మద్రాసు భవిష్యత్తు గురించి ఒక్కసారైనా ఆలోచించాయా? అని ప్రశ్నిస్తున్నాను. తుదకు రాష్ట్రం అంతటికీ పేరుమార్చి "మద్రాసు" ను అడిచిపెట్టే సమయములోనైనా — ఎవరో ఒక ఆమె "శ్రీమతి కె. అనసూయా రాణి" తప్ప, తతిమ్మావారంతా కిమన్నాస్తి. ఇదేనా పటిష్టమైన ఆంధ్రత్వము? ఆంధ్ర ప్రదేశమున్నా?

4. ప్రాంతీయవాదులు ప్రదేశముసంబంధి ప్రధాన సమస్యలను గురించి కాని, తుదకు అంతా అత్యవసరమని చెప్పే "భాషా సమైక్యత" గురించి గాని నేను సూచించిన నిఖిలాంధ్ర ప్రజాసంస్థ లేనిదే యెట్లా సిద్ధమగునో నాకు బోధపడదు. ఇంతటి భాలానికి బయటికి వచ్చిన "వెనుకబడిన ప్రాంతాలు" అనబడే వాటి విషయమైయే తీసుకోండి రాయలసీమ క్షామ నివారణకై ఒక అభివృద్ధి సంఘమునేర్పరచి అప్పట్లో 10 కోట్లతో (అప్పుడు 10 కోట్లంటే యిప్పుడు నూరు కోట్లని అంతా గ్రహిస్తారు.) ఒకమూల విధినేర్పాటుచేసి పని ప్రారంభం జరిపించాలని, 1947 సం. ములో నామటుకు నేను శ్రీ సంజీవరెడ్డిగారికి స్వయముగా సూచించాను—తీర్మానాలు చేయించాను. వ్యాసాలు వ్రాశాను—కాని యీరాజకీయ వేత్తలలో రాయలసీమ అభివృద్ధి యెవరికి కావాలి? 7—8 ఏండ్లు రాష్ట్రమైనా యుక్తియంతా వీరే ఉద్ధరించారు. కాని రాయలసీమ "గొంగళి" యెప్పటిచోటే ఉంది. అటులనే విశాఖ శ్రీకాకుళముల విషయము. ఈప్రాంతములో క్షామనివారణకై పంటలు సరిగా పండించుటకై, జమీందార్ల హయాములో (ఒక్క బొబ్బిలి జమీలో తప్ప) పాడుపడిపోయిన చెరువులన్నిటిని బాగు చేయించుటొక్కటే రాజబాట. అందుకుగాను ఒక "టాంక్ రెస్టోరేషన్ సర్కిల్" ఏర్పరచి, డివిజన్, డివిజన్ కీ ఒక్క ఇ. ఇ. ని వేస్తే, 5—6 ఏళ్లలో యీ జిల్లాల స్వరూపమే మారిపోతుందంటే విసేవా రెవరు? నే నేమైనా మోక్షగుండం విశ్వేశ్వరయ్యనా? ఎల్. వెంకటకృష్ణయ్యర్‌నా? ఇక మన "బ్రహ్మపట్నం" స్కీము విషయం సరేసరి! ఇక్కడ పరిపాలిస్తున్నది ఒక ప్రభుత్వమేనా? అనిపిస్తున్నది ఒక్కొక్కప్పుడు. కాని, అడిగేవారెవరు? అడక్కపోతే అమ్మైనా పెట్టదుగదా?

5. భాష సమైక్యత: ఇటులనే భాషాసమైక్యత విషయం. చివరకు యిటీవల ఢిల్లీకి, కోర్టులకు యెక్కిన "తెలంగాణా రక్షణల" విషయమే చూడండి? ఆ సలీరక్షణలే ఉన్నవో? లేవో? అనే స్థితికి వచ్చినది. మనవాళ్ళ పైపదవు? ఏ నాటోటిగాడో అసలు విషయాలు తెలియక పోయినా వ్యవహారం కాస్త పసికట్టి, "ఏమయ్యా! ఇదేనా సమీకరణ పద్ధతి? ఇదేనా ప్రమాదం సుమా!" అని పడే పడే 1957 సం. ము నుండి హెచ్చరిస్తున్నా ఏమి లాభం? ఒక్క సంజీవరెడ్డికి యీ "డెమొక్రసీ" లో ఒక్కటే వోటుగదా? అదే సంఘమైతే? "కలౌ సంఘే శక్తిః" అన్నది ముమ్మాటికి నిజం. ఇట్లాంటి సంఘమే ఉంటే ఈ పంజెండేండ్లలోనూ, ఏ సభలో నైనా ఏ ఒక్క తెలంగాణీయుడన్నా, ఉన్న రహస్యం కాస్త బైట పెట్టకపోయేవాడా? ఈ మంత్రులు, శాసనసభ్యులు, తెలంగాణా ప్రాంతీయ సంఘము, వీరి ఎన్నివేళ్ళ సంఘాలూ, పబ్లిక్ ఎకౌంట్సు కమిటీలు, అందరి కుంభకర్ణ నిద్రనీ, చెవులలో సీసం కరగించిపోసి కూడా బట్టబయలుచేసేవారు కాదండి? అప్పుడు పాపం! మన విద్యార్థులకి, మన "గూండాలకి" కూడా యింత శ్రమ కలిగేది కాదుగదా!

(6) ఇటులనే ఆంధ్రపేరుల చరిత్ర: చివరకు 1956 లో నేను సూచించిన "ఆంధ్రోద్యమచరిత్ర" కు ఒక సంఘాన్ని ఏర్పరచడానికి వీరికి 11 ఏళ్ళు పట్టినది. "ఆంధ్రుల చరిత్రకు" ప్రపంచాంధ్రమహాసభకు 'రిసెర్చి' అభివృద్ధికి — "జాతీయ విద్యాపీఠం"కి, వేదోద్ధరణకి ఆయుర్వేదోద్ధరణకి — అప్పుడే ఏమయము—ఆర్థికాభివృద్ధి ఉద్దేశాలు రూపొందించుటకు, ఇప్పటి లయు బ్యాంకుల స్థాపనకు గోదావరి మున్నగు ప్రాజెక్టులకు, సాగరాభివృద్ధికి, విమానయానాభివృద్ధికి, సైనికాభివృద్ధికి, ఇవి, అవి అననేల? రాష్ట్రాభివృద్ధికి కలయు అన్ని శాఖలలోను సత్యయుతమును, విజ్ఞానవంతమును, సుసంఘటితమైన ప్రజాభిప్రాయమే యున్నచో యిప్పటి రాష్ట్రపరిస్థితి తటస్థించెడిది కాదని యేనా అభిప్రాయము. ఈ మున్నగు విషయముల గూర్చి విపులముగ వివరించుటకు కిప్పట తావులేదు గాని, యింకొక్క విషయమును మాత్రము కొంచెముగ వివరించి, అంతటితో నీ వ్యాసము ముగింపెదను.

ధర్మ సమన్వయము

(7) ధార్మిక విషయము: ఆ నీ ఆంధ్ర రాష్ట్రముగాని, భాషా రాష్ట్రములు కాని, తుదకు స్వరాజ్యములు కాని, ఆవే పరమార్థములు కావు. ఇవన్నియు వేరొక ఉన్నత స్థితిని సమకూర్చుట కేర్పడిన సాధనములు మాత్రమే. ఈ కాలమున ఆట్టి 'పరమార్థ' మెద్ది? యని ప్రశ్నించుకొన్నచో లోగడ శ్రీ ఆదిశంకరులు సూచించిన యిటీవల మన రాజ్యాంగమును 15, 19 సూత్రములలో శాసించిన "జాతి, మత, వర్ణ, లింగ, స్థలాది భేదముల కతీతమైన పరమాత్మైకత్వసిద్ధి యే"నని మనలో విజ్ఞులగువా రెరుంగకపోరు. ఇట్టి స్థితినే "హిందూ ముస్లిం యూనిటీ" పేరిట కాంగ్రెస్ మహాసభయు శ్రీ గాంధి మహాత్ముడును కొన్ని దశాబ్దములుగ యత్నించి, విఫల మనోరథులై అవిభేద్యమగు భారతభూమిని మూడు ముక్కలుగ "విభజన" అంగీకరింపవలసి వచ్చెను. కాని, మన ఆంధ్రలో? యిటు బ్రాహ్మణ, బ్రాహ్మణేతరుల విషయములందుగాని, ఇటు హిందూ ముసల్మాన్ వ్యవహారములలో గాని, "అతివాద" ముపకు చోటీయక, "సహజ సమరస" భావముతో వ్యవహరించి, లోక వ్యవహారములందు మేటులని ప్రఖ్యాతిగాంచియుంటిమి. అదుకు "అసాధ్యము", "కేవలము పిచ్చిపని" "ఇదొక చందమామకోసమై ఏడ్వడమే" అని భావింపబడిన నైజాం రాజ్య విచ్ఛిత్తి — భాషా రాష్ట్రము లేర్పడుట — అందు ప్రథమమున ఆంధ్రప్రదేశ మేర్పడుట—ఇప్పటి సుహృద్భావము సోదరు లెల్లరు దాదాపు ఏకాభిప్రాయముతో యీ రాష్ట్రములో జేరిపోవుటకు అంగీకరించుట — ఇదంతయు పరమ శాంతియుతముగ — ఒక్క నెత్తురుబొట్టు పడకనే కార్యసఫలతయైపోవుట—

ఇట్టి మార్పు చరిత్రలో మరెచ్చట నైనను గలదా యని ప్రశ్నించుకొన్నచో ఆంధ్రజాతి తత్త్వము, మహత్త్వము మందుందు మనము సాధించవలసిన "విషన్" కొంతవరకు బోధపడగలదు. ఆ నీ ఆధుని కాంధ్రము ఎందరనో అత్యుత్తమ మహనీయులనుసృష్ట గడ్డ. అందు శ్రీ త్యాగరాజులు, రామదాసుగారలు, "అంతా రామమయము" అని ఉపదేశించి పోయిరి. ఆంధ్రత్వము "రామరాజ్య" మను సర్వ మానవ బ్రాహ్మణ ధర్మమును బోధించెను. శ్రీ రాధాకృష్ణులు మన ఆంధ్రదేశమందే సర్వ సమన్వయ సూత్రమును సిద్ధించ చేసుకొనుటకు తగిన క్షేత్రమని పెక్కుసార్లు వక్కాణించెను. రాజకీయములో "మహారాజశ్రీ" జాతి యని పేరొందిన జాతి మన ఆంధ్రజాతి. మన ధర్మములలో "ఆబ్రహ్మకీట పర్యంతంగో బ్రాహ్మణేభ్యః శుభం భవతు" అను శాంతి వాక్య మొక్కటి మనము సంధ్యలలో మాత్రమే యున్నది. ఇతర సంధ్యలలో లేదు. ఇప్పటి భారతావనిలో యిట్టి మార్గములో ముందడుగు వేయుటకు ఆంధ్రులకున్న అవకాశములు ఇతరులెవ్వరికి లేవని గత 35 యేండ్లుగ నేను ఘంటాపథముగా చెప్పుచునే యున్నాను. వ్రాయుచునే యున్నాను. ఇట్టి మహాదర్శమును సాధించుటకై ఆంధ్రమహాజను లీ సమయము నందైనను తమ కర్తవ్యమును నిఖిలాంధ్ర మహాసంస్థను సృష్టించుకొందురా? లేక పిరికివాల జాతిసమూహాలకే యుత్తరగతులేయే యిగారాని, రాజకీయ పార్టీలనే నమ్ముకొని, రాజకీయములు చేయుచుబూనెదరో? విశ్వయించుకొను అదియే సమయ మిది. నేను సూచించిన నిఖిలాంధ్ర సంఘ మేర్పడినచో, ఆంధ్రుల పురోభివృద్ధి "ప్రపంచ నాయకత్వము" సుస్థిరములు. లేనిచో! పాపము శమించుగాక!

సర్కారాంధ్రులు — రాయలసీమా
తెలంగాణమూ — మూడూ కలిసి
అంతా ఒకటే — ఆంధ్రుల మందును.
శంకారహిత — డప్పుకొట్టు చా
చాటర పెరుమక— ఆంధ్రుడనైతే!!

స్వరాజ్యంలో హక్కుల ప్రసక్తే లేదు

(5 వ పేజీ తరువాయి)

కావు. వానిని సాధించడానికి ఉద్యమాలను నడప నక్కరలేదు. అంతా హక్కుల వెంటబడి విధులను ఎవరూ పట్టించుకొనకపోతే ఫలితం అరాచకం, గందరగోళంతప్ప వేరేమీ ఉండదు.

హక్కులకోసం పోరాడడానికి బదులు ప్రతి పౌరుడు తన విధిని తాను నిర్వహిస్తే, ప్రపంచంలో సుస్థిరమైన శాంతి మరుక్షణంలో నెలకొంటుంది. ప్రజలను పరిపాలించవలసిందిగా రాజుకు భగవద్దత్తమైన హక్కేదీ సంక్రమించలేదు. పేదలు ప్రభువులకు దాసానుదాసులై అడుగులకు మడుగు లొత్తాలనీ కూడా వ్రాసిపెట్టలేదు. వారు ధీరులుగానో, భీరులుగానో బ్రతికి నేడో, రేపో మరణించక తప్పదు. కాని, ప్రపంచంలో క్రమశిక్షణావిధేయ వ్యవస్థను నెలకొల్పడం వారివల్ల కాదు. కనుక, హక్కులకు, విధులకు గల సంబంధాన్ని అర్థం చేసుకొనడం చాలా ముఖ్యం. విధినిర్వహణ ద్వారా లభించని హక్కులు హక్కులు కావని నా నమ్మకం. పిల్లల విషయంలో తన విధిని తాను నిర్వహించని తండ్రి, ఆ పిల్లలు తనకు విధేయులై ఉండాలని కోరడంవల్ల పిల్లలకు అతనిమీద అసహ్యం, జుగుప్స కలుగుతుంది తప్ప వేరు ఫలితముండబోదు.

విధినుండే హక్కు, విత్తునుండి మొక్క వలె పుడుతుంది. మనమంతా మన విధులను సవ్యంగా నిర్వర్తిస్తే, హక్కులకోసం ఎంతో దూరం పోనక్కరలేదు. విధులను గాలికి వదిలి హక్కులవెంట బడితే అవి మన కందవు. మనం వెంటబడిన కొద్దీ అవి మరింత పైకి పోతవి. మరుగుజ్జు తాటిపండ్లు నందుకోవడం.

'కర్మణ్యే వాధికారస్తే, మాఫలేషు కదాచన' అను సూక్తిలో కృష్ణుడు యీ పరమార్థాన్ని నిర్దేశించారు. కర్తవ్యమే విధి. హక్కు ఫలం. నిజానికి మనం విధులను నిర్వహించడానికి మనకుగల హక్కే హక్కు. వేరే హక్కులు లేవు. ఆకర్తవ్య పరిపాలనా మహోక్షితి మహాస్త్రీకి పురుషుడు తానే యిందుకున్నా, అప్పుడుతాను సమర్పించుకోవాలి. విధి, హక్కుల ఈ నూతన సంయోగం సుదీర్ఘ నగరాలోపల ఫలంగానే సత్యాగ్రహం ఆవిర్భవించింది.

అహింసను కేవలంవ్యక్తిగతసద్గుణ విశేషంగా నేను భావించడం లేదు. అది సామాజిక ధర్మం కూడా. సమాజం చాలా వరకు యీ అహింసా మూలబంధం పైననే తన అనుదిన వ్యవహారాలను జరుపుకుంటుంది. దాని జాతీయ, అంతర్జాతీయ, భూమికలకు విస్తరింపచేయడానికి నా తపన వా అభ్యర్థన.

ఈ దారివెంట మనం ఎంత పురోగమిస్తామో, మనకు అంత తృప్తి, ఆనందమూ లభిస్తవి. అహింసాధర్మ ప్రతిష్ఠకు ఆవశ్యమైన సమాజ స్థాపనకు మనం అంతవేరకు ఉడుతాభక్తిగా యథాశక్తిగా సేవచేసినవారము కాక తప్పదు.

—ఎం. కే. గాంధి.

భూరి చరిత్ర పొదివిన బుక్కరాయసముద్రము

(గత ఆదివారంసంచిక తరువాయి)

శ్రీ అవ్వారి నారాయణ

కళాప్రపూర్ణులు, శతాధికగ్రంథ కర్తలును నగు బ్రహ్మశ్రీ చిలుకూరి లక్ష్మీనరసింహముగారును తాను రచించిన "వీరవనితలు" అను కావ్యమున మునసమ్మను వీరవనితగా నభివర్ణించెను. వీరవనితలలో నీమె కథ అత్యద్భుతము.

ఈమె త్యాగశీలముచే విశేషముగ వాక్రువ్వబడిన వారు మరియొకరుకలరు. వారు విమర్శకాగ్రేసరుండును, సాహిత్యలోక పూజితుండును, కళాప్రపూర్ణులునగు బ్రహ్మశ్రీ చిలుకూరి నారాయణరావుగారు. వీరు విశాఖపట్టణ వాస్తవ్యులయినను అనంతపుర కళాశాలలో పెక్కువత్సరము లాంగ్లోపన్యాసకులుగనుండి అనంతపురమునరనే స్థిరపడిరి. స్వగృహముబడసిరి. అనంతపుర మండలవాసియగు శ్రీ జి. శ్రీనివాసరావుగారితో బాంధవ్యము నెరపిరి. వీరిప్పుడు ధర్మవరము మహోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగ నున్నారు.

శ్రీ చిలుకూరి నారాయణరావుగారు రాయలసీమను, భాషను, కవి, పండిత వర్గమును గౌరవించిరి. అనేక రాయలసీమ కవుల కావ్యములకు పీఠికలు వ్రాసి ప్రోత్సహించిరి. రాయలసీమవారును వీరి నమితముగ గౌరవించిరి.

అనంతపురము చేరువ బుక్కరాయసముద్రము ఉండుట వలన వీరప్పయముగ మునసమ్మ కథను సేకరించిరి. ఈమె కథను పామర జనము విశేషముగ వాకొనుటచే పామర జనమున కనుకూలముగ నుండునటుల మునసమ్మ కథను బుర్రకథగా రచించిరి. ఈ బుర్రకథ యిచటి ప్రతివారి బుర్రలోను నున్నది. జాతరసందర్భమున బుర్రకథను పామరజనము పాడుకొనుచుందురు.

ఈ బుర్రకథలో శ్రీ చిలుకూరి వారు ప్రబంధ పదములే దొరలించిరి. ఉదాహరణమునకు—

"లీలా లోలత్తరంగ మాలా
డోలా విహరణ ఖేలా ప్రముదిత
జాలపాద హేలా విలసిత మా
బుక్కరాయ సంద్రం బదియు"

మునసమ్మ నిటు నభివర్ణించెను:

"మాయా మర్మం—మచ్చుకులేదు
మాట మంతుల—మరియాదైనది
అత్తమామలకు—అణకువ కలదది
ముద్దులగుమ్మ—మునసమ్మ.
కన్నులరోపల—కళలే కారును
గండభాగముల—కాంతులు వెలయును
పెదవులమీదను—చిరునవ్వాడును
ముద్దులగుమ్మ—మునసమ్మ
నడకల అందము—నుడువుల అందము
నవనవలాడే—నగుమోమందము
ఏమందుము? తీ—రంతా అందము
ముద్దులగుమ్మ—మునసమ్మ.

మునసమ్మ మరణము నాహ్వానించినవిధము:

"ఒకరెను చస్తే—ఇందరు బ్రతుకగ
ఇందరి బ్రతుకులు—నావే కావా?
ఒక్కబ్రతుకిస్తే—ఎన్నో బ్రతుకులు
సంపాదిస్తా నో యత్తా
జీవంపోతే చెడు నీదేహము,
దేహంపోతే జీవంచెడదే?
జీవము జీవుల—కోసము దేహము
విడిచితే శాశ్వత—మవుతుంది.

మునసమ్మ గండియొద్దకు ప్రయాణ మగువిధము:

"మునసమ్మప్పుడు—మున్నాబయ్యెను
మొసిమున పసుపును—సొగసుగ నిడెను
అడుగుల దాపా—రాణిని పూసెను
కుంకుమ నుదుటను—నలువరగ నిలిపెను
కన్నుల నిండా—కాటుక దిద్దెను
పసుపుచీర నొస—రిగా కట్టెను
మొగ్గలరవికెను—నిగనిగ తొడిగెను
కొంగును నడుమకు—కూర్చి బిగించెను
కనాడదీసి తన—కురులను దువ్వెను
గొప్పగనొప్పగు—కొప్పును చుట్టెను
కొప్పునజాజులు—కొల్లగ తురిమెను
గన్నేరులు కం—ఠమున ధరించెను
కరమున నొక సుర—కత్తిని బట్టెను
నిమ్మపండు నా—కొనమున గుచ్చెను
చేతుల గంధము—చెలువుగ పూసెను
కాళ్ళను గజ్జలు—ఘల్లన కట్టెను
ఆదిశక్తి అపరావతారమున
ముస్తాబయినది—మునసమ్మ.
పళ్లెమను లోపల—పండ్ల నమర్చెను
కుంకుమ పసుపును—కూరుచుకొనియెను
పసుపున కలిపెను—పచ్చంటింతలు
వెండిగిన్నెలో—పెట్టెను గంధము
పసిడి గిన్నెలో—పాలనుపోసెను
అన్న పళ్లెమును—నందున చేర్చెను
ఎడమచేతితో—ఎత్తెను పళ్ళెము
కుడి కరమున సుర—కత్తిని పట్టెను
పెదవులతో చిరు—నవ్వే నవ్వెను
అపరశక్తి ఆ—మునసమ్మ.
నిలువుటద్దమున—నీడను చూచెను
ఝల్లున దేహము—జలదరించెను
తన వేషములో—తన్ను మరచినది
ముక్తీశ్వరి ఆ—మునసమ్మ.

మునసమ్మ శిలా రూపమున నున్నది. మ్రొక్కినవారికి వరములిడును. పలుకరించిన వారికి మారుపలుకును.

"హృదయంనెరిలో—నింపుగ నున్నది
కల్మషాంతతో—కప్పడియున్నది
ఓ యని పిలిచే—ఉత్సాహులకును
ఓ యని పలుకును—మునసమ్మ

ఈ మునసమ్మ కథనే సుప్రసిద్ధాంధ్ర పండితులయిన శ్రీ సీరిపి ఆంజనేయులుగారు ద్విపదరూపమున చక్కని శైలిలో రచించిరి. ఈ ద్విపద యు సాహిత్యలోకమున వెలసినది. పూర్వ ద్విపదకావ్యముల దలపించును. త్యాగశీలముచే మునసమ్మ ముక్తి పొందెనని యీతగ భావము. ఎట్లన:

"అదె నాకు జగము నయ్యెడె నాకు ధనము
నదె నాకు మంత్రమయ్యెదె నాకు యజ్ఞ
మదె నాకు దైవమయ్యెదె నాకు ముక్తి
కాన నీయజ్ఞంబు కడుప్రీతితోడ
సాగింపనిండు, నా సంతుష్టి గనుడు"

అనుటబట్టి వ్యక్తమగును. ఇతడు చిలుకూరి భావములనే కొన్ని పొందుపరచెను.

ఉదాహరణమునకు:

"పరహిత బావమ్ము పాటింపలేక
నిరహిత్యములగోరు జీవమదెంత?
యీ యెల్లదేహాల యిష్టార్థసిద్ధి
కెలమి దోడ్పడు దేహమే దేహమయ్య.
యీ సర్వజీవుల యింపు పెంపులకు
నెందు బ్రాపగుజీవమే జీవమయ్య!"
యీ దేహ మదియెంత? యీ జీవ మెంత?
యీ మహాజనుల కర్పించెదనయ్యా!"

మునసమ్మ కథనేగాక యీ పుర నిర్మాతయగు చిక్కప్ప వడయర్ జీవితగాథను వీరు ద్విపద కావ్యముగ రచించిరి. ఈ రెండు ద్విపద కావ్యములచే బుక్కరాయసముద్ర చరిత్ర సంపూర్ణముగ సాహిత్యరూపమునరచింపబడినట్లాయెను. చిక్కప్ప శీలము వర్ణించుచు వీరిటు ద్విపదశైలిని నడిపించిరి. చిక్కప్ప రాయలకు లేఖ పంపిన విధము:

"స్వస్తి, విద్యాపురీ జనవరేణ్యుండు
వీరాధివీరుండు, విజయోన్నతుండు
పరిరాజ భయదుండు, ప్రణుతవర్తనుడు
నగు నీరబుక్కరాయుల చిత్తమునకు
చిక్కనాయుడు డా శీఘ్రభక్తోత్సకలు
సల్పి, విజ్ఞాపించు సవినయాంజలి"

పుర నిర్మాతయగు చిక్కప్ప కీర్తికి మునసమ్మ త్యాగశీలముచే బంగారువన్నె పూయించినది. వీరిరువురి కీర్తి కాంతులతో భూరి చరిత్ర గలిగి పలువురినిఆకర్షించుచు నీ పురము విలసిల్లుచున్నది.

వారం వారం ఆకాశవాణి

(మార్చి 9 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు)

రచన: "కౌండిన్య"

అనివార్య కారణాలవల్ల యీవారం నేను ఎక్కువ కార్యక్రమాలు వినలేకపోయాను. ఆవిన్నవాటిలో నా మనసుకు నచ్చినవి రెండు రూపకాలు. ఒకటి ఆంగ్లంలో అఖిలభారత స్థాయిలో ప్రసారమయినది. రెండవది 11వ తేదీ మంగళవారం రాత్రి 9—30 గంటలకు విజయవాడనుంచి వెలువడిన తెలుగు డాక్యుమెంటరీ రూపకం. మొదటి దాని విషయం మహాత్ముని ఉప్పు సత్యాగ్రహోద్యమం. ముఖ్యంగా "దండి" వీరయాత్ర, ఆనాటి ఉద్యమ తీవ్రత, ప్రజలలోని చైతన్యము, మహాత్ముని కార్యదీక్ష—యిత్యాది విషయాలెన్నో కళ్ళకు కట్టినట్లుగా చిత్రింపబడ్డాయి యీ రూపకంలో. ఈ రూపక రచనలో నిర్వహణలో పాత్ర గాత్రాలను ఎన్నిక చేయుడంలో, ధ్వని సంయోజనంలో—ఒకటేమిటి ప్రతి ఒక్క విషయంలో, సన్నివేశంలో అత్యుత్తమస్థాయికి చెందిన ప్రజ్ఞను చూపారు నిర్వాహకులు. సిద్ధహస్తులనిపించుకున్నారు శ్రీ మెల్విల్—డి—మెల్లో భావస్ఫోరకంగా ఆ డాక్యుమెంటరీ నడపడంలో అసాధారణప్రజ్ఞ చూపారు. మనభాషలలో ప్రసారంచేస్తున్న రూపకాలుకూడా యీస్థాయి నందుకునేటట్లు మన రేడియో కేంద్రాలవారు, యిందుకు చాలాకృషిఅవసరం. అందుకుతగినపరిజ్ఞానమూ అభిలాషా ఉన్న వ్యక్తులను గుర్తించి, వారికి తగిన అవకాశమూ, శిక్షణా, ప్రోత్సాహమూ యిచ్చినట్లైతే మన దేశీయ భాషలలోకూడా కొంతదరు రేడియో రూపక కర్తలు సిద్ధహస్తులు తయారుకాకపోరు. కాని అట్టి ప్రయత్నం హైదరాబాద్ కేంద్రంలోగాని విజయవాడ కేంద్రంలోగాని అంతగా కనపించదు. ఏకారణంతోనో, బహుశః ధనాభావం కావచ్చును, యిచ్చట రూపక రచనా, నిర్వహణ ఎక్కువభాగం రేడియోవారి చేతుల లోనే ఉంటోంది. కొంతమంది బయటి వారిని కూడా తయారుచేయడం రేడియో వారి విధి.

యిక రెండవ రూపకం. విజయనగరం ప్రఖ్యాత సంగీత కళాశాలను గురించిన రూపకం. సైడాని స్థాయిని అందుకోలేక పోయినా ఉన్నంతలో బాగుగా ఉన్నదనిపించింది. వస్తువు అలాంటిది. ఆరంభంనుంచి యింత వరకు అవిచ్ఛిన్నంగా ప్రతిభావంతంగా నిర్వహింపబడుతూ, అనేక ప్రఖ్యాత విద్వాంసులను తయారుచేసిన ఖ్యాతి నార్జించి యింత రకా ప్రజాదరణ పొందుతూ ఉన్న యీ కళాశాలను గురించిన రూపకం ప్రాధాన్యం గల రూపకంగా ఉంది అనడంలో అతిశయోక్తిలేదు. దానినిరీతు నిర్వహణకూడా బాగుంది.

యిక యితర కార్యక్రమాలు ఎక్కువ భాగం పునః ప్రసారాలు. అంతకంటే కూడా అనేకసార్లు అతి తరుచుగా ప్రసారమవుతూ ఉన్న కార్యక్రమాలు. ఉదాహరణకు ఆదివారం మధ్యాహ్నం ప్రసారమయిన "రెండు రెళ్ళు ఆరు" నాటికను యిదివరకు ఎన్నిసారులు విన్నామో. ధనాభావం చేత పునఃప్రసారాలు సంఖ్య ఎక్కువ కావడంలో ఆశ్చర్యమూ లేదు. అందుకు ఆక్షేపణ లేదు. అయితేఅట్టి వయినా అతిగా ప్రసారం చేస్తే విసుగు పుట్టక మానదు. తప్పనిసరి అని తప్పించుకో చూడడం కూడా సమంజసంకాదు. ఏమంటే రేడియో అధికారులు తమదృష్టిని ఒకదశాబ్దంవెనక్కు తిప్పితే ఎన్నో ఉత్తమ నాటికలు కనబడక పోవు. కాని ఎవరికి చింత. ఎవరికి శ్రద్ధ. ఇప్పటికైనా యిట్టి శ్రమ తీసుకోవచ్చు.

ఇక యితర విషయాలను గూర్చి ఒకటి రెండు సూచనలు. మన వైలిన్ విద్వాంసులు తమ వాద్యాలను ఎప్పుడంయినా ముందుగా శ్రద్ధగా శ్రుతిచేసి పెట్టుకున్నారా? అలా పెట్టుకుని ఉంటే సరిగా కార్యక్రమ ప్రారంభంలో "క్రీ""క్రీ" అంటు శ్రుతి చేయవలసిన అగత్యమేమిటి? యిది మన విద్వాంసులలో చాలామందిలో కనుపిస్తుంది. ఇతర పాశ్చాత్య విద్వాంసులలో యిది కనిపించదేమీ? వారు శ్రుతి శుద్ధతను పాటించరని అభిప్రాయమా? అట్లుకాదే. ఈ అలవాటును ప్రయత్నపూర్వకంగా తొలగించుకోవడం ఎంతయినా అవసరం.

ఇక ఉచ్చారణ దోషాలను గురించి పదేపదే చెప్పి ఏమిలాభం. వాటి సంఖ్యాబలంలో యిసుమంతైనా పరివర్తన రాలేదు. కారణం దురాగ్రహం. జన్మతః ఉచ్చారణ అంత సాధువుగా లేకపోయినా, ప్రయత్నించి సవ్యమయిన ఉచ్చారణను అలవరచుకోవడం కష్టసాధ్య మవ వచ్చునేమో కాని అసాధ్యంమటుకు కాదు. అయితేఅట్టి ప్రయత్నం కావాలి.

ఇప్పుడు!
కేవలం 12 రోజులలోనే ఎక్కువ తెల్లటి పళ్ళు!

పెప్సొడెంట్‌లోని ప్రభావకరమైన క్రొత్త సూత్రము కేవలం 12 రోజులలోనే పళ్లను ఎక్కువ తెల్లగా ఆరోగ్య కరంగా చేస్తుంది

పెప్సొడెంట్ ఇప్పుడు మూడు విధాల అభివృద్ధి పరచబడింది. అది క్రొత్త సూత్రము, క్రొత్త రుచి, క్రొత్త ప్యాక్ కలిగి వున్నది. సంవత్సరముల తరబడి పరిశోధన చేసి కనుగొనబడిన ఈ క్రొత్త సూత్రములో 'ఇరియమ్ ప్లస్ ఎల్‌డి 3' వుంది. ప్రభావకరమైన ఈ పదార్థములు పళ్ల మీద నుండే పొరను తొలగించి, పళ్లకు స్వభావ సిద్ధమైన తెల్లటి మెరుగును యిచ్చును. అవి శక్తివంతముగా పనిచేసి హానికరమైన క్రిములు వుండే ఆహార తునకలను తొలగించి పళ్లు పాడవకుండా కాపాడును. శీఘ్రంగా పనిచేసే, సమృద్ధమయిన నురగ మీ పళ్ల మధ్య నున్న ప్రతి సందులోకి చొచ్చుకొనిపోయి, పూర్తిగా శుభ్రపరచును. ఎక్కువగా వుండే క్రొత్త మింట్ రుచి మీకు ఎంతో నచ్చుతుంది. ఇప్పుడే క్రొత్త పెప్సొడెంట్‌ను కొనండి. 12 రోజులలోనే పెప్సొడెంట్ యొక్క ప్రభావము మీకు తెలుస్తుంది.

క్రొత్త సూత్రము | క్రొత్త రుచి | క్రొత్త ప్యాక్

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్టమైన తయారీ - రిజిస్టర్డ్ యూసర్స్

తారాబలం-చంద్రబలం

23 — 3 — 69 మొదలు 29 — 3 — 69 వరకు

గ్రహస్థితి

కన్యలోగురు— కేతువులు, మీనంలోరవి శుక్ర—రాహువులు, వృశ్చికంలో కుజుడు, కుంభంలో బుధుడు, మేషంలో శని, వృషభ—మిథున—కటకాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పా)

ఈవారంలో శుక్రుడు, కేతు, బుధుడు అనుకూలురు. మీ పరిస్థితులు మీకే విచిత్రంగా వుంటాయి. ఖండించికపోతే చెడు ఎదురుకావచ్చు. ఇంట బయట మాటలవల్ల విరోధాలు పెంచుకోకండి. విద్యా కార్యక్రమాలకు భంగం ఏర్పడవచ్చు. మీరు సాహసంతో చేసిన ప్రయత్నాలు వాణిజ్యంలో నెరవేరే అవకాశాలున్నాయి. వృత్తి ఉద్యోగాలలో సాధారణ స్థితినిలబెట్టుకోండి. వారాంతంలో బంధు మిత్రులరాక, సుఖ సౌఖ్యాలు. 25, 26, 27తేదీలు ప్రశస్త వంతరకార్యసాధన. ఆర్థిక లాభం.

వృషభం

(కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

ఈవారంలో గురుడు, బుధుడు, రవి—శుక్ర— రాహువులు—చంద్రుడుఅనుకూలురు. మీరు ప్రదర్శించేధైర్య స్థైర్యాల వల్ల పదుగురిలో ప్రసిద్ధిని చేకూరుస్తాయి. వాగ్వివాదాలవల్ల కలహాలు మాత్రం కొని తెచ్చుకోకండి. వ్యవహారంలో వివాదే విజయం. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహకర వాతావరణం వుంటుంది. ధన సంబంధమయిన ఇబ్బందుల్ని ఏదోవిధంగా సమయానికిసర్దుబాటువుతుంది. ప్రయాణాలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార రంగంలో లాభ సూచనలున్నాయి. 28, 29 తేదీలు మిక్కిలి అనుకూలాలు. కార్యసిద్ధి.

మిథునం

(మృగశిర 3,4 పా,ఆర్ద్ర,పునర్వసు1,2,3పా

ఈ వారంలో శని, కుజుడు, రవి,చంద్రుడు అనుకూలురు. ముఖ్యగ్రహాలవల మీకు అన్ని విధాలా రక్షణనిస్తుంది. వారం ప్రారంభంలో ప్రయాణాలుంటాయి. కొంచెం శ్రమ పడినా విజయవంతంగా పనులు పూర్తి అవుతాయి. అంత శత్రువుల సంచలనం ఉన్నా మీకేమీ భయంలేదు. ఆవేశపడి కలహాలు పెంచుకోకండి. బద్ధకం వదలి వృత్తి ఉద్యోగాలు నిలకడగా సాగిస్తే శుభకుశల ప్రతిఫలం పొందుతారు. వారాంతంలో ఆదాయం కుటుంబ సౌఖ్యం. 26, 27 తేదీలు మిక్కిలి అనుకూలం.

కర్కాటకం

(పునర్వసు 4 పా—పుష్య, ఆశ్లే)

ఈ వారంలో కేతువు, బుధుడు,శుక్రుడు శుక్రుడు అనుకూలురు. సమయంలో మీ పలుకుబడి—ప్రతిష్ఠ పెంపొందే లక్షణాలు వున్నాయి. అధికులు గర్వంతో ఏకాకి వారిని చూపునాడకండి. అందువల్ల అపకీర్తి, మనో వ్యథ కూడా సంభవించవచ్చు. వ్యాపారం సక్రమంగా నడుపుతే లాభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో గౌరవం లభిస్తుంది.వారంమధ్యలో అనారోగ్య లక్షణాలు పొడసూపినా, శ్రమ ఎక్కువయినా వారంచివర మీకు స్వస్థత చేకూరి యుత్సాహంపొందుతారు. 23,24, 28, 29 తేదీలు మంచివి.

సింహం

(మఖ,పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ వారంలో గురుడు, 27 వరకు చంద్రుడు అనుకూలురు. మీ ప్రయత్నాలు—ప్రయాణాలు ఏదో విధంగా సాగుతాయి.ఆర్థికంగా విపరీత పరిస్థితులు ఏర్పడవు. సాధారణ వృత్తి ఉద్యోగాలలో ఉద్రిక్తత పెరిగే అవకాశాలున్నాయి. అతి తొందరపాటు చర్యలవల్ల కార్యక్రమాలలో లోపాలు—పొరబాట్లు ఏర్పడవచ్చును. వ్యాపారంలో ఆశించి ముందుకు పోదగిన కాలం కాకపోయినా వివాదాలు పరిస్థితులకు మాత్రం లోటురాదు. గౌరవ మర్యాదలకు భంగంరాదు. వారంచివర ఆకస్మిక ప్రయాణాలు—పనులలో నిలకడలేకపోవటం తప్పదు. 23, 25, 27 తేదీలు అనుకూలం.

కన్య

(ఉత్తర2,3,4 పా—హ., చిత్త. 1,2 పా)

ఈ వారంలో కుజ, బుధ, చంద్రులు అనుకూలురు. గ్రహబలం తక్కువయినా మీరు భయపడవలసిన పనిలేదు. వారారంభంలో వనాన సికోద్రేకాలు పెరిగి పట్టుదలలు చూపవచ్చు. కొన్ని ప్రయత్నాలలో వ్యతిరేకత ఏర్పడే సూచనలున్నాయి. నిదానం అవసరం. ఋణబాధలు కలుగవచ్చు. ఆర్థిక తొందరలు పూర్తిగా తీరవు. కూరులకై మాటలు చెప్పి క్రియా శూన్యులు అనే పేరు తెచ్చుకోవద్దు. వారంచివర భాగంలో పరిస్థితులలో మెరుగుదల కనిపిస్తుంది. వృత్తి వ్యాపారంలో ఉదాయంలభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం—ఆదరణ వుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.28,29 మిక్కిలి అనుకూలం.

తుల

(చిత్త 3, 4పా, స్వాతి విశాఖ 1,2,3 పా)

ఈవారంలో రవి—రాహువులు మాత్రం అనుకూలురు. గ్రహబలం వ్యతిరేకంగావున్నప్పుడు దైవబలం—అనుగ్రహంసంపాదించుకోవాలి. ప్రతిపనికి ఆటంకాలుఎదురుకావచ్చు, పృథావ్యయం—శ్రమ—ఆరోగ్యభంగం — అకాల అసంతృప్తి ఆహార విహారాలు—వినాశికంగా మిమ్మల్ని క్రుంగ దీస్తాయి.వృత్తి ఉద్యోగాలకు కొంతకాలం సెలవుపెట్టే తలపులు రావచ్చును. మీకు విశ్రాంతి అవసరం. శుభ పుణ్యకార్యాలు తలపెట్టినాసాగవు వ్యాపార రంగంలో వడిదుడుకులు తప్పవు.మీ ఆర్భాటన్ని మీరేకోల్పోగలరు.వారాంతానికి పరిస్థితులు కుదుటపడికొంత శాంతిలభిస్తున్నది. 28, 29అనుకూలం. ఉత్సవకార్య సిద్ధి.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్ర, శని, గురు,కేతువులు అనుకూలురు. వారారంభంలో పట్టుదలతో ప్రయత్నాలు సాగిస్తారు.సంఘంలో మీశక్తిసామర్థ్యాలు—పలుకుబడిఉపయోగపడతాయి. వారంమధ్య ఋణం అవసరంకావచ్చు.మీకు ఏదోవిధంగా డబ్బు సర్దుబాటువుతుంది.వృత్తి ఉద్యోగాలలో శ్రమ, క్లిష్టంపైహెచ్చుగా వుంటాయి. భోజనసౌఖ్యం లోపిస్తుంది.అందుచే ఆరోగ్య భంగం కొద్ది సేపకూడా తప్పదు. కొన్నిసమయాలలోసహాయంచేస్తానన్నవారు ఆకస్మికంగాఎదురు తిరగవచ్చు. అయినామీధైర్యం సడలదు.వారాంతంలోపరిస్థితులవల్ల ప్రశాంతి లభిస్తుంది. 28, 29 కొంతవరకు అనుకూలం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. వారారంభంలో ఇతరుల పరంపర వల్ల పనులు సాగక పోవడం—చివరకు శ్రమ మిగలడం తథ్యం. కాని ఆశ మాత్రంమిమ్మల్ని వదలదు. ప్రయత్నాలు కూడా వదలరుమీరు. కళ్లెంలేని గుర్రం ఎటు పోతుందో చూడు కొనే బాధ్యత సారథిదేకదా ఇంట బయట గౌరవాదరాలకు మాత్రం లోటుండదు. మిత్రుల సన్నిహిత శుష్క ప్రియాలు—శూన్యహస్తాలు చూస్తారు. భోజన—శయన సౌఖ్యాలకులోటు రాదు. వృథా ఆలోచనలకంటె ఏకాంతంగాకాలం గడపడం ఉత్తమం.23, 24 కొంత అనుకూలం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం, ధనిష్ఠ 1 ,2 పా.)

ఈ వారంలో గురు, కుజ, బుధ, రవి, రాహు, శుక్ర, చంద్రులుఅనుకూలురు. సర్వగ్రహాలు అనుకూలంగా ఉన్నప్పుడు మీరు ఆడిందే ఆట పాడినదే పాటగా వుంటుంది.మిమ్మల్ని వెదుకుకుంటూ యోగం దానంతట అదే వస్తుంది.అయితే మానవ ప్రయత్నం చేయడం మాత్రం మీ ధర్మం. ప్రయాణాలలో కార్యక్రమాల్లో అనుకూల వాతావరణం ఉంటుంది. వృత్తి ఉద్యోగాలలో గౌరవాదరాలతో బాటు ఆర్థిక లాభాలుంటాయి. వ్యవహారాలలో మీయుక్తి ప్రయుక్తులు ఉపయోగపడి జయం లభిస్తుంది. పరోపకారం—దాన పుణ్య కార్యాలు నెరవేరి మీకీర్తి విశ్వ వ్యాప్తమవుతుంది. 25 నుంచి వారాంతంవరకు గల కాలం మీకు స్వాగతం పలికే కార్యసిద్ధిని కలిగిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ , 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

ఈ వారంలో శుక్ర, శని, కుజ,చంద్రులు అనుకూలురు. వెనుకటి కంటె గ్రహబలం మీకు క్రమక్రమంగా పెరగటంవల్ల మీ ప్రయత్నాలు ఆటంకాలులేకుండా సాగుతాయి. వారారంభంలో గృహ వాతావరణం ఉద్రేకపూరితమయినా, మధ్యలో మీ ప్రయత్నాలు మెల్లగా సాగినా వారంతానికి మీరు సాధించలేనిదేమీ లేదు. వృత్తి ఉద్యోగాలలో క్రమాభివృద్ధి ఏర్పడి మనశ్శాంతి లభిస్తుంది.కొత్త పరిచయాలు కొన్ని దొరుకుతాయి. ధైర్యస్థైర్యాలతో ముందడుగు వేస్తారు. 27, 28, 29 తేదీలు మిక్కిలి అనుకూలం.

మీనం

(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారంలో శుక్రుడు, గురుడు, అనుకూలురు. అంతా కలసి వస్తున్నట్లు, వ్యవహారాలలో జయం లభిస్తున్నట్లు కలలు కంటారు. మీ ఉత్సాహం— సాహసం మెచ్చుకోదగ్గవే. ఆరంభంలో కొన్ని ప్రయత్నాలు నెరవేరవచ్చును. అంతమాత్రం చేత కార్యసిద్ధి పొందినట్లు కాదు. దైవబలం ఉన్నవారికి తప్ప తక్కిన వారికి కాలం కలసి రాదు. సాధారణ వృత్తి ఉద్యోగాలు నెరవేర్చు కొని, శత్రువులతో సయితం మంచిగా వ్యవహరించడం వలన మీ మంచితనం మాత్రం వెల్లడవుతుంది. ఆర్థిక తొందరలు తీరవు. ఋణ చింత వుంటుంది. 23, 24 తేదీలు కొంత అనుకూలం.



వర్జీనియా వ్యవసాయ క్షేత్రంలోని రై గడ్డి పొలంలో ఎరువులు చల్లుతున్న ఒక యంత్రం

భూసారం తగ్గకుండా ఎక్కువపంటలు పండించే ఆధునిక సేద్యపు పద్ధతులు

సి. జె. ఫ్రాన్సిస్

వ్యవసాయ రంగంలో గత శతాబ్దంలో వచ్చిన గొప్ప మార్పులు భూసారరక్షణ పద్ధతులలోనూ వాటిని గురించిన ఆలోచనలలోనైతం గొప్పమార్పులకు దోహద మిచ్చాయి.

అన్నిటికంటె అద్భుతమైన మార్పుభారీ సేద్యపు యంత్రాల అభివృద్ధి, ఆరు, ఎనిమిది, పన్నెండుచాళ్లూ, అధిక అశ్వ శక్తి గల ట్రాక్టర్లు. ఆరు ఎనిమిది చాళ్ల ట్రాక్టరు దానికే అమర్చి ఉండే ఆరులేక ఎనిమిదివరసల కంబైన్(గ్రారు) అనేక పళ్లెలతో ఒకేసారి ప్రతి విరిచే యంత్రం నేడు సర్వసాధారణమైనాయి. ఈ యంత్రాలు పెద్ద ఎత్తున పని చేయటమే గాక వీటితో పని చాల త్వరిత గతిని జరుగుతుంది.

ఇలాంటి వేగంగా పనిచేసే భారీ వ్యవసాయ యంత్రాలూ మేలురకం విత్తనాలూ, ఎరువులూ క్రిమి సంహారక ఔషధాలు, కలుపు మొక్కల నిరోధపు మందులూ వాడటం ద్వారా అమెరికన్ కర్షకులు నేడు చాల సమర్థంగా ఎక్కువ పంటలు పండించి ఆహారం కొరతగల ఇతర దేశాల ప్రజలను కూడా ఆదుకొంటున్నారు.

భూసారం తగ్గి పోకుండా సేద్యం చేయడానికి సంబంధించిన మౌలిక సూత్రాలను పరిశోధన, అనుభవం ద్వారా రూపొందించటం జరిగింది. ఈ సూత్రాలు ఇప్పటి ఆధునిక వ్యవసాయ యంత్రాలకు కూడా పనికి వస్తున్నాయి.

భారీ వ్యవసాయ యంత్రాలకు విశాల క్షేత్రాలు కావాలి. కనుక తరతరాల నుంచి ఉన్న పొలాల గట్లు, కంచెలు పోతున్నాయి. అనేకసందర్భాలలో ఈవిధంగాభూములను కలిపి పెద్ద క్షేత్రాలుగా చేస్తున్నారు.

ఈ ఆధునిక భారీ యంత్రాలతో పొలాలను లోతుగా దున్నటం ద్వారా నేల కోతను నివారించ వీలౌతున్నది. చాళ్లలో వరుసగా విత్తనాలు వెద బెట్టే పద్ధతి విస్తృతమైంది. ఇందువల్ల మొక్కజొన్న వంటి వాణిజ్యపు పంటను ఒకే పొలంలో మళ్లామళ్లా పండించడానికి వీలు కల్గుతున్నది. ఇంతకుముందు పంటల మార్పిడి భూసార రక్షణకు అవసరం అన్న ఆలోచన ఉండేది. అయితే ఆధునిక సేద్యపు పద్ధతుల ద్వారా భూసారం దెబ్బతినకుండానే ఒకే పంటను మళ్లీ మళ్లీ అదే పొలంలో పండించవచ్చునని తేలింది.

నేడు అమెరికన్ రైతు తన పనులు సుకరం చేసుకోడానికి పనికిరాని ఎలాంటి పద్ధతుల నైనా అట్టే వదిలివేస్తున్నాడు. పొలంలో ప్లాట్లు వేయటం తగ్గిస్తున్నాడు. అట్లా వేయటం వల్ల పెద్దపెద్ద యంత్రాలు తిరగటం కష్టమవుతున్నది. సేద్యం ఆలస్యం అవుతున్నది. క్షేత్రాల ప్రమాణం తగ్గించటానికి అమెరికన్ రైతు ఇష్టపడటం లేదు. అట్లా తగ్గించటం వల్ల పొలాలకు రాకపోకలు కష్టతరమవుతున్నాయి.

భూసార రక్షణ పద్ధతులు కూడా ఆధునిక సేద్యపు పరికరాలను బట్టి మారిపోతున్నాయి. సేద్యపు భూములలో అధిక భాగం భూమి కోతకు గురి అయ్యేది కావటం వల్ల నేలను సమతల పరచవలసి వస్తున్నది. ఎత్తుగా ఉన్న భూమిని ఎత్తులోనూ, పల్లంగా ఉన్న భూమిని పల్లంలోనూ— ఎక్కడికక్కడ చదరం చేయుటం ద్వారా ఈ సమస్యను కొంత వరకు పరిష్కరించటం జరుగుతున్నది. ఇందుకు భారీ సేద్యపు యంత్రాలు పనికి వస్తున్నాయి.

భూమి స్వభావాన్ని బట్టి ఇట్టే చదరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ చదరాలలో కునివాళ్లు రాకుండా చూస్తారు. కునివాళ్లు వచ్చినందువల్ల వెదబెట్టేటప్పుడు, మొక్కలు నాటేటప్పుడు, దున్నకానికి కోత కోసేటప్పుడు పెద్ద యంత్రాలు తిరగటం కష్టమవుతుంది. అందువల్ల ఇలాంటి కునివాళ్లను తగ్గించటానికి, సాధ్యమైతే అసలు లేకుండా చేయటానికి ప్రయత్నిస్తున్నారు.

సమాంతర చదరాలను ఏర్పాటు చేయటం ద్వారా ఆధునిక సేద్యపు యంత్రాలతో, భూమి త్రవ్వపు యంత్రాలతో పనిచేయుంచటం సుకరమవుతున్నది. ఈ యంత్రాలతో పొలంలో గడ్డలు సరిగగొట్టవచ్చు, ఎత్తుపల్లాలు సరిచేయవచ్చు. చదరాలు కచ్చితంగా ఉండేట్లు చేయవచ్చు.

చదరాల సైజు, ఆకారం కూడా మారుతున్నది. వాటి సైజును నీరు నిలిచే ప్రమాణం ద్వారా కొత్త యంత్రాలు పనిచేసే పద్ధతిని బట్టి నిర్ణయించటం జరుగుతున్నది. సాధారణమైన ఏటవాలు గల భూములలో చదరాల అంచులను వెడల్పు ఉండేట్లు చేస్తారు. అందువల్ల ఈ ఏటవాళ్లలో యంత్రాలు సౌకర్యంగా నిలబడవచ్చు. మొత్తం చదరాన్ని బాగా సేద్యం చేయవచ్చు.

ఏటవాళ్లు ఎక్కువగా ఉండే పొలాలలో చదరానికి ఉండే ముందువాలును పెద్దదిగా చేస్తారు. దానిపై యంత్రాలు నిలబడవచ్చు. వెనుకవైపు ఏటవాలుగా వుంటుంది. దీనిపై గడ్డి పెంచుతారు. ముందు వైపునే సేద్యం చేస్తారు.

పొలాలకు వెళ్లటానికి పొలాలలో తిరగటానికి రోడ్లు చాలా అవసరం. భూసార రక్షణకు దోహదకరంగా వీటిని ఏర్పాటు చేసుకోవాలి. పొలాల నుంచి పంటల చేరవేతకు వీలుగా రోడ్లు వేసుకోవాలి.

పొలాలను చదరం చేయటం, గడ్డలు కొట్టి నేలను మెత్తగా ఉండేట్లు చేయటం చాలా అవసరం. పల్లపు భూములకు మాత్రమే కాకుండా, మెట్ట భూములకు కూడా ఇది అవసరం.

సమానాంతర చదరాలలో సక్రమంగా సేద్యపు నీరు పెట్టుకోటానికి కంట్రోలు చేయటానికి ఏటవాలు భూములను చదును చేసుకోవటం, మెత్తపరచుకోవటం అవసరం. చేలో ఎత్తు పల్లాలు లేకుండా చదును చేయటం వల్ల వర్షాలు పడిన తరువాత, నీరు పెట్టిన తరువాత నేల ఒకేసారి ఆరిపోతుంది. ఇది విత్తనాలు చల్లటానికీ, ఒకేసారి పంట కోయటానికి అనువుగా వుంటుంది. భారీ యంత్రాలను వ్యవసాయానికి ఉపయోగిస్తున్న కొలది ఈ పద్ధతుల ప్రాముఖ్యం పెరుగుతున్నది.

సాంద్ర వ్యవసాయం, ఒకేరకం పంటనే మళ్లా మళ్లా వేయటం ద్వారా నేలకోతను నివారించవచ్చు. పంట కోసిన తరువాత పెరిగే నాము, చెత్త చెదారం వంటి వాటిని సద్వినియోగం చేసుకొన్నట్లయితే భూసారాన్ని బాగా రక్షించుకోవచ్చు. నేల కోతను కూడా నివారించుకోవచ్చు. ఆవిధంగా దున్నకం పనిని తగ్గించవచ్చు.

అమెరికాలో కొన్ని ప్రాంతాలలో మొక్కజొన్న, సోయాబీన్ విత్తనాలను నేరుగా వెదబెడతారు. ఫెస్క్యూ లేక రీగ్రాస్ వంటి కలుపు మొక్కలను, మందులతో చంపివేయవచ్చు. ఒక ప్రత్యేక ప్లాంటరుతో గరిక ఎండిపోయిన నేలలో సన్నని చాళ్లు వేస్తారు. ఈ చాళ్లలో ఎరువు వేస్తారు. తరువాత విత్తనాలను కొద్దిగా దంచి—అంటే స్వల్పంగా పై పొర ఉండేట్లు చేసి—ఈ చాళ్లలో వెద బెడతారు. ఇట్లా కలుపు మొక్కలు చంపే మందు వాడటం వల్ల దుక్కులు దున్నవలసిన పని ఉండదు. చనిపోయిన కలుపు వల్ల వేసవి కాలంలో భూమి ఉష్ణోగ్రత తగ్గిపోతుంది. ఆవిధంగా నేలలోని తేమ ఆరిపోదు. భూమి కోతను ఇది బాగా నివారిస్తుంది.

అమెరికాలో కొన్ని ప్రాంతాలలో పొలం పాటు, వాట్లు, సేద్యం పగ్గెరాలకు ఆధునిక పరికరాలను ఉపయోగించటం ద్వారా మొక్కజొన్న వంటి పంటలు కోసిన తరువాత మిగిలే దుంప, చెత్త చెదారం వంటి వాన్ని పొలం నుంచి బయటకుపోకుండా చేస్తున్నారు. ఇందువల్ల కూడా భూసారాన్ని రక్షించుకో గల్గుతున్నారు.

ఆధునిక వ్యవసాయ పరికరాలతో పెద్దగా దున్నకం పనిలేకుండా మంచిపంటలు పండించ గల్గుతున్నారు. పొలాన్ని సిద్ధం చేయటం, ఎరువులూ, కలుపును చంపే మందులు వేయటం, విత్తనాలు వెదబెట్టటం అన్నీ ఒకేసారి జరిగిపోతాయి. దున్నకం తగ్గించినందువల్ల నేల పీడన కట్టడాన్ని తగ్గించవచ్చు. నీటిని బాగా పీల్చుకొంటుంది. భూమి కోతను నివారిస్తుంది.

సేద్యపు పరికరాలు పెరిగే కొలదీ, భూసార రక్షణ పద్ధతులను అందుకు తగినట్లుగా మార్చుకోవలసి వస్తున్నది.



అమెరికాలోని ఉత్తరాది రాష్ట్రాలలో 12—14 అంగుళాల వర్షపాతం గల ప్రాంతాలలో గోధుమ పండించే క్షేత్రంలో ఉపయోగిస్తున్న భారీ వ్యవసాయ యంత్ర పరికరం. ఇది ఒకేసారి అనేక సాళ్ళు తీయడానికి, విత్తనాలు, ఎరువులు చల్లడానికి ఉపయోగపడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకుపంట

68-69 తొలి అంచనా

ఆంధ్రప్రదేశ్‌లో 1968 డిసెంబరు నెలాఖరునాటికి 482800 ఎకరాల విస్తీర్ణంలో పొగాకు పంట వేసినట్లు అంచనా. ఈసంవత్సరం పంట విస్తీర్ణం సుమారు 18 శాతం పెరిగింది.

పొగాకు ప్రధానంగా రాబీపంట. అక్టోబరులో పైరు చేస్తారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు,ఖమ్మం జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలో చేస్తారు. సుమారు 90 శాతం విస్తీర్ణం ఈ జిల్లాలలో వుంది. ఒక్క గుంటూరు జిల్లాలోనే 55 శాతం విస్తీర్ణం వుంది.

కర్నూలు మినహా పైన పేర్కొన్న అన్ని జిల్లాలలోనూ ఈయేడాది పంట విస్తీర్ణం పెరిగింది. పైరుచేసే తరుణంలో ఈజిల్లాలలో మొత్తంమీద ఋతుపరిస్థితులు అనుకూలంగా వుండడం, విస్తీర్ణం పెరుగుదలకు కారణం నందిగామ తాలూకాలో ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఎక్కువగా శాఖలను తెరవడంతో మార్కెటింగ్ సౌకర్యాలు పెంపొందడం వల్ల కూడా కృష్ణాజిల్లాలో పంట విస్తీర్ణం పెరిగింది. వర్జీనియా పొగాకుకు గిట్టుబాటైన ధర లభిస్తుండడంచేత గుంటూరు, నెల్లూరు జిల్లాలలో విస్తీర్ణం హెచ్చింది. మంచిధర లభించడంతోపాటుగా, ఆలంపురం తాలూకాలో రాజోలిబండ కాలువ క్రింద ఆయకట్టు పెరగడంవల్ల కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో పంట విస్తీర్ణం పెరిగింది. మిరపపంట చేసే భూముల్లో పొగాకు పండించడంవల్ల ఖమ్మంజిల్లాలో పంటవిస్తీర్ణం హెచ్చింది.

గిద్దలూరు, కోయిలకుంట్ల తాలూకాలలో అక్టోబరుల వర్షపాతం కొద్దిగా వుండడంవల్ల కర్నూలు జిల్లాలో విస్తీర్ణం తగ్గింది. ములుగు, వరంగల్ తాలూకాలలో అననుకూల ఋతు పరిస్థితుల వల్ల వరంగల్ జిల్లాలో విస్తీర్ణం తగ్గిపోయింది.

అల్పజీవి :
రచన : రాచకొండ విశ్వనాథశాస్త్రి, వెల: నాలుగు రూపాయలు, ప్రతులకు : విజయా బుక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ—2.

నైలన్ విద్వాన్ శ్రీ బి. వి. రామచంద్రరావు సమ్మాన సంచిక 1969 శ్రీకాకుళం.

అమరచిత్రకథ — అల్లాదీను అద్భుత దీపం :
సహోదారు : అనంతపాయ్, తెలుగు : పతంజలి, వెల : 75 పైసలు, ప్రతులకు : ఇండియా బుక్ హౌస్, 249, దాదాబాయి నౌరోజీ హవున్, బొంబాయి—1.

పత్రికా ప్రచురణము :
రచయిత : జోశ్యుల నారాయణమూర్తి, హిందూ విశేషిణి, ద్వారకా నగరం, కాకినాడ 3 మూల్యం రు. 3—00.

సెప్సీకియుం నోటేటం ఇన్ హోమియోపతి :
రచన : డా. జి. సుబ్బరాజు ఎం. పి., (హోమియోపతి), హైదరాబాద్—20, వెల : క్యాలికో బైండు రు. 7—00, పేపరు : రు. 5—00.

శివరంజని :
రచన : చేబోలు చిన్మయ బ్రహ్మకవి, అమూల్యము, ప్రాప్తిస్థానము : నార్ని కేదారేశ్వరుడు, విజయ ప్రెస్ కంపెనీ, దేవీచౌక్ దగ్గర, రాజమండ్రి. —1.

విశ్వనాథ భారతి :
రచన : జోశ్యుల సూర్యనారాయణమూర్తి, తెలుగు పండిట్, తాడంకి, కృష్ణాజిల్లా , వెల : 2—50.

ప్రార్థనా యోగము :
గ్రంథకర్త : పాలపర్తి నరసింహం : వెల : 50 పైసలు, ప్రాప్తిస్థానము : దివ్య జీవన గ్రంథమాల, ఎడ్లపల్లి పోస్టు, తెనాలి తాలూకా.

శ్రీ రంగనాయక శతకము :
సమర్పణ : ఇలపావులూరి కామేశ్వరరావు, 157 ముత్తరాజువారి వీధి, నెల్లూరు.

భారత సంస్కృతి వివక్ష :
రచన : నవరుద్ర, వెల : రు. 2—00 ప్రతులకు : సి. హెచ్. జి. కేంద్రదాసు, మున్న (పోస్టు) విజయవాడ.

శ్రీమత్ ఆదిశంకర భగవత్పాదులవారి భజగోవిందమ్ :
వ్యాఖ్యాత : ఆకెళ్ళ అచ్యుతరామం, ప్రకాశకులు : శ్రీ రామలింగేశ్వర భక్తబృందం, విశాఖపట్నం —4.

వ్యాస పారిజాతము :
రచన : కొవ్విడి రామం, మూల్యము : రు. 3—00, సోల్ డిస్ట్రిబ్యూటర్లు : బృందావన్ పబ్లిషింగ్ హవుస్, తెనాలి.

మచ్చలేని మనిషి :
సేకరణ, అనువాదము : చర్ల జనార్దన స్వామి, వెల : 30 పైసలు, ప్రకాశకులు : డాకర్ వెంపటి సూర్యనారాయణ, సామ్య యోగ కార్యాలయము, తెనాలి.

సంస్కృత పాటమాల (షష్ఠభాగః):
(సంస్కృతభాషాధ్యయనమునకు సరళోపాయము) ప్రకాశకులు : గీతా ప్రచారక పరిషత్, సంస్కృత పాఠశాల, మహబూబాబాద్, (వరంగలు జిల్లా), మూల్యము : 1—00.

శరత్‌బాబు :
రచన : కె. వి. రఘునాథరెడ్డి, వెల : సాదా ప్రతి రు.1—50 మేలు ప్రతి రు. 2—50. ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, విజయవాడ—2.

పామర్రు సర్వస్వము (ప్రథమ భాగము)
గ్రంథకర్త : కోగంటి దుర్గా మల్లికార్జున రాయకవి, భారతీ సమితి, పామర్రు, కృష్ణా జిల్లా, వెల : రు. 2—50.

హోమియోపతి వైద్యము ఎందుకు కావలెను ? :
గ్రంథకర్త : డా. జి. సుబ్బరాజు, హైదరాబాదు 20, వెల : 75 పైసలు.

బాపురెడ్డి గేయాలు :
రచన : జె. బాపురెడ్డి, వెల : రు. 3—00 ప్రతులకు : సుకేలా నికేతన్, 1 సి, 85, క్రొరమండల్ కాలనీ, హైదరాబాద్—35

వివేకానందము ద్విపద కావ్యము :
రచన: జెక్కాల్రి, మూల్యము రు. 2.00,

జాతిపిత :
(పద్య గేయ సంకలనం), సంకలనం కాటగడ్డ సమర్పణ : డైరెక్టరు స్నేహ పీఠం, ఏలూరు —2.

శ్రీమదాంధ్ర బాలరామాయణము :
(గీతి కావ్యము), రచయిత : జయంతి రామయ్య పంతులు.

శ్రీ నందవరము చౌడేశ్వరీదేవి శతకము:
రచన : నాగేంద్ర రామయ్య, మెకా. కల్ ఇంజనీరు, బిర్లా కంపెనీ, వెల: రు. 1—00

నోరా సాంఘిక నవల :
మూలం : ప్రేమచంద్, అనువాదం : ఆలూరి భుజంగరావు, వెల : రు. 12—00, ప్రతులకు : స్టూడెంట్స్ బుక్‌సెంటర్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

ది మెసేజ్ అఫ్ మహాత్మాగాంధి :
సంకలనము : యు. ఎస్. మోహనరావు, ప్రచురణ : పబ్లికేషన్స్ డివిజన్, గవర్నమెంటు అఫ్ ఇండియా,





ఆంధ్ర మాఘము

(8 వ పేజీ తరువాయి)

"అభిక్ష్ణ ముష్ణై రపి తన సిష్మణః
సురేంద్రబంది శ్వసితానిలైర్యథా
స చందనాంభఃకణ కోమలైస్తథా
వపు ర్జలార్ద్రాపవనై ర్న నిర్వవౌ."
(1—63)

అని అనువాదము —

కుసుమాస్త్రవ్యర తాపతప్త మగు
రక్తోధర్త్త నెమ్మేనికిన్
దనుజాతు న్నమ లైన దైత్య
కుజా ధ్వంపికృతేంద్రాంగనా
శ్వసితోరుశ్వసన ప్రచారముంచే
సౌఖ్యంబు వాటిల్లిన
ట్లనవాపాంతరము గల్గ దెప్పుడు
వటీరాంచ ద్ధవిత్రంబులన్."
(1—117)

ఈ వద్యపు పాంకము శ్రీనాథుని శృంగార నైషధమునందలి "నవినంబును దావ నెంబదిన శశిప్రాణేశు కంసేరికన్ ..." అను పద్యమును జ్ఞప్తికి దెచ్చుచున్నది. రెండును మత్తేభములే. రెండును శృంగార సందర్భములే.

ఈ మత్తేభము నెత్తుగడ నిస్సువు నందలి యాద్ర్దభావము పాఠకునియొక్క చేతినుండి పుణికిపుచ్చుకొన్నట్లున్నది.

"అయుకాల ప్రతిసంహృతాఖ్య దగు నీ
లక్ష్మీశు నత్కుక్షిలో
దయుఁ జూరన్ ననిసత్పన్ భువనముల్
రాజిల్లు నెక్కుక్షిలో
నియుతిన్ దాపనరా ట్పురాగము భవో
న్మిద్రోరు సంతోష సం
జయముల్ మిక్కిలి దుర్వహంబులగుచున్
పాగెన్ మహోభారమై."

మూల శ్లోకములకు యథాతథముగ అనువదమునే కాక అవసరమైనచో వానికి వ్యాఖ్యనము కూడ చేయు పూర్వాంధ్రీకరణ మర్యాదను ఈతఁ డనుకరించెను.

"తేజః క్షమా వా నైకాంతం
కాలజ్ఞస్య మహిపతేః
నైక మోజః ప్రసాదో వా
రసభావవిదః కవేః" (2—83.)

ఈ శ్లోకమునకు వ్యాఖ్యా రూపముగా —

"సొము శృంగారాది రసములు మరియువి శ్వ దాదిభావంబు లాదరముఁగ ..."
(1—183)

అను నొక సీసమును వ్రాసెను. వ్యాఖ్యానములోని "రసాన్ శృంగారాదీన్ భావాన్ నిర్వేదాదీం శ్చ వేత్తి యస్తస్య "— అను వివరణమును కూడ అనువాదములోనికి తెచ్చెను. అంతేకాక, మూలములోని ఉపమాలంకారమును ఉపమాలంకారముగా మార్చి రాజకీయ వృత్తాంతము ప్రాధాన్యమును సూచించెను.

అనువాదములోని ధారాశుద్ధియును, శైలిమాధుర్యమును మాత్రమే రచయితను కృతార్థుని చేయజాలవు. శ్లోకములోని కవిప్రౌఢిమూలము అయిన అర్థాంతరములను అనువాదముతో నిర్వహింపవలెను. దీనికి కవికి మంచి శబ్దప్రభుత్వ ముండవలెను. ఈ శక్తి ఈతనియందు సమృద్ధిగ నున్నదని ఈ ఉదాహరణమును బట్టి తెలియనగును.

"ఆచ్ఛాదితాయత దిగంబర ముచ్చకైర్గాం
ఆక్రమ్య సంస్థిత ముదార విశాలశృంగమ్
మూర్ధ్ని స్ఖలత్ తుహినదీధితి కోటి మేనం
ఉద్వీక్ష్య కో భువి న విస్మయతే నగేశమ్"
(114—19)

"మునిసినట్లదిగంబ రాక్రాంత భూరి
శృంగ గోతల మూర్ధస్థ శీతకిరణ
నవ్యకోటి గిరీశ సందర్శనమున
ఎవ్వని మనంబు భువి విస్మయింపకుండు"
(1—294.)

ఇచట ప్రకృతార్థ మయిన పర్వత వర్ణనముతోపాటు అప్రకృతమయిన ఈశ్వరార్థము కూడ శబ్దశక్తి మూలధ్వనిచే మాఘకవి విక్షేపించెను. దాని నీ కవి యెట్లు నిర్వహించినదియు బుద్ధిమంతులు గమనింపగలరు.

మాఘకవి కావ్యాంతమున పాండిత్య ప్రకర్షకు చేసిన ఏకాక్షర, ద్వ్యక్షర చిత్ర బంధ రచనలు రసరాహిత్యము దూరము అని ఈ కవి చాలవరకు విడిచినట్లు కాన్పించును. తన శక్తి ప్రదర్శనమునకు మచ్చునకు కొన్నింటిని చేసి చూపెను.

ఇట్టి ప్రౌఢమై సరసమై ఒప్పు ఆంధ్ర మాఘము పునర్ముద్రణములేక రసజ్ఞ పాఠకులకు దూరమై యుండగా, శ్రీ వేంకట కవిగారి ప్రపౌత్రుడు శ్రీనివాసమూర్తి గారు దీనిని ఇప్పుడు తిరిగి ముద్రింప పరిశ్రమించుట నిక్కమి ముదావహము.

సురేష్ మూవీస్‌వారి ప్రొడక్షన్ నెం. 2 లో ఎల్. విజయలక్ష్మి

ముఖ్యనగరాల్లో ప్రబోధగీత చిత్రీకరణ

శ్రీ రాధాకృష్ణ వారు తయారు చేస్తున్న "ప్రతీకారం" నిర్మాణం ఒక్క ప్రబోధ గీత చిత్రీకరణమినహా మిగిలినదంతా పూర్తి అయింది. ఆంధ్రదేశంలోని ముఖ్య నగరాలన్నిటిలోనూ ఈ ప్రబోధ గీతాన్ని చిత్రీకరించటానికి దర్శకుడు నాగేశ్వరరావు ఏర్పాట్లు చేశారు. ఈ చిత్రానికి చెరువు ఆంజనేయ శాస్త్రి రచన సాగించాడు. సంగీత దర్శకుడు సత్యం., కళాదర్శకుడు రాజేంద్ర కుమార్. ఈ చిత్రంలో శోభన్‌బాబు, సంధ్యారాణి, చంద్రకళ, హరనాథ్, ధూళిపాళ, రాజబాబు, విజయభాను నటిస్తున్నారు.

'రెడ్డి అండ్ కంపెనీ' తొలిచిత్రం

రెడ్డి అండ్ కంపెనీ అను పేరుతో ఒక క్రొత్త చలనచిత్ర నిర్మాణసంస్థ ఏర్పడి తొలిసారిగా తెలుగులో ఒక సాంఘిక చిత్రం తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నది. తమిళ సినీ రచయిత ఆర్. కె. ధర్మరాజ కథ ఆధారంగా 'స్క్రిప్టు వర్కు' పూర్తికావస్తున్నది.

బి. ఎ. సుబ్బారావు దర్శకత్వం నిర్వహించే ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలు, పాటలు వ్రాస్తున్నారు. సంగీతం ఎస్. హనుమంతరావు. ఫొటోగ్రఫీ జైమిని ఎల్లప్ప కళ సూరన్న, నిర్మాత ఎం. జె. రెడ్డి, సమర్పణ బి. టి. కె. చౌదరి.

ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "శుభలేఖ"

ప్రఖ్యాత తమిళచిత్ర దర్శకుడు దర్శకత్వంతో తయారైన చిత్రాన్ని నిర్మాత బొడగల కృష్ణయ్య "శుభలేఖ"గా తయారు చేసి త్వరలో విడుదల చేయనున్నారు. అనిసెట్టి మాటలు వ్రాశారు. కె. ఆర్. విజయ, ఎల్ విజయలక్ష్మి ఈ చిత్రంలో నటించారు.

శ్రీ ప్రొడక్షన్స్ చిత్రం

శ్రీ ప్రొడక్షన్సు తాజా చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలు వ్రాస్తున్నారు. కోదండపాణి సంగీతం సమకూరుస్తున్నారు. దర్శకుడు వి. రామచంద్రరావు నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, డూండీ. కృష్ణ, వాణిశ్రీ రేలంగి, పద్మనాభం ముఖ్య పాత్రలు ధరిస్తున్నారు.

రూపవాణి

'మమత' చిత్రంలో ఏడిద నాగేశ్వరరావు, కృష్ణకుమారి

మరొక జానపదచిత్రం 'పంచకళ్యాణి-దొంగలరాణి'

శ్రీ సరస్వతీచిత్ర పతాకం క్రింద నిర్మాతలు సిదుతూరి నారాయణ, వల్లూ వెంకటరావులు "పంచకళ్యాణి—దొంగలరాణి" అనే జానపద చిత్ర నిర్మాణాన్ని విజయవాడ నొప్పించిన వీనస్ స్టుడియోలో ప్రారంభించి 13 రోజులపాటు నిర్విరామంగా షూటింగ్ జరిపి సగం చిత్రానికిపైగా పూర్తి చేశారు. షూటింగ్ ప్రారంభోత్సవంనాడు రష్యన్ ఫైన్ కాన్సల్ జనరల్ శ్రీ క్రిటోవ్ కెమేరా స్విచాన్ చేయగా పూర్ణా అధినేత శ్రీ కామరాజు క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికికథ, స్క్రీన్‌ప్లే వ్రాసి, దర్శకత్వాన్ని కూడా నిర్వహిస్తున్నాడు సిదుతూరు నారాయణ. బి. వి., మాటలు రెంటాల గోపాలకృష్ణ వ్రాశారు. కరుణశ్రీ, ఏల్చూరి, అనిసెట్టి, సినారె, కొసరాజు, రెంటాల, పాటలు వ్రాశారు. ఛాయాగ్రాహకుడు సుదేవ్., సంగీత దర్శకుడు వి. వి. రాజా, కళాదర్శకుడు చలం, నృత్య దర్శకుడు పసుమర్తి, కూర్పు అంకిరెడ్డి. ఈ చిత్రంలో కాంతారావు విజయలలిత ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

త్యాగరాజు, కృష్ణంరాజు, అర్జా జనార్దనరావు, ఏడిద నాగేశ్వరరావు, సీతారాం, సారథి, కాకినాడ సత్యం, కోళ్ల సత్యం, క్షేత్రపాల కృష్ణ, దావున బలిరెడ్డి సుబ్బారావు, అశోక్‌కుమార్, వెంకటేష్, డాక్టర్ రంగారావు, టి. వి. జి. కృష్ణమూర్తి, రక్కా సత్యం, ఆంధ్ర భీమ రంగా, టి.వి.యస్.రాజా, పార్థసారథి, బొబ్బిలి కనకరావు, సత్యనారాయణరాజు, నిర్మల, మధుమతి, జూనియర్ భానుమతి, నటీమణి లక్ష్మి, సురేఖ, ఉదయలక్ష్మి, శ్యామల, మమత ఈ జానపదచిత్రంలో ఇతర పాత్రలు నిర్వహిస్తున్నారు. పూర్తి విడుదలచేసే యూనిటా విశాలాంధ్ర, నైజాంలకు పిల్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లు విజయలక్ష్మి ఫైనాన్ యర్స్.

'అన్నదమ్ములు' చిత్రంలో కృష్ణ, రాంమోహన్

అన్ని పాటలూ రఫీ పాడిన మొదటి తెలుగుచిత్రం

తారకరామా పిక్చర్స్‌నిర్మాత ఏ. పుండరీకాక్షయ్య తయారు చేస్తున్న తెలుగు సాంఘిక చిత్రంలో కథానాయకుడు ఆలపించే పాటలన్నిటినీ ప్రఖ్యాత హిందీ చిత్ర నేపథ్య గాయకుడు మహమ్మద్‌రఫీయే ఎంతో చక్కగా స్పష్టంగా పాడటం తెలుగు చలనచిత్ర నిర్మాణంలో ప్రప్రథమం అని చెప్పాలి. ఈచిత్రంలో రఫీతోపాటు యుగళ గీతాలన్నిటినీ సుశీల సుస్వరం అంద జేసింది. ఆమె ఆంగ్ల సంగీతం బాణీలో ఒకపాట, ఖవాలీ ఒకటి ఎంతో మధురంగా పాడింది. ఈ చిత్రానికి పాటలన్నిటినీ డాక్టర్ సి. నారాయణరెడ్డి వ్రాశారు. సంగీత దర్శకుడు శ్రీ టి.వి. రాజు. మద్దిపట్ల సూరి సంభాషణలు వ్రాశారు. కథా దర్శకుడు మాధవపెద్ది గోఖలే. దర్శకుడుబి. ఏ. సుబ్బారావు, ఛాయాగ్రాహకుడు ఎస్. ఎస్. లాల్.

"ఉద్దరి మనసులు ఒకటాయె, పరిహద్దులు తేనెలేవాయె" అనే యుగగీతం చిత్రీకరణ ఏప్రిల్ మొదటివారంలో హైదరాబాదులో జరుపటానికి నిర్మాత ఏర్పాట్లు చేశారు. రఫీ, సుశీలలు పాడిన ఈ పాట ఎస్. టి. రామారావు కె. ఆర్. విజయలపై చిత్రీకరింపబడుతుంది. ఏప్రిల్ నెలాఖరులోగా నిర్మాణం పూర్తికావున్న ఈ చిత్రాన్ని ఆంధ్రలో విజయ, సీడెడ్‌లో నవభారత్, నైజాంలో దివ్యదత్త సంస్థలు విడుదల చేస్తాయి.

కృష్ణకుమారి ద్విపాత్రాభినయం

చంద్రామూవీస్‌వారి సాంఘిక చిత్రం. "మమత"లో కృష్ణకుమారి ప్రప్రథమంగా అక్కా చెల్లెళ్ల పాత్రలను నిర్వహిస్తూంది. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే,మాటలు, పాటలు వ్రాస్తూ దర్శకత్వంకూడా నిర్వహిస్తున్నాడు తోటకూరవెంకటరాజు., ఛాయాగ్రాహకుడు జాగిర్దార్, కళా దర్శకుడు కె.నరసింహారావు., సంగీతం దర్శకుడు మాస్టర్ వేణు., నృత్య దర్శకుడు పసుమర్తి. బొజ్జా ధర్మరాజు నిర్వహణతో నిర్మాతలు జి. శేషగిరిరావు, కె. వెంకటేశ్వరరావులు తయారు చేస్తున్న ఈ చిత్రంలో హరనాథ్, రేలంగి, త్యాగరాజు, రమాదేవి, రమాప్రభ, ఛాయాదేవి ఏడిద నాగేశ్వరరావు, కె.కె. మూర్తి, ప్రసాద్ హనుమయ్యలు నటిస్తున్నారు.

ప్రముఖుల వింత అలవాట్లు

శ్రీ కొడిమెల

శ్రీ రామ మూర్తి

ప్రతిభావంతులైన పెద్దలందరూ, తాము నడిపినజీవితమార్గాలపై—అద్భుతమైన తమ వ్యక్తిత్వాలను ముద్రించి మరీ నిష్క్రమిస్తారు. ఆదర్శవంతమైన వారి జీవన విధానాలు ధ్రువతారలాభాసిస్తూ, వాటినిఅనుసరించే వారికి మార్గదర్శకంగా ఉంటాయి. సాహిత్యంలోను విజ్ఞాన శాస్త్రంలోనూ వేదాంతంలోనూ రాజకీయాలు మున్నగువాటిల్లోనూ తమ ప్రతిభావ్యుత్పత్తులను వ్యక్తంచేసిన మహామహులు ఏంతోమంది ఉన్నారు. అయితే కుతూహలకరమైన విషయం ఏమంటే, ఈ ప్రముఖులలో చాలామందికి వింతయైన అలవాట్లు కొన్ని ఉన్నాయి. ఇవి వారి జీవిత చరిత్రలకు రక్తిపంతం చేస్తున్నాయి!

ప్రపంచంలోని సుప్రసిద్ధ రచయితల్లో ఒకరైన లియో టాల్‌స్టాయ్ వింత అలవాట్లు గమనిద్దాం. ఫయిర్ ఇంజన్ కూతను పదేపదే వినడమంటే ఆయనకు అమితఇష్టం. ఎప్పుడు ఫయిర్ ఇంజను కూతవేసినా, అదేదో ఒక్కని సంగీతమైనట్లు చెవులప్పగించి ఎంతో ఆసక్తితో ఆలకించేవా డాయన. అపార వ్యవహారాలకు విరుద్ధమైనపనులను టాల్‌స్టాయ్‌చేస్తూ ఉండేవాడు. ప్రజల దృష్టిని తనవైపు ఆకర్షించుకోవడం కోసం ఒకసారి ఆయన తన కనుబొమ్మలను పూర్తిగా క్షవరం చేసుకుని — ధైర్యంగా నవ్వుతూ నలుగుర్లోనూ తిరిగాడు! ఆయనకున్నట్టుండి ఒక రోజున తన కాలిమడమలలో ఉన్న శక్తివల్ల గాలిలో ఎగరగలనని అనిపించింది. అలా అనిపించడం తరువాయి తను నివసిస్తున్న భవనంలోని రెండవ అంతస్తుపై నిలబడి పైకి పక్షిలాగ ఎగరడానికి ప్రయత్నంచేశాడు. ఫలితం ఏమయింది మనం తేలిగ్గానే ఊహించుకోవచ్చు. టాల్‌స్టాయ్ పద్దెనిమిదడుగుల ఎత్తునుంచి క్రిందకు పడిపోయి స్పృహతప్పి పోయాడు.

గొప్పకవి, నాటక రచయిత అయిన జర్మనీ దేశస్థుడు గోథేకు ప్రేమించడం వో హాబీ. ప్రేమించడం, ప్రేమించబడడం ఆయనకు కొట్టినపిండి. అనేకమంది స్త్రీలను తన విశాలమైన ప్రేమ పంజరంలో చిక్కించుకున్నాడు గోథే. ఆ మహానుభావుడి తాలూకు మూడువారు రెండుపందలకు పైగా ప్రేమ పురాణాలు ప్రపంచానికంతా వెల్లడయ్యాయి. విందుభోజనం జరుగుతున్న హోటల్లో గోథే ప్రవేశించినా, అక్కడ విందు ఆగిపోయేది. వాళ్ళంతా తమ చేతుల్లోని ఫోర్కులనూ, ఛురిలనూ పళ్లాల మీదకు వదిలేసి — అందంలో గ్రీకుదేవుడి ఆతనివంక గుడ్లప్పగించిచూస్తూ కూర్చుండి పోయేవారు.

యూత్తైవేం వాట్లను తన రచనల్లో ఉపయోగించిన సరళా రచయిత బాల్జాక్‌కు కాఫీ అంటే పంచప్రాణాలు. అతను తిరిగి అర్ధరాత్రిపూట రచనలు చెయ్యడానికి కూర్చుని అమర్నాడు మిట్టమధ్యాహ్నంవరకూ ఏకబిగిని వ్రాస్తూనే వుండేవాడు. అంతసేపూ అతని సేవకుడు — కర్ది వ్యవధిలో అతను తాగే చేస్తూ ఉండే కాఫీకప్పును అతి కష్టంమీద నింపుతూ ఉండేవాడు. కాఫీయొక్క మహత్తర శక్తి(?) వల్లనే బాల్జాక్‌అత్యుత్తమ రచనలు చేశాడనిపిస్తుంది. విక్టర్ హ్యూగో తనకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన 'లేమి రాజాలే'(లేమిజరబుల్స్) నవలను ఒకటేబిగిలో ఇంచుమించుగా ఎప్పుడూ నిలబడే వ్రాశాడు.

ప్రముఖ ఫ్రెంచి రచయిత అలగ్జాండర్ డ్యూమాస్ — తానేదైనా రచన చేస్తున్నప్పుడు ఒకోసారి భావాలు ధారావాహికంగా రాక రచన కుంటుపడితే ఆయన వెంటనే జపాన్‌దేశపు డ్రస్సింగ్ గౌనును వేసుకుని, దిట్టంగా ఉండే ఓ రోలు బిళ్ళతో దాన్ని బిగించేవాడు. దాంతో ఆయన బుర్రలో ఎక్కడలేని భావాలూ ఉత్పత్తిల్లేవి. ఈసుప్రసిద్ధ రచయిత విపరీతమైన ఆహారాన్ని భుజించేవాడు. అది ప్రసిద్ధ జర్మన్ రాజకీయవేత్త బిస్మార్క్ తీసుకునే దానికన్నా ఎక్కువగా ఉండేది. చిత్రమేమిటంటే డ్యూమాస్ ఎన్నడూ కాఫీగానీ, బ్రాందీ వంటి మత్తు పదార్థంగానీ సేవించి ఎరుగడు. చివరిదాకాయన పొగకూడా పీల్చేవాడు కాదు. ఆయనకు ఇష్టమైన పానీయం లెమనేడ్ ఒక్కటే. దాన్ని ఎంతో సంతోషంతో కాస్త కాస్త చప్పరించేవాడు. డ్యూమాస్ రచనలో లీనమై ఉన్నప్పుడు తనకోసం ఎవరైనా స్నేహితులు వస్తే ఆయన నిశ్శబ్దంగా తన ఎడమ చేతిని ముందుకుచాచేవాడు వాళ్ళనుఆహ్వానిస్తున్నట్లు. వెంటనే యథాప్రకారం తన రచనలో మునిగి పోయేవాడు. టేబుల్‌ముందు కూర్చుని ఆయన ఏదీ వ్రాసేవాడు కాదు. వో చెక్కటి వెడల్పాటి సోఫామీద పండుకొని — పొత్తికడుపుమీద మోచేతులు ఆనించి రచనలు చేసేవాడు.

నూతన విజ్ఞాన శాస్త్రంలో పితామహుడు అనదగ్గ సర్ ఐసాక్ న్యూటన్ తన జీవితకాలంలో ఎన్నడూ నైట్ గౌనును ధరించలేదు. ఆయన పండుకోబోయేముందు — ఒంటిమీదున్న దుస్తులన్నిటిని తీసేసి, వాటిని మంచం మీద ఒక ప్రక్కగా పెట్టేవాడు. మర్నాడు ఉదయం ఆయన నిద్రనుంచి లేవగానే, తిరిగి ఆదుస్తులనే ధరించేవాడు. సాధారణంగా ఎప్పుడూ మంటకు దూరంగా ఉండటం న్యూటన్‌కు అలవాటు... చలికాగడం ఆయనకు ఇష్టం ఉండేదికాదు. పెన్సిలిన్‌ను కనుగొన్న సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పూలమొక్కలను అక్షరరూపంలో పెంచేవాడు. తన ప్రాణస్నేహితుల పేర్లు కనిపించేవిధంగా ఆ మొక్కలను తీర్చిదిద్దేవాడాయన. చెట్లు పెరిగి పూలు పుష్యగానే ఫ్లెమింగ్ తన స్నేహితులను తోటలోకి ఆహ్వానించి పూలలో పరిమళించే వారి పేర్లను చూపించి ఎంతైనా ఆనందించేవాడు.



కిటికీ తలుపునుండి కాంతి

విజ్ఞాన వీచి

కావలసినది:

కిటికీ

చేయవలసినది:

ఎండబాగా ఉన్న రోజున ఇంటిలో కిటికీ వద్ద నిలబడి చూస్తే బయట ప్రపంచం స్పష్టంగా కనిపిస్తుంది. అదే చోటులో రాత్రి గదిలోపల దీపాలు వేసి నిలబడి చూస్తే గదిలో కాంతి ప్రతిఫలించడం కనిపిస్తుంది.

ఎందుచేత?

కిటికీకి ఉన్న గాజు తలుపు కాంతిని ప్రతిఫలిస్తుంది. కాంతిని ప్రసారం చేస్తుంది.పగటిపూట బయటనుండి కాంతి గ్లాసుపుండా వస్తుంది. కొంత ప్రతిఫలించినా, ప్రసారం చేయబడ్డ కాంతి ఇంకా ఎక్కువ ప్రకాశవంతంగా ఉండి ప్రతిఫలించిన కాంతిని మరుగు పరుస్తుంది.

రాత్రివేళ కిటికీ తలుపుగుండా చాలా తక్కువ కాంతి లోనికి వస్తుంది. గదిలో వున్న ప్రకాశవంతమైన కాంతి ప్రతిఫలించి బయటి వెలుగును మరుగుపరుస్తుంది.

—బాబ్ బ్రౌన్

కడుపు సం॥ మైన నొప్పులకు, బాధల చికిత్సకు
బాక్లా
(భారత ప్రభుత్వ రిజిష్టర్ నం. 168344)
ఉదరశూల, ఆమ్లశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు, మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.
1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు అదనం. కోరినచో టోకు ధరలు తెలుపబడును.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.
ది బాక్లా ఔషధాలయం
149, మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7
Telugu



బాలవిహారం

జాతీయాలు, వాటి పుట్టు పూర్వోత్తరాలు:

రెంటికీ చెడిన రేవడు

[illegible]

అయితే, అతను ఇలా సందిగ్ధావస్థలో ఉన్నప్పటికి ఒకసారి ప్రవాహం సంభవించి, అకస్మాత్తుగా ఏరు పొంగింది. వాకి బం. వద్దనున్న బట్టలు ప్రవాహ వేగంలో కొట్టుకుని పోయాయి.

[illegible]

—రెంటాల

కనపడుటలేదు

పోలిసెట్టి శివనాగేశ్వరం, 16 సం. లు., మాటలు, నరిగా రావు, నత్తి, నన్నం. ఎరుపు ఎడమ చెవి, ఎడమ ముక్కు కుట్టివున్నవి. జాడ తెలిసిన వారికి రు. 116 బహుమతి

తండ్రి, పోలిశెట్టి చంద్రయ్య, వచ్చా పావయ్యగారి సందు, విజయవాడ—1
లేదా: కురిచేటి కోదండ రామయ్య, అయిరన్ షాపు, తన్నీరు వీధి, విజయవాడ—1
ఫోన్ నం. 7035 ఇం. 7908

ఉబ్బసంకు మహాలిక

రాజస్థాన్‌లో సుప్రసిద్ధ రాజకీయ, సాంఘిక నాయకుడు, లేటు శ్రీ శంభునాథ్‌మునుముడు శ్రీ కేశవమోహన్‌లాల్ ఉబ్బసం తగ్గించే మహాలికను బీదవారికి ఎంచిపెడుతున్నాడు. ఈ మహాలిక శ్రీ శంభునాథ్‌కు ఒక సన్యాసి యిచ్చినా అయిన 40 సంవత్సరాలనుంచి ఉచితంగా పంచిపెడ్తున్నారు. ఆయన నిస్వార్థ సేవకు గవర్నమెంటు పెన్షన్ యిస్తున్నారు.

ఆయన ఈ ఎవితం మరణానికి వచ్చేదెప్పటు సన్యాసిఅయినాడు ఇప్పుడు ఆయన మనుమడు ఈ ఎవిక్ సాగిస్తున్నాడు అయితే యీ ఉద్యోగానికి ధనవ్యయం చేయవలసిందిగా అయిన ధనవంతులనుకోరుతున్నాడు. ఉబ్బసంతో బాధపడుతున్న అనేక మంది, మొండివ్యాధులుకలవారుకూడా, తమ మిత్రులు వ్రాసిన ఉత్తరాలు ఉబ్బసంనుంచి విముక్తులైనారు. ఉబ్బసవ్యాధిపీడితుల మహాలికనిమిత్తం దిగువ అడ్రసుకు యింగ్లీషులో మాత్రమే వ్రాయవలెను.

SRI KESHAV MOHAN LAL
5 Haralaldas Lane.
JORABAGAN PARK, WEST
CALCUTTA-6 (INDIA)

ప్రకటన చేసినది
బాబా శ్రీ శంభునాథ్ సేవా కేంద్ర వెస్టు బెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్టు 1961 క్రింద, ఉబ్బసవ్యాధి పీడితుల ప్రయోజనంకొరకు రిజిస్టరైనది. రోగులు, డాక్టర్లు, మెడికల్ ప్రాక్టీషనర్లు సహా వివరములు పంపవచ్చును.

కేంద్ర, రాష్ట్రాల సంబంధాల సమస్యపై త్వరలో నిర్ణయం

జాతీయాభివృద్ధిమండలి స్థాయీసంఘ సమావేశం అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి, 22:

ఇండియావంటి ఫెడరల్ వ్యవస్థగల దేశంలో కేంద్ర, రాష్ట్రాల ఐక్య సామరస్యం అత్యంతావశ్యకమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ జాతీయ సమైక్యతా మండలి స్థాయీ సంఘ సమావేశంలో ఉద్ఘాటించారు. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల సమస్యను సాధ్యమైనంత త్వరలో తేల్చివేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ సమస్యపై సమైక్యతా మండలి సెక్రటేరియట్ ఒక పరిశీలక పత్రాన్ని రూపొందించాలని కూడా నిర్ణయించారు.

ప్రధాని శ్రీమతి గాంధి సూచన ననుసరించి ఈ సంఘ సభ్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ఈ సంఘానికి తెలపవచ్చు. పరిశీలక పత్రం సిద్ధంకాగానే స్థాయీసంఘం ఈ ఆంశాన్ని పరిశీలిస్తుంది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్రాల సంబంధాల సమస్యపై పాలనాసంస్కరణ సంఘం (శ్రీ హనుమంతయ్య అధ్యక్షతన) పరిశీలన సాగిస్తున్నదని, ఒక పరిశీలకబృందం అప్పుడే ఈ సమస్యపై సంస్కరణల సంఘానికి కొన్ని సిఫార్సులు చేసిందని తెలిపారు.

ఇండియావంటి ఫెడరల్ దేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సామరస్యం అత్యంతావశ్యకమని, అదే రాష్ట్రాలు తమ హక్కులపై పట్టుపట్టి కేంద్రానికి తక్కువ అధికారాలు ఉండాలని కోరడం గురించి కూడా ఆలోచించాలని అయితే నేడు కేంద్ర రాష్ట్రాల సంబంధాలు నిరుత్సాహకరంగా లేవని శ్రీమతి గాంధి అభిభాషించారు.

కేంద్ర, రాష్ట్రాల సంబంధాలను క్రమబద్ధం చేయడానికి నిర్దిష్టమైన ఏర్పాట్లు చేయవలసివుంటుందని రాష్ట్రాలతో సహకరించి, సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలని ప్రధాని సూచించారు.

ఈ సమస్యపై వివిధ సభ్యులు తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రతిపక్ష సభ్యులు అధిక సంఖ్యాకులు రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలన్నారు.

ఈ సమావేశంలో ఉభయ సభల ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. సుందరయ్య, శ్రీ అతల్‌బిహారి వాజపేయి (జ. సం.) ల మధ్య కొంత ఘర్షణ జరిగింది.

అంతకుముందు హోంశాఖ సహాయ మంత్రి శ్రీ గుల్జారీలాల్ జాతీయ సమైక్యతాభివృద్ధికి నియమింపబడిన ప్రజాభిప్రాయ సంఘం సిఫార్సుల గురించి వివరించారు.

మైనారిటీలు మొదలైనవారి సమస్యలకు సంబంధించిన ఉపసంఘం రెండు సార్లు సమావేశం జరిపింది. కాని ఆ సమస్యపై సుదీర్ఘ సమావేశం అవసరమని భావించారు.

స్థాయీసంఘం తుదిసమావేశం ఏప్రిల్‌లో జరుగవచ్చు.

కామరాజ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 22: కేంద్ర రాష్ట్రాల సంబంధాలను పరిశీలించే నిమిత్తం ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని ఇటీవల తాను చేసిన సూచనను ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకున్నప్పుడు శ్రీ కామరాజ్ నిన్న ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

దేశంలో రాజకీయ పరిస్థితి మారిన దృష్ట్యా ఈ చర్య అవసరమని శ్రీ కామరాజ్ గతవారం తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రకటించారు. రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు అవసరమని ఇటీవల అన్ని రాష్ట్రాల నుండి సూచనలు వచ్చినవి.

ఒరిస్సా ముఖ్యమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22: 1967 అనంతరం మారిన రాజకీయ పరిస్థితులలో కేంద్ర—రాష్ట్ర సంబంధాలపై పునః పరిశీలించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నిన్న ఇక్కడ చెప్పారు. కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు కేంద్రానికి వ్యతిరేకంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా ప్రతిఘటించారు.

ప్రధానితో సమావేశం అనంతరం శ్రీ సింగ్‌దేవ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక రంగాలలో ఇంత వరకు అనుభవించినదానికన్నా ఇంకా ఎక్కువ పునాదులు అవసరమని అన్నారు.

రామగుండంవద్ద ఎరువుల ఫ్యాక్టరీ

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 22: నేలబొగ్గును ఆధారంగా చేసుకుని దేశంలో మూడు ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పే విషయమై కేంద్ర పెట్రోలియమ్ రసాయనిక పరిశ్రమలశాఖ ఆలోచిస్తున్నది. ప్రభుత్వ పరిశీలనలో కోర్బా (మధ్యప్రదేశ్) రామగుండం (ఆంధ్రప్రదేశ్) టాల్చేర్ (ఒరిస్సా) ప్రాంతాలు ఉన్నవి.

ప్రభుత్వ రంగంలోనే ఈ మూడిటిని నెలకొల్పే అవకాశం ఉన్నది. ఛాంప్లేవద్ద ప్రైవేట్ రంగంలో ఎరువుల పరిశ్రమను నెలకొల్ప వచ్చు. ఫ్యాక్టరీలకు అవసరమైన బొగ్గును సమీపంలోని బొగ్గు గనులనుంచి సరఫరాచేస్తారు.

86 మంది పార్వతీపురం నక్సలైట్లకు శిక్షలు

రెల్లబండిపోటు కేసులో తీర్పు

పార్వతీపురం, మార్చి 22. పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో ప్రముఖ నక్సలైటు నాయకుడు వెంపటాపు సత్యనారాయణ నాయకత్వాన బందిపోటు చర్యలు జరుపుతున్న నక్సలైట్ కమ్యూనిస్టు దళం నాయకుడు పల్లె రుక రఘునాథమునకు మరి 85 మందికి శ్రీకాకుళం జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ వై. శిక్షక మూర్తి, రెల్ల గ్రామంలో గత వేసవిలో జరిపిన బందిపోటు చర్యల నేరంపై ఒక్కొక్కరికి 7 సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు. (మ. వి.)

ఆంధ్ర యూనివర్సిటీకి రు. 39 లక్షల లోటుబడ్జెట్

ప్రభుత్వబకాయిలపై తుదిపరిష్కారం జరపాలని రిజిష్ట్రారుకు వైస్-చాన్స్‌లర్ ఆదేశం

విశాఖపట్టణం, మార్చి 22: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ నేడు 1968—69 సవరించిన బడ్జెట్‌ను, 1969—70 బడ్జెటు అంచనాలను ఆమోదించింది.

అంతకుముందు సిండికేట్ బడ్జెట్‌ను ఆమోదించింది.

సిండికేట్ సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. వై. రామకృష్ణప్రసాద్ సమర్పించిన 1969—70 బడ్జెటు అంచనాలలో ఆదాయం రు. 185.48 లక్షలు, వ్యయం రు. 224.66 లక్షలుగా చూపబడింది.

శ్రీ రామకృష్ణప్రసాద్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, పరిశ్రమలు ఖాతాలు మిగులు సూచిస్తున్నవన్నారు. ప్రభుత్వం నుంచి మామూలు వ యూనిట్‌కి రు. 37.43 లక్షలు ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహణకు రు. 1.67 లక్షలు నిధులు అందవలసి వుంటుంది. ప్రభుత్వం ఈ రు. 39.10 లక్షలను మంజూరు చేసే యెడల 1969—70 లో విశ్వవిద్యాలయం ఇబ్బందులకు కొంత తీరగలవని ఆయనన్నారు.

విశ్వవిద్యాలయమునకు ఇంజనీరింగ్ కాలేజీ బకాయిల క్రింద రు. 17.5 లక్షలు లభించవలసి వున్నదని ఆయన అన్నారు. ప్రస్తుత పోస్టుల అభివృద్ధికి, రీసర్చి విద్యార్థులకు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కొత్త బ్లాకుల నిర్మాణానికిరు. 15 లక్షలు ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలియజేశారు.

కొత్తగా మహారాజా ఇంత వరకు రు. 15.50 లక్షలు విరాళా లిచ్చారని, ఈ సంవత్సరం నుంచి ఈ వనరుల ద్వారా నిధులు లభించే అవకాశం లేదన్నారు.

అకడమిక్ కౌన్సిల్ నిన్న ఆమోదించిన కొన్ని కొత్త కోర్సులు ఈ బడ్జెట్‌లో చేర్చబడినవి.

శ్రీయుతులు డి. మధుసూదన శాస్త్రి, డాక్టర్ పి. వి. ఎస్. రాజా, జగదీశ్వరరావు, జి. అచ్యుతరామరాజా, కలెక్టరు పి. ఎల్. శివరాం, దివాకర్ల రామమూర్తి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధాన మిస్తూ వైస్ చాన్స్‌లర్ శ్రీ ఎల్. బుల్లయ్య వచ్చే సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయానికి పూర్తి గ్రాంట్లు పునరుద్ధరింప బడగలవని అన్నారు. ప్రభుత్వం నుంచి యూనివర్సిటీకి అందవలసిన బకాయిలను మార్చి ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీ నిమిత్తం కొంత వివాదం వున్నదన్నారు. ఆయన స్వయంగా వెళ్లి ఈ వ్యవహారం యూనివర్సిటీకి అనుకూలంగా పరిష్కరించవలసిందిగా ఆయన రిజిస్ట్రార్‌ను కోరారు.

కొన్ని కొత్త పదవులు నిర్మిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. స్నాతకోత్సవ మందిరం విషయంలో నిపుణుల అభిప్రాయం పరిశీలించిన అనంతరం తుదినిర్ణయం గైకొనగలమని, రు. ఆ సొమ్మును వినియోగించుకోగోరే యెడల ఖర్చునకు నిధులు సమకూరుతుందన్నారు.

ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేసే విషయంలో ఒక కమిటీ పరిశీలన జరుపుతున్నదన్నారు.

సిండికేట్ సభ్యుడు శ్రీ కందాళ పర్వేశ్వరశాస్త్రి ప్రతిపాదించి 1967—68 యూనివర్సిటీ వార్షిక నివేదికను సెనేట్ ఆమోదించింది.

వైస్ చాన్స్‌లర్‌కు కొన్ని అధికారాలను సమకూర్చే విధంగా శాసనాలు, ఆర్డినెన్సులు, నిబంధనలు సవరిస్తూ సవరణలను సెనేట్ ఆమోదించింది.

ముగ్గురు వైస్ చాన్స్‌లర్ల సమావేశంలో, స్నాతకోత్సవ సందర్భంలో పట్టభద్రుల దుస్తులు భారతీయ పద్ధతిననుసరించి మార్చాలని సిఫార్సు చేసినట్లు వైస్ చాన్స్‌లర్ శ్రీ బుల్లెయ్య అన్నారు. స్నాతకోత్సవం యూనివర్సిటీ కాలేజీలకు బహుమతులు గెలుపొందిన వారికి మాత్రమే పరిమితం కావాలని కూడా సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులు త్వరలోనే పరిశీలింపబడగలవని ఆయన అన్నారు.

రాష్ట్ర సమైక్యత దృష్ట్యా రాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాలలోను ప్రతి విశ్వ విద్యాలయం ఇతర రెండు విశ్వ విద్యాలయాల నుంచి వచ్చే అభ్యర్థులకు 25 శాతం కోటా యుండాలని డాక్టర్ ఎం. వి. కృష్ణారావు ప్రతిపాదించిన తీర్మానాన్ని ముగ్గురు వైస్ చాన్స్‌లర్లకు నివేదించడానికి నిర్ణయించారు.

హైదరాబాద్‌లో బీర్ ఫ్యాక్టరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22: యునైటెడ్ మద్యం ఉత్పత్తిదారుల సంస్థవారు 14 వేల హెక్టోలీటర్ల ఉత్పాదకశక్తిగల బీర్ ఫ్యాక్టరీ ఒకదానిని హైదరాబాద్‌లో స్థాపించనున్నారు.

సర్దారం పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీకి రేపు ఎక్సైజ్ మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు శంకుస్థాపన చేస్తారు.

1969 డిసెంబరు నాటికి ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభించగలదని చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ జి. వి. ఎస్. మణి తెలియజేశారు. ఆయన ఇటీవలే ఐ. ఎ. ఎస్. నుండిరాజీనామాచేసి ఈ మద్యం ఉత్పత్తిదారుల సంస్థలో చేరారు.

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పడానికి ప్రభుత్వం 25 లైసెన్సులు జారీచేసింది.

చర్చిల్ ఆగ్రహానికి గురిఅయిన లార్డ్ మౌంట్ బాటన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

లండన్ మార్చి 22: 1947 లో భారతీయులకు స్వాతంత్ర్య ప్రదానంచేసి దేశ పరిపాలనాధికారాలను వారికి అప్పగించే విషయంలో తాను నిర్వహించిన పాత్రను గురించి లార్డ్ మౌంట్ బాటన్ ఇప్పుడు ఇంతవరకు ఎవరికీ తెలియకుండా ఉన్న కొన్ని విషయాల వెల్లడించారు.

తనను శ్రీ విన్‌స్టన్ చర్చిల్ సంఘంలో వెలివేశారని ఆయన అన్నారు.

లార్డ్ మౌంట్ బాటన్ ఇండియాకు కడపటి వైస్రాయి, రాజ్యాంగ బద్ధమైన తొలి గవర్నర్ జనరల్ కూడా.

లార్డ్ మౌంట్‌బాటన్ జీవితమును, ఆయన కాలమును — ఆను విషయంపై ఇటీవలనే ఆయన టెలివిజన్ ప్రసారాలు విడుదలైనాయి.

ఇండియాలో తన పదవీకాలం ముగియగానే, తాను తిరిగి బ్రిటన్ చేరుకొన్నాడని అప్పటి ఆరవజార్జి చక్రవర్తి ఆయనను, తన భార్య లేడీమౌంట్‌బాటన్‌ను విందుకై రాజభవనానికిఆహ్వానించారని లార్డ్ మౌంట్ బాటన్ చెప్పారు. అప్పుడుకు ఓకి వచ్చిన ముఖ్య అతిథులలో సర్ విన్‌స్టన్ చర్చిల్ కూడా ఉన్నారు. ఆ ప్రతికూలుడు బ్రిటిష్ ప్రధాని పదవినుంచి విరమించారు.

లార్డ్ మౌంట్ బాటన్ జారి చక్రవర్తికి జాతి పరిచయం చేయగా ఆస్పత్రులు. ఆయనంటే లార్డ్ మౌంట్ బాటన్‌కు చాలా గౌరవాభిమానాలుకూడా ఉండేవి. తాను జీవించి యున్నంతకాలం పలుకుబడి సాధించి యుండాలని ఆయన అనేవారని లార్డ్ మౌంట్ బాటన్ అన్నారు. వద్దకువెళ్లారు అయితే, తమ దగ్గరకు వెళ్లకముందే విన్‌స్టన్ చర్చిల్ చెయ్యి పైకెత్తి "నన్ను ముట్టుకోవద్దు దూరంగా ఉండు" — అని చెపుతూ అక్కడనుంచి వెళ్ళిపోయారు.

అప్పటినుంచి ఆరు సంవత్సరాలవరకూ శ్రీ చర్చిల్ తనతో మాట్లాడ లేదని, సమాజంలో ఉన్నత వర్గాల వారంతా తననూ తన భార్యనూ వెలివేశారని లార్డ్ మౌంట్ బాటన్ చెప్పారు.

ఇలాగే, తాను ఇండియానుంచి తిరిగి వచ్చిన తరువాత బ్రిటిష్ ఉన్నత వర్గాల నుంచి మౌంట్ బాటన్ ఎంతో వ్యతిరేకతనూ, ఇబ్బందులనూ ఎదుర్కొనవలసి వచ్చిందనీ మౌంట్ బాటన్ అల్లుడు లార్డ్ బ్రాబోర్న్‌కూడా తెలియజేశారు. ఇండియానుంచి తిరిగి వచ్చి తిరిగి బ్రిటను సర్వీసులో చేరిన తరువాత లార్డ్ మౌంట్‌బాటన్ పూర్వపు హోదా తగ్గించారు.

రాయల్ నౌకాదళం జాబితాలో ఆయనపేరు 13 వ స్థానంలో చేర్చారు. భోగభాగ్యాలు, రాజచిహ్నాలు అన్నీ ఉన్నప్పటికీ వారిని బంధువులుతనంతా సమాజంలో వెలివేసినట్లు చిన్న చూపు చూస్తూ వచ్చారు.

ఇండియాకు అధికారం దత్తం చేయడానికై వైస్రాయిగా లార్డ్ మౌంట్ బాటన్‌ను ఇండియాకు పంపినప్పుడు అట్లీ ప్రతిపాదనకు అంగీకరించవలసివచ్చినా అరవజార్జి చక్రవర్తి లార్డ్ మౌంట్ బాటన్‌ను ఉత్తరించారు. అంతమాత్రానికే ఇండియాకు అధికారం దత్తం చేసే విషయంలో జార్జిరాజు వైఖరి ఏమిటో లార్డ్ మౌంట్‌బాటన్ వెల్లడించలేదు.

ఇండియా అంటే లార్డ్ మౌంట్ బాటన్ మొదటినుంచీ ప్రేమాభిమానాలతోనే ఉంటూ వచ్చారు. ద్వితీయప్రపంచ సంగ్రామం ఆఖరున ఆగ్నేయ ఆసియాలో జాతీయవాదం వెల్లుబికి వచ్చింది. ఇండియాకు వైస్రాయిగా వెళ్ళడానికి ఆయన మొదట అంతగా ఇష్టపడలేదు. ఇండియాలో తాను విఫలుడైనట్లయితే ఇంగ్లీషు సామ్రాజ్యాధికారాలపై దాని ప్రభావం పడుతుందేమోనని ఆయన భయం. అయితే, విజయంపొందినట్లయితే బ్రిటిష్ సామ్రాజ్య విజయాలు మరింత ఇనుమడించగలవని జార్జి చక్రవర్తి వాదన.

ఏమైనా మౌంట్‌బాటన్ పట్ల బ్రిటిష్ రాజవంశీకులు, ఉన్నత వర్గాల వారు, సర్ చర్చిల్ చూపిన వైఖరినిబట్టి, కొన్ని విషయాలు విస్పష్టమౌతున్నవి. ఇండియా అంటే తన కెంతో సానుభూతి కలదని, ఇండియాపట్ల లోగడ తాను వ్యతిరేకంగా వ్యవహరించినందుకుచింతిస్తున్నానని సర్ చర్చిల్ బకింగ్‌హాం భవనం సభలలోనూ, బహిరంగంగానూ చెప్పినట్లు ఒకసారి వచ్చిన శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధిలకు తెలిపినట్లు వచ్చిన వార్తలు అసత్యమేమోనన్న అనుమానం కలిగించక పోదు.

మొగల్తూరు సమితిలో నీటి వనరుల అభివృద్ధి కార్యక్రమాలు

— కలెక్టర్ వివరణ

నర్సాపురం, మార్చి 22: మొగల్తూరు పంచాయతీ సమితిలోని రుస్తుంబాదా గ్రామంలో మార్చి 7న జరిగిన జిల్లా అభివృద్ధిమండలి సమావేశంలో కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ సమితి ప్రాంతంలో తక్షణం అమలు పరచవలసిన కార్యక్రమాలు మంచినీరు, పంటనీరు, మురుగునీరు అని అన్నారు. ఈమూడింటి అభివృద్ధి విషయంలోను, వనరులనుబట్టి ఆర్థిక కేటాయింపులనుబట్టి ముందు వెనుకలుగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

పంచాయతీ ప్రాంతంలోగల పి. డబ్ల్యు. డి. రెవిన్యూ పోరంబోకు భూములను పంపిణీ చేసేముందు వాటి జాబితాలు పంచాయతీ ఆఫీసులలో ప్రకటింపబడునని తెలియజేశారు.

ఇరిగేషన్ కార్యక్రమాల పి. డబ్ల్యు. డి. వారు యిచ్చే కంట్రాక్టు రేటు గిట్టక ఆలస్యమవుతున్నదని వెంటనే పనులు జరగాలంటే పంచాయతీలే ఆకార్యక్రమాలు నిర్వహించి వాటికి కొంత లోటువస్తే సెస్సులనిధినుండి సమకూర్చుకొనవచ్చునని కలెక్టర్ అన్నారు.

వ్యవసాయం మన శ్రద్ధతోబాటు ప్రకృతిమీద ఆధారపడి ఉన్నదని తెలియచేస్తూ, నీటి సంపకం విషయంలో ఎన్. ఇ. జి. లతో సంప్రదించి లోటు లేకుండా చేస్తామని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

సమితి కాంగ్రెస్ పార్టీ తరఫున తుందుర్రు సర్పంచ్ శ్రీ ఆర్. టి. వెంకటేశ్వరరావు, తెలంగాణా పోరాటంలో మరణించిన రంగాచారి కుటుంబానికి 330 రూపాయలు కలెక్టరుకు అందజేశారు.

శ్రీయుతులు అందే రాఘవరావు, అందే పిచ్చియ్య, కె. సుబ్బారావు, ఆర్ సూర్యనారాయణరాజు, కె. వెంకట శేషయ్య మాట్లాడారు. (మ. వి.)

తెలంగాణా నాయకుల ఆరోపణలపై విచారణ

శ్రీ గుమ్మడిదల వెంకటసుబ్బారావు సూచన

విజయవాడ, మార్చి 22: తెలంగాణా ప్రాంతీయసంఘం సమావేశంలో సంబంధించిన రికార్డులు పరిశీలించి చర్యతీసుకోవలసి ఉన్నదని ఆంధ్ర సమైక్య నాయకుడు శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావు కోరారు. తెలంగాణా హక్కుల ఉల్లంఘనపై తెలంగాణా నాయకులు చేసిన ఆరోపణల నిజానిజాలు తెల్చుకోడానికి న్యాయవిచారణ జరిపించాలని ఆయన భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. వి. సుబ్బారావు నిన్న ఉమాపురం నుంచి టెలిగ్రాం ద్వారా పత్రికలకు ఒక ప్రకటనచేస్తూ తెలంగాణా మిగులునిధులు, ఉద్యోగాలు తదితర విషయాలలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగినట్లయితే — ఆ విషయంలో శ్రీ కె. వి. రంగారెడ్డి వెల్లడించిన విషయాలు వాస్తవమైనవేనని అన్నారు. వివిధ ప్రభుత్వాలు ప్రముఖ మంత్రులు—శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డి—అధికారాలను దుర్వినియోగించేశారని ఆరోపించారు.

వియత్నాంపై అమెరికా రహస్య సంభాషణలు

రక్షణమంత్రి వెల్లడి

వాషింగ్టన్, మార్చి 22: వియత్నాం సమస్యా పరిష్కారానికి అమెరికా రహస్యసంభాషణలు జరుపుతున్నదని అమెరికా రక్షణమంత్రి శ్రీ మెల్విన్ ఆర్ లైర్డ్ నిన్న వెల్లడించారు. అయితే శాంతి చర్చలు విఫలం అయిన పక్షంలో వియత్నాం యుద్ధాన్ని తీవ్రతరం చేయవచ్చు నని కూడా ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

దౌత్య వర్గాల ద్వారాను, ప్రైవేటుగాను పారిస్‌లో కమ్యూనిస్టులతో జరిపే చర్చలతో సమస్యా పరిష్కారానికి శాయశక్తులా కృషి జరుగుతున్నదని శ్రీ లైర్డ్ తెలిపారు.

రేపల్లె, మార్చి 21: ఇక్కడ నాగార్జున ఆసుపత్రిలో మార్చి 10 నుండి కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహింపబడుతూ ఇంత వరకు 110 ఆపరేషన్లు చేశారు. (మ. వి.)

దేహపుష్టికి ఆరోగ్యానికి
కుండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్ మదరాసు





సిల్వేనియా అండ్ లక్ష్మో లి.
జనరల్ టెలిఫోన్ & ఎలెక్ట్రానిక్స్ ఇంటర్‌నేషనల్, ఇన్‌కార్పొరేటెడ్ న్యూ యార్క్., యు.ఎస్.ఏ. వారి భాగస్థులు.
హెడ్ ఆఫీస్ నజఫ్‌గఢ్ రోడ్, న్యూ ఢిల్లీ-15
ASP/SL/16 TEL

డీలరు: మెస్సర్స్ టి టి ఎస్ అండ్ కంపెనీ, 3464, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—3. (ఏ. పి.)

"నేను మొదటి డ్రిల్ కొంటిని— అదే, 'రెండవదాన్ని' కొనే రాబడిని సమకూర్చింది!"

ఓరియంటల్ ఎలెక్ట్రానిక్స్, బొంబాయి—వారి శ్రీ బి.ఎస్. షా చెప్పుచున్నారు.

"ఎట్లు? వుల్ఫ్ ఎలెక్ట్రిక్ డ్రిల్ వల్ల అది సులభ సాధ్యం—ఏ ఎలెక్ట్రికల్ కంట్రాక్టరయినా మీకు తెలుపగలడు. కాంక్రీటు గోడలమీద, చేతి డ్రిల్‌తో చేసే రంధ్రముల కంటె పది రెట్లు ఎక్కువ రంధ్రములను మీరు చేయగలరు వుల్ఫ్ ఎలెక్ట్రిక్ డ్రిల్‌తో సగంశ్రమతో పది రెట్లు ఎక్కువ వేగంగా పని జరుపబడుతుంది—మరి గచ్చుకు ఏ మాత్రం చెరుపు జరగదు కూడాను! ఆ విధంగానే నా మొదటి డ్రిల్ ధరను చేకూర్చుకున్నాను. ఆది నాకు పనిలో ఆలస్యాన్ని ధనవ్యయమును ఎంతో ఆదా చేసింది. అందువల్లనే నేను మరియొక డ్రిల్‌ను కొంటిని!"



వుల్ఫ్ ఎలెక్ట్రిక్ డ్రిల్స్ వివిధ సైజులలోను, డిజైనులలోను కొయ్యకు కోతకు, రంధ్రముల చేసే నిమిత్తం మార్చినట్టి వంటి విడి భాగముల సహా లభించుచున్నవి. పోర్టబుల్, సులభంగా కొనదగిన డ్రిల్స్ స్థిరంగా నిగిడించి అమర్చగలుగునట్లు మార్చబడినవి. వేగంగా, శక్తివంతంగా, సామర్థ్యంగా పనిజరిపే డ్రిల్స్ కావలసిన ప్రతి పరిశ్రమకు దివ్యమైనవి.

వుల్ఫ్ రకములలో సులభముగా కొని పోదగిన ఇతర పోర్టబుల్ ఎలెక్ట్రిక్ ఉపకరణములు: గ్రైండర్స్, సాండర్స్, బ్లోవర్స్, రంపములు మరియు నట్‌సెట్టర్స్/స్క్రూ డ్రైవర్స్, పటిష్టమైన విడి భాగముల సహా.

దేశమందంతటా అలుముకొనియున్న అత్యంత సామర్థ్యమైన సర్వీస్ స్టేషనుల ద్వారా అమ్మకాల అనంతరం సేవ (సర్వీస్) గ్యారంటీ చేయబడింది.

వివిధోపయుక్తమైన ఉపకరణములు, సులువుగా కొని పోదగిన ఉపకరణములు, ఖర్చును తగ్గించే ఉపకరణములు, లాభములను హెచ్చించే ఉపకరణములు.



ర్యాలీ గ్రూప్ ఉత్పత్తి

ఇంకా ఇతర వివరములకు వ్రాయండి: ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ 21, రావెలిన్ స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 188, బొంబాయి-1. 18, హేర్ స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 193, కలకత్తా-1. 320, లింగి చెట్టి స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 158, (జి.పి.ఒ.) మద్రాస్-1. 1 హనుమాన్ రోడ్, పోస్టు బాక్సు నం. 714, న్యూఢిల్లీ-1

శాంత, సహన, శీలముల ప్రతిబింబముగా అందరిమన్ననలనుపొంది, అకాల మృత్యువు పాలైన ప్రొద్దుటూరువాస్తవ్యులు శ్రేష్ఠ సోదరుడైన పి. వి. రమణయ్యగారి ధర్మపత్ని పాలా వెంకటసుబ్బమ్మ ఆత్మ శాంతి కొరకు ప్రార్థించు పుత్ర సమానుడు.

పి. సి. వెంకటరమణ,
అసిస్టెంటు ఇంజనీరు,
చిలకలూరిపేట.

మరణము: 23—3—1968

వాకాడు విద్యాసంస్థల స్వయం పోషకత్వానికి రు. 1 కోటి నిధి

వసూలు చేయనున్నట్లు శ్రీ ఎన్. టి. రామారావు సన్మానసభలో శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి ప్రకటన

గూడూరు, మార్చి 18: గూడూరుకు 16 మైళ్ళ దూరంలోని వాకాడు విద్యానగరంలోని ఎన్. బి. కె. ఆర్. సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజి హాస్టల్ డే మరియు పద్మశ్రీ నటరత్న శ్రీ ఎన్. టి. రామారావు సన్మానోత్సవాలు శాసన సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగినవి.

శ్రీ రామారావు వాకాడుకు రాగానే విద్యా సంస్థల కార్యకర్త శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టరు జె. బి. విలియమ్స్ స్వాగతం చెప్పారు.

సహజ గుణ సంపన్నుడైన శ్రీ రామారావు సహృదానందంతో సన్మానించుకుంటున్నామని పేర్కొంటూ కాలేజి కరస్పాండెంటు శ్రీ జనార్దనరెడ్డి వివిధ సంస్థల జనకులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, ... స్థాపించి ప్రభుత్వం ప్రజల సహకార, వితరణశీలురతో నిర్వహించుకొనేటందుకు ఒక అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ స్థాపించాలనే సంకల్పం కలిగి వున్నారన్నారు.

ప్రిన్సిపాల్ డాక్టరు జె. బి. విలియమ్స్ శ్రీ రామారావు గుంటూరు ఏ. సి. కాలేజీలో తన శిష్యుడని చెప్పుటకు ఎంతో గర్విస్తూ, ఆయన విద్యార్థిగా వున్నప్పుడే ప్రశాంతత, దీక్షాపరత్వము, ... చదివి పరీక్షలో కృతార్థుడగుచుండేవాడని ఆయనలో దాగియున్న బహుముఖ ప్రతిభను అప్పుడే గుర్తెరిగి శ్రీ రామారావుచే కొన్ని నాటకాలు వేయించితినని, నాటకరంగములో సుప్రసిద్ధుడు కాగలడని ఆనాడే ప్రశంసించి ఆశీర్వదించితినని ఆనాటి వాక్కు వాస్తవమై ప్రత్యక్షంగా చూడగల్గితినని ఆనందాన్ని వ్యక్తపరచారు.

హాస్టల్సు వార్డెన్లు శ్రీయుతులు వై. కృష్ణమూర్తి, కె. వర్ధన్ నివేదికలు సమర్పించారు.

మంగళ వాయిద్యాలమధ్య సంస్థల స్థాపకులు శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి శ్రీ రామారావుకు కాశ్మీరు శాలువను కప్పి, పుష్పమాలాలంకృతుని చేయగా, శ్రీ ఆనం సంజీవరెడ్డి రజిత పేటికను ... అరువున సమర్పించారు.

కాలేజి విద్యార్థులు 'సిహాబ్ అండ్ రుస్తుము' ప్రఖ్యాత ... ధరుడు ... పాత్రలను ద్విపాత్రాభినయంతో ప్రదర్శించారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ రామారావు నటనా కౌశల్యములో పద్మశ్రీ పొందగా, సంఘోద్ధారకులైన శ్రీ బాలకృష్ణారెడ్డి హరిజనోద్ధరణ సేవలో పద్మశ్రీ పొందారన్నారు. శ్రీ రామారావుగారు గత 2 సంవత్సరాల్లో 190 చిత్రాలలో నటించారని, 10 చిత్రాల నిర్మాతగానూ, 4 చిత్రాల దర్శకుడుగాను పనిచేశారని జాతీయ రక్షణ నిధికి 10 లక్షలు, రాయలసీమ కరువు సందర్భములో 1 లక్ష 20 వేలు, 5 లక్షలు పోలీసు బిల్డింగుల సహాయార్థము విజయవాడ అగ్నిబాధితుల సహాయార్థము 1 లక్ష వరద బాధితుల సహాయార్థం 10 వేలు యిచ్చిన విరాళాలను తెలిపి వివిధ చిత్రాలలో ఆయన నటనా కౌశలాన్ని ప్రశంసించారు.

"పద్మశ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ 1925 నుండి నేటివరకు గల 17 విద్యాసంస్థలు ఈనాడు ... వివరించారు. హాస్టల్సులో వున్న 3000 మంది విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికై ఆ విద్యాసంస్థలు స్వయంపోషకంగా నిర్వహింపబడుటకు "కోటి రూపాయల" నిధి సేకరణకు ఉద్యమం ప్రారంభించబడినదని కూడా తెల్పారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి శ్రీ రామారావును శ్రీ బాలకృష్ణారెడ్డిని ప్రశంసించారు.

శ్రీ ఎన్. టి. రామారావు సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ఈనాడు ప్రాచీన గురుకులాలను జ్ఞప్తికి తెచ్చే యూనివర్సిటీ విద్యాపీఠమును విద్యాసంస్థలలో జరుగుచున్న అమోఘ సేవ కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు, పూజ్యులు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి తమకు విద్య లేదనే కొరతను వ్యక్తపరచడాన్ని ప్రస్తావించి "లేనివారికే అవిద్య విలువ తెలుస్తుంది" శ్రీ బాలకృష్ణారెడ్డి యిస్తున్నటువంటి విద్యలను ... విద్యాదానంతో సాటి వచ్చేది మరొకటిలేదు. విజ్ఞాన సముపార్జనకు అన్నిదానాలకంటె ... విద్యాదానం ఒక్కటే అజరామరమైన శాశ్వత కీర్తికరమైనది ... ప్రతి జిల్లాకు ఇటువంటి విద్యాసంస్థలు రూపొందాలని అన్నారు. "పేదల సేవకుడు" శ్రీ బాలకృష్ణారెడ్డి అన్న గవర్నరు గారి ప్రశంసతో ఆయనను కీర్తించారు.

1947 సంవత్సరంలో మిత్రులు, సహాధ్యాయుల ప్రోత్సాహాన్ని పూర్తిగా తీసికొని మద్రాసుకు వెళ్ళాను. నాడున్నది యీనాడు లేనివాడని ఆయన అన్నారు.

"... నన్ను ఇంతవాణ్ణిగా చేసినవారెవరని ... ప్రజాసేవా కార్యక్రమాలకై శక్తికొలది కృషిచేశాను. ... ఆదరించి ప్రోత్సహించారు.

"పవిత్రమైన కృష్ణ, రామ, వెంకటేశ్వర్ల పాత్రలు ధరించి నా జీవితం ధన్యత చెందింది" అని శ్రీ రామారావు అన్నారు.

అంతకుపూర్వం శ్రీ రామారావు శ్రీ బాలకృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రాలను కూడా సందర్శించారు. (మా. వి.)

అమలాపురంలో 144 సెక్షన్ నిషేధాజ్ఞ

అమలాపురం, మార్చి 21: అమలాపురంలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన ఉద్రిక్తస్థితి మూలంగా మార్చి 18 వ తేదీ రాత్రి నుంచి 15 రోజుల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞ అమలు జరుపబడింది. కాగా అమలాపురమునకు ఉగాది ప్రభావం దుర్భరంగా ప్రారంభమైంది.

స్థానిక కళాశాల విద్యార్థులలో ఒకవర్గం విద్యార్థిపై మరో వర్గంవారు వరుసగా దౌర్జన్యం జరుపుకున్నారు. ఆనాడు కళాశాల వార్షికోత్సవాలకు హాజరై వస్తున్న మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కాండ్రేగుల సూర్యనారాయణ, కౌన్సిలర్ శ్రీ సంసాని శ్రీరామమూర్తి, శ్రీ కుడిపూడి చిన్నయ్య, శ్రీ దొమ్మేటి నాగేశ్వరరావు, శ్రీ కె. నారాయణరావు, శ్రీ బొక్కా వాసుదేవరావులు ఒక టాక్సీలో తిరిగి వస్తూవుండగా మార్గంలో కొందరు దుండగులు వారిపై దాడిజరిపి కారును పాడుచేసి వారిని, డ్రైవరును కొట్టి గాయపరచారు.

పట్టణంలో ఏర్పడిన ఉద్రిక్త స్థితివలన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. రామారావు ఉభయవర్గాల నాయకులను సమావేశ పరచి శాంతిని కాపాడవలసిన ఆవశ్యకతను గూర్చి పేర్కొనగా వారు ఆవిధంగా ఆయనకు హామీ ఇచ్చారు.

విద్యార్థి శ్రీ మల్లేశ్వరరావుతో సహా గాయపడినవారందరిని ఆసుపత్రిలో చేర్చారు.

ప్రత్యేక రిజర్వుపోలీసుదళం రప్పించబడింది. పరిస్థితి ప్రశాంతంగా వున్నప్పటికీ ఉద్రిక్త స్థితి తొలగలేదు. (మ. వి.)

ఒక బిళ్ల
ఓ లును!
పాన్‌యన్
పొంగులుదేరు
రుచికరమైన
తక్షణ పానీయమునకు!
బెంగాల్ కెమికల్
కలకత్తా-బొంబాయి-కాన్పూరు-ఢిల్లీ-మద్రాసు


అనేక నిర్మాణములు...కాని అన్నిటికీ గలవు
కిర్లోస్కర్
బేరింగులను


BEARING DIVISION
KIRLOSKAR Regd TRADE MARK
కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్,
కిర్కీ, పూనా-3 భారత్
వ్యాపారుల జాబితా కోసం మా కరపత్రం అడగండి
Pratibha KOB/67/4 Tel

మీ అభీష్టానికి
అదనుకి తగిన
లక్ష్మీస్
బొలీనా
వాయిల్స్
విశ్వం ధరించేందుకు, అన్ని సందర్భాలకు అనుగుణమైనవి. అందమైనవి. లక్ష్మీస్ బొలీనా వాయిల్స్.
శోభస్కరమైనవి. మడతలు పడనివి, అమృతమైన డిజైన్లు.
లక్ష్మీస్ బొలీనా వాయిల్స్
బొలీనా—వాయిల్స్‌లో పాటిలేనివి.
ది లక్ష్మీ మిల్స్ కంపెనీ లిమిటెడ్ కోయంబుత్తూరు
ప్రశస్త వస్త్రోత్పత్తి విశ్వం

అమ్మకపు ఏజెంట్లు:
వెంకటేశ్ వస్త్రాలయ
మద్రాసు-1
రామకో స్వదేశీస్
కోయంబుత్తూర్,
రిటెయిల్ షో రూమ్:
17/93, ఒప్పనకర వీధి.
కోయంబత్తూర్.
Criterion-LM-2134 TE

గొప్ప ఉగాది కానుక
ఏ మెర్రిట్*
కుట్టు మెషీనైనా
మీదే 15/- రూపాయలకే
(బాకీ సొమ్ము సులభ వాయిదాలలో)
ఇంకా సుందరమైన
ఒక ఓవర్‌నైట్ బ్యాగ్
ఉచితం!
ప్రతి మెర్రిట్* కుట్టు మెషీన్‌తో పాటు
నగదు చెల్లించి కొన్నా సరే లేక వాయిదా
చెల్లింపు పరతులతో కొన్నా సరే



మీ సమీప సింగర్ షాపుకుగాని లేక అధికారం పొందిన వ్యాపారివద్దకుగాని త్వరగా వెళ్లండి.
ఆంధ్ర ప్రదేశ్‌లో 1969 ఏప్రిల్ 15 తేదీ వరకు
మాత్రమే ఈ కానుక అమలు నందుండును.
సింగర్ - మంచి వస్తువులకు పుట్టినిల్లు!
* సింగర్ కంపెనీయొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.
రిజిస్టర్డ్ ఉపయోగదారులు: సింగర్ సోయింగ్ మెషీన్ కంపెనీ.
SM 271 TL

నాటి లేనిదే ఈ నంబర్ టెన్ ఎడ్వర్టయిజ్‌మెంట్

గొప్పలే చెప్పుకుంటున్నాం ప్రతి నంబర్ టెన్ సిగరెట్ చేసేదదే. ప్రతి ఎడ్వర్టయిజ్‌మెంటూ 100కి 100పాళ్లా యీ బ్రాండు ప్రతి బింబమే . . . దేశంలో అందరికీ ఎంతో ప్రియమైన ఒకానొక సిగరెట్‌కు సూపర్ సేల్స్‌మన్.
నేడే ఆ నుడినం!
ఈ ఎడ్వర్టయిజ్‌మెంటు చదివి మరీ నిర్ణయించండి.
"నేను ఏదైనా ఒక్క మాటే ప్రయత్నిస్తా"
ఓ ప్యాకెట్ నంబర్ టెన్ కొనండి.
తీరుబడిగా కాలు మీద కాలేసుకొని మరీ కాల్చండి . . . ప్రపంచంలో మనందరికీ అత్యంత ప్రియమైన సిగరెట్ నంబర్ టెన్నే
మీరు కోరేదని మేము రుజువు పర్చేందుకు మంచి అవకాశం ఇదే! "గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారం" అని అనం.
కాదండీ. మా సర్వస్వం దానికే ధారపోస్తున్నాం!
• భారత దేశంలో పొగాకు సమృద్ధిగా పండే ప్రదేశాలకు మేము వెళ్లి బ్లెండుకు తగిన నాణ్యమైన వర్జీనియా పొగాకును ఏర్చి మరీ కొంటాం.
• అంతే కాదు. ఈ పొగాకు బాగా పరిపక్వమయ్యేలా సమ శీతోష్ణపు గోడౌన్లలో నెలల కొద్దీ వుంచుతాం.
• పొగాకు నెరిగిన మా మేధావులు స్వయంగా దగ్గరుండి మరీ యీ బ్లెండింగ్ చేయిస్తారు.
• మేము సిగరెట్ తయారు చేసి, ప్యాక్ చేసి సమశీతోష్ణ ప్రదేశంలో నిల్వచేస్తాం.
మా ఎయిర్ కండిషన్డ్ ఫ్యాక్టరీ నుండి వెలువడే నంబర్ టెన్ సిగరెట్ ఘాటు, రుచి అద్భుతంగా వుంటుంది.
• కాల్చి చూడండి. అంతకంటె మేము ఏమి చెప్పగలం...


వేజనర్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ANDHRA PRABHA, VIJAYAWALA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉ యా నీ కె మ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరేటరీస్ లిమిటెడ్

ఉదయం

ఆంధ్రప్రభ

★★

సంపుటి : 34 సంచిక : 81 విజయవాడ 24-3-1969 సోమవారం 6 పేజీలు: 12 పైస

తాళము బ్యాటరీ మార్కు
మేలురకపు చేనేత
లుంగీలు & జేబురుమాళ్ళు
MANUFACTURERS: K.A.S. ZAINULABDIN & CO.

పశ్చిమబెంగాల్, తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితి

మాల్డాజిల్లాలో 12 గంటలు పాక్ దళాల కాల్పులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కలకత్తా, మార్చి 23 : తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్‌ల మధ్య చాలకాలంగా ప్రశాంతంగా వున్న సరిహద్దులోని మాల్డా జిల్లాలో గతరాత్రినుంచి నేటిఉదయం 10 గంటలవరకు—పన్నెండు గంటలపాటు తూర్పు పాకిస్తాన్ రైఫుల్స్ దళాలు ఏవిధమైన కవ్వింపులేకుండానే కాల్పులు కొనసాగించడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డది.

మాల్డా జిల్లాలోని బమున్‌గోల ఠాణా వద్ద జరిగిన ఈ కాల్పులలో ఒక భారతీయపోలీసు గాయపడినట్టు తూర్పు సరిహద్దు భద్రతా దళాల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. కె. బాసు నేడు యిక్కడ పేర్కొన్నారు.

రెండు రాష్ట్రాలమధ్య ఈ ప్రాంతంలో పునర్వ్యవస్థ వున్నందున సరిహద్దు వివాదమేమీ లేకపోయినప్పటికీ పాకిస్తానీలు అకారణంగానే కాల్పులు ప్రారంభించారనీ, ముందుగా నిన్న ఉదయం ఒకసారి కాల్పులు జరిపారనీ, అక్కడ భారతీయసేనాని, పాకిస్తానీసేనానిని టెలిఫోన్‌లో పిలిచి ఆక్షేపణ చెప్పినప్పటికీ ఫలితం లేకపోయిందనీ, నిస్సాయంకాలం తిరిగి కాల్పులు ప్రారంభించినపుడు పాక్‌దళాలు మోర్టారులను కూడా ప్రయోగించినవనీ, భారతసరిహద్దు దళాలకు ఆత్మరక్షణకై బదులుకాల్పులు జరపవలసిన పరిస్థితి ఏర్పడ్డదనీ శ్రీ బాసూ అన్నారు.

ఆ రంగంలోని భారతసేనాని తిరిగి పాకిస్తానీ సేనానిని టెలిఫోన్‌లో పిలిచి, కవ్వింపుచర్యలను విరమించవలసిందని కోరినప్పటికీ నేటి ఉదయం పదిగంటలవరకు కాల్పులు నిర్విరామంగా కొనసాగుతూనేవున్నవనీ, ఇద్దరుసేనానులమధ్య టెలిఫోన్‌లో జరిగిన సంభాషణ ఫలితంగా ఉదయం సుమారు 11 గంటలకు కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందనీ శ్రీ ఆయన అన్నారు.

సరిహద్దు ప్రాంతంలోని కొన్ని ఇళ్ళు నష్టపడ్డవనీ, కొందరుగ్రామస్థులు సురక్షితప్రాంతాలకు తరలించబడ్డారనీ ఆయన వివరించారు.

ఉభయసేనానులు ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పడానికి రేపు ఉదయం మరొకసారి కలుసుకొంటారు.

ఈ ప్రాంతంలో ఒక నెలలో ఈ విధమైన సంఘటన జరగడానికిది రెండవసారి.

ఇంతకుముందు కూచ్‌బెహార్ సరిహద్దులో ఒక సంఘర్షణ జరిగినప్పటికీ అది అంత ముఖ్యమైనదికాదు.

తూర్పు పాకిస్తాన్‌లో రేగుతున్న అల్లకల్లోలంనుంచి ప్రజల దృష్టిని మళ్ళించడం కోసమే ఈ కాల్పులు జరిగినవని, తర రంగాలలో కూడా సంఘర్షణలు జరిగే అవకాశం లేకపోలేదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అధికారం ప్రజల పరం కాకపోవడమే అనర్థాలకు మూలం

హైదరాబాద్, మార్చి 23: ప్రజా సంస్థలకు నిజమైన అధికారాన్ని బదిలీ జేయక పోవడం వల్లనే ప్రస్తుతం దేశంలో ఇన్ని అనర్థాలకు, ప్రత్యేకించి రాజకీయ పరిస్థితి క్షీణ దిగజారడానికిఅవకాశం ఏర్పడిందని కేంద్ర ఆహారం, వ్యవసాయం, కమ్యూనిటీ అభివృద్ధి, సహకారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎమ్.ఎస్. గురుపాదస్వామి నిన్న ఇక్కడ అన్నారు. ఉన్నత స్థాయిలో పెద్ద ఎత్తున ఏవో పథకాలు వేసి పంతమాత్రాన సంక్షోభం సమసిపోదనికూడా ఆయన అన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన రాష్ట్రాలు కేంద్రంనుండి తమకు మరిన్ని అధికారాలు కావాలని కోరుతున్నయికాని పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి మాత్రం ఇష్టపడడంలేదని అన్నారు.

ప్రణాళికలు రూపొందించడంలో జిల్లా పరిషత్తులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చినప్పుడే ప్రజల దృష్టిని ప్రస్తుతం ఉంటున్నవిచ్చిన్న కరదోరణులనుండితప్పించడం సాధ్యమౌతుందని ఆయన అన్నారు. ఈ విధంగా చేసినప్పుడు గాని ప్రాంతీయ అసమానత్వాలు తొలగిపోవనికూడా ఆయనఅన్నారు. అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ కమ్యూనిటీ అభివృద్ధి సంస్థల ద్వారా నిర్వహించాలనీ, జాతీయస్థాయిలో నిర్వహింపబడవలసిన పెద్ద పథకాలుమినహా మిగిలినవన్నీకమ్యూనిటీ అభివృద్ధి సంస్థలద్వారానే అమలు జరిపించాలనీ, ఈసంస్థలు పంచాయతీరాజ్ సంస్థల అదుపు క్రిందనే ఉంచాలనీ శ్రీ గురుపాద స్వామి అన్నారు.



విజయవాడలో ఆదివారంనాడు అఖిలభారత చేనేత సప్తాహాన్ని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభించారు.

రాజకీయ వేత్తలకు మేలైన 'చిట్కా'

బెంగుళూరు, మార్చి 23: నిన్న ఇక్కడ రవీంద్ర కళాక్షేత్రంలో జరిగిన ఆసియా రిక్రియేషన్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి రాజకీయ నాయకులకు ఒక చిట్కా చెప్పారు.

ఆయన ఇలా అన్నారు: "రాజకీయ నాయకులు క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకొని, తీరిక సమయాల్లో ఏవో కొన్ని ఆటలలో పాల్గొని పొద్దు పుచ్చటం నేర్చుకోవాలి. దీనివల్ల వారి మనస్సులు కొంతసేపు రాజకీయ రంగంలోకిదూరం కావడమే కాకుండా రాజకీయ రంగంలో వారు ఆటలలో మాదిరిగానే జయాపజయాలను ఎంతో హుందగా స్వీకరించడం అలవాటుఅవుతుంది. అప్పుడు ఉద్రిక్తత తగ్గి సుహృద్భావం ఏర్పడుతుంది".

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభలు

మాస్కో, మార్చి 23: కమ్యూనిస్టు, శ్రామికవర్గ పార్టీల ప్రపంచ మహాసభలు జూన్ 5వ తేదీన ఇక్కడ ప్రారంభమవుతవి.

ఈసమావేశానికి ముందు నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన సన్నాహ సమావేశం నేడు ముగిసింది. ఈసమావేశానికి 67 కమ్యూనిస్టుపార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. చైనా, అల్బేనియా, ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాం, యుగోస్లేవియా, క్యూబా దేశాలు పాల్గొనలేదు.

ప్రత్యేక తెలంగాణాకై సహాయ నిరాకరణోద్యమం

భారతప్రభుత్వానికి హైదరాబాద్ సదస్సులో విద్యార్థి నాయకుని హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 23 : ప్రత్యేక రాష్ట్రం కావాలన్న తెలంగాణా ప్రజల న్యాయమైన కోర్కెను భారత ప్రభుత్వం గమనించకుంటే సహాయ నిరాకరణోద్యమానికి దిగవలసి వుంటుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున్ గతరాత్రి ఇక్కడ అన్నారు.

విద్యార్థుల కన్వెన్షన్ ఒకదానిని ఆయన ప్రారంభిస్తూ ప్రత్యేక తెలంగాణా వాదనను విద్యార్థులు, మేధావులు, వర్తకులు, కార్మికులు రైతులు అన్ని జీవన రంగాలలో వారు బలపరుస్తున్నారని, ప్రభుత్వంలో విశిష్ట పదవులలో వున్న కొద్దిమంది ప్రజల అభీష్టాన్ని తెలుసుకోజాలకుంటే అది ఘోర తప్పిదం కాగలదని అన్నారు.

ప్రజాభీష్టాన్ని గుర్తించని పక్షంలో గ్రామపంచాయతీల నుంచి,రాష్ట్రస్థాయివరకు సహాయ నిరాకరణోద్యమం జరుగగలదని, శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు అణచివేత విధానాన్ని అవలంబిస్తున్నారని, ఇది చదువుకు భంగకరమని తల్లిదండ్రులుతమ వార్డులలో ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించాలని శ్రీ మల్లికార్జున్ అన్నారు.

—తెలంగాణా ఒప్పందం ఆవిష్కరణతో సమావేశం ప్రారంభమైంది.

సమావేశంలో హెవీ ఎలక్ట్రికల్స్ మాజీ చీఫ్ ఇంజనీర్ మేజర్ రంగస్వామి, శాసనమండలి సభ్యుడు శ్రీ జి. వి. సుధాకరరావు, శాసన సభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావు, శాసన సభలో స్వతంత్రపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ రత్నసభాపతి, మాజీ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి కూడా ప్రసంగించారు.

లేబర్‌పార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 23 : ఆంధ్రప్రదేశ్ లేబర్‌పార్టీ నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపి ప్రత్యేక తెలంగాణాపట్ల సుముఖత వ్యక్తంచేసి, ఆ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రం చేయడానికి తగు చర్యలను గైకొనవలసిందని ప్రభుత్వాన్ని కోరినట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య చేసిన ప్రకటన తెలుపుతున్నది.

రాష్ట్ర విభజన స్నేహపూరితంగా జరగాలని, విభజనానంతరం రెండు ప్రాంతాల మధ్య సుహృద్భావ సంబంధాలుండేట్లు చూడాలని ఆయన కోరారు.

ఆందోళనను ఉధృతం చేయడానికి నిర్ణయం

హైదరాబాద్, మార్చి 23. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికై సాగిస్తున్న ఆందోళనను తీవ్రతరం చేయడానికి ఆంధ్రప్రాంతంలో వైషమ్యాలను రూపుమాపడానికి తెలంగాణా పౌరుల సంఘం(హైదరాబాద్ శాఖ) నేడిక్కడ జరిపిన సమావేశంలో నిర్ణయించింది. ఈ ఆశయం నెరవేరేవరకు ఆందోళనను కొనసాగించడానికి ఆ సమావేశంలోని యావన్మంది ప్రమాణం స్వీకరించారు.

హైదరాబాద్ మాజీ మేయరు శ్రీ భాయి రామమూర్తినాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీ, మార్చి 23 : నేటి ఉదయం న్యూఢిల్లీలోని పాకిస్తానీయులు పాకిస్తాన్ దినోత్సవం జరుపుకొన్నట్లు హైకమిషన్ విడుదల చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలియవచ్చింది.

చేనేత పరిశ్రమాభివృద్ధికి ఆర్థికసహాయసంస్థ ఏర్పాటు

వెంటనే జరగాలని 15 వ సప్తాహం ప్రారంభిస్తూ శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 23 : మద్రాసు, కేరళ రాష్ట్రాలలోవలెనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయ సంస్థను వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ అఖిలభారత చేనేత సప్తాహం ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం ఆధ్వర్యాన ఆంధ్ర జింఖానా గ్రౌండ్‌లో జరుగుతున్నఈ సప్తాహం ప్రారంభోత్సవసభకు శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతవహించారు. శ్రీ చిట్టా పెద వెంకటస్వామి(ఆంధ్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు)స్వాగతం చెప్తూ ఆంధ్ర చేనేత సహకార సంఘంఆంధ్ర జిల్లాలలో యున్న చేనేత పారిశ్రామిక సహకార సంఘములకు ముడి పదార్థముల సరఫరా చేయుచు వారివద్ద నుండి వస్త్రములు సేకరించి 145 డిపోలలోవస్త్రములుఅమ్మిసహాయ పడుతున్నదని అన్నారు.

రిజర్వు బ్యాంకు మార్కెటింగ్ నిమిత్తం 50 లక్షల రూపాయలు, నూలు కొనుగోలు నిమిత్తం 15 లక్షల రూపాయలు, స్టేటు కో—ఆపరేటివ్ బ్యాంకు తాత్కాలిక ఋణంగా రు 10 లక్షలు, నూలు కొనుగోలుక్రింద రు 5 లక్షలు ఇచ్చారని శ్రీ వెంకటస్వామితెలియజేశారు.

ఆంధ్రప్రాంతంలో 683 చేనేత ప్రాథమిక సహకారసంఘాలు ఉన్నాయనీ, వాటిలో ఒక లక్షా డెబ్బది అయిదువేలమగ్గాలుపనిచేస్తున్నాయనీ శ్రీ వెంకట స్వామి చెప్పారు. డిపోల నిర్వహణకు సబ్సిడీ ఇవ్వాలనీ, ఆధునిక పరికరములు చేనేత పారిశ్రామికులకు సప్లయిచేయుటకు సబ్సిడీ, కొత్త డిజైన్లతో వస్త్రములు తయారు చేయుటకు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయుటకు అవసరమైన సిబ్బంది, పరికరములకు సబ్సిడీ, రిబేటు, ప్రచారానికిసబ్సిడీ,మార్కెటింగ్‌పర్యవేక్షణకు సబ్సిడీ చేనేత పారిశ్రామికులకు వసతివాడలు, పెట్టుబడి నిమిత్తం చేనేత సహకార సంఘములకు షేర్సు, ఋణాలు ఇవ్వాలని కోరారు.

పరిశ్రమలశాఖ కార్యదర్శి ప్రసంగం

పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. అబ్బాసి, ఈ సందర్భంలో ఏర్పాటైన చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళికలోరు 650కోట్లు వివిధ పద్దులకు కేటాయిస్తూ రు 50కోట్లు పరిశ్రమలకు కేటాయించినదని అన్నారు. అందులో చేనేత పరిశ్రమకు రు 6 లేక

(మిగతా 3 వ పేజీలో)

చేనేతసమస్యల పరిష్కారానికి నిపుణుల సహాయం

హైదరాబాద్‌లో కేంద్రమంత్రి గురుపాదస్వామి ప్రకటన

హైదరాబాదు, మార్చి 23 : సహకార ఉద్యమంలో అన్ని రంగాలలోని "సహకార వాదులు పరస్పరం సహకరించు కోవాలి" అనే నూతన నినాదాన్ని కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖా మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడు ఇక్కడ ప్రవచించారు.

ఇక్కడ హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం ఆధ్వర్యాన నారాయణగూడాలో 'చేనేత భవనం'లో పదిహేనవ అఖిలభారత చేనేత వారోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ గురుపాదస్వామి, చేనేత పరిశ్రమలలోని సాధారణ సమస్యలను సమైక్యతతో పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు.

నూతన ప్రణాళికలో సహకార ఉద్యమంలోని అన్ని రంగాలలోను ద్యోతకమయే సమస్యలను పరిష్కరించేందుకు గాను నిపుణుల సహాయం లభింప జేయబడగలదని కేంద్ర మంత్రి అన్నారు.

చేనేత పరిశ్రమను ఆధునికం చేయవలసి వున్నదనీ. ఈసందర్భంలో స్వయంగానమూనాలను, రకాలను రూపొందించుకోవాలని ఆయన అన్నారు. పోటీని తట్టుకొనేందుకు వినూత్నమైన డిజైనులు, వివిధ రకాలలో అభివృద్ధి పరచడం ఆవశ్యకమని ఆయన అన్నారు.

సహకారోద్యమంలోని వారందరూ 'సహప్రయాణికులవలె' కోటానుకోట్ల ప్రజల అవసరాలకు, అభిరుచులకు అనుగుణంగా వస్తుసామగ్రిని సమకూరుస్తూ సాంఘిక అన్యాయాలను తొలగిస్తూ ఆర్థిక, రాజకీయ వికేంద్రీకరణను సాధించుకోగల శక్తిని సమకూర్చు కోవాలన్నారు.

గత మూడు ప్రణాళికలలోను చేనేత పరిశ్రమ సహకార రంగంలో అభివృద్ధి చెందగలదన్నలక్ష్యం ప్రస్ఫుటమవుతూవస్తున్నదనీ, కాగా చేనేత పరిశ్రమకు సహకారరంగం ప్రాధాన్యం వ్యక్తమవుతున్నదనీఆయన అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

రాజధానిలో మంత్రులసభలో ప్రత్యేక తెలంగాణానినాదాలు

హైదరాబాదు, మార్చి 23:'ప్రత్యేకతెలంగాణా కావాలి', 'తెలంగాణా మంత్రులురాజీనామా చేయాలి' అని విద్యార్థులు నేటి ఉదయం-ఇక్కడ కేంద్ర సహకార మంత్రి శ్రీ ఎ. ఎస్. గురుపాదస్వామి చేనేతవారోత్సవాలు ప్రారంభిస్తున్న సమయంలో నినాదాలుచేస్తూ ఆందోళన జరిపారు.

కేంద్రమంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తున్న సమయంలో ఒకవిద్యార్థుల బృందం "తెలంగాణామంత్రులు రాజీనామా చేయాలి' 'రాష్ట్రాన్ని విభజించాలి'—,' జైతెలంగాణా' అని నినాదాలు చేశారు. ఇక్కడిప్రజల అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయ వలసిందిగా విద్యార్థి బృందంలోనిఒకరు కేంద్రమంత్రి కోరారు.

మనమందరమూ క్లిష్ట స్థితిలోనేవున్నామనీ, అందరూ సమైక్యంగా దేశాన్నిసౌభాగ్యవంతంగానూ పటిష్ఠంగానూ చేసుకోవలసి వున్నదని శ్రీగురుపాదస్వామి అన్నారు."మనలో మనం పోట్లాడుకుంటూపోతే మనం మునిగిపోతాము. మనం నాతిలో కష్టాలలో ప్రవర్తించరాదు"అనిమంత్రి అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి సభకు అధ్యక్షత వహిస్తూ ప్రసంగిస్తున్న సమయంలో విద్యార్థులు నినాదాలు జరపడం కొనసాగించారు.

వందన సమర్పణ అయిన తరువాత విద్యార్థులలో ఒకరు వేదికపైకి వెళ్ళి, తెలంగాణా ప్రజల భావాలను కేంద్ర మంత్రికి తెలియజేసి, ఈ భావాలను కేంద్రానికి తెలియజేయ వలసిందిగా కోరారు.

ప్రదర్శకులు వేదికపై కార్యక్రమం సక్రమంగా సాగే అవకాశం లేకుండాచేసి, ఖాళీ సీసాలు, పొట్లాలు, వంకాయలు, టమాటోలు విసిరివేస్తూ నినాదాలు చేశారు. మైక్‌ను విద్యార్థులు స్వాధీనం చేసుకొని శ్రీ గురుపాదస్వామిని ఉపన్యాసం కొనసాగించడానికి, రాష్ట్ర మంత్రి శ్రీ గురుమూర్తి అధ్యక్షోపన్యాసానికి అంతరాయం కలిగించారు.

మంత్రుల కార్లపై రాళ్ళు

ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు సంబంధించిన వారని విశ్వసించ బడుతున్న ఒక బృందం కేంద్ర సహకారమంత్రి శ్రీ ఎం. ఎస్.గురుపాదస్వామి కారపై రాళ్ళు రువ్వగా ఆయన తన కెట్టి హాని కలుగకుండా తప్పించుకున్నారు.

ఒక సమావేశంనుంచి తిరిగివస్తూ రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయమునకువెడుతూ వుండగా ఈ బృందం ఆయన కారుపై రాళ్ళు రువ్వారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అరిగె రామస్వామి కారుపైనకూడా సికిందరాబాదులోని ఆయన ఇల సమీపంలో ఆందోళనకారులు రాళ్ళు రువ్వారు.

రెండు కార లకూడా స్వల్పంగాదెబ్బతిన్నవి.

మరొక సంఘటన

హైదరాబాద్, మార్చి 23 : నేటి ఉదయం సహకార శిక్షణ సంస్థవద్ద కేంద్ర సహకార మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి శిక్షణపొందినవారిని ఉద్దేశించి పీడ్కోలు ఉపన్యాసం ఇచ్చి నప్పుడు వ్యవసాయ కళాశాలకు చెందిన 15 మంది ద్యార్థులు వేదికపైకి టొమేటాల వర్షం కురిపించారు. వాటిలో ఒకటి రాష్ట్ర సహకార మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డికి, మరొకటి శ్రీ చంద్రశేఖరం (కళాశాల కమిటీ చైర్మన్)కు తగిలాయి. శ్రీవిజయ భాస్కరరెడ్డి ప్రసంగించడం ప్రారంభించగానే ఈ ప్రదర్శన జరిగింది. 'మాకు ప్రత్యేక తెలంగాణా కావాలి' అని. "విజయ భాస్కరరెడ్డి డవున్, డవున్" అని వారు నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి ప్రదర్శకులను తీసుకొని వెళ్ళారు.

మిజో విద్రోహులతో భద్రతాదళాల ఘర్షణ ఒకభారతీయుని మృతి

అగర్తాలా, మార్చి 23 : త్రిపురలో ధర్మనగర్ సబ్‌డివిజన్‌ని భండారిమా—పుష్పరంబారి ప్రాంతంలో మార్చి 14 న మిజో విద్రోహుల ముఠాకు, భారతీయ భద్రతా దళాలకు మధ్య జరిగిన ఒక సంఘర్షణలో భారతీయ భద్రతా దళంలో ఒకరు మరణించారని నేడిక్కడకు ఆలస్యంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

మిజో విద్రోహులు అకస్మాత్తుగా జరిపిన దాడిలో ఒక సైనికుడు మరణించడంతో భద్రతా దళాలు ఆత్మరక్షణకు కాల్పులు జరిపారు. గాయపడిన సైనికుడు ఆ పిమ్మట మరణించాడు.

మధ్యప్రదేశ్ నాయకత్వం సమస్య

—ప్రధానితో డి. పి. మిశ్రా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 23: శ్రీ డి. పి. మిశ్రా నేటి ఉదయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యలను గురించి వారు చర్చించినట్లు అర్థమవుతున్నది. పార్టీ నాయకత్వం కొండి హైదరాబాదుకు శ్రీ మిశ్రా ఇటీవలనే నిర్ణయించుకున్నారు.

లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకుడు నాయకత్వంకోసం ప్రయత్నిస్తున్న వారిలో ఒకరు అయిన శ్రీ శ్యామాచరణ్ శుక్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకొన్నారు.

ఇంతకుముందు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు, పార్లమెంట్ సభ్యులు శ్రీ శుక్లాను శ్రీ మిశ్రాను కలుసుకొని సంభాషణలు జరిపారు.

కేంద్ర హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా కూడా శ్రీ మిశ్రాను కలుసుకొన్నారు.

సారంఘర్ రాజా నరేష్‌చంద్రసింగ్ నేడిక్కడకు రానున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ నౌకలో ప్రేలుడులు: ముగ్గురి మృతి

మెల్‌బోర్న్, మార్చి 23: ఇక్కడికి 120 మైళ్ళ దూరంలో వెస్ట్‌పోర్ట్ రేవు వద్ద నిలిచివున్న అమెరికన్ పెట్రోల్ సర్వే నౌకలో ఆదివారము నిన్న అనేకసార్లు ప్రేలుడుల సంభవించి ముగ్గురు చనిపోయారు 20 మందికి గాయాలు తగిలాయి అనేకమంది జాడ తెలియడంలేదు. వరుసగా 20 సార్లు ప్రేలుడులు సంభవించడంతో, పెద్ద పెద్ద మంటలు లేచినాయి. ఆ కొసనుంచి ఆకొసవరకు నిలువెల్లా మంటలెత్తివేశాయి.

తుపాను హెచ్చరికలు చేసే శక్తివంతమైన రాడార్లు

న్యూఢిల్లీ, మార్చి 23: తుపానుహెచ్చరికలకు సముద్రతీరం పొడవునా ఏర్పాటు చేసారు. సక్రమంగా సకాలంలో ముందే సూచించ గల తుపాను రాక పోకలు తెలియజేసే పరిశోధనా శక్తివంతమైన ఎనిమిది రాడార్లను భారతు కేంద్రాన్ని కూడా ఒకదానిని ఏర్పాటు చేయడానికి సంకల్పించారు.

నేడిక్కడ ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిశీలక కేంద్రాల డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె. ఎస్. రావు ఈ విషయాలను వెల్లడించారు.సాంకేతికశాస్త్రంలోవచ్చినఅధునాతనమైన అభివృద్ధికి అనుగుణంగా అంతర్జాతీయ వాతావరణ సర్వీసులను అభివృద్ధి చేయుటానికి గాను రూపొందింపబడిన పథకంపై ఇండియా కూడా రు 3. 5 కోట్లు నాల్గవ ప్రణాళికా కాలంలో ఖర్చు చేస్తుందని ఆయన చెప్పారు.

ఈ పథకం క్రింద ప్రపంచ వాతావరణ వివరాలను సేకరించే ఒక ప్రధాన కేంద్రాన్ని న్యూఢిల్లీలో ఏర్పాటుచేస్తారు. ఈ కేంద్రంసేకరించిన వివరాలు ఇండియాలో వాతావరణ సేవలలో ఉపయోగపడుతుంటాయి.

డోర్నకల్ వద్ద రైలుమార్గానికి గండ్లు

మద్రాసు, మార్చి 23 : మద్రాసుకు వెళ్ళే జి. టి. ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్‌లు నేడు 9 గంటలు ఆలస్యంగానడుస్తున్నట్లు దక్షిణ రైల్వే అధికారి తెలిపారు.

కాజీపేట — మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి.

వర్షాలు కురిసి దక్షిణ మధ్య రైల్వేలోని బెల్లంపల్లి, డోర్నకల్‌ల మధ్య పట్టాలపై గండ్లు పడడంవల్ల బండ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని ఆయన తెలిపారు.

ఆంధ్రతోసహా పలురాష్ట్రాలలో జనాభా పెరుగుదల తగ్గుముఖం

న్యూఢిల్లీ, మార్చి 23: 1961 జనాభా లెక్కల నాటినుంచి ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ లలో జనాభా పెరుగుదల చెప్పుకోదగిన సంతగా తగ్గింది.

ఈ పెరుగుదల మహారాష్ట్రలో వెయ్యికి 41.2 శాతంనుంచి 32.8 శాతానికి, మైసూరులో వెయ్యి 41.6 శాతంనుంచి 33.8 శాతానికి, కేరళలో 38.9 నుంచి 34.5 శాతానికి ఆంధ్రప్రదేశ్‌లో 39.9 శాతం నుంచి 33.2 శాతానికి, పశ్చిమ బెంగాల్‌లో 42.9 శాతంనుంచి 39.7 శాతానికి తగ్గింది. అస్సాం లేయాక ప్రాంతాలలో ఈ పెరుగుదల 1960 లో 43.4 శాతంనుంచి 1967 లో 25.6 శాతానికి తగ్గింది.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ యస్. చంద్రశేఖర్ నేడిక్కడ కుటుంబ నియంత్రణలో యువకుల ప్రాముఖ్యతపై ఐదురోజుల సదస్సును ప్రారంభోత్సవించేస్తూ ఈ విషయం వెల్లడించారు.

25 ఏళ్ళు వచ్చేవరకు యువకులు, 20 ఏళ్ళువచ్చే వరకు యువతులు వివాహ మాడబోమని స్వచ్ఛందంగానిర్ణయించుకుని కుటుంబ నియంత్రణలో వారుప్రముఖపాత్ర వహించవచ్చునని శ్రీ చంద్రశేఖర్ ఉద్బోధించారు.

కనుపించుటలేదు



రంజిత్ సింగ్ హిరావత్, 18 సం. లు, చామనచాయ. విజయనగరం నుంచి కనుపించుటలేదు. ఆచూకీ తెలియపరచినవారికి 100 బహుమతి యివ్వబడును.

బాబూ!

సిగరెట్టి జెంగతో అమ్మా, నేను, దిగులుతో మంచంపట్టి యున్నాము. నీవు ఎక్కడ వున్నను వెంటనే, రావలసింది. డబ్బు కావాలంటే పంపెదము.

కన్నయాలాల్ హిరావత్,
కేరాఫ్ అశోకా ఆటో మొబైల్,
పూలబావి వీధి, విజయనగరం.

ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయసంఘము లిమిటెడ్ నం. వై 298

ఎమ్మిగనూరు, కర్నూలుజిల్లా (ఆంధ్రప్రదేశ్)

మా అన్ని విక్రయశాలలందు

అఖిలభారత చేనేత వార సందర్భమున తేది 23-3-69 నుండి 30-3-69 వరకు రూపాయకు (పది) 10 పైసాలు ప్రత్యేక రిబేటు ఇవ్వబడును.

మా బెడ్‌షీట్లు, లుంగీలు, పంచలు, దోమతెరలు చీరలు పక్కారంగులకు, నిఖరమైన కొలతలకు, నాణ్యమైన నేతలకు, సరసమైన ధరలకు ప్రఖ్యాతిగాంచినవి.

ఈ క్రింద కనబరచిన మా విక్రయశాలలు సందర్శించండి.

ఆంధ్రప్రదేశ్ నందు ఆదవాని, కర్నూలు 1 అండ్ 2, అనంతపురం, నంద్యాల, గుంటూరు 1 అండ్ 2 హిందూపురం, కడప, గుంతకల్, తెనాలి, విజయవాడ, మచిలీపట్నం, రాజమండ్రి, కాకినాడ, ప్రొద్దుటూరు, నెల్లూరు, తిరుపతి, గుడివాడ, విశాఖపట్నం, ఏలూరు, భీమవరం మరియు విజయనగరం.

మైసూర్ స్టేట్‌నందు రాయచూరు, బళ్ళారి, హొసపేట, హుబ్లీ.

తమకు కావలసిన వస్త్రములను విరివిగా కొని చేనేత పరిశ్రమను ప్రోత్సహించవలెనని ప్రార్థన.

ఇట్లు,
కార్యదర్శి.

సూరజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్, మద్రాసు-1.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్

స్పెషల్ డీలక్స్ 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రు. 285-
కలిది నెంబరి రు. 10 - వాయిదాలలో ప్రతినెలాకు [illegible]
IMPEX INDIA (APR-10)
P.B. No. 1045, Delhi-6.

మీరు
దానిని
"వింత పానీయం"
అని పిలుస్తారు
నవీన, తళుకు

నిప్పన్
మధుర పానీయపు టానిక్
[illegible]
గణేశ్ ఏజన్సీస్,
మిలాన్ బజార్, హైదరాబాద్.

ఒరిజినల్
రంగూన్ పేరొందిన
ఫ్లయింగ్
టైగర్ బాం

FLYING
TIGER BALM
తలనొప్పి, ఫ్లూ, ఒంటినొప్పి, రొమ్మునొప్పి, బెణుకులు, కందిరీగలు, ఎముకలు, అవయవముల నొప్పులు అమోఘం గాను, శీఘ్రంగాను తగ్గును.
ఏజంటు:
మహావీర్ డ్రగ్ హౌస్,
పో. బా. 644, బెంగుళూరు-2
ఫోన్: 71507

నోటీసు

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా శ్రీ మంచళ్ల నరసింహాచార్యులు కుమారుడు శ్రీ మంచళ్ల సుదర్శనాచార్యులు తన ఆస్తులను అనగా (1) నందిగామ తాలూకా మగులు గ్రామమురోని యు. 2—40 సెంట్లు మాగాణి భూమి (2) గుంటూరుతాలూకా కర్లపూడి గ్రామంలోని యు. 60 సెంట్లు మెట్ట భూమి, (3) కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో ఒక పెంకుటిల్లు తన భార్య, శ్రీమతి రాజ్యలక్ష్మికి ఆమె జీవిత పర్యంతం అనుభవించులాగున యున్ను జీవితానంతరం వారి కుమార్తె మంచళ్ల శేష సంజీవినీదేవి అనుభవించులాగున నం కమింపచేస్తూ 21—11—65 యున్ను 149 ఎస్. ఆర్. టి నంబరుగల తనయొక్క స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు బ్రాంచిలోనున్న తన నిలవ సొమ్మున్ను తన భార్య సర్వహక్కులతో అనుభవించేలాగు సంక్రమింపచేస్తూ 11—1—68 తేదీగల ఒక కోడిసిల్ వ్రాసి యిచ్చినట్లు చెప్పబడుతున్న ఒక విల్లు, రిజిస్ట్రేషన్ కొరకు మంచళ్ల సుదర్శనాచార్యులు భార్య శ్రీమతి రాజ్యలక్ష్మిచే ఈ ఆఫీసులో దాఖలు చేయడమైనది. టెస్టేటరు చనిపోయినట్లు చెప్పబడినది. ఇందు విషయమై ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్ట్సు 41(2) సెక్షన్ క్రింద 19—4—69 ఉ. 10—30 గం.కు ఈ ఆఫీసులో విచారణ జరుగును. పై రెండు డాక్యుమెంట్లకు ఏమైనా అక్షేపణ తెలుపదలచినచో విచారణ తేదీకి ఒక వారం ముందుగా ఈ ఆఫీసులో హాజరై ఈఆఫీసుద్వారా సాక్షులకు సమ్మనులు చేయించదలచినయెడల అవసరమైన ప్రాసెస్ రుసుము వగైరా చెల్లించవలెను.

పైగడువు తేదీ తరువాత చేరు ఎట్టి ఆక్షేపణయున్ను గమనించడం జరుగదు.

(సం) రాదే మోహన్‌లాల్,
సబ్ రిజిస్ట్రారు,
సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు, అజాంపుర,
హైదరాబాద్ ఏ. పి. 15—3—69.

అపచారము:

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ

మనది మనమను భావంబు మాయమయ్యె
నేను నాదను కొల్లెడ నిండుకొనియె
ఇదియె పెంచును నెంతటి యీర్ష్యనైన
స్వార్థమే మూలమెల్లయనర్థములకు

ఈర్ష్య ద్వేషములును రెండు నెందుగాని
దారుణానర్థకరములు తలప వీని
దరికి జేర్చిన నెంతైన దాపురించు
మానవత్వమె నశియించు దీనివలన

తెలుగు లాంధ్రులు వేరంచు తీవ్రమైన
భేదభావంబు గల్పింప పెద్దలెవరో
పూనుకొన్నార లిదియేమి కానిబుద్ధి
ఇంతకంటెను నపచార—మేమిగలదు?

కన్నతల్లి కమ్మయను పేరున్నయంత
తల్లియమ్మయు వేరని తలపనగునె
ఆంధ్ర తెలుగులు రెండును నాదినుండి
ఒక్క భాషకె పేరులై యుండెగాదె.

తెనుగు నాంధ్రంబు నొకటౌట తెలియబడదె
ఆంధ్ర సాహిత్యమెరిగిన నాంధ్రతతికి
తెనుగు నాటను జన్మించి తెనుగుతల్లి
మధుర నుడికార మాధుర్య మాను ప్రజకు

పోరుపు బుద్ధియెదను పొడను రాదేలికి
పొడమెనేని యుద్ది పోదు నిజము
పెరిగి పెరిగి యుద్ది పెద్దదై మనుజుల
మంచితనము నెల్ల మంటగలుపు

నీటిజల్లుచేత నిప్పునార్పగవచ్చు.
ఔషధంబున వ్యాధి నడపవచ్చు
దుష్టబోధవలని దౌష్ట్యంబు మాన్పంగ
నతులకష్టమద్ది నడపరాదు.

ఒక్క నిప్పురవ్వ చుక్కలంటెడు తృణరాసి
నిట్టె కాల్చివేయునట్టు లెదల
పుట్టినట్టి పోరుపు రిట్టెదా పెద్దదై
దేశమునకు ప్రజకు దెప్ప కీడు.

ఆంధ్ర తెలుగులు వేరంచు నొక్క
భేదభావంబు పుట్టించి పెంచి పెంచి
ప్రజల చిత్తంబు కలవరపరచినంత
ఆంధ్ర తెలుగుల యైక్యత నంతరిలునె?

భరత స్వాతంత్ర్య యుద్ధము తరుణమందు
జగతి మెచ్చంగ సమరంబు జరుగునాడు
ఐకమత్యాన మెలగినా మందరమును
హొందినారము స్వాతంత్ర్య పుణ్యఫలము

నాటి యైక్యత యిప్పుడే నీటగలిసె
ఆంధ్రమే మూడు ముక్కలై యక్కటకట!
ఇంతకంటెను నాగడం బెందుగలదు?
తల్లి గర్భంబె చీల్చుట తగునె మనకు?

ఆంధ్రరాష్ట్రంబు కోరెడి యవసరమున
నాంధ్రభాషను బట్టిగా నాంధ్రరాష్ట్ర
యవతరణ మనుకొంటిమి యట్టి భావ
మిప్పుడేమయ్యె నీరీతి యొగ్గుతలప

ఆంధ్ర తెలుగులు రెండును నాదినుండి
యొక్క భాషకె పేరులై యొప్పియుండ
తెలుగు మాటాడుచుండెడి తెలుగువారె
యిప్పుడు వేరంచు బల్కుట యెంత వింత!

ఆంధ్రదేశాన బుట్టిన యాంధ్రప్రజల
వేషభాషలు సంస్కృతుల్ వివిధకళలు
సాహితీసంపదలు నాదీ సకలమునను
తెలుగు తనమున సొంపారి వెలయుచుండ
భిన్నమగుటెట్లు? తెలుగుల కన్నతల్లి?

ఆంధ్ర భారతమును నాంధ్ర భాగవతము
రచనచేసినట్టి ప్రముఖులెల్ల
తెనుగుతల్లి కడుపున జననమైన
కవివరేణ్యులెగద! వివరమరయ

జాతి మత ప్రాంత భేదముల్ నశసిపోయి
ఐకమత్యంబు ప్రజలలో నమరినపుడె
దుష్టభావాల ప్రేరణ తొలగిపోయి
ప్రజలు సుఖయింత్రు నిలను రోగ వ్యధలు లేక.

తెలంగాణావారి వైఖరికి కారణమైన నాయకుల ప్రవర్తన

పూర్వాపరాలు

రాష్ట్ర రాజకీయాలను సరికొత్త దృష్టంతో పరిశీలింప వలసిన అత్యం వచ్చింది. స్వర్గీయ ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారికీ, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికీ మధ్య తీవ్ర అభిప్రాయ భేదాలు కలిగినప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన విషమ పరిస్థితులు ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడినట్లు కన్పిస్తుంది.

ఆరోజుల్లో ఎవరు అన్నారో ఈనాడు చెప్పుకోవటం మంచిది కాదు. కాని అనాడు జరగినిది ఈనాడు జరుగుతూ వుంది. "ఆంధ్రరాష్ట్రం కుక్కలు చీపిన విస్తరిలా అవుతుంది" అని అప్పుడు ఒక తీవ్ర హెచ్చరిక వినిపించింది. అదృష్ట వశాత్తూ, అప్పుడు అంతవని జరగలేదు. దురదృష్ట వశాత్తూ ఇప్పుడు ఆపని జరిగే ప్రమాదం గోచరిస్తున్నది.

ఆంధ్ర నాయకులలో ఐకమత్యం అప్పుడు ఎప్పుడూ సిద్ధంగా లేదు. 1953 లో దూర దృష్టిగల ఆంధ్ర నాయకులు లేక పోవడం వల్ల ఈనాడు ఆంధ్రప్రదేశ్ నిజంగా "కుక్కలు చింపిన విస్తరి"గా తయారయ్యే విషాదకరమైన పరిస్థితి ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందే తెలంగాణా జిల్లాల్లోనూ, హైదరాబాద్‌లోనూ ముల్కీ ఆందోళన ప్రారంభమైంది. ఆంధ్రులంటే తెలంగాణా వారికి అనుమానం కలిగింది. దానికి తగ్గట్లుగా ఆంధ్రప్రదేశ్ మొదటి మంత్రివర్గంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వర్గం వారికి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎంతో కాలం ఆయన అజ్ఞాతవాసంలో వుండి పోవలసి వచ్చింది. శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చినా తెలంగాణాలోని యువకులకు తృప్తి కలుగ లేదు.

డాక్టర్ చెన్నారెడ్డి కాంగ్రెస్ నుంచి కూడా బయటికి పోవలసిన పరిస్థితి ఏర్పడింది. రాజీ కుదర్చడానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. విద్వేషాలు ప్రబలినవి. పరస్పర విశ్వాసం అంతరించింది. అప్పట్లో తెలంగాణా నాయకులందరూ ఐకమత్యంతో ప్రవర్తించినందుచే ఈనాటి సమస్యలకు అనాడే పరిష్కారం లభించి వుండేది.

క్రమంగా డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు బహిరంగంగా విభేదించి ఆయనను తొలగించుకొంచే తెలంగాణావారి విశ్వాసాన్ని పొందడానికి ప్రయత్నించారు. ఆంధ్ర నాయకుల తగాదాల్లో నేటి నాయకత్వాన్ని విశ్వసిస్తున్న వారికి సహాయ పడినారు. తెలంగాణా నాయకులు పూర్తిగా విశ్వసింపలేదు. తెలంగాణా నాయకులలో ఏర్పడినవిభేదాలను తొలగించి సఖ్యతను పెంపొందించేందుకు ప్రయత్నించక, ఆ విభేదాలను స్వప్రయోజనానికి వినియోగించు కున్నారు.

కొందరికి ఇది సొంతస్థానాలనే కన్పించినందు వల్ల, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం అనంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు వీలైంది.

అలాగే 1956 వ సంవత్సరంలో తెలంగాణా నాయకుల సహాయం వల్ల ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది.

స్వర్గీయ బూర్గుల రామకృష్ణ రావుగారు ఏకాభిప్రాయం అడ్డు తగిలినా, శ్రీ పల్లూరి విశ్వరాయ, శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రభృతులు ఏకాభిప్రాయం ప్రతిఘటించినా ఆంధ్రప్రదేశ్ ఏర్పడి వుండేది గాదు. హైదరాబాదు రాష్ట్రంగానే వుండి పోయేది.

నిజంగా అనాడు తెలంగాణా నాయకుల త్యాగం వల్లనే హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. స్వర్గీయ బూర్గుల రామకృష్ణ రావుగారు తనకు గాని, తన అభ్యర్థికి గాని ముఖ్యమంత్రి పదవి కావాలని పట్టు బట్టి వుంటే కాదనగల సాహసం ఆంధ్ర నాయకులలో ఎవరికీ వుండేదిగాదు. కొందరు ఆంధ్ర మంత్రులు శ్రీ రామకృష్ణారావుగారు ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి కావడం అన్ని విధాలా బాగుంటుందని రెండు ప్రాంతాలమధ్య ఐకమత్యం, సౌహార్దం దానికి ఆదర్శ తోడ్పడు తుందని సూచించారు. అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆ బాధ్యతను స్వీకరించ గలనని రామకృష్ణారావుగారన్నారు. అనాడు

1962 ఎన్నికల తరువాత ఏర్పడిన మంత్రివర్గంలో డాక్టర్ చెన్నారెడ్డికిసముచిత స్థానం లభించింది. ఆయన పరిశ్రమల మంత్రిగా వుండి, రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి ప్రారంభోత్సవం చేసినారు. 1967 ఎన్నికల తరువాత పరిస్థితులు తిరిగి మొదటికి వచ్చినవి. నాయకుల మధ్య అనుమానాలు ప్రబలినవి. ఎన్నికల్లోనే మంత్రి పదవులకు పోటీదార్లు కాగల వారిని తొలగించేందుకు ప్రారంభమైనవి. అనుమానాలు ప్రబలి అవిశ్వాసం ఏర్పడింది.

పరిస్థితిని మెరుగు పరిచే ప్రయత్నాలు ఐక్యంగా మంత్రివర్గ నిర్మాణ సందర్భంలో జరిగినప్పటికీ పెరిగిపెరిగి నేటి పరిస్థితులకు దారితీసినవి. అవి ఎందుకు జరిగినా డాక్టర్ చెన్నారెడ్డిని కేంద్రానికి పంపి తెలంగాణాలో శక్తిమంత మైన నాయకత్వం లేకుండ చేశారనే అపవాదుకు ముఖ్యమంత్రి గారు గురికావలసివచ్చింది. ఆ తరువాత వారి విభేదాలు వీటిన్నటికీ ఎంతో వస్తుతంగా వుంటున్నా, పొరుపు ప్రారంభమైనవి. వీరు తిరిగి ఎంతోదూరం మై పోయినారు. యూనిటీ ఫ్రంట్ రోజుల్నుంచీ ఎంతో సన్నిహితంగా వుంటున్న వీరు ఈవిధంగాదూరమై పోవటంవల్లకొందరు ఈ అవకాశాన్ని బాగాఉపయోగించుకున్నారు.

ముఖ్యమంత్రిని విమర్శించి లాభంలేదు. అది న్యాయం కూడా కాదు. ఆయన పరిస్థితుల వలయంలో బందీఅయిపోయినారు. ఇప్పుడు వారు ఏ తీవ్ర సంస్కరణలను సంకల్పించినా అందువల్ల నష్టపడేవారు ముఖ్యమంత్రికిఅలా చేయనివ్వడంలేదు.

అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పరిస్థితులను పరివారాన్ని అధిగమించి సాహసోపేతమైన చర్యలను తీసుకోవలసి వుంటుంది. ఆంధ్రనాయకులు, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను ప్రాణప్రదంగా పరిగణించే వారందరూ వర్తమాన పరిస్థితులను, గతచరిత్రను సమీక్షించి తెలంగాణా ప్రజలకుపూర్తి విశ్వాసాన్ని కల్పించ గలచర్యలను తీసుకోవలసి వుంటుంది. పాత విద్వేషాలను విస్మరించి నవ కొత్త అధ్యాయానికి ప్రారంభించాలి.

ఇంతవరకూ డాక్టర్ చెన్నారెడ్డిగారి ఉద్యమంపై బహిరంగంగా ఎలాంటి అభిప్రాయాలనూ వెల్లడించలేదు. వారు ప్రస్తుతంలో ఏకాభిప్రాయం లోకాంచగలిగితేదీ. అంతవరకు విషయాన్ని ఉపయోగించుకోవటానికి ప్రయత్నించ వలసివుంటుంది.

ఆంధ్రప్రదేశ్ సమైక్యత సంరక్షణ వ్యక్తులకు సంబంధించిం గాదు. పార్టీ లకుసంబంధించిం గాదు. ముఖ్యమంత్రి వారికి సహజమైన పద్ధతిలో ఈ సమస్య లను ప్రశాంతంగాపరిష్కరించకలిగితే ఇతర నాయకుల సహకారాన్ని పొందకలిగితే, ఇప్పటికైనా సమగ్ర ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుకోవచ్చును. ముఖ్యమంత్రి స్వయంగా నాయకులందరినీ ఆహ్వానించి వారి అభిప్రాయాలను తెలుసుకోవచ్చును. సర్వజనామోదమైన నిర్ణయాలను అమలుజర దానికి చర్యలుతీసుకోవచ్చును.

తెలంగాణా నాయకులు కూడా ఉద్రేకాలను తగ్గించుకుని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయానికి తోడ్పడవచ్చును. కలిసివుండాలన్నా, వేరుపడాలన్నా, ఇప్పటి ఉద్రిక్త భరిత వాతావరణం ఉపకరించదు.

చేనేత పరిశ్రమకు ప్రోత్సాహం

రచన: శ్రీ బి. శీరాములు

1969 మార్చి 23 నుంచి 1969 మార్చి 30 వరకు 15 వ అఖిల భారత చేనేత సప్తాహం జరుగుచున్నది. మన దేశం వివిధ రంగాలలోపురోభివృద్ధిని గాంచుటకు, తగు ఉత్సాహాన్ని, ఆసక్తిని పెంచి, మనలను పురోగాముల చేయుటలో అవసరపడు ప్రచారాన్ని గల్పించి,అయా సమస్యల ప్రాధాన్యతను ప్రజల దృష్టికితేగలవన్న ముఖ్య ఉద్దేశ్యంతో మనం ఎన్నోసప్తాహాలను జరుపుకొనుచున్నాము.అట్టి సప్తాహాలలో ఈ చేనేత సప్తాహం ఎంతో ముఖ్యమైనది. 15 సంవత్సరాల నుండి దేశమంతటా చేనేత సప్తాహం జరుపబడుతూ, చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను దాని పురోభివృద్ధి అవశ్యకతను ప్రజల దృష్టికి తేబడుచున్నది. అయితే, మన జాతిపిత మహాత్మా గాంధి శతజయంతి సందర్భంగా వచ్చిన ఈ సంవత్సరపు చేనేత సప్తాహం మరింత విశిష్టతను కల్గి వున్నది. స్వరాజ్య స్థాపనకేకాక, శ్రేయోరాజ్య సుస్థిరతకై గాంధీజీ ఎన్నుకొన్న నిర్మాణ కార్యక్రమాలలో అతి ముఖ్యమైనది నేత పరిశ్రమ. వ్యవసాయం తరువాత దేశంలోని నిరుద్యోగాన్ని దూరంచేసి అగిక ప్రజలకు వృత్తి కల్పించగల్గు శక్తి ఒక్క చేనేతకే కలదన్న వాస్తవికతను, ఎంతో దూరదృష్టిలో గమనించి, దాని ప్రోత్సాహానికి, మరి పురోభివృద్ధికి, తమ కార్యక్రమాలలో అతి ప్రాముఖ్యాన్ని కల్గించారు గాంధీజీ. అంతేకాదు, మానవ జీవితానికి ప్రధాన అవసరాలైన అన్నవస్త్రాల ఉత్పత్తిపై గ్రామసీమలు, యాజమాన్యం వహించజేసిచో, అనాదికాలంగా అవి అనుభవిస్తున్న స్వాతంత్ర్యాన్ని రక్షించుకోజాలమని బాపూజీ స్పష్టంచేసి వున్నారు. చేనేత పరిశ్రమ సంక్షేమాన్ని విస్మరించకుండా, దాని ప్రగతికై జరిపే ఏవరి కృషినైనా జాతి తరతరాల వరకు సంస్మరించ గలదన్న ఆశాభావాన్ని సైతం ఆయన వ్యక్తం చేశారు.

ఈ విధంగా గాంధీజీ ఆశయాలను, లక్ష్యాలను మననం చేసుకొని, దేశ శ్రేయస్సు ప్రాప్తికై ఆయన మార్గాలను అనుసరించాలన్న దీక్షతో, మనం ముందడుగు వేయగలిగితే, మనం జరుపు కుంటున్న ఆయన శతజయంతి సార్థకతను గాంచగల మనుటలో సందేహం లేదు.

స్వాతంత్ర్యానికి పూర్వం నుండి మనలను తర్వాతకూడా మనలను ముఖ్యంగా వేధిస్తున్నది నిరుద్యోగ సమస్య. వాస్తవంగా మన ఆర్థిక, విద్యా, సాంఘిక, అభివృద్ధికి, ముఖ్యంగా కావలసింది నిరుద్యోగ నిర్మూలన. దేశంలోని జనాభా ఎక్కువ భాగం గ్రామసీమలలో వున్నందువల్ల, అధిక సంఖ్యాకులైన గ్రామీణులకు కుటీర, చిన్నతరహా పరిశ్రమలే కర్తవ్య మనునది నిర్వివాదమైనది. అందుకే మహాత్ముడు ఒక్కమాటలో "భారతదేశ సౌభాగ్యం గ్రామసీమల పురోభివృద్ధిపై ఆధారపడివుంది" అన్నారు. అంటే వాటి పురోభివృద్ధికి గాను కుటీర పరిశ్రమల పరిరక్షణ ఎంతేని అవసరమైనదన్న వారి అమూల్యమైన అభిప్రాయాన్ని మనం గ్రహించవచ్చు.

అతి వాస్తవికమైన ఈ దృష్టితోనే స్వాతంత్ర్యానంతరం జాతీయార్థిక వ్యవస్థలో ముఖ్యమైన చేనేత పరిశ్రమకు వేరుగాను నిష్పత్తి తగు రక్షణలు కల్పించుకొనుటకుగాను చేనేత సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం తగ్గ కృషి చేయుచుం జరుగుచున్నది. పంచవర్ష ప్రణాళికలు, మరియు పథకాల ద్వారా ఈ పరిశ్రమ సాంకేతికంగా అభివృద్ధి చెందిన చేనేత వస్త్రములకు తగు మార్కెట్టును కల్గించుటకు ప్రయత్నం జరుగుచున్నది. కేంద్రప్రభుత్వాధ్వర్యంలో ఏర్పాటైన అఖిలండియా హ్యాండ్లూమ్ బోర్డు రాష్ట్ర స్థాయి లోని చేనేతమగ్గాల డైరెక్టర్ శాఖల తోడ్పాటుతో, ప్రాథమిక కేంద్ర చేనేత సహకార సంఘాల ద్వారా చేనేత వస్త్రముల ఉత్పత్తి విడుదలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నవి. స్టేటు హాండ్లూమ్ బోర్డు యొక్క బోర్డులు చేనేత సేవా కేంద్రాలు హాండ్లూమ్ రీసెర్చి సంస్థలు మొదలగునవి కూడా స్థాపించబడి వున్నవి. అంతేకాక, అఖిల భారత స్థాయిలో ఏర్పడిన ఆలిండియా హాండ్లూమ్ ఫ్యాబ్రిక్స్ మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ కేంద్ర సంస్థ దేశంలోని అన్ని రాష్ట్రాలలో తయారుగు చేనేత వస్త్రముల విడుదలకు, మన దేశంలోని రాష్ట్రాలలోనూ, విదేశాలలోను, మార్కెట్టును కలిగించుటకు కృషి జరుపు చున్నది.

అయితే, ఈ విధమైన కృషి గత రెండు దశాబ్దాలనుండి జరుగుచున్నప్పటికీ, చేనేత పరిశ్రమకు పరిస్థితి స్థిరంగా లేదు. చేనేత వృత్తి ప్రాతిపదికన ఇంకా [illegible] చెప్పబోలేము. ఇందుకు ముఖ్యంగా [illegible] సింది శాశ్వత రక్షణ లేకపోవడమే. శాశ్వతమైన ప్రాతిపదికన్నైన రక్షణ లేనీ యంత వరకు ప్రభుత్వం కల్పించు పరిపూర్ణ సహాయం మొదలైనవాటివల్ల ఈ పరిశ్రమ ఎదుర్కొ వలసి లు లేపోవడం వల్లనైనా, రాయితీలు ఈ పరిశ్రమకు ఇవ్వబడుచున్న సౌకర్యాలు తగ్గినందువల్లనైనా, నేటి చేనేత పరిస్థితి ఎక్కువగా నిస్పృహనే కల్గించుచున్నదని చెప్పక తప్పదు. చేనేత ఉత్పత్తుల రీత్యాలో మార్కెటింగ్ వ్యవస్థలో సాంకేతికమైన విషయాలలో కొంత అభివృద్ధిని సాధించినప్పటికీ, అది మొత్తంమీద చేనేత పరిశ్రమ, పనివారి కార్మికులని ఆర్థికస్థితికి అంతగా తోడ్పడలేకుండా పోతున్నది. ఈ పరిస్థితిని తొలగించుకొనుటకు నిరంతరంగా కేంద్రీకృతమైన దృష్టితో, పట్టుదలతో చేనేత రంగంలో కృషి జరుగవలసి ఉన్నది. అందుకు నేడు ప్రస్తుత మీద కేంద్ర చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను పరిష్కరించ బడుటకు వాటి యాజమాన్యాలకు, ప్రభుత్వం, మరియు ప్రజల సహకార, సౌహార్దాలు మరింతగా లభించ వలసిన అవసరం ఉన్నది. ఆర్థికవసరాలు, ఉత్పత్తి కార్యక్రమాలు విడుదల సౌకర్యాలు, ఎంత అనుకూలంగా ఉంటే అంత సరళంగా, సాఫీగా, చేనేత సహకార సంఘాలు పని చేయుటకు వీలుగా ఉంటుంది. రోజు రోజుకు పెరుగుచున్న ఆహార ధాన్యాల అధిక ధరల దృష్ట్యా, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుచున్నందువలను, నిల్వ వస్త్రముల పోటీ వల్ల, చేనేత మార్కెట్టు మాంద్యం ఏర్పడుటవల్లనూ, సంఘాలలో చేనేత వస్త్రముల నిల్వలు పెరిగిపోవుట, పర్యవసానంగా క్రమంగా ఉత్పత్తి ఆగిపోయి, పారిశ్రామికులు నిరుద్యోగులు కావలసి వస్తున్నది. ఒడిదుడుకు ప్రభుత్వం కొన్నేళ్లనుండి చేనేత వస్త్రముల విడుదలపై ఇవ్వబడుతున్న రిబేటును, ఆపివేసినా, ప్రత్యామ్నాయ సౌకర్యము కల్పించ గలదని తెలిసిందే కాని, ఇంతవరకు రిబేటును బదులు సౌకర్యం గాని ప్రభుత్వం అలా చేసినట్లు కూడా కనబడదు. దీని పర్యవసానం ముఖ్యంగా ప్రాథమిక సంఘాలపై పెరిగినది. ఎన్నో సంఘాలు పనిచేయ లేకపోతున్నవి. ఇదే విధంగా ఇంకా ఎన్నో సహాయక చర్యలు, ఆప్త సౌకర్యాలు, ముఖ్యంగా అవసరము. సంఘాలు కుంటుపడుచున్నందున, వాటి పునర్నిర్మాణానికై నేడు ప్రముఖంగా కనబడుచున్నది.

ప్రస్తుతం హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం కూడా ఎన్నో చిక్కులను ఎదుర్కొనుచూ, సంఘాల ఉత్పత్తులను విడుదల చేయుటకు శాయశక్తులా కృషి చేయుచున్నది. 169 ప్రాథమిక సంఘాలకు కేంద్ర సంఘంగా ఉన్న ఈ సంస్థ 1950, ఫిబ్రవరి 19 వ తేదీన ఆవిర్భవించింది. నూలుపై కంట్రోలు తొలగిన తరువాత ఉత్పత్తి కార్యక్రమాలను పెంచ టా, నేడు కేంద్ర సంఘం 5 ఆదర్శ చేనేత కేంద్రములను, రెండు వ్యాపార కేంద్రములను, ఒక రంగు, అద్దకపుశాలను 75 ఏపికో (ఏపికో) ఎంపోరియాలను; నడుపుచున్నది. నూలు కంట్రోలు తొలగినప్పుడు అకస్మికంగా వచ్చిన అధికపు మొత్తం నష్టం తీర్చి, మొత్తంపై లాభసాటిగా కేంద్ర సంఘం నడుస్తున్నది.

ఏపికో (ఏపికో) తెలంగాణా ప్రాంతములోనేగాక, ఆంధ్రప్రదేశ్‌లోను, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, కటక్, అహ్మదాబాదు, మైసూరు వంటి నగరాల్లోని ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి. అంతేకాక, పోచంపల్లి పై అండ్ డై చీరెలు, రఘునాథపురం పట్టాలు, మొదలగు చేనేత రకాలు విదేశీయుల దృష్టిని సైతం ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. వనితలకే, మన్నికకూ, కొన్ని ఏపికో (ఏపికో) ప్రసిద్ధి గాంచితే కళాత్మకములుగా కనువిందు శిల్పాలుందాలుగా మరికొన్ని ఏపికో (ఏపికో) ప్రజల అభిరుచులను చూరగొన్నాయి. ఇందులో గద్వాల, పోచంపల్లి, సిద్ధిపేట చీరెల కనులు చెప్పుకోతగ్గవి. ఇవేగాక, నిత్యావసరాలకు ఉపయోగపడే వివిధ రకాల చేనేత వస్త్రాలు ఏపికో వారి కృష్ణ విక్రయశాలల్లో అధిక ప్రజల మన్ననలను పొందుచున్నవి.

ఉగాది, మరియు వివాహముల సందర్భముగా, ఈసారి మార్చి 15 నుండి 30 వరకు చేనేత వస్త్రముల ధరలపై రూ. 1 కి పది పైసల రిబేటు సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ప్రజలకు ఈసౌకర్యము అధికంగా లభించు దృష్ట్యా, ఏపికో ఫ్యాబ్రిక్సు విక్రయశాలల్లో, ఎక్కువ ఎక్కువ రకాల చేనేత వస్త్రముల స్టాకులు సమకూర్చ బడినవి.

ఈ అవకాశాన్ని ప్రజలు ఎంతగా వినియోగించుకుంటే, అంతగా చేనేత సప్తాహ ఉద్దేశం ఫలించుటకు వీలగుతుంది. అంతేకాక, ముఖ్యమైన ఒక జాతీయ సమస్యా పరిష్కారానికి ప్రతి పౌరుడు గుర్తించి, తన వంతు ధర్మంగా తోడ్పడినట్లు కాగలదు.

కాపున పౌరర ప్రజలు చేనేత పరిశ్రమకు చేయూతనిస్తూ, చేనేత వస్త్రములు విరివిగా ఖరీదు చేస్తూ ఈ చేనేత సప్తాహాన్ని విజయవంతం చేయాలని ఆశిస్తూ చేనేత పరిశ్రమాభిమానులు అందరికీ ఈ సందర్భముగా నా అభినందనలను తెలుపుచున్నాను.

హైదరాబాద్ వద్ద పైలట్లకు శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 23: కమర్షియల్ పైలట్లు, ఇతర వైమానిక సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్ర పైలట్ల శిక్షణ పాఠశాలను నిర్వహించాలని, సంవత్సరానికి 50 మంది విద్యార్థులను ఈ స్కూలులో చేర్చుకోవాలని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ జి.సి. ఆర్య నాయకత్వాన గల కమిటీ అభ్యర్థించింది.

ఈ పాఠశాలను హైదరాబాద్‌లో నాదిర్‌గల్ విమానాశ్రయం వద్ద నెలకొల్పాలనికమిటీ సిఫారసు చేసింది. ఇంతవరకు దేశంలోని 24 ఫ్లయింగ్ క్లబ్బులు పైలట్ల లైసెన్సు స్థాయివరకే శిక్షణ నిస్తున్నాయి.

[illegible]

హాస్యం, కవిత్వం అందరిలోనూ కొంచెమో గొప్పో వుంటాయి. ... అవి అవకాశం వస్తే బయటు పడుతూ ఉంటాయి—అంటారు పెద్దలు.

అయితే, ఈ రెండు కళలూ కొందరికి పుట్టుకతో అలవడతాయని, అలాంటి సందర్భాలలోనే వాటిలో సహజత్వం గోచరిస్తుందని మరి కొందరు నిర్వచిస్తూ ఉంటారు.

ఏది ఏమైనా కొందరిలో హాస్యం అతి సహజంగా వెలువడుతూ వుంటుంది. హాస్యంలో కవిత్వానికి సంబంధించిన ఊహ కూడా కొంత ఉన్నప్పుడు అది మరింత రాణిస్తుంది. కొందరి హాస్యంలో అతి వాస్తవికత తొంగి చూస్తూ ఉంటుంది.

వెనుకటికి ఒక మిలిటరీ ఆఫీసరుని చాలా కాలాని కో మిత్రుడు కలుసుకొని "అసలు మీరు మీ శాఖలో ఎలా చేరారు ?" అని అతి ఆశ్చర్యంగా అడిగాడట. దాని కా ఆఫీసరు మెల్లగా చెప్పిన జవాబు "అప్పు డో ఖాళీ వుంది అందులో" అని. కొందరి జవాబు లిలా హాయిగానుంచి నిజంగా విదిలించినట్లుంటాయి.

ముళ్ళులేని గులాబిపువ్వు గిరాటు వేసినట్లు

మిత్రులు మేజర్ మూర్తిగారితో మాట్లాడుతుంటే అతి చల్లటి వాక్యాలు వినిపిస్తాయి. వాటిలో మెల్లగా రాగాలు దాగివుంటాయి. ఆ వాక్యాలలో ఇమిడివుండే హాస్యం గులాబి పువ్వు ముళ్ళు తుంచివేసిత గిరాటువేసినంత అందంగా నప్పుడుపుగా ఉంటుంది.

"మీరు మిలిటరీలో ఎలా చేరారు ?" అని ప్రశ్నిస్తే, "అనుకోకుండానే ... ఢిల్లీలో వుండగా అవకాశం వచ్చింది ... దాన్ని వదులుకోవడం ఇష్టంలేక పోయింది" అన్నారు. ఆ మాటల్లో ఆ ఉద్యోగం పొందివున్న గౌరవం బయట పడుతుంది. గాని, వారి గర్వంమాత్రం దాక్కునే ఉంటుంది.

మూర్తిగారు ముక్తసరిగా మాట్లాడుతారు. మాట్లాడటం అలవాటు లేక కాదు, ఉద్యోగంలో ఉన్నప్పుడు (ఇప్పుడు సెలవులో వున్నారు), ఎన్ని కార్యక్రమాలలోనో — సాంస్కృతిక శాఖనుండలైన వాటిలో పిల్లోని ఆహారహం పనిచేస్తూనే ఉంటారుట. బహుశః ఇక్కడ పలానా పని లేకపోవడంవల్ల ముక్తసరిగా మాట్లాడటం అలవాటైనట్లున్నారని పిస్తుంది.

వారికో అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలూ వున్నారు. అంతా మంచివాళ్ళు, తెలివి గలవాళ్ళు. ఒకసారి మూర్తిగారు అత్తగారివూరు రాన్ని ఎక్కడికో తీసుకు వెళ్ళేరట. నాలుగు రోజుల తరువాత వారు తిరిగి వచ్చారు.

మూర్తిగారి అత్తగారు, మనుమలు, మనుమరాళ్ళు చూసి పెళ్ళిపోయారట. ఎంతో ఆశ్చర్యంగా ప్రవర్తించేవని, వారంతా మెచ్చుకున్నారని, మిసెస్ మూర్తిగారితో చెప్పుతున్నారట సంబరాలు పడుతూ,

పిల్ల నాన్న పోలికని చెప్పారా ఇంతకీ!

మూర్తిగారు అదంతా ఒక ప్రక్కనుంచి విని "అయితే, ఆ పిల్ల నాన్న పోలిక అని వాళ్ళేం చెప్పారా." అని శ్రీమతి వంక చూశారట.

"మీరు సిక్కింం ప్రాంతంనుంచి వచ్చారు గదా ... వాతావరణంలో చాలా మార్పు ఉంటుంది గదా . మీ రెలా ఫీలవుతున్నారు " అని ప్రశ్నించాను.

"ఇక్కడికు వచ్చేసరికి జలుబు పట్టింది. అంత శీతల ప్రదేశంలో ఉన్నా జలుబులు గానే వుంది. పది రోజుల తర్వాత కొంచెం ఈ వాతావరణం అలవాటైంది. కానీ, నిద్రపట్టడం లేదు సరిగ్గా" అన్నారు.

"ఎందుచేత ! ... అక్కడ బాగా నిద్ర పోయేవారా ...." అన్నాను.

"అక్కడ కొంపులో అయితే పెట్టెటప్పటికే నిద్ర వస్తుంది రాత్రిళ్ళు. ఎలాగో స్నానం చేసి భోంచెయ్యడం ఆలస్యం — మంచి నిద్ర పడుతుంది. అలా అలవాటైంది. ఎందుచేతంటారా . ..

ఆ ప్రాంతంలో పులులు, ఎలుగుబంట్లు, దుప్పులు తెగ తిరుగుతూ ఉంటాయి. అందువల్ల క్యాంపు చుట్టూ మంటలు వేస్తారు. వాటిని చూసి క్రూరమృగాలు రావని అభిప్రాయం. మంటలు వేసినా వస్తే రావచ్చునని కొందరి అభిప్రాయం. అందువల్ల కదలకుండా భయంతో పడుకోవడం అలవాటైంది. అలా కళ్ళు తెరవకుండా పడుకుంటే నెమ్మదిగా తెలియకుండా గుర్రుకొట్టి నిద్రపట్టేస్తుంది.

పులుల్నితలిస్తే నిద్రవస్తేది పిల్లులతేం వస్తుంది?

"ఇక్క డేం వుంది . ఏం భయం వుందని నిద్రపట్టదు. ఎప్పుడన్నా రాత్రి కుక్కలుఅరుస్తాయి. అప్పుడప్పుడు పిల్లులు పరుగెత్తుతూ వుంటాయి. వీటితో నిద్రేం వస్తుంది ?" అంటూ రాయని.

మిసెస్ మూర్తి రచయిత్రి. ఒకసారి వారం రోజులుగా బంధువులు, మిత్రులు వచ్చారు. మూర్తిగారికి బంధుప్రీతి ఎవరి మితం. ఇంట్లో ఏదైనా ఫలహారం చేస్తే ఇది ఫలానా వారికి ఇష్టం" అని చెప్పి కొంచెం టిఫిన్ క్యారియర్‌లో పెట్టుకుని వెళ్ళి సైకిల్ తీసుకుని, ఆ పిండివంట అలవాటైన బగ్గరకు వెళ్ళి తినిపించి ఎంతో సంతోష పడతారు.

ఆయన సెలవులో ఉండగా, బంధువులు, మిత్రులు రావడం పరిపాటి. పైన చెప్పిన బంధువులు ఇంట్లో ఉండగా, శ్రీమతి మూర్తి ఎవరితోనో ప్రసంగిస్తూ "పెద్ద శ్రావణం ప్రయాణాలనుకుంటున్నాను. కాని, ఫ్లో' రావడంలే దండీ' అన్నారుట. మూర్తిగారు ఆ మాట విని వెంటనే "సత్యం ఫ్లో రానడం లేదుగాని, కాపురంలో ఫ్లోబాగానేవుంది" అన్నారట.

కొద్ది రోజుల తర్వాత బంధువులు ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు. కొంచెం తీరిక దొరకగానే శ్రీమతికి. ఆమె మర్నాడు ఒక పిల్లను పిలిచి, "ఇదిగో ఫలానా ఆవిడకు ఇంగ్లీషు గ్రామర్ చెప్పుతానన్నాను, బంధువులు వుండటం వల్ల వీలుపడలేదు. ఇప్పుడంతా వెళ్ళారు. తీరికగానే వుంది. రేపటినుంచి ఆవిడ్ని రమ్మని చెప్పు వా ళ్లింటికి వెళ్ళి" అన్నాదట.

దొడ్డివేపున కాకి కూస్తోంది-ఆగు కొంచెం

మూర్తిగారు ఆ మాటవిని, "ఇప్పుడే కదరండి .. దొడ్డివేపున కాకి కూస్తోంది. దాని సంగతి చూసుకొని రేపు కబురు చెయ్యవచ్చు... కొంచెం నిదానించు... లేకపోతే యిబ్బంది వస్తుంది" అన్నారు. ఇది ఎంతటి సున్నితమైన హాస్యమో గమనించవచ్చు.

మూర్తిగారి చిన్న మరదలు వచ్చిందట ఒకసారి. ఆ సందర్భంలో హైదరాబాద్‌లో వున్న పెద్ద మరదలి విషయం ప్రస్తావిస్తూ "వాళ్ళింటికి వెళితే మర్యాదలు బాగా చేస్తారు గాని... పొద్దున్నపూట ఏమివ్వరు అయితేగాని కాఫీ యిస్తారు.... ఒద్దోంటే బాధ" అన్నారట.

అది విని అక్కడ వున్నవాళ్ళు "చిన్నవారు ఇంటికి వెడితే ఆ బాధ ఉండదామిగాకు" అన్నారట. "ఎందువల్ల ?" అని మూర్తిగారు ప్రశ్నించారట.

"వాళ్ళకు వాకిట్లో ఆవుంది" అన్నారట.

మూర్తిగారి కా మాట వినేసరికి ఎంత సంతోషం వచ్చిందట. ఆ ఆవు కావాలనేసుకే వుండా అనిపించింది మనస్సులో. "ఇంకేం అలా అయితే గ్యాస్ సిస్ ... పొద్దుట క్రింద పెట్టెయ్యడం, పచ్చి ఫలాలు గిన్నెలోనే పితకడం, ఇంత నెస్‌కేఫ్ కలుపుకుని గిరిగిరి త్రిప్పి బొట్లో పోసుకోవడం ... ఇలా ఎవరికి వాళ్ళు కావ ఫిస్తే వా ళ్ళావని చెయ్యవచ్చు. మంచి సత్కారం, మరదలు సత్కారం అన్నారట.

మేజర్ మూర్తిగారిలాటి నిత్య జీవిత ఘట్టాలపై సునిశితమైన హాస్యం అందిస్తూ వుంటారు వారి శ్రీమతి వాటి నన్నింటినీ వ్రాసి వుంచితే పెద్ద హాస్య గ్రంథమవుతుంది.

—రాపూరు

చిత్రజగత్తు

'టమాటాలు బాగా కుళ్ళిపోయాయి! ఎవి ... ఎంకెవరు కొంటారు ?'
'హైదరాబాదు మంత్రిగారి మీటింగు వుందిట! అక్కడికి తీసుకుపోతే వీటికి మంచి గిరాకీ ఉంటుంది!'

సముద్రగర్భంలో అణ్వస్త్రపాటవపరీక్షలు

అమెరికాతో కొత్త సంధికి రష్యా సుముఖత

జెనీవా, మార్చి 23: సముద్ర గర్భంలో అణ్వస్త్ర ప్రయోగానికి పూనుకోకుండా ఒక కొత్త అంతర్జాతీయ ఒడంబడికను అమెరికాతో చేసుకోవడానికి తాము యిష్టపడుతున్నట్లు సోవియట్ యూనియన్ సూచించింది.

నిరాయుధీకరణ సమావేశంలో సోవియట్ ప్రతినిధి అలెక్సి ఏ. రోషిన్ ఈ వారంలో చేసిన ప్రతిపాదన అణ్వస్త్రాలను, ఇతర మారణాస్త్రాలను సముద్రగర్భాను కలుషితం చెయ్యకుండా చూడాలంటూ ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రతిపాదన ధోరణిలోనే వుంది.

అయితే రష్యా సముద్ర గర్భాన్ని సైనిక చర్యలకు ఏమాత్రమూ వినియోగించకుండా నిషేధించాలన్నది.

అమెరికా, బ్రిటిష్ అధికారులు యిది ఒడంబడికకు సాధ్యంకాని ప్రతిపాదన అన్నారు.

రాకెట్ విధ్వంసక అస్త్రనిర్మాణ ప్రయత్నం

వాషింగ్టన్, మార్చి 23: రాకెట్ విధ్వంసక అస్త్రాల నిర్మాణానికి నిర్ణయించినందుకు, వియత్నాంలో యుద్ధం నివారించలేకపోయినందుకు ప్రెసిడెంట్ నిక్సన్ ప్రభుత్వాన్నిసెనేట్ నిరాయుధీకరణ ఉపసంఘ సమావేశంలో పెక్కు మంది తీవ్రంగా విమర్శించారు.

రాకెట్ విధ్వంసక అస్త్రాల నిర్మాణాన్ని సమర్థిస్తూ రక్షణమంత్రి మెల్విన్ ఆర్. లెయిర్డ్ ప్రసంగించిన ఈసమావేశం టెలివిజన్‌లో ప్రసారం చెయ్యబడింది.

ఆయనకు సెనెటర్ జె. విలియం ఫుల్‌బ్రైట్‌కు మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగింది.

సెనేట్ విదేశ సంబంధాల సంఘాధ్యక్షుడు సెనెటర్ ఫుల్‌బ్రైట్ ప్రెసిడెంట్ నిక్సన్ విధానాలను తొలిసారిగా తీవ్రంగా విమర్శించడానికి ఈసమావేశాన్ని వినియోగించుకొన్నారు.

ఏడాదికిందట వియత్నాం సమస్యపై డీన్ రస్క్, ఫుల్‌బ్రైట్‌లమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగిన తర్వాత తిరిగి యిప్పుడు ఆదేవిధంగా ఆయనకు, రక్షణ మంత్రికి మధ్య వివాదం రేగింది.

విశాఖలో రాష్ట్రగృహ నిర్మాణసంస్థ శాఖ

మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 23: విశాఖలో గృహ నిర్మాణ సౌకర్యాలను ఇతోధికంగా అభివృద్ధి చేసే నిమిత్తమై విశాఖలో ఉన్న టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు సంబంధం లేకుండా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ శాఖను ఒకటి విశాఖలో ఏర్పాటు చేయవలసిందిగ గత రాత్రి యిక్కడ జరిగిన సమావేశంలో స్థానిక మునిసిపల్ కౌన్సిల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని శ్రీ సింగవరపు సూర్యారావు ప్రతిపాదించారు. ఈ బృహత్తరపని వెంటనే అమలు జరగడానికి రీజీ అభివృద్ధి అధికార సంస్థ నగరానికి ఒక ప్రత్యేక శాఖ సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన మరొక తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది. విశాఖలోని లేక్ ఫ్యాక్టరీ, నేవీ, షిప్ యార్డ్, హిందుస్థాన్ షిప్‌యార్డ్ వంటి పరిశ్రమలలో ఉన్న ఉద్యోగులకు గృహవసతిని కల్పించాలని, విజయవాడ, గుంటూరు పట్టణాలలో వలె ఈ మునిసిపాలిటీకి కూడ ఒక డిప్యూటీ కార్యదర్శిని వెంటనే నియమించాలని కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది.

మాధవధారలో వనసీమ అభివృద్ధి చేసి అందమైన ఉద్యానవనంతోపాటు వినోదయాత్రా కేంద్రం గాను అక్కడ ఒక జంతు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని, పట్టణంలోని అనేక ముఖ్య ప్రాంతాలలోని పార్కులను అభివృద్ధి పర్చాలని, ఇందు కనుగుణంగా తగిన సిబ్బందిని అధికారిని నియమించాలని కౌన్సిల్ కోరింది. ఈ తీర్మానాన్ని మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎస్ అబ్బాస్ ప్రతిపాదించగా కౌన్సిల్ ఆమోదించింది.

శ్రీ ఎన్ ఎస్ ఎన్ రెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడ కౌన్సిల్ ఆమోదించింది. పట్టణంలో ఆటో రిక్షాలను ప్రవేశపెట్టాలని కౌన్సిల్ కోరింది. ఇక్కడ మునిసిపల్ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ మీర్జా అన్వర్ బేగ్‌ను ఆయన కృషి దృష్ట్యా యిక్కడే వుంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించాలని శ్రీ ఎం. ఎస్. శాస్త్రి తొలుత కోరారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. వి. రమణ అధ్యక్షత వహించారు. (ప్రభ)

వర్జీనియా పొగాకు రైతుల దుర్భర స్థితి

కేంద్రమంత్రులు శ్రీభగత్, శ్రీ జగజ్జీవన్‌రాంలకు ఆంధ్రప్రతినిధివర్గం వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు నేడు ఇక్కడ విదేశ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగజ్జీవన్‌రామ్‌లను కలుసుకొని వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారుల దుర్భర పరిస్థితిపై వినతి పత్రాలు సమర్పించారు.

కొనుగోలుదారు లేక భారీ ఉత్పత్తి నిల్వలు పేరుకొనిపోతున్నవని వారు మంత్రులకు తెలియజేశారు. పదిరోజులలోపున ప్రభుత్వం ఈ నిల్వలను స్వాధీనం చేసుకొనజాలకపోతే మొదటి రెండు గ్రేడుల ఎఫ్. సి. వి. పొగాకు చెడిపోగలదని వారు అన్నారు.

ఈ విషయంలో తాను చేయగల సహాయాన్ని గూర్చి పరిశీలించగలనని శ్రీ భగత్ ఈ ప్రతినిధివర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

టీ బోర్డు, కాఫీబోర్డులవంటి పొగాకు బోర్డు ఒకటి నెలకొల్పడానికిగల అవకాశాలను గూర్చి తాను పరిశీలించగలనని శ్రీ జగజ్జీవన్‌రామ్ హామీ ఇచ్చారు.

ఈ ప్రతినిధివర్గంలో కొందరు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు కలుసుకొని వంశధార, వసనసందివాడ ప్రాజెక్టులను చతుర్థ ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరారు. (మ. వి.)

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ షష్ఠి,
1969 మార్చి 24 సోమవారం
శుద్ధషష్ఠి ప 2—03 వరకు
రోహిణి ఉ 4—22 వరకు
వర్జ్యం ఉ 7—38 మొ. 9—22 వరకు
రాత్రి 10—29 మొ. 12—15 వరకు

గ్రహబలం

25-3-69 మంగళవారం

చైత్ర శుక్ల సప్తమి పగలు సుమారు 4గం: వరకు మృగశిర నక్షత్రం సౌభాగ్యనామ యోగం. సా: 4 గం. లోపుగా ప్రయాణాలకు నూతన కార్యాలకు, పెట్టుబడులకు మంచిది కాదు. వర్జ్యం దుర్ముహూర్తం గమనించాలి.

మేషం:—శ్రమ అధికంగావుంటుంది. విశ్రాంతి వుండదు. అయినా పట్టిన పట్టు విడువరు. మీ సాహసం మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. ప్రయత్నాలు విజయవంతంగా సాగుతాయి. కీర్తి వ్యాపిస్తుంది. సంఘంలో గౌరవం ఏర్పడుతుంది.

వృషభం:— అచంచలమైన ధైర్య సాహసాలతో ఘన విజయాలు సాధిస్తారు. కళాప్రవర్శన దర్శనం చేయవచ్చు. దైవ పుణ్యకార్యాలు నెరవేరుస్తారు. ఖర్చులు భరిస్తారు.

మిథునం:—శత్రుజయం, వ్యవహార విజయం, వృత్తి వ్యాపార మూలక లాభం ఆరోగ్యాభివృద్ధి మీ ప్రయత్నాలు నిరాటంకంగా కొనసాగుతాయి ఆలోచన తప్పదు.

కర్కాటకం:—మీ పేరు ప్రతిష్ఠలకు భంగం రాని విధంగా నడుచుకోండి ప్రయాణాలు చేయవచ్చును. ప్రయాణాల రాకుండా జాగ్రత్తలతో మెలగండి. వస్తువులుపోవచ్చు కూడా.

సింహం:—ధనముకూడబెట్టవలెననే కోరిక అధికంకావచ్చు. ఎదుటివారి దృష్టిలో లోభులుకాకండి. ఇంట బయట ఆటంకాలున్నా యత్న సాఫల్యం— వృత్తిలో ఆదాయం.

కన్య :—మీర లేకపోయినా ఒకరినడగరు. మీ పరాక్రమం సాహసం సాధించిన విజయాలే మీకుచాలు. సోదర వర్గానుకూలత, శ్రమానంతర కార్య సాధన.

తుల:—భావి జీవిత వ్యవహారములను గూర్చి తీవ్రాలోచనా పరులు కావచ్చు. ఇందుచే నిద్రాభంగం. అలసట. ఆరోగ్యలోపం ఏదురు కావచ్చు. ధనచింత తప్పదు..

వృశ్చికం:— అన్నీ వున్నా, మానసికంగా ఆందోళన తప్పదు. దేనికీ లోటురాదు మీ ధైర్యమే మీకు రక్ష. అయితే వృథా ప్రయత్నాలు వద్దు. గౌరవం తరగదు.

ధనుస్సు :—మీ వృత్తి ఉద్యోగాల వేళ్ళప్రకారం సాగవు. కాని లాభం లేకపోయినాఖర్చుల భారం భరించక తప్పదు. పలుకుబడి దుర్వ్యయం కానీకండి దైన్యంవల్ల ఒరిగేదేమిటి?

మకరం:—స్థిరాస్తి మూలక లాభం. వ్యాపారాభివృద్ధి. శత్రు జయం, యత్నకార్యానుకూలం సాహసంతో కూడిన మీ వ్యవహారాల విజయవంతం అవుతాయి.

కుంభం:—విజ్ఞాన శాస్త్రజ్ఞులకు నూతన భావ పరంపర వృత్తి వ్యాపారములందు ఉద్రేక వాతావరణం అయినా మీధాటికి ఎవరూ తట్టుకోలేరు విజయ సిద్ధి.

మీనం: ఆదాయం రాకపోవదు. ఖర్చు తప్పనూ తప్పదు. కొందరికి ఆకస్మిక అదృష్టలాభాలు ప్రాప్తించవచ్చు. ఇంటబంధు మిత్రులతో కాలక్షేపం.

బోనస్ సవరణ బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 23 : కంపెనీలకు రాబడి పన్నుచెల్లింపులో వచ్చేరిబేట్ మొత్తాన్ని కూడా బోనస్ లెక్కలలో చేర్చి పనివారలకు ప్రయోజనం చేకూర్చడానికి ఉద్దేశించిన బోనస్ సవరణ బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది. బిల్లుపై చర్చ సందర్భంలో ఇటు యజమానులు, అటు పనివారల ప్రతినిధులు ఉభయులూ కూడా బోనస్ చెల్లింపునకు సంబంధించిన పథకాన్ని తమ ప్రయోజనాలకు అనుగుణంగా సవరించాలని వాదించారు.

బోనస్ బిల్లు ఎలా ఆచరించబడుతున్నది ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలని శ్రీ జార్జి ఫెర్నాండెస్ చేసిన సూచనలను కార్మిక మంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాతీ ఆమోదించారు. అయితే, దీనికై ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు మంత్రి అంగీకరించలేదు. ఈ బిల్లు లక్ష్యాలను అందులోని సాధక బాధకాలను శ్రీ హాతీ వివరించారు.

ఉదాహరణకు ఒక కంపెనీ రు. 30 లక్షలు లాభం సంపాదించి, అందులో రు. 15 లక్షలు రాబడి పన్నుక్రింద చెల్లించినట్లయితే, చట్టం ప్రకారం రు. 9 లక్షలు పనివారలకు బోనసు క్రింద చెల్లించాలి. అంటే రాబడిపన్ను పోను లాభంలో 60 శాతం బోనస్ క్రింద చెల్లించాలన్నమాట.

కాని, ఒక కంపెనీ నికర లాభంనుంచి గాక మొత్తం లాభంనుంచి ఈ రు. 9 లక్షల సొమ్మును తీసివేయడం ద్వారా ఆదాయం పన్నును మదింపు చేసుకున్నట్లయితే, రు. 21 లక్షలు రాబడి మీదనే అది పన్ను చెల్లించవలసి ఉంటుంది. రాబడి పన్ను మొత్తం అప్పుడు రు. 10.5 లక్షలు మాత్రమే అవుతుంది. అంటే ఈ రకమైన మదింపు ద్వారా రాబడి పన్ను లెక్కలలో సదరు కంపెనీ రు. 4.5 లక్షల మొత్తాన్ని ఆదా చేసుకోగలుగుతుంది.

మధ్యంతర ఎన్నికలకుపిదప కాంగ్రెస్ నాయకుల పాత్ర

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెంగుళూరు, మార్చి 23: మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో మధ్యంతర ఎన్నికలకు పిమ్మట మంత్రివర్గ నిర్మాణంలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్వహిస్తున్నపాత్రను లోక్‌సభలోని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది నేడు పత్రికా ప్రతినిధులనవమావేశంలో విమర్శించారు.

పార్టీలనుంచి వైదొలగేవర్గతిని విరమించాలన్న అన్ని పార్టీల అభ్యర్థనను ఒక ప్రక్క సమర్థిస్తూనే కాంగ్రెస్ నాయకులుపార్టీనుంచి తప్పుకొనే వారిని ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. వారు ఆ విధంగా మధ్యప్రదేశ్‌లో చేశారని, సుస్థిర మంత్రివర్గాన్నిస్థాపించాలని చెబుతూ కాంగ్రెస్ ఈ పనిచేస్తున్నప్పటికీ యిది నెరవేరదనీ ఆయన అన్నారు.

పార్టీలనుంచి నిర్గమించే పద్ధతిపట్ల దేశంలోనే అన్ని రాజకీయ పక్షాలు ఆందోళన చెందుతున్నవని, ఈ విషయమై కమిటీ అందజేసిన నివేదికను పార్లమెంటు చర్చించాలని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో కాంగ్రెస్ నాయకుల నిర్వహిస్తున్న పాత్రను బట్టి వారు తిరిగి అధికారానికి రావడానికి "అవకాశ వాదులతో" పొత్తుకు తాపత్రయ పడుతున్నారనే సంగతిని స్పష్టీకరించిందని, యితర రాజకీయ పక్షాలకు కూడ అధికారాన్ని చేరవడం కోసం ఈ అపమార్గాన్నిఅనుసరించడానికే ప్రోత్సహించవచ్చునని ఆయన అన్నారు.

ఆంధ్ర తెలంగాణా ప్రజలమధ్య విభేదాలపై నిష్పాక్షిక ట్రిబ్యునల్

మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు సూచన

హైదరాబాద్, మార్చి 23:—ఆంధ్ర తెలంగాణావిభేదాలను క్షుణ్ణంగా పరిశీలించి, లోతుగా అవగాహన చేసుకొని, ఆ విభేదభావ మూలకారణములను తొలగించు నిమిత్తం ఒక నిష్పాక్షికమైన ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయడం అవసరమని మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు సూచించారు.

శోత్బజన సమూహంతో క్రిక్కిరిసి పోయిన ఆంధ్ర సారస్వత పరిషన్మందిరంలో ఏర్పాటు చేయబడిన 'ఖాసాఫోరం'ను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ సుబ్బారావు ఆంధ్ర తెలంగాణా ప్రాంతముల మధ్య యిప్పటి విభేదాలను, వాని మూలాకారణాలను, సమైక్య ఆంధ్రప్రదేశ్ భవిష్యదభివృద్ధికై వాని ప్రభావమును తమ అమోఘ మేధా వైశిష్ట్యంతో విశ్లేషించి సభ్యులకు కరతలామలకం చేశారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతములు రెండూ క్షీరనీరన్యాయంగా కలిసిపోయి, సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా కొనసాగవలసిన అనివార్యమైన ఆవశ్యకతకు ఉగ్గడిస్తూ శ్రీసుబ్బారావు యింకా యిలా అభిభాషించారు: "ప్రభుత్వం అశ్రద్ధవలన, పాలుమాలికవలన తెలంగాణాకు కొన్ని అన్యాయాలు జరిగి వుండవచ్చు. కాని తెలంగాణా ప్రాంతీయ సంఘమూ, తెలంగాణా నాయకులు యిన్నేళ్ళుగా పెదవి విప్పకపోవడం వల్ల అసలు సమస్య మరిన్ని పీటముళ్ళు పడి క్లిష్టతరమైనది.

"ఆంధ్రేతర హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షత క్రింద ఏర్పాటైన నిష్పాక్షిక నిపుణుల సంఘం ఒకదానిని నెలకొల్పాలి. సుప్రీంకోర్టు యింకా తీర్పు యివ్వలేదని విషయాన్ని గుర్తుంచుకుని, ఆంధ్రులకు అనవసరమూ, అకారణములైన చిక్కులు, యిబ్బందులు కలుగనివిధంగా యీ నిపుణుల సంఘం ఒప్పందాల అమలుకు సాధనోపాయాలను సూచించాలి.

"విద్యార్థులు ప్రత్యేక తెలంగాణాకోసం ఆందోళనాత్మక పద్ధతుల ననుసరించడం చాలా శోచనీయం.

ఉభయ ప్రాంతాలకు చెందిన నిష్కళంక చరిత్రులైన పెద్దలు, వారి నిజాయితీ, చిత్తశుద్ధి ఎట్టి అనుమానాలకు తావివ్వనిదై ఉండాలి, అన్ని జిల్లాలలోను పర్యటించి, అసలు సమస్యను ప్రజలకు విశదీకరించాలి.

"శాసనసభామందిరం నాలుగు గోడల మధ్య మాత్రమే ప్రజాస్వామ్య తంత్రం నిరుపద్రవంగా పరిపాలించబడగలదని భావించడం కేవలం సంకుచితదృక్పథమే ఏకం. మనిషిజనము నకు పరిగణించలేని నిర్భరాస్వరా దూషిత వర్తమాన సమాజంలో అట్టి దృక్పథం మరీ ప్రమాదకరం.

"నేటి ఉద్రిక్త వాతావరణాన్ని ప్రశాంత పరచి, పరిస్థితిని చక్కబరచడానికి చలనచిత్ర ప్రణాళిక బాగా సహకరిస్తుంది. ఆంధ్రేతర హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతక్రింద నెలకొల్పబడిన నిపుణుల సంఘాన్ని నియమించాలి. ఆ సంఘం నిర్ణీత వ్యవధిలోపల యీ క్రింది అంశాలను పరిశీలించి, తమ నిర్ణీతాభిప్రాయాలను తెలియచేయవలెనను సూచనకూడ తప్పకుండా పరిశీలించదగినది.

నిపుణుల సంఘం పరిశీలించవలసిన అంశాలు: (1) పెద్దమనుషుల ఒప్పందంలోని షరతు లేమిటి? (2) ఈ ఒప్పందం ఎంతవరకు అమలుచేయబడింది? (3) దానిని పూర్తిగా అమలుచేయడానికి కై కొనవలసిన చర్యలేమిటి? (4) ఈ ఒప్పందం అమలుకాకపోవడానికి బాధ్యులెవరు? (5) ఈ ఒప్పందాన్ని లోగడనుండి అమలు చేయడంవల్ల నష్టపడినవారి కష్టములను తొలగించుటకు ఎట్టి చర్యలు తీసుకోవాలి? (6) ఆంధ్ర తెలంగాణా ప్రాంతీయుల న్యాయమైన హక్కులను సమరసంగా సమన్వయించగల క్రొత్త పథకాన్ని సూచించడం.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన చాలా వాస్తవమైనదనీ, యీ ఆందోళనను ప్రతి ఒక్క తెలంగాణీయుడు పూర్తిగా బలపరుస్తున్నాడనీ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫిజిక్సు విభాగం అధిపతి శ్రీ రావాడ సత్యనారాయణ అన్నారు.

శ్రీ సుబ్బారావు తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"సమైక్య ఆంధ్రప్రదేశ్‌కోసం సర్వస్వాన్ని త్యజించి, కష్టించిన పెద్దల సంతతివారు తమ ఆశలు, ఆకాంక్షలు ఫలించకపోవడంవల్ల ఏర్పడిన నిరాశా నిస్పృహల ఫలితమే నేటి ప్రత్యేక తెలంగాణా వివాదం."

"ఆంధ్రప్రదేశ్ ప్రథమ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయు అదృష్టం పట్టిన భాగ్యశాలిని నేను. ఆంధ్రప్రదేశ్ ఆవతరణ పూర్వదినంనాడు కొన్ని తరాలుగా తాను ఎన్నో త్యాగాలుచేసి, కొనసాగించిన కృషిఫలించడం వల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులు ఆనందపరవశులై పరవళ్ళు త్రొక్కిన దృశ్యం నేటికీ నా కన్నులముందాడుచున్నది.

"అఖండ గోదావరి మహా ప్రవాహ మధ్యంలో మింటినుండి కొండ విరిగిపడడంవల్ల, ఆ ప్రవాహం రెండు చిన్న పాయలుగా విడిపోవడమూ, అలా విరిగిపడిన కొండను త్రవ్వి వేయడంవల్ల ఆ రెండు పాయలు తిరిగి ఏకమై అఖండ మహా ప్రవాహంగా రూపొందడమూ ఆ సందర్భంలో నా కన్నుల ముందాడినవి. ఈ అడ్డంకి తొలగిపోయిన తరువాత యీ మహానదీ పుణ్యోదకాల సర్వస్వము ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిఅంగుళము మేరబంగరువును పండించగలదని అనిపించినది. ఆంధ్రప్రదేశ్‌కు గల అపారమైన ఖనిజ సంపత్తి, సహజవనరుల దృష్ట్యా యీ ఉత్సాహ సంరంభములన్ని నిర్మాణాత్మక క్రియాకుల్యాల ద్వారా సద్వినియోగపరచబడగలవని ఆశించాను. 1958లో నేను ఢిల్లీ వెళ్ళిపోయాను. కాని అక్కడనుండి కూడ రాష్ట్ర అభివృద్ధిని, వికాసాన్ని కొంత ఆసక్తితో, మరికొంత జంకుతో ప్రతిక్షణం గమనిస్తూనే ఉన్నాను.

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటికి తెలంగాణా బాగా వెనుకబడిన ప్రాంతం. ఆంధ్రులు అధిక సంఖ్యలోగల మంత్రివర్గం ఆ ప్రాంతానికి న్యాయం చేయజాలదను భయ సందేహాలు అప్పట్లో కలిగినవి. అది హేతువుగా తెలంగాణాకు కొన్ని ప్రత్యేక రక్షణలిస్తున్న ఒక పెద్ద మనుషుల ఒప్పందం కుదుర్చుకొనడమైనది.

"పైన పేర్కొనబడిన పెద్ద మనుషుల ఒప్పందం అమలుకాలేదను అభిప్రాయమే నేటి అశాంతికి ముఖ్య కారణం. ఈ దోషాన్ని వారి కంటగట్టాలని వీరు వీరి కంటగట్టాలని వారూ ప్రయత్నిస్తున్నారు.

సహకారసంఘాలకు ఎక్కువ నిధులు

శ్రీ గురుపాదస్వామి ప్రకటన

హైదరాబాద్, మార్చి 23: 'నాల్గవ పంచవర్ష ప్రణాళికలో సహకారసంఘాలు తమ బాధ్యతలను ఇంకా బాగా నిర్వర్తించేందుకు వీలుగా వాటి కొరకు ఎక్కువ నిధులను సమకూర్చడం జరుగుతుందని కేంద్రసహకారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడు చెప్పారు.

ఇక్కడకు సమీపంలో రాజేంద్రనగర్ వద్ద సహకార శిక్షణ కళాశాలలో శిక్షణపొంది వెళుతున్న వారిని ఉద్దేశించి వీడ్కోలు ప్రసంగం చేస్తూ మంత్రి ప్రభుత్వం సమకూరుస్తున్న నిధులు చాలవని ప్రభుత్వానికి తెలుసునని, అందుచేత ప్రభుత్వం సమకూర్చే నిధులుగాకుండా, సహకార సంఘాలు తమంతతామేఅదనపు నిధులను సమీకరించుకోవాలని అన్నారు. ఈ అదనపు ధనంతో సంఘాలు తమ శిక్షణ, విద్యా కార్యక్రమాలను విస్తృతపరచుకోవాలని ఆయన అన్నారు.

సరియైన యాజమాన్యం కూడా లోపించిందని, ప్రభుత్వం ఈ విషయంపట్ల ఆప్రమత్తతతోనే ఉన్నదని ఆచరణాత్మక శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, వాడకం దారుల సహకార సంఘాలలో ప్రధాన సిబ్బందినినియమించాలని మంత్రి అన్నారు.

ధరలను అదుపులో పెట్టడంలో సూపర్ బజారులు తోడ్పడ్డాయి. 4వ ప్రణాళిక అంతానికి దేశంలో 95 శాతం గ్రామాలలో సహకార పరపతిసంఘాలుఏర్పాటుకాగలవని మంత్రి చెప్పారు.

రాష్ట్ర సహకార మంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి అధ్యక్షతవహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ సి. డి. ప్రసాదరావు కళాశాల నివేదికను చదివారు.

శ్రీ రంగారెడ్డి సూచన

(1 వ పేజీ తరువాయి)

రు 7 కోట్లు ఖర్చు చేస్తుందనీ, పిల్లైత్ఛంకా ఎక్కువఖర్చు చేయగలదని అన్నారు.

ఆర్థికస్థితిగతులపై పరిశీలన

చేనేత పారిశ్రామికుల ఆర్థిక స్థితిగతులపై 'సర్వే' జరిపించవలసినదిగా సహకార సంఘానికి ఆయన సూచించారు. గత 15 సంవత్సరాలుగా చేనేత పరిశ్రమకు ప్రభుత్వం తనకు గల పరిధులలో సహాయం చేస్తున్నదని ఆయన వివరించారు. ఆంధ్ర చేనేత సహకార సంఘంకార్యదర్శి శ్రీ ఆకురాతివెంకటేశ్వరరావుప్రముఖులు సహాయం జయప్రదం కావాలని పంపినసందేశాలు చదివారు.

శ్రీ రంగారెడ్డి ప్రసంగం

శ్రీ పిడతల రంగారెడ్డితన ప్రసంగంలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను వివరించారు. దేశంలో 30లక్షల చేనేత మగ్గాలుకలవనీ, ఒక టెన్సరకోట్ల ప్రజలకు ఈ వృత్తివల్లజీవనోపాధికల్గుతున్నదనీ అన్నారు.

వ్యవసాయంలో మాత్రమేకాక పారిశ్రామికంగా కూడా మన రాష్ట్రప్రగతిని సాధించి నిరుద్యోగ సమస్యను తొలగించాలని అన్నారు. పారిశ్రామికంగా మనం ఇతర రాష్ట్రాలకన్నా వెనుకబడి వున్నామని ఆయన వివరించారు.

గ్రామ సీమలలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ రెండవ స్థానం ఆక్రమిస్తున్నదనీ, రెండ్లక్షలచేనేత మగ్గాలు ఆంధ్రప్రదేశ్‌లో కలవనీ. 30 లక్షలమందికి జీవనోపాధి కల్గుతున్నదనీ వివరించారు.

గత 10 సంవత్సరాలుగా ఆర్థిక సహాయ సన్నాహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పున్నారేగాని కార్యరూపం దాల్చలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

రంగులు, రసాయనిక ద్రవ్యాలు నూలుపై డ్యూటీలు, అమ్మకంపన్నులు వల్ల చేనేతవస్త్రాల ధరలు పెరుగుతున్నాయనీ, మిల్లులు పోటీకి తట్టుకోలేకుండా వున్నాయనీ శ్రీ రెడ్డి అన్నారు. 100కి 25శాతం ధరను తగ్గించడానికివీలున్నదనీ, ప్రభుత్వం నూలుపై రంగులపై సుంకం తీసివేయాలనీ ఆయన సూచించారు. వాస్తవమైన పరికరాలు, చేనేతవారికి - శిక్షణ ఇస్తే చేనేతపరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. రెండవ ప్రణాళికలో రు 4 కోట్ల 20 లక్షలు, మూడవ ప్రణాళికలో రు 3కోట్ల 60 లక్షలు ఈ పరిశ్రమకు ఖర్చు చేశామనీ, పరిశ్రమను పటిష్ఠం చేయడానికి శాసనసభలో శ్రీ ప్రగడ కోటయ్య, శాసనమండలిలో శ్రీ అక్కల కోటయ్య చేస్తున్న కృషిప్రశంసనీయమనీ ఆయన అన్నారు. ప్రభుత్వం మీద కేవలం ఆధారపడి లాభంలేదనీ, ప్రజలు కూడా తోడ్పడాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.

మరమగ్గాల—చేమగ్గాల మధ్య పోటీ

శ్రీ ప్రగడ కోటయ్య(ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యదర్శి) మరమగ్గాలు, చేనేత మగ్గాల మధ్య పోటీ పెరుగుతున్నదనిఅన్నారు: కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న అనిశ్చిత విధానాలవల్ల ఈ పోటీ మరింత క్లిష్టపరిస్థితికి దారితీస్తున్నదనీ, ప్రత్తి దిగుమతులపై డ్యూటీలుపెరుగుతున్నాయనీ, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రంగులు, రసాయనిక ద్రవ్యాలపై పన్నువిధించడంవల్ల పరిశ్రమ దెబ్బతింటున్నదని విమర్శించారు. కొన్నిరాష్ట్రాలలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేటాయించిన ఋణాలు, గ్రాంట్లు తగ్గించడంవల్లసహకారరంగంలోను, ప్రైవేటురంగంలోనూవున్న చేనేతపనివారి స్థితి దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

శ్రీయుతులు అక్కల కోటయ్య, డి. రామకాంతరావు ప్రభృతులు చేనేతపరిశ్రమఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. పిఠాపురం శాసన సభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, చేనేతపరిశ్రమ డైరెక్టర్లు పలువురు హాజరైనారు. విజయదుర్గనాట్యమండలివారిచే మైరావణ నాటకం ప్రదర్శించబడింది. రేపు సాయంత్రం (సోమవారం 7 గంటలకుమహతీ సంగీత కళానవమ్యాల వారిచే లలితసంగీతం, కుమారినేడునూరి జమునారాణి పార్టీ భరత నాట్య కార్యక్రమం జరుగుతుంది. బిజినెస్ మేనేజరు శ్రీ గోపాల సూర్యం తదితర అధికార్లు ఈ ఉత్సవాలు జయప్రదంగా నిర్వహించడానికి కృషి చేస్తారు. ఈ సప్తాహం 30వతేదీ వరకు వుంటుంది.

గురుపాదస్వామి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చేనేత పరిశ్రమ భారీ ఎత్తునవున్నటువంటి కుటీర పరిశ్రమ అనీ జాతీయ ఆర్థిక వ్యవస్థలో అది ప్రముఖస్థానం ఆక్రమిస్తున్నదనీ ఆయన అన్నారు.

గత సంవత్సరంలో ప్రాథమిక సంఘాలు చేసిన ఉత్పత్తి వ్యాపారాన్ననుసరించి రిజర్వు బ్యాంకు చేనేత పరిశ్రమకు నిధులు సమకూర్చుస్తున్నదన్నారు. ఈవిధంగా వారికి లభించే పరపతి అసలు ఉత్పత్తిలో నాలుగవ వంతు వుంటూ. ప్రస్తుత సంవత్సరం ఉత్పత్తు[illegible] సరసమైన నిధులు సమకూరుస్తున్నారు. వ్యాపారం విషయంలో పరపతిని నిర్ణయించేందుకు ఉత్పత్తిలో మూడింట రెండువంతులు సరుకు విక్రయం కావలసివుంటుందనీ, ఒకవేళ అంతకు తగ్గితే పరపతి పరిమితి కూడా ఆనిష్పత్తిలో తగ్గించబడుతున్నదని అన్నారు.

శ్రీ గురుపాదస్వామి గత కొంది సంవత్సరాలనుంచి చేనేతవస్త్రవిక్రయాన్ని ఆశించంతగా పెంచినందుకు అభినందిస్తూ, ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు అవసర సహాయాన్ని అంద జేయ గలదన్నారు.

చేనేత పరిశ్రమకు అధికంగా ప్రోత్సాహం చేయాలని రాష్ట్ర పరిశ్రమల మంత్రి సభ కర్యక్షత వహిస్తూ అన్నారు.

శ్రీ బి. శ్రీరాములు స్వాగతం చెప్పారు. సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ హాజరు కానందున ఆయన భార్య చేనేత వస్త్ర విక్రయాలకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ శ్రీశైలం వందన సమర్పణ చేశారు.

ముఖ్యమంత్రి పర్యటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మార్చి 27 న కాకుండా, మార్చి 25 న ఢిల్లీకి వెళ్ళి తిరిగి 28 న ఇక్కడకువస్తారు.

100 క్వింటాళ్ల ఆహార ధాన్యాల స్వాధీనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : చిత్తూరు, అనంతపురం జిల్లాలలో క్రిందటి వారం ప్రారంభంలో సివిల్ సప్లయిస్ శాఖ విజిలెన్సు విభాగం వారు జరిపిన దాడులలో 30 మంది అరెస్టయ్యారు. రు. 12 వేలు విలువ చేసే 100 క్వింటాళ్ల ఆహార ధాన్యాలు స్వాధీనం అయ్యాయి.

వాక్ఫుబోర్డుల సవరణబిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 23: రాష్ట్రపతి ఆర్డినెన్స్ స్థానే, వాక్ఫు బోర్డులకు సంబంధించిన ప్రా ఒట్టాన్ని రెండేళ్ళు పొడిగించుతున్న సవరణ బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించింది.

సుదీర్ఘ పోరాటానికి అరబ్ రిపబ్లిక్ సన్నాహం

కయిరో, మార్చి 23:—ఇజ్రేల్ ఆధీనంలోగల ఆక్రమిత ప్రాంతాల విముక్తికై సుదీర్ఘసాయుధ పోరాటానికి సమైక్య అరబ్ రిపబ్లిక్ తన యావత్‌శక్తి సంపదలను సమాయాత్తం చేస్తున్నట్లు ఇక్కడి పరిశీలకులవల్ల తెలుస్తున్నది.

సిరియా, ఇరాక్‌లలో ప్రత్యర్థి బాత్‌పార్టీ వర్గాల మధ్య రాజీ కుదరడంతో సిరియాలోకి ఇరాన్ సేనలు ప్రవేశించే వీలు కలిగి అరబ్ తూర్పురంగాన్ని పటిష్ఠం చేయడానికితోడ్పడింది.

ఈ సమస్య రాజకీయ పరిష్కారం కోసం విసిగి వేసారిన అరబ్‌లు ఇపుడు, ఇజ్రేలీ ఆక్రమిత ప్రాంతాల విముక్తికి తామే స్వయంగా రంగంలోకి దూకాలని నిర్ణయించుకున్నారు.

ఈ వారారంభంలో వాషింగ్టన్ తాను 120 మంది ఇజ్రేలీ పైలట్లకు అత్యంతాధునికమైన ఫాంటమ్ జెట్ విమానాల వినియోగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో, ఈ సమస్య రాజకీయ పరిష్కారంపై అరబ్‌లు పెట్టుకున్న ఆశలు అడియాశలైనవి. పశ్చిమాసియా సమస్య విషయంలో నిక్సన్ ప్రభుత్వం కూడా జాన్సన్ విధానాన్నే అనుసరిస్తున్నట్లు అరబ్‌లు భావిస్తున్నారు.

ఆక్రమిత ప్రాంతాలనుంచి వైదొలగాలన్న భద్రతాసంఘం ఆదేశాన్ని ఉల్లంఘించిన ఇజ్రేల్‌కు అమెరికా ఫాంటమ్ జెట్ విమానాలను విక్రయించి, పైలట్లకు శిక్షణగరపడంవల్ల అరబ్ ప్రాంతాలనుఅంటిపెట్టుకొనివుండడానికి దోహదం చేయడమేనని వారి వాదన.

ఇదిలా వుండగా మాస్కోలో అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ మురాద్‌ఘాలెబ్ పశ్చిమాసియా పరిస్థితిపై సోవియెట్ అభిప్రాయాలను తెలుసుకొని నేడు కయిరోకు వచ్చారు. ఆయన మాస్కోలో శ్రీ కోసిగిన్‌తో చర్చలుజరిపారు.

దండి సత్యాగ్రహ పథంలో విద్యార్థుల శ్రమ యజ్ఞం

సూరత్, మార్చి 23 : చరిత్రాత్మకమైన దండి ఉప్పు సత్యాగ్రహ యాత్ర సందర్భంగా జాతిపిత గాంధీజీ 39 సంవత్సరాల క్రితం నడిచిన మార్గంలో 27 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించే కార్యక్రమాన్నిగుజరాత్ పాఠశాలలవిద్యార్థులు నిన్న విజయవంతంగాపూర్తి చేశారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ఇతరప్రముఖ నాయకులు, నిన్న సూరత్ జిల్లాలోని అచారన్ గ్రామం వద్ద ఈ రహదారిని తిలకించి, విద్యార్థులు శ్రమయజ్ఞం ద్వారా పవిత్రమైన ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తిచేసినందుకు వారిని అభినందించారు.

ఈ రహదారి నిర్మాణంలో విద్యార్థులు ప్రదర్శించిన స్వచ్ఛంద సేవాభావం, ఈ రహదారి అవతరణకై ప్రజలు ముందు వచ్చి తమ భూములను విరాళంగా ఇవ్వడం గాంధిజీ పట్ల భారత ప్రజల భక్తి ప్రపత్తులను అభివ్యక్తం చేయడమే గాక, శాశ్వత జీవన విలువలను భారత ప్రజలు నేటికీ శిరోధార్యంగా పరిగణిస్తున్నారన్న విషయాన్ని చాటి చెప్పుతున్నవని శ్రీ హితేంద్ర దేశాయి అన్నారు. ప్రజలు ప్రత్యేకించి యువజనుల సహకారంతో భారత దేశం తన అభ్యుదయ యాత్రలో ఎంతటి చిక్కు ఎదురైనా అవలీలగా వాటన్నింటిని అధిగమించి ముందుకు సాగిపోగలదని ఆయన అభిభాషించారు.

గాంధి మహాత్ముడు నాడు సాగించిన దండి సత్యాగ్రహ యాత్ర బ్రిటిష్ సామ్రాజ్యం పునాదులను గజ గజ లాడించడమే కాక, ప్రజల హృదయంలో ఎటువంటి చెరుగని ముద్ర వేసినదీ శ్రీ దేశాయి ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చినారు.

మద్యనిషేధ మండలి

పాట్నా, మార్చి 23 : అఖిల భారత మద్య నిషేధ మండలి మిగిలిన నిర్మాణాత్మక సంస్థల సహకారంతో త్వరలో దేశవ్యాప్తంగా మద్య నిషేధాన్నిబలపరుస్తూ ప్రచారోద్యమం నడుపనున్నది.

సౌత్ సెంట్రల్ రైల్వే

మహబూబాబాద్ వద్ద నం. 1, 2 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఆపుట

26-3-69 నుంచి నం. 1, 2 గోల్కొండ ఎక్స్‌ప్రెస్సులు ఒక నెల వరకు ప్రయోగాత్మకంగా దిగువ టైమింగుల ప్రకారం మహబూబాబాద్ వద్ద ఆగును.

		26—3—69 నుంచి 31—3—69 వరకు	1—4—69 నుంచి
నం. 1. అప్ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ మహబూబాబాద్		సా 9—9	9—19
నం. 2.	డిటో	19—14	19—27

పై కారణములవల్ల ఖాజీపేట — డోర్నకల్ సెక్షన్‌మీద ఈ బండ్ల టైమింగులలో కొద్దిమార్పులు జరుగును.

వివరములు ఆయా స్టేషన్ మాస్టర్లనుంచి తెలుసుకొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు, సికింద్రాబాద్—25.



ప్రధానమంత్రి సూచించిన అభ్యర్థిని గవర్నరుగా పశ్చిమబెంగాల్ మంత్రివర్గం అంగీకరించే అవకాశం—వార్త



సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషము

మీరు పుట్టిన తేది లేక పేరును బట్టి సంఖ్యాశాస్త్ర రీత్యా పూర్తి జీవిత ఫలములు ఉచితంగా పంపబడును. పోస్టు అండ్ ప్రింటింగ్ ఖర్చుల నిమిత్తము రు1—50పంపండి బృహస్పతి పబ్లికేషన్స్, రాజమండ్రి—1.

WANTED

మంచి జీతమునిచ్చే—రేడియో మెకానిక్స్ టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములకు అర్హతపొందుటకై — వివరాలకు 50 పైసలు పంపండి.

I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

MEDICAL

వైద్య రిజిస్ట్రేషను పంజాబు బోర్డులో హోమియో పతి డాక్టర్ రిజిస్ట్రేషను గురించి ఉచిత ఫోగ్ నాకు వ్రాయండి

Punjab Academy Fazilka (Punjab)

కావలెను

100% టెరిలిన్ షర్టు పీసులు, పాంటు పీసులు, చీరలకు కమీషన్ లేదా నెలకు రు 225 నుంచి రు.495 జీతంపైన ఏజంట్లు కావలెను.

షరతులకు ఫుల్‌స్కేలు పోడవుకాంపి లకు వ్రాయండి.

SHAKTI AGENCIES (APV), Qutab Road, Delhi-6

—

డిపెన్ ఆర్టు చీరలు, టెరిలిన్ సూటింగులు, రెడిమేడ్ దుస్తులు, శాలువలు, నిలాన్ సాక్సు వగైరాలకు ఆర్డరు సేకరించుటకు మంచి కమీషను పీదగాని, నెలకు రు. 650—జీతం పీదగాని సేల్స్‌మన్ కావలెను. శాంపిల్సుకు వ్రాయండి

FOREIGN AGENCIES (66), Box 1456, Delhi-6.

టెండరు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

No A. IV(I)/8473/68/13-3-69

ఆంధ్ర యూనివర్సిటీ కాంపస్‌లో స్పెన్సు, టెక్నాలజీ డిపార్టుమెంటుకు బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుచే 19.4.69 సా. 4గం. వరకు కోరడమైనది. ప్లానులతో షెడ్యూల్సు స్పెసిఫికేషనులు, వాటి ఖరీదు క్రింద రు 25 — చెల్లించి గరఖాస్తు మీద రిజిస్ట్రారు నుంచి పొందవచ్చును.

జె.ఎస్ శాస్త్రి

అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్

టెండరు నోటీసు

ఉప్పూరుపాలెము గ్రామ పంచాయితీ

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా ఉప్పూరుపాలెము గ్రామపంచాయితీ సిరి ఇనాం 1969—70వ సంవత్సరమునకు పిడికిలములు హెరిగించుటకు కావలసిన తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుటకు తే. 29—3—69 సాయంత్రము గం. 3—00టల వరకు సీలువేయబడిన టెండర్లు ఈ క్రింది సంతకము చేయబడిన వారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం.3—30 టలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు పెట్టువారు రు. 50/—లు డిపాజిట్టు చెల్లించవలయును. నిర్ణయించిన డిపాజిట్టు చెల్లించని టెండర్లను నిర్ణీత కాలములో రాని టెండర్లను స్వీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) కె. గురవయ్య

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

—

ఖమ్మం మునిసిపాలిటి

ROC. No 4719/E/68 Dt. 21-3-69

ఖమ్మం మున్సిపాలిటీలో యీ దిగువ సుదహరించిన పనిని చేయుటకుగాను సీల్డు టెండర్లు రిజిష్టర్డు మున్సిపల్ కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. సదరు టెండర్లను ఖమ్మం మున్సిపల్ ఆఫీసులో 26—3—69 సాయంత్రము 4 గంటలలోపున శక్రటరీ గార్కి ఎర్నెస్టు మని డిపాజిట్టుతో అందజేయవలయును. టెండరు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరయిన కంట్రాక్టర సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలమందు డబ్బుకట్టి మున్సిపల్ యింజనీరు ఆఫీసు నుండి 22—3—69 నుండి25—3—69 వరకు పొందవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవలయును.

1. షాపులు నాల్గు మార్కెట్ ఏరియాలో కట్టుట.
   పని సుమారు విలువ. రు. 24,500 —
   ధరావతు రు. 613—00
   టెండరు ఫారము ఖరీదు 5—15
   కంట్రాక్టు విధానము కె—2
   పనిపూర్తిచేయు గడువు: 30.6.69
   (30—4—69 వరకు 50% మిగిలినది 30—6—69.)

యస్. జె. సుందరరావు,

మున్సిపల్ శక్రటరీ.

అమ్మకము

వినుకొండ తాలూకా, కొప్పుకొండ, గణేశుపాలెం హెచ్.వో. వద్ద యాత్రి యుకరములు ప్లాట్లు — ఎస్ ఎస్. కాలవ క్రింద ఇరిగేషన్ సౌకర్యములు కలిగి యెకరం రు 1000 — పాట లేటు వంతున అమ్మకానికి దొరకును. కల్‌వర్ చౌదరి,బేగంపేట,హైదరాబాద్ 16.

ప్రకటన

స్వదేశీపాంట్సు, షర్టింగులు, శాలువలకు తిరిగేవేళలో ఆర్డర్లు బుక్‌చేసి రు 300 — లేదా ఎక్కువ కమీషను ఆర్జించండి. ఫ్రీశాంపిల్సుకు వ్రాయండి.

SUDESH TEXTILE MILLS, LUDHIANA

కావలెను

ఆర్టు సిల్కు, చీరలు, టెరిలిన్ షర్టు, పాంట్ పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— పీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌పీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత వరతులకు, పూర్తి వివరాలకు శాంపిల్సుకు వ్రాయండి.

ARVIND AGENCIES (APV-44), P O Box 1408, Delhi-6

వేలం ప్రకటన

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ, గుంటూరు జిల్లా

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకా కోటప్పకొండ గ్రామములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానము తరఫునచే 1969 మహాశివరాత్రి ఉత్సవములకు సమర్పించబడిన ఈ క్రింద కనుపరచిన తూకముగల పుట్టు వెంట్రుకలు 10.4.69 తేది మధ్యాహ్నం 2 గంటలకు నరసరావుపేటలో వున్న బరన్‌పేటలో వున్న కోటప్పకొండ దేవస్థానం ఆఫీసు వద్ద సదరు దేవస్థానం వంశపారంపర ధర్మకర్తగారు, గుంటూరు జిల్లా హిందూ దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరుగార్ల సమక్షమున బహిరంగ వేలములో విక్రయించబడును. సదరు పాటయందు పాల్గొనదలచినవారు రు1000 డిపాజిట్టు చెల్లించి పాటయందు పాల్గొనవలెను.

వసతి: 1378 4" నుండి 8" 8" అం. 16" 16 అం పైన

1969 సం. వరుసగా సుమారు: 58—00 కేజి 34 కే 300 గ్రా. 20కే 500 గ్రా.

డిపాజిట్టు రు. 1000—00

1968 సం.తో సుమారు

తాలిపికాదకికి 1½ కేజి 0—500గ్రా.

షరా:—(1) పాటసంతులు యితర వివరములు నర్సరావుపేటలో వున్న బరన్ పేటలో వున్న కోటప్పకొండ దేవస్థానం మేనేజరుగారి ఆఫీసులో తెలుసుకోవలెను.

(2) సదరు వెంట్రుకలు పాటకొరకు మరల తూకములు వేసి పాట పెట్టబడును.

ధర్మకర్త

నరసరావుపేట టి. వెంకటనారాయణ

21.3.69 కోటప్పకొండదేవస్థానంమేనేజరు.

టెండరు

నెల్లూరు మునిసిపాలిటి

గ్రెయిలరుతో ఒక ట్రాక్టరు, ఒక లారీ సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు నిర్ణీత పారములో నెల్లూరు మునిసిపాలిటి సెక్రటరీకి 9—4—69 సా. 4గం. వరకు చేరులాగున కోరడమైనది. టెండర్లు పెట్ట దలచినవారు ధరావతు సొమ్ము రు 1000— నెల్లూరు మునిసిపల్ ట్రెజరీలో 7.4.69 వరకు చెల్లించి సదరు రశీదు టెండరుకు జతపరచవలెను. షరతులతో టెండర్‌షెడ్యూలు రు 2— నెల్లూరు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 7.4.69 వరకు నెల్లూరు మునిసిపల్ ఆఫీసు నుంచి పొందవచ్చును. టెండర్లు 9.4.69 సా. 4—30 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవడమగును.

(సం) వి. జయరాం

సెక్రటరి.

—

రాజమండ్రి మునిసిపాలిటి

Roc. No. E 4-TN. 69/70/13-3-69

ప్రొ/ఇయల్ ఆయిల్సు 1969—70 సం.కు సప్లయి చేయ డానికి సీల్డు టెండర్లు రాజమండ్రి మునిసిపాలిటి కమీషనరుచే 28—3—69 సా 4—00 గం. వరకు తీసుకొని హాజరైన టెండరుదారుల సమక్షమున సా 4—30 గం.కు తెరవడమగును.

టెండరు పారము, షెడ్యూల్సు రు 2.04 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి మునిసిపల్ యింజనీర్ ఆఫీసు నుంచి 27—3—69 వరకు పొందవచ్చును. ధరావతు సొమ్ము డిపాజిట్టు రు 500 —కు చలాను టెండరుతో జతపరచవలెను.

ఎట్టి కారణములు తెలుపకుండగనే యే టెండరుగాని, అన్ని టెండర్లు గాని నిరాకరించుటకు సెక్రటరీకి లేదా మునిసిపల్ కౌన్సిల్‌కు హక్కు కలదు.

సెక్రటరి.

తెలంగాణాకోసం పలుచోట్ల సభలు

కల్వకుర్తి సదస్సులో 8 మంది సర్‌పంచ్‌లు రాజీనామా

హైదరాబాద్, మార్చి 23: ఇచటకు 50 మైళ్ళలో వున్న కల్వకుర్తిలో నిన్న జరిగిన 'ప్రత్యేక తెలంగాణా' కన్వెన్షన్‌కు హాజరైన వారిలో అత్యధిక సంఖ్యాకులు 'ప్రత్యేక తెలంగాణా సాధించువరకు పోరాటం కొనసాగించడానికి' దీక్షా స్వీకారం చేశారు.

ఈ కన్వెన్షన్‌లో కల్వకుర్తి పంచాయతీ సమితి ఉపాధ్యక్షునితో సహా ఎనిమిది మంది సర్పంచ్‌లు, ఒక గ్రామ పోలీసు పటేలు, ఒక పంచాయతీ సభ్యుడు కూడ తమ పదవులకు రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణా కోసం శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నవారిపై ప్రభుత్వం జరిపిన 'దమనసీతి' పట్ల నిరసనగా తాము రాజీనామాలనిచ్చినట్లు వారు ప్రకటించారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ కోపారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ మల్లికార్జున 'తెలంగాణా' వ్యాప్తిని ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకేకాక, కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి కూడ యథార్థ పరిస్థితులను తెలియచేయడంలేదని మాజీ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ఆరోపించారు.

ఈ కన్వెన్షన్‌ను ప్రారంభిస్తూ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎం. రామారావు యిలా అన్నారు: "మంత్రి, శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, ప్రాంతీయసంఘ అధ్యక్షుడు శ్రీ చొక్కారావు గార్లు సూచించిన 'తెలంగాణా స్వతంత్ర ప్రతిపత్తి' ప్రతిపాదన ఆమోదయోగ్యమైనది కాదు. తెలంగాణా ప్రజలకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రమే కావాలి. అందుకు ఏమాత్రం తగ్గినా, వారు ఆ ప్రతిపాదనను ఆమోదించడం కల్ల."

'ప్రత్యేక తెలంగాణా' సంపాదనకై సహాయ నిరాకరణోద్యమాన్ని, శాసనోల్లంఘనాన్ని జరపవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, శ్రీయుతులు మదన్‌మోహన్, జగన్మోహనరెడ్డి, కల్వకుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ పాండురంగారెడ్డి, శ్రీ ఇ.వి. పద్మనాభన్ ప్రభృతులు ప్రసంగించారు.

మధుసూదనరెడ్డి, శ్రీధరరెడ్డి ప్రభృతి విద్యార్థి నాయకులు కూడ ప్రసంగించారు. దాదాపు 30 మంది స్థానిక నాయకులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ తెలంగాణా విద్యార్థి సమితి శ్రీ పి. సుభాష్‌చంద్రరెడ్డి అధ్యక్షత క్రింద సమావేశమై ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

రామాయంపేట

సర్పంచ్ శ్రీ హనుమంతరావు అధ్యక్షత క్రింద మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగిన విద్యార్థి కన్వెన్షన్ 'ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనోద్యమ సందర్భంగా అసువులు కోల్పోయినవారి స్మృత్యర్థం సభ్యులు రెండు నిమిషాల సేపు మౌనం పాటించారు. శ్రీయుతులు జనార్దనరెడ్డి, మధుసూదనరెడ్డి గార్లు సభ్యులకు ప్రత్యేక తెలంగాణా వాద అంతర్యాన్ని విశదీకరించారు.

శ్రీయుతులు హనుమంతరావు (రామాయంపేట), కె. నారాయణ (నర్సింగ్), రామచంద్రారెడ్డి (అక్కన్నపేట), రామారావు (నందిగామ), మధుసూదనరెడ్డి (సాలిమేడ), కిష్టయ్య (బ్రహ్మపూర్), రామచంద్రారెడ్డి (రాయపురం) సర్పంచులు ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ప్రసంగించారు.

ప్రత్యేక తెలంగాణాకై నిరాహారదీక్ష ప్రారంభం

కరీంనగర్, మార్చి 23: ప్రత్యేక తెలంగాణాను కోరుతూ కరీంనగర్‌లో మార్చి 21 వ తేదీ ఉదయం పట్టణ టవర్‌వద్ద శ్రీయుతులు ఎం. సత్యనారాయణరావు, అడ్వొకేట్ కమాల్‌కరీం, శ్రీ రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

వికారాబాద్‌లో తెలంగాణా కన్వెన్షన్

హైదరాబాదు, మార్చి 23: వికారాబాదు రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీ మల్లికార్జున దేవాలయంవద్ద మార్చి 24వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెలంగాణా విద్యార్థి, పౌర కన్వెన్షన్ జరుగుతుంది.

శ్రీయుతులు సిద్దప్ప పోలిస్, ఎ. అనంతరావుగార్లు, కన్వీనర్లు, మేడ్చల్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటరామిరెడ్డి అధ్యక్షత క్రింద జరుగు యీ సభా వేశాన్ని విద్యార్థి నాయకుడు శ్రీ మల్లికార్జున్ ప్రారంభిస్తారు.

వారు.దీనితో ఈ ఉద్యమంయొక్క రెండవ ఘట్టం ప్రారంభమైంది.

కరీంనగర్‌కు నాలుగుమైళ్ళ దూరంలో గల ఎలగందులలోని విద్యార్థులు మార్చి 10వ తేదీనుండి ప్రత్యేక తెలంగాణా కోరుతూ అట్లువారీగా నిరవధికంగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఉస్మానియాలో డాక్టరేట్ పరిశోధనలు

హైదరాబాద్, మార్చి 23: నేషనల్ జియో ఫిజికల్ పరిశోధనా కేంద్రాన్ని వరంగల్లులోని రీజినల్ యింజనీరింగు కళాశాలకు చెందిన ఫిజిక్సు, కెమిస్ట్రీ ప్రయోగ శాలలను డాక్టరేట్ పట్టా సంపాదకమైన పరిశోధనా కేంద్రముగా పరిగణించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిలు 21న తీర్మానించింది.

తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వరలక్ష్మమ్మరెడ్డి అధ్యక్షత వహించారు.

సోషల్ పరిశోధనా ప్రయోగశాలలను, భారతీయ వైద్య పరిశోధనా సంస్థలను, పోషణ ఆహార విజ్ఞానంలో డిప్లమో యిచ్చు యోగ్యతగల పరిశోధనా కేంద్రములుగా కౌన్సిల్ ఆమోదించింది.

ఆంగ్లంలో, దుపుకున్నప్పటికి ప్రశ్నపత్రములకు తెలుగులో జవాబులను వ్రాయదలచినవారు తెలుగులోనే సమాధానములువ్రాయవచ్చు ననికూడా కౌన్సిల్ తీర్మానించింది.

గత 12 ఏండ్లుగా తాను ఉపాధ్యక్ష పదవిలో నుండగా, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు తనకు అందజేసినపూర్తి సహకారములకు కృతజ్ఞత తెలియజేస్తూ, డాక్టర్ డి. ఎస్. రెడ్డి వ్రాసిన లేఖకు శ్రీ నరోత్తమరెడ్డి సభ్యులకు చదివి వినిపించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా డాక్టర్ డి. ఎస్. రెడ్డి చేసిన అమూల్యమైన సేవా కృషి పట్ల తమ హార్ద కృతజ్ఞతలను తెలియజేస్తూ, కౌన్సిల్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఉస్మానియా ఇంజనీరింగ్ పరీక్షల తేదీలు

హైదరాబాద్, మార్చి 23: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, టెక్నాలజీ పరీక్షలు ఈదిగువ పేర్కొనబడిన తేదీలలో ప్రారంభమవుతాయి.

జూన్ 9 వ తేదీన బి. ఇ. ఒకటి రెండు సంవత్సరాలు, బి. టెక్ ఒకటి, రెండు,మూడు సంవత్సరాలు, జూన్ 16 వ తేదీన, బి. ఇ. 3, 4, 5 సంవత్సరాలు, బి. టెక్. , 5వ సంవత్సరాలు (సెకండ్ సెమిస్టర్), జూన్ 9న ఎమ్ ఇ. 1 (అన్ని బ్రాంచీలు), ఎమ్. టెక్ 2 (అన్ని బ్రాంచీలు).మిగిలిన ఇంజనీరింగ్ టెక్నాలజీ పరీక్షలు ప్రారంభమయ్యే తేదీల తరవాత ప్రకటిస్తారు.

తెలంగాణా ఆయుర్వేద సదస్సు

హైదరాబాద్, మార్చి 23: ఈ నెల 20 వ తేదీన ఇక్కడ జరిగిన ఆయుర్వేద వైద్యుల సమావేశంలో తెలంగాణా ఆయుర్వేద సదస్సు అనే ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేశారు. దీనికి డాక్టర్ ఎన్ పి. భట్ కన్వీనరుగా ఉంటారు

కరీంనగర్ జిల్లాకు 7 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు

జిల్లా అభివృద్ధిబోర్డు సమావేశంలో వివిధ కార్యక్రమాలకు కేటాయింపులు

కరీంనగర్, మార్చి 23: జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశమై జిల్లాలో వివిధ ప్రాంతాలలో 7 లిఫ్టు ఇరిగేషన్ పథకాలు మంజూరు చేసింది.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. హనుమంతరావు, ఇతర జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయారు

కరీంనగర్ సమితికి 5 లిఫ్టు ఇరిగేషన్ పథకాలు, సిరిసిల్ల సమితికి 2 లిఫ్టు ఇరిగేషన్ పథకాలు రు. 10,90,000 లు వ్యయంపై మంజూరు చేయబడినవి. ఈ పథకాలవలన 3,200 ఎకరాల సాగులోకిరాగలదు. గ్రామస్తులు ఈ వ్యయంలో 25 శాతంనుంచి 50 శాతం వరకు భరించనున్నటు తెలుస్తున్నది.

రు. 5 లక్షల వ్యయంతో సమితులు మైనర్ ఇరిగేషన్ పథకాలు అమలు జరుపడానికి, రు. 2,82,000 లు వ్యయంతో 728 గ్రామాలలోని 911 బావులను లోతు చేయడానికి కూడా బోర్డు నిర్ణయించింది

జిల్లాలో అనావృష్టి పరిస్థితిని, సహాయ కార్యక్రమాలను బోర్డు సమీక్షించింది. జగిత్యాల తాలూకాలోని పోర్నపల్లి గ్రామంలో 10,000 ఎకరాల ప్రాంతంలో విత్తనాల క్షేత్రం రాష్ట్ర స్థాయిని నెలకొల్పే పథకం, ఇతర ప్రాంతీయాభివృద్ధి పథకాలను, గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలను బోర్డు సిఫార్సుచేసింది.

భూసార పరిశోధనశాల ఒకటి ఇక్కడ త్వరలో నెలకొన ఉన్నట్లు జిల్లా కలెక్టరు తెలియజేశారు

మెట్పల్లిలో 1250 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంగల పంచదార ఫ్యాక్టరిని రు. 220 లక్షల వ్యయంతో సహకార రంగంలో నెలకొల్పాలని బోర్డు కోరింది.(ప.వి.)

బకాయిల వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోపు రెవిన్యూ బకాయిలన్నీ పూర్తిగా వసూలు చేయవలసిందిగా జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య ఆర్ డి. ఓ. ల సమావేశంలో ఆదేశించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి సమీక్షించారు.(ప. వి.)

నేడే ప్రారంభం!

మా

సదాశివపేట బ్రాంచి

(మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్)

శ్రీ వి.పి. రామారావు, ఐ.ఏ.ఎస్. గారిచే

(జిల్లా కలెక్టర్, మెదక్ జిల్లా)

ప్రారంభించబడును.

THE VYSYA BANK Ltd.

వైశ్య బ్యాంక్ లి.,

R O. అవెన్యూ రోడు, బెంగళూరు-2



సాహిత్య ఆకడమీ ప్రచురణల మీద ప్రత్యేక డిస్కౌంటు

స్థాపించినప్పటినుంచి 15 సంవత్సరములు పూర్తి అయిన తరువాత

సాహిత్య అకడమీ

సంతోషపూర్వకముగా ప్రత్యేక డిస్కౌంటును ప్రకటిస్తున్నారు.

20% బంగీయశబ్దకోశం (బెంగాలీ—బెంగాలీ డిక్షనరీ) తప్ప యితరప్రచురణల అమ్మకంమీద

10% బంగీయ శబ్దకోశము అమ్మకముమీద

వ్యక్తిగత కొనుగోలుదారులకు, లైబ్రరీలకు, ఇన్‌స్టిట్యూషనులకు, యువ్వడమగును, ప్యాకింగు, పోస్టేజి లేదా రైల్వే ఫ్రెయిటు ఉచితము.

ఈ ఆపరు 11—4—69 వరకు స్టాకులువున్నంతవరకు అమలులో వుందును

బుక్‌సెల్లర్లకు ప్రత్యేకసరతులు కోరినవారికి ప్రచురణల జాబితా పంపడమగును.

SAHITYA AKADEMI,
RABINDRA BHAVAN,
35, FEROZESHAH ROAD,
NEW DELHI-1.

SAHITYA AKADEMI,
REGIONAL OFFICE,
RABINDRA SAROBAR
STADIUM, BLOCK V-B.
CALCUTTA-29.

SAHITYA AKADEMI,
REGIONAL OFFICE,
15, CATHEDRAL GARDENS RD.,
NUNGAMBAKAM,
MADRAS-34.

జీవితభీమా పాలసీదారులకు

మీ వయస్సు రుజువు పరచు అవసరమయిన ఆధారములను పంపించినారా ?

మీ చిరునామాలో మార్పును తెలియపరచినారా ?

మీ తదనంతరము మీ వారసునిపేరు సర్దుపరచినారా ?

లేనిచో, ఈ దినమే చేయండి. మీ పాలసీ త్వరగా మీకు ఇచ్చుట సులభము కాగలదు.

పాలసీదారులకు మా సేవాసహాయములు నూతనము చేయుటకు 1-4-69 నుండి మాకువచ్చు నూతన పాలసీలలో వయస్సునకు అవసరమయిన ఆధారము పంపించవలసి యుండును.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



ప్రపంచప్రసిద్ధమైన

బెడేకర్ ఊరగాయలు

ఇప్పుడు మా కొత్త ఫాక్టరీ నుంచి లభిస్తున్నవి. మాగాయ, నిమ్మకాయ, పచ్చిమిరపకాయ, అంగాయ, మామిడిపండు, ఆవకాయ, నిమ్మపచ్చిమిరపకాయ, ఉసిరికాయ, తియ్యనిమ్మకాయ – 500 గ్రా. ల సీలు చేసిన సీసాలలో

వి. పి. బెడేకర్ అండ్ సన్స్ ప్రై. లిమిటెడ్, బొంబాయి – 4.

ఆంధ్ర ప్రాంతమే ప్రాయోజకము. డి.సి.పి. గారి దిస్ట్రిబ్యూటర్లు:

హోల్‌సేల్ ఏజెన్సీ:— బాలాజీ ఏజెన్సీస్, 30, రాజాయలుమొదటి వీధి, మద్రాసు-1. ఫోన్: 38448

హైదరాబాద్: ఎం. ఆర్. సాల అండ్ కం., హైదరాబాద్,

మా నిమ్మపూరగాయ ఢిల్లీలో ఇటీవల నాగపూరులో జరిగిన ప్రదర్శనలో మొదటి బహుమతి పొందినది.

శ్రీ హంపి విరూపాక్షేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమము

31—3—1969 సోమవారం రాత్రి 10—00 గంటలకు శ్రీ హంపి విరూపాక్షేశ్వరస్వామి కల్యాణోత్సవము.

2—4—1969 బుధవారం ఉదయం 11—00 గంటలకు శ్రీ హంపి విరూపాక్షేశ్వరస్వామి మరియు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవము. మధ్యాహ్నం 3—30 గంటలకు రథోత్సవము.

4—4—1969 శుక్రవారం ఉదయం 11—00 గంటలకు శ్రీ చక్రతీర్థ కోదండరామస్వామి రథోత్సవము రాత్రి 9—00 గంటలకు మన్మథ తీర్థమందు శ్రీ హంపి విరూపాక్షేశ్వరస్వామి తెప్పోత్సవం.

పై దినములయందు శ్రీ స్వామి ఉత్సవములను అతి విజృంభణముగా జరుపబడును సాంస్కృతిక కార్యక్రమములు సహా ఏర్పాటు చేయబడినది.

గమనిక: 1. పై కనుపరచిన దినములయందు, శ్రీ విరూపాక్షేశ్వరస్వామిని శ్రీ కృష్ణదేవరాయలచే కానుకగబడిన నవరత్నఖచిత సువర్ణముఖ కిరీటముచే అలంకరింపబడును.

2. 2—4—1969 బుధవారం మధ్యాహ్నం 3—00 గంటలకు రెండు రథముల ధ్వజములను, బహిరంగముగా దరఖాస్తు చేసి ఎక్కువ ధర కాను దారునుండి ధ్వజారోహణము చేసిన పిమ్మటే రథోత్సవములు ప్రారంభించబడును.

3. ఎం.ఎస్.ఆర్.టి.సి. వారు యాత్రికుల సౌకర్యమునకు తగు స్పెషలు బస్సులను ఏర్పరచినారు. కావున భక్తాదులెల్లరు వేంచేసి శ్రీ స్వామి ఉత్సవ కార్యక్రమముల యందు పాల్గొని శ్రీ స్వామి కృపా కటాక్షమునకు పాత్రులు కావలెనని కోరుచున్నాము.

హెచ్. చెన్నబసవనగౌడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, హంపి.

ఎస్. శేరజప్ప, అసిస్టెంట్ కమీషనరు (హెచ్.ఆర్.సి.ఇ) బళ్ళారి.



● వెస్టింగ్‌హౌస్ యు.యస్.ఏ. వారి లైసెన్సు ప్రకారం అన్ని సైజుల్లో ప్రత్యేక అవసరాలకు తగిన మోటార్లను, సాధారణ అవసరాలకు పనికొచ్చే మోటార్లను 20 హా ప. వరకు తయారుచేస్తున్నారు.

● ఐ.యస్. నం. 1231. 1967 కు సరైన ప్రమాణం.

● వాటికి తగినట్లే ఏ సురియు బి క్లాసు ఇన్సులేషన్ వుంది.



ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి. 111/1. బి. టి. రోడ్, కలకత్తా-35

డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు ఆంధ్ర కేరళ: జనరల్ డిస్ట్రిబ్యూటర్సు, 26, ఎరంబాలచెట్టి వీధి, మద్రాసు – 1, ఫోన్: 23615, Grams. ORDIST బ్రాంచీలు 143, నార్త్ అవని మూలవీధి, మధురై, ఫోన్ 5906 Gram ORDIST. మరియు మహాత్మా గాంధి రోడ్, ఎర్నాకుళం, ఫోన్ . 3193, Gram· ORDIST మైసూరుకు: హిందూస్థాన్ డీలర్సు లిమిటెడ్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు– 3, ఫోన్ 70273, Gram· DEALHIND ఆంధ్రప్రదేశ్‌కు: హిందూస్థాన్ డీలర్సు లిమిటెడ్ 4/3/339, సుల్తాన్‌బజారు, హైదరాబాద్ ఫోన్ 43458, Gram DEALHIND

ది బెంగుళూర్ ఫైనాన్స్ కార్పొరేషన్
(రిజిస్టర్డు)
359, ఎవెన్యూ రోడ్, బెంగుళూరు-2 • ఫోన్ : 73155

ఉగాది శుభాకాంక్షలు

ఉగాదితో ప్రముఖ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈ శుభసమయంలో వారి నిజమైన కస్టమర్లు కాన్‌స్టిట్యూయెంట్లకు నూతన ఉగాది కానుకగానూ, మరియు డిపాజిటర్లకు అదనపు ప్రోత్సాహపు చర్యగా కూడా నెలసరి కానుక బహుమతి పథకాన్ని క్రింది విధంగా ప్రవేశపెట్టడానికి ఎంతగానో సంతోషిస్తున్నది.

(1) రు. 5000 మరియు ఆపైన డిపాజిట్లకు రు. 1000 నెలసరి గిఫ్ట్ ప్రైజు.

(2) రు. 5000 కన్న డిపాజిటర్లకు రు. 500 ఎలాంటి గిఫ్ట్ ప్రైజు రెండు తరగతులవారికి క్రిందికివిని నెలకొకసారి చీట్లు వేసి ప్రైజు ఇస్తారు.

ప్రతినెలా 15 వ తేదీన రు. 1000 ప్రైజ్ డ్రా జరుగుతుంది. ప్రతి నెలా ఆఖరు తేదీన రు. 500 ప్రైజ్ డ్రా జరుగుతుంది. విజేతలకు ఆయా ప్రైజ్‌లు ఇస్తారు.

13% వరకూ ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను మేము ఇస్తున్నాము.

రు. 5000, మరియు ఆపై డిపాజిట్లకు నెలవారీగా వడ్డీ కూడా ఇస్తున్నాము.

మా వ్యాపారం కోట్లతో జరుగుతున్నది. మా డిపాజిట్లు పెక్కు లక్షలను చేరుకున్నవి.

వి. సి. ఎస్. నారాయణ్
బింగి శ్రీరామయ్యశెట్టి
మేనేజింగ్ పార్టనర్స్

ఆంగ్విలా తిరుగుబాటు నాయకుడు న్యూయార్క్ రాక

న్యూయార్క్, మార్చి 23: ఆంగ్విలా ప్రెసిడెంట్‌నని చెప్పు కొంటున్న తిరుగుబాటు నాయకుడు శ్రీ రొనాల్డ్ వెబ్‌స్టర్, ఆకస్మికంగా నిన్నరాత్రి న్యూయార్క్ వచ్చారు. బ్రిటిష్ అధికారులు తనను నిర్బంధంలో పెట్టడానికి ప్రయత్నించగా తప్పించుకుని వచ్చినట్లు ఆయన చెప్పారు.

ఆంగ్విలా విడిచి వెళ్లనివ్వకుండా బ్రిటిష్ అధికారులు విమానాశ్రయంవద్ద తనకోసం నిఘావేశారని ఆ వార్త తెలిసి వారి కంట పడకుండా ఒక పడవలో ఫ్రెంచి సెయింట్ మార్టిన్‌ను చేరుకొని, అక్కడినుంచి విమానంలో న్యూయార్కు చేరుకొన్నట్లు పత్రికా విలేఖరులకు ఆయన చెప్పారు.

మాస్కో, మార్చి 23: సోవియట్ యూనియన్ నిన్న కొత్తగా మరొక కాస్మోస్ 273 ఉపగ్రహాన్ని ప్రయోగించింది. అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన పరికరాలు ఇందులో అమర్చబడ్డాయి.

మనిషి కడుపులో మూషికం!

ఇస్తాంబుల్, మార్చి 23: సెంట్రల్ టర్కీలోని కోన్యాలో ఒక ప్రయుద్ధుడు ఎలా బ్రతికాడో ఒక మూషికం సజీవంగానే అతని కడుపులో రెండు రోజులున్నది. అయినా అతడు కూడా జీవించే ఉన్నాడు.

అతనిపేరు ఫ్రిమికి. నోరు తెరుచుకుని నిద్రపోతూ ఉండగా ఒక ఎలుక అతని నోటిలో ప్రవేశించినదట. వెంటనే అతనికి మెలకువ వచ్చి 'కొర' వేసింది. కాని దాంతోపాటు ఆ ఎలుక మెల్లగా అతని కడుపులోకి వెళ్లిపోయింది.

తూర్పు పాకిస్తాన్ నుంచి ప్రాణభయంతో ప్రజల పలాయనం

గడచిన కొద్ది రోజులలో 140 మంది మృతి; వేలకొలది ఇళ్లు దగ్ధం

రావల్పిండి, మార్చి 23:—

తూర్పు పాకిస్తాన్‌లో శాంతి భద్రతల పరిస్థితి కనీ వినీ ఎరుగనంతగా దిగజారి పోయిందని హత్యలు, దోపిడులు, గృహదహనాలు, నడివీధి మరణాలతో పౌరజీవితం యావత్తు భయవిహ్వలిత మైపోయిందని పాక్ హోమ్ మంత్రి వైస్ అడ్మిరల్ ఎ. ఆర్. ఖాన్ తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు.

గడచిన కొద్ది వారాలలో చెలరేగిన దారుణ మారణ హింసా కాండలో 140 మందికి పైగా చనిపోయారు. ఇది ఇలా ఉండగా, కరాచీలో కూడా నిన్న హింసా దవుర్జన్యాలు ప్రజ్వలించి, నడివీధి కాల్పులలో ముగ్గురు చనిపోయారు. అమెరికన్ ఎంబసీ పై కూడా దాడులు జరిగాయి. విద్యార్థులు అమెరికన్ పతాకాన్ని చించి, కాల్చివేశారు.

మూకఉమ్మడి ఉరి శిక్షలు, హత్యా కాండలే గాక, పోలీసులపై కూడా తీవ్రమైన దాడులు కొనసాగినట్లు వార్తలు వచ్చాయని రావల్పిండిలో ఆయన నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

గడచిన కొద్ది రోజులలోనూ విచ్చలవిడిగా కొనసాగిన గృహదహనకాండలో భస్మీపటలమైన ఇళ్లు వేల సంఖ్యలో ఉన్నాయి. ప్రాణభయంతో గ్రామాలలోని ప్రజలు ఇళ్లు విడిచి పారిపోతున్నారని ఆయన అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో ఈ దౌర్జన్య కాండ కార్మిక వర్గాలకు, పారిశ్రామిక నగరాలకు మాత్రమే పరిమితమై ఉన్నది.

తూర్పు పాకిస్తాన్ అభ్యున్నతికి గాను ప్రభుత్వం గైకొన్న వివిధ పథకాల ఫలితంగా త్వరలోనే అక్కడ శాంతి భద్రతల పరిస్థితి చక్కబడగలదని హోం మంత్రి ఎ. ఆర్. ఖాన్ ఆశాభావం వెలిబుచ్చారు.

శాంతి యుత వాతావరణం నెలకొనక పోయినట్లయితే ప్రధానమైన రాజకీయ సమస్యలు, రాజ్యాంగ సమస్యలు, తెర వెనుకకు నెట్టబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ అల్లరుల ఫలితంగా దేశంలో అనేక చోట్ల పౌర జీవనం స్తంభించి పోయిందని జాతీయ ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం సంభవించిందని ఆయన అన్నారు.

పోలీసువర్గాల కథనం

తూర్పు పాకిస్తాన్‌లో గడచిన రెండు వారాలలోను, చెలరేగిన దారుణ మారణ హింసా కాండలో 140 మందికి పైగా మరణించినట్లు పోలీసు వర్గాల వార్తలు వివరిస్తున్నవి. అల్లరి మూకల ధాటికి పోలీసులు కూడా తట్టుకోలేని పరిస్థితి ఏర్పడడంతో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం త్వరలోనే సైనిక దళాలను పిలువవలసి వస్తుందని భావించబడుతున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో అనేక చోట్ల, ప్రజలు బహిరంగంగా ఉరితీయ బడ్డారు. కొందరి తలలు నరికివేయ బడ్డాయి. కొందరిని కర్రలతో బాది, నదీ నీటిలో పడవేశారు. మానిక్‌గంజ్, జమాల్‌పూర్, ఉత్తర ఢాకా ప్రాంతాలలో ఉభయంకరమైన సంఘటనలు జరిగాయి.

ఇతర చోట్ల ప్రజలు దౌర్జన్యానికి దిగబడి లూటీలు చేశారు.

తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకాలోనే ఈ లూటీలు, గృహ దహనాల సందర్భంలో 30 మంది చనిపోయినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

కరాచీలో సంఘర్షణలు

కరాచీ శివార్లలోని అక్బర్ కాలనీలో గత రాత్రి పెద్దయెత్తున సంఘటనలు జరిగాయి. నూరురాలు దారిలో వచ్చి, స్థానిక మున్సిపల్ అసెంబ్లీ సభ్యుని కార్యాలయానికి నిరసనగా జరుపుతున్న ఒక సభపై తుపాకులు కాల్చారు. ఈ కాల్పులలో ముగ్గురు చనిపోయినట్లు తెలుస్తున్నది.

పోలీసు రైతే ఈ కాల్పులలో ఎవరూ చనిపోలేదని, [illegible]

యువజన సమస్యల పరిశీలనకు ప్రత్యేక సంఘం

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23: దేశంలో నేడు యువతరం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించే నిమిత్తం జాతీయ సమైక్యతా మండలి 20 మంది ప్రముఖ విద్యావేత్తలతోను, 20 మంది విద్యార్థి —యువజన ప్రతినిధులతోను ఒక జాతీయ సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నది.

భారత యువజన మండలి కౌన్సిల్ (ఇండియన్ అసెంబ్లీ ఆఫ్ యూత్) ఆరవ ద్వైవార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ ఈ విషయం వెల్లడించారు. యువజనుల నిమిత్తం వివిధ నిర్మాణ కార్యక్రమాలను రూపొందించడానికిగాను జాతీయ స్థాయిలో ముమ్ముందు ఒక శాశ్వతసంఘం ఏర్పాటు కాగలదని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటుచేయదలచిన ఈ కమిటీ విద్యార్థి యువజన ప్రతినిధులతో నిజమైన జాతీయ సాధనా లక్ష్యంతో, పార్టీ రాజకీయాలకు అతీతమైన పరిధిలో నెలకొల్పబడుతుంది. ఆయా సంస్థలనిజాయితీని, చిత్తశుద్ధిని పరీక్షించి తగిన ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు.

పట్టణాలు, నగరాలలో యువజనుల వినోద కార్యకలాపాలకు ఉద్దేశించబడిన క్రీడా స్థలాలు, ఇతరమైన స్థలాలను భవన నిర్మాణాలకు వినియోగించరాదని డాక్టర్ రావు నిర్ణయించారు. ఈస్థలాలు ఇతర ప్రయోజనాలకు వినియోగించబడకుండా వాటిని సంరక్షించవలసిన ఆవశ్యకతను గుర్తుచేస్తూ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తాను లేఖలు వ్రాశానని ఆయన అన్నారు. రెండేళ్ళ క్రితం మాజీ విద్యా మంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా కూడా ఇటువంటి లేఖలు వ్రాయడం జరిగిందని వాటిని దృష్టిలో పుంచుకునే తిరిగి తాను ఈ లేఖలు పంపించినట్లు డాక్టర్ రావు వివరించారు.

యువజనులలో నిరుద్యోగ సమస్యనుగురించి ప్రస్తావించి శీఘ్రగతి ఆర్థికాభివృద్ధి సాధనకు పిలుపుగా యువజనులకు మరింత హెచ్చు పనులు, హెచ్చు పెట్టుబడులు హెచ్చు పొదుపు మొత్తాలు హెచ్చు సాధన సంపత్తుల సమీకరణకోసం ఉంటాలని ఆయన అన్నారు.

ప్రస్తుత విద్యావిధానం విద్యార్థులకు తృప్తి కలిగించడం లేదని తీవ్రమైన మార్పులు, సంస్కరణలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

అయూబ్‌ఖాన్ ఆవేదన

కరాచీ, మార్చి 23: దేశ సమైక్యతను కాపాడవలసినదిగా ప్రెసిడెంట్ అయూబ్ గతరాత్రి, పాకిస్తాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రెసిడెంట్ అయూబ్ తన సందేశంలో ఇలా అన్నారు.

"ఐక్యత, విశ్వాసం, క్రమశిక్షణ అన్నది మన జాతీయ నినాదం. ఇవేమన దీక్షావాక్యాలు. కాని నేడు మన ఈ విశ్వాసం, భవిష్యత్తు మూకఉమ్మడి హింసా దౌర్జన్యకాండకు బలయ్యే పరిస్థితి ఏర్పడినది.

"ప్రజలు అరచేత ప్రాణాలు పెట్టుకుని బ్రతుకుతున్నారు. ఆర్థిక జీవనం స్తంభించి పోతున్నది.

"పాకిస్తాన్ ప్రజలకు ఇది ఎంతో పవిత్రమైన రోజు. బ్రిటిష్ పరిపాలన నాటి భారత దేశంలో ముస్లిములకు స్వతంత్ర రాజ్యాన్ని నెలకొల్పవలసినదిగా లాహోర్ సభలో ముస్లిమ్‌లీగ్ చారిత్రాత్మకమైన తీర్మానించేసి నేటికి 29 సంవత్సరాలు గడిచినవి. పాకిస్తాన్ ఆవిర్భావానికి ప్రాణంపోసినది ఈ తీర్మానమే.

జాతీయ దినోత్సవంలో చీకటిఛాయలు

దేశంలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పురస్కరించుకుని పాకిస్తాన్ జాతీయ దినోత్సవ సందర్భంగా జరిగే సైనిక కవాతులు, ఇతర ఉత్సవాలు రద్దు చేయబడినవి.

ఎని అన్నారు. దాడి, హత్య, నేరం క్రింద 36 మందిని పోలీసులు ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

కరాచీ పారిశ్రామిక ప్రాంతాలలో ఉద్రిక్తతను ఉపశమింప చేయడానికి కార్మిక నాయకులు చేసిన విజ్ఞప్తి లేవీ ఫలించనట్లే ఈ అల్లరులను బట్టి స్పష్టమవుతున్నది.

బట్టల మిల్లులపై ముట్టడులు కొనసాగుతూనే ఉన్నాయి.

ఇది ఇలా ఉండగా, కరాచీలో 250 మంది విద్యార్థులు అమెరికన్ ఎంబసీ వద్ద ప్రదర్శనలు జరిపి, అమెరికన్ పతాకాన్ని చించి కాల్చి వేశారు.

ఎంబసీ ద్వారం వద్ద నిలబడిన గార్డును ఉద్దేశించి 'హంతకుడు, హంతకుడు' అని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనలు దేనికి జరిగినదీ స్పష్టం కాలేదు. విద్యార్థులలో ఏ కారణంగా పెల్లుబికిన అమెరికా వ్యతిరేక భావమే ఈ అల్లరులకు పురికొల్పినట్లు భావించ బడుతున్నది. విద్యార్థులు ఆ తర్వాత తమ కోర్కెలను ప్రకటించడానికి గాను, పశ్చిమ పాకిస్తాన్ కొత్త గవర్నర్ భవనానికి వెళ్ళి ప్రదర్శనలు జరిపారు. అయితే, అక్కడ దౌర్జన్య సంఘటన లేవీ జరుగ లేదు.

అమూల్యమైన మీ కండ్లను ప్రపంచఖ్యాతి గాంచిన బుధియా సుర్మాలతో కాపాడుకొనండి.

Grams : 'Budhisurma' Bombay-9 Phone : 361586

Founded by : Budhimai :

నూరు సంవత్సరముల పురాతన సంస్థ.

ఇండియాలోను విదేశములలోను ప్రఖ్యాతిపొందినది
బుధియాన్ సుర్మాలు
ధాతు మంజి పదంషి సుర్మవాల
వారిచే తయారైనవి:

అత్యుత్తమమైన ఈ సుర్మాలు శుద్ధమైన ముత్యములతో తయారైనవి. అమోఘముగా పనిచేయును. మీ కంటిదృష్టిని నిర్దుష్టంగాను పటుత్వంగాను వుంచును.

నకిలీలను గురించి జాగ్రత్తగా వుండండి.

వివరములకు :
DATU MANJI PADAMSHI SURMAWALA,
Pala Galli, Dongri, 78, Samuel Street, Bombay-9.

ఐదు ఎడ్ల బలము, శక్తి, ధారుడ్యము, నమ్మకము. మరియు పొదుపు



హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి వ్యవసాయపు మోటార్‌లో

పొదుపునకు అర్థము ఏమిటి?

హెచ్‌బిబి మోటార్లకు ఎక్కువ ఓవర్‌లోడ్ సామర్థ్యము ఉంది. అందువలన అవి వాల ఇతర మోటార్ల కంటె యివ్వబడిన హార్స్ పవరుకు ఎక్కువ బలమైన పని చేసాయి. అంతేకాకుండా, అవి ఓల్టేజి హెచ్చు తగ్గులను తట్టుకొనేలా మరియు హెచ్చు ఉష్ణోగ్రతలో సామర్థ్యముగా నడిచేలా ప్రత్యేకముగా డిజైనుచేయబడినవి.

స్విట్జర్లెండుయొక్క ఖచ్చితమైన యింజినీరింగ్ నైపుణ్యము మరియు పారిశ్రామిక పరిజ్ఞానముతో తయారైన యీ ప్రతి మోటారుకు తయారీ లోపములకు 12 నెలల గ్యారంటీ యివ్వబడుతుంది. ఈ అంశములన్నీ ఉండుట వలన హెచ్‌బిబి మోటార్లు పొదుపు చేకూరుస్తాయి... తక్కువ ఖర్చుతో హెచ్చు ఉత్పత్తిని కలిగిస్తాయి.

హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి లిమిటెడ్

లాన్ జానేట హౌస్, 264-265, వా. అనీబెసెంట్ రోడ్, బొంబాయి-25 డిడి

బ్రాంచి ఆఫీసు : హిందుస్థాన్ బ్రౌన్ బొవేరి లిమిటెడ్, 6—1—67—17 పబ్లిక్ గార్డెన్ రోడ్డు, హైదరాబాద్—4. ఫోన్ : 33775.

[illegible]

మెస్సర్స్, నేషనల్ ఇంజనీరింగ్ కం. (మద్రాసు ప్రైవేట్ లిమిటెడ్, 1—0, [illegible] సికింద్రాబాద్.

ఆపండి... అంత ఎక్కువ పెట్రోల్ బిల్లు!

కొత్త మైకో స్పార్క్ ప్లగ్గులను అమర్చండి, ఇప్పుడు చూడండి, ఎంత తేడా ఉందో!

మీ పెట్రోల్ బిల్లు రోజురోజుకు ఎందుకు ఎక్కువవుతూంది? మీ ఇంజన్ శక్తి ఎందుకు తక్కువవుతూంది? ఎందుకు స్టార్టింగు కష్టమవుతూ ఉంది? ఎందుకు మీ ఇంజన్, ఓవర్ టేక్ చేసే సమయంలో, మీకు శ్రమ కలిగిస్తూ ఉంది?

ఇవి ఎలా కాలానుకు కలిగి ఉండవచ్చు అంటారో ఒక కారణం ఏమిటంటే, మైకో వారు నియమించిన మైలేజి (కార్లకు 10 000 కిలో మీటరు అనగా 10 000 మైళ్ళు, మోటార్ సైకిల్, స్కూటర్ మొదలైనవాటికి 5000 కిలో మీటరు అనగా 5000 మైళ్ళు) వాడిన తరువాత కూడా, ఆ ప్లగ్గులనే మీరు ఉపయోగిస్తూ ఉండవచ్చు.

మీ వాహనములు అవసరమైన తక్కువ ధర కలిగియున్న కొన్ని విడి భాగాలలో స్పార్క్ ప్లగ్గు ఒకటి దీని వెల రూ 3 90 పై మాత్రమే ● మీ వాహనములకు కావలసిన ఇతర ఆవశ్యకములు ఖరీదు ఎక్కువ ఉదాహరణకు ల్యూబ్రికేటింగ్ ఆయిల్ మార్పుట టీటరీలను మార్చుట మొదలగునవి ● మీ వాహనం నియమిత మైలేజి ప్రయాణం చేసిన తరువాత ల్యూబ్రికేటింగ్ ఆయిల్ మార్చడం మీ అలవాటు ● అదే విధంగా స్పార్క్ ప్లగ్గులను నియమిత మైలేజి తరువాత (అనగా కార్లకు — 10000 కిలో మీటర్లు అంటే 10,000 మైళ్ళు, స్కూటర్, మోటార్ సైకిల్ మొదలగు వాటికి — 7500 కి మీటరు అంటే 5000 మైళ్ళు), మార్చుటం కూడా అలవాటు చేసుకోండి మైకో స్పార్క్ ప్లగ్గులవెల తక్కువ

ఆపండి ఆ ఎక్కువ పెట్రోల్ బిల్లును ఆపండి! కొత్త మైకో స్పార్క్ ప్లగ్గులను మీ వాహనములందు అమర్చి, మీ తక్కువ ఖర్చును మితంగా వుంచండి.

మన దేశంలోని ఇంజిన్ ఉత్పత్తిదారులందరూ, మైకో స్పార్క్ ప్లగ్గులనే ఉపయోగిస్తున్నారు స్పార్క్ ప్లగ్గులను తయారు చేయుటలో అత్యుత్తమ ఆధునిక నైపుణ్యము గల బాష్ జర్మనీవారి తోడ్పాటుతో మైకోవారు తయారుచేయుచున్నారు

ఈ క్రింద కనపరచిన పట్టీ ప్రకారం మీ వాహనములకు కావలసిన స్పార్క్ ప్లగ్గులను ఎన్నుకొండి.

మీ వాహనం	అంబాసిడర్ (OHV) Mark II స్టాండర్డ్ హెరాల్డ్ 10 హెరాల్డ్ Mark II & III టెంపో [illegible]	హిందుస్థాన్ 10 [illegible]	[illegible] (ఇంజన్ నెంబరు 22001 [illegible])	[illegible] 22000 [illegible]	[illegible]
సరిపోయే మైకో స్పార్క్ ప్లగ్	W 160 T 2	W 145 T 1	W 225 T 1	W 175 T 1	W 145 T 2

పైన కనబరచిన పట్టీలో మీ వాహనం లేనట్లయితే, మీ వాహనాలకు సరియగు స్పార్క్ ప్లగ్గుల కోసం మీ మైకో డీలర్‌ను సంప్రదించండి

MICO LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు

అత్యున్నత స్థాయికే మైకో నిలబడుతుంది.

ASP MICO 183 TEL

బెంగాల్ నిర్ణయం

కలకత్తా, మార్చి 23: యునైటెడ్ ఫ్రంట్ సంఘటన సందర్భంగా 1967 లో జైలుశిక్ష విధించబడిన లేక విచారణలో ఉన్న ఖైదీలందర్నీ విడుదల చేయడానికి బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నిన్న ఇక్కడ ప్రకటించారు.

వాయిదాలలో ట్రాన్సిస్టర్



స్పెషల్ ఫీచర్ 3 బాండ్ లతో పరిచ్ఛెద్ ఫ్రీచౌటే ట్రాన్సిస్టరు నెలకు రు. 10 — వాయిదాలతో పొందండి. వ్రాయండి.

TELE-CENTRE (APV 10), Post Box No 1484. Delhi-6.

విజయవాడ, గుంటూరుల మధ్య రాత్రివేళ రైలు సర్వీసులు

—ఏప్రిల్ 1 నుండి ప్రారంభం

విజయవాడ, మార్చి 23: సౌత్‌సెంట్రల్ రైల్వే అధికారులు విజయవాడ డివిజన్‌లో ఏప్రిల్ 1వ తేదీ నుండి కొన్ని కొత్త రైలు సర్వీసులు ప్రవేశపెట్టబోతున్నారు.

ఇటీవల విజయవాడ— తెనాలి మధ్య తిరిగే నిమిత్తం ప్రవేశపెట్టబడిన 'గోల్కొండ ఎక్స్‌ప్రెస్' కాక యిప్పుడు విజయవాడ—గుంటూరుల మధ్య తిరగడానికి ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ఈ రైలు రాత్రి నం. 8—25లకు విజయవాడలో బయల్దేరి రాత్రి నం. 9—35 లకు గుంటూరు చేరుకుంటుంది. గుంటూరు నుండి తిప్పి రైలు రాత్రి నం. 9లకు బయల్దేరి నం. 10...లకు విజయవాడ చేరుకుంటుంది. రాత్రిపూట ప్రయాణం చేసే వారి సౌకర్యార్థం ఈ కొత్త సర్వీసులు ప్రవేశపెట్టబడినవి.

గుంటూరు—నంద్యాల మధ్య నడిచే రైలు [illegible] ప్రస్తుతం [illegible] కల్లు వరకు పొడిగిస్తారు. ఈ రైలు గుంటూరులో రాత్రి బయలుదేరి బయల్దేరి మరుసటి మధ్యాహ్నం నం. 3—46 లకు గుంటూరు చేరుకుంటుంది. గుంతకల్లు నుండి రైలు ఉదయం నం. 7—15 లకు బయల్దేరి గుంటూరులో బయల్దేరి రాత్రి నం. 10.30 లకు గుంతకల్లు చేరుకుంటుంది.

ఇదేవిధంగా కాకినాడ పోర్టు నుండి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాద్ వెళ్లే ఒక బోగీ తగిలిస్తారు. ఈ బోగీని రాజమండ్రి వరకు సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కు తగిలించి తీసుకు వస్తారు. రాజమండ్రి నుండి హైదరాబాద్ వరకు 45 పూరి— హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు కలుపుతారు. ఈ బోగీని తిరుగు ప్రయాణంలో 46 హైదరాబాద్— పూరీ ఎక్స్‌ప్రెస్‌కు కలుపుతారు.

47.48 పూరి— విజయవాడ ప్యాసింజర్ రైలును ఉప్పుగుంటూరు, ఉలిగొప్పులపాడు, మండపల్లి, పల్లిపాడు, ఉండి, వంటేరి, రేపల్లి, [illegible] కల్లూరి స్టేషన్ల వద్ద నిలుపుతారు.

సుఖంగా క్షౌరం చేసుకోడానికి తక్కువ ఖర్చుకు వాడండి



భారత్ రేజర్ బ్లేడ్లు

మా ఇతర ఉత్పత్తులు: భారత్ సేఫ్ రేజర్లు *భారత్ కప్ సోప్స్ *భారత్ షేవింగ్ బ్రషులు.

ప్యారెగాన్

ELPAR

ఎల్‌పార్
నమ్మకమునకు
మారు పేరు

ప్యారెగాన్ ఎల్‌పార్ సాటిలేని బట్ట. ఈ బట్ట అంటే అందరికీ ఎంత నమ్మకము! దానిని కొనుటలో, దానిని తొడుగుకొనుటలో నమ్మకము. వేరే ఏ బట్ట అయినా యింతకంటె ఎక్కువ యివ్వగలదా?

- సూటింగ్స్
- షర్టింగ్స్
- చీరలు

ప్యారెగాన్ టెక్స్‌టైల్ మిల్స్, బొంబాయి-13



everest/20/PTM

రేడియో

మంగళవారం, మార్చి 25
శ. శ. 1891 చైత్ర 4

హైదరాబాద్ ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె.వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంకీర్తనం, 8—30 విజయవాడ వలె మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—40 చిత్రగీతము, 1—50 తె. వా., సాయంత్రం: 5—55 ప్రసారవిశేషాలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—25వ్యవసాయ దారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తె. వా., 7—15 పర్యటనం, 7—30 లలిత సంగీతం, 7—45 వార్తా వాహిని, 8—00 మీరుకోరిన పాటలు, 8—30 గానసుధ, 9—15 వాద్య సంగీతం, 9—30 నాటక సప్తాహం, కంఠాభరణము, రచన: స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహారావు, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె.వా., 7—15 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 7—45 సంగీత శిక్షణ, 8—30 వోలేటి వెంకటేశ్వర్లు మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—50 తె. వా., సాయంత్రం: 5—30 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 5—55 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం.వా., 6—15 పురాణ కాలక్షేపం, 6—30 కల్పలత, 7—00 తె. వా., 7—15 పంట సీమలు, 7—45 రేడియో వార్తావాహిని, 8—15 ఢిల్లీనుండి రిలే, 8—25గానసుధ, 9—15 లలిత సంగీతం, 9—30 రేడియో నాటక సప్తాహం కంఠాభరణము (హైదరాబాద్‌నుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 6—45 సంగీతామృతం, బి. వి. రామన్, బి.వి. లక్ష్మణన్, 7—30 మదురై మణి అయ్యర్, 9—00 గీతమంజరి, 9—15 ఎ. పద్మావతి: వీణ, 9—45 చెంబల్పట్టు రంగనాథన్, 10—30 పాపనాశం ఎ.కె.సి. నటరాజన్: క్లారినెట్ మధ్యాహ్నం: 12—00 ఎ. పద్మావతి: వీణ, 12—30వి. సుగంధ, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రం: 6—30 వాద్య సంగీతం: 6—45 చిత్రగానం, 9—15జె. జె.జోశీ దిల్‌రుబా టి. ఆర్. కృష్ణమాచారి: వీణ, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, ఎస్. ఎ. మజీద్, 7—30 మద్రాస్ ఎ వలెమధ్యాహ్నం: 1—40మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రం: 6—05మద్రాస్ ఎ వలె, 6—30 గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమము, గాంధీపుణ్యస్మారక ఉపన్యాసం, రేడియో నాటక గీతాలు, 7—00 తె. వా., 7—15 [illegible] 7—45చిత్రగానం, 9—15ఢిల్లీనుండి రిలే, 10—35 ప్రసార సమాప్తి.

క్రీడాలోకం

హర్డానొకు మరొకసారి ఛాంపియన్ షిప్

లండన్, మార్చి 23: ఇక్కడ జరిగిన ఇంగ్లండ్ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లో హంగేరీకి చెందిన హర్డానొ (ఇండోనేషియా) మరొకసారి సింగిల్స్ గెల్చి ప్రపంచ పోటీలో తన స్థానం రుజువు చేశాడు.

నిన్న ఫైనల్‌లో రబాదే హర్డానొ తన దేశపు ఛాంపియన్ ఒర్మాదిని 15—1, 15—3 తో 25 నిముషాలలో ఓడించాడు. హర్డానొ 19 సంవత్సరముల యువకుడు. 16 వ సీడ్ నుండి (ప్రపంచస్థాయిలో) సెమీఫైనల్ పైకి వచ్చాడు. హర్డానొ దాటిన ఆటగాళ్ళు దర్శాది అనుభవజ్ఞులు కూడా [illegible].

మహిళల డబుల్స్ ఫైనల్‌లో [illegible] కప్ పోర్ట్ సిటీ మూడవసారి గెలుపు సాధించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో [illegible] తర్వాత వీరు ఫలితాలు [illegible].

ఫైనలు ఫలితాలు:

(పు. సింగిల్స్): రబాదే హర్డానొ (ఇండోనేషియా) — ఒర్మాది 15—1, 15—3,

(స్త్రీల సింగిల్స్): [illegible] — [illegible] 11—5, 11—5.

(పు. డబుల్స్): [illegible] — డి. ఎక్స్, జాన్‌పాల్ 19—15, 15—10, 15—9.

(స్త్రీల డబుల్స్): మార్గరెట్ బార్నెల్, షైరల్ [illegible] — [illegible] 11—5, 11—5,

మిక్స్‌డ్ డబుల్స్: [illegible] — [illegible] 15—5, 15—3.

మహారాష్ట్ర బెంగాల్ పోటీ సమం

కొంగదరాలు, మార్చి 23 - [illegible] రంజీ ట్రోఫీ [illegible] జరుగుతున్న ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్పులో బెంగాల్, మహారాష్ట్ర టీముల మధ్య నిన్న జరిగిన సెమీ ఫైనలు మ్యాచి పోటీ 1—1 తో సమం అయింది.

మ్యాచి మొదటి నిముషంలో కనబెర్రి పాల్ [illegible] కిక్ ద్వారా, మహారాష్ట్ర్యకు గోలు చేశాడు. క్రమముగా, నిదానంగా ఆట ప్రారంభించే బెంగాల్ ఆటగాళ్ళు టీంతో కసరత్తులు చేసి, [illegible] ఆటలను సంతృప్తిగా ఆడారు. ఫార్వర్డ్‌లలో [illegible] పాల్ [illegible] ప్రారంభించి బెంగాల్ ఛాన్సు [illegible] లేదు. [illegible] పోతే, మహారాష్ట్ర ఆటలో పని పుంచుతు. ఆట మొదటి నుంచి చివరి వరకు బెంగాల్ ఫార్వర్డ్‌లు దాంతిని మహారాష్ట్ర గోల్‌లోనే ఫుంచారు. ఎంత ప్రయత్నించినా, దుర్గాక్షరంలు ఎక్కువ గోలు చెయలేదు. ఆట రీప్లే బెంగాల్ ఎప్పుడు గెలుపు రెండు [illegible].

గులాం అలీ క్రికెట్ ఫైనలు

హైదరాబాదు, మార్చి 23: లాల్ బహదూర్ స్టేడియంలో డెక్కన్ బ్లూస్, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా టీమ్ మధ్య గులాం అలీ క్రికెట్ ఫైనలు నిన్న ప్రారంభం అయింది.

టాస్ గెల్చి ఎస్. బి. ఐ. కెప్టెన్ మసుర్ జా. అలీ, మహమ్మదీలు, కృష్ణమూర్తి లతో బాటింగ్ ప్రారంభించు చేశారు. 27 పరుగులకే 2 వికెట్లు పోయిన తరువాత నిజ్జర్ అబిద్ (36), మహ్మద్ హకీం (44) మురళీధర్ అబిద్ (88) అలి హుస్సేన్ (60) పరుగులు చేయగా, బ్యాంకు జట్టు నిన్న ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది.

డెక్కన్ బ్లూస్‌కు వాగెష్ మహ్మద్ 72 పరుగులకు 4 వికెట్లు తీసుకొని రాణించాడు. పాపిర్ మెహతా నిలకడగా బౌలుచేసి ఎక్కువ భారం వహించాడు.

భారత సింహళం డేవిస్‌కప్పు పోటీ

కొలంబో, మార్చి 23: సింహళంలో జరుగనున్న డేవిస్ కప్పు పోటీలో పాల్గొనుటకు భారత టెన్నిస్ జట్టు నేడిక్కడనుంచి విమానంపై బయలుదేరి వెళ్ళింది.

ఈ జట్టులో రామనాథ కృష్ణన్, ఎస్. పి. మిశ్రా, గౌరవ్ మిశ్రా, ఆనంద్ అమృతరాజ్ వున్నారు. సింహళ [illegible] గౌరవ్ మిశ్రా, అమృతరాజ్ [illegible] వున్నారు. ప్రత్యేకంగా రామనాథ కృష్ణన్ ఆడవుని కోరినట్లు తెలుస్తోంది.

పిల్లల చదువులు
శ్రీ గిరిజా గైడ్సు
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టులకు నేడే పొందండి.



లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారం కల
మరాఠీ దిన పత్రిక

ఎందుకు
బిబిసి
ఎలెక్ట్రిక్ మోటార్లు
మరియు పంపింగ్ సెట్లు
వ్యవసాయంలోను పరిశ్రమలోను
చాలా విరివిగా వాడబడుచున్నవి









ఎందుచేతననగా బి. బి. సి. మోటార్లు
- విరివైన వోల్టేజీల హెచ్చు తగ్గులకు ఆగేటట్లు ప్రత్యేకంగా రూపొందించబడినవి.
- ధారాళమైన అత్యధిక బరువుల లాగే శక్తి
- అమిత వేగెక్కువ
- దుమ్ము, తేమ మరియు ఉష్ణ సీతోష్ణస్థితుల విపత్తుల నుండి సంపూర్ణంగా సంరక్షింపబడినవి. గనుక నిర్వహణ వ్యయం స్వల్పం లేక అసలే అక్కర్లేదు.

బి. బి. సి. మోనోబ్లాక్ పంపింగ్ సెట్లు
- అత్యంత అధిక నీళ్లను సమకూర్చును
- అసమాన యాంత్రిక నిర్మాణమును గలిగియున్నవి
- ఉపయోగకరమైన మన్నిక
- బి.బి.సి. ఎలెక్ట్రిక్ మోటార్లకు మరియు మోనోబ్లాక్ పంపింగ్ సెట్లకు కొంటికెన్ని ఒక సంవత్సరం గ్యారంటీ మరియు అమ్మకముల అనంతరం ఉచిత సర్వీస్ [illegible]
- దేశమంతటా 50,000కు మించి బి.బి.సి. మోటార్లు వాడుకలోనున్నవి.

నిర్మాత:
బెంగాల్ బ్రదర్స్ అండ్ కం., ప్రై. లి.
బొంబాయి-60.

బి. బి. సి. నమ్మకమును పురికొలిపే నామము.

VAPI:BBC/60

అధికారం పొందిన స్టాకిస్టులు:
కే. ఎల్. ఎస్. ప్రసాద్ ఏజన్సీస్, పార్కు రోడ్డు, విజయవాడ. ప్రొడ్ లింక్సు, వెస్టరన్ స్ట్రీట్, 3—21—63, ఏలూరు. కుమార్ ఎలెక్ట్రికల్ యింజనీరింగ్ వర్క్సు, 8—931, జె. పి. ఎన్. రోడ్డు, వరంగల్—2. శ్రీదేవి కుమారి ఎలెక్ట్రికల్స్ 5/141, సుభాష్‌రోడ్డు, అనంతపూర్ (అనంతపూర్). జైహింద్ మెషినరి స్టోర్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ. గోవర్ధన్ ప్రేదర్సు, హైరోడ్, చిత్తూరు. శ్రీ వెంకటరామ అండ్ కంపెనీ, మునిసిపల్ స్టాలు నం. 1, ప్రొద్దుటూరు.

అంద చందాలు
పేరు ప్రఖ్యాతులు
అగ్రస్థానం
అనుకరించాలనిపించేవి



G.E.C.
జి.ఇ.సి. చాలా ఆనందిస్తున్నది
ఎవరెస్ట్
ఎలెక్ట్రికల్ ఫ్యాన్‌లకు వరవడి అవుతున్నందుకు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
కలకత్తా . గౌహతి . భువనేశ్వర్ . పాట్నా . కాన్పూర్ . న్యూఢిల్లీ . చండీఘర్ . జైపూర్ . బొంబాయి . అహమ్మదాబాద్ . నాగపూర్ . మద్రాసు . జబల్‌పూర్ . కోయంబత్తూర్ . బెంగుళూర్ . సికింద్రాబాద్ . ఎర్నాకుళం

TRADE MARK AND PERMITTED USER—THE GENERAL ELECTRIC COMPANY OF INDIA LIMITED

KALPANA.GEC

అధికారం పొందిన జి. ఇ. సి. సీలింగ్ ఫాన్ డీలర్లు:
మదనపల్లి: బ్లూ డైమండ్ ఎలెక్ట్రికల్స్, పో. బా. నం. 10, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి: చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్, మెయిన్‌రోడ్డు, ఏలూరు: గోవర్ధన్ ప్రేదర్సు, హైరోడ్డు, విజయవాడ—1: పి. శివరామయ్య అండ్ సన్స్, కన్నెంటుపేట, విజయనగరం: సన్ యింజనీరింగ్ కంపెనీ, దాబా గార్డెన్సు: శ్రీకాకుళం: రామకృష్ణ యింజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్డు, సికింద్రాబాద్—3: చౌదరి ఎగ్రికల్చరల్ ఏజన్సీస్, ఎం. జి. రోడ్, రాజోంజి: నెల్లూరు: రావు అండ్ గుప్త, 4 ఏ. సి. బిల్డింగ్సు, ట్రంకు రోడ్, జహీరాబాద్: బ్రదర్స్ కార్పొరేషన్, ఏలూరు: యునైటెడ్ ఎలెక్ట్రిక్ కంపెనీ, స్టేషన్ రోడ్డు, తిరుపతి: టి. జయరాం ఎలెక్ట్రికల్స్ 253, గాంధి రోడ్.

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 82 విజయవాడ 25-3-1969 మంగళవారం 6 పేజీలు: 12 పైసలు

కె. హోర్ గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు శిరస్సును చల్లగా నుంచును

సత్వరమే తెలంగాణా రక్షణల అమలుకు ప్రత్యేక చర్యలు

ఆ ప్రాంతం మంత్రులతో ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు: అదనపు ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ ఖాదర్ నియామకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 24: తెలంగాణాకు సంబంధించిన అన్ని వ్యవహారాలలో, ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో, అధికార స్థాయిలో సమర్థంగాను, విలంబనం లేకుండాను సర్వవిధ రక్షణలు సత్వరం అమలుజరిపే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం నూతన చర్య ప్రారంభించినది.

ఇందునిమిత్తం, ప్రస్తుతం ఆహార వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న శ్రీ ఎస్.ఎ.అబ్దుల్ ఖాదర్‌ను (ఐ. ఎ. ఎస్) అదనపు ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రప్రభుత్వం నియమించింది. ఆయన తెలంగాణాకు సంబంధించిన ఈ వ్యవహారాన్ని యావత్తు చూస్తారు.

తెలంగాణా మంత్రులతో ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఈవరకే ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతీయసంఘంతో ఈ కమిటీ చేదోడువాదోడుగా పనిచేస్తూ, తెలంగాణా అభివృద్ధికి కృషి చేస్తుంది.

తెలంగాణా ప్రాంతానికి ముఖ్యమైన ఈ సౌకర్యాలు కలుగచేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. సమస్యను ప్రశాంత చిత్తంతో పరిశీలించి నిర్మాణాత్మక ధోరణిలో పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అసలు ముఖ్యమైన సమస్య అభివృద్ధి కొరవడిన ప్రాంతాల సర్వతోముఖ వికాసమేనని తెలంగాణా మిగులు సొమ్మును పూర్తిగా వినియోగం చేయడం: లేదా, ఈ ప్రాంతం అభివృద్ధి చెందగలదని ముఖ్యమంత్రి అన్నారు. అదనపు వనరుల కోసం కూడా శాయశక్తులా కృషి చేయడం అవసరమని ఆయన అన్నారు. ఈ కారణంవల్లనే అదనపు సహాయంకోసం కేంద్రానికి పెక్కు సందర్భాలలో నచ్చచెప్పడానికి ప్రయత్నించానని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఒక ప్రకటనలో తెలంగాణా రక్షణలకు సంబంధించిన వివిధ సమస్యలపై వాటిని సక్రమంగా శీఘ్రగతిని అమలు జరపడంపైన 1969 జనవరి 19వ తేదీ అఖిలపక్ష ఒప్పందంలో స్పష్టీకరించడం జరిగిందనీ, ఈ ఒప్పందాన్ని అక్షరాలా అమలు జరుపుతారని తాము అనేక సందర్భాలలో శాసనసభలో పదే పదే ఉద్ఘాటించామనీ పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా పేర్కొన్నారు: "తెలంగాణా మిగులు నిధులను వినియోగించడం ఆ ప్రాంతంలో ఉద్యోగావకాశాలను కల్పించడం తెలంగాణా ప్రాంతానికి చెందిన వారి కోర్కెలను మన్నించడం ఈరక్షణలతో అతి ముఖ్యమైనవి."

"నేను ఇదివరకే ఇచ్చిన హామీలను అమలు పరచడానికి వెంటనే ఈ దిగువ పేర్కొనబడిన చర్యలు తీసుకుంటున్నాను."

1. తెలంగాణాలో ఉన్న 9 జిల్లాలో గ్రామీణ విద్యుదీకరణ, నీటి సరఫరా పథకాలకు, రోడ్లు, పాఠశాల భవనాలు నిర్మించడానికి, ఇంకా జిల్లాపరిషత్తులు నిర్వహించే ఇతర నిర్మాణ కార్యక్రమాలకు మామూలుగా ప్రణాళికలో కేటాయింపబడిన మొత్తం కాక అదనంగా ఈ సంవత్సరం రు 9 కోట్లు కేటాయించడం జరిగింది.

2 వేల ఉద్యోగాలు

2. "తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి, అభివృద్ధి పథకాలను త్వరగా అమలుపరిచేలా పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి వెంటనే 2000 ఉద్యోగాలు సృష్టించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి."

3. సర్వీసు వ్యవహారాలకు సంబంధించి ముఖ్యంగా ఉద్యోగాల (గెజిటెడ్) విషయంలో ఒక జాబితా తయారు చేయడానికి చర్య తీసుకోడం జరిగింది. కష్టనష్టాలున్న ఉద్యోగులు తమ ఇబ్బందులను ప్రతినిధుల ద్వారా ఒక కేంద్రీయ సలహా సంఘానికి నివేదించుకోవచ్చును. ఈ సంఘంలో కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఛైర్మన్, పదవీ విరమణ చేసిన ఒక జడ్జి, భారత ప్రభుత్వ న్యాయమంత్రిత్వ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ సంఘం ఈ విషయాలన్నింటినీ పరిశీలించే నిమిత్తం త్వరలో రాష్ట్రానికి రానున్నది.

4. "ఇదివరకే తీసుకున్న నిర్ణయాలను అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని పరిశీలించే నిమిత్తం ఒక అధికారిని పంపవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరడం జరిగింది."

5. తెలంగాణా ప్రాంతానికి చెందిన కాబినెట్ మంత్రులతో ఒక ఉన్నతాధికార సంఘం ఏర్పాటవుతున్నది. ఈ సంఘం తెలంగాణా ప్రాంతీయ సంఘంతో సన్నిహితంగా కృషిచేసి ఆ ప్రాంతం ప్రణాళికలు, అభివృద్ధికి

మిగతా 3 వ పేజీలో

'రాష్ట్రాల వైఖరిని కేంద్రం గుర్తిస్తే ఓవర్‌డ్రాఫ్టుల ప్రశక్తియే ఉండదు' ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు, మార్చి 24: రాష్ట్రాలు ఓవర్‌డ్రాఫ్టు కోరే విషయంపై ఇటీవల డిప్యూటీ ప్రధాన మంత్రి శ్రీ మురార్జీదేశాయి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, "ఆర్థిక వనరుల సమస్యపై కేంద్రం రాష్ట్రాల వైఖరిని గుర్తించే యెడల సహజంగా ఓవర్‌డ్రాఫ్టుల ప్రశక్తి ఉత్పన్నమేకాదు" అని అన్నారు. (ఏ. పి)

ఢిల్లీకి శ్రీ వి.బి.రాజు పయనం

హైదరాబాద్, మార్చి 24 : రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి బి రాజు కమ్యూనిటీ డెవలప్‌మెంటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావడంకోసం నేడు ఢిల్లీకిబయలుదేరివెళ్ళారు ఈకౌన్సిల్‌లో ఆయన ఒక సభ్యుడు మార్చి 27 న ఆయన తిరిగి హైదరాబాద్‌కు వస్తారు.

...ర్చి 24 హౌస్ సర్జన్ ... గెజిటెడ్ ఉద్యోగులు ఏప్రిల్ ... నిరవధికమైన సమ్మె ప్రారంభానికి నిర్ణయించుకొన్నారు.

విద్యార్థుల ఆందోళన విరమణకు పథకం

ఆరుగురు పెద్దలకు బాధ్యత అప్పగించాలని శ్రీ రావాడ సత్యనారాయణ సూచన

హైదరాబాద్, మార్చి 24 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకొరకు ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు వెంటనే సమ్మెను విరమించి, కళాశాలలు, పాఠశాలలకు హాజరు కావాలని శ్రీ రావాడ సత్యనారాయణ ఒక పథకాన్ని సూచించారు. విద్యార్థులు తమకు పరిపూర్ణ విశ్వాసం గల ఆరుగురు ప్రతినిధులను ఎన్నుకొని ఆరువారాల లోగా విద్యార్థుల ప్రతిపాదనలపై ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించడానికి అధికార మివ్వాలని సూచించారు.

శ్రీ సత్యనారాయణ ఉస్మానియా ఫిజిక్సు శాఖ అధ్యాపకులు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తున్న వారిలో ఈయన ఒకరు.

విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ విద్యార్థులు ఎన్నుకున్న ప్రతినిధివర్గం వెంటనే ప్రభుత్వంతో సంప్రతింపులు ప్రారంభించి ఆరువారాలలో ఒప్పందానికి రావడానికి కృషి చేయాలని, ఈలోగా విద్యార్థులు ఆందోళనను విరమించి తరగతులకు హాజరు కావచ్చునని శ్రీ సత్యనారాయణ సూచన చేశారు.

ఆరువారాలలో సంప్రతింపులు విఫలమయ్యే పక్షంలో విద్యార్థులు తిరిగి ఆందోళన ప్రారంభించడానికి అడ్డంకి ఉండదని స్పష్టం చేశారు.

విద్యార్థులు ప్రజల దృష్టికి అనేక సమస్యలను తీసుకొని రాగలిగారు. ప్రజలు ఈ సమస్యలను స్వీకరించి, రాను రాను ఆందోళనలో పాల్గొంటున్నారు. వరంగల్‌లో 50 వేలమంది కన్వెన్షన్‌కు హాజరయ్యారు. వీరిలో మూడింట రెండువంతులు విద్యార్థులు కానివారే దీన్ని బట్టి ప్రజలు ఉద్యమంపట్ల ఆసక్తి ప్రద

మిగతా 3 వ పేజీలో



కేరళలో వైద్యుల వృత్తిలో రాజకీయవేత్తల జోక్యం చాలా దుర్భరంగా వున్నదని రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జె. ఎస్. సత్యదాస్ ఆక్షేపించారు

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన పరిస్థితిపట్ల ప్రధాని ఆందోళన

తెలంగాణా అసంతృప్తిని తొలగించడం అత్యవసరమని ప్రధాని హెచ్చరిక

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో చర్చ

న్యూ ఢిల్లీ, మార్చి 24: తెలంగాణా ఉద్యమం ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన తీవ్ర పరిస్థితి పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఆందోళన వెలిబుచ్చుతూ, ఈ పరిస్థితిని చక్కబరచడానికి వెంటనే తగు చర్య తీసుకొనక పోయినట్లయితే ఈ విషమ పరిణామం ప్రభావం యితర ప్రాంతాలపైన కూడా ప్రసరించ వచ్చునని అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రతిపాదనపై సంగ్రహంగా జరిగిన చర్చలో జోక్యం పెట్టుకొంటూ తాను అప్పుడే ఈ పరిస్థితిని గురించి పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులతో చర్చించాననీ మరొకసారి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాననీ ఆమె అన్నారు.

తమకేదో అన్యాయం జరిగినట్లు తెలంగాణా ప్రజలకు కలిగిన అభిప్రాయాన్ని తొలగించడమే ప్రప్రథమ సమస్య అని ఆమె అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు యిక్కడకు వచ్చినపుడు తాను కలుసుకొని మాట్లాడతానని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

ఆమధ్య ఆంధ్ర ముఖ్యమంత్రి జరిపించిన అఖిలపక్ష సమావేశంలో స్వతంత్రపార్టీ పాల్గొనక పోవడాన్ని గురించి శ్రీ తిరుమలరావు ప్రస్తావించగా రాజకీయ కారణాలను పురస్కరించుకొని ప్రత్యేక తెలంగాణాకు స్వతంత్ర పార్టీ సుముఖంగా వున్నట్లు కనిపిస్తుందని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రధాని బర్మాకు బయలుదేరి వెళ్లడానికి పూర్వం ఢిల్లీలోని ఆంధ్రులతో సమావేశం జరపగలనని శ్రీ తిరుమలరావు సూచించారు.

వెన్వెంటనే చర్య తీసుకొనకపోతే పరిస్థితి అదుపు తప్పి పోవచ్చునని శ్రీ వెంకటసుబ్బయ్య అన్నారు.

శ్రీ దేశాయ్, శ్రీ చవన్‌లతో సంప్రతించి తక్షణమే అవసరమైన చర్యలను తీసుకోవాలని కోరారు.

శ్రీమతి యశోదారెడ్డి మాట్లాడుతూ అక్కడి పరిస్థితి దిగజారిపోవడానికి కాంగ్రెస్ సహా అన్ని రాజకీయపక్షాలకు బాధ్యత కలదనే తనకు తోస్తున్నదన్నారు.

స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి సహా సీనియర్ కేంద్ర నాయకులు అక్కడి పరిస్థితిని చక్కబరచడం విషయంలో స్వయంగా శ్రద్ధ వహించాలన్నారు.

దేశంలో వెనుకబడివున్న ప్రాంతాల అభివృద్ధికి నిధులను కేటాయించవలసిన బాధ్యత కేంద్రం స్వీకరించాలని శ్రీమతి శారదా ముఖర్జీ సూచించారు.

ముఖ్యంగా తమ ఖమ్మం జిల్లాలో పరిస్థితి క్లిష్టంగా వుందని శ్రీ కోట పున్నయ్య అన్నారు. తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చిన ప్రభుత్వోద్యోగులు కూడాఆందోళనలోపాల్గొంటున్నారనీ, కేంద్రం తక్షణమే జోక్యం పెట్టుకోవాలనీ ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంతో తెలంగాణా ప్రాంతంలో రూపొందుతున్న ప్రమాద గర్భితమైన పరిస్థితిని చక్కబరచడానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం పెట్టుకోవాలని సూచించారు.

ఉపప్రధానితోను, హోం మంత్రితోను సంప్రతించి తగు చర్య తీసుకోవాలన్న సూచనకు ప్రధాని శ్రీమతి గాంధి సమాధానమిస్తూ తాను అక్కడి పరిస్థితిలోని తీవ్రతను గుర్తించి, అప్పుడే ఆంధ్ర ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులతో ఈ విషయాన్ని గురించి చర్చించానని అన్నారు.

ఇది వ్యక్తుల సమస్య కాదనే విషయం కూడా తాను గ్రహించానని కూడా ఆమె అన్నారు.

కేంద్ర మంత్రుల కార్లపై టొమాటోలు రువ్వబడుతున్నవనీ, మంత్రులపై ఘెరావోలు జరుగుతున్నవనీ, ప్రత్యేక తెలం

మిగతా 3వ పేజీలో

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 24: ఆర్డినెన్సు స్థానే 1969 పబ్లిక్‌వర్క్సు సవరణ బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది. ఈ బిల్లును రాజ్యసభ ఇంతకు ముందే ఆమోదించింది. ప్రధాన చట్టాన్ని ఈ బిల్లు రెండేళ్లకు పొడిగించింది.

'రాష్ట్రాల పునర్విభజనకు అవకాశం ఉండరాదు'

ప్రధాని తనవైఖరిని స్పష్టంచేయాలని ఇద్దరు పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 24 : దేశంలో రాష్ట్రాల పునర్విభజనకు ఇక ఎంతమాత్రం అవకాశం లేదని విస్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ ఇద్దరు పార్లమెంటు సభ్యులు ప్రధానికి నేడు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎమ్. శ్రీనివాసరెడ్డి, శ్రీ కె. నారాయణరావు ప్రధానికి వ్రాసిన లేఖలో తెలంగాణా ఉద్యమాన్ని ప్రస్తావించి స్వప్రయోజనపరులు ప్రారంభించిన ఈ ఉద్యమమువల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని విమర్శించారు.

వీరు ఉపప్రధాని మురార్జీ దేశాయ్ హోమ్ మంత్రి శ్రీ చవన్‌కు కూడా లేఖలు వ్రాశారు. ప్రస్తుత ఆందోళన వెనక అదృశ్య హస్తం కలదని, దీనివల్ల పరిస్థితి అధ్వాన్నమయినదని ఆరోపించారు.

నిజాం నవాబుకాలంలోఆర్థికంగా పెత్తనం, అధికారం, పలుకుబడి చెలాయించిన కొన్ని వర్గాలు, ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణను విలీనం చేయుడంవల్ల తమ అధికారం కోల్పోయి నందున ఈ ఆందోళనకు పూనుకొన్నవని వీరు స్పష్టం చేశారు. తెలంగాణా ఉద్యమం వల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనుటకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో జోక్యం పెట్టడం వల్ల ప్రత్యేక తెలంగాణాను ఢిల్లీ సమర్థిస్తున్నదనే అభిప్రాయానికి అవకాశం కల్పిస్తున్నదని వీరు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఆదిలోనే అరికట్టనిచో స్వాతంత్ర్యానికిముందునాటి పరిస్థితి ఏర్పడి, దేశం ముక్కచెక్కలు కాగల ప్రమాదం గలదని వీరు హెచ్చరించారు.

వేర్పాటు ధోరణులు విరమిస్తేనే అజ్ఞాత నాగాలతో చర్చలు

విదేశాంగ ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24:వేర్పాటు వాదానికి స్వస్తి చెప్పేవరకు అజ్ఞాత నాగాలతో సంభాషణలకు కేంద్రప్రభుత్వం సిద్ధపడజాలదని విదేశాంగ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

మరి మూడేళ్ళపాటు నాగాలాండ్‌లోని సాయుధ దళాల నాయకులకు ప్రత్యేకాధికారాల కొనసాగింపుకోసం కాలపరిమితిని పొడిగించడం పై జరిగినచర్చకు సమాధానమిస్తున్నపుడే ఉపమంత్రి పై విధంగా అన్నారు.

బిల్లును సభ ఆమోదించింది.

చర్చలో ప్రస్తావనకు వచ్చిన ఇతర అంశాలకు సమాధానమిస్తూ నాగాల్యాండ్‌కు సంబంధించినమట్టుకు విషయాలను విదేశాంగ శాఖ గాక హోంశాఖ చూడడమే ఉపయుక్తంగా తోస్తున్నదని శ్రీసింగ్ అన్నారు. గత నెల ఎన్నికలలో అధికారానికి వచ్చిన నాగాల్యాండ్ ప్రభుత్వం స్థిరపడిన పిదప కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించగలదని శ్రీ సురేంద్రపాల్ సింగ్ అన్నారు.

800 మంది నాగవిద్రోహుల లొంగుబాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

షిల్లాంగ్, మార్చి 24: గత ఆరుమాసాలలోను బర్మా సరిహద్దులోని నాగాల్యాండ్ ట్యూన్‌సాంగ్ జిల్లాలో 800 మందికిపైగా అజ్ఞాత నాగా విద్రోహులు జిల్లా అధికారులకు తమవద్దవున్న ఆయుధాలతోను, మందుగుండుసామగ్రితోను లొంగిపోయారని కోహిమాలో అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

(మిగతా 3 పేజీలో)

ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షలు వాయిదా

ఈ నెల 25 నుండి వేసవి సెలవులు ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: ఉస్మానియా యూనివర్సిటీ, ఇతర అనుబంధ కళాశాలలకు వేసవి సెలవులుమార్చి 25 నుండి ప్రారంభమవగలవని నేటి మధ్యాహ్నం ఇక్కడ ఉస్మానియా సిండికేట్ అత్యవసర సమావేశం జరిపి నిర్ణయం తీసుకొన్నది.

(నగరంలో అలజడి మూలాన ఉస్మానియా కళాశాలలు ఒకపర్యాయం ... మూసివేశారు. ... తెరవ ... ఉన్నది.)

అన్ని యూనివర్సిటీ పరీక్షలు వాయిదా పడ్డాయని యూనివర్సిటీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

యూనివర్సిటీ పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో ఆ వివరాలు తర్వాత ప్రకటింపబడతాయి.

ఉస్మానియా యూనివర్సిటీని ఇతర అనుబంధ కళాశాలలను తిరిగి జూన్‌లో తెరుస్తారు.

శ్రీ లక్ష్మణ్ ఢిల్లీ యాత్ర 'సబబు' కాదు

—ముఖ్యమంత్రి వ్యాఖ్య

హైదరాబాద్, మార్చి 24: తెలంగాణాకు ప్రాంతీయ ప్రతిపత్తి సాధించడం కోసం శ్రీ కొండా లక్ష్మణ్ ఢిల్లీయాత్ర తలపెట్టడం 'సబబు'గా లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

"నా మంత్రివర్గ సహచరులలో పెక్కుమంది, శాసనసభ్యులలో కూడా పెక్కుమంది, శ్రీ లక్ష్మణ్ మంకుపట్టును నాదృష్టికి తీసుకుని వచ్చి, శ్రీ లక్ష్మణ్ మంత్రిత్వానికి రాజీనామా చేసి, ఆ తరువాత, తన అభిప్రాయాలను ప్రచారం చేసుకోవచ్చుననే భావాన్ని వ్యక్తం చేశా"రని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి, పత్రికా విలేఖరులు మాటిమాటికి అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, శ్రీ కొండాలక్ష్మణ్ ఢిల్లీ యాత్ర తోను తన మంత్రివర్గ సహచరులను కొంత ఇబ్బందిపరచిన మాట వాస్తవమేనని అన్నారు.

"ప్రాంతీయ ప్రతిపత్తిని గురించి తాను చెబుతున్నదానిపై శ్రీ లక్ష్మణ్‌కేస్పష్టమైన అభిప్రాయం ఉన్నట్లు తోచదు. అందుచేత ప్రాంతీయ ప్రతిపత్తిని గురించి మాట్లాడి ప్రయోజన మేమిటి? శ్రీ లక్ష్మణ్, ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం తరపున ప్రతినిధిగా ఢిల్లీ వెళ్లలేదు. అసలు, ఆంధ్రప్రదేశ్ మంత్రి హోదాలోనే ఆయన ఢిల్లీకి వెళ్ళారని చెప్పడానికి వీల్లేదు. కేవలం వ్యక్తిగత హోదాలో మాత్రమే శ్రీ లక్ష్మణ్ ఢిల్లీకి వెళ్ళారు," అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రశ్న: మంత్రికి "వ్యక్తిగత హోదా" అనేది ఉండదని మాట వాస్తవం కదా? ఆయన ప్రాంతీయ ప్రతిపత్తిని గురించి ప్రచారం చేస్తున్నారంటే, అది ప్రభుత్వ అభిప్రాయం గానే అర్థం చేసుకోడానికి ఆస్కారం ఉన్నది కదా?

జవాబు: కావచ్చు. కాని ప్రభుత్వం తరపున మాటనివ్వడానికి శ్రీ లక్ష్మణ్‌కు అధికారమేమీ లేదు. కేవలం వ్యక్తిగతంగా మాటుకే ఆయన ఈ ప్రచారం చేస్తున్నారు. నా తరపున కాని, తన తోటి మంత్రుల తరపున కాని మాట్లాడే అధికారం ఆయనకు లేదు.

ప్రశ్న: తాను, ముఖ్యమంత్రి కలిసి ఈ సమస్యను పరిష్కరించడానికి శాయశక్తులా ప్రయత్నించామని శ్రీ లక్ష్మణ్ అంటున్నట్లు తెలుస్తున్నది. ఇది ఎంతవరకు నిజం?

జవాబు: "నేను ఆవిధంగా అనుకోడం లేదు. రక్షణలు అమలు చేస్తే ఇబ్బంది ఏదీ ఉంటుందని నేను అనుకోను.

ప్రశ్న: "శ్రీ లక్ష్మణ్ ఢిల్లీకి వెళ్ళిన రోజే రాజీనామాకు తన సంసిద్ధతను తెలిపారా?

జవాబు: "లేదు. తాను ఢిల్లీ వెడుతున్నాననీ మాత్రమే ఆయన చెప్పారు.

ప్రశ్న: "ప్రాంతీయ ప్రతిపత్తిని గురించి తన పథకంపై మార్చి 10న పిఎం తో చర్చించానని ఆయన అంటున్నారు. ఆయన మీతో ఈ విషయాన్ని చర్చించారా?

జవాబు: "నేను ఆయనతో ఈ విషయాన్ని చర్చించలేదు."

శ్రీ చొక్కారావుపై ప్రాంతీయ సంఘం సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 24 : ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాకు ప్రాంతీయ ప్రతిపత్తి సాధించడంకోసం సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీతో బాటు, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడైన శ్రీ జె. చొక్కారావు ఢిల్లీవెళ్లి ప్రధాని, డిప్యూటీ ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షులకు విజ్ఞాపన చేయడానికి ఆయనకుగల అధికారాన్ని తెలంగాణా ప్రాంతానికి చెందిన 13 మంది శాసన సభ్యులు సవాల్ చేశారు

శ్రీయుతులు చొక్కారావు,కొండా లక్ష్మణ్‌ల ఢిల్లీ యాత్రపట్ల ఆశ్చర్యం వెలిబుచ్చుతూ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో "తెలంగాణాకు ప్రాంతీయ ప్రతిపత్తి ఇవ్వాలని ఢిల్లీ వెళ్లి ప్రధానిని అభ్యర్థిస్తామన్న విషయాన్ని ప్రాంతీయ సంఘంలో ఎప్పుడూ చర్చించలేదని" శాసనసభ్యులన్నారు. "వారు తమ వ్యక్తిగత హోదాలో మాత్రమే ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రాంతీయ సంఘానికి సంబంధం లేదు.

హక్కులను పూర్తిగా అమలుజరపడానికి ప్రాంతీయ సంఘం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఏ సమస్య పరిష్కారానికైనా ప్రత్యేక తెలంగాణా వాదంగాని, ప్రాంతీయ ప్రతిపత్తి ఇవ్వాలన్న వాదంకానీ అభిలషణీయం

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం

ప్రకటన

శ్రీ సీతారామచంద్రస్వామివారి శ్రీరామనవమి కల్యాణ మహోత్సవములు

ఈ సౌమ్యనామ సంవత్సరంలో అపూర్వంగా జరుపుటకు ఏర్పాటులు జరుగుతున్నాయి.

శ్రీ సీతారామకల్యాణం ది 27-3-1969 గురువారం పగలు గం. 12-00 లకు జరుగుతుంది. గం. 11 ల నుండి గం. 12-00 ల వరకు విజయవాడ ఆలిండియా రేడియోద్వారా కల్యాణ మంత్రాలు ప్రసారం చేయబడుతాయి.

ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీ రుద్రరాజు రామలింగ రాజుగారు, శ్రీ శీలం సిద్దారెడ్డి గారు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.

భక్తులకు ఈమధ్యకాలంలో రాకపోకల విషయంలో కలిగిన అంతరాయాలన్నీ తొలగిపోయినాయి. దాదాపు ఒక మాసంనుంచి వేలాది భక్తులు నిత్యము వచ్చి శ్రీ స్వామివారిని దర్శిస్తున్నారు. ఈఉత్సవాలకు వచ్చే అశేష జనానికి రాష్ట్ర అన్ని ముఖ్య నగరాలనుంచి ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

భక్తులకు వసతులు మెరుగుపరచడానికి పలు నిర్మాణాలకై విరాళాలు సేకరించబడుతున్నాయి. కొందరు భక్తులు సమర్పించిన మొత్తాలతో యివ్వటికే ... గృహాలు నిర్మాణం చేయబడుతున్నాయి. ఈ ఉత్సవానికి వచ్చే వేలాది ప్రజల సౌకర్యార్థం ... కొన్ని గదులు, పాకలు, పందిళ్ళు ఏర్పాటుచేయడమైనది.

భక్తులు ఈశుభ సమయంలో విచ్చేసి ... విభేదాలను తొలగించి సమస్త మంగళాలు అనుగ్రహించమని శ్రీ సీతారామ మూర్తిని ప్రార్థించి వారి అనుగ్రహ పాత్రులు కాగోరుచున్నాము.

ఇట్లు,
దేవస్థాన పాలకవర్గం, భద్రాచలం



కుటీర పారిశ్రామికులకు మహదవకాశం



హెచ్. ఎం. సి. కుట్టు బాండ్‌సా యంత్రములు (అన్నిరకములు) మొత్తంలో 50% ఖరీదు చెల్లించి మిగిలిన డబ్బు 3 యేండ్లలో చెల్లించవచ్చును.
వివరములకు:
హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్
286, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

వాయిదాలలో ట్రాన్సిస్టరు

'SONEO' జపాన్ మోడల్) 3 బాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టరు ఇప్పుడు ఇండియాలో వెలకు రు 10— వాయిదాలలో దొరకును. ప్రతి పట్టణానికి గ్రామానికి పంపుతాము.
SONEO INDIA (APV), P.B. 1142, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు
నాగార్జున సాగర ప్రాజెక్టు
(కుడికాలువ)
టెండరు నోటీసు నం. 19/68-69 నకు సవరణ

టెండరు నోటీసు నెంబరు. 19/68—69లో ఉదహరించిన పనికి టెండర్లు తీసుకొనబడు తేదీ 30—5—1969 సాయంకాలము గం. 4—00 వరకు పొడిగించడమైనది.

టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు 15—5—1969వ తేదీ వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళు 20.5.1969 తేదీ నుండి సూపరిం టెండింగ్ ఇంజనీయరు వారికార్యాలయమునుండి సదరు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవచ్చును.

టెండరు నోటీసు నం.19/68—69 యందు ఉదహరించిన ఇతర అంశములయందు ఎట్టి మార్పులేదు.

ఎ. వి. రాఘవరాజు.
సూపరింటెండింగు ఇంజనీయరు,
లింగంగుంట్ల, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్,
తేది 18.3.69. సర్కిల్, లింగంగుంట్ల.

అసలు
క్రెస్ట్ హెయిర్ డై
నెరిసిన జుత్తును సహజసిద్ధమైన నల్లని మెరమెరలాడే జుత్తుగా చేయగలదు.



సాహిబ్ సింగ్ సంస్థ వారి నాణ్యమైన ఉత్పత్తి ఈ ముదురు కోసరం. సొగసు చేసుకోవటానికి సంబంధించిన సమస్యలను గురించి సలహా కోసం కన్సల్టెంట్సు ఆఫీసుకు వ్రాయండి
క్రెస్ట్ అడ్వయిజరీ సర్వీసు
పి. బి. నెం. 440. ఢిల్లీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు
(కుడికాలువ)
టెండరు నోటీసు నం. 17/68-69 నకు సవరణ

టెండరు నోటీసు నెం. 17/68—69 లో ఉదహరించిన పనికి టెండర్లు తీసుకొనబడు తేదీ 24—5—1969 సాయంకాలం గం. 4—00 వరకు పొడిగించడమైనది.

టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు 12—5—1969 తేదీ వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళు 16.5.1969 తేదీ నుండి సూపరింటెండింగ్ ఇంజనీయరు వారి కార్యాలయము నుండి సదరు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవచ్చును.

టెండరు నోటీసు నెం. 17/68—69 యందు ఉదహరించిన ఇతర అంశములయందు ఎట్టి మార్పులేదు.

ఎ. వి. రాఘవరాజు.
సూపరింటెండింగు ఇంజనీయరు,
లింగంగుంట్ల, నాగార్జునసాగర్ కెనాల్సు
తేది 20.3.69. సర్కిల్, లింగంగుంట్ల.

శ్రీ సౌమ్యనామ సంవత్సర
చైత్రశుద్ధ సప్తమి
1969 మార్చి 25 మంగళవారం
శుద్ధ సప్తమి ప. 3—53 వరకు
మృగశిర రా. 6—44 వరకు
వర్జ్యం తె 3—57 మొ. 5—03 వరకు

క్రిందికి దిగివచ్చేది భూమిక కాదు

ఈశ్వరసన్నిధి, దివ్యశాంతి, దివ్యశక్తి, దివ్య జ్యోతి, దివ్యానందం, — ఇవే సర్వసామాన్యంగా క్రిందికి దిగివచ్చి, సాధకుని అవర ప్రకృతిని రూపాంతరం చెందిస్తాయి. దిగివచ్చేది భూమిక కాదు, భూమిక తాలూకు శక్త్యాదులు, ఆరీతిగా అవి దిగివచ్చినప్పుడు భౌతికాధ్యాత్మికముల నడుమనుండే తెర తొలగిపోతుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1969 మార్చి 25 మంగళవారం

పదునైదవ చేనేత సప్తాహం

పదిహేనుసంవత్సరాలుగా దేశంలో అఖిలభారతస్థాయిని చేనేత సప్తాహాలు జరుగుతూవున్నాయి. చేనేత పారిశ్రామిక రంగంలో వివిధ ప్రాంతాలయందు ఉత్పత్తి అయ్యే చేనేత వస్త్రాల రకాలను ప్రజల దృష్టికి తేవడమనే ప్రయోజనం వీటిమూలంగా నెరవేరుతూ వున్న మాట నిజం. కాని, యీ పదిహేనేళ్ల అభివృద్ధి ఫలితంగా చేనేత పరిశ్రమ పరిపుష్టమై సుస్థిరత్వాన్ని సాధించుకొన్న లక్షణాలు మాత్రం ఏవీ కనిపించడంలేదు.

ఉత్పత్తి విధానాలు విస్తృతి చెందుతున్నవనే సంగతి కాదనడానికి వీలులేదు. కొత్త డిజైన్లు, నూతన అధ్యక్షం మున్నగువాటిలో చేనేత పారిశ్రామికులకు శిక్షణసౌకర్యాలు ఒక్కప్రక్క పెంపొందుతూనే వున్నవి. ప్రభుత్వంద్వారా ఒనగూడే సహాయ సంపత్తులను ఈ సందర్భంలో తప్పక గుర్తించితీరవలసినదే. పరిశ్రమను అధునాతన పద్ధతులలో వ్యవస్థీకరింపజెయ్యడానికి చేనేత సహకార సంఘాలకు నిపుణులతోడ్పాటు లభించేటట్టు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి కలదనికూడా కేంద్ర సహకారశాఖ స్టేటుమంత్రి శ్రీ గురుపాదస్వామి హైదరాబాదులో చేనేత సప్తాహ ప్రారంభోత్సవ సందర్భంలో వక్కాణించారు. కాని, ఈ విధమైన సహాయసంపత్తులన్నీ చేనేత పరిశ్రమను తన కాళ్లపై తాను నిలబడేటట్టు చేయడానికిమాత్రం బొత్తిగా చాలవు.

చేనేత పరిశ్రమకు ప్రాణగొడ్డంగా తయారైన సమస్య మిల్లుపోటీ. చేనేత పరిశ్రమకు నూలు, బట్టల మిల్లులకు గిట్టుబాటయ్యేధరకు సప్లయి అయ్యేటట్టు చేయగలిగితే ఒక ప్రధానమైనచిక్కు చేనేత పరిశ్రమకు తీరిపోయి నట్లవుతుంది. కాని, ఆ సదుపాయాన్ని చేనేత పరిశ్రమకు కల్పించేనాధులెవ్వరూ కనిపించడంలేదు. పైపెచ్చు, విజయవాడలో చేనేత సప్తాహానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పిడతల రంగారెడ్డి వక్కాణించినట్టు, చేనేత పారిశ్రామికు లుపయోగించే నూలు, రంగులు,రసాయనద్రవ్యాలు మున్నగు వాటిపై సుంకములతో పాటు చేనేత వస్త్రాలపై అమ్మకంపన్ను కూడా విధింపబడుతూవుండే పరిస్థితిలో చేనేత వస్త్రాలు మిల్లు వస్త్రాల పోటీకి ఏవిధంగా తట్టుకో గలుగుతాయి?

దేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక సంఖ్యాకులకు జీవనోపాధి కల్పించే పరిశ్రమ చేనేత పరిశ్రమయే నన్న సంగతి గుర్తులో వుంచుకొని ప్రభుత్వం తన పన్నుల విధానాన్ని సవరించుకోగలిగితే చేనేత పరిశ్రమ త్వరితగతిని రెక్కొని స్వతంత్రంగా వర్ధిల్లగలుగుతుంది. కాని, ఆ పనిచెయ్యడానికి ప్రభుత్వం సిద్ధపడడంలేదు. మిల్లు పరిశ్రమతో తీవ్రమైనపోటీ తప్పని పరిస్థితులు ఒక్కపక్క కల్పిస్తూ, వేరొకపక్క కళ్లనీళ్లు తుడుస్తుగా, ఏవో కొన్ని ఇతరసౌకర్యాలు కల్పించినంత మాత్రాన చేనేత పరిశ్రమకు సుస్థిరత్వం ఎలా చేకూరుతుంది?

రంగుచీరలూ, అంచుదోవతులూ చేనేత పరిశ్రమకు పూర్తిగా కేటాయించి తద్వారా చేనేతపరిశ్రమను ప్రోత్సహించే పద్ధతినైనా ప్రభుత్వం అవలంబించ లేకపోయింది. అయినా చేనేత పరిశ్రమ వేదు

ఈ స్థాయిలోనైనా నిలువగలుగుతున్నది అంటే, అది భారత మహిళాలోకానికి చేనేత చీరలపై మోజు ఇంకా నశించిపోక ఉన్నందువల్లనే. మిల్లులలో ఉత్పత్తి అయ్యే సింథెటిక్ వస్త్రాల వ్యామోహంలో ఈ చిరకాలానుగతమైన మోజు నామరూపాలు లేకుండా కొట్టుకొనిపోయే ప్రమాదం గోచరిస్తూవున్నది. దీనిని అరికట్టడానికి త్రికరణశుద్ధిగా పూర్వకంగా బృహత్ప్రయత్నం చేయవలసిన తరుణ మిది.

ప్రభుత్వం తన పన్నులవిధానాన్ని పూర్తిగా సవరించుకొంటూ ఎప్పాటి రుచుల కనుగుణమైన అందచందాలతో చేనేత పారిశ్రామికోత్పత్తులు వృద్ధిపొందేటట్టుచెయ్యవలసిన బాధ్యతను విస్మరించరాదనేది సుస్పష్టమే. కాని, దానితోపాటు ప్రజల బాధ్యతకూడా గుర్తించ బడవలసిన అవసరమున్నది. మిల్లుబట్టకు బదులుగా చేనేత బట్టను వాడవలె నన్న దీక్షను వహించడమే ఆ బాధ్యత. ఆంధ్రప్రదేశంలో 30 లక్షల మందికీ, దేశంమొత్తంమీద కోటి స్నర లక్షలమందికీ జీవనాధారంగా వున్న యీ పరిశ్రమను అభిమానించు కొనడంలో విశుద్ధమైన దేశభక్తి కూడా ఇమిడివున్నది.

చేనేత పరిశ్రమకు పరపతిసౌకర్యాలు కల్పించే విషయంలో ప్రస్తుతం ఏ పద్ధతులు అనుసరించబడుతూవున్నా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు వ్యాకుచ్చిన్నట్టు ప్రత్యేకించి ఒక ఆర్థిక సహాయసంస్థను మద్రాసు, కేరళ రాష్ట్రాలలోవలె ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెలకొల్ప వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రభుత్వం ఇకమీదనైనా ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించగలదని ఆశిస్తున్నాను.

పశ్చిమాసియా సమస్య

పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపనకు సంవత్సరంగా జరుగుతూవున్న ప్రయత్నాలు ఫలించలేదు. శాంతిని సాధించేందుకు తోడ్పడక పోయినా కాల్పుల విరమణ ఉల్లంఘనలనైనా ఈ ప్రయత్నాలు నివారింపలేకపోయినవి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జారింగ్ కృషి ఫలించలేదు. మధ్యవర్తిత్వాన్ని ఎంత కాలం నిర్వర్తించినా ప్రయోజనం వుండదనే భావం వారికే కలిగింది. జారింగ్ ప్రయత్నాలను ప్రారంభం నుంచి గమనిస్తున్న వారికి కూడా అదే అభిప్రాయం కలుగుతూవుంది. అయినా జారింగ్‌ను ఉపసంహరించడానికి భద్రతా సంఘంగాని, సమితి ప్రధాన కార్యదర్శిగాని సిద్ధంగాలేరు. పశ్చిమాసియాలో శాంతిని స్థాపించ లేకపోయినామనే యదార్థపరిస్థితిని అంగీకరించగల నైతిక ధైర్యం ఎవరికీ లేదు.

శాంతి సంప్రతింపులు సాగుతూ వుండగానే మరో యుద్ధానికి ఇరుపక్షాలు సన్నద్ధమవుతున్నవి.కాల్పుల విరమణ ఒడంబడికను యధేచ్ఛగా, నిర్భయంగా ఉల్లంఘిస్తూ వున్నారు. కాశ్మీరులో పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఏవిధమైన శిక్షకు గురికాకుండా ఉల్లంఘించ కలిగినట్లే పశ్చిమ ఆసియాలో ఇజ్రేల్, అరబ్‌దేశాలు ఉల్లంఘించ కలుగుచున్నవి. అక్కడ ఏపక్షమూ భారతదేశం కాశ్మీరులో చూపిన నిగ్రహాన్ని, ప్రదర్శించిన సహనాన్నీ చూపలేకపోవడంవల్ల ఏక్షణంలోనయినా తిరిగి యుద్ధం ప్రజ్వరిల్ల గలదనే భయంకలుగుతూవుంది.

ఈ మాసంలోనే ఎన్నో సంఘటనలు జరిగినవి. అరబ్ రాజ్యాలు భారీఎత్తున యుద్ధం సాగించడానికి తిరిగి సన్నద్ధమవుతున్నవి. ఇజ్రేల్ ఆక్రమణలోవున్న అరబ్ ప్రాంతాలను తిరిగి స్వాధీనపరచుకునేందుకు యుద్ధం ఒక్కటే మార్గ మనే అభిప్రాయం అరబ్ రాజ్యాధినేతలకు కలిగింది. అందువల్లనే ఇరాక్—సిరియాలు వెనుకటి విభేదాలను తొలగించుకుని సమైక్యంగా ఇజ్రేల్‌పై యుద్ధంసాగించడానికి కడపటి ప్రయత్నాలను ప్రారంభించినవి.

పశ్చిమాసియాలో ఈ పర్యాయము యుద్ధం ప్రజ్వరిల్లితే ఎంత కాలం సాగుతుందో కూడా ఎవ్వరూ చెప్పలేరు. ఈ పోరాటం పశ్చిమాసియాకు, సంప్రదాయబద్ధమైన ఆయుధాలకు మాత్రమే పరిమితమై వుంటుందనే నమ్మకంకూడా లేదు. సూయిజ్ కాలువను సోవియెట్ రష్యాకు కొలు ఇవ్వడానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఆలోచన చేస్తున్నది. మధ్యధరా సముద్రంలో ప్రవేశానికి ఈ జలమార్గం రష్యాకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది.

బెర్లిన్‌లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా సోవియెట్ యూనియన్ ఈ జలమార్గాన్ని పశ్చిమ రాజ్యాలపై ప్రతీకారచర్యలకు ఉపయోగించుకోవచ్చును.

పశ్చిమాసియాలో తిరిగి యుద్ధ ప్రమాదం ఏర్పడ్డానికి పశ్చిమరాజ్యాలే ఎక్కువబాధ్యత వహించవలసి వుంటుంది. జారింగ్ దౌత్యం విఫలమైన తరువాత అగ్రరాజ్య చతుష్టయం పరిస్థితులకు బాధ్యత వహించి ఇజ్రేల్ — అరబ్ ప్రతినిధుల మధ్య రాజీసంప్రతింపులను ప్రారంభించి యుండవలసింది. అమెరికా విధానం, ఫ్రాన్సునైఖరి నాలుగు రాజ్యాల సమావేశానికి అవరోధాలుగా వున్నవి. అమెరికా నూతన ప్రభుత్వం రాజీసంప్రతింపులు ప్రారంభం కావడానికి దోహదంచేయక, ఇజ్రేల్ తిరిగి యుద్ధాన్ని ప్రారంభించేందుకు వీలుగా ఇజ్రేల్‌కు విమానాలిచ్చి, వైమానికులకు శిక్షణ ఇస్తున్నది.

అమెరికా అనుసరిస్తున్న ఈ విధానంవల్ల పశ్చిమాసియా సమస్యకు రాజకీయపరిష్కారం లేదనే నమ్మకం అరబ్ రాజ్యాలకు ఏర్పడింది. పశ్చిమ రాజ్యాల ప్రకటనలపై ఆధారపడి ప్రయోజనం లేదని అరబ్‌రాజ్యాలు గుర్తించినవి. అందువల్లనే అరబ్ రాజ్యాలు హెచ్చుగా రష్యాపై ఆధారపడి, సైనిక చర్యలద్వారా ఇజ్రేల్ ఆక్రమించుకున్న అరబ్ ప్రాంతాలను పొందడానికి, తిరిగి యుద్ధం ప్రారంభించడానికి నిశ్చయించుకున్నవి. ఈ పరిణామాలకు అమెరికా నూతన ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసివుంటుంది.

అయితే, ఐక్యరాజ్యసమితి ఈ పరిస్థితులలో నిస్సహాయంగా ఉండిపోతుందా? ఇప్పటికే భద్రతామండలి ఇటీవలి ఉల్లంఘనలదృష్ట్యా కొన్ని తీవ్రమైన చర్యలను తీసుకోవలసింది. ఇప్పటికైనా, యుద్ధం ప్రారంభంకావడానికి ముందు భద్రతామండలి సమావేశమై యుద్ధ నివారణ మార్గా లను విచారించాలి.

పొగాకు నిల్వలతో సరితూగే ప్రభుత్వ హామీలు

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు నిల్వలు పెరిగిపోతున్నట్లే, నిల్వల విడుదలకు ప్రభుత్వం అత్యవసరంగా అన్నిచర్యలు తీసుకుంటుందని కేంద్రమంత్రులు యిచ్చే హామీలు పెరుగుతున్నవి. శ్రీ దినేశ్‌సింగ్ విదేశ వాణిజ్య శాఖా మంత్రిగా వున్నప్పుడు పొగాకు ఉత్పత్తిదారులకు ఎన్నో ఆశలు కల్పించారు. స్పెయిన్‌కు ఎగుమతికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు వార్తలు ప్రచారమైనవి. అవి ఏదరగతులే అని రైతులు అనుభవంమీద తేలిసింది.

పొగాకు వ్యాపారానికి సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి ఒక బోర్డును సృష్టిస్తున్నామని శ్రీ దినేశ్‌సింగ్ చెప్పారు. కాలగర్భం నుంచి అవి బయటపడలేదు.

ఇంతలో శాఖాధిపతులు మారారు. వాణిజ్యశాఖపై కొత్తగా అధికారం స్వీకరించిన శ్రీ భగత్, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రావ్ పొగాకు ప్రతినిధులకు హామీ ఇచ్చారు. పొగాకు నిల్వల విడుదలకై ఏమి చేయడానికి వీలుందో చూస్తామని శ్రీ భగత్ అన్నారు.

పొగాకు బోర్డు ఏర్పాటుకుగల అవకాశాన్ని తప్పక విచారిస్తామని వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రావ్ హామీ ఇచ్చారు.

ఈ వాగ్దానాలు, హామీలు పొగాకు రైతుల సరుకు విడుదల సమస్యను పరిష్కరించేందుకు ఏమాత్రం తోడ్పడవు. రెండు సంవత్సరాలుగా పెరుకుంటూ వస్తున్న ఈ పొగాకు నిల్వల వల్ల రాష్ట్రంలో వ్యవసాయ వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతున్నది.

పాత సరుకు విడుదల కానందున కొత్త సరుకును నిల్వచేయడం ఒక సమస్య అయింది. గిట్టుబాటు చెల్లించవలసిన లబ్ధి, తెచ్చిన అప్పులపై వడ్డీ చెల్లించడం రైతులకు కష్టమవుతున్నది.

రాష్ట్ర వ్యవసాయ, వాణిజ్య శాఖల మంత్రులు ఈ సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వం గ్రహించేటట్లు చేయడానికి ప్రయత్నింపుతూనే వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తాత్కాలిక సహాయం అయినా చేయగల స్థితిలో లేదు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పుడైనా పొగాకు నిల్వల వెనుక రైతులున్నారని తెలుసుకుని ఈ నిల్వల విడుదలకు తగిన ఏర్పాట్లు చేయకపోతే రైతులు పొగాకు సేద్యం నుంచే తప్పుకోవలసిన స్థితి ఏర్పడుతుంది.

వ్యాఖ్యలు
సంస్కృతభాషా బోధన

పాఠశాలల్లో ఆరవతరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకూ సంస్కృత భాషను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని డాక్టర్ పి.వి. రాజమన్నార్ తమిళనాడు ప్రభుత్వాని కిచ్చిన సలహాను ఇతర రాష్ట్రాలు కూడా విచారించవచ్చును. భారతీయ సంస్కృతి నాగరికత, విజ్ఞానం సంస్కృత గ్రంథాల్లో నిక్షిప్తమై వున్నవనే విషయాన్ని కాదని ఎవరూ అనలేరు.

సంస్కృత గ్రంథాల్లో వున్న విషయాలు అన్నీ పరలోకానికి సంబంధించినవి, వేదాంతానికి సంబంధించినవనీ, ఆ భాషగాని, ఆ భాషలోని గ్రంథాలు గాని ఈ కాలంలో నిత్య వ్యవహారాలకు ఉపయోగపడవనే దురభిప్రాయం ఒకటి ప్రబలింది. దీనికి తోడు సంస్కృతం దేవభాష అని అనడంతో దేవునిపై భక్తి విశ్వాసాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో దేవభాషపై శ్రద్ధ లేకపోవడంలో విపరీతం ఏమీ లేదు.

కావ్యాలు, వేదాలు, ఉపనిషత్తులు—మొదలైన గ్రంథాలను ఇతర భాషలలోకి అనువదించడం, వాటిని ప్రచారం చేయడం జరిగిందేగాని విజ్ఞానాన్ని, శాస్త్ర విషయాలకు సంబంధించిన గ్రంథాల అనువాదం, ప్రచారం అంతగా జరుగలేదు.

వేదాలు మొదలైనవి "శూద్రు"లు చెవిని పడరాదనే నిషేధం కూడా సంస్కృత భాషావ్యాప్తికి ఒక అవరోధం అయింది. ప్రజాసామాన్యానికి ఆ భాషలో, ఆ భాషా గ్రంథాల్లో ఆసక్తి లేకుండా పోయింది.

సంస్కృత భాషాభిమానులు కూడా సరియైన విధానాలు అనుసరించలేక పోయినారు. శ్రీ రాజమన్నార్ సూచనను అన్ని విద్యాసంస్థలలో అమలు చేయవచ్చును. విద్యార్థుల ప్రవృత్తిని, ప్రవర్తనను సంస్కృత భాషాధ్యయనం ఎంతగానో మార్చివేస్తుంది.

ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి ప్రయోజనం తెలుసుకునే అతరువాత అంతటా అమలు చేయవచ్చు.

పాక్ ప్రతిపక్షాల బాధ్యత

ప్రతిఘటించడినా ఫలందక్కితే ఏదోవిధంగా సమాధానం చెప్పుకోవచ్చు. చేసిన తప్పులను సమర్థించుకోవచ్చు. చివరికి సంతృప్తి పడవచ్చు. పాపం! పాకిస్తాన్ అధ్యక్షుడుఅయూబ్‌ఖాన్ ప్రతిఘటించి, ఫలం దక్కక, పదవిపోయినస్థితిలో పడిపోయారు!

ఖీమునిఆగ్రహంనుంచి తాత్కాలికంగా 'తప్పించు'కుందామని దేశాధ్యక్షపదవి అనే మడుగులో దాగివున్న ధుర్యోధనుని వలె వున్నారు అయూబ్‌ఖాన్ నేడు. పాకిస్తాన్ జాతీయ దినోత్సవ సందర్భంగా సమైక్యతను కాపాడవలసిందని ప్రజలకు చేసిన విజ్ఞప్తిలో ఆయన పడుతున్న ఆవేదన ప్రతిధ్వనిస్తున్నది.

పదిసంవత్సరాలు తనే ప్రజ, ప్రజే తాను అని అనుకుని పదవిలోవుండి ఎవరినీ లక్ష్యంచేయలేదు. పోయేటప్పుడు ఏ శక్తి, ఏ యుక్తి అక్కరకురాదు.

"నేను నా జీవితంలో మళ్లీ అధ్యక్షపదవిని ఆశించను. మీ ఇష్టప్రకారం చేసుకొండి" అని ప్రతిపక్షాలకు చెప్పుకున్నా దేశంలో శాంతి ఏర్పడదు అని ఆయన ఇంటిముంగిట మొత్తుకుంటున్న ధోరణిలో వినిపించారు.

ప్రాథమిక హక్కులను పునరుద్ధరించారు. పాలనవ్యవస్థను సవరించిన నిర్బంధాలు సడలించారు. ప్రతిపక్షాలతో ప్రభుత్వానికి సమావేశాలు ముఖాముఖి చర్చలు ప్రారంభించారు.

ఎంతవరకు దిగి వచ్చినా ప్రతిపక్షాల నైఖరిలో మార్పు రాలేదు. తూర్పు పాకిస్తాన్‌లో ఈ నెలలో జరిగిన సంఘటనలలో 140 మంది మరణించారు. కరాచీలో తిరిగి అల్లర్లు ప్రారంభమైనవి. పాకిస్తాన్‌లో శాంతి ఏర్పడే అవకాశం కల్పించరు.

ఆయన ఈ క్షణంలో అధ్యక్షపదవి నుంచి వైదొలిగితే పరిస్థితి కుంటుపడుతుందని ప్రతిపక్షాలుచెప్పే మాటల్లో అయూబ్‌ఖాన్‌కు నమ్మకం కలగడంలేదు. "నగారి పైనాపట్టు ఈ అవస్థ" అని అయూబ్‌ఖాన్ అనుకుంటున్నా ఆశ్చర్యపడవలసింది లేదు.

ప్రతిపక్షాలే ఇక శాంతిని నెలకొల్పే బాధ్యతనుస్వీకరించి రాజ్యపాలనకు సిద్ధంగా వున్నట్టు నిరూపించడం అవసరం. వచ్చిన సమయము జారవిడవడానికి ప్రయత్నించడం వల్ల ప్రయోజనం ఏముంటుంది?

చిత్రజగత్తు



'అక్కడెక్కడో ఇలాగే ముద్దు నిద్దర పోతాంటే ... కడుపులోకి ఎలక దూరి బిరిందట !... అందుకే ... ఇలా చేశా అక్కయ్యా !....'

వేసవికి స్పెషల్ రైళ్ల ఏర్పాటు
దక్షిణరైల్వే అధికారుల ప్రకటన

మద్రాసు, మార్చి 14: వేసవి సెలవులలో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండటం మూలాన దక్షిణ రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. స్పెషల్ రైళ్ళు, ఢిల్లీ, మద్రాసుల మధ్య, సికింద్రాబాద్, మద్రాసుల మధ్య స్పెషల్ రైళ్ళు నడిపే ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీ నుంచి మద్రాసుకు మే 16 18, 27, 28 జూన్ 3 తేదీలలోను, మద్రాసునుంచి న్యూఢిల్లీకి మే 19, 21, 27, 31, జూన్ 6 తేదీలలోను ఈ స్పెషల్ రైళ్ళలో స్పెషల్ ఫస్టుక్లాసు ఉంటాయి. అయితే న్యూఢిల్లీనుంచి మే 16, 28 తేదీలలోను మద్రాసు నుంచి మే 19, 31 తేదీల లోను ఏసీ కోచ్ ఉంటాయి.

సికింద్రాబాద్‌నుంచి మద్రాసుకు మే 3, 9, 17, 24, 28 తేదీలలోను మద్రాసు నుంచి సికింద్రాబాద్‌కు మే 4, 16, 18, 25, 29 తేదీలలోను ఈ స్పెషల్ రైళ్ళు నడుస్తాయి.

రష్యా దాడిని తిప్పికొట్టడానికి చైనా సర్వ సన్నద్ధత
—ఉప ప్రధాని పుచి ప్రకటన

పెకింగ్, మార్చి 24: సోవియెట్ యూనియన్ సాయుధదురాక్రమణను తిప్పికొట్టడానికి చైనా "అన్ని ఏర్పాటు" చేసుకున్నదని, అయితే సోవియెట్ యూనియన్‌పై దాడి జరపాలని చైనా ప్రయత్నించడంలేదని చైనా ఉపప్రధాని హ్సూపుచి నిన్న ఉద్ఘాటించారు. చైనా— సోవియెట్ సరిహద్దు సంఘర్షణలు ఎప్పుడువిషమించినా దాటాయని స్పష్టీకరిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ఏర్పాటైన ఒకవిందులో ఆయన ప్రసంగించారు. ఈ విందుకు ప్రధాని నా ఎన్—లై, దౌత్యవర్గాలవారు, సోవియెట్ దౌత్యాధికారులు తూర్పుయూరప్ కమ్యూనిస్టుదేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

ఉపప్రధాని హ్సూపుచి చైనా—పాకిస్తాన్ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ "పాకిస్తాన్ ప్రజలన్ని ఎంతోధైర్యంగా తిప్పికొట్టిన పాక్ ప్రజలను మేం ఎంతగానో అభినందిస్తున్నాం. విదేశీ దురాక్రమణను, విదేశీ జోక్యాన్ని ఎదుర్కొనడంలోను జాతీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడంలోను పాక్ ప్రజలకు ఇక ముందుకూడా చైనాప్రజలు విశ్వసనీయమైన స్నేహితులుగానే సహాయపడతారని హామీ ఇస్తున్నాం" అని స్పష్టీకరించారు. కాశ్మీరు ప్రజల స్వయంనిర్ణయాధికారాన్ని కూడా చైనాప్రజలు పూర్తిగా సమర్థిస్తారని ఆయన చెప్పారు.

ఆరేపల్లి, తీగలగుట్టపల్లి గ్రామాలలో వీధిదీపాలకు ప్రారంభోత్సవం

కరీంనగర్, మార్చి24:కరీంనగర్ పంచాయతీ సమితిలోని ఆరేపల్లి, తీగలగుట్ట పల్లి గ్రామాలలో సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు వీధి దీపాలకు ఉగాదినాడు ప్రారంభోత్సవం జరిపారు. విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ రామలింగం అధ్యక్షత వహించారు.

హైదరాబాద్, మార్చి 24 : శనివారం నాడు జరిగిన సమావేశంలో హైదరాబాద్ రోటరీ క్లబ్‌కు అధ్యక్షునిగా శ్రీ అశోక్‌కుమార్ ధర్, కార్యదర్శిగా శ్రీ సతీరంజన్ ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా కుమారి ఐ. ఆనూ రాధశర్మ, కోశాధికారి శ్రీరామమ్మ.

సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం
మార్చి 29 న ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 24: సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం మార్చి 29 వ తేదీ నుండి ఏప్రిల్ 3 వ తేదీవరకు సింహాచలం దేవస్థానంలో జరుగుతుంది.

మార్చి 29 వ తేదీ ఉదయం గం. 6.00 లకు కొట్నాల ఉత్సవంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. అదేరోజున సాయంత్రం గం. 2—00 లకు కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. మార్చి 31 వ తేదీన ప్రముఖ కపులతో కవి సమ్మేళనం, ఏప్రిల్ 3 న పుష్పయాగోత్సవం జరుగుతాయి. ఈ కళ్యాణోత్సవాలను తిలకించడానికి వచ్చే యాత్రికులకు అవసరమైన రవాణా సౌకర్యాలను, వుండటానికి వసతి సౌకర్యాలు కల్పించబడుతున్నాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలియ చేశారు. (ప వి.)

నూజివీడులో తీవ్రమైన నీటి ఎద్దడి: రిగ్గుకు విజ్ఞప్తి

నూజివీడు, మార్చి 24: నూజివీడు పట్టణంలోనీటితీవ్రమయినకరవు ఏర్పడింది. ప్రజలు నీటికోసమై రాత్రులవద రాత్రులు, పగలు మండుటెండలో గుంపులు,గుంపులుగా వుండి ఇరుకు నీటిని తీసినట్లు పోడుకొంటున్నారు. ఆనీరుకూడా బురద, ఇసుకతో కూడివుంటున్నది. ముఖ్యంగా పట్టణంలో రెండు రకాల నీరు దొరుకుతుంది.ఒకటి పుప్పునీరు, ఈ నీటిని గృహావసరాలయోగానకుంటు. ఉపయోగిస్తూవుంటారు. రెండవది మంచినీరు. ఈ నీటిని పట్టణానికి దూరంగావున్న నూతులనుండి తెచ్చుకుని వాడుతుంటారు. ఇప్పుడు ఈ రెండు రకాల నీటికి కరవు ఏర్పడింది.

పట్టణ జనభా సుమారు 30 వేలు కలిగి వున్నది. పంచాయతీ ప్రాంతంలో 57 పబ్లిక్ నూతులు వున్నవి. గత మూడు సంవత్సరాలుగా వర్షాలు తక్కువగా పడనందున, వున్న బావులలో నీరు ఎండిపోయి పట్టిపోయాయి. మిగతా బావులుకూడా ఈనెలాఖరుకల్లా ఎండిపోయే పరిస్థితులలో వున్నవి. పంచాయతీ వారు అన్ని బావులను లోతు చేయుట అర్థిక పరిస్థితుల దృష్ట్యా సాధ్యపడదు. కావున ప్రభుత్వంవారు వెంటనే పట్టణంలోని నూతులను లోతు చేయుటకు ఆర్థిక సహాయం చేస్తూ ఒక రిగ్గును కూడా పంజూరు చేయవలసిందిగానూ, పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యంకోసం ప్రభుత్వంవారు ఒక పథకాన్ని అమలు జరుపుచున్నారుగనుక దానిని త్వరితంగా పూర్తి చేసి ఈవేసవిలోనే మంచినీటి సౌకర్యం కలుగజేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. (ప. వి.)

విశాఖపట్నం, మార్చి 24: కాకినాడలోని జాలర్ల శిక్షణ ఇన్‌స్టిట్యూటులో కోస్తా జిల్లాల స్థానాల సంఖ్యను 20 నుంచి 40 కి పెంచి అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జాలర్ల ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. (ప.వి.)

పి. సి. సి. సర్వసభ్య సమావేశం జరగాలి'
శ్రీ జి. సి. కొండయ్య ప్రకటన

హైదరాబాద్, మార్చి 24: తెలంగాణా రక్షణలు అమలు జరిపే విషయంలోను వేర్పాటు ధోరణిని వ్యతిరేకిస్తున్న ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘము కూడా ఒకేవిధమైన నిర్ణయాలుగైకొని వుండగా, కొందరు బాధ్యతగల ప్రముఖ కాంగ్రెసువాదులే ఇంతవరకు ఈ తీర్మానాలను బలపరుస్తున్న వారే బహిరంగంగా వేర్పాటు ధోరణుల సమర్థిస్తూ ప్రత్యేక తెలంగాణా కోరుతున్నారు, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు నిర్మాణంజరగాలని కూడా ఆందోళన జరుపుతున్నారని, ఇట్టి పరిస్థితిలో కాంగ్రెసు క్రమశిక్షణకు భంగం కలిగిస్తూ క్రమశిక్షణారాహిత్యాన్ని పెంపొందిస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యవర్గ సమావేశాన్ని, సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరతూ ప్రదేశ్ కాంగ్రెసు అరనైజింగ్ కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్య నేడొక ప్రకటన చేశారు.

ప్రస్తుత పరిస్థితి మూలంగా ఉత్పన్నం కాగల మరింత క్లిష్టమైన, శోచనీయ పరిస్థితి ఏర్పడకుండా నివారించేందుకు ఈ సమావేశంలో వాటి నిర్ణయాలను కట్టుదిట్టంగా అమలు జరిపించేందుకు, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చర్య గైకొనేందుకు నిర్ణయించి, తుదకు భారతదేశ సమైక్యతకే ప్రమాదం చేకూర్చగల వేర్పాటు ధోరణులను అరికట్టాలని ఆయన ఈ ప్రకటనలో అన్నారు.

పెకింగ్ మానస పుత్రుల ఆట కట్టించడానికి అధికారాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 24: దేశాన్ని రక్తసిక్తం చేయడంద్వారా విప్లవం తెచ్చి ప్రభుత్వాన్ని పడద్రోయ్యాలంచేయాలని ప్రచారంచేసే చైనా మానసపుత్రుల ఆట కట్టించేనిమిత్తం ప్రభుత్వం హెచ్చు అధికారాలను సమకూర్చుకుంటున్నదని,దేశవ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోక్‌సభలో స్పష్టంగా సూచించారు. కాలికట్‌లో ముద్రిస్తున్న ఒక మలయాళం వార పత్రిక పెకింగ్ రేడియోనుండి ఆదేశాలపై జీవిస్తున్నట్లు వస్తున్నవని కేరళ ముఖ్యమంత్రి చేసిన ఒక ప్రకటనను పురస్కరించుకొని వచ్చిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా శ్రీ శుక్లా ఈవిషయాన్ని ప్రకటించారు.

పి. ఎస్. పి. సభ్యులు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. పెకింగ్ రేడియో ఆదేశాలకు పెట్టుకుంటున్న సెంటిమెంట్లపై మరికొన్ని వివరాలకోసం ఎదురుచూస్తున్నామని శ్రీ శుక్లా అన్నారు.

సంస్కృతాన్ని నిర్బంధ పాఠ్యవిషయం చేయాలి
అనాదిగా జాతీయ ఐకమత్యాన్ని నిలిపిన భాష యిదొక్కటేనని శ్రీ రాజమన్నార్ ఉద్ఘాటన

మద్రాసు, మార్చి 24: తమిళనాడులోని హైస్కూళ్ళలో సంస్కృతభాషాధ్యయనమునకు పలసిన సదుపాయసౌకర్యములు లేకపోవడం పట్ల తమిళనాడు తల్లిదండ్రులసంఘంవారు తమ తీవ్ర ఆందోళనను వెలిబుచ్చారు.

తమిళము, ఆంగ్లముతోబాటు సంస్కృతాన్నికూడా అధ్యయించడంచి: నాం 69 విద్యాసంవత్సరంనుండి కనీసం ఎంగా తులను నిర్వహించడానికిగా పత్రికను నవరించవలసిందని పైపంలంలా ఏర్పాటుచేసిన కన్వెన్షన్ అక్కడ రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ సందర్భం రాష్ట్రప్రభుత్వాన్ని కలుసుకుని ఒక వినతి సమర్పించు నిమిత్తం ఒక రాయబారాన్ని పంపడానికిపైతం యిక్కడ కన్వెన్షన్ తీర్మానించింది.

సంస్కృతాన్ని నిర్లక్ష్యం చేయడానికి గల కారణాలలో హిందీకి అగ్రతర స్థానం యివ్వడంకూడా ఒకటని, యీ కన్వెన్షన్ వారు హిందీకి గల ప్రాధాన్యాన్ని కొంచెపరచకుండానే, ఐచ్ఛికంగా సంస్కృతం గ్రహించదల్చుకున్నవారికి సదుపాయసౌకర్యములు కల్పవలసిందిగా కోరుతున్నారని యిక్కడ అధ్యక్షత వహించిన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి అన్నారు. శ్రీ పి టి రాజన్ నాయకత్వంక్రింద ప్రభుత్వాన్ని కుమ్మక్కై నున్న యీ రాయబారవర్గంలో ఎవరుంటారో నిర్ణయిస్తారు.

మైలాపూరు శాస్త్రిహాలులో యీ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తున్నారు లంకాయలు అవా రు అన్ని పాఠశాలలలోను, కళాశాలలలో సంస్కృతాన్ని నిర్బంధ పాఠ్యవిషయంగా చేయాలని నా ఆకాంక్ష. బ్రిటిష్ ప్రభుత్వం గ్రీకు, లాటిన్ భాషల అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయడం ఉపేక్షించడం అన్నది ఆంగ్లో —శాక్సన్ పదజాలంమాత్రమే విద్యార్థులు నేర్చుకుంటే చాలునని వాదిస్తున్నారు. ఆ దేశంలో పోలనచేసిన వారు ఆరోపణగా చూస్తారు. కాని మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మన దేశంలో ఉపేక్ష, సంస్కృతభాషయెడల నిర్లక్ష్యం పెరగడంమాత్రమేకాక, ఆ భాషయెడల ఒకవిధమైన ద్వేషభావంకూడా ఏర్పడుతున్నది.

"దేశ ఐకమత్యాన్ని, సంస్కృతిభావాన్ని యుగాలనుండి ముక్కముక్కలుగా చెక్కుచెదరకుండా నిలిపి ఉంచిన భాష సంస్కృతం ఒక్కటే అనవచ్చును. భారతీయ సంస్కృతి సర్వస్వమూ సనాతనమైన ఆ దివ్యభాషలోనే ముద్రకట్టి రూపుదాల్చింది. ఆ భాష మహోపాటి వనస్పతి అంత సమున్నతమైన వృక్షాలనంతటిని శాఖోపశాఖలుగా విస్తరింపజేసినది. ఈ అన్నిశాఖలకు మూలమైనది ఆ మహాగ్రంథముల సంస్కృతము. పురాణాలు యిన్నిరకములైన కావ్యాలు శాస్త్రాలపై యింతవరకు ప్రసిద్ధమైన నవలలు విలువలు వెలయించినవాడ గోచరిస్తాయి.

"సంస్కృతభాషా ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోతున్న వారు తమిళముకు ప్రాధాన్యాన్ని కొంచెపరచడంలేదు. తాముగా సంస్కృతం చదువ దలిచే కొద్ది మందికి తగు సదుపాయ సౌకర్యములను కూర్చవలసిందని మాత్రమే మేము కోరుతున్నాము."

అడయార్‌వద్ద సాంకేతిక విశ్వవిద్యాలయం

మద్రాసు, మార్చి 24: మద్రాసు ఉత్తర శివార్లలోని అడయార్‌లో సాంకేతిక విశ్వవిద్యాలయం నెలకొనే అవకాశం కలదని తమిళనాడు విద్యా, పరిశ్రమలశాఖమంత్రి శ్రీ ఎస్. మాధవన్ మొన్న ఇక్కడ సూచించారు. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఇటీవల ఇటువంటి అభిప్రాయాన్నే వెలిబుచ్చారని ఆయన ఉద్దేశముతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన అన్నారు. ప్రత్యేకమైన వివిధ విద్యారంగాలలో అనేక యూనివర్సిటీలు నెలకొనడం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

ఢిల్లీలో "బ్లాకౌట్"

న్యూఢిల్లీ, మార్చి 24: నిన్న రాత్రి గం. 7—30ల నుండి ఒక గంటసేపు ఢిల్లీలోను, పరిసర పట్టణాలలోను "బ్లాకౌట్" అమలుజరిపారు. ఈ బ్లాకౌట్ గురించి ప్రజలకు ముందు తెలియజేయలేదు. నీటి సరఫరా కూడా నిలిపివేశారు.

"విమానదాడులు" జరుగనున్నట్లు సూచిస్తూ సైరన్ మోగగానే రాజధాని, పరిసర పట్టణాలు అంధకారమయమైపోయాయి. మోటారువాహనాలరాకపోకలునిలిచిపోయాయి.

పాలం విమానాశ్రయంలోను, మిగిలిన విమానాశ్రయాలలోను రైల్వేస్టేషన్లలోను విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయడంవల్ల విమానాల రాకపోకలు, రైళ్ళ రాకపోకలు కూడా నిలిచిపోయాయి.

విమానదాడి ప్రదర్శన సందర్భంగా ఒరిపిన కాల్పులలో మంచినీటి టర్బయిన్ ఒకటి దెబ్బతిన్నది.

సూయజ్ కాలువ పొడుగా ఇజ్రేలీ ఈజిప్టు సంఘర్షణ

టెఫిక్ రేవువద్ద ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నట్లు వార్త

కైరో, మార్చి 24 సూయజ్ కాలువ తూర్పు తీరంలోని ఇజ్రేలీ దళాలు కాలువ పొడుగా ఈజిప్షియన్ స్థావరాలపై నేడు రెండుసార్లు కాల్పులు జరిపినట్లు ఒక సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది

స్థానిక కాలమానం ప్రకారం 6—30 గంటలకు ఇజ్రేలీలు బిట్టర్ లేక్సుకు దక్షిణంగా వున్న ఈజిప్షియన్ దళాలపై ఒకటూంబు ఎంచి కాల్పులు జరిపారనీ, ఈజిప్టు వైపు నష్టమేమీ సంభవించలేదనీ ఈ ప్రకటన తెలుపుతున్నది అ తర్వాత స్థానిక కాలమానం ప్రకారం 8—40 గంటలకు ఇజ్రేలీ దళాలు పోర్ట్ తౌఫిక్‌పైన, సూయజ్ రేవుపైన కాల్పులు ప్రారంభించగా ఈజిప్షియన్ సైన్యాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపినవనీ, సంఘర్షణ యిప్పటికీ కొనసాగుతున్నదని ఈ ప్రకటన అన్నది

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సాయుధ దళాల ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ, ఒక ఇజ్రేలీ టాంకు బిట్టర్ లేక్సుకు దక్షిణంగా ఇజ్రేలీ ఆక్రమణలోనున్న తూర్పు తీరంలో పెడుతూ ఈజిప్టు గున్న ప్రయోగించగా ఈజిప్షియన్ దళాలు బదులు కాల్పులు జరిపినవనీ, తమ వైపు వచ్చినవారు ఎవరూ నష్టపడలేదనీ అన్నారు ఒక వారం రోజులపాటు ఈ ప్రాంతం ప్రశాంతంగా వున్న పిదప ప్రారంభమైన ఈ సంఘర్షణను ఇజ్రాయిలు ప్రారంభించారని ఇజ్రేలీ ప్రతినిధి అన్నాడు

గ్రహబలం

26—3—69 బుధవారం

చైత్ర శుక్లఅష్టమి హియం (తంనుమారు 5—50 వరకు ఆపైన నవమి మంచివిక్కా ఆరుద్ర నక్షత్రం సాధారణ కార్యక్రమాలకు తప్ప ప్రయాణాలకు పెట్టు ఎదులుపుంచిది కాదు

మేషం —విజయవంతమైన రోజ విహారార్థ క్రమాలలో చురుకుదనం కనపడుతుంది కీర్తి ప్రతిష్ఠల పెంపు లభిస్తుంది చేతనందని ఆదాయం ఎవరం కప్పం

వృషభం —సాహసంతో చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్రేకంగా సంతృప్తి ఉండే గంలో గౌరవం విద్యా వైజ్ఞానిక సాహిత్యగోష్ఠి విలాస జీవనం దైవదర్శనం

మిథునం —మిమ్మల్ని కదిలిస్తే పోగలు— పెగలు ప్రకృకృతారు అయినవారు కూడా దగ్గరకు రానటానికి భయ పడతారు సంఘంలో గౌరవం మర్యాద లభిస్తాయి ... ములులు కుల్పారు

కర్కాటకం —విద్యా సంగీత సాహిత్య విలాసాల నెనుభవిస్తారు కపుతు రచయితలకు సన్మానాలు—బిరుదులు లభిస్తాయి వ్యాపారంలో లాభాలు శుభ పుణ్యకార్యాలు

సింహం వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి, క్రయ విక్రయాలలో లాభం అనాలమయిరావృష్టాన్ని భోజన ప్రాప్తి శ్రమానంతర కార్య సాధన వ్యవహార విజయం

కన్య — ... గౌరవం బంధు మిత్ర సమాగమం దైవపుణ్యకార్యాలు కీర్తి వ్యాప్తి సాంస్కృతిక రంగంలో ప్రవేశం విద్య ... సంపాదన అధిక వ్యయం

తుల వృత్తిలో ఆదాయం కాని ఒంటరి, పెద్దలకు ఖర్చుల పరంపర అతిసాహ మేలు కొంత చెడు కలిగిస్తుంది సరం

వృశ్చికం—వృత్తి ఉద్యోగ వ్యాపార లాభాలు కాని విరామం లేని తిప్పట, అధిక శ్రమ, ... క అశాంతి, అకాలమయినావృష్టి బాధం ఆరోగ్యంభంగం

ధనుస్సు—ఇంటియందు దీర్ఘరోగ్య బాధున్నా ధు మిత్రుల ఎండి, వ్యాపారాభివృద్ధి లలిత మూలక ఆదాయం నాహిత్య సంగీత వినోద కాంక్షే పాలు శుభవార్త శ్రవణం

మకరం —మీ సర్వత్రా సాహసాలకు ప్రతిపక్షులు దిగ్భ్రాంతి చెందుతారు ముందు చూపు ప్రధానంగా కార్యక్రమాలు సాధిస్తారు సంఘ గౌరవం వ్యవహారజయం ఆర్థిక సంతృప్తి

కుంభం —మీ ఆలోచనలు—యుక్తి ప్రయత్నాలు వినాక ఉపయోగపడతాయి కుటుంబంలో అంతరంగిక విభేదాలున్నా విందు వినోద విలాసాలతో కాలం గడుపుతారు ఆర్థిక లాభంతో గౌరవం పొందుతారు

మీనం — ఆరోగ్యం భంగించినా, వృత్తి శ్రమగా వున్నా, పనులకు ఆటంకాలువచ్చినా మీ పట్టుదల వదలరు దైవ కృప వల్ల కష్టాలురావు వ్యాపారాదాయం వుంటుంది

హైదరాబాద్ కొత్త కమిషనర్

శ్రీ గురుదాసు నియామకం

హైదరాబాద్, మార్చి 24 ప్రస్తుతం రెవిన్యూశాఖ ... సెక్రటరీ అయిన శ్రీ గురుదాసు హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా నియమింపబడ్డారు

చేనేత పరిశ్రమల డైరెక్టర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి కార్మిక శాఖ ... నియమింపబడ్డారు

సమాచార సంబంధాల డైరెక్టర్ శ్రీ ... రావుగారికి ... ప్రకారం ... చెప్పారు

శ్రీ మురార్జీదేశాయ్ అభినందన గ్రంథావిష్కరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 ... ప్రచురించిన మురార్జీ దేశాయ్ అభినందన గ్రంథాన్ని ముఖ్యమంత్రి శ్రీ కా. బ్రహ్మానంద రెడ్డి నేడు ఉపముఖ్యమంత్రి గారితో ఆవిష్కరించారు

ఉత్సవాలకు ... త్యాగాలను చెప్పారు

శ్రీ జోడ్ గాంధీ ... ఖాదీ ధరిస్తున్నారని, గత నాలుగు దశాబ్దాలుగా మద్యపాన నిషేధం ... ఎరుస్తున్నారని వివరించారు

శ్రీ కె. జగ్ జైన్ నివేదికను చదివారు శ్రీ శాంతిలాల్ పాటియా సందేశాలు చదివారు డాక్టర్ కె. ఎస్. పాండ్యా శ్రీ దేశాయి గుణగణాలను గూర్చి ప్రసంగించారు

రాజంపేటలో అనావృష్టి

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 రాజంపేటలో అనావృష్టి పరిస్థితి గూర్చి రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ బి రత్నసభాపతి నాయకత్వాన, రాజంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మయ్యనాయుడు, శ్రీ వి. ఆ... , శ్రీ టి. ... ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజును కలుసుకొని చెప్పారు

రాజంపేట తాలూకాలో అనావృష్టి ... జరిగిన ... పరిస్థితిని ... కడపనుండి రాజంపేటకు ఒక ... యంత్రాన్ని తరలించాలని కూడా వారు కోరారు విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించగలనని ప్రధాన కార్యదర్శి వాగ్దానం చేసినట్లు తెలిసింది

సివిల్ సప్లయి డిప్యూటీ కమీషనర్‌పై చర్య

తప్పుసమాచారం ఇచ్చినందుకు హైకోర్టు న్యాయమూర్తి ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 కోర్టుకు తప్పు సమాచారాన్ని అందచేసిన నేరానికి హైదరాబాద్ సివిల్ సప్లయి డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. అన్సారీపై కేసుపెట్టి చర్య తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి ఉత్తర్వు చేశారు కోర్టులో దాఖలుచేసిన రెండు అఫిడవిట్లలోను సమాచారం నిజం కాదని, అట్టి తప్పు సమాచారం సమర్పించే దురుపాటును నిర్మూలించే నిమిత్తం ఇండియన్ పీనల్‌కోడ్ 193 సెక్షన్ క్రింద తగిన చర్య తీసికోవాలని న్యాయమూర్తి ఆదేశించారు

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు కొందరు బియ్యం మాకల ఎగుమతి లైసెన్సులు జారీచేయుటకు నిర్బంధంగా శనగపప్పు కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ నిబంధన ఎంతవరకుసరి అయినదని సవాల్ చేస్తూ రిట్ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు రాష్ట్రం వెలుపల ప్రాంతాలకు బియ్యాన్ని, నూకలను ఎగుమతి చేయడానికి పర్మిట్లు కావాలని కోరుతూ వీరు దరఖాస్తులు పెట్టుకొన్నారు

ఆహార కార్పొరేషన్ వద్ద శనగపప్పుల నిల్వలు ఎక్కువగా వున్నందున వీటిని నిర్బంధంగా రైస్‌మిల్లర్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మార్కెట్‌లో 83 నుండి 85 రూపాయల వరకు రేటు వుండగా ప్రభుత్వం రు 135—88 వరకు శనగపప్పురేటు విధించిందని వీరు ఆరోపించారు శనగపప్పును రైస్‌మిల్లర్లు కొనవలసిందని తాడేపల్లిగూడెంలోని ఆహార కార్పొరేషన్ మేనేజర్ నుండి, సివిల్ సప్లయి కమిషనర్ ఆఫీసు నుండి వచ్చిన లేఖలను పేర్కొన్నారు

కాని తరువాత దాఖలు చేసుకున్న అఫిడవిట్లలో శనగపప్పును నిర్బంధంగా కొనే తీరాలన్న నిబంధన విధించలేదని సివిల్ సప్లయి కమీషనర్ స్పష్టం చేయడం జరిగింది ఆహార కార్పొరేషన్ తాఖీదులలో ప్రభుత్వ విధానంతో **సంబంధం లేదని అఫిడవిట్లలో** పేర్కొన్నారు

కాని శనగపప్పు కొనుగోలుకు బియ్యం ఎగుమతి పర్మిట్లకు సంబంధం కుదర్చడం ... స్పష్టంగా నిరాకరించలేదని ... చేత మరొక అఫిడవిట్‌లో దాఖలు చేయించిందని న్యాయమూర్తి ఆదేశించారు కాని తరువాత దాఖలు చేసుకున్న అఫిడవిట్‌లో కూడా ప్రభుత్వ నిబంధన విధించలేదని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు శనగపప్పు ప్రభుత్వ న్యాయవాది పదేపదే గుర్తు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం అట్టి నిబంధన విధింపలేదని పేర్కొనడం జరిగింది

కాని రికార్డులు పరిశీలించగా, 1968 డిసెంబరులో రెవిన్యూమంత్రి ఇంటిలో జరిగిన అధికారుల సమావేశంలో బియ్యం ఎగుమతులకు, శనగపప్పు కొనుగోలుకు సంబంధం కలిగిస్తూ విధానం నిర్ణయించినట్లు తెలిసిందని న్యాయమూర్తి వివరించారు

దీనిని ఆధారం చేసుకుని సివిల్ సప్లయి డిప్యూటీ కమిషనర్ అన్సారీకి, తప్పుడు సమాచారం అందచేసిన నేరానికి ఎందుకు చర్యలు తీసుకోరాదో వివరించ వలసిందని కోరుతూ నోటీసు జారీ చేయడం జరిగింది

అరువాత మార్కెట్ రేటు కంటె ఎక్కువ ధరకు శనగపప్పును కొన్నవారికే బియ్యం ఎగుమతి పర్మిట్లు జారీచేయాలన్న విధానం సరి అయింది కాదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు

హైదరాబాద్‌లో 26న నీటిసప్లయి నిలుపుదల

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 ఎంజారాహిల్స్ రిజర్వాయరుపనుల కారణంగా మార్చి 26న నీట సప్లయి ఆపివేస్తారు

... పంజాగుట్ట, బీగంపేట, అమీర్‌పేట, శ్రీనగర్‌కాలని, ఇమామ్‌గూడా బోలా ... , యూసఫ్‌గూడా, ఎం జీవరెడ్డినగర్ కాలని, ఎర్రగడ్డా, సనత్‌నగర్, బల్కంపేట, ... కాలనీ అలోని ప్రాంతాలకు ఉ 9 గంటల నుండి సా 6 ల రోజ వరకు నీరును నిల్వయుంచు కొనవలసిందిగా వారికి అధికారులు తెలియజేస్తున్నారు

తెలంగాణా రక్షణల అమలుకు చర్యలు

(1 వ పేజీ తరువాయి)

సంబంధించిన వ్యవహారాలపై తగు చర్యలు తీసుకునేలా చేస్తుంది

అడిషనల్ ప్రధాన కార్యదర్శి

6 "తెలంగాణా ప్రాంతాల ... ప్రత్యేక పరిస్థితులు ... ఆర్థికంగా వెనుకబడిన ... ఒక అడిషనల్ ప్రధాన కార్యదర్శిని నియమించటం ..."

"తెలంగాణా ప్రాంతాల అభివృద్ధికి ... చర్యలు ... రాష్ట్రంలో ... ఆయా ప్రాంతాలలో ... వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ... కృషిచేయాలి ... ఏర్పరచుకోవటానికి వెనుకబడిన ప్రాంతాల ... భారత ప్రభుత్వాలు ... ఇదేవిధంగా రాష్ట్రంలో ప్రైవేటురంగంలో మరింత పెట్టుబడి పెట్టడానికి తగు పరిస్థితులు ఏర్పరచడానికి కూడా మనం కృషి చేయవలసి వుంది"

"దీనికి రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి, సుస్థిరత అవసరం ఆర్థిక అసమానత్వం వల్లనే ఈఆందోళన బయల్దేరింది అయితే ఇది దేశంలో మన రాష్ట్రంలోనే కొత్తగా ఏర్పడిన పరిస్థితికాదు వెనుకబడిన ప్రాంతాలు నిరంతరం అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాల అభివృద్ధికేట్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రాంతీయ అసమానత్వాలను నిర్మూలించాలనడంపై రెండవ అభిప్రాయానికి తావులేదు"

"తెలంగాణా, ఇంక ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి శీఘ్రగతిని సాధించడానికి తగిన చర్యలను తీసుకోడానికి ప్రభుత్వం అన్నివిధాలా కృషిచేస్తుందని నేను హామీ ఇస్తున్నాను ప్రస్తుత సమస్యలకు ఇదొక్కటే ఏకైక పరిష్కారమార్గం ఈసమస్యను ప్రశాంతంగా పరిశీలించి వాటిని పరిష్కరించడంలో నిర్మాణాత్మకంగా తోడ్పడడానికి కృషిచేయవలసిందిగా నేను ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను"

ప్రభుత్వం తెలంగాణా రక్షణలను సక్రమంగా అమలు జరుపుతుందని, ఉన్నతాధికార సంఘం తెలంగాణా అభివృద్ధిని పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి తమ విశ్వాసాన్ని వెల్లడించారు

ప్రశ్న తెలంగాణాకు ఒకదాని తరువాత ఒకటి సౌకర్యాలు కల్పిస్తున్నారు దీన్నిచూసి కేవలం ఒత్తిడివల్ల మీరు ఈపని చేస్తున్నారనే అభిప్రాయం కలుగదా?

ముఖ్యమంత్రి రక్షణలను త్వరితగతిని అమలు జరపడానికి తీసికొనే చర్యలు మాత్రమే ఇవి అఖిలపక్ష సమావేశంలో దీనికి అంగీకరించారు కాబట్టి తెలంగాణాకు సౌకర్యాలు కల్పించే ప్రశ్న ఉదయించదు

ప్రశ్న రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి ఉద్యోగులను గురించి చర్చించే అధికారం ప్రాంతీయ సంఘానికి లేదు కాని దీనికి విరుద్ధంగా ప్రాంతీయ కమిటీ ఉద్యోగాలలో రాజకీయాలను ప్రవేశపెట్టింది మీరు దీనికి ఏమంటారు?

ముఖ్యమంత్రి ప్రాంతీయ కమిటీ రాజకీయ సంస్థ రాష్ట్రపతి ఉత్తర్వు మేరకు దీనిని ఏర్పరచారు దీనికి కొంత చట్టబద్ధ ప్రతిపత్తి కూడా ఉన్నది కాని సర్వీసుల గురించి ప్రాంతీయ సంఘం చర్చించరాదనుట నిజమే కాని సర్వీసుల గురించి ప్రాంతీయ సంఘం విజ్ఞప్తులను అందచేసినప్పుడు, వాటిని పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది అన్ని ఫిర్యాదులు ... విజ్ఞప్తులను వాట మంచి చెడ్డలను ... ప్రభుత్వం పరిశీలిస్తున్నది తెలంగాణా ప్రాంతం అభివృద్ధి గురించి శ్రద్ధ వహించడం ప్రాంతీయ కమిటీ ప్రధాన బాధ్యత

ప్రశ్న రాష్ట్రపతి ఉత్తర్వుప అనుసరించి ప్రభుత్వానికి, ప్రాంతీయ కమిటీకి ఏదైనా వివాదం వచ్చినప్పుడు గవర్నర్‌కు నివేదించాలి గత 10 సంవత్సరాలలో గవర్నర్‌కు ఎన్ని సందర్భాలలో గవర్నర్‌కు నివేదించడం జరిగిందో చెపుతారా?

ముఖ్యమంత్రి నాకు జ్ఞాపకం లేదు ఒకటి రెండు సందర్భాలలో జరిగి వుంటుంది

రక్షణలను అమలు జరుపుటలో కొన్ని లోపాలు ఉన్నమాట నిజమేనని అయితే ఈ లోటుపాటుకు ప్రభుత్వం కారణం కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

ఉద్యోగాలలో లోటుపాట్లు గురించి తనకు విజ్ఞప్తులు అందిన ప్రతి సందర్భంలోను, వారి ఫిర్యాదులను పరిశీలించడం జరిగిందని, సాధారణంగా క్రింది ఉద్యోగులు తమ అధికారుల ద్వారా ఫిర్యాదులు చేయవలసి ఉన్నప్పటికీ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యక్షంగా తెలియజేయ వచ్చునని అన్నారు ... చేయడంలో తప్పు ఏముందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు

ప్రశ్న ఆయా శాఖల ఉద్యోగుల సంఘాలు తమ మంత్రులకు నివేదించే హక్కు ఉన్నది ఇది సరిఅయినదేనా?

ముఖ్యమంత్రి అవును సరి అయినదే

ప్రశ్న తమకు సంబంధం లేని ఉద్యోగుల వ్యవహారంలో తెలంగాణా కమిటీ శ్రద్ధ చూపడం వల్ల తెలంగాణా వారికి ఉద్యోగాలలో ప్రాతినిధ్య సమస్య రాకే సమస్యగా తయారయిందని దీనివల్ల ఆంధ్రఉద్యోగుల ప్రయోజనాలకు నష్టం కలిగించేవిధంగా ఏర్పడింది దీని వల్ల రాష్ట్ర సమైక్యతకు భంగం కలుగ

ఢాకాలో మూకుమ్మడి అరెస్టులు

ఇటీవలి దారుణ హత్యా గృహదహనకాండ ఫలితం

కరాచి, మార్చి 24 తూర్పు పాకిస్తాన్‌లో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం కొత్త చర్యలు తీసుకొన్న తరుణంలో హత్యలకు, లూటీలకు, గృహ దహనాలకు పూనుకున్నవారిని అరెస్టులు చేసినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది

గాంధి, వరిసాలలోను మొత్తం 172 మంది అరెస్టయినట్లు పాకిస్తాన్ రేడియో అన్నది

ఢాకా జిల్లాలో 14 మంది సహా మొత్తం 95 మంది అరెస్టయ్యారు ... 6 గంటల ... నెటిరి ... కర్ఫ్యూ ...

... 150 మందిని చంపి ... పోలీసుల ... మంది ... దహనం చేయడం, కొందరిని ... ఉంచడం ...

ట్రక్కు ప్రమాదంలో ముగ్గురి మృతి

హైదరాబాద్, మార్చి 24 ... గ్రామం ... వారి వద్దనుండి ... రాత్రి నరసరావుపేటలో కూలి ... ట్రక్కు ... బోల్తాపడి ... కేంద్ర ... ఆసుపత్రికి ... ఉండి ... వారిలో ఐదుగురిని ... తక్షణంగా ... ఎక్కారి ఆసుపత్రిలో చేర్పించారు

లక్ష్మణ్ ఢిల్లీ యాత్రపై ముఖ్యమంత్రి వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

కాదు ఇవి ... యోగ్యం కానిది" అని శాసనసభ్యులు పేర్కొన్నారు

ప్రకటనపై సంతకం చేసిన వారిలో ఇద్దరు పి డి ఎఫ్ కి మిగతా అందరూ కాంగ్రెసుకు చెందినవారు వారు శ్రీయుతులు డి. నరసరెడ్డి, కె. సుదర్శనరెడ్డి, మోహన్ రెడ్డి, ఎ. రామచంద్రారెడ్డి, పి. గోవర్ధనరెడ్డి, కె. శాంతయ్య, ఎ. వాసుదేవరావు, ఎస్. ఎ. దేవషా, సి. రాజనరసింహ, శ్రీమతి బి. ... దేవి, శ్రీమతి వి. మంకమ్మ (కాం) శ్రీ గడ్డెన్న, జి. సత్యనారాయణ (పి డి ఎఫ్)

ప్రధానితో మూడవరోజు శ్రీకొండాలక్ష్మణ్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 24 తెలంగాణా సమస్యపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో రెండురోజులుగా సంభాషణలు జరుపుతున్న ఆంధ్రప్రభుత్వ ఎక్సైజ్‌మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడుకూడా ఆమెను కలుసుకొన్నారు

కేంద్రప్రభుత్వం అభిమతంపైనే తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో చేర్చబడి నందున ఈ సమస్యను పరిష్కరించేబాధ్యత కేంద్రానికి కూడా కలదనే అభిప్రాయాన్ని ఆయన వెల్లడించినట్లు తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్‌లో కలిసి ఉండేవద్దని తెలంగాణాకు స్వయంప్రతిపత్తి అధికార మివ్వాలని ఆయన ప్రతిపాదిస్తున్నారు ఈ ఏర్పాటు రాష్ట్ర సమైక్యత భంగపడకుండా తెలంగాణా ప్రజల హక్కులకు రక్షణ లభించగలదని ఆయన అభిప్రాయ పడుతున్నారు

కొండాలక్ష్మణ్ తిరుగు ప్రయాణం వాయిదా

హైదరాబాద్, మార్చి 2 ఢిల్లీకి వెళ్ళిన మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ వాపుసు 25 నాటికి హైదరాబాదుకు తిరిగి రడం లేదని, ఆయన ప్రయాణం వాయిదా పడిందని నేడు విడుదలయిన ప్రకటన తెలియజేస్తున్నది

ముఖ్యమంత్రి రాజకీయాలలో ఉద్యోగులు జోక్యం కలిగించుకోవడం నాకు నష్టంలేదు ఉద్యోగుల నిజమైన కోర్కెల విషయంలో కూడా రాజకీయాలు ప్రవేశపెట్టడానికి అనుమతించము ఏ ప్రాంతం నుండి ఇది జరిగినా, చివరకు రాష్ట్రం మొదల నుండి ఇది సంభవించి నప్పటికీ అనుమతించము

ప్రశ్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని నాటికి ఉంటున్న మాటలు కనిపిస్తున్నవి మీరు దీనికి ఏమి చెపుతారు?

ముఖ్యమంత్రి ఇది నిజం కాదని నా అభిప్రాయం ప్రత్యేక తెలంగాణా అంటే హత్యా సదృశమని అందరు ప్రకటించారు శాసనసభలోను, శాసనమండలిలోను, బయట అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక రాష్ట్ర వినాదాన్ని ఖండించాయి పదింటింది ద్వారా తప్పుడు సమాచారం అందజేయడం ద్వారా ఈ ఉద్యమం కొనసాగుతూ వుంది ప్రజలకు సరి అయిన సమాచారం అందజేయాలన్నదే ప్రభుత్వ ఆశయం

ప్రశ్న ప్రజలకు సమాచార శాఖ సరి అయిన వివరాలను అందజేయలేదని మీరు భావిస్తున్నారా?

ముఖ్యమంత్రి సరి అయిన సమయంలో వెంటనే తీసుకోవలసిన చర్యలు తీసుకోలేదని నా అభిప్రాయం అప్పుడు సమాచారం, ఏదంతయు ప్రచారంలోకి వచ్చినప్పుడు, వాటిని ఖండిస్తూ వెంటనే సరి అయిన వివరాలను అందచేయ డానికి ప్రయత్నించలేదని నేను భావిస్తున్నాను

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి పట్ల ప్రతి శాసనసభ్యుడు, వ్యక్తికి ఉన్న గిలదని ముఖ్యమంత్రి అన్నారు

ప్రశ్న తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఎక్కువ అధికారాలు కావాలని మీరు కోరుతున్నారా?

ముఖ్యమంత్రి ప్రాంతీయ సంఘానికి ఇప్పుడు లభించిన అధికారాలు ఉన్నవి ప్రభుత్వానికి ప్రాంతీయ కమిటీకి మధ్య ఉన్న సంబంధం దృష్ట్యా ఎక్కువ అధికారాలు కోరే పరిస్థితి అవసరం లేదని నా అభిప్రాయం

చంద్రశేఖర్‌పై క్రమశిక్షణచర్య సమస్య

తన ప్రయత్నంపై కొద్దిరోజులలో ప్రకటించ గలనని పార్టీసభలో శ్రీ చవన్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 24 క్రమశిక్షణ సమస్య పరిష్కారానికి తాను చేస్తున్న కృషిని గురించి కొన్ని రోజులలో నివేదించ గలనని హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు

శ్రీ చంద్రశేఖర్‌పై చర్య తీసుకోవాలా అనే విషయంలో పార్టీ కార్యవర్గానికి, శ్రీ చవన్ ప్రభుత్వానికి, శ్రీ జగజీవన్‌రామ్ అయితే ... అప్పగించారు

తన ... శ్రీ చంద్రశేఖర్, శ్రీ మొరార్జీ దేశాయ్‌ని ఒక సారి కలుసుకున్నాననీ, అతిగి కలుసుకోలేకపోయాననీ, వారిని కలుసుకున్న పిదప కార్యవర్గానికి తెలియజేస్తాననీ శ్రీ చవన్ అన్నారు

ప్రధాని మార్చి 27న విదేశాలకు బయలు దేరుతున్నారనీ, రాష్ట్రాల ముఖ్యమంత్రులు మార్చి 31న సమావేశం కాబోతున్నారనీ ... ఈ విధంగా కలయికలు జరుగుతున్నాయనీ శ్రీ ... అన్నారు

తనపై ఏవిధమైన చర్య లేకుండా శ్రీ చంద్రశేఖర్ అన్నట్లు ఒక ఢిల్లీ పత్రిక ప్రకటించిందనీ, యిదంతా అగమ్యంగా వున్నదనీ ఆమె అన్నారు పార్టీ కార్యవర్గానికి శ్రీ చంద్రశేఖర్ ఒక లేఖవ్రాశాడని కూడ ఢిల్లీ పత్రిక ప్రకటించిందనీ, అయితే తనకు శ్రీ చంద్రశేఖర్ నుంచి ఏలేఖా అందలేదనీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎస్ ఆర్ దేశ్‌ముఖ్ అన్నారు

అప్పు శ్రీ చవన్ కుటుంబ కన్నారనీ అయితే క్రమశిక్షణచర్య ప్రస్తుతం ... శ్రీ చంద్రశేఖర్ అన్నారు

ఆత్యంత ప్రమాదకరమని శ్రీమతి యశోదా రెడ్డి సూచించారు

శ్రీ ... సమస్యను ... గురించి తాము ... శ్రీ బి. జి. కర్కర్ అన్నారు

ప్రధాని ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

గానా రాష్ట్రానికి ఆందోళన జరుగుతున్నదని శ్రీ పి. వెంకట సుబ్బయ్య అన్నారు

ఆయనతో ఏకీభవిస్తూ ముల్కీ నిబంధనల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు దృష్ట్యా పరిస్థితి క్లిష్ట స్వరూపం ధరించిందనీ శ్రీ కె. హనుమయ్య అన్నారు

తెలంగాణా సమస్య

విజ్ఞుల అభిప్రాయాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 తెలంగాణా సమస్యపై చర్చించడానికి ఆదివారంనాడు ఫోరం అధ్యక్షులు ఏర్పాటైన వేదికపై నుండి ముఖ్యులు అభిప్రాయాలను వెల్లడించారు ... వెంకట రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం అలుముకొన్న ఈ సమయంలో వేర్పాటు ధోరణిని ఎవరు ప్రోత్సహిస్తూ, వివాదాస్పద విషయాల పరిష్కారం ... అని అన్నారు ఒకే రాష్ట్రంలో సభ్యులుగా తెలుగు మాట్లాడేవారంతా కృషి చేయ గలరని, వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి వారంతా కలిసి పనిచేయగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఫోరం కార్యదర్శి శ్రీ వి. కలిదాను స్వాగతం చెప్పారు

సదస్సు విజయవంతం కావాలని కోరుతూ శ్రీయుతులు క్రొవ్విడిలింగరాజు, దాశరథి ఎం. వి. శాస్త్రి, పి. సుందరరావు ప్రభృతుల నుండి సందేశాలు వచ్చాయి

ఆపిసీలకి పల్లాడే రాజకీయ వేత్తలు వ్యవహారాలు చక్క బెట్టేంతకాలం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటువలన ప్రజల సమస్యల పరిష్కారం కాదని శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) అన్నారు

వివిధ ప్రాంతాలవమ్య అంతరాలు తొలగించి, రాష్ట్ర ఆర్థికాభ్యుదయానికి దారితీయగల పార్టీ రహిత కార్యక్రమం అత్యవసరం అన్నారు శ్రీ గోరా

ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత 12 ఏళ్ళనుంచి తెలంగాణా ప్రజలు ... అంటూ ప్రస్తుతల పరిపాలన క్రింద తెలంగాణా ... లెదని డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు ఎద్దుల్లో ... ప్రయాణాలు ... జీఎంఎంపు ... చేసి ... తెలంగాణ డాక్టర్ ఒర్ ఎల్ నారాయణ ప్రకటించారు

శ్రీ ఎస్ ఎం వై శాస్త్రి (బొంబాయి) ప్రసంగించారు

అమ్మోనియం సల్ఫేట్‌ను బ్లాక్‌మార్కెట్ చేసిన నేరంపై ఇద్దరికి జుల్మానా

నర్సరావుపేట, మార్చి 24 గుంటూరు అడిషనల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ కె. వి. యల్. నరసింహారావు, గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు మోర్తాల సుబ్బారెడ్డి, ఎడ్లపాడు గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు సూర్యారి రామయ్యలకు రైతులకు సరఫరాచేయుటకు ఇచ్చిన ... అమ్మోనియం సల్ఫేటును బ్లాకు మార్కెట్‌లో అమ్ముకొని లక్షల ధనార్జన చేశారనే అభియోగంపై ... కు ... జుల్మానా ... తీర్పు చెప్పారు

కేంద్ర రెవెన్యూ మంత్రిత్వశాఖ వారి ... ప్రకారము హైదరాబాదు ... పరిశోధనశాఖవారు ... చర్యలు ... పెట్టారు

ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ కొడుమూరు నారాయణరెడ్డి, ముద్దాయిల తరఫున ... ప్లీడర్లు అడ్వకేటు శ్రీ టి. వి. శర్మ వాదించారు. (మ. వి.)

రావాడ పథకం

1 వ పేజీ తరువాయి

స్తున్నారని అర్థం చేసుకోవచ్చు అని అన్నారు శ్రీ రావాడ సత్యనారాయణ

విలేఖరుల గోష్ఠికి హాజరయిన మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు ప్రసంగిస్తూ విద్యార్థులు మేధావి వర్గానికి చెందిన వారు కాబట్టి అప్పుడప్పుడు రాజకీయాలలో ఆసక్తి ప్రదర్శించడం అవసరమని భావించేవారిలో తాను ఒకడినని పేర్కొన్నారు విద్యార్థులు శ్రీ రావాడ సూచించిన విధంగా ఆరుగురు పెద్ద మనుష్యులను ఎన్నుకొని వారికి బాధ్యత అప్పగించడం మంచిదని శ్రీ కోకా సుబ్బారావు సూచించారు

విద్యార్థులలో విశ్వాసం కలిగించడం అవసరమని, విద్యార్థుల తరఫున బాధ్యత స్వీకరించేవారు కొందరు కలరని, విద్యార్థులు గౌరవించే ప్రముఖులలో శ్రీ వెంకటేశ్వర రావు ఒకరు అని శ్రీ రావాడ సూచించారు

ప్రత్యేక రాష్ట్రవాదులు అంగీకరించాలని శ్రీ రావాడ స్పష్టం చేయగా, తెలంగాణాలో రెండువేల ఉద్యోగాల సృష్టికి ఏటకాలతోపాటు, తెలంగాణా ఉద్యోగుల సాధక బాధకాల పరిశీలనకై ప్రత్యేక కర్తవ్యాలు నియమిస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను విలేఖరుల దృష్టికి తీసుకొని వచ్చారు

విలేఖరుల సమావేశానికి హాజరయిన ప్రొఫెసర్ మామిడిపూడి వెంకయ్య మాట్లాడుతూ శ్రీ రావాడ సూచించిన పథకం లేవదీసే విద్యార్థులు ఎన్నుకునే ప్రతినిధివర్గం సంప్రదించవచ్చు ప్రతివాదులలో ప్రత్యేక తెలంగాణా వుండరాదని స్పష్టం చేశారు

శ్రీ కోకా సుబ్బారావు చివర మాట్లాడుతూ శ్రీ రావాడ ప్రతిపాదనలు వాస్తవ పరిస్థితికి అనుగుణమైనవని,కాని ఈ పథకంతో తనకు సంబంధంలేదని ఎశదం చేశారు

అజ్ఞాతనాగాలతో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

లోకసభ ... నాగాలు నిర్ణయించుకొంటేనే ... అభివృద్ధికి కృషి చెయ్యడానికి వీలు ... పేశారట

ఇదే సమయంలో భద్రతా దళాలు చైనాలో శిక్షణపొంది ఒర్మావీదుగా తిరిగి మారసారంభానగా ప్రాంతంలో రహస్యంగా చొరబడ్డ నాగవిద్రోహుల కోసం వెదుకుతున్నారు ప్రాంతాలలో గాలి ... రు

నాగా సంఘం ... పుష్ప గ్రామం లోని నాగాలు చైనాలో శిక్షణ గత 15 రోజులలోను రహస్యంగా తిరిగి ప్రవేశించిన నాగాలను తీవ్రంగా ప్రతి టిస్తున్నారు



చెవిటివారికి శుభవార్త!

కాతాదారులకు డిస్ట్రిబ్యూటరుచే సర్వీసు గ్యారంటీ వినికిడి సాధనములు అవ ... కు కన్సల్టెంటు సర్వీసు డిస్ట్రిబ్యూటరుఖర్చుమీద ... మా ప్రస్తుత డీలర్లు

1. శ్రీలక్ష్మి మెడికల్ స్టోర్సు

బిసెంట్‌రోడ్, గవర్నరుపేట, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ—2

2. ఏ. నాగరాజు అండ్ బ్రదర్సు

27—4—50 మెయిన్‌రోడ్, (ప్రభాత్‌టాకీస్ ఎదురుగా) విశాఖపట్టణం—2.

డిస్ట్రిబ్యూటరు :

మోడరన్ రేడియో కంపెనీ, మద్రాసు-10

మోడిలాక్‌తో

జీవితం అతి మనోహరం



మోడిలాక్

సింతెటిక్ ఎనామెల్

మీ యింటిని వర్ణించరాను ఆధునికమైన మోడిలాక్‌తో అలంకరించేస్తే జీవితం మధుర స్వప్న ప్రపంచంలో విహరిస్తుంది ప్రతి అభిరుచికి తగిన రంగులు కలవు మెత్తగాను మరియు నిగ్గులతో ప్రకాశవంతంగా వుండును దీర్ఘకాలం మనును ఎంతో పొదుపుకూడ నేడు ఒకడబ్బా మోడిలక్ వాడి చూడండి చూడటానికి నివసించడానికి మీ యింటిని మనోహరంగా చేయ వచ్చును



మోడ పెయింట్ అండ్ వార్నిష్ వర్క్సు మోడినగర్ (యు పి)

మోడిలాక్—ఆధునిక జీవనానికి అవసరమైన పెయింటు

మైసూరు రాష్ట్రమునకు ఏజంట్లు జైనా బ్రదర్స్, డి ఎస్ లేన్, చిక్‌పేట, బెంగుళూరు—2.

తమిళనాడుకు ఏజంట్లు మెస్సర్స్ ట్యాప్ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్, పోస్టుబాక్సు నెం 3767, ధర్ బిల్డింగ్, 175/1, మౌంట్‌రోడ్, మద్రాసు—2



అవసరమైతే పశ్చిమ పాకిస్తాన్‌లో సైనిక శాసనం

కొత్త గవర్నర్ హరూన్ హెచ్చరిక: కరాచీ రేడియో కేంద్రంవద్ద సాయుధబలాల కాపలా

కరాచీ, మార్చి 24

అశాంతిని, అరాచకాన్ని అణచివేయడానికి తీవ్రచర్య గైకొనగలనని, అవసరమైతే సైనిక శాసనాన్ని ప్రకటించడానికి వెనుకాడబోనని పశ్చిమ పాకిస్తాన్ నూతన గవర్నర్ శ్రీ యూసఫ్‌హరూన్ నిన్న రాత్రి హెచ్చరించగా, కరాచీలోని కీలక స్థానాలను పరిరక్షించడానికి సైన్యాన్ని తరలించారు.

ఇంతేకాకుండా పాకిస్తాన్ రేడియో కేంద్రం వద్దకు, మైక్రోవేవ్ కమ్యూనికేషన్స్ కేంద్రం వద్దకు, ఇతర కీలక స్థానాలకు, సాయుధ బలాలను తరలించినట్లు ఆయన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. పోలీసులకు తోడ్పడటం నిమిత్తం కూడా ఆ సాయుధ బలాలను తరలించినట్లు ఆయన తెలిపారు.

కార్మిక కల్లోలం వ్యాపించిన పారిశ్రామిక ప్రాంతాలలో సైనిక కాపలా పెట్టడం జరగలేదని ఆయన అన్నారు. అయితే పారిశ్రామిక ప్రాంతాలకు కూడా సాయుధబలాలను తరలి వెళ్ళినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

దేశంలో శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగినా ఉపేక్షించి ప్రభుత్వం సహించబోదని శ్రీ హరూన్ హెచ్చరించారు.

శాంతిభద్రతలను పరిరక్షించే నిమిత్తం, అవసరమైన చర్యనన్నింటినీ ప్రభుత్వం తీసుకోగలదని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగంలో అశాంతిని, విద్యార్థి లోకంలో అశాంతిని చల్లార్చి, శాంతిని పునరుద్ధరించడమే తన ధ్యేయమని ఆయన అన్నారు. కార్మిక నాయకులతో, విద్యార్థి నాయకులతో తాను జరిపిన చర్చలలో, వివాదాలు తొలగిపోగలవని, త్వరలోనే కొన్ని సమస్యలకు తాను ప్రకటించగలనని గవర్నర్ అన్నారు.

రాజకీయ నాయకులు కొందరు బాధ్యతారహితంగా చేసిన ప్రచారం వల్లనే ఈ అల్లకల్లోలం మరింత పెరిగిందని, వారు ఈ ఉద్రిక్త పరిస్థితి అదుపుచేసి, శాంతి పునరుద్ధరణలో ప్రభుత్వానికి తోడ్పడకపోతే, 'తీవ్రచర్య' తీసుకోడానికి వెనుకాడబోనని ఆయన అన్నారు.

కరాచీ అంతటా వాతావరణం ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ, సాయుధ బలాల గస్తీ ఉన్నప్పటికీ, ఒకవిధమైన ప్రశాంతత పాకిస్తాన్ జాతీయ దినోత్సవాన్ని జరుపుకున్నది.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన సాయుధ సైనికులు, గురిపెట్టి ఉంచిన బయొనెట్లతో పాకిస్తాన్ రేడియో కేంద్రం గేట్ల వద్ద కాపలా కాస్తున్నారు. ఆర్మీ కార్యాలయాదికారి టెలివిజన్ వద్ద ఒక మరఫిరంగిని ముందు జాగ్రత్తకోసం ఉంచారు. పిల్లలు తోట్టి ప్రక్క పేవ్‌మెంట్లపై ఆటలాడుకుంటూ ఉన్నారు. రేడియో వినియంత్రణ వెనుక సైనిక కవాతు రణగణ ధ్వని వినిపిస్తుండగా, రేడియోలో పాక్ దినోత్సవ సందర్భంగా, రేడియో, గీతాలు, ఉర్దూ కవితలు ప్రసారం చేసింది. లాహోర్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో జరిగిన కొట్లాటలో ఒక డజనుమంది గాయపడ్డారు. పశ్చిమ పాకిస్తాన్‌లో, కరాచీ శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో తీవ్ర అశాంతి వల్ల, సాయుధ బలాలను తరలించడం జరిగింది.

కరాచీ టెలివిజన్ కేంద్రం వద్ద, మైక్రోవేవ్ కమ్యూనికేషన్స్ కేంద్రం వద్ద కూడా సైనిక కాపలా ఉంచారు.

ఇది ఇలా ఉండగా, పాకిస్తాన్, దాదాపుగా ఘోర విపత్తును ఎదుర్కొంటున్నట్లు మార్నింగ్ న్యూస్ పత్రిక సంపాదకీయంలో హెచ్చరించింది. స్థానిక కమాండర్లను సర్వసన్నద్ధంగా గంటపటిలిసీదిగా హెచ్చరించారు. ఒకవైపున అంతర్యుద్ధ భయాలు దేశాన్ని యావత్తు భయకంపితం చేస్తుండగా, పెషావర్ నుండి చిటగాంగ్ వరకు అన్ని మసీదులలోను పాక్ దినోత్సవ సందర్భంగా ప్రార్థనలు జరిగాయి. సర్వత్రా స్వార్థపరత్వం, అవినీతి, అధికారదాహం, వ్యక్తి ఆరాధన, తప్పుడు విలువలు వ్యాపించి, దేశ జీవితాన్ని, ఆదర్శాలను కలుషితం చేశాయని, 22 సంవత్సరాల తరువాత ఇప్పుడు వ్యాయతకోసం ఆక్రందనం వినిపిస్తున్నదని, మార్నింగ్ న్యూస్ పత్రిక తన సంపాదకీయ వ్యాసంలో పేర్కొన్నది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పాక్ దినోత్సవ సందర్భంగా ఒక సందేశమిస్తూ, 'ప్రజలు భయభ్రాంతులతో జీవితాలు వెళ్ళబుచ్చుతున్నారని, దేశంలోని ఆర్థిక జీవితం కూడా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

తూర్పుపాకిస్తాన్ కొత్త గవర్నర్ కూడా నిన్న ఢాకాలో పదవీస్వీకారం చేశారు.

పాక్ హైకమిషన్ కార్యాలయంపై విద్యార్థుల దాడి

లండన్, మార్చి 24: దాదాపు 35 మంది పాకిస్తాన్ విద్యార్థులు నేటి ఉదయం ఇక్కడ, పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయంలోనికి దూసుకుని వెళ్ళి దాదాపు ఒక గంటసేపు కార్యాలయభవనాన్ని ఆక్రమించుకున్నారు.

అయూబ్ ప్రభుత్వానికి నిరసనగా పాక్ ప్రజానీకం సాగిస్తున్న ఉద్యమానికి చిహ్నంగా తాము పాక్ హైకమిషన్ కార్యాలయాన్ని స్వాధీనపరచుకున్నామని, పాక్ విద్యార్థుల కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ సుబీర్‌ఆలీ అన్నారు. విద్యార్థులు ఫోటోలను, అయూబ్‌ఖాన్ తైలవర్ణ చిత్రపటాన్ని విధ్వంసం చేశారని ఆయన అన్నారు. ఒకగంట తరువాత 40 మంది పోలీసులు వచ్చి విద్యార్థులను తొలగించారు. ఈ ప్రదర్శన జరిగిన తరువాత, విద్యార్థులు వారి హోస్టలుకు వచ్చి, 'అయూబ్‌ఖాన్'పై 'విచారణ' జరిపి ఆయనకు 'శిక్ష' విధించారు.

విజయవాడలో ప్రొహిబిషన్ దాడులు

విజయవాడ, మార్చి 24: ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జి. నూర్‌భాషాశాస్త్రి నిన్న ఒక అంటాసిడర్ కారును, అందులోని 56 గ్యాలన్ల సారాను స్వాధీనపరచుకున్నారు. ఆయన మరొక ట్యాక్సీను, రిక్షానుకూడా స్వాధీనపరచుకొన్నారు. అందులో 32 గ్యాలన్ల సారా దొంగతనంగా రవాణా అవుతుండగా పట్టుకున్నారు. ఈ మూడుకేసులలోనూ 8 మంది వ్యక్తులను అరెస్టు చేశారు.

సింహాచలస్వామి ఆదాయం

విశాఖపట్టణం, మార్చి 24: సింహాచలం దేవస్థానానికి గత ఫిబ్రవరి నెలలో రు. 1,38,135లు ఆదాయంవచ్చింది. (మా వి.)

అముదాలపురంలో ప్రశాంత స్థితి

అముదాలపురం, మార్చి 24: అముదాలపురంలో రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన సందర్భంలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఏర్పాటుచేసిన శాంతి సమావేశానికి హాజరై వస్తున్న సందర్భంలో శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద దుండగుల దాడికి గురియై గాయపడిన మునిసిపల్ వైస్‌చైర్మన్ తదితరులు, మార్చి 1/న తేదిన కాలేజి మైదానం ప్రాంతంలో పర్యటనకు గురియైన విద్యార్థి వాళ్ళేశ్వరరావు గాయాలనుంచి కోలుకుంటున్నారు.

పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది.

వెంకటగిరిలో సత్రం

వెంకటగిరి, మార్చి 24: వెంకటగిరి టౌన్ కాశీపేటలో మార్చి 12 వ తేదీన శ్రీ చిరువెళ్ల జయరామయ్య సెట్టి అధ్యక్షతన తెలికి సంఘీయ సంఘం సభ జరిగింది. వెంకటగిరిలో శుభకార్యాలు జరుపుకోవడానికి, ఈ వూరికి వచ్చే యాత్రికులకు తగిన వసతి సౌకర్యాలు లేని కొరత తీర్చేటందుకు రు. 10,000 లు ఖర్చుతో ఒక సత్రం నిర్మించాలని తీర్మానించారు. ఇందుకు గాను రు. 7,000 లు చందాలుగా అనాడే వసూలు అయింది. ఈ సత్రం నిర్మాణం త్వరలోనే ప్రారంభించనున్నారు. (మా. వి.)

పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

సిమెంటునగర్‌పోస్టు, వయా బుగ్గానిపల్లి, ఆర్. ఎస్. కర్నూలు జిల్లా.

టెండరు నోటీసు

మా ఫ్యాక్టరీనుంచి కర్నూలు, కడప, అనంతపురం, మహబూబ్‌నగర్, రాయచూరు జిల్లాలలో వివిధ సెంటర్లకు, హైదరాబాదు సిటీ వగైరాలకు సిమెంటును రవాణా చేయడానికి నమ్మకమైన ట్రాన్స్‌పోర్టు ఏజెంట్లనుంచి లారీ యజమానులనుంచి టెండర్లు కోరడమైనది. టన్నొక్కటన్నుకు మైలుకు—కిలోమీటరుకు వరుసైన ధరలు తెలపవలెను. తరువాత సంప్రదింపులకు కల్యాణ సిమెంట్‌నగరులోని మా హెడ్‌ఆఫీసువద్ద సమ్మతి కలుసుకోగలరు.

స్టాకిస్టులు కావలెను

పాణ్యం సిమెంట్సు అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌వారికి వారి నంది బ్రాండ్ సిమెంటుకు ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో స్టాకిస్టులు కావలెను.

వివరములకు:

పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

సిమెంట్‌నగర్ పోస్టు, వయా బుగ్గానిపల్లి, ఆర్. ఎస్. కర్నూలు జిల్లా.

అబ్దుల్లా ఆదాయంపై దర్యాప్తు

లోక్‌సభలో సేఠీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24: షేక్ అబ్దుల్లాకు ఇంత ఆదాయం ఎలా వస్తున్నది? ఎక్కడి నుండి వస్తున్నది?

ఈ విషయాన్ని ప్రభుత్వం దర్యాప్తు చేస్తూ ఉన్నదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి.సి. సేఠీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ కె.ఎల్. గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సేఠీ పై విషయాన్ని తెలియజేశారు. షేక్‌అబ్దుల్లా లక్షల రూపాయల విలువచేసే ఆస్తులు కొన్నాడని, ఆయన నెల ఖర్చే రు. 5,000 మేరకు వుంటుందని శ్రీ గుప్త ఆరోపించారు.

'షేక్‌అబ్దుల్లాకు సరిపడినన్ని నిధి వస్తున్నాయా? అయితే, ఆయన ఆదాయం ఎంతో నిర్ధారించవలసిందిగా ఆదాయపు పన్ను శాఖకు చెందిన రహస్య సమాచార సేకరణ విభాగాన్ని ఆదేశించాలి,' అని శ్రీ గుప్త కోరారు.

షేక్‌అబ్దుల్లాకు సరిపడ పన్ను విధించలేదని శ్రీ సేఠీ అన్నారు. ఆయన ఆదాయం ఎక్కడనుండి వస్తున్నది ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదని ఆయన అన్నారు.

అనంతనాగ్ ప్రాంతంలో షేక్‌అబ్దుల్లా భూములు కొన్నట్లు ఇంతవరకు దర్యాప్తులో తేలలేదని శ్రీ సేఠీ అన్నారు. అయితే, షేక్ అబ్దుల్లా, ఘులాం మొహియుద్దీన్ అనే ఒక వ్యక్తి, 1968 డిసెంబర్ 6న శ్రీనగర్‌లో రు 3 లక్షల విలువగల ఆస్తిని కొనే నిమిత్తం ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తున్నదని శ్రీ సేఠీ అన్నారు.

పలు భాషలనుండి సేకరించిన పదాలతో అనుసంధాన భాష

వారణాసి సభలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సూచన

వారణాసి, మార్చి 24: సంస్కృతం సర్వభాషలకు మాతృభాషఅని, వివిధ భాషలలో ఉన్న అనేకపదాలు అందులోనుండి ఉద్భవించినవేనని ప్రఖ్యాత తెలుగుకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నిన్న ఇక్కడ అన్నారు. అనేక భాషలలో ఒకే అర్థంలో వాడబడే పదజాలాన్ని ఎంచి ఒక అనుసంధానభాషను రూపొందించాలని కూడా ఆయన సూచించారు.

దక్షిణ భారతానికి చెందిన సాహిత్య ప్రతినిధివర్గం (శ్రీ విశ్వనాథసత్యనారాయణ(తెలుగు) శ్రీ కె. ఎస్. సుబ్రహ్మణ్యం (తమిళం), శ్రీ కె. పాణిగ్రాహి (కన్నడం) భారత ప్రభుత్వ ఆహ్వానంపై దేశంలో పలుప్రాంతాలలో సుహృద్భావ పర్యటన చేస్తూ ఇక్కడికివచ్చి నిన్న, "జాతీయసమైక్యం"పై ఏర్పాటైన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశంలో జాతీయభాషగా చేయతగిన భాష హిందీ ఒక్కటేననీ, ప్రేమ, పరస్పరావగాహన, సహకారాలద్వారానే హిందీని అందరికీ ఆమోదయోగ్యంగా చేయాలనీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అభిప్రాయపడ్డారు.

ఈ ప్రతినిధివర్గంతోపాటు జాతీయ కవి శ్రీ రామ్‌ధారిసింగ్ దినకర్, శ్రీ గంగా శరణ్‌సింగ్ (ఎమ్. పి) కూడా వచ్చారు. శ్రీ పాణిగ్రాహి మాట్లాడుతూ విదేశాలలోకూడా భాషా సమస్యలు ఉన్నాయనీ, అయితే ఇండియాలో ఉన్నంతగా లేవనీ అన్నారు.

వారణాసి మేయర్ శ్రీ శ్యామ్‌మోహన్ అగర్వాల్ ప్రతినిధివర్గానికి స్వాగతంచెబుతూ దేశంలో భాషాసమస్య కాదని, ఇంకేసమస్యకాని అది రాజకీయనాయకుల సృష్టించినవేనని వారు స్వార్థప్రయోజనాలకోసం ఏ సమస్యనైనా పరిష్కారంకానివ్వక ఆలోచించాలని పేర్కొన్నారు.

కరీంనగర్ జిల్లాలో కాల్పులు

హైదరాబాద్, మార్చి 24: కరీంనగర్ జిల్లా మరియాలలో శుక్రవారంనాడు, పోలీసుల నిర్బంధం నుండి ఆరుగురిని విడిపించడానికి, 100మంది సాయుధులైన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులలో ఒకరు గాయపడ్డారని, నేడు ఇక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి వార్తలు అందాయి. గాయపడిన ఈ వదిహేనేళ్ళ బాలుణ్ణి జిల్లా ఆస్పత్రికి చేర్చారు.

అంచనాల కమిటీ సభ్యులు

హైదరాబాద్, మార్చి 24: 1969—70 ఏడాదికి పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ అంచనాల కమిటీలకు ఎగువ సభ నుండి ఈ క్రింది సభ్యులు ఎన్నుకోబడినట్లు శాసనమండలి చైర్మన్ శ్రీ పి.రంగారెడ్డి తనకు తెలియజేశారని అసెంబ్లీలో స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 20న ప్రకటించారు. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ సభ్యులు: శ్రీయుతులు జోసెఫ్ ఎం. సుబ్బారెడ్డి, లింగయ్య, వై. సి. రతనారెడ్డి, బి. ముత్యాలరెడ్డి, శ్రీమతి కె. ఉదక రత్నమ్మ.

అంచనాల కమిటీ సభ్యులు: శ్రీయుతులు దివి కొండయ్య చౌదరి, ప్రవరదాపు, కె వి. ప్రతాపరెడ్డి, ఆర్. నారాయణరెడ్డి, ఎస్. వెంకట సుబ్బయ్య, ఉ. కృష్ణమూర్తి.

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్

Grams: "RAJBIJ." Phone: 4002.

(భారత ప్రభుత్వ సంస్థ)

రీజనల్ ఆఫీసు: విజయవాడ—2

30—1—4/1 కూర్మయ్య వీధి, అరండల్‌పేట, విజయవాడ—2.

టెండరు నోటీసు

దిగువ తెలిపిన ప్రకారం గోనె సంచులు సప్లయి చేయడానికి సీల్డు కొటేషనులు, విజయవాడ, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, రీజనల్ మేనేజరుచే కోరడమైనది.

1. 75 కి. త. కెపాసిటి బ్రాండ్ కొత్త గోనె సంచులు — స్టాండర్డు క్వాలిటీ—ముఖ్యంగా చిట్టిపడిన శేర్ వెర్షన్లు మిల్లులవి.
2. టెండర్లతో శాంపిల్సు పంపవలెను.
3. ఒక్కొక్కసారి 40,000 సంతున మూడు వారసరి ఇన్‌స్టాల్‌మెంట్లలో సప్లయి చేయవలెను. టెండరు అంగీకరించిన తేదీ నుంచి ఒకవారం లోపల సప్లయి ప్రారంభించ వలెను.
4. ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 2000— చెల్లించవలెను.
5. నిర్ణయించిన కాలములోగా సరుకు సప్లయి చేయని యెడల, ధరావతు సొమ్ము జప్తుచేసుకొని ఆర్డరును రద్దు చేయవచ్చును.
6. అప్పటి కప్పుడు రీజనల్ మేనేజరు నిర్ణయించిన ప్రకారం టెండరుదారు తమ్ము వీరాల డెలివరీ నాలుగు సెంటర్లలో అనగా, తాడేపల్లిగూడెం, భీమవరం, తెనాలి, విజయవాడలో చేయవలెను.
7. సీలు చేసిన కాగితంమీద సీల్డు కొటేషనులు రీజనల్ మేనేజర్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, రీజనల్ ఆఫీసు, 30—1—4/1 కూర్మయ్య వీధి, అరండల్‌పేట, విజయవాడ—2 కు 31—3—69 లోగా చేరునట్లు పంపవలెను. టెండర్లు 1—4—69 ఉ. 11 గం. కు హాజరైన టెండరు దారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షమున తెరవబడును.
8. ఏట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరు గాని లేక టెండర్లు గాని తిరస్కరించుటకు రీజనల్ మేనేజరుకు హక్కు కలదు.

రీజనల్ మేనేజరు

ఆగ్నేయ రైల్వే

1-4-69 నుంచి అములులోనికి వచ్చే వేసవి టైంటేబిలులో మార్పులు.

1—4—69 అగాయతు టైం టేబిలులో వర్వత్రా మార్పులు జరుగును.

కొత్త టైంటేబిలులో ముఖ్య విశేషమేమనగా, ఇండియు రేళ్ళలో దినసరి నిల రవాణ లోకల్సు సంఖ్యలో పెరుగుదల, ఎక్స్‌ప్రెస్ బండ్లలో కొన్నింటిని వేగంగా నడుపుట. అదనపు టెయిన్లను ప్రవేశపెట్టుట. దిగువ అదనపు టెయిన్లు ప్రవేశపెట్టడమగును.

హౌరా - ఖరగ్‌పూర్ సెక్షన్

		కె103అప్	కె105అప్		కె104డౌన్	కె106డౌన్
హౌరా.	పోక:	11.00	15.40	రాక	13.10	19.55
ఖరగ్‌పూర్:	రాక:	13.34	18.15	పోక	10.36	17.15

హౌరా - పన్స్కూర సెక్షన్.

		ఏ 7 అప్	యు11 అప్	యు25 అప్	ఏ29 అప్	ఎం 49 అప్
హౌరా	పోక:	7.25	8.35	17.15	17.35	23.30
అందుల్	పోక	7.50	8.58	17.36	18.00	23.52
ఉలుబారియా	రాక	—	9.30	18.08	—	
మెచెడ	రాక	—	—	—	—	00.45

		ఏ20 డౌన్	యు24 డౌన్	ఏ32 డౌన్	ఏ38 డౌన్	యు42 డౌన్
హౌరా	రాక	9.45	10.35	16.15	18.40	19.25
అందుల్	పోక	9.20	10.10	15.48	18.15	19.00
ఉలుబారియా	పోక	—	9.40	15.17	—	18.30
మెచెడ	పోక	—	—	14.42	—	—
పన్స్కూర	పోక	—	—	14.30	—	—

రాక్‌ఖర్‌స్వాన్ - చైబాస సెక్షన్.

1 ఆర్ సిఆప్				2 ఆర్ సిడౌన్.
18.00	పోక	రాక్‌ఖర్‌స్వాన్	రాక	9.00
19.00	రాక	చైబాస	పోక	8.00

ఖరగ్‌పూర్ - తాతానగర్ సెక్షన్.

449 అప్				450 డౌన్
9.00	పోక	ఖరగ్‌పూర్	రాక	6.10
12.05	రాక	తాతానగర్	పోక	2.40

గోందియా - నాగభీర్ సెక్షన్.

1 జి ఎస్ అప్				2 జి ఎస్ డౌన్
14.10	పోక	గోందియా	పోక	10.00
04.10	పోక	నాగభీర్	రాక	19.50

ఉపసంహరించిన సర్వీసులు: ఏ) 449/450 గిద్నీ—మెచెడలోకల్సు, 451/452 ఖరగ్‌పూర్ మెచెడ షటిల్సు (బి) 1జెహెచ్/2జెహెచ్ ఝర్సుగూడ—హీరాకుడ్ షటిల్సు—ఇవి 1 జెఎస్/2 జెఎస్‌గా తిరిగి నంబర్లు వేయబడి ఝర్సుగూడ సంబాల్‌పూర్ మధ్య హీరాకుడ్ జరుపు నడుచును.

ఉపసంహరించినవాటిలు (ఏ) 2 అప్/1 డౌన్ హౌరా—బొంబాయిమెయిలు జర్గ్రాం వద్ద. (బి) 323 ఎ హౌరా—రూర్కేలా ఎక్స్‌ప్రెస్—బారియాపాడ వద్ద. (సి) 313 అప్ హౌరా—గోమో ప్యాసెంజరు మార్గం. నల్‌పూర్, చెంగెల్, ఫులేశ్వర్ వద్ద(డి) 324 డౌన్ రూర్కేలా హౌరా ఎక్స్‌ప్రెస్ అందుల్‌వద్ద.

అదనపు కనెక్షను ఏర్పాటు: (ఏ) 422 డౌన్ చక్రధర్‌పూర్—గోమో ప్యాసెంజరు మరియు 1 పిపి అప్ ఆద్రా—పండిల్ ప్యాసెంజరు—351 అప్‌తో 313 అప్ హౌరా గోమోప్యాసింజరు—352 డౌన్‌తో 315 అప్ హౌరా—చక్రధర్‌పూర్ ప్యాసెంజరు—64 అప్‌తో—ఆద్రా వద్ద. (బి) 411 అప్ తాతా—బారాజందా ప్యాసెంజరు. 315 అప్‌తో సినివద్ద. (సి) 448 డౌన్ చంద్రపుర—ఖోజాడి షటిల్. 340 డౌన్‌తో చంద్రపురవద్ద (డి 352 డౌన్ అసన్‌సోల్—ఖరగ్‌పూర్ ప్యాసెంజరు 17 అప్‌తో అసన్‌సోల్‌వద్ద.

ఉపసంహరించిన కనెక్షనులు: 314 డౌన్—30 అప్‌తో, 4 డౌన్—351 అప్‌తో ఖరగ్‌పూర్‌వద్ద.

బండ్ల వేగంహెచ్చింపు: దిగువకనుబ్బటిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ హెచ్చింపబడుగును.

2 అప్ హౌరా—బొంబాయిమెయిలు 15 నిమిషములు, 83 అప్/84 డౌన్ ఎక్స్‌ప్రెస్ బండ్లు 85/80 నిమిషములు, 96 అప్/95 డౌన్ హౌరా—ఎక్స్‌ప్రెస్ బండ్లు 40/30 నిమిషములు, 324 డౌన్/రూర్కేలా—హౌరా ఎక్స్‌ప్రెస్ 8 అప్/7 డౌన్ హౌరా—పూరి ఎక్స్‌ప్రెస్ బండ్లు 15/18 నిమిషములు, హౌరా—మద్రాసు ఎక్స్‌ప్రెస్ 35 నిమిషములు.

సర్వీసులందలి ఇతర మార్పులు:

ఏ) 83అప్/84 డౌన్ హౌరా—రాంచి—హటియాఎక్స్‌ప్రెస్ మార్గ మధ్య ఎలక్ట్రిక్ లోకోమోటివులతో లాగబడును.

బి) 407 అప్/408 డౌన్ బిలాస్‌పూర్—కట్ని ప్యాసెంజరు—ఎక్స్‌ప్రెస్ బండ్లు. బిలాస్‌పూర్ జబల్‌పూర్ మధ్య 509 అప్/510 డౌన్ కనెక్షనుతో ఓవర్‌నైట్ సర్వీసులు ఏర్పాటు నిమిత్తం వేళలు మార్చబడును:

సి) 1. 3 కాంపొజిట్ స్లిప్‌కోచ్—హౌరా—మద్రాసు మెయిల్—విశాఖ 6 అప్/6 డౌన్ మరియు 3 అప్/4 డౌన్ బండ్లతో 89 అప్/90 డౌన్ నడుపబడును.

బండ్ల కొత్త టైమింగుల ప్రకారం 1969 మార్చి 31/ఏప్రిల్ మధ్యరాత్రి, గం 00/00 తరువాత సాధ్యమైనంత త్వరలోగాని నడుపబడును.

పబ్లిక్ టైంటేబిల్సు మామూలుగా అమ్మకమునకు దొరకును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

సంగ్రహప్రకటనలు

WANTED

ఉద్యోగం ఇచ్చుటకు—రేడియో మెకానిక్స్ టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములకు అర్హతపొందుటకై — వివరాలకు 50 పైసలు పంపండి.

I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

ప్రకటన

టి శర్మార్ కార్పొరేషన్ గ్యాస్ కంపెనీ టిపిటెప్ గుణదల, విజయవాడ—5

సోడా గ్యాస్ రేటు

పర్మార్ టెస్టెడ్ సిలెండర్లలో

హోల్‌సేల్ 'ఏ' సైజు 9 kgs. Rs. 23.12

రిటైలు 'బి' సైజు 9 kgs Rs. 24.62

డిస్ట్రిబ్యూటరు:—శ్రీ ముక్తా ఏజెన్సీస్ కండులవారివీధి, విజయవాడ—1

వారి వద్దగాని లేక కంపెనీలోగాని లభించును.

ఏజంట్లు కావలెను

మా జంపకానాలకు, వక్కదుప్పట్లకు, మంచి షరతుల మీద కమీషను ఏజంట్లు కావలెను. మల్లికా టెక్స్‌టైల్స్, భవానిపోస్టు, వయా ఈరోడ్ (తమిళనాడు)

మెషినరీ

మోడి మిషిన్లు—వివిధ స్కీముల క్రింద ప్రారంభ చెల్లింపులేకుండ—ఏడు సంవత్సరముల కాలమునకు, నెలసరి, మూడు నెలలకొకసారి, అర్ధసం. వారీ సౌలభ్య వాయిదాలమీద—ఆస్తి హామీలేకుండ—బ్యాంకురేటు వడ్డీమీద—స్వంతహామీలేకుండ—వడ్డీలేకుండ, మీరు ఆర్జిస్తూ చెల్లించేట్లు—బొర్తరుమీదమెషిన్లు లేతులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రిల్లింగ్ గ్రైండర్స్, ప్రింటింగు, కటింగ్ బెండింగ్, క్రమసమైనవి చౌకలో, పొందండి. ఏండ్ల తరబడి దక్షిణంలో వేలాది మెషిన్లు పనిచేస్తున్నవి. ఆయుదు సంవత్సరముల గ్యారంటి. ఉచిత ప్రదర్శనం. వెంటనే వ్రాయండి.

MODIAGENCY, 28/A/1, Post Office Street, Madras-1.

నోటిఫికేషను

గుడివాడ మునిసిపాలిటి

80/100 గేజు ఆస్ఫాల్టు (తారు) సప్లై చేయుటకు కొటేషనులు గుడివాడ మున్సిపల్ కమిషనరు గారిచే ది 8—4—69 సా. 4—00 ల వరకు కోరడమైనది. అదే రోజు సా. 4—15 నిలకు కమిషనరుగారిచే హాజరు అయిన కొటేషనుదార్ల సమక్షములో తెరువబడును.

సెక్రటరి.

తాడిపత్రి మునిసిపాలిటి

1969—'70 సం.గాను ప్రింటింగు మరియు బైండింగు పనులకు గాను సీలువేసిన టెండర్లు రు 50—ల డిపాజిట్టుతో 31.3.'69 తేదీ సాయంకాలం 4 గంటల వరకు తాడిపత్రి మునిసిపల్ సెక్రటరి వారిచే గాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసికోబడును. ఇందుకు వివరములు, టెండరు ఫారములు రు 1—00 కట్టి పొందవచ్చును.

తే.21.3.69 (సం)ఎ. శ్రీరంగనాయకులు తాడిపత్రి. సెక్రటరి.

టెండరు

పెదరామభద్రపురం గ్రామ పంచాయతి

విశాఖపట్నంజిల్లా నక్కపల్లి సమితిలోని పెదరామభద్రపురం గ్రామపంచాయతి సర్పంచ్‌చే ఈ క్రింది తెల్పిన పనులకు తేది 27—3—69 శుక్రవారము సాయంకాలం 4 గంటల వరకు సీలు వేసిన టెండర్లుస్వీకరించబడును. టెండరు కండిషన్‌లు వగైరా వివరములకు పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలమందు తీసుకొనవచ్చును.

పంచాయితీ భవన నిర్మాణము

ఎస్టిమేటు	రూ 10,000—
డిపాజిట్టు	రూ 500—.
టెండరు షెడ్యూలు	రూ 1—50లు

ప్రెసిడెంటు

కర్నూలు మునిసిపాలిటి

స్టేషనరీ సామానులు, టైపురైటింగు సామానులు (ప్రింటింగు బైండింగు పనులు 1969—70సం.కు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు దిగువనంతకం దారుచే కర్నూలు మునిసిపల్ ఆఫీసులో 5—4—69 సా. 4 గం. వరకు తీసుకొని అదేరోజు సా. 4½ గం. కు తెరవబడుగును. టెండరు షరతులు షెడ్యూలు ఫారములు దిగువతెలిపిన ప్రకారం ఖరీదు చెల్లించి పొంద వచ్చును. ఒక్కొక్క అయిటముకు ధరావతు సొమ్ము దిగువతెలిపిన ప్రకారం 5—4—69న. 3గం. లోపల చెల్లించ వలెను.

1. స్టేషనరీ సామానులు — టెండరుఫారంఖరీదు రూ 2—04; ధరావతు సొమ్ము రూ 160—
2. టైపురైటింగు సామానులు — టెండరు ఫారంఖరీదు రూ 2—04; ధరావతు సొమ్ము రూ 100—
3. ప్రింటింగు, బైండింగ్ పనులు — టెండరుఫారం ఖరీదు రు. 2—04; ధరావతు సొమ్ము రు 100—

(సం) శంకర్‌రావ్ దేశాయ్ కమిషనర్.

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) for special & departmental tests: Summaries & previous years questions/answers available. Prospectus free: Apply to: Account Test Institute, Egmore, Madras-8.

టెండరు నోటీసు

గుడివాడ మునిసిపాలిటీ

గుడివాడ మునిసిపాలిటీ 120 నైటు సాయిలు టీస్సులు సప్లయిచేయుటకు ది 23—3—69 వ తేదీన పిలిచిన టెండర్లు అరోజు పెట్టు అయిన కారణమున, సదరు టెండర్లు ది. 31—3—69 సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును.

గుడివాడ, (సం) కె. హనుమంతరావు, ది. 22—3—69. మున్సిపల్ సెక్రటరీ.

గుడివాడ మునిసిపాలిటి

గుడివాడ మునిసిపాలిటీకి 1969—70 సంవత్సరమునకు చెత్త, మురుగు నైటు సాయిలు బండ్లకు 9 ఎద్దులను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ది31.3.69 వ తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు మునిసిపల్ సెక్రటరి గారిచే స్వీకరించబడును. టెండరు ఫారము షరతులు మున్సిపల్ ఆఫీసులో రు 2 —లు చెల్లించి, ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చును. టెండరుతోపాటు రు 100 —లు డిపాజిట్టు చెల్లించవలెను. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును.

(సం) కె. హనుమంతరావు బి.ఏ.బి.ఎల్. మున్సిపల్ సెక్రటరి

కొమరగిరి పంచాయతి

పిఠాపురం తాలూకా,

కొమరగిరి గ్రామ పంచాయతి వీత్సనం పాటకు కావలసిన 1969—70 వ సం.కు 1. దాణా, వట్టి గడ్డి పంచాయతికి నెలవారీగా సప్లయిచేయుటకు గాను, 2. నిర్ణయమైన రోజువారిదాకా వట్టి గడ్డితో టెండరుదారే మేపుటకుగాను 3. 1969—70 వ సం. రంకు సిటి లైటింగు నిమిత్తము తెల్ల కిరసనాయిలు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దరఖాస్తులు తే. 30—3—69 సాయంత్రం 4 గం. లు వరకు పంచాయతీఆఫీసులో కార్య నిర్వాహాధికారిగారిచేత తీసుకొబడి అదేరోజున 5—00 గం. లకు తెరువబడును. డిపాజిట్టు అయిటము 1కి రు. 25 —లు ఈ పంచాయతికి జమకట్టిన రశీదు దరఖాస్తునకు జతపర్చిననే అవి అంగీకరింపబడదు. షరతులు ఆఫీసు పనిచేయు కాలమందు అడిగి తెలుసుకోవచ్చును.

(సం) ఆ. రామానుజాలు, కార్యనిర్వాహాధికారి.

బహిరంగ వేలము

వెంకటగిరి పంచాయతి

నెల్లూరు జిల్లా

వెంకటగిరి పంచాయతి ప్రదేశములోని కూరగాయలమార్కెట్టు, మత్స్య మాంసముల మార్కెట్టు, బస్సుస్టాండు, తీపవరసాల యందరుసుములు 1969—70 సంవత్సరమునకు వసూలు చేయు హక్కు నిమిత్తమై పంచాయతీకార్యాలయమునందు తే28.3.69 శుక్రవారము సాయంత్రము నాలుగు గంటల నుండి బహిరంగముగా వేలము పెట్టబడును. పాటలో పాల్గొనువారు ధరావతు ప్రతి అయిటమునకు రు 200— చెల్లించవలెయును. వెంకటగిరి తహశీలుదారువారివద్దనుండి ప్రతిదానికి రు 2000—లకు తక్కువకాకుండా సాల్వెన్సీ సర్టిఫికేటు తేవలెను చేయవలయును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పంచాయతీ యూ క్రింది పనులు1969—70సం.రము ఎవరు సరఫరాచేయుటకు తే 28—3—1969ది శుక్రవారముసాయంత్రము 3గంటల వరకు సీలు వేయబడిన టెండర్లను ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచే అందుకొనబడి అదేదినము 3—05గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. నిర్ణయించిన డిపాజిట్టు చెల్లించిన రసీదు టెండరుతో జతపరచవలెయును. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

1	స్టేషనరీ సామానులు	డిపాజిట్టు 20
2	వెదురు గంపలు, చీపురుపుల్లలు సప్లయి	10
3	పంచాయతీకి కొన్ని అచ్చు వేయు పనులు	10
4	టైరులు, ఇనుపకట్లు ట్యూబులు	10
5	నైటు సాయిలు బండ్లు సప్లయి	10
6	పశువులకు, గడ్డి, మన్ను, ఉలవలు వగైరా సప్లయి	10
7	ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు, పాదరక్షలు సప్లయి	20
8	యాంటీమలేరియా స్ప్రే యింగు ఆయిలు సప్లయి	20
9	వీధి దీపాలకు (ట్యూబు లైట్లు) సప్లయి	20
10	పంచాయతీకి పీపాబండి పూర్తి సెట్టు సప్లయి(సూరుగాలన్లు కెపాసిటి)	25
11	మార్కెట్టు రిపేరు అభివృద్ధి రు 5000 ల యస్టిమేటు	250
12	మునులాపేటలోని బావి రిపేరు పని	48

(సం) టి. వెంకటరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కాయిదాలలో ట్రాన్సిస్టర్

పెనసల్ సైజు: 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10 — వాయిదాలలో పొందండి. వ్రాయండి.

TELE-CENTRE (APV-10), Post Box No. 1484, Delhi-6.



నొప్పులు, తీపుల నుంచి ఇక బాధపడవద్దు

సిండాల్

పౌడరు, బిళ్ళలు, బాం.

SINDOL POWDERS TABLETS BALM

తల నొప్పులు, పంటి నొప్పులు, వెన్ను నొప్పి, జలుబులు, ఫ్లూ, వగైరాల నుంచి క్రమంగా శాంతను పొందుటకు.

ASEPTICUS CO. G.P.O BOX 560 BOMBAY.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

1967-68 సం.కు బోనస్ చెల్లింపు

1967—68 అకౌంటింగు సంవత్సరంలో (1967 ఏప్రిల్ 1 నుండి 1968 మార్చి 31 వరకు) కార్పొరేషన్ తాలూకు ఒక్కొక్క ఉద్యోగి ఆర్జించిన మొత్తం జీతం జీతా వేతన్ మీద 15% బోనసును ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిక్లేరు చేసింది.

కార్పొరేషన్ ఏ ఆఫీసులోనైనా 1967—68 అకౌంటింగు సంవత్సరంలో 30 రోజులు తక్కువ కాకుండ పనిచేసిన, అందరు ఉద్యోగులకు బోనసు చెల్లించవలెయును.

సీజనల్ పనికి తాత్కాలికంగా తీసుకోబడి ఆయున వారు కూడ పనిచేసిన మొత్తం కాలం 30 రోజులు మించినట్లయితే బోనసుకు అర్హులగుదురు.

పైన తెలిపిన కాలంలో పనిచేసి అప్పటి నుంచి కార్పొరేషన్ సర్వీసు వదిలిపెట్టి పోయినటువంటి అర్హులైన వారందరు కార్పొరేషన్‌లో వారి ఉద్యోగం పూర్తి వివరములు వారి ప్రస్తుత అడ్రసు తెలుపుతూ తాము ఏవరి క్రింద పనిచేశారో సదరు కార్పొరేషన్ రీజనల్ మేనేజరు లేదా డిస్ట్రిక్టు మేనేజరుకు వెంటనే వ్రాయవలసిందిగా కోరడమైనది.

సంగ్రహప్రకటనలు

సవరణ

ఆంధ్ర పేపరులో 7—3—69 తేదీ మొదటి పేజీలో "కృతజ్ఞతాభి వందనములు" శీర్షికలో ప్రకటించిన ప్రకటనలో దిగువ పేర్లు "బుస్సుమూరి వెంకటనారాయణ, బీనా వెంకట నరసింహారావు" అని చదువుకొనవలెను.

జ్యోతిషము

భవిష్యత్తు తెలుసుకునేవారు పోస్ట్ కార్డుపై ఒక పండుపేరు, మనవారు వయస్సు, కార్డు వ్రాసే కాలం, పూర్తి పేరు, అడ్రసుతో వ్రాసి పంపండి. కేరళ జ్యోతిషశాస్త్రరీత్యా వ్యాపారం ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరీ, అదృష్టమదియులు, దూరయాత్రలు, వగైరా వివరములు 12 నెలలకు క్లుప్తముగా వ్రాసి రు. 2—75 కు వి.పి చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి చెందిన ఎం. షరీపు, జ్యోతిషి, 2 వ లైను పట్టాభిరామారావుతోట, గుంటూరు—1, ఎ.పి.

ప్రకటన

నెలకు రు 600 – సంపాదించండి. 'పానాసోనిక్' 3 బ్యాండ్ ఆల్‌వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరుకు ఆర్డర్లు బుక్‌చేయుటకు 30% కమీషనుమీద ఏజంట్లు కావలెను. ఉచితవరతులకు, కాటలాగ్ ట్రాన్సిస్టరుకు వ్రాయండి.

PANASONIC INDIA (APM—27) U. B. 1137, Delhi-6

MEDICAL

వైద్య రిజిస్ట్రేషను: పంజాబు బోర్డులో హోమియోపతీ డాక్టర్ రిజిస్ట్రేషను గురించి ఉచిత బోగస్టాకు వ్రాయండి.

Punjab Academy Fazilka (Punjab)

అమ్మకము

వినుకొండ తాలూకా, కొప్పుకొండ, గణేశుపాలెం హెచ్.ఎం. వద్ద యాభై యకరముల ప్లాటు— ఎస్.ఎస్. కాలవ క్రింద ఇరిగేషన్ సౌకర్యములు కలవి యకరం రు 1000 — ఫ్లాట్ రేటు సంతున అమ్మకానికి దొరకును. కల్వకుర్తి చౌదరి, బీగంపేట, హైదరాబాద్ 16.

WANTED

టెలిఫోను, వైర్‌లెస్ ఆపరేటర్లుగాను, స్టేషన్ మాస్టర్లుగాను, సిగ్నలర్లుగాను, టెలిగ్రాఫిస్టులుగాను ఉద్యోగములుచేయుటకు, ట్రెయినింగ్ ఈ కాలేజీలో పొందండి. వివరములకు విద్యార్థులు తెలుపుడు 50 పైసలు పంపండి. ప్రిన్సిపాలు

Indian T. T. College (Recognised) 4/18 Brodipet, Guntur-2.

ఎమ్మిగనూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ నివరచిన రోడ్లకు తారువేయుటకుగాను (Laying of Bitumen Roads) సీల్డు టెండర్లు నిర్ణీతఫారములలో మున్సిపల్ సెక్రటరీగారికి 3—4—69 మధ్యాహ్నము 4 గం.వరకు చేరులాగున కోరడమైనది. సదరు టెండర్లు సెక్రటరిగారిచే అదేరోజు సాయంత్రము 4 గం. లకు మున్సిపల్ ఆఫీసులో తెరువబడుగును. యెట్టి కారణములు తెలుపకనే, యే టెండరుగాని, అన్ని టెండర్లుగాని అంగీకరించుటకు, నిరాకరించుటకు, కౌన్సిలులేక కార్యనిర్వాహక కమిటీవారికి హక్కుకలదు. టెండరు ఫారములు మున్సిపల్ సబ్ ట్రెజరీలో రు. 2— చెల్లించి 2—4—69 మ. గం. 11 వరకు పొందవచ్చును.

నెం.	పని పేరు.	అంచనా మొత్తము.	డిపాజిట్ మొత్తం
1.	2.	3	4.
1.	డి. పి. 79. కాలువనుండి పెట్రోలు పెస్ట్ టక్ వరకు.	రూ 17,550—	రూ. 878—
2.	కోసి రోడ్డు జంక్షన్‌నుండి పెద్దబావి వాటర్‌వర్క్సు వరకు.	రూ 8,550—	రూ. 478—
3.	బసవన్నగుడివద్దనుండి పెద్దబావి వాటర్ వర్క్సు వరకు.	రూ 5,470—	రూ. 275—
4.	పెద్ద కమెల రోడ్డు జంక్షన్‌నుండి ఆకుల కట్ట వరకు.	రూ 7,860—	రూ 395—
5.	గోసాయి గుడినుండి చంద్రయ్య వైరువు వరకు.	రూ 4,110—	రూ 210—
6.	హైస్కూల్ రోడ్డునుండి ఆకుల కట్ట వరకు.	రూ. 10,700—	రూ. 535—

(సం.) యస్. వెంకటేశ్వరరావు.
సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు,
టెండరు నోటీసు

1969-70 సం॥కు స్టేషనరీ సామానుల సప్లయి — ప్రింటింగు పనులు వగైరా నిర్వహణ.

దిగువ ఉదహరించిన సీల్డు టెండర్లు ప్రిస్క్రిప్టు ఫారములో దిగువ సంతకందారుచే 25—4—69 తేదీ దిగువ తెలిపిన ప్రకారం సా. 3 గం. వరకు తీసుకొని అదేరోజు సా. 3—30 ని. కు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారంపొందిన ప్రతినిధుల సమక్షమున తెరవడ బడును.

టెండరు పై కవరుపైన
"Tender Specification No.——due on——D.D. No.——Rs.—— towards Earnest Money deposit enclosed and terms and conditions accepted" అని సూపర్‌స్క్రైబ్ చేయవలెను.

వ. నెం	స్పెసిఫికేషన్ నం.	దిగుమతికి	తీసుకొనుగడువు తేది.
1	జిఎస్‌టి. 4/68—69	ఆఫీసుపయోగమునకు స్టేషనరీ	25—4—69
2.	జిఎస్‌టి. 5/68—69	ప్రింటింగుకు పేపరు వగైరా	25—4—69
3.	జిఎస్‌టి. 6/68—69	డిపార్టుమెంటల్ ఫారముల ప్రింటింగ్	25—4—69

పై తెలిపిన విషయాలకు టెండరు స్పెసిఫికేషను ఫారములు ఈ ఆఫీసులో 26—3—69 నుండి 24—4—69 వరకు ఉ 11 గం నుండి సా 3 గం వరకు పొందవచ్చును. ఇందుకుగాను రు 5—15 ఆయిటం 1, 2 లకు రు 10—30 లు అయిటం 3 కు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద [illegible] చెల్లించవలెను. అంగీకరించిన టెండరు స్పెసిఫికేషను ఖరీదు క్రింద సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయడం జరుగదు.

పోస్టల్ ఆలస్యములకు ఈ డిపార్టుమెంటు బాధ్యతవహించదు. ఎట్టి కారణములు తెలుపకుండగనే ఏ టెండరునైగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకు దిగువసంతకందారుకు హక్కు కలదు. ధరావతుసొమ్ము డిపాజిట్టు పూర్తి మొత్తమునకు డిమాండు డ్రాఫ్టు జతపరచని టెండర్లు, పైన పేరాలో సూచించిన ప్రకారం కవరుపై భాగమున సూపర్‌స్క్రైబ్ చేయని టెండర్లు తెరవకుండగనే వాపసుచేయబడుగును.

Grams: NELENGER
Phone: 398
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, నెల్లూరు.

డీలరు మెసర్స్ టి టి ఎస్ అండ్ కంపెనీ, 3464, [illegible]

సెక్రటేరియట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 24:— తెలంగాణాకు చెందిన 16 మంది ఉపాధ్యాయులు, 14 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు తమ 11 కోర్కెల ప్రణాళికను ప్రజలదృష్టికి తెచ్చేనిమిత్తం నేటి ఉదయం గం 9—30 లకు సెక్రటేరియట్ ఎదుట 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

తెలంగాణా ఎన్.జి.వో.ల సంఘం, రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం సంయుక్తంగా రెండు రోజులపాటు నిర్వహించిన నిరసన ప్రదర్శనలు తమ కోర్కెలు సాధించుకోడానికి తలపెట్టిన కార్యక్రమంలో రెండవ దశ అని వారు పేర్కొన్నారు.

ఇంకా అన్ని జిల్లాలలోను ఎన్.జి.వో.లు, ఉపాధ్యాయుల వలంటీర్లు కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరాహారదీక్షలు ప్రారంభిస్తారు.

నేటి ఉదయం నిరాహారదీక్ష ప్రారంభించిన వారి స్థానే మంగళవారం ఉదయం గం.9.30 మరొక జట్టు నిరాహారదీక్ష ప్రారంభిస్తుంది.

రెండురోజుల పాటు ప్రదర్శనలు జరుపడానికిగాను సెక్రటేరియట్ ప్రధాన ప్రవేశ ద్వారం ఎదుట ఒక వీలైన చోటును ఎన్నుకున్నారు. ప్రదర్శకులు షామియానా క్రింద రెండు వరుసలలో కూర్చుని నినాదాలు చేశారు.

వివిధ ప్రభుత్వ శాఖల నుండి స్థానిక సంస్థల నుండి నాన్‌ముల్కీలను తొలగించాలని, సెక్రటేరియట్‌లోను, శాఖాధిపతులలోను సమాన నిష్పత్తిని పాటించాలని వారు నినాదాలు చేశారు.

తెలంగాణా ప్రాంతంలో ఉంటు నెలకు రు 700లకు తక్కువ జీతం పొందే ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులందర్నీ క్రింది ఉద్యోగాలలో వేయాలని, తెలంగాణా ప్రాంతీయ కార్యాలయాలన్నింటిలోను అన్ని ఉద్యోగాలకు ప్రాంతీయ, జిల్లావారీ సీనియారిటీ ఏర్పరచాలని, ప్రభుత ఉద్యోగాలలో చేరేవారి గరిష్ఠ వయస్సును 25 సంవత్సరాల నుండి పాత పద్ధతి ప్రకారం 30 సంవత్సరాలకు పెంచాలని వారు కోరుతున్నారు.

నాన్‌ముల్కీలను తొలగించడం వల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీచేయుగానికి ఏలుగా తెలంగాణా ప్రాంతం వారిపై ఉన్న ఆంక్షలన్నింటిని తీసివేయాలని, జీతాల స్కేళ్లను సవరించాలని, ఎన్.జి.వో. లందరికి ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వాలని కూడా ఈ కోర్కెల ప్రణాళికలో తెలియజేశారు.

నదీజలాలపై మరో రాజీయత్నం

న్యూఢిల్లీ, మార్చి 24: సంప్రతింపుల ద్వారా పరిష్కరించడానికి ఇంకొక ప్రయత్నం చేసిన తరువాతనే కృష్ణా—గోదావరి, నర్మద నదీజలాల వివాదాలను ట్రిబ్యునల్‌కు నివేదించడం జరుగుతుందని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

పార్థసారథికి నెహ్రూ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పదవి

న్యూఢిల్లీ, మార్చి 24: ఇటీవలి వరకు మిత్రరాజ్యసమితిలో భారత ప్రతినిధిగా పని చేసిన శ్రీ జి. పార్థసారథిని నెహ్రూ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా నియమించే అవకాశాలు కానవస్తున్నాయి.

త్వరలోనే పదవీ విరమణ చేయనున్న లెఫ్టినెంట్ జనరల్ హర్‌భక్ష్‌సింగ్‌ను కెనడాలో భారత రాయబారిగా నియమించే అవకాశం కూడా కనిపిస్తున్నది.

సులేమాన్ నగర్‌లో అగ్నిప్రమాదం

నిజామాబాద్, మార్చి 24: బోధన్ తాలూకాలోని సులేమాన్‌నగర్‌లో మార్చి20వ తేదీన 45 పూరిండ్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైనాయి. నిజామాబాద్‌నుంచి అగ్నిమాపక దళం ఆగ్నాపడానికి వెళ్లి మంటలు నార్పివేశారు.

న్యూఢిల్లీ, మార్చి 24: బీహారీ, ఒరిస్సా రాష్ట్రాల ప్రాంతాలలో ఉక్కు—తుత్తునాగం [illegible] 80,000 టన్నుల [illegible] ఉత్పత్తికి దోహదమౌతాయని తెలుస్తున్నది.

రు 500/- నుండి రు 12000/- అప్పు దొరకును

[illegible] 60 [illegible]

KUBER FINANCE PVT. LTD.
SEETLA (K-31), AMRITSAR.

కేబుల్ ఫ్యాక్టరీకూడా పోయినట్లేనా?

న్యూఢిల్లీ, మార్చి 24: దేశంలో రెండవ కేబుల్ ఫ్యాక్టరిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి గతంలో సంకల్పించినప్పటికీ, ఇప్పుడు ఈ విషయాన్ని పునఃపరిశీలించాల్సి వచ్చింది. ఇప్పటికే దేశంలో కేబుల్ పరిశ్రమలో ఉత్పత్తి పూర్తిగా వినియోగం కాకుండా వుండడంవల్ల తంతితపాలాశాఖ కేబుల్ కొనుగోలు ఇదివరకటికంటే తగ్గించే అవకాశం ఉన్నందువల్ల ఈ ప్రతిపాదన పునః పరిశీలించవలసివచ్చిందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నేడు రాజ్యసభలో తెలిపారు.

హరిజనుల ఇళ్ల గ్రాంటు హెచ్చింపునకు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి : గత24 శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ హరిజన్ కాంగ్రెస్ సమావేశం హరిజనుల ఇళ్ల నిర్మాణానికై ఇచ్చిన గ్రాంటును రు. 100 నుండి రు. 250 లకు పెంచాలని, హరిజన హాస్టళ్ల బోర్డింగ్ గ్రాంటును రు. 20 నుండి రు. 30 లకు పెంచాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. శ్రీ పి. గున్నయ్య (కాం) అధ్యక్షత వహించిన ఈ సమావేశం హరిజన సంక్షేమ వ్యవహారాలను సమితుల నుండి పరిషత్తు లకు బదిలీ చేయాలని కోరింది. తృతీయ హరిజన మహాసభ కృష్ణాజిల్లా నందిగామలో ఏప్రిల్ 26, 27 తేదీలలో జరుపడానికి నిర్ణయించారు. హరిజనకాంగ్రెస్ కార్యకలాపాలపై నివేదికను శ్రీ వి. పి. కేశవరావు సమర్పించారు.

విశాఖపట్నం, మార్చి 24: విశాఖపట్నంలో మార్చి 22 వ తేదీ సాయంకాలం, 23 వ తేదీ సాయంకాలం కొద్దిగా వర్షపు జల్లులుపడ్డాయి.

మధ్యప్రదేశ్ నాయకునిఎన్నికకు లెజిస్లేచర్ పార్టీకి స్వేచ్ఛ

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం : శ్రీ జగ్జీవన్‌రామ్ పర్యవేక్షణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 24: శ్రీ ద్వారకా ప్రసాద్‌మిశ్రా స్థానే నూతన నాయకుని ఎన్నుకునే బాధ్యతను, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పక్షానికి అప్పగించినది. మధ్యప్రదేశ్ నూతన నాయకుని ఎన్నిక మార్చి 25నే జరగుతుంది.

పార్లమెంటరీ బోర్డు సభ్యులు నిన్న ప్రధాని మంత్రి గృహంలో సమావేశమై, మంగళవారం లోపుగా జరిగే నాయకుని ఎన్నిక పర్యవేక్షించడానికి శ్రీ జగ్జీవన్‌రామ్‌ను పరిశీలకునిగా పంపడానికి నిర్ణయించారు.

నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరపడానికి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రయత్నిస్తారు. ఏకగ్రీవ ఎన్నిక సాధ్యంకాని పక్షంలో ఏకాభిప్రాయ సేకరణ పద్ధతిని ఆయన అనుసరిస్తారు.

ఏకగ్రీవ ఎన్నిక జరిగే అవకాశాలు ఇప్పటికి వ్యక్తంగా ఉన్నాయి. శ్రీ డి.పి. మిశ్రా అనుచరులు నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా జరగవలెనని అంటున్నారు. శ్రీ శ్యామాచరణ్ శుక్లా కూడా పోటీకిపోవు అవకాశం కానవస్తున్నది. శ్రీ శుక్లా కు పార్టీలో మెజారిటీ ఉన్నదని ఆయన అనుచరులు చెపుతున్నారు. ఈ సందర్భంలో అనేకమంది పేర్లు వినవస్తున్నాయి. కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా, శ్రీ కుంజిలాల్‌దుబేల పేర్లు కూడా వినవస్తున్నాయి. ఇది లా ఉండగా, శ్రీ ద్వారకాప్రసాద్‌మిశ్రా ఎన్నికలో పోటీ చేయడం ఎంతవరకు ఉచితం అనే విషయంపై అటార్నీ జనరల్ నివేదిక కూడా ప్రభుత్వానికి అందినది. శాసనసభా కార్యక్రమాలలో పాల్గొన రాదని నిషేధించబడ్డ వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని చేపట్టేందుకు వీలులేదని అటార్నీ జనరల్ నివేదికలో అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

రాంచి కుట్రకేసులో 5 గురు నిందితులకు కఠిన జైలుశిక్ష

రాంచి, మార్చి 24: 1964 సెప్టెంబర్, డిసెంబర్ నెలలో ఇక్కడి భారీ ఇంజినీరింగ్ కార్పొరేషన్ కర్మాగారంలో దహనకాండకు, కుట్రకు పాల్పడ్డారని ఆరోపించబడిన 5గురు నిందితులకు చోటానాగపూర్ అదనపు జుడీషియల్ కమిషనర్ శ్రీ వాదరి నిన్న ఒక్కొక్కరికి 10 ఏళ్ల కఠిన జైలు శిక్ష విధించారు.

ఈ 5గురు ఒకరితోఒకరు కుట్ర, డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు క్రింద [illegible] రకంతో సంబంధం లేదని, వీర్ని ధరాధీరుడు వారిని ఈ నేరాల గావించినట్లు తేలిందని [illegible] వాదరి పేర్కొన్నారు. 5గురు నిందితులు—జరీరుల్‌హక్, నిసార్ అహ్మదలీ, హుసేన్ అయుద్దీన్, మహమ్మద్ యనాయత్—అనే వారు ఇతర [illegible] ఉద్యోగులు, హిందూస్తాన్ స్టీలు, ఆఫ్ ఇండియా నిబంధనల క్రింద విచారణ జరిపారు కార్పొరేషన్ యంత్ర పరికరాలను ధ్వంసంచేయడానికి వారు కిరోసిన్ నూనెతో ముంచిన గుడ్డ పేలికలు, నీసాలు, అగ్గిపెట్టెలు సహాయంతో దహన [illegible] ఉద్యోగుల ఉద్దేశ్యం [illegible] విదుదల చేయాలని ఉత్తర్వు జారీచేశారు.

శ్రీ వేంకటేశ్వరుని 'ముడుపు' చోరీ

నిజామాబాద్, మార్చి 24: స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ లింగం ఇంట్లో దొంగలుపడి శ్రీ వేంకటేశ్వరస్వామికి ముడుపుగా కట్టబడివున్న మూడువందల రూపాయలు, ఒక బంగారు గొడుసం పెట్టెను, కొన్ని దుస్తులను దోచుకుపోయారు. (ప. ఐ.)

హైదరాబాద్, మార్చి 24 : తిరుపతిలో ఏప్రిల్ 24, 25 తేదీలలో జరుగనున్న సర్వసేవా సంఘ మహాసభ అఖిల సంఘం అధ్యక్షులుగా వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వ్యవహరిస్తారు. దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు ఉపాధ్యక్షులుగా ఉంటారు.



హిందూపురం మునిసిపాలిటీ
నోటిఫికేషన్

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలచట్టములోని 83 వ సెక్షన్ క్రింద హిందూపురం మునిసిపల్ కౌన్సిలు ది 31—8—68 తేదీనం 151 తీర్మానములో 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81వ సెక్షను మరియు 96 సెక్షనుననుసరించి వృత్తి పన్నురేటు విధిజారుచేయుటకు తీర్మానించబడినది. కౌన్సిలు తీర్మానములో ప్రతిపాదించబడిన పన్ను విషయములో అక్షేపణలు, అభ్యంతరములు ప్రచురణతేది లగాయతు 30 రోజులలో దాఖలుచేయవలసినదిగాకోరుచూ 81 వ సెక్షన్ క్రింద 11—10—68 తేదీన స్థానికముగాను, 13—10—68 వ తేదీన ఆంధ్రపత్రిక దిన పత్రికలో ప్రచురణ కాబడినది. సదరి పన్నువిధింపు విషయములో ఏలాటి ఆక్షేపణలుగాని, అభ్యంతరములుగాని రానందున హిందూపురం మునిసిపల్ కౌన్సిలువారు 1965 వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క 83 వ సెక్షనుననుసరించి 31—12—68 తేది నం 239 తీర్మానములో సదరు నోటిఫై చేయబడిన రేట్లైజారీచేయుటకు తీరిగి సదరురేటును ఖార్పుచేసి ప్రచురణతోయువరకు 1969 వ సంవత్సరము ఏప్రిల్ 1 వ తేదినుండి పైయాలలో తెల్పినరేట్ల ప్రకారము మార్పుచేసివిధించుటకు తీర్మానించియున్నారు.

హిందూపురం
10—3—69.

ఐ. యల్. నరసింహం,
సెక్రటరీ.

వృత్తిపన్ను షెడ్యూలు

పై సవివరించిన ప్రకారము 1965 సం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షన్ 96 ననుసరించి హిందూపురం మునిసిపల్ ఏరియాలో వ్యక్తులపైన మరియు కంపెనీలపైన, పెట్టుబడులపైన, వ్యాపారము, వృత్తి, పబ్లిక్ లేక ప్రయివేటు ఉద్యోగముల ఆర్థరాదాయముపైన ఈ దిగువ పేర్కొనిన రేట్ల ప్రకారము 1—4—69 తేదినుండి వృత్తిపన్ను విధించి వసూలుచేయుటకు నిర్ణయించుచూ యీ నోటిఫికేషను ప్రచురించబడినది. సదరి వృత్తిపన్ను జనరల్ మరియు విద్యాపన్ను క్రింద 4:1 నిష్పత్తిలో విభజించబడును.

తరగతి	సంవత్సరాదాయము				ప్రస్తుతపు పన్ను	1—4—69వ తేదీ నుండి విధించుపన్ను.
1.	రూ 30,000	లకుమించిన			రూ 250	రూ250
2.	రూ 26,000	లకుమించిన	30,000	మించని	రూ 220	రూ220
3.	రూ 24,000	లకుమించిన	26,000	లకుమించని	రూ 200	రూ200
4.	రూ 22,000	లకుమించిన	24,000	లకుమించని	రూ 170	రూ170
5.	రూ 20,000	లకుమించిన	22,000	లకుమించని	రూ 160	రూ160
6.	రూ 18,000	లకుమించిన	20,000	లకుమించని	రూ 150	రూ150
7.	రూ 16,000	లకుమించిన	18,000	లకుమించని	రూ 140	రూ140
8.	రూ 14,000	లకుమించిన	16,000	లకుమించని	రూ 130	రూ130
9.	రూ 12,000	లకుమించిన	14,000	లకుమించని	రూ 100	రూ100
10.	రూ 9,600	లకుమించిన	12,000	లకుమించని	రూ 70	రూ 70
11.	రూ 7,200	లకుమించిన	9,600	లకుమించని	రూ 50	రూ 50
12.	రూ 6,000	లకుమించిన	7,200	లకుమించని	రూ 30	రూ 30
13.	రూ 3,600	లకుమించిన	6,000	లకుమించని	రూ 16	రూ 16
14.	రూ 2,400	లకుమించిన	3,600	లకుమించని	రూ 8	రూ 8
15.	రూ 1,200	లకుమించిన	2,400	లకుమించని	రూ 4	రూ 4

హిందూపురం
10—3—69.

ఐ యల్. నరసింహం,
సెక్రటరీ,
హిందూపురంమునిసిపాలిటీ.

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక





మీ పంప్ సెట్‌కు కావలసినంత రక్షణ లభిస్తోందా ?

లేకపోతే మోటారు కాలిపోవచ్చును.' తరువాత దానిని రీవైండ్ చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అంతే కాక, మీ పొలములో నీటి సరఫరా ఆగిపోతుంది. ఒక నమ్మకమైన స్టార్టర్ కొనుటయే మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ యిచ్చుటకు మంచి మార్గము. అందుకు ఒక ఎల్‌టి-ఎల్‌కె స్టార్టర్ కొనండి. ఇవి తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 రకములో మరియు స్టార్-డెల్టా రకములో లభిస్తుంది.

ఓవర్‌లోడింగ్ జరిగినా, లేక కరెంట్ యొక్క వోల్టేజ్ తగ్గినా, యీ స్టార్టర్లు వెంటనే ట్రిప్ అయి కరెంటును ఆపి మోటారు కాలిపోకుండా రక్షణ యిస్తుందని మీరు విశ్వాసంగా నమ్మవచ్చును. కనుక, ఎల్‌టి-ఎల్‌కె స్టార్టర్‌తో మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ లభిస్తుంది. తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 స్టార్టర్లు 7.5 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్‌కె 1 స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్‌కె [illegible] స్టార్-డెల్టా స్టార్టర్లు 7.5 హెచ్.పి. వరకు గల మోటార్లకు సరిపోయేవి ఉన్నాయి.

LK స్విచ్‌గియర్ డివిజన్
లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి. బి. బాక్స్ 278, బొంబాయి 1 • పి. బి. బాక్స్ 619, కలకత్తా 16
పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాసు 2 • పి. బి. బాక్స్ 323, న్యూ ఢిల్లీ 1

అధికారం పొందిన స్టాకిస్టులు :
విజయవాడ : శేఖర్ అండ్ రావు. సికింద్రాబాద్ మరియు విశాఖపట్టణం: యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్.
అనంతపూర్ : శ్రీరామా మోటార్ అండ్ జనరల్ స్టోర్సు.



టిల్లర్ ధర :
సుమారు రు. 7250/—
(పన్నులు మినహా)
అదనపు చేర్పులు :
నాగలి, పతోవర్
లగెజ్ వీల్సు,
లెవలింగ్ బోర్డులు
ట్రెయిలర్సు వగైరా
అదనము.

MITSUBISHI
మిట్‌సుబిషి
పవర్ టిల్లర్
ఇపుడు ఇండియాలో లభించును.

మెసర్స్ మిట్‌సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
టోకియో, జపాన్ వారి సహకార సహాయముతో
మిట్‌సుబిషి పవర్ టిల్లర్సును తయారుచేసెడి
వి. ఎస్. టి. టిల్లర్సు ట్రాక్టర్సు లిమిటెడ్‌వారు
సంతోషపూర్వకముగ ప్రకటించునదేమన

శ్రీ వీరేంద్రపాటిల్
గౌ. మైసూరు ముఖ్యమంత్రి.

బెంగుళూరులో అమర్చబడిన మిట్‌సుబిషి పవర్ టిల్లర్సు
మొదటి బ్యాచి 25-3-69 తేదీ విడుదల చేసినారు.
ఇవి మాగాణి మెట్టసాగుకు తగినవి. 8 హా. ప. మల్టిపర్పస్
ఎయిర్ కూల్డు డీసెల్ ఏ.డి 8 ఇంజనుతో అమర్చబడినవి.

వి. ఎస్. టి. టిల్లర్స్ ట్రాక్టర్సు లిమిటెడ్,
22, మహాత్మగాంధి రోడ్,
బెంగుళూరు-1.

ఇంక్ అనకండి...
క్వింక్ అడగండి

— ది పార్కర్ పెన్ కంపెనీవారి ఉత్పత్తి

భారతదేశంలో తయారుచేయువారు: చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు.

N. 31 TL

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పళ్లవిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఇగుళ్ళు మరియు పళ్ళ ఆరోగ్యతకై ప్రత్యేకముగా సృష్టింపబడినది. ప్రతి రాత్రి, ఉదయమూ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు వేసి మీ పళ్ళను బ్రష్‌తో తోముకుంటే నిశ్చయంగా మీ ఇగుళ్లు ఆరోగ్యవంతమైనవిగాను, మీ పళ్లు దృఢముగా, నిగనిగ లాడేవిగాను వుంటాయి.

ఉచితము! 'పళ్ళు ఇగుళ్ళను గురించి తీసుకోవలసిన శ్రద్ధ' అనే రంగుల చిన్న పుస్తకం. ఇంగ్లీషు తెలుగు భాషల్లో లభిస్తున్న యీ చిన్న పుస్తకము కావలసిన వారు యీ కూపన్‌ను 15 పైసల తపాలా బిళ్లతోపాటు (తపాలా ఖర్చుల నిమిత్తం) మానర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం 10031 బొంబాయి-1 కు పంపండి.

పేరు ______ వయస్సు ______

చిరునామా ______

భాష ______ "2 4"

ఫోర్‌హాన్స్ ఒక దంతవైద్యునిచే నిర్మింపబడిన టూత్ పేస్టు

64F-102 TEL

SEI పంపులు, మోటార్లు

వ్యవసాయంలోను, పరిశ్రమలోను ఉన్నత లక్ష్యాలను సాధించుటకు నిర్మించడమైనది.



"ఎస్ఇఐ" పూర్తిగా కప్పబడిన మోటారు పంపుతో

తయారు చేసినవారు:

సదరన్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీయల్స్,
343, అవనాశి రోడ్డు, కోయంబత్తూరు-18.

దక్షిణ ఇండియాలో సెల్లింగ్ ఏజంట్లు:
గార్డన్ వుడ్‌రాఫ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
1/21 నార్త్ బీచ్‌రోడ్డు—పి. బి. నం. 42, మద్రాస్—1

ఆథరైజ్డ్ డీలర్లు: రవి ఎలెక్ట్రికల్ స్టోర్సు
ప్రకాశం రోడ్డు — విజయవాడ—2.

రేడియో

బుధవారం, మార్చి 26
శ. శ. 1891 చైత్ర 5

హైదరాబాదు ఎ 405.4

ఉదయం:6—30వందేమాతరం 6—35 భక్తిరంజని, 7—00తె. వా., 7—15వం. సీతారామానుజాచారి, 7—45 సంకీర్తనం, 8—30 ఎ. కమలమ్మాల్. మధ్యాహ్నము: 12—30కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—40 చిత్రగీతము, 1—50తె. వా. సాయంత్రం: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామ సీమలు, 7—00తె. వా., 7—30 చిత్రగీతము, 7—45 నాటకసప్తాహం సిద్ధార్థ: నాటిక—రచన: ఎస్. పి. శిశిర్, 8—35వాద్య సంగీతం, 8—45 సమాచార నిర్మాణము—గాంధిజీ భావాలు కార్మికులను గురించి ప్రసంగం, 10—00ప్రపంచరంగస్థల దినోత్సవం, నాటకం, 10—35ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం:6—00వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె,8.30 హైదరాబాద్ వలె. మధ్యాహ్నం:12—30 కార్మికుల కార్యక్రమము, 1—00మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమము, 1—50 తె. వా. సాయంత్రం:5—30 వి. లక్ష్మీ 5—55స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—15 వాద్య బృందం 6—30ఆంధ్ర ప్రదేశ్ జానపద గేయాలు, 7—00తె. వా., 7—15 పంట సీమలు 7—45 సిద్ధార్థ నాటిక—రచన: ఎస్.పి.శిశిర్, 8—15 చిత్ర తరంగిణి, 9—15 లయవిన్యాసం, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 లలితసంగీతం, 10—00ప్రపంచ రంగస్థల దినోత్సవం:రూపకము (హైదరాబాద్ నుండి రిలే), 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం:6—00వందేమాతరం, మంగళ గానం, 6—45 సంగీతామృతం త్రివేండం ఆర్.ఎస్.మణి, 7—30పావాళ్ళై, 8—15 సుశీలా శ్రీనారాయణన్, 8—45 చిత్రగానం, 9—15 ఎస్. రాధాకృష్ణన్: వయొలిన్, 9—45 వాద్య సంగీతం, 10—00సుశీలా శ్రీనారాయణన్, 10—30 మధురగీతం. మధ్యాహ్నం: 1—30 చిత్రగానం, 1—40 వాద్య గోష్ఠి, సాయంత్రం:6—30 వాద్య సంగీతం, 6—45 చిత్రగానం, 9—30 ఎస్. రాధాకృష్ణన్: వయొలిన్, 10—00 చిత్రగానం, 11—00ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం:6—55వందేమాతరం, మంగళ ధ్వని, 7—00తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము:1—40మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా. సాయంత్రం:6—05 మద్రాస్ ఎ వలె, 6—30 కళ్యాణయాత్ర సంగీతనాటిక, 7—00తె. వా., 7—15 వి. ఆర్. శ్రీనివాసన్ 8—00చిత్రగానం, 8—15సంగీత మంజరి, కె. వి. నారాయణస్వామి, ఎస్. పి. వసంతకోకిలం, 8—30 మద్రాస్ ఎ వలె, 9—45 వాద్య సంగీతం:వయొలిన్, 10.35 ప్రసార సమాప్తి.

క్రీడాలోకం

జాతీయ ఫుట్‌బాల్:

మద్రాసు, మైసూరు సెమీ ఫైనలు సమం

బెంగుళూరు, మార్చి 24: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్పులో నిన్న మద్రాసు, మైసూరుల మధ్య జరిగిన సెమీఫైనలు రెండవ లెగ్ పోటీలో, మైసూరు ఒక్క గోలు ఆధిక్యం సాధించగా, సగటు లెక్కన పోటీ 3—3 తో సమమయింది.

వ్యవధి పొడిగించినా లాభం లేకపోయింది. టాస్‌వేయగా, మాకు అనుకూలంగా వచ్చిందని ఇద్దరూ వాదించగా, ఆపోటీ మరోకసారి జరగాలని ఆర్గనైజర్లు నిర్ణయించారు.

మొదటి పోటీలో వచ్చిన ఒక గోలు ఆధిక్యం (3—2 స్కోరు) మద్రాసు నిలుపుకోవాలని డిఫెన్సుకు ప్రాధాన్యత్నిచ్చి ఆడింది. మద్రాసు గోలుకీపరు సెలెక్టివ్ కడుసమర్థవంతంగా వుండబట్టి సరిపోయిందికాని లేకపోతే మద్రాసు అనుసరించిన పద్ధతి విఫలమయ్యేది. అనవసరంగా ఇవ్వబడినపెనాల్టీనుండి మైసూరు గోలుచేసినతర్వాత, గెల్వాలని ఎంతో ప్రయత్నించింది. అయితే, మద్రాసు ఫార్వర్డు విక్టర్ సమయస్ఫూర్తివల్ల మద్రాసు గోలు చేసే అవకాశం ఎక్కువగా పొందింది.

మైసూరు ఫార్వర్డులు ముఖ్యంగా అజీజ్ గోలుదగ్గర బంతిని గురిలేకుండా గోలులోకి పంపబూని, వైఫల్యం పొందారు.

గులాంఅలి ఫైనలులో ఎస్. బి. ఐ. చే పెద్దస్కోరు

హైదరాబాద్, మార్చి 24: లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న గులాం అలి క్రికెట్‌ఫైనలులో, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మొదటి ఇన్నింగ్సులో 412 పరుగులు చేసింది. ఆఖరివికెట్టుకు ముంతాజ్ (67) ఎడ్వర్డ్సు (48 నాట్ ఔట్ జతగా) 102 పరుగులుచెయ్యగా, రికార్డుస్థాపించడమేకాక, బ్యాంకు స్కోరు ఇనుమడింపచేశారు.

ప్రతిగా, డెక్కన్‌బ్లూస్ నిన్న ఆట ఆఖరుకు 5 వికెట్లు నష్టానికి 195 పరుగులు చేసి బాగా వెనుకపడింది. మొదట్లోనే 79 పరుగులకు 4 వికెట్లు పోయినతర్వాత, సంజయ్‌కిర్తానె (67), నాసిర్‌మెహతా (60 నాట్ ఔట్) 4 వ వికెట్టుకు 67 పరుగులుచేసి కొంతవరకు సాయపడ్డారు.

స్కోరు: స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియా: 412 (మల్హోత్రా 44, మురాజా అలీఖాన్ 88, అబిహిస్సన్-60, ముంతాజ్ 67, ఎస్ ఎడ్వర్డ్సు 48 నాట్ఔట్, నాగేష్ హమ్మిగ్ 33—5—104—5 వి)

క్రీడాకారులకు ఉపకార వేతనములు

అజ్మీర్, మార్చి 24: శ్రీ పి.కె. ఖాదార్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమయిన భారత ఎమెచ్యూర్ ఎత్లెటిక్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘములు పురోభివృద్ధి చూపుతున్న క్రీడాకారులకు ఉపకార వేతనములివ్వ ప్రతిపాదించే పథకమును తీర్మానించింది. దీనివల్ల దేశంలో క్రీడల ప్రమాణం పెరుగగలదని ఈ సమావేశం భావించింది.

ఇతరవార్తలు

బొంబాయిలో కెన్యా, ఇండియా మధ్యజరిగిన 2 వ హాకీటెస్టు సమమయింది. ఎవ్వరూ గోలుచేయలేరు. (మొదటిటెస్టు 1—1 తో సమమయింది).

హైదరాబాద్‌లో జరిగిన బెంచ్‌హోంట్ కార్లు, స్కూటర్‌పోటీలో షెర్యార్ యం. యస్. ఖాన్ (అంబాసడర్‌కారు), మహేష్ అగర్వాల (జావా స్కూటర్) విజేతలుగా బహుమతి పొందారు. ఆర్. అల్లావుద్దీన్, కె. సి. మోహన్ రెండవ బహుమతి సాధించారు. పోలీసుకమిషనర్ శ్రీ కళ్యాణరావు బహుమతి ప్రదానంచేశారు.

జెమినీ సుగర్‌కేన్ ఫ్యాక్టరి.

అన్ని ఫ్యాక్టరీలలో శ్రేష్ఠమైనదిగా పేరొందినది.

GIC

ఆంధ్రప్రదేశ్‌లో మా ఫ్యాక్టరీలు అనేకం పనిచేస్తున్నవి. వాటి పనిని ఆబాలగోపాలం ప్రశంసిస్తున్నారు.



జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

తయారు చేసినవారు:

GEMINI INDUSTRIES,
Chenniyampalayam Post, COIMBATORE-14.

ప్రతియొక్క తరగతియందును అత్యున్నతమైన సిగరెట్లను తయారుచేయు విల్స్ సంస్థనుండి వెలువడిన

THE WILLS HOUSEMARK OF QUALITY

విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్

సార్థకమైన ఫిల్టరు సంపూర్ణమైన రుచితో మోహింపచేయడానికే తయారైంది...

పై 55 కు
10

ప్రతి రోజూ సున్నితమైన పొగ త్రాగటమే ఆనందము. కొందరికి సిగరెట్లవారికసు. విల్స్ తయారుచేసే క్రొత్త ఫిల్టరు బ్రిస్టల్‌లో మంచి ఉత్తమైన సిగరెట్లలో రుచిని అనుభవిస్తారు. పక్వమైన వర్జీనియా పొగాకును అతి నైపుణ్యంగా కలిపి అదునకమైన సార్థకమగు ఫిల్టరు విల్స్ బ్రిస్టల్ మేళవించబడింది. ఫలితము: పొగత్రాగటంలో దివ్యమైన ఆనందానుభవం విల్స్ బ్రిస్టల్ ఫిల్టరులో ఉత్తమోత్తమమైన ఫిల్టర్ సిగరెట్లు వీటి మూలంగా పొందగలరు.



నెస్‌కాఫే
రుచినుండే తెలుస్తుంది:

1 శుద్ధమైన దక్షిణాది కాఫీ గింజలనుండి తయారైనదని అదినూటికి 100 పాళ్లు అచ్చమైన కాఫీ అని

2 ప్రపంచంలో ఇన్‌స్టెంట్ కాఫీని తయారుచేయుటలో మంచి అనుభవంగలవారిచే ఇది తయారుచేయబడిందని

3 మీ కిష్టమైనంత చిక్కగా తయారుచేసుకోగల కాఫీ అని

తక్కువగా — నిండుగా — పొంగుగా

ఎంతో పొదుపైనది

ఎంత అవసరమో అంతే పొడిని వాడండి పారవేయడానికి మిగలదు

NESCAFÉ నెస్‌కాఫే— బాగారుచించేకాఫీ

—నెస్లే తయారీ

* నెస్‌కాఫే అనేది నెస్లేవారి ఇన్‌స్టెంటు కాఫీకి రిజిస్టర్ ట్రేడ్ మార్కు.

NCS-1048

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H-4

వేకోగ్రైప్‌క్యూర్
చిన్నపిల్లల ఆరోగ్యంకాపాడి ఉత్సాహంగా వుంచును. అన్ని షాపుల్లో దొరకును
డిస్ట్రిబ్యూటర్లు: సీతారామా జనరల్ స్టోర్స్, (ఏజన్సీస్)
విజయవాడ—1. — సికింద్రాబాద్—3.
ఉచిత బహుమతులు కలవు.

ఉదయం
ఆంధ్రప్రభ
సంపుటి : 34 సంచిక : 83 విజయవాడ 26-3-1969 బుధవారం 6 పేజీలు: 12 పైసలు

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు

ఫోన్: 3347
గ్రామ్స్: TEXMOTOR
ఒకసంవత్సరము గ్యారంటీ
నకిలీలను చూచి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ప్రై) కోయంబత్తూరు. విజయవాడ-1.

పాకిస్తాన్‌లో అయూబ్ పాలనకు స్వస్తి

ప్రెసిడెంట్ పదవినుండి నిష్క్రమణ: సైన్యానికి అధికారాలు అప్పగింత

జనరల్ యాహ్యాఖాన్‌చే సైనిక శాసనం అమలు: రాజ్యాంగం, మంత్రిపదవులు రద్దు

కరాచి, మార్చి 25.

పాకిస్తాన్‌లో దశాబ్దిపాటు ఎదురులేని అధికారాన్ని చెలాయించిన ప్రెసిడెంట్ ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ దేశవ్యాప్తంగా ఇటీవల చెలరేగిన అల్లకల్లోలం, రక్తపాతందృష్ట్యా ఎట్టకేలకు నేడు తమ పదవినుంచి వైదొలగారు. ప్రభుత్వాధికారాలను సర్వసేనాని అయిన జనరల్ యాహ్యాఖాన్‌కు అప్పగిస్తున్నట్లు అయూబ్ నేటి రాత్రి రేడియోలో ప్రకటించారు. అయూబ్ ఖాన్‌నుంచి సర్వాధికాలను స్వీకరించిన మరుక్షణమే జనరల్ యాహ్యాఖాన్ దేశవ్యాప్తంగా సైనిక శాసనాన్ని ప్రకటించి, ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దుచేశారు.

పదేళ్ళపాటు అధికారాన్ని నిర్వహించిన పిమ్మట తాను ప్రెసిడెంట్ పదవినుంచి వైదొలగుతున్నట్లు అయూబ్‌ఖాన్ (61) దేశప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ దేశంలో పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నదని, ఆర్థికవ్యవస్థకూడా ఛిన్నాభిన్నమయినదని ఆందోళన వెలిబుచ్చారు. సాయుధ సేనలతో సహకరించవలసిందని ఫీల్డ్ మార్షల్ అయూబ్ పాకిస్తానీలకు విజ్ఞప్తి చేశారు.

అయూబ్‌ఖాన్ రేడియో ప్రసంగం పది నిముషాలలోనే ముగిసింది. రేడియోలో ఆయన ఉద్వేగపూరిత స్వరంతో, త్వరగా ప్రసంగించారు.

తన అధికారాలను సైనిక, నౌకా, వైమానిక దళాల అండగల సైన్యాధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్‌కు అప్పగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

సేనలకు తోడ్పడ వలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ "ప్రతి సైనికుడు మా సోదరుడే" అని అభిభాషించారు.

ఆ పిమ్మట వెలువడిన ఒక ప్రత్యేక ప్రకటనలో ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ నేటి నుంచి మూడు నెలలపాటు సెలవులో వెళుతున్నట్లు తెలిపారు. ఈ సెలవుకాలంలో ఆయన రావల్పిండిలోని ప్రెసిడెంట్ భవనంలో బసచేస్తారు.

పదేళ్లపాటు దేశం అంతటినీ తన చెప్పుచేతలలో పెట్టుకొని ఎదురులేని అధికారాన్ని చెలాయించిన ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ ఇటీవల కొద్దినెలలనుంచి దేశవ్యాప్తంగా ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో తీవ్ర ప్రతిఘటనకు గురి అయ్యారు.

ప్రజలు విప్లవవిడిగా సంచరిస్తూ స్థానిక అధికారులను ముఖ్యంగా అయూబ్ ముస్లిం లీగ్ పార్టీ వారిని పూచికోతగా వధించడం, అక్కడ రైతులు తిరుగుబాటు చేయడంవల్ల ఏర్పడిన రక్తపాతం, అల్లకల్లోలం కారణంగా ఆయన నేడు పాకిస్తాన్ రాజకీయాల నుంచి నిర్గమించవలసి వచ్చింది.

తూర్పు పాకిస్తాన్‌లోని ఉత్తరాది ప్రాంతాలలో ప్రజా న్యాయస్థానాలేర్పడి, 'తప్పుడు చర్య' లకు దిగిన ప్రభుత్వాధికారులకు, ఇతరులకు మరణ శిక్షలు విధించింది. కొందరిని దారుణంగా శిలువ వేశారు. మరి కొందరిని చావ చితుకగొట్టి, ఇంకొందరిని అగ్నిజ్వాలలకు ఆహుతి చేశారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ను, ఆయన ప్రభుత్వాన్ని పదవినుంచి తొలగించేందుకు ప్రతిపక్షాల కోర్కెలను ఒక్కొక్కదానిని అయూబ్ అంగీకరిస్తూ వచ్చి, చివరి క్షణంలో తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ల గవర్నర్లను కూడా మార్చారు.

అయినా దేశంలో పరిస్థితి ఏమాత్రం చక్కబడక పోవడంతో అయూబ్‌ఖాన్ నేడు ఎట్టకేలకు పదవినుంచి వైదొలగక తప్పలేదు. ప్రతిపక్షాలవారు ప్రెసిడెంట్ అయూబ్ రాజీనామా చేయాలని ఆదినుంచి కోరుతున్నారు.

అయూబ్‌ఖాన్ తనకు ప్రభుత్వాధికారాలను అప్పగించిన వెంటనే జనరల్ యాహ్యాఖాన్ దేశవ్యాప్తంగా సైనిక శాసనాన్ని విధించారు.

సైనిక పాలన ప్రధానాధిపతిగా జనరల్ యాహ్యాఖాన్ పేరిట రేడియోలో వెలువడిన ఒక ప్రకటనలో సైనిక శాసనం నిబంధనలను ప్రకటించారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసినట్లు, మంత్రుల అధికారాలు చెల్లవని కూడా ఆ ప్రకటనలో తెలిపారు.

భషానీ తీవ్ర హెచ్చరిక

ఢాకా, మార్చి 25: అయూబ్ ప్రభుత్వం ప్రజలకోర్కెలను శాంతియుతంగా పరిష్కరించని పక్షంలో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పెకింగ్ అనుకూల జాతీయ అవామీపార్టీ నాయకుడు శ్రీ మౌలానా భషానీ నిన్న ఇక్కడ ఢాకా విమానాశ్రయంవద్ద దిగగానే, ఏర

(మిగతా 3 వ పేజీలో)

మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి

కాంగ్రెస్‌పార్టీ నాయకునిగా శ్రీ శుక్లా ఎన్నిక

భోపాల్, మార్చి 25: మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నేడిక్కడ శ్రీ డి. పి. మిశ్రా స్థానంలో పార్టీ నాయకునిగా ఎన్నికయ్యారు.

ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అవుతారు.

పార్టీ సమావేశంలో ఈ పదవికి శ్రీ శుక్లాతోపాటు, శ్రీ డి పి మిశ్రా అభ్యర్థి శ్రీ కుంజీలాల్ దూబే కూడా పోటీ చేశారు

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేటి సమావేశాన్ని నిర్వహించారు

పార్టీలోని మొత్తం 171 మంది సభ్యులలో 151 మంది నేటి సమావేశానికి హాజరు అయ్యారు. సివిడితో సంయుక్త విధాయక్‌దల్ నుంచి వైదొలగివచ్చిన సభ్యులుకూడా వున్నారు.



మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి పోటీ తప్పదని వార్త

తెలంగాణా రక్షణల అమలుకు ప్రత్యక్షచర్య

—కమ్యూనిస్టుల హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 25 : భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ రూపొందించిన కార్యక్రమాన్ని ఏప్రిలు 15 వ తేదీ లోగా అమలు చేయని యెడల తాము రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహంతో సహా సకల ప్రత్యక్ష చర్యలకు దిగగలమని పై కౌన్సిల్ నేడు ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

మార్చి 20 నుండి 24 వ తేదీ వరకు జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా యివ్వాలని, మద్యనిషేధాన్ని రద్దు చేయాలని, రానున్న అయిదేండ్లలోను తెలంగాణా మిగులు నిధులను అన్నింగా తెలంగాణా అభివృద్ధికే వెచ్చించాలని, ప్రాంతీయ సంఘం అన్యథా తీర్మానించే వరకూ తెలంగాణా రక్షణలు కొనసాగాలని, పేర్కొనడమైనది.

కాంగ్రెసు ప్రభుత్వం తెలంగాణా రక్షణలను, పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని కాలరాచినదని, రాష్ట్ర సమగ్రతకే ముప్పుగా పరిణమించిన యీ రెండు ప్రాంతాల మధ్య ఏర్పడిన తీవ్ర మాత్సర్య విద్వేషాలకు ప్రభుత్వం మాత్రమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని, ఆరోపిస్తూ, ప్రభుత్వం ఎంత బ్రహ్మాండమైన ప్రకటనలు చేసి, హామీ లిచ్చినప్పటికీ, తెలంగాణా రక్షణలను యీ ప్రభుత్వం అమలు చేస్తుందను నమ్మకం ఎవరికీ యింతమాత్రంలేదనికూడావారు అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని వెంటనే కూలద్రోయడానికి ప్రజలంతా ఏకంకావాలని కూడా వారు హెచ్చరించారు.

సంకుచిత ప్రాంతీయ భావాలను విడనాడి, తాము రూపొందించిన కార్యక్రమం అమలుకు విలుగా ప్రజాశక్తి నినవీకరించవలసిందనికూడా వీరు విద్యార్థులకొక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో విప్లవ కమ్యూనిస్టులు

పాఠశాలలు, కాలేజీలు ఆక్రమించుకోవాలని కోరుతూ కరీంనగర్‌లో కరపత్రాలు

కరీంనగర్, మార్చి 25: ప్రత్యేక తెలంగాణా ఆందోళనను బలపరుస్తూ ప్రజలను పాఠశాలలు, కాలేజీలు ఆక్రమించుకోవలసిందిగా సలహాయిస్తూ వరంగల్ పట్టణ విప్లవ కమ్యూనిస్టు కమిటీ విడుదలచేసిన కరపత్రాలు ఇక్కడ విస్తృతంగా ప్రచారంలోవున్నవి.

ఈ కరపత్రంలో "అభివృద్ధి నిరోధకులంతా కాగితపుపులులే, ప్రజలు అజేయులు" అనే మావో సూక్తులు ప్రబోధించబడ్డాయి.

ఇట్టి కరపత్రాలు కరీంనగర్‌లో ప్రచారం కావటం ఇదే ప్రథమం.

రిలేనిరాహార దీక్షలు

శ్రీ ఎం. సత్యనారాయణరావు, శ్రీ కపుల్ కరీంనగరియు ప్రత్యేక తెలంగాణా కోరుతూ ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలను శ్రీ టి. ఆర్. కిషన్, శ్రీ జల్ హైదర్‌అలీ, శ్రీ పండరినాథ్‌లు కొనసాగిస్తున్నారు.

ఎలగందల్, వేములవాడలలో కూడా విద్యార్థులు రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నట్లు ఇక్కడకుచేరిన వార్తల ననుసరించి తెలుస్తున్నది

కరీంనగర్‌లో రిలేనిరాహారదీక్షలు జరిపే జట్లులలో విద్యార్థుల పేరు చేర్చలేదు. అయితే విద్యార్థులు పాల్గొనడంపై ఎట్టినిషేధం విధించలేదు.

పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగావుంది.

శ్రీమతి సదాలక్ష్మి ప్రకటన

ప్రజాభిప్రాయాన్ననుసరించి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుచేయడం ఒక్కటే నేటి ఆందోళనకుపరిష్కారమార్గమనీ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రక్షణలు అమలుజరవడానికి చేస్తున్న వాగ్దానాలు అసాధ్యం కానిపని మాజీ దేవాదాయమంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ఇక్కడ ఒక ప్రకటనలో అన్నారు. (స.వి)

ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

విమానాశ్రయంవద్ద ప్రదర్శన

హైదరాబాద్, మార్చి 25: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఢిల్లీకి బయలు దేరి వెళ్ళారు.

అంతకుముందు ముఖ్యమంత్రి బేగంపేట విమానాశ్రయానికి రాగానే తెలంగాణా ఆందోళనకారులు ప్రదర్శన జరిపారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ వారు నినాదాలు చేయగా, శ్రీ బ్రహ్మానందరెడ్డి వారిని చూసి నవ్వుతూ విమానంవద్దకు వెళ్ళారు.

ప్రదర్శకులలో విద్యార్థులు, కొత్తగాఏర్పడిన తెలంగాణా ప్రజాసమితి వలంటీర్లు వున్నారు. వారు ముఖ్యమంత్రికి పూలమాలలు వేయవచ్చిన కొందరు కాంగ్రెస్‌వారిని నిరోధించి, విమానం వెళ్ళేవరకు నినాదాలు చేశారు.

ముఖ్యమంత్రికి వీడ్కోలు చెప్పవచ్చిన వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిని వారు ఎగతాళి చేసి, ఆయన రాజీనామా చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎట్టి అరెస్టులు జరగలేదు

ప్రధానితో సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 25: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీకిరాగానే ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకుని తెలంగాణా ఆందోళనవల్ల ఏర్పడిన పరిస్థితిని వివరించారు ప్రభుత్వం తీసికున్న చర్యలు అమలు జరిగితే తెలంగాణా ప్రజలలో తమ కోర్కెలు నెరవేరగలవన్న విశ్వాసం పెంపొందగలదనిముఖ్యమంత్రి వివరించినట్లు తెలుస్తున్నది

ఆంధ్ర ఉద్యోగులహక్కుల రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు

ఎన్.జి.ఓ.ల నాయకుడు శ్రీ శ్రీరాములు సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: తమ ప్రయోజనాలను, హక్కులను రక్షించేనిమిత్తం అదనపు ప్రధానకార్యదర్శి నియామకంతోపాటు మంత్రివర్గంలోని ఆంధ్ర మంత్రులలోఉన్న అధికార నాయకుని ఏర్పాటు చేయాలని కోరడానికి ఆంధ్ర ఉద్యోగులకు అధికారం కలదని రాష్ట్ర ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర ఉద్యోగులకు ఈ ప్రాంతం రక్షణ లేని పక్షంలో సెక్రటేరియట్‌స్థాయిలో ఇప్పటి 2:1 నిష్పత్తి బదులు 1:1 నిష్పత్తి పై ఉద్యోగాలు కావాలని తెలంగాణా ఉద్యోగులు కోరే ప్రమాదం కలదని శ్రీ శ్రీరాములు అన్నారు.

తెలంగాణాఉద్యోగుల రక్షణకై ఉన్న అధికార సంఘంతోపాటు, అదనపు ప్రధాన కార్యదర్శి నియామకంపై వ్యాఖ్యానిస్తూ ఆంధ్ర ప్రయోజనాలకు నష్టం చేకూరే ప్రమాదంకలదని, ఆంధ్ర ఉద్యోగులు ఏకాభిప్రాయం పాటించినందున వారి విషయంలో అంతా అనుకూలంగా ఉన్నదనే అభిప్రాయంకలుగవచ్చునని ఆయనఅన్నారు.

ఒత్తిడులకు, బెదిరింపులకు లొంగిపోయే విధానం జనవరిలోనే ప్రారంభమైనదని, ఈ విధానం ఏ పరిణామాలకు దారితీయగలదోతెలియడంలేదని శ్రీ ఎ. శ్రీరాములు పేర్కొన్నారు. రాష్ట్రంలోని సర్వీసులలో ఒక్కటే అయినప్పటికీ, ఇందులోఒకరికినిమిత్తం ప్రత్యేక కోటాయింపులు ఉండరాదని, సీనియారిటీలు ప్రమోషన్లు అన్నివి కూడా ఒకదానితోఒకటికి సంబంధించినవని ఆయన అన్నారు. ఈ పరిస్థితిలో అదనపు ప్రధాన కార్యదర్శి నియామకం ఏంతవరకుసక్రమమైనదని ఆయన ప్రశ్నించారు.

'ఆంధ్ర ఉద్యోగులకు అనేక సమస్యలు ఉన్నాయి. ఏవైనప్పటికి ఇంతవరకు అనేక పొరపాట్లు జరిగాయి. న్యాయమైన కోర్కెలపై కూడా ప్రభుత్వం పరిశీలించే పద్ధతిలో

మిగతా 3 వ పేజీలో

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని గుర్తించకపోతే పన్నుల నిరాకరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 25:—

ఆంధ్ర నుండి విడిపోవాలన్న తమ ఉద్యమం లోని న్యాయాన్ని గుర్తించక పోయినట్లయితే, తెలంగాణాప్రజలు భూమిశిస్తు చెల్లించడం నిలిపివేసి, సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించ గలరని 'ప్రత్యేక తెలంగాణా' కోసం ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు నేడు కేంద్రప్రభుత్వానికి హెచ్చరికచేశారు.

నేటి ఉదయం ఇక్కడ నిజాం కళాశాల ఆవరణంలో జరిగిన వివిధ కళాశాలల విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థియూనియన్‌కార్యదర్శి, ప్రత్యేక తెలంగాణాకోసం ఆందోళన సాగిస్తున్న విద్యార్థి కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఈ హెచ్చరిక చేయడం జరిగినది.

ఈసమావేశంలో పాల్గొనడానికై బస్సులు, లారీలు, టాక్సీలలో వచ్చిన విద్యార్థులు హర్షధ్వానాలమధ్య ఈనిర్ణయాన్ని ఆమోదించారు.

విద్యార్థులు దీన్ని 'శాసనోల్లంఘనోద్యమం' అని వర్ణించారు కూడా.

ముందు తగినంత వ్యవధి ఇవ్వకుండానే ఆకస్మికంగా ఈ సమావేశం ఏర్పాటుకు కారణాలు వివరిస్తూ శ్రీ మల్లికార్జున్ ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని అణచివేసే ఉద్దేశంతో నే సోమవారంనుంచి కళాశాలలన్నిటిని నిరవధికంగా మూసివేయడానికి నిర్ణయించారని, అయినప్పటికీ అంతమాత్రంతో ఈఉద్యమం ఆగదని, పైపెచ్చు విద్యార్థులు తమ జిల్లాలకు, గ్రామాలకు, పట్టణాలకు తిరిగివెళ్ళి తమ లక్ష్యసాధనకై ఆందోళన సాగించడానికి పరోక్షంగా ఇది ఎంతైనా అవకాశం ఇవ్వగలదని అన్నారు.

"మీరు మీ గ్రామాలకు చేరుకోగానే యువకులందర్నీసమీకరించి సభలు,సమావేశాలు జరపండి. పంచాయతీ సమితులద్వారా అందరు గ్రామాధికారుల మద్దతును సంపాదించండి" అని అన్నారు ఆయన.

విద్యార్థులంతాసమైక్యంగా నిలబడినందుకు వారి నభినందిస్తూ, చెక్కు చెదరని ఈసమైక్యతద్వారానే ప్రత్యేక తెలంగాణా స్వప్నం సిద్ధించగలదని ఆయన అన్నారు. మరొక విద్యార్థి నాయకుడు శ్రీ గోపాలరావు కళాశాలలు తిరిగి తెరచిన తర్వాత కూడా బహిష్కరణోద్యమం కొనసాగగలదని ప్రకటించారు.

శ్రీ పుల్లారెడ్డి, శ్రీధర రెడ్డి తదితర విద్యార్థి నాయకులు విద్యార్థులలో సమైక్యత కై విజ్ఞప్తిచేశారు. ఉద్యమంలో తామురాను అనేకమంది ప్రజలు చేతులు కలుపుతున్నారంటే ఇది తప్పనిసరిగా విజయం సాధిస్తుందని అన్నారు వారు.

ఈ సమావేశంనుంచి వెళ్ళిపోయిన తర్వాత బ్యాంక్ వీధిలో నాలుగు బస్సులపై విద్యార్థులు రాళ్ళు రువ్వినట్లు పోలీసుడిప్యూటీ కమిషనర్ అన్నారు. పోలీసులువచ్చి విద్యార్థులను తరిమివేశారు.

ఉస్మానియా యూనివర్శిటీ నిర్ణయంపై పునఃపరిశీలన

హైదరాబాద్, మార్చి 25 : జూన్ 9 వరకు అన్ని కళాశాలలను మూసివేయాలని

(మిగతా 3 వ పేజీలో)

ప్రత్యేక రాష్ట్ర సిద్ధికి తెలంగాణా ప్రజా సదస్సు

కన్వెన్షన్ కార్యాచరణసంఘ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 25:

తెలంగాణా ప్రజల కన్వెన్షన్ కార్యాచరణ సంఘం నేడిక్కడ శ్రీ ఎ. మదన్ మోహన్ అధ్యక్షతన సమావేశమై ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర లక్ష్యసిద్ధికి ప్రజా కార్యక్రమాలను క్రమబద్ధం చేయడానికై తెలంగాణా ప్రజాసమితిని ఏర్పాటు చేయాలని తీర్మానించింది.

ఈ సమితికి శ్రీ ఎ. మదనమోహనరెడ్డి అధ్యక్షులుగాను, శ్రీ వెంకట్రామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ నగరి కృష్ణ కోశాధికారిగా వుంటారు.

ఈ క్రింది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు జగన్మోహనరెడ్డి, ఎ. వెంకటేశ్వరరావు, జి. బి. సక్సేనా, రఘువీర్‌రావు, టి. దామోదరరెడ్డి (నల్గొండ), రామ్దాస్ (ఖమ్మం), భూమ్‌రావు, రాజారెడ్డి (నిజామాబాద్), సి. మాణిక్‌రావు (మెదక్), రామ్‌రెడ్డి, నర్సిరెడ్డి (మహబూబ్‌నగర్), పురుషోత్తమరావు, రామచంద్రారెడ్డి (వరంగల్), నాగయ్య (ఆదిలాబాద్, సత్యనారాయణరావు, నారాయణరెడ్డి (కరీంనగర్), బి. గిరి (సికింద్రాబాద్).

తెలంగాణా రక్షణల సత్వర అమలుకు ఆ ప్రాంత మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినందున ప్రయోజనం వుండబోదని ఈ కన్వెన్షన్ భావించింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణాకు ప్రత్యేక అభివృద్ధి సంఘం, ప్రత్యేక అదనపు ప్రధాన కార్యదర్శి, సీనియారిటీ సర్వేను రూపొందించడానికి ప్రత్యేక సంఘం ఏర్పాటువంటి చిల్లర మల్లర నిర్ణయాలపై కాకుండా నేకంటె తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కేంద్రానికి ధైర్యంగా సిఫార్సు చేయడం మంచిదని ఈ కన్వెన్షన్ ప్రకటించింది.

తెలంగాణాకు ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తి ఇవ్వాలని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రతిపాదన మంచిది కాదని, అది

మిగతా 3 వ పేజీలో

పార్లమెంటు వ్యవహారాలమంత్రి రఘురామయ్య రాజీనామా

అస్సాం విభజన బిల్లుపై లోక్‌సభలో ప్రభుత్వ ఓటమి పొందిన ఫలితం

న్యూఢిల్లీ, మార్చి 25: అస్సాం రాష్ట్ర పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణబిల్లు రెండవ సారి లోక్‌సభలో ప్రభుత్వంఓటమి పొందడంతో పార్లమెంటరీవ్యవహారాలమంత్రి శ్రీ రఘురామయ్య ప్రధానిఇందిరాగాంధికి తన రాజీనామాను అందజేశారు.

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదించడానికి లోక్‌సభ సభ్యుల సంఖ్యలో ఒక సగానికి తోడు హాజరైన సభ్యుల మూడింట రెండువంతుల మద్దతు అవసరం. రెండువిషయాలలోను అనుకూలంగా లభించిన ఓట్లు 248మాత్రమే, వ్యతిరేకంగా 132 ఓట్లు వచ్చాయి

రాజ్యాంగ సవరణబిల్లు కాబట్టి లోక్‌సభకు ఓటింగ్ నిమిత్తం అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఓటింగ్ వివరాలు ప్రకటించగానే సభలో కొంతసేపు నిశ్శబ్దం ఆవరించింది. తరువాత వెంటనేజనసంఘం సభ్యులు 'ప్రభుత్వం ఓడిపోయింది' అని కేకలు వేశారు.

అస్సాం రాష్ట్ర విభజనబిల్లునుజనసంఘం సభ్యులు తప్ప మిగిలిన ప్రతిపక్షాలు కాంగ్రెస్‌తోపాటు బలపరిచినప్పటికీ, రెండవ పఠన దశలో రాజ్యాంగ నిబంధన మేరకు మెజారిటీ ఓటు రాకపోవడం విశేషం.

రాజ్యాంగ సవరణబిల్లు ఆమోదంపొందడానికి పార్లమెంటు సభ్యులలో మెజారిటీ లేదా హాజరయినవారిలో మూడింట రెండు వంతులమంది బలపరచవలసిఉంది. అందుచేతనే చాలమంది సభ్యులు సభకు హాజరైనప్పటికీ, కొందరు బయటికివెళ్ళినందున ప్రభుత్వం ఓటమిచెంద వలసి వచ్చింది.

ప్రతిపక్ష సభ్యులు సవరణబిల్లు ఆమోదింప జేయడానికి పూర్తిగా సహకరించినప్పటికీ, ప్రభుత్వ సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఈ పరిస్థితికి కారణమని శ్రీ నాథ్ పై, శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రభృతులుతీవ్రముగా విమర్శించారు.

కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్ అయిన శ్రీ రఘురామయ్యతోపాటు, డిప్యూటీ చీఫ్‌విప్‌లయిన శ్రీ డి. జేన్, శ్రీ పి. పార్థసారథి కూడారాజీనామాలను అందజేశారు. లోక్‌సభకు తగినంత సంఖ్యలో సభ్యులు హాజరు కావడానికి తాము అవసరమైన చర్యలు తీసికోనట్లు కూడాప్రధానికి వీరు నివేదించారు.

సవరణబిల్లు ఓటమి చెందడం తీవ్రవిషయంగా ప్రధాని భావిస్తున్నారు అయినా ఇలాంటి అసాధారణ పరిస్థితి కొత్త విషయంకాదు.

లోక్‌సభ సమావేశం పూర్తి కాగానే ప్రధాని ఇందిరాగాంధి, వెంటనే ఉపప్రధానిమురార్జీదేశాయ్, హోంమంత్రి శ్రీ చవాన్‌తో పరిస్థితిపై చర్చించారు.

అస్సాం పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టిన శ్రీ నవల్, దినితోపాటు మంత్రివర్గం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు ఆయన. సవరణబిల్లు ఓడిపోయినప్పటికీఇందిరా గాంధీ మంత్రివర్గం రాజీనామాచేయవలసిన అవసరంలేదు.

జనసంఘం మినహా ప్రతిపక్షాలు అన్ని బిల్లును సమర్థించినందువల్ల తిరిగి సవరణబిల్లు ప్రవేశపెట్టవచ్చు.

లోక్‌సభలో సవరణ బిల్లు వీగిపోవడంగురించి వెంటనే పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని 30 మంది కాంగ్రెసు సభ్యులు రిక్విజిషన్ నోటీసుఇచ్చారు.

మరణము


శ్రీ జంపని సుబ్బారావుగారు

మా తండ్రిగారైన శ్రీ జంపని సుబ్బారావు గారు గుంటూరులో 13—3—69 తేదీన స్వర్గస్తులైనారు.
పెద్దకర్మ 27—3—69 గురువారము నాడు, నాగభైరువారి పాలెములో జరుగును. కాన తెలియచేయుడమైనది.
ఇట్లు,
జంపని విజయకుమార్,
,, అరుణకుమార్,
,, శరత్‌బాబు,
గుంటుపల్లి బాపమ్మ,
జంపని సుజాత.

ఆంధ్రప్రభ, విజయవాడ

ప్రకటన

శ్రీ వేగేశన చిన సూరపరాజు తూ. గో. జిల్లా, రావులపాలెంలో 19—3—69 నుంచి మా ఆంధ్రప్రభ దిన, సచిత్ర వార పత్రికలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్ తన స్వంత బాధ్యతమీద అమ్మడానికి మా ఏజంటుగా నియమింప బడెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, విజయవాడ.

హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇచ్చుచున్నాము. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషనుకు తయారగుటకు చాల ఉపయోగకరము. మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, ట్రెంగర్ వీధి, మద్రాసు—1.

పోలిథిలిన్ కోటెడ్

(ఎటువంటి అడ్‌హెసివ్ లేకుండ)

పేపర్లు, హెస్సియన్ క్లాత్ బోర్డులు వగైరా కొల్పులోను కట్ షీట్సులోను మావద్ద దొరకును.

వివరములకు:
MODERN WATERPROOF PAPERS MFG., CO.,
109 Masjid Bunder Road, Bombay-3 Phone: 324123.
LAK.

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా మందు వాడితే కొలది రోజులలోనే మచ్చల రంగు మారును. ప్రచారంకోసం ఒక బుడ్డి మందు ఉచితంగా పంపబడును.

ELEGANT TREATMENT CENTRE,
P.O. Katrisarai (GAYA)

ఆంధ్రప్రభ, విజయవాడ

ఏజంట్లు కావలెను

దిగువ చోట్ల మా ఆంధ్రప్రభ దిన, సచిత్ర వారపత్రికలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్ తమ స్వంత బాధ్యతపై అమ్మడానికి సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

1. చేబ్రోలు, గుంటూరు జిల్లా.
2. తోటపాలెం, ,,
3. కటంగూర్ నల్లగొండజిల్లా.
4. చౌత్పల్ ,,
5. వికారాబాద్ హైదరాబాద్ జిల్లా.
6. కొత్తపల్లి కరీంనగర్ జిల్లా.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.

తరచు మూత్రం విసర్జిస్తున్నారా!

తరచుగా మూత్రవిసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. అది రోజురోజుకి వ్యాధిగ్రస్తుని శక్తిని హరించి, మృత్యుముఖానికి దారి తీస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడు వారు అతిదాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట, మరపు, కర్మ వ్యాధులు, కాళ్ళలో మాంద్యము, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్రకోశము కలిగి ఉండురు. ఈ వ్యాధి అశ్రద్ధ చేసినయెడల శీఘ్ర నాశము, దృష్టిమాంద్యము, నిద్ర లేకుండుట, ఆకలి లేమి, లావుతగ్గుట, శారీరక మానసిక బలహీనత, శుక్రనష్టము వరకు బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాసినచో "ఉచిత వైద్య సలహా" ఇచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి విముక్తులను చేయగలము.

BARRYS REMEDIES LABORATORIES (G)
18 Wellesley Square, Calcutta-16.

పార్లమెంటు సభ్యుల రచనల ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్చి 26 వ తేదీన పార్లమెంటు సభ్యులచే రచించబడిన పుస్తకముల ప్రదర్శనోత్సవమును ప్రారంభిస్తారు. సంసదీయ హిందీపరిషత్తువారు యీ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వివిధ దేశభాషలలో పార్లమెంటుసభ్యులు రచించిన పుస్తకములు యీ ప్రదర్శనలో ప్రదర్శించ బడతవి.

లోకసభకు చెందిన సభ్యులు 98 మంది రాజ్యసభకు చెందిన సభ్యులు 53 మంది తమ పుస్తకాలను ప్రదర్శనకు పంపారు.

వివిధప్రాంతాలకు చెందిన పార్లమెంటు సభ్యులమధ్య సాంస్కృతిక, సారస్వత కార్య కలాపాలద్వారా సుహృద్భావ సహకారములను పెంపొందించు నిమిత్తం యిట్టి ప్రదర్శన ఏర్పాటుచేయబడటం యిదే ప్రథమం.

డాక్టర్ సరోజినీమహిషి సంసదీయ హిందీ పరిషత్తుకు అధ్యక్షురాలు.

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ అష్టమి
1969 మార్చి 26 బుధవారం
శుద్ధఅష్టమి: రా. 5—44 వరకు
ఆర్ద్ర: రా. 9—08 వరకు
వర్జ్యం లేదు

భగవద్రసానుభూతి

యోగానుభవంలో మనం ఆధిరోహించి పెంపొందించేది భగవద్రసానుభూతి, — దివ్యచైతన్య రసానుభూతి. అనగా, అంతరంగిక శాంతిలో, విశాల నీరవత్వంలో, అంతఃపంతుకు పెరిగే దివ్య జ్ఞానానందశక్తి విశేషములలో తొణికిసలాడే రసానుభూతి. మనలో అంతరంగిక చైతన్యం ఉన్మీలితమైనప్పుడు, ఇట్టి రసానుభూతివిశేషములు చెప్పింటిసో నిరంతరంగా మనం పొంద గలుగుతాము. —శ్రీ అరవిందులు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 26 బుధవారం

నిర్లక్ష్యం చెయ్యరాని విద్రోహశక్తులు

దేశంలో చైనా ఏజంట్లుగా వ్యవహరిస్తూ, దేశ విద్రోహకరమైన చర్యలలో పాల్గొంటున్న వారిపై చర్య తీసుకోగలిగే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం త్వరలో క్రొత్త చట్టాన్ని రూపొందించ బోతున్నట్లు దేశ వ్యవహారాల శాఖ స్టేటు మంత్రి శ్రీ వి. సి. శుక్లా మొన్న లోకసభలో వక్కాణించారు. ప్రస్తుతం అమలులో వున్న ఇండియన్ పీనల్‌కోడు క్రింద గాని, అన్ లాఫుల్ ఆక్టివిటీస్ చట్టం క్రింద గాని, ఈ చర్యలు తీసుకోడానికి వీలు లేదని ఆయన వాదం.

అన్ లాఫుల్ ఆక్టివిటీస్ బిల్లు పార్లమెంటులో చర్చకు వచ్చినప్పుడు ఇట్టి వారిపైన కూడా చర్యలు తీసుకోడానికి వీలుగా ప్రభుత్వం కొన్ని నిబంధనలను చేర్చడానికి ప్రయత్నించగా, ప్రతి పక్షాల వారు అడ్డగించారనీ, సుప్రీంకోర్టు నిర్ణయం ఫలితంగా ఇప్పుడా చట్ట లక్ష్యం రాజద్రోహ నేరములకు మాత్రమే పరిమితమై పోయినందున, క్రొత్త చట్టాన్ని రూపొందించవలసిన ఆగత్యం కలుగుతూ వున్నదనీ ఆయన వాక్కుచ్చారు.

చట్టాల పరిమితులు చాలా విచిత్రంగా వుంటాయి. భారతదేశం పట్ల పగవూనినట్లుగా వ్యవహరిస్తూ వుండే విదేశాలకు ఏజెంట్లుగా పని చేస్తూ దేశవిద్రోహకరమైన చర్యలలో పాల్గొంటూ ఉండే వారిపై చర్య తీసుకోడానికి ఇప్పటి చట్ట నిబంధనలు చాలకుండా వున్నాయంటే చాలా విడ్డూరంగానే వున్నది. ప్రభుత్వం ఈ తటపటాయింపులో పడి వూగిసలాడుతూ వుంటుందనే సంగతి బాగా కనిపెట్టడంచేతనే కొన్ని పేర్కొన్న విద్రోహ చర్యలలో పాల్గొనేవారు యధేచ్ఛగా తమ కార్యకలాపాలను కొనసాగించుకుంటూ పోవడం జరుగుతూ వున్నది.

కేరళ రాష్ట్రంలోని ఒక మలయాళ వారపత్రికలో పెకింగు రేడియో తాలూకు ప్రకటనలు కొన్ని ప్రకటించబడ్డాయి. మార్క్సిస్టు కమ్యూనిస్టులకు చెందిన ఒక ముద్రణాలయంలో ఆ పత్రిక ప్రచురిత మవుతూ ఉన్నది. పెకింగు రేడియో ప్రకటనల విషయం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ కూడా అంగీకరించారు. రక్తపాతంతో కూడిన విప్లవానికి ప్రజలను రెచ్చగొట్టుతూ ప్రచార కార్యక్రమాలు విశృంఖలంగా సాగిపోతూ వుంటే తనకు అధికారాలు లేవన్న సాకు చెప్పి ప్రభుత్వం దీని వంతా వింత చూచినట్లు చూస్తూ వూరుకొంటున్నది. కావాలనుకొన్న అధికారాలను ఆది చేపట్టుకోడం జరిగేసరికి, దేశంలో ఈ చర్యలు మరింతగా విస్తృతం కావడం జరుగవచ్చు.

దేశంలో చైనా ఏజంట్లు అనే వారు ఎలా వున్నారో పాకిస్తాన్ ఏజంట్లు అనేవారు కూడా చాలా మంది ఉన్నారు. సాధారణంగా కళ్లు మూసుకుని యధార్థ పరిస్థితులను పరికించక పోవడం మన ప్రభుత్వానికి అలవాటనీ, ఒకవేళ కళ్ళు తెరచి చూడ గలిగినా తన అధికారాల విషయంలో అనుమానాలు తీర్చుకొని అవసరమైతే క్రొత్త అధికారాలు సేకరించుకొంటూ, ఆది చర్య గైకొనవచ్చే సరికి కాలం చాలా గడిచిపోగలదనీ, గుర్తించి ఈ ఏజంట్లు తమ దుస్తంత్రాలను నిరాటంకంగా సాగింపుకోడంలో ఆశ్చర్యం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా కన్నుతెరచి ఇటువంటి విద్రోహకరమైన దోరణులను ముదిరి మూసు కట్టకుండా వున్నప్పుడే త్రుంచి పారవేయడానికి వేగిర పడడం అత్యంతావశ్యకం.

రక్తసిక్తమైన విప్లవం ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయండి అని పెకింగు రేడియో ఒక ప్రక్క భారత ప్రజలను హెచ్చరిస్తున్నది. అట్టి హెచ్చరికకు అనుగుణంగా, రక్తసిక్తమైన విప్లవంతో తప్ప, పార్లమెంటరీ ప్రజా స్వామంలో తమకు విశ్వాసం లేదని బాహాటంగానే చెప్పుతూ పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొన జూచే వర్గం దేశ ప్రజలలో వేరొక వంక కొనవస్తున్నది. ఇదేదో మామూలు విషయమే అయినట్లు భారత ప్రభుత్వం దీనిపట్ల అశ్రద్ధ వహిస్తే, కడు ప్రమాదకరమైన పరిణామాలను దేశం ఎదుర్కోవలసి వచ్చే మాట నిశ్చయం.

మధ్యప్రదేశ్ చిక్కులు

మధ్యప్రదేశ్‌లో తిరిగి కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటు చేయాలని అధిష్ఠానవర్గం చేసిన నిర్ణయం, మంత్రివర్గ నిర్మాణానికి కాంగ్రెస్ పక్షానికి అవకాశం ఇవ్వాలనే రాష్ట్ర గవర్నరు అభిప్రాయం ఎంతవరకు ఉచితమో మంత్రివర్గం ఏర్పడిన తరువాత రాగల పరిణామాలను బట్టి చెప్పవలసి ఉంటుంది.

కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా హైకోర్టు తీర్పువల్ల గాని, మరే కారణాలవల్ల గాని ముఖ్యమంత్రి పదవికి పోటీ చేయదలచక పోవడంవల్ల కాంగ్రెస్ మంత్రివర్గ నిర్మాణం సుకరం అవుతుందని ఆశించినవారికి ఆయన విధానం తీవ్ర ఆశాభంగాన్ని కల్గిస్తుంది. కాంగ్రెస్‌పార్టీ నాయకునిగా 'తన మనిషి'ని ఎన్నుకోవాలని శ్రీ మిశ్రా పట్టుబట్టడం వివేకవంతం కాదు.

అందరూ కాంగ్రెసువాదులే అయినప్పుడు కాంగ్రెస్ నాయకుడుగ వున్నవారికి అందరూ తనవారుగానే వుండాలి. ఆ విధంగా పార్టీ సభ్యులను చూచుకోగల విశాల హృదయం కాంగ్రెసునాయకులకు లేకపోవడంవల్లనే సంస్థ నేటి విషమ స్థితికి దిగజారింది. మధ్యప్రదేశ్ రాజకీయాలు ఇంతగా విషమించడానికి శ్రీ మిశ్రా మంకుపట్టే కారణం.

క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి రాష్ట్ర శాసనసభలో ఖచ్చితమైన మెజారిటీ లభించగా శ్రీ మిశ్రా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయకలిగారు. కాని, ఆ మంత్రి వర్గాన్ని ఎంతోకాలం నిలుపుకోలేక పోయినారు. కాంగ్రెసు సంస్థ అప్రతిష్ఠపాలైంది. దాదాపు ఇరవై మాసాలు ప్రతిపక్షంగా వుండిపోవలసి వచ్చింది. తిరిగి పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో కూడ సభ్యుల మధ్య శ్రీ మిశ్రా అభ్యర్థిత్వంపై తీవ్ర అభిప్రాయ భేదాలు ఏర్పడినవి. ఇంత జరిగినా శ్రీ మిశ్రా దోరణిలో మార్పులేదు. అధికారం తిరిగి లభించే అవకాశం రాగానే తన మనిషిని ముఖ్యమంత్రిచేసి, తద్వారా రాష్ట్రాన్ని పాలించాలని ఆత్రపడుతున్నారు.

సంయుక్త విధాయకదళ్ నాయకత్వాన్ని రెండు సంవత్సరాలు సామర్థ్యంతోకాకపోయినా, శక్తిమంతంగా నిర్వహించిన గ్వాలియర్ రాజమాత చేసిన పొరపాట్లనే శ్రీ మిశ్రా చేయబోతున్నారు. కాంగ్రెసు నాయకులకు వయస్సు మారినా అధికార వ్యామోహం తగ్గకపోవడమే నేటి అనర్థాలన్నింటికీ కారణం.

కాంగ్రెసు అధిష్ఠానవర్గ సభ్యుడుగా వుండి ఇతర రాష్ట్రాల నాయకులకు ఆదర్శంగా వ్యవహరించ వలసిన వారు ఏ దారినైనా అధికార మందిరంలో ప్రవేశించాలన్న తాపత్రయాన్ని నాయకులు వదులుకో కలిగితే గాని కాంగ్రెస్ సంస్థకు భవిష్యత్తు లేదు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అగ్రనాయకులకు అగ్నిపరీక్ష. ఇప్పుడేర్పడుతున్న మంత్రివర్గం సాధారణ ఎన్నికల వరకూ స్థిరంగా వుండకపోతే, మధ్యప్రదేశ్‌లోనే గాక, ఇతర రాష్ట్రములలో కూడ ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో స్పష్టమైన మెజారిటీ లేకుండా ఏర్పడిన కాంగ్రెస్ మంత్రివర్గాల మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం మధ్యప్రదేశ్‌లో మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను కాంగ్రెసు పక్షం స్వీకరించాలనే నిర్ణయాన్ని ముందుచూపుతో చేసుటగాక వెనుక చూపులో చేసినట్లు కనిపిస్తున్నది.

ఏలూరు, మార్చి 25: పచ్చ సంవత్సరం పశ్చిమ గోదావరిజిల్లాలో మునాటు పంట పథకం క్రింద ఉత్తమ శ్రేణిలో ధాన్యాన్ని పండించిన పంచాయితీ సమితికి రు 20 వేల నగదు బహుమతి ఇవ్వబడుతుందని జిల్లా కలెక్టర్ మార్చి 22న ప్రకటించారు.

ఫైనాన్సు కమిషన్ నివేదిక

ఆగస్టులోగా పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 25: జూలై — ఆగస్టు నెలల మధ్యలో ఫైనాన్సు కమిషన్ తన నివేదికను సమర్పించగలదని భావించబడుతున్నదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. కె. వైశాల్కర్‌కు సమాధానంగా తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వములు పెట్టుబడిపెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలనుండి ప్రతిఫలం వచ్చుటలేదని ఫైనాన్సు కమిషన్ అధ్యక్షుడు అభిప్రాయపడుతున్నట్లు వచ్చిన పత్రికా ప్రకటనలను ప్రస్తావిస్తూ మంత్రి యింకా యిలా అన్నారు: "రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్టుబడిపై వడ్డీయైనా గిట్టుబాటు కానియెడల రాష్ట్ర ఆదాయం దెబ్బ తినడం తథ్యమని ఫైనాన్స్ కమిషన్ అన్నట్లు పత్రికలవల్ల తెలియ వచ్చింది. కమిషన్ తుది నివేదిక అందువరకు నిరీక్షించడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నది. పబ్లిక్‌రంగ సంస్థలు తమ క్రియా పాటవాన్ని పెంపొందించుకొనడంద్వారా మిగులు నిధులను ఉత్పత్తి చేయగలగడం చాలా అవసరం. ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడు ప్రధానంగా రాష్ట్రప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలను దృష్టిలోవుంచుకుని ఆ విధంగా అన్నారు.

66—67 లో వివిధ నీటిపారుదల ప్రాజెక్టులమీద 81 కోట్ల రూపాయలనష్టం వచ్చింది. విద్యుచ్ఛక్తి బోర్డులు గడించవలసినంత లాభాలను గడించడంలేదు. ఈ ప్రాజెక్టులనుండి తగు ప్రతిఫలం అందడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగుచర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. రామచంద్రన్ — ఫైనాన్సు కమిషన్ అధ్యక్షపదవి చాలా ప్రాధాన్యంకలది కావడందృష్ట్యా, ఫైనాన్సుకమిషన్ నివేదికను పార్లమెంటు చర్చించుటకుముందుగానే తన అభిప్రాయాలను వెల్లడిచేయడం ఉచితంకాదని ప్రభుత్వం అధ్యక్షునకు చెప్పవచ్చుగదా?

శ్రీదేశాయ్—ఫైనాన్సుకమిషన్‌అధ్యక్షుడు ఏ సందర్భంలో ఆ విధంగా అన్నారో నాకు తెలియదు. చైర్మన్ ఎక్కడపడితే అక్కడ అలా మాట్లాడతాడని నేను అనుకోను. రాష్ట్రాలతో చర్చలు జరుపునప్పుడు ఆయన ఏదైనా ఒకమాట అని వుండవచ్చును. ఆ అన్న ఒక మాటా పత్రికలకెక్కితే ఎవరుమాత్రం ఏమిచేయగలరు?

శ్రీ కె. పి. సుబ్రహ్మణ్యమీనన్ — నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు ప్రైవేటు రంగానికి అపారమైన లాభాలు గడించుపడ్డతలో వినియోగించుకొన బడడంలేదా? కేంద్ర నిధులనుండి రాష్ట్రాలకు న్యాయంగా రావలసిన వాటాసొమ్మును నిరాకరించు ఉద్దేశ్యంతో ఫైనాన్సుకమిషన్ అధ్యక్షుడు రాష్ట్రప్రభుత్వాలను విమర్శించడంలేదా?

శ్రీ దేశాయ్: ఇదివాస్తవ స్థితిగతులతో సంబంధంలేని ప్రకటనలు, అభిప్రాయాలు.

'ఆంధ్ర జిల్లాలకు బదిలీ చేయండి'

ఆంధ్ర ఉపాధ్యాయ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25: తెలంగాణా ప్రాంతంలో పని చేయుచున్న ఆంధ్ర ఉపాధ్యాయుల ప్రతినిధివర్గం ఒకటి నిన్న ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని తమ కడగండ్లను, యిక్కట్లను విన్నవించుకున్నారు.

జనవరిలో తెలంగాణాలో ఒక్కుమ్మడిగా ఉవ్వెత్తున లేచిన దౌర్జన్య హింసాకాండకు చెదిరిపోయిన ఉపాధ్యాయులు పెక్కుమంది హఠాత్తుగా తాము నివసిస్తున్న గ్రామాలను వదిలి వెళ్ళవలసి వచ్చిందనీ, యిప్పటికైనా తిరిగి తాము పనిచేయు వూళ్ళకు తిరిగి వెళ్ళడంగాని, ఒకవేళ తిరిగి వెళ్ళగలిగినా అక్కడ ప్రశాంతంగా నిర్భయంగా తమ వృత్తిధర్మాలను నిర్వర్తించడం గాని సాధ్యం కాకున్నదనీ, విద్యార్థులు యిప్పటికీ తమయెడ క్రోధ ద్వేషాలను నిప్పులు చెరగడం మానలేదనీ వారు మొరపెట్టుకున్నారు.

ఈ విషయంలో ఉపాధ్యాయుల యిష్టానిష్టాలను తెలుసుకోవలసిందనీ, దాదాపు తామెల్లరూ ఆంధ్ర జిల్లాలకు బదిలీ కోరుతున్నామనీ, పనిలో లేకపోయినప్పటికీ, తమ్ము పనిలో ఉన్నట్లుగానే పరిగణించ వలసిందనీ, తమ బదిలీలవల్ల తమకు గాని, లేక ఆంధ్రప్రాంతంలోని ఉపాధ్యాయులకు గాని, ఎట్టి కష్టనష్టములు వాటిల్లకుండా చూడవలసిందనీ వారు ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి ఈ ప్రతినిధివర్గ అభ్యర్థనను సావధానంగా విని, వారి కోర్కెలను తప్పక సానుభూతితో పరిశీలించ గలనని హామీ యిచ్చినట్లు తెలియవచ్చుచున్నది.

కాశ్మీర్‌లో పాక్ గూఢచారుల ముఠాలు పట్టివేత

జమ్ము, మార్చి 25: రాష్ట్రంలో ఒప్పందం కుదిరినప్పటినుండి క్రిందటి సంవత్సరం డిసెంబరు వరకు జమ్ము, కాశ్మీరు రాష్ట్రంలో 62 పాకిస్తానీ గూఢచారి ముఠాలను ఛేదించడం జరిగిందని కాశ్మీర్ హోం మంత్రి నిన్న రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

250 మంది గూఢచారులు అరెస్టయినారనీ, పది రివాల్వర్లు, తుపాకులు, పేలుడుబాంబులు మరి కొంత యుద్ధ సామగ్రి స్వాధీనం చేయబడినదనీ, కూడ ఆయన తెలిపారు.

156 మంది గూఢచారులు తప్పించుకుపోయినారు. 16 మంది పాకిస్తానీ గూఢచారులపై న్యాయవిచారణ జరిపించి, ఇద్దరికి మరణశిక్ష విధించారు. ఒకరికి యావజ్జీవ కారాగారశిక్ష విధించారు. ఒకరిని క్షమించారు.

గుంటూరు-విజయవాడ జంటనగరాలు

గుంటూరు — విజయవాడలు జంటనగరాలు కావాలని, ఈ రెండునగరాల మధ్యవున్న ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచాలని చాలాకాలంగా ఆ ప్రాంతంవారు ఆకాంక్షిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో న్యాయమూర్తి శ్రీ వాంఛూ అధ్యక్షతన ఏర్పాటుకు గుంటూరు — విజయవాడ మధ్య ప్రాంతం రాజధానికి చాలా అనుకూలంగా వుంటుందని సూచించుటంతో ప్రజల ఆశలు, ఆసక్తి మరీ ఎక్కువైనవి. హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డంతో ఈ ప్రాంతం అభివృద్ధి ఆలోచనలు అడుగున పడిపోయినవి.

గుంటూరు సమీపంలో పొన్నూరు యెంట్ కేంద్రం స్థాపనకు స్థలసేకరణ ఒకప్పుడు ఆదుపునపడిన ఆలోచనలు తిరిగి పైకివచ్చినవి. గుంటూరుజిల్లా కలెక్టరు కిందటి వారం మంగళగిరి, పెదపూడి వగైరా ప్రాంతాల అభివృద్ధి విషయమై గుంటూరు — విజయవాడ మధ్య పరిశ్రమలవాడ ఏర్పాటునకు రెండువందల ఎకరాలస్థలాన్ని సేకరిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో ఫలురకాల పరిశ్రమల స్థాపనకు కూడా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

ఈ ప్రాంతం అభివృద్ధికి ఎక్కువ అవకాశాలున్నా వాటిని వినియోగించుకోగలవారు లేనందువల్ల, ప్రభుత్వం సమగ్రమైన పథకాన్ని రూపొందించక పోవడంవల్ల ఇంతవరకూ పని ఏమీజరగలేదు. గుంటూరు కాల్వ త్రవ్వకం త్వరగా పూర్తిఅయితే ఈ పరిసరాల్లో నీటిసరఫరాకూడా వుండదు. కనుక ఇక్కడ మున్ముందు పారిశ్రామిక నగరాన్ని నిర్మించవలసొస్తే ఇప్పటినుంచి అక్కడ కట్టడాలు ఒక పథకం ప్రకారం జరిగేటట్లు చూడాలి.

ఈ ప్రాంతంలోనే ఒక విమానాశ్రయాన్ని ఏర్పాటుచేయడం అవసరమని సూచన కూడా ఒకటివుంది. ఇటువంటివి దృష్టిలో పెట్టుకుని జంటనగరాలుగా విజయవాడ, గుంటూరుల అభివృద్ధి పథకానికి సమగ్రపథకాన్ని ఇప్పుడు రూపొందించడం అవసరం.

అనుసంధాన భాష

అది సాహిత్య విషయంకావచ్చు. భాషకు సంబంధించిన వ్యవహారం కావచ్చును. లేక ఆర్థిక, సాంఘిక సమస్యలు కావచ్చును. ఏ వ్యవహారంఅయినా, ఏ సమస్య అయినా విచారణలోకి వచ్చేసరికి అందులో రాజకీయాలు ప్రవేశిస్తవి. అవివర్గరాజకీయాలే కావచ్చును. లేద పక్షరాజకీయాలు అయినా కావచ్చును. మొత్తంమీద ప్రతిచిన్న వ్యవహారంలోనూ పెద్ద రాజకీయసమస్య కన్పిస్తుంది.

స్వాతంత్ర్య సిద్ధించి ఇరవై సంవత్సరాలకుపైగా అయింది. రాజ్యాంగంలో అనుసంధానభాష అని ఏ భాషను ప్రత్యేకం పేర్కొనలేదుకాని అధికారభాషగా హిందీ 'ఇంగ్లీషుస్థానాన్ని ఆక్రమించాలని' చెప్పరించడం జరిగింది. అప్పట్లోనే వేర్పాటువాదా అంతగా ఆ ప్రతిపాదనను ప్రతిఘటించలేదు. ఇంగ్లీషుకు ఉద్వాసన చెప్పవలసిన సమయం ఆసన్నమైనట్లుగా వుండగా హిందీని అధికారభాషగా చేయరాదనే ఆందోళన తీవ్రమైంది.

ప్రభుత్వభాష, అధికారభాష, జాతీయభాష అనే ప్రయోగాలుపోయి 'అనుసంధాన భాష' అనే ప్రయోగం ఒకటి వచ్చింది. హిందీ అనుసంధానభాష కావాలనడం, కాదు వేరే వాదం తీవ్రంగా ప్రారంభమైనవి. ఏది అను సంధానభాష కావాలి అనే ప్రశ్న అలాగేవుంది. కాలగర్భంనుంచిసమాధానం

వ్యాఖ్యలు

బయటు పడుతుంది. ఆ సమయంలో చూస్తూవుంటే శ్రీ... గారు ఒక సూచన చేశారు.

దేశంలోని వివిధభాషలనుంచి సేకరించి పదాలతో అనుసంధానభాషను రూపొందించాలని 'జాతీయసమన్వయ భాష' ప్రచారం సంస్థకుంగా వారిచేత ఏర్పాటైన సభలో శ్రీ సత్యనారాయణగారు సూచించారు. సంస్కృతం సర్వభాషలకు సమ్మతమే అనే శ్రీ సత్యనారాయణగారి అభిప్రాయంతో అన్నిభాషలవారు అంగీకరిస్తారు.

అయితే ఒకతల్లి బిడ్డల పేర్ల లాగా సంస్కృతం పుట్టిన అనేక భాషల పదాలు కలిపి తయారుచేస్తే ఆ భాష ఎంత అందంగా వుంటుందో, ఎవరికి ఉపయోగ పడుతుందో చెప్పడం కష్టం.

ఆధునికమైన అవసరాలైన శాస్త్రపాఠ్యాంశాలలో పదాల ప్రయోగానికి సంస్కృతమే ఉపయోగపడుతుంది. శ్రీ సత్యనారాయణ గారి ప్రతిపాదనసుంచి జనించేభాష ఎంతవరకు అనుసంధానభాషగా ఉపయోగపడుతుందో గాని, వివిధభాషలను సాహిత్యాన్ని పోషించేందుకు మాత్రం ఉపయోగపడుతుంది.

ఒకభాషవారు ఇతర భాషలను నేర్చుకోవడానికి కూడా ఈ శబ్దసంకలనం ప్రయోజనం పడవచ్చును. ఈ రెంటి దృష్ట్యా వివిధ భాషలలో సమానార్థాలు గలపదాలను సేకరించు కార్యక్రమాన్ని కొంతవరకు సాహిత్య అకాడమీ ప్రారంభించవచ్చును.

కరీంనగర్‌లో నీటి పారుదల పథకాలు

తెలంగాణా జిల్లాల్లో తరచు క్షామానికి గురియయ్యే జిల్లాల్లో కరీంనగర్ జిల్లా ఒకటి. పోచంపాడు ప్రాజెక్టు పూర్తి అయితేగాని ఈ జిల్లాకు ఆధారపడ తగిన నీటిపారుదల సదుపాయాలు ఏర్పడవు.

పోచంపాడు ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకూ జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటిపారుదల సౌకర్యాలను కల్పించవలసి వుంటుంది. జిల్లా కలెక్టరు భూములసేద్యానికి నీరు అందజేయడానికి కొన్ని పథకాలను సిద్ధంచేశారు.

ఈ పథకాల్లో ప్రధానమైనది బావులను లోతుచేయడం. జిల్లాలోని దాదాపు 900 బావులను లోతుచేయడానికి జిల్లా అభివృద్ధి బోర్డు తీర్మానించింది. ఇందువల్ల 700 కుపైగా గ్రామాలకు నీటి సౌకర్యం ఏర్పడే అవకాశంవుంది. ఇందుకు అయ్యేఖర్చు మూడులక్షల రూపాయలు మాత్రమే.

జిల్లా అభివృద్ధి బోర్డు ఇంకా కొన్ని నీటిపారుదల పథకాలను ఆమోదించింది. పది పదిహేనులక్షల రూపాయలఖర్చుతో దాదాపు అయిదువేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం ఏర్పడవచ్చును. ఇందువల్ల జిల్లా ఆర్థిక సమస్యలు పరిష్కారంకావు.

మెట్పల్లిలో సహకారరంగంలో చక్కెర ఫ్యాక్టరీని స్థాపించాలని ప్రభుత్వానికి జిల్లా అభివృద్ధి బోర్డు సూచించింది. జిల్లాలో నీటిపారుదల సౌకర్యాలు విస్తృతమవుతున్న కొద్దీ వ్యవసాయోత్పత్తులు పెరగడం తథ్యం. ఈ విధంగా పెరిగిన వ్యవసాయోత్పత్తుల వినియోగానికి ఇప్పటినుంచే ఏర్పాట్లు చేసుకోవడం అవసరం.

తెలంగాణాలోని కరీంనగర్, ఆదిలాబాద్ మొదలైన జిల్లాల్లో జొన్నపదార్థాలను తయారుచేసే ఫ్యాక్టరీలస్థాపనకు ఎక్కువ అవకాశాలున్నవి. తెలంగాణా సంపదను సద్వినియోగం చేయడానికి, ఆదాయాన్ని పెంచడానికి ఇలాంటి పరిశ్రమలను స్థాపించడం అవసరం.

కరీంనగర్‌జిల్లాలో మెట్పల్లివద్ద ఏర్పాటుచేయాలని అభివృద్ధిమండలి సూచించిన చక్కెరఫ్యాక్టరీకి పెట్టుబడి రెండు కోట్ల రూపాయలకు మించినపుడు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకోవచ్చును. సహకారరంగంలో ఆ పెట్టుబడి ధనాన్ని సేకరించడం అంత కష్టంకాదుకూడా.

రాష్ట్రప్రభుత్వం పరిశ్రమలస్థాపన సందర్భంలో తెలంగాణా జిల్లాల్లో గల అవకాశాలను పరిశీలించడం అవసరం.

కేరళగ్రామంలో మార్క్సిస్టు అతివాదుల బీభత్సకాండ

త్రివేండ్రం, మార్చి 25: దాదాపు వెయ్యిమంది, అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు, అలెప్పీ సమీపంలోని మవేలిక్కారలను గ్రామంపై బడి, ఆ గ్రామాన్ని సర్వనాశనం చేశారని నిన్న నిచటకు చేరిన వార్తలవల్ల తెలియవచ్చింది.

ఈ మూక మూడు ఇళ్ళకు నిప్పుపెట్టింది. కనీసం ముగ్గురిని బాకు పోట్లకు గురిచేసింది. పెక్కుమందిని చావ చితక కొట్టింది. సాయుధమైన యీ మూక ఆ ప్రాంతంలో విశృంఖల విహారం చేయుచుండగా, ప్రజలు భీతిల్లి, తల్లడిల్లి పోయినారు.

ఒక భూస్వామివద్ద చిరకాలంగా పనిచేయుచున్న ఒక విశ్వసనీయుడైన కార్మికునకు, అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక వ్యవసాయ కూలీకి మధ్య మాటా మాటా పెరిగి కొట్లాటకు దారితీసింది. గోపాలన్ అను పాలేరు కుట్టీ అను అతివాద రైతు కార్మికుని కత్తితో పొడిచాడు. కుట్టీని కొట్టాయం ఆసుపత్రిలో చేర్చారు.

ఈ సంఘర్షణను సాకుగా తీసుకుని అతివాద కమ్యూనిస్టు కార్మికులు వందలాది మంది కత్తులు, కర్రలు, బల్లెములు రాళ్ళు మున్నగు చేతికందిన ఆయుధాలనన్నిటిని పట్టుకుని గోపాలన్ యింటిపై దాడిచేశారు. గోపాలన్ మిత్రుడని చెప్పబడుచున్న వర ఐ నారాయణ్ దుకాణాన్ని కొల్లగొట్టుకున్నారు. ఈ మూకను చూచి దుకాణదారులు కొట్లు మూసివేశారు. ఈ గుంపు ఎదురుగా వస్తున్న లారీనిఆపి, డ్రైవరును బయటకు లాగి పొడిచివేశారు. చాలా తీవ్రంగా గాయపడిన డ్రైవరును ఆసుపత్రిలో చేర్చి, అతనివద్దనుండి మరణ వాఙ్మూలం తీసుకున్నారు. ఆ తరువాత ఆ దారిని పోతూ వారికంటబడిన పోస్టు బంట్రోతును చావచితక గొట్టారు. చివరకు గోపాలన్ ఇంటికి వచ్చి, ఆయింటికి నిప్పుపెట్టారు. మరిరెండు యిరుగు పొరుగు పాకలు అగ్నికి ఆహుతి యైనవి. అప్పటికీ అతివాద కమ్యూనిస్టుల క్రోధం చల్లారలేదు. వారు అక్కడనుండి ఫిలిప్ అను భూస్వామి యింటిపై దాడిచేసి రాళ్ళవాన కురిపించారు.

అక్కడనుండి భూస్వామి సంఘ అధ్యక్షుడు భరతన్ యింటిపై దాడిచేశారు. ఆ యింట్లోనివాళ్ళు శ్రీ భరతన్‌ను ఒకగదిలో పెట్టి తాళంవేయడంవల్ల అతనికి వారి చేతులలో దుర్మరణం తప్పింది. ఆలని తల్లిని కత్తితో పొడిచారు. కుర్చీలను, బల్లలనువిర

(మిగతా 4 పేజీలో)

చిత్రజగత్తు

'ఏమిటి.... చెట్టుక్రింద కూర్చున్నారు? కార్యం మారిందా? కార్యస్థానం మారిందా?'

'ఏదీకాదు. కొత్తవారికి చోటుచేయడానికి పాతవా రందర్నీ ఇలా సర్దారు.'

గ్రహబలం

27-3-67 గురువారం

చైత్ర శుద్ధ నవమి రాత్రి ... 7—36 వరకు పునర్వసు నక్షత్రం ప్రయాణాలు — నూతన కార్యాలు ఆరంభించవచ్చును. తప్పని శుభ కార్యాలకు పెట్టుబడులకు నిర్ణయం ... స్మార్త — వైష్ణవ శ్రీరామ నవమి.

మేషం : శైలు తప్పిన ప్రయాణాలకు ... అవకాశాలు తప్పిపోయి చింతిస్తారు. స్త్రీవర్గంలో — పురుష వర్గంతో ఆరి పరిచయాలు పొందుతారు.

వృషభం : ఆరోగ్య లోపంవల్ల బాధలు, ఆలోచనల తీవ్రత చేత సరకు వ్యాపార ప్రయత్నాలలో అస్థిరంగా ఉంటారు.

మిథునం : ... లాభాలు. నిలకడలేని ఆలోచనలు. అధిక వ్యయంతో కూడిన కార్యక్రమాలను ...

కర్కాటకం : సోదర సోదరీవర్గ కలహాలు, కలతలు ... ఆలోచనలు.

సింహం : వ్యాపారాల్లో వివరాలు, ఆర్థిక లాభాలు, ఆరోగ్యం లోపం. అయితే ప్రశాంతర కార్యసాధన. ధైర్యస్థైర్యాలు. వృత్తి వ్యాపారాల ఆదాయం.

కన్య : దైవ పుణ్య కార్యాలకు వ్యయాలు. ... ప్రయాణాలు తప్పిపోవచ్చు. ఖర్చులు పెరగవచ్చు — ...

తుల : వ్యాపారాలు తీర్చే అవకాశం, ఆరోగ్యం కొంత ..., శత్రువులున్నా ... చేయవచ్చును.

వృశ్చికం : త్రిప్పట. దేవ సంబంధ విచారం. తొందరపాటువల్ల కార్యహాని, ఉద్యోగాలలో ... భంగ ...

ధనుస్సు : కుటుంబంలో కలతలు, అర్థ భంగం, ఋణావసరం.

మకరం : సోదర — సోదరి ఏర్పాటుల కలహాలు ... లేకపోవడం, ధ్యానంలో విఘ్నం. ... కాలానికి యుక్త కార్యానుకూలత ...

కుంభం : వృత్తి వ్యాపారాలకు ... ఎలాంటి ... ఉంటాయి.

మీనం : ఆరోగ్యం చిత్తంగా వుంటుంది. వృత్తి ఉద్యోగాల వరకు అంతకంటే ... త్రంగా వుంటుంది.

ఆరోగ్యాలు

మా పుట్టి పుట్టిన తర్వాత ఏదో ఒక విధమైన శారీరక బాధవుంటుంది. "ఈయనకు ఏ 'నట్టు' ఎప్పుడు వదలవుతుందో?...... ఏ చక్రం ఎప్పుడు తప్పు పడుతుందో ఎక్కడ మెలిక పడుతుందో?—చెప్పడంకష్టం" అంటూ వుంటారు పెద్దలు.

సామాన్యంగా ఎవరిని ఇతరుల్ని కలుసుకొన్నప్పుడు "మీ ఆరోగ్యం బాగా వుందా?" అని అడుగుతాంగాని—అప్పుడెంతవుంది? సిల్వ ఎంతవుంది? అని అడుగం. ఆరోగ్యాన్ని గురించి ప్రశ్నించడానికి కారణాలు రెండు వుంటాయి.

ఒకటి అవతలివాళ్ళ యోగక్షేమాలు తెలుసుకొని—వారు కులాసాగా వున్నారంటే సంతోషించవచ్చునని. రెండు "ఏమిటి! ఈ శరీరాన్నినమ్ముకొనేవాళ్ళు ఎప్పుడేంవస్తుందో? ..జీవులు జీవులేగాని శిలావిగ్రహాలు కాదు గదా— అనే అనుమానం.

చాలామందికి ఏదో ఒక బాధ వుంటుంది శారీరకంగా. అలా లేని అదృష్టవంతుడెవరైనా వుంటే—ఆ ఇంట్లోవారి కెవరికైనా, కొంచెం దుర్బలత్వం వుండి వుంటుంది. అందువల్ల ప్రశ్న వెయ్యగానే "కొంచెం విచారం ప్రకటించి ఏదో ఒక రుగ్మత బయటపెట్టడం ఆచారం.

నెలనుంచీ కీళ్లు తెగలాగుతున్నాయి

"రెండు నెలలనుంచి కీళ్ళు లాగుతున్నాయి. కొంచెం నడిచేస్తే బాధ ఎక్కువవుతోంది. పళ్ళరసం త్రాగుతున్నాను—ఇంకా పట్టుమని పది రోజులు కావడం లేదు ప్రారంభించి, మరి ఏం గుణం కనిపిస్తుందో" అంటూ వుంటారు.

మరి కొద్ది రోజుల తర్వాత కలుసుకొని "ఎలావుంది వొళ్ళు బాగా, కొంచెం తగ్గినట్లేనా?" అని ప్రశ్నిస్తే.." ఏదీకొంచెం తగ్గినట్లే అనిపిస్తోంది. కానీ ఒక వారంనుంచి అవిరతమైన ఆయాసం, రెండడుగులువేస్తే చాలు రొప్పు. ... —ఏవి రొటిలు చూచి తీయించాలి. తప్పదు! అంటాడు ... కొందరి విషయంలో పాపం వా రుగ్మతలు కోతికొమ్మచ్చులాడుతూ వుంటాయి—శరీరమంతటా. కనుక ఏదో వంగా శరీరం మీద నమ్మకమే పోతుంది. అనుమానం ఒకటి ఏర్పడుతుంది. దాంతో అవనకోసిబాధలు కొన్ని ఏర్పడతాయి.

ఆ నొప్పుల పేర్లు కూడా తెలిసినాయా? ఇక చెప్పనక్కర్లేదువారిస్థితి. వాటిన్నిస్మరించడంతో కొత్తరకం జబ్బుల రాకడం, మనిషి డీలా కావడం తటస్థిస్తుంది. ఏళ్లి కార్లైల్ అనేఆయన చనిపోయిన తన భార్యను గురించి వ్రాస్తూ "సూఆయన డాక్టర్లపోటుఅనుభవిస్తూ ఆరు సంవత్సరాలు జీవించారు.

"తేని సంగతి ఏదో తేల్చుకోదాం" అని డాక్టరు దగ్గరికెళ్ళి పరీక్ష చేయించారు. ఆయుధాల రోజులు వరుసగా పరీక్ష జరిగింది. ఆరోగ్యంలోపముగానని వాసింది.

"మానవులకు రుగ్మతలు, శారీరకమైన బాధలు రావడం సహజమే. కానివాటికిరావా ... మంది ఏదో జబ్బు ... తోనే బాధ పడుతుంటారు. ఆ జబ్బును తెలుసుకోవడంతో వారి శరీరం సగభాగం తగ్గి పోతుంది" అని జర్మనీలోని 'స్లీక్' అనే వైద్య పత్రిక పేర్కొంది.

రాత్రంతా కడుపులో తిప్పినట్లు అనుమానం

ఇలా నొప్పులతో బాధపడేవాళ్ళను ఎలా వుందని పరీక్షించిన తర్వాతనే ఆ పత్రిక ఈ నిర్ణయానికి రాగలిగింది— "రాత్రి కొంచెం కడుపులో తిప్పినట్లు అనుమానంగా వుంది. బహుశః అన్నం అరగలేదేమో! జీర్ణశక్తి తగ్గిపోతోందేమో! లేక ఇలా ఎందుకువుంటుంది? తెల్లారి కాఫీ కూడా బాగా సయించలేదు. బలవంతంగా కళ్ళుమూసుకుని ... నట్టు త్రాగేశాను" అని కొందరు నిద్ర లేచి నప్పటినుంచి ఇంగార పడుతూ వుంటారు. ఉన్న కాస్త ఆరోగ్యాన్ని చెడగొట్టుకొని, ఉత్తపుణ్యానికి ఉపవాసముంటూ కూర్చుంటారు.

లేపోని అనుమానాలలో ఏదో ఆకర్షణ వున్నట్టుంది, దిగులుపడి, బిడియపడుతూ వారి ప్రవర్తన చాలా విచిత్రంగా వుంటుంది. మా వూళ్ళో ఒక ముసలమ్మ వుండేది. అరుగు మీద ఒక నులకమంచంవేసుకుని పడుకొని "అబ్బా, బాబా" అని మూలుగుతూ వుండేది.

దారులవెళ్ళేవారంతా నిలబడి "ఏమిటి అమ్మమ్మగారు మూలుగుతున్నారు?" అని అడిగేవారు.

"ఏం చెప్పనే తల్లి కడుపు నొప్పి తల్లీ. భరించలేకుండా వున్నానే బాబూ...ఎవ్వరైనా పల్లేరుగాయంతే పెసరగింజంత తెచ్చి పెట్టలేదే నాకు పుణ్యముంటుంది" అని గోలచేసేది.

పొరుగింట్లో కొందరు ఆయు తలిచి ఎలాగో తెచ్చి ఇస్తూ వుండేవారు. కాని అదెందుకో కడుపునొప్పి వారికెట్టు ... వసస్తూ వుండేది. ప్రతిసారి ఎవరుతెచ్చి ఇవ్వగలరు ...

చివరకు వూళ్ళో ఆడవాళ్ళు కొందరు కలిసి ఒక ఉపాయం ఆలోచించారు "అవిటి కడుపునొప్పి ఎంతవరకు ... తెలుసుకొంటే మంచిది"—అని చింతపండు గుజ్జుతెచ్చి చిన్న చిన్న మాత్రలు చేసి వాటిని కొంచెం కుంకంలో పొర్లించి ఉంచారు.

చింతపండు మాత్రలు — వింత చికిత్స

ఆ ముసలమ్మ 'పల్లెటూరు మాత్రలు ఒకటి తెచ్చి పెట్టండే నాకుపుణ్యంవుంటుంది ... నికిపోతారు' అనిఆమె అన్నప్పుడు ఒకళ్ళు రెండు చింతపండు మాత్రలు తీసుకెళ్ళి అరచేతిలో వేసి "ఇదిగో.. బామ్మా మొన్న పూజారి ... యీ మాత్రలు" అనేవారు.

"... నాకు తెలియలేదే. .. ఒక రూపాయి కొని దాచుకోవాలని" అనేది ముసలమ్మ.

"... తీసుకో. రేపు సాయంకాలం ... బామ్మా. మాత్రలకేం లోటు..." అనే వాళ్ళు. ఆముసలమ్మ వాటిని నోట్లో వేసుకుని ... మంచి నీళ్ళు త్రాగి పడుకొనేది.

ఒక గంట తర్వాత మందు ఇచ్చిన వాళ్ళ దగ్గరికెళ్ళి "నాకిచ్చిన మందు చాలా మంచిదిచ్చా. నొప్పి అంతా పోయి తీసేసినట్లు పోయింది. మాత్రవేసుకుని ఒక్క అరగంట మాగాను పడుకొన్నాను. కళ్ళు తెరిచాను. నొప్పి లేదు పోయింది.. కడుపు ... లాగా అయిపోయింది" అనేసముసలమ్మ.

వాళ్ళు "దానికేంలే బామ్మా ..మందు మాత్రాలున్నాయి కదా. నీ నొప్పిపోవడం" వారు. ... కొందరి బాధలు ఇలావుంటాయి ...

అమెరికాలో ఇలాటి ఒక పరిశోధన ... వ్యాధులు వున్నాయట. కొందరు వ్యక్తులు ఏ నొప్పిలేనా, బాధలేనా ఏర్పడితే డాక్టరు దగ్గరికి వస్తూ వుంటారట. రుగ్మతలు వచ్చితే వారు సంతృప్తి చెంది వెళ్తారట.

నిజమేనండీ!

చాలా నొప్పిగావుంది

"నాకు అపాయం చెప్పకండి డాక్టర్! ఈనొప్పితో ఎంతో బాధపడుతున్నాను. మందు వేసుకున్నా పోదా" అని గొడవ చేస్తారట.

వారిని సంతృప్తి పరచడంకోసం డాక్టర్లు ఏదైతంగానైనా పని చేస్తూ ... "ఇప్పుడు కొంచెం తగ్గింది నొప్పి. దయచేసి ఇంకా ఒకటి రెండు ఇంజక్షన్లు ఇవ్వాలి... పూర్తిగా తగ్గిపోతుంది" అని ప్రాధేయపడతారట.

డాక్టర్లు వారిని నిరుత్సాహ పరచకుండా "అలాగే తీసుకోండి మీ ఆరోగ్యం బాగుపడటమే నాకు కావలసింది" అని కోరిక నెరవేర్చి పంపుతూ వుంటారట.

అనుమానం జబ్బుతో ... జీవించేవారనేకమంది వుంటారు.

—రాఘవ

మద్యనిషేధం రద్దు బాధ్యత రాష్ట్రాలదే

ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించనున్నట్లు కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

వచ్చేనెలలో జరగనున్న జాతీయాభివృద్ధిమండలిసమావేశంలో వివిధ రాష్ట్రాలకుచెందిన ముఖ్యమంత్రులు మద్యనిషేధంపై చర్చించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యపై ఒక అధికార పత్రాన్ని ముఖ్యమంత్రులకు పంపనున్నదని న్యాయశాఖమంత్రి శ్రీ గోవింద మీనన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

చాలాకాలంగా తర్జనభర్జనలకు గురిఅవుతూ వచ్చిన ఈ మద్యనిషేధం సమస్యపై లోక్‌సభలో ప్రశ్నోత్తరాలసమయంలో నేడు ఆసక్తిదాయకమైన చర్చ జరిగినది గతంలోవలెనే పక్షాలు ఈ సమస్యపై భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు

ఈ సమస్యపై కేంద్రం నిస్సహాయస్థితిని తెలియపరుస్తూ శ్రీ గోవిందమీనన్ దీని పరిష్కారబాధ్యత పూర్తిగా రాష్ట్రప్రభుత్వాల మీదే ఉన్నదని స్పష్టీకరించారు.

"మద్యనిషేధం విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలపై నైతికంగా మాత్రమే ఒత్తిడి తీసుకురాగలదు" అని ఆయన అన్నారు

శ్రీ ఎన్. పి. సి. నాయుడు ఈ సమస్యను ప్రస్తావిస్తూ, చట్టంద్వారా మద్యనిషేధాన్ని అమలుపరచడానికిబదులు ప్రభుత్వం మద్యాన్ని పరిమితంగా సేవించడంపై ప్రచారంచేయాలని సూచించారు. మద్యనిషేధం అమలుపరచడంవల్ల అవినీతి పెచ్చుపెరిగిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ హుకుంచంద్‌కచ్వాయ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఒకవక్క మద్యనిషేధం ప్రవేశపెట్టడానికి యత్నిస్తూ మరొకవక్క మద్యం సేవించడానికి అసంఖ్యాకంగా లైసెన్సులు ఇస్తున్నదని అన్నారు.

ప్రభుత్వం మద్యనిషేధంతో దోబూచులాడడంవిరమించి, దాన్నిరద్దుచేసి దేశంలో అవినీతిని తగ్గించాలని శ్రీ టి. విశ్వనాథం సూచించారు.

న్యాయమంత్రి సమాధానమిస్తూ, ఈ విషయంకూడా రాష్ట్రప్రభుత్వం అధీనంలోనిదేననీ, కొన్ని రాష్ట్రప్రభుత్వాలు రద్దుచేశాయని అన్నారు.

త్రాగుడువల్లనే మాదావంతుల అవినీతి పెరిగిందని డాక్టర్ సుశీలానయ్యార్ అన్నారు. అనేక వ్యాపారసంస్థలలో పనిచేసే లైసెన్స్ అధికారులు అధికార్లుకు మద్యం ఇవ్వడం ఆచారంగా వుందని ఆమెచెప్పారు. అధికారులు బహిరంగంగాకాని, క్లబ్బులలోకాని, ఇంకెక్కడైనాకాని మద్యంతీసుకోడాన్ని నిషేధించాలని ఆమెసూచించారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, టేక్‌చంద్‌సంఘం నివేదిక సమర్పించిన తరవాత ఏ రాష్ట్రప్రభుత్వమూ కూడా మద్యనిషేధాన్ని విస్తరించలేదని తాము భావిస్తున్నామని శ్రీ మీనన్ అన్నారు.

కేంద్రం మద్యనిషేధంపై ఒకవిధానాన్ని చేపట్టడంవల్ల ప్రయోజనంలేదనీ, దీనిని రాష్ట్రప్రభుత్వాలు మాత్రమే అమలుజరుపగలవని ఆయన స్పష్టీకరించారు.

మద్యనిషేధంపై ఒక జాతీయ కార్యక్రమాన్ని రూపొందించడానికిగాను అఖిలపక్ష సమావేశాన్ని ఒకదానిని ఏర్పాటుచేయాలని కేంద్ర మద్యనిషేధ సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇంతకుముందు సాంఘిక సంక్షేమశాఖస్టేట్‌మంత్రి శ్రీమతి ఫూల్‌రేణుగుహ చెప్పారు

బెంగాల్‌లో 500 పాఠశాలల యాజమాన్య సంఘాల రద్దు

కలకత్తా, మార్చి 25: పశ్చిమ బెంగాల్‌లో గతకొద్ది సంవత్సరాలలోనూ వివిధ ఆరోపణలపై సుమారు 500 పాఠశాలల యాజమాన్య నిర్వహణ సంఘాలను రద్దుచేసి వాటిస్థానే ప్రభుత్వపరిపాలకులను నియమించడం జరిగిందని విద్యామంత్రి శ్రీ సత్యప్రియరాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ రాయ్ నిన్న శాసనసభలో పశ్చిమ బెంగాల్ సెకండరీ విద్యా వ్యవహారాలబోర్డు సవరణబిల్లు (1969) ను ప్రవేశపెడుతూ మరొక 500 పాఠశాలల యాజమాన్య నిర్వహణసంఘాలనురద్దు చేసేవిషయాన్ని ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

లారీ లోయలోపడి ముగ్గురి మృతి

హైదరాబాద్, మార్చి 25: అనంతపురం జిల్లా సుగలామగడ్డ కొండలలో శుక్రవారంనాడు ఒకలారీలోతుగా ఉన్న లోయలో పడిపోవడంవల్ల ముగ్గురు మరణించారనీ, ఆరుగురు గాయపడ్డారనీ నిన్న ఇక్కడకు అందిన పోలీసు వార్తలనుబట్టి తెలుస్తున్నది.

మడి ఇనుము తీసుకు వెళ్తున్న ఈలారీ పల్లంలోకి దిగుతుండగా కంకరగుట్టను ఢీకొని లోయలో పడిపోయింది.

లారీడ్రైవరు, క్లీనరు, ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మరణించారనీ, మరొక శ్రామికుడు మర్నాడు ఆస్పత్రిలో చనిపోయాడనీ ఈవార్త తెలుపుతున్నది.

ప్రమోషన్లపై తప్పుసమాచారం అందజేసిన పోలీసు అధికారి

తగిన చర్యకు నోటీసు జారీ చేయాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: న్యాయస్థానంలో తప్పు సమాచారం అందజేసినందుకు ఎందుకు చర్య తీసికోరాదో స్పష్టం చేస్తూ హైదరాబాద్ అసిస్టెంటు పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఇ. సంపత్‌రావుకు నోటీసు జారీ చేయవలసిందనిహైకోర్టున్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి నేడు ఆదేశించారు. కొందరు రిజర్వు సబ్ ఇన్స్‌పెక్టర్ల రిట్ పిటిషన్ల సందర్భంగా కోర్టులో దాఖలుచేసిన అఫిడవిట్లలో తప్పు సమాచారం ఉన్నందున, ఈ దురలవాటును నిర్మూలించే నిమిత్తం తగిన చర్యలు తీసికోవాలన్న అభిప్రాయాన్ని న్యాయమూర్తి వ్యక్తం చేశారు.

ఉన్నత పదవులలో ఉన్న అధికారులు న్యాయస్థానాలలో ప్రమాణ స్వీకారం-చేసి కూడా తప్పు సమాచారం నిర్లక్ష్యంగా అందచేయడం అక్కడక్కడ పరిపాటి అయిందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

పిటిషనర్లు అందరు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు దళానికి చెందినవారు. వీరందరు రిజర్వు సబ్ ఇన్స్‌పెక్టర్ల ప్రమోషన్ జాబితాలో చేర్చడానికి అర్హతగల అసిస్టెంటు రిజర్వు సబ్ ఇన్స్‌పెక్టర్లు. అందరిని అవిధంగా మొదట ప్రమోటుచేసి, తరువాత ప్రమోషన్‌కు అర్హత లేదని వీరిని మొదటి ఉద్యోగాలకు బదిలీ చేశారు. తమను అందరిని సక్రమంగా ప్రమోట్ చేశారని అందుచేత రాజ్యాంగంలోని 311 (2) నిబంధన మేరకు హోదాను తగ్గించడానికి వీలులేదని వాదించారు.

తరువాత దాఖలు చేసిన అఫిడవిట్లలో వీరిని అత్యవసర ప్రాతిపదికపై ప్రమోట్ చేయడం జరిగిందని, తరువాత వారి అర్హతను పరిశీలించగా, తగిన అర్హతలు లేవని తేలిందని అసిస్టెంటు ఇన్స్‌పెక్టర్ జనరల్ పేర్కొన్నారు.

పిటిషనర్లు ఈ ఆరోపణను ఖండిస్తూ, తమకు అర్హతలు ఉన్నందున ప్రమోషన్ లభించిందని వాదించారు. న్యాయమూర్తి పిటిషనర్ల సర్వీస్ పుస్తకాలను పరిశీలించి వారిలో కొందరు ప్రొబేషన్ కాలం సంతృప్తికరంగా నిర్వహించ గలిగారని గుర్తించారు. దీనిపై పిటిషనరు సర్వీస్‌కు సంబంధించిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి న్యాయమూర్తి నోటీసు జారీ చేశారు. కాని తరువాత దాఖలుచేసిన అదనపు అఫిడవిట్‌లు కూడా అత్యవసర ప్రాతిపదికపైనే వీరిని ప్రమోట్ చేసినట్లు వాదించడం జరిగింది. పిటిషనర్ల సర్వీస్ రికార్డులు పరిశీలించిన తరువాత ఈ అఫిడవిట్‌లోని సమాచారం సరిఅయినది కాదని న్యాయమూర్తి గుర్తించారు.

నిబంధనల మేరకు ప్రమోషన్ లభించిన తరువాత, నిబంధనలతో ఏంతమాత్రం నిమిత్తంలేని పరీక్షలలో కృతార్థులు కాలేదన్న నెపంపై వెనుకటి ఉద్యోగాలకు బదిలీ చేయడానికి వీలులేదని స్పష్టం చేస్తూ, పిటిషనర్లను వెనుకటి ఉద్యోగాలకు బదిలీ చేస్తున్న ఉత్తర్వులను న్యాయమూర్తి కొట్టివేశారు.

గుంటూరులో రాజాగారితోటలో కల్యాణ మంటప నిర్మాణం

వివిధ స్థలాల పరిశీలన అనంతరం శ్రీ పి. ఎన్. అప్పారావు ప్రకటన

గుంటూరు, మార్చి 25: తిరుమల—తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. ఎన్. అప్పారావు పట్టణంలోని వివిధ స్థలాలను సందర్శించిన అనంతరం రు. 4లక్షల వ్యయంతోకల్యాణమండపంసమాచారకేంద్రం నిర్మాణానికి హిందూ కాలేజీకి ఎదురుగావున్న రాజాగారితోటలో స్థలాన్ని తుదిగా ఎన్నిక చేశారు.

ఈ మంటప నిర్మాణంపై ఆయన జిల్లా కలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్, శాసన సభ్యుడు అయిన శ్రీ సి. హెచ్. హనుమయ్య తుతదితర అధికారులు, అనధికారులతో చర్చించారు.

ఠాగూర్ స్మారక నిధిసంస్థవారి ప్రతిపాదననుసరించి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నిర్మాణానికి కలెక్టరు, ఇతర అధికారులుఇప్పటికప్పుడే స్థలాన్ని ఎన్నిక చేశారు.

ప్రస్తుత స్థలం పట్టణం మధ్యలోవుండి మిక్కిలి విలువైనదిగా నున్నది. అందుచేతరాజాగారి తోటలోని 60 సెంట్ల స్థలాన్ని దేవస్థానం బోర్డు అధ్యక్షుని కోరిక ననుసరించి ఇవ్వడానికి కలెక్టరు తుదకు అంగీకరించారు. ప్రస్తుత మార్కెట్ రేట్లను బట్టి ఆ స్థలం 7.5లక్షలు ఖరీదు చేయగలదని అంచనా వేయ బడింది.

ఈ కల్యాణమంటప నిర్మాణానికి వచ్చేనెలలో ముఖ్యమంత్రి శంకు స్థాపన చేయగలరని శ్రీ అప్పారావు అన్నారు. మంటపం నమూనాపై తాను ముఖ్యమంత్రి,మద్య నిషేధమంత్రులతో తిరుపతిలో చర్చించగలనని ఆయన అన్నారు.

మంటపం నిర్మాణంతోపాటు, ఒక ఆడిటోరియంను కూడా నిర్మించాలని ప్రజలు శ్రీ అప్పారావుకు విజ్ఞప్తులు సమర్పించారు. అవసరమైన స్థలాన్ని సమకూర్చగలమని వారు ఆయనకు తెలియ జేశారు.

దేవస్థానం కల్యాణమంటపం, సమాచార కేంద్రం, ఆడిటోరియంలు కలిసిన వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నిర్మాణానికి స్థలంధర కాక రు. 10 లక్షలు వ్యయం కాగలదు.

రెవిన్యూ అధికారులు తీవ్రశ్రమతోకాలుదార్లను ఖాళీచేయించి 1.60సెంట్లు స్వాధీనం చేసుకున్నారు.

ఆడిటోరియం నిర్మాణం విషయం పరిశీలించగలమని శ్రీ అప్పారావు హామీ ఇస్తూ, కల్యాణమంటపం, సమాచార కేంద్రం నిర్మాణం 6 నెలలనుంచి సంవత్సరంలో పూర్తి కాగలదన్నారు. ఏప్రిల్ నెలలో స్టేడియం భవనంలోగాని, మునిసిపల్ ఆఫీసు ప్రక్కనగల మునిసిపల్ దుకాణాలలోగాని సమాచార కేంద్రం ప్రారంభింపబడగలదని ఆయన అన్నారు. ఈ సందర్భంలో నమూనాలు, అంచనాలకు తుదిరూపం ఇవ్వడం కోసం దేవస్థానంమాపరిం టెండింగ్ ఇంజనీరుని పంపగలమన్నారు.

మంటపం 2000 మందికిసౌకర్యం కలిగించేదిగా వుండి 12 గదులు, వంటిల్లు కలిగివుంటుందన్నారు. వారణాసి, బదరీనాథ్‌లలో దేవస్థానం సత్రములను నిర్మించనున్నదనీ, తిరుపతిలో విమానాశ్రయ నిర్మాణం ఒక సంవత్సరములో పూర్తి కాగలదనీ అన్నారు. (మ.వి.)

కరీంనగర్‌కు ఆంధ్ర బియ్యం

రెవిన్యూ బోర్డు ఉత్తర్వు

కరీంనగర్, మార్చి 25 : పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, జిల్లాలనుంచి కరీంనగర్‌కు 2900 టన్నుల బియ్యం సరఫరా చేయాలని రెవిన్యూ బోర్డు (సివిల్ సప్లయిల విభాగం) ఉత్తర్వు చేసింది. ఇంతకు ముందు 3,100 టన్నుల బియ్యం సరఫరా చేయబడినవి. (మ. వి.)

మంగళగిరి సమితిలో అభివృద్ధి పథకాలు

జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశంలో కలెక్టరు శ్రీ వెంకటరత్నం వివరణ

మంగళగిరి, మార్చి 25:ఇక్కడ సమితి కార్యాలయంలో జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధిబోర్డు ద్వితీయ సమావేశంలో ఈ ప్రాంతంలో అభివృద్ధి పథకాలను గూర్చి సమీక్షించారు.

ప్రత్తి, అధికోత్పత్తి సాధక ఐ. ఆర్—8 హంసా వరి విత్తనాల వినియోగం, పసుపు పంట శ్లాఘనీయంగా ప్రోత్సహించ వలసిన ఆవశ్యకతను గూర్చి కలెక్టరు పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగులు రైతులకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పంట తెగులు మందులను అందజేయాలని ఉద్బోధించారు. గ్రామీణ ప్రాంతాలలో సహకార పరపతి సంఘాలు ప్రోత్సహించాలన్నారు.

విజయవాడ— గుంటూరులమధ్య పరిశ్రమలు అభివృద్ధి పరచడానికి తగిన ప్రదేశమనీ, ఈ సందర్భంలో 200 ఎకరాలమేర ప్రాంతం పారిశ్రామిక వాడ నెలకొల్పడానికి సేకరించేందుకు చర్య గైకొన బడుతున్నదనీ, ఈ ప్రాంతంలో లఘుపరిశ్రమల అభివృద్ధికి రిజిస్ట్రేషన్ జరుగుతుందని కలెక్టరు అన్నారు.

గుంటూరు కాలువపథకంకోసం రు.27 లక్షల రూపాయలు కేటాయించబడుతుందనీ, పథకం క్రింద 9 మైళ్ళ ప్రాంతంలోని3000 ఎకరాలకు నీటిసరఫరా జరుగగలదనీ ఆయన తెలియజేశారు. ఈ కాలువపై పని త్వరగా పూర్తి అయితే మంచినీటి సమస్యకూడా తీరగలదనీ అన్నారు. గ్రామాలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీ సమితి కలిసి నీటి కొరత తీర్చేందుకు పథకాలు అమలు జరపాలనీ, ఈ నెలాఖరులోపున వాటికి అవసరం కాగల ధనం సమకూరగలదనీ కలెక్టర్ అన్నారు.ఇతర అభివృద్ధి పథకాలు, విద్యుచ్ఛక్తి సరఫరా హరిజనులకు నివేశన స్థలాల పంపిణీ విషయమై జరుగుతున్న కృషిపట్ల ఆయన సంతృప్తి వెల్లడించారు.

తాడేపల్లిలో ఒక ఉన్నత పాఠశాలను నెలకొల్పాలని ఆ గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. కనకయ్య కోరారు. గ్రామంలోబియ్యం డిపోలు నెలకొల్పాలని కూడా ఆయన కోరారు.

ఈ జిల్లాలో నెల కొల్ప దలచిన సంచదార ఫ్యాక్టరీని ఆత్మకూరు చెరువులో ఏర్పాటుచేయాలనీ, అది చెరుకుపండించే ప్రాంతాలన్నింటికి కేంద్రంగా వుండగలదని సమితి అధ్యక్షుడు శ్రీ ఏ. వెంకట్రామరెడ్డి అన్నారు. (మ.వి.)

వాషింగ్టన్, మార్చి 25 : వియత్నాంలో అమెరికా సేనల ఉపసేనానిగా జనరల్ విలియం బి. రోసన్ నిన్న ప్రెసిడెంట్ నిక్సన్ నియమించారు.

తెలంగాణా ప్రజా సదస్సు

(1 వ పేజీ తరువాయి)

తెలంగాణా ప్రాంత ప్రజలకు ఆమోదయోగ్యం కాదనికూడా భావించారు.

తెలంగాణాలో ఏ ఒక్కరూ ద్వితీయ శ్రేణి పౌరునిగా వుండడానికీ, ఆంధ్రుల ప్రాబల్యాన్ని సహించడానికి సిద్ధంగా లేరని కూడా ఆ కన్వెన్షన్ అభిప్రాయపడింది.

ప్రధాని ప్రకటనకు మదన్‌మోహన్ హర్షం

హైదరాబాదు మార్చి 25

తెలంగాణా ప్రజా సదస్సు కన్వీనర్ శ్రీ వి. మదనమోహన్ నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణా సమస్య పరిష్కారానికి వ్యక్తుల పలుకుబడి ప్రభావాలు పనిచెయ్యవంటూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రకటనను సదస్సు హర్షించిందనీ, ఈ కారణాన బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చెయ్యాలనీ ఆమెకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు సంబంధించి ప్రస్తుతం కొనసాగుతున్న ఆందోళనకు కల్లోలానికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అనీ, మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చెయ్యడమే తెలంగాణా భావి సమస్య సామరస్యపూర్వక పరిష్కారానికి దారితీయ గలదనీ ఆయన అన్నారు.

సదస్సు తెలంగాణాకు రాష్ట్ర ప్రతిపత్తిని మాత్రమే కోరుతున్నదని, దీనికిక తిరుగు లేదనీ రాష్ట్ర పరిస్థితి వివరిస్తూ, ఆది క్లిష్టం కావడానికి ముందే రాష్ట్రపతి పరిపాలనను విధించవలసినదిగా కోరుతూ ప్రధానికి సదస్సు ఒక లేఖను వ్రాస్తున్నదనీ శ్రీ మదనమోహన్ అన్నారు.

తెలంగాణా అభివృద్ధికి తొమ్మిదికోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆప్రాంతానికి ప్రత్యేక కార్యదర్శిని నియమించినట్లు ముఖ్యమంత్రి సోమవారం నాడు చేసిన ప్రకటన ఏవిధంగానైనా సదస్సు వైఖరిని మార్చగలదా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రిపట్ల సదస్సుకు విశ్వాసం లేదనీ, ఆయన చర్యలకు అర్థంలేదని, సోమవారంనాడు తెలంగాణాకు వాగ్దానం చేసిన 2000 కొత్త ఉద్యోగాలను కల్పించే శక్తిసామర్థ్యాలు ఆయనకు లేవనీ అన్నారు.

తెలంగాణాకు రాష్ట్ర ప్రతిపత్తి కోరే ఆందోళన శాంతియుత విధానాల ద్వారానే కొనసాగగలదన్నారు. అయితే తమ అల్టిమేటమ్ గడువు (ఏప్రిల్ 9) కు సిమ్మట సదస్సు ఏమి చెయ్యదలచినదని ఒకరు ప్రశ్నించగా ఆతేదీకి సిమ్మట తన కార్యక్రమాన్ని సదస్సు ప్రకటించ గలదన్నారు.

ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకంగా అసభ్య నినాదాలను నగరంలోని గోడలమీద వ్రాయడానికి బాధ్యత సదస్సుది ఏమీ లేదని, అది దుండగుల చర్య కాని వేర్పాటు వాదించే విద్యార్థుల చర్యకూడా కాదనీ ఆయన అన్నారు.

పత్రికా ప్రతినిధులపై అత్యాచారానికి పూనుకొనడం తప్పని ఆయన సంతాపం వెలిబుచ్చారు.

తెలంగాణా ప్రజా సదస్సు పేరును తెలంగాణా ప్రజా సమితిగా మార్చామని కూడా ఆయన అన్నారు.

పన్నుల నిరాకరణ

1 వ పేజీ తరువాయి

చేసిన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని హైదరాబాద్ విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ అజీజ్ పాషా, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సదానంద ఉస్మానియా యూనివర్సిటీ అధికారులకు నేడు విజ్ఞప్తి చేశారు. ప్రి యూనివర్శిటీ, డిగ్రీకోర్సు ఆఖరు ఏడాది, పోస్ట్ గ్రాడ్యుయేట్, వృత్తి కళాశాల విద్యార్థులకు ఈ నిర్ణయం వలన నష్టం కలుగుతుందని, బీద విద్యార్థుల తలితండ్రులు క్లిష్ట సమయంలో అదనపు భారాన్ని వహించవలసి యుంటుందని తెలిపారు.

"ఈ బాధ్యత వేర్పాటు ఉద్యమ నాయకులపై ఉన్నది. వారు మెజారిటీ విద్యార్థుల కోర్కెలను గమనించలేదు" అని అన్నారు వారు.

పరీక్షల బహిష్కరణకు నిర్ణయం

హైదరాబాద్, మార్చి 25 : ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగించడానికే విద్యార్థులు నేడు ప్రతినబూనారు. వారు పరీక్షలను బహిష్కరించడానికి కూడా నిర్ణయించారు.

156 కళాశాలలు, హైస్కూళ్ల వద్ద బాలికలు, బాలురు రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్నారు. బస్సులపై రాళ్లు రువ్విన సంఘటనలు తప్పించి పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్న వారిలో శ్రీమతి శ్రీ హరి, కుమారి అబిదా బీగం, శ్రీమతి నసిరున్నిబీగం, ఇ. సుమిత్ర కూడా ఉన్నారు.

శ్రీరాములు సూచన

(1 వ పేజీ తరువాయి)

లేదు. ఒత్తిడి, బెదిరింపులు తప్ప మరొకపద్ధతులలో కోరినప్పుడు ప్రభుత్వం పరిశీలించే స్థితిలో లేదు' అని అన్నారు శ్రీరాములు.

రాష్ట్ర ఎన్. జి. ఒల యూనియన్ కార్యవర్గ సమావేశంమార్చి 29ససమావేశంలో రాష్ట్రంలోని పరిస్థితిని పరిశీలించగలదని శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు.

అయూబ్ పదవీ విరమణ

(1 వ పేజీ తరువాయి)

జెండాలతో తనకు స్వాగతం ఇచ్చిన అశేష ప్రజానీకానికి పిలుపు ఇచ్చారు.

రెండు నెలల్లోగా కార్మికుల కనీస కోర్కెలను ప్రభుత్వం అంగీకరించకపోయినట్లయితే దేశంలోని మిల్లులు, ఫ్యాక్టరీ లన్నిటినీ స్వాధీనం చేసుకుంటామని శ్రీ భషానీ హెచ్చరించార.

కార్మికుల కోర్కెలు ప్రధానంగా ఇవి: నెలవారీ కనీసవేతనం రు. 150 లు నిర్ణయించాలి. కార్మికులకు ఉచిత వైద్యసౌకర్యాలు, గృహవసతి, విద్యాసౌకర్యాలు కల్పించాలి.

రైతులపై అన్నిరకాలపన్నులభారాన్ని తొలగించాలన్నది కూడా శ్రీ భషానీ నినాదాలలో ఒకటి. శ్రీభషానీ ఇంతకుముందే ప్రభుత్వానికి ఈ విషయంపై హెచ్చరిక చేశారు. నిర్ణీతగడువులోగా ప్రభుత్వం దీనికి అనువైన చర్యలు గైకొనకపోయినట్లయితే దేశవ్యాప్తంగా పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించగలమని శ్రీ భషానీ తిరిగి మళ్లీ నిన్న హెచ్చరించారు.

అమెరికాపై భషానీ ఆరోపణలు

ఇది ఇలా వుండగా శ్రీ భషానీ నిన్న తన ప్రసంగంలో అమెరికాపై నిప్పులుచెరగడం మరొక ప్రత్యేకవిశేషం.

పాకిస్తాన్‌లో ప్రజోద్యమాన్ని దెబ్బతీయడానికి అమెరికా ప్రభుత్వం నెలరోజుల్లో కోటి రూపాయలు ఖర్చుపెట్టిందని, ఈ విషయాన్ని నిరూపించడానికి తనవద్ద ప్రత్యక్షమైనదాఖలాలుఉన్నాయనిఆయనఆరోపించారు.

ప్రజోద్యమాన్నివిధ్వంసంచేయడానికి కిరాయి గూండాలు, సంఘ విద్రోహులు రంగంలో ప్రవేశించారు. వారంతా అమెరికన్ అధికారులచే రహస్యంగా పురమాయించినవారే. ఈ విద్రోహులకోసమే అమెరికా డబ్బు విరజిమ్మిందని శ్రీ భషానీ ఆరోపించారు.

దేశంలో ప్రస్తుత కల్లోలానికి పెకింగ్ భక్తులైన వామపక్షీయులే కారకులని వింతవాద వర్గీయులు చేస్తున్న ఆరోపణలదృష్ట్యా శ్రీ భషానీ అమెరికాపై విరుచుకుపడి ఈ ఆరోపణలు చేయడం జరిగింది.

సామ్రాజ్యవాదులే దేశాన్ని ముక్కచెక్కలు చేయడానికి కుట్రపన్నినారని ఆగ్రహావేశంతో నిప్పులు చెరిగారు ఆయన.

తూర్పుపాకిస్తానీయులలో వేర్పాటుభావం తలయెత్తిందంటే, సామ్రాజ్యవాదులకుట్రలే దానికి కారణమని అన్నారు ఆయన.

ఇది ఇలా వుండగా పాక్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ప్రస్తుతకల్లోలాని కంతటికీ ప్రెసిడెంట్ మూలకారకులన్న తన ఆరోపణను తిరిగి పేర్కొన్నారు.

శ్రీ భుట్టో నిన్న కరాచీలో ఒకసభలో ప్రసంగిస్తూ, శ్రీ అయూబ్ మితవాదపక్షాలతోకలిసిపెద్దకుట్రపన్నినారని,దేశాన్ని అరాచకంలో ముంచెత్తివేస్తే, భయభ్రాంతులైన ప్రజలు "అయూబ్ పదవిలో వుండాలని" కోరుకునేటట్టు చేయడానికి ఈ కుట్ర జరిగిందని ఆయన అన్నారు.

కొత్తగా నియమించబడిన పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ 'విదేశ ఏజెంట్' అని కూడా ఆయన ఆరోపించారు.

రాష్ట్రానికి కార్మిక సంక్షేమనిధి ఏర్పాటు

మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 25 : రాష్ట్రానికి కార్మిక సంక్షేమ నిధి ఏర్పాటు అయినట్లు కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు ప్రకటించారు. ఈ నిధికి ప్రభుత్వం, కార్మికులు, యజమానులు విరాళాలు ఇస్తారు. కార్మిక సంబంధాలు, కార్మిక సంక్షేమంలో నూతన ఆలోచనా విధానాన్ని తీసుకొనిరావడం గూర్చి రాష్ట్ర కార్మిక సలహా సంఘంతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలితంగా ఈ నిర్ణయం చేశారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ 50 వ వార్షికోత్సవాలలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ శ్రీ నారాయణరెడ్డి ఇండియాలో కార్మిక సంఘాలు నిలవ ద్రొక్కుకొని, ఇటీవల సమయంలో శీఘ్రగతిని ప్రగతి సాధించినా, సంఘాలు తమ నిర్వహణలో [illegible] ఉన్నాయని, సాంఘిక విధానంపై [illegible] వ్యస్త భావాలు కలిగి యున్నాయని అన్నారు. జాతీయ అభివృద్ధికై కృషిచేసే, సాంఘిక సంస్థలలా పనిచేయని పక్షంలో ఈ కార్మిక సంఘాలు తమ విధానాలు రూపొందించుకోలేవని, అవి ప్రజల సానుభూతిని [illegible] మంత్రి అన్నారు.

యజమానులు, కార్మికుల మధ్య సామరస్య సంబంధాలను పెంపొందించడంలో [illegible] సాధనాలుగా ఈ సంఘాలు తలచి కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ సామరస్య సంబంధాలు లేనిపక్షంలో ఆర్థికాభ్యుదయం అసంభవమని ఆయన అన్నారు.

బోసిమి సిల్క్‌లు
ధరించినపుడు మీరు
మహోజ్జ్వలంగా శోభిస్తారు!

వస్త్రాల అందచందాలు తెలిసినవారి చెవిలో "బోసిమి" అన్న ఒక్కమాట అనండి. ఆమె వెంటనే మిరుమిట్లు గొలిపే ప్రాచ్యదేశపు రంగులశోభను, సమానాల వన్నెలను తనమనసుమీద చిత్రించుకోగలదు. శకుంతపక్షాల మృదుత్వం, హారిణి సొబగు: అందచందాలన్ని పుణికి పుచ్చుకొన్న "బోసిమి" ధరించినపుడు అనుభూతికి రాగలవు.

బొంబాయి సిల్కు మిల్సు లిమిటెడ్.
బొంబాయి—12.



ఏజంట్లు:
రమన్‌లాల్ డి. షా, విజయవాడ-1.

సంతోషపూర్వకముగా ప్రకటించున దేమన

యునైటెడ్ లకీ బెనిఫిట్ డిపాజిట్ స్కీము 20—3—69 తేదీ కార్పొరేషన్‌లో శ్రీ వై. రామచంద్ర,బి. ఎస్. సి., బి. ఎల్. వైస్ ప్రెసిడెంట్, ఎం. సి. సి. ఓ. మరియు ప్రెసిడెంట్, బి. సి., డి. సి. సి. వారిచే ప్రారంభించడమైనది.

రు. 100— గ్రూపు క్రింద లకీ గెలుపుదారు 76—రత్నమ్మ, విశ్వేశ్వరపురం.
రు. 50—గ్రూపు క్రింద లకీ గెలుపుదారు 98—బి.ఆర్. ప్రసాద్, రాజామార్కెట్

UFC యునైటెడ్ ఫైనాన్స్ కార్పొరేషన్
(రిజిస్టర్డు)
మొదటి అంతస్తు, కే. వి. ఎస్. మార్కెట్, అవెన్యూరోడ్డు,
బెంగుళూరు-2.

ఫిక్సెడ్ డిపాజిట్లమీద వడ్డీ 13%—ధర్మసంస్థల డిపాజిట్లమీద 1% అదనము.
మేనేజింగ్ పార్ట్నర్ జి. ఎస్. సీతారామయ్య.బి. ఏ.,

మా కృషి లక్ష్యం మీ సౌభాగ్యం కొరకే.

ఎండను మరచిపొండి
రూ అఫ్జాను
గుర్తుంచుకోండి



దప్పికను తీర్చే ఈ
వేసవి కాలపు పానీయము
నరములను సడలిస్తుంది
బడలికను తీరుస్తుంది
వడదెబ్బను అరికట్టుతుంది

శర్బత్
రూ అఫ్జా
హమ్‌దర్ద్ తయారు

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు టెండరు నోటీసు

క్వే—4 ఏరియా రీ వర్క్‌షాపింగుకు కాంక్రీట్ బ్లాకులు తయారు చేయడానికి అనుభవముగల కంట్రాక్టరుల నుంచి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు విశాఖపట్నం పోర్టు ట్రస్టు చీఫ్ యింజనీరు గారిచే 9—4—69 మధ్యాహ్నం 3 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజున మ. 3—05 గం. కు టెండరు కమిటీచే అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు పొందుటకు టెండరు ఫారముల సెట్టు 1 కి రు. 10 (వాపసురాకుండా) నగదుగా ఆఫీసు రోజులలో ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టుకు చెల్లించి సదరు నగదు రసీదు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు చీఫ్ యింజనీరుకు టెండరు ఫారములు వగైరా నిమిత్తం పెట్టుకునే అప్లికేషనుకు జతపరచి పంపవలెను.

టెండరు పెట్టదలచినవారు గత మూడు సం. లలో రు. 80,000 కు తక్కువ కాకుండా ఇటువంటి పనులు చేసినట్లు రుజువును టెండరు ఫారముల కొరకు పెట్టుకొనే దరఖాస్తుతో జతపరచవలెను. లేనిచో టెండరు పేపర్లు జారీ చేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టు ద్వారా కావలసినవారు పోస్టేజి ప్యాకింగు చార్జీలు కలుపుకొని వాటిని రు. 10— లకే పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం: రు. 79,803—

(సం) ఎస్. సుబ్బారావు,
చీఫ్ యింజనీర్.

ఎన్నికలలో వాహనాల అక్రమ వినియోగం

ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణకు యోచన

న్యూఢిల్లీ, మార్చి 25: ఎన్నికల సమయంలో వోటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్ళడానికి చట్టవిరుద్ధంగా వాహనాలు వినియోగించడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి ఒక సమగ్రమైన సవరణ తీసుకువచ్చే విషయాన్ని గూర్చి ఎన్నికల కమిషన్ పరిశీలిస్తున్నదని న్యాయశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ నిన్న రాజ్యసభలో తెలియజేశారు.

వాహనాలను చట్టవిరుద్ధంగా వినియోగించడం ఎన్నికలచట్టం క్రింద అవినీతి చర్యగా పరిగణించబడడమేగాక, అందుకు పాల్పడిన అభ్యర్థి ఎన్నికల నేరం క్రింద శిక్షార్హుడవుతాడని, అయితే ప్రస్తుత చట్టంలో దాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించడానికి అవకాశం లేనందువల్ల ఈసవరణ సంకల్పించబడిందని ఆయన వివరించారు.

ఇటీవలి మధ్యంతర ఎన్నికలలో వోటర్లను తీసుకు వెళ్ళడానికి చట్టవిరుద్ధంగా వాహనాలు వినియోగించబడినట్లు పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లనుంచి ఫిర్యాదులు వచ్చాయని శ్రీ మీనన్ అన్నారు.

ముఖ్యమంత్రికి శ్రీ అత్తాడ భగవాన్ వినతిపత్రం

విశాఖపట్టణం, మార్చి 25: సర్వే సెటిల్మెంటు పనులలో లోపాలను సవరించి పేద రైతులను కాపాడవలసిందిగా సర్వోదయ సేవా శ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ అత్తాడ భగవాన్ ఇటీవల ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం తాలూకాలో జరిగిన సర్వే లోపాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి గొనివస్తూ ఒక మెమోరాండం పంపారు. (మ. వి.)

రాజకీయాలలో ప్రభుత్వ సిబ్బంది ప్రమేయం తగదు

విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 25: సత్వరమే తెలంగాణా రక్షణల అమలుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వివరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలాకూడ తెలియజేశారు:

"తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అన్ని విషయాలలోను ముఖ్యంగా సర్వీసు విషయాలలో అధికారస్థాయిలో సక్రమమైన, సమర్థవంతమైన చర్యలు తీసుకోడానికిగాను పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వంలో ఉన్న తాధికారి, ప్రస్తుతం ఆహార వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి అయిన శ్రీ ఎస్. అబ్దుల్‌-ఖాదర్ (ఐ. ఎ. ఎస్.) ను అడిషనల్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది."

ఈ చర్యలన్నింటివల్ల తెలంగాణా రక్షణలను అమలు పరచడానికి సమర్థవంతమైన యంత్రాంగం ఏర్పడినట్లవుతున్నది. అయినప్పటికీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఒక్కటే ప్రధాన సమస్య. తెలంగాణా అదనపు నిధులన్నింటినీ సంపూర్ణంగా వినియోగించినంతమాత్రాన ఆప్రాంతం అభివృద్ధికి సంబంధించిన సమస్యలన్నీ పరిష్కారంకావు. ఇందుకోసమై మనం అదనపు వనరులను సేకరించడానికి కృషిచేయాలి. ఈకారణంవల్లనే నేను, కేంద్రరంగంలో పెట్టుబడి రూపంలోను, ఎక్కువమొత్తంలో కేంద్ర సహాయ రూపంలోను రాష్ట్రానికి సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వానికి పదేపదే అనేక సందర్భాల్లో విజ్ఞప్తిచేస్తూ వచ్చాను. ఇదేవిధంగా రాష్ట్రంలో ప్రైవేటురంగంలో మరింత పెట్టుబడి పెట్టడానికి తగు పరిస్థితులు ఏర్పరచడానికి కూడా మనం కృషి చేయవలసి వుంది".

"దీనికి రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి, సుస్థిరత అవసరం. ఆర్థిక అసమానత్వం వల్లనే ఈఆందోళన బయల్దేరింది. అయితే ఇది కేవలం మన రాష్ట్రంలోనే కొత్తగా ఏర్పడిన పరిస్థితికాదు. వెనుకబడిన ప్రాంతాలు నిరంతరం అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాల అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రాంతీయ అసమానత్వాలను నిర్మూలించాలనడంపై రెండవ అభిప్రాయానికి తావులేదు".

"తెలంగాణా, ఇంకా ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని శీఘ్రగతిని సాధించడానికి తగిన చర్యలన్నీ తీసుకోడానికి ప్రభుత్వం అన్నివిధాలా కృషిచేస్తుందని నేను హామీ ఇస్తున్నాను. ప్రస్తుత సమస్యలకు ఇదొక్కటే పరిష్కారమార్గం. ఈసమస్యలను ప్రశాంతంగా పరిశీలించి వాటిని పరిష్కరించడంలో నిర్మాణాత్మకంగా తోడ్పడడానికి కృషిచేయవలసిందిగా నేను ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను".

ప్రభుత్వం తెలంగాణా రక్షణలను సమర్థవంతంగా అమలు జరుపుతుందనీ, ఉన్నతాధికార సంఘం తెలంగాణా అభివృద్ధిని పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి తమ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

ప్రశ్న : తెలంగాణాకు ఒకదాని తరువాత ఒకటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. దీన్ని చూసి కేవలం ఒత్తిడివల్ల మీరు ఈపని చేస్తున్నారనే అభిప్రాయం కలుగదా?

ముఖ్యమంత్రి : రక్షణలను త్వరితగతిని అమలు జరపడానికి తీసికొనే చర్యలు మాత్రమే ఇవి. అఖిలపక్ష సమావేశంలో దీనికి అంగీకరించారు. కాబట్టి తెలంగాణాకు సౌకర్యాలు కల్పించే ప్రశ్న ఉదయించదు.

ప్రశ్న : రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి ఉద్యోగులను గురించి చర్చించే అధికారం ప్రాంతీయ సంఘానికి లేదు. కాని దీనికి విరుద్ధంగా ప్రాంతీయ కమిటీ ఉద్యోగాలలో రాజకీయాలను ప్రవేశపెట్టింది. మీరు దీనికి ఏమంటారు?

ముఖ్యమంత్రి : ప్రాంతీయ కమిటీ రాజకీయ సంస్థ. రాష్ట్రపతి ఉత్తర్వు మేరకు దీనిని ఏర్పరచారు. దీనికి కొంత చట్టబద్ధ ప్రతిపత్తి కూడా ఉన్నది. కాని సర్వీసుల గురించి ప్రాంతీయ సంఘం చర్చించరాదనుట నిజమే. కాని సర్వీసుల గురించి ప్రాంతీయ సంఘం విజ్ఞప్తులను అందచేసినప్పుడు, వాటిని పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అన్ని ఫిర్యాదులను, విజ్ఞప్తులను వాటి మంచి చెడ్డలను అనుసరించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి గురించి శ్రద్ధ వహించడం ప్రాంతీయ కమిటీ ప్రధాన బాధ్యత.

ప్రశ్న : రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి ప్రభుత్వానికి, ప్రాంతీయ కమిటీకి ఏదైనా వివాదం వచ్చినప్పుడు గవర్నర్‌కు నివేదించాలి. గత 10 సంవత్సరాలలో గవర్నర్‌కు ఎన్ని సందర్భాలలో నివేదించడం జరిగిందో చెపుతారా?

ముఖ్యమంత్రి : నాకు జ్ఞాపకం లేదు. ఒకటి రెండు సందర్భాలలో జరిగి వుంటుంది. రక్షణలను అమలు జరుపుటలో కొన్ని లోపాలు ఉన్నమాట నిజమేనని, అయితే ఈ లోటుపాట్లకు ప్రభుత్వం కారణం కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఉద్యోగాలలో లోటుపాట్లు గురించి తనకు విజ్ఞప్తులు అందిన ప్రతి సందర్భంలోను, వారి ఫిర్యాదులను పరిశీలించడం జరిగిందని, సాధారణంగా క్రింది ఉద్యోగులను అధికారుల ద్వారా ఫిర్యాదులు చేయవలసి ఉన్నప్పటికీ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యక్షంగా తెలియజేయ వచ్చునని అన్నారు. ఇలా చేయడంలో తప్పు ఏముందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ప్రశ్న : ఆయా శాఖల ఉద్యోగుల సంఘాలు తమ మంత్రులకు నివేదించే హక్కు ఉన్నది. ఇది సరిఅయినదేనా?

ముఖ్యమంత్రి : అవును సరి అయినదే.

ప్రశ్న : తమకు సంబంధం లేని ఉద్యోగుల వ్యవహారాలలో తెలంగాణా కమిటీ శ్రద్ధ చూపడం వల్ల తెలంగాణా వారికి ఉద్యోగాలలో ప్రాతినిధ్య సమస్య రాజకీయసమస్యగా తయారయింది. దీనివల్ల ఆంధ్రఉద్యోగుల ప్రయోజనాలకు నష్టంకలిగించేపరిస్థితిఏర్పడింది. దీనివల్ల రాష్ట్ర సమైక్యతకు భంగంకలుగదా?

ముఖ్యమంత్రి : రాజకీయాలలో ఉద్యోగులు జోక్యం కలిగించుకోవడం నాకు ఇష్టంలేదు. ఉద్యోగుల నిజమైన కోర్కెల విషయంలో కూడా రాజకీయాలు ప్రవేశపెట్టడానికి అనుమతించబోము. ఏ ప్రాంతం నుండి ఇది జరిగినా, చివరకు రాష్ట్రం వెలుపల నుండి ఇది సంభవించి నప్పటికీ అనుమతించము.

ప్రశ్న : ప్రత్యేక తెలంగాణా ఉద్యమము నానాటికీ బలపడుతున్న సూచనలు కనిపిస్తున్నవి. మీర. దీనికి ఏమి చెపుతారు?

ముఖ్యమంత్రి : ఇది నిజం కాదని నా అభిప్రాయం. ప్రత్యేక తెలంగాణా ఆత్మహత్యా సదృశమని అందరు ప్రకటించారు. శాసనసభలోను శాసనమండలిలోను, బయట అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక రాష్ట్ర నినాదాన్ని ఖండించాయి వదంతుల ద్వారా, తప్పుడు సమాచారం అందజేయడం ద్వారా ఈ ఉద్యమం కొనసాగుతూ వుంది. ప్రజలకు సరి అయిన సమాచారం అందజేయాలన్నదే ప్రభుత్వ ఆశయం

ప్రశ్న : ప్రజలకు సమాచార శాఖ సరి అయిన వివరాలను అందజేయ లేదని మీరు భావిస్తున్నారా?

ముఖ్యమంత్రి : సరి అయిన సమయంలో వెంటనే తీసికోవలసిన చర్యలు తీసికోలేదని నా అభిప్రాయం. తప్పుడు సమాచారం, వదంతులు ప్రచారంలోకి వచ్చినపుడు, వాటిని ఖండిస్తూ వెంటనే సరి అయిన వివరాలను అందచేయడానికి ప్రయత్నంజరగలేదని నేను భావిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి పట్ల ప్రతి శాసనసభ్యునికు, వ్యక్తికి ఆసక్తి గలదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రశ్న తెలంగాణా ప్రాంతీయ కమిటీకి ఎక్కువఅధికారాలకావాలనిమీరుకోరనున్నారా?

ముఖ్యమంత్రి : ప్రాంతీయ సంఘానికి ఇప్పుడు తగిన అధికారాలు ఉన్నవి. ప్రభుత్వానికి ప్రాంతీయ కమిటీకి మధ్య ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఎక్కువ అధికారాలు కోరవలసిన అవసరం లేదని నా అభిప్రాయం.

పార్లమెంటరీ పార్టీలో లాబీలు, వర్గాలు తగునా?

కాంగ్రెస్ సభ్యుల తర్జన భర్జన

న్యూఢిల్లీ, మార్చి 25: నిన్నటి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో పార్టీలో వర్గాలు, లాబీలు ఏర్పాటు చేయవచ్చునా అను అంశంపై బహు ఆసక్తికరమైన చర్చజరిగింది.

కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనావళికి సవరణలను పరిశీలించు నిమిత్తం తానుఏర్పాటు చేసిన క్రొత్తవర్గంలో చేరవలసిందిగా ఆహ్వానిస్తూ బిలాస్‌పూర్‌కు చెందిన రాజా ఆనంద్ చంద్ సభ్యులకు అందచేసిన సర్క్యులర్‌ను పురస్కరించుకుని శ్రీ టి. ఆర్. సోనీ వానే పై విధంగా ప్రశ్నించారు.

ఈవర్గాలు, లాబీలు ఏర్పాటు అచ్చంగా పార్లమెంటుకు మాత్రమే పరిమితమై లేవనీ, పంజాబ్ శాసనసభ్యులు 14 మంది 'ప్రొగ్రెసివ్‌గ్రూప్' అనుపేర ఒక వర్గంగా ఏర్పడి, వారు జరుపుచున్న ఒక సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా తన్ను ఆహ్వానించారని శ్రీ జి. ఎస్. ధిల్లన్ అన్నారు.

పార్టీలో లాబీలు, గ్రూపులు ఏర్పాటు చేయు ధోరణిని నిరసిస్తూ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ 'సోషలిస్టు ఫోరం', 'కిసాన్ లాబీ'ల ఏర్పాటును ప్రత్యేకించి తప్పుపట్టారు.

'కిసాన్ లాబీ' సభ్యులలో అత్యధిక సంఖ్యాకులకు సేద్యంతో సరాసరి సంబంధం లేదని శ్రీమతి జయబెన్‌షా ఆక్షేపించారు.

ఈగ్రూపులు, లాబీలు ఏర్పడడానికి దారితీసిన పరిస్థితులేవో, మూలకారణమేమిటో కార్యనిర్వాహకవర్గం లోతుగా పరిశీలించాలనీ, పార్టీ సభ్యులలో ఒకరి అభిప్రాయాలను, ఆలోచనకూ మరియొకరి అభిప్రాయాలకు, ఆలోచనకూ ఏమాత్రం సంబంధం ఉండదనీ శ్రీ టి. ఎల్. బ్రౌహోఅన్నారు.

వ్యవసాయ రైతు కార్మిక సమస్యలలో పార్టీ సభ్యులందరకు ఆసక్తి ఉండటందృష్ట్యా అచ్చంగా నేదున్నుకునేవారు మాత్రమే 'కిసాన్ లాబీ'లో సభ్యులుగా ఉండాలనడం పొసగనిమాట అనీ, తనమటుకు తనకు ఢిల్లీ పరిసర ప్రాంతాలలో కొద్దిపాటి భూమి ఉన్నదనీ, వ్యవసాయ రైతు కార్మిక సమస్యలపై పార్టీ మొత్తం శ్రద్ధాసక్తులు కలిగియుండగా ఏకొద్దిమంది సభ్యులో ప్రత్యేకించి 'కిసాన్ లాబీ'గా ఏర్పడడం యెందుకో తనకు బోధపడడం లేదనీ, పేదల, ధనికుల సమస్యలు వేరనీ, అనలుసంఘర్షణస్థానమిదనీ, సంపన్నులైన భూస్వాముల శ్రేయఃయోజన పరిరక్షణైక తత్పరతతో 'కిసాన్‌లాబీ' ఏర్పాటైన దనువదంతి ఒకటి బాగా ప్రచారంలో ఉన్నదనీ, వివిధసమస్యల పరిష్కారానికి యీ లాబీలు, గ్రూపులుచేయుచున్న కృషి యెంత వరకు దోహదంచేయుచున్నదీ నేచిచూడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

తమ్ముసంప్రతించకుండా ప్రభుత్వం వ్యవసాయంపై పన్నులువేసినప్పుడు రైతులకర్తవ్యమేమిటని శ్రీ విభూతిమిశ్రా ప్రశ్నించారు.

'కిసాన్‌కాంగ్రెసు' రద్దుచేయబడి నప్పటి నుండి కాంగ్రెసుపార్టీలో రైతులసమస్యను శ్రద్ధాసక్తులతో అవగాహన చేసుకొను పటిష్టమైన వర్గమేదీ లేదని శ్రీ శివాజీరావు దేశ్‌ముఖ్ అన్నారు.

'సోషలిస్టు ఫోరం' వంటివేధావుల గ్రూపు ఏర్పాటుకు జవహర్లాల్ నెహ్రూ హర్షించేవారనీ, అప్పట్లోయీ గ్రూపుల ఏర్పాటుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ ఆక్షేపణ తెలియజేయగా శ్రీ నెహ్రూ అట్టిగ్రూపులు అవసరమని అన్నారనీ, యింతకాలమైన తరువాత యిప్పుడు గ్రూపులంటే కాళ్ళు వణకడమెందుకో తనకర్థంకావడంలేదనీ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు.

భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుబలం నానాటికీ క్షీణిస్తున్నదనీ, రైతు సమస్యలలో కమ్యూనిస్టులు ఎక్కువశ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నారనీ, శ్రీమతి తారకేశ్వరిసిన్హా అన్నారు.

అతివాదుల బీభత్సకాండ

2 వ పేజీ తరువాయి

క్వెట్టి, రేడియో తదితర విలువగల వస్తువులను ఎత్తుకుపోయారు. గాయపడిన ఆమెను మవేలిక్కర్ ఆసుపత్రిలో చేర్చారు.

కథ ఇంతటితో ముగియలేదు. కాంగ్రెస్ పంచాయతీ సభ్యుడు శ్రీ రవీంద్రన్ అనుసతనిని యింట్లోనుండి బయటకు లాగి, పొడిచారు. అతన్నికూడా ఆసుపత్రిలో చేర్చారు. అదనపు పోలీసు బలాలు రప్పించబడినప్పటికీ అతివాద కమ్యూనిస్టు ముఠాలు యింకా వీధులలోవిచ్చలవిడిగాతిరుగుతూనే ఉన్నవని గతరాత్రి ప్రొద్దుపోయినతరువాత అందిన వార్తలు తెలియచేయుచున్నవి.

యు. పి. విధానసభ

లక్నో, మార్చి 25: ప్రతిపక్షాలచే పేర్కొనబడిన సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ వాసుదేవసింగ్ నేడు ఉత్తరప్రదేశ్ విధాన సభకు డిప్యూటీ స్పీకరుగా పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

ఫాదర్ ఫెర్రర్ పై మహారాష్ట్ర ఆంక్ష

రైలులో హైదరాబాద్ వెళ్లడానికి నిరాకృతి

బొంబాయి, మార్చి 25 : మంగళవారం నాడు మ్యాడ్రిట్ నుండి విమానంమీద బొంబాయి చేరుకున్న స్పెయిన్ క్రైస్తవ మత ప్రచారకుడు ఫాదర్ ఫెర్రర్ బొంబాయి నుండి రైలుమీద హైదరాబాదుకు వెళ్ళడానికి మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతించలేదు.

ఫాదర్ ఫెర్రర్‌ను శాంతాక్రజ్ విమానాశ్రయ విశ్రాంతి మందిరంలోనే ఆపి, ఆయన అక్కడ నుండియే సరాసరి విమానం మీద హైదరాబాదుకు తరలించవలసిందిగా మహారాష్ట్ర ప్రభుత్వం విమానాశ్రయాధికారులను ఆదేశించింది.

ప్రభుత్వ ఖాతాలో ఖర్చు వ్రాసి శ్రీ ఫెర్రర్‌ను హైదరాబాదు వరకు ఒక టిక్కెటు నిప్పించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ ఎయిర్ లైన్సు అధికారులను కోరింది.

బొంబాయిలో విమానం దిగిన వెంటనే ఫాదర్ ఫెర్రర్ బొంబాయి నుండి రైలు మీదహైదరాబాదువెళ్ళగోరుతున్నట్లు తెలియచేశారు.

కేడియా ఇంజిన్‌లు

5 హా.వ. 1500 ఆర్.పి.ఎం. (డీసెల్) | 5/6 హా.వ. 650 ఆర్.పి.ఎం. (క్రూడ్)



నిర్మాతలు :
కేడియా బ్రదర్స్
20. కామెర్స్ హౌస్, మెడోస్ స్ట్రీట్, బొంబాయి—1.
టెలిఫోన్ : 257793 అండ్ 257794.
ఇతర రేంజీలు : 6/7, 8/9, 10/11 హా. వ. హారిజంటల్.

తక్కావిమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించబడినది.

అధికారం పొందిన డీలర్లు :
యిమండి కృష్ణారావు అండ్ బ్రదర్స్, అల్లూరు సీతారామరాజు రోడ్డు, సూర్యాబాగ్, విశాఖపట్టణం—2. (బ్రాంచి: విజయనగరం. (ఏరియా: శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి) 2. వెల్డన్ మెషినరీ అండ్ స్పేర్సు, కాస్వెంటువీధి, విజయవాడ—1 (ఏరియా : పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు) 3. ఆగ్రి యింజనీరింగ్ కార్పొరేషన్ 16, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—3, (ఏరియా : హైదరాబాద్, వరంగల్, నల్గొండ, కరీంనగర్), 4. శ్రీ దేవీకుమారి ఎలక్ట్రికల్స్, 5/141, సుభాష్ రోడ్డు, మ్యాటువున్, అనంతపూర్, (ఏరియా: అనంతపూర్), 5. విజయా డీసెల్ సేల్స్, 18—1—49, హైరోడ్, చిత్తూరు, (ఏరియా : చిత్తూరు) 6. శ్రీ దుర్గా ట్రాక్టర్ వర్క్స్, 8/325 బి. ఆల్‌మోన్‌పేట, కడప (ఏరియా: కడప), 7. విశ్వవెంకట ఏజెన్సీస్, స్టేషన్‌రోడ్, నిజామాబాద్, (ఏరియా: నిజామాబాద్, నెల్లూరు, మహబూబ్ నగర్) 8. ఫెర్టిలైజర్స్ అండ్ అలయిడ్ సేల్సు కార్పొరేషన్, స్టేషన్ రోడ్డు, కర్నూలు (ఏరియా : కర్నూలు).
(ప్రాతినిధ్యములేని ఏరియాలలో డీలరు షిపుకు వ్రాయుండి)

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(ట్రాంబే యూనిట్)

ఏరియా ఆఫీసు : 5—10—173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్—4

దిగువ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరడమైనది:

1.	ఉద్యోగం :	ఫెర్టిలైజర్ డిమాన్‌స్ట్రేటరు
2.	జీతం స్కేలు :	రు. 210—450.
3.	కనీసస్కేలుమీద మొత్తం రాబడి :	రు. 336—80.
4.	వయస్సు :	35 సం. లోపు.
5.	అర్హతలు :	అగ్రికల్చరులో బి. ఎస్‌సి.
6.	కనీస అనుభవము :	ఫెర్టిలైజర్ డిమాన్‌స్ట్రేషన్ / ఎక్స్‌టెన్షన్‌లో 2 సం.లు అనుభవం. తీసర్పినకి ప్రాధాన్యం.

అభ్యర్థులు సాదా కాగితంమీద దరఖాస్తులు దిగువ అడ్రెసుకు సంపుకొనవలెను :
సేల్స్ మేనేజరు,
ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
ఏరియా ఆఫీసు : 5—10—173 ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాద్—4.

దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు కవరుమీద పక్కముంగా సూచన చేయవలెను. దరఖాస్తులు ఈ ఆఫీసుకు 10—4—69 వరకు చేరునట్లు పంపవలెను.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్



నేషనల్ డీలక్సు 3బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు నెలసరి రు. 10— వాయిదాలలో పొందండి. Music & Sound (APV-10) P.O. Box NO. 1576, Delhi-6.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

వినుకొండ తాలూకా, కొప్పుకొండ, గణేశపాలెం హెచ్.నో. వద్ద యాభై యకరముల ప్లాట్లు — ఎన్.ఎస్. కాలవ క్రింద ఇరిగేషన్ సౌకర్యములు కలవి యకరం రు 1000 — పాట్ రేటు వంతున అమ్మకానికి దొరకును. కల్నల్ చౌదరి,బేగంపేట,హైదరాబాద్ 16.

కావలెను

ఆర్టు సిల్కు చీరలు, టెరిలిన్ షర్ట్సు, పాంట్ పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— మీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి వివరాలకు కాంపిల్సుకు వ్రాయుండి.
ARVIND AGENCIES (APV-44), P.O Box 1408, Delhi-6.

MEDICAL

వైద్య రిజిస్ట్రేషను: పంజాబు బోర్డులో హోమియోపతి డాక్టర్ రిజిస్ట్రేషను గురించి ఉచిత భోగ్యాకు వ్రాయండి.
Punjab Academy Fazilka (Punjab)

పుస్తకములు

"ఆధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకువేలు సంపాదించు చున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15.50 తపాలా ఖర్చు 2—00.
Cottage Industry (NA-94), P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

టెండరు నోటీసు

చోడవరం గ్రామ పంచాయతి
విశాఖ జిల్లా

1969—70 వ సం. నకు చోడవరము గ్రామపంచాయితీకి యీ దిగువవస్తువులు సప్లయిచేయునిమిత్తము టెండర్లు చోడవరం పంచాయతీకార్యనిర్వాహకోద్యోగిగారిచేగాని,వారిచే అనుమతించబడినవారిచేగాని తే 31—3—69 ది మధ్యాహ్నం 4 గంటలవరకు తీసుకొనబడి అదేరోజున టెండరుదార్ల ఎదుట గం. 4—30 లకు టెండర్లు తెరువబడును. టెండరుపెట్టుముందు టెండరు కండిషనులుఆఫీసులోచదువుకొని టెండరుపెట్టవలెను.

కావలసినసామగ్రి

1. పంచాయితీ 3 (మూడు) కాన్పరువెన్సీ ఎద్దులకు ప్రతినెలా సరిపడు మేత సామగ్రి సప్లయిచేయుట.
   1. మెత్తనితవుడు 279 పౌనులు
   2 తెల్లనులవలు 93 పౌనులు
   3. వేరుశెనగపిండి 93 పౌనులు
   4. వుప్పు 180 జాస్సులు
   5 వంటచెరకు 20 పౌనులు
   6. మిసరులుమిక్చరు 90 జాస్సులు
   ధరావత్తుమొత్తం రూ. 100 —
2. కిర్సనాయిలు నెల 1 కి 200 లీటర్లు.
   ధరావతుమొత్తం రూ. 50 —
3. లార్వసైడ్‌ఆయిలు నెల 1 కి 400 లీటర్లు.
   ధరావతుమొత్తం రూ. 50 —
4. స్టేషనరీసామానులు 1969—70 సం. నకు
   ధరావతుమొత్తం రూ. 50 —

(సం.) జి. హనుమంతరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

పోయినది

కె. హనుమంతునకు చెందిన బి ఇ డిగ్రి యితరసర్టిఫికెట్లుగల ఒక ప్లాస్టిక్ చేతి సంచి 23—3—69 తేదీ విశాఖపట్టణంలో పోయినది దొరికిన వారుదయచేసి విశాఖపట్టణం, హోటల్ అప్సరలో తెచ్చియివ్వ వలెనని విజ్ఞప్తి. తగినబహుమతి యివ్వబడును.

కావలెను

ఫోటోగ్రఫీలో ఆర్టిస్టు ఉద్యోగమునకు కనీసం 5 సం. లు అనుభవంగలిగిన యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావలసినజీతము, యితర వివరములు తెలియ బరుస్తూ ది 31—3—69 లోపు ఈ క్రింది అడ్రసుకు వ్రాయుండి. ఫోను: 5746.
మూర్తి అండ్ సన్స్,
ఫొటోగ్రాఫిక్ హోల్‌సేలర్సు,
ఏలూరురోడ్డు — విజయవాడ—2

టెండరు నోటీసు

రేపల్లె మునిసిపాలిటి

1969—70 వ సంవత్సరమునకు ఈ పురపాలక సంఘమునకు కావలసిన 6 రబ్బీషు బండ్లు, ఎద్దులు,తోలుమనిషితోసహా సప్లయి చేయుటకొరకు సీలువేసిన టెండర్లు ది 31—3—69 వ తేది సాయంత్రం 3 గంటలవరకు మున్సిపల్ కార్యదర్శిగారిచే స్వీకరింపబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును. టెండరు షెడ్యూలు యీ ఆఫీసులో రూ 1 — చెల్లించి పొందవలెను. ఇందుకుగాను 300 — రూ డిపాజిట్టు చెల్లించవలెను.

(సం.) శ్రీ వై. సుబ్రహ్మణ్యం,
కార్యదర్శి.

నోటీసు

కొత్తూరు కామేశ్వరరావు అనుకుమారుడు నాకువుండి, నాకు పక్షవాతమువచ్చిన అవకాశమును చూచుకొని. అక్రమప్రకటనలు చేసినాడు. నా ఆస్తి కాజేయు ప్రయత్నములో యున్నాడు. గుంటూరు గంటలమ్మచెట్టు వీధిలోనిమేడ, ఏటుకూరురోడ్డులోని కొట్లు నాస్వార్జితము అయివున్నవి. వాటిలో నా కుమారునికిగాని మరి ఎవ్వరికిగాని ఎటువంటి హక్కులులేవు. తవుడువ్యాపారములో నాకు సగంభాగమున్నది. అన్నిచర్యలు తీసుకొనబడునని తెలియపర్చడమైనది.
కొత్తూరుశివరామయ్య
గుంటూరు.

టెండరు నోటీసు

వలూరు గ్రామ పంచాయతి

తణుకు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా వల్లూరు గ్రామపంచాయితీ ఏరియాలో ఈ దిగువపనికిగాను సీలువేయబడిన టెండర్లు ది 7—4—69తేదీ సోమవారం మధ్యాహ్నము 3 గంటలవరకు ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని, లేక వారి డెలిగేటుచేగాని తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 3—30 గంటలకు టెండర్లు తెరువబడును. మిగతావివరములు కావలసినయెడల ఈ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. వాటరుటాంకు మరియు ఆఫీసు బిల్డింగుచుట్టు కాంపౌండువాలుకట్టుట.
   ఎస్టిమేటు రు. 3700 —
   చెల్లించవలసిన ధరావత్తు రు. 185—

(సం) రాయప్రోలు కృష్ణారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, ఇపుడు హైదరాబాద్, రూరల్ ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతంలో వున్న ఆపరేషన్ డివిజన్, నల్లగొండ 1—4—69 నుంచి వరంగల్ ఆపరేషన్ సర్కిల్ అధికార ప్రాంతమునకు ట్రాన్సుఫరు చేయడమగును. నల్లగొండ డివిజనుకు సంబంధించిన విషయములపైద 1—4—69నుంచి ఉత్తరప్రత్యుత్తరములు వరంగల్ సూపరింటెండింగ్ యింజనీర్ (ఆపరేషన్) తో జరుపవలసిందిగా ప్రజలను కోరడమైనది.

(సం) ఆర్. ఎం. శాస్త్రి,
సెక్రటరి

విల్స్ ఫిల్టర్ మిగతా ఫిల్టర్ సిగరెట్లకన్నా రెట్టింపు అమ్ముతుంది

కారణం? విల్స్ ఫిల్టర్ ఒక్కటే అమోఘమైన ఫిల్టర్, ఏర్చికూర్చిన పొగాకు ఈ రెండు అతి నికరమైన మేళవింపుతో పరస్పరార్థము తయారైన విల్స్ ఫిల్టర్ మీకు పూర్తి సంతృప్తినిస్తుంది. అందుచేతనే ఇండియాలోనేకాక దక్షిణ ఆసియా అంతటిలోనూ అన్ని ఫిల్టర్ సిగరెట్లకంటె ఎక్కువ అమ్ముతూన్నదంటే ఆశ్చర్యంలేదు.

కొద్దిగా అదనపు ఖర్చుతో విల్స్ ఫిల్టర్‌లో మీకు అంతకు ఎన్నో రెట్లు విలువ లభ్యమౌతుంది.

రు. 1-80కు 20, 90 పై. కు 10.



"పరస్పరార్థము సృష్టింపబడిన" మేళవింపే ఈ ఫిల్టర్ సాంప్రదాయము



WF-4678-1

గాస్కెట్‌ను గూర్చి తెలిసినవారు ఎప్పుడు ఎంచుకొనేవి

వేమెన్-టాల్‌బ్రోజ్

ఎందుకు?



1. వేమెన్-టాల్‌బ్రోజ్ గాస్కెట్లు ఉత్పత్తిలో ఉత్కృష్టమైన ముడి పదార్థము ఉపయోగింపబడినందువలన, వానికి దార్ఢ్యము ఎక్కువ.

2. వేమెన్-టాల్‌బ్రోజ్ గాస్కెట్లు ఎక్కువ నమ్మకమైనవి. ఎందుకంటే, అన్నిదశలలోను కచ్చితంగా క్వాలిటీ కంట్రోలు, మూలవస్తు పరీక్ష చేయబడుతుంది.

3. వేమెన్-టాల్‌బ్రోజ్ గాస్కెట్లు సాంకేతికంగా లోపరహితమైనవి; ఎందుకంటే ధారారేఖ ఉత్పత్తి విధానమును ననుసరించి, అత్యాధునిక యంత్రములతో అవి తయారు చేయబడతాయి.

4. కచ్చితమైన వివరణములకు కట్టుబడిన కారణంగా మీ ఎంజను నుండి మెల్లరమైన పని లభిస్తుంది—ఎంజను ఎక్కువ శక్తితో, ఎక్కువ సమంగా పనిచేస్తుంది.

భారతదేశంలో సర్వోత్తమమైన, హెచ్చుగా విక్రయమయ్యే గాస్కెట్లు

Payen Talbros GUARANTEED GASKETS

పేమెన్-టాల్‌బ్రోజ్ ప్రై. లి: 14/3, ఢిల్లీ-మథురా రోడ్, పి. ఓ. అమర్‌నగర్, ఫరీదాబాద (హర్యానా)
ఆటోమొటివ్ గాస్కెట్లకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆక్తెక్ మోటర్స్ ప్రై. లి., సిండియా హౌస్, బలార్డ్, ఎస్టేట్, బొంబాయి-1. • కాన్‌వెస్ట్ ప్రై. లి., 113, లామింగ్‌టన్ రోడ్, బొంబాయి-4, • ఆ. ఎం. సి. బ్రదర్స్, 72, మెట్‌కాఫ్ స్ట్రీట్, కలకత్తా-13, • స్పేర్-ఆ-వే ప్రై. లి., 35/5, మౌంట్ రోడ్, మద్రాస్-2. PT 185 76
[illegible] (ఇండియా) లిమిటెడ్ పోస్ట్ బాక్స్ 30, లామింగ్‌టన్, బొంబాయి-1.

నూనె శుద్ధి కర్మాగారం కోసం అస్సాంలో ఉద్యమం

షిల్లాంగ్, మార్చి 25: అస్సాంలో ప్రభుత్వ రంగంలో 20 లక్షల టన్నుల నూనెను శుద్ధి చేసే, రెండవ కర్మాగారాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అస్సాం శాసనసభ నిన్న రాత్రి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అస్సాం పరిశ్రమల మంత్రి శ్రీ బిశ్వదేవ్ శర్మ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికిముందు ప్రభుత్వ రంగంలో రెండవ నూనెశుద్ధి కర్మాగారం ఏర్పాటుచేసే సమస్యపై నిన్న రాష్ట్రవ్యాప్తముగా జరిగిన సామూహిక నిరాహారదీక్ష వల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితిపై శాసనసభలో వాయిదా తీర్మానం ఒకటి ప్రవేశపెట్టారు. దీనిపై సుమారు మూడున్నర గంటలపాటు చర్చ జరిగింది.

వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ప్రతిపక్ష నాయకులు శ్రీ జి. ఎన్. భట్టాచార్య శ్రీ ఫణిబోరా పరిశ్రమల మంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరిచారు.

నిరాహారదీక్ష

నిన్న 12గంటలపాటు అస్సాం అంతటా జరిగిన సామూహిక నిరాహారదీక్ష సాయంత్రం 6 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. శాసనసభ ప్రతిపక్ష సభ్యులు కూడా షిల్లాంగులో శాసనసభ ప్రధాన ద్వారం ఎదుట నిరాహారదీక్ష చేశారు. ప్రభుత్వ రంగంలో రెండవ నూనె శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

అస్సాం నూనెశుద్ధి వ్యవహారాల సంగ్రామ పరిషత్ ఈ ఉద్యమాన్ని ఏర్పాటు చేస్తున్నది. ప్రతిపక్ష సభ్యులు నిరాహార దీక్షలో ఉంటూనే శాసనసభకు హాజరయ్యారు. ఇంకా రాష్ట్రంలో అన్ని జిల్లాలలోను, కోర్టులముందు, డిప్యూటీ కమిషనర్లు, సబ్ డివిజన్ అధికారుల కార్యాలయాలవద్ద కూడా నిరాహార దీక్షలు జరిగాయి.

గౌహతిలో 100 మందికి పైగా రాజకీయ నాయకులు పాఠశాలల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థి, రైతు ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఇంకా విశ్వవిద్యాలయానికి, కళాశాలలకు చెందిన విద్యార్థులు విద్యార్థినులు కూడా ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

త్రిగుణసేన్ నివాసంముందు నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, మార్చి 25: అస్సాంలో రెండవ నూనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, కోరుతూ, నిన్న అస్సాం రాష్ట్రానికి చెందిన ముగ్గురు పార్లమెంటు సభ్యులు కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నివాసం ముందు నిరాహారదీక్ష చేశారు. అయితే, ఈ కర్మాగారాన్ని ఏర్పాటుచేసే అవకాశాలను గురించి పరిశీలించే నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ సేన్ ప్రకటించిన తరవాత ఈ సభ్యులు నిరాహారదీక్ష విరమించారు.

డాక్టర్ త్రిగుణసేన్ ఈ విషయాన్ని పార్లమెంటు ఉభయ సభలలోను కూడా ప్రకటించారు.

ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ అస్సాంలో రెండవ నూనె శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని జరుగుతున్న ఆందోళనను సమర్థించారు.

విజయవాడ కౌన్సిల్ ఎన్నికలకు కాంగ్రెస్ పోటీ

హైదరాబాద్, మార్చి 25: త్వరలో జరుగనున్న విజయవాడ పురపాలకసంఘం ఎన్నికలలో పోటీచేయడానికి అభ్యర్థులను నిలబెట్టవలెనని కాంగ్రెసు నిర్ణయించుకున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడొక పత్రికా ప్రకటనద్వారా తెలియజేసింది.

ఈ సందర్భంగా శ్రీయుతులు జి.ఎస్. రాజు, వై. వి. రాఘవరావు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, మరుపిళ్ల చిట్టి, డాక్టర్ కె. ఎల్. రావు గార్లతో ఏర్పాటైన సెలక్షన్ కమిటీ సిఫారసు చేయబడిన అభ్యర్థుల జాబితాను తుదినిర్ణయం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను ఎన్నిక చేయడానికి యీ క్రింది తేదీవారీ కార్యక్రమం నిర్ణయించబడినది:

దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరితేదీ—27—3—1969. సెలక్షన్ కమిటీ సమావేశాలు మార్చి 28, 29 తేదీలు. ఎన్నిక చేయబడిన పేర్ల జాబితా విడుదల—30—3—69. అపీలుకు ఆఖరితేదీ 31—3—69. ఎ. పి. సి. సి. తుదిజాబితా 1—4—69.

రాజమండ్రి, మార్చి 25: కోరుకొండ పంచాయతీ సమితిలోని [illegible] 19 వ తేది సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. 11 పూరి ఇళ్లు దగ్ధమైనాయి.

విజయవాడలో గాలిదుమారం

విజయవాడ, మార్చి 25: నిన్న సాయంత్రం పట్టణంలో పెద్ద గాలిదుమారం అరగంట సేపు చెలరేగింది. కొన్ని ప్రాంతాలలో చిన్న జల్లులు కురిశాయి.

పట్టణమంతా దుమ్ముతో నిండిపోయి బాటసారులు దుమ్ము ప్రమాదానికి గురిఅయ్యారు.

శ్రీ రామమూర్తి [illegible] కొన్ని గాలికి దెబ్బ తిన్నాయి.

నిన్న మధ్యాహ్నం విపరీతమైన ఎండకాసిన సాయంత్రం వర్షం పడింది. అయితే ముందు ముందు ఇంకా ఎండలు ఎక్కువగా వుంటాయని విజ్ఞులు అంటున్నారు.

టైప్ రైటింగ్, షార్ట్‌హాండ్ పరీక్షల దరఖాస్తుల గడువు

విజయవాడ, మార్చి 25: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. వి. రాఘవాచార్యులుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"టైప్‌రైటింగ్, షార్టుహాండు పరీక్షల సాంకేతిక పరీక్షలకు దరఖాస్తులు లేట్ ఫీతో పంపుటకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌వారు 1969 ఏప్రిల్ 5 వ తేదీవరకు కాలపరిమితిని పొడిగించినారు.

నెలలో రెండు రోజులు ఉచితంగా వెలుగు ప్రసాదిస్తుంది.

కొన్ని ఫ్లూరసెంట్ ట్యూబులతో వ్యయము ఎక్కువ. అవి 40 వాట్ల వెలుగునిచ్చుటకు 43 వాట్లు ఖర్చు చేస్తాయి. మా ట్యూబులైతే 38 వాట్లు ఖర్చుతో 40 వాట్లు కాంతినిస్తాయి.
ఈలాగు, నెలలో రెండు రోజులు మీరు ఉచితంగా విద్యుచ్ఛక్తి ఉపయోగించుకోవచ్చును. ఈ లాభము పొందడానికి సిల్‌వేనియాయొక్క అధిక శక్తియుక్త ట్యూబు, పాలిమెస్టర్ నిండిన చోక్, సెరామిక్ కండెన్సర్‌తో కూడిన స్టార్టర్ మూడింటిని కలిపి ఉపయోగించాలి. అత్యుత్కృష్ట తేజమునిచ్చుటకు ఈమూడు భాగములు సమేతంగా, సంపూర్ణ పొందికతో పనిచేస్తాయి. ఎల్లప్పుడు పూర్తి సిల్‌వేనియా లైటింగ్ పద్ధతికోసమే అడగండి. చోక్, స్టార్టర్, ఫ్లూరసెంట్ ట్యూబ్, స్కైలైట్. జగమంతటిలో ప్రకాశవంతమైన వెలుగు పొందుటకొరకు, ఇంకేమిటి, ఒక సంవత్సరంలో 24 రోజులు ఉచ్చుకట్టకుండా వెలుగు ఉపయోగించుకోవచ్చు!
సిల్‌వేనియా ఫ్రీ లైటింగ్ అడ్వైజరీ సర్వీసుకొఱకు అడగండి.

సిల్‌వేనియా-లైటింగ్‌లో జగన్నేతలు



భారతదేశంలో ఉత్పత్తి చేయువారు:
సిల్‌వేనియా అండ్ లక్ష్మణ్ లి.
జనరల్ టెలిఫోన్ & ఎలెక్ట్రానిక్స్ ఇంటర్నేషనల్ ఇన్‌కార్పొరేటెడ్ న్యూయార్క్, యు.ఎస్.ఏ., వారి భాగస్థులు
హెడ్ ఆఫీస్: 68/2 నజఫ్‌గడ్ రోడ్, న్యూఢిల్లీ-15
శాఖలు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్.
విక్రయ కార్యాలయాలు: బెంగుళూర్, భువనేశ్వర్, చండీఘర్, గౌహతీ, హైదరాబాద్, జైపూర్, కాన్పూర్, పాట్నా.



ఆంకో నాణ్యమైన ప్రొడక్టులు డీసెల్ యింజన్ బేరింగులు

AMCO INDUSTRIES
Mavdi Plot, Rajkot, Phone: 4442

పాదాలలో ఆనెలా!



పింతబడపద్దు. [illegible] ఆనెలను ప్రేళ్ళతో [illegible] సమ్మతకరముగా [illegible] రు. 3— [illegible] రు. 2—పంపించి వి.పి.పి. ద్వారా పొందవచ్చును.

శ్రీ అంబికా మెడికల్ హాల్
డి. నెం. 36/19 [illegible] (టౌన్ హాలు [illegible]) [illegible]—1, ఫోన్: 17533.



మీ ధాన్యమును జాగ్రత్తగా దాచుకునేందుకు

సునాయాసంగా నిర్మించుకో గలిగే కాంక్రీట్ గాదిలు

■ ఎలుకల నుండి సురక్షితమైనవి ■ అగ్నిప్రమాదము లేనివి ■ నీరు పోరనివి

ధాన్యమును సురక్షితంగా దాచుకొనుట వ్యవసాయదారులకు చాలా కాలము నుండి పెద్ద సమస్యగా వుంది. ఆ సమస్య పరిష్కారము ఇదిగో—కాంక్రీటు గాదిలు! ఎసిసి నాణ్యమైన రకపు సిమెంట్‌తో తయారైన, నమ్మకమైన మరియు దీర్ఘ కాలం మన్నే కాంక్రీట్‌తో భూమి క్రింద గాని, భూమి పైన గాని వీటిని నిర్మించుకోవచ్చును.
మీ అవసరములకు మీకు దగ్గరలో నున్న ఎసిసి స్టాకిస్టుతో గాని, లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 88 ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్‌తో గాని సంప్రదించండి.
ఉచిత సాంకేతిక సహాయము మరియు గాదిలను నిర్మించుటకు కావలసిన ప్లాన్‌ల కోసం వీరికి వ్రాయండి: ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 88 ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.



ఎసిసి

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

HTA-CML-7899

ఆహారోత్పత్తిని పెంచండి

క్రాంప్టన్-యస్ యఫ్ పంపు సెట్టులు మరియు క్రాంప్టన్ స్టార్టర్లతో

క్రాంప్టన్-యస్ యఫ్ పంపుసెట్టులు:సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైను కావింపబడి. క్రాంప్టన్ స్టార్టర్లతో మీ పొలాలకు నీరు పెట్టుకోడానికి విశిష్టమైనవి. అతితక్కువ ఖర్చుతో నిర్వహింపవచ్చు. దీర్ఘకాలం నిలిచేవి. సాధారణ జాగ్రత్తతో ఏవిధమైన చికాకులు కలుగవు అవసరమవుతుంది. క్రాంప్టన్ మోటారులు: ద్రిప్ రక్షణ గలవి లేక 'A' క్లాస్ ఇన్సులేషన్‌తో ఎంత మాత్రము కొరని ఎన్‌క్లోజర్ లేక పూర్తిగా ఎన్‌క్లోజ్‌డ్. 1 H.P. నుండి 10 H.P. రేటింగులలో 'E' క్లాస్ ఇన్సులేషన్‌తో వాను నిర్మించబడినవి. తయారు చేయువారు: క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్, బొంబాయి.

క్రాంప్టన్-పార్కిన్‌సన్ లిమిటెడ్, ఇంగ్లండు వారి లైసెన్సుకు అనుసరించి.

SF.పంపులు—క్రాంప్టన్ మోటారులకు అనువుగా చిన్న సెట్టులతోను పంగే సెక్షనులతోను. తయారు చేయువారు: సుబ్బయ్య పౌండరీ, కోయంబత్తూరు.

క్రాంప్టన్ స్టార్టర్లు—వీ తయారీ మోటారుల వైఫల్యాన్ని ఉపయోగించడము నిరపాయకరము. సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్, నో-వోల్టు కోయిల్ మరియు థెర్మల్ ఓవర్‌లోడ్ రక్షణ ఏర్పాటుతో.

క్రాంప్టన్ భారత దేశంలో ఎక్కువగా అమ్ముడు పోయే మోటారులు.
S.F. క్రాంప్టన్ స్టార్టర్‌తో పొలాలకు నీరు పెట్టడానికి విశిష్టమైన పంపుసెట్టులు.
క్రాంప్టన్ స్టార్టర్ భారతదేశంలో వ్యవసాయదారులు ఎక్కువగా వాడేదిది.



Crompton-SF

మీ అవసరాలకు మీ దగ్గర ఉండే క్రాంప్టన్ డీలరును సంప్రదించండి. లేక
ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కం. (మ) లిమిటెడ్
19/66, మచిలీపట్నం రోడ్, విజయవాడ 183/184, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం)
హెడ్డాఫీసు: 49/51, పెరంబు హై రోడ్, మద్రాసు-1

CE-401

వీనస్ బనియన్లు
సుఖమైనవి ధరైన నైనవి
TRADE MARK
GRAMS: VENUS
PHONE: 235.
వీనస్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూరు.

Bojat
5 H.P. —1500 RPM
6 H.P.—650 RPM

మీ అభివృద్ధికి ప్రశస్తమైన పెట్టుబడి

బొజాట్ ఇంజన్లు

తక్కావి ఋణముక్రింద కొనుగోలు చెయుటకు ప్రభుత్వంవారిచే ఆమోదింపబడినది.



6 H.P.—650 RPM

బొజాట్ అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్,
ఎనికేపాడు — విజయవాడ-5.



సత్తువ సన్నగిల్లుతుందా?

అదనపు శక్తి వెంటనే యిచ్చు యుక్తి గ్లాకోస్-డి®

(ఒక గరిటెడు తీసుకోండి: లేదా తిరిగి బలమిచ్చు గ్లూకోస్ పేయంగా తయారుచేసుకోండి)

గ్లాకోస్-డి శుద్ధమైన గ్లూకోస్ —తక్షణ శక్తి కారణము. విటమిను డి, కాల్షియము, భాస్వరముతో బలపరచ బడినది.

Glaxo

గ్లాక్సో లేబరేటరీస్ (ఇం.) లి. యొక్క విభాగము, డా॥ అనీ బెసంట్ రోడ్ వర్లీ, బొంబాయి-18. దబ్ల్యుడి, ట్రేడ్‌మార్కు యొక్క రెజిస్టర్డ్ ఉపయోగదారులు.

HTA-GLO-9997

రేడియో

గురువారం, మార్చి 27
శ. క. 1891 చైత్ర 6

హైదరాబాదు ఎ 405.4

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పాఠము, 7—45 వాద్యసంగీత్, 8—30 విజయవాడ వలె, 10—30 భద్రాచలంలో జరుగు సీతారామ కల్యాణ మహోత్సవంపై రేడియో సమీక్ష (విజయవాడనుండి రిలే), మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 సి. వరలక్ష్మి 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామలక్ష్మి, 7—00 తె. వా., 7—15 పురాణ కాలక్షేపం: సీతాకల్యాణం, 7—30 లలిత సంగీతం, 8—00 మీరుకోరిన పాటలు, 8—45 జానపద గేయాలు, 9—15 పూలతోట: సంగీత రూపకము, 9—30 అఖిల భారత నాటక కార్యక్రమము ఏంటిగొని (గ్రీక్ నాటకము), 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సంస్కృత పాఠం, 7—45 సుబద్ధ సంగీత్, 8—30 అధ్యాత్మ రామాయణ కీర్తనలు, 10—30 భద్రాచలంలో జరుగు సీతారామ కల్యాణ మహోత్సవంపై రేడియో సమీక్ష, 12—05 కారుకురిచి అరుణాచలం, నాదస్వరం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 అల్లం కోటేశ్వరరావు, గోటువాద్యం, 1—50 తె. వా., 2—00 సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్‌నుండి రిలే), సాయంత్రం: 5—30 అల్లం కోటేశ్వరరావు, గోటువాద్యం, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 బాలవిహార్, 6—30 చిత్ర తరంగిణి, 7—00 తె.వా., 7—15 పంటసీమలు, 7—45 తరాము నరసింహదాస్ కీర్తనలు, 8—25 గానసుధ, 9—30 అఖిల భారత నాటక కార్యక్రమము: ఏంటిగొని (గ్రీక్ నాటకం), 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 7—00 వాద్య సంగీతం, వేణువు, 7—30 జి. శ్రీనివాసన్, ఎస్. కోమలవల్లి: వయొలిన్ యుగళం, 8—30 వాద్యసంగీతం, క్లారినెట్, 8—45 గీతమంజరి, 9—15 నిర్మల సుందరరాజన్ 10—00 ఎ. వి. బాలసుబ్రహ్మణ్యం, 10—30 శ్రీరామునిపై పాసురాలు, మధ్యాహ్నం: 12—00 జానపద గేయాలు, 12—15 వాద్య సంగీతం, 12—30 నిర్మలా సుందరరాజన్, 1—00 చిత్రగానం, సాయంత్రం: 5—30 కార్మికుల కార్యక్రమము, 6—45 చిత్రగానం, 9—15 వాద్య సంగీత్, 9—30 అఖిల భారత నాటక కార్యక్రమము (తమిళం) ఏంటిగావ్, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రం: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 మహిళామండలి, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 వాద్య సంగీతం, 7—45 చిత్రగానం, 8—25 అంజలి, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 రాజేశ్వరి పద్మనాభన్: వీణ, తంజావూరు నారాయణస్వామిపిళ్లై: మృదంగం, 10—35 ప్రసార సమాప్తి.



జాతీయ ఫుట్‌బాల్:

బెంగాల్, మైసూరు

బెంగుళూరు, మార్చి 25: ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్పులో హోల్డర్సు మైసూరు, రన్నర్సు బెంగాల్ మరొకసారి ఫైనలు చేరారు.

సెమీ ఫైనల్సులో, బెంగాల్, మహారాష్ట్ర రెండు పోటీలేమేరకు సమంకాగా, చీట్లు వేయగా, అదృష్టం బెంగాల్‌ను వరించింది. ఇట్లు మైసూరు, ఆంధ్రదాసు ఆర్మీ పోటీ 3—3 తో సమంకాగా, 'టాస్' వేశారు. ఆర్మీకి వారం ఫలితం తమకు అనుకూలంగా వచ్చిందని వాదించగా ఈ పోటీ తిరిగి ఆడవలని ఆర్మీ జట్టు కోరారు. ఇందుకు నిరాకరించక, ఆంధ్రదాసు సంఘం తన జట్టును ఉపసంహరించుకొని తిరిగి రావాలని ఆదేశించింది.

దీనిపై టాస్ వేయటం తప్పని (చీట్లు రాసుకుని నిర్ణయించిన ప్రకారం సబబట), అయినా తమకే ఫలితం అనుకూలంగా వచ్చిందని, దీనికై ఆంధ్రదాసు సంఘం ఉద్యోగి శ్రీ జె. పి. డెమెల్లోస్వామి, ఆంధ్రదాసు సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రదాసు సంఘం అధ్యక్షుని సూచన పైనే తిరిగి పోటీ ఏర్పాటు చేయబడిందని, ఇందువల్ల ఆంధ్రదాసు జట్టు వైదొలగి వెళ్ళటం సబబుకాదని టోర్నమెంటు కార్యదర్శి ప్రకటించారు.

ఇట్టి వివాదం రావటం బాగాలేదు. ఎవరో ఒక్కరు పట్టుకొని కీడలలో ఉటకే ప్రాధాన్యం ఇచ్చి పేర్కొంటూ, లేక బెంగాల్—మహారాష్ట్ర పోటీలో చీట్లు లాగుటకో ఒప్పుకోవలసి ఉండేది.

విన్న మహారాష్ట్ర, బెంగాల్ పోటీ ఏకపక్షంగా సాగింది. మొదటిసారి బెంగాల్ ఫార్వర్డులు పొందికతో ఆడి, బంతిని మహారాష్ట్ర గోలువద్దకు అనేకసార్లు తీసుకెళ్ళారు. అయితే, అక్కడవారు గురి కుద్దిలో తప్పటమో లేక గురి కుదరకపోవటమో జరిగింది. డిరెక్ట్ తీజాకు అవకాశం దొరికినప్పుడల్లా మహారాష్ట్ర ఆటగాళ్ళు అడపాదడపా దాడులు చేయగల్గింది.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు గులాం అలీ ట్రోఫీ

హైదరాబాదు, మార్చి 25: లాల్ బహదూర్ స్టేడియంలో జరిగి క్రికెట్ ఫైనల్‌లో డెక్కన్ బ్లూస్‌కు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యతతో ఓడించి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గులాం అలీ ట్రోఫీ సాధించింది.

విన్న మొదటి ఇన్నింగ్సులో, డెక్కన్ బ్లూస్ 299 పరుగులు చెయ్యగా, ఫలితము తేలిపోయింది. రెండవ ఇన్నింగ్సు డిక్లేరుచేసి, ఎస్. బి. ఐ. పూర్తి గెలుపుకు ప్రయత్నించిందే కాని, అది అంత సులభంకాదని తెలుసు. అట్లే జరిగింది.

స్కోరు:

ఎస్. బి. ఐ. 412, 182 (5 వికెట్లకు ముగింపు)

డెక్కన్‌బ్లూస్: 299 (అబ్దుల్ హాయ్ 58), 85, (5 వి.)

భీమవరం కళాశాల ఆటల పోటీలు

భీమవరం, మార్చి 25: స్థానిక డి. యన్. ఆర్. కళాశాల వార్షిక క్రీడోత్సవంలో జి. ఐసక్ వరప్రసాదరావు సీనియర్సులో, వై. ఫిలిప్సన్ జూనియర్సులో, కుమారి మేరీ కనకరత్నంబాయి బాలికల విభాగంలో చాంపియన్‌షిప్పు సాధించారు.

జి. ఐసక్ వరప్రసాదరావు వరుసగా మూడుసార్లు చాంపియన్‌షిప్ గెల్వటం విశేషం. ఇతడు 200 మీటర్లలో 24 సెకన్లలో కొత్త కాలేజీ రికార్డు చేశాడు. 800, 1500 మీటర్లలో టి. శ్యామసుందర్, హైజంప్‌లో కె. వెంకటరత్నం కొత్త రికార్డులు చేశారు.

ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

క్రేన్

ట్రేడు మార్కు
రిజిష్టరు నం. 224035-బి.

ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడ మేమనగా పైన చూపిన ట్రేడుమార్కు నం. 224035 బి ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్కుల ఆక్టు 1958 ట్రేడ్ అండ్ మర్చండైజ్ ఆక్టు రూల్సు 1959 క్రిందనున్న మా క్లయింటు అయిన

గ్రంధి సుబ్బారావు,

(క్రేన్ నట్ పౌడరు వర్కుల్సు), రామనామక్షేత్రం స్ట్రీట్, 3 వ లైను, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

వారిపేర నం. 31 క్లాసులో వక్కపొడికి సంబంధించి స్వకమంగా రిజిష్టరు కాబడినది. ఇతరులు ఎవరైనను పై ట్రేడుమార్కునుగాని మా క్లయింటు ఇతర ట్రేడుమార్కులనుగాని వాటిని పోలిన ట్రేడుమార్కులనుగాని వక్కపొడికి సంబంధించి ఇండియన్ యూనియన్‌లో ఎచ్చట వాడకూడదని తెలియ చేయడమైనది. అందులకు విరుద్ధముగా జరిగించినచో మా క్లయింటుకు పై ట్రేడ్‌మార్కులో చటరీత్యాగల ఏకైక ప్రత్యేకపు హక్కులను భంగపరచిన వారగుదురు. వారిపైన చట్టంప్రకారము తగిన అన్ని చర్యలు తీసుకొనబడునని యందుమూలముగా హెచ్చరిక చేయడమయినది.

గోవిందరాజుల సత్యనారాయణ,
బి. ఎం. కె. ప్రసాద్,
బి.ఏ.బి.ఎల్. అడ్వకేట్లు, బ్రాడీపేట, గుంటూరు, ఫోన్ నం. 163.





Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

పియస్.ఆర్.వక్కపొడి
స్పెషల్ అన్స్వేటు, స్వేటు
పియస్.ఆర్.కాఫీ & వక్కపొడి MFG. Co.
P.B. No. 173 • విజయవాడ-1 PHONE No. 5360

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 84 విజయవాడ 27-3-1969 గురువారం 8 పేజీలు: 12 పైసలు

కొలదిజలం - అధికఫలం

కోయంబత్తూరు, మార్చి 26:— కొద్దినీటి సదుపాయంతో హెచ్చు రాలుబడిని సాధించే ఒక కొత్త ఉపాయాన్ని కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలవారు పరిశోధించి కనుగొన్నారు. ఒక పొలాన్ని పొడవైన ఖండాలుగా విభజించి, అందుకు అనుగుణంగా నీరు సరఫరాచేసే ఈ కొత్త పద్ధతివల్ల హెచ్చు రాలుబడిని సాధించవచ్చునని, నీరు వినియోగంకూడా అధికంగా ఉండనవసరం లేదని పరిశోధకులు భావిస్తున్నారు.

ప్రాంతీయ సంఘం పటిష్ఠంగా కృషి చేయడానికి సహాయం

తెలంగాణా సమస్యపై కేంద్రమంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల సంఘ పరిశీలన

రాష్ట్రంలో పరిస్థితిపై సభ్యులకు ముఖ్యమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26:— తెలంగాణా పరిస్థితి గురించి కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాలసంఘం నేడిక్కడ సమావేశమై చర్చించింది. తెలంగాణా ప్రాంతీయ సంఘానికి తనపని సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్థికంగాను ఇతరత్రా అన్నివిధాలుగా సహాయం అందజేయాలని ఈ సమావేశంలో భావించారు.

ఈ సమావేశంలో ఈ సమస్యపై 20 నిముషాంసేపు చర్చ జరిగిన పిమ్మట, ప్రధాని ఆహ్వానంపై ఇక్కడకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని పిలిపించారు.

రాష్ట్రంలో పరిస్థితి గురించి శ్రీ రెడ్డి ఈ సంఘానికి నివేదించినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘం తెలంగాణా సమస్యకు సంబంధించిన ఆర్థిక విషయాలను సమీక్షించింది. తెలంగాణా ప్రాంతీయ సంఘానికి శక్తివంతంగా తన పని నిర్వహించడానికి దానికి ఆర్థిక, సెక్రటేరియల్ సహాయాన్ని అందజేయాలని భావించినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశం ముగిసిన పిమ్మట శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానిని విడిగా కలుసుకున్నారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో ఆ ప్రాంత ప్రజలలో ఏర్పడిన అపోహలను తొలగించడానికి సత్వర చర్యలు గైకొనాలని శ్రీమతి గాంధీ ముఖ్యమంత్రికి చెప్పినట్లు ప్రణాళికలో కేటాయింపులకు మించి జిల్లాకు ఒక కోటి రూపాయలు చొప్పున కేటాయించినట్లు వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బర్మాలో మూడురోజుల పర్యటనకు వెళ్ళేముందుగానే తెలంగాణా సమస్యపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టీకరించవచ్చునని తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి రేపు ఉదయమే బర్మాకు బయలుదేరుతున్నారు.

ప్రధాని సూచన

తెలంగాణా సమస్యల గురించి కేంద్రానికి పూర్తిగా తెలుసునని, నాటిపట్ల ఎంతో ఆందోళన చెందుతున్నట్లు ప్రధాని శ్రీమతి గాంధి చెప్పారు.

తెలంగాణా వ్యవహారాల పరిష్కారంలో తోడ్పడేందుకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి వెంట ఫైనాన్స్ శాఖ, ప్రణాళికా సంఘాలలోని సీనియర్ అధికారులు కూడా వెళతారని శ్రీమతి గాంధి తెలిపారు.

తెలంగాణా ప్రాంతం విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గైకొన్న చర్యల గురించి ఆమె ప్రస్తావించి, ఈచర్యలు అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరచగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రాష్ట్రాన్ని తిరిగి విభజించడంవల్ల ఎన్నో తీవ్ర పరిణామాలు ఉత్పన్నంకాగలవు గనుక ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలు తమ నిర్మాణాత్మక సహకారాన్ని అందజేయగలరనే ఆశాభావాన్ని శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తంచేశారు.

రెడ్డి ప్రధానికి, ఆపిమ్మట మురార్జీ దేశాయ్‌కి కూడా తెలంగాణా వ్యవహారాలను ... అందుకనే ఈసంవత్సరం

అస్సాం వ్యవస్థపై రాజ్యాంగ బిల్లు

ఈ వారంలోనే తిరిగి లోక్‌సభలో ప్రవేశపెట్టే నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 26: అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో పునఃప్రవేశపెట్టి, దాన్నివెంటనే ఆమోదించేట్లు చూడాలని కేంద్ర మంత్రివర్గం నేడునిర్ణయించింది.

ఈ బిల్లును లోక్‌సభలో సాధ్యమైతే శుక్రవారంగాని, సోమవారంగాని ప్రవేశపెట్టవచ్చు.

నేటిమధ్యాహ్నం అదరా బదరాగా ఏర్పాటైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు. ఈ సమావేశం అరగంటసేపు జరిగింది.

బిల్లు పునఃపరిశీలనకువీలుగా నిబంధనలను రద్దుచేయవలసిందని స్పీకరును కోరడానికై చర్యలు గైకొంటున్నట్లు తెలుస్తున్నది.

తెలంగాణాకు శ్రీ చవన్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 26: తెలంగాణా ప్రజల కోర్కెలు, ఆశలు ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అన్నివిధాలా ప్రయత్నాలు జరుగుతున్నవని, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల వైమనస్యాలను పరిష్కరించి సామరస్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తున్నారని, దేశ వ్యవహారాల మంత్రి శ్రీ చవన్ నేడు రాజ సభలో హామీ ఇచ్చారు.

తెలంగాణాలో తిరుగుబాటు కాంగ్రెసు వర్గాలను కేంద్ర నాయకులు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణను చవన్ ఖండిస్తూ, ఇది తప్పుడు ఆరోపణ అని, దుందుడుకు ఆరోపణ అని అన్నారు.

కేంద్ర నాయకులలో సహా కొందరు కాంగ్రెసు వాదులు ఈ ఆందోళనను రెచ్చగొడుతున్నారని ఆంధ్ర ముఖ్యమంత్రి అన్నట్లు, శ్రీ లోక్‌నాథ్‌మిశ్రా ప్రశ్నించగా, ఇందుకు సమాధానమిస్తూ శ్రీ చవన్ పై ఆరోపణలను ఖండించారు. ఆంధ్ర ముఖ్యమంత్రి ఇటీవల కేంద్ర నాయకులతో చర్చలు జరిపినప్పుడు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిరా అని శ్రీ మిశ్రా ప్రశ్నించారు. ఎవరుకాని కల్లోలాలను రెచ్చగొట్టే ప్రసక్తి లేదని, తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల ప్రజల మనోవేదన అందరికీ తెలిసినదేనని, ఈ చిక్కులను పరిష్కరించడానికి మనం యత్నించాలని శ్రీ చవన్ అన్నారు. ఎక్కడైనా అగ్నికి ఆజ్యం కాగల మాటలు అనకూడదని, వ్యాఖ్యానాలు చేయరాదని ఆయన అన్నారు. ఆంధ్ర ముఖ్యమంత్రిని తాను కలుసుకోలేదని శ్రీ చవన్ అన్నారు.

తెలంగాణా ఆందోళన ఫలితంగా ఆంధ్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి విమానంలో ప్రయాణమైనప్పుడు విమానంలో మామూలుగా ఎక్కే ద్వారం గుండా కాక మరొక ద్వారాన ప్రవేశించవలసి వచ్చిందని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా అన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ మూసివేశారని జంటనగరాల్లో ఒక్కబస్సు కూడా తిరగడంలేదని ఆయన అన్నారు. ప్రాంతీయ సంఘం సిఫార్సులు ముఖ్యమంత్రి అమలు పరిచారని మీకు విశ్వాసం ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.

తెలంగాణా రక్షణలు ఎంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అమలుజరిపినదీ హోమ్‌మంత్రి తెలుసుకున్నారా అని శ్రీ రామిరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణా ప్రజల ఇబ్బందుల గురించి తాను న్యాయనిర్ణేతగా వ్యవహరించడంలేదని, ఆ ప్రాంతంప్రజల ఇబ్బందులను శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వయంగా గుర్తించడం గమనార్హమని అన్నారు.

శ్రీయుతులు ఎస్. వి. భద్రం, ముల్కా గోవిందరెడ్డి, జి. మురహరి, కె. పి. సుబ్రహ్మణ్యమీనన్ శ్రీ రాజనారాయణ ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలంగాణా ప్రజలపట్ల వివక్షతతో వ్యవహరించిన ఆధారాలులేవని హోమ్‌మంత్రి అన్నారు. తెలంగాణా ప్రజలలో తమకు అన్యాయం జరిగిందనే అభిప్రాయం ఉన్నమాట నిజమేనని దీనిని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వయంగా అంగీకరించారని పేర్కొన్నారు. తెలంగాణా ప్రజల ఇబ్బందుల నివారణకు ముఖ్యమంత్రి తీసికొనే చర్యలతో కేంద్రం సహకరించగలదని హోమ్‌మంత్రి హామీ యిచ్చారు.

ప్రధానితో ముఖ్యమంత్రి సంభాషణలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 26: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీకి రాగానే ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకుని తెలంగాణా ఆందోళన ఫలితంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని వివరించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంట రెవిన్యూమంత్రి ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసికున్న చర్యలను అమలు జరిపే పక్షంలో తెలంగాణా ప్రజలలో తమ కోర్కెలు నెరవేర గలవనే ఆశాభావం ఏర్పడగలదని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా ఆందోళన ఫలితంగా రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని చర్చించే నిమిత్తం వెంటనే రావలసిందని ప్రధాని చేసిన సూచన మేరకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వచ్చారు. నిన్న ఉదయం కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కూడా తెలంగాణా పరిస్థితిని పరిశీలించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ వెంకటేశ్వర్లు సుబ్బయ్యలతోపాటు ఆంధ్ర సభ్యులు చాలమంది పరిస్థితి పట్ల ఆందోళన వెలిబుచ్చారు.

తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉండడం ప్రధాన సమస్య. తెలంగాణా సత్వర అభివృద్ధికి అమలు జరుపనున్న కార్యక్రమం గురించి ప్రధానికి ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసికోగలమని, కాని ఇదే సమయంలో కేంద్రంనుండి తగిన సహాయం అవసరమని ముఖ్యమంత్రి కోరినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రాలపై కేంద్రం వైఖరిపట్ల లోక్‌సభలో సభ్యుల విమర్శ

హోమ్‌శాఖ పద్దులపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 26:— హోంమంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై నేడు లోక్‌సభలో జరిగినచర్చలో కేంద్ర—రాష్ట్రాలసంబంధాలు, గవర్నర్ల నియామకం విధానం, అంతర్‌రాష్ట్ర సరిహద్దు వివాదాల పరిష్కారంలో నైతికవిలువల వంటి అంతరంగిక సమస్యలు ప్రముఖస్థానం ఆక్రమించినవి.

లోక్‌సభ నేడు బడ్జెట్ చర్చల ద్వితీయ ఘట్టాన్ని అంటే శాఖలవారీ పద్దుల పరిశీలనను ప్రారంభించింది. ఈ రెండవ ఘట్టం చర్చ నెలరోజులుంటుంది.

కేంద్ర రాష్ట్రాల సంబంధం విషయంలో హోంశాఖ దీన్ని నిర్వహిస్తున్న తీరుపై విమర్శలు, ప్రశంసలు కూడా వినవచ్చాయి. కేంద్రం పటిష్టంగా వుండాలని కాంగ్రెస్ సభ్యులు కోరగా, ఇతరులు కేంద్రం తన అధికారాలను ఎక్కువగా రాష్ట్రాలకు ఇవ్వాలన్నారు.

గవర్నర్ల నియామకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం పొందాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

తెలంగాణా సమస్యకూడా చర్చకు వచ్చింది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య కుదిరిన ఒప్పందంలో హామీలు తెలంగాణా ప్రజలకు వర్తింపచేసేట్లు సత్వర చర్యలు గైకొనాలని సభ్యులు కోరారు.

శ్రీ పి. గంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణావారిని నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఫిర్యాదు ఆను కేంద్రం అలక్ష్యం చేసిందన్నారు.

నేటి చర్చను స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ జె. యం. లోబో ప్రభు ప్రారంభిస్తూ విదేశీ క్రైస్తవ మిషనరీలను దేశంనుంచి బహిష్కరించడాన్ని విమర్శించారు.

డి. యం. కె. సభ్యుడు శ్రీ యస్. కందప్పన్ మాట్లాడుతూ కేంద్రంలో తమిళం వుండాలి లేదా తమిళనాడులో ఇంగ్లీషును వుండనివ్వాలని లేకుంటే రాష్ట్రం విడిపోవలసి వుంటుందని హెచ్చరించారు.

అంతకుముందు సేట్ గోవిందదాస్ ప్రసంగిస్తూ హిందీకి దేశంలో సముచిత స్థానం ఇవ్వాలన్నారు. పిమ్మట డి. యం. కె. సభ్యుడు మాట్లాడుతుండగా ఆంధ్రకు చెందిన శ్రీ తెన్నేటి విశ్వనాథం లేచి శ్రీ కందప్పన్ దక్షిణ భారతానికి అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారన్నారు. తమిళనాడులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చినా అది హిందీని అంగీకరించబోదని స్పష్టం చేయవలసిన పరిస్థితు లేర్పడినవని శ్రీ కందప్పన్ అన్నారు.

నేటి చర్చ శుక్రవారంనాడు తిరిగి కొనసాగుతుంది.

రాష్ట్ర విభజన ఎవరికీ శ్రేయస్కరం కాదు

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వ్యతిరేకత

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26

ప్రత్యేక తెలంగాణా కొరకు సాగుతున్న ఆందోళన వలన ఎవరికీ ఎటువంటి ప్రయోజనం చేకూరదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప అభివర్ణించారు.

ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో శ్రీ నిజలింగప్ప పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశాల ఆంధ్రావని రెండుగా చీలిపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తానని, ఆంధ్రను ముక్కలు చేయడానికి ప్రయత్నించడం అంత అవసరమూ కాదు, తెలివితేటలతో కూడిన పనికాదు అని అన్నారు. ఇంత అందమైన, పరిపూర్ణమైన రాష్ట్రాన్ని తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాలుగా వేరుచేయడానికి జరిపే ప్రయత్నాన్ని నేను ప్రతిఘటిస్తానని ఆయన అన్నారు. ఢిల్లీనుండి బెంగుళూరు వెడుతూ బేగంపేట విమానాశ్రయం వద్ద ఆగి కాంగ్రెస్ అధ్యక్షులు పై విధంగా అన్నారు.

శ్రీ నిజలింగప్ప ఇంకా ఇలా అన్నారు:

"విద్యాభివృద్ధి ఉన్నా తెలంగాణా వెనుకబడి ఉన్నది. ఇది సత్యమే. అంతకన్న ముఖ్యమైనది ఆర్థిక స్థితిగతులు, అభివృద్ధి. ఈ మేరకు తెలంగాణాపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తూ చూపడం అవసరం. తెలంగాణా అభివృద్ధికి ఎంతవరకు సాధ్యమైనా అంతవరకు సహాయం చేసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన ఉన్నది.

వ్యవసాయం, పరిశ్రమలలో తెలంగాణా వెనుకబడి ఉన్నది. పారిశ్రామిక కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్నది. హైదరాబాద్ నగర పారిశ్రామిక ప్రగతి ... తెలంగాణా అభివృద్ధిని నిర్ణయించదు. ప్రస్తుత పరిస్థితే కొనసాగితే పరిశ్రమలకు పెట్టుబడులు కూడా తగ్గవచ్చు. అందువల్ల హైదరాబాద్ నుండి ప్రజలను వెళ్ళగొట్టే, పారిశ్రామిక ప్రగతికి అంతరాయం కలిగించకూడదు."

తెలంగాణా మిగులు నిధులు, కుమార్ లలిత్ నివేదికను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ నిజలింగప్ప మిగులు నిధులు లేనప్పటికీ, తెలంగాణా అభివృద్ధికై ఏరికిదా నిధులను సమకూర్చే బాధ్యత మొత్తం దేశంపైన, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపైన ఉన్నదని అన్నారు.

కొండాలక్ష్మణ్ స్టేట్మెంటు

తెలంగాణాకు ప్రాంతీయ ప్రతిపత్తి

మిగతా—3 వ పేజీలో

శ్రీ రామనవమికి
హృదయపూర్వక
అభినందనలు
ఫొనిషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్
హైదరాబాద్ - సికింద్రాబాద్

తెల్లమచ్చలు
మేము గ్యారంటీ చెప్పుకొని ఎంత లేదు. ఆయుర్వేద మందు "శ్వేత మోచన్" తో రోజులలో రంగును మార్చి కొద్ది రోజులలో తెల్లమచ్చలను తొలగించును. ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డి మందు ఉచితంగా పంపుతాము.
INDRA AYURVED BHAVAN (A),
P O Katrisarai (Gaya)

వంకరమైన పరలకు దోతలను
బోస్ కో
సింథెటిక్ షైటింగ్ దోమ తెరలు
★ ఎక్కువ కాలం మన్నిక
★ తక్కువ ఖరీదు ★ డబ్‌—ల్రైట్
సింథెటిక్ పేపులు
'వివర్' కు ఫర్నిచరుకు
ఇంకను సింథెటిక్ గుడ్డ
తాజీ రేకులు, మెత్తలకు
తయారు చేసేవారు
BOMBAY SYNTHETIC CORPN.,
54 Abdul Rehman St Bombay-3

హిందూస్థాన్ షిప్ యార్డు
లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
గాంధిగ్రామ్ విశాఖపట్టణం—5
ఎం. ఎస్. బ్లాక్ షీట్సు 16 జీ
మరియు 20 జీ అమ్మకము గురించి
టెండర్లు తీసుకొను కడపటి తేదీ 31—3—69 వరకు పొడిగించబడినది.
టెండర్లు 1—4—69 న 3—15 గం. కు తెరవబడును.
ఆర్. పి. చీమా
కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్

ఆంధ్రప్రదేశ్
స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
నోటిఫికేషన్
చిత్తూరులో చిత్తూరు సబ్‌స్టేషన్ వద్ద ఇంటర్ నిర్మాణము టెండరు తీసుకొను కడపటి తేది 26 3 69 నుండి 10 4 69 తేదీ న 3—00 గం. వరకు పొడిగించబడినది. టెండరు ఇతర షరతులలో మార్పులేదు.
(సం) సి. రామచంద్రరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
(సివిల్ అండ్ డిజైన్స్)
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
విద్యుత్ సౌధ, ఖైరతాబాద్
హైదరాబాద్—4
టెలిఫోన్ 34709, 30106—204

కాఫీ బోర్డు
మార్కెటింగ్ డిపార్టుమెంటు
విజయవాడ కాఫీ బోర్డు పూల్ సబ్ డిపో ఆఫీసుకు, గోడవునులు, సేల్సు జరుపుటకు వసతి కావలెను
కాఫీ బోర్డుకు, విజయవాడలో ప్రధానమైన ప్రదేశంలో, 5 గం. ల వరకు లీజు మీద, బిల్డింగు, గోడవును కావలెను. 2 కాపుసి స్థలం వివరములు
(1) కాఫీ స్టోరేజి తగిన పెద్ద రూములతో గోడవును లేదా బిల్డింగు, మొత్తం నేల ఏరియా 1000 చ. మీ. వుండవలెను
(2) 50 చ. మీ. నేల ఏరియాలో ఆఫీసు రూము
(3) శాంపిల్సు బహిరంగ పరచడానికి 75 చ. మీ. నేల ఏరియాగల ఒక హాలు
(4) శాంపిల్సు స్టోరేజికి 30 చ. మీ. నేల ఏరియాగల ఒక రూము
(5) పేముటు జరుపుటకు 150 చ. మీ. ఏరియాగల ఒక హాలు
(6) స్టాఫ్‌కు వారుని నివాసపు యూనిట్లు—మొత్తం నేల ఏరియా 250 చ. మీ. తో
(7) పార్కింగుకు, ఒకేసారి 5 లారీలు ఆన్ లోడ్ చేయుడానికి వీలుగా కాంపౌండులో ఆరుబయలు స్థలము
3 పైన కనిపించిన అవసరములు గల బిల్డింగుల / గోడవునుల యజమానులు బొడ్డింగు అద్దెకు యివ్వదలచిన యెడల లిఖిత పూర్వకంగా, 11—4—69 న 4 గం. వరకు బిల్డింగులు/గోడవునుల ఎగ్జిరా వివరముల తోను, పూర్తి అడ్రెసులతోను, ప్లానుల తోను, డిప్యూటి చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్ (మైసూరురిజియన్) కాఫీ బోర్డు—నం 1 విధానవీధి, బెంగుళూరు—1 అడ్రెసుకు, ఒక కాపీ చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్, కాఫీబోర్డు నం 1 విధానవీధి, బెంగుళూరు 1 కు పంపుతూ తెలియపరచ వలెందిగా కోరడమైనది

శ్రీ సౌమ్యనామ సంవత్సర

చైత్రశుద్ధ నవమి
1969 మార్చి 27 గురువారం
శుద్ధనవమి: రా. 7—35 వరకు
పునర్వసు: రా. 9—03 వరకు
వర్జ్యం: ఉ. 10—19 ము 12—05 వరకు

కావ్య రసానుభూతిలో దివ్య రసానుభూతి

కవిత్వం, చిత్రలేఖనం— మొదలైన వానిలో కూడా రసమున్నది. కాని, ఈ ప్రవృత్తులని యందలి దివ్యశక్తి క్రియా కళావముంలతో అంతర్భాగం కాగలిగినప్పుడే వాటి యథార్థమైన రసం నీ కనుభూతమౌతుంది. కావ్యాదుల రసంలో దివ్యరసానుభూతి పొందుతూ, దివ్యశక్తి క్రియా కళాపమందలి రసానందాన్నిదానిలో కి గుర్తించడం నేర్చుకో.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1969 మార్చి 27, గురువారం

పాకిస్థాన్‌లో సైనిక శాసనం

పాకిస్థాన్‌లోని రాజకీయ నాయకులు తాము అడిగిన షరతులకు పెక్కింటికి ప్రెసిడెంట్ అయూబ్ ఖానును తప్పనిసరిగా ఒప్పుకొనేటట్లుగా చేసి, అతనిపైన విజయం సాధించినట్లుగానే సంతోషించారు. కాని, తన ఓటమి నిశ్చయమే అయినా, రాజకీయనాయకులకు విజయం దక్కనీయ దలచుకోలేదు ప్రెసిడెంటు అయూబ్. అందుచేతనే కట్టకడకు తాను అధికారం నుంచి తప్పుకుంటూ సర్వాధికారాలనూ సైన్యాధ్యక్షుని చేతికి అప్పగించి వెడలిపోయినాడు.

సైన్యాధ్యక్షుడు సర్వాధికారమూ స్వీకరించడ మంటే సైనిక శాసనం పాకిస్థాన్ అంతటా ప్రవర్తిల్లడ మన్నమాట. దాని ప్రచండ పరిపాలనలో రాజకీయ నాయకులు నోరు మెదపడానికి వీలులేదు. ఎట్టి అల్లరులైనా సైనిక చర్యలచే తీవ్రముగా అణచివేయ బడుతాయి. సైనిక,నావిక,వైమానికదళాలుమూడింటి అండదండలతోనూ సర్వసేనాని జనరల్ యాహ్యా ఖాన్ దీనికి పరంబంధించిన నిర్ణయాలను తక్షణమే గైకొన్నాడు. రాజకీయ నాయకులు దిగ్భ్రాంతులై, ప్రాణప్పుడీ ఈ ఆకస్మిక పరిణామాన్ని గ్రుడ్డప్పగించి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.

లోగడ పది సంవత్సరాల క్రిందట ఒకసారి జనరల్ ఆయూబ్ ఖాన్ అప్పటి రాజకీయ నాయకులకు ఇలాగే దిగ్భ్రాంతిని కల్పించడం జరిగింది. అయితే, సైనికశాసనప్రవర్త కుడుగా జనరల్ ఆయూబ్‌ఖానే సర్వాధికారాలూ చలాయించిన పరిస్థితి అది. ఇప్పు డాతని దశ మళ్ళిపోయిన హేతువుచేత, తానే వెనుకటి నాటకాన్ని మరల ఆడేటందుకు వీలు లేదు. ఈ పాత్రను నిర్వహించ వలసినవా డిప్పుడు జనరల్ యాహ్యా ఖాన్.

ఏదేశంలో నైనా అచటి రాజ్యాంగ చట్టాన్ని సైన్యం మన్నించి, తదనుగుణంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి విధేయమై వుండ నేర్చినప్పుడేఅరాజ్యాంగ చట్ట మర్యాదలు సక్రమంగా కొనసాగుతాయి. రాజకీయ నాయకుల ఆటలు సాగేది సైన్యం ఈ సంయమనాన్ని అవలంబించినప్పుడే. సైన్యం మద్దతు లేనిదే ఏ రాజకీయ నాయకులూ ఏమీ చెయ్యలేరు. ప్రజా ప్రతినిధి ప్రభుత్వపు అధిక్యతను సైన్యం గుర్తించి, దానిని బల పరుస్తూ, దానికి విధేయమై వుండ నేర్చినంతకాలం ప్రజాస్వామ్య దేశాలలో ప్రజా ప్రభుత్వాలు నిరుపద్రవంగానే కొనసాగుతాయి. అయితే ఒక్కొక్కప్పుడు ప్రజా ప్రభుత్వాలనబడేవిపైతం పెడమార్గాలు త్రొక్కి విపరీత పరిస్థితులను కల్పించడం ద్వారా సైన్యాన్ని కవ్వించి, తన్మూలంగా దాని సంయమ భంగానికి పరోక్షంగా దోహదం చేయుడం కూడ కద్దు.

పాకిస్థాన్‌లో యిప్పు డేర్పడిన సైనిక పరిపాలన ఎంతకాలం సాగుతుందో ఎవ్వరూ చెప్పలేరు. సైనిక శాసనం ప్రవేశపెట్టబడక పూర్వం రాజకీయ నాయకులు ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌తో బేరాలాడి వయోజను లెల్లరకూ వోటింగు హక్కుతో ప్రత్యక్ష ఎన్నికలు జరిగేటందుకూ, శాసనసభలకు బాధ్యత వహించే [illegible]మంత్రివర్గాలతో ఫెడరల్ రాజ్యాంగ పద్ధతి ఏర్పడేటందుకూ చేసుకున్న ఒప్పందాల గతి ఇకమీద ఏమి కానున్నదో చెప్పడం కష్టం. 'సహేంద్ర తక్షకాయ స్వాహా' అన్నట్లు వెను కటి రాజ్యాంగమూ, రాజ్యాధినేతలా సమస్తమూ సైనిక శాసనానికి బలి య్యాపోక తప్పని పరిస్థితిలో ముందు ఏమి జరుగనున్నదీ అంచనా కట్టి చెప్పడం ఎలాగు ?

అధికారం జనరల్ యాహ్యాఖాన్‌కు అప్పగించి, తాను వైదొలగే ముందు ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ పాకిస్థాన్ ప్రజలను ఉద్దేశించి చేసిన తుది రేడియో ప్రసంగంలో, కొన్ని ప్రతిపక్షాలవారు దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చి దుర్బలమైన కేంద్ర ప్రభుత్వ స్థాపనకై పట్టుదల చూపిన విషయం ప్రస్తావించారు. దుర్బలమైన కేంద్ర ప్రభుత్వస్థాపన పాకిస్థాన్ ఉనికికే ముప్పు తెచ్చిపెట్ట గలదు. గనుక, అట్టిదాని కెన్నటికి ఒప్పుకోడానికి వీలులేదని ఉద్ఘాటించారు. రాజకీయ నాయకులతో తా నదివరకు చేసుకున్న ఒప్పందం ప్రకారం నేషనల్ అసెంబ్లీని సమావేశ పరచడం జరిగేయెడల, అరాజకం దేశంలో చెలరేగుతున్న ఇప్పటి పరిస్థితులలో రక్తపాతం జరగడం నిశ్చయం కనుక, సైన్యాధ్యక్షుని చేతికి అధికార మప్పగించి తాను వైదొలగడమే తప్పనిసరియైన కృత్యమని ఆయన వక్కాణించడం ముఖ్యంగా గమనించ తగినది.

ప్రెసిడెంట్ ఆయూబ్ గైకొన్న యీ చర్య ఫలితంగా పాకిస్థాన్‌లో నేడు పది సంవత్సరాల క్రిందటి చరిత్ర పునరావృత్తమవుతూవున్నది. ఏది ఎలా వున్నా, దేశంలో శాంతి భద్రతలు నెలకొనచేయుడం ఈ సైనిక ప్రభుత్వపు తొలి కర్తవ్యం. కాగలదనేమాట నిశ్చయం. దిగ్భ్రాంతులైన రాజకీయనాయకులు తల తడవి చూచుకొని, తీవ్ర ధోరణులు మాని ఇకమీద కొంత సౌమ్య పద్ధతిలో ఆలోచనలను జరిపితే జరుపవచ్చు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య నిష్ఠమైన రాజ్యాంగ ప్రతిష్ఠాపన ప్రయత్నం తిరిగి ఒక విషమ ఘట్టంలో పడింది.

బెంగాల్‌లో కాంగ్రెస్ పునరుజ్జీవన సంఘం రద్దు

కలకత్తా, మార్చి 26: పశ్చిమ బెంగాల్‌లో ఇటీవలి మధ్యంతర ఎన్నికలలో ఘోర పరాజయం పొందిన కాంగ్రెస్ పునరుజ్జీవింపచేయడానికై తగు మార్గాలు అన్వేషించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్‌లోని ఏడుగురు ప్రముఖ నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీని నిన్న రద్దు చేశారు.

పార్టీ పునరుజ్జీవనానికి గైకొన వలసిన చర్యలను పరిశీలించే నిమిత్తం ఒక అడ్—హాక్ కమిటీ ఏర్పాటుచేసే విషయంపై అగ్రనాయకుల మధ్య విభేదాలు తలయెత్తడమే ఈ కమిటీ రద్దుకు దారితీసినట్లు తెలుస్తున్నది.

కమిటీలో నాల్గుగురు సభ్యులు అడ్—హాక్ కమిటీ ఏర్పాటును బలపరచగా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పి. సి. చుందర్ తీవ్రంగా వ్యతిరేకించినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఎన్నికలలో పరాజయానికి పి. సి. సి. పై బాధ్యత మోపడానికి వీలులేదని డాక్టర్ పి. సి. చుందర్ వాదం.

పునరుజ్జీవన చర్యల పేరుతో పై కమిటీ నాయకులు సంస్థను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు కూడా.

ఎన్నికలకు ముందు మంత్రి పదవులు, పార్టీ నాయకత్వాన్ని నిర్వహించిన వారంతా నెరుకకు తప్పుకొని పి. సి. సి. నాయకత్వాన్ని కొత్తవారికి అప్పగించాలని డాక్టర్ పి. సి. చుందర్ ప్రతిపాదించారట. మార్చి 7 న చేసిన ఏర్పాటు చేయబడిన ఈ కమిటీలో అతుల్య ఘోష్, పి. సి. సేన్, సిద్ధార్థ శంకర్‌రే, తరుణకాంతిఘోష్, సేరేంద్రమిశ్రా, విజయసింగ్ నహార్‌లతోపాటు డాక్టర్ పి. సి. చుందర్ కూడా ఒక సభ్యుడు. ఈ కమిటీ సమావేశం దేనికీ కూడా అతుల్యఘోష్ హాజరు కాలేదు.

విజయవాడలో గీతామందిరం

తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ అప్పారావు ప్రకటన

విజయవాడ, మార్చి 26: కృష్ణానది ఒడ్డున, బ్యారేజివద్ద తిరుమల తిరుపతి దేవస్థానం "గీతా మందిరాన్ని" త్వరలో నిర్మిస్తున్నది.

దుర్గా స్థాన ఘట్టంవద్ద ఇందు నిమిత్తం 1,268 చ. గజాల స్థలాన్ని సేకరించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ పి. ఎన్. అప్పారావు నేటి ఉదయం ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ, రు. 2,00,000 ల ఖర్చుతో రెండు అంతస్థుల భవనాన్ని నిర్మించబడబోయే మనీ సమాచార కేంద్రం, సత్రం, గీతా మందిరం ఆకృతుల ఉపయోగానికి రెండు గదులు నిర్మిస్తామని ఆయన చెప్పారు.

స్థానిక సలహాసంఘం చైర్మన్ శ్రీ ధారా సత్యనారాయణతో కలసి, శ్రీ అప్పారావు పై స్థలాన్ని నిన్న చూశారు. డాక్టర్ కె. ఎల్. రావు ఇందు నిమిత్తం ఎంతో సహాయం చేశారని ఆయన చెప్పారు.

3వేల గజాలుగల స్థలం ఏదైనా దాతలు ఇస్తే "కళ్యాణ మండపం" రు. 1,00,000 ల ఖర్చుతో నిర్మిస్తామని ఆయన చెప్పారు. వచ్చే నెలలో గీతామందిరం నిర్మాణం ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేస్తారు.

లారీ ప్రమాదంలో ఇదరు దుర్మరణం

10 మందికి గాయాలు

సత్తెనపల్లి, మార్చి 26: గుంటూరు నుండి పల్నాడు వెళ్తుతున్న ఒక లారీ మార్చి 24వ తేదీ ఉదయం రాజుపాలెం సమీపంలో ముందుచక్రం టైరు బద్దలైన కారణంగా రోడ్డు ప్రక్కనున్న చెట్టుకు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ప్రయాణం చేస్తున్న 12 మందిలోనూ చిత్తూరు వెంకటేశ్వర్లు (20), దాసరి కోటయ్య (50) అనేఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మిగిలిన పదిమంది ప్రయాణికులకు, లారీ డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలు తగిలాయి. దెబ్బలు తగిలిన వారిని గుంటూరు తీసుకు వెళ్ళారు. రాజుపాలెం పోలీసు వారు ఈ కేసును గురించి దర్యాప్తు చేస్తున్నారు. (సు. వి.)

సహాయంకోరే రాష్ట్రాలపట్ల కేంద్రం సానుభూతి

లోకసభలో శ్రీమతి గాంధీ హామీ

న్యూఢిల్లీ, మార్చి 26: నాల్గవ ప్రణాళికలో ఎక్కువ కేటాయింపులు కావాలని కోరే రాష్ట్రాల సమస్యలు నిజమైనవి కావడంవల్ల వాటిపట్ల కేంద్రానికిపూర్తి సానుభూతి ఉన్నది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోకసభలో హామీ ఇచ్చారు.

కొన్ని అనుబంధప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి, వనరులు పరిమితంగా వుండడమే ప్రధాన సమస్య అని అన్నారు. ఈ విషయం అన్నింటిగురించి వచ్చే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చర్చిస్తారని కూడా ప్రధాని చెప్పారు.

రాష్ట్రాల ప్రణాళికలపై ప్రవేశపెట్టిన ఆక్షేపణపట్ల అన్ని రాష్ట్రాలు తమ విచారాని వెలిబుచ్చాయని విదేశీవాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఇంతకు ముందు శ్రీ శారదానంద్ ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

ప్రాంతీయ అసమానత్వం, కేంద్రం సహాయం వంటి కొన్ని రాష్ట్రాల ప్రత్యేక సమస్యలను గురించి సభ సుమారు అరగంటకు పైగా చర్చించింది.

అస్సాం, ఒరిస్సా, కేరళ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్‌లతోపాటు తమతమ రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించాలని కొంతమంది సభ్యులు ఈ సందర్భంలో కోరారు.

తూర్పు ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీశివనారాయణ్ ప్రస్తావించారు.

శ్రీమతి గాంధి సమాధానమిస్తూ ఈ ప్రాంతాలపట్ల మరి కొంత శ్రద్ధ చూపించాలనికం గీకరించారు. కొన్ని ప్రాంతాలు శీఘ్రగతిని అభివృద్ధి సాధించడానికి చారిత్రాత్మకమైన కారణాలున్నాయని అయితే గతంలో అభివృద్ధి చూపించిన రాష్ట్రాలకు మరింత సహాయం చేయాలని ప్రధాని అన్నారు. ప్రాంతీయ అసమానత్వాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందని కూడా ఆమె అన్నారు.

శ్రీ సీతారామ కళ్యాణంపై ఆకాశవాణి ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం

విజయవాడ, మార్చి 26: భద్రాచలంలో రేపు జరిగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని విజయవాడ ఆకాశవాణి కేంద్రం వారు మార్చి 27వ తేదీ ఉదయం గం. 10—30 లకు ప్రసారం చేస్తారు. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ, శ్రీ కందుకూరి రామభద్రరావు ఈ వ్యాఖ్యానాన్ని చేస్తారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ కేంద్రం నుండి కూడా ప్రసారమవుతుంది.

చిత్రజగత్తు

'ఏమిటి....ఎద్దుబండిలో రాజధానికి వెడుతున్నారు?'

'ప్రస్తుత వాతావరణంలో ఇదొక్కటే సురక్షితమైన వాహనంగా కన్పిస్తుంది.'

శ్రీరామనవమి

శ్రీ బారాల నరసింహమూర్తి

"మన శ్శిలాయా తిలకే
గండే పార్శ్వే వినేశితః
త్వయా ప్రణష్టే తిలకే
తం కిల స్మర్తు మర్హసి."

సీతా! నీ నుదిటిమీద కుంకుమము చెరిగి పోయినది అనుచు, శ్రీరామచంద్రుడుకుంకుమ రాళ్ళను నూరి సీత నుదిటిపై బొట్టుపెట్టెను. సీతారాముల దివ్యజీవితమందలి ఈ మధుర ఘట్టము భద్రాచల క్షేత్రమునకునున్న పర్ణశాల యందు జరిగెను.

శ్రీ సీతారామలక్ష్మణులు తండ్రిమాట నిలబెట్టుటకు అరణ్యములకు వచ్చి, అగస్త్య మహర్షిని దర్శించి, భద్రాచల ప్రాంతమందలి పర్ణశాల యందు కొంతకాలము గడిపిరి. పర్ణశాలను స్వయముగా శ్రీరామలక్ష్మణులు స్వహస్తములతో నిర్మించుకొనిరి.

"స తం దృష్ట్వా కృతం సౌమ్య
ఆశ్రమం సహసీతయా
రాఘవః పర్ణశాలాయాం
హర్షమాహారయ ద్యుతిః."

పర్ణశాల నిర్మాణమున తోడ్పడిన లక్ష్మణునిది యని గాఢాలింగనమొనర్చుకొని శ్రీరామచంద్రుడు సౌమిత్రి! ఈ మహత్తర మహాకార్యమున అలిగిన మాత్రపు మహాకృతి నీ కొరకున్న దనెను. ఈ దివ్య సంఘటన జరిగినది మన భద్రాచల ప్రాంతమునందున్న పర్ణశాల యందు.

వ్యభిచారిణి యయిన శూర్పణఖ పరాభవింపబడి సోదరుడును రావణచక్రవర్తికిఫిర్యాదు చేయగా, కన్యతీర్పుకొను నెపమున అపహృత్తి ధరియున్న మారీచ మిత్రుని పర్ణశాలకు వచ్చి ఆలూనాడు వాని సహాయమర్థించెను.

"రామో విగ్రహవాన్ ధర్మ
స్సాధు స్సత్య పరాక్రమః
రాజా సర్వస్య లోకస్య......"

శ్రీరామచంద్రుడు పరమ సాధువు. ధర్మము యొక్క ప్రతిరూపమే శ్రీరాముడు. సత్యమే ఆయన పరాక్రమము. అట్టి శ్రీరామచంద్రునకు నీవు అపకారము తలపెట్టవద్దు—అని మారీచ రాక్షసమహర్షి రావణ చక్రవర్తికిహిత బోధ చేసిన ప్రదేశము మన భద్రాచలప్రాంతము.

శ్రీ రామలక్ష్మణులు పర్ణశాలయందులేని సమయమున రావణ రాక్షస చక్రవర్తి సీతాదేవిని సహరించుకొనిపోగా 'క్వ సీతేతి నిరీక్షన్ వైద్రూప్య సంభ్రాన్త యానృశా' శ్రీరాముడు అడవులన్ని తెల్ల గుంపులు చూసి సీత ఎచట ఉన్నదని? అని కన్నీరు నిండిన కన్నులతో అడిగెను, అప్పుడు

"ఏవముక్తా నరేంద్రేణ
తే మృగాస్సహ సోత్థితాః
దక్షిణాభిముఖా, సర్వే
దర్శయంతో నభస్థలమ్. "

శ్రీరామచంద్రుడు ప్రశ్నించిన వెంటనే పడుకొని యున్న మృగములన్నియు వెంటనే లేచి, ఆకాశమువైపు నాలకించి దక్షిణదిశగ పరుగెత్తినవి. ఈ మహత్తర సంఘటన జరిగినది మన భద్రాచల ప్రాంతమునందే.

శ్రీ సీతారాముల దివ్య జీవిత విశేషము లనేకము సంఘటిల్లిన పవిత్ర ప్రదేశము, మన భద్రాచల క్షేత్ర సమీపమునందున్న పర్ణశాల పుణ్యస్థలము. అట్టి భద్రాచల క్షేత్రమున చైత్ర శుద్ధ నవమీ పునర్వసు నక్షత్రయుక్త శుభ ముహూర్తమున కంచర్ల గోపన్న యను నామాంతరముగల రామదాసుగారు నిర్మించిన దేవాలయ కళ్యాణమంటపమున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము జరుగుచున్నది.

"ఇయం సీతా మమ సుతా
సహధర్మ చరీతవ......
పాణిం గృహ్ణీష్వ పాణినా."

అనుచు జనక చక్రవర్తి సీతారాముల కళ్యాణ మొనర్చెను. నీవు జరుపు ధర్మాచరణ కార్యరంగమున సీత సహధర్మచారిణియై నీతో సహకరించును—అని జనక చక్రవర్తి చెప్పెను.

'సీ సహజంబు సాత్వికము' అని గోపన్న (రామదాసు)గారు తన శతకమున చెప్పెను. సీతాదేవికూడాపరమసాత్వికురాలు. లంకయందు రాక్షస స్త్రీలు సీతాదేవినిఅనేక బాధలు పెట్టిరి. ఆంజనేయస్వామి కసిదీర వారిని కొట్టెదనని సీతతో అనగా, ఈ రాక్షసస్త్రీలు ఎంత దుర్మార్గులయినప్పటికీ వీరిని దయ తలచి విడిచిపెట్టుమని కోరినది. అపుడు ఆంజనేయస్వామి సీతాదేవిని చూసి—

"యుక్తా రామస్య భవతీ
ధర్మపత్నీ యశస్వినీ......"

ధర్మాత్ముడయిన శ్రీరామచంద్రుడు పరమ సాత్వికుడు, ధర్మపత్నివైన నీవు కూడా పరమ సాత్వికురాలవు—అనుచు సీతాదేవి యొక్క సహధర్మ చారిత్ర్యమును ప్రశంసించెను.

ఇట్టి పురాణ దంపతులయిన సీతారాములు భద్రాచల క్షేత్రమున వెలసి, ఈ నాటికిని భక్తులను కాపాడుచున్నారు. ఒకనాడు ఆది శంకరాచార్యులవారు భద్రాచల క్షేత్రమును దర్శించి సీతారాముల నిట్లు స్తోత్ర మొనర్చెను:

"వామాంక స్థిత జానకీ పరిలసత్కోదండ దండాంకరే
చక్రం చోర్ధ్వకరేణ బాహుయుగళే శంఖం శరం దక్షిణే
బిభ్రాణం జలజాతపత్రనయనంభద్రాద్రి మూర్ధ్ని స్థితం
కేయూరాది విభూషితం రఘుపతిం సౌమిత్రి యుక్తంభజే."

శరశరాసనములను భద్రాచల రాముడు ధరించి యుండును. కోదండపాణియైన శ్రీరామవిగ్రహం మన కెచట కూడా గోచరించదు. బలహీనులకు, సన్మార్గులకు భగవంతు డొసగు రక్షణ చిహ్నములు శరశరాసనములు.

"......స్త్రియో ధార్యతే నా సో
ఆర్త శబ్దో భవే దితి."

ఆర్తనాదములు ఎచట వినబడరాదని ప్రజలను పాలించు పాలకులు శరచాపములు ధరించెదరని శ్రీరామచంద్రుడు సీతతో అనెను.

"తదవశ్యం మయాకార్యం
ఋషీణాం పరిపాలనమ్......"

అందువలన దుర్మార్గుల వలన ఎల్లప్పుడు బాధింపబడుచున్న మహర్షులను రక్షించుటకు ఈ ధనస్సును, అంబులను ధరిస్తున్నాను—అని భద్రాచల ప్రాంతమయిన జనస్థానమునప్రవేశించునపుడు శ్రీరామచంద్రుడు సీతాదేవితో చెప్పెను. బలహీనులకు, ఆర్తులకు రక్షణకల్పించడమే రామరాజ్య విశిష్టత. రామరాజ్య కాలమున ఒక పరివ్రాజకుడు తన మునోకడానిని చావనేరదనా శునకము ఫిర్యాదొనర్చి న్యాయము పొందెను.

అవతార పురుషుడయిన శ్రీరామచంద్రుడు మానవత్వమును పరిపూర్ణ మొనర్చుటయే ఆ మహనీయుని లక్ష్యము. శ్రీరామచంద్రుని ఆచరణపూర్వకముగ ధర్మోపదేశ మొసంగుట ఆ మహనీయుని విశిష్టత. ఆయన జీవితమందలి అనేక క్లిష్టఘట్టములలో శ్రీరాముని ధర్మాచరణ గోచరించును.

"స విజయంతే రామస్య
తజతస్యమహాత్మనః
సర్వలోకాతి గస్యేవ
లక్ష్యతే చిత్త విక్రియా"

రాజ్యమును పరిత్యజించి అడవికి పోవునపుడు ఆపేక్ష గల శ్రీరామచంద్రుని ముఖమునందున చిత్తవికారము గోచరించ లేదు. ప్రియాప్రియములను సమానముగ భావించు పరమ యోగి వలె శ్రీరామచంద్రుడు పౌరులకు కనిపించెను.

అరణ్యవాసమునకు పోవుచున్న శ్రీరామచంద్రుని దైనిక చర్యలను స్మరించుచు ప్రజలు ఇట్లు విలపించిరి.

"న కృద్ధ్యత్యభిశప్తోపి
క్రోధనీయాని వర్జయన్
క్రుద్ధాన్ ప్రసాదయన్ సర్వాన్......"

పరుషముగ మాటలాడినను శ్రీరాముడు కోపపడడు. కోపమునకు హేతువులగు పనులను రాముడు చేయడు. కోపస్వభావము కలవారి నందరను శ్రీరామచంద్రుడు సమాధాన పరచును—అని ప్రజలు అరణ్యమునకు పోవుచున్న శ్రీరామచంద్రుని చూచి దుఃఖించిరి.

అరణ్యవాసానంతరము శ్రీరామచంద్రుడు శృంగిబేరపురమున అగ్ని, ఆంజనేయుని సోదరుడయిన భరతునివద్దకు సందేశహరిగ పంపెను. కారణము తాను భరతుని కోసల సామ్రాజ్యమునకు చక్రవర్తిగ నియమింప తలచి యున్నందున భరతుడు అందులకు అంగీకరించుమానసిక స్థితియందున్నాడో లేదో గ్రహించిరమ్మని శ్రీరామచంద్రుడు ఆంజనేయుని పంపెను.

"సంగత్యా భరత శ్రీమాన్
రాజ్యార్థీ చేత్స్వయం భవేత్......"

నేను భరతునికి పట్టాభిషేకం చేసెదను. భరతు డిందుల కంగీకరించునో లేదో ముందుగ గ్రహించిరమ్మని శ్రీరాముడు ఆంజనేయుని పంపెను. దీనివలన శ్రీరామచంద్రునకు రాజ్యకాంక్ష నీ మాత్రము లేదని తెలియుచున్నది.

ఒకానొక సందర్భమున త్రిజట యను సామాన్య బ్రాహ్మణుని శ్రీరామచంద్రుడంతటి మహనీయుడు తనను క్షమింపు కోరెను. శ్రీరాముడు అరణ్యవాసమునకు పోబోవుచుతనస్వార్జిత ధనమునంతయు దానధర్మము లొనర్చెను. బ్రాహ్మణవృత్తి యందున్నందున మిక్కిలి దీన మయిన దారిద్ర్య బాధననుభవించుచున్న త్రిజట యను బ్రాహ్మణోత్తముడు భార్యచే ప్రేరేపింపబడి శ్రీరాముని యాచించపోయెను. అన్ని ధనరాసులు పంచుకొనినందున శ్రీరాముడు నవ్వుచు గోవులమందలు మాత్రము పరలనూ శీఘ్రమున విసిరి యున్నది. నీ చేతిదండమువిసిరి వేయుము. నీ కర్రపడినంతమేరకు నుండు గోవులమందలను తోలుకొని పొమ్మని శ్రీరామచంద్రుడు అనెను. బ్రహ్మతేజోసంపన్నుడయిన త్రిజటువిసిరివేసిన కర్రపడిన్నే దూరమున నున్న సరయూనదీతీరమందలి అసంఖ్యకమగు దాటి వ్యవస్థితమహాధేనువుల మధ్య పడెను.అవేరమున్నగో, న్వరిత మందలను శ్రీరామచంద్రుడు త్రిజటునకు దానమొసంగెను.

"అవాప వ తతో రామ
తం గార్గ్య మని సంతర్పయన్
మన్యుర్నఖలు కర్తవ్యః
పరిహాసో హ్యయం మమ."

నీ యందలి సత్య బలమును గ్రహించుటకై పరిహాసముగ అన్న మాటలకు త్రిజటమహర్షి కోపపడవలదు—అని శ్రీరామచంద్రుడు సవినయముగ కోరెను.

వానర సైన్యములు యుద్ధమునకు సన్నద్ధమై సముద్రతీరమున విడిసియుండగా రావణ చక్రవర్తి కార్యాలుడను గూఢచారుని వానర సైన్య రహస్యములను గ్రహించుటకు పంపెను. వానర వీరులు శార్దూలుని బంధించి, నానా హింసలు పెట్టి వధింప బూనిరి. శార్దూలుడు బిగ్గరగా ఏడ్చుచు, రామా! రక్షింపుము, రక్షింపుము—అని ఆర్తనాదమొనర్చెను. 'రామ' వేల పవిత్రనామో జీవనామతి యుక్తముచుసా' శ్రీరాముడు దయతో వచ్చిరక్షింపుచున్న వానర వీరుల నన్ను గుంపులు తుంపులుగ నరికియుండెదరి యని గూఢచారులు చెప్పిరి. కనుక వాని పురాణ మొదలగు రాక్షసకుండిన యా ఆ గూఢచారులు—అని శార్దూలుడు రావణచక్రవర్తి చెప్పెను.

శ్రీరామచంద్రుని శీలసంపద ఆయన ప్రత్యర్థులను గూడ ఆకర్షించి వారిచే శ్లాఘింపబడునట్లు చేసెను.

"సహి మానుష మాత్రోసి
రాఘవ త్తవ విక్రమః......"

శ్రీరాముడు కేవలము మనుష్య మాత్రుడు కాదని రావణుని తాతగారయిన మాల్యవంతుడు రావణ చక్రవర్తికి బోధించెను.

"సర్వలోకేశ్వర స్సాక్షాత్
లోకానాం హిత కామ్యయా......"

ధర్మ యుతు రావణుని వధించిన శ్రీరాముని దూషించుటకు బదులుగ మండోదరి శ్రీరామచంద్రుడు లోక కళ్యాణమును కోరు సర్వలోకేశ్వరుడు—అని శ్రీరాముని స్తుతించెను.

శ్రీరాముని ద్వేషించిన రావణరాక్షసేశ్వరుడు కూడ అంత్యకాలమున శ్రీరాముని మాహాత్మ్యమును గ్రహించెను.

"తం మన్యే రాఘవం వీరం
నారాయణ మనామయం......"

శ్రీరాముడు కేవలము భగవత్స్వరూపుడనియేది చెప్పనని రావణచక్రవర్తి అంగీకరించెను.

ఇట్టి పరమ పురుషుని నామమహిమను రామదాసుగారు గోపన్న (రామదాసు) గారు ఇట్లు వివరించిరి:

'రా' కలుగుచుండెను, అయిపంజ్ మహిమ బాధపోయిన
ప్ర కవాటమంతట గీర్వాణ మాయాభాషు'
రామ కొనియాడు చేయుచున్నారు పోరుటెట్టుచు
కొని సంగితో కలసిత పాపయున్న పరిశుద్ధ మొనర్చును. నానార అవతారములతో
దేనిచుట్టు తొలగించు జీవులకు పాపము కలయుటయు పరించి
తోలిగించనలేదు.

శ్రీరామనవమి పర్వదినమున యావత్తు భారతావని యందు ప్రాంతీయ భేదములు విస్మరించి, భద్రాచల శ్రీ సీతారాముల దివ్య నామ స్మరణగావించి, వారి జీవితపూర్ణముని పవిత్రచర్యల పురుషార్థములను పొందుదురు గాక.

ఓం. తత్. సత్. శాంతి:

మానవ దుఃఖోపశమనానికి శ్రీరామ స్మరణమే శరణ్యం

—శ్రీ స్వామి కేశవయ్యజీ

మద్రాసు, మార్చి 26 : మద్రాసు శివాజీనగర్‌లోని శ్రీ సాయి నిలయంలో శ్రీ సాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యాన మార్చి 27 న జరిగే శ్రీరామనవమి మహోత్సవ సందర్భంగా సమాజ వ్యవస్థాపకులు,అధ్యక్షులు శ్రీ స్వామి కేశవయ్యజీ ఈ క్రింది సందేశం ఇస్తున్నారు:

"ఈ పవిత్రమైన దినమున మనము భగవదవతారమగు శ్రీరాముని జన్మదినము జరుపుకొనుచున్నాము. ధర్మము నశించి, అధర్మము వృద్ధియగుచున్న సమయమున భగవంతుడు ధర్మ సంస్థాపనమునకై యవతారము నెత్తును. రామాయణపు పుటలలో భక్తిలో కాపాడబడినదియును, నిత్యం సందేశము నందించు నదియును నగు శ్రీరాముని జీవిత చరిత్రమును మన మందరము చదివి అర్థము చేసుకొనవలసి యున్నది. శ్రీరామ నవమి కేవలము శ్రీరాముడు భూమిపైన అవతరించి నందులకు మనము సంతోషముతో గడుపు సమయము మాత్రమే కాదు, మన నిత్య జీవితమున మార్గదర్శకము లైనవియును, శ్రీరాముని జీవితములో నడిగియున్న ముఖ్య ఘట్టములను జ్ఞాపకము చేసుకొనవలసినప్పుడి. జీవితమునందు దుఃఖములోను, విచారము లోను మునిగియున్నవారికి శ్రీరాముని తలంపులు, భావనలు, సుఖమును, దుఃఖోపశమనమును గావించును.

నైతిక, ఆధ్యాత్మిక పాఠములకు రామాయణము ఒక తరుగని నిధి. అది అన్ని దేశముల వారికిని, అన్ని కాలముల వారికిని సంబంధించిన అంతర్జాతీయ శాస్త్రము. రామాయణము అనంతమైన సముద్రము వంటిది. అందరును దానిలో మునిగి అమూల్యము లైన భక్తి జ్ఞానములను మణులను తీసుకొన వచ్చును. లౌకిక వస్తుసేకరణము వలన మానవుని అవసరము లన్నియును తీరవు. మానవుడు చిట్టచివరి విశ్లేషణమున నైతిక, ఆధ్యాత్మిక జీవి. నైతిక, ఆధ్యాత్మిక సంతృప్తి లేనిదే అతని జీవితము అసంపూర్ణముగా నుండును. రామాయణాది పుణ్య గ్రంథములలో బోధింపబడిన సుగుణములకు, విలువలకు మానవుడు దూరముగా నున్నాడు. ఆ విధముగా నుండుటయే అతని విచారములకు, బాధలకు మూలకారణము. మనము శ్రీరాముని జీవితమును, దాని ప్రాధాన్యతను జ్ఞప్తికి తెచ్చుకొనవలెను. ఆ రీతిగా చేయుటవలన పోగొట్టుకొనిన మన జీవితపు విలువలను తిరిగి పొందవచ్చును. నైతిక సంపద్ శము, ప్రవర్తనా నియమావళి యనునవి రాముని జీవితములో దాగియున్న ముఖ్య సుగుణములు. కావుననే అతడు ఆదర్శ పాలకునిగను, ఆదర్శ పుత్రునిగను, ఆదర్శ సోదరునిగను, ఆదర్శ పతిగను వాసికెక్కినాడు. అట్టి సుగుణముల ఆవశ్యకత మనకెంతయో నున్నది. రాము డాచరణలో నుంచిన సహనము, త్యాగము, విశ్వ ప్రేమలయొక్క విలువలు అన్ని కాలములకు చెందిన వారికిని ఆచరణయోగ్యములై వున్నవి. మన సమకాలిక ప్రపంచమున పరుదుగా నున్న పవిత్యాగము, ధైర్యము, సేవ, బ్రహ్మచర్యము మొదలగు సుగుణములన్నియు బోధింపబడినవి. అందరికీ ఆదర్శప్రాయుడు వేదోక్తముగ జీవించిన యుగపురుషుడు, దివ్యమానవుడు శ్రీరాముడు. శ్రీరాముడు తన జీవితములో నాచరించినాడు.

శ్రీ సాయిబాబావారు రామాయణపు యొక్క నైతిక, ఆధ్యాత్మిక విలువలను గుర్తించినారు. నేటి మానవుని నిత్య జీవనమున ఉపయోగము నెరింగినారు. కావుననే వారిని ఆచరింపుడని భక్తుల కందించి నారు. ఈ యుద్దేశ్యముతోనే బాబావారు షిరిడీలో ప్రతి సంవత్సరము శ్రీరామనవమి యుత్సవమును జరుపుచుండెడివారు. దానిలో నన్నివ తముల హిందువారును పాల్గొనుచుండిరి. శ్రీ సాయిబాబా అట్లు జరుపుట భగవంతుని సర్వ సాధారణత్వమును భక్తులకు తెలుపుటకే. బాబావారు భక్తులకు, మనము పూజించు దైవమునకు పెట్టుకొను పేర్లకై కలహింపకూడదనితెలిపిరి. నిజమునకు దైవభక్తి యనగా, సత్యాన్వేషణమునకును, సత్యాన్వేషణమునకును చేయు ప్రయత్నమే. భిన్న భిన్న మతములు, భిన్న భిన్న మార్గముల ననుసరించి, అపరిపూర్ణ మానవుని పరిపూర్ణత్వమునకు చేర్చునవి. మనము తన భక్తులు గ్రహింపవలె నని బాబావారి కోరిక. మనము ఏ యే పేర్లచే పిలిచినను భగవంతు డొక్కడే. కనుక వివిధ మార్గములతో దేవుని పూజించువారి అనైక్యత యుండుట కవకాశమే లేదు. బాబావారు ఆదరించిన ప్రశాంతమైన మతసామరస్యతను నిరుత్సాహ పరచిరి. మానవుని దైవ సంబంధమైన కిరణముల వంటివాని ప్రపంచము నిజమైన ముమ్మారు యొక్కం గమను. అట్టి నానికి మానవసేవయే మాధవ సేవ యగును. శ్రీరాముడు సాధారణ మానవునివలె నితరులతో కలసి మెలసి జీవించినను, భూమి కవతరించిన దేవుడను మన అవతారమును నిజమునకు చేసినాడు. మనలకందరికి ఆదర్శప్రాయు డైనాడు. శ్రీరాముని జీవిత సరము మన మానసిక, దైహిక రోగములను కుదుర్చు దివ్య ఔషధము."

సభలు-సమావేశాలు

మద్రాసు —30 శివాజీ నగర్‌లోని శ్రీ సాయి నిలయంలో శ్రీ సాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యాన మార్చి 27 వ తేదీ సాయంకాలం గం. 5—00 ల నుండి గం. 10—00లవరకు శ్రీరామనవమిఉత్సవాలు జరుగుతాయి. ఆ రోజున సా. గం. 6—30 గం. 8—00 ల మధ్య మాజీ గవర్నరు శ్రీ కె. సంతానం అధ్యక్షతను బహిరంగసభ జరుగుతుంది. ఈ ఉత్సవాలకు మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ ఎం. శ్యామరావు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కవియోగి శుద్ధానందభారతియార్, తిరు ఎస్. మురుగేశ ముదలియార్, పద్మభూషణ్ డాక్టర్ టి. ఎం. మహదేవన్ ప్రభృతులు మాట్లాడతారు. ఎస్. నాగేశ్ బృందం సా. 5 గం. ల నుండి 6—30గం.ల వరకు భక్తిగీతాలుపాడతారు.

రామాయ నమః

శ్రీ వింజమూరి శివరామరావు

శ్రీరఘురాముని సంస్మరింతురు సర్వజనం!
భారతాఖండ మండలి కీ నవమి పర్వదినం!!
ఈనాడు సాకేతంలో వైకుంఠ మవతరించినది!
జానకీదేవి దాశరథిని నేడే వరించినది!!

వీరధర్మాన్ని ప్రకటించిన సీతారాముడు —
ధారుణి దైవంగా పూజింపబడే సుగుణాభిరాముడు!
ప్రాణంమీదికి వచ్చినాసరే మాట తప్పని ధీరుడు —
బాణం గురితప్పని వీరు డా భూదారుడు!!

ఏకపత్నీ వ్రతాన్ని పాటించినవాడు —
లోకానికి మహదాశయాలను చాటినాడు!
నీతి నియమాల ననుసరించి జీవించినవాడు —
జాతి నిత్యనూతన చైతన్యంతో ఉజ్జీవించా లన్నాడు!!

నాతీమణిగా పాషాణాన్ని అనుగ్రహించినవాడు —
దాసులకు రాజ్యాధిపత్యాన్ని ప్రసాదించినాడు!
భక్తులైన గుహాన్ని శబరిని కరుణించినవాడు —
శక్తితో దుష్ట దౌర్జన్యాన్ని పరిమార్చ మన్నాడు!!

ఉర్విలో శాంతి సౌధాలు నిర్మించాలని
రామభద్రుడు బోధించినాడు!
సర్వ ప్రజలూ శాంతి పథాల చరించాలని
రామచంద్రుడు ఉద్బోధించినాడు!!

విజయవాడ మున్సిపల్ బడ్జెట్ :

విద్యాభివృద్ధికి రు. 20 లక్షలు: నగరంలో ఈతకొలను ఏర్పాటు

వస్త్రలతపై రెండవ అంతస్తు నిర్మిస్తున్నట్లు మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 26:

1969—70 సంవత్సరానికి ఎలిమెంటరీ విద్యకు రు 11 0 6 లక్షలు, సెకండరీ విద్యకు రు 8,68,800 లు బడ్జెట్‌లో కేటాయించినట్లుగా మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్ నిన్న సాయంత్రం విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు

స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్

ఈ ప్రభుత్వానికి పంపించిన బడ్జెట్‌వివరాలు తెలియజేస్తూ, రోడ్లకు రు 2.50 లక్షలు పెట్టుబడి ఖర్చుల క్రింద కేటాయించారు

ఈతకొలను

ఈ సారి బడ్జెట్‌లో మున్సిపాలిటీ "ఈతకొలను" ఏర్పాటు చేయాలని నిర్ణయించారు రహ్మాన్‌పార్కువద్దగల ఏ ఆర్ పి టాంకును ఈతకొలనుగా మార్చడానికి రు 6 వేలు ఖర్చు చేస్తున్నామని, ఏప్రిల్ 15 నాటికి పూర్తి కాగలదని, అక్కడ స్నానాల గదులు కూడా నిర్మిస్తున్నామని, దీనిపౌరులు ఉపయోగించుకో వచ్చునని శ్రీ ప్రేమ్‌చంద అన్నారు

పన్నుల వసూళ్ళు

గతసంవత్సరం రు 54,87,759 లు పన్నుల రూపంలో వసూలు చేయవలసివుండగా రు 40 లక్షలు వసూలు అయినాయని, ఇంకా రు 2 లక్షలు చెక్కులు వచ్చాయని ఇంకా రు 12 లక్షలు వసూలు కావలసి వున్నాయి వీటిల్లో కొన్ని కాలదోషం పట్టినవి కొన్ని వసూలు చేయుటానికి వీలులేనివిగా వున్నాయని ఆయన చెప్పారు

ఆదాయం: ఖర్చు

రు 130 98 లక్షలు ఆదాయంగాగల ఏని ఖర్చు రు 130 95లు వుంటుందని బడ్జెట్‌లో పేర్కొన్నారు

పారిశుద్ధ్య పనివారికి దుస్తులు, చెప్పులు

మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య పనివారికి చేనేత దుస్తులు, పాదరక్షలు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు వారు తలపెట్టిన సమ్మె వాయిదా పడిందని ఆయన పేర్కొన్నారు

ఆహారకల్తీ నేరాలు

ఆహార కల్తీ నిరోధచట్టం క్రింద 124 ప్రాసిక్యూషన్లు జరిపి, రు 18,150 లు జుల్మానా క్రింద వసూలు చేశామని, 4గురుకు కఠిన శిక్షలు విధించబడిందని స్పెషల్ ఆఫీసరు తెలియజేశారు

మునిసిపల్ ఎన్నికలు

నేడు మున్సిపల్ ఎన్నికలను గురించిన ప్రకటనను విడుదల చేశామని, 170పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆయన వివరించారు 'పర్దా' స్త్రీలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు ప్రతికేంద్రంలోనూ 900ల నుంచి 1,000 ఓటర్లు వుంటారని తక్కువ 'సమయంలో' ఓటుచేయడానికి వీలుగా ఇలాంటి ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు

డ్రయినేజి పథకం

రు 197 లక్షలు "సూయేజి"గొట్టాలు ఏర్పాటు చేయడానికి ఖర్చు చేసిందని ప్రజలు తగినంత ఆసక్తి ప్రదర్శించడం లేదని శ్రీ ప్రేమ్‌చంద్ చెప్పారు

వస్త్రలత భవనంపై రెండవ అంతస్తు

'వస్త్రలత' భవనంపై రెండవ అంతస్తు నిర్మిస్తున్నామని 114 దుకాణాలకు అవకాశం వుందని దీనిని వస్త్ర వ్యాపార్లు వినియోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

హథీరాంజీ మఠాధిపతి రిట్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, మార్చి 26: సుప్రీంకోర్టు నేడు 1966 సం. పు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ చట్టం 46, 47 నిబంధనలను సవాల్ చేస్తూ, రాజ్యాంగచట్టం 32వ నిబంధన క్రింద తిరుపతి తిరుమలై శ్రీ స్వామి హథీరాంజీ మఠం, అధిపతి శ్రీ దిగ్విజయ్ రాజేంద్ర రామదాసుజీవారు దాఖలు చేసుకున్న రిట్‌పిటిషన్‌ను కొట్టివేసింది.

69 శుక్రవారం

[illegible] శుక్ల దశమి, పుష్యమి నక్షత్రం, [illegible]. నూతన కార్యాలు [illegible] ప్రయాణాలు క్రయ విక్రయాలు, శుభ కార్యాలోచనలు [illegible]. పర్యటన, దుర్ముహూర్తం గమనించాలి.

మేషం: పనులలో జాప్యం, వైరాగ్య భావాలు, వేదాంత ప్రసంగం, దైవపూజ కార్యాచరణ. గృహ వాతావరణంలో సుఖ శిల్పాలు. శుభ వార్తా శ్రవణం.

వృషభం: మంచి రోజు. కాని శ్రమతోకూడిన ప్రయత్నాలు, కొంత ఇబ్బంది తప్పదు. వృత్తి ఉద్యోగములలో లాభం. కార్యసిద్ధి, గౌరవం, జయం.

మిథునం: పనులలో పనులు సాధిస్తారు. ఎరిగిన పచ్చిన అదృష్టాన్ని కాలదన్ని కండి. వృత్తి వ్యాపారాలలో లాభం. వ్యవహారాను కూలత.

కర్కాటకం: విశా ఉత్సాహం సాహసం మెచ్చదగ్గవిగా వుంటవి. శ్రమగల కార్యాలు క్రమంగా సాధిస్తారు, సంఘంలో వ్యతిరేకత వున్నా లక్ష్యం చేయరు. సామాన్య ఆర్థిక స్థితి.

సింహం: మీ బుద్ధి నెమ్మదిగా పనిచేస్తుంది. కొందరలు మిమ్ములను ఆక్రమిస్తారు. [illegible] అల్ప పయనం ఆదాయం. అసంతృప్తి.

కన్య: శ్రమ అధికమయినా ఫలితం వుంటుంది. [illegible] వ్యాపారమూలక లాభం. శుభం.

తుల: గౌరవ మర్యాదలలో లోపంరాదు. పనులు ఆగవు. పేరు ప్రతిష్ఠలు పెంపు, పుణ్య కార్యాచరణ. కాని బద్ధకం నిరంతర నిద్రా వక్తల [illegible] పరంపర.

వృశ్చికం: అదృష్టం పంతమయిన రోజు. వృత్తి వ్యాపారాలలో ఆకస్మిక లాభ సూచన. సర్వ పోరజయం, శత్రువుల నిస్సహాయస్థితి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

ధనుస్సు: బుద్ధి పనిచేయదు. శరీరం కదపలేరు. మనస్సు ఆందోళనతో వూగిసలాడుతుంది. ప్రయాణ సూచన వ్యర్థ ప్రయత్నాలు—ప్రసంగాలు, స్వల్పలాభం.

మకరం: ధనలోపంరాదు. గౌరవ మర్యాదలకు లోటుండదు. పలుకుబడి తగ్గదు. పనులు ఆగవు. కాని గృహవాతావరణం శత్రుత్వంతో కూడి వేధిస్తుంది. ఏకాంతం ఉత్తమం.

కుంభం: పలుకుబడి ఉపయోగపడుతుంది అతి సాహసవంతమైన విహార ప్రయత్నాలు ప్రయోజనం [illegible] వ్యాపార [illegible] వ్యయాధిక్యం

మీనం: [illegible] ప్రదేశాలు దేవ [illegible] ఉపయోగించేరు.



తూర్పు బెంగాల్‌నుంచి కేంద్ర రిజర్వు పోలీసుదళాలను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జ్యోతిబసు హెచ్చరించారు

అమెరికా గోధుమ దుర్వినియోగం

తెనాలివ్యాపారస్తుని అరెస్టు

హైదరాబాద్, మార్చి 26 : అమెరికా సప్లయి చేస్తున్న గోధుమను పంచాయతీ సమితులు దుర్వినియోగం చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారి శ్రీ గురునాథరావు నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు

అమెరికా గోధుమను సమితులలో కొనుగోలు చేస్తున్నవారు దొంగ రశీదులు తీసుకుని గోధుమను అక్రమంగా అమ్ముతున్నట్లు తెలుస్తున్నదని ఆయ న్నారు ఈ ముఠా విషయంలో విజిలెన్సు భాగం దర్యాప్తు జరుపుతూ ఉన్నదని ఆయన అన్నారు

ఇటీవల తెనాలిలో 50 క్వింటాళ్ళు అమెరికా గోధుమను ఒక టోకు వ్యాపారస్తుని వద్దనుండి పట్టుకున్నట్లు, వ్యాపారస్తుని అరెస్టు చేసినట్లు శ్రీ గురునాథరావు తెలియజేశారు గుంటూరు, చిత్తూరు జిల్లాలలో కూడా కొందరు వ్యాపారస్తులు గోధుమలను అక్రమంగా అమ్ముతున్నట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు రెండు వ్యాగన్ల అమెరికా గోధుమను చిత్తూరు వ్యాపారస్తులు ఒక తెనాలి వ్యాపారస్తునికి అమ్మారని ఈ సమాచారం అందిన వెంటనే విజిలెన్సు విభాగం వారు దాడిచేసి, 50 క్వింటాళ్ళ గోధుమను పట్టుకున్నారని ఆయన అన్నారు.

కర్నూలుజిల్లాగ్రామంలో కాల్పులు

హైదరాబాద్, మార్చి 26 కర్నూలు జిల్లాలోని పార్ల గ్రామంలో రెండువర్గాల మధ్య సంఘర్షణ నివారించే నిమిత్తం పోలీసులు నిన్న కాల్పులు జరపవలసి వచ్చింది ఇళ్ళమీద నిలబడి ఇరువర్గాలవారు రాళ్ళు రువ్వుకోవడంవల్ల గ్రామంలో ఉన్న సాయుధ పోలీసులు, పరిస్థితి విషమిస్తున్నట్లు తెలుసుకొని కాల్పులు జరిపారు ఎవరికీ గాయాలు తగిలినట్లు తెలియలేదు

రాకపోకలపై నిర్బంధాలు

హైదరాబాద్, మార్చి 26: మార్చి 29 వ మొహరం వూరేగింపు దృష్ట్యా నగరంలోని కొన్ని రహదార్లపై ఆరోజున రాకపోకలను క్రమబద్ధం చేస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వు జారీ చేశారు వూరేగింపు ముగిసేంతవరకూ ఆయా ప్రాంతాలలో రాకపోకలు నిషేధిస్తారు

రాష్ట్రంలో గ్రామోద్యోగులు 17 వేల మంది నౌకర్ల సహాయనిరాకరణ ఉద్యమం

విజయవంతంగా సాగుతున్నదని కార్యదర్శి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 26 రాష్ట్రంలో గ్రామోద్యోగులు, 17,000 నౌకర్లు సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొంటున్నారని ఉద్యమం విజయవంతంగా కొనసాగుతున్నదని ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగులసంఘం ప్రధాన కార్యదర్శి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

తాము ప్రత్యక్ష చర్యలో పాల్గొనడంవల్ల ప్రజానీకమునకు కావలసిన సహాయం చేయలేక పోతున్నామని అందుకు ప్రజలు క్షమించాలని, తమ న్యాయమైన కోర్కెలను జయప్రదంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు

1964 వ సంవత్సరంలో గ్రామోద్యోగుల తగ్గించే ఏ నిర్ణయం ప్రభుత్వం తీసుకోబోదని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి అందుకు భిన్నంగా 1969 ఫిబ్రవరి 14 వ గ్రామ వెట్టి, తలయారీలలో కొంతమందిని తగ్గించటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఇందుమూలంగా 6 వేలమంది పైగా అర్థాకలితో అలమటిస్తున్నారు ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్న గ్రామ నౌకర్ల ఇకముందు విరుద్యోగులై పోతారని శ్రీ సత్యనారాయణ వివరించారు

గ్రామోద్యోగులు సర్వీసు కూడా లోపభూయిష్టంగా వున్నాయని, గ్రామోద్యోగుల కిచ్చే కరువుభత్యం వారి గౌరవ ప్రతిపత్తికి తగిన విధంగా వుండటంలేదని ఆయన అన్నారు

గ్రామోద్యోగులు దేశభక్తి గలవారనీ, స్వాతంత్ర్య సముపార్జనలో గాని పరదేశీయుల దురాక్రమణ సందర్భముగా గాని తమ శక్తికొలది వివిధ రకములుగా ప్రభుత్వంతో సహకరించి లక్షలాది రూపాయలు రక్షణ నిధి సేకరించి సమర్పించారని ఆయన పేర్కొన్నారు

కృష్ణాజిల్లా గ్రామోద్యోగుల సభ

కృష్ణాజిల్లా గ్రామోద్యోగుల సంఘం అత్యవసర సమావేశం నేటి సాయంత్రం శ్రీ రామమోహన గ్రంథాలయంలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ గోగినేని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది

వివిధ తాలూకాలనుంచి 3 వందలమంది ప్రతినిధులు వచ్చారు శ్రీ యు వి కె మోహనరావు స్వాగతం చెప్పారు

రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ గ్రామోద్యోగుల సమస్యలు వివరిస్తూ ప్రసంగించారు.

పశ్చిమ బెంగాల్ కొత్త గవర్నరు?

ధవన్ పేరు సూచించినట్లు వెల్లడి

కలకత్తా, మార్చి 26 : శ్రీ ఎస్ ఎస్. ధవన్‌ను పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమించవలెనని కేంద్రంలోచిస్తున్నట్లు కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ వై బి చవన్ తనకు తెలియచేశారని ముఖ్యమంత్రి శ్రీ అజయ కుమార్ ముఖర్జీ వెల్లడించారు

ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీ యింకా యిలా తెలియచేశారు "క్రొత్త గవర్నరు నియామకం వాకు కేంద్రంనుండి యింకెట్టి సమాచారము వాకు అందలేదు"

ఇప్పటి గవర్నరు శ్రీ ధర్మవీర మార్చి 28 వ తేదీన సెలవుమీద కలకత్తానుండి ఢిల్లీకి బయలుదేరి వెడతారు క్రొత్త గవర్నరు నియమింపబడువరకు కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి ఎన్ సన్యాల్ తాత్కాలిక గవర్నరుగా వ్యవహరిస్తారు

లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్షాల ఘర్షణ

న్యూఢిల్లీ, మార్చి 26 నేడు లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు ఒకరి నొకరు పెద్దగా కేకలువేసుకోవడంతో సభలో కొంత సేపు ఉద్రేకపూరిత వాతావరణం ఏర్పడి, స్పీకర్ శ్రీ సం జీవరెడ్డి కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడ్డారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె యం బిశ్వాస్‌కు, రైల్వే మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌కు మధ్య చెలరేగిన వాగ్యుద్ధం ఈ రభసకు కారణమైంది

కాంగ్రెసుకు ఓటువేయనందున 1300 కార్మికులను రైల్వేనుంచి తీసివేసినట్లు శ్రీ బిశ్వాస్ ఆరోపించారు అయితే డాక్టర్ సింగ్ దీన్ని ఖండిస్తూ ఈ కార్మికులు సెప్టెంబరు 19 న సమ్మెలో పాల్గొన్నారన్నారు అందుకు శ్రీ బిశ్వాస్ "మంత్రి ఏం చెబుతున్నారో ఆయనకే తెలియదు" అన్నారు

అపుడు రైల్వే మంత్రి తన స్వరం హెచ్చించి, కోపంతో "ఇది జనరల్ మేనేజర్ ఆఫీసుకాదు దయచేసి నోరు మూసుకుని కూర్చోండి" అన్నారు

దానితో సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది అసలు అంతకుముందే ఘెరావ్ సమస్యపై వచ్చిన స్వల్ప వ్యవధి ప్రశ్నపైకూడా ఆడు మధ్యనా అంతరాయాలు వచ్చాయి

కొందరు రైల్వే ఉద్యోగులు ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్‌ను ఘెరావ్ చేసిన వివరాలను మంత్రి తెలుపుతూ 125 మంది ఉద్యోగులు బయటివారి ప్రోత్సాహంతో ఘెరావ్ చేశారన్నారు వారికి నాయకత్వం వహించిన వారి పేర్లేవి టో సభ్యులు వత్తిడి చేయగా మంత్రి, శ్రీ బిశ్వాస్ పేరు చెప్పారు

దానితో ఆ సభ్యుడు పార్లమెంటు సభ్యుడుగా ఆగ్నేయ రైల్వే ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షునిగా తాను నాయకత్వం వహించానని, తాను రైల్వేలో 22 ఏళ్ళు పనిచేశానని కూడా చెప్పారు

అసలు ఘెరావ్ అనేది జరగలేదని శ్రీ బిశ్వాస్ అన్నారు కాని డాక్టర్ సింగ్ సభ్యుని మాటలను ఖండిస్తూ సమ్మె కారణంగానే ఉద్యోగులను తొలగించడం జరిగిందన్నారు

అయితే శ్రీ బిశ్వాస్ మంత్రి సరి అయిన సమాధానం ఇవ్వడంలేదనడంతో మంత్రి 'నోరు మూసుకోనండి' అనడంతో ఉభయ పక్షాల సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకోసాగారు

శ్రీ యస్ యం బెనర్జీ ప్రభుత్వ పక్షాల వారివైపు గుప్పిట చూపినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు

అపుడు స్పీకర్ ఉభయ పక్షాలవారిని మందలించారు

హైదరాబాద్‌లో ఆర్. టి. సి. బస్సులపై రాళ్లవర్షం

హైదరాబాద్, మార్చి 26 ప్రత్యేక తెలంగాణా కొరకు ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు 'నేడు ఆర్ టి సి కి చెందిన 12 బస్సులపై రాళ్ళు విసిరి నష్టం కలిగించారు నిరాహారదీక్ష శిబిరాలను పోలీసులు తొలగించినందుకు విద్యార్థులు రెచ్చిపోయి ఈపనిచేసినట్లు తెలుస్తున్నది

నల్లకుంట బజారు ప్రాంతంలో రాళ్ళు విసిరినందున బస్సులోని ఒక స్త్రీకి గాయాలు తగిలినవి రాళ్ళ ర ఫ్వడంవల్ల కొన్ని ప్రాంతాలలో బస్సుల రాకపోకలను నిలిపివేశారు ఈ ప్రాంతాలలో పహరా సాగిస్తున్నారు

రఘురామయ్య రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ, మార్చి 26: పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య తన రాజీనామాను ఉపసంహరించుకున్నట్లు తెలుస్తున్నది.

ఆయన ప్రధానితో జరిపిన సంప్రతింపుల ఫలితంగా తన నిర్ణయాన్ని మార్చు కొన్నారని అధికారవర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

శ్రీ రఘురామయ్య రాజీనామాను ఆమోదించడంలేదని ప్రధాని స్పష్టంగా ఆయనకు చెప్పినట్లు తెలుస్తున్నది. అస్సాం విభజన బిల్లుపై వోటింగ్ సందర్భంగా సభ్యులు హాజరు కావడానికి శ్రీ రఘురామయ్య అవసరమైన చర్యలు తీసికొన్నందుకు సంతృప్తిని ప్రకటిస్తూ ప్రధాని ఒక లేఖ వ్రాశారు.

శ్రీ రఘురామయ్యతోపాటు పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్‌లు శ్రీ డి. సేన్, శ్రీ పి. పార్థసారథి సమర్పించిన రాజీనామాలను ప్రధాని ఆమోదించలేదు.

మంత్రివర్గ సమావేశంలో రాజ్యాంగ సవరణ బిల్లుపై వోటింగ్ సమయంలో కాంగ్రెస్ సభ్యులు హాజరు కావడానికి తీసుకున్న చర్యలను శ్రీ రఘురామయ్య వివరించారు.

సవరణ బిల్లు వీగిపోయినందుకు బాధ్యత స్వీకరిస్తూ రాజీనామా పత్రాలను అందచేసిన శ్రీ రఘురామయ్యను ఇద్దరు పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్‌లనైజరిని ప్రధాని ప్రశంసించారు.

శ్రీకాకుళంజిల్లాలో సాయుధుల దాడి

రు. 20 వేల అపహరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26 : శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకాలోని బాతుపురం గ్రామంలోని వారణాసి నిత్యానందం అను వర్తకుని ఇంటిపై 150 మంది సాయుధులు, దాడిచేశారని తెలుస్తున్నది. ఇంటిపై దాడి చేసి వీరు దోపిడి సాగించారు.

వర్తకుని, అతని భార్యను వీరు కొట్టి, 20 వేల రూపాయలు విలువగల బంగారం, వెండి, వస్త్రాలు ఇతర సరకులను, నగదును తీసికొని పారిపోయారు.

గ్రామీణులు వర్తకుని రక్షణకు ప్రయత్నించగా వారు కాల్పులు జరపగా ఇద్దరకు గాయాలు తగిలినవని తెలుస్తున్నది. దాడిచేసిన వారు ఉగ్రవాద కమ్యూనిస్టులని తెలుస్తున్నది. కొద్ది నెలలుగా శ్రీకాకుళం జిల్లాలో ఉగ్రవాద కమ్యూనిస్టుల హార్దవ్య చర్యలు సాగిస్తున్న విషయం తెలిసినదే.

భోపాల్, మార్చి 26: నాలుగు నెలలకు రు. 118.89 కోట్ల మేరకు 'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెటును ఆమోదించిన తరువాత మధ్యప్రదేశ్ శాసనసభ వాయిదా పడింది.

శ్రీ నిజలింగప్ప వ్యతిరేకత

(1 వ పేజీ తరువాయి)

ఇవ్వాలన్న శ్రీ కొండా లక్ష్మణ్ స్కీమును గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ నిజలింగప్ప "ప్రాంతీయ సంఘం ఉన్నది. అభివృద్ధి స్కీములకు సహాయం చేసే నిమిత్తం కొద్ది మంది నిపుణుల కృషిలో దానిని పటిష్టం చేయడం అవసరం. ప్రాంతీయ ప్రతిపత్తి ప్రమాదకరమైన సూచన" అని అన్నారు. రాష్ట్రానికి ప్రాంతీయ ప్రతిపత్తి ఏమిటో నాకు అవగాహన కావడం లేదని ఆయన అన్నారు.

"మనం దేశంలో ఒకభాగం. మనతో మనకు అంతఃసంబంధాలు ఉన్నాయి. ప్రజల మనస్సులో కల్లోలం సృజించి, వారిని తప్పుదు ్రోవలు పట్టించేకన్నా ఈ ప్రాంతములో సామాన్య మానవుని అభ్యుదయంకై నిర్మాణాత్మకమైన కృషి చేయవలసింది" శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

తప్పుడు వినాదంతో అపమార్గాలు పట్టవలదని శ్రీ నిజలింగప్ప తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాలోని నేటి పరిస్థితిపట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. దీనికంతకూ అధికారులే కారణం. వారినే నిందించవలసి వుంటుంది. విభిన్న రాష్ట్రాలు ఉగ్గరగా వచ్చినప్పుడు విభిన్న పరిపాలనా యంత్రాంగాలు ఉంటాయి. విభిన్నమైన వేతనాల స్కేళ్ళు, సీనియారిటి జాబితాలు మున్నగునవి ఉంటాయి. అల్ప విషయాలకు మనం అనవసరమైన ప్రాధాన్యత ఇస్తున్నాం. దీనివలన సామాన్య మానవుని ఇబ్బంది పెట్టే అవసరం లేదు" అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా రూపొందవలసిన పిల్లలకు వేర్పాటు దోరణులు నేర్పడం శోచనీయం అని శ్రీ నిజలింగప్ప అన్నారు. "చిన్న రాష్ట్రం పరిపాలనను ఎలా చక్కబెట్టుకోగలదు" అది చాలా కష్టమైన పని అని ఆయన అన్నారు. కేంద్రం, రాష్ట్రమూ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది కాబట్టి ఆందోళనను విరమించవలసిందిగా ప్రజలకువిజ్ఞప్తిచేస్తున్నామనిఆయనఅన్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాశాని వెంకటరత్నం విమానాశ్రయం వద్ద శ్రీ నిజలింగప్పకు స్వాగతం చెప్పారు. కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి, మేయర్ శ్రీమతి కుముద్‌నాయక్, ప్రభృతులు కాంగ్రెస్ అధ్యక్షుని పరామర్శించారు.

శివకుమార్ లాల్‌కు సతీవియోగం

హైదరాబాద్, మార్చి 26: మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ సతీమణి (52) గత శనివారం రాత్రి మారేడుపల్లిలోని తమ స్వగృహంలో రాచకురుపువల్ల చనిపోయారు. ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, మనుమలు ఉన్నారు.

మే నెలలో ఉస్మానియా పరీక్షలు

హైదరాబాద్, మార్చి 26 వేసవి సెలవులను మార్చి 30 నుంచి మార్చి 25కు ముందుకు పెట్టడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేట్ నిర్ణయించడంతో, యథాపూర్వ పరిస్థితులు నెలకొనే పక్షంలో పరీక్షలను మే నెలలో జరిపే విషయాన్ని విశ్వవిద్యాలయం పరిశీలించగలదని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు పంపారు

జనవరి మధ్యనుంచి విద్యాభ్యాసానికి అంతరాయాలు కలుగుతున్నందున ఎరీక్షలకు వాయిదా వేశారు ఇంకా ఎంతో సిలబస్ పూర్తి చేయవలసి వున్నందున ఏప్రిల్‌లో జరగవలసిన పరీక్షలను సిండికేట్ వాయిదా వేయ దలచింది

కొత్త ఆదేశం ప్రకారం ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులు పరిస్థితులు చక్కబడితే ప్రి—యూనివర్సిటీకి మేనెలలోను, బి ఎ, బి యస్ సి, బి కామ్ ఫైనల్ తరగతులు ఇతర ఫైనల్ డిగ్రీ తరగతులకు ఏప్రిల్ రెండవ వారంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది

ఇదిలా వుండగా వరంగల్‌లో ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతినిధివర్గం ఒకటినేడు వైస్—చాన్సలర్ డాక్టర్ వకోత్తమరెడ్డిని కలుసుకొని ఒక మెమోరాండం సమర్పించారు కళాశాల పరీక్షలను వాయిదా వేసి, కళాశాలను మూసి వేయాలని కోరుతూ 400 మంది విద్యార్థులు దానిపై సంతకాలు చేశారు అయితే వైస్ చాన్సలర్ ఎట్టి నిర్ణయం గైకొనలేదు

న్యూఢిల్లీ, మార్చి26 ఫరక్కాబ్యారేజిపై చర్చలను తిరిగి జూలై ప్రారంభంలో కొనసాగించడానికి ఇస్లామాబాదులో యీ నెలలో జరిగిన భారత్—పాక్ కార్యదర్శిస్థాయి సమావేశం నిర్ణయించింది

28-3-69 నుండి సెలెక్టు టాకీస్ – మద్రాసు

ప్రత్యేక తెలంగాణాకు శ్రీ అంజయ్య సమరన

వెంటనే ప్రజల కోర్కెలను మన్నించాలని ప్రధానికి లేఖ

హైదరాబాద్, మార్చి 26 : ప్రత్యేక తెలంగాణా వినాదాన్ని బలపరుస్తూ ప్రముఖ కార్మిక నాయకుడు, కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ టి. అంజయ్య నేడు హఠాత్తుగా ఒక ప్రకటన చేశారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఒక ప్రముఖ కార్మిక నాయకుడు ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని బలపరచడం ఇదేమొదటిసారి.

తెలంగాణాప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నందున, ప్రజలకోర్కెను శ్రద్ధతో పరిశీలించాలని ప్రధానికి శ్రీ అంజయ్య నేడు వ్రాశారు.

భువనగిరి, వికారాబాద్‌లను ఇటీవల దర్శించినప్పుడు ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రజలలో అత్యధికసంఖ్యాకులు బలపరుస్తున్నారని అన్నిసమస్యలపరిష్కారానికి ప్రత్యేక రాష్ట్రం ఒక్కటేమార్గమనీ వీరుభావిస్తున్నారని శ్రీ టి. అంజయ్య పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలలో తెలంగాణా అభివృద్ధి సంతృప్తికరంగా కొనసాగలేదని, ప్రధానమైన పరిశ్రమలు అన్ని నిజాంపాలన కాలంలోనే ప్రారంభించారని, వివరించారు. ఆంధ్రుల పట్ల తెలంగాణావారికి విద్వేషంలేదని, శాంతి యుతంగా విడిపోవాలని మాత్రమే వారు కోరుతున్నారని శ్రీ టి. అంజయ్య అన్నారు.

శ్రీ జి. అంజయ్య గత మూడు ఎన్నికల లోను కాంగ్రెస్‌టిక్కెట్టుపై శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రముఖ కార్మిక నాయకుడు.

సికింద్రాబాద్ నగరంలో పాలకశాల నెం. 1లో నిరాహారదీక్షల నిమిత్తం ఏర్పాటుచేసిన 12 శిబిరాలను పోలీసులు రాత్రి పొద్దుపోయాక తొలగించివేశారు. రోడ్ల మీద ఉన్న శిబిరాలను తొలగించ వలసిందని పోలీసులకు విద్యార్థులు సూచించారు.

దీనికిముందు రోడ్లమీద కార్లను, లారీలను, బస్సులను ఆపి విరాళాలను వసూలు చేస్తున్న విద్యార్థులను ఎనిమిదిమందిని పోలీసులు కస్టడీలోకితీసుకొన్నారు. నిన్నటిరోజున ముగ్గురువిద్యార్థులను ఇదేకారణంపై అరెస్టు చేశారు. వీరిలో ఒకరికి 50 రూపాయలు జుల్మానా విధించారు.

తెలంగాణా ఉద్యమం నిమిత్తం విరాళాలు వసూలుచేయడానికి ఎవరికి అధికారం ఇవ్వలేదని తెలంగాణా ప్రజాసమితి కన్వీనర్ శ్రీ మదన మోహన్ ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. విద్యార్థులు తమకోసం విరాళాలు వసూలు చేస్తున్నారని, ప్రజాసమితికి వీరు వసూలయిన సొమ్మును జమకట్టడంలేదని ఆయన ఆరోపించారు.

నగరంలో ఎక్కడా నేడు ఎట్టిసంఘటన సంభవించలేదు.

పాకిస్తాన్‌లో వ్యభిచారిణుల చిత్రహింస

కరాచీ, మార్చి 26: శాంతి భద్రతల రక్షణకు తూర్పు పాకిస్తాన్‌లో ముస్లింజాతీయులు ఒకవైపు మూక ఉమ్మడి ఘరానాలు సాగిస్తుండగా కొన్ని ప్రాంతాలలో హింసా దౌర్జన్యాలకు పాల్పడిన ప్రజలు మరొకవైపు సంఘ విద్రోహులను, గూండాలను వీధులలోకి లాక్కువచ్చి నానాశిక్షలు వారిని చిత్రహింస చేసి, కత్తులు పెరికివేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. వ్యభిచారిణులను వీధులలోకి ఈడ్చుకొనివచ్చి, హింసించి, కత్తులు, కర్రలతో వారిని బాది హింసించినట్టు వార్తలు తెలియ చేస్తున్నాయి.

యాహ్యాఖాన్‌కు అయూబ్ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 26:పాకిస్తాన్ విచ్ఛిన్నం కాకుండా సాయుధ బలాలు కాపాడాలని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సోమవారంనాడు జనరల్ యాహ్యాఖాన్‌కు వ్రాసిన ఒక ఉత్తరంలో పేర్కొన్నారు.

తాను అధ్యక్ష పదవినుండి తప్పుకోడానికి జనరల్ యాహ్యాఖాన్‌కు ప్రభుత్వాధికారాలు అప్పగించడానికి గల కారణాలను అయూబ్‌ఖాన్ ఈ ఉత్తరంలో వెల్లడించారు. ఈ ఉత్తరాన్ని నేడు ప్రకటించారు.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే శక్తి సాధారణ పౌర ప్రభుత్వానికి లేదనీ రక్షణ బలాలు రంగంలో దిగక తప్పదనీ అయూబ్‌ఖాన్ అన్నారు. రక్షణ బలాలు దేశాన్ని విదేశీయుల దురాక్రమణ నుండి రక్షించడంతోపాటు అంతరంగికంగా ఏర్పడిన అవ్యవస్థ పరిస్థితినుండికూడా కాపాడవలసిన బాధ్యత ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

రక్షణబలాలు దేశసమైక్యాన్ని, భద్రతను పరిరక్షించి దేశంలో తిరిగి మామూలు సాంఘిక ఆర్థిక పరిస్థితులు ఏర్పడేలా చేయ గలవని ప్రజలు విశ్వసిస్తున్నారని శ్రీ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు.

పాక్ ప్రజలకు యాహ్యాఖాన్ హామీ

తూర్పు పాకిస్తాన్‌లో విషపరిణామాలు

భారతదేశానికి ప్రమాదకరం అని రాజాజీ హెచ్చరిక

మద్రాసు, మార్చి 26: తూర్పు పాకిస్తాన్‌లో ఏర్పడిన విపరీత విషమ పరిస్థితిని భారతదేశం బాగా ఆకళింపుచేసుకొని, చాలామెలకువగా మెలగడం అవసరమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి దేశాన్ని హెచ్చరించారు.

ఈవారం 'స్వరాజ్య'లో వ్రాస్తూ శ్రీ రాజగోపాలాచారి యింకా యిలా అన్నారు: "మనదేశానికి తూర్పు వాకిలియైన తూర్పు పాకిస్తాన్‌లోని పరిణామాలు చాలా ప్రమాదకరమైనవి. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఏలుతోంది. పార్టీ వినాదాలను, వివాదాలకు స్వస్తిచెప్పి, నియంత్రణదూరదృష్టి పార్లమెంటరీ పరిపాలనకు లోబడిన ప్రజాస్వామ్య పునాదులపై దృఢంగా నిర్మించగలదని విరాసించుకోవాలి. రాజకీయాలతోనూ, పరిశ్రమలతోనూ మొన్న మొన్నటివరకు బెంగాలుకు అగ్రస్థానం ఉండేది. బెంగాల్ తిరిగి ఆ అగ్రస్థానాన్ని తను హాయిగా తోసి సాధించుకున్నదను ప్రశస్తిని సమాఖ్య సంఘటన ప్రభుత్వం ఆర్జించుకోవాలి.

"సమైక్య బెంగాల్ నేలకూలాలి, నిలవాలి" అంటూ కమ్యూనిస్టులు చేస్తున్న నినాదాలతో పశ్చిమ బెంగాల్ పౌరులు గందరగోళ పడిపోతున్నారు.

"ఈపరిస్థితి యిలాగే కొనసాగితే, నాకు రెండే రెండు పరిణామాలు కనిపిస్తున్నవి. ఒకటి మొత్తం బెంగాలు కమ్యూనిస్టు పతాకచ్ఛాయలోకి పోవడం. లేదా బెంగాలు మొత్తం తిరిగి ముస్లిముల మెజారిటీ పరిపాలన ఏర్పడడం.

"తూర్పు పాకిస్తాన్ అల్లర్లను, అరాచకాన్ని, మూక ఉమ్మడి హింసా దౌర్జన్యకాండ పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిర్మూలించగలరు. అయితే పశ్చిమ బెంగాల్ పరిశ్రమలను, సంక్షేమాన్ని కోల్పోవలసి వచ్చిన మాత్రం భారతదేశానికి అత్యంత ప్రమాదకరం".

దేశంలో తిరిగి చట్టబద్ధమైన పాలనకు అవకాశం కల్పించడమే తన లక్ష్యమని ప్రకటన

రావల్పిండి, మార్చి 26 :

అయూబ్ నిష్క్రమణానంతరం పాకిస్తాన్ ప్రధాన సైనిక పరిపాలకునిగా అధికారం స్వీకరించిన జనరల్ యాహ్యాఖాన్ దేశప్రజల నుద్దేశించి నేడు రేడియోలో ప్రసంగిస్తూ, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు క్రమబద్ధంగా శాంతియుతమైన పద్ధతిలో అధికారాన్ని బదిలీ చేయడానికి వీలుగా అనువైన పరిస్థితులను పునరుద్ధరించడమే తన ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు.

హింసాదౌర్జన్యాలకు,విధ్వంసక కార్యక్రమాలకు వెంటనేస్వస్తి చెప్పాలని, సైనికదళాలు ఇక ఎంతమాత్రం ఇటువంటి చర్యలను సహించబోవని జనరల్ యాహ్యాఖాన్ ఈ సందర్భంలో ప్రజలకు హెచ్చరిక చేశారు.

తన ప్రభుత్వంతో సహకరించి, దేశంలో తిరిగి మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి తోడ్పడవలసిందిగా ప్రజలను కోర తున్నానని ఆయన అన్నారు.

"దేశంలో ప్రతి వ్యక్తి అతడు ఎక్కడ ఏ కార్యరంగంలో పనిచేస్తున్నవాడైనాసరే, సెంటనే తిరిగి బాధ్యతలు చేపట్టి, ఇటీవల అల్లరులలో జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంభవించిన నష్టాన్ని తొలగించడానికి, పాకిస్తాన్ శ్రేయస్సాధనకు దీక్ష వహించి కృషి చేయ వలసినదిగా కోరుతున్నాను" అని అన్నారు ఆయన.

జాతీయ ఉత్పత్తులు మునుపెన్నడూ కనీవినీ ఎరుగనంతగా పడిపోయినవి. ఆర్థిక వ్యవస్థ విపరీతంగా దెబ్బతిన్నది. సమ్మెలు, హింసా దౌర్జన్యాలు నిత్యకృత్యంగా తయారై దేశాన్ని ఒక అగాధంలోకి ఈడ్చుకుని పోతున్నవి. అంధ్యానికిగాని, అనుభావానికిగాని ఇక ఏ మాత్రం తావువ్వడానికి వీలులేదు. ప్రస్తుత విష వ్యూహం నుంచి దేశాన్ని రక్షించి, తిరిగి మామూలు పరిస్థితులు పునరుద్ధరించడమే తన పరమావధి—అని జనరల్ యాహ్యాఖాన్ పదేపదే నొక్కి వక్కాణించారు.

"కనీవినీ ఎరుగని భయంకర సంక్షోభంలో దేశం ఒక దారి తెన్ను లేక కొట్టుకు పోతుంటే సైనిక బలాలు చేతులు ముడుచుకొని కూర్చున్న జాలవు. పూర్తి వినాశనంనుంచి దేశాన్ని రక్షించడానికి సైనిక బలాలు జోక్యం చేసుకోక తప్పదు" అని అన్నారు ఆయన.

"ప్రజల ధన మాన ప్రాణాలను, వారి స్వేచ్ఛను రక్షించి, పాలక యంత్రాంగాన్ని తిరిగి ఒక దారిలో పెట్టడమే నా ప్రధాన లక్ష్యం. దేశంలో విజ్ఞతాయుతమైన వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలకు సంతృప్తి కలిగేవిధంగా పాలక యంత్రాంగం యథావిధి తన బాధ్యతలు నిర్వహించేటట్టు చేయడం సైనిక పరిపాలకునిగా నా ప్రప్రథమకర్తవ్యం.

"పాలక యంత్రాంగంలో అసమర్థత, మందకొడితనం, అధికారమయత్వాన్ని, గురించి చాలాసార్లు విన్నాం. ఎట్టి పరిస్థితిలోకూడా తిరిగి ఇటువంటిది ఏ రూపంలో తలయెత్తకుండా గట్టి చర్యలు గైకొనడానికి నేను నిర్ణయించాను. పాలక యంత్రాంగంలోని ప్రతి వ్యక్తికీ కూడా ఇది తీవ్రమైన హెచ్చరిక."

ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను నాశనం చేయడం, లూటీలు చేయడం, రైళ్లు, రోడ్డు రవాణా సౌకర్యాలకు అంతరాయంకలుగజేయడం సైనికశాసనం క్రింద శిక్షార్హమైన నేరాలు.

ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 26 : ప్రెసిడెంట్ అయూబ్ గద్దె దిగి ప్రభుత్వాధికారాన్ని సైనిక నిపుణుల చేయడం 1958 నాటి సైనిక తిరుగుబాటు సంఘటనలను గుర్తుకు తెస్తున్నవని, దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకై పాకిస్తాన్ ప్రజలు గత నాలుగు నెలలుగా సాగిస్తున్న పోరాటానికి యిది పెద్ద విఘాతంగా పరిణమించవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

1958 సైనిక తిరుగుబాటులో పాకిస్తాన్ కట్టకడపటి గవర్నరుజనరల్ ఇస్కందర్ మీర్జా పదవి నుంచి నిష్క్రమించడం, అప్పట్లో ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన జనరల్ అయూబ్‌ఖాన్ అధికారాన్ని స్వీకరించి, సైనిక ప్రభుత్వాన్ని స్థాపించడం పదేళ్ళతర్వాత అదేఅయూబ్ ఇప్పుడుతనంతటతానై గద్దె దిగి, ప్రభుత్వాధికారాన్ని సైనిక పరం చేయడం, ఈ సంఘటనలన్నీ చూస్తుంటే, పాకిస్తాన్‌లో తిరిగి చరిత్ర పునరావృత్తం అవుతున్నదా అనిపిస్తున్నదని, పాక్ ప్రజలు సాగిస్తున్న ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం గతి ఏమి కానున్నదో ఇప్పట్లో ఎవరూ చెప్పలేరని వారు అన్నారు.

దేశంలో యిప్పుడు సైనిక పరిపాలన ప్రకటించిన ఫలితంగా సార్వజనీన వోటింగుహక్కు ప్రాతిపదికపై పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు ప్రెసిడెంట్ అయూబ్ లోగడ ప్రకటించిన పథకాలన్నీ కూడా తలక్రిందు లైనట్టే. పాకిస్తాన్ భవిష్యత్తు మున్ముందు ఎటువంటి రూపం ధరించేదీ ప్రస్తుతానికి దురూహ్యం.

పాకిస్తాన్‌లో గత నాలుగు నెలలుగా చెలరేగిన హింసా దౌర్జన్యాలు దేశం అంతటినీ గజగజలాడించి వేశాయి. క్షణానికొక విధంగా మారుతూ వచ్చిన ఈ సంఘటనలు ఢిల్లీ రాజకీయ వర్గాలలో కూడా ఆసక్తి, ఆందోళన కలిగించాయి.

ప్రతిపక్షాల పట్టుదలకు తలవగ్గి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం పునరుద్ధరణకు ప్రెసిడెంట్ అయూబ్ సంసిద్ధత ప్రకటించడంతో ఉద్రిక్తత తగ్గి, పాకిస్తాన్‌లో తిరిగి మామూలు పరిస్థితులు నెలకొలవచ్చునని అంతా ఆశించారు. కాని, యిటీవల కొద్ది వారాలలో పరిస్థితి పూర్తిగా దిగజారిపోయి, ఉమ్మడి హత్యాకాండలు చెలరేగడంతో దేశం యావత్తు అరాచకంలో మునిగిపోయింది. ప్రెసిడెంట్ అయూబ్ శాశ్వతంగా నిష్క్రమించి, దేశంలో తిరిగి సైనికపరిపాలన నెలకొనడం ఈ విషపరిణామాలకు ఒక పరాకాష్ఠ.

ప్రజలనుంచి ఆయుధాల స్వాధీనం

కరాచి, మార్చి 26: పాకిస్తాన్ ప్రజలు తమవద్దనున్న తుపాకులు, మందుగుండు సామగ్రి సంతటిని 24 గంటలలోగా పోలీసులకు స్వాధీనం చేయాలని జనరల్ యాహ్యాఖాన్ నేడు ఉత్తర్వు చేశారు. సైనిక పరిపాలకునిగా, అధికారం స్వీకరించిన తర్వాత జనరల్ యాహ్యాఖాన్, సైనికచట్టం క్రింద జారీచేసిన తొలి ఉత్తర్వు ఇది.

పాక్ విద్యార్థి నాయకుని హెచ్చరిక

లండన్, మార్చి 26: పాకిస్తాన్‌లో ప్రభుత్వాధికారాన్ని తిరిగి సైన్యం వశపరం చేసుకోవడం అతి తీవ్ర పరిణామాలకు దారి తీయగలదని, వచ్చే కొద్ది నెలల్లో, అంతర్యుద్ధంతప్పదని పాకిస్తాన్ విద్యార్థినాయకుడు తారిక్ అలీ నిన్న ఇక్కడ అన్నారు.

అయూబ్ పదవీ పరిత్యాగానికి దారితీసిన సంఘటనలపై టెలివిజన్ గోష్ఠి లో ప్రసంగిస్తూ, సైనిక పరిపాలన నెలకొనడం అన్నిటికంటె విషాదకరమైన విషయమని ఆయన అన్నారు.

హర్తాళ్ లాకౌట్లు నిషేధం

కరాచీ, మార్చి 26: పాకిస్తాన్ సైనిక ప్రభుత్వ ప్రధానాధిపతి జనరల్ ఆగా మొహమ్మద్ యాహ్యాఖాన్ సాయుధ బలాల మూడు విభాగాలపై అధికారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సైనిక శాసనం క్రింద ఆయన 25 నిబంధనలను 4 ఉత్తరువులను జారీచేశారు. కొత్త ఉత్తరువుల ప్రకారం ముందు అనుమతి తీసుకోకుండా బహిరంగసభలు, ప్రదర్శనలు జరపడానికి వీలులేదు. హర్తాళ్, లాకౌట్లు నిషేధింపబడ్డాయి.

అమెరికా ఖండన

కరాచీ, మార్చి 26 : పాకిస్తాన్ రాజకీయ సంక్షోభంలో అమెరికా జోక్యం ఉన్నట్లు శ్రీ మవులానా భాషాని చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధార మైనవని రావల్పిండిలోని అమెరికా రాయబారకార్యాలయం ఖండించినది.

సమితిలో విస్మయంగొలపని అయూబ్ రాజీనామా

ఐక్యరాజ్యసమితి, మార్చి 26: పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పదవినుంచిదిగి, ప్రభుత్వాధికారాన్ని సైన్యానికి అప్పగించిన వార్త సమితి వర్గాలకు అంత ఆశ్చర్యం గొలుపలేదు.

వచ్చేసంవత్సరం జరిగే ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ చేయబోనని అయూబ్ ప్రకటించినా తూర్పు పాకిస్తాన్‌లో సంక్షోభం కొనసాగడంతో సైనిక పాలన తప్పదని పరిశీలకులు ముందుగానే భావించారు.

వాషింగ్టన్‌లో అమెరికా అధికారులు ఈ వార్తపై ఎట్టి వ్యాఖ్య చేయ లేదు.

అంతర్ రాష్ట్రమండలి

న్యూఢిల్లీ, మార్చి 26: కేంద్రం, రాష్ట్రాలకు మధ్య సంబంధాలు మెరుగుపరిచే నిమిత్తం, ఒక 'అంతర్—రాష్ట్ర మండలి'ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలిస్తున్నట్టు హోంశాఖ నివేదికలోతెలిసింది.

ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిపై సాంఘిక శాస్త్రవేత్త భావాలు

నందిగామ, మార్చి 26: సామాజిక అసమానత్వాలను రూపుమాపడంలో వైఫల్యం చెందడమే రాష్ట్రంలోనిప్రస్తుతఅశాంతి. అలజడికి కారణం అని సాంఘిక శాస్త్ర వేత్త ప్రొఫెసర్ బి. సర్వేశ్వరరావు(ఆంధ్రాయూనివర్శిటీ) తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రాంతాలలోగాక ప్రజల సౌభాగ్య సంపదలలో గల హెచ్చు తగ్గులే ఈదుస్థితికికారణమని ఆర్థిక శాస్త్రం ప్రొఫెసర్ బి. సర్వేశ్వరరావు పేర్కొన్నారు. వెనుకబడిన వారికి పుష్కలంగా విద్యా సౌకర్యాలు సమకూర్చి, పేదవారిని గొప్పవారు పీడించడాన్ని తుదముట్టించడంలోనే ఈ సమస్యకు పరిష్కారంకలదని 24న ఆంధ్రా యూనివర్శిటీ ఆర్ట్సు, కామర్సు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ సర్వేశ్వరరావు సూచించారు. "సమస్యను ప్రాంతాల దృష్టిలోనుండిగాక, ప్రజల దృక్పథంనుండి చూడడంప్రారంభిస్తే, అపోహలు తొలగి పోతాయని ఆయన అన్నారు.

నందిగామ ఆర్ట్సు కళాశాల వార్షిక దినోత్సవాలలో ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ తాను సోషలిజాన్ని బోధించడంలేదని ఇది పూర్తి గాంధేయ సిద్ధాంతమని, ప్రొఫెసర్ సర్వేశ్వరరావుఅన్నారు.

తెలంగాణా ఆందోళనగురించి ప్రస్తావిస్తూ తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రజలు పట్టు బడితే, గౌరవంగా, ఒకరిపై వైషమ్యం లేకుండా ప్రత్యేకరాష్ట్రాన్ని వారుతీసుకోనివ్వండి" అని అన్నారు ఆయన.

తాము ఎల్లప్పుడు విద్యార్థులనే భావనతో ఉండాలని ప్రొఫెసర్ సర్వేశ్వరరావు ఉపాధ్యాయులకు సలహా ఇచ్చారు. రాజకీయాలవల్ల గాక తన పాండిత్యంవల్లనే సమాజంలో ఉపాధ్యాయుడు గౌరవాన్ని సంపాదిస్తాడు. పాండిత్యం నిత్య గ్రంథపఠనంపై ఆధారపడివుంది అని ఆయన అన్నారు.

తన చుట్టూ వున్న సమస్యలనుగూర్చిఉపాధ్యాయుడు బాగా యోచించాలి. సహేతుకంగా వాటిని పరిశీలించాలి. అప్పుడు తన అభిప్రాయాలను ప్రజలకు, మేధావులకు తెలియ జేయాలని ఆయన అన్నారు.

తాము ఎన్నుకున్న పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా పఠించాలి అని ఆయన విద్యార్థులకుసలహా ఇచ్చారు.

సామాజిక సమస్యలను గ్రహించి, పరిశీలించడంవరకే వారికి వాటితో సంబంధంవుంది. ఉపాధ్యాయుడుగాని, విద్యార్థిగాని రాజకీయాలలోకి దిగాలనుకుంటే, వారు విద్యాసంస్థనువిడిచి వెళ్ళరాదు అని ఆయన అన్నారు. సబ్ కలెక్టర్ శ్రీ టి. నాగరత్నం (విజయవాడ) అధ్యక్షత వహించారు. జంతుశాస్త్ర ప్రొఫెసర్ శ్రీ సి. ఎస్. గణపతి కళాశాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

తొలుత ప్రిన్సిపాల్ శ్రీ జి. శ్రీరాములు నివేదికను సమర్పించారు.

శాసన సభ్యుడు, కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. సూర్యనారాయణరావు కళాశాలకు విరాళాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ జె. బి. రాజారావు పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచి ఇచ్చారు. అనంతరంవిద్యార్థులు వినోదకార్యక్రమం ఏర్పాటు చేశారు.

బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు, మాజీ శాసనమండలి సభ్యుడయిన శ్రీ ఎస్. మాలకొండారెడ్డి విన్న సూచించారు. విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా అంగీకరించడానికి బదులు ఇప్పుడే తెలంగాణా రాష్ట్రాన్ని ఆమోదించాలని ఆయన అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రజలలో చాలమంది భావిస్తున్నారని, తెలంగాణలోని ఆంధ్రులే కాక ఉద్యోగాలలోనివారు కూడా విడిపోవడం రెండు ప్రాంతాలవారికి క్షేమకరమని భావిస్తున్నారని శ్రీ మాలకొండారెడ్డి పేర్కొన్నారు.

మంత్రిగా ఉండి ఢిల్లీకి శ్రీ కొండా లక్ష్మణ్ వెళ్లడం అనుచితమని, ముఖ్యమంత్రి ఆయనను వెంటనే తొలగించి ఉండాలని శ్రీ మాలకొండారెడ్డి స్పష్టం చేశారు. శ్రీశైలంపైన, తరువాత సంఘటనల పైన శ్రీ కొండా లక్ష్మణ్ చేసిన ప్రకటనలు, శ్రీ కావాని, మంత్రులు రాముడు, రామలింగరాజు ప్రకటనలు పరిస్థితిని ఉద్రిక్తం చేసినవని ఆయన అంగీకరించారు.

ఆంధ్రులు అన్ని రంగాలలోను పెత్తనం చెలాయిస్తున్నారనే అభిప్రాయంతోపాటు తెలంగాణా ఉద్యోగులను ఆంధ్ర అధికారులు చిన్నచూపు చూడడం కూడా ఆందోళనకు కారణమని శ్రీ మాలకొండారెడ్డి అంగీకరించారు. తెలంగాణాలో తగిన ప్రయోజనాలు ఉన్న ఆంధ్రుడైన తాను ప్రత్యేక రాష్ట్రం పరిపాలనకు పేలగునో కాదో తెలంగాణా ప్రజలకు సలహా ఇవ్వడానికి వీలులేదని, తెలంగాణా నాయకులు ఈ సమస్యను ఆలోచించాలని పేర్కొన్నారు. తెలంగాణా ప్రజల చేతుల్లో అవమానాలు పొందే బదులు రెండు ప్రాంతాలు విడిపోయేది మేలని, ప్రత్యేక తెలంగాణాను ఆమోదించని పక్షంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆందోళన ప్రారంభమయినా ఆశ్చర్యం లేదని అన్నారు.

తెలంగాణా అడ్వకేట్ల సదస్సుకు సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 26: ప్రత్యేక తెలంగాణా-రాష్ట్ర నిర్మాణావశ్యకతను పరిశీలించే నిమిత్తం, తెలంగాణా ప్రాంతానికి చెందిన అడ్వకేట్ల సభ త్వరలో జరగనున్నది.

నగరంలోని న్యాయవాదులు నిన్న సాయంత్రం సిటీ సివిల్‌కోర్టు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీ బి.సి. జైన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలంగాణా అడ్వకేట్ల 'ఫోరం' ఏర్పాటు చేయడానికి సమావేశం నిర్ణయించింది. సదస్సు ఏర్పాట్లకై ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీలో ఈ క్రింది వారు సభ్యులుగా ఉన్నారు:

శ్రీయుతులు అన్నా సత్యనారాయణరావు (కన్వీనర్), బి.సి. జైన్, అజీముద్దీన్, హరిహర్ లాల్‌దేశ్‌పాండే, బి. సత్యనారాయణరెడ్డి, జె.పి. సక్సేనా, వాసుదేవరావు, ఎం. నరసయ్య, కె.పి. పండరినాద్, ఎం. సుధాకరరెడ్డి, జి. నారాయణరావు, సి. మల్లారెడ్డి, ఎస్. నరసింహారావు, శంకర్‌రావు, బిలోతికర్. (మ. వి)

మచిలీపట్నం, మార్చి 26: బంటుమిల్లి పంచాయతీలో స్థాపించిన టెలిఫోన్—టెలిగ్రాఫ్‌కార్యాలయానికి మార్చి23న శ్రీ బూరగడ్డ నిరంజనరావు(ఎం. ఎల్. ఎ.) ప్రారంభోత్సవం చేశారు. (మ. వి.)

రాష్ట్రవిభజన ఒక్కటే తగిన మార్గం

మాలకొండారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులు సగౌరవంగా, విడిపోవలసిన సమయం ఆసన్న మయినదని రాష్ట్ర

చంద్రలోక యాత్ర మానవాళి వినాశానికి దారితీస్తుందా?

బాన్, మార్చి 26: ఏప్రిల్‌లో 11వ్యోమ నౌకలో అమెరికన్ వ్యోమగాములు చంద్రలోకం పరిభ్రమణం తర్వాత తిరిగి భూమిమీదకు వచ్చేటప్పుడు వారితోపాటు ఇంతకుముందు కనుగొనబడని కొన్ని సూక్ష్మ జీవరాసులు భూమిమీదకు వస్తాయనీ, వాటివల్ల ప్రపంచానికి భవిష్యత్తులో చాలా ప్రమాదం ఉంటుందనీ బోర్న్ అంతరిక్ష పరిశోధనా సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ హైంజ్ కమిన్‌స్కీ నిన్న ఇక్కడ చెప్పారు.

వ్యోమగాములు తమ అపూర్వ సాహస యాత్ర ముగించుకుని భూమిమీదకు వచ్చినతరువాతవారితోపాటువచ్చిన భయంకరమైన ఈ సూక్ష్మ జీవులను నాశనంచేయడం, వారు ఉపయోగించిన పరికరాలను పూర్తిగా శుభ్ర పరచడం చాలా కష్టమని ఆయన హెచ్చరించారు.

ఈ అంతరిక్ష యాత్రలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలనుసరిష్కరించవచ్చును కానీ, చంద్రలోకపరిసరాలనుంచి మానవుడు అడుగు పెట్టడంవల్ల ఉత్పన్నమయ్యే జీవశాస్త్ర సంబంధమైన విషయాలనుగురించి ఇప్పుడేమీ తెలియదని ఆయన అన్నారు.

దీనివల్ల మానవాళి యావత్తూ అంతమైపోయే ప్రమాదంకూడా ఉన్నదని ప్రొఫెసర్ కమిన్‌స్కీ హెచ్చరించారు.

25 మందికి కేంద్రం స్కాలర్‌షిప్పులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 26: వివిధ సాంస్కృతిక రంగాలలో 25 మందికి కేంద్ర విద్యాశాఖ, యువజన సేవాసంస్థలు స్కాలర్ షిప్పులు మంజూరు చేశాయి. కుమారి ఎస్. సీత (కర్ణాటక సంగీతం, గాత్రం), కుమారి నిజునిమోలు సుమతి (మృదంగం), కుమారి కె. శోభారాణి (భరతనాట్యం) లకు స్కాలర్ షిప్పులు ఇచ్చారు.

టర్కీలో తిరిగి భూకంపం

ఇస్తాంబుల్, మార్చి 26: పశ్చిమ టర్కీలో గత ఆదివారం రాత్రి తీవ్ర భూకంపం సంభవించినప్రాంతంలో తిరిగి నిన్న నిన్నరెండుసార్లు భూమి కంపించింది. అయితే కొత్తగా మరేమంటి నష్టాలు వాటిల్లలేదు. ఆదివారంనాటి భూకంపంలో నాటికి దాదాపు నంతుల ఇళ్ళు నాశనమైపోయాయి. ప్రజలు గుడారాలలో నివసిస్తున్నారు.

మధురమైన ధ్వనికి సాటిలేనిది!

ఎమరాల్డ్

సమర్పించు

2 బ్యాండ్ల 'బహార్' ట్రాన్సిస్టరు

● 7 ట్రాన్సిస్టర్లు ● 1 డయోడ్
● పనిచేయుటలో హాయిపు
3 టార్చి సెల్సు చాలును



మహారాష్ట్ర రేడియో & ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్
ఇండస్ట్రియల్ అష్యూరెన్స్ బిల్డింగ్, చర్చిగేట్, బొంబాయి-20.

వి. ఎన్. రామనాథన్, దక్షిణ ఇండియాకు రెసిడెంట్ రిప్రజెంటేటివ్, 9—1—101/1, తాతావారి కాంపౌండ్, సికింద్రాబాద్—25, ఆంధ్రప్రదేశ్.

ప్రధానమైన అన్ని పట్టణములలోను డీలర్లు కావలెను.

టెండర్లు

దిగువ తెలిపిన పనులకు సీల్డు ఐటం రేటు టెండరు ఎగ్జిక్యూటివ్ యింజనీర్ ఫుడ్‌స్టోరేజి డివిజన్ సి. పి. డబ్ల్యు. డి. 35 హోడోన్ రోడ్, నుంగంబాకం, మద్రాసు—6 వారిచే ఇండియా ప్రెసిడెంటు తరఫున, సి. పి. డబ్ల్యు. డి. అప్రూవుడు, ఎలిజిబుల్ కంట్రాక్టర్లనుంచి, మిలిటరీ యింజనీరింగ్ సర్వీస్, రైల్వేస్ అండ్ స్టేట్ ... అప్రోప్రియేటు జాబితాలోని వారి నుంచి 16—4—69 మ. 3 గం. వరకు ...

పని పేరు.	ఎస్టిమేటు ఖరీదు. రు	ధరావతు సొమ్ము రు	3... రు
1. ఆముదాలవలస (శ్రీకాకుళం) లో 5000 టన్నుల కెపాసిటీగల ఫుడ్ గ్రెయిన్ గోడవున్ను నిర్మాణము	4,09,595—	10,000—	15— + ఎ. టి.
2 ఖమ్మంలో 5000 టన్నుల కెపాసిటీ గల ఫుడ్ గ్రెయిన్ గోడవున్ను నిర్మాణము	4,20,926—	10,000—	15— + ఎ. టి.

టెండర్లు అదేరోజు మ. 3—15 గం. కు ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే తెరవబడును. ధరావతు సొమ్ము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాపైద డిమాండ్‌డ్రాఫ్టు ద్వారా డిపాజిటు చేయవలెను. లేదా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ట్రెజరీలలోగాని "రివిన్యూ డిపాజిట్సు" హెడ్ క్రింద చెల్లించి వసూలురశీదు చలాను టెండరుకు జతపరచవలెను. షెడ్యూల్డు బ్యాంకుల కాల్ రశీదుకుడిపాజిటుకూడ అంగీకరించబడును.షరతులు,టెండరుఫారములు,ఈఆఫీసునుంచి, సెక్షనల్ ఆఫీసర్స్(ఫుడ్) సి.పి.డబ్ల్యు. డి. విశాఖపట్నంనుంచి, అసిస్టెంటు యింజనీర్, ఫుడ్‌స్టోరేజి సబ్‌డివిజన్,సి.పి.డబ్ల్యు.డి. విజయవాడనుంచి పనిరోజులలో ఉ.11గం.నుంచి సా. 4 గం.వరకు, 14—4—69 వరకు, ఎన్ లిస్టుమెంటు రుజువు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపించి పొందవచ్చును.

పైన తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిటు చేయని కంట్రాక్టర్ల టెండర్లు వెంటనే నిరాకరించబడును.

ఎనెర్జెటిక్ బ్యాటరీ

లీక్‌ప్రూఫ్

ప్రతిదానిలోను గుప్తమైన శక్తి



మీ ట్రాన్సిస్టర్‌కు, టార్చిలైట్ లేదా ఆకస్మిక అవసరమైన బ్యాటరీని కొనవలసిన మరొక ప్రేరణవలసిన నేడే దానికి దగినదైనా ఎనెర్జెటిక్ బ్యాటరీనే ఎన్నిక చేసుకోండి. ఎనెర్జెటిక్ సెల్‌లోను ఎంత ప్రతి బ్యాటరీ శక్తి దాగివున్నదో మీరే అనుభవంద్వారా తెలుసుకోండి.

ఎనెర్జెటిక్ — అదనపు శక్తిగల బ్యాటరీ.

లార్ ఎంటర్‌ప్రైజెస్ ఉత్పత్తి

సోల్ డిస్ట్రిబ్యూటర్: డౌవెల్ ఇంజనీరింగ్ కం. ప్రై. లిడ్. 186, బెలియాఘాటా రోడ్, కలకత్తా 15 ఫోన్ 24-2681

తమిళనాడు, ఆంధ్ర, మైసూరు మరియు కేరళ స్టేట్సుకు జనరల్ డిస్ట్రిబ్యూటర్లు సేల్ ట్రెండ్, పి.బి. నెం 3101. మద్రాసు-28.

సంగ్రహప్రకటనలు

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు సేకరించ ఏజెంట్లు కావలెను. 1969 సం.పు క్యాటలాగు ఉచితంగా ఇవ్వబడును. మంచి కమీషను కలదు.

పుష్పి ఇండస్ట్రియల్స్, విజయవాడ—1.

అమ్మకము

విజయవాడ నం. 1 టౌన్, కందుల వారి వీధియందు వ్యాపారమునకు అనువైన స్థలము, ప్రస్తుతమున్న పెంకుటింటితో సహా అమ్మబడును.

వివరములకు

ఉద్దండ సోమశేఖరరావు,
పేరాల మార్కెటువద్ద, చీరాల,
గుంటూరు జిల్లా.

ప్రకటనలు

ట్రేడ్‌మార్కులు — పేర్లు— పేటెంటు —డిజైనులు— కథలు—పాటలు కాపీరైటు ఇండియా గవర్నమెంట్ రిజిస్ట్రేషనుకు సంప్రదించండి. వివరములు ఉచితము.

ఎల్. ఆర్. స్వామి, తేనాంపేట,
మద్రాసు—18 ఫోన్: 443629.

WANTED

మంచి జీతమిచ్చే—రేడియో మెకానిక్స్ టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములకు అర్హతపొందుటకై — వివరాలకు 50 పైసలు పంపండి.

I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRAdesh) for special & departmental tests: Summaries & previous years questions/answers available. Prospectus free: Apply to: Account Test Institute, Egmore, Madras-8.

WANTED

టెలిఫోను,వైర్‌లెస్ ఆపరేటర్లు గను, స్టేషన్ మాస్టర్లుగను, సిగ్నలర్సుగను, టెలిగ్రాఫిస్టులుగను ఉద్యోగములుచేయుటకు, ట్రెయినింగ్ ఈ కాలేజీలోనేపొందండి. వివరములకు విద్యార్హతలు తెలుపుచు 50 పై. పంపండి. హాస్టలుఫండుకలదు

Indian T. T. College (Recognised) 4/18 Brodipet, Guntur-2.

వేలం ప్రకటన

చిన్నగంజాం గ్రామ పంచాయతి

ఇందు మూలముగా తెలియ జేయునది ఏమనగా బాపట్ల తాలూకా చిన్నగంజాము గ్రామపంచాయతి ఏరియాలోని మార్కెట్టు మరియు బండ్లస్టాండులలో 1969—70 సంవత్సరము ఫీజు వసూలు చేసుకొను హక్కును ది 28—3—69 శుక్రవారము పొద్దుంతము 4 గంటలకు సదరు గ్రామ పంచాయతి కార్యాలయమువద్ద బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొన దలచినవారు రు. 250— లు డిపాజిట్టు చెల్లించి, యిందువెంట సాల్వెన్సీ సర్టిఫికెట్టు జతపర్చ వలయును. పాటకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసు కొన వచ్చును.

(సం) ఎ. అనంతకృష్ణశర్మ,
బి. కాం., బి.యిడి
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

EDUCATIONAL

సరస్వతీ విద్యాలయము
(ప్రత్యేక తరగతులు)

ఇంగ్లీషు మీడియం స్టేపిటరీస్కూలు. థియోసాఫికల్ సొసైటీ—విజయవాడ—2.

నూతన సంవత్సరము ప్రి ప్రైమరీ (Pre-Primary) తరగతిలోచేర్చుకొనుటకు 4 సం.లు నిండిన 50 మంది బాలబాలికలకు ప్రత్యేకతరగతులు ఏప్రిల్ 1నుండి ప్రారంభం. ఇందులో పాతబస్తీవారికి 20 సీట్లు ప్రత్యేకించబడినవి. ఇప్పుడు చేరిన వారికే రానున్న విద్యాసంవత్సరములో ఈ పాఠశాలలో చదువుటకు అవకాశముండును.

1, 2, 3, 4 తరగతులలోఖాళీలున్నచో విద్యార్థులను బట్టి చేర్చుకొనబడుదురు.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను, సిగ్నల్లర్సుగను, టెలిగ్రాఫిస్టులు గను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్హతలు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

పుస్తకములు

ప్రజా ప్రతినిధి
(హోటు విలువ తెలుపు పుస్తకం)

రచనావరణ కర్త, యం. రామిరెడ్డి జన్మదినోత్సవ సందర్భమున 1—1—69 సం. లో వెలసిన ఈ పుస్తకం 27—3—69 న వెలువడుతుంది. గాన చదువరులకు, ప్రజాభిమానులకు విజ్ఞప్తి తెలుపుచున్నాము.

మంగాపురం ఇట్లు,
పొదిలి తా. ఎస్. నారాయణరెడ్డి, బి. కాం.
నెల్లూరు జిల్లా.

టెండరు నోటీసు

వెంకటగిరి పంచాయతి
నెల్లూరు జిల్లా,

దిగువ సమూదుపరచిన పనులకు సీలు వేయబడిన టెండర్లను తే 31—3—69ది సోమవారము మధ్యాహ్నము 12 గంటలవరకు వెంకటగిరి పంచాయతీ - ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే అందుకొనబడి అదే దినము 12—05 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. నిర్ణయించిన డిపాజిట్టు చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలయును. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. శ్రీ వరదరాజస్వామి దేవాలయము వద్ద సిమెంటు గోడ నిర్మాణ ఎస్టిమేటు రు 1900 — డిపాజిట్టు రు 95 —
2. వెంపవీశెం నందు మూతబండలుకాలువ నిర్మాణముపై వేయు యస్టిమేటు రు 3500 — డిపాజిట్టు రు 175 —
3. పంచాయతీ కార్యాలయము అభివృద్ధి చేయుటకు ఎస్టిమేటు రు 1950 — ఎస్టిమేటు రు 98 —
4. బందెలదొడ్డి వీధిలో రోడ్డు రిపేరు ఎస్టిమేటు రు 2000 — డిపాజిట్టు రు 100 —

(సం) టి. వెంకట్రావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుంటూరు జిల్లాలో రకరకాల పరిశ్రమల స్థాపనకు కృషి

పొన్నూరు సమితి సమావేశంలో కలెక్టర్ శ్రీ వెంకటరత్నం వివరణ

పొన్నూరు, మార్చి 26: గుంటూరు జిల్లాలో వ్యవసాయాభివృద్ధితో పాటు పారిశ్రామికాభివృద్ధిని పెంపొందించి — త్వరలోనే విద్యావంతులలో, నిరక్షరాస్యులలోను పాతుకొని ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించి వారికి జీవనభృతి కల్పించడానికి కృషి చేస్తున్నట్లు ... జిల్లాలో పరిశ్రమలను పెంపొందించడం ప్రోత్సహించడంకంటే కార్యక్రమం చేస్తున్నాము. ఈ దృష్టితోనే గుంటూరులో ఆటోనగరాలు ఏర్పాటు చేసే పరిశ్రమ, నాగార్జునసాగర్‌లో ... తెనాలి, బాపట్ల తాలూకాలలో ... జిల్లాలో 150 చిన్నతరహా పరిశ్రమలను త్వరలో స్థాపించబడుతున్నవి. అంతేగాక, చిన్న తరగతుల పరిశ్రమలకు కూడా స్థానం కల్పించబడుతుంది అని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మార్చి 21వ తేదీన ఇక్కడ చెప్పారు.

జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పొన్నూరు పంచాయతీసమితి ఆధ్వర్యంలో సమావేశంలో ప్రసంగిస్తూ కలెక్టరు పై విషయాలు చెప్పారు.

సభకు సమితి అధ్యక్షుడు శ్రీ దొప్పలపూడి రంగారావు అధ్యక్షత వహించారు.

1968—69 సంవత్సరం 'దాట' కార్యక్రమాన్ని అభివృద్ధి మండలి నిర్వహించింది.

అప్పాపురం ప్రాజెక్టు క్రింద సాగు అయ్యే భూములనుండి చాలా తక్కువ రాబడి వచ్చిన విషయాన్ని ప్రస్తావించి ఆ ప్రాజెక్టు కావాలని, సత్వరమే అభివృద్ధి పన్ను విధానాలు చెల్లిస్తున్నవారు కూడా ముందుకు వచ్చి ఆట్టే పన్నులు చెల్లించడం లేదని ఆయన వెనకబడితే నష్టపోయేది రైతులేనని కలెక్టరు చెప్పారు.

పంట దిగుబడులు పెంచడానికి సభ్యులు చేసిన కృషిని అభినందిస్తూ 1967—68 సంవత్సరంలో చేపట్టిన ప్రాజెక్టుల విషయం ఆయన తెలిపారు. వ్యవసాయ విస్తరణ ప్రాంతం పెరిగినది. అలాగే రసాయనిక ఎరువుల వాడకం పెరిగినది. వాటి వాడకం ఈ సంవత్సరం 40 వేల మెట్రిక్‌టన్నులనుండి 120 వేల మెట్రిక్‌టన్నులకు పెరిగినందునవే జిల్లాలో నాటికి 40 వంతులు పంట రాలు బడి పెరిగిందని ఆయన చెప్పారు. అన్నిరకాల ధనాన్ని బ్యాంకులనుండి ఆర్థికపరపతికి సౌకర్యములు కలుగచేయబడినవని కలెక్టరు చెప్పారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ మేనూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పంట ఎక్కువ పండించినందుకు రైతులను అభినందించారు. పంచాయతీల వారి పంచాయతీ అభివృద్ధి పథకాలు ... పూర్తి చేయించి నిర్మించవలసిందని సూచించారు.

ఐ. ఆర్. 8 అనే వరిని పండించి తద్వారా సాధించిన అధికపంట దిగుబడిన రైతులను శాసనమండలి సభ్యుడు శ్రీ అక్కల కోటయ్య అభినందించారు. బియ్యంవాడకంతోపాటు పాలు, కోడిగుడ్లవాడకాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పారిశ్రామిక రంగంలో కావలసిన ముడి పదార్థములకు నాలుగోవంతు మాత్రమే అభ్యమవుతున్నవని, నాటికి నూరుపాళ్ళ పారిశ్రామిక ప్రగతికి కావలసిన మేరకు అభ్యపరిస్తేనే తప్ప సాధ్యంకాదని శ్రీ కోటయ్య చెప్పారు. సాంకేతిక సహాయంతోపాటు, సహకార సంఘాలద్వారా పరపతి సౌకర్యంకూడా కలుగచేస్తేనే పారిశ్రామికరంగం అభివృద్ధి చెందుతుంది అని ఆయన సూచించారు.

వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ నరసింహాచార్యులు, స్పెషల్ గేడ్ డిప్యూటీ కలెక్టరు శ్రీ సి. నారాయణస్వామి, విద్యుచ్ఛక్తి అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ కుటుంబరావు, పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర శ్రీ రాధాకృష్ణమూర్తి, పశుఅభివృద్ధి జిల్లా ఆఫీసరు శ్రీ నరసింహమూర్తి, జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ జేమ్సు జరిగిన అభివృద్ధిమీద మాట్లాడారు.

దొప్పలపూడి సర్పంచ్ శ్రీ సి. హెచ్. వెంకటరెడ్డి ప్రేక్షకుల కోరకను తెలిపారు. నాగ్గసారు సర్పంచ్ కోమయ్యారు, కాట్రపాడు, గార్లపాడు, నాగుంపాడు గ్రామాలు సమితి మెట్ట ప్రాంతాలు త్రాగడానికి మంచినీటి కొరత అనుభవిస్తున్నాయని ఒకనెలరోజులలోగా నర్సాలు లేకపోతే మంచినీటి కొరత తీవ్రతర మవుతుందని చెప్పారు. (మ. వి.)

బెంగాల్ ఫ్రంట్‌తో సోషలిస్టుల పేచీ

జోషికి అజయ్ ముఖర్జీ లేఖ

కలకత్తా, మార్చి 26: పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంటు మంత్రివర్గంలో సంయుక్త సోషలిస్టు పార్టీ చేరడానికి—రాష్ట్ర శాఖకు అనుమతి ఇవ్వవలసినదిగా పార్టీ అధ్యక్షుడైన శ్రీ ఎస్. ఎం. జోషికి ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ విజ్ఞప్తి చేశారు.

యునైటెడ్ ఫ్రంట్ నిర్ణయాన్ని పునః పరిశీలించుకొని శ్రీ జోషికి పై నిర్ణయం తీసుకోవాలని ఆ లేఖ వ్రాసినట్లు శ్రీ ముఖర్జీ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఫ్రంట్ మంత్రివర్గంలో తమ పార్టీ తరఫున ఇద్దరు కాబినెట్ హోదాలమంత్రులను నియమించడంతో పాటు ఒక ముఖ్య శాఖను తమకు అప్పగించాలని కోరగా, యునైటెడ్ ఫ్రంటు అందుకు అంగీకరించక పోవడంతో మంత్రివర్గంలో చేరడానికి సోషలిస్టులు నిరాకరించిన విషయం తెలిసిందే. సోషలిస్టులకు కాబినెట్ హోదాలో ఒకమంత్రి పదవిని, మరొక సహాయ మంత్రి పదవిని మాత్రమే కేటాయిస్తామని మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి పూర్వం ఫ్రంట్ స్పష్టం చేసినది. నాటి నుంచి నేటివరకు సమస్య పరిష్కారం కాలేదు.

మధ్యప్రదేశ్ అధికార పీఠంపై తిరిగి కాంగ్రెస్

ముఖ్యమంత్రి శుక్లా ప్రభృతుల పదవీ స్వీకారం

భోపాల్, మార్చి 26: సూతన నాయకుడు శ్రీ శ్యామచరన్ శుక్లా ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేయుడంతో సంయుక్త విధాయక్‌దళ్ చేత విఘాతానికి గురియైన ఇరవై నెలల తరువాత మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నేడు తిరిగి అధికార పీఠాన్ని అధిష్ఠించినది.

శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా, శ్రీకుంజీలాల్‌దూబే, మంత్రిమండలి తొలి జట్టులో సభ్యులుగా నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

తన మంత్రివర్గం నాలుగు లేదా ఉండగలదని, తరువాత మంత్రివర్గాన్ని విస్తరించగలనని నూతన ముఖ్యమంత్రి చెప్పారు. మంత్రివర్గంలో తన సహచరులను ఎన్నుకునే సందర్భంలో, రాష్ట్ర శాసనసభలోని అభ్యుదయ వాదులైన శాసనసభ్యులతో పాటు కురువృద్ధులైన నేతల అభిప్రాయాలను శ్రీ శుక్లా, కాంగ్రెస్ అధిష్ఠానవర్గ ఆదేశాన్ని కూడా తీసుకోవలసి వుంటుంది. 296 మంది సభ్యులుగల శాసనసభలో ఇప్పుడు కాంగ్రెస్‌కు చెప్పదగిన మెజారిటీ ఉన్నప్పటికీ, లోగడ ఇచ్చిన మాటకు కట్టుబడి, కాంగ్రెస్ మిత్రులను మంత్రివర్గానికి నాయకత్వం వహింపజేయవలసి రావచ్చు. విస్తరించేటప్పుడు ఈ ప్రశ్నపై తుది నిర్ణయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తీసుకోవలసి వుంటుంది. ఈ సందర్భంలో శ్రీ శుక్లా, ఈ వారాంతంలో ఢిల్లీ వెళతారు కూడా.

గవర్నర్ శ్రీ కె.సి. రెడ్డి పదవీ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీలోని వివిధ పార్టీల సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు. శ్రీ ద్వారకాప్రసాద్ మిశ్రా, రాజమాత విజయరాజేసింధియా, అసెంబ్లీ స్పీకర్ కాశీప్రసాదుపాండే, గాజానరేశ్ ఎం డిసింగ్ హాజరైనారు.

అపాయస్థితిలో వున్న కాళేశ్వరరావు బ్రిడ్జి

విజయవాడ, మార్చి 26: హనుమాన్‌పేట, గవర్నరు పేటలను కలుపుతూ, రైల్వే కాల్వపై ఒకటిన్నర మైలు, ఒకటిన్నర ఫర్లాంగు వద్ద రు. 1,15,335 లు ఖర్చుచేసి నిర్మించిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు బ్రిడ్జి అపాయ స్థితిలో ఉన్నది.

రిక్షాలు వెళుతున్నప్పుడు అదురుతున్నది. అనేకచోట్ల బీటలువారి పెద్ద పెద్ద కన్నాలు పడటం, వాటిని రాళ్ళతో, చెక్కలతో పూడ్చడం జరుగుతున్నది. విజయవాడ పితామహుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు అయిన శ్రీ కాళేశ్వరరావు ఈ వంతెనకు 1960 సెప్టెంబరు 14 న ప్రారంభోత్సవం చేశారు.

దాని వెడల్పు 12 అడుగులు. పొడవు 200 అడుగులు. 4 ఖానాలు ఉన్నాయి.

రైల్వే స్టేషన్‌కు, బస్సు స్టాండుకు దగ్గరలో వుండటంచేత ఈ వంతెన ఎంతో ఉపయోగకరంగా వుంది. ఈ వంతెన నిర్వాహకులు 'గట్టి' మరమ్మత్తులు ప్రారంభించడం అవసరం.

రైళ్లు ఢీకొని 15 మంది మరణం

లాహోరు, ఐర్లమ్యం, మార్చి 26: నిన్న ఇక్కడ రెండు పాసింజర్ రైళ్ళు ఢీకొనగా 15 మంది ప్రయాణీకులు మరణించారు. 70 మంది గాయపడ్డారు. 15 సంవత్సరాలలో, ఐర్లండులో ఇంత పెద్ద ప్రమాదం ఎన్నడూ జరగలేదు.

అభ్యుదయ ఫైనాన్స్ ఎంటర్‌ప్రైజెస్ ప్రై. లిమిటెడ్,

(భారతీయ కంపెనీల చట్టము 1956 క్రింద స్థాపించబడినది).

రిజిష్టర్డ్ ఆఫీసు: సుందరాదివారి ప్యాలెస్, గుంటూరు—3. ఫోన్ నెం. 1577

గ్రామ్సు: "ABHYUDAYA"

బ్రాంచీలు: విశ్వని మాన్షన్: గాంధీనగరం, విజయవాడ—3. ఫోన్ నెం. 5720. మెయిన్‌రోడ్, నర్సరావుపేట ఫోన్ నెం. 72 పి.పి.

అనుమతించబడిన మూలధనం రు 5,00,000. చెల్లించిన మూలధనం రు 2,00,000.

1968 నవంబరులో మొదలుపెట్టిన మా చిట్ వ్యాపారము 5 నెలలలోనే కోటి రూపాయల టర్నోవరు అగుటకు మాకు తోడ్పడిన మా చందాదారులకు, ఫీల్డ్ ఆఫీసర్సుకు మా ధన్యవాదములు.

ఈ క్రింది క్రొత్త చిట్సుకు ఏప్రిల్ నెలలో పాటలు జరుగును గాన వెంటనే చేరవలసినదిగా మనవి.

చిట్ నెం.	నెలలు.	నెలసరి చందా.	చిట్ విలువ.	సభ్యులు.
LTC/A	40	రు. 1000	రు. 40,000	40
STC/A	25	రు. 1000	రు. 25,000	25
LTC/C	40	రు. 500	రు. 20,000	40
LTC/D	40	రు. 250	రు. 10,000	40
LTC/N	40	రు. 125	రు. 5,000	40
LTC/F	40	రు. 100	రు. 4,000	40
STC/I	12	రు. 500	రు. 6,000	12

పై చిట్ గ్రూపులుగాక చిన్న మొత్తముల గ్రూపులుకూడా అనేక రకములు కలవు. దరఖాస్తు ఫారములను గురించి యితర వివరములకు మా పై ఆఫీసులకు వ్రాయండి.

మా ప్రత్యేకతలు:

1. చిట్స్ పాయిదా క్రింద మీరు కట్టిన డబ్బులో 60% కంపెనీ రూల్స్ ప్రకారము అప్పు ఇవ్వబడును.
2. పాటలో గెలిచినవారు, సెక్యూరిటీ వగైరాలు ఎంత త్వరలో ఇస్తే అంత త్వరలో డబ్బు ఇవ్వబడును.
3. పాటకు గరిష్ట హద్దులు లేవు.
4. పాడినవారు, పాడనివారు అందరికీ సమానమైన డివిడెండ్సు.
5. పోస్టుద్వారా కూడ పాటలో పాల్గొనే అవకాశం

అనుభవము, ఆసక్తి, పలుకుబడి కలిగిన అభ్యర్థులనుండి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణములలో, కంపెనీవారి రిప్రెజెంటేటివ్సుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అన్ని తరగతులవారి ఆర్థికాభ్యుదయమే "అభ్యుదయ" ఆశయము

ఏలూరు మరియు రాజమండ్రిలో త్వరలో మా బ్రాంచీలు ప్రారంభించబడుచున్నవి.

SUVARNA

భీమవరంలో తిరుపతి దేవస్థానం కళ్యాణమంటపం

స్థల పరిశీలన అనంతరం రు. 2 లక్షలు మంజూరుచేయనున్నట్లు శ్రీ అప్పారావు ప్రకటన

భీమవరం, మార్చి 26: భీమవరం రైల్వే స్టేషన్ సమీపంలో కళ్యాణమంటపం నిర్మాణనిమిత్తం రెండున్నర లక్షల రూపాయల ఖరీదుచేసే 50 సెంట్ల స్థలమును తిరుమల తిరుపతి దేవస్థానానికి శ్రీ కురుసేటి సోదరులు వారి తండ్రి శ్రీ నాగభూషణం స్మారకార్థం విరాళముగా యొసగిన సందర్భంలో ఆస్థలాన్ని పరిశీలించేందుకు దేవస్థానం ట్రస్టీలు శ్రీ అప్పారావు, దేవస్థానం కమిటీ సభ్యులు శ్రీ ఎస్. విశ్వనాథరావు, శ్రీ రంగరాజు 21న ఉదయం ఇక్కడకు విచ్చేశారు.

అంతకుముందు శ్రీ అప్పారావుకు, ఇతర సభ్యులకు దేవస్థానం సమాచార కేంద్రం వద్ద శ్రీ దంతులూరి బాపిరాజు అధ్యక్షతన స్వాగత సన్మానసభ జరిగింది. శ్రీ పోడూరి చోడయ్య, శ్రీ అర్కా సోమయాజులు, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నరసింహారావు, శ్రీ గన్నాబత్తుల గోవింద ప్రసంగించారు. భీమవరంనుంచి తిరుపతికి నేరుగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ అప్పారావు దేవస్థానంబోర్డు అధ్యక్షులుగా వుండగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ విశ్వనాథరావు, శ్రీ రంగరాజు వివరించారు.

దేవస్థానానికి వాణిజ్యపద్ధతిలో లాభాలు చేకూర్చేందుకుగాక యాత్రికులకు అధిక సౌకర్యాలు కలిగించేందుకు కృషి చేస్తున్నదని, రు. 55 లక్షల వ్యయంతో విక్కిరి పెద్ద సత్రాన్ని నిర్మించడానికి, రు. 8 లక్షలతో పుష్కరిణి సముద్ధరణకు, పాతబస్సుల స్థానే కొత్త బస్సులు వేసేందుకు ధర్మదర్శనం కాలం పెంచేందుకు కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని శ్రీ అప్పారావు అన్నారు. శ్రీ రాంభద్రరాజు వందన సమర్పణ చేశారు.

ఆతరువాత వాణిజ్యమండలి జరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ అప్పారావు, ఋషికేశ్, వారణాసి, బదరీనాథ్‌లలో ధర్మశాలల నిర్మాణానికి భారీ మొత్తాలను కమిటీ మంజూరు చేసిందని, ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయములలోను ఉచితంగా భగవద్గీత పంపిణీ చేసేందుకు సంవత్సరానికి రు. 15 వేలు దేవస్థానం వ్యయపరుస్తున్నదని అన్నారు. వేదాధ్యయనం చేసే కుటుంబాల సహాయార్థం మూడు రాష్ట్రాలకు కొంత సొమ్ము కేటాయించబడిందన్నారు.

కల్యాణమంటపం నిర్మాణానికి విరాళమొసగబడుతున్న స్థలాన్ని శ్రీ అప్పారావు పరిశీలించి సంతృప్తిచెంది, సమాచార కేంద్రం, కల్యాణమంటపం నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లును దేవస్థానం ఇంజనీర్లు వాటి నమూనాలు రూపొందించిన అనంతరం, వాటి నిర్మాణ బాధ్యతను కూడా స్థలదాతలే వహించాలని కోరారు.

కళ్యాణమంటపమునకు చేరే రోడ్డు నిర్మాణానికై తాము మూడు సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇవ్వనున్నట్లు శ్రీ గన్నాబత్తుల గోవిందరావు ప్రకటించారు.

శ్రీ అప్పారావు శ్రీ కురుసేటి సోదరులు శ్రీ గోవిందరావు గృహాలకు వెళ్ళి దేవస్థానం తరపున, ప్రజల తరపున కృతజ్ఞత తెలియజేశారు. (మ. వి.)

మదరాసు, మార్చి 26: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వచ్చే నెలలో మదరాసుకు రానున్న సందర్భంలో మదరాసు కార్పొరేషన్ ఆమెకు పౌరసన్మానం ఏర్పాటు చేసారు.

ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగుల సంఘం

విజయవాడ, మార్చి 26: కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని విద్యుచ్ఛక్తి కార్మికులు మార్చి 23న ఇక్కడ ఎస్. జి. హెచ్. భవనములో శ్రీ సి. వి. రావు శాస్త్రి అధ్యక్షతన సమావేశమై "ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్" స్థాపించుటకు తీర్మానించారు. ఈ సంస్థలో ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలలో ఎ. పి. ఎస్. ఇ. బి. లో పని చేయు యస్. యు. ఆర్. వర్కుచార్జిడు, ఒ.యుసీ. యస్. తరగతుల కార్మికులు సభ్యత్వము పొందుటకు అర్హులని, యూనియను భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధముచేయుటకు, సంఘ కేంద్ర ఆఫీసును విజయవాడలో యేర్పాటు చేయుటకు తీర్మానించారు.

ఈ క్రిందివారిని సంఘ పాలకవర్గముగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ నాగిరెడ్డి చలపతిరావు, ఉపాధ్యక్షులు: శ్రీ బి. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ పంచిరాజ పాపారావు, ఉప ప్రధాన కార్యదర్శి శ్రీ సి. పి. రావు శాస్త్రి, ఆర్గనైజింగు కార్యదర్శి: శ్రీ వి. రంగారావు, కోశాధికారి: శ్రీ యం.ఎ. రావు.

ఎమ్. ఆర్. రాధాకు జామీను తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 26: ప్రసిద్ధ తమిళ చలనచిత్ర నటుడు శ్రీ ఎమ్.ఆర్. రాధ తనకు జామీను ఇవ్వవలసిందిగా దాఖలు చేసుకొన్న దరఖాస్తును సుప్రీంకోర్టు నిన్న త్రోసిపుచ్చింది.

ఆయన చేసుకున్న అప్పీలుపై ఏప్రిల్ నెలలో విచారణ జరపడానికి కోర్టు నిర్ణయించింది.

ప్రముఖ తమిళ నటుడు శ్రీ ఎం.జి. రామచంద్రన్‌ను హత్య చేయడానికి ప్రయత్నించాడనే నేరంపై మద్రాసు సెషన్స్ జడ్జి ఏడు సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్ష విధించారు. మద్రాసు హైకోర్టు దీనిని ధ్రువపరచింది. హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకోడానికి సుప్రీంకోర్టు అనుమతించింది.

రైలు ప్రమాదాలు నివారించే సాధనం

తిరునవేలి, (తమిళనాడు) మార్చి 26: రైళ్లు ఢీకొనే ప్రమాదాలను నివారించే ఒక ఆటోమాటిక్ సాధనాన్ని తిరునవేలి జిల్లా, వెంకట దంపతికి చెందిన ఒక సెకండరీ స్కూలు ఉపాధ్యాయుడు కనిపెట్టాడు.

ఆయన పేరు రాజా శంకరలింగం. నిన్న కలెక్టరు కార్యాలయంలో అధికారులకు, పత్రికల వారికి ఈ సాధనాన్నిఆయన ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ సాధనాన్ని కనిపెట్టిన ప్రతిభకు చిహ్నంగా 'ఇన్వెన్షన్ ప్రమోషన్ బోర్డు' ఆయనకు రు. 7 వేల గ్రాంటు ఇచ్చింది.

ఢాకా పోలీసుకాల్పుల్లో ఒకని మృతి

ఢాకా, మార్చి 26: ఢాకా, మైమెన్‌సింగ్ ప్రాంతాలలో గత మూడురోజులుగా అల్లరి మూకలపై పోలీసులు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారనీ, మరొక ముగ్గురు గాయపడ్డారని నిన్న ఢాకాలో అధికార రీత్యా ప్రకటించారని పాక్ రేడియో పేర్కొన్నది.

టార్జాన్ ఇదిగో వచ్చింది

ధర: రు. 9.95

క్రొత్త టార్జాన్ సాండల్స్, మజ్‌బూట్ జోళ్లలో సరిక్రొత్త డిజైనువి, మీకు రు. 10/- కంటె తక్కువ ధరలో లభిస్తున్నాయి.

టార్జాన్ సాండల్స్ చాల కాలము మన్నేలా, మీ కాళ్లకు సౌఖ్యము నిచ్చేలా డిజైను చేయబడినవి.

MAZBOOT

తయారుచేయువారు: భోప్లాస్ ప్రై.లి. బొంబాయి.78.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటరు: పాపులర్ షూ మార్టు మల్లికార్జున వీధి, హనుమాన్ పేట, విజయవాడ.3.

ఒక పనామాను వెలిగించండి. మొట్ట మొదటి పీల్పులోనే వర్జీనియా పొగాకుయొక్క కమ్మదనము తెలియును. పీల్చి, వదలి మళ్లీ పీల్చండి.

చిట్ట చివరి పీల్పు దాకా పనామాతో మీరు తృప్తి చెందెదరు!

అతి సుందరమైన ప్యాకెట్టు! భారతదేశంలో మొట్టమొదట వెలువడిన "పోష్" ప్యాకింగ్.

పొగ త్రాగి సంతృప్తి చెందుటకు పనామా!



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56. భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

ఉచితం చీర

అన్ని సైజు సుందర వనితలు కోరుకొను సరి కొత్త ఆకర్షణీయమైన డిజైన్లతో అందమైన రంగులతో మంచి పొసన్న కాశ్మీరు, బెంగుళూరు అద్భుతమైన చీరెలు మా వద్ద మాత్రమే ... వి.పి. పోస్టేజ్ సిల్క్ చీరె ఒకటి వెల రు. 13/50 లు. రెండు రు. 26/- లు. మూడు రు. 37/50 లు. నాలుగు రు. 47/- రెండు ... ఒక బ్లౌజు ముక్క ఉచితం ఐదు చీరలు రు. 60/50 ఐదు చీరెలతో ఒక చీరె ఉచితం వి.పి. పోస్టలు ద్వారా నగానికి ఇంటికి తెప్పించుకొనండి. అత్యద్భుతమైన గిరాకీ పరిమిత మైన స్టాకులు. నేడే ఆర్డరు ఇవ్వండి.

KOHINOOR SAREE AGENCY
(R) KALYAN PURA, DELHI-6.

వాయిదాలలో ట్రాన్సిస్టరు

దినాకా — 69 నంబరు 3 బాండ్ ఆల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు ధర రు. 165 నెలసరి రు. 10—వాయిదాలలో ప్రతి బానుకు గ్రామానికి సప్లయి చేస్తాము.

TA-TA SALES,
Kolhapur Road, Delhi-7.

వెండెల్



ఎలక్ట్రిక్ మోటార్లు

మోనోబ్లాకు పంపు సెట్లు

వెండెల్ ఇండస్ట్రీస్
38, కావస్‌జీ పటేల్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి-1

ఏజెంట్లు:-
1) ఫోనిక్స్ సిండికేట్
కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ-1
2) సౌవిసుగో (ఇండియా) ఇండస్ట్రీస్
కాకినాడ-2.

వ్యవసాయరంగంలో తెలంగాణా అభివృద్ధి

12 ఏళ్ళలోనే 50 శాతం మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26: ఆంధ్ర ప్రదేశ్ అవతరణ అనంతరం వ్యవసాయరంగంలో తెలంగాణా ప్రశంసనీయమైన ప్రగతి వృద్ధిని సాధించిందని, ఈ 12 సంవత్సరాల లోను ఆహార ధాన్యాల ఉత్పత్తి 56.7 శాతం, ప్రత్తి 52.9 శాతం, చెరకు 36.3 శాతం, పొగాకు 155.6 శాతం ఉత్పత్తి హెచ్చినదని నిన్న రాత్రి హైదరాబాద్ రేడియో నుండి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి వి రెడ్డి తన ప్రసంగంలో వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ పద్ధతులలో మార్పులవల్ల ప్రతి ఎకరాకు దిగుబడి హెచ్చినదని పేర్కొన్నారు.

గత 12 సంవత్సరాలలోను నిజాముల్లో 86.6 శాతం, జొన్నలు 24.3 శాతం, సజ్జ 24.4 శాతం, మొక్కజొన్న 66.4 శాతం, ప్రత్తి 10.2 శాతం, చెరకు 29 శాతం, పొగాకు 57 శాతం ఎకరా దిగుబడి హెచ్చింది.

శ్రీ టి వి రెడ్డి తన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో తెలంగాణా సాధించిన అభివృద్ధిని గురించి అనేక వివరాలను అందచేశారు.

రసాయనిక ఎరువులను బాగా ఉపయోగించడంవల్ల తెలంగాణాలో వెంటనే సత్ఫలితాలు కనిపించాయి. 1956 లో తెలంగాణా అంతటా 9950 టన్నుల ఎరువులను ఉపయోగించారు. 1967—68 నాటికి 222291 టన్నుల వరకు ఎరువుల వినియోగం హెచ్చింది. అనగా 12 సంవత్సరాల లోను తెలంగాణాలో ఎరువుల వినియోగం 22 రెట్లు పెరిగింది. ఇదేకాలంలో ఆంధ్ర ప్రాంతంలో ఏడు రెట్లు మాత్రమే ఎరువుల వినియోగం హెచ్చింది. 1967—68 లోనే తెలంగాణాలో వినియోగించిన ఎరువుల విలువ రు 11 కోట్లు.

ఆముదం పంటలో దేశంలో ఆంధ్ర ప్రదేశ్‌ది అగ్రస్థానం. ఇందులో తెలంగాణాలో 83 శాతం సైర్లు వేస్తారు. మొత్తం రాష్ట్రంలో 6.71 లక్షల ఎకరాలలో ఆముదం పంట వేయగా తెలంగాణాలోనే 5.53 లక్షల ఎకరాలలో ఈ పంట వేశారు.

తరువాత ఇటీవల కాలంలో అందరి దృష్టిని ఆకర్షించిన ద్రాక్ష పంటను గురించి శ్రీ టి వి రెడ్డి ప్రస్తావించారు. ద్రాక్ష తోటలో పెట్టిన పెట్టుబడి ఆరు కోట్లు. హైదరాబాద్ పరిసరాలలోనే 36 వేల టన్నుల ద్రాక్ష పండిస్తున్నారు. దీని విలువ 36 కోట్లు. 30 వేల మందికి దీనిమీద జీవనోపాధి లభిస్తున్నది. ఇటీవల కాలంలో ద్రాక్ష పంట బాగా హెచ్చి, అందువల్ల హైదరాబాద్‌కు దేశంలో ప్రథమ స్థానం లభించింది.

రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని ప్రస్తావించి 1956—57 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 57.98 లక్షల టన్నులు కాగా, 1966—67 నాటికి 68.23 లక్షల టన్నులకు హెచ్చింది. ఈ పెరుగుదల 17.3 శాతం మాత్రమే. తెలంగాణాలో 14.54 లక్షల టన్నుల నుండి 22.80 లక్షల టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చింది. ఇది 56.9 శాతం.

కరీంనగర్‌లో ఎన్. జి. ఓ. ల నిరాహారదీక్ష

కరీంనగర్, మార్చి 26: తెలంగాణా ఎన్ జి వో ల సంఘం పిలుపు నందుకొని కలెక్టర్ ఆఫీసు ముందు ఏడుగురు ఉద్యోగులు 24 గంటలపాటు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. సిరిసిల్ల, హుజూరాబాద్, పెద్దపల్లి, వేములవాడ, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథెన, సిరిసిల్లకు చెందిన ఉపాధ్యాయుల యూనియన్ ప్రతినిధులు నిరాహారదీక్ష ప్రారంభించారు.

వీరందరు పాస్—మ శిక్షలను తొలగించాలని, ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని, నిర్బంధ పదవీవిరమణ నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. మరి 30 మంది నిరాహార దీక్షలో పాల్గొంటారు.

నిజామాబాద్‌లో

నిజామాబాద్ కలెక్టర్ ఆఫీసు ముందు ఎన్ జి ఓ ల నిరాహారదీక్ష ప్రారంభమయింది. 10 మంది దీక్షలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణా కోరుతున్న విద్యార్థులు కూడా నిరాహారదీక్ష ప్రారంభించారు.

29 న మొదటసారిగా నిజామాబాద్‌లో ప్రత్యేక తెలంగాణా కన్వెన్షన్ జరగనున్నది. ప్రత్యేక తెలంగాణా కోరుతూ విద్యార్థులు ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించడం ఇదే మొదటసారి.

ఖమ్మం

తెలంగాణా ఎన్ జి ఓ ల యూనియన్ కార్యాచరణ సమితి ప్రారంభించిన ఆందోళన రెండవ దశలో భాగంగా కలెక్టర్ ఆఫీసు వద్ద నిరశన దీక్ష ప్రారంభమైంది. ఈ దీక్షలో పాల్గొన్నవారు శ్రీ కృష్ణ, శ్రీ ప్రసాదరావు, శ్రీ వేమసెట్టి రామమూర్తి, కొత్త రంగారావు, వెంకటేశ్వరరావు, రవీంద్రబాబు రఘుపతిరావు దాస సాధరావు ఉన్నారు.

భీమడోలు సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

కలెక్టర్ వివరణ

ఏలూరు, మార్చి 26: భీమడోలు పంచాయతీ సమితిలోని లింగంపాలెం గ్రామంలోని చిన్న రైతులందరూ కలిసి సమష్టి పథకానికి ముందుకు వచ్చినందున ఆ గ్రామానికి ఇరుపు ఎవర్ ట్రిల్లులు పంపనున్నట్లు జిల్లా కలెక్టరు ... భీమడోలు సమితి సమావేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన సమావేశంలో తెలియజేశారు. ఆ ప్రాంతంలోని పంచాయతీలు కలిసి ఎవర్ ... కొంత భరించాలని ఆయన అన్నారు. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలు అమలు జరిపి, వ్యవసాయపు పంటకు విద్యుచ్ఛక్తి సౌకర్యం పొందేందుకుగాను రైతులు వెంటనే సొమ్ముతో సహా దరఖాస్తులను పంపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భీమడోలు, ఇతర పాల కేంద్రాలలోని పాలను శుద్ధిచేసేందుకు లక్ష రూపాయల వ్యయంతో ఒక శీతల యంత్రాన్ని నెలకొల్పడానికి సంసిద్ధత తెలిపిరు జేశారన్నారు. రైతులు పంపుసెట్లు ముఖ్యగునని కొనుగోలు చేసేందుకు ఆంధ్రా బ్యాంకు, కెనరా బ్యాంకు, స్టేటు బ్యాంకు కమిషన్ పద్ధతిపై ఋణాలు సమకూరుస్తున్నదని ఆయన తెలియజేశారు.

ఈ సమావేశానికి శ్రీ పట్టి జంగాలయ్య అధ్యక్షత వహించారు.

ఈ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్గించాలని పోలసానిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ లక్ష్మీనారాయణ, భీమడోలు సర్పంచ్ శ్రీ మంచం గోపాలకృష్ణయ్య కోరారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకం క్రింద మొత్తం 22 గ్రామాలలోని 19 గ్రామాలలోని రైతులు మోటార్లు కొనుగోలుచేశారు. విద్యుచ్ఛక్తి శాఖ వాటికి త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరా కలిగించగలదు. బ్లాకు ప్రాంతంలోని చెరువుల కంతాలలో 12 బోర్‌బావుల ఏర్పాటు జరుగుతున్నది.

శ్రీ టి పద్మనాభం స్వాగతం చెప్పారు.

బి డి ఓ శ్రీ వి వెంకటేశ్వరరావు తాలూకు ప్రాంతంలో వివిధ రంగాలలో జరిగిన అభివృద్ధిని గార్చి వివరించారు.

కరీంనగర్‌కు జిల్లా మ్యూజియం

కరీంనగర్ మార్చి 26: మ్యూజియం కమిటీ ఇటీవల ఇక్కడ సమావేశమై రు 58,000 లు వ్యయంతో జిల్లా మ్యూజియం నిర్మించాలనిర్ణయించింది. దీనికిగాంధీ శతజయంతి మ్యూజియం అని నామకరణం చేస్తారు. ప్రభుత్వం రు 25,000 లు గ్రాంటు మంజూరు చేసింది. (మ ని)

విద్యార్థి మృతికి సంతాప సూచకంగా కాలేజీమూసివేత

తెనాలి మార్చి 26: తెనాలిలోని వి ఎస్ ఆర్ కాలేజీ విద్యార్థి గాంధి దాచలం తన గ్రామమైన ... పెరుపులో ఉదుతా ప్రమాదవశాత్తూ మరణించినందున సంతాప సూచకంగా కాలేజీ 24న మూసివేయబడింది.

రేడియో

శుక్రవారం, మార్చి 28
శ శ 1891 చైత్ర 7

హైదరాబాదు ఎ 405.4

ఉదయం 6—30 వందేమాతరం, 6—... భక్తిరంజని, 7—00 వార్తలు, 7—15 గ్రామీణ కార్యక్రమం, 7—40 స్వరసారిణి, 7—45 ... 8—30 ... 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ... 1—40 చిత్రగీతాలు, 1—50 వార్తలు, సాయంత్రం 5—55 ప్రసార వివరాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6.25 ... 6—30 గ్రామస్థుల కోసం గోష్ఠి, 7—30 వార్తలు, 7—15 ... 7—30 చిత్రగీతాలు, 7—45 ... 8—15 ... 8—... 9—15 ... 9—30 ... 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, ప్రసార వివరాలు, 6—10 భక్తిరంజని, 7—00 వార్తలు, 7—15 గాంధీవార్త, 7—40 ... 8—30 హైదరాబాద్ ... 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ... 1—50 వార్తలు, సాయంత్రం 5—30 ... 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ... 7—00 వార్తలు, 7—15 ... 7—45 యువవాణి (హైదరాబాద్ నుండి రిలే), 8—15 నవతరంగిణి, 9—15 హైదరాబాద్ ... 9—30 ... 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 416.7 మీ

ఉదయం 6—00 వందేమాతరం, మంగళగానం, 6—45 పి సి దక్షిణామూర్తి ... 8—00 ... 8—45 ... 9—15 కుమారి ఎస్ ఎ ... 9—45 వాద్య సంగీతం, 10—00 ... 12—30 ... 1—30 ... 1—40 ... సాయంత్రం 9—15 ... 11—00 ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళ ... 7—00 వార్తలు, 7—15 ఆంధ్రగీతం, 7—30 ... 1—40 మద్రాసు ... 1—50 వార్తలు సాయంత్రం 6—05 మద్రాస్ ... 6—30 వర్య ... 7—00 వార్తలు, 7/15 ... 7—45 చిత్రగానం, 8—10 ... 8—30 ... 10—35 ప్రసార సమాప్తి.

విశ్వవిఖ్యాతమైన సిల్‌వేనియా లైటింగ్ పద్ధతి

నెలలో రెండు రోజులు ఉచితంగా వెలుగు ప్రసాదిస్తుంది.

కొన్ని ఫ్లూరిసెంట్ ట్యూబులతో వ్యయము ఎక్కువ. అవి 40 వాట్‌లు వెలుగునిచ్చుటకు 43 వాట్‌లు ఖర్చు చేస్తాయి. మా ట్యూబులైతే 38 వాట్‌ల ఖర్చుతో 40 వాట్‌ల కాంతినిస్తాయి. ఈ లాగు, నెలలో రెండు రోజులు మీరు ఉచితంగా విద్యుచ్ఛక్తి ఉపయోగించుకోవచ్చును. ఈ లాభము పొందడానికి సిల్‌వేనియా యొక్క అధిక శక్తియుక్త ట్యూబు, పాలిస్టర్ నింపిన చోక్, సెరామిక్ కండెన్సర్‌తో కూడిన స్టార్టర్ మూడింటిని కలిపి ఉపయోగించాలి. అత్యుత్తమ తేజమునిచ్చుటకు ఈ మూడు భాగములు సమేతంగా, సంపూర్ణ పొందికతో పనిచేస్తాయి. ఎల్లప్పుడు పూర్తి సిల్‌వేనియా లైటింగ్ పద్ధతికొరకే అడగండి. చోక్. స్టార్టర్. ఫ్లూరిసెంట్ ట్యూబ్. ఫిట్టింగ్. జగమంతటిలో ప్రకాశవంతమైన వెలుగు పొందుటకొరకు. ఇంతేకాక, ఒక సంవత్సరంలో 24 రోజులు ఉచితంగా వెలుగు ఉపయోగించుకోవచ్చు! సిల్‌వేనియా ఫ్రీ లైటింగ్ అడ్వైజరీ సర్వీస్ కొరకు అడగండి.

సిల్‌వేనియా-లైటింగ్‌లో జగన్నేతలు



భారతదేశంలో ఉత్పత్తి చేయువారు:
సిల్‌వేనియా అండ్ లక్ష్మణ్ లి.
జనరల్ టెలిఫోన్ & ఎలెక్ట్రానిక్స్ ఇంటర్‌నేషనల్ ఇన్‌కార్పొరేటెడ్ న్యూయార్క్, యు.ఎస్.ఎ., వారి భాగస్థులు
హెడ్ ఆఫీసు: 68/2 నజఫ్‌ఘర్ రోడ్, న్యూఢిల్లీ-15
శాఖలు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు
విక్రయ కార్యాలయాలు: బెంగుళూర్, భువనేశ్వర్, చండీఘర్, గౌహతి, హైదరాబాద్, జైపూర్, కాన్పూర్, పాట్నా.

వ్యవసాయంలో విప్లవాత్మకమైన అభివృద్ధి

ట్రాక్టర్ ఆర్‌ఎస్ 09
20 హా. వ.
జి. డి. ఆర్. నుంచి



20 హా. వ. ట్రాక్టరు ఆర్‌ఎస్ 09 ఆధునికమైన యాంత్రిక వ్యవసాయంలో విప్లవాత్మకమైన అభివృద్ధిని ప్రవేశపెట్టింది. పోటీలేని యీ ట్రాక్టరుతో ఒకేసారి అనేక పరికరములను వాడవచ్చును. ఉదాహరణకు, ఒకే ఆపరేషనులో, ముందు ఫెర్టిలైజరు డిస్ట్రిబ్యూటరు, మధ్య ఇంటర్ — కల్టివేటర్ — వెనుకవైపు హారో అమర్చవచ్చును. అనగా, నేడు లభింపగల ట్రాక్టరులలో ఇది మిక్కిలిపోటీమీ గలది. ఇండియాలో జరిగిన ప్రయోగములను బట్టి ఇది హిందూదేశ పరిస్థితులకు మిక్కిలి తగినదని రుజువైనది.



ఇపుడు ఇండియాలో దిగువవారిద్వారా అమ్మకము జరుగుతున్నది,
అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
తమిళనాడు (మద్రాసు) మైసూరు. (బెంగుళూరు) ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్)

50 ఘనమైన ఏళ్ల నావికా సర్వీసు 1919-69



1919—G.R.T. 5,934

ప్రణాళికాత్మకమైన ప్రగతి

ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్ జాతీయ ఆర్థికాభివృద్ధి కావాలనే సంరంభములో 27వ మార్చి 1919 నాడు మహాత్మా గాంధీ ఆశీర్వచనములతో నెలకొల్పబడింది.

గత 50 ఏళ్లాయి సింధియా కంపెని దాని స్వంతమైన, ఆధునికమైన పెద్ద నావలతో నావికా సర్వీసును, సామర్థ్యము మరియు అనుభవములను పెరుగాంచింది.

సింధియా కంపెనీ దాని గత 50 ఏళ్లను గర్వముతో మరియు తృప్తితో చూసుకొంటూ భావిని ఆశ మరియు నమ్మకముతో ఎదురుచూస్తోంది.

ఈ శుభ దినమునాడు, సముద్రములో మరియు ఒడ్డుమీద మా కెంపాను నమ్మకముతో మరియు ధైర్యముతో ఎత్తుగా ఎగిరించిన వారందరికి మా వందనములను అర్పిస్తున్నాము.

1969—G.R.T. 3,77,130

HSTA'S-SSN-281 R

సర్వీసుద్వారా సింధియా కంపెనీ ప్రపంచ నావికా చరిత్ర పుటలలో ఎక్కింది

ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కం: లి.
సింధియా హౌస్. బల్లార్డ్ ఎస్టేట్. బొంబాయి-1.
సింధియా

డేవిస్‌కప్పు టెన్నిస్‌లో కృష్ణన్ ప్రతిభ

కొలంబో మార్చి 26 ఇక్కడ ఇండియా సింహళం మధ్య జరుగుతున్న డేవిస్ కప్పు టెన్నిస్ పోటీలో భారత మేటి రామనాథన్ కృష్ణన్ ... అపూర్వ ప్రతిభతో ముగ్ధపరిచాడు ప్రత్యర్థి ... అయిన కుమారా సామాన్యుడేమీ అటగాడు కావటం వల్ల కృష్ణన్ ఎక్కువ శ్రమించ వలసివచ్చినా ... గెలుపు ... ప్రత్యర్థికి అందకుండా ... ప్రేక్షకులతో బాటు ... మొదటి సెట్లలో ...

ప్రతిగా ఎస్‌పి మిశ్రా ఫెర్డినాండ్ మధ్య జరిగిన పోటీ ప్రేక్షకులను అంతగా ఆకర్షించలేక పోయింది మిశ్రా 6—3 6—3 6—2తో ... ఆటగాళ్ళు తప్పులు చేసి ... అందుకోలేదు

కెన్యాపై ఇండియా గెలుపు

అహమ్మదాబాద్ మార్చి 26 కెన్యా ... జట్టు ఇక్కడ జరిగిన మూడవ ... 1—0 గోలుతో ... ది

భారత జట్టులో ... వారు ... వారందరూ ... ఫెన్‌గా ... గురుబక్ష్ ... తో బాటు ... అశిరిపాల్ ... టెన్నిస్ ఛాంపియన్‌షిప్పులో ... గాగ్నేకర్ వి యాదగిరి రామకృష్ణ ... సింహళం ... పైనలుకు చేరారు

హైదరాబాదు స్పోర్టు

హైదరాబాదు మార్చి 26 ... జరుగుతున్న ... మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో ప్రాగా టూల్స్ స్పోర్టు క్లబ్ వారు హిందూ ... గోల్సుతో ఓడించింది ... ఎలెవన్ ...

జరుగుతున్న ... పోటీ ... —24తో ... ద్రాబాద్ ... 38—

మచిలీపట్నం బాస్కెట్‌బాల్

మచిలీపట్నం, మార్చి 26: స్థానిక బాస్కెట్‌బాల్ ఎసోసియేషన్ వారిచే నిర్వహించబడిన బాస్కెట్‌బాల్ టోర్నమెంటులో సెవెనల్ ఓట్‌సెప్ క్లబ్ జట్టు విజేతలుగా నోబుల్ కళాశాల రన్నర్సుగా బహుమతులు అందుకొన్నారు

ఈ సందర్భంలో సంఘంవారు ... పోటీ నిర్వహించారు ఇట్టి పోటీ ఇక్కడ జరగుట ఇది ప్రథమం

జిల్లా కలెక్టర్ సి ఐ శ్రీ రాజారామన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు వారి సతీమణి బహుమతి ప్రదానం చేశారు (స ని)

తిరుపతిలో చదరంగం పోటీలు

తిరుపతి మార్చి 26 శ్రీ వెంకటేశ్వర చదరంగం సంఘంవారిచే చదరంగం టోర్నమెంటు ఏప్రిల్ 5 నుండి నిర్వహించ బడుతున్నది ఎంట్రీలు కార్యదర్శి పేరిట (90 పోర వీధి తిరుపతి) 31 వరకు పంపవచ్చు నివాస వసతి ఏర్పాటు ... బహుమతులు ... ఈ సందర్భంగా శ్రీ ... ఆయ్యంగార్ అధ్యక్షులు

రైల్వే అంతర్ స్కూలు పోటీలు

విశాఖపట్నం మార్చి 26 ఇక్కడ ... అంతర్‌స్కూల్సు పోటీలో ... అహమ్మద్ (ఒతకల్) ... (పేరంబూరు) ... ఛాంపియన్ ...

పేరంబూరు స్కూల్సు ... సీనియర్ బాలికల విభాగములలో ... సీనియర్ బాలురలో గుంతకల్ స్కూలు జూనియర్ బాలురలో గోల్డెన్‌రాక్ స్కూలు జూనియర్ బాలికలలో ... పొందాయి

ఇతర వార్తలు

... జరుగుతు ... వాలీబాల్ టోర్నమెంటులో ... 7—15 12—15 7—15 ... ఓడింది

శ్రీ ... ఎల్ వెంకట్రావు మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ... హైదరాబాద్‌లో ప్రారంభమైంది ...

చైనానుంచి తిరిగి వచ్చిననాగవిద్రోహులు మరి 13 మంది నిర్బంధం

షిల్లాంగ్ మార్చి 26: బర్మాలో సరిహద్దు గల నాగరాష్ట్రంలోని ట్యూన్‌సాంగ్ జిల్లాకు చెందిన సాయుధ పోలీసులు కొందరు గ్రామపెద్దలు చైనాలో శిక్షణపొంది తిరిగి వచ్చిన రెండవ జట్టుకు చెందిన 160 మంది గెరిల్లాలలోను మరి 13 మందిని పట్టుకొన్నారు

ఈ గెరిల్లాలకు ఫెడరల్ ప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీ ఐసాక్ స్వూ నాయకుడు. వీరు మార్చి 14న నాగరాష్ట్రంలో ప్రవేశించారు వీరినుంచి నాగరాష్ట్ర ... పోలీసులు చైనీస్ బర్మీస్ ఇండియన్ కరెన్సీని చాలా ద్రవ్యాన్ని చైనీస్ ఆయుధాలను ... సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు వీరివద్దవున్న ద్రవ్యంలో 24 228 రూపాయలు ఇండియన్ కరెన్సీ 610 రూపాయలు బర్మీస్ కరెన్సీ చాలా పెద్ద మొత్తం చైనా కరెన్సీలో వున్నదట

భద్రతాదళాలు పోలీసు దళాలు ... టున్న చర్యలు తృప్తికరంగా వున్నవని ... రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

విశాఖలో 'గ్రామోద్యోగ్' భవన ప్రారంభోత్సవం

విశాఖపట్టణం మార్చి 26: ... రు 60 000 లు వ్యయంతో ఇక్కడ తాలూకా ఫీసు ఆవరణలో నిర్మింపబడిన గ్రామోద్యోగ్ అనే విశాఖజిల్లా గ్రామోద్యోగులవసతిగృహానికి ... తాసిల్దార్ శ్రీ ఎన్ వి రావు ... రావు ప్రారంభోత్సవం జరిపారు

ఆంధ్ర గ్రామోద్యోగసంఘం అధ్యక్షుడు శ్రీ జి నాగేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ జరిపారు

ఆ సాయంత్రం శ్రీభాటం శ్రీరామమూర్తి అధ్యక్షతన ... వచ్చిన గ్రామోద్యోగుల సమావేశం జరిగింది

జిల్లా ... శ్రీ ఎ ఎస్ ... జాయింట్ కలెక్టరు శ్రీ బి ఎన్ ... అధ్యక్షుడు శ్రీ ... సీతారామరాజు విశాఖ ... శ్రీ ... శ్రీ ... ప్రసంగించారు

రాష్ట్ర ... కార్యదర్శి శ్రీ డి ... నారాయణ స్వాగతం చెప్పారు ... కార్యదర్శి స్వాగతపత్రం సమర్పించారు

శ్రీ బి వి సత్యనారాయణ ... వందన సమర్పించారు (వ ని)

మంత్రివర్గం నైతిక విలువలను కించపరుస్తున్న శ్రీ కొండా లక్ష్మణ్ రాజీనామా చేయాలి

—శ్రీమతి వాణీ రమణారావు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

భద్రచలం మార్చి 26 రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు శ్రీమతి వాణీ రమణారావు రాష్ట్ర మంత్రి శ్రీ కొండా ... ప్రకటనపై ఈ క్రింది ... వెలిబుచ్చారు

ఆంధ్రప్రదేశ్ ... కొందరు ... ఎరుకైన ... మాటలు ... అంగీకరించ ... ప్రజాస్వామ్యంలో ...

... తెలంగాణా స్వతంత్ర ప్రతిపత్తి అనే పేరుతో కేంద్రంలో వంతనాలు జరుపుతుండటం బహిరంగ రహస్యమేగదా?

తాము మంత్రిగా కాక వ్యక్తిగత హోదాలో ఈ చర్చలు జరుపుతున్నామని తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నానని ... శ్రీ బాపూజీ ... మంత్రి ... నైతిక ...

రాష్ట్ర మంత్రి ... ప్రతి మంత్రి ... 164 ...

... సాధనకు ... ఒక విధానాన్ని ... రాజ్యాంగబద్ధం ... చట్టబద్ధం అయినదిగా వుంటూ ... పరిస్థితులలో ... ప్రవర్తన ... భంగపరిచేదిగా ... వుందని ఆమె అన్నారు

రాజకీయాందోళన ఎరలో క్రమశిక్షణా రాహిత్యం మంత్రి మండలి ఐక్యతలో ... కొట్టవచ్చినట్లు కనిపించటం ... జీవితానికి అత్యంతావశ్యకమైన నైతిక పునాదులు కదలిపోయేంత ... పరిస్థితి ఏర్పడుతుందాను ... మంత్రి ... చేయడానికి ... కాగా ... విధంగా ... ధర్మం ... అన్నారు

... మాలు ... చేసి ... ప్రతినిధులుగా ... బొమ్మలుగాను ... దృక్పథంతో ప్రజాస్వామ్య వ్యతి ... విధానాలతో ... గుర్తించాలి ...

... దుర్భర్షం వరదా ప్రజలు ... ఆమె హెచ్చరించారు

ఆచంచల విశ్వాసం దూరదృష్టి ... శ్రీ బ్రహ్మానందరెడ్డి ... నాయకులు ... ఎదుర్కొనడానికి ... శాంతి భద్రతలను ... అన్నారు

తెలంగాణా ప్రజలు ... అన్నారు

ఆంధ్రప్రదేశ్ ...

... ప్రతినిధులు ... అభివృద్ధి నిరోధక ... విధానాలతో ... ప్రజాస్వామ్య ... అని ఆమె అన్నారు

శ్రీ కొండా లక్ష్మణ్ ... మంత్రిగా ... (... చెంది) ... శ్రీ ... వాణీ రమణారావు తెలియచేశారు.

వక్కలగడ్డ, అయ్యంకి గ్రామీణ గోష్ఠులకు ప్రారంభం

అవనిగడ్డ, మార్చి 26: మొవ్వ పంచాయతీ సమితిలోని వక్కలగడ్డ, అయ్యంకి గ్రామాలలో ఇటీవల గ్రామీణ రేడియో గోష్ఠి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగింది. రెండు సభలలోను సహాయ జన సంబంధ శాఖ అధికారి శ్రీ బి. ఆర్ధర్‌పాల్ గోష్ఠి ప్రాధాన్యం వివరించారు.

వక్కలగడ్డ గ్రామీణ గోష్ఠికి బి.డి.వో. శ్రీ జి.వి.వి. ప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ శ్రీ హెచ్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అయ్యంకి గోష్ఠికి సర్పంచ్ శ్రీ రామమోహనరావు ప్రారంభోత్సవం చేయగా, శ్రీ ఆకుల రామయ్య అధ్యక్షత వహించారు. గతనాలుగు సంవత్సరాలుగామొవ్వ పంచాయతీ సమితిలో జనసంబంధ సహాయ అధికారిగా పనిచేసి నూజివీడుకు బదిలీ అయిన ఆర్ధర్‌పాల్‌కు వీడ్కోలు సభ జరిపారు. బ్యాంకు ... యువజన సంఘం, రిక్రియేషన్ క్లబ్బు వారు, ఇతర ప్రముఖులు సన్మాన సభలో ప్రసంగించారు.

నిలువ నీడలేని బీహార్ శాసన సభ్యులు

పాట్నా, మార్చి 26 బీహార్‌లో కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు నివాసం కోసం పడుతున్న అవస్థలనుస్వీకరదృష్టికి తెచ్చే నిమిత్తం బీహార్ శాసనసభ పి ఎస్ పి నాయకులు శ్రీ సూరజ నారాయణ్ సింగ్ ... "నిరాహారదీక్ష" ప్రారంభించారు

ఈవిషయాన్ని పరిశీలించి మార్చి 27 నాటికి ఏర్పాటు చేయగలమని స్పీకర్ శ్రీ ఆర్ ఎస్ మండల్, ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ హామీ ఇచ్చినప్పటికీ ఆయన దీక్ష విరమించలేదు ఆయన ఎదుట కూర్చునే నిరాహారదీక్ష కొనసాగించాలని మొదట అనుకొన్నారు కాని సభ్యుల విజ్ఞప్తిని పురస్కరించుకుని మనస్సుమార్చుకున్నారు మార్చి 27వ తేదీనాటికి పనులు ఎంతవరకు జరుగుతాయో చూసిన తరవాత కాని తాము దీక్ష విరమించబోమని ఆయన చెప్పారు

వాయిదాలమీద ట్రాన్సిస్టర్



నేషనల్ ఓలక్సు 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర ఏబర్ ... చిన్న రూపాయలు 10— వాయిదాలలో

పొందండి Music & Sound (APV 19) P O Box NO 1576, Delhi-6

హోమియోపతి

హోమియోపతిలో మేము ఇంగ్లీషులో తెలుగుభాషలో కూడా పోస్టుద్వారా ట్యూషను ఇచ్చుచున్నాము. ప్రాక్టీసు చెయ్యడానికి, గవర్నమెంటు 'బి' రిజిస్ట్రేషన్‌కు తయారగుటకు చాల ఉపయోగకరము. మా తెలుగు ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,

6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

ఆంధ్ర రైసుమిల్లు పరిశ్రమలోని సంక్షోభాన్ని చక్కపర్చాలి

ముఖ్యమంత్రికి శ్రీ కె రోశయ్య విజ్ఞప్తి

తెనాలి మార్చి 26 ఆంధ్ర ... రైసుమిల్లు పరిశ్రమ ... గురించి ... రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ... ఆంధ్ర రైసు మిల్లర్ల సంఘ ప్రతినిధి శాసనమండలి సభ్యులు శ్రీ కె రోశయ్య ఒక ప్రకటనలో ... ఇంకా ఇలా వివరించారు రాష్ట్ర ... తనకు కావలసిన బియ్యం ... కింద ... గత సంవత్సరం ... పద్ధతి ... దాదాపు 60 వేల టన్నుల ... బియ్యము ... నిర్బంధించి ... చేశారు ... పొందారు

ఈ సంవత్సరము ... 80 ... 188 ... 65 ... 10 ...

రాష్ట్ర ... బియ్యం ... నిర్బంధ సమాహారం ... నిషేధించి ... ఉత్తర్వు ... చాలా ...

పై టన్నింటి వలనా ... తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది ఈ సంక్షోభానికి కారణము ప్రభుత్వము ప్రభుత్వ విధానాలు ... ఏమీ ఫలితాన్ని ... ఎదురు ఫుంటుంది.

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్

ఆఖరిసారి బట్టలు జాడించడానికి ముందు కాస్త టినోపాల్ వేయండి. మరి చూడండి. మీ తెల్ల బట్టలన్నీ మిరుమిట్లు గొలిపేలా మెరుస్తాయి— షర్టులు, చీరెలు, దుప్పట్లు, తువ్వాళ్లు.

టినోపాల్ యొక్క ఇతర ప్యాకులు: 'ఖార్చుకి సరిపోయే పొట్లము' క్రొత్త మిఠవ్యయ ప్యాక్

ఈ అదనపు తెల్లదనం పొందాలంటే మీకు ఖర్చు ఎంత? ఒక బట్టకు ఒక పైసా కూడా కాదు. టినోపాల్ శాస్త్రీయంగా తెల్లదనాన్నిచ్చే ... తయారీ, ఇది బట్టలకు ఏ విధంగానూ హాని చేయదు.

● టినోపాల్ జె. ఆర్. గైగి ఎస్.ఎ. బాస్ల్ స్విట్జర్లండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. సుహృద్ గైగి లిమిటెడ్, పో. బా. బాక్స్ 965, బొంబాయి 1 బిఆర్

Shilpi SG-168 Tel

ఇప్పుడు నవాబ్ శాండల్స్ అనేక సైజులలో లభిస్తున్నాయి...

నవాబ్ హాయిగా వుంటి, అందంగా వుంటుంది అనే, దాని ప్రఖ్యాతి ... అనేక సైజులలో, దానిని అందరు కొనగలిగేలాగు. అందువలన చాలా కాలం మన్నిక. అన్ని కాలములలోను పనికివచ్చే ఈ చెప్పులు అన్ని సైజులలోను లభిస్తున్నాయి.

★ స్వస్తిక్—నిశిత పరిశీలన గలిగిన పాదరక్షణ నిర్మాతలు కోసం.

Swastik

	ఖరీదు
13.3	రూ. 9.95
4.6	రూ. 10.95
7 10	రూ. 11.95

• స్థానిక పన్నులు అదనము

స్వస్తిక్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కిర్కీ, పూనా-3.

SRP-3/69 TL

జ్యోతి వారు 10,000 కిలోవాట్లవరకు ఎలెక్ట్రిక్ మోటర్లను తయారుచేస్తున్నారు...

...వారి పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రములోగల పారిభాషిక పరిజ్ఞానపు ఫలితముగా యీ ఘనకార్యము సాధ్యమయినది. రకములు—హారిజాంటల్ మరియు వర్టికల్, స్క్విరల్ కేజ్ మరియు స్లిప్‌రింగ్, మామూలు అవసరములకు, ప్రత్యేక అవసరములకు మరియు బట్టల మిలుల అవసరములకు తగినవి, సాలిడ్ షాఫ్ట్ మరియు హాలో షాఫ్ట్‌వి.

QUALITY IS OUR CREED

జ్యోతి లిమిటెడ్, బరోడా 3

సోల్ సెల్లింగ్ ఏజెంట్స్: జ్యోతి కలర్-ఎమాగ్ లిమిటెడ్, బరోడా 3



everest/505/JY

డిస్ట్రిబ్యూటర్లు: షా ఆటో యింజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్రపతి రోడ్, పో. బా. నం. 83, సికింద్రాబాద్ (ఎ. పి.) ఫోన్: 72121.

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and publishedat Vijayawada-1. Acting editor: P. NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4



ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34 సంచిక : 85 విజయవాడ 28-3-1969 శుక్రవారం 6 పేజీలు: 12 పైసలు

హెచ్చు ఆర్థిక సహాయానికై కేంద్రానికి ముఖ్యమంత్రి అభ్యర్థన

అవసరమైతే ఆంధ్రలో పనులు విరమించిఅయినా తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక కృషి

రాష్ట్రంలో పరిస్థితిని త్వరలోనే అదుపుచేయగలనని ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 27

రాష్ట్రంలో ఏర్పడిన విపత్కర పరిస్థితిని అధిగమించి శాంతి భద్రతల స్థాపనకు శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గానికి ఏ రూపంలో సహాయం అందిచేయాలన్నది కేంద్రం ఇంతవరకు నిర్ణయించలేదు. ఆర్థిక సహాయం ఏ మేరకు అందచేయాలన్నది ఆర్థికమంత్రి అయిన మురార్జీ చేతుల్లోఉన్న వ్యవహారమని తెలుస్తున్నది.

ఇప్పటి క్లిష్టపరిస్థితిదృష్ట్యా కేంద్రంనుంచి ఇదివరకు నిర్ణయించినదానికంటె సహాయం అవసరమని జిల్లాకు కోటిరూపాయల వరకు మంజూరుచేయడం మంచిదని ముఖ్యమంత్రి సూచించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రానికి కేంద్రం భారీఎత్తున ఋణ సహాయంచేయాలని ప్రధానమంత్రి, ఉపప్రధాని, తదితర కేంద్రనాయకులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారని తెలియవచ్చింది. తెలంగాణా ఉద్యమం సందర్భంగా ఏర్పడిన క్లిష్టపరిస్థితిని అధిగమించడానికి ప్రణాళిక పరిమితిమించి రాష్ట్రానికి ఆర్థిక సహాయం అవసరమని, ఆయన కోరినప్పటికీ, ఏమేరకు ఆర్థిక సహాయం అవసరమో నిర్ణయించవలసినది ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌ [illegible].

హోంశాఖ కార్యదర్శి నాయకత్వాన వెంటనే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి పరిశీలనకు అధికార ప్రతినిధులను నిర్ణయించడం కేంద్రం తీసుకున్న తక్షణచర్యలలో ప్రధానమైనది. ముఖ్యమంత్రి కూడా ఈ చర్యపట్ల హర్షంవెలిబుచ్చారు. అయితే ఉన్నతాధికారసంఘం ఎంతవరకు ఉపయోగపడగలదని కొందరు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

అయితే కేంద్రంజోక్యం అవసరమని ఆందోళన సాగిస్తున్న వారికి ఈ చర్య కొంతవరకు సంతృప్తి కలిగించవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులను శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుసుకొన్నప్పుడు, రాష్ట్రంలో తీవ్ర పరిస్థితికి మంత్రివర్గం సకాలంలో మెలకువతో వ్యవహరించకపోవడమే కారణమని సభ్యులు తీవ్రంగా విమర్శించినట్టు తెలుస్తున్నది.

కాబట్టి ఢిల్లీలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక్క కేంద్రప్రభుత్వంనుండి ప్రకటనరూపంలో తప్ప ఎట్టిసహాయ సహకారాలు లభించలేదని చెప్పవచ్చు. ప్రధాని ఇందిరాగాంధి ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఖండించారు.

ఇందిరాగాంధి, మురార్జీదేశాయ్‌ల సహాయ సహకారాలు పొందిన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటుసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ తీవ్ర పరిస్థితిని అధిగమించి, రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్ప గలనన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రాంతం ప్రయోజనాలు విస్మరించి అయినాసరే తెలంగాణా అభివృద్ధి పథకాలను అమలుజరపడానికి వెంటనే చర్యలు తీసుకోగలనని ముఖ్యమంత్రి స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది. తెలంగాణా అభివృద్ధిపథకాలకుసొమ్మును ఎక్కువ సేకరించగలరా అని ప్రశ్నించగా, ప్రస్తుత పరిస్థితిలో ఆంధ్రకు రావలసినవాటాను లేకుండాచేయడం ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో కేంద్రం జోక్యానికి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 27: రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా కేంద్రం జోక్యం అవసరమని అఖిలభారత హరిజన సేవాసంఘం సూచించింది. ఉద్యోగాలు, అభివృద్ధి పథకాలవిషయంలో ప్రాంతీయ సంఘానికి ఎక్కువ అధికారాలు ఇవ్వాలని, ఈ విషయంలో శ్రీ చొక్కారావు, శ్రీ కొండాలక్ష్మణ్ ప్రతిపాదన పరిశీలించదగినదని హరిజన సేవక్ సంఘం విజ్ఞప్తి చేసింది.

ప్రత్యేక తెలంగాణా వివాదం పరిష్కారం కాకపోయినప్పటికీ, భారతపౌరులకు రావలసిన ఆచారంకొరకు ప్రచారంసాగించే హక్కు కలదని శ్రీయుతులు బద్రీవిశాల్ పిట్టి, సజాత్‌సింగ్ లప్కారీ, వామనరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణా అంతటా కన్వెన్షన్లు

ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాదు, మార్చి 27: ప్రత్యేక తెలంగాణాకోసం తెలంగాణాలో వివిధ ప్రాంతాలలోని కన్వెన్షన్లను జరపడానికి ఏర్పాట్లు జరుగుచున్నవి.

సికింద్రాబాద్‌లో కన్వెన్షన్ ఏర్పాట్లు చురుకుగా సాగుచున్నవి. ఆత్మకూరుతాలూకా నర్వ గ్రామంలో 27 వ తేదీన, బత్తాల్‌లో 29 వ తేదీన, మార్చి 30 వ తేదీన జడ్చర్ల బ్లాకుసమితిలోను, 31 వ తేదీన మహబూబ్‌నగర్‌జిల్లా షాద్‌నగర్‌లోను, ఏప్రిలు 1వ తేదీన కొల్లాపూర్‌లోను, 2వ తేదీన నాగర్‌కర్నూలు, అచ్చంపేటలలోను, 3వ తేదీన మక్తల్‌లోను కన్వెన్షన్లు జరుగుతవి: కరీంనగర్‌జిల్లా పెద్దపల్లిలోఏప్రిలు 2 వ తేదీన, రామన్నపేటలో మార్చి 30 వ తేదీన కన్వెన్షన్లను జరుగుతవి. అదేరోజున నిజామాబాదుజిల్లా ఎల్లారెడ్డిలో ఒక కన్వెన్షన్ జరుగుతుంది.

సూర్యాపేటలో ఏప్రిలు 3 వ తేదీన, జనగాం 4 వ తేదీన, జమ్మికుంటలో 5 వ తేదీన, నల్లగొండలో 6 వ తేదీన కన్వెన్షన్లు ఏర్పాటుజరుగుచున్నవి.

కల్వకుర్తిపంచాయతీసమితి తీర్మానం

[illegible], మార్చి 27: అధ్యక్షుడు శ్రీ ... పాండురంగారెడ్డి అధ్యక్షతక్రింద జరిగిన అత్యవసర సమావేశంలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ కల్వకుర్తి పంచాయతీసమితి తీర్మానించింది. 5 మంది సర్పంచ్‌లు ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీమతి డి. గోపాలరెడ్డి, శ్రీ అయ్యపరెడ్డి గార్లు కన్వీనర్లుగా కల్వకుర్తిలో కార్యాచరణ సంఘంఒకటి ఏర్పాటుచేయబడినది.

ఇంకొకక్షణం ఆలస్యంచేయకుండ వెంటనే ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ కల్వకుర్తి సహకార భూమితనఖా బ్యాంకు డైరెక్టర్ల సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పరీక్షలకు హాజరు కావద్దని విజ్ఞప్తి

ఆంధ్రప్రభ (ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 27: పరీక్షలకు తేదీలు ప్రకటించడంలో సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ తీసుకున్న చర్యను విమర్శిస్తూ ఉస్మానియా యూనివర్శిటీ కళాశాలలను జూన్ 9 వరకు మూసివేశారన్న విషయాన్ని ఆయన గమనించలేదని, తెలంగాణాలో ఏ స్కూలుగాని, కళాశాల పనిచేయడంలేదని, దీని ఫలితం ఏ విద్యార్థి పరీక్షలకు వెళ్ళడానికి సిద్ధంగాలేదని, తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ దామోదరరెడ్డి తెలియజేశారు. పరీక్షలకు హాజరు కారాదని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు ఆయన. తెలంగాణా ఏర్పడిన అనంతరమే పరీక్షలు జరుగగలవని ఆయన అన్నారు.

రాజధానిలో గోడలపై అసభ్యకర వ్రాతల తుడిచివేతకు ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాద్, మార్చి 27: హైదరాబాద్ గోడలమీద ఆంధ్రులకు వ్యతిరేకంగా వ్రాసిన అసభ్యకరమైన నినాదాలను, వ్రాతలను తుడిచివేయడానికి తెలంగాణ ప్రజాసమితి నాయకులు నిర్ణయించుకున్నారు. 30వతేదీని ప్రత్యేకంగా ఎన్నుకుని ఆరోజున ఉదయంనుండి గోడలమీద ఈ వ్రాతలను చెరిపివేయనున్నట్లు ప్రకటించారు.

ప్రజా సమితి ఛైర్మన్ మదన్‌మోహన్ ఒక ప్రకటనలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని [illegible] లక్ష్యంతో కొందరు అసభ్యకరమైన నినాదాలు వ్రాసినట్లు ఆరోపించారు. ఈ వ్రాతలకు, నినాదాలకు తమకు సంబంధంలేదని ఆయన స్పష్టంచేశారు.

మార్చి 30న అసభ్యకరమైన వ్రాతలను చెరిపివేసే ఉద్యమంలో అందరూ పాల్గొనాలని శ్రీ మదన్‌మోహన్ విజ్ఞప్తి చేశారు.

గోడలమీద ఆంధ్రులను దూషిస్తూ అసభ్యకరమైన వ్రాతల వెనుక [illegible] హస్తం కలదని తెలంగాణా మహాసభ ఆరోపించింది. ప్రత్యేక తెలంగాణా పేరుతో ఆంధ్ర స్త్రీలకు అవమానకరమైన నినాదాలు వ్రాయడం సిగ్గుచేటని జనసంఘం నాయకుడు శ్రీ లక్ష్మీనారాయణ విమర్శించారు.

నిరాహార దీక్షలు

హైదరాబాదు, మార్చి 27: ప్రత్యేక తెలంగాణా నిమిత్తం 18 రోజుల క్రిందట విద్యార్థులు ప్రారంభించిన నిరాహారదీక్షల ఉద్యమంలో [illegible] పాల్గొంటున్నారు. జంటనగరాలలో ప్రస్తుతం 36 మంది వివిధ ప్రాంతాలలో నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

హిమాయత్‌నగర్, లింగంపల్లి, నారాయణగూడ, బేగంబజార్, గౌలిగూడ, విజయనగర్‌కాలనీ, తదితర ప్రాంతాలనిరాహారదీక్షకై ఎన్నుకొన్నారు.

జంటనగరాలలో ఎట్టి సంఘటనలు జరగలేదు.

పాకిస్తాన్‌వదిలి వెళ్ళిపోవడానికి అయూబ్‌ఖాన్‌కు మూడుమాసాలు గడువు పెట్టారు — వార్త

'లక్షలాది ప్రజల శ్రేయస్సును పణం పెడుతున్న కేంద్రనాయకుల వైఖరి'

తెలంగాణా ప్రజాసమితి విమర్శ: ప్రత్యేక రాష్ట్రంకోసం పెక్కుచోట్ల సభలు

హైదరాబాద్, మార్చి 27

ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పాటువిషయంలో కేంద్రప్రభుత్వ నాయకులు, కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటనలు లక్షలాది ప్రజల శ్రేయస్సునుకూడా పణంగా పెట్టేవిగా వున్నవని తెలంగాణా ప్రజాసమితి నేడు విమర్శిస్తూ ప్రత్యేకరాష్ట్రం కావాలన్న అభ్యర్థనను పునరుద్ఘాటించింది. ఇదిలా వుండగా తెలంగాణాలోని పెక్కు ప్రాంతాలలో సభలు జరిపి ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు. వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సమితుల స్థాయిలో తెలంగాణా ప్రజాసమితి సంఘాలను ఏర్పాటు చేశారు.

తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. మదన్‌మోహన్ నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసే సమస్య లేదంటూ భారత ప్రభుత్వ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన ప్రకటనలుతమకు విస్మయం కలిగించ లేదన్నారు.

గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ నాయకుల సంగతి తెలుసునని, వారేంమాట్లాడుతున్నారో వారికే తెలియదని, బలవంతంచేస్తే తప్ప వారేపని చేయరని, న్యాయమైన కోర్కె కోసం పోరాడుతున్న తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్ర సమస్యపై ప్రధాని హోం మంత్రి ప్రకటనలకు ప్రాముఖ్యత ఇవ్వ వని లేదని ఆయన అన్నారు.

"కేంద్ర నాయకులు ఒక ప్రక్క ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజల భావాలను గుర్తిస్తూనే, మరొక ప్రక్క ఆంధ్రముఖ్యమంత్రిని, ప్రజోద్యమాన్ని అణచివేయడానికి ఆయన చేస్తున్న యత్నాలను సమర్థిస్తున్నట్లున్నది.

"తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రంఏర్పాటు చేయాలని, అందుకు తప్ప అంగీకరించమని తెలంగాణాప్రజా సమితి పునరుద్ఘాటిస్తున్నది కేంద్ర నాయకులు, ప్రజలు తిరస్కరించిన 'నాయకమ్మన్యుల' మాటలకు లొంగవలదని కోరుతున్నాము. ఈ 12 సంవత్సరాలుగాపరిష్కరింపబడకుండా సమస్యలు పేరుకు పోవడానికి ప్రస్తుతం పరిస్థితికి వారేకారకులు" అని శ్రీ మదన్ మోహన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

"తెలంగాణా సమస్యపై కేంద్ర ప్రభుత్వ నాయకుల ప్రకటనలు చూస్తుంటే వారు రాష్ట్రంలో తమ అనుయాయులకు లక్షలాది ప్రజల శ్రేయస్సును పణంగాపెట్ట కూడా బలిపరచేదిగా వున్నవి."

నగరంలో నిరాహార దీక్ష చేస్తున్న వారి శిబిరాలను పోలీసులు అనవసరంగా పీకివేసిరెచ్చగొట్టడాన్ని ప్రజాసమితి అధ్యక్షుడు ఖండించారు.

తెలంగాణామహాసభ

నిన్న సాయంత్రం శ్రీ జి. యం. లోడి అధ్యక్షతన జరిగిన తెలంగాణా మహాసభలోనిరాహార దీక్షలకు విద్యార్థులు వేసుకున్న శిబిరాలను బలవంతంగా పోలీసులు తొలగించడాన్ని విమర్శించారు.

ప్రజల నుంచి విరాళాలుసేకరిస్తున్నవిద్యార్థులపై విచక్షణా రహితంగాపోలీసుల చర్యలను కూడా మహాసభ విమర్శించింది.

ప్రత్యేక తెలంగాణా కోసం వివిధ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి మార్చి 30న ఒక సమావేశంజరిపి మరింత శక్తివంతంగా సమైక్యంగా ఉద్యమాన్ని సాగించడానికి ఒక సమన్వయసంఘాన్ని ఏర్పాటు చేయడానికి కూడా మహాసభ నిర్ణయించింది.

ఈ మహాసభకు ఇద్దరు హైదరాబాద్ మాజీ మేయర్లు శ్రీయుతులు షహాబుద్దీన్ అహమ్మద్, రామమూర్తి నాయుడుగాక రావాడ సత్యనారాయణ, ముందుముల రామచంద్రరావు, (ఆంధ్ర మహాసభ మాజీ అధ్యక్షుడు), కె. అచ్యుత రెడ్డి (ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు), సుధాకరరావు, తహిర్ అలీఖాన్, డాక్టర్

(మిగతా 3 వ పేజీలో)

ప్రత్యేక తెలంగాణాకు అచ్యుతరెడ్డి సమర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27: తెలంగాణా రక్షణలనుఅమలుజరపాలని కోరేవారు ప్రస్తుతం అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నారని శాసన సభ్యుడు, ప్రాంతీయసంఘం మాజీ ఛైర్మన్ శ్రీ కె. అచ్యుతరెడ్డి తెలియజేస్తూ ప్రత్యేక తెలంగాణాకై సాగుతున్న ప్రస్తుత ఆందోళన వెనుక తెలంగాణా ప్రజలందరూ ఉన్నారని నేడిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ అచ్యుతరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "ఆంధ్రప్రాంతంలోను, తెలంగాణాలోను పరిణామాలను నేను జాగ్రత్తగా ఒకకంట కనిపెడుతున్నాను.

పెద్దమనుష్యుల ఒప్పందం నిష్ఫలమవడమేగాక జనవరి 19 ఒప్పందంకూడా నిరుపయోగమయినది స్టే ఉత్తర్వును తొలగించడానికి సుప్రీంకోర్టు తిరస్కరించడం సర్వీసులకు సంబంధించి రక్షణలకు పిడుగుపాటుగా పరిణమించింది.

భవిష్యత్తులో ముల్కీల నియామకానికి ఎటువంటి రక్షణను తెలంగాణాప్రజలు ఆశించలేని పరిస్థితి ఏర్పడింది. సలహా సంఘానికి అప్పగించడంవలన సర్వీసుల [illegible] తిరిగి వెనక్కి పోయింది. కేంద్ర సలహాసంఘం ఆదేశానికి వ్యతిరేకంగారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వ జాబితాలపైన ప్రమోషన్లు ఇచ్చారు. ఇంతకాలం అయిన తర్వాత దానిని తిరిగి ఎలా సరిదిద్దగలం? సలహా సంఘం [illegible] ఈ సమస్యలను న్యాయస్థానంపరిష్కరించుకొని వెళ్ళాలని గ్యారంటీ ఏమిటి? ఈ పద్ధతి ఎంతకాలంతీసుకొంటుంది? ఈ క్లిష్ట పరిస్థితి సాగుతున్న సమయంలో ఎంతోమంది రిటైరయినారు, కొంతమంది రిటైరవబోతున్నారు ఇకపోతే తెలంగాణాసెక్రటేరియట్ [illegible] ఒక కొత్త సమస్యను [illegible].

నిబంధనలపై [illegible] సభ్యులు కూడా ఇంకా ఎటూతేలలేదు అడిషనల్ జనరల్ ప్రతినిధి నివేదిక, వ్యాఖ్యలు, సిఫార్సులు సందేహాస్పదంగా ఉన్నాయి."

"సుప్రీంకోర్టు తీర్పుతో ఆఖరి ఆశాకిరణం కూడా అంతరించింది. రక్షణలు అమలుపరచాలని కోరేవారు ప్రస్తుతం చీకట్లో కొట్టుమిట్టాడుతున్నారు. మార్చి 24 న ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఈ వ్యవహారంలో మరింతగందరగోళం సృష్టించింది. ప్రాంతీయ కమిటీ సిఫార్సుపై తెలంగాణాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు తెలిసిందే.

ప్రభుత్వయంత్రాంగం, ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతంతో ఏకమై, ప్రభుత్వం తీసుకొనేచర్యను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నారు. కావాలని ప్రధాని సమస్యలపై ప్రజలదృష్టిని ప్రక్కదారికి మళ్ళించడానికి ప్రయత్నిస్తున్నారు

నిజాయితీతో సమస్యలను తీవ్రంగా పరిశీలించని ప్రభుత్వంవలన ప్రయోజనం ఏముంది?

తెలంగాణా ప్రజలకు కలిగే అన్యాయాలను రూపుమాపాలని నేనుఎన్నోసార్లు ముఖ్యమంత్రికి

మిగతా 3 వ పేజీలో

తెలంగాణా సమస్యలు తీరకపోతే మంత్రుల, శాసనసభ్యులనిర్బంధం

ఎన్. జి. వో. ల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్ హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27: తెలంగాణా ఎన్.జి.వో.ల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్ నిన్న సాయంకాలం [illegible] తెలంగాణా ఎన్.జి.వో.ల యూనియన్ [illegible] యూనియన్ రెండు రోజులపాటు ఐక్యంగా నిరాహారదీక్ష కొనసాగించి తమ ఉద్యమంలో రెండవ ఘట్టం జయప్రదంగా ముగిసిన సందర్భాన్ని ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ తమ సమస్యలు పరిష్కారం కాకపోతే తెలంగాణాకు చెందిన మంత్రులను, శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను నిర్బంధించవలసిన రోజు రావచ్చని అన్నారు.

ఎన్. జి. వో. సమస్య తెలంగాణా ప్రజలందరి సమస్య అని ఆయన అన్నారు.

ఈ [illegible] సంఘర్షణను గురించి వివరిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్యోగుల సమస్యలపట్ల ఉదాసీనంగా వున్నారని, ప్రత్యేక తెలంగాణా ఆందోళన పట్లనే ఆమె [illegible] విమర్శించారు. [illegible] ఆమె కోరుతున్నారు.

తమ సమస్యలపట్ల కేంద్ర ప్రభుత్వంవైఖరి నిరసించి తమ హక్కుల రక్షణకు [illegible]

(మిగతా 3 వ పేజీలో)

పాకిస్తాన్ అంతటా తిరిగి ప్రశాంత పరిస్థితి

సైనికశాసనం అమలు ఫలితం

కరాచి, మార్చి 27: '[illegible]' అని ఆక్రోశిస్తున్న తూర్పు పాకిస్తాన్‌లోని లక్షలాది ప్రజల ఆకలిబాధలను నివారించుటకొరకు సైనిక శాసన ప్రవర్తకులు నేడు అచటికి హుటాహుటి ఓడలకొలదిఆహార ధాన్యాలను తరలిస్తున్నారు. అయూబ్‌ఖాన్ పదచ్యుతికి దారితీసిన కొట్లాటలకు, హత్యలకు, దోపిడీలకు, గృహదహనాలకు తూర్పు పాకిస్తాన్‌లో 'కడుపుమంట'యే ముఖ్య కారణం.

తూర్పు పాకిస్తాన్‌కు వెంటనే 31లక్షల 10 వేల టన్నుల ఆహార ధాన్యాలను తరలించవలసిందిగా సర్వసేనాని జనరల్ యాహ్యాఖాన్ ఉత్తరువులు జారీ చేసినట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది. 1,94,000 టన్నులచక్కెర విడుదలకు కూడా ఉత్తరువులు జారీ చేయబడినట్లు తెలియవచ్చింది.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లలో నేడు పరిస్థితి చక్కబడి ప్రశాంతంగా ఉన్నది. ముఖ్య నగరాలలో కార్లు, సైకిళ్ళుమున్నగు యంత్రవాహనాలలో జంతువులచేలాగబడు బళ్ళు పోటీపడి నడుస్తున్నవి.

రైల్వే స్టేషన్లు, ప్రయాణసాధనాలు, మార్కెట్లు, ప్రభుత్వకార్యాలయాలను సాయుధ సైనిక దళాలు కంటికి రెప్పలా కాపలాకాయుచున్నవి.

పౌరులు తమవద్దనున్న ఆయుధాలను పోలీసు స్టేషన్లలో అప్పచెప్పుతున్నారు. తమవద్ద గలఆయుధాలను ప్రభుత్వ పరం చేయనివారికి 14ఏళ్ళ కఠిన శిక్ష విధించవచ్చు. పాకిస్తాన్ శ్రేయః ప్రయోజనములకు భంగం కలిగించువిధంగా పాక్షిక దృష్టితో వార్తలను ప్రచారం చేయువారికి కూడ 14 ఏళ్ళ జైలు శిక్ష విధించబడుతుంది.

వెనుకటి సరిహద్దురాష్ట్రీయ[illegible] మాత్రం ఆయుధాల వాపసునుండి మినహాయించబడ్డారు. కరాచీ పత్రికలు క్రొత్తపరిపాలనకు స్వాగతం చెబుతూ సంపాదకీయం వ్రాసినవి. గోడలనుండి ప్రభుత్వ వ్యతిరేక పత్రాలను తొలగించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయబడినవి.

పాకిస్తాన్ రెండు విభాగాలలోను పారిశ్రామిక కేంద్రాలు, మిల్లులు, ఫ్యాక్టరీలు, పాఠశాలలు, కళాశాలలు, తిరిగి తెరువబడినవనీ, మామూలుగా పనిచేయుచున్నవనీ రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

పశ్చిమ పాకిస్తాన్ సైనిక శాసనమండలం ఏడు ఉపమండలంగా విభజించబడినదనీ, ప్రతిదానికి ఒక్కొక్కసబ్‌మార్షల్ అడ్మినిస్ట్రేటర్ నియమించ బడ్డారనీ జనరల్‌యాహ్యాఖాన్ ప్రకటించారు.

దక్షిణ పక్ష రాజకీయనాయకులు [illegible] పరిణామాలపట్ల సంతృప్తి వెల్లడించారు.

దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి కృషిచేయుచున్న సైనిక శాసన పరిపాలకులతో సహకరించవలసిందిగా డాన్ పత్రిక ప్రజలను ఉద్బోధించింది. గతరాత్రి దాదాపు 15,000 తుపాకులు కరాచిలోని 36 స్టేషన్లవద్ద వాపసు చేయబడినవి.

లాహోరులో కార్మికులు తిరిగి పనులకు వెళ్ళారు. నిరాహార దీక్షలో ఉన్నవారు, ఉపవాసాలను విరమించి, తిరిగి పనులకు వెళ్ళారు. రావల్పిండి రాజవీధులలో టాంకులు రణగొణధ్వని చేయుచు తిరుగుచున్నవి. కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ వెలుపల చైనాలో తయారైన 459 టాంకులు విడిది చేసినవి.

ఢాకాలో ప్రశాంత పరిస్థితి

ఢాకా, మార్చి 27. పాకిస్తాన్‌లో సైనిక శాసనం విధించిన పిమ్మట నేడు మూడవరోజున ఢాకాలో ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. షాపులు తెరిచారు. రాకపోకలు యథావిధిగా సాగుతున్నవి.

కళాశాలలను కూడా తెరిచారు. అయితే పలు నగరాలలో విద్యార్థులు [illegible] రాలేదు.

సైనికులు నగర మధ్యలో పచ్చికబయళ్ళపై వున్నారు.

అయితే ఇటీవలి పరిణామాలగురించి ఒక్కరూ మాట్లాడడంలేదు.

విలేఖరులుకూడా ఎట్టి వ్యాఖ్యానంచేయడంలేదు. గతరాత్రి కార్మిక, రాజకీయ నాయకులలో ఎవరికి ఫోన్ చేసినా 'ఇంట్లోలేరు' అనే సమాధానం వచ్చింది.

రాజకీయ వ్యక్తుల ప్రకటనలను వేటినీ ప్రచురించవద్దని స్థానిక వార్తాసంస్థలను ఆదేశించారు.

రంగూన్‌లో ప్రధానికి ఘనస్వాగతం

రంగూన్, మార్చి 27: బర్మాలో మూడు రోజుల అధికార పర్యటన జరిపే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధినేడు ఇక్కడికి వచ్చేసినప్పుడు సకలవిధ లాంఛనాలతో ఆమెకు ఘనస్వాగతం ఇవ్వబడినది.

ప్రధాని ఆగమనానికి గౌరవ సూచకంగా 19 ఫిరంగులు ప్రేల్చబడినవి.

బర్మా విప్లవ పరిపాలక మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్, ఆయన సతీమణి, విప్లవ మండలి సభ్యులు, భారత, విదేశ రాయబార వర్గం ప్రతినిధులు విమానాశ్రయంవద్ద ఆమెకు ఘన స్వాగతం ఇచ్చారు.

భారత ప్రధానిని దర్శించి ఆమెకు స్వాగతం చెప్పడానికి రంగూన్‌లోని భారతీయులు, భారతీయ సంస్థల ప్రతినిధులు కూడా అనేకమంది విమానాశ్రయానికి తరలి వచ్చారు. ప్రధాని రాక సందర్భంగా విమానాశ్రయంలో ప్రవేశానికి, వారికి ప్రత్యేక అనుమతి పత్రాలు ఇవ్వబడ్డాయి.

ప్రధానిని తీసుకువచ్చిన భారత విమానదళ విమానం నేటిమధ్యాహ్నం 1—30గంటలకు రంగూన్‌లోని మింగలడన్ విమానాశ్రయంలో దిగినది.

ఆ తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాజీ ప్రధాని ఉను కలుసుకుని ఒక గంటసేపు సంభాషించారు.

ఏప్రిల్ 9నుండి మూడు వారాలపాటు భారత దేశంలో పర్యటించదలచుకున్నానని బొంబాయిలో వైద్యం చేయించుకోదలచానని ప్రధానితో సంభాషణ అనంతరం ఉను ప్రకటించారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జనరల్ నెవిన్ ఏర్పాటు చేసిన విందుకు హాజరైనారు.

ఢిల్లీనుంచి పయనం

న్యూఢిల్లీ, మార్చి 27: బర్మాలో మూడు రోజులు అధికార పర్యటన జరిపే నిమిత్తం, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం ఇక్కడి నుంచి కలకత్తా మీదుగా రంగూన్ బయలు దేరి వెళ్ళారు.

కేంద్ర-రాష్ట్ర వివాదాలను క్లిష్టం చేయరాదు

ప్రధాని ఇందిరాగాంధి హితవు

కలకత్తా, మార్చి 27: కేంద్ర—రాష్ట్ర వివాదాన్ని గోరంతలు కొండంతలుగా చేసి క్లిష్టంచేయుతగదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలలోనే వివిధ సమస్యలపై అనేక తగాదాలు ఉన్నవని, జీవితమే వివాదాలకు ఆస్పదమైందని, అందుచేత సామరస్యం కోసం ప్రయత్నించాలి కాని, వివాదాలను పెంచుకోడం మంచిదికాదని శ్రీమతి గాంధి హితవు చెప్పారు.

రంగూన్ వెడుతూ త్రోవలో డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆగినప్పుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆమె పై విధంగా విజ్ఞప్తి చేసారు.

పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర రిజర్వు పోలీసు దళం ఉనికిపై ప్రజలలో [illegible], ఈ సమస్యను గురించి శ్రీ అజయ్‌ముఖర్జీ, శ్రీ జ్యోతిబాసులతో చర్చలు జరిపానని క్లిష్టమైన ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని ఆమె అన్నారు.

ఉభయదేశాల శ్రేయస్సు దృష్ట్యా, పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోడానికి ఇండియా ఎల్లప్పుడూ కృషిచేస్తూ ఉన్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

గవర్నర్ ధర్మవీర, ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు, ఇతర ప్రముఖులు ఆమెకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

ప్రధాని గవర్నర్‌తో, ఉపముఖ్యమంత్రితో, ముఖ్యమంత్రితో వివిధ సమస్యలపై సంభాషణలు జరిపారు.

ఇద్దరు ఆంధ్రులకు 2 ప్రథమ బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 27: హిందీభాషేతర ప్రాంతాలకు చెందిన హిందీరచయితలు వ్రాసిన గ్రంథాలలో 14 పుస్తకాలను పోటీకి ఎన్నిక చేశారు.

వాటిలో ఎనిమిదింటికి ప్రథమబహుమతి 6 పుస్తకాలకు ద్వితీయబహుమతులు లభించాయి. మొదటి బహుమతి రు. 1000 2 వ బహుమతి రు. 500.

ఈ గ్రంథాలలో ఆంధ్రకు చెందిన శ్రీ సూర్యనారాయణభాను వ్రాసిన "తెలుగుకే ఆధునిక కావ్యదాత", డాక్టర్ ఎస్. లక్ష్మణమూర్తి వ్రాసిన [illegible] 'ఏక కథ' అనే పుస్తకానికి ప్రథమబహుమతులు లభించాయి.

యాత్ర

నేపాల్, బదరి, కేదార్, కాశ్మీర్, సిమ్లా, రాజస్థాన్, ద్వారకలతో 26-4-69 ప్రారంభము

55 రోజులు. 1 వ క్లాసు సి. టి. టి. టూరిస్టు క్యారేజిలు. 4 ఫస్టుక్లాసు, 20టూరిస్టు సీట్లుమాత్రమే ఉన్నవి.

వివరములకు సీతారామ యాత్రా స్పెషల్, తిరుపతి

ఫోన్: 209

రు 500/- మంచి రు 12000/- అప్పు దొరకును

వివాహము వ్యాపారము ఇల్లు కారు స్కూటర్ వగైరాలకు స్వంతభూమి మీద అప్పు దొరకును. సులభమైన 60 వాయిదాలలో తీర్చవచ్చును. (ప్రాస్పెక్టసు వేడితే) ఇంగ్లీషులో గాని హిందీలో గాని వ్రాయండి.

KUBER FINANCE PVT. LTD. SEETLA (K-31), AMRITSAR.

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా మందు వాడితే కొలది రోజులలోనే మచ్చల రంగు మారును. ప్రచారంకోసం ఒక బుడ్డి మందు ఉచితంగా పంపబడును.

ELEGANT TREATMENT CENTRE, P.O. Katrisarai (GAYA)



వెంకు రు 5 వాయిదాలలో ఫిర్కర్ 3 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ నెలసరి రు. 5— వాయిదాలలో పొందండి. ప్రతి పట్నణానికి / గ్రామానికి ఏజంటు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

JAPAN TRANSISTORS (APV), Kolhapur Road, Delhi-7.

రంగూన్స్ వయింగ్ టైగర్ బాం

పూసిన ఒంటి నొప్పులను శరవేగంతో గుణమిస్తుంది.

ఏజంటు

మహవీర్ డ్రగ్ హౌస్

పో. బా. నం.644, బెంగుళూరు—2

ఫోన్: 71507.

ఇదివర కెన్నడు చేయని అపూర్వమైన ఆఫరు

31-3-69 వరకు మాత్రమే

రెండు పడకగదుల ఫ్లాటు — రు. 33,000/—

హాలు, డ్రాయింగ్, డైనింగ్, వంటశాల, బాత్, వరండా, మొసాయిక్ ఫ్లోరు గేటువద్ద ట్రాన్సుపోర్టుతో మెయిన్ రోడ్, మద్రాసులో వ్యాపార ప్రదేశం. అన్ని సౌకర్యములు కలవు— కుట్టూ మెయిన్ బజారు. కాన్వెంటుస్కూలు, కాలేజి ఒక ఫర్లాంగు దూరములో కలవు.

మోడరన్ బిల్డర్స్

1—ఏ రామారావు వీధి, టి. నగర్, మద్రాసు—17. ఫోన్: 442565

సౌత్ సెంట్రల్ రైల్వే

1. 1—4—69 నుంచి 45/46 పూరి—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు కొండపల్లి, గార్ల వద్ద దిగువ పై మింగుల ప్రకారం నిలుచును.

	నం. 45	నం. 46
	పూరి — హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్.	హైదరాబాద్ — పూరి ఎక్స్‌ప్రెస్.
కొండపల్లి పోక	20—23	4—53
గార్ల పోక	23—06	2—00

అదే తేదీ నుంచి నం. 45 పూరి—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, ఎర్రుపాలెం వద్ద 2 నిమిషములు ఆగి, 20—49 గం. లకు స్టేషను నుంచి బయలుదేరును

పైన తెలిపిన స్టాపేజీల కారణంగా నం. 45/46 ఎక్స్‌ప్రెస్ పై మింగులలో సెక్షన్ మీద విజయవాడ డోర్నకల్ మధ్య కొద్ది మార్పులు జరుగును.

పై మింగుల వివరములకు ఆయా స్టేషన్ మాస్టర్లను అడిగి తెలుసుకొనవచ్చును.

2. 1—4—69నుంచి నం. 551/552 అజంతా ఎక్స్‌ప్రెస్సులకు ఒక బోగి 3వ తరగతి నిజామాబాద్, మన్మాడ్ మధ్య తిరిగించబడును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు,
Pub-382/68. సికింద్రాబాద్.

పోలీస్ కాల్పులు

కలకత్తా, మార్చి 27: దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం ఎదుట ప్రదర్శనానికి దిగిన ప్రదర్శకులతో జరిగిన ఘర్షణలో కేంద్ర రిజర్వు పోలీసులు చాలాసార్లు కాల్పులు జరిపినట్లు రాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలిసింది. కర్మాగారం పాలనా వ్యవహారాల భవనంవద్దకు 500 మంది ప్రదర్శకులు ఊరేగింపు ఉరుకుతూ వెళ్ళగా ఈ ఘర్షణ జరిగింది.

శ్రీ సౌమ్యనామ సంవత్సర
చైత్రశుద్ధ దశమి
1969 మార్చి 28 శుక్రవారం
ఉత్తరతిథి: ఉ 9—14 వరకు
పుష్యమి: రా. 1—41 వరకు
వర్జ్యం: ఉ. 8—13 నుంచి 9—58 వరకు

యథార్థ రసానుభూతికి మార్గాలు

ఋతాశ్రయమైన చరాచర సృష్టి అనుభవింప గలిగితే వివేకానమును పొందవలెనన్నవాడే. కావ్య వైతన్య ప్రవృత్తుల నుండి వేరుపడి, విచ్ఛిన్నమై, పరిమితమైన అంతఃపురుష చైతన్యానుభూతిని పొందడం లోని వివేకం. —అటు తర్వాత, అట్టి విచ్ఛిన్నయు, పరిమిత చైతన్యానుభూతితోపాటు కర్మప్రవృత్తి యుండగా స్వైతం వివేకానందముగా పొందడం వంటి ఇతర విశేషానుభూతులను కూడా క్రమేణా పొందగలుగుతావు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రపత్రిక

1969 మార్చి 28, శుక్రవారం

కేంద్రప్రభుత్వ అవసరమేయం

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానము, కాంగ్రెస్ వైఖరి స్పష్టమైనవి గనుక, తెలంగాణా నాయకులు స్తిమితంగా ఇక జరుగవలసిన పనులను విచారించడం అవసరం. తెలంగాణా మిగులు నిధులు, తెలంగాణా వారి ఉద్యోగాలు విషయంలో జరుగుతూ వచ్చిన "అన్యాయాల"ను తొలగించి, తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఇంత ఆలస్యంగా అయినా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినందుకు, కేంద్ర ప్రభుత్వం బాధ్యతలను తెలుసుకునేటట్లు చేసినందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని అభినందిస్తున్నాము. తెలంగాణా అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలను నిర్వర్తింపలేకపోవడానికి కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని, రాష్ట్రప్రభుత్వం అభ్యర్థనను అంగీకరించి నాగార్జునసాగరు ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి వుంటే తెలంగాణా మిగులు నిధులను ఇతర కార్యక్రమాలకు వినియోగించవలసిన అవసరం వుండేది కాదని మేం మిది వరకే స్పష్టం చేసి వున్నాము. రాష్ట్రంలో ఉత్పన్నమౌతున్న అనేక సమస్యలకు కేంద్ర ప్రభుత్వ వైఖరి విధానములే కారణం.

రాష్ట్రంలో నాలుగు మాసాలుగా అరాచక చర్యలు సాగుతూ వుంటే, తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆందోళన ఉధృత మౌతూవుంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ నిమ్మకు నీరెత్తినట్లు నిశ్చింతగా వుండటం, ఏవిధంగానూ సమర్థనీయంకాదు. తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే వారికి, అలా ఏర్పాటు చేయడమే మంచిదని చెప్పేవారు తోడైనారు. ఉద్రేకాల్లో, ఆవేశాల్లో ఆంధ్రుల శ్రేయస్సును, ఆంధ్ర జాతి అభ్యుదయాన్ని కూడా నిర్లక్ష్యం చేయడము జరిగింది. ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాంక్షించే వారిని, అందుకు కృషిచేసేవారిని ఆంధ్రప్రదేశ్ శత్రువులుగా భావించేవారు ఆంధ్రప్రాంతంలోనే తయారు కావడము దురదృష్టకరం.

నాలుగు దశాబ్దాల నిరంతరాందోళన ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. ఆ తరువాత స్వర్గీయ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు గారు, ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, స్వర్గీయ బూర్గుల రామకృష్ణరావు గారు మున్నగు ఆంధ్ర, తెలంగాణా నాయకులకు కృషిఫలితంగా విశాలాంధ్ర ఏర్పడినది. కొందరి హ్రస్వ దృష్టి కారణంగా, స్వార్థచింతన ఫలితంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో వేర్పాటు ధోరణులు తలెత్తినవి. ఎందరు ఎంతటి త్యాగం చేయడం వల్ల విశాలాంధ్ర ఏర్పడినదో గ్రహించనివారు, క్షణికఆవేశంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంవల్ల వచ్చే నష్టం ఏమున్నదని ప్రశ్నించేవా రుండవచ్చును. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణావాదులను తృప్తిపరుస్తూ పోవడంవల్ల ఆంధ్ర ప్రాంతానికి విపరీత నష్టం కలుగుతున్నదని వాదించేవారు కూడా లేకపోలేదు.

ఒరిస్సాలోనూ, మధ్యప్రదేశ్, మైసూరు, తమిళనాడు రాష్ట్రాల్లోనూ వుండిపోయిన ఆంధ్రప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చాలని ఇప్పటికీ ఆందోళన చేస్తూ, ఇందు నిమిత్తం మహాజన్ కమిషన్‌వంటి సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌నుంచి తెలంగాణాను వేరు చేయవచ్చునని సూచించడం ఎంతవరకు సబబుగా వుందో విచారించుకోవలసి వుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఆంధ్రప్రాంతం వారికి నష్టదాయకంగా వుండవచ్చును. కాని ఆంధ్రప్రదేశ్ సమైక్యతను సంరక్షించుకునేందుకు అన్ని ప్రాంతాలవారూ కొంత త్యాగం చేయక తప్పదు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీలో జరిపిన చర్చల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలను సంకల్పించింది. ఆ చర్యల ఫలితాలు తెలిసేవరకు అన్ని ప్రాంతాలవారు కొంత నిగ్రహం, సహనం చూపడం అవసరం. రాష్ట్ర విభజన సులభమే. కాని అట్టి విభజన ఎవరికి గౌరవప్రదం? ఎవరికి ప్రతిష్ఠాకరం? విశాలాంధ్ర కోరిక సామ్రాజ్యవాదుల మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నదని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. అనాడు ఆంధ్రులందరూ జవహర్‌లాల్ నెహ్రూ విమర్శకు తీవ్ర అధిక్షేపణను ప్రకటించారు. విశాలాంధ్ర ఏర్పడాలని పట్టుబట్టారు. ఆంధ్రులందరూ ఒకే రాష్ట్ర పాలనలో వుండాలని కోరారు. తెలంగాణావారు కొందరు ఇప్పటివలెనే ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆందోళనచేసినా కేంద్ర నాయకుల రాజనీతిజ్ఞత, తెలంగాణా ప్రజల ఔదార్యం వల్ల ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

నేడు రాష్ట్రవిభజనను కోరడం, ఆ కోరికను సమర్థించడం వల్ల తాత్కాలికంగా కొన్ని సమస్యలు పరిష్కారం కావచ్చును. కాని చరిత్రకారులు ఆంధ్రులపై ఏ తీర్పు ఇస్తారో విచారించుకుంటే ప్రతి ఒక్కరూ ఈ వేర్పాటు ధోరణులను విరమించి తీరుతారు.

రవాణా విస్తరణకు గోదావరి సర్వే

గోదావరిపై పడవల రాకపోకలు సంవత్సరంపొడుగునా నిరపాయంగా కొనసాగ గలందులకై ఒక పథకాన్ని తయారుచేసే సంకల్ప మొకటి కార్యరూపం ధరించనుండడం సంతోషదాయకం. రాష్ట్ర జలమార్గ రవాణా వ్యవహారాల సంఘం మొన్న విజయవాడలో సమావేశమై దీనికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను గైకొనడం జరిగినది.

రాజమహేంద్రవరం చేరువను గల సీలంపల్లికి ఎగువను రెండు వందల మైళ్ళ పర్యంతం ఇందుకు సంబంధించిన సర్వే కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రస్తుతం సంకల్పించబడింది. వాస్తవానికి ఈ కార్యక్రమం ఇంకా విస్తృతంగా నిర్వహించవలసిన ఆవశ్యకతకూడా ఎంతయినా వున్నది. తూర్పున ఉన్న బంగాళాఖాతాన్ని, పడమట ఉన్న అరేబియా సముద్రాన్ని గోదావరి ద్వారా కలిపేటందుకై పదిహేను వందల కిలోమీటర్ల కాల్వను త్రవ్వించడం అపేక్షణీయమంటూ సంఘ సభ్యులొకరు సూచన చేశారు. దీనికి సంబంధించిన భోగట్టా సేకరించి యీ పథక ప్రతిపాదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించడానికై నిశ్చయింపబడింది.

తూర్పు పశ్చిమ సముద్రాలను నదీమార్గానకలిపే ప్రయత్నం చాలా గొప్పదే. తూర్పు, పశ్చిమ సముద్రాలనే కాదు, కాశ్మీరం మొదలుకొని కన్యాకుమారి వరకూ విస్తరించి వున్న ఉత్తర దక్షిణభారతములను ఇదేరీతిగా నదులద్వారా ఏకం చెయ్యాలన్న ప్రతిపాదనను స్వర్గీయ శ్రీ సి. పి. రామస్వామి అయ్యరుగారు ఏనాడో సూచించినారు. స్వరాజ్యం సిద్ధించి రెండు దశాబ్దాలు దాటినప్పటికీ దీనిని గురించి గట్టిగా కార్యదీక్ష గైకొనడమనేది ఇంతవరకూ జరగలేదు.

రైలుమార్గాలకూ, రోడ్డు మార్గాలకూ విశేషప్రాధాన్య మీయబడి జలమార్గాలు అప్రధానములుగ పరిగణించబడడమే దీనికి ముఖ్య కారణమని చెప్పక తప్పదు. ఈవైఖరిలో విస్పష్టమైన మార్పు వచ్చి జలమార్గముల విస్తరణకు గూడా నిధుల కేటాయింపులు పెద్దయెత్తున జరగడం అత్యంతావశ్యకం. జలమార్గాల విడుదగా సరకుల రవాణా చాల చౌకగా గిట్టుబాటు అవుతుందనే సంగతి అలా వుండగా జలమార్గములపై యాత్రలు హైతం తగిన సౌకర్యాలతో తగిన విధంగా ఏర్పాటు చేయబడితే అత్యంత మనోజ్ఞములై విశేషజనము నాకర్షించగలవనుటకు సందేహం లేదు.

ఆంధ్రప్రదేశంలోని జలమార్గ వ్యవస్థను మెరుగుపరచే సూచనలతో నివేదిక యొకటి పైన పేర్కొనబడిన సంఘ సమావేశమున ప్రకటించబడింది. కేంద్ర ప్రభుత్వ సహాయసంపత్తులనుకూడా తగినంతగా అందుకోగలిగి రాష్ట్ర ప్రభుత్వం పుష్కలంగా నిధులను కేటాయించితే తప్ప ఏ అభివృద్ధి కార్యక్రమూ కొనసాగవు. ఇది ఎంతవరకు సాధ్యపడుతుందన్నదే సమస్య.

మధ్యప్రదేశ్‌లో మిశ్రమ మంత్రివర్గ ప్రసక్తిలేదు

నిజలింగప్ప స్పష్టీకరణ

బెంగుళూరు, మార్చి 27: మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసుకు మెజారిటీ ఉన్నది కాబట్టి ప్రభుత్వానికి అక్కడ మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే ప్రశ్నే లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఒక 'యువకుడు' మధ్యప్రదేశ్ సారథ్యాన్ని స్వీకరించడం అక్కడ మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే ప్రశక్తి లేదని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌క్రింద తెలంగాణాలో సాగుభూమి వివరాలు

రాజ్యసభలో కె.ఎల్.రావు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27: నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటి దశలో తెలంగాణాలో మొదటి, రెండవ పంటకు 6.6 లక్షల ఎకరాలను సాగుకు తీసుకు రావాలని ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు 1954లోని ఒక సంయుక్త నివేదికలో నిర్ణయించాయని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు 25న రాజ్యసభలో తెలిపారు.

శ్రీ యం. వి. భద్రంతోపాటు, పలువురు ఆంధ్ర సభ్యులడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ ఆ నివేదిక పిమ్మట జరిగిన సర్వే వివరాలు, సాగుకు వచ్చిన భూమిని చూస్తే అనుకున్నంత భూమి సాగు క్రిందకు రాలేదని, కాల్వ పొడిగింపు, లిఫ్ట్ ఇరిగేషన్ పరిమితిని ప్రవేశ పెట్టడంద్వారా ఆ ప్రాంతంలో మొదటి పంటలో 5.4 లక్షల ఎకరాల భూమి సాగుక్రిందకు రాగలదని, రెండవ పంటకు నీటివసతి సమస్య సాగర్‌లో నీటి నిల్వశక్తిపై ఆధారపడి వుంటుందని తెలిపారు.

లోకల్‌తైజేషన్ పూర్తి అయిన పిమ్మట తెలంగాణాలో మొదటి పంట క్రింద 5.4 లక్షల ఎకరాల ప్రాంతం తగ్గబోదని అన్నారు.

శ్రీ కోట పున్నయ్య ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ రెండవ పంటకు తెలంగాణా 1.2 లక్షల ఎకరాలు సాగుక్రిందకు రాగలదని చెప్పడం సాధ్యపడదని, అది సాగర్‌లో నీటి నిల్వ పరిస్థితిపై ఆధారపడి వుందని తెలిపారు.

శ్రీ బాలచంద్ర మీనన్‌కు ఆయన సమాధానమిస్తూ నీటిపన్ను అన్ని ప్రాంతాలలో ఒకేవిధంగా వుండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పరిశోధనల ప్రయోగం ద్వారా అధిక ఆహారోత్పత్తి

అనంతపురంజిల్లా రైతులకు శ్రీపుల్లారెడ్డిహితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

అనంతపురం, మార్చి 27: ఆంధ్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ పుల్లారెడ్డి నిన్న అనంతపురం జిల్లా వ్యవసాయ సదస్సును ప్రారంభిస్తూ, రైతులకు వ్యవసాయంలో ఈనాడు లభ్యమైన సాంకేతిక పరిశోధన విశేషాలను వివరించే పక్షంలో పంటలను హెచ్చించడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను గొనిరావడం సాధ్యపడగలదని అన్నారు.

అటువంటి పరిస్థితిలో ప్రతి తాలూకా, జిల్లా, రాష్ట్రం, ఆహారంవిషయంలోస్వయం సమృద్ధిని సాధించి, ఇతరుల సహాయంపై ఆధారపడే పరిస్థితి తొలగిపోగలదని ఆయన అన్నారు.

వ్యవసాయంలో ఆచరణ సాధ్యమైన నూతన విధానాలను రూపొందించే నిమిత్తం శాస్త్రజ్ఞానపరివేత్తలను, అధికారులను, రైతులను, గ్రామాల ప్రతినిధులను సదస్సుకు ఆహ్వానించిన జిల్లా కలెక్టరు శ్రీ ఆరోరాను ఆయన ప్రశంసించారు.

వ్యవసాయంలో సాగిన సాంకేతిక పరిశోధన ఫలితాన్ని తొలుత కొలది మంది మాత్రమే వినియోగించుకోగలిగారని, అయితే, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఆ ఫలితాలను ప్రయోగించి చూడడానికి ఆ విధానాలు అభ్యుదయ దృక్పథం గల రైతులకు లభ్యం కావించబడినవని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

దేశాన్ని స్వయంసమృద్ధం చేయడంలోను, ఆహార ధాన్యాలలో మిగులు సాధించడంలోను, వ్యవసాయ కళాశాలలు నిర్వహించవలసిన బాధ్యతను సూచిస్తూ, నీటి ఉపయోగంలోను, పీడ నివారణలోను, ఎరువు, జన్మ్యు, నూతన విత్తులు మున్నగువాటి సాయంతో సంబంధించి పరిశోధనలో సాధించబడిన ఫలితాలను శ్రీ పుల్లారెడ్డి వివరించారు.

శాస్త్రీయమైన పద్ధతుల ద్వారా అభివృద్ధిని సాధించవచ్చుననే విషయం ఈనాడు పెక్కుమంది రైతులు తెలుసుకుని వుండడం పట్ల ఆయన సంతృప్తి వెలిబుచ్చారు.

భూమి కోతలు వారకుండానివారించడానికి, సారం తగ్గకుండా వుండడానికి, నీటి సౌకర్యం హెచ్చించడానికి తీసుకోదగు చర్యలను వివరిస్తూ, ఈనాడుఅప్పుడప్పుడు అనావృష్టికి లోనవుతూ వున్న రాయలసీమ, విజయనగరం సీమల్లో వ్యవసాయంలో అపూర్వమైన అభివృద్ధిని సాధించవచ్చునన్నారు.

ప్రతి గ్రామంలోను చెరువు లుండేవని, లేదా నదీజల సౌకర్యం వుండేదని, నీరు నిల్వ చేసే సదుపాయాలు లేక, కొన్ని గండ్లు పడి, కొన్ని చెరువులు నిరుపయోగమై పోయినవని ఆయన అన్నారు.

పరిస్థితిని విచక్షించి వేయక, సాంకేతిక పరిశోధనల ఫలితాన్ని అమలు జరిపి, జిల్లాను ఆహార విషయంలో స్వయం సమృద్ధం కావించాలని రైతులను కోరారు కూడా.

జిల్లా కలెక్టరు శ్రీ ఆరోరా జిల్లా రైతులు ఎదుర్కొంటున్నసమస్యలనువివరిస్తూ జిల్లాను వ్యవసాయికంగా అభివృద్ధి చెయ్యడానికి, తగు చర్యలను తీసుకోడానికి శాస్త్రజ్ఞానపరివేత్తలను నిపుణులను సమావేశపరచానని అన్నారు.

అనావృష్టి పీడనుండి రైతులను విముక్తం చెయ్యాలని, వారి ఆర్థిక స్థితి మెరుగుపరచాలని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి. ఏ. రెడ్డి వరిసాగులో కొత్త విధానాలను వివరించారు.

స్టేట్ బ్యాంకు ప్రతినిధి శ్రీ సుబ్బారావు రైతులకు బ్యాంకు కలిగించే సౌకర్యాలను వివరించారు. డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఆర్. గోపాలకృష్ణ జిల్లా పరిస్థితులను వివరించారు.

ఏప్రిల్ 6 లోగా ఆటోనగర్‌కు గారేజీలు తరలించాలి

రోడ్డుట్రాఫిక్ కమిటీ నిర్ణయం

విజయవాడ, మార్చి 26: విజయవాడలోని మోటారు గారేజీలు, వర్కుషాపులు ఏప్రియల్ 6 వ తేదీలోగా ఆటోనగర్‌కు తరలించాలని 20న ఇక్కడ సబ్‌కలెక్టరు ఆఫీసులో సమావేశమైన ఉన్నతాధికార రోడ్డు ట్రాఫిక్ కమిటీ నిర్ణయించినదని తెలుస్తున్నది.

జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్, డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి, ఆటోనగర్ ఇంజనీరు శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

ఆటోనగర్‌లో స్థలాలు తీసుకున్నవారు విధిగా ఏప్రియల్ 6 వ తేదీలోగా తరలి వెళ్ళక పోతే, ఆ వర్కుషాపులకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయాలని నిర్ణయించారని తెలుస్తున్నది.

సిటీబస్సులు ఆటోనగర్ మీదుగా మళ్ళించడానికి కూడా అధికారులు నిర్ణయించారని తెలుస్తున్నది.

రాకపోకల ఏర్పాట్లు చర్చించడానికి తిరిగి ఈ సంఘం ఏప్రిల్ 2 న సమావేశం అవుతుంది.

ధాన్యం మూడు పంటలు విరివిగా పండించాలి

ఈమని సమితిలో జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశంలో కలెక్టరు విజ్ఞప్తి

ఈమని, మార్చి 27: గుంటూరు జిల్లా అభివృద్ధి బోర్డు దుగ్గిరాలలో సమావేశమై ఈమని పంచాయతీ సమితి ప్రాంతంలో అభివృద్ధి పథకాల అమలును గూర్చి సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

దీర్ఘకాలికరుణాలక్రింద రు.4,53,170 లు, స్వల్పకాలికరుణాలక్రింద రు.7,84,380 లు రైతులకు పంపిణీ చేయబడింది.

రైతులు రుణాల బకాయిలను చెల్లించాలని స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సి. నారాయణస్వామి అన్నారు.

నందివెలుగులో సహకార ఫ్యాక్టరీ నెలకొల్పాలని శాసనసభ్యుడు శ్రీ ఎ. రామిరెడ్డి సూచించారు.

ఏప్రిల్ నుండి రైతుల వద్దనుంచి పాలు సేకరించబడతాయని జిల్లా పశువైద్య శాఖాధికారి అన్నారు. వేసవిలో రైతులు పాలు సమకూరిస్తే శీతాకాలంలో వారివద్ద పాలు సేకరిస్తామని ఆయన అన్నారు.

మున్నంగిలో ఖండసారి మిల్లు

త్వరలో మున్నంగిలో ఖండసారి పంచదార మిల్లు ప్రారంభించనున్నట్లు పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.

కొలకలూరు పంచాయతీలో ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ కోరగా, కలెక్టరు అక్కడికక్కడే వారంరోజులలో లైట్లు నెలకొల్పాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ధాన్యం మూడు పంటలు పండించి వ్యవసాయోత్పత్తులను పెంచాలని జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహారావు సమితిలో సాధించిన అభివృద్ధిని గూర్చి వివరించారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బి. పాపయ్య రైతులు రెండవ పంట పండించడానికి ముందుకు రావడంలేదన్నారు.

వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. (ప్ర. వి.)

వాణీబాలవిద్యాలయం వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 26: శ్రీవాణీబాల విద్యాలయం ప్రథమ వార్షికోత్సవం నిన్న సాయంత్రం చిలకలూరిపేట సి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

విద్యాలయం సూపరింటెండెంటు విద్యాశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టరు అయిన శ్రీమతి ఎస్. సీతారామమ్మ నివేదికను సమర్పించారు.

శ్రీ కృష్ణరావు తన ప్రసంగంలో విద్యార్థుల క్రమశిక్షణపట్ల పెద్దల బాధ్యత ఎంతో వున్నదని అన్నారు. చిన్నతనంలో క్రమశిక్షణ గరపడానికి ఇలాంటి పాఠశాలలు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

వ్యవస్థాపకులు శ్రీ కె. రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు సతీమణి శ్రీమతి ఆర్. వేదవతి ప్రభాకరరావు బహుమతులు పంచారు. తర్వాత బాలబాలికలు నాటికలు ప్రదర్శించారు.

మద్రాసు, మార్చి 27: పశ్చిమ ఆసియాలోని అమెరికన్ నౌకాదళాధికారి అడ్మిరల్ ఎడ్వర్డ్ కింగ్ 25 మధ్యాహ్నం కొలంబో మీదుగా ఢిల్లీ వెళుతూ యిక్కడకు ఒక అమెరికన్ సైనిక విమానంలో వచ్చారు.

తెనాలి సమితి ప్రాంతంలో సహకార పంచదార ఫ్యాక్టరీ

జిల్లాకలెక్టరు శ్రీ వెంకటరత్నం అధ్యక్షతనుజరిగిన సభలో సమితి ప్రాంత రైతుల నిర్ణయం

తెనాలి, మార్చి 27: తెనాలి పంచాయతీ సమితి ప్రాంతంలో సహకార రంగంలో ఒక పంచదార ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఇక్కడ సమితి కార్యాలయంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతను సమావేశమైన సమితి ప్రాంతానికి చెందిన రైతులు, సర్పంచ్‌లు, శాసనసభ్యుల సమావేశంలో నిర్ణయించారు.

ఈ సందర్భంలో స్థల నిర్ణయానికి ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించారు.

ఈ జిల్లాలో ఒక్క పంచదార ఫ్యాక్టరీ కూడా లేనందున ప్రభుత్వం సహకారరంగంలో ఇట్టి ఫ్యాక్టరీని ఏర్పాటుచేసేందుకు సహాయం చేయడానికి సిద్ధంగా వున్నదని 1250 టన్నుల ఉత్పత్తి స్తోమత గల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి రు2.5 కోట్లు వ్యయం రాగలదని, ఈ సందర్భంలో వాటా మూలధనం క్రింద రు 30 లక్షలు వసూలు చేయాలని, మరో రు 30 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, కాగా మిగతా సొమ్మును ఆర్థిక, పారిశ్రామిక సంస్థల నుంచి బుణాల క్రింద సేకరించవలసి వుంటుందని కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అన్నారు. ఒక సంవత్సరం లోపున ఈ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ప్రజలు శీఘ్రచర్యలు గైకొంటే తాను శక్తివంచన లేకుండా సాయపడగలనని అన్నారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ కె. కోటయ్య ఈ ఫ్యాక్టరీని తెనాలి—మాచాపూర్ రోడ్డు పైగల వడ్లమూడిలో నెలకొల్పాలని సూచించారు.

సమితి మాజీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయాధికార వ్యవస్థ అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ రాజకీయాలతో సంబంధంలేని ఈ ప్రాంత రైతులకు ఈ పథకం అమలు జరిపే బాధ్యత అప్పగించాలని అన్నారు. (మ.వ)

కొండచెరియ విరిగిపడి 30 మంది మృతి

జకార్తా, మార్చి 27: తూర్పు జావాలో ప్రసిద్ధ యాత్రాకేంద్రమైన బాలిద్వీపంలోని బులెలెంగ్ అనే ఒక గ్రామంలో కొండ చరియ విరిగిపడ్డ ఘటనలో 30 మంది చనిపోయారు. ఇద్దరిజాడ తెలియడంలేదు.

ఈ ప్రమాదంలో అనేక వందలఇండ్లు దెబ్బతిన్నట్లుకూడా తెలుస్తున్నది.

కటడంకూలి 4 గురి మృతి

మద్రాసు, మార్చి 27: రామనాథ్‌జిల్లా అబంటులంలో నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీ సిమెంటు పట్టం కూలిపోవడంవల్ల నలుగురు పనివారు మరణించారు. మరొక 43 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని మదురై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

కళాశాల విద్యార్థులకు కథారచన పోటీ

విజయవాడ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో

విజయవాడ, మార్చి 26: విజయవాడ రోటరీ ఇన్నర్‌వీల్ క్లబ్ ఈనెల 18వ తేదీన స్థానిక కళాశాల విద్యార్థులకు చిన్న కథల పోటీ ఏర్పాటు చేసింది. ఇంగ్లీషు కథారచనలో మొదటి బహుమతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకుచెందిన శ్రీ ఇ. జనార్దనరావుకు, తెలుగులో ప్రథమ బహుమతి ఆంధ్ర లయోలా కళాశాలకు చెందిన శ్రీ డి. వి. చౌదరికి లభించాయి.

ఇంగ్లీషులో ద్వితీయ, తృతీయ బహుమతులు ఆంధ్ర లయోలా కళాశాలకే లభించాయి.

శ్రీ ఎస్. జగన్నాథ్, శ్రీ వీరాజీ, శ్రీ ఆర్. గోపాలకృష్ణ జడ్జీలుగా వ్యవహరించారు. శ్రీ గోపాలకృష్ణ విజేతలకు బహుమతులు పంపిణీచేశారు. శ్రీమతి కుక్కాజీ దత్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీమతి పటేల్ వందన సమర్పణ చేశారు.

వివాహ వయఃపరిమితి

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 27: యువతీ యువకుల వివాహ వయస్సును 18, 21 సంవత్సరాలుగా నిర్ణయించడానికి సంబంధించి ఒక బిల్లును ప్రవేశపెట్టే ప్రతిపాదన ఒకటి ప్రస్తుతం కేంద్రం పరిశీలనలో ఉన్నదని కేంద్ర న్యాయశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మహమ్మద్‌యూనస్ సలీమ్ యీరోజు రాజ్యసభలో వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ వెల్లడించారు. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలకులకు పంపించారు. వారి అభిప్రాయాలు తెలుసుకొన్న అనంతరం కేంద్రం ఒక నిర్ణయం తీసుకుంటుంది.

ఐసెన్ హోవర్ ఆరోగ్యంలో క్లిష్టస్థితి

వాషింగ్టన్, మార్చి 27: గుండెజబ్బుతో బాధపడుతూ ఆసుపత్రిలో వున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డ్వైట్ ఐసెన్‌హోవర్ ఆరోగ్య స్థితి మరీ క్లిష్టంగా వున్నట్లు తెలుస్తున్నది.

ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యులు పరిస్థితి 'క్లిష్టం' అనే పదాన్ని ఉపయోగించడానికి యిదే మొదలు.

'గత 24 గంటలలోను ఆయన ఆరోగ్యం మొత్తం మీద దిగజారి పోయినప్పటికీ పరిస్థితి క్లిష్టంగానే వున్నదని వైద్యులు నిన్న రాత్రి ప్రకటించారు.

ఒక ఏడాదిగా ఆయన గుండెజబ్బులోను, పొత్తికడుపులో శస్త్రచికిత్సలోను, న్యుమోనియాతోను బాధపడుతూ ఆసుపత్రిలోనే వుండి చికిత్స పొందుతున్నారు.

లాగోస్‌కు బ్రిటిష్ ప్రధాని విల్సన్ పయనం

లండన్, మార్చి 27: నైజీరియా — బయాఫ్రా పోరాటం శాంతియుత పరిష్కారానికి గల అవకాశాల పరిశీలనకు బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడిక్కడ నుంచి లాగోస్ అడిస్ అబాబాలకు బయలు దేరి వెళ్ళారు.

శ్రీ విల్సన్ నైజీరియా రాజధానిలో కొన్ని రోజు లుండి, ఆ పిమ్మట ఇథియోపియాకు వెళతారు.

చిత్రజగత్తు

'మీరిలా హైదరాబాద్ వెళ్తారు కదా .... వ్యవహారాలన్నీ పరిష్కారమైనట్టేనా?'

'ఆ వ్యవహారాలు ఎలా వున్నా.... మా అమ్మాయి పెళ్ళి వ్యవహారం పరిష్కారం అయిందండి, మిగిలినవి ఏమైతే నేం !!....'

షేక్ అబ్దుల్లా ప్రసంగాలు

రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాజ్యసభలో చవన్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 27: శ్రీనగర్‌లో షేక్ అబ్దుల్లా యిటీవల చేసిన ప్రసంగాల దృష్ట్యా ఆయనపై చర్య తీసుకోవాలని కమ్యూనిస్టుల మినహా పెక్కుమంది సభ్యులు 25న రాజ్యసభలో కోరారు.

షేక్ అబ్దుల్లా ప్రసంగాలలో కొన్ని పరిస్థితులను సరిగా అర్థం చేసుకోకుండా అపోహపడి చేసిన ప్రసంగాలని, అటువంటి ప్రసంగాలను ఆయన చెయ్యడం విచారకరమని అయినప్పటికీ వాటిని గురించి అంతగా భయపడవలసిన పనిలేదని హోంమంత్రి శ్రీ చవన్ సభ్యులకు తెలియజేశారు. కొన్ని సభలలో కొంత ప్రతిష్ఠ గలవారు చేసిన ప్రసంగాల ప్రభావం అంతగా ప్రజలపై వ్యాపించకపోవడం కూడా కద్దు అని ఆయన అన్నారు.

ఆయన ప్రసంగాల విషయమై ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతిస్తున్నదన్నారు. "ఈవిషయంలో ఎటువంటి చర్య తీసుకోవాలో తెలుసు, అయితే కొన్నిద్వారా చర్య తీసుకోవలసి వుంటే కొంచెం ఆగవలసిన అవసరం కావచ్చు" నని శ్రీ ఎ. జి. కులకర్ణి (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి వచ్చిన ముస్లిమేతర నిరాశ్రయులకు భూములపై యాజమాన్యం ... "రక్తపాతం" ... షేక్ అబ్దుల్లా ... [illegible] ... ప్రకారం షేక్ అబ్దుల్లా 'రక్తపాతం' అనే పదం ఉపయోగించలేదని, షేక్ అబ్దుల్లా కార్యదర్శి పంపిన ప్రసంగం పాఠంలో కూడా అమాట లేదని శ్రీ చవన్ అన్నారు.

కాందిశీకుల ఆస్తిపై యాజమాన్యం విషయంలో 'కుల మత' సమస్యగా మార్చడానికి ఆయన ప్రయత్నించడం విచారకరమని, అది మానవతా సమస్య అని హోంమంత్రి అన్నారు.

కనీసంలో ప్రభుత్వం అటువంటి ప్రకటనలు చెయ్యకుండా షేక్‌ను వారించి వుండవలసిందని శ్రీ ఎ. డి. మణి (ఇండిపెండెంట్) అనగా శ్రీ చవన్ ప్రభుత్వాలు ప్రభుత్వాలుగా వ్యవహరించాలే గాని పత్రికా సంపాదకుల ధోరణిలో కాదు అన్నారు. (శ్రీమణి 'హితవాద' దినపత్రిక సంపాదకుడు)

శ్రీ భూపేష్ గుప్త: మీరు ఎప్పటికీ పత్రికా సంపాదకులు కాలేరు. మరో సంపాదకుని మాట ఉంది. (శ్రీ గుప్త న్యూ ఏజ్ వారపత్రిక సంపాదకుడు)

షేక్ ప్రసంగాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ చవన్ అన్నారు.

శాంతి భద్రతల రక్షణలో ద్వంద్వాధికారానికి తావులేదు

కేంద్ర రిజర్వు పోలీసుల ఉనికిపై జ్యోతిబాసు విమర్శ

కలకత్తా, మార్చి 27: పశ్చిమబెంగాల్‌లో కేంద్ర రిజర్వు పోలీసుదళాల నియామకం సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒక లేఖ వ్రాసిందని, ప్రత్యేకించి దుర్గాపూర్ ఉక్కుఫ్యాక్టరీ వద్ద మార్చి 24వ తేదీన జరిగిన సంఘటనల దృష్ట్యా, ఈ రిజర్వు పోలీసు దళాల ఉనికి ఎంతవరకు సమంజసమో, ఈ సమస్యపై ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రం అనుసరించదగిన విధానం ఏమిటో స్పష్టం చేయవలసినదిగా కోరామని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతపూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే అని పునరుద్ఘాటిస్తూ, ఈ విషయంలో ద్వంద్వాధికారాలకు ఎంత మాత్రం అవకాశం లేదని శ్రీ జ్యోతిబాసు స్పష్టం చేశారు. ఇది ఇలా ఉండగా దుర్గాపూర్ ఫ్యాక్టరీ వద్ద మొన్న సోమవారం నాడు కేంద్ర రిజర్వు పోలీసుల కాల్పులకు నిరసనగా ఒక రోజు సమ్మె చేసిన కార్మికులు నిన్న తిరిగి పనిలోకి వెళ్ళారు.

పోలీసు అత్యాచారాలపై సమగ్ర దర్యాప్తు

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం బర్తరఫ్ చేయబడి, కాంగ్రెస్, పి.డి.ఎఫ్. మిశ్రమ మంత్రివర్గం పతనమయే వరకు, ఈ మధ్యకాలంలో పోలీసులు జరిపిన అత్యాచారాలపై దర్యాప్తు జరపడానికి బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించడం మరొక విషయం. ఈ దర్యాప్తు త్వరలోనే జరుగగలదని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న శాసనసభలో ప్రకటించారు.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ వ్యవధిలోపల పోలీసులు అనేక అత్యాచారాలు జరిపినట్లు ఫిర్యాదులు వచ్చాయని, త్వరలోనే ఈ విషయంపై దర్యాప్తు జరుగగలదని ఆయన అన్నారు.

ఫార్వర్డు బ్లాక్ సభ్యుడు శ్రీ విశ్వనాథ్ ... ముందు ప్రసంగిస్తూ 1967 నవంబర్ 21వ తేదీన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం బర్తరఫ్ చేయబడటంతో, రాష్ట్రం అంతటా పోలీసు రాజ్యం చెలరేగిందని, ఫ్రంట్ ప్రభుత్వం బర్తరఫ్‌చేయబడిన మరునాడు [illegible] సభలో ప్రసంగించడానికి వెళ్ళిన ఎడ్లవరు [illegible] పోలీసులు నిర్దాక్షిణ్యంగా కొట్టి హింసించారని ఆరోపించారు.

బెంగాల్‌లో పోలీస్ అత్యాచారాలపై దర్యాప్తు

జ్యోతిబాసు వెల్లడి

కలకత్తా, మార్చి 27: బెంగాల్‌లో మొదటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన తరువాత జరిగిన పోలీసు అత్యాచారాలపై త్వరలో దర్యాప్తు జరుప నున్నట్లు బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న శాసనమండలిలో తెలియజేశారు.

దూరప్రాచ్యానికి రష్యన్ యుద్ధ నౌకల పయనం

చైనాతో సంఘర్షణ దృష్ట్యా సోవియట్ చర్య

బ్రసెల్స్, మార్చి 27: అట్లాంటిక్ సముద్ర జలాలను దూసుకు వెళుతూ, మున్నెన్నడూ లేనంత భారీయెత్తున 10 సోవియట్ నౌకలు నేడు ఉన్నట్టుండి హఠాత్తుగా కదిలివెళ్లడం ఈ ప్రాంతంలోని 'నాటో' బలాలకు విస్మయం కలిగించింది. ఈ రష్యన్ నౌకలు ఏ దిశగా పయనిస్తున్నవో స్పష్టంగా చెప్పలేకపోయినప్పటికీ సోవియట్ దూరప్రాచ్య రేవుపట్టణమైన వ్లాడివోస్టక్ వీటిగమ్యమై ఉండవచ్చునని వీరు గట్టిగా విశ్వసిస్తున్నారు.

చైనా సోవియట్ సరిహద్దులలో ఇటీవలి సంఘర్షణల దృష్ట్యా దూరప్రాచ్యంలోని తన నౌకా బలాలను మరింత పటిష్ఠం చేసుకోవడానికి సోవియట్ యూనియన్ ఈ దళాన్ని అక్కడికి తరలిస్తున్నట్లు కనిపిస్తున్నదని ఈ వర్గాలవారు అన్నారు.

లేదా ఈ యుద్ధ నౌకలు బహుశా మధ్య ప్రాచ్యానికి గాని, సోవియట్ యూనియన్ లోగడ నౌకా విన్యాసాలు జరిపిన పశ్చిమ ఆఫ్రికా తీరానికి గానీ వెడుతున్నట్లు భావించడానికి అవకాశం లేకపోలేదని కూడా వారు అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ లోని ఈ సోవియట్ యుద్ధ నౌకలు స్కాట్లండు పశ్చిమకోస్తా వైపు కదిలి అక్కడినుండి దక్షిణంగా వెళుతున్నప్పుడు మొదటగా వార్తలు వచ్చాయి.

బ్రిటిష్ రాయల్ విమాన దళానికి చెందిన విమానాలు బ్రిటిష్ యుద్ధ నౌకలు ఈ నౌకల గమనాన్ని అతి మెలకువతో కనిపెట్టి చూస్తున్నాయి.

నాటో బలాలకు చెందిన యుద్ధ నౌకలు కూడా వీటిని వెన్నంటి చూస్తున్నట్లు నౌకాదళ రక్షణాధికారులు అన్నారు.

ఈ నౌకాదళంలో యుద్ధ నౌకలతోపాటు 8 జలాంతర్గాములు, క్రూయిజర్లు, రాకెట్ విధ్వంసక నౌకలు కూడా ఉన్నాయి.

కేప్ ఆఫ్ గుడ్‌హోప్‌ను చుట్టి 16 వేల మైళ్లు ప్రయాణం సాగించడానికి అవసరమైన ఇంధనంతో రెండు పెద్ద పెద్ద పెట్రోల్ టాంకర్లు కూడా ఈ దళం వెంట త్వరలో వెళుతున్నాయి. ఆహారవస్తువులు తీసుకువెళ్లే ఒక సప్లయి నౌక కూడా దీనివెంట ఉన్నది. సప్లయి నౌకలో మంచినీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేసుకునే ఏర్పాట్లు కూడా ఉన్నాయట.

అట్లాంటిక్ సముద్రంలో ఈ నౌకలు నైరుతి దిశగా కదిలి వెడుతున్నట్లు నాటో వర్గాలవారు అన్నారు. ప్రస్తుతం ఫారో దీవులకు దక్షిణంగా ఎక్కడో ఒకచోట ఉండి వుండవచ్చునని తాజా వార్తలు తెలుపుతున్నాయి.

ఆర్కిటిక్ తీరంలోని మర్మాన్‌స్క రేవు దగ్గరలో ఉన్న రష్యా ఓడరేవు కోలా నుండి ఈ యుద్ధ నౌకలు బయలు దేరాయి.

1905లో బ్రిటిష్ యుద్ధ నౌకాదళం ఒకటి పసిఫిక్‌తో ఏడువేలు సాగించిన సుదీర్ఘ యాత్ర తర్వాత రష్యన్ యుద్ధ నౌకలు ఇంత భారీ యెత్తున ఆఫ్రికాను చుట్టుముట్టి పసిఫిక్ వైపు కదిలి వెళ్ళడం ఇదే ప్రథమం.

గ్రహబలం

29-3-69 శనివారం

చైత్ర శుక్ల ఏకాదశి, ఆశ్లేష, ధృతినామ యోగం సాధారణ కార్యక్రమాలు — ప్రయాణాలు సాగించవచ్చును. నూతనకార్యాచరణకు సామాన్యం. నర్త్యవహము. వర్జ్యం దుర్ముహూర్తం గమనించాలి.

మేషం: పరాక్రమ సాహస యోగాలు, కార్యసాధన, శత్రువుల లొంగుబాటు, వృత్తి వ్యాపారమూలక లాభం. ఆరోగ్యాభివృద్ధి ఋణము తీర్చుట, జయం.

వృషభం: శాస్త్ర విజ్ఞాన సంస్కృతీ సభా గౌరవం. వృత్తి వ్యాపారాలలో గౌరవాదరాలతో కూడిన ఆర్థిక లాభం. మాటల నేర్పుతో కార్యానుకూలం. వ్యయాధిక్యత.

మిథునం: యుక్తి ప్రయుక్తులతో, మాటల మంచితనంతో వ్యవహార జయం. ఋణాపవాదాలు కలిగినా వ్యాపారరంగంలో లాభసూచన. సాధ్యంగానిదేమీ లేదు.

కర్కాటకం: స్థిరత్వంలేని కార్యక్రమాలు — తొందర ప్రయాణాలు ఆలోచనా సముద్రంలో ఈదులాట అయితే గౌరవ మర్యాదలుంటాయి. ఖర్చున్న అదుపుచేయబూనుతారు.

సింహం: వృత్తి ఉద్యోగాలలో నిలకడ తక్కువ ఏ పని చేయాలన్నా సంశయాస్పద చిత్తవృత్తులవుతారు. ప్రయాణాలు చేస్తారు. ఖర్చులు భరిస్తారు. స్వల్పలాభం.

కన్య: ఆరోగ్యం బాగుండకపోవచ్చును. వృత్తి ఉద్యోగాలలో స్థిమితం లేకపోవచ్చును. ఆర్థిక స్థితి కటకటగా వుండవచ్చు. అయినా ప్రయత్నాలు ఫలిస్తాయి.

తుల: మీ బుద్ధి చాతుర్యంవలన వ్యవహార జయం ఖర్చులున్నా ప్రయత్న సాఫల్యం.

తుల: మీబుద్ధి చాతుర్యంవల వ్యవహారజయం, ఖర్చులున్నా ప్రయత్న సాఫల్యం. సంఘ గౌరవం, సమ్మానం, ఆర్థికయోగం, వృత్తి ఉద్యోగాదులందు లాభం.

వృశ్చికం: ఇంట అనారోగ్యబాధలు, ఋణ బాధ, శత్రువులున్నా ఏమీ చేయలేరు. కార్యాలకు ఆటంకాలు. వ్యాపారంలో ఎగుడు దిగుడు పరిస్థితులు. ధైర్యస్థితి.

ధనుస్సు: అకాలంలో భోజనం, త్రిప్పట, శ్రమాధిక్యత. పదవీ వ్యామోహం. కళత్రమూలకమయిన వ్యయం నిరాశా నిస్పృహ. గౌరవభంగం రాదు.

మకరం: కుటుంబంలో అనారోగ్యాలు, ఋణబాధ, శత్రుబాధ, వుండవచ్చును. కాని మాటలలో శూరత్వం కలహాలు కొనితెచ్చుకోవడం పనికిరాదు. ఆకస్మిక అదృష్టసూచన, సంఘగౌరవం.

కుంభం: మీకు అత్యాశ వున్నదనే పేరు తెచ్చుకోకండి. వ్యామోహాలు విడిచి ప్రయత్నిస్తే సాధించలేనిదేమీ లేదు యుక్తి ప్రయుక్తులతో లాభం పొందండి.

మీనం: ఇంట కుటుంబ ఖర్చుల భారం వుంటుంది కళత్రారోగ్యభంగం. అయితే ధనాదాయం పరిస్థితులకు మార్పుండదు. కార్యసాధన కాదు.

అనావృష్టి నివారణకు సహాయ కార్యక్రమాలు

హైదరాబాద్ కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ సమీక్ష

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27: అనావృష్టి నివారణకు సహాయ కార్యక్రమాలు, పోషకపదార్థాల ప్రయోగాత్మక పథకాల కింద చేపట్టిన పనిని పరిశీలించేందుకుగాను హైదరాబాద్ కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ మార్చి 24, 25 తేదీలలో హయత్‌నగర్, వికారాబాద్‌సమితులలో పర్యటించారు. ఆయనతోబాటు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ భజరెడ్డి, శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీదేవిపుల్లారెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీయుతులు కె. ప్రభాకరరెడ్డి, వి. లాల్‌రెడ్డి ఉన్నారు.

సహాయ కార్యక్రమాలు పరిశీలిస్తూ ఆశించినంత మేరకు పనిజరగలేదని శ్రీ శ్రావణకుమార్ అన్నారు. 1969 మార్చి ఆఖరుకు బావుల త్రవ్వకం, మైనర్ ఇరిగేషన్ పనులు పూర్తి కావాలని ఆయన బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లకు ఆదేశమిచ్చారు. రోడ్ల నిర్మాణంకూడా మే 15లోపులో పూర్తి కావాలని, బావులను లోతుగా త్రవ్వేకార్యక్రమం మేనెలాఖరుకు పూర్తికావాలని అన్నారు. మంచి నీటి బావుల విషయమై గ్రామస్థుల అవసరాలను తీర్చడం జరుగుతుందని ఆయన అన్నారు.

పోషక పదార్థాల ప్రయోగాత్మక కార్యక్రమాన్ని గూర్చి ప్రస్తావిస్తూ జిల్లా అధికారులు ఆహార సరఫరా కేంద్రాలను తరుచూ తనిఖీ చేస్తూండాలని కలెక్టరు అన్నారు.

అనావృష్టి సహాయ కార్యక్రమాల క్రింద మంచి నీటి బావుల త్రవ్వకం పనిని పరిశీలించాలని హయత్‌నగర్ సమితి అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి సోమవారంనాడు సర్పంచులకు విజ్ఞప్తి చేశారు.

మంగళవారంనాడు చేవెళ్ల సమితి శ్రీ నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశమై సహాయ కార్యక్రమాల అమలును పరిశీలించింది. 1969—70 బడ్జెట్ అంచనాలను, 1968—69కి సవరించబడిన అంచనాలను సర్వసభ్య సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో శాసన సభ్యులు శ్రీ డి. సత్యనారాయణ, శ్రీమతి సుమిత్రాదేవి పాల్గొన్నారు.

గోదావరి ఎగువను ప్రయాణ అవకాశాలపై సర్వే

రాష్ట్ర జలమార్గాలసంఘం నిర్ణయాలు

విజయవాడ, మార్చి 27: రాజమండ్రి సమీపంలోని పేరంటపల్లి వద్ద నుంచి గోదావరి ఎగువను 200మైళ్ళ ప్రాంతంవరకుఅనగా మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌ల గుండా ప్రవహించే ప్రాంతంవరకు ప్రవాహ గమనాన్నిగూర్చి సర్వే జరపడానికి, సంవత్సరం పొడవునా నదిలో ప్రయాణం సురక్షితంగా ఉండేందుకు పథకం రూపొందించడానికి, ఇందుకై ఒక ప్రత్యేక సర్వేవిభాగాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర జలమార్గాల రవాణా సంఘం నిర్ణయించింది.

ఈ సంఘం గత గురువారంనాడు ఇక్కడ భారీ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. వి. శ్రీనివాసరావు అధ్యక్షతను సమావేశమై పై విధంగా నిర్ణయించింది.

గోదావరిలో ప్రయాణ పరిస్థితులను అభివృద్ధిపరచడానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి ఈ సంఘం చర్చించింది.

రాజమండ్రి సమీపంలోని కోటిలింగాల ఘాట్ వద్ద డ్రెడ్జింగ్(త్రవ్వకం) జరిపి నది మధ్యలో ప్రవాహంతో కలిపి నౌకలు ప్రయాణం చేయడానికి సౌకర్యం కల్పించేందుకుగాను రు. 26,000 లు మంజూరు చేయవలసిందిగా ఈ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

ప్రధాన నది ప్రవాహంలోఎగువను ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు సర్వే జరపడానికి నిర్ణయించింది.

గోదావరి నది అనుసంధాన కాలువలను 1520 కిలోమీటర్ల పొడవున త్రవ్వి అరేబియా సముద్రంతోను, బంగాళాఖాతంతో రవాణా సంబంధం కల్పించవచ్చునని శ్రీ జి. వి. ఆర్. సుబ్బారావు సూచించారు. ఈ సందర్భంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు సమర్పించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి కమిటీకి నివేదించేందుకు ఆయనకు ఈసంఘం అధికారమిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో జలమార్గాలను గూర్చి కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రాఘవరెడ్డి ఒక పత్రాన్ని సమర్పిస్తూ జల మార్గాల అభివృద్ధి అవకాశాలను కూడా ఇందులో సూచించారు.

అయూబ్ ప్రభుత్వ పతనం

సోవియట్ అధికార వర్గాల విస్మయం

మాస్కో, మార్చి 27: ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రాజీనామా ను గురించి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక 'ప్రావ్దా' ప్రథమపుటలో ప్రధానంగా "పాకిస్తాన్‌లో రాజకీయ విషమస్థితి: సేనానికి అధికారం అప్పగింత, సైనిక శాసనం ప్రకటన, రాజ్యాంగం రద్దు" అనే శీర్షికపై లండన్, పారిస్, కరాచీ, రావల్పిండిలలోని పశ్చిమరాజ్యాల వార్తాసంస్థలు, టాస్ పంపిన వివరాలను ప్రకటించిందేగాని, ఎట్టి వ్యాఖ్యానమూ చెయ్యలేదు.

ప్రెసిడెంట్ అయూబ్ పాకిస్తాన్ రాజకీయరంగంనుంచి యింత ఆకస్మికంగా నిర్గమిస్తారని వూహించనందున సోవియట్ అధికార వర్గాలవారు ఆశ్చర్యం వెలిబుచ్చారు.

మూడురోజుల క్రితమే పాకిస్తాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటయిన సమావేశంలో సోవియట్ వక్తలు ప్రెసిడెంట్ అయూబ్, పాకిస్తాన్ దేశీయ విదేశాంగ విధానాలను శ్లాఘించారు.

అమెరికా అనిశ్చిత స్థితి

వాషింగ్టన్, మార్చి 27: పాకిస్తాన్‌లో నూతన సైనిక ప్రభుత్వంతో, దౌత్య సంబంధాలు కొనసాగించే విషయంపై ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోలేదని, అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేసారు.

రాజ్యాంగబద్ధం కాని మార్పులు ఒక దేశ ప్రభుత్వంలో వచ్చినప్పుడు, సాధారణంగా ఆ దేశంతో తన దౌత్య సంబంధాలు తాత్కాలికంగా నిలిచిపోయినట్లుగా అమెరికా భావిస్తుంది.

ఇంచుమించుగా పదేళ్ల క్రితం యిదే పరిస్థితిలో ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ అధికారం స్వీకరించినప్పుడు అప్పట్లో అధికారంలో వున్న ఐసెన్ హోవర్, నిక్సన్ డల్లెస్‌ల ప్రభుత్వం అయూబ్‌ను బలపరిచి రెండు వందల కోట్లడాలర్ల ఆయుధాలిచ్చి, రాజకీయంగా సమర్థించింది.

ఇండియాకిచ్చిన దానికంటె రెండింతలు ఎక్కువ ఆర్థిక సహాయం కూడాచేస్తూ అమెరికా సహాయాన్ని; అభిప్రాయాలను కూడా ఆమోదించి ఆచరణలో పెట్టే ఆదర్శ ప్రాయమైన దేశమని పాకిస్తాన్‌ను పొగడిందికూడా.

పాకిస్తాన్‌లోని యిటీవలి పరిణామాలు అమెరికాకు విభ్రాంతి కలిగించినట్లుతోస్తుంది.

పాకిస్తాన్‌లో సైనిక పాలన దీర్ఘకాలం సాగే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 27

ప్రజలు ఎన్నుకోగల ప్రతినిధులకు ప్రభుత్వాధికారం సక్రమంగా అప్పగించడంవల్లనే తన బాధ్యత పరిమితమై వుంటదని ప్రధాన సైనిక శాసన వ్యవహర్త జనరల్ యాహ్యాఖాన్ ప్రకటించినప్పటికీ పాకిస్తాన్‌లో చాలకాలం సైనిక పరిపాలన తప్పనట్లే తోస్తుంది.

పాకిస్తాన్‌లో పరిస్థితిని చక్కబరచడానికి జనరల్ యాహ్యాఖాన్‌కు ఎంతకాలం పట్టగలదో ఎవరైనా వూహించుకోగలరని రాజధానిలోని అభిజ్ఞవర్గాలవారు అంటున్నప్పటికీ సైనిక ప్రభుత్వాలతో గల అనుభవాన్ని బట్టి సివిలియన్ ప్రభుత్వానికి అధికారం తిరిగి దఖలుపరచడానికి అవి అంగీకరించడానికి చాల కాలం పట్టక మానదు.

ఒకవేళ చివరకు సివిలియన్ ప్రభుత్వమే అధికారానికి వచ్చినప్పటికీ సైన్యం "పరిస్థితిని ఒక కంట చూస్తూనే వుండగల"దని ఈ వర్గాల వారు అన్నారు.

ఇండియాలో వున్నటువంటి రాజకీయ వ్యవస్థలుగాని, సంప్రదాయాలుగాని పాకిస్తాన్‌లో లేకపోవడాన్ని బట్టే ఈవిధంగా అంచనా వేసే అవకాశం కలిగింది. శాంతి భద్రతలను కాపాడగల సుస్థిరమైన పౌర ప్రభుత్వ స్థాపన అక్కడి రాజకీయ నాయకులకు సులభం కాకపోవచ్చు. కొన్ని సంవత్సరాల పాటు అటువంటి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ సైన్యం సహాయంపైనే ఆధారపడి వుండవలసి వస్తుంది.

తూర్పు పాకిస్తాన్ వైఖరి

భావికాలంలో సంభవించనున్న సంఘటనలు ఈ నూతన పరిణామం పట్ల తూర్పు పాకిస్తాన్ అనుసరించ గల వైఖరిపై ఆధారపడి వుంటుంది తూర్పుపాకిస్తాన్ వెన్వెంటనే ఈ కొత్త పరిణామాన్ని వ్యతిరేకించకపోవచ్చునని, అయితే అక్కడి ప్రజలు మరింతగా స్వపరిపాలనాధికారాన్ని, స్వేచ్ఛను కోరవచ్చునని పరిశీలకులు తలపోస్తున్నారు.

పాకిస్తాన్ విదేశాంగ విధానంలో గాని, ఇండియా పట్ల అది అనుసరించే వైఖరిలో గాని మార్పు వుండక పోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు. అయితే పాకిస్తాన్ ఇండియాపై "సైనికంగా తొందరపాటున ఏ దుందుడుకు చర్యకైనా దిగును కొనే ప్రమాదం — ఒకవేళ దేశంలో విప్లవం తీవ్రరూపం ధరించి, ప్రజల దృష్టిని మళ్లించవలసివస్తే తప్ప అంతగా లేదనే వీరు తలపోస్తున్నారు.

పాకిస్తాన్ విదేశాల [illegible] లో ముఖ్యంగా ఏకపక్షంగానైనా జరిగితే పూనుకొని ముందుకు వచ్చే చైనా విషయంలో జాగ్రత వహించడం అవసరమని వీరు సూచిస్తున్నారు. తూర్పుపాకిస్తాన్‌లోని కొన్ని వర్గాలకు చైనా ద్రవ్య సహాయం చేస్తున్నట్లు యింతకు ముందే కొన్ని వార్తలు వచ్చాయి.

అయూబ్‌ఖాన్ తిరిగి వచ్చే అవకాశం లేదు

శ్రీ అయూబ్‌ఖాన్ తిరిగి అధికారానికి రావడం అసంభవమని పరిశీలకులు స్పష్టంగా చెబుతున్నారు. శ్రీ అయూబ్‌ఖాన్ స్వయంగా తనకు తానై సైనిక శాసనాన్ని ప్రకటించలేక పోయినట్లు తోస్తుంది. ఆయనంటే ప్రజలకు యిష్టం లేదని సైన్యం గ్రహించి వుండడమే దీనికి కారణం.

సైనిక శాసన ప్రకటనకు జనరల్ యాహ్యాఖాన్ తగినవాడని శ్రీ అయూబ్‌ఖాన్ భావించి వుండవచ్చు.

సైనికపాలనలో శిక్షలు

సాయుధ బలాలను ప్రతిఘటించే పాకిస్తానీలకు జనరల్ యాహ్యా సైనిక శాసనంలోని నిబంధనల ప్రకారం ఉరిశిక్షలు, కొరడా దెబ్బలు, దీర్ఘకాల కారాగార శిక్షలువంటి అనేక రకాలైన శిక్షలు విధిస్తారు.

ఇప్పుడిప్పుడే కోల్కొంటున్న పాక్ పారిశ్రామిక రంగం

కరాచీ, మార్చి 27: పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ఏరకమైన ఉద్యమాలను కాని, వినాశకర కార్యకలాపాలనుకాని సహించబోదని జనరల్ ఆగా మొహమ్మద్ యాహ్యాఖాన్ నిన్న హెచ్చరించారు.

రెండు వారాల క్రితం స్తంభించిపోయిన పారిశ్రామికరంగం, మొన్న సైనిక శాసనం అమలులోకివచ్చిన 12గంటలలోపులో తిరిగి చైతన్యవంతమై నడచి, విద్యా సంస్థలన్నీ తిరిగి మామూలుగా పనిచేయనున్నట్లు ప్రకటించారని పాక్ రేడియో వెల్లడించింది.

క్రిందటి నెలలో పనివారి సమ్మె కారణంగా నిలిచిపోయిన పాకిస్తాన్ ప్రథమ అణుశక్తి కేంద్రం నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. ఇంకా కరాచీలోను, లాహోర్‌లోను చాలా రోజుల క్రితం మూతపడిపోయిన అనేకమిల్లులు ఫ్యాక్టరీలు తిరిగి పని చేయడం ప్రారంభించాయి.

ఢాకా విశ్వవిద్యాలయం, తూర్పు పాకిస్తాన్ వ్యవసాయ విద్యాలయాలలో నిన్న తరగతులు మామూలుగా ప్రారంభమయ్యాయి. ప్రాంతీయఇంజనీరింగ్ కళాశాల, విద్యార్థులను ఇళ్ళనుండి తిరిగి రావలసిందిగా కోరుతూ ఒక ప్రకటన చేసింది. లియాల్‌పూర్‌లో ఉన్న పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సోమవారంనాడు తెరుస్తారు. పెషావర్‌లో ఇస్లామియా కళాశాల మినహా మిగిలిన కళాశాలలన్నింటినీ కూడా సోమవారంనాడు తెరుస్తారు. ఇస్లామియా కళాశాలను ఆదివారంనాడే తెరుస్తారు. పెషావర్ డివిజన్‌లో ఉన్న పాఠశాలలన్నింటినీ కూడా నేడు తెరిచారు. కరాచీ, సర్గోధా, లాహోర్‌లో ఉన్న విద్యా సంస్థలన్నింటినీ సోమవారంలోగా తెరుస్తారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లలో పౌరుల వద్ద ఉన్న ఆయుధాలను, మందుగుండు సామగ్రిని ప్రభుత్వానికి స్వాధీనం చేయడానికి ఇచ్చిన గడువును పొడిగించారు.

సైనికదళాల గస్తీ

కరాచీలో నిన్నసాయంత్రం ఒక వీధి గుండా మోటారు వాహనంలో కొంత సైన్యం మెల్లగా సాగిపోయింది.

ఇంతకుముందు, సమ్మెలవల్ల స్తంభించిపోయిన పారిశ్రామిక ప్రాంతాలలో కూడా సైనిక దళాలు కనిపించాయి. ఢాకాలో కూడా సైన్యం, తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు గస్తీ తిరుగుతున్నాయి.

సైనిక శాసనం ప్రవేశ పెట్టబడడంతో కల్లోలం సర్దుమణిగినట్లే తోస్తున్నది. సైనిక జోక్యంపట్ల నిరసనలుగాని సంఘటనలు కాని జరిగినట్లు ఎక్కడనుండి వార్తలందలేదు.

జోర్డాన్ గ్రామాలపై ఇస్రేలీ దాడి

అమ్మాన్, మార్చి 27: జోర్డాన్‌లోని అస్‌అల్టీర్ గ్రామంపై నాలుగు ఇస్రేలీ విమానాలదాడి ఫలితంగా 18 మంది పౌరులు మరణించారని, 25 మందికి గాయాలు తగిలినవని జోర్డాన్ అధికారులు ప్రకటించారు.

మరణశిక్ష ధ్రువీకరణ

హైదరాబాద్, మార్చి 27: హత్యకారణంగా షంషేర్ ఆలీనికాల్చి చంపినందుకు పోలీసు కానిస్టేబుల్ హనుమంతుకు విధించిన మరణశిక్షను నిన్న న్యాయమూర్తులు మహమ్మద్ మీర్జా, చిన్నపరెడ్డి ధ్రువీకరించారు.

కృష్ణా పోలీస్ సూపరింటెండెంటు ఆఫీసులో దొంగతనం

ఇద్దరు రిజర్వు పోలీసుల నిర్బంధం

మచిలీపట్టణం, మార్చి 27: స్థానిక పోలీసు సూపరింటెండెంట్ ఆఫీసుకుచెందిన రిజర్వు ఇన్‌స్పెక్టర్ విభాగంలో గత ఆదివారం రాత్రి జరిగిన దొంగతనానికిసంబంధించి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు యీక్రింది వివరాలను తెలియచేశారు.

ఈనేరంతో సంబంధమున్నట్లు అనుమానించబడిన వెంకటాచలం, విలియమ్సు అను యిరువురు రిజర్వు బలగానికి చెందినవారు, తాళాలు పగులకొట్టి లోనికి ప్రవేశించి,గోడలో బిగించబడిన యినుపపెట్టెను టెన్నిస్‌కోర్టుకు తరలించారని తెలిసింది. ఆ యినుపపెట్టెలోని 900 రూపాయలు పైచిలుకు సొమ్ము అక్కడే ఉన్నది. ఇనుప పెట్టెను పగులగొట్టు ప్రయత్నంగా వినవచ్చిన ధ్వనివిని సెంట్రీ పోలీసు నేరస్తులను ఎదుర్కొన్నాడు నేరస్తులు బట్టలక్కడనేవదిలి పారిపోయారు. ఆబట్టలమీద చాకలి గుర్తులవల్ల నేరస్తులను గుర్తించడం తేలికైనది.

నేరస్తులను సస్పెండ్ చేసి అరెస్టు చేసి రిమాండులోఉంచారు. దర్యాప్తు పూర్తయిన తరువాత నేరస్తులపై శాఖాగతంగా చర్యలు తీసుకొని సరిపుచ్చడమా లేక వారిపై అభియోగ పత్రాన్ని దాఖలుచేయాలా అను విషయమై నిర్ణయంగైకొనబడుతుంది. కొన్ని రికార్డులను మార్చు నిమిత్తం లోనికి ప్రవేశించిన నేరస్తులు డబ్బు పెట్టెను చూడగానే తమ పథకాన్ని మార్చుకున్నారు.

కుట్టనాడ్‌లో పోలీసు కాల్పులు

త్రివేండ్రం, మార్చి27: నేటిమధ్యాహ్నం కుట్టనాడ్‌లో కొట్లాటకు తలపడిన వ్యవసాయ కూలీలలో రెండువర్గాలను చెదరగొట్టడానికై పోలీసులు కాల్పులు జరిపారు.

భూస్వాములకు, మార్క్సిస్టుల నాయకత్వంలో ఉన్న కార్మికులకు మధ్య సామరస్య చర్చలు విఫలం కాగా ఉభయపక్షాల వారు కొట్లాటకు దిగారు. పోలీసులు లాఠీ ప్రయోగం చేశారు కాని ప్రయోజనం లేకపోయింది. ఆ తరువాత పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది. వ్యవసాయరంగంలో ఒక ప్రతిష్టంభన ఏర్పడింది. పంటనూర్పిడి కొంతకాలంగా ఆగిపోయింది. కేరళ కాంగ్రెసు ఎం.ఎల్.ఎ. శ్రీ జాకబ్‌కు చెందిన భూములలో వరిపంట నూర్పిడికి సంబంధించి నేడు ఘర్షణలు కొనసాగాయి.

మార్క్సిస్టుల నాయకత్వంలోని వ్యవసాయ కార్మికులు 3000 మంది ఒక వైపు, శ్రీ జాకొబ్ నాయకత్వంలో 2000 మంది కార్మికులు మరొకవైపున ఘర్షణకు తలపడ్డారు.

ఢిల్లీనుండి వి.బి. రాజు తిరిగిరాక

హైదరాబాదు, మార్చి 27: రవాణామంత్రి శ్రీ వి. బి. రాజు ఢిల్లీ నుండి నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు. విలేఖరులు ఆయనను కలుసుకోగా, తన ఢిల్లీ పర్యటనపై వ్యాఖ్య చేయుడానికి ఆయన తిరస్కరించారు.

మహావైభవంగా భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం

లక్షమంది భక్తుల సమక్షంలో ఉత్సవం

భద్రాచలం, మార్చి 27: ప్రత్యేకించి నిర్మించబడిన కళ్యాణమండపంలో నిత్య నూతన సనాతన జగదభిరాముడైన సీతారాముల కళ్యాణ మహోత్సవం నేడిచట మహావైభవంగా ప్రశాంతంగా జరిగినది. దాదాపు లక్షమందిభక్తులు పూర్తి క్రమశిక్షణనుపాటిస్తూ, ఇందుకై ప్రత్యేకించి నిర్మించబడిన పందిళ్ళలో కూచుని సీతారామ కళ్యాణమహోత్సవాన్ని నయన నిర్వాణ పథికంగాతిలకించి, తమజన్మలను చరితార్థం కావించుకున్నారు. తలంబ్రాల సర్వం సరిగా మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిల్లగ్నంలో జరిగింది.

సుప్రసిద్ధ దక్షిణ భారత కర్ణాటక సంగీతవిద్వాంసులు, హైదరాబాదు సంగీత కళాశాలాధ్యక్షులు శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగారి ఆధ్యాత్మరామాయణ గీర్వాణం ఈనాటి కళ్యాణమహోత్సవాలకు విశిష్టమైన శోభను సంతరించి పెట్టింది.

జగద్గురువులు కంచికామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములవారు. కరుణాపయోనిధి యైన భద్రగిరి దాశరథికి కానుకగానిచ్చిన ఏనుగు ఊరేగింపులో కార్యక్రమం ప్రారంభమైనది.

దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీ ఆర్. శావలింగరాజు, నీటిపారుదలమంత్రి శ్రీ సిద్దారెడ్డి, పురపాలక వ్యవహారాలమంత్రి శ్రీ చెంచురామానాయుడు, దేవాదాయ ధర్మాదాయ కమిషనరు శ్రీ కె. వాసుదేవరావు ప్రభృతిమహోదయులు యీ జగన్మోహన కళ్యాణమహోత్సవానికి విచ్చేశారు.

ఖమ్మంకలెక్టరు, పోలీసుసూపరింటెండెంటు, ధర్మకర్తలసంఘ అధ్యక్షులు యీ మహోత్సవాలకు భారీయెత్తున ఏర్పాట్లుచేశారు.

వేదాంతంసత్యనారాయణశర్మ భామాకలాపం యీనాటి కార్యక్రమాలలో విశేషించి పేర్కొనదగ్గది. స్కౌట్లు, గైడ్లు, హోంగార్డులు, పోలీసులు దేవాలయ సింహద్వారంవద్ద నిలబడి యాత్రికజన సందోహం రాకపోకలను క్రమపరిచారు. ధర్మకర్తల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎతిరాజారావు ఆరోగ్యసిబ్బంది, ఆర్. టి. సి. యుత్తరశాఖలు ఏర్పాట్లను స్వయంగా దగ్గరఉండి తనిఖీ చేసి తమ హర్షసంతృప్తులను వెల్లడించారు. బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ డి. కృష్ణమూర్తి స్పెషల్ ఆఫీసరుగా అన్ని ఏర్పాట్లు విజయవంతంగా జరగడానికి కారణభూతులైనారు. ఇచట కార్యక్రమాలను విజయవాడ ఆలిండియా రేడియోవారు ప్రసారంచేశారు.

శ్రీ మాధవపెద్దిశర్మ వివాహక్రతు కార్యక్రమవిశేషాలపై వ్యాఖ్యచేశారు. తలంబ్రాల పరిపక్షంతో ఉత్సవం సమాప్తమైనది. శ్రీ మహంకాళిఅప్పయ్య, సతీమణి కమలమ్మగార్లు వధూవరులకు అక్షతలు సమర్పించుకున్నారు.

ప్రత్యేక తెలంగాణాకై సభలు

(1 వ పేజీ తరువాయి)

అక్తర్ అహమ్మద్, ప్రేమకుమార్ సెహగల్ (అడ్వకేట్), అబ్దుల్ రెహమాన్, యస్.వెంకటస్వామి, బొజ్జం నరసింహులు, కె. వి. కేశవులు, పోలం వీరయ్య యాదవ్ ప్రభృతులు పాల్గొన్నారు.

మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వరకాంతం గోపాల్‌రెడ్డి 1956 నుంచి మహాసభ కార్యకలాపాల గురించి వివరించారు.

షంషాబాద్‌లో

హైదరాబాద్ జిల్లా షంషాబాద్‌లో నిన్న జరిగిన ఒక సదస్సులో ప్రత్యేక రాష్ట్రం తెలంగాణా ప్రజల దృఢ నిర్ణయమని అధ్యక్షుడు శ్రీ రామ్‌రెడ్డి అన్నారు.

సదస్సుకు ఆరువేల మంది పైగా హాజరయ్యారు.

కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ టి. అంజయ్య మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ గైకొనే క్రమ శిక్షణ చర్యకు భయపడక కాంగ్రెస్ యం. యల్. ఏ లు తమ అభిప్రాయాలను బాహాటంగా వ్యక్తం చెయ్యాలని అన్నారు.

మెడ్చల్‌పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ యన్. వెంకటరామిరెడ్డి ఉద్యమంలో చేరవలసిందని ప్రజలను కోరారు.

విద్యార్థి నాయకుడు శ్రీ శవాకాంతరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

చేవెళ్ళ పంచాయతీ సమితి మార్చి 25 న సమావేశమై ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

మెదక్ జిల్లాలో

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో కూడా అడ్వకేట్ శ్రీ జి. నారాయణరావు అధ్యక్షతన ఒక కన్వెన్షన్ జరిగింది.

శ్రీయుతులు యన్. వి. గిరి, ఇ. వి. పద్మనాభన్, జగన్మోహనరెడ్డి, మదన్‌మోహన్ ప్రభృతులు ప్రసంగించారు. విద్యార్థులతోసహా 5 వేల మంది పైగా ప్రజలు సదస్సుకు హాజరయ్యారు. వారంతా తెలంగాణాసిద్ధికి ప్రతిన గైకొన్నారు.

సమితిస్థాయి సంఘాలు

వరంగల్ జిల్లాలోని గూడూరు, హనుమకొండ, వర్ధన్నపేటసమితిలలోను,కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోను సమితి స్థాయిలో తెలంగాణా ప్రజా సమితి సంఘాలు ఏర్పడినవి. వీటికి వరుసగా సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఈ. పూరు జనార్ధనరెడ్డి, సత్యనారాయణ, టి. అమృతరావు, పి. జనార్ధనరెడ్డి కన్వీనర్లు.

ఈ సంఘాల సభ్యులు తమసమితుల క్రిందగల గ్రామాలలో పర్యటించి సభలు జరిపి తెలంగాణా రాష్ట్రావశ్యకత గురించి ప్రజలకు తెలుపుతారు.

శ్రీ బద్రీవిశాల్ పిట్టీ విమర్శ

ప్రాంతీయ సంఘానికి, ప్రభుత్వానికి మధ్య ఇపుడు గల సత్సంబంధాల దృష్ట్యా ఆసంఘం బాధ్యతలను, అధికారాలను పెంచవలసిఅవసరం లేదంటూ ముఖ్యమంత్రి మార్చి 24న చేసిన ఒక ప్రకటనను యస్. యస్.పి. శాసన సభ్యుడు శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ నేడొక ప్రకటనలో విమర్శించారు.

ప్రాంతీయసంఘంఇంతకాలంగా తెలంగాణా ప్రజలకుజరుగుతున్న అన్యాయాలను అరికట్టలేకపోయిందని, ఆ సంఘంలో కొందరు శాసన సభ్యులతోనో చర్చా వేదికగా మాత్రమేవుందని శ్రీ పిట్టీ అన్నారు. నిజానికి ప్రాంతీయసంఘానికి ఎట్టి అధికారాలు లేవని, దానికి నిజమైన అధికారాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఫిరోజ్‌పూర్ జైలులో పోలీసు కాల్పులు

ఇద్దరు ఖైదీలమృతి

ఫిరోజ్‌పూర్, మార్చి 27: నేడిక్కడ సెంట్రల్ జైలులో ఖైదీలకు, పోలీసులకుమధ్య బాహాబాహీగా సాగిన కుమ్ములాట సందర్భంగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు ఖైదీలు మరణించారు. 12 మంది ఖైదీలు గాయపడ్డారు.

ఖైదీలు రాళ్ళు రువ్విన ఫలితంగా ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌తోసహా ఆరుగురు పోలీసు ఉద్యోగులు గాయపడ్డారు.

శ్రీ అమోస్ హెచ్చరిక

1 వ పేజీ తరువాయి

నెంటు చట్టం ఆమోదించడం ద్వారా తెలంగాణా ప్రజ కిచ్చిన హామీల రక్షణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోకతప్పని పరిస్థితి కల్పించడానికి ఉద్యమాన్ని తీవ్రం చేయ్యాలని ఆయన అన్నారు.

హోంమంత్రి శ్రీ వై.బి. చవాన్ తమ కోర్కెలపట్ల సానుభూతి ప్రదర్శించారని, ముఖ్యులైన మంత్రులందరూ తమ తమ రాష్ట్రాలలో యిటువంటి సమస్యలేర్పడ్డం వలన ప్రత్యేకతెలంగాణ వాదనపట్లనే ఎక్కువ ఆందోళన పడుతున్నారని ఆయన అన్నారు.

రక్షణల అమలు విషయమై ముఖ్యమంత్రి యిటీవల చేస్తున్న ప్రకటనను పేర్కొని పెక్కుమంది సమర్థులు, అనుభవశాలురు వుండగా అడిషనల్ కార్యదర్శిగా శ్రీ అబ్దుల్ ఖాదర్‌నే నియమించడం ఆశ్చర్య కరం అన్నారు. తెలంగాణా ప్రజల జీవితాలను ఆటలాడడంలో తన యిష్టానుసారం వర్తించగలదన్న అభిప్రాయం తప్పితే దానికి మరొక కారణం కనపడదనీ, జంతర్ మంతర్ విద్యలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి బహునిపుణులనీ, కనుకనే ఆయన ఉద్యోగుల జీవన్మరణ సమస్యను శాంతి భద్రతల సమస్యగా కేంద్రానికి నివేదించారని శ్రీ అమోస్ అన్నారు.

తెలంగాణా మంత్రులపట్ల తనకు విశ్వాసం పోయిందనీ వారితో ఏర్పడిన ఉన్నతాధికార సంఘం ఏదో చేస్తుందనుకోవడం భ్రమఅని ఆయన అన్నారు. ఈ ప్రకటనలకు ఉద్యోగుల తెలంగాణా ప్రజలు మోసపోరాదనీ, ప్రత్యక్ష చర్య ద్వారాను, త్యాగాల ద్వారాను మాత్రమే తమ కోరికలు నెరవేర గలవని ఆయనఅన్నారు.

ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ బాలకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌మాట్లాడుతూ ఒక ప్రాంతీయ ప్రజల ఉద్యోగాలు మున్నగు విషయాలలో రక్షణ కోసమే మొట్టమొదట ఉద్యమం ప్రారంభమైనదనీ, అటువంటి ఉద్యమాలు ఉన్నరాష్ట్రాలలోను జరిగిన అన్నారు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరడం ముఖ్యంగా ముల్కీ ఉద్యమమేనన్నారు.

2000 కొత్త ఉద్యోగాలు కల్పించడానికి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకేవలం బూటకమని, కొన్ని మాసాల క్రితమే అంచనాలు పెంచడానికి డబ్బులేదన్న ముఖ్యమంత్రి దీనికి డబ్బు ఎక్కడనుంచి గొనిరాగలరని శ్రీ ఏకనాథ్ ప్రసాద్ ప్రశ్నించారు.

అచ్యుతరెడ్డి సమర్థన

(1 వ పేజీ తరువాయి)

విజ్ఞప్తిచేశాను కాని ఆయన వాటిని తిరస్కరిస్తూ వచ్చారు.

"ఇప్పుడు కొంతమంది సమైక్యతను, తాము సమైక్యతను గూర్చి మాట్లాడుతున్నారు.12 ఏళ్ల గడచినా మనం 1956 లో ఎక్కడ వున్నామో ఇప్పుడూ అక్కడే వున్నాం. సమైక్యత అన్నది లేనేలేదు. ఈ 12 ఏళ్లకాలంలో నిరాశా నిస్పృహలు పెచ్చు పెరిగాయి. శాసన సభ్యులలో చాలామంది రక్షణల అమలుకు చేసిన అభ్యర్థనపట్ల సహనంతో వ్యవహరించడంలేదు. తెలంగాణా శాసన సభ్యుల సమైక్యతను చీల్చి భిన్నం చేయడానికి ప్రయత్నాలు సాగాయి. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న తెలంగాణా ప్రజల నిర్ణయాన్ని ఏ శక్తి మార్చలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం, పరిపాలనయంత్రాంగం ఒకటే పార్టీ అవడంవల్ల వారికి న్యాయంచేకూరదు.

ఈ సమస్య పరిష్కారానికి కేంద్రమే పూనుకోవాలి".

"చివరగా ఒక విషయాన్ని చెప్ప దలిచాను. వైషమ్యాలు తీవ్రస్థాయిని చేరకుండా ఉమ్మడి కుటుంబంలోని సోదరులవలె విడిపోవాలనే నేను కోరుతున్నాను.'

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మార్చి 27: 1969—70లో చేపట్టే అభివృద్ధి పథకాల నిర్వహణకై అమెరికన్ ప్రభుత్వం నిన్న భారత ప్రభుత్వానికి 173.43 కోట్ల రూపాయల మొత్తానికి రెండు చెక్కులను అందజేసింది.

ఇది పి.ఎల్. 480 ఒప్పందం క్రింద ఆహారధాన్యాల దిగుమతి వరంగా పేరుకున్న రూపాయల నిధి నుంచి ఈ మొత్తం ఇవ్వబడింది.

దీనిలో ఒకచెక్కు మొత్తం రు 171.4 కోట్ల రూపాయలు. వ్యవసాయం, విద్య, కార్మికుల ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు ఉపయోగించడానికి ఇవ్వబడింది.

రెండవ చెక్కు రు 2.03 కోట్లు. ఇండియాలో అమెరికన్ గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమానికి ఇవ్వబడింది. 1,36,000 టన్నుల ఆహారధాన్యాల నిల్వకు యిది తోడ్పడుతుంది.

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సమావేశము

విజయవాడలో మార్చి 29 శనివారం

ప్రస్తుతం ఆంధ్రలోని రైస్ మిల్లర్లను ఎదుర్కొనుచున్న అతి తీవ్ర సమస్యలను చర్చించుకొని, కార్యక్రమమును నిర్ణయించుకొనుటకుగాను విజయవాడలోని కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిలు మిల్లర్లు అసోసియేషన్ భవనములో మార్చి 29వ తేదీ శనివారం సాయంత్రం 2-30 గంటలకు రాష్ట్ర రైస్ మిల్లర్ల సమావేశం ఏర్పాటు చేయబడినది.

[illegible]

రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానం మూలంగా మిల్లర్లు తీవ్రమైన నష్టాలకు గురియై ఒకవైపున బాధపడుతుండగా వేరొక వైపునుండి అమ్మకంపన్నుశాఖాధికారులు మరొక దురాగతమునకు ఒడిగట్టుచున్నారు. 1963—64 సం. లనుండి వ్యాపారంతాలూకు లెక్కలను తిరుగతోడి వేలకువేలు టాక్సులువేస్తున్నారు. పై సమస్యలవల్ల రైస్‌మిల్లర్ల ఉనికికే ప్రమాదం ఏర్పడినది. కనుక రాష్ట్రంలోని రైస్‌మిల్లర్లందరూ సంఘటితమై ఒక కార్యక్రమం నిర్ణయించవలసియున్నది.- కావున విజయవాడ సమావేశమునకు రైస్‌మిల్లర్లు విరివిగా పాల్గొనవలసినదిగా కోరుచున్నాము—

ఇట్లు,

1. అట్లూరి వెంకటరామయ్య, కార్యదర్శి
కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్లు అసోసియేషన్
2. యన్. జి. కృష్ణారావు, కార్యదర్శి
గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్లు అసోసియేషన్,
3. కె. వి. శర్మ, కార్యదర్శి
తూర్పుగోదావరిజిల్లా రైస్‌మిల్లర్లు అసోసియేషన్,
4. భూపతిరాజు రామచంద్రరాజు, కార్యదర్శి,
పశ్చిమగోదావరిజిల్లా రైస్‌మిల్లర్లు అసోసియేషన్,
కన్వీనర్లు.

విజయవాడ,
ది 25—3—69.

భరించలేని బాధా? మిక్కిలి శక్తివంతమైన నివారిణిని వాడండి

సాల్జాన్

అదే! రంగురంగుల మాత్ర అదే!

తలనొప్పి. జలుబు. ఒంటినొప్పులు.

పంటినొప్పి. కండనొప్పులు. ఫ్లూ!

సాల్జాన్ ఒక్క శక్తివంతమైన రంగురంగుల మాత్రలని జ్ఞాపకం వుంచుకోండి

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

టి. టి. డి. కో-ఆపరేటివు స్టోర్సు లిమిటెడ్, తిరుపతి.

స్టోర్సుకు 1969—70 సం. కు కావలసిన వివిధ ఫారములు వోటు పుస్తకములు వగైరా ప్రింటింగు కు వన్లయికి సీల్డు టెండర్లు 5—4—69 లోగా చేరునట్లు దిగువ సంతకందారుచే కోరడమైనది. షరతు, నిబంధనలు, కావలసిన అయిటముల షెడ్యూలు, స్టోర్సు ఆఫీసు వేళలలో దిగువసంతకందారునుంచి పొందవచ్చును.

(సం) కే అనంతాచార్లు,
కార్యదర్శి.

వేలం నోటీసు

శ్రీ సింహాచలం దేవస్థానం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారికి మొక్కుబడిగా వచ్చిన 5495కేజీల తలవెంట్రుకలు శ్రీసింహాచలం దేవస్థానంవారిచే బహిరంగముగా తే 10—4—69 దీ ఉదయం 11 గం. లకు దేవస్థానం ఆఫీసునందు వేలము వేయబడును గాన కావలసినవారు వేలములో పాల్గొనవలెను. వివరములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిని అడిగి తెల్సుకొనవచ్చును.

సి. కె. చౌదరి.,
సెలక్షను గ్రేడు డిప్యూటీ కలెక్టరు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
సింహాచలం దేవస్థానం.

టెండరు నోటీసులు

వెల్నారు గ్రామ పంచాయితీ
తూర్పు గోదావరిజిల్లా.

రామచంద్రపురం తాలూకా వెల్నారు గ్రామంలో పూరచెర్వు రిపేరు చేయుటకు ది 9—4—1969వ తేదీ సాయంకాలము 4 గం॥లు వర్కు సీల్డు టెండర్లు తీసుకొనబడును. వివరములు పంచాయితీ కార్యాలయం పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

1. పూరచెర్వు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రూ 5000

కార్య నిర్వహణాధికారి.

నూజ్లూరుపేట గ్రామపంచాయితీ
నెల్లూరు జిల్లా

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది యేమనగా, నూజ్లూరుపేట గ్రామ పంచాయితీ వారి ఈ క్రింద కనిన పని చేయుటకు నిర్ణీత ధరావత్తు కట్టి తేదీ 4.4.69 సాయంకాలం 3—30 గం.లోపల సీలువేసిన టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు అదేరోజు సాయంకాలం 4—00 గం.లకు టెండరుదారుల సమక్షమున ఈ క్రింది సంతకము చేసినవారిచే కాని వారి అనుమతి పొందిన వారిచేగాని తెరువబడును.

1. సిమెంటు రోడ్డును రైల్వేగేటు నుంచి మిడిల్‌స్కూలువర్కు వేయుట.
   ఎస్టిమేటుమొత్తం రు 5000—
   ధరావత్తు రు 125—

(సం.) ఎస్. మస్తాన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నిడదవోలు మునిసిపాలిటి

నిడదవోలు మునిసిపాలిటీకి ఈ దిగువనుదహరించిన సామానులు, సప్లయి చేయుటకు ది. 12—4—69 తేదీలోగా టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లలో పాల్గొనగోరు వారు ముందుగా రూ 100—లు ధరావతు మునిసిపల్ ఆఫీసులో డ్రాఫ్టుద్వారాగాని, లేక స్వయముగా గాని చెల్లించుచూ సదరు క్రింది సామానులు ఏ కంపెనీకి చెందినవో సైజా వగైరాలుగల పూర్తి సమాచారములతో టెండర్లు దాఖలు చేసుకొనవలెను.

1. స్టీల్ ఫోల్డింగు కుర్చీలు 200
2. స్టీల్ డైనింగు టేబుల్సు 20
   (ఫోల్డింగు టైపు)

(సం) ఎస్. ఎస్. రామకృష్ణారావు,
కార్యదర్శి.

కొమరగిరిపట్నం పంచాయితీ

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా కొమరగిరి పట్నం పంచాయితీకి 1969—70 సం.మునకు పంచాయితీ పరిధియాలోయున్న వీధి దీపములకు షెడ్యూలు దాఖలా లైటింగు సామానులు సప్లయిచేయుటకు గాను ఈపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది. 5—4—1969 తేదీ మధ్యాహ్నం 4—00 గం.ల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజు 4.30 గం.లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయకోరువారు 40—00రూ.లు ధరావత్తు చెల్లించనిదే టెండర్లు అంగీకరించబడవు. ఇతరిత వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. కిరోసిన్‌ఆయిలు 1లీటరు 1కి రేటు
2. చిమ్నీలు(హోగిల్)పెద్దవి 1 చిమ్నీ1కి రేటు
3. చిమ్నీలు(హోగిల్) చిన్నవి "
4. చిమ్నీలు (హోగిల్) పొడవైనవి "
5. టాంకులు 1టాంకు 1కి రేటు
6. బర్నర్లు 1బర్నరు 1కి రేటు
   (Sherwood Burner)
   Made in England
7. ఒత్తుకట్టలు (పెద్దసైజు) 1కట్ట 1కిరేటు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండర్లు

పంచాయితీ సమితి, మహబూబాబాద్

పంచాయితీ సమితి మహబూబాబాద్‌లో యున్న ఇత్తడి తాగి మరియు అల్యూమినియం పాత్రల ఉత్పత్తి కేంద్రమునకు ఇత్తడి సర్కిల్ పట్టాను మమారు కేజి 1000లు సప్లయి చేయుటకు ధరలు ది 11.4.1969 సాయంకాలం 3 గంటల లోపు చేరునటుల సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆ తరువాత చేరు టెండర్లు అంగీకరింపబడవు. ఏ ఒక్క టెండరుగాని, అన్నిటెండర్లుగాని ఎట్టి కారణం చూపకయే త్రిప్పిపంపు అధికారము బ్లాకు అభివృద్ధి అధికారిగారికి కలదు.

(సం) టి. వెంకట్రామయ్య,
బ్లాకు అభివృద్ధి అధికారి.

నోటీసు

1956 కంపెనీ ఆక్టు విషయంలోను నవయుగ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్. (లిక్విడేషనులోవున్నది) విషయములోను

ఇందుకుసంబంధించిన యావన్మందికి ఇందుమూలముగ తెలియ పరచునదేమనగా రిజిస్ట్రారులోనుంచి కంపెనీ పేరు కొట్టివేయడానికై కంపెనీల ఆక్టు 560 సెక్షన్ క్రింద హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కంపెనీల రిజిస్ట్రారుచే చర్య తీసుకొనేందుకు ఉద్దేశించడమైనది. ఎవరికైనా అభ్యంతరమున్న యెడల సదరు అభ్యంతరములను ఈ నోటీసు తేదీ నుంచి 15 రోజులలోపల హైదరాబాద్, హైదర్‌గుడ, సుల్తాన్ మంజిల్, ఆంధ్రప్రదేశ్, కంపెనీల రిజిస్ట్రారు వద్ద దాఖలు చేయవలెను.

పి. రామారావు
లిక్విడేటరు.
ఆడ్రెసు: నవయుగ పిక్చర్స్(ప్రైవేట్) లిమిటెడ్ కేరాఫ్ పి.బి. నం. 12,
గుంటూరు—1.

టెండరు నోటీసులు

అడవులదీవి గ్రామ పంచాయితీ

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా అడవులదీవి గ్రామపంచాయితీకి యీ క్రింద నుదహరించిన పని చేయుటకు సీలు వేయబడిన టెండరు కవర్లు యీ క్రిందసంతకము చేసినవారిచే గాని లేకవారి అధికారము పొందిన వారిచేగాని ది 3—4—69 గురువారము సాయంత్రము 3 గం.వరకు తీసుకొనబడును. దాఖలు అయిన టెండరులు అదేరోజుసాయంత్రము3—30 గంటలకు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. అడవుల దీవి గ్రామ పంచాయితీ వారు గ్రామస్త్ర గురునాథ నగరములోని ఎస్. ఎస్. 218/1 లో కడిమో తూమునిర్మించుట.
   ఎస్టిమేటు రు 5000
   ధరావతు కట్టవలసినది రు. 250

(సం) పి. మస్తానురావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ట్రైబ్సు—కో-ఆపరేటివు ఫైనాన్సు మరియు డెవలప్ మెంటు—కార్పొరేషన్ లిమిటెడ్.
విశాఖపట్నం—3

పై కార్పొరేషను వారి తాలూకు, (అ) మునిడిపిక్కలు, (ఆ) తాళాలు(అన్నొట్) (ఇ)కరక్కాయలు మరియు(ఈ) గంటుబారంగి దినుసులను కొమగోలు చేయుటకుగాను తే. 10—4—69వ 11—00 గంట లవరకు, సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు పెట్ట దలచినవారు, పూర్తి వివరములకు జనరలు మానేజరువారి ఆఫీసుమండి పని వేళలలో పొందవచ్చును.

శ్రీ ఎస్. కె. వంకోయ,
ఐ. ఎ. ఎస్.
జనరలు మానేజరు.

టెండర్లు

వల్లభాపురం గ్రామ పంచాయితీ

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా వల్లభాపురం గ్రామపంచాయితీకి ఈ దిగువ నుదహరించిన ఐటముల ప్రకారం సామానులు సప్లయిచేయుటకు ది 4—4—69వ తేదీశుక్రవారం సాయంత్రం గం 4—00 ల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే వల్లభాపురం పంచాయితీ ఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం 4—30 లకు తెరువబడును. టెండర్లతో పాటు అందుకు నియమించిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలయును. షరతులువివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలయును.

1. మంచినీటిపంపులకు స్పేరుపార్టులు సప్లయిచేయుట.
   చెల్లించవలసిన ధరావత్తు రు 25 —
2. స్టేషనరీ సామానులు
   చెల్లించవలసిన ధరావతు రు. 25
3. పబ్లిక్‌హెల్త, కన్సర్‌వెన్సీ సామానులు
   చెల్లించవలసిన ధరావత్తు రూ. 20 —
4. 40 డబ్లియు. ఫ్లూరబల్బులు సప్లయిచేయుట.
   చెల్లించవలసిన ధరావత్తు రూ. 25 —
5. పంచాయితీనందుగల మీనియల్సుకు కాక్రిడిల్లు చిక్కర్లు, ఖాకి మాటి షర్టులు, తలపాగాలు, చెప్పులు, చీరెలు, (వేత) జాకెట్లు సప్లయిచేయుట.
   చెల్లించవలసిన ధరావతు రూ. 25 —

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సబ్సిడియరీ బ్యాంకుల విలీనం

—శ్రీ పి. తిమ్మారెడ్డి సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద, మార్చి 27: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి సహాయం పొందుతున్న సబ్సిడియరీ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ సూచించారు.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడియరీ బ్యాంకు అధికారుల అఖిలభారత సంఘం కేంద్రీయ మండలి రెండవ వార్షికోత్సవాన్ని నేడిక్కడ ప్రారంభిస్తూ వ్యవసాయమంత్రి పై విధంగా అన్నారు.

అధికారికంగా గుర్తింపు విక్కృత జేతం ఇవ్వడం వింతపద్ధతి—అని శ్రీ తిమ్మారెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే అది పోవలి వానికి మంచి లక్షణమేనని ఆయన అన్నారు. ఇంతకాలంగా ఈ తేడాను ఎందుకు తొలగించలేదో తనకు అర్థం కావటంలేదని కూడా ఆయన అన్నారు.

దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. సబ్సిడియరీ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎందుకు విలీనం చేయకుండా ఉంచారో తాను తెలుసుకో కోరుతున్నానని ఆయన అన్నారు. సబ్సిడియరీ బ్యాంకులతో సంబంధం ఉన్న కొందరు బహుశః ప్రత్యేక ప్రతిపత్తి అనుభవించాలని భావిస్తూ ఉండవచ్చునని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

సబ్సిడియరీ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయవలసిన అవసరాన్ని గురించితాము రిజర్వు బ్యాంకు అధికారులతోను, ఆర్థిక మంత్రిత్వ శాఖతోను చర్చించగలమని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రానికి ఇలోధికంగా సహాయం అందజేయనున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, హోం మంత్రి శ్రీ చవన్ చేసిన ప్రకటనల పట్ల శ్రీ తిమ్మారెడ్డి తన హర్షం వెలిబుచ్చారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ కె.వి. బాలకృష్ణ శెట్టి అధ్యక్షత వహించారు. శ్రీ బి. ఎన్.శర్మ స్వాగతం చెప్పారు.

ఏడు సబ్సిడియరీ బ్యాంకులకు చెందిన సుమారు 60 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

దిగువ తెలిపిన పనులకు టెండర్లు జారీ చేయుటకు కమాండర్ వర్క్సు ఇంజనీర్స్, మడ్‌ఫోర్ట్, సికింద్రాబాద్‌చే 1969 ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. విశాఖపట్నం నందలి నావెల్‌రు సబ్‌డివిజను వద్ద ఆర్టిఫీసర్స్ పని (artificers work) కి టెరం కాంట్రాక్టు, మరియు 2. విశాఖపట్నం నందలి వేరే సబ్ డివిజన్‌వద్ద ఆర్టిఫీసర్స్ పనికి టెరం కాంట్రాక్టు. ఒక్కొక్క అయిటంకు అందవా ఖరీదు రు. 2—లక్షలు. మిగతావివరములకు 1969 మార్చి 26 వ తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp-663(936)/68

సంగ్రహప్రకటనలు

పుస్తకములు

''గ్రామోద్యోగి'' పత్రిక చందా రు6— ఉద్యమ ప్రత్యేక సంచిక రు 1— వారసత్వపు హక్కుపై హైకోర్టు తీర్పు రు 1—విపీలు లేవు. గ్రామోద్యోగి పబ్లికేషన్స్, తెనాలి.

పోయినది

సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణము చేయుచుండగా, రి.నెం.15309 ఎస్.ఎస్. ఎల్.సి. రిజిస్టరు, ఎలక్ట్రీషియన్ సర్టిఫికెట్ గల బ్యాగ్ పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు పంప ప్రార్థన.

ఎ. వరసింహరాజు, ఉండి. భీమవరం తాలూకా.

అమ్మకము

మిషనరీ అమ్మకముపకు

''ఫ్రెండ్'' పేరుగ కటింగు మిషనులు 26'' సైజు కెపాసిటీతో అసలు ధర రు 2350 — ఈ రేటుమీద డిస్కౌంటు రు 350 — ఇవ్వబడును. మిగత సైజులు కూడ గలవు. కావలసినవారు ది31.3.69 లోపుగా శ్రీ విష్ణు అండ్ కంపెనీ, లిసెంటు రోడ్డు, విజయవాడ—2కు వ్రాయండి.

కావలెను

ఆర్టు సిల్కు చీరలు, టెరిలిన్ షర్టు, పాంటు పీసులు, స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా నెలకు రు. 500— మీదగాని ఆకర్షణీయమైన కమీషన్‌మీదగాని ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి వివరాలకు కాంపిల్సుకు వ్రాయండి.

ARVIND AGENCIES (APV-44), P.O Box 1408, Delhi-6.

పుస్తకములు

ఆధునాతన కుటీర పరిశ్రమలు'' తెలుగు పుస్తకము అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15.50 తపాల ఖర్చు 2—00.

Cottage Industry (NA-95), P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

ప్రకటన

గుడివాడ సబుకోర్టు ఫైలు ఒ.ఎస్. నెం. 23/59రు దావాలో కోర్టువారి పుత్తరువుల ప్రకారం పామర్రు గ్రామంలోని శ్రీ కోటేశ్వర సినిమాహాలును ది 11—4—1969నుండి ది 10—4—1970 వరకు రన్నింగు చేసు కొనే హక్కు ది 4—4—1969 తేదీ సాయంత్రం 3 గంటలకు సినిమాహాలు వద్ద ఈ దిగువ వారి వలన బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు వగైరా యితరములు ఈ దిగువ సంతకము చేసిన వారివద్ద పాటకాలమందుగాని, అంతకు పూర్వముగాని తెలుసుకొనవచ్చును.

ఉప్పలపాటి వీరభద్రరావు,
బి.కామ్.,ఎల్.ఎల్.బి., అడ్వకేటు అండ్ రిసీవరు
గుడివాడ సబుకోర్టు ఒ. ఎస్. 23/59
గుడివాడ, 24—3—69.

విజయవాడ మునిసిపల్ ఎన్నికలు

శ్రీ శ్రీరామమూర్తి ప్రకటన

విజయవాడ, మార్చి 27: శ్రీ మళ్లెల శ్రీరామమూర్తి ఇలా వ్రాస్తున్నారు:

''వచ్చే ఏప్రిల్‌లో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు పక్షము అధికారయుతంగా పోటీ చేయుటకు ప్రదేశ్ కాంగ్రెసు అంగీకరించిన విషయం మార్చి 26 పుదయం పత్రికలలో ప్రకటించేవరకూ స్పష్టంకాలేదు. ఆ ప్రకటనతోనే కాంగ్రెసు పక్షమున పోటీ చేయ దలచినవారు దరఖాస్తులను మార్చి27 సాయంత్రంలోగా పెట్టవలెనని ప్రకటించటం జరిగినది. ఈలోగా వరకపా మున్సిపాల్టీ వారు క్రొత్త వార్డులవారీగా వోటర్ల లిస్టు తయారు చేసికట్టలేదు. వీక్రయించడంలేదు. వోటర్ల లిస్టులైనా చూడకుండా, అభ్యర్థిగా దరఖాస్తు చేయడం సాధ్యంకాని పని. పైగా యీరోజు శ్రీరామనవమి శలవుదినం. కనుక దరఖాస్తులు పెట్టుకునే గడువు మార్చి 29 సాయంత్రం వరకు పెంచుట అవసరం.

అంతేకాకుండా కాంగ్రెసుకు దరఖాస్తు చేసేవారు చెల్లించవలసిన రుసుం రూ 50—లుగాక—క్రమ శిక్షణకు ధరావతుగా రు250 (మొదట 500 లు అన్నారు.) కూడా చెల్లించాలని నిబంధన పెట్టినారు. ఈ ఆచారం ఇది వరకు ఎన్నడూ లేదు. కాంగ్రెసు కార్యకర్తలైనవారింతమొత్తం ధరావత్తుగాచెల్లించలేరు. డబ్బు గలవారికే యిది సాధ్యం. కనుక యీ ధరావతు నిబంధన తీసివేసే ఎక్కువమంది దరఖాస్తు చేసే అవకాశం కల్గించడం సామ్యవాద ప్రజాస్వామ్య లక్ష్యం కాగలదు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పై రెండు సూచనలను గమనించి సవరించి ప్రకటించుటావశ్యకమని విజ్ఞప్తి చేస్తున్నాను.

విశ్వవిద్యాలయ సెనెట్‌లో విద్యార్థులకు ప్రాతినిధ్యం

ఆంధ్రయూనివర్సిటీ నూతన సంప్రదాయం

గుంటూరు, మార్చి 27: పట్టభద్రులైన విద్యార్థులకు సెనెట్ ఎన్నికలలో పోటీచేసే అవకాశం యివ్వడం ద్వారా ఆంధ్ర విశ్వవిద్యాలయం భారతీయ విశ్వవిద్యాలయాలలో అనుశృతంగా కొనసాగుతున్న ఒక ఆచారానికి స్వస్తి చెప్పి, ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకమైంది.

ఇంతవరకు పట్టభద్రులైన విద్యార్థులు విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం సెనెట్ ఎన్నికలలో పాల్గొనడానికి అనుమతించబడేది కాదు. ఇప్పుడు విశ్వవిద్యాలయ, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రం, ఇతర సంస్థలలోనే విద్యార్థులు సెనెట్‌కు ఎన్నికై, సిండికేట్‌లోను, అకడమిక్ కౌన్సిల్‌లోను సభ్యులు కావచ్చు.

పక్షం రోజుల క్రితం యిక్కడి పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ శాఖాధికారులు సమావేశమై తమ సమావేశాలలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి ప్రిన్సిపాల్ ఆమోదించే పద్ధతిని పాల్గొన వచ్చునని నిర్ణయించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్ ఈ సూచనను ఆమోదించారు కూడా.

విజయవాడలో శ్రీరామనవమి

విజయవాడ, మార్చి 27: ఆంధ్రుల ఇలవేల్పు శ్రీ శ్రీరాములవారి కళ్యాణం నేడుఇక్కడ అనేక ప్రాంతాలలో భక్త బృందాలు ఎంతో వైభవంగా నిర్వహించాయి.

ప్రతి సంవత్సరంకన్న ఈ ఏడాది ఎక్కువ పందిళ్లు వేశారు.

ప్రతి వీధికీ రెండు, మూడు పందిళ్లు వంతునవేసి ఉత్సవం జరిపారు.

వందల కొలది భక్తులు కళ్యాణోత్సవం తిలకించి పానకం, వడపప్పు ప్రసాదాలు స్వీకరించి ఆశీంతలు వేసుకున్నారు. కొందరు రేడియోలో భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణోత్సవం వ్యాఖ్యానం విన్నారు.

గాంధినగరంలో ఈ ఏడాది శ్రీ సీతారామాంజనేయ భక్తబృందం ఈ ఉత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించింది.

శ్రీ సి. భోజారావు దంపతులు, శ్రీ పి.నారాయణ దంపతులు సీతారాముల కళ్యాణోత్సవం జరిపించారు. గవర్నరుపేట వర్తక బృందం వారి పందిట్లో శ్రీ జి. కృష్ణమూర్తి దంపతులు సీతారామ కళ్యాణోత్సవం జరిపించారు. సత్యనారాయణపురం, శివాజీనగర్, ఆంధ్రకేసరి చౌకు, అరండల్‌పేట రామమందిరంవద్ద, విజయాటాకీస్‌వద్ద, మహంతిమార్కెట్‌వద్ద, పాతబస్తీలో అనేక ప్రాంతాలలో వివిధసంస్థలు, సంఘాలు రాములవారి కళ్యాణం జరిపాయి.

ఆంధ్రసాంస్కృతికసమితి విజయవాడ—1 ఆధ్వర్యాన మార్చి 30 సాయంత్రం6—30 గంటలకు తెలుగు కాన్వెంటుస్కూలు ఆవరణలో కుమారి లంక అన్నపూర్ణదేవి కూచిపూడి నాట్య ప్రదర్శన జరుగును.

విద్యార్థులకు ముచ్చటగా మూడు సలహాలు

కోయంబత్తూరు, మార్చి 27: విద్యార్థులు ముఖ్యంగా మూడు విషయాలు విసర్జించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నేడు ఇక్కడ సలహా యిచ్చారు.

ఆయన చెప్పిన విషయాలు యివి:

''ఎప్పుడు కూడా జన్సుల వెంట పరుగెత్తకండి, అలాగే, అమ్మాయిల వెంట, రాజకీయ సిద్ధాంతాల వెంట కూడా పరుగెత్తకండి. ఎందువల్ల నంటే మరో అయిదు నిముషాల్లో నేకొత్తబస్సు రావచ్చు కొత సిద్ధాంతాలు తలయెత్తవచ్చు''. అని అన్నారు ఆయన.

మగపిల్లలు 25 సంవత్సరాలముందు ఆడపిల్లలు 20 సంవత్సరాల ముందు వివాహం చేసుకోవద్దని కూడా ఆయన సలహా యిచ్చారు.

హైదరాబాద్, మార్చి 27: మొహరం సందర్భంగా మార్చి 29న సాలార్‌జంగ్‌మ్యూజియంను మూసివేస్తారు.

మౌంట్ రోడ్ నుండి ఒక ఫర్లాంగు
రు. 70,000/— మాత్రమే
గొప్పవారు నివసించే పిక్కితి ఆధునికమైన వీథియా
వాస్తుశాస్త్ర యుక్తంగా ఆధునికంగా రూపొందించిన బంగళా — విశాలమైన, 4 పడకగదులు, చేర్చిన స్నానపుగది, బాల్కని, విశాలమైన డ్రాయింగురూము, కారుపోర్టికో సిట్‌ఔట్‌వంటశాల, డైనింగ్, వాష్, వరండా కాంపౌండుగోడ, మేలిరకంమొసాయిక్, కన పడనివైరింగు, కొయ్య కబోర్డ్స్, నీరు, శానిటరి, ఎలెక్ట్రిక్ కనెక్షను మొదలైన అన్ని సౌకర్యములతో—భూమిఖరీదు అదనము.
మోడరన్ బిల్డర్స్
1—ఏ, రామారావు వీధి, టి. నగర్, మద్రాసు—17
ఫోన్: 442565

భారత నౌకాదళ వ్యవస్థ పునర్నిర్మాణం

—కేంద్ర ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 27: భారత నౌకాదళ వ్యవస్థలో కొన్ని మార్పులు చేయడం ద్వారా నౌకాశాఖ నిర్వహణను మరింత పటిష్టం కావించే అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం ఆశాఖ పునర్నిర్మాణాన్ని తామఆమోదించినట్లు నేడు యిక్కడ అధికార రీత్యా ప్రకటించింది.

ఈ పునర్నిర్మాణం ఫలితంగా నౌకాదళం సిబ్బందితో ఉప ప్రధానాధికారిగా వుంటున్న ఉద్యోగికి యిప్పుడున్న రియర్ అడ్మిరల్ హోదానుపైస్‌అడ్మిరల్ హోదాకుహెచ్చిస్తారు. అదనంగా నౌకా రవాణాశాఖ విభాగానికి మరొక ఉద్యోగిని ఏర్పాటుచేసి, దాని నిర్వహణ బాధ్యతను రియర్ అడ్మిరల్ హోదాలో వున్న వారికి అప్పగిస్తారు.

నౌకా సిబ్బంది ఉప ప్రధానాధికారిగా వున్న రియర్ అడ్మిరల్ నీలకంటకృష్ణన్ వైస్ అడ్మిరల్‌గా నియమించబడ్డారు.

రియర్ అడ్మిరల్ బల్వంత్‌సింగ్ నౌకాదళం రవాణా మార్గాలకు సంబంధించిన విభాగం అధికారిగా నియమించబడ్డారు.

ఎగుమతి వాణిజ్యాభివృద్ధికి వీలుగా నౌకల నిర్మాణం

కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

బొంబాయి, మార్చి 27: కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ స్వర్ణోత్సవాలను నేడు ప్రారంభిస్తూ, ఉత్పత్తుల అభివృద్ధిని సాధించి నౌకా రవాణా రేట్లను అదుపులో పెట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అవసరమని సూచించారు.

భారతదేశపు సరకులను కొత్తగా అభివృద్ధి పొందుతున్న దేశాలకు గొనిపోవడానికి నూతన మార్గాలనురూపొందించాలనిఆయన అన్నారు.

ఇండియా ఎగుమతి వాణిజ్యాన్ని అభివృద్ధి చెయ్యవలసిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందని మంత్రి నౌకా సంస్థలకు విజ్ఞాపన చేశారు.

''మన జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన పెక్కు రంగాలలో స్వాతంత్ర్య సిద్ధికి పూర్వం వున్న ఉత్సాహాన్ని, పూనికను మనం తిరిగి సంపాదించుకోవలసి ఉన్నది. యాభై ఏళ్ళ క్రితం ఏ లక్ష్యాలతో ఎస్. ఎస్. లాయల్టీ త్సిని నిర్మించారో, ఆ లక్ష్యాలపట్ల భారత నౌకా సంస్థలు విశ్వాసం కలిగి మెలగడంవల్ల జాతీయ ప్రయోజనాలు ఎక్కువగా నెరవేరగలవని ఆయన అన్నారు.

నౌకారవాణా విషయంలో ఇండియా ఆధారపడాలంటే భారత నౌకల అభివృద్ధికి ఇంకా ఎక్కువ కృషి కొనసాగవలసి ఉందని యిప్పటికి ఇండియా అంతర్జాతీయ నౌకా వాణిజ్యంలో 14 శాతానికి తక్కువే భారత నౌకలద్వారా కొనసాగుతున్న దనీ, ఆయన అన్నారు. చతుర్థ ప్రణాళికా కాలంలో 40 లక్షల టన్నుల మేరకు భారతీయ నౌకలు రవాణా చేయగలవని తాను ఆశిస్తున్నాననీ, ప్రణాళిక ముగిసేనాటికి భారత వాణిజ్యంలో 50 శాతం నౌకల ద్వారానే కొనసాగాలని, ఆయన అన్నారు.

భారత వాణిజ్య నౌకలు ప్రపంచ దేశాల నౌకా వాణిజ్యంలో 17 వ స్థానాన్ని ఆక్రమించుకుంటున్నవంటే సింధియా సంస్థ చేసిన కృషి ప్రశంసనీయమనీ, నౌకల నిర్మాణానికి, నౌకల మరమ్మత్తుకు తగిన కర్మాగారాలన నియమించడం, వేర్వేరు రేవుల మీదుగా ప్రయాణాలు స్వేచ్ఛగా కొనసాగడానికి వీలుగా రేవులఅభివృద్ధి జరుగాలని ఆయన అన్నారు.

విశాఖపట్నం, మంగళూరు వంటి రేవులను, హార్బరులను, ఆధునిక పద్ధతులపై అభివృద్ధిచేసి, పెద్ద నౌకలకు కూడా ఉపయోగకరమయ్యేటట్లు చూడాలని మంత్రి అన్నారు.

జలుబులు, ఫ్లూతో జబ్బుపడడం నాకు కుదరదు.
అంటున్నారు శ్రీమతి పింకీలా పెర్నాండెస్, ఒక ప్రైవేట్ నర్సు

అనాసిన్ నాకు శీఘ్రంగ నివారణ నిచ్చేటంత శక్తిగలది

అనాసిన్ పిల్లలకు కూడ నమ్మకమైనది
అనాసిన్ శక్తిగలది. ఎందుకంటే ప్రపంచమంతటా డాక్టర్లు హెచ్చుగా సిఫారసుచేసే నొప్పినివారణౌషధము దానిలో ఎక్కువగా ఉంది. అనాసిన్ ఎంతో నమ్మకమైనది ఎందుకంటే, అది డాక్టరు మందువలె వైద్యరీతిగ కలిపిచేయబడింది. అందుచేతనే, భూమండలం మీద అనాసిన్ ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పి నివారిణి. తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒళ్ళునొప్పులు, పంటినొప్పి కలిగినప్పుడు అనాసిన్ తీసుకోండి.
అనాసిన్ శక్తిగల, నమ్మకమైన నొప్పి నివారిణి
[Regd. User: Geoffrey Manners & Co. Ltd.]

పసికందుల వెన్నెలచందులు
శ్రీ గిరి జా గైడ్స్
3, 4, 5 తరగతులకు ప్రతిగైడునందు అన్నిసబ్జక్టులుంటాయి! పదో మాప్రతి!

ట్రాన్సిస్టరును పెంపిరి రు. 10/—లు పొందండి
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY KALYANPURA DELHI-7



'ఇప్పుడు సబ్బులలో శ్రీమంత శృంగార తిలకం లక్స్'
అంటున్నది సినిమాతార కాంచన



కొత్త లక్స్‌లో అమూల్యమైన కొత్త పరిమళం మరియు అంతర్జాతీయ కొత్త రూపు గలదు
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

జలుబులను నివారించే మరో
అమోఘమైన శక్తి
అనోలియం
వినోదం
పోటీ
రు.1500/- గెలవండి
నేడే మీ 'ఎంట్రీ'ని పోస్టు చేయండి
ప్రవేశం ఉచితం
ముగింపు తేదీ
31—5—1969
పోటీ తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లకే పరిమితం

చిత్ర సమీక్ష

''ఏసినమాన్ జాయిగి'' చిత్రంలో ఒకతి

ఇంతకామ్

రీటా పేదపిల్ల అయినా ఉండాల దాటి ఆబ్బాగా ఉన్న తల్లికి చికిత్స చేయడానికి డబ్బు లేక సోహన్‌లాల్ డిపార్టుమెంటల్ స్టోర్సులో ఉద్యోగానికి కుదిరింది. అయితే, అక్కడ యజమాని, మేనేజరూ కూడా దుర్మార్గులు. తన కోర్కె తీర్చడానికి రీటా నిరాకరించడంతో సోహన్‌లాల్ ఆమె ఒక హారం దొంగిలించిందని ఆరోపణపై జైలుకు పంపాడు.

రీటా జైలునుంచి తిరిగి వచ్చేసరికి తల్లి చనిపోయింది. ఆమె జైలుకు వెళ్ళడానికి ముందు హీరాలాల్ అనే 'స్మగ్లర్' పోలీసుల తరుము తుండగా, ఆమె ఎవరో తెలుసుకోకుండానే రీటాకు ఒక పార్సిల్ అందించి పారిపోయాడు. ఇప్పుడు అతను వచ్చి తన పార్సిల్ తీసుకున్నాడు. అందులో గుప్తంగా దాచబడిన వజ్రాలు ఉన్నాయి.

అవసరానికి సహకరించిగా జైలుకు పంపినందుకు ఆమె సోహన్‌లాల్‌పై పగ పట్టింది. ప్రతీకారం చేయాలని నిశ్చయించుకున్నది. స్మగ్లర్ హీరాలాల్ ఆమెకు తన వ్యాపారంలో భాగం ఇచ్చాడు. కానీ ఇంజినీయరూ అనే క్లబ్‌లో ఆమె బాగున్నారే, ఆపిరాన్న బోగ ఖాళ్యా లతో తులతూగుతూ వచ్చింది.

సోహన్‌లాల్ కుమారుడు రాజపాల్ ఆమెను ప్రేమించాడు. ఇద్దరూ పెళ్ళి చేసుకున్నారు. రిసెప్షన్‌లో ఆమె తాగి తందనాలాడి నట్లు నటించి, సోహన్‌లాల్‌ను పరాభవించింది. ఆమె తాను జైలుకు పంపిన అమ్మాయే అని అతడు గ్రహిస్తాడు. భర్త సాధకంగా చేసు కుని రీటా మామగారిపై తుదిసారిగా ప్రతీకార ప్రయత్నం సిద్ధపడింది. కానీ, భర్త బాధను గమనించి మనసు మార్చుకుంది.

ఇంతలో క్లబ్‌లో ఒకరు హత్య చేయబడ్డారు. రివాల్వర్ రీటా దగ్గర పడింది. ఆ నేరం తాను చేశానంటాడు రాజపాల్. కానీ, కోర్టు విచారణలో స్మగ్లర్ హీరాలాల్ తానే నేరస్థుణ్ణి అని ఒప్పుకుంటాడు. అనతో పాటు దొంగ వ్యాపారం చేసి, లక్షలార్జించి, తాను జైలులో ఉన్నప్పుడు తన భార్యనూ, బిడ్డనూ అవమానాలు చేసినందుకు సోహన్‌లాల్‌ను నిందిస్తాడు. చివరకు ఆ బిడ్డ రీటాయే అని తెలుసుకుని రాజపాల్ చేతిలో ఆమె చెయ్యిపెట్టి సంతృప్త హృదయుడై పోలీసుల వెంట వెళతాడు.

రీటాగా సాధన మొదట పేదపిల్లగానూ, పిమ్మట క్లబ్ భామినిగానూ ఎంతో చక్కగా నటించింది. హీరాలాల్‌గా అశోక్ కుమార్, సోహన్‌లాల్‌గా రహమాన్ తమ నటనా వైదుష్యాన్ని గొప్పగా ప్రదర్శించారు. రాజపాల్‌గా సంజయ్ నటన బాగున్నది. ముఖ్యముగా చిత్రం ద్వితీయార్ధభాగం పతాక సన్నివేశం అద్భుతంగా ఉన్నాయి. హెలెన్ నాట్యం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.

భారీ సెట్టింగులు కన్నుల పండుగచేస్తాయి. ఓంప్రకాష్, జీవన్, రాజేంద్రనాథ్, అసితసేన్, వగైరాలు ఇతర పాత్రలలో కనిపించారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సమకూర్చిన సంగీతం ఉన్నతంగా ఉంది. క్లబ్ నాట్యాలు, ఔట్‌డోర్ దృశ్యాలు మనోజ్ఞంగా ఉన్నాయి. ఆర్. కె. నయ్యర్ దర్శకత్వం ప్రతిభావంతంగా ఉన్నది.

ఉత్తమ్‌చంద్ ఎంటర్‌ప్రైజెస్ వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీ వేంకటరమణా పిక్చర్సువారు విడుదల చేయగా, ఇప్పుడు విజయవాడ శేష్‌మహల్‌లో ప్రదర్శింప బడుతుంది.

—రెంటాల.

''ఇంతకామ్'' చిత్రంలో సాధన

భలే అబ్బాయిలు

కాంతిపాత బద్ధమైనది మానవజీవితం. కానీ, మానవుడు సుఖదుఃఖాలు తన చేతుల్లోనే ఉన్నా యని అనుకుంటాడు. ఐశ్వర్యం అనుభవిస్తున్నప్పుడు అదంతా తన తెలివి తేటలవల్ల, తన శక్తి సామర్థ్యాలవల్ల లభించినదని అహంకరిస్తాడు. అయితే తన పరిస్థితిని కాలం తారుమారుచేసినప్పుడు, తనవశంలో ఏమీ లేదని, విధిబలీయమైనదని గ్రహిస్తాడు.

ఈ పరమసత్యాన్ని నిరూపిస్తాడే, శ్రీదేవీకం జైన్స్‌వారి చిత్రం 'భలే అబ్బాయిలు'—

ఒక సాధారణ కార్మికుడైన కోటయ్య స్వశక్తితో పైకివచ్చాడు. అదృష్టం కలిసిరాగా లక్షలు ఆర్జించి కోటేశ్వరరావుగా గౌరవ ప్రతిష్ఠలు సంపాదించుకున్నాడు. భార్య ముగ్గురు కొడుకులతో హాయిగా ఉన్నాడు. ఇదంతా తన ప్రయోజకత్వమేనని మురిసిపోయాడు.

కానీ, కాలగతి అతని జీవితాన్ని తల్లక్రిందులు చేసింది. పెద్ద భూకంపం వచ్చి అతని ఆస్తులన్నీ సర్వనాశనమైనాయి. ఆ మహా విపత్తులో అతని పరివారం చిన్నాభిన్నమైంది. భార్య లక్ష్మీ, బిడ్డలూ తలొకచోట అయినారు.

పెద్ద కొడుకు రాజా ఒక అనాథ శరణాలయంలో చేరి, అక్కడ బాధలు భరించలేక పారిపోయి తుదకు నగరంలో ఒక పేరుమోసిన దొంగ ప్రతాప్ చేతుల్లో చిక్కాడు.

అతనికి కూడు భుజంగా ఉండి, సికటజీవితం గడుపుతున్నాడు. రెండవ పిల్లవాడు రవి ఒక శ్రీమంతుని ఇంట పెరుగుతూ వచ్చాడు. మూడవ వాడు రామును తీసుకుని లక్ష్మీ అష్టకష్టాలు పడుతూ పొట్ట పోసుకుంటున్నది.

కోటేశ్వరరావు భూకంపంనుండి గాయాలతో బయటపడి, ఒక హత్యానేరంవల్ల జైలుకు వెళ్ళాడు.

దీర్ఘకాలం జైలు శిక్ష అనుభవించి విడుదల అయి తనభార్య, బిడ్డలు ఉన్నారో లేరో తెలియక వారి కోసం కళ్ళు కాయలు కాచేటట్లు వెదుకుతూ ఉన్నాడు.

ముగ్గురు కొడుకుల జీవితం మూడుదారుల పైంది. ఒక్కొక్కరు ఒక్కొక్క పరిస్థితులలో పెరిగి పెద్దవారైనారు. రాజా అయుడు కాగా రవి అమిత్రోపాసన కార్య కళాపాల ద్వంగా సాగిస్తూ సమాజంలో మాత్రం పెద్ద జమీందారు బిడ్డలా చెలామణి అవుతున్నాడు. మూడవవాడు విద్యావంతుడై తల్లికి ఆధారమైనాడు.

రాజా ఒక జడ్జి కుమార్తె మీనాను ప్రేమించాడు. కానీ ఆమె రవిని ప్రేమించింది. దాంతో రాజా రవిపై మత్సరం వహించాడు. అతన్ని చంపడానికి ప్రయత్నించాడు.

అయితే అతడు తనస్వంత తమ్ముడని తెలుసుకుని, మీనా వివాహం అతనితో జరిపించడానికి కృషిచేస్తాడు. ఇలావుండగా రవి, ఒకానొకనాటి గ్రామంలో జమీందారు కన్న కూతురు, తను వెళ్ళలా అయిన రాధ ద్వారా తను జమీందారు పెంపుడు కొడుకునని తల్లిదండ్రులు లేని అనాథుడనని తెలుసుకుని అవమానంలో క్రుంగిపోతాడు.

రాధ, ప్రతాప్‌వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న రామునూ ప్రేమిస్తున్నది. రవి కూడా తాను కేవలం వాడని తెలియగానే జడ్జి భార్య, తనకుమార్తె మీనాను అతనికిచ్చి పెండ్లి చేయడానికి నిరాకరించింది. రాజా ఇందుకు చాలా బాధ పడిపోయి ఎలాగైనా వారిద్దరి వివాహం జరిపించడానికి విశ్వ ప్రయత్నం చేస్తాడు. రవి తన తమ్ముడేనని లోకానికి తెలియ చెప్పాలని నిశ్చయించుకుంటాడు.

ఈ పరిస్థితులలో ప్రతాపేనా, అతని అనుచరుడికి పేచీ వచ్చింది. ప్రతాప్ తన అనుచరుణ్ణి హత్య చేసి ఆ హత్యా నేరం రాజాపై మోపుతాడు. ఈ హత్యా రహస్యం ఒక్క రామునకు మాత్రం తెలుసు. అయినా అతను ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్న తల్లిని రక్షించుకోడానికై, ప్రతాప్ వద్దడబ్బు తీసుకుని, హంతకుడు రాజాయేనని కోర్టులో సాక్ష్యం చెపుతాడు. కోర్టువారు రాజాను హంతకుడుగా నిర్ణయించి తీర్పు చెప్పేస్థితి వస్తుంది కానీ, రవి రాజా తరఫు వకీలుగా కోర్టులో వాదించి తన వాక్చాతుర్యంతో, అద్భుతమైన సాక్ష్యాధారాలతో రాజాను ఉరిశిక్షనుంచి ఎలా తప్పించింది, తుదకు కోటేశ్వరరావుతన భార్యనూ, ముగ్గురు బిడ్డలనూ ఎలా కలుసు కున్నదీ చిత్రం పతాక సన్నివేశాలలో చూడవచ్చు.

హిందీలో విశేషంగా ప్రజాదరణ పొందిన 'వక్త్' ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రంలో కోటేశ్వరరావుగా గుమ్మడి, రాజాగా కృష్ణం రాజు, రవిగా కృష్ణ, రామునుగా రాంమోహన్ ప్రతిభావంతంగా నటించారు. మీనాగా కె.ఆర్. విజయ నటన ముగ్ధ మోహనంగా ఉన్నది. రాధగా గీతాంజలి, లక్ష్మిగా పండరీబాయి, జడ్జిగా ధూళిపాళ, ప్రతాప్‌గా సత్యనారాయణ జమీందారుగా రేలంగి, అతని భార్యగా ఛాయాదేవి, ప్రేక్షకుల మన్ననలందుకునే రీతిగా నటించారు. అల్లు రామలింగయ్య, వల్లభజోశ్యుల శివరాం, ఏడిద నాగేశ్వరరావు, జి.వి.జి.కృష్ణ, టి.జి. కమలాదేవి చిన్నపాత్రలే ధరించినావాటికి న్యాయం చేకూర్చారు.

మాటలు పినిసెట్టి, పాటలు దాశరథి, కొసరాజు, శ్రీశ్రీ, నారాయణరెడ్డి రచించారు. ఘంటసాల సంగీతం కర్ణ పేయంగా ఉన్నది. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందిన పేకేటి శివరామ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించి మరొకసారి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఎస్. రంగారావు సమర్పించిన ఈ చిత్ర నిర్మాత తోట సుబ్బారావు ప్రజాదరణ పొంద దగిన ఈ చిత్రం ఆంధ్రలో జోషి ద్వారా విడుదల అయి ఇప్పుడు విజయవాడ జైహింద్‌లోనూ ఇతర ప్రధాన కేంద్రాలలోనూ ప్రదర్శింప బడు తున్నది.

—రెంటాల.

అన్నపూర్ణావారి కొత్త చిత్రం

కళ దివ్యప్రభ చిత్ర నిర్మాణ సంస్థగా ప్రఖ్యాతిగన్న అన్నపూర్ణా పిక్చర్స్‌వారు నాగేశ్వరరావు, జయలలిత ప్రధాన పాత్రలతో కొత్త చిత్రాన్నినిర్మిస్తున్నారు. రచన డి.వి.నరసరాజు.

డి. యోగానంద దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి దుక్కిపాటి మధుసూదనరావు నిర్మాత. ప్రస్తుతం పూర్తిగా కాగా సెట్టర్కున నటీనటులతో విస్తృతంగా షూటింగ్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

[illegible] చిత్రం ఉంది.

హిందీ చిత్రాలు

షత్రంజ్

చైనీస్ వద్ద నిర్బంధంలో ఉన్న భారతీయులను విడిపించడానికి నియమితుడైన ఓ సీక్రెట్ ఏజంట్, అతని మిత్రుడు అన్వర్ చివరగా చైనీస్ వేషంలోనే శత్రు శిబిరంలో ప్రవేశించి చేసిన సాహసాలు జెమిని వాసన్, ఎస్. ఎస్. వాసన్ సంయుక్తంగా నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'షత్రంజ్'లో కనిపిస్తాయి. ఈ చిత్రం ఆంధ్రలో శ్రీ వెంకటరమణా పిక్చర్సు వారి ద్వారా విడుదల కానున్నది. దర్శకుడు ఎస్. ఎస్. వాసన్, శంకర్ జైకిషన్ సంగీతం సమకూర్చారు.

వాపస్

[illegible] పెళ్ళి చేసుకున్నాడు. ఆ జా అనే ఆడపిల్ల, [illegible] సినిమాలో నటించే అవకాశం వచ్చింది. పెద్ద పేరు, డబ్బు లభించాయి రాని, హీరోయిన్ [illegible] పిల్లలు పెరిగి పెద్దవారైనారు. [illegible] ఎస్. చిత్ర సంస్థ బ్యానర్ క్రింద ఒర్కు కుడు సత్యేన్ బోస్ నిర్మించిన వాపస్ చిత్రంలోని ప్రధానాంశం. అశోక్, అభి, వినోద్ చర్ సత్యజిత్, బేబీ రాణి, లీలా మిశ్రా వగైరాలు వారు నటించిన ఈ చిత్రం త్వరలోనే ఆంధ్రలో శ్రీ వెంకటేష్ పిక్చర్సు ద్వారా విడుదల కానున్నది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు.

జమీ గొల్వేపల్లిలో ఎస్. టి. ఆర్. అభిమాన సంఘం

గుడివాడ, మార్చి 26: కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా జమీ గొల్వేపల్లి గ్రామంలోని యువకులు ఇటీవల గ్రామ ఉప సర్పంచ్ శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహానటుడైన ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాన్ని స్థాపించారు. సభలో పద్మశ్రీ ఎన్. టి. రామారావు కళాసేవ, నటనా వైదుష్యాన్ని గురించి శ్రీ టి. వెంకటదాసు శ్రీ సి. హెచ్. సత్యప్రసాదరావు, శ్రీ పొట్లూరి ధర్మారావు, శ్రీ బొప్పూడి సుబ్బ రామేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ ఎల్లభనేని వెంకట కృష్ణబ్రహ్మం గారు అధ్యక్షులుగా, శ్రీ వై. సాంబశివరావు ఉపాధ్యక్షుడుగా శ్రీ పల్లభనేని పూర్ణచంద్రరావు, కార్యదర్శిగా, శ్రీ పొట్లూరి లక్ష్మణ రావు కోశాధికారిగా కార్యవర్గం ఏర్పడింది.

స్టాకువద్ద దొరకును
ట్రాన్సు ఫార్మర్-ఆయిల్
మరియు ఇతర
పవర్ ఆయిల్సు
ఇండస్ట్రియల్ ఆయిల్సు
స్పెషల్ ఆయిల్స్ రిఫైనరీ
బ్రాంచి, బొంబాయి.
వారు ISS. బి.ఎస్.ఎస్. ఏ.ఎస్.టి.ఎం. స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారు చేసినవి. వెంటనే డెలివరీ చేయడమగును
ఇంకను ఈ క్రింది స్పెషల్ ఆయిల్స్ లభించును
సిలిండర్ ఆయిల్
ఎలక్ట్రికల్ ఆయిల్సు
రిఫ్రిజరేషన్ ఆయిల్సు
వైట్ ఆయిల్సు
అగ్రికల్చర్ స్ప్రే ఆయిల్సు
క్వెంచింగ్ ఆయిల్సు
హీట్ ట్రాన్స్ఫర్ ఆయిల్స్
కటింగ్ ఆయిల్సు
హైడ్రాలిక్ ఆయిల్సు
ఫార్మస్యూటికల్ ఆయిల్సు
కాస్మెటిక్ ఆయిల్సు
రోలింగ్ మిల్ ఆయిల్సు వగైరా.
మీ ఆర్డర్లు వెంటనే పంపండి.
పవర్ కేబిల్సు ప్రైవేట్ లి,
24 క్వీన్స్‌రోడ్ [illegible] బొంబాయి 1
Phone: 251617, 254593, 257581 & 251587
Cable: "Insulast" Bombay. Telex 011-734
పవర్ కేబిల్సు
ఇన్సులేటెడ్ కేబిల్సు. వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్ — స్టీల్ వైర్లు — అల్యూమినియం రాడ్స్ — ఏ.సి.ఎస్.ఆర్. అండ్ ఏ.ఏ.సి. కండక్టర్లు.

విశ్వవిఖ్యాతమైన
సిల్‌వేనియా
లైటింగ్ పద్ధతి



నెలలో రెండు రోజులు
ఉచితంగా వెలుగు
ప్రసాదిస్తుంది.
సిల్ వేనియా- లైటింగ్‌లో జగన్నేతలు
సిల్‌వేనియా &
అండ్ లక్ష్మణ్ లి.
జనరల్ టెలిఫోన్ & ఎలెక్ట్రానిక్స్
ఇంటర్‌నేషనల్ ఇన్‌కార్పొరేటెడ్ న్యూయార్క్,
యు.ఎస్.ఏ. వారి భాగస్థులు.
హెడ్ ఆఫీస్: 68/2 నజఫ్‌ఘర్ రోడ్, న్యూఢిల్లీ-15
ASP/SL/18 TEL

మద్రాసు సిటీలో
ఆధునికమైన బంగళా పైన
మీ స్వంత ఇల్లు కలిగివుంటుంది.
రు. 20,000/— మాత్రమే
భూమి ఖరీదు కలుపుకొని
రెండు పడక గదులు, డ్రాయింగ్, డైనింగు, వాష్, వరండా, మొజాయిక్ ఫ్లో.
కొన్ని మాత్రమే మిగిలివున్నవి.
వెంటనే బుక్ చేసుకోండి.
మోడరన్ బిల్డర్స్
1—ఏ. రామారావు వీధి.
టి. నగర్, మద్రాసు-17.
ఫోన్: 442565

వాయిదాలపైన ట్రాన్సిస్టర్
మోడల్ టిల్క్సు 3 బాండ్ ఆల్ వరల్డ్ ఫ్లోరు ఇండ్ ట్రాన్సిస్టర్ రేడియో రు 10— వాయిదాలతో
పొందండి. Music & Sound (AFY-19)
P.O. Box NO. 1576, Delhi-6.

FIFTH SUMMER RETREAT
(A short course of moral & spiritual education for college boys)
SRI RAMAKRISHNA ASHRAMA.
MYSORE-2
(For Two Weeks from 4th May, 1969 to 18th May 1969)
1. Organised for boys between 16 and 22 years of age
2. To supplement their School & College Education
3. To understand themselves by questioning and reflection
4. To understand the fundamental spiritual principles that have formed the basis of Indian Culture
5. Under calm and ideal surroundings
6. Under the expert guidance of the Swamis of the Ramakrishna Order
7. Medium of instruction will be English
Apply to the President, stating age, class in which studying and full postal address. Prospectus with application form supplied at fifty paise per copy (in Postal Stamps). Last date for requests for prospectus: 31-3-1969. Last date for receiving applications: 10-4-1969.

మీ కాలంలోని ప్రతిక్షణమూ కూడా మాకు ముఖ్యమైనదే
ఈ 'వేగ' యుగంలో మీ కాలంలోని ప్రతి క్షణమూ కూడా అమూల్యమైనదన్న సంగతి మాకు స్పష్టంగా తెలుసు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ మీ కాలంవృథా చేసుకోవన సరంలేదు. మీ [illegible]
పింఛన్‌ని కెల్లర్ సిస్టమ్
పంజాబ్ నేషనల్ బ్యాంక్
1895 నుండి జాతికి సేవ చేస్తున్నది



రవాణాలో ఒక అపూర్వమైన సాధనము
వెస్ట్‌కోస్ట్ వారిచే తయారుచేయబడిన సాటిలేని క్రాఫ్ట్ పేపర్ బహుళ ప్రయోజనకరం దీనిని రవాణాలో ఒక అపూర్వమైన సాధనముగా ఎలా వాడవచ్చునో మీరే చూడండి. సాంప్రదాయకమైన తదితర ప్రయోజనాలకు గూడ దీనిని వాడవచ్చును. దీనితో ప్యాకింగ్ మరియు ప్యాకేజింగ్ — ఎప్పుడైనా చాలా సులువైన పని. అసలు రహస్యం — ఈ క్రాఫ్ట్ పేపరుకు ప్రత్యేకమైన పార్యం, మన్నిక కలిగింది. అన్ని రకముల ఒత్తిడులను, తాకిడిని తట్టుకొనునట్లుగా వెస్ట్‌కోస్ట్ వారు తయారు చేయుచు!
వెస్ట్‌కోస్ట్ క్రాఫ్ట్ వాడండి.... ఈ పేపర్ బహుళ ప్రయోజనకరం.
వెస్ట్‌కోస్ట్ పేపర్, శ్రీనివాస హౌస్, హార్ని బీ రోడ్, బొంబాయి-1.

అమావాస్య అర్ధరాత్రి - జోడు గుఱ్ఱాలు ఎంతో అందంగా కదం తొక్కుతూ ఉరకలువేస్తూ రథాన్ని బరబరా లాగుతున్నవి

వీరసేనుడు తన ఇద్దరు కూతుళ్లతో రథంలో ప్రయాణం చేస్తున్నాడు
ఆకాశంలో ఒక మెరుపు మెరిసింది వర్షం ఉధృతంగా కురుస్తూంది. అమాయకంగా నిద్రపోతున్న పాపలను చూచి తృప్తి చెందాడు
వీరసేనుడు అమరావతి నేలే భూనాథుని బావమరిది

అప్పుడే రథం ఒక మలుపు తిరిగింది రథం వేగానికి శాయిమేకు ఎక్కడో జారిపోయి చక్రం ఊడి రథం తలక్రిందులైంది.
అక్కడుకు కొంతదూరంలో పాడుబడ్డ దేవళం కనిపించింది. వీరసేనుడు గాయపడ్డ బిడ్డలతో ఆ దేవళం వైపు పరుగెత్తాడు పాపలను తివాసీ మీద పడుకోబెట్టాడు అంతలో దేవాలయం లోపలనుంచి విచిత్ర శబ్దాలు వినిపించాయి వీరసేనుడు చకితుడై ఆవైపు వెళ్లాడు.
(సశేషం)

సురేష్ మూవీస్ సమర్పించు
బొమ్మలు చెప్పిన కథ

దర్శకత్వం జి. విశ్వనాథం
నిర్మాత డి. రామానాయుడు
NVKG

ఇండియా, సింహళం: డేవిస్‌కప్పు పోటీ

కొలంబో, మార్చి 27: ఇక్కడ ఇండియా సింహళం మధ్య జరుగుతున్న డేవిస్ కప్పు టెన్నిస్ పోటీలో నిన్న జరిగిన డబుల్సు పోటీలో భారత ఆటగాళ్లు గౌరవ్‌మిశ్రా, ఆనంద అమృతరాజ్ సింహళంజట్టు పింటో, శెట్టి నాండిజా పై 6—2, 9—7, 12—14 తో ఒక్క సెట్టు మూడవదిగా వెలుతురు సరిగా లేనందున నేటికి వాయిదా వేయబడింది.

భారత చిన్నవయస్కులకు ఇదొక నడక కాలం. మలేషియాపై వీరు సులభంగా గెల్చిన తర్వాత, ఒక పోటీ ఇంత బిగువుగా సాగినవారికి తగు అనుభవం రాగలదు.

సింహళం తరపున ఆడినఇద్దరు డబుల్సులో ప్రావీణ్యం వుండి, చాలా కాలం నుండి ఆడుతున్నారు.

క్రీడాలోకం

జాతీయ ఫుట్‌బాల్:

బెంగాల్, మైసూర్ ఫైనల్ సమం

బెంగుళూరు, మార్చి 27: జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్పులో మైసూరు, బెంగాలు మధ్య నిన్న జరిగిన ఫైనలు ఎవ్వరూ గోలు చెయ్యకుండా సమమయింది.

ఈ పోటీని చూడడానికి 35,000 మంది ప్రేక్షకులు వచ్చారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ముఖ్య అతిథులుగా వచ్చారు. వీరికి ఉభయ జట్ల ఆటగాళ్లను పరిచయం చేసినప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

పోటీ మొత్తం చాలా నిదానంగా జరిగింది. ఆట ఫైనలులో స్థిరంగా ఆడుటలో కాని, ఉభయ జట్లు ఖ్యాతి పొందినవి. ఎవ్వరికి వారు పరస్పర రీతిలో ఆడినట్లు తోచింది. ఒక్కసారి తప్ప బెంగాల్ గోలుకీపరుకు పనే లేకపోయింది. ప్రతిగా 4, 5 సార్లు మైసూరు గోలుకీపర్ సంపత్ తన జట్టును ఆదుకోవలసి వచ్చింది. బెంగాలు జట్టులో హబీబ్, సంగనాలి మైసూరు జట్టులో ఆరోక్యరాజ్ మిగతావారి కన్నా ప్రముఖంగా ఉన్నారు. ఉభయ జట్ల డిఫెన్సు పటిష్ఠంగా వున్నాయి. ప్రేక్షకులకు మిగిలినది ఆశాభంగమే.

భారత టేబుల్ టెన్నిస్ జట్టు

న్యూఢిల్లీ, మార్చి 27: మ్యూనిచ్‌లో ఏప్రిల్ 17 నుండి జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్పులో పాల్గొనే భారత జట్టుకు ఈ క్రింది వార్ని ఎన్నిక చేశారు.

మీర్‌కాసిం ఆలీ (హైదరాబాద్, జాతీయ చాంపియన్) ఉర్జున్ బహుమతి, హిత ఖోడే (మహారాష్ట్ర) జి. జగన్నాథ్ (రైల్వేస్), కె. జయంత్ (మైసూరు) రిజర్వు సాయికుమార్ (మైసూరు)

మొదటి ముగ్గురు ఎన్నిక అనుకున్నదే. పోతే ఏర్పాటు జరుగు మరొక యువకుడైన జయంత్‌కు స్థానం కల్పించడం ముదావహం. ఇప్పుడు ఉన్న స్థాయి జట్టి చూస్తే భారతదేశం బాగా ... అంటే, ఇట్టి అవకాశములు ఎల్లెడ వారు పురోభివృద్ధి చెందగలరు.



మరణం

పూజ్యులైన మా తండ్రి
శ్రీ ఘంటా బాపనయ్య చౌదరి
గారు ది 24—3—69 మధ్యాహ్నం 2—30 గంటలకు పరమపదించినారు. పెద్దకర్మ ది. 7—4—69 న కారంచేడులో స్వగృహమందు జరుపబడును.

ఘంటా శ్రీనివాసరావు,
పోతిని లీలావతి.

కనపడుటలేదు

ముప్పాళ్ళేని శివగిరిరావు. 15 సం. 20 రోజుల నుంచి కనపడుటంలేదు. జాడ తెలిపినవారికి రు. 116— బహుమతి ఇవ్వబడును.

ముప్పాళ్ళేని రామారావు,
ముప్పవరపల్లి పోస్టు, తాడేపల్లిగూడెం తా.
ప. గో. జిల్లా.

రేడియో

శనివారం, మార్చి 29
శ. శ. 1891 చైత్ర 8

హైదరాబాదు ఎ 405.4 మీ

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 డి.విమల, 7—45 సంకీర్తనం, 8—30 విజయవాడ వలె, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 బుర్రి లక్ష్మీనాయుడు 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 2—00 పిల్లల కోరికపాటలు, 2—30 బాలానందం: సాయంత్రం: 5—55 ప్రసారవిశేషాలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6—30 గ్రామసీమలు, 7—00 తె. వా., 7—30 చిత్రసీమ, 7—45 అంతర్గతుడు, నాటిక, 8—00 రాగానుభవం, 8—30 బుర్రి లక్ష్మీనాయుడు, 9—15 సమస్యా పూరణం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, నామగిరిపేట్టై కె. కృష్ణన్: నాదస్వరం, 11—05 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, భజనలు, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, దేశభక్తిగేయం, 7—30 పాంవెల్లి, 8—30 ఎమ్. వి. రమణమూర్తి, మధ్యాహ్నము: 12—30 కార్మికులకార్యక్రమము, 1—00: వాద్యబృందం, 1—50 తె వా., సాయంత్రము: 5—30 ఎమ్. వి. రమణమూర్తి, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సంప్రదాయ సంగీతం, అధ్యాత్మ రామాయణ కీర్తనలు 6—30 కల్పలత, 7—00 తె. వా., 7—15 పంటసీమలు, 7—45 అంతర్గతుడు: నాటిక, 8—00 మొహరం పండుగ ప్రాముఖ్యం ప్రసంగం, 9—15 సమస్యా పూరణం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, నామగిరి పేట్టై కె. కృష్ణన్: నాదస్వరం, 11—05 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళగానం, 6—45 సంగీతామృతం, 7—30 మాయూరం ఎస్. సెల్వి, 8—00 సిక్కిల్ కుంజుమణి వెంకట్రామన్, సిక్కిల్ నీల: వేణువు యుగళం, 9—15 మాయూరం ఎస్. సెల్వి, 9—45 టి. కె. వెంకట్రామన్, 10—15 వాద్యసంగీతం, వయొలిన్, 10—30 మధురగీతం, మధ్యాహ్నము: 12—00 ఎస్. కృష్ణమూర్తి తంబిరాన్, 12—30 టి. పి. శివశంకరన్: వేణువు, 1—00 ఎస్. కృష్ణమూర్తి తంబిరాన్, 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రము: 5—00 టి. పి. శివశంకరన్: వేణువు, 6—30 వాద్యసంగీతం, 6—45 చిత్రగానం, 9—15 నగర్‌వలం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, నామగిరి పేట్టై కె. కృష్ణన్ నాదస్వరం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., సాయంత్రము: 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 రసమంజు, 7—00 తె. వా. 7—15 వాద్య సంగీతం, 7—30 చిత్రగానం, 8—00 గీతమాలిక, 8—25 పాహూర్తై 11—05 ప్రసార సమాప్తి.

ఏప్రిల్ 5 జగత్తు
ఉదయం ఆటతో ప్రారంభం

దక్షిణభారతంలో అగ్ర నిర్మాత పద్మభూషణ్ ఎస్. ఎస్. వాసన్
ఉత్తరహిందుస్థాన్ ఎన్. ఎన్. సిప్పీ
కలిసి కోటి రూపాయలకుపైగా ఖర్చుచేసి నిర్మించిన చిత్రం..
షత్రంజ్
గూఢచారి హిందీ కలర్ చిత్రం
రాజేంద్రకుమార్, వహీదా, శశికళ.
హెలెన్, మెహమూద్
మ్యూజిక్.
పద్మశ్రీ శంకర్ జైకిషన్.
శ్రీ వెంకటరమణ టాకీస్.



డెన్‌డ్రైట్
సింతెటిక్ రబ్బర్
అడ్‌హెసివ్
ఎగుమతిరకం
పాదరక్షలకు
వాడబడుచున్నది.
తయారుచేసినవారు:
Chandras' Chemical Enterprises Private Ltd.
P-24, C. I. T. Road, Calcutta-14.

అత్యంత చతురమైన శ్రేయనిర్వాహకుడు అనేది:
"నేను చేసే
ప్రతి విషయంలోనూ
అసలైన
సంతృప్తినే
చూస్తాను
కారణం అదే
సిజర్స్ కాబట్టే.
లేకపోతే ఏమీలేదు"


ఉత్సాహవంతులకు
పూర్తి సంతృప్తి
అద్భుతమైన రుచి దానికదే సాటి.
సిజర్స్
ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది
55 పైసలకు 10

ఉషా
రకరకాలున్నాయి
నచ్చింది ఎంచుకోండి
... దేశ మంతటా మారుమూలల్లో కూడా డీలర్లున్నారు.


ఉషా నే కొనుక్కోండి—దాన్ని మించిన పంకాలేదు.

విదేశీయ సహాయంలేదు-విదేశీయ హస్తంలేదు
ఇది భారత దేశంలోనే తయారుచేయబడినది
ఇది భారత దేశానికి గర్వకారణం
సరిక్రొత్త విజ్ఞాన పరిశోధనల ద్వారా తయారుచేసిన
క్రొత్త ప్యాకింగ్‌లో
కోకో మాల్టీన్
సంపూర్ణమైన టానిక్ ఆహారము
కోకో మరియు తేనె సమృద్ధిగాగల


సరిక్రొత్త విజ్ఞానశాస్త్ర పరిశోధనల ద్వారా భారతదేశంలో తయారు చేసిన పాటకేని ఆహార పానీయం—కోకోమాల్టీన్—పరిపూర్ణ టానిక్ ఆహారం. ప్రోటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజలవణాలు, విలువైన విటమినులు సమృద్ధిగాగలది. కోకో, పరిశుద్ధమైనతేనె, వెన్న, మేలిరకం బార్లీ మొదలైనవాటితో తయారయిన ఈ కోకో మాల్టీన్ కుటుంబ మొత్తానికి, అన్నివేళల సేవించదగిన ఆహార పానీయం మరియు శక్తిదాయకమైనది. ఇది అతిరుచికరమైనది సువాసనగలది, పుష్టికరమైనది మరియు పొదుపైనది.
వేడిగానూ, శీతలంగానూ కోకోమాల్టీన్ సర్వ సమానం.
కోకో మాల్టీన్ లేబొరేటరీస్
ప్రొప్రయిటర్స్ గ్రేట్ రింక్స్ లిమిటెడు., 46 పూసా రోడు, న్యూ ఢిల్లీ-5.

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Acting editor: P. NAGESWARA RAO.

HA, VIJAYAWADA
PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

సంపుటి : 34   సంచిక : 86   విజయవాడ   29-3-1969   శనివారం   6 పేజీలు: 12 పైసె

Regd. No.

అన్నదాత
వ్యవసాయదారుల సచిత్ర మాస పత్రిక
ఏడాదికి రు 12లు పోస్టేజి ఉచితం
నేడే చందాదారులుగా చేరండి !
4-1-839 ఆబిడ్ సెంటర్, హైదరాబాద్-1
ఫోన్: 46626

ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టు

లండన్, మార్చి 28 : చెకోస్లావేకియాపై సోవియట్ దండయాత్రను ముందుగానే పూహించిచెప్పిన ఒకవ్యక్తికి ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టుగా అంతర్జాతీయ (ప్రెస్ అవార్డు) సంస్థ నిర్ణయించింది. బ్రిటిష్ లిబరల్ గార్డియన్ పత్రికకు చెందిన విక్టర్ జోర్డాకు ఈ బహుమతి లభించింది. విక్టర్ జోర్డా జర్నలిస్ట్ కాదు, పైగా పెద్ద ఎడిటర్ కూడా కాదు. కాని, ఆయనకు 500 పౌనుల అవార్డు లభించింది. రష్యన్ పత్రికలను, తూర్పుయూరోపియన్ పత్రికలను బాగా పరిశీలించి, చెకోస్లావాకియాపై రష్యా దండయాత్ర జరుపుతుందని ఆయన జోస్యం చెప్పగలిగారు.

ముల్కీ నిబంధనల ఉత్తర్వు కొట్టివేత

తెలంగాణానుంచి నాన్-ముల్కీల బదిలీ ఆదేశంకూడా చెల్లనేరదని సుప్రీంకోర్టు తీర్పు

ఉద్యోగుల రిట్ పిటిషన్‌పై నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 28: తెలంగాణా ప్రాంతంలో సబార్డినేట్ సర్వీసులలో నియామకానికి ముల్కీ అర్హత ఉండవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేసినది.

తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలలో ఉన్న నాన్-ముల్కీలను 1969 ఫిబ్రవరి 28 నాటికి బదిలీ చేయాలని నిర్దేశిస్తున్న ఉత్తర్వులోని రెండవ భాగాన్ని కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (నివాసార్హతల) నిబంధనలలోని మూడవ నిబంధన రాజ్యాంగంలోని 16 వ అధికరణానికి విరుద్ధమైనదని, అందుచేత ఇది చెల్లదని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలలో ఉన్న శ్రీ ఎ.వి.ఎస్. నరసింహారావు, మరికొందరు ఉద్యోగులు దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను అనుమతిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పై విధంగా తీర్పు చెప్పారు.

రాజ్యాంగంలోని 16 వ నిబంధనలోని రెండవ క్లాజు ప్రకారం నివాసార్హతల విషయంలో విచక్షణ అనేది నిషేధింపబడింది. అంతేతే 16 వ నిబంధనలోని 3 వ క్లాజు ప్రకారం మాత్రం ఒక ప్రత్యేక సౌకర్యం కల్పించడం జరిగింది. ఏదైనా ఒక ప్రత్యేక సందర్భంలో నివాసార్హతల విషయంలో పార్లమెంటు ఒక చట్టం చేయడానికి అవకాశం కల్పించబడినది. ఈ క్లాజును పురస్కరించుకునే పార్లమెంటు ఈ నివాసార్హతల చట్టాన్ని చేయడం జరిగింది.

పై చట్టంలోని మూడవ సెక్షను ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించి మాత్రమేకాక, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఏ సబార్డినేట్ ఉద్యోగాలకైనా అభ్యర్థు లనియామకానికి నివాసార్హతలనిబంధనలు రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కల్పిస్తున్నది. ఈ సెక్షన్‌ను పురస్కరించుకుని, తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగుల నియామకానికినివాసార్హతలనిబంధనలు నిర్ణయిస్తూ 1959మార్చి 21వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల చట్టాన్ని తీసుకుని రావడం జరిగినది.

తరువాత ఇటీవల ఈ నిబంధనను అనుసరించి 1969 ఫిబ్రవరి 28 లోగా నాన్ ముల్కీలను బదిలీ చేయడానికి నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిన విషయం తెలిసినదే. ఈ ఉత్తర్వు వల్ల నష్టపడే శ్రీ ఎ.వి. నరసింహారావు, తదితర ఉద్యోగులు సుప్రీంకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ ఉత్తర్వు రాజ్యాంగ బద్ధంకాదని, అందువల్ల దీనిని కొట్టివేయాలని వారు తమ రిట్ దరఖాస్తులో మనవి చేసుకున్నారు.

వారి వాదనలోని ముఖ్యమైన అంశాలివి:

ఒక రాష్ట్రంలో నివాసార్హతలకు సంబంధించి, వాటిని నిర్ణయిస్తూ చట్టం చేయడానికి పార్లమెంటుకు అధికారం ఉన్నదికాని, ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతానికి సంబంధించి నివాసార్హతలు నిర్ణయిస్తూ చట్టం చేసే అధికారం పార్లమెంటుకు లేదు. ఈ వాదాన్ని సుప్రీంకోర్టు అంగీకరించింది.

ఆంధ్రప్రాంతం ఉద్యోగుల రిట్ పిటిషన్‌పై మొదట హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి జనవరి 21 వ తేదీన ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని తీర్పుచెప్పగా తరువాత డివిజన్ బెంచి, ఆ తీర్పును రద్దుచేసి, ముల్కీ నిబంధనలు రాజ్యాంగ సమ్మతమేనని తీర్పు చెప్పినవిషయం తెలిసినదే.

ఈలోగా నరసింహారావు, మరికొందరు ఆంధ్ర ఉద్యోగులు సుప్రీంకోర్టులో సరాసరి రిట్ పిటిషన్లు దాఖలుచేయగా వెంటనే స్టే ఉత్తర్వు జారీ అయింది. తరువాత 'స్టే'ను తొలగించాలన్న ప్రభుత్వ అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది.

ప్రధాన న్యాయమూర్తి హిదయతుల్లా,

(మిగతా 3 వ పేజీలో)

లోక్‌సభలో చర్చకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 28: ముల్కీ నిబంధనలను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినతరువాత ఏర్పడిన పరిస్థితిపై చర్చకు లోక్‌సభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్. నారాయణరెడ్డి ప్రయత్నించగా, స్పీకర్ సంజీవరెడ్డి అనుమతించలేదు.

సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా తెలంగాణలో తీవ్ర పరిస్థితి ఏర్పడిందని, ముల్కీ నిబంధనల ప్రాతిపదికపైనే తెలంగాణా ప్రజలకు రక్షణలు ఏర్పడినందున కేంద్రం జోక్యం కలిగించుకొని తెలంగాణా వివాదాన్ని పరిష్కరించాలని శ్రీ నారాయణరెడ్డి కోరారు.

తెలంగాణా ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రతిపక్షాల ప్రభుత్వం రక్షణలను ... జరపడానికి సూచించాలని సూచించారు.

పెద్దల ఒప్పందానికి కట్టుబడే వుంటాము"

తెలంగాణా వాటాధనాన్ని ఆ ప్రాంతానికే వెచ్చించనున్నట్లు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 28 : తెలంగాణా మిగులు ధులనుంచిగాని, మామూలు కేటాయింపులలో రావలసిన మొత్తంనుంచిగాని, తెలంగాణాకు రావలసిన ధనం అంతటినీ కేవలం ఆ ప్రాంతానికే ఖర్చు పెట్టడంజరుగుతుందని, 1956లో కుదిరిన పెద్దమనుషుల ఒప్పందానికి, గత జనవరిలో కుదిరిన అఖిలపక్ష ఒప్పందానికి తాము కట్టుబడి వుండగలమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ స్పష్టం చేశారు.

ప్రభుత్వోద్యోగాలలో నియామకానికి ముల్కీ నిబంధనలు చెల్లనేరవంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ఢిల్లీనుంచి తిరిగి రాగానే వ్యాఖ్యానిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుంచి తిరిగి రాగానే విలేఖరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఆయన వ్యాఖ్యానిస్తూ 'ఇప్పుడు లోపించినప్పుడు, ఏం చేయాలో మనం పరిశీలించాలి. మేము ఇప్పుడే తెలంగాణా కోసం రెండువేల కొత్త ఉద్యోగాలను కేటాయించాము. ఆ ఉద్యోగావకాశాలు తెలంగాణా వారికి లభ్యమయ్యేట్లు చూడడానికి న్యాయశాస్త్ర రీత్యా తగు మార్గాలను చూడాలి'' అన్నారు.

''మేము తెలంగాణా విషయంలో అసలు మొదటి ఒప్పందానికి — పెద్ద మనుషుల ఒప్పందానికి కట్టుబడే వుంటాము'' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అవసరమైతే ఆంధ్రలో అభివృద్ధి పథకాలపై నాసరే నిలిపివేసి ఆ నిధులను తెలంగాణాకు మళ్ళించవలసివుంటుందని ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచివెలువడిన వార్తను శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన ''ఏ పథకాలు. విధులలో భాగంగాగాని, కొత్త విధులలో భాగంగాగాని న్యాయంగా తెలంగాణాకు రావలసిన

(మిగతా 3 వ పేజీలో)



ప్రజాస్వామ్యం మనుగడకు కొన్ని అదుపులు అవసరమని ఉపప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ అన్నారు.

హైదరాబాద్‌లో రైల్వేస్టేషన్‌కు నిప్పు: ఒక విద్యార్థి మృతి

మొబైల్ పోస్టాఫీస్ దగ్గం : మరి రెండుచోట్ల దహనకాండ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 28: ప్రత్యేక తెలంగాణా కోసం ఆందోళన సాగిస్తున్న 20 మంది విద్యార్థులు నేటిఉదయంఉస్మానియా యూనివర్సిటీకిదగ్గరలోఉన్న జమైఉస్మానియా రైల్వే స్టేషన్‌పై దాడి జరిపి, దానికి నిప్పు పెట్టారు. ఆ సందర్భంగాజరిగిన త్రొక్కిసలాటలో మంటలమధ్యచిక్కుకొని ఒకవిద్యార్థి మరణించాడు. మరి యిద్దరు విద్యార్థులకు కూడా గాయాలు తగిలాయి. వీరిలో ఒకరు అతి ప్రమాదకరమైన స్థితిలో ప్రస్తుతం గాంధి ఆసుపత్రిలో ఉన్నాడు.

చనిపోయిన విద్యార్థి వయస్సు 23 సంవత్సరాలు. ఇతను ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి. గాంధి జనరల్ ఆసుపత్రిలో ఇతడు చనిపోయాడు. ప్రమాదకరస్థితిలో ఉన్నమరొక విద్యార్థికూడా ఈ కళాశాలకు చెందినవాడే.

తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో విద్యార్థులు ఈ స్టేషన్‌పై ఎగబడి దానికినిప్పు పెట్టారు.

స్టేషన్ మాస్టర్, టికెట్ కలెక్టర్ గదులతోసహా, మొత్తం స్టేషన్ అంతటినీ కొల్లగొట్టి, తర్వాత ఆరెండు గదులను పెట్రోల్ కిరోసిన్ పోసి దగ్ధంచేశారు. స్టేషన్ కాబిన్ మీద పెట్రోల్‌పోసి, దాన్ని తగుల బెట్టారు. సిగ్నలింగ్, సామగ్రి తదితర పరికరాలు అనేకం మంటలలో కాలిదగ్ధమైపోయాయి.

ఈ దహన కాండ కొనసాగుతున్న సమయంలో ఇంజనీరింగ్ కళాశాలకు చెందినఇద్దరు విద్యార్థులు రైల్వే స్టేషన్‌లోని రెండు గదులలో మంటల మధ్య చిక్కుపడిపోయారు.

పోలీసులతోపాటు, అగ్నిమాపక దళాలు వెంటనే అక్కడికి పరుగు పరుగున వచ్చాయి. మంటలను ఆర్పి వేసిన, తర్వాత, పోలీసులు స్టేషన్ ఆవరణఅంతటినీ దిగ్బంధంలో ఉంచారు. రైళ్ల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి.

స్టేషన్‌పైకి ఎగబడిన విద్యార్థులుమొదట స్టేషన్‌మాస్టర్ గదిలోకి చొరబడి, పెట్రోల్ చల్లి దానికి నిప్పుపెట్టినట్లు అధికారవర్గాలు అన్నారు.

ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు నేటి తెల్లవారుజామున మూడు గంటలకు పెట్రోలు సీసాలతో స్టేషన్‌కు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

వారు నిద్రపోతున్న అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌ను లేపి, ఆగదిలో పెట్రోలు పోయసాగారు. గదిలో మామూలు సిగ్నల్ దీపంవల్ల పెట్రోలు అంటుకొని, మంటలు చెలరేగాయి. ప్రేలుడుకూడా జరిగింది. పిమ్మట గది ద్వారానికి కూడా నిప్పు అంటుకున్నది. విద్యార్థులంతా లోపలే చిక్కుపడిపోయారు. గదినుంచి బయటకు వచ్చేయత్నంలో ముగ్గురు విద్యార్థులకు శరీరం కాలి గాయాలైనవి.

వారిలో ఒకరు నేటి ఉదయం గాంధీ ఆస్పత్రిలో మరణించారు. మరొకరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. విద్యార్థులు తీసుకు వెళ్ళిన మూడవ విద్యార్థిని కూడా నేటి ఉదయం ఉస్మానియాఆసుపత్రిలో చేర్చారు.

ఇంతవరకు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదు.

మిగతా 3 వ పేజీలో

హింసాకాండ నిర్మూలనం

ప్రభుత్వానికి న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగుతున్న దౌర్జన్య హింసాకాండను తుదముట్టించడానికి తక్షణమే కటిన చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం నేడు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసింది.

గోడల మీద అసభ్యపు వ్రాతల ఉద్యమాన్ని వీరు నేటి అత్యవసర సమావేశంలో చాలా తీవ్రంగా ఖండించారు.

నేటి ఆందోళన కారణాలపైనను, అందుకు బాధ్యులైనవారి పైనను దర్యాప్తు జరిపించి, నివారణోపాయాలను సూచించు నిమిత్తం సుప్రీంకోర్టు న్యాయమూర్తి నాయకత్వం క్రింద ఒక నిష్పక్షిక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయవలసిందని కూడ వీరు సూచించారు.

శ్రీ ఆర్. వేణుగోపాలరెడ్డి అధ్యక్షత క్రింద జరిగిన యీ సమావేశంలో పై తీర్మానాలుఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

ముఖ్యమంత్రి కారుపై రాళ్ళు

తెలంగాణా ప్రదర్శకులచర్య

హైదరాబాద్, మార్చి 28: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చి బేగంపేట విమానాశ్రయం నుంచి కారులో తమ నివాసభవనానికి వెళుతుండగా కొందరు నల్ల జెండాల ప్రదర్శన జరిపారు. మరికొందరు రాళ్ళు కూడా విసిరారు.

ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పడానికి విద్యార్థులలో కొందరిని మాత్రమే విమానాశ్రయ భవనంలోకి రానిచ్చారు. బయట గట్టి సాయుధ పోలీసు కాపలా ఏర్పాటు చేశారు.

భవనంలో వున్నవారు ''జై ఆంధ్రప్రదేశ్'' అని నినాదాలు చేశారు.

విమానాశ్రయం బయట జమ్మిఉన్నగా చేరిన ప్రదర్శకులు తెలంగాణా అనుకూలంనినాదాలు చేశారు.

ముఖ్యమంత్రి విమానం రాగానే ఉక్కు శిరస్త్రాణాలు దాల్చిన పోలీసులు రన్‌వే వద్దకు వెళ్ళారు.

అయితే బయట గుమికూడిన విద్యార్థులు పోలీసుల కన్ను గప్పి ఎలాగో తప్పించుకు వచ్చి నల్ల జెండాలతో ప్రదర్శన జరిపి, ముఖ్యమంత్రి కారుపై రాళ్ళు రువ్వారు.

అంతకుముందు ప్రదర్శనను జరపడానికి వస్తుండగా 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రదర్శకులు వస్తున్న 12 టాక్సీలను విమానాశ్రయం ఫర్లాంగు దూరంలోనే ఆపి, వారిని నిలిపివేశారు.

ముఖ్యమంత్రికి విమానాశ్రయంలో పలువురు మంత్రులు, కాంగ్రెసువారు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి కారు అహార్ సెంటర్ మీదుగా వెళుతుండగా కొందరు విద్యార్థినులు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

హైదరాబాద్‌కు శ్రీ చెన్నారెడ్డిరాక

హైదరాబాద్, మార్చి 28: కేంద్రమాజీ ఉక్కు మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి నేడు ఢిల్లీ నుండి యిచటకు వచ్చారు. అయనఅనుచరులు వారికి విమానాశ్రయంలో పూలమాలలు సమర్పించిస్వాగతం చెప్పారు.

తెలంగాణా ఉద్యమం బలపడే అవకాశం

సుప్రీం కోర్టుతీర్పుపై వివిధవర్గాల వ్యాఖ్య

హైదరాబాద్, మార్చి 28: సుప్రీంకోర్టు ముల్కీనిబంధనలను రద్దుచేయడం వల్ల ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏరాటు చేయడం ఒక్కటే తెలంగాణా ప్రజల రక్షణలకు మార్గమని తెలియచేస్తున్నదని ప్రజా సమితి కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పివ్వాత్రం ఆత్మ గౌరవం ఉన్నవాడయినా, ఈతీర్పు తరువాత వెంటనే రాజీనామాను సమర్పించవలసి ఉన్నదని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణా కొరకు ఆందోళన తీవ్రతరం చేయాలని శ్రీ వెంకట్రామారెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడయిన శ్రీ ఎ. శ్రీరాములు తీర్పుపై ఎటి వ్యాఖ్యానం చేయలేదు. ఈతీర్పు తమ ప్రయోజనాలకు హానికరంగా ఉన్నదని తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం కార్యదర్శి హమీద్‌ఖాన్ వ్యాఖ్యానించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై నగరంలోనివివిధ తరగతి వర్గాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి 'ఆంధ్రప్రభ' విలేఖరి ప్రయత్నించారు. చాలామంది న్యాయవాదులు, ఉద్యోగులు తమ పేర్లు వెల్లడించకుండా అభిప్రాయాలను స్పష్టంచేశారు.

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగరీత్యా సరి అయినది అయినప్పటికి ప్రస్తుత పరిస్థితులలో తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచడం అవసరమని అధికారాన్ని తెలంగాణా నాయకునికి అప్పగించడం ఒక్కటే ఇప్పుడు సరియైన మార్గమని ఒక న్యాయవాది సూచించారు.

సుప్రీంకోర్టు తీర్పు తెలుగు ప్రజల సమైక్యతకు తోడ్పడగలదని, ఈ తీర్పు ఎలా ఉన్నప్పటికి అఖిలపక్ష ఒప్పందాన్ని పాటించడం అవసరమని ఒక ఆంధ్రుడు సూచించారు. తీర్పువల్ల ఒక్కసారిగా మొసోటి పరిస్థితిని తిరిగి పరిశీలించడానికి అవకాశం కలుగుతున్నదని ఆయన అన్నారు.

ఒక తెలంగాణా పౌరుడు మాత్రం ఈ తీర్పువల్ల ప్రత్యేక తెలంగాణా వాదం బలపడగలదని, స్పష్టంచేశారు. 1956లో ఫజిల్‌అలీ కమిషన్ ప్రత్యేక తెలంగాణాను నెలకొల్పడం అవసరమని సిఫారసు చేసిన విషయం రాజకీయ పార్టీలు గుర్తించాలని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉమ్మపై

(మిగతా 3 వ పేజీలో)

కొండా లక్ష్మణ్ రాజీనామా

తెలంగాణా పరిస్థితిపై ముఖ్యమంత్రితో తనకు పూర్తివిభేదాలు కలవని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28:— తెలంగాణా సమస్యపై ముఖ్యమంత్రితో విభేదాల కారణంగా జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ రాజీనామా ఇవ్వడం ఇప్పటికే విషమిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత తీవ్ర దశకు అందుకునేస్థితి ఏర్పడింది. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా రాజకీయాలలో తన బాధ్యతలను మరింత స్వేచ్ఛగా నిర్వహించడానికే తానీ చర్యకు దిగినట్లు శ్రీ లక్ష్మణ్ బాపూజీ విలేఖరుల గోష్ఠి లో స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తిపై వారంరోజులుగా ఢిల్లీలో కేంద్ర నాయకులతో సంప్రతింపులు సాగిస్తున్న శ్రీ కొండాలక్ష్మణ్ నిన్న ముఖ్యమంత్రిని కలుసుకుని రాజీనామాపత్రాన్ని అందచేశారు. తెలంగాణా పరిస్థితిపై ముఖ్యమంత్రి అభిప్రాయాలతో తాను ఏ విధంగాను ఏకీభవించలేక పోతున్నాననీ రాజీనామా సందర్భంగా స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా శ్రీ కొండా లక్ష్మణ్ నిష్క్రమణకు దోహదం చేసింది. మార్చి 11 వ తేదీనాడే ముఖ్యమంత్రికి తాను రాజీనామా సమర్పించాననీ, ఢిల్లీకి బయలుదేరేముందు దానిని ఆమోదించవలసిందని ముఖ్యమంత్రిని కోరాననీ శ్రీ కొండా లక్ష్మణ్ నేడు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం పేరుతో ప్రజలను దోపిడీ చేసే పద్ధతి కొనసాగించితే విప్లవం తప్పదని ఆయన హెచ్చరిక చేశారు. ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పుతో తాను ఏకీభవించవంలేదనికూడా కొండాలక్ష్మణ్ స్పష్టం చేశారు.

రాష్ట్రం పునర్విభజన సమయంలో విశాలాంధ్ర నిమిత్తం పోరాడిన వారిలో తాను ఒకడినని, అప్పట్లో ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తి కోరడంవల్ల ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు దారితీయగలదని తావ భయపడినానని పేర్కొన్నారు. తెలంగాణా ప్రజల ప్రయోజనాలరక్షణకు మరోమార్గం అంటూ లేకపోతే ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుకు నేను వ్యతిరేకినికాదు. అని స్పష్టంచేశారు శ్రీ కొండా లక్ష్మణ్.

శ్రీ లక్ష్మణ్ బాపూజీ నిష్క్రమణతో రాష్ట్రమంత్రివర్గంలో తెలంగాణామంత్రుల సంఖ్య 9 నుండి ఎనిమిదికి తగ్గిపోయింది. రాష్ట్రంలో పరిస్థితి విషమించడానికి అంతరితోపాటు,తాను బాధ్యతవహించడానికి సిద్ధంగా లేనని,శాంతియుతంగా ఆందోళన కొనసాగాలని తాను చెప్పినప్పటికీ, తెలంగాణాలో పలుచోట్ల దౌర్జన్య చర్యలు చెలరేగినవని శ్రీ కొండాలక్ష్మణ్ పేర్కొన్నారు.

విలేఖరుల గోష్ఠి సందర్భంగా ముగ్గురు

(మిగతా 3 వ పేజీలో)

ఐసెన్‌హోవర్ మృతి

వాషింగ్టన్, మార్చి 28: అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేటి రాత్రి భారతకాలమానం ప్రకారం 10-55 గంటలకు మరణించారు.

కృతజ్ఞతాభివందనములు

ది 28—3—69న నా ద్వితీయ కుమార్తె
చి॥ సౌ॥ శాంతకుమారిని
కీ॥ శే॥ శ్రీ సి. ఆర్. వీరరాఘవులునాయుడు గారి పుత్రుడు
చి॥ పద్మనాభంకు
ఇచ్చి విజయవాడ, కొత్తపేట, ముండ్రి జగన్నాథం వీధిలో మా వసతిగృహమందు వివాహము జరిగిన సందర్భమున విచ్చేసిన బంధుమిత్రులకు, శుభాకాంక్షలు పంపిన వారికిని మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలుపుకొనుచున్నాము.
శ్రీమతి అండ్ శ్రీ పెంకం వీరాసామినాయుడు.
(ప్రో. శ్రీ విజయలక్ష్మి బైండింగ్ వర్క్సు, పురపాలకవారి వీధి, విజయవాడ—1.



కచ్ సరిహద్దులో గేదెల అపహరణ
పాకిస్తానీల చర్య

కచ్ సరిహద్దు ప్రాంతంలోని లూనాల్ గ్రామంలో హాజీముదీనా జఫ్ఫార్ తాను 28 గేదెలను మేపుతున్న సమయంలో 24 గేదెలను పాకిస్తానీలు అపహరించారని, అటువైపు వద్ద వున్న సరిహద్దు భద్రతా దళాలకు ఫిర్యాదు చేశాడని గుజరాత్ అసెంబ్లీలో హోంశాఖ ఉపమంత్రి శ్రీ రాంభాయి పటేల్ పేర్కొన్నారు.

సరిహద్దు భద్రతా దళాలు పాకిస్తాన్ అధికారులను పిలిచి, సరిహద్దులో ఆ గేదెల గిట్టల గుర్తులు, నలుగురి పాదాల అనవాళ్ళు చూపించగా వారు దర్యాప్తు చేస్తామని చెప్పి, అనుమానితులైన నలుగురిలో ఒకరిని అరెస్టు చేశారని మంత్రి అన్నారు.

సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు కనకాభిషేకం

రాజమండ్రి, మార్చి 28: సమీపంలోని గొల్లలమామిడాడలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సారస్వత, వ్యాయామ దళముల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీ నల్లమిల్లి వెంకటరెడ్డి పతాకావిష్కరణ చేశారు. సారస్వతసభకు శ్రీ జటావల్లభులపురుషోత్తం అధ్యక్షత వహించి, భారతీయ ప్రాచీనసంస్కృతినిగురించి, సంస్కృతభాషా ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. వి. సూర్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ అప్పల వీరవెంకటసోమయాజులుశాస్త్రి స్వీయకవిత పఠించారు. శ్రీ సి.హెచ్. శ్రీరామశర్మ అష్టావధానం చేశారు. పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు చిత్రపటాన్ని శ్రీ వతవాయి సోమరాజా ఆవిష్కరించారు. శ్రీ కర్రి వెంకట కృష్ణారెడ్డి పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

సాయంత్రం జరిగిన సభకు జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి అధ్యక్షత వహించి, విద్యార్థుల విద్యావిషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాలకమిటీ తరపున సభ్యులు శ్రీ తాడి రామారెడ్డి, శ్రీ కర్రి వెంకట కృష్ణారెడ్డి సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు బంగారుపువ్వులతో కనకాభిషేకం చేశారు. శాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సూర్యనారాయణమూర్తి శ్రీ గుమ్మడికి పటరాజచిహ్నం గల బంగారు ఉంగరాన్ని బహూకరించి, సన్మానించారు. శ్రీయుతులు గొల్లపూడిమారుతీరావు, ఎం. ఎస్. రామారావు, కొవ్వమూడి పైడియాచారి, అల్లూరి రావులింగయ్యలను, శ్రీ గుమ్మడి పాఠశాలతరపున సాదరంగా సత్కరించారు. శ్రీ ఎం. బి. ఎస్. ఎస్. బాబూరావు కళాకారులకు సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ గుమ్మడి, శ్రీ మారుతీరావు, శ్రీ రామారావు, శ్రీ పైడియాచారి, శ్రీ రావులింగయ్యలు తమకుజరిగిన సన్మానసత్కారాలకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ తాడిరామారెడ్డివచ్చేసంవత్సరంనుంచి ఈ పాఠశాలను జూనియర్ కాలేజీగా సిఫార్సు చేయమని డి. ఇ. ఒను కోరారు. శ్రీ భవ శేషారెడ్డి వందన సమర్పణచేశారు. (ప. వి)

పోలిథిలిన్ కోటెడ్
(ఎటువంటి అడ్హెసివ్ లేకుండ)
పేపర్లు, హెస్సియన్ క్లాత్ బోర్డులు వగైరా
రోల్సులోను కట్ షీట్సులోను
మావద్ద దొరకును.
వివరములకు :
MODERN WATERPROOF PAPERS MFG., CO.,
109 Masjid Bunder Road, Bombay-3 Phone: 324135.
LAK.

కాఫీ బోర్డు
మార్కెటింగ్ డిపార్టుమెంటు

విజయవాడ కాఫీ బోర్డు, పూల్ సేల్సు డిపో ఆఫీసుకు, గోడవునుకు, వేలములు జరుపుటకు వసతి కావలెను.

కాఫీ బోర్డుకు, విజయవాడలో ప్రధానమైన ప్రదేశంలో, 5 సం. ల వరకు లీజువిధాన, బిల్డింగు, గోడవునులు కావలెను.

2. కావలసిన స్థలం వివరములు.
(1) కాఫీ స్టోరేజికి తగిన పెద్ద రూములతో గోడవున్ను లేదా బిల్డింగు, మొత్తం నేల ఏరియా 1000 చ. మీ. వుండవలెను.
(2) 50 చ. మీ. నేల ఏరియాతో ఆఫీసు రూము.
(3) శాంపిల్సు బహిరంగ వరిబడానికి 75 చ. మీ. నేల ఏరియాగల ఒక హాలు.
(4) శాంపిల్సు స్టోరేజికి 30 చ. మీ. నేల ఏరియాగల ఒక రూము.
(5) వేలములు జరుపుటకు 150 చ. మీ. ఏరియాగల ఒక హాలు.
(6) స్టాఫ్‌కు నాలుగు నివాసపు యూనిట్లు—మొత్తం నేల ఏరియా 250 చ.మీ.తో
(7) పార్కింగుకు, ఒకసారి 5 లారీలు అన్‌లోడ్ చేయడానికి వీలుగా కాంపౌండులో ఆరుబయలు స్థలము.

3. పై జపిన అవసరములు గల బిల్డింగులు / గోడవునుల యజమానులు బోర్డుకు అద్దెకు యివ్వదలచిన యెడల లిఖిత పూర్వకంగా, 11—4—69 సా. 4 గం వరకు బిల్డింగులు/గోడవునులు వగైరా వివరముల తోను, పూర్తి అడ్రెసులతోను, ప్లానుల తోను, డిప్యూటీ చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్ (పై మూరుఠిఆయ్స్) కాఫీ బోర్డు— నం.1 విధానవీధి, బెంగుళూరు—1 అడ్రసుకు, ఒక కాపీ చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్, కాఫీబోర్డు నం.1 విధానవీధి, బెంగుళూరు 1, కు పంపుతూ తెలియపరచ వలసినదిగా కోరడమైనది.

శ్రీ సౌమ్యనామ సంవత్సర
చైత్రశుద్ధ ఏకాదశి
1969 మార్చి 29, శనివారం
శుద్ధ ఏకాదశి: రా. 10—41 వరకు
ఆశ్లేష : తె. 3—38 వరకు
వర్జ్యం: ప. 3—22 మొ—16 వరకు

ఆకాంక్ష వలన జరిగేపని

ఊర్ధ్వముఖమైన దివ్య చైతన్యం సరిగా మన ఆకాంక్ష ప్రకారమే క్రిందికి దిగిరావడం జరగకపోవచ్చు, మన ఆకాంక్ష నిజంగా బాగా పనిచేస్తుందని చెప్పడానికి వీలులేదు. ఆకాంక్ష మన చేతనను సహా మనస్సంబంధమును పంచుకుని దివ్య చైతన్యము క్రిందికి ఆకర్షిస్తూ పురుషుడుమాత్రమే సర్వ హిస్తూనే వుంటుంది.

—శ్రీ అరవిందులు.

ఆంధ్రప్రభ
1969 మార్చి 29, శనివారం

సుప్రీంకోర్టు తీర్పు

తెలంగాణా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు రాజ్యాంగం లోని 16 వ నిబంధనకు విరుద్ధమని, కనుక, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా జిల్లాల్లోని 'ఆంధ్ర' ఉద్యోగులను బదిలీచేస్తూ ఇచ్చిన ఉత్తరువులు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు యివ్వడంతో ఒక అసాధారణమైన పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించడం వల్ల హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు ముల్కి నిబంధనలు తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగుల బదిలీ విషయంతో నిష్ప్రయోజనమవుతున్నవి.

వాస్తవానికి ఏ ఉద్యోగి ఏ ప్రాంతంలో పనిచేయాలో విభాగించుకుని ఆ ప్రకారం ఉద్యోగులను నియమించే ప్రాథమిక స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి చట్టబద్ధంగా లేకపోయినా, అనివార్యంగా వుంటున్నది. ఆ అధికారాన్ని, స్వేచ్ఛను శాసనబద్ధం చేసి ఒకే ఉత్తరువుతో వేలాది ఉద్యోగుల భవిష్యత్తును నిర్ణయించి వేద్దామని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం వల్ల ఈ చిక్కులు ఏర్పడినవి. రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖగాని, 'సర్వీసెస్'ను చూస్తున్న శాఖగాని రాష్ట్ర మంత్రివర్గానికి ఈ వ్యవహారంలో సరితగిన సలహా ఇవ్వలేక పోయినవి.

రాజ్యాంగం కల్పించిన లక్షణాలను ఏ శాసనమూ రద్దు చేయదు. రాజ్యాంగాన్ని సవరించితేగాని ఇలాంటి సమస్యలకు పరిష్కారమార్గం దొరకదు. ముల్కి నిబంధనను మరొక అయిదు సంవత్సరాలు పొడిగిస్తూ ఇటీవలనే పార్లమెంటు శాసనం చేసింది. సుప్రీంకోర్టు తీర్పువల్ల ఈ శాసనం అక్కరకు రాకుండా పోతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ఉద్యోగులకు సంబంధించినంతవరకు జనవరి 19 ఒప్పందాన్ని ఇక అమలు చేయలేదు. సుప్రీంకోర్టు ఈ ఒప్పందాన్ని పరోక్షంగా కొట్టివేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసించడమే.

తెలంగాణా ఆందోళన ప్రారంభమైనప్పటినుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వం వరసగా తప్పులు చేస్తూ వచ్చింది. గతంలో జరిగిన పొరపాట్లను సర్దుకోవాలి. వాటిని కొత్త పొరపాట్లు సర్దుబాటు చేయవు. ఒక తప్పును సరిదిద్దుకోడానికి మరొక తప్పుచేస్తే ఈ రెండు తప్పులవల్ల కలిగే ప్రమాదం మొదటి తప్పువల్ల ఏర్పడిన ప్రమాదానికి రెట్టింపు ప్రమాణంలోనే వుండదు. ప్రమాదాలు ఏర్పడినప్పుడు ప్రశాంతంగా వాటిని ఎదుర్కొని అధిగమించడానికి ప్రయత్నించటే ప్రయోజనం వుంటుంది గాని, వాటిని తప్పించుకు తిరగడానికి ప్రయత్నిస్తే లాభం లేదు.

సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకూ, ప్రభుత్వ సిబ్బందికి కూడా ఒక అగ్నిపరీక్షను తెచ్చిపెట్టింది. ఆ తీర్పు నుంచి తప్పించుకునేందుకుగాని, ఆ తీర్పును త్రోసిరాజనడానికిగాని ఏమాత్రం అవకాశం లేదు. ఇదితెలంగాణాలోని'ఆంధ్ర'ఉద్యోగులకుమాత్రమే సంబంధించిన సమస్య కాదు. ఇది క్లిష్టమైన రాజకీయ వ్యవహారంగా పరిణమించింది. ఈ విపత్కర పరిస్థితి నుంచి రాష్ట్ర ప్రభుత్వంరాజీనామా చేయడం ద్వారానే బయటపడగలదు. అయితే, ఈ ప్రభుత్వం రాజీనామా అనంతరం కూడా ఈ ప్రమాదభరిత పరిస్థితి వుంటుంది. తీర్పుశాకపూర్వమే ప్రాంతీయసంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితేగాని ఈ ఉద్యోగాల వ్యవహారం పరిష్కారంకాదని ప్రకటించారు. జనవరి 19 ఒడంబడిక న్యాయస్థానాల్లో నిలవదని తెలిసే ఆ ఒడంబడికకు నాయకులందరూ కలిసి తయారుచేసినట్లు ఇటీవలి ప్రకటనలవల్ల స్పష్టం అవుతున్నది.

అయితే,ఎంతటి క్లిష్టసమస్యకైనా పరిష్కారం వుంటుంది.ఆ పరిష్కారాన్ని తెలుసుకోగల విజ్ఞత, అంగీకరించగల సాహసం వుండాలి. తెలంగాణాసమస్యలను స్వభావాన్ని గ్రహించకపోవడం వల్లనే ఈ అసాధారణపరిస్థితి ఏర్పడింది. ముల్కి నిబంధనలు,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బదిలీ ఉత్తర్వులు చెల్లవనే సుప్రీం కోర్టు తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితులను ఆంధ్ర, తెలంగాణా పెద్దలుసావధానంగా,ప్రశాంతవాతావరణంలోవిచారించి,ఈవిషవలయంనుంచి బయటపడేందుకు మార్గాలను అన్వేషించవలసి వుంటుంది. ప్రభుత్వం ఈ ప్రయత్నంలోవిఫలమైతే,రాష్ట్ర విభజనతప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి అదనపు బలం వస్తుంది. ఈ పరిణామాలను కేంద్ర ప్రభుత్వం కూడా నివారించ లేదు.

వ్యాపార పరిశ్రమలపై కంట్రోళ్ళ సమస్య

ప్రయివేటు వ్యాపారపరిశ్రమలపై ప్రభుత్వపు కంట్రోళ్ళను గురించి న్యూ ఢిల్లీలో ఏర్పాటు చేయబడిన ఒకసదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ప్రభుత్వంచే ప్రస్తుతం విధించబడుతున్న కంట్రోళ్ళు నిర్దుష్టంగా వుంటున్న వనడానికి వీలులేదని అంగీకరించారు. అక్కరమారిన కంట్రోళ్లను వెంటనే రద్దు చెయ్యడం అవశ్యకమని కూడా ఉద్ఘాటించారు.

తాము విధించే కంట్రోళ్ళు నిర్దుష్టమైన వంటూ అహంకారంతో వాదించకుండా వాటిలో ఏవో లోపాలున్నట్లు గుర్తించే స్థితిలో ప్రభుత్వం వుండడం సంతోషించ దగినదే కాని, అంత మాత్రంతోనే చాలదు. ఆ లోపమేమిటో పరిశీలించి కనుగొని దానిని సరిదిద్దడానికి గట్టి ప్రయత్నం చెయ్యడం కూడా అవసరం. లోపాన్ని ఒప్పుకునే వినయశీలం అప్పటికి గాని ప్రయోజనకారి అనిపించుకో జాలదు.

అభివృద్ధి చెందుతూ వున్న ఆర్థిక వ్యవస్థలో కంట్రోళ్ళ ఆవశ్యకతను త్రోసిపుచ్చడానికి ఎంత మాత్రమూ వీలులేదు. సంపూర్ణ స్వేచ్ఛ సమాజానికి హానికరంగా పరిణమించకుండ దానిని అదుపులో పెట్టడం అవసరమే. అట్లని, వ్యాపార పరిశ్రమలను సంపూర్ణంగా శృంఖలాబద్ధం చెయ్యడం కూడా అనర్థదాయకమే. అవసరమైన చోట అవసరమైన మేరకు మాత్రమే ఈకంట్రోలును విధిస్తూ సమాజాభివృద్ధికి దోహదం చెయ్యడంలోనే ప్రభుత్వ సామర్థ్యం నిరూపితం కావలసి వుంటుంది.

ఒక శాసనాన్ని రూపొందించడం ద్వారా కంట్రోలును విధించడం తేలికే. కాని, ఆ శాసన లక్ష్యం నెరవేరేటట్లు దానిని అమలు పరచడం కష్టం. ఒక అనర్థాన్ని నివారించడానికై విధించబూనిన కంట్రోలు సరిగా అమలు జరుగక పోయినప్పుడు అది ఆ అనర్థాన్ని నివారించలేకపోగా క్రొత్త అనర్థాలను కూడా తెచ్చిపెట్టుతుంది. పెరుగుతిరిగిన యిట్టి కంట్రోళ్ళను చూచుకొని ప్రభుత్వం గర్వించ గలిగేది ఏమీ వుండదు. పైపెచ్చు అవి ప్రభుత్వ అసమర్థతను సదా వెక్కిరిస్తూ వుంటేవిగానే తయారవుతాయి.

ప్రభుత్వం విధించిన కంట్రోళ్ళు సామాన్యంగా కంచెయే చేను మేసిన చందంగా విపరీత ఫలితాల నివ్వడం జరుగుతావుంటుంది. లోకానికే గాక ప్రభుత్వానికి స్వతం ఈ విషయం కొట్టవచ్చినట్లుగా కనిపిస్తూనే వుంటుంది. కాని, దానిని చక్కదిద్దడానికి మాత్రం అది ఎట్టి ప్రయత్నమూ చెయ్యదు, చెయ్యజాలదు. అవినీతి విశృంఖలంగా సాగిపోతూ కంట్రోలు విధానమునంతనూ కలుషితం చేస్తూ వుంటుంది. కంట్రోలు యమలుపరచే యంత్రాంగం నిర్దుష్టంగా నడిచేటట్లు ప్రభుత్వం చెయ్యగలిగే పర్యంతమూ దీనికి మోక్షం లేదు.

కంట్రోళ్ళు విధించనప్పుడు కొన్ని దుష్పర్యవసానాలు సమాజంలో కొన్ని చోట్ల గూళ్ళుకట్టుకుంటాయి. కంట్రోళ్ళు విధించినప్పుడు మరొక రకం దుష్పర్యవసానాలు ఇతరత్రా చోటు చేసుకొనడం జరుగుతుంటుంది. సమాజానికి రెండువైపులా అనర్థమే. ఈ విషవలయం నుండి సమాజమును కాపాడగలిగినదే ప్రభుత్వం. సక్రమంగా అమలుజరుపలేని కంట్రోళ్ళ వలన ఈ లక్ష్యసిద్ధి ఎన్నటికీ సిద్ధించదు.

అవసరమైనప్పుడు కంట్రోలు విధించడం ఎంత అవసరమో, అవసరం తీరినప్పుడు కంట్రోలును ఎత్తివేయడం కూడా అంతే అవసరం. సిద్ధాంతరీత్యా ఈ విషయం గుర్తించబడినా, ఆచరణలో దీనిని పాటించక పోవడమే సాధారణంగా జరుగుతూ వుంటుంది. విధించబడిన కంట్రోలు ఒక పట్టాన ఉపసంహరించ బడదు. అవసరం తీరిన కంట్రోలును వెంటనే గుర్తించి, ఉపసంహరించడంలో నిజంగా ఎంత సుఖమున్నది!

ప్రయివేటు వాణిజ్య పరిశ్రమలపై కంట్రోళ్ళ విధింపునకుగాని, ఉపసంహరణకు గాని, సమాజాభ్యుదయ సాధనమే పరమ ప్రమాణం కావలసి వుంటుంది. న్యూఢిల్లీలో జరుగుతున్న సదస్సు ఫలితంగా దీనికి సంబంధించిన సూచనలు కొన్ని రూపొందగలవని జరుగవచ్చు. ఏ సూచనల ప్రయోజనమైనా, వాటిని నిష్పక్షపాతంగాఅమలుజరిపే ప్రభుత్వ సామర్థ్యం పైన ఆధారపడి వుండవలసినదే.

రాష్ట్రాలు కొంత ఖర్చు భరిస్తేనే పంటల బీమా

న్యూఢిల్లీ, మార్చి 28: రాష్ట్ర ప్రభుత్వాలు కొంత భారాన్ని భరించడానికి సిద్ధపడితేనే తప్ప పంటల బీమాపథకాన్ని ఆచరణలోకి తేవడం సాధ్యంకాదని భావిస్తున్నానని కేంద్ర ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. షిండే రాజ్యసభలో నేడు స్పష్టం చేశారు.

కొందరు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ పంటల బీమా పథకానికి సంబంధించిన ముసాయిదా బిల్లును రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించడం జరిగిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో విభిన్నాభిప్రాయాలు వెలిబుచ్చాయని శ్రీ షిండే అన్నారు. ఈ పథకానికి సంబంధించిన ఆర్థిక సాధక బాధకాలను ప్రస్తుతం పరిశీలించడం జరుగుతున్నది.

పాకిస్తాన్‌లో 'అధికారం బదిలీ'
భారత్ వైఖరిపై దినేశ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28: పాకిస్తాన్‌లో రాజకీయ పరిణామాలను 'అధికారంబదిలీ' గా భారత ప్రభుత్వం భావిస్తున్నదని కొత్త ప్రభుత్వం కూడా పాత ప్రభుత్వం కొనసాగింపే కాబట్టి తాష్కెంట్ ఒడంబడికకు కట్టుబడి వుంటుందని ఆశిస్తున్నామని విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు.

శ్రీ పీలూమోడీ, మరి నలుగురు సభ్యులు పాకిస్తాన్ రాజకీయ పరిణామాలపై ప్రవేశపెట్టిన ఒక సావధాన తీర్మానం సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ దినేశ్‌సింగ్ పై విధంగా అన్నారు.

పోలీసుల కవ్వింపు చర్యలు
శ్రీమతి ఈశ్వరీబాయ్ ఖండన

హైదరాబాద్, మార్చి 28 : ప్రత్యేక తెలంగాణాను కోరుతూ నిరాహార దీక్ష వహిస్తున్న వారిపై పోలీసులు సాగిస్తున్న కవ్వింపు చర్యలను శాసనసభ్యురాలు, రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె.ఈశ్వరీబాయ్ 27న తీవ్రంగా ఖండించారు.

జంటనగరాలలో వివిధ ప్రాంతాలలో నిరాహార దీక్ష సాగించడానికి నిర్మించుకొన్న శిబిరాలను పోలీసులు పీకివేశారని పత్రికలకు ఇచ్చిన ఒక ప్రకటనలో శ్రీమతి ఈశ్వరీబాయ్ తెలిపారు.

ఇది ఇలా అక్రమము,కవ్వింపుకై పోలీసులు సాగిస్తున్న చర్యలు అని ఆమె అన్నారు. ఈ విధంగా ప్రభుత్వం శాంతియుతంగా ఆందోళన సాగిస్తున్న తెలంగాణా ప్రజలపట్ల చర్యతీసుకొంటే, పరిస్థితి ప్రశాంతతకు దారితీయదు ఇంకా క్లిష్టమవుతుందని ఆమె అన్నారు.

అంగారక గ్రహంలో జీవరాసుల మనుగడ
మారినర్ ప్రయోగం

కేప్‌కెనడీ, ఫ్లారిడా, మార్చి 28:అంగారక గ్రహంలో జీవరాసుల మనుగడకు అవకాశం ఉన్నదీ, లేనిదీ కనుగొనడానికిగాను మానవరహితమైన మారినర్—7 అంతరిక్ష నౌకను అమెరికా నిన్న ప్రయోగించింది. అంగారక గ్రహం చేరుకొనడానికి, రోదసీలో ఈ నౌక వాయువేగంతో సుదీర్ఘ యాత్ర సాగిస్తున్నది. కెమెరాలు, ప్రత్యేకమైన సునిశిత గ్రాహక యంత్రాలు ఈ నౌకలో అమర్చబడ్డాయి.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆగస్టు 15 నాటికి ఈ అంగారక గ్రహానికి 2వేల మైళ్ల దూరానికి చేరుకొని తన పరిశోధనలు ప్రారంభిస్తుంది.

కరాచి, మార్చి 28: పాకిస్తాన్‌లో సైనిక శాసనం నిబంధనల క్రింద పోలీసులు 21 మంది కార్మికులను అరెస్టు చేశారు.

విజయవాడ అభివృద్ధి సమస్య

ఎంత విస్తృతంగా వ్యాపించినా చికిత్సా విధానం నిర్మాణం అవుతున్నది గాని రాష్ట్రంలోని నగరాల అభివృద్ధికి మార్గాలు దొరకడం లేదు. మార్గాలు దొరికితే ముందుకు సాగడానికి 'ముల్కి' దొరకడం లేదు. ఈ నగరాల్లో పెద్ద నగరం విజయవాడ. ఈ 'వాడ' పేరు మారినా పూరు మాత్రం ఏమీ మారలేదు.

ఊరు పెరగడమే అభివృద్ధి అని సమాధానపడితే రాష్ట్రంలో అభివృద్ధి చెందని పూరే వుండదు. బలుపునకు, వాపునకు ఎంత తేడావుందో, అభివృద్ధికీ, పెరుగుదలకూ అంత తేడా వుంది. విజయవాడను సుసమృద్ధం చేయాలని ఎందరో ఎన్నో విధాల ఎంతకాలంగానో ప్రయత్నించారు.

ప్రయత్నాలూ మిగల్లేదు, ప్రయత్నించినవారూ మిగల్లేదు. ఆదాయం పెరగక, ఖర్చులు పెరుగుతూ వున్న కుటుంబాలున్న స్థితిలోనే వుంటున్నవి రాష్ట్రంలోని పురపాలక సంఘాలు. ప్రజల ఆరోగ్యానికి కావలసినట్టి మంచినీటి సరఫరా, మురుగు పారుదల సౌకర్యాలను కూడా కల్పించలేని స్థితిలో వుంటున్నవి.

విజయవాడ మునిసిపాలిటీ చాలాకాలంగా స్పెషల్ ఆఫీసర్ల పాలనలో వుంటున్నది. చికిత్స ప్రారంభమైంది. అయితే, చికిత్స పద్ధతుల వైద్యుల్ని మార్చడంవల్ల వ్యాధిలో మార్పు ఏమీ లేదు. స్పెషల్ ఆఫీసరు ప్రణాళిక 1969—70 సంవత్సరానికి తయారుచేసిన ఆదాయ వ్యయ అంచనాల్లో ప్రజా సౌకర్యాభివృద్ధికి పెద్దపీట వేయలేకపోయినారు. ఈ మున్సిపాలిటీని వేధిస్తున్న సమస్యల్లో భూగర్భ మురుగు పారుదల ఏర్పాటు ఒకటి.

నగరంలో సగానికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేయలేకపోయినారు. రెండు మూడేళ్లలో పురపాలకసంఘం ఏర్పాటు కానున్నందువల్ల స్పెషల్ ఆఫీసరు ఆదాయాన్ని పెంచడానికిగాని, నగరాభివృద్ధికి కొత్త పథకాలను ప్రారంభించడానికి గాని, ఎట్టి చర్యలు తీసుకోలేదు.

విజయవాడకు వున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుంటే, ఆ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సహకరిస్తే నగరం ఎక్కువ నివాసయోగ్యం అవుతుంది ఎంతో అందమైన పట్టణంగా రూపొందుతుంది. అందుకు ధనంతోపాటు పౌరుల, పురపాలకుల దీక్ష కూడా అవసరం.

వ్యాఖ్యలు
వివేకవంతమైన నిర్ణయం

సెనేట్‌లో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని గుర్తించి, తదనుగుణంగా నిబంధనలను సవరించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్‌ను అభినందించవలసి వున్నది. దేశంలోని ఇతర విశ్వ విద్యాలయాలు కూడా ఈ సంస్కరణను ప్రవేశపెట్టడానికి వెనువెంటనే సత్వర చర్యలు తీసుకోవాలి.

విద్యార్థులలో పెరుగుతూ వున్న అసంతృప్తిని విద్యారంగంలో వ్యాపిస్తున్న అశాంతిని, యువకులలో ప్రబలుతూ వున్న ధిక్కారములను అరికట్టేందుకు విద్యార్థులలో క్రమశిక్షణను ప్రోత్సహించడానికి విద్యావేత్తలు, రాజకీయవేత్తలు ఎన్నో సూచనలు చేసినారు. ప్రభుత్వ సంఘాలు ఎన్నో అనేక ప్రతిపాదనలు చేసినవి. 'జాతీయ క్రమశిక్షణ పథకం' ఒకటి ప్రయోగంలో వుంది. ఎన్నిచేసినా పరిస్థితులలో మార్పు రాలేదు.

విద్యా విధానాల విషయంలోనూ, విద్యార్థుల సమస్యల పరిష్కారంలోనూ విద్యార్థి ప్రతినిధుల అభిప్రాయాలను, ఆలోచనలను తెలుసుకోవడం అవసరం. ఆ పని ఇంతవరకూ జరుగలేదు. సర్వసామాన్యంగా ఒక ప్రధాన సంస్కరణను అమలు చేయదలచినప్పుడు ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటూ వుంటుంది. ఎన్నో బిల్లులను ఈవిధంగా ప్రజాభిప్రాయానికి నివేదిస్తూ వున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇప్పుడు పట్టభద్రులైన విద్యార్థులు సెనేట్ ఎన్నికలలో పోటీ చేయవచ్చునని నిర్ణయించడంవల్ల విద్యార్థి ప్రతినిధులు సెనేట్ చర్చల్లో పాల్గొనే అవకాశం వుంది. విశ్వవిద్యాలయం చేసే నిర్ణయాలలో, విద్యార్థులు బాధ్యత వహిస్తారు. కనుక ఆ నిర్ణయాలు సక్రమంగా అమలుజరగడానికి విద్యార్థులు కూడా తోడ్పడవలసి వుంటుంది.

సెనేట్‌లో ప్రాతినిధ్యం కల్పించడం వల్ల విద్యార్థి ప్రతినిధులు సిండికేట్ సమావేశాల్లో కూడా పాల్గొనే అవకాశం ముందుముందు ఏర్పడవచ్చు. దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలోనూ విద్యార్థి సంఘాలున్నవి. ఈ సంఘాల ఎన్నికలు సక్రమంగా, స్వేచ్ఛగా జరిగే వీలుకల్పించి విద్యార్థి సంఘం అధ్యక్షునికి విశ్వవిద్యాలయ సంస్థల్లో సభ్యత్వం కల్పించే అవకాశాన్ని కూడా పరిశీలింపవచ్చు. విద్యార్థులు వారి బాధ్యతలు తెలుసుకోవడానికి ఈ ఏర్పాట్లు తోడ్పడవచ్చు.

అనంతపురం, కడప జిల్లాల్లో పరిస్థితి

నాలుగైదు సంవత్సరాలుగా అనావృష్టి వల్ల ఏర్పడిన పరిస్థితులను అనుభవిస్తున్న అనంతపురం,కడపజిల్లాల్లో ఈసంవత్సరం కూడా పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఒక్క రోజులో అయ్యే పని కాదు క్షామ నివారణ. ఒక ఏడాదిలో పూర్తి అయ్యే పనికాదు, అనావృష్టి ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యాల ఏర్పాటు.

అలాగని సహాయక చర్యలను, నివారణ చర్యలను ప్రారంభించడంలో కాలయాపన చేయడం అత్యంత ప్రమాదకరం. అనంతపురం జిల్లాలో సాగుకు అనుకూలమైనా నీరు లేక సాగుకాని భూమి పదిహేను లక్షల ఎకరాలకు పైగా వుంది. క్రిందటి నాలుగు సంవత్సరాల్లోనూ వర్షపాతం 22 అంగుళాలనుంచి, 18 అంగుళాలకు తగ్గిపోయింది.

ఆధారాలుంటే అభివృద్ధికి అవకాశాలున్న జిల్లాలే. అనంతపురంజిల్లా అభివృద్ధి సంఘం ఇటీవల సేకరించిన వివరాలను బట్టి భారీయెత్తున సహాయంలభించితే కాని, శాశ్వతంగా అనావృష్టి బాధను తొలగించడం సాధ్యం కాదని స్పష్టమవుతున్నది.

ప్రపంచఆహార వ్యవసాయ సంస్థ సాంకేతిక సహాయంతోనూ, అమెరికాలోని "శాంతి కొరకు ఆహారం" పథకం నుంచి ఆర్థికసహాయాన్ని పొంది రాయలసీమ, తెలంగాణా జిల్లాల్లోని అనావృష్టి ప్రాంతాల్లో క్షామనివారణ కార్యక్రమాలను ప్రారంభించవచ్చును.

కేంద్రం నుంచి ఆర్థిక సహాయం లభిస్తుందనే ఆశలు పెట్టుకుని కాలం వృథా చేయడం వల్ల పరిస్థితులు మరీ విషమిస్తవి. రాష్ట్ర ప్రభుత్వమే ఈ ప్రాంతాల అభివృద్ధికిగాను ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించి సమర్పించవచ్చును. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సహాయం కోసం వేచి వుండక ముందుగా ఈ ప్రాంతాల్లో పనులను ప్రారంభించవచ్చును.

ఇక తయారైన పథకాల అమలులో జరిగే జాప్యాన్ని కూడా నివారించవలసి వుంటుంది. కడప జిల్లా పరిషత్తు ఇందుకొక పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఇతర జిల్లాల పరిషత్‌లు కూడా ఈ విధమైన పరిశీలక సంఘాలను ఏర్పాటు చేయడం ప్రయోజనకరంగా వుంటుంది.

చిత్రజగత్తు



'మనవాడి పెంకుటిల్లు ఇంతభవంతిగా మారింది.... కొట్టేశాడా ఏమిటి?....'
'లేదు! ఈమధ్య రాళ్లవర్షాలు కురుస్తున్నవికదూ !'

పశ్చిమ బెంగాల్ సిబ్బంది కరవుభత్యం
కేంద్రం రేటుతోసమానంగా ఇవ్వడానికి నిర్ణయం

కలకత్తా, మార్చి 28: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరికీ 1969 ఏప్రిల్ మొదటి తేదీ నుంచి కేంద్రం యిచ్చే రేటునే కరవుభత్యం యివ్వడానికి పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశానంతరం సమాచార శాఖ మంత్రి శ్రీ జ్యోతిర్భట్టాచార్య పత్రికా ప్రతినిధులకు ఈ విషయం తెలిపారు. ... సిబ్బందికి కూడా ఈ సౌకర్యం వర్తింపజేయడం జరుగుతుందని, దీనివల్ల కొంత అదనపు ఖర్చు రాష్ట్ర ప్రభుత్వానికి అవుతుందని శ్రీ భట్టాచార్య అన్నారు.

జనతా ... పత్రికల ప్రతినిధులతో ... రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అది యింకా ... అన్నారు.

నైజీరియా అంతర్యుద్ధ విరమణపై శిఖరాగ్ర చర్చలు
లాగోస్‌కు విల్సన్ రాక

లాగోస్, మార్చి 28: 20 నెలలుగా సాగుతున్న నైజీరియా అంతర్యుద్ధాన్ని విరమింపజేసేందుకు శిఖరాగ్ర చర్చలు జరుపనిమిత్తం బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నైజీరియా రాజధాని లాగోస్‌కు వచ్చారు.

నైజీరియా ఫెడరల్ ప్రభుత్వ అధినేత జనరల్ యాకుబూ గోవన్ ఇతర ప్రభుత్వ నాయకులు, మిలిటరీ అధికారులు విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగతం ఇచ్చారు.

జనరల్ గోవన్ తన స్వాగతోపన్యాసంలో శాంతి సంప్రతింపులకు తన ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే వున్నదని శ్రీ విల్సన్‌కు హామీ ఇచ్చారు. అయితే ఎట్టి సంప్రతింపులైనా శాశ్వత పరిష్కారానికి దారితీయగలిగినవిగా వుండాలని స్పష్టంచేశారు అతను.

శ్రీ విల్సన్ బయాఫ్రా నాయకుడైన కల్నల్ ఒజుక్వూను కలుసుకొనే సూచనలేవీ ప్రస్తుతానికి లేవు. విల్సన్ ఆయనను కలుసుకొనే ఆలోచనతో వున్నట్లు బయాఫ్రా నాయకులు అన్నారు.

నాగ విద్రోహులపై చర్యకు బర్మా సహకారం
జనరల్ నెవిన్ సూచన

రంగూన్, మార్చి 28: ఇండియా, బర్మాల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలను గురించి బర్మీస్ విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ నిన్న ప్రశంసించారు.

భారత ప్రధాని గౌరవార్థం యేర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, ఇండియాకు వ్యతిరేకంగా బర్మా భూభాగాన్ని ఉపయోగించుకోజూచిన నాగ విద్రోహులపై బర్మీస్ అధికారులు చర్య తీసుకొంటూ ఇండియాతో సహకరిస్తున్నారని, యిది రెండు దేశాలకు క్షేమదాయకం కావడంతో పాటు ఇరుగు పొరుగు రాజ్యాల మధ్య శాంతి సామరస్యాలకు దోహదం చేయగలదని జనరల్ నెవిన్ అన్నారు.

"మీ రాక మన రెండు దేశాలకు ముఖ్యమైన విషయాలను గురించి పరస్పరంగా చర్చించుకోగల అవకాశాన్ని కలిగించింది. మన రెండు దేశాల ప్రజల మైత్రి బలపడడానికి కూడా యిది తోడ్పడగలదని మేము నమ్ముతున్నాము" అని జనరల్ శ్రీమతి గాంధీని ఉద్దేశించి అన్నారు.

ఫ్రాన్సులో అంతర్జాతీయ లలితకళా ఉత్సవాలు
యామినీ కృష్ణమూర్తి నృత్య ప్రదర్శనం

న్యూఢిల్లీ, మార్చి 28: ఫ్రాన్సులో ఈ ఏడాది జరిగే అంతర్జాతీయ లలితకళా ఉత్సవాలలో ఇండియాకు ప్రధాన స్థానం లభించింది. ప్రఖ్యాత భారత నాట్యప్రవీణ యామినీ కృష్ణమూర్తిని ఉత్సవ కమిటీ వారు ఎన్నిక చేసినారు. ఫ్రాన్సు అంతర్జాతీయ లలితకళా ఉత్సవంలో ఇండియా పాల్గొనడం ఇదే ప్రథమం.

మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన వర్గాల సంక్షేమం
వివిధ పథకాలపై కలెక్టర్ శ్రీ ధార్ వివరణ

మహబూబ్‌నగర్, మార్చి 28: షెడ్యూలు తరగతులు, షెడ్యూలు జాతులు, తదితర వెనుకబడిన వర్గాల వారి సంక్షేమానికై మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ పథకాలకు సొమ్ము మంజూరు చేయబడినట్లు జిల్లా కలెక్టరు శ్రీ వి.కె. ధార్ తెలియజేశారు.

నాగళ్ళను, ఎడ్లను కొనుగోలు చేసుకునేందుకు, గృహవసతికి అవసరమైన నిధులు మంజూరు చేయబడినవి.

రెండు గిరిజన పాఠశాలలపై ఇంతవరకు రు. 4 వేలు వ్యయం చేయబడినవి.

నాగర్‌కర్నూలు తాలూకాలోని నాగనూలు గ్రామంలో క్రొత్త బావిత్రవ్వకానికి రు. 2 వేలు మంజూరు చేయబడినవి.

ఏబదిమందికి వసతి కల్పించే ఒక ప్రభుత్వ హాస్టలు మంజూరు చేయబడింది. ఇంతవరకు బడి పాఠశాలలు పనిచేస్తున్నవి. 178 మంది విద్యార్థులకు రు. 7,800లు ఉచిత వేతనాలు ఇవ్వబడినవి.

మహబూబ్‌నగర్‌లోని బంజారాల హాస్టల్‌కు సహాయం చేసేందుకు రు 5,400లు మంజూరు చేయబడినవి.

ఈ జిల్లా గిరిజనులకు నాలుగు పాఠశాలలు రు 15,000 వ్యయంతో నిర్వహింపబడుతున్నవి. గిరిజన విద్యార్థులకు ఉచిత వేతనాల క్రింద రు 3,850లు మంజూరు చేయబడినవి.

అచ్చంపేట తాలూకాలోని జంగంరెడ్డి పల్లెలో ప్రభుత్వ సహాయంతో నిర్వహింపబడుతున్న ఒక హాస్టలు పనిచేస్తున్నది. నల్లవల్లి పల్లెలో త్వరలో 50మందికి వసతి కల్పించే మరో ప్రభుత్వ హాస్టలు ప్రారంభ కానున్నది.

మననూర్‌లో ఒక వైద్యకేంద్రం పని చేస్తున్నది. దీనికి రు. 13,300లు కేటాయించబడింది. ఈ గ్రామంలో 30 మందికి వసతి కల్పిస్తున్న ఒక బాలికల హాస్టలు కలదు.దీనికిరు.9,480లుకేటాయించబడినవి.

గిరిజన కుటుంబాలకు ఎడ్లను కొనుగోలు చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేయబడుతున్నది.

హరిజన గృహవసతికై రు 20,000లు కేటాయించబడినవి.

ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత వేతనాలకై కేటాయింపబడిన రు. 26,000లతో జిల్లాలోని వివిధ పాఠశాలలోని 870 మందికి రు6,000 మంజూరు చేయబడినవి.

రు. 31 లక్షల విలువగల చేతిగడియారాల స్వాధీనం

బొంబాయి, మార్చి 28: బొంబాయి సముద్రతీరంలో ఒక నాటుపడవలో రు 31 లక్షలు విలువచేసే చేతిగడియారాలను అవినీతి నిరోధక శాఖ అధికారులు నిన్న పట్టుకున్నారు. ఇనప ట్రంకులలో పెట్టి 19,888 గడియారాలను అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

అంబాజీపేటలో వాచ్‌మన్ హత్య

అంబాజీపేట, మార్చి 28: రాష్ట్ర అగ్రికల్చరల్ యూనివర్శిటీ రాజేంద్రనగర్ వారి యాజమాన్యంలో కల స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్రంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఉండుర్తి వెంకన్న(48)ను, ఈ నెల 23వ తేదీ రాత్రి ఎవరో దుండగులు చేతులు రెండూ తెగనరికి, కొట్టి, తీవ్రంగా గాయపరచిన కారణంగా అక్కడికక్కడే మరణించినట్లు, అంబాజీపేట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ.కె. భాషా తెలియజేశారు.

పరిశోధనా కేంద్రం సూపరింటెండెంట్ శ్రీ తోకేటి కైలాసరావు ఈ హత్యను గూర్చి ఉన్నతాధికారులకు తెలియజేశారు.

హత్య కేసులో అనుమానించబడుతున్న ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లుగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.

అంబాజీపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ.కె. భాషా కేసు రిజిష్టరు చేసి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రేమానందం, డి.ఎస్.పి. శ్రీ ఎం.వి. అన్నారావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు. (ప.వి)

అవసరమైతే బదిలీ చెయ్యవచ్చు
ఉపాధ్యాయుని రిట్ కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు

హైదరాబాద్, మార్చి 28:ఒక ఉద్యోగి ఒకే స్థలంలో పని చేయాలనే నియమమేమీ లేదు. పరిపాలనా సౌలభ్యంకోసం అవసరాన్ని బట్టి అతడిని ఎక్కడికైనా బదిలీ చేయవచ్చునని న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి నిన్న ఒక ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయునిరిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో ఒకపంచాయతీసమితికి చెందిన ఈ ఉపాధ్యాయుడు, మూడేళ్ళు పూర్తి కావడానికి ముందే తనను మరొక స్థలానికి బదిలీ చేసారని, ఇది న్యాయం కాదని, తన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. తన బదిలీ 1962 ఆగస్టు 21న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కామకోటిస్వామికి పౌరసన్మాన సన్నాహం

ఒంగోలు, మార్చి 28: ఒంగోలులో వసంత నవరాత్రులు జరుపుతున్న జగద్గురు శ్రీకంచి కామకోటి పీఠాధిపతికి ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్‌వారు పౌరసన్మానం జరపాలని ఇటీవల ఏకగ్రీవంగా తీర్మానించారు. జగద్గురు పౌరసన్మానం మార్చి 30న జరగ వచ్చునని తెలుస్తున్నది. (ప. వి.)

దాళ్వాలేకుండా ఒకేకాలంలో రెండుపంటలు పండించాలి
దేవగ్రామసభలో రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి

పాలకొల్లు, మార్చి 28 : పోడూరు పంచాయతీ సమితిలోని దేవ గ్రామంలో మార్చి 20 న జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, రైతులు కొత్త కొత్త వరి వంగడాలను తక్కువ కాలవ్యవధిలో పండే వరి విత్తనాలను ప్రవేశపెట్టి, దాళ్వా అవసరం లేకుండానే ఒకే కాలంలో రెండు పంటలను పండించేందుకు కృషి చేయాలని కోరారు. సిద్ధంగా వున్న పంటను తగ్గించవలసినదిగా ఆయన రైతులకు సూచించారు.

మురుగు, పంట కాల్వల మరమ్మత్తులకై పి. డబ్ల్యు.డి. వారు నిర్ణయించిన రేటు గిట్టనందున కంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని అందువల్ల రైతులు, స్థానిక పంచాయతీలు బాధ్యత తీసుకుని, మరమ్మత్తులను పూర్తిచేస్తే, వాటి ఖర్చు నిష్పత్తిలో జిల్లా సంక్షేమనిధి నుంచి కొంతభాగం భరించుటకు సిద్ధంగా వున్నట్లు కలెక్టరు తెలియజేశారు.

పోడూరు సమితి వ్యవసాయ అభివృద్ధిలో ముందంజ వేసినందుకు ఆయన ప్రత్యేకంగా రైతులను అభినందించారు.

నరసాపురం వద్ద గోదావరి నీటిని రెండవ పంటకు తోడనే ఒక పథకం ఆలోచనలో ఉన్నట్టు తెలియజేస్తూ, గోదావరి నీరు యిప్పటివరకూ వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నదని, ఏప్రిల్ నెలలో కూడ సముద్రపు పోటువల్ల ఉప్పునీరు రాకుండా ఉండే ఈ పథకం భూమి తనఖా బ్యాంకుల వల్లగాని, షెడ్యూల్డు బ్యాంకుల ద్వారా గాని చేబట్టవచ్చు నని కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

కలెక్టరు దేవ గ్రామములోని పరిరక్షిత మంచినీటి పథకానికి సొమ్ము మంజూరు చేశారు. దేవ గ్రామంనుండి పెనుగొండ వెళ్ళే రహదారి నిర్మాణానికై జిల్లా పరిషత్తు నిధులనుంచి కేటాయింపు చేస్తున్నారు. సభలో సమితి తరపున ఉపాధ్యక్షుడు శ్రీ వడ్డి చినవెంకటస్వామి నాయుడు కలెక్టరు విశేషంగా సన్మానించారు. రైతు సంఘం తరపున శ్రీ వెక్కంటి వెంకట జనార్దనరావు దేవ గ్రామం సర్పంచ్ శ్రీ వెంకన్నబాబు తిరుపతి రాయుడు కలెక్టరుకు పుష్పమాలలు సమర్పించారు. (ప. వి.)

గ్రహబలం

30-3-69 ఆదివారం

చైత్ర శుక్ల ద్వాదశి, మఖ, శూలనామ యోగం మొదలైనవన్నీ మంచివికావు. సర్వ కార్యాలు — ప్రయాణాలు, పెట్టుబడులు విడుచుట మంచిది.

మేషం: మీరు ఎన్నో ఊహాగానాలు చేస్తారు, ఏదో సాధించాలనే తహతహ వుంటుంది. అప్పులు తప్పవు. ఆదాయం కూడివచ్చినట్లు భ్రమిస్తారు. విజ్ఞాన వేత్తలకు నూతన భావాలు.

వృషభం: మీ శాస్త్ర, విద్యా విజ్ఞాన ప్రతిభకు గౌరవాదరాలు లభిస్తాయి. దైవ పుణ్య కార్యాలు నెరవేరుతాయి. బంధు మిత్రులతో విందు వినోదాలు, సత్కారం క్షేమం.

మిథునం: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యవహారాలు విజయవంత మవుతాయి. శాస్త్రగోష్ఠి—బంధుమిత్ర సందర్శనం, సుఖ సౌఖ్య జీవనం, అధికార ఆదరణ.

కర్కాటకం: మీ ఓటిమాటలకు పరులతో కలహాలు రావచ్చును. వాక్పారుష్యం విడుచుట మంచిది. ఆకస్మిక అదృష్ట సూచనలున్నాయి. పసిగట్టి పడుచుకోండి.

సింహం: ఆర్థికంగా కలిసివచ్చే రోజు. వృష్టాన్న భోజనం అనుభవిస్తారు. మీ మాటల తీపిదనంతో పనులు సాధిస్తారు. కుటుంబ సౌఖ్యం. విలాస జీవనం.

కన్య: ప్రయాణాలు చేయవచ్చు. దైవ పుణ్యకార్యాలు కలిసివస్తాయి. బంధువులతో — మిత్రులతో విందు వినోదాలు, కోరికల తరంగాలలో తేలిపోతారు. హస్త వారికి అనుకూలత తక్కువ.

తుల: శుభ పుణ్య కార్యాలకై అధిక వ్యయ సూచన. ప్రతిపక్షులతో అభిప్రాయ భేదాలు — అంతఃకలహాలు, వృత్తి వ్యాపారాదులందు లాభసూచన. నిరంతర ధనకాంక్ష.

వృశ్చికం: అనుకూల మయిన రోజు. మీరు సాగించే వృత్తి వ్యాపారాలలో ధనాదాయ పరిస్థితులు ప్రోత్సాహకరంగా వుంటాయి. కాని ఖర్చులు కాచుకొని వుంటాయి. సంఘ గౌరవం, విద్యా వినోద గోష్ఠి, శుభమ్.

ధనస్సు: సాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అక్కడ మీ గౌరవం వృద్ధి అవుతుంది. ఆరోగ్యం సామాన్యమయినా ఆకస్మిక ఆర్థిక లాభసూచనలున్నాయి.

మకరం: మీ మాటలలో యుక్తి ప్రయుక్తులుపయోగిస్తారు. ఉద్యోగులయినా [illegible] వ్యయ ప్రయాసలున్నా గౌరవలోపం రాదు. కళత్ర ఆరోగ్య భంగం — చిరాకు.

కుంభం: ఏమి చేయాలనుకుంటున్నారు? ఏమి ఆలోచిస్తున్నారు? అవి మీకు తెలియవు. చేయాలనే ఆలోచిస్తారు. కాలం గడుస్తుంది. భోజన శయన సౌఖ్యాలకు లోపంరాదు.

మీనం: వృత్తిలో శ్రమాధిక్యత, సంఘములో గౌరవం. ఆరోగ్య లోపం పరులతో సఖ్యత, వెలుగు చీకట్లవంటి జీవితాగ్గాగా వుంటుంది. కొన్ని పనులు సాధిస్తారు.

లక్ష్మణ్ రాజీనామా

1 వ పేజీ తరువాయి

పార్లమెంటు సభ్యులు కూడా హాజరయ్యారు. రాష్ట్ర నాయకత్వంలో మార్పు కోరుతున్నారా అని ప్రశ్నించగా శ్రీ లక్ష్మణ్ బాపూజీ సమాధానం చెప్పలేదు.

ప్రాంతీయ ప్రతిపత్తి ఒకటే మార్గము

తెలంగాణాకు ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తి కల్పించడం ఒక్కటే రాష్ట్రంలో పరిస్థితి విషమించ కుండా నివారించడానికి మార్గమని శ్రీ కొండాలక్ష్మణ్ స్పష్టం చేశారు. కేంద్ర నాయకులతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలను ప్రస్తావించి, క్లిష్టమైన రాజకీయ సమస్యను నాలికతో వ్యవహరించే బదులు బాధ్యతనుండి తప్పుకొనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని శ్రీ బాపూజీ ఆరోపించారు.

తెలంగాణాకు ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తి పథకాన్ని వివరిస్తూ, ప్లానింగ్, అభివృద్ధి పథకాలు, బడ్జెట్ వ్యవహారాలపై ప్రాంతీయకమిటీకి పూర్తి అధికారాలు అవసరమని సూచించారు. సర్వీసులలో కూడా ప్రత్యేక విభాగం అవసరమని సూచించారు.

తన పథకం మూలసూత్రాన్ని ఆమోదిస్తే, వివరాలను తరువాత రూపొందించవచ్చునని అన్నారు. ప్రాంతీయ ప్రతిపత్తిని ఆమోదించడంవల్ల పరిస్థితి విషమించ కుండా నివారించడమేకాక తెలంగాణా ప్రజల కోర్కెలకు అనుగుణంగా ఉండగలదని అన్నారు.

నేను సూచించిన పథకం కాని, మరొకవిధాన్నికాని అంగీకరించని పక్షంలో రాష్ట్రంలో పరిస్థితి మరింత విషమిస్తుంది. "అనిహెచ్చరిక చేశారు బాపూజీ. రాజకీయ పరిష్కారం ఏ మాత్రం ఆలస్యం అయినప్పటికీ, చివరకు ప్రత్యేక తెలంగాణా నినాదానికి దారితీయగల ప్రమాదం కలదని అన్నారు.

పరిస్థితి తీవ్రతను గమనించి, వెంటనే తగు చర్య తీసికొనవలసిన బాధ్యత కేంద్ర నాయకులపై కలదని శ్రీ లక్ష్మణ్ బాపూజీ సూచించారు.

తెలంగాణా మంత్రులలో ఉన్నతాధికార సంఘం ఏర్పాటు గురించి ప్రస్తావించి కవిటిలోని మంత్రుల పట్ల తెలంగాణా ప్రజలకు విశ్వాసం లేనందున పరిస్థితి చక్క దిద్దడానికి ఇది ఏ మాత్రం ఉపయోగపడజాలదని పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతీయ ప్రతిపత్తిని కేంద్ర నాయకులు అంగీకరించని పక్షంలో, 'ప్రజా స్వామ్య వ్యతిరేక మార్గంలో' విప్లవానికి దారితీయగలదని, మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రాజీనామాపై ఒకటి రెండు రోజులలో నిర్ణయం

హైదరాబాద్, మార్చి 28: శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాజీనామాను ఆమోదించవలసిందని గవర్నర్‌కు ముఖ్యమంత్రి సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది. నిన్న సాయంత్రమే ముఖ్యమంత్రికి ఢిల్లీలో ఈ రాజీనామా పత్రం అందినది.

విలేఖరులు కలుసుకోగా ఒకటి రెండు రోజులలో రాజీనామాపై నిర్ణయం చేయగలమని ముఖ్యమంత్రి తెలియచేశారు. రాజీనామా నిన్ననే అందచేశారని, నేటి ఉదయం కూడా శ్రీ లక్ష్మణ్ బాపూజీ తనను కలుసుకొని అనేక పరిస్థితులపై చర్చించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తెలంగాణా ఉద్యమం బలపడే అవకాశం

(1 వ పేజీ తరువాయి)

గల నైతిక బాధ్యతలు గుర్తించకుండా కేవలం న్యాయశాస్త్ర నిబంధనలనే పాటించడం విచారకరమని ఒక శాస్త్రేతర శిరుడు వ్యాఖ్యానించారు.

భువనగిరి సర్పంచ్‌ల సమర్థన

హైదరాబాద్, మార్చి 28: భువనగిరి పంచాయతీ సమితికి చెందిన 14 మంది సర్పంచ్‌లు నేడొక ప్రకటనలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని తాము బలపరుస్తున్నట్లు స్పష్టంచేశారు. ప్రకటనపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు పి. నరసింహారెడ్డి, టి. రామానుజరావు, పి. చంగయ్య జి. రామకృష్ణారెడ్డి, జి. రామిరెడ్డి, రావి లక్ష్మీకాంతరెడ్డి, కె. జనార్ధనరెడ్డి, ఎ. రామచంద్రారెడ్డి, చక్కా నారాయణ, ఇ. వెంకటరెడ్డి, కె. నరసింహారెడ్డి మొదలైనవారు ఉన్నారు.

మెదక్ జిల్లాలో జోగిపేటలో నిన్న ప్రజాదక్ సమితి కన్వెన్షన్ జరిగింది. ప్రత్యేక తెలంగాణా కోరుతూ తీర్మానించారు. 25 న మెదక్‌లో పాక్షికంగా హర్తాళ్ జరిగింది. రెండు బస్సు రాళ్ళు రువ్వడంవల్ల బాగా నష్టపడినవి.

మార్చి 30న ఖమ్మంలో తెలంగాణా కన్వెన్షన్

ఖమ్మం, మార్చి 28: ఖమ్మంలో మార్చి 30 వ తేదీన ప్రత్యేక తెలంగాణా కన్వెన్షన్ జరగగలదని ప్రకటించారు. శ్రీ కాలిశెట్టి రామదాసు, కవిరాజమూర్తి కన్వెన్షన్ నిర్వహిస్తారు. మల్లికార్జున్, వెంకట రామారెడ్డి, పద్మనాభన్, మాజీ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి, కాళోజీ నారాయణరావు (ప్రఖ్యాత కవి) కన్వెన్షన్‌లో పాల్గొంటారు.

రాంగర్ రాజా రాజీనామా

బీహార్ మంత్రివర్గంనుండి

పాట్నా, మార్చి 28: జనతాపార్టీ నాయకుడు, రాంగర్ రాజా బహదూర్ శ్రీ కె. ఎస్. సింగ్ బీహారులో కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పడిన సంయుక్త మంత్రివర్గం నుండి తమసభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

పై విషయాన్ని నేటి సాయంత్రం పత్రికావిలేఖరులు సమావేశంలో వెల్లడిస్తూ రాంగర్ రాజా శ్రీ సింగ్ యింకా యిలా అన్నారు "నేను మంత్రివర్గంనుండి తప్పుకున్నా మా పార్టీ మంత్రిపదాన్ని బలపరుస్తూనే ఉంటుంది.

శ్రీ రాజా, ఆయన సోదరుడు డాక్టర్ వసంత్ నారాయణసింగ్ యిరువురు మార్చి 7 వ తేదీన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

పాక్ జలసంధి ఈత పోటీలు వైద్యనాథ్, గెలుపు

మద్రాసు, మార్చి 28: పాక్ జలసంధి ఈతపోటీలలో రైల్వేలకు చెందిన శ్రీ వైద్యనాథ రెండవసారి విజయం సాధించారు. ఈ పోటీలో నేడు చాలమంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ దగ్ధం

(1 వ పేజీ తరువాయి)

గాంధీ ఆస్పత్రిలో మరణించిన విద్యార్థి పేరు శ్రీ ప్రకాశ్ కుమార్, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ప్రమాదకర పరిస్థితిలో వున్న శ్రీ నర్సారెడ్డి కూడా అదే కళాశాలకు చెందినవాడు.

ఈ సంఘటనకొనే కోఠీ వద్ద ఒక సంచార పోస్టాఫీసుకు కూడా నిప్పు పెట్టారు.

కొందరు దుండగులు 'రాజరథ్' అనే ఈ పోస్టాఫీసుకు నిప్పు పెట్టినట్లు ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ డి. యస్. రామనుజం ప్రకటించారు.

అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను ఆర్పివేశారు. పోస్టాఫీసుకు తీవ్ర నష్టం కలిగింది.

సికింద్రాబాద్‌లో తెల్లవారు జామున ఒక గడ్డి బండికి కూడా నిప్పు పెట్టారు. గడ్డి అంతా దగ్ధం అయింది.

నగరంలో నేడు జరిగిన మూడు దహన కాండలసందర్భంగా ఇంతవరకెట్టి అరెస్టులు జరగలేదు.

సికింద్రాబాద్‌లోను, హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్ ప్రాంతంలో కూడా మరి రెండు చోట్ల దహన కాండ, హింసా దౌర్జన్యాలు చెలరేగినటు వార్తలు వచ్చాయి.

సౌత్ సెంట్రల్ రైల్వే అధికారుల ప్రకటన

జమై ఉస్మానియా రైల్వే స్టేషన్‌కు నిప్పు పెట్టిన సంఘటన గురించి సౌత్ సెంట్రల్ రైల్వే ఒకపత్రికా ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నది.

"సికిందరాబాద్ — కాచిగూడా మీటర్ గేజ్ మార్గంలో ఉన్న జమై ఉస్మానియా రైల్వే స్టేషన్‌లోకి నేటి తెల్లవారు జామున 30 మంది విద్యార్థులు ప్రవేశించారు. అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ గది అంతటా పెట్రోల్ చల్లి దానికి నిప్పుపెట్టారు.

ఒక విద్యార్థి లోపల చిక్కుపడిపోయి,మంటలలో గాయపడ్డాడు. రైల్వే అంబులెన్స్‌లో వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగినది.

స్టేషన్ ఆవరణంలోని బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్ టెలిఫోన్‌లు, ఆఫీసు ఫర్నిచర్, రికార్డులుతగుల బడిపోయాయి. రైల్వే రక్షక పోలీసులు, తర్వాత అగ్నిమాపకదళంవారు మంటలను ఆర్పివేశారు.

రైళ్ల రాకపోకలకు ఎటువంటి అంతరాయం వాటిల్లలేదు.

అధికార ప్రకటన

నేటి తెల్లవారుజామున జమై ఉస్మానియా స్టేషన్ మాస్టర్ కార్యాలయంపై దాడిజరిగిన సమయంలో దహనకాండలో ప్రకాశ్ కుమార్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఒళ్ళు కాలిమరణించినట్లు, ఇద్దరు గాయపడినట్లు అధికార వర్గాలవారు తెలిపారు. ఇద్దరిలో ఒకరు విద్యార్థి కారని వారు తెలిపారు.

15 మంది విద్యార్థులు స్టేషన్‌కు వెళ్ళి డ్యూటీలో ఉన్న అసిస్టెంట్ స్టేషన్ మాస్టరును బెదిరించి, త్రోసి, గదిలో పెట్రోలు చల్లి నిప్పు పెట్టారని వీరు తెలిపారు.

ఒక విద్యార్థి ప్లాట్‌ఫారం మీద పడుకొని వుండగా కనుగొన్నారు. అతని ఒంటిపై దుప్పటివుంది. మరొకతనుపారిపోవుయత్నిస్తుండగా పట్టుబడ్డారు. వారిద్దరినీ ఆస్పత్రిలో చేర్చగా ఒకరు మరణించారు.

విద్యార్థులు స్టేషన్‌కు వెళుతుండగా కొందరు సంఘ విద్రోహశక్తులు వారితో చేరివుండవచ్చునని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

న్యాయ విచారణకై విజ్ఞప్తి

మితవాద కమ్యూనిస్టు డాక్టర్ రాజ బహదూర్ గౌర్, శ్రీ ఎ. లక్ష్మీనారాయణ(జ.సం.) ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఒక విద్యార్థి మరణించి, మరొకరు ప్రమాద కర పరిస్థితిలో వున్న ఈ సంఘటనకు దారితీసిన పరిస్థితులపై న్యాయ విచారణ జరపాలని, రైల్వేస్టేషన్లకు రక్షణ కల్పించాలని కోరారు.

తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ వి. మదన్‌మోహన్‌కూడా ఈ దారుణసంఘటనపై సత్వర న్యాయ విచారణ జరపాలని కోరారు.

తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సంఘప్రతినిధి శ్రీ శ్రీధర్‌రెడ్డి ఆప్తులైన సన్నిహితుల దుర్మరణంపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ హింసాత్మక చర్యలకు దిగవద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ అలీషా ప్రధాన కార్యదర్శి శ్రీ సదానందంలు ఈ దుర్ఘటన [illegible] చేసిందన్నారు.

ఆర్. టి. సిబ్బంది రక్షణకు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 28: రోడ్డు రవాణాసంస్థ బస్సులు నడిపే డ్రైవర్లు, కండక్టర్లు, ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారులలో కొందరికి హింసాత్మక చర్యలకు గురి అయ్యే ప్రమాదం ఏర్పడిందని, ఈసిబ్బందికి తగు రక్షణ కల్పించకపోతే ఆసమ్మెట తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘకార్యదర్శి శ్రీ ముక్తార్ మొహిదీన్ నేడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

హింసాత్మక చర్యలవల్ల నేడు రాళ్ళు రువ్విన సంఘటనలలో ముగ్గురు డ్రైవర్లు గాయపడి, వారిని ఆస్పత్రిలో చేర్పవలసి వచ్చిందని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో నిషేధాజ్ఞలు పొడిగింపు

హైదరాబాదు, మార్చి 28: హైదరాబాదు నగరంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 5 వరకు పోలీస్ నిషేధాజ్ఞలు పొడిగిస్తూ పోలీసు కమీషనర్ టి. ఎస్. కళ్యాణరావు ఉత్తర్వు జారీచేశారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రారంభమయిన తరువాత జనవరి మధ్యలో ఈ నిషేధాజ్ఞలు జారీ అయ్యాయి.

లఘు పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు

హైదరాబాద్ సదస్సులో శ్రీ దేశ్‌ముఖ్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 28: విస్తరణ కార్యక్రమాలపై అమూల్యమైన కాలాన్ని, అపారమైన శక్తియుక్తులను వృథాచేయడానికి బదులుగా, యిప్పటికే పారిశ్రామికరంగంలో సాధించిన ప్రగతి విజయాలను మరింత వృద్ధి చేయడంపై శక్తిని కేంద్రీకరించవలసిందిగా మాజీ భారత ఆర్థికమంత్రి, హైదరాబాద్ భారత అంతర్జాతీయ కేంద్ర అధ్యక్షుడు అయిన డాక్టర్ సి.డి. దేశ్‌ముఖ్ ప్రణాళికా రచయితలకు, పరిపాలకులకు, లఘుపరిశ్రమ విభాగాలకు హితముపదేశించారు.

మిత్రరాజ్యసమితి అభివృద్ధి సంస్థ, భారత ప్రభుత్వం కలసి సంయుక్తంగా స్థానిక లఘు పరిశ్రమ విస్తరణ శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన సదస్సు ముగింపు సమావేశంలో నేటి పరిశ్రమ విస్తరణ శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన సదస్సు ముగింపు సమావేశంలో నేటి ఉదయం ప్రసంగిస్తూ యింకా యిలాఅన్నారు.

"మిత్రరాజ్య సమితి సభ్య దేశ ప్రతినిధులెల్లరూ ఏకత్ర సమావేశమై ఒకరి అనుభవాలను మరొకరు తెలుసుకుంటూ వివేకంతో తమ దేశాలలో పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు వలసిన పథకాలను తయారు చేయడమేయీ తరగతుల లక్ష్యం. ఇంతకు మినహాయింపుగా కార్యకలాపాలలో విశేషించి అంతర్జాతీయ తలంటూ ఏదీ లేదు. అయితే ప్రపంచంలో అన్నివర్ధమాన దేశాలలో ఏదో ఒక రకమైన పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలకు ఆధారమున్నది. భారీ పరిశ్రమలు, లఘు పరిశ్రమలు రెండూ కూడా వీనిలో చేర్చబడినవి.

"ప్రస్తుతం మనకు భారీ పరిశ్రమల ప్రమేయం లేదు. ప్రభుత్వ ప్రైవేటు రంగముల వ్యాప్తి పరిమితి వివరణ కూడ మనకనవసరం. లఘుపరిశ్రమలే నేటి చర్చావిషయం.

"యూరప్, ఆసియా ఖండాలలోని కొన్ని దేశాలలో విద్యార్థులు వ్యాపార కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు. తద్వారా ఆవిటి విద్యార్థులు ఉన్నత విద్యా యోగ్యతల సంపాదనకు ఎగ్రబాకుతున్నారు. ఈ విషయంలో వర్ధమాన దేశాలు ఆదేశాలను ఆదర్శంగా పెట్టుకొనడం మంచిదని నేను భావిస్తున్నాను. మన దేశంలోని అధికారులు కూడ విద్యార్థులలో అట్టి కార్యక్రమాల యెడ శ్రద్ధాశక్తులు పెంపొందడానికి దోహదం చేయగలరని విశ్వసిస్తున్నాను. నేను పై అభిప్రాయాన్ని దృష్టిలోవుంచుకునే విశ్వవిద్యాలయ పరిసరాలలో పారిశ్రామిక సంస్థలను నెలకొల్పవలసిందిగా నేను సూచిస్తూ వచ్చాను. కాని యీనా సూచనను ఎవరూ పట్టించు కొనలేదు. నేను చెప్ప దలచుకున్నదల్లా ఒక్కటే. పారిశ్రామికాభివృద్ధి అనేది పెక్కు అంశాలపై ఆధార పడి ఉన్నది. ఈ అంశాలన్నీ ప్రభుత్వ అధికారుల చెప్పు చేతల్లో ఉండేవికావు. అదికాక తెలిసీ, తెలియనికారణసామగ్రి యెంతో ఉంటుంది. ఆ వివరాల జోలికి నేనిపుడుపోదలచుకోలేదు.

"హేతువాద మూలసూత్రాలను కాదని రాజకీయ ప్రయోజనములకు ఆశించి, భారీ పరిశ్రమలను స్థలాలను ఎన్నిక చేయడం ప్రాంతీయఅసమానతలను, తదనుబంధి ప్రదర్శనలకు, కల్లోలాలకు, అల్లర్లకు మూలకారణమని కూడ మనం గుర్తుంచుకోవాలి. ఏదో ఒకటి చేసినట్లు కనుపించాలనే తొందరలో అనువుకాని చోట్ల భారీ యెత్తున పారిశ్రామికకేంద్రాలను నెలకొల్పడం జరిగింది. మన దేశంలో పెక్కు కారణాలవల్ల మన దేశంలో భారీ పరిశ్రమలు చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించ లేదు. అధికార యంత్రాంగం కొన్ని పరిశ్రమల నిర్వహణకు వలసిన శక్తి సామర్థ్యాలు కలది కాకపోవడమే యీ వైఫల్యానికి కారణం.

"ఈ సందర్భంగా మన దేశం నుండి నేర్చుకొనవలసిన గుణపాఠాలు చాలా ఉన్నవి. ఒక్క రోజులోనేపిడారిని పంట చేసుగా మారుద్దామను అడియాసతో మనం లోటు దారీ ఆర్థిక విధానానికి తల ఒగ్గవలసి వచ్చింది. దీనికి తోడు అనావృష్టి ముప్పుగు పీడలు అగ్నికి ఆజ్యం పోసినట్లైనవి. తత్ఫలితంగా ద్రవ్యోల్బణ విషసర్పం పడగ విప్ప సాగింది. ఈ ప్రమాదాన్ని నివారించడానికి రూపాయి విలువ తగ్గించాము. అది పారిశ్రామికోత్పత్తి మందగింపుదారి తీసింది. కాని వ్యవసాయ రంగంలో సాధించిన మహావిప్లవ ఫలితంగా పరిస్థితులు క్రమేణ సానుకూలపడుచున్నవి. మన ఆర్థిక వ్యవస్థ పుంజుకొని తీరుతుంది.

"లఘు పరిశ్రమల రంగంలో మన స్థితిగతులు సంతృప్తి కరంగా ఉన్నవి. ముందుముందు పారిశ్రామికోత్పత్తులలోఎక్కువ భాగాన్ని లఘు పరిశ్రమలే సాధించగలవు. లఘుపరిశ్రమల మన దేశంలో చాలా ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నది"

శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్, డైరెక్టరు శ్రీ పి. డి. మల్లవేకర్ సదస్యులకు స్వాగతం చెప్పారు.

సుప్రీం కోర్టు తీర్పు

(1 వ పేజీ తరువాయి)

న్యాయమూర్తులు జె. సి. షా, వి. రామస్వామి, జి. కె. మిత్తర్, ఎ. ఎన్. గ్రోవర్ పిటిషన్‌ను విచారించారు.

ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో ఈ కేసుకు సంబంధించిన రెండు అంశాలను ప్రస్తావించారు. (1) రాజ్యాంగం 16(3) నిబంధన క్రింద ఉద్యోగాలకు నివాసార్హత లను నిర్ణయిస్తూనే ఒక రాష్ట్రంలోని ప్రాంతంలో నివాసార్హత నిబంధనలను అమలు జరపడానికి పార్లమెంటుకు అధికారముగలదా అన్న అంశాన్ని, (2) నివాసార్హత నిబంధనలను రూపొందించే అధికారాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పార్లమెంటుకు అప్పగించడం ఎంతవరకు సబబు అన్న అంశం పరిశీలించదగినవని పేర్కొన్నారు.

రాజ్యాంగంలో ఉదహరించిన నివాసార్హత నిబంధనలు ఒక రాష్ట్రానికిపూర్తిగా వర్తించవలసి ఉన్నదనిరాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకంగా వర్తింపచేయడానికి వీలు లేదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. నివాసార్హత నిబంధనలను కొన్ని జిల్లాలకు,తాలూకాలకు,పట్టణాలకు,గ్రామాలకు వర్తింపచేయాలన్నది రాజ్యాంగ నిర్మాతల లక్ష్యంకాదని న్యాయమూర్తి వివరించారు.

ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి వ్యాఖ్య

హైదరాబాద్, మార్చి 28: జనవరి 19 వ తేదీ అఖిలపక్ష ఒప్పందం ప్రాతిపదికపై రూపొందించబడిన ప్రభుత్వ ఉత్తర్వులు తప్పక అమలుకాగలవని కొండంత ఆశలు పెంచుకుని ఉన్న ఉద్యోగులకు తీవ్రమైన ఆశాభంగం కలిగిందనీ, తెలంగాణా ప్రాంతీయుల పరిస్థితి చాలా యిరుకున పడ్డదనీ, సుప్రీంకోర్టు తీర్పువల్ల కథ అంతా తారుమారై అడ్డంతిరిగిందనీ, కాళ్ళక్రింది భూమి ఒక్కసారిగా విచ్చిపోయినట్లైనదనీ రాష్ట్ర ఉపాధ్యాయసంఘ జనరల్ సెక్రటరీ శ్రీ పి. రామబ్రహ్మం సుప్రీంకోర్టు తీర్పుపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

యు. పి. లో ముస్లిం వర్గాల మధ్య ఘర్షణలో 11 మంది సజీవదహనం

సీతాపూర్ (ఉత్తరప్రదేశ్), మార్చి 28: సీతాపూర్ జిల్లాలోని చిర్వారా గ్రామంలో నిన్న ఒకవర్గంవారు ప్రత్యర్థి వర్గంవారు తల దాచుకున్న ఒక గుడిసెకు నిప్పుపెట్టిన ఫలితంగా నలుగురు స్త్రీలు, ఇద్దరు పిల్లలతో సహా 11 మంది సజీవంగా దహనమయ్యారు.

నేడిక్కడికి చేరిన అధికార వార్తలబట్టి ఈ వర్గం వారిపై, కొంతకాలంగా శత్రుత్వం వున్న ప్రత్యర్థివర్గం దాడిచేసింది. ఈ ఉభయవర్గాలవారు కూడా ముస్లిములే.

ప్రత్యర్థుల సంఖ్య ఎక్కువగా వుండడం గమనించి వీరు ఒకపూరింటి తలదాచుకున్నారు. కాని ప్రత్యర్థివర్గం వచ్చి ఆ ఇంటికి బయట తాళంవేసి, నిప్పుపెట్టినట్లు తెలుస్తున్నది.

వెంటనే అగ్నిజ్వాలలు చుట్టుముట్టినవి. పూరింటిలో వున్నవారు భయ విహ్వలులై సహాయంకోసం కేకలు వేశారు. కాని ఇరుగు పొరుగువారు ఎట్టి సహాయం చేసే వీలు లేకుండా దాడిచేసినవారు ఆటకాయించారు.

అగ్నిజ్వాలలకు ఆ గుడిసే పూర్తిగా దగ్ధం అయ్యేవరకు కూడా దాడిచేసినవారు ఆప్రాంతం చుట్టూ ఎవరూ సహాయం చేసే వీలులేకుండా కాపలా నిల్చున్నారట.

ఈ సందర్భంగా పోలీసులు నేడు 36 మందిని అరెస్టుచేశారు. పోలీసు బృందంతో తాసిల్దారులు ఆదారుణ సంఘటనజరిగిన చోటుకు గతరాత్రి వెళ్ళి విచారణ జరిపారు.

రష్యా సరిహద్దుపై ఇప్పటికీ చైనీస్ దాడులు

మాస్కో, మార్చి 28: ఉస్సూరీ నదిలోని దమాన్‌స్కీ దీవిపై చైనీస్ సైనికులు,మోర్టార్లతో, మరతుపాకులతో నేటికీ దాడులు కొనసాగిస్తున్నట్లు 'ప్రావ్దా' పత్రిక నేడు పేర్కొన్నది.

విశాఖ ఏజెన్సీ ప్రాంతాలలో ఉగ్రవాదులపై గాలింపు చర్యలు

విశాఖపట్టణం, మార్చి 28: విశాఖపట్టణం జిల్లాలోని ఎనిమిది గిరిజన ఏజెన్సీ సమితి ప్రాంతాలలో ఉగ్రవాదుల కార్యకలాపాలను అరికట్టే నిమిత్తం పోలీసు దళాలు గాలింపు చర్యలు సాగిస్తున్నవని పోలీసు సూపరింటెండెంటు శర్మన్ విలేఖరులకు తెలియచేశారు.

ఇటీవల గుంటూరునుండి మావోసాహిత్యంతో వచ్చిన ఇద్దరు విద్యార్థులను పోలీసులు నిర్బంధించారు. పెదబైలు సమితి ప్రాంతంలో వీరిని అరెస్టుచేసి, మేజిస్ట్రేటు ముందు హాజరు పరచగా రిమాండులో ఉంచారు. అరెస్టు వారంటు ఉన్న శ్రీ శంకర సదాశివరావు అనే వ్యక్తిని పోలీసులు కొద్దిరోజులక్రితం నిర్బంధించారు.

గిరిజనులకు తమ దౌర్జన్య కార్యకలాపాల వైపు ఆకర్షించడానికి ఉగ్రవాదులు అక్కడక్కడ ప్రచారం సాగిస్తున్నారని శ్రీ శర్మన్ తెలియచేశారు.

పెదబైలు పంచాయితీ సమితి అధ్యక్షుడు ఒక ప్రకటనలో ఇటీవల కొందరు తమ గిరిజన ప్రాంతానికి బయటివారు వచ్చినట్లు తెలియచేశారు. కాని సకాలంలో పోలీసులు తగిన చర్య తీసికొని ఉగ్రవాదులు లేకుండా చేయగలిగారని ఆయన అన్నారు.

ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమాన్ని శ్రీ శర్మన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌కు త్వరలో సమగ్రరాష్ట్ర ప్రతిపత్తి?

లోక్‌సభలో మంత్రి శ్రీ వి. సి. శుక్లా సూచన

న్యూఢిల్లీ, మార్చి 28: తమ ప్రాంతానికి సమగ్ర రాష్ట్ర ప్రతిపత్తి కావాలని హిమాచల్ ప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వము చేయుచున్న అభ్యర్థన రెండు, మూడు నెలలో కూలంకషంగా పునఃపరిశీలించబడగలదని దేశీయాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోకసభలో కాంగ్రెసు సభ్యుడు యీ మేరకు తెచ్చిన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వెల్లడించారు.

హిమాచల్ ప్రదేశ్ ఆర్థికంగా తన కాళ్ళపై తాను నిలబడగలదని విశ్వసించవలసిందిగా యీ కేంద్ర పరిపాలిత ప్రాంత ముఖ్యమంత్రి పార్లమెంటు సభ్యులు త్వరలో కోరబోగలరని, ఆ అంశం అసందిగ్ధంగా నిర్ధారించబడినదొకల హిమాచల్ ప్రదేశ్‌కు సమగ్ర రాష్ట్ర ప్రతిపత్తిని ప్రసాదించడంలో కేంద్రం ఒక్కరోజైనా ఆలస్యం చేయదని కూడ మంత్రి శ్రీ శుక్లా మాట యిచ్చారు.

ఈ చర్చలో పాల్గొన్న సభ్యు లెల్లరూ కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు, ఏకగ్రీవంగ ఈతీర్మానాన్ని బలపరిచారు. శ్రీ శుక్లా ఇచ్చిన హామీ దృష్ట్యా ప్రతిపాదకుడు శ్రీ వి. సి. మహాజన్ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

బర్మా విశ్రాంతి కేంద్రానికి శ్రీమతి ఇందిరాగాంధి రాక

యున్నసాగి,(బర్మా), మార్చి 28: ప్రస్తుతం బర్మాలో పర్యటిస్తున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు అరకన్ కోస్తాలో ఈ విశ్రాంతి కేంద్రానికి వచ్చారు.

బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్, ఆయన సతీ కూడా శ్రీమతి గాంధితో ఇక్కడకు వచ్చారు.

నేటి ఉదయం శ్రీమతి గాంధి రంగూన్‌లో వృత్తవీరుల సమాధిని సందర్శించారు.

శ్రీమతి గాంధి రేపు విమానంలో రంగూన్ వెళ్ళి జనరల్ నెవిన్‌కు విందు ఇస్తారు.

మూడు రోజుల బర్మా పర్యటనానంతరం శ్రీమతి గాంధి మార్చి 30 న స్వదేశానికి తిరిగి వెళతారు.

ముఖ్యమంత్రి హామీ

(1 వ పేజీ తరువాయి)

వంతా తెలంగాణాకే ఖర్చుచేస్తాము అన్నారు" అని అన్నారు.

"తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో కేంద్రం కూడా ఆందోళన చెంది, ప్రమేయం పెట్టుకొనవలసిరావడం మంచి విషయం. నా హయాంకంటే అది ఎంతో విలువైనది" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ఒక విలేఖరి "తెలంగాణా సమస్యల పరిష్కారానికి ప్రధాని ప్రకటనలో ఎట్టి నిర్మాణాత్మక చర్యలు లేవని తెలంగాణా నాయకులు అంటున్నారు" అనగా —

ముఖ్యమంత్రి "నిర్మాణాత్మకచర్యలేమిటి? వెనుకబడిన ప్రాంతాలకు తోడ్పడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత" అన్నారు.

ప్రభుత్వ సర్వీసుల విషయంలో విధానం అంతా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టానికి లోబడి వుంది. చట్టానికి సంబంధించిన విషయాలలో పూర్తిగా తెలుసుకొనకుండా తానేమీ చెప్పజాలనని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి హైదరాబాదుకు ఎందుకు వస్తున్నారన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ "సర్వీసు విషయాలను చూడడానికి భారత ప్రభుత్వ సీనియర్ అధికారిని పంపవలసిందని కోరాము. అందుకు కేంద్రం, హోంశాఖ కార్యదర్శిని పంపుతున్నది" అని చెప్పారు.

"ఏదైనా ఒక సందర్భంలో అనుమానాలుంటే అది న్యాయబద్ధమైనది అయినా కాకున్నా దాన్ని తొలగించడం మంచిది. న్యాయం చేకూర్చడం అసలు ప్రధానోద్దేశం" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మంత్రులను దిగ్బంధం చేయగలమని ఇటీవల తెలంగాణా యన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఆమోస్ చేసిన ప్రకటనపై ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ "ఆయన ప్రసంగం ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలను ఉల్లంఘించేదిగా వుంది" అన్నారు.

తెలంగాణా యన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు ప్రభుత్వోద్యోగి అయినప్పుడు మంత్రులను బెదిరించే రాజకీయ ప్రసంగాలు చేయడానికి ఆయనకు ఎందుకు అనుమతించారు అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి "ఆ ప్రసంగం అధికార పూర్వకంగా మాకు వచ్చిందా? అతర్వాత తామలా అనలేదని వారు అంటారని తెలుసుగదా." అని ఎదురు ప్రశ్న వేశారు.

టర్కీలో భూకంపం

ఇస్తాంబుల్, మార్చి 28: గతరాత్రి పశ్చిమ టర్కీలో భూకంపం ఫలితంగా 37 మంది మరణించారని, వేలాది ఇళ్ళు కూలిపోయినవని తెలియవచ్చింది.



మీ పంప్ సెట్‌కు కావలసినంత రక్షణ లభిస్తోందా?

లేకపోతే మోటారు కాలిపోవచ్చును. తరువాత దానిని రీవైండ్ చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అంతే కాక, మీ పొలములో నీటి సరఫరా ఆగిపోతుంది. ఒక నమ్మకమైన స్టార్టర్ కొనుటయే మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ యిచ్చుటకు మంచి మార్గము. అందుకు ఒక ఎల్ టి.-ఎల్ కె స్టార్టర్ కొనండి. ఇది తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 రకములో మరియు స్టార్-డెల్టా రకములో లభిస్తుంది.

ఓవర్‌లోడింగ్ జరిగినా, లేక కరెంట్ యొక్క వోల్టేజ్ తగ్గినా, యీ స్టార్టర్లు వెంటనే ట్రిప్ ఆయి కరెంటును ఆపి మోటారు కాలిపోకుండా రక్షణ యిచ్చునని మీరు నిశ్చయంగా నమ్మవచ్చును. కనుక, ఎల్ టి.-ఎల్ కె స్టార్టర్‌తో మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ ఇవ్వండి. తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె 1 స్టార్టర్లు 7.5 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్‌కె 1 స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్ వి 1 స్టార్-డెల్టా స్టార్టర్లు 7.5 హెచ్. పి. వరకు గల మోటార్లకు సరిపోయేవి ఉన్నాయి.



L&T స్విచ్‌గియర్ డివిజన్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఒ. బాక్స్ 278, బొంబాయి 1 • పి. ఒ. బాక్స్ 619, కలకత్తా 16
పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాసు 2 • పి. ఒ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ 1

అధికారం పొందిన స్టాకిస్టులు :
విజయవాడ : శేఖర్ అండ్ రావు. సికింద్రాబాద్ మరియు విశాఖపట్టణం: యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్.
అనంతపూర్ : శ్రీరామా మోటార్ అండ్ జనరల్ స్టోర్సు.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

60 రోజులు—కాశీ—బదరీ—కేదారినాద్—కాశ్మీరు—నేపాల్—పంచద్వారకలతోసహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్రకు 27—4—69 తేదీ నెల్లూరు నుండి స్పెషల్ సి.టి.టి. టూరిస్టు క్యారేజీలున్నూ, జనతా క్యారేజీలున్నూ బయలుదేరును.

3వ తరగతి టిక్కెట్టు, బదరీ, కాశ్మీరుకు బస్సు చార్జీలు, భోజనము, కాఫీ, ఫలహారములతో సహా } రు. 750/—

సీటు 1 కి రు. 100/— లు అడ్వాన్సు పంపిన, సీట్లు రిజర్వు చేయబడును.

వివరములకు : కె. కన్నయ్య,
శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్ సర్వీసు,
దాడివారి వీధి, నెల్లూరు.
బ్రాంచి ఆఫీసు: పి. గోపాలకృష్ణన్, 38, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

SWASTIK

సక్రమంగా బ్రష్‌తో తోముకుంటే ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పళ్లచిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

చిగుళ్ల బాధలను దంతక్షయమును. నిలుపుటలో ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు సాధించిన అద్భుతమైన ఫలితాలను, చిన్నా పెద్దా అనేభేదంలేకుండా అయాచితంగా చేసిన ప్రశంస లెలావున్నాయో చదవండి. ఈ ప్రశంసా పత్రాలను జెఫ్రీ మానర్స్ అండ్ కంపెనీ వారి యే కార్యాలయములోనైనా చూడవచ్చును.

"నేను పళ్ళజబ్బులతో బాధపడుతుండే వాడిని అప్పుడు ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడి చూశాను...ఇప్పుడు అటువంటి జబ్బులేమీ లేవు. మాయింట 20 నుండి 25 మంది వరకు అప్పుడు ఫోర్‌హాన్స్ ఉపయోగిస్తున్నారు. మా ఇంట్లో ఇప్పుడు ఫోర్‌హాన్స్ తప్ప వేరే మాట వినబడదు."
— ఉదయశంకర్ తివారీ, పాట్నా

"శాస్త్రీయంగా నిర్మింపబడిన మీ ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు నేను గత పది సంవత్సరాల నుండి ఉపయోగిస్తున్నాను; నా చిగుళ్ళ బాధలన్నీ టని పోగొట్టింది. ఇప్పుడు మా ఇంట్లోని వారంతా క్రమంగా ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టుతోనే బ్రష్ చేస్తారు."
— ఎస్.ఎమ్. లాల్, న్యూ ఢిల్లీ

సరియైన పంటి జాగ్రత్తకోసం ప్రతిరాత్రి, ప్రొద్దుటా ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హాన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్‌నూ వాడండి...మరియు మీ దంత వైద్యుని వద్దకు నియమానుసారము వెళ్లండి.



ఉచితము! 'పళ్ళు చిగుళ్ళను గురించి తీసుకోవలసిన శ్రద్ధ' అనే రంగుల చిన్న పుస్తకం, ఇంగ్లీషు తెలుగు భాషల్లో లభిస్తున్న యీ చిన్న పుస్తకము కావలసినయెడల యీ కూపన్ ను 15 పైసల తపాలా బిళ్లతోపాటు (తపాలా ఖర్చుల నిమిత్తం) మానర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం 10031 బొంబాయి.1కి పంపండి.

పేరు ____ వయస్సు ____
చిరునామా ____
భాష ____ "Z 4"

ఫోర్‌హాన్స్ ఒక దంతవైద్యునిచే నిర్మింపబడిన టూత్ పేస్టు

65F-182 TL

తాజా శుభవార్త!

ఆంధ్రప్రదేశ్‌నందున్నూ, భారతదేశమునందున్నూ, ప్రప్రథమముగా మిక్కిలి మన్నిక గలదియూ, త్వరగా త్రుప్పు నిరోధించునది, అల్యూమినైజుడ్ అయిరన్ వైర్ తయారుచేయుచున్నామని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము. మరియు అల్యూమినైజుడు అయిరన్ వైర్‌తో ముండ్లతీగె (Barbed wire) కూడా తయారుచేయుచున్నాము. గేల్వనైజుడ్ వైర్ కన్న యెక్కువ కాలము త్రుప్పును నిరోధించును. (Under licence from NRDC, New Delhi, using patents developed by N.M.L., Jamshedpur) వివరములకు సంప్రదించండి:

Tel: Add: ALUMNISING. Phone: 31.

వెంకటదుర్గా అల్యూమినైజింగ్ వర్క్సు,
నందిగామ పి. ఓ., కృష్ణాజిల్లా, ఆంధ్ర.

కొమరగిరిపట్నం పంచాయతి టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా కొమరగిరిపట్నం పంచాయతికి 1969—70 సం:మునకు ఈ పంచాయతికి చెందిన కస్పేర్వేస్పి ఎద్దునకు బందెల దొడ్డిలోని పశువులకు షెడ్యూలు దాఖలా మేత దినుసులు సప్లయి చేయుటకు ఈ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 5—4—1969 తేదీ శనివారము మధ్యాహ్నం 4—00 గంటల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంకాలము 4—30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షములో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. షెడ్యూలు దాఖలా రేట్లు టెండరులో విడివిడిగా గుర్తించవలెను. ఇతర వివరములు, షరతులు పంచాయతీ కార్యాలయము పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర.నెం.	వివరం	గుర్తించవలసిన రేటు	ధరావత్తు
1.	ఉలవలు	1 కిలో గ్రాము 1కి	20—00
2.	పిట్టు	1 కుంచము 1కి	10—00
3.	తవుడు	1 కుంచము 1కి	5—00
4.	తెలగపిండి	1 కిలో గ్రాము 1కి	10—00
5.	ఎండుగడ్డి	1 బండి 1కి	30—00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

సినిమా థియేటర్ కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో లీజుకు సినిమా థియేటర్ కావలెను. దయచేసి క్రింది చిరునామాకు వ్రాయండి.

ప్రేమలత ఎంటర్‌ప్రైజెస్
విజయవాడ—2.

ప్రకటన

నాచే 25—9—68 న శీలంశెట్టి సూర్యనారాయణగార్కి ఇవ్వబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని 2—12—68 న రద్దు చేసినాను. అప్పటినుండి ఆయనగారు నాతరపున చేసిన వ్యవహారము లేమియు చెల్లుబడికానేరవని ఎల్లరకు తెలియపరచుచున్నాను.

పుల్లి వెంకట సుబ్బారావు నాయుడు,
నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా.

WANTED

వేలంది జీతములిచ్చే—రేడియో మెకానిక్స్ టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములకు అర్హతపొందుటకై — వివరాలకు 50 పైసలు పంపండి.

I.T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2.

EDUCATIONAL

అసిస్టెంటు స్టేషన్‌మాష్టర్లుగను, సిగ్నలర్లుగను, టెలిగ్రాఫిస్టులు గను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు ఇవ్వబడును. ఉచిత వివరములకు విద్యార్హతలు తెలుపుము.

N.T.T. COLLEGE (Recognised), Suryaraopet, Vijayawada-2.

మెషినరి

మోడి మిషిన్లు—వివిధ స్కీముల క్రింద ప్రారంభ చెల్లింపులేకుండ—ఏడు సంవత్సరముల కాలమునకు, నెలసరి, మూడు నెలలకొకసారి, అర్ధసం. వారీ సులభ వాయిదాలమీద—ఆస్తి హామీలేకుండ—బ్యాంకు రేటు వడ్డీమీద—స్వంతహామీలేకుండ—వడ్డీ లేకుండ, మీరు ఆర్జిస్తూ చెల్లించేట్లు—బోర్డు రుమీదమెషిన్లు లేతులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రిల్లింగ్ గ్రైండర్స్, ప్రింటింగు, కటింగ్ బాండ్‌సా, ప్రెష్షుమైనవి చౌకలో, పొందండి. ఏండ్ల పరంతం దక్షిణంలో పేరొంది మెషిన్లు పనిచేస్తున్నవి. అయిదు సంవత్సరములుగ్యారంటీ. ఉచిత ప్రదర్శనం. వెంటనే డెలివరీ

MODIAGENCY, 28/A/1, Post Office Street, Madras-1.

కావలెను

గుడివాడ జగన్నాథపురములో వేంచేసివున్న శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి వారిఆలయమునకు మూడు విమానములు పాంచరాత్రాగమ శైలిలో అందముగా కట్టగల అనుభవమున్న శిల్పులు కావలెను. కాంట్రాక్టుగా కాని, నిత్య జీత భత్యములోగాని కోరుచు ఈ క్రింది కొలతల ప్రకారము దేవాలయ కార్యదర్శిగార్కి కొటేషను 20—4—1969 తేదీలోపుగా పంపవలెను. నచ్చినవారిని మాట్లాడుటకు పిలిపించిన యెడల తమ స్వంతఖర్చుల మీద రావలెను.

ఒక్కొక్క విమానము ఎత్తు : 18 అ. 6½'' అం.
ధ్వజము ఎత్తు : 28 అ 6½''
గరుడాలయము ఎత్తు 9'.

(సం) మోటూరి వెంకటేశ్వరరావు,
బి. ఏ. బి. ఎల్., అధ్యక్షుడు.

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) for special & departmental tests: Summaries & previous years questions/answers available. Prospectus free: Apply to: Account Test Institute, Egmore, Madras-8.

కనపడుటలేదు

బహుమతి రూ. 2,000

నా కుమార్తె 2½ సంవత్సరములు వయస్సు. చామనచాయ. పలుపురంగు, తెల్లజార్జెటు పువ్వువేసిన గౌను ధరించియుండెను. 27—6—67వ తారీకు మంగళవారము మధ్యాహ్నము తిరుపతి దేవస్థానము ధర్మసత్రము నుండి కనిపించకపోయినది. కావున పై చెప్పిన వాయిగల ఆడబిడ్డ ఎవరికైన కనిపిస్తే లేక ఎవరివద్దనైనా వుండే విషయము తెలిసినవారు క్రింద ఇవ్వబడిన అడ్రసుకు వెంటనే తెలియపరిచే వారికి రు2000 బహుమతి ఇవ్వబడును.

మేము ఈ విషయమును మునుపే ఆంధ్రప్రభ పత్రికయందు ఒక ప్రకటన చేసియున్నాము.

నోట్:— పై చెప్పబడిన బిడ్డ ఎవరికైన వుండే చోటు తెలిస్తే, ఆ బిడ్డ ఎక్కడ ఎప్పుడు కనిపించినది అనే విషయము పూర్తి వివరములు మాకు తెలియపరచవలయును.

ఎస్.ఎస్. సుబ్బయ్యనాయుడు,
రాజులగుడి గ్రామం.
సేతుబండపొన్ను, గుడియాత్తం తాలూకా.
నార్తుఆర్కాటు జిల్లా.

టెండరు నోటీసు

దమ్మెన్ను గ్రామ పంచాయతి

తణుకు తాలూకా దమ్మెన్ను గ్రామ పంచాయతీ యేరియాలో రోడ్డు పనులు చేయుటకున్ను, చెరువు త్రవ్వటకున్ను ఎస్టిమేట్లు మొత్తం రు. 19,800— లకు సీలు టెండర్లు ఈ పంచాయతి రిజిస్టర్డు కంట్రాక్టరు వద్దనుండి ది. 4—4—69 తేదీ మధ్యాహ్నము గం. 3—00 ల వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు టెండరుదార్ల సమక్షమున అదే రోజు గం. 4—30 లకు తెరువబడును. టెండరు డిపాజిట్టు 100 కి 5 రూ. చొప్పున కట్టి దాఖలు చేయవలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

(సం). ముళ్ళపూడి కృష్ణమూర్తి,
సర్పంచ్,

గుడివాడ మునిసిపాలిటి

గుడివాడ మునిసిపాలిటీకి 1969—70 సంవత్సరమునకు ఈ దిగువ చూపిన ఆయిల్సు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు ది. 5—4—69 వ తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు మున్సిపల్ సెక్రటరీగారిచే స్వీకరించబడును.

1. పెట్రోలు అండ్ డీసెల్ ఆయిలు
   చెల్లించవలసిన డిపాజిట్టు : రూ. 100
2. కొబ్బరినూనె
   చెల్లించవలసిన డిపాజిట్టు : రూ. 200
3. యాంటి మస్కిటో లార్వి సిడల్ ఆయిల్ (ఇండియన్ ఆయిల్ కంపెనీ వారిది మాత్రమే)
   చెల్లించవలసిన డిపాజిట్టు : రు. 200

ఒక్కొక్క ఆయిటముకు వేరు వేరుగా టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారము, ఇతర షరతులు ఒక్కొక్కటికి రు.2 లు చొప్పున మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. సదరు టెండర్లు ఆ రోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

(సం) కె. హనుమంతరావు, బి. ఏ. బి. ఎల్.
మున్సిపల్ సెక్రటరీ.

సూయజ్ కాల్వ నగరాలపై దాడి జరిగితే ఇజ్రేలీ ప్రజలపైనే అగ్నివర్షం

—ప్రెసిడెంట్ నాసర్ హెచ్చరిక

కయిరో, మార్చి 28: సూయజ్ కాలువ నగరాలపై ఇజ్రేల్ తన దాడులను కొనసాగించే పక్షంలో ఈజిప్టు ఇజ్రేలీ పౌరులపైనే దెబ్బతీయవచ్చునని ప్రెసిడెంట్ నాసర్ నిన్న రాత్రి హెచ్చరించారు.

అరబ్ సోషలిస్టు యూనియన్ రెండవ జాతీయ మహాసభను ప్రారంభిస్తూ, ఇజ్రేలీ పౌరులపైనే దాడులు జరిపించడానికి తమకు అనుమతించవలసినదిగా సేనాపులు కోరినపుడు తాను నిరాకరిస్తూ వచ్చాననీ అయితే యిది జరగక తప్పని సమయం ఆసన్నమవుతున్నదనీ శ్రీ నాసర్ అన్నారు.

సైనిక పరిస్థితి మహా ప్రమాద గర్భితమై వున్నదనీ, పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారానికి రాజకీయంగా జరిగే కృషి కీలకమైన మట్టంలో వున్నదనీ ఆయన అన్నారు.

న్యూయార్కులో సమావేశం కానున్న అగ్రరాజ్యాలను ఉద్దేశించి "శాంతిని విధించరాదు. పశ్చిమ ఆసియాలోనే అక్కడే నిర్ణయం కావలసి వున్నది" అని హెచ్చరించారు.

యుద్ధానికి సైన్యం సర్వసన్నాహయుత్తమై వున్నదని నొక్కి చెబుతూ ఈజిప్షియనులను వోర్పు వహించవలసిందని కోరారు.

"యుద్ధం తగిన సమయం వచ్చినపుడే జరగాలి. ఒక్క రోజు ముందుగా ప్రారంభించరాదు. అయితే అవసరమైన దానికంటె ఒక్క రోజు ఆలస్యం జరగబోదు అని కూడా నేను మీకు వాగ్దానం చేస్తున్నాను" అని ప్రెసిడెంట్ నాసర్ అన్నారు.

95 నిమిషాల ప్రసంగం ముగిస్తూ "అగ్రరాజ్యాలు ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనలేక పోయినట్లయితే, ఏమి జరగగలదో మనకు అందరకు అప్పుడే తెలియగలదు" అని ఆయన వక్కాణించారు.

1700 మంది కాంగ్రెస్ సభ్యుల నుద్దేశించి ప్రెసిడెంట్ నాసర్ ఇలా ఈవిధంగా అన్నారు:

"మన ప్రజలపై దెబ్బతీసినపుడు, ప్రతీకార చర్యగా ఇజ్రేలీ ప్రజలపైన కూడా దెబ్బతీసేసమయం ఆసన్నంకాగలదు. ఇది యుద్ధం. శత్రువుకు మన ప్రజలపై కాల్పులకు అవకాశం లేకుండ చెయ్యడానికి మనం ఇస్మాయిలియా సూయజుల ప్రజలను ఖాళీ చేయించవలసి వుంది. 1967యుద్ధ విరమణ రేఖ పొడుగునా సైనిక పరిస్థితి అతి తీవ్రమైన రూపాంతరించి వున్నది. భద్రతాసంఘం 1967 నవంబరు 22న ఆమోదించిన తీర్మానం దురాక్రమణ దారులు యుద్ధానంతర్యాలపు స్థానాలకు తిరిగి పోవాలని నిర్దిష్టంగా సూచించలేదు. అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలపైనే వాటితో తమ సంబంధాలు ఏవిధంగా ఉండేదీ ఈజిప్టు నిర్ణయించుకొంటుంది."

ఈజిప్షియన్ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్‌మునీం రియాద్ మృతి పట్ల సంతాప సూచక మహాసభలో పాల్గొన్నవారు ఒక నిమిషం పాటు నిలబడి మౌనం పాటించారు.

"ప్రస్తుత యుద్ధవిరమణ రేఖల నుంచి ఎన్నటికీ ఉపసంహరించుకోబోమని ఇజ్రేలీ నాయకులు అంటున్నారు. అదే ప్రస్తుత ప్రమాద స్థితికి కారణం. 1967లో ఆక్రమించుకొన్న భూభాగాలను తమ ఆధీనంలో వుంచుకోడానికే ఇజ్రేలు ప్రయత్నిస్తున్నారు. అయితే అరబ్ రాజ్యాలు తమ సైనిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను బలపరుచుకొంటున్నాయి. మేము మా లక్ష్యాలను ప్రకటించాము. రాయబారాలు వలదు. శాంతి వలదు. అరబ్ భూభాగం ఒక్క అంగుళమైనా వదలుకోము. పాలస్తీనా హక్కులపై బేరాల ప్రసక్తే లేదు. ఈ లక్ష్యాలను ఎన్నటికీ విడనాడబోము. ఇజ్రేల్ బలప్రయోగం ద్వారానే శాంతిని విధించగోరుతున్నది. శత్రువుతో శాంతికి సిద్ధపడడం లొంగుబాటుతో సమం" అని శ్రీ నాసర్ అన్నారు.

ఇజ్రేల్ వాదానికి సిరియా తిరస్కృతి

సిరియా భూభాగాలలో ఇరాక్ దళాల ఉనికికి ఇజ్రేల్ తెలిపిన ఆక్షేపణలను తిరస్కరిస్తూ అరబ్ రాజ్యాలు తమ రక్షణ సన్నాహాలను సమన్వయించుకోవాలన్నారు. ఇజ్రేల్ నుంచి తమ ప్రజలకు సంభవిస్తున్న ముప్పు దృష్ట్యా ఆత్మరక్షణకు చర్యలు తీసుకొనే అధికారం కలదని సిరియా ప్రతినిధి భద్రతా సంఘం అధ్యక్షుడు జార్జి ఇ. టోమేకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

9 ఇజ్రేలీ టాంకులు ధ్వంసం

కైరో, మార్చి 28: సూయజ్ కాలువకడ్డంగా నిన్న జరిగిన శతఘ్నియుద్ధంలో యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్ 9 ఇజ్రేలీ టాంకులను నాశనంచేసింది.

అరబ్‌రిపబ్లిక్ ప్రధాన సైన్యాధికారి ఈ విషయాన్ని వెల్లడిస్తూ చేసిన ప్రకటనను కైరో రేడియో ప్రసారంచేసింది.

సూయజ్ కాలువ తూర్పుతీరంమీద ఇజ్రేలీ సేనలు ఈజిప్టు స్థావరాలపై రెండుసార్లు కాల్పులు జరిపాయని అయితే నష్టమేమీ సంభవించలేదనీ ఇంతకుమించి వివరాలు విడుదలచేసిన ఒక సైనిక ప్రకటనలో పేర్కొన్నారు.

జోర్డాన్ గ్రామాలపై ఇజ్రేల్ విమానదాడి

భద్రతా సంఘం సమావేశంలో అమెరికా తీవ్ర హెచ్చరిక

మిత్రరాజ్య సమితి, మార్చి 28: జోర్డాన్ గ్రామాలపై జరిగిన విమాన దాడికి అమెరికా నిన్న ఇజ్రేల్‌ను మందలించగా, పశ్చిమ ఆసియా పరిస్థితిపై అగ్రరాజ్య చతుష్టయం చర్చలకు విఘాతం కలిగించడానికే ఈ దాడి ఉద్దేశించ బడినట్లు రష్యా, జోర్డాన్ లు రెండూ నిందించాయి.

సమితిలోని అమెరికన్ ప్రతినిధి చార్లెస్ డబ్ల్యు.యోస్ట్, జోర్డాన్, ఇజ్రేల్‌లు రెండింటి అభ్యర్థనపై జరిగిన భద్రతాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా ఇటువంటి దాడులను ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. జోర్డానియన్ గ్రామాలపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసించారు.

"ఇటువంటి విచక్షణారహితమైన చర్యలకు పూనుకోవలదని భద్రతాసంఘం ఆమోదించిన యుద్ధ విరమణ తీర్మానాలను భంగపుచ్చవలదని ఇజ్రేలీ ప్రభుత్వాన్ని మేము మరొకసారి కోరుతున్నాము. అయితే, ఇజ్రేలీ దాడిని నిరసించిన సమయంలోనే అవతలి పక్షం సాగిస్తున్న ఉల్లంఘనలను కూడా నిరసించకుండా వుండలేము" అని ఆయన అన్నారు.

పశ్చిమ ఆసియాలో సమితి ప్రతినిధి గున్నార్ జారింగ్ శాంతి కృషికి తోడ్పడదగు మార్గాలను గురించి యోచించడానికి భద్రతా సంఘంలోని కొన్ని రాజ్యాల మధ్య జరుగదగు సంప్రతింపులను" గురించి పేర్కొని శ్రీ యోస్ట్ ఇలా అన్నారు:

"అమెరికా, రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్‌లు ప్రస్తుతం పరస్పరంగా సాగిస్తున్న సంప్రతింపులు త్వరలోనే అగ్రరాజ్య చతుష్టయం మధ్య సంభాషణలుగాపరిణమించవచ్చు. అయితే మొన్నటి దాడి అటువంటి ముందు జరిగిన సంఘటనలు, సమితిలక్ష్యసాధనకు విశేషంగా అడ్డుపడుతున్నాయి. జారింగ్ కృషికి సహకరించడంతో పాటు వివాదపడ్డ దేశాలు యుద్ధ విరమణ ఒడంబడికలకు అక్షరాలా కట్టుబడి వుండడం అవసరం."

సోవియట్ ఉప విదేశాంగమంత్రి జాకబ్ ఏ. మాలిక్ ఇజ్రేలీ దాడిని నిరసించాలని కోరారు. పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపనకు అంతర్జాతీయంగా జరుగుతున్నప్రయత్నాలను భగ్నం చెయ్యాలనే ఇజ్రేలీ ప్రభుత్వం అభిలషిస్తున్నట్లు ఈ చర్యలు సూచిస్తున్నాయి. ఇటుపై జరుగనున్న సంభాషణలకు ఫలితం చిక్కకుండా చెయ్యడమే ఇజ్రేల్ అభిలాష అయినట్లు తోస్తుంది. మేము దీనిని సహించజాలము. రాజకీయ పరిష్కారం సాధ్యపడకుండా చూడడమే ఇజ్రేల్ అభిమత మయితే, భద్రతా సంఘంలోను, మిత్రరాజ్య సమితిలోను, ప్రపంచంలోను తన ప్రజల ముందు కూడా తానే బాధ్యత వహించవలసి వుంటుంది" అని శ్రీ మాలిక్ అన్నారు.

ఈ దాడి ఆత్మరక్షణ కోసమే జరిగిందని ఇజ్రేలీ లక్ష్యాలపై "దౌర్జన్యవాదుల" దాడులను జోర్డాన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఇజ్రేల్ ఆరోపించింది.

జోర్డాన్ ప్రతినిధి మహమ్మద్ హెచ్. ఎల్‌ఫరా సమితి ప్రణాళిక ఏడవ అధ్యాయంలోని సూత్రాల పరంగా ఇజ్రేల్‌పై ఆంక్షలు విధించడం, బ్లాకేడ్ అమలు జరుపడం అంతర్జాతీయంగా దురాక్రమణదారుకు వ్యతిరేకంగా జోక్యం పెట్టుకోవడం వంటిచర్యలు తీసుకోవాలని అన్నారు.

సర్వీసుల ఉమ్మడి జాబితా తయారీ కార్యకలాపాలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు వివరణ

హైదరాబాద్, మార్చి 28: ఉమ్మడి జాబితాల తయారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ ఉద్యోగ శాఖలు తెలియచేసిన అభిప్రాయాలను అందజేసిన విజ్ఞప్తులను మొదటిగా విశ్లేషించి ఒక సామాన్య జాబితాను తయారు చేయడమైనదని, ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నేడిచట పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

కేంద్ర సలహా సంఘానికి సమర్పించు నిమిత్తం యీజాబితా డిప్యూటీ సెక్రటరీ శ్రీ మహమ్మద్ హుసేన్‌ద్వారా ఢిల్లీకి పంపబడినదని కూడా ఆయన వెల్లడించారు.

కేంద్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ అధ్యక్షుడు, పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి యీసలహా సంఘ సభ్యులు.

కేంద్ర సలహా సంఘాన్ని హైదరాబాద్‌కు పంపించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖను కోరినదనీ, యీసంఘం ఏప్రిల్ నెల మొదట్లో హైదరాబాద్‌కు రావచ్చునని కూడా శ్రీ రాజు తెలియచేశారు.

సబార్డినేట్ సర్వీసుల విజ్ఞప్తులను పరిశీలించు నిమిత్తం ఏప్రిల్ మొదట్లో రాష్ట్ర సలహాసంఘం సమావేశం కానున్నదని కూడా శ్రీ రాజు తెలియచేశారు,

రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ లోకనాథన్, కేంద్ర దేశీయాంగ వ్యవహార మంత్రిత్వశాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ శుక్లాగార్లు రాష్ట్రసలహాసంఘంసభ్యులు.

రాష్ట్ర సలహా సంఘం ఆంధ్ర, తెలంగాణా ఉభయ ప్రాంతాల సబార్డినేటు సర్వీసుల విజ్ఞప్తులను పరిశీలిస్తుందని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ఆదేశంమేరకు ఖచ్చితమైన చర్యలు తీసుకొన్నది; లేనిచో స్వయంగా చూచి తెలుసుకొను నిమిత్తం కేంద్ర దేశీయాంగశాఖ కార్యదర్శి హైదరాబాద్ రానున్నారని కూడా ఆయన వెల్లడించారు. తెలంగాణా సర్వీసుల వారికి నమ్మకం కలిగించి, సంతృప్తి పరచు ఉద్దేశంతోనే వానిని పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రి కేంద్ర దేశీయాంగ శాఖ కార్యదర్శిని కోరడమైనదని శ్రీ రాజు తెలియచేశారు.

స్టేట్‌బ్యాంక్ సిబ్బంది ఉద్యోగుల నిరసన ప్రదర్శన

బొంబాయి, మార్చి 28: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్‌వైజింగ్ సిబ్బంది అఖిలభారత సమాఖ్యకు చెందిన సుమారు 500 మంది ఉద్యోగులు మొన్న మధ్యాహ్నం ఇక్కడ బ్యాంకు కేంద్ర కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు.

జీతాలు సవరించాలనీ, సర్వీసు పరిస్థితులను మెరుగు పరచాలనీ సమాఖ్య వెల్లడించినకోర్కెల పట్ల యాజమాన్యం చేస్తున్న జాప్యంపట్ల వారు తమ నిరసన తెలియ జేశారు.

స్టేట్‌బ్యాంకి సూపర్‌వైజర్ సిబ్బంది సమ్మెనోటీసు

హైదరాబాద్, మార్చి 28: అఖిలభారత స్టేట్‌బ్యాంక్ సూపర్‌వైజింగ్ సిబ్బంది యూనియన్ కార్యదర్శి శ్రీ ఎల్. వి. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో మేనేజిమెంటుకు సమ్మె నోటీసు జారీచేశామని, ఏప్రిల్ 14 తరువాత ఏక్షణంలో అయినా సమ్మె ప్రారంభం కాగలదని పేర్కొన్నారు.

వేతనాలస్కేళ్లను సవరించాలని వీరు కోరుతున్నారు.

దేశ వ్యాప్తంగా శాంతియుతంగా ప్రదర్శనలు జరపాలని కూడా వీరు నిర్ణయించారు.

హైదరాబాద్ స్కూలుకు మైసూరు సహాయం

హైదరాబాద్, మార్చి 28: హైదరాబాద్ పట్టణం లింగంపల్లిలోని నృపతుంగ మల్టీపర్పస్ హైస్కూలుకు మైసూరుప్రభుత్వం రు 25 వేలను గ్రాంటుగా మంజూరుచేసింది.

ఇటీవలమైసూరు ముఖ్యమంత్రి హైదరాబాద్‌ను దర్శించినప్పుడు ఈ హైస్కూలును నిర్వహిస్తున్నవారిని ప్రశంసించి ఆర్థిక సహాయం అందజేయగలనని హామీయిచ్చారు.

హైదరాబాద్‌లో బెల్లం, చెఱకు ఉత్పత్తిదార్ల సభ

హైదరాబాద్, మార్చి 28 : మార్చి 29 న హైదరాబాదులో ఉదయము 9 గంటలనుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో బెల్లం, చెరకు ఉత్పత్తిదారులసభ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖామాత్యులు శ్రీపెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అధ్యక్షతన జరుగును. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ అన్నాసాహెబ్ షిండే మహాసభను ప్రారంభించెదరు. ఈ సంవత్సరము బెల్లం ధరలు పడిపోయి చెరకు రైతులు పడుతున్న యిబ్బందులను, బెల్లం విదేశాలకు ఎగుమతి చేయు అవకాశముల పరిశీలన, వచ్చే సంవత్సరము చెరకు పంట పరిస్థితిని మొదలగు సమస్యలను గురించి చర్చ జరుగునని శ్రీ మల్లెల పద్మనాభరావు వ్రాస్తున్నారు.

హైదరాబాద్‌లోని, ఖైరతాబాద్, ఆనంద నగర్ కమ్యూనిటీ హాలులో మార్చి 29న శ్రీరామ నవమి కార్యక్రమం: ఉదయం 9గం: సహస్రనామ అర్చన: సాయంత్రం 6 గం: అష్టోత్తరం, 6—30 గం: సాంస్కృతిక వినోద కార్యక్రమములు., రాత్రి 10 గం: శిష్ట్లా సాంబమూర్తి బృందంచే బుర్రకథ., రాత్రి 1—గం:కు శ్రీరామ పట్టాభిషేకం.

అంత చిన్న పంకాను గురించి అంత పెద్ద విశేషము ఏమిటి? పనితనము!

వింది పంకాలు తేలికగా, వీలుగా ఉంటాయి. వాటిని టేబులుమీద పెట్టుకోవచ్చును లేక గోడకు కొట్టి పెట్టుకోవచ్చును. వింది పంకాలను వంటిల్లు, గదులు, కార్ఖానాలు లేక పెద్ద పంకాలను పెట్టుకొనుటకు వీలులేనిచోట్ల ఎక్కడైనా అమర్చుకోవచ్చును. దానికి 30 వాట్లు తక్కువ కరెంటు అవుతుంది మరియు అది చప్పుడు లేకుండా పనిచేస్తుంది.



వింది
వివిధోపయుక్తమైన పంకాలు
మూడు మోడల్సులో లభిస్తోంది
జనతా ● స్టాండర్డ్ ● డీలక్స్
వింది వంటి అంత చిన్న పంకా పనితనము నిజంగా ఘనమైనదే
అన్నిచోట్ల లభిస్తోంది
ఎ. ఇ. సి. పి.ఒ. బాక్సు నెం. 2282, బొంబాయి-2.

సెల్లింగ్ ఏజంటు: రేవతి ఏజన్సీస్,
నం. 4. స్ట్రింగర్ వీధి, జి. టి. మద్రాసు—1.

టెండరు నోటీసు

రీజనల్ హౌసింగ్ యింజనీర్ 2. ఏ. పి. హౌసింగ్ బోర్డు, 'గృహకల్ప' ముకరంజాహి రోడ్, హైదరాబాద్.

దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు వర్తింపజేటి వద్దతిమీద దిగువ సంతకందారుచే ఏ.పి. హౌసింగ్‌బోర్డు రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి, 7—4—69 న. 3—00 గం. వరకు తీసుకొని అదేరోజు న. 3—30 గం. కు తెరువబడునుగును. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు 2—4—69 వరకు తీసుకొనబడునుగును. దరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు పంపవలెను. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయరు. టెండరు డాక్యుమెంట్లు ఆఫీసు వేళలలో 3—4—69 లగాయతు 5—4—69 వరకు పొందవచ్చును. టెండరు అంగీకరించే అథారిటీ ఎట్టి కారణములు తెలుపకుండగనే టెండర్లను నిరాకరించు హక్కు కలిగి వుండును.

వ.నెం.	పని పేరు	పనియొక్కవిలువ	ధరావతుసొమ్ము డిపాజిట్టు	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తి చేయవలసిన కాలం	కంట్రాక్టు ఫారం
1.	2.	3.	4.	5.	6.	7.
1.	సికింద్రాబాద్, మల్రెడ్డిపల్లివద్ద, ఇంటర్‌రక్ రోకక్యములు, నవా 4 'బి' టైపు గృహముల నిర్మాణము.	రు. 69,472—	రు. 1737—	రు. 26—05	6 నెలలు	శ 1
2.	హైదరాబాద్‌వద్ద 4, 5 ఫేజీలలో ఇంటర్నల్ రోడ్లకు బ్లాక్ టాపింగ్.	17,246—	431—	8—25	3 [illegible]	[illegible]

షరతులు:

ఏ. టెండరుతో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపరచవలెను.
బి. వివిధ డిపార్టుమెంటులలో పనుల అనుభవం సర్టిఫికెట్లు సర్టిఫైడ కాపీలు దాఖలు చేయవలెను.
సి. దిగువ తెలిపిన అకౌంట్ హెడ్‌కు హైదరాబాద్, గన్‌ఫౌండ్రి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ధరావతు సొమ్ము డిపాజిట్టు జమకట్టిన చలానా టెండరుతో జతపరచవలెను.

"T. Deposits & Advances Part II — Deposit not bearing interest — Other Deposit A/cs. — Deposits of L. Funds — Other Misc: — Funds with Pass-book Deposit A/c — Chairman, Andhra Pradesh Housing Board, Hyderabad.

(సం) డి. అప్పారావు,
రీజనల్ హౌసింగ్ యింజనీర్ నం. 2,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, హైదరాబాద్.

మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుచ్ఛక్తి పథకాల అమలు

మహబూబ్‌నగర్,మార్చి28: 1968—69లో మహబూబ్‌నగర్ జిల్లాలోని 62 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకలుగజేసి, గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలు అమలు జరపడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు చురుకుగా కృషి జరుపుతున్నది. ఈ మాసాంతానికి మరో 8 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సమకూరగలదు. ఈ 70 గ్రామాలలోను అసంపూర్తిగా వున్న పనిని ఏప్రిల్‌లో 8 గ్రామాలలోనుపూరు సటి నెలలో మిగతా 7 గ్రామాలలోనుపూర్తి చేయుడం జరుగుతుంది.

వ్యవసాయపు పనులకుగాను ఇంతవరకు 600 విద్యుచ్ఛక్తి సరఫరా కనెక్షన్లు ఇవ్వబడినవి. ఈ మాసాంతానికి మరో 100 కనెక్షన్లు ఇవ్వబడతాయి. వచ్చే రెండు నెలలోను వ్యవసాయ పంపుసెట్లకు మిక్కిలి సంతృప్తి కరమైన ఉత్పత్తి ఫలితాలను సమకూర్చవచ్చునని భావిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి పంపుసెట్లను హైదరాబాద్ స్టేటు బ్యాంకు సహాయంతో రైతులకు సమకూర్చే విషయంపై ఇటీవల విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు జిల్లా కలెక్టరు శ్రీ వి.కె. ధర్‌తో చర్చించారు.

భూమితనఖా బ్యాంకు సహాయంతో పంపుసెట్ల కొనుగోలు విషయం చురుకుగా అమలు జరిగే విషయంపై కూడా వీరు చర్చించారు.

జిల్లాలో రైతులకు అద్దె కొనుగోలు పద్ధతిపై విద్యుచ్ఛక్తి పంపుసెట్లు సమకూర్చే భారీ కార్యక్రమాన్ని వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ కూడా చేపట్టింది.

ADVERTS-WP-43

పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయడానికి ప్రభుత్వ యోచన

—మంత్రి శ్రీ చెంచు రామానాయుడు వెల్లడి

హైదరాబాదు, మార్చి 28: రాష్ట్రంలో జిల్లాల దృష్ట్యా మేనెలలో జరుగవలసి వున్న పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రాష్ట్ర స్థానిక సంస్థలు, మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి శ్రీ చెంచురామానాయుడు ఇక్కడ వెల్లడించారు (ప.వి)

కనూసన్యాల్‌పై కేసుల ఉపసంహరణ

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆదేశం

కలకత్తా, మార్చి 28: ప్రస్తుతం డార్జిలింగ్ జిల్లాలో వున్న నక్సలైట్ నాయకుడు శ్రీ కనూసన్యాల్‌పై ఉన్న కోర్టు కేసులన్నింటినీ ఉపసంహరించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 26న ఒక ఉత్తరువు జారీ చేసిందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. మరొక 11 మంది నక్సలైట్లపై ఉన్న కేసులను కూడా ఉపసంహరించబోతున్నారు.

ఈ ఉత్తరువుపై ఉపముఖ్యమంత్రి, హోం మంత్రి అయిన శ్రీ జ్యోతిబాసు సంతకం చేశారనీ, డివిజన్ డార్జిలింగ్ డిప్యూటీ కమిషనర్‌కు పంపుతున్నారని అధికార ప్రతినిధి చెప్పారు

మృతి

గుడివాడ, మార్చి 28: [illegible] శ్రీ యర్లంగారాజా విజయరామయ్య [illegible] సీతమ్మ (82) మార్చి 12న [illegible]

లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పంపుసెట్ల కాలపరిమితి

గుంటూరుజిల్లా కలెక్టరు ప్రకటన

తెనాలి, మార్చి 28: అమర్తలూరు పంచాయతీ సమితి ప్రాంతంలో గుంటూరు జిల్లా అభివృద్ధి బోర్డు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతన సమావేశమై సమితిలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించింది.

ఐ ఆర్ 8, పద్మ, హంస, ఎ డి టి 27, కొత్త వరివిత్తనాలు 2614 యకరాల ప్రాంతంలో సాగుచేయబడిన సి10099 మచిలీపట్టణం రకం విత్తనం చవిటినేలలో కూడా మిక్కిలి ప్రయోజనకరంగా వున్నట్లు రైతులు సంతృప్తి వెల్లడించారు

అంటుమంట పథకాలు 12,800 ఎకరాలలో అమలు పరచబడినాయి

లిఫ్టు ఇరిగేషన్ పథకాల క్రింద ఏర్పాటు చేసే పంపుసెట్ల కాలపరిమితి ఇప్పటివలె 6 నెలలు గాక, 5 సంవత్సరాల వరకు పొడిగించాలని [illegible] శ్రీ వై. వెంకటరావు కోరారు

ఈ పరిమితి రెండు సంవత్సరాల వరకు [illegible] అధికారులకు వెంటనే ఉత్తర్వులు జారీచేశారు

స్వల్పకాలిక [illegible] రు 3 78,000లు రైతులకు పంపిణీచేయబడింది [illegible] (ప.వి)

నిజామాబాదు జిల్లాలో మంచినీటి బావులకు రు. 2.5 లక్షలు

వివిధ కార్యక్రమాలపై కలెక్టరు వివరణ

నిజామాబాదు, మార్చి 28: [illegible] రు 2.5 లక్షలు మంజూరు చేయబడిందని జిల్లా కలెక్టరు శ్రీ [illegible] తెలియజేశారు. [illegible] ఒక్కొక్క గ్రామానికి రెండేసి బావులలో మూడు నాలుగు [illegible] బడతాయన్నారు. ఈ సందర్భంలో [illegible] వినియోగింపబడతాయన్నారు. ఒక వారంలో అదనంగా రెండు [illegible] నిజాంసాగర్ క్రింద 17,000 ఎకరాలకు [illegible] నీటిసరఫరా జరుగుతున్నదన్నారు. ప్రభుత్వం ఆమోదించిన వెంటనే అభివృద్ధి [illegible]

ఈదురుగిట్ల గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

కరీంనగర్, మార్చి 28: [illegible]

సంతాన ప్రసాదిని

[illegible] మార్చి 28: [illegible]

దొంగనోట్ల కేసు

కోయంబత్తూరు భూస్వామి అరెస్టు

కోయంబత్తూరు, మార్చి 28: రెండు రూపాయల దొంగ కరెన్సీ నోట్ల కేసు సంబంధంగా, కోయంబత్తూరుకు 12 మైళ్ల దూరంలో ఉన్న [illegible]లోని ఒక భూస్వామిని పోలీసులు 27 అరెస్టు చేశారు. తర్వాత పోలీసులు అతన్ని [illegible] మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా, మేజిస్ట్రేటు అతన్ని 15 రోజులు రిమాండ్‌లో వుంచవలసినదిగా ఉత్తర్వు చేశారు

ఈ దొంగనోట్ల కేసు సందర్భంగా పోలీసులు ఇప్పటికి 15 మందిని అరెస్టు చేయడం జరిగింది

కుమారి కె వి సత్యవతిమృతి

ఏలూరు, మార్చి 28: [illegible] సత్యవతి [illegible] (ప.వి)

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ భవనం

గుడివాడ, మార్చి 28: [illegible]

డాక్టర్ ఆడుసుమిల్లి నారాయణరావు, శ్రీ [illegible] సత్యనారాయణరావు [illegible]

[illegible] రాజ బావయ్య రు 500 లు విరాళం ప్రకటించారు. శ్రీ ఆట్లూరి గోపాలరావు వందన సమర్పణ చేశారు (ప.వి)

కొప్పర్రు గ్రామంలో కలరావల్ల నలుగురి మృతి

గుంటూరు, మార్చి 28: ఇక్కడికి సుమారు 20 మైళ్ళ దూరంలోని కొప్పర్రు గ్రామంలో కలరా వ్యాపించిందని, నలుగురు మరణించారని, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు తెలుపుతున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని [illegible] (ప.వి)

ముఖ్య ప్రకటన

చిత్తూరు, అనంతపూర్ జిల్లాల మీటర్‌గేజి ఏరియాలలోని డాల్మియా బ్రాండ్ సిమెంట్ అభిమానులందరికి తెలియపరచున దేమనగా, ఆంధ్ర రాష్ట్రంలో మా మార్కెటింగ్ జోన్‌లో ఎట్టి మార్పు చేయలేదు. పై రెండు జిల్లాలు మా సెల్లింగ్ ఏరియాలోనే వుండును,

ఇదివరకువలె మేము మా బ్రాండ్ సప్లయిద్వారా మా అభిమానులకు, వినియోగదారులకు సేవచేయుచుందుము,

జారీచేసినది: దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్,
దాల్మియాపురం (తమిళనాడు)
హెడ్డాఫీసు: 4-సింధియా హౌస్, న్యూఢిల్లీ.

ఎందుచేత
ఎక్కువ మంది వ్యవసాయదారులు
G.E.C. పంపుసెట్లను
వాడుచున్నారో మీకు తెలియునా?



ఒక్క G.E.C. వారి పంపుసెట్లే
ఎందుచేతంటే,
యీ అనుకూలాలను యిస్తాయి:



★ ఒకే ఫ్యాక్టరీలో తయారుకాబడి సరిపోలినట్టున్నవి జి ఇ సి వారు నాణ్యమైన మోటారు పంపు సెట్లు తయారుచేయుటవలన మొత్తము సెట్టు ఎక్కువ గ్యారంటీ ఇచ్చును

★ ప్రతి యూనిట్ ఎలక్ట్రిక్ కరెంటు వాడకమునకు చాల ఎక్కువ నీరు తోడును కనుక ప్రతి ఎకరము భూమిలో ఎక్కువ పంటను.

★ జి ఇ సి వారి పంపుసెట్లు మోటారును కలుపుటకు ఎక్కువ జాగ్రత్త తీసుకొందురు నీరు అవసరము గాని కాలములో మోటారును పంపునుండి విడదీసి మిగిలిన అవసరములకు ఉపయోగించవచ్చును కనుక మీ సెట్టునకు ఎక్కువ లాభము

★ జి ఇ సి పంపుసెట్లు బలిష్టముగా నిర్మింపబడినవి కావున నమ్మదగినవి మరియు సంవత్సరముల తరబడి ఏవిధమైన బాధలేకుండ పనిచేయును

G.E.C.
ప్రతి ఎకరాకు ఎక్కువ కాబడికి
మంచి పంటలు పండించవలెను

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెని ఆఫ్ ఇండియా లిమిటెడ్
కలకత్తా గౌహతి భువనేశ్వర్ పాట్నా కాన్పూర్ న్యూఢిల్లీ
చండీఘడ్ జైపూర్ బొంబాయి అహమ్మదాబాద్ నాగపూర్ జబల్‌పూర్
మద్రాసు కోయంబత్తూర్ బెంగుళూరు [illegible] ఎర్నాకుళం

TRADE MARK GEC PERMITTED USER [illegible]

Kalpana GEC [illegible]

అధికారం పొందిన జి. ఇ. సి. డీలర్లు:

[illegible] నం 10, [illegible] ఎలెక్ట్రికల్స్, [illegible] అగ్రికల్చరల్ సర్వీస్ [illegible] ఇంజనీరింగ్ కంపెనీ, [illegible] ఇంజనీరింగ్ కంపెనీ, [illegible] ఎలక్ట్రికల్ సర్వీస్ [illegible] అండ్ కంపెనీ, 41 [illegible] బిల్డింగ్స్, [illegible] లాడ్జ్ [illegible] కార్పోరేషన్, [illegible] యునైటెడ్ ఎలెక్ట్రిక్ కంపెనీ, స్టేషన్ రోడ్డు, [illegible] ఎలెక్ట్రికల్, 253, గాంధి రోడ్



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన నురుగులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నాయని మీరు తెలిసికొందురు

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

సాంప్రదాయక భిన్నమైన
కొత్త
పైలట్
షార్ప్
లోపలకు
ముడుచుకొగల పెన్

భారతదేశములో
ప్రప్రథమమైనది!



పొట్టిగా
మూయబడింది,
ఎంతో చిన్నది
మీ జేబులో
నాజూకుగా దాగి
ఉంటుంది

పొడుగ్గా
క్యాప్‌ను పైకి లాగండి,
వ్యక్తిగత సొంతత్వంతో
వ్రాతకు పెన్ను
అనువైనంత పొడుగ్గా
పొడిగింపబడుతుంది

వీటి సున్నితమైన పాళీలు ఎటువంటి కాగితంమీదైనాసరే అతి సునాయాసంగా వ్రాయడానికి నియోగింపబడ్డాయి

మీకు పైలాంటి నాగరికమైన జపాను నాణ్యత విజ్ఞానంతో కాపీరైటైన విశిష్టతా నియంత్రణ ఆ ఉత్తమమైనది పైలట్!

కానుకకి అనువుగా పెట్టెలో ప్యాకుచేయబడినది
వెల రూ 15 (స్థానిక పన్నులు అదనము)

తయారీ:
ది పైలట్ పెన్ కంపెని (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు [illegible] సెంటర్,
[illegible] మద్రాసు-1

సేల్స్ డిపో 4-1-823/1, [illegible], హైదరాబాద్ (ఏ పి)



కనపడుటలేదు

పొత్తినేని శాంతం 23 సం.లు వయసు, చక్కనిఛాయ, 9 రోజులనుంచి కనపడుట లేదు. జాడ తెలిపినవారికి రు 116— బహుమతి యివ్వబడును.

తూబాటి వీరయ్య,
[illegible]
గుంటూరు జిల్లా.

విజయవంతమైన 2వ వారం

వ్యయప్రయాసలతో కూడిన మక్కా-యాత్ర

గుంటూరులో మీ అభిమాన థియేటర్ లిబర్టీలో

సందర్శించి ధన్యులు కండి!



IRANFILM PRESENTS

KHANA-E-KHUDA

(PILGRIMAGE TO MECCA)

PRODUCED & DIRECTED BY A. REZAI COLOR BY TECHNICOLOR

ఖానే ఖుదా

(మక్కా-యాత్ర - టెక్నికలర్)



పాక్ జలసంధి ఈత పోటీ

మద్రాసు, మార్చి 28: నేటి ఉదయం 4—16 నిముషములకు పాక్ జలసంధి రెండవసారి పోటీ కిన్‌రన్ స్విమ్మింగ్, శ్రీ ఫ్ సేవింగ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ నాక్‌జర్మాన్ జె ప్రారంభించబడింది.

ఈత పోటీ 23 మైళ్ళ పొడవున జరుగును. విన్న మరొక ఈతగానిని చేరుకొన్నం దున, ఇప్పుడు మొత్తం ఏడుగురు భారతీయులు, ఏడుగురు సింహళం వారు పాల్గొను చున్నారు. పోటీ ప్రారంభమయిన మూడు గంటల తర్వాత భారత శైలేష్ (ప్రతినిధి భూపేశ్ కి ఒక ప్లేస్ ముందంజలో వున్నాడు.

భారత ఈతగాళ్ళ పోటీ మొదలు, సింహళం చేరగానే వారికి ఘనసత్కారం ఇవ్వబడింది. వీర్నంద్రశ్రీ డాక్టరు పరీక్ష చేసి, పోటీకి అర్హులుగా నిర్ణయం చేశారు.

జలసంధిలో సొరచేపలు, పాములు మొదలు ప్రమాద జలచరములు అడ్డులేదనిరి కన్పడలేదని, వాతావరణం అనుకూలంగా వుందని, ఇందుచే క్రీడాకారులకు పెద్ద ఇబ్బందులు కలుగు సూచనలు లేవని తెలుస్తోంది.

ఉదయం 7 గంటలకు నాగప్పన్‌నాయర్ ఉప్పునీరు త్రాగి, అతడు పోటీ నుండి విరమించుకున్నాడు. తర్వాత మరొక గంట వ్యవధిలో డి. చంద్రసేన (సింహళం) తెలివి కోల్పోగా, ప్రమాదం జరుగకుండా, అతనిని రక్షించారు. వీరిద్దరి ఉపసంహారణ వల్ల ఇప్పుడు పోటీలో 12 మంది వున్నారు.

సింహళంపై ఇండియా గెలుపు

కొలంబో, మార్చి 28: ఇక్కడ సింహళంతో ఆడిన డేవిస్‌కప్పు తూర్పుమండలం టెన్నిస్ పోటీలో, ఇండియా 4—1 పోటీలతో గెల్చింది.

నిన్న జరిగిన 2 'రివర్సు' సింగిల్సులో, మొదట ఎస్.పి. మిశ్రా, పి.ఎస్.కుమారను 6—2, 6—2, 6—2తో, తర్వాత ఆనంద అమృతరాజ, పెల్లాపీని 6—2, 6—2, 6—1తో ఓడించారు.

మొన్న ఆనందపూర్ణిగా నిర్ణీత డబుల్సు పోటీలో, నిన్న జరిగిన రెండు సెట్లు తన పోటీలో, నిన్న జరిగిన రెండు సెట్ల ఆట [illegible] ఇండియా గెలిచింది. ప్రత్యర్థులు ఫెర్నాండో, పీటర్ గెల్వగా, సింహళం ఈ పోటీ 2—6, 7—9, 14—12, 7—5, 6—4తో గెల్చింది. ఫెర్నాండో బాగా ఆడి, భారత యువకులను కలవర పరిచారు. ఈ పోటీ నుండి అమృత్‌రాజ్, మిశ్రా చక్కటి అనుభవం పొందినారు.

లావర్‌పై రిచే గెలుపు

న్యూయార్క్, మార్చి 28: ఇక్కడ జరుగుతున్న మాడిసన్ స్క్వేర్ గార్డెన్ టెన్నిస్ టోర్నమెంటులో, ఆస్ట్రేలియన్ (ప్రొఫెషనల్స్) రాడ్‌లావర్, న్యూకూంబ్ ఓడారు.

క్లిఫ్‌రిచే (అమెరికా), లావర్‌ను 6—3, 4—6, 6—4తో, కాక్స్ (బ్రిటన్), న్యూకూంబ్‌ను 6—2, 8—10, 6—2తో ఓడించారు. విజేతలు ప్రత్యర్థ విజేతులైనారు.

టోనీరోచ్, ఆర్థర్ గిమెనో తమ రౌండ్సు 7 రౌండు. సిరీస్‌లో రెండు పాయింట్ల (ప్రథమస్థానం, లావర్ రెండవస్థానం ఆక్రమించింది.

నర్సపూర్ కళాశాల ఛాంపియన్సుగా రెడ్డి, రామలక్ష్మి

నర్సపూర్, మార్చి 28: స్థానిక వై.ఎన్. మూర్తి కళాశాల వార్షిక క్రీడోత్సవంలో, పి.వి. రెడ్డి విద్యార్థులలో, ఎల్. రామలక్ష్మి విద్యార్థినులలో, కె. జగన్నాథాచారి అధ్యాపకులలో ఉత్తమ క్రీడాకారులుగా బహుమతులు పొందారు.

సబ్‌కలెక్టరు శ్రీ ఎస్. వెంకట్రామయ్య పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. డి.ఎస్.పి. శ్రీ డి. నారాయణరావు జాతీయ పతాకం ఎగురవేశారు.

యం. సి. సి. గౌరవ సభ్యులుగా ఆరుగురు భారతీయులు

లండన్, మార్చి 28: ఎం.సి.సి. క్లబ్ 6గురు భారతీయులను, 8 మంది ఆస్ట్రేలియన్లను, 2 న్యూజీలాండర్సును, 2 పాకిస్తానీయులను, 3 గురు దక్షిణాఫ్రికా వార్ని, 4గురు వెస్టిండీయన్స్‌ను తన గౌరవ సభ్యులుగా చేర్చుకొని సన్మానించింది.

ఈ గౌరవం పొందిన భారతీయుల పేర్లు: సర్వశ్రీ ఎం. చిన్నస్వామి, కంట్రాక్టర్, ఎస్.పి. గుప్త, మంజ్రేకర్, ఫాడ్కర్, జి.ఎస్. రామచంద్.

ఒక్క చిన్నస్వామి తప్ప మిగతా వారు అందరూ టెస్టు క్రికెటర్లు. చిన్నస్వామి భారత బోర్డు అధికారిగా క్రికెట్ అంతకు చేయుచున్న సేవకు గుర్తింపుగా ఈ గౌరవం ఇవ్వబడింది.

ఇతర వార్తలు

రాష్ట్రములలో ఆటస్థలములను గురించి క్రమబద్ధం చేయకుండా కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రులు తప్పనిసరిగా వహించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ వి.ఆర్.కె.వి. రావు విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో జనం ఒత్తిడి కల పట్టణములలో దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన అన్నారు.

హైదరాబాదు ముషీరాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఎల్.ఎస్. రెడ్డి మెమోరియల్ బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోల్వర్స్ ఎస్.సి. రైల్వే, ముషీరాబాద్ జట్లు 29—26, 28—29, 29—11 తో ఓడించారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

విశాఖపట్నం, మార్చి 28: ఇక్కడ హిందూ కాలేజీ హయ్యర్ సెకండరీ స్కూలు ఆవరణలో 21 న గాయత్రీ పీఠాధిపతి శ్రీ [illegible] భారత స్వామి, విద్యాలక్ష్మి విగ్రహాన్ని సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి స్వాగతం చెప్పారు. ఆయన శ్రీ స్వాముల వారికి, ఇంతలో సంస్కృత పండితులకు శాలువలు బహూకరించి సత్కరించారు.

ఆ తరువాత జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీ స్వామి ఈ స్కూలు స్థాపనకు గల కారణాలకు మొదటినుంచి ఆ లక్ష్య సాధనలో జరుగుతున్న కృషిని వివరించారు.

శ్రీ ఎస్. టి. జి. వరదాచార్యులు శ్రీ కుప్పా శ్రీ ఆంజనేయశాస్త్రి, శ్రీ కుప్పా లక్ష్మణావధాని ప్రసంగించారు. (స్వ. వి.)

విజయవాడ శ్రీనివాసమహల్లో 3వ వారం

మేరేహుజూర్

ఈస్ట్‌మన్ కలర్

విజయుశంకర్ మోగిస్తోంది

నెల్లూరు శ్రీవెంకటేశ్వర టాకీస్‌లో

సంగీతం శంకర్ జైకిషన్

రామకృష్ణా ఫిలిమ్స్ విడుదల

ఏప్రెల్ 3 విడుదల!

ఉదయంఆటతో!

నవీనారామాన్ రాజేంద్రకుమార్ శశికళ మెహమూద్

మ్యూజిక్ శంకర్ జైకిషన్

శ్రీవెంకటరమణ టాకీస్‌లో

కోటి రూపాయలకుపైగా వెదజల్లి ఆనందాలు పండించారు.

శ్రీ S.S. వాసన్ & N.N. సిప్పీ!

షత్రంజ్

మహత్తరమైన గూఢచారి కలర్ చిత్రం!

ఇది జెమినీవారి చిత్రం!





చిక్కటి చీకటిలో...

కొత్త విగ్రహం ముందున్న నాలుగు బొమ్మలూ కన్యలుగా మారడం చూసి, వీరసేనుడు ఒక స్తంభం వెనుక దాగి వారి సంభాషణను వినసాగాడు.

కన్యగా మారిన మొదటి బొమ్మ: ఆహా! సజీవమైన ఈ రూపం ఎంత సంబరమో! మనిషి కొరకేయి. అదే ఉన్నాయి రాయి! రాతైన బ్రతుకులకు రమణీయం హాయి.

రెండవ కన్య: కన్యలమైనా తెలివిగా ఆవాడు వెగిర పడుకుంటే...

మూడవ కన్య: చేసే మూగిన మోహన్న, మంచికన్నవారుని ముందు మిగిలి పసిన సమయం! మనసు లేని శిలల్లె పొమ్మని ఈ శాపం!

మొదటి కన్య: మన కళ్లేరు చూడనోపని కాళీమాత కలికాలపు ఈ మూడు ఘూమల ముచ్చట.

నాలుగవ కన్య: ముగిసిన గోడలేనే? ఈ మాసపు గమ్మలో జరిగిన వింతలెన్ని!

రెండవ కన్య: వింత లీలలలో వింతలకే కొదువటే!

మూడవ కన్య: ఏదో ఒకటి వివరించవే!

రెండవ కన్య: ముందు వచ్చే మదపు వెరక ఆలయపు మంగిట ఇద్దరు ముద్దు పాపలు చూడవే! మునిపి కన్న కునకలే!

నాలుగవ కన్య: ఎవరే ఆ పాపలు?

రెండవ కన్య: వీరసేనుడని అనుకొనే నా భూనాథుని భావమని. శకట భంగమై మన ఆలయాన సేద తీరుతున్నారే!

మూడవ కన్య: అది సరేనే ఆ ముద్దు పాపలకు రాగల ముప్పేమే?

రెండవ కన్య: ఒక పాప మరో పాపకు మరణ హేతువే!

మూడవ కన్య: మరుఘూరే! వారించే వెరవే లేదా?

రెండవ కన్య: పాలాక్షుని కైనా లలాట లిఖితం తప్పించుటా తరము గాదే!

అంతవరకూ దాగి వింటున్న వీరసేనుడు ముందుకు వచ్చి, అలా జరుగడానికి వీలు లేదు" అన్నాడు. వారి మాటలనెవరో వింటున్నారని గుర్తించిన ఆ కన్యలు వెంటనే శిలా రూపం దాల్చారు. (సశేషం)

సురేష్ మూవీస్ సమర్పించు

SM

బొమ్మలు చెప్పిన కథ

నవయుగ రిలీజ్ NVKC

దర్శకుడు: జి. విశ్వనాథం

నిర్మాత: డి. రామానాయుడు

ఏప్రెల్ 4 విడుదల

సిల్‌వేనియా

ఇప్పుడు ఇండియాలో ప్రవేశపెట్టుతుంది

సూపర్‌వైట్

33% ఎక్కువ ప్రకాశము

వాస్తవ వర్ణస్పష్టత నిచ్చు ఒకే ఒక ఫ్లూరిసెంట్ ట్యూబ్



సూపర్‌వైట్ క్రొత్తగా కనుగొన్న మహత్తర విశేషము. సిల్వేనియా ప్రత్యేకత. అమెరికానుండి తేబడినది. ఫ్యాక్టరీలకు, షోరూములకు సర్వోత్తమమైనది. ఈ స్థలాలలో, సాధ్యమైన మేరకు వెలుగు అవసరముగదా! నేత గాండ్రకు, బట్టల మిల్లులలో కూడా, సున్నితమైన వర్ణాంతరములు సృష్టించుటకు గొప్ప సహాయము.

సూపర్‌వైట్ 33% ఎక్కువ ప్రకాశము నిస్తుంది. ఐదు 40 వాట్ బల్బుల కాంతికి సమానమైన వెలుగు నుత్పత్తి చేయు ఒకే ఒక 40 వాట్ ఫ్లూరిసెంట్ ట్యూబ్. బల్బు కాంతిలో సులభంగా కలిసిపోతుంది. అంటే, ఇంతకు ముందుకన్న ఇప్పుడు తక్కువ సంఖ్య ట్యూబులు ఉపయోగించవచ్చును.

సూపర్‌వైట్ రంగులను వాని నిజవర్ణాలలో చూపిస్తుంది. అంటే ఎఱుపులోని యెఱ్ఱదనాన్ని, నీలిలోని కాంతిని బయలు పరుస్తుంది. వాస్తవ వర్ణస్పష్టత అంటే అదే మా అర్థము.

వర్ణజ్ఞానమున్నవారికి యింతకన్న ఏంకావాలి?

సిల్‌వేనియా ఫ్రీ లైటింగ్ అడ్వైజరీ సర్వీస్‌కొఱకు అడగండి.

సిల్‌వేనియా-లైటింగ్‌లో జగన్నేతలు

ఇండియాలో ఉత్పత్తి చేయువారు:

సిల్‌వేనియా అండ్ లక్ష్మణ్ లి.

జనరల్ టెలిఫోన్ & ఎలక్ట్రానిక్స్ ఇంటర్‌నేషనల్, ఇన్‌కార్పొరేటెడ్, న్యూయార్క్, యు.ఎస్.ఏ. భాగస్తులు

హెడ్ ఆఫీస్: 68/2 సఫ్దర్‌జంగ్ రోడ్, న్యూ ఢిల్లీ-15.

శాఖలు: 6 మిడిల్టన్ స్ట్రీట్, కలకత్తా-16

416, మింట్ స్ట్రీట్, సౌకార్ పేట్, మద్రాస్-1.

68/2 సఫ్దర్‌జంగ్ రోడ్, న్యూఢిల్లీ-15

507, [illegible] చేంబర్స్, [illegible] రోడ్, బొంబాయి-1.

ASP/SL/25 TEL

రేడియో

ఆదివారం, మార్చి 30
శ. క. 1891 చైత్ర 9

హైదరాబాదు ఎ 405.4 మీ

ఉదయం: 6—30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, 7—45 స్తుతిమాల, 8—30 ఎమ్. బాలమురళీకృష్ణ, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రంగవల్లి, 1—40 చిత్రసీమ, 1—50 తె. వా., 2—15 బాలవినోదం, 3—00 నవోదయం. సాయంత్రము: 5—55 ప్రసార విశేషాలు, 6—05 ప్రాం. వా., 6—25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6—30 గ్రామసీమలు, 7—00 తె. వా., 7—30 రసతరంగం, 8—15 క్రీడారంగ సమీక్ష, 8—25 ఈ మాసపుపాట, 8—30 మీరు కోరిన పాటలు, 9—15 షేక్ హుస్సేన్: క్లారినెట్, 10—00 వి. ఆర్. ధనం, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6—10 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 మురవాణి, సంస్కృతకార్యక్రమము, 8—30 బొమ్మరిల్లు, మధ్యాహ్నం: 12—30 కార్మికులకార్యక్రమము, 1—00 రంగవల్లి, 1—50 తె. వా., 3—00 ఇది ఆత్మహత్య: నాటిక, సాయంత్రం: 5—30 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 5—55 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 గ్రామ పురోగతి: కడియం ఫలవృక్ష సంపదరూపకము, 7—00 తె. వా., 7—15 పంట సీమలు, 7—45 తరుణభారతి, 8—15 చిత్రతరంగిణి, 9—15 రాగం, తానం, పల్లవి, 10—00 హైదరాబాద్ ఏకే, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 416.7 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, మంగళధ్వని, 6—50 వాద్య సంగీతం, 7—30 చిత్రగానం, 8—00 పల్లికై, పి. శీల, 8—15 నైరముంగళం ఎస్. లక్ష్మీనారాయణన్ 10—30 హిందుస్థానీ సంగీతం, పన్నాలాల్ ఘోష్: వేణువు, 11—55 ప్రాం.వా., మధ్యాహ్నము: 12—00 సీతాపతి, 1—00 ఆర్. పద్మావతన్; 1—30 చిత్రగానం, 1—40 వాద్యగోష్ఠి, సాయంత్రం: 5—30 చిత్రగానం, 6—15 కార్యక్రమ వివరణ, 6—30 వాద్యసంగీతం, 6—45 చిత్రగానం, 8—00 సితాపతి: 10—30 ఆర్. పద్మావతన్: వీణ, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె. వా., 7—15 అంజలిగీతం, 7—30 మద్రాస్ ఎ వలె, 8—30 ఆటవిడుపు, 9—15 వాద్య సంగీతం, మధ్యాహ్నము: 1—40 మద్రాస్ ఎ వలె, 1—50 తె. వా., 2—00 అఖిలభారత నాటక కార్యక్రమము. [illegible] సాయంత్రం: 6—05 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—30 గీతమాలిక, 10—35 ప్రసార సమాప్తి.

గంగాధర్

నేడే చూడండి!

హృదయాన్ని కదిలించే తీవ్ర సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకర్షించి ముగ్ధుల్ని చేసే ప్రణయగాథ—

ఒకసారి చూడండి

ఇంకోసారి మీరే చూస్తారు



వాహినీ వారి

బంగారు పంజరం

నిర్మాత-దర్శకుడు: బి. యన్. రెడ్డి

ఆంధ్ర సీడెడ్: విజయ పిక్చర్స్, తెలంగాణా: [illegible] మైసూర్: విజయ పిక్చర్స్ [illegible]

Printed and Published by J. S. MANI, on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and printed at Andhra Prabha Press and published at Vijayawada-2. Acting editor: P. NAGESWARA RAO.